అక్రమంగా నిల్వ.. అడ్డగోలుగా రవాణా

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక.. ఇసుక, మట్టి అక్రమ నిల్వలకు అడ్డాగా మారింది. మేడువాయి సమీపంలో కొందరు ఇసుక, మట్టి దందా నిర్వహిస్తూ అక్రమంగా నిల్వ చేస్తున్నారు. ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణాలకు ఉచిత ఇసుక పథకం ప్రవేశపెట్టింది. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు యథేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారు. గుండాల ఇసుక స్టాకు పాయింటు నుంచి కొందరి ఆంధ్రా వ్యక్తుల ఆధార్ కార్డులతో ఇసుకను బుక్ చేసి తీసుకెళ్తున్నారు. దీన్ని ఎటపాకలోని పలు చోట్ల అక్రమంగా నిల్వ చేస్తూ.. రాత్రి వేళల్లో తెలంగాణలోని అనుకున్న ప్రదేశాలకు తరలిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఈ దందా సాగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా అధికారులకు ఫిర్యాదు చేస్తే.. గతంలో తెలంగాణ ఇసుక ర్యాంపులో కొనుగోలు చేసినట్లు బిల్లులు చూపిస్తున్నారు. గుండాల ఇసుక స్టాకు పాయింట్ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో గతంలో మైనింగ్ ఏడీ తనిఖీ చేసి గుర్తించిన వాహనాలకు అమ్మకాలు చేయొద్దని ఆదేశాలు ఇచ్చారు. కానీ ఏడీ ఆదేశాలు సైతం లెక్క చేయడం లేదు. అధికారులు స్పందించి నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మేడువాయి సమీపంలో నిల్వ ఉంచిన ఇసుక

కొత్తగా బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు చర్యలు

సీలేరు, న్యూస్‌టుడే: జిల్లాలో భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సేవలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని సంస్థ డీఈ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సీలేరు వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్, ఓఎఫ్‌సీ సేవలు విస్తరించడానికి మాన్ అనే కొత్త సాధనం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

● ఇకపై నర్సీపట్నం, చింతపల్లి, గూడెం కొత్తవీధి, సీలేరు మధ్యలో ఓఎఫ్‌సీ వైరు తెగిపోయినా, ఆయా ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా ఆగిపోయినా.. వెంటనే డొంకరాయి మీదుగా రాజమహేంద్రవరం ఓఎఫ్‌సీ కేబుల్ ఆటోమేటిక్‌గా అనుసంధానం అవుతుంది.

శ్రీనివాసరావు, డీఈ

● ప్రస్తుతం సీలేరు పరిసర ప్రాంతాల్లో కొత్తగా 16 బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు వేగవంతం చేశాం.

● గతంలో బీఎస్ఎన్ఎల్ ఫైబర్ కనెక్షన్లు తీసుకుని.. నిరుపయోగంగా ఉన్న వారికి కొత్తగా ఆఫర్స్ అందిస్తున్నాం. వారిని ఆకర్షించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. ఉద్యమ పేరుతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులకు బీఎస్ఎన్ఎల్ అంతర్జాల కనెక్షన్లు ఇస్తామని, ఇందుకయ్యే ఖర్చు నెలనెలా వచ్చే ప్రభుత్వమే చెల్లిస్తుంది.

● గాలికొండ పంచాయతీ సప్పర్లలో టవర్‌ను ఆధునికీకరిస్తామని, త్వరలోనే పూర్తిస్థాయిలో సేవలు అందించే చర్యలు తీసుకుంటామని డీఈ శ్రీనివాసరావు చెప్పారు. జేటీఓ ప్రవీణ్, ఫైబర్ బీఎస్ఎన్ఎల్ ఆపరేటర్ బి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జలం అందలేదు.. జీవనం మారలేదు!

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే

ప్రజల తాగునీటి ఇక్కట్లు శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన 'ఇంటింటి కుళాయి' ప్రాజెక్టు అనుకున్న లక్ష్యానికి అందనంత దూరంగా ఉంది. 2026 నాటికి జిల్లావ్యాప్తంగా ఏడువేల కుటుంబాలకు ఇంటింటి కుళాయి ఏర్పాటుచేసి దాహం తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తీసుకొచ్చారు. దీనికి సంబంధించి సుమారుగా రూ. 653 కోట్ల నిధులు సమకూర్చారు. ఇంతవరకూ బాగానే ఉన్నా ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేమితో పథకం ముందుకు సాగడం లేదు. అంతే కాకుండా కొత్తగా నీటి వనరులను అన్వేషించకుండా భూగర్భ జలాలు అడుగంటిన పాత పథకాలకే ఈ పథకాన్ని అనుసంధానం చేయడంతో సత్ఫలితాలు ఇవ్వడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జల్‌జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో భారీగా ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం కాగితాల్లో లెక్కలు చూపిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంటోంది. గ్రామాల్లో గతంలో ప్రపంచబ్యాంకు నిధులతో నిర్మించిన రక్షిత పథకాలకు ప్రస్తుత పథకాన్ని అనుసంధానం చేశారు. రక్షిత పథకానికి ఇంటింటి కుళాయి పైపులను అనుసంధానం చేసి.. కొత్తగా పథకాన్ని నిర్మించినట్లు ఎం-బుక్‌లో నమోదు చేస్తున్నారు. గుత్తేదార్లు, ఇంజినీర్లు పరస్పర ఒప్పందం ద్వారా బిల్లులు సమర్పిస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల గుత్తేదారుకు ఖర్చు తగ్గిపోగా.. ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయి. దీంతో పథకాలు ఎక్కువగా ఉపయోగ పడటం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పాడేరు పట్టణంలో వృథా అవుతున్న తాగునీరు

జిల్లా కేంద్రంలో ఇదీ పరిస్థితి ..

పాడేరులో రెండేళ్ల కిందట సుమారు 400 ఇళ్లకు ఇంటింటి కుళాయిలు అందుబాటులోకి తెస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు ప్రకటించారు. పాత పాడేరు, కొత్త పాడేరు, సుంద్రుపుట్టు, లోచలిపుట్టు, డిగ్రీ కళాశాల రోడ్డు, మసీదు కూడలితో పాటు ఇతర ప్రాంతాల్లో ఇంటింటి కుళాయిలు ఇవ్వాల్సి ఉంది. ఇంటింటి కుళాయిల పేరు చెప్పి వీధి కుళాయిల సరఫరా సైతం ఆపేశారు. భూగర్భ జలాల పరీక్షలంటూ లక్షలాది నిధులు ఇప్పటికే ఖర్చు చేసేశారు. తాజాగా పట్టణ పరిధిలో అక్రమంగా కొన్ని ప్రాంతాలకు కుళాయి కనెక్షన్లు ఇస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో ఎక్కడా ప్రాజెక్టు అమలు కావడం లేదు.

నిరుపయోగంగా జల్‌జీవన్ ప్లాస్టిక్ పైపులు

- ✦ జిల్లాలో కుటుంబాలు : 2.64 లక్షలు
- ✦ జల్‌జీవన్ లబ్ధి : 1.43 లక్షలు
- ✦ నిధులు : రూ. 653 కోట్లు సుమారు
- ✦ మంజూరైన పనులు : 7,185
- ✦ ఇప్పటివరకూ పూర్తయినవి : 3993
- ✦ ప్రారంభం కానివి : 2153
- ✦ పురోగతిలో ఉన్నవి: 1039
- ✦ చేసిన ఖర్చు : రూ. 150 కోట్లు

సకాలంలో పూర్తి: జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టును జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నాం. ఇప్పటికే చాలా గ్రామాల్లో ఇంటింటి కుళాయిలు ఏర్పాటుచేస్తూ వస్తున్నాం. నిర్దేశించుకున్న లక్ష్యంలోపు జిల్లాలో మంజూరైన 7,185 ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. – నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్, ఈఈ, అల్లూరి జిల్లా

డిజిటల్ అక్షరాస్యత పెంచేలా చర్యలు

ఈనాడు డిజిటల్, పాడేరు: జిల్లాలో సంక్షేమ పథకాలు త్వరితగతిన పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగుతుందన్నారు. కానీ.. పింఛన్ల పంపిణీపై అభిప్రాయ సేకరణకు ఫోన్ నంబర్లు ఉండటంలేదు. గతంలో వాలంటీర్లు, ప్రజాప్రతినిధుల ద్వారా ఫోన్ నంబర్లు తీసుకున్నాం. వాటి ద్వారా సర్వే చేస్తామని కలెక్టర్ తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. వాట్సాప్ గవర్నన్స్ వినియోగించేలా గ్రామాల్లో శిబిరాలు నిర్వహించాలని సూచించారు. మీ-సేవ కేంద్రాల సిబ్బందిని వినియోగించుకుని ప్రజలను డిజిటల్ అక్షరాస్యులుగా తయారు చేయాలని సూచించారు. గ్రామ సచివాలయాలను కేంద్రాలుగా చేసుకుని ఈ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా సరిహద్దులోని నాలుగు మండలాల్లో ప్రజలు ఒడియా మాట్లాడుతారు. దీనికోసం సిబ్బందిని నియమించుకోవాలని కలెక్టర్ చెప్పగా.. వారికి కూడా ఆ భాషలోనే అవగాహన కల్పిద్దామని సీఎం సూచించారు.

కలెక్టర్ల సదస్సులో దినేష్‌కుమార్

12 మండలాల్లో కోతుల బెడద

అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి వలసవస్తున్న కోతులు.. సరిహద్దు గ్రామాల్లోని ఉద్యాన వ్యవసాయ పంటలను తీవ్రంగా నాశనం చేస్తున్నాయని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి కలెక్టర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లాలోని 12 మండలాల్లో కోతుల బెడద ఉంది. వేసిన పంటలను నాశనం చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కోతులను పట్టుకోవడం కోసం రాజమహేంద్రవరం నుంచి ఓ బృందాన్ని నియమించాం. కానీ వాటిని పట్టుకునేందుకు అల్లూరి జిల్లా అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం లేదని ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనిపై సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. పంట నష్టం జరగకుండా అటవీశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు.

కలెక్టర్ల సదస్సులో విజయకృష్ణన్

పరీక్షలు తప్పిన డిగ్రీ విద్యార్థులకు మరో అవకాశం

చింతపల్లి, న్యూస్‌టుడే: డిగ్రీ పరీక్షలు తప్పిన విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2010 నుంచి 2025 వరకూ మధ్యలో వివిధ కారణాల వల్ల పరీక్షలు తప్పిన సెమిస్టర్, నాన్‌సెమిస్టర్ అభ్యర్థులు డిసెంబరు 25లోగా పరీక్ష ఫీజులు చెల్లించేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రత్యేక అనుమతులు మంజూరు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 85004 66280, 94938 01827 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ముంచుతున్న వెనుక జలాలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు వెనుక జలాలతో (బ్యాక్ వాటర్) రైతులకు మళ్లీ సమస్య మొదలైంది. రెండు నెలల క్రితం వరకు వరదలతో అన్నదాతలు ఇబ్బందులు పడ్డారు. నాలుగు రోజుల క్రితం వరకు శబరి, గోదావరి నదుల్లో కొన్ని ఇసుక తిన్నెలు కన్పించాయి. రైతులు తమకు అవసరమైన సాగునీటిని వాగుల ద్వారా, ఎత్తిపోతలతో తోడుకుని పనులు చేస్తున్నారు. నాలుగు రోజుల నుంచి నదుల్లో నీటిమట్టం క్రమంగా పెరిగింది. గట్ల వరకు నీటితో విస్తరించింది. నదుల్లో నీరు గున్న కొండ వాగులోకి ప్రవహించి.. అక్కడ ఒడ్డు పక్కన ఉన్న మిర్చి, లంక పొగాకు, అపరాల సాగు భూముల్లోకి ప్రవహించి తోటలను ముంచింది. క్రమంగా ముంపు పెరిగితే వాణిజ్య పంటలతోపాటు, అపరాల సాగుదారులకు అపార నష్టం వాటిల్లుతుంది.

పక్కాగా కుటుంబాల లెక్క!

అనంతగిరి, న్యూస్‌టుడే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా పథకాలు అమలు చేసేటప్పుడు పలురకాల సర్వేలు నిర్వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా హౌస్‌హోల్డ్, క్యాస్ట్‌వెల్ఫేర్.. ఇలా ఎన్నో రకాల సర్వేలు చేస్తుంటారు. తరచూ సర్వేల అవసరం లేకుండా ప్రజల సమగ్ర సమాచారం సేకరణకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఏకీకృత సర్వే పేరిట ప్రతి కుటుంబం, అందులోని ప్రతి సభ్యుని సమాచారం పక్కాగా సేకరించనున్నారు. తద్వారా సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత నాణ్యంగా, వేగంగా, పారదర్శకంగా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లావ్యాప్తంగా నేటి నుంచి ఈ సర్వే ప్రారంభం కానుంది.

జిల్లాలో వివరాలు ఇలా..	మొత్తం మండలాలు: 22	సచివాలయాలు: 430
		జనాభా: సుమారు 9.6 లక్షల మంది

సర్వేపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్న అధికారులు

యాప్‌లో నమోదు.. సర్వేకు సంబంధించిన వివరాలను తప్పకుండా యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే యాప్‌ను (యూఎఫ్ఎస్) ప్రభుత్వం రూపొందించింది. ఇందులో కుటుంబం, వ్యక్తుల సమాచారాన్ని నమోదు చేయాలి. ఉదాహరణకు ఇల్లు సొంతది అయితే.. దానికి సంబంధించిన దస్తావేజులు లేదా ఇంటి పన్ను రసీదులు నమోదు చేయాలి. విద్యార్హతకు సంబంధించి మార్కుల జాబితాలు, టీసీలు వంటివి పొందుపరచాలి. ప్రతి సమాచారానికి డాక్యుమెంట్లను ఆధారంగా తీసుకోవాలి. కుటుంబంలో కేవలం ఒకరి నుంచి వివరాలు మాత్రమే తీసుకుంటే సరిపోదు. అందరి సమాచారంతో పాటు ధ్రువీకరణకు వారి వేలిముద్రలు, ముఖచిత్రం నమోదు లేదా ఓటీపీ నమోదు చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగులే కీలకం.. ఈ సర్వేలో సచివాలయ ఉద్యోగులే కీలకం కానున్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి కనీసం రెండు వందల వరకు కుటుంబాల సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుంది. ఈ వారంలోనే పల్స్ పోలియో కార్యక్రమం ఉండటంతో సచివాలయ ఏఎన్ఎంలను సర్వే నుంచి మినహాయించారు. ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ తదితర అధికారులు ఈ సర్వేను పర్యవేక్షించనున్నారు. వచ్చే నెల 12వ తేదీలోపు సర్వే పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది.

ఇవీ ఉపయోగాలు.. గతంలో ఎప్పుడో హౌస్ హోల్డ్ మ్యాపింగ్ జరిగి.. నేటి వరకు మళ్లీ జరగకపోవటంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సర్వే వల్ల హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో అప్‌డేట్ చేసుకునేందుకు వీలుంటుంది.

✦ ప్రతి ఇంటికీ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేస్తారు.

✦ భవిష్యత్తులో అన్ని పథకాలు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఆధారంగానే అందించనున్నట్లుగా పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ తెలిపారు. ప్రతిఒక్కరూ సిబ్బందికి సహకరించి తమ వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.

నీటి విడుదల మరింత పెంపు

డొంకరాయి ఆనకట్ట నుంచి విడుదలవుతున్న నీరు

మోతుగూడెం, న్యూస్‌టుడే: డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి నీటి విడుదల స్థాయిని బుధవారం ఉదయం పెంచినట్లు ఏఈ కాళ్ల శివశంకర్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 7వ గేటు ద్వారా వెయ్యి క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నా.. నీటిమట్టం పెరుగుతూనే ఉంది. జలాశయ గరిష్ఠ నీటిమట్టం 1037 అడుగులు కాగా.. బుధవారం ఉదయం 6 గంటలకు 1036.40 అడుగులకు చేరుకుంది. దీంతో ముందుజాగ్రత్త చర్యలో భాగంగా నీటి విడుదల మరో వెయ్యి క్యూసెక్కులకు పెంచారు. 7వ గేటును 1.85 అడుగుల మేర ఎత్తి 2 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో సీలేరు నదిలో 14 రోజులుగా నిలిచిన నీటి ప్రవాహం తిరిగి ప్రారంభమైంది. ఈ నీరు రబీ పంటలకు ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు.

టెట్‌కు 91.36 శాతం హాజరు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాకు సంబంధించి బుధవారం 16 కేంద్రాల్లో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 1761 మంది అభ్యర్థులకు గాను 1609 మంది (91.36 శాతం) హాజరయ్యారని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. తాను రెండు కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ నాలుగు కేంద్రాలను పరిశీలించామని, అన్ని చోట్ల ఈ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

తాళ్లపాలెం స్వచ్ఛాంధ్ర సభకు సీఎం

అనకాపల్లి, న్యూస్‌టుడే: కశింకోట మండలం తాళ్లపాలెంలో ఈనెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటిస్తారని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందని, దీనిలో భాగంగా సీఎం వస్తున్నారని తెలిపారు. 20వ తేదీ ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా నేరుగా తాళ్లపాలెం వస్తారన్నారు. వ్యర్థాల నిర్వహణ, చెత్త తొలగింపు, వర్గీకరణ వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారని.. ప్రజలతో సమావేశమవుతారని పేర్కొన్నారు. మధ్యాహ్నం నియోజకవర్గ పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహిస్తారని వివరించారు.

వణికించే చలిలో చన్నీటి స్నానాలు

పాడేరు, న్యూస్‌టుడే

చలికి మన్యమంతా గజగజ వణికిపోతోంది. ఇలాంటి పరిస్థితిలో ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, కస్తూర్బా విద్యాలయాల్లో చదివే గిరిజన విద్యార్థుల ఇబ్బందులను తగ్గించాలన్న ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. గుత్తేదారుల ఇష్టారాజ్యం, అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులకు చన్నీటి స్నానమే దిక్కవుతోంది. గతంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో సౌరశక్తితో పనిచేసే వేడినీటి పరికరాలు (సోలార్ వాటర్ హీటర్లు) ఏర్పాటు చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో దీనిపై పర్యవేక్షణ లేకపోవడంతో పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. పాడేరు ఏజెన్సీలోని వసతిగృహాల్లో వేలాదిమంది గిరిజన విద్యార్థులు అభ్యసిస్తున్నారు. శీతాకాలం వచ్చిందంటే వీరంతా చలి గుప్పెట్లో వణుకుతుంటారు.

★ జిల్లాలోని మూడు ఐటీడీఏల్లో 178 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలున్నాయి. ఇందులో సుమారు 45 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. గత తెదేపా ప్రభుత్వం 105 పాఠశాలల్లో రూ.1.5 కోట్లు వెచ్చించి సౌర విద్యుత్తు హీటర్లు ఏర్పాటు చేసింది. ఇవి కొన్నేళ్లుగా బాగానే పనిచేసినా.. తర్వాత సగానికి పైగా మరమ్మతులకు గురయ్యాయి. ప్రస్తుతం 85 శాతం పైగా పాఠశాలల్లో వాటర్ హీటర్లు పనిచేయడం లేదు. దీంతో అవన్నీ కాలక్రమంగా నిరుపయోగంగా మారాయి. కొన్నిచోట్ల పరికరాలు దొంగతనానికి గురయ్యాయి.

ఉదయాన్నే చన్నీళ్ల స్నానం చేస్తున్న విద్యార్థులు

మరమ్మతులు చేయిస్తాం... కొన్ని గిరిజన ఆశ్రమ పాఠశాల వసతిగృహాల్లో సౌర వాటర్ హీటర్ ప్లాంట్లు మరమ్మతులకు గురైన మాట వాస్తవమే. వాటి వివరాలు సేకరిస్తున్నాం. అతి త్వరలో వాటిని బాగుచేయిస్తాం. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక పెట్టాం. వచ్చిన వెంటనే పంపిణీ చేస్తాం. – పరిమళ, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు, ఐటీడీఏ పాడేరు

స్పందించిన మంత్రి లోకేశ్ .. వసతిగృహ విద్యార్థులు శీతాకాలంలో ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. చలి వాతావరణం కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈటీవీ'లో ప్రసారమైన కథనం ఆయన దృష్టికి వెళ్లింది. విద్యార్థులకు తగిన వసతులు కల్పించేలా దృష్టి సారించాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా కలెక్టర్‌ను కోరారు.

ఆకర్షణీయ ప్రకటనలకు ఆశపడితే అంతే!

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

సామాజిక మాధ్యమాల్లో ఆకర్షించే ప్రకటనలు.. లాభాల ఆశ చూపి నిలువునా ముంచుతున్నారు. ప్రముఖుల బోగస్ ఇంటర్వ్యూలు, కృత్రిమ మేధస్సు ఆధారిత వీడియోలను వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో పోస్ట్ చేస్తున్నారు. వీటిని నమ్మి చాలామంది సొమ్ము పోగొట్టుకుంటున్నారు. తొలుత కొంత మొత్తం నగదు జమచేసి, నమ్మకం కలిగిస్తున్నారు. తర్వాత ఎక్కువ మొత్తం డబ్బు పెట్టుబడి రూపేణా జమ చేయించుకుని సొమ్ము స్వాహా చేస్తున్నారు.

ఇటీవల అరకులోయ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తిని నేరగాళ్లు టెలిగ్రామ్ గ్రూప్‌లో చేర్చారు. ఆన్‌లైన్‌లో స్టాక్ ట్రేడింగ్ చేస్తే భారీ లాభమని నమ్మించారు. నిజమని నమ్మి.. మోసగాళ్లు సూచించిన సైట్‌లో సదరు వ్యక్తి పేరు రిజిస్టర్ చేసుకున్నాడు. ప్రక్రియ పూర్తవగానే కన్ఫర్మేషన్ మెయిల్ వచ్చింది. కొన్ని బ్యాంకు ఖాతా నంబర్లు పంపించారు. వ్యాపారం నిమిత్తం వాటిలో లావాదేవీలు చేయాలని సూచించారు. ఇలా ప్రతి రోజూ నగదును ఆయా ఖాతాల్లో విడతల వారీగా జమచేశారు. ఒక పెద్ద మొత్తం జమ కాగానే మోసగాళ్లు పత్తా లేకుండా జారుకున్నారు.

★ మొదట వందల్లో పెట్టుబడి పెట్టించి రూ. వేలల్లో లాభం ఇచ్చి.. దానిని తీసుకునే వీలు కల్పిస్తారు. ఆపై రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టించి రూ.కోట్లలో ఆదాయం ఉంటుందని నమ్మిస్తారు. తర్వాత ఒక్కసారిగా సైబర్ నేరగాళ్లు మీ ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా కాకుండా ఆపేస్తారు. ఇదేమని అడిగితే ఏదో ఒక సాకు చెప్పి మళ్లీ రూ.వేలల్లో పెట్టుబడి పెట్టిస్తారు. వాలెట్‌లో డబ్బులున్నా తీసుకోలేరు.

అప్రమత్తతతోనే.. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ప్రకటనలు చూసి మోసపోవద్దు. ఆ సంస్థ వివరాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. భారీ పెట్టుబడి పెట్టేటప్పుడు కంపెనీ కార్యాలయాన్ని నేరుగా సందర్శించాలి. ఒక వేళ ఏదైనా గ్రూప్‌లో మీ ఆమోదం లేకుండా యాడ్ చేస్తే బయటకు వచ్చేయండి. పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తూ రూ.లక్షల్లో సంపాదించవచ్చని ప్రకటనలు, జాయినింగ్ ఫీజు అని డబ్బులు అడిగితే చెల్లించవద్దు.

గండిపోశమ్మ మండపాన్ని తాకిన గోదావరి

నీట మునిగిన అమ్మవారి ఆలయం

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి రోజురోజుకూ పెరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న నేపథ్యంలో పది రోజులకు పైగా ఆలయం వద్ద నీటిమట్టం పెరుగుతోంది. బుధవారం నాటికి క్రమంగా మండపం వరకూ చేరింది. ఆలయం సమీపంలోని దుకాణాలను వరద నీరు పూర్తిగా ముంచెత్తింది. పోశమ్మగండి నుంచి దండంగి వరకూ ఆర్అండ్‌బీ రహదారిపై వరద నీరు తగ్గకపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. సీతపల్లి వాగుకు గోదావరి పోటెత్తడంతో సీతారం వద్ద దామనపల్లి పరిసర ప్రాంతాల గిరిజనుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రంపచోడవరం మీదుగా ఇందుకూరుపేట చేరుకుంటున్నామని వారంతా చెబుతున్నారు. పాపికొండల విహారయాత్ర కొనసాగుతోంది.

నేడు 'నాలుగో గురువారం' పూజలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగో గురువారం ప్రత్యేక పూజలతో పాటు, దాదాపు 20 వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఆలయ ఈఓ కె.శోభారాణి, ఈఈ సీహెచ్‌వీ.రమణ, ఏఈఓ ఆనంద్‌కుమార్, ఎస్సైలు వరప్రసాద్, షణ్ముఖరావు భక్తుల భద్రత ఏర్పాట్లపై చర్చించారు.

★ మెయిన్ రోడ్డులోని జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేయనున్నారు. భక్తుల దర్శనాల క్యూలైన్లు అక్కడ నుంచే ప్రారంభమవుతాయి.

సప్పర్ల-ధారకొండ మధ్య పులిసంచారం

సీలేరు, న్యూస్‌టుడే: సప్పర్ల- ధారకొండ మధ్యలో పులి సంచరిస్తున్నట్లు వాహనచోదకులు తెలిపారు. బుధవారం సాయంత్రం సప్పర్ల సమీపంలోని రెయిన్‌గేజ్ వ్యూపాయింటు వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న ద్విచక్రవాహనదారులకు కంటపడింది. ఒక్కసారిగా రహదారి మీదకు పులి వచ్చేసరికి భయాందోళన చెందామని, సప్పర్ల రెయిన్‌గేజ్ వ్యూపాయింటు నుంచి లోపలకు నడుచుకుంటూ వెళ్లిపోయిందని వాహనచోదకులు తెలిపారు.

రబీకి యూరియా సిద్ధం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సాగుకు అవసరమైన యూరియాను సిద్ధం చేసినట్లు వ్యవసాయశాఖాధికారి నందు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 రబీ సాగుకుగాను జిల్లాలో 4012 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఎంఆర్‌పీ ధరను మాత్రమే చెల్లించి రైతులు ఎరువును కొనుగోలు చేయాలని సూచించారు. అధనపు ధరలకు విక్రయించినట్లు తమకు ఫిర్యాదులు అందితే డీలర్ల లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. కృత్రిమ కొరత సృష్టించిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

(c) eenadu

ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాదారులకు రుణాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జేసీ తిరుమణి శ్రీపూజ

పాడేరు, న్యూస్‌టుడే: ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు కలిగిన ప్రతి రైతుకు ప్రోత్సాహక రుణాలు మంజూరు చేయాలని ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ తిరుమణి శ్రీపూజ బ్యాంకు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం లీడ్ బ్యాంకు మేనేజర్ మాతునాయుడు ఆధ్వర్యంలో బ్యాంకర్లు, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధకశాఖల నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కౌలు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ మాట్లాడుతూ.. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ ఎంసీపీ ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గూడ బాలికల ఆశ్రమ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో తదితరులు

బాల్యవివాహాలను అరికడదాం

హుకుంపేట, న్యూస్‌టుడే: బాల్యవివాహాల వల్ల అనర్థాలపై బాలికలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సీడీపీవో సువర్ణమ్మ పేర్కొన్నారు. గూడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు బుధవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. బాలికలు చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. బాల్యవివాహం జరిగితే జీవితం నాశనం అవుతుందని చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

నిగ్గుతేల్చమంటే నీరుగార్చారు!

ఆక్రమణలున్నా లేనట్టే నివేదిక

ఈనాడు డిజిటల్, అనకాపల్లి - న్యూస్‌టుడే, మాకవరపాలెం

మాకవరపాలెం మండలంలో వందల ఎకరాలకు నీరు అందించే పాపయ్యపాలెం జలాశయం అక్రమార్కుల కన్నుపడి బక్కచిక్కిపోతోంది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం కనీసం పట్టించుకోకపోవడంతో కబ్జాపర్వం కొనసాగుతోంది. జలాశయం భూములు చదును చేసి.. సరుగుడు, అరటి తోటలు వేస్తున్నారు. అధికారులేమో ఆక్రమణలేనంటూ అక్రమార్కులను వెనకేసుకొస్తున్నారు.

పాపయ్యపాలెం రిజర్వాయర్ సుమారు 90 ఎకరాల్లో విస్తరించి ఉంది. దీని నుంచి పాపయ్యపాలెం, బుచ్చెయ్యపాలెం, ముసిడిపాలెం పరిసర ప్రాంతాల్లో సుమారు 500 ఎకరాలకు నీరందుతుంది. గత తెదేపా హయాంలో రిజర్వాయర్ స్థలాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించారు. దీంతోపాటు రూ. 70 లక్షలకు పైగా ఖర్చుచేసి.. పంటకాలువలు, మదుములు అభివృద్ధి చేశారు. తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వాయర్ భూముల్లో ఆక్రమణలు ప్రారంభమయ్యాయి. మూడేళ్ల క్రితం కొంతమంది 15 ఎకరాలకు పైగా చదునుచేసి ఆక్రమించుకుని సరుగుడు తోట వేసుకున్నారు. దీనిపై గతంలో ఎన్నిసార్లు స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. కొన్నాళ్ల క్రితం కొన్నాళ్ల క్రితం అన్ని పార్టీల నేతలూ కుమ్మక్కయి మరో 16 ఎకరాలను ఆక్రమించి యంత్రాలతో చదును చేశారు. అప్పట్లో దీనిపై స్థానికంగా దుమారం రేపింది. తెదేపాకు చెందిన పలువురు నేతలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు.

కబ్జాచేసి వేసిన అరటి తోట..

పాపయ్యపాలెం జలాశయ భూముల ఆక్రమణపై పత్రికల్లో కథనాలు రావడంతో శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు స్పందించి జలాశయం మొత్తాన్ని సర్వే చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. దీంతో స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. కానీ.. ఒక్క సెంటు స్థలం కూడా కబ్జాకు గురవ్వలేదని తేల్చారు. అక్రమార్కులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కయి తూతూమంత్రంగా సర్వే చేశారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. జలాశయం పరిధిలో సాగుచేస్తున్న పంటలు కళ్లముందే కనిపిస్తున్నా.. ఆక్రమణలు లేవంటూ ప్రకటించడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక కమిటీ వేసి సమగ్రంగా జలాశయాన్ని సర్వే చేసి.. ఆక్రమణలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

త్వరలో హద్దుల్లో రాళ్లు పాతిస్తాం..:

రిజర్వాయర్ ఆక్రమణలపై కొన్నాళ్ల క్రితం అందిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశాం. ఆర్ఐ, ఏఈ, మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్‌ఓలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసి.. సర్వే చేశాం. సెంటు స్థలం కూడా కబ్జాకు గురవ్వలేదు. త్వరలో హద్దుల్లో రాళ్లు పాతిస్తాం.

- వెంకటరమణ, తహసీల్దారు, మాకవరపాలెం

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ తెలిపారు. సింగర్భ పంచాయతీ ఎం.నిట్టాపుట్టు గ్రామంలో రైతు సాధికార సంస్థ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాజ్‌మా పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండిస్తే ఖర్చులు తగ్గుతాయని, దిగుబడి పెరుగుతుందన్నారు. రైతు సాధికార సంస్థ యూనిట్ ఇన్‌ఛార్జి ప్రసాద్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎం.నిట్టాపుట్టులో రాజ్‌మా పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రాజవొమ్మంగిలో నకారా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ముంచంగిపుట్టులో..

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్షుడు యస్.బి.బి.కె.వర్మ కోరారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో బుధవారం పింఛనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. బకాయి ఉన్న మూడు డీఆర్‌లు, ఎరియర్లు చెల్లించాలన్నారు. పే రివిజన్ కమిషన్ ఏర్పాటుచేయాలని, ఈహెచ్‌ఎస్‌లో నగదు రహిత చికిత్స అందించాలని కోరారు. సంఘ ఉపాధ్యక్షుడు కె.రాధాకృష్ణ, కె.అబ్బాయిదొర, పి.రాజేశ్వరరావు, ఎం.అప్పారావు, వై.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టులో జాతీయ పింఛనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఫాదర్ ఆఫ్ ద పెన్షనర్స్‌గా పేరొందిన డీఎస్ నకారా చిత్రపటానికి నివాళులు అర్పించారు. మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి మోదకొండ, గౌరవ అధ్యక్షులు ప్రసాదరావుపడాల్, కోశాధికారి వసంతరావు పాల్గొన్నారు.

భాజపా బలోపేతానికి కృషి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యం ప్రాంతంలో భాజపా బలోపేతానికి కృషి చేస్తానని భాజపా కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కదుళ్ల శ్రీనివాసరావు అన్నారు. భాజపా మండల అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ మండల సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులతో కలిసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. శ్రీనివాసరావును భాజపా నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. నాయకులు బాలయ్యపడాల్, ఈశ్వరరావు, మాతే లక్ష్మణరావు, సోమలింగేశ్వరరావు, మహేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భాజపా కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావును సన్మానిస్తున్న నాయకులు

రక్త నమూనాల సేకరణ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుష్మ ఆధ్వర్యంలో ఎన్‌బీఎస్ సర్వేలో భాగంగా సిబ్బంది దూసరపాములో ఇళ్లకు వెళ్లి ఫైలేరియా వ్యాధికి సంబంధించి రక్త నమూనాలను సేకరించారు. డాక్టర్ శివారెడ్డి, ఎస్‌యూవో ప్రసాద్, సీహెచ్‌వో పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

★ జడ్డంగి పీహెచ్‌సీని బుధవారం గర్భిణుల నమోదు రేపిడ్ రెస్పాన్స్ టీం సందర్శించింది. రంపచోడవరం నుంచి వచ్చిన బృంద సభ్యులు పీహెచ్‌సీలో దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వైద్యాధికారులు పావని, నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమాల్లో వసతుల కల్పనకు చర్యలు

పాఠశాలలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్

కొయ్యూరు, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అన్ని సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ తెలిపారు. కొయ్యూరు బాలురు-1 (సీఏహెచ్) పాఠశాలలో భవన నిర్మాణానికి చదును చేసిన ప్రదేశాన్ని బుధవారం ఆయన హెచ్‌ఎం శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. జన్ జాతీయ గౌరవ్ ఉత్కర్ష్ అభియాన్ (జె.జి.యు.ఎ)లో ఈ పాఠశాలకు రూ.4.70 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో తరగతి గదులు, ఆరు క్వార్టర్స్ నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాజేంద్రపాలెం, కొమ్మిక, రావణపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలకు రూ.2.75 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు చెప్పారు. టెండర్ ప్రక్రియ పూర్తయిందని, ప్రస్తుతం పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తం

అవగాహన కల్పిస్తున్న మలేరియా నివారణ అధికారి చిట్టిబాబు, సిబ్బంది

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి చిట్టిబాబు పేర్కొన్నారు. గాలిపాడు ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులు, గ్రామస్థులకు బుధవారం అవగాహన కల్పించారు. జ్వరం వచ్చి మూడు రోజుల వరకు తగ్గకుంటే రక్త పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. హెచ్‌ఎం చంద్రవతి, హెచ్‌వీ కృష్ణవేణి, ఏఎన్‌ఎం లావణ్య, ఎంటీఎస్ యోగేంద్ర, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దుకాణదారులపై కేసులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కించుమండ సంతబయలులో బుధవారం తూనికలు, కొలతల అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మోసపూరితంగా గిరిజనుల వద్ద పంట కొనుగోలు చేస్తున్న వ్యాపారులపై అయిదు కేసులు నమోదు చేశారు. శీతల పానీయాలను అధిక ధరలకు అమ్ముతున్న ఒక దుకాణదారుపై కేసు పెట్టారు. ముద్ర లేకుండా వినియోగిస్తున్న నాలుగు కాటాలపై కేసులు నమోదు చేసినట్లు ఆశాఖ జిల్లా పరిశీలకులు అనురాధ, గాజువాక లీగల్ మెట్రాలజీ అధికారి రమేష్ తెలిపారు.

కించుమండ సంతలో తనిఖీ చేస్తున్న అధికారులు

బ్రేక్ సెక్షన్ తరలించొద్దు

లక్ష్మీపురంలో జాతీయ రహదారిపై ఆటో డ్రైవర్ల నిరసన

ఎటపాక, న్యూస్‌టుడే: చింతూరు ఆర్టీసీ కార్యాలయంలోని బ్రేక్ సెక్షన్‌ను రాజానగరం తరలించొద్దని ఆటో యూనియన్ నాయకుడు సతీష్ ఆధ్వర్యంలో 30వ జాతీయ రహదారిపై లక్ష్మీపురం సమీపంలో ఆటో డ్రైవర్లు బుధవారం నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. చింతూరు, వర రామచంద్రాపురం, కూనవరం, ఎటపాక మండలాల కోసం చింతూరులో ఉన్న బ్రేక్ సెక్షన్‌తోపాటు కొన్నింటిని రాజానగరం తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, ఈ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలన్నారు. వీటిని ఇక్కడే కొనసాగించాలని కోరారు. శివ, పాపారావు, నాగార్జున, వెంకన్న, బాబు పాల్గొన్నారు.

అపరాల సాగుపై దృష్టి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతులు అపరాల సాగుపై దృష్టి సారించాలని ఏవో చక్రధర్ పేర్కొన్నారు. దూసరపాములో బుధవారం 90 శాతం రాయితీపై 15 క్వింటాళ్ల మినుములు పంపిణీ చేశారు. పశువుల సంచారం ఉంటే పంటల సాగుకు ఇబ్బంది ఉంటుందని, వాటిని నియంత్రించాలని సర్పంచి శివ, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ సమక్షంలో తీర్మానం చేశారు. ఏపీఎల శివ, భరద్వాజ్, రైతులు పాల్గొన్నారు.

మినుములు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఏవో

కొత్త పంచాయతీల ఏర్పాటుకు తీర్మానం

కార్యదర్శికి తీర్మాన పత్రాన్ని అందిస్తున్న సర్పంచి, వార్డు సభ్యులు

కొయ్యూరు, గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: బూదరాళ్లతోపాటు గరిమండ, బాలరేవు పంచాయతీలుగా విభజించాలని కోరుతూ బుధవారం సర్పంచి ముత్యాలమ్మ అధ్యక్షతన సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యదర్శికి ప్రతి అందించారు. ఎంపీటీసీ సభ్యురాలు కుమారి, కార్యదర్శి లీలా కృష్ణ పాల్గొన్నారు. గూడెంకొత్తవీధిని రెండు పంచాయతీలుగా విభజించడానికి గ్రామసభ తీర్మానం చేసింది. సర్పంచి కె.సుభద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో గూడెంకొత్తవీధి, ఆర్వీనగర్ పంచాయతీలుగా విభజించడానికి తీర్మానం చేశారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అబ్దుల్ కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ చిన్నవయస్సులోనే అబ్దుల్ మరణించడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ పెద్దిరాజు, ఏఎంసీ డైరెక్టర్ మాణిక్యం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

స్వచ్ఛత ఆశయం.. చక్కని ప్రోత్సాహం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

పల్లెల్లో ఇటు స్వచ్ఛతకు అటు రైతులకు మేలు జరిగే కార్యక్రమాన్ని ఉపాధి హామీ పథకంలో చేపడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఐదు వేల గెత్తం గుంతలు (కంపోస్టు పిట్స్) తవ్వాలని తొలుత లక్ష్యంగా నిర్దేశించారు. నాలుగు రోజుల కిందట 45 వేల గుంతల తవ్వకాలు చేపట్టాలని లక్ష్యాన్ని పెంచారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించారు.

➤ మండలాల్లో ఏ పల్లెకు వెళ్లినా రోడ్ల పక్కన పశువుల ఎరువు కుప్పలు కనిపిస్తుంటాయి. పశువుల పేడ, గడ్డి ఇతర వ్యర్థాలను గుట్టలుగా వేస్తుంటారు. ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే సమయంలో సేంద్రియ ఎరువుగా పొలాలకు తరలిస్తారు. అప్పటివరకు ఇవన్నీ రోడ్ల పక్కనే ఉంటాయి. వర్షం పడితే వాటి నుంచి దుర్గంధం వెలువడుతుంటుంది. స్వచ్ఛత కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న నేపథ్యంలో ఇవి ఇబ్బందికరంగా మారాయి.

జీడి తోటలో తవ్విన గొయ్యి

➤ తాజాగా పంట కుంటల లక్ష్యాన్నీ పెంచారు. తొలుత 7,500 లక్ష్యంగా నిర్దేశించగా.. ఇప్పుడు అదనంగా ఐదు వేల కుంటలు తవ్వాలని ఆదేశాలొచ్చాయి. మెట్ట భూముల్లో వీటిని ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పున తవ్వితే వర్షపు నీరు నిల్వ ఉండటంతోపాటు భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి. పొలం గట్లపై కాయగూరలు, ఆకుకూరలు, మునగ, అరటి చెట్లకు నీరందుతుంది.

➤ రైతులే తమ సొంత జాగాల్లో మూడు మీటర్ల పొడవు, రెండు మీటర్ల వెడల్పు, మీటరు లోతున గొయ్యి తవ్వుకుని వాటిలో పశువుల ఎరువు, గడ్డి వేసేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఇందుకోసం ఐదు పని దినాలను కూలీలకు మస్తరుగా ఇస్తున్నారు. తమ జాగాలోనే గుంతలు తవ్వుకోవడానికి అవకాశం ఇవ్వడం, దూరంగా వేసుకుని ఇబ్బంది పడే బదులు తమ కల్లాల వద్దే నిల్వ చేసుకునేందుకు వీలుండడంతో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారు. పశువులతోపాటు మేకలు, గొర్రెలు పెంచుకునే వారికీ గుంతలు తవ్వుకోవడానికి అవకాశం ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు. తద్వారా రోడ్ల పక్కన ఎరువుల కుప్పలు తగ్గుతాయని, పల్లెలు స్వచ్ఛంగా కనిపిస్తాయని అభిప్రాయపడుతున్నారు.

సత్యసాయి పథకం మెరుగుకు చర్యలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో సత్యసాయి రక్షిత తాగునీటి పథకాన్ని మెరుగుపరచడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం ఆయన మారేడుమిల్లి మండలంలోని తాగునీటి పథకాన్ని పరిశీలించారు. కుట్రవాడలోని నీటి శుద్ధి ప్లాంటు, మోటార్ల పనితీరు, పాములేరు వాగుపై ఇన్‌టేక్‌వెల్ తనిఖీ చేశారు. మారేడుమిల్లి, వేటుకూరు, పందిరిమామిడికోట, సున్నంపాడులోని సత్యసాయి పంపు హౌస్‌లను పరిశీలించారు. ఏఈ రామారావు, సూపర్‌వైజర్ గంగాధర్ పాల్గొన్నారు.

కుట్రవాడలోని సత్యసాయి నీటి పథకాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ, ఏఈఈ

బయో రిసోర్స్ సెంటర్ల పాత్ర కీలకం

కషాయాలు పరిశీలిస్తున్న డీపీఎం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ విస్తరణలో బయోరిసోర్స్ సెంటర్ల పాత్ర కీలకమైందని జిల్లా డీపీఎం భాస్కరరావు అన్నారు. ఉర్లాకులపాడులో బుధవారం ఈ కేంద్రాన్ని సందర్శించి దస్త్రాలు పరిశీలించారు. కేంద్రం ద్వారా రైతులకు అందించిన ఇన్‌పుట్, అవుట్‌పుట్, రైతుల నుంచి సేకరించిన విత్తనాలను పరిశీలించారు. విత్తనాల భద్రతపై బీఆర్‌సీ యజమాని అప్పలరాజుకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్పలరాజు, రామస్వామి, రత్నరాజు, నాగరాజు, రాము పాల్గొన్నారు.

బస్సు ఢీకొని ఒకరి మృతి

గంగవరం, న్యూస్‌టుడే: ప్రైవేటు బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం గొరగుమ్మిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా జగ్గంపేట దేవిఫిషరీస్‌కు చెందిన బస్సు పెద్దగార్లపాడు, గొరగుమ్మి గ్రామాల మధ్యలో ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్రవాహంపై ప్రయాణిస్తున్న జెట్టి సత్యనారాయణ (36) తీవ్ర గాయాలపాలయ్యారు. గంగవరం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. బస్సు డ్రైవర్ గంగవరం పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయినట్లు సమాచారం. దీనిపై గంగవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

సత్యనారాయణ (పాత చిత్రం)

ప్రమాద స్థలంలో సత్యనారాయణకు సపర్యలు చేస్తున్న స్థానికులు

గాంధీజీ త్యాగాలు చెరిపివేసే ప్రయత్నం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: దేశంలో గాంధీ పేరును, మహాత్ముని త్యాగాలను చెరిపివేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుమార్చడాన్ని వ్యతిరేకిస్తూ అరకులోయలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గిరిజన మ్యూజియం ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా చొరవ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి బుధవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువత తరలివచ్చారు. ఆదినారాయణ మహిళా కళాశాలలో నిర్వహించిన ఈ మేళాను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు.

లారీ బోల్తా.. డ్రైవర్ దుర్మరణం

దేవీపట్నం, న్యూస్‌టుడే: దేవీపట్నం మండలం అంగుళూరు పునరావాస కాలనీ క్వారీ కొండ వద్ద ట్రాలీ లారీ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలవరం ప్రాజెక్టులో సామగ్రి దింపి తిరిగి వెళ్తున్న ట్రాలీ బుధవారం క్వారీ కొండవద్ద మలుపులో బోల్తాపడింది. ఈ ఘటనలో డ్రైవర్‌తోపాటు క్లీనర్ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో వీరిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ డ్రైవర్ మల్లిపెద్ది వెంకటేశ్వరరావు (58) మృతి చెందినట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు. ఇతని స్వస్థలం విజయవాడ. అంగుళూరు మలుపులో ఇటీవల వ్యాన్ బోల్తా కొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన మరువకముందే మళ్లీ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ మలుపు వద్ద రెయిలింగ్ ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని ఎస్సై తెలిపారు.

క్వారీ కొండ వద్ద బోల్తాపడిన లారీ

వేర్వేరు ప్రమాదాల్లో ఎనిమిది మందికి గాయాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: డుంబ్రిగుడ సమీపంలోని ఏకలవ్య పాఠశాలకు ఎదురుగా జాతీయ రహదారిలో ఆటో, బైక్ ఢీకొన్నాయి. కించుమండ సంత నుంచి డుంబ్రిగుడ వైపు వస్తున్న ఆటో.. డుంబ్రిగుడ నుంచి కించుమండకు బయలుదేరిన ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చంపాపట్టి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు డుంబ్రిగుడ పీహెచ్‌సీకి తరలించారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారిలో నారింజవలస సమీపంలో ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొన్న ఘటనలో అయిదుగురికి గాయాలయ్యాయి. అరకు నుంచి డుంబ్రిగుడ వైపు వస్తున్న ఆటోను.. అరకులోయ నుంచి పాడేరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొంది. ఆటో బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న అయిదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నారింజవలసలో బోల్తాపడిన ఆటో

గిరిజనులకు వితరణ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: విశాఖ సీతమ్మధార ప్రాంతానికి చెందిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహకారంతో గిరిజన సంఘం నాయకులు బస్కి పంచాయతీలోని గ్రామాల్లో రగ్గులు పంపిణీ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, నాయకులు రామారావు, దశరథ్.. దేవరాపల్లి, జాంకరివలస, దుంగ్యపుట్టు గ్రామాల్లో పర్యటించి గిరిజనులకు వీటిని అందజేశారు. నాయకులు మాణిక్యం, రవిశంకర్, బలరాం, నరసింగరావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో కాఫీ తోటల్లో పనులు చేస్తున్న వలస కూలీ కుటుంబాలకు ఉప తహసీల్దార్ డి.సత్యనారాయణ రగ్గులు, బియ్యం బుధవారం పంపిణీ చేశారు. జర్తా కన్నబాబు, కొర్రా మధు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లిలో రగ్గులు అందజేస్తున్న గిరిజన సంఘం నాయకులు

● గుమ్మిరేవులలో ఆధార్ సేవలు

సీలేరు, న్యూస్‌టుడే: గుమ్మిరేవుల పంచాయతీలో ఆధార్ సేవలను బుధవారం సర్పంచి కమలమ్మ ప్రారంభించారు. వారం రోజులపాటు గ్రామ సచివాలయంలో డిజిటల్ సహాయకుడు, ఆధార్ పర్యవేక్షకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో సేవలు అందిస్తామని సర్పంచి తెలిపారు.

ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచి కమలమ్మ తదితరులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్‌డ్	200	222
స్కిన్‌లెస్	228	232

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా
పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ?: వనబసింగి గ్రామంలో పదేళ్ల క్రితం చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేశారు. భవనం చుట్టూ తుప్పలు పెరిగి.. విషసర్పాలకు నిలయంగా మారింది. - శంకర్రావు, స్థానికుడు ✓: కొత్త భవనం నిర్మాణానికి అధికారులకు ప్రతిపాదించాము. శిథిల భవనం తొలగిస్తాం. - లక్ష్మణ్, సర్పంచి, వనబసింగి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ?: మారేడుమిల్లి ప్రధాన రహదారుల్లో వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. - రమణారెడ్డి, మారేడుమిల్లి ✓: వీధి దీపాల నిర్వహణ మెరుగుకు చర్యలు చేపడతాం. - శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి, మారేడుమిల్లి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: తాగునీటి పైపులు పాడైపోయి చింతపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తాగునీరు వృథాగా పోతోంది. - నీలకంఠం, చింతపల్లి ✓: నూతన పైపులు బిగిస్తాం. - స్వర్ణలత, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, చింతపల్లి.

పెదబయలు, న్యూస్‌టుడే: ?: రూఢకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల నివాసగృహాలు అసంపూర్తిగా ఆగిపోయాయి. వీటిని పూర్తి చేయాలి. - రామారావు, రూఢకోట ✓: రూ.30 లక్షల కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయ నిధులతో నిర్మాణాలు చేపట్టాం. చిన్నచిన్న ఇబ్బందులతో పనులు ఆగిపోయాయి. త్వరలో వీటిని పూర్తిచేయిస్తాం - రాముడు, గిరిజన సంక్షేమ శాఖ జేఈ, పెదబయలు

మన్యానికి మహర్దశ!

శరవేగంగా రహదారుల నిర్మాణాలు

సాగరివలసలో ప్రారంభమైన రోడ్డు పనులు

మోత కష్టాలకు చెల్లు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సొవ్వా పంచాయతీ మారుమూల సాగరివలస గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు. అత్యవసర సమయంలో రోగులను తరలించేందుకు కాలినడక, డోలీ, పల్లకీమోతలే దిక్కు. కూటమి ప్రభుత్వంలో ఈ గ్రామానికి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఈ పనులు ఊపందుకున్నాయి. తమ కష్టాలు తీరుతాయని గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చీవుకుచింత నుంచి కోడాపుట్టు వరకు నిర్మిస్తున్న తారురోడ్డు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మన్యంలో గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తుండటంతో పనులు జోరుగా సాగుతున్నాయి. పీఎం జన్‌మన్ పథకం కింద ఏనుగురాయి పంచాయతీలోని సెల్లాం, మజ్జిగుడ గ్రామాలను కలుపుతూ తారుమార్గం నిర్మాణానికి రూ.1.36 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయి. దారెల పంచాయతీలో పెదపేట నుంచి పేటమాలిపుట్టు వరకు తారురోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. చీవుకుచింత నుంచి కోడాపుట్టు వరకు రూ.40 లక్షల వ్యయంతో దారి నిర్మిస్తున్నారు. గోమంగి నుంచి రుండులంపుట్టు వరకు జన్‌మన్ కింద రూ.2 కోట్లు నిధులతో తారురోడ్డు నిర్మితమవుతోంది.

ఆసుపత్రి రోడ్డుకు మోక్షం

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రంలోని ప్రాజెక్టు ఆసుపత్రికి వెళ్లే మార్గానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ మార్గం అత్యంత దారుణంగా మారింది. జెన్‌కో వర్గాలు టెండర్లు ఆహ్వానించి ఏడాదిదాటినా పనులు చేపట్టలేదు. ఎట్టకేలకు గుత్తేదారు ఈ పనులను దక్కించుకుని పూర్తిచేశారు. స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని భవనాలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వ భవన నిర్మాణాలు ముందుకు సాగడంలేదు. అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేస్తున్నామంటూ వైకాపా పాలనలో వివిధ నిర్మాణాలకు శంకుస్థాపన చేసినా నిధులు మంజూరు చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. ★ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు అధికంగా జీడిమామిడి తోటలను సాగు చేస్తుంటారు. జీడిపిక్కలను గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేయకపోవడంతో దళారీలు తక్కువ ధరలకు పిక్కలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారు. గిరిజనులు పలుమార్లు ఐటీడీఏ అధికారులను కలిసి జీడిపిక్కలను తమ నుంచి కొనుగోలు చేయాలని విన్నవించారు. దీంతో స్పందించి ఐటీడీఏ అధికారులు నాలుగేళ్ల కిందట సిరిగిందలపాడులో రూ.30 లక్షలతో చేపట్టిన జీడిపిక్కల సేకరణ భవన నిర్మాణం ఆరంభించినా నేటికీ పూర్తికాలేదు. భూపతిపాలెం జలాశయం ఒడ్డున రూ.30 లక్షలతో పర్యాటక భవనానికి 2021లో శంకుస్థాపన చేసి నాలుగేళ్లు పూర్తవుతున్నా ఇప్పటికీ పూర్తి కాలేదు. ఐటీడీఏ ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణాలు పూర్తి చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

భూపతిపాలెం జలాశయం ఒడ్డున పర్యాటక భవనం ఇలా..

చీపురు.. ఆదాయం సూపరు!

కొండ చీపురు లేని లోగిలి ఉండదంటే అతిశయోక్తి కాదు. దీని మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని పాడేరు ఏజెన్సీలో కొద్దిమంది రైతులు దీన్ని పండిస్తున్నారు. మన్యంలో హుకుంపేట, జి.మాడుగుల, పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో సుమారు వంద హెక్టార్లలో చీపురు పుల్లలు సాగు చేస్తున్నారు. వీటిని చీపుర్లుగా చేసి మార్కెట్‌లో రూ.60 నుంచి రూ.70ల చొప్పున విక్రయిస్తున్నారు. జీసీసీ సైతం చీపుర్లు సేకరిస్తోంది. జి.మాడుగుల మండలం గంగ్రాయి గ్రామానికి చెందిన ఓ రైతు తనకున్న ఎకరం స్థలంలో దీన్ని పండిస్తున్నాడు. హుకుంపేట మండలం బాకూరుకు సమీపంలో ఓ గ్రామంలో సగానికి పైగా రైతులు ఇదే పంటపై ఆధారపడి జీవిస్తున్నారు. - పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

జాతీయ రహదారి 516-ఈలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రింతాడ నుంచి చింతపల్లి మీదుగా ప్రస్తుతం జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే పెంటపాడు, అంతర్ల వద్ద భారీ వంతెనల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అంతర్లలోని వంతెన వద్ద పనులు తుది దశలో ఉన్నాయి. ఈ మార్గంలో పనుల కారణంగా తాత్కాలికంగా వాహనాలు దారి మళ్లించారు. లోతట్టు ప్రాంతంలో వచ్చి వెళ్లే వాహనాలు వేగనియంత్రణ పాటించేలా ఇనుప డ్రమ్ములను వేగనియంత్రికలుగా అమర్చారు. రాత్రివేళల్లో సైతం ఇవి వాహన చోదకులకు స్పష్టంగా కనిపించేలా వాటిపై రేడియం స్టిక్కర్లను ఉంచారు. - చింతపల్లి, న్యూస్‌టుడే

నిరుపయోగంగా నీటి ప్లాంట్

విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన నీటి శుద్ధి యంత్రాలు ఐదేళ్లుగా అలంకారప్రాయంగా మారాయి. గత వైకాపా ప్రభుత్వ కాలంలో జి.మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు యంత్రాలు ఏర్పాటు చేశారు. అప్పట్లో అధికారులు పట్టించుకోకపోవడంతో ఇవి మూలకు చేరాయి. మోటారుకు అనుసంధానం చేయకపోవడంతోపాటు సాంకేతిక సిబ్బంది అందుబాటులో లేక ఇబ్బందులు తప్పడం లేదు. విద్యార్థులు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి దీన్ని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. - జి.మాడుగుల, న్యూస్‌టుడే

అ వీ ఇ వీ

విద్యా సామగ్రి పంపిణీ

కొయ్యూరు, న్యూస్‌టుడే: డౌనూరు పంచాయతీ ముల్లుమెట్టు గ్రామంలోని విద్యార్థులకు మంగళగిరికి చెందిన ఫర్ యు ఫ్రెండ్స్ ఛారిటీ సమకూర్చిన నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ తదితర విద్యాసామగ్రిని బుధవారం అందించారు. ఛారిటీ సభ్యురాలు పుష్ప మాట్లాడుతూ.. విద్యార్థులంతా బాగా చదువుకోవాలన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు టి.మల్లేష్, ఈశ్వర్, రాహుల్, రాంబాబు, స్థానిక ఉపాధ్యాయుడు సింహాచలం పాల్గొన్నారు.

కొండగొర్రెను వేటాడిన గిరిజనుడిపై కేసు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: చట్లవాడ గ్రామంలో కొండగొర్రెను వేటాడిన దూడ దీనదయాళ్‌పై వన్యమృగ సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మారేడుమిల్లి అటవీశాఖ రేంజి అధికారి ఆజాద్ తెలిపారు. కొండగొర్రె తల, కాళ్లు స్వాధీనం చేసుకుని.. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అటవీశాఖ సెక్షన్ అధికారి కిశోర్‌బాబు, బీట్ అధికారి మనోజ్ పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో మహిళకు అన్యాయం

రంపచోడవరం, న్యూస్‌టుడే: మారేడుమిల్లి మండలం దేవరపల్లి గ్రామంలో ఈనెల 12న జరిగిన తగాదాలో బట్టు ఆదమ్మ కాలు విరిగి ఏరియా ఆసుపత్రిలో చేరిందని.. ఎంఎల్‌సీ చేయడంలో వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ సుభాన్ ఆరోపించారు. ఎంఎల్‌సీ నమోదు చేస్తేనే తాము కేసు పెడతామని ఎస్సై చెబుతున్నారన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో బాధిత మహిళకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి బాసట

కొయ్యూరు, న్యూస్‌టుడే: కినపర్తి పంచాయతీ చుట్టుబంద గ్రామంలో పొట్టిక నూకాలమ్మ తాటాకు ఇల్లు రెండురోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. బాధిత కుటుంబానికి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్, దాతలు సమకూర్చిన రూ.6,500 నగదు, దుస్తులను ట్రస్ట్ ప్రతినిధి డీవీడీ ప్రసాద్, చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దుచ్చరి చిట్టిబాబు అందించారు.

ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చొద్దు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. జి.మాడుగులలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజుకు రూ.600 వేతనం, కనీసం 200 పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం నాయకులు దాస్, ధర్మన్నపడాల్, చిట్టిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల రక్షణలో విఫలం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ఆదివాసీ ప్రాంతాలను స్వయం పాలిత రాష్ట్రాలుగా ప్రకటించి.. రాజ్యాధికారాన్ని ఆదివాసీలకే అప్పగించాలని దండకారణ్య ఉద్యోగ సమితి జాతీయ కార్యదర్శి సమరెడ్డి మాణిక్యం డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల పరిరక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.

నకిలీ పోలీస్‌కు జైలు, జరిమానా

విశాఖలీగల్, న్యూస్‌టుడే : విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో పలువురిని మోసం చేసిన నకిలీ పోలీస్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధిస్తూ ప్రధాన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం.ప్రదీప్‌కుమార్ బుధవారం తీర్పు ఇచ్చారు. న్యాయస్థానం సీనియర్ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపిల్లి ఆదినారాయణ తెలిపిన వివరాలివి. పాడేరు ప్రాంతానికి చెందిన పాతనేరస్థుడు వి.వెంకటరమణ (33) పోలీసు యూనిఫామ్ ధరించి, పలువురి వద్ద డబ్బులు వసూలు చేశాడు. బీచ్‌రోడ్డుకు చెందిన వై.అప్పారావుకు అతని ప్రవర్తనపై అనుమానం రావడంతో, 2024 అక్టోబరులో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

పక్కాగా సమగ్ర కుటుంబ సర్వే

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా అన్ని కుటుంబాలకు సంబంధించిన వివరాలను సేకరించనున్నట్లు ఎంపీపీ సార్ల లలితకుమారి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం గ్రామ సచివాలయాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రవికిశోర్ మాట్లాడుతూ.. సర్వేను పక్కాగా చేపట్టాలన్నారు. పరిపాలనాధికారిణి రత్నకుమారి పాల్గొన్నారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సర్వేను విజయవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో సన్యాసిరావు తెలిపారు. జి.మాడుగుల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మారేడుమిల్లిలో శిక్షణ తరగతుల్లో పాల్గొన్న సచివాలయ సిబ్బంది

జి.మాడుగులలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో సన్యాసిరావు

సౌర పథకాలకు రాయితీలు

చింతూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగంపై అవగాహన కలిగి ఉండి.. వాడకంలో జాగ్రత్తలు పాటించాలని ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీవో శుభం నొఖ్వాల్ పేర్కొన్నారు. చింతూరులో బుధవారం విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని పీవో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. సూర్యఘర్ పథకం కింద సోలార్ పథకాల ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తోందన్నారు. డీఈ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

★ స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీవో శుభం నొఖ్వాల్ పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన గోడపత్రికలను బుధవారం ఆవిష్కరించారు. జిల్లా ఉప వైద్యాధికారి పుల్లయ్య, ఏపీవో తులసి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి పీవో

గోతుల పూడ్చివేత **స్పందనకు వందనం**

పెదబయలు, న్యూస్‌టుడే: సీతగుంట పంచాయతీ చిట్రాయిపుట్టు నుంచి సీకరి పంచాయతీ బంగారుమెట్ట వరకు రహదారి కిరువైపులా గోతులను ఆర్‌అండ్‌బీ అధికారులు పూడ్చివేస్తున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. ప్రయాణికులు, వాహనదారులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

● **యువత చొరవతో వీధిదీపాల ఏర్పాటు**

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒనకడిల్లీ మూడులాంతర్ల కూడలి వద్ద చాలారోజులుగా అంధకారం అలుముకుంది. అధికారులు పట్టించుకోకపోవడంతో ఒనకడిల్లీకి చెందిన యువకుడు లక్ష్మణ్‌నాయక్ తన మిత్రులతో కలిసి స్తంభం ఎక్కడానికి మూడు రోజులుగా శ్రమించి మెట్లు ఏర్పాటు చేశారు. కొత్తగా వీధి దీపాలు ఏర్పాటుచేశారు.

● **అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు**

కొయ్యూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా నేతలు విమర్శలు చేస్తున్నారని ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు అన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ చంద్రరావు, భాజపా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎ.రాజుతో కలిసి బుధవారం ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరించకపోయినా.. ప్రైవేటీకరిస్తున్నట్లు వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

● **ప్రజాప్రతినిధులకు శిక్షణ నేడు**

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రజాప్రతినిధులకు శిక్షణ ఉంటుందని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు తెలిపారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులకు పెసా చట్టంపై శిక్షణ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

● **మండల పరిషత్ నిధులతో సమకూరిన కల్వర్టు**

ఎటపాక, న్యూస్‌టుడే: మురుమూరు గ్రామంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పొలాలకు వెళ్లే రహదారిలో మండల పరిషత్ నిధులతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేశారు. వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు బుధవారం వంతెన నిర్మాణాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. మండల పరిషత్తు నిధులతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. రైతులు సత్యనారాయణ, రాంబాబు, సతీష్, రమేష్, సూరిబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● **మరుగుదొడ్ల పనులకు శంకుస్థాపన**

అనంతగిరి, న్యూస్‌టుడే: పెదకోట పంచాయతీ కేంద్రంలో రూ.3 లక్షలతో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచి అన్నపూర్ణ బుధవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చేవారు ఇబ్బందులు పడకుండా మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె చెప్పారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని జిల్లా అదనపు వైద్యఆరోగ్య శాఖ అధికారిణి డాక్టరు సరిత పేర్కొన్నారు. గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో రంపచోడవరం, చింతూరు, కొయ్యూరు గురుకులాల్లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఎంహెచ్‌వో సరిత మాట్లాడుతూ.. ఈనెల 16 నుంచి 23 వరకు ఏఎన్‌ఎంలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ షేక్ అహమ్మద్ అలీషా, వైస్ ప్రిన్సిపల్ మోపిదేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలకు శిక్షణ ఇస్తున్న ఏడీఎంహెచ్‌వో సరిత

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

కూనవరం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలని స్థానిక అగ్నిమాపక అధికారి పి.సూర్యనారాయణ వివరించారు. కోతులగుట్ట ఏరియా వైద్యశాల్లో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రమాదాల నుంచి ఎలా బయటపడాలో ప్రయోగాత్మకంగా వివరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయోగాత్మకంగా వివరిస్తున్న అధికారులు

వైద్యసేవల్లో నిర్లక్ష్యం తగదు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ హెచ్చరించారు. బుధవారం ఆయన మారేడుమిల్లి మండలంలో పర్యటించారు. స్థానిక పీహెచ్‌సీని తనిఖీ చేశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మాతా, శిశు మరణాలు సంభవిస్తే సిబ్బందిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అనంతరం దేవరపల్లిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాలను తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో రబ్బరు తోటలను పరిశీలించారు. పీహెచ్‌వో దేవదానం, ఏటీడబ్ల్యూవో శంబుడు, హెచ్‌ఎంలు నాగేశ్వరరావు, లండా వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ వైద్యాధికారి దినేశ్‌వర్మ, ఎంపీడీవో రవికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి పీహెచ్‌సీలో బాలికతో మాట్లాడుతున్న పీవో స్మరణ్‌రాజ్

నిర్వాసితులందరికీ న్యాయం

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అన్నాజీరావు

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు నిర్వాసితులందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తహసీల్దార్ హెచ్.అన్నాజీరావు పేర్కొన్నారు. పార్వతీనగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు, మూడు రోజుల్లో సర్వే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఎస్‌ఈ సి.హనుమా, ఈఈ భాస్కరరావు, డీఈఈ అప్పలనాయుడు పాల్గొన్నారు.★ ఈ ప్రాజెక్టులో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని సర్పంచి దుర్జో, ఉప సర్పంచి కె.వల్లీప్రసాద్, డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాసులు తహసీల్దారు, ఎస్‌ఈలకు వినతిపత్రాలు అందజేశారు.

రాష్ట్రస్థాయి సైన్స్ క్విజ్ పోటీలకు ఎంపిక

హుకుంపేట, న్యూస్‌టుడే: మన్యం బాలికలు సైన్స్ క్విజ్ పోటీల్లో రాణించడం అభినందనీయమని సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ స్వామినాయుడు అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా నిర్వహించిన కౌశల్-2025 సైన్స్ క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీల్లో ఉప్ప బాలికల ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులు పి.ఈశ్వరమ్మ, సీహెచ్ మేఘన రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థినులకు బహుమతులు, నగదు బహుమతులు అందించారు. ఈనెల 27వ తేదీన తిరుపతిలో జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారని పేర్కొన్నారు. జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తినాయుడు, ప్రధానోపాధ్యాయులు బి.వి.మూర్తి, సైన్స్ ఉపాధ్యాయురాలు జ్ఞానవతి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సమగ్రశిక్షా ఏపీసీ స్వామినాయుడు తదితరులు

చెత్త సేకరణపై దృష్టి

చింతూరు, న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద కేంద్రాలకు విధిగా చెత్త తరలించాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. చిడుమూరులో చెత్త సేకరణను బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. చెత్త సంపద కేంద్రాల్లో తడి, పొడి చెత్తను వేరుచేయాలని వివరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలని పేర్కొన్నారు. డీడీవో విజయ్‌కుమార్, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు పాల్గొన్నారు.

చెత్త సేకరణను పరిశీలిస్తున్న డీపీవో

గండిపోశమ్మకు క్షీరాభిషేకం

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న గండిపోశమ్మ అమ్మవారి చిత్రపటానికి పోశమ్మగండిలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. గండిపోశమ్మ అమ్మవారి ఆలయ సంరక్షణ పనులకు రూ.207 కోట్ల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో పి.గొందూరు గిరిజనులు, స్థానికులతో కలిసి ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు చంటిబాబు, కూటమి శ్రేణులు అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అమ్మవారి ఆలయ పనులు ఏ మాత్రం ముందుకు సాగలేదని విమర్శించారు.

గండిపోశమ్మ అమ్మవారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

అటకేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం నేడు

మోతుగూడెం, న్యూస్‌టుడే: పొల్లూరు జలవిద్యుత్కేంద్రంపై ఉన్న శిఖరంపై అటకేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల కోసం జెన్కో సంస్థ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసింది. మోతుగూడెం మార్కెట్ సెంటర్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరుతుందన్నారు. స్వామి వారిని దర్శించుకుని అన్నసమారాధనలో పాల్గొనాలని కోరారు.

కనీస సామర్థ్యాల మెరుగుకు కృషి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల కనీస సామర్థ్యాల మెరుగుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి రామకృష్ణారావు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈవోను బుధవారం ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుల జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు ప్రస్తుతం బోధనకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు జగన్‌మోహన్‌రావు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుర్జయరాయ్, ఉపాధ్యక్షులు శ్యామసుందర్, సన్యాసిరావు, చిన్నారావు, కార్యదర్శి శెట్టి శాంతకుమారి, పాడేరు, హుకుంపేట మండల అధ్యక్షులు పి.బాబూరావు, సత్యారావు, సాంబాబు పాల్గొన్నారు.

డీఈవోకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ నాయకులు

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

పాడేరు, పెదబయలు, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి(డీఐఈవో) భీమశంకర్‌రావు పేర్కొన్నారు. పాడేరు డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, గిరిజన సంక్షేమ గురుకులాల ప్రిన్సిపల్స్, పరీక్షల నిర్వహణాధికారులు, అధ్యాపకులకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రత్యేకాధికారి మోహన్‌రావు మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణ తీరును వివరించారు. ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు.

పాడేరు జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్న అధికారి

ప్రార్థనా మందిరాల ముస్తాబు

రంపచోడవరం, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలకు ఏజెన్సీ ప్రాంతంలోని క్రీస్తు ప్రార్థనా మందిరాలు ముస్తాబవుతున్నాయి. చర్చిలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. పెద్దపెద్ద నక్షత్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక ఫిలడెల్ఫియా ప్రార్థనా మందిరంలో పాస్టర్ జెకర్యా ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలను నిర్వహించారు. దైవజనులు హాలోనెన్ క్రిస్మస్ ప్రసంగాన్ని వినిపించారు. సర్పంచి మంగా బొజ్జయ్య, వైకాపా మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర, డాక్టరు చిన్నం సిల్వెస్టర్, పాస్టర్లు శ్రీకాంత్, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో విద్యుత్తు దీపాలంకరణలో చర్చి

(c) eenadu

గ్రామీణ సమస్యలు ప్రస్తావించండి

ఈనాడు మీతోడు

జడ్పీ సీఈవోతో రేపు ఫోన్ ఇన్

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల నిర్వహణలో సమస్యలను ప్రస్తావించేందుకు 'ఈనాడు' మీకు అవకాశం కల్పిస్తోంది. డయల్ యువర్ జడ్పీ సీఈవో కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో పల్లెల్లోని ప్రజలు ప్రస్తావించే సమస్యలపై స్పందించడానికి జిల్లా పరిషత్తు **సీఈవో వి.జ్యోతిబసు** అంగీకరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మండల పరిషత్తు కార్యాలయాలు, గ్రామ సచివాలయాల సిబ్బంది పనితీరు, జడ్పీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డీడీవో కార్యాలయాల ద్వారా అందే సేవలు, జడ్పీ మంజూరు చేసిన సీపీడబ్ల్యూఎస్, పీడబ్ల్యూఎస్ పథకాల గురించి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని గ్రామీణ ప్రాంత ప్రజలు మాట్లాడొచ్చు. ఇందుకు మీరు చేయాల్సిందిల్లా ఈ కింది నంబరుకు ఫోన్ చేసి విషయాన్ని సూటిగా ప్రస్తావించడమే.

98499 03355 | తేదీ: శుక్రవారం (19.12.2025) | సమయం: ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

కొండల్లోకెళ్తుంది.. చెత్తంతా తెస్తుంది

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఇంటింటా చెత్త సేకరణకు వీధుల్లోకి వెళ్లి చెత్త సేకరణ కోసం ఈ-ట్రాక్టర్లను మంగళగిరి, తాడేపల్లి నగర పాలక సంస్థ తీసుకు రానుంది. ఈ మేరకు ప్రయోగాత్మకంగా రెండు మినీ ట్రాక్టర్లను తెచ్చారు. కొండ ప్రాంతంలోకి ఆటోలు వెళ్లలేకపోవడం వల్ల వీటిని తెచ్చామని, ఛార్జింగ్‌తో నడిచే ఈ వాహనాలతో నగరపాలక సంస్థకు ఖర్చు తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

తకిట.. తకధిమి

విద్యార్థినులకు కూచిపూడి నృత్యంలో శిక్షణ

విద్యార్థినుల్లో సాంస్కృతిక, సంప్రదాయ నృత్యాలపై అవగాహన, ఆసక్తిని పెంపొందించేందుకు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గమైన మంగళగిరిలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కూచిపూడి నృత్యంపై శిక్షణ ఇప్పిస్తున్నారు. తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మండలాల్లోని ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికలకు బాల్ కార్పొరేషన్, అనంత ఆనంద ట్రస్ట్ సహకారంతో తర్ఫీదు ఇప్పిస్తున్నారు. ఎంపిక చేసిన సుమారు 20 పాఠశాలల్లో వారానికి ఒకరోజు కూచిపూడి నృత్యంతోపాటు కళలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రత్యేక చొరవ తీసుకుని తమ పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషి చేస్తోన్న మంత్రి లోకేశ్‌కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

వడ్డేశ్వరం పాఠశాలలో కూచిపూడి నృత్యం నేర్చుకుంటున్న విద్యార్థినులు

- న్యూస్‌టుడే, తాడేపల్లి

నకిలీ ఆధార్ సృష్టించి రూ.లక్షలు నొక్కేసి..

- మెప్మా ఆర్పీ బాగోతం
- రూ.6 కోట్ల కుంభకోణంలో బయటపడ్డ మరో కోణం

న్యూస్‌టుడే - పొన్నూరు

అక్రమాలకు దారెలాగో నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు చేసి చూపించారు...

ఆ బాటలో నడిచిన కొంతమంది ప్రభుత్వ సిబ్బంది అడ్డదారిలో రూ.లక్షల్లో నొక్కేశారు..

అలాంటివారిలో మెప్మా విభాగంలో పని చేస్తున్న మహిళా ఆర్పీ ఒకరు.

ఆమె చదివింది ఏడో తరగతి. మెప్మాలో చేరాక 2019లో ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి ఉత్తీర్ణులయ్యారు. నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి.. రూ.6 కోట్ల రుణాల కుంభకోణంలో కీలకంగా వ్యవహరించిన విషయం తాజాగా వెలుగులోకొచ్చింది.

గత వైకాపా పాలనలో పొన్నూరు మెప్మా విభాగంలో వైకాపా మహిళా నేతలు, అధికారులు, కొంతమంది ఆర్పీలు కలిసి దాదాపు వంద బినామీ గ్రూపులను సృష్టించి రూ.6 కోట్ల సొమ్మును స్వాహా చేసిన విషయం విదితమే. పొదుపు సంఘాలకు రుణాలు మంజూరు చేసేటప్పుడు ఆధార్ వివరాలున్న నివేదికను మెప్మా అధికారులు.. బ్యాంకు అధికారులకు సమర్పిస్తారు. మెప్మా కార్యాలయానికి వచ్చిన ఆధార్ పత్రాలు కాకుండా. . సదరు మహిళా ఆర్పీ.. ఒక ప్రైవేటు ఇంటర్నెట్ సెంటర్లో నకిలీ ఆధార్ పత్రాలు సృష్టించి బ్యాంకు అధికారులకు సమర్పించారు. ఇలా నకిలీలు సృష్టించినందుకు ఒక్కో గ్రూపు నుంచి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేశారు. ఇలా దాదాపుగా రూ.40 లక్షల వరకు దండుకున్నట్టు తెలిసింది.

బ్యాంకులోనూ గుర్తించక.... లక్ష్యం మేర రుణాలు మంజూరు చేయాలన్న ఉన్నతాధికారుల ఒత్తిడికి బ్యాంకు అధికారులు.. ఆధార్‌పత్రాలను సరిగా పరిశీలించలేదు. అప్పటి మెప్మా విభాగంలోని కీలక అధికారి సిఫార్సు మేరకు రుణాలు మంజూరు చేసేశారు. కొంతకాలం క్రితం బినామీ గ్రూపుల వ్యవహారం వెలుగులోకి రావడంతో కొంతమంది బ్యాంకు అధికారులకు అనుమానం వచ్చి ఆధార్‌పత్రాలను పరిశీలించగా.. అసలు విషయం బయటపడింది. వాటిపై ఏం చేయాలన్నదానిపై ఇప్పుడు బ్యాంకు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ విషయం గతంలోనే మెప్మా అధికారులకు తెలిసినా.. తెలియనట్టు నటించారు. కనీసం విచారణకు కూడా ఆదేశించలేదు. నకిలీ ఆధార్ కార్డులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తేనే అసలు వ్యక్తులు బయటపడే అవకాశం ఉంది.

★ పొన్నూరు సీఎంఎం సజ్జా వెంకట శివనాగేశ్వరమ్మను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా నకిలీ ఆధార్ పత్రాలతో రుణాలు పొందిన విషయం తనకు తెలియదని చెప్పారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

పట్నంబజారంటే అంత ఫేమస్

వ్యాపార సముదాయాలకు కేంద్ర బిందువైన పట్నంబజారుకు జిల్లాలో ప్రత్యేక స్థానం ఉంది. దాదాపు 150 సంవత్సరాల నుంచి ఇక్కడ హోల్‌సేల్ కిరాణా వ్యాపారాలు నడుస్తున్నాయని పూర్వీకులు చెబుతుంటారు. అప్పట్లో మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, తెనాలి, పొన్నూరు, బాపట్ల, పాతమల్లాయపాలెం, కొత్తమల్లాయపాలెం, ప్రత్తిపాడు, గొట్టిపాడు తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు ఎడ్లబండ్లపై వచ్చి పట్నంబజారులో సరకులు హోల్‌సేల్‌గా కొనుగోలు చేసేవారు. ఎడ్లబండ్లను అప్పట్లో ఏటుకూరురోడ్డులోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న పెద్ద ఖాళీ స్థలంలో నిలిపేవారు. వందేళ్ల కిందట ఎడ్లబండ్లపై వెళ్లేవారిని దారిలో దొంగలు అడ్డగించి నగదు, సరకులను దోచుకునేవారు. దీంతో చుట్టుపక్కల వారంతా ఒంటరిగా కాకుండా.. పెద్ద సంఖ్యలో పట్నంబజారుకు వచ్చేవారు. సరకుల్ని ఎక్కడ కొనుగోలు చేశారని ఎవరైనా అడిగితే.. 'పట్నం'లో అని గొప్పగా చెప్పేవారు. అలా పట్నం కాస్తా. . పట్నంబజారుగా వాడుకలోకి వచ్చింది. అప్పట్లో పురుగుమందుల విక్రయాల దుకాణాలను పెద్ద బజారుగా పిలిచేవారు. ప్రస్తుతం పూలమార్కెట్‌రోడ్డును పెద్ద బజారుగా పిలుస్తున్నారు. ఏళ్ల ఘన చరిత్ర ఉన్న పట్నంబజారుకు ఇప్పటికీ ఆ పేరు చెక్కు చెదరకుండా ఉంది.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

ఆమ్లం మండదు.. క్షారం కరగదు!

- ప్రూగేజీ నుంచి కాలిపర్స్ వరకు అన్నింటికీ కొరతే
- ఇంటర్ ప్రయోగ పరీక్షల్లో ముందుకెళ్లేది ఎలా?

ఈనాడు - అమరావతి
న్యూస్‌టుడే - మేడికొండూరు

ఆమ్లం లేదు.. క్షారం లేదు... పిప్పెట్లు, బ్యూరెట్లు ఉండీ లేనట్టే.. స్క్రూగేజీల నుంచి కాలిపర్సుల వరకు పాడైపోయినవే ఎక్కువ. అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రయోగాత్మక బోధన ఆశించిన స్థాయిలో జరగకపోవడం ఓ సమస్య అయితే... ప్రయోగ పరీక్షల నిర్వహణలో నిర్లిప్తత వీడకపోవడం మరో ఇబ్బంది. జిల్లాలోని అనేక కళాశాలల్లో ఇదే పరిస్థితి. పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఉన్నతాధికారులు స్పష్టంగా ఆదేశించినా.. క్షేత్రస్థాయిలో ప్రేక్షకపాత్రే కనిపిస్తోంది.

ఈ పాత పరికరాలతోనే ప్రయోగాలు చేపట్టాలి..

ఇంటరు ప్రథమ విద్యార్థులు: 34,480
ద్వితీయ సంవత్సర విద్యార్థులు: 33,027
ప్రయోగ పరీక్షలు: జనవరి 27 నుంచి
థియరీ పరీక్షలు: ఫిబ్రవరి 23 నుంచి
పరీక్ష కేంద్రాలు: 87

ఇదీ పరిస్థితి..

- జిల్లాలోని అనేక పరీక్ష కేంద్రాల వద్ద ఇంకా రసాయనాలు పూర్తిస్థాయిలో సమకూరలేదు. కొన్నిచోట్ల పాత రసాయనాలనే అందుబాటులో ఉంచారు.
- కొన్ని కేంద్రాల్లో పాడైపోయిన పరికరాలు దర్శనమిస్తున్నాయి. వీటికే మరమ్మతులు చేసి వినియోగించాలన్న యోచనలో ఉన్నారు.
- ఫీజుల సొమ్ము నుంచి పరికరాల కొనుగోలుకు అనుమతి ఇవ్వలేదని కొన్ని కళాశాలలవర్గాలు చెబుతున్నాయి. అందువల్లనే సొంత నిధులు వెచ్చించాల్సి వస్తోందని అక్కడి అధ్యాపకులంటున్నారు.

ప్రయోగ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని, అవసరమైన రసాయనాలు, పరికరాలను అందుబాటులో ఉంచాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలొచ్చాయి. ఆయాచోట్ల సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే చాలాచోట్ల ఆ దిశగా అడుగులు పడడం లేదు. ఫీజుల సొమ్ము నుంచి ఖర్చు పెట్టేందుకు వెసులుబాటు కల్పించినా.. కొనుగోళ్లపై దృష్టి పెట్టడం లేదు.

★ **గుంటూరు ఆర్ఐవో సునీతతో 'ఈనాడు' మాట్లాడగా..** ఇంటర్ ప్రయోగ పరీక్షలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రసాయనాలు, పరికరాల కొనుగోలు విషయమై ఇప్పటికే క్షేత్రస్థాయికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని వివరించారు.

ఇక అంతా ఆన్‌లైన్!

- దుర్గగుడిలో అన్ని సేవలకూ డిజిటల్ చెల్లింపులే
- తాజాగా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిన ఆలయం

ఈనాడు, అమరావతి

విజయవాడ దుర్గగుడిలో ఇక నుంచి దర్శన టిక్కెట్లు సహా అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే పూర్తిగా అందుబాటులో ఉండబోతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. దేవస్థానంలో నగదు రహిత డిజిటల్ చెల్లింపులను పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. దర్శనాలు, ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు, వసతి, ప్రసాదాలు, కేశఖండన, అన్ని విరాళాలు.. ఇకనుంచి డిజిటల్ చెల్లింపులే జరగబోతున్నాయి. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆలయ ఈవో శీనానాయక్ బుధవారం విజ్ఞప్తి చేశారు.

చేతివాటం ఉండదిక... దేవస్థానంలో టిక్కెట్ల విక్రయాల్లో జరిగే అక్రమాలకు ఇక అడ్డుకట్ట పడబోతోంది. ఇప్పటివరకూ భౌతికంగానే అత్యధిక టిక్కెట్లను ఇస్తున్నారు. ఈ విధానానికి పూర్తిగా స్వస్తి పలకబోతున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు వారికి నచ్చిన విధానంలో నగదు రహిత చెల్లింపులు జరిపేందుకు వీలుగా.. అన్ని డిజిటల్ పేమెంట్ ఆప్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు.

- ముందుగానే టిక్కెట్లను బుక్ చేసుకునేందుకు.. www.kanakadurgamma.org, www.aptemples.ap.gov.in వెబ్‌సైట్లు,
- కనకదుర్గమ్మ ఆలయ మొబైల్ యాప్
- మనమిత్ర వాట్సాప్ సేవ: 95523 00009ను వినియోగించుకోవచ్చు

ప్రత్యేకంగా లక్ష్యాలు నిర్దేశించారు..

రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలు అన్నింటికీ ప్రత్యేకంగా లక్ష్యాలను నిర్దేశించి మరీ డిజిటల్ చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ప్రతి రోజు ఏ ఆలయంలో ఎక్కువ ఆన్‌లైన్ చెల్లింపులు జరిగాయనే ర్యాంకులను ఇస్తున్నారు. తాజాగా బుధవారం 15 ప్రధాన ఆలయాలకు ఇచ్చిన ర్యాంకుల్లో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం మొదటి స్థానంలో ఉండగా, దుర్గగుడి 947 ఆన్‌లైన్ టిక్కెట్లను విక్రయించి.. రెండో స్థానంలో నిలిచింది. భక్తులు అత్యంత తేలికగా రెండు వెబ్‌సైట్లు, యాప్, వాట్సాప్ నంబరు ద్వారా టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని ఈవో శీనానాయక్ సూచించారు.

తలసరి ఆదాయం రూ.2,69,825

సేవలరంగంలో సై
జిల్లాలో మెరుగైన వృద్ధిరేటు

ఈనాడు - అమరావతి

జిల్లాలో సేవల రంగం విస్తరిస్తోంది. . ప్రజలకు ఉపాధితోపాటు ఆదాయాలు పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం.. జిల్లాలో రాజధాని అమరావతి నిర్మాణ పనులు.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన జిన్నింగ్, స్పిన్నింగ్, రైస్ మిల్లులు, శీతల గోదాముల పరంగానూ సేవల రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

దీనివల్ల స్థిరమైన ఆదాయం లభిస్తుండడంతో వ్యక్తుల తలసరి ఆదాయం కూడా పెరుగుతోంది. జిల్లాలో పెద్దఎత్తున విద్యాసంస్థలు, ఆసుపత్రులు, విశ్వవిద్యాలయాలు ఉండడంతో వాటికి అనుబంధంగా అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయి. మిర్చియార్డు కేంద్రంగా ఏటా రూ.10 వేల కోట్ల లావాదేవీలు జరుగుతుండడంతో పనులు ఎక్కువగా దొరుకుతున్నాయి. దీంతో రాష్ట్రంలో తలసరి ఆదాయంలో గుంటూరు జిల్లా మూడో స్థానంలో కొనసాగుతోంది. సేవల రంగంలో ఏడో స్థానంలో ఉంది. జిల్లాల కలెక్టర్ల సదస్సు సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆయా రంగాలవారీగా నివేదికలు రూపొందించింది.

స్థూల అదనపు విలువ జోడింపు (జీవీఏ)లో...

విభాగం	జీవీఏ (రూ.కోట్లలో)	ర్యాంకు
వ్యవసాయం	10,481	20
పరిశ్రమలు	16,615	4
సేవల రంగం	36,120	3

సంవత్సరాల వారీగా వృద్ధిరేటు అంచనాలు ఇలా..

విభాగం	2025-26	2026-27	2027-28	2028-29
వ్యవసాయం(కోట్లలో)	12,667	13,721	15,037	16,479
పరిశ్రమలు(కోట్లలో)	22,132	25,779	30,111	34,953
సేవలరంగం(కోట్లలో)	48,486	56,641	65,278	75,381
జీడీవీఏ	83,285	96,141	1,10,426	1,26,813
వృద్ధిరేటు (శాతం)	15.16	15.44	14.86	14.84

జిల్లా గణాంకాలిలా....

స్థూల ఉత్పత్తి: రూ.68,334 కోట్లు
రాష్ట్రంలో ర్యాంకు: 7
తలసరి ఆదాయం: రూ.2,69,825
రాష్ట్రంలో ర్యాంకు: 3

తనువు విరిగినా.. తరువు చిగురించె

ఆకులన్నీ రాలిన చోటే కొత్త చిగురు కనిపిస్తుందన్నట్టు.. భారీ చింత చెట్లు మళ్లీ చిగుళ్లు తొడిగాయి. రాజధాని నిర్మాణ పనుల్లో భాగంగా మంగళగిరి నుంచి నిడమర్రు వెళ్లే మార్గంలో రైలుగేటు దాటాక సుమారు వంద భారీ చింత చెట్లను తొలగించిన అధికారులు అనంతవరం వద్ద సంరక్షించారు. వాటి మానుల చుట్టూ ఎరువుతో కూడిన మట్టి కట్టి జీవం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతం వాటిని లారీల్లో తీసుకొచ్చి నిడమర్రు రోడ్డును ఆనుకుని రీప్లాంటేషన్ చేస్తున్నారు.

- ఈనాడు, అమరావతి

బ్రహ్మానందపురంలో వన్యప్రాణి జీవ వైవిధ్య పరిశోధనా కేంద్రం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని బ్రహ్మానందపురంలో ఉన్న అటవీ శాఖకు చెందిన కొండ క్వారీ గుంతల సుందరీకరణకు సంకల్పించారు. ఇందుకు ఆ శాఖ ప్రణాళికలను రూపొందిస్తోంది. ఇక్కడ సుమారు 8 హెక్టార్లలో గత ప్రభుత్వ హయాంలో గ్రావెల్ క్వారీని నిర్వహించారు. ఆ లీజు పూర్తికావడంతో ఇప్పుడు ఆయా గుంతలను సుందర నీటి సరస్సులుగా తయారు చేయాలని ప్రతిపాదించారు. దీంతోపాటు వన్యప్రాణి జీవ వైవిధ్య పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనితోపాటు లక్ష మొక్కలు పెంచేందుకు నర్సరీ ఏర్పాటునకు సంకల్పించారు. 16వ నంబర్ జాతీయ రహదారికి అతి సమీపంలో ఉన్న కొండ కావడంతో సందర్శకులు వచ్చేందుకు వీలుగా ఉంటుంది. ఆయా పనులను పర్యవేక్షించేందుకు రెండెకరాల్లో అటవీశాఖ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఇదే కొండపై నుంచి రాజధానికి వెళ్లేందుకు ఈ-13 రహదారి నిర్మాణం చేపడుతున్నారు.

బ్రహ్మానందపురం కొండ ప్రాంత క్వారీ

యువ సంకల్పం.. నవ్యపథం

నేటి నుంచి రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: భవిష్యత్తుకు యువతే పునాది అనే దానికి ప్రతీకగా రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు కేఎల్‌యూ ప్రాంగణం సిద్ధమైంది. ఈ నెల 18, 19, 20 మూడు రోజులపాటు తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏపీ యువజన సర్వీసుల శాఖ నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు విద్యార్థులే నాయకత్వం వహిస్తున్నారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు వంద మంది మూడు కమిటీలుగా ఏర్పడ్డారు. వీరంతా ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దే పనులు చేపట్టారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి యువత తరలిరానున్నారు. ఏపీ నుంచి వెళ్లి వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారందరినీ ఇందులో భాగస్వాములను చేసేందుకు ఆన్‌లైన్ వేదిక రూపొందిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి లోకేశ్, పలువురు మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని నిర్వాహకులు ప్రకటనలో పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమాలతోపాటు ప్రముఖులను అనుసంధానం చేసేందుకు నెట్‌వర్క్ తయారు చేస్తున్న విద్యార్థులు

ఇవీ కార్యక్రమాలు... జానపద నృత్యాలు, గీతాలు, కథా రచన, చిత్రకళ, కవితలు తదితర పోటీలతోపాటు అతిథులు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, విద్యార్థుల స్ఫూర్తిదాయక ప్రసంగాలు, గ్లోబల్ దయాస్పోరా తదితర కార్యక్రమాలు ఉంటాయి. 'ఆంధ్రా యువ సంకల్ప్ 2కే25' పేరుతో క్రీడలు, శారీరక ఆరోగ్యం, జీవన శైలి, సాంకేతిక ఆవిష్కరణలు, కృత్రిమ మేధ, గ్రీన్ ఎనర్జీ, స్వర్ణాంధ్ర.. వికసిత్‌భారత్-2047 తదితర అంశాలపై ప్రత్యేక సదస్సులు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. వీటితోపాటు మరిన్ని సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కలిసికట్టుగా విజయవంతం చేస్తాం...

'వివిధ కళాశాలల విద్యార్థులంతా కలిసి సొంతంగా డెకరేషన్, సోషల్ మీడియా ప్రచారం, ఎన్ఆర్ఐలు వర్చువల్‌గా పాల్గొనేందుకు నెట్‌వర్క్ తదితర ఏర్పాట్లు చేస్తున్నాం. కలిసికట్టుగా కార్యక్రమం విజయవంతం చేస్తాం' అని నిర్వాహక కమిటీ ప్రతినిధి వైష్ణవి తెలిపారు.

కాకినాడకు గుంటూరు ధాన్యం

మిల్లింగ్ చేసేందుకు తరలింపు

న్యూస్‌టుడే, గోరంట్ల, కొల్లిపర, తెనాలి టౌన్

జిల్లాలో ధాన్యం కొనుగోలు కొనసాగుతోంది. ఇప్పటికే 30 వేల మెట్రిక్ టన్నుల వరకు రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసేందుకు జిల్లాలో మిల్లుల సామర్థ్యం సరిపోక పోవడంతో కాకినాడకు పంపేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం తెనాలి నుంచి వ్యాగన్లలో కాకినాడ జిల్లాకు 2,700 మెట్రిక్ టన్నులను తరలించారు. జిల్లాలో సీఎంఆర్ కింద 20 మిల్లుల్లో సామర్థ్యం చాలక, కాకినాడకు పంపి మిల్లింగ్ చేయించి ఎండీఎం విధానంలో పాఠశాలలకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

వ్యాగన్‌లోకి ధాన్యం లోడింగ్

గ్రేడ్: ఏ-రకం (క్వింటా): రూ.2389
కామన్ (క్వింటా) : రూ.2369
కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన క్లస్టర్లు : 46
జిల్లాలో ఆర్ఎస్కేలు : 177

జిల్లా అవసరాలకు సమకూర్చుకున్నాక... పండించిన పంటను కనీస మద్దతు ధరకు రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆ దిశగా క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. సీఎంఆర్, ఎండీఎంకు సరిపడా ధాన్యం సమకూర్చుకున్న అనంతరం అదనంగా ఉన్న దాన్ని ఇతర జిల్లాలకు తరలిస్తారు. కాకినాడ మిల్లులకు తరలించి... అక్కడి నుంచి సీఎంఆర్ ద్వారా సేకరించి ఎండీఎం పథకానికి సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు విక్రయించేందుకు రైతులు ముందుకు రావడంతో ఇప్పటికే నిర్దేశించుకున్న లక్ష్యంలో సగానికిపైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరింది.

పరిశోధనలకు మంగళగిరి ఎయిమ్స్ ప్రాధాన్యం

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈవో ప్రొఫెసర్ అహంతెం శాంతాసింగ్

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, మంగళగిరి గ్రామీణం: పరిశోధనలకు మంగళగిరి ఎయిమ్స్ ప్రాధాన్యం ఇస్తోందని, తద్వారా ప్రజాప్రయోజనాలకు పాటుపడుతోందని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈవో ప్రొఫెసర్ అహంతెం శాంతాసింగ్ అన్నారు. వైద్యవిద్య, పరిశోధన, రోగి సంరక్షణ.. ఇలా మూడు స్తంభాల ఆధారంగా సేవలందిస్తున్నట్లు వివరించారు. ఎయిమ్స్ మంగళగిరిలోని ఆడిటోరియంలో బుధవారం నాలుగో వార్షిక పరిశోధన దినోత్సవం 'అనుసంధాన్ దివస్-2025' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. దీనికి వైద్య రంగంలోని పలువురు నిపుణులతో పాటు, ఎయిమ్స్ వైద్యులు హాజరయ్యారు. అహంతెం శాంతాసింగ్ మాట్లాడుతూ 2019లో సేవలు ప్రారంభమైనప్పటి నుంచి రోజుకు సగటున 3,500 మంది ఓపీడీకి వస్తున్నారని, తాజాగా మొత్తం 3 మిలియన్ల మార్కును అధిగమించడం సంతోషంగా ఉందన్నారు. పరిశోధనా కార్యశాలకు వందకుపైగా పరిశోధన పత్రాలు రాగా.. అత్యుత్తమమైన వాటికి అవార్డులు అందజేశామన్నారు. పరిశోధన డీన్ ప్రొఫెసర్ డాక్టర్ జాయ్ ఎ.ఘోషల్, ఎథిక్స్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కోరుకొండ బాబ్జీ మాట్లాడుతూ.. నెలవారీగా 80కి పైగా పరిశోధనల ప్రతిపాదనలను ఇన్‌స్టిట్యూట్ ఎథిక్స్ కమిటీకి సమర్పిస్తున్నట్లు చెప్పారు. రక్తహీనత, సికిల్‌సెల్ తదితర వ్యాధులు ప్రజారోగ్యంపై చూపే దుష్ప్రభావాలు, సవాళ్లపై దృష్టి సారించినట్లు వివరించారు. ఏపీ ఎంసీ అబ్జర్వర్ డాక్టర్ గోపాలన్, సోమనాథ్ బసు, మోనికా బహల్, అరుణ్‌భట్, డీహెచ్ఆర్, ఐసీఎంఆర్, బీఐఆర్ఏసీ, వాద్వానీ ఫౌండేషన్ ప్రతినిధులు, సీడీఎస్‌సీఓ సహా నియంత్రణ అధికారులు, సీనియర్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న అహంతెం శాంతాసింగ్. పక్కన మోనికా బహల్, బాబ్జీ, ఎ.ఘోషల్

జల వనరులకు జవసత్వాలు

చెరువులు, ఆనకట్టల అభివృద్ధికి రూ.69 కోట్లతో ప్రతిపాదనలు

ఈనాడు - అమరావతి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో చిన్ననీటి పారుదల శాఖ పరిధిలోని చెరువులు, ఆనకట్టల అభివృద్ధికి జలవనరులశాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ (ఆర్ఆర్ఆర్) పథకం కింద ప్రతిపాదనలు పంపింది. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం చొప్పున నిధులు సమకూరుస్తాయి.

కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నుంచి అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో జల వనరుల నిర్వహణను పట్టించుకోకపోవడంతో చెరువులు, వాగులపై ఆనకట్టలు దారుణంగా తయారయ్యాయి. చెరువుల కింద ఆయకట్టుకు సాగునీరందని దుస్థితి. ఇటీవల భారీ వర్షాలకు కొన్ని చెరువులకు గండ్లు పడ్డాయి. వీటిని తాత్కాలికంగా పూడ్చినా.. శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇవి పూర్తయితే వేలాది ఎకరాలకు నీరందుతుంది.

బలహీనంగా కట్ట

	పనులు	రూ.కోట్లలో
గుంటూరు	19	8.02
పల్నాడు	92	61.83

కేంద్రానికి.. చెరువులు, ఆనకట్టల అభివృద్ధికి అంచనాలు వేసి కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లాస్థాయి కమిటీలో చర్చించి ఆమోదం తెలిపారు. ఈ ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయిలో సాంకేతిక సలహా కమిటీ, రాష్ట్రస్థాయి శాంక్షన్ కమిటీ ఆమోదం తెలిపి.. కేంద్ర జలసంఘానికి పంపించాయి. అక్కడ కూడా ఆమోదం లభించడంతో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు దస్త్రం వెళ్లింది. అక్కడి కూడా ఓకే అయ్యాక రాష్ట్రప్రభుత్వం పరిపాలన అనుమతులి వ్వాల్సి ఉంటుంది.

ప్రయోజనాలిలా... చెరువుల వద్ద ఆక్రమణలు తొలగించి కట్టలు బలోపేతం చేసి నీటి నిల్వ సామర్థ్యం పెంచుతారు. ★ చెరువులకు సమీపంలోని కాలువలు, రిజర్వాయర్ల నుంచి నీటిని మళ్లించే కాలువలు కూడా నిర్మిస్తారు. ★ చెరువుల్లో చేపల పెంపకం, పర్యాటకం వంటివి అందుబాటులోకి వస్తాయి. ★ ఆనకట్టల మరమ్మతుల వల్ల నీటిని నిల్వ చేసి మళ్లింపు చానళ్ల ద్వారా పొలాలకు సాగునీరందిస్తారు.

(c) eenadu

రాజధాని పింఛన్ల కోసం 1300 అర్జీలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: రాజధాని గ్రామాలు ఉండవల్లి, పెనుమాకలో సీఆర్డీఏ నిర్వహించిన గ్రామ సభల్లో భూమిలేని వ్యవసాయ కూలీలు 1300 మంది పింఛన్ కోసం దరఖాస్తులు అందజేశారు. అదే విధంగా 2015 నుంచి 2025 వరకు సీఆర్డీఏ పింఛన్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి.. అర్హులందరూ దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆయా అర్జీలను సీఆర్డీఏ అధికారులు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

సహృదయులు, మాకు అత్యంత ఆప్తులు, ఎంతోమందికి జీవనోపాధి కల్పిస్తూ, వారి జీవితాలలో వెలుగులు నింపుతున్న మన ప్రియతమ ఆర్.ఆర్. సంస్థల అధినేత

శ్రీ నాగండ్ల రాంబాబు గారికి

ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

మీరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...

ఆఫీస్ స్టాఫ్ మరియు మార్కెటింగ్ సిబ్బంది

RR Resorts & Developers

LOTUS INFRA

GUNTUR ❖ NARASARAOPET ❖ CHILAKALURIPETA

డిమాండ్లు పరిష్కరించాలని ధర్నా

కార్యక్రమంలో జనరల్ ఇన్సూరెన్స్ పింఛనుదారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: కుటుంబ పింఛను 30 శాతం పెంచడంతో పాటు వేతన సవరణ బకాయిలు వెంటనే చెల్లించాలని జనరల్ ఇన్సూరెన్స్ పింఛనుదారుల అసోసియేషన్ తెనాలి యూనిట్ నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ పింఛనుదారుల దినోత్సవం సందర్భంగా.. కేంద్ర ప్రభుత్వం తమ చిరకాల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని ఓరియంటల్ ఇన్సూరెన్స్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వారి సమస్యలపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన వినతి పత్రాన్ని ఇన్సూరెన్స్ కార్యాలయ మేనేజరుకు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి పింఛనుదారుల అసోసియేషన్ తెనాలి శాఖ అధ్యక్షుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జి.కృష్ణయ్య, కేడీవీ సుబ్బారావు, జి.శంకరరావు, జేఏవీ సత్యనారాయణ, పి.కృష్ణప్రసాద్, బి.రవికుమార్, జి.శంకరరావు, వి.సుజాత, డి.ప్రసాదరావు పాల్గొన్నారు.

తెలుగు భాష.. సంస్కృతుల పరిరక్షణే నాట్స్ ధ్యేయం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్(నాట్స్) తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోందని ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని అన్నారు. బుధవారం రాత్రి నాట్స్ ఆధ్వర్యంలో గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జానపద కళా ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఉత్సవ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ప్రశాంత్ పిన్నమనేని మాట్లాడుతూ

మాట్లాడుతున్న ప్రశాంత్ పిన్నమనేని, వేదికపై కేఎస్ లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి తదితరులు

తెలుగునాట కనుమరుగవుతున్న జానపద కళలు ఎన్నో ఉన్నాయని, వాటన్నింటినీ భావితరాల కోసం పరిరక్షిస్తూ ప్రదర్శనలిస్తున్న కళాకారులను ఆదుకోవాలన్నారు. నాట్స్ ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి మాట్లాడుతూ ఇంతకుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి తమ సంస్థ కళాకారులకు చేయూతనిచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రజా గాయకుడు పీవీ రమణ నేతృత్వంలో జానపద సంక్రాంతి సంబరాలు పేరుతో కళాకారుల నృత్యరూపక ప్రదర్శన జరిగింది. శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయగోదావరి, కోనసీమ, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన కళాకారులతోపాటు మలినేని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినుల కోలాటం ప్రదర్శనలు ఆకర్షించాయి. ఇదే వేదికపై ఉత్తమ ఉపాధ్యాయులు, కవులు, కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో వేమూరి శ్రీనివాసరావు, ఎ.ఆంజనేయులు, డాక్టర్ ఈవీ నారాయణ, జన చైతన్యవేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, కాకుమాను నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత హిందూ కళాశాల కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుంచి విజ్ఞానమందిరం వరకు కళాకారుల ప్రదర్శన జరిగింది.

తప్పెటగుళ్లు ప్రదర్శన

విద్యార్థినుల కోలాటం

కేఎల్‌యూ పూర్వ విద్యార్థుల రజతోత్సవం 20న

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 20వ తేదీ పూర్వ విద్యార్థుల రజతోత్సవం నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పార్థసారధివర్మ తెలిపారు. ఈ మేరకు రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కావ్యతో కలిసి బుధవారం ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. 1996-2000 సంవత్సరాలలో విద్యను అభ్యసించినవారు ఈ వేడుకల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

ప్రచార ప్రతులను ఆవిష్కరిస్తున్న కేఎల్ వర్సిటీ వీసీ డాక్టర్ పార్థసారధివర్మ, ప్రతినిధులు

21న జాతీయ యువజనోత్సవం

పెదకాకాని, న్యూస్‌టుడే : మండలంలోని నంబూరులో ఈ నెల 21న 'వివా వీవీఐటీయూ 2కే25-26' జాతీయ స్థాయి యువజనోత్సవం ప్రారంభించనున్నట్లు వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం గుంటూరులోని కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్లను విద్యార్థులతో కలిసి వారు ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని ప్రోత్సహించడంతో పాటు వారిలోని అపరిమిత సామర్థ్యాలు, అంతర్గత శక్తిని గ్రహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక విభాగాల్లో 93 అంశాలపై పోటీలు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఇందులో పాల్గొనే విద్యార్థుల కోసం గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, అడ్మిషన్స్ డైరెక్టర్ సి.ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విద్యాసాగర్, మహదేవ్, మల్లికార్జునరెడ్డి, ఉదయ్ కుమార్ తదితరులు

సీసీఐ డీజీఎం బాధ్యతల స్వీకరణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే : కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా నియమితులైన నీరజ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఆయన ముంబయి నుంచి గుంటూరు సీసీఐ కార్యాలయానికి వచ్చారు. ముంబయిలోని భారత పత్తి సంస్థ సీఎండీ ప్రధాన కార్యాలయం విత్తన విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న నీరజ్‌కుమార్‌ను గుంటూరు సీసీఐ బ్రాంచి డీజీఎంగా నియమించారు. సీసీఐ జనరల్ మేజేజర్‌గా రాజేంద్రప్రషా విధుల్లో ఉన్నారు.

'పది' విద్యార్థులకు ప్రత్యేక అభ్యసన సామగ్రి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేక అభ్యసన సామగ్రిని సిద్ధం చేయాలని డీఈవో షేక్ సలీం బాషా జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులకు సూచించారు. బుధవారం డీఈవో కార్యాలయంలో ఫోరం సభ్యులతో సమావేశం నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ స్లిప్ టెస్టులు ద్వారా విద్యార్థుల స్థాయిని నిరంతరం మదింపు చేసి వారు వెనకబడిన అంశాల్లో ప్రత్యేక తర్ఫీదును ఇచ్చే విధంగా ఉపాధ్యాయులను సమాయత్తం చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచే విద్యార్థులకు అదనంగా అభ్యసన సామగ్రిని అందజేసి వారు ప్రతి సబ్జెక్టులో వంద శాతం మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలోనూ శ్రద్ధ పెట్టాలన్నారు. డీసీఈబీ కార్యదర్శి ఎ.తిరుమలేష్, ఎంఈవో ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సాగుకు సరిపడా యూరియా

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సాగుకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సహకార సొసైటీలు, ఆర్ఎస్‌కేలు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్, హోల్‌సేల్, కంపెనీ గోదాముల్లో ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు యూరియాకు ఎటువంటి కొరత లేదని వివరించారు. నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను కూడా రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామని, ఇవి సంప్రదాయ ఎరువులకు నూరుశాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు సమయంలో ఎమ్మార్పీ చూసుకుని కొనుగోలు చేసి, తగిన రసీదు పొందాలన్నారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే ఎక్కువకు అమ్మినా వారిపై ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం

తుళ్లూరు, న్యూస్‌టుడే: విద్య, సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు. బుధవారం ఉదయం విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఆయన వీసీ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రీసెర్చ్) ప్రొఫెసర్ డి.నారాయణరావులతో సమావేశమయ్యారు. భారత సుస్థిర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రానున్న ఫిబ్రవరి నెలలో వర్సిటీ వేదికగా వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాధన పేరుతో జాతీయ స్థాయి సదస్సు నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ విద్యాసంస్థలు, శాస్త్ర సాంకేతిక నిపుణులు హాజరవుతారన్నారు. ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లను ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. గడిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులను సమీక్షిస్తూ అవసరమైన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చామని చెప్పారు. ముఖ్యమంత్రితో చర్చించి సదస్సు తేదీని ఖరారు చేస్తామన్నారు. అనంతరం ఆయన్ను వర్సిటీ ప్రతినిధులు సత్కరించారు. సమావేశంలో సీఎఫ్‌వో సుమ, డీన్ రంజిత్, డైరెక్టర్లు పంకజ్, అనూప్ సింగ్, ప్రొ. సునీత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లంకా దినకర్‌ను సత్కరిస్తున్న ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రతినిధులు

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	54,461
అమ్మకాలు:	52,190
నిల్వలు:	13,820

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,000
నంబర్ 5	11,500-15,400
273	11,500-14,300
341	10,500-16,500
సూపర్10	12,000-16,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-16,000
బాడిగ	10,500-16,400
దేవనూరు డీలక్స్	11,000-17,200
ఆర్మూర్	10,000-12,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-17,000
నంబర్ 5	11,000-15,300
341	11,000-16,800
4884	11,500-14,300
సూపర్10	12,000-16,700

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	10,000-16,300
దేవనూరు డీలక్స్	10,500-15,800
తాలు	5,200-7,600

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

వేలం ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి కోర్టు, సీనియర్ డివిజన్ మంగళగిరి, గుంటూరు (జిల్లా)

E.P.No. 1/2023 in O.S. No. 79/2022

Between
Bezawada Vasudeva Naidu .... D.H.R
VS
Kakarla Anil Kumar - J.D.R

To, **Kakarla Anil Kumar,** S/o. Bangaru Naidu, D.No. 40-12-3/5, Flat No. 401, 4th Floor, Thara Towers, Sri Nara Chandrababu Naidu Colony, Near Benz Circle, Vijayawada. NTR District.

పై నంబరు దావాలో D.H.R.కు J.D.R. ఇవ్వవలసిన డిక్రీ బాకీ క్రింద J.D.R. తాలూకు ఇస్తేహరు (షెడ్యూలు) దాఖలా ఆస్తిని పై కోర్టు వేలము 05-01-2026 తేదీన 10.30 ని॥ల నుంచి జరుపబడును. సదరు ఆస్తిని వేలము పాటలో కొనుగోలు చేయుటకు ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చునని యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్, మంగళగిరి మండలము, మంగళగిరి మునిసిపల్ ఏరియా, మంగళగిరి రెవిన్యూ విలేజి, An Extent of AC. 0.50 సెంట్లు ఖాళీ సైట్, as per (EC), సర్వే నంబరు : 5/1 మరియు as per (I-B), సర్వే నంబరు: 5/1 A1లో గల ఆస్తికి **హద్దులు: తూర్పు:** చింతక్రింద వీరరామువులు గారి భూమి హద్దు, **దక్షిణం:** దుంపా చంద్రయ్య గారి భూమి హద్దు, **పడమర:** పెనుమల్లి కోటేశ్వరరావు గారి భూమి హద్దు, **ఉత్తరం:** పుట్టా రమాదేవి గారి మిగిలిన భూమి హద్దు.

D.H.R. విలువ రూ. 27,50,000/-
Amin విలువ రూ. 80,00,000/-
వేలము తేదీ: 05-01-2026

MALLADI NAGA PHANINDRA
Advocate
D.No.1-9, Atmakuru,
Mangalagiri-522 503.
మంగళగిరి 18-12-2025 **Ph.No. 77990 55155**

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

NAGARAM PALEM

2BHK 1104 sft, west face flat no 104, Mullapudi enclave, Kannavarithota main road, Gnt. 9966092425, 9494534988.

HOUSE FOR SALE

GENERAL

కొల్లిపర గ్రామం, ఆలపాటి కల్యాణ మండపం దగ్గరలో 225 చ.గ.లు స్థలంలో ఇల్లు SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వుధర: 17.5 లక్షలు. 9603061724.

LAND FOR SALE

GENERAL

లీజుకు ఇవ్వబడును

తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలోని ఐస్ ఫ్యాక్టరీ వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వెనుక గల పొలం లీజుకు ఇవ్వబడును.

✆ 9502889673

EENADU Classifieds

PLOT FOR SALE

GENERAL

SALE:270 Sqyds openplot on the rear side (12'wideaccess) of 1st House, Mainroad, 14th lane, AT Agraharam, Guntur. 8142438370.

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజ ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

LEASE/ RENT

GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233.

JOBS

WANTED lady teachers for 3rd to 5th classes: EVS & English & PET for high school. Katuri Public School, Lalpuram, Guntur. Con: 94901 14496, 94908 48753.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరబందీ లేకుండా ఉన్న మగవారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు 12000/- రూ||లు, సంవత్సరమునకు బోనస్: 40000/- రూ||లు, మరియు భోజనం వసతి కల్పించబడును. సంప్ర: 9010299252.

అజయ్ టెక్స్‌టైల్స్, కొత్తపేట గుంటూరు. పనిచేయుటకు హెల్పర్స్ (యువకులు) కావలెను. అః 10th/ ఇంటర్ పా/ ఫె. జీతం: 10K-11k. 85558 93938.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SENIOR CONSTRUCTION SITE IN-CHARGES గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: CIVIL Diploma మరియు CIVIL Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 4/19 బ్రాడీపేట, గుంటూరు నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్యభర్తలుగా ఉన్న వారు కావలెను. వెంటనే సంప్ర. ✆: 08632233291.

తెనాలి దగ్గర, దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్, క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 80961 61777.

అమరావతి ఇండస్ట్రియల్ స్పేర్స్ పేరేచర్ల ఆఫీస్ నందు పని చేయుటకు సేల్స్ & మార్కెటింగ్ లేదా కార్ డ్రైవింగ్ అనుభవం గల ఉద్యోగి కావలెను. 98123 34678.

ప్రముఖ కంపెనీలలో సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్. 10-15 వేలు, 8గం|| డ్యూటీ, SSC పాస్, 20-50 సం||. ✆ 85209 77729, 85209 77759.

WANTED

అవని రియల్ ఎస్టేట్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు స్టాఫ్ కావలెను.
1) మార్కెటింగ్ బ్రాంచ్ ఇంచార్జ్
2) సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్
3) సేల్స్ ఆఫీసర్స్ (శాలరీ + కమీషన్), సీనియర్స్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును.
అడ్రస్: అరండల్‌పేట, 13/2, గుంటూరు
ఇంటర్వ్యూ: ఉదయం 10 గం నుండి సాయంత్రం 5 గం॥ వరకు
సంప్ర: 98493 96765

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

చదువు చాటున డ్రగ్స్ వ్యాపారం

- నిషేధిత అల్ఫ్రాజోలం మాదకద్రవ్యాల తయారీ
- ముగ్గురిని అరెస్టు చేసిన నార్కోటిక్ బృందం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: చదువుకునేందుకు గదిని అద్దెకు తీసుకున్నట్లు నమ్మించారు. నిషేధిత మాదకద్రవ్యాల తయారీ కేంద్రంగా మార్చి, గుట్టుచప్పుడు కాకుండా మూడు నెలలు నడిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నార్కోటిక్ బృందం గుట్టును రట్టు చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుంది.

సుమారు 10వేల కిలోల సరకు తరలింపు : నందికొట్కూరుకు చెందిన మాధవ్, శ్రీనివాసులు, సురేష్‌లతోపాటు గుంటూరుకు చెందిన నవీన్‌కుమార్ నందికొట్కూరులోని మద్దూరు సుబ్బారెడ్డినగర్ శ్రీచైతన్య పాఠశాలకు ఎదురుగా ఉన్న మొదటి అంతస్తులోని ఇంటిని అద్దెకు తీసుకున్నారు. చదువుకుంటున్నట్లు నమ్మించి, నిషేధిత మత్తు మందును తయారు చేశారు. కావాల్సిన రసాయనాలు, పౌడరు వంటి పదార్థాలను నకిలీ చిరునామాతో ఆన్‌లైన్ ద్వారా తెప్పించుకొని ఆల్ఫ్రాజోలం మత్తు పదార్థాన్ని తయారు చేసి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సరఫరా చేసేవారు. వీరు తయారు చేసిన మత్తు పదార్థం(పౌడరు) కిలో రూ.3లక్షల ఉంటుందని పోలీసులు అంచనా. మూడు నెలలుగా సుమారు 10వేల కిలోల సరకు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం. తెలంగాణలోని గద్వాలలో విక్రయాలు సాగుతున్నాయన్న సమాచారంతో నార్కోటిక్ బృందం దాడి చేసి విక్రేతను పట్టుకుంది. సదరు నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు దాడి చేసి గుట్టు రట్టు చేసింది. మాధవ్, నవీన్‌కుమార్‌తోపాటు మరో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. వీరు తయారు చేసే మందు ఎక్కువగా కల్లు దుకాణాలకు సరఫరా చేసి రూ.లక్షల సొమ్ము వెనకేసుకున్నట్లు తెలిసింది. ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తుండటంతో ఇలాంటి అక్రమార్కులు చెలరేగిపోతున్నారన్న విమర్శలున్నాయి.

వ్యాధులపై అవగాహన అవసరం

పట్నంబజారు, న్యూస్‌టుడే: వ్యాధుల పట్ల వైద్యులు అవగాహన పెంపొందించుకోవాలని ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రఘునందన్ అన్నారు. నగరంపాలెంలోని ఐఎంఏ భవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కొత్తగా వచ్చిన మెలియాయిడోసిస్, స్క్రబ్ టైఫస్ వ్యాధుల్ని నియంత్రించటంలో వైద్యులు విశేష కృషి చేశారన్నారు. కొత్తగా వస్తున్న వ్యాధుల పట్ల భయపడాల్సిన అవసరం లేదని, వ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. వ్యాధుల నివారణకు గుంటూరులో అనుభవం ఉన్న వైద్యులు ఉన్నారన్నారు. డాక్టర్ కళ్యాణచక్రవర్తి మాట్లాడుతూ వ్యాధులు వచ్చిన సందర్భాల్లో వైద్యులు ఐడీఎస్‌పీకి సమాచారం ఇవ్వాలన్నారు. తద్వారా ఆయా వ్యాధుల్ని నియంత్రించవచ్చన్నారు. ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి.నందకిషోర్ మాట్లాడుతూ ఇటీవల తురకపాలెంలో వ్యాపించిన వ్యాధుల్ని కట్టడి చేయటంలో వైద్యులు ఎంతో శ్రమించారన్నారు. కొత్తగా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, వాటికి నివారణ చర్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. అనంతరం కొత్తగా వచ్చే వ్యాధుల కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు చర్చించారు. సమావేశంలో ఏపీ ఎన్‌సీడీసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రవీణ్, డాక్టర్ సేవా కుమార్, డాక్టర్ బాబూరావు, డాక్టర్ తారక్‌నాథ్, డాక్టర్ వీరేన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రఘునందన్

సమస్యలను డీడీవోల ద్వారా పరిష్కరించుకోవాలి

గుంటూరు విద్య: జోన్-3లోని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బంది ఏవైనా వ్యక్తిగత, సర్వీసు నిబంధనలకు సంబంధించి ఫిర్యాదులు ఉంటే ముందుగా డీడీవోల ద్వారా పరిష్కరించుకోవాలని పాఠశాల విద్య ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

APSRTC
SHORT TENDER NOTICE పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for **1.** Improvements to toilets in garage at Bus Depot Narsipatnam, Anakapalli District. **2.** Raising of flooring of DM's office, rest room, cargo section, Controller room & STI office in Bus Station at Ponnuru, Guntur District. **3.** Providing CC Pavement to Drive way yard from security room to all structures of Garage in Bus Depot at Udayagiri, SPSR Nellore District. **4.** Providing Cement Concrete Pavement to the drive way from Garage to Washing Platform in Bus Depot at Rayachoti, Annamayya District. **5.** Construction of RCC Drain and Slab Culvert infront of new Bus Station at Proddaturu, YSR Kadapa District. **6.** Relaying of damaged CC Pavement to the balance drive way and yard in Bus Station at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "**www.apsrtc.ap.gov.in**". For Online participation please visit "**https://tender.apeprocurement.gov.in**". **NOTE:** Bid Document download Start Date & Time: **22.12.2025, 4.00 PM,** Bid Submission Closing Date & Time : **29.12.2025, 4.00 PM.** Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 21/CCE/APSRTC/2025-26, Dt.15.12.2025 **Chief Civil Engineer, APSRTC, Vijayawada**

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
రెవిన్యూ సెక్షన్-తిరుపతి
టెండరు సహిత వేలం ప్రకటన

Roc.No:REV-5 TTD-47022(32)/47/2024-REV SEC తేది: 12-12-2025

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, తితిదే, వెంకటాయపాలెం, అమరావతి, విజయవాడ నందు గల తితిదే షాపు నెం.03 ప్రథమంగా ఒక (01) సంవత్సరకాల వ్యవధికిగాను మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తితిదే వారి సంతృప్తి మరియు అభీష్టం మేరకు తదుపరి రెండు (02) సంవత్సరాల పొడిగింపు ప్రాతిపదికన లైసెన్సింగ్ అవుట్ కొరకు తేదీ 24-12-2025 నాడు టెండర్లు ఆహ్వానించడమైనది. తదుపరి వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 0877-2264246. వివరాల కొరకు లాగాన్ అవ్వవలసిన వెబ్‌సైట్: http://www.tirumala.org.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:326), Dt: 17-12-2025 కార్యనిర్వహణాధికారి

శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము,
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా. సెల్. నెం. 9491000863

బహిరంగవేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి 2026 మహాశివరాత్రి మరియు 2026 - 2027 ఆర్థిక సంవత్సరమునకు వివిధ ఐటములకు హక్కులు పొందుటకుగాను బహిరంగవేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ది.02-01-2026 శుక్రవారము ఉదయం గం॥ 10.00 లకు కొండపైన దేవస్థానం కార్యాలయము వద్ద డిపార్టుమెంటు అధికారుల సమక్షమున బహిరంగవేలం, టెండర్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిర్వహించబడును.

ఇతర వివరములకు వెబ్‌సైట్‌లో **www.apeprocurement.gov.in** లాగిన్ అవ్వండి. మరిన్ని వివరములకు మరియు షరతులకు దేవస్థానము కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

కోటప్పకొండ క్షేత్రము వ్యవస్థాపక ధర్మకర్త సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి
ది: 17-12-2025

ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతలపై అవగాహన అవసరం

హాజరైన ఆర్పీలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని పలువురు అధికారులు ఆర్పీలకు సూచించారు. ఐటీసీ, పిరమల్ స్వచ్ఛ సొసైటీ, మెప్మా సంయుక్తంగా బుధవారం పట్టణంలోని మహిళా సాధికారత భవన్‌లో ఆర్పీలకు అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంకు మేనేజరు మహేష్, డీఆర్పీ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి

• తెనాలి • పొన్నూరు

హుండీ ఆదాయం రూ.4.57 లక్షలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: స్థానిక గంగానమ్మపేట రామేశ్వరస్వామి ఆలయంలోని హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఈవో వి.వి.రమణకుమారి బుధవారం తెలిపారు. మూడు నెలలకు గాను రూ.4.57 లక్షల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, భారత్ స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1400
అత్యల్పం: 1000
సగటు:1200

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో సిమెంటు రహదారి నిర్మించ లేదు. - పి.రమేశ్ బాబు, స్థానికుడు.

✔ నిధులు రాగానే రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. - షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు

? పొన్నూరు పరిధిలోని 14వ వార్డులో రెండు రోజులు నుంచి చెత్తను తొలగించలేదు. - ఎస్.అబ్రహం, 14వ వార్డు

✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి

★ 'మేమున్నాం...మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పొన్నూరు పరిధి నిడుబ్రోలు ప్రధాన రహదారిలోని మురుగు కాలువలో పేరుకున్న వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులతో తీయించారు.

★ 28వ వార్డులో పాడైపోయిన వీధి దీపానికి మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

సేవా స్ఫూర్తి.. ఆధ్యాత్మిక దీప్తి!

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలిలోని పలు మహిళా బృందాలు ఆధ్యాత్మిక, సేవా తత్పరత, స్నేహ భావనలను పంచుతున్నాయి. వివిధ పండగలు, వేడుకలు, వివిధ సందర్భాలను అనుసరించి ముందుగా నిర్ణయించుకున్న మేరకు ఆలయాలు, నివాస గృహాల్లో ఆరాధనలు చేస్తూ భావితరాలకు ఆధ్యాత్మిక వారసత్వం అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో పుణ్యక్షేత్రాల సందర్శన, సేవా కార్యక్రమాల నిర్వహణతో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

20 సంవత్సరాలుగా..

శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం 20 వసంతాలు పూర్తిచేసుకుంది. 18 మందితో మొదలైన ప్రస్తుతం 46 మందితో కొనసాగుతోంది. నిత్యం ఆంజనేయస్వామి ఆలయంలో పారాయణం, ప్రతి పౌర్ణమికి భక్తులకు అన్నదానం చేస్తున్నారు. తిరిదే దాస సాహిత్య ప్రాజెక్టు కార్యక్రమాల్లోనూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సౌజన్య మూర్తి అనురాధ పర్యవేక్షణలోని బృందంలో పద్మావతి, శారద, లక్ష్మీసునీత, విజయలక్ష్మి, గృహలక్ష్మి, శీలారాణి, లక్ష్మీప్రసన్నరాణి తదితరులు ఉన్నారు.

ప్రతి నెలా ఓ పుణ్యక్షేత్ర సందర్శన

హనుమాన్ చాలీసా పారాయణ బృందం 2015లో 11 మందితో మొదలై.. ప్రస్తుతం 40 మందితో కొనసాగుతోంది. రోజూ ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్ విధానంలో సిద్ధమంగళ స్తోత్రం చదవడంతో పాటు 15 రోజులకోసారి ఒక్కో సభ్యురాలి ఇంటి వద్ద చాలీసా పారాయణం చేస్తున్నారు. ప్రతి నెలా ఒక పుణ్యక్షేత్ర సందర్శన చేస్తున్నారు. మట్టితో శివలింగాలు చేసి తాళ్లాయపాలెం శైవక్షేత్రంలో అందజేశారు. మదుపల్లి పూర్ణకుమారి పర్యవేక్షణ బృందంలో రాజేశ్వరి, లక్ష్మీపద్మావతి, అరుణకుమారి, కవిత, ప్రభారాణి, వరలక్ష్మి, లక్ష్మీకుమారి, జ్యోతి తదితరులు ఉన్నారు.

పేదలు, దివ్యాంగులకు సాయం

శ్రీలలిత సేవా సమితి 2017లో ఏర్పాటు చేశారు. 25 మంది సభ్యులు ఉన్నారు. ప్రతి నెలా పౌర్ణమి నాడు ఒక్కో సభ్యురాలి ఇంట అమ్మవారికి పూజలు, పారాయణం నిర్వహిస్తున్నారు. అయోధ్యలో బాలరాముని ప్రతిష్ఠ సందర్భంగా నగర సంకీర్తన నిర్వహించారు. వృద్ధులు, పేదలు, దివ్యాంగులకు అన్న, వస్త్ర, నిత్యావసరాలు అందించడం, రైతులను నూతన వస్త్రాలతో గౌరవించడం, గోమాతకు సీమంతం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మడుపల్లి పద్మజ పర్యవేక్షణలోని బృందంలో లక్ష్మి, రాధారాణి, రేణుక, ప్రసన్న, సునీత, సుష్మ, నళిని, హరికుమారి, పద్మ, అపర్ణ, జ్యోతి, భారతి, కళ్యాణి ఉన్నారు.

పోలియో చుక్కలు వేయించండి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రావణబాబు

పొన్నూరు, న్యూస్‌టుడే: అయిదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంలో బాధ్యత తీసుకోవాలని డీఎంవో ఎ.శ్రావణబాబు పేర్కొన్నారు. బుధవారం పొన్నూరు పురపాలక సంఘ కార్యాలయంలో మన్నవ, పాండ్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు అర్బన్ పరిధిలోని ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, సిబ్బందికి పోలియో చుక్కలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 21న జరిగే పోలియో చుక్కల కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇంటింటా సర్వే చేసి చుక్కలు చిన్నారులకు వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఛైర్మన్ వాసిరెడ్డి సుధా స్వరూప్

పొన్నూరు, న్యూస్‌టుడే : సాక్షి భావనారాయణ స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం కల్పిస్తామని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ వాసిరెడ్డి సుధా స్వరూప్ పేర్కొన్నారు. బుధవారం సాక్షి భావనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన పాలక మండలి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. శివాలయ శిఖరం దెబ్బతిందని, పునఃప్రతిష్ఠ చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈవో కామేశ్వరమ్మ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నమూనాలు

విద్యార్థులు రూపొందించిన నమూనాలు తిలకిస్తున్న అధికారులు, రైతులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో బుధవారం తెనాలి మండలం కొలకలూరులో ఏర్పాటు చేసిన రైతు సదస్సును.. విస్తరణ సంచాలకుడు డాక్టర్ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. రైతులు సాగు ఖర్చు తగ్గించుకుని, ఆదాయం పెంచుకునే విధానాన్ని వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. పలువురు శాస్త్రవేత్తలు, వివిధ వ్యవసాయ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, రైతుల నడుమ చర్చాగోష్ఠి జరిగింది.

గోడపత్రిక ఆవిష్కరణ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సంఘ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే టై అండ్ డై కార్యక్రమ గోడపత్రికను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 29 నుంచి జనవరి 4 వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సీఎస్ఆర్ విభాగాధిపతి డాక్టర్ బబిత మాట్లాడుతూ మహిళల కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉచితంగా శిక్షణ ఇస్తామని, ఆసక్తి ఉన్న వారు 9848286477ను సంప్రదించాలని కోరారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి ఆచార్య దివ్యతేజోమూర్తి, ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణ పాల్గొన్నారు.

ఏబీవీపీ ఏఎన్‌యూ అధ్యక్షుడిగా హేమంత్‌రామ్

ఏఎన్‌యూ నూతన ఏబీవీపీ కమిటీ సభ్యులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడిగా పడమట హేమంత్‌రామ్‌ను ఎన్నుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన నూతన కమిటీని బుధవారం నియమించారు. ఏఎన్‌యూ ఇన్‌ఛార్జిగా పడాల వంశీ, కార్యదర్శిగా ధూళిపూడి విమల్‌మధు నియమితులయ్యారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ గోపి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు వేదశ్రీ, విశ్వవిద్యాలయాల కన్వీనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పింఛనర్ల దినోత్సవం

ఎన్జీవో సంఘ నూతన కమిటీ ప్రతినిధులకు సత్కారం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జాతీయ పింఛనర్ల దినోత్సవాన్ని తెనాలి పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. దినోత్సవ ప్రాధాన్యతను మాచిరాజు రామకృష్ణమూర్తి, సూర్యప్రకాశరావు వివరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కార కార్యాచరణపై చర్చించారు. ఎన్జీవో సంఘ నూతన కమిటీ నాయకులు భిక్షాలు, సాయికృష్ణ, అనిల్‌కుమార్ తదితరులతో పాటు సీనియర్ పింఛనర్లను సత్కరించారు. గరికపాటి సుబ్బారావు, గంటయ్య, చింపయ్య, సోమయ్యశాస్త్రి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: పింఛన్ వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేసి, పింఛన్‌దారులను 8వ వేతన సంఘం పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర పింఛన్ దారులు డిమాండ్ చేశారు. అఖిల భారత పింఛనుదారుల సంఘం సంయుక్త ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర సంఘ జాయింట్ కార్యదర్శి తిరుమలరావు, కోటేశ్వరరావు, సుందరరామయ్య, జిల్లా అధ్యక్షుడు శంకరరావు, ప్రధాన కార్యదర్శి కొల్లిపర బాబూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పింఛన్‌దారులను ఘనంగా సత్కరించారు.

ప్రమాదకరం.. రాకపోకలకు ఆటంకం

పొన్నూరు, న్యూస్‌టుడే

రైల్వే వంతెనపై పగుళ్లు

పొన్నూరు- రేపల్లె ప్రధాన మార్గంలో నిడుబ్రోలు రైల్వే వంతెనను సుమారు 43 ఏళ్ల కిందట నిర్మించారు. దీని గోడలు ప్రస్తుతం అక్కడక్కడ పగుళ్లిచ్చి ప్రమాదకరంగా మారాయి. వంతెన అడుగు భాగంలో స్లాబు కూడా అక్కడక్కడ పెచ్చులూడిపోతోంది. చువ్వలు సైతం బయటకొస్తున్నాయి. వంతెన గోడలపై చెట్టుకొమ్మలు పెరిగాయి.

❖ నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన కాలిబాట వంతెన అడుగు భాగం ప్రమాదకరంగా ఉంది. ప్రజలు రాకపోకలు సాగించడానికి రోడ్డుకు ఇరువైపులా దీన్ని ఏర్పాటు చేశారు. దీని మధ్యలో అక్కడక్కడ కుంగిపోయింది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి దీనికి మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. ❖ దీనిపై రోడ్లు భవనాల శాఖ సహాయ ఇంజినీర్ గోగినేని శ్రీనివాసరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఇలా స్పందించారు. వంతెనకు మరమ్మతులు నిర్వహించడానికి ప్రతిపాదనలు తయారు చేసి అధికారులకు పంపుతామని చెప్పారు.

గురుకులాలకు శాశ్వత బోధకులు

తెనాలి బాలుర గురుకులంలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం గతంలో విద్యార్థులు ఉన్న చోటే చదువుకునేందుకు వీలుగా గిరిజన సంక్షేమ వసతి గృహాలను గురుకులాలుగా మార్చుచేసింది. ఎంఈడీ, బీఈడీ, పీజీ, డిగ్రీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి, పొరుగు సేవల విధానంలో ఉపాధ్యాయులుగా నియమించింది. ఉన్నత తరగతుల పిల్లలకు బోధించేందుకు పీజీ చదివిన వారిని నియమిస్తామని పేర్కొంది. ఆ తరవాత వచ్చిన వైకాపా ప్రభుత్వం దీని గురించి పట్టించుకోలేదు. దీంతో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ప్రత్యామ్నాయం చూసుకోవడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ప్రభావం పది ఫలితాలపై పడి ఉత్తీర్ణతా శాతం తగ్గింది. సమస్యను గుర్తించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం శాశ్వత ఉపాధ్యాయుల నియామకం చేపట్టింది.

❖ తెదేపా ప్రభుత్వం 2016లో గిరిజ సంక్షేమ గురుకులాలను ఏర్పాటు చేసింది. అడవి తక్కెళ్లపాడులో బాలుర, తెనాలి ఆర్ఆర్‌పేటలో బాలికల, నాజర్‌పేటలో బాలుర గురుకులం నడుస్తోంది. వీటిలో 200 మంది పైనే విద్యార్థులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డీఎస్సీ విజేతలను గురుకులానికి ఏడుగురు చొప్పున సబ్జెక్టు టీచర్లను నియమించింది. ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయడంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 21 మంది ట్రైన్డ్ గ్యాడ్యుయేట్ టీచర్లను నియమించారు. వీరిని గత అక్టోబరులో నియమించినట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మురళీ తెలిపారు.

అర్థమయ్యేలా బోధిస్తున్నారు

గతేడాది తొమ్మిదో తరగతిలో ఉపాధ్యాయుడు లేక గణితం బోధించిన వారు లేరు. ఈ ఏడాది కొత్తగా అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించారు. ఆంగ్ల మాధ్యమంలో అర్థమయ్యేలా బోధిస్తున్నారు.

-అద్దూరి మణికంఠ, పదోతరగతి విద్యార్థి

నిధులు కేటాయించారు.. పనులు మరిచారు

వైకాపా హయాంలో పొన్నూరు పట్టణ పరిధి 19వ వార్డు ఎస్టీ కాలనీలో వంతెన నిర్మాణ పనులకు రూ.3 లక్షలు కేటాయించామని అధికారులు ప్రకటించారు. కానీ ఆయా పనులు చేపట్టలేదు. దీంతో ప్రజలు రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిధులు కేటాయించారే తప్ప వంతెన నిర్మాణ పనులు చేపట్టకుండా మాటలతోనే మభ్యపెట్టారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి ఆ పనులు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

ఓవరాల్ ఛాంపియన్ ఏఎన్‌యూ వ్యాయామ కళాశాల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల్లోని విద్యార్థులకు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో విశ్వవిద్యాలయం వ్యాయామ కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఖాజీపాలెం కేవీఆర్, ఎంకేఆర్ కళాశాలలో ఈ నెల 10 నుంచి 12 వరకు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ఏఎన్‌యూ పురుషుల జట్టు బంగారం- 6, వెండి- 4, కాంస్యం- 8 పతకాలతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకుంది. మహిళల విభాగంలోనూ బంగారం- 8, వెండి- 6, కాంస్యం- 2 పతకాలు సాధించి ఓవరాల్ ట్రోఫీని సాధించింది. ఈ సందర్భంగా ఏఎన్‌యూ వ్యాయామ కళాశాల క్రీడాకారులను ప్రిన్సిపల్ ఆచార్య పాల్ కుమార్ బుధవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జట్టు మేనేజర్ ప్రసన్న కుమార్, కోచ్ వినోద్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన సుభాని అనే వ్యక్తి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.50 వేల చెక్కును లబ్ధిదారు కుటుంబ సభ్యులకు తెదేపా తెనాలి కార్యాలయంలో బుధవారం అందజేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖుద్దూస్, విజయ్, దుర్గ, జిలాని, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వాలి

తెనాలి టౌన్: కూటమి ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ గుంటూరు పార్లమెంట్ కమిటీ సమన్వయకర్త షేక్ ఖలీల్ కోరారు. తెనాలిలో బుధవారం ఆయన మాట్లాడుతూ దుల్హన్ పథకాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని, నిలిచిన షాదీఖానాల నిర్మాణాలను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

సేవలను వెలుగులోకి తేవడం అభినందనీయం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: మన్యం వీరుడు అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లాఖాన్, షేక్ మదీనాల సేవలను రచయిత నజీర్ అహ్మద్ పుస్తక రూపంలో వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని తెదేపా కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి, ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుద్దూస్ పేర్కొన్నారు. బుధవారం వహాబ్‌చౌక్ పఠన మందిరంలో నిర్వహించిన ఫజులుల్లాఖాన్, మదీన సేవల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇస్మాయిల్ బేగ్, జాకీర్ హుస్సేన్, జహీర్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణ శ్లాబు ధ్వంసం

తెనాలి(కొత్తపేట): పట్టణ పరిధి ముత్తింశెట్టిపాలెం ఆంధ్రరత్న రోడ్డులో ప్లాను లేకుండా వేస్తున్న నాలుగో అంతస్తు శ్లాబును కమిషనర్ ఆదేశాల మేరకు ధ్వంసం చేసినట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వాణి బుధవారం తెలిపారు. ప్లాను లేకుండా నిర్మించి నష్టపోవద్దని ఆమె సూచించారు.

రచయిత నాగేశ్వరరావుకు వాజ్‌పేయీ పురస్కారం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయీ దార్శనిక జీవితం అనే అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహించిన కవితల పోటీల్లో.. తన కవిత ఉత్తమమైందిగా ఎంపికవడంతో వాజ్‌పేయీ జాతీయ సాహిత్య పురస్కారం-2025 లభించినట్లు తెనాలికి చెందిన రచయిత ఆళ్ల నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా అఖిల భారత సాహిత్య పరిషత్తు మంచిర్యాల జిల్లా శాఖ వారు ఈ నెల 12న కవితల పోటీ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, తెనాలి.
ఇ.పి.నెంబరు 29/2024 ఇన్ ఓ.ఎస్. నెం. 571/2022
బిట్వీన్ : అద్దంకి పిచ్చిరాజు ...డిక్రీ హోల్డర్
మరియు
షేక్ కాలేషవలి అలియాస్ కాలేష ...జడ్జిమెంట్ డెటార్

పై నంబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. స్వాధీనములో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పైకోర్టు వారిచే ది.19-01-2026వ తేదీన ఉదయం గం.10.30 ని॥ లకు లగాయతు వేలం వేయబడును. కావలసినవారు శ్రీ కోర్టు వారు ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, తెనాలి రి॥డి॥ అంగలకుదురు గ్రామ పంచాయితీ, అంగలకుదురు గ్రామ డి.నెం. 230/1 - య.06-66 సెంట్లు ప్రక్క డోర్ నెం. 1-98కు హద్దులు:- తూర్పు:- షేక్ సాంబయ్య గారి ఆస్తి 46 లింకులు, దక్షిణం:- షేక్ మస్తాన్‌బి గారి ఆస్తి 37 లింకులు, పడమర:- 9 అ॥లు వెడల్పు గల జాయింట్ నడవదారి 47 3/4 లింకులు, ఉత్తరం:- షేక్ హుస్సేన్ గారి ఆస్తి - 37 లింకులు. యీ నాలుగు హద్దుల మధ్య గల 84 చ॥గ॥ల ఖాళీ స్థలము పైన ఉదహరించిన హద్దులలో షుమారు 84 చ॥గ॥ల స్థలము మరియు ప్రస్తుతము సదరు స్థలములో నిర్మించబడిన 1వ అంతస్తు గల స్థిరాస్తి.

డి.హెచ్.ఆర్.విలువ :రూ.15,00,000/-
అమీనా విలువ :రూ.25,00,000/-
వేలం తేది :19-01-2026
ఫర్దర్ హియరింగ్ :27-01-2026

నోట్: ఇ.సి. దాఖలా ప్రకారము ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్, రామలింగేశ్వరపేట, తెనాలి వారికి తనఖా కలిగియున్నది కాని ఇ.ఏ.నెం. 651/2024 ది.31-10-2025వ తేదీన డిస్మిస్ కాబడి వున్నది.

సి.వి. సుబ్బారావు, సి.రాధాకృష్ణ
డి.హెచ్.ఆర్ తరుపున న్యాయవాదులు
డోర్ నెం. 1-29-12, యల్.యన్.స్వామి వీధి
నాజరుపేట, తెనాలి. సెల్ నెం.7989631373.

కార్మికులకు పీపీఈ కిట్లు అందజేత

పంపిణీ చేస్తున్న డాక్టర్ ఏసుబాబు

తెనాలి (కొత్తపేట): అన్ని రకాల జాగ్రత్తలతో ప్రమాదకర ప్రదేశాల్లో పనిచేయాలని ఎంహెచ్‌వో డాక్టర్ మొవ్వా ఏసుబాబు సూచించారు. పురపాలక సంఘం కార్యాలయంలో వేస్ట్ పిక్కర్లు, సెప్టిక్ ట్యాంకు శుభ్రపరిచే కార్మికులకు బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాద బీమా ప్రయోజనాలను తెలుసుకోవాలన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వారు కార్మికులకు సరఫరా చేసిన పీపీఈ కిట్లను అందజేశారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

దుమ్ముగూడెం: తూరుబాకకు చెందిన మహిళ మృతి చెందిన ఘటనపై సీఐ టి.వెంకటప్పయ్య బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... శిరీష(24)కు గుంటూరు జిల్లా తెనాలి మండలం కొలకలూరుకు చెందిన ఉన్నం మధుబాబుతో 2021 సంవత్సరంలో వివాహం అయింది. కొంతకాలం తర్వాత మధుబాబుకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని తెలియడంతో భార్యాభర్తల మధ్య వివాదాలు జరుగుతుండేవి. ఈనెల 9న శిరీష తూరుబాకలో ఉన్న తన తల్లి మేడి శాంతికి ఫోన్ చేసి తనకు వాంతులు అవుతున్నాయని, అనారోగ్యానికి గురయ్యానని చెప్పింది. వీరికి పరిచయస్థులైన ఓ వ్యక్తి ఈమెను అక్కణ్నుంచి దుమ్ముగూడెం మండలం తూరుబాక తీసుకువచ్చారు. మళ్లీ 14న శిరీషకు వాంతులు కావడంతో భద్రాచలంలోని ఓ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఈనెల 16న మృతి చెందింది. ఈమె మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ భర్త మధుబాబుతో పాటు అత్తామామలపై తల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేశారు. తహసీల్దార్ అశోక్‌కుమార్ శవ పంచనామా చేశారు.

అదనపు ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

ఈశ్వర్

చేబ్రోలు, న్యూస్‌టుడే : చేబ్రోలు మండలం అదనపు ఎస్సైగా వి.ఈశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చేబ్రోలులోనే శిక్షణ ఎస్సైగా పని చేశారు. ప్రస్తుతం ఇక్కడే పోస్టింగ్ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలు కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని, ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరిస్తానని చెప్పారు.

చిన్నారిని రోడ్డుపై వదిలివెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

పోలీసుల సంరక్షణలో ఉన్న చిన్నారి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సుమారు 18 నెలల వయసున్న చిన్నారిని బుధవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు తెనాలి పట్టణ చెంచుపేటలో రోడ్డు వెంబడి వదిలేసి వెళ్లిపోయారు. చిన్నారి ఏడుపును గమనించిన అక్కడి అల్పాహార బండి నిర్వాహకుడు చేరదీసి ఆహారం అందించారు. రాత్రి వరకు సంరక్షించారు. ఎవరైనా వస్తారేమోనని ఎదురు చూసి.. చివరకు రాత్రి 10 గంటల సమయంలో మూడో పట్టణ పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి సీఐ సాంబశివరావుకు అప్పగించారు. చిన్నారి ముఖంపై దోకుడు గాయాలు ఉన్నాయి. ఐసీడీఎస్ సిబ్బందికి అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సీఐ వివరించారు.

ద్విచక్ర వాహనం చోరీపై కేసు

పెదకాకాని, న్యూస్‌టుడే : స్కూటీ చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మిరాజ్ తెలిపారు. విజయవాడకు చెందిన మైలిపల్లి అశోక్ పావురాళ్లు, పిచ్చుకలు రాకుండా వల(నెట్టు) కట్టే పని చేస్తుంటారు. ఈ నేపథ్యంలో నంబూరు శివారులోని విజయ్ కుమార్ మెమోరియల్ గ్రౌండ్‌లోబుధవారం ఉదయం వల కట్టేందుకు స్కూటీపై వెళ్లారు. అక్కడ వాహనం నిలిపి పని ముగించుకొని వచ్చి చూసే సరికి కనిపించలేదని స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రెండు వేర్వేరు ప్రాంతాల నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని తెనాలి గ్రామీణ పోలీసులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. తెనాలి ఐతానగర్ ప్రాంతంలోని ఓ రేషన్ దుకాణం నుంచి అశోక్ అనే వ్యాపారి 100 బస్తాల బియ్యాన్ని (బస్తా 50 కేజీలు) లారీలోకి ఎక్కించి తరలిస్తున్న క్రమంలో కఠెవరం వద్ద పట్టుకున్నారు. ఈ ఘటనలో అశోక్ పారిపోగా.. లారీ డ్రైవర్, తెనాలి పట్టణ ఐతానగర్, నేలపాడు ప్రాంతాలకు చెందిన ఇద్దరు రేషన్ డీలర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన బియ్యంలో నేలపాడులోని ఓ రేషన్ దుకాణానికి సంబంధించినవి కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మరో ఘటనలో తెనాలి మండలం పెదరావూరులో 19 బస్తాలు(బస్తా 50 కేజీలు) బియ్యంతో కూడిన ట్రక్కును సీజ్ చేశారు. ఈ ఘటనలో సూత్రధారి కోటేశ్వరరావు, మరో ఇద్దరు కూలీలను అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు కూలీలు పారిపోయారు.

కమిషనర్‌కు కోర్టు ఉత్తర్వు ప్రతుల అందజేత

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ బిల్లులు సకాలంలో చెల్లించట్లేదని సంబంధిత గుత్తేదారు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. కోర్టు తీర్పు ప్రకారం.. మున్సిపల్ అధికారులు చెల్లించాల్సిన మొత్తం డిపాజిట్‌తో కలిపి రూ.2 కోట్లు కాగా, రూ.కోటి మాత్రమే చెల్లించారు. మిగిలిన మొత్తం చెల్లించట్లేదని మున్సిపల్ అధికారులపై గుత్తేదారు కోర్టు ధిక్కరణ కేసు వేశారు. అధికారులు ఇప్పటికే చెల్లించిన నగదు అతడి ఖాతాలో జమ కాకుంటే వచ్చే నెల మొదటి వారంలో కమిషనర్ జె.రామఅప్పలనాయుడు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరవ్వాల్సి ఉంటుందని పేర్కొన్న ఉత్తర్వుల ప్రతులను కమిషనర్‌కు గుత్తేదారు బుధవారం అందజేశారు. వాస్తవానికి వైకాపా హయాంలోనే రూ.2 కోట్లు చెల్లించే అవకాశం ఉన్నా.. అప్పటి కమిషనర్ అడిగినంత పర్సంటేజీ ఇవ్వలేదని రూ.కోటి చెల్లించి సరిపుచ్చారు. దీంతో గుత్తేదారు కోర్టుకెక్కారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

O.A. NO. 1049 / 2025

BETWEEN :
STATE BANK OF INDIA
SME GANNAVARAM BRANCH, KRISHNA DISTRICT,
REPTD BY ITS CHIEF MANAGER ... APPLICANT BANK

AND
1. M/S. A.R. ENTERPRISES, REPRESENTED BY ITS PROPRIETOR SRI SHAIK SUBHANI
2. SRI SHAIK SUBHANI ...DEFENDANTS

Address of Defendant:

1. M/s. A.R. ENTERPRISES, REPRESENTED BY ITS PROPRIETOR SRI SHAIK SUBHANI, GROUND FLOOR, SHOP NO.7, AVR MUNICIPAL MARKET, GROUND COMPLEX, TENALI, GUNTUR DISTRICT, ANDHRA PRADESH-522201. 2. SRI SHAIK SUBHANI, S/O. SHAIK MOULALI, C/O. SHAIK MOULALI SAHEB, D.NO.8-15-7, KORAPATI VARI STREET, NEAR KRISHNUDU BOMMA, BALAJI RAO PETA, KATEVARAM, GUNTUR DISTRICT, ANDHRA PRADESH-522 202.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, O.A./1049/2025 was listed before Honorable Presiding Officer/Registrar on 11-12-2025.

WHEREAS this Honorable Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act (OA) filed against you for recovery of debts of **Rs.80,28,421.00/-** application along with documents etc., annexed)

In accordance with Sub-Section (4) of Section 19 of the Act, you, the Defendants are directed as under:-

(i) To show cause with in thirty days of the service of summons as to why relief prayed for should not be granted:

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application:

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application pending and disposal of the application for attachment of properties:

(iv) You shall not transfer by way of sale, lease or otherwise except in the Ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the tribunal:

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **23-01-2026** at **10.30 AM.** failing the application shall be heard and decided in your absence. Given under my hand and the seal of this Tribunal on this date: 15-12-2025

Signature of the Officer
Authorised to issue summons

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఐపీఎల్‌కు దుగ్గిరాల కుర్రాడు

యర్రా పృథ్వీరాజ్

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఐపీఎల్ 2026 వేలంలో దుగ్గిరాలతో అనుబంధం ఉన్న యర్రా పృథ్వీరాజ్‌ను రూ.30 లక్షలకు గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం దక్కించుకోవడంపై స్థానికంగా హర్షం వ్యక్తమవుతుంది. మంచి బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆయన గ్రామానికి చెందిన జంపాల వెంకటేశ్వరరావు (వెంకయ్య) మనవడు. గతంలోనూ పృథ్వీరాజ్ కోల్‌కతా నైట్‌రైడర్స్, హైదరాబాద్ సన్‌రైజర్స్ తరఫున వేలంలో ఎంపికయ్యారు. ఆయన విద్యాభ్యాసం అంతా విశాఖపట్నంలో సాగింది. ప్రస్తుతం కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నారు.

గండాలయ స్వామి సన్నిధిలో ప్లాస్టిక్ నిషేధం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి పానకాల స్వామి కొండపై ప్లాస్టిక్‌ను నిషేధించినట్లు శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోగంటి సునీల్‌కుమార్ తెలిపారు. కొండ శిఖరంపై ఉన్న గండాలయ స్వామిని దర్శించుకునే భక్తులు గండదీపం వెలిగించేందుకు ప్లాస్టిక్ బాటిళ్లలో నూనె, నెయ్యి తీసుకొచ్చి ఖాళీ అయ్యాక వాటిని కొండపై వదలి వెళుతున్నారు. అటవీ ప్రాంతం కావడంతో పర్యావరణానికి ముప్పువాటిల్లుతుంది. ఇకపై గాజు సీసాల్లోనే నూనె తీసుకొచ్చి.. పూజ అయ్యాక వాటిని తిరిగి తీసుకుని వెళ్లాలని కోరారు. ఇందుకు సంబంధించి కొండపై బ్యానర్లు ఏర్పాటు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందించారు.. పరిష్కరించారు మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ✦ నవులూరు ఎన్టీఆర్ కాలనీ రోడ్డు మీదకు పిచ్చి చెట్లు చొచ్చుకువచ్చాయి. సమస్యను స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి క్రేన్ సాయంతో కొమ్మలు తొలగించారు

✦ నీరుకొండ గ్రామ వీరులచెరువులో గుర్రపుడెక్క విపరీతంగా పెరిగి దుర్వాసన వస్తోందని స్థానికులు తెలపగా.. పంచాయతీ కార్యదర్శి సత్యసాయి స్పందించి డ్రోన్ ద్వారా రసాయన మందు పిచికారీ చేయించారు.

✦ పెదవడ్లపూడి గ్రామ కొత్తపాలెం కనకదుర్గమ్మ గుడి సమీపంలో డ్రైనేజీ స్తంభించిందని ఈ నెల 16న 'సారూ.. సమస్యలు పట్టించుకోరూ..' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ కాలువలో పూడిక తీయించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: ✦ పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతోంది. సమస్యను స్థానికులు పొన్నెకల్లు పంచాయతీ కార్యదర్శి జానీ దృష్టికి తీసుకువెళ్లగా మరమ్మతులు చేయించారు

వామపక్షాల ఐక్య ఉద్యమం అవసరం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: వామపక్షాల ఐక్య ఉద్యమం అవసరమని విశ్రాంత ఆచార్యులు అబ్దుల్ నూర్‌బాషా పేర్కొన్నారు. మంగళగిరి శ్రామిక నగర్‌లో వామపక్ష నాయకుడు మాజీ కౌన్సిలర్ బగ్గారపు సుబ్బారావు మూడో వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకుడు రత్నాకరరావు అధ్యక్షత వహించారు. చేనేత కార్మికుల సంక్షేమానికి సుబ్బారావు పోరాటం మరువలేనిదన్నారు. నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుత్తికొండ ధనుంజయరావు, కంచర్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలు.. ఆవేదనలో రైతులు

మోరంపూడి (దుగ్గిరాల), న్యూస్‌టుడే

ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి ఎంతైనా దిగుబడి సాధించిన చాలా మంది రైతులు ఆనందంతో ఉంటే.. మోరంపూడిలో మాత్రం కర్షకులకు ఆవేదన తప్పడం లేదు. మురుగు పోయే దారి లేక పంటలు కుళ్లిపోయి చాలా వరకు నష్టం కలిగింది. దీంతో అన్నదాత ఆవేదన అంతా ఇంతా కాదు. సుమారు 50 ఎకరాల్లో పంట అరకొర దిగుబడిగానే ఉంది. తెనాలి-మంగళగిరి ప్రధాన రహదారి నుంచి మోరంపూడి రైల్వే గేటుకు వెళ్లే దారిలో ఈ పరిస్థితి కన్పిస్తోంది. గతంలో ఇక్కడ కాల్వలు ఉండేవి. వాటిని పూడ్చేశారు. మరో ప్రత్యామ్నాయంగా రైల్వే లైన్ల కింద ఉన్న తూముల ద్వారా నీరు వెళ్లేది. కొత్తగా మూడో లైను నిర్మాణం చేపట్టారు. దీంతో తుములు మూసుకుపోయాయి. నీరు పోవడం లేదు. ఇప్పుడు ఉన్న 50 ఎకరాల్లో కొన్ని చేలు పర్వా లేదనిపించే స్థితిలో ఉండగా మరి కొన్ని చేలల్లో సగటున ధాన్యం 5 బస్తాలు కూడా కాని పరిస్థితి ఏర్పడింది. కొందరు మొక్కజొన్న వేసేందుకు వరి కోయకుండానే నీళ్లు పెట్టేశారు. మెట్టలో వేసిన పసుపు పంటకు దుంపకుళ్లు వచ్చేస్తోంది. దుంపను పురుగు ఆశించింది. పసుపు పెట్టుబడి ఎక్కువగా ఉన్న ఖరీదైన పంట. ఇటువంటి అవస్థలు భవిష్యత్తులోనూ రాకుండా ఉండాలంటే రైల్వే లైను కింద ఉన్న తూముల్ని పునరుద్ధరించడం ఒకటే మార్గంగా ఉంది. అధికారులు స్పందించి రైల్వే శాఖ అనుమతితో తూములు వేస్తే వెతలు తీరతాయి.

వరిని అలానే ఉంచేసి మొక్కజొన్న వేసేందుకు నీరు పెట్టిన చేలు

దుంప కుళ్లుతో పసుపు పంట పాడైందని చూపుతున్న రైతు

తాడేపల్లికి ముగ్గురు ఎస్‌ఐల నియామకం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పోలీసు స్టేషన్‌కు ముగ్గురు ఎస్‌ఐలు నియమితులయ్యారు. పీఎస్‌ఐలుగా శిక్షణ తీసుకున్న సీహెచ్ అపర్ణ, వి.ప్రదీప్, సీహెచ్‌వీ సాయి కుమార్‌లకు ఇక్కడ పోస్టింగ్ ఇచ్చారు. బుధవారం వీరు సీఐ వీరేంద్రబాబును కలిసి పూల మొక్క అందజేశారు. ఇప్పటికే ఇక్కడ ఇద్దరు ప్రతాప్‌కుమార్, ఖాజావలి ఇద్దరు ఎస్‌ఐలుగా పనిచేస్తున్నారు.

సీఐ వీరేంద్రబాబుకు పూలమొక్క అందజేస్తున్న ఎస్‌ఐలు

మిర్చి రైతుల భగీరథ యత్నం

నీరందక అష్టకష్టాలు

పెదనందిపాడు: స్ప్రింక్లర్లతో పైరుకు నీరు అందిస్తున్న దృశ్యం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు నియోజకవర్గంలో మిర్చి సాగు చేస్తున్న రైతులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. మిర్చిపైరు బెట్టకు రావడంతో పంటను కాపాడుకునేందుకు రైతన్నలు భగీరథ యత్నాలు చేస్తున్నారు. రైతులు రూ.వేలు ఖర్చు భరించి స్ప్రింక్లర్లతో, ఆయిల్ ఇంజిన్లతో మిర్చిపైరుకు నీరు పెడుతున్నారు. కిలోమీటర్ల పొడవున పైపులు అమర్చి నీరు పెట్టేందుకు ఎకరాకు రూ.7 వేలు ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.30 వేల నుంచి 40 వేల వరకు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న మిర్చి పంటను సంరక్షించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. సమీపంలోని కుంటల నుంచి 1500 అడుగుల నుంచి 2 వేల అడుగుల వరకు ట్యూబులు అమర్చి ఆయిల్ ఇంజిన్లతో నీటిని అందిస్తున్నారు. కాకుమాను, మల్లాయిపాలెం, పీబీసీ కాలువల పరిధిలో దాదాపు 6,245 ఎకరాల్లో మిర్చిపైరు, 25 వేల ఎకరాల్లో మొక్కజొన్న పైరు వేశారు. కొత్తమల్లాయిపాలెం, పాత మల్లాయిపాలెం, పల్లపాడు, మేడవారిపాలెం, వంగిపురం, రావిపాడు, గోగులమూడి, అబ్బినేనిగుంటపాలెం, కొప్పర్రు, నాగులపాడు, పెదనందిపాడు ప్రాంతాలలో మిర్చి పైరుకు నీరు పెడుతున్నారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా మిర్చిపైరును కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పర్యావరణం, ప్రజలకు ఇబ్బందుల్లేకుండా తవ్వకాలు చేయాలి

గ్రామస్థుల అభిప్రాయాలు స్వీకరిస్తున్న డీఆర్వో ఖాజావలి, పర్యావరణ ఇంజినీర్ నజీనా బేగం

తుళ్లూరు, న్యూస్‌టుడే: వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా, స్థానికులకు ఇబ్బందులు రాకుండా అనంతవరం గ్రామంలో రోడ్డు మెటల్, కంకర లీజుదారులు కార్యకలాపాలు నిర్వహించాలని గ్రామస్థులు కోరారు. ఇక్కడి సర్వే నంబరు 221/పిలో ఉన్న కొండపై రోడ్డు మెటల్, గ్రావెల్ తవ్వి తీసుకోనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కుర్రా జోగేశ్వరరావు (విస్తీర్ణం 6.0 హెక్టార్లు), పుష్పా ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (విస్తీర్ణం 8.160 హెక్టార్లు)ల ప్రతిపాదనలకు సంబంధించి బుధవారం పర్యావరణ ప్రజా విచారణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డీఆర్వో ఎస్.ఎస్.కె ఖాజావలి, కాలుష్య నియంత్రణ మండలి, గుంటూరు జిల్లా పర్యావరణ ఇంజినీర్ ఎం.డి నజీనా బేగంలు హాజరై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతవరం, వడ్డమాను గ్రామాలకు చెందిన స్థానికులు హాజరై పలు సూచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆయా ప్రతిపాదనలకు కొన్ని సూచనలతో అంగీకారం తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్‌జీఓలు తమ అభిప్రాయాలను వెల్లడించి లేఖలు అందజేశారు.

గ్రామస్థులు ఏమన్నారంటే..

✦ రాయి, గ్రావెల్‌ను తవ్వి తీసే క్రమంలో దుమ్ము, ధూళి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీళ్లు చల్లించాలి. ✦ రాయిని వెలికి తీసేందుకు భారీ పేలుడు పదార్థాలు వాడకూడదు. ✦ స్థానికంగా ఇళ్లు నిర్మించుకొనే వారికి ఉచితంగా మట్టి ఇవ్వాలి. ✦ స్థానికులకు విద్య, వైద్యం, ఉద్యోగాలు, నైపుణ్య శిక్షణ, మొక్కలు పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టాలి.

బల్క్‌గేటుకు మరమ్మతులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ప్రకాశం బ్యారేజీ మరమ్మతులకు ఉపయోగించే బల్క్‌గేటుకు ఎట్టకేలకు జలవనరులశాఖ మరమ్మతులు చేపట్టింది. ఎంతోకాలంగా బ్యారేజీ ఎగువ భాగాన నీటి భాగంలో వదిలివేసిన దీన్ని బయటకు తీసి వాల్ రిపేర్లతోపాటు పెయింటింగ్ చేసే పని చేపట్టారు. మరమ్మతులు చేయడంలో భాగంగా గేటు తెరచిన సమయంలో ఎగువన నీరంతా దిగువకు వెళ్లకుండా దీన్ని అడ్డుగా పెడతారు. స్వల్పంగా మరమ్మతులకు గురైన 62వ గేటును బాగు చేసేందుకు దీన్ని అధికారులు సిద్ధం చేస్తున్నారు.

ఆకట్టుకున్న బాలానందం

తాడేపల్లి, మంగళగిరి: మంగళగిరి అరవింద ఉన్నత పాఠశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న 'బాలానందం' కార్యక్రమం బుధవారం ముగిసింది. చిన్నారులు వివిధ రంగుల దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విచిత్ర వేషధారణలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. నాటికలు, నృత్యాలతో పిల్లలు అబ్బురపరిచారు. ముఖ్య అతిథిగా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శకుంతల హాజరయ్యారు. డైరెక్టర్ ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

నల్లబర్లి పొగాకు సాగు చేయవద్దు

రైతులతో మాట్లాడుతున్న పద్మావతి

పెదనందిపాడు: నల్లబర్లి పొగాకు సాగుచేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి ఎం.పద్మావతి అన్నారు. బుధవారం ఆమె పెదనందిపాడు మండలం వరగాని సమీపంలో నల్లబర్లి పొగాకు నాటిన కొందరి రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం పొగాకు సాగును నిషేధిస్తూ 740 జీవోను జారీ చేసిందన్నారు. సాగు చేస్తున్న రైతుల పేర్లను జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం వారికి పంపుతామని వారు తీసుకునే చర్యలకు రైతులు బాధ్యులుకాక తప్పదని హెచ్చరించారు. మార్క్‌ఫెడ్ మేనేజర్ నరసింహారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు మోహనరావు, తహసీల్దార్ హేనాప్రియ, ఆర్ఐ అబీద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

కారు అడ్డుపెట్టి తీయమన్నందుకు దౌర్జన్యం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసం ఉండే మార్గంలో ఈ నెల 16వ తేదీ రాత్రి తమ కారుకి ఓ వ్యక్తి కారును అడ్డుగాపెట్టి తీయమని హారన్ మోగించినందుకు దౌర్జన్యం చేశారని సీతానగరానికి చెందిన ఎ.వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వీరేంద్రబాబు బుధవారం తెలిపారు. కారులో ఉన్న వ్యక్తి మద్యం తాగి ఉన్నందున అసభ్యంగా మాట్లాడుతూ చేతితో దాడి చేయడం వల్ల తనకు రక్తగాయమైందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. కాగా, జనసేన పార్టీ తాడేపల్లి అధ్యక్షుడు అంబటి తిరుపతిరావు, జొన్నా రాజేష్, తెదేపా, భాజపా నాయకులు బుధవారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తి వైకాపాకు చెందిన వాడేనని, నిందితుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాటి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాలలో ఈ4యు కంపెనీ బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 26 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనురాధ తెలిపారు. ఛైర్మన్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, సీఈవో మేఘన, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

కేఎల్‌యూ విద్యార్థుల రక్తదానం

రక్తదాతకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న వర్సిటీ ప్రతినిధులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో యూత్ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించింది. రోడ్డు ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, క్యాన్సర్ వంటి వ్యాధులు సోకితే అత్యవసరంగా రక్తం కావాల్సి ఉంటుంది. అలాంటి వారికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ శాంతిశ్రీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, **Vempati Lakshmi Samrajam** (Old Name), W/o. **Vempati Amara Nageswararao,** residing at 3-82A, Telukutla, Palnadu, 522 415, A.P. I have Changed my name **Vempati Lakshmi Samrajyam** (New Name), W/o. **Vempati Amara Nageswararao.** Here after my name is known as **Vempati Lakshmi Samrajyam** (New Name), W/o. **Vempati Amara Nageswararao.**

పేరు మార్పు
పడవల మహేష్ S/o పడవల బ్రహ్మం, డి.నెం. 11-873, రత్నాల చెరువు, శ్రామికనగర్, మంగళగిరి టౌన్, గుంటూరుజిల్లా-522 503, ఏపి వాస్తవ్యుడైన నేను, నా పేరును భవిష్యత్‌లోని అన్ని అవసరాలకు గాను పడవల మహేష్‌బాబు (పాతపేరు) నుండి పడవల మహేష్ (కొత్తపేరు) గా మార్చుకోవడమైనది. కావున గమనించగలరు.

సగం రోడ్డుతో సరిపెట్టారు..!

రాకపోకలకు అడ్డుగా ఉన్న కంకర గుట్ట

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: పేదల కాలనీల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు లేక అల్లాడుతున్నారు. అడవితక్కెళ్లపాడు పరిధిలోని రాయపాటి శ్రీనివాస్ నగర్ ప్రధాన రహదారి అసంపూర్తిగా వదిలేయటంతో అటుగా రాకపోకలు సాగించే వందల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ రోడ్డును ఏడాది క్రితం సీసీ రోడ్డుగా మార్చేందుకు గుత్తేదారుడు పనులు చేపట్టాడు. రాయపాటి శ్రీనివాస్ నగర్‌తో పాటు టిడ్కో ఇళ్లకు వెళ్లే వారు ఈ మార్గాన్ని వినియోగిస్తుంటారు. కొంతమేర సిమెంట్ రోడ్డు నిర్మించిన గుత్తేదారుడు మిగతా సగం పూర్తి చేయకుండా వదిలేశారు. అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు కంకర తేలి గుంతలు పడటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. కొన్ని చోట్ల కంకరగుట్టలు రోడ్డుపైనే వదిలేశారు. సిమెంట్ రోడ్డు నిర్మించిన చోట మధ్యలో డివైడర్ కట్టేందుకు ఖాళీ వదిలారు. నెలలు గడిచినప్పటికీ డివైడర్ నిర్మాణం చేయలేదు. దీంతో రాత్రివేళ అటుగా వచ్చే వాహనచోదకులు గుంతలో పడి ఆసుపత్రి పాలవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పనులు పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

వినూత్న ఆలోచనలే ఆవిష్కరణలకు నాంది

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి, వేదికపై అతిథులు

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: డిజిటల్ యుగంలో వినూత్న ఆలోచనలే ఆవిష్కరణలకు నాంది పలుకుతాయని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. వట్టిచెరుకూరు మండలం వింజనంపాడులోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి ఐడీఈ బూట్ క్యాంపుపై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను బుధవారం ఆయన ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులలో వినూత్న రీతిలో బోధన చేయాలని, యువతలోని నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాలని సూచించారు. దీనికి ఈ తరహా శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. తొలుత ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి శేఖర్, డైరెక్టర్ హరిబాబు, ప్రిన్సిపల్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాఠశాల అటెండర్ మృతి

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: నల్లపాడు లొయోలా స్కూల్‌లో అటెండర్, ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న వ్యక్తి పాఠశాల ఆవరణలోని ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు బుధవారం నల్లపాడు పోలీసులు తెలిపారు. పల్నాడు జిల్లా వినుకొండ మండలం పెద్దకంచర్లకు చెందిన జి.నాగఫణీంద్ర (27) ఏడు సంవత్సరాలుగా స్కూల్‌లో పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి పాఠశాలలో కరెంటు పోయిన సమయంలో ఆవరణలో ఉన్న ట్రాన్స్‌పార్మర్ వద్దకు వెళ్లి చెక్ చేస్తుండగా షాక్‌కు గురై కిందపడిపోగా.. పాఠశాల సిబ్బంది ఆయన్ను సెయింట్ జోసఫ్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుని తండ్రి నాసరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గుంతల దారితో ఇక్కట్లు

పెదనందిపాడు: ఉప్పలపాడు సమీపంలో..

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు- చిలకలూరిపేట రహదారిలో ఉప్పలపాడు సమీపంలో గుంతలు పడి అధ్వాన్నంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనాల వారు తరచూ ఈ గుంతల వద్ద ప్రమాదాలకు గురవుతున్నారు. ఎన్నాళ్లీ ఇబ్బందులు పడాలని వాహనాల వారు ప్రశ్నిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఇకనైనా మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

అప్పుల బాధ తాళలేక రైతు బలవన్మరణం

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: సాగు నిమిత్తం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్తాపానికి గురైన రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గొల్లపాలేనికి చెందిన మర్రి బొల్లయ్య (36) తన భార్య పేరుపై ఉన్న 2.50 ఎకరాలతోపాటు ఈ ఏడాది 9 ఎకరాలు కౌలుకు తీసుకుని మిరప, పత్తి పంటలు వేశారు. ఎనిమిదేళ్లుగా ఆయన వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో సాగులో నష్టాలు రావడం, పెట్టుబడుల నిమిత్తం సుమారు రూ.15 లక్షలు అప్పులు చేశారు. వాటిని తీర్చలేక బుధవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు.

ఘనంగా పెన్షనర్స్ డే

కేకు కోస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల పాలిట ఆశాదీపం డీఎస్ నకరా అని ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సుబాని సాహెబ్ అన్నారు. అఖిల భారత పెన్షనర్స్ డే సందర్భంగా బుధవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నకరా, జస్టిస్ వైవీ చంద్రచూడ్ చిత్రపటాలకు నాయకులు, సభ్యులతో కలిసి పూలమాలలు వేశారు. ఆ సంఘం నాయకులు రామారావు, లక్ష్మణరాజు, ఉమామహేశ్వరరావు, శివప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల హాజరు నమోదు యాప్'నకు బహుమతి

విద్యార్థులకు రూ.1.50 లక్షల చెక్కును అందజేస్తున్న వీసీ డాక్టర్ పార్థసారథివర్మ

తాడేపల్లి, న్యూస్‌టుడే: పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్యను గుర్తించే యాప్‌ను రూపొందించిన కేఎల్‌యూ విద్యార్థులకు జాతీయస్థాయిలో రూ.1.50 లక్షలు నగదు బహుమతి లభించింది. ఈ మేరకు బుధవారం విద్యార్థి బృందాన్ని కేఎల్‌యూ వీసీ డాక్టర్ పార్థసారథివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు తదితరులు అభినందించారు. చండీగఢ్‌లో ఈనెల 14, 15 తేదీల్లో జరిగిన పోటీల్లో విద్యార్థులు వంశీకృష్ణ, వరుణ్‌శర్మ, విశ్వంత్, మధుహన్‌శేఖర్, అంకిత, బెహరా, ప్రబీషరత్ కౌర్‌ల బృందం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో 500 మంది పోటీల్లో పాల్గొనగా కేఎల్‌యూ ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును తీసుకుని.. బోధనా ప్రారంభించేందుకు ఎక్కువ సమయం పడుతున్నందున దాన్ని తగ్గించేందుకు 'ఆర్ఎఫ్ఐడీ ఫేస్ డిటెక్షన్' ఆధారిత వ్యవస్థను వీరు అభివృద్ధి చేశారు. ఇది విద్యార్థులు బయటకు వెళ్లే, లోపలికి వచ్చే సమయాన్ని నమోదు చేస్తుంది. ఆ డేటా ప్రిన్సిపల్ ఫోన్‌కి ఎస్ఎంఎస్ రూపంలో చేరుతుందని విద్యార్థులు వివరించారు.

క్షమాగుణంతో జీవించాలి

కేకు కోస్తున్న ఉండవల్లి శ్రీదేవి, కళాశాల ప్రతినిధులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: అందరం నీతితో, క్షమాగుణంతో జీవించాలని క్రీస్తు లోకానికి సందేశం ఇచ్చారని మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. బుధవారం చింతలపూడి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఛైర్మన్ చందు రామారావు, కార్యదర్శి చందు విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. శాంతి, ప్రేమ, మానవత్వం వంటి విలువల్ని సమాజానికి చాటి చెప్పే గొప్ప పండుగ క్రిస్మస్ అని ఆమె అన్నారు. తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, కళాశాల వైస్ ఛైర్మన్ రోహిత్, సంయుక్త కార్యదర్శి చందు విజయదుర్గ, ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఫిరంగిపురం న్యూస్‌టుడే: ఫిరంగిపురం బాల ఏసు దేవాలయంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కరుణామయుడు నాటిక అలరించింది. శాంతాక్లాజ్ వేషధారణలో పిల్లలకు చాకెట్లు పంచిపెట్టడం ఆకర్షణగా నిలిచింది. విచారణ గురువు మాలపాటి ఫాతిమా మర్రెడ్డి, సహాయ గురువు సాగర్ పిల్లలతో కలిసి కేక్ కోశారు. దైవ సందేశం వినిపించారు.

విరాళం అందజేత

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నిడమర్రు గ్రామ లూథరన్ ప్రార్థనా మందిరం అభివృద్ధి నిమిత్తం రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు బుధవారం రూ 25,000 నగదు నిర్వాహకులకు అందించారు. మంత్రి లోకేశ్ స్ఫూర్తితో ఆయన ఈ సాయం అందించారు. సంఘ పెద్దలు ఎం. శ్రీనివాసరావు, కర్రి భాస్కరరావు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

సర్వేలు వేగవంతం చేయండి

దుగ్గిరాల: పెండింగ్ ఈకేవైసీ, బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సర్వేలు వేగవంతం చేయాలని డీఎల్‌డీవో శ్రీదేవి పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారు(కార్యదర్శి)లకు సూచించారు. బుధవారం ఆమె మండలంలోని సచివాలయాల్ని సందర్శించారు. ఈ నెల 18వ తేదీ నుంచి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే మొదలవుతోందని ఆమె చెప్పారు. కుటుంబాల గురించి గతంలో చేసిన సర్వేల్లో మార్పులు, కొత్తవారిని చేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ సర్వే అయిన తర్వాత కుటుంబం నుంచి వేరు పడిన వారిని మార్పు చేస్తారని చెప్పారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి వెంకట్రావ్ ఉన్నారు.

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వం త్వరలో ఇవ్వనున్న కుటుంబ లబ్ధికార్డులకు సంబంధించి సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబసభ్యుల అందరి వివరాలు తెలుసుకుని కంప్యూటీకరణ చేయాలని ఎంపీడీవో లక్ష్మీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

మాట్లాడుతున్న డీఎల్‌డీవో శ్రీదేవి

ఉసురు తీసిన ఆస్తి వివాదం

మేడికొండూరు, న్యూస్‌టుడే: ఆస్తి వివాదం నేపథ్యంలో మానసికంగా బాధపడుతున్న ఓ వృద్ధుడు అస్వస్థతకు గురై మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని పాలడుగుకు చెందిన ఆమతి రామారావు(72), ఆమతి అప్పారావు అన్నదమ్ములు. పూర్వీకుల నుంచి సంక్రమించిన పొలం విషయంలో రెండు కుటుంబాల మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ వివాదాస్పద భూమిలో రామారావు వర్గం శనగ పంట సాగు చేయగా.. ఈ నెల 14న దాన్ని అప్పారావు కుటుంబీకులు తొలగించారు. దీనిపై రామారావు మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 16వ తేదీ ఇదే విషయంలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. అప్పటి నుంచి తీవ్ర మనోవేదనకు గురైన రామారావు బుధవారం ఉదయం ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆయనకు కొన్నాళ్ల కిందట గుండె సంబంధిత శస్త్రచికిత్స అయ్యింది. ఆయన్ను చికిత్స నిమిత్తం గుంటూరులోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు మృతుడి కుమారుడు హరిబాబు బుధవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బహిరంగ ప్రకటన
నాక్లయింటు యన్.టి.ఆర్ జిల్లా, గాంధీనగరం, విజయవాడ అర్బన్, అయోధ్య నగర్, స్ప్లెండర్ గార్డెన్స్ అపార్టుమెంట్స్, రోడ్ నెం.5, సెక్టర్-1, ఫ్లాట్ నెం. 304 కాపురస్తుడు జోగి నాగేశ్వరరావుగారి కుమారుడు నవీన్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:-
నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గోపిదేసి కోటేశ్వరరావు గారి కుమారుడు శ్రీనివాసరావుగారి నుండి కొనుగోలు చేయుటకు ది.16-12-2025న విక్రయ ఒప్పందము చేసుకొనియున్నారు. సదరు శ్రీనివాసరావు గారు షెడ్యూలు దాఖలా ఆస్తి విక్రయ ద.నెం.5326/2018, తేది.05-03-2018, ఎస్.ఆర్.ఓ మంగళగిరి ద్వారా రిజిష్టరు పొందియున్నారు. సదరు ఆస్తికి లింకు దస్తావేజులు (1) డివి జీపిఏ ద.నెం.2191/2018, (2) విక్రయ ద.నెం. 11113/2016, (3) పార్టీషన్ ద.నెం.11430/2015, (4) విక్రయ ద.నెం. 1488/1965, (5) విక్రయ ద.నెం.760/1970, (6) విక్రయ ద.నెం. 1768/1986, అన్నీ యస్.ఆర్.ఓ., మంగళగిరి అయియున్నవి.
మొదటగా యిరుగులపాటి నరసయ్యగారి కుమారుడు కృష్ణారావుగారికి షెడ్యూలు దాఖలా ఆస్తి మరియు ఇతర ఆస్తులు విక్రయ దస్తావేజులు 1488/1965, 760/1970, 1768/1986 మరియు పూర్వార్జితముగా పొంది యున్నారు. తదుపరి సదరు కృష్ణారావుగారు ఇంటెస్టేటుగా మరణించినారు. సదరు కృష్ణారావుగారి తల్లిగారు లోగడనే మరణించినారు. కృష్ణారావుగారి కుమారుడు శేషగిరిరావు ఇంటెస్టేటుగా మరణించినారు. పైవారి కుటుంబ సభ్యులు వార్ల మరణధృవీకరణ పత్రంలు మరియు కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రంలు [illegible]
మంగళగిరి, ది.18-12-2025. [illegible] Cell: 9848116475

గుంటూరు తూర్పు

27న జీఎంసీ పాలకవర్గ సాధారణ సమావేశం

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: జీఎంసీ పాలకవర్గ సాధారణ సమావేశం ఈనెల 27వ తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించేందుకు మేయర్ కోవెలమూడి రవీంద్ర నిర్ణయించారు. ఈమేరకు ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు, ఎక్స్‌అఫిషియో సభ్యులు డివిజన్ వారీగా సమస్యలు, సంబంధిత ప్రశ్నలు ఈ నెల 19వ తేదీ సాయంత్రంలోగా అందించాలని కోరారు.

జీఎంసీలో సెమీక్రిస్మస్ వేడుక రేపు

నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జీఎంసీ కార్యాలయంలోని వేడుకలు నిర్వహించనున్నట్లు జీఎంసీ వర్గాలు తెలిపాయి.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్న.. (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 38, వంగ 22, బెండ 44, పచ్చిమిర్చి 40, కాకర 39, క్యారెట్ 50, క్యాబేజీ 23, బీర 28, దొండ 44, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 25, గోరు చిక్కుడు 49, దోస 28, పొట్ల 39, చామదుంప 22, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర రూ.15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 30, కీర 39, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 94, సొర 12, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

★ ఆదిత్యనగర్ ప్రధాన రహదారి చెత్తకుప్పంతో అపరిశుభ్రంగా మారిందని స్థానికులు కిశోర్‌బాబు 'మేమున్నాం'.. మీకు తోడుగాకు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించారు.

★ గుంటూరువారి తోట 7వ లైన్ మురుగు కాల్వల్లో పూడికలు చేరి మురుగు పారక దోమల వ్యాప్తి అధికంగా ఉందని స్థానికులు మన్సూర్ 'మేమున్నాం'.. మీకుతోడుగాకు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కాల్వల్లో పూడికలు తీయించారు.

స్వయంకృషితో ఎదగాలని..

న్యూస్‌టుడే - పట్నంబజారు

ఉద్యోగం అంటే..... ఎక్కడో పని చేయాలి. కుటుంబానికి దూరంగా ఉండాలి. అదే మనసుకు నచ్చిన పనైతే... ఎక్కడ లేని శక్తి వస్తుంది. ఎంత కష్టపడ్డా... సొంత బాగు కోసమే అన్న దృక్పథం అలవడుతుంది. పైగా పదిమందికి ఉపాధి కల్పించామన్న సంతృప్తి మిగులుతుంది... ఇదే కోవలో వెళ్తున్నారు నగరానికి చెందిన ఇద్దరు యువకులు. లక్షలాది రూపాయల వేతనాలను వదిలి సొంతంగా వ్యాపార రంగంలోకి దిగి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. కష్టపడేతత్వం.. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పోటీని తట్టుకుని రాణిస్తున్నారు.

డెకరేషన్ రంగంపై ఆసక్తితో..

- పెండేల వంశీ, పట్నంబజారు

బీసీఏ చేశా. హైదరాబాద్‌లోని క్యాన్ జెమిని కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్‌గా ఏడాదికి రూ.6 లక్షల వేతనానికి చేరా. చిన్నతనంలో నాన్న వద్దపాలేని డెకరేషన్ వ్యాపారంలో సాయంగా ఉండేవాణ్ని. బ్యాంకులో నగదు జమ చేయడం, వివిధ ప్రాంతాల నుంచి డెకరేషన్ సామగ్రిని దిగుమతి చేసుకోవడం, నగదు వసూలు చేయడం.. ఇలా వివిధ పనులు అలవాటయ్యాయి. ఈ అనుభవంతో వ్యాపారంలో రాణించొచ్చన్న నమ్మకంతో మూడేళ్ల క్రితం సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి రాజీనామా చేశా. పట్నంబజారులో సొంతంగా డెకరేషన్ షాపు నడుపుతూ ఏడాదికి రూ.10 లక్షల వరకు ఆదాయం ఆర్జిస్తున్నా. ఆరుగురికి ఉపాధి కల్పించా. వస్తువుల్లో నాణ్యత, వినియోగదారుల్లో నమ్మకం ఉంటే ఏ వ్యాపార రంగంలోనైనా రాణించొచ్చు.

కిరాణా దుకాణమేమిటని హేళన చేశారు

- రంగా ఆదినారాయణ, కొత్తపేట

ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) చదివా. ఓ ప్రైవేటు కాలేజీలో లెక్చరర్‌గా పని చేశా. ఉదయం నుంచి సాయంత్రం వరకు కళాశాలలోనే. ఎవరో చెప్పిన పనులు చేయడమేందుకని సొంతంగా వ్యాపారాన్ని ప్రారంభించా. ఈ విషయంలో మా నాన్న బాలకృష్ణను స్ఫూర్తిగా తీసుకున్నా. ఏడాదిగా లాడ్జి సెంటర్‌లో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నా. మంచి జీతం వచ్చే లెక్చరర్ ఉద్యోగం వదిలేసి కిరాణా దుకాణమెందుకని స్నేహితులు, బంధువులు నిరుత్సాహపరిచారు. కొంతమంది హేళన చేశారు. అయినా వెనుదిరగలేదు. ఇప్పుడు నెలకు రూ.50 వేల నుంచి రూ.60 వేలకు ఆదాయం వస్తోంది. నలుగురికి ఉపాధి కల్పించా. ఎంసీఏ చదివిన నా భార్య సుకన్య సైతం కిరాణా వ్యాపారానికి సాయం అందిస్తోంది.

since 1879 bd బోంబేడయింగ్
షోరూమ్ మానస గుంటూరు 36వ వార్షికోత్సవ సేల్
15% సంపూర్ణ వస్త్రశ్రేణి పై డిస్కౌంట్ స్పెషల్ ఆఫర్
18 & 19 డిసెంబర్ 2 రోజులు మాత్రమే
కింగ్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2999 | క్వీన్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2699
1 కొనండి 2 ఉచితం
మీడియం డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ 2కొనండి 60% డిస్కౌంట్ పొందండి.
రు.799ల సింగిల్ బెడ్‌షీట్స్ 3కొనండి కేవలం రు.1000లు మాత్రమే
ఫ్యాంట్ బిట్స్ 3 కొనండి కేవలం రు.1000లు మాత్రమే
పిల్లో 1కొనండి 1ఉచితం
రు.799ల టర్కిష్‌టవల్ రు.299లు మాత్రమే
ఫ్లోర్‌మాట్స్ 1కొనండి 1ఉచితం
రు.399ల పిల్లో కవర్సు పెయిర్ 1కొనండి 1ఉచితం
సుందరం / శ్రీమాన్ లుంగీ 1కొనండి 1ఉచితం
గమనిక: ప్రత్యేక స్కీములున్న వాటికి 15% డిస్కౌంట్ వర్తించదు.
ప్రెస్టీజియస్ బోంబే డయింగ్ షోరూమ్ మానస
చర్చ్ కాంపౌండ్, బ్రాడీపేట, మెయిన్‌రోడ్, గుంటూరు. ఫోన్: 2235071

ఇష్టమైన రంగంలో కష్టపడండి

కానిస్టేబుల్లుగా ఎంపికైన పూర్వ విద్యార్థులను అభినందిస్తున్న సూర్యనారాయణ, శ్రీనివాసరావు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్న తనం నుంచే తమకు ఇష్టమైన రంగంపై శ్రద్ధ వహించి కష్టపడి ఆయా రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని చలమయ్య కాలేజీ కార్యదర్శి కర్నాటి సూర్యనారాయణ అన్నారు. సంగడిగుంటలోని చలమయ్య కాలేజీలో చదివిన పీటల వెంకటలక్ష్మి, పరాది కల్యాణి, కాశింశెట్టి అఖిల్ గోవింద్ కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కాలేజీలో వారిని సన్మానించారు. కాలేజీ ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ అధికారులు ఎ.శ్రీధర్, వై.చంద్రశేఖర్, అధ్యాపకులు ఇందిర, రమాదేవి, కృష్ణ, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాసంలో సంకీర్తన ప్రారంభం

పాతగుంటూరులో తెల్లవారుజామున శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యుల సంకీర్తన

పట్నంబజారు, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 5 గంటలకు పాతగుంటూరు పరిసర ప్రాంతాల్లో నగర సంకీర్తన చేశారు. ధనుర్మాసంలో ప్రతిరోజు వివిధ ప్రాంతాల్లో నగర సంకీర్తన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పుల్లారావు, అప్పారావు, కృష్ణ, సాయి, రమేష్, శ్రీధర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే-2026 అవార్డులకు బీసీ మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (బీసీఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. శ్రీనివాసులు తెలిపారు. బుధవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో మాట్లాడుతూ ఆయా విభాగాల్లో ప్రతిభ చూపిన మహిళలు ఈ నెల 25వ తేదీలోపు 8985618861, 9440536495లకు బయోడేటా పంపించాలని తెలిపారు.

మాయాబజార్ అభివృద్ధికి చర్యలు

ఎన్టీఆర్‌సర్కిల్, న్యూస్‌టుడే: మాయాబజార్ అభివృద్ధికి అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. మాయాబజార్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని బుధవారం ఆయన పరిశీలించారు. ట్రాఫిక్ పోలీసులు, నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధికి దూరం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి ప్రాంతంలో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళిక చేపట్టామన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, నగరపాలకసంస్థ అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ముస్లింల అభ్యున్నతికే వక్ఫ్‌బోర్డు నిధులు.. వక్ఫ్‌బోర్డు నిధులు ముస్లిం సమాజానికి ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ తెలిపారు. వక్ఫ్ బోర్డు ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వక్ఫ్ బోర్డు ఆస్తులు 65 వేల ఎకరాల భూముల్ని 81,000 ఎకరాలకు పెంచామన్నారు. యువత భవితకు, ముస్లిం మహిళల ఆర్థిక అభ్యున్నతికి వక్ఫ్ బోర్డు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

మాట్లాడుతున్న కృష్ణయ్య

'సంక్షోభంలో వ్యవసాయ రంగం'

నెహ్రూనగర్ : దేశంలో వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం అరండల్‌పేటలో వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సభకు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్ అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ గుంటూరులో జనవరి 29, 30, 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో జరగనున్న అఖిల భారత కిసాన్ సమితి (ఏఐకేఎస్) జాతీయ సమావేశాల్లో ఉద్యమ కార్యాచరణపై చర్చించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం రైతుల చేతుల్లో నుంచి కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతోందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్. లక్ష్మణరావు, నాయకులు రత్నారావు, సూరయ్య, అంకయ్య, రాజశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణమూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల సమాచారం ఇవ్వండి

బస్టాండులో యువతులతో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిల గురించి మహిళలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ సూచించారు. బుధవారం సాయంత్రం బస్టాండులో ఉన్న యువతులతో ఆయన మాట్లాడారు. బస్టాండు, రైల్వేస్టేషన్లలో ఈవ్‌టీజింగ్ చేసే వారి గురించి యువతులు ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో పాత గుంటూరు సీఐ వెంకట ప్రసాద్, ఎస్ఐ రెహమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరు నేరవార్తలు: ఈవ్ టీజింగ్ నివారణపై ఎస్పీ ఆదేశాలతో బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ మాల్స్, మార్కెట్, సినిమా హాళ్లు, రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర రద్దీ ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన 214 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ నిర్వహించారు.

కాంగ్రెస్ నిరసన

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ నియంత పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని డీసీసీ అధ్యక్షుడు చిలకా విజయ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యాలయం నుంచి హిమని సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో హనుమత్‌రావు, వాల్మీకి శ్రీను, ఎ.శ్రీనివాసరావు, షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

హిమని సెంటర్‌లో పాదయాత్ర చేస్తున్న చిలకా విజయ్‌కుమార్ తదితరులు

పతకాలు సాధించిన పోలీసులకు ఎస్పీ అభినందన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పరుగు పందెంలో పతకాలు సాధించిన పోలీసులకు ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో బుధవారం పతకాలు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. గత నెల 30వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించిన సంధ్య మెరైన్స్ వైజాగ్ మారథాన్-2025 పరుగు పందెంలో నల్లపాడు ఏఎస్సై రాజశేఖర్‌బాబు, హోంగార్డు కృష్ణ కిషోర్ పతకాలు సాధించారు. పదివేల మంది పాల్గొన్న ఈ పోటీల్లో గుంటూరు జిల్లా పోలీసు విభాగం నుంచి వీరిద్దరూ పాల్గొన్నారు.

నిచ్చెనలే ఆసరాగా...

మణిపురం వంతెన దిగువ నుంచి ఓల్డ్‌క్లబ్ రోడ్డుకు వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభాలకు వేలాడదీసిన టెలిఫోన్, కేబుల్, ఇంటర్నెట్ తీగలు గుట్టలుగా కిందకు జారిపోయాయి. ఇవి అటుగా వెళ్తున్నవారికి ఇబ్బందిగా మారాయి. ఎత్తుగా ఉన్న వాహనాలకు అవి తగులుతున్నాయి. దీంతో అవి కిందకు పడకుండా సమీపంలోని వారు నిచ్చెనలను ఆసరాగా పెట్టారు. వాటికి సపోర్టుగా పెద్దచెక్క, కర్రలు ఏర్పాటు చేశారు.

- న్యూస్‌టుడే, నెహ్రూనగర్

ఇవేం కల్వర్టులు?

నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్మించిన కల్వర్టులు ఎత్తుగా ఉండి సమస్యలు సృష్టిస్తున్నాయి. నిర్మాణ సమయంలో ఇంజినీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ లేక ఈ పరిస్థితి ఏర్పడుతోంది. శారదా కాలనీ, వసంతరాయపురం, సంజీవయ్యనగర్ తదితర ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు, ఆటోలు ముందుకు వెళ్లలేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎత్తుగా నిర్మించడమే దీనికి కారణం. శారదా కాలనీలోని కొన్ని అంతర్గత వీధుల్లోకి వెళ్లడానికి ఆటో డ్రైవర్లు నిరాకరిస్తున్నారు. కల్వర్టులను ఎక్కి దిగే సమయంలో వాహనాలు దెబ్బతింటున్నాయని చెబుతున్నారు. వారం రోజుల క్రితం ద్విచక్రవాహనంపై వెళ్తున్న దంపతులు కల్వర్ట్ వద్ద ప్రమాదానికి గురయ్యారు. రాత్రి వేళల్లో వచ్చేవారు ఎత్తుగా ఉన్నవాటిని గమనించక అకస్మాత్తుగా బ్రేక్‌లు వేసి ప్రమాదాల బారిన పడుతున్నారు.

- న్యూస్‌టుడే, గుంటూరు నగరం

ప్రమాదకరంగా విద్యుత్తు ఫ్యూజు బాక్సు

ఓల్డుక్లబ్ రోడ్డు నుంచి రామిరెడ్డి తోటకు వెళ్లే మార్గంలో విద్యుత్తు ఫ్యూజు బాక్సుకు మూతలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. కరెంట్ స్తంభానికి అమర్చిన ఫ్యూజు బాక్సు బాగా కిందకు ఉండటం అందులోని విద్యుత్తుతీగల నుంచి నిప్పురవ్వ రావడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

నేడు వైద్య కళాశాలల వద్ద సీపీఐ ధర్నా

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో అమలైన రాజ్యాంగ వ్యతిరేక, నియంతృత్వ విధానాలు ప్రజాస్వామ్య వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. ముప్పాళ్ల మాట్లాడుతూ వైకాపా హయాంలో వైద్య కళాశాలల యాజమాన్య కోటా సీట్ల అమ్మకానికి అనుకూల విధానాలు తీసుకొచ్చారని తెలిపారు. ఆ సమయంలో తెదేపా, జనసేన తీవ్రంగా వ్యతిరేకించాయని చెప్పారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గురువారం గుంటూరు కలెక్టరేట్ వద్ద, రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల వద్ద పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, సహాయ కార్యదర్శి హనుమంతురావు, నగర కార్యదర్శి అరుణ్‌కుమార్, సహాయ కార్యదర్శి అంజిబాబు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలో బుధవారం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో బైక్ రేస్‌లు, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై నిఘా పెట్టారు. ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, సీఐలు అశోక్, సింగయ్య, ఎస్సైలు తమ సిబ్బందితో ప్రధాన కూడళ్లలో వాహనాలు తనిఖీ చేశారు. బైక్ రేస్, ర్యాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్ చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనదారుల పత్రాలు పరిశీలిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, సీఐ సింగయ్య, ఎస్సైలు

పరీక్ష పే చర్చకు ఆన్‌లైన్‌లో నమోదు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పరీక్ష పే చర్చలో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డీఈవో సలీంబాషా పేర్కొన్నారు. బుధవారం జీఎంసీ పరిధిలోని పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లూథరన్ మోడల్ హైస్కూల్, ఏటీ.అగ్రహారం ఎస్‌కేబీఎం ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. డీఈవో మాట్లాడుతూ పరీక్ష పే చర్చ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా ఒత్తిడి లేకుండా ఉండటం అనే అంశంపై సందేశం అందించనున్నారని.. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవోతో పాటు ఎంఈవో అబ్దుల్ ఖుద్దూస్ పాల్గొన్నారు.

ఉదయం 7గంటల్లోపే రహదారుల శుభ్రత

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో ప్రతి డివిజన్‌లోనూ ఉదయం 7 గంటల లోపే రహదారుల శుభ్రత పూర్తి చేసి తర్వాత ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం సంగడిగుంట, కాకాని రోడ్డు, వాసవి నగర్, సాయి నగర్, బస్టాండ్, నందివెలుగు రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య, అభివృద్ధి పనులు పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని తెలిపారు. సంగడిగుంట లాంచెస్టర్ రోడ్డుపై బిర్యానీలు వండుతూ రహదారులపై గోతులకు కారణం అవుతున్న వారికి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వాసవినగర్, సాయి నగర్, నందివెలుగు రోడ్డుల్లో ప్రజాఫిర్యాదుల మేరకు పరిశీలించి మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ, కచ్చా రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నందివెలుగు రోడ్డులో రైల్వే ట్రాక్ నుంచి జాతీయ రహదారి వెంట డ్రైనేజీ, రహదారి ఆక్రమణలను తొలగించాలన్నారు. శాంతినగర్ వైపు పీకలవాగుపై కల్వర్టు నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని డీఈఈ వెంకటరమణను ఆదేశించారు. బస్టాండ్ దగ్గరలోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఖాళీస్థలంలో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. నగరంలో ప్రధాన కూడళ్లలో ఉన్న ఫౌంటేన్లు పనిచేసేలా చూడాలని, కమ్యూనిటీ, ప్రజా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటనలో డీఈఈ కల్యాణరావు, హనీఫ్, వెంకటరమణ, ఆర్వో సాధిక్ బాషా, ఎస్ఎస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

★ పర్యటనలో భాగంగా కమిషనర్ శ్రీనివాసులు బస్టాండ్ వద్దనున్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్ వద్ద తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



విద్యార్థినులతో విద్యుత్ ఈఈ శ్రీనివాసబాబు, అధికారులు, అధ్యాపకులు

ఇంధన పొదుపు అందరి బాధ్యత

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ఇంధన పొదుపు సమాజంలో అందరి బాధ్యత అని విద్యుత్ శాఖ ఈఈ టి.శ్రీనివాసబాబు అన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళా కళాశాలలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఈఈలు జి.సురేష్‌బాబు, షేక్ ముస్తాక్ అహ్మద్ ఏఈ ఎం.చంద్రశేఖర్, ఫిజిక్స్ విభాగాధిపతి విజయశ్రీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులకు చిత్రలేఖన పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు.

రైల్వే క్రికెట్ జట్టు వైద్యనిపుణుడిగా ప్రదీప్ చిలక

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: భారతీయ రైల్వే క్రికెట్ జట్టుకు వైద్య నిపుణుడిగా ఐఆర్‌టీఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ చిలక నియమితులయ్యారు. రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు(ఆర్ఎస్‌పీబీ), భారతీయ రైల్వే సీనియర్ పురుషుల క్రికెట్ జట్టుకు స్ట్రెంత్, కండిషనింగ్ ట్రైనర్ కం టీమ్ మెంటార్‌గా డాక్టర్ ప్రదీప్ వ్యవహరించనున్నారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజరుగా ఉన్న ఆయన 2015 బ్యాచ్ ఐఆర్‌టీఎస్ అధికారిగా ఉన్నతస్థాయి పరిపాలన సేవలతోపాటు క్రీడా శాస్త్రంలో నైపుణ్యాన్ని సమన్వయపరిచారు.

స్వాతంత్య్ర ఉద్యమంలో ముస్లింల త్యాగాలు మరువలేనివి

పుస్తకావిష్కరణలో పాల్గొన్న మాణిక్య వరప్రసాద్, పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర ఉద్యమంలో ముస్లింల త్యాగాలు మరువలేనివని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. జనచైతన్య వేదిక కార్యాలయంలో సయ్యద్ నసీర్ అహమ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్- షేక్ మదీనా పుస్తకావిష్కరణ బుధవారం జరిగింది. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ నాటి బ్రిటిష్ ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి పాలిస్తే నేడు మతోన్మాదులు మెజారిటీ వాదాన్ని ముందుకు తెచ్చి మైనారిటీల పట్ల వివక్ష చూపుతూ మరోసారి విభజన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించే కుట్రలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. ప్రముఖ సాహితీ సంపాదకులు మోదుగుల రవికృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజుకు ఫజులుల్లా ఖాన్ మార్గదర్శిగా, షేక్ మదీనా శిక్షణ గురువుగా ఉండి అండదండలు అందించారన్నారు. పుస్తక రచయిత సయ్యద్ నసీర్ అహమ్మద్ మాట్లాడుతూ భారతీయుల్లో మతసామరస్యం, సహనం పెంపొందించటానికి చారిత్రక విషయాల పట్ల అవగాహన కలిగించటానికి కృషి చేస్తున్నానని చెప్పారు. జనచైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, ప్రముఖ ప్రజా గాయకులు గని, మల్లికార్జునరావు, సుబ్రహ్మణ్యం, మొహియుద్దీన్, ధనుంజయరెడ్డి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పూర్వ వైభవానికి షర్మిల కృషి

పట్నంబజారు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి కృషి చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్ అన్నారు. ఆమె పుట్టిన రోజు సందర్భంగా బుధవారం రాజీవ్‌గాంధీభవన్‌లో కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, పాల్ విజయ్‌కుమార్, రాచకొండ జాన్ బాబు, సయ్యద్ జాబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బిల్లును నిరసిస్తూ 20న నిరసన

గుంటూరు నేరవార్తలు: ఉపాధి హామీ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. బుధవారం అరండల్‌పేటలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ రైతు సంఘం, ఏపీ కౌలు రైతు సంఘం, సీఐటీయూ నాయకులు సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు రామారావు, లక్ష్మీనారాయణ, శివశంకర్‌రావు, లక్ష్మణరావు, రామకృష్ణ, రాజేంద్ర పాల్గొన్నారు.

సేవాభావానికి ప్రతీక క్రిస్మస్

క్రిస్మస్ క్రిబ్ వద్ద వైద్యులు డాక్టర్ శనక్కాయల రాజకుమారి, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, సిబ్బంది

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ ప్రేమ, శాంతి, కరుణ, సేవాభావానికి ప్రతీక అని డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా అహల్య హాస్పటల్‌లో క్రిస్మస్ క్రిబ్(యేసు ప్రభువు జనన దృశ్యం)ను ఏర్పాటు చేశారు. డాక్టర్ రాజకుమారి మాట్లాడుతూ యేసుప్రభువు జననం మానవత్వం, త్యాగం, సర్వసమానత్వానికి నిదర్శమన్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ సనాతన ధర్మంలో అందరు దేవుళ్లు ఒకటే అన్నారు. పండగను అందరూ కలిసి జరుపుకోవాలన్నారు.

కుగ్లర్ ఆసుపత్రి ఆవరణలో వేడుకలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేటలోని కుగ్లర్ ఆసుపత్రి ఆవరణలోని ట్రినిటీ గురుమండలంలో బుధవారం పాస్టర్స్ సినడ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అతిథిగా హాజరైన ఏఈఎల్‌సీ పరిపాలన అధికారి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జోసఫ్ పీఎస్, విశ్రాంత న్యాయమూర్తి జేసురత్నకుమార్ చేతుల మీదుగా కేక్ కోసి పంచిపెట్టారు. వైద్యురాలు కుగ్లర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెవ దైవాశ్వీరాదం, రెవ రమేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిర్వాహకులు బత్తుల లెనిన్ పాస్టర్లకు బహుమతులు ప్రదానం చేశారు.

కేక్ కోస్తున్న జస్టిస్ జోసఫ్ పీఎస్, విశ్రాంత న్యాయమూర్తి జేసురత్నకుమార్ తదితరులు

జీజీహెచ్‌లో...

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన బాటలో ముందుకు సాగాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ అన్నారు. ప్రభుత్వ సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వీ.సుందరాచారి, జిల్లా వైద్యాధికారి డాక్టర విజయలక్ష్మి, డాక్టర్ వి.హనుమంతరావు, డాక్టర్ శ్రావణ్‌బాబు, డాక్టర్ జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

27న జీఎంసీ పాలకవర్గ సాధారణ సమావేశం

నగరపాలకసంస్థ: జీఎంసీ పాలకవర్గ సాధారణ సమావేశం ఈనెల 27న తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు మేయర్ కోవెలమూడి రవీంద్ర నిర్ణయించారు. ఈమేరకు ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు, ఎక్స్‌అఫీషియో సభ్యులు డివిజన్ వారీగా సమస్యలు, సంబంధిత ప్రశ్నలు ఈనెల 19వ తేదీ సాయంత్రంలోగా అందించాలని కోరారు.

సెమిక్రిస్మస్ వేడుక రేపు

నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సెమిక్రిస్మస్ వేడుకలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జీఎంసీ కార్యాలయంలోనే వేడుకలు నిర్వహించనున్నట్లు జీఎంసీ వర్గాలు తెలిపాయి.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజారులో ధరలు(కిలో ఒక్కింటికి రూ.లో) టమాట 42, వంగ 24, బెండ 44, పచ్చిమిర్చి 36, కాకర 50, బీర 54, క్యాలీఫ్లవర్ 28, క్యాబేజీ 23, క్యారెట్ 46, దొండ 44, బంగాళాదుంప 27, ఉల్లిపాయలు 27, గోరుచిక్కుడు 44, దోస 28, సొర 22, పొట్ల 40, అరటికాయ 10, పెద్దచిక్కుడు 50, చామదుంప 22, బీట్‌రూట్ 28, కీరదోసకాయ 44, బీన్స్ 94, క్యాప్సికమ్ 58, క్యాబీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 120. - పట్టాభిపురం, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందన వందనం

✦ బ్రాడీపేట ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వీధుల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి సమస్య పరిష్కరించారు. ✦ రైలుపేట ప్రధాన వీధుల్లోని కాల్వల్లో పూడిక పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడిందని సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాల్వల్లో పేరుకుపోయిన మురుగు తొలగించారు. -న్యూస్‌టుడే, నగరంపాలెం

కొండల్లా కల్వర్టులు.. రాకపోకలకు అవస్థలు

పట్టాభిపురం, నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

సమస్య: ఎత్తుగా కల్వర్టుల నిర్మించడం
ఎక్కడ: విద్యానగర్ రెండో లైను నాలుగో అడ్డరోడ్డులో..
ఎందుకిలా: ప్రణాళిక లోపం, గుత్తేదారుకు అవగాహన లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడడం

కల్వర్టు ఇలా ఎత్తుగా నిర్మించారు..

ఎన్నాళ్ల క్రితం: ఈ ప్రాంతంలో నెల రోజులకు పైగా డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కల్వర్టులు నిర్మించింది మాత్రం నాలుగైదు రోజుల క్రితమే. ఏడాది నుంచి నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా డ్రెయిన్లు, రోడ్లు, కల్వర్టుల నిర్మాణం జరుగుతున్నాయి. పనుల నిమిత్తం వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. అయితే ఒక ప్రణాళిక లేక పోవడం, ముందు చూపు కొరవడడం వల్ల ప్రజలు సొమ్ము దుర్వినియోగమవుతుంది. ఇదే విషయాన్ని విద్యానగర్ రెండోలైనులోని నివాసం ఉంటున్న ప్రజలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు జరుగుతున్నాయని ఆనందంగా ఉన్నా.. ఇలా అర్ధం పర్థం లేకుండా గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేయడం వల్ల పన్నుల రూపంలో మేము చెల్లించిన సొమ్ము దుర్వినియోగమవుతుందని చెప్పలేనంత బాధగా ఉందని స్థానికులు వాపోతున్నారు. విద్యానగర్ రెండో లైనులో ఎత్తుగా కల్వర్టులు నిర్మిస్తున్నప్పుడు అలా చేస్తే రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని తాము నెత్తినోరు మొత్తుకున్నా ఏమాత్రం ఖాతరు చేయకుండా పనులు చేసిన చేతులు దులుపుకొని వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు కంటే మరీ ఎత్తుగా, అదీ మలుపు తిరిగే వద్ద నిర్మించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇటీవల కమిషనర్ ఈ ప్రాంతంలో పర్యటించి కల్వర్టులు ఇంత ఎత్తుగా నిర్మించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు రాకపోకలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. తక్షణమే పగలగొట్టి తగిన విధంగా కల్వర్టులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారని స్థానికులు తెలిపారు. ఇప్పటి వరకు అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టలేదని స్థానికులు చెబుతున్నారు. గుజ్జనగుండ్లలోనూ రోడ్డు కంటే అడుగు ఎత్తులో కల్వర్టులు నిర్మించారు. పనులు జరిగే క్రమంలో ఇంజినీరింగ్ అధికారులు ఎవ్వరూ అటు వైపు తొంగి చూడకపోవడం వల్ల గుత్తేదారులు తమకు తోచిన విధంగా పనులు చేసుకుంటూ వెళ్లిపోతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

బొంబేడయింగ్
షోరూమ్ మానస గుంటూరు 36వ వార్షికోత్సవ సేల్
15% సంపూర్ణ వస్త్రశ్రేణిపై డిస్కౌంట్ స్పెషల్ ఆఫర్
18 & 19 డిసెంబర్ 2 రోజులు మాత్రమే
కింగ్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2999 | క్వీన్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2699
1 కొనండి 2 ఉచితం
మీడియం డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ 2కొనండి 60% డిస్కౌంట్ పొందండి | రూ.799కు సింగిల్ బెడ్‌షీట్స్ 3కొనండి కేవలం రూ.1000లు మాత్రమే
ప్యాంట్ బిట్స్ 3 కొనండి కేవలం రూ.1000లు మాత్రమే | పిల్లో 1కొనండి 1ఉచితం
ఫ్లోర్‌మ్యాట్స్ 1కొనండి 1ఉచితం | రూ.799కు టర్కీటవల్ రూ.299లు మాత్రమే
రూ.399కు పిల్లో కవర్స్ పెయిర్ 1కొనండి 1ఉచితం | సుందరం / శ్రీమాన్ బంగీ 1కొనండి 1ఉచితం
గమనిక: ప్రత్యేక స్కీములున్న వాటికి 15% డిస్కౌంట్ వర్తించదు.
ప్రెస్టీజియస్ బొంబే డయింగ్ షోరూమ్ మానస
వర్స్ కాంప్లెక్స్, బ్రాడీపేట, మెయిన్‌రోడ్, గుంటూరు. ఫోన్: 2235071

క్విజ్ పోటీల్లో మెరిసిన విద్యార్థులు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: సంపత్‌నగర్‌లోని శ్రీవిద్యా విద్యానికేతన్ పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో పి.రితిక(9వ తరగతి), వై.శ్రీచందన(8వ తరగతి), టి.వెంకటసాయి మనీశ్వర్(8 తరగతి)వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ మల్లేశ్వరి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ మల్లేశ్వరి

ఆకతాయిల సమాచారం ఇవ్వండి

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిల గురించి మహిళలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ సూచించారు. బుధవారం సాయంత్రం బస్టాండులో ఉన్న యువతులతో ఆయన మాట్లాడారు. బస్టాండు, రైల్వేస్టేషన్లలో ఈవ్‌టీజింగ్ చేసే వారి గురించి యువతులు ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో పాత గుంటూరు సీఐ వెంకట ప్రసాద్, ఎస్ఐ రెహమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

యువతులతో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

పని హక్కు పరిరక్షించుకుందాం

నగరంపాలెం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో వికసిత్‌భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్(గ్రామీణ్) ప్రతిపాదించడాన్ని వ్యవసాయకార్మిక సంఘాలు, ఏపీ ప్రజా పర్యవేక్షణ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాయని కన్వీనర్ కొండపల్లి సాల్మన్‌పాల్ తెలిపారు. బుధవారం చుట్టుగుంటలో ఆంధ్రప్రదేశ్ ప్రజా పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి సాల్మన్‌పాల్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కూలీలకు ఆత్మస్థైర్యాన్ని, ఆర్థిక స్వావలంబనను అందించిందన్నారు. భూస్వామ్య బంధనాల నుంచి స్వాతంత్ర్యం కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక సామాజిక ముఖచిత్రాన్ని మార్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం ఉపాధి కోసం డిమాండ్ చేసిన 15 రోజుల్లో పని కల్పించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. అలా జరగకపోతే నిరుద్యోగ భృతి కల్పించాల్సి ఉంటుందన్నారు. కార్మిక, ప్రజా సంఘాలు పని హక్కు పరిరక్షణకు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు షేక్ బాజీ, వెంకటేశ్వరరావు, వీరయ్య, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాల్మన్‌పాల్

ధ్రువపత్రాలతో అనాథ బాలల ఆశ్రమాల నిర్వాహకులు, అధికారులు

బాలల సంక్షేమం, భద్రత విస్మరిస్తే చర్యలు

జిల్లాపరిషత్తు(గుంటూరు): అనాథ బాలల ఆశ్రమాల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి బాగోగులు చూడాలని, వారి సంక్షేమంతోపాటు భద్రత విస్మరిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి పి.పి.జి.ప్రసూన అన్నారు. బుధవారం నగరంలోని గ్రామీణ గుంటూరు మండల పరిషత్తు సమావేశ మందిరంలో బాలల ఆశ్రమ నిర్వాహకులకు రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీపీవో బాలప్రభాకర్, డీసీపీవో సీహెచ్.విజయకుమార్, జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆమె బుధవారం పర్యటించారు. హౌసింగ్‌బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. వర్షాకాలంలో ఈ సెంటర్‌కు రావాలంటే ఇబ్బందిగా ఉంటుందని, రద్దీ కూడా ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. దీనికి ఎమ్మెల్యే మాధవి స్పందిస్తూ ప్రతి నియోజకవర్గానికి ఒక అర్బన్ హెల్త్ సెంటర్ మంజూరైందని, ఏడాది లోగా పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. 24, 28, 39 డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏటీ అగ్రహారంలోని రిజర్వాయర్ దయనీయంగా ఉండడంతో ప్రజలకు ఇబ్బందులేకుండా ప్రణాళిక రూపొందించి ఏడాది లోపు మరో రిజర్వాయర్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గుంటూరు కల్పవల్లి కో-ఆపరేటివ్ సూపర్‌బజార్‌కు ప్రభుత్వం నియమించిన నూతన పాలకవర్గం ఛైర్‌పర్సన్ పొన్నగంటి భారతీదేవి, సభ్యులు ఉప్పుతల సాంబశివరావు, చింతకాయల వెంకటసాయి ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. 19, 22 డివిజన్లకు సంబంధించిన తెదేపా నాయకులతో ఎమ్మెల్యే మాధవి సమావేశమయ్యారు.

ఆరోగ్య కేంద్రంలో మందులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవి

రైల్వే క్రికెట్ జట్టు వైద్యనిపుణుడిగా ప్రదీప్ చిలక

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: భారతీయ రైల్వే క్రికెట్ జట్టుకు వైద్య నిపుణుడిగా ఐఆర్‌టీఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ చిలక నియమితులయ్యారు. రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు(ఆర్ఎస్‌పీబీ), భారతీయ రైల్వే సీనియర్ పురుషుల క్రికెట్ జట్టుకు స్ట్రెంత్, కండిషనింగ్ ట్రైనర్ కం టీమ్ మెంటార్‌గా డాక్టర్ ప్రదీప్ వ్యవహరించనున్నారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజరుగా ఉన్న ఆయన 2015 బ్యాచ్ ఐఆర్‌టీఎస్ అధికారిగా ఉన్నతస్థాయి పరిపాలన సేవలతోపాటు క్రీడా శాస్త్రంలో నైపుణ్యాన్ని సమన్వయపరిచారు. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నుంచి డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ మెడిసిన్ ప్రస్తుతం అభ్యసిస్తున్నారు. బెంగళూరులోని రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్‌లో నిర్వహించనున్న ప్రీ పార్టిసిపేషన్ కోచింగ్ క్యాంప్‌ను పర్యవేక్షించనున్నారు. అనంతరం బెంగళూరులోనే 2026 జనవరి 8 వరకు జరగనున్న లీగ్ దశ పోటీల్లో జట్టుకు మార్గదర్శకత్వం వహించనున్నారు.

చిట్టడివిని తలపించేలా..

ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలోని ఇన్నర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న మల్లికార్జునపురంలో ఖాళీ స్థలాలతో స్థానికులు తిప్పలు పడుతున్నారు. ఈ కాలనీలో ఎక్కువగా బహుళ అంతస్తుల భవనాలు ఉన్నాయి. వీటి సమీపంలో ఖాళీ స్థలాల్లో జమ్ముతోపాటు పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు పెరిగి చిట్టడివిని తలపిస్తున్నాయి. వర్షాలు కురిసినప్పుడు నీరు నిల్వ ఉండి..దుర్వాసన రావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు పిచ్చి మొక్కల్లో ప్రమాదకర కీటకాలు సంచరిస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఖాళీ స్థలాల యజమానులను పిలిపించి వాటిని బాగు చేసేలా చూడాలని కోరుతున్నారు. మల్లికార్జునపురంలో 100 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నందున వారికి భద్రత కల్పించాలని కోరుతున్నారు.

పట్టు తప్పితే ప్రమాదం

తాత్కాలిక మెట్లతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: కొరిటెపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి వెళ్లాలంటే భయపడాల్సివస్తోంది. ఇక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మెట్లు ఎత్తుగా ఉండడంతో కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తాత్కాలిక మెట్ల మీదకు వెళ్లిన సమయంలో పట్టు తప్పి జారిపడితే ఎక్కడ ఆసుపత్రుల పాలవ్వాల్సి వస్తుందోనని భయపడుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్న వీధిలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నాలుగు నెలల క్రితం రహదారి తొలగించారు. నివాసగృహాలు, కార్యాలయ భవనాల ఎదుట ఉన్న ర్యాంపులు, మెట్లు తొలగించారు. నెలలు గడిచినా..రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎత్తుగా వేసిన తాత్కాలిక మెట్లపైకి ఎక్కాలంటే ఎంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. త్వరితిగతిని రోడ్డు నిర్మించి కార్యాలయంలోకి మెట్ల సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

రిజర్వాయర్ ప్రాంగణం..వ్యర్థాల మయం

కమిషనర్ ఆదేశాలను పట్టించుకోని అధికారగణం

అధికారుల కార్యాలయం ఎదుట చేరిన నీరు

ప్రాంగణంలో పడేసిన పాడైన వస్తువులు, వ్యర్థాలు

దర్పణం

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: లక్ష్మీపురం తాగునీటి రిజర్వాయర్ ప్రాంగణమంతా అధ్వానంగా ఉన్నా..పట్టించుకున్న నాథుడు లేరు.. ఆవరణలో రిజర్వాయర్ల క్రింద పాడైన వస్తువులు, విరిగిన సామగ్రిని ఉంచారు. ఆవరణలోనే ఉండే చెట్టు నుంచి వచ్చే చెత్తను ఎప్పటికప్పుడు తీయించ పోవడంతో కొబ్బరి మట్టలు, వ్యర్థాలు పెద్దఎత్తున పోగుపడ్డాయి. రిజర్వాయర్ల ఆవరణలు శుభ్రంగా ఉంచాలని కమిషనర్ పులి శ్రీనివాసులు పలుమార్లు ఆదేశించినా అధికారులు పట్టించుకోవడం లేదు. రిజర్వాయర్‌లో పారిశుద్ధ్యం మాకు సంబంధం ఏమిటని ఇంజినీరింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయి. నిత్యం అధికారిక కార్యకలాపాలు కొనసాగే కార్యాలయం ఎదుటే ఇప్పుడు పెద్ద ఎత్తున నీరు చేరుతున్నా..అధికారులు అందులో నుంచే రాకపోకలు చేస్తున్నారే కానీ శుభ్రంగా ఉంచుదామన్న ఆలోచన చేయడం లేదు. వెంటనే చెత్త కుప్పలు తొలగించి పాడైన వస్తువులు, సామగ్రిని బయటకు తరలించాల్సి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రిజర్వాయర్ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి. ఇదికాక హెచ్ఎల్ఆర్ వద్ద తాగునీటిని ట్యాంకర్లలోకి నింపేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతంలో ప్రహరీ తొలగించడంతో అక్కడి నుంచి బయటి వ్యక్తులు ప్రాంగణంలోకి ప్రవేశిస్తున్నారు.

క్వాంటమ్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోండి

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాల గణిత, భౌతిక, రసాయనశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'క్వాంటమ్ కాన్సెప్ట్స్, కెమికల్ ఇన్నోవేషన్స్, మేథమేటికల్ ఫ్రేమ్‌వర్క్ త్రూ మోడ్రన్ ట్రెండ్స్' అనే అంశం మీద బుధవారం కార్యశాల జరిగింది. కార్యక్రమానికి నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు క్వాంటమ్ టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎస్ఆర్ఎం రసాయనశాస్త్ర ఆచార్యులు కె.కె.ఆర్.దత్తా గ్రాఫిన్ తయారీ, వివిధ విభాగాల్లో దాని అనువర్తనాలను వివరించారు. యోగి వేమన విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మమతకుమారి భిన్నరకాల మెటీరియల్స్, దాని అనువర్తనాలను తెలిపారు. యోగి వేమన వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీత గణిత అనువర్తనాలను వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి జాగర్లమూడి మురళీ మోహన్, ప్రిన్సిపల్ పి.గోపీచంద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.సాంబశివరావు, గణిత, భౌతిక, రసాయనశాస్త్రాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

థ్యాంక్యూ సీఎం సార్..

చైల్డ్ కేర్ సెలవు సడలింపుల్లో ఏపీనే ప్రథమం

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతి క్యాపిటల్ యూనిట్‌కు నూతన కార్యవర్గాన్ని నగరంలోని రెవెన్యూ భవన్‌లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం పిల్లల సంరక్షణ సెలవు వయోపరిమితి సడలింపు జీవోను కూటమి ప్రభుత్వం జారీ చేసిన క్రమంలో 'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ ఏపీ ఐకాస మహిళా నేతలు పేర్కొంటూ జీవోను హర్షాతిరేకాలతో స్వాగతించారు. ఇలా జీవో ఇవ్వడం భారతదేశంలో ఏపీనే మొదటి రాష్ట్రమని, ఇది చారిత్రాత్మక ఉత్తర్వులని సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గంతో పాటు ఏపీ ఐకాస అమరావతి మహిళ విభాగ రాష్ట్ర సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి, సైకం శివకుమారి, వీఎస్ సాయిలక్ష్మి పాల్గొన్నారు.

క్యాపిటల్ యూనిట్ మహిళా విభాగ నూతన కార్యవర్గం

ఏపీ ఐకాస అమరావతి క్యాపిటల్ యూనిట్ మహిళా విభాగ అధ్యక్షురాలుగా నర్రా సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా షేక్ మోతి, సహ ఛైర్‌పర్సన్‌గా కె.గౌరి, కో-ఛైర్‌పర్సన్లుగా ఆర్.పాపమ్మ, వై.పద్మజ, వీఎన్‌జేపీ కుమారి, కార్యదర్శులుగా ఎస్‌కే షరీపున్నిసా, కాకర్ల అరుణాదేవి, బి.విజయలక్ష్మి, మిక్కిలి రాజ్యలక్ష్మి ఎన్నికయ్యారు. ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

పత్రాలు పరిశీలిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, సీఐ సింగయ్య, ఎస్సైలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలో బుధవారం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో బైక్ రేసులు, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై నిఘాపెట్టారు. ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, సీఐలు అశోక్, సింగయ్య, ఎస్సైలు తమ సిబ్బందితో ప్రధాన కూడళ్లలో వాహనాలు తనిఖీ చేశారు. బైక్ రేస్, ర్యాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్ చేస్తున్న 214 మందిని గుర్తించి అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ నిర్వహించారు. యువత చట్టాన్ని గౌరవించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సేవాభావానికి ప్రతీక క్రిస్మస్

క్రిస్మస్ క్రిబ్ వద్ద వైద్యులు డాక్టర్ శనక్కాయల రాజకుమారి, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, సిబ్బంది

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ ప్రేమ, శాంతి, కరుణ, సేవాభావానికి ప్రతీక అని డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా అహల్య హాస్పటల్‌లో క్రిస్మస్ క్రిబ్(యేసు ప్రభువు జనన దృశ్యం)ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ రాజకుమారి మాట్లాడుతూ యేసుప్రభువు జననం మానవత్వం, త్యాగం, సర్వసమానత్వానికి నిదర్శమన్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ సనాతన ధర్మంలో అందరు దేవుళ్లు ఒకటే అన్నారు. పండగను అందరూ కలిసి జరుపుకోవాలన్నారు.

స్క్రబ్‌టైఫస్‌పై ఆందోళన వద్దు

నగరంపాలెం, న్యూస్‌టుడే: ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు(ఈహెచ్ఆర్) నిర్వహించాల్సిన బాధ్యత సీనియర్ అసిస్టెంట్లదని, పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ఎలాంటి సమాచారం, సమస్యలైన ఈ-ఆఫీస్ ద్వారానే జిల్లా కార్యాలయానికి రావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.విజయలక్ష్మి అన్నారు. బుధవారం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌కు డాక్టర్ కె.విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్క్రబ్‌టైఫస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. శరీరంపై తెల్లటి మచ్చలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని, జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పి లక్షణాలు రెండు, మూడు రోజులకు మించి ఉంటే వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం తెనాలి జిల్లా వైద్యశాల, గుంటూరు సమగ్రవైద్యశాలల్లో చికిత్స పొందాలన్నారు.

ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీఐ గంగా వెంకటేశ్వర్లు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ర్యాష్ డ్రైవింగ్, టీజింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు హెచ్చరించారు. రింగ్‌రోడ్డు, లక్ష్మీపురం, పట్టాభిపురం ప్రాంతాల్లో పోలీసులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ర్యాష్ డ్రైవింగ్‌తోపాటు ఈవ్‌టీజింగ్ చేస్తున్న ఆకతాయిలను పట్టుకుని పట్టాభిపురం ఠాణాకు తరలించారు. సీఐ వెంకటేశ్వర్లు ఆకతాయిలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనాలపై ముగ్గురు ప్రయాణిస్తూ అడ్డదిడ్డంగా నడపడం, విద్యార్థినులను టీజింగ్ చేస్తూ వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

పెన్షనర్లకు సకాలంలో నగదు రహిత వైద్య చికిత్సలు అందించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలను సకాలంలో అందేలా చూడాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి అన్నారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఆర్ అండ్‌బీ క్వార్టర్స్‌లోని సంఘ కార్యాలయంలో బుధవారం సభ జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్ ఆఫ్ పెన్షనర్స్ డి.ఎస్.నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శులు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పెదరత్తయ్య, నగరశాఖ అధ్యక్షులు కరీముల్లా షా ఖాదరి, కార్యదర్శి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణను సత్కరిస్తున్న రైల్వే పెన్షనర్ల సంక్షేమ సంఘం సభ్యులు

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: అరండల్‌పేట యోగి భవన్‌లో పెన్షనర్ల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ హాజరయ్యారు. రైల్వే పెన్షనర్ల సంక్షేమ సంఘం సభ్యులు డాక్టర్ రమణను సత్కరించారు. అనంతరం 21 మంది పెన్షనర్లను డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ సత్కరించారు. సమావేశంలో పెన్షనర్ల కొత్త కమిటీని ఎన్నుకున్నారు. డివిజనల్ ప్రెసిడెంట్‌గా కె.నారాయణరెడ్డి, కార్యదర్శిగా ఎల్.రాఘవబాబు, కోశాధికారిగా వి.ఆదినారాయణ రెడ్డి, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా ఎస్.కోటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా ఎ.వి.హెచ్.మల్లికార్జునరావు, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

సరళంగా చీడపీడల నివారణ మార్గాలు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: రైతులు పంట పొలాల్లో చీడపీడలను గుర్తించి సరైన యాజమాన్య చర్యలు తీసుకునేలా సరళంగా బులిటెన్లను రూపొందించిన శాస్త్రవేత్తలు అభినందనీయులని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. బుధవారం లాంలోని వర్సిటీ పరిపాలన భవన్‌లో నూనె గింజల పంటలు ప్రొద్దుతిరుగుడు, కుసుమ, వరిశలు, నువ్వులు, ఆముదం, ఆవాలు, సోయాబీన్ పంటలను ఆశించే చీడపీడల నిర్ధారణకు, వివిధ పంటల్లో సమగ్ర కలుపు యాజమాన్యంపై రూపొందించిన మూడు బులెటిన్లను శారద జయలక్ష్మీదేవి విడుదల చేసి మాట్లాడారు. సమావేశంలో వర్సిటీ విభాగాల అధికారులు, వ్యవసాయ సమాచారం, ప్రసార కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

(c) eenadu

ఆసక్తి.. అభిరుచులతోనే విజయాలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ ఆసక్తి, అభిరుచులను మార్చుకోవాలని, అప్పుడే విజయాలు అందుకోగలరని పలువురు వక్తలు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ లయోల దేవయ్య ఆడిటోరియంలో బుధవారం 'ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' సంయుక్తంగా 'దశ- దిశ' పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రవేశాల డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, అసిస్టెంటు డైరెక్టర్లు బొబ్బిలి సత్యన్నారాయణ మూర్తి, షణ్ముఖ కుమార్, శారద విద్యాసంస్థల ఛైర్మన్ శారదాదేవి, డైరెక్టర్ జీవీఆర్, విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్‌కే కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేటి నుంచి యువజనోత్సవాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు కేఎల్‌యూ ప్రాంగణం సిద్ధమైంది. ఈ నెల 18, 19, 20 న కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏపీ యువజన సర్వీసుల శాఖ నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు విద్యార్థులే నాయకత్వం వహిస్తున్నారు. వివిధ కళాశాలల విద్యార్థులు వంద మంది మూడు కమిటీలుగా ఏర్పడి ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారిని భాగస్వాములను చేసేలా ఆన్‌లైన్ వేదిక రూపొందిస్తున్నారు. ఉత్సవాలకు మంత్రి లోకేశ్, పలువురు మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు రానున్నారు.

ఇవీ కార్యక్రమాలు...: జానపద నృత్యాలు, గీతాలు, కథా రచన, చిత్రకళ, కవితలు తదితర పోటీలతోపాటు అతిథులు, విద్యార్థుల స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఉంటాయి. 'ఆంధ్రా యువ సంకల్ప్ 2కే25' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు, సదస్సులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

అక్కినేని నాగేశ్వరరావు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నటుడు నాగార్జున, జస్టిస్ బట్టు దేవానంద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యేలు వర్ల, వెనిగండ్ల రాము తదితరులు

అక్షర మణిదీపం.. ఏఎన్నార్ కళాశాల

★ దేశం గర్వించే విద్యార్థులను తీర్చిదిద్దిన విద్యాలయం
★ గుడివాడ వేదికగా పూర్వ విద్యార్థుల మధుర స్మృతులు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం- న్యూస్‌టుడే, గుడివాడ: గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల దేశం గర్వించే విద్యార్థులను తీర్చిదిద్దిందని వక్తలు కొనియాడారు. వజ్రోత్సవ వేడుక సందర్భంగా రెండో రోజు బుధవారం పూర్వ విద్యార్థులు కళాశాలలో తమ మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకంటే ఉన్నత స్థాయికి ఎదిగి [illegible] కేంద్ర హోంశాఖ విశ్రాంత కార్యదర్శి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కె.పద్మనాభయ్య మాట్లాడుతూ, ఎందరో ఉజ్వల భవితను అందించిన ఏఎన్నార్ కళాశాల మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఇక్కడ ఉండే ఉన్నతమైన అధ్యాపక బృందం కృషితోనే తాను ఐఏఎస్ సాధించానని తెలిపారు. రాజ్యసభ మాజీ సభ్యుడు యలమంచిలి శివాజీ, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా, అక్కినేని నాగసుశీల, అక్కినేని జ్యోత్స్న తదితరులు ప్రసంగించారు. వజ్రోత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు కె.ఎస్.అప్పారావు, అధ్యక్ష, కార్యదర్శులు కళ్లి శ్రీనివాస్, డాక్టర్ సూరపనేని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పర్వతనేని కృష్ణప్రసాద్, కోశాధికారి పి.రాజ భూషణరావు, సభ్యులు ప్రసాద్, రమణకుమార్, శాస్త్రి, ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున అభివాదం

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

ఇక అంతా ఆన్‌లైన్!

దుర్గగుడిలో అన్ని సేవలకూ డిజిటల్ చెల్లింపులే
తాజాగా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిన ఆలయం

విజయవాడ దుర్గగుడిలో ఇక నుంచి దర్శన టిక్కెట్లు సహా అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే పూర్తిగా అందుబాటులో ఉంచుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. దేవస్థానంలో నగదు రహిత డిజిటల్ చెల్లింపులను పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. దర్శనాలు, ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు, వసతి, ప్రసాదాలు, కేశఖండన, అన్ని విరాళాలు.. ఇకనుంచి డిజిటల్ చెల్లింపులతో జరగనున్నాయి. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆలయ ఈవో శీనానాయక్ బుధవారం విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక లక్ష్యాలు నిర్దేశించారు..

రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలు అన్నింటికీ ప్రత్యేకంగా లక్ష్యాలను నిర్దేశించి మరీ డిజిటల్ చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ప్రతిరోజు ఏ ఆలయంలో ఎక్కువ ఆన్‌లైన్ చెల్లింపులు జరిగాయనే ర్యాంకులను ఇస్తున్నారు. తాజాగా బుధవారం 15 ప్రధాన ఆలయాలకు ఇచ్చిన ర్యాంకుల్లో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం మొదటి స్థానంలో ఉండగా, దుర్గగుడి 947 ఆన్‌లైన్ టిక్కెట్లను విక్రయించి.. రెండో స్థానంలో నిలిచింది. భక్తులు అత్యంత తేలికగా రెండు వెబ్‌సైట్లు, యాప్, వాట్సప్ నంబరు ద్వారా టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని ఈవో శీనానాయక్ సూచించారు. – ఈనాడు, అమరావతి

చేతివాటం ఉండదిక..

టిక్కెట్ల విక్రయాల్లో అక్రమాలకు ఇక అడ్డుకట్ట పడబోతోంది. ఇప్పటివరకూ భౌతికంగానే [illegible] ఇస్తున్నారు. ఈ విధానానికి పూర్తిగా స్వస్తి పలకబోతున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు వారికి నచ్చిన విధానంలో నగదు రహిత చెల్లింపులు జరిపేందుకు వీలుగా.. అన్ని డిజిటల్ పేమెంట్ ఆప్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు.

ముందుగానే టిక్కెట్లను బుక్ చేసుకునేందుకు..

- www.kanakadurgamma.org,
- www.aptemples.ap.gov.in వెబ్‌సైట్లు,
- కనకదుర్గమ్మ ఆలయ మొబైల్ యాప్
- మనమిత్ర వాట్సప్ సేవ: 9552300009

చదువుల గుడిలో.. సేవా కమలం

పుట్టిన ఊరికి.. చదువుకున్న బడికి ఏదైనా చేయాలని చాలా మంది తపన పడుతుంటారు. అయితే ఆయనది ఈ ఊరు కాదు. ఇక్కడ చదువుకోలేదు. కానీ తన ఊరికి ఏదైనా మంచి చేద్దామన్న భార్య కోరికను తీర్చి ఆ భర్త తన ప్రేమను చాటుకున్నారు. తరవాత కొన్నేళ్లకు ఆయన చనిపోయారు. అయినా వారు అందించిన సాయం ఎంతో మంది విద్యార్థులకు ఆసరాగా నిలుస్తోంది. - న్యూస్‌టుడే, గూడూరు

తుర్లపాటి కమల జ్ఞాపకార్థం నిర్మించారిలా..

ప్రసాదరావు దంపతులు

హైదరాబాద్‌కు చెందిన తుర్లపాటి ప్రసాదరావు గూడూరు మండలం తరకటూరు గ్రామానికి అల్లుడు. భార్య అడిగిన వెంటనే తరకటూరు వచ్చి స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. తొలుత బడికి కంప్యూటర్లు, టేబుల్స్ కొనుగోలుకు ఆర్థిక సహకారం అందించారు. ఈ వితరణ కార్యక్రమంలో వసతుల లేమితో సతమతమవుతున్న బడికి మరింత సహకారం అందించాలని అనుకున్నారు. దీనిపై సంప్రదింపులు జరుపుతున్న తరుణంలో ఆయన భార్య కమల అనారోగ్యంతో మృతి చెందారు.

భార్యపై ప్రేమతో బడికి భవనం..

ఆమె చివరి కోరికను తీర్చేలా అత్యాధునిక వసతులతో పాఠశాలలో అదనపు తరగతి భవనం నిర్మాణానికి రూ.30లక్షలకు పైగా వెచ్చించి తన దాతృత్వాన్ని, భార్యపై ఉన్న ప్రేమను చాటిచెప్పారు. దీంతో పాటు విద్యార్థులకు ల్యాబ్, ఇతర వసతులకు కలిపి మొత్తం రూ.40లక్షలకుపైగా సాయం అందించారు. ఇరుకు గదుల్లో చదువుకునే విద్యార్థులు విశాలమైన గదుల్లో చదువుకుంటున్నారంటే వారి సేవాతత్పరతే కారణం. వారి సాయానికి గుర్తుగా తరకటూరు జడ్పీ ఉన్నత పాఠశాల పేరును తుర్లపాటి కమల మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా నామకరణం చేశారు. భవనం నిర్మించి ఏళ్లు గడిచిపోతున్నా పాఠశాల ప్రతి సమావేశంలో వారి సాయం గుర్తుచేసుకుంటారు. ఆమె విగ్రహమూ ఏర్పాటు చేశారు. బడికి ఏ సాయం కావాలన్నా చేయడానికి తాము ఇప్పటికీ సిద్ధంగా ఉన్నామని వారి పిల్లలు ముందుకురావడాన్ని ఉపాధ్యాయులతో పాటు గ్రామస్థులూ ప్రశంసిస్తున్నారు.

ఈ-కార్యాలయ దస్త్రాల పరిష్కారం భేష్

కలెక్టర్‌కు సీఎం ప్రశంస

సమీక్షలో కలెక్టర్

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: ఈ-కార్యాలయ దస్త్రాలను నలుగురు కలెక్టర్లు కొన్ని గంటల్లోనే పరిష్కరించడంలో కృషి చేయగా వారిలో అగ్రస్థానంలో నిలిచిన కృష్ణా కలెక్టర్ బాలాజీని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సీఎం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కలెక్టర్ల సమీక్షలో కలెక్టర్ బాలాజీ పాల్గొన్నారు. వివిధ శాఖల్లో సాధించిన ప్రగతి నివేదిక.. రానున్న ఆరు నెలల్లో అభివృద్ధి లక్ష్యాలు.. వాటిని చేరుకునేందుకు కార్యాచరణను సీఎంకు అందించారు.

రీసర్వే సిబ్బందికి హాజరు మినహాయింపు ఇవ్వాలి: క్షేత్రస్థాయి కార్యాలయాల్లోని సిబ్బంది, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు రీసర్వేలో భాగంగా ఉదయమే క్షేత్ర పరిశీలనకు వెళ్తున్నారని, వారికి కార్యాలయంలో విధుల హాజరు నుంచి మినహాయింపు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సీఎంను కోరారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరుపై సమీక్షలో 26 శాతం సిబ్బంది హాజరు వేయడం లేదని, కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండట్లేదని ఐటీఈ అండ్ సీ ఆర్టీజీఎస్ కార్యదర్శి కె.భాస్కర్ వివరించగా బాలాజీ పైవిధంగా స్పందించారు.

3 నెలల్లో భూగర్భ జలాల పెంపుపై చర్యలు: భూగర్భ జలాల విశ్లేషణలో కృష్ణా జిల్లాలో ఈ ఏడాది జూన్ నాటికి 9.45 మీటర్ల లోతులో నీరు ఉంటే నవంబరు 25 నాటికి 7.69 మీటర్ల లోతు ఉండడంతో 1.76 తగ్గడంపై కలెక్టర్ బాలాజీని సీఎం వివరణ అడిగారు. పంచాయతీరాజ్ శాఖతో ప్రణాళిక సిద్ధం చేసుకొని వచ్చే వర్షాల తర్వాత పెంపుదల చేయాలని సీఎం సూచించారు. బాపులపాడు, గన్నవరం వంటి నాలుగు మండలాలు అప్ల్యాండ్‌లో ఉన్నాయని, అక్కడ 3 నెలల్లో భూగర్భ జలాల పెరుగుదలపై చర్యలు తీసుకుంటామని బాలాజీ తెలిపారు.

సీఎస్ఆర్ నిధుల మంజూరుకు విజ్ఞప్తి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా రూ.2.80 కోట్ల సీఎస్ఆర్ నిధులు తెచ్చేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో భేటీ అయ్యారు. ఆ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సీఎస్ఆర్ నిధులు ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. విజయవాడ జీజీహెచ్‌కు త్వరలో కార్డియాలజీ, ఆప్తాల్మాలజీ, రేడియాలజీ వంటి విభాగాలకు ఆధునిక వైద్య పరికరాలు రానున్నాయి.

హైదరాబాద్‌లో శివాని?

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - విస్సన్నపేట, రెడ్డిగూడెం, గంపలగూడెం: బోర్డు తిప్పేసిన లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ సీఈవో శివాని హైదరాబాద్‌లో తల దాచుకున్నట్లు సమాచారం. తాము కట్టిన సొమ్ము చెల్లించమని డిపాజిటర్ల ఒత్తిళ్లను తట్టుకోలేక అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలిసింది. మరోవైపు ఈమె ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. అసలు ఈ సంస్థ ఎంత మేర డిపాజిట్లు వసూలు చేసింది? ఎంత మందికి చెల్లించింది? అనే వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. సంస్థలో పనిచేసిన కొందరు ఉద్యోగులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. వారి నుంచి ప్రాథమికంగా కొన్ని వివరాలు సేకరించారు. గతంలో పోలీసుల వద్ద వివరాల మేరకు దాదాపు 1,200 మంది నుంచి డిపాజిట్లు వసూలు చేశారు.

ఫిర్యాదుల వెల్లువ... విజయవాడ, విస్సన్నపేట, ఏలూరు, నంద్యాల తదితర ప్రాంతాల్లోని ఎల్‌బీఎఫ్ బాధితులు బుధవారం కూడా విస్సన్నపేట ఠాణాకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శివాని తండ్రి గోవిందరావును పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. రెడ్డిగూడెం మండలం మద్దులపర్వలో సంస్థ ఏజెంట్లుగా ఉన్న కొందరు డిపాజిటర్లను పోలీసులకు ఫిర్యాదు చేయొద్దని భయపెడుతున్నట్లు సమాచారం. సంస్థ స్థాపకుడైన దుర్గాప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడనీ, అతని మృతికి డిపాజిటర్ల ఒత్తిడే కారణమని కుటుంబ సభ్యులతో కేసు పెట్టిస్తామని బెదిరిస్తున్నట్లు మద్దులపర్వవాసులు వాపోతున్నారు. ఇప్పటికి 20 మంది ఫిర్యాదు చేశారు.

అక్కరకొస్తుందని...ఆటో కార్మికులు.. చేతి వృత్తిదారులు.. వ్యవసాయ కూలీలు.. చిరు వ్యాపారులు.. ఇలా పలు వర్గాల వారు అవసరానికి అక్కరకొస్తుందని పెట్టుబడులు పెట్టారు. పేద, మధ్య తరగతి కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని ఎల్‌బీఎఫ్ పెట్టుబడులు ఆకర్షించింది. కూలీలు, డ్వాక్రా సంఘాల సభ్యులతోపాటు పలువురు ఈ సంస్థలో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది.

ఇల్లు కట్టేదెలా?

'ఇంటి నిర్మాణానికి ఆసరాగా ఉంటుందనీ, వడ్డీ అధికంగా వస్తుందని.. కష్టపడి సంపాదించిన రూ.2 లక్షల సొమ్మును పెట్టుబడిగా పెట్టాం. వరుసగా మూడు నెలలపాటు రూ.60 వేల వరకు తిరిగిచ్చారు. రూ.1.40 లక్షలు ఇవ్వాలి. ఏప్రిల్ నుంచి ఇవ్వడం లేదు. ఆరా తీస్తే సంస్థ మూసేసి కనిపించకుండా వెళ్లిపోయారని తెలిసింది. ఇల్లు కట్టుకోవాలనే ఆశతో పెట్టుబడి పెట్టా. మా సొమ్ము తిరిగిచ్చేలా చూడాలి'

- మారేశ్వరమ్మ (మద్దులపర్వ)

ఆలోచన భళా.. ఆచరిద్దాం ఇలా..

స్టెల్లా కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ బాటిళ్లు ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా వాటిని ఒకే చోట వేసేందుకు పెద్ద సైజు బాటిల్ రూపంలో రూపొందించిన ఈ ఇనుప ఫ్రేము ఆకట్టుకుంటోంది. నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ సైతం ఈ రకమైన ఏర్పాట్లు చేస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. -ఈనాడు, అమరావతి

విరుల స్వాగతం

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడలోని మారిస్ స్టెల్లా కళాశాలలో ఫ్లోరీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చే అతిథులను ఇలా పూలతో గడియారం రూపు ఏర్పాటు చేసి విద్యార్థినులు వినూత్నంగా స్వాగతం పలికారు.

సాగులో ఆధునిక పద్ధతుల గురించి తెలుసుకుంటున్న విద్యార్థినులు

బోనస్ మాటున.. బోగస్ వేట..!

అధిక వడ్డీల పేరుతో..

ఈనాడు, అమరావతి

అధిక వడ్డీ ఆశ చూపించి పెద్దఎత్తున డిపాజిట్లు వసూలు చేసి బోర్డు తిప్పేస్తున్న సంస్థలకు ముకుతాడు పడడం లేదు. ఈ సంస్థలు చెప్పే మాటలు, ప్రకటనలు నమ్మి పెట్టుబడి పెడుతున్నారు. చివరకు నట్టేట మునుగుతున్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లతో పెద్దఎత్తున ప్రచారం చేయించి ప్రజలను బోల్తా కొట్టిస్తున్నారు. గత కొంతకాలంగా ఉమ్మడి జిల్లాలో బయట పడుతున్న మోసాల తీరిది.

రోజుకో మాయాజాలం..

★ పెద్దఎత్తున కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయని.. భారీగా ఉద్యోగాలు వస్తాయని ఆశచూపించి దుర్గాప్రసాద్, శివానీ దంపతులు విస్సన్నపేట కేంద్రంగా లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ ఏర్పాటు చేశారు. అధిక వడ్డీ ఇస్తామని ఎరచూపి దాదాపు 2వేల మంది నుంచి రూ.30కోట్ల వరకు పెట్టుబడులు పోగేశారు. సొంతానికి వాడుకుని చివరకు చెల్లించలేక చేతులెత్తేశారు. ఒత్తిడి పెరిగి దుర్గాప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడు. శివానీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ★ అద్విక ట్రేడింగ్ కంపెనీని ఏర్పాటు చేసిన ఆదిత్య.. సుమారు 1,600 మంది నుంచి రూ.413కోట్లు వసూలు చేశాడు. ఫారెక్స్ ట్రేడింగ్, ఈక్విటీల్లో పెట్టుబడుల పేరుతో ఆకర్షణీయంగా ప్రచారం చేశారు. రూ.లక్ష పెడితే నెలకు (6శాతం వడ్డీ) రూ.6వేలు ఇస్తామని ఆశచూపాడు. చివరకు చెల్లించలేక చేతులెత్తేశాడు. ★ సినిమాలకు యానిమేషన్ అందిస్తానని కిరణ్ అనే వ్యక్తి విజయవాడలో యుపిక్స్ సంస్థ ఏర్పాటు చేశాడు. రూ.లక్ష చెల్లిస్తే నెల రోజుల్లో మరో రూ.లక్ష లాభం ఇస్తానంటూ ప్రచారం చేసి రూ.300కోట్లు డిపాజిట్లు వసూలు చేశాడు. ఉద్యోగులు, వ్యాపారులు, అధికారులు పెట్టిన పెట్టుబడులకు యుపిక్స్ సంస్థ బాండ్లు ఇచ్చాడు. డిపాజిట్లు చెల్లించలేక నిర్వాహకుడు చేతులెత్తేశాడు.

పకడ్బందీ నిఘాతోనే అడ్డుకట్ట: అద్విక వ్యవహారం తేలాక జిల్లాలో అన్ని స్టేషన్లలో ఈ తరహా సంస్థల వివరాలు సేకరించారు. అప్పటివరకు సంస్థ ఎంత డిపాజిట్లు సేకరించింది? తిరిగి ఇచ్చే స్థోమత ఉందా? ఎందరు డిపాజిట్‌దారులు ఉన్నారు? వంటివి సేకరించారు. ఈమేరకు విస్సన్నపేటలో లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ వివరాలు తీసుకున్నారు. కొత్త డిపాజిట్లు తీసుకోవద్దని, పాతవి చెల్లించాలని హెచ్చరించి వదిలేశారు. అప్పుడే దీనిపై గట్టి నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుని ఉంటే పేదలు నష్టపోకుండా ఉండేవారు.

సైబర్ నేరాలపై వృద్ధులకు అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఈగల్ టీం చీఫ్ ఐజీ ఆకే రవికృష్ణ

గుడివాడ, న్యూస్‌టుడే: నేటి సమాజంలో సైబర్ నేరాలు నానాటికీ పెరుగుతున్న దృష్ట్యా వృద్ధులు, ముఖ్యంగా పెన్షనర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఈగల్ టీం చీఫ్ ఐజీ ఆకే రవికృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ సంఘం గుడివాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీఓ హోంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అంటే సమాజానికి పునాదులని, వారు సురక్షితంగా ఉండాలన్నారు. అలాంటి వారిని సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారన్నారు. వాటిని ఆపేందుకు సైబర్ నేరాలపై వారికి అవగాహన కల్పించడం తమ విధి అన్నారు. పలు నేరాలను గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వి.ధీరజ్ వినీల్, పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు భవిరి శంకర్‌నాథ్, కార్యదర్శి కె.రామకృష్ణ, వి.వి.మురళీకృష్ణ, బి.ముకుందరావు, జ్యోతేశ్వరరావు, పి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలువలకు 4,715 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాలువలకు బుధవారం 4,715 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 2,813, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 1,816, గుంటూరు ఛానల్‌కు 86 క్యూసెక్కుల చొప్పున నీటిని ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి రైవస్ కాలువకు 1,802, ఏలూరుకు 708, కేఈబీకు 202, బందరు కాలువకు 101 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు.

పాడి రైతుకు రాయితీ దన్ను

పశుగ్రాస విత్తనాలు, దాణా పంపిణీతో ఊతం

ఈనాడు, అమరావతి

పాడి రైతులకు కూటమి సర్కారు రాయితీలతో దన్నుగా నిలుస్తోంది. ట్రిపుల్ ఎస్ వీర్యనాళికలను రాయితీ పంపిణీతో 90శాతం పెయ్య దూడల ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తుండగా పాల దిగుబడి పెరుగనుంది. ఇదే సమయంలో దాణా, పశుగ్రాస విత్తనాలు రాయితీపై రైతులకు అందిస్తున్నారు. చాలా మందికి అవగాహన లేకపోవడంతో ఆర్థిక భారం పడుతోంది. ✦ జిల్లాలో పాడి రైతులు 1.52లక్షల మంది ఉన్నారు. గేదెలు, ఆవులు 5లక్షలకు పైగా ఉంటాయి. పాడి రైతుకు పశుపోషణలో ప్రధాన ఖర్చు ఆహారమే. దీన్ని రాయితీతో అందించేందుకు కూటమి సర్కారు ముందుకొచ్చింది. ✦ పశువులకు బలం కోసం పెట్టే దాణా 50కేజీల బస్తాపై 50శాతం రాయితీ ఇస్తున్నారు. 1,100 విలువైన దీన్ని రూ.550కే రైతులకు ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు 2,400 టన్నుల దాణా చేరగా ప్రస్తుతం పంపిణీ జరుగుతోంది. ✦ పశుగ్రాస విత్తనాలు కూడా 75శాతం రాయితీతో అందిస్తున్నారు. రూ.460 విలువైన 5కేజీల హైబ్రిడ్ రకం పశుగ్రాస విత్తనాల సంచి రూ.115కే అందిస్తున్నారు. ఈ గడ్డి కోసినా మళ్లీ పెరుగుతుంది. బయట కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. జిల్లాలో 95 టన్నులు సరఫరా చేశారు. ✦ మినీగోకులాలు నిర్మించి పశువులకు గూడు కల్పిస్తున్నారు. యూనిట్ విలువ 2పశువులకు రూ.1,15,000, నాలుగైతే రూ.1,85,000, 6 పశువులైతే రూ.2లక్షలు కాగా 10 శాతం చెల్లిస్తే చాలు ఏకంగా 90 శాతం రాయితీ ఇస్తున్నారు. మినీ గోకులాలు 1,799 మంజూరు కాగా ఇప్పటికే 559 నిర్మాణాలు పూర్తి చేశారు.

✦ కచ్చితమైన పెయ్యదూడల ఉత్పత్తికి రూ.300 విలువైన ట్రిపుల్‌ఎస్ వీర్య నాళికలు 50శాతం రాయితీపై పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో రూ.20వేలు లక్ష్యం కాగా ఇప్పటికే దాదాపు 15వేలకు పైగా పంపిణీ చేశారు

పెట్టుబడి సాయం

రైతు దాణా బస్తా రూ.1,100కు కొనుగోలు చేయాల్సిన నేపథ్యంలో నెల సగం సొమ్ము మిగులుతుంది. ఒక్కసారి పశుగ్రాస విత్తనాలు వేస్తే చాలాకాలం పాటు గడ్డి సమస్య ఉండదు. ఒక్క పెయ్య దూడ పుడితే దూడగా ఉన్నప్పుడే రూ.10వేల ఆస్తి ఉన్నట్లే. ఇలా పాడి రైతుకు పరోక్షంగా ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తూనే రాబడి వచ్చే మార్గాలు చూపిస్తోంది. ఏటా ఇదే విధంగా రాయితీలు అమలవుతాయని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల జేడీలు హనుమంతరావు, నరసింహులు తెలిపారు.

భవానీ దీక్షల విరమణ ఆదాయం రూ.1.27 కోట్లు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ సందర్భంగా శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో బుధవారం లెక్కించారు. ఆలయ పరిసరాల్లో ఉన్న 240 బ్యాగులను లెక్కించగా రూ.1,27,90,645 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో శీనానాయక్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని హుండీలను లెక్కించాల్సి ఉందని పేర్కొన్నారు. భక్తులు కానుకలతో పాటు 18 గ్రాముల బంగారం, 2.474 కిలోల వెండి వస్తువులను మొక్కుల రూపంలో చెల్లించారు. ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సభ్యులు వెలగపూడి శంకర్‌బాబు, సరోజనీ దేవి, పద్మావతి ఠాకూర్, సరిత, ఏఈవో సుధారాణి కానుకల లెక్కింపును పర్యవేక్షించారు.

(c) eenadu

తీర గ్రామాల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

* సంబంధిత శాఖ కార్యదర్శిని కోరిన ఎంపీ బాలశౌరి
* పరిస్థితిపై అధ్యయనానికి రానున్న శాస్త్రవేత్తల బృందం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

కేంద్ర భూమి, శాస్త్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శికి సమస్యలు వివరిస్తున్న ఎంపీ బాలశౌరి

కృష్ణా జిల్లాలోని కోడూరు, చిన గొల్లపాలెంలో సముద్ర నీటి తీవ్రతతో ఆయా గ్రామాలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీ బాలశౌరి దిల్లీలో కేంద్ర భూమి, శాస్త్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎం.రవిచంద్రన్‌తో బుధవారం చర్చించారు. 'కోడూరు మండలంలో సముద్ర నీరు పొలాల్లోకి రాకుండా నిర్మించిన అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు దెబ్బతినడంతో ఉప్పునీరు పొలాల్లోకి చొచ్చుకొచ్చి సుమారు 6వేల ఎకరాల భూములు పాడవుతున్నాయి. అలల ఆటుపోట్ల సమయంలో కృష్ణా నది పాయల్లోకి ఉప్పునీరు చేరుతోంది. కోడూరు, నాగాయలంక, మోపిదేవి, మచిలీపట్నంలోని పలు గ్రామాల వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల పునరుద్ధరణ అత్యవసరం. విపత్తు ఉపశమన నిధుల మంజూరు కోసం జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ)కు డీపీఆర్ కీలకం. డీపీఆర్ తయారీకి చెన్నైలోని నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రిసెర్చ్ బృందాన్ని పరిశీలనకు పంపి అధ్యయనం చేయించండి' అని ఎంపీ బాలశౌరి కోరారు.

సముద్ర కోతకు తక్షణ అడ్డుకట్ట అవసరం .. 'కృత్తివెన్ను మండలంలోని చినగొల్లపాలెం సముద్ర కోతలతో కనుమరుగు కానుంది. ఇప్పటికే వందల ఎకరాల వ్యవసాయ భూములు, చెరువులు, పలు నివాసాలు కోల్పోయి గ్రామస్థులు నష్టపోతున్నారు. ఆలస్యం చేస్తే తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం ఏర్పడే ప్రమాదముంది. తక్షణమే సముద్ర కోతకు అడ్డుకట్ట వేసేలా రక్షణ గోడలు నిర్మించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) ద్వారా చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ప్రణాళికలు పంపించాం. చెన్నై ఎన్‌సీసీఆర్ బృందాన్ని చినగొల్లపాలెం పంపి వీలైనంత త్వరగా డీపీఆర్ సిద్ధం చేసేలా చర్యలు తీసుకోండి. నిర్మాణాలకు నిధుల మంజూరుపై ప్రత్యేక చొరవ చూపండి' అని ఎంపీ బాలశౌరి సంబంధిత శాఖ కార్యదర్శిని కోరారు. దిల్లీ నుంచి శాస్త్రవేత్తల బృందాన్ని ఈ నెలాఖరులోగా పంపించి పరిస్థితిపై అధ్యయనం చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎం.రవిచంద్రన్ తెలిపారు.

పాడి రైతు సంక్షేమమే లక్ష్యం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పాల ఉత్పత్తి పెరిగితే రైతుకు, సంస్థకు ప్రయోజనం ఉంటుందని.. కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి గేదెల ఉత్పత్తికి కార్యాచరణ చేపట్టాలని విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం సంచార కృత్రిమ గర్భధారణ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. విజయ డెయిరీ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1.50 లక్షల గేదెలు ఉన్నాయని, వాటిలో 70 వేల పశువులకు గతేడాది కృత్రిమ గర్భధారణ చేశామన్నారు. పాడి గేదెలు సకాలంలో ఎదకు రావడం, చూడి నిలవడం వంటి కీలక ప్రక్రియలో రైతులకు చేయూతనందించేలా బాధ్యత తీసుకోవాలన్నారు. 2030 సంవత్సరం నాటికి రెట్టింపు పాల సేకరణ జరగాలన్నదే తమ లక్ష్యమని, దీని కోసం మేలు జాతి పశుసంపదను వృద్ధి చేయడంపైనే ప్రధాన దృష్టి సారించామన్నారు. పశువైద్య నిపుణుడు ప్రసాద్ లింగం పాల్గొన్నారు.

సిబ్బందికి కరపత్రాలు అందజేస్తున్న ఛైర్మన్ ఆంజనేయులు

వీడనున్న చిక్కులు.. దక్కనున్న హక్కులు..!

మొదలైన వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లు

మైలవరం, న్యూస్‌టుడే

'రెడ్డిగూడెం మండలం నాగులూరుకు చెందిన ఒకరికి సంబంధించిన ఐదెకరాల వ్యవసాయ భూమి సాగులో ఉన్నా.. రెవెన్యూ రికార్డుల్లో పూర్వీకుల పేర్లే ఉన్నాయి. పట్టాదారు పాసు పుస్తకాలను గతంలోనే తెచ్చుకున్నా.. సదరు రైతు పేరిట రికార్డుల్లో నమోదు కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన వారసత్వ భాగస్వామ్య రిజిస్ట్రేషన్ల జీవోతో ఆ రైతు కుటుంబానికి ఊరట కలగనుంది. ఇది ఆ ఒక్క రైతు పరిస్థితే కాదు.. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది రైతులకు దీని ద్వారా మేలు జరగనుంది.

సాగులో ఉన్నా.. సాయానికి నోచుకోక.. దశాబ్దాల కిందట మూజువాణి పంపకాలతోనే పట్టాదారు పాసు పుస్తకాలు దక్కాయి. అయినా ఎంతోమంది రైతుల పేర్లు నేటికీ ఆన్‌లైన్‌లో లేవు. సాగులో ఉన్నా.. రికార్డుల్లో లేకపోవడంతో సాయానికి అర్హత సాధించడం లేదు. ఈ తరుణంలో అతి తక్కువ రుసుంతో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లకు కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో వేలాది మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

రూ.1000 చాలు.. ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా రూ.100, రూ.1000 వ్యయంతో వారసుల పేరిట రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు. ఈ మేరకు తాజాగా ఈ నెల 5న ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసింది. అందులో భాగంగా రూ.10 లక్షల లోపు డాక్యుమెంటు విలువ గల భూముల రిజిస్ట్రేషన్‌కు రూ.100, అంతకుమించి ఉన్న భూములకు రూ.1000తో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశాలిచ్చింది.

కావాల్సినవి ఇవే..
- ఆస్తి కలిగిన రైతు మరణిస్తే అతని మరణ ధ్రువీకరణ పత్రం.
- కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం (ఎఫ్ఎంసీ).
- 1బి, అడంగల్‌లో అతని పేరు నమోదై ఉండాలి.
- ఎఫ్ఎంసీలో ఉన్న అందరికీ వాటాలు రాసుకోవాలి.

వ్యవసాయ భూములకే..

ప్రభుత్వం తాజాగా ఇచ్చిన జీవో ప్రకారం వారసత్వ వ్యవసాయ భూములకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించి వారసులకు భాగస్వామ్య పత్రం రిజిస్ట్రేషన్ చేస్తారు. ఒకే డాక్యుమెంట్ ద్వారా.. ఆన్‌లైన్‌లో పేరున్న వ్యక్తి వారసులందరికీ ఎంతో కొంత వాటాలుగా రాసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే అలాంటి ఇబ్బందులున్న రైతులు సంప్రదిస్తున్నారు. అన్ని ధ్రువీకరణ పత్రాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సంప్రదించాలి. **- నరసింహారావు, సబ్ రిజిస్ట్రార్, మైలవరం**

మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారం

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఆత్కూరు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలకు బానిస కావద్దని.. వాటి వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విద్యార్థులకు సూచించారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్టు ఆవరణలో వివిధ వృత్తి విద్యా కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులతో బుధవారం నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఆధునిక సాంకేతికతపై గ్రామీణ ప్రాంతాలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముప్పవరపు ఫౌండేషన్, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు అందిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ తరగతుల గురించి వివరించారు. ఆయా కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రమాణపత్రాలు, ఉద్యోగాలు పొందిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టు సీఈవో శరత్‌బాబు, విజయవాడ చాప్టర్ కార్యదర్శి చుక్కపల్లి ప్రసాద్, డైరెక్టర్ పరదేశి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న యువతతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ట్రస్టు ప్రతినిధులు

బకాయిల చెల్లింపులో విశ్రాంత ఉద్యోగులకు ప్రాధాన్యం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పింఛను లేదా ఇతర బకాయిలను ముందుగా విశ్రాంత ఉద్యోగులకు చెల్లించేలా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏపీఎస్‌జీఆర్‌ఈఏ) విజయవాడ శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొప్పరాజు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు పింఛను పొందడానికి డీఎస్ నకారా పోరాటమే కారణమన్నారు. ఏపీఎస్‌జీఆర్‌ఈఏ ప్రతినిధులు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సులువుగా పింఛను తదితర ప్రయోజనాలు పొందడానికి డిజిటలైజేషన్ దోహద పడుతుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం తరహాలో పింఛనర్ల దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంఘ ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగుల సంఘ నేతలు, జిల్లా ఖజానా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సూపర్ సీనియర్ పింఛనుదారులు 12 మందిని సత్కరించారు.

గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లాలో మాదక ద్రవ్యాలు, గంజాయి తదితరాల వినియోగం, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో గన్నవరం వద్ద పట్టుబడిన 112 ప్యాకెట్ల గంజాయి, అదుపులోకి తీసుకున్న నిందితుడిని చూపిస్తూ అందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గన్నవరం ఎస్సై మంగళవారం సాయంత్రం బీబీ గూడెం అండర్‌పాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా గుర్తించిన కారును ఆపి సోదాలు నిర్వహించారు. కారుల్లో రూ.5.60లక్షల విలువ చేసే గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో పాటు కారు నడుపుతున్న పుణేకు చెందిన దీపక్‌తుపేను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను పుణేకు చెందిన వైష్ణవి లవన్ కోసం ఒడిశాలోని బలంగీర్‌లో రాజ్‌కుమార్, సురాన్‌కర్ణల వద్ద గంజాయి కొనుగోలు చేసి పుణేకు తీసుకెళ్తున్నట్లు అంగీకరించాడు. అతనిపై ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం కేసు నమోదు చేశారు. గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభచూపిన సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా ఈగల్ టీం హెల్ప్‌లైన్ నెం.1972కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారన్నారు. సమావేశంలో ఏఎస్పీలు వీవీనాయుడు, సత్యనారాయణ, గన్నవరం డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ శివప్రసాద్, ఈగల్‌టీం సీఐ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

ఘనంగా పింఛనుదారుల దినోత్సవం

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ పింఛనుదారుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రెవెన్యూ భవన్‌లో పింఛనుదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ జిల్లా డీడీ రవికుమార్, సబ్‌ట్రెజరీ అధికారి శోభన్ బాబు తదితరులు మాట్లాడుతూ విశ్రాంత ఐఏఎస్ అధికారి నకారా పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు మూలవిరాట్‌గా పేర్కొన్నారు. ఆయన చొరవతోనే విశ్రాంత ఉద్యోగులు ఎవరి మీద ఆధారపడాల్సిన అవసరం లేకుండా స్వతంత్రంగా సగర్వంగా జీవనం సాగిస్తున్నారన్నారు. పింఛనుదారులు ప్రతి ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా 75 ఏళ్లు దాటిన 14 మంది పింఛనుదారులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏటీవో శ్రీదేవి, రెవెన్యూ అసోషియేషన్ నాయకులు గుడివాడ రామస్వామి, ఏవీ ప్రసాదరావు, కేఎస్ఎస్ కోటేశ్వరరావు, బ్రహ్మం, నరసింహారావు, సుబ్బారావు, పలువురు పింఛనుదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శోభన్‌బాబు, వేదికపై రవికుమార్ తదితరులు

శిరస్త్రాణం.. శిరోధార్యం

నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై విద్యార్థులతో ప్రదర్శనలు నిర్వహించారు. ట్రాఫిక్ ముఖ్య కూడళ్లతో పాటు ప్రకాశం బ్యారేజీ వద్ద పెద్దఎత్తున విద్యార్థులు శిరస్త్రాణంపై ప్లకార్డులు ప్రదర్శించి వాహనదారులకు అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. ట్రాఫిక్ డీసీపీ షేక్ షిరీన్‌బేగం ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. **-ఈనాడు, అమరావతి**

పీఏసీఎస్ సీఈవో సస్పెన్షన్

మైలవరం: తోలుకోడు వ్యవసాయ పరపతి సహకార సంఘం(పీఏసీఎస్) సీఈవో చినవెంకటేశ్వరరావును సస్పెండ్ చేస్తూ కేడీసీసీ సీఈవో శ్యామ్ మనోహర్ ఉత్తర్వులిచ్చారు. తదుపరి ఆదేశాలిచ్చే వరకు సస్పెన్షన్ కొనసాగించాలని డీఆర్వోకు సూచించారు. సీఈవో ఆదేశాల మేరకు సస్పెండ్ చేసి.. బుధవారం నుంచి పీఏసీఎస్ కార్యాలయంలో విచారణ కొనసాగిస్తున్నారు. విధుల నిర్వహణలో అలసత్వం, నిధుల దుర్వినియోగం, రుణ లావాదేవీల్లో అక్రమాలపై పలువురు రైతుల ఫిర్యాదులతో సంఘం ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ప్రాథమికంగా చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. పొరుగు గ్రామాల్లో రుణాలు అందని వారికి రుణాలిప్పిస్తూ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఫిర్యాదులు.. మాదు వెంకటేశ్వరావు అనే వ్యక్తికి లాంగ్ టర్మ్ రుణంగా రూ.3 లక్షలు మంజూరు చేసినా.. చెల్లించకుండా తాత్సారం చేయడంతో సదరు రైతు రెండు నెలల కిందట ఫిర్యాదు చేయడంతో సంఘ నాయకులు విచారించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

చాణక్య బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

23న వెలువడనున్న తీర్పు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితుడు చాణక్య బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్ బుధవారం ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. కోర్టులో ఇరుపక్షాల వాదనలు జరిగాయి. ఉత్తర్వులు ఈనెల 23న ఇవ్వనున్నట్లు న్యాయాధికారి భాస్కరరావు వాయిదా వేశారు. ★ కోర్టుకు తీసుకు వచ్చినప్పుడు వైకాపా నేత చెవిరెడ్డిని కుటుంబ సభ్యులతో మాత్రమే మాట్లాడేలా నియంత్రించాలని సిట్ పిటిషన్‌పై అతని తరపు న్యాయవాది కౌంటర్ వేశారు. వాదనల నిమిత్తం గురువారానికి వాయిదా పడింది. ★అనిల్ చోఖ్రా బెయిల్ పిటిషన్‌పై సిట్ బుధవారం కౌంటర్ వేసింది. వాదనల నిమిత్తం 19కి వాయిదా వేశారు. ★ జైలులో వసతులు కల్పించాలన్న వెంకటేష్ నాయుడు పిటిషన్‌పై 19కి, అనిల్ చోఖ్రా పిటిషన్‌పై 18కి కోర్టు వాయిదా వేసింది.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన విజయవాడ-11, వల్లూరు పూర్ణచంద్రరావు వీధి, లబ్బీపేట, డోర్ నెం:40-5-5/ఎ, వాస్తవ్యులు లేటు గాజుల నారాయణరావు గారి కుమారుడు గాజుల వెంకటేశ్వరరావు గారి సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా ....

మా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులకు యాజమానులైవున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులు యొక్క ఒరిజనల్ దస్తావేజులన్నియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, SARB, కోటి బ్రాంచి హైదరబాద్ లో ఉన్నవి.షెడ్యూలు ధాఖలా అస్తుల గురించి తప్పుడు డాక్కుమెంట్స్ సృష్టించి కొందరు సదరు షెడ్యూలు దాఖలా అస్తులను అన్యాక్రాంతములు చేయుచున్నట్లు గా తెలియవచ్చినది.కావున షెడ్యూలు దాఖలా అస్తులను ఎవ్వరునూ మా క్లయింటు లిఖిత పూర్వకమైన అనుమతి లేకుండా కొనుగోలు చేయరాదనియూ, ఎవరైన తప్పుడు డాక్యుమెంట్స్ ఆధారముగా ఇతరుల వద్ద షెడ్యూలు ఆస్తులను పూర్తిగా గాని, పార్టులు గా గాని కొనుగోలు చేసిన యెడల అవి మా క్లయింటును బైండు చేయజాలవనియు, దరిమిలా మా క్లయింటు తీసుకొను అన్ని చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ కేసులకు భాధ్యలగుదురనియు అందరికి ఇందు మూలము గా తెలియజేయడమైనది.

షెడ్యూలు

1వ అయిటం: విజయవాడ, ఆటోనగర్, రీ సర్వే నెం:403 , ఫ్లాట్ నెం: 56, 57, 82 మరియు 83ల్లు లలో ఈ క్రింది హద్దుల మధ్య గల వెరశి 2000 చ.గలలో దానిలో గల ఆర్.సి.సి, ఎ.సి.సి, బిల్డింగ్ అన్ని యాపత్తు యిజ్‌మెంట్ హక్కులు తో సహా హద్దులు తూర్పు :100 అడుగుల రోడ్డు, దక్షిణం: కలకత్త మోటారు స్టోర్సు, ఫాట్ నెం: (53 మరియు 81), పడమర: 60 అడుగుల రోడ్డు, ఉత్తరం: వాసు ఇండస్ట్రీస్, మరియు చలపతిరావు గార్ల ఆస్తి, ఫాట్ నెం:(58 మరియు 86)

2వ అయిటం : విజయవాడ పటమట రీసర్వే నెం: 228/2 డోర్ నెం: 74/2/3, దాఖలా 1064-8 చ.గ.ల స్థలములోని ఆర్.సి.సి, ఎ,సి,సి, బిల్డింగ్ అన్ని యాపత్తు యిజ్‌మెంట్ హక్కులు తో

ఇట్లు:- చోడిశెట్టి మన్మధరావు, శ్రీమతి చోడిశెట్టి నిర్మలత
చోడిశెట్టి సాయి శరణ్, న్యాయవాదులు,
లబ్బీపేట, విజయవాడ-10
ఫోన్:9885443339

Vijayawada ,
Dt.17/12/2025.

కంభంపాటి రామ్మోహన్‌కు మాతృవియోగం

పెద్దఅవుటపల్లి(గన్నవరం గ్రామీణం): తెదేపా సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ తల్లి వెంకట నరసమ్మ (99) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, గద్దె రామ్మోహన్, చింతమనేని ప్రభాకర్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు. రామ్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను త్రిసభ్య కమిటీ వేసి డీఏలు చెల్లించాలని.. ఎంప్లాయిస్‌కు హెల్త్ కార్డులను సత్వరమే అందివ్వాలని రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గన్నవరం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు అవుటపల్లి మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.లవకుమార్‌తో కలిసి బొప్పరాజు మాట్లాడారు. తొలుత విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. అనంతరం పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు విజయకుమార్, గన్నె వెంకట్రావు, ఎస్.నరసింహారావు సూరగాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై హనుమాన్ జంక్షన్ బైపాస్‌లో బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. హనుమాన్ జంక్షన్ ఎస్సై వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా ముసునూరు మండలం చిల్లబోయినపల్లికి చెందిన వీసం వెంకట రాజేష్(21) అవివాహితుడు. విజయవాడలో జోమాటో సంస్థలో పని చేస్తుంటారు. మంగళవారం అర్ధరాత్రి విధులు ముగించుకుని స్కూటీపై, గుర్తు తెలియని మరొక వ్యక్తి(40)తో కలిసి జంక్షన్ మీదుగా ఏలూరు వైపు వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యారు. రాజేష్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, మరో వ్యక్తి ఏలూరు ఆసుపత్రికి తరలించిన తర్వాత మృతి చెందారు. స్కూటీ నడుపుతున్న రాజేష్ మంచు కారణంగా దారి సరిగా కనిపించకపోవడంతో ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. స్కూటీ ముందు భాగం ధ్వంసమైన దాన్ని బట్టి ఈ మేరకు ప్రాథమిక అంచనాకు వచ్చామని, అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా విచారిస్తున్నామని ఎస్సై చెప్పారు. రాజేశ్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని, మరొకరు ఎవరనేది ఆచూకీ తెలియకపోవడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రి శవాగారంలో ఉంచామని తెలిపారు.

నాణ్యమైన విద్యుత్తు అందించాలి

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించాల్సిందిగా ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి.. సిబ్బందిని ఆదేశించారు. సూర్యారావుపేటలోని ఎస్ఈ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ జిల్లా ఎస్ఈ, ఈఈ, డీఈఈ, ఏఈఈలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆధార్ సీడింగ్, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఎస్టిమేషన్లు, పెండింగ్ బకాయిలపై సమీక్షించి వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. పీఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సోలార్ రూఫ్ టాప్స్ బిగించడం, రెవెన్యూ కలెక్షను, ఫీడర్ లెవెల్ సోలారైజేషన్, నూతన సబ్ స్టేషన్ల నిర్మాణంపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. డైరెక్టర్ టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు, ఎస్ఈ హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఎండీ పుల్లారెడ్డి, పక్కన మురళీకృష్ణ యాదవ్

నవోదయ విద్యార్థిని ప్రతిభ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి సేవ సంస్థల విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వేలేరు జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన 11వ తరగతి విద్యార్థిని నాగ హేమ వర్షిణి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. మచిలీపట్నంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు చేతుల మీదుగా బహుమతి అందుకుంది. విద్యాలయ ప్రిన్సిపల్ యదునందన్, వైస్ ప్రిన్సిపల్ ఆదినారాయణ విద్యార్థినిని అభినందించారు.

డీఈవో నుంచి బహుమతి అందుకుంటున్న నాగ హేమ వర్షిణి

ఇగ్నోలో దరఖాస్తుల ఆహ్వానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో జనవరి 2026 నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరానికి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ కె. సుమలత ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీ, ఎంఏ సైకాలజీ, పీజీ డిప్లమో కోర్సులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసేందుకు 2026 జనవరి 31 ఆఖరు తేదీ అని పేర్కొన్నారు. పీజీ రెండో సంవత్సరం, డిగ్రీ రెండు, మూడు సంవత్సరాల్లో సెమిస్టర్ విధానంలో చదివే విద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్‌లైన్ ద్వారా 2026 జనవరి 15 వరకు చెల్లించేందుకు అవకాశం ఉందని తెలిపారు. వివరాలకు ఇగ్నో వెబ్‌సైట్, లేదా కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా లేదా 08662565253 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని వివరించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

విజయవాడ పటమట, కరణంగారి బజార్‌లో 1000 Sft గల అపార్ట్‌మెంట్ ఫ్లాట్ (Old) అమ్మకంనకు కలదు ✆ 98484 40381.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

అశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా బందరురోడ్‌కి అతి సమీపమున నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 93939 59907.

TO LET

COMMERCIAL

పటమట బందరురోడ్డు ఫేస్ గోల్డెన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోరునందు 11x26 కొ.గల షాపు ఆఫీసులకు/షాపులకు అద్దెకు. ✆ 98669 75877, 93962 03890

JOBS

KFC Restaurant Hiring Part-Time/ Full Time. Jobs in Enkepadu SSC Pass. Age: 18-30 yrs. Male/ Female, Salary CTC 15,740/-. ✆ 73824 22874, 93902 05886.

Wanted Accounts Executive to work a reputed company at Vijayawada. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

Wanted Female Telecallers & HR Qlf- Any Degree Sal:Upto 15000+Incentives Job Location:Kankipadu & Benz circle ✆91549 00383

ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 95023 56655.

M.R. Estates నందు మార్కెటింగ్ మేనేజర్స్, టెలీకాలర్స్ (M/F) కావలెను. జీతం 14 వేలు వరకు, వయస్సు 30 సం||లలోపు వారికి ప్రాధాన్యత. విజయవాడ. 92900 95959.

గుజరాత్ బరోడా సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్నా కుక్ కావలెను. ఫోన్: 07069101665

KOTAK నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd,VRS టీచర్స్ మరియు గృహిణులు కావలెను. Q:SSC to P.G. Age:35& Above. ✆ 93813 01748

విజయవాడ కానూరులోని Lift Manufacturing కంపెనీ నందు పనిచేయుటకు Male Helpers కావలెను. 95539 12123.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

ఉన్నత పాఠశాల తనిఖీ

తపసిపూడి (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు బుధవారం తపసిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అసెంబ్లీకి హాజరైన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని, కష్టపడి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు భూపతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

టమాట 45, వంగ 20, బెండ 46, పచ్చిమిర్చి 42, కాకర 46, క్యాబేజీ 24, క్యారెట్ 50, దొండ 43, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 29, గోరుచిక్కుడు 48, దోస 34, సొర 25,20, అరటికాయ 7,8, చిక్కుళ్లు 55, బీర 44, చామదుంప 28, మునగ 20/18, కంద 40, బీట్‌రూట్ 38, కీరదోస 46, బీన్స్ 98, క్యాప్సికం 66, అలసందలు 50, చిలకడదుంప 40, కొత్తిమీర 17/08, పుదీనా 15/05. గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. –న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

సినిమాలు

రేవతి: అఖండ-2
మినీరేవతి: మోగ్లీ
సిరికృష్ణ: అఖండ-2
సిరివెంకట్: అఖండ-2
–న్యూస్‌టుడే మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

మూడు స్తంభాల కూడలిలో విద్యుద్దీపాలకు మరమ్మతులు

✦ నగరంలోని మూడు స్తంభాల కూడలితో పాటు వివిధ ప్రాంతాల్లో రహదారి మధ్యలో విద్యుద్దీపాలు కొన్ని వెలగడం లేదు. దీంతో రాత్రి పూట రాకపోకలకు స్థానికులతో పాటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పలువురు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

✦ నగరంలోని పరాసుపేట కూడలి నుంచి దిమ్మెలసెంటరుకు వెళ్లేదారిలో రోడ్డు పక్కన వేసిన చెత్తను తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

✦ నగరంలోని జడ్పీ కూడలి నుంచి కోనేరుసెంటరు వరకు ప్రధాన రోడ్డు మధ్యలో వివిధ ప్రాంతాల్లో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. గుంతల కారణంగా రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో ఇటీవల చిత్ర కథనం ప్రచురించగా అధికారులు స్పందించి గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకున్నారు.– న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

✦ బంటుమిల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యుత్ నియంత్రికలో నెలకొన్న సమస్య కారణంగా పలు నివాసాలకు లోవోల్టేజీ సమస్య నెలకొంది. వెంటనే స్థానికులు ఈనాడు మేమున్నాం మీకు తోడు ద్వారా లైన్‌మెన్ సత్తిబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి నియంత్రికను సరిచేసి సమస్య పరిష్కరించారు. -న్యూస్‌టుడే, బంటుమిల్లి

? పెడనలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. పాదచారులపై దాడులకు పాల్పడుతున్నాయి -శొంఠి వైదేశ్వరరావు
✔ సమస్యను ఇప్పటికే గుర్తించాం. జీవీల కు.ని. చికిత్సలు చేయించి సంతాన నిరోధక చర్యలు చేపట్టాం. -హరికిశోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? జోగానందరావు కాలనీలో దోమల బెడద తీవ్రంగా ఉంది. పారిశుద్ధ్య చర్యలు పూర్తిగా చేపట్టడం లేదు. -భట్ల శంకర్రావు, మాజీ కౌన్సిలర్
✔ దోమల నివారణ చర్యలు చేపడతాం. -హరికిశోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? కొంకేపూడిలో కోతుల సమస్య తీవ్రంగా ఉంది. -కట్ట నాగరాజు
✔ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. -నాగిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో – న్యూస్‌టుడే, పెడన

? మాది చినపాండ్రాక పంచాయతీ పాశ్వాపురం గ్రామం. రోజూ చెత్త తీసుకువెళ్లడానికి వాహనం రావడం లేదు. -గ్రామస్థులు
✔ పాశ్వాపురం గ్రామానికి చెందిన కార్యదర్శి అనివార్య కారణాల వల్ల సస్పెండ్ అయ్యారు. ఇన్‌ఛార్జిని పంపి సమస్య పరిష్కరిస్తాం. చెత్త రోడ్ల మీద వేయకుండా చర్యలు తీసుకుంటాం. -నూతులపాటి శ్రీనివాసరావు, ఎంపీడీవో, కృత్తివెన్ను – న్యూస్‌టుడే, కృత్తివెన్ను

వయసెరుగని పోరు.. విజయాల జోరు

పరుగు పోటీల్లో క్రీడాకారులు

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

ప్రస్తుత జీవన విధానంలో 40 ఏళ్లు వస్తే చాలు చిన్నచిన్న పనులు చేయడానికీ ఆయాసపడే పరిస్థితి. ఇప్పటికీ అనేక మంది 50 ఏళ్లు పైబడినా వివిధ క్రీడల్లో ప్రతిభతో నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మచిలీపట్నానికి చెందిన పలువురు గత కొన్నేళ్లుగా మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో రాణిస్తూ తమ ప్రత్యేకత చాటుకుంటున్నారు. ఇటీవల గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర 45వ మాస్టర్ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించి బందరు కీర్తిని ఇనుమడింపజేశారు. కలెక్టర్ డీకే బాలాజీ వారిని సత్కరించి అభినందనలు తెలిపారు.

క్రీడా సాధన.. యోగా శిక్షణ

బందరు మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన **బీకే మల్లికార్జునుడు** అటు క్రీడల్లో సాధన చేస్తూనే గత కొన్నేళ్లుగా యోగాలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో 50ప్లస్ విభాగంలో 5 కి.మీ నడక పోటీలో బంగారు పతకం సాధించారు. తాను రోజూ చేసే వ్యాయామం, యోగా సాధన క్రీడల్లో రాణించేందుకు దోహదపడుతున్నాయని ఆయన చెబుతున్నారు.

బోధిస్తూ.. క్రీడల్లో రాణిస్తూ..

ఉపాధ్యాయినిగా తరగతి గదిలో విద్యార్థులకు బోధిస్తూనే క్రీడల్లోనూ రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు బందరు మండలం కరగ్రహారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని **సీహెచ్ సునంద** ఆమె గుంటూరులో నిర్వహించిన పోటీల్లో 45ప్లస్ మహిళల విభాగంలో షాట్‌పుట్‌లో బంగారు పతకంతో ఔరా అనిపించారు. జావెలిన్‌త్రోలో వెండి, లాంగ్‌జంప్‌లో కాంస్యం సాధించడం విశేషం. యోగా సాధనలో దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి పాల్గొన్నారు.

మొదటిసారి పోటీ.. ప్రతిభ చాటి..

కుటుంబీకుల ప్రోత్సాహంతో అథ్లెటిక్ పోటీల్లో మొదటిసారిగా పాల్గొన్న మచిలీపట్నానికి చెందిన **వై.సాంబశివరావు** పతకాలతో మెరిశారు. మాజీ సైనికుడు అయిన ఆయన నగరంలోని ఓ ఫ్యాన్సీ దుకాణం నిర్వహిస్తున్నారు. వ్యాయామం ప్రాధాన్యం తెలిసిన ఆయన కసరత్తులకు కొంత సమయం కేటాయిస్తారు. తన సామర్థ్యాన్ని పరిశీలించుకునేందుకు మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొన్నారు. 45ప్లస్ విభాగంలో షాట్‌పుట్‌లో వెండి పతకం, లాంగ్ జంప్‌లో కాంస్యం గెలుచుకున్నారు.

పరుగు పోటీల్లో పతకాల వేట..

సివిల్ ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ నిర్వహించే మచిలీపట్నంకు చెందిన **టి.శ్రీనివాసరావు**కు వ్యాయామం, క్రీడల్లో పాల్గొనడం అంటే ఇష్టం. మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో 55ప్లస్ విభాగంలో 5 కి.మీ, 100 మీటర్ల పరుగు పోటీల్లో కాంస్యం సాధించారు.

గోపును సన్మానించిన తెదేపా శ్రేణులు



సత్యనారాయణను అభినందిస్తున్న తెదేపా నాయకులు

వన్నారుకానూరు (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణను తెదేపా నాయకులు, శ్రేణులు బుధవారం సన్మానించారు. గోపు సత్యనారాయణ తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించేందుకు అధిష్ఠానం పరిశీలిస్తున్న నేపథ్యంలో తెదేపా నాయకులు ఆయనను సన్మానించారు. పెదపట్నంకు చెందిన దాసి విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పిల్లలు ఆలయాలకు వెళ్లేలా తల్లిదండ్రులు చూడాలి

ఆలయ నూతన కమిటీతో గోపీచంద్ తదితరులు

కరఅగ్రహారం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: పిల్లలు దేవాలయాలకు తప్పనిసరిగా వెళ్లేలా చూడడం తల్లిదండ్రుల బాధ్యత అని తెదేపా సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. మచిలీపట్నం మండలం పెదకరఅగ్రహారంలోని శ్రీకోదండరామస్వామి వారి దేవస్థానం అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా పెదసింగు సామేరు, కమిటీ సభ్యులుగా బొర్రా రాము, పడమట నాగేంద్రం, పరసా వెంకటేశ్వరరావు, పరసా ప్రసాద్, పరసా అంకాలు, కట్టా రవికుమార్, తోట సాయి, నల్లగోపుల అమ్మాజీలు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపీచంద్ మాట్లాడుతూ కమిటీ సభ్యులు భక్తుల మనోభావాలను గౌరవిస్తూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్, ఆక్వా కల్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ లంకె నారాయణప్రసాద్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె నాని, తెదేపా నాయకులు తలారి సోమశేఖర్, బొలెం అయోధ్యరామయ్య, పరసా వద్దికాసులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జి, ఎస్పీలను కలిసిన ఏపీపీలు

ఎస్పీకి మొక్క అందజేస్తూ..

పదో అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా న్యాయవాది బోగి రెడ్డి వెంకటేశ్వరరావు, మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా తిరుమాని సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా జడ్జి జి.గోపి, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట పబ్లిక్ ప్రాసిక్యూటర్ లంకె వెంకటేశ్వరరావు ఉన్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

ఉదారత చాటుకోవడం అభినందనీయం

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాంజీ అన్నారు. విశ్వవిద్యాలయంలో ఎంసీఏ చదువుతున్న విద్యార్థికి చికిత్స కోసం మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రూ.25వేల చెక్కు వీసీ చేతుల మీదుగా అందించారు. విద్యార్థులు సైతం రూ.1.50 లక్షలు పోగుచేసి ఇచ్చారు. కార్యక్రమంలో మానవత సంస్థ ప్రతినిధులు జి.కిషోర్, హసీంబేగ్, స్వామి, ముదిగొండ శాస్త్రి, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న ఉపకులపతి ఆచార్య రాంజీ

రెవెన్యూ రికార్డుల పరిశీలన

పెడన, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) కె.చంద్రశేఖరరావు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పెడన విచ్చేసిన ఆయన కార్యాలయంలోని వివిధ విభాగాల రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పీజీఆర్ఎస్ అర్జీలపై సత్వర చర్యలు తీసుకోవాలని, ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ పి.వి.నరసింహారావు, సర్వే ఆర్ఐ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీపీవోగా బాధ్యతల స్వీకారం

పెడన, న్యూస్‌టుడే: మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిగా ఎం.సాంబశివరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. తెనాలి మున్సిపాలిటీ నుంచి ఆయన బదిలీపై పెడన వచ్చారు. పట్టణంలో ఆక్రమణలను నియంత్రించి అనుమతులకు అనుగుణంగా భవన నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో డీఈవో తదితరులు

స్కౌట్స్ శిక్షణతో క్రమశిక్షణ

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: స్కౌట్ శిక్షణ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఉత్తమ వ్యక్తిత్వం అలవరచుకోవడానికి దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు బుధవారం డీఈవోని మర్యాదపూర్వకంగా కలిశారు. లక్నోలో జరిగిన జంబోరి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు డీఈవో చేతుల మీదుగా ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.లలిత్‌మోహన్, ప్రతినిధులు ముద్దారి ప్రసాద్, విజయలక్ష్మి, సుభాషిణి, భాస్కరరావు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్మేసిన తూడు.. రైతుల గోడు..

తరకటూరు నుంచి గూడూరు వరకు ప్రధాన రహదారి పక్కన డ్రెయిన్ గుర్రపు డెక్క, జమ్ముతో అల్లుకుపోయింది. వివిధ గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే మురుగు పారే అవకాశం లేక పొలాల్లోనే తిష్ట వేయడంతో రైతులు పంట నష్టపోవాల్సి వస్తోంది.
– న్యూస్‌టుడే, గూడూరు

వ్యర్థాలు తొలగేదెలా.. మురుగు పారేదెలా?

నగరంలోని వివిధ డ్రెయిన్లలో ఎగువ నుంచి వస్తున్న వ్యర్థాలు కల్వర్టుల వద్ద మేటవేసుకుపోతున్నాయి. వాటిని తొలగించకపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారుతోంది. సుకర్లాబాద ఆర్సీఎం చర్చి ప్రాంతంలో రోడ్డు పక్కన ప్రధాన డ్రెయిన్‌లో వ్యర్థాలు దట్టంగా మేటవేసుకుపోయాయి. దీంతో మురుగుపారక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
– న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

ఖాళీ స్థలాలు.. ఆవరించిన పొదలు

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో ఆవరించిన పొదలతో ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఈడేపల్లి, సర్కారుతోట, ఆర్టీసీకాలనీ, లక్ష్మణరావుపురం, నిజాంపేట, బలరామునిపేట తదితర ప్రాంతాల్లో అనేక మంది తమ స్థలాలను ఖాళీగా వదిలేశారు. ఈడేపల్లి పరిధిలో ప్రభుత్వ వృద్ధాశ్రమం నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే దారిలో రోడ్డు పక్కన ముళ్ల పొదలు దట్టంగా అల్లుకుపోవడంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషసర్పాల సంచారంతో భయపడుతున్నారు. –న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

నేడు మండల కేంద్రాల్లో సైన్స్ ప్రదర్శనలు

పెడన గ్రామీణం: జిల్లాలో ఈ నెల 18న మండల కేంద్రాల్లో విద్యా వైజ్ఞానిక సైన్స్ ప్రదర్శనలు జరుగుతాయని జిల్లా సైన్స్ అధికారి జాకీర్ అహ్మద్ తెలిపారు. ఒక్కొక్క మండలం నుంచి విద్యార్థులకు సంబంధించి ఏడు నమూనాలు, ఉపాధ్యాయుడికి సంబంధించి ఒక నమూనా ఎంపిక చేసి జిల్లాకు పంపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మార్సీలు, అందుబాటులో ఉన్న జడ్పీ పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతుందని పేర్కొన్నారు.

ఉప్పలకలువగుంట పథకానికి ప్రతిపాదనలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ఉప్పలకలువగుంట సామూహిక రక్షిత మంచి నీటి పథకం మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీడీవో అరుణకుమారి తెలిపారు. గుర్రపుడెక్క, తూడు తొలగింపునకు రూ.25లక్షలు, చెరువు చుట్టూ ఫెన్సింగ్‌కు, గట్లు బలపర్చడానికి రూ.25 లక్షలు అవసరమని ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం చెరువు నిర్వహణ బాధ్యత గుత్తేదారుడే చూడాల్సి ఉందని తెలిపారు.

చెరువు తవ్వకాన్ని అడ్డుకున్న వీఆర్వో

ప్రతిఘటించడంతో పోలీసుల రంగ ప్రవేశం

చెరువు తవ్వుతున్న పొక్లెయిన్

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం జింజేరు గౌడపాలెంలో నాలుగెకరాల విస్తీర్ణంలో పురోగతిలో ఉన్న చెరువు తవ్వకాల్ని వీఆర్వో నిమ్మగడ్డ రాందాస్ అడ్డుకున్నారు. ఈ గ్రామంలో అనుమతులు లేకుండా పంట పొలాన్ని చెరువుగా మార్చుతున్నారని సమాచారం అందుకున్న వీఆర్వో తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆదేశాలతో బుధవారం ఉదయం ఆ ప్రాంతానికి వెళ్లి పనులు నిలిపివేయాలని ఆదేశించారు. రైతు వేముల రాంబాబు, ఆయన సోదరులు ప్రతిఘటించడంతో పెడన పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి పోలీసులు తరలివెళ్లడంతో జేసీబీ ఆపరేటర్లు పరారయ్యారు. అనుమతులు తీసుకుని తవ్వకాలు చేపట్టాలని వీఆర్వో ఆదేశించారు.

మాట్లాడుతున్న డీఆర్వో కె.చంద్రశేఖరరావు

పెడన గ్రామీణం: మాట్లాడుతున్న రాధాకృష్ణమూర్తి

బంటుమిల్లి : సన్మానం పొందిన విశ్రాంత ఉద్యోగులు

విశ్రాంత ఉద్యోగులు.. మార్గదర్శకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులు సమాజానికి మార్గదర్శకులని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఆర్వో కె.చంద్రశేఖరరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుని, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలన్నారు. శాఖాపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా ఖజానాశాఖ ఏటీవో ఎంపీపీ శ్రీదేవి, ఎస్‌టీవోలు శ్రీనివాస్, శోభన్‌బాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, విశ్రాంత ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సంఘ నాయకులు శంకరరావు, దుర్గారావు, సత్యనారాయణ, ఎల్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు సీహెచ్ ఆశీర్వాదం, కేఎస్ పటేల్, అంబటి అశోక్‌కుమార్, కె.కృష్ణమోహనరావు, బెజవాడ నాగభూషణం, డీఎల్‌వీ ప్రసాదరావులను ఘనంగా సత్కరించారు.

పెడన గ్రామీణం: పింఛనుదారులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తామని పట్టణ ఎస్‌బీఐ మేనేజర్ కాశీ విశ్వేశ్వరశర్మ తెలిపారు. స్థానిక సాయిబాబా మందిరంలో బుధవారం సాయంత్రం పెడన పట్టణ, మండల యూనిట్ పింఛనుదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి పెడన యూనిట్ అధ్యక్షుడు మట్టా రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించగా సీనియర్ పింఛనుదారులు ఎం.మధుసూదనరావు, అబ్దుల్ హమీద్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఫణిభూషణరావు, వైకేఎస్ మల్లయ్య, మీనాకుమార్, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి: స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో బుధవారం ఆ సంఘ అధ్యక్షుడు చండిక గంగాజలరావు అధ్యక్షతన పెన్షనర్స్ డేను నిర్వహించారు. బంటుమిల్లి ఉప ఖజానా అధికారి కె.గోపికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25వ తేదీలోపు ప్రతి పింఛనుదారు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని చెప్పారు. సంఘానికి ఆయన రూ.5వేలు వితరణ అందించారు. గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ షేక్ సలాం పాల్గొని సీనియర్ సిటిజన్స్‌కు బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. కొట్టే నాగభూషణం, గంటయ్య, పి.పద్మనాభరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని సదుపాయాలు సక్రమంగా ఉండాలి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: సచివాలయాల్లో అంతర్జాలం, తాగునీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలు, అన్ని రకాల సదుపాయాలు సక్రమంగా ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ అన్నారు. బుధవారం సాతులూరు, అర్తమూరు-2, పెదతుమ్మిడి సచివాలయాలను ఆమె పరిశీలించారు. పెదతుమ్మిడి సచివాలయంలో అంతర్జాలం సరిగ్గా పనిచేయడం లేదని గుర్తించి సరిచేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో ఉదయం 10.30 గంటల లోపు హాజరు నమోదు చేయాలని చెప్పారు. బయటకి వెళ్లేటప్పుడు మూమెంట్ రికార్డులో ఎక్కడికి వెళ్తున్నారనేది నమోదు చేయాలని సూచించారు.

నందమూరులో సజావుగా టెట్

పెడన, పెడన గ్రామీణ: నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) సజావుగా జరుగుతోంది. ఈ నెల 10న ప్రారంభమైన ఈ పరీక్షలు 20 వరకు జరుగుతాయని కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డా.బీఆర్ఎస్ రెడ్డి చెప్పారు. బుధవారం 181 మంది అభ్యర్థులకు 160 మంది హాజరయ్యారు.

✝ "నీతిమంతుని జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదకరమగును" సామెతలు : 10:7 ✝

అమృతమూర్తికి 27వ వార్షిక శ్రద్ధాంజలి

(లేటు) శ్రీ అరిగెల లక్ష్మీనరసింహం గారు (సామ్యేల్)
Rtd. టీచర్, రాంజీ హైస్కూల్
(లేటు) అరిగెల పోతురాజు (నిమ్మకూరు) గారి ఏకైక కుమారుడు
D.No. 23-233-11-2, బచ్చుపేట, మచిలీపట్నం
జననం: 04-09-1931 మరణం: 18-12-1998

ప్రేమాభిమానాలకు, మమతానుబంధాలకు విలువనిస్తూ.. మంచితనం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా మా అందరి అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి మా జీవితాలకు పూలబాట వేసిన మీరు మా నుండి దూరమై దివికేగి నేటికి 27 సంవత్సరాలైన సందర్భంగా మేము మీకు అర్పిస్తున్న శ్రద్ధాంజలి

కుటుంబ సభ్యులు

మనుమలు: యం. ప్రేమ్ వసంతకుమార్, జి. పవన్ కుమార్, డి. శ్యామ్ అరుణ్, వి. సందీప్ కుమార్, అరిగెల సన్నీ ప్రశాంత్‌బాబు, అరిగెల అభిషేక్, ఎన్. అభిలాష్ పాల్, గాలంకి దినేష్ కుమార్

కుమారులు - కోడళ్ళు:
అరిగెల రవీంద్రనాథ్‌బాబు - నిర్మలజ్యోతి
అరిగెల రఘునాథ్‌బాబు - మేరిజోన్స్
అరిగెల రమేష్‌నాథ్‌బాబు - శౌరికుమారి

కుమార్తె - అల్లుడు:
గాలంకి అరుణకుమారి - గాలంకి సతీష్‌కుమార్

మనుమరాండ్రు: యం. స్రవంతి, జి. రమ్య, డి. కీర్తి, వి. అనిషా, అరిగెల ఆరాధ్య, ఎన్. శ్రీజ
మునిమనుమలు: యం. సిరిల్‌పాల్, జి. ప్రీతమ్ పాల్, వి. సామ్యేల్ నిస్సి పాల్; మునిమనుమరాండ్రు: డి.రూబి, డి.ఐవి

అలంకరణలో అయ్యప్పస్వామి

ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని రంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలరామునిపేట శ్రీరామానుజాచార్య సంస్థాన్‌లో గుదిమెళ్ల శ్రీకర రామానుజస్వామి ఆధ్వర్యంలో పూజా క్రతువులు జరిపించగా భక్తులు పాల్గొన్నారు. చెమ్మనగిరిపేట అయ్యప్ప ఆలయంలో నిర్వహిస్తున్న మండల పూజా మహోత్సవాల్లో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

శ్రీరామానుజాచార్య సంస్థాన్‌లో దేవతామూర్తులు

పైడమ్మ ఉత్సవ ఆదాయం రూ.5.47లక్షలు

పెడన, న్యూస్‌టుడే: ఈ నెల 4 నుంచి 14 వరకు పెడనలో జరిగిన పైడమ్మ తల్లి ఉత్సవాల్లో హుండీ ద్వారా రూ.5.47లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో గోవాడ వెంకట కృష్ణారావు చెప్పారు. అలాగే 700 మిల్లీ గ్రాముల బంగారం, 128 గ్రాముల వెండి వస్తువులు ఉన్నట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దాసు వాయునందనరావు, ఆసాది దాసు శ్యాం, సభ్యులు శీలం సత్యనారాయణ, మల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పర్యవేక్షక అధికారిగా పీవీఎన్‌వీ ప్రసాదరావు వ్యవహరించారు. పెడన సాయి సేవా సమితి సభ్యులు లెక్కింపులో పాల్గొన్నారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ఐఎస్‌బీడీ ఉపాధ్యక్షుడిగా రాజీవ్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఇండియన్ సొసైటీ ఆఫ్ బఫెల్లో డెవలప్‌మెంట్(ఐఎస్‌బీడీ) జాతీయ ఉపాధ్యక్షుడిగా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన చిలకపాటి రాజీవ్ ఎంపికయ్యారు. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన ఐఎస్‌బీడీ జాతీయ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా రాజీవ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు రాజీవ్‌ను అభినందిస్తూ లేఖ రాశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

- కానూరు తులసీనగర్‌లో మురుగు రోడ్డుపై పారుతోందని స్థానికులు 'మేమున్నాం. మీకు తోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ షేక్ నజీర్ స్పందించి.. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.
- పోరంకి యాదవుల బజారులో కొన్ని రోజులుగా చెత్త కుప్పలు తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ షేక్ నజీర్ స్పందించి.. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.
- యనమలకుదురు లాకుల సెంటర్లో మాంసం వ్యర్థాలు రోడ్లపై వేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా. కమిషనర్ షేక్ నజీర్ స్పందించి.. సమస్య పరిష్కరించారు.

- న్యూస్‌టుడే, కానూరు, పోరంకి, యనమలకుదురు

రోగులతో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ శేషుకుమార్

వైద్యశాలలో సదుపాయాలు కల్పిస్తాం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సామాజిక ఆరోగ్య కేంద్రాల జిల్లా అధికారి డాక్టర్ శేషుకుమార్ అన్నారు. ఉయ్యూరు సీహెచ్‌సీని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడారు. వారికి అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని సదుపాయాలున్న ఈ వైద్యశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుండెపోటుకు గురైన వారికి అత్యవసరంగా అందించే ఇంజెక్షన్ అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. పిల్లల విభాగంలో మరిన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మురళి నుంచి పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మండవ జయదేవ్ ఉన్నారు.

పది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం గొల్లనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు విద్యా సామగ్రిని బుధవారం దాతలు పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు చిట్నేని పూర్ణచంద్రరావు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, సత్యనారాయణ మిత్రబృందం పరీక్షలకు కావాల్సిన కిట్లు, ఇతర ఫైల్స్‌ను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జగదీశ్వరరావు, దొండపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల చెరలో కంకిపాడు!

ప్రభుత్వ స్థలాలపై కబ్జాదారుల కన్ను

కంకిపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రం కంకిపాడు నడిబొడ్డున, ప్రధాన కూడళ్లలో విలువైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. ఇప్పటికే వీటిలో చాలా వరకు అన్యాక్రాంతం కాగా మిగతా వాటిపైనా కబ్జాదారుల కన్ను పడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఎలాగంటే..: ముందుగా కబ్జాదారుల కన్ను పడిన స్థలంలో బల్ల, పీటవేసి వయోవృద్ధులు, దివ్యాంగులతో తినుబండారాలు, సిగరెట్లు, షాంపులు తదితర విక్రయాలు చేయిస్తారు. బతుకు దెరువు కోసమని ఎవరూ పట్టించుకోరు. క్రమంగా బడ్డీ, ఆ తర్వాత షెడ్డు వేసి పన్ను చెల్లిస్తారు. అనంతరం పక్కా నిర్మాణం చేసి అద్దెకు ఇవ్వడమో లేక ఆశించిన ధరకు అమ్ముకోవడమో చేస్తారు. ఈ తంతు కంకిపాడులో కొన్ని దశాబ్దాలుగా పరిపాటైంది. పంచాయతీ పాలకవర్గం, అధికారులు స్పందించే సమయానికి పేదరికం పేరుతో స్థలంపై హక్కు, ఇతర ధ్రువీకరణ పత్రాలను అడ్డదారుల్లో పొంది న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.

ప్రస్తుతం ఇక్కడ

కంకిపాడు నడిబొడ్డున ఉన్న బస్టాండ్ చుట్టూ రూ.50 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలున్నాయి. సంచార జాతులు, నిరుపేదల పేరుతో మూడొంతుల స్థలాలపై హక్కు పొందిన వారిలో రూ.10కోట్లకు పైగా స్థిరాస్తులు, నెలకు రూ.50 వేలు అద్దె పొందే వారున్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుతం బందరు రోడ్డు అంచున సంపద కేంద్రం సరిహద్దున ఉన్న రూ.కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం, పెద్ద చెరువు కట్ట, సింహాల బొమ్మ కూడలి, లాకురోడ్డు, అంబేడ్కర్ సెంటర్, పోలీస్‌స్టేషన్, విష్ణువు ఆలయం బజార్లో ఆక్రమణలకు తెరతీశారు. దీన్ని తొలి దశలోనే అరికట్టకుంటే అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి స్థలం దొరకని దుస్థితి నెలకొంటుందన్న అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

విజయవాడ-మచిలీపట్నం రహదారి పక్కన ప్రభుత్వ స్థలం

సర్వే చేయించి తీగ వేయిస్తాం

నంబిగుంట కాలువ, సంపద కేంద్రం మధ్య ఉన్న దాదాపు 20 సెంట్లలో కొంత మేర జలవనరుల శాఖ, మరికొంత ప్రైవేటు స్థలం ఉంది. సర్వే చేయించి చుట్టూ తీగ వేయిస్తాం. మిగత చోట్ల కూడా రక్షణ చర్యలు తీసుకుంటాం. **-ఆర్.చిరంజీవి, ఉపసర్పంచి**

వినతి పత్రాలు పంపుతున్నాం

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు తరచూ వివాదాలకు దారితీస్తున్నాయి. వీటిని తొలి దశలోనే అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వినతిపత్రాలు పంపుతున్నాం. **-ధూళిపూడి కృష్ణకిశోర్, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు**

ఘనంగా జాతీయ పింఛనుదారుల దినోత్సవం

కంకిపాడులో నకారా చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న పింఛనర్ల సంఘ ప్రతినిధులు

కంకిపాడు: పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని.. స్థానిక కన్యకాపరమేశ్వరి మందిరంలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంక్షేమ సంఘం కంకిపాడు శాఖ కార్యవర్గ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పింఛనుదారుల పితామహుడిగా పేరుగాంచిన నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు, నాగేశ్వరరావు, ప్రతినిధులు ఆనందరావు, జనార్దనరావు, సత్యనారాయణ, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటి.. బహుమతులు పొంది

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి విజ్ఞాన్ భారత్ స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కామాక్షి మధురిమ, చరణిమణి, ఆహిల్ అలీలు నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ కొడాలి రామశేషాద్రిరావు, వైస్ ప్రిన్సిపల్ రత్నకుమారి, శ్రీదేవి బహుమతులు అందజేశారు.

విజేతలైన విద్యార్థులతో రామశేషాద్రిరావు, రత్నకుమారి తదితరులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం పట్టణంలోని స్రవంతి హైస్కూల్‌లో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్, వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన డి.రేణుక, ఈ.రామ్‌తేజ్, సీహెచ్.మణికంఠలను ప్రిన్సిపల్ కొమ్మినేని రామకృష్ణ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ రామకృష్ణ

అర్బన్ హెల్త్‌సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన

కానూరు: కానూరులో అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలం కోసం జిల్లా వైద్యాధికారి యుగంధర్ బుధవారం పరిశీలించారు. అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.కోటి కేటాయించింది. భవన నిర్మాణానికి అవసరమైన స్థలం నిమిత్తం అధికారులు పరిశీలన చేస్తున్నారు. కార్యక్రమంలో తాడిగడప పురపాలక కమిషనర్ షేక్ నజీర్, ఈఈ భూషణం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి యుగంధర్, కమిషనర్ నజీర్

ఒక్క రోజులోనే రైతుల ఖాతాల్లో నగదు జమ

ఛైర్మన్ సత్యనారాయణ, సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే బోడే

ముదునూరు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ధాన్యం తోలిన రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే నగదు జమచేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. బుధవారం రాత్రి నిర్వహించిన ముదునూరు పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై.. ఛైర్మన్‌గా పాలడుగు సత్యనారాయణ, సభ్యులుగా వావిలి పేరయ్య, చిమట సాంబశివరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పాలకవర్గాన్ని కోరారు. ముదునూరు-జబర్లపూడి రోడ్డుకు రూ.17 లక్షలు, దూసరపాలెంకు రూ.90 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు యెనిగళ్ల కుటుంబరావు, మొవ్వా వెంకట నాగలక్ష్మి, జ్ఞానశేఖర్, శ్రీనివాసరావు, దండమూడి చౌదరి, వేమూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వేగ పరిమితులు పాటించాలి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: యువత వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులు పాటించాలని పట్టణ సీఐ టీవీవీ రామారావు తెలిపారు. స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో రోడ్డు భద్రతపై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. అందరూ డ్రైవింగ్ లైసెన్సులు పొందాలన్నారు. శిరస్త్రాణం, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనం నడిపేటప్పుడు చరవాణి వాడకం ఎంతో నష్టదాయకమన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలన్నారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వసంతరావు అధ్యక్షత వహించారు. ప్రత్యేకాధికారి సత్యనారాయణ, అధ్యాపకుడు శేఖర్‌బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పట్టణ సీఐ రామారావు

శిరస్త్రాణం తప్పనిసరి

సదస్సులో ప్రసంగిస్తున్న అమర్

కానూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని వరుణ్ మోటార్స్ మేనేజర్ అమర్ అన్నారు. బుధవారం సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం లైసెన్సు దరఖాస్తు విధానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శివరామ్‌ప్రసాద్, వెంకట్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా అధ్యక్షురాలికి అభినందనలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలిగా నియమితులైన గద్దె అనూరాధను గన్నవరం నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు జాస్తి వెంకటేశ్వరరావు, కంఠంనేని కోటేశ్వరరావు, గుండపనేని ఉమామహేశ్వరావు(బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలో ప్రతిభ

విద్యాధరపురం: నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో కోడింగ్ హబ్ ఇన్నోవేషన్స్ బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 5గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. మొత్తం 126 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు.

తిరుప్పావై పారాయణం

వస్త్రాలు అందజేస్తున్న అరుణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభమైన నేపథ్యంలో స్థానిక శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మహిళలు గోదాదేవి సన్నిధిలో తిరుప్పావై పారాయణం చేశారు. అర్చకులు సీతారామాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాకాని అరుణ నూతన వస్త్రాలు అందజేశారు.

శివాలయంలో అభిషేకాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు శ్రీభ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రయోదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరుడికి అభిషేకం చేశారు.

దావాజీగూడెంలో శ్రీకృష్ణుడికి..

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం పట్టణ శివారు దావాజీగూడెంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో కొలువైన శ్రీకృష్ణస్వామికి ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ప్రధానార్చకులు ఏర్పాట్లను రామాచార్యులు పర్యవేక్షించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలంలోని నందమూరులో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మానికొండ శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 'క్రెడిట్ క్యాంప్-కస్టమర్ మీట్' పేరుతో నిర్వహించిన ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్యాంకు రీజినల్ హెడ్ పి.సతీష్ బాబు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. స్వయం సహాయ సంఘాల అభ్యున్నతికి బ్యాంకు తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించారు. బ్రాంచ్ సీనియర్ కె.మురళీ, సర్పంచి టి.బేబీ, మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి పి.భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సతీష్ బాబు

అనధికార వసూళ్లపై విచారణ చేయాలని వినతి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు పట్టణంలో పురపాలక సంఘం సాధారణ నిధులతో నిర్మించిన మైనార్టీల షాదీఖానా అద్దె విషయంలో అనధికార వసూళ్లపై విజిలెన్స్ విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జె.శ్రీనివాస్‌గౌడ్, ప్రతినిధులు బుధవారం మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటివరకు షాదీఖానాకు అధికారిక కమిటీ నియమించలేదన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

రెచ్చిపోతున్న కాపర్ తీగ దొంగలు!

ఆందోళనలో రైతులు

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే

కొద్ది రోజులుగా ఉయ్యూరు మండలం కలవపాముల పరిధిలోని పొలాల్లో వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు సరఫరా చేసే ఇన్సులేషన్ కాపర్ తీగను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించి అపహరించుకుపోతున్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు పంటలకు సకాలంలో నీటి తడులు అందించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోటార్లను తిరిగి పునరుద్ధరించుకునేందుకు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు. దొంగతనాలను నియంత్రించేలా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మోటారు వద్ద కత్తిరించిన తీగ

ఎందుకిలా..: బయట మార్కెట్‌లో కాపర్ తీగ కిలో సుమారు రూ.600- రూ.700 వరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో కొందరు మోటార్ల వద్ద తీగను కత్తిరించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి సమయంలో సింగిల్ ఫేస్ విద్యుత్తు సరఫరా అవుతుంది. ఆ సమయంలో రైతులు కూడా పొలాలకు వెళ్లరు. దీన్ని అదునుగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. కాపర్ తీగ కొనుగోలు, ఏర్పాటు చేయడానికి కర్షకులకు రూ.2500-రూ.3వేల వరకు ఖర్చవుతోంది. ఇప్పటికే రెండు, మూడు పర్యాయాలు ఇలా జరిగిందని చెబుతున్నారు.

ఘటనలు ఇలా..

ఇటీవల కలవపాముల పరిధిలోని వేమండ రోడ్డులో రాత్రి వేళ 25 నుంచి 30 వరకు మోటార్లకు సరఫరా అయ్యే ఇన్సులేషన్ కాపర్ తీగలు కత్తిరించుకు వెళ్లారు. ఈ తరహా ఘటనలు గతంలో కూడా జరిగాయని బాధిత రైతులు వాపోతున్నారు. ◆ అక్టోబరు నెలలో ముదునూరు డొంకరోడ్డులో సుమారు 30 వరకు చోరీలు జరిగాయి.

రాత్రి వేళల్లో గట్టి నిఘా పెడతాం

రాత్రి వేళలో గస్తీ బృందంతో పొలాల్లోని వ్యసాయం విద్యుత్తు మోటార్లపై నిఘా పెడతాం. చోరీలు నియంత్రించేలా గట్టి చర్యలు తీసుకుంటాం. **-సురేశ్‌బాబు, ఉయ్యూరు గ్రామీణ ఎస్సై**

అపరాల సాగుకు ప్రోత్సాహకాలు

నెప్పల్లి (కంకిపాడు), న్యూస్‌టుడే: జాతీయ ఆహార భద్రత, పోషకాల మిషన్‌లో భాగంగా బుధవారం మండలంలోని నెప్పల్లికి చెందిన 25 మంది రైతులకు అపరా సాగు నిమిత్తం ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి ఉషారాణి మాట్లాడుతూ 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రయోగాత్మకంగా మినుము సాగుకు 50శాతం రాయితీపై వేపనూనె, ట్రైకోడెర్మావిరిడి తదితర వ్యవసాయ ఉత్పాదకాలు ఇస్తున్నామన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు చలసాని జోగేంద్రనాథ్, వీఏఏ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

నెప్పల్లి: రైతులకు రాయితీపై ఉత్పాదకాలు అందజేస్తున్న జోగేంద్రనాథ్, ఉషారాణి

ఉపాధి హామీ పేరు మార్పుపై ఆగ్రహం

గన్నవరం గ్రామీణం: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మ గాంధీ పేరు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కార్మిక సంఘ నాయకులు వ్యతిరేకించారు. గన్నవరం గాంధీ బొమ్మ కూడలిలో బుధవారం నిరసన చేపట్టారు. గత పదేళ్లుగా ఉపాధిహామీ నిధులకు కోత విధిస్తూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుకు సకల ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కొండా వీరాస్వామి, జోషి పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

గంజాయి స్వాధీనం.. ఆరుగురి అరెస్టు

పెనమలూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెదపులిపాకలో ఓ ఇంట్లో పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకొని ఆరుగురిని అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. పెదపులిపాక గణపతి నగర్‌లోని ఓ ఇంట్లో కొందరు గంజాయి సేవిస్తున్నట్లు పెనమలూరు ఎస్సై బి.ప్రసాద్‌కు మంగళవారం రాత్రి సమాచారం అందింది. దీంతో సిబ్బందితో కలిసి దాడి చేయగా.. ఆరుగురు వ్యక్తులు గంజాయి కవర్లతో పట్టుబడ్డారు. వీరిలో ఎ.మౌనిక అనే మహిళ ఇంటి యజమానురాలు కాగా జువ్వనపూడి శశికాంత్, వి.దుర్గారావు, గోగం ఫణికుమార్, ఉయ్యూరు వెంకటకృష్ణ, ఆకుల వెంకట మాధవ్ ఉన్నారు. నిందితులు కానూరు, పెదపులిపాక, పెనమలూరు, ప్రసాదంపాడు గ్రామాలకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. వారి నుంచి ఆరు చరవాణులు, రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి బుధవారం అరెస్టు చేశారు.

విజయానికి భావవ్యక్తీకరణే సోపానం

తాడంకి (పమిడిముక్కల), న్యూస్‌టుడే : విద్య, ఉద్యోగాల్లో అవతలి వ్యక్తిని ఆకట్టుకుని విజయం సాధించాలంటే భావవ్యక్తీకరణలో నేర్పు అవసరమని ఉయ్యూరు ఏజీ, ఎస్‌జీ కళాశాల అధ్యాపకులు ఎస్‌కే నజీర్, కె.శాంతిభూషణ్ తెలిపారు. బుధవారం తాడంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కెరీర్ ఫెస్ట్ కార్యక్రమంలో విద్యార్థులకు భవిష్యత్తు మార్గ నిర్దేశం, సంభాషణ చాతుర్యం అంశాలపై స్ఫూర్తి కలిగించారు. ప్రధానోపాధ్యాయుడు వైఎస్ఎన్ ప్రసాద్, ఫెస్ట్ అసిస్టెంట్ రవికుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సంచులు లేవు.. లారీలు రావు!

పెనమలూరు, న్యూస్‌టుడే

పెనమలూరు ప్రాంతంలోని పలు గ్రామాల్లో ధాన్యం రోజుల తరబడి రహదారులు, కల్లాల్లోనే ఉంచాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడిగడప, పెదపులిపాకలో కొందరు కర్షకులు 20 రోజుల కిందట కోత కోసి ఆరబెట్టిన ధాన్యం సంచులు, లారీల కొరతతో మిల్లులకు చేరడం లేదు. నిబంధనల మేరకు తేమ శాతం ఉన్నా సమస్యలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. కిలో మేర మిల్లర్లు కోత పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతుల నుంచి ఓ మిల్లరు రూ.4800 చొప్పున వసూలు చేశారని.. గత్యంతరం లేక తాము కూడా చెల్లించి ధాన్యాన్ని మిల్లుకు పంపాల్సి వచ్చిందని తాడిగడపకు చెందిన ఓ రైతు వాపోయారు. ఆ మొత్తం తిరిగి చెల్లిస్తారో లేదో కూడా తెలియడంలేదని చెప్పారు. వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులు అప్రమత్తంగా లేకపోవడం, ముందు చూపుతో వ్యవహరించకపోవడంతో తాము అవస్థల పాలవుతున్నామంటూ ఆరోపిస్తున్నారు.

తాడిగడపలో రహదారిపై ధాన్యం

పెద్ద రైతులకే న్యాయం

నేను ఐదెకరాలు సాగు చేశా. పంట కోసి 20 రోజులైంది. తేమ శాతం 17 వచ్చినా ఇంత వరకు ధాన్యం మిల్లుకు పంపలేక పోతున్నా. సంచుల కొరత, కాటా వేసేందుకు కూలీలు అందుబాటులో లేకపోవడమే ప్రధాన కారణం. అధికారులు పెద్ద రైతులకే న్యాయం చేస్తున్నారు. కౌలుదారులను కూడా పట్టించుకోవాలి. **- నజీరుద్దీన్, కౌలురైతు, తాడిగడప**

సమస్యలపై సానుకూల స్పందన

కంకిపాడు, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవోల సంఘ నూతన కార్యవర్గ ప్రతినిధులు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి యుగంధర్, పాలనాధికారి సురేష్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాము ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి వారు సానుకూలంగా స్పందించారని అధ్యక్షుడు ఎ.శ్రీనివాసరావు (జిల్లా శాఖ), ఉండి పురుషోత్తమరాజు, సంయుక్త కార్యదర్శి ఆర్.శ్యాంప్రసాద్(కంకిపాడు యూనిట్), వెంకటేశ్వరరావు (ఉయ్యూరు యూనిట్) ఒక ప్రకటనలో తెలిపారు. విధుల నిర్వహణలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని డీఎంహెచ్‌వో సూచించారని పేర్కొన్నారు.

డీఎంహెచ్‌వోను కలిసిన ఎన్జీవోల సంఘ నూతన కార్యవర్గ ప్రతినిధులు

గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై వీరవల్లి వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి(40) దుర్మరణం చెందారు. వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక ఆక్వా పరిశ్రమ ఎదురుగా విజయవాడ వైపు నుంచి ఏలూరు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. మృతుడు మతిస్థిమితం లేని వ్యక్తిగా గుర్తించామన్నారు. మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వాసుపత్రి శవాగారంలో భద్రపర్చి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెట్టు పైనుంచి పడి వృద్ధుడి మృతి

పెనమలూరు: వేప చెట్టు కొమ్మలు నరుకుతూ ప్రమాదవశాత్తు కిందపడిన ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గంగూరుకు చెందిన మద్దాల విల్సన్(79) అనే వృద్ధుడు.. చెట్లు నరుకుతూ జీవనం సాగిస్తుంటాడు. మంగళవారం స్థానిక ఆర్‌సీఎం చర్చి వద్ద వేప కొమ్మలు నరకడానికి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతిచెందాడు.

చికిత్స పొందుతూ కార్మికుడు..

గన్నవరం గ్రామీణం: చికిత్స పొందుతూ కార్మికుడు మృతి చెందిన ఘటన ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాటూరి రాము(42) కాంక్రీట్ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. చిన్నఆవుటపల్లి ఓ ప్రైవేటు కళాశాలలో పని చేస్తుండగా ఫిట్స్ వచ్చి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ కార్మిక సంఘ నాయకుడు అజ్మీర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఆందోళన చేశారు.

(c) eenadu

చదువు

■ e-mail: edc@eenadu.in

కార్పొరేట్ స్కిల్స్

ఎవరూ చెప్పని విజయ రహస్యం!

కార్పొరేట్ సంస్థల్లో కొలువులు ఆశించే యువతలో ఎక్కువ మందికి తగిన విద్యార్హతలూ, నైపుణ్యాలూ ఉండటంతో నియామక పత్రాలు చేతికందుతున్నాయి. అయితే ఉద్యోగంలో చేరిన తర్వాత కొంత మందే ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. మిగిలినవారు ఉన్న స్థితి నుంచి ముందుకెళ్ల లేకపోవడానికి ప్రధాన కారణం 'అలిఖిత నాయకత్వ లక్షణాలను' అర్థం చేసుకోలేకపోవడమే. ఇవి పాఠ్య పుస్తకాల్లో ఉండవు. అధికారిక శిక్షణలోనూ నేర్పించరు. అనుభవం, నిశిత పరిశీలనల ద్వారా తెలుసుకోవాలి.

మన్నించే లక్షణం

జట్టుగా పనిచేస్తున్నప్పుడు కొన్ని సార్లు తప్పులు దొర్లడం సహజం. అందుకు బాధ్యులు దాన్ని సరిదిద్దుకున్న తర్వాత వారిని తప్పుచేసే ఉద్యోగి అనే దృష్టికోణంలో చూడకూడదు. పూర్తిగా విశ్వసించగలిగితే, ఆ ఉద్యోగి మరింత ఉత్సాహంతో పనిచేయడం వీలవుతుంది. పొరపాటును పదేపదే గుర్తుచేస్తే, అభద్రతా భావంతో రిస్క్ తీసుకోవడం మానేస్తారు. బృంద సారథి తనను మన్నించారని భావించినప్పుడు, ఆ ఉద్యోగి నైపుణ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించగలుగుతారు.

ఒక సాఫ్ట్‌వేర్ సంస్థలో రాధిక ట్రెయినీగా చేరింది. ఆమెకు కేటాయించిన ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్‌లో జరిగిన చిన్న పొరపాటు కారణంగా క్లయింట్‌కు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. టీమ్ లీడర్ రాధిక అనుసరించిన పని పద్ధతినీ, క్లయింట్‌కు ఆర్థిక నష్టం కలగడానికి దారితీసిన కారణాలనూ విశ్లేషించారు. ఆర్థిక నష్టానికి కారణమైన పని విధానాన్ని సరిదిద్దే ప్రణాళికను ఆమెకు అర్థమయ్యేలా వివరించి, క్లయింట్‌కు జరిగిన నష్టాన్ని జట్టు సమావేశాల్లో ప్రస్తావించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఆమె చేసిన తప్పు గురించి ఆలోచిస్తూ కుంగిపోకుండా మరింత బాధ్యతతో, జాగ్రత్తగా విధులు నిర్వర్తించింది. రాధిక పని విధానాన్ని పరిశీలించిన టీమ్ లీడర్ మరో రెండు నెలల తర్వాత మరింత కీలకమైన అంతర్గత ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహించే అవకాశం కల్పించారు. ఈ పరిణామం ఆమె సామర్థ్యంపై టీమ్ లీడర్‌కు ఉన్న విశ్వాసాన్ని నిరూపించింది. ఊహించని అవకాశం రావడంతో ఆమె అంకితభావంతో పనిచేసి, ఆ ప్రాజెక్టును విజయవంతం చేసింది.

- నాయకుడి మన్నించే లక్షణంతో ఉద్యోగి ఆత్మవిశ్వాసం, సంస్థ పట్ల విధేయత మరింత పెరుగుతాయి.

ప్రతిఫలం ఆశించని మద్దతు

నిజమైన నాయకత్వమంటే టీమ్‌కు ఒక రక్షణ కవచంలా నిలవడమే. ఎదురు చూడని సందర్భంలో ఉద్యోగులకు మీరందించే మద్దతు ఎంతో విలువైంది. టీమ్ సభ్యులపై క్లయింట్ అసంతృప్తిగా ఉన్నా, సీనియర్ మేనేజ్‌మెంట్ నుంచి సమస్యలు ఎదురైనా.. బృందాన్ని రక్షించడానికి ప్రాధాన్యం ఇవ్వడం సమర్థ నాయకుడి లక్షణం. ఉద్యోగులకు మద్దతు ఇవ్వడం కర్తవ్యంగా భావించినవారే నాయకులు.

- ఈ అలిఖిత నాయకత్వ లక్షణం ఉద్యోగుల్లో భద్రతా భావాన్నీ, సంస్థ పట్ల విధేయతనూ పెంచుతుంది.

అన్నీ మీరే కావద్దు

నిర్ణయాలు తీసుకోవడం నాయకత్వ లక్షణాల్లో ప్రధానమైన అంశం. అయితే వాటిని ఎవరు తీసుకోవాలని నిర్ణయించడం అంతకంటే విలువైంది. ప్రభావవంతమైన నాయకులు ప్రతి నిర్ణయం వెనకా వారే ఉండాలనుకోరు. సమస్యకు దగ్గరగా ఉన్నవారే సరైన పరిష్కారాన్ని సూచించగలరన్న సత్యాన్ని గుర్తించగలగడం సమర్థ నాయకుల లక్షణం. నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు, 'నేను నిర్ణయం తీసుకునే వ్యక్తిని కాను, సరైన వ్యక్తి ఎవరో నిర్ణయించే వ్యక్తిని' అని భావించేవారు గొప్ప నాయకులవుతారు. ఫలితంగా బృందంలోని ప్రతి సభ్యుడిలోనూ యాజమాన్య భావన పెరుగుతుంది.

- నాయకత్వ బాధ్యతను 'ఇతరులను శక్తిమంతం చేసే అవకాశంగా' చూడగలిగే లక్షణం ఉన్నవారు మంచి నాయకులుగా విజయం సాధించగలరు.

రాహుల్ ఒక ఐటీ సంస్థలో టీమ్ లీడర్. బృందంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపేవాడు. మొదట్లో టీమ్ సభ్యులు అతడిని హీరోగా భావించేవారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపడంతో క్రమేణా సభ్యులు సొంత నిర్ణయాలు తీసుకొనే శక్తినీ, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయారు. సమస్యను అర్థం చేసుకున్న రాహుల్ బృందానికి నిర్ణయాధికారాన్ని అప్పగించి, వారిని అనుచరుల స్థాయి నుంచి భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దాడు.

- కార్పొరేట్ సంస్థల్లో నేర్చుకోవలసిన పాఠాలు మీ ఉద్యోగ వివరణ పత్రం (జాబ్ డిస్క్రిప్షన్)లో ఉండవు. పై అధికారులూ, విజయవంతమైన సహోద్యోగులూ 'ఏం మాట్లాడుతున్నారు', 'ఎలా ప్రవర్తిస్తున్నారు' అన్న అంశాలను గమనించండి. ఈ లక్షణాలను అలవరచుకుంటే మీరు సమర్థ నాయకుడిగా ఎదగగలరు. సాంకేతిక నైపుణ్యాలు మిమ్మల్ని ఉద్యోగంలో నిలబెడితే, అలిఖిత నాయకత్వ లక్ష్యాలు కార్పొరేట్ ఉద్యోగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరిస్తాయి.

వ్యూహాత్మక విశ్లేషణ

ఎంబీఏ చదివి ఒక సంస్థలో ట్రెయినీగా చేరిన వినయ్ అక్కడ ఉద్యోగుల వలస పెద్ద సమస్యగా ఉందని టీమ్ మీటింగ్‌లో విన్నాడు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా వ్యూహాత్మక పరిష్కార మార్గాలు అన్వేషించే ప్రయత్నంలో భాగంగా స్వచ్ఛందంగా బాధ్యత తీసుకోవాలని సభ్యులకు టీమ్ లీడర్ అవకాశం ఇచ్చారు. సీనియర్స్ ఎవరూ ముందుకు రాకపోయినా, తాను పరిష్కరిస్తానని వినయ్ బాధ్యత తీసుకున్నాడు. ప్రతి ఉద్యోగితోనూ మాట్లాడి.. మెంటర్‌షిప్, తగిన శిక్షణ అందించాలని మేనేజ్‌మెంట్‌కు ప్రతిపాదించి ఆమోదింపచేశాడు. ఈ చర్యతో టీమ్‌లోని ప్రతి ఒక్కరి పనికీ గుర్తింపు వచ్చి సంస్థలో ఉద్యోగుల వలసలు తగ్గి, ఉత్పాదకత పెరిగింది.

- ఉద్యోగులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపడితే వారు అంకిత భావంతో పనిచేసేలా చేయవచ్చని వినయ్ నిరూపించాడు. అతడిలో ఉన్న నాయకత్వ లక్షణాలను గుర్తించిన యాజమాన్యం టీమ్ లీడర్‌గా పదోన్నతి కల్పించింది.

– దొరైరాజ్,
సీనియర్ జనరల్ మేనేజర్,
ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్

పాత అడ్మిషన్ చెల్లుతుందా?

ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్తిచేసి ఏపీ జెన్‌కోలో కాంట్రాక్ట్ కెమిస్ట్‌గా పనిచేస్తున్నాను. ఉద్యోగం చేస్తూ, బీఈడీలో అడ్మిషన్ తీసుకొని మొదటి సెమిస్టర్ పరీక్షలు రాశాను. కొన్ని కారణాలతో రెండో సెమిస్టర్ పరీక్షలు రాయలేకపోయాను. ఉద్యోగాన్ని మానేసి, వచ్చే విద్యా సంవత్సరంలో బీఈడీ రెండో సెమిస్టర్ కొనసాగించాలనుకుంటున్నాను. అయితే, పాత అడ్మిషన్ చెల్లుబాటు అవుతుందా? మళ్లీ ఇప్పుడు కొత్తగా బీఈడీ మొదటి సెమిస్టర్‌లో అడ్మిషన్ తీసుకోవాలా? - వీరారెడ్డి.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని వృత్తుల్లోనూ బోధన రంగం అత్యంత పవిత్రమైనది. దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగలిగే ఉత్తమ పౌరులుగా విద్యార్థులను మలచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది. దురదృష్టవశాత్తూ మన దేశంలో ఉపాధ్యాయ విద్యలో ప్రమాణాలు రోజు రోజుకీ దిగజారు తున్నాయి.

✦ రెండేళ్ల వ్యవధితో ఉండే బీఈడీ ప్రోగ్రాంను గరిష్ఠంగా మూడు సంవత్సరాల లోపు పూర్తి చేసుకునే అవకాశం ఉంది. కానీ, మీరు పరీక్షలు రాసిన మొదటి సెమిస్టర్ చెల్లుబాటు కాదు కాబట్టి, మీకు మూడేళ్ల వెసులుబాటు లేదు. రెగ్యులర్‌గా ఉద్యోగం చేస్తూ, రెగ్యులర్ బీఈడీలో ప్రవేశం తీసుకొని, నాలుగు సెమిస్టర్ల పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి బీఈడీ పూర్తిచేసినా, అది నిబంధనలకు విరుద్ధం. అందుకని ఆ సర్టిఫికెట్ చెల్లుబాటు కాదు. అలాంటి బీఈడీతో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందినప్పటికీ భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు ఎదురుకావచ్చు. అందువల్ల మీరు ప్రస్తుతం చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగాన్ని వదిలేసి, మళ్లీ బీఈడీ ప్రవేశ పరీక్ష రాసి, మంచి కళాశాలలో ప్రవేశం పొందాలి. రెగ్యులర్‌గా తరగతులకు హాజరై బీఈడీ కోర్సును పూర్తి చేస్తేనే భవిష్యత్తులో ఒక ఉత్తమమైన, బాధ్యతాయుతమైన ఉపాధ్యాయుడిగా రూపుదిద్దుకొనే అవకాశం ఉంది.

> మీరు ఉద్యోగం చేస్తూనే బీఈడీలో ప్రవేశం పొంది, తరగతులకు హాజరు కాకుండా మొదటి సెమిస్టర్ పరీక్షలు రాయడం వల్ల ఆ సెమిస్టర్ చెల్లుబాటు కాదు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

హెచ్‌ఏఎల్‌లో ఆపరేటర్లు

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వివిధ విభాగాల్లో ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
- ఆపరేటర్: 156 పోస్టులు.

అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ. **వేతనం:** నెలకు రూ.22,000. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 25.12.2025. **ఎంపిక:** రాత పరీక్షతో. **వెబ్‌సైట్:** https://hal-india.co.in/home

ఆర్‌బీఐలో నిపుణులు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఎక్స్‌పర్ట్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ● ఎక్స్‌పర్ట్స్ 93 ఖాళీలు **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో యూజీ లేదా పీజీతో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 21 ఏళ్ల నుంచి 62 ఏళ్లలోపు ఉండాలి. **వేతనం:** పోస్టు ప్రకారం నెలకు రూ.3.10 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు చెల్లిస్తారు. **దరఖాస్తు ఫీజు:** జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్‌లకు రూ.600. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీలకు రూ.100. **ఎంపిక:** ఇంటర్వ్యూతో. **వెబ్‌సైట్:** https://opportunities.rbi.org.in/scripts/vacancies.aspx

రామగుండం ఫెర్టిలైజర్స్‌లో..

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్).. రామగుండం, నోయిడా కార్పొరేట్ కార్యాలయాల్లో 36 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు: జనరల్ మేనేజర్, అసిస్టెంట్, డిప్యూటీ మేనేజర్, చీఫ్ మేనేజర్, మేనేజర్, సీనియర్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో బీఈ/బీటెక్/బీఎస్సీ, ఎంబీఏ, సీఏ/సీఎంఏ, ఎమ్మెస్సీ, పీజీ డిప్లొమా, బీఫార్మసీతో పాటు సంబంధిత ఉద్యోగానుభవం ఉండాలి. **వేతన శ్రేణి:** అసిస్టెంట్ మేనేజర్‌కు రూ.50,000 - రూ.1,60,000; డిప్యూటీ మేనేజర్‌కు రూ.60,000 - రూ.1,80,000; మేనేజర్‌కు రూ.70,000 - రూ.2,00,000; సీనియర్ మేనేజర్‌కు రూ.80,000 - రూ.2,20,000; చీఫ్ మేనేజర్‌కు రూ.90,000 - రూ.2,40,000; డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు రూ.1,00,000 - రూ.2,60,000; జనరల్ మేనేజర్‌కు రూ.1,20,000 - రూ.2,80,000.

ఎంపిక: షార్ట్‌లిస్టింగ్, సీబీటీ, ఇంటర్వ్యూలతో.

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో వివరాలు నింపి, ప్రింట్ తీసుకొని అవసరమైన ధ్రువపత్రాలతో నోయిడా కార్పొరేట్ కార్యాలయానికి పోస్టు ద్వారా పంపాలి.

దరఖాస్తు ఫీజు: పోస్టు ప్రకారం రూ.700 - రూ.1000. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు ఫీజు లేదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15.01.2026.

హార్డ్‌కాపీలు స్వీకరించడానికి చివరి తేదీ: 22.01.2026.

వెబ్‌సైట్: https://www.rfcl.co.in/

దరఖాస్తు చేశారా?

- ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్-2026 చివరి తేదీ: 19.12.2025
- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో ఇంజినీర్ ఖాళీలు చివరి తేదీ: 20.12.2025

ప్రాక్టీస్ బిట్స్

జనరల్ స్టడీస్ - చరిత్ర

1. కిందివాటిలో సింధు నాగరికత కాలంనాటి గడ్డం ఉన్న పూజారి విగ్రహానికి సంబంధించి సరికానిది?
   1) ఈ ప్రసిద్ధి లోహ విగ్రహం మొహంజొదారోలో లభించింది.
   2) అర్ధనిమిలిత నేత్రాలు ఉన్నాయి.
   3) ఎడమ భుజం చుట్టూ వస్త్రాలంకరణ ఉంది.
   4) ఈ విగ్రహం తక్కువ ఎత్తుతో ఉంది.
2. సుర్కటుడోలో లభించిన గుర్రం అవశేషాలు గుర్రానివి కావు, కంచర గాడిదవని అభిప్రాయపడినవారు?
   1) మర్టిమన్ వీలర్ 2) సర్‌జాన్ మార్షల్
   3) రోమిలా థాపర్ 4) అలెగ్జాండర్ కన్నింగ్‌హోం
3. సింధు ప్రజల మృతసంస్కారాలకు సంబంధించి సరైంది?
   ఎ) దహనం, ఖననం రెండు పద్ధతులనూ అనుసరించారు.
   బి) దహన ప్రక్రియ ఏకరూపతతో ఉంది.
   సి) పునర్జన్మ ఉంటుందని సింధు ప్రజలు విశ్వసించారు.
   డి) మృతదేహాల పక్కన కొన్ని రకాల వస్తువులు ఉంచి పూడ్చేవారు.
   1) ఎ 2) ఎ, బి, డి 3) ఎ, బి, సి 4) ఎ, డి
4. సింధు నాగరికత పతనానికి ఆర్యుల దండయాత్ర కారణమని అభిప్రాయపడినవారు?
   1) మార్టిమన్ వీలర్ 2) రోమిలా థాపర్
   3) సర్‌జాన్ మార్షల్ 4) ఫైవారందరూ

సమాధానాలు: 1-1, 2-3, 3-2, 4-1.

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

JUNIOR INTER Chemistry — Atomic Structure



Final Exams-2026 IMPORTANT Q&A

1. **Calculate the mass of one mole of electrons.** (2 Marks)

A: Mass of electron = 9.1×10^{-31} kg (or) 9.1×10^{-28} gms.

One mole of electrons has mass = $6.023 \times 10^{23} \times 9.1 \times 10^{-31}$ = $54.8 \times 10^{-8} = 5.48 \times 10^{-7}$ kg.

2. **What is a black body?**

A: The body, which is perfect absorber and emitter of all types of radiations incident on it is called a black body.

3. **Explain Pauli's exclusion principle.**

A: **Pauli's exclusion principle:** According to this principle, "No two electrons in an atom can have the same set of four quantum numbers. This can also be stated as "only two electrons may exist in the same orbital and these electrons must have opposite spins.

4. **What is Aufbau's principle?**

A: **Aufbau's principle:** This principle states, "In the ground state of the atoms, the orbitals are filled in order of their increasing energies". In other words, electrons first occupy the lowest energy orbital available to them and enter into higher energy orbitals only after the lower energy orbitals are filled.

The order in which the orbitals are filled as follows: 1s < 2s < 2p < 3s < 3p < 4s < 3d < 4p < 5s < 4d < 5p < 4f < 5d < 6p < 7s

5. **What is Hund's rule?**

A: **Hund's rule:** This rule deals with the filling of electrons in degenerate orbitals. It states "Pairing of electrons in the orbitals belonging to the same subshell (p, d or f) does not take place until each orbital belonging to that subshell has one electron each (i.e.,) all the orbitals are singly occupied".

Since there are three 'p', five 'd', and seven 'f' orbitals, therefore the pairing of electrons will start in the p, d, and f orbitals with the entry of 4th, 6th, and 8th electrons, respectively.

For more IMP Q & A

Writer: P. Trinadha raja

జనరల్ స్టడీస్ — ఇండియన్ ఎకానమీ

సుస్థిర ప్రగతికి బహుమితీయ వ్యూహం!

ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతున్నప్పటికీ, పేదరికం, ఆదాయం, సంపదలకు సంబంధించి తీవ్రమైన అసమానతలు ఇంకా దేశంలో నెలకొని ఉన్నాయి. లింగ సమానత్వంలోనూ అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. వీటిని పరిష్కరించడంలో పేదరికం లెక్కలు ప్రధానంగా ఉపయోగపడతాయి. ప్రస్తుతం దారిద్ర్యరేఖకు ప్రత్యామ్నాయంగా బహుమితీయ పేదరిక సూచికను నీతి ఆయోగ్ అభివృద్ధి చేసింది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పేదరికాన్ని తగ్గించడానికి నీతి ఆయోగ్ ద్వారా భారత ప్రభుత్వం అనేక సర్వేలు నిర్వహిస్తోంది. కొలమానాలను నిర్దేశిస్తోంది. సామాజిక, ఆర్థిక కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తోంది. ఆ కొలమానాలు, పథకాల గురించి పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. ఆ దిశగా జరుగుతున్న కృషిని తెలుసుకోవాలి.

పేదరికం అంచనాల్లో నీతి ఆయోగ్ పాత్ర

భారతదేశంలో ప్రస్తుతం పేదరిక అంచనాలను నీతి ఆయోగ్ వెల్లడిస్తోంది. ఇందుకోసం జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఓ) నుంచి గణాంకాలతో పాటు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే గణాంకాలనూ పరిగణనలోకి తీసుకుంటోంది. ఆదాయం, ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలు తదితర 12 అంశాల మిళితంగా బహుమితీయ పేదరిక సూచిక (మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్- ఎంపీఐ)ను కూడా అభివృద్ధి చేసి ప్రకటిస్తోంది.

నీతి ఆయోగ్ చర్చాపత్రం

పేదరికంలో అన్ని కోణాలను బహిర్గతం చేసి పరిష్కరించే ఉద్దేశంతో నీతి ఆయోగ్ 2021లో తొలిసారి చర్చాపత్రాన్ని విడుదల చేసింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాల్లో ఉన్న లోపాలను ఇందులో వెల్లడించింది. ఈ చర్చాపత్రం ప్రకారం భారతదేశంలో బహుమితీయ పేదరికం 2013-14లో 29.17% నుంచి 2022-23లో 11.28 శాతానికి తగ్గింది. తొమ్మిది సంవత్సరాల్లో 24.82 కోట్ల మంది బహుమితీయ పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొంది.

గ్లోబల్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (జీఎంపీఐ)



దీనిని 2010 నుంచి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ), ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ (ఓపీహెచ్ఐ) సంయుక్తంగా ప్రకటిస్తున్నాయి. 2025 జీఎంపీఐ నివేదికను 'అతివ్యాప్తి చెందుతున్న కష్టాలు: పేదరికం, వాతావరణ ప్రమాదాలు' శీర్షికతో ప్రచురించాయి. దీని ప్రకారం 109 దేశాల్లోని 6.3 బిలియన్ల మందిలో 1.1 బిలియన్ల ప్రజలు (18.3%) తీవ్రమైన బహుమితీయ పేదరికంలో జీవిస్తున్నారు. ఎక్కువగా యువకులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, తక్కువ మానవాభివృద్ధి దేశాల్లో ఉన్నారు. ◆ జీఎంపీఐ ప్రకారం భారతదేశంలో బహుమితీయ పేదరికం 2005-06లో 55.1% నుంచి 2019-21కి 16.4 శాతానికి తగ్గింది. దేశంలోని పెద్ద రాష్ట్రాలు పేదరికంతో పాటు వనరుల కొరత, తీవ్రమైన వాయు కాలుష్య ప్రభావాలను ఎదుర్కొంటున్నాయి.

పేదరిక నిర్మూలన పథకాలు/కార్యక్రమాలు

భారతదేశంలో ఇటీవలి కాలంలో ఉపాధి కల్పన, సామాజిక భద్రత, గృహనిర్మాణం, ఆరోగ్యం, ఆహార భద్రతపై దృష్టి సారించిన పేదరిక నిర్మూలన పథకాలు, కార్యక్రమాలు అమలవుతున్నాయి.

సామాజిక భద్రత కార్యక్రమాలు: ◆ ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన- పేదలకు అదనపు ఆహార ధాన్యాలు అందించే కార్యక్రమం. ◆ ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన- బ్యాంకింగ్, క్రెడిట్, బీమా తదితర ఆర్థిక సేవలను పొందే విధంగా చేస్తుంది. ◆ ప్రధానమంత్రి ఉజ్వల యోజన- కాలుష్యరహిత వంట ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేలా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాల మహిళలకు ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లు పంపిణీ చేస్తుంది.

> నీతి ఆయోగ్ ప్రకారం గత తొమ్మిదేళ్లలో ఉత్తర్‌ప్రదేశ్‌లో 5.94 కోట్ల మంది, బిహార్‌లో 3.77 కోట్లు, మధ్యప్రదేశ్‌లో 2.30 కోట్లు, రాజస్థాన్‌లో 1.87 కోట్ల మంది బహుమితీయ పేదరికం నుంచి బయటపడ్డారు.

ఉపాధి, జీవనోపాధి కార్యక్రమాలు

దీన్ దయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్: గ్రామీణ పేదలకు ముఖ్యంగా మహిళలకు ఆర్థిక సేవలు, జీవనోపాధి అవకాశాలు పొందడానికి స్వయంసహాయక బృందాల ఏర్పాటులో మద్దతు ఇస్తుంది.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన: గ్రామీణ యువతకు మెరుగైన ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ అందించడం లక్ష్యంగా దీనిని ప్రారంభించారు.

ప్రధానమంత్రి వీధి విక్రేత ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వానిధి): వీధి వ్యాపారులు స్వయంసమృద్ధి సాధించేలా చిన్న రుణాలను అందిస్తుంది.

ఆరోగ్యం, గృహ నిర్మాణ కార్యక్రమాలు

ఆయుష్మాన్ భారత్ – ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన: ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్ ఖర్చుల కోసం ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా అందిస్తుంది.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన: అందరికీ గృహవసతి లక్ష్యంగా సరసమైన ఇళ్ల నిర్మాణానికి సహాయం అందించే పథకం.

భారతదేశంలో గత కొన్ని దశాబ్దాలుగా ఆర్థికవృద్ధి ఫలితాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రభావమంతంగా అమలవుతుండటంతో పేదరికం గణనీయంగా తగ్గింది.

ముఖ్యాంశాలు

గౌతమ్ మాధుర్

◆ పేదరికాన్ని దృష్టిలో ఉంచుకుని 'భారత ఆర్థిక వ్యవస్థ గాజు తెర ఆర్థిక వ్యవస్థ'గా పేర్కొన్న ఆర్థికవేత్త- గౌతమ్ మాధుర్. ◆ బహుమితీయ పేదరిక సూచికలో ప్రస్తుతం 12 సూచికలను తీసుకుని లెక్కిస్తున్నారు. ◆ ప్రపంచ బ్యాంకు 2021 కొనుగోలు శక్తి సమానత ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 3 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవించడాన్ని తీవ్ర పేదరికంగా నిర్వచించింది. ◆ 2025లో దేశంలో తీవ్ర పేదరికం నుంచి విముక్తి పొందిన మొదటి రాష్ట్రం-కేరళ. ◆ ఆదాయ అసమానతలను కొలవడానికి గిని గుణకాన్ని ఉపయోగిస్తారు. ◆ గ్లోబల్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్-2021 ప్రకారం 109 దేశాల్లో భారత్ 66వ స్థానంలో ఉంది. ◆ 2023-24 నెలసరి తలసరి వినియోగ వ్యయం (ఎంపీసీఈ) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ ఉన్న రాష్ట్రం - సిక్కిం. ◆ ధరల స్థాయి రాష్ట్రం నుంచి రాష్ట్రానికి మారడం వల్ల దేశంలో ఒక నిర్దిష్ట సంవత్సరంలో కొన్ని రాష్ట్రాల్లో అధికారిక దారిద్ర్యరేఖలు ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉంటాయి. ◆ గ్లోబల్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (జీఎంపీఐ)ని 2010లో ప్రారంభించారు. ◆ నీతి ఆయోగ్ జాతీయ బహుమితీయ పేదరిక సూచికను లెక్కించి ప్రచురిస్తుంది.

రచయిత: వమరవల్లి రమణయ్య

(c) eenadu

గుడివాడ

వైద్య శిబిరంలో సేవలు

గుండె పరీక్షలు చేస్తున్న డాక్టర్ కిరణ్

పెదపారుపూడి, న్యూస్‌టుడే : వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ 'హెల్ప్ హాస్పిటల్' వైద్యుడు కిరణ్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామ సచివాలయంలో బుధవారం గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గుండెనొప్పి, దడ, ఆయాసం, గుండె బరువు వంటి లక్షణాలు కలిగిన వారికి వైద్యులు వైద్య పరీక్షలు ఉచితంగా చేశారు. పరీక్షల అనంతరం శస్త్రచికిత్స అవసరమైన వారికి ఎన్టీఆర్ ఆరోగ్య వైద్యసేవ ద్వారా చేస్తామని చెప్పారు. సుమారు 50 మందికి గుండె పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీవితానికి పునాది విద్యార్థి దశ

మాట్లాడుతున్న కృష్ణా విశ్వ విద్యాలయ పరిపాలనాధికారి బసవేశ్వరరావు

పామర్రు, న్యూస్‌టుడే : జీవితానికి పునాది విద్యార్థి దశ అని క్రమశిక్షణతో నడిస్తే విజయం తథ్యమని కృష్ణా విశ్వ విద్యాలయ పరిపాలనాధికారి ఆచార్య డాక్టర్ మండవ బసవేశ్వరరావు అన్నారు. బుధవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జడ్పీ పాఠశాలలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శ్రద్ధ, పట్టుదల, క్రమశిక్షణ వంటి వాటిపై అవగాహన ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. మానవతా పామర్రు శాఖ అధ్యక్షుడు త్రివిక్రమ రావు అధ్యక్షతన జరిగిన సభలో ఆ సంస్థ ప్రాంతీయ ఛైర్మన్ పి.ఎం.ఎస్.ప్రసాద్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వై.ఎస్.ఎన్.ప్రసాద్, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ వెంకటనారాయణ, డైరెక్టర్లు రవీంద్ర, సుధాకర్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని సామ్రాజ్యం పాల్గొన్నారు. అనంతరం 8, 9, 10 తరగతుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులు అందించారు.

టగ్ ఆఫ్ వార్‌లో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో ఉపాధ్యాయ బృందం

పమిడిముక్కల: కూచిపూడిలో యూత్ ఫెస్టివల్ మహోత్సవాల సందర్భంగా ఇటీవల నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ పోటీల్లో పమిడిముక్కల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయిని జి.మెర్సీ బుధవారం తెలిపారు. విజేత బృందం రూ.3 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు నారాయణ చెప్పారు.

రైతు సేవలకు దూరంగా..

రైతులకు రాయితీపై ఎరువులు, విత్తనాలు కొనేందుకు వీలుగా వైకాపా ప్రభుత్వంలో కియోస్క్ యంత్రాలు ఏర్పాటు చేశారు. ఇవి పని చేయాలంటే అంతర్జాల సౌకర్యం ఉండాలి. కానీ ఈ సదుపాయం కల్పించలేదు. దీంతో సిబ్బంది తమ చరవాణుల ద్వారా అంతర్జాలం ఉపయోగించి నెట్టుకొస్తున్నారు. తోట్లవల్లూరు మండలంలో 13 యంత్రాలు అందజేశారు. ఒక్కో యంత్రానికి రూ.75 వేలు వెచ్చించారు. నిర్వహణ సరిగా లేక కొన్ని నెలలకే అవి మూలనపడ్డాయి. అధికారులు స్పందించి వీటిని అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, తోట్లవల్లూరు

పెనమకూరులో మూలనపడేసిన కియోస్క్ యంత్రం

రైతులను ప్రగతిబాటలో నడిపించాలి

ప్రదర్శన తిలకిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక, మార్కెటింగ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని మండవ జానకిరామయ్య, సులోచన క్షేత్రయ్య కల్యాణ మండపంలో 'రైతు సదస్సు- వ్యవసాయ ప్రదర్శన' బుధవారం ఏర్పాటు చేశారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం నిర్వహించిన సదస్సులో విద్యార్థులు మౌనిక, దీప్తి, హేమలత, గాయత్రి, అక్షర, అశ్విని వ్యవసాయ పద్ధతులను రైతుల నుంచి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటూ వారిని ప్రగతిబాటలో నడిపించాలని సూచించారు. సర్పంచి తూము పూర్ణచంద్రరావు, కేవీకే సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి, శాస్త్రవేత్తలు డాక్టర్ రేవతి, వెంకటలక్ష్మి, బాపట్ల వ్యవసాయ కళాశాల గౌరవ డీన్ డాక్టర్ వి.ప్రసన్నకుమారి, ప్లాంట్ బ్రీడింగ్ ఆఫ్ ఏఆర్ఎస్ డాక్టర్ ఎ.నాగేంద్రరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి పద్మావతి, మండల ఏవో సురేశ్‌బాబు నాయక్, ఉద్యాన శాఖ అధికారిణి జ్యోతి, ఏఎంసీ ఛైర్మన్ దోనేపూడి శివరామయ్య, కృష్ణా జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు మండవ రత్నగిరి రావు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ విజేతకు అభినందనలు

పెదపూడి (కూచిపూడి), న్యూస్‌టుడే : మొవ్వ మండలం పెదపూడి జడ్పీ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు ఎస్.శివ నాగమల్లేశ్వరరావు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విజేతగా నిలిచాడు. గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ రిలే 4×100లో బంగారు పతకం, 200 మీటర్ల పరుగు పందెంలో రజతం, 400, 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకాలు సాధించాడు. బుధవారం ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి, ఛైర్‌పర్సన్ రజని, ఉపాధ్యాయులు ఆయన్ను అభినందించారు.

శివ నాగమల్లేశ్వరరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఆరోగ్య సిబ్బంది, గ్రామీణ వైద్యుల ర్యాలీ

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన ప్రదర్శన

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : మండల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, గ్రామీణ వైద్యులు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇది పేడ పురుగు లాంటిదని, ఇది గడ్డివాముల్లో, పొలాల్లో చిన్నగా ఉండి కుడుతుందని తెలిపారు. దీనివల్ల శరీరంపై ఎర్ర మచ్చ పడి.. జ్వరం, ఒళ్లునొప్పులు వస్తాయని తెలిపారు. ఈ లక్షణాలు కనబడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని చెప్పారు. ఉయ్యూరు ప్రాంతీయ ఆర్ఎంపీ డబ్ల్యూఏ అధ్యక్షుడు తమ్మన ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లి రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా పింఛనుదారుల దినోత్సవం

పామర్రు, న్యూస్‌టుడే : స్థానిక ఉప ఖజానా కార్యాలయంలో ఖజానాధికారి బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం పింఛనుదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. పింఛన్ల ప్రదాత 'నకారా' చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. కార్యాలయ సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

వీరంకిలాకు (పమిడిముక్కల) : వీరంకిలాకులో బుధవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు బండ్రపల్లి యోబు, ఉయ్యూరు ఉప ఖజానా అధికారి శ్రీనివాసరావు, పాల్గొన్నారు. మండల వైద్యాధికారి కె.అఖిల వృద్ధులు అనుసరించాల్సిన ఆరోగ్య సూత్రాలను వివరించారు.

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే : ప్రభుత్వ పింఛనుదారుల సమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉంటామని మొవ్వ ఉప ఖజానాధికారి ఎం.రవి పేర్కొన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మొవ్వ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పింఛనుదారుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. జనవరి 1 నుంచి ఫిబ్రవరి లోపు జీవన ధ్రువపత్రాలు అందించాలని సూచించారు. సంఘ గౌరవాధ్యక్షుడు కోసూరు ఆదినారాయణ రావు, కార్యదర్శి పరాశరం సీతారామాచార్యులు, వైద్య నిపుణులు కోసూరు ఫణికుమార్ (మచిలీపట్నం), ఎం.సతీష్‌రెడ్డి (విజయవాడ) పాల్గొన్నారు. అనంతరం 12 మంది పింఛనుదారులను సత్కరించారు.

పామర్రులో పింఛనుదారులకు సన్మానం

మాట్లాడుతున్న మొవ్వ ఉప ఖజానాధికారి రవి

పెదముత్తేవి రహదారి పనులు ప్రారంభం

పెదముత్తేవి (కూచిపూడి), న్యూస్‌టుడే : మొవ్వ మండలం కోసూరు నుంచి పెదముత్తేవి మీదుగా కొండవరం వరకు రహదారి పనులు శరవేగంగా చేస్తున్నారు. ఎనిమిది ఏళ్ల కిందట తెదేపా హయాంలో ఈ రహదారి అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరయ్యాయి. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగా గుత్తేదారుకు చెల్లించాల్సిన బిల్లులు ఆపేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, గ్రామస్థుల కోరిక మేరకు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కృషితో రూ.2.50 కోట్లు మంజూరయ్యాయి.

రహదారి అభివృద్ధి పనులు

దాతల సహకారం అభినందనీయం

విద్యార్థినికి రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్న రమేష్ చౌదరి

పెదపారుపూడి: దాతల సహకారం అభినందనీయమని తెదేపా మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ జడ్పీ హైస్కూల్‌లో పీ4 పథకంలో భాగంగా అమెరికాలో స్థిరపడి గ్రామానికి చెందిన బొబ్బ సుజయ్ కుమారుడు అమీర్ తాను దాచుకున్న పాకెట్ మనీ డబ్బులు పంపగా.. ఆ డబ్బుతో 10వ తరగతి విద్యార్థులకు రాత పుస్తకాలను కొని బుధవారం రమేష్ చౌదరి అందజేశారు. హెచ్.ఎం.హరికిషోర్, పీఏసీఎస్ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, పొనుగోటి సత్యనారాయణ, గొరిపర్తి రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యయన పుస్తకాల వితరణ


విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ప్రమీల, ఉపాధ్యాయ బృందం

తాడంకి (పమిడిముక్కల) : స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం తాడంకి నివాసి, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని జక్కా ప్రమీల అధ్యయన పాఠ్యాంశ పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వైఎస్ఎన్ ప్రసాద్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎస్పీ మనోహర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కేపే విశ్వమోహన్, ఉపాధ్యాయులు ఎంఎం హుస్సేన్, రవికుమార్ పాల్గొన్నారు.

విజయానికి భావవ్యక్తీకరణే సోపానం

తాడంకి (పమిడిముక్కల), న్యూస్‌టుడే : విద్య, ఉద్యోగాల్లో అవతలి వ్యక్తిని ఆకట్టుకుని విజయం సాధించాలంటే భావవ్యక్తీకరణలో నేర్పు అవసరమని ఉయ్యూరు ఏజీ, ఎస్జీ కళాశాల అధ్యాపకులు ఎస్‌కే నజీర్, కె.శాంతిభూషణ్ తెలిపారు. బుధవారం తాడంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కెరీర్ ఫెస్ట్ కార్యక్రమంలో విద్యార్థులకు భవిష్యత్తు మార్గ నిర్దేశం, సంభాషణ చాతుర్యం అంశాలపై స్ఫూర్తి కలిగించారు. ప్రధానోపాధ్యాయుడు వైఎస్ఎన్ ప్రసాద్, ఫెస్ట్ అసిస్టెంట్ రవికుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గుత్తికొండ రాజబాబుకు అభినందనలు

పామర్రు, న్యూస్‌టుడే : భాజపా కృష్ణా జిల్లా పూర్వ అధ్యక్షుడిగా పనిచేసిన గుత్తికొండ రాజబాబు బుధవారం రాష్ట్ర ఆక్వా డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. పామర్రు మండలం భాజపా అధ్యక్షుడు ముదునూరి శివ కృష్ణ, ఉపాధ్యక్షుడు బడే కేశవరావు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక

నృత్యం చేస్తున్న చిన్నారులు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని రాపర్ల మదర్ థెరిస్సా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎల్.పుష్ప ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు క్రీస్తు జననంపై నాటక ప్రదర్శన, క్రైస్తవ భక్తిగీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. పాస్టర్లు రెవరెండ్ మధుబాబు, వినోద్ క్రీస్తు జననంపై సందేశం ఇచ్చారు. చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వజ్రోత్సవ శుభాకాంక్షలు
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ
ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి, వారు ఉన్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దిన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ వజ్రోత్సవములకు విచ్చేయుచున్న సందర్భంగా శుభాకాంక్షలతో
సింగవరపు సత్యనారాయణ జడ్జి
సుంకర శ్రీనివాసరావు ఛైర్‌పర్సన్: ఇలపర్రు PACS

వజ్రోత్సవ శుభాకాంక్షలు
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ
ఎందరో విద్యార్థినీ విదార్థులకు ఉన్నత విద్యను అందించి, అత్యున్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దిన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ వజ్రోత్సవములు జరుపుకుంటున్న శుభవేళ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
కీ॥శే॥ గవిర్నేని పూర్ణచంద్రరావు గారు
C.A. గవిర్నేని బాబు శ్రీకర్
ప్రో॥ పూర్ణచంద్రరావు & కో

వజ్రోత్సవ శుభాకాంక్షలు
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ
ఎందరో విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి అత్యున్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దిన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ నేడు డైమండ్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న శుభవేళ శుభాకాంక్షలు తెలియజేస్తూ..
Dr. Sri Harsha Yadlapalli M.B.B.S., M.D., Pulmonary and Critical Care Physician, Interventional Pulmonologist, Sleep Medicine Specialist
Dr. Chandna Kolli M.B.B.S., Fellowship in Diabetology (Dr. Mohans Diabetes Specialities Canter, Chennai) C.C.G.D.M., (Certificate Course in Gestational Diabetes) C.C.E.B.D.M. (Certified Course in Evidence Based Diabetes Management)
VIVAAN HOSPITALS RAY OF HOPE
Near Bus Stand, పార్క్‌రోడ్, గుడివాడ.

వజ్రోత్సవ శుభాకాంక్షలు
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ
ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు అత్యుత్తమ విద్య బోధించి ఉన్నత శిఖరాలకు చేరేలా బంగారు బాటలు వేసిన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ నేడు వజ్రోత్సవాలు జరుపుకుంటున్న శుభవేళలో శుభాకాంక్షలు తెలియజేస్తూ..
కోగంటి వెంకట గోపాలకృష్ణ
కోగంటి ఆంజనేయులు
kwality feeds క్వాలిటీ ఫీడ్స్ Pvt. Ltd., రామనపూడి

వజ్రోత్సవ శుభాకాంక్షలు
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ
ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్య అందించి అత్యున్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దిన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ నేడు డైమండ్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న శుభవేళ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
చెన్నూరి శ్రీనివాసరావు
శ్రీ హనుమాన్ ఎంటర్‌ప్రైజెస్
Opp. కృష్ణ మందిరం, ఏలూరు రోడ్, గుడివాడ.
సెల్ : 92981 10999
డీలర్ : IFB Fish Feed, Water Base Feed, Yeast Sanzime Ltd., Altech, Virbac

వజ్రోత్సవ శుభాకాంక్షలు
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ
ఎందరో విద్యార్థినీ విదార్థులకు ఉన్నత విద్యను అందించి, అత్యున్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దిన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ వజ్రోత్సవములు జరుపుకుంటున్న శుభవేళ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
పిన్నమనేని సాంబశివరావు,
1979-1981 M.Com Batch
ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ, గుడివాడ.

వజ్రోత్సవ శుభాకాంక్షలు
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ
ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి, అత్యున్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దిన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ వజ్రోత్సవములు జరుపుకుంటున్న శుభవేళ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
కీ॥శే॥ డా॥ సూరపనేని బలరామకృష్ణ
కీ॥శే॥ శ్రీమతి సూరపనేని లక్ష్మీకాంతం
కుటుంబ సభ్యులు
గుడివాడ

వజ్రోత్సవ శుభాకాంక్షలు
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ
ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి, అత్యున్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దిన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ వజ్రోత్సవములు జరుపుకుంటున్న శుభవేళ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
కీ॥శే॥ కొల్లి కోటేశ్వరరావు గారు
A.N.R. కళాశాల కమిటి పూర్వ అధ్యక్షులు
కొల్లి శ్రీనివాసరావు
వజ్రోత్సవ కమిటి ఛైర్మన్
కుటుంబ సభ్యులు
భూషణగుళ్ళ

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్
వజ్రోత్సవ వేడుకలు 16, 17 & 18 డిసెంబరు 2025
కళాశాల 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా 18 డిసెంబర్ 2025న ఏర్పాటు చేసిన వజ్రోత్సవ వేడుకలకు విచ్చేయుచున్న
వజ్రోత్సవ వేడుక 18 డిసెంబర్ 2025
విశిష్ట అతిథి: పద్మవిభూషణ్ శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, Former Vice President of India
ముఖ్య అతిథి: శ్రీ నారా లోకేశ్, A.P. Minister of HRD, IT, Edn, RTG
ప్రత్యేక అతిథులు: జస్టిస్ శ్రీ బట్టు దేవానంద్, Judge, A.P. High Court
శ్రీ కావూరు సాంబశివరావు, Former Union Minister
శ్రీ K.V.చౌదరి, IRS, Former Vigilance Commissioner & Former Chairman, CBDT
ప్రొ. కె. రాంజి, Vice Chancellor, Krishna University
శ్రీ అక్కినేని వెంకట్, Hereditary Member
శ్రీ చెరుకూరి కిరణ్, Chairman & Managing Director, Eenadu Group
శ్రీ వెనిగండ్ల రాము, MLA, Gudivada.
శ్రీ వర్ల కుమార్ రాజా, MLA, Pamarru
ఆహ్వానితులు, అతిథులు మరియు పూర్వ విద్యార్థులకు హృదయపూర్వక ఆహ్వానం
కళాశాల పాలకవర్గం మరియు వజ్రోత్సవ కమిటీ

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు • అవనిగడ్డ

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఏ అధికారిణి సత్యభామ

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

గుడివాడ, న్యూస్‌టుడే: ప్రతీ డ్వాక్రా మహిళా అంచెలంచెలుగా ఎదిగి ఐదేళ్లలో ఆర్థిక ప్రగతి సాధించాలని డీఆర్డీఏ అధికారిణి ఎన్.సత్యభామ పేర్కొన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో విజన్ బిల్డింగ్ మాడ్యూల్ -2పై మండల సమాఖ్య సభ్యులకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో సీసీలు కె.దాసు, సీహెచ్. విజయ్ కుమార్, ఏపీఎం ఎం.పాండురంగారావు, సిబ్బంది పి.లక్ష్మీ కుమారి, టి.సాయి వరలక్ష్మి, జి.అనూష, జ్యోతి, రత్న పాల్గొన్నారు.

నేడు అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు ఇంటర్వ్యూలు

గుడ్లవల్లేరు: గుడివాడ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గుడ్లవల్లేరు, నందివాడ, గుడివాడ పట్టణంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల సహాయకురాళ్ల పోస్టుల భర్తీకి గురువారం గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో 9 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులంతా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సీడీపీవో పద్మావతి వెల్లడించారు.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవాలలో రూసా భవనాన్ని ప్రారంభిస్తున్న నటుడు నాగార్జున

అక్కినేని నాగసుశీలకు జ్ఞాపిక బహూకరిస్తున్న నాగార్జున, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా, కమిటీ సభ్యులు

కార్యక్రమంలో యువతుల నృత్యహేల

కళాశాల వ్యవస్థాపకుల విగ్రహాల ముందు ఏర్పాటు చేసిన ఐ లవ్ ఏఎన్‌ఆర్‌సీ సింబల్

పల్స్ పోలియోకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

మాట్లాడుతున్న కమిషనర్ మనోహర్

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. మున్సిపల్ సమావేశ హాలులో టాస్క్‌ఫోర్స్ బృందంతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలియో సెంటర్‌లో సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని, చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈ నెల 21, 22, 23న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఇంటింటి సర్వేలు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో చుక్కలు సిద్ధం..!

పీహెచ్‌సీలో పోలియో మందులను భద్రపరుస్తున్న వైద్యులు, సిబ్బంది

మోపిదేవి, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పల్స్‌పోలియో చుక్కల మందు సరఫరా అయింది. 21వ తేదీ ఆదివారం అప్పుడే జన్మించిన చిన్నారుల నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి వేస్తారు. మోపిదేవి ఆరోగ్య కేంద్రం పరిధిలో 1863 చిన్నారులున్నారని 2480 డోసులు వచ్చిందని వైద్యులు లక్ష్మీనాథ్, అనిల్ తెలిపారు. దేవాలయంలో బూత్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక మొబైల్ బృందం చుక్కల మందు వేస్తారన్నారు.

వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తిదాయకం

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే : వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక సమగ్రత, బలమైన ఆత్మవిశ్వాసం వంటివి యువత అభివృద్ధికి అవసరమని భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక అన్నారు. స్వామి వివేకానంద మాసోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యాలయ స్కూల్‌లో వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో మాట్లాడారు. ఆధునిక విద్య, ఆధ్యాత్మిక జ్ఞానాల సమ్మేళనాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.డి.వి.ఎన్.శ్రీనివాస్, యోగా కన్వీనర్ చందన లీలా శ్రీనివాస్, పి.చంద్రశేఖర్, విద్యాలయ కరస్పాండెంట్ బొప్పన విజయభాస్కర్, ఆదిరాజు, కూరాళ్ల శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

అక్కినేని కళాశాలలో పూర్వ విద్యార్థుల సందడి

అక్కినేని విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుటుంబీకులు

గుడివాడ, న్యూస్‌టుడే: అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవాలలో బుధవారం పూర్వ విద్యార్థులు సందడి చేశారు. జట్లుగా కూడి ఫొటోలు తీసుకున్నారు. గత స్మృతులను నెమరు వేసుకున్నారు. తరగతి గదుల్ని సందర్శించారు. తొలుత కళాశాల వ్యవస్థాపకులు పర్వతనేని వెంకటరత్నం, కాజ వెంకట్రామయ్యల విగ్రహాల పక్కన నూతనంగా వేములపల్లి రామబ్రహ్మం, ఉప్పలపాటి వీరభద్రరావు, వడ్డే శోభనాద్రి, లింగం వెంకట కృష్ణయ్య, ఉపద్రష్ట పాపన్న శాస్త్రిల విగ్రహాలను కేంద్ర హోంశాఖ విశ్రాంత కార్యదర్శి కె.పద్మనాభయ్య, మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, అక్కినేని వెంకట్, జోత్స్నలు ఆవిష్కరించారు. ఐలవ్ ఏఎన్నార్ కాలేజ్ బోర్డును కూడా ఆవిష్కరించారు. కళాశాలలో పనిచేసిన మాజీ ప్రిన్సిపల్స్‌ను, ఆధ్యాపకులను, సిబ్బందిని ఘనంగా సత్కరించారు.

అక్కినేనికి ఘన నివాళి

గుడివాడ : గుడివాడలోని విశ్వభారతి పాఠశాలలో అక్కినేని నాగేశ్వరరావు విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులు వెంకట్ అక్కినేని, జ్యోత్స్నలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. విశ్వభారతి వ్యవస్థాపకుడు పొట్లూరి శ్రీమన్నారాయణ, పాఠశాల డీన్ శ్రీనివాస్, సీఈవో నీలిమ, ప్రిన్సిపల్ రాధ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో ఈనెల 18న మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పర్యటన దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని గుడివాడ డీఎస్పీ వి.ధీరజ్ వినీల్ పేర్కొన్నారు. స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలు గుడివాడలో ఆయన సిబ్బందితో బుధవారం సమావేశయ్యారు. ఐఎంఏ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఉచిత వైద్య శిబిరం, అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవాలలో వెంకయ్య నాయుడు పాల్గొంటారన్నారు. ఈ రూట్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీఐలు ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, జె.ఆర్.కె.హనీష్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ ధీరజ్ వినీల్, హాజరైన పోలీసులు

విజేతలతో ప్రిన్సిపల్ లూర్దు మేరీ

ప్రతిభా పాటవ పోటీలకు స్పందన

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో వరుసగా 4వ నెలలో నిర్వహించిన క్విజ్ పోటీకి విశేష స్పందన లభించింది. కరెంట్ ఎఫైర్స్‌కు 18 మార్కులు, జనరల్ నాలెడ్జ్‌కి 7 మార్కులు కేటాయించి క్విజ్ పోటీ నిర్వహించారు. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడ్డారు. ఎ.వాసంతి ప్రథమ, సిహెచ్.చేతన ద్వితీయ, కె.సునంద తృతీయ స్థానాలు సాధించారు. అనంతరం ప్రిన్సిపల్ లూర్దు మేరీ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో జ్యోతి లక్ష్మణ్ పోటీలను పర్యవేక్షించారు.

పింఛనర్లకు కూటమి అండ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పింఛనర్ల ఆకాంక్షలను కూటమి చూసుకుంటుందని నియోజకవర్గ జనసేన నాయకుడు మండలి వెంకట్రామ్ చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. పెన్షన్ల సాధకుడు డి.ఎస్. నకారా చిత్రపటానికి ప్రముఖులు నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రామకృష్ణ, అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో సీనియర్ పెన్షనర్లు 20 మందిని సత్కరించారు. సి.ఐ జి.యువకుమార్, తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, బ్యాంక్ మేనేజర్ నరేష్‌చంద్, ఎస్టీవో అనీష్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

డి.ఎస్. నకారా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న అతిథులు

25న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

కోడూరు (అవనిగడ్డ): ఈనెల 25న కోడూరులో తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకల పోస్టర్‌ను ప్రొఫెసర్ విజయ్‌కుమార్ బుధవారం ఆవిష్కరించారు. సువార్త గాయకుడు ఏఆర్.స్టీఫెన్సన్ పాల్గొంటారు.

పాము కాటుకు కౌలు రైతు మృతి

నాగాయలంక, న్యూస్‌టుడే: పంట పొలంలో పనులు చేస్తుండగా పాము కాటుకు గురై రైతు మృతి చెందిన ఘటన పర్రచివర గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆరేవరపు వీరరాఘవయ్య (40) తన కౌలు పొలంలో బుధవారం వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. ఆ సమయంలో కాలు మీద విషపూరిత పాము కాటు వేసింది. పరిస్థితి విషమంగా ఉండటంతో అవనిగడ్డ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు అవనిగడ్డ సి.ఐ జి.యువకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జాతీయ స్థాయి రిఫరీలుగా ఎంపిక

తైక్వాండో రిఫరీలుగా ఎంపికైన వారు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గాంధీ క్షేత్రంలోని ఈశ్వర్ అకాడమీ విద్యార్థులు తైక్వాండో జాతీయ స్థాయి రిఫరీలుగా ఎంపికైనట్లు కోచ్ ఈశ్వర్ తెలిపారు. వీరిలో ఈశ్వర్, విశ్వ, సుబ్బారావు, జాహ్నవిశ్రీ, బి.శ్రీకౌశిక్, టి.రవినాగ, అరవింద్, తేజేశ్, సాత్విక, కె.భార్గవిలు బ్లాక్ బెల్టులు సాధించారన్నారు.

ఇంధన పొదుపుపై వ్యాసరచన పోటీలు

నాగాయలంక, న్యూస్‌టుడే: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక జడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు విద్యుత్ పొదుపు-ప్రగతి మలుపు అంశంపై వ్యాసరచన పోటీలను విద్యుత్ శాఖ అధికారులు నిర్వహించారు. సాధించిన వారికి ఉన్నతాధికారులు వెంకట సుధాకర్, సుబ్రహ్మణ్యం, వెంకటరాజు, ప్రధానోపాధ్యాయులు ఎ.సత్యనారాయణ బహుమతులను అందించారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక పీహెచ్‌సీని బుధవారం రాత్రి డీఎంహెచ్‌వో పి.యుగంధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రిళ్లు వైద్యసిబ్బంది ఆస్పత్రిలో ఉంటున్నారో లేదో పరిలించేందుకు ఆయన హఠాత్తుగా రాత్రి పూట తనిఖీ చేశారు. మందుల గది, ఓపీ గది, రికార్డులు తనిఖీ చేశారు. ఆస్పత్రిలో కలియతిరిగారు. వైద్య సిబ్బందికి సూచనలు చేశారు.

మందులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో యుగంధర్

సాయిబాబా ఆలయం వెనుక రహదారికి ఇరువైపులా ఇలా..

రహదారుల పక్క ఆక్రమణలు

నాగాయలంక, న్యూస్‌టుడే: కూసింత జాగా కనపడితే పాగా వేసేస్తున్నారు. దీంతో పాదచారులు నడవడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో విలువైన స్థలాలు ఆక్రమణదారుల కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. ఇదంతా తీరమండలమైన నాగాయలంకలోని పరిస్థితి. ఇక్కడ ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని నాగాయలంక వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పాగోలులో కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం పాగోలులోని శ్రీకైవల్యాశ్రమ మందిరం వద్ద కమలాత్మికా సహిత అచలేశ్వర మందిర కుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా బుధవారం ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర పూజ, గోపూజ, గురుదర్శనం, పుణ్యాహవచనం, చండీ, గణపతి, నారాయణ హోమాలు జరిగాయి. శివరుద్ర స్వామి, విద్యాసాగర్ స్వాములు కుంభాభిషేక మహోత్సవాలను పర్యవేక్షించారు. కొత్తూరు దుర్గా సూర్యప్రసాద్ శర్మ, ఇంద్రగంటి విశ్వనాథశర్మ, శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ట్రస్టీలు మేకా బంగారుబాబు, చాపరాల గాంధీప్రసాద్ కార్యక్రమాలు నిర్వహించారు. కైవల్యాశ్రమ శిష్యబృందం, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న శివశక్తిస్వామి, విద్యాసాగర్‌స్వామి

విద్యార్థులకు స్టీల్‌ప్లేట్ల వితరణ

శేరికల్వపూడి(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని శేరికల్వపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో అక్టోబరులో పదవీ విరమణ చేసిన ఎన్.లక్ష్మీకుమారి బుధవారం పాఠశాలకు వచ్చి 51 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను అందజేశారు. హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, పూర్ణిమ పాల్గొన్నారు.

విద్యార్థులతో లక్ష్మీకుమారి

భూ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

మోపిదేవి, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి కృషి వికాస్ యోజనలో భాగంగా భూపరిరక్షణ కార్యక్రమంపై బుధవారం మోపిదేవి జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం జయంతి అధ్యక్షతన ఏవో హెప్సిబారాణి పాల్గొన్నారు. భూసార పరీక్షలు ప్రతి పంట పొలానికి చేయించుకోవాలని, నివేదిక ఆధారంగా పండించే పంటలకు ఏ మేరకు ఏ ఎరువు ఏ మోతాదులో వేయాలో తెలుస్తుందన్నారు. డీడీఓ జ్యోతిరమణ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చంద్ర రాజకుమారికి నివాళి

చల్లపల్లి, న్యూస్‌టుడే: మహిళల అభ్యున్నతికి పాటుపడిన మహానాయకురాలు చంద్ర రాజకుమారి అని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి చెప్పారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డలో మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు రాజకుమారి ఏడవ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ప్రభుత్వాలపై ఎన్నో పోరాటాలు చేసిన రాజకుమారి తుదిశ్వాస వరకు మహిళల పక్షాన పోరాటాలు చేశారని తెలిపారు. మల్లుపెద్ది రాణికుమారి, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, కొల్లూరి శ్రీధర్, నక్కా శ్రీనివాసరావు, హనుమానుల సాయిబాబు, హేమార్జున పాల్గొన్నారు.

రాజకుమారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు





(c) eenadu

తిరుపతమ్మ రంగులోత్సవానికి పటిష్ట బందోబస్తు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయం రంగులోత్సవానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తా

అర్చకుడితో మాట్లాడుతున్న డీసీపీ లక్ష్మీనారాయణ, పక్కన సీఐ వెంకటేశ్వర్లు

మని డీసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు. అమ్మవారి ఆలయాన్ని ఆయన బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జనవరి 5న జరగనున్న రంగులోత్సవం గురించి ఆలయ ప్రధాన అర్చకుడు మర్రెబోయిన గోపాలరావు, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, ఏఈ రాజులను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలు విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

దశ మారాలంటే.. నిర్దిష్ట దిశ అవసరం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మారుతున్న ప్రపంచంలో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా లక్ష్యాలను మార్చుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాల వేదికగా ఆడిటోరియంలో బుధవారం 'ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం' సంయుక్తంగా 'దశ- దిశ' పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటర్ చదివే విద్యార్థులే జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు సరైన నిర్ణయం తీసుకోవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగినట్లుగా నైపుణ్యాలు పెంచుకుని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటూ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు యూనివర్సిటీ కిట్లు, కూపన్లు అందజేశారు. అక్కడికక్కడే ఎంపికైన జి. షణ్ముఖ్, గోపీచంద్‌తో పాటుగా సదస్సుకు హాజరైన సుమన్, గోపాల్‌కు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమంలో 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్ కిశోర్ కుమార్, శారద విద్యాసంస్థల డైరెక్టర్ జీవీఆర్, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రవేశాల డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు బొబ్బిలి సత్యనారాయణ మూర్తి, షణ్ముఖ కుమార్ పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

నైపుణ్యం, ఉద్యోగ కల్పనే లక్ష్యం

యువతలో నైపుణ్యాలు మెరుగుపరచడం, పరిశోధనలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం. ఇందుకు కేఎల్ విశ్వ విద్యాలయ ప్రాంగణంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. అంతర్జాతీయ పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ విద్యాలక్ష్మి పోర్టల్‌లో నమోదు చేసుకుంటే రూ. 35 లక్షల వరకు రుణాలు లభిస్తున్నాయి. ఆహ్లాదకర వాతావరణం కేఎల్ విశ్వ విద్యాలయానికి గొప్ప వరం. కొత్తగా వచ్చిన చాయిస్ బేస్డ్ కరిక్యులమ్ విద్యార్థి అభిరుచి మేరకు ఉంటుంది. ఇంటర్ తర్వాత ఎంపిక చేసే కోర్సుపై పూర్తిస్థాయి అవగాహన లేక చాలామంది సర్దుకుపోతున్నారు. ఇంజినీరింగ్ విద్య అభ్యసిస్తూనే డ్యూయల్ డిగ్రీ కోర్సులపై పట్టు సాధించవచ్చు. ప్రస్తుత విద్యార్థులను కదిపేస్తున్న కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే కోర్సులపై దృష్టి పెట్టాలి. ఇంజినీరింగ్ చదువుతూనే విదేశాల్లో కోర్సు పూర్తి చేసే అవకాశాన్ని కేఎల్ విశ్వ విద్యాలయం కల్పిస్తుంది. **-డాక్టర్ జె.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం**

ఉన్నత లక్ష్యాలే కీలకం

ప్రస్తుత ప్రపంచంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవడం ఎంతో సమయమిది. కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే పోటీ ప్రపంచంలో రాణించగలం. ప్రపంచాన్ని తల్లకిందులు చేసే సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థుల ఆలోచనా విధానం మారాలి. భవిష్యత్తు ఏఐ సాంకేతికతదే. ఇంజినీరింగ్‌లో ఇలాంటి కోర్సుల ఎంపికపై విద్యార్థులు దృష్టి పెట్టాలి. ఇతర కోర్ కోర్సులు చదువుతూనే కంప్యూటర్ రంగానికి సంబంధించిన సబ్జెక్టులు నేర్చుకోవచ్చు. **-డాక్టర్ కేవీ షణ్ముఖ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం**

కంపెనీల అవసరాలకు దీటుగా..

నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్య ముగిసేలోపు పూర్తి చేసే నైపుణ్యాలు అభివృద్ధికి సమయం ఉంటుంది. ఇంటర్‌లో ఎటువంటి ఇంజినీరింగ్ కోర్సులు చేయాలో అవగాహన కల్పిస్తున్నాం. ఉద్యోగంతో పాటు ప్యాకేజీ కీలకం. ప్రస్తుత కంపెనీల అవసరాలకు దీటుగా నైపుణ్యాలు పెంచుకుంటే మంచి కంపెనీల్లో ఉద్యోగాలు వస్తాయి. దాదాపు 600 కంపెనీలు ప్లేస్‌మెంట్స్‌కు వస్తుంటాయి. ఈ ఏడాది జనవరి 4న విశ్వ విద్యాలయం నిర్వహించే పరీక్షలో ప్రతిభ సాధించిన వారికి రాయితీలు కల్పిస్తాం. **- బొబ్బిలి సత్యనారాయణ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం**

విశ్వ విద్యాలయంలో కోర్సులకు భవిష్యత్తు

భవిష్యత్తు నిర్దేశించేది ఇంజినీరింగ్ విద్య. ఇంటర్‌లో మంచి మార్కులు సాధిస్తే కలలను సాకారం చేసుకోవచ్చు. ఇంటర్ విద్యను షార్ట్ టర్మ్ కోచింగ్‌గా భావిస్తే, ఇంజినీరింగ్ లాంగ్ టర్మ్‌గా భావించాలి. ఈ దిశగా నాణ్యత కలిగిన విశ్వ విద్యాలయాలను ఎంచుకోవాలి. మౌలిక వసతులు, బోధన, ప్లేస్‌మెంట్స్, పరిశోధనలు దృష్టిలో ఉంచుకుని కళాశాల ఎంపిక చేసుకోవాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా ఏఐ, రోబోటిక్స్, మిషన్ లెర్నింగ్, క్వాంటమ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్.. రంగాలను ఎంచుకోవాలి. అంతరిక్ష పరిశోధనకు పెద్దపీట వేస్తున్న విశ్వ విద్యాలయాల్లో కోర్సులకు భవిష్యత్తు ఉంటుంది. **-వై.శారదాదేవి, ఛైర్మన్, శారద విద్యాసంస్థలు**

కలల సాకారానికే ప్రాధాన్యం



తల్లిదండ్రుల ఆకాంక్షలు, కలలను సాకారం చేసేలా విద్యార్థుల నిర్ణయాలు తీసుకోవాలి. ప్రస్తుతం ఆరు నెలలు ఇంటర్ విద్యలో ఎంతో కీలకం. పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తే రాయితీలతో కూడిన ఇంజినీరింగ్ విద్య సాకారం అవుతుంది. విద్యార్థులు మంచి నడవడిక, నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య అందుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాకారం అవుతుంది. **-జీవీఆర్, డైరెక్టర్, శారద విద్యాసంస్థలు**

21న శ్రీమతి అమరావతి సీజన్- 10 పోటీలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : శ్రీమతి అమరావతి సీజన్- 10 ఆడిషన్స్ ఈనెల 21న నోవోటెల్‌లో నిర్వహిస్తున్నట్లు సీఈవో ప్రదీప్ చౌదరి తెలిపారు. అమరావతి

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ కల్యాణి, శ్రీలక్ష్మి తదితరులు

అభివృద్ధితో పోటీ పడుతూ. తేజస్ ఎలైట్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీమతి అమరావతి గోడపత్రికలను మహానాడు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం డాక్టర్ కల్యాణి, ఇన్‌ఫ్రా అధినేత్రి శ్రీలక్ష్మి, ఫోనిక్స్ గ్రీన్ వ్యాలీ అధినేత నాగభాస్కర్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఈవో ప్రదీప్ మాట్లాడుతూ గత 9 సీజన్లు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 10వ సీజన్‌లోకి అడుగు పెట్టడం ఆనందదాయకంగా ఉందన్నారు. భారత దేశ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో చీరకు ఉన్న సంప్రదాయాన్ని వెలికి తీసేందుకు శ్రీమతి అమరావతి వేదికగా మారనుందన్నారు. ఈ పోటీల్లో విజేతలు దేశ, విదేశాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచారని చెప్పారు. ఆసక్తి ఉన్న 35 ఏళ్ల లోపు మహిళలు 96408-93406 నంబరులో సంప్రదించాలని కోరారు.

దుర్గగుడికి రూ.10.13 లక్షల కంప్యూటర్లు.. ప్రింటర్లు బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గమ్మ భక్తుల ఆన్‌లైన్ సేవల కోసం నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం తూర్పు రొంపిచర్ల గ్రామానికి చెందిన దాత తూండ్ల లక్ష్మీనరసయ్య చౌదరి రూ.10.13 లక్షల విలువ చేసే కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్‌లను బుధవారం విరాళంగా అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వాటిని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ సమక్షంలో దాత కుటుంబ సభ్యులు అప్పగించారు. ఈసందర్భంగా ఛైర్మన్



ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్‌లకు వస్తువులు అప్పగిస్తున్న దాత లక్ష్మీనరసయ్య చౌదరి కుటుంబ సభ్యులు

రాధాకృష్ణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు దేవాలయాల్లో భక్తులకు పారదర్శకంగా సేవలు అందించడానికి ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారన్నారు. దాతలు కూడా స్పందిస్తూ లక్ష్మీనరసయ్య చౌదరి దేవస్థానానికి కంప్యూటర్లు విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. దుర్గగుడిలో మెరుగైన సేవలు అందించేందుకు సహకరిస్తున్న దాతలకు ఈవో శీనానాయక్ కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం ఉద్యోగులు దసరా, భవానీ దీక్షల విరమణలో భక్తులకు అందించిన సేవలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చినసుబ్బయ్య, పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్‌బాబు, సరోజనిదేవి, పద్మావతి ఠాకూర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పాఠశాలల క్రీడా పోటీలకు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : పటమటలోని కేబీసీ జడ్పీహెచ్ పాఠశాలకు చెందిన 13 మంది క్రీడాకారులు జాతీయ స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ తెలిపారు. అండర్- 14, 17 హ్యాండ్‌బాల్ (బాలికలు), అండర్- 17 నెట్‌బాల్ (బాల, బాలికలు), అండర్- 19 నెట్‌బాల్ (బాలురు) 69వ జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికవడం అభినందనీయమని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు కొనియాడారు. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులందరూ సమగ్ర శిక్ష రాష్ట్ర

క్రీడాకారులతో ఎస్పీడీ శ్రీనివాసరావు, డీఈవో చంద్రకళ, ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ, పీడీ దుర్గారావు

కార్యాలయంలో రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎస్పీడీ) బి.శ్రీనివాసరావును డీఈవో ఎల్.చంద్రకళ ఆధ్వర్యంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీడీ క్రీడాకారులను అభినందిస్తూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి చూపాలని, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఎస్‌ఏ పీఈ, జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు పాల్గొన్నారు. అండర్- 17 హ్యాండ్‌బాల్ బాలికల విభాగంలో పి.సఫియా, ఎన్.లేపాఓఇ, సీహెచ్ శ్రావణి, జి.లక్ష్మి, అండర్- 14 హ్యాండ్‌బాల్ బాల, బాలికల విభాగాల్లో వి.అఖిల, వి.నిహారిక, జి.జాహ్నవి, పి.యశ్వంత్, అండర్- 17 నెట్‌బాల్ బాల, బాలికల విభాగాల్లో ఎల్.జశ్వంత్, జి.రాము, ఇ.షర్మిల, షేక్ భూస్రా, అండర్- 19 నెట్‌బాల్ బాలుర విభాగంలో ఎస్.నాగశ్రీ చైతన్య రాజు జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారు.

ఏసీబీ కోర్టులో పాస్‌పోర్టు అప్పగించిన సంజయ్

ఈనాడు - అమరావతి: ఐపీఎస్ అధికారి సంజయ్ తన పాస్‌పోర్టును విజయవాడ ఏసీబీ కోర్టులో బుధవారం అప్పగించారు. ఈ-మెయిల్, ఫోన్‌నెంబరు వివరాలను కూడా ఇచ్చారు. అగ్నిమాపక శాఖ, సీఐడీ డీజీగా ఉన్న సమయంలో నిధుల దుర్వినియోగం కేసులో బెయిల్‌పై విడుదలైన తర్వాత బుధవారం కోర్టుకు హాజరయ్యారు. బెయిల్ షరతుల మేరకు అప్పగించారు. ప్రతి శుక్రవారం దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాల్సి ఉందనీ, 19న తనకు హైదరాబాద్‌లో వైద్యుడి అపాయింట్‌మెంట్ ఉందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కారణంగా ముందురోజు హాజరవుతానన్నారు. దీనికి న్యాయాధికారి ఆమోదం తెలిపారు. తర్వాత శుక్రవారం క్రిస్మస్ మరుసటి రోజు వచ్చిందని.. ఆరోజు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. సంజయ్‌తోపాటు సహనిందితుడు కొండలరావు కూడా హాజరయ్యారు. తదుపరి విచారణ నిమిత్తం ఈనెల 26కి వాయిదా వేశారు.

సత్యవర్ధన్ కేసులో.. నలుగురు నిందితుల కస్టడీకి కోర్టు అనుమతి

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్ అపహరణ, దాడి కేసులో నలుగురు నిందితులకు కోర్టు కస్టడీకి అనుమతించింది. కొమ్మా కోట్లు, తేలప్రోలు రాము, వజ్రకుమార్, యర్రంశెట్టి రామాంజనేయులును 18, 19 తేదీల్లో రెండు రోజులపాటు కస్టడీకి ఇస్తూ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయాధికారి భాస్కరరావు ఉత్తర్వులు ఇచ్చారు. ★ తేలప్రోలు రాము, వజ్రకుమార్, రామాంజనేయులు బెయిల్ పిటిషన్లపై వాదనల కోసం 18కి వాయిదా పడింది. ★ పటమట స్టేషన్‌లోని సీసీ ఫుటేజీని కోర్టు ముందు ఉంచాలన్న వంశీ పిటిషన్‌పై తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు. ★ కొమ్మా కోట్లు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ప్రాసిక్యూషన్ కౌంటరు దాఖలు కోసం 18కి న్యాయాధికారి వాయిదా వేశారు.

నేటి నుంచి వర్సిటీ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో కృష్ణా విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు, వర్సిటీ జట్ల ఎంపికలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్, పోటీల కార్య నిర్వాహక కమిటీ ఛైర్మన్ ఫాదర్ ఎస్.మెల్కియోర్ తెలిపారు. అంతర్ కళాశాలల పోటీలో పాల్గొనే జట్లు 18న ఉదయం 9 గంటల్లోపు మూడు సెట్ల అర్హతా పత్రాలు, క్రీడాకారుల గుర్తింపు కార్డులతో పోటీల కార్య నిర్వాహక కార్యదర్శి ఎం.చౌడయ్యకు రిపోర్టు చేయాలన్నారు. జట్టు లేకుండా వ్యక్తిగతంగా వర్సిటీ జట్టు ఎంపిక పోటీలో పాల్గొనే క్రీడాకారులు 19న ఉదయం 9 గంటలకు అర్హతా పత్రాలతో హాజరు కావాలని కోరారు. వివరాలకు 87902 14841 నంబరులో సంప్రదించాలన్నారు.

రైతేరాజు

ప్రయోగం ఫలవంతం!

ఆర్‌జీఎల్(రాగోలు) 7034 వరి రకం సాగుతో సత్ఫలితాలు

ఘంటసాల, న్యూస్‌టుడే

బీపీటీకి ప్రత్యామ్నాయంగా చిట్టిముత్యాలు, ఎన్ఎల్ఆర్(నెల్లూరు)34449 రకాలను సంకరణం(క్రాస్) చేసి రూపొందించిన ఆర్‌జీఎల్-7034 సన్న రకం వంగడాన్ని అన్ని కృషి విజ్ఞాన కేంద్రాలు, డాట్ సెంటర్లు, వ్యవసాయ శాఖల ద్వారా ఆసక్తి ఉన్న రైతులకు కిలో చొప్పున పంపిణీ చేశారు. ఘంటసాలకు చెందిన ఆదర్శ రైతు అయినపూడి విజయకుమార్‌కు అందజేయగా.. నారుపోసి 10 సెంట్లలో వరినాట్లు వేశారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను, వర్షాలకు పంట నేలవాలకుండా దృఢంగా ఉంది. ఆ పైరును ఘంటసాల కేవీకే సమన్వయకర్త డి.సుధారాణి, శాస్త్రవేత్త కె.రేవతి పరిశీలించారు. ఎకరానికి 35 బస్తాలకు పైగా దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇది బీపీటీ రకం కన్నా ఎక్కువ అని చెప్పారు. దోమపోటు, ఉల్లికోడు, ఎండు ఆకు తెగుళ్లను సైతం తట్టుకుంటుందని గుర్తించారు. కాండం దృఢంగా ఉండటంతో గాలులు, వర్షాలకు పంట పడిపోదన్నారు. ఈ



వరి పంటను చూపుతున్న రైతు విజయకుమార్

పంట కాలపరిమితి 140 రోజులు. ఈ నూతన రకం రెండో సంవత్సరం చిరు సంచుల(మినీ కిట్) దశలో ఉంది. ఆదర్శ రైతు విజయకుమార్ గతంలో నల్ల బియ్యం(కాలాబట్టి), ఎర్ర బియ్యం(నవారా), పలు నూతన వంగడాలు, కొర్రలు సేంద్రియ పద్ధతిలో పండించారు. పంటకు పురుగులు సోకకుండా గట్లపై బంతి, అలసంద, పసుపు, కంది మొక్కలు పెంచుతున్నారు. ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు కిలో విత్తనం అందజేయగా.. నారుపోసి అభివృద్ధి చేశానని, వచ్చే ఖరీఫ్‌లో ఆర్‌జీఎల్-7034 రకాన్ని మరిన్ని ఎకరాల్లో సాగు చేస్తానని రైతు పేర్కొన్నారు.

పెరటి కోళ్లలో అంతర పరాన్న జీవులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: పెరటిలో పెంచే కోళ్లు ఆరు బయట తిరుగుతుంటాయి. గడ్డి, గింజలు తింటున్నప్పుడు వివిధ రకాలు అంతర పరాన్నజీవులు వాటిని ఎక్కువగా ఆశిస్తాయి. ఈ నేపథ్యంలో క్రమం తప్పకుండా నట్టల మందు తాగిస్తే మంచిదని ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు నవీన్, సుధారాణి సూచిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులంతా ఒకేసారి చేస్తే మంచి ఫలితం ఉంటుంది. క్రమం తప్పకుండా నట్టల నివారణ మందు తాగించడం ద్వారా కేవలం నట్టలనే కాకుండా అనేక రకాల వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చు. దీని కోసం పైపరజిన్ సిట్రేట్ అనే మందు చెంచాడు అరలీటరు నీటిలో కలిపి(10 కోళ్లకు సరిపోతుంది) కోళ్లకు ఇవ్వాలి. ఈ పద్ధతిని 15 నుంచి 20 రోజుల వయసు పిల్లల నుంచి క్రమం తప్పకుండా పాటించాలి.

కందిలో చీడపీడల నివారణ

కంచికచర్ల, న్యూస్‌టుడే : మెట్ట ప్రాంతాల్లో రైతులు అత్యధికంగా సాగుచేసే పంట కంది. పూత దశలో పంటను వివిధ రకాల చీడపీడలు ఆశిస్తాయి. ఈ కారణంగా దిగుబడులు తగ్గే అవకాశముంది. సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కంచికచర్ల మండల వ్యవసాయాధికారి కె.విజయ్‌కుమార్ సూచించారు.



శనగపచ్చ పురుగు: పంట మొగ్గ, పూత దశలో ఉన్నప్పుడు గుడ్లు పెడుతుంది. లార్వా మొగ్గ, పూతను తినడం ద్వారా దిగుబడులపై ప్రభావం పడుతుంది. నివారణకు 2.5 ఎంఎల్ క్లోరిఫైరిఫాస్ లేదా 2 ఎంఎల్ క్వినాల్‌ఫాస్ లేదా 1.5గ్రా ఎసిఫేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

కాయ ఈగ: కాయలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు వాటిని తింటూ పంటకు నష్టం కలిగిస్తాయి. నివారణకు 2 ఎంఎల్ డైమిథోయేట్ లేదా 2 ఎంఎల్ ప్రొఫినోపాస్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

మారుకా మచ్చల పురుగు: పూత, పిందెలను కలిపి గూడు కట్టి అందులో ఉంటూ, వాటిని తింటూ దిగుబడిపై ప్రభావం చూపిస్తుంది. నివారణకు పూత ప్రారంభ దశలో వేప నూనె లేదా వేప కషాయం పిచికారీ చేయాలి. లేదా 2.5 ఎంఎల్ క్లోరిఫైరిఫాస్‌ను లీటరు నీటిలో కలిపి వారానికోరోజు పిచికారీ చేయాలి.

రసం పీల్చే పురుగు: ముదురు బూడిద రంగులో ఉండి కాయల్లోని రసాన్ని పీల్చి నాశనం చేస్తుంది. ఈ కారణంగా దిగుబడులు భారీగా పడిపోతాయి. నివారణకు 2 ఎంఎల్ డైమిథోయేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

బీర సాగులో మెలకువలు, సస్యరక్షణ చర్యలు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: బీర సాగు లాభదాయకమని, నీటి వసతిని ఉపయోగించుకుని కొద్దిపాటి భూమిలో సాగుచేసి అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానశాఖాధికారిణి మానస తెలిపారు.

నల్లరేగడి, సేంద్రియ ఎరువు సమృద్ధిగా ఉన్న నేలలు అనుకూలం. హెక్టారుకు 5 నుంచి 7 కిలోల విత్తనం అవసరం. మొక్కల మధ్య 1.5 నుంచి 3 మీటర్ల దూరం ఉండాలి. బారులు 60 నుంచి 120 సెం.మీ ఉండాలి. విత్తిన 20 రోజుల తర్వాత మొదటి కలుపు తీయాలి. అనంతరం 35 నుంచి 45 రోజులలోపు మరోసారి తీయాలి. నాటిన 60 రోజుల తర్వాత పంట చేతికొస్తుంది. ఎకరాకు 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

సస్యరక్షణ చర్యలు: చలికాలంలో బీర తోటలను బూజు, లీఫ్‌బ్లైట్స్ తెగుళ్లు ఆశిస్తాయి. వీటి నివారణకు అమిస్టార్ టాప్ మి.లీ. లీటరు నీటిలో లేదా శాఫ్ పొడి మందు 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్కలు తడిసేలా పిచికారీ చేయాలి. ఆకు పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. రసం పీల్చే పురుగు నివారణకు థయోమిథాక్సిన్ 0.3 మి.లీ లీటరు నీటిలో కలిపి 15 రోజులకోసారి పిచికారీ చేయాలి. -చల్లపల్లి, న్యూస్‌టుడే

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

ప్రశ్న: క్యాలీఫ్లవర్ విత్తన మోతాదు, విత్తే దూరం, ఎరువుల యాజమాన్యం, దిగుబడి గురించి వివరించండి? -డి.శ్రీనివాస్, రైతు, కొడాలి

సమాధానం: క్యాలీఫ్లవర్ స్వల్పకాలిక రకాలైతే హెక్టారుకు 600 నుంచి 700 గ్రాములు, దీర్ఘకాలిక రకాలైతే 350 నుంచి 400 గ్రాముల వరకు విత్తనాలు సరిపోతాయి. సన్నని ఇసుకలో కలిపి మడుల్లో నారు పోసి, 30-35 రోజుల తరువాత నాటాలి. విత్తే దూరం స్వల్ప కాలిక రకాలకు 45×45 సెం.మీ, దీర్ఘకాలిక రకాలకు 60×45 సెం.మీ. అంతర కృషిలో భాగంగా భూమిలో తేమను బట్టి వారానికోసారి నీరు కట్టాలి. నాట్లు వేసిన 15 రోజుల్లో మొక్కలు బాగా కుదురుకుంటాయి. అనంతరం కలుపు తీసి, మట్టిని ఎగతోయాలి. హెక్టారుకు దాదాపు 20 టన్నుల దిగుబడి పొందవచ్చు.

-వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కేవీకే, ఘంటసాల.

తెలుగు జాతి ముద్దుబిడ్డలు.. నాటి పూర్వ విద్యార్థులు

గుడివాడ, న్యూస్‌టుడే: తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డలను గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల దేశానికి అందించింది. ఈ కళాశాల నుంచి తీసుకున్న డిగ్రీ పట్టాలతో పేద కుటుంబాలకు చెందిన రైతు బిడ్డలు నేడు ఖండాంతరాల్లో రాణిస్తున్నారు. వివిధ రంగాలలో సేవలు అందించి పద్మ అవార్డులను

వజ్రోత్సవానికి హాజరైన 1970-75 నాటి పూర్వ విద్యార్థుల బృందం చిత్రం

సైతం సొంతం చేసుకున్నారు. కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా, మరికొందరు శాస్త్రవేత్తలుగా పలు రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నారు. వారిలో కొందరు మంగళవారం జరిగిన కళాశాల వజ్రోత్సవ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరై గత స్మృతులను నెమరు వేసుకున్నారు. వారి అభిప్రాయాలు ఇలా.

తరలివచ్చిన పూర్వ విద్యార్థులు, అతిథులు

విజయ చిహ్నం చూపుతున్న పూర్వ విద్యార్థులు

అధ్యాపకుల మార్గదర్శకత్వంలోనే శాస్త్రవేత్తగా ఎదిగా



గుడివాడ కళాశాలలో 1959 నుంచి 1963 వరకూ చదివిన నాకు అధ్యాపకుల స్ఫూర్తితోనే శాస్త్రవేత్తగా ఎదిగాను. నేడు హెపటైటిస్ వ్యాక్సిన్ అభివృద్ధి చేయగలిగాను. రానున్న కాలంలో మరిన్ని వ్యాక్సిన్లను తయారు చేస్తున్నాం. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెన్నెస్సీ హెల్త్ సైన్సు సెంటర్‌లో ఎమిరిటస్ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నాను. నా ఈ ఉన్నతికి కారణం ఏఎన్నార్ కళాశాల. **- డాక్టర్ జి.వి.రామిరెడ్డి, హెపటైటిస్ వ్యాక్సిన్ రూపకర్త, శాస్త్రవేత్త**

అద్భుతమైన అధ్యాపకులు ఉన్నారు

గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో 1994 నుంచి 1999 వరకూ ఇంటర్, బీఎస్సీలను చదివాను. ఆనాడు నా అధ్యాపకులు నేర్పిన విద్య నన్ను ఈ స్థాయికి తీసుకుని వచ్చింది. ఐపీఎస్ పూర్తి చేసి కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలోని పోలీసు ట్రైనింగ్ సెంటర్ ఎస్పీగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నాను. కళాశాల నాకు నేర్పిన విద్యతో నేను ఈ స్థాయికి ఎదిగాను. అందుకే నాకు కళాశాల అంటే మక్కువ. దీని రుణం తీర్చు కోలేను. **-డి.కిషోర్ బాబు, ఐపీఎస్**

అమెరికా వెళ్లాలనుకున్నా...

గుడివాడ ఏఎన్నార్ కళాశాలలో బీఎస్సీ చదివి పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని అమెరికా వెళ్లి స్థిరపడాలని అనుకున్నాను. కానీ కొసరాజు వెంకటేశ్వరరావు సూచనతో నేను చదివిన ఏఎన్నార్ కళాశాలలోనే అధ్యాపకునిగా జీవితం ప్రారంభించి ప్రిన్సిపల్ స్థాయికి ఎదిగాను. ఎందరో విద్యార్థులకు ఉత్తమ జీవితాలను అందించాననే తృప్తి ఉంది. రాష్ట్రం చరిత్రలోనే కళాశాల అధ్యాపకులకు పలు క్రీడా టోర్నమెంట్లు ప్రారంభించాము. **- మాగంటి వీరభద్రరావు, విశ్రాంత ప్రిన్సిపల్**

కళాశాల విద్యార్థి సంఘ కార్యదర్శిగా సేవలు అందించా



గుడివాడ ఏఎన్నార్ కళాశాలలో 1966-69 వరకూ బీకాం డిగ్రీ పూర్తి చేశాను. ఆనాడు కళాశాల స్టూడెంట్ సెక్రటరీగా గెలిచాను. ఎన్‌సీసీలో జనరల్ కెప్టెన్‌గా పనిచేశాను. నేడు కాళ్లు పనిచేయక పోయినా హైదరాబాద్‌లో ఉన్న నేను బంధువుల సాయంతో ఇక్కడికి వచ్చాను. ఇది నాకు ఇంకొంత ఆయుష్షు ఇస్తుంది. నా స్నేహితులతో కలయిక ఎంతో ఆనందంగా ఉంది. **- బి.రాధాకృష్ణ, పూర్వ విద్యార్థి**

వైద్య కళాశాల ఏర్పాటు చేయాలి

విద్య, వైద్యం ప్రైవేటు పరం అయ్యాక.. వ్యాపారంగా మారి ఖరీదైపోయింది. ఎంతో ప్రాముఖ్యం కలిగిన గుడివాడలో వైద్య కళాశాల ఏర్పాటు చేసి పేదల బాధలు తీర్చాలి. కృష్ణా జిల్లాలో గుడివాడ ఎంతో ప్రాముఖ్యమైంది. ఇక్కడే ఎన్టీఆర్, ఏఎన్నార్ లాంటి మహనీయులు పుట్టారు. ఈ ప్రాంతానికి గాంధీజీ మూడుసార్లు వచ్చారు. ఆయన స్ఫూర్తితో చాలా మంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. గాంధీ తిరిగినన్ని గ్రామాలు ఏ రాజకీయ నాయకుడు తిరగలేదు. ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకోవాలి. కళాశాల వేడుకలో ఇలా మిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉంది. **- యలమంచిలి శివాజీ, రాజ్యసభ మాజీ సభ్యుడు**

మూలకణాల దానానికి ముందుకు రావాలి

ఎందరో దాతల సహకారంతో ఏర్పడిన ఈ కళాశాలలో ఎందరో మహనీయులుగా ఎదిగారు. నేనూ ఈ స్థాయికి రావడానికి ఇక్కడ నేర్చుకున్న విద్యాబుద్ధులే కారణం. అనారోగ్యంతో బాధపడే వారికి కళాశాల విద్యార్థులు మూలకణాల దానానికి ముందుకు రావాలి. పేర్లు రిజిస్టర్ చేసుకొని కళాశాలకు మంచి గుర్తింపు తేవాలి. **- వెనిగండ్ల రాము, గుడివాడ ఎమ్మెల్యే**

తరతరాలు గుర్తుండే వ్యక్తి ఏఎన్ఆర్

కళాశాల కోసం విరాళం ఇచ్చి ఎందరో మహనీయులను ఏఎన్ఆర్ తీర్చిదిద్దారు. ఆయన వారసులు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించి ఏఎన్ఆర్‌ను తరతరాలకు గుర్తుండిపోయేలా కృషి చేస్తున్నారు. **- వర్ల కుమార్ రాజా, పామర్రు ఎమ్మెల్యే**

కళాశాల అంటే... నాన్నే గుర్తుకు వస్తారు

ఏఎన్ఆర్ కళాశాల అనగానే మానాన్న గుర్తుకు వస్తారు. ఇక్కడ మరిన్ని కోర్సులతో దేశవ్యాప్తంగా పేరు పొందాలి. **- అక్కినేని నాగసుశీల**

(c) eenadu

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
గురువారం డిసెంబరు 18, 2025

ఆసక్తి.. అభిరుచులతోనే విజయాలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ ఆసక్తి, అభిరుచులను మార్చుకోవాలని, అప్పుడే విజయాలు అందుకోగలరని పలువురు వక్తలు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ లయోల దేవయ్య ఆడిటోరియంలో బుధవారం 'ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' సంయుక్తంగా 'దశ- దిశ' పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రవేశాల డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, అసిస్టెంటు డైరెక్టర్లు బొబ్బిలి సత్యన్నారాయణ మూర్తి, షణ్ముఖ కుమార్, శారద విద్యాసంస్థల ఛైర్మన్ శారదాదేవి, డైరెక్టర్ జీవీఆర్, విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్‌కే కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఇబ్రహీంపట్నం గ్రామీణం: పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు.. 100 రోజుల కార్యాచరణ అమలు చేయాలని డీఈవో చంద్రకళ పేర్కొన్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆమె బుధవారం మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు.

ఆలోచన భళా.. ఆచరిద్దాం ఇలా..

స్టెల్లా కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ బాటిళ్లు ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా వాటిని ఒకే చోట వేసేందుకు పెద్ద సైజు బాటిల్ రూపంలో రూపొందించిన ఈ ఇనుప ఫ్రేము ఆకట్టుకుంటోంది. నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ సైతం ఈ రకమైన ఏర్పాట్లు చేస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

-ఈనాడు, అమరావతి

విరుల స్వాగతం

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడలోని మారిస్ స్టెల్లా కళాశాలలో ఫ్లోరీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చే అతిథులను ఇలా పూలతో గడియారం రూపు ఏర్పాటు చేసి విద్యార్థినులు వినూత్నంగా స్వాగతం పలికారు.

విజ్ఞాన వెలుగులు.. వెదజల్లే సువాసనలు

స్టెల్లా కళాశాలలో ఫ్లోరీ ఎక్స్‌పో-2025లో భాగంగా విద్యార్థినులు ఆకర్షణీయంగా తయారు చేసిన సువాసనలు వెదజల్లే కొవ్వొత్తులివి. మైనం, లావెండర్ వాసన వెదజల్లే ప్రత్యేకమైన జిగురు వాడి వీటిని రూపొందించారు. ఎక్స్‌పోలో భాగంగా వీటిని తయారు చేసి అధ్యాపకులు, తోటి విద్యార్థులకు విక్రయిస్తున్నారు.

-ఈనాడు, అమరావతి

పంటల రక్షణకు సౌర కంచె అవశ్యం!

కలెక్టర్ల భేటీలో సీఎంను కోరిన లక్ష్మీశ

ఈనాడు, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. వివిధ శాఖల పరిధిలో గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను.. రానున్న ఆరు నెలల్లో అభివృద్ధి లక్ష్యాలు.. అవి చేరుకునేందుకు కార్యాచరణ సీఎంకు అందించారు.

కోతులు, అడవి పశువుల నుంచి కాపాడాలి

'విజయవాడ అర్బన్‌లో మనుషులపై కోతులు దాడి చేస్తున్నాయి. ఉద్యాన పంటలను నాశనం చేస్తున్నాయి. చందర్లపాడు మండలంలో పంటలను అడవి ఆవులు పాడుచేస్తున్నాయి. వాటికి మేత లేకుండా సుబాబుల్ సాగు చేస్తుండటంతో దూరంగా ఉన్న పంటలపైకి వస్తున్నాయి. వెయ్యి ఎకరాల్లో 400 మంది రైతులు నష్టపోతున్నారు. డ్రోన్ ద్వారా సర్వేలో 2 వేలకుపైగా పశువులు ఉన్నట్లు గుర్తించాం. వాటికి మేత అందుబాటులో ఉండేలా చూడడం, 25 కిమీ మేర సౌర కంచె (సోలార్ ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలి. ఇందుకు రూ.1.5 కోట్లు ఖర్చవుతుంది. దీనికి నిధులు, కార్యాచరణతో కూడిన అనుమతులు కావాలని' సీఎంను కలెక్టర్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉన్న ప్రాంతాల్లో పరిష్కారం కోసం అటవీ, పశుసంవర్ధక, పురపాలక శాఖలు కమిటీగా ఏర్పడి సమన్వయంతో పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

పర్యాటక ప్రాంతాల అభివృద్ధి...

జిల్లాలో ఎక్కువ మెట్ట ప్రాంతం ఉన్నా భూగర్భ జలాల లభ్యత 3.28 మీటర్ల లోతులోనే ఉన్నట్లు చూపించడం ఆశ్చర్యంగా ఉందని సీఎం అన్నారు. గణాంకాలు మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. దీనిపై కలెక్టర్ లక్ష్మీశ స్పందిస్తూ విజయవాడ పరిధిలో కృష్ణా నది సమీపంలో తక్కువ లోతులో ఉన్నాయని.. దూరంగా ఉన్న తిరువూరు వంటి ప్రాంతాల్లో ఎక్కువ లోతు ఉందని సగటు లభ్యతనే నమోదు చేశామని వివరించారు. ★ రాష్ట్ర పర్యాటక ప్రగతిలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో 17 ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఆయా శాఖల ఉన్నతాధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. దానికి స్థలం సమీకరించి.. వేగంగా పనులు ప్రారంభిస్తామని వివరించారు.

చదువుల గుడిలో.. సేవా కమలం

పుట్టిన ఊరికి.. చదువుకున్న బడికి ఏదైనా చేయాలని చాలా మంది తపన పడుతుంటారు. అయితే ఆయనది ఈ ఊరు కాదు. ఇక్కడ చదువుకోలేదు. కానీ తన ఊరికి ఏదైనా మంచి చేద్దామన్న భార్య కోరికను తీర్చి ఆ బడిపై తన ప్రేమను చాటుకున్నారు. తరవాత కొన్నేళ్లకు ఆయన చనిపోయారు. అయినా వారు అందించిన సాయం ఎంతో మంది విద్యార్థులకు ఆసరాగా నిలుస్తోంది.

- న్యూస్‌టుడే, గూడూరు

తుర్లపాటి కమల జ్ఞాపకార్థం నిర్మించిన భవనం

హైదరాబాద్‌కు చెందిన తుర్లపాటి ప్రసాదరావు గూడూరు మండలం తరకటూరు గ్రామానికి అల్లుడు. భార్య అడిగిన వెంటనే తరకటూరు వచ్చి స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. తొలుత బడికి కంప్యూటర్లు, టేబుల్స్ కొనుగోలుకు ఆర్థిక సహకారం అందించారు. ఈ వితరణ కార్యక్రమంలో వసతుల లేమితో సతమతమవుతున్న బడికి మరింత సహకారం అందించాలని అనుకున్నారు. దీనిపై సంప్రదింపులు జరుపుతున్న తరుణంలో ఆయన భార్య కమల అనారోగ్యంతో మృతి చెందారు.

ప్రసాదరావు దంపతులు

భార్యపై ప్రేమతో బడికట్టారు..

ఆమె చివరి కోరికను తీర్చేలా అత్యాధునిక వసతులతో పాఠశాలలో అదనపు తరగతి భవనం నిర్మాణానికి రూ.30లక్షలకు పైగా వెచ్చించి తన దాతృత్వాన్ని, భార్యపై ఉన్న ప్రేమను చాటిచెప్పారు. దీంతో పాటు విద్యార్థులకు ల్యాబ్, ఇతర వసతులకు కలిపి మొత్తం రూ.40లక్షలకుపైగా సాయం అందించారు. ఇరుకు గదుల్లో చదువుకునే విద్యార్థులు విశాలమైన గదుల్లో చదువుకుంటున్నారంటే వారి సేవాతత్పరతే కారణం. వారి సేవలకు గుర్తుగా తరకటూరు జడ్పీ ఉన్నత పాఠశాల పేరును తుర్లపాటి కమల మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా నామకరణం చేశారు. భవనం నిర్మించి ఏళ్ల గడిచి పోతున్నా పాఠశాల ప్రతి సమావేశంలో వారి సాయం గుర్తుచేసుకుంటారు. ఆమె విగ్రహమూ ఏర్పాటు చేశారు. బడికి ఏ సాయం కావాలన్నా చేయడానికి తాము ఇప్పటికీ సిద్ధంగా ఉన్నామని వారి పిల్లలు ముందుకురావడాన్ని ఉపాధ్యాయులతో పాటు గ్రామస్థులూ ప్రశంసిస్తున్నారు.

ఇక అంతా ఆన్‌లైన్!

దుర్గగుడిలో అన్ని సేవలకూ డిజిటల్ చెల్లింపులే

తాజాగా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిన ఆలయం

విజయవాడ దుర్గగుడిలో ఇక నుంచి దర్శన టిక్కెట్లు సహా అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే పూర్తిగా అందుబాటులో ఉండబోతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. దేవస్థానంలో నగదు రహిత డిజిటల్ చెల్లింపులను పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. దర్శనాలు, ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు, వసతి, ప్రసాదాలు, కేశఖండన, అన్ని విరాళాలు.. ఇకనుంచి డిజిటల్ చెల్లింపులే జరగబోతున్నాయి. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆలయ ఈవో శీనానాయక్ బుధవారం విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక లక్ష్యాలు నిర్దేశించారు..

రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలు అన్నింటికీ ప్రత్యేకంగా లక్ష్యాలను నిర్దేశించి మరీ డిజిటల్ చెల్లింపులను పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ప్రతిరోజు ఏ ఆలయంలో ఎక్కువ ఆన్‌లైన్ చెల్లింపులు జరిగాయనే ర్యాంకులను ఇస్తున్నారు. తాజాగా బుధవారం 15 ప్రధాన ఆలయాలకు ఇచ్చిన ర్యాంకుల్లో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం మొదటి స్థానంలో ఉండగా, దుర్గగుడి 947 ఆన్‌లైన్ టిక్కెట్లను విక్రయించి.. రెండో స్థానంలో నిలిచింది. భక్తులు అత్యంత తేలికగా రెండు వెబ్‌సైట్లు, యాప్, వాట్సప్ నంబరు ద్వారా టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని ఈవో శీనానాయక్ సూచించారు.

– ఈనాడు, అమరావతి

చేతివాటం ఉండదిక..

టిక్కెట్ల విక్రయాల్లో అక్రమాలకు ఇక అడ్డుకట్ట పడబోతోంది. ఇప్పటివరకూ చాలా కౌంటర్లలో అత్యధిక టిక్కెట్లను ఇస్తున్నారు. ఈ విధానానికి పూర్తిగా స్వస్తి పలకబోతున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు వారికి నచ్చిన విధానంలో నగదు రహిత చెల్లింపులు జరిపేందుకు వీలుగా.. అన్ని డిజిటల్ పేమెంట్ ఆప్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు.

ముందుగానే టిక్కెట్లను బుక్ చేసుకునేందుకు..

- www.kanakadurgamma.org,
- www.aptemples.ap.gov.in వెబ్‌సైట్లు,
- కనకదుర్గమ్మ ఆలయ మొబైల్ యాప్
- మనమిత్ర వాట్సప్ సేవ: 9552300009

నేటి నుంచి కేఎల్‌యూలో రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు

తాడేపల్లి: రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు కేఎల్‌యూ ప్రాంగణం సిద్ధమైంది. ఈ నెల 18, 19, 20 న కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏపీ యువజన సర్వీసుల శాఖ నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు విద్యార్థులే నాయకత్వం వహిస్తున్నారు. వివిధ కళాశాల విద్యార్థులు వంద మంది మూడు కమిటీలుగా ఏర్పడి ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. వివిధ జిల్లాల నుంచి యువత తరలి రానున్నారు. వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారిని భాగస్వాములను చేసేలా ఆన్‌లైన్ వేదిక రూపొందించారు. గురువారం ఉదయం 10 గంటలకు మొదలయ్యే ఉత్సవాలను మంత్రి లోకేశ్, పలువురు మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రారంభిస్తున్నారు.

ఇవీ కార్యక్రమాలు...: జానపద నృత్యాలు, గీతాలు, కథా రచన, చిత్రకళ, కవితలు తదితర పోటీలతో పాటు అతిథులు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, విద్యార్థుల స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఉంటాయి. 'ఆంధ్రా యువ సంకల్ప్ 2కే25' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు, సదస్సులు ఉంటాయని నిర్వాహకులు అన్నారు.

హైదరాబాద్‌లో శివాని?

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - విస్సన్నపేట, రెడ్డిగూడెం, గంపలగూడెం: బోర్డు తిప్పేసిన లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ సీఈవో శివాని హైదరాబాద్‌లో తలదాచుకున్నట్లు సమాచారం. తాము కట్టిన సొమ్ము చెల్లించమని డిపాజిటర్ల ఒత్తిళ్లను తట్టుకోలేక అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలిసింది. మరోవైపు ఈమె ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. అసలు ఈ సంస్థ ఎంత మేర డిపాజిట్లు వసూలు చేసింది? ఎంత మందికి చెల్లించింది? అనే వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. సంస్థలో పనిచేసిన కొందరు ఉద్యోగులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. వారి నుంచి ప్రాథమికంగా కొన్ని వివరాలు సేకరించారు. గతంలో పోలీసుల వద్ద వివరాల మేరకు దాదాపు 1,200 మంది నుంచి డిపాజిట్లు వసూలు చేశారు.

ఫిర్యాదుల వెల్లువ... విజయవాడ, విస్సన్నపేట, ఏలూరు, నంద్యాల తదితర ప్రాంతాల్లోని ఎల్‌బీఎఫ్ బాధితులు బుధవారం కూడా విస్సన్నపేట ఠాణాకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శివాని తండ్రి గోవిందరావును పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. రెడ్డిగూడెం మండలం మద్దులపర్వలో సంస్థ ఏజెంట్లుగా ఉన్న కొందరు డిపాజిటర్లను పోలీసులకు ఫిర్యాదు చేయొద్దని భయపెడుతున్నట్లు సమాచారం. సంస్థ స్థాపకుడైన దుర్గాప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడనీ, అతని మృతికి డిపాజిటర్ల ఒత్తిడే కారణమని కుటుంబ సభ్యులతో కేసు పెట్టిస్తామని బెదిరిస్తున్నట్లు మద్దులపర్వవాసులు వాపోతున్నారు. ఇప్పటికి 20 మంది ఫిర్యాదు చేశారు.

అక్కరకొస్తుందని...ఆటో కార్మికులు.. చేతి వృత్తిదారులు.. వ్యవసాయ కూలీలు.. చిరు వ్యాపారులు.. ఇలా పలు వర్గాల వారు అవసరానికి అక్కరకొస్తుందని పెట్టుబడులు పెట్టారు. పేద, మధ్య తరగతి కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని ఎల్‌బీఎఫ్ పెట్టుబడులు ఆకర్షించింది. కూలీలు, డ్వాక్రా సంఘాల సభ్యులతోపాటు పలువురు ఈ సంస్థలో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది.

ఇల్లు కట్టేదెలా?

'ఇంటి నిర్మాణానికి ఆసరాగా ఉంటుందనీ, వడ్డీ అధికంగా వస్తుందని.. కష్టపడి సంపాదించిన రూ.2 లక్షల సొమ్మును పెట్టుబడిగా పెట్టాం. వరుసగా మూడు నెలలపాటు రూ.60 వేల వరకు తిరిగిచ్చారు. రూ.1.40 లక్షలు ఇవ్వాలి. ఏప్రిల్ నుంచి ఇవ్వడం లేదు. ఆరా తీస్తే సంస్థ మూసేసి కనిపించకుండా వెళ్లిపోయారని తెలిసింది. ఇల్లు కట్టుకోవాలనే ఆశతో పెట్టుబడి పెట్టా. మా సొమ్ము తిరిగిచ్చేలా చూడాలి'

- మారేశ్వరమ్మ (మద్దులపర్వ)

అక్షర మణిదీపం.. ఏఎన్నార్ కళాశాల

★ దేశం గర్వించే విద్యార్థులను తీర్చిదిద్దిన విద్యాలయం

★ గుడివాడ వేదికగా పూర్వ విద్యార్థుల మధుర స్మృతులు

అక్కినేని నాగేశ్వరరావు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నటుడు నాగార్జున, జస్టిస్ బట్టు దేవానంద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యేలు వర్ల, వెనిగండ్ల రాము తదితరులు

గుడివాడ: గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల దేశం గర్వించే విద్యార్థులను తీర్చిదిద్దిందని వక్తలు కొనియాడారు. వజ్రోత్సవ వేడుక సందర్భంగా రెండో రోజు బుధవారం పూర్వ విద్యార్థులు కళాశాలలో తమ మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకంటే ఉన్నత స్థాయికి ఎదిగి కళాశాలను రాష్ట్రంలోనే ప్రథమంగా నిలపాలని సూచించారు. కేంద్ర హోంశాఖ విశ్రాంత కార్యదర్శి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కె.పద్మనాభయ్య మాట్లాడుతూ, ఎందరికో ఉజ్వల భవితను అందించిన ఏఎన్నార్ కళాశాల మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఇక్కడ ఉండే ఉన్నతమైన అధ్యాపక బృందం కృషితోనే తాను ఐఏఎస్ సాధించానని తెలిపారు. రాజ్యసభ మాజీ సభ్యుడు యలమంచిలి శివాజీ, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా, అక్కినేని నాగసుశీల, అక్కినేని జ్యోత్స్న తదితరులు ప్రసంగించారు. వజ్రోత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు కె.ఎస్.అప్పారావు, అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి శ్రీనివాస్, డాక్టర్ సూరపనేని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పర్వతనేని కృష్ణప్రసాద్, కోశాధికారి పి.రాజభూషణరావు, సభ్యులు ప్రసాద్, రమణకుమార్, శాస్త్రి, ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ పద్మజ పాల్గొన్నారు.

శిరస్త్రాణం.. శిరోధార్యం

నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై విద్యార్థులతో ప్రదర్శనలు నిర్వహించారు. ట్రాఫిక్ ముఖ్య కూడళ్లతో పాటు ప్రకాశం బ్యారేజీ వద్ద పెద్దఎత్తున విద్యార్థులు శిరస్త్రాణంపై ప్లకార్డులు ప్రదర్శించి వాహనదారులకు అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. ట్రాఫిక్ డీసీపీ షేక్ షిరీన్‌బేగం ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.

-ఈనాడు, అమరావతి

బోనస్ మాటున.. బోగస్ వేట..!

ఈనాడు, అమరావతి

అధిక వడ్డీ ఆశ చూపించి పెద్దఎత్తున డిపాజిట్లు వసూలు చేసి బోర్డు తిప్పేస్తున్న సంస్థలకు ముకుతాడు పడడం లేదు. ఈ సంస్థలు చెప్పే మాటలు, ప్రకటనలు నమ్మి పెట్టుబడి పెడుతున్నారు. చివరకు నట్టేట మునుగుతున్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లతో పెద్దఎత్తున ప్రచారం చేయించి ప్రజలను బోల్తా కొట్టిస్తున్నారు. గత కొంతకాలంగా ఉమ్మడి జిల్లాలో బయట పడుతున్న మోసాల తీరిది.

అధిక వడ్డీల పేరుతో..

రోజుకో మాయాజాలం..

★ పెద్దఎత్తున కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయని.. భారీగా ఉద్యోగాలు వస్తాయని ఆశచూపించి దుర్గాప్రసాద్, శివానీ దంపతులు విస్సన్నపేట కేంద్రంగా లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ ఏర్పాటు చేశారు. అధిక వడ్డీ ఇస్తామని ఎరచూపి దాదాపు 2వేల మంది నుంచి రూ.30కోట్ల వరకు పెట్టుబడులు పోగేశారు. సొంతానికి వాడుకుని చివరకు చెల్లించలేక చేతులెత్తేశారు. ఒత్తిడి పెరిగి దుర్గాప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడు. శివానీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ★ అద్విక ట్రేడింగ్ కంపెనీని ఏర్పాటు చేసిన ఆదిత్య.. సుమారు 1,600 మంది నుంచి రూ.413కోట్లు వసూలు చేశాడు. ఫారెక్స్ ట్రేడింగ్, ఈక్విటీల్లో పెట్టుబడుల పేరుతో ఆకర్షణీయంగా ప్రచారం చేశారు. రూ.లక్ష పెడితే నెలకు (6శాతం వడ్డీ) రూ.6వేలు ఇస్తామని ఆశచూపాడు. చివరకు చెల్లించలేక చేతులెత్తేశాడు. ★ సినిమాలకు యానిమేషన్ అందిస్తానని కిరణ్ అనే వ్యక్తి విజయవాడలో యుపిక్స్ సంస్థ ఏర్పాటు చేశాడు. రూ.లక్ష చెల్లిస్తే నెల రోజుల్లో మరో రూ.లక్ష లాభం ఇస్తానంటూ ప్రచారం చేసి రూ.300కోట్లు డిపాజిట్లు వసూలు చేశాడు. ఉద్యోగులు, వ్యాపారులు, అధికారులు పెట్టిన పెట్టుబడులకు యుపిక్స్ సంస్థ బాండ్లు ఇచ్చాడు. డిపాజిట్లు చెల్లించలేక నిర్వాహకుడు చేతులెత్తేశాడు.

పకడ్బందీ నిఘాతోనే అడ్డుకట్ట: అద్విక వ్యవహారం తేలాక జిల్లాలో అన్ని స్టేషన్లలో ఈ తరహా సంస్థల వివరాలు సేకరించారు. అప్పటివరకు సంస్థ ఎంత డిపాజిట్లు సేకరించింది? తిరిగి ఇచ్చే స్థోమత ఉందా? ఎందరు డిపాజిట్‌దారులు ఉన్నారు? వంటివి సేకరించారు. ఈమేరకు విస్సన్నపేటలో లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ వివరాలు తీసుకున్నారు. కొత్త డిపాజిట్లు తీసుకోవద్దని, పాతవి చెల్లించాలని హెచ్చరించి వదిలేశారు. అప్పుడే దీనిపై గట్టి నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుని ఉంటే పేదలు నష్టపోకుండా ఉండేవారు.

కాలువలకు 4,715 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాలువలకు బుధవారం 4,715 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 2,813, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 1,816, గుంటూరు ఛానల్‌కు 86 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి రైవస్ కాలువకు 1,802, ఏలూరుకు 708, కేఈబీకు 202, బందరు కాలువకు 101 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు.

పాడి రైతుకు రాయితీ దన్ను

పశుగ్రాస విత్తనాలు, దాణా పంపిణీతో ఊతం

ఈనాడు, అమరావతి

పాడి రైతులకు కూటమి సర్కారు రాయితీలతో దన్నుగా నిలుస్తోంది. ట్రిపుల్ ఎస్ వీర్యనాళికలను రాయితీ పంపిణీతో 90శాతం పెయ్య దూడల ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తుండగా పాల దిగుబడి పెరుగనుంది. ఇదే సమయంలో దాణా, పశుగ్రాస విత్తనాలు రాయితీపై రైతులకు అందిస్తున్నారు. చాలా మందికి అవగాహన లేకపోవడంతో ఆర్థిక భారం పడుతోంది. ✦ జిల్లాలో పాడి రైతులు 1.52లక్షల మంది ఉన్నారు. గేదెలు, ఆవులు 5లక్షలకు పైగా ఉంటాయి. పాడి రైతుకు పశుపోషణలో ప్రధాన ఖర్చు ఆహారమే. దీన్ని రాయితీతో అందించేందుకు కూటమి సర్కారు ముందుకొచ్చింది. ✦ పశువులకు బలం కోసం పెట్టే దాణా 50కేజీల బస్తాపై 50శాతం రాయితీ ఇస్తున్నారు. 1,100 విలువైన దీన్ని రూ.550కే రైతులకు ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు 2,400 టన్నుల దాణా చేరగా ప్రస్తుతం పంపిణీ జరుగుతోంది. ✦ పశుగ్రాస విత్తనాలు కూడా 75శాతం రాయితీతో అందిస్తున్నారు. రూ.460 విలువైన 5కేజీల హైబ్రిడ్ రకం పశుగ్రాస విత్తనాల సంచి రూ.115కే అందిస్తున్నారు. ఈ గడ్డి కోసినా మళ్లీ పెరుగుతుంది. బయట కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. జిల్లాలో 95 టన్నులు సరఫరా చేశారు. ✦ మినీగోకులాలు నిర్మించి పశువులకు గూడు కల్పిస్తున్నారు. యూనిట్ విలువ 2పశువులకు రూ.1,15,000, నాలుగైతే రూ.1,85,000, 6 పశువులైతే రూ.2లక్షలు కాగా 10 శాతం చెల్లిస్తే చాలు ఏకంగా 90 శాతం రాయితీ ఇస్తున్నారు. మినీ గోకులాలు 1,799 మంజూరు కాగా ఇప్పటికే 559 నిర్మాణాలు పూర్తి చేశారు.

✦ కచ్చితమైన పెయ్యదూడల ఉత్పత్తికి రూ.300 విలువైన ట్రిపుల్‌ఎస్ వీర్య నాళికలు 50శాతం రాయితీపై పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో రూ.20వేలు లక్ష్యం కాగా ఇప్పటికే దాదాపు 15వేలకు పైగా పంపిణీ చేశారు

పెట్టుబడి సాయం

రైతు దాణా బస్తా రూ.1,100కు కొనుగోలు చేయాల్సిన నేపథ్యంలో నెల సగం సొమ్ము మిగులుతుంది. ఒక్కసారి పశుగ్రాస విత్తనాలు వేస్తే చాలాకాలం పాటు గడ్డి సమస్య ఉండదు. ఒక్క పెయ్య దూడ పుడితే దూడగా ఉన్నప్పుడే రూ.10వేల ఆస్తి ఉన్నట్లే. ఇలా పాడి రైతుకు పరోక్షంగా ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తూనే రాబడి వచ్చే మార్గాలు చూపిస్తోంది. ఏటా ఇదే విధంగా రాయితీలు అమలవుతాయని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల జేడీలు హనుమంతరావు, నరసింహులు తెలిపారు.

భవానీ దీక్షల విరమణ ఆదాయం రూ.1.27 కోట్లు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ సందర్భంగా శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో బుధవారం లెక్కించారు. ఆలయ పరిసరాల్లో ఉన్న 240 బ్యాగులను లెక్కించగా రూ.1,27,90,645 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో శీనానాయక్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని హుండీలను లెక్కించాల్సి ఉందని పేర్కొన్నారు. భక్తులు కానుకలతో పాటు 18 గ్రాముల బంగారం, 2.474 కిలోల వెండి వస్తువులను మొక్కుల రూపంలో చెల్లించారు. ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సభ్యులు వెలగపూడి శంకర్‌బాబు, సరోజనీ దేవి, పద్మావతి ఠాకూర్, సరిత, ఏఈవో సుధారాణి కానుకల లెక్కింపును పర్యవేక్షించారు.

(c) eenadu

బకాయిల చెల్లింపులో విశ్రాంత ఉద్యోగులకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు, పక్కన మోహనరావు, శాస్త్రి తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పింఛను లేదా ఇతర బకాయిలను ముందుగా విశ్రాంత ఉద్యోగులకు చెల్లించేలా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏపీఎస్‌జీఆర్ఈఏ) విజయవాడ శాఖ ఇన్‌ఛార్జి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్. హనుమంతరావు అధ్యక్షతన జాతీయ పింఛనర్ల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొప్పరాజు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు పింఛను పొందడానికి డీఎస్ నకారా పోరాటమే కారణమన్నారు. ఖజానా శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఎన్. మోహనరావు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సులువుగా పింఛను తదితర ప్రయోజనాలు పొందడానికి డిజిటలైజేషన్ దోహద పడుతుందన్నారు. ఏపీఎస్‌జీఆర్ఈఏ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పీఎస్ఎస్ఎన్‌పీ శాస్త్రి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం తరహాలో పింఛనర్ల డేను నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏపీఎస్‌జీఆర్ఈఏ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి బి. లోవకుమార్, కోశాధికారి పి. నాగరాజు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు ఎన్. నారాయణరావు, వి. ఆంజనేయశర్మ, డి. సుబ్బారావు, షాహినుద్దీన్, ఏడీ నాగేశ్వరరావు, పి. పుల్లయ్య, బి. గిరిజ, కె. రామచంద్రరావు, కె. సాయిబాబు, ఏహెచ్ఎస్ ప్రసాద్, జిల్లా ఖజానా శాఖ అధికారి ఎ. రవి, సహాయ అధికారి కె. వీరబాబు తదితరులు పాల్గొన్నారు. సూపర్ సీనియర్ పింఛనుదారులు 12 మందిని సత్కరించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

వీడనున్న చిక్కులు.. దక్కనున్న హక్కులు..!

మొదలైన వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లు

మెంటు విలువ గల భూముల రిజిస్ట్రేషన్‌కు రూ.100, అంతకుమించి ఉన్న భూములకు రూ.1000తో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశాలిచ్చింది.

మైలవరం, న్యూస్‌టుడే

'రెడ్డిగూడెం మండలం నాగులూరుకు చెందిన ఒకరికి సంబంధించిన ఐదెకరాల వ్యవసాయ భూమి సాగులో ఉన్నా.. రెవెన్యూ రికార్డుల్లో పూర్వీకుల పేర్లే ఉన్నాయి. పట్టాదారు పాసు పుస్తకాలను గతంలోనే తెచ్చుకున్నా.. సదరు రైతు పేరిట రికార్డుల్లో నమోదు కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన వారసత్వ భాగస్వామ్య రిజిస్ట్రేషన్ల జీవోతో ఆ రైతు కుటుంబానికి ఊరట కలగనుంది. ఇది ఆ ఒక్క రైతు పరిస్థితే కాదు.. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది రైతులకు దీని ద్వారా మేలు జరగనుంది.

సాగులో ఉన్నా.. సాయానికి నోచుకోక.. దశాబ్దాల కిందట మూజువాణి పంపకాలతోనే పట్టాదారు పాసు పుస్తకాలు దక్కాయి. అయినా ఎంతోమంది రైతుల పేర్లు నేటికీ ఆన్‌లైన్‌లో లేవు. సాగులో ఉన్నా.. రికార్డుల్లో లేకపోవడంతో సాయానికి అర్హత సాధించడం లేదు. ఈ తరుణంలో అతి తక్కువ రుసుంతో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లకు కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో వేలాది మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

రూ.1000 చాలు.. ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా రూ.100, రూ.1000 వ్యయంతో వారసుల పేరిట రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు. ఈ మేరకు తాజాగా ఈ నెల 5న ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసింది. అందులో భాగంగా రూ.10 లక్షల లోపు డాక్యు

కావాల్సినవి ఇవే..

- ఆస్తి కలిగిన రైతు మరణిస్తే అతని మరణ ధ్రువీకరణ పత్రం.
- కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం (ఎఫ్ఎంసీ).
- 1బి, అడంగల్‌లో అతని పేరు నమోదై ఉండాలి.
- ఎఫ్ఎంసీలో ఉన్న అందరికీ వాటాలు రాసుకోవాలి.

వ్యవసాయ భూములకే..

ప్రభుత్వం తాజాగా ఇచ్చిన జీవో ప్రకారం వారసత్వ వ్యవసాయ భూములకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించి వారసులకు భాగస్వామ్య పత్రం రిజిస్ట్రేషన్ చేస్తారు. ఒకే డాక్యుమెంట్ ద్వారా.. ఆన్‌లైన్‌లో పేరున్న వ్యక్తి వారసులందరికీ ఎంతో కొంత వాటాలుగా రాసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే అలాంటి ఇబ్బందులున్న రైతులు సంప్రదిస్తున్నారు. అన్ని ధ్రువీకరణ పత్రాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సంప్రదించాలి. - **నరసింహారావు, సబ్ రిజిస్ట్రార్, మైలవరం**

టెండర్ నోటిఫికేషన్ రద్దు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లాలోని బస్ స్టేషన్లలో ఖాళీ దుకాణాలకు సంబంధించిన టెండర్ నోటిఫికేషన్ ఈనెల 16న ఇవ్వాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.వై దానం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

Short Tender Notice
Andhra Pradesh Medicinal & Aromatic Plants Board
(Health Medical & Family Welfare Department)
Government of Andhra Pradesh
Tender No.: APMAPB/IT/2025-26/02 **Date: 13-12-2025**
Sealed tenders are invited from eligible firms to supply **Mavic Pro Drone** with specifications of **"100mp 4/3 CMOS Hasselblad Camera with 6k/60fps HDR Video, Medium Tele Camera & Tele Camera"** Andhra Pradesh Medicinal & Aromatic Plants Board (APMAPB). **Last Date for Submission:** Before 05.00 p.m. on **29-12-2025. Opening of Sealed Tenders:** 11.00 am. on **30-12-2025.** For any further details contact in the office of CEO AP Medicinal & Aromatic Plants Board, 5th Floor, Jasthi Towers, Saipuram Colony, Gollapudi, Vijayawada-521 225, Ph. No: 0866-2410234, **from 18-12-2025**, on any working day from **10.30 a.m. to 5.00 p.m.**
Sd/- Chief Executive Officer
AP Medicinal & Aromatic Plants Board

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
ప్రధానకార్యాలయం (ఇ్రాంతీయ) బ్రాంచ్, #27-6-170, ... గవర్నర్‌పేట, విజయవాడ-520002.

APPENDIX-IV-A [See Provision to rule 6(2) & 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వుధర (రూ.)	రూ.726.00 లక్షలు
బయానా మొత్తం	రూ.72.60 లక్షలు
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/-
ఈ-వేలం తేదీ మరియు సమయం	తేది: 21.01.2026, సమయం: ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 05.00 గం॥ వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB7007342142

[illegible]

రిజర్వుధర (రూ.)	రూ.162.00 లక్షలు
బయానా మొత్తం	రూ.16.20 లక్షలు
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/-
ఈ-వేలం తేదీ మరియు సమయం	తేది: 21.01.2026, సమయం: ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 05.00 గం॥ వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB7018223122

[illegible] స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.
తేది: 17.12.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన విజయవాడ-11, పల్లూరు పూర్ణచంద్రరావు వీధి, లబ్బీపేట, డోర్ నెం:40-5-5/ఎ, వాస్తవ్యులు లేటు గాజుల నారాయణరావు గారి కుమారుడు గాజుల వెంకటేశ్వరరావు గారి సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా ....

మా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులకు యాజమానులైవున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులు యొక్క ఒరిజినల్ దస్తావేజులన్నియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, SARB, కోటి బ్రాంచి హైదరాబాద్ లో ఉన్నవి. [illegible]

షెడ్యూలు

1వ అయిటం: విజయవాడ, ఆటోనగర్, ఆర్ సర్వే నెం:403, ప్లాట్ నెం: 56, 57, 82 మరియు 83లో [illegible]

2వ అయిటం : విజయవాడ పటమట రీసర్వే నెం: 228/2 డోర్ నెం: 74/2/3, దాఖలా 1064-8 చ.గ.ల స్థలములోని ఆర్.సి.సి, ఎ.సి.సి, బిల్డింగ్ అన్ని యావత్తు యాజమెంట్ హక్కులు తో

ఇట్లు:- **చోడిశెట్టి మన్మధరావు, శ్రీమతి చోడిశెట్టి నిర్మలత**
చోడిశెట్టి సాయి శరణ్, న్యాయవాదులు,
లబ్బీపేట, విజయవాడ-10
Vijayawada, Dt.17/12/2025. **ఫోన్:9885443339**

సీఎస్ఆర్ నిధుల మంజూరుకు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

మంత్రి హర్దీప్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ శివనాథ్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా రూ.2.80 కోట్ల సీఎస్ఆర్ నిధులు తెచ్చేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో భేటీ అయ్యారు. ఆ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సీఎస్ఆర్ నిధులు ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. విజయవాడ జీజీహెచ్‌కు త్వరలో కార్డియాలజీ, ఆప్తాల్మాలజీ, రేడియాలజీ వంటి విభాగాలకు ఆధునిక వైద్య పరికరాలు రానున్నాయి.

దక్షిణాది రాష్ట్రాల్లో దిగ్విజయంగా మార్కెట్ పూర్తి

గోకాఫ్ 120 ఎం.ఎల్. నూతన ప్యాక్ విడుదల

గోకాఫ్ బాటిళ్లను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ కేశవరావు, సినీనటి నైనా గంగూలి, దూండీ రాకేశ్, డాక్టర్ హిమసాగర చంద్రమూర్తి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ఆరోగ్య పరిరక్షణ రంగంలో ప్రసిద్ధిగాంచిన హిమకెమ్ వారి గోకాఫ్ ఇప్పుడు మార్కెట్‌లో 120 ఎం.ఎల్. ప్యాక్‌లో అందుబాటులోకి వచ్చిందని ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సీసీ కేశవరావు తెలిపారు. గోకాఫ్ 120 ఎం.ఎల్ బాటిల్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవాడ టిక్కిల్ రోడ్డులోని ఓ హోటల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ గోకాఫ్ 20 ఏళ్లుగా దక్షిణాది రాష్ట్రాల్లో దిగ్విజయంగా మార్కెట్ పూర్తి చేశామని, 2026లో సంపూర్ణంగా భారతదేశానికి విస్తరించే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విశ్రాంత ఆచార్యుడు డాక్టర్ హిమసాగర చంద్రమూర్తి మాట్లాడుతూ ఆయుర్వేద విధానంలో తయారు చేసిన గోకాఫ్ సిరప్ వాడటం అత్యంత రక్షణ అని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండీ రాకేశ్, ప్రత్యేక అతిథిగా హాజరైన సినీనటి నైనా గంగూలి మాట్లాడుతూ గోకాఫ్ పూర్తిగా ఆయుర్వేదంతో కూడుకుందని, ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు.

పంట ఉత్పత్తులు భేష్

వివిధ మోడల్స్‌ను చూస్తూ..

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : నగర విద్యార్థులకు సహజంగా వ్యవసాయం అంటే తెలియదు... పంట ఉత్పత్తుల గురించి అవగాహన ఉండదని అందరూ భావిస్తారు. కానీ వీరు సాగు చేసే విధానం నుంచి పంట ఉత్పత్తులు వివిధ ప్రాజెక్టులు రూపొందించి భళా అనిపించారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడలోని మారిస్ స్టెల్లా కళాశాలలో ఫ్లోర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో అనుసరించాల్సిన ఆధునిక విధానాలు, సేంద్రియ విధానంలో సాగు చేసిన ఉత్పత్తులను వివిధ స్టాల్స్‌లో ప్రదర్శించారు. వివిధ రకాల మొక్కలు ఏర్పాటు చేశారు. ఫుడ్‌స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు వచ్చి ఆసక్తిగా ప్రదర్శన తిలకించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇన్యాసమ్మ, కరస్పాండెంట్ లీనా క్వాడ్రాస్ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
ఎం.ఎం.పాడు బ్రాంచి
23-1-3, ఎన్. లక్ష్మణరావు వీధి,
సత్యనారాయణపురం, విజయవాడ-11.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

Notice of sale under Rule 6(2) & 8(6), 8(9) of The Security Interest (Enforcement Rules) 2002 under The Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, ఎం.ఎం.పాడు బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై విక్రయించబడునని యావన్మందికీ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు(లు) ఇందుమూలముగా సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయడానికి.

ఈ వేలం తేది మరియు సమయం: 21-01-2026, ఉ.10.00 గం. నుండి సా.05.00 గం. వరకు

నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. & అకౌంట్ పేరు: 6125500634 - ఈ-ఆక్షన్ ఇ.యం.డి అకౌంట్, విజయవాడ జోన్ బ్రాంచి పేరు & ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, ఐ.ఎఫ్.ఎస్.సి: IDIB 000 G001

ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం: 22-12-2025 నుండి 20-01-2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా.04.00 గం. వరకు

టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం: 22-12-2025 నుండి 20-01-2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా. 04.00 గం. వరకు

ఇ.యం.డి సొమ్మును గ్లోబల్ ఇ.యం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 21-01-2026

పేర్లు మరియు చిరునామా: 1. మెసర్స్ శ్రీ కొండలరావు టింబర్ డిపో & సా మిల్, (ప్రొప్రయిటర్: శ్రీమతి చల్లకొలుసు జయలక్ష్మి (ఋణగ్రహీత), డోర్ నెం. 33-22-2, గ్రౌండ్ ఫ్లోర్, విశాలాంధ్ర రోడ్డు, చుట్టుగుంట, విజయవాడ - 520002. 2. శ్రీ చల్లకొలుసు కొండలరావు, తండ్రి: సి.హెచ్. కొండయ్య (హామీదారుడు / తనఖాదారు), ఫ్లాట్ నెం. 201, 3వ అంతస్తు, శ్రీ రామ ప్రియ ఎన్‌క్లేవ్, సీతారామపురం, విజయవాడ-520002. 3. శ్రీ చల్లకొలుసు రాజేంద్ర ప్రసాద్, తండ్రి: సి.హెచ్ కొండలరావు (హామీదారుడు), ఫ్లాట్ నెం. 201, 3వ అంతస్తు, శ్రీ రామ ప్రియ ఎన్‌క్లేవ్, సీతారామపురం, విజయవాడ - 520002. 4. శ్రీ చల్లకొలుసు ఉదయ్ కిరణ్, తండ్రి: సి.హెచ్. కొండలరావు (హామీదారు), ఫ్లాట్ నెం. 201, 3వ అంతస్తు, శ్రీ రామ ప్రియ ఎన్‌క్లేవ్, సీతారామపురం, విజయవాడ - 520002.

బ్యాంక్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం: ది. 16.12.2025 నాటికి రూ. 1,24,25,650.93/- ప్లస్ రియలైజేషన్ తేది వరకు వడ్డీ & ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు

స్థిరాస్తి వివరములు: విజయవాడ, మొగల్రాజపురం, చుట్టుగుంట, గద్దెబాబు రావు వీధి, విశాలాంధ్ర రోడ్డు, కొత్త అసెస్‌మెంట్ నెం. 195627, డి.నెం. 33-22-2, ఆర్.డబ్ల్యూ. నెం. 11, ఎన్.టి.ఎస్. నెం. 12, మున్సిపల్ వార్డు 27, బ్లాక్ నెం. 1లో 1004.2/9 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలము మరియు దానిపై జివి షీట్ రూఫ్‌తో ఉన్న పారిశ్రామిక భవనం శ్రీ చల్లకొలుసు కొండలరావు గారికి చెందినది. **హద్దులు: ఉత్తరం:** పబ్లిక్ రోడ్డు కోసం కేటాయించబడిన ఆస్తి, **దక్షిణం:** ఎన్. శ్రీరాపమ్మ గారి ఆస్తి, **తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** ఉమ్మడి దారి. **మొత్తం విస్తీర్ణం 1004.2/9** చదరపు గజాలు మాస్టర్ ప్లాన్ ప్రకారం భవిష్యత్తులో రోడ్డు విస్తరణ కోసం కేటాయించిన భాగం: **57.44** చదరపు గజాలు నికర విస్తీర్ణం **946.78** చదరపు గజాలు.

రిజర్వుధర : రూ. 9,80,00,000/-	ధరావత్తు : 98,00,000/-
బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-	ప్రాపర్టీ ఐడి నెం. : IDIB701033462
ఆస్తిపై తాకట్టు రుణభారాలు : ఉన్నాయి. కుటుంబ సభ్యుల వ్యాపార ఋణాలకు EM పొడిగింపు	

(గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)

బిడ్డరు దారులు సంబంధిత ఈ-వేలం సర్వీసు ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd.** వారి వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెం.82912 20220కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి, బయానా స్థితిని తెలుసుకొనుటకు support.baanknet@psballiance.com కు ఇమెయిల్‌లో సంప్రదిరచగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు https://baanknet.com మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి **PSB Alliance Pvt. Ltd.** ను సంప్రదించండి. హెల్ప్ డెస్క్ నెం: 8291220220.

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబర్లు ఉపయోగించి వెబ్‌సైట్ https://baanknet.com నందు సంప్రదించగలరు.

తేది: 17-12-2025 అధీకృత అధికారి,
ప్రదేశము: ఎం.ఎం.పాడు, విజయవాడ ఇండియన్ బ్యాంక్

వేలం ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి కోర్టు, సీనియర్ డివిజన్ మంగళగిరి, గుంటూరు (జిల్లా)

E.P.No. 1/2023 in O.S. No. 79/2022
Between
Bezawada Vasudeva Naidu .... D.H.R
VS
Kakarla Anil Kumar - J.D.R

To, **Kakarla Anil Kumar**, S/o. Bangaru Naidu, D.No. 40-12-3/5, Flat No. 401, 4th Floor, Thara Towers, Sri Nara Chandrababu Naidu Colony, Near Benz Circle, Vijayawada. NTR District.

పై నంబరు దావాలో D.H.R.కు J.D.R. ఇవ్వవలసిన డిక్రీ బాకీ క్రింద J.D.R. తాలూకు ఇస్తేహరు (షెడ్యూలు) దాఖలా ఆస్తిని పై కోర్టు వేలము 05-01-2026 తేదీన 10.30 ని॥ల నుంచి జరుపబడును. సదరు ఆస్తిని వేలము పాటలో కొనుగోలు చేయుటకు ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చునని యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్, మంగళగిరి మండలము, మంగళగిరి మునిసిపల్ ఏరియా, మంగళగిరి రెవిన్యూ విలేజి, An Extent of AC. 0.50 సెంట్లు ఖాళీ సైట్, as per (EC), సర్వే నంబరు : 5/1 మరియు as per (I-B), సర్వే నంబరు: 5/1 A1లో గల ఆస్తికి **హద్దులు: తూర్పు:** చింతక్రింద వీరరాఘవులు గారి భూమి హద్దు, **దక్షిణం:** దుంపా చంద్రయ్య గారి భూమి హద్దు, **పడమర:** పెనుమల్లి కోటేశ్వరరావు గారి భూమి హద్దు, **ఉత్తరం:** పుట్టా రమాదేవి గారి మిగిలిన భూమి హద్దు.

D.H.R. విలువ రూ. 27,50,000/-
Amin విలువ రూ. 80,00,000/-
వేలము తేదీ: 05-01-2026

MALLADI NAGA PHANINDRA
Advocate
D.No.1-9, Atmakuru,
మంగళగిరి Mangalagiri-522 503.
18-12-2025 **Ph.No. 77990 55155**

నాణ్యమైన విద్యుత్తు అందించాలి

మాట్లాడుతున్న సీఎండీ పుల్లారెడ్డి, పక్కన మురళీకృష్ణ యాదవ్

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించాల్సిందిగా ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి.. సిబ్బందిని ఆదేశించారు. సూర్యారావుపేటలోని ఎస్ఈ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ జిల్లా ఎస్ఈ, ఈఈ, డీఈఈ, ఏఈఈలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆధార్ సీడింగ్, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఎస్టిమేషన్లు, పెండింగ్ బకాయిలపై సమీక్షించి వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. పీఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సోలార్ రూఫ్ టాప్స్ బిగించడం, రెవెన్యూ కలెక్షను, ఫీడర్ లెవెల్ సోలారైజేషన్, నూతన సబ్ స్టేషన్ల నిర్మాణంపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. డైరెక్టర్ టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు, ఎస్ఈ హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సీఈవో సస్పెన్షన్

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని తోలుకోడు వ్యవసాయ పరపతి సహకార సంఘం(పీఏసీఎస్) సీఈవో చినవెంకటేశ్వరరావును సస్పెండ్ చేస్తూ కేడీసీసీ సీఈవో శ్యామ్ మనోహర్ ఉత్తర్వులిచ్చారు. తదుపరి ఆదేశాలిచ్చే వరకు సస్పెన్షన్ కొనసాగించాలని డీఆర్వోకు సూచించారు. సీఈవో ఆదేశాల మేరకు సస్పెండ్ చేసి.. బుధవారం నుంచి పీఏసీఎస్ కార్యాలయంలో విచారణ కొనసాగిస్తున్నారు. విధుల నిర్వహణలో అలసత్వం, నిధుల దుర్వినియోగం, రుణ లావాదేవీల్లో అక్రమాలపై పలువురు రైతుల ఫిర్యాదులతో సంఘం ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ప్రాథమికంగా చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. సేకరించిన వివరాల ప్రకారం.. పొరుగు గ్రామాల్లో రుణాలు అందని వారికి రుణాలిప్పిస్తూ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఫిర్యాదులు.. మాదు వెంకటేశ్వరావు అనే వ్యక్తికి లాంగ్ టర్మ్ రుణంగా రూ.3 లక్షలు మంజూరు చేసినా.. చెల్లించకుండా తాత్సారం చేయడంతో సదరు రైతు రెండు నెలల కిందట ఫిర్యాదు చేయడంతో సంఘ నాయకులు విచారించారు. మరో రైతు తాను తీసుకున్న రుణాన్ని చెల్లింపు నిమిత్తం నగదును ఇచ్చినా.. జమ చేయలేదని ఫిర్యాదుల నేపథ్యంలో సంఘ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు కేడీసీసీ సీఈవోకు ఫిర్యాదు చేశారు. ఆయా అవకతవకల నేపథ్యంలోనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని.. పూర్తి విచారణకు ఆదేశించారు.

చాణక్య బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

23న వెలువడనున్న తీర్పు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితుడు చాణక్య బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్ బుధవారం ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. కోర్టులో ఇరుపక్షాల వాదనలు జరిగాయి. ఉత్తర్వులు ఈనెల 23న ఇవ్వనున్నట్లు న్యాయాధికారి భాస్కరరావు వాయిదా వేశారు. ★ కోర్టుకు తీసుకు వచ్చినప్పుడు వైకాపా నేత చెవిరెడ్డిని కుటుంబ సభ్యులతో మాత్రమే మాట్లాడేలా నియంత్రించాలని సిట్ పిటిషన్‌పై అతని తరఫు న్యాయవాది కౌంటర్ వేశారు. వాదనల నిమిత్తం గురువారానికి వాయిదా పడింది. ★అనిల్ చోఖ్రా బెయిల్ పిటిషన్‌పై సిట్ బుధవారం కౌంటర్ వేసింది. వాదనల నిమిత్తం 19కి వాయిదా వేశారు. ★ జైలులో వసతులు కల్పించాలన్న వెంకటేష్ నాయుడు పిటిషన్‌పై 19కి, అనిల్ చోఖ్రా పిటిషన్‌పై 18కి కోర్టు వాయిదా వేసింది.

ఇగ్నోలో దరఖాస్తుల ఆహ్వానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో జనవరి 2026 నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరానికి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ కె. సుమలత ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీ, ఎంఏ సైకాలజీ, పీజీ డిప్లమో కోర్సులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసేందుకు 2026 జనవరి 31 ఆఖరు తేదీ అని పేర్కొన్నారు. పీజీ రెండో సంవత్సరం, డిగ్రీ రెండు, మూడు సంవత్సరాల్లో సెమిస్టర్ విధానంలో చదివే విద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్‌లైన్ ద్వారా 2026 జనవరి 15 వరకు చెల్లించేందుకు అవకాశం ఉందని తెలిపారు. వివరాలకు ఇగ్నో వెబ్‌సైట్, లేదా కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా లేదా 08662565253 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని వివరించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact **8008003297**

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

విజయవాడ పటమట, కరణంగారి బజార్‌లో 1000 Sft గల అపార్ట్‌మెంట్ ఫ్లాట్ (Old) అమ్మకమునకు కలదు ✆ 98484 40381.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

అశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా బందరురోడ్‌కి అతి సమీపమున నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 93939 59907.

TO LET

COMMERCIAL

పటమట బందరురోడ్డు ఫేస్ గోల్డెన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోరునందు 11x26 కొ.గల షాపు ఆఫీసులకు/ షాపులకు అద్దెకు. ✆ 98669 75877, 93962 03890

JOBS

KFC Restaurant Hiring Part-Time/ Full Time. Jobs in Enkepadu SSC Pass. Age: 18-30 yrs. Male/ Female, Salary CTC 15,740/-. ✆ 73824 22874, 93902 05886.

Wanted Accounts Executive to work a reputed company at Vijayawada. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

Wanted Female Telecallers & HR Qlf- Any Degree Sal:Upto 15000+Incentives Job Location:Kankipadu & Benz circle ✆91549 00383

ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 95023 56655.

M.R. Estates నందు మార్కెటింగ్ మేనేజర్స్, టెలీకాలర్స్ (M/F) కావలెను. జీతం 14 వేలు వరకు, వయస్సు 30 సం॥లలోపు వారికి ప్రాధాన్యత. విజయవాడ. 92900 95959.

గుజరాత్ బరోడా సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్నా కుక్ కావలెను. ఫోన్: 07069101665

KOTAK నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd,VRS టీచర్స్ మరియు గృహిణులు కావలెను. Q:SSC to P.G. Age:35& Above. ✆ 93813 01748

విజయవాడ కానూరులోని Lift Manufacturing కంపెనీ నందు పనిచేయుటకు Male Helpers కావలెను. 95539 12123.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ధ్యానంపై అవగాహన కలిగి ఉండాలి

ధ్యాన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు

కొండపల్లి, న్యూస్‌టుడే: ధ్యానంపై జ్ఞానం కలిగించడమే ధ్యాన సప్తాహం కార్యక్రమ ఉద్దేశమని యోగ ఫౌండేషన్ గురువు జనార్దన్ అన్నారు. ద్వితీయ ప్రపంచ ధ్యాన కార్యక్రమాలను కొండపల్లి నాగార్జున పాఠశాలలో బుధవారం నిర్వహించారు. జనార్దన్ మాట్లాడుతూ.. ధ్యానం ఒక అభ్యాసంగా సాధన చేయాలన్నారు. అంతకుముందు విద్యార్థులందరూ ప్లకార్డులు పట్టుకుని ధ్యానంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాసింవలి తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీఆర్‌సీఈ అధ్యాపకుడికి అవార్డు

అధ్యాపకుడిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

మైలవరం, న్యూస్‌టుడే: లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్న ఎ.ఆదిశేషారెడ్డి ఎయిమ్స్ ఇన్నోవేటివ్ స్టార్టప్ బిజినెస్ ఐడియా అవార్డు అందుకున్నట్లు ప్రిన్సిపల్ కె.అప్పారావు తెలిపారు. ఇటీవల భువనేశ్వర్‌లో ఎయిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టార్టప్ ఐడియా పోటీల్లో ప్రదర్శన ద్వారా అవార్డు అందుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన్ను బుధవారం అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం

◆ స్థానిక పంచాయతీలోని శివాలయ సమీప ప్రాంతంలోని వీతురు కాలువలో ప్లాస్టిక్ సీసాలు, చెట్లకొమ్మలు అడ్డుపడి మురుగు ముందుకు కదలడం లేదని అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి ఎం.డి.రఫీ స్పందించారు. బుధవారం పంచాయతీ కార్మికులతో వాటిని తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, మైలవరం**

◆ పట్టణ పరిధి 5వ వార్డులోని డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకున్నాయని స్థానికుడు రమేష్ అందించిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ స్పందించి.. సమస్య పరిష్కరించారు. ◆ 18వ వార్డులోని డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకున్నాయని స్థానికుడు ప్రకాష్‌రావు అందించిన ఫిర్యాదు మేరకు.. కాలువ శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

విభజన పంచాయితీలు..

ప్రత్యేకత కోసం నాయకుల కుస్తీలు

న్యూస్‌టుడే, మైలవరం

పుల్లూరు గ్రామ సచివాలయం

పరిపాలనా సౌలభ్యం కోసం పెద్ద పంచాయతీలను విడదీసి, ఎక్కువ పంచాయతీలుగా చేయాలన్న కసరత్తులో నాయకుల మధ్య పంచాయితీలు తలెత్తుతున్నాయి. విభజనతో ఆధిపత్యం కోసం కొందరు.. ఉన్న ఆధిపత్యం తగ్గుతుందని మరికొందరు వారి మనోభీష్టాలకు అనుగుణంగా పావులు కదుపుతున్నారు. ఈ నెలాఖరులోగా విభజన తీర్మానాలను ఉన్నతాధికారులకు అందజేయాల్సిన నేపథ్యంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

● నియోజకవర్గంలో గత పంచాయతీ ఎన్నికలకు ముందు 500 జనాభా కలిగిన గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. దాంతో 4 గ్రామ పంచాయతీలు అదనంగా ఏర్పడ్డాయి. ప్రస్తుతం మైలవరం మండలంలో అతి పెద్ద గ్రామ పంచాయతీలుగా ఉన్న పుల్లూరు, చంద్రగూడెంల విభజన తప్పనిసరని భావిస్తున్నారు. రెడ్డిగూడెం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లోనూ ఒక్కో పంచాయతీ చొప్పున విభజనకు సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, రెండ్రోజుల కిందట జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో విభజన చేయాల్సిన పంచాయతీల్లో, గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు.. ఆ గ్రామాల ప్రజలు తమ అభీష్టాన్ని వివరించారు.

పుల్లూరులో దీర్ఘ కాల సమస్య..

పుల్లూరు పంచాయతీలో 7 గ్రామాలు ఉన్నాయి. గడిచిన నలభై ఏళ్లుగా ఇక్కడ విభజన అంశం తీరని సమస్యగా మారింది. కోర్టు వివాదాలతో దాదాపు 25 ఏళ్ల పాటు ఎన్నికలకు దూరంగా ఉంది. పర్సన్ ఇన్‌ఛార్జితోనే పాలన సాగగా, గత మూడు పర్యాయాలు ఒకే పంచాయతీగా ఎన్నికలు జరిగాయి. గతంలో ఇక్కడ పర్యటించిన ఎమ్మెల్యే.. విభజన చేస్తేనే మేలని చెప్పారు. అందుకు అనుగుణంగా అభిప్రాయ సేకరణ చేస్తున్న తరుణంలో కొందరు నాయకులు వేచి చూడాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తుండగా.. పంచాయతీలోని కొత్తగూడెం కేంద్రంగా కొత్త పంచాయతీని ఏర్పాటు చేయాలని కొందరు కోరుతున్నారు.

● చంద్రగూడెం పంచాయతీలోనూ 5 గ్రామాలు ఉండగా.. రెండుగా చేయాలన్న విజ్ఞప్తులు బలంగా ఉన్నాయి. కానీ ఏయే గ్రామాలను కలపాలన్న విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

● రెడ్డిగూడెం మండలం రంగాపురం పంచాయతీలో 6 గ్రామాలు ఉండగా.. విభజనకు అంతా అంగీకరిస్తున్నారు. అయితే గ్రామాలు కలిపే అంశం కొలిక్కిరాలేదు.

● జి.కొండూరు మండలంలోని వెల్లటూరు పంచాయతీ నుంచి భీమవరప్పాడు విభజనకు దాదాపు కసరత్తులు పూర్తయినట్లు తెలుస్తోంది.

ఇంకా ప్రతిపాదనలు రాలేదు

డివిజన్ పరిధిలోని మండలాల్లో గ్రామసభల తీర్మానాలను పంపితే, డీపీవో ద్వారా కలెక్టర్‌కు చేరుతాయి. అక్కడ ఆమోదం అనంతరం కొత్త పంచాయతీల ఏర్పాటు జరుగుతుంది. ఇప్పటి వరకు ఆలోచనలున్నా.. తీర్మానాలు మా వరకు రాలేదు.

- జీఎల్‌వీఎన్ రాఘవన్, డివిజనల్ పంచాయతీ అధికారి, విజయవాడ

పారదర్శక పాలన కోసమే ప్రజాదర్బార్

ఐసీడీఎస్ సిబ్బందికి స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య పాలనకు ప్రజాదర్బార్ నిదర్శనమని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా సమస్యల తీవ్రత స్పష్టమవుతుందన్నారు. రూ.55 కోట్లతో ఇంటింటికి కుళాయి ఇచ్చేందుకు టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం పరిధిలో 220కి పైగా వినతులు వచ్చాయని పేర్కొన్నారు. అనంతరం 292 మంది ఐసీడీఎస్ సిబ్బందికి ఆయన 5జీ ఫోన్లు అందజేశారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఇప్పించాలని భాజపా నాయకులు, విలేకరులకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఆయా యూనియన్ల నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలను అందించారు. పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబు, వివిధ డివిజన్ల కౌన్సిలర్లు, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శకుంతల, తెదేపా నాయకులు సీతారామయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం

కొండపల్లి, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల వినియోగం జీవితాలను నాశనం చేస్తుందని మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ జాకబ్‌రాజు అన్నారు. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలైన ఉపాధ్యాయులకు అభినందన

క్రికెట్ విజేతలతో ఎంఈవో కేశవరావు, హెచ్ఎం ప్రసాదరావు

ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు తిరువూరు రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో ఎ.కొండూరు మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరువూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు, గంపలగూడెంలో మండల స్థాయిలో పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. విస్సన్నపేట మండలం నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమ, మంగళవారం డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించగా.. రెండు విభాగాల్లో ఎ.కొండూరు మండల ఉపాధ్యాయులు విజయం సాధించారు. బుధవారం ఎ.కొండూరు ఉన్నత పాఠశాలలో ఎంఈవో కేశవరావు, హెచ్ఎం డీజేఎండీ.ప్రసాదరావు, టీం కెప్టెన్లు లక్ష్మీదుర్గ, రాజారావు ఆధ్వర్యంలో ప్రథమ స్థానం సాధించిన రెండు జట్ల ఉపాధ్యాయులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో సూరిబాబు, మోనీషా తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో మెరుగైన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా ఏడీఏ మోనీషా పేర్కొన్నారు. చెవుటూరులోని రైతు సేవా కేంద్రం ఆవరణలో రైతులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. రబీలో మొక్కజొన్న పంటను ఆశించే కత్తెర పురుగు, లద్దె పురుగు, రెక్కల పురుగుల నుంచి ఏ విధంగా పంటను కాపాడుకోవాలో రైతులకు వివరించారు. కార్యక్రమంలో మైలవరం ఏడీఏ ఎం.శ్రీనివాసరావు, మైలవరం ఏవో వాసుదేవ్, జి.కొండూరు ఏవో సూరిబాబు, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, పీఏసీఎస్ ఛైర్మన్ మురళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గద్దె అనూరాధను మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా శ్రేణులు

శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: తెదేపా ఎన్టీఆర్ జిల్లా నూతన అధ్యక్షురాలిగా నియమితులైన గద్దె అనూరాధను తెదేపా మండల అధ్యక్షుడు రాయల శేషగిరిరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయండి

మాట్లాడుతున్న డీఎల్‌డీవో రమణి

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: తిరువూరు డీఎల్‌డీవో ఆధ్వర్యంలో ఇంటి పన్నులు ఆన్‌లైన్లో వసూలుపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌డీవో రమణి మాట్లాడుతూ.. కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటి పన్నుల వసూళ్లను సులభంగా ఆన్‌లైన్లో చెల్లించే విధంగా.. వసూళ్లను వేగవంతం చేసి డిసెంబరు చివరి నాటికి పూర్తి చేయడం వంటి అంశాలపై సూచనలు చేశారు. దీనిపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని.. అవసరమైన సాంకేతిక సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. డివిజన్‌లోని అయిదు మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో ఆకట్టుకున్న ప్రాజెక్టులు

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, న్యూస్‌టుడే: తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు మండల కేంద్రాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. పలు ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని తాము తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సందర్శించి సదరు విద్యార్థులను అభినందించారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు కొన్ని ప్రాజెక్టులను ప్రతిపాదించారు.

ఉద్యోగులకు వేతనాలు పెంచాలి

గొల్లపూడి, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పనిచేసే పొరుగు సేవల ఉద్యోగులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య కోరారు. గొల్లపూడిలోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు సేవలందిస్తున్న ఉద్యోగులకు సరైన వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు.

ఘనంగా పింఛనర్ల దినోత్సవం

మైలవరం, న్యూస్‌టుడే: జాతీయ పింఛనర్ల దినోత్సవాన్ని స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు పైబడిన విశ్రాంత ఉద్యోగులు జి.శ్రీరాములు, ఎన్.నాగభూషణం, ఎం.లక్ష్మినారాయణ, ఆండాలమ్మలను ప్రవాస భారతీయుడు హనిమిరెడ్డి, ఉప ఖజానాధికారి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు.

మాట్లాడుతున్న పూర్ణచంద్రరావు

సంఘం తాలూకా అధ్యక్షుడు నాగిరెడ్డి, సభ్యులు పూర్ణచంద్రరావు, సుదర్శనరావు, తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట: భారతదేశంలో పింఛనుదారుల హక్కుల కోసం పోరాడిన యోధుడు డీఎస్ నకారా అని ఎంపీడీవో చేకు చిన్నరాట్నాలు అన్నారు. స్థానిక కార్యాలయం ఆవరణలో పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు.

దారంతా గుంతలు.. స్పందించరా మీరు?

న్యూస్‌టుడే, విస్సన్నపేట

అధిక లోడు గల లారీల రాకపోకలతో పాడవుతున్న రోడ్డు

విస్సన్నపేట మండలంలోని పలు రహదారులు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా తయారయ్యాయి. ముఖ్యంగా కొండపర్వ ప్రధాన రహదారి, కొండపర్వ- చిత్తపూరు, నరసాపురం- చిన్నంపేట, చాట్రాయి వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు తదితర మార్గాల్లో గుంతలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు, పంట పొలాలకు వెళ్లే రైతులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు పలు గ్రామాల్లోని అంతర్గత రోడ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాతకుంట్ల యాదవుల బజారు, విస్సన్నపేట పరిధిలోని కమ్మటూరు, చింతల బజారు, ప్రగతి నగర్, టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లోని అంతర్గత రహదారులకు మరమ్మతులు చేయించే వారే లేరని ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రంలోని కమ్మటూరు యాదవులు ఉంటున్న ఏరియాకు ఇంత వరకు బాట ఏర్పాటు చేయలేదని 50 కుటుంబాల వారు ఆవేదన చెందారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లను బాగు చేయించి, డ్రెయిన్లు నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం

రహదారుల మరమ్మతులు, నిర్మాణం కోసం అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. ప్రభుత్వం నుంచి జీవో విడుదల అయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- గాయత్రి దేవి, ఆర్‌అండ్‌బీ ఏఈ**

గోవుల సంచారం.. కట్టడిలో విఫలం

విస్సన్నపేటలోని రోడ్లపై నిత్యం గోవుల సంచారం అధికంగా ఉంటుంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు రహదారులపై రాకపోకలు సాగించడానికి భయపడుతున్నారు. వీటిని కట్టడి చేయడంలో సంబంధిత అధికారులు, సిబ్బంది విఫలమయ్యారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విస్సన్నపేట**

మహిళా కానిస్టేబుళ్లకు అభినందన

రత్నశ్రీ, జయశ్రీలను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ తదితరులు

జి.కొండూరు, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల కూటమి ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభచాటి కానిస్టేబుళ్లుగా ఎంపికైన అక్కా చెల్లెళ్లను ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ బుధవారం ఇబ్రహీంపట్నంలో అభినందించారు. జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామ శివారు భీమవరప్పాడుకు చెందిన అక్కాచెల్లెళ్లు వంగూరి రత్నశ్రీ, జయశ్రీలు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి మంగళవారం నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. చిట్టిబాబుకు ముగ్గురు కుమార్తెలు కాగా వారిలో ఒకరికి వివాహమైంది.. మిగిలిన ఇద్దరిని బాగా చదివించి కానిస్టేబుళ్లుగా తీర్చిదిద్దినందుకు పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

రైతుల సంక్షేమానికి కృషి

మైలవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏఎంసీ ఛైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ పేర్కొన్నారు. ప్రభుత్వం రాయితీపై అందించిన వ్యవసాయ డ్రోన్‌ను బుధవారం స్థానిక పంచాయతీ పరిధిలోని కొత్త గుర్రాజుపాలెంలో ఆమె ప్రారంభించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

విస్సన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా కార్యాలయంలో కలగర గ్రామానికి చెందిన వేముల దుర్గాభవానికి మంజూరైన రూ.76,992 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, రాయల సుబ్బారావు, గోటేటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యతో అన్ని రంగాల్లో రాణింపు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విద్యను అభ్యసించడం ద్వారా అన్ని రంగాల్లో రాణించవచ్చని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. విస్సన్నపేట మండలం కొండపర్వ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్ ఆయన ఉచితంగా అందజేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బీసీహెచ్‌వీ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా SME గొల్లపూడి వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా.. విజయవాడ కాపురస్తులు శ్రీ బాల్నా సాంబశివరావు వగైరాలు గొల్లపూడి గ్రామము రీ సర్వే నెం.373/3 దాఖలా య. 6.68టు ద.నెం. 1803/1996, 1804/1996 మరియు 1805/1996 క్రింద కోట కృపానందం వగైరాల నుండి కొనుగోలు చేసినారని తదుపరి వారి నుండి శ్రీ దివి మాల్యాద్రి గారు ద.నెం.4972 /2005 క్రింద చ.గ. 600లు మరియు దివి లక్ష్మీ కాంతమ్మ గారు ద.నెం. 4973/2005 క్రింద చ.గ. 733లు కొనుగోలు చేసినారని తదుపరి దివి లక్ష్మీకాంతమ్మ గారి నుండి శ్రీమతి బాడిశ పూర్ణిమ గారు మరియు చిరతనగాళ్ల శ్రీలక్ష్మి గారు చ.గ. 733లు ద.నెం. 15080 /2014 క్రింద కొనుగోలు చేసినారని అటులనే శ్రీ దివి మాల్యాద్రి గారి నుండి చ.గ.600లు శ్రీ కానూళ్ల కోటేశ్వరరావు గారు మరియు కానూళ్ల జేమ్స్‌పాల్ గార్లు ద.నెం.15079 /2014 క్రింద కొనుగోలు చేసినారని, తదుపరి శ్రీమతి బాడిశ పూర్ణిమ మరియు చిరతనగాళ్ల శ్రీలక్ష్మి గార్లు శ్రీ కానూళ్ల కోటేశ్వరరావు గారికి చ.గ. 259.36లు ద.నెం.9177 /2015 క్రింద పరిచినారని తదుపరి శ్రీ కానూళ్ల కోటేశ్వరరావు గారు మరియు కానూళ్ల జేమ్స్‌పాల్ గార్లు దిగువ షెడ్యూల్ దాఖలా చ.గ. 859.36లు స్థలమునందు అపార్ట్‌మెంట్‌ను నిర్మించుటకు విజయవాడ కాపురస్తులు Sai Nirman Developers తరుపున మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ నంబూరు శ్రీహరి గారితో ఒక రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నెం.11587/2015 చేసుకొనినారని తదుపరి శ్రీ కానూళ్ల కోటేశ్వరరావు గారు చనిపోయిన దరిమిలా వారి భార్య శ్రీమతి కానూళ్ల విజయలక్ష్మి, కుమార్తెలు బాడిశ పూర్ణిమ మరియు చిరతనగాళ్ల శ్రీలక్ష్మి గార్లు పైన తెలిపిన Sai Nirman Developers వారితో ఒక రిజిస్టర్డ్ సప్లిమెంటరీ దస్తావేజు నెం.1246/2025 వ్రాసికొనినారని తదుపరి సదరు అపార్ట్‌మెంట్ నిర్మాణం నిమిత్తం నా క్లయింట్ వారిని సదరు Sai Nirman Developers వారికి రాబడిన ఫ్లాట్ లను తనఖాగా పెట్టుకొని ఋణము మంజూరు చేయమని కోరుచున్నారు. కావున సదరు దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి హక్కులు గాని, క్లయిములు గాని, చట్ట ప్రకారం చెల్లదగిన అభ్యంతరములు గాని ఉన్న యెడల నాకు 7 దినములలోగా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తెలియజేయవలెను. లేనిచో సదరు ఆస్తి నిర్వివాదమైనదని భావించి సదరు ఆస్తిని తనఖాగా ఉంచుకొని నా క్లయింట్ బ్యాంకు వారు ఋణము మంజూరు చేయుదురు. తదుపరి వచ్చు క్లయింలు గాని లేక అభ్యంతరములు గాని లా ప్రకారం చెల్లవు మరియు నా క్లయింట్ బ్యాంకు వారిని బైండ్ చేయజాలవు.

షెడ్యూల్: ఎన్.టి.ఆర్.జిల్లా ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ వారి ఇలాకా విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామము తాలూకు రీ సర్వే నెం. 373/3 దాఖలా సమీప డోర్ నెం. 28-239/1 గల చ.గ. 859.36లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** బాడిశ పూర్ణిమ, చిరతనగాళ్ల శ్రీలక్ష్మి గార్ల ఆస్తి, **దక్షిణం:** కసపర్తి మాలకొండయ్య వగైరాల ఆస్తి, **పడమర:** అ. 40.0లు వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** అ.40.0 వెడల్పు గల రోడ్డు.

ఇట్లు: **పాదర్తి పూర్ణచంద్రరావు,** అడ్వకేట్

F.F-1, LRK టవర్స్, రామాలయం వీధి, కృష్ణలంక, విజయవాడ-13.

Ph. 98482 30004

నాలుగో రోజు కొనసాగిన ఆందోళన

విభజన కోరుతూ నిరసన..

ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎ.కొండూరు మండలం రేపూడి గ్రామ పంచాయతీ విభజనకు పాత రేపూడిలో జరుగుతున్న ఉద్యమంలో అనుకూల, ప్రతికూల వర్గాలుగా విడిపోవడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నెస్పీ ఎడమ కాలువ డీసీ ఛైర్మన్, మాజీ సర్పంచి కఠారి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పాత రేపూడిని ప్రత్యేక గ్రామ పంచాయతీగా విభజించాలని కోరుతూ గ్రామస్థులు దీక్ష చేస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు అమలవ్వకుండా.. విభజన జరగకుండా అడ్డుకుంటున్న కొందరు నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రేపూడి గ్రామస్థులను పాత రేపూడికి తీసుకువచ్చి తమకు వ్యతిరేకంగా ఆందోళన చేయిస్తున్నారని కోటేశ్వరరావు ఆరోపించారు.

విభజన వద్దని మరో వర్గం...

మరోవైపు రేపూడి, పాత రేపూడి గ్రామాలు కలిసే ఉండాలని.. పంచాయతీ విభజన వద్దని కోరుతూ బుధవారం మాజీ సర్పంచి బి.జమలయ్య, సొసైటీ అధ్యక్షుడు బి.కృష్ణ, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు ఎం.మార్తమ్మ, సీహెచ్.కుటుంబరావు ఆధ్వర్యంలో నిరసన దీక్ష ఏర్పాటు చేశారు. ఎప్పటి నుంచో అన్నదమ్ములుగా ఉంటున్న రెండు గ్రామాల ప్రజలు కలిసే ఉండాలని కోరారు.

కౌన్సిల్ సమావేశాల కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఈ నెల 21న తిరువూరులో నిర్వహించే యూటీఎఫ్ జిల్లా నాలుగవ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ నాయకులు కరపత్రాలు ఆవిష్కరించారు. ఆ శాఖ జిల్లా కార్యదర్శి పి.భవాని, మండల ప్రధాన కార్యదర్శి డి.ప్రకాష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

వృద్ధుడి నేత్రదానం

బి.పాండురంగారావు (పాతచిత్రం)

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో బొడ్డు పాండురంగారావు (71) బుధవారం మృతి చెందగా.. అతని నేత్రాలను కుటుంబ సభ్యులు విజయవాడ ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధి జి.కృష్ణారెడ్డి చొరవతో నేత్రదానంపై అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు అంగీకరించారు. వైద్యులు అతని కళ్లలోని కార్నియాను సేకరించి తీసుకెళ్లారు.

శిరస్త్రాణం ధరించడంపై అవగాహన

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: మనకోసం మన కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారనే విషయం ద్విచక్ర వాహనదారులు గుర్తుంచుకోవాలని సీఐ చంద్రశేఖర్ అన్నారు. శిరస్త్రాణం ధరించడంపై ఇబ్రహీంపట్నం రింగు కూడలిలో ట్రాఫిక్ సిబ్బంది బుధవారం వాహనదారులకు అవగాహన కల్పించారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

మైలవరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 30పై. . మండలంలోని చంద్రగూడెం బైపాస్‌లో క్రాసింగ్‌లు, సర్కిళ్లలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ఆ శాఖ అధికారులు తెలిపారు. గ్రామంలోని బైపాస్‌లో రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని.. కూడళ్లలో దీపాలు లేక ఇబ్బందిగా ఉందంటూ ఇటీవల గ్రామానికి వచ్చిన ఆర్డీవో చైతన్యకు జనసేన మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మయ్య, ఏఎంసీ ఛైర్మన్ నవ్యశ్రీల ఆధ్వర్యంలో గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్ అధికారులు రహదారిని బుధవారం పరిశీలించారని బ్రహ్మయ్య తెలిపారు. దీపాల ఏర్పాటు, రోడ్డు పక్కన సూచిక బోర్డులను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం వినాయకుడి గుడి అర్చకులు వేదాంతం పురంధర్ కుమారుడి వైద్యం కోసం ప్రయివేటు అర్చక, పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ.15 వేలు ఆర్థికసాయం అందించినట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వరప్రగడ విజయ్‌కుమార్‌రాజా తెలిపారు.

అందుబాటులో గోనె సంచులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని ఏవో డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం రెడ్డిగూడెం, అన్నేరావుపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి నారుమడులు పరిశీలించి నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది శివరాణి, ప్రేమ్ చందు, రైతులు పాల్గొన్నారు.

1190 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదల

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్‌లోని మధిర బ్రాంచి కెనాల్‌కు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక 72వ కి.మీ. నుంచి బుధవారం 1190 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్‌బాబు తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ. వద్దకు 541 క్యూసెక్కులు చేరాయని, అక్కడ నుంచి దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు-1కి 60, పెదకొమిర 30, మధిర 60, నిదానపురం 60 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

ఈ పంట నమోదు చేయించుకోండి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: రబీ సీజన్లో సాగుచేసిన పంటలను ఈ-పంటగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్ టిప్పుసుల్తాన్ కోరారు. బుధవారం కొండపర్వలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సీజన్లో సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటల బీమా కొరకు ఎకరానికి రూ.126 చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఆర్ఎస్‌కే సిబ్బంది విజయ, దివ్య, రైతులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

అమర్తలూరు బ్రాంచి (00101)
మెయిన్ రోడ్, అమర్తలూరు, అమర్తలూరు మండలం, బాపట్ల జిల్లా, ఏ.పి.-522325. ఫోన్ : 9321932076
ఇ-మెయిల్ : ubin0800104@unionbankofindia.bank.in

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు) : 1. మెస్సర్స్ ఇందిర బ్రిక్ ఇండస్ట్రీ, యజమానురాలు: శ్రీమతి అడుసుమిల్లి ఇందిర, భర్త: ఎ.వీరయ్య, హౌస్ నెం.1-82, తురుమెల్ల గ్రామం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522312, **2. శ్రీ అడుసుమిల్లి రామ్ ప్రసాద్ (హామీదారు), తండ్రి: ఎ.వీరయ్య,** హౌస్ నెం.1-82, తురుమెల్ల గ్రామం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522312.

విషయం: బ్యాంక్ వారికి మెస్సర్స్ ఇందిర బ్రిక్ ఇండస్ట్రీ యొక్క యజమానురాలు: శ్రీమతి అడుసుమిల్లి ఇందిర & శ్రీ అడుసుమిల్లి రామ్ ప్రసాద్ (హామీదారు) ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమర్తలూరు బ్రాంచి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద **ది.31-07-2025**న డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.04-11-2025**న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6/ 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **స్వాధీనం** చేసుకోవడమైనది.

ఆస్తిని **స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు

ఉయ్యూరు యస్ఆర్ఓలో రిజిస్టర్ కాబడిన ది.09-04-2015 నాటి విక్రయ దస్తావేజు నెం.1804/2015 ప్రకారం: కృష్ణా జిల్లా, జి. కొండూరు మండలం, చెవుటూరు గ్రామ పంచాయతీ, సర్వే నెం.288/1 నందు 300 చ॥గ॥లు లేదా 250.8 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు గల రోడ్డు-51'0, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు గల రోడ్డు-53'0, **పడమర:** ప్లాట్ నెం.235 యొక్క స్థలము-51'0, **ఉత్తరం:** ప్లాట్ నెం.247 యొక్క స్థలము-53'0.

స్థలం: అమర్తలూరు, తేది: 09-12-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

(c) eenadu

విజయవాడ తూర్పు

అన్న క్యాంటీన్లలో ఆహారం నాణ్యతగా ఉండాలి

అన్న క్యాంటీన్‌లో సాంబారు పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే : అన్న క్యాంటీన్లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యులైన అధికారులకు కమిషనర్ పలు ఆదేశాలిచ్చారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు గుర్తించేందుకు డ్రోన్ల సాయం

నగరపాలక సంస్థ పరిధిలోని విభాగాధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను డ్రోన్ల సాయంతో వీక్షించి సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. వన్ టౌన్, వినాయకుని గుడి, కెనాల్‌రోడ్డు, కృష్ణవేణి ఘాట్, భవానీపురం, హెచ్‌బీకాలనీ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కెనాల్ రోడ్డు వెంట ధ్వంసమైన ఐరన్ మెష్‌తో పాటు దుర్గాఘాట్ వద్ద ఉన్న మరుగుదొడ్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. క్రాంబే రోడ్డు వెంట మొక్కలు పెంచాలని అధికారులకు సూచించారు.

ఎగ్జిబిషన్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాల్సిందే: నగరంలో ఎగ్జిబిషన్లు, ఈవెంట్ల నిర్వాహకులు ముందస్తు అనుమతులు ఇవ్వాలంటే వారి నిర్వాహకులు నిబంధనలు పాటించాల్సిందేనని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఎగ్జిబిషన్ సంఘ సభ్యులు, నిర్వాహకులు, అధికారులతో ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్లు, ఈవెంట్ల నిర్వాహకులు తగిన అనుమతులు పొందాలంటే, కచ్చితంగా రక్షణ, భద్రతా నిబంధనలు పాటించాల్సిందేనని అన్నారు. సమావేశంలో అధికారులు కె.సంజయ్ రత్నకుమార్, కె.అర్జునరావు, ఎ.శ్రీధర్, మాల్యాద్రి, నరేష్, చంద్రబోస్, అన్నపూర్ణ, ఎగ్జిబిషన్ సంఘ సభ్యుడు ఎస్.గోపి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి చర్యలు

చరవాణులు అందుకున్న అంగన్‌వాడీ సిబ్బందితో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 14వ డివిజన్‌లోని పుట్టరోడ్డు ఏరియా పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తలకు బుధవారం ఎమ్మెల్యే స్మార్ట్ చరవాణులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అంగన్‌వాడీ కార్యకర్తలు వారధిగా పని చేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్ చేయడానికి స్మార్ట్ చరవాణులు తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చెన్నుపాటి గాంధీ, కర్ర రమేష్, గరికపాటి బద్రి, డాంగే కుమారి, రాధారపు యల్లలు, యుత్తాలి, నాగరాజు, యార్లగడ్డ సందీప్ పాల్గొన్నారు.

ప్రమాదమంటూ దారి మూసేస్తే ఎలా?

డివైడర్ మధ్య ఇనుప గ్రిల్

కృష్ణలంక జాతీయ రహదారి 20వ డివిజన్ పరిధిలోని డివైడర్ మధ్య రోడ్డు దాటకుండా ఇనుప గ్రిల్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు రోడ్డు దాటేందుకు వీలు లేకుండా పోయింది. ప్రమాదం నెపంతో ప్రవేశ మార్గాన్ని మూసివేయడంతో రాకపోకలకు అసౌకర్యంగా ఉన్నట్లు ప్రజలు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రిల్ కొంత భాగాన్ని తొలగించి రాకపోకలకు మార్గం ఏర్పరచాలని కోరుతున్నారు. **- కృష్ణలంక, న్యూస్‌టుడే**

కేఎల్‌యూ పూర్వ విద్యార్థుల రజతోత్సవం 20న

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 20వ తేదీ పూర్వ విద్యార్థుల రజతోత్సవం నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ పార్థసారథివర్మ తెలిపారు. ఈ మేరకు రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కావ్యతో కలసి బుధవారం ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. 1996-2000 సంవత్సరంలో విద్యను అభ్యసించినవారు వేడుకల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

ఇళ్లు ఇచ్చారు.. మళ్లీ వచ్చారు

◆ మళ్లీ పాతచోటికి వస్తున్న ఆక్రమణదారులు
◆ అధికారుల అలక్ష్యమే కారణం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరంలో రహదారులు, కరకట్టలు, డ్రెయిన్లు, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణలను గుర్తించి గతంలో తొలగించారు. ప్రత్యామ్నాయంగా జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లు కేటాయించారు. అయినా ఖాళీ చేసిన వారు తిరిగి ఆ ప్రాంతాల్లోకి వచ్చి చేరారు. అడ్డుకోవాల్సిన ప్రణాళికాధికారులు అలక్ష్యం చూపుతున్నారు. మరోసారి తొలగించి తరలించాలంటే పలు సమస్యలు, ఆటంకాలు, ఆర్థిక ఇబ్బందులు తప్పవు.

★ నగరానికి నూతన మాస్టర్ ప్లాన్ రూపకల్పన పూర్తిచేసి, 2026 నుంచి అమల్లోకి తేవాలి. ఈలోగా రహదారులపై ఆక్రమణలు తొలగించాలి. విస్తరణ ప్రతిపాదనలకు మాస్టర్ ప్లాన్‌లో చోటు కల్పించాలి. ప్రజాభిప్రాయాలతో భవిష్యత్తు ప్రణాళికల అమలుకు ఆటంకాలు నెలకొనకుండా చర్యలు చేపట్టాలి. అయితే పలు చోట్ల ఆక్రమణలు నూతన ప్రణాళికలకు అడ్డుగా నిలుస్తున్నాయి. వాస్తవానికి చాలాచోట్ల ఆక్రమణలు తొలగించి, ప్రత్యామ్నాయంగా ఇళ్లు కేటాయించినా, ఆ ఇళ్ల వారు తిరిగి రాకుండా అడ్డుకోవడంలో అధికారులు విఫలమయ్యారు.

మళ్లీ వచ్చినవే...

☛ రామరాజ్యనగర్ చనుమోలు పైవంతెన నిర్మాణ సమయంలో ఆ ప్రాంతంలోని 280 ఇళ్లను తొలగించి, ప్రత్యామ్నాయంగా జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లు కేటాయించారు. ఆపై ఆక్రమణలు తొలగించిన ప్రాంతాన్ని పరిరక్షించడంలో అధికారులు విఫలం కాగా చాలామంది ఆ ప్రాంతంలో స్థలాలు ఆక్రమించారు.

గిరిపురంలో ఆక్రమిత ప్రాంతం

☛ భవానీపురం, విద్యాధరపురం కరకట్టను కొందరు ఆక్రమించగా 23 మంది ఇళ్లు తొలగించి, కొత్తగా ఇళ్లు కేటాయించారు. నేడు కట్టమొత్తం తిరిగి ఆక్రమించారు.

☛ కేదారేశ్వరిపేట ఎర్రకట్ట వెంట రెండువైపులా 138 ఆక్రమణలను గతంలో రెండుసార్లు తొలగించి, ఇళ్లు కేటాయించారు. ఆపై ఆ ప్రాంతంలో రక్షణ కంచె వేస్తామని ప్రకటించినా విఫలం కావడంతో తిరిగి ఆక్రమించి పలు ఇళ్లు నిర్మించారు.

☛ గిరిపురం జంక్షన్, అక్కడి 5వ నంబరు రోడ్లను చాపలు అల్లుకుని విక్రయించే వారు ఆక్రమించారు. వారిలో 28 మంది నివాసాలు తొలగించి జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లు కేటాయించారు. కానీ నేడు అదే ప్రాంతాన్ని అనేక మంది తిరిగి ఆక్రమించి, దుకాణాలు కూడా నిర్వహిస్తున్నారు.

☛ రైల్వేస్టేషన్ రోడ్డు, పెజ్జొనిపేట ప్రాంతాల్లోని పలు ఆక్రమణలను తొలగించారు. అక్కడ చెక్కపెట్టెలు, ఇతర వ్యాపారుల్లో కొందరికి ఇళ్లు కేటాయించారు. కొద్దికాలానికే మళ్లీ కొందరు స్థలాలు ఆక్రమించారు.

☛ కొత్తపేట చేపల మార్కెట్ వద్ద రోడ్డును ఆక్రమించిన పాత దుస్తులు విక్రయించే 116 మందికి ఇళ్లు కేటాయించి తరలించారు. ప్రస్తుతం అనేకమంది మళ్లీ వచ్చి చేరారు.

☛ బీసెంట్ రోడ్డు, పాతబస్తీ శివాలయంవీధి ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించగా.. వారికి ఇళ్లు కేటాయించినా, తిరిగి వచ్చి చేరారు. ఈ నేపథ్యంలో నగర పాలక సంస్థ అధికారులు మళ్లీ చర్యలు చేపట్టి.. మొత్తం ఆక్రమణలు తొలగిస్తేనే.. నూతన ప్రణాళికలు అమలు అయ్యేది.

☛ కనకదుర్గ పైవంతెన నిర్మాణ సమయంలో జాతీయ రహదారి వెంట నిర్మాణాలు తొలగించి, నష్టపరిహారం రూ.లక్షల్లో చెల్లించారు. నేడు అనేకమంది అక్రమంగా పక్కా నిర్మాణాలు చేపట్టారు.

సెల్ టవర్ ఏర్పాటుపై అభ్యంతరం

పటమట, న్యూస్‌టుడే : నివాసాల మధ్యలో ఏర్పాటు చేసిన సెల్ టవర్‌పై వీఎండీటీ కాలనీ-3 వాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని ఓ మేడపై ఏర్పాటు చేసిన సెల్ టవర్ వల్ల రేడియేషన్ వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని సమాచారం కూడా ఇవ్వలేదని స్థానికులు చెబుతున్నారు. వీటి వల్ల అనారోగ్యకరమైన ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పారు. చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్, పటమట నగరపాలక సంస్థ కార్యాలయం, పటమట పోలీస్ స్టేషన్ సీఐకి వీఎండీటీ కాలనీ-3 వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి విన్నవించారు.

లఘు ఉద్యోగ భారతి నూతన కార్యవర్గ నియామకం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : లఘు ఉద్యోగ భారతి కృష్ణా జిల్లా చాప్టర్ నూతన కార్యవర్గ నియామకం ఎంజీరోడ్డులోని కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా సాంబశివరావు వెలగపూడి, కార్యదర్శిగా చాముండేశ్వరి చెరుకూరి, సంయుక్త ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ తరుణ్ కాకాని, ఉపాధ్యక్షులుగా టి.వెంకట నాగేశ్వరరావు, అన్నే శ్రీనివాసరావు, శ్రీరామ్ కార్యదర్శులుగా జె.అభినయ కృష్ణ, వై.హరీష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డి.కల్యాణకృష్ణ, ఎంవీవీ ప్రదీప్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సాంబశివరావు మాట్లాడుతూ లఘు ఉద్యోగ భారతి.. దేశంలో కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏకైక అతిపెద్ద ఎంఎస్ఎంఈ వ్యవస్థ అని తెలిపారు. ఇది పరిశ్రమలు, రాష్ట్రీయ యూనిట్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ భారతి జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి మోహన్ సుందరంజీ, రాష్ట్ర అధ్యక్షుడు తులసి యోగీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి తోట రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక

కృష్ణలంక, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ సాటివారి పట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండటమే క్రీస్తు సందేశమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కృష్ణలంక 22వ డివిజన్ క్రైస్ట్ ఎంపవర్ చర్చిలో బుధవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెడు నడవడికను దూరం చేసి ప్రజల్లో మార్పు తీసుకు వచ్చేందుకు క్రీస్తు భూమి మీద అవతరించినట్లు చెప్పారు. అనంతరం ప్రార్థన చేశారు. గోరిపర్తి నామేశ్వరరావు, కొప్పూరి కిరణ్, కొర్ర అప్పన్న పాల్గొన్నారు.

21న హిందూ ఆత్మీయ సమ్మేళనం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : నగరంలోని వెటర్నరీ కాలనీ రోడ్డు నంబరు 4 లోని మహిళల నాగేశ్వరరావు గ్రంథాలయం హాలులో ఈ నెల 21న (ఆదివారం) ఉదయం 8.30 నిమిషాలకు హిందూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వెటర్నరీ కాలనీ బస్తీ ప్రతినిధి తరుణ్ కాకాని తెలిపారు. ముఖ్య అతిథిగా తాడేపల్లిలోని శివ కేశవ పీఠం సంస్థాపక అధ్యక్షుడు మాతా శివానంద సరస్వతి, ముఖ్య వక్తగా ఆర్.ఎస్.ఎస్. రాష్ట్ర ప్రాంత కార్యకారిణి సదస్యులు పాకాల త్రినాథ్ హాజరవుతారని చెప్పారు. హిందువులు కుటుంబ సమేతంగా సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు.

సౌర విద్యుత్తు వినియోగం పెరగాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు విజయ భాస్కరరావు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దేశంలో సౌర విద్యుత్తు వినియోగం 50 శాతం మాత్రమే ఉందని, ఇది మరింత పెరగాల్సి ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ఎస్.విజయ భాస్కరరావు అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సింటిలా పేరుతో సాంకేతిక ప్రదర్శనలు బుధవారం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయభాస్కరరావు మాట్లాడుతూ ఏసీలు, గీజర్లు తదితర విద్యుత్తు పరికరాలు, మొబైల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. 30 ఏళ్ల లోపు వయసున్న యువ జనాభా మన దేశంలో ఎక్కువ అని, క్రమశిక్షణ, ఉత్సాహకత ద్వారా ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం కీలకమని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ప్రాజెక్టు ఇంజినీర్ జి.సుమంత్, సహాయ ఇంజినీర్ చైతన్యదుర్గ, వైస్ ప్రిన్సిపల్ మనోరంజని, భౌతిక శాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాస కృష్ణ, ఉప విభాగాధిపతి తస్నీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రజంటేషన్, సైన్స్ ప్రదర్శన, క్విజ్, వినూత్న ఆలోచనలు, పీపీటీ, శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాల పోటీల్లో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

వైద్య విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహితంగా మారుద్దాం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : నగరంలోని సిద్ధార్థ వైద్య కళాశాలలో ఈగల్ విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సీఐ చంద్రశేఖర్, ఈగల్ విభాగం ఎస్సై ఎం.వీరాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని లక్ష్యాలను సాధించాలని కోరారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడంలో భాగస్వాములు కావాలని కోరుతూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏవీ రావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

స్పందన : 2వ డివిజన్ గుణదల లూర్ధునగర్, బెత్లేహం నగర్ కొండ ప్రాంతాల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి రమణారావు 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల లార్వా పరీక్షలు చేయించి మందులు పిచికారీ చేయించారు. ★ మూడో డివిజన్ కనకదుర్గ నగర్, గణేష్‌నగర్ ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి రత్నప్రభ ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ★ 3వ డివిజన్ కామినేని నగర్ రోడ్డులో 3-11/6 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి ప్రణీత్ ఏఈ ప్రభాకర్‌కు తెలిపారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.
- న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అంతర్ వర్సిటీ యోగా పోటీలకు కృష్ణా వర్సిటీ జట్టు

క్రీడాకారులతో మేకా రమేష్, కృష్ణారెడ్డి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : చెన్నైలోని వెల్స్ వర్సిటీలో 18 నుంచి 22 వరకు జరిగే ఆలిండియా అంతర్ వర్సిటీ పురుషుల యోగా పోటీలకు కృష్ణా వర్సిటీ జట్టు బుధవారం నగరం నుంచి పయనమైందని జట్టు ఎంపిక కమిటీ ఛైర్మన్, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. జట్టులో కె.హరిశంకర్, పి.సత్య ప్రసాదరాజు, ఇ.నానికృష్ణ చైతన్య, ఎం.రాకేష్, వి.కుమార్‌రాజు, పి.సాలెంరాజు, జి.శ్రీనివాసరావు స్థానం సాధించారు. జట్టు సభ్యులను కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, వ్యాయామ విద్యా విభాగాధిపతి టీవీబీ కృష్ణారెడ్డి తదితరులు అభినందించారు.

విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు దారుణం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగించకపోతే కనెక్షన్లు తొలగిస్తామని ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం ఎంత వరకు సబబని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు అన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటిలో విద్యుత్తు స్మార్ట్ మీటర్ల రూపంలో అదానీ దోపిడీని కూటమి ప్రభుత్వం ప్రవేశ పెడుతోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను అదానీ ప్రదేశ్‌గా ప్రభుత్వం మారుస్తోందని చెప్పారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనెపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి స్మార్ట్ మీటర్లపై స్పందించాలని డిమాండ్ చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అంతర్ వర్సిటీ స్విమ్మింగ్ పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ స్విమ్మర్

శాన్వీని అభినందిస్తున్న ఉప కులపతి చంద్రశేఖర్, చిత్రంలో రిజిస్ట్రార్ రాధికరెడ్డి, త్రిమూర్తి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : చెన్నైలోని ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయంలో ఈ నెల 18 నుంచి 23 వరకు జరిగే ఆలిండియా అంతర్ విశ్వ విద్యాలయాల మహిళల స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ జట్టుకు కె.శాన్వీ (ఎన్ఆర్ఐ వైద్య కళాశాల, చిన్నకాకాని) ప్రాతినిధ్యం వహిస్తుందని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. శాన్వీని బుధవారం నగరంలోని వర్సిటీ ప్రాంగణంలో విశ్వ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికరెడ్డి అభినందించారు.

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

విజేతలతో ప్రిన్సిపల్ పద్మజ

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : విశాఖపట్నంలో జరిగిన 63వ జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నలంద విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చూపి.. పతకాలు సాధించారని ప్రిన్సిపల్ మాదల పద్మజ తెలిపారు. క్యాడెట్ బాలికల విభాగంలో పి.అన్విత, సన వెంకట సాయి తన్విక, ఈషిత లక్ష్మీ శ్రీనిధి, పేలూరి లాస్య, మద్దినేని నందిని, అడ్లూరి వాహి ఉపజ్ఞ స్వర్ణం, సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో సుంకర యాషప్ శరణ్, మట్టి యోక్షిత్‌రెడ్డి, మద్దినేని గోపాల్ కౌశిక్, వేమూరి కిరణ్‌కుమార్, వి.మోహన్ శ్రీమాన్‌రిషి, టిన్‌టాట్స్ బాలికల విభాగంలో జొన్నలగడ్డ పునర్నవి, ఆర్న సుంకపల్లి, హిందూపురం తన్విసూర్య నయన, పేలూరి సాత్విక రజత పతకాలు సాధించారని వెల్లడించారు. స్కేటర్లను, శిక్షణ ఇచ్చిన పేలూరి ఆనంద్‌ను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పతకాలు

పతకాలు సాధించినవారితో శిరీష

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : అనంతపురం పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 12 నుంచి 14 వరకు జరిగిన 6వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో నగరంలోని శిరీష యోగా అకాడమీకి చెందిన పలువురు క్రీడాకారులు మూడు పసిడి, ఆరు రజత పతకాలు కైవసం చేసుకున్నారని అకాడమీ కార్యదర్శి బి.శిరీష తెలిపారు. ఎం.పూజ్యశ్రిత రిథమిక్ పెయిర్‌లో పసిడి, ఆర్టిస్టిక్ సోలోలో రజతం, ఆర్.కౌషిక్ వ్యక్తిగత ట్విస్టింగ్ బాడీ, రిథమిక్ పెయిర్‌లో రెండు పసిడి, పి.పోషితరెడ్డి బ్యాక్ బెండింగ్, ఆర్టిస్టిక్ పెయిర్‌లో రెండు రజత, టి.సాయిదుర్గ సాత్విక ఆర్టిస్టిక్ పెయిర్‌లో రజత, ఎన్.చరణ్ దిలీప్ ఫార్వర్డ్ బెండింగ్‌లో రజత, వరుణ్ సాయి ట్విస్టింగ్ బాడీలో రజత పతకాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. వీరిని అకాడమీ అధ్యక్షురాలు అల్లూరి లతారెడ్డి, ఉపాధ్యక్షురాలు అన్నపూర్ణ అభినందించారు.

బ్యాడ్మింటన్‌లో సత్తా

పతకాలు గెలుపొందిన క్రీడాకారులతో కోచ్ విద్యాధర్, నరసింహం

విజయవాడ క్రీడలు : బిహార్ రాష్ట్రం భాగల్‌పూర్‌లో ఈ నెల 13 నుంచి 16 వరకు జరిగిన జాతీయ సబ్ జూనియర్ (అండర్- 13) బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సుహాస్ కందేపి (విజయవాడ), రుత్విక్ వైఎస్ఆర్ (విశాఖపట్నం) జోడీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అన్ సీడెడ్ క్రీడాకారులుగా బరిలోకి దిగిన ఈ జోడీ మూడో సీడ్ క్రీడాకారులైన జశ్వంత్ మహంకాళి (ఏపీ), శివేష్ గుప్తా (యూపీ) జోడీపై ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో విజయం సాధించి.. సెమీ ఫైనల్స్‌లో టాప్ సీడ్ క్రీడాకారుల (యంగ్‌బ, ఎన్.జి.యపేఫా)కు గట్టి పోటీనిచ్చి (1- 2) తృతీయ స్థానంలో నిలిచింది. సుహాస్, రుత్విక్ నగరంలోని జేబీఎస్ బ్యాడ్మింటన్ అకాడమీలో సాధన చేశారని అకాడమీ చీఫ్ కోచ్ జేబీఎస్ విద్యాధర్ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి పోలినేని అంకమ్మ చౌదరి, జిల్లా బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి ఎంఎస్ఎన్ ప్రసాద్, ఇతర కార్యవర్గ సభ్యులు అభినందించారు.

తాతా మనవళ్లకు పతకాలు

పతకాలు సాధించిన క్రీడాకారులతో దుర్గారావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : హైదరాబాద్‌లో ఈ నెల 14న జరిగిన 5వ జాతీయ ఓపెన్ కుంగ్-ఫూ, కరాటే, తైక్వాండో పోటీల్లో నగరంలోని వాంకన్ కరాటే- డొ సమాఖ్య రాష్ట్ర శాఖకు చెందిన తాతా మనవళ్లు పతకాలు సాధించారని రాష్ట్ర శాఖ చీఫ్ ఎస్.దుర్గారావు తెలిపారు. కరాటేలో సీనియర్ సిటిజన్ కటా విభాగంలో ఎస్.దుర్గారావు (64) పసిడి పతకంతో పాటు గ్రాండ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ సొంతం చేసుకోగా.. ఆయన మనవళ్లు ఎస్.సాత్విక్ (9) పర్పుల్ బెల్ట్ డబుల్ నాన్- చక్ వెపన్ కటాలో పసిడి, ఎస్.రిత్విక్ (7) ఆరంజ్ బెల్ట్ లాంగ్ స్టిక్ వెపన్ కటాలో పసిడి పతకాలు సాధించినట్లు చెప్పారు. వీరితో పాటు జి.నీనా (7) కటా, వెపన్స్ కటా విభాగాల్లో రెండు పసిడి పతకాలు సొంతం చేసుకుందని పేర్కొన్నారు.

ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

కృష్ణలంక, న్యూస్‌టుడే : మహిళ కాలు మీద నుంచి బస్సు వెళ్లడంతో మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం సిటీ బస్‌స్టేషన్ ప్లాట్‌ఫారం నంబరు 4 సమీపంలో 77వ నంబరు సిటీ బస్సు మహిళ కాలు మీద నుంచి వెళ్లడంతో ఆమె కాలు నుజ్జయింది. సమీపంలోని వారు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె భవానీపురానికి చెందిన కొక్కిలిగడ్డ ఝాన్సీలక్ష్మి (52)గా పోలీసులు తెలిపారు.

గద్దె అనూరాధకు అభినందనలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : తెదేపా జిల్లా అధ్యక్షురాలిగా గద్దె అనూరాధ పేరు పార్టీ అధిష్టానం పరిశీలనలో ఉంది. దీంతో అశోక్‌నగర్‌లోని నివాసంలో ఆమెను బుధవారం తెదేపా నాయకులు గల్లా రవి, డి.రాంబాబు, శ్రీనివాసరావు, వెంకట్, రాజు, ప్రసాద్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అదేవిధంగా విజయవాడ నగరం, జిల్లాలోని పలువురు నాయకులు వచ్చి కలిసి అభినందనలు తెలిపారు.

కృష్ణా వర్సిటీ క్రికెట్ విజేత 'పీబీ సిద్ధార్థ'

అనూరాధ నుంచి విన్నర్ ట్రోఫీ అందుకుంటున్న పీబీ సిద్ధార్థ కళాశాల జట్టు సారథి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో బుధవారం ముగిసిన కృష్ణా విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీలో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు విన్నర్ ట్రోఫీ సాధించింది. ఆతిథ్య నలంద జట్టు ద్వితీయ, ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు తృతీయ స్థానాల్లో నిలిచాయి. బుధవారం ఉదయం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ జట్టు అయిదు వికెట్ల తేడాతో నలంద డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన నలంద జట్టు 18.3 ఓవర్లలో 98 పరుగులకు ఆలౌటైంది. జట్టులో అఖిల్ 37 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ ఏక్నాన్‌సింగ్ ఏడు పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు కూల్చాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన పీబీ సిద్ధార్థ జట్టు 11 ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 99 పరుగులతో విజయకేతనం ఎగురవేసింది. జట్టులో విశాల్ 39 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ చిన్ని 22 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.

● మధ్యాహ్నం మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల (కానూరు) జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో కేబీఎన్ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కేబీఎన్ జట్టు 16 ఓవర్లలో 129 పరుగులకు ఆలౌటైంది. జట్టులో ఈశ్వర్ 36 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ హరి 35 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు కూల్చాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు 15.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 133 పరుగులతో విజయకేతనం ఎగురవేసింది. జట్టులో రఘునందన్ 46 పరుగులతో రాణించాడు. ముగింపు కార్యక్రమానికి పోటీల కార్య నిర్వాహక కమిటీ ఛైర్‌పర్సన్, నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మండవ అనూరాధ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు బహూకరించారు. కార్యక్రమాన్ని పోటీల కార్య నిర్వాహక కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

'నిరాధార ఆరోపణలు చేయడంలో జగన్ దిట్ట'

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : నిరాధార ఆరోపణలు చేయడంలో వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌రెడ్డిని మించినవారు ఇంకొకరు లేరని రాష్ట్ర నూర్ బాషా కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా మండిపడ్డారు. గురునానక్ కాలనీలోని తెదేపా కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ అవినీతిపరుడని, అందుకే ఆయనకు ఏదైనా అవినీతి కోణంలో కనిపిస్తుందని చెప్పారు. జోజి నగర్‌లో ఇళ్ల కూల్చివేత కోర్టు ఆదేశాల మేరకు చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎంపీ కేశినేనికి సంబంధం లేదన్నారు. సొంతంగా మాట్లాడటం, ఆలోచించడం చేతకాని జగన్ స్క్రిప్ట్ పట్టుకొని మాట్లాడితే ఇలాగే ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు.

సరకులు అందజేస్తున్న క్రాంతికుమార్ తదితరులు

కూటమి ప్రభుత్వ నిర్ణయాలతో పోలీసులకు భరోసా

కృష్ణలంక, న్యూస్‌టుడే : ప్రజల రక్షణకు విధులు నిర్వర్తించే పోలీసులకు గౌరవం, భద్రత కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతికుమార్ అన్నారు. 22వ డివిజన్ కృష్ణలంకలో బుధవారం ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే ప్రాంతానికి చెందిన నిరుపేద వృద్ధ దంపతులకు సొంత నిధులతో నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పోలీస్ ఉద్యోగ నియామక పత్రాలను అందించి.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పోలీస్ శాఖను మరింత బలోపేతం చేసిందని చెప్పారు. డివిజన్ తెదేపా అధ్యక్షుడు పెద్ది అన్నారావు, గొరిపర్తి నామేశ్వరరావు, తోట శ్రీను, కొర్ర అప్పన్న, పి.రాజు, దుర్గారావు, సుధీర్ పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ మంగళగిరి అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 141/2023

Between:
ప్రెశింగు వెంకటేశ్వరరావు ... (Plaintiff) **వాది**
మరియు
ముప్పా శ్రీరామమూర్తి & ఇతరులు
D1:- ... ప్రతివాదులు
ముప్పా శ్రీరామ్మూర్తి, S/o సీతారామస్వామి, 41-13-11, పాలపర్తివారి వీధి, కృష్ణలంక, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా-520 013.

పై నెంబరు దావాలో వాది సూట్ షెడ్యూలు ప్రాపర్టీ డిక్లరేషన్, డాక్యుమెంటు నెం. 1978/2014ను రద్దు కోరుతూ మరియు పర్మినెంట్ ఇంజక్షన్ కొరకు దావా దాఖలు చేసుకొనియున్నారు. సదరు దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా.. తేది 09-01-2026న మీ నోటీసు కొరకు వాయిదా వేసియున్నారు. కావున పై తేదీన పై కోర్టు వారి ఎదుట ది. 09-01-2025న ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయని యెడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 09-01-2026
ఇట్లు: **వంగర కిషోర్,** అడ్వకేట్,
మంగళగిరి. సెల్ నెం. 99639 93838.

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

అంగన్‌వాడీ కేంద్రాల్లో పారదర్శకంగా సేవలు

చరవాణులు అందుకున్న వారితో విప్ తంగిరాల సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలను పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక కాకాని నగర్‌లోని ఆమె కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని సేవలను నేరుగా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అందించాలని సూచించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, సీడీపీవో లక్ష్మీభార్గవి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి శిక్షణ

నందిగామ, న్యూస్‌టుడే : ఎన్‌ఐఆర్‌డీ, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధికి డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. దీని ద్వారా హైదరాబాద్‌లో ఇచ్చే శిక్షణకు 35 మంది డ్వాక్రా మహిళలు బుధవారం నందిగామ నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆ బస్సును సౌమ్య ప్రారంభించారు. జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కందుల కల్పన, ఎన్‌ఐఆర్‌డీ అర్బన్ కోఆర్డినేటర్ వల్లభనేని నరసింహ చౌదరి, రూరల్ కోఆర్డినేటర్ సొంగా సంజయ్‌వర్మ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా

ప్రతిభ చూపిన విద్యార్థులతో పీడీ మోహనలక్ష్మి

గని అత్కూరు (కంచికచర్ల), న్యూస్‌టుడే : గుంటూరులో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళరి పయట్టు(అండర్- 17,19) బాలబాలికల టోర్నమెంట్‌లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి పలు పతకాలు సాధించారని గని అత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల పీడీ మోహనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెస్‌లో రాణించిన చిన్నారులతో రవీంద్రనాథ్, సత్యమూర్తి

జిల్లా స్థాయి పోటీల్లో..

నందిగామ గ్రామీణం: నందిగామ కాకతీయ అపోలో, సీబీఎస్‌ఈ పాఠశాలల విద్యార్థులు ఈ నెల 14న విజయవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విజేతలను పాఠశాల అధినేత కాపా రవీంద్రనాథ్, భారతి, డైరెక్టర్లు కార్తికేయ, సుష్మా తదితరులు బుధవారం అభినందించారు.

పాడి పరిశ్రమకు ప్రోత్సాహం

మాట్లాడుతున్న కోట వీరబాబు

చందర్లపాడు, న్యూస్‌టుడే : స్థానిక పశు వైద్యశాలలో లాభసాటి పాడి పశువుల పెంపకంపై పశు పోషకులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్ లాల్ బహదూర్ కాల్వ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ పాడి పరిశ్రమకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ మోషే స్వెల్నీ, ఏడీఏ వెంగళరావు, రిసోర్స్ పర్సన్ అనిల్, చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

✦ జగ్గయ్యపేటలోని కాకానినగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణరావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందించి దీపాలకు మరమ్మతులు చేయించారు. ✦ జగ్గయ్యపేటలోని శాంతినగర్ సమీపంలో డ్రెయిన్ల నుంచి దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను మున్సిపల్ కమిషనర్‌కు తెలిపారు. ఆయన స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

ఆత్మరక్షణ విద్య.. భవిష్యత్తుకు భరోసా

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలకు అరవై రోజుల పాటు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ ఇస్తున్నారు. ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేలా ఇది దోహదపడుతోంది. ఈ నేపథ్యంలో శిక్షణ ఇచ్చే కరాటే, కుంగ్‌ఫూ మాస్టర్లను సమగ్ర శిక్షా ఏర్పాటు చేసింది.

మండలం పేరు	శిక్షణ ఇస్తున్న పాఠశాలల సంఖ్య
నందిగామ	12
చందర్లపాడు	11
కంచికచర్ల	7
వీరులపాడు	7
జగ్గయ్యపేట	14
పెనుగంచిప్రోలు	7
వత్సవాయి	8

ఆసక్తిగా నేర్చుకుంటున్నారు..: నందిగామ డివిజన్‌లోని 66 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న బాలికలకు 'రాణి లక్ష్మీబాయ్ ఆత్మరక్ష ప్రశిక్షణ్' పేరుతో కరాటే, కుంగ్‌ఫూ వంటి ఆత్మరక్షణ విద్యలో తర్ఫీదు ఇస్తారు. వారంలో ఒక రోజు దీనికి కేటాయిస్తారు. దీనివల్ల బాలికలు ఆపద సమయంలో తమ ప్రాణాలు కాపాడుకునేందుకు వీలుపడుతోంది. సమగ్ర శిక్షా ఏపీసీ రజనీకుమారి, జీసీడీవో విశ్వభారతి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నందిగామ, లింగాలపాడు, మాగల్లు, చందర్లపాడు, ముప్పాళ్ల తదితర ఉన్నత పాఠశాలల్లో బాలికలు ఆసక్తిగా నేర్చుకుంటున్నారు. ఇటువంటి శిక్షణ వల్ల బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. దీంతో ఆయా ఉన్నత పాఠశాలల్లోని ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ఈ విద్య నేర్చుకునేలా బాలికలను ప్రోత్సహిస్తున్నారు. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న వారు ఎక్కువగా ఆత్మరక్షణ విద్యపై మక్కువ చూపుతున్నారు.

శిక్షణ పొందుతున్న నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు

తర్ఫీదు పొందుతున్నా..

నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. వారంలో ఒకరోజు ఆత్మరక్షణ విద్య నేర్పిస్తున్నారు. దీంతో ఆసక్తిగా శిక్షణ పొందుతున్నాం. ఆపద సమయంలో ఆత్మరక్షణ విద్య ఉపయోగపడుతోంది. - **నాగనబోయిన శరణ్య, మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల**

పూర్వ విద్యార్థికి సన్మానం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ కేవీఆర్ కళాశాలలో బుధవారం ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగం సాధించిన కళాశాల పూర్వ విద్యార్థి అయితబోయిన ఆకాంక్షను అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ పులి రజనీకాంత్, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎంఎంవీవై స్వామి, అధ్యాపకులు చాట్ల కిశోర్, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉచిత వైద్య సేవలు

పెనుగంచిప్రోలు: ఎంపీడీవో శ్రీను, డాక్టర్ వాణి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలులో బుధవారం ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎంపీడీవో శ్రీను ప్రారంభించారు. కొణకంచిలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ వాణి ఉద్యోగులు, ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జగ్గయ్యపేటలో నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యుడు

జగ్గయ్యపేట గ్రామీణం, : మండలంలోని షేర్‌మహమ్మద్‌పేటలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 560 మంది వైద్య సేవలు పొందారు. గురువారం కూడా గ్రామంలో వైద్య శిబిరం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'విప్ సౌమ్యపై అసత్య ప్రచారాలు తగదు'

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

నందిగామ, న్యూస్‌టుడే : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యపై మాజీ శాసనసభ్యుడు మొండితోక జగన్మోహనరావు అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని తెదేపా నాయకులు హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో యేచూరి రామకృష్ణ, కాసర్ల లక్ష్మీనారాయణ, మనబోతుల శ్రీరామ్, షేక్ ఖాజా తదితరులు మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలను పక్కదారి పట్టించేందుకు సౌమ్యపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.

నందిగామ, న్యూస్‌టుడే : ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యపై మాజీ శాసన సభ్యుడు మొండితోక జగన్మోహనరావు వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించబోమని తెదేపా ఎస్సీ సెల్ నాయకులు తెలిపారు. నందిగామలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తెదేపా ఎస్సీ సెల్ ఆత్మగౌరవంతో పని చేస్తుందని, ఎవరికీ బానిసకాదన్నారు. ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వరరావు, నాయకులు పల్లె కొంటి రోశయ్య, జక్కుల రామారావు, మాదాసు సురేష్, రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

మాట్లాడుతున్న ప్యానల్ న్యాయవాది ఆజాద్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : బాల్య వివాహాలు చట్టప్రకారం నేరమని మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాది షేక్ ఆజాద్ తెలిపారు. బుధవారం నందిగామ ఎంజీహెచ్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. విద్యా హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని మణి, ఉపాధ్యాయుడు బి.రామారావు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం

నందిగామ : విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న ప్రతినిధులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని ఎన్‌జీవో పెన్షనర్ల బిల్డింగ్, ఉక్కు కళా వేదికలో బుధవారం జాతీయ పెన్షన్ దినోత్సవం నిర్వహించారు. ఇందులో జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘ సభ్యులు వీరిని సత్కరించారు.

నందిగామ, న్యూస్‌టుడే : జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని నందిగామలో బుధవారం నిర్వహించారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు వెల్లా ఉమా మహేశ్వరగుప్తా ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఎం.చంద్రారావు, సీహెచ్ మదన్‌మోహన్ రావు, జి.సైదులును సన్మానించారు. సంఘ నాయకులు మండవ వెంకటేశ్వర్లు, సీహెచ్ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో ప్రసంగిస్తున్న నెట్టెం రఘురాం

వీరులపాడు, న్యూస్‌టుడే : కంచికచర్ల పెన్షనర్స్ సేవా భవన్‌లో సంఘ అధ్యక్షుడు సాని రామమోహనరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని పలువురు విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు.

మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం

కొండపల్లి: మత్తు పదార్థాల వినియోగం జీవితాలను నాశనం చేస్తుందని మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ జాకబ్‌రాజు అన్నారు. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కరవు.. సమస్యలకు నెలవు

మండలంలోని అడవిరావులపాడు హిందూ శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. నల్లవాగు ఒడ్డున 1.12 ఎకరాల విస్తీర్ణంలో శ్మశాన వాటిక ఉంది. ఇందులో కొంత ఆక్రమణలకు గురైందని స్థానికులు తెలిపారు. శ్మశానంలో సౌకర్యాలు లేక మృతుల దహన సంస్కారాలకు ఇబ్బందికరంగా ఉంటున్నారు. మరుభూమికి వెళ్లే రోడ్డు సైతం సక్రమంగా లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్మశాన వాటిక చుట్టూ రక్షణ గోడ, సిమెంటు రహదారి నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

రహదారిపై గుంత.. వాహన చోదకులకు చింత

మాగల్లు- సోమవరం ఆర్‌అండ్‌బీ రహదారిపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో వాహన చోదకులు దాని దగ్గరకు వచ్చే వరకు అది కనిపించడం లేదు. దీని పక్కనే నేలబావి ఉంది. వాహన చోదకులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. సోమవరంలో మ్యాజిక్ డ్రెయిన్లు చూసేందుకు అనేక మంది ఉన్నతాధికారులు వస్తున్నా ఈ గుంతకు మరమ్మతులు చేయించకుండా ఆర్‌అండ్‌బీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి బాగు చేయించాలని బాటసారులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

ఆకట్టుకున్న మండల స్థాయి సైన్స్ ఫెయిర్

పెనుగంచిప్రోలు: పరికరాలు పరిశీలిస్తున్న ఎంఈవో రవీందర్

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : స్థానిక కాకాని వెంకటరత్నం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ల నమూనాలను ప్రదర్శించారు. వీటిని ఎంఈవో రవీందర్, హెచ్‌ఎం జలజ, ఉపాధ్యాయులు పరిశీలించారు. శుక్రవారం జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్‌కు మండలం నుంచి పలు నమూనాలను విద్యార్థులు తీసుకెళ్లి ప్రదర్శిస్తారని ఎంఈవో తెలిపారు. ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, నాగరాజు, స్వర్ణలత, అనూష తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రదర్శనను ఎంఈవో- 2 ఎం.పద్మ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలతో సృజనాత్మకంగా నమూనాలు రూపొందించారని చెప్పారు. ఎమ్మార్సీ కార్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.మాధవీలత, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

★ నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాల, స్థానిక ఎస్టీ గురుకుల బాలికల పాఠశాల, ఐతవరం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం కెరియర్, మెంటల్ హెల్త్ కౌన్సిలర్స్ సిద్ధినేని వనదుర్గా, ఎం.దేవి విద్యార్థులకు కెరియర్ ఫెస్ట్‌పై అవగాహన కల్పించారు. ఎంఈవో- 2 ఎం.పద్మ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నందిగామలో ఎంఈవో- 2 పద్మ, ఉపాధ్యాయులు

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

నందిగామ : వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై నరేష్

జగ్గయ్యపేటలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ..

నందిగామ, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ పట్టణంలో ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు బుధవారం ప్లకార్డులు పట్టుకుని హెల్మెట్ ధారణపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి కనీస అవగాహన ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజు, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థుల సహకారంతో ప్లకార్డులు ప్రదర్శించారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ముగ్గురికి గాయాలు

మునగాల గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలైన ఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఇందిరానగర్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం గౌరవరం గ్రామానికి చెందిన కోటయ్య, శ్రీనివాస్, కరీమ్‌లు ద్విచక్రవాహనంపై హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. ఇందిరానగర్ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొట్టడంతో కిందపడ్డారు. కోటయ్యకు తీవ్ర, మిగతా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వారిన సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

జుజ్జూరు(వీరులపాడు) : మండల పరిధి జుజ్జూరు గ్రామంలోని జల్లి ఏసోబు సామాజిక భవనంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ అందించే పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహిస్తుండగా జగనన్న కాలనీల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు మంజూరు కావడం లేదని వైకాపా సభ్యులు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీలు చూడకుండా జగనన్న కాలనీల్లో ఇంటికి రూ. 50 వేలు అదనంగా మంజూరు చేసిన ఘనత తెదేపాదే అని ఆ పార్టీకి చెందిన సభ్యులు తెలిపారు. 2014- 19 మధ్య తెదేపా హయాంలో మంజూరై బేస్‌మెంట్, స్లాబు దశలో ఉన్న గృహాలకు వైకాపా ప్రభుత్వంలో చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని బదులిచ్చారు. ఈ సమావేశంలో పది శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఎంపీపీ ఆదేశాలతో ఆయా శాఖల అధికారులకు మెమోలు పంపనున్నట్లు ఎంపీడీవో ఎస్.రూపవతి తెలిపారు.

సేవలు అందక.. ఇబ్బందులు తప్పక

నందిగామ, న్యూస్‌టుడే

అసంపూర్తిగా ప్రకృతి చికిత్సాలయ భవనం

నందిగామలో యోగా, ప్రకృతి చికిత్సాలయం ఏర్పాటు కలగా మారింది. దీనికి సంబంధించిన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏడేళ్లు అవుతున్నా అసంపూర్తిగానే మిగిలింది. మరో వైపు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చి వైద్యశాల ఏర్పాటులోను ముందడుగు పడట్లేదు. దీంతో ఆయా సేవలు నందిగామ ప్రాంత ప్రజలకు ఎప్పటికి అందుతాయో తెలియని పరిస్థితి. తెదేపా హయాంలో కేంద్ర ప్రభుత్వం నందిగామకు యోగా, ప్రకృతి చికిత్సాలయం మంజూరు చేసి భవన నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించింది. ఈ నేపథ్యంలో స్థానిక సీఎం రోడ్డు పక్కనున్న 16 సెంట్లు భూమిలో భవన నిర్మాణానికి అప్పటి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 2018 ఏప్రియల్ 18న శంకుస్థాపన చేశారు. కానీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. అనంతరం నిధుల లేమితో నిరుపయోగంగా మారింది. దీని గురించి వైకాపా ప్రభుత్వంలో ఆయుష్ అధికారులు, పాలకులు పట్టించుకోలేదు.

ఇంటిగ్రేటెడ్ ఆయుష్ వైద్యశాలకు భూములు: నందిగామలో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చి వైద్యశాల ఏర్పాటుకు కేంద్రం అంగీకారం తెలిపింది. ఈ మేరకు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆ శాఖ మంత్రి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు రాగానే అనుమతులు ఇస్తామని ప్రకటించారు. దీని కోసం ఎంపీ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హనుమంతుపాలెం రోడ్డులో టిడ్కో ఇళ్ల ప్రాంగణంలో 3.08 ఎకరాల భూమి కేటాయించారు. దీనిలోనే ఆయుష్ వైద్య కళాశాల ఏర్పాటుకు స్థలం ఇచ్చారు. ఈ భూములను వైద్యశాలకు ఇవ్వడానికి అంగీకరిస్తూ కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. అయితే ఆయుష్ శాఖ అధికారులు భూములు స్వాధీనం చేసుకుని అనంతర ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంది. దీనికి ముందడుగు పడకపోవడంతో ఏర్పాటులో ఆలస్యమవుతుంది.

ఆలయంలో ప్రత్యేక పూజలు

సన్మానం అందుకున్న మాజీ ఛైర్మన్ శ్రీనివాసరావు, ధర్మకర్తలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : స్థానిక శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయం ధర్మకర్తల మండలి పదవీకాలం ముగిసింది. ఈ మేరకు బుధవారం ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ధర్మకర్తలను ఆలయ అధికారులు ఘనంగా సన్మానించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి ఆలయ పురోహితులు, వేద పండితులు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

పెద్ద రామాలయం సందర్శన

అష్టాక్షరి జీయర్ స్వామిని తీసుకెళ్తున్న భక్తులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని పెద్ద రామాలయాన్ని శ్రీత్రిదండి అష్టాక్షరి సంపత్ కుమారా రామానుజ జీయర్ స్వామి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులు పట్టణంలోని విఘ్నేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఆయనకు స్వాగతం పలికారు. మహిళలు కోలాటం చేస్తూ పూలు జల్లుతూ ఆయన్ను దేవస్థానానికి తీసుకెళ్లారు. అనంతరం సీతారామచంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

వేదానంద సరస్వతికి స్వామివారి చిత్రపటం అందిస్తూ..

సద్గురువుల బోధనలు ఆచరించాలి

నందిగామ గ్రామీణం : సద్గురువుల బోధనలు ఆచరించాలని హిమాలయ సంత్, వేదా ఫౌండేషన్(గంపలగూడెం) ఆశ్రమ గురువు వేదానంద సరస్వతి స్వామి తెలిపారు. బుధవారం పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకున్నారు. భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. ఈ సందర్భంగా స్వామీజీని దేవాలయ పాలక మండలి సభ్యులు సత్కరించి కల్యాణ వేంకటేశ్వర స్వామి చిత్రపటం అందించారు. దేవాలయ కమిటీ ఛైర్మన్ కొత్త హనుమేశ్వరరావు, సభ్యులు సూరె వెంకటరాంబాబు, మారం వెంకటేశ్వరరావు, సీతారామగుప్తా తదితరులు పాల్గొన్నారు.

20న హిందూ మహా సమ్మేళనం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామలో ఈ నెల 20న నిర్వహించే హిందూ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని భాజపా నియోజకవర్గ మాజీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య కోరారు. బుధవారం మండలంలోని మునగచర్లలో దీనికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు బాదర్ల ఆంజనేయులు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, తానూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూసార సంరక్షణ అందరి బాధ్యత

ప్రసంగిస్తున్న ప్రసన్నారాణి

చందర్లపాడు: స్థానిక అలివేలమ్మ తల్లి దేవస్థానం కల్యాణ మండపంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రసన్నారాణి మాట్లాడుతూ భూసార సంరక్షణకు అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఎన్‌ఎస్పీ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, ఎమ్.రవికిషోర్, శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లు, బి.సీతారాంబాబు, గింజుపల్లి రమేష్, పలువురు శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ALASAKANI NAVEEN KUMAR (New Name), S/o. VENKATESWARLU, Previously called ALASANKANI NAVEEN (Old Name), R/o. Door No.1-C86, C M Palli Road, Gopinenipalem Vilage, Vatsavai Mandal, NTR District, Andhra Pradesh. Have Changed my name from ALASANKANI NAVEEN (old Name) to ALASAKANI NAVEEN KUMAR (New Name) Hence forth I am being called as ALASAKANI NAVEEN KUMAR (New Name) for All Purposes.

"స్వయంభూ వల్మీకోద్భవ"
శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
తిరుమలగిరి, జగ్గయ్యపేట మం., ఎన్టీఆర్ జిల్లా

టెండరు ప్రకటన

శ్రీ స్వామి వారి దేవస్థానమునకు చెందిన కొండ క్రింద వున్న మిగిలిన 4 షాపుల యందు వ్యాపారము చేసుకొను లైసెన్సు హక్కులు ది. 1-1-2026 నుండి 31-12-2026 వరకు వేలం ది. 22-12-2025 తేదీన దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడును. షాపు 1కి రూ. 20,000/-లు దరావత్తు, ప్రతి షాపుకు విడివిడిగా వేలం నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయం ఫోన్ నెం. 97017 85258, 94916 99726 నందు సంప్రదించగలరు.

స్థలం: తిరుమలగిరి, ది: 10-12-2025
ఛైర్మన్ & ధర్మకర్తల మండలి
సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి

(c) eenadu

విజయవాడ పశ్చిమ

సమస్యలు గుర్తించేందుకు డ్రోన్ల సాయం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలోని విభాగాధి కారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను డ్రోన్ల సాయంతో వీక్షించి సకా లంలో పరిష్కరించాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. వన్‌టౌన్, వినాయకుని గుడి, కెనాల్‌రోడ్డు, కృష్ణవేణి ఘాట్, భవానీపురం, హెచ్‌బీకాలనీ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా కార్పొరే షన్లో అన్ని విభాగాల అధికా రులు నిత్యం డివిజన్లలో పర్యటించడంతో పాటు, స్థానికంగా నెలకొన్న సమస్య లను డ్రోన్ల సాయంతో పరిశీ లించి, వాటిని మరింత వేగంగా పరిష్కరించి, ప్రజలు ఇబ్బంది పడకుండా చూడా లని అన్నారు. గుర్తించిన ప్రతి సమస్యను సకాలంలో పరిష్కరించాలని ఆదేశిం చారు. కెనాల్ రోడ్డు వెంట ధ్వంసమైన ఇనుప మెస్‌తో పాటు దుర్గాఘాట్ వద్ద ఉన్న మరుగుదొడ్లకు వెంటనే మర మ్మతులు చేయించాలని ఆదే శించారు. క్రాంబే రోడ్డు వెంట మొక్కలు పెంచాలని అధికారులకు సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ బంగారయ్య కొట్టు సెంటర్లో రాత్రుళ్లు మందుబా బులు గొడవ పడుతున్నారని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందిం చిన పోలీసులు ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేశారు. ★ బ్రాహ్మణ వీధిలో రంగుమారి దుర్వాసన కలిగిన నీరు సరఫరా అవుతున్నాయని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, ఆ ప్రాంతంలో అధికారులు మంచినీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అవ గాహన కల్పించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? రథం సెంటర్ వద్ద చెత్త తరలించడం లేదు.
- కమలేష్, స్థానికుడు. ✔ సిబ్బందిని పంపి చెత్త తరలిస్తాం.
- యోగేంద్ర, స్థానిక శానిటరీ అధికారి. ? చిట్టినగర్ సొరంగ మార్గం లో రోడ్డు గుంతలమయంగా ఉంది. **- శివ, స్థానికుడు.**
✔ పరిశీలించి గుంతలు పూడ్చి వేస్తాం. **- శ్రీనివాస్, సర్కిల్-I, ఈఈ** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

• కొండ ప్రాంతాల్లో పార్కింగ్ కష్టాలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

పాతబస్తీ అంటే గుర్తుకు వచ్చేది కొండప్రాంతం. కొన్ని దశాబ్దాల నుంచి ఇక్కడ నివసిస్తున్న ప్రజ లకు నేటికీ కనీస వసతులు కరవయ్యాయి. కార్పొ రేషన్ పన్నులు కడుతున్నా వాహనాలు పార్క్ చేసేందుకు సరైన సదుపాయం లేక తీవ్ర అవ స్థలు పడుతున్నామని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నామని వాపోతున్నారు.

బండి ఉంటుందో లేదో..

ఈ ప్రాంత నివాసితుల బాధలు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండ కింద వాహనం పార్క్ చేసి ఇంటికి వెళితే మరుసటి రోజు చూస్తే అది కనిపించడం లేదని.. పోలీసుస్టే షన్ల చుట్టూ తిరుగుతున్నామని స్థానికులు వాపోతు న్నారు. వాహనంలోని పెట్రోల్, బ్యాటరీలు చోరీ చేస్తున్నారని చెబుతున్నారు. కొండ ప్రాంతాల్లో నివ సించే వారు తమ వాహనాలు నిలిపేందుకు చోటు చూపించాలని.. ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్, పోలీ సులు సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తు న్నారు.

జనాభా:	సుమారు 70 వేల మంది
డివిజన్‌లు :	ఏడు
ఓటర్లు :	సుమారు 40 వేలు
బాధితులు :	సుమారు 70 మంది
చోరీకి గురైన వాహనాలు :	102
ఆచూకీ లభించినవి:	30

ఎక్కడెక్కడంటే

బ్రాహ్మణవీధి, మల్లికార్జు నపేట, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, అడ్డరోడ్డు, పంజా సెంటర్ సీఎస్ఐ చర్చి, ఎర్రకట్ట కొండ ప్రాంతాలు, కబేళా, రాము క్వారీ, చెరువు సెంటర్ ప్రాంతాలు.

ఎమ్మెల్యే చొరవ చూపితే..

ఎమ్మెల్యే సుజనాచౌదరి బాధ్యతలు చేపట్టాక కొండ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు ఎన్నికల సమయంలోనూ హామీ ఇచ్చారు. స్పందించి తమ పార్కింగ్ సమస్యపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎగ్జిబిషన్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాల్సిందే

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగ రంలో ఎగ్జిబిషన్లు, ఈవెంట్ల నిర్వహణకు ముందస్తు అనుమతులు ఇవ్వాలంటే వాటి నిర్వాహకులు నిబంధనలు పాటించాల్సిందేనని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఎగ్జిబిషన్ల సంఘ సభ్యులు, నిర్వాహకులు, అధికారులతో ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ ఎగ్జిబిషన్లు, ఈవెంట్ల నిర్వాహకులు తగిన అనుమతులు పొందాలంటే, కచ్చితంగా రక్షణ, భద్రతా నిబంధనలు పాటించాల్సిందేనని అన్నారు. ప్రధానంగా ఎగ్జిబిషన్లు, ఈవెంట్లకు సంబంధించిన నిర్మాణాల ప్లాన్లు ముందుగానే సమర్పించాలని తెలిపారు. నగరపాలక సంస్థ మంజూరు చేసే ప్లానుకు అనుగుణంగా మాత్రమే ఏర్పాట్లు చేసు కోవాలని అన్నారు. నిర్వాహణ ఏర్పాట్లను కార్పొ రేషన్ ఫైర్, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, ఎస్టేట్ విభాగాల అధికారులు పరిశీలించి అన్నీ సక్ర మంగా ఉన్నట్లు గుర్తించాక అవసరమైన అనుమ తులు మంజూరు చేస్తామని తెలిపారు. నిర్వాహ కులు తమ అధికారులు మంజూరు చేసిన ట్రేడ్ లైసెన్సు, నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) పొందిన అనంతరం మాత్రమే తమ వ్యాపారాలు మొదలు పెట్టాలని సూచించారు. జోనల్ కమిషనర్ ఆధ్వ ర్యంలో సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తే.. ఎగ్జిబిషన్లు, ఈవెంట్ల నిర్వహణ ప్రాంగణాల్లో ప్రమాదాలు జరగకుండా అరికట్టేందుకు వీలు కలుగుతుందని అన్నారు. భిన్నంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

ధనుర్మాస ఉత్సవాల ప్రారంభం

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాల ఫ్యాక్టరీ సమీపంలోని శ్రీవిజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థా నంలో ధనుర్మాస ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. పోలిశెట్టి శ్రీనివాస్, సుశీల దంపతులు గణపతి పూజ, సీతారామ లక్ష్మణ దాసాంజనేయ స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి నట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

ప్రత్యేక అలంకారంలో పంచముఖ ఆంజనేయస్వామి

భవానీపురంలో పించనర్ల దినోత్సవం

భవానీపురం, న్యూస్‌టుడే: జాతీయ పించనర్ల దినోత్సవాన్ని భవానీ పురం హెచ్‌బీ కాలనీలోని ఆల్ ఎంప్లాయీస్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కొత్త సూర్యారావు అతిథిగా హాజరయ్యారు. ఇటీవల నిర్వహించిన క్యారమ్స్, చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. క్యారమ్స్‌లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను పి.శ్రీనివాసరావు, షేక్ ఇనాయతుల్లా, బి.విజయశంకరశాస్త్రి, నాల్గవ బహు మతిని కె.శ్యామ్ రవికుమార్ సాధించారు. చెస్‌లో మొదటి మూడు బహుమతులను ఎం.రత్నాకర్, పి.శ్రీనివాసరావు, డి.శేషగిరిరావు, నాల్గవ బహుమ తిని కె.శ్యామ్ రవికుమార్ గెలుచుకున్నారు. 75 ఏళ్లు దాటిన పింఛనర్లను సన్మానించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన మండలి అష్టావధానం, చింతల ప్రసాద్ మిమిక్రీ ఆకట్టుకున్నాయి. శ్రీ సాయి బాబా నాట్య మండలి బృందం ఆంధ్ర నాట్యం, కూచిపూడి, భరతనాట్యం చేశారు. గురజాడ కళా మందిర్ వారి మహాప్రస్థానం సాంఘిక నాటకం, దృశ్య వేదిక విజయవాడ వారి 'పాండవోద్యోగం' పౌరాణిక నాటకం ఆకట్టుకున్నాయి. కార్పొరేటర్ కోటిరెడ్డి, సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి వెంకటేశ్వ రరావు, కార్యదర్శి సుందర కృష్ణ, గౌరవ అధ్యక్షుడు దేవరకొండ శేషగిరిరావు, సభ్యులు పాల్గొన్నారు.

క్యారమ్స్, చెస్ పోటీల్లో విజేతలతో అతిథులు

బ్యాడ్మింటన్‌లో సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : బిహార్ రాష్ట్రం భాగల్‌పూర్‌లో ఈ నెల 13 నుంచి 16 వరకు జరిగిన జాతీయ సబ్ జూనియర్ (అండర్- 13) బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సుహాస్ కందేపి (విజయవాడ), రుత్విక్ వైఎస్ఆర్ (విశాఖపట్నం) జోడీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అన్ సీడెడ్ క్రీడాకారులుగా బరి లోకి దిగిన ఈ జోడీ మూడో సీడ్ క్రీడాకా రులైన జశ్వంత్ మహాలక్ష్మి (ఏపీ), వివేక్ గుప్తా (యూపీ)జోడీపై ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో విజయం సాధించి.. సెమీ ఫైనల్స్‌లో టాప్ సీడ్ క్రీడాకారులు (యంగ్‌ష్, ఎన్.జె. యశ్వాపాక) గట్టి పోటీనిచ్చి (1- 2) తృతీయ స్థానంలో నిలిచింది. సుహాస్, రుత్విక్ నగరం లోని జేబీఎస్ బ్యాడ్మింటన్ అకాడమీలో సాధన చేశారని అకాడమీ చీఫ్ కోచ్ జేబీఎస్ విద్యా ధర్ తెలిపారు. విజేతలను రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి పోలినేని అంకమ్మ చౌదరి, జిల్లా బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి ఎంఎస్ ఎన్ ప్రసాద్ అభినందించారు.

పతకాలు గెలుపొందిన క్రీడాకారులతో కోచ్ విద్యాధర్, నరసింహం

అన్న క్యాంటీన్లలో ఆహారం నాణ్యతగా ఉండాలి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : అన్న క్యాంటీన్లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధి కారులను ఆదేశించారు. క్యాంటీన్ల ద్వారా ప్రజలకు అందించే ఆహా రంలో పూర్తి నాణ్యత ప్రమా ణాలు పాటించేలా చూడాలని, క్యాంటీన్లను పూర్తి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. క్యాంటీ న్లకు వచ్చేవారితో సిబ్బంది మర్యాదగా మెలగాలని, సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవా లని తెలిపారు. భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యులైన అధికా రులకు కమిషనర్ పలు ఆదేశా లిచ్చారు. క్యాంటీన్ ప్రాంగణంలో ట్యాంకుల నుండి నీరు వృథా కాకుండా ఆటోమెటిక్ సిస్టం అమర్చాలని తెలిపారు. ట్యాంకు లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, వాటిపై మూతలు అమర్చాలని తెలి పారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంబారు పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ఫిర్యాదుదారులతో శాంతియుతంగా వ్యవహరించండి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ప్రతి సచివాలయంలో ప్రజాఫిర్యా దుల వేదికను నిర్వహించాలని జోనల్ కమిషనర్ ప్రభుదాస్ తెలి పారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సచివాలయ సెక్రటరీలకు బుధవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదు చేసేం దుకు వచ్చిన వారితో సచివాలయ సెక్రటరీలు మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతోపాటు వారి సమస్యను అర్థం చేసుకునేందుకు ప్రయత్నిం చాలన్నారు. సమస్య మూలాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావడం, వాటి పరిష్కా రానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మరో జోనల్ కమిషనర్ కె.షమ్మీ, ఈఈ సామ్రాజ్యం, అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, శ్రీని వాస్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తున్న జోనల్ కమిషనర్ ప్రభుదాస్

భాషా నైపుణ్యాలతో భవిష్యత్తు

చిట్టినగర్, న్యూస్‌టుడే: భాషా నైపుణ్యాలతో ఉత్తమ భవిష్యత్తు సాధించవచ్చని సాహితీవేత్త వాడ్రేవు సుందరరావు విద్యార్థులకు సూచించారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జర గనున్న లేఖ రచన, ఉపన్యాస కళ అనే అంశంపై జాతీయ సదస్సు కార్యశాల ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మనలోని భావాలను నేర్పుగా, ఒద్దికగా తెలియ జేయడం గొప్ప కళ అని అన్నారు. భావ వ్యక్తీకరణ, నైపుణ్యాల వల్ల చదువుకున్న విద్యకు అదనపు విలువ చేకూరుతుంద న్నారు. లేఖ రచన ద్వారా తక్కువ పదాల్లో ఎక్కువ భావాన్ని వ్యక్తం చేసే నేర్పు వస్తుందని తెలిపారు. అబ్రహం లింకన్, జవహర్‌లాల్ నెహ్రూ, మహా త్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి ప్రముఖులు రాసిన లేఖలను ఉదాహరణగా వివరించారు. ఈ కార్యశాలలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణ ప్రసంగించారు. తెలుగు విభాగ అధిపతి జి.నాగరాజు, అధ్యాపకులు పవన్‌కుమార్, రేఖ, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సాహితీవేత్త సుందరరావు, హాజరైన విద్యార్థులు

ప్రాంగణ ఎంపికలో ప్రతిభ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో కోడింగ్ హబ్ ఇన్నోవేషన్స్ బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 5గురు విద్యార్థులు ఎంపి కైనట్లు కళాశాల సెక్రటరీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. మొత్తం 126 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు కిశోర్ రెడ్డి, సతీష్, కోడింగ్ హబ్ ఇన్నోవేషన్ ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు

ఇళ్లు ఇచ్చారు.. మళ్లీ వచ్చారు

- మళ్లీ పాతచోటికి వస్తున్న ఆక్రమణదారులు
- అధికారుల అలక్ష్యమే కారణం

విజయవాడ వన్‌టౌన్, విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరంలో రహదారులు, కరకట్టలు, డ్రెయిన్లు, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణలను గుర్తించి గతంలో తొలగించారు. ప్రత్యామ్నాయంగా జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లు కేటాయించారు. అయినా ఖాళీ చేసిన వారు తిరిగి ఆ ప్రాంతా ల్లోకి వచ్చి చేరారు. అడ్డుకోవాల్సిన ప్రణాళికాధి కారులు అలక్ష్యం చూపుతున్నారు. మరోసారి తొలగించి తరలించాలంటే పలు సమస్యలు, ఆటంకాలు, ఆర్థిక ఇబ్బందులు తప్పవు.

★ నగరానికి నూతన మాస్టర్ ప్లాన్ రూపక ల్పన పూర్తిచేసి, 2026 నుంచి అమల్లోకి తేవాలి. ఈలోగా రహదారులపై ఆక్రమణలు తొలగిం చాలి. విస్తరణ ప్రతిపాదనలకు మాస్టర్ ప్లాన్‌లో చోటు కల్పించాలి. ప్రజాభిప్రాయాలతో భవి ష్యత్తు ప్రణాళికల అమలుకు ఆటంకాలు నెలకొ నకుండా చర్యలు చేపట్టాలి. అయితే పలు చోట్ల ఆక్రమణలు నూతన ప్రణాళికలకు అడ్డుగా నిలు స్తున్నాయి. వాస్తవానికి చాలాచోట్ల ఆక్రమణలు తొలగించి, ప్రత్యామ్నాయంగా ఇళ్లు కేటాయిం చినా, ఆ ఇళ్ల వారు తిరిగి రాకుండా అడ్డుకోవ డంలో అధికారులు విఫలమయ్యారు.

మళ్లీ వచ్చినవే...

☛ రామరాజ్యనగర్ చనుమోలు ఫ్లైవంతెన నిర్మాణ సమయంలో ఆ ప్రాంతంలోని 280 ఇళ్లను తొలగించి, ప్రత్యామ్నాయంగా జేఎన్ఎన్ యూఆర్ఎం ఇళ్లు కేటాయించారు. ఆపై ఆక్రమ ణలు తొలగించిన ప్రాంతాన్ని పరిరక్షించడంలో అధికారులు విఫలం కాగా చాలామంది ఆ ప్రాంతంలో స్థలాలు ఆక్రమించారు.

గిరిపురంలో ఆక్రమిత ప్రాంతం

☛ భవానీపురం, విద్యాధరపురం కరకట్టను కొందరు ఆక్రమించగా 23 మంది ఇళ్లు తొలగించి, కొత్తగా ఇళ్లు కేటాయించారు. నేడు కట్టమొత్తం తిరిగి ఆక్రమించారు.

☛ కేదారేశ్వరిపేట ఎర్రకట్ట వెంట రెండువైపులా 138 ఆక్రమణలను గతంలో రెండుసార్లు తొలగించి, ఇళ్లు కేటాయించారు. ఆపై ఆ ప్రాంతంలో రక్షణ కంచె వేస్తామని ప్రకటించినా విఫలం కావడంతో తిరిగి అక్ర మించి పలు ఇళ్లు నిర్మించారు.

☛ గిరిపురం జంక్షన్, అక్కడి 5వ నంబరు రోడ్లను చాపలు అల్లుకుని విక్రయించే వారు ఆక్రమించారు. వారిలో 28 మంది నివాసాలు తొలగించి జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లు కేటా యించారు. కానీ నేడు అదే ప్రాంతాన్ని అనేక మంది తిరిగి ఆక్రమించి, దుకాణాలు కూడా నిర్వహిస్తున్నారు.

☛ రైల్వేస్టేషన్ రోడ్డు, పెజ్జొనిపేట ప్రాంతాల్లోని పలు ఆక్రమణలను తొలగిం చారు. అక్కడ చెక్కపెట్టెలు, ఇతర వ్యాపా రుల్లో కొందరికి ఇళ్లు కేటాయించారు. కొద్దికా లానికే మళ్లీ కొందరు స్థలాలు ఆక్రమించారు.

☛ కొత్తపేట చేపల మార్కెట్ వద్ద రోడ్డును ఆక్రమించిన పాత దుస్తులు విక్రయించే 116 మందికి ఇళ్లు కేటాయించి తరలించారు. ప్రస్తుతం అనేకమంది మళ్లీ వచ్చి చేరారు.

☛ బీసెంట్ రోడ్డు, పాతబస్తీ శివా లయంవీధి ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగిం చగా.. వారికి ఇళ్లు కేటాయించినా, తిరిగి వచ్చి చేరారు. ఈ నేపథ్యంలో నగర పాలక సంస్థ అధికారులు మళ్లీ చర్యలు చేపట్టి.. మొత్తం ఆక్రమణలు తొలగిస్తేనే.. నూతన ప్రణాళికలు అమలు అయ్యేది.

☛ కనకదుర్గ ఫ్లైవంతెన నిర్మాణ సమయంలో జాతీయ రహదారి వెంట నిర్మాణాలు తొలగించి, నష్టపరిహారం రూ.లక్షల్లో చెల్లించారు. నేడు అనే కమంది అక్రమంగా పక్కా నిర్మాణాలు చేపట్టారు.

రైల్వేలో ఖాళీలు భర్తీ చేయాలి

మాట్లాడుతున్న రాఘవయ్య, వేదికపై భానుప్రసాద్, రాఘవేంద్ర, వెంకటేశ్వరరావు తదితరులు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రై ల్వేలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్(ఎన్ఎఫ్ఐఆర్), దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య డిమాండ్ చేశారు. ఎంప్లాయీస్ సంఘ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 229వ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 8వ వేతన సంఘం ప్రక్రియను వేగవంతం చేయాలని, కనీస వేతనాన్ని రూ.55 వేలుగా నిర్ణయించి అదే నిష్పత్తిలో అన్ని క్యాడ ర్లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గతంలో నిలిపి వేసిన 18 నెలల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రైవేటీక రణ, సరళీకరణ పేరుతో రైల్వేలను ప్రైవేటు పరం చేయవద్దని కోరారు. భద్రతా విభాగాలలో ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగే జనరల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించి రైల్వే యంత్రాం గానికి తీర్మానం పంపిస్తామన్నారు. పాత పెన్షన్ విధానానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సమావేశంలో సంఘ్ జోనల్ అధ్యక్షుడు ఎం ప్రభాకర్ ఆంద్రూస్, జాయింట్ జనరల్ సెక్రటరీ భరణి భానుప్రసాద్, ఏజీఎస్‌లు షేక్ రవూఫ్, విజయవాడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆమంచి వెంకటేశ్వరావు, ఆకుల రాఘవేంద్ర, యడ్ల నాగేంద్రబాబు, అల్లంశెట్టి రమేష్, డేగల శ్రీనివాస్, కొయ్య రమణారెడ్డి, సుకుమార్, ఎంఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారం

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ చంద్రశేఖరరావు, ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, ఈగల్ సెల్ ఎస్సై వీరాంజనేయులు తదితరులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు బానిస అయితే భవి ష్యత్తు అంధకారం అవుతుందని సిటీ టాస్కు ఫోర్స్ సీఐ చంద్రశేఖరరావు పేర్కొన్నారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీలో 'మత్తు పదార్థాల దుర్వినియోగంపై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ మాట్లాడారు. యువత మత్తు పదార్థాలపై కాకుండా క్రీడలు, విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులతో నిర్వాహకులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండల రావు, ఈగల్ సెల్ ఎస్సై వీరాంజ నేయులు, హాస్టల్ వార్డెన్స్ సుల్తానా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా డివిజన్ అధ్యక్షురాలిగా విజయలక్ష్మి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ తెదేపా అధ్యక్షురాలిగా నందే విజయలక్ష్మిని నియమించినట్లు తెదేపా నాయకులు ఒక ప్రకటనలో తెలి పారు. 53వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు మధుసూదనరావు ఇటీవల మృతి చెందడంతో ఎంపీ కేశినేని శివనాథ్ సూచ నల మేరకు విజయలక్ష్మిని నియమించినట్లు పేర్కొన్నారు.

వాహన చోదకులకు శిరస్త్రాణమే రక్ష

విద్యాధరపురం: వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని డీసీపీ షిరీన్‌బేగం తెలిపారు. ప్రకాశం బ్యారేజీపై శిరస్త్రాణం ధారణ గురించి ఎన్ఎస్ఎస్, వివిధ కళాశాలల విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బం దితో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డు లతో శిరస్త్రాణం ధరించకుంటే జరిగే ప్రమాదాల గురించి ప్రదర్శించారు. నగరంలోని ముఖ్య కూడళ్లలో 'నో హెల్మెట్ నో రైడ్' ప్లకార్డులతో విద్యా ర్థులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దసరా, భవానీ దీక్షల సమ యంలో ట్రాఫిక్ నియంత్రణకు సేవలు అందించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థు లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్, ట్రాఫిక్ పోలీసు అధికారులు, నగరంలోని వివిధ కాలే జీల విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

సినిమాలు

అఖండ-2: అలంకార్, శైలజ, జీ-3(రాజ్-యువరాజ్), మిరాజ్, జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణాకాంప్లెక్స్ (గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్ (గుణదల), సౌమ్య (వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్ (బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్ (పటమట), పవర్ వన్ మాల్ (కానూరు). **మోగ్లీ:** స్వర్ణకాంప్లెక్స్(గవర్నరుపేట), సాయిరామ్, రాజ్‌కుమారి (వన్‌టౌన్). **డ్రైవ్:** స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్ (క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **ఎవడి సినిమాకి వాడే హీరో:** నవరంగ్ (గవర్నరుపేట)
– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

క్రైం కార్నర్

ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

కృష్ణలంక, న్యూస్‌టుడే : మహిళ కాలు మీద నుంచి బస్సు వెళ్లడంతో మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీ సుల వివరాల ప్రకారం.. బుధవారం సిటీ బస్‌స్టేషన్ ప్లాట్‌ఫారం నంబరు 4 సమీ పంలో 77వ నంబరు సిటీ బస్సు మహిళ కాలు మీద నుంచి వెళ్లడంతో ఆమె కాలు నుజ్జయింది. సమీపంలోని వారు ప్రభు త్వాసుపత్రికి తరలించారు. ఆమె భవానీ పురానికి చెందిన కొక్కిలిగడ్డ ఝాన్సీలక్ష్మి (52)గా పోలీసులు తెలిపారు.

ఆరు కాసుల బంగారం ఆభరణాల చోరీ

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీ పురం ఊర్మిళానగర్‌లోని ఒక ఇంట్లో దొంగతనం జరిగినట్లు పోలీసులు తెలి పారు. ఊర్మిళానగర్‌లో డి.రమణయ్య కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. విద్యాధరపురం ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పని చేస్తున్నారు. ఈనెల 7న రమణయ్య భార్య కృష్ణలంక లోని బంధువుల శుభకార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చారు. అనంతరం ఒంటిపై ఉన్న బంగారం ఆభరణాలు బీరువాలో పెట్టి బయటకు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా. . బీరువా తెరిచి ఉంది. లోపల పరిశీలిం చగా.. 6 కాసుల బంగారం వస్తువులు కనిపించలేదు. దీంతో దంపతులు పోలీసు లను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: కుమా రుడు కనిపించడం లేదని తండ్రి పోలీ సులకు బుధవారం ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. భవానీపురం హనుమయ్య వీధిలో రెంటాల శ్రీహర్ష(32) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. అతను ఒక ప్రైవేటు కంపెనీలో విజయవాడ ప్రాంతానికి సంబంధించి సేల్స్ ఎగ్జిక్యూ టివ్‌గా పని చేస్తున్నారు. కొన్నాళ్ల కిందట ఆయన్ను సంస్థ ఒంగోలుకు బదిలీ చేసింది. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తండ్రి వేణుగోపాల్ బంధువులు, చుట్టు పక్కల గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిట్టినగర్‌లో..

విద్యాధరపురం, న్యూస్‌టుడే: చిట్టిన గర్ రాయప్పరాజు వీధిలో రిక్షా తొక్కి జీవనం సాగిస్తున్న అప్పలనాయుడుకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు వెంక ట్రావ్ ఉన్నారు. మతిస్థిమితం లేని కుమారుడు వెంకట్రావ్ ఇల్లు వదిలి రెండు మూడు రోజుల తర్వాత తిరిగి వచ్చేవాడు. ఈనెల 4న ఇంటి నుంచి వెళ్లిన కుమారుడు తిరిగి ఇల్లు చేరకపో వడంతో చుట్టుపక్కల విచారించిన ఫలితం లేదు. దీంతో తండ్రి పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫోను మాట్లాడొద్దు అనడంతో..

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులు ఫోను మాట్లాడనివ్వ లేదని చెప్పి మనస్థాపంతో ఇల్లు వదిలి కుమార్తె ఇల్లు వదిలి వెళ్లిపోయిందని సాయిరామ్ థియేటర్ ప్రాంతానికి చెందిన తల్లి వెంకటలక్ష్మి టూటౌన్ పోలీ సులకు బుధవారం ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

21న హిందూ ఆత్మీయ సమ్మేళనం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : నగరంలోని వెటర్నరీ కాలనీ రోడ్డు నంబరు 4 లోని మలినేని నాగేశ్వరరావు గ్రంథా లయం హాలులో ఈ నెల 21న (ఆదివారం) ఉదయం 8.30 నిమిషాలకు హిందూ ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించనున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వెట ర్నరీ కాలనీ బస్తీ ప్రతినిధి తరుణ్ కాకాని తెలిపారు. ముఖ్య అతిథిగా తాడేపల్లి లోని శివ కేశవ పీఠం సంస్థాపక అధ్యక్షుడు మాతా శివానంద సరస్వతి, ముఖ్య వక్తగా ఆర్.ఎస్. ఎస్. రాష్ట్ర ప్రాంత కార్యకా రిణి సదస్యులు పాకాల త్రినాథ్ హాజరవుతారని చెప్పారు. హిందువులు కుటుంబ సమేతంగా పాల్గొ నాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ పారేపల్లి శ్రీరాములు ధర్మ రామానుజ కూటం
బ్రాహ్మణ వీధి, విజయవాడ-520 001

షాపులు అద్దెకు టెండర్ కమ్ బహిరంగ వేలం పాట ప్రకటన

ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ 1వ టౌన్, బ్రాహ్మణ వీధిలోని శ్రీ పారేపల్లి శ్రీరాములు ధర్మ రామానుజ కూటంనకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగిన చిప్పాడవారి వీధి నందు ఈ క్రింది షాపులు వ్యాపారం మరియు పులిపాటి వారి వీధిలో గల ఇల్లును తీసుకొను నిమిత్తం లైసెన్స్ హక్కులు ఇచ్చుటకు **ది. 29-12-2025న సోమవారం ఉదయం గం. 10.30 లకు** దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు మరియు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సమక్షములో శ్రీ పారేపల్లి శ్రీరాములు ధర్మ రామానుజ కూటం నందు సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

వ. నెం.	వివరము	విస్తీర్ణం వివరము (APPROX)	ధరావతు	కాలపరిమితి
1.	గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం: 11-37-1, చిప్పాడ వారి వీధి, వన్‌టౌన్, విజయవాడ	112 Sft	రూ. 1,00,000/-	స్వాధీనపరచిన తేదీ నుండి (3) మూడు సంవత్సరములు
2.	గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం: 11-37-1, చిప్పాడ వారి వీధి, వన్‌టౌన్, విజయవాడ	33.2x 12.4	రూ. 50,000/-	స్వాధీనపరచిన తేదీ నుండి (3) మూడు సంవత్సరములు
3.	గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం: 11-40-38 నందు House పులిపాటి వారి వీధి, వన్‌టౌన్, విజయవాడ	10x20	రూ. 50,000/-	స్వాధీనపరచిన తేదీ నుండి (3) మూడు సంవత్సరములు

1. ఈ వేలం పాట జి.ఓ.యం.ఎస్.నెం. 866 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) డిపార్టుమెంటు తేది. 08-08-2003 మరియు జి.ఓ.యం.ఎస్.నెం. 426 రెవెన్యూ (ఎండోమెంట్స్- 1) డిపార్టుమెంటు తేది. 09-11-2016 అనుసరించి శ్రీయుత కమిషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి ఆమోద ఉత్తర్వులకు లోబడి జరుపబడుచున్నది. 2) ప్రథమ ధరావత్తు బ్యాంకు డి.డి. రూపంలో పై సంస్థ వారి పేరున చెల్లించి పాటలో పాల్గొనవలెను. 3) రూ. 200/-లు నగదు చెల్లించి టెండరు ఫారంలను, ది. 18-12-2025 నుండి ది. 27-12-2025 సా. 5.00 గం.లోపు కార్యాలయం నుండి పొందగలరు. ప్రథమ ధరావత్తుతో పాటు ఆధార్ కార్డు నకలు, ప్రస్తుత చిరునామాను ధ్రువపరచు పత్రము, పాన్‌కార్డు నకలుతోపాటు టెండరు డాక్యుమెంట్స్‌ను ది. 29-12-2025న సోమవారం ఉదయం గం. 10.30 లోపుగా సమర్పించి టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలో పాల్గొనవలెను. 4) పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు ప్రథమ ధరావత్తు కాకుండా ఒక సంవత్సరం పాట సొమ్ము (12 నెలలు) అడ్వాన్సుగా చెల్లించవలెను. 5) ఆమోదించబడిన హెచ్చు పాటదారులు ప్రభుత్వమునకు చెల్లించవలసిన GST తదితర యావత్ పన్నులు, సదరు లైసెన్స్ దారే చెల్లించుకొనవలెను. 6) సదరు పోర్షన్‌ను హెచ్చుపాటదారునికి స్వాధీనపరచిన తేదీ నుండి 3 సం.ముల కాలపరిమితికి నిర్ణయం. 7) ఈ వేలం పాటలో హిందుయేతరులు పాల్గొనరాదు.

విజయవాడ, తేది: 18-12-2025 — ఇట్లు **సి. విజయలక్ష్మి**, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్
Contact Person:- T.Srinivasulu (77022 83629)

(c) eenadu

విజయవాడ మధ్య

సమస్యలు గుర్తించేందుకు డ్రోన్ల సాయం

అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని విభాగాధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను డ్రోన్ల సాయంతో వీక్షించి సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. వన్‌టౌన్, వినాయకుని గుడి, కెనాల్‌రోడ్డు, కృష్ణలంక ఘాట్, భవానీపురం, హెచ్‌బీకాలనీ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా కార్పొరేషన్‌లో అన్ని విభాగాల అధికారులు నిత్యం డివిజన్లలో పర్యటించడంతో పాటు, స్థానికంగా నెలకొన్న సమస్యలను డ్రోన్ల సాయంతో పరిశీలించి, వాటిని మరింత వేగంగా పరిష్కరించి, ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అన్నారు. గుర్తించిన ప్రతి సమస్యను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కెనాల్ రోడ్డు వెంట ధ్వంసమైన ఇనుప మెష్‌తో పాటు దుర్గాఘాట్ వద్ద ఉన్న మరుగుదొడ్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. క్రాంబే రోడ్డు వెంట మొక్కలు పెంచాలని అధికారులకు సూచించారు.

ఈ కారు నంబరు.. అర్థం చేసుకోలేరు!

దుర్గాపురం సాంబమూర్తి రోడ్డులో నిలిపిన ఈ కారు నంబరు అర్థం కాని భాషలో గందరగోళం సృష్టిస్తోంది. ఏపీ16ఏపీ వరకు అర్థమవుతోంది కానీ ఆ తరువాత ఉన్న అంకెలు మాత్రం తెలియడం లేదు. అంకెలను అర్థం కాని భాషలో వచ్చేలా ఏర్పాటు చేశారు. ఈ కారు నంబరేంటో తెలియడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఈ కారు నంబరు కనుక్కోవడం కష్టమని స్థానికులు అంటున్నారు. నిత్యం ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు జరిగే విజయవాడ నగరంలో ఇలా అర్థం కాని నంబరుతో కారు తిరుగుతుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. - న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

సౌర విద్యుత్తు వినియోగం పెరగాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షుడు విజయ భాస్కరరావు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: దేశంలో సౌర విద్యుత్తు వినియోగం 50 శాతం మాత్రమే ఉందని, ఇది మరింత పెరగాల్సి ఉందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షుడు ఎస్.విజయ భాస్కర రావు అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సింటిల్లా పేరుతో సాంకేతిక ప్రదర్శనలు బుధవారం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయభాస్కరరావు మాట్లాడుతూ ఏసీలు, గీజర్లు తదితర విద్యుత్తు పరికరాలు, మొబైల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. 30 ఏళ్ల లోపు వయసున్న యువ జనాభా మన దేశంలో ఎక్కువ అని, శ్రమశక్తి, ఉత్పాదకత దృష్ట్యా వచ్చే రెండు, మూడు దశాబ్దాలు కీలకమని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ప్రాజెక్టు ఇంజినీర్ జి.సుమంత్, సహాయ ఇంజినీర్ చైతన్యదుర్గ, వైస్ ప్రిన్సిపల్ మనోరంజని, భౌతిక శాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసకృష్ణ, ఉప విభాగాధిపతి తస్నీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రజంటేషన్, సైన్స్ ప్రదర్శన, క్విజ్, వినూత్న ఆలోచనలు, పీపీటీ, శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాల పోటీల్లో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

చదరంగం పోటీల్లో ప్రతిభ

విజేతలతో కోచ్ రామకృష్ణ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఈ నెల 13, 14వ తేదీల్లో జరిగిన ఆలిండియా ఓపెన్ చెస్ టోర్నీలో అజిత్‌నగర్‌లోని రామకృష్ణ చెస్ అకాడమీకి చెందిన పలువురు చిన్నారులు పతకాలు సాధించారని అకాడమీ డైరెక్టర్, కోచ్ ఎ.రామకృష్ణ తెలిపారు. అండర్-11 కేటగిరీలో కె.షణ్ముకేశ్వర సాయిరాజ్ వర్మ ద్వితీయ, వై.లీలాకృష్ణ అండర్-11 కేటగిరీలో నాల్గవ, ఎన్‌హెత్విక్ నాగసాయి అండర్-7 కేటగిరీలో నాల్గవ స్థానం సాధించారని పేర్కొన్నారు. అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను పలువురు అభినందించారు.

తొలగిన భయం.. రక్షణగోడతో అభయం

★ ఈనాడు వరుస కథనాల ఫలితం
★ 60వేల మందికి ప్రయోజనం

పూర్తయిన డ్రెయిన్ నిర్మాణం

★ డివిజన్ : 29 ★ జనాభా: 60 వేల
★ రోడ్డును ఉపయోగించే వారు: 1500
★ రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాలు: 600

ఈనాడు స్పందన

మధురానగర్, న్యూస్‌టుడే: మధురానగర్ మదిరాజ్ కల్యాణ మండపం ఎదురుగా సుమారు రూ.2 కోట్లతో చేపట్టిన డ్రెయిన్, రక్షణగోడ నిర్మాణ పనుల్లో కాలువ నిర్మాణం పూర్తి కాగా.. రక్షణగోడ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇక్కడ రైల్వే ట్రాక్ వెంబడి ఉన్న ఈ గోడ గతంలో కూలిపోగా డ్రెయిన్ సైతం ధ్వంసమైంది. దీంతో కల్యాణ మండపం రోడ్డులో రాత్రివేళ రాకపోకలు సాగించాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో ఓ వ్యక్తి రాత్రి వేళ ద్విచక్ర వాహనంపై వెళుతూ ఇక్కడ ఓపెన్ డ్రెయిన్‌లో పడిపోయాడు. ఎవరూ చూడలేదు. ఉదయం చూసే సరికి ప్రాణాలు కోల్పోయాడు. ఇలా ఇక్కడ ఉన్న ప్రమాదకర పరిస్థితులపై 'ఈనాడు' దాదాపు మూడేళ్ల పాటు పలు కథనాలు ప్రచురించింది. అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపింది. దీంతో వారిలో కదలిక వచ్చింది. రక్షణగోడ నిర్మాణం చేపట్టడమే కాకుండా పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. ☆ ఈ ఏడాది జూన్‌లో రక్షణగోడ నిర్మాణం చేపట్టారు. కొద్ది రోజులు తరువాత పనులు నిలిపివేశారు. దీంతో సెప్టెంబరు 29న 'పనులు పడక.. అధికారులు చూడక..' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో మళ్లీ పనులు ప్రారంభించారు. రక్షణ గోడ పక్కనే ఉన్న ఓపెన్ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేసి ఆ తరువాత రక్షణగోడ నిర్మిస్తామని అధికారులు ప్రకటించారు. నవంబరు 12న 'రక్షణగోడ నిర్మాణం షురూ..!' శీర్షికన కథనం ప్రచురితమైంది. ☆ ఓపెన్ డ్రెయిన్‌లో మురుగునీరు నిరంతరం ప్రవహిస్తుండడంతో నిర్మాణ పనులు కుదరడం లేదు. దీంతో మోటార్లు పెట్టి పైపులైన్ల ద్వారా మురుగునీటిని వేరే వైపు మళ్లించి కాలువ నిర్మాణం పూర్తి చేశారు. దీనికి తుది మెరుగులు దిద్దిన తరువాత రక్షణగోడ నిర్మాణ పనులు పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ☆ రక్షణగోడ నిర్మాణం పూర్తయితే వేలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. కల్యాణ మండపం రోడ్డులో ఏ మాత్రం భయం లేకుండా రాకపోకలు సాగించవచ్చని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

థ్యాంక్యూ సీఎం సార్..

చైల్డ్ కేర్ సెలవు నిబంధనల సడలింపుపై హర్షం

ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతి క్యాపిటల్ యూనిట్‌కు నూతన కార్యవర్గాన్ని నగరంలోని రెవెన్యూ భవన్‌లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం పిల్లల సంరక్షణ సెలవు వయోపరిమితి సడలింపు జీవోను కూటమి ప్రభుత్వం జారీ చేసిన క్రమంలో 'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ ఏపీ ఐకాస మహిళా నేతలు పేర్కొంటూ జీవోను హర్షాతిరేకాలతో స్వాగతించారు. ఇలా జీవో ఇవ్వడం భారత దేశంలో ఏపీనే మొదటి రాష్ట్రమని, ఇది చారిత్రాత్మక ఉత్తర్వులని సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గంతో పాటు ఏపీ ఐకాస అమరావతి మహిళ విభాగ రాష్ట్ర సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి, సైకం శివకుమారి, వీఎస్ సాయిలక్ష్మి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏపీ ఐకాస అమరావతి క్యాపిటల్ యూనిట్ మహిళా విభాగ అధ్యక్షురాలుగా నర్రా సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా షేక్ మోతి, సహ ఛైర్‌పర్సన్‌గా కె.గౌరి, కో-ఛైర్‌పర్సన్లుగా ఆర్.పాపమ్మ, వై.పద్మజ, వీఎన్‌జేపీ కుమారి, కార్యదర్శులుగా ఎస్‌కే షరీఫున్నిసా, కాకర్ల అరుణాదేవి, బి.విజయలక్ష్మి, మిక్కిలి రాజ్యలక్ష్మి ఎన్నికయ్యారు. ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

క్రిస్మస్ సందడి

కేక్ కోస్తున్న జలవనరుల శాఖ ఇంజినీర్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని జలవనరుల శాఖ ఆవరణలోని రైతు శిక్షణ కేంద్ర భవనంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడులు నిర్వహించారు. దైవ సందేశకులు పిళ్లా వెంకటరత్నం క్రిస్మస్ ప్రాధాన్యత వివరించారు. జలవనరుల శాఖ ఈఎన్సీలు కె.నరసింహమూర్తి, బి.శ్యామ్‌ప్రసాద్, సీఈలు రాంబాబు, తిరుమలరావు, సుగుణాకరరావు, వి.శ్రీనివాసరావు, ఎస్ఈ ఆర్.మోహనరావు, డీఎస్ఈ ఎల్.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాల్సిందే

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఎగ్జిబిషన్లు, ఈవెంట్ల నిర్వాహకులు ముందస్తు అనుమతులు ఇవ్వాలంటే వాటి నిర్వాహకులు నిబంధనలు పాటించాల్సిందేనని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఎగ్జిబిషన్ల సంఘ సభ్యులు, నిర్వాహకులు, అధికారులతో ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్లు, ఈవెంట్ల నిర్వాహకులు తగిన అనుమతులు పొందాలంటే, కచ్చితంగా రక్షణ, భద్రతా నిబంధనలు పాటించాల్సిందేనన్నారు. ప్రధానంగా ఎగ్జిబిషన్లు, ఈవెంట్లకు సంబంధించిన నిర్వాహకుల ప్లాన్లు ముందుగానే సమర్పించాలని తెలిపారు. నగరపాలక సంస్థ మంజూరు చేసే ప్లాను ప్రకారం అనుగుణంగా మాత్రమే ఏర్పాట్లు చేయాలన్నారు. నిర్వాహణ ఏర్పాట్లకు కార్పొరేషన్ ఫైర్, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, ఎస్టేట్ విభాగాల అధికారులు పరిశీలించి అన్నీ సక్రమంగా ఉన్నట్లు గుర్తించాక అవసరమైన అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. నిర్వాహకులు తమ అధికారుల మంజూరు చేసిన ట్రేడ్ లైసెన్సు, నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) పొందిన అనంతరం మాత్రమే పనులు మొదలు పెట్టాలని సూచించారు. జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తే. ఎగ్జిబిషన్లు, ఈవెంట్ల నిర్వహణ ప్రాంగణాల్లో ప్రమాదాలు జరగకుండా అరికట్టేందుకు వీలు కలుగుతుందని అన్నారు. భిన్నంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. సమావేశంలో అధికారులు కె.సంజయ్ రత్నకుమార్, కె.అర్జునరావు, ఏ.శ్రీధర్, మాల్యాద్రి, నరేష్, చంద్రబోస్, అన్నపూర్ణ, ఎగ్జిబిషన్ల సంఘ సభ్యుడు ఎన్.గోపి పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లలో సమస్యలపై ఆరా

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : అన్న క్యాంటీన్లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. క్యాంటీన్ల ద్వారా ప్రజలకు అందించే ఆహారంలో పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని, క్యాంటీన్లను పూర్తి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. క్యాంటీన్లకు వచ్చేవారితో సిబ్బంది మర్యాదగా మెలగాలని, సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యులైన అధికారులకు కమిషనర్ పలు ఆదేశాలిచ్చారు. క్యాంటీన్ల పైభాగంలో ట్యాంకులు నిండి నీరు వృథా కాకుండా ఆటోమెటిక్ సిస్టం అమర్చాలని తెలిపారు. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, వాటిపై మూతలు అమర్చాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

20న కేఎల్‌యూ పూర్వ విద్యార్థుల రజతోత్సవం

ప్రచార ప్రతులను ఆవిష్కరిస్తున్న వీసీ డాక్టర్ పార్థసారథివర్మ, కేఎల్ వర్సిటీ ప్రతినిధులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 20వ తేదీ పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పార్థసారథివర్మ తెలిపారు. ఈ మేరకు రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కావ్యతో కలిసి బుధవారం ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. 1996-2000 సంవత్సరంలో విద్యను అభ్యసించిన వారు ఈ వేడుకల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

'నిరాధార ఆరోపణలు చేయడంలో జగన్ దిట్ట'

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : నిరాధార ఆరోపణలు చేయడంలో వైకాపా అధినేత వై.ఎస్.జగన్ రెడ్డిని మించినవారు ఇంకొకరు లేరని రాష్ట్ర నూర్‌బాషా కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా మండిపడ్డారు. గురునానక్ కాలనీలోని తెదేపా కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ అవినీతిపరుడని, అందుకే ఆయనకు ఏదైనా అవినీతి కోణంలో కనిపిస్తుందని చెప్పారు. జోజి నగర్‌లో ఇళ్ల కూల్చివేత కోర్టు ఆదేశాల మేరకు చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎంపీ కేశినేనికి సంబంధం లేదన్నారు.

లారీ బోల్తా.. డ్రైవర్ మృతి

దేవీపట్నం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం అంగుళూరు పునరావాస కాలనీ క్వారీ కొండ వద్ద ట్రాలీ లారీ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలవరం ప్రాజెక్టులో సామగ్రి దింపి తిరిగి వెళ్తున్న ట్రాలీ బుధవారం క్వారీ కొండవద్ద మలుపులో బోల్తాపడింది. ఈ ఘటనలో డ్రైవర్‌తోపాటు క్లీనర్ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సహాయంతో వీరిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ డ్రైవర్ మల్లిపెద్ది వెంకటేశ్వరరావు (58) మృతి చెందినట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు. ఇతని స్వస్థలం విజయవాడ. అంగుళూరు మలుపులో ఇటీవల వ్యాన్ బోల్తా కొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన మరువకముందే మళ్లీ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ మలుపు వద్ద రెయిలింగ్ ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని ఎస్సై తెలిపారు.

నకిలీ మద్యం కేసులో.. ఇద్దరు నిందితుల కస్టడీకి సిట్ పిటిషన్

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో ఇద్దరు నిందితులను కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు బుధవారం ఇన్‌ఛార్జి కోర్టు అయిన రైల్వే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో అరెస్టు అయి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న తలారి రంగయ్య, ధారబోయిన ప్రసాద్‌లను వారం రోజుల కస్టడీ కోసం పిటిషన్ వేశారు.

శిరస్త్రాణం ధరిస్తే మేలు

విద్యార్థులతో ట్రాఫిక్ సిబ్బంది

గాంధీనగర్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు కోరారు. బుధవారం బీఆర్‌టీఎస్ రోడ్డులో నిర్వహించిన కార్యక్రమంలో నలందా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎస్ఐ జీవీఎన్ కుమార్, అజర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహితంగా మారుద్దాం

విజయవాడ సిటీ: నగరంలోని సిద్ధార్థ వైద్య కళాశాలలో ఈగల్ విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అనర్థాలు..కట్టడిపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ సీఐ చంద్రశేఖర్, ఈగల్ విభాగం ఎస్సై ఎం.వీరాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని లక్ష్యాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏవీ రావు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదు'

వెంకటేశ్వర్లు, హరిబాబు, నాగేశ్వరరావు తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టానికి మహాత్మాగాంధీ పేరు మార్చి పార్లమెంట్‌లో పెట్టిన 2025-ఉపాధి హామీ బిల్లును ఉపసంహరించుకోవాల్సిందిగా కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఎంబీ విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తూ ఆర్థిక స్వావలంబనకు దోహదపడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దుచేసి ఆస్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్(గ్రామీణ్) బిల్లు 2025ను ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పేరు మార్చడమంటే చట్టం స్ఫూర్తిని దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005ను యథాప్రకారం అమలు చేసి కేంద్ర బడ్జెట్‌లో రూ.2.5 లక్షల కోట్లు కేటాయించాలని, కుటుంబానికి 200 రోజుల పని చూపించాలని, రోజు వేతనం రూ.600 ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం విధానాన్ని వ్యతిరేకిస్తూ చట్టాన్ని యథావిధిగా అమలు చేయడంతో పాటు మరింత బలోపేతం చేయాలని ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టాల్సిందిగా పిలుపునిచ్చారు. ఆయా సంఘాలకు చెందిన వి.వెంకటేశ్వర్లు, ఏవీ నాగేశ్వరరావు, ఎం.సూర్యనారాయణ, ఎం.హరిబాబు, వై.కేశవరావు, దయా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

21న హిందూ ఆత్మీయ సమ్మేళనం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : నగరంలోని వెటర్నరీ కాలనీ రోడ్డు నంబరు 4 లోని మలినేని నాగేశ్వరరావు గ్రంథాలయం హాలులో ఈ నెల 21న ఉదయం 8.30 నిమిషాలకు హిందూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వెటర్నరీ కాలనీ బస్తీ ప్రతినిధి తరుణ్ కాకాని తెలిపారు. ముఖ్య అతిథిగా తాడేపల్లిలోని శివ కేశవ పీఠం సంస్థాపక అధ్యక్షుడు మాతా శివానంద సరస్వతి తదితర ప్రముఖులు హాజరవుతారని చెప్పారు.

మీసేవ ఉద్యోగుల ధర్నా

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, సీఐటీయూ నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఏపీ మీసేవ ఒప్పంద ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. వైకాపా హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన 605 మందికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. వారికి సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. న్యాయం చేయాలని కోరుతూ ఉద్యోగులు తిరుపతి నుంచి అమరావతి వరకు సైకిల్ యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని చెప్పారు. సంఘం నాయకులు రవికిరణ్, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, సునీత తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ అరెస్టులపై అప్రమత్తత అవసరం

గాంధీనగర్, న్యూస్‌టుడే: చట్టంలో డిజిటల్ అరెస్టులు లేనేలేవని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డీసీపీ కృష్ణప్రసన్న అన్నారు. బుధవారం సూర్యారావుపేటలో విద్యుత్తు కార్యాలయంలో విద్యుత్తు ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సురక్ష అనే పేరుతో నగరంలో సుమారు 10 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సైబర్ నేరాలపై పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా నేరగాళ్లు కొత్త ఎత్తులు వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సీబీఐ, ఈడీ పేరుతో వీడియో కాల్స్‌లో అరెస్టులు పేరుతో ఎవరైనా భయపెడితే వెంటనే పోలీసులకు ఆశ్రయించాలని సూచించారు. మోసాలబారిన పడితే 24 గంటల్లోపు సమీప పోలీస్ స్టేషన్ లేదా 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని కోరారు. సీఐ శివాజీ, ఎస్ఐలు, విద్యుత్తు ఉద్యోగులు పాల్గొన్నారు.

గణితం అంటే భయం వద్దు

బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: గణితం అంటే భయం వద్దని ఇష్టపడి చదివితే ఏదైనా సాధ్యమని శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ అన్నారు. బుధవారం గాంధీనగర్‌లోని శారదా డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు. నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు గణితంపై పోటీలు నిర్వహించగా 210 మంది విద్యార్థులు పాల్గొన్నారని రామనారాయణ తెలిపారు. అన్ని సబ్జెక్టులు కన్నా గణితం చాలా సులభం అన్నారు. విద్యార్థులు ముందు భయాన్ని వీడి సబ్జెక్టుపై మక్కువ పెంచుకోవాలని కోరారు. శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కేవలం తమ విద్యా సంస్థల విద్యార్థులకే కాకుండా ఇతర పాఠశాల, కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న విద్యావేత్త, గౌతం స్కూల్ అధినేత ఎస్.సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడానికి వివిధ పోటీలు నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. శారదా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.శ్రీధర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.నాగేశ్వరశర్మ, కళాశాల కో-ఆర్డినేటర్ వైవీ కె.సత్యానందు పలువురు పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దంత సంరక్షణపై అవగాహన

గాంధీనగర్, న్యూస్‌టుడే: అఖిల భారత పించనర్ల దినోత్సవం బుధవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. శ్రీనిధి దంత ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ సీహెచ్‌ఆర్ సునీల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. దంతాల విషయంలో వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. డాక్టర్ కోనేరు పద్మ రిలీవ్ మెడికల్ రీహాబ్ సెంటర్ గురించి వివరించారు. విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సిటిజన్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు వివరించారు. సైబర్ క్రైమ్ సీఐ దుర్గాప్రసాద్, కె.వెంకటప్పయ్య, టీవీ కృష్ణారావు, సీహెచ్‌హెచ్ సుబ్బారావు, కె.హనుమంతరావు, వి.సీతారామారావు, ఎం.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

'సీఎం చంద్రబాబుపై జగన్ తప్పుడు ప్రచారం తగదు'

గాంధీనగర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రితో పాటు కూటమి నాయకులపై జగన్ తప్పుడు ప్రచారం మానుకోవాలని తెలుగు యువత కార్యదర్శి పైలా సతీష్ కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాట్ల బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. జగన్ చౌకబారు విమర్శలు మానుకోకపోతే రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు.

ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే: విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో బుధవారం ముత్యాలంపాడులోని శిర్డీ సాయిబాబా ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున ఈ కార్యక్రమాన్ని విష్ణు సహస్రనామ పారాయణంతో ప్రారంభించారు. కమిటీ గౌరవాధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి దంపతులు భక్తులతో కలిసి పూజలో పాల్గొన్నారు. వి.పట్టాభిరామశాస్త్రి, శర్వాణి మూర్తి, ఎం.సత్యశ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మాచవరం, న్యూస్‌టుడే: మాచవరంలోని దాసాంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం నుంచి ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయని ఈవో పి.లోకేశ్వరి తెలిపారు. వచ్చే నెల 15వ తేదీ వరకు రోజూ ఉదయం 5.30 గంటలకు తిరుప్పావై సేవాకాలం మంగళాశాసనం జరుగుతుందన్నారు.

కరాటేలో సత్తా

విద్యార్థిని అభినందిస్తున్న శ్రీను

గాంధీనగర్, న్యూస్‌టుడే: కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన శారదా రామకృష్ణ విద్యాలయం పాఠశాలకు చెందిన విద్యార్థి రంగన్నాథంను బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సత్కరించారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ రక్షణ నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందన్నారు. కోచ్ రంగాచార్యులను, ప్రధానోపాధ్యాయుడు సాయిరామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

మంత్రి ఫరూక్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఏపీలోనూ వారికి రక్షణ చట్టాన్ని అమలు చేయాలని పలువురు సీనియర్ న్యాయవాదులు, బీసీబే సభ్యులు విజ్ఞప్తి చేశారు. బుధవారం న్యాయ శాఖా మంత్రి ఫరూక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని న్యాయస్థానాల్లో సివిల్ కోర్టు పరిధి రూ.20 లక్షల నుంచి రూ.10 లక్షలకు తగ్గించడం వల్ల కోర్టులపై పనిభారం తగ్గి సత్వర న్యాయం జరుగుతుందని చెప్పారు. జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్, న్యాయమిత్ర రుసుమును వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. మాజీ అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా, కేవీ రంగరావు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

సూపర్ మార్కెట్ ఏర్పాటుకు వినతి

గేటెడ్ కమ్యూనిటీ నివాసితులతో సురేష్, ఇతర డైరెక్టర్లు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రామవరప్పాడులోని గేటెడ్ కమ్యూనిటీలో విజయకృష్ణా సూపర్‌బజార్ ఏర్పాటు చేయాలని ఎస్‌ఎల్‌వీ గ్రీన్ మిడోస్ నివాసితులు ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్‌ఎస్‌లో విజ్ఞప్తి చేశారు. బుధవారం విజయకృష్ణా సూపర్‌బజార్ ఛైర్మన్ వెలగా సురేష్ నేతృత్వంలో కమిటీ సభ్యులు సందర్శించి నివాసితులతో మాట్లాడారు. తమ గేటెడ్ కమ్యూనిటీలో సుమారు 800 మంది నివసిస్తున్నారని ప్రభుత్వ సూపర్‌మార్కెట్ ద్వారా నాణ్యమైన వస్తువులు అందించాలని నివాసితులు విజ్ఞప్తి చేశారు. నివేదిక రూపొందించి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని ఛైర్మన్ సురేష్ హామీ ఇచ్చారు. డీఎల్‌సీవో కిరణ్, డైరెక్టర్లు బెరవ సూర్య, పడమటి రామకృష్ణ, ఖాసీం, డి.ఆంజనేయులు, వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

తిరుపతమ్మ రంగులోత్సవానికి పటిష్ఠ బందోబస్తు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయ రంగులోత్సవానికి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తా

అర్చకుడితో మాట్లాడుతున్న డీసీపీ లక్ష్మీనారాయణ, పక్కన సీఐ వెంకటేశ్వర్లు

మని డీసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు. అమ్మవారి ఆలయాన్ని ఆయన బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జనవరి 5న జరగనున్న రంగులోత్సవం గురించి ఆలయ ప్రధాన అర్చకుడు మద్దూరి యన గోపీబాబు, ఏఈవో జంగం శ్రీనివాసరావు, ఏఈ రాజులను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలు విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

దశ మారాలంటే.. నిర్దిష్ట దిశ అవసరం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మారుతున్న ప్రపంచంలో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా లక్ష్యాలను మార్చుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాల దేవరాయ ఆడిటోరియంలో బుధవారం 'ఈనాడు- కేఎల్‌ డీమ్డ్‌ విశ్వ విద్యాలయం' సంయుక్తంగా 'దశ- దిశ' పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటర్ చదివేటప్పుడే జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు సరైన నిర్ణయం తీసుకోవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగినట్లుగా నైపుణ్యాలు పెంచుకుని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటూ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు యూనివర్సిటీ కిట్లు, బహుమతులు అందజేశారు. అక్కడికక్కడే ఎంపికైన జి. షణ్ముఖ్, గోపీచంద్‌తో పాటుగా సదస్సులో మాట్లాడిన సుమన్య, గోపాల్‌కు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కార్యక్రమంలో 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్ కిశోర్ కుమార్, శారద విద్యాసంస్థల డైరెక్టర్ జీవీఆర్, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రవేశాల డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు బొబ్బిలి సత్యనారాయణ మూర్తి, షణ్ముఖ కుమార్ పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న విద్యార్థినులు

నైపుణ్యం, ఉద్యోగ కల్పనే లక్ష్యం

యువతలో నైపుణ్యాలు మెరుగుపరచడం, పరిశోధనలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం. ఇందుకు కేఎల్ విశ్వ విద్యాలయం ప్రాంగణంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. అంతర్జాతీయ పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ విద్యాలక్ష్మి పోర్టల్‌లో నమోదు చేసుకుంటే రూ.35 లక్షల వరకు రుణాలు లభిస్తున్నాయి. ఆహ్లాదకర వాతావరణం కేఎల్ విశ్వ విద్యాలయానికి గొప్ప వరం. కొత్తగా వచ్చిన వాయిస్ జేస్ కరికులమ్ విద్యార్థి అభివృద్ధి మేరకు ఉంటుంది. ఇంటర్ తర్వాత ఎంపిక చేసే కోర్సుపై పూర్తిస్థాయి అవగాహన లేక చాలామంది నష్టపోతున్నారు. ఇంజినీరింగ్ విద్య అభ్యసిస్తూనే డ్యూయల్ డిగ్రీ కోర్సులపై పట్టు సాధించవచ్చు. ప్రస్తుత విద్యార్థులు కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే కోర్సులపై దృష్టి పెట్టాలి. ఇంజినీరింగ్ చదువుతూనే విదేశీ కోర్సు పూర్తి చేసే అవకాశాన్ని కేఎల్ విశ్వ విద్యాలయం కల్పిస్తుంది. **-డాక్టర్ జె.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం**

ఉన్నత లక్ష్యాలే కీలకం

ప్రస్తుత ప్రపంచంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాల్సిన సమయమిది. కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే పోటీ ప్రపంచంలో రాణించగలం. ప్రపంచాన్ని శాసిస్తున్న సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థుల ఆలోచనా విధానం మారాలి. భవిష్యత్తు ఏఐ సాంకేతికతదే. ఇంజినీరింగ్‌లో ఇలాంటి కోర్సుల ఎంపికపై విద్యార్థులు దృష్టి పెట్టాలి. ఇతర కోర్ కోర్సులు చదువుతూనే కంప్యూటర్ రంగానికి సంబంధించిన సబ్జెక్టులు నేర్చుకోవచ్చు. **-డాక్టర్ కేవీ షణ్ముఖ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం**

కంపెనీల అవసరాలకు దీటుగా..

నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్య ముందుగా పూర్తి చేస్తే నైపుణ్యాల అభివృద్ధికి సమయం ఉంటుంది. ఇంటర్‌లో ఎటువంటి ఇంజినీరింగ్ కోర్సులు చేయాలో అవగాహన కల్పిస్తున్నాం. ఉద్యోగంతో పాటు ప్యాకేజీ కీలకం. ప్రస్తుత కంపెనీల అవసరాలకు దీటుగా నైపుణ్యాలు పెంచుకుంటే మంచి కంపెనీల్లో ఉద్యోగాలు వస్తాయి. దాదాపు 600 కంపెనీలు ప్లేస్‌మెంట్స్‌కు వస్తుంటాయి. ఈ ఏడాది జనవరి 4న విశ్వ విద్యాలయం నిర్వహించే పరీక్షలో ప్రతిభ సాధించిన వారికి రాయితీలు కల్పిస్తాం. **- బొబ్బిలి సత్యనారాయణ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం**

విశ్వ విద్యాలయాల్లో కోర్సులకు భవిష్యత్తు

భవిష్యత్తు నిర్దేశించేది ఇంజినీరింగ్ విద్య. ఇంటర్‌లో మంచి మార్కులు సాధిస్తే కలలను సాకారం చేసుకోవచ్చు. ఇంటర్ విద్యను షార్ట్ టర్మ్ కోచింగ్‌లా కాకుండా, ఇంజినీరింగ్ లాంగ్ టర్మ్‌గా భావించాలి. ఈ దిశగా నాణ్యత కలిగిన విశ్వ విద్యాలయాలను ఎంచుకోవాలి. మౌలిక వసతులు, బోధన, ప్లేస్‌మెంట్స్, పరిశోధనలు దృష్టిలో ఉంచుకుని కళాశాల ఎంపిక చేసుకోవాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా ఏఐ, రోబోటిక్స్, మిషన్ లెర్నింగ్, క్వాంటమ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్.. రంగాలను ఎంచుకోవాలి. అంతరిక్ష పరిశోధనకు పెద్ద పీట వేస్తున్న విశ్వ విద్యాలయాల్లో కోర్సులకు భవిష్యత్తు ఉంటుంది. **-వై.శారదాదేవి, ఛైర్మన్, శారద విద్యాసంస్థలు**

కలల సాకారానికి ప్రాధాన్యం



తల్లిదండ్రుల ఆకాంక్షలు, కలలను సాకారం చేసేలా విద్యార్థుల నిర్ణయాలు తీసుకోవాలి. ప్రస్తుతం ఆరు నెలలు ఇంటర్ విద్యలో ఎంతో కీలకం. పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తే రాయితీలతో కూడిన ఇంజినీరింగ్ విద్య సాకారం అవుతుంది. విద్యార్థులు మంచి నడవడిక, నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య అందుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాకారం అవుతుంది. **-జీవీఆర్, డైరెక్టర్, శారద విద్యాసంస్థలు**

21న శ్రీమతి అమరావతి సీజన్- 10 పోటీలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : శ్రీమతి అమరావతి సీజన్- 10 ఆడిషన్స్ ఈనెల 21న నోవోటెల్‌లో నిర్వహిస్తున్నట్లు సీఈవో ప్రదీప్ చౌదరి తెలిపారు. అమరావతి

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ కల్యాణి, శ్రీలక్ష్మి తదితరులు

అభివృద్ధితో పోటీ పడుతూ. తేజస్ ఎలైట్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీమతి అమరావతి గోడపత్రికలను మహానాడు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం డాక్టర్ కల్యాణి, ఇన్‌ఫ్రా అధినేత్రి శ్రీలక్ష్మి, ఫోనిక్స్ గ్రీన్ వ్యాలీ అధినేత నాగభాస్కర్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఈవో ప్రదీప్ మాట్లాడుతూ గత 9 సీజన్లు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 10వ సీజన్‌లోకి అడుగు పెట్టడం ఆనందదాయకంగా ఉందన్నారు. భారత దేశ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో చీరకు ఉన్న సంప్రదాయాన్ని వెలికి తీసేందుకు శ్రీమతి అమరావతి వేదికగా మారనుందన్నారు. ఈ పోటీల్లో విజేతలు దేశ, విదేశాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచారని చెప్పారు. ఆసక్తి ఉన్న 35 ఏళ్ల లోపు మహిళలు 96408-93406 నంబరులో సంప్రదించాలని కోరారు.

దుర్గగుడికి రూ.10.13 లక్షల కంప్యూటర్లు.. ప్రింటర్లు బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గమ్మ భక్తుల ఆన్‌లైన్ సేవల కోసం నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం తూర్పు రొంపిచర్ల గ్రామానికి చెందిన దాత తూండ్ల లక్ష్మీనరసయ్య చౌదరి రూ.10.13 లక్షల విలువ చేసే కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్‌లను బుధవారం విరాళంగా అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వాటిని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ సమక్షంలో దాత కుటుంబ సభ్యులు అప్పగించారు. ఈసందర్భంగా ఛైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు దేవాలయాల్లో భక్తులకు పారదర్శకంగా సేవలు అందించడానికి ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారన్నారు. దాతలు కూడా స్పందిస్తూ లక్ష్మీనరసయ్య చౌదరి దేవస్థానానికి కంప్యూటర్లు విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. దుర్గగుడిలో మెరుగైన సేవలు అందించేందుకు సహకరిస్తున్న దాతలకు ఈవో శీనానాయక్ కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం ఉద్యోగులు దసరా, భవానీ దీక్షల విరమణలో భక్తులకు అందించిన సేవలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చినసుబ్బయ్య, పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్‌బాబు, సరోజనిదేవి, పద్మావతి ఠాకూర్, సరిత తదితరులు పాల్గొన్నారు.



ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్‌లకు వస్తువులు అప్పగిస్తున్న దాత లక్ష్మీనరసయ్య చౌదరి కుటుంబ సభ్యులు

జాతీయ పాఠశాలల క్రీడా పోటీలకు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : పటమటలోని కేబీసీ జడ్పీహెచ్ పాఠశాలకు చెందిన 13 మంది క్రీడాకారులు జాతీయ స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ తెలిపారు. అండర్- 14, 17 హ్యాండ్‌బాల్ (బాలికలు), అండర్- 17 నెట్‌బాల్ (బాల, బాలికలు), అండర్- 19 నెట్‌బాల్ (బాలురు) 69వ జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికవడం అభినందనీయమని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు కొనియాడారు. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులందరూ సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎస్పీడీ) బి.శ్రీనివాసరావును డీఈవో ఎల్.చంద్రకళ ఆధ్వర్యంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీడీ క్రీడాకారులను అభినందిస్తూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి చూపాలని, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఎస్ఏ పీఈ, జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు పాల్గొన్నారు. అండర్- 17 హ్యాండ్‌బాల్ బాలికల విభాగంలో పి.సఫియా, ఎన్.లేపాటఇ, సీహెచ్ శ్రావణి, జి.లక్ష్మి, అండర్- 14 హ్యాండ్‌బాల్ బాల, బాలికల విభాగాల్లో వి.అఖిల, వి.నిహారిక, జి.జాహ్నవి, పి.యశ్వంత్, అండర్- 17 నెట్‌బాల్ బాల, బాలికల విభాగాల్లో ఎల్.జశ్వంత్, జి.రాము, ఇ.షర్మిల, షేక్ భూస్రా, అండర్- 19 నెట్‌బాల్ బాలుర విభాగంలో ఎస్.నాగశ్రీ చైతన్య రాజు జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారు.

క్రీడాకారులతో ఎస్పీడీ శ్రీనివాసరావు, డీఈవో చంద్రకళ, ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ, పీడీ దుర్గారావు

ఏసీబీ కోర్టులో పాస్‌పోర్టు అప్పగించిన సంజయ్

ఈనాడు - అమరావతి: ఐపీఎస్ అధికారి సంజయ్ తన పాస్‌పోర్టును విజయవాడ ఏసీబీ కోర్టులో బుధవారం అప్పగించారు. ఈ-మెయిల్, ఫోన్‌నెంబరు వివరాలను కూడా ఇచ్చారు. అగ్నిమాపక శాఖ, సీఐడీ డీజీగా ఉన్న సమయంలో నిధుల దుర్వినియోగం కేసులో బెయిల్‌పై విడుదలైన తర్వాత బుధవారం కోర్టుకు హాజరయ్యారు. బెయిల్ షరతుల మేరకు అప్పగించారు. ప్రతి శుక్రవారం దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాల్సి ఉందనీ, 19న తనకు హైదరాబాద్‌లో వైద్యుడి అపాయింట్‌మెంట్ ఉందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కారణంగా ముందురోజు హాజరవుతానన్నారు. దీనికి న్యాయాధికారి ఆమోదం తెలిపారు. తర్వాత శుక్రవారం క్రిస్మస్ మరుసటి రోజు వచ్చిందని.. ఆరోజు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. సంజయ్‌తోపాటు సహనిందితుడు కొండలరావు కూడా హాజరయ్యారు. తదుపరి విచారణ నిమిత్తం ఈనెల 26కి వాయిదా వేశారు.

సత్యవర్ధన్ కేసులో.. నలుగురు నిందితుల కస్టడీకి కోర్టు అనుమతి

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్ అపహరణ, దాడి కేసులో నలుగురు నిందితులకు కోర్టు కస్టడీకి అనుమతించింది. కొమ్మా కోట్లు, తేలప్రోలు రాము, వజ్రకుమార్, యర్రంశెట్టి రామాంజనేయులును 18, 19 తేదీల్లో రెండు రోజులపాటు కస్టడీకి ఇస్తూ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయాధికారి భాస్కరరావు ఉత్తర్వులు ఇచ్చారు. ★ తేలప్రోలు రాము, వజ్రకుమార్, రామాంజనేయులు బెయిల్ పిటిషన్లపై వాదనల కోసం 18కి వాయిదా పడింది. ★ పటమట స్టేషన్‌లోని సీసీ ఫుటేజీని కోర్టు ముందు ఉంచాలన్న వంశీ పిటిషన్‌పై తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు. ★ కొమ్మా కోట్లు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ప్రాసిక్యూషన్ కౌంటరు దాఖలు కోసం 18కి న్యాయాధికారి వాయిదా వేశారు.

నేటి నుంచి వర్సిటీ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో కృష్ణా విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు, వర్సిటీ జట్ల ఎంపికలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్, పోటీల కార్య నిర్వాహక కమిటీ ఛైర్మన్ ఫాదర్ ఎస్.మెల్కియోర్ తెలిపారు. అంతర్ కళాశాలల పోటీలో పాల్గొనే జట్లు 18న ఉదయం 9 గంటల్లోపు మూడు సెట్ల అర్హతా పత్రాలు, క్రీడాకారుల గుర్తింపు కార్డులతో పోటీల కార్య నిర్వాహక కార్యదర్శి ఎం.చౌడయ్యకు రిపోర్టు చేయాలన్నారు. జట్టు లేకుండా వ్యక్తిగతంగా వర్సిటీ జట్టు ఎంపిక పోటీలో పాల్గొనే క్రీడాకారులు 19న ఉదయం 9 గంటలకు అర్హతా పత్రాలతో హాజరు కావాలని కోరారు. వివరాలకు 87902 14841 నంబరులో సంప్రదించాలన్నారు.

ప్రయోగం ఫలవంతం!

ఆర్‌జీఎల్(రాగోలు) 7034 వరి రకం సాగుతో సత్ఫలితాలు

ఘంటసాల, న్యూస్‌టుడే

బీపీటీకి ప్రత్యామ్నాయంగా చిట్టిముత్యాలు, ఎన్‌ఎల్ఆర్(నెల్లూరు)34449 రకాలను సంకరణం(క్రాస్) చేసి రూపొందించిన ఆర్‌జీఎల్-7034 సన్న రకం వంగడాన్ని అన్ని కృషి విజ్ఞాన కేంద్రాలు, డాట్ సెంటర్లు, వ్యవసాయ శాఖల ద్వారా ఆసక్తి ఉన్న రైతులకు కిలో చొప్పున పంపిణీ చేశారు. ఘంటసాలకు చెందిన ఆదర్శ రైతు అయినపూడి విజయకుమార్‌కు అందజేయగా.. నారుపోసి 10 సెంట్లలో వరినాట్లు వేశారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను, వర్షాలకు పంట నేలవాలకుండా దృఢంగా ఉంది. ఆ పైరును ఘంటసాల కేవీకే సమన్వయకర్త డి.సుధారాణి, శాస్త్రవేత్త కె.రేవతి పరిశీలించారు. ఎకరానికి 35 బస్తాలకు పైగా దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇది బీపీటీ రకం కన్నా ఎక్కువ అని చెప్పారు. దోమపోటు, ఉల్లికోడు, ఎండు ఆకు తెగుళ్లను సైతం తట్టుకుంటుందని గుర్తించారు. కాండం దృఢంగా ఉండటంతో గాలులు, వర్షాలకు పంట పడిపోదన్నారు. ఈ పంట కాలపరిమితి 140 రోజులు. ఈ నూతన రకం రెండో సంవత్సరం చిరు సంచుల(మినీ కిట్) దశలో ఉంది. ఆదర్శ రైతు విజయకుమార్ గతంలో నల్ల బియ్యం(కాలాబట్టి), ఎర్ర బియ్యం(నవారా), పలు నూతన వంగడాలు, కొర్రలు సేంద్రియ పద్ధతిలో పండించారు. పంటకు పురుగులు సోకకుండా గట్లపై బంతి, అలసంద, పసుపు, కంది మొక్కలు పెంచుతున్నారు. ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు కిలో విత్తనం అందజేయగా.. నారుపోసి అభివృద్ధి చేశానని, వచ్చే ఖరీఫ్‌లో ఆర్‌జీఎల్-7034 రకాన్ని మరిన్ని ఎకరాల్లో సాగు చేస్తానని రైతు పేర్కొన్నారు.

వరి పంటను చూపుతున్న రైతు విజయకుమార్

కందిలో చీడపీడల నివారణ

కంచికచర్ల, న్యూస్‌టుడే : మెట్ట ప్రాంతాల్లో రైతులు అత్యధికంగా సాగుచేసే పంట కంది. పూత దశలో పంటను వివిధ రకాల చీడపీడలు ఆశిస్తాయి. ఈ కారణంగా దిగుబడులు తగ్గే అవకాశముంది. సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కంచికచర్ల మండల వ్యవసాయాధికారి కె.విజయ్‌కుమార్ సూచించారు.



శనగపచ్చ పురుగు: పంట మొగ్గ, పూత దశలో ఉన్నప్పుడు గుడ్లు పెడుతుంది. లార్వా మొగ్గ, పూతను తినడం ద్వారా దిగుబడులపై ప్రభావం పడుతుంది. నివారణకు 2.5 ఎంఎల్ క్లోరిఫైరిఫాస్ లేదా 2 ఎంఎల్ క్వినాల్‌ఫాస్ లేదా 1.5గ్రా ఎసిఫేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

మారుకా మచ్చల పురుగు: పూత, పిందెలను కలిపి గూడు కట్టి అందులో ఉంటూ, వాటిని తింటూ దిగుబడిపై ప్రభావం చూపిస్తుంది. నివారణకు పూత ప్రారంభ దశలో వేప నూనె లేదా వేప కషాయం పిచికారీ చేయాలి. లేదా 2.5 ఎంఎల్ క్లోరిఫైరిఫాస్‌ను లీటరు నీటిలో కలిపి వారానికోరోజు పిచికారీ చేయాలి.

కాయ ఈగ: కాయలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు వాటిని తింటూ పంటకు నష్టం కలిగిస్తాయి. నివారణకు 2 ఎంఎల్ డైమిథోయేట్ లేదా 2 ఎంఎల్ ప్రొఫినోపాస్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

రసం పీల్చే పురుగు: ముదురు బూడిద రంగులో ఉండి కాయల్లోని రసాన్ని పీల్చి నాశనం చేస్తుంది. ఈ కారణంగా దిగుబడులు భారీగా పడిపోతాయి. నివారణకు 2 ఎంఎల్ డైమిథోయేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

ప్రశ్న: క్యాలీఫ్లవర్ విత్తన మోతాదు, విత్తే దూరం, ఎరువుల యాజమాన్యం, దిగుబడి గురించి వివరించండి? -డి.శ్రీనివాస్, రైతు, కొడాలి

సమాధానం: క్యాలీఫ్లవర్ స్వల్ప కాలిక రకాలైతే హెక్టారుకు 600 నుంచి 700 గ్రాములు, దీర్ఘకాలిక రకాలైతే 350 నుంచి 400 గ్రాముల వరకు విత్తనాలు సరిపోతాయి. సన్నని ఇసుకలో కలిపి మడుల్లో నారు పోసి, 30-35 రోజుల తరువాత నాటాలి. విత్తే దూరం స్వల్ప కాలిక రకాలకు 45×45 సెం.మీ, దీర్ఘకాలిక రకాలకు 60×45 సెం.మీ. అంతర కృషిలో భాగంగా భూమిలో తేమను బట్టి వారానికోసారి నీరు కట్టాలి. నాట్లు వేసిన 15 రోజుల్లో మొక్కలు బాగా కుదురుకుంటాయి. అనంతరం కలుపు తీసి, మట్టిని ఎగతోయాలి. హెక్టారుకు దాదాపు 20 టన్నుల దిగుబడి పొందవచ్చు.

-వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కేవీకే, ఘంటసాల. -చల్లపల్లి, న్యూస్‌టుడే

పెరటి కోళ్లలో అంతర పరాన్న జీవులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: పెరటిలో పెంచే కోళ్లు ఆరు బయట తిరుగుతుంటాయి. గడ్డి, గింజలు తింటున్నప్పుడు వివిధ రకాలు అంతర పరాన్నజీవులు వాటిని ఎక్కువగా ఆశిస్తాయి. ఈ నేపథ్యంలో క్రమం తప్పకుండా నట్టల మందు తాగిస్తే మంచిదని ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు నవీన్, సుధారాణి సూచిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులంతా ఒకేసారి చేస్తే మంచి ఫలితం ఉంటుంది. క్రమం తప్పకుండా నట్టల నివారణ మందు తాగించడం ద్వారా కేవలం నట్టలనే కాకుండా అనేక రకాల వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చు. దీని కోసం పైపరజిన్ సిట్రేట్ అనే మందు చెంచాడు అర లీటరు నీటిలో కలిపి(10 కోళ్లకు సరిపోతుంది) కోళ్లకు ఇవ్వాలి. ఈ పద్ధతిని 15 నుంచి 20 రోజుల వయసు పిల్లల నుంచి క్రమం తప్పకుండా పాటించాలి.

బీర సాగులో మెలకువలు, సస్యరక్షణ చర్యలు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: బీర సాగు లాభదాయకమని, నీటి వసతిని ఉపయోగించుకుని కొద్దిపాటి భూమిలో సాగుచేసి అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానశాఖాధికారిణి మానస తెలిపారు.

నల్లరేగడి, సేంద్రియ ఎరువు సమృద్ధిగా ఉన్న నేలలు అనుకూలం. హెక్టారుకు 5 నుంచి 7 కిలోల విత్తనం అవసరం. మొక్కల మధ్య 1.5 నుంచి 3 మీటర్ల దూరం ఉండాలి. బారులు 60 నుంచి 120 సెం.మీ ఉండాలి. విత్తిన 20 రోజుల తర్వాత మొదటి కలుపు తీయాలి. అనంతరం 35 నుంచి 45 రోజులలోపు మరోసారి తీయాలి. నాటిన 60 రోజుల తర్వాత పంట చేతికొస్తుంది. ఎకరాకు 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

సస్యరక్షణ చర్యలు: చలికాలంలో బీర తోటలను బూజు, లీఫ్‌బ్లైట్స్ తెగుళ్లు ఆశిస్తాయి. వీటి నివారణకు అమిస్టార్ టాప్ మి.లీ. లీటరు నీటిలో లేదా శాఫ్ పొడి మందు 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్కలు తడిసేలా పిచికారీ చేయాలి. ఆకు పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. రసం పీల్చే పురుగు నివారణకు థయోమిథాక్సిన్ 0.3 మి.లీ లీటరు నీటిలో కలిపి 15 రోజులకోసారి పిచికారీ చేయాలి.

తెలుగు జాతి ముద్దుబిడ్డలు.. నాటి పూర్వ విద్యార్థులు

గుడివాడ, న్యూస్‌టుడే: తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డలను గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల దేశానికి అందించింది. ఈ కళాశాల నుంచి తీసుకున్న డిగ్రీ పట్టాలతో పేద కుటుంబాలకు చెందిన రైతు బిడ్డలు నేడు ఖండాంతరాల్లో రాణిస్తున్నారు. వివిధ రంగాలలో సేవలు అందించి పద్మ అవార్డులను సైతం సొంతం చేసుకున్నారు. కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా, మరికొందరు శాస్త్రవేత్తలుగా పలు రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నారు. వారిలో కొందరు మంగళవారం జరిగిన కళాశాల వజ్రోత్సవ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరై గత స్మృతులను నెమరు వేసుకున్నారు. వారి అభిప్రాయాలు ఇలా.



వజ్రోత్సవానికి హాజరైన 1970-75 నాటి పూర్వ విద్యార్థుల బృందం చిత్రం

తరలివచ్చిన పూర్వ విద్యార్థులు, అతిథులు

విజయ చిహ్నం చూపుతున్న పూర్వ విద్యార్థులు

అధ్యాపకుల మార్గదర్శకత్వంలోనే శాస్త్రవేత్తగా ఎదిగా



గుడివాడ కళాశాలలో 1959 నుంచి 1963 వరకూ చదివిన నాకు అధ్యాపకుల స్ఫూర్తితోనే శాస్త్రవేత్తగా ఎదిగాను. నేడు హెపటైటిస్ వ్యాక్సిన్ అభివృద్ధి చేయగలిగాను. రానున్న కాలంలో మరిన్ని వ్యాక్సిన్లను తయారు చేస్తున్నాం. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెన్నెస్సీ హెల్త్ సైన్సు సెంటర్‌లో ఎమిరిటస్ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నాను. నా ఈ ఉన్నతికి కారణం ఏఎన్నార్ కళాశాల. **- డాక్టర్ జి.వి.రామిరెడ్డి, హెపటైటిస్ వ్యాక్సిన్ రూపకర్త, శాస్త్రవేత్త**

అద్భుతమైన అధ్యాపకులు ఉన్నారు

గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో 1994 నుంచి 1999 వరకూ ఇంటర్, బీఎస్సీలను చదివాను. ఆనాడు నా అధ్యాపకులు నేర్పిన విద్య నన్ను ఈ స్థాయికి తీసుకుని వచ్చింది. ఐపీఎస్ పూర్తి చేసి కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలోని పోలీసు ట్రైనింగ్ సెంటర్ ఎస్పీగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నాను. కళాశాల నాకు నేర్పిన విద్యతో నేను ఈ స్థాయికి ఎదిగాను. అందుకే నాకు కళాశాల అంటే మక్కువ. దీని రుణం తీర్చు కోలేను. **-డి.కిషోర్ బాబు, ఐపీఎస్**

అమెరికా వెళ్లాలనుకున్నా...

గుడివాడ ఏఎన్నార్ కళాశాలలో బీఎస్సీ చదివి పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని అమెరికా వెళ్లి స్థిరపడాలని అనుకున్నాను. కానీ కొసరాజు వెంకటేశ్వరరావు సూచనతో నేను చదివిన ఏఎన్నార్ కళాశాలలోనే అధ్యాపకునిగా జీవితం ప్రారంభించి ప్రిన్సిపల్ స్థాయికి ఎదిగాను. ఎందరో విద్యార్థులకు ఉత్తమ జీవితాలను అందించాననే తృప్తి ఉంది. రాష్ట్రం చరిత్రలోనే కళాశాల అధ్యాపకులకు పలు క్రీడా టోర్నమెంట్లు ప్రారంభించాము. **- మాగంటి వీరభద్రరావు, విశ్రాంత ప్రిన్సిపల్**

కళాశాల విద్యార్థి సంఘ కార్యదర్శిగా సేవలు అందించా



గుడివాడ ఏఎన్నార్ కళాశాలలో 1966-69 వరకూ బీకాం డిగ్రీ పూర్తి చేశాను. ఆనాడు కళాశాల స్టూడెంట్ సెక్రటరీగా గెలిచాను. ఎన్సీసీలో జనరల్ కెప్టెన్‌గా పనిచేశాను. నేడు కాళ్లు పనిచేయక పోయినా హైదరాబాద్‌లో ఉన్న నేను బంధువుల సాయంతో ఇక్కడికి వచ్చాను. ఇది నాకు ఇంకొంత ఆయుష్షు ఇస్తుంది. నా స్నేహితులతో కలయిక ఎంతో ఆనందంగా ఉంది. **- బి.రాధాకృష్ణ, పూర్వ విద్యార్థి**

వైద్య కళాశాల ఏర్పాటు చేయాలి



విద్య, వైద్యం ప్రైవేటు పరం అయ్యాక.. వ్యాపారంగా మారి ఖరీదైపోయింది. ఎంతో ప్రాముఖ్యం కలిగిన గుడివాడలో వైద్య కళాశాల ఏర్పాటు చేసి పేదల బాధలు తీర్చాలి. కృష్ణా జిల్లాలో గుడివాడ ఎంతో ప్రాముఖ్యమైంది. ఇక్కడే ఎన్టీఆర్, ఏఎన్నార్ లాంటి మహనీయులు పుట్టారు. ఈ ప్రాంతానికి గాంధీజీ మూడుసార్లు వచ్చారు. ఆయన స్ఫూర్తితో చాలా మంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. గాంధీ తిరిగినన్ని గ్రామాలు ఏ రాజకీయ నాయకుడు తిరగలేదు. ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకోవాలి. కళాశాల వేడుకలో ఇలా మిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉంది. **- యలమంచిలి శివాజీ, రాజ్యసభ మాజీ సభ్యుడు**

మూలకణాల దానానికి ముందుకు రావాలి

ఎందరో దాతల సహకారంతో ఏర్పడిన ఈ కళాశాలలో ఎందరో మహనీయులుగా ఎదిగారు. నేనూ ఈ స్థాయికి రావడానికి ఇక్కడ నేర్చుకున్న విద్యాబుద్ధులే కారణం. అనారోగ్యంతో బాధపడే వారికి కళాశాల విద్యార్థులు మూలకణాల దానానికి ముందుకు రావాలి. పేర్లు రిజిస్టర్ చేసుకొని కళాశాలకు మంచి గుర్తింపు తేవాలి. **- వెనిగండ్ల రాము, గుడివాడ ఎమ్మెల్యే**

తరతరాలు గుర్తుండే వ్యక్తి ఏఎన్ఆర్

కళాశాల కోసం విరాళం ఇచ్చి ఎందరో మహనీయులను ఏఎన్ఆర్ తీర్చిదిద్దారు. ఆయన వారసులు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించి ఏఎన్ఆర్‌ను తరతరాలకు గుర్తుండిపోయేలా కృషి చేస్తున్నారు. **- వర్ల కుమార్ రాజా, పామర్రు ఎమ్మెల్యే**

కళాశాల అంటే... నాన్నే గుర్తుకు వస్తారు

ఏఎన్ఆర్ కళాశాల అనగానే మానాన్న గుర్తుకు వస్తారు. ఇక్కడ మరిన్ని కోర్సులతో దేశవ్యాప్తంగా పేరు పొందాలి. **- అక్కినేని నాగసుశీల**

(c) eenadu

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా చొరవ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అనకాపల్లిలో బుధవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువత తరలివచ్చారు. ఆదినారాయణ మహిళా కళాశాలలో నిర్వహించిన ఈ మేళాను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేళాకు 56 కంపెనీల ప్రతినిధులు విచ్చేసి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పదో తరగతి నుంచి ఇంజినీరింగ్, పీజీ చదివిన విద్యార్థులు.. 2310 మంది హాజరుకాగా వీరిలో 1,132 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు. డీఎస్‌డీఓ ఎన్.గోవిందరావు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర., కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆగని గంగ... తీరని బెంగ!



శారదా నదిపై గ్రోయిన్ల ద్వారానే పరిసర గ్రామాల్లోని పొలాలకు సాగునీరందుతుంది. దశాబ్దాల క్రితం నిర్మించిన ఇవి దెబ్బతిన్నాయి. వెంకుపాలెం వద్ద గ్రోయిన్ శిథిల స్థితికి చేరుకుంది. దీంతో ఎగువ నుంచి వస్తున్న నీరు వచ్చింది వచ్చినట్టు దిగువకెళ్లిపోతోంది. గ్రోయిన్ బాగుచేస్తే నీరు నిలిచి ఈ సాగునీటి అవసరాలు తీరతాయని రైతులు చెబుతున్నారు.

- అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

నిగ్గుతేల్చమంటే నీరుగార్చారు!

ఆక్రమణలున్నా లేనట్టే నివేదిక

ఈనాడు డిజిటల్, అనకాపల్లి - న్యూస్‌టుడే, మాకవరపాలెం

మాకవరపాలెం మండలంలో వందల ఎకరాలకు నీరు అందించే పాపయ్యపాలెం జలాశయం అక్రమార్కుల కన్నుపడి బక్కచిక్కిపోతోంది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం కనీసం పట్టించుకోకపోవడంతో కబ్జాపర్వం కొనసాగుతోంది. జలాశయం భూములు చదును చేసి.. సరుగుడు, అరటి తోటలు వేస్తున్నారు. అధికారులేమో ఆక్రమణలేనంటూ అక్రమార్కులను వెనకేసుకొస్తున్నారు.

పాపయ్యపాలెం రిజర్వాయర్ సుమారు 90 ఎకరాల్లో విస్తరించి ఉంది. దీని నుంచి పాపయ్యపాలెం, బుచ్చెయ్యపాలెం, ముసిడిపాలెం పరిసర ప్రాంతాల్లో సుమారు 500 ఎకరాలకు నీరందుతుంది. గత తెదేపా హయాంలో రిజర్వాయర్ స్థలాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించారు. దీంతోపాటు రూ. 70 లక్షలకు పైగా ఖర్చుచేసి.. పంటకాలువలు, మదుములు అభివృద్ధి చేశారు. తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వాయర్ భూముల్లో ఆక్రమణలు ప్రారంభమయ్యాయి. మూడేళ్ల క్రితం కొంతమంది 15 ఎకరాలకు పైగా చదునుచేసి ఆక్రమించుకుని సరుగుడు తోట వేసుకున్నారు. దీనిపై గతంలో ఎన్నిసార్లు స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. కొన్నాళ్ల క్రితం కొన్నాళ్ల క్రితం అన్ని పార్టీల నేతలూ కుమ్మక్కయి మరో 16 ఎకరాలను ఆక్రమించి యంత్రాలతో చదును చేశారు. అప్పట్లో దీనిపై స్థానికంగా దుమారం రేపింది. తెదేపాకు చెందిన పలువురు నేతలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు.

పాపయ్యపాలెం చెరువు భూమిలో పెంచుతున్న అరటితోట

పాపయ్యపాలెం జలాశయ భూముల ఆక్రమణపై పత్రికల్లో కథనాలు రావడంతో శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు స్పందించి జలాశయం మొత్తాన్ని సర్వే చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. దీంతో స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. కానీ.. ఒక్క సెంటు స్థలం కూడా కబ్జాకు గురవ్వలేదని తేల్చారు. అక్రమార్కులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కయి తూతూమంత్రంగా సర్వే చేశారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. జలాశయం పరిధిలో సాగుచేస్తున్న పంటలు కళ్లముందే కనిపిస్తున్నా.. ఆక్రమణలు లేవంటూ ప్రకటించడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక కమిటీ వేసి సమగ్రంగా జలాశయాన్ని సర్వే చేసి.. ఆక్రమణలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

త్వరలో హద్దుల్లో రాళ్లు పాతిస్తాం..: రిజర్వాయర్ ఆక్రమణలపై కొన్నాళ్ల క్రితం అందిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశాం. ఆర్ఐ, ఏఈ, మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్ఓలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసి.. సర్వే చేశాం. సెంటు స్థలం కూడా కబ్జాకు గురవ్వలేదు. త్వరలో హద్దుల్లో రాళ్లు పాతిస్తాం.

– వెంకటరమణ, తహసీల్దారు, మాకవరపాలెం

రెండు గుడిలో.. మూడు బడిలో..

రామాలయంలో 1,2,5 తరగతుల విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయిని

ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం శివారు కోనవానిపాలెం ప్రాథమిక పాఠశాల బాలలు మూడో తరగతిలోనే బడి భవనంలో అడుగుపెట్టగలరు. ఎందుకంటే ఇక్కడ ఒకటి, రెండు తరగతులు గుడిలో చదువుకోవాల్సిందే. ఈ పాఠశాలలో 27 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రస్తుతం ఒక్కటే గది ఉంది. దీంతో 1, 2, 5 తరగతులు రామాలయంలో.. 3, 4 తరగతులు పాఠశాలలో నిర్వహిస్తున్నారు. రెండేళ్ల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. మూడేళ్ల క్రితం వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకం ద్వారా సుమారు రూ.43 లక్షలతో రెండు గదుల భవన నిర్మాణం ప్రారంభించారు. స్లాబ్ స్థాయికి నిర్మించిన తరువాత బిల్లులు రాకపోవడంతో పనులు నిలిచిపోగా, ఆ తరువాత సాధారణ ఎన్నికల వల్ల భవన నిర్మాణం పూర్తిగా ఆగిపోయింది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం వండటానికి గది లేకపోవడంతో నిర్వాహకులు ఇంటి నుంచి తెస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి భవనం నిర్మించాలని కోరుతున్నట్లు ప్రధానోపాధ్యాయిని మయూరి తెలిపారు.

- ఎస్.రాయవరం, న్యూస్‌టుడే

అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనం

ఈరోజు సోలార్ విద్యుత్తు ఎంతంటే?

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సూర్యఘర్ ద్వారా రాయితీపై సౌర విద్యుత్తు పలకలు వేసుకుంటే విద్యుత్తు భారం తగ్గుతుందా? లేదా తిరిగి విద్యుత్తు సంస్థకే విక్రయించి దానికి డబ్బులు చెల్లిస్తారా.

- ఈపీడీసీఎల్ అధికారులు క్షేత్రస్థాయిలో వినియోగదారులకు కొంతకాలంగా చెబుతున్న మాటలు ఇవి.

సోలార్ పలకలు వేసుకున్నా సొంత విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.. ఎంతమేర బిల్లు తగ్గుతుంది.. మరమ్మతు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారో తెలియడం లేదు. గతంలో వేసుకుంటే పనికి రాకుండాపోయాయి. వేసుకున్నా పెద్దగా ఉపయోగం ఉండదు.

- ఇది వినియోగదారుల్లో నెలకొన్న సందేహాలు.

వీటికి సమాధానం చెప్పే పనిలో ఈపీడీసీఎల్ సంస్థ ముందడుగు వేసింది. ఇప్పటికే సోలార్ విద్యుత్తు వినియోగిస్తున్న ఇళ్ల వద్ద రోజుకి ఎంత మేర సౌరవిద్యుత్తు ఉత్పత్తి అవుతుందో? కొలిచే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిని ఉచితంగా వినియోగదారులకు అందిస్తున్నారు. వీటి వల్ల వినియోగదారుల్లో నమ్మకం పెరగడంతో పాటు సౌరవిద్యుత్తు వల్ల రోజుకి, నెలకి, ఏడాదికి ఎంతమేర విద్యుత్తు తద్వారా బిల్లు తగ్గుతుందో? తెలుసుకునే అవకాశం కలుగుతుందని ఏఈ భానుప్రకాశ్ తెలిపారు. జిల్లాలో ఒక్కో మండలంలో 500 నుంచి 600 ఇళ్లకు సోలార్ పలకలు వేయించుకున్నారు. వీరందరికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి అధికారులు చర్యలు చేపట్టారు. సబ్బవరం మండలంలో ఇప్పటికే 13 ఇళ్లలో వీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పరిశీలిస్తున్న విద్యుత్తుశాఖ ఏఈ భానుప్రకాశ్, సిబ్బంది

బేబీ బుల్లెట్టు.. పరీక్షపై గురిపెట్టు

కేజీబీవీ ఇంటర్ విద్యార్థినులకు పంపిణీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి, ఇంటర్‌లో సత్ఫలితాల సాధనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీనిపై విద్యాశాఖ, సమగ్రశిక్షా ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన ఉత్తీర్ణత నిమిత్తం విభిన్న కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఇంటర్ విద్యార్థినులకు మై బేబీ బుల్లెట్‌క్యూ (బీబీక్యూ) పేరిట ముద్రించిన పుస్తకాలతో ప్రత్యేక సాధన చేయిస్తున్నారు.

జిల్లాలో ఈ ఏడాది ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీ, గురుకులాల నుంచి సుమారు పది వేల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. వీటిలో 20 కస్తూర్బా పాఠశాలల నుంచి దాదాపు 1600 మంది ఉన్నారు. వీరికోసం సమగ్రశిక్షా జిల్లా అధికారులు బేబీ బుల్లెట్‌క్యూ పుస్తకాలను ఉచితంగా తయారు చేయించారు. మొదటి ఏడాది సిలబస్ మారడంతో దీనికి తగినట్లుగా రూపొందించిన పుస్తకాలను నెల రోజుల క్రితమే అన్ని విద్యాలయాలకు అందించారు. ఇందులో ప్రతి సబ్జెక్ట్‌కు ఓ పుస్తకం ఉంటుంది. వీటిని విద్యార్థినులతో రోజూ ప్రత్యేకంగా చదివిస్తున్నారు. పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన సమాచారాన్ని ఇందులో పొందుపరిచారు. వీటిని చదవడం ద్వారా విషయ పరిజ్ఞానాన్ని సులువుగా పెంచుకునేందుకు ఉపయోగపడుతోంది. ఇంటర్ మొదటి సంవత్సరం పుస్తకాల్లో అయిదు, రెండో ఏడాదిలో 10 నమూనా ప్రశ్నపత్రాలు ఇందులో ఉన్నాయి. వీటిని చదివించి, పరీక్ష రాయించే బాధ్యతను ఆయా పాఠ్యాంశాలు బోధించే ఉద్యోగులు పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థినుల ప్రగతిపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తున్నారు. జిల్లాలో నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల, నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, కశింకోట, అచ్యుతాపురం, మునగపాక, చోడవరం, చీడికాడ, రోలుగుంట, మాకవరపాలెం ఇలా అన్నిచోట్లా బీబీక్యూ పుస్తకాలతో వందరోజుల ప్రణాళికలో భాగంగా నిత్యం సాధన జరుగుతోంది.

కొత్త పుస్తకాలు చదువుతున్న విద్యార్థినులు

చాలా ఉపయోగం: ఈ ఏడాది మాకు బీబీక్యూ పుస్తకాలను అందించారు. పాఠ్యపుస్తకాల్లోని ముఖ్యమైన అంశాలను తీసుకుని ఇందులో పొందుపర్చారు. వీటిని చదవడం ద్వారా మాకు మరింత మేలు కలుగుతుంది. పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతకు ఇవి బాగా ఉపయోగపడతాయి. **- జి.అనుష్క, కె.దివ్య, నక్కపల్లి కేజీబీవీ**

సత్ఫలితాలు: బేబీ బుల్లెట్ క్యూ పుస్తకాల ద్వారా ప్రధానంగా చదువులో వెనుకబడిన విద్యార్థులకు మేలు జరుగుతుంది. పాఠ్య పుస్తకంలో మొత్తం విశ్లేషణ చదివి అర్థం చేసుకోవడం కష్టంగా ఉన్న వారికి బీబీక్యూ చదవడం ద్వారా తేలిగ్గా అర్థమవుతుంది. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వీటిని చదివించడంతోపాటు, నమూనా పత్రాలపై పరీక్ష పెడుతూ పిల్లల్లో సామర్థ్యాన్ని గుర్తిస్తున్నాం. తద్వారా ఈ ఏడాది పరీక్షల్లో సత్ఫలితాలు వస్తాయి.

- ఏఎస్‌డీ జెమీమా, జీసీడీఓ

స్వచ్ఛత ఆశయం.. చక్కని ప్రోత్సాహం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

పల్లెల్లో ఇటు స్వచ్ఛతకు అటు రైతులకు మేలు జరిగే కార్యక్రమాన్ని ఉపాధి హామీ పథకంలో చేపడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఐదు వేల గెత్తం గుంతలు (కంపోస్టు పిట్స్) తవ్వాలని తొలుత లక్ష్యంగా నిర్దేశించారు. నాలుగు రోజుల కిందట 45 వేల గుంతల తవ్వకాలు చేపట్టాలని లక్ష్యాన్ని పెంచారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించారు.

➤ మండలాల్లో ఏ పల్లెకు వెళ్లినా రోడ్ల పక్కన పశువుల ఎరువు కుప్పలు కనిపిస్తుంటాయి. పశువుల పేడ, గడ్డి ఇతర వ్యర్థాలను గుట్టలుగా వేస్తుంటారు. ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే సమయంలో సేంద్రియ ఎరువుగా పొలాలకు తరలిస్తారు. అప్పటివరకు ఇవన్నీ రోడ్ల పక్కనే ఉంటాయి. వర్షం పడితే వాటి నుంచి దుర్గంధం వెలువడుతుంటుంది. స్వచ్ఛత కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న నేపథ్యంలో ఇవి ఇబ్బందికరంగా మారాయి.

➤ రైతులే తమ సొంత జాగాల్లో మూడు మీటర్ల పొడవు, రెండు మీటర్ల వెడల్పు, మీటరు లోతున గొయ్యి తవ్వుకుని వాటిలో పశువుల ఎరువు, గడ్డి వేసేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఇందుకోసం ఐదు పని దినాలను కూలీలకు మస్తరుగా ఇస్తున్నారు. తమ జాగాలోనే గుంతలు తవ్వుకోవడానికి అవకాశం ఇవ్వడం, దూరంగా వేసుకుని ఇబ్బంది పడే బదులు తమ కళ్లాల వద్దే నిల్వ చేసుకునేందుకు వీలుండడంతో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారు. పశువులతోపాటు మేకలు, గొర్రెలు పెంచుకునే వారికీ గుంతలు తవ్వుకోవడానికి అవకాశం ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు. తద్వారా రోడ్ల పక్కన ఎరువుల కుప్పలు తగ్గుతాయని, పల్లెలు స్వచ్ఛంగా కనిపిస్తాయని అభిప్రాయపడుతున్నారు.

➤ తాజాగా పంట కుంటల లక్ష్యాన్నీ పెంచారు. తొలుత 7,500 లక్ష్యంగా నిర్దేశించగా.. ఇప్పుడు అదనంగా ఐదు వేల కుంటలు తవ్వాలని ఆదేశాలొచ్చాయి. మెట్ట భూముల్లో వీటిని ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పున తవ్వితే వర్షపు నీరు నిల్వ ఉండటంతోపాటు భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి. పొలం గట్లపై కాయగూరలు, ఆకుకూరలు, మునగ, అరటి చెట్లకు నీరందుతుంది.

12 మండలాల్లో కోతుల బెడద

సీఎం దృష్టికి తీసుకెళ్లిన కలెక్టర్ విజయ కృష్ణన్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి వలసవస్తున్న కోతులు.. సరిహద్దు గ్రామాల్లోని ఉద్యాన వ్యవసాయ పంటలను తీవ్రంగా నాశనం చేస్తున్నాయని కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అమరావతిలో నిర్వహించిన 5వ కలెక్టర్ల సమావేశంలో బుధవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లాలోని 12 మండలాల్లో కోతుల బెడద ఉంది. వేసిన పంటలను ఇవి నాశనం చేస్తుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కోతులను పట్టుకోవడం కోసం రాజమహేంద్రవరం నుంచి ఓ బృందాన్ని నియమించాం. కానీ.. వాటిని పట్టుకునేందుకు అల్లూరి జిల్లా అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం లేదని ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనిపై సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. రైతులకు జరుగుతున్న నష్టంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై పంట నష్టం జరగకుండా అటవీశాఖ ఉన్నతాధికారులు తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు. మరింత నష్టం జరగకుండా ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

సమావేశంలో విజయకృష్ణన్

తాళ్లపాలెం స్వచ్ఛాంధ్ర సభకు సీఎం

అనకాపల్లి, న్యూస్‌టుడే: కశింకోట మండలం తాళ్లపాలెంలో ఈనెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటిస్తారని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందని, దీనిలో భాగంగా సీఎం వస్తున్నారని తెలిపారు. 20వ తేదీ ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా నేరుగా తాళ్లపాలెం వస్తారన్నారు. వ్యర్థాల నిర్వహణ, చెత్త తొలగింపు, వర్గీకరణ వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారని.. ప్రజలతో సమావేశమవుతారని పేర్కొన్నారు. మధ్యాహ్నం నియోజకవర్గ పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహిస్తారని వివరించారు.

మార్కెట్ యార్డులో పర్యటిస్తున్న కేతన్‌గార్గ్, పీలా

ఏర్పాట్ల పరిశీలన అనకాపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు సంబంధించి అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఛైర్మన్ కోట్ని బాలాజీ బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. మధ్యాహ్నం పార్టీ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించే సమావేశానికి పట్టణంలోని ఎన్టీఆర్ బెల్లం మార్కెట్, దీని ఎదురుగా ఉన్న ఒక ప్రైవేటు కల్యాణమండపాన్ని చూశారు. అనంతరం పీలా గోవింద కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, పార్టీ నాయకులు మాదంశెట్టి నీలిబాబు, డాక్టరు నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, కొణతాల రత్నకుమారి పాల్గొన్నారు.

రూ.వంద చాలు!

★ వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్

★ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సహాయ కేంద్రాలు

ఈనాడు, విశాఖపట్నం: వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. వాటి విలువ రూ.పది లక్షల లోపుంటే రూ.వందకే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. రూ.పది లక్షలు దాటితే రూ.వెయ్యికే చేసుకోవచ్చు. గతంలో ఇందుకోసం రూ.వేల్లో ఖర్చు చేయాల్సి వచ్చేది. ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి విశాఖలో వేల మందికి లబ్ధికలగనుంది.

★ 'విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు ఎక్కడెక్కడున్నాయో పరిశీలించాం. వాటి రిజిస్ట్రేషన్‌తో హక్కులు దక్కుతాయని సచివాలయాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. అనకాపల్లి జిల్లాలో ఇప్పటికే కొన్ని చేశాం. సందేహాలుంటే ఆయా జిల్లాల్లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలను సంప్రదిస్తే సరిపోతుంది' అని రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌ఛార్జి డీఐజీ కె.మన్మథరావు పేర్కొన్నారు.

★ వ్యవసాయ భూములు కుటుంబ పెద్ద పేరుతో ఉన్నా వాటికి వీలునామా, బహుమతి, సెటిల్‌మెంట్ దస్తావేజు లేకపోవడంతో చట్టపరంగా వారసులు ఆస్తులు పంచుకోలేని దుస్థితి. అవసరాలకు బ్యాంకుల్లో రుణం తీసుకుందామన్నా అయ్యేది కాదు. చాలా చోట్ల కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు తలెత్తేవి. క్షేత్రస్థాయిలో తీవ్రంగా ఉన్న ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం వాటి రిజిస్ట్రేషన్‌కు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది.

★ గతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ ఆస్తిని అన్నదమ్ములు అసమానంగా పంచుకుంటే.. ఒక వాటాను మినహాయించి మిగిలిన మూడు వాటాలతో పాటు సమాన వాటా కన్నా అధికంగా ఉన్న విస్తీర్ణంపై మార్కెట్ విలువ ఆధారంగా 3 శాతం స్టాంపు డ్యూటీ చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు అన్నదమ్ములు ఏ నిష్పత్తిలో పంచుకున్నా రూ.పది లక్షల లోపైతే రూ.వంద, పది లక్షలు దాటితే రూ.వెయ్యి స్టాంపు డ్యూటీతో సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వారసత్వ భూములను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి డీఐజీ మన్మథరావు

ఈ సౌలభ్యాన్ని వినియోగించుకోవాలంటే తండ్రి మరణ ధ్రువీకరణ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి.

కొత్తగా బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు చర్యలు

సీలేరు, న్యూస్‌టుడే: భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సేవలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని సంస్థ డీఈ శ్రీనివాసరావు తెలిపారు. సీలేరుకు బుధవారం వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం, చింతపల్లి, గూడెం కొత్తవీధి, సీలేరు మధ్యలో ఓఎఫ్‌సీ వైరు తెగిపోయినా, ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఆగిపోయినా.. వెంటనే డొంకరాయి మీదుగా రాజమహేంద్రవరం ఓఎఫ్‌సీ కేబుల్ ఆటోమేటిక్‌గా అనుసంధానం అయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రస్తుతం సీలేరు పరిసర ప్రాంతాల్లో 16 బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కడలిలో చిక్కినా... ధర దక్కలేదు!

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ తూర్పు తీరంలో ట్యూనా చేపల దిగుబడి అధికంగా ఉంది. మత్స్యకారుల వేటలో 50 నుంచి 60 రకాల చేపలు లభ్యమైతే, వాటిల్లో ట్యూనాలు 50 శాతానికిపైగా ఉంటున్నాయి. సరైన మార్కెటింగ్ సదుపాయం లేక, విదేశాలకు ఎగుమతి కావడం లేదు. దేశీయ మార్కెట్‌లో విక్రయిస్తున్నా... గిట్టుబాటు ధర రావడం లేదని మత్స్యకారులు చెబుతున్నారు.

ఏడాది పాటు సర్వే..!

★ గత ఏడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది అక్టోబరు వరకు విశాఖ చేపలరేవు, పూడిమడక, కాకినాడ కేంద్రాలుగా లభ్యమైన సముద్ర ఉత్పత్తులపై భారత మత్స్య పరిశోధన సంస్థ (ఎఫ్ఎస్ఐ) శాస్త్రవేత్తలు సర్వే నిర్వహించారు. ★ ఎఫ్ఎస్ఐ విశాఖ జోన్ కార్యాలయం ఇన్‌ఛార్జి సి.ధనుంజయరావు ఆధ్వర్యంలో శాస్త్రవేత్త జీవీఏ.ప్రసాద్ కీలక పరిశోధనలు చేశారు.

నామాల సూరలు

ఇదీ పరిస్థితి..!: విశాఖ కేంద్రంగా 120 మర పడవల ద్వారా ట్యూనాల వేట సాగుతోంది. ట్యూనాలో పసుపురెక్కల సూరలు, నామాల సూరలు ఉంటాయి. రోజూ చేపలరేవుకు 100 టన్నుల ట్యూనాలు వస్తున్నాయి. ★ సముద్ర జలాల్లో 70 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించిన తర్వాత ట్యూనాలు లభ్యమవుతున్నాయి. ట్యూనాల తర్వాత కొమ్ముకోనాం చేపలు అధికంగా దొరుకుతున్నాయి. ★ ట్యూనా చేపలు కిలో ధర ప్రస్తుతం రూ.180 నుంచి రూ.200 వరకు పలుకుతోంది. అవి కేరళ, తమిళనాడు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి.

విదేశీ మార్కెటింగ్‌తోనే ప్రయోజనం: ట్యూనాలకు మార్కెటింగ్ సదుపాయంతో పాటు, శీతల గిడ్డంగులు, శుద్ధి చేసే యూనిట్లు అందుబాటులోకి తీసుకురావాలి. పోషకాలు ఎక్కువగా ఉండడంతో... అమెరికా, జపాన్, యూరప్, దక్షిణ ఆసియా దేశాల్లో ట్యూనాల వినియోగం అధికంగా ఉంది. అక్కడకు ఎగుమతి చేస్తే మంచి ధర లభిస్తుంది.

– ధనుంజయరావు, జి.వి.ఎ.ప్రసాద్ (ఎఫ్ఎస్ఐ శాస్త్రవేత్తలు)

నేడు 'నాలుగో గురువారం' పూజలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగో గురువారం ప్రత్యేక పూజలతో పాటు, దాదాపు 20 వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఆలయ ఈఓ కె.శోభారాణి, ఈఈ సీహెచ్‌వీ.రమణ, ఏఈఓ ఆనంద్‌కుమార్, వన్‌టౌన్ శాంతి భద్రతలు, ట్రాఫిక్ విభాగాల ఎస్సైలు వరప్రసాద్, షణ్ముఖరావు భక్తుల భద్రత ఏర్పాట్లపై చర్చించారు.

★ మెయిన్‌రోడ్డులోని జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేయనున్నారు. భక్తుల దర్శనాల క్యూలైన్లు అక్కడ నుంచే ప్రారంభమవుతాయి. దర్శనాలు ముగిసిన తర్వాత బురుజుపేట మీదుగా అన్నప్రసాద వితరణ కేంద్రానికి భక్తులు సులువుగా చేరుకునేలా చర్యలు చేపట్టారు. మొత్తం 600 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.

★ భక్తుల వాహనాలకు మున్సిపల్ స్టేడియం వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించారు. మెయిన్ రోడ్డులో ట్రాఫిక్‌ను సీబీఎం పాఠశాల మీదుగా మళ్లించనున్నారు.

(c) eenadu

రెండుపూటలా ముఖహాజరు తప్పనిసరి

సచివాలయ ఉద్యోగులు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సచివాలయాలను మరింత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు ప్రారంభించింది. ఉద్యోగుల పనితీరు మెరుగుపరిచేలా నూతన హాజరు విధానాన్ని ఈనెల 15 నుంచి అమల్లోకి తీసుకువచ్చింది. గత ప్రభుత్వంలో ఉండే మధ్యాహ్న హాజరు విధానాన్ని పూర్తిగా రద్దు చేసింది. నిర్దిష్ట సమయంలో ముఖ గుర్తింపు హాజరు తప్పనిసరిగా వేసేలా చర్యలు చేపట్టింది. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే హాజరు విధానాన్ని తీసుకువచ్చింది. గతంలో ఉద్యోగులు విధి నిర్వహణ పేరిట ఎక్కడ నుంచైనా హాజరు వేసుకునే వెసులుబాటు ఉండడంతో చాలామంది సచివాలయాలకు వచ్చేవారు కాదు. దీంతో ప్రభుత్వం దీనికి స్వస్తి పలుకుతూ నూతన విధానం అమల్లోకి తెచ్చింది. ఉదయం 9.30 నుంచి 10.30 గంటల మధ్య సాయంత్రం 5 గంటల తర్వాత రెండుపూటలా ముఖ గుర్తింపు హాజరు వేస్తేనే ఆ ఉద్యోగి ఆరోజు విధినిర్వహణలో ఉన్నట్లు లెక్కలోకి వస్తుంది. పారిశుద్ధ్య కార్యదర్శులు ఉదయం 5 నుంచి 7 గంటలలోపు హాజరు వేయాలి. ఉద్యోగుల విధి నిర్వహణ సమయం అందరికీ ఒకేలా నిర్ణయించింది. నూతన హాజరు విధానంతో ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు.

జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలు: 522 | ఉద్యోగుల సంఖ్య: 3600

పశువులకు వసతిగృహాలు

రూ.10లక్షలతో నియోజకవర్గానికి ఒకటి

పాయకరావుపేట, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం, పశుసంవర్ధక శాఖలపై దృష్టి సారించింది. వీటి అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పథకాలు అమలు చేస్తోంది. తాజాగా గ్రామాల్లో పాడి పరిశ్రమకు మరింత వెన్నుదన్ను ఇచ్చే దిశగా కొత్త పథకానికి నాంది పలికింది. దీనిలోభాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ తొలిదశలో ప్రయోగాత్మకంగా పశువులకు వసతిగృహం (యానిమల్ హాస్టల్) నిర్మించనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఒకటి అందుబాటులోకి తీసుకువస్తారు. దీని కోసం రూ.10 లక్షలు వ్యయం చేయనున్నారు.

స్థలం లేని రైతుల కోసం..: ఇప్పటివరకు మినీ గోకులం షెడ్లను రైతులకు మంజూరు చేస్తోంది. దీనిలో షెడ్లు నిర్మించుకుని పశువుల పోషణ చూసే విధంగా నిర్మిస్తున్నారు. అయితే స్థలం లేని పాడి రైతుల పశువులను కొత్తగా నిర్మించనున్న వసతిగృహాల్లో ఉంచి వాటి సంరక్షణ చూసుకునే విధంగా పథకాన్ని సిద్ధం చేశారు. దీనిలో భాగంగా పాయకరావుపేట, ఎలమంచిలి, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం, అనకాపల్లి, మాడుగుల నియోజకవర్గాల్లో నిర్మిస్తారు. ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్ణయించారు.

ఒక్కో దానిలో 24

వసతిగృహం నిర్మాణానికి అరెకరం నుంచి ఐదు ఎకరాల వరకు స్థలం అవసరం. ప్రభుత్వ భూములను గుర్తించి పశుసంవర్ధక శాఖకు అప్పగిస్తారు. ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం పూర్తి చేస్తారు. ప్రభుత్వ భూమి లేకపోతే ప్రైవేటు స్థలాన్ని ఐదేళ్లపాటు లీజుకు తీసుకుంటారు. ఒక్కో వసతిగృహంలో 20 నుంచి 24 పశువులుండే విధంగా షెడ్డు నిర్మిస్తారు. వాటర్‌ట్యాంకు, స్టోరేజ్ గది కడతారు. మిగతా భూమిలో పశుగ్రాసం పెంచుతారు. పశుగ్రాసం, గడ్డికోసే యంత్రాలు ప్రభుత్వమే సమకూరుస్తుంది.

జిల్లాలో పశుసంపద	
ఆవులు:	1.48 లక్షలు
గేదెలు:	1.02 లక్షలు

నిర్వహణ ఇలా...

పశువుల వసతిగృహ నిర్వహణ బాధ్యతలను డ్వాక్రా, రైతు సంఘాలు, సొసైటీలు, ఎఫ్‌పీఓలకు అప్పగించనున్నారు. ఆసక్తి ఉన్న పాడి రైతులు తమ పశువులను వారికి ఇస్తే దాణా, పశుగ్రాసం నిర్వాహకులే సమకూరుస్తారు. ఉదయం, సాయంత్రం యజమానులు వెళితే వారి ముందే పాలు పితికి వారికి అందజేస్తారు. వ్యర్థాలతో సేంద్రియ ఎరువు, గోబర్ గ్యాస్ తయారు చేస్తారు. వాటిపై వచ్చిన ఆదాయాన్ని లెక్కిస్తారు. నిర్వహణకు అయ్యే అదనపు ఖర్చును పశువుల యజమానులే భరించాలి.

శాస్త్రీయ విధానాలతో పెంపకం

వసతిగృహాల్లో పశువులను శాస్త్రీయ విధానాలతో పెంచుతారు. అధిక పాలదిగుబడి ఇచ్చే విధంగా తీర్చిదిద్దుతారు. పశువుల సంరక్షణకు ఈ పథకం ఎంతో దోహదం చేస్తుంది. దీనికి సంబంధించి ఉత్తర్వులు వచ్చాయి. – బి.రామ్మోహనరావు, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి

సత్తాచాటిన తాళ్లపాలెం విద్యార్థులు

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో ప్రతిభ

కశింకోట, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో తాళ్లపాలెం గాయత్రి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇటీవల అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు పాఠశాల నుంచి 40మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 3వ తరగతి విద్యార్థి ఓ.చైతన్య జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. 1వ తరగతి విద్యార్థి డి.పార్థు తృతీయ బహుమతి సాధించాడు. కరస్పాండెంట్ బి.రామ్‌కుమార్, హెచ్‌ఎం నగేష్ విద్యార్థులను అభినందించారు.

అంతర్రాష్ట్ర ఖోఖో పోటీలకు జిల్లా విద్యార్థుల ఎంపిక

కశింకోట, న్యూస్‌టుడే: అంతర్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు స్థానిక సెయింట్ జాన్స్ ఆంగ్లమాధ్యమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రూపానంది తెలిపారు. తుమ్మపాలలో బుధవారం జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు కె.శామ్యూల్ దయానంద్, టి.జయశ్రీ బాలుర, బాలికల జూనియర్ విభాగంలో ప్రతిభ కనబరిచారన్నారు. వీరు ఈనెల 19 నుంచి 21 వరకు ప్రకాశం జిల్లా పంగులూరులో నిర్వహించనున్న 44వ అంతర్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

అచ్యుతాపురం: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అచ్యుతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 19 నుంచి 21 వరకు ప్రకాశం జిల్లా పంగులూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం పద్మావతి, వ్యాయామోపాధ్యాయుడు శ్యాంప్రసాద్ తెలిపారు.

కశింకోట విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎంపికైన అచుత్యాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో హెచ్‌ఎం, పీఈటీ

రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తూరు నరసింగరావుపేటలోని లిటిల్ ఫ్లవర్స్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు కుర్మాడి ప్రసాద్ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటి పలు పతకాలు కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

పతకాలతో ప్రసాద్

కె.కోటపాడు యువకుడి ప్రతిభ

కె.కోటపాడు: జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో కె.కోటపాడుకి చెందిన పప్పు నోమన్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్నాడు. బిహార్‌లో నిర్వహించిన అండర్-13 బ్యాడ్మింటన్ సింగిల్స్ పోటీల్లో నోమన్ సత్తా చాటాడని తల్లిదండ్రులు సత్యనారాయణ, చండీప్రియ తెలిపారు.

3,500 మందికి పీఎం సూర్యఘర్ లబ్ధి

రావికమతం, న్యూస్‌టుడే: పి.ఎం సూర్యఘర్ సోలార్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తూర్పుప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) పర్యవేక్షక ఇంజినీర్ జి.ప్రసాద్ సూచించారు. రావికమతం, టి.అర్జాపురం, తట్టబంద, కొత్తకోటల్లో బుధవారం పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పథకంతో కలిగే ప్రయోజనాలను వినియోగదారులకు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3,500 మందికి పీఎం సూర్యఘర్ పథకం అమలు చేసినట్టు తెలిపారు. రోజుకు దాదాపు 50 మంది కొత్తవారు దీని ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. రావికమతం మండలానికి సంబంధించి ఇప్పటి వరకు 60 మంది ఈ పథకాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో వ్యవసాయానికి ఉదయం పూట నిరంతర సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. మెట్ట పంటకు 260 ఎకరాల్లో 57 మెగావాట్ల సోలార్ విద్యుత్తు సరఫరా చేస్తున్నట్టు పేర్కొన్నారు. డీఈ సురేష్‌కుమార్, ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఈ ప్రసాద్

నర్సీపట్నంలో అంగన్‌వాడీ కార్యకర్తకు ఫోన్ అందజేస్తున్న అయ్యన్న

ధ్యానంతో ఒత్తిడి దూరం: అయ్యన్న

నర్సీపట్నం అర్బన్: వయసుతో సంబంధం లేకుండా అందరు ధ్యానం, యోగా చేయాలని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈనెల 21న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ మినీస్టేడియంలో సాయంత్రం హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉన్నత పాఠశాలల్లో 9, 10 తరగతులు, జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ధ్యానం, యోగా కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమ నిర్వహణ ప్రతినిధులు లక్ష్మయ్య, అంకిత సత్యనారాయణ ఎ.బాలకృష్ణ, వై.ఈశ్వరరాజు, కార్యదర్శి వి.రామారావు పాల్గొన్నారు. సాయంత్రం అయ్యన్న, కౌన్సిలర్ పద్మావతి నర్సీపట్నం, మాకవరపాలెంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. సీడీపీఓ జీవీ రమణి, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై బోధనేతర పనుల ఒత్తిడి తగదు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛనుదారులకు మేలుచేసే విధంగా వేతన సవరణ సంఘాన్ని నియమించాలని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఏపీటీఎఫ్) ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి బి.వెంకటపతిరాజు కోరారు. అనకాపల్లిలో బుధవారం జరిగిన సంఘ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐ.ఆర్. ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలని, బోధనేతర పనుల నుంచి మినహాయించాలని కోరారు. పూర్తి సమయాన్ని బోధనకు కేటాయించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి తమరాన త్రినాథ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్మారావు, దుర్గాప్రసాద్, జిల్లా ప్రతినిధులు శ్రీనివాస్, గణేష్, నూకేష్, కిరీటి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటపతిరాజు

ధర్నా విజయవంతం చేయాలి

నక్కపల్లి: సమస్యల పరిష్కారం కోరుతూ డీఈఓ కార్యాలయం ఎదుట గురువారం ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను ఉపాధ్యాయులంతా విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. టెట్ పరీక్ష మినహాయింపు ఇతరత్రా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సి ఉందన్నారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గారా రాజబాబు, కళింగ సతీష్, గౌరవాధ్యక్షుడు డీఆర్‌కే శాస్త్రి పాల్గొన్నారు.

తిరువీధుల్లో వెంకన్న

ఉత్సవమూర్తుల ఊరేగింపు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఉపమాకలో వెంకన్న సతీసమేతంగా తిరువీధుల్లో ఊరేగారు. దీనిలో భాగంగా ఉదయం అర్చకులు మూలవిరాట్‌కు అభిషేకంచేసి, ఉత్సవమూర్తులు, గోదాదేవికి విశేష పూజలు జరిపారు. తర్వాత బలిహరణ అనంతరం స్వామి, అమ్మవార్లను ఆంజనేయ వాహనంలో అలంకరించి మేళతాళాలతో మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు హారతులు పట్టి దర్శనాలు చేసుకున్నారు.

జగన్నాథస్వామి ఆలయంలో లక్ష ప్రదక్షిణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జగన్నాథస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా లక్ష ప్రదక్షిణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు పురాతన ఆలయంలో తొలిసారిగా ఏర్పాటుచేసిన ఈ లక్ష ప్రదక్షిణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వచ్చేనెల 16 వరకు ఈ కార్యక్రమం కొనసాగేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ దాడి బుజ్జి, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to toilets in garage at Bus Depot Narsipatnam, Anakapalli District. 2. Raising of flooring of DM's office, rest room, cargo section, Controller room & STI office in Bus Station at Ponnuru, Guntur District. 3. Providing CC Pavement to Drive way yard from security room to all structures of Garage in Bus Depot at Udayagiri, SPSR Nellore District. 4. Providing Cement Concrete Pavement to the drive way from Garage to Washing Platform in Bus Depot at Rayachoti, Annamayya District. 5. Construction of RCC Drain and Slab Culvert infront of new Bus Station at Proddaturu, YSR Kadapa District. 6. Relaying of damaged CC Pavement to the balance drive way and yard in Bus Station at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 22.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 29.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7096272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 21/CCE/APSRTC/2025-26, Dt.15.12.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

కళాశాలలో పుస్తకావిష్కరణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఓ పుస్తకావిష్కరణ చేపట్టారు. రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లాఖాన్-షేక్ మదీనా పుస్తకాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివయ్య తదితరులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పుస్తక విశిష్టతను తెలుగు అధ్యాపకులు డాక్టర్ తలతోటి పృథ్వీరాజ్ వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గణేష్, నానాజీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ఇంటింటా అవగాహన

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: హిమశేఖర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భట్లపూడిలో నిర్వహిస్తున్న శిబిరంలో భాగంగా మూడోరోజు బుధవారం ప్రభుత్వ పథకాలపై ఇంటింటా అవగాహన కల్పించారు. గొలగాం శిబిరంలో పర్యావరణం పరిరక్షణ అంశంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ పీఓ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

భట్లపూడిలో అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

భూసేకరణపై రైతుల నిరసన

నక్కపల్లి, న్యూస్‌టుడే: మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌కు రెండోవిడత భూ సేకరణ నిరసిస్తూ నక్కపల్లి రెవెన్యూ కార్యాలయం వద్ద వేంపాడు, నెల్లిపూడి, డి.ఎల్.పురం గ్రామాలకు చెందిన రైతులు బుధవారం నిరసన తెలిపారు. పలువురు నాయకుల ఆధ్వర్యంలో వీరంతా కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం కార్యాలయం ఎదుట భూసేకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండో విడతలో 3800 ఎకరాల భూమిని తమ గ్రామాల నుంచి తీసుకోవాలని చూస్తున్నారని, దీని కారణంగా ఇక్కడి వ్యవసాయం దెబ్బతింటుందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ తహసీల్దారు ఆర్.నరసింహమూర్తికి వినతిపత్రం అందించారు. కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైకాపా మండలశాఖ అధ్యక్షుడు శీరం నరసింహమూర్తి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు, అయినంపూడి మణిరాజు, లొడగల చంద్రరావు, గొర్ల బాబూరావు, అయినంపూడి సురేష్‌రాజు, గింజాల వెంకటరమణ, ఎం.రాజేశ్, కురందాసు నాని పాల్గొన్నారు.

నక్కపల్లిలో నిరసన తెలుపుతున్న నాయకులు, రైతులు

పురుషుల హాకీ విజేత ఎలమంచిలి

ఏయూ ప్రాంగణం/ ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర కళాశాల పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ పోటీలలో అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలోని పూర్ణసాయి డిగ్రీ కళాశాల హాకీ విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో లంకపల్లి బుల్లయ్య కళాశాల, తృతీయ స్థానంలో ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల మాజీ ఎమ్మెల్యే రామానాయుడు హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, వివిధ కళాశాలల పీడీలు లక్ష్మణరెడ్డి, కె.దుర్గారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు షీల్డు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామానాయుడు తదితరులు

టిప్పర్ ఢీకొని చిరువ్యాపారి దుర్మరణం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నంలోని ఓ కిరాణా దుకాణంలో పనిచేస్తున్న తన భార్య రత్నాన్ని తీసుకుని ఇంటికి వెళ్లేందుకు బైకుపై వస్తున్న కె.ఎల్.పురానికి చెందిన రుత్తల సురేష్ (42)ను ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మరణించాడు. నర్సీపట్నం-చింతపల్లి రోడ్డులో స్థానిక గుర్రాలరోడ్డు కూడలి వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ప్రమాదంతో కొంతసేపు ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. ఒడిశాలోని ఓ ప్రైవేట్ మైనింగ్ కంపెనీలో పనిచేసిన సురేష్ ఆ ఉద్యోగం మానేసి ఇటీవల స్వగ్రామం వచ్చి చుట్టుపక్కల గ్రామాల్లో హెర్బల్ ఉత్పత్తుల వ్యాపారం చేస్తున్నారు. సీఐ గఫూర్ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందాల్సి ఉందని తెలిపారు.

నకిలీ పోలీస్‌కు జైలు, జరిమానా

విశాఖలీగల్, న్యూస్‌టుడే: విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో పలువురిని మోసం చేసిన నకిలీ పోలీస్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధిస్తూ ప్రధాన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం.ప్రదీప్‌కుమార్ బుధవారం తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు అదనంగా సాధారణ జైలుశిక్ష అనుభవించాలని ఆదేశించారు. న్యాయస్థానం సీనియర్ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపిల్లి ఆదినారాయణ తెలిపిన వివరాలివి. పాడేరుకి చెందిన పాతనేరస్థుడు వి.వెంకటరమణ (33) పోలీసు యూనిఫామ్ ధరించి, పలువురి వద్ద డబ్బులు వసూలు చేశాడు. బీచ్‌రోడ్డుకు చెందిన వై.అప్పారావుకు అతని ప్రవర్తనపై అనుమానం రావడంతో, 2024 అక్టోబరులో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

EENADU
Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

FLAT FOR SALE

MADHURAWADA

2BHK 1090 sq.ft, West facing New Flat for Sale, Ready to Occupy @ Bakkannapalem, Madhurawada. Cont: 90106 57204

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sqyds North East Corner (Cellar+G+1) House for Sale 2700 Sqft at Just 3300 Per Sft Brand New ✆ 9885824528.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురంరోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం అమ్మకం. 9440255187

PLOT FOR SALE

PENDURTHI

PLOT FOR SALE
Urgent Sale
933.33 Sqyds at
SRI BALAJI DEVELOPERS
VUDA Layout
Near Pendurthy, Gorapalli, Karakavanipalem
@ 18000/- Sqyd Negotiable
9030595527

TO LET

COMMERCIAL

SIRIPURAM

Commrl 2 flrs 1550 sft each 3BHK lift car AC Furnishd kitchn cellar VIP Rd CBM Compound. ✆ 9848194142, 9290876448.

WANTED

GENERAL

ఇల్లు అద్దెకు కావలెను. క్లౌడ్ కిచెన్ కొరకు వైజాగ్ సిటీ పరిధిలో ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు కావలెను. సంప్రదించండి: 9963532805.

SECOND SALE

మిథున్ ఏజన్సీ కొనబడును. పాత A/C లు, సెంట్రల్ A/C లు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్స్, ఫర్నీచర్, ఆన్‌లైన్ UPS లు, ఆడియోలు: 6309745364.

JOBS

MS Executive 2 Qlf.: Any Degree Male Only. Age: 18-40. Knowledge in MS-Office must. Salary: 15,000/- Negotiable. Ph.: 9985633327.

Accountant-1. Qlf.: B.Com/ M.Com Male only. Age: 18-40. Requirements Tally Prime, GST, TDS & Accounts Finalisation. Exp. Construction Company Preference. Salary: 15,000/- Ph.: 9985633327.

Delivery Boys/Girls; Shift; General; Vizag. Sal: 18k-25k; Q: 10th; Bike & Driving Licience must. ✆ 92462 03075 & 80969 23087.

Require Sr. Admin Managers for Vizag Corporate Office, Any VRS/ Retd./ Insurance/ Working Candidates, M/F, Above 35 years. Interviews: 18, 19, 20. Ph: 8885435455.

WANTED
Freelance HR (M/F)
Bank based Company
Offering Part Time / Full Time Employments. Age: above 30yrs.
Qlf: Any Degree / MBA (HR)
Exp: 2 to 3 Yrs. Salary : 30k to 50k.
Job Location: Vizag.
Kalyani, Nr NAD Kotha Road, Vizag.
Contact HR between 10am to 7pm
83096 55089

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

అర్జెంట్‌గా కావలెను: స్కూల్స్, హాస్పిటల్స్‌లలో జాబ్ సోర్సింగ్ / కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ క్రింది స్టాఫ్ కావలెను. I.T/ ITES అగ్రికల్చర్ Apparel, ఆటోమోటివ్, బ్యూటీషియన్స్, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రోసెసింగ్, హెల్త్‌కేర్, BFSI, పవర్ అటెండర్, DEO's, బి.టెక్, డిప్లొమో (Mech. ECE, EEE) ఎనీ డిగ్రీ, ANM, GNM, MBA, MCA, ఎనీ PG జీ: 22 to 45k M/F Age:18 to 42 ✆ 9030022830.

వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. జగదాంబ, RTC కాంప్లెక్స్ ఏరియాలకు. జీతము: 18,000/- & ఇతర సదుపాయాలు కలవు. డ్యూటి 9 గం॥. ✆ 8309564664 / 9603216460.

కైలాసపురం దగ్గర కిడ్స్ పవర్ హోమ్‌లో పనిచేయుటకు వార్డెన్స్ (Male) కావలెను. ఫుల్ టైం/పార్ట్ టైం. టైమింగ్స్ 9am-7pm., జీతం+భోజనం+ వసతి కలదు. ✆ 7382946867

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

కళాసీలు & కౌంటర్ సేల్స్ మెన్స్ (Q: ఇంటర్/ డిగ్రీ. వ: 30 సం॥లోపు) కావలెను. భువనేశ్వర్ పెయింట్స్ & హార్డ్‌వేర్, రామాటాకీస్, మర్రిపాలెం, వైజాగ్. 9703009555

వైజాగ్‌లోగల షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం: 15,000/- Ph: 9154296343, 9154296345.

షాపింగ్‌మాల్స్, హాస్పిటల్, గోల్డ్ షోరూమ్స్, డిగ్రీ, సిస్టమ్ ఆపరేటర్, బిల్లింగ్ సెక్షన్ సూపర్‌వైజర్స్, క్యాషియర్, అకౌంటెంట్, స్టోర్‌హెల్పర్స్. 8341177761, 9063222817

FACULTY/ TEACHERS

Required for MS Office, Tally, SAP, Power BL, Python Full Stack, JAVA Full Stack CSE (Polytechnic / B.Tech) Sub. 9397955328.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం॥ డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ముదిరిన భోగాపురం భూవివాదం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలో రూ. కోట్ల విలువైన భోగాపురం భూవివాదం బుధవారం మళ్లీ ముదిరింది. వివాదం జరుగుతున్న స్థలంలోకి విజయనగరానికి చెందిన రమణబాబు బుధవారం ఉదయం వాహనాలతో వెళ్లడంతో వివాదం రేగింది. ఘర్షణ జరిగే అవకాశం ఉండడంతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భూమి తమదంటే తమదని రెండు వర్గాలకు చెందిన వారు వాదులాడుకున్నారు. తమ పేరుతో రిజిస్ట్రేషన్ అయిన 11 ఎకరాల భూములను కళ్ల ముందే కబ్జా చేస్తున్నా పోలీసులు, అధికారులు పట్టించుకోవడం లేదని రమణబాబు... ఎలమంచిలి కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు తమ స్వాధీనంలో ఉన్న భూములను కాపాడాలని తీర్పులున్నా భూమిలో ఉన్న పశువులు షెడ్లు, నిర్మాణంలో ఉన్న ఇంటిని పొక్లెయిన్లు ఉపయోగించి అర్ధరాత్రి ధ్వంసం చేసినా పోలీసులు పట్టించుకోవడంలేదని పైలా వెంకటస్వామి వర్గం వారు మండిపడ్డారు. ఇదిలా ఉండగా రమణబాబుకు చెందిన కార్లు వివాదం జరిగిన స్థలంలో ఉండిపోయాయి. వీటిని బయటకు తీసుకురావడానికి అవకాశం లేకపోవడంతో స్థలం బయటే వీరు కుర్చీలు వేసుకొని ఉన్నారు. దీంతో ఏ క్షణమైనా ఘర్షణ జరిగే అవకాశం ఉందని పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.

బందోబస్తు విధుల్లో పోలీసులు

పకడ్బందీగా సర్వే

కోటవురట్ల, న్యూస్‌టుడే: ఇంటింటికి వెళ్లి యూఎఫ్‌బీఎంఎస్ సర్వేను పక్కాగా చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. కోటవురట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, డీఏలతో సమావేశమయ్యారు. జనవరి 12వ తేదీ లోపు ఈ సర్వే పూర్తి చేయాలని చెప్పారు. సర్వే చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనకాపల్లిలో కుక్క స్వైరవిహారం

అనకాపల్లి పట్టణం: గాంధీనగరం. విజయరామరాజుపేట, విద్యుత్తునగర్‌లలో బుధవారం కుక్క స్వైరవిహారం చేసింది. ఆయా ప్రాంతాల్లో తిరుగుతూ 23 మందిని గాయపరిచింది. వీరికి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందించారు. వీధుల్లో సంచరిస్తున్న కుక్కలను అరికట్టాలని కోరుతున్నారు.

ద్రవ గంజాయి పట్టివేత

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లిమెట్ట వాహన తనిఖీలు నిర్వహిస్తున్న గ్రామీణ పోలీసులకు కిలో ద్రవ గంజాయితో ఒక యువకుడు పట్టుపడ్డాడు. గ్రామీణ ఎస్సై రాజారావు తెలిపిన వివరాలు ప్రకారం... కేరళకు చెందిన సాహిల్ బుధవారం సాయంత్రం నెల్లిమెట్ట వద్ద పోలీసులను చూసి ప్రైవేట్ వాహనం దిగి నిందితుడు పారిపోతుండగా పట్టుకుని అతని బ్యాగ్ తనిఖీ చేసినప్పుడు ద్రవ గంజాయి పట్టుబడినట్టు వివరించారు. మత్తుకు అలవాటు పడటంతోపాటు ఎక్కువ ధరకు ఇతను విక్రయిస్తుంటాడని ఎస్సై తెలిపారు.

పట్టుబడిన నిందితుడితో పోలీసులు

గాయపడిన మహిళ మృతి

మాకవరపాలెం, న్యూస్‌టుడే : అగనంపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ మృతి చెందింది. జి.నగరానికి చెందిన నిమ్మల కుమారి (37) భర్త రమణతో కలిసి ద్విచక్ర వాహనంపై ఈనెల 10న విశాఖపట్నంలోని ఆసుపత్రిలో ఉన్న బంధువులను పలకరించేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా అగనంపూడి వద్ద ఆయిల్‌ట్యాంకర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరింది. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. బుధవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్‌డ్	200	222
స్కిన్‌లెస్	228	232

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా, రామచంద్ర, వెంకటేశ్వర, పద్మిసాయి: అఖండ-2, సత్యనారాయణ స్క్రీన్-1: మోగ్లీ, స్క్రీన్-2: ఆంధ్ర కింగ్ తాలూకా షిర్డీసాయి: డ్రైవ్, **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: ఉదయం, మొదటి ఆట అఖండ-2, మ్యాట్నీ, రెండో ఆట ఆంధ్ర కింగ్ తాలూకా, బాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-2: నాలుగు ఆటలు అఖండ-2.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పాయకరావుపేట గ్రామీణం: బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని జువైనల్ జస్టిస్ నటుడు సత్యపండు తెలిపారు. గోపాలపట్నం ప్రభుత్వ పాఠశాలలో నక్షపల్లి పరిధి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల అనర్థాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సత్యపండు మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకోవాలని, ప్రభుత్వ కొలువులు సాధించాలని సూచించారు. అంగన్‌వాడీ సమన్వయకర్త రంజాన్‌బీబీ పాల్గొన్నారు.

వినతులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయ కుమార్

ప్రజావాణిలో వినతులన్నీ పరిష్కరిస్తాం

ఎలమంచిలి, మునగపాక, న్యూస్‌టుడే: ప్రజావాణిలో వచ్చిన వినతులన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. ఎలమంచిలిలో బుధవారం ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. అనారోగ్యానికి గురైన మునగపాకకు చెందిన దాడి వెంకట కుమార్ లక్ష్మి జావ్వాదికి సీఎం సహాయ నిధి నుంచి రూ.49 వేలు మంజూరైంది. ఎమ్మెల్యే వీరికి చెక్కు అందజేశారు. కూటమి నాయకులు టెక్కలి పరశురామ్, దొడ్డి శ్రీనివాసరావు, ఆడారి గణేష్, కొరారు శ్రీనివాసరావు, బొడ్డేపు శ్రీను పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలకు మోక్షం

గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి నిధులు

నక్కపల్లి, న్యూస్‌టుడే

గత పాలనలో నిధులు లేమితో ఏళ్ల తరబడి అసంపూర్తిగా వదిలేసిన ఆరోగ్య భవనాలకు కూటమి ప్రభుత్వం మోక్షం కలిగిస్తోంది. 'పేట' పరిధిలో కేంద్రాలకు నిధులు విడుదల చేయడంతో త్వరలోనే పనులు మొదలుకానున్నాయి. గత ప్రభుత్వం సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లను ఆర్భాటంగా ప్రారంభించి... ఆ తర్వాత నిధులు లేక గాలికొదిలేసింది. దీంతో ఇవన్నీ అలంకార ప్రాయంగా మారాయి. ఈ క్రమంలో వీటిని పూర్తి చేసి వైద్యసేవలను అందుబాటులో తెచ్చేలా కూటమి సర్కార్ చొరవ చూపింది. నాలుగు మండలాలకు సంబంధించి 56 భవనాల నిర్మాణానికి రూ. 11.01కోట్లు విడుదల చేశారు. ఈ నిధులతో గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న భవనాల పనులు చకచకా జరగనున్నాయి. నాలుగు మండలాల పరిధిలో అసంపూర్తిగా ఉన్న కొన్ని కేంద్రాలను పూర్తి చేయడానికి జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ. 9.40 లక్షల చొప్పున కేటాయించగా, మిగిలిన వాటిలో 15వ ఆర్థిక సంఘం, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్ కింద రూ. 36లక్షలు, రూ. 50 లక్షలు, రూ. 55 లక్షల చొప్పున కేటాయించారు. వీటి నిర్మాణ బాధ్యతలను మూడొంతులకు పైగా పీఆర్‌కు అప్పగించారు.

స్లాబు స్థాయిలో అమలాపురంలో హెల్త్ క్లినిక్

మండలాల వారీగా కేటాయించిన నిధులు

మండలం	చేపట్టే పనులు	నిధులు రూ. కోట్లలో
కోటవురట్ల	9	1.11
నక్కపల్లి	15	2.74
పాయకరావుపేట	18	4.18
ఎస్.రాయవరం	14	2.98

త్వరలోనే మొదలు

గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు నిధులు వచ్చాయి. నిధులు ఎన్ని వచ్చినా, అక్కడ అవసరానికి అనుగుణంగా మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. వీటికి సంబంధించి పనులెలా చేపట్టాలనే దానిపై తుది ఆదేశాలు రావాల్సి ఉంది. దీనికనుగుణంగా త్వరలోనే మొదలు పెడతాం. **– హరి, డీఈ, పీఆర్**

బాలల ప్రతిభ భళా..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని గాంధీనగరం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జనరల్‌నాలెడ్జ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేలా నిర్వహించిన పోటీలో సత్తాచాటారు. గెలుపొందిన కల్లో వంటిబాబు, కె. జయశ్రీ, జి. గాయత్రిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యాకుమారి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు నేతాజీ, రాజు రమణ, అనిరుద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సంధ్యాకుమారి

పోటీలో విద్యార్థులు

సేవా కార్యక్రమాల్లో మమేకం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో మమేకం కావాలని తహసీల్దార్ ఎస్.ఎ.మహేశ్వరరావు అన్నారు. పట్టణంలోని సమత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దుస్తులు పంపిణీ చేపట్టారు. ఎంఈఓ కె.ఎన్.గాంధీ, ఆర్.ఐ.త్రినాథ్, సంస్థ అధినేత కె.యోహాను, కె.శామ్యూల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు మరమ్మతుల నేపథ్యంలో గురువారం పట్టణంలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ తెలిపారు. వన్‌వే డౌన్, కస్పావీధి, ఎన్టీఆర్ ఆసుపత్రి, కూరగాయల మార్కెట్, పూల్‌బాగ్ రోడ్డు, రఘురాం కాలనీ, చింతావారివీధి, ఘోషాపత్రి ఏరియాలో ఉదయం ఎనిమిది నుంచి రెండు గంటల వరకు సరఫరాకి అంతరాయం ఉంటుందన్నారు.

ఏపీఎన్జీవో అనకాపల్లి యూనిట్ ఎన్నిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఏపీఎన్జీవో అనకాపల్లి యూనిట్ ఎన్నిక బుధవారం జరిగింది. జిల్లా మలేరియా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షునిగా పార్థసారథి, ఉపాధ్యక్షులుగా రాజ్‌కుమార్. త్రినాథరావు, ఏఎస్వీ శివ, లక్ష్మీనారాయణ, ఖాజా మొహిద్దీన్, సంతోషికుమారి. కార్యదర్శిగా ఎం.శ్రీనివాస్, కోశాధికారిగా ఏవీఆర్ ప్రసాద్‌లతోపాటు ఆర్గనైజింగ్, జాయింట్ కార్యదర్శులను ఎన్నుకున్నారు

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

తుప్పలతో తిప్పలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: పూడిమడక-కొత్తపట్నం రహదారిలో ఇరువైపులా దట్టంగా పెరిగిపోయిన తుప్పలతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వీటి వల్ల లారీలు, బస్సులు ఎదురుపడితే పక్కకు తప్పుకునే అవకాశం లేకపోతోంది. ఈ మార్గంలో ఎనిమిది గ్రామాల ప్రజలతో పాటు సెజ్ పరిశ్రమలకు ఉద్యోగులు, కార్మికులు రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు చొరవ తీసుకుని తుప్పలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

పాయకరావుపేట మండలం నామవరం జాతీయ రహదారి నుంచి పాఠశాలకు వెళ్లే కూడలి మార్గంలో కాలువపై సిమెంట్ పలకలు లేవు. ఈ ప్రదేశం ఖాళీగా ఉండడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. హైవే భద్రతా సిబ్బంది కాలువపై ఉన్న పలక శిథిలం కావడంతో తొలగించారు. తిరిగి దాని స్థానంలో కొత్త పలక ఏర్పాటు మరిచారు. సంబంధిత అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.
–పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే

దర్పణం

కాలువపై పలక లేని ప్రదేశం

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా సామాజిక భవనం

వల్లూరులో సామాజిక భవనం

తాగిపడేసిన మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు

వల్లూరు సామాజిక భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. చీకటి పడితే చాలు ఇక్కడే మద్యం తాగుతూ, జూదం ఆడుతూ పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారు. భవనంలో ఎటుచూసిన తాగి పడేసిన మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు కనిపిస్తున్నాయి. అధికారులు స్పందించి వీటికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.
– అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

జనసేన నాయకుల సాయం

నక్కపల్లి, న్యూస్‌టుడే: జానకయ్యపేటలో తాగునీటి మినీ ట్యాంకు నిర్మాణానికి జనసైనికులు ముందుకు వచ్చారు. పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు తదితరులు గ్రామ శివారున ఉన్న కొత్త కాలనీలో ట్యాంకు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. తమ సొంత నిధులు వెచ్చించి ట్యాంకు నిర్మాణ త్వరలోనే పూర్తి చేయిస్తామని వెల్లడించారు. తులసీరావు, చందక నానాజీ, మామిడి కొండలరావు, ఆనందరావు, పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంక్ వితరణ

ఎలమంచిలి గ్రామీణం,: పులపర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు లక్కవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ భగవాన్ తన సొంత నిధులతో రూ. 30 వేల విలువ చేసే వాటర్ ఫిల్టర్, నీటిట్యాంకు వితరణగా అందించారు. హెచ్‌ఎం ప్రసాద్, జనసేన నాయకులు దుల్లా అశోక్ శెట్టి శ్రీను పాల్గొన్నారు.

కాలిబాటలపై ఆక్రమణలు తొలగించండి

అనకాపల్లి: పెరుగుబజారు రహదారిని బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. పలువురు వ్యాపారులు ఫుట్‌పాత్ ఆక్రమించారు. తక్షణం తొలగించాలని ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి, ప్రణాళికా విభాగం అధికారి వరప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

కొత్తూరులో పారిశుద్ధ్య పనులు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కొత్తూరులో బుధవారం పారిశుద్ధ్య పనులు ప్రారంభమయ్యాయి. డీపీఓ సందీప్, డీఎల్‌పీఓ మంజులవాణి, ఎంపీడీఓ ఆశాజ్యోతి, ఈఓ డీ.రాము తదితరులు దగ్గరుండి పనులు చేయించారు. ప్రధాన మార్గంలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఆర్డీఓ ఆయీషా గ్రామంలో పర్యటించారు.

బహిరంగంగా మద్యం తాగుతున్న ఏడుగురిపై కేసు

ఎలమంచిలి గ్రామీణం: మర్రిబంద సమీపంలో బహిరంగంగా మద్యం తాగుతున్న ఏడుగురిపై కేసులు నమోదు చేశామని గ్రామీణ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. బహిరంగ ప్రదేశంలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో మేలుకొలుపులు

తిమ్మరాజుపేటలో మేలుకొలుపులు

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా గ్రామాల్లో మేలుకొలుపులు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పట్టణంలోని గవరపాలెం చినబోయిగూడెంలోని కోదండ రామ లక్ష్మీగణపతి ఆలయంలో చిన రామ భజన బృందం ప్రతినిధులు మేలుకొలుపుతో ధనుర్మాస భజన నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కర్రి రమేష్, బుద్ధ మహాలక్ష్మీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు (అనకాపల్లి): గాంధీనగరంలోని అంజయ్యకాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మూలమూర్తిని మత్స్యావతారంలో అలంకరించి పూజలు చేశారు. శుక్రవారం వరకు ఈ అవతారం ఉంటుందని అర్చకులు రేజేటి గోప అప్పలాచార్యులు చెప్పారు. చినరాజుపేటచౌడేశ్వరి సాంబ శివ ఆలయంలో బుధవారం రాత్రి నందీశ్వర అభిషేకాలు జరిగాయి. ప్రధాన అర్చకులు నందన్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

మత్స్యావతారంలో శ్రీ వేంకటేశ్వరస్వామి

అచ్యుతాపురం, మునగపాక: దోసూరు శివారు రావిపాలెంలో సమరసతా ఫౌండేషన్ సబ్ డివిజనల్ కన్వీనర్ బీవీ రమణ, కొల్లి అప్పారావు ఆధ్వర్యంలో ఊరేగింపు జరిగింది. తిమ్మరాజుపేటలో బాల వినాయక సంఘం రామాలయంలో మేలుకొల్పులు నిర్వహించారు. మునగపాక తిమ్మరాజుపేట రామాలయం నుంచి మేలుకొలుపులు ప్రారంభమయ్యాయి. వాడ్రాపల్లిలో రామాలయం ఉత్సవ కమిటీ ఛైర్మన్ టరామజోగినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.

పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు

నమూనాతో మునగపాక బాలికలు

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలలో మంగళవారం మండల స్థాయిలో సైన్స్ పెయిర్ నిర్వహించారు. ఆరు ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాలల విద్యార్థులు 42 ప్రాజెక్టులను తీసుకొచ్చి సైన్స్‌ఫెయిర్‌లో వివరించారు. మునగపాక ఉన్నత పాఠశాల విద్యార్థులు సుస్థిర వ్యవసాయంపై రూపొందించిన ప్రాజెక్టు ప్రథమస్థానంలో నిలిచింది. దీంతోపాటు నాగులాపల్లి, వాడ్రాపల్లి, గణపర్తి, పాటిపల్లి, మునగపాక, తిమ్మరాజుపేట ప్రాజెక్టులను జిల్లాస్థాయికి ఎంపిక చేశామని ఎంఈఓ శివనాయుడు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో ఎంఈఓ రజనీదేవి, విద్యార్థులు

అచ్యుతాపురం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఎంఈఓ రజనీదేవి పాల్గొని నమూనాలను పరిశీలించారు. ఉత్తమ నమూనాలు గుర్తించి జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు ఎస్.లక్ష్మి, మీరా పాల్గొన్నారు.

ప్రతినెలా రోటరీ సేవా కార్యక్రమాలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇకపై ప్రతీ నెలా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు బుద్ధ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఏఎంఏఎల్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గుండె శ్వాస కోశ పునరుజ్జీవన చర్య (సీపీఆర్) పై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సునీల్ మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన రోగులకు వెంటనే సీపీఆర్ చేయడం వల్ల వారు ప్రమాదం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. క్లబ్ కార్యదర్శి కేవీపీఎస్ ప్రకాశరావు, కోశాధికారి బి సర్వారావు, ఎన్టీఆర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పృథ్వీ, డాక్టర్ గ్రంధి శేషకుమార్, పాఠశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు గ్రంధి సత్య సురేష్, కొణతాల శివ కుమార్, ప్రధానోపాధ్యాయురాలులావణ్య పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులు

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Kothavalasa Branch, Vizianagaram District**, I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. GONTHINA VARAHALAMMA** W/o G Rama Krishna by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Anakapalli District, K Kotapadu Sub-District, Deverapalli Mandalam, Garisingi Gram panchayat and village accounts LP No.1984, Gramakantham S. No.165-1, 1st ward, Block No.1, D. No.2-13, assessment No.95, site measuring East to West 13 feet or 3.965 meters and North to South 60 feet or 18.3 meters totaling 86.66 Sq. yards or 72.44 Sq. meters together with RCC building with plinth area of 780 SFT is bounded by: **EAST:** House of Chamanthula Nageswara Rao;**SOUTH:** CC road; **WEST:** House of Chamanthula Rama Rao; **NORTH:** Main Road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.17.12.2025. **Mobile No.9885166648** Mail: sreenivaskoduri@gmail.com

రైతులకు అందుబాటులో ఉద్యోగులు

నక్కపల్లి, పాయకరావుపేట న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ ఉద్యోగులు రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి ఆశాదేవి సూచించారు. మండలంలోని ఉద్దండపురంలో బుధవారం ఆమె పర్యటించారు. ఉచితంగా జింకు, మినుము చిరు సంచులను ఉచితంగా అందించారు. వ్యవసాయాధికారి ఉమాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. పేట ఏడీఏ కార్యాలయంలో ఆశాదేవి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఏడీఏ కె.ఉమాప్రసాద్, ఏఓ ఆదినారాయణ పాల్గొన్నారు.

ఉద్దండపురంలో జింకు సంచులు ఇస్తున్న జేడీ ఆశాదేవి

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి నర్సింగరావుపేటలో కల్వర్టు దెబ్బతింది.
– కొయిలాడ రామమోహనరావు, అనకాపల్లి
✓: దెబ్బతిన్న కల్వర్టు బాగు చేయిస్తాం.
– కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: జాతీయ రహదారి నుంచి అనకాపల్లి నూకాంబిక ఆర్చి మార్గంలో కాలువలు లేక నీరు నిలిచిపోతోంది.
– కొండలరావు, అనకాపల్లి ✓: కాలువ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.
– గోపాలకృష్ణ, జీవీఎంసీ ఈఈ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: కోనెంపాలెంలో మురుగు వీధుల్లో ప్రవహిస్తోంది. – విజయలక్ష్మి, కోనెంపాలెం ✓: పంచాయతీ నిధులతో కాలువలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ?: తాండవ వంతెనపై పాదచారులు నడిచే దారిలో తోపుడు బళ్లు ఏర్పాటు చేస్తున్నారు. కారణంగా నడిచేవారికి అవస్థలు తప్పడం లేదు. – సత్తిబాబు, పాయకరావుపేట
✓: తోపుడు బళ్లు పాదచారుల మార్గంలో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నాం. నిలిపితే కేసులు నమోదు చేస్తున్నాం. – అప్పన్న, సీఐ, పాయకరావుపేట

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ప్రధాన రహదారి డ్రైనేజీలో మురుగు పేరుకుపోయింది. దీన్ని తొలగించాలి. చెత్త అడ్డుగా ఉండటంతో నీరు పోవడం లేదు. –నూకరాజు, స్థానికుడు ✓: డ్రైనేజీలో చెత్తాచెదారం తీయిస్తాం. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. – కె.డేవిడ్, ఈఓ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని దుర్గాలమ్మ చెట్టు సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. దీపాలు ఏర్పాటు చేయాలి.
– రాజు, స్థానికుడు ✓: పాడైన వీధి దీపాలు మార్పిస్తాం. – కె.డేవిడ్, ఈఓ

నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి గ్రామీణం: జనసేన కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్ష చేపట్టారు. కొత్త రహదారుల నిర్మాణాలు, నిధులు మంజూరు అంశాలపై చర్చించారు. ఆర్అండ్‌బీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా పింఛనుదారుల దినోత్సవం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని స్థానిక పంచాయతీరాజ్ అతిథిగృహంలో పాయకరావుపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పింఛనుదారులను సన్మానించారు. చించలపు సత్యనారాయణ, జొన్నవిత్తుల శ్రీనివాసశాస్త్రి, యాజ్ఞవల్క్యశర్మ, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి/ గ్రామీణం: ఎలమంచిలి ఎన్జీవో హోంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తాలూకా యూనిట్ రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదార్ల సంఘం అధ్యక్షులు సీహెచ్ సోమేశ్వరరావు, సబ్ ట్రెజరీ అధికారి టి.ఉదయభాస్కర్, స్టేట్‌బ్యాంక్ మేనేజర్ జి.ప్రకాష్, సంఘం కార్యదర్శి సాంబమూర్తి పాల్గొన్నారు. వృద్ధ పింఛనుదార్లను సన్మానించారు. ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు.

పేటలో పెన్షనర్లకు సత్కారం





(c) eenadu

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

భూమిలో నుంచి తాగునీరు బయటకు వస్తున్న వైనం

తాగునీటి పైప్‌లైన్‌కు రంధ్రం

చోడవరం పట్టణంలోని రెండు తాగునీటి పథకాలకు నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్‌కు రంధ్రం పడింది. దీంతో తరచూ కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు కలుషితమవుతోంది. లక్ష్మీపురం రోడ్డులోని వాకర్స్‌ఫ్రెండ్స్ హెల్త్‌క్లబ్ కల్వర్టు వద్ద ఇటీవల ఏపీఈపీడీసీఎల్ అధికారులు కొత్తగా విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేశారు. ఈపనులు చేస్తున్న క్రమంలో గొట్టం దెబ్బతిని నీరు లీకవుతోంది. ఈ విషయాన్ని పంచాయతీ గుర్తించ లేదు. దీనిపై కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులకు సిబ్బందిని అప్రమత్తం చేశారు. – న్యూస్‌టుడే, చోడవరం

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

మాకవరపాలెం, న్యూస్‌టుడే : మండలంలో ముగ్గురు వ్యక్తులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో బాధితులకు అందజేశారు. కొత్తపాలెం, బూరుగుపాలెం, గిడుతూరు గ్రామాలకు చెందిన నాగమణి, దివ్య, సీతారత్నంకు అయ్యన్న అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యర్రాపాత్రుడు, ఉపాధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: అన్నగారు వస్తున్నారు, అమర కావ్యం, పైసావాలా, డ్రైవ్, ఆడి 2: ఆడి 3: అఖండ-2, ఆడి 4: అఖండ-2, మిస్టీరియస్, రాజు: అఖండ-2, బంగార్రాజు: మొగిలి, చోడవరం: శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలుకా, సాయిలక్ష్మి: పాంచ్ మినార్, పూర్ణా: అఖండ2

ప్రజ్ఞ మెరిసింది.. ప్రశంస దక్కింది

ప్రశ్నలకు సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో ప్రశ్నలకు సమాధానాలు సంధించడంలో విద్యార్థుల ప్రజ్ఞకు అందరి నుంచి ప్రశంసలు లభించాయి. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిర్ణయించిన ఎం. వంశీ సాత్విక్, డి.వల్లీ, వి. శరణ్యలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లు అప్పారావు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు రామశేషు, రమణ, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం అల్లు అప్పారావు

300 గణిత నమూనాలతో ప్రదర్శన

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: దిబ్బిడి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో గణిత పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా బుధవారం 300 మంది విద్యార్థులతో గణిత నమూనాలను రూపొందించిన ప్రదర్శన ఆకట్టుకుంది. గణితంలోని పలు విషయాల గురించి విద్యార్థులందరూ చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సత్యారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత అవగాహన, ఆసక్తి, సృజనాత్మకత పెరుగుతుందని పేర్కొన్నారు. గణిత ఉపాధ్యాయులు ఏవీఎస్ మూర్తి, శివజ్యోతి పాల్గొన్నారు.

నమూనాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

బెంగ పడకండి.. బువ్వ పెడుతున్నారు

పస్తులబాధ తప్పిందంటున్న విద్యార్థులు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పదోతరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా సెలవురోజుల్లో పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి సంక్రాంతి పండగ మూడురోజుల సెలవులు మినహా వందరోజుల ప్రత్యేక ప్రణాళిక నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో పక్కా ప్రణాళికతో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. రెండో శనివారం, ఆదివారాల్లో కూడా విద్యార్థులు పాఠశాలకు హాజరై చదువుకోవాల్సి ఉంటుంది. దీని కోసం విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. రెండో శనివారం అయితే శుక్రవారం మెనూ, ఆదివారం అయితే శనివారం మెనూ అమలు చేయాలని ఆదేశాలు రావడంతో వంట ఏజెన్సీలు అందుకు తగిన ప్రణాళికలు వేస్తున్నాయి.

సెలవుల్లో భోజనం: వందరోజుల ప్రణాళికలో రోజూ ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు అదనపు తరగతులు నిర్వహిస్తారు. సెలవురోజుల్లో మాత్రం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రెండు పార్యాంశాల్లో తరగతులు జరుగుతాయి. అనంతరం విద్యార్థులకు భోజనం చేశాక ఇళ్లకు పంపుతారు. గతంలో మధ్యాహ్న భోజనం లేనప్పుడు పస్తులతో విద్యార్థులు ఇంటికి వెళ్లాల్సివచ్చేది. ఇప్పుడు ఆ ఇబ్బంది లేదు. ఇంటి నుంచి భోజనం తెచ్చుకునే బాధ తప్పిందంటూ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు 800మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. 11 జడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా, మహాత్మగాంధీ జ్యోతిరావుపులే పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

జుత్తాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి బాలికలతో కలిసి భోజనం చేస్తున్న హెచ్‌ఎం శేషగిరిరావు

సెలవు రోజుల్లోనూ తింటున్నాం

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నప్పుడు భోజనం పెట్టడంతో ఆకలి బాధ తప్పింది. భోజనానికి ఇంటికి వెళ్లి రావాలంటే చాలా ఇబ్బందులు పడేవాళ్లం. ఉదయం ఇంట్లో ఉన్నంతలో భోజనం చేసి పాఠశాలకు వస్తున్నాను. ఒక్కోరోజు పాఠశాలకు తినకుండా రావాల్సివస్తోంది. సెలవు రోజుల్లో మధ్యాహ్నం పాఠశాలలో పెట్టే భోజనం తినడం సంతోషంగా ఉంది.

– పి.హర్షవర్ధన్, పదోతరగతి విద్యార్థి

పక్కాగా అమలు చేస్తున్నాం

పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పక్కాగా అమలు చేస్తున్నాం. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నాం. ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

– సింహాచలం, ఎంఈఓ-2, చోడవరం

పాఠశాల నిధులు దుర్వినియోగం

నాతవరం, న్యూస్‌టుడే: జిల్లేడిపూడి పంచాయతీ ఆర్.వెంకయ్యపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో నిధులు దుర్వినియోగమైనట్టు సర్పంచి లాలం వెంకట రమణ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఇక్కడ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశామన్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ, మరుగుదొడ్లు, తాగునీటి సౌలభ్యం కోసం ఖర్చు చేయాల్సిన నిధులు రూ. 1.48 లక్షలు రూపాయలు దుర్వినియోగమైనట్టు పేర్కొన్నారు. ఈ పాఠశాలకు మన బడి మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా 2023-24లో రూ.5లక్షలకు పైగా నిధులు విడుదల కాగా.. వీటితో చేపట్టిన పనులు పూర్తి కాలేదన్నారు. ఉపాధ్యాయులు చూపిస్తున్న లెక్కల్లో ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ. 1.48 లక్షలు వెచ్చించినట్లు లెక్క చూపిస్తున్నారని.. వాస్తవానికి ఇక్కడ ఆ పనుల ఆనవాళ్లు లేవన్నారు. విద్యాకమిటీ ఛైర్మన్ ఆర్.వెంకటరమణ సెప్టెంబరులో పలువురు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, తక్షణం విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆధార్ శిబిరాలు నేడు

చీడికాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు అందరూ ఆధార్‌కార్డు పొందడానికి, తప్పులను సరిదిద్దుకునేందుకు గురువారం చీడికాడ మండలంలోని కోనాం బాలికల గురుకులం, జైతవరం ఆకాశ్ విద్యా వికాస్ పాఠశాలలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ హేమసుందరరావు చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

విద్యార్థులకు చేయూత

చీడికాడ, న్యూస్‌టుడే: నేటి బాలలే రేపటి పౌరులు.. భవితరానికి మార్గదర్శకులు అన్న సిద్ధాంతాన్ని నమ్మిన నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు విద్యార్థి వృద్ధికి సేవ చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని చదువుతున్న పదో తరగతి విద్యార్థులు అందరికీ ఉచిత తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్‌ను అందించారు. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం కావడానికి అవసరమైన ఆయుధాన్ని పుస్తక రూపంలో అందించారు.

★ చీడికాడ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని చదువుతున్న పదో తరగతి విద్యార్థులు అందరికీ శ్రీ సత్య సాయి దివ్యామృతం, స్పందన చేయూత ఫౌండేషన్ సహకారంతో ఆచార్య ముత్యాల నాయుడు సొంత నిధులతో ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను ఇటీవల అందజేశారు.

స్టడీ మెటీరియల్ పొందిన అప్పలరాజుపురం పదో తరగతి విద్యార్థులు

మార్కులు సాధించాలని..

గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చాలా తెలివైన వారు.. చురుగ్గా ఉంటారు. వారికి కాస్త సహకారం అందిస్తే మంచి మార్కులతో అద్భుతాలు సృష్టిస్తారు. ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ (ఆల్‌ఇన్‌వన్) పుస్తకాలను ప్రత్యేకంగా కొనుగోలు చేసి చీడికాడ మండలంలోని 308 మందికి అందించాను.

– ముర్రు ముత్యాలనాయుడు, పూర్వపు ఉపకులపతి, నన్నయ విశ్వవిద్యాలయం

రూ.24 కోట్లతో రహదారుల అభివృద్ధి: అయ్యన్న

నాతవరం, న్యూస్‌టుడే: నర్సీపట్నం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో రూ.24 కోట్లు మంజూరైనట్లు సభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు. నాతవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. రైతుల సమావేశంలో మాట్లాడారు. అన్నదాతల కళ్లలో ఆనందం చూసేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి కేవలం డబ్బు జమవుతుందన్నారు. నియోజకవర్గంలో 15 కస్టర్ల ద్వారా కొనుగోలు చేపట్టామని, ఒక్క నాతవరం మండలంలోనే ఎనిమిది కేంద్రాలు ఏర్పాటైనట్లు తెలిపారు. 15 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయని గ్రామాలకు నిధులు మంజూరు చేయలేమన్నారు. నాతవరం మండలంలో రూ.8 కోట్లతో ఏడు ముఖ్యమైన రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. తాండవ రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభం కాగలదన్నారు. తాండవ జలాశయం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్యచంద్ర, తాండవ ఛైర్మన్ కె.సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ జి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్టు ఫోన్లు

నాతవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మరింత పారదర్శకంగా సేవలు అందించేందుకే సిబ్బందికి 5జీ ఫోన్లు ఇస్తున్నట్లు సభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు. గొలుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 175 మందికి బుధవారం ఫోన్లు అందించారు. వీటి వినియోగంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మరింత వేగవంతమైన సేవలు అందుతాయని సీడీపీఓ శ్రీగౌరి తెలిపారు.

రైతులకు అందుబాటులో ఉద్యోగులు

నక్కపల్లి, పాయకరావుపేట న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ ఉద్యోగులు రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి ఆశాదేవి సూచించారు. మండలంలోని ఉద్దండపురంలో బుధవారం ఆమె పర్యటించారు. ఉచితంగా జింకు, మినుము విత్తనాల సంచులను ఉచితంగా అందించారు. వ్యవసాయాధికారి ఉమాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. పేట ఏడీఏ కార్యాలయంలో ఆశాదేవి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఏడీఏ కె.ఉమాప్రసాద్, ఏఓ ఆదినారాయణ పాల్గొన్నారు.

వరి నూర్పుల జోరు

చీడికాడ మండలంలోని పలు గ్రామాల్లో వరినూర్పులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అన్ని ప్రాంతాల్లోనూ దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ట్రాక్టర్లు, పశువులు, యంత్రాలతో నూర్పిడి పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. సంక్రాంతి పండగ ముందుగానే చాలామంది నూర్పులు పూర్తిచేశారు. దీంతో నూర్పు యంత్రాలు, ట్రాక్టర్లకు గిరాకీ పెరిగింది. – న్యూస్‌టుడే, చీడికాడ

ట్రాక్టర్‌తో నూర్పు చేస్తున్న రైతు

19 నుంచి సాంకేతిక ప్రదర్శన

మాకవరపాలెం, న్యూస్‌టుడే: స్థానిక అవంతి పాలిటెక్నిక్ కళాశాలలో సృజన 2కే25 పేరుతో రెండురోజుల సాంకేతిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సి.మోహనరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు 19, 20 తేదీలలో సాంకేతిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: జన్నవరం గ్రామంలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కూటమి నాయకులు, ఐ విజన్ కంటి పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో శిబిరం జరిగింది. 75 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 26 మందిని శస్త్ర చికిత్సల నిమిత్తం శంకర్ ఫౌండేషన్‌కు తరలించారు. మిగతావారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శంకర్ ఫౌండేషన్ సిబ్బంది దీపక్, అరుణ్‌కుమార్, దేవి పాల్గొన్నారు.

న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగులు కోరారు. పెన్షనర్స్ డే సందర్భంగా బుధవారం వడ్డాది కూడలిలో ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. పెన్షనర్ల ఆశాజ్యోతి డి.ఎస్.నకరాకు నివాళులర్పించారు. ఈపీఎస్ కనీస పెన్షన్ రూ. 9వేలకు పెంచాలని, డీఏ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.సాంబశివరావు, భాస్కరరావు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలుపుదల

రోలుగుంట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం ఏటిగైరంపేట విద్యుత్తు ఉపకేంద్రంలో చేపట్టే మరమ్మతుల కారణంగా రోలుగుంట, గొలుగొండ సెక్షన్ల పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు నర్సీపట్నం డీఈ ఎవిఎన్‌ఎం.అప్పారావు తెలిపారు. ఈ కారణంగా ఈనెల 19న (శుక్రవారం) ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ గొలుగొండ, రోలుగుంట మండలాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

చోడవరం, న్యూస్‌టుడే : పింఛనుదారులంతా ఆన్‌లైన్ మోసాలకు, సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చోడవరం మేనేజర్ జయప్రకాష్ మాట్లాడారు. లక్ష్మీపురం వెళ్లే మార్గంలో ఉన్న ఓ మామిడితోటలో ప్రభుత్వ పింఛనుదారుల చోడవరం తాలుకా యూనిట్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు వీరణాల చినబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్యాంకు మేనేజర్ పింఛనుదారులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్‌కు బ్యాంకు కల్పించే సదుపాయాలను ఆయన వివరించారు. ఎనభై ఏళ్లు నిండిన పింఛనుదారుడు బండారు అప్పలనాయుడిని సన్మానించారు. ప్రధాన కార్యదర్శి బంకుపల్లి దక్షిణమూర్తి, వీఆర్వోల సంఘ వ్యవస్థాపకుడు ఈర్లె శ్రీరామ్మూర్తి, చిరికి దేవానంద్, ఎ.జగన్నాథం, కాశిరాజు, యు.వి.సూర్యనారాయణ, డొంకాడ శ్రీనివాస్, కొల్లి అచ్చిబాబు, టి.వి.రమణ, కసిరెడ్డి గౌరీశంకర్, టి.సత్యం, రాయవరపు కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు. పింఛనుదారుల దినోత్సవం సందర్భంగా ఆద్యుడు ధరమ్ స్వరూప నకరకు నివాళులర్పించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. పింఛనుదారులకు ఓ జీవన మార్గం చూపిన వ్యక్తిగా ప్రశంసించారు.

గ్రూప్ ఫోటో దిగిన ప్రభుత్వ పింఛనుదారులు

ప్రభుత్వం దృష్టికి గోవాడ సుగర్స్ సమస్య

చోడవరం, న్యూస్‌టుడే: గోవాడ చక్కెర కర్మాగారం సభ్యులైన రైతుల పక్షాన జనసేన నిలుస్తుందని ఆపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎస్ఎన్.రాజు అన్నారు. త్వరలోనే పరిశ్రమల మంత్రి టి.జి.భరత్‌ను కలుస్తానని తెలిపారు. ఆ తర్వాత సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి గోవాడ సుగర్స్ సమస్యను తీసుకెళ్తానంటూ రాజు తెలిపారు. చెరకు రైతులకు చెల్లించాల్సిన బకాయిల నగదు ఇచ్చేలా ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామని వెల్లడించారు. జుత్తాడలో సర్పంచి దొడ్డి ప్రసాదు అధ్యక్షతన చెరకు రైతుల సమావేశం జరిగింది. రైతులు తెలిపిన అంశాలను ఎమ్మెల్సీ పార్టీ నేత నాగబాబు ద్వారా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ అల్లం మాధవి అప్పారావు, మల్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచి మల్ల సత్యనారాయణ, దొడ్డి సీతరామయ్య, దొడ్డి గణేష్, గంటా సన్యాసినాయుడు, కర్రి రమేష్, మైచర్ల నాయుడు, నందవరపు రమాదేవి, దాడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో సమావేశమైన పీవీఎస్ఎన్.రాజు తదితరులు

పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా నరేష్ ప్రమాణస్వీకారం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా దొండా నరేష్ బుధవారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల కిందట ఈ సొసైటీకి త్రిసభ్య కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఛైర్‌పర్సన్‌గా నరేష్, సభ్యులగా దొండా సాయి, చల్లా లోవరాజు బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన త్రిసభ్యకమిటీకి పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించి సభ్యులకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

ఏపీ పీఆర్ చోడవరం యూనిట్ అధ్యక్షునిగా షీలారీ

చోడవరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ చోడవరం యూనిట్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. చోడవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి జి.గంగాధర్ సమక్షంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షునిగా చోడవరం ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనాధికారి షేక్ షీలారీ, కార్యదర్శిగా డీవీఎస్ గౌరీపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షుడు కె.వి.జె.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా కె.ఎస్.శాస్త్రి, కోశాధికారిగా ఎ.బాలాజీరావు, జిల్లా కౌన్సిలర్ డి.కొండలరావు, కౌన్సిలర్-2 సిహెచ్.సింహాచలంను ఎన్నుకున్నారు. వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎ.సత్యనారాయణ పరిశీలకులుగా వ్యవహరించారు.



ప్రమాణం చేస్తున్న ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గం

ఇంధన పొదుపు బాట పడదాం

చోడవరం: విద్యుత్తు వినియోగంలోనూ పొదుపు అలవర్చుకోవాలని ఏపీఈపీడీసీఎల్ చోడవరం సబ్‌డివిజన్ కార్యాలయ ఏడీఈ వై.సురేష్ కుమార్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు-2025ను గాంధీ గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. అవగాహన కరపత్రాలను విద్యార్థులు, అధ్యాపకులకు అందజేశారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఇంధన పొదుపు గురించి ఏడీఈ వివరించారు. ఏఈ శ్రీనివాసరాజు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందనాయుడు, లైన్ ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

కరపత్రాలు చూపిస్తున్న ఏడీఈ సురేష్‌కుమార్, ఏఈ శ్రీనివాసరాజు

వాజపేయీ విగ్రహావిష్కరణకు తరలిరండి

చీడికాడ: దివంగత మాజీ ప్రధాని వాజపేయీ విగ్రహావిష్కరణ అనకాపల్లిలో ఈనెల 20న జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం నుంచి భాజపా శ్రేణులు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు యర్రా వెంకటరావు కోరారు. చీడికాడలో బుధవారం భాజపా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు చీడికాడ మండలం నుంచి ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ భాజపా ప్రచార కమిటీ కన్వీనర్ శివాజీరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రెడ్డి కొండబాబు, పార్టీ మండలాధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

కోలాట బృందానికి విరాళం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : పల్లెల్లో కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇందులో భాగంగా వాలాబు గిరిజన పంచాయతీలో మహిళలు కోలాటం ప్రదర్శనలో మంచి ప్రతిభ చూపిస్తున్నారు. వీరిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కోలాటం సామగ్రి కొనుగోలు చేసుకునేందుకు అవసరమైన నగదును సమకూర్చారు. బాణం రాంబాబు, వెంకట లక్ష్మి దంపతులు రూ.10 వేలు, ఇదే గ్రామానికి చెందిన ప్రవీణ్‌బాబు, స్వప్న దంపతులు రూ.3 వేలు కోలాటం బృందానికి అందజేశారు. దాతలకు బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బృందానికి నగదు అందజేస్తున్న దాతలు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చీడికాడ రోడ్డులో శ్మశాన వాటిక వద్ద రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. – రవి, శంకరరావు స్థానికులు, ✓: డంపింగ్‌యార్డు సమస్యతో ఇబ్బందులు వస్తున్నాయి. సిబ్బందిని పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి

చెత్త తొలగించాలి

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేటలో సామూహిక మరుగుదొడ్ల చుట్టూ చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. విషపురుగులు తిరుగుతుండటంతో పాదచారులు ఆందోళన చెందుతున్నారు. – సత్యనారాయణ, సామాజిక కార్యకర్త
✓: సమస్యను పలువురు సచివాలయం దృష్టికి తీసుకొచ్చారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటున్నాం.
– శివ, కార్యదర్శి

గ్రామాల్లో మేలుకొలుపులు

రావికమతం, న్యూస్‌టుడే: ధనుర్మాసం రావడంతో గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమాలు జరుగుతున్నాయి. సంక్రాంతి పండగ వరకు మేలుకొలుపులు జరుగుతాయి. కొత్తకోట, దొండపూడి గ్రామాల్లో బుధవారం భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. దొండపూడిలో కల్యాణ వెంకటేశ్వర మేలుకొలుపు బృందం, కొత్తకోటలో శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో మేలుకొలుపు నిర్వహించారు. పురవీధుల్లో వేకువజాము 4గంటలు నుంచి ఊరేగింపు చేపట్టారు.

దేవరాపల్లి: ధనుర్మాసం ప్రారంభం కావడంతో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఉమామహేశ్వరీ దేవి ఆలయానికి ఉదయం నుంచే భక్తుల తాకిడి మొదలైంది. కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీకృష్ణుడు, గోదాదేవి ప్రతిమల్ని కొలువుదీర్చారు. ఈనెల 30న ఉత్తరద్వార దర్శనాన్ని భక్తులకు కల్పించామని అర్చకుడు గిరి నాగేశ్వర శర్మ తెలిపారు.

దొండపూడిలో దేవతామూర్తుల చిత్రపటాలతో మేలుకొలుపు

గిరిజన కుటుంబాలకు రగ్గుల పంపిణీ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: హైదరాబాదుకు చెందిన సత్యసాయి సేవా సంస్థ నిర్వాహకులు రావాడ శశిభూషణరావు సహకారంతో దేవరాపల్లి మండలం గరిసింగి, వాలాబు పంచాయతీల్లోని నిరుపేద గిరిజన కుటుంబాలకు 400 రగ్గులు బుధవారం పంపిణీ చేశారు. అతని కుమారుడు హితేష్ ఆధ్వర్యంలో పెదనందిపల్లి తదితర గ్రామాలకు చెందిన సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు అందరు కలసి రగ్గులు అందజేశారు. ఆదిరెడ్డి చినకన్నబాబు, పెంటారావు, జగన్నాథం, సన్యాసిరావు, నాగరాజు, సూరిబాబు, మూర్తి, కిషోర్, శ్రీనివాస్ తదితరులతో పాటు ఉపాధ్యాయులు సన్యాసినాయుడు, సింహాచలంనాయుడు, దండెంనాయుడు పాల్గొన్నారు.

బొర్రచింత గ్రామానికి వాగు దాటి వెళుతున్న సత్యసాయి భక్తులు

ధ్వజస్తంభం రాట ఊరేగింపు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది కొత్తూరులో కొత్తగా నిర్మిస్తున్న పద్మనాభ సీతారామాలయం వద్ద ప్రతిష్ఠించడానికి ధ్వజస్తంభం రాటను ఊరేగింపుగా తీసుకొచ్చారు. 70 ఏళ్ల పైబడిన చెట్టును అనంతగిరి ఏజెన్సీ నుంచి సేకరించి విజయరామరాజుపేట వంతెన వరకు ప్రత్యేక లారీలో తరలించారు. అక్కడ నుంచి ఆలయ ప్రాంగణం వరకు కోలాటాలు, మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా చేర్చారు. ఆలయ కమిటీ సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్
స్క్రీన్-1:
అఖండ-2
స్క్రీన్-2: మోగ్లీ

నేడు మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎంఈవో దివాకర్‌రావు తెలిపారు. 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 8, 9 తరగతుల విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలను ప్రదర్శిస్తారన్నారు. ఇక్కడ ప్రతిభ చాటిన విద్యార్థులను ఈ నెల 19, 20 తేదీల్లో జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఆయన వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ ఎస్సీ, బీసీ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెంటాడుతోంది. –ఎం.కోటేశ్వరరావు, ఎస్సీ, బీసీ కాలనీ, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయి ఈగలు, దోమల బెడద వెంటాడుతోంది. –పి.నాగేశ్వరరావు, సబ్బవరం ✓: వెంటనే వ్యర్థాలు తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. –డి.ప్రసాదరావు, సర్పంచి,సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే : ?: 95వవార్డు వరలక్ష్మీనగర్ ప్రధాన మార్గంలో గోతులు పూడ్చకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. –వర్మ, వరలక్ష్మీనగర్ ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపడతాం. –శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్, జోన్–8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం దళాయిపాలెంలోని తుపాను రక్షిత భవనం శిథిలావస్థకు చేరుకుంది. గోడలు పెచ్చులూడుతున్నాయి. –శ్రీను, స్థానికుడు ✓: సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. –రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

పెందుర్తి-అరకు మార్గం విస్తరించేదెప్పుడో..

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి-అరకు మార్గంలో రాకపోకలకు వాహన చోదకులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు విస్తరణ జరగనందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ దారిలో పలు దుకాణాలు ఏర్పాటు చేసి రోడ్డు స్థలాన్ని ఆక్రమిస్తున్నారు. దాంతో పర్యాటక వాహనాలు ఆయా దుకాణాల వద్ద నిలిపేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు రోడ్డు పొడవునా వివిధ సంస్థల ప్రచార బోర్డులు, ఫ్లెక్సీలు ఎక్కడికక్కడ పెట్టడంతో ఎదురెదురుగా భారీ వాహనాలు వచ్చేటప్పుడు చిన్న వాహనాలు రోడ్డు అంచు దాటి బెర్మ్‌ల వైపు వెళ్లలేని పరిస్థితి. ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగాయని స్థానికులు వాపోతున్నారు. ఈ మార్గంలో రోజురోజుకు పర్యాటకుల రద్దీ పెరుగుతున్నందున సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎదురెదురుగా భారీ వాహనాలు వస్తే అవస్థలే..

ఇరుకు దారిలో నిత్యం ఇక్కట్లే..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం జాజులవానిపాలెం నుంచి పి.భోనంగి మీదుగా కలపాక వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ జరగక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలోనే కలపాక 400 కేవీ సబ్‌స్టేషన్ ఉంది. విద్యాలయాలకు, పరిశ్రమలకు వెళ్లే వాహనాలతో ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది.

■ ఈ రోడ్డును ఎంత విస్తరించాలనే విషయమై కొన్నేళ్ల క్రితం ఆర్‌అండ్‌బి అధికారులు సర్వే చేసి రహదారిని ఆనుకుని ఉన్న భూములకు చెందిన లబ్ధిదారులతో పలుమార్లు సమావేశమయ్యారు. తర్వాత ఆ విషయాన్ని గాలికొదిలేశారు. కనీసం రహదారికి ఇరువైపులా బెర్మ్‌లు కూడా విస్తరించలేదు. భారీ వాహనాలు ఎదురెదురుగా వస్తే అతి కష్టంపై తప్పించుకోవాల్సిన పరిస్థితి.

■ ఈ దారిలోని ఓ కల్వర్టు శిథిలావస్థకు చేరింది. మరిశవానిపాలెం చెరువు వద్ద రహదారి అంచులు కోతకు గురై పెద్ద గొయ్యి ఏర్పడింది. పి.భోనంగి నుంచి వీఎల్ఎన్‌పురం మధ్య పెద్ద గుంతలు పడ్డాయి. ఈ మార్గంలో ఆరు ప్రమాదకర మలుపులు ఉన్నాయి. వాటి వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి ఈ రోడ్డు విస్తరణకు తగిన చర్యలు చేపట్టాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

జాజులవానిపాలెం-కలపాక రహదారి దుస్థితి

తికమక ప్రశ్నలు.. తీరైన సమాధానాలు

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న కళాశాల యాజమాన్య ప్రతినిధులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం చినముషిడివాడలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తికమక పెట్టే ప్రశ్నలకు చక్కని సమాధానలిచ్చి ప్రతిభ చాటారు. విద్యార్థులు జి.సాయి జెస్విత (ప్రథమ), ఎన్.సౌమ్య (ద్వితీయ), ఎం.ఎస్.ధైవిక్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు డీన్ ఎం.శ్రీనువాసు, ప్రిన్సిపల్ జి.యల్లంనాయుడు, ఏవో ఎస్.జగదీశ్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సీఎం సహాయ నిధి అందజేత

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 94వ వార్డు పురుషోత్తపురం గ్రామానికి చెందిన అనారోగ్య బాధితుడు రామకృష్ణకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2లక్షల ఎల్‌వోసీ ధ్రువీకరణ పత్రాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బుధవారం అందజేశారు. రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లా జగన్ మోహన్ పాత్రుడు, ఉరిటి లక్కీ గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

★ **ఉత్సవాలకు ఆహ్వానం:** వేంకటాద్రిపై దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో పాల్గొనాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును ఆలయవర్గాలు ఆహ్వానించాయి. ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి స్వామివారి ప్రసాదం అందజేశారు. వైకుంఠ ఏకాదశి, సుదర్శన హోమం, గోదా కల్యాణాల్లో పాల్గొనాలని కోరారు. తొలుత ఎమ్మెల్యేను శాలువ, స్వామివారి శేషమాలతో సత్కరించారు.

ఎమ్మెల్యేను కలిసిన వేంకటాద్రి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు

★ **మర్యాదపూర్వక కలయిక:** విశాఖ పార్లమెంటు తెదేపా నూతన అధ్యక్షుడిగా నియమితులైన చోడే పట్టాభిరామ్ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే శాలువతో సత్కరించారు.

చోడే పట్టాభిరామ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

ఓటరు అక్షరాస్యత కోసం క్లబ్‌ల ఏర్పాటు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజల్లో ఓటరు అక్షరాస్యత పెంచడం కోసం పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో 'ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్‌లు' ఏర్పాటు చేస్తున్నట్లు పెందుర్తి ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ అర్జునరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాల, పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో స్వీప్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్‌ల పనితీరు, ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఆయా క్లబ్‌ల ద్వారా ఇతరులకు ఓటరు అవగాహన కల్పించాలని కోరారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని శిక్షణ ఎస్సై వసంత చినబాబు సూచించారు. ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చినముషిడివాడ ద్రోణంరాజునగర్‌లో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ 'సేవా శిబిరం'లో భాగంగా బుధవారం ట్రాఫిక్ నియమాలపై అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ పీవో సుందరావు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని ఈ.భోనంగి, పి.భోనంగి, వెన్నెలపాలెం గ్రామాల్లో గురువారం ఉదయం 9గంటల నుంచి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పర్యటిస్తారని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని వినతులు స్వీకరిస్తారన్నారు. కూటమి శ్రేణులంతా పాల్గొనాలని కోరారు.

అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ గండివారి వీధికి చెందిన గండి శివాజీ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడలో రాణిస్తున్నాడు. ఈయన తండ్రి అప్పారావు వ్యవసాయ కూలీ. తల్లి ఈశ్వరమ్మ గృహిణి. శివాజీ రెండేళ్లుగా హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్)సంస్థలో ఒప్పంద పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈయన ఐటీఐ పూర్తిచేసి ఏడేళ్లుగా ఈ క్రీడలో తర్ఫీదు పొందుతూ పలు పతకాలు సొంతం చేసుకున్నాడు. ఇటీవల తమిళనాడులో జరిగిన జాతీయస్థాయి సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ తరఫున పాల్గొని ప్రతిభ చాటాడు. అనంతరం దిల్లీలో జరిగిన ఇండియా ట్రయల్స్‌లో రాణించి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అక్కడ కూడా రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నానని శివాజీ పేర్కొన్నాడు.

సాధించిన కప్‌తో గండి శివాజీ

సేవలకు గుర్తింపు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నిర్వహిస్తున్న 'విజనరీ ఇన్ సైట్స్' కార్యక్రమానికి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ జాతీయ స్థాయి అవార్డు ప్రకటించింది. ఇటీవల డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఆసుపత్రి ప్రజాసంబంధాల అధికారి కె.బంగార్రాజు సంబంధిత పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ తదితరులు బంగార్రాజును బుధవారం ఘనంగా సత్కరించి అభినందించారు.

సృజన వికాసం.. సామాజిక ప్రయోజనం

ఉత్సాహంగా మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

పెందుర్తి, న్యూస్‌టుడే: నిత్యం ప్రజలు ఎదుర్కొనే సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతూ.. విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలు ఉపాధ్యాయుల ప్రశంసలు పొందాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం పెందుర్తి పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. 11 ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9 తరగతుల విద్యార్థులు వివిధ నమూనాలు ప్రదర్శించారు. ఎంఈవో-1, 2 సువర్ణ, మధుసూదన్, ప్రధానోపాధ్యాయులు సీహెచ్.చిన్నమ్మలు ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. మండల స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ నమూనాలను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని ఎంఈవో మధుసూదన్ తెలిపారు.

పెందుర్తి పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

★ **వ్యర్థాలతో ఇంధన ఉత్పత్తి:** సమాజం నుంచి సేకరించిన వివిధ రకాల వ్యర్థాలను సరైన నిర్వహణ చేయడం ద్వారా బయోగ్యాస్, సేంద్రియ ఎరువులు తయారు చేసుకుని సంబంధిత వ్యర్థాలను పునర్వినియోగం చేయవచ్చు. ఈ విధానాన్ని తెలియజేసే నమూనాను రూపొందించాం. –ఎ.అనిత, ఆర్.భవానీ శంకర్, శాంతినగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల

★ **ఆగి ఉన్న రైల్లో పరిశుభ్రతకు..:** స్టేషన్లలో ఆగి ఉన్న రైల్లో మరుగుదొడ్లు వినియోగించేటప్పుడు వ్యర్థాలు పట్టాలపై పడకుండా 'రైల్వే టాయిలెట్ మేనేజ్‌మెంట్ సిస్టం' రూపొందించాం. లోకోపైలట్ వద్ద ఉండే మీట ద్వారా దీన్ని నిర్వహించవచ్చు. –బి.వంశీకృష్ణ, ఎం.ఈశ్వర్ కిరణ్, గుర్రమ్మపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల

★ **ఆటోమేటిక్ సీడ్ ప్రొటెక్టర్:** రైతులు పొలాల్లో పండించిన పంటను కోత కోసిన తర్వాత ప్రకృతి విపత్తుల నుంచి రక్షించుకునేందుకు ఈ నమూనా రూపొందించా. రైతులు యాప్ ద్వారా ఎక్కడి నుంచైనా దీన్ని నిర్వహించుకోవచ్చు. మీట నొక్కడం ద్వారా పంట నిల్వ చేసిన ప్లాట్‌ఫాంపై మూత ఏర్పడేలా రూపొందించా. –బి.జ్ఞానేశ్వరి, వేపగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల

★ **కార్బన్ ప్యూరిఫికేషన్ నమూనా:** పరిశ్రమల నుంచి ఉత్పత్తి అయ్యే కార్బన్‌ను శుద్ధి చేసి బయటకు విడిచిపెట్టే నమూనా రూపొందించాం. వివిధ పద్ధతుల ద్వారా ఇది పని చేస్తుంది. –కె.ముకేశ్, కె.సందీప్‌కుమార్, నరవ జెడ్పీ ఉన్నత పాఠశాల

★ **ఎయిర్ కండిషన్ ఫ్రేమ్:** వేడి గాలిని చల్లగా మార్చే నమూనా రూపొందించా. కోన్ ఆకారంలో ఉండే పరికరం గుండా వెళ్లిన గాలి రెండు రకాల గాలులను బయటకు పంపుతుంది. కోన్ ముందు వైపు నుంచి వెళ్లే గాలి చల్లగా, వెనుక నుంచి వెళ్లే గాలి వేడిగా ఉంటుంది. వివిధ వాతావరణ పరిస్థితుల్లో రైతులు పంట నిల్వ చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. –ఎ.హలశ్రీ, గుర్రమ్మపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల

వేడుకగా ధనుర్మాసోత్సవాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రెండవ పాశుర విన్నపం జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి వేకువజామున ధూపదీప సేవలు జరిపారు. తిరుప్పావై సేవా కాలం, తీర్థగోష్ఠి నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ★ సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుప్పావై సేవాకాలం వేడుకగా జరిగింది. అర్చకులు ధూపదీప సేవలు, ఆరాధనలు జరిపారు. రెండవ పాశుర విన్నపం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిరుప్పావై పారాయణం చేశారు.

వేపగుంట, న్యూస్‌టుడే : లక్ష్మీనరసింహనగర్ గోపీజనవల్లభస్వామి ఆలయంలో తితిదే ఆధ్వర్యంలో బుధవారం గోదా పాశుర ప్రవచన కార్యక్రమం చేపట్టారు. శ్రీకాంతాచార్యుల ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రతీరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఈ ప్రక్రియ ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా సబ్బవరంలోనూ నగర సంకీర్తన జరిగింది. భక్తులు అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తూ వేకువజామున వీధుల్లో తిరిగారు. రామాలయం వద్ద ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో దంగేటి నాగేశ్వరరావు, పెన్నం వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

తిరుప్పావై సేవాకాలంలో పాల్గొన్న భక్తులు

వేంకటాద్రిపై శ్రీనివాసుడికి హారతులిస్తున్న అర్చక స్వామి

సబ్బవరంలో అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ, నాయుడుపాలెం, వాడచీపురుపల్లి, వెన్నెలపాలెం, కలపాక, సినిమాహాల్‌కూడలి, లంకెలపాలెం గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత రామాలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 5 గంటలకు సీతారాముల ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. నగర సంకీర్తలనతో పాటు భజనలు చేశారు. భోగి పండగ వరకు ప్రతిరోజు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరవాడలో నగర సంకీర్తన, పూజలందుకున్న సీతారాములు

వ్యర్థాలకు నిప్పు... దట్టమైన పొగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీ ఎస్ఈజెడ్ సమీప కొండ ప్రాంతంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పారిశ్రామిక వ్యర్థాలు పడేసి నిప్పుపెట్టారు. పెద్దఎత్తున మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళన చెందారు. సంబంధిత అధికారులు నిఘాపెట్టి పర్యావరణానికి ఈ విధంగా విఘాతం కల్గిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులకు అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: క్షేత్ర సందర్శన నైపుణ్యాభివృద్ధికి దోహద పడుతుందని సబ్బవరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శంకర్ అన్నారు. కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం తృతీయ సంవత్సర విద్యార్థుల మార్కెటింగ్ విషయ పరిజ్ఞానంలో భాగంగా 'అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు - కాశీపట్నం సంత' అనే అంశంపై సర్వే చేసేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం సంతకు బుధవారం విద్యార్థులు బయలు దేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: ఉపాధి, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు బుధవారం విశాఖ ఇంజినీరింగు కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ప్రొఫెసర్ ఎన్.హరిబాబు వివిధ అంశాలపై వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పింఛనుదారుల దినోత్సవం

చినముషిడివాడలో పింఛనర్లను సన్మానిస్తున్న నిర్వాహకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: అఖిల భారత పింఛనర్ల దినోత్సవం బుధవారం పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. చినముషిడివాడలోని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 80 ఏళ్లు పైబడిన సీనియర్ పింఛనర్లను ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు తదితరులు పాల్గొన్నారు.

● పెందుర్తి శాఖా గ్రంథాలయంలో చేపట్టిన వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థల రాష్ట్ర పింఛనర్ల సంఘం అధ్యక్షుడు పి.మలేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీనియర్ పింఛనర్ పి.సత్యరాజును సత్కరించారు. పెందుర్తి, అడివివరం గ్రంథాలయాధికారులు బి.చంద్రకళ, ఎన్.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం పింఛనర్ల హక్కులను పరిరక్షించాలి

వేపగుంట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పింఛనర్ల హక్కులను కాలరాస్తే ఊరుకోబోమని విశ్రాంత రైల్వే ఉద్యోగుల సంఘం హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ పింఛనర్ల దినోత్సవాన్ని బ్లాక్‌డేగా నిర్వహించారు. ఇటీవల ప్రవేశపెట్టిన 'వేలిడేషన్ ఆఫ్ పెన్షన్ రూల్స్' వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాతగోశాల సమీప వాసుదేవ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్.వి.శేషాద్రి, రెడ్డి వెంకటరావు, వేదుల నర్సింగరావు, జి.వి.రమణ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాలను వక్తలు వివరించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరంలో ఈ వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కామిరెడ్డి దేముడు, బుద్ధ నర్సింహమూర్తి, ఎస్.రాఘవరావు, ఎస్.పరిదేశి నాయుడు తదితరులు మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు భగవద్గీత అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం 80 ఏళ్లు పూర్తయిన విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

నిరసన తెలుపుతున్న రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు

మరింత పారదర్శకంగా అంగన్‌వాడీ సేవలు

స్మార్ట్‌ఫోన్లు అందుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు అందజేయడం ద్వారా సమాచారాన్ని డిజిటలీకరణ చేసిన ప్రభుత్వం సేవలను మరింత పారదర్శకం చేసిందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పెందుర్తి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రత్నగిరినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సీడీపీవో డి.నీలవేణి, సూపర్‌వైజర్లు గీతాలక్ష్మి, మానస, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని 112 అంగన్‌వాడీ కేంద్రాలకు స్మార్ట్‌ఫోన్లు అందించినట్లు సీడీపీవో తెలిపారు. అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అందరూ ప్రతిజ్ఞ చేశారు.

'యాత్ర' విజయవంతానికి పిలుపు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఈ నెల 20న అనకాపల్లిలో జరగనున్న అటల్-మోదీ సుపరిపాలన యాత్ర, వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని భాజపా శ్రేణులు విజయవంతం చేయాలని 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం చినముషిడివాడలోని కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 95, 97వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో భాజపా నాయకులు, కార్యకర్తలు యాత్రకు తరలివెళ్లాలని నిర్ణయించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు

నానో ఎరువు వినియోగంతో సత్ఫలితాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: మేలైన పంటల దిగుబడికి నానో ఎరువు ఎంతగానో ఉపయోగపడుతుందని సబ్బవరం మండల వ్యవసాయ శాఖాధికారి పి.సత్యనారాయణ అన్నారు. వంగలి గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో నానో యూరియాపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. పి.రామకృష్ణ, కిశోర్ పాల్గొన్నారు.

కమనీయం అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే : సింహాద్రి అప్పన్నస్వామి దేవాలయంలో బుధవారం నిత్య కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

పథకాల సద్వినియోగంతో మేలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మత్స్య దిగుబడులు పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ విశాఖ జిల్లా జేడీ పి.లక్ష్మణరావు సూచించారు. చేపలరేవు సమీప భారత మత్స్య పరిశోధన సంస్థ (ఎఫ్ఎస్ఐ) ఆవరణలో బుధవారం మత్స్యకారులు, మత్స్య పరిశ్రమకు చెందిన ప్రతినిధులకు కార్యశాల నిర్వహించారు. ఎన్జీఓ సంస్థ షార్డ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

శిక్షణ పూర్తయిన ఎస్ఐలకు పోస్టింగ్

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో శిక్షణ ఎస్ఐగా ఆరు నెలలు పని చేసిన షేక్ జిలానీకి ఇదే స్టేషన్‌లో ఎస్ఐగా పోస్టింగ్ ఇస్తూ సీపీ శంఖబ్రత బాగ్చీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం విధుల్లో చేరగా.. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. మరో శిక్షణ ఎస్ఐ వసంత చినబాబు నాలుగో పట్టణ ఎస్ఐగా నియమితులయ్యారు. ★ **ఇద్దరికి బదిలీ:** ఇదే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్ఐలను సీపీ బదిలీ చేశారు. ఎస్ఐ దేముడునాయుడు సిటీ స్పెషల్ బ్రాంచి, విజయ్‌కుమార్ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు.

షేక్ జిలానీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఐ సతీశ్‌కుమార్

శేషాద్రినగర్‌లో శునకాల బెడద

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పరిధి దొగ్గవానిపాలెం సమీప శేషాద్రినగర్‌లో వీధికుక్కలు వీరవిహారం చేస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ పదుల సంఖ్యలో శునకాలు ఉండగా ఇతర ప్రాంతాల్లో పట్టుకున్న కుక్కలను ఇక్కడ విడిచిపెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అవి స్థానికులపై దాడి చేస్తున్నాయని వాపోతున్నారు. ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

(c) eenadu

కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్‌కు బీటలు

ఏడాదికే నాణ్యత బట్టబయలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: స్ట్రాంగ్‌రూమ్‌ను ఎంతో పటిష్ఠంగా.. అత్యంత కట్టుదిట్టంగా నిర్మిస్తారు. జిల్లాకే తలమానికంగా ఉండాల్సిన కలెక్టర్ కార్యాలయ రికార్డులు భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్‌ల గోడలు బీటలు వారాయి. సరిగ్గా ఏడాదికే నాణ్యత బట్టబయలు కావడం గమనార్హం. కలెక్టర్, జేసీ.. ఇతర జిల్లా అధికారులు విధులు నిర్వర్తించే చోటే ఇలా నాసిరకం పనులు చేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. కలెక్టరేట్ దస్త్రాలు భద్రపరచడానికి రెవెన్యూ భవన్ పక్కనే ప్రత్యేక గదులు నిర్మించారు. గతేడాది డిసెంబరు 16న అప్పటి కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ శివనారాయణ శర్మ లాంఛనంగా ప్రారంభించారు.

టేబుల్ టెన్నిస్ పోటీల్లో వైద్యురాలి సత్తా

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: విశాఖలో వైద్యులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో జిల్లాకు చెందిన డాక్టర్ జెబా అర్షియా సత్తా చాటారు. రెండు విభాగాల్లో రాష్ట్రస్థాయి టైటిల్స్‌ను సొంతం చేసుకుని అనంత జిల్లా కీర్తిపతాకను రెపరెపలాడించారు. అండర్-40 మహిళల సింగిల్స్ విభాగంలో నగరానికి చెందిన ఆమె ఫైనల్ పోటీలో సరజిత అనే డాక్టర్‌ను 11-8, 11-8, 11-7 స్కోరుతో చిత్తుగా ఓడించి ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. అలాగే డబుల్స్ విభాగంలో కూడా జెబా అర్షియా, సిరి జోడి టైటిల్‌ను అందుకున్నారు. డబుల్స్ కూడా జెబా అద్భుతమైన షాట్లతో అలరించి ట్రోఫీని సాధించారు. రెండు టైటిళ్లతో సగర్వంగా తిరిగొచ్చిన ఆమెను జిల్లా టీటీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బి.అక్బర్‌సాహెబ్, అధ్యక్షుడు పి.కేశవరెడ్డి, కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి, ఇతర సభ్యులు బి.మురళీధర్‌రావు, వి.సూర్యనారాయణ, రఘునాథరెడ్డి తదితరులు అభినందించారు.

ట్రోఫీలతో డాక్టర్ జెబా అర్షియా

ప్రకృతి వనరుల దోపిడీపర్వం

కొండలు, గుట్టలు కనుమరుగు

చుట్టూ తవ్వేయడంతో ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

తాడిపత్రి పట్టణం, తాడిపత్రి, న్యూస్‌టుడే: అక్రమ మట్టితవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తుండటంతో ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు కనుమరుగవుతున్నాయి. తాడిపత్రి మండలం యర్రగుంటపల్లిలో దందా సాగుతోంది. ప్రకృతి వనరుల్ని కొల్లగొట్టి అక్రమార్కులు జేబులు నింపుకొంటున్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల నుంచి దక్కాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నా... నియంత్రించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. కొందరు అధికారులు లంచాలకు అలవాటు పడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

కరిగిపోతున్నాయ్..

యర్రగుంటపల్లి పరిధిలోని కొండలు, గుట్టలు అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారాయి. ఎలాంటి అనుమతులను లేకున్నా పలు చోట్ల కొండల్ని కరిగించి గ్రావెల్, మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా భారీ యంత్రాల సాయంతో తవ్వకాలు చేపడతూ అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

- రోజూ వందకుపైగా ట్రాక్టర్లు, టిప్పర్లతో మట్టిని తరలించి... రహదారుల పనులు, ప్రైవేటు లేఅవుట్ల చదును, ఇతర అవసరాలకు రవాణా చేసి జేబులు నింపుకొంటున్నారు. టిప్పర్ మట్టికి రూ. 6 వేల నుంచి 7 వేల వరకు, ట్రాక్టర్ మట్టిని రూ.2 వేల నుంచి 3వేల వరకు అక్రమార్కులు విక్రయిస్తున్నారు.

భూములనూ వదల్లేదు

ప్రభుత్వం యర్రగుంటపల్లిలో పేదలకు కేటాయించిన స్థలాలలోనూ ఇష్టారాజ్యంగా తవ్వకాలను చేపట్టారు. దీంతో సదరు స్థలాలు కుంటలను తలపిస్తున్నాయి. మరోవైపు అక్కడ తీగలతో ఉన్న విద్యుత్తు స్తంభాల చుట్టూ తవ్వేస్తున్నారు. ఫలితంగా అవి ప్రమాదకరంగా మారాయి. ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోపిడీపర్వం కొనసాగుతున్నా సంబంధిత అధికారులకు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేసి.. ప్రకృతి వనరుల్ని కాపాడాలని కోరుతున్నారు.

మట్టిని తవ్వేస్తున్నారు ఇలా..

అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు

-సోమశేఖర్, తహసీల్దారు, తాడిపత్రి

గనుల శాఖ అధికారులతో మాట్లాడి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ప్రాంతాలను పరిశీలిస్తాం. అక్రమ రవాణా చేసే వాహనాలను జప్తు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. ఆయా ప్రాంతాలలో రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం.

ధర చూస్తే గుడ్లు తేలేయాల్సిందే

ధర్మవరం పట్టణం, కదిరి, న్యూస్‌టుడే: మార్కెట్లో కోడిగుడ్ల ధర రికార్డు స్థాయిలో పెరిగింది. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా బుధవారం హోల్‌సేల్ ఒక్కోటి రూ.7కు, రిటైల్‌గా అయితే రూ.7.50 చేరింది. ఈ లెక్కన డజను గుడ్లు హోల్‌సేల్ కాకుండా బయట అంగళ్లలో రూ.90 పలుకుతుండటంతో వినియోగదారులు గుడ్లు తేలేస్తున్నారు.

గుడ్ల వినియోగం పెరగడం, ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతులు సాగడమే ఇందుకు కారణం. ఈ ఏడాది సెప్టెంబరులో ఒక గుడ్డు రూ.5.75కు విక్రయించారు. నెల రోజులపాటు ఇదే ధర నిలకడగా కొనసాగింది. అక్టోబరులో రూ.25 పైసలు పెరిగి రూ.6కు చేరింది. నవంబరులో ఏకంగా గుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. వాతావరణంలో మార్పుల కారణంగా వర్షాలు కురవడం, చలితీవ్రత పెరగడంతో రూ.7కు చేరింది. చికెన్, పొట్టేలు మాంసపు ధరలు పెరుగుతుండటంతో పేదలు కోడిగుడ్లపై ఆసక్తి చూపించారు. కానీ వాటి ధర పెరగడంతో కొనుగోలు చేయలేని పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు.

దిల్లీ, మహారాష్ట్రలకు ఎగుమతి

ఈ ఏడాది ఉత్తరాది రాష్ట్రాల్లో పౌల్ట్రీ పరిశ్రమ భారీగా దెబ్బతింది. దీంతో కర్ణాటక, బళ్లారి ప్రాంతాల నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు గుడ్లు ఎగుమతి అవుతున్నాయి. మన జిల్లాకు కూడా అక్కడే నుంచి గుడ్లు సరఫరా అవుతున్నాయి. దీంతో గిరాకీ పెరిగింది. శ్రీసత్యసాయి జిల్లాలో బ్రాయిలర్, లెయింగ్ హెన్స్ (గుడ్లు పెట్టే కోళ్లు) 14.75 లక్షల సంపద ఉంది. వీటిలో గుడ్లు పెట్టే కోళ్ల సంఖ్య కేవలం మూడు లక్షల లోపే ఉండటంతో గుడ్ల ఉత్పత్తి ఆశాజనకంగా లేదు. దీంతో బయట ప్రాంతాల నుంచి గుడ్లను వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. చలి తీవ్రత తగ్గే వరకు గుడ్ల ధరలు తగ్గుముఖం పట్టవని నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్(నెక్) ప్రతినిధులు చెబుతున్నారు.

ఈ-పంట నమోదుకు కొత్త యాప్

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో రబీ-2025-26 లో వర్షాధారంతో పాటు బోర్ల కింద సాగైన పంటలను డిజిటల్ క్రాప్ సర్వే(ఈ-పంట నమోదు) రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక యాప్‌ను రూపకల్పన చేసి విడుదల చేసింది. రబీసీజన్‌లో సాగైన పంటలన్నీ ఈ-పంట యాప్‌లో నమోదు చేయాలని జేడీఏ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. యాప్‌ను 6.1 నుంచి 6.5కు నవీకరించారు. జిల్లాలో 61,475 హెక్టార్లలో వివిధ పంటలు సాగులో ఉన్నాయన్నారు. రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలన్నీ మ్యాపింగ్ చేశామన్నారు. సర్వే నంబర్ల వారీగా ఏయే పంటలు ఎంతెంత సాగు చేశారన్న సమాచారం ఆర్ఎస్‌కేలకు పంపామని, ఈ-పంట నమోదు మొదలుపెట్టి, 2026 ఫిబ్రవరి 28వ తేదీలోపు ఈ-పంట నమోదు వందశాతం పూర్తి చేయాలని జేడీఏ మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఈ-పంట నమోదుపై నిత్యం ఏడీఏలు, మండల వ్యవసాయాధికారులు పర్యవేక్షించి, సకాలంలో పూర్తి చేయాలని జేడీఏ ఆదేశాలు జారీ చేశారు.

జమ్మలబండలో కొత్తరకం మల్బరీ సాగు

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని జమ్మలబండ పట్టుపరిశ్రమ కేంద్రంలో పైలెట్ ప్రాజెక్టుగా మల్బరీ సాగు చేయనున్నట్లు పట్టుపరిశ్రమ శాఖ జేడీ శోభారాణి తెలిపారు. ఆమె బుధవారం ఇక్కడ మాట్లాడుతూ ఈ కేంద్రంలో ఒడిశాలో రైతులు సాగుచేస్తున్న టస్సర్, అర్జున, సోము, సొల్లు రకాల మొక్కలను పెంచుతామన్నారు. మూడేళ్ల తర్వాత వాటిపైనే పెంచే పురుగుల ద్వారా పట్టుగూళ్ల పెంపకం జరుగుతుందన్నారు. పట్టు రైతులను ప్రోత్సహించేందుకు ఈ పైలెట్ ప్రాజెక్టును అమలు చేస్తామని, ఉపాధి హామీ పథకం నిధులు వెచ్చిస్తామన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కుంచిటిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, ఏడీ హనుమంతనాయక్, ఏపీఓ జగదీశ్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మొక్కలతో జేడీ శోభారాణి, ఏడీ హనుమంతనాయక్, తదితరులు

రాష్ట్ర సదస్సులో అనంత కలెక్టర్

జిల్లా సచివాలయం : రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సుకు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ హాజరయ్యారు. తొలి రోజు శాఖల వారీగా సాధించిన పురోగతిని ఆయా శాఖల కార్యదర్శులు వివరించారు. సదస్సు నిర్వహణ ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారం చేశారు. కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్సు హాలులో వర్చువల్ విధానం ద్వారా ప్రసారం చేయడం చేశారు. జేసీ శివనారాయణ శర్మ, డీఆర్‌ఓ మాలోల, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. రెండో రోజైన గురువారం సదస్సు జరగనుంది. దీనికి కలెక్టర్‌తోపాటు ఎస్పీ జగదీశ్ హాజరు కానున్నారు.

అన్న క్యాంటీన్లకు విశేషాదరణ

- కొత్తగా నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటుకు చర్యలు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రారంభమైన అన్న క్యాంటీన్లు నిత్యం వేలాది మంది కడుపులు నింపుతున్నాయి. ఇప్పటిదాకా ఉమ్మడి జిల్లాలో 23.61 లక్షలు మంది అల్పాహారం చేయగా.. 40 లక్షల మందికిపైగా భోజనం చేయడం విశేషం. రూ. 5కే అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కడుపు నిండా పెడుతుండటంతో రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. ఈనేపథ్యంలో మరికొన్ని ప్రాంతాల్లో అన్నక్యాంటీన్ల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. కొత్త వాటిని అందుబాటులోకి తెస్తున్నారు. మరో నాలుగు నియోజకవర్గాల్లో క్యాంటీన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. స్థలాన్ని సేకరించి నిర్మాణాలు ప్రారంభించారు. రాప్తాడులో వంద శాతం నిర్మాణం పూర్తికాగా త్వరలో ప్రారంభించబోతున్నారు. శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం, ఉరవకొండ, పెనుకొండలో 80 శాతం పనులు పూర్తి అయ్యాయి. వాటిని కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

మొత్తం:	15
త్వరలో ప్రారంభించేవి :	1
తుది దశకు చేరినవి:	3

రాప్తాడులో ప్రారంభానికి సిద్ధంగా అన్న క్యాంటీన్

ప్రాంతాల వారీగా ఇలా..

ప్రాంతం	అల్పాహారం తిన్నవారు	భోజనం చేసినవారు
అనంతపురం	5,17,822	9,26,146
గుంతకల్లు	1,74,165	2,52,845
కళ్యాణదుర్గం	1,66,508	2,90,184
రాయదుర్గం	1,62,947	3,06,317
తాడిపత్రి	1,46,523	2,41,523
గుత్తి	89,942	1,95,617
హిందూపురం	4,10,538	6,45,191
ధర్మవరం	3,19,710	5,11,854
కదిరి	1,37,647	2,41,418
మడకశిర	1,33,827	2,19,086
పుట్టపర్తి	1,02,055	1,73,528

ఘనంగా అయ్యప్ప పడి పూజోత్సవం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : అనంత నగరంలోని హెచ్ఎల్సీ కాలనీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం రాత్రి పడి పూజోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వందలాదిమంది స్వాములతో మందిరం కిటకిటలాడింది. మహాగణపతి, నవ గ్రహ పూజతో ఉత్సవం ప్రారంభమైంది. అయ్యప్ప స్వామికి అష్టోత్తర శతనామావళి, సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తరం నిర్వహించారు. గురుస్వామి 1108 మార్లు అయ్యప్ప స్వామి నామస్మరణ చేయగా వందలాదిగా తరలివచ్చిన మాలధారులు శ్రుతి కలిపారు.

కరకముక్కల గ్రామ పొలాల్లో ప్రమాదకరంగా తీగలు, స్తంభం

పొలాల్లో పెను ప్రమాదం

ఒరిగిన విద్యుత్తు స్తంభాలు

విడపనకల్లు మండలం కరకముక్కల, హావళిగి గ్రామాల్లోని పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఒకవైపునకు ఒరిగిపోయాయి. రైతులు వ్యవసాయ పనులు చేసేటప్పుడు అవి తగులుతాయని భయాందోళనకు గురవుతున్నారు. గాలి వీచినప్పుడు తీగలు ఒకదాకొకటి రాసుకుని మంటలు వస్తున్నాయని, తద్వారా అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీగలు వాలి ఉండటం వల్ల పొలాలకు వెళ్లలేకపోతున్నామని వాపోతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన తీగలు, స్తంభాలు సరి చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, విడపనకల్లు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

సత్కారం అందుకున్న పెన్షనర్లతో సంఘం ప్రతినిధులు

అనంతపురం (రుద్రంపేట), న్యూస్‌టుడే : ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న గౌడ్ అన్నారు. బుధవారం లలితకళాపరిషత్‌లో అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఖజానా శాఖ డీడీ రమణయ్య, సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు సుబ్రహ్మణ్యం, ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ అక్బర్ సాహెబ్, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, ఏపీఎన్జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమోహన్ పాల్గొన్నారు. పెన్షనర్ల సంఘ నాయకులు మాట్లాడుతూ చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఖజానా శాఖ డీడీ మాట్లాడుతూ ఆర్థికపరమైన బిల్లులు సకాలంలో విడుదల చేస్తామన్నారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి జయరామప్ప, కోశాధికారి రామకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో భారీ జనరేటర్ తరలింపు

వ్యాపారికి రూ.1.38 కోట్ల జరిమానా

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : నవంబరు 29న బెంగళూరు నుంచి పశ్చిమ బెంగాల్‌కు నకిలీ పత్రాలతో భారీ జనరేటర్‌ను తరలిస్తున్న వ్యాపారి ఓం ప్రకాశ్ నుంచి అనంతపురం వాణిజ్య పన్నుల శాఖ అధికారులు రూ.1.38 కోట్ల జరిమానా వసూలు చేశారు. ఈకేసులో వ్యాపారి సుప్రీం కోర్టుకు వెళ్లగా అభియోగం నిజమని తేలడంతో అపరాధ రుసుం వసూలు చేయమని తీర్పు వచ్చిందని అనంతపురం సర్కిల్ డీసీటీఓ భరత్ మోహన్ బుధవారం తెలిపారు. అనంతపురానికి సమీపంలోని మరూరు టోల్‌గేట్ వద్ద వాహనంలో తరలిస్తున్న జనరేటర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

41 రోజులు.. 1,982 జనన ధ్రువపత్రాలు

- కొమరేపల్లి తరహాలోనే పోట్లమర్రిలో జారీ
- వెలుగులోకి వస్తున్న బోగస్ బాగోతాలు

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, పుట్టపర్తి: శ్రీసత్యసాయి జిల్లాలో బోగస్ జనన ధ్రువీకరణ పత్రాల జారీ కొనసాగుతోంది. ఇటీవలే అగళి మండలం కొమరేపల్లి పంచాయతీలో వేల సంఖ్యలో ధ్రువపత్రాల జారీ చేయడంపై వరుస కథనాలతో 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని రద్దు చేసింది. ఈక్రమంలో బత్తలపల్లి మండలం పోట్లమర్రి పంచాయతీలో ఇలాంటిదే మరొకటి వెలుగుచూసింది. పోట్లమర్రి పంచాయతీ జనాభా 1,467 మంది కాగా 2023లో బత్తలపల్లి గ్రామ పంచాయతీ నుంచి వేరైంది. అప్పటి నుంచి ఇక్కడ నలుగురు కార్యదర్శులు మారారు. ప్రస్తుతం భాస్కర్ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. ఈ ఏడాది నవంబరు 1 నుంచి డిసెంబరు 11వ తేదీ వరకు ఈ పంచాయతీ నుంచి 1,982 జనన ధ్రువపత్రాలు జారీ అయ్యాయి.

- ఇటీవల పోట్లమర్రి పంచాయతీ పరిధిలో జారీ అయిన 3 ధ్రువపత్రాలపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో విచారణ చేపట్టాలని ఉన్నతాధికారుల నుంచి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణికి ఆదేశాలొచ్చాయి. దీంతో జనన, మరణాల నమోదు విభాగం జిల్లా గణాంకాధికారి కళాధర్, సహాయ గణాంక అధికారి సూర్యనారాయణ, ఉపగణాంకాధికారి రాజేంద్రప్రసాద్ విచారించారు. 1,982 జారీ కావడమేకాకుండా 124 ధ్రువపత్రాలు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు.

ఎంతటి వారైనా ఉపేక్షించం

- ఫైరోజాబేగం, డీఎంహెచ్‌ఓ

పోట్లమర్రి, కొమరేపల్లి పంచాయతీల్లో బోగస్ జననధ్రువీకరణ పత్రాలపై విచారణ చేయించి రద్దు చేశాం. వీటితో పాటు మరిన్ని పంచాయతీల్లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాం. ఇప్పటికే ఆయా పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేయాలని చెప్పాం. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బాధ్యులను ఉపేక్షించేది లేదు.

పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం

నేరగాళ్లు పంచాయతీ లాగిన్ ఐడీ, పాస్‌వర్డులను హ్యాక్ చేసి... బోగస్ ధ్రువపత్రాలు జారీ చేసి దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. కొమరేపల్లి పంచాయతీ.. కరోనా తర్వాత రావుడి పంచాయతీ నుంచి వేరైంది. అప్పటి నుంచి అక్కడ నలుగురు పంచాయతీ కార్యదర్శులు మారారు. ఏఒక్కరూ లాగిన్ ఐడీ, పాస్‌వర్డు కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఐదో కార్యదర్శి మహేశ్ వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకోగా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. తాజాగా పోట్లమర్రిలోనూ ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు మారినా.. ఒక్కరూ దరఖాస్తు చేసుకోలేదు. దీంతో వారి లాగిన్‌పై ఎవరు... ఎక్కడ ఏమి చేస్తున్నారో తెలియడం లేదు. ఆ శాఖ ఉన్నతాధికారులు సైతం ఈ విషయంపై దృష్టి సారించలేదు. కొమరేపల్లి వ్యవహారంపై కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ జిల్లా పంచాయతీ అధికారులను నివేదిక కోరినట్లు తెలిసింది.

రద్దుకు ఆదేశాలు..

జిల్లాలో బోగస్ ధ్రువపత్రాల జారీ అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. నకిలీ ధ్రువపత్రాలని తెలితే వెంటనే రద్దు చేయాలని వైద్య, ఆరోగ్య, పంచాయతీశాఖల జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. పోట్లమర్రిలో జారీ అయిన ధ్రువపత్రాలను రద్దు చేయాలని ఆదేశాలు రావడంతో గణాంకాధికారులు ఆ మేరకు చర్యలు తీసుకున్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం చేయండి

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే : రక్తదానం ప్రాణదానంతో సమానమని.. స్వచ్ఛందంగా చేయాలని జేఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు పిలుపునిచ్చారు. జేఎన్‌టీయూలో బుధవారం ఎన్ఎస్ఎస్-2, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించాయి. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ప్రసంగిస్తూ నిత్యం ఎవరికో ఒకరికి రక్తం అవసరమవుతుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తం అందించడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ రక్తదానం అత్యంత గొప్ప సేవగా భావించాలన్నారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలన్నారు. సుమారు 200 మందికిపైగా విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, మెకానికల్ విభాగాధిపతి కల్యాణిరాధ, రెడ్‌క్రాస్ అధికారులు లక్ష్మణప్రసాద, రమేష్‌నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఖాద్రీశుని ఆశీస్సులతో జనం సుభిక్షంగా ఉండాలి

నూతన కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, ఈవో, అర్చకులు

కదిరి, న్యూస్‌టుడే: ఖాద్రీశుని ఆశీస్సులతో జనం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు. ఆలయ 2026 నూతన కాలమానిని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కదిరి ప్రాంత అభివృద్ధికి తాము చేసే ప్రతి ప్రయత్నంలో భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఖాద్రీశుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 30వ తేదీ తెల్లవారుజామున జరిగే ముక్కోటి ఏకాదశి అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టినట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారథిచార్యులు, నాయకులు సురేష్‌బాబు, ఎద్దుల కృష్ణమూర్తి, కృష్ణమోహన్‌నాయుడు, మహానోర్, శరత్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ సమాచారం...

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ధనుర్మాసం సందర్భంగా గురువారం నుంచి వేకువజామునే పూజా కార్యక్రమాలు మొదలవుతాయి. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు, 8 గంటల నుంచి 10 గంటల వరకు రెండు పర్యాయాలు అభిషేకాలు. తర్వాత 10 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

జీవిత పాఠం.. సాహస కృత్యం!

హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు శిక్షణ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే : జేఎన్‌టీయూలో సాంకేతికవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన సాహసకృత్యాల శిబిరంలో గోవా, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. అనంత జిల్లా నుంచి 10 మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం. జేఎన్‌టీయూలోని సహ ఆచార్యురాలు డాక్టర్ మమత పర్యవేక్షణలో విద్యార్థులు క్యాంప్‌లో పాల్గొన్నారు. బీటెక్ విద్యార్థులు వివిధ సాహసకృత్యాలు ప్రదర్శించారు. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులను ఆదుకొనే నైపుణ్యం సంపాదించారు. ఎముకలు కొరికే చలిలో పర్వతాలు అధిరోహించారు. విభిన్న వాతావరణంలో విశిష్ట కార్యక్రమాలు నిర్వహించడం విశేషం.

ఏమి చేశారంటే?

నదిలో పడవ నడుపుతున్న వాలంటీర్లు

బీటెక్ పూర్తి చేసి ఇంజినీరు వృత్తికే పరిమితం కాకుండా వాలంటీర్లుగా సేవా కార్యక్రమాలు చేస్తూనే భిన్నమైన పరిస్థితుల అవగాహన కోసం హిమాచల్‌ప్రదేశ్‌కు వెళ్లారు. అక్కడ పర్వతారోహణ, నదులు దాటడం, పడవ నడపటం, తాడుసాయంతో కొండలు ఎక్కడం, దిగడం, తాడుతో తాత్కాలిక వంతెన నిర్మించడం, చలిప్రాంతంలో శిబిరాలు ఏర్పాటు చేయడం వంటివి చేశారు. నిప్పును సృష్టించడం, వ్యర్థాల నిర్వహణ, శుభ్రత పాటించడం, పర్యావరణ పరిరక్షించడం, ఇతర రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవడం, తదితర అంశాలు ఈ శిబిరంలో అభ్యసించారు.

విపత్తుల వేళ సాయం అందించేలా..

- శేషాద్రి, బీటెక్

శిబిరానికి ఐదు రాష్ట్రాల నుంచి 50 మంది వాలంటీర్లు వచ్చారు. అక్కడ ఎన్నో సాహస కృత్యాలపై శిక్షణ ఇచ్చారు. ఎన్నో విషయాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం నేర్చుకొన్నాం. ఇలాంటి శిబిరాలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయి.

మొదట్లో భయపడ్డాం..

- హరిత, బీటెక్

నది పక్కనే మా శిబిరం ఉంది. కొండలు, నదులు, మంచు చూసి భయపడ్డాం. సాహస కృత్యాలు చేయడం సాధ్యమా అనుకున్నాం. కాని అక్కడ నేర్చుకొన్న అంశాలతో పర్వతాలు ఎక్కాం. తాడుసాయంతో నదులు దాటాం, పడవ నడిపా. తీవ్రమైన చలిలోనూ సాహస కృత్యాలు నిర్వహించాం.

ఏఎంసీల విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఏర్పాటు

జిల్లా అధ్యక్షుడిగా రాంప్రసాద్‌రావు

రాంప్రసాద్‌రావును సత్కరిస్తున్న కార్యవర్గ సభ్యులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డుల విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం అనంతపురంలోని బాలాజీ కల్యాణ మండపంలో పెన్షనర్స్ డే జరుపుకొన్నారు. ముందుగా పెన్షనర్ పితామహుడు డీఎస్ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. 75 ఏళ్లు దాటిన పెన్షనర్లను శాలువా, పూలదండలతో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రాంప్రసాద్(రాప్తాడు), గౌరవాధ్యక్షుడిగా పాటిల్ విశ్వనాథరెడ్డి, సలహాదారుడిగా అడవిరెడ్డి, కార్యదర్శిగా విరూపాక్షప్ప(రాయదుర్గం), కోశాధికారిగా గంగాధరప్ప, ఉపాధ్యక్షుడిగా జి.ఆదినారాయణ(ధర్మవరం), సంయుక్త కార్యదర్శిగా ఆనంద్(తాడిపత్రి), న్యాయ సలహాదారుగా సత్యనారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా కుళ్లాయప్ప(తాడిపత్రి), కిష్టప్ప(కదిరి), మోహన్‌బాబు(హిందూపురం), మహబూబ్‌పీరా(పుట్టపర్తి), అశ్వర్థనారాయణ(అనంతపురం), లింగారెడ్డి(అనంతపురం), వన్నూరుస్వామి(కళ్యాణదుర్గం), రఘునాథరెడ్డి(కదిరి), చలమరాజు(తాడిపత్రి), నాగిరెడ్డి(మడకశిర), చంద్రశేఖర్(అనంతపురం) ఎన్నుకున్నారు. ఏఎంసీల విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు రాంప్రసాద్‌రావు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిని కార్యవర్గ సభ్యులంతా సన్మానించారు.

పి.సిద్ధరాంపురం వాసి సత్తా

ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్‌కు ఎంపిక

హరికృష్ణ ప్రసాద్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పి.సిద్ధరాంపురం గ్రామానికి చెందిన తాళ్లూరు హరికృష్ణ ప్రసాద్ ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఐఈఎస్)కి ఎంపికయ్యారు. 2017లో దిల్లీ ఐఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన హరికృష్ణ ప్రసాద్ 2017 నుంచి 2022 వరకూ ఓ ప్రైవేట్ సంస్థలో సివిల్ ఇంజినీర్‌గా పని చేశారు. 2024 ఫిబ్రవరి నుంచి కుప్పం జిల్లా రామకుప్పం మండలం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన ఐఈఎస్ పరీక్షలు రాసి ప్రతిభ చాటారు. జనవరిలో ప్రిలిమ్స్, ఆగస్టులో మెయిన్స్‌లో అర్హత సాధించాడు. నవంబర్‌లో ఇంటర్వ్యూ నిర్వహించగా తాజాగా విడుదల అయిన సివిల్ ఫలితాల్లో ఆల్ ఇండియాలో 22వ ర్యాంక్‌ను సాధించారు. తండ్రి తాళ్లూరు వెంకటేశ్వర ప్రసాద్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ తాజాగా పదవీవిరమణ పొందారు. తల్లి నిర్మల గృహిణి.

19న ఇంటర్ అధ్యాపకులకు అవగాహన సదస్సు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఇంటర్మీడియట్ కళాశాలల్లో అధ్యాపకులకు మంగళకర జూనియర్ కళాశాలలో ఈనెల 19న అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెన్నకేశవప్రసాద్ తెలిపారు. ఇంటర్ బోర్డు పరీక్షల నిర్వహణ ప్రత్యేకాధికారి రమేష్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ సురేష్‌బాబు ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. ఇంటర్ సిలబస్, పరీక్షా విధానంలో సంస్కరణలపై శుక్రవారం ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు ప్రారంభం అవుతుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపళ్లు, అధ్యాపకులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని డీఐఈవో కోరారు.

జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు బాలిక

ఇలాహిసిద్ర

అనంతపురం (క్రీడలు): మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 విభాగం పాఠశాల క్రీడల బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన ఇలాహి సిద్ర ఎంపికైంది. సీవీఆర్ మెమోరియల్ పాఠశాలలో చదువుతున్న బాలిక రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభను చాటడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో ఆమె ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన ఇలాహీని కరస్పాండెంట్ నగేష్, హెచ్ఎం అరుణ్‌లు అభినందించారు.

శాసనాల పరిరక్షణకు కేంద్రానికి లేఖ

చలివెందుల శాసనం పరిస్థితిని చిత్రాలతో చూపుతున్న మైనాస్వామి

గోరంట్ల, న్యూస్‌టుడే: దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న ప్రాచీన శాసనాలు కాలగర్భంలో కలిసిపోకముందే కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చారిత్రక పరిశోధకుడు మైనాస్వామి కోరారు. ఆయన బుధవారం స్థానిక మాధవరాయ ఆలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర పురావస్తు, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఈమేరకు లేఖ పంపుతున్నట్లు తెలిపారు. కేంద్రం పరిధిలోని శాసనాల పరిరక్షణ విభాగం మైసూరులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన తుళువ వంశావళిని వివరిస్తున్న చలివెందుల శాసనం 2018లో ముక్కలైందన్నారు. గోరంట్ల మాధవరాయగుడి సమీపంలో శాసనాలు కలిగిన రెండు పెద్ద గుండ్లను పగలగొట్టారని చెప్పారు. వాటి పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఈ లేఖలో కేంద్ర మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు.

నిందితుడిపై చర్యలకు మంత్రి ఆదేశం

పెనుకొండ: అయిదేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, బాలికకు మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చూడాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్‌ను చరవాణిలో ఆదేశించారు. కొత్తచెరువు మండలంలో జరిగిన ఈ అమానవీయ ఘటనపై బుధవారం మంత్రి స్పందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, వారు ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలన్నారు. మహిళల పట్ల గౌరవంగా మెలిగేలా మగపిల్లలకు నైతిక విలువలు బోధించాలన్నారు. అతివలతో అనుచితంగా ప్రవర్తించే వారిపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు నీలాంబరి

వేపులపర్తి (బ్రహ్మసముద్రం), న్యూస్‌టుడే: మండలంలోని వేపులపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.నీలాంబరి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రోషన్‌భాష తెలిపారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన కోకో పోటీల్లో నీలాంబరి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ సచిన్, ఉపాధ్యాయ సిబ్బంది క్రీడాకారిణి నీలాంబరికి అభినందనలు తెలిపారు.

హోరాహోరీగా సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు

తలపడుతున్న తమిళనాడు, పుదుచ్చేరి జట్లు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే : ప్రతిష్ఠాత్మకమైన సంతోష్ ట్రోఫీ జాతీయ సీనియర్ ఫుట్‌బాల్ పోటీల్లో తమిళనాడు, పుదుచ్చేరి జట్లు శుభారంభం చేశాయి. బుధవారం ఆర్డీటీ ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన పోటీలు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఆంధ్ర, పుదుచ్చేరి జట్ల మధ్య జరిగిన పోటీ చివరి వరకు నువ్వా....నేనా అన్నట్లుగా జరిగింది. చివరిలో అనూహ్యంగా పుంజుకున్న పుదుచ్చేరి క్రీడాకారులు రెండు గోల్స్ సాధించడంతో విజయం వరించింది. ఆంధ్ర జట్టును 3-1 గోల్స్ తేడాతో పుదుచ్చేరి జట్టు ఓడించింది. ఆట ప్రథమార్ధం ముగిసే సరికి పుదుచ్చేరి జట్టు ఒక గోల్ సాధించింది. ద్వితీయార్ధం ప్రారంభం కాగానే ఆంధ్ర జట్టు కూడా ఒక గోల్ నమోదు చేయడంతో సమఉజ్జీగా నిలిచాయి. అయితే పుదుచ్చేరి ఆటగాళ్లు ఊహించని రీతిలో విరుచుకుపడటంతో ఆట నిర్ణీత సమయం ముగిసే ముందు రెండు గోల్స్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆంధ్ర జట్టు ఆశలపై నీళ్లు చల్లారు. మరో పోటీలో తమిళనాడు జట్టు అండమాన్ నికోబార్ జట్టుపై 6-0 గోల్స్ తేడాతో అతిసునాయసంగా నెగ్గింది. సంతోష్‌ట్రోఫీ జి-గ్రూపులో బలమైన తమిళనాడు జట్టు ఆటగాళ్లు ఆట ప్రథమార్ధం నుంచి గోల్స్ పరంపర కొనసాగించారు. అండమాన్ జట్టు కనీసం ఒక్క గోల్ కూడా చేయలేక చతికిలబడింది. ఈ పోటీలను రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి డేనియల్ ప్రదీప్, ఇతర సభ్యులు ప్రారంభించారు. ఆర్డీటీ ఫుట్‌బాల్ క్లబ్‌ల సమన్వయకర్తలు, జిల్లా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

19న మడకశిరలో ఉద్యోగమేళా

పుట్టపర్తి, మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో మడకశిరలోని ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 19న నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో 11 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పీజీ పూర్తి చేసి, 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన వారికి రూ.15వేలు నుంచి రూ.25వేలు వరకు వేతనం అందిస్తారని తెలిపారు. అర్హులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 99666 82246 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

ఉపాధి పథకం నిర్వీర్యం చేయడం తగదు

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి, ప్రతినిధులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం చట్టంలో మార్పులతో పనుల కల్పన ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంటుందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి వాపోయారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును మారుస్తూ 'రామ్-జీ'గా మార్చడం అంటే ఆయన్ను అవమానించడమేనన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు అంటే భాజపాకు పడదని ఆరోపించారు. భూస్వాములు, కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా ఉపాధి పథకానికి చట్టసవరణ చేయడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం గతంలో మాదిరి ఉపాధిని కల్పించడం హక్కుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చెన్నరాయుడు, వజ్రకరూరు సీపీఐ మండల కార్యదర్శి దూదేకుల హసీన్, సీనియర్ నాయకులు తిప్పయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

22న డాక్ అదాలత్

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే : పోస్టాఫీసుల్లో అందిస్తున్న సేవల్లో ఎపుడైనా ఇబ్బంది కలిగిందా? మీ సమస్యను తపాలాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలనుకుంటున్నారా..? అయితే ఈనెల 22న తపాలాశాఖ పోస్టుమాస్టర్ జనరల్ (కర్నూలు), బి-క్యాంప్ కార్యాలయం అధికారులు డాక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. తపాలా సేవల్లో ఎదురైన సమస్యలను ఈనెల 19వ తేదీ లోపు పోస్టల్ ఎన్వలప్ కవరుపై బి.నాగేనాయక్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్టుమాస్టర్ జనరల్ ,కర్నూలు రీజియన్ అనే చిరునామాకు పంపించాలి. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ అనంతపురం డివిజన్ ఎస్పీ అమర్‌నాథ్ వినియోగదారులను కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ ... ☎ : 7382114647.

JOBS

URGENTLY Wanted Experienced Faculty for Tally and Office Automation (MS-Office) in Vibha Educational Development Society, Agisam Complex, 2nd Floor, Opp. Dress Circle, ANANTAPURAMU. Contact : 08554 - 227674, 9908887674.

గమనిక

రూ. 395/-

వివరాలకు : 8008709784

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌పై నిర్లక్ష్యం వద్దు

మాట్లాడుతున్న సంజీవ్‌కుమారన్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లపై ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠినచర్యలు తప్పవని పట్టణ ప్రణాళిక ప్రాంతీయ సంచాలకుడు సంజీవ్ కుమారన్ హెచ్చరించారు. ఆయన బుధవారం పురపాలిక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. హిందూపురం, మడకశిర, పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరం, కదిరి పురపాలక సంఘాల అధికారులతో సమీక్షించారు. హిందూపురం పురపాలక సంఘంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐదుగురు ప్లానింగ్ సెక్రటరీలకు షోకాజు నోటీసులు జారీ చేయాలని ఏసీపీ చంద్రమ్మను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు భవనాల యజమానులు 2025 ఆగస్టు 31 వరకు నిర్మించిన అనుమతి లేని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను ఒకసారి క్రమబద్ధీకరించుకోవచ్చని చెప్పారు. అక్రమ లేఅవుట్‌లను సక్రమం చేసుకోవడానికి ఎల్ఆర్ఎస్ పథకం తేవడం జరిగిందన్నారు. ఈ రెండు పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాల్సిన బాధ్యత ప్లానింగ్ సెక్రటరీలపైనే ఉందన్నారు. అనుమతులు పొందని వారిపై శాఖాపర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ఆయా పురపాలక సంఘాల్లో అక్రమ భవనాలతో పాటు లేఅవుట్లు సక్రమం కావాలని స్పష్టం చేశారు.

సాగులో యాజమాన్య పద్ధతులు మేలు

జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మను సత్కరిస్తున్న అధికారులు, ఎరువుల దుకాణాల సంఘం ప్రతినిధులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: రైతుసేవా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది అన్నదాతలకు అందుబాటులో ఉంటూ పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు రైతులకు ఎప్పటికప్పుడు వివరించాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఐపీ పీడీ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ డివిజన్‌లోని ఆర్ఎస్కేల సిబ్బందికి శాస్త్రవేత్తలతో కలిసి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చిన సందర్భంగా మాట్లాడారు. తెగుళ్లను సకాలంలో గుర్తించి నివారణకు చేపట్టాల్సిన వివరాలు తెలియ చేయడం ద్వారా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అలాగే పంట కోత ప్రయోగాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ఈ-పంట నమోదుపైన దృష్టి పెట్టాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారిణిని ఉరవకొండ ఎరువుల దుకాణం యజమానుల సంఘం ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఏడీ సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు చిన్నరాయుడు, మల్లికార్జున, యుగంధర్, ఏవోలు రామకృష్ణుడు, పెన్నయ్య పాల్గొన్నారు.

రిపబ్లిక్‌డే పరేడ్‌కు విద్యార్థిని ఎంపిక

విద్యార్థినికి ఎంపిక పత్రాన్ని అందజేస్తున్న కళాశాల ప్రతినిధులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జనవరి 26న దిల్లీలో నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని హర్షితోద్య ఎంపికయ్యిందని ప్రిన్సిపల్ బాలకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విభాగంలో చురుకుగా పాల్గొంటోందన్నారు. ఎంపిక కార్యక్రమంలో ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పరేడ్‌కు ఎంపిక అయిందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు చిన్న పుల్లయ్య, శ్రీనివాసులు, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మృతి వివాదాస్పదం

సర్వజన ఆసుపత్రి వద్ద బంధువుల నిరసన

వైద్యుడి కారును అడ్డుకుంటున్న మృతిరాలి బంధువులు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తన తల్లి మృతి చెందిందంటూ కుమార్తె పార్వతి బంధువులతో కలిసి ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేసింది. తల్లి కృష్ణమ్మకు ఆపరేషన్ సరిగా చేయకపోవడంతోనే మృతి చెందారని ఆమె ఆరోపించారు. శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి గ్రామానికి చెందిన కృష్ణమ్మ అనారోగ్యంతో కొంతకాలంగా ఇబ్బంది పడుతోంది. కుమార్తె పార్వతి సాయంతో ఈ నెల 10న అనంతపురం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేరింది. గుండె పనితీరు సరిగలేదని, ఫేస్ మేకర్ అమర్చాలని వైద్యులు సూచించారు. అవి ఆసుపత్రిలో లేవని, అవసరమైన సింగిల్ ఛాంబర్ ఫేస్ మేకర్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో అంత డబ్బు లేదని, ఆసుపత్రిలో ఉన్నవే వేయాలనే రోగి బంధవులు కోరారు. దీంతో ఆసుపత్రిలో ఉన్న ఫేస్ మేకర్‌ను అమర్చినట్లు వైద్యుడు సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. ఆపరేషన్ చేసిన సమయంలో చిన్న పైపును అమర్చి, దానిని బుధవారం తీసివేశామన్నారు. అప్పటి వరకు రోగి కండీషన్ బాగానే ఉందని చెప్పారు. పాలు తాగించరాదని, సిస్టర్స్ చెబుతున్నా అలాగే రోగికి పాలు తాగించారని, అందువల్లనే ఆమె దగ్గుతూ మృతి చెందారని వైద్యుడు సుభాష్ చంద్రబోష్ చెబుతున్నారు. కాగా ఆసుపత్రి నుంచి బయటకు వెళుతున్న వైద్యుడిని మృతురాలి కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. రోగికి పాలు తాగించాలని వైద్య సిబ్బందే చెప్పారని, తీరా కృష్ణమ్మ మృతిచెందాక తమపైనే ఆరోపణలు చేస్తున్నారన్నారు. తమకు న్యాయం చేయాలని మృతురాలి బంధువులు డిమాండ్ చేశారు.

● వైద్యుడు సుభాష్ చంద్రబోష్ స్పందిస్తూ మృతిరాలి బంధువులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. రోగి తమ వద్దకు వచ్చినప్పుడే పరిస్థితి విషమంగా ఉందన్నారు. బంధువులకు అన్ని చెప్పి ఉచితంగా వైద్యం అందించామన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో పోలీస్ కానిస్టేబుల్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్‌కు చెందిన సురేశ్ రెండు రోజుల కిందట కోర్టు రోడ్డులోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలోకి చొరబడ్డాడు. అక్కడ ఓ కేసులో సీజ్ చేసి ఉంచిన కారు అద్దాలను పగులగొట్టాడు. గమనించిన కానిస్టేబుల్ సుధాకర్ అడ్డుకునేందుకు ప్రయత్నించగా, అతన్ని దుర్భాషలాడుతూ రాయితో దాడి చేశాడు. ఈ దాడిలో కానిస్టేబుల్ స్వల్ప గాయాలయ్యాయి. కాసేపు ఆ ప్రాంతంలో హల్‌చల్ చేశాడు. దీంతో పోలీసులు చుట్టుముట్టి పట్టుకున్నారు. అతని మానసికస్థితిని గుర్తించిన పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది.

మరకుంటపల్లి సమీపంలో చిరుత సంచారం

రోడ్డుపై చిరుతపులి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని చాలకూరు-మరకుంటపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై బుధవారం సాయంత్రం చిరుతపులి సంచారం కలకలం రేపింది. ఈ మార్గంలో బ్రాహ్మణపల్లి, పందిపర్తి, మంచేపల్లి, పెద్దిరెడ్డిపల్లి, పత్తికుంటపల్లి, కేతగాని చెరువు, నడింపల్లి తదితర గ్రామాల వరకు అటవీ ప్రాంతం విస్తరించింది. ఆయా గ్రామాల ప్రజలు తమ పశువులు, గొర్రెలు, మేకలను మేత కోసం ఇక్కడికి తెస్తుంటారు. ఇప్పటివరకు చిరుత సంచరించిన దాఖలాలు లేవు. కారులో వెళుతున్న కొందరికి రోడ్డుపై చిరుత కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. ఈ సమాచారం వేగంగా వ్యాపించడంతో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు భయంతో వణికిపోతున్నారు. తమకు, మూగజీవాల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి దాన్ని పట్టుకోవాలని కోరుతున్నారు. దీనిపై హిందూపురం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా, అక్కడికి వస్తున్నట్లు సోమందేపల్లి అటవీ క్షేత్రాధికారి సుధాకర్‌బాబు తెలిపారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

మాట్లాడుతున్న పుష్పలత

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: నూతన సాంకేతిక విధానాలు అందిపుచ్చుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హర్షలత పిలుపునిచ్చారు. బుధవారం ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుంతకల్లు ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సౌజన్యంతో జనరేటివ్ ఏఐ కోర్సును ప్రారంభించిన సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. ఏఐ నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకో వచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సూర్యనాగిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్ ఆదాయం రూ.81.84 లక్షలు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆదాయ లక్ష్యం రూ.1.76 కోట్లు కాగా.. ఇప్పటివరకు రూ.81.84 లక్షలు ఆదాయం వచ్చినట్లు రాయదుర్గం ఆర్‌ఎంసీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల ఆదాయం తగ్గిందన్నారు. రాయదుర్గం, బొమ్మనహాళ్, డి.హీరేహాళ్ ఆర్‌ఎంసీ చెక్‌పోస్టుల ద్వారా కూడా రాయదుర్గం మార్కెట్‌కు ఆదాయం సమకూరుతుందన్నారు. మార్కెట్ యార్డులో అభివృద్ధి పనుల నిర్మాణానికి రూ.1.35 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు కార్యదర్శి తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండ భువనేశ్వరి ఆలయం వీధిలో ఎస్‌ఎల్‌ఎన్ కాలనీ వద్ద తాగునీటి ట్యాంకు చుట్టూ అపరిశుభ్రత నెలకొంది. వెంటనే శుభ్రం చేసిన సమస్యలను తొలగించండి. **-రవి, ఉరవకొండ**

సమాధానం: అక్కడి పరిసరాలు వెంటనే శుభ్రం చేయించేలా పంచాయతీ అధికారులకు సూచిస్తాం. **-సతీశ్‌కుమార్, ఉప ఎంపీడీవో**

సమస్య: ఉరవకొండ షిర్డీ సాయినగర్‌లో కొన్నాళ్లుగా తరతూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పరిష్కరించండి. **-రాముడు, ఉరవకొండ**

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. **-సత్యం, ఏఈఈ**

సమస్య: చెన్నంపల్లి, అచ్చంపల్లి గ్రామాల్లోని చెరువు కింద మాగాణికి పేరూరు డ్యామ్ నీరు అందివ్వాలి. **-వన్నూరుసాబ్, గ్రామస్థుడు**

సమాధానం: పూరూరు డ్యామ్‌కు నీరు చేరాక దాని పరిధిలోని ఆయకట్టుకు నీరందించే ఏర్పాట్లు చేస్తాం. - ఇరిగేషన్ అధికారి

-న్యూస్‌టుడే, కంబదూరు

సమస్య: కొల్లారట్టిలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయించాలి. -గ్రామస్తులు

సమాధానం: పిల్లల సంఖ్య తగ్గిపోవడంతో పాఠశాలను రద్దుచేశారు. ఉన్నతాధికారులకు నివేదించి తగు చర్యలు తీసుకుంటాం.

-తిప్పేస్వామి, ఎంఈఓ

– న్యూస్‌టుడే, కుందుర్పి

పశువైద్యానికి మందులేవీ?

ఎనిమిది నెలలుగా సరఫరా లేదు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పశువైద్యశాలల్లో మందుల నిల్వలు తగ్గిపోయాయి. ఎనిమిది నెల కిందట ఇచ్చిన మందులతోనే పశువైద్యులు నెట్టుకొస్తున్నారు. అత్యవసరమైతే పశుపోషకులు ఔషధాలను ప్రైవేటు మందుల దుకాణాల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి మందులను వైద్యశాలల్లో అందుబాటులో ఉంచాలి. ఇప్పటివరకు అవి రాకపోవడంతో మందుల గదులు వెలితిగా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సేవల నిమిత్తం ఏర్పాటు చేసిన సంచార వైద్యశాల వాహనాల్లోనూ మొక్కుబడిగా మందులు ఇస్తుండటంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

ఆసుపత్రుల్లో అరకొరగా..

నియోజకవర్గంలో 11 గ్రామీణ పశు వైద్యశాలలు, అయిదు ఆర్‌ఎల్‌లు, 80కిపైగా ఆర్‌ఎస్‌కేలు ఉన్నాయి. వాటి పరిధిలో 37931ఆవులు, 59052 బర్రెలు, 416323 గొర్రెలు, 103681 మేకలు ఉన్నాయి. పశుసంపద నానాటికి పెరుగుతున్నా 2021 నాటి గణాంకాల ఆధారంగానే మందులు పంపిణీ చేస్తుండటంతో మందులు చాలక, బయట కొనలేక పశుపోషకులు అవస్థలు పడుతున్నారు. 2025 ఏప్రిల్ నుంచి పశువైద్యశాలలకు మందుల సరఫరా జరగలేదు. బడ్జెట్ మంజూరు కాకపోవడంతో ఆన్‌లైన్‌లో మందుల ఇండెంట్‌లు కూడా పెట్టలేదు. సాధారణంగా వైద్యశాలల్లో 120 రకాల మందులు అందుబాటులో ఉండాలి. ప్రస్తుతం అరకొరగా ఉన్న మందులనే సిబ్బంది ఆచి తూచి వాడుతున్నారు.

రాయదుర్గం ఆస్పత్రిలో మేకపిల్లకు టీకా వేస్తున్న సిబ్బంది

త్వరలో సరఫరాకు చర్యలు

త్వరలో బడ్జెట్ మంజూరై అన్నిరకాల మందుల సరఫరా జరిగే అవకాశం ఉంది. అప్పటివరకు పశుపోషకులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. అవసరమైన మందులు సమీప పశు వైద్యశాలల్లో నిల్వ ఉంటే తెప్పిస్తున్నాం.

-నవీన్ పశువైద్యుడు, రాయదుర్గం

తపాలా బీమా సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: తపాలా శాఖ ప్రవేశపెట్టిన జీవిత బీమా 'బీమా సంకల్ప్ 2.0'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ జిల్లా ఎస్పీ కోనేటి అమర్నాథ్ తెలిపారు. బుధవారం వేణుగోపాల స్వామి దేవాలయంలో జీవిత బీమాపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక తపాలా సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, పోస్ట్‌మాస్టర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

20న ఉద్యోగ మేళా

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 20న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. ఇతర వివరాలకు 7801031771 నంబరులో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పింఛనర్లు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

రాయదుర్గంలో పింఛనర్లను సన్మానిస్తూ...

రాయదుర్గం, న్యూస్‌టుడే: పింఛనర్లు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని రాయదుర్గం పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజినేయులు సూచించారు. పట్టణంలోని పెన్షనర్ల భవనంలో బుధవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పింఛనర్లు వసంతకుమార్, మల్లేసి, యూసుఫ్‌లను ఘనంగా సత్కరించారు.

ఉరవకొండ: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సుధాకర్, ఉప ఖజనాధికారి నాగేంద్ర పేర్కొన్నారు. బుధవారం విశ్రాంత ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలమానిని ఆవిష్కరించారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్రిష్టప్ప, కార్యదర్శి వెంకటస్వామి, కోశాధికారి నారాయణ, ప్రతినిధులు పోతప్ప, చౌడప్ప, ఏపీఎన్జీవో తాలుకా అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: పెన్షనర్స్ దినోత్సవాన్ని విశ్రాంత ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. ఆ సంఘం అధ్యక్షులు మల్లికార్జున అధ్యక్షత వహించగా అతిథులుగా ఖజానా శాఖ అధికారిణి సరస్వతి, ఉపఖజానా అధికారులు శ్రీనివాసులు, వేణు హాజరయ్యారు. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పల్లెబాట

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్‌లో ఇటీవల విప్ కాలవ శ్రీనివాసులు నిర్వహించిన ప్రజాదర్బారులో వచ్చిన సమస్యల పరిష్కారం నిమిత్తం బుధవారం బొల్లనగుడ్డంలో తహసీల్దార్ మునివేలు, వీఆర్వో నరసిమ్హామూర్తి తగు చర్యలు తీసుకున్నారు. పట్టాదార్ పాసు పుస్తకాలు, పొలాలకు హద్దులు, దారి ఇబ్బందులు తదితర సమస్యలపై ఆరు అర్జీలు పరిష్కరించినట్లు చెప్పారు.

దేవాంగ సంక్షేమ కాలమానిని ఆవిష్కరణ

ఉరవకొండ: ఐక్యంగా అభివృద్ధి పథంలో నడవాలని దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం కాలమానిని ఆవిష్కరించిన సందర్భంగా పలువురు మాట్లాడారు. దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లేశ్, ప్రధాన కార్యదర్శి డొన ప్రతాప్, ఉపాధ్యక్షుడు నాగరాజు, సహాయ కార్యదర్శి నిమ్మలప్రసాద్, గౌరవ అధ్యక్షులు బాలచంద్ర, నాగభూషణం, ఉట్టి నాగరాజు, ఆంజనేయులు, ప్రసాద్ పాల్గొన్నారు.

పాల ఉత్పత్తులపై పోటీలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పాడి రైతులను ప్రోత్సహించడంతోపాటు, పశు సంపదను పెంచడానికి పాల ఉత్పత్తిపై జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ జిల్లా జేడీ ప్రేమ్‌చంద్ పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండలో ఆ శాఖ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వివరాలు ప్రకటిస్తామన్నారు. సమావేశంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో డాక్టర్ వెంకటేశ్, సాంకేతిక అధికారి డాక్టర్ శ్రీకాంత్, ఉరవకొండ డీడీ డాక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఏడీ డాక్టర్ ఉమామహేశ్వర్, సాంకేతిక అధికారి డాక్టర్ శర్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి చేపట్టిన వంద రోజుల కార్యక్రమానికి తమవంతుగా సొంత నిధులతో సాయంకాలం అల్పాహారం వితరణ చేస్తున్నట్లు నేమకల్లు పాఠశాల హెచ్‌ఎం అనిల్‌కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులు వంద రోజులు ప్రణాళికతో చదివితే పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించవచ్చన్నారు. 500కుపైన మార్కులు వచ్చిన విద్యార్థులకు హైదరాబాద్ విహార యాత్రను తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

మద్యం సొమ్ము జగన్ ప్యాలెస్‌కు తరలించారు: అమిలినేని

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: నాసిరకం మద్యం సరఫరా చేసి ఎన్నో కుటుంబాలను వీధిన పడేసి తద్వారా వచ్చిన సొమ్మును జగన్ ప్యాలెస్‌కే తరలించాలరని ఎమ్మెల్యే అమిలిని సురేంద్రబాబు ఆరోపించారు. బుధవారం ప్రజావేదికలో పలువురు పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యంతో కోట్లు కూడబెట్టుకుని విలాసవంతమైన భవంతులు నిర్మించుకున్నారని ఎద్దేవా చేశారు. దుర్గానికి చెందిన బీసీ నేత దొణస్వామి, వేపులపర్తి ఎంపీటీసీ నాగభూషణ, రవి, తిమ్మప్ప, ఆనంద్ తెదేపాలో చేరారు. మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, పుర ఛైర్మన్ గౌతమి, మండల పార్టీ కన్వీనర్లు వెంకటేశులు, శ్రీరాములు, సీనియర్ నాయకులు వెంకటేశులు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

● తపన, అంకితభావంతో ఆర్మీలో ఉద్యోగం చేయడం ఒక వరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుధవారం ప్రజావేదికలో ఆర్మీకి ఎంపికైన 23 మందిని సత్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

సిమెంటు దారిని నిర్మించరూ

ఉరవకొండ పట్టణంలోని కణేకల్లు ప్రధాన రహదారి నుంచి భువనేశ్వరి ఆలయం మీదుగా డ్రైవర్స్, ఎస్‌ఎల్‌ఎన్ కాలనీల వైపు వెళ్లే దారి ఎక్కడికక్కడ గుంతలు పడింది. అదంతా నల్ల మట్టితో కూడి ఉంది. దీంతో చిన్న వర్షం పడినా దారి మొత్తం బురదగా మారి, రాకపోకలకు మరింత కష్టంగా ఉంటుంది. అలాంటి సమయంలో అడుగు తీసి అడుగేయాలన్న కష్టం. ఆ దారిలో రాకపోకలకు ఆయా కాలనీల ప్రజలు చాలా కాలంగా ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఆ దారి గుండా సిమెంటు దారిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా వారు చొరవ చూపాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

ఐదేళ్లుగా అసంపూర్తేనా?

బొమ్మనహాళ్ మండలంలోని ఏళంజిలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం ఐదేళ్ల నుంచి అసంపూర్తిగానే ఉంది. ఫలితంగా ప్రజలకు వైద్య సేవలు అందడంలేదు. ఏళంజి సచివాలయం పరిధిలోకి కానాపురం, కొత్తూరు, మైలాపురం, కొలగానహళ్లి గ్రామాలు వస్తాయి. ఇక్కడ రెగ్యులర్ ఆరోగ్య కార్యకర్త కూడా లేరు. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని వెంటనే గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తిచేసి ఏఎన్‌ఎంను నియమించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' పీఆర్ డీఈఈ సుధాకర్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, బొమ్మనహాళ్

మురుగు తొలగించరా?

ఉరవకొండ డ్రైవర్స్ కాలనీలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద నీటి ట్యాంకు చుట్టూ మురుగు పేరుకుపోయింది. తొలగించేందుకు పంచాయతీ అధికారులు చొరవ చూపడం లేదు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఉప ఎంపీడీవో సతీశ్‌కుమార్‌ను వివరణ కోరగా అక్కడ ఇంకుడు గుంతను తవ్వించి, సమస్య పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

తప్పని ప్రయాణ కష్టాలు

వజ్రకరూరు మండలం ఉరవకొండ- గుంతకల్ ప్రధాన రహదారి నుంచి పీసీ ప్యాపిలి గ్రామంలోకి వెళ్లే దారి కంకర తేలి గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ద్విచక్ర వాహన చోదకులు గుంతలు తప్పించబోయి తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రహదారిలో కంకర తేలిన గుంతలకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, వజ్రకరూరు

క్రైమ్.. కార్నర్

గొర్రెల మందపై దూసుకెళ్లిన వాహనం

వజ్రకరూరు: గుంతకల్లు మండలం పులుగుట్టపల్లి గ్రామానికి చెందిన కాపరులు మహేష్, హేమంత్ గొర్రెలను తోడ్కొని వెళ్తుండగా కమలపాడు వద్ద బుధవారం తెల్లవారుజామున వాహనం దూసుకెళ్లింది. 8 గొర్రెలు మృతిచెందగా 24 జీవాలకు గాయాలయ్యాయి. దీనివల్ల రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని కాపర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

జూదరుల అరెస్టు

రాయదుర్గం పట్టణం: గుమ్మఘట్ట మండలం దేవిరెడ్డిగ్రామ సమీపంలో జూదం ఆడుతున్న 18 మందిని అరెస్టుచేసి కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటరమణ, శిక్షణ ఎస్సై నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

హత్యకేసులో అక్కాతమ్ముడు అరెస్ట్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎర్రంపల్లి గ్రామానికి చెందిన మహేష్, హంపమ్మలను ఓ హత్య కేసులో అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ హరినాథ్ బుధవారం తెలిపారు. కర్ణాటకలోని పావగడ తాలూకా కె.రాంపురం గ్రామానికి చెందిన హనుమంతరాయ ఎర్రంపల్లిలోని ఓ యువతితో చనువుగా ఉండేవాడు. నవంబరు 8న ఆయన గ్రామానికి రాగా సదరు యువతి తల్లి, ఆమె తమ్ముడు మహేష్ హనుమంతరాయను చితకబాది, కర్రలతో కొట్టారు. ఆయన కర్ణాకటలోని గ్రామానికి వెళ్లి అదేరోజు మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి దుర్గం పోలీసు స్టేషన్‌కు బదలాయించారు. ఈ కేసులో బుధవారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

విత్తన వేరుసెనగ పంపిణీ

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: బ్రహ్మసముద్రంలో బుధవారం జడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి, మండల వ్యవసాయాధికారి గోపాల్, తెదేపా నాయకులు కలిసి రబీవిత్తన వేరుసెనగ పంపిణీ ప్రారంభించారు. వేరుసెనగ కావాల్సిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు బిలేగౌడు, నాయకులు పరమేష్, ఏఈవో నందకిరణ్, సిబ్బంది లిఖిత, సాయి భార్గవ్ పాల్గొన్నారు.

దానిమ్మ పంట పరిశీలన

కంబదూరు, న్యూస్‌టుడే: కంబదూరు మండల పరిధిలో రైతు గంగాధర దానిమ్మ పంటను డీఎల్‌డీవో నాగేశ్వరరావ్ బుధవారం పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంపీడీవో సూర్యనారాయణ, ఉపాధి ఎస్‌ఈ ఉస్మాన్ అలి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఇక్కట్లు తీర్చండి

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు మండలంలో పాఠశాలల్లో నెలకున్న సమస్యలు పరిష్కరించాలని మండల యూటీఎఫ్ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఎంఈవో శ్రీధర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అదనపు తరగతి గదుల నిర్మాణం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు.

భూ సమస్యలు పరిష్కరించండి

కూడేరు(ఉరవకొండ): గ్రామాల్లో రైతులు వివిధ భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని, వాటిని పరిష్కరించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేశ్ కోరారు. బుధవారం ఆయన తహసీల్దార్ మహబూబ్‌బాషాను కలిసి, పలువురు రైతుల సమస్యలను ఆయనతో ప్రస్తావించారు.

రేపు డి.హీరేహాళ్‌లో 'ప్రజాదర్బార్'

డి.హీరేహాళ్: ప్రజా సమస్యల పరిష్కారానికి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దాసనాయక్, తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు.

సామాజిక తనిఖీకి ఏర్పాట్లు

ఉరవకొండ: ఉరవకొండ మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీని సమర్థంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో రవిప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. ఏపీవో సుజాత, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, సమగ్రశిక్ష, గృహ నిర్మాణ అధికారులు, తెదేపా కన్వీనరు విజయభాస్కర్ పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

పనులు వేగవంతం చేయండి

బెళుగుప్ప: పంచాయతీ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని పంచాయతీరాజ్ డీఈ మహమ్మద్‌రసూల్ గుత్తేదారులకు ఆదేశించారు. ఆవులెన్న, నక్కలపల్లి, రమణేపల్లి గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.32 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు వివరించారు.

విద్యుత్తు పొదుపు తప్పనిసరి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ప్రతి వినియోగదారుడు విద్యుత్తు పొదుపును బాధ్యతగా పరిగణించాలని ఉరవకొండ విద్యుత్తు డీఈఈ భాస్కర్ పేర్కొన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో విద్యుత్తు పొదుపుపై వినియోగదారులను చైతన్యం చేస్తూ ఆ శాఖ ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్తు ఏఈఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఇంధన పొదుపు వారోత్సవాలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: ఇంధనం పొదుపు చేద్దాం..భావితరాలకు వెలుగునిద్దాం, ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపు చేయాలని కోరుతూ విద్యుత్తు శాఖాధికారులు ర్యాలీ నిర్వహించారు. విద్యుత్తు శాఖ కార్యాలయం నుంచి కణేకల్లు రోడ్డు, లక్ష్మీబజారు మీదుగా వినాయక సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. డీఈ శ్రీనివాసనాయుడు, ఏఈ బాలచంద్రల సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు.

ఎమ్మెల్యే సంతాపం

కణేకల్లు, న్యూస్‌టుడే: గనిగెరలో అనారోగ్యంతో తెదేపా నాయకురాలు జయలక్ష్మి(43) మృతిచెందగా.. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు బుధవారం సంతాపం ప్రకటించారు.

త్రోబాల్ పోటీల్లో విజేతలకు సన్మానం

విడపనకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు డివిజన్ స్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీలు ఈనెల 15న పామిడి పాఠశాలలో నిర్వహించగా. . విడపనకల్లు మండలం మహిళా ఉపాధ్యాయుల జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. బుధవారం విడపనకల్లు మండలం పొలికి ఉన్నత పాఠశాల హెచ్ఎం గురుసిద్ధమూర్తి, సిబ్బంది జట్టులో గెలుపొందిన కెప్టెన్ లక్ష్మీదేవి, రాధిక, వీణాకుమారి, వసంతలక్ష్మీలను ఘనంగా సన్మానించారు.

అటకెక్కిన ఇంటింటా చెత్త సేకరణ!

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కురుబ కాలనీ, పేట ఏరియా, హెచ్‌ఆర్‌జీ కాలనీ, నాగలాపురం, కల్యం, హొసగుడ్డం గ్రామాలలో ప్రధాన రహదారులలో ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలతో పారిశుద్ధ్యం పడకేసింది. కొన్నాళ్ల నుంచి ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా సాగడం లేదు. ఇళ్ల పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో చెత్త నిల్వలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమల వ్యాప్తితో తీవ్ర జ్వరాల బారిన పడుతున్నామని, శునకాలు, వానరాల బెడద ఎక్కువవుగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డి.హీరేహాళ్‌లో పేరుకుపోయిన ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలు

చర్యలు తీసుకుంటాం: యోగానంద, డిప్యూటీ ఎంపీడీవో

మండల కేంద్రంలో అక్కడక్కడ కొన్ని ఖాళీ స్థలాలు ఉండటంతో సమీపంలోని నివాసం ఉంటే ప్రజలు చెత్తను తెచ్చి అక్కడ పడేస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా వారు వినడం లేదు. పేరుకుపోయిన చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం.

స్టడీ మెటీరియల్ వితరణ

బెళుగుప్ప, న్యూస్‌టుడే: పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో-2 హరికృష్ణ పేర్కొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 400 మంది విద్యార్థులకు మోడల్ పేపర్లను అందజేసిన సందర్భంగా వారు మాట్లాడారు. యూటీఎఫ్ ఐదేళ్లుగా విద్యార్థులకు దాతలు అర్జున్, శ్రీనివాసులు, ఓబుళపతి, మహమ్మద్ రఫీ, మారుతి, శివరుద్రప్ప, సహకారంతో మోడల్ పేపర్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటప్రసాద్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ధైర్యంగా ఉండాలి

మాట్లాడుతున్న సీఐ రాజు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: విద్యార్థినులు ధైర్యంగా ఉంటూ ఏమైనా సమస్య వస్తే వెంటనే దానిని పాఠశాల యాజమాన్యాలు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని సీఐ రాజు పేర్కొన్నారు. కూడేరు కేజీబీవీలో బుధవారం శక్తి బృందం ఆధ్వర్యంలో బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వాటితోపాటు బాలికల రక్షణ, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు వివరించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి పులకుర్తిలో ఏర్పాటు చేసిన పల్లెనిద్రలో ఆయన మాట్లాడారు. ఊరిదేవర పండుగను దృష్టిలో ఉంచుకొని గొడవలకు దిగవద్దని హెచ్చరించారు. అనంతరం సైబర్ క్రైమ్, రోడ్డు భద్రతా నియమాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించారు. కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి, రంగాయాదవ్, మల్లికార్జున, రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రకటన

హరిజన మల్లమ్మ W/o హరిజన రామప్ప, D.No. 4-46, S.C. కాలనీ, ... Doct. No. 5993/2025, సర్వే నం. 214B Open site ...

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

పి.మహేశ్ W/o ... D.No. 111/516a, పూసలవీధి, Kalyandurgam - 515761. Doct. No. 2747/2025, Survey No. 204-1, 204-2 Open site - Hindupuram. Boundaries తూర్పు: Plot No. 12, పడమర: Plot No. 13, ఉత్తరం: 40 feets Road, దక్షిణం: Plot No. 30. ...

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

Boya Obhanna S/o Boya Obanna, D.No. 8-489, Maremma Colony, Kalyandurgam, 515761. Doc. No. 3120/2022, Survey No - 432, House - Kalyandurgam. Boundaries: ...

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

సుగాలి కవిత W/o ... D.No. 4-92, ST Colony, Kalyandurgam, 515761. Doc. No. 1102/2019, Survey No - 316-4 Open Site - Kalyandurgam. Boundaries: ఉత్తరం: Plot No - 29, దక్షిణం: Plot No - 30, ... పడమర: 40 Feets Road, ...

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

ఇబ్రహీం బాషా ... D.No. 1-6-677, ... Doct. No. 4773/2025, సర్వే నం. 46-F, ఉ. 0.90 సెంట్లు, 46-E, ఉ. 0.89 సెంట్లు, మొత్తం ఉ. 1.79 సెంట్లు ... Doct. No. 4777/2025, ... Doct. No. 4779/2025, ... Doct. No. 4778/2025, ... Doct. No. 4774/2025, ... Doct. No. 4775/2025, ...

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

గుంతకల్లు
• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

బంగారు పతకాన్ని సాధించిన కేఎస్ కృష్ణ

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తికి చెందిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటారు. రైల్వే ఉద్యోగి కేఎస్ కృష్ణ, గుత్తికోట ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న హాజీమలంగ్ ఈనెల 13, 14 తేదీల్లో బాపట్లలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. కృష్ణ పరుగు పందెంలో బంగారు పతకాన్ని చేజిక్కించుకోగా హాజీ మలంగ్ వెండి, రజత పతకాలను నడకపోటీల్లో సాధించారు. వీరిని బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, రైల్వే కార్మికులు అభినందించారు.

తోటివారికి సాయం చేయండి

కుటుంబ సభ్యులకు విరాళాన్ని అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

గుంతకల్లు, న్యూస్‌టుడే : సహ ఉద్యోగి అనారోగ్యంతో బాధపడుతుంటే తోటి ఉద్యోగులు అతనికి అండగా నిలబడి మానవత్వాన్ని చాటుకున్నారు. పోలీసు కానిస్టేబుల్ రమేశ్ (3098) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందిని ఎదుర్కొంటుంటే సహచర పోలీసులు అతన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చారు. పోగైన విరాళం రూ.2.50 లక్షలను డీఎస్పీ శ్రీనివాస్ చేతుల మీదుగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయం చేయడానికి ముందుకొచ్చిన వారందరినీ అభినందిస్తున్నాని డీఎస్పీ అన్నారు.

డివిజన్ ట్రోఫీ కైవసం

గుంతకల్లు, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంతకల్లు డివిజన్‌లోని ఏడు మండలాలకు చెందిన డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంటులో గుంతకల్లు మండల జట్టు విన్నర్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. బుధవారం తుదిపోరు గుంతకల్లు- వజ్రకరూరు జట్ల మధ్య సాగింది. 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఈ జట్టు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొననుందని టోర్నమెంటు నిర్వాహక కార్యదర్శి సత్యనారాయణ చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌జీఎస్ కళాశాల ప్రధానాచార్యుడు వెంకటేశులు, మండల విద్యాశాఖాధికారులు సుబ్బరాయుడు, మస్తాన్ రావు, మల్లికార్జున, తిమ్మప్ప, డివిజన్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, పుండరీకాక్ష, రవిబాబు పాల్గొన్నారు.

విన్నర్స్ ట్రోఫీని అందుకుంటున్న గుంతకల్లు మండల జట్టు

కాలనీలు.. చిట్టడవులు

ఏళ్లుగా అసంపూర్తి నిర్మాణాలు

యర్రగుంటపల్లి లేఅవుట్‌లో ముళ్లపొదలతో కాలనీ

తాడిపత్రి, తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: ఇళ్లులేని నిరుపేదలందరికీ సొంతిళ్లు కల్పిస్తామని గత వైకాపా ప్రభుత్వంలో జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారు. అప్పట్లో ఇళ్లు నిర్మించుకునేందుకు సరిపడా నిధులు, మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదు. ఫలితంగా ఇళ్లను నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. దీంతో ఆయా కాలనీలు నిర్మానుష్యంగా మారాయి. కాలనీలలో అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసాలుగా మారాయి. యర్రగుంటపల్లి, ఆర్డీటీ కాలనీ, సజ్జలదిన్నెలో నాలుగు లేఅవుట్లలో కాలనీలను ఏర్పాటు చేశారు. వీటిల్లో 3600 ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో సగం కూడా పూర్తి కాలేదు. కొంమంది ఇళ్లు నిర్మించుకున్నా అక్కడ సీసీ రోడ్లు, విద్యుత్తు, నీటి సదుపాయాలు లేక నివాసం ఉండలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి కొందరు ఇళ్లు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపలేదు.

సమస్యలతో సతమతం

✦ తాడిపత్రి మండల పరిధిలోని యర్రగుంటపల్లి గ్రామంలో చింతకుంట రోడ్డుకు ఉన్న జగనన్న కాలనీలో మౌలిక వసతులు కరవయ్యాయి. సీసీరోడ్లు, మురుగు కాలువలు, తాగునీటి సౌకర్యాలు లేవు. అంతేకాకుండా శివారు కాలనీలకు విద్యుత్తు సౌకర్యం కూడా లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై పలుమార్లు అధికారులకు తెలిపినా ఎలాంటి ఫలితం లేదన్నారు.

✦ పట్టణ పరిసరాల్లోని ఆర్డీటీ కాలనీ జగనన్న లేఅవుట్‌లో మురుగునీటి కాలువలు లేక మురుగు అస్తవ్యస్తంగా పారుతోంది. దీని కారణంగా దుర్గంధం, దోమల వ్యాప్తి సమస్య ఎక్కువగా ఉంది. నీటి ట్యాంకులు ఉన్నా వాటికి నీటి కనెక్షన్ ఇవ్వలేదు.

✦ తాడిపత్రిలోని సజ్జలదిన్నె-2 లేఅవుట్‌లో ఏళ్ల తరబడి సమస్యలు వేధిస్తున్నాయి. నీటి వసతిలేక, దారులు అధ్వానంగా ఉండటంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపడం లేదు.

వసతులు కల్పించేందుకు కృషి

ఆయా కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే కొన్నిచోట్ల తాగునీరు, సీసీ రోడ్లు ఏర్పాటు చేశాం. మిగిలిన కాలనీల్లో వసతులు కల్పించేందుకు అమృత్ పథకంలో నిధులు కేటాయించారు. అలాగే ఇళ్లు నిర్మించుకునేందుకు కూటమి ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50వేలు అందిస్తోంది. లబ్ధిదారులకు కూడా అవగాహన కల్పించి ఇళ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. - **షాషావలి, హౌసింగ్ డీఈ**

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులోని కసాపురం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన హోటల్ సమీపంలో మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడి దుర్వాసన వ్యాపిస్తోంది. **- రామాంజినేయులు**

సమాధానం: బ్లీచింగ్ పౌడరును చల్లాస్తాం.

- రాజా, శానిటేషన్ కార్యదర్శి, 18వ సచివాలయం

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

పాఠశాలకు విరాళం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని నంబర్-2 ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి విజయ భాస్కర్ బుధవారం విరాళం ఇచ్చారు. తరగతి గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతుండగా ఆయన తన వంతుగా షెడ్డు నిర్మాణానికి రూ.20 వేలు విరాళం ఇచ్చారు. విరాళాన్ని అందుకున్న ప్రధానోపాధ్యాయుడు శర్మ షెడ్డును ఏర్పాటు చేయిస్తామన్నారు. విజయ భాస్కర్‌కు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

శ్రామికుల జాబితా తొలగింపుపై విచారణ

నార్పల(బుక్కరాయసముద్రం): మండల పరిధిలోని దుగమర్రి, చామలూరు గ్రామాల్లో 800 మంది ఉపాధిహామీ శ్రామికులు పనిచేసిన వివరాలను ఎంపీడీవో లాగిన్ నుంచి ఉపాధిహామీ సిబ్బంది తొలగించడంతో సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. డిసెంబరు 1వ తేది నుంచి 6వ తేది వరకు పనిచేసినందుకు శ్రామికులకు దాదాపుగా రూ.2 లక్షలు చెల్లించాలి. ఈ విషయంపై ఎంపీడీవో మమతను వివరణ కోరగా ఈ విషయంపై బాధ్యులైన ముగ్గురు సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, షోకాజ్‌నోటీసులు ఇవ్వనున్నారు. ఈ విషయంపై ఏపీడీ విచారణ చేస్తున్నారు, నివేదిక రాగానే ముగ్గురు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

నోట్‌ఫైల్ చించేసిన వైకాపా నాయకుడు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తనకు తెలియకుండానే జనరల్‌బాడీ సమావేశం ఎలా నిర్వహిస్తారు, ఎవరిని అడిగి సంతకాలు పెట్టించారని ఓ వైకాపా నాయకుడు ఎంపీడీవో కార్యాలయంలో వీరంగం సృష్టించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాడిపత్రి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జనరల్‌బాడీ సమావేశం నిర్వహించేందుకు ఎంపీపీ సరస్వతి, వైఎస్ఎంపీపీ శ్రీదేవిలతో నోట్‌ఫైల్, సర్క్యూలర్‌లో సిబ్బంది సంతకాలు పెట్టించారు. అయితే సోమవారం కార్యాలయానికి వచ్చిన వైఎస్ఎంపీపీ భర్త, వైకాపా నాయకుడు రామేశ్వరరెడ్డి సంతకాలు చేసిన పేజీని, సర్క్యూలర్ కాపీని చించాడు. అధికారులు తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు సీఐ ఆరోహనరావు తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ వహించాలి

యాడికి, న్యూస్‌టుడే: ప్రజా పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదులను ఏమాత్రం అలసత్వం వహించకుండా వెంటనే పరిష్కరించేలా శ్రద్ధ చూపాలని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ..అపరిష్కృతంగా ఉన్న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డి, ఉప తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ కిష్టప్ప, వీఆర్వోలు రమేష్, దామోదర్ నాయుడు, సర్వేయర్లు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

రైల్వే పెన్షనర్ల డిమాండ్లు పరిష్కరించాలి

గుంతకల్లు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం రైల్వే పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి జాప్యం చేస్తోందని అఖిల భారత రైల్వే పెన్షనర్ల సమాఖ్య జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకప్ప అన్నారు. బుధవారం సమాఖ్య అనుబంధంగా ఉన్న రైల్వే పెన్షనర్ల సంక్షేమ సంఘం, టికెట్ చెకింగ్ సంఘాల ఆధ్వర్యంలో అరవిందనగర్‌లో పెన్షనర్లు నిరసన చేపట్టారు. డిమాండ్లకు సంబంధించిన ప్లకార్డులను ధరించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెన్షన్ నిబంధనల ప్రమాణీకరణ చట్టాన్ని రద్దుచేయాలని కోరారు. ఎనిమిదో వేతన సంఘంలో పెన్షనర్లను సభ్యులుగా చేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి ఎ.ఆర్. పాల్, సంయుక్త కార్యదర్శి సత్యవిజయరాజ్, కోశాధికారి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న రైల్వే పెన్షనర్లు

పంటల బీమా ప్రీమియం చెల్లించండి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో బ్యాంకు రుణాలు తీసుకొని రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయాధికారి సోమశేఖర్ అన్నారు. మండల పరిధిలోని కల్లూరు అగ్రహారం గ్రామంలో బుధవారం పొలం పిలుపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీమియాన్ని సీఎస్సీ సెంటర్లలో రైతులు చెల్లించాలన్నారు. కంది, వరి కొనుగోలు కోసం రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో హరి, వీఏఏ క్రీజ, రైతులు పాల్గొన్నారు.

ఎప్పుడైనా పడొచ్చు

పెద్దపప్పూరు మండల కేంద్రంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సమీపంలో వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు వాలి కింద పడిపోతుందో అని రైతులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభానికి ముందుగానే మరమ్మతులు నిర్వహించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దపప్పూరు

నడిరోడ్డులో బిలం.. నిర్లక్ష్యానికి సాక్ష్యం

తాడిపత్రి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థకు సంబంధించిన మార్గ బిలం ప్రమాదకరంగా మారింది. మూత దెబ్బతిని మురుగు ఉబికి వస్తోంది. నాలుగు దారులు కలిసే కూడలిలో మార్గబిలం దెబ్బతినడంతో ప్రమాదం పొంచివుంది. ఏళ్లుగా సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

వేగనియంత్రికలు ఏర్పాటు చేయరూ..

బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలోని గాంధీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు వెళ్లే దారిలో వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. బిందెల కాలనీ నుంచి విద్యార్థులు బడికి వెళ్లాలంటే నార్పల- అనంతపురం ప్రధాన రహదారిని దాటుకుని వెళ్లాలి. ఈ దారిలో వాహనాలు నిత్యం వేగంగా ప్రయాణిస్తుంటాయి. ఫలితంగా రోడ్డు దాటలేని పరిస్థితి. వేగనియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

ఉపాధి హామీ పనుల తనిఖీ

గుంతకల్లు పట్టణం: మండల పరిధిలోని నక్కనదొడ్డి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం డ్వామా పీడీ సలీమ్ భాషా తనిఖీ చేశారు. అనంతరం కసాపురం దేవస్థానం వద్ద మురుగును మళ్లించడానికి డ్రైయిన్ నిర్మాణ పనుల ప్రతిపాదనలు తయారీనీ పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్టర్లకు దుస్తుల పంపిణీ

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని అన్ని చర్చిల పాస్టర్లకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విజయ్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు బింగి ప్రభాకర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రతి ఒక్క పాస్టర్ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే దుస్తులు పంపిణీ చేశారన్నారు.

హిందూ ధర్మ సంప్రదాయాలను కాపాడుకుందాం

పామిడి: హిందూ ధర్మ సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని బ్రహ్మంగారి మఠం అచలానంద ఆశ్రమం పీఠాధిపతి విరిజానంద స్వామిజీ అన్నారు. బుధవారం దేవరపల్లి గ్రామ సమీపంలో దొడ్డ ఓబులేసు ఆలయం ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని ధర్మాల కంటే ముందు హిందూ ధర్మం పుట్టిందన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వందేళ్లుగా దేశభక్తితో ముందుకు వెళుతుందని తెలిపారు. కార్యక్రమంలో హిందూ బంధువులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వేలైన్లు పరిశీలించిన డీఆర్ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వేలైన్ల భద్రతకు సంబంధించి సిబ్బంది పనులను పూర్తి చేసిన తరువాత అధికారులు ఒకసారి తనిఖీ చేయాలని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా శాఖాధికారులతో అన్నారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి గుంతకల్లు - రేణిగుంట సెక్షన్‌ను పరిశీలించారు. లైన్లను కార్యక్రమంలో ఏడీఆర్ఎం సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించరూ!

గుంతకల్లు పట్టణం: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని బుధవారం మండల పరిషత్తు కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ మాట్లారు.

శింగనమల: మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సంఘం సహాయ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ కొత్త బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: ఎవరైనా అజాగ్రత్తగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు సూచించారు. డ్రంకన్‌అండ్‌డ్రైవ్‌లో భాగంగా బుధవారం మండలంలోని కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద పలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు.

పాఠశాలకు ఫ్యాన్లు, స్టీల్ ప్లేట్ల వితరణ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఫ్యాన్లు, 500 స్టీల్‌ప్లేట్లు వితరణ చేశారు. ఆర్య వైశ్య సంఘం సభ్యులు అధ్యక్షులు గోపా జగదీశ్, కార్యదర్శి కృపాకర్, సభ్యులు కలిసి హెచ్ఎం మురళీకృష్ణకు అందజేశారు.

హెచ్ఎంకు ఫ్యాన్లు వితరణ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

22న క్రిస్మస్ వేడుకలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: ఈ నెల 22న సపోస్ క్రిస్‌వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నేళ్లుగా క్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.

పెన్షనర్ల భవనం ప్రారంభం

గుంతకల్లు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వంలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం కార్యాలయం కోసం తన సొంత నిధులు రూ.11 లక్షలు వెచ్చించి భవనాన్ని నిర్మించినందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే జయరాం అన్నారు. బుధవారం గుంతకల్లు పట్టణంలో ఈ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు సభలు, సమావేశాలకు వినియోగించుకుంటూ ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. తమకు భవనాన్ని నిర్మించి ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం గౌరవాధ్యక్షుడు చలపతి, అధ్యక్షుడు రాముడు, ఉపాధ్యక్షుడు రామభూషణరాజు, ప్రధానకార్యదర్శి రామారావు, కార్యదర్శి గంగరాజు, కోశాధికారి భీమన్న, తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయరాం

ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ రక్ష

తాడిపత్రి, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరిస్తే ద్విచక్రవాహనదారులకు రక్షణగా ఉంటుందని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పేర్కొన్నారు. తాడిపత్రిలో హెల్మెట్ ధరించి రోడ్డు నియమాలు పాటించాలని పోలీసులు స్థానిక గ్రామీణ పోలీస్‌స్టేషన్ నుంచి అశోక్‌పిల్లర్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐలు శివగంగాధర్‌రెడ్డి, ఆరోహన్‌రావు, ఎస్సై ధరణిబాబు, ఎంవీఐ రాజగోపాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థిని ఎంపిక

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని యర్రగుంట్ల ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న విద్యార్థిని శ్వేత ఖోఖో మహిళా విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల పీడీ రమేష్ తెలిపారు. ఈనెల 24వ తేదీన గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థిని బుధవారం ప్రధానోపాధ్యాయుడు గురుకుమార్, ఉపాధ్యాయబృందం అభినందించారు.

విద్యార్థిని శ్వేత

ఇల్లు దగ్ధం

పెద్దవడుగూరు: మండలంలోని వీరేపల్లిలో బుధవారం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధం అయినట్లు బాధితుడు రామాంజనేయులు విద్యుత్తు అధికారులకు తెలిపాడు. పొలం పనులకు వెళ్లగా ప్రమాదం జరిగిందన్నాడు. విలువైన వస్తువులతోపాటు రూ.20వేల నగదు దగ్ధమైందని, సుమారు రూ.3లక్షల మేరకు నష్టం వాటిల్లినట్లు విద్యుత్తు అధికారులకు తెలియజేశారు.

బుగ్గ సంగమేశ్వర స్వామి కానుకల లెక్కింపు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు మండల పరిధిలోని బుగ్గసంగాల గ్రామంలోని బుగ్గ సంగమేశ్వర ఆలయంలో హుండీల కానుకలను బుధవారం లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారులు కృష్ణయ్య, విజయకుమార్ పాలక మండలి ఛైర్మన్ ఈశ్వరయ్య, సభ్యుల ఆధ్వర్యంలో 9నెలలకు చెందిన హుండీల్లోని కానుకలు లెక్కించగా రూ.1,87,972లు ఆదాయం వచ్చింది. అన్నదానం హుండీ ద్వారా రూ.11,197లు వచ్చిందని పేర్కొన్నారు.

హుండీ కానుకలు లెక్కిస్తున్న మహిళా భక్తులు

భూములు కోల్పోతున్నాం.. ఉపాధి కల్పించండి!

గుత్తి, న్యూస్‌టుడే: తాము వరుసగా రైల్వే లైన్, గ్యాస్ పైపులైన్ పనులకు భూములను పూర్తిగా కోల్పోతున్నాం.. తమకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని బసినేపల్లి రైతులు పేర్కొన్నారు. బుధవారం వీరు రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు. గతంలో రైలుమార్గానికి, గ్యాస్ పైపులైన్‌కు భూములను తీసుకున్నారు. ఇప్పుడు రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణంతోపాటు రైలుమార్గం ఏర్పాటుకు సుమారు 80మందికి చెందిన భూములను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. తమకు రైల్వే అధికారులు శాశ్వత ఉపాధి చూపాలని కోరగా.. వినతి పత్రాన్ని రైల్వే ఉన్నతాధికారులకు పంపుతామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

కాపర్‌తీగల చోరీ

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని మర్తాడు సమీపంలో వ్యవసాయ పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్తు నియంత్రికలను పగులగొట్టి విలువైన కాపర్‌తీగలను ఎత్తుకెళ్లినట్లు రైతులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన రైతులు సువర్ణమ్మ, దాదావలి పొలాల్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. విద్యుత్తు ఏఈ విజయ్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. వెంటనే నియంత్రిలను ఏర్పాటు చేయాలని రైతులు కోరారు.

చరవాణుల పంపిణీ

గుంతకల్లు, న్యూస్‌టుడే : ప్రభుత్వం అంగన్‌వాడీ పర్యవేక్షకులకు, ఉపాధ్యాయులకు అందిస్తున్న చరవాణుల ద్వారా ప్రభుత్వానికి అవసరమైన సమాచారాన్ని సకాలంలో చేరవేయాలని ఎమ్మెల్యే జయరాం అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణంలో పర్యవేక్షకులూ, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి వారికి ప్రభుత్వం సరఫరా చేసిన చరవాణులను పంపిణీచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా శిశుసంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా చేయండి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా యూనిఫైడ్ కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో గోపాల్ అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం సాయంత్రం గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఒక రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ప్రతి కుటుంబంలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

గుత్తి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం బోల్తాపడటంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మండలంలోని పూలకుంట గ్రామానికి చెందిన నాగార్జున(50) మంగళవారం గుత్తికి సొంత పని మీద ద్విచక్ర వాహనంలో వెళ్లి తిరిగి గ్రామానికి వస్తుండగా వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అసౌకర్యాల మధ్యే జీవనం

వినాయక చేనేత కాలనీ వద్ద మట్టిరోడ్డు

మున్సిపాలిటీ: గుంతకల్లు
కాలనీలు : 5
జనాభా : 6వేలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణంలోని గుత్తిరోడ్డు పక్కన శివారు కాలనీల్లో అసౌకర్యాల మధ్య ప్రజలు అవస్థలు పడుతున్నారు. సోనియా గాంధీ కాలనీలో సీసీరోడ్లు మాత్రమే నిర్మించి కాలువలు వేయకుండా అలానే వదిలేశారు. కొన్ని చోట్ల విద్యుత్తు స్తంభాలు లేకపోవడంతో కర్రలపై విద్యుత్తు కనెక్షన్లు తీసుకున్నారు.

మిగతా కాలనీలూ..

✦ భీమిరెడ్డి కాలనీలో సీసీరోడ్లు అరకొరగా ఉన్నాయి. కాలువల నిర్మాణాలు అయితే అసలే లేవు. పవర్‌బోర్లు పని చేయటం లేదు. అలాగే ఆభయాంజనేయ స్వామి ఆలయం నుంచి భీమిరెడ్డి కాలనీ వరకు కిలో మీటరు మేర మట్టిరోడ్డు ఉంది. గుంతల ఉండటంతో రాత్రి సమయంలో రాకపోకల సమయంలో కాలనీవాసులు అవస్థ పడుతున్నారు.

✦ వినాయక చేనేత కాలనీ వద్ద మట్టిరోడ్లు ఎగుడుదిగుడుగా ఉన్నాయి.

✦ ఎర్రచెరువు కాలనీలో అక్కడక్కడ నివాసాలు ఉన్నాయి. కుళాయిలకు తాగునీరు ఐదు రోజులకు ఒకసారి వస్తుంది.

✦ జగ్జీవన్‌రామ్ కాలనీలో సీసీరోడ్లు 80 శాతం దాకా ఉన్నాయి. కానీ, కొన్ని చోట్ల డ్రైయిన్లు లేవు.

నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం - హరికృష్ణ, ఏఈ

కాలనీల్లో కాలువలు, సీసీరోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనుల చేపట్టి సమస్యలను పరిష్కరించేలా చేస్తాం.

‘పూజారివి అసత్య ఆరోపణలే’

శింగనమల, న్యూస్‌టుడే : మండల కేంద్రలో దుర్గాంజనేయస్వామి దేవాలయం దగ్గర ఆలయకమిటీపై వస్తున్న ఆరోపణలపై కమిటీ సభ్యులు గ్రామస్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు మాట్లడుతూ దేవాలయ పూజారి రమణాచారి చేస్తున్నవన్నీ అసత్య ఆరోపణలేనని, వీటిలో ఎలాంటి రాజకీయాలు లేవన్నారు. ఆలయ అభివృద్ధి కోసమే కమిటీ వేశామన్నారు. ఈ వివాదంపై తెదేపా నాయకులు మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు, మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీనివాసులు మీడియాతో మాట్లడుతూ వైకాపా నాయకుడు శైలజనాథ్ పూజారిని అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని అన్నారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

నేరప్రవృత్తిని విడనాడాలి

గుత్తి, న్యూస్‌టుడే : పలునేరాలు చేసి రిమాండుకు వచ్చిన ఖైదీలు నేరప్రవృత్తిని విడనాడాలని న్యాయసేవా అధికార సంస్థ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ సూచించారు. బుధవారం ఆయన గుత్తి సబ్‌జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో నేరాలకు పాల్పడుతూ జైళ్లకు వచ్చి మగ్గుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకుని నేరాలకు దూరంగా ఉండాలని వివరించారు. చట్టాలపై కనీస అవగాహన పెంచుకుని మంచి జీవితాన్ని ఎంచుకోవాలన్నారు.

(c) eenadu

ఉద్యోగులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే : ఉద్యోగులు పని ఒత్తిడిలో ఉండి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని, ఏవైనా సమస్యలు తలెత్తక ముందే జాగ్రత్తలు పాటించాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ శేషాద్రిశేఖర్ తెలిపారు. బుధవారం అనంతపురంలోని విద్యుత్తుశాఖ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు కిమ్స్‌సవీరా ప్రైవేట్ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

కమలానగర్ : గంగ, గౌరి, గాయత్రి, గౌతమి, త్రివేణి, నీలిమ, ఎస్వీ సినిమా, శాంతి : **అఖండ-2..** తరంగిణి : **మౌగ్లీ,** తేజశ్విని : **డ్రైవ్,** సుధా : **ఆంధ్రాకింగ్ తాలూకా.**

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తికి చెందిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటారు. రైల్వే ఉద్యోగి కేఎస్ కృష్ణ, గుత్తికోట ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న హాజీమలంగ్ ఈనెల 13, 14 తేదీల్లో బాపట్లలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. కృష్ణ పరుగు పందెంలో బంగారు పతకాన్ని చేజిక్కించుకోగా హాజీ మలంగ్ వెండి, రజత పతకాలను నడకపోటీల్లో సాధించారు. వీరిని బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, రైల్వే కార్మికులు అభినందించారు.

బంగారు పతకాన్ని సాధించిన కేఎస్ కృష్ణ

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే యూనివర్సిటీ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య : రెవెన్యూ కాలనీ చర్చి స్కూలు ఎదురుగా ఉన్న వీధిలో కుక్కలు ఆ మార్గంలో వెళ్లే వారి దాడి చేస్తున్నాయి.
-ఎం.ఎల్.ఎన్.సాయి ప్రసాద్

సమాధానం : ఇప్పటికే దశలవారీగా అన్ని డివిజన్లలో కుక్కలను తరలించే ప్రక్రియ చేపట్టాం. అక్కడ కూడా కచ్చితంగా తరలించి సమస్య తీర్చుతాం.

సమస్య : కమలానగర్ రఘువీరా టవర్స్ వీధిలో ఇసుక రోడ్డు మీద ఉండటంతో వాహనదారులు అదుపు తప్పి కిందపడుతున్నారు.
-చాముండి

సమాధానం : వెంటనే ఇసుక రోడ్డు మీద లేకుండా శుభ్రం చేయిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక డిప్యూటీ కమిషనరు పావని సమాధానాలు ఇచ్చారు.)
–న్యూస్‌టుడే, అశోక్‌నగర్, కమలానగర్

సమస్య : అనంతపురం రాంనగర్‌లోని సేతు పాఠశాల వీధిలో కాలువలు పచ్చిగడి పెరిగి మూసుకుపోయాయి. - శ్రీనివాసులు

సమస్య : అనంతపురం నగరం మారుతీనగర్‌లోని కేశవరెడ్డి పాఠశాల పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కలు రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, తల్లిదండ్రులపై కుక్కలు తిరగబడుతున్నాయి.
- నాగేంద్ర, సానికుడు

సమస్య : అనంతపురం కలెక్టరేట్ ముందు నుంచి చెరువు కట్టపై వెళ్లే రహదారంతా గుంతలు పడ్డాయి. - రత్నకుమార్

సమస్య : అనంతపురం నగరం రాంనగర్‌లోని అలెగ్జాండ్ అపార్ట్‌మెంట్ సమీపంలోని మురుగు కాలువ శుభ్రం చేయడంలేదు.
- వెంకటరెడ్డి, రాంనగర్

సమస్య : రాంనగర్‌లోని శ్రీవాస్ అపార్ట్‌మెంట్ ముందు రహదారికి మురుగు కాలువ నిర్మించారు. కాలువ నిండి పారుతోంది.
- నాగభూషణం, రాంనగర్

సమాధానం : రాంనగర్‌లోని మురుగు సమస్య లేకుండా కార్మికులను పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. కలెక్టర్ కార్యాలయం నుంచి చెరువు కట్టపై వెళ్లే రహదారిని పరిశీలించి, గుంతలకు మరమ్మతులు చేయిస్తాం. మారుతీనగర్‌లో కుక్కలు తరలింపునకు చర్యలు తీసుకుంటాం

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి పావని సమాధానాలు ఇచ్చారు). – న్యూస్‌టుడే, రాంనగర్

నిఘా నీడలో.. నవయుగ కాలనీ!

• చోరీలు, అల్లర్లకు అడ్డుకట్ట
• భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు

నవయుగ కాలనీలోని ఓ వీధి (అంతర్‌చిత్రంలో సీసీ కెమెరా)

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : అనంతపురం నగరం నుంచి విసరేసినట్లు ఉండే కాలనీ అది. ఇక్కడ ఎక్కువగా రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయి. అయితేనేమీ వారి భద్రత, రక్షణకు పెద్ద పీట వేసుకున్నారు. నేరాల నియంత్రణ, భద్రతకు కాలనీ మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే నగర శివారులోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న నవయుగ కాలనీ. ఆ కాలనీ ప్రత్యేకతలపై కథనం.

● నవయుగ కాలనీ పదిహేనేళ్ల కిందట ఏర్పడింది. ఇక్కడ 130 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. నగరానికి దూరంగా ఉండటం వల్ల దొంగలు, మద్యం, గంజాయి సేవించే వాళ్ల ఆగడాలు అధికంగా ఉండేవి. చీకటి పడితే మహిళలు రాకపోకలు కొనసాగింపు కష్టమయ్యేది, బయటకు రావాలన్నా భయపడేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు.

30 సీసీ కెమెరాల ఏర్పాటు

కాలనీ 44వ జాతీయ రహదారి నుంచి కిలోమీటరు దూరంలో ఉంటుంది. హైవే నుంచి కాలనీకి వెళ్లే కాలువ గట్టుపై నిత్యం మందుబాబులు హల్‌చల్ చేస్తుంటారు. హైవే నుంచి కాలనీ వరకు కిలోమీటరు మేర దారి పొడవునా పది సీసీలు ఏర్పాటు చేశారు. కాలనీలోని ఆరు వీధులు, కాలనీ ప్రధాన కూడలిలో ఇరవై కెమెరాలు బిగించారు. 5 మెగా పిక్సెల్ సామర్థ్యంతో హెచ్‌డీ సీసీలు చీకటిలో సైతం వ్యక్తులు, వస్తువులు స్పష్టంగా కనిపిస్తాయి. వాటికి సంబంధించిన డీవీఆర్ స్థానికంగా ఆలయంలో ఏర్పాటు చేసుకున్నారు. వీటికి అయ్యే వ్యయం కూలీకి వెళ్లి సంపాదించిన డబ్బులు చందాల రూపంలో సుమారు రూ.1.50 లక్షలు వేసుకున్నారు. ప్రస్తుతం కాలనీ వాసులకు ఎలాంటి బెరుకు, భయం లేకుండా జీవిస్తున్నారు.

అవగాహన కల్పించాం

ఆకతాయిలు గంజాయి, మద్యం తాగి కాలనీకి సమీపంలో గుంపులుగా చేరి కాలనీకి వచ్చి వెళ్లేవారిని బెదిరించి డబ్బులు దోచుకునేవారు. నగరంలోని పలు దుకాణాల్లో పని చేసే మహిళలు రాత్రివేళల్లో భయ భయంగా వచ్చేవారు. సీసీలు ఏర్పాటే మార్గమని తెలిసి, కాలనీ వాసులతో చర్చించా. అందరి అంగీకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం.

-రాజు యాదవ్, కాలనీ సెక్రటరీ

కానిస్టేబుళ్లకు ఉపకార వేతనం పెంచడంపై హర్షం

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కానిస్టేబుళ్ల నియామకపు ప్రక్రియ పూర్తి చేసి ఉపకార వేతనం మూడింతల పెంచడంపట్ల అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, సీఎంకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. కానిస్టేబుళ్లకు ప్రస్తుతం రూ.4500 ఉపకార వేతనం ఇస్తుండగా దాన్ని రూ.12,500 పెంచారన్నారు. దీంతో పోలీసులంతా సంతోషకం వ్యక్తం చేశారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పోలీసుల ప్రతిష్ఠ పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పోలీసులను స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం తప్ప చేసిందేమీలేదన్నారు. అందుకే పోలీసు వ్యవస్థనే భ్రష్టపట్టించారన్నారు. పోలీసులతో తప్పులు చేయించి, జైలు పాలు చేసిన విషయం ఎవరూ మరిచిపోలేరని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

రోడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న తెదేపా నాయకులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలను బుధవారం తెదేపా నాయకులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో 5 సంవత్సరాలు ఎక్కడా రోడ్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. కేవలం ధనార్జనే లక్ష్యంగా గత వైకాపా పాలన సాగిందని..అభివృద్ధి గురించి ఆలోచించలేదని మండిపడ్డారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా రూ.కోట్లతో సీసీ, తారు రోడ్డు నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే పరిటాల సునీత రూ.20 కోట్లకు పైగా సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించారన్నారు. త్వరలోనే ఆత్మకూరు మండల వ్యాప్తంగా మరిన్ని సీసీ రోడ్ల నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. తెదేపా హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధ శశాంక్ చౌదరి, వార్డు సభ్యుడు రవి, ఏకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలు

క్విజ్ పోటీలతో విజ్ఞాన వికాసం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : ప్రతిభా పాటవ పోటీలతో విజ్ఞానం వికాసం చెందుతుందని మాంటిస్సోరి పాఠశాల కార్యదర్శి మాధవి పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో బుధవారం గుత్తిరోడ్డులోని మాంటిస్సోరి పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. జనరల్ నాలెడ్జ్, వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పదో తరగతి విద్యార్థి రుహాన్ ప్రథమ, 9వ తరగతి విద్యార్థిని కీర్తన ద్వితీయ, 8వ తరగతి విద్యార్థిని సుమియా తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు కార్యదర్శి మాధవి, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

రామగిరి: పదో తరగతిలో నసనకోట ముత్యాలమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని తెదేపా నాయకడు ధర్మవరపు మురళీ ఆకాంక్షించారు. బుధవారం నసనకోట ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు దాత మురళీ సహకారంతో యూటీఎఫ్ మోడల్ పేపర్లను 30 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. సభ్యులు సుధాకర్, బైటీన్ ప్రసాద్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయిని కల్యాణి, మల్లికార్జున పాల్గొన్నారు.

ఉచిత మోడల్ పేపర్లను అందజేసిన దాత ధర్మవరపు మురళీ

‘సమస్యలు పరిష్కరించకపోతే ఊరుకోం’

డిప్యూటీ కమిషనరు పావని, ఎస్ఈ రాజ శేఖర్‌కు సమస్యలు వివరిస్తున్న మేయర్

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : నగర కమిషనరు ప్రజల సమస్యలు తీర్చకుండా కేవలం అధికార పార్టీ మెప్పు కోసం ప్రయత్నిస్తున్నారని, ఇలాగే వ్యవహరిస్తే ఆందోళనలు చేయడానికి వెనకాడమని మేయర్ వసీం, పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. బుధవారం నగరపాలకలోని ఆయన ఛాంబర్‌కు పలువురు కార్పొరేటర్లు చేరుకున్నారు. తమ సమస్యల గురించి పట్టించుకోవడం లేదని కార్పొరేటర్లు మొరపెట్టుకున్నారు. డిప్యూటీ కమిషనరు పావని, ఎస్ఈ రాజశేఖర్‌లు మాట్లాడుతూ కమిషనరు సెలవులో ఉన్నారని, రాగానే ఆయన దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వైఎస్ఆర్ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబుళపతి కోరారు. ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ వెంకటకృష్ణారెడ్డిని బుధవారం ఆయన విజయవాడలోని విద్యాభవన్‌లో కలిశారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనల ద్వారా జూనియర్ అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలన్నారు. ఆదర్శప్రాథమిక పాఠశాలలకు నూతన డైస్‌కోడ్ కేటాయించాలన్నారు. 100 రోజుల ప్రణాళిక సెలవురోజుల్లో మినహాయించాలని కోరారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో వసతుల కరవు

ఆత్మకూరులోని ఆర్టీసీ బస్టాండ్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఎలాంటి వసతులు లేవు. పేరుకే ఆర్టీసీ బస్టాండ్.. అక్కడ ప్రయాణికులు ఎవరూ నిలబడరు. కొన్ని బస్సులు రోడ్డు మీద నుంచి బస్టాండ్ లోపలికి వచ్చి వెళ్లిపోతాయి. అయితే ప్రయాణికులు మాత్రం రోడ్డుపైనే నిలబడతారు. బస్టాండ్ ముందు మట్టి రోడ్డు ఉండటంతో బస్సులు లోపలికి వచ్చే సమయంలో పెద్దవత్తున దుమ్ము లేస్తోంది. ఆ దుమ్ము బస్టాండ్‌లో ఏర్పాటు చేసి బల్లలపై పడి పేరుకుపోతోంది. దీంతో ప్రయాణికులు అక్కడ కూర్చోలేక రోడ్డుపైనే నిలబడాల్సి వస్తోంది. బస్టాండ్‌ని నిత్యం శుభ్రం చేసేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయలేదు. ప్రయాణికులకు కనీసం నీటి వసతి ఏర్పాటు చేయలేదు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్ మొత్తం సీసీ రోడ్డు నిర్మించి నిత్యం నిర్వహణ చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సాయం అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

కానిస్టేబుల్‌కు ఆర్థిక సాయం

అనంత నేరవార్తలు: ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రమేశ్ మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతుండగా అతని వైద్యం కోసం అతనికి పలువురు ఆర్థిక సాయం అందజేశారు. నగరానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి, లక్కీనైన్ సుధాకర్‌రెడ్డి, కృష్ణా గ్రాండ్ నరసింహారెడ్డి, ఇడ్లీ మోర్ రాజశేఖర్‌రెడ్డి, పాలెం శ్రీనివాసులు, చేపల హరి, హిమబిందు వెంకటేశ్, మరికొంత మంది స్నేహితులు, దాతలు కలుపుకొని రూ.1.70 లక్షలు అందజేశారు. ట్రాఫిక్ సీఐ వెంకటేశ్‌నాయక్ ఆధ్వర్యంలో నగర డీఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు. సాయం అందజేసిన రాజశేఖర్‌రెడ్డి, తదితరులకు డీఎస్పీ శాలువా కప్పి సన్మానించారు.

సర్వజన వైద్యశాలకు వైద్యసామగ్రి వితరణ

సూపరింటెండెంట్ మల్లేశ్వరికి మిషన్లు అందజేస్తున్న దాతలు రాకేష్, శ్వేత

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే : అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రూ.2 లక్షల విలువ చేసే ఎలక్ట్రిక్ సక్షన్ మిషన్లను స్వర మల్టీస్పెషాల్టీ నిర్వాహకులు, గుండె వైద్యనిపుణుడు రాకేష్, డాక్టర్ శ్వేత బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరిని కలిసి అందజేశారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సక్షన్ మిషన్లు ఉపయోగపడతాయన్న ఆలోచనతో వైద్యశాలకు తమవంతుగా అందజేశామని దాతలు తెలిపారు. ఆర్ఎంవో డాక్టర్ హేమలత, అనస్తీషియా ప్రొఫెసర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

కనగానపల్లి, న్యూస్‌టుడే : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తామని మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం వేపకుంటలో రెవెన్యూ అధికారులతో కలిసి గ్రామ సమీపంలో ఇంటి స్థలాలకు భూములను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలనే దిశగా కూటమీ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అందులో భాగంగా అర్హుల వివరాలు సేకరించి గృహాలను మంజూరు చేయడానికి సిద్ధం చేశామన్నారు. పేదలకు గృహాలను నిర్మించుకోవడానికి ఉచితంగా ఇంటి స్థలాలను కేటాయిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ కరుణాకర్, క్లస్టర్ బాధ్యుడు రాజాకృష్ణ, మాజీ సర్పంచి చెండ్రాయుడు, రామలింగ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

మాట్లాడుతున్న డీఆర్ఓ మలోల

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఆరోగ్యమే మహాభాగ్యం.. విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యంగా గడపటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్ఓ మలోల పేర్కొన్నారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో అఖిలభారత పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకర్‌గుప్తా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇటీవల మరణించిన సంఘ సభ్యులు నంబియార్, ఓబులేసులకు నివాళు లర్పించారు. డీఆర్ఓ మాట్లాడుతూ సంతోషంగా ఉండాలంటే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. పీటీసీ అదనపు ఎస్పీ మల్లికార్జునవర్మ, పెన్షనర్ల సంఘం రియాజుద్దీన్, నరసింహమూర్తి, జూటూరు షరీఫ్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

విశ్రాంత ఉద్యోగిని సన్మానిస్తున్న సంఘం నాయకులు

పెన్షన్ పొందడం విశ్రాంత ఉద్యోగుల హక్కు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాలలో రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ (ఆర్‌సీటీఏ) ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్రాంత అధ్యాపకులు విజయలక్ష్మి, వెంకటరామయ్య 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో వారికి ఆ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. రంగస్వామి, రామకృష్ణారెడ్డి,

పెన్షనర్లను సన్మానిస్తున్న ఆర్‌సీటీఏ నాయకులు

వై.రామకృష్ణారెడ్డి, చెన్నకేశవులు, హేమచంద్ర, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లు ఆదర్శప్రాయులు

అనంతపురం(మూడోరోడ్డు): సీనియర్ సిటిజన్లు నేటి యువతకు ఆదర్శమని రైల్వే విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీసీఎస్ రెడ్డి, గోవిందరాజు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్‌లోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో బుధవారం పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా వయస్సు 75 ఏళ్లు నిండిన విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, కోశాధికారి సురేష్ మాట్లాడుతూ 8వ పే కమిషన్ హక్కులను సాధించడానికి పోరాటం చేస్తామన్నారు.

8వ వేతన సిఫారసులు అమలు చేయాలి

సన్మానం అందుకున్న బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగులు

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను 8వ వేతన సంఘంలో చేర్చాలి. రీ వ్యాలిడేషన్ చట్టం ద్వారా సుప్రీంకోర్టులో జస్టిస్ వై.వి.చంద్రచూడ్ 1982లో ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని బీఎస్ఎన్ఎల్ అఖిల భారత అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సోమనాథ నగర్లో బీఎస్ఎన్ఎల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ 8వ వేతన సిఫారసులు జనవరి 2026 నుంచి అమలు చేయాలని, పెన్షన్ రివిజన్ వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 75 వసంతాలు పూర్తి చేసుకున్న 14 మంది విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్, కార్యదర్శి పద్మనాభచారి, పి.వెంకటనారాయణ, బాలరంగయ్య, ఓబుళేసు, బాబయ్య, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎన్ఆర్ఐ కళాశాల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. శారదానగర్‌లోని ఎన్ఆర్ఐ కళాశాల నుంచి టవర్‌క్లాక్ వరకూ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ ఈగల్ ఎస్ఐ హనుమంతు, డిస్కవర్ అనిల్‌కుమార్, కళాశాల వైస్ ఛైర్మన్ దివ్యారెడ్డి, చంటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మత్తుపదార్థాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్లకార్డులతో విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు.

నగరంలో నేడు

అనంత సాంస్కృతికం : అయ్యప్పస్వామి శ్రీరామభక్తమండలి ఆధ్వర్యంలో అంబేడ్కర్ నగర్‌లో గురువారం ఉదయం 10 గంటలకు ప్రసాద్ నంబూద్రి అర్చక బృందంతో పడిపూజ మహోత్సవం జరుగుతుంది. 19న శుక్రవారం సాయంత్రం 5 గంటలకు గ్రామోత్సవం జరుగుతుందని నిర్వాహకులు వివరించారు.

● పాతూరు దత్తమందిరంలో గురువారం ఉదయం దత్తుడికి క్షీరాభిషేకం, రుద్రాభిషేకం, పుష్పాలంకరణ సేవ, అర్చన, మహామంగళ హారతులు, ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ మేనేజర్ సుధీర్, ప్రధాన అర్చకుడు మురళీధర్ తెలిపారు.

కంపు బాధ తప్పించారు!

స్పందనకు వందనం

అనంత నగరపాలక: కంపు బాధను తాత్కాలికంగా తప్పించారు. ఈనెల 11వతేదీన ‘కంపు బాధ తప్పించండి!’ అనే శీర్షికన ‘ఈనాడు’లో చిత్ర కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన కమిషనరు బాలస్వామి శౌచాలయం వద్ద బ్లీచింగ్ పొడి చల్లించి శుభ్రం చేయించారు. అక్కడ ఉన్న సచివాలయం మరో ప్రాంతానికి మార్పు చేస్తేనే ఉద్యోగులకు కంపు బాధ పూర్తిగా తొలగే అవకాశం ఉంటుంది.

కాయగూరల ధరలు

అరవిందనగర్: (నగరం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లో) టమాటాలు 40, రెండోరకం 20, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 20, బంగాళాదుంపలు 40, మిరపకాయలు30, బెండకాయలు25

ఇంటి దొంగల పనేనా?

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : గత ఆదివారం నగరంలోని బళ్లారి- కళ్యాణదుర్గం కూడళ్ల మధ్య ఉన్న శక్తి వైన్స్‌లో జరిగిన చోరీ ఇంటి దొంగల పనేనా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శని, ఆదివారాల్లో మద్యం విక్రయాల ద్వారా వచ్చిన సుమారు రూ.5.80 లక్షలు దుకాణంలోనే ఉంచారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దుకాణం పైభాగంలో రంధ్రం చేసి లోపలికి ప్రవేశించి నగదుతో పాటు మద్యం సీసాలు ఎత్తుకెళ్లారు. దుకాణం యజమాని సోమవారం నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్‌లోని హార్డ్ డిస్క్‌ను దొంగలు ఎత్తు కెళ్లడంతో ఇంటి దొంగల పనై ఉంటుందని పోలీసులు సైతం భావిస్తున్నారు. ఇప్పటికే దుకాణంలో పనిచేస్తున్న వారిని విచారించారు. కొందరిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : తెలంగాణా రాష్ట్రం ఖమ్మం పట్టణంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ వచ్చే ఏడాది 18వ తేదీన ఖమ్మంలో లక్షలాది మందితో శత వసంతాల ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ సభకు అనంతపురం జిల్లా నుంచి వేలాదిమంది తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, నాయకులు రామకృష్ణ, నారాయణస్వామి,రాజేశ్, రమేశ్, కుళ్లాయిస్వామి, చిరంజీవి, కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణ

రామగిరి: ప్రజల సమగ్ర వివరాలను యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహించాలని సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీఓ గంగావతి సూచనలు చేశారు. బుధవారం రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు సర్వేపై సచివాలయాల డిప్యూటీ ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓ ప్రమీణ్‌బాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు బుధవారం వేలంపాట నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ ఫరూక్ ఆజమ్ పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసులలో పట్టుబడిన ఐదు ద్విచక్ర వాహనాలకు వేలం పాట నిర్వహించగా రూ. 96,052 ఆదాయం వచ్చిందన్నారు.

అక్రమాలపై విచారణ కమిటీ నియమించాలి

మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్‌యాదవ్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ఎస్కేయూలో జరిగిన అక్రమాలపై విచారణకు కమిటీ నియమించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధికారి ప్రతినిధి పులిరాజు డిమాండ్ చేశారు. ఎస్కేయూలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సెప్టెంబరు 26న అసెంబ్లీ సమావేశంలో మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి ఎస్కేయూలో అక్రమాలపై ప్రశ్నించారు. అక్రమాలపై విచారణకు కమిటీ నియమిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. 100 రోజుల్లో నివేదిక స్వీకరిస్తామని అసెంబ్లీలో చెప్పారు. ఇప్పటికీ 80 రోజులైనా కమిటీ నియమించనేలేదన్నారు. ఆచార్యులు లేక విద్యార్థులు నష్టపోతున్నారు. వెంటనే బోధన, బోధనేతర ఉద్యోగాలు నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాగేంద్ర, పవన్, మూర్తి, శంకర్, నారాయణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

యోగ క్షేమం.. బాల్యానిదే భాగ్యం

శ్రద్ధగా నేర్పిస్తే ఎంతటి కఠిన ఆసనాలనైనా చిన్నారులు సులువుగా ప్రదర్శిస్తారనేందుకు ఈ చిత్రం ఓ నిదర్శనం. కడప నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాల బుధవారం ఇందుకు వేదికైంది. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో భాగంగా చిన్నారులు బృందంగా యోగా విన్యాసాలు ప్రదర్శించి శెభాష్ అనిపించారు. - న్యూస్‌టుడే, కడప విద్య

ప్రయాగ్‌రాజ్‌కు ప్రత్యేక రైలు



కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నదీ తీరాన నిర్వహించనున్న మాఘ మేళాకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి నుంచి ప్రయాగ్‌రాజ్ కడప మీదుగా(వన్ వే) ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఈ నెల 20న రైలు(నంబరు 07298) తిరుపతిలో ఉదయం 8.15 గంటలకు బయలుదేరి రాజంపేటకు 9.35, కడప 10.25, ఎర్రగుంట్లకు 11 గంటలకు చేరుకుంటుంది. గుత్తి, గుంతకల్లు, రాయచూరు, వికారాబాద్, సికింద్రాబాద్, నాగ్‌పూర్, భోపాల్, ఝాన్సీ మీదుగా ప్రయాగ్‌రాజ్‌కు ఆదివారం అర్ధరాత్రి 12.30కు చేరుకుంటుందని వివరించారు.

నగుబాటలో నాలుగో సింహం

క్షేత్రంలో గాడితప్పుతున్న పోలీసింగ్

ఈనాడు, కడప: శాంతిభద్రతల పరిరక్షణలో పటిష్ఠ పోలీసింగ్ ఎంతో కీలకం. పర్యవేక్షించాల్సిన వారే క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల గాడి తప్పుతున్నారు. చట్టాల అమలును తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైకాపా హయాంలో అంటుకున్న దురలవాట్లను కొందరు ఇంకా వీడనాడటం లేదు. న్యాయం కోసం స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను బెదిరిస్తున్నారు. బాధితుల మాట పెడ చెవిన పెడుతూ కేసుల నమోదుకు నిరాకరిస్తున్నారు. కొందరైతే తిరిగి వారి పైనే ఎదురుదాడికి దిగుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకుల సిఫార్సులు లేనిదే కేసులంటూ మొండికేస్తున్నారు. ఈ తరహా వ్యవహారశైలి మొత్తం పోలీసు శాఖనే చులకన చేస్తోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇటీవల సీఐలను భారీ ఎత్తున బదిలీ చేసినప్పటికీ.. ఇంకా కొందరు స్టేషన్లో అంటే పెట్టుకుని ఉండిపోయారు. పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది.

● రాజంపేటలో ఓ వ్యాపారి బొమ్మల ప్రదర్శన ఏర్పాటు చేయగా అక్కడి సీఐ ఒకరు వచ్చారు. రూ.15 వేల విలువైన రెండు వస్తువులను డబ్బు చెల్లించకుండా తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై హోంమంత్రి వంగలపూడి అనితకు వ్యాపారి ఫిర్యాదు చేశారు. దీంతో అదే రోజు సాయంత్రానికి సదరు సీఐ ఆ వ్యాపారి వద్దకు వచ్చి నగదు చెల్లించారు.

● రాజంపేట పరిసరాల్లోని మరో సీఐ వైకాపాకు చెందిన వ్యక్తి కళాశాలలో రాత్రిళ్లు బస చేస్తున్నారు. ఓ కానిస్టేబుల్ అంటూ సదరు కళాశాలలోని అతిథి గృహాన్ని సొంత ఇంటిలా వినియోగించుకుంటున్నారు.

● పోర్జరీ పత్రాలతో భూములను అమ్మకానికి పెట్టిన అక్రమార్కులకు సీఐ సహా పోలీసులు కొందరు అండగా నిలిచారు. బాధితుడు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోర్టు ఆదేశించినా కదల్లేదు. అక్రమార్కులకు రక్షణ పొందే అవకాశం కల్పించారు. నిందితుల్లో ఒకరు వైకాపాకు చెందిన కీలక నేత సిమెంట్ పరిశ్రమ మేనేజర్ కావడం గమనార్హం.

● రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో ఇసుక అక్రమ రవాణాకు కొందరు పోలీసులే సహకరిస్తున్నారు. టిప్పర్లను సరిహద్దులు దాటించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కేసులు నమోదు చేయడమా.. నిలిపివేయడమా అనేది ఇక్కడ రాజకీయ నేతల కనుసన్నల్లోనే సాగుతోంది.

గుట్టకాయ స్వాహా!

మంగంపేట సమీపంలో గుట్టను చదును చేస్తున్న ఆక్రమణదారులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ఓబులవారిపల్లె మండలంలోని ప్రభుత్వ భూములను కొందరు కబళించేందుకు ఆరాటపడుతున్నారు. గుట్టలు తవ్వేస్తున్నారు. పుట్టలు చదును చేస్తున్నారు. ప్రభుత్వ భూములను చెరబడుతున్నారు. అడ్డుకుని పరిరక్షించాల్సిన అధికార యంత్రాంగం మొద్దు నిద్ర వీడటం లేదు.

బొమ్మవరంలో వాలిన గద్దలు
కబ్జా చెరలో విలువైన భూములు

విలువ పెరగడంతో చూపు

మంగంపేట సమీపంలో ముగ్గురాయి మైనింగ్ ఉంది. దీంతో గోవిందంపల్లె, బొమ్మవరం, ముక్కావారిపల్లె, కొత్తకంట రెవెన్యూ పరిధిలోని భూములకు విలువ పెరిగింది. ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కళ్లు పడ్డాయి. ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 1107, 1109లో సుమారు 250 ఎకరాల ప్రభుత్వ భూమిలో వాలిపోయారు. మైనింగ్‌కు వినియోగించే పెద్ద యంత్రాలతో ఇక్కడ ఉన్న గుట్టను కొల్లగొడుతున్నారు. ఈ విషయమై వివిధ సంఘాల నాయకులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోయింది.

● మంగళంపల్లె గ్రామ సమీపం నుంచి పెద్దగుమాల పల్లె వరకు కొండలపై రాజకీయ నేతలు కొందరు దృష్టిసారించారు. యంత్రాలతో రేయింబవళ్లు పచ్చని చెట్లను కూల్చేసి భూమిని చదును చేస్తున్నారు. ప్రభుత్వం గతంలో భూగర్భ జలాల పెంపు కోసం తీసిన కందకాలను కూడా పూడ్చివేశారు. దాదాపు 200 ఎకరాల వరకు ఆక్రమించేందుకు కుయుక్తులు పన్నుతున్నారు.

గత అధికారులతో తప్పులు

భూముల కబ్జాకు పాల్పడే వారిపై చర్యలు తప్పకుండా తీసుకుంటాం. ఓబులవారిపల్లె మండలంలో గతంలో పని చేసిన కొందరు రెవెన్యూ అధికారులు కొన్ని ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో అంతర్జాలంలో నమోదు చేశారు. దీంతో సమస్య తలెత్తింది. అన్నింటినీ క్షుణ్నంగా పరిశీలిస్తున్నాం. ఆక్రమణలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతాం. - యామిని, తహసీల్దార్, ఓబులవారిపల్లె

తొలి తెలుగుకు మళ్లీ వెలుగు!

శాసనం వెలుగు చూసిన కలమల్లలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం

ఈనాడు, కడప: క్రీస్తుశకం 575లో రేనాటి చోళ సామ్రాజ్యాన్ని పాలించిన రాజులు ఆరు శాసనాలు వేయించారు. ఎర్రగుంట్ల మండలం కలమల్లలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఇవి వెలుగు చూశాయి. తెలుగులో వేయించిన తొలి శాసనంగా ఇవి గుర్తింపు పొందాయి. 2012లో తిరుపతిలో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు నిర్వాహకులు ప్రయత్నించారు. చెన్నైలోని ప్రసిద్ధ ఎగ్మోర్ మ్యూజియం, లండన్ మ్యూజియంలో గాలించినా ఫలితం లేకపోయింది. ఆ తర్వాత పదేళ్లకు 2022 జనవరిలో కలమల్ల గ్రామంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలోనే ఈ రాతి శాసనం లభ్యమైంది. తాజాగా ఈ శాసన ప్రతిరూపాన్ని ఆవిష్కరించేందుకు ఘనంగా సన్నాహాలు సాగుతున్నాయి.

ఇవి విశేషాలు

● రేనాటి చోళ రాజు ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు ఈ శాసనం వేయించారు. ● ఆలయానికి భూదానం చేసి చేసిన వివరాలు తెలుపుతూ ప్రాంగణంలోని స్తంభంపై చెక్కారు. ● సిరాగుండా అనే రాయిని ఉపయోగించారు. ● 5 అడుగుల ఎత్తులోని విరిగిపోవడంతో ప్రస్తుతం నాలుగు అడుగులే మిగిలింది. ● శాసనంలో మొత్తం 11 పంక్తులుండగా.. విరిగిన ఒక్క అడుగు ఆరు అంగుళాల్లో లిఖించిన ఏడు పంక్తులు కనుమరుగయ్యాయి. ● బ్రాహ్మీ లిపి నుంచి తెలుగు లిపి ఎలా పరిణామం చెందిందో ఈ శాసనం ద్వారా తెలుస్తోంది. ● వారు అనే బహువచన పద వాడకం ఇందులో కనిపిస్తోంది. ధర్మశాస్త్రాలు ఉల్లంఘించే వారికి శిక్షల ప్రస్తావన కూడా ఉంది.

ప్రభుత్వం.. పార్టీకి మధ్య వారధినవుతా

మాట్లాడుతున్న తెదేపా రాజంపేట అధ్యక్షుడు సుగవాసి, చిత్రంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్‌ఖాన్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి, పార్టీకి మధ్య వారధిగా ఉంటూ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానని సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. తెదేపా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత ఆయన బుధవారం మదనపల్లె వచ్చారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుగవాసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, పార్టీ మరింత బలోపేతానికి కృషిచేస్తానన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ.. పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందనడానికి సుగవాసి ప్రసాద్‌బాబు నిదర్శనమని తెలిపారు. తెదేపా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ.. పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు.

కాయలమ్మిన చోటే కట్టెలమ్ముతున్నారు

మామిడి పంటకు ప్రసిద్ధి రైల్వేకోడూరు. నియోజకవర్గంలో సుమారు ఆరు వేల ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. గత నాలుగేళ్లుగా నష్టాలనే చవిచూస్తున్నారు. దీంతో కొందరు రైతులు తోటల తొలగింపునకు పూనుకున్నారు. రైల్వేకోడూరు మండలం బొజ్జావారిపల్లె వద్ద ధర్మయ్య అనే రైతు తన రెండెకరాల్లోని 150 చెట్లను బుధవారం కొట్టేయించారు. కట్టెలుగా మార్చి విక్రయించేందుకు పట్టణాలకు తరలించారు. - రైల్వేకోడూరు, న్యూస్‌టుడే

ప్రమాదం పక్కనే ప్రయాణం

హుబ్లీ-కృష్ణపట్నం జాతీయ రహదారిపై చాపాడు మండలం రాజకొట్టాలు సమీపంలో సర్వీసు రోడ్డు పక్కన ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ బావి గతంలో రహదారికి దూరంగా ఉండేది. విస్తరణతో చేరువైనట్లైంది. వాహనం అదుపు తప్పితే అందులోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. అయినా జాతీయ రహదారి అధికారులు కనీసం హెచ్చరిక సూచిక ఏర్పాటు చేయకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు.
- న్యూస్‌టుడే, మైదుకూరు

ఆ ఆలయం.. క్రీస్తు సిలువ మార్గం

సిలువ మార్గాన్ని తెలుపుతూ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన స్తంభాలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డులోని సెయింట్ మేరీస్ చర్చికి అందమైన ప్రార్థనా మందిరంగా పేరు. ఆలయ ఆవరణలో క్రీస్తు బోధనలు, సిలువ మార్గాన్ని తెలిపేలా ఏర్పాటు చేసిన 14 స్తంభాలు ఎంతగానో ఆకట్టుకుంటాయి. విశ్వాసులు సొంత ఖర్చుతో వీటిని ఏర్పాటు చేయించారు. ఏసు ప్రభువు మరణ తీర్పు పొందుటతో ఒకటో స్తంభం మొదలవుతుంది. . ఏసు నాథుని శరీరాన్ని సమాధిలో భద్రపరుచుటతో 14వ స్తంభం ముగుస్తుంది. ఒక్కో స్తంభం ఒక్కో ఘట్టాన్ని వివరిస్తుంటుంది. ఇవి జీవన మార్గాలను తెలుపుతాయని ఫాదర్ శ్యామ్‌సన్ అన్నారు.

స్మార్ట్‌గా సాగుదాం

రైతులకు ఉపయుక్తంగా
ఫార్మర్ చాట్ యాప్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: డిజిటల్ ఇండియాలో భాగంగా ఆధునిక జీవనంలో ఎలాంటి సమాచారం కావాలన్నా అరచేతిలోని చరవాణి వైపు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు డిజిటల్ సేవలందించేందుకు వీలుగా 'చాట్ ఫార్మర్' పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తెచ్చింది. డిజిటల్ గ్రీన్, ట్రస్ట్ సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర అంశాలకు సంబంధించిన వివరాలను తెలుసుకునే సదుపాయం కల్పించింది.

సందేహాలకు సమాధానాలు

● మనం మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజుతో పాటు రానున్న నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉండబోతాయో తెలుపుతుంది. ● సాగు చేస్తున్న పంటలకు సంబంధించి ఎలాంటి సలహా కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం టైపు చేయడం ద్వారా. . పంట ఫొటోలను పంపడం ద్వారా పొందొచ్చు. సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. ● ఏయే పంటలకు ఎలాంటి ఎరువులు వినియోగించాలి, నీరు ఎప్పుడు పెట్టాలి, కీటకాల నివారణ తదితర అంశాలపై సమగ్ర సలహాలు అందిస్తుంది.

24x7 సేవలు

యాప్ ద్వారా సందేహాలు నివృత్తి చూసుకోవచ్చు. డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు అందిస్తారు. ఎంచుకున్న భాషలో పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందొచ్చు. వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ వీడియోలు కూడా వీక్షించొచ్చు. మార్కెట్ సమాచారమూ తెలుసుకోవచ్చు.

మరింత ఎక్కువ ఉపాధి

ఏడాదికి 25 పని దినాల పెంపు

● జిల్లాలో జాబ్‌కార్డులు: 1,91,477
● శ్రామికుల సంఖ్య: 3,06,304 మంది
● ఇప్పటి వరకు సుమారు 4 వేల జాబ్ కార్డులకు వంద రోజుల పని కల్పించారు.

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: శ్రామికుల వలసలు నివారించడానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఏటా వంద రోజుల పని దినాలు కల్పిస్తోంది. తాజాగా జాబ్‌కార్డుపై ఏడాదికి పని దినాలను 125కు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ పనులు లేని సమయంలో శ్రామికులకు ఇది ఉపయుక్తం కానుంది.

48 గంటల్లో జాబ్ కార్డు

పనులకు వెళ్లాలని భావించే శ్రామికులకు దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోనే జాబ్ కార్డు జారీ చేస్తున్నారు. గతంలో జాప్యం చోటుచేసుకునేది. కూలీలు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వం శ్రామికులకు ఇబ్బంది లేకుండా జాబ్‌కార్డు మంజూరు చేస్తోంది.

వలసల నివారణే లక్ష్యం

శ్రామికులు పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా నివారించడమే వీబీ-జీరామ్‌జీ పథకం ముఖ్య ఉద్దేశం. శ్రామికులకు అవసరమైన పనులు కల్పిస్తున్నాం. వ్యవసాయ సంబంధిత పనులకు ప్రాధాన్యమిస్తున్నాం. అమలులో ఎటువంటి అవకతవకలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం. - వెంకట రత్నం పథకం పీడీ

రహదారులకు నాబార్డ్ నిధులు

మైదుకూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేసింది. ర.భ. పరిధిలోని వాటితో పాటు పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తోంది. తాజాగా నాబార్డ్-30 కింద రూ. 3.66 కోట్లతో రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. చాపాడు మండలం రాజకొట్టాలు రోడ్డును రూ. 48.27 లక్షలతో అభివృద్ధి చేసింది. దువ్వూరు మండలంలో చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారి నుంచి ఐ.బయనపల్లె రహదారి పనులను రూ. 59.07 లక్షలతో త్వరలో చేపట్టనుంది. చిత్తూరు- కర్నూలు రహదారి నుంచి రామాపురం మీదుగా చల్లబసాయపల్లె వరకు రూ. 259 లక్షలతో చేపట్టనున్న పనులకు టెండరు ప్రక్రియ పూర్తి చేసింది. ఈ పనులు సకాలంలో చేపడితే గ్రామీణ రహదారులు కళకళాడనున్నాయి.

MIOT HOSPITALS
OUTREACH CLINIC
TIRUPATI

కాలేయ వ్యాధులు మరియు కాలేయ మార్పిడిపై నిపుణుల అభిప్రాయం పొందండి...

MIOT ప్రత్యేకతలు
• కాలేయ మార్పిడి
• చిన్నపిల్లల కాలేయ మార్పిడి.
• కాలేయ క్యాన్సర్ మార్పిడి.
• కాలేయ నిర్వాహణయొక్క సిర్రోసిస్
• హెపటైటిస్ B & C GI రక్తస్రావం
• ప్యాంక్రియాటిక్ సమస్యలు

లక్షణాలు
• వైరల్ హెపటైటిస్ (హెపటైటిస్ బి మరియు సి)
• నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి (NAFLD) / నాన్-ఆల్కహాలిక్ స్టీటో హెపటైటీస్ (NASH)
• లైసో సోమల్ స్టోరేజీ వ్యాధులు • ఆల్కహాలిక్ లివర్ వ్యాధి (ALD)

డా॥ పి. వెంకటసాగర్ MBBS, MS (General Surgery), Fellowship HepatoBiliary & Liver Transplant
లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501
19 డిసెంబర్ 2025 శుక్రవారం (10.30am - 1.00pm)
+91 9700076702
*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు కడప : 99899 97626
సంప్రదించండి : మదనపల్లి : 80080 01768

కలగానే లాహిరి లాహిరి

కాగితాలకే పరిమితమైన పర్యాటక ప్రగతి



నిండుకుండను తలపిస్తున్న ఒంటిమిట్ట చెరువు

మూతపడిన టికెట్ల విక్రయ కేంద్రం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట సాంస్కృతిక వైభవం, చారిత్రక ప్రాభవం, ప్రకృతి రమణీయ అందాలు.. అద్వితీయమైన వారసత్వ సంపదకు నెలవు. రామయ్య క్షేత్రం రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తోంది. చుట్టూ ఎత్తయిన కొండలు.. నింగిని తాకే గిరులు.. మధురానుభూతి పంచుతుంటాయి. ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతున్న పుణ్య క్షేత్రంలో పర్యాటకాభివృద్ధి పడకేసింది. ఏకశిలా నగరి తటాకంలో జల శికారు కోసం దశాబ్దం కిందట శ్రీకారం చుట్టినా.. నేటికీ కలగానే మిగిలింది.

బోట్లు తెచ్చి.. ఆపై తూచ్ అని

ఒంటిమిట్టలో 194.81 ఎకరాల్లో చెరువు విస్తరించి ఉంది. ఈ జలవనరు ద్వారా 1,014.25 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. రామయ్య దర్శనం కోసం వస్తున్న వారికి ఆహ్లాదకర అనుభూతి కల్పించాలనే ఉద్దేశంతో చెరువులో జల శికారు కోసం 2016లో ఏర్పాట్లు చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ) పర్యవేక్షణలో డీలక్స్, స్పీడ్ బోట్‌లను తెప్పించారు. టికెట్ విక్రయ కేంద్రం, పడవ వద్దకు చేరుకునేందుకు వీలుగా తాపలను నిర్మించారు. దీంతో రాములోరి క్షేత్రానికి విచ్చేసే సందర్శకులు ఎంతగానో మురిసిపోయారు. ఆ తర్వాత ఏపీటీడీసీ అధికారులు నిర్వహణకు వెనక్కి తగ్గారు. పడవలను వెనక్కి తీసుకెళ్లారు. టికెట్ విక్రయ గదిని మూసివేశారు. బోటింగ్‌తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని, చిరు వ్యాపారాలు విస్తరిస్తాయని ఆశించిన వారికి నిరాశ మిగిల్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకొని చెరువులో బోటింగ్‌కు అనుమతి ఇవ్వడంతో పాటు సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

(c) eenadu

చెరువు వేలంలో రూ.8.96 లక్షల ఆదాయం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: చీకలబైలు పంచాయతీకి చేపల చెరువు వేలం ద్వారా రూ.8.96లక్షల ఆదాయం లభించిందని డీఎల్‌పీవో నాగరాజు అన్నారు. మండలంలోని చీకలబైలు పంచాయతీ పరిధిలోని వంద ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న మూడు చేపలచెరువులకు సర్పంచి ప్రభాకర్ ఆధర్వ్యంలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా 23 మంది గుత్తేదారులు పంచాయతీ నిబంధనల మేరకు వేలం పాటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటమ్మ చెరువును రూ. 3,76,500కు, మేడిపల్లె చెరువును రూ.4.50 లక్షలతో, కదిరిమ్మ చెరువును రూ.70 వేలతో గుత్తేదారులు సుమన్, నాగరాజ, శ్రీనివాసులు దక్కించుకున్నారు. ఈ రుసుమును మూడు రోజుల్లో డిపాజిట్ చేయాలన్నారు. గుత్తేదారులు నిబంధనలను అనుసరించి చేపలను పట్టుకోవాలని లేని పక్షంలో చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భారతి, కార్యదర్శులు బాలాజీ, పవన్‌కుమార్, రవీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు

క్రమ-శిక్షణ.. క్రమ-శిక్షనా!

● ఇప్పటికే 17 మంది సస్పెన్షన్

● ఒక్కొక్కరి నుంచి రూ.500 వసూలు

ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాల

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత పాఠశాలల అభివృద్ధికి 'సమగ్ర శిక్ష' వంటి పథకాల ద్వారా మౌలిక సదుపాయాలు (స్మార్ట్‌క్లాస్ రూమ్స్), గుణాత్మక విద్య, డిజిటలైజేషన్, ఉపాధ్యాయ శిక్ష, బాలికలకు ప్రోత్సాహకాలు తదితర అంశాలపై దృష్టి పెడుతున్నాయి. పదిలో ఉత్తీర్ణత పెంచడానికి జిల్లా కలెక్టర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 'మన స్కూల్.. మన ప్రైడ్' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లోపంతో పేద పిల్లలకు విద్య దూరమవుతుంది. అందుకు ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాలే ప్రత్యక్ష తార్కాణం.

★ ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 314 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడి తీరు నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ బడికి దూరంగా ఉన్న పిల్లలను బడిలో చేర్చి ఉత్తీర్ణత పెంపొందేలా చేయాలని ప్రభుత్వం చెబుతుండగా ఇక్కడ మాత్రం క్రమశిక్షణ పేరుతో విద్యార్థులపై సస్పెన్షన్లను అమలు చేస్తున్నారు.

★ వారం రోజులు విద్యార్థిని సస్పెండ్ చేసి, రూ.500 జరిమానా చెల్లిస్తేనే పాఠశాలకు రానిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 17 మంది విద్యార్థులను సస్పెన్షన్‌కు గురిచేశారు. ఇందులో పదో తరగతి విద్యార్థులు అయిదు మంది ఉన్నారు.

★ పదో తరగతి విద్యార్థులను వారం రోజులు పాఠశాలకు రానీయకుంటే ఆ విద్యార్థుల పరిస్థితి ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది వారి ఉత్తీర్ణతపై ప్రభావం చూపుతుందని భయపడుతున్నారు.

★ కూలి పనులు చేసుకొని బతుకుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపే తల్లిదండ్రులు జరినామాల రూపంలో రూ.500 చెల్లించలేక, పిల్లలను బడికి పంపలేక ముప్పుతిప్పలు పడుతున్నారు.

★ విద్యార్థులతో పని చేయించవద్దని విద్యా హక్కు చట్టం చెబుతుండగా ఆయన మాత్రం వారితో మరుగుదొడ్లు శుభ్రం చేయించడంతో పాటు వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. శుభ్రత పనులకు ప్రత్యేక కమిటీ వేసి తద్వారా ఒక్కొక్కరి నుంచి రూ.20 వసూలు చేస్తున్నారు.

బాలిక ఆత్మహత్యా యత్నం

ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని చిన్న పొరపాటు చేసిందని సస్పెన్షన్ చేసి, టీసీ ఇస్తానని హెచ్‌ఎం బెదిరించారు. ఆ బాలిక పాఠశాల రెండో అంతస్తు భవనం పైకి ఎక్కి టీసీ ఇస్తే కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పడంతో వెనక్కు తగ్గారు. తల్లిదండ్రులను పిలుచుకుని వచ్చినా వినలేదు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఆ బాలిక తల్లిదండ్రులు ఫోన్ చేసి చెప్పినా కూడా ఆ ప్రధానోపాధ్యాయుడి కాళ్లు పట్టుకోమని చెప్పడం విడ్డూరంగా ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

తల్లిదండ్రులకు నోటీసులు

విద్యార్థిని సస్పెన్షన్ చేస్తున్నట్లు తల్లిదండ్రులకు ఆంగ్లంలో నోటీసులు ఇచ్చి సంతకాలు తీసుకుంటున్నట్లు బాధితులు చెబుతున్నారు. నిరక్షరాస్యులమైన తమకు ఏమీ అర్థం కాక పిల్లల ఏడుపులు తట్టుకోలేక ఆ నోటీసులో ఏముందో తెలియకుండానే సంతకాలు చేయక తప్పడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఈ పాఠశాలను ఒకసారి పరిశీలిస్తే బాగుంటుందని కోరుతున్నారు.

విచారించి చర్యలు తీసుకుంటాం

ఆ పాఠశాలలో ఏం జరుగుతుందనే విషయంపై క్షేత్రస్థాయిలో విచారించి, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం. పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా, ఎవరూ భయ భ్రాంతులకు గురికాకుండా చర్యలు తీసుకుంటాం. **- శ్యాముల్, ఆర్జేడీ**

దివ్యాంగులకు ఉపకరణాల అందజేత

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: వయోవృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, ఏపీ డిఫరెంట్లీ ఏబుల్డ్ సీనియర్ సిటిజన్స్ అసిస్టెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామి, మదనపల్లె సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... డివిజన్ పరిధిలో 442 మంది అర్హులను గుర్తించామన్నారు. వీరికి రూ.60,41,384 విలువ చేసే 931 పరికరాలు వచ్చాయన్నారు. ఇంకా అవసరమైన వారు రిజిస్ట్రేషన్ చేసుకుంటే వారికి త్వరలో అందజేస్తామని తెలిపారు.

మదనపల్లె పట్టణం: సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం అని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం మదనపల్లె పట్టణం సైదాపేట, నాగిరెడ్డివీధి, దేవళంవీధి, నక్కలదిన్నె తండా, గాంధీపురంలో మంజూరైన రూ.20 లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

★ పట్టణ పరిధి సీటీఎం రోడ్డులోని భవన యజమానులు, వ్యాపారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఇటీవల మదనపల్లెకు వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సీటీఎం రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు నిధులు మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎమ్మెల్యే భవన యజమానులు, వ్యాపారులతో సమావేశమై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పలు విన్నపాలు చేశారు. రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయించాలని, పార్కింగ్ స్థలం, ఫుట్‌పాత్ ఏర్పాటు చేయించాలని వారు విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగిస్తే రోడ్డు నిర్మాణం పూర్తి స్థాయిలో చేయడానికి అవకాశం ఉంటుందని వారికి సూచించారు.

లబ్ధిదారులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి తదితరులు

మండల శాఖ యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

గుర్రంకొండ, న్యూస్‌టుడే: గుర్రంకొండలో యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ శాఖ జిల్లా కార్యదర్శి భాస్కర్‌రెడ్డి బుధవారం తెలిపారు. అధ్యక్షుడుగా వెంకటయ్య, కార్యదర్శిగా యూసుఫ్ అలీ, గౌరవాధ్యక్షుడుగా విశ్వేశ్వర్‌రెడ్డిలను ఎన్నుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ఆడిట్ కన్వీనర్ విజయ్‌కుమార్, నూతన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లె: నిమ్మనపల్లె మండల యూటీఎఫ్ అధ్యక్షులుగా గోబ్రియానాయక్ నియమితులయ్యారు. బుధవారం నిమ్మనపల్లెలో జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికను నిర్వహించారు. మండల గౌరవ అధ్యక్షుడుగా రవీంద్ర, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌బాబు, సహ అధ్యక్షులుగా రాజశేఖర్, జయశ్రీ, ఆర్థిక కార్యదర్శిగా సురేంద్రనాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ నాదిర్‌షావల్లి, సహ అధ్యక్షులు హేమలత పాల్గొన్నారు.

దారి సౌకర్యం కల్పించాలని డీఎస్పీకి వినతి

ములకలచెరువు, న్యూస్‌టుడే: రహదారి సమస్యను పరిష్కారించాలని నల్లగుట్ట ప్రజలు మదనపల్లె డీయస్పీ మహేంద్రకు వినతిపత్రం అందజేశారు. నల్లగుట్టలో సుమారు 350 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. దారిలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని నల్లగుట్ట వాసులు తెదేపా నాయకులు కట్టా దొరస్వామినాయుడు, పాలగిరి సిద్దల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో దొరస్వామినాయుడు, సిద్ద కాలనీ వాసులతో కలిసి మదనపల్లె డీయస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది 425-1లో గల భూమి చుట్టూ అప్పటి ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు కంచెను ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుత పరిస్థితుల కారణంగా రోడ్డు మార్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కనీసం 108 వాహనం, గ్యాస్ వాహనాలు సైతం రాలేని పరిస్థితులున్నాయన్నారు. అనంతరం డీయస్పీ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విన్నపం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ మండలం కోటవారిపల్లె తండాకు దారి సౌకర్యం కల్పించాలని స్థానికులు జనసేనపార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరికి విన్నవించారు. బుధవారం రాందాస్‌చౌదరి తండాకు వెళ్లి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తండాలో 80 కుటుంబాలు నివసిస్తున్నాయని, రోడ్డు సౌకర్యం లేనందున అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని తండా ప్రజలు ఆయన్ని కోరారు. ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డు ఏర్పాటు చేయించడానికి తన వంతు కృషిచేస్తానని గ్రామస్థులకు హామి ఇచ్చారు.

ఆలోచన సూత్రాలపై విద్యార్థులకు అవగాహన

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని అపోలో విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విభాగానికి చెందిన డాక్టర్ సుధీర్ అన్నారు. బుధవారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్‌సీ విభాగం, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సహకారంతో డిజైన్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్ ఇన్నోవేషన్ డిజైన్ అనే అంశంపై ఒక్క రోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... డిజైన్ ఆలోచన సూత్రాలు, దశలు, విమర్శనాత్మక విశ్లేషణ పద్ధతులు, ఆలోచనలకు వినూత్న పరిష్కారాలుగా మార్చే వ్యూహాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రాంమోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజంపేటను గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దాం

నగిరిపల్లె(కలికిరి), న్యూస్‌టుడే: వచ్చే 2029 ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియజకవర్గాల్లో అందరూ ఐక్యమత్యంగా తెదేపాను గెలిపించి సీఎం చంద్రబాబుకు కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడుగా నియమితులైన సుగవాసి ప్రసాద్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పఠాన్ ఖాదర్‌ఖాన్‌లు బుధవారం కలికిరి మండలం నగిరిపల్లెలో ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు శాశ్వతం కాదని ప్రజలకు, కార్యకర్తలకు సేవ చేయడంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. మదనపల్లె జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం పలుమార్లు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు విన్నవించామన్నారు.

★ మదనపల్లె పట్టణం: రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబుకు మదనపల్లెలో ఘనస్వాగతం లభించింది. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై ఆయనకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు

సోలార్ వినియోగిద్దాం.. విద్యుత్తును పొదుపు చేద్దాం

పీలేరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు ప్రభుత్వం రాయితీతో ఇస్తున్న సోలార్ రూఫ్ టాప్‌ను ఏర్పాటు చేసుకుని విద్యుత్తును పొదుపు చేయడంతో పాటు ఛార్జీలు కూడా తగ్గించుకోవాలని పీలేరు ఎస్పీడీసీఎల్ ఈఈ వై.చంద్రశేఖర రెడ్డి అన్నారు. బుధవారం విద్యుత్తు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని విద్యుత్తు ఉద్యోగులు తిరుపతి మార్గంలోని ఈఈ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

మదనపల్లె అర్బన్: విద్యుత్తును పొదుపు చేయాలని మదనపల్లె ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం.గంగాధరం పిలుపునిచ్చారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ పొదుపు చేయాలని కోరుతూ అధికారులు, సిబ్బందితో కలసి ఈఈ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ములకలచెరువు: విద్యార్థి దశ నుంచి విద్యుత్తు పొదుపు చేయడం అలవర్చుకోవాలని ములకల చెరువు విద్యుత్ శాఖ ఏడీఈ గోవిందరెడ్డి అన్నారు. ములకలచెరువు జడ్పీ హైస్కూల్‌లో జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పీలేరులో ర్యాలీ చేస్తున్న విద్యుత్తు అధికారులు

సీపీఆర్‌తో ప్రాణం నిలపండి

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: విద్యార్థులు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ నిపుణులు రత్నశేఖర్, హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్ధిక్ అన్నారు. మండలంలోని కోసువారిపల్లి జడ్పీహైస్కూల్‌లో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండె ఆగిన సమయంలో సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉంటుదన్నారు. దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నందకుమార్, అమర, సుకుమార్, గౌస్, సయ్యద్‌బాషా, శాంతరాజు, అబ్దుల్లా, నవీన్ ఉన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నిపుణులు రత్నశేఖర్

పేదల సమస్యల పరిష్కారానికి సీపీఐ కృషి

ములకలచెరువు, న్యూస్‌టుడే: పేదల సమస్యల పరిష్కారానికి సీపీఐ కృషి చేస్తోందని ఆ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కృష్ణప్ప, మండల కార్యదర్శి అంజనప్ప అన్నారు. బుధవారం ములకలచెరువు మండలంలోని బురకాయలకోటలో సీపీఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తంబళ్లపల్లె నియోజకవర్గంలో సీపీఐ ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

21న పల్స్ పోలియో

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే): పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారిణి రేష్మ అన్నారు. బుధవారం మండలంలోని గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 5 ఏళ్లలోపు వయసున్న చిన్నారులందరకీ ఈ నెల 21న తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమణ, రత్నమ్మ, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు
Tenders are invited through ONLINE ('www.tender.apeprocurement.gov.in') for 1. Improvements to toilets in garage at Bus Depot Narsipatnam, Anakapalli District. 2. Raising of flooring of DM's office, rest room, cargo section, Controller room & STI office in Bus Station at Ponnuru, Guntur District. 3. Providing CC Pavement to Drive way yard from security room to all structures of Garage in Bus Depot at Udayagiri, SPSR Nellore District. 4. Providing Cement Concrete Pavement to the drive way from Garage to Washing Platform in Bus Depot at Rayachot, Annamayya District. 5. Construction of RCC Drain and Slab Culvert infront of new Bus Station at Proddaturu, YSR Kadapa District. 6. Relaying of damaged CC Pavement to the balance drive way and yard in Bus Station at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 22.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 29.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 21/CCE/APSRTC/2025-26, Dt.15.12.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

బహిరంగ వేలము ప్రకటన
అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం గ్రామం, శ్రీ గంగమ్మ దేవత దేవస్థానమునకు చెందిన జాతర సందర్భంగా తలనీలాలు సేకరించుకొనే హక్కు, టోల్ గేట్ వసూలు చేసుకొను హక్కు, టెంకాయలు విక్రయించుకొను హక్కు మరియు విడి దినముల యందు టెంకాయలు విక్రయించుకొను హక్కు, పూలు విక్రయించుకొను హక్కు, షామియానా సప్లయర్స్ అంగడి పెట్టుకొను హక్కు, తలనీలాలు సేకరించుకొనే హక్కు, టోల్ గేటు వసూలు చేసుకొను హక్కులకు 27.12.2025 తేదీన శనివారం ఉదయం 11.00 గంటలకు బహిరంగ వేలము జరుపబడును. ఆసక్తి గలవారు బహిరంగ వేలము ప్రకటన కరపత్రములో ముద్రించబడిన వేలము షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును. మిగతా వివరములకు కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయము నందు అడిగి తెలుసుకొనవచ్చును.
ఇట్లు: కె.శ్రీనివాసులు, గ్రేడ్ - I కార్యనిర్వాహణాధికారి. సెల్: 9989793906.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని బుధవారం మదనపల్లెలోని ఎన్జీవో హోం, జీఆర్‌టీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్జీవో హోంలో ఏపీ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏటీఓ లోకేశ్‌బాబు, ఎన్జీవో సంఘం అధ్యక్షుడు రెడ్డిశేఖర్, కార్యదర్శి శివప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షన్ ఇవ్వాలని డీఎస్ నకారా ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన కృషి ఫలితంగానే ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్ అందుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అలాగే జీఆర్‌టీ ఉన్నత పాఠశాలలో ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ జిల్లా నాయకుడు శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షుడు మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.

వాల్మీకిపురం: విశ్రాంత ఉద్యోగులకు పింఛను రావడానికి వెనుక ధరమ్ స్వరూప్ నకారా చేసిన కృషి, సాగించిన పోరాటం వెలకట్టలేనిదని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు శంకర్ అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశభవనం వద్ద ఆల్ ఇండియా పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నకారా చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు.

కలికిరి: జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని కలికిరిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక షాదీమహల్‌లో రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు డీఎస్ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఎస్ నకారా పోరాట ఫలితమే మనం పెన్షనర్స్‌గా ఉంటూ ఒకరి మీద ఆధారపడకుండా జీవిస్తున్నామని తెలిపారు.

మదనపల్లెలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో బర్మావీధికి చెందిన శ్రీశిరిడీ సాయిబాబా ఆలయంలో ధనుర్మాస వ్రత పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు నాదెళ్ల బాబు నాయుడు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా గత 17ఏళ్లుగా ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా సుమారు నెల రోజుల పాటు వ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేగాక గోదాదేవి, రంగనాథస్వామి వార్లకు కల్యాణోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా విగ్రహం వద్ద గోదాదేవి, రంగనాథస్వామి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూజలు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలంకరణలో గోదాదేవి అమ్మ వారు

బాల్య వివాహాలు నేరం

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే): బాల్య వివాహాలు చేసుకోవడం, ప్రోత్సహించడం నేరమని ఎస్ఐ శివకుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో శక్తి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలను ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కలికిరి, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. నగిరిపల్లెలో 33 మంది లబ్ధిదారలకు రూ.3.54 లక్షల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, బాధిత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల వితరణ

ములకలచెరువు, న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని ములకలచెరువు సీఐ వెంకటేశులు, ఎస్సై నరసింహుడు అన్నారు. బుధవారం ములకలచెరువులో అనాథ వృద్ధులకు సీఐ దుప్పట్ల పంపిణీ చేశారు. స్థానికంగా ఉంటున్న చంద్ర వీటిని అందించి మానవత్వం చూపడం హర్షనీయం అన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్, విజిలెన్స్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సదాశివప్ప, వెంకటేష్, నవీన్, మంజుల, తదితరులు ఉన్నారు.

కొలువుల వేళ.. కొత్త పుస్తకాలేవీ!

మూడేళ్లుగా కొనుగోళ్లు లేక ఆగిన సరఫరా

ఉమ్మడి కడప జిల్లాలో గ్రంథాలయాల దుస్థితి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలు ప్రాభవాన్ని కోల్పోతున్నాయి. పుస్తకం చదివితే మనిషి నడవడికలో పరివర్తన వస్తోంది. జీవితంలో కష్టాలు ఎదుర్కొని విజయం సాధించినా పరాజయం పొందినా పాఠాలే. మాతృ భాషా పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. విలువైన అక్షర జ్ఞాన సంపద ఉన్న లైబ్రరీలు ఆధునికీకరణ వైపు వడివడిగా అడుగులు పడటం లేదు. ఆధునిక యుగంలోనూ డిజిటలీకరణ ప్రకియ ముందుకు సాగలేదు.

★ ఉమ్మడి కడప జిల్లాలో 62 గ్రంథాలయాలు ఉన్నాయి. అందులో శ్రేణి-1లో కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, గ్రేడ్-2లో పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం, రాయచోటి, బద్వేలు, పోరుమామిళ్లలో ఉన్నాయి. గ్రేడ్-3 విభాగంలో 53 చోట్ల సేవలందిస్తున్నాయి. పుస్తక నిక్షిప్త కేంద్రాలు 91 చోట్ల ఉన్నాయి. సొంత భవనాలు 24 ఉండగా అద్దె మినహాయింపు 21, ప్రైవేట్, బాడుగ గదుల్లో 17 నడుస్తున్నాయి. అన్నీ హోదాల్లో కలిపి రెగ్యులర్ పోస్టులు 112 ఉన్నాయి. అందులో రెగ్యులర్ 46 మంది, పొరుగు సేవలు, ఒప్పంద విధానంలో 22 మంది ఉన్నారు. మరో 44 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భర్తీ చేయడంలో తాత్సారం చేస్తున్నారు. గ్రంథాలయాల్లో 53,102 మంది పాఠకులు సభ్యత్వం పొందారు.

కొత్తమాధవరంలో పాత పుస్తకాలు

పాత వాటితోనే సర్దుబాటు

వివిధ రకాల పుస్తకాలు 7,07,867 అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పాతవే ఎక్కువ. వీటితోనే సర్దుకోవాలని సిబ్బంది నోట వినిపిస్తోంది. జిల్లాలో 2025-26లో గత నెల వరకు పుస్తకాలను 34,236 మంది సభ్యత్వం పొందిన వారు తీసుకెళ్లారు. పాఠకులు 92,244 మంది వచ్చారు. మారుతున్న కాలానుగుణంగా మార్పులు చెందాలి. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక వైపు అడుగులు వేయాలనే మాట మరిచారు. డిజిటలీకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. అద్దె భవనాలు ఉన్న చోట అసౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి.

ఇప్పటికీ అద్దె భవనాల్లోనే..

ఆధునిక యుగంలో గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. కనీస వసతుల కల్పన మాట పక్కన పెడితే కొలువుల వేళ కొత్త పుస్తకాలు అందుబాటులో లేవు. నూతన పుస్తకాలు, వార, మాస పత్రికల కొనుగోలు చేయడానికి సరిపడా నిధుల్లేవు. కొన్నిచోట్ల దాతల సహకారంతో నెట్టుకొస్తున్నారు. మూడేళ్లుగా కొత్తవి తెప్పించి సరఫరా చేయలేదు. మండల కేంద్రమైన ఒంటిమిట్టలో కొన్నేళ్లుగా అద్దె భవనంలోనే నడుస్తోంది. సొంత గూడు నిర్మించాలనే ఆలోచన చేయడం లేదు. ఏటా వారోత్సవాల వేళ హడావిడి చేసే అధికారులు ఆనక ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని సభ్యులు, పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు ఉద్యమం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కార్మికుల హక్కుల పరిరక్షణకు ఉద్యమిద్దామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు అన్నారు. వలసపల్లె పంచాయతీ బేవరేజెస్ కార్పొరేషన్ డిపోలో పనిచేస్తున్న కార్మికులతో బుధవారం ఆయన మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా బేవరేజెస్ కార్పొరేషన్ డిపోలో ప్రైవేటు భవనాల్లో ఉన్నాయని, దీనిపై స్పందించి ప్రభుత్వ భూమి అయిదు ఎకరాలు కేటాయించాలన్నారు. హమాలీలకు ప్రభుత్వమే స్థలం కేటాయించి, ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాల వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరు పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మహేశ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి మురళి, పట్టణ కార్యదర్శి తిరుమల పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు

మద్యం సీసాల స్వాధీనం

పెద్దమండ్యం: ముసలికుంట పంచాయతీలోని దట్టేనాయక్ తండాలో మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. అతని వద్ద నుంచి 32 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని వివరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

పీలేరులో వైద్య శిబిరం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు శివారు ప్రాంతంలో బుధవారం తిరుపతి ఎస్వీయూ వైద్య కళాశాల వైద్యాధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. స్క్రబ్ టైఫస్‌తో రెండు రోజుల కిందట ఈ ప్రాంతానికి చెందిన ఓ వృద్ధురాలు మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య శాఖ అధికారి లక్ష్మీనరసయ్య వైద్య బృందంతో ఇక్కడికి చేరుకున్నారు. మృతురాలి ఇంటి పరిసరాలను పరిశీలించి ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తీవ్రమైన జ్వరం వస్తే ఆలస్యం చేయకుండా సమీపంలోని వైద్యాశాలకు వెళ్లాలని వారు ప్రజలకు సూచించారు. కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ఇంటిటా సర్వే నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న వారికి స్క్రబ్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

గ్రామంలో పర్యటిస్తున్న వైద్యాధికారులు

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.
ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామిని సన్మానిస్తున్న తెదేపా నాయకులు

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: వివిధ ప్రతిభావంతుల కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామిని మదనపల్లెలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువ కప్పి అభినందించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యంరెడ్డి, అనిఫ్, శివకుమార్, ఇర్షాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా కక్షికర్త యస్.అక్బర్‌బాష, తండ్రి అబ్దుల్ రషీద్, డి.నెం. 12-303ఎ, అగర్త వీధి, మదనపల్లి తరపున తెలియజేయడం ఏమనగా

షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీమతి రాళ్ళపల్లి నందనారెడ్డి, భర్త భాస్కర్‌రెడ్డి అను వారు 04.02.2009వ తేదీన శ్రీమతి నాదెళ్ళ రమాదేవి దగ్గర నుండి కొనుగోలు చేసి విక్రయ పత్రం నెం. 620/2009 పొందినారు. కావున సదరు నందనారెడ్డికి షెడ్యూల్ ఆస్తిపై పూర్తి హక్కు అనుభవం కలదు. తరువాత సదరు నందనారెడ్డి ఆమె భర్త అయిన భాస్కర్‌రెడ్డిపైన Superior Court of Forsyth County, State of Georgia Court నందు Civil Action File No. 19CV-00702 అను కేసును దాఖలు చేసినారు. సదరు కేసు నందు కోర్టు వారు క్రింద కనిన షెడ్యూలు ఆస్తిపై కూడా తీర్పు ఇచ్చి ఉన్నారు.

సదరు తీర్పు ప్రకారం షెడ్యూల్ దాఖలా ఆస్తి విక్రయించడం ద్వారా వచ్చిన పైకం నందు చెరి సగం తీసుకొనవలెను. షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయించడానికి అవసరమైన రియల్ ఎస్టేట్ ఏజెంట్‌ను నియమించుటకు కాలపరిమితి విధించడమైనది. అయితే సదరు తీర్పులో కనిన కాలపరిమితి సంవత్సరముల క్రితమే తీరిపోయినప్పటికి ఎలాంటి చర్య తీసుకొనబడలేదు. తరువాత సదరు నందనారెడ్డి తన తండ్రి అయిన నరసింహారెడ్డి పేరిట జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రాసి ఇచ్చి విక్రయ హక్కు సదరు నరసింహారెడ్డికి కల్పించినారు. ప్రస్తుతం సదరు నరసింహారెడ్డి షెడ్యూలు దాఖలా ఆస్తిని మా కక్షయకర్తకు అమ్మడానికి ముందుకు వచ్చినారు. అందులకు మా కక్షికర్త కొనుగోలు చేయడానికి సిద్ధపడినారు. నందనారెడ్డి, రమాదేవి దగ్గర నుండి వ్రాయించుకున్న విక్రయపత్రం ఒరిజినల్ నందనారెడ్డి దగ్గర లేదు. అయితే నందనారెడ్డి కానీ, ఆమె భర్త భాస్కర్‌రెడ్డి కానీ లేక మరెవరు కానీ ఒరిజినల్ విక్రయపత్రం తనఖాపెట్టి ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థల నుండి ఎలాంటి అప్పు తీసుకోలేదని మరియు షెడ్యూలు ఆస్తిపైన ఋణ భారములు ఇత్యాదులు లేవని రూఢీగా ప్రకటించినారు.

సదరు విక్రయ పత్రం ఎవరైనా తనఖా ఉంచుకొని కాని లేక ఇతరఇతరా కారణాల వల్ల గాని తమ దగ్గర ఉంచుకొని ఉంటే సదరు విషయాన్ని దయవుంచి మా కక్షయకర్తకు తెలియజేయగలరు. అదే విధంగా రాళ్ళపల్లి నందనారెడ్డి ఆస్తిని ఆమె జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంట్ అయిన నరసింహారెడ్డి దగ్గర కొనుగోలు చేయడానికి ఎవరికైనా అభ్యంతరం ఉంటే తెలియజేయగలరు.

షెడ్యూలు

మదనపల్లి టౌన్, బండమీదకమ్మపల్లి గ్రామం, యస్.నెం. 156-7 నందు ఇంటి జాగా, ప్లాటు నెం. 20లో కట్టబడిన ఇల్లు డి.నెం. 2-250-ఇ4-4.

కొలతలు : **తూర్పు - పడమర :** 60 అడుగులు, **ఉత్తరం - దక్షిణం :** 20 అడుగులు ఆస్తి పూరా.

ఇట్లు : బి.అమరనాథరెడ్డి, అడ్వకేట్, మదనపల్లె.

యస్. అక్బర్ బాషా, 8019785689.

ప్రతిభావంతులకు పురస్కారాలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో బుధవారం 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వీటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో డి.రాజేంద్ర (10వ తరగతి), సి.జనిత్ (10వతరగతి), కె.మనోజ్ (7వతరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ సాబ్‌జాన్, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలతో రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ ఇంగ్లిషు మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సాబ్‌జాన్, ఉపాధ్యాయులు

✶ మదనపల్లె పట్టణంలోని వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఆర్.భవ్యశ్రీ (8వ తరగతి), వై.రాకేష్ (8వ తరగతి), జె.జగదీష్ (7వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయులు రాజేంద్రబాబు, ఉపాధ్యాయుడు హరిలు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

✶ మదనపల్లె పట్టణంలోని గీతావాణి ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో బుధవారం 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఆర్.మేఘన (10వ తరగతి), కె.రెడ్డికిరణ్ (10వ తరగతి), ఎస్.మిస్బా (8వతరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలతో వివేకానంద మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రబాబు, ఉపాధ్యాయులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న గీతావాణి ఇంగ్లిషు మీడియం హైస్కూలు ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణుల పంపిణీ

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తంబళ్లపల్లె, పెద్దమండ్యం, కురబలకోట మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సీడీపీవో సుజాత నూతన 5జీ చరవాణులను పంపిణీ చేశారు. బుధవారం ఐసీడీఎస్ కార్యాలయంలో 173మంది అంగన్‌వాడీ వర్కర్లు, నలుగురు సూపర్‌వైజర్లు, ఓ బీపీసీకి ప్రభుత్వం కేటాయించిన ఈ చరవాణులను అందజేశారు. ఈ నూతన ఫోన్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిచేందుకు దోహదపడుతాయని సీడీపీవో అన్నారు.

అంగన్‌వాడీ వర్కర్లకు 5జీ ఫోన్లు పంపిణీ చేస్తున్న సీడీపీవో సుజాత

దిష్టిబొమ్మల్లా.. మరుగుదొడ్లు

మేడికుర్తి(కలికిరి), న్యూస్‌టుడే: మండలంలోని మేడికుర్తి ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పాత మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. వీటికి ప్రత్యామ్నాయంగా కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లను విద్యార్థులు వినియోగిస్తున్నారు. అయితే పాత మరుగుదొడ్లు తొలగించకపోవడంతో పరిశుభ్రత లోపించింది. వీటి నిర్మాణాలు తొలగించి వసతి గృహం ఆవరణం శుభ్రత కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు. సమస్యను వార్డెన్ హేమచంద్ర దృష్టికి తీసుకెళ్లగా.. ఉన్నతాధికారులకు నివేదించామని, అనుమతి వచ్చిన వెంటనే తొలగిస్తామని వివరించారు.

వసతి గృహంలో నిరుపయోగంగా ఉన్న పాత మరుగుదొడ్లు

ఇస్తెమా నిర్వహణకు ప్రభుత్వం పూర్తి సహకారం

ముస్లిం పెద్దలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రంలో 2026 జనవరి 7, 8 తేదీల్లో నిర్వహించనున్న ఇస్తెమా కార్యక్రమాకి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హామీ ఇచ్చారు. రామసముద్రం దిగువపేటలోని ఇస్తెమా నిర్వహణ స్థలంలో బుధవారం ఆయన ముస్లిం పెద్దలతో సమావేశమయ్యారు. కడపలో నిర్వహించిన ఇస్తెమా కార్యక్రమానికి తెదేపా ప్రభుత్వం రూ.కోటి ఆర్థికసాయం అందించిందన్నారు. ఇస్తెమా నిర్వహణ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి అన్ని సదుపాయాలను అందిస్తామని ముస్లిం పెద్దలకు భరోసా ఇచ్చారు. అలాగే రామసముద్రంలోని ఖబరస్తాన్ అభివృద్ధి, షాదీమహల్ నిర్మాణం, ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లతీఫ్‌ఖాన్, ముతవల్లి సిరాజ్ బాషా, మైనార్టీ నాయకులు మహబూబ్‌బాషా, చాను, మస్తాన్, రియాజ్‌బాషా, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న గాండ్ల వన భోజనాలు

మదనపల్లె గ్రామీణ, మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మదనపల్లెలో ఫిబ్రవరి 1న నిర్వహించే గాండ్ల వనభోజనాల కార్యక్రమాన్ని విజయవతం చేయాలని గాండ్ల సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కోరారు. బుధవారం దేశాయ్‌ఫంక్షన్ హాల్‌లో అఖిల గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు ఆధ్వర్యంలో ఆ సంఘానికి సంబంధించిన 2026 కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ... వనభోజన కార్యక్రమాల నిర్వహణకు అడ్‌హక్ కమిటీ సభ్యులుగా సర్పంచి ఈశ్వరయ్య, కురబలకోట నాగరాజా, హిమగిరి, అక్కులప్ప, శెట్టివారిచంద్రశేఖర్, కేవీ.ప్రసాద్‌లను నియమించామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గాండ్ల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని గాండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లె వెంకటరమణ అన్నారు. స్థానిక దేశాయ్ ఫంక్షన్ సమావేశ మందిరంలో సంఘానికి చెందిన నూతన ఏడాది క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

గుర్రంకొండలో పోలీసుల తనిఖీలు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: స్థానిక పట్టణంలోని ఎదురుమిట్ట సమీపంలోని ఇందిరమ్మ, జగనన్న కాలనీల్లో వాల్మీకిపురం సీఐ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కార్డ్ అండ్ సర్చ్ నిర్వహించారు. రికార్డులు చూపని 12 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నేపాల్ దేశానికి చెందిన 2, బిహార్, ఒరిస్సా, చతీస్‌గఢ్, ఝార్ఖండ్, యూపీ రాష్ట్రాలకు చెందినవారు, మన రాష్ట్రంలోని నంద్యాల, మదనపల్లెకు చెందిన కొత్తవారిని అదుపులోకి తీసుకుని, వేలిముద్రలు సేకరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ కొత్తవారికి ఇళ్లు బాడుగకు ఇచ్చే ముందు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు బాలక్రిష్ణ, చంద్రశేఖర్, వాల్మీకిపురం, గుర్రంకొండ, కలకడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా నాయకులకే అధికారుల వత్తాసు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పట్టా భూమిలో ఇల్లు కట్టుకుంటే వైకాపా వారు దారే లేకుండా చేశారని, అంతేగాకుండా రెవెన్యూ వర్గాలు సైతం వైకాపా వారికే వత్తాసు పలుకుతున్నారంటూ ప్రజా పరిష్కార వేదికలో ఓ బాధితురాలు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. మండలంలో రాపూరివారిపల్లె పంచాయితీ కమ్మవారిపల్లెకు చెందిన పార్వతమ్మ గ్రామంలో ఇల్లు కట్టుకుంది. ఈ క్రమంలో రెవెన్యూ వర్గాలు ఓ వైకాపా నాయకుడి మాటలు విని దారి లేకుండా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక వీఆర్వో సంతకం పెట్టాలని తనను బెదిరిస్తున్నారన్నారు. ఈ సమస్యను మండల తహసీల్దారు శ్రీరాములు నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, గ్రామ కంఠాన్ని బాధితురాలితో సహా వైకాపా నాయకుడు ఆక్రమించుకున్నందునే సమస్య జఠిలమైందని తెలిపారు. ప్రస్తుతం సర్వే జరుగుతున్నందని ఈ సమస్యను పంచాయతీ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఆయన వివరించారు.



Ride safe. Wear a helmet.
* T & C Apply. Offer Includes Extended warranty & Insurance benefit
* All offers available at dealership only
Visit us at https://www.suzukimotorcyclereniguntaroad.com

LOAN UP TO 100%* | EXTENDED WARRANTY 10 YEARS & INSURANCE BENEFITS UP TO ₹ 12000* | EXCHANGE BENEFIT UP TO ₹ 5000* | NO HYPOTHECATION*

S & S SUZUKI	TIRUPATI (AIR Bypass Road) 7995012594 / 6304906916	CHITTOOR (Palamaner Road) 6304906918 / 6304906929	CHITTOOR Branch (Kattamanchi) 6304906927 / 6304906931	MADANA PALLI (Sri Sai Enterprises) 8179213999 / 9948091929	SRIKALAHASTI (Sri Sivasai Enterprises) 9908030011 / 9390030011
TIRUPATI (Renigunta Road) 0877- 2237700 / 9866999313	PILERU (Raghavendra Automobiles) 8106829345 / 9581017048	PUNGANUR (Sunethra Automobiles) 8142333777 / 7799967666	PALAMANERU (Sapthagiri Automobiles) 8985137132 / 9688881147	PUTTUR (Eagle Automobiles) 9985076288 / 8074775398	CHANDRAGIRI (S&S Suzuki) 7995012595 / 0877-2236999

(c) eenadu

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

రామాపురం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని డీపీఎం వెంకట మోహన్ సూచించారు. మండల పరిధిలోని కొండావాండ్లపల్లెలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన పంటలను బుధవారం సిబ్బందితో కలసి పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా రబీ ప్రిసోయింగ్, వర్షాధార భూముల్లో అమలు చేయాల్సిన పంటల పద్ధతులు, సీడ్ బాల్స్ తయారీ ఉన్న భూముల్లో అనుసరించాల్సిన విధానాలపై వివరించారు. భూమిని 365 రోజులు పంటలతో కప్పి ఉంచడం, వివిధ పంటలు సాగు చేయడం, మల్చింగ్‌ను ఉపయోగించుకోవడం, తదితర విషయాలను వివరించారు. నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో రైతులతో అమలు చేసేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఏండీయు మధుకర్, వెంకటరమణ, వంశీ, సుధాకర్, రవీంద్రనాథ్, ఎన్‌ఎంటీలు, ఐసీఆర్పీలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వెంకట మోహన్

క్రమ-శిక్షణ.. క్రమ-శిక్షనా!

- ఇప్పటికే 17 మంది సస్పెన్షన్
- ఒక్కొక్కరి నుంచి రూ.500 వసూలు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత పాఠశాలల అభివృద్ధికి 'సమగ్ర శిక్ష' వంటి పథకాల ద్వారా మౌలిక సదుపాయాలు (స్మార్ట్ క్లాస్ రూమ్స్), గుణాత్మక విద్య, డిజిటలైజేషన్, ఉపాధ్యాయ శిక్షణ బాలికలకు ప్రోత్సాహకాలు తదితర అంశాలపై దృష్టి పెడుతున్నాయి. పదిలో ఉత్తీర్ణత పెంచడానికి జిల్లా కలెక్టర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 'మన స్కూల్.. మన ప్రైడ్' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లోపంతో పేద పిల్లలకు విద్య దూరమవుతుంది. అందుకు ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాలే ప్రత్యక్ష తార్కాణం.

★ ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 314 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలి తీరు నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ బడికి దూరంగా ఉన్న పిల్లలు బడిలో చేర్పి ఉత్తీర్ణత పెంపొందేలా చేయాలని ప్రభుత్వం చెబుతుండగా ఇక్కడ మాత్రం క్రమశిక్షణ పేరుతో విద్యార్థులపై సస్పెన్షన్లు అమలు చేస్తున్నారు.

★ వారం రోజులు విద్యార్థిని సస్పెండ్ చేసి, రూ.500 జరిమానా చెల్లిస్తేనే పాఠశాలకు రానిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 17 మంది విద్యార్థులను సస్పెన్షన్‌కు గురిచేశారు. ఇందులో పదో తరగతి విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారు.

★ పదో తరగతి విద్యార్థులను వారం రోజులు పాఠశాలకు రానివ్వకుండా ఆ విద్యార్థుల పరిస్థితి ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది వారి ఉత్తీర్ణతపై ప్రభావం చూపుతుందని భయపడుతున్నారు.

★ కూలి పనులు చేసుకొని బతుకుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపే తల్లిదండ్రులు జరిమానాల రూపంలో రూ.500 చెల్లించలేక, పిల్లలను బడికి పంపలేక ముప్పుతిప్పలు పడుతున్నారు.

★ విద్యార్థులతో పని చేయించవద్దని విద్యా హక్కు చట్టం చెబుతుండగా ఆయన మాత్రం వారితో మరుగుదొడ్లు శుభ్రం చేయించడంతో పాటు వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. శుభ్రత పనులకు ప్రత్యేక కమిటీ వేసి తద్వారా ఒక్కొక్కరి నుంచి రూ.20 వసూలు చేస్తున్నారు.

ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాల

బాలిక ఆత్మహత్యా యత్నం

ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని చిన్న పొరపాటు చేసిందని సస్పెన్షన్ చేసి, టీసీ ఇస్తానని హెచ్‌ఎం బెదిరించారు. ఆ బాలిక పాఠశాల రెండో అంతస్తు భవనం పైకి ఎక్కి, టీసీ ఇస్తే కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పడంతో వెనక్కు తగ్గారు. తల్లిదండ్రులను పిలుచుకుని వచ్చినా వినలేదు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి ఆ బాలిక తల్లిదండ్రులు ఫోన్ చేసి చెప్పినా కూడా ఆ ప్రధానోపాధ్యాయురాలి తీరు మారలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

తల్లిదండ్రులకు నోటీసులు

విద్యార్థిని సస్పెన్షన్ చేస్తున్నట్లు తల్లిదండ్రులకు ఆంగ్లంలో నోటీసులు ఇచ్చి సంతకాలు తీసుకుంటున్నట్లు బాధితులు చెబుతున్నారు. నిరక్షరాస్యులమైన తమకు ఏమీ అర్థం కాక పిల్లల ఏడుపులు తట్టుకోలేక ఆ నోటీసులో ఏముందో తెలియకుండానే సంతకాలు చేయక తప్పడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఈ పాఠశాలను ఒక సారి పరిశీలిస్తే బాగుంటుందని కోరుతున్నారు.

విచారించి చర్యలు తీసుకుంటాం

ఆ పాఠశాలలో ఏం జరుగుతుందనే విషయంపై క్షేత్రస్థాయిలో విచారించి, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం. పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా, ఎవరూ భయభ్రాంతులకు గురికాకుండా చర్యలు తీసుకుంటాం. - శ్యాముల్, ఆర్జేడీ

రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు పయనం

రాయచోటి, రాయచోటి గ్రామీణ: ఈ నెల 18 నుండి 20 వరకు గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి యువజనోత్సవ పోటీలకు జిల్లా నుండి 25 మంది యువతీ యువకులు వెళ్తున్నట్లు సెట్‌ప్ జిల్లా ముఖ్య కార్యనిర్వాహక అధికారి విజయ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబరులో జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ప్రథమ బహుమతి పొందిన 25 మంది రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరంతా ఈ నెల 17న విజయవాడ బయలుదేరుతారని తెలిపారు. కవిత్వం 1, చిత్రలేఖనం 1, జానపద నృత్యం 10 మంది, జానపద గేయం 10 మంది, సైన్స్ మేళా ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

చెత్తను విభజించి తరలించండి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గ్రామాల్లోని తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ కేంద్రాలకు తరలించాలని డీపీఓ రాధమ్మ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కోనంపేట గ్రామంలో హరిత రాయబారుల పనితీరుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెద్ద గ్రామాల్లో ప్రజల వద్ద తడి, పొడి చెత్తను వేరు చేసి కేంద్రాలకు తరలించేలా చూడాలన్నారు. దాని వల్ల గ్రామాభివృద్ధి చేసుకోవచ్చన్నారు. అలాగే ఇంటి పన్ను సకాలంలో వసూలు చేయాలన్నారు. గ్రామాల్లో పనులు సక్రమంగా జరిగితే అభివృద్ధి చెందుతుందన్నారు. ఎక్కడా చెత్త లేకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సిరిబాబు, సర్పంచి లక్ష్మీనారాయణ, అంబాసిడర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన పోటీలు

నూలివీడు (గాలివీడు) న్యూస్‌టుడే: భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని హెచ్‌ఎం రాజశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని నూలివీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు. జిల్లా స్థాయిలో రాణించాలని హెచ్‌ఎం తగిన సూచనలు ఇచ్చారు. భౌతిక, రసాయన, జీవశాస్త్ర, గణిత శాస్త్రాల్లో పోటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ, సౌభాగ్యమ్మ, నాగరాజు నాయక్, రమేష్ నాయక్, ఫయాజ్, వెంకటరమణ, అంకయ్య, అహ్మద్ పాల్గొన్నారు.

నూలివీడు జడ్పీ ఉన్నత పాఠశాల విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

బ్యాంకు వద్ద నగదు చోరీ యత్నం

దుండగులకు దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకులో నగదు డ్రా చేయడానికి వెళ్లిన ఆదినారాయణ నుంచి వాల్మీకిపురానికి చెందిన ముగ్గురు వ్యక్తులు నగదు కాజేయడానికి యత్నించగా పట్టుకుని స్థానికులు దేహశుద్ధి చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. మండల పరిధిలోని కుర్నూతల గ్రామానికి చెందిన ఆదినారాయణ నగదు విత్‌డ్రా చేసుకుని బ్యాంకు నుంచి బయటకు వచ్చారు. నగదు లెక్కించమని కోరగా దుండగుల్లో ఒకరు మిగిలిన ఇద్దరితో కలసి అసలు నగదును పక్కనపెట్టి నకిలీ నోట్ల కట్టను తీసి లెక్కపెట్టడం మొదలు పెట్టారు. తారుమారు చేసిన విషయం గుర్తించిన ఆదినారాయణ తిగరబడటంతో తప్పించుకునేందుకు పరుగులు తీసే యత్నం చేశారు. స్థానికులు గుర్తించి ముగ్గురు దుండగులను పట్టుకున్నారు. వారికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బ్యాంకుల్లో ఇలాంటి మోసగాళ్లు కాసుకుని ఉంటారని అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

స్థానికులు పట్టుకున్న అనుమానితుడు

హంద్రీ-నీవా జలాలతోనే వెలిగల్లుకు వెలుగు

గాలివీడు, న్యూస్‌టుడే: వెలిగల్లు జలాశయాన్ని హంద్రీ-నీవా, గాలేరు-నగరి జలాలతో అనుసంధానం చేయాలని వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి.నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వెలిగల్లు జలాశయం, కాలేటి వాగు, ఎన్పీకుంట హంద్రీ-నీవా కాలువ, శ్రీనివాసపురం ఎత్తిపోతల పథకాలను వేదిక సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం వరద నీటిని మళ్లించేందుకు ప్రత్యేక కాలువ ఏర్పాటు చేశారని, వెలిగల్లుతో పాటు ఇతర చెరువులు, జలాశయాలను నింపాలని కోరారు. కేవలం రెండు ఎకరాలకు నష్ట పరిహారం అందిస్తే హంద్రీ-నీవా నీరు వెలిగల్లుకు చేరుతుందన్నారు. కృష్ణా జలాలతో కరవు పీడిత ప్రాంతాలైన పీలేరు నియోజకవర్గంలోని శ్రీనివాసపురం, అడవిపల్లె ప్రాజెక్టు, చెరువుల్లో నీటి నిల్వలు పెరిగి సాగునీటి సమస్య తీరుతుందన్నారు. రాయలసీమ లోతట్టు ప్రాంతాలకు నీరందించే ప్రాజెక్టుకు నిధులు కేటాయించి, సత్వరం పనులు చేపట్టాలన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేసిన తర్వాతనే పోలవరం, అమరావతిలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్యాంప్రసాద్, ఏఐసీసీ సభ్యులు ఎస్ఏ సత్తార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీ శివయ్య, సభ్యులు పాపిరెడ్డి, డీసీ వెంకటయ్య, జిల్లా నాయకులు వెంగలరావు యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ, నాయకులు

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా నరేంద్రనాథ్

పుల్లంపేట, న్యూస్‌టుడే: ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా పుల్లంపేట ఎస్టీయూ నాయకుడు బుదారపు నరేంద్రనాథ్‌ను నియమించినట్లు రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం రాజు ప్రకటనలో తెలిపారు. ఈయన ప్రస్తుతం జిల్లా అసోషియేట్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర కార్యవర్గ కమిటీ స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఈయన నియామకం పట్ల పలువురు ఎస్టీయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేంద్రనాథ్ మాట్లాడుతూ... ఎస్టీయూను బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

గాంధీ ఆదర్శాలకు అవమానం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేసి, ఆ స్థానంలో కేంద్రం కొత్త పేరు పెట్టడానికి బిల్లు ప్రవేశపెట్టడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ ఆదర్శాలను అవమానించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం చర్యలతో గ్రామీణ ప్రజలకు ఉపాధి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు 100 మందికి పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్సూర్ అలీఖాన్, నాయకులు దర్బార్, షబ్బీర్, చెన్నక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మహిళల రక్షణ కోసమే శక్తి టీం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శక్తి టీం సభ్యులు దశరథ, సాగర్‌రెడ్డి

వీరబల్లి, న్యూస్‌టుడే: మహిళల రక్షణ కోసమే ప్రభుత్వం శక్తి టీంను ఏర్పాటు చేసిందని ఆ బృంద సభ్యులు దశరాథ, సాగర్‌రెడ్డిలు అన్నారు. వీరబల్లి జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, పోక్సో గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ తదితర అంశాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, వాటి గురించి వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. మీ సమీపంలో ఎక్కడ ఏం జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వీరబల్లి పోలీసులు జోసఫ్, హెచ్‌ఎం రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి బలవన్మరణం

మృతి చెందిన వెంకటమ్మ

వీరబల్లి, న్యూస్‌టుడే: ఆదరించే వారు లేక, ఒంటరి జీవితాన్ని గడపలేక మనస్తాపంతో వృద్ధురాలు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని గుర్రప్పగారిపల్లి పంచాయతీ బెజవాడ హరిజనవాడలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుండుపల్లి వెంకటమ్మ (80) సమీపంలోని దేవదాసి చెరువులో దూకి బుధవారం ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, బంధువుల కథనం మేరకు.. వెంకటమ్మ కుమారుడు శ్రీనివాసులు రెండేళ్ల కిందట మృతి చెందగా కోడలు రాజేశ్వరి వద్ద ఉంటూ జీవిస్తోంది. వీరి మధ్య మనస్పర్థలు రావడంతో మంగళవారం మధ్యాహ్నం భోజనం పెట్టలేదని జీవితంపై విరక్తి చెంది సమీపంలో దేవదాసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. బంధువులు సమీపంలో వెతికినా కనిపించలేదు. చెరువు సమీపంలో గొర్రెలను మేతకు తీసుకెళ్లిన కాపరి కృష్ణ చెరువులో తేలాడుతున్న మృతదేహాన్ని చూసి బంధువులకు సమాచారం ఇచ్చారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి ఎస్సై నరసింహారెడ్డి సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని వెలికి తీయించారు. మృతి చెందిన వెంకటమ్మ విశ్రాంత వసతి గృహ ఉద్యోగి. ఆమెకు పెన్షన్ కూడా వస్తోందన్నారు. నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. అందరికీ వివాహాలు అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు.

రైల్వేకోడూరులో చోరుల హల్‌చల్

గదిలో చిందరవందరగా వస్తువులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని టోల్‌గేట్ వద్ద ఉన్న ఓ కాంప్లెక్స్‌లో బుధవారం తెల్లవారుజామున దొంగలు హల్‌చల్ చేశారు. భవన సముదాయంలోకి ప్రవేశించిన చోరులు వరుసగా మూడు గదుల తలుపులు బద్దలు కొట్టారు. రెండు గదుల్లో ఏమీ లభించకపోవడంతో వెంకట సుబ్బయ్య అనే ప్రైవేటు ఆడిటర్‌కు చెందిన కార్యాలయంలో సోదాలు చేసి కొంత నగదును దోచుకుపోయినట్లు ఆయన వాపోయారు. వ్యాపారులకు సంబంధించిన నగదును అక్కడ ఉంచడంతో దొంగల పాలైందని చెప్పారు. దుస్తుల గోదాం, మెడికల్ ఏజెన్సీ గదుల తలుపులను దొంగలు పగలగొట్టారు. ఉదయాన్నే ఈ విషయాన్ని గమనించిన యజమానులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయంపై ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, ఆడిటర్ ఇంకా తమకు ఫిర్యాదు చేయలేదని వివరించారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to toilets in garage at Bus Depot Narsipatnam, Anakapalli District. 2. Raising of flooring of DM's office, rest room, cargo section, Controller room & STI office in Bus Station at Ponnuru, Guntur District. 3. Providing CC Pavement to Drive way yard from security room to all structures of Garage in Bus Depot at Udayagiri, SPSR Nellore District. 4. Providing Cement Concrete Pavement to the drive way from Garage to Washing Platform in Bus Depot at Rayachot, Annamayya District. 5. Construction of RCC Drain and Slab Culvert infront of new Bus Station at Proddaturu, YSR Kadapa District. 6. Relaying of damaged CC Pavement to the balance drive way and yard in Bus Station at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 22.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 29.12.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 21/CCE/APSRTC/2025-26, Dt.15.12.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

బహిరంగ వేలము ప్రకటన
అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం గ్రామం, శ్రీ గంగమ్మ దేవత దేవస్థానమునకు చెందిన జాతర సందర్భంగా తలనీలాలు సేకరించుకొనే హక్కు, టోల్ గేట్ వసూలు చేసుకొను హక్కు, టెంకాయలు విక్రయించుకొను హక్కు మరియు విడి దినముల యందు టెంకాయలు విక్రయించుకొను హక్కు, పూలు విక్రయించుకొను హక్కు, షామియానా సప్లయర్స్ అంగడి పెట్టుకొను హక్కు, తలనీలాలు సేకరించుకొనే హక్కు, టోల్ గేటు వసూలు చేసుకొను హక్కులకు 27.12.2025 తేదీన శనివారం ఉదయం 11.00 గంటలకు బహిరంగ వేలము జరుపబడును. ఆసక్తి గలవారు బహిరంగ వేలము ప్రకటన కరపత్రములో ముద్రించబడిన వేలము షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును. మిగతా వివరములకు కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయము నందు అడిగి తెలుసుకొనవచ్చును.
ఇట్లు: కె.శ్రీనివాసులు, గ్రేడ్ - I కార్యనిర్వాహణాధికారి. సెల్: 9989793906.

సీనియర్ సిటిజన్ల అనుభవాలతో అభివృద్ధి

రాజంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ విభాగాల్లో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన వారంతా ఎంతో అనుభవం ఉన్నవారిని, వారి అనుభవం రాజంపేట అభివృద్ధికి తోడ్పాటు కావాలని సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన పిలుపునిచ్చారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు పిల్లి పిచ్చయ్య ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ సభా భవనంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించి పెన్షన్ అందుకుంటున్న వారిని సంఘం ఆధ్వర్యంలో ఆమె సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి.వి.చలపతి, ఎల్లయ్య, ఈశ్వరయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వేతన సంఘం సిఫార్సులను వర్తింపజేయాలి

నందలూరు, న్యూస్‌టుడే: ఎనిమిదవ వేతన సంఘం సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు వర్తింప చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు భూమిరెడ్డి మురళి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా రైల్వే పింఛనర్లు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతన సంఘం సిఫార్సులు కేవలం ఉద్యోగులకు మాత్రం వర్తిస్తుందని పింఛనర్లకు వర్తించదని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని అన్నారు. వయోభారం, ఆరోగ్య సమస్యలు దృష్టిలో ఉంచుకొని వేతన సంఘ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని కోరారు. లేదంటే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ పులి నారాయణ, ట్రెజరర్ మాడపూరి ఆదినారాయణ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రాయచోటి, రాయచోటి గ్రామీణ : విశ్రాంత ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిన్నరెడ్డెన్న డిమాండ్ చేశారు. పెన్షనర్స్ డేను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని ఎన్జీవో హోంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఖజానా అధికారి మహబూబ్ బాష, సహాయ అధికారిణి జయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత, ఎన్జీవో సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాజంపేట: విశ్రాంత ఉద్యోగులను సత్కరిస్తున్న సబ్ కలెక్టర్ భావన

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మండల పరిషత్తు ప్రాంగణంలో ఉన్న విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో బుధవారం పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రైల్వేకోడూరు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీకుమార్, ఎస్టీవో నగేష్ ఆధ్వర్యంలో 70 సంవత్సరాలకు పైబడిన పెన్షనర్లను సన్మానించారు. పెన్షన్ విధానానికి ఆద్యుడైన డీఎస్ నకారా చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఉద్యోగ విరమణ చేసే వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు శివశంకర్‌రాజు, ఈశ్వర్‌రాజు, పుష్పరాజ్, మైఖేల్ మనోహర్ పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో ధర్నా నిర్వహిస్తున్న పింఛనర్లు

రాయచోటిలో మాట్లాడుతున్న ఏటీవో జయలక్ష్మి

పండ్ల దుకాణంలో అగ్ని ప్రమాదం

కాలిపోయిన పండ్ల దుకాణం

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణం పాత పోలీస్ లైన్ ప్రాంతంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి సమీపంలో పండ్ల దుకాణంలో మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదం ఎప్పుడు జరిగిందో తెలియదు గానీ ఉదయం చూసే సరికి మంటల్లో పండ్లు బూడిదయ్యాయి. రాజంపేట పట్టణం ఉస్మాన్‌నగర్‌కు చెందిన షేక్ ఇమ్రాన్ గాంధీ విగ్రహానికి సమీపంలో పండ్ల దుకాణం నిర్వహిస్తున్నాడు. బుధవారం వచ్చి చూసే సరికి దుకాణంలో మంటలు వచ్చి సుమారు రూ.2 లక్షలు విలువైన పండ్లు కాలిపోయాయి. ఈ దుకాణానికి పైన ఉన్న వారివి సుమారు రూ.లక్ష విలువైన రెండు ద్విచక్ర వాహనాలు కూడా కాలిపోయినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. దుకాణంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా..? ఎవరైనా కావాలనే దుకాణానికి నిప్పు పెట్టారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పట్టణ సీఐ నాగార్జున, ఎస్.వెంకటేష్ పరిశీలించారు.

హత్యా యత్నంపై కేసు నమోదు

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లె మండలం చెన్నంశెట్టిపల్లెకు చెందిన నాగేశ్వర్ (నగేష్)పై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.ఎం.హుస్సేన్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... నాగేశ్వర్ బుధవారం రాయచోటికి వెళ్లి తెదేపా పార్లమెంటు అధ్యక్షుడిగా నియమితులైన సుగవాసి ప్రసాద్‌బాబును కలిసి సుండుపల్లికి తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలోని అటవీ ప్రాంతంలో రహదారి గుంతలమయంగా ఉండడంతో వాహనం నిదానంగా వెళ్తున్న సమయంలో అక్కడే కాపుకాసిన రామాంజనేయులు (బంటి), మరికొందరు కారును చుట్టుముట్టి ఇనుపరాడ్లు, ఇటుకలు, బీరు సీసాలతో దాడి చేశారు. కారు ఆపకుండా వెళ్లడంతో అద్దాలు ధ్వంసం కాగా స్వల్ప గాయాలతో బయటపడ్డామని బాధితులు తెలిపారన్నారు. కారులో నాగేశ్వర్‌తో పాటు డ్రైవరు, మరో ఇద్దరు ఉన్నట్లు చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దాడి విషయం తెలిసి పలువురు తెదేపా నాయకులు స్టేషన్ వద్దకు చేరారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు.

కొలువుల వేళ.. కొత్త పుస్తకాలేవీ!

- మూడేళ్లుగా కొనుగోళ్లు లేక ఆగిన సరఫరా
- ఉమ్మడి కడప జిల్లాలో గ్రంథాలయాల దుస్థితి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలు ప్రాభవాన్ని కోల్పోతున్నాయి. పుస్తకం చదివితే మనిషి నడవడికలో పరివర్తన వస్తోంది. జీవితంలో కష్టాలు ఎదుర్కొని విజయం సాధించినా పరాజయం పొందినా పాఠాలే. మాతృ భాషా పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. విలువైన అక్షర జ్ఞాన సంపద ఉన్న లైబ్రరీలు ఆధునికీకరణ వైపు వడివడిగా అడుగులు పడటం లేదు. ఆధునిక యుగంలోనూ డిజిటలీకరణ ప్రకియ ముందుకు సాగలేదు.

★ ఉమ్మడి కడప జిల్లాలో 62 గ్రంథాలయాలు ఉన్నాయి. అందులో శ్రేణి-1లో కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, గ్రేడ్-2లో పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం, రాయచోటి, బద్వేలు, పోరుమామిళ్లలో ఉన్నాయి. గ్రేడ్-3 విభాగంలో 53 చోట్ల సేవలందిస్తున్నాయి. పుస్తక నిక్షిప్త కేంద్రాలు 91 చోట్ల ఉన్నాయి. సొంత భవనాలు 24 ఉండగా అద్దె మినహాయింపు 21, ప్రైవేట్, బాడుగ గదుల్లో 17 నడుస్తున్నాయి. అన్నీ హోదాల్లో కలిపి రెగ్యులర్ పోస్టులు 112 ఉన్నాయి. అందులో రెగ్యులర్ 46 మంది, పొరుగు సేవలు, ఒప్పంద విధానంలో 22 మంది ఉన్నారు. మరో 44 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భర్తీ చేయడంలో తాత్సారం చేస్తున్నారు. గ్రంథాలయాల్లో 53,102 మంది పాఠకులు సభ్యత్వం పొందారు.

పాత వాటితోనే సర్దుబాటు

వివిధ రకాల పుస్తకాలు 7,07,867 అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పాతవే ఎక్కువ. వీటితోనే సర్దుకోవాలని సిబ్బంది నోట వినిపిస్తోంది. జిల్లాలో 2025-26లో గత నెల వరకు పుస్తకాలను 34,236 మంది సభ్యత్వం పొందిన వారు తీసుకెళ్లారు. పాఠకులు 92,244 మంది వచ్చారు. మారుతున్న కాలానుగుణంగా మార్పులు చెందాలి. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక వైపు అడుగులు వేయాలనే మాట మరిచారు. డిజిటలీకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. అద్దె భవనాలు ఉన్న చోట అసౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి.

కొత్తమాధవరంలో పాత పుస్తకాలు

ఇప్పటికీ అద్దె భవనాల్లోనే..

ఆధునిక యుగంలో గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. కనీస వసతుల కల్పన మాట పక్కన పెడితే కొలువుల వేళ కొత్త పుస్తకాలు అందుబాటులో లేవు. నూతన పుస్తకాలు, వార, మాస పత్రికల కొనుగోలు చేయడానికి సరిపడా నిధుల్లేవు. కొన్నిచోట్ల దాతల సహకారంతో నెట్టుకొస్తున్నారు. మూడేళ్లుగా కొత్తవి తెప్పించి సరఫరా చేయలేదు. మండల కేంద్రమైన ఒంటిమిట్టలో కొన్నేళ్లుగా అద్దె భవనంలోనే నడుస్తోంది. సొంత గూడు నిర్మించాలనే ఆలోచన చేయడం లేదు. ఏటా వారోత్సవాల వేళ హడావిడి చేసే అధికారులు ఆనక ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని సభ్యులు, పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.
ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నిండు జీవితానికి రెండు చుక్కలు

పుల్లంపేటలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో సానే శేఖర్

పుల్లంపేట, న్యూస్‌టుడే: ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సానే శేఖర్ సూచించారు. బుధవారం పుల్లంపేట ఎంపీడీవో సభాభవనంలో జాతీయ పల్స్ పోలియో చుక్కలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. 21న పోలియో బూతుల్లో, 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. రాజంపేట డివిజన్ పరిధిలో 0-5 వయస్సు 44,160 మంది చిన్నారులు ఉన్నారని వీరందరికి పోలియో చుక్కలు వేసి వంద శాతం సాధించాలన్నారు. ఎంపీపీ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు చాలన్నారు. పల్స్‌పోలియో చుక్కలు వేయడంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు. సీహెచ్‌వో రాజా, ఎంఈవో-1 చక్రధర్‌రాజు, వైద్యాధికారి మనోజ్ చంద్ర, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, అంగన్వాడీ, ఆరోగ్య, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాలివీడు, న్యూస్‌టుడే: పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పోలియో చుక్కలు వేయించాలని డాక్టరు మనోజ్‌కుమార్, మహమ్మద్ రఫీక్ తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో బుధవారం మొదటి విడత పల్స్ పోలియోపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీల పరిధిలో ఈ నెల 21న (ఆదివారం) ఏర్పాటు చేసిన కేంద్రాల్లోని 1-5 ఏళ్ల లోపు పిల్లలకు మొదటి విడత పోలియో చుక్కలు వేయాలన్నారు. అందుకోసం పిల్లల తల్లిదండ్రులకు పోలియో చుక్కలపై అవగాహన కల్పించాలన్నారు. విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమావేశంలో సీహెచ్‌వో చంద్రకళ, పీహెచ్ఎన్ కె.సరళమ్మ, వైద్య, ఆరోగ్య సిబ్బంది. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నందలూరులో గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

నందలూరు: మండలంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దారు అమరేశ్వరి కోరారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కార్తిక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం జరిగింది. మండలంలో 4,300 మంది 5 సంవత్సరాల్లోపు చిన్నారులను గుర్తించినట్లు చెప్పారు. 48 పోలియో కేంద్రాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్‌లో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి ప్రసాద్, ఎంఈవో అనంత కృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతమ్మ, సీహెచ్‌వో వెంకట నారాయణ పాల్గొన్నారు.

వీరబల్లి: పల్స్ పోలియో కార్యక్రమంలో 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు వేసే రెండు చుక్కలే పోలియో నివారణకు మార్గమని ఎంపీడీవో గౌస్‌పీర్, వైద్యాధికారి జియావుల్లా అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన పల్స్‌పోలియోపై సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మండలంలో 66 కేంద్రాలు ఏర్పాటు చేసి 3,500 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారి జియావుల్లా తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో జ్యోతీశ్వర్‌రాజు, ఐసీడీఎస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఎంపీడీవో సభాభవనంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సచివాలయం సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణానంతరం ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలని పరిపాలన అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. టీవోటీలు బ్రహ్మయ్య, ముత్తయ్య యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ ఇచ్చారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు

రోడ్లు విస్తరించారు..
కూడళ్లు మరిచారు

గాలివీడు, న్యూస్‌టుడే: రాయచోటి-కదిరి ప్రధాన రహదారిపై మండల కేంద్రమైన గాలివీడులో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వాణిజ్య కేంద్రం కావడంతో ట్రాఫిక్ కష్టాలు కనిపిస్తూనే ఉంటాయి. రూ.7 కోట్లతో నాలుగు వరుసల రహదారి నిర్మించారు. రాకపోకలకు అనుకూలంగా డివైడరుతో పాటు మొక్కలు నాటి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీకి నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. అయితే బస్టాండు, నాలుగు రోడ్ల కూడలి ప్రాంతాల్లో కూడలి ఏర్పాట్లు చేయడంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. కూడలి కోసం చౌరస్తాలో రోడ్డు ఆక్రమణలను కొంత భాగం తొలగించారు. బస్టాండులో సర్వే వరకు పరిమితమయ్యారు. ఈ రెండు కూడలి ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలు ఉన్నాయి. వాహనాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

● నాలుగు రోడ్ల కూడలిలో గతంలో వాహనం ఢీకొని ఓ రైతు దుర్మరణం పాలయ్యారు. మరో మహిళ ఆటో ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైంది. బస్టాండు కూడలిలో ఆర్టీసీ బస్సు కింద పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. పలువురు ప్రమాదాల్లో గాయపడిన సందర్భాలు చాలా ఉన్నాయి. బుధ, గురువారాల్లో వారపు సంతలు నిర్వహిస్తారు. ఆ సమయాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

గాలివీడు నాలుగు రోడ్లు కూడలి ప్రాంతం

బస్టాండు ప్రాంతంలో వాహనాల రద్దీ

ప్రమాదాలకు అడ్డుకట్ట వేసే వారెవరు!

నాలుగు రోడ్ల కూడలిలో మదనపల్లె, లక్కిరెడ్డిపల్లె మార్గాల్లో నడిచే బస్సు సర్వీసు రాకపోకలకు ఆక్రమణలతో ఆటంకం ఏర్పడుతోంది. ప్రయాణికులు వేచి ఉండటానికి షెల్టరు లేకపోవడంతో రోడ్డుపై నిలబడుతున్నారు. అదే పరిస్థితి బస్టాండు వద్ద కదిరి దారిలో నెలకొంది. కూడళ్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు. అనుమతి రాగానే అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పకుండా రద్దీ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : విద్యార్థులు కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టకుంటే ఇబ్బందులు తప్పవని నేత్ర వైద్యులు ఓబులేష్ అన్నారు. బుధవారం చిన్నఓరంపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 130 మందికి నేత్ర పరీక్షలు చేయగా వీరిలో 25 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందిస్తామన్నారు. వారికి చుక్కల మందును పంపిణీ చేశారు. కొద్దిపాటి నిర్లక్ష్యం వల్ల కంటిచూపు కోల్పోయే స్థితికి చేరుకుంటున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్య సాధనలో ముందడుగు

పుల్లంపేట: లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధన కోసం ముందడుగు వేయాలని టి.కమ్మపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిబక్‌తుల్లా అన్నారు. బుధవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వారి భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యాలను ఎన్నుకొని వాటి సాధన వైపు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. లక్ష్యం లేని ప్రయాణం వ్యర్థమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలనరసింహులు, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: లక్కిరెడ్డిపల్లె సీఐగా **కృష్ణంరాజు నాయక్** బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కడపలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా లక్కిరెడ్డిపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఉదయం సాయంత్రం సమయంలో మూడు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తామన్నారు.

పేదలకు మానవత ఆర్థిక సాయం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : మండల పరిధిలోని బి.పి.రాచపల్లెలో పేదరికంలో ఇబ్బందులు పడుతున్న దార్ల రామయ్య కుటుంబానికి మానవతా సంస్థ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించింది. ఓబులవారిపల్లె పాలిటెక్నిక్ కళాశాలలో ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గంగాదేవికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మానవతా సంస్థ నిర్వాహకులు ప్రసాద్‌వర్మ, వెంకటరమణ, చంద్రమోహన్‌రాజు, మాజీ సర్పంచి విజయభాస్కర్, ప్రధానోపాధ్యాయులు ఉజ్వల్, ఉదయ్‌భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు

చిన్నమండెం: సీఎం చంద్రబాబునాయుడు రైతుల పక్షపాతి అని మండల తెదేపా అధ్యక్షుడు ఎం.రెడ్డెప్ప అన్నారు. కేశాపురం గ్రామానికి రాయితీపై వచ్చిన పశుదాణాను నాయకులతో కలిసి రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రైతుల కోసం రాయితీపై విత్తనాలు, ఎరువులు, బిందు, తుంపర సేద్య పరికరాలు, అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం, పాడి రైతులకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మండల ప్రధాన కార్యదర్శి చెన్నక్రిష్టారెడ్డి, గ్రామ అధ్యక్షుడు విజయ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను అడ్డుకోవాలి

ఓబులవారిపల్లె : మండల పరిధిలోని పెద్దఓరంపాడు గ్రామ సమీపంలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రార్థనాలయంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విశ్వహిందు పరిషత్ సభ్యులు తహసీల్దారు యామినిని కోరారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని బుధవారం ఆమెకు వినతిపత్రం అందించారు. విశ్వహిందు పరిషత్ సభ్యులు సురేష్‌కుమార్, రామ్‌ప్రసాద్, సుబ్బరాయుడు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కళాశాల అధ్యాపకుడిపై దాడి

నందలూరు, న్యూస్‌టుడే: నందలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సివిక్స్ అధ్యాపకుడు అంకర్ల వసంత్‌రావు (47)పై వ్యక్తిగత కక్షతో ముగ్గురు వ్యక్తులు దాడి చేసిన సంఘటన బుధవారం జరిగింది. ఈ సంఘటనపై ఎస్సై మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. అరవపల్లె బస్టాండు ప్రాంతానికి చెందిన నాగభూషణం, చంద్రకళ, హర్షవర్ధన్ దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో వసంత్‌రావుకు రక్త గాయాలు కాగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పేరుకుపోయిన చెత్త కుప్పలు

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు పంచాయతీ పెద్దూరు జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల వద్ద చెత్తకుప్పలను తొలగించాలని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు తెలిపారు. బుధవారం గాలివీడులో పర్యటించారు. పెద్దూరులోని ఉన్నత పాఠశాల వద్ద పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడంతో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంకు అద్దం పడుతోందని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. చెత్తను తొలగించాలని వారు కోరారు.

విద్యుత్తు పొదుపు.. భవితకు వెలుగు

రాజంపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు భావితరాలకు వెలుగునిస్తుందని ఏపీఎస్పీడీసీఎల్ ఏఈఈ చంద్రశేఖర్ తెలిపారు. విద్యుత్తు పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం డివిజన్ కార్యాలయం నుంచి పాతబస్టాండు వరకు విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌర, పవన విద్యుత్తు వంటివాటిని ప్రత్యామ్నాయంగా వినియోగించడం వల్ల పొదుపు సాధ్యమవుతుందని, బిల్లుల భారం తగ్గుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఇంట్లో కూడా అవసరమైన విద్యుత్తు ఉపకరణాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఈలు సురేంద్రనాథ్, మురళీధర్‌రెడ్డి, ఏఏవో శిరిషా, ఏఈలు ఈశ్వర్‌రాజు, శ్రీనివాసులు, కుమార్‌నాయుడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఏఈఈ చంద్రశేఖర్, విద్యుత్తు అధికారులు, సిబ్బంది

ప్రసాద్‌బాబును సత్కరిస్తున్న తెదేపా కార్యకర్తలు

తెదేపా బలోపేతానికి కృషి : సుగవాసి

రాయచోటి, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. బుధవారం పలువురు కార్యకర్తలు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని ఆయన నివాసానికి భారీగా కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చారు. రాయచోటి, రాజంపేట, మదనపల్లె నియోజకవర్గాలకు చెందిన నాయకులు పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సత్కరించారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన వారికి తెలియజేశారు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయంతో ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. కార్యకర్తలు, నాయకులు కలసికట్టుగా కూటమిని బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు.

విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

క్విజ్ పోటీలకు హాజరైన విద్యార్థులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సిల్వర్ బెల్స్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు (కరెంట్ అఫైర్స్), జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన పోటీలు ఏర్పాటు చేయగా ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతుల నుంచి మొత్తం 196 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో కె.ప్రభాన్విత (9వ తరగతి), ఏ.పూజిత (9వ తరగతి), వై.రెడ్డిప్రశాంత్ (10వ తరగతి) విజేతలుగా నిలిచారు. కరస్పాండెంట్ ఎంవీ కుమార్ వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి, హెచ్ఎం రాహుల్, ఉపాధ్యాయుడు రవిచంద్రప్రకాష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ ఎంవీ కుమార్, ఉపాధ్యాయులు

CHANGE OF NAME

I, DASARAJU SUBRAMANYAM RAJU (OLD NAME), PASSPORT No : N5935985, 16-41, POTTIRAJUGARI PALLI, VPR KANDRIKA, RLY KODUR (ML), ANNAMAYYA (DIST), A.P. HAS CHANGED MY NAME IN MY PASSPORT AS **SANGARAJU SUBRAMANYAM RAJU** S/o SANGARAJU CHANGAL RAJU (NEW NAME).

CHANGE OF NAME

I, SANGARAJU SUBRAMANYAM RAJU, S/o CHANGAL RAJU, PASSPORT No : N5935985, 16-41, POTTIRAJUGARI PALLI, VPR KANDRIKA, RLY KODUR (ML), ANNAMAYYA (DIST), A.P. HAS CHANGED IN MY PASSPORT MY MOTHER NAME FROM **DASARRAJU JAYAMMA** (OLD NAME) TO **SANGARAJU CHANGAMMA** (NEW NAME).

తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలి

చిట్వేలి (పుల్లంపేట), న్యూస్‌టుడే: అంగన్వాడీ కేంద్రాలపై తల్లిదండ్రులకు ఎంతో నమ్మకం ఉంటుందని ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునే బాధ్యత అంగన్వాడీ సిబ్బందిపై ఉందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. బుధవారం చిట్వేలి సమగ్ర శిశు అభివృద్ధి సేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది 151 మందికి కూటమి ప్రభుత్వం అందించిన 5 జీ స్మార్ట్ ఫోన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు తెల్లకాగితం లాంటి వారని మనం ఏమి రాస్తే అదే ముద్ర పడుతుందన్నారు. సీడీపీవో నిర్మలాజ్యోతి, వసుంధర, తెదేపా నాయకురాలు వరలక్ష్మి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



స్మార్టుఫోన్లు తీసుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే, అధికారులు, కూటమి నాయకులు

యోగాతో మానసిక ప్రశాంతత

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: యోగాతో మనస్సుకు ప్రశాంతత, ఆత్మ నియంత్రణ, ఏకాగ్రత పెరుగుతుందని నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ సహజ యోగా సమన్వయకర్త డాక్టర్ సౌజన్య తెలిపారు. రాజంపేట మండలం అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థునులకు సహజ యోగా వల్ల కలిగే ప్రయోజనాలను బుధవారం వివరించారు. యోగా సాధనతో మానసిక ఒత్తిడి, ఆందోళన, భయాలు తగ్గుతాయని, మనస్సు, శరీరాల మధ్య సమతుల్యత, శ్వాస నియంత్రణ, అంతర్గత శక్తి పెరుగుదల, శారీరక ఆరోగ్యం మెరుగుపడతాయని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవాటుగా మార్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వీసీ సాయిబాబారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమన్వయకర్త డాక్టర్ సౌజన్య

జిల్లా కేంద్రం సాధించే వరకు పోరాటం

ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల నిరసన

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : రాజంపేట జిల్లా కేంద్రం సాధనకు రాజకీయ పక్షాలతో పాటు ప్రజా, విద్యార్థి, యువజన, కుల సంఘాలు తమ గళాన్ని వినిపిస్తున్నాయి. బుధవారం రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యజమానులు, విద్యార్థులు ఓబులవారిపల్లె మండలంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి, తహసీల్దారు యామినికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని అర్హతలున్న రాజంపేటను జిల్లా కేంద్రం చేయకపోవడం, చారిత్రక తప్పిదమని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట జిల్లా కేంద్రం సాధనకు తలపెట్టిన అయిదు మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నిత్యం ర్యాలీలు, నిరసనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డి, పాఠశాలల కరస్పాండెంట్లు శ్రీనివాసులు, రాజశేఖర్, నరసింహారెడ్డి, సత్యకుమార్, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ రైల్వేకోడూరులో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బుధవారం మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో సభ్యులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఐకాస అధ్యక్షుడు ముత్యాల పెంచలయ్య నేతృత్వంలో జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, తెదేపా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పాల్గొని తమ మద్దతు తెలిపారు. భాజపా నాయకులు శ్రీధర్, తోట శ్రీనివాసులు తదితరులు ఆర్టీసీ బస్సులకు రాజంపేట జిల్లా కేంద్రం చేయాలంటూ స్టిక్కర్లు అంటించి తమ నిరసన వ్యక్తం చేశారు.

రాజంపేట: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ సాయి విద్యాలయ, రెయిన్‌బో పాఠశాలల విద్యార్థులు బుధవారం నూనెవారిపల్లి నుంచి ప్రభుత్వ ఆసుపత్రి, ర.భ.శాఖ కార్యాలయం, మార్కెట్ మీదుగా పాతబస్టాండు కూడలి వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ మానవహారంగా ఏర్పడి రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని, మాకు న్యాయం చేయాలని నినదించారు. అనంతరం రిలే దీక్షలో కూర్చున్న వారితో పాటు జనసేన, తెదేపా, కాంగ్రెస్, ఐకాస నాయకులు యల్లటూరి శ్రీనివాసరాజు, శివప్రసాద్, టి.లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధాకర్, ప్రభాకర్‌నాయుడు, పూలభాస్కర్, సుబ్బనరసయ్య, గీతాంజలి రమణ, రవికుమార్‌నాయుడు, నరసింహ, అబూబకర్, డీఎస్ రావు, రాజశేఖర్, సుబ్బరాయుడు తదితరులు పాతబస్టాండు కూడలిలో రోడ్డుపై బైటాయించి రాజంపేటను జిల్లా చేయాలని నినదించారు.

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలంటూ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పెద్దకర్మ

జననం : 06.06.1974

మరణం : 06.12.2025

కీ॥శే॥ శ్రీమతి రుద్రరాజు అనసూయ గారు

అనురాగం, ఆప్యాయతకు ప్రతిరూపమైన మీరు మా నుండి దూరమవ్వడం మాకు తీరని లోటు.
దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో..

ఇట్లు భర్త : రుద్రరాజు లక్ష్మణరాజు, Retd. Head Teacher
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

కుటుంబ సభ్యులు

రుద్రరాజు పద్మావతమ్మ	రుద్రరాజు విష్ణువర్ధన్‌రాజు	చమర్తి నారాయణరాజు	కొండూరు యుగంధర్‌రాజు
రుద్రరాజు రామరాజు	రుద్రరాజు సుజన	చమర్తి నాగమ్మ	కొండూరు సుమలత
రుద్రరాజు స్వప్న	రుద్రరాజు శ్రేష్ఠ	చమర్తి లక్ష్మీనరసింహరాజు	కొండూరు హర్షిత్ వర్మ
రుద్రరాజు కావ్యశ్రీ	రుద్రరాజు శ్రేయాన్వి	చమర్తి శారద	కొండూరు నిహాల్ వర్మ
రుద్రరాజు జితేష్ వర్మ	రుద్రరాజు గిరీష్ వర్మ	చమర్తి భావేష్‌వర్మ	ముద్దులూరు రెడ్డెయ్య రాజు
రుద్రరాజు రవీంద్రరాజు	రుద్రరాజు చైతన్య	చమర్తి జయేష్ వర్మ	ముద్దులూరు సుశీల
రుద్రరాజు రాధమ్మ	రుద్రరాజు లాలిత్య	కొండూరు నారాయణరాజు	ముద్దులూరు శ్రీనివాసరాజు
రుద్రరాజు మేధశ్రీ	రుద్రరాజు హ్యాన్స్ వర్మ	కొండూరు రుక్మిణమ్మ	ముద్దులూరు తేజస్విని
రుద్రరాజు వేదశ్రీ	రుద్రరాజు ముఖేష్ వర్మ		
రుద్రరాజు బలరామరాజు	రుద్రరాజు రెడ్డి జ్యోతి		
రుద్రరాజు సావిత్రమ్మ			

గమనిక : 18.12.2025వ తేదీ గురువారం ఉ॥ 10.00 గం॥ల నుండి 12.00 గం॥ల మధ్య సుండుపల్లె మండలం మా స్వగ్రామం వెంగమరాజుగారిపల్లె నందు పెద్దకర్మ జరుగును.

వేచి చూస్తాం.. వేటాడేస్తాం..

సూర్యలంక నుంచి నాలుగు కి.మీ. దూరంలోని పొగరు ప్రాంతంలో నల్లమడ వాగు, పేరలి కాలువ, ఉప్పుటేరు సముద్రంలో కలుస్తున్నాయి. ఈ ప్రాంతం పక్షులకు ఆవాస కేంద్రంగా మారింది. సీగల్(సముద్రపు కాకి)లు ఇతర ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో వచ్చి ఆహారం కోసం నిరీక్షిస్తున్నాయి. తీరం వెంబడి చేప పిల్లలను వేటాడటానికి సిద్ధమయ్యాయి. అలలతో పాటు అధిక సంఖ్యలోని పక్షులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. -న్యూస్‌టుడే, బాపట్ల

గోడ కూలి.. రక్షణ కొరవడి..

చెరుకుపల్లి మండలంలోని రాంభొట్లపాలెం పంచాయతీ పరిధి మోపర్రు గుపాలెం వద్ద పంట కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. చెరుకుపల్లి, పిట్లవానిపాలెం మండలాల సరిహద్దు కావడంతో రాకపోకలు పెరిగాయి. వాహనాలు వంతెన మీదుగా తెనాలి-పిట్లవానిపాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డు మీదకు వచ్చి అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్తుంటాయి. వంతెన కుడివైపు రక్షణ గోడ ఇదివరకే కూలిపోగా, ఎడమ రక్షణ గోడను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో కూలిపోయింది. అధికారులు స్పందించి వంతెన రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, రాంభొట్లపాలెం (చెరుకుపల్లి గ్రామీణ)

నకిలీ సృష్టించి.. అప్పనంగా దండుకుని..

● మెప్మా ఆర్పీ బాగోతం ● రూ.6 కోట్ల కుంభకోణంలో బయటపడ్డ మరో కోణం

అక్రమాలకు దారెలాగో నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు చేసి చూపించారు...

ఆ బాటలో నడిచిన కొంత మంది ప్రభుత్వ సిబ్బంది అడ్డదారిలో రూ.లక్షల్లో నొక్కేశారు..

అలాంటివారిలో మెప్మా విభాగంలో పని చేస్తున్న మహిళా ఆర్పీ ఒకరు.

న్యూస్‌టుడే - పొన్నూరు

ఆమె చదివింది ఏడో తరగతి. మెప్మాలో చేరాక 2019లో ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి ఉత్తీర్ణులయ్యారు. నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి.. రూ.6 కోట్ల రుణాల కుంభకోణంలో కీలకంగా వ్యవహరించిన విషయం తాజాగా వెలుగులోకొచ్చింది.

గత వైకాపా పాలనలో పొన్నూరు మెప్మా విభాగంలో వైకాపా మహిళా నేతలు, అధికారులు, కొంతమంది ఆర్పీలు కలిసి దాదాపు వంద బినామీ గ్రూపులను సృష్టించి రూ.6 కోట్ల సొమ్మును స్వాహా చేసిన విషయం విదితమే. పొదుపు సంఘాలకు రుణాలు మంజూరు చేసేటప్పుడు ఆధార్ వివరాలున్న నివేదికను మెప్మా అధికారులు.. బ్యాంకు అధికారులకు సమర్పిస్తారు. మెప్మా కార్యాలయానికి వచ్చిన ఆధార్ పత్రాలు కాకుండా.. సదరు మహిళా ఆర్పీ.. ఒక ప్రైవేటు ఇంటర్నెట్ సెంటర్లో నకిలీ ఆధార్ పత్రాలు సృష్టించి బ్యాంకు అధికారులకు సమర్పించారు. ఇలా నకిలీలు సృష్టించినందుకు ఒక్కో గ్రూపు నుంచి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేశారు. ఇలా దాదాపుగా రూ.40 లక్షల వరకు దండుకున్నట్లు తెలిసింది.

బ్యాంకులోనూ గుర్తించక....

లక్ష్యం మేర రుణాలు మంజూరు చేయాలన్న ఉన్నతాధికారుల ఒత్తిడికి బ్యాంకు అధికారులు.. ఆధార్‌పత్రాలను సరిగా పరిశీలించలేదు. అప్పటి మెప్మా విభాగంలోని కీలక అధికారి సిఫార్సు మేరకు రుణాలు మంజూరు చేసేశారు. కొంతకాలం క్రితం బినామీ గ్రూపుల వ్యవహారం వెలుగులోకి రావడంతో కొంతమంది బ్యాంకు అధికారులకు అనుమానం వచ్చి ఆధార్‌పత్రాలను పరిశీలించగా.. అసలు విషయం బయటపడింది. వాటిపై ఏం చేయాలన్నదానిపై ఇప్పుడు బ్యాంకు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ విషయం గతంలోనే మెప్మా అధికారులకు తెలిసినా.. తెలియనట్టు నటించారు. కనీసం విచారణకు కూడా ఆదేశించలేదు. నకిలీ ఆధార్ కార్డులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తేనే అసలు వ్యక్తులు బయటపడే అవకాశం ఉంది.

పొన్నూరు సీఎంఎం సజ్జా వెంకట శివనాగేశ్వరమ్మను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా నకిలీ ఆధార్ పత్రాలతో రుణాలు పొందిన విషయం తనకు తెలియదని చెప్పారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

జవానై జెండా ఎగరేసి.. కిసానై పొలం దున్నేసి

సాగును లాభసాటిగా మార్చిన రైతు వెంకటరమణ

న్యూస్‌టుడే, బాపట్ల

దేశ సరిహద్దుల్లో 15 ఏళ్లు సేవ లందించారు. బాధ్యతల విరమణ అనంతరం కర్షకుడిగా మారారు. ప్రకృతి విధానంలో పండిస్తూ.. పంట ఉత్పత్తులను సాంకేతిక సాయంతో మార్కెటింగ్ చేస్తున్నారు. ఆయనే బాపట్లకు చెందిన **లేళ్ల వెంకట రమణ.** తన ఆరెకరాల సొంత వ్యవసాయ భూమిలో ఏడేళ్ల క్రితం ప్రకృతి సేద్య విధానంలో దేశవాళీ వరి రకాలు, అపరాలు, చిరుధాన్యాల సాగు ప్రారంభించారు. ప్రముఖ నగరాల్లోని వినియోగదారులకు వాట్సాప్ ద్వారా వాటిని మార్కెటింగ్ చేస్తున్నారు. సహచర రైతులను ప్రకృతి సేద్య విధానంలోకి తెచ్చి అందరితో కలిసి క్షేత్ర నాచురల్ రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అన్నదాతలు పండించిన 25 రకాల ఉత్పత్తులను విక్రయిస్తూ సంఘాన్ని లాభాల బాట పట్టిస్తున్నారు.

ప్రకృతి విధానంలో పండించిన సిద్ధ సన్నాలు

సాంకేతికతతో సాగు విధానం తెలిపేలా..

తొలుత వెంకటరమణ ఒక్కరే ప్రకృతి విధానంలో అధిక పోషక విలువలు కలిగిన దేశవాళీ సిద్ధ రకం సన్నాలు సాగు చేశారు. నల్లబియ్యం, బ్రౌన్ బియ్యం, ముడి బియ్యం, సింగిల్‌పాలిష్ బియ్యాన్ని సంచుల్లో ప్యాక్ చేసి విక్రయించటం ప్రారంభించారు. వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో వైద్యులు, వ్యాపారులు, ఉద్యోగులకు తాను పండించిన పంట ఉత్పత్తులపై ప్రచారం చేసి విక్రయించారు. వినియోగదారులతో ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపుల ద్వారా పంటల సాగులో భూమిని సిద్ధం చేయటం, విత్తనం నాటే దశ నుంచి అవి పెరిగి నూర్పిడికి వచ్చే వరకు పంటపై పిచికారీ చేస్తున్న జీవ రసాయనాలను వీడియోలు, ఫొటోల రూపంలో తీసి వాట్సాప్ గ్రూప్‌లో ఎప్పటికప్పుడు పోస్టు చేస్తున్నారు.

ఔట్‌లెట్ ప్రారంభించి..

వినియోగదారుల నుంచి నేరుగా ఆన్‌లైన్లో ఆర్డర్లు తీసుకుని ఆహార ధాన్యాల ఉత్పత్తులు, తేనె, ఆర్గానిక్ బెల్లం, కొర్రలు, రాగులు, జొన్నలు ప్యాక్ చేసి పంపిస్తున్నారు. 300 మంది రైతులతో కలిసి 2021లో క్షేత్ర నాచురల్ రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ప్రారంభించారు. రెండున్నర వేల ఎకరాల్లో ప్రకృతి సేద్య విధానంలో పంటలు పండిస్తున్నారు. 2022 అక్టోబరులో బాపట్లలో ఏర్పాటు చేసిన ఆహార ఉత్పత్తుల ఔట్‌లెట్ ప్రారంభించారు. వ్యాపార టర్నోవర్ ఏడాదికి రూ.కోటి దాటింది. విజయవంతంగా నడుస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘం పనితీరు, పంటల సాగు విధానాన్ని తెలుసుకోవటానికి వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఇతర ప్రాంతాల నుంచి విద్యార్థులు, రైతులు వస్తున్నారు. ఈ క్రమంలోనే వెంకటరమణ పలు పురస్కారాలు అందుకున్నారు.

పల్నాడులో 47,540.. బాపట్లలో 20,009

ఆధార్ నవీకరించుకోవాల్సిన విద్యార్థులు

న్యూస్‌టుడే, కనగాల, గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ)

కేంద్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి గుర్తింపుగా అందజేస్తున్న అపార్ ఐడీ పొందాలన్నా.. తల్లికి వందనం లబ్ధి అందుకోవాలన్నా.. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించి, వివరాలు నమోదు చేయించుకోవాలన్నా ఆధార్ తప్పనిసరి. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల్లో వేలాది మంది ఆధార్ వివరాలు నవీకరించుకోలేదు. దీంతో ఎప్పుడో వారు తీసుకున్న ఆధార్ యాక్టివ్‌గాలేని దుస్థితి. ఆ వివరాలతో అపార్ కార్డులు రావట్లేదు.

☛ విద్యార్థుల కోసమే ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వం ఆధార్ నవీకరణ శిబిరాలు నిర్వహిస్తోంది. వీటిలో ఎంబీయూ (మ్యానిడేటరి బయోమెట్రిక్ అప్‌డేట్) చేస్తోంది. ఎంబీయూ ఒకసారి చేయించుకుంటే ఇక జీవితాంతం ఆధార్‌పరమైన గుర్తింపునకు ఇబ్బందులు ఉండవు.

☛ జిల్లాలో 86 చోట్ల ఆధార్ ప్రత్యేక శిబిరాలు నడుస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఈ నెల 16 నుంచి 20 వరకు ఒకవిడత శిబిరాల్ని నిర్వహించనున్నారు. 22వ తేదీ నుంచి 24 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. డీఈవోలు, ఇంటర్ బోర్డు అధికారులు చొరవ తీసుకుని విద్యార్థుల ఆధార్ వివరాలు నవీకరించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కొత్తగా ఆధార్ నమోదు కూడా శిబిరాల్లో చేస్తున్నారు.

☛ పల్నాడు జిల్లాలో ఆధార్ నవీకరించుకోవాల్సిన విద్యార్థులు 47,540 మంది ఉన్నారు. అదే బాపట్లకు వచ్చేసరికి 20,009 మంది ఉన్నారు. అంతకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ నవీకరణ శిబిరాల్ని బాపట్లలో ఎక్కువ మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. 16,007 మంది విద్యార్థుల ఆధార్ నవీకరించారు. అదే పల్నాడుకు వచ్చేసరికి 11,827 మంది సద్వినియోగం చేసుకున్నారు.

సిద్ధమవుతున్న ఖోఖో కోర్టులు, వేదిక

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ముమ్మర ఏర్పాట్లు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఈ నెల 19 నుంచి 44వ అండర్ 18 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు పంగులూరులోని మాగుంట సుబ్బారామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్నాయి. ఈ పోటీలో పాల్గొనే ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టు ఆటగాళ్లు విజయమే లక్ష్యంగా రాత్రి, పగలు సాధన చేస్తున్నారు. వీరు పీడీ మేకల సీతారామిరెడ్డి పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు ఆటలో మెలుకువలు తెలుసుకుంటూ సాధన చేస్తున్నారు. ఇక్కడ గతంలో 11 రాష్ట్ర స్థాయి పోటీలు, 3 జాతీయ స్థాయి పోటీలు నిర్వహించారు. రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఛైర్మన్ బాచిన చెంచు గరటయ్య నేతృత్వంలో ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు సీతారామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.హనుమంతరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. గ్యాలరీలు, ఖోఖో కోర్టులు, ఆటను చూసేందుకు వచ్చే ప్రేక్షకులకు అవసరమైన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతి ఏర్పాట్లను గ్రామస్థుల కమిటీతో గరటయ్య పర్యవేక్షిస్తున్నారు. కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.

పట్నంబజారంటే అంత ఫేమస్

వ్యాపార సముదాయాలకు కేంద్ర బిందువైన పట్నంబజారుకు జిల్లాలో ప్రత్యేక స్థానం ఉంది. దాదాపు 150 సంవత్సరాల నుంచి ఇక్కడ హోల్‌సేల్ కిరాణా వ్యాపారాలు నడుస్తున్నాయని పూర్వీకులు చెబుతుంటారు. అప్పట్లో మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, తెనాలి, పొన్నూరు, బాపట్ల, పాత మల్లాయపాలెం, కొత్తమల్లాయపాలెం, ప్రత్తిపాడు, గొట్టిపాడు తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు ఎడ్లబండ్లపై వచ్చి పట్నంబజారులో సరకులు హోల్‌సేల్‌గా కొనేవారు. ఎడ్లబండ్లను అప్పట్లో ఏటుకూరురోడ్డులోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న పెద్ద ఖాళీ స్థలంలో నిలిపేవారు. వందేళ్ల కిందట ఎడ్లబండ్లపై వెళ్లేవారిని దారిలో దొంగలు అడ్డగించి నగదు, సరకులను దోచుకునేవారు. దీంతో చుట్టుపక్కల వారంతా ఒంటరిగా కాకుండా.. పెద్ద సంఖ్యలో పట్నంబజారుకు వచ్చేవారు. సరకుల్ని ఎక్కడ కొనుగోలు చేశారని ఎవరైనా అడిగితే.. 'పట్నం'లో అని గొప్పగా చెప్పేవారు. అలా పట్నం కాస్తా.. పట్నంబజారుగా వాడుకలోకి వచ్చింది. అప్పట్లో పురుగుమందుల విక్రయాల దుకాణాలను పెద్ద బజారుగా పిలిచేవారు. ప్రస్తుతం పూలమార్కెట్‌రోడ్డును పెద్ద బజారుగా పిలుస్తున్నారు. వ్యాపార సముదాయాలుగా ఏళ్ల ఘన చరిత్ర ఉన్న పట్నంబజారుకు ఇప్పటికీ ఆ పేరు చెక్కు చెదరకుండా ఉంది.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

వచ్చేదెలా.. చదివేదెలా..!

జిల్లా కేంద్రంలోని శాఖా గ్రంథాలయం దుస్థితి

న్యూస్‌టుడే, బాపట్ల

బాపట్ల కేంద్రంగా జిల్లా ఆవిర్భవించి మూడున్నరేళ్లు దాటినా జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంకా ఏర్పాటు కాలేదు. జిల్లాలోని వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాలు గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ, చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలో నేటికీ కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలో శాఖా గ్రంథాలయానికి శాశ్వత భవనం లేదు. ప్రైవేటు పాత భవనంలో కొనసాగుతోంది. రేకులు షెడ్డు, పెచ్చులూడి పడే భవనంలో అవస్థలు పడుతూ పాఠకులు పఠనం చేస్తున్నారు. గ్రంథాలయానికి శాశ్వత భవన నిర్మాణం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉంది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు సాధన చేయటానికి సరైన సౌకర్యం లేదు.

☛ జిల్లా కేంద్రంలో డిజిటల్ గ్రంథాలయం లేదు. బాపట్ల ప్రముఖ విద్యా కేంద్రం. వేలసంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న పోటీ పరీక్షలకు వేలమంది అభ్యర్థులు సిద్ధమవటానికి సరైన గ్రంథాలయం లేదు. శాఖా గ్రంథాలయం డీఎస్పీ కార్యాలయ రోడ్డులో ఇరుకైన పాత భవనంలో కొనసాగుతోంది. 32 వేలకు పైగా పుస్తకాలను జాగ్రత్తగా భద్రపరచటం కష్టంగా మారింది. వందమంది వస్తే కూర్చొని చదివే పరిస్థితి లేదు. పుస్తకాలకు చెద పడుతోంది.

రేకుల షెడ్డు కింద పత్రికలు చదువుతున్న పాఠకులు

సెస్ వసూలు చేస్తున్నా.. పురపాలక సంఘం ప్రజల నుంచి ఏటా గ్రంథాలయ సెస్ వసూలు చేస్తోంది. జిల్లా గంథ్రాలయ సంస్థకు మాత్రం చెల్లించటం లేదు. సెస్ బకాయిలు రూ.కోటిన్నర దాటాయి. రెండున్నరేళ్లుగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు బకాయిలు చెల్లించాలని కోరుతూ కమిషనర్లకు వినతిపత్రాలు అందజేశారు. కమిషనర్ రఘునాథరెడ్డి ఏడాది క్రితం రూ.21 లక్షల సెస్ చెల్లించారు. ఇంకా రూ.1.30 కోట్లకు పైగా రావాల్సి ఉంది. పురపాలక అధికారులు తమకు రావాల్సిన ఆస్తి పన్ను బకాయిలను వడ్డీ సహా వసూలు చేస్తున్నారు. ప్రజల నుంచి గ్రంథాలయ సెస్ వసూలు చేస్తున్నా శాఖా గ్రంథాలయానికి మాత్రం చెల్లించటం లేదు.

డిజిటల్ ఏర్పాటుతో మేలు .. భవన నిర్మాణం కోసం ఆంజనేయ అగ్రహారం పురపాలక ప్రాథమిక పాఠశాల ఆవరణలోని స్థలాన్ని 16 ఏళ్ల క్రితమే ఎంపిక చేశారు. విశాలమైన భవనం నిర్మిస్తే ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేయటానికి అవకాశం ఉంటుంది. దీనిపై శాఖా గ్రంథాలయ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి శివాజీ గణేషన్ మాట్లాడుతూ సెస్ బకాయిలు చెల్లించాలని పురపాలక కమిషనర్‌ను కోరాం. సొంత భవనం లేక ఇబ్బంది పడుతున్నాం. డిజిటల్ గ్రంథాలయం వస్తే మేలు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

బీసీలకూ పీఎం సూర్యఘర్ అమలు

రూ.20 వేల రాయితీ ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం

న్యూస్‌టుడే, ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల(బాపట్ల)

పీఎం సూర్యఘర్ పథకం కింద బీసీ వర్గాలు తమ గృహాలపై సౌర విద్యుత్తు ఫలకలు అమర్చుకునేలా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం అందిస్తున్న ప్రోత్సాహానికి అదనంగా రూ.20 వేల రాయితీని అందించేందుకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అతి త్వరలో జీవోను విడుదల చేయనుంది.

☛ ఎస్సీ, ఎస్టీలకు రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసే ఫలకాలను ఉచితంగా అమర్చుతున్నారు. దీని కోసం రూ.1.40 లక్షల వరకు ఖర్చు అవుతోంది. 240 యూనిట్ల కరెంటు ఉత్పత్తి అవుతుంది. గృహ వినియోగానికి పోగా అదనపు విద్యుత్తును ఆశాఖ కొనుగోలు చేసి లబ్ధిదారులకు చెల్లింపులు చేయనున్నది. కేంద్రం రూ.60 వేల రాయితీ ఇస్తుండగా మిగిలిన వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. బాపట్ల, చీరాల, అద్దంకి డివిజన్ల వారీగా లబ్ధిదారులకు పీఎం సూర్యఘర్ ఉచిత సౌర విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చేందుకు టెండర్లు పిలిచారు. అమర్చే ప్రక్రియ ప్రారంభించారు.

● జిల్లాలో పీఎం సూర్యఘర్ కనెక్షన్ల లక్ష్యం: 87,696

● ఇప్పటి వరకు రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు తీసుకున్నవారు: 3,547

☛ బీసీలకు సైతం రాయితీ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఆలోచించింది. కేంద్రం ఇస్తున్న రాయితీకి అదనంగా రెండు కిలోవాట్ల సౌర విద్యుత్తు ఫలకలు అమర్చుకునే లబ్ధిదారులకు అదనంగా మరో రూ.20 వేల సాయం చేయనుంది. మొత్తం రూ.80 వేలు సాయంగా అందుతుంది. మిగిలిన రూ.60 వేలను బ్యాంకు నుంచి రుణ రూపంలో మంజూరు చేయనున్నారు. జిల్లాలో బీసీ లబ్ధిదారులకు విద్యుత్తు కనెక్షన్లు 67 వేలు ఉన్నట్లు గుర్తించారు. కనెక్షన్ తీసుకుంటే వీరికి రూ.20 వేలు చొప్పున మొత్తం రూ.134 కోట్ల సాయం అందునుంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సాయంతో ఎక్కువ మంది రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్లు తీసుకోనున్నారు. విద్యుత్తు శాఖ ఎస్‌ఈ ఆంజనేయులు మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితాలో లేని బీసీలు కొత్తగా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి గుర్తిస్తామన్నారు. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి ఉత్తర్వులు అందగానే లబ్ధిదారులకు పీఎం సూర్యఘర్ సౌర విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు.

కార్ల గుట్టు రట్టయ్యేనా?

పోలీసుల అదుపులో కీలక నిందితులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: దొంగ కార్లతో పాటు ఫైనాన్స్ పేరిట కార్లను తెచ్చి వాటికి నకిలీ నంబర్లు పెట్టి అమ్ముతున్న ముఠాకు సంబంధించి పరారీలో ఉన్న నకరికల్లు మండలం నర్సింగపాడుకు చెందిన భానుప్రకాశ్‌ను చిలకలూరిపేట గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. పోలీసులను బెదిరించేందుకు నిద్ర మాత్రలు మింగాడని.. చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుట పడటంతో చిలకలూరిపేట తెచ్చి విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పరారీలో ఉన్న రెండోవ్యక్తి అంజి నరసరావుపేట గ్రామీణ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు వార్తలొస్తున్నా పోలీసులు ధ్రువీకరించడం లేదు. ఇతనిపై విజయవాడకు చెందిన శ్రీనివాసులు కార్ల ఫైనాన్స్ విషయంలో మోసం చేసినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ కేసులోనే స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలుస్తోంది.

వారిని ఎందుకు బదిలీ చేశారు?

చిలకలూరిపేట బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిదుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి కేసు దర్యాప్తులో ఉన్న పోలీసుల్ని బదిలీ చేయడం కలకలం రేపింది. డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు, నాదెండ్ల ఎస్సై పుల్లారావు, ఏఎస్సైలు రోషిబాబు, సుబ్బారావు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీధర్, రూరల్ కానిస్టేబుల్ ఇర్మియా బృందం కేసును దర్యాప్తు చేస్తోంది. డీఎస్పీ, సీఐ మినహా మిగతా వారిని వేర్వేరు స్టేషన్లకు బదిలీ చేశారు. చిలకలూరిపేట పట్టణ ఠాణాకు చెందిన ఏఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు, సత్తెనపల్లి డీఎస్పీ కార్యాలయంలో ఇద్దరి సిబ్బందిని కొత్త దర్యాప్తు బృందంలో నియమించినట్లు సమాచారం.

అయిదు రోజుల కస్టడీకి ..

చిలకలూరిపేట గ్రామీణ: ప్రమాదానికి కారణమైన కేసులో జైలులో ఉన్న వెంకటనాయుడు సహా అయిదుగురు నిందితులను పోలీసులు కస్టడీకి ఇస్తూ చిలకలూరిపేట అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఐ.స్వాతి బుధవారం ఆదేశాలిచ్చారు. ఈనెల 4న చిలకలూరిపేట బైపాస్ రహదారిపై గణపవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందిన విషయం విదితమే. ఈ ఘటనలో నిందితులను ఈనెల 18 నుంచి 22 వరకు పోలీసులు విచారించనున్నారు.

రెడీమేడ్ వస్త్రాలకు ప్రసిద్ధి

చిన ముంబయిగా ప్రసిద్ధికెక్కిన చీరాల.. రెడీమేడ్ వస్త్రాలకు పెట్టింది పేరు. దాదాపు 300కు పైగా దుకాణాలు కామధేను కాంప్లెక్స్, ఎంజీ మార్కెట్, బెస్తపాలెం, పొలిమేర రోడ్డు, గడియార స్తంభం కూడలిలో ఉన్నాయి. ప్రధానంగా ముంబయి, కోల్‌కతా, దిల్లీ, అహ్మదాబాద్ ప్రాంతాల నుంచి వీటిని తెచ్చి స్థానికంగా విక్రయిస్తున్నారు. అన్ని దుకాణాల్లో కలిపి రోజుకు రూ.అరకోటి వరకు వ్యాపారం జరుగుతోంది. అదే పండగలు, శుభకార్యాల రోజుల్లో మరింత ఎక్కువ. చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు జిల్లా కేంద్రమైన బాపట్ల, అద్దంకి, చిలకలూరిపేట, నరసరావుపేట ప్రాంతాల నుంచి వినియోగదారులు ఇక్కడికి వచ్చి వస్త్రాలను కొనుగోలు చేయడం గమనార్హం. - న్యూస్‌టుడే, బెస్తపాలెం (చీరాల అర్బన్)

పర్యాటక ప్రగతికి ప్రాధాన్యం

బాపట్ల: రాజధాని అమరావతికి సమీపంలో ఉన్న సూర్యలంక బీచ్‌ను పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. అమరావతిలో సీఎం చంద్రబాబు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన బుధవారం మాట్లాడారు. పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పించటానికి స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద సూర్యలంకలో రూ.97.52 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వాడరేవు- పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారి నిర్మాణం దాదాపుగా పూర్తైందన్నారు. నూతన ఎన్‌హెచ్ ద్వారా హైదరాబాద్ నుంచి జిల్లాలోని బీచ్‌లకు రవాణా అనుసంధానత పెరిగిందన్నారు. ఐదు గంటల్లో రోడ్డు మార్గంలో పర్యాటకులు ఈ ప్రాంతానికి చేరుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీచ్ పర్యాటకానికి ఇస్తున్న ప్రోత్సాహంతో బాపట్ల, చీరాల, వేటపాలెం మండలాల తీర ప్రాంతంలో హోటళ్లు, రిసార్టుల నిర్మాణానికి రూ.వందల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే ప్రాజెక్టుల కోసం భూ బ్యాంకును సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ పర్యాటకులను ఆకర్షించేలా సూర్యలంక, పాండురంగాపురం, వాడరేవు, రామాపురం తీరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో హోటళ్లు, రిసార్టుల నిర్మాణం జరగాలని ఆదేశించారు.

సదస్సులో పాల్గొన్న కలెక్టర్ వినోద్‌కుమార్

తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణే నాట్స్ లక్ష్యం

గుంటూరు సాంస్కృతికం: నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్(నాట్స్) తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోందని ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని అన్నారు. బుధవారం రాత్రి నాట్స్ ఆధ్వర్యంలో గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జానపద కళా ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఉత్సవ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ప్రశాంత్ పిన్నమనేని మాట్లాడుతూ తెలుగునాట కనుమరుగవుతున్న జానపద కళలు ఎన్నో ఉన్నాయని, వాటన్నింటినీ భావితరాల కోసం పరిరక్షిస్తూ ప్రదర్శనలిస్తున్న కళాకారులను ఆదుకోవాలన్నారు. నాట్స్ ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి మాట్లాడుతూ ఇంతకుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి తమ సంస్థ కళాకారులకు చేయూతనిచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రజా గాయకుడు పీవీ రమణ నేతృత్వంలో జానపద సంక్రాంతి సంబరాలు పేరుతో కళాకారుల నృత్యరూపక ప్రదర్శన జరిగింది. శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయగోదావరి, కోనసీమ, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన కళాకారులతోపాటు మలినేని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినుల కోలాటం ప్రదర్శనలు ఆకర్షించాయి. ఇదే వేదికపై ఉత్తమ ఉపాధ్యాయులు, కవులు, కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో వేమూరి శ్రీనివాసరావు, ఎ.ఆంజనేయులు, డాక్టర్ ఈవీ నారాయణ, జన చైతన్యవేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణ రెడ్డి, కాకుమాను నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత హిందూ కళాశాల కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుంచి విజ్ఞాన మందిరం వరకు కళాకారుల ప్రదర్శన జరిగింది.

అరచేతిలో అనంత సమాచారం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతోపాటు, వివిధ రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకునే విద్యార్థుల కోసం భారత ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెచ్చింది. పాఠశాల విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకునేలా నాలుగు కోట్లకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ఉంచారు. అందులో పుస్తకాలే కాకుండా దిన, వార, పక్ష పత్రికలను నిక్షిప్తం చేశారు. ఖరక్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో డిజిటల్ గ్రంథాలయాన్ని రూపొందించారు. ఇందులో విషయ నిపుణుల వీడియోలు అందుబాటులో ఉంటాయి. పాఠశాల స్థాయి నుంచి కళాశాల వరకు ఇంజినీరింగ్, వైద్యం, న్యాయ విద్య, సంస్కృతం, సాహిత్యం ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో నిక్షిప్తం చేసి ఉంచారు.

ఉపయోగించుకోవడం ఇలా : స్మార్ట్‌ఫోన్, డెస్క్‌టాప్, లాప్‌టాప్‌లలో ఈ డిజిటల్ లైబ్రరీని అందరూ సులువుగా ఉపయోగించుకోవచ్చు. అందుకు తొలుత గూగుల్‌లోకి వెళ్లి ఎన్‌డీఎల్.ఐఐటీకేజీపీ.ఏసీ.ఇన్ లింక్‌పై క్లిక్ చేయాలి. డిజిటల్ లైబ్రరీ తెరచుకున్నాక మనకు ఏ అంశం కావాలో చదువుకోవచ్చు. సంబంధిత వీడియోలు వీక్షించొచ్చు. అవసరమైన వీడియోలను డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్‌ఐ) అని టైప్ చేసి ప్లేస్టోరు నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తద్వారా విద్యార్థులు అనంతమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు.

ఆహార భద్రత నాణ్యతపై పీజీ డిప్లొమా కోర్సు

బాపట్ల, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్రంలో తొలిసారిగా 30 సీట్లతో పంట కోత అనంతరం సాంకేతికత ఆహార భద్రత నాణ్యత పీజీ డిప్లొమా కోర్సు ప్రారంభించినట్లు అంగ్రూ వీసీ ఆర్ శారద జయలక్ష్మీ దేవి తెలిపారు. కళాశాలలో బుధవారం ఆమె మాట్లాడుతూ కోర్సు చేసిన విద్యార్థులకు ఆహార శుద్ధి, ఉత్పత్తి పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు లభించటంతో పాటు పారిశ్రామికవేత్తలుగా ఎదగటానికి దోహదపడుతుందన్నారు. కోర్సు కాలవ్యవధి ఏడాదిగా నిర్ణయించినట్లు తెలిపారు. ఏజీ బీటెక్, ఫుడ్ సైన్స్ బీటెక్, ఏజీ బీఎస్సీ, హార్టికల్చర్ బీఎస్సీ, హోంసైన్స్ బీఎస్సీ పూర్తి చేసిన విద్యార్థులు కొత్తకోర్సులో చేరటానికి అర్హులన్నారు. డీన్లు రమణ, మణి, కళాశాల ఏడీ డీడీ స్మిత్, ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఏడీ ఎంఎస్ బేగ్ తదితరులున్నారు.

జ్యోతి వెలిగిస్తున్న అంగ్రూ వీసీ శారద జయలక్ష్మీ దేవి

(c) eenadu

మీ డబ్బు మీ హక్కు పేరుతో ప్రత్యేక శిబిరం రేపు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ బ్యాంకుల్లో 1,80,832 లావాదేవీలు లేని ఖాతాల్లో రూ.33.90 కోట్ల నగదు నిల్వ ఉంది. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు మీ డబ్బు మీ హక్కు పేరుతో బాపట్లలో ఈ నెల 19న భావనారాయణ స్వామి ఆలయ సమీపంలోని యూనియన్ బ్యాంకు ప్రధాన బ్రాంచి పై అంతస్థులోని జిల్లా లీడ్ బ్యాంకు కార్యాలయంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. సరైన ధ్రువపత్రాలతో వచ్చి ఈ-కేవైసీ పూర్తి చేస్తే ఖాతాదారులు తమ సొమ్మును తిరిగి పొందవచ్చని ఎల్‌డీఎం శివకృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆక్వాకు అందలం..!

☛ రూ.88 కోట్లతో పార్కు నిర్మాణం

☛ పండుగప్ప, పీతల పిల్లల ఉత్పత్తికి ప్రణాళిక

బాపట్ల, నిజాంపట్నం, న్యూస్‌టుడే

జిల్లాలో ఆక్వా రంగ ప్రగతికి కీలక అడుగు పడింది. నిజాంపట్నం దిండిలో చేపడుతున్న సమీకృత ఆక్వా పార్కు నిర్మాణ పనులు వేగవంతం అవుతున్నాయి. ప్రస్తుతం భూమిని చదును చేసే పనులు జరుగుతున్నాయి. దీని నిర్మాణం పూర్తయితే సాగుదారులకు జిల్లాలోనే నాణ్యమైన పండుగప్ప, పీతల పిల్లలు లభ్యమవుతాయి. వారి ఆదాయం పెరుగుతుంది. రెండేళ్లలో పూర్తి చేసి ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించారు.

జేసీబీతో భూమి చదును

- పార్కు నిర్మాణానికి కేటాయించిన భూమి: 196 ఎకరాలు
- ప్రాజెక్టు వ్యయం: రూ.88.08 కోట్లు
- కేంద్రం వాటా: రూ.52.85 కోట్లు
- రాష్ట్ర ప్రభుత్వం వాటా: రూ.35.23 కోట్లు

- ఆక్వా పార్కు నిర్మాణానికి 2023 మే 16న గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసినా భూములు కేటాయింపులో వివాదం ఏర్పడింది. తొలుత 282 ఎకరాలు కేటాయించారు. తర్వాత మరో 50 ఎకరాలు పర్యాటకరంగానికి ఇచ్చారు. మడ అడవులు, సముద్ర భూమి ఉండటంతో పార్కు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించింది. మడ అడవులు, జలవనరుల భూమిని విడగొట్టి ఎలాంటి వివాదం లేని భూమిని ఆక్వా పార్కుకు కేటాయించింది. టెండర్ పిలిచి గుత్తేదారుడికి పనులు అప్పగించింది.
- పార్కులో పీతలు, పండుగప్పలు, వనామీ, టైగర్ రొయ్యల హేచరీలు నిర్మించనున్నారు. పీతలు, పండుగప్పల పిల్లల కోసం జిల్లా నుంచి రైతులు తమిళనాడు, పాండిచ్చేరికి వెళ్లి కొనుగోలు చేసి తెచ్చి చెరువుల్లో పోసి పెంచుతున్నారు. వీటి సాగు మంచి లాభదాయకంగా ఉంది. హేచరీలు నిర్మిస్తే నాణ్యమైన పిల్లలు జిల్లాలోనే లభిస్తాయి. సాగు విస్తీర్ణం పెరుగుతుంది. సాగుదారులకు దూరాభారం తప్పుతుంది. పండుగప్ప చేపలు మార్కెట్లో కేజీ రూ.400 నుంచి రూ.600 వరకు ధర పలుకుతున్నాయి. వీటిని తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు.
- సముద్రపు నాచు, రంగు చేపల పిల్లల ఉత్పత్తి ప్లాంట్లు స్థాపించనున్నారు. సముద్రపు నాచును ఔషధాలు, సౌందర్య ఉత్పత్తుల తయారీలో వినియోగిస్తున్నారు. తీరంలో దీని సాగు ద్వారా మత్స్యకారుల ఆదాయం పెరుగుతుంది. చేపలు లభించని అన్‌సీజన్‌లో నాచు విక్రయం ద్వారా ఆదాయం పొందటానికి అవకాశం ఉంది. రంగు, అలంకరణ చేపలు ఆక్వేరియంలో ఉంచి విక్రయించేలా మత్స్యకార మహిళలకు శిక్షణ ఇస్తే వారి జీవనోపాధి మెరుగవుతుంది. సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ ప్లాంటు నిర్మించనున్నారు. ఆహార ఉత్పత్తుల శుద్ధిపై మత్స్యకారులు, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి చిన్న చిన్న యూనిట్లు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించటం ద్వారా ఉపాధి కల్పన జరుగుతుంది. అలానే నీటి శుద్ధి ప్లాంటు నిర్మించనున్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ పనులు వేగంగా జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఆక్వా పార్కుతో ఆ రంగం మరింత పురోగమిస్తుందన్నారు.

బిడ్డకు జన్మనిచ్చి మహిళ మృతి

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: వైద్యుల నిర్లక్ష్యం ఓ మహిళ ప్రాణాన్ని బలిగొంది. ఈ ఘటన నరసరావుపేట ప్రాంతీయ ఏరియా వైద్యశాలలో బుధవారం జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా.. రెంటచింతల మండలం పాల్వాయిగేటు గ్రామానికి చెందిన ఎం.సాగరమ్మ (21) రెండో కాన్పు కోసం బుధవారం ఉదయం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. పరీక్షలు చేసిన వైద్య సిబ్బంది ఆపరేషన్ చేయాలని సూచించటంతో సాగరమ్మను థియేటర్‌కు తరలించారు. మగబిడ్డకు జన్మనిచ్చిన కొద్దిసేపటి తరువాత ఆమె మృతి చెందింది. శిశువు బాగానే ఉన్నాడని తెలిపారు. బాలింత ఎందుకు మృతి చెందిందో చెప్పాలంటూ బంధువులు నిలదీశారు. రక్తం తక్కువగా ఉండటంతో మృతి చెందిందని, తమకు ఎలాంటి సంబంధం లేదని వైద్య సిబ్బంది చెప్పటంతో మృతురాలి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తం తక్కువగా ఉన్నా ఆపరేషన్ ఎందుకు చేశారని, రక్తం కావాలంటే తెచ్చి ఇచ్చేవారమని, తమకు సమాచారం ఇవ్వలేదని, ఆపరేషన్ చేసిన వైద్యురాలి నిర్లక్ష్యం వల్ల తమ కుమార్తె మృతి చెందిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం బయటకు రానివ్వకుండా ఆమె పావులు కదుపుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై కొందరు అధికార పార్టీ నాయకులు ఆసుపత్రిలో చర్చలు జరపటం గమనార్హం.

ఫిర్యాదుదారుపై ఆర్డీవో ఆగ్రహం

ఆక్రమణ ఫిర్యాదుపై విచారిస్తున్న ఆర్డీవో రామలక్ష్మి

కొల్లూరు, న్యూస్‌టుడే: ఆధారాలు లేని ఫిర్యాదులు ఏమిటంటూ ఆర్డీవో రామలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతలో ఆమె పక్కన ఉన్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు కల్పించుకుని మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు ఇలాంటివి సుమారు 150 ఫిర్యాదులు చేశాడంటూ సదరు ఫిర్యాదుదారుపై ఆరోపణలు చేయడంతో ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల కొల్లూరుకు చెందిన మున్నంగి శ్రీనివాసరావు కొల్లూరు శివారు కేటీ కాలనీ సమీపంలోని మాగాణి పొలాల్లోకి వెళ్లే డొంక ఆక్రమణలకు గురైందని రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శికి ఫిర్యాదు చేశాడు. రైతులు వినియోగించుకునేందుకు వీలుగా ఈ డొంకలో మెరక వేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఆ ఫిర్యాదులో కోరాడు. ఇదే ప్రాంతంలో నర్రా వెంకట కృష్ణ, నాగిశెట్టి ఆంజనేయులు అనే రైతులు తమ పొలాల సమీపంలోని సుమారు అర ఎకరం ప్రభుత్వ భూమిని ఆక్రమించారని మరొక ఫిర్యాదు చేశాడు. దీంతో ఆర్డీవో రామలక్ష్మి సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆక్రమణలకు గురైందని చెబుతున్న ప్రదేశంలో డొంక లేదని, పొలాల్లోకి వెళ్లేందుకు కాలిబాట మాత్రమే ఉందని ఆమె స్పష్టం చేశారు. డొంక నిర్మాణం చేయడం కుదరదని తేల్చి చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, తుది తీర్పు వెలువడిన తరువాత అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పి విచారణ ముగించారు.

అక్టోబర్ 30న: చెరువును తలపించిన కుంకలమర్రు వద్ద పొలాలు

నేడు: భూమికి పచ్చని రంగు తొడిగినట్లు వరి పొలాలు

నాడు నిండా నీరు.. నేడు పచ్చని పైరు

కారంచేడు, న్యూస్‌టుడే: ఈ ఏడాది అక్టోబరు 30న మొంథా తుపాను వరదతో పొలాలన్నీ నీటమునిగి కర్షకుల కంట నీటి సుడులు తెప్పించాయి. పదిరోజులపాటు పొలాల్లో నీళ్లు నిలిచి పెట్టుబడి ఖర్చు నీళ్లపాలైందని ఆవేదన చెందారు. అధికారుల సహకారంతో రైతులు పొలాల్లో నిలిచిన నీటిని తోడేశారు. యుద్ధప్రాతిపదికన యూరియా, డీఏపీ, నీళ్ల మందులు చల్లి పంటను కాపాడుకునే ప్రయత్నం చేశారు. నీళ్లలో మునిగిన వరి పైరు క్రమంగా కోలుకుంది. పచ్చందాన్ని పరుచుకుని భూమికి రంగుతొడిగినట్లుగా కనువిందు చేస్తోంది. చెరువా.. పొలమా అని రైతులు అంగలార్చిన చోటే రైతులు కష్టకాలన్ని తట్టుకుని పంటను దక్కించుకున్నందుకు పడిన శ్రమను మరిచిపోయి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నత్రజని ఎరువు పొలంలోనే తయారు చేసుకోండి

మొక్కజొన్న మొక్కలను పరిశీలిస్తున్న ఆత్మ పీడీ వెంకటేశ్వరరావు, ఏడీఏ లక్ష్మి తదితరులు

గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: రైతులు పంట వ్యర్థాలను సద్వినియోగం చేసుకుంటే రెండో పంటకు కావలసిన నత్రజని ఎరువులను పొలంలోనే తయారు చేసుకునే వీలుందని ఆత్మ పీడీ జి.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గూడవల్లిలో రబీ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. పంట కోత వ్యర్థాలను పొలంలోనే దుక్కి చేయడం ద్వారా సేంద్రియ ఎరువు తయారు అవుతుందన్నారు. రెండో పంటకు కావలసిన పోషకాలు దీని ద్వారా అందుతాయన్నారు. కార్యక్రమంలో ఏరువాక జిల్లా సమన్వయకర్త అచ్యుత రాజు, ఏడీఏ ఎ.లక్ష్మి, ఏవోలు ఫరూక్, రమేష్, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ ఆలపాటి నరేంద్రం, పశువైద్యురాలు జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

చీరాల స్కానింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: వైద్యశాలల్లో డాక్టరు ఫీజులు, ల్యాబ్ టెక్నీషియన్, స్కానింగ్ రేట్ల వివరాలు బోర్డుపై రాసి అందరు చూసే విధంగా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి విజయమ్మ పేర్కొన్నారు. బుధవారం ప్రేమ్ హార్ట్ హాస్పిటల్, చీరాల స్కానింగ్ సెంటర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి గర్భిణిని స్కానింగ్ తీసే ముందు ఎఫ్ పత్రాన్ని పూర్తి చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. డాక్టరు బ్రహ్మం, మరియమ్మ ఉన్నారు.

99 శాతం పొగాకు రైతులకు నగదు చెల్లింపు

పొగాకు నిల్వ చేసిన గోదాము పరిశీలిస్తున్న కర్రోతు బంగార్రాజు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సీజన్‌లో పంటల సాగుకు ఎరువుల కొరత లేకుండా పీఏసీఎస్‌లకు, ఆర్ఎస్‌కేలకు రైతుల అవసరాలకు సరిపడా సరఫరా చేస్తామని ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. బాపట్లలో ఆయన బుధవారం పర్యటించారు. మార్క్‌ఫెడ్ తాత్కాలిక జిల్లా కార్యాలయం, రైతుల నుంచి కొనుగోలు చేసి పొగాకు నిల్వ ఉంచిన గోదాములను ఆయన పరిశీలించారు. ఛైర్మన్ మాట్లాడుతూ గోదాముల్లో పొగాకు నాణ్యత బాగుందన్నారు. ఆధార్ కార్డు సమస్య ఉన్న కొద్ది మందికి మినహా 99 శాతం రైతులకు చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. బాపట్లలో మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయాన్ని త్వరలో నిర్మిస్తామన్నారు. ఆయన వెంట డీఎం కరుణశ్రీ, అధికారులు ఉన్నారు.

క్రమబద్ధీకరించుకో.. విరివిగా వాడుకో..!

డిసెంబరు నెలాఖరు వరకు గడువు

కొత్తపేట(వేటపాలెం), న్యూస్‌టుడే

రాయితీ... (రూ.)		
కిలో వాట్స్	ఛార్జీలు	రాయితీపోగా చెల్లించాల్సింది
1	2,250	1,250
2	4,450	2,450
3	6.650	3,650
4	8,850	4,850
5	11,050	6,050

గృహాల్లో విద్యుత్తు వినియోగం సాధారణ స్థాయి కన్నా అధికంగా ఉంటే బిల్లు ఎక్కువగా వస్తోంది. దీని నుంచి ఉపశమనం పొందడానికి లోడ్ క్రమబద్ధీకరణ ఒక్కటే మార్గం. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ 30 వరకు 50 శాతం రాయితీతో క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారు. దీంతో చాలా మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఇంకా కొందరికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా గడువు ఈ నెలాఖరు వరకు పెంచినట్లు విద్యుత్తుశాఖ ఎస్‌ఈ జి.ఆంజనేయులు పేర్కొన్నారు.

జరిమానా తప్పదు.. ప్రతి ఇంటిలో ఏసీ, ఫ్రిజ్, వాషింగ్ మిషన్, గ్రీజర్, ఐరన్ బాక్సు, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువుల వినియోగం ఉంటోంది. దీంతో నియంత్రికపై విద్యుత్తు భారం పడుతోంది. తరచుగా సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్నట్లు గుర్తించి జరిమానా విధిస్తున్నారు. అదే లోడు క్రమబద్ధీకరించుకుంటే ఆ భారం తప్పుతుంది.

- ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు: 34,899
- దరఖాస్తుల ద్వారా వచ్చిన ఆదాయం: రూ.7.15 కోట్లు
- క్రమబద్ధీకరించిన లోడు: 58,081 కిలోవాట్స్

వివాహిత బలవన్మరణం

మృతురాలు కోకిల (25) (పాతచిత్రం)

ఆదిపూడి(కారంచేడు), న్యూస్‌టుడే : కుటుంబంలో తలెత్తిన వివాదాల నేపథ్యంలో బుధవారం మనస్తాపానికి గురై వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. మండల పరిధిలోని ఆదిపూడి గ్రామంలో కాల్వ పాండురంగా, కృష్ణ వేణి దంపతుల కుమార్తె కాల్వ కోకిల(25)కు ఐదేళ్ల క్రితం గుడివాడకు చెందిన ఎం.నాగసాయి ప్రవీణ్‌కుమార్‌తో వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల కుమారుడు చరణ్‌కౌశిక్ ఉన్నాడు. 10నెలల క్రితం కుటుంబంలో తలెత్తిన వివాదాలతో పుట్టింటికి వచ్చిన ఆమె ఈ ఏడాది ఆగస్టులో కారంచేడు పోలీస్ స్టేషన్‌లో భర్తపై కేసు పెట్టారు. భర్త గుడివాడలో విడాకుల కేసు వేయటంతో ఈనెల 8న కోర్టుకు హాజరయ్యారు. అప్పటి నుంచి ఆందోళనగా ఉన్నారు. బుధవారం కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుంది. మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

బాణసంచా దుకాణంలో చోరీ

చిలకలూరిపేట గ్రామీణ: చిన పసుమర్రు పరిధిలోని అన్నపూర్ణ ఫైర్‌వర్క్స్ సి-మార్ట్ బాణసంచా దుకాణంలో చోరీ జరిగింది. మంగళవారం రాత్రి దుకాణ యజమాని కొత్తూరి ప్రదీప్ తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం దుకాణం తెరిచి చూడగా టేబుల్ సొరుగు లాకర్‌లో ఉంచిన రూ.11.20 లక్షలు కనిపించ లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు హింసించారని ఆవేదన

కాళ్లకు తగిలిన దెబ్బలను చూపుతున్న బాధితుడు మధు

మార్టూరు, న్యూస్‌టుడే: పోలీసులు బట్టలూడదీసి కొట్టారని, వారితో ప్రాణహాని ఉందని కోనంకి గ్రామానికి చెందిన మందపాటి మధు వాపోయాడు. లేఖ ద్వారా పోలీసులకు తనకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. అందులో కూలి పనులు చేసుకునే తనకు స్థానికంగా ఉండే గోదాములో నిల్వ ఉంచిన మొక్కజొన్నలను ఉదయం, సాయంత్రం ఫొటోలు తీసి పంపించేలా పని కల్పించారని, ఈనెల 15న అర్ధరాత్రి గోదాము తాళాలు పగలగొట్టి ఉండటాన్ని ఫొటో తీసి కంపెనీ వారికి పంపించానని చెప్పాడు. 16న ఉదయం కంపెనీ వారు వచ్చి చూసి వెళ్లారని, సాయంత్రం కంపెనీ సూపర్‌వైజర్ మనోజ్‌తో పాటు కిషోర్, నరేష్‌లు వచ్చి ఫిర్యాదు చేయాలని తనను మార్టూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారని తెలిపాడు. వారు లోపలికి వెళ్లి వచ్చిన తర్వాత పోలీసులు తన బట్టలు విప్పి శరీరంపై పలు చోట్ల కొట్టి జైలులో పడవేశారని వాపోయాడు. ఈ విషయాన్ని ఎవరితోనూ చెప్పవద్దని భయపెట్టారని, తనకు ఏదైనా జరిగితే మార్టూరు పోలీసులదే బాధ్యత అంటూ బాధితుడు మధు లేఖ ద్వారా మీడియాకు వివరించాడు. తెదేపా కార్యాలయానికి చేరుకుని తనను పోలీసులు కొట్టిన తీరును పార్టీ శ్రేణులకు వివరించి అండగా నిలవాలని కోరాడు. తెదేపా నేతలు కె.కోమలి, సురేష్‌లు అండగా నిలుస్తామని మధుకు హామీ ఇచ్చారు. దీనిపై మార్టూరు సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ తమ సిబ్బంది కొట్టలేదని, కేవలం ఘటనపై విచారణ చేశామని తెలిపారు.

మహిళపై దాడి చేసిన కానిస్టేబుల్‌పై కేసు

నాగులుప్పలపాడు: మహిళపై దాడి చేసిన ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్‌పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రజియా సుల్తానా తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన బడుగు జెమిని భర్త కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మృతి చెందారు. కారుణ్య నియామకం కింద జెమిని ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నారు. చినగంజాం మండలం సంతరావూరుకు చెందిన శేఖర్‌బాబు ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా ఒంగోలులో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శేఖర్‌బాబు ఉద్యోగం ఇప్పిస్తానని ఆమెకు మాయమాటలు చెప్పి మంగళవారం కారులో చీరాల వైపు తీసుకెళుతూ దాడి చేశాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదుపై ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్‌పై మంగళవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గతంలో కూడా అతనిపై కేసులున్నాయన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి

కారంచేడు, న్యూస్‌టుడే : కారంచేడు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు పాలేటి సుబ్బారావు(102) బుధవారం సాయంత్రం మృతి చెందారు. గ్రామంలో యార్లగడ్డ కల్యాణ మండం ప్రాంతానికి చెందిన సుబ్బారావు కొద్దికాలంగా అనారోగ్యానికి గురై కన్నుమూశారు. పలువురు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297


శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము,
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా. సెల్. నెం. 9491000863
బహిరంగవేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి 2026 మహాశివరాత్రి మరియు 2026 - 2027 ఆర్థిక సంవత్సరమునకు వివిధ ఐటములకు హక్కులు పొందుటకుగాను బహిరంగవేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ది.02-01-2026 శుక్రవారము ఉదయం గం॥ 10.00 లకు కొండపైన దేవస్థానం కార్యాలయము వద్ద డిపార్టుమెంటు అధికారుల సమక్షమున బహిరంగవేలం, టెండర్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిర్వహించబడును.

ఇతర వివరములకు వెబ్‌సైట్‌లో www.apeprocurement.gov.in లాగిన్ అవ్వండి. మరిన్ని వివరములకు మరియు షరతులకు దేవస్థానము కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

కోటప్పకొండ క్షేత్రము వ్యవస్థాపక ధర్మకర్త
ది: 17-12-2025
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

NAGARAM PALEM

2BHK 1104 sft, west face flat no 104, Mullapudi enclave, Kannavarithota main road, Gnt. 9966092425, 9494534988.

HOUSE FOR SALE

GENERAL

కొల్లిపర గ్రామం, ఆలపాటి కల్యాణ మండపం దగ్గరలో 225 చ.గ.లు స్థలంలో ఇల్లు SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వుధర: 17.5 లక్షలు. 9603061724.

LAND FOR SALE

GENERAL

లీజుకు ఇవ్వబడును
తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలోని ఐస్ ఫ్యాక్టరీ వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వెనుక గల పొలం లీజుకు ఇవ్వబడును.
✆ 9502889673

PLOT FOR SALE

GENERAL

SALE:270 Sqyds openplot on the rear side (12'wideaccess) of 1st House, Mainroad, 14th lane, AT Agraharam, Guntur. 8142438370.

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజ ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

LEASE/ RENT

GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233.

JOBS

WANTED lady teachers for 3rd to 5th classes: EVS & English & PET for high school. Katuri Public School, Lalpuram, Guntur. Con: 94901 14496, 94908 48753.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరబందీ లేకుండా ఉన్న మగవారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు 12000/- రూ॥లు, సంవత్సరమునకు బోనస్: 40000/- రూ॥లు, మరియు భోజనం వసతి కల్పించబడును. సంప్ర: 9010299252.

అజయ్ టెక్స్‌టైల్స్, కొత్తపేట గుంటూరు. పనిచేయుటకు హెల్పర్స్ (యువకులు) కావలెను. అ: 10th/ ఇంటర్ పా/ ఫె. జీతం: 10K-11k. 85558 93938.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SENIOR CONSTRUCTION SITE INCHARGES గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: CIVIL Diploma మరియు CIVIL Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 4/19 బ్రాడీపేట, గుంటూరు నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్యభర్తలుగా ఉన్న వారు కావలెను. వెంటనే సంప్ర. ✆: 08632233291.

తెనాలి దగ్గర, దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్, క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 80961 61777.

అమరావతి ఇండస్ట్రియల్ స్పేర్స్ పేరేచర్ల ఆఫీస్ నందు పని చేయుటకు సేల్స్ & మార్కెటింగ్ లేదా కార్ డ్రైవింగ్ అనుభవం గల ఉద్యోగి కావలెను. 98123 34678.

ప్రముఖ కంపెనీలలో సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్. 10-15 వేలు, 8గం॥ డ్యూటీ, SSC పాస్, 20-50 సం॥. ✆ 85209 77729, 85209 77759.

WANTED
అవని రియల్ ఎస్టేట్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు స్టాఫ్ కావలెను.
1) మార్కెటింగ్ బ్రాంచ్ ఇంచార్జ్
2) సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్
3) సేల్స్ ఆఫీసర్స్
(శాలరీ + కమీషన్), సీనియర్స్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును.
అడ్రస్: అరండల్‌పేట, 13/2, గుంటూరు
ఇంటర్వ్యూ: ఉదయం 10 గం నుండి సాయంత్రం 5 గం॥ వరకు
సంప్ర: 98493 96765

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

సమస్యల పరిష్కార వేదిక రేపు

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరులోని తెదేపా నియోజకవర్గ కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆనందబాబు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరాయి.

20న మండల పరిషత్తు సమావేశం

చుండూరు, న్యూస్‌టుడే: ఈనెల 20న మధ్యాహ్నం 3గంటలకు చుండూరు మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో సుదీప తెలిపారు. సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీలతో పాటు ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

స్పందనకు వందనం

పైపులైనుకు మరమ్మతులు

రేపల్లె అర్బన్: రేపల్లె మండలం ఉయ్యూరువారిపాలెం వాటర్ ట్యాంకు వద్ద పైపులైనుకు లీకు ఏర్పడి నీరు వృథా అవుతోంది. సమస్యను ఈనెల 17న మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన బేతపూడి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు బుధవారం కార్మికులను పంపి పైపులైనుకు మరమ్మతులు చేయించారు.

19న కౌన్సిల్ హాల్లో బడ్జెట్ సమావేశం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో ఈనెల 19 ఉదయం 11 గంటలకు ఛైర్‌పర్సన్ కట్టా మంగ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరుగుతుందని కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు హాజరు కావాలని కోరారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

రేపల్లె: గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న అధికారులు, ఆరోగ్య సిబ్బంది

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ఈనెల 21న జరిగే చుక్కల మందు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని అధికారులు కోరారు. రేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఎంపీడీవో రవిబాబు, విశ్వేశ్వరం, మోర్లగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు కిశోర్, సాయి సిబ్బంది పాల్గొన్నారు.

భట్టిప్రోలు : స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఈనెల 21 నుంచి 23వరకు జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం తహసీల్దారు శ్రీనివాసరావు వైద్యసిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఎంపీడీవో ఎస్.వి.రమణ, వైద్యులు మొహసిన తాజ్, అబ్రహాం లింకన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘ అధ్యక్షుడు అలపర్తి ఆంజనేయులు

ఘనంగా పింఛనుదారుల దినోత్సవం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ చెరుకుపల్లి శాఖ బుధవారం వేడుక నిర్వహించింది. స్థానిక పెన్షనర్స్ హోంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా సంఘం అధ్యక్షుడు సుబ్బారావు హాజరయ్యారు. సంఘం నాయకులు మాట్లాడుతూ పింఛనుదారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా సంఘం పరంగా వారికి అండగా ఉంటామన్నారు. అనంతరం 70-75 సంవత్సరాలు నిండిన సంఘ సభ్యులకు సన్మానం చేశారు.

టీబీపై అవగాహన అవసరం

నగరం, న్యూస్‌టుడే: టీబీపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ అన్నారు. కళాశాలలో బుధవారం నిర్వహించిన టీబీ అవగాహన సదస్సులో వ్యాధి నిపుణులు కార్తీక్ మాట్లాడుతూ టీబీని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యాధికి పూర్తి స్థాయిలో మందులు, చికిత్స అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యాధి దరి చేరకుండా ఉండేందుకు వ్యాధిపై అవగాహనతో పాటు జీవనశైలిలో జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందన్నారు.

ఆలోచనాత్మకంగా సైన్సు ప్రదర్శన

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ): ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి సైన్సు ప్రదర్శనను గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎంఈవో నవీన్‌కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని పలు పాఠశాలల నుంచి 8, 9, 10 తరగతుల విద్యార్థులు పలు నమూనాలతో ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎంఈవో, హెచ్‌ఎం కవిత, ఉపాధ్యాయులు నమూనాలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రీసైక్లింగ్ చేస్తూ.. వ్యర్థాలు తగ్గిస్తూ..

ఆర్ట్స్ కళాశాల (బాపట్ల), న్యూస్‌టుడే

కాలుష్యాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్జీటీ) ఆదేశాల మేరకు పట్టణ శివారు జమ్ములపాలెంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో ప్రస్తుతం వ్యర్థాల గుట్టలను రీసైక్లింగ్ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. వ్యర్థాల నుంచి కంపోస్టు మట్టి, రాళ్లు, ప్లాస్టిక్ వస్తువులను యంత్రం ద్వారా వేరు చేస్తున్నారు. ఘన వ్యర్థాలను పారిశుద్ధ్య వాహనాల్లో గుంటూరు నగర శివారులోని జిందాల్ పవర్ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. గత వైకాపా హయాంలో గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో ప్లాస్టిక్, వ్యర్థాలు వేరు చేసే పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో అన్ని వ్యర్థాలు కలిసి వస్తుండటంతో జిందాల్ పవర్ ప్లాంట్ ప్రతినిధులు బాపట్ల నుంచి చెత్త తీసుకునేందుకు నిరాకరించారు. యార్డులో 60 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు గుట్టలుగా పడ్డాయి.

కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

వ్యర్థాలను వేరు చేస్తున్న యంత్రం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన డంపింగ్ యార్డు ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్జీటీ మార్గదర్శకాలు పాటిస్తూ యంత్రాల ద్వారా వ్యర్థాల నుంచి మట్టి, రాళ్లు, ప్లాస్టిక్‌ను వేరే చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. వ్యర్థాలు వేరు చేసే కార్యక్రమం ఇటీవల నూరు శాతం పూర్తయింది. టన్నుకు రూ.725 చొప్పున గుత్తేదారుడికి పురపాలక అధికారులు చెల్లిస్తున్నారు. యార్డులో ఏళ్ల తరబడి ఉన్న వ్యర్థాల గుట్టలు కరిగిపోయాయి. యంత్రంతో వేరు చేయగా వచ్చిన మట్టిని కంపోస్టు ఎరువుగా వాడుతున్నారు. లెగసీ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను గత అక్టోబరు2 నాటికి పూర్తి చేయాల్సి ఉన్నా అధిక వర్షాల వల్ల రెండు నెలలు ఆలస్యమైంది. ఎట్టకేలకు ప్రక్రియను ఇటీవల పూర్తి చేశారు. డంపింగ్‌యార్డులో నుంచి ఇంకా ఎనిమిది వేల టన్నుల వేరు చేసిన వ్యర్థాలను తరలించాల్సి ఉంది. రేపల్లె పురపాలక సంఘం నుంచి 5110 టన్నుల వ్యర్థాలు బాపట్ల ప్లాంట్‌కు రాగా వాటిని వేరు చేశారు. పురపాలక సంఘంలో రోజూ సేకరించిన వ్యర్థాలను యార్డుకు తీసుకురాకుండా వాహనాల ద్వారా జిందాల్ కంపెనీకి పంపిస్తున్నామని పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు.

ఐలవరంలో నగర సంకీర్తన

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని ఐలవరంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నగర సంకీర్తన ప్రారంభించారు. స్థానిక వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకుడు దివి రఘునాథ చక్రవర్తి ప్రభాతసేవ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సంకీర్తనను ప్రారంభించారు. పురవీధుల్లో భజన గీతాలు ఆలపించారు. నెలరోజులపాటు నగర సంకీర్తన జరుగుతుందని పేర్కొన్నారు.

సర్వే పక్కాగా నిర్వహించాలి

చెరుకుపల్లి, నగరం, చుండూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న ఏకీకృత కుటుంబ సర్వేను (యూఎఫ్‌ఎస్) పక్కాగా చేయాలని చెరుకుపల్లి, నగరం, చుండూరు ఎంపీడీవోలు మహబూబ్ సుభానీ, బొర్రా శ్రీనివాసరావు, సుదీప ఆదేశించారు. బుధవారం ఆయా మండల పరిషత్తు కార్యాలయాల్లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి సమగ్ర సమాచారం సేకరిస్తారన్నారు. డేటాలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు పొందడం సులభతరం అవుతుందన్నారు. దీనితో పాటు ఫ్యామిలీ కార్డు జారీ చేస్తారని తెలిపారు.

ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం

వేమూరు, న్యూస్‌టుడే: తెనాలి- వెల్లటూరు అడ్డ రోడ్డు నుంచి చంపాడు వరకు 1.45 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులను ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రారంభించారు. రూ.70లక్షల నిధులను కేటాయించినట్లు వివరించారు. పనుల్లో భాగంగా ఎస్సీ కాలనీలో రోడ్డు కోత పడిన చోట సైడ్ వాల్ నిర్మించారు. రహదారిపై కంకర తోలి చదును చేస్తున్నారు. ఈ రహదారి పనులు 2018లోనే మొదలు పెట్టారు. కొంతమేర జరిగిన అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు ఆగిపోయాయి. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

పేరం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, జనసేన నేతలు

గరుడాచలం నాయుడి విగ్రహం ఏర్పాటు చేస్తాం

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజల కోసం పేరం గరుడాచలం నాయుడు రూ.వందల కోట్ల విలువైన ఆస్తులు దానం చేశారని ఆయన విగ్రహాన్ని పట్టణంలోని చీలురోడ్డు కూడలిలో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. తూర్పు సత్రాన్ని ఆయన బుధవారం సందర్శించి నిర్మాణంలో ఉన్న కర్మకాండల భవనాన్ని పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణ వల్ల పట్టణంలో తొలగించిన నేతల విగ్రహాలను తిరిగి అక్కడే ఏర్పాటు చేయాలా లేదా వేరే ప్రాంతంలో ప్రతిష్ఠించాలా అన్న విషయంపై ప్రజాభిప్రాయ సేకరణ చేసి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. తూర్పు సత్రం కమిటీ ఛైర్మన్ తులసికుమారి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ సోమయ్య, తెదేపా పట్టణాధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు.. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిధిలోని ఈతేరు ఆర్‌ఎస్‌కే వద్ద ధాన్యం కొనుగోలును ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యంలో తేమ శాతం కొలిచే పరికరాన్ని పరిశీలించారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

మాట్లాడుతున్న డీఆర్వో గంగాధర్

బాపట్ల: యేసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని డీఆర్వో గంగాధర్ గౌడ్ అన్నారు. కలెక్టరేట్లో సెమీక్రిస్మస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. క్రిస్మస్ కేకును డీఆర్వో కోశారు. ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయ, క్షమా గుణాలకు ప్రతి రూపమే క్రీస్తు అని పేర్కొన్నారు. అధికారులు, ఉద్యోగులు మంచి మనసుతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఏపీ పబ్లిక్‌సర్వెంట్లు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం జరుపుకునే గొప్ప పర్వదినం క్రిస్మస్ అని పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ వెంకట రమణ, పరిపాలన విభాగం అధికారులు పాల్గొన్నారు.

వారికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించండి

నూతన కార్యవర్గంతో ఎస్టీ నాయకులు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని యానాదుల సంఘం రాష్ట్ర నాయకుడు వెంకట సుబ్బారావు కోరారు. యానాదుల యువత ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాపట్లలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అందించి యానాదుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం బాపట్ల యానాదుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఛైర్మన్‌గా కె.వి. ప్రసాద్, అధ్యక్షుడిగా రమేష్ ఎన్నికయ్యారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం



అలంకరణలో వేణుగోపాలస్వామి

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస పూజలు ప్రారంభించారు. ఈసందర్భంగా గోదాదేవి, రంగనాయక స్వామికి ఆవు పాలతో అభిషేకం, అష్టోత్తర శతనామ పూజలు చేశారు. భక్తులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈదులమ్మతల్లికి.. బేతపూడి(బాపట్ల టౌన్), న్యూస్‌టుడే: బేతపూడి గ్రామంలో బుధవారం రాత్రి ఈదులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

19న కాలభైరవస్వామికి.. అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు శివాలయంలోని కాలభైరవ స్వామికి ఈనెల 19వ తేదీన అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు జరుగుతాయని అర్చకుడు రామకృష్ణ తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

అయ్యప్పస్వాముల పడిపూజ

పడిపూజ చేస్తున్న భక్తులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ధర్మశాస్త్ర అయ్యప్ప అన్నదాన సేవా సమితి నిర్వహిస్తున్న చద్ది వితరణ కార్యక్రమం త్వరలో ముగుస్తున్న సందర్భంగా బుధవారం రాష్ట్ర తెదేపా బీసీ విభాగం ఉపాధ్యక్షుడు దివి రాంబాబు వేణుగోపాల స్వామి దేవాలయంలో అయ్యప్ప పడిపూజ నిర్వహించి వచ్చిన స్వాములకు చద్ది వితరణ చేశారు. పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన స్వాములు చేసిన భజన సంకీర్తనలతో పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

జిల్లా కేంద్రానికి గుంతల దారే దిక్కా!

బాపట్లను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వాధికారులు రవాణా సదుపాయాలు కల్పించడం మరిచారని తీరం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేపల్లె నుంచి బాపట్లకు నిర్మించిన ఆర్‌అండ్‌బీ రోడ్డు ఆక్రమణలతో డొంక రోడ్డును తలపిస్తోంది. రేపల్లె నుంచి నగరం వరకు రెండు వరుసల రోడ్డును గత తెదేపా ప్రభుత్వం నిర్మించింది. నగరం నుంచి పిట్టలవానిపాలెం వరకు పది కిలోమీటర్ల మేర ఉన్న సింగిల్ లైన్ రోడ్డు అధ్వానంగా మారింది. గత అయిదేళ్ల పాలనలో రహదారి అభివృద్ధిని విస్మరించడంతో దారి మరింత ఛిద్రమైంది. దీని వల్ల రేపల్లె నుంచి బాపట్లకు రాకపోకలు నిర్వహించే ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు తరచూ మరమ్మతులకు గురికావడంతో పాటు ప్రమాదాలకు గురవుతున్నాయి. దీనికి తోడు ఉన్న రహదారిని స్థానికులు ఆక్రమించడంతో ఆర్‌అండ్‌బీ రోడ్డు వీధి రోడ్డులా మారింది. ఆక్రమణలు తొలగించి నగరం నుంచి పిట్టలవానిపాలెం వరకు రెండు వరుసల రహదారి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉల్లిపాలెం (నగరం)**

నిలువునా నిర్లక్ష్యం

ఆరుంబాక ఎస్సీ కాలనీ చివర బలసులపాలెం రోడ్డులో విద్యుత్తు స్తంభానికి నిలువెల్లా పిచ్చి తీగలు అల్లుకున్నాయి. సింగిల్ లైన్ విద్యుత్తు తీగతో సమీపంలోని పొలాలకు, కొద్ది నివాసాలకు విద్యుత్తు సరఫరా అందిస్తున్నారు. ఊరి చివర కావడంతో అధికారులు పట్టించుకోవడం లేదని, స్తంభం చుట్టూ, తీగలకు కూడా పిచ్చి తీగలు అల్లుకున్నాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఆరుంబాక (చెరుకుపల్లి)

కొళాయిల సమస్య పట్టేదెవరికి?

చావలి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తాగునీటి అవసరాల నిమిత్తం ఏడాది క్రితం కొళాయిలు ఏర్పాటు చేశారు. కానీ వాటికి ట్యాప్‌లు బిగించలేదు. అవి నిరుపయోగంగా మారాయి. సమస్యపై ఎంఈవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడి కొళాయిలను వినియోగంలోకి తెస్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, చావలి (వేమూరు)

డంపింగ్ యార్డు కాదు కరకట్టే

రేపల్లె మండలం లక్ష్మీపురం వద్ద కరకట్ట డంపింగ్ యార్డును తలపిస్తోంది. గ్రామంలో సేకరించిన చెత్తాచెదారాన్ని కార్మికులు అక్కడికి చేర్చి గుట్టగా పోస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే వ్యర్థాలు కృష్ణానదిలోకి చేరి నీరు కలుషితంగా మారుతుంది. తద్వారా మత్స్య సంపదకు ప్రమాదం తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి కరకట్టపై వ్యర్థాల గుట్టలను తొలగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత

బాపట్ల, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ వ్యవస్థలు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత వచ్చాయని ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఏడీ ఎంఎస్ బేగ్ అన్నారు. కళాశాలలో ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీఐ దరఖాస్తు చేసే విధానం వివరించారు. చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగటానికి ఆర్టీఐ దోహదపడుతుందన్నారు. శక్తివంతమైన చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహాయ ఆచార్యులు సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటి శ్లాబు పెచ్చులు ఊడిపడి మహిళకు గాయాలు

కొల్లూరు, న్యూస్‌టుడే: ఇంటి శ్లాబు పెచ్చులు ఊడి, ఫ్యాన్‌తో సహా కింద పడడంతో ఓ మహిళ గాయపడిన సంఘటన బుధవారం స్థానిక గాంధీనగర్‌లో చోటు చేసుకుంది. మాగం లక్ష్మి తన ఇంటిలో మంచంపై నిద్రిస్తుండగా శ్లాబ్ పెచ్చులు ఫ్యాన్‌తో సహా ఊడి ఆమె మీద పడడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే చుట్టపక్కల వారు ఆమెను వైద్యశాలకు తరలించారు.

భార్య అదృశ్యంపై కేసు

బాపట్ల, న్యూస్‌టుడే: రాజస్థాన్‌కు చెందిన బీర్‌లాల్ కాల్ బిలియా ఐదేళ్ల క్రితం కుటుంబంతో ఉపాధి నిమిత్తం బాపట్ల వచ్చాడు. దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చెరుకు రసం విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 12న సతీమణి పార్వేదేవి ఇంట్లో నుంచి విజయవాడ వెళ్లి ఫోన్ చేసి రైలులో రాజస్థాన్ రాష్ట్రంలో స్వగ్రామానికి వెళ్తున్నట్లు చెప్పింది. ఆమె అక్కడికి చేరుకోలేదు. భార్య అదృశ్యంపై అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.

జూదరులపై.. **బాపట్ల, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని పూండ్లలో జూద స్థావరంపై బాపట్ల గ్రామీణ పోలీసులు బుధవారం మెరుపుదాడి చేశారు. ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.12,500 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

శక్తి యాప్‌తో భద్రత

విద్యార్థినులతో కలిసి గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న ఎస్సై చంద్రావతి

బాపట్ల, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్లో శక్తి యాప్ ఉంటే మహిళలు, బాలికలకు పోలీసు భద్రత సత్వరమే లభిస్తుందని ఎస్సై చంద్రావతి అన్నారు. పట్టణంలోని విద్యాసంస్థల్లో శక్తి బృందాల ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన సదస్సులు బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అతివలు, చిన్నారులపై నేరాల నిరోధానికి పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇచ్చి పని చేస్తోందన్నారు. బాల్య వివాహాలు చట్టప్రకారం నేరమన్నారు. ఎక్కడైనా జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, చైల్డ్‌లైన్ 1098చ, గృహహింస హెల్ప్‌లైన్ 181, మహిళలు వేధింపులపై 1091, సైబర్ నేరాలకు గురైతే బాధితులను ట్రోల్ ఫ్రీ నంబరు 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

చుట్టేస్తూ.. తరలిస్తూ

యాంత్రీకరణతో తగ్గిన పనిభారం

కోత యంత్రాలు వచ్చిన తర్వాత కోత..నూర్పిడి ఏక కాలంలో నిర్వహించడంతో ధాన్యం గంటల వ్యవధిలోనే ఇళ్లకు చేరుతోంది. అనంతరం మిగిలిన వరిగడ్డి మోపులుగా కాకకుండా బేలర్ యంత్రంతో చుట్టలుగా చుట్టి వాటిని పశువులకు మేతగా వినియోగిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో తీరంలో అధికంగా ఇలా యంత్రాలతో ధాన్యాన్ని ఇళ్లకు తరలిస్తుండగా, మిగిలిన గడ్డిని ఇలా చుట్టలుగా చుడుతున్నారు.
– న్యూస్‌టుడే, కనగాల, గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), పిట్టలవానిపాలెం

జిల్లాలో మొత్తం గడ్డి ఉత్పత్తి
3.50లక్షల టన్నులు

స్థానికంగా వినియోగావసరం
దాదాపు 2.55లక్షల టన్నులు

ఎగుమతి చేసేది
95వేల టన్నులు

పొలం నుంచి తరలించేందుకు సిద్ధంగా గడ్డి చుట్టలు

తేలికగా తరలించవచ్చు

సంప్రదాయ కోత.. కుప్పలు వేసి నూర్పిడి చేసిన తరువాత వచే గడ్డి పొడవుగా ఉంటుంది. పశువులు ఈ గడ్డినే తింటాయి. వీటిని తరలించడం తేలికతో పాటు .వాములుగా వేసుకుంటున్నాం. ఎండిన తరువాత పశువులకు మేతగా వేస్తున్నాం. ప్రసుతం ఈ గడ్డి చుట్టలకు గిరాకీ ఉంది. ఎకరా గడ్డి చుట్టలు రూ.5వేలకుపైగా ఉంటోంది. దూరప్రాంతాల నుంచి వచ్చి ఈ గడ్డిని కొని రైతులు తీసుకెళ్తున్నారు.
-ఎస్.రామయ్య, రైతు, పొన్నపల్లి

పశువులకు వైద్య పరీక్షలు

మందులు అందజేస్తున్న డాక్టర్ వేణుగోపాల్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఉచిత వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ సూచించారు. రేపల్లె మండలం వడ్డివారిపాలెంలో బుధవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గైనకాలజీ నిపుణుడు సుధాకర్ 135 పశువులకు గర్భకోశ తదితర పరీక్షలు చేశారు. సత్యసాయి ట్రస్టు వారు 50 కిలో మినరల్ మిక్సర్, 10 లీటర్ల లివర్ టానిక్, కాల్షియం, ఎదకు రావడానికి మందులు, 50 జామ మొక్కలు పాడి రైతులకు అందజేశారు.

పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా గో కల్యాణోత్సవాలు

బాపట్ల, న్యూస్‌టుడే: పడమర బాపట్ల మహర్షి ఆశ్రమ గోశాలలో కామాక్షి ఏకాంబరేశ్వర గో కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గోశాలలో గోపూజ సర్వదేవతా క్షేత్రపాల హోమం, లక్ష్మీనారాయణ హరిద్రా కుంకుమార్చన చేశారు. గోమాతలకు లగ్న పత్రిక ఉత్సవాన్ని నిర్వహించారు. నిర్వాహకులు బాబూనాగేంద్ర, తాండ్ర ఫణి ప్రకాష్ శర్మ, విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

కొనంకి(మార్టూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన చేసేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎంఈవో వస్రాం నాయక్, సర్పంచ్ మోరపాకుల సతీశ్ అన్నారు. మండలంలోని కోలలపూడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం స్వర్గీయ మోరపాకుల వెంకటస్వామి, రమేశ్ చక్రవర్తి జ్ఞాపకార్థం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు తాటి నాగార్జున, కందిమళ్ల రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై దృష్టి

చీరాల అర్బన్: ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌ను డీఎస్పీ మహ్మద్ మొయిన్ బుధవారం రాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ కేసులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ప్రధానంగా ట్రాఫిక్, పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని, రౌడీ షీటర్ల కదలికపై నిఘా పెట్టాలని ఆదేశించారు. తనిఖీల్లో సీఐ ఎస్.సుబ్బారావు, మహిళా ఎస్సైలు రాజ్యలక్ష్మి, వాణిశ్రీ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

మున్నంగి లక్ష్మి వయసు 73 సంవత్సరాలు బాపట్ల పట్టణం రామకృష్ణాపురం డోర్ నెంబర్ 1-1-1A సంబంధించిన దస్తావేజు నెంబరు 2806/2002 గల డాక్యుమెంట్స్ ది.6-12-2025 ఇల్లు మారుతుండగా పోయినవి కావున ఎవరికైనా దొరికిన యెడల పట్టణ పోలీస్ స్టేషన్ వారికి గాని ఈ క్రింది నెంబర్ 9848223939 గాని తెలియజేయగలరు.

यूनियन बैंक Union Bank of India
అమర్తలూరు బ్రాంచి (00101)
మెయిన్ రోడ్, అమర్తలూరు, అమర్తలూరు మండలం, బాపట్ల జిల్లా, ఏ.పి.-522325. ఫోన్ : 9321932076
ఇ-మెయిల్ : ubin0800104@unionbankofindia.bank.in

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు) : 1. మెస్సర్స్ ఇందిర బ్రిక్ ఇండస్ట్రీ, యజమానురాలు: శ్రీమతి అడుసుమిల్లి ఇందిర, భర్త: ఎ.వీరయ్య, హౌస్ నెం.1-82, తురుమెల్ల గ్రామం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522312, **2. శ్రీ అడుసుమిల్లి రామ్ ప్రసాద్ (హామీదారు),** తండ్రి: ఎ.వీరయ్య, హౌస్ నెం.1-82, తురుమెల్ల గ్రామం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522312.
విషయం: బ్యాంక్ వారికి మెస్సర్స్ ఇందిర బ్రిక్ ఇండస్ట్రీ యొక్క యజమానురాలు: శ్రీమతి అడుసుమిల్లి ఇందిర & శ్రీ అడుసుమిల్లి రామ్ ప్రసాద్ (హామీదారు) ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమర్తలూరు బ్రాంచి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2)** క్రింద **ది.31-07-2025న** డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.04-11-2025న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6/ 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు
ఉయ్యూరు యస్ఆర్ఓలో రిజిస్టర్ కాబడిన ది.09-04-2015 నాటి విక్రయ దస్తావేజు నెం.1804/2015 ప్రకారం: కృష్ణా జిల్లా, జి. కొండూరు మండలం, చెవుటూరు గ్రామ పంచాయతీ, సర్వే నెం.288/1 నందు 300 చ॥గ॥లు లేదా 250.8 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి **హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు గల రోడ్డు-51'0, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు గల రోడ్డు-53'0, **పడమర:** ప్లాట్ నెం.235 యొక్క స్థలము-51'0, **ఉత్తరం:** ప్లాట్ నెం.247 యొక్క స్థలము-53'0.
స్థలం: అమర్తలూరు, తేది: 09-12-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

(c) eenadu

చీరాల

•చీరాల •అద్దంకి •పర్చూరు

మంత్రి దృష్టికి కల్వర్టు సమస్య

కురవానిపాలెం(మేదరమెట్ల): కొరిశపాడు మండలం కురవానిపాలెం సమీపంలో మేదరమెట్ల మేజర్ కాలువపై ఉన్న కల్వర్టు గోడలు కూలిపోయి ప్రమాదకరంగా మారింది. తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని రెండు రోజుల క్రితం రావినూతల వెళ్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి స్థానిక తెదేపా నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్ తీసుకెళ్లారు. సమస్యపై మంత్రి స్పందించారు. వెంటనే అధికారులతో మాట్లాడారు. కాలువను వెడల్పు చేసి వంతెన ఏర్పాటు చేయాలని సూచించారు. అప్పటి వరకు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రతిభ చాటి.. బహుమతి సాధించి

ఉడేనగర్ (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం విజ్ఞాన భారతి హైస్కూల్‌లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో నిఖిలేష్ చౌదరి, శ్రీనిధి, హారికలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల డైరెక్టర్ భూపేంద్ర ఈనాడు తరపున జ్ఞాపికలను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు షేక్ కరీముల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో పాఠశాల ప్రతినిధులు

చేపల చెరువుల పరిశీలన

మేదరమెట్ల, న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం తమ్మవరం, అనమనమూరు గ్రామాల్లో సాగు చేస్తున్న చేపల చెరువులను తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి బుధవారం పరిశీలించారు. చెరువులను ఎన్ని ఎకరాల్లో సాగుచేస్తున్నారు, చెరువుల్లో వ్యర్థాలు వేస్తున్నారా తదితర అంశాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో చేపల చెరువులు సాగు చేస్తున్నవారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిశీలించిన అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వీఆర్వో యలమందరావు, సర్వేయర్ శేఖర్, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉచిత ఆధార్ శిబిరాలు

మార్టూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆధార్ క్యాంపులను సద్వినియోగించుకోవాలని ఎంఈవో వస్రాం నాయక్ కోరారు. బుధవారం మండలంలోని కోనంకి, మార్టూరు, రాయల్ జూనియర్ కాలేజీల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను పరిశీలించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈక్యాంపుల్లో తమ ఆధార్ సంబంధిత సమస్యలను సరిచేసుకోవాలని కోరారు. ✦ మార్టూరు ఎస్టీ కాలనీలోని పాఠశాలను ఎంఈవో పరిశీలించారు. తెలుగు, ఆంగ్లం, గణితంలో రాయడం, చదవడం వంటి అంశాల్లో ప్రావీణ్యం సాధించాలని కోరారు.

ప్రత్యేక నైపుణ్యం.. ప్రతిభ విభిన్నం

క్విజ్, వ్యాసరచన పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులు

కొండమంజులూరు, జె.పంగులూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు వివిధ పోటీల్లో పాల్గొని సత్తాచాటుతున్నారు. ఉపాధ్యాయుల నుంచి మెలకువలు నేర్చుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారు. వ్యాస రచన, క్విజ్, వృత్తిప్రావీణ్యం వంటి పోటీ పరీక్షల్లో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారే కొండమంజులూరు పాఠశాలకు చెందిన విద్యార్థులు. వారిని గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇమ్మడి అనిత ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దారు. వారి ప్రోత్సాహంతో 'సూపర్ జీనియస్-సూపర్ సేవింగ్స్', కౌశల్, వృత్తి ప్రావీణ్యం వంటి పోటీ పరీక్షల్లో సత్తా చాటారు.

డాక్టర్ కావాలని..

క్విజ్ పోటీల్లో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీలకు ఎంపికయ్యాను. రోజు జరిగే తరగతులతో పాటు సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రత్యేకంగా శిక్షణతో చక్కని ఫలితాలు సాధించాను. ఉన్నత చదువులు పూర్తి చేసి డాక్టర్ కావడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. - ఎండ్లూరి వర్షశ్రీ

ఇంజినీర్ కావడమే లక్ష్యం

సాంకేతికతను ఉపయోగించుకొని సూపర్ జీనియస్- సూపర్ సేవింగ్స్ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచా. కర్నూలులో ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నా. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వ్యాసరచన పోటీలో సత్తాచాటాను. ఇంజినీరు కావడమే లక్ష్యం. - పవన్ గోపికృష్ణ, చాతరాజుపల్లి

ఉపాధ్యాయుడు అవుతా

రిటైల్ స్మార్టు బజార్లో బిల్లింగ్, సెల్ఫ్ పేమెంట్, ఆటోమెటిక్ వెండింగ్ చాక్లెట్ మిషన్ వంటి అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచా. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో ఉపాధ్యాయుడిగా స్థిరపడి తల్లిదండ్రులను బాగా చూసుకోవడమే లక్ష్యం. - హర్షవర్ధన్‌రెడ్డి, చక్రవరం

ఐపీఎస్ కల

ఇటీవల నిర్వహించిన విద్యార్థుల అసెంబ్లీకి అద్దంకి నియోజకవర్గం నుంచి విద్యాశాసన సభ సభ్యునిగా పాల్గొన్నా. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పలువురి గుర్తింపు నిచ్చింది. నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిపై ప్రశ్న అడగాలని భావించాను. అవకాశం రాలేదు. భవిష్యత్తులో ఐపీఎస్ కావడమే లక్ష్యంగా పెట్టుకున్నా. - జాకబ్ జపాన్ శాస్త్రి

విద్యుత్తు పొదుపు అందరి బాధ్యత

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యుత్తు ఉద్యోగులు

ఉడేనగర్ (చీరాల), న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు చేయటం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆశాఖ ఈఈ కె.జాన్‌డేమస్ పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఈఈ మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపు చేసి భావితరాలకు వెలుగునిద్దామన్నారు. ప్రకృతి వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాల కోసం సౌరవిద్యుత్తును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల నుంచి ప్రారంభమైన ప్రదర్శన గడియారస్తంభం కూడలి వరకు సాగింది. ఈసందర్భంగా విద్యుత్తు పొదుపు పాటిస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల, వేటపాలెం, పర్చూరు డీఈలు ఎం.హరిప్రసాదరావు, పి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాసులు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

31 వరకు సర్దార్ పటేల్ జయంత్యుత్సవాలు

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

చక్రాయపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే : చక్రాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద బుధవారం స్వయంజ్యోతి మహిళామండలి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈనెల 31 వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు హాజరయ్యారు. వివిధ విభాగాల్లో ఎంపిక చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరాంజనేయులు, ప్రమీలారాణి, షంషుద్దీన్, అంకారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ✦ కౌశల్ పోటీల్లో జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను మైలవరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. నాగేశ్వరరావు అభినందించారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

విశ్రాంత ఉద్యోగులను సత్కరిస్తున్న నిర్వాహకులు

చినగంజాం, అద్దంకి, చీరాల, న్యూస్‌టుడే: చినగంజాం బావనారాయణ కల్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వ మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఏడుగుండ్ల నాగేశ్వరరావు, గంటా వెంకటస్వామి ఆధ్వర్యంలో సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా 75 ఏళ్లు నిండిన విశ్రాంత ఉద్యోగులైన ఏసీటీవో పర్వతరెడ్డి హరిబాబు, విశ్రాంత సబ్‌ఇన్‌స్పెక్టర్ నరహరి సత్యనారాయణ, విశ్రాంత హెడ్‌కానిస్టేబుల్ గంటా వెంకటస్వామి, విశ్రాంత కోర్టు సూపరింటెండెంట్ మార్కాపురం వెంకట రామారావు, విశ్రాంత హెడ్‌మాస్టర్ ఎండీ హబీబుల్లాలను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ విశ్రాంత కమిషనర్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, రాజభవన్ విద్యుత్తుశాఖ విశ్రాంత ఈఈ కుర్రి రామసుబ్బారావులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ✦ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు ఆద్యుడు 'నకారా' అని అద్దంకి ఉపఖజానాధికారి షేక్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. అద్దంకి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భాగ్యనగర్ కార్యాలయం వద్ద 'పెన్షనర్ల దినోత్సవాన్ని' నిర్వహించారు. ఈసందర్భంగా పెన్షన్ పొందేందుకు పోరాటం చేసిన దివంగత 'నకారా' విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపఖజానాధికారి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ✦ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనిస్తామని ట్రజరీస్, అకౌంట్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.మోహనరావు పేర్కొన్నారు. పాపరాజుతోటలోని బాపనమ్మ కల్యాణమండపంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం అధ్యక్షుడు బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

అద్దంకి: ప్రకృతి వ్యవసాయం నమూనా

చీరాల: విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అద్దంకి, వేటపాలెం, కారంచేడు, బల్లికురవ, చీరాల అర్బన్, న్యూస్‌టుడే: వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీయొచ్చని చీరాల ఉపవిద్యాధికారి డి.గంగాధర్, ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన బుధవారం జరిగింది. ప్రదర్శనను చీరాల ఉపవిద్యాధికారి డి.గంగాధర్ ప్రారంభించారు. మండలంలోని పాఠశాలల నుంచి 35 ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయి. ఇందులో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం విద్యార్థినులు తయారు చేసిన ప్రకృతి వ్యవసాయం, శుద్ధజలాల వినియోగం వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ✦ దేశాయిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల విభాగంలో జడ్పీ పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలు బత్తుల నీలిమ రూపొందించిన ప్రకృతి వనరు-సుస్థిర అభివృద్ధి ప్రాజెక్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. విద్యార్థి వ్యక్తిగత ప్రదర్శనలో షేక్ సీమా ఫిర్దోస్ బహుమతి వరించింది. ✦ కారంచేడు వైఎన్ ఉన్నత పాఠశాలలో గౌతమబుద్ధ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ రాఘవయ్య పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు. మండలంలోని ఐదు పాఠశాలలకు చెందిన 30మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ✦ పేరాల ఏఆర్ ఉన్నత పాఠశాలలో ఈపూరుపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థిని నాగ శేషారత్నం, జట్టు విభాగంలో అక్షయ, పాల్ శ్యామ్యూల్ (ఈపూరుపాలెం బాలురు), ఉపాధ్యాయ విభాగంలో ఆంజనేయులు (గవినివారిపాలెం జడ్పీ) విజేతలుగా నిలిచారు. ✦ బల్లికురవ మండలంలోని కొణిదెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఈ నెల 19న బాపట్లలో జరిగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

సిబ్బందికి సూచనలిస్తున్న బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు

సంతమాగులూరు, న్యూస్‌టుడే: నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారి, అమరావతి-అనంతపురం జాతీయ రహదారులు సంతమాగులూరు సర్కిల్ పరిధిలో ఉన్నందున ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు ఆదేశించారు. సంతమాగులూరు పోలీసు స్టేషన్‌ను బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. కేసుల పూర్వపరాలపై సమీక్షించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఏల్చూరు కూడలిలో ఆక్రమణల తొలగింపును పరిశీలించారు. తదుపరి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు అందించారు. కార్యక్రమంలో సీఐ కె.వెంకట్రావు, ఎస్సై ఎం.పట్టాభిరామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కట్టడాలే.. జనం కనిపించరు!



పట్టణానికి దూరంగా గృహ సముదాయం

అద్దంకి పట్టణానికి దూరంగా, మూడు దశాబ్దాలుగా బ్రహ్మానందం కాలనీ నిరుపయోగంగా ఉంది. పట్టణానికి చెందిన పలువురు పేదలు నివసించేందుకు వీలుగా కాలనీ నిర్మించారు. దీనికోసం అద్దంకికి చెందిన బ్రహ్మానందం కృషి చేయడంతో ఆయన పేరుతో కాలనీని పిలుస్తున్నారు.. ఇక్కడ కట్టడాలు మాత్రమే కనిపిస్తున్నాయి. ఎవరూ నివాసం ఉండటం లేదు. పట్టణానికి కి.మీ. దూరంలో ఇది ఉంది. తక్షణం స్థలం, లబ్ధిదారుల వివరాలు తెలుసుకుని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. **న్యూస్‌టుడే, అద్దంకి**

కుక్కల గుంపుతో జనం బెంబేలు

సోపిరాల బస్టాండ్ కూడలిలో శునకాలు

చినగంజాం మండల కేంద్రానికి సోపిరాల బస్టాండ్ కూడలి ప్రధాన ప్రాంతం. చీరాల, ఒంగోలు పట్టణాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆగే చోటు ఇది. ప్రయాణికుల రద్దీ ఎక్కువ. టీ దుకాణాలు, అల్పాహార హోటళ్లు, మిఠాయి అంగళ్లు ఉన్నాయి. అక్కడ నిత్యం కుక్కల గుంపు ను చూసి ప్రజలు భయపడిపోతున్నారు. ఇటీవల ఇక్కడ కుక్కలు ఆరుగురిని కరిచాయి. సోపిరాల కూడలితో పాటు చినగంజాం, సోపిరాల పడమటి, తూర్పు బజార్లు, రచ్చబండ ప్రాంతాల్లో నిత్యం మందలుగా చేరి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. పంచాయతీ వారు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చినగంజాం**

కొనసాగుతున్న ఆక్రమణలు..!

ఎన్టీఆర్ నగర్ వద్ద కాలువ ఒడ్డు కబ్జా

అద్దంకి ఎన్టీఆర్ నగర్‌లో ఓవైపు ఆక్రమణల తొలగించినా.. మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అధికారుల హెచ్చరికలు లెక్కచేయకుండా తమకు నచ్చిన ప్రదేశం చుట్టూ సిమెంటు దిమ్మెలు ఏర్పాటు చేసి హద్దులు నిర్ణయిస్తారు. అనంతరం గోడలు నిర్మించి పక్కా నిర్మాణాలు చేపడతారు. కొంతకాలం తరువాత అందులో నివాసం ఉండటమో, లేదంటే మంచి ధర వస్తే విక్రయించడమే చేస్తున్నారు. ఇలాంటి అమ్మకాలు ఎన్టీఆర్ నగర్‌లో 30 శాతం వరకు ఉండటం విశేషం. ఇటీవల సంభవించిన మొంథా తుపాను సమయంలో ఎన్నెస్పీ కాలువ వెంబడి నివసించే వారిని కాకానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పునరావాస కేంద్రానికి తరలించి, వసతులు కల్పించారు. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే ఆక్రమణదారులకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, ఎన్టీఆర్‌నగర్(అద్దంకి)**

చురుగ్గా రహదారి నిర్మాణ పనులు

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. దీనిలో భాగంగా జాతీయ రహదారి ఎన్‌హెచ్-16 నుంచి బొల్లాపల్లి వరకు కిలోమీటరు మేర నిర్మాణానికి రూ.65లక్షల మేర నిధులు కేటాయించింది. దీంతో ఈ రోడ్డు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. **- న్యూస్‌టుడే, బొల్లాపల్లి (మార్టూరు)**

బీమా నగదు అందజేత

చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్, సిబ్బంది

బల్లికురవ, న్యూస్‌టుడే: ఖాతాదారులంతా ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం నమోదు చేసుకోవాలని బల్లికురవ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాఖ మేనేజర్ కె.శీనా నాయక్ అన్నారు. మండలంలోని ముక్తేశ్వరం గ్రామానికి చెందిన పాలపర్తి రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుమార్తె ఉయ్యాల భూలక్ష్మికి బుధవారం బీమా నగదు రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శాఖ అసిస్టెంట్ మేనేజర్ బింధు మాధవి, సాయి రాఘవేంద్ర పాల్గొన్నారు.

పథకాల చేరవేతకే సమగ్ర సర్వే

పర్చూరు: ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరువ చేసేందుకే సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా చేపట్టాలని ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్ సూచించారు. మండల విద్యావనరుల కేంద్రంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల సిబ్బందికి సర్వే చేపట్టే విధానాలపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం యొక్క ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, నివాస సదుపాయాల సమాచారాన్ని ఒకే చోటకు చేర్చి డిజిటల్ విధానంలో పొందుపరచటమే లక్ష్యంగా ప్రభుత్వం సర్వే చేపట్టిందన్నారు. జీఎస్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో షేక్.అబ్దుల్‌ఖాదర్‌జిలానీ, పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఖజానా కార్యాలయం తనిఖీ

చీరాల గ్రామీణం: చీరాల ఖజానాధికారి కార్యాలయాన్ని బుధవారం రాష్ట్ర డైరెక్టర్ ఎన్.మోహనరావు సందర్శించారు. ఈసందర్భంగా సిబ్బంది పనితీరును పరిశీలించారు. పలు సూచనలు అందించారు. వీరి వెంట ఒంగోలు డీడీ జగన్నాథరావు, బాపట్ల డీటీవో పద్మావతి, ఎస్టీవో రమణారెడ్డి ఉన్నారు.

విశ్రాంత ప్రిన్సిపల్ మృతికి సంతాపం

చీరాల: వేటపాలెం బీబీహెచ్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ అంగలకుదుటి నాగవీరభద్రాచారి(70) మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఛారిటబుల్‌ట్రస్ట్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేశారని, మానవత సేవాసంస్థ అధ్యక్షుడిగా, విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ సలహాదారుడిగా, విశ్రాంత ఉద్యోగుల సంఘం, వృద్ధుల సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ అనేక సంఘాల్లో క్రియాశీలకపాత్ర పోషించారు. బీసీ స్టడి సర్కిల్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. డిగ్రీ పుస్తకాలతోపాటు గ్రూప్2 కు సంబంధించిన అనేక పుస్తకాలు రాశారు. ఈయనకు పలు అవార్డులు వచ్చాయి. వీరభద్రాచారి మృతిపట్ల ఆయా సంఘాల ప్రతినిధులు సంతాపం తెలిపారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

కనిపించడంలేదని ఆందోళన

కోలలపూడి(మార్టూరు), న్యూస్‌టుడే: మండలంలోని కోలలపూడికి చెందిన పాలపర్తి శ్రీరామమూర్తి నాలుగు రోజులుగా కనిపించడంలేదని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మార్టూరు పోలీసులను ఆశ్రయిస్తున్నామని, సమాచారం తెలిసినవారు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు సత్కారం

అద్దంకి: భారతీయ స్టేట్ బ్యాంక్ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజరు సీహెచ్ శ్యామలాదేవి అన్నారు. అన్నదాత మహోత్సవం సందర్భంగా స్థానిక వెలుగు కార్యాలయం వద్ద పలువురు ఆదర్శ రైతులను సత్కరించారు. అద్దంకి ఎస్‌బీఐ(ఏసీబీ) నిర్వహణాధికారి బి.ఈశ్వర్ మాట్లాడుతూ బ్యాంక్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా అన్నదాత మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు తక్కువ వడ్డీరేట్లకు వ్యక్తిగత, పంట, బంగారు రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇద్దరు రైతుల్ని సత్కరించి జ్ఞాపికలు అందించారు.

పెండింగ్ కేసులపై దృష్టి

చీరాల అర్బన్: ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌ను డీఎస్పీ మహ్మద్ మొయిన్ బుధవారం రాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ కేసులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ప్రధానంగా ట్రాఫిక్, పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని, రౌడీ షీటర్ల కదలికపై నిఘా పెట్టాలని ఆదేశించారు. తనిఖీల్లో సీఐ ఎస్.సుబ్బారావు, మహిళా ఎస్సైలు రాజ్యలక్ష్మి, వాణిశ్రీ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అపీ ఇపీ

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ముప్పవరం గ్రామానికి చెందిన దాసరి గోపి అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.70 వేలు విలువైన ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఆ పత్రం అద్దంకి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు గరిమిడి జగన్మోహనరావు, అల్లంనేని బ్రహ్మానంద స్వామి, గోపి భార్య వెంకటలక్ష్మికి బుధవారం అందజేశారు.

రచనలతో చరిత్ర వెలుగులోకి..

మార్టూరు: రచనలు, పుస్తకాలతో మరుగునపడిన చరిత్ర వెలుగు చూస్తాయని సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ కేంద్రకమిటీ సభ్యుడు మహ్మద్ బాషా అన్నారు. మార్టూరులో బుధవారం అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లాఖాన్- షేక్‌మదీనా పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి జి.రాధాకృష్ణమూర్తి, సీహెచ్.కాంతారావు హాజరై ఖాన్, మదీనాలు బ్రిటీష్ పాలనలో డిప్యూటి కలెక్టర్, పోలీస్ అధికారులుగా పనిచేస్తూ అల్లూరికి అందించిన సహకారాన్ని గుర్తుచేశారు. అనంతరం పుస్తకాలను పంపిణీ చేశారు.

నేడు విద్యుత్తు అదాలత్

అద్దంకి, న్యూస్‌టుడే : విద్యుత్తు కార్యాలయం వద్ద గురువారం విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. అద్దంకి సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు తమ ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందించాలని సూచించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ అదాలత్ జరుగుతుందని చెప్పారు.

ప్రహరీ కూల్చివేతపై కేసు

చక్రాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే : ఇంటి ప్రహరీ కూల్చిన సంఘటనపై అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. గ్రామానికి చెందిన టి.వెంకాయమ్మ ఇంటికి రెండు అడుగుల ఎత్తు ప్రహరీని గ్రామానికి చెందిన నాగేష్ మరో తొమ్మిది మంది కలిసి యంత్రాలతో పడేశారు. అడ్డుకోబోయిన గ్రామస్థులను, ఇంటి యజమానులను బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

జె.పంగులూరు, అద్దంకి, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కొండమంజులూరు, కొటపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ✦ మండలంలోని ధర్మవరం, శంఖవరప్పాడు గ్రామాల్లో రైతులకు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పంట ఆరంభంలో కత్తెరపురుగు సోకే ప్రమాదం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

నేడు పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సాయంత్రం 3 గంటలకు బాపట్ల జిల్లా పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక జరుగుతుందని ఆ సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మంతెన సుబ్బరాజు తెలిపారు. క్రీడాకారులు బరువు 85 కిలోలు లోపు ఉండాలని, ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు వారి వెంట తప్పనిసరిగా ఆధార్‌కార్డులు తేవాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు శిక్షణ ఆనంతరం ఈ నెల 28, 29, 30 తేదీల్లో జరిగే 72వ అంతర్‌జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని ఆయన వివరించారు.

కార్యక్రమానికి హాజరైన పొదుపు మహిళలు

పొదుపు మహిళలకు అవగాహన

అద్దంకి: పొదుపు మహిళలు మనడబ్బులు.. మన లెక్కలు పట్ల అవగాహన కలిగి ఉండాలని డీపీఎం కె.రవికుమార్ అన్నారు. వెలుగు కార్యాలయం వద్ద బుధవారం అద్దంకి, జేపంగులూరు మండలాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీపీఎం మాట్లాడుతూ పొదుపు మహిళల ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా ఉండాలన్నారు. గ్రామస్థాయిలో వీవోఏలు, క్లస్టర్ స్థాయిలో సీసీలు బాధ్యతగా పని చేయాలన్నారు. ఆమేరకు యాప్‌లను ప్రవేశపెట్టి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్తలు కోరె విజయభాస్కర్, ఓ.శ్రీనివాసరావు, ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు, కోటేశ్వరరావు, సీసీలు సాల్మన్, విజయరాణి, బ్రహ్మయ్య, వెంకయ్య, ఏసయ్య, అకౌంటెంట్ శ్యామల, అనూష గ్రామసంఘాల సహాయకులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

కోనంకి(మార్టూరు): ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన చేసేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎంఈవో వస్రాం నాయక్, సర్పంచ్ మోరపాకుల సతీశ్ అన్నారు. మండలంలోని కోలలపూడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం స్వర్గీయ మోరపాకుల వెంకటస్వామి, రమేశ్ చక్రవర్తి జ్ఞాపకార్థం విద్యా సామగ్రి పంపిణీచేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు తాటి నాగార్జున, కందిమళ్ల రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

అద్దంకికి రైల్వేస్టేషన్ కావాలి

అద్దంకి: అద్దంకికి రైల్వేలైన్, స్టేషన్ కావాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల-మార్కాపురం నూతన రైల్వేలైన్ కావాలంటూ కేంద్ర రైల్వే మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ నేపథ్యంలో అద్దంకి ప్రజల తరపున ఒంగోలు-అద్దంకి-పిడుగురాళ్ల వరకు రైల్వేలైన్ కావాలంటూ, దీని కోసం త్వరలో కార్యాచరణ చేపట్టాలంటూ పలువురు సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు ఉంచారు. ఇది స్థానికంగా చర్చనీయాంశమైంది.

స్కాన్ చేసేయ్.. పన్ను చెల్లించెయ్..!

ఇంటి కొలతలు నమోదు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

మేదరమెట్ల, రావినూతల(మేదరమెట్ల), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టింది. పన్ను చెల్లింపుల్లో ఎక్కడా అవినీతికి తావులేకుండా ఉండేందుకు స్వర్ణ పంచాయతీ యాప్‌ను తీసుకొచ్చింది. గ్రామాల్లో పన్ను చెల్లింపుదారులకు ముందుగా యాప్ ద్వారా అందే సంక్షిప్త సమాచారంతో పోర్టల్ ద్వారా నగదు చెల్లింపులు చేయవచ్చు. అవగాహన లేని వాళ్లు సంబంధిత పంచాయతీ సిబ్బందిని ఆశ్రయిస్తే యాప్‌లో వివరాలు సరి చూసుకుని క్యూఆర్ స్కాన్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. అన్ని పంచాయతీల్లో ఈ విధానం అమలవుతోంది. ముఖ్యంగా ఇళ్లు, కుళాయి పన్నులు, వ్యాపారాలకు సంబంధించిన ఫీజు, దుకాణాలకు సంబంధించి వేలం రుసుములు చెల్లించవచ్చు. అవగాహన కలిగిన వాళ్లు పంచాయతీ కార్యాలయానికి రాకుండానే ఇంటి దగ్గర నుంచి పన్ను చెల్లించవచ్చు.

సులభంగా చెల్లింపు..

యాప్ అందుబాటులోకి రావడంతో గ్రామీణులు ఇంటి నుంచి సేవలు పొందే అవకాశం మెరుగుపడింది. స్వర్ణ పంచాయతీ యాప్ లేదా ఏపీ సీఎఫ్ఎస్.ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి పేమెంట్ ఆప్షన్ క్లిక్ చేస్తే ఏడు రకాల పన్నుల వివరాలు కనిపిస్తాయి. వాటిలో చెల్లించాల్సిన పన్ను వద్ద క్లిక్ చేయాలి. సంవత్సరం, జిల్లా, మండలం, పంచాయతీ, గ్రామం వివరాలు నమోదు చేసి అసెస్‌మెంట్ నంబరు, యజమాని పేరు క్లిక్ చేసి వివరాలు నమోదు చేసి నగదు చెల్లించవచ్చు.

స్పందన బాగుంది

స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా దూర ప్రాంతాల్లో ఉన్నవారు ఇంటి పన్నును సకాలంలో చెల్లించవచ్చు. యాప్ ద్వారా చెల్లించిన ప్రతి పైసా నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమవుతుంది. ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా పారదర్శకతతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. - చంద్రసేన్, ఎంపీడీవో, కొరిశపాడు మండలం

(c) eenadu

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. మంగళవారం శ్రీవారిని 63,738 మంది దర్శించుకున్నారు. రూ.4.79 కోట్ల హుండీ కానుకలు లభించాయి

దహనక్రియలు

కీ॥శే॥ శ్రీ NTR రాజు గారు

సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుమల
తిరుమల తిరుపతి దేవస్థానముల మాజీ పాలకమండలి సభ్యులు

పూజ్యులు, గౌరవనీయులు, తిరుమల వాస్తవ్యులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వీరాభిమాని,
అఖిల భారత ఎన్.టి.ఆర్. ఫ్యాన్స్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి.
తిరుమల, తిరుపతి దేవస్థానముల మాజీ పాలకమండలి సభ్యులు, మా తండ్రి గారైనటువంటి
శ్రీ బి. రామచంద్ర రాజు @ ఎన్.టి.ఆర్. రాజు గారు
17-12-2025వ తేది ఉదయం స్వర్గస్తులైనారు. తదుపరి
వీరి **దహనక్రియలు 18-12-2025వ తేది గురువారం మ॥ 3గం॥ల నుండి 4 గం॥ల మధ్య**
తిరుమల బాలాజి నగర్ స్మశానవాటిక నందు జరుగునని తెలియజేయడమైనది.

శోకతప్త హృదయాలతో ... కుమారులు
బి. భాస్కర్ వర్మ | బి. శ్రీధర్ వర్మ | బి. విక్రమ్ వర్మ | బి. రవీంధ్రవర్మ
మరియు **కుటుంబ సభ్యులు**

10 వేల టోకెన్లు జారీ

తిరుపతి(తితిదే) : శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు బుధవారం 10వేల టోకెన్లు, మెట్టు మార్గం భక్తులకు మరో 2 వేల టోకెన్లు ఇచ్చారు.

ఈ-పంట నమోదు ప్రారంభం

చిత్తూరు (వ్యవసాయం) : రబీకి సంబంధించి ఈ-పంట నమోదు బుధవారం నుంచి ప్రారంభమైందని జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళీకృష్ణ తెలిపారు. రైతు సేవా కేంద్రాల సహాయకులు పక్కాగా నమోదు చేయాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

అదే దందా.. ఉచితం వీలుందా?

- స్టాక్ పాయింట్లలో అరకొరగా ఇసుక
- ఇదే ఆసరాగా అధిక ధరలకు విక్రయిస్తోన్న అక్రమార్కులు

చిత్తూరు మండలం పాలూరులోని ఇసుక స్టాక్ పాయింట్

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: ఇసుక భారం వినియోగదారులపై ఏమాత్రం తగ్గడం లేదు. ప్రభుత్వం సీనరేజీ ఎత్తేసి తవ్వకాలు, నిర్వహణ, స్టాక్ పాయింట్‌కు ఇసుక తెచ్చినందుకు అయ్యే ఖర్చు మాత్రమే వసూలు చేయాలని ఆదేశించినా ప్రయోజనం లేకుండా పోతోంది. అవసరమైన నిల్వలు లేక నిర్మాణదారులపై భారం పెరుగుతోంది.

చిత్తూరు జిల్లాలోని స్టాక్ పాయింట్లు 3, నిల్వలు 18వేల టన్నులు

తిరుపతి జిల్లాలోని స్టాక్ పాయింట్లు 6, నిల్వలు 1,560 టన్నులు

బలమున్న వారికే ప్రవేశం

తిరుపతి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డే లేకుండా పోయింది. స్థానిక ప్రజాప్రతినిధులు ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారు. నదులు, వాగులు, వంకల్లో ఎవరైనా వెళ్లి ఇసుక తీసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసినా నాయకులు అడ్డు తగులుతున్నారు. మీరు ట్రాక్టరు మాట్లాడుకుని అడిగిన డబ్బు మాకు చెల్లించండి.. మేమే ఇంటికి పంపిస్తామని చెబుతున్నారు. నేతలను కాదని డ్రైవర్లు నదుల్లోకి అడుగుపెట్టే సాహసం చేయడం లేదు. దాంతో శ్రీకాళహస్తి, చంద్రగిరి, గూడూరు నియోజకవర్గాల్లో ట్రక్కు ఇసుకకు రూ.3-4వేలు చెల్లిస్తున్నారు. అదే ప్రభుత్వం స్టాక్ పాయింట్లలో ఇసుక నిల్వ ఉంచితే వినియోగదారులకు రవాణాతో కలిపి రూ.2-3 వేలకే లభిస్తుంది. దగ్గర్లో నిల్వ కేంద్రముంటే రూ.2వేలలోపే దొరుకుతుంది. ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని ఆరు స్టాక్ పాయింట్లలో 1,560 టన్నులు మాత్రమే అందుబాటులో ఉంది.

అన్నమయ్య జిల్లా నుంచి తెప్పించక

చిత్తూరు జిల్లాలో పెద్దగా నదులు లేవు. నీవా, కుశస్థలిలో కొంతవరకు లభిస్తున్నా అధికార బలమున్న నేతలే విక్రయిస్తున్నారు. గంగాధరనెల్లూరు, నగరి నియోజకవర్గాల్లో స్థానిక నేతలే పెత్తనం చెలాయిస్తున్నారు. దాంతో ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరవుతున్నాయి. అన్నమయ్య జిల్లాలోని నందలూరు రేవు నుంచి గతంలో ఇసుక తెప్పించగా ఇప్పుడు నిలిచిపోయింది. ప్రస్తుతం వర్షాలను సాకుగా చూపుతున్నారు. అంతకుముందయినా తెప్పించారా? అంటే అదీ లేదు. జిల్లాలోని మూడు స్టాక్ పాయింట్లలో ప్రస్తుతం 18వేల టన్నులు మాత్రమే నిల్వ ఉంది. పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల్లో చెరువుల్లోని మట్టితో ఇసుక తయారు చేసి విక్రయిస్తున్నారు.

ఉక్కుపాదం మోపితేనే..

అక్టోబరు వరకు నదుల్లో ఇసుక తవ్వకాలపై నిషేధం ఉంది. ప్రస్తుతం తవ్వి తరలించవచ్చు. అయినా గనులశాఖ యంత్రాంగం దీని గురించి పెద్దగా పట్టించుకోవడలేదు. ఇది అక్రమ రవాణాదారులకు వరంలా మారింది. దీనికి అడ్డుకట్ట పడాలంటే స్టాక్ పాయింట్లలో నిల్వలు పెంచడంతోపాటు అక్రమ రవాణాపై రెవెన్యూ, గనులు, పోలీసు శాఖ ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది.

పరిశ్రమల స్థాపనకు సహకరించండి

కలెక్టర్ల సదస్సులో సీఎం



సుమిత్ కుమార్

ఈనాడు- చిత్తూరు : తిరుపతి జిల్లాలోని సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు.. కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ప్రశంసించారు. 'సంక్షేమ సంకల్పం' కార్యక్రమం కింద వసతిగృహాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చినట్లు కలెక్టర్ తెలపగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని సీఎం సూచించారు. అమరావతిలో బుధవారం జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయనతోపాటు చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్ పాల్గొన్నారు. 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' సంస్థతో ఒప్పందం చేసుకుని విద్యార్థులకు యోగా నేర్పిస్తున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్ తెలిపారు. త్వరలో కుప్పం లోనూ అమలు చేస్తామన్నారు.

రూ.96వేల కోట్ల పెట్టుబడులు

తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు రూ.96వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి వివిధ సంస్థలు ముందుకు రాగా 1.88 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని, వాటిని త్వరగా గ్రౌండింగ్ చేసేలా ఆయా సంస్థల ప్రతినిధులతో తరచూ సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. చిత్తూరు జిల్లాలో 25 కంపెనీలు రూ.14వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాయన్నారు.

అనిశాకు చిక్కిన సర్వేయర్

శ్రీరాములు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సచివాలయ సర్వేయర్ లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదనపు ఎస్పీ విమలకుమారి తెలిపిన వివరాల మేరకు.. పుంగనూరు మండలం మంగళం పంచాయతీ పరిధిలోని 20 సెంట్ల భూమికి పట్టణానికి చెందిన ఉమాశంకర్, షఫీలు సేల్ అగ్రిమెంట్ చేసుకున్నారు. అనంతరం సర్వే చేయాలంటూ ఉమాశంకర్ సచివాలయ సర్వేయర్ శ్రీరాములును సంప్రదించి ఈనెల 10న చలానా చెల్లించారు. అయితే అతను రూ.50 వేల లంచం డిమాండ్ చేయడంతో అనిశా అధికారులను ఆశ్రయించారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రూ.20 వేల లంచం తీసుకుంటుండగా అనిశా అధికారులు అతన్ని అరెస్టు చేశారు. అధికారులు మల్లికార్జున, వెంకటరమణ, నరసింహారావు పాల్గొన్నారు.



Ride safe. Wear a helmet.
* T & C Apply. Offer Includes Extended warranty & Insurance benefit
* All offers available at dealership only
Visit us at https://www.suzukimotorcyclereniguntaroad.com

LOAN UP TO 100%* | EXTENDED WARRANTY 10 YEARS & INSURANCE BENEFITS UP TO ₹ 12000* | EXCHANGE BENEFIT UP TO ₹ 5000* | NO HYPOTHECATION*

S & S SUZUKI	TIRUPATI (AIR Bypass Road) 7995012594 / 6304906916	CHITTOOR (Palamaner Road) 6304906918 / 6304906929	CHITTOOR Branch (Kattamanchi) 6304906927 / 6304906931	MADANA PALLI (Sri Sai Enterprises) 8179213999 / 9948091929	SRIKALAHASTI (Sri Sivasai Enterprises) 9908030011 / 9390030011
TIRUPATI (Renigunta Road) 0877- 2237700 / 9866999313	PILERU (Raghavendra Automobiles) 8106829345 / 9581017048	PUNGANUR (Sunethra Automobiles) 8142333777 / 7799967666	PALAMANERU (Sapthagiri Automobiles) 8985137132 / 9688881147	PUTTUR (Eagle Automobiles) 9985076288 / 8074775398	CHANDRAGIRI (S&S Suzuki) 7995012595 / 0877-2236999

(c) eenadu

పరిష్కరించడమంటే.. తిరస్కరించడమే..!

పీజీఆర్ఎస్ అర్జీలకు మొక్కుబడి ముగింపు

చివరిరోజు ముగించారు..

సర్వేయర్ చేసిన పొరపాటుతో రికార్డుల్లో భూ విస్తీర్ణాలు తారుమారయ్యాయి. ఒక సర్వేలో విస్తీర్ణం కన్నా ఎక్కువ భూమి చూపారు. మరో సర్వేలో తక్కువగా నమోదు చేశారు. ఈ ఏడాది మార్చిలో పీజీఆర్ఎస్‌లో విన్నవించా. గడువు ముగిసే ముందు రోజు సమస్య పరిష్కరించినట్లు చూపించారు. **- హేమచంద్రనాయుడు, దిగువ మారేడుపల్లి, తవణంపల్లె మండలం**

కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న అర్జీదారుడు (పాతచిత్రం)

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ సమస్యలకు పక్కాగా పరిష్కారాలు చూపకపోవడంతో అర్జీదారులు పదేపదే కార్యాలయాల తలుపులు తడుతున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది సరైన సమాచారం ఇవ్వడం లేదు. కలెక్టరేట్‌కు వెళ్లాలని సూచించడంతో రాష్ట్రంలోనే అత్యధిక అర్జీలు వస్తున్న జిల్లాల్లో చిత్తూరు రెండో స్థానంలో నిలిచింది.

ఆరు నెలల వివరాలు..

మొత్తం అర్జీలు: 68,998
పరిష్కారం: 58,594
రీ-ఓపెన్ అర్జీలు: 2,900

శాఖల వారీగా ఇదీ పరిస్థితి..

శాఖ	అర్జీలు	పరిష్కారం
రెవెన్యూ	32,040	28,015
సర్వే	17,900	16,900
గృహనిర్మాణం	1,192	1,080
పంచాయతీరాజ్	1044	900

అధికంగా రెవెన్యూ సమస్యలే..

ప్రతి సోమవారం కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దారు కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తున్నారు. ఇక్కడ వచ్చే వినతుల్లో దాదాపు 80 శాతం రెవెన్యూ సమస్యలే ఉంటున్నాయి. ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని అర్జీదారులు వాపోతున్నారు.

అర్జీల రీ-ఓపెన్

అర్జీల నిర్ణీత గడువు ముగిసినంత వరకు ఎదురు చూసి, పరిష్కారం చూపకుండానే చూపినట్లు నమోదు చేస్తున్నారు. ఇలాంటి వాటిని రీఓపెన్ చేస్తున్నారు. జిల్లాలో 2,800లకు పైగా అర్జీలను రీఓపెన్ చేసినట్లు తెలుస్తోంది.

బకాయిలిస్తేనే బియ్యం సరఫరా

స్టేజ్-2 గుత్తేదారుల అల్టిమేటం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: కొత్త ఏడాదిలో రేషన్ కార్డుదారులకు కానుకలు చేరడం ప్రశ్నార్థకంగా మారింది. పేరుకుపోయిన బకాయిలు చెల్లిస్తేనే బియ్యం సరఫరా చేస్తామని స్టేజ్-2 గుత్తేదారులు పట్టుబట్టారు. మూడునెలలుగా నగదు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, జనవరిలో సరఫరా చేయడం తమవల్ల కాదని చేతులెత్తేస్తున్నారు. జిల్లాలో 1,379 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. 14 ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి స్టేజ్2 గుత్తేదారులు ప్రతినెలా బియ్యంతో పాటు సరకులను చౌక దుకాణాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తారు. జిల్లాలో నాలుగు నెలలుగా వివిధ కారణాలతో సరఫరాలో జాప్యం జరుగుతోంది. ప్రతినెలా గుత్తేదారులకు వాహనాలకు అద్దె రూపంలో రూ.35-40 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల బకాయిలు చెల్లించలేదు. ఒకనెలలో అడ్వాన్స్‌గా 75 శాతం చెల్లించి ఆపేశారని గుత్తేదారులు వాపోతున్నారు.

గోదాముకు వచ్చిన బియ్యం

జిల్లాలో వివరాలు..	రేషన్ కార్డులు	ప్రతినెల బియ్యం సరఫరా	చక్కెర	రాగులు	జొన్నలు
	5.47 లక్షలు	8,750 టన్నులు	250 టన్నులు	250 టన్నులు	300 టన్నులు

ఎలా బతకాలి..

నాలుగు నెలలకు సంబంధించి సుమారు రూ.1.20 కోట్ల నుంచి రూ.1.50 కోట్ల మధ్య బిల్లులు ఉన్నాయని, చెల్లించకపోతే వాహనాలు ఎలా నడపాలని గుత్తేదారులు ప్రశ్నిస్తున్నారు. హమాలీలకు కూలీల భత్యం ఇవ్వడం లేదని, కుటుంబ పోషణ కష్టంగా మారుతోందని చెబుతున్నారు. ఆర్థిక ఒత్తిళ్లు తట్టుకోలేక ఇప్పటికే ఇద్దరు గుత్తేదారులు అనారోగ్యం బారిన పడినట్లు గుత్తేదారుల సంఘం నాయకులు వాపోతున్నారు. రెండు మూడు రోజుల్లో బకాయిలు చెల్లించేలా చూస్తామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు లక్ష్మి తెలిపారు.

నాటి గాయం.. నేటికీ సాక్ష్యం!

కేవీబీ పురం, న్యూస్‌టుడే: రాయలచెరువు గండి ఘటన జరిగి 41 రోజులు గడుస్తున్నా నాటి గాయం నేటికీ చాలాచోట్ల ప్రత్యక్ష సాక్ష్యంగా దర్శనమిస్తుంది. రాయలచెరువు దిగువ ప్రాంతాల్లో ఉన్న పాతపాలెం, ఎస్ఎల్ పురం, కళత్తూరు ఎస్సీ కాలనీలను వరద ముంచెత్తింది. నీటి ఉధృతికి ట్రాక్టర్లు, వేరుశనగ, సజ్జల నూర్పిడి యంత్రాలు, వ్యవసాయ పరికరాలు కొట్టుకుపోయి ముళ్లపొదల్లో చిక్కుకొని వాటిని బయటకు తీయలేని దుస్థితిలో ఉన్నాయి. కళత్తూరు ఎస్సీ కాలనీలో ఓ ట్రాక్టర్ ట్రక్కు వరద ప్రవాహానికి రక్షిత మంచినీటి ట్యాంకు చిక్కుకొని వ్యర్థాలు కమ్మేసి దుస్థితికి చేరింది.

ఈ పునాదులు.. వైకాపా నిర్లక్ష్యానికి నకళ్లు

రైతులకు ఎంతో ఉపయోగకరమైన మార్కెట్ యార్డులు వైకాపా నిర్లక్ష్యానికి దిష్టిబొమ్మల్లా మారాయి. చిత్తూరు జిల్లా కేంద్రం శివారులోని మంగసముద్రం మార్కెట్ యార్డులో గత తెదేపా ప్రభుత్వం 2018లో భూమిపూజ చేసి భవనాల నిర్మాణం చేపట్టింది. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు గాలికొదిలేసింది. అప్పటి నుంచి పునాదులే దర్శనమిస్తున్నాయి. భవనాలు సైతం పూర్తికాక నిరుపయోగంగా మారాయి. కూటమి ప్రభుత్వమైనా పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. **- ఈనాడు, చిత్తూరు.**

చిన్న వయసులో పెద్ద విజయం

నందినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి తదితరులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: తమ చదువుల కోసం ఉన్న ఊరిని వదిలి తిరుపతికి వచ్చిన తల్లిదండ్రులు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ పడిన కష్టాలను చూసింది. తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బంది పెట్టకూడదని భావించి డిఫెన్స్ రంగంలో ఉద్యోగం సాధించింది. 18 ఏళ్లకే ఎయిర్‌ఫోర్స్‌లో అగ్నివీర్‌గా ఉద్యోగం పొందింది శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని ఇ.నందిని. ఆమె మాటల్లో..

వ్యవసాయం నుంచి అగ్నివీర్‌గా..

'మాది చిత్తూరు దగ్గర బంగారెడ్డిపల్లి. నాన్న శివకుమార్, అమ్మ మధు. వ్యవసాయ కుటుంబం. నేను, చెల్లి ఇద్దరే సంతానం. పదో తరగతిలో 600కు 568 మార్కులు సాధించడంతో తిరుపతి పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో సీటు వచ్చింది. ఎంపీసీ కోర్సులో చేరా. మా చదువుల కోసం తల్లిదండ్రులు తిరుపతి వచ్చారు. అద్దె ఇంట్లో ఉంటూ నాన్న కొరియర్ ఆఫీస్‌లో, అమ్మ ఒక టైల్స్ దుకాణం పనిచేస్తున్నారు. రెండో ప్రయత్నంలో అగ్నివీర్‌గా ఉద్యోగం సాధించా. త్వరలో ఉద్యోగంలో చేరతా'

క్రీడల్లో.. చదువుల్లో..

'పద్మావతిలో 2022-2024 బ్యాచ్ ఇంటర్ ఎంపీసీలో చేరా. చదువును అశ్రద్ధ చేయకుండా కరాటే సాధన చేస్తూ షాట్‌పుట్ ఆడేదాన్ని. కరాటే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రజత పతకాలు సాధించా. ఇంటర్‌లో వెయ్యికి 865 మార్కులు సాధించా. చదువుతూనే క్రీడలపై దృష్టి సారించా. అమ్మానాన్నల కష్టం తీర్చడంతో పాటు జీవితంలో నెగ్గానని భావిస్తున్నా.'

నిండుకుండలా అరణియార్

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పిచ్చాటూరులో అరణియార్ జలాశయం నిండుకుండలా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇటీవల తుపాను సమయంలో డీఈ శ్రీనివాసులు, ఏఈ ధరణీకుమార్‌లు అప్రమత్తతతో వ్యవహరించి అవసరానికి అనువుగా దిగువకు నీరు విడుదల చేయటంతో జలాశయంలో నిల్వలు స్థిరంగా ఉన్నాయి. 31 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న జలాశయంలో బుధవారం సాయంత్రానికి 30.5 అడుగుల నీరు ఉంది. జలాశయం నుంచి పొలాలకు వెళ్లే సాగునీటి కాలువల పునరుద్ధరణపై అధికారులు శ్రద్ధ వహిస్తే రానున్న వ్యవసాయ సీజన్‌లో పిచ్చాటూరు మండల రైతులకు సాగునీటి కష్టాలు ఉండవు.

ఐఐటీలో క్రీడోత్సాహం

బరువు ఎత్తుతూ..

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీలో నిర్వహిస్తున్న 58వ ఇంటర్ ఐఐటీ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా తలపడుతున్నారు. బుధవారం జరిగిన చదరంగం, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు వారిలో మరింత జోష్ నింపాయి. వెయిట్ లిఫ్టింగ్‌లో ఐఐటీ రూర్కీ, కాన్పూర్ ఐఐటీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చదరంగం పోటీల్లో ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రథమ స్థానంలో నిలవగా. కాన్పూర్, ముంబయి, వారణాసి ఐఐటీల క్రీడాకారులు ప్రతిభ చూపారు. విజేతలను తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ, ఆచార్యులు అభినందించారు.

రేపు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. డిజిటల్ న్యాయపాలన సమర్థత- సత్వర పరిష్కారం అంశంపై పోటీలు ఉంటాయన్నారు. జిల్లా స్థాయి విజేతలు ఈనెల 23న జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

నేడు క్రిస్మస్ హైటీ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: క్రిస్మస్ హైటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి చిన్నారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. చర్చి ఉపాసకులు, క్రైస్తవులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

టెట్‌కు 960 మంది హాజరు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో టెట్ ప్రశాంతంగా కొనసాగుతోందని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం ఉదయం 542 మందికి గాను 476 మంది, మధ్యాహ్నం 540 మందికి 484 మంది హాజరైనట్లు చెప్పారు.

ఆలస్యంగా అభిషేక సేవలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో త్రయోదశిని పురస్కరించుకుని ప్రదోషమూర్తులకు నిర్వహించే అభిషేక సేవలు ఆలస్యమయ్యాయి. దీంతో బుధవారం క్యూలైన్లలో భక్తులు నిరీక్షించాల్సి వచ్చింది. సాధారణంగా స్వామి, అమ్మవార్ల ప్రధానమూర్తులకు అభిషేకాలు పూర్తయిన వెంటనే ఈ అభిషేకాలు ప్రారంభించాలి. అరగంట ఆలస్యంగా జరపడంతో భక్తులు ఆవేదనకు గురయ్యారు.

19న రాష్ట్రస్థాయి జట్ల ఎంపిక పోటీలు

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: ఖేలో ఇండియా బీచ్ గేమ్స్- 2025 ఓపెన్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు ఈనెల 19న విజయవాడలోని కృష్ణా రివర్ బేసిన్ వద్ద జరగనున్నట్లు డీఎస్‌డీవో ఉదయభాస్కర్ తెలిపారు. బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, బీచ్ సాకర్, బీచ్ సెపక్‌తక్రా క్రీడాంశాల్లో ఎంపికలు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలని సూచించారు. జనవరి 5 నుంచి 10 వరకు జాతీయ స్థాయి పోటీలు ఉంటాయని చెప్పారు. వివరాలకు చిత్తూరులోని డీఎస్‌డీవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కానరాకున్నా.. వేదన వినలేరా..!

పింఛను కోసం రెండేళ్లుగా తిరుగుతున్న అంధురాలు

పరిమళ

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: కళ్లు కనిపించడం లేదని పింఛను ఇప్పించాలని రెండేళ్లుగా మొరపెట్టుకుంటున్నా తన వేదన అధికారులకు వినిపించడం లేదని పిచ్చాటూరు ఎస్సీకాలనీకి చెందిన ముఠా కూలీ మురుగన్ భార్య పరిమళ వాపోయింది. మూడేళ్ల కిందట పక్షవాతంతో తీవ్ర అనారోగ్యం పాలైంది. చికిత్స తీసుకుంటుండగా.. ఆమె కళ్లు దెబ్బతిని అంధురాలైంది. ప్రభుత్వం అందించే వికలాంగ పింఛన్‌ను పొందటానికి నిర్దేశిత వైద్యుల నుంచి వంద శాతం అంధత్వం ధ్రువీకరణ పత్రాన్ని రెండేళ్ల కిందట పొందారు. దానితో సామాజిక పింఛన్ కోసం అధికారులకు దరఖాస్తు చేసినా ఫలితం లేకపోయింది. తనకు పింఛను మంజూరైతే కూలీ పనులు చేసుకుంటూ తనను, ఇద్దరు పిల్లలను చూసుకుంటున్న భర్తకు కాసింత ఉపశమనం కలిగే అవకాశం ఉందని పరిమళ వేడుకుంటున్నారు. ప్రజాదర్బార్‌లో అర్జీ ఇవ్వగా.. ఆమె పూర్తిస్థాయిలో అర్హురాలైనా పింఛన్ మంజూరు కావడం లేదని సచివాలయ సిబ్బంది చెప్పడం గమనార్హం. ఇకనైనా అధికారులు స్పందించి తనకు పింఛన్ మంజూరు చేయాలని పరిమళ కోరుతోంది.

ప్లాస్టిక్ మనిషిగా మారొద్దు.. ప్రత్యామ్నాయం మరువొద్దు

మానవాళిని ప్లాస్టిక్ ఎంతగా చుట్టుముడుతోందో హెచ్చరిస్తూనే.. అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగం ఆవశ్యకతను వివరిస్తూ శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు వినూత్నరీతిలో అవగాహన కల్పిస్తున్నారు. ఓవైపు ప్లాస్టిక్, రెండోవైపు ప్రత్యామ్నాయ వస్తువులు ఉన్న వస్త్రాన్ని విద్యార్థిని శ్రావణి ధరించగా సహచరులు బుధవారం తిరుపతి గ్రామీణ మండలం రామానుజపల్లిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్రలో భాగంగా పర్యావరణం పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, ఆరోగ్యానికి సంబంధించి జనాల్లో అవగాహన కల్పిస్తున్నట్లు యూనిట్ సమన్వయకర్త పల్లవి తెలిపారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్-10 యూనిట్‌కు చెందిన 60 మంది ఇంజినీరింగ్ విద్యార్థినులు, ఎకో సేవియర్ ఆఫ్ తిరుపతి సభ్యులు పాల్గొన్నారు. **- ఈనాడు, తిరుపతి**

ముద్రతో అక్రమాలకు అడ్డుకట్ట

ఈనాడు కథనానికి స్పందన

ముక్కంటి ఆలయంలో అంతరాలయ దర్శన టికెట్లు తిరిగి వాడకుండా స్కానింగ్ కేంద్రాల్లో ముద్ర వేస్తున్నారు. ఈ టికెట్ల వ్యవహారంలో అక్రమాలు చోటుచేసుకుంటుండటంతో 'టికెట్లు.. గందరగోళ ఇక్కట్లు' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 11న కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో దళారుల ఆట కట్టించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. టికెట్ స్కానింగ్ స్వామి, అమ్మవారి ఆలయాల్లో అంతరాలయ దర్శనాలకు అనుమతించేలా రెండు ముద్రలు వేస్తారు. ముద్రతో పాటు తేదీ, సమయం, స్కానింగ్ కేంద్రంలోని ఉద్యోగి సంతకంతో ఉన్న టికెట్లను మాత్రమే అనుమతిస్తున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

టికెట్‌పై వేసిన సీలు

వైద్యారోగ్య శాఖలో కాగిత రహిత కార్యకలాపాలు

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖలో ఇకపై కాగిత రహిత కార్యకలాపాలు చేపట్టాలని డీఎంహెచ్‌వో సుధారాణి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి బుధవారం జూమ్ సమావేశంలో వైద్యాధికారులతో మాట్లాడారు. ఇకపై అన్ని రకాల వివరాలు పోర్టల్‌లోనే నమోదు చేయాలన్నారు. పీహెచ్‌సీలకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్లో ఉండాలన్నారు. ఇకపై కాగితాల్లో ఎలాంటి సమాచారం రాకూడదని, పోర్టల్ ద్వారానే రావాలన్నారు. దీనిపై వైద్యాధికారులు అవగాహన పెంచుకొని ఉద్యోగులకు సూచనలు చేయాలన్నారు. వైద్యులు ప్రవీణ, గిరి, అనూష తదితరులు పాల్గొన్నారు.

MIOT HOSPITALS OUTREACH CLINIC TIRUPATI

కాలేయ వ్యాధులు మరియు కాలేయ మార్పిడిపై నిపుణుల అభిప్రాయం పొందండి...

MIOT ప్రత్యేకతలు
- కాలేయ మార్పిడి
- చిన్నపిల్లల కాలేయ మార్పిడి.
- కాలేయ క్యాన్సర్ మార్పిడి.
- కాలేయ నిర్వాహణయొక్క సిర్రోసిస్
- హెపటైటిస్ B & C GI రక్తస్రావం
- ప్యాంక్రియాటిక్ సమస్యలు

లక్షణాలు
- వైరల్ హెపటైటిస్ (హెపటైటిస్ బి మరియు సి)
- నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి (NAFLD) / నాన్-ఆల్కహాలిక్ స్టీటో హెపటైటీస్ (NASH)
- లైసో సోమల్ స్టోరేజీ వ్యాధులు • ఆల్కహాలిక్ లివర్ వ్యాధి (ALD)

డా॥ పి. వెంకటసాగర్ MBBS, MS (General Surgery), Fellowship HepatoBiliary & Liver Transplant
లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501
19 డిసెంబర్ 2025 శుక్రవారం (10.30am - 1.00pm)
+91 9700076702
*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

గణనాథుడి సేవలో ప్రముఖులు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, సినీ నిర్మాత దిల్‌రాజు కుటుంబ సభ్యులతో కలిసి వేర్వేరుగా బుధవారం దర్శించుకున్నారు. పాలకమండలి ఛైర్మన్ ఎం.మణినాయుడు, ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వారికి స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందించారు.

ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావుకు జ్ఞాపిక అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

నిర్మాత దిల్‌రాజుకు చిత్రపటం ఇస్తున్న ఛైర్మన్ మణినాయుడు

రాష్ట్రపతికి ఘనస్వాగతం.. వీడ్కోలు

రేణిగుంట, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం, వీడ్కోలు లభించింది. ఒకరోజు పర్యటనలో భాగంగా బుధవారం వాయుసేన విమానంలో ఉదయం 10.30 గంటలకు ఆమె ఇక్కడికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్‌లో వేలూరు స్వర్ణదేవాలయానికి వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం 1.50 గంటలకు ఆ హెలికాప్టర్‌లో ఇక్కడికి చేరుకుని వాయుసేన విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయంలో ఆమెకు గవర్నర్ అబ్దుల్‌నజీర్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పలువురు అధికారులు స్వాగతం, వీడ్కోలు పలికారు. మంత్రి సవిత కొండపల్లి బొమ్మలను రాష్ట్రపతికి అందజేశారు. ● రాష్ట్రపతి ద్రౌపదీముర్ముకు స్వాగతం పలికేందుకు వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా ఇన్‌ఛార్జి జేసీ నారపురెడ్డి మౌర్య తదితరులు వీడ్కోలు పలికారు.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్

చెప్పిన పని చేయలేదని అనాథ బాలుడిపై దాడి

చౌడేపల్లె, న్యూస్‌టుడే: అనాథ శరణాలయంలో చదువుకుంటున్న ఓ బాలుణ్ని అక్కడి నిర్వాహకుడు చితక బాదిన ఘటన ఆలస్యంగా వెలుగుచూపింది. గ్రామస్థుల కథనం మేరకు.. మండలంలోని పుదిపట్లలో కొన్నేళ్లుగా అనాథాశ్రమాన్ని ఓ ప్రైవేటు సంస్థ నెలకొల్పి నిర్వాహకులను నియమించింది. అందులో చిత్తూరుకు చెందిన ప్రకాష్ కుమారుడు పి.ఆదిత్య రెండేళ్ల కిందట చేరాడు. ప్రస్తుతం బాలుడు పుదిపట్ల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. రెండురోజుల కిందట నిర్వాహకుడు కోడి మలాన్ని శుభ్రం చేయాలని బాలుణ్ని ఆదేశించాడు. అనంతరం పని పూర్తిచేయనందుకు చితక బాదడంతో బాలుడి చేతికి తీవ్ర గాయమైంది. గ్రామస్థులు నవీన్‌కుమార్‌రెడ్డి, ఉదయరెడ్డి తదితరులు హెచ్ఎంతో కలిసి ప్రశ్నించగా వారిపైనా నిర్వాహకుడు దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. పిల్లలతో పనులు చేయిస్తూ వారిని తరచూ హింసిస్తున్నాడని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

EENADU Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

JOBS
Retired Persons Business Persons, Homemakers for Reputed Company in Tirupati. Qua: Inter to MBA. Age: 30 to 65. ✆ 76750 95860.
WANTED Primary & Pre Primary Teachers allsubjects & ఆయాలు వెంటనే కావలెను శ్రీ మాతృశ్రీ హైస్కూల్ రైల్వేకాలనీ తిరుపతి. 94407 29853.

తిరుపతిలో అగరబత్తి తయారుచేసే కంపెనీనందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఆఫీస్ స్టాఫ్ మరియు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. 90002 62278
తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్ కావలెను. జీతం: 16,500, P.F., ESI కలదు. డ్యూటీ 12 గంటలు. Age: 50 లోపు ✆ 89789 96744.

THE EENADU CLASSIFIEDS WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

శాస్త్రోక్తంగా ప్రదోషకాలాభిషేకం

ప్రదోషకాల సమయంలో వినాయక అనుబంధ ఆలయం లోని మరగదాంబికా సమేత మణికంఠేశ్వరస్వామి మూల విగ్రహా నికి, మహానందికి ఏకకాలంలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజలు చేశారు. పాలక మండలి ఛైర్మన్ మణినాయుడు, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, కాణిపాకం

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

? సింహరాజపురం పంచాయతీ మరవలం వెళ్లే దారిలో తుప్పలు పెరిగిపోయాయి. రోడ్డు సరిగా కనిపించడం లేదు. **- మునయ్య** ● రోడ్డు పరిసరాలను శుభ్రం చేయిస్తాం. **- సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పాలసముద్రం

? బంగారుపాళ్యం ఎస్సీ బాలుర వసతి గృహం పరిసరాల్లో పనికిరాని మొక్కలు పెరిగాయి. **- విద్యార్థి తండ్రి** ● పనికిరాని మొక్కలు తొలగించి పరిసరాలు శుభ్రం చేస్తాం.
- రాజేంద్రప్రసాద్, వసతి గృహ వార్డెన్
– న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

తలనీలాల ఆదాయం రూ.4.03 లక్షలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలి గ్రామంలోని మొగిలీశ్వర ఆలయంలో బుధవారం తలనీలాల వేలం పాట నిర్వహించారు. రూ. 4,03,000 ఆదాయం వచ్చిందని ఈవో మునిరాజు తెలిపారు. ప్రకాశం జిల్లా బీమకుర్తికి చెందిన వ్యక్తి దక్కించుకున్నట్లు చెప్పారు. దేవాదాయ శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ శ్వేత, ధర్మకర్త విజయకుమార్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

దేశమ్మ ఆలయానికి రూ.3.70 లక్షలు.. నగరి: నగరిలోని దేశమ్మ ఆలయంలో హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. రూ.3,70,810 నగదు, 24 గ్రాముల బంగారం, 699 గ్రాముల వెండి చేకూరినట్లు ఈవో డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ యువవాణి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కె.ఆర్.ఎంకే, సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులతో పంటలకు నష్టం

యాదమరి, న్యూస్‌టుడే: రసాయన ఎరువుల వినియోగంతో పంటలకు నష్టం కలుగుతుందని జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త రామకృష్ణారావు, ఆత్మ పీడీ రామాంజనేయులు అన్నారు. లక్ష్మయ్యకండ్రిగలో పంట సాగు, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. వేసవిలో మట్టి నమూనాలు భూసార పరీక్షలకు పంపించి ఫలితాల ఆధారంగా పంటలు వేయాలన్నారు.

సమస్యలతో సావాసం

విలీన పంచాయతీల్లో వసతుల కరవు

ఇందిరమ్మ కాలనీలో ఇప్పటికీ ఈ మట్టిరోడ్డే దిక్కు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: చిత్తూరు నగర శివారులోని పలు కాలనీల్లో సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలో విలీనమైన పంచాయతీల పరిధిలోని కాలనీల్లో అవస్థలు తప్పడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా పదేళ్లుగా అభివృద్ధి పనులు చేయలేదని స్థానికుల మాట. ఇప్పటికైనా రోడ్లు, కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం..

నగర శివారులోని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. అన్ని ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకొని పరిష్కారాలు చూపుతాం.
- వెంకట్రామిరెడ్డి, నగరపాలక సంస్థ ఏఈ

● డివిజన్: 1 ● జనాభా: 2,600

❖ **ప్రాంతాలు:** ముత్తిరేవుల, సామిరెడ్డిపల్లి, జెట్టిపల్లె, వెంగనపల్లె, వడ్డార్లపల్లె, ఎం.అగ్రహారం, చిన్న కొత్తూరు, పెద్దకొత్తూరు.
❖ **సమస్యలు:** డివిజన్ పరిధిలో మురుకంబట్టు మునీశ్వరాలయం వీధి, జీకే నగర్, కరుణాకర్ వీధి, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో సరైన రోడ్లు లేవు. కంకర దారులే దర్శనమిస్తున్నాయి. ✪ పలు కాలనీల్లో వీధి దీపాలు అలంకారప్రాయంగా ఉన్నాయి. ✪ మురుగు కాలువలు లేక రోడ్లపై నీరు పారుతోంది. ✪ పారిశుద్ధ్య లోపంతో దోమల బెడద, దుర్వాసన తప్పడం లేదు.

● డివిజన్: 46 ● జనాభా: 3000

❖ **ప్రాంతాలు:** ఓబనపల్లె, విజయలక్ష్మి కాలనీ, పంట్రాంపల్లె, మంగసముద్రం, పాంచాలపురం, దర్గామిట్ట, ఇందిరమ్మకాలనీ.
❖ **సమస్యలు:** డివిజన్ ప్రారంభ కాలనీలోనే సరైన రోడ్డు లేదు. మట్టి దారిలోనే రాకపోకలు సాగిస్తూ ప్రజలు అవస్థలు పడుతున్నారు. వర్షాల సమయంలో బురదతో ఇబ్బందులు తప్పడం లేదు. ✪ వీధి దీపాలు సక్రమంగా వెలగక రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ✪ కాలువలు లేక మురుగు ఇళ్ల ముందు, రోడ్లపై గుంతల్లో నిల్వ చేరుతోంది.

క్విజ్ పోటీలతో మెదడుకు పదును

కణ్ణన్ ప్రభుత్వోన్నత పాఠశాలలో బహుమతులు ఇస్తున్న ఇన్‌ఛార్జి హెచ్‌ఎం కళావతి, ఉపాధ్యాయులు

సంసిద్ధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అరుణ్‌కుమార్‌తో విద్యార్థులు

క్విజ్ పోటీలు విద్యార్థుల మెదడును పదును పెడతాయని చిత్తూరులోని కణ్ణన్ ప్రభుత్వోన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం కళావతి పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను కణ్ణన్ ప్రభుత్వ, సంసిద్ధ పాఠశాలల్లో బుధవారం నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కణ్ణన్‌లో ఎం.సౌమ్య, కె.మోక్షిత, కె.నిష విజేతలుగా నిలవగా ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బహుమతులు అందజేశారు. ● సంసిద్ధలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్.చరణ్, కేవీ.కుందనిక, టి.శ్రీవిద్యప్రణతికి హెచ్‌ఎం అరుణ్ కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, చిత్తూరు విద్య

తుప్పలతో ముప్పు

పుత్తూరు చెరువుకు నీరు వచ్చే కాలువ తుప్పలతో మూసుకుపోయింది. గతంలో ఏటా సాగునీరు వదిలే సమయంలో శుభ్రత పనులు చేపట్టేవారు. కానీ ఈ సారి అలా చేయలేదు. దీంతో కిందనున్న భూములకు నీరు వెళ్లడం లేదు. పుత్తూరు చెరువుకు నీరు వచ్చే గాలేరు- నగరి కాలువను సైతం తవ్వేయడంతో ఆ నీరు సైతం రావడం లేదు. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
– న్యూస్‌టుడే, పుత్తూరు

అసంపూర్తి పనులతో అవస్థలు

పాలసముద్రం మండలంలోని ఆముదాల పంచాయతీలో రైతు సేవా, ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాల పనులు ప్రారంభించి వదిలేశారు. వీటి కోసం రూ.38.5 లక్షలు మంజూరు చేశారు. కానీ పనులు పూర్తి చేయకపోవడంతో పునాదుల స్థాయిలో దర్శనమిస్తున్నాయి. దీంతో సక్రమంగా సేవలు అందడం లేదని, సరకులు భద్రపర్చేందుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.
– న్యూస్‌టుడే, పాలసముద్రం

విరిగిన స్తంభం.. పడితే ప్రమాదం

చిత్తూరు- పలమనేరు మార్గంలో నల్లగాంపల్లె ఫ్లైఓవర్ సమీపంలో సర్వీసు రోడ్డు పక్కన విద్యుత్తు స్తంభాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో విరిగిపోయి ఒరిగింది. ప్రస్తుతం తీగల ఆధారంగా నిల్చొంది. భారీ గాలులు వీచే సమయంలో పడిపోయే ప్రమాదం ఉంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

వంతెన రాదు.. కష్టం వీడదు

నగరి పురపాలికలోని ఏకాంబరకుప్పం రైల్వే గేటు సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో 29 వార్డులు ఉండగా 13 వార్డుల ప్రజలు చిత్తూరు వెళ్లాలంటే దీన్ని దాటాల్సిందే. ఇక్కడ వంతెన నిర్మించాలని పలువురు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో ప్రతిపాదనలు చేసినా అడుగులు ముందుకు పడలేదు. గేటు పడే సమయంలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు భారీగా నిలిచి పోతున్నాయి. – న్యూస్‌టుడే, నగరి

డంపింగ్‌యార్డా.. పాఠశాలా?

చిత్తూరు మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ కొత్తూరు మండల ప్రాథమిక పాఠశాల ఆవరణ దుస్థితి ఇది. ఇక్కడ సుమారు 30 మంది పిల్లలు చదువుతున్నారు. కానీ ప్రాంగణంలోనే వ్యర్థాలు వేస్తుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దోమల బెడదతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిత్తూరు గ్రామీణం

క్వారీ నిర్వహణపై ప్రజాభిప్రాయ సేకరణ

యాదమరి, న్యూస్‌టుడే: మండలంలోని కొటాలం సమీపంలో నాగమణి గ్రానైట్ క్వారీ నిర్వహణపై బుధవారం స్థానికుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. డీఆర్వో మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో పరిసర గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించారు. 5,920 హెక్టార్లలోని బ్లాక్ గ్రానైట్ క్వారీకి సంబంధించిన లీజు పునరుద్ధరణపై చర్చించారు. వివరాలు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

260 క్లస్టర్లలో ప్రకృతి సాగు

మహిళలకు అవగాహన కల్పిస్తున్న వాసు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, ప్రయోజనాలను రైతులకు వివరించాలని ఆ పథకం జిల్లా మేనేజరు వాసు పేర్కొన్నారు. బుధవారం చిత్తూరులో వెలుగు సమాఖ్య మహిళలు, ఐసీఆర్పీ సిబ్బందితో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. నేషనల్ మిషన్ ఆన్ నేచరల్ ఫార్మింగ్ (ఎన్‌ఎంఎన్‌ఎఫ్) పథకాన్ని జిల్లాలోని 260 క్లస్టర్లలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం విజయభాస్కర్, ఏవో వేణుగోపాల్, అధికారులు పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

ఉపాధ్యాయులతో ప్రతిభ చూపిన విద్యార్థులు

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పచ్చికాపల్లం ఉన్నత పాఠశాలలో అండర్-14 బాల బాలికల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. బాలికల జట్టుకు డిల్లీ కల్యాణి, దీపిక (నాగరాజుకుప్పం), హిమజ, పూజిత (పచ్చికాపల్లం), జనని (తిరుమలయ్యపల్లె), జూలీ (జంబాడ), లక్ష్మీప్రియ (శ్రీకాళహస్తి), తేజస్విని (మంగళం టైండ్స్), రుకియ కసూర్ (మదనపల్లె), హేమ (మునగలపాళెం) ఎంపికయ్యారు. బాలుర జట్టుకు లక్ష్మీనరసింహారెడ్డి (నగరి), దిలీప్, వెంకట్, మహేశ్, పార్థివ్, నితిన్, చరణ్, భరత్, అయాన్, హేమంత్ ఎంపికయ్యారు.

గేటు పుత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రవిచంద్రారెడ్డి

ప్రభుత్వ జడ్పీ తమిళ పాఠశాల హెచ్‌ఎం స్వరూప, ఉపాధ్యాయులతో విజేతలు

ప్రతిభ చూపారు.. బహుమతులు గెలిచారు

పుత్తూరు పట్టణ పరిధిలోని గేటు పుత్తూరు ప్రభుత్వ జడ్పీ, తమిళ ఉన్నత పాఠశాలల్లో 'ఈనాడు- ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో దిల్‌బాన్, సుమియాభాను, లోకేశ్వర్ విజేతలుగా నిలవగా ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రవిచంద్రారెడ్డి బహుమతులు ఇచ్చారు. ● తమిళ పాఠశాలలో గురుప్రసాద్, హేమశ్రీ, రమిజ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా హెచ్‌ఎం స్వరూప ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు వెంకటరమణ కుమార్, మీరయ్య, ప్రభావతి, షంషుద్దీన్, రమేష్, ప్రభావతి, రేవతి పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, పుత్తూరు

భూములు చూపించాలని నిరసన

విజయపురం, న్యూస్‌టుడే: భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 2010లో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసి, ఇప్పటి వరకు భూములు చూపించలేదని క్షూరికాపురం గ్రామస్థులు ఆందోళన చేశారు. తహసీల్దారు కార్యాలయానికి వచ్చి తరలివచ్చి నిరసన తెలిపారు. భూములు చూపించాలని కోరారు. భాజపా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కైలాసంయాదవ్, మండలాధ్యక్షుడు రాము, జనసేన జిల్లా అధ్యక్షుడు స్వామినాథన్‌తో కలిసి తహసీల్దారు కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు.

గొలుసు దొంగల అరెస్టు

తవణంపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని తిరుపతి- బెంగళూరు రహదారిలో కె.పట్నం వంతెన వద్ద గొలుసు దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. లలితమ్మ అనే మహిళ మెడలోని బంగారు చైనును ద్విచక్రవాహనంపై వచ్చిన నెల్లూరు జిల్లా కప్పురాలతిప్పకు చెందిన టి.హనోక్‌కుమార్, తిరుపతి జిల్లా చంద్రగిరికి చెందిన ఎస్.రాజ్ దొంగిలించారు. వీరిని అదుపులోకి తీసుకొని, 32 గ్రాముల బంగారు చైను, వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత పెంపు

అరగొండలో విద్యార్థిని ప్రశ్నించి వివరాలు తెలుసుకుంటున్న డీఈవో రాజేంద్రప్రసాద్

పెనుమూరు, న్యూస్‌టుడే: వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతోందని ఎంఈవోలు రాజేంద్రన్, భాస్కరనాయుడు అన్నారు. పెనుమూరు ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. హెచ్‌ఎం రమేష్‌బాబు పర్యవేక్షించారు. ❖ **బంగారుపాళ్యం:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వైజ్ఞానిక మేళాలో తుంబపాళ్యం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారని ఎంఈవో-2 రమేష్ అన్నారు. 14 ఉన్నత పాఠశాలలకు చెందిన 110 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని వివరించారు. ❖ **గుడిపాల:** మండలంలోని నరహరిపేట జడ్పీ పాఠశాలలో ప్రదర్శనలను తహసీల్దారు శ్రీనివాసులు పరిశీలించారు. కె.టి.పల్లె పాఠశాల విద్యార్థులు, బొమ్మసముద్రం ఉపాధ్యాయులు విజేతలుగా నిలిచారని ఎంఈవోలు హసన్‌బాషా, గణపతి తెలిపారు. ❖ **తవణంపల్లె:** పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో రాజేంద్రప్రసాద్ సూచించారు. అరగొండ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనను తిలకించారు. ఎంఈవోలు హేమలత, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యవర్గాల ఎన్నికలు ఏకగ్రీవం

పాలసముద్రం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. మండలాధ్యక్షుడిగా వి.నాగరాజు, సహాయాధ్యక్షులు- యువరాజు, రోసిలిన్, ప్రధాన కార్యదర్శి- వేణుగోపాల్, కోశాధికారి- గోవిందస్వామి, జిల్లా కౌన్సిలర్లుగా హరి, బాలాజీని ఎన్నుకున్నట్లు చెప్పారు. ● పాలసముద్రం మండల పింఛనర్ల సమస్యలపై పోరాటం చేస్తామని కొత్త కార్యవర్గం అధ్యక్షుడు ఎన్.స్వామిరాజు అన్నారు. శ్రీబొమ్మరాజుపురంలో ఎన్నిక నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా లింగమూర్తి, అసోసియేట్ అధ్యక్షుడు-రామస్వామిరాజు, ఆర్థిక, సంయుక్త కార్యదర్శులు- మార్కొండనాయుడు, ఏలుమలైను ఎన్నుకున్నారు.

విశ్రాంత ఉద్యోగుల ఐక్యత అభినందనీయం



పుత్తూరులో పింఛనర్లను సత్కరిస్తున్న అధికారులు

నగరి, పుత్తూరు, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ తర్వాత పట్టుదలతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న వారి సేవలు అభినందనీయమని డీటీవో ఎం.రామచంద్ర పేర్కొన్నారు. నగరిలో బుధవారం పింఛనర్ల దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి 6 డీఏలు అందాల్సి ఉందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గురురాజారావు అన్నారు. ఎస్టీవో చంద్రశేఖర్, ఎంపీడీవో వాణి, సంఘాధ్యక్షుడు జయచంద్రుడు పాల్గొన్నారు. ● పుత్తూరులో ఉప ఖజానా అధికారి సెల్వకుమార్ పాల్గొని పింఛనర్లను సత్కరించారు. విశ్రాంత డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, 75 ఏళ్ల దాటిన 20 మందిని సత్కరించారు. ఆ సంఘాధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి ఉన్నారు.

షణ్ముగరెడ్డికి సత్కారం

చిత్తూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడిగా ఎంపికకానున్న షణ్ముగరెడ్డిని పలువురు నాయకులు బుధవారం కలిసి సత్కరించారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవికి పరిగణించారని పేర్కొన్నారు. పుత్తూరు ఏఎంసీ అధ్యక్షుడు డీఎస్.గణేష్, మాజీ ఎంపీపీ ఏలుమలై, తుడా మాజీ డైరెక్టర్ ధనుంజయులు నాయుడు, తెదేపా నాయకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పుత్తూరు

గౌరమ్మ ఆలయానికి రూ.1.20 లక్షల గ్రానైట్ విరాళం

బంగారుపాళ్యం మండలంలోని బొమ్మాయిపల్లెలోని గౌరమ్మ గర్భగుడికి రూ.1.20 లక్షల విలువైన గ్రానైట్‌ను మండలంలో వెంకటాపురానికి చెందిన వ్యాపారవేత్త, తెదేపా నాయకుడు మోహన్‌నాయుడు విరాళంగా అందజేశారు. చిత్తూరు పార్లమెంట్ ఈడిగ బీసీ సాధికార సమితి అధ్యక్షుడు నాగరాజుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మురళి, గణేష్, శంకరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

ఉగ్రరూపిణిగా గంగమ్మ

శక్తి స్వరూపిణి నడివీధి గంగమ్మ ఉగ్రరూపిణిగా భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం అమ్మవారిని గ్రామ వీధుల్లో ఊరేగించారు. మహిళలు మొక్కులు చెల్లించారు. యువత, చిన్నారులు వివిధ రకాల వేషధారణల్లో అలరించారు. రాత్రి అమ్మవారి నిమజ్జన వేడుక జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్‌పిళ్లై, ఉపాధ్యక్షుడు రంగనాథం మొదిలియార్ పర్యవేక్షించారు.
– న్యూస్‌టుడే, కార్వేటినగరం

మొగిలి ఘాట్‌లో తప్పిన ప్రాణాపాయం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: చిత్తూరు, పలమనేరు మార్గంలో మొగిలిఘాట్ రోడ్డులో మంగళవారం రాత్రి ప్రమాదం జరిగింది. పలమనేరు వైపు నుంచి చిత్తూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక వచ్చిన కంటైనర్ అదుపు తప్పి బలంగా ఢీకొంది. బస్సు పాక్షికంగా దెబ్బతింది. ప్రయాణికులు సురక్షితంగా దిగిపోయారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఫిర్యాదు అందలేదని సీఐ శ్రీనివాసులు చెప్పారు.

బాల్య వివాహాల నియంత్రణకు కృషి

అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి భారతి

యాదమరి, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నియంత్రణకు అందరూ కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి సూచించారు. బుధవారం యాదమరి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు బాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలపై వేధింపులు పెరుగుతున్నాయని, చిన్న పిల్లలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని ఆవేదన చెందారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలన్నారు.

విద్యార్థులు సేవాభావంతో మెలగాలి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవా భావం అలవర్చుకోవాలని సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ సూచించారు. నగరంలోని వళ్లియప్పనగర్‌లో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరం బుధవారం ప్రారంభించారు. వారం పాటు వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైస్ ప్రిన్సిపల్ ఉషారాణి తెలిపారు. కార్పొరేటర్ హేమంత్‌కుమార్‌రెడ్డి, బాలల రక్షణ అధికారిణి రాధారాణి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి షమ్సుఅక్తర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ మనోహర్

కొండచుట్టు మండపం తొలగించొద్దని వినతి

ఆర్డీవో అనుపమకు వినతిపత్రం ఇస్తున్న పుర ఛైర్మన్, ప్రజాప్రతినిధులు

నగరి, న్యూస్‌టుడే: చరిత్రకు చిహ్నంగా వందలాది ఏళ్ల నుంచి ఉన్న కొండచుట్టు మండపాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించొద్దని పలువురు కోరారు. బుధవారం పురపాలిక ఛైర్మన్ నీలమేఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ఆర్డీవో అనుపమకు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో ప్రత్యామ్నాయం చూడాలని సూచించారు. ఉమ్మడి జిల్లాతో పాటు తమిళనాడులోని పలు దేవాలయాలకు కొండచుట్టు మండపం కేంద్రమని చెప్పారు. ఎంపీపీ భార్గవి, ఉప ఎంపీపీ కన్నియప్పన్, కౌన్సిలర్లు ఉన్నారు.

దాడి ఘటనలో అయిదుగురిపై కేసు

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: పాత కక్షలతో దాడి చేసిన అయిదుగురిపై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. నగిరి డీఎస్పీ సయ్యద్ అహ్మద్ అజీజ్ వివరాల మేరకు. . కొత్తపల్లిమిట్టకు చెందిన సుబ్రహ్మణ్యం, వినోద్‌పై కొత్తపల్లికి చెందిన జయచంద్రారెడ్డి అలియాస్ సైకిలా, సామ్‌రాజ్, మణి, ధనుస్, భరత్ పాతకక్షలతో మంగళవారం రాత్రి దాడి చేసి గాయపర్చారు. వారిని అడ్డుకునేందుకు వెళ్లిన మహిళపైనా దాడి చేశారు. సీఐ హనుమంతప్ప, ఎస్సై సుమన్ ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసులు నమోదు చేసి, అరెస్టు చేశారు.

అనుమానాస్పదంగా గొర్రెలు, మేక మృతి

వడమాలపేట, న్యూస్‌టుడే: మూగజీవాలు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఎనమళపాల్యం మాల్టీ గుట్ట బండరాయి వద్ద జరిగింది. గ్రామస్థుడు బక్కయ్య 30 మేకలు, గొర్రెలను బండరాయి వద్ద మేతకు వదిలారు. మంగళవారం రాత్రి ఒక మేక, 4 గొర్రెలపై జంతువులు దాడి చేసి చంపేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఎస్సై హరీష్, తహసీల్దారు జరీనా సమాచారంతో బీట్ అధికారి మునియానాయక్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా వివరాలు తెలుసుకుంటామన్నారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

21న తెలుగుభాషా సదస్సు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కళా మందిరంలో ఈనెల 21న తెలుగు భాషా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు తులసీనాథంనాయుడు, పుష్ప తెలిపారు. తెలుగు భాషా రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించనున్నట్లు బుధవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

పుంగనూరుపై ప్రత్యేక దృష్టి

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని రాజంపేట పార్లమెంటు తెదేపా అధ్యక్షుడిగా పరిగణనలో ఉన్న సుంగవాసి ప్రసాద్‌బాబు హామీ ఇచ్చారని తెదేపా మండల నాయకుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం మదనపల్లెలో ఆయనను కలిసి సత్కరించారు. మోహన్‌నాయుడు, గంగరాజు, మనోజ్‌రాజ్, సందీప్‌రాజ్ తదితరులు ఉన్నారు.

అపోహలు వద్దు... న్యాయం చేస్తాం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రోడ్డు విస్తరణలో ఇళ్లు పూర్తిగా కోల్పోయేవారికి స్థలాలు ఇప్పిస్తానని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. బుధవారం రాయలపేట గ్రామంలో పర్యటించి స్థానికులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు విస్తరణ పనుల విషయంలో స్థానికుల్లో అనుమానాలను నివృత్తి చేశారు. పనులు ప్రారంభించాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెదేపా నాయకులు నోమురాజు, బాలసుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పట్టు సాగు.. లాభాలు బాగు

గుడుపల్లె,న్యూస్‌టుడే: మల్బరీ సాగుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీల గురించి తెలుపుతూ రైతులకు అవగాహన కల్పించాలని ఏఎంసీ ఛైర్మన్ జి.ఎం. రాజు అన్నారు. బుధవారం వెలుగు మందిరంలో 'పట్టు సాగు- లాభాల పంట' అంశంపై తెదేపా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కుప్పం సెరీకల్చర్ ఏడీ మోహన్‌బాబు, ఏపీవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న జి.ఎం.రాజు

రహదారుల నాణ్యత పరిశీలన

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఇటీవల నిర్మాణం పూర్తి చేసిన రహదారులను పంచాయతీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఈఈ సూర్యచంద్రారెడ్డి బుధవారం పరిశీలించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గడచిన ఏడాదిన్నర కాలంలో నాబార్డు నిధులతో చేపట్టిన బీటీ, సీసీ రోడ్లకు సంబంధించి ఇప్పటిదాకా 265 నిర్మాణాల నాణ్యతను తనిఖీ చేశామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గుండ్లసాగరం(గుడుపల్లె), న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీకేఎం- ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు తెలిపారు. గ్రామంలో శ్మశాన వాటిక దారి సమస్యపై స్థానిక రైతులతో చర్చించారు. తహసీల్దారు సీతారాం, సర్పంచి నాగరాజు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సీసాలో నీరు.. ప్రమాదం కనరూ!

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ సీసాల్లో నీటిని తాగడం వల్ల అనర్థాలు ఎన్నో. వాటినే వినియోగిస్తే.. రోగాలు వస్తాయి. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వాడేసిన కూల్‌డ్రింక్, ఇతర ప్లాస్టిక్ సీసాల్లో నీటిని తెచ్చుకుని తాగుతున్నారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకపోవడంతో చేతులారా పిల్లలను రోగాల బారినపడేటట్లు చేస్తున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో కొన్ని చోట్ల ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఇంటి నుంచి తెచ్చుకున్న ప్లాస్టిక్ సీసాల్లో నీటిని నింపుకొని తాగాల్సిన పరిస్థితి కొన్నిచోట్ల నెలకొంటోంది.

ప్లాస్టిక్ బాటిల్‌తో నీరు తెచ్చుకున్న చిన్నారులు

తాగితే వచ్చే నష్టాలివి..

కూల్ డ్రింకులు, ఇతర ప్లాస్టిక్‌తో తయారు చేసే సీసాలు భూమిలో కలవాలంటే వందేళ్లకు పైగా పడుతుంది. ఒకసారి వాడిన వీటిని మళ్లీ వినియోగించకూడదు. సాధారణంగా ఈ సీసా లోపల బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుంది. దీన్ని శుభ్రం చేయాలంటే వేడి నీటిని వాడాలి. దానివల్ల ప్లాస్టిక్ కరిగి నీటిలోకి చేరుతుంది. అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది.

బడిలో నీళ్లు లేకపోవడంతో..

పుంగనూరు మండలంలోని ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో.. కొన్నింటిలోనే ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి. మండలంలోని గూడూరుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో 357మంది విద్యార్థులు ఉన్నారు. క్యాన్ల ద్వారా నీళ్లు తెప్పిస్తున్నారు. కొందరు ఇంటి నుంచి సీసాల్లో నీటిని తెచ్చుకుంటున్నారు.

✦ బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్ మరమ్మతుకు గురికావడంతో రోజూ 10 ప్లాస్టిక్ క్యాన్లల్లో నీటిని తెప్పిస్తున్నారు. పాఠశాలలో 395 మంది విద్యార్థులు అవే తాగుతున్నారు.

✦ చౌడేపల్లె మండలంలోని అయిదు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి. మరో అయిదు పాఠశాలల్లో లేవు. పరికిదొన జడ్పీ ఉన్నత పాఠశాలలోనూ ఇదే పరిస్థితి.

రోగాలు కొని తెచ్చుకున్నట్లే..

ప్లాస్టిక్ సీసాల్లో నీరు వాడితే రోగాలు కొని తెచ్చుకున్నట్లే.. విద్యార్థుల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. ఆడపిల్లల్లో సాధారణ వయసు కన్నా ముందుగానే యుక్త వయసు లక్షణాలు వచ్చేస్తాయి. మగ పిల్లల్లోనూ ఇబ్బందులు వచ్చే ప్రమాదముంది. ఆరోగ్యకరమైన వాటినే వాడాలి.

– డాక్టర్ హరగోపాల్, వైద్యాధికారి, ప్రాంతీయ ఆసుపత్రి, పుంగనూరు

కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

రామకుప్పం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ పట్టిందని, వైకాపా ప్రభుత్వంలో గుంతలు పడిన రోడ్లకు కనీసం మరమ్మతులు కూడా చేయలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బాలటబనపల్లి గ్రామ సమీపంలోని నిర్మించే సీసీ రోడ్డును పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా కార్యకర్తలు తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ వైస్ ఛైర్మన్ పీయస్ మునిరత్నం, గ్రంథాలయ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామి, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పత్ర నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

పైపుల లీకులతో నీరు వృథా

పుంగనూరు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో రక్షిత మంచినీటి ట్యాంకును శుభ్రం చేయాలని, పైపుల లీకేజీలను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. లీకేజీ ఎక్కువగా ఉండటంతో నీరు అయిపోతోందని వారు వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మహేష్‌కుమార్ మాట్లాడుతూ.. చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

రైతుకు సేవలు ఎప్పుడందిస్తారో..?

పుంగనూరు మండల పరిధి ఏటవాకిలి పంచాయతీ కేంద్రంలో నిర్మించిన రైతు సేవా కేంద్రం మొండి గోడలకు పరిమితమైంది. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం అర్ధాంతరంగా ఆగిపోయింది. పంచాయతీకి నేటికీ సచివాలయం, రైతు సేవా కేంద్రం లేదు. దీంతో ఏ అవసరం వచ్చినా మాగాండ్లపల్లె సచివాలయానికి వెళ్లాల్సి వస్తోంది. ఈ విషయమై ఎంపీడీవో అప్పాజీ మాట్లాడుతూ.. జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపామని త్వరలో పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

స్తంభం.. నిర్లక్ష్యానికి నిదర్శనం

రోడ్డు మధ్యలో స్తంభం వేశారో.. లేక రోడ్డుకు అడ్డంగా విద్యుత్తు స్తంభం వచ్చిందో తెలియడం లేదు. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కుప్పం పురపాలిక అమరావతి కాలనీ సమీపంలోని జగనన్న కాలనీలో ఇలా కనిపిస్తుంది. రోడ్డు మధ్యలో స్తంభం ఉండటంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సిమెంటు రోడ్డు వేసే సమయంలో విద్యుత్తు స్తంభాన్ని లేదా రోడ్డునే పక్కకు వేయాల్సిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

– న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

ప్రయాణమా.. ప్రాణాలకు పరీక్షా?

కుప్పం పట్టణం నుంచి గుడుపల్లె మీదుగా సంగనపల్లె మధ్య ప్రయాణికుల అవసరాల మేరకు బస్సు సర్వీసులు నడపకపోవడంతో నిత్యం ఫుట్‌బోర్డు ప్రయాణాలు సాగిస్తున్నారు. ఉదయం కూలీలు, విద్యార్థులు పలు గ్రామాల నుంచి కుప్పానికి వస్తుంటారు. ప్రమాదపు ప్రయాణాలు తప్పదని ఈ ప్రాంత వాసులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు సమస్య పరిష్కరించాలని వారు కోరుకుంటున్నారు. – న్యూస్‌టుడే, గుడుపల్లె

విజేతగా పెద్దపంజాణి జట్టు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: పలమనేరు డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో 10 బృందాలు పోటీపడ్డాయి. వీటిలో ఫైనల్స్‌కు చేరుకున్న పుంగనూరు, పెద్దపంజాణి జట్లు బుధవారం తలపడ్డాయి. పుంగనూరు జట్టు 136 పరుగులు చేయగా వారిపై పెద్దపంజాణి జట్టు రెండు బంతులు మిగిలుండగానే 137 పరుగులు సాధించి విజేతగా నిలిచినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ స్థాయి సమన్వయకర్త శశిధర్, మండల కన్వీనరు వెంకటేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయకుల పనితీరు మెరుగుపడాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పంలో స్థానిక నాయకుల పనితీరు మెరుగుపడాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నందిగం కల్యాణ మండపంలో తెదేపా మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. మండల పరిధిలో వివిధ పంచాయతీలకు చెందిన పలువురు తెదేపాలో చేరారు. పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథనాయుడు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, పీఏసీఎస్ ఛైర్మన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్సీ భవన నిర్మాణం ప్రారంభం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బీఆర్సీ భవన నిర్మాణ పనులను బుధవారం తెదేపా నాయకుడు గువ్వల రమేష్‌రెడ్డి ప్రారంభించారు. రూ.53 లక్షలతో చేపట్టిన ఈ పనులకు అధికారులతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లీలామాధవి, ఎంఈవోలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడి ఎన్నిక

చౌడేపల్లె, న్యూస్‌టుడే: బహుజన సేవాసమితి మండల అధ్యక్షునిగా వసంతపల్లె చెంగాల్రాయుడు ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండ్లూరు కృష్ణమూర్తి తెలిపారు. కార్యదర్శిగా శేఖర్‌బాబు, ఉపాధ్యక్షులు మునస్వామి, శంకరప్ప, నరేష్ ఎన్నికైనట్లు ఆయన వివరించారు.

శుద్ధజలం ప్లాంటు వితరణ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు జాతీయ మానవహక్కుల సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు విజయ బుధవారం శుద్ధజలం ప్లాంటును వితరణ చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సహాయ అధికారిణి మీనాక్షి, హెచ్‌ఎం మనోరంజని పాల్గొన్నారు.

జీవో రద్దు చేయాలని నిరసన

పలమనేరు, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు మెడికల్ విద్య అందకుండా చేసిన జీవో 107, 108లను రద్దు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండు చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం ప్లకార్డులు, బ్యానర్లతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అమాన్, వసంత్, జగన్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న విద్యార్థులు

పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: పింఛనర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి డిమాండు చేశారు. బుధవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ◆ **కుప్పం పట్టణం:** స్థానిక ఎన్జీవో హోమ్‌లో బుధవారం పింఛనర్ల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ పింఛనర్లను తహసీల్దారు చిట్టిబాబు సత్కరించారు. కార్యక్రమంలో పింఛనర్ల సంఘ నాయకులు సెల్వం, గణేష్ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులను సత్కరించిన మాజీ ఎమ్మెల్సీ నరసింహారెడ్డి

విరాళాలతో శ్మశాన వాటిక

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతపేట శ్మశాన వాటికను విరాళాలతో అభివృద్ధి చేయాలని గాండ్ల కులస్థులు నిర్ణయించారు. బుధవారం అగర్‌బత్తీకాలనీ సమీపంలో దుస్థితికి చేరిన శ్మశానంలో సమావేశాన్ని నిర్వహించారు. పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో రవి, రత్నవేలు, చంద్రబాలకృష్ణ, అమరేంద్రబాబు, కోదండరామయ్య పాల్గొన్నారు.

ఈ-సైకిళ్లతో ప్రయోజనం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రజలకు ఈ-సైకిళ్లు ఎంతో ప్రయోజనకరమని ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ-సైకిల్ ధర రూ.23,999 కాగా రూ.5 వేలు చెల్లించి మిగిలిన మొత్తం వాయిదాల రూపంలో చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏవో ఆనందబాబు, ఏపీఎం లలిత పాల్గొన్నారు.

ఆగని ఏనుగుల దాడులు

సోమల, న్యూస్‌టుడే: మండలంలో ఏనుగుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం రాత్రి నాగప్ప, గంగాధరం, నరసింహులు, రామకృష్ణలకు చెందిన వరి ధాన్యం బస్తాలను, కొబ్బరి, మామిడి చెట్లను ధ్వంసం చేశాయి. ఎఫ్‌బీవోలు రాధమ్మ, మునిరాజాలు దెబ్బతిన్న పంటలను బుధవారం పరిశీలించారు.

ఎంపికైన క్రీడాకారులతో జేఎన్‌టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి నారాయణరెడ్డి తదితరులు

జేఎన్‌టీయూ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలోని 22 అనుబంధ కళాశాలల నుంచి వర్సిటీ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కుప్పం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు అమ్మాయిలు, ఓ యువకుడు జట్టులో స్థానం సాధించినట్లు బీసీఎన్ విద్యా సంస్థల అధినేత డా.నాగరాజ్ తెలిపారు. కార్యక్రమంలో కేఈసీ వైస్ ఛైర్మన్ డా. సునీల్‌రాజ్, ప్రిన్సిపల్ డా.సుధాకర్‌బాబు, పీడీ సతీష్ కుమార్, స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్‌కు.. బైరెడ్డిపల్లె: స్థానిక బాలుర జడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని మనోరంజని తెలిపారు. జిల్లా స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు అయాన్, ప్రేమసాయి ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారని చెప్పారు.

ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

సోమల, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సీఆర్‌ఎంటీగా పనిచేస్తున్న సుమన్‌బాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం ఎంఈవోలు విజయకుమారి, శివరత్నమ్మ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ ద్వారా అతని కుటుంబ సభ్యులకు రూ.51,000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఉపాధ్యాయ నేతలు ప్రసాద్, వెంకట్రమణ, భాస్కర్, రమణయ్య, ఇమ్రాన్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, అస్లాం బాషా పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న ఎంఈవోలు, నేతలు

ప్రతిభ కనబరచి.. బహుమతి పొంది

వివేకానంద కళాశాల విజేతలు

పలమనేరు: స్థానిక వివేకానంద జూనియర్ కళాశాల, ఓఎల్‌ఎల్ పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ద్వితీయ ఏడాది చదువుతున్న విజయలక్ష్మి, హేమశ్రీ, మొదటి ఏడాది విద్యార్థిని పర్వబతాజ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ శ్రీనివాసులు బహుమతులు పంపిణీ చేశారు. ✦ ఓఎల్‌ఎల్ పాఠశాలకు చెందిన సంగీత, దీప్తిక, జశ్వంత్ క్విజ్‌లో విజేతలుగా నిలవగా ప్రధానోపాధ్యాయిని అన్నమ్మ బహుమతులు అందజేశారు.

ఓఎల్‌ఎల్ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

చోదకులకు

శిరస్త్రాణం శ్రీరామరక్ష

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం ధరించి వాహనాలు నడిపితే ప్రాణాలకు శ్రీరామరక్షణగా ఉంటుందని స్థానిక ఎస్సై చందన ప్రియ పేర్కొన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుంచి శ్రీశేషాద్రిస్వామి సర్కిల్ వరకు బుధవారం ర్యాలీగా వెళ్లి అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం చేద్దాం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ కుమార్, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, వైద్యాధికారి వంశీకృష్ణ కోరారు. బుధవారం సచివాలయంలో రెవెన్యూ, వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.

భూసార పరీక్షలతో దిగుబడులు

సోమల, న్యూస్‌టుడే: భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు, మందులు వాడకుంటే మంచి దిగుబడులు వస్తాయని ఏవో సుధాకర్ సూచించారు. మండలంలోని కందూరులో రైతులకు బుధవారం సమావేశం ఏర్పాటు చేసి భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు పంపిణీ చేశారు.

కచ్చితమైన వివరాల నమోదు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో కచ్చితమైన వివరాలు సేకరించాలని ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి అన్నారు. దీన్ని గురువారం నుంచి అన్ని పంచాయతీలలో చేపట్టాలని చెప్పారు. బుధవారం దీనికి సంబంధించి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేధింపులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పుంగనూరు గ్రామీణ: ప్రైవేటు ఫైనాన్స్‌లో రుణం తీసుకున్న వ్యక్తిని చెల్లించాలని ఇబ్బందులకు గురి చేయడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. నల్లగుట్లపల్లెకు చెందిన చలపతి ఇంటి నిర్మాణానికి రుణం తీసుకున్నాడు. చెల్లించాలని ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు ఘర్షణకు దిగారు. మనస్తాపానికి గురైన ఆయన పంకాకు ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గుర్తించారు. పరిస్థితి విషమించడంతో మదనపల్లె తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధి కొండందొడ్డి గ్రామానికి చెందిన హరి, జనార్దన్‌రాజు బుధవారం ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొంది. వారికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ఎర్రచందనం, కారు స్వాధీనం

పుంగనూరు: ముందస్తు సమాచారంతో కారులో తరలిస్తున్న 5 ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎఫ్‌ఆర్వో శ్రీరాములు బుధవారం తెలిపారు. డ్రైవరు కారు వదిలి పారిపోగా అందులో ఉన్న దుంగలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మద్యం తాగి నడిపితే..
మత్తు దించుతారంతే

రెండేళ్లలో 1,475 కేసుల నమోదు

పుంగనూరు, పలమనేరు, కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. మద్యం తాగి వాహనం నడిపడంతో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంట్లో వారికి తీవ్ర దుఃఖాన్ని మిగుల్చుతున్నారు. కొన్ని సంఘటనల్లో ఎదురుగా వచ్చేవారికి గాయాలవడం, ప్రాణ నష్టం సంభవిస్తోంది. ఇలాంటి కేసుల్లో న్యాయస్థానాలు సైతం కఠినంగా వ్యవహరిస్తున్నాయి.

మండలాలు	ఏడాది	కేసులు	అపరాధం రూ.లక్షల్లో
కుప్పం	2024	127	2.44
	2025	112	2.24
పలమనేరు	2024	606	22.21
	2025	636	28.10

ఈ రెండేళ్లలో పలమనేరు, కుప్పం డీఎస్పీల పరిధిలో నమోదైన కేసులు, విధించిన అపరాధం వివరాలు ఇలా ఉన్నాయి.

జరిమానాలు.. శిక్షలు

పలమనేరు, కుప్పం డీఎస్పీల పరిధిలో ఈ రెండేళ్లలో 1,475 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరిచారు. రూ.55లక్షలు జరిమానా రూపంలో వసూలు చేశారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో మద్యం తాగినట్లు తేలితే వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. మొదటి సారి పట్టుబడితే రూ.10వేలు, మళ్లీ పట్టుబడినా, వ్యవహార శైలి సక్రమంగా లేకపోయినా న్యాయస్థానం శిక్ష విధిస్తోంది. పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలతో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇరుక్కున్న వారికి నాయకులు సిఫార్సు చేసే ధైర్యం చేయలేకపోతున్నారు. ఒక వేళ ఎవరైనా చేసినా చేయకండని సున్నితంగా తిరస్కరిస్తున్నారు. దీంతో మద్యం సేవించి వాహనం నడపడానికి భయపడుతున్నారు.

చట్టపరమైన చర్యలు తప్పవు..

మద్యం తాగి వాహనం నడుపుతూ రోడ్డెక్కితే చట్టపరమైన చర్యలు తప్పవు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తాం. దీని వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు.

- ప్రభాకర్(పలమనేరు), పార్థసారథి(కుప్పం) డీఎస్పీలు

విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో వికాసం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్‌ఫేర్ నిర్వహించారు. బుధవారం చేపట్టిన ఈ ప్రదర్శనలో మొత్తం 10 ఉన్నత పాఠశాలల నుంచి 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మంచి ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులిచ్చినట్లు ఎంఈవో లీలారాణి తెలిపారు. వీరు ఈ నెల 19న చిత్తూరులో చేపట్టే జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపికయ్యారని చెప్పారు. ✦ **బైరెడ్డిపల్లె:** విద్యార్థులు సాంకేతిక రంగాల్లో అవగాహన పెంచుకోవాలని ఎంఈవో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయి సైన్సు ప్రదర్శన నిర్వహించి ఉత్తమ ప్రయోగాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయినులు మనోరంజని, దేశమ్మ పాల్గొన్నారు. ✦ **కల్లూరు, సదుం:** విద్యార్థి దశ నుంచే విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఎంఈవోలు సిద్ధరామయ్య, డాక్టర్ నటరాజన్ సూచించారు. బుధవారం సదుం, పులిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ✦ **పుంగనూరు గ్రామీణ:** విద్యార్థుల విజ్ఞానాన్ని అభివృద్ధికి సైన్సు మేళా ఉపయోగపడుతుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్‌నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక కొత్తయిండ్లు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సైన్సు మేళా నిర్వహించారు. పుంగనూరు అర్బన్, రూరల్‌లో 40 పాఠశాలల విద్యార్థులు 132 ప్రదర్శనలు ఇచ్చారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు ❖ సైన్సు ప్రదర్శనను తిలకిస్తున్న న్యాయనిర్ణేతలు

(c) eenadu

ఆ చల్లని సముద్ర గర్భం..
దాచిన గుర్తులెన్నో!

ఎప్పుడూ ఉగ్రరూపంలో ఉన్న సముద్రుడు కొద్ది రోజులుగా శాంతించాడు. ప్రస్తుతం జలాలు తీరం నుంచి సుమారు 200 మీటర్ల వరకు వెనక్కి మళ్లాయి. దీంతో గతంలో రాకాసి అలలతో ధ్వంసమై సముద్ర గర్భంలో కలిసిపోయిన అవశేషాలు ప్రస్తుతం దర్శనమిస్తున్నాయి. ఉప్పాడ తీరం వద్ద గతంలో అలల తాకిడికి రక్షణగా కట్టిన రాళ్ల కట్ట, అర కిలోమీటరు పొడవు ఉండే రహదారి సముద్రంలో కలిసిపోయాయి. వాటి అవశేషాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ మార్గంలో వెళ్లే ప్రజలు, అక్కడి నివాసితులు వాటిని చూసి, తీరం కోతపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. **- ఈనాడు, కాకినాడ**

పట్టలేని సంతోషం

ఆరేళ్ల కష్టానికి ఫలితం.. రేపటి నుంచి రోగులకు సేవలు అందించే భాగ్యం. రీవిగా పట్టాలు అందుకున్న విద్యార్థుల మోముల్లో ఆనందం.. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కళ్లల్లో కోటి వెలుగులు. బుధవారం రాజమహేంద్రవరంలోని డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల 2019-25 బ్యాచ్ స్నాతకోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై 63 మంది విద్యార్థులకు పట్టాలు, పతకాలు అందించారు. ప్రిన్సిపల్ సత్యకుమార్, హోమియో ఆసుపత్రి సూపరింటెండెంట్ పీవీవీఎస్ఎన్ చౌదరి పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం**

ఏవీ ఆనాటి
కళాశాల కబుర్లు..?

న్యూస్‌టుడే, దేవీచౌక్

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని క్యాంపస్ రేడియో వాణి అంతగా వినిపించడం లేదు. విద్యార్థుల ప్రకటనలు, పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల సందడి కానరావడం లేదు. సామాజిక మాధ్యమాల ప్రభావం, విద్యార్థులు ప్రతిభ నిరూపించుకునేందుకు కళాశాలలో ఏర్పాటు చేసిన యాంఫీ థియేటర్, స్టూడియో వంటివి అందుబాటులోకి రావడమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. కరోనాకు ముందు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో విద్యార్థులు క్యాంపస్ రేడియోలో వివిధ కార్యక్రమాలతో అలరించేవారు. పాటలు పాడడంతోపాటు కళాశాలలో జరిగే పరీక్షలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాల్లో విద్యార్థులు సాధించిన విజయాలు తదితర సమాచారం తెలియజేసే వారు. ఏడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన క్యాంపస్ రేడియోకు కరోనా తర్వాత కొన్ని సంవత్సరాల పాటు మూగబోయింది.

ప్రస్తుతం కేవలం వార్తలకే పరిమితం..: ప్రస్తుతం కళాశాల క్యాంపస్ రేడియో వార్తలు, ప్రకటనలకే పరిమితమైంది. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 1.05 వరకు కళాశాల గీతం, తర్వాత అయిదు నుంచి పది నిమిషాల పాటు వార్తలు వినిపిస్తున్నారు.

సొమ్ములిస్తేనే.. ఇంటి రుణాలు

పేదలను పీడిస్తున్న అవినీతి జలగలు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

వైకాపా పాలనలో అనేక మంది పేదల సొంతింటి కల నెరవేరలేదు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ గృహరుణం అందించాలని నిర్ణయించింది. దీనిని కొంతమంది క్షేత్రస్థాయి సిబ్బంది, గ్రామస్థాయి నాయకులు సొమ్ము చేసుకునేందుకు అడ్డదారులు తొక్కుతున్నారు. రుణాలు ఇప్పిస్తామంటూ అందినకాడికి దండుకుంటున్నారు.

జిల్లాలో ఇలా..

ఇల్లు నిర్మించుకోవాలనుకున్న వారి వివరాలను ఆవాస్ ప్లస్ 2024 యాప్‌లో పొందుపరిచారు. మొదట లబ్ధిదారుల స్థితిగతులను అప్‌లోడ్ చేస్తారు. ఒక పంచాయతీ పరిధిలో సర్వే పూర్తయితే దానిని రెండవ పరిశీలనకు పంపుతారు. అక్కడ ఏఐ సాంకేతికత ఆధారంగా కొద్దిగా అనుమానం ఉంటే దానిని ఏఈ స్థాయి అధికారి పరిశీలనకు సిఫార్సు చేస్తారు. ఆ తరువాత ఎంపీడీవో లాగిన్ వెళతాయి. ఇదికూడా పూర్తయిన తరువాత నేరుగా లబ్ధిదారుల జాబితా గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించి పంచాయతీ తీర్మానం తరువాత ప్రాధాన్యతా క్రమంలో రుణాలు మంజూరు అవుతాయి.

పలు దశల్లో పరిశీలన

జిల్లాలో మొత్తం గృహ రుణాలకు ఆవాస్ ప్లస్ 2024 యాప్‌లో 27,667 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో చెక్కర్(ఏఈ స్థాయి అధికారి పరిశీలన)కు 18,973 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో బుధవారం (ఈ నెల 17) సాయంత్రానికి 18,762 పరిశీలన పూర్తయింది. మిగిలిన 211 లబ్ధిదారుల వివరాలను గురువారానికి పూర్తి చేయనున్నారు.

పలుచోట్ల ఘటనలు

- అమలాపురం నియోజకవర్గ పరిధిలోని ఓ గ్రామంలో కొంతమంది గ్రామస్థాయి నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సర్వే చేసిన సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుడికి రూ.వెయ్యి చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై కొంతమంది స్థానిక ప్రజా ప్రతినిధికి ఫిర్యాదు చేయడంతో ఆయన డబ్బులు డిమాండ్ చేసిన వారిని పిలిచి హెచ్చరించారు.
- మరో గ్రామంలో కొంతమంది క్షేత్రస్థాయి నాయకులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి మీ పేర్లు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తేనే రుణాలు మంజూరవుతాయి. లేదంటే రావని చెప్పి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు డిమాండ్ చేస్తున్నారు.
- అల్లవరం, అంబాజీపేట, ఐ.పోలవరం, ముమ్మిడివరం మండలాలకు చెందిన గృహనిర్మాణ సంస్థ సిబ్బందిపై ఫిర్యాదులు వచ్చినట్లు ఉన్నతాధికారులు నిర్ధారించారు.

పరిశీలన

ప్రస్తుతం సర్వే పూర్తయింది. మళ్లీ ప్రభుత్వం ఆదేశిస్తే తప్ప దరఖాస్తులు స్వీకరించం. ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా రుణాలు ప్రాధాన్యతా క్రమంలో మంజూరవుతాయి.

ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దు

గ్రామాల్లో కొంతమంది నాయకులు, సిబ్బంది రుణాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దు.
- నరసింహారావు, పీడీ, గృహనిర్మాణ సంస్థ

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): సంక్రాంతి సీజన్ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా మీదుగా జనవరి 9 నుంచి 18 తేదీ వరకు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. పండగ రద్దీ దృష్ట్యా వివిధ గమ్యస్థానాల మధ్య 16 అదనపు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. వచ్చేనెల 9, 11 తేదీల్లో సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07288), 10, 12, తేదీల్లో శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07289), 10, 12, 16, 18 తేదీల్లో సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07290), 11, 13, 17, 19 తేదీల్లో శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07291), 17న సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07292), 18న శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07293) ప్రత్యేక రైళ్లు నడుస్తాయన్నారు. ఇవి రాజమహేంద్రవరం, అనపర్తి, సామర్లకోట, అన్నవరం, తుని స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. 13వ తేదీన వికారాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07294), 14న శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07295) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఇవి రాజమహేంద్రవరం, అనపర్తి, సామర్లకోట, అన్నవరం, తుని రైల్వేస్టేషన్‌లలో ఆగుతాయని అధికారులు తెలిపారు.

గోదావరి డెల్టా వ్యవస్థ జల్లెడ

త్వరలో ప్రత్యేక ఎయిర్‌క్రాఫ్ట్‌తో సర్వే

పి.గన్నవరం, న్యూస్‌టుడే: బ్రిటీష్ కాలం నాటి గోదావరి డెల్టా వ్యవస్థపై సమగ్ర సర్వేకు ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందుకు ఇప్పటికే రూ.13.42 కోట్లు మంజూరు చేసింది. 'లైడార్' సర్వేగా వ్యవహరించే దీనిని మినీ ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా నిర్వహించేందుకు గుత్తేదారు సంస్థ ఖరారైంది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) నుంచి త్వరలోనే అనుమతులు వస్తాయని, ఆ వెంటనే ప్రక్రియ మొదలవుతుందని జలవనరులశాఖ ధవళేశ్వరం సర్కిల్ ఎస్.ఇ. కె.గోపీనాథ్ వెల్లడించారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 'ఐ.ఐ.సి.టెక్నాలజీస్' అనే సంస్థ ఈ సర్వే చేస్తుందన్నారు.

1500 అడుగుల ఎత్తు నుంచి..

- ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా చేసే సర్వే కావడంతో దీనికి వాతావరణం అనుకూలిస్తే 15 రోజుల వ్యవధిలో పూర్తవుతుంది. పూర్తిగా పగటి వేళల్లో 4 గంటల 30 నిమిషాలపాటు 1500 అడుగుల ఎత్తు నుంచి చేస్తారు.
- నేల, చెట్లు, ఇరిగేషన్ కట్టడాలు, పంట, మురుగు కాలువలు..ఇలా అన్నీ సర్వే చేసి డేటాను ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్‌లో ఉంచుతారు. సూక్ష్మ స్థాయి నుంచి తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాల్లో ఇరిగేషన్ వ్యవస్థపై సమగ్ర వివరాలు నిక్షిప్తమవుతాయి.
- పంట, మురుగు కాలువల లోతు, మేటల వివరాలను ప్రత్యేక బోట్లకు సాంకేతిక వ్యవస్థ అమర్చి సేకరిస్తారు.
- జలవనరుల శాఖకు సంబంధించి ప్రతీ ఆక్రమణ నమోదవుతుంది.
- ఈ సర్వే ద్వారా అవసరమైతే మరమ్మతులు, లేకపోతే కొత్తకట్టడాలు నిర్మించాల్సిన పరిస్థితులపై స్పష్టత వస్తుంది.

జలవనరుల వివరాలు ఇలా

కాలువలు....	ఉమ్మడి తూర్పు	ఉమ్మడి పశ్చిమ	మొత్తం (కి.మీ.లలో)
ప్రధాన పంటకాలువలు	431	357	788
పిల్ల కాలువలు	2,024	1,766	4,758
ప్రధాన మురుగుకాలువలు	379	382	761
మధ్యతరహా..	363	451	814
చిన్నతరహా..	1,184	1,466	2,650

(ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో డెల్టా వ్యవస్థపై ఆధారపడి సుమారు 10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఖరీఫ్, రబీ వరి సాగు చేస్తారు. పరిశ్రమలకు, తాగునీటి పథకాలకు గోదావరి జలాలే ఆధారం.)

నదీ అందాలు ఆస్వాదించేలా..!

పుష్కరాల్లో తాత్కాలిక కళాక్షేత్రాలు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

గోదావరి పుష్కరాల నేపథ్యంలో యాత్రికులకు సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీంతోపాటు ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. కళాప్రదర్శనలకు ప్రత్యేక వేదికలను సిద్ధం చేస్తోంది.

నదీ విహారం..

తాత్కాలికంగా కళాక్షేత్రాల ఏర్పాటుకు రూ. 3 కోట్లు కేటాయించారు. పుష్కరాలు జరిగే 12 రోజులు హెలికాప్టర్ రైడ్ ఏర్పాటుకు రూ.50 లక్షల బడ్జెట్ కేటాయించారు. రూ.1.50 కోట్లతో బెలూన్‌లతో స్కైడై ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. బ్రిడ్జి లంకలో రూ. 2 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. గోదావరి మధ్యలో తాత్కాలికంగా రెస్టారెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. రూ.1.50 కోట్లతో బోటు షికారును ఏర్పాటు చేస్తున్నారు. కడియపులంక నుంచి నదిపై విహరించే విధంగా 20 సీట్లు కలిగిన బోటును అందుబాటులోకి తీసుకొస్తారు. గోదావరి మణిహారం హేవలాక్ వంతెన ఆనుకొని నదిలో కలిసినట్లు కళావేదిక నిర్మించనున్నారు. రూ.10 కోట్ల వ్యయంతో శాశ్వత ప్రాతిపదికన ఈ నిర్మాణం జరుగుతుంది. పుష్కరఘాట్ వద్ద పుష్కర ప్రతీకగా రూ.5 కోట్లతో ప్రత్యేక నిర్మాణాన్ని చేపట్టనున్నారు. హేవలాక్ బ్రిడ్జి వద్ద రూ.2 కోట్లతో టూరిజం పార్కు ఏర్పాటు చేయనున్నారు.

ప్రపంచ వింతలు.. విద్యార్థుల చెంతకు

ప్రపంచ వింతలను విద్యార్థుల చెంతకు చేర్చి వాటి ప్రాముఖ్యతను వివరిస్తున్నారు చొల్లంగి జడ్పీ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని సత్యవేణి. ఓ వైపు పాఠాలు బోధిస్తూనే ఖాళీ సమయాల్లో నమూనా బొమ్మలు తయారు చేయడంపై దృష్టిసారిస్తున్నారు. బుధవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో తాజ్‌మహల్, పీసా టవర్, ఈఫిల్ టవర్, చైనావాల్ వంటివి ప్రదర్శించారు. **- న్యూస్‌టుడే, తాళ్లరేవు**

'ఈ-కార్యాలయం'పై అవగాహన

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ-కార్యాలయం నిర్వహణపై సమగ్ర అవగాహన ఉండాలని జేసీ నిశాంతి తెలిపారు. బుధవారం ఉద్యోగులతో కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యాలయాల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందించాలని నిర్ణయించడంతో దీనిపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. వెబ్‌సైట్‌లో ప్రభుత్వ లోగో, కాపీరైట్ తదితర వివరాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు.

అనుమతి లేకుంటే.. బీమా లేనట్టే!

ఆక్వా చెరువులపై మత్స్యశాఖ స్పష్టీకరణ

న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

గతంలో ఆక్వా సాగుకు మత్స్యశాఖ జోన్‌లుగా విభజించి వాటి పరిధిలో ఉండేవాటికి అనుమతి పత్రాలు మంజూరు చేసేవారు. వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి రాయితీలు అందేవి. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ విధానం అమలు చేస్తున్నారు. ఇందుకోసం సాధారణ భూముల్లో చెరువులు తవ్వితే ఏపీ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ(అప్సడా), సముద్ర తీరం, ఉప్పుటేరు, గోదావరి సమీప ప్రాంత భూముల్లో అయితే కోస్టల్ ఆక్వాకల్చర్ రెగ్యులేటరీ అథారిటీ ద్వారా అనుమతి పొందాల్సి ఉంటుంది. జిల్లాలో 40 శాతం పైగా ఎటువంటి అనుమతి లేకుండా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

సఖినేటిపల్లిలో ఆక్వా చెరువు

ప్రత్యేక యాప్‌లో నమోదు

అనుమతి పొందిన చెరువులు, వాటి నుంచి ఉత్పత్తి చేస్తున్న రొయ్యలను నమోదు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను వినియోగంలోకి తీసుకొచ్చింది. దీనిలో నమోదు చేసిన వాటికి విశిష్ట సంఖ్య, క్యూఆర్ కోడ్ కేటాయిస్తున్నారు. ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేయాలంటే తప్పనిసరిగా యాప్‌లో నమోదై ఉండాలి.

అధికారుల గణాంకాల ప్రకారం

జిల్లాలో సుమారు 42 వేల ఎకరాల్లో ఆక్వా సాగు(రొయ్యలు, చేపలు) ఉంది. దీంట్లో 26 వేల ఎకరాల్లో చెరువులకు మాత్రమే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 16 వేల ఎకరాల్లో చేయవలసి ఉంది. అనధికారికంగా మరో 30 వేల ఎకరాల్లో ఆక్వా సాగు ఉన్నట్లు అంచనా. అనుమతులు పొందని వాటికి ఏవిధమైన విద్యుత్తు రాయితీలు, బీమా సౌకర్యం లభించదు.

తప్పనిసరిగా ఉండాల్సిందే..

చెరువులకు రిజిస్ట్రేషన్, యాప్‌లో వివరాల నమోదు లేకుంటే ప్రభుత్వం అందిస్తున్న విద్యుత్తు రాయితీ, బీమా సౌకర్యం ఉండదు. సీఆర్‌జడ్ పరిధి, కోర్టు కేసులు ఉన్నవాటికి ఆ అవకాశం లేదు. సొసైటీ భూములకు రెవెన్యూ అధికారుల నుంచి అనుమతి పత్రాల అవసరం ఉంటుంది.
- సిద్ధార్థవర్ధన్, మత్స్యశాఖ ఏడీ, రాజోలు

నాణ్యమైన విద్యుత్తు పొందడం హక్కు

ముమ్మిడివరం: నాణ్యమైన విద్యుత్తు పొందడం వినియోగదారుడి హక్కు అని, జిల్లాలో సేవలు సంతృప్తికర స్థాయిలో అందిస్తున్నామని ఆ శాఖ ఎస్ఈ బి.రాజేశ్వరి అన్నారు. ముమ్మిడివరం డీఎల్ఎఫ్ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సేవకు కాలపరిమితి ఉంటుందని, సిబ్బంది సకాలంలో సేవలు అందించాలన్నారు. విద్యుత్తు పొదుపుపై అవగాహన పెంచుకుని వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ కె.రాంబాబు, డీఈ డి.శ్రీనివాసరావు, కోలా బాబ్జి, ఏఈలు పాల్గొన్నారు.

థైరాయిడ్ సమస్యతో బాధ పడుతున్నారా?
అధునాతన రోబోటిక్ సర్జరీతో మీ థైరాయిడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమువారం నుండి శనివారం

వాటర్ గ్రిడ్ నిర్మాణానికి స్థలం సిద్ధం

రైతులకు నష్టపరిహారం విడుదల

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

జిల్లా ప్రజలకు శుద్ధిచేసిన గోదావరి జలాలు అందించే మెగా రక్షిత తాగునీటి పథకం(ప్రొవైడింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు ఆన్ కోస్టల్ ఏరియా) నిర్మాణానికి బొబ్బర్లంక ప్రధాన కాలువకు ఆనుకొని వసంతవాడ దేశాలమ్మపుంత సమీపంలో 9.13 ఎకరాల స్థలం సేకరించారు. వాటర్‌గ్రిడ్ నిర్మాణానికి అనువైన స్థలం కోసం ఇటీవల కలెక్టర్ మహేష్‌కుమార్, ఆర్డీవో పి.శ్రీకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణారెడ్డి తదితరులు వసంతవాడలో భూములు అనువైనవిగా గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించారు. అక్కడ లిల్లీ పూలు, కొబ్బరి, అరటి తదితర వాణిజ్య పంటలు వేసిన రైతులకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం రూ.7.62 కోట్లు విడుదల చేసింది. ఫేజ్-1లో మధ్య డెల్టాలోని 16 మండలాల్లో కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు తదితర 635 ఆవాసాల్లో రూ.950 కోట్లతో పనులు చేపడతారు. బొబ్బర్లంక శివారు రేగుల్లంక వద్ద ఇన్‌టేక్ వెల్ నిర్మిస్తారు. ఫేజ్-2లో తూర్పు డెల్టాలో అనపర్తి, కడియం, ఆలమూరు, కపిలేశ్వరపురం, సామర్లకోట, కాకినాడ గ్రామీణ ప్రాంతాల్లో 254 ఆవాసాలకు మరో రూ.750 కోట్లతో పనులు చేపడతారు. ధవళేశ్వరం వద్ద ఇన్‌టేక్‌వెల్ నిర్మిస్తారు. ఇవి అందుబాటులోకి వస్తే తాగునీటి వెతలు తీరతాయి.

కౌశలం తెలిసేలా!

జిల్లాలో రోజుకు వెయ్యి మందికిపైగా పరీక్షకు హాజరు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పట్టణ, గ్రామీణ ప్రాంతాల యువతకు స్థానికంగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించి దరఖాస్తులు స్వీకరించింది. దీనికి 'కౌశలం' పేరిట ఇంటి నుంచే ఉద్యోగ (వర్క్‌ఫ్రం హోం) కల్పనకు చర్యలు చేపట్టింది. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 2 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

వ్యవధి 60 నిమిషాలు

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉదయం, మధ్యాహ్నం ఒక్కొక్కరు చొప్పున పరీక్ష రాయడానికి అవకాశం కల్పించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 వరకు జరుగుతుంది. కమ్యూనికేషన్ స్కిల్ అసెస్‌మెంట్‌కు 15 నిమిషాలు, స్కిల్ అసెస్‌మెంట్‌కు 45 నిమిషాలు సమయం కేటాయించారు. ఈ వ్యవధిలో ఆన్‌లైన్ ద్వారా పూర్తి చేయాలి.

ఇవీ వివరాలు

- దరఖాస్తు చేసుకున్న వారు: 1.17 లక్షలు
- విద్యార్హత పత్రాలు అప్‌లోడ్ అయ్యింది 1.02 లక్షలు
- పరీక్షలకు సుముఖత చూపినది: 81,799
- రాసింది: 12,500
- ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్నది: 2670

సర్వర్ సమస్యలు

అభ్యర్థి ఎక్కడి నుంచి పరీక్ష రాస్తున్నారో గుర్తించేందుకు వీలుగా లైవ్‌లొకేషన్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సి ఉంది. ఈ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఇటీవల ఆ కోడ్‌ను తొలగించారు. దీంతో పరిస్థితి కొంత మెరుగుపడింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో కంప్యూటర్లకు యూపీఎస్, ఇన్వర్టర్ల సదుపాయం లేక విద్యుత్తు అంతరాయం ఏర్పడితే పరీక్ష నిలిచిపోతోంది.

ముమ్మిడివరంలో పరీక్ష రాస్తున్న అభ్యర్థిత

రీషెడ్యూల్‌కు అవకాశం

పరీక్షల షెడ్యూలు అభ్యర్థుల చరవాణికి వస్తోంది. కార్యదర్శులకు సైతం వెళ్లడంతో వారు అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి హాజరయ్యేలా చూస్తున్నారు. అనివార్య కారణాలతో రాయలేని అభ్యర్థులు వారికిచ్చిన లింక్‌లో ఆధార్ నంబరు ద్వారా రీషెడ్యూల్ చేసుకోవచ్చని జిల్లా సచివాలయాల కోఆర్డినేటర్ విజయ్ సూచిస్తున్నారు.

యువ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

ఇలా సేకరణ.. అలా జమ

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి 24 గంటల్లోగా సొమ్ములు జమచేయడం జరుగుతుందని జేసీ నిశాంతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లు, నిధుల విడుదలపై ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించి పలు విషయాలను వెల్లడించారు. జిల్లాలో 204 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం సేకరణకు అవసరమైన 96 లక్షల గోనెసంచులను అందుబాటులో ఉంచామని, 2,282 జీపీఎస్ సాంకేతికత కలిగిన రవాణా వాహనాలను వినియోగిస్తున్నట్లు వివరించారు.

ఇవీ వివరాలు

- లక్ష్యం: 3.50 లక్షల మెట్రిక్ టన్నులు
- రైతులు: 55,486 మంది
- ఇప్పటివరకు సేకరణ: 2.80 లక్షల మెట్రిక్ టన్నులు
- ఖాతాల్లో జమ: రూ. 652.69 కోట్లు

సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం

రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. సమస్యలు ఉన్నవారు 83094-32487, 94416-92275 నంబర్లలో సంప్రదించి సేవలు పొందొచ్చు.

నిర్యాణము

జననం: 30-10-1944
మరణం: 15-12-2025
కీ॥శే॥శ్రీ రుద్రరాజు వెంకట నరసింహ సత్య సూర్యనారాయణరాజు గారు
మాజీ సర్పంచ్, మలికిపురం
మంచితనం, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, అనురాగం, ఆప్యాయతలను మాకు పంచి, అందరినీ చిరునవ్వుతో పలుకరిస్తూ, 22 సంవత్సరాలు మలికిపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా, మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా, AFDT విద్యాసంస్థల పాలకవర్గ సభ్యులుగా, లయన్స్ క్లబ్ సభ్యులుగా విశిష్టమైన సేవలందించిన మహోన్నత వ్యక్తి, ఇందిరాప్రియదర్శిని అవార్డు గ్రహీత శ్రీ రుద్రరాజు వెంకట నరసింహ సత్య సూర్యనారాయణరాజు గారి మరణం మాకు తీరని లోటు... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: వరలక్ష్మి
కుమారుడు - కోడలు: రుద్రరాజు శ్రీనివాసరాజు (లేటు) - జ్యోతి
కుమార్తెలు - అల్లుళ్లు : ఇందుకూరి రామలక్ష్మి - శ్రీసూరపరాజు
ఇందుకూరి కళ్యాణి - వెంకటరాజు
మనుమలు, మనుమరాండ్రు : హర్షిణి, హారిణి, హారిక, ఆకాంక్ష, అశ్రిత్
మరియు బంధుమిత్రులు
షోడసం, సపిండీకరణం (పెదకర్మ): ది.25-12-2025 గురువారం మలికిపురంలో మా స్వగృహమునందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.
Cell: 90005 81999, 90000 00488

(c) eenadu

శ్రీనివాసుడికి పాశుర విన్నపం

పూజలు నిర్వహిస్తున్న అర్చకస్వాములు

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. వేకువజామున అర్చకులు స్వామిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. తిరుప్పావై లోని 2వ పాశురాన్ని స్వామికి విన్నపం చేశారు. గోదాదేవిని విశేషంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం అష్టోత్తర నామార్చన, కల్యాణం, బాలభోగం తదితర కార్యక్రమాలను అర్చకులు రమణీయంగా జరిపించారు. ఈవో ఎన్ఎస్ చక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఉదయం 8.. దీపాలే దారి

పచ్చని కోనసీమను బుధవారం దట్టమైన మంచు కమ్మేసింది. వేకువజాము నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు మంచుతెరలు కమ్ముకోవటంతో దారులు కనిపించక వాహన చోదకులు లైట్లు వేసుకుని ముందుకు సాగారు. మంచు కురిసే సమయంలో పచ్చని కోనసీమ కశ్మీరంలా కనిపించింది.

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

పి.గన్నవరం డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు బ్రిడ్జిపై..

ఉపాధ్యాయుల జోనల్ క్రికెట్ పోటీల విజేత ఉప్పలగుప్తం

అంబాజీపేట, న్యూస్‌టుడే: అమలాపురం జోనల్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో ఉప్పలగుప్తం జట్టు విజేతగా నిలచింది. అంబాజీపేటలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం జోనల్ ఫైనల్ పోటీలు జరిగాయి. ఉప్పలగుప్తం జట్టు క్రీడాకారులు అయిదు వికెట్ల తేడాతో మామిడికుదురు జట్టుపై విజయం సాధించారు. తొలుత బ్యాటింగ్ చేసిన మామిడికుదురు జట్టు 15 ఓవర్లలో 98 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన ఉప్పలగుప్తం జట్టు 14 ఓవర్లలో అయిదు వికెట్లు నష్టపోయి విజయం సాధించింది. బి.బుజ్జిబాబు, అత్తిలి సురేష్, సవరపు చంటి ఉత్తమ ఆటతీరు కనబరిచారు. హెచ్ఎం.కడలి సాయిరామ్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కొండేపూడి ఈశ్వరరావు, పీఈటీల సంఘం కార్యదర్శి బీవీఎస్.మూర్తి, భీమారావు, నూకల సత్యనారాయణ, గొల్లకోటి ఫణీంద్రకుమార్, కె.మధుసూదనరావు, గణపతి రామారావు, కె.గణేష్, ఉమామహేశ్వరరావు, సూర్యకుమారి పాల్గొన్నారు.

వెంకన్న హుండీ ఆదాయం రూ.1.56 కోట్లు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి హుండీల ఆదాయాన్ని బుధవారం వసంత మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. 28 రోజులకుగాను రూ.1.56,31,085 నగదు, 27 గ్రాముల బంగారం, 1,150 గ్రాముల వెండి, 10 దేశాలకు చెందిన 43 విదేశీ కరెన్సీ నోట్లు సమకూరినట్లు దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. అంతర్వేది దేవస్థానం ఈవో ఎంకేటీఎన్‌వీ ప్రసాద్, తనిఖీదారు ఎస్‌ఎస్‌వీటీ శ్రీనివాస్, వెలిచేరు దేవస్థానం ఈవో ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

● ఘనంగా పీఠాధిపతి సహస్ర చంద్రదర్శన వేడుక

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గా పీఠంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవాన్ని బుధవారం భక్తుల కనులపండువగా నిర్వహించారు.


పీఠాధిపతి సుబ్రహ్మణ్యంకు వేదాశీస్సులు అందిస్తున్న తిరిదే ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు

పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం (గాడ్) సహస్ర చంద్రదర్శన వేడుకను పురస్కరించుకుని రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు, హోమాలు బుధవారం పూర్ణాహుతితో ముగిశాయి. పీఠం ప్రాంగణంలో తిరిదే వేదపండితుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వైఖానస పద్ధతిలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, సజ్జు అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, మధుపర్క సమర్పణ, కన్యాదానం, మాంగల్యధారణ తదితర క్రతువులతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. ● తిరిదే ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు.

రద్దీకి అనుగుణంగా దర్శన సమయం కేటాయిస్తాం

☛ ఫోన్‌ఇన్‌లో అయినవిల్లి ఈవో సత్యనారాయణరాజు

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో పూజలు, వసతులు, ఆన్‌లైన్ సేవలు, భక్తుల ఇక్కట్లు, ట్రాఫిక్ రద్దీ తదితర అంశాలపై బుధవారం నిర్వహించిన ఫోన్‌ఇన్ విశేష స్పందన లభించింది. వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. రోజుల్లో ఉచిత దర్శనం మినహాయించి మిగిలిన సేవలు మనమిత్ర యాప్, ఏపీ టెంపుల్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతాము. రద్దీకి అనుగుణంగా భక్తులకు దర్శన సమయం కేటాయిస్తామని తెలిపారు. రూ.5.50 కోట్లతో అన్నదాన భవనం నిర్మించేందుకు త్వరలో పనులు చేపడతామన్నారు. అదనంగా వినాయక సదన్ వసతి భవనం అందుబాటులో ఉంది.

? ప్రశ్న: ఆలయం వద్ద రహదారి ఇరుకుగా ఉండటంతో భక్తులు ఇబ్బందిపడుతున్నారు. - మణికంఠ, విజయపట్నం, కేశవదాసు మార్, అమలాపురం

✔ జ: ప్రధాన రహదారి విస్తరణ ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సమీపంలోని కాలువ గట్టు రహదారిని కూడా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. స్వామివారి ఆలయ తూర్పు, పడమర వైపు స్థలాల కొనుగోలుకు యత్నాలు జరుగుతున్నాయి.

? పండగలు, పర్వదినాల్లో క్యూలైన్లలో మహిళలు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. - అల్లం ధనలక్ష్మి, విలస

✔ ఇటీవల కాలంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలు ఇరుకుగా ఉండటంతో దర్శనాల్లో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు గుర్తించాం, సత్వరమే దర్శనాలు అయ్యేలా తగిన చర్యలు చేపడతాం.

? పర్వదినాల్లో హోమాల నిర్వహణకు సరిపోవడం లేదు. విస్తరించే ఆలోచన ఉందా? - వర్రే శ్రీనివాసరావు, పెదపాలెం

✔ పంచామృత అభిషేకం రోజు ఐదుగురు దంపతులకు మాత్రమే అవకాశం ఉంది. తూర్పు వైపు స్థలాన్ని ఖాళీ చేసి హోమశాల, వాహన పూజలు నిర్వహించేలా చర్యలు చేపడతాం.

? అన్నదానంలో సిబ్బంది క్రమశిక్షణ లేకుండా మాట్లాడుతున్నారు. వారికి ఏకరూప దుస్తులు ఉంటే బాగుంటుంది. - మహేష్, పణీంద్ర, రాజమహేంద్రవరం

✔ భక్తిభావంతో భోజనాలు వడ్డించేలా, ఏకరూప దుస్తులు ధరించే విధంగా చర్యలు చేపడతాం.

? అమలాపురం నుంచి ఆలయానికి ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి. బస్సులు ఏ వేళల్లో ఉంటాయో బోర్డులు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. - జి.శివశంకరం, అమలాపురం, సురేష్, ముక్తేశ్వరం

✔ గతంలో మూడు నెలల పాటు బస్సు సర్వీసు నడిపారు. ఆర్టీసీ అధికారులను సంప్రదించి పునరుద్ధరించే చర్యలు తీసుకుంటాం, బస్ సర్వీస్ సమయపాలన బోర్డులు ఏర్పాటు చేస్తాం.

? పాలకమండలిలో నియామకంలో ఇతర జిల్లాల వారికి అవకాశం ఉందా? - ఎన్ఎస్ఎన్ వర్మ, పుల్లేటికుర్రు

✔ ప్రభుత్వ నిర్ణయం మేరకు పాలకవర్గ నియామకం జరుగుతుంది.

ఈనాడు మీ తోడు

అక్రమ ఇసుక తరలింపు మార్గం తొలగింపు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: లంకలగన్నవరం శివారు నడిగాడి వద్ద గోదావరి లోంచి ఇసుకను అక్రమంగా తరలించేందుకు ఏర్పాటు చేసిన మార్గానికి గనుల శాఖ అధికారులు గండి కొట్టించారు.

మార్గానికి జేసీబీతో గండి కొట్టిస్తున్న గనుల శాఖ ఆర్ఐ సుజాత తదితరులు

'ఇసుక అక్రమ రవాణా మార్గం' శీర్షికన 'ఈనాడు'లో 15న ప్రచురితమైన కథనంపై గనుల శాఖ అధికారులు స్పందించారు. గనుల శాఖ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ.) వి.సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ అలీ, సర్వేయర్ కుసుమ శ్రీధర్, స్థానిక వీఆర్వో కదలి వెంకటేశ్వరరావు పరిశీలించారు. అక్రమంగా వేసిన మార్గాన్ని జేసీబీతో తొలగించారు. ఒక జేసీబీని స్వాధీనం చేసుకున్నామని ఆర్.ఐ వెల్లడించారు.

వేములపల్లిలో తవ్వకాలకు అనుమతులు లేవు..

మండపేట (గ్రామీణం): మండపేట మండలం ద్వారపూడి శివారు వేములపల్లిలో యథేచ్ఛగా సాగిస్తున్న అక్రమ తవ్వకాలపై జిల్లా గనుల శాఖ అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. 'ఈనాడు'లో 'గ్రావెల్ దందా..' శీర్షికన ప్రచురించిన కథనంతో జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ స్పందించారు. విచారణ చేపట్టాలని జిల్లా గనుల శాఖ అధికారులను ఆదేశించడంతో మైనింగ్ ఆర్ఐ వి.సుజాత, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఆర్ఐ సుజాత మాట్లాడుతూ సర్వే నంబర్ 103, 345, 349లలో గ్రావెల్ తవ్వకాలకు మైనింగ్ శాఖ నుంచి అనుమతులు లేవని, అక్రమంగా తవ్వకాలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఎంత తవ్వారో కొలతలు తీసుకున్నామన్నారు. సంబంధిత భూ యజమానికి నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఎండీ రహమాన్ అలీ, సర్వేయర్ కుసుమ శ్రీధర్, వీ సుబాష్, వీఆర్వో లవి, వీఆర్ఏ చిట్టిబాబు పాల్గొన్నారు.

వెబ్ డెవలపర్ శిక్షణకు దరఖాస్తులు

గాంధీనగర్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని మెహర్‌నగర్‌లోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లో వెబ్ డెవలపర్ కోర్సులో శిక్షణకు అర్హత గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోపీకృష్ణ తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ చదివిన వారు అర్హులుగా పేర్కొన్నారు. ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి చూపిస్తారన్నారు. వివరాలకు 90107 37998 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

19న ఖేలో ఇండియా బీచ్ గేమ్స్‌కు క్రీడాకారుల ఎంపిక

మసీదు సెంటర్ (కాకినాడ): వచ్చేనెల 5 నుంచి 10వ తేదీ వరకూ జరిగే ఖేలో ఇండియా బీచ్ గేమ్స్-2025లో భాగంగా రాష్ట్ర పురుషులు, మహిళల జట్ల ఎంపికలు ఈనెల 19న విజయవాడలో నిర్వహిస్తారని డీఎస్‌డీవో సతీష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీచ్ సెపక్‌తక్రా, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న వారు ఆ రోజు ఉదయం 9 గంటలకు ఆధార్, 2 పాస్‌పోర్టు ఫొటోలు, జనన ధ్రువీకరణపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం కోసం నిర్వహించే క్లాట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన రాజమహేంద్రవరంలోని శ్రీషిర్డీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కంబాలచెరువు

19న రాష్ట్ర స్థాయి ఎంపికలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఖేలో ఇండియా బీచ్ గేమ్స్-2025కు సంబంధించి స్త్రీ, పురుషులకు రాష్ట్ర స్థాయిలో ఎంపికలను ఈ నెల 19న విజయవాడలో నిర్వహించనున్నారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వై.వి.రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, సాకర్, సెపక్‌తక్రా క్రీడల్లో ఎంపికలు జరుగుతాయని వెల్లడించారు. ఆసక్తి గల క్రీడాకారులు 9121106836 నంబరులో సంప్రదించాలని కోరారు.

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: రైతుల అవసరమైన సాంకేతికతపై పరిశోధనలు చేయాలని వెంకట్రామన్నగూడెం వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి కట్టుపల్లి ధనంజయరావు సూచించారు. స్థానిక ఉద్యాన కళాశాలలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీట్లు పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేసి దిశానిర్దేశం చేశారు. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట, స్థానిక ఉద్యాన కళాశాలల్లో 110 సీట్లు ఉండగా కౌన్సెలింగ్‌లో 81 సీట్లను భర్తీ చేశామని రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు తెలిపారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రసన్నకుమార్, ఉద్యాన విభాగం డీన్ ఎం.మాధవి, ఎస్సీ, ఎస్టీ సెల్ అధికారి డీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ తరలిస్తున్న 7 టిప్పర్లు సీజ్

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా గ్రావెల్ రవాణాచేస్తే చర్యలు తీసుకుంటామని మండపేట గ్రామీణ సీఐ పీతల దొరరాజు పేర్కొన్నారు. బుధవారం వేములపల్లిలో రూరల్ ఎస్సై వి.కిషోర్‌తో కలిసి ఆయన వాహనాలను తనిఖీ చేశారు. రాజానగరం మండలం తుంగపాడు గ్రామం నుంచి వేములపల్లి మీదుగా మండపేట వైపు అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ఏడు టిప్పర్లను సీజ్ చేశారు. అనంతరం వాటిని ఇప్పనపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గనుల శాఖ అధికారులకు సమాచారం అందించామని గురువారం మైనింగ్ అధికారులకు అప్పగిస్తామని ఎస్సై తెలిపారు.

హోరాహోరీగా క్రీడాపోటీలు

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ధవళేశ్వరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ రీజనల్ మీట్‌లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. టెబుల్ టెన్నిస్, వాలీబాల్, ట్రిపుల్ జంప్‌లో పోటీలు జరిగాయి. విజేతలను కళాశాల ప్రిన్సిపల్ మురళి వెల్లడించారు. సింగిల్స్ మహిళల విభాగంలో జాన్సీ(కాకినాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాల) ప్రథమ స్థానం, సారిక(రాజానగరం గైట్‌కళాశాల) ద్వితీయస్థానం, సత్యప్రియ(ముక్తేశ్వరం వైవీఎస్ పాలిటెక్నిక్ కళాశాల) తృతీయస్థానంలో నిలిచారు. డబుల్స్ మహిళల విభాగంలో ఝాన్సీ, రేణుక(ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాల కాకినాడ)మొదటి, సత్యప్రియ, వాసవి సౌజన్య క్రాంతి(ముక్తేశ్వరం వైవీఎస్ పాలిటెక్నిక్ కళాశాల)ద్వితీయ స్థానంలో నిలిచారు. వాలీబాల్(మహిళల) విభాగంలో కాకినాడ మహిళల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మొదటి స్థానం కైవసం చేసుకుంది.

మందేశ్వరస్వామి ఆలయ కాలమానిని ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఆలయ సిబ్బంది

కొత్తపేట: శనిత్రయోదశి పర్వదినాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా నూతన పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మందేశ్వరస్వామి దేవస్థానం ప్రచురించిన 2026 క్యాలెండరును పాలక మండలి సభ్యులతో కలసి వాడపాలెంలోని తెదేపా కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఇక్కడి ప్రాముఖ్యతను భక్తులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజును ప్రత్యేకంగా ఆహ్వానించి గౌరవించుకునేలా ఆలయ అధికారులు, గ్రామస్థులు సమష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆలయ ఈవో డి.సురేష్ బాబు, చింతం కృష్ణ, ధర్నాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

50 ప్రయత్నాల తర్వాత సర్కారు కొలువు

అండిబోయిన అశోక్

కోరుకొండ, న్యూస్‌టుడే: సర్కారు కొలువు సాధించాలి.. అమ్మనాన్నలను బాగా చూసుకోవాలి.. చాలామంది యువత కల. నాలుగైదు సార్లు ప్రయత్నం చేస్తారు. మహా అయితే 10 లేదా 15సార్లు ప్రయత్నిస్తారు. ఆ తర్వాత నిరాశకు గురై లేదా కుటుంబ పరిస్థితుల కారణంగా ప్రయత్నం ఆపేస్తారు. అలాంటి వారికి కోరుకొండ మండలం దోసకాయలపల్లికి చెందిన అండిబోయిన అశోక్ ఆదర్శం. ఎందుకంటే ఏడేళ్లు నిర్విరామంగా శ్రమించి, 50కు పైగా ప్రయత్నాల తర్వాత నేడు కానిస్టేబుల్ అయ్యాడు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో తన ప్రయాణాన్ని పంచుకున్నాడు.

ఓటమిని ఒప్పుకోలేదు..

నాన్న విష్ణు మిషను కుడతారు. అమ్మ ఆదిలక్ష్మి గృహిణి. బీఎస్సీ కంప్యూటర్స్ చదివాను. ఆర్థికంగా అంతంత మాత్రమే. డిగ్రీ తర్వాత ఏదో ప్రైవేటు ఉద్యోగం చేద్దామనుకున్నాను. అది అప్పటి అవసరాలు తీర్చినా భవిష్యత్తుకు భరోసా ఉండదు. అదే ప్రభుత్వ ఉద్యోగమైతే ఇంటి పరిస్థితి మారుతుంది. తర్వాత తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలను. 21వ ఏట నుంచే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాను. ఆర్ఆర్‌బీ, బ్యాంక్స్, ఎస్ఎస్‌సీ, ఏపీపీఎస్సీ ఇలా ఏ నోటిఫికేషన్ వచ్చినా రాశాను. పరీక్ష ఫీజులు, పుస్తకాలు, ఆన్‌లైన్ మాక్ పరీక్షలు ఇలా చాలా డబ్బు ఖర్చు అయ్యేది. నాతో పాటు దీపక్ అనే స్నేహితుడు కూడా ప్రిపేర్ అయ్యేవాడు. తనకు 2022లో బ్యాంకు ఉద్యోగం వచ్చింది. అప్పటికే నేను చాలా రాశాను. రైల్వేలో స్టేషన్‌మాస్టర్ ఉద్యోగం కేవలం మూడు మార్కుల తేడాలో చేజారింది. ఇదే కాదు.. ఆరు ఉద్యోగాలు 2 నుంచి 5 మార్కుల తేడాలో పోయాయి. చాలాసార్లు నిరాశ ఆవరించేది. నా వల్ల కాదు అనిపించేది. అమ్మానాన్నలు ఎంతో ప్రోత్సహించారు. దీపక్ సైతం ఆర్థికంగా అండగా నిలవడంతో నా ప్రయత్నాన్ని కొనసాగించాను. ఎట్టకేలకు కానిస్టేబుల్‌గా ఉద్యోగం రావడంతో నా కల నెరవేరింది.

అగ్నిప్రమాదంలో రూ.30 లక్షల ఆస్తినష్టం

అంబాజీపేట: మాచవరం శివాలయానికి వెళ్లే రహదారి చెంతన కానూరి వెంకట్రావుకు చెందిన డాబా ఇంట్లో బుధవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఇల్లు, లోపల విలువైన సామగ్రి మొత్తం దగ్ధమైంది. భార్య వరలక్ష్మి భీమవరం వెళ్లగా, వెంకట్రావు ఒక్కరే ఇంట్లో ఉన్నారు. ఏసీ కాలిపోయి పెద్ద శబ్దం రావటంతో నిద్ర నుంచి లేచినప్పటికే ఇల్లు మొత్తం కాలిపోయింది. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ.30 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేశారు.

ఉప ముఖ్యమంత్రి దృష్టికి నదీకోత సమస్య

మరపడవపై వెళ్లి పరిశీలించిన ఎమ్మెల్యే

లంకలగన్నవరం వద్ద దెబ్బతిన్న గ్రోయిన్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మూడు వైపులా గోదావరి నదీపాయలతో ఉన్న పి.గన్నవరం నియోజకవర్గంలో లంకగ్రామాలు, లంకభూములకు ఏటా వరదలకు కోత తీవ్రంగా ఉంటోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. నదీకోత నివారణకు భారీస్థాయిలో నిధులు అవసరం ఉంటుందన్నారు. ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఆయనను క్షేత్రస్థాయి పర్యటనకు ఆహ్వానిస్తానని ఆయన తెలిపారు. బుధవారం ఆయన మరపడవలో వైనతేయ, వశిష్ఠ గోదావరి నదీపాయల్లో పర్యటించి నదీకోత బారిన పడుతున్న లంకలగన్నవరం, పశ్చిమ గోదావరి జిల్లా కోడేరులంక గ్రామాలను పరిశీలించారు. నదీకోత సమస్యపై లంకల గన్నవరానికి చెందిన ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, స్థానిక మహిళలు, ఇతరులు ఎమ్మెల్యేకు వివరించారు. ఎంపీటీసీ సభ్యుడు అవనిగడ్డ సత్యనారాయణ, కొపనాతి సీతారామయ్య, అన్నాబత్తుల వీరరాఘవహనుమాన్, గనిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శిశుగృహాలో పసికందుకు సంరక్షణ

ముమ్మిడివరం, మండపేట: ఈ నెల 14న మండపేటలో చెత్త కుప్పలో వదిలివేసిన నాలుగు రోజుల వయసు కలిగిన పసికందును జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఉత్తర్వుల మేరకు అమలాపురం శిశుగృహాలో సంరక్షించడం జరుగుతుందని జిల్లా స్త్రీశిశు సంక్షేమ అధికారి కె.నాగమణి తెలిపారు. తల్లిదండ్రులు తీసుకెళ్లాలనుకుంటే తగిన ఆధారాలతో 30 రోజుల్లోగా తమను సంప్రదించాలని సూచించారు. లేకుంటే నిబంధనల ప్రకారం దత్తత ఇవ్వడం జరుగుతుందని పీడీ వివరించారు.

అందివచ్చిన బిడ్డ అనంతలోకాలకు..

● యువకుడి మృతితో విషాదం

వినయ్‌సాయి నరసింహ (పాత చిత్రం)

అమలాపురం పట్టణం, అంబాజీపేట, న్యూస్‌టుడే: చేతికి అందొచ్చిన కుమారుడు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో తల్లి, బంధువులు విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. అమలాపురం-రోళ్లపాలెం హైవేపై మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో తోట వినయ్ సాయి నరసింహ(23) మృతిచెందాడు. దీనికి సంబంధించి అమలాపురం పట్టణ సీఐ వీరబాబు తెలిపిన వివరాలిలా.. రోళ్లపాలెం హైవేపై స్పోర్ట్స్ వాహనంపై వెళ్తున్న వినయ్, నిమ్మకాయల సాయివెంకటసత్యమూర్తి ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే వస్తున్న టాటాగూడ్స్ వ్యానును ఢీకొట్టారు. తీవ్ర గాయాలవ్వడంతో ఇద్దరినీ అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో వినయ్ తలకు తీవ్ర గాయమై పరిస్థితి విషమంగా మారడంతో రాజమహేంద్రవరం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. వ్యాను డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మనోహర్‌జోషి తెలిపారు.

హైదరాబాద్ నుంచి వచ్చినంతలోనే..

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వినయ్‌ది అంబాజీపేట మండలం తొండవరం గ్రామం. తల్లిదండ్రులు రామస్వామినాయుడు(రాంబాబు), లక్ష్మీశకుంతల. వీరి కవల పిల్లల్లో వినయ్ పెద్దవాడు. ఇంజినీరింగ్ పూర్తి చేసి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. హైదరాబాద్ నుంచి పనిపై వచ్చి అనుకోని ప్రమాదంలో మృతిచెందాడు. ఇంటికి పెద్దదిక్కుగా ఉండేవాడు. దీంతో తల్లి లక్ష్మీశకుంతల, సోదరుడు విజయ్‌సాయికృష్ణ విలపిస్తున్న తీరుకు చూపరులు చలించిపోయారు. తండ్రి రామస్వామినాయుడు గతంలోనే మృతిచెందారు.

లగ్జరీ కారుల్లో తిరగాలన్న కోరికతో చోరీలు

● ఏటీఎం కార్డులతో మోసం ● చివరకు కటకటాలపాలు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ విద్య, చిత్రంలో సీఐ సుమంత్, ఎస్సై సుజాత

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ చదువుతున్న రోజుల్లో జల్సాలకు అలవాటుపడ్డాడు. లగ్జరీ కార్లలో తిరగాలని భావించాడు. ఏటీఎంల వద్ద మాయమాటలతో కార్డులు మార్చి ఖాతాల్లో నుంచి డబ్బులు దొంగలించేవాడు. సదరు యువకుడిని అనపర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనపర్తి స్టేషన్‌లో డీఎస్పీ విద్య బుధవారం వివరాలు వెల్లడించారు. నెల్లూరుకు చెందిన కందుకూరు ఫణీంద్ర జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరంలో చదువు మానేశాడు. ఏటీఎం కేంద్రాల వద్ద అమాయకులను, మహిళలను, వృద్ధులను మాయమాటలతో మోసం చేస్తూ వారి ఖాతాల్లో నగదు కొట్టేసేవాడు. పలు జిల్లాల్లో అతనిపై 7 కేసులు ఉన్నాయి. 2019-22 మధ్య జైలుకు వెళ్లినా మార్పు రాలేదు. 2024 నుంచి అతనిపై జగ్గంపేట, మండపేట, రాజమహేంద్రవరం, అత్తిలి, అనపర్తి స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

ఇలా దొరికాడు..

ఈ ఏడాది మార్చి 13న అనపర్తి మండలం కొప్పవరానికి చెందిన ముత్యాలు కెనాల్‌రోడ్డులోని ఓ ఏటీఎంకు వెళ్లి నగదు విత్‌డ్రా చేస్తుండగా, కార్డు మార్చి రూ.35వేలు చోరీ చేశాడు. కేసు నమోదు చేసి ఎస్సై శ్రీనునాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. మంగళవారం అనపర్తి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద పట్టుకున్నారు. అతని నుంచి 10 డెబిట్ కార్డులు, రూ.3వేలు, చోరీ చేసిన కారు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు.

కాలం చెల్లిన కార్డులతో..

ఓ ఏటీఎం కేంద్రం వద్ద కాలం చెల్లిన ఎస్‌బీఐ కార్డులు అధిక సంఖ్యలో ఫణీంద్రకు దొరికాయి. వాటిని సేకరించి, అసలు కార్డుల స్థానంలో వీటిని మార్చి మోసం చేసేవాడు. బాధితుల ఖాతాల్లో నగదును ఒకేసారి కాకుండా రూ.10వేలు, రూ.15వేలు చొప్పున విడతలు వారీగా విత్‌డ్రా చేసేవాడు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

Pvt. Fin. on Buildgs, Plots, Layouts, Poultry, Dairy Firms, 100% Housing Mortg Take-over, PMEGP, Personal Loans. 7032493394, 9490471441

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R. గ్రూప్, వైజాగ్ ✆9121314141

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

EENADU for Advertisement Contact: 8008597607

JOBS

Wanted Managers: Life time income/VIP concept/Kkd/age 30 yr above/Salaries/Incentives ✆ Cell: 98494 21277.

Ravindra Hi-School. Hi-School Social Teacher (20-22K), Primary Eng Teacher (10-15K), Engg. Graduates Eligible. Loc: Madiki, 9110567164

RJY, A.V.A.Roadలో బెంగళూరు బేకరీనందు అనుభవంగల బేకరీ మాస్టర్, సేల్స్‌మెన్స్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆9849830000

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

స్పెల్ బి పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపిక

పి.గన్నవరం: ఆంగ్ల పదాలను తప్పులు లేకుండా రాసే విద్యార్థులను గుర్తించేందుకు మండల స్థాయిలో బుధవారం ఆర్.ఏనుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పెల్ బి పోటీలు నిర్వహించారు. వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన ఏడుగురు విద్యార్థులను విజేతలుగా నిలిచారని ఎంఈవో-1 కొన హెలీనా, ఎంఈవో-2 చింతా వీరభద్రానందం తెలిపారు. ఎన్.వైశాలి, జి.సాయిసంజన, జి.యల్.జెస్సీ, ఎస్.వై.డి.జి.శ్రావణి, డి.నాగహిమజ విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్.కె.ఆర్.ఎం.కుమార్, కె.వి.వి.ఎస్.రామకృష్ణయ్య, కొండా సత్యప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

మామిడికుదురు, న్యూస్‌టుడే: నగరం విద్యుత్తు ఉప కేంద్రంలో నిర్వహణ పనులకుగాను గురువారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని పరిధిలో ఉన్న మామిడికుదురు మండలంలోని గ్రామాల్లో ఆ సమయంలో సరఫరా ఉండదన్నారు.

పి.గన్నవరానికి 108 వాహనం

పి.గన్నవరం: మండలానికి నూతన 108 అంబులెన్సు సమకూరింది. 2016లో ఇచ్చిన వాహనం సుమారు ఆరు లక్షల కిలోమీటర్లు తిరిగి దెబ్బతింది. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చొరవ తీసుకుని కొత్త అంబులెన్సు మంజూరు చేయించారు. నూతన వాహనంలో నెబులైజర్, గ్లూకో మీటర్ మోనిటర్ వంటి అధునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ. 10 - మ. 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

కుళాయిలకు మరమ్మతులు

స్పందనకు స్పందన

రావులపాలెం గ్రామీణం: దేవరపల్లి శివారు దంగేటివారిపాలెంలో తాగునీటి కుళాయి నుంచి నీరు లీకై వృథాగా పోతుండటంతో శివారు ప్రాంత ప్రజలకు అందడంలేదని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా మరమ్మతులు చేయించారు.

డ్రెయిన్లు శుభ్రం..

ఆత్రేయపురం: వాడపల్లిలోని డ్రెయిన్లలో పూడిక ఏర్పడటంతో మురుగు ముందుకు సాగడం లేదంటూ స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి పోలిరాజు సూర్యకుమారి వద్ద ప్రస్తావించగా స్పందించి పూడికలను తీయించారు.

అంబాజీపేట: పుల్లేటికుర్రు పంచాయతీ పరిధిలోని మార్కెట్‌పాలెం, ఉన్నత పాఠశాల వీధి, వివర్స్ కాలనీల్లో వ్యర్థాలు పేరుకుపోయిన సమస్యను సర్పంచి జల్లి బాలరాజు వద్ద ప్రస్తావించగా శుభ్రం చేయించారు.

మట్టి తరలింపు..

మలికిపురం: ముసుగు తోట ప్రాంతంలో కాలువలో తీసిన మట్టిని రోడ్డు పక్కన వేయడంతో రాకపోకలకు ఆటంకం ఉందన్న సమస్యను సర్పంచి గెడ్డం రాజ్యలక్ష్మి, కార్యదర్శి తాడి ఏసుబాబు దృష్టికి తీసుకువెళ్లగా పొక్లెయిన్‌తో చర్యలు తీసుకున్నారు.

ఈదరాడ పంట కాలువలో పూడికతీత

మామిడికుదురు: ఈదరాడ పంట కాలువలో పూడిక తీత పనులు చేపట్టారు. 'కాలువ అధ్వానం.. పారుదలకు అవరోధం' శీర్షికన ఈ నెల 15న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి గోదావరి మధ్య డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జిల్లా నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కదలి కృష్ణమోహన్ స్పందించారు. వారి చొరవతో పొక్లెయిన్‌తో కాలువలో పూడికతీత పనులు చేపట్టారు.

గుంతలు పూడ్చడంతో తొలగిన కష్టాలు

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం జాతీయరహదారి నుంచి రావులపాడు ప్రధాన రహదారి దుస్థితిపై 'గుంతలతో తప్పని అవస్థలు' శీర్షికన ఈ నెల 8న "ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. గుంతల్లో తారు వేసి మరమ్మతులు చేశారు.

కష్టపడ్డారు.. కొలువు సాధించారు

• పోలీసు శాఖకు ఎంపికతో యువత ఆనందం

– న్యూస్‌టుడే, పి.గన్నవరం, రాజోలు

కూటమి ప్రభుత్వం పోలీసు శాఖలో కానిస్టేబుళ్ల నియామకం చేపట్టడంతో పి.గన్నవరం, రాజోలు మండలాల్లోని వివిధ గ్రామాల యువత ఎంపికయ్యారు. లక్ష్యసాధనకు కష్టపడి చదివి ప్రభుత్వ కొలువు సాధించారు. నియామక ఉత్తర్వులు అందుకున్న వీరితోపాటు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు ఎంపికైన యువత తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

మొదటి ప్రయత్నంలోనే..

మాది అతిసామాన్య కుటుంబం. తల్లిదండ్రులు ఆదిమూలం ముత్యాలరావు, కనకదుర్గాదేవి నన్ను ఎంఎస్సీ, సోదరి పూజశ్రీమేఘనను బీకాం చదివించారు. నాన్న నిత్యం ఆకుకూరలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నేను మొదటి ప్రయత్నంలోనే ఎలాంటి శిక్షణ తీసుకోకుండా సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యా. చరవాణిని సక్రమంగా వినియోగించుకుని, మెటీరియల్ సేకరించి పరీక్షకు సన్నద్ధమయ్యాను. ఎస్సై కావాలనేది నా లక్ష్యం.

- ఆదిమూలం భార్గవిశ్రీలేఖ, ఆదిమూలంవారిపాలెం

గెజిటెడ్‌స్థాయి ఉద్యోగం సంపాదిస్తా..

నేను 2020లో బీటెక్ పూర్తిచేశాను. తండ్రి వెంకటేశ్వరరావు సీఆర్‌పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్‌గా ఉద్యోగ విరమణ చేశారు. తల్లి ఉషాదేవి గృహిణి. నేను పలు పోటీ పరీక్షలు రాశాను. చిన్నపాటి మార్కుల తేడాతో కొన్ని ఉద్యోగాలు రాలేదు. ఎప్పటికైనా గెజిటెడ్‌స్థాయి ఉద్యోగం సంపాదిస్తాను. ఇపుడు సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం రావడం ఆనందంగా ఉంది.

- యాండ్ర రవితేజ, ముంగండపాలెం

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

మా నాన్న కదలి సత్యనారాయణ వీఆర్వోగా పనిచేస్తున్నారు. తల్లి నిర్మల పద్మావతి గృహిణి. నేను బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ చదివాను. నేను ఇపుడు ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. పోలీసు శాఖలో ఉన్నతస్థాయి ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఆ దిశగా ప్రయత్నం చేస్తాను.

- కదలి వెంకటసుధీర్, మానేపల్లి

రెండో ప్రయత్నంలో..

తండ్రి రామకృష్ణ కొబ్బరికాయల వ్యాపారి, తల్లి లక్ష్మి గృహిణి. డిగ్రీ చదివిన నేను మూడు సంవత్సరాలుగా హైదరాబాద్‌లో ఉంటూ పరీక్షలకు సిద్ధమయ్యాను. రెండో ప్రయత్నంలో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. ఎస్సైగా చేయాలనేది నా లక్ష్యం. ఉద్యోగ నియామకపత్రం అందుకోవడం ఆనందంగా ఉంది.

- బొల్ల రమేష్, శివకోటి, రాజోలు మండలం

ధనుర్మాస వేళ.. దీపాల కళ

మామిడికుదురు: ధనుర్మాసోత్సవంలో భాగంగా అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. వేకువజామునే పవిత్ర వైనతేయ నదీ జలాలను కలశాలతో తీసుకొచ్చి గోదాదేవి అమ్మవారి మూలవిరాట్టుకు అర్చకులు, వేద పండితులు అభిషేకిస్తున్నారు. ఈ నెల 30న ముక్కోటి ఏకదాశి సందర్భంగా ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం, ఆండాళ్ తాయారు వారికి లక్ష చామంతి పూజ, స్వామివారి ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం జరుగుతుందని ఏసీ ఎం.సత్యనారాయణరాజు బుధవారం తెలిపారు.

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

రావులపాలెం పట్టణం: మునలిరామాలయంలో ధనుర్మాస పూజలు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రావులపాడు శివాలయంలో నందీశ్వరునికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

నందీశ్వరునికి అభిషేకాలు

రావులపాలెం గ్రామీణం: రావులపాడులోని ఉమామహేశ్వరస్వామివారి ఆలయంలో నందీశ్వరునికి బుధవారం రాత్రి వివిధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అర్చకులు పూజ్యం విశ్వనాథశర్మ, వెంకట్‌ల ఆధ్వర్యంలో పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

మలికిపురం, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన గ్రామ, మండల శాఖల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పిలుపునిచ్చారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ గ్రామ, మండల శాఖల అధ్యక్షులతో బుధవారం జరిగిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరన్నర కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును గ్రామాల వారీగా మదింపు చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టరు గుండుబోగుల పెద్దకాపు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గెడ్డం మహలక్ష్మీప్రసాద్, సంయుక్త కార్యదర్శి తాడి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే; మౌలిక సదుపాయాల కల్పనతో గ్రామాల సమగ్రాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆయన బుధవారం ఆత్రేయపురం, మెర్లపాలెం, వద్దిపర్రు, బొబ్బర్లంక గ్రామాల్లో రూ.1.17 కోట్లతో తలపెట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, కూటమి నాయకులు, ఎంపీడీవో వెంకటరామన్, ఎంఈవో ప్రసాదరావు, యూటీఎఫ్ నాయకుడు ఎస్.జ్యోతిబసు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు, తదితరులు

సినీనటి వాసుకిని ఆదుకుంటాం..

బొబ్బర్లంక (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: దీనస్థితిలో కాలం వెళ్లదీస్తున్న సినీ నటి వాసుకిని తగిన విధంగా ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బొబ్బర్లంక శ్రీరామ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ఆమెను బుధవారం ఆయన పరామర్శించి కొంత మొత్తం ఆర్థికసాయం అందజేశారు.

ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోవాలి

మలికిపురం, న్యూస్‌టుడే: ఇంధనం పొదుపుపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంధన పొదుపు అవగాహన ర్యాలీని బుధవారం ఆయన విశ్వేశ్వరరాయపురంలో ప్రారంభించారు. విద్యుత్తు శాఖ ఏడీఈ బి.కృష్ణరాజా, ఏఈ బి.ప్రసాద్, సబ్ ఇంజినీరు కె.నాగేంద్ర, అసిస్టెంట్ ఇంజినీరు ప్రసాద్, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు పురస్కరించుకుని విద్యుత్తుశాఖ అధికారులు బుధవారం పి.గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ● ఇంధన పొదుపుపై అధికారులు ప్రజల్లో అవగాహన పెంచాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. పి.గన్నవరంలో క్యాంపు కార్యాలయం వద్ద ఇంధన పొదుపుపై గోడపత్రికలు ఆవిష్కరించారు. డీఈఈ బీవీ కృష్ణరాజ, ఏఈ జీవీ ఆచార్యులు, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలమూరు: స్థానిక బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో ఏఈ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో విద్యుత్ ఆదాపై విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

ర్యాలీలో ఎమ్మెల్యే దేవ, విద్యుత్తు అధికారులు

ఆత్రేయపురం స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం పోలీస్ స్టేషన్‌ను కొత్తపేట డీఎస్పీ సుకంర మురళీమోహన్ బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని క్రైం, తదితర కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చిన వారిని గౌరవిస్తూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సీఐ విద్యాసాగర్, ఎస్సై రాము, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సైగా జ్యోతి బాధ్యతల స్వీకరణ

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి ఎస్సైగా కె.జ్యోతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎస్సైగా శిక్షణ పొందిన ఆమె తొలిసారిగా ఇక్కడ విధుల్లో చేరారు. తొలుత సిద్ధివినాయకస్వామిని దర్శించుకున్నారు. ఇక్కడ ఇప్పటికే ఎస్సై హరికోటిశాస్త్రి ఉన్నారు.

సమస్యల వలయంలో రాజోలు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు ప్రజలను కొంతకాలంగా పలు సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల వ్యర్థాలను రోడ్ల పక్కనే వేస్తున్నారు. పలు కాలువల్లో వ్యర్థాలు తీయకపోవడంతో మురుగు నిలిచిపోయి దుర్వాసనతో ప్రజలు సతమతమవుతున్నారు. స్థానిక పంచాయతీ, కోర్టు వీధుల్లో కాలువ పొంగి రోడ్డుపైకి మురుగు పారుతోంది. సోంపల్లి డ్రెయిన్ దారుణంగా తయారయింది. దీని పక్కనే ఉన్న వసతిగృహాలు, జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నారు. సుందరమ్మ చెరువు గట్టు వద్ద మురుగు కాలువ నిర్మించాలని, వర్షాలకు రోడ్డు మునిగి అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● రెండు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తుండటంతో ఇక్కట్ల పాలవుతున్నారు. గెల్లివారి వీధి, స్టేట్ బ్యాంక్ వీధి, సుందరమ్మ చెరువుగట్టు, ఏనుగుపల్లివారిపేటలో శివారు ప్రాంతాలకు తాగునీరు సక్రమంగా అందడం లేదు. ● ఏటుగట్టును ఆనుకుని ఉన్న నున్నవారి బాడవలో విద్యుత్తు లోవోల్టేజి సమస్యతో సతమతమవుతున్నారు. అక్కడ పరివర్తకం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ● దుర్గమ్మ ఆలయం నుంచి బి.సావరం వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో వర్షాల సమయంలో విద్యార్థులు, స్థానికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ● స్థానిక జెడ్ కూడలి వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. సాయంత్రం రద్దీ సమయంలో పోలీస్ కానిస్టేబుల్‌ను నియమించి పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యలను పంచాయితీ కార్యదర్శి రెహ్మాన్ వద్ద ప్రస్తావించగా డంపింగ్ యార్డ్ కోసం స్థలాన్వేషణ చేస్తున్నామన్నారు. కాలువలో పూడిక తొలగిస్తామని, శివారు ప్రాంతాలకు తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పంచాయతీ వీధిలో మురుగు కాలువ

ఆకట్టుకున్న సైన్స్ విజ్ఞాన ప్రదర్శన

మామిడికుదురు, న్యూస్‌టుడే: పెదపట్నంలంక జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన మండల స్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో 13 ఉన్నత పాఠశాలల నుంచి 78 నమూనాలు వచ్చాయి. వీటిలో ఉత్తమంగా ఉన్న మామిడికుదురు, పాశర్లపూడిబాడవ, ఈదరాడ, అప్పనపల్లి, ఆదుర్రు పాఠశాలలకు చెందిన ఏడు నమూనాలను జిల్లా ప్రదర్శనకు ఎంపిక చేశారు. విజేతలకు ఎంఈవోలు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకన్నబాబు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసచక్రవర్తి బహుమతులు అందజేశారు. వివిధ పాఠశాలలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయికి శెట్టిబలిజ సంఘం అభినందనలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెదేపా అధ్యక్షుడిగా ఎన్నికైన గుత్తుల సాయిని అంబాజీపేట శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం ప్రతినిధులు బుధవారం అభినందించారు. సంఘం కార్యదర్శి దొమ్మేటి వెంకటరామారావు ఆధ్వర్యంలో పలువురు ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గుత్తుల పండు, జోగి కృష్ణచైతన్య, గుత్తుల సురేష్‌కుమార్, గుత్తుల చంటి, కొప్పినీడి ఈశ్వరరావు తదితరులు సాయిని కలిశారు.

కౌశిక కాలువలో పడి వ్యక్తి మృతి



సత్తిబాబు (పాతచిత్రం)

అంబాజీపేట, న్యూస్‌టుడే: నందంపూడి గ్రామానికి చెందిన మిద్దల సత్తిబాబు(47) కౌశిక (అంబాజీపేట మురుగుకాలువ)లో పడి బుధవారం మృత్యువాత పడ్డాడు. సత్తిబాబు కూలి పని చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. బుధవారం ఉదయం బహిర్భూమికి వెళ్లగా కాలు జారడంతో కౌశిక కాలువలో పడిపోయారు. అక్కడ ఊబి ఉండటంతో అందులో దిగబడిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన ప్రాంతాన్ని ఎస్సై కె.చిరంజీవి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురంలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

వేడుకగా పింఛనుదార్ల దినోత్సవం

అంబాజీపేట, రావులపాలెం పట్టణం, కొత్తపేట, ఆలమూరు: పెన్షనర్ల దినోత్సవాన్ని బుధవారం వేడుకగా నిర్వహించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో సీనియర్ పెన్షనర్లకు సత్కరించారు. అంబాజీపేటలో మండల పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి అల్లు వీరవెంకటసత్యనారాయణ, సహాధ్యక్షుడు నాగాబత్తుల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. తొలుత పెన్షనర్ల పితామహుడు డి.ఎస్.నకర చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

రావులపాలెం పట్టణం: మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో 11 మంది సీనియర్ పింఛనుదార్లను సత్కరించారు. అధ్యక్షుడు ఎ.ఎల్.నారాయణ, కార్యదర్శి పి.గోపాలకృష్ణమూర్తి, కోశాధికారి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో సత్కారం పొందిన పింఛనుదార్లు

కొత్తపేట: స్థానిక పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ పాల్గొన్నారు. పలువురు పెన్షనర్లను సత్కరించారు. ఏడిద సత్తిరాజు, జి.సుజాత, కోట్ల విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: సీహెచ్‌వీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ఆలమూరు ఉపఖజానా అధికారి వి.సుజాత పాల్గొని 70 ఏళ్లు నిండిన పింఛనుదార్లను సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కష్టపడిన వారందరికీ పార్టీ గుర్తింపు

రాజోలు, న్యూస్‌టుడే: పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా అన్నారు. నీతిఆయోగ్ సలహాదారు సాధిక్, రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి నన్నేసాహుస్సేన్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పసుపులేటి మహలక్ష్మీప్రసాద్‌ను రాజోలులో బుధవారం ఆయన సత్కరించారు. జిల్లా కార్యదర్శి చీకరుమిల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చెల్లింగి త్రినాథ్, వడ్లమూడి ప్రకాశ్, దేవళ్ల మాణిక్యాలరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతా

మామిడికుదురు, న్యూస్‌టుడే: ప్రభుత్వ గ్రంథాలయాలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాయుతంగా కార్యాచరణ చేస్తానని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ అన్నారు. మగటపల్లిలో జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈశ్వరరాజువర్మను నామన సత్కరించారు. నగరం సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాలుగా యాతన

న్యూస్‌టుడే, మామిడికుదురు

మామిడికుదురులో ఊరికి దూరంగా.. ఎస్టీ (యానాదులు) కాలనీలో కుటుంబాలు నాలుగు దశాబ్దాలుగా అవస్థలు పడుతున్నాయి. డ్రెయిన్‌కు సమీపంలో 1985లో నిర్మించుకున్న ఇళ్లు దాదాపు శిథిలస్థితికి చేరాయి. 29 ఇళ్లలో దాదాపు 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇళ్లకు పట్టాలు, సదుపాయాల్లేక దయనీయంగా జీవిస్తున్నారు.

బరకాలు కట్టుకున్న ఇంటి వద్ద సమస్యలను తెలుపుతున్న కాలనీవాసులు

నెర్రెలు తీసిన భవనాలు..

కాలనీలోని పలు ఇళ్లు దెబ్బతినడంతో వాటి స్థానే పూరిళ్లు వేసుకున్నారు. కొందరు నీరు కారుతున్న ఇళ్ల పైకప్పులపై బరకాలు, ఆకులు కప్పుకొని అవస్థలు పడుతున్నారు. గోడలు నెర్రెలు తీయడం, పైకప్పు నుంచి పెచ్చులు రాలడం, పునాదులు బలహీనంగా మారడంతో కంటిపై నిద్ర లేకుండా గడుపుతున్నారు. రహదారులు దుర్భరంగా మారడం, విద్యుత్తు తీగలు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. తాగునీటి సరఫరా సజావుగా రాకపోవడంతో గుంతలు తవ్వుకుని అందులోంచి వచ్చే కొద్దిపాటి నీటిని పట్టుకుంటూ అవస్థలు పడుతున్నారు. ఇళ్ల పట్టాల విషయమై తహసీల్దారు పి.సునీల్‌కుమార్ వద్ద ప్రస్తావించగా ఆక్రమణ భూముల్లో ఉన్న ఇళ్ల స్థలాలను సర్వే చేయించామన్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు పంచాయతీ తీర్మానం చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు చెప్పారు.

ఇళ్ల పట్టాల మంజూరుకు కార్యాచరణ

ఎస్టీ కాలనీలో 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న కుటుంబాల వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు కార్యాచరణ చేస్తున్నా. ఈ విషయాన్ని జిల్లా సమీక్ష సమావేశంలో కూడా ప్రస్తావించాను. ఆక్రమణను క్రమబద్ధీకరించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరాను. జిల్లా ఉన్నతాధికారులు దీనిపై స్పందించారు. త్వరలోనే కాలనీవాసులకు పట్టాలు మంజూరయ్యేలా మరింత కృషి చేస్తాను.

- దేవ వరప్రసాద్, ఎమ్మెల్యే, రాజోలు

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం

వాడపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

బహిరంగ వేలం / సీల్డ్ టెండరు / ఇ-టెండరు ప్రకటన

డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము నందు దిగువ తెలిపిన ఐటెంలకు ది:01-01-2026 నుండి ది.31-12-2026 వరకు 1 సంవత్సర కాలపరిమితికి ది.26-12-2025 శుక్రవారం నిర్వహించుటకు బహిరంగ వేలం, బాక్స్ టెండరు, E-టెండరు కోరడమైనది. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకోను ది 17-12-2025 నుండి www.apeprocurement.gov.in ద్వారా లాగిన్ అయి విధముగా పొందవలెను.

వ. నెం.	టెండరు వివరములు	ధరావత్తు	పాట వివరములు
1	షామియానాలు ఏర్పాటు చేసే హక్కునకు ది:01-01-2026 నుండి ది.31-12-2026 వరకు	20,000	బాక్స్ టెండరు దాఖలు : ది:26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.26-12-2025 ఉదయం గం.12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి
2	పాత న్యూస్ పేపర్స్, ఖాళీ సంచులు, మరియు అట్ట పెట్టెలు మాత్రమే తీసుకుని పోవు హక్కుకు ది:01-01-2026 నుండి ది.31-12-2026 వరకు	1,000	బాక్స్ టెండరు దాఖలు: ది:26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.26-12-2025 ఉదయం గం 12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి
3	పాత ఇనుప సామాన్లు మాత్రమే తీసుకొని పోవు హక్కుకు: 01-01-2026 నుండి ది.31-12-2026 వరకు	2,000	బాక్స్ టెండరు దాఖలు : ది:26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.26-12-2025 ఉదయం గం 12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి
4	గోశాల వద్ద గోమయం (పాచి పెంట) మాత్రమే తీసుకొని పోవు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు	10,000	బాక్స్ టెండరు దాఖలు : ది:26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.26-12-2025 ఉదయం గం 12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి
5	ఖాళీ నెయ్యి, నూనె డబ్బాలు మరియు ఖాళీ పెరుగు బకెట్లు మాత్రమే తీసుకొని పోవు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు	5,000	బాక్స్ టెండరు దాఖలు : ది:26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.26-12-2025 ఉదయం గం 12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి
6	గోశాల యందు గోవులకు ఎండు గడ్డి సరఫరా చేయు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు	5,000	బాక్స్ టెండరు దాఖలు : ది:26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.26-12-2025 ఉదయం గం 12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి
7	పార్కింగ్ ప్రదేశము నందు తాత్కాలిక షాపులు 10x10x10 కొలతలతో షాపునెం. 35,38,39,40,41,45,49,54,6,2 63,66,67,68,69,70,75,76,47,48,74,77	50,000	బాక్స్ టెండరు దాఖలు : ది:26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.26-12-2025 ఉదయం గం 12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి
8	పడితరం నందు 4 కిరాణా ఐటెములు సప్లయ్ చేయు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు	2,00,000	ది.17-12-2025 నుండి ది.30-12-2025 వరకు e-టెండరు దాఖలు చేసుకొనవచ్చును. ది.31-12-2025 నాడు టెండర్లు Open చెయ్యబడును.
9	ప్రోవిజన్స్ నందు 6 కిరాణా ఐటెములు సప్లయ్ చేయు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు	2,00,000	ది.17-12-2025 నుండి ది.30-12-2025 వరకు e-టెండరు దాఖలు చేసుకొనవచ్చును. ది.31-12-2025 నాడు టెండర్లు Open చెయ్యబడును.
10	శ్రీస్వామివారి ఆలయం నందు శానిటేషన్ చేయుటకు స్వీపర్స్ సప్లై చేయు హక్కునకు	20,000	బాక్స్ టెండరు దాఖలు : ది:26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది. 26-12-2025 ఉదయం గం 12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి
11	శ్రీస్వామివారి ఆలయం నందు సులభ్ కాంప్లెక్స్‌ల నందు పనిచేయు స్కావెంజర్స్ సప్లై చేయు హక్కునకు	20,000	బాక్స్ టెండరు దాఖలు : ది: 26-12-2025 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.26-12-2025 ఉదయం గం 12.00 బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం 11.05 నుండి

e-టెండరు వివరములు కొరకు https://tender.eprocurement.gov.in నందు పొందగలరు

ముఖ్య షరతులు : 1) ధరావత్తును - Tender Deposit, The Executive Officer, Sri Venkateswara Swamy Temple, Vadapalli పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి D.D. తీసి జతపర్చవలెను. మిగతా వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం : 08855 - 271888, Whatsapp : +91-94910 00085. 2) టెండరు షెడ్యూలు ది.21-12-2025 నుండి ది.25-12-2025 సా.5.00 వరకు మాత్రమే ఆఫీసుపని చేయు వేళల్లో దేవస్థానం ఆఫీసు నందు రూ.500/- రుసుము చెల్లించి పొందగలరు. 3) పూర్తి షరతులు కార్యాలయము నందు పొందవలెను. 4) E-టెండర్ నందు పాల్గొనే టెండరుదారులు దరఖాస్తు ధర రూ.500/- మరియు ధరావత్తు Online ద్వారా చెల్లించవచ్చును. ఇట్టి టెండరుదారులు సదరు రశీదుతో బహిరంగ వేలం నందు పాల్గొనవచ్చును.

స్థలం: వాడపల్లి
తేది:17-12-2025

నల్లం సూర్య చక్రధరరావు
డిప్యూటీ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

పాఠశాలల్లో 'స్పెల్ బి' క్విజ్ కార్యక్రమం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఆంగ్ల భాషపై ప్రావీణ్యం, అభ్యసన సామర్థ్యాలు పెంచడానికి 'స్పెల్ బి' క్విజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమగ్రశిక్షా ఏపీసీ జి.మమ్మి అన్నారు. ముమ్మిడివరం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆంగ్ల పదాల ఉచ్చారణ, అర్థం లోపించిన అక్షరాలను గుర్తించడం వంటి అంశాల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. సీఎంవో సుబ్రహ్మణ్యం, ఎంఈవోలు గౌరీశంకర్, ఆర్.ఉదయభాస్కరరావు, ప్రధానోపాధ్యాయులు పరిమళ, జి.ఉదయభాస్కరరావు పాల్గొన్నారు.

బీపీఎస్‌ను వినియోగించుకోండి: జేసీ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న గ్రామాలు, పట్టణాల్లో అనధికారికంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని జేసీ నిశాంతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆమె వివరాలు వెల్లడించారు. బీపీఎస్‌లో భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అల్లవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అమలాపురం గ్రామీణ సీఐ ప్రశాంత్‌కుమార్ సూచించారు. బుధవారం గోడి గురుకుల పాఠశాలలో ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

స్పందనకు వందనం

సమస్య: చంద్రబాబు ఉద్యానవనంలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో పాముల బెడద అధికంగా ఉంది. నడక, వ్యాయామానికి పిల్లలతో రావాలంటే భయంగా ఉంది. – వాసు, వ్యాపారి

సమస్య: హైస్కూల్ సెంటర్ వద్ద చెత్త, వ్యర్థాలు గత కొన్ని రోజులుగా తొలగించకపోవడంతో పేరుకుపోయాయి. – ప్రసాద్, వ్యాపారి

సమస్య: కుంకాలకొట్టు వీధి మురుగు కాలువలో పూడిక పేరుకుపోయి విపరీతమైన దుర్వాసన వస్తోంది. –.అబ్బాస్, స్థానికుడు

సమస్య: స్థానిక ఎత్తు రోడ్డు శ్మశానవాటికకు వెళ్లే రోడ్డులో చెట్లకొమ్మలు అడ్డుగా ఉన్నాయి. – జోషఫ్, స్థానికుడు

సమస్య: ఏవీఆర్ నగర్‌లో రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. క్రిమికీటకాల బెడద ఎక్కువైంది. – అనిల్, స్థానికుడు

పరిష్కారం: పై సమస్యలపై ఆయా సచివాలయ కార్యదర్శులు స్పందించారు. స్వీయ పర్యవేక్షణలో సిబ్బందితో శుభ్రం చేయించారు.
– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

అక్కడికి వెళితే వణకాల్సిందే

– న్యూస్‌టుడే, అల్లవరం

అమలాపురం నియోజకవర్గ పరిధిలోని నక్కారామేశ్వరం, వాసాలతిప్ప తీరప్రాంత గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వచ్చేందుకు ఉన్న రెండు ప్రధాన వంతెనలు శిథిల స్థితికి చేరడంతో ఇబ్బందులు పడుతున్నారు. వీటిల్లో ఏఒక్కటి కూలినా సుమారు 5 మత్స్యకార గ్రామాలకు బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోతున్నారు.

బెండానాథ్ డ్రెయిన్‌పై శిథిల స్థితికి చేరిన వంతెన

బెండానాథ్ డ్రెయిన్‌పై..

అల్లవరం మండలం కొమరగిరిపట్నం పంచాయతీ పరిధిలోని నక్కారామేశ్వరం, సీతారామపురం గ్రామాల వారు రాకపోకలు సాగించేందుకు బెండానాథ్ డ్రెయిన్‌పై ఉన్న అవుట్‌ఫాల్ స్లూయిజ్ వంతెనే ఆధారం. ప్రస్తుతం పూర్తిగా శిథిల స్థితికి చేరుకుని సుమారు 10 సంవత్సరాల పైనే కావస్తోంది. దీనిపైనే బిక్కు బిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. ఈ గ్రామాల నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాసాలతిప్ప గ్రామం వెళ్లేందుకు

ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతీ పరిధి వాసాలతిప్ప గ్రామానికి వెళ్లేందుకు వాసాలతిప్ప డ్రెయిన్‌పై ఉన్న వంతెన ప్రారంభంలో పెద్దగుంత పడి ప్రమాదకరంగా మారింది. ఇందులో పడితే నేరుగా మేజర్ డ్రెయిన్‌లోకి వెళ్లిపోతారు. దీన్ని సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించారు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా మరమ్మతులు నిర్వహించలేదని స్థానికులు వాపోతున్నారు.

5 వేల మందికి అగచాట్లు

ఈ రెండు వంతెనలపై ఆధారపడి ఉన్న నక్కారామేశ్వరం, సీతారామపురం, వాసాలతిప్పలు మత్స్యకార గ్రామాలే. ఇక్కడ సుమారు 5 వేల మంది నివాసం ఉంటున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్సులు, ఇతర వాహనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. భవన నిర్మాణ సామగ్రి తరలించేందుకు భారీ వాహనాలు రాపోకలు సాగించేందుకు వీలు పడకపోవడంతో వీటి వెలుపల వాహనాల నిలిపి, అక్కడి నుంచి ట్రాక్టర్లలో తరలించుకోవాల్సిన దుస్థితి కలుగుతుంది.

ప్రతిపాదనలు పంపాం

బెండానాథ్ డ్రెయిన్‌పై స్లూయిజ్ ఆధునికీకరణకు నాబార్డ్ నిధులు రూ.70 లక్షలతో ప్రతిపాదనలు పంపించాం. మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. వాసాలతిప్ప డ్రెయిన్‌పై వంతెనను పరిశీలించి సమస్య తీవ్రతను ఉన్నతాధికారులకు నివేదిస్తాం.
– కిశోర్, డ్రెయిన్స్, ఈఈ, అమలాపురం

కరపత్రాల ఆవిష్కరణ

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఈ నెల 22న అమలాపురం గడియారస్తంభం వద్ద నిర్వహించే మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు వర్ధంతి సభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఉప్పలగుప్తంలో బుధవారం జరిగిన సమావేశంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జల్లి శ్రీనివాసరావు, కొంకి వెంకట బాబ్జి, పెయ్యల పరశురాముడు, నాతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రాధాన్యం

ముమ్మిడివరం: ముమ్మిడివరం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు బుధవారం ప్రారంభించారు. మహిళా సమానత్వం భద్రత, సాధికారతకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఇంధన పొదుపు వారోత్సవాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యుత్తు పొదుపుపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనాతవరంలో రూ.36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్, ముమ్మిడివరం 9వ వార్డు సోమిదేవరపాలెంలో రూ.24.85 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

అమలాపురంలో పింఛనుదారులకు సత్కారం

ఘనంగా విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

అమలాపురం పట్టణం, ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని కొంకాపల్లి ఏవీఆర్ నగర్‌లో బుధవారం ప్రభుత్వ పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు దాటిన వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు సాయివరప్రసాద్, ఏపీఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షుడు మాధవరపు వెంకటేశ్వర్లు, మాండలిక ఆదినారాయణ, తటవర్తి శర్మ, కోలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ★ ముమ్మిడిరం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం వద్ద విత్తనాల సత్యనారాయణ అధ్యక్షతన పెన్షనర్స్ డే నిర్వహించారు. ఎస్టీవో భీమేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీనియర్ విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు. వై.వి.రమణమూర్తి, జనిపల్లి సత్యనారాయణ, నేరేడిమిల్లి అబ్బులు, పి.కామేశ్వరమ్మ, గొలకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోవాలని విద్యుత్తు శాఖ ఈఈ కె.రాంబాబు సూచించారు. వన్నెచింతలపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంధన పొదుపుపై బుధవారం వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్తును ఆదా చేయాలని సూచించారు. అనంతరం విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: భక్తుల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సూచించారు. ముమ్మిడివరంలో బుధవారం జరిగిన కేశవస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆలయ అభివృద్ధి, మెరుగైన వసతుల కల్పనపై నూతన పాలకవర్గం దృష్టిసారించాలని సూచించారు. ఛైర్మన్‌గా కంచర్ల సత్యసూర్యనారాయణ(సురేష్), సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, అశోక్, విళ్ల వీరాస్వామినాయుడు, తాడి నరసింహారావు, చిక్కాల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఠాణేలంక పంచాయతీ గోదశివారిపాలెం, గేదెల్లంకలో రూ.36 లక్షలతో నిర్మించే విలేజ్ హెల్త్ క్లినిక్, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం నుంచి పాదాలరేవు వరకు వీధి దీపాల ఏర్పాటు, నగర పంచాయతీ పరిధిలోని 2వ వార్డులో రూ.10 లక్షలతో సీసీరోడ్డు, 3వ వార్డులో రూ.25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 20వ వార్డు కంసాలగరువులో రూ.12 లక్షలు, 10వ వార్డు బాలయోగి కాలనీలో రూ8.45 లక్షలు, 15వ వార్డు భారతినగర్‌లో రూ.7.85 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, గుద్దటి జమ్మి, కోలా బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఎంపికైన ప్రాజెక్టులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. సీఎంవో బి.వి.వి.సుబ్రహ్మణ్యం ఈ ప్రదర్శనను ప్రారంభించారు. జిల్లాస్థాయి పోటీలకు ఏడు ప్రాజెక్టులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ఎన్.శంకరరావు, సత్తి సత్యకృష్ణ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో..

ముమ్మిడివరం: విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధన శక్తిని పెంచడానికి ఏటా విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈవో ఆర్.ఉదయభాస్కరరావు అన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, డీసీఈబీ కార్యదర్శి బీర హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా ప్రసాద్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా రెండవ అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా అమలాపురం పట్టణానికి చెందిన అడపా సత్యప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ విభాగం అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. పలువురు కూటమి పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

నాలుగు బస్సుల్లో సాంకేతిక లోపాలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రహదారి భద్రత, ప్రమాదాల నివారణకు సంబంధించి ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలకు చెందిన 43 బస్సులను బుధవారం తనిఖీ చేయగా నాలుగింటిలో సాంకేతిక లోపాలు గుర్తించినట్లు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఆ బస్సులకు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, జ్యోతిసురేష్, కౌశిక్ పాల్గొన్నారు.

మురుగు తొలగదు.. అవస్థ వీడదు

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో ఎర్రవంతెన నుంచి ఎన్టీఆర్ మార్గ్‌కు వెళ్లే రోడ్డులో మురుగు కాలువ లేదు. ఇళ్లల్లోని వాడుక నీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. అటుగా వెళ్లే ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణం కాలువ నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై సచివాలయ కార్యదర్శి వీరన్నని వివరణ అడుగగా త్వరలోనే పనులు చేయిస్తానని తెలిపారు. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

కాలువపై తూరలు.. నీటికి అడ్డుకట్ట

బంటుమిల్లి నుంచి ఉప్పూడి వైపు ప్రవహించే పిల్లకాలువపై కొందరు వ్యక్తులు సిమెంట్ తూరలు పెట్టి మట్టితో అడ్డుకట్ట వేశారు. దాని మీదుగా మట్టిని తరలించి ఓ చేనును మెరక చేశారు. దీంతో ఆ ప్రాంతంలో కాలువ కుచించుకుపోయి శివారు ఆయకట్టుకు నీటి ప్రవాహం తక్కువగా ఉందని అన్నదాతలు అంటున్నారు. దీనిపై జలవనరులశాఖ ఏఈ పవన్‌ను వివరణ కోరగా విషయం సదరు వ్యక్తులకు తెలిపామన్నారు.
– న్యూస్‌టుడే, కాట్రేనికోన

పశువుల సంచారంతో ప్రమాదం

దొంతికుర్రు పరిసరాల్లో రోడ్లపై సంచరించే పశువులతో వాహనదారులకు పెనుప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్డుపై పశువులు సంచరిస్తూ వాహనాలకు అడ్డు వస్తున్నాయి. వీటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని వారంతా కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కాట్రేనికోన

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

దాతకు చిత్రపటం అందిస్తున్న ఈవో దుర్గాభవాని

ద్రాక్షారామ: ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బుధవారం దాత రూ.లక్ష విరాళంగా అందించారు. యానాం ప్రాంతానికి చెందిన వాకా అనీష్‌చంద్రరెడ్డి, జెస్సీ మౌనిక దంపతులు తమ కుమారుడు వెంకట అక్షిత్‌రెడ్డి పేరున రూ.లక్ష మొత్తాన్ని ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గాభవానికి అందజేశారు. దాత దంపతులకు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

యానాం పోలీసులకు డీజీపీ అభినందన

యానాం: విధి నిర్వహణలో అంకితభావంతో వ్యవహరించిన 50 మంది పోలీసులకు పుదుచ్చేరి డీజీపీ షాలినీసింగ్ బుధవారం అభినందించారు. యానాం మీదుగా కోనసీమకు అక్రమంగా ఎగుమతి చేస్తున్న రూ.4.50 లక్షల విలువైన పొగాకు ఉత్పత్తులను తనిఖీ చేసి పట్టుకున్న హెడ్‌కానిస్టేబుళ్లు వీరిలో ఉన్నారు. యేసురాజు, హోంగార్డు మెల్లం శివశంకర్, వీరికి సహకరించిన ఏసుబాబు, హోంగార్డు నల్లా సురేష్‌లను ఎస్పీ వరదరాజన్ సత్కరించారు. ఎస్సైలు పాల్గొన్నారు.

తాగునీటి వృథాకు అడ్డుకట్ట

అమలాపురం గ్రామీణం: అమలాపురం మండలం పేరూరు పంచాయతీ పరిధిలోని కొంకాపల్లి ఎస్‌కేబీఆర్ కళాశాల వద్ద తాగునీరు వృథాగా పోతుందనే సమస్యపై 'తాగునీటి వృథా.. జనం వెతలు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి రామన్ ఆదేశాలతో పైపులైనుకు మరమ్మతులు నిర్వహించి వృథాకు అడ్డుకట్ట వేశారు.

ఈనాడు కథనానికి స్పందన

చెట్టు తొలగించారు..

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: మొంథా తుపాను గాలుల తీవ్రతకు చల్లపల్లి-3 పరిధిలోని చింతలచెరువు ప్రాథమిక పాఠశాలపై ఓ చెట్టు పడిపోయింది. అప్పటి నుంచి అలానే వదిలేశారు. ఈ పరిస్థితిని తెలియజేస్తూ ఈ నెల 16న 'తొలగించకుంటే ప్రమాదమే' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఎంఈవో-2 సత్యకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం చెట్టును తొలగించారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై నిఘా ఏదీ?

అల్లవరం, న్యూస్‌టుడే: ఓడలరేవు సముద్ర తీరంలో ఇసుక తవ్వకాలపై నిఘా లేకుండా పోయిందని పలువురు సభ్యులు తహసీల్దార్ నరసింహారావు దృష్టికి తీసుకువచ్చారు. బుధవారం ఎంపీపీ ఇళ్ల శేషారావు అధ్యక్షతన అల్లవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు తీరం వెంబడి ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదని ఆరోపించారు. పంచాయతీ పరిధిలో అటవీ భూములు లేకపోతే సముద్రం నీరు గ్రామంలోకి ప్రవేశించి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఊసరి ప్రాంతంలో కొంతమంది డ్రెయిన్ నుంచి ఉప్పునీటిని పంట పొలాల్లోకి మళ్లించి సుమారు 400 ఎకరాల వ్యవసాయ భూములను చెరువులుగా మార్చు చేయాలని చూస్తున్నారని, దీనికి గ్రామస్థులంతా వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఇక్కడ చెరువుల తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దని కోరారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.32.20 లక్షలతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు ముత్యాల రామకృష్ణ, వడ్డి గంగ, జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావు



అమలాపురంలో ప్రసంగిస్తున్న కమలానంద

కొత్తలంకలో మాట్లాడుతున్న ప్రసాదాచార్య స్వామీజీ

ధర్మ పరిరక్షణకు పాటుపడాలి

అమలాపురం పట్టణం, ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలైన సందర్భంగా అమలాపురం చెన్నమల్లేశ్వరస్వామి నల్లావీధి బస్తీ కళా ప్రాంగణంలో హిందూ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కమలానంద భారతిస్వామీజీ, ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ రామచంద్రరాజు, కల్యాణ ఆశ్రమం ప్రాంత నాయకురాలు పద్మావతి పాల్గొన్నారు. ఆ సందర్భంగా కమలానంద మాట్లాడుతూ హిందువులు ఐక్యంగా ఉండాలన్నారు. ధర్మ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందువులు పాల్గొన్నారు. ◆ దేశ సమైక్యతకు సనాతన ధర్మం ప్రతిరూపమని పొడుగు వెంకటసత్యనారాయణ ప్రసాదాచార్య స్వామీజీ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముమ్మిడివరం మండలం కొత్తలంకలోని పార్వతీబ్రహ్మేశ్వరస్వామి ఆలయం వద్ద కొడమర్తి వెంకటరత్నశర్మ అధ్యక్షతన నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీకంఠం ప్రభాకరశర్మ, నండూరి కృష్ణ, పెన్మత్స గోపాలకృష్ణంరాజు, పొత్తూరి మూర్తిరాజు, గొలకోటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతా పారదర్శకంగానే..

కామనగరువులో స్కానర్ ద్వారా నగదు చెల్లిస్తున్న వ్యక్తి

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతుండటంతో గ్రామ పంచాయతీ అధికారులు ఇంటి పన్నుల వసూళ్లపై ఉరుకులు పరుగులు పెడుతున్నారు. వేగం కనిపించని కార్యదర్శులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఆన్‌లైన్ చెల్లింపు విధానాన్ని స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ ద్వారా కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పటికే కంప్యూటరీకరించడంతో వసూళ్లను వేగవంతం చేశారు.

అమలాపురం డివిజన్‌లో వివరాలు	
మండలాలు	: 10
గ్రామపంచాయతీలు	: 175
ఇళ్లు	: 1,56,900
డిమాండ్	: రూ.20,70,96,845
ఇప్పటివరకు వసూలైంది	: రూ.4,87,16,051

ఆన్‌లైన్ విధానంలో..

ఇంటి, కొళాయి, ఇతర పన్నులన్నీ ఆన్‌లైన్ ద్వారా చెల్లించేలా ఈసారి వెసులుబాటు కల్పించారు. ఆధార్, చరవాణి నంబరు, గృహ యజమాని పేరు నమోదు చేస్తే బకాయిల వివరాలు కనిపిస్తాయి. ఇంటి నుంచే చెల్లించి రసీదు పొందే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. చరవాణికి సంక్షిప్త సందేశం కూడా రావడంతో అక్రమాలకు అస్కారం లేకుండా పోయింది.

సర్వర్ సమస్యలు..

పన్నుల చెల్లింపులు చేపట్టాలని అధికారులు సూచిస్తున్నప్పటికీ ఆన్‌లైన్‌లో సర్వర్ సమస్యలొస్తున్నాయని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఒక్కోసారి గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని చెబుతున్నారు. మరోపక్క నగదు చెల్లించేందుకు స్కానింగ్ చేయాల్సి ఉండగా.. సరిగా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేగవంతం చేశాం

ఇంటి పన్నుల వసూళ్లు ఈఏడాది నుంచి పారదర్శకంగా చేపడుతున్నాం. ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేపట్టే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది. గతంలో మాదిరిగా కాకుండా ఇంటి యజమానులు చెల్లించే పన్నుల నగదు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరుతుంది. అమలాపురం డివిజన్‌లో వసూళ్లను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.
– పి.బొజ్జిరాజు, డీఎల్పీవో, అమలాపురం

దుస్తుల దుకాణం వద్ద వివాదం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన దుస్తుల దుకాణం వద్ద బుధవారం సాయంత్రం స్వల్ప వివాదం నెలకొంది. క్రిస్మస్, సంక్రాంతి పండగల వేళ దుస్తుల విక్రయాల కోసం ఓ వ్యక్తి తాత్కాలిక దుకాణం ఏర్పాటు చేశాడు. దీనిపై ఇతర దుకాణ యజమానులు చేరుకుని అభ్యంతరం తెలిపారు. పండగ ఆఫర్లతో విక్రయాలు సాగిస్తే తాము మరింత నష్టపోతామన్నారు.

న్యాయం చేయాలని డీఎస్పీకి మొర

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: తమకు న్యాయం చేయాలని కంచిపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు డీఎస్పీని కోరారు. శ్రీనివాస్ హత్య కేసు దర్యాప్తు అధికారిగా డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ నియమితులైన సంగతి తెలిసిందే. ఈ మేరకు బుధవారం బాధిత కుటుంబ సభ్యులు ఆయన్ను కలిశారు. ప్రధాన నిందితులు గంగుమళ్ల కాసుబాబు, అడబాల శంకర్‌కు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని డీఎస్పీకి వివరించారు.

రాత్రి 8 గంటల వరకు వైద్యసేవలు

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రభుత్వాసుపత్రిలో జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ సేవలు ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.రవిశంకర్ బుధవారం తెలిపారు. 80 పడకల ప్రభుత్వాసుపత్రిలో ప్రస్తుతం ముగ్గురు గైనకాలజిస్టులు, ఇద్దరు సర్జన్లు, ఇద్దరు ఆర్థోపెడిక్‌లు, ఇద్దరు జనరల్ మెడిసిన్‌లు అందుబాటులో ఉన్నారన్నారు. గిరియాంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉదయం, సాయంత్రం వైద్యులు అందుబాటులో ఉంటారని, మిగిలిన సబ్‌సెంటర్లలో నలుగురు వైద్యులు విడతల వారీగా సేవలు అందిస్తున్నారన్నారు.

దరఖాస్తు గడువు పెంపునకు నిర్ణయం

యానాం, న్యూస్‌టుడే: ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌సైట్ పనిచేయక అభ్యర్థులు ఇక్కట్లకు గురవుతున్నారన్న విషయాన్ని 'ఈనాడు' యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. దీంతో గడువును ప్రత్యేకంగా ఒక్కో రోజు చొప్పున పెంచినట్లు అండర్ సెక్రటరీ వి.జైశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌డీసీ పోస్టులకు 17 మధ్యాహ్నం 12 నుంచి 18న సాయంత్రం 6, యూడీసీ పోస్టులకు 18 ఉదయం 6 నుంచి 19 సాయంత్రం 6, జూనియర్ లైబ్రరీ అటెండెంట్ తదితర తొమ్మిది రకాల పోస్టుల భర్తీకి 21న ఉదయం 6 నుంచి 22 సాయంత్రం 6 గంటల వరకు నిర్దేశించినట్లు తెలిపారు.

28న యానాంలో ప్రత్యేక ఉద్యోగ మేళా

యానాం, న్యూస్‌టుడే: ఈ నెల 28న నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ 40కి పైగా పేరు మోసిన సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను యువత ఉపయోగించుకోవాలన్నారు.

(c) eenadu

మండపేట
•మండపేట •రామచంద్రపురం

రూ.5.16 కోట్లతో సీసీ రహదారులు, కాలువల నిర్మాణం

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేట, రాయవరం మండలాల్లో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి రూ.5.16 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చెప్పారు. ఈ నిధులతో అన్ని మండలాల్లో పనులు చేపడతామని వివరించారు. ద్వారపూడిలో రూ.2.14 కోట్లు, అర్తమూరులో 23.15 లక్షలు, మాచవరంలో రూ.75.60 లక్షలు, పసలపూడిలో 29.10 లక్షలు, సోమేశ్వరంలో రూ.22.00 లక్షలు, వి.సావరంలో రూ.22.30 లక్షలు, వెదురుపాకలో రూ.51.50 లక్షలు, వెంటూరులో రూ.78.00 లక్షలతో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ద్రాక్షారామ: ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బుధవారం దాత రూ.లక్ష విరాళాన్ని అందించారు. యానాం ప్రాంతానికి చెందిన వాకా అనిష్‌చంద్రరెడ్డి, జెస్సీ మౌనిక దంపతులు తమ కుమారుడు వెంకట అక్షిత్‌రెడ్డి పేరున రూ.లక్ష మొత్తాన్ని ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గాభవానికి అందజేశారు. దాత దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

దాతకు చిత్రపటం అందిస్తున్న ఈవో దుర్గాభవాని

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ: 80085 74192 ద్వారపూడి: 91543 96553

తాగునీటి కుళాయికి మరమ్మతులు

సమస్య: మండపేట మండలం ఏడిద సీతానగరం ఆకులవారివీధిలో తాగునీటి కుళాయి నుంచి నీరు సక్రమంగా రావడం లేదు. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.
– హోతాశాస్త్రి, ఏడిద సీతానగరం

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి స్వామి రెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి కుళాయికి మరమ్మతులు చేయించారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

ఉత్తమ బోధన.. నాణ్యమైన భోజనం

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకం

న్యూస్‌టుడే, రాయవరం

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక అమల్లో భాగంగా సెలవు రోజుల్లో పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమకూర్చుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలోనే నాణ్యమైన ఆహార పదార్థాలు అందిస్తున్నారు. తాజాగా ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న వారికి సెలవు రోజుల్లో కూడా భోజనం పెట్టేలా చర్యలు తీసుకోవడంతో వారంతా సక్రమంగా తరగతులకు హాజరవుతున్నారు.

మధ్యాహ్న భోజనం కోసం వరుసలో నిల్చున్న విద్యార్థులు

100 రోజుల ప్రణాళిక అమలు..

పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. సబ్జెక్టు వారీగా వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని ప్రత్యేక శ్రద్ధతో బోధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇలా హాజరయ్యేవారికి గతంలో భోజనానికి ఇబ్బందిపడాల్సి వచ్చేది. దాతలు, ఉపాధ్యాయుల సహకారంతో అల్పాహారం అందించేవారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక తరగతుల సమయంలో భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేసింది. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇలా..

ఈనెల 7 నుంచే ప్రారంభం..

వచ్చే ఏడాది మార్చి 18 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సెలవు రోజుల్లో ఇప్పటికే నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. పాఠ్యాంశాల పునశ్చరణ, మాదిరి ప్రశ్నపత్రాలతో నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నారు.

మండలం	ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలలు	బాలురు	బాలికలు
రామచంద్రపురం	16	402	427
కె.గంగవరం	10	223	254
మండపేట	12	402	442
కపిలేశ్వరపురం	8	177	198
రాయవరం	8	225	193

సెలవు రోజుల్లో మధ్యాహ్నం వరకే..

సెలవు రోజుల్లో రోజువారీ ప్రణాళికకు బదులుగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రెండు పీరియడ్లలో బోధన జరుగుతోంది. ప్రత్యేక తరగతుల అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి ఇళ్లకు పంపుతున్నారు.

పర్యవేక్షణ బాధ్యతలు ఉపాధ్యాయులకే..

పదిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు నిర్దేశించిన కార్యక్రమాల అమలుపై ఇప్పటికే ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించాం. సెలవు రోజుల్లో అందించే బోధన, ఉచిత భోజనంపై ఉపాధ్యాయులకే పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాం.
- ప్రత్తి రామలక్ష్మణమూర్తి, ఉప విద్యాశాఖాధికారి

21న విద్యార్థి సమస్యల పరిష్కార వేదిక

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం నియోజకవర్గంలోని వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యను పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు దిశానిర్దేశం చేసేందుకు ఈనెల 21న ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా 'విద్యార్థుల మెగా గ్రీవెన్స్ డే' నిర్వహిస్తామని కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లమా, పీజీ, ఇంజినీరింగ్, వైద్య విద్యలను పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారికి ఈ కార్యక్రమం ఓ దిక్సూచీలా పనిచేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శ విద్యాపురంగా తీర్చిదిద్ది ఉద్యోగ విప్లవం తెచ్చే లక్ష్యంతో గ్రీవెన్స్ నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగులు విచ్చేస్తారని చెప్పారు.

చిన్నారుల మేధ.. భవిష్యత్తు ఆవిష్కరణ

విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

కాజులూరు, న్యూస్‌టుడే: కాజులూరు మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో బుధవారం కాజులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుచేశారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ మాతాభారతి, ఎంపీడీవో జె.రాంబాబు హాజరయ్యారు. ఈ ప్రదర్శనను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేలా ప్రదర్శన ఉందన్నారు. ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, మార్ని విష్ణుమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నేడు

రాయవరం: మండల మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం నిర్వహించనున్నట్లు రామచంద్రపురం డీవైఈవో, రాయవరం ఎంఈవో-1 ప్రత్తి రామలక్ష్మణమూర్తి, ఎంఈవో-2 యరమాటి సూర్యనారాయణ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ రాయవరంలోని శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 నుంచి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యా ,వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు.

విజయదుర్గా పీఠాధిపతికి వేదాశీస్సులు

రాయవరం: వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం (గాడ్) సహస్ర చంద్రదర్శన వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన తితిదే ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు పీఠంలో నిర్వహించిన వేంకటేశ్వరస్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గాడ్‌కు వేదాశీస్సులు అందించారు. తిరుమల ప్రసాదాన్ని ఆయనకు అందించి, వేదాశీర్వచనం చేసిన అనంతరం అతని నుంచి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పీఠం సేవా ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్యవెంకట కామేశ్వరి, బలిజేపల్లి రమ్య, పర్యవేక్షకుడు వీవీ బాపిరాజు, బుజ్జి, నెల్లూరు, గూడూరుకు చెందిన సాయి సత్సంగం ఆధ్యాత్మిక గురువు కోట సునీల్ పాల్గొన్నారు.

కలల కొలువు.. సాకారమైన వేళ

ఒక్కొక్కరిది ఒక్కో ప్రాంతం.. చదువు వేరు, కుటుంబాలు వేరు.. నేపథ్యం వేరు లక్ష్యం మాత్రం ఒక్కటే.. అదే పోలీసు శాఖలో ఉద్యోగం. కఠోర శ్రమంతో కలల కొలువు సాధించారు. లక్ష్యం నెరవేరిన క్షణంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

పగలు వెల్డింగ్ పని.. రాత్రి చదువు

అంగర: కపిలేశ్వరపురం మండలం చిన్న కోరుమిల్లికి చెందిన ఉమ్మిడి వరహాలస్వామి పగటి పూట వెల్డింగ్ పనులు చేస్తూ రాత్రివేళల్లో చదువుకుని పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. తండ్రి ధర్మరాజు వ్యవసాయ కూలీ కాగా, అమ్మ వీరలక్ష్మి గృహిణి. రామచంద్రపురం వీఎస్ఎం కళాశాలలో డిగ్రీ వరకు చదివిన ఆయన కాకినాడలో ఉంటూ వెల్డింగ్ పనికి వెళ్లేవారు. అలా సంపాదించిన డబ్బుతో పుస్తకాలు కొని రాత్రుళ్లు చదివి తొలి ప్రయత్నంలో రెండు మార్కుల తేడాతో ఎస్సై కొలువును కోల్పోయినా తాజాగా కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. మంగళవారం మంగళగిరిలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా నియామక పత్రం, రాజ్యాంగ గ్రంథం అందుకున్నారు.

పవన్‌కల్యాణ్ నుంచి నియామక పత్రం అందుకుంటున్న వరహాలస్వామి

తొలి అడుగు పడింది..

జగదీష్

మండపేట: పోలీసు శాఖలో ఎస్ఐ కావాలనే ఆసక్తితో రోజుకు 15 గంటల పాటు కష్టపడి చదివా.. ఎస్సై పరీక్షలో ఓపెన్ కేటగిరిలో కేవలం 4 మార్కుల తేడాతో అవకాశం కోల్పోయాను. 2019లో డిగ్రీ పూర్తిచేసినా కోవిడ్ కారణంగా నియామకం ఆలస్యమైంది. 2021లో ఏడాది పాటు అంకితభావంతో శిక్షణ పొంది ప్రస్తుతం కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. ఇది నా తొలిమెట్టు విజయం.. తల్లిదండ్రులు మాణిక్యం, సూర్యకుమారి ప్రోత్సాహంతో ఎస్సైగా ఎంపికయ్యేందుకు మళ్లీ శ్రమిస్తానని పట్టణానికి చెందిన యువకుడు పేకేటి జగదీష్ చెప్పారు. టెన్నీకాయిట్ జాతీయ ఛాంపియన్‌గా రాణిస్తున్న ఆయన

కఠోర శ్రమతో..

మాది ద్రాక్షారామ గ్రామం. వ్యవసాయాధారిత కుటుంబం. నేను డిగ్రీ చదువుకున్నాను. గత 6సంవత్సరాలుగా కానిస్టేబుల్ నియామక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా. ఈసారి ఏది ఏమైనా ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఎటూ కదలకుండా కష్టపడి చదివాను. రెండవ ప్రయత్నంలో ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉంది.
– పోతురాజు భాను ప్రకాష్

డీఎస్సీలో విఫలమై..

మాది రాయవరం మండలం చెల్లూరు. మా నాన్న వ్యవసాయం చేస్తూ మమ్మల్ని చదివించారు. అయిదేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కష్టపడుతున్నా. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ రాశా. కొద్ది మార్కుల తేడాలో కొలువు కోల్పోయా. తర్వాత ప్రకటించిన పోలీసు కానిస్టేబుల్ నియామక పోటీల్లో విజయం సాధించి కొలువు సాధించడం సంతోషంగా ఉంది.
– వాసంశెట్టి రాజా

అయిదేళ్లుగా సిద్ధమవుతున్నా

మాది ద్రాక్షారామ. కానిస్టేబుల్ కొలువే లక్ష్యంగా అయిదేళ్లుగా సిద్ధమవుతున్నాను. చివరికి మూడో ప్రయత్నంలో విజయం సాధించాను. నియామక పత్రం నేరుగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం మరచిపోలేని అనుభూతి. గతంలో శిక్షణ తీసుకున్నా. ఈసారి సొంతంగానే ఇంటి వద్దనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాను. విజయం సాధించి కొలువు సాధించడం సంతోషంగా ఉంది.
– రాయుడు సురేష్

జైలులో వసతులపై వివరాలు తెలుసుకుంటున్న న్యాయమూర్తి శ్రీలక్ష్మి

సబ్ జైలులో న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం సబ్ జైలును బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా జడ్జి ఎన్.శ్రీలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలు, తాగునీరు పరిశీలించారు. వంటశాలకు వెళ్లి పరిసరాలను పరికించి చూశారు. అనంతరం రిమాండ్ ఖైదీలతో సమావేశం ఏర్పాటుచేయించి వారి కేసుల వివరాలు తెలుసుకున్నారు. బెయిల్‌కోసం న్యాయవాదిని పెట్టుకోలేనివారికి వకీలును సమకూర్చుతామన్నారు. సబ్ జైల్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్, న్యాయవాది జానకి, లోక్ అదాలత్ సిబ్బంది సుభాషిణి పాల్గొన్నారు.

13వ వార్డులో జనంలోకి జనసేన

రామచంద్రపురం, న్యూస్‌టుడే: జనంలోకి జనసేన పార్టీ పేరిట పట్టణంలోని 13వ వార్డులో బుధవారం ఆ పార్టీ నాయకులు, వీరమహిళలు, అభిమానులు ఇంటింటా పార్టీ విధానాలు ప్రచారం చేశారు. జన సైనికులు కొండ్రెడ్డి శ్రీనివాసరావు, జన సైనికులు పాల్గొన్నారు.

దారంతా మంచు.. కనిపించదు రోడ్డు..

మండపేట మండలంలోని ద్వారపూడి, జడ్.మేడపాడు, కేశవరం, ఇప్పనపాడు, తాపేశ్వరం గ్రామాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి దట్టంగా మంచు కురిసింది. ఉదయం 10 గంటల వరకు పొగ మంచు పరిసరాలను కమ్మేసింది. రహదారుల్లో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వాహనాల దీపాల వెలుగులో రాకపోకలు సాగించారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పొలాలకు వెళ్లే రైతులు, కూలీలకు ఉదయం వేళలో అవస్థలు తప్పలేదు. మంచులో సూర్యుడు చంద్రుడిలా కనిపించాడు.
– న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

సీనియర్ పింఛనుదారులను సత్కరించిన విశ్రాంత ఉద్యోగులు

కుటుంబ పింఛనుదారులకు అదనపు సదుపాయం

మండపేట, న్యూస్‌టుడే: కుటుంబ (ఫ్యామిలీ) పింఛన్ పొందుతున్నవారిలో 70 ఏళ్ల వయసు దాటినవారికి అదనపు పింఛను సౌకర్యం కల్పిస్తామని ఆలమూరు డివిజన్ ఖజానా శాఖ ఉప అధికారి సుజాత తెలిపారు. బుధవారం చౌడేశ్వరి రామలింగేశ్వరస్వామి కల్యాణ మండపంలో జాతీయ పింఛనుదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని సీనియర్ పింఛనుదారులను సత్కరించారు. అంతకు ముందు నకారా జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దేవళ్ల సత్యనారాయణ, కార్యదర్శి పెంకే గోవిందరావు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న విద్యుత్తు అధికారులు

ఇంధన పొదుపుపై విద్యార్థులకు పోటీలు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంధన పొదుపుపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను బుధవారం నిర్వహించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు ఉపకేంద్రం ఏఈ ఎస్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోటీలు ఏర్పాటుచేశారు. విజేతలకు ఈనెల 20న బహుమతులు అందిస్తామని ఏఈ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శాంతిసునీత, ఉపాధ్యాయులు, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు

మండపేట: అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ నెట్‌వర్కుతో పనిచేసే ఆధునిక చరవాణులు అందించిన నేపథ్యంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సూచించారు. బుధవారం శ్రీసీతారామ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన అంగన్‌వాడీ టీచర్లకు చరవాణులు అందించి మాట్లాడారు. మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాల పరిధిలో 242 మందికి ఫోన్లు అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు మత్సా నాగు, మండల అధ్యక్షుడు కర్రి తాతారావు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, ఎంపీడీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు.

పలువురికి పరామర్శలు..

రామచంద్రపురంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఇటీవల ఆకస్మికంగా మృతిచెందిన పదో తరగతి విద్యార్థిని నల్లమిల్లి సిరి కుటుంబ సభ్యులను పసలపూడిలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఘటనపై బాలిక తండ్రి వెంకటరెడ్డి నుంచి వివరాలు తెలుసుకుని ఓదార్చారు. మాచవరంలో దడ్డు సత్యవతి కుటుంబీకులను పరామర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఎన్.వీర్రెడ్డి, ఎం.గణేష్, రామచంద్రపురం నీటి సంఘం ఛైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.వెంకటరెడ్డి (కృష్ణ), సహకార సంఘం అధ్యక్షుడు కె.రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

పూజారికి ట్రైసైకిల్ అందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

పూజారికి విద్యుత్తు ట్రైసైకిల్ అందజేత

రాయవరం: పసలపూడి శిర్డీసాయి ఆలయ అర్చకుడు అంగర జనార్దనస్వామికి విద్యుత్తు ట్రైసైకిల్‌ను రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు బుధవారం అందించారు. రూ.15 వేల విలువైన బ్యాటరీ సైకిల్‌ను సమకూర్చిన దాతలు సత్తి వెంకటకృష్ణారెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.

ఏటీఎల్ ఉపాధ్యాయులకు శిక్షణ

పామర్రు, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పాఠశాలల్లోని అటల్ టింకరింగ్ ల్యాబ్ నిర్వాహక ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడానికి ఏఐఎం-నీతి ఆయోగ్ ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రవ్యాప్తంగా 250 మందికి ఎనిమిది ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేశారు. కాకినాడ జిల్లాలో 18 మందికి, కోనసీమ జిల్లా నుంచి 17 మంది, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 10 మంది, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అయిదుగురికి మొత్తం 50 మందికి కాకినాడలో శిక్షణ ఇస్తామని కాకినాడ జిల్లా సైన్సు అధికారి ఎం.వినీల్ కుమార్ వెల్లడించారు..

కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: తొటపేట గ్రామంలోని విజయదుర్గ అమ్మవారి ఆలయ 27వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ అనంతరం అమ్మవారికి అప్పాపంతుల శ్రీనివాసు, ప్రభావతి దంపతులు మహా కుంభాభిషేకం జరిపించారు. సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. వందల సంఖ్యలో మహిళలు ద్రాక్షారామ భీమేశ్వరాలయం సమీపంలోని సప్తగోదావరి నుంచి పవిత్ర జలాలు తీసుకొచ్చి అమ్మవారిని అభిషేకించారు. భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్లు ప్రసాదంగా పంపిణీచేశారు.

24న ద్రాక్షారామలో హిందూ సమ్మేళనం

ద్రాక్షారామలో నినాదాలు చేస్తున్న కార్యకర్తలు, భాజపా నాయకులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకల సందర్భంగా ఈనెల 24న ద్రాక్షారామ భీమేశ్వరాలయ కల్యాణ మండపంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తామని ఆర్ఎస్ఎస్ ఉప మండల అధ్యక్షుడు కొంపెల్ల భరణీరాజ్‌కుమార్ తెలిపారు. సమ్మేళన సన్నాహక సమావేశాన్ని బుధవారం గీతామందిరంలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నారని, దీనిలో ఆరోజు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ జరుగుతుందని వివరించారు. ముఖ్యఅతిథిగా పూజ్యగురువులు రాధా మనోహర్‌దాస్ అనుగ్రహభాషణం చేస్తారన్నారు. కార్యక్రమంలో ఉప మండల నిర్వహణ సమితి కార్యవర్గ సభ్యులు, భాజపా నాయకులు ఆకేటి శ్రీకృష్ణ, నారాయణ మాస్టారు, పిల్లా రామమూర్తి పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

రామచంద్రపురం: రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం బాల్య వివాహాలపై మండల న్యాయ సేవాధికార సంస్థ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీవో వరాహలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలతో ఎదురయ్యే అనర్థాలు వివరించారు. న్యాయవాదులు దొమ్మలపాటి సత్యనారాయణ, బండి శ్రీనివాసు తదితరులు బాల్య వివాహ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, హెచ్ఎం ఇన్‌ఛార్జి లిథియా, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది భారతి, దుర్గాభవాని, మంగారత్నం, సత్యవతి తదితరులు హాజరయ్యారు.

ఉత్సాహంగా తలపడిన ఉపాధ్యాయులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం డివిజన్ ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో ఉత్సాహంగా సాగాయి. కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో రామచంద్రపురం, కె.గంగవరం, రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం మండలాల నుంచి 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ విజేతగా కపిలేశ్వరపురం జట్టు, రన్నర్‌గా రామచంద్రపురం జట్టు, త్రోబాల్ విజేతగా రామచంద్రపురం జట్టు, రన్నర్‌గా కపిలేశ్వరపురం జట్టు నిలిశాయి. ఉప విద్యాశాఖాధికారి ప్రత్తి రామలక్ష్మణమూర్తి, ఏపీసీ జి.మమ్మీ విజేతలకు బహుమతులు అందించారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గన్నమని చక్రవర్తి, కేవీఆర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ కోట సతీష్, సీఎంవో సుబ్రహ్మణ్యం, బరోడా బ్యాంకు మేనేజర్ వెంకట్రాజు, ఎంఈవో తాడి వీరరాఘవరెడ్డి, డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, మండల ఇన్‌ఛార్జి సీహెచ్.లక్ష్మీ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు స్వీకరిస్తున్న త్రోబాల్ విజేత రామచంద్రపురం జట్టు

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

ద్రాక్షారామలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ..

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ఆర్థిక అక్షరాస్యతపై రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ ఆధ్వర్యంలో ద్రాక్షారామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. నాబార్డు ఆర్థిక సహకారంతో డీసీసీబీ కాకినాడ సౌజన్యంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సైబర్ నేరాల తీరుతెన్నులు వివరించారు. బ్యాంకు ఖాతాల నుంచి దోచుకుంటున్న నగదు, ఆర్‌డీ, ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు, సొసైటీ ఆన్‌లైన్ విధానం, రైతునేస్తం, పంట రుణాలు, బ్యాంకులు అందించే బంగారు రుణాలు, డ్వాక్రా రుణాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమమంత్రి సురక్ష బీమా తదితర పథకాలను ప్రజలకు తెలియజేశారు. ద్రాక్షారామ సర్పంచి కొత్తపల్లి అరుణ, డీసీసీబీ మేనేజర్ ఎ.దేవి మాణిక్యాంబ, సూపర్‌వైజర్ బీవీవీ సత్యనారాయణ, ద్రాక్షారామ సహకార సంఘం సీఈవో పెంకే సత్యనారాయణ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీకి తావులేదు

దస్త్రాలు తనిఖీచేస్తున్న డీఎస్పీ రఘువీర్

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట మండలం ఇప్పనపాడు రూరల్ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం రామచంద్రాపురం డీఎస్పీ బి.రఘువీర్ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా దస్త్రాలను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీకి తావులేకుండా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ నేర నియంత్రణ చర్యలను చేపట్టాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ పీతల దొరరాజు, ఎస్సై వి.కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

KVB కరూర్ వైశ్యా బ్యాంక్ - మండపేట

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ తెలిపిన నగలను బ్యాంకు వారు బహిరంగంగా వేలం వేయ నిర్ణయించినారు.

వ. సం.	ఖాతా సంఖ్య	ఋణము తీసుకున్న తేదీ	పేరు/గ్రామం	మొత్తం బరువు (గ్రాములలో)
1.	1430950000020382	19-03-2025	బలభద్ర శ్రీనివాసరావు, D.No.4-4-37, బాపిరాజు వీధి, మండపేట	38.7

వేలంలో పాల్గొనువారు రూ.10,000/-లు ధరావతు చెల్లించవలెను.
వేలం జరుగు స్థలం : ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్, మండపేట
వేలం జరుగు తేదీ మరియు సమయం: 29-12-2025 సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు.

ముఖ్య నియమ నిబంధనలు

పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులకు (అవి అందిననూ లేక ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. 2. ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3. విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం 5 గం॥ల లోగా ధరావతు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 4. నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకోవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు. 5.ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగానే వేలంను పాక్షికముగా గాని, పూర్తిగా గాని రద్దు చేయు అధికారం బ్యాంకుకు కలదు. 6. పాటదారుడు సరైన ఫొటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. 7. ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు మండపేట బ్రాంచి నందు సంప్రదించగలరు. గమనిక: ఈ వేలంలో వచ్చిన మొత్తము వారి యొక్క బాకీకి సరిపడని యెడల మిగిలిన మొత్తానికి ఖాతాదారుల ఖర్చుతోనే లీగల్‌గా చర్యలు తీసుకొనబడును.

మండపేట, 18-12-2025. ఇట్లు: కరూర్ వైశ్యాబ్యాంకు లి., బ్రాంచి మేనేజర్

రేపు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ@30 వసంతాల వేడుకలకు రాజమహేంద్రవరం నగరం వేదిక కాబోతోంది. ఈ నెల 19న హుకుంపేటలోని డీమార్ట్ పక్కన గ్రౌండ్‌లో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. సినీ నేపథ్య గాయని గాయకులు విజయ్ జేసుదాస్, ఎస్.పి.చరణ్, రమ్య బెహరా, సాహితీ చాగంటి,ధనుంజయ్, వందేమాతరం శ్రీనివాస్ సహా పలువురు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్‌లు దివి (బిగ్‌బాస్ ఫేం), వసుంధర సీరియల్ యాక్టర్ ఆదర్శ్, ఢీ కంటెస్టెంట్ సుస్మిత అనాల డ్యాన్స్‌లతో అలరిస్తారు. సినీ నటుడు, బుల్లితెర ప్రయోక్త ప్రదీప్ ఈవెంట్ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి. - న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

నేడు పాస్‌ల పంపిణీ

- డిసెంబర్ 18న (గురువారం) ఉదయం 10గం. నుంచి మ.2.00 గంటల వరకు హుకుంపేట జంక్షన్‌లోని డీమార్ట్ పక్కన గ్రౌండ్ వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా రిస్ట్‌బ్యాండ్‌లు ఇస్తారు. అవి ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

నదీ అందాలు ఆస్వాదించేలా..!

పుష్కరాల్లో తాత్కాలిక కళాక్షేత్రాలు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

గోదావరి పుష్కరాల నేపథ్యంలో యాత్రికులకు సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీంతోపాటు ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. కళాప్రదర్శనలకు ప్రత్యేక వేదికలను సిద్ధం చేస్తోంది. ప్రధాన ఘాట్లను ఆనుకొని వీటిని ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ కళా ప్రదర్శనలు చేయనున్నారు. ఆకర్షణీయ కార్యక్రమాల నిర్వహణపైనా దృష్టి సారిస్తున్నారు.

ఇలా విహారం..

పుష్కరాల్లో తాత్కాలికంగా కళాక్షేత్రాల ఏర్పాటుకు రూ. 3 కోట్లు కేటాయించారు. పుష్కరాలు జరిగే 12 రోజులు హెలికాప్టర్ రైడ్ ఏర్పాటుకు రూ. 50 లక్షల బడ్జెట్ కేటాయించారు. రూ. 1.50 కోట్లతో బెలూన్లతో స్కైడై ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. బ్రిడ్జి లంకలో రూ. 2 కోట్లతో అభివృద్ధి చేస్తారు. గోదావరి మధ్యలో తాత్కాలికంగా రెస్టారెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. రూ 1.50 కోట్లతో బోటు షికారు ఏర్పాటు చేస్తున్నారు. కడియపులంక నుంచి నదిపై విహరించే విధంగా 20 సీట్లు కలిగిన బోటు అందుబాటులోకి తీసుకొస్తారు. హేవలాక్ వంతెన ఆనుకొని నదిలో కలిసినట్లు కళావేదిక, పుష్కరఘాట్ వద్ద పుష్కర ప్రతీకగా రూ. 5 కోట్లతో ప్రత్యేక నిర్మాణాన్ని చేపట్టనున్నారు. హేవలాక్ బ్రిడ్జి వద్ద రూ. 2 కోట్లతో టూరిజం పార్కు ఏర్పాటు చేయనున్నారు.

అవతలివైపు..

- కొవ్వూరు వద్ద రూ. 14 కోట్లతో పర్యాటక విస్తరణలో భాగంగా 26 గదులతో కూడిన రెస్టారెంట్ నిర్మించనున్నారు.
- రాజమహేంద్రవరం నుంచి కొవ్వూరు వరకు హేవలాక్ బ్రిడ్జిని రంగుల దీపాలతో అలంకరిస్తారు. అందుకోసం రూ. కోటి కేటాయించారు.
- గోష్పద క్షేత్రం వద్ద టూరిజం తరహాలో రూ. 2.50 కోట్లతో ప్రత్యేక విశ్రాంత గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు చేశారు.
- నిడదవోలులో గోదావరి హారతి కార్యక్రమం చేపట్టనున్నారు. ఇందుకు రూ. 2 కోట్లు వెచ్చించనున్నారు.
- స్కైలైన్ విహారం కూడా కొవ్వూరు, నిడదవోలులో గోదావరి మీదుగా రూ. 50 లక్షలతో చేపట్టనున్నారు.
- కొవ్వూరు నుంచి బ్రిడ్జి లంక వరకు రూ 3 కోట్లతో పర్యాటక పనులు చేపడతారు.

టెట్ పరీక్షకు 1779 మంది హాజరు

శ్యామలాసెంటర్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) బుధవారం ప్రశాంతంగా జరిగింది. రాజమహేంద్రవరంలోని లూథర్‌గిరి ఐయాన్ డిజిటల్ కేంద్రంలో ఉదయం జరిగిన పరీక్షకు 955కి 877, మధ్యాహ్నం 955కి 902 మంది మొత్తంగా 1779 మంది హాజరైనట్లు డీఈఓ కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

మంచు.. ముంచేస్తోంది

- పడిపోయిన ఉష్ణోగ్రతలు
- పెరిగిన వ్యాధులు

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

మంచు ముంచేస్తోంది.. చలి వణికిస్తోంది. శీతాకాలం నేపథ్యంలో కొన్ని రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ఉదయం, సాయంత్రం సమయాల్లో పొగ మంచు కమ్మేస్తోంది. సాయంత్రం అయిదు గంటల నుంచి మొదలై ఉదయం ఎనిమిది దాటినా మంచు తెరలు లేదు. వృద్ధులు, చిన్నారులతోపాటు దీర్ఘకాలిక వ్యాధులున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇదీ పరిస్థితి..

జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలతోపాటు ఆస్తమా, బ్రాంకైటీస్, న్యుమోనియా వంటి వ్యాధులు భయపెడుతున్నాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 16 డిగ్రీలకు పడిపోతుండడంతో అనారోగ్యం పాలవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, జాగింగ్ చేసేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌తోపాటు నగరంలోని ప్రైవేటు ఆసుపత్రులకు ఫ్లూ, కఫంతో కూడిన దగ్గు, శ్వాసకోశ సమస్యలతో రోగులు బారులు తీరుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, జలుబుతో జీజీహెచ్‌కు పది రోజుల కిందట 70లోపు ఓపీ వస్తే ప్రస్తుతం ఆ సంఖ్య 100 వరకు చేరిందని వైద్యనిపుణులు చెబుతున్నారు. వీటితోపాటు చర్మం పొడిబారిపోవడం, దురదలు, ఎలర్జీలు, దద్దుర్లు వంటి సమస్యలతో రోగులు వస్తున్నారు.

రాజమహేంద్రవరంలో నమోదైన ఉష్ణోగ్రతలు

01/12	17.0
12/12	16.0
13/12	17.0
14/12	17.0
15/12	17.0
16/12	16.5
17/12	17.5

ఇవీ సూచనలు..

- శీతల పదార్థాలకు దూరంగా ఉండాలి. వేడిగా ఉండేవాటిని తీసుకోవాలి.
- మంచులో తిరగడం తగ్గించాలి. అవసరమైతే మాస్కులు ధరిస్తే మేలు.
- చలికాలంలో చాలా మంది తక్కువ నీరు తాగుతారు. ఎక్కువ నీరు తాగితే లోపల పేరుకుపోయిన కఫం బయటికి వస్తుంది.
- న్యుమోనియా రాకుండా చిన్నారులు, పెద్దవారు టీకాలు వేయించుకోవాలి.
- పొగ తాగేవారికి బ్రాంకైటిస్ వచ్చే ప్రమాదముంది. చలికాలంలో అలవాటు మానుకోవాలి.
- శరీరానికి వెచ్చదనం ఇచ్చే దుస్తులను వేసుకోవాలి.

సర్వజన ఆసుపత్రిలోని వార్డులో చికిత్స పొందుతున్న రోగులు

అప్రమత్తంగా లేకుంటే అవస్థలే..

గత పది రోజుల నుంచి చలి విపరీతంగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో చిన్నారులు, వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా ఇన్‌ఫెక్షన్ల కారణంగా న్యుమోనియా వచ్చే ప్రమాదముంది. దీని వల్ల జ్వరం, దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. చలికాలంలో జాగ్రత్తలు పాటించకుంటే రక్తనాళాలు గడ్డకట్టి అప్పటికప్పుడే గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌లు వస్తాయి. ఇటీవల జీజీహెచ్‌కు ఇదేమాదిరి పలు పక్షవాతం కేసులొచ్చాయి.

- డాక్టర్ పీవీవీ సత్యనారాయణ, జనరల్ మెడిసిన్, రాజమహేంద్రవరం జీజీహెచ్

పట్టలేని సంతోషం

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్ సత్యకుమార్. చిత్రంలో నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

వారి ఆరేళ్ల కష్టానికి ఫలితం.. రేపటి నుంచి రోగులకు సేవలు అందించే భాగ్యం. ఠీవిగా పట్టాలు అందుకున్న విద్యార్థుల మోముల్లో వేల రెట్ల ఆనందం.. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కళ్లల్లో కోటి వెలుగులు. బుధవారం రాజమహేంద్రవరంలోని డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల 2019-25 బ్యాచ్ స్నాతకోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై 63 మంది విద్యార్థులకు పట్టాలు, పతకాలు అందించి సామాజిక బాధ్యతగా వైద్య సేవలు అందించాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సత్యకుమార్, హోమియో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీఎస్ఎన్ చౌదరి, జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం**

జిల్లా మీదుగా సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): సంక్రాంతి పండగ సీజన్ నేపథ్యంలో జిల్లా మీదుగా జనవరి 9 నుంచి 18 తేదీ వరకు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. పండగ రద్దీ దృష్ట్యా వివిధ గమ్యస్థానాల మధ్య 16 అదనపు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. వచ్చేనెల 9, 11 తేదీల్లో సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07288), 10, 12, తేదీల్లో శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07289), 10, 12, 16, 18 తేదీల్లో సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07290), 11, 13, 17, 19 తేదీల్లో శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07291), 17న సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07292), 18న శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07293) ప్రత్యేక రైళ్లు నడుస్తాయన్నారు. ఇవి రాజమహేంద్రవరం, అనపర్తి, సామర్లకోట, అన్నవరం, తుని రైల్వేస్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. 13వ తేదీన వికారాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07294), 14న శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07295) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఇవి రాజమహేంద్రవరం, అనపర్తి, సామర్లకోట, అన్నవరం, తుని రైల్వేస్టేషన్‌లలో ఆగుతాయని రైల్వే అధికారులు తెలిపారు.

ఏపీ ఆనాటి కళాశాల కబుర్లు..?

న్యూస్‌టుడే, దేవీచౌక్

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని క్యాంపస్ రేడియో వాణి అంతగా వినిపించడం లేదు. విద్యార్థుల ప్రకటనలు, పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల సందడి కానరావడం లేదు. సామాజిక మాధ్యమాల ప్రభావం, విద్యార్థులు ప్రతిభ నిరూపించుకునేందుకు కళాశాలలో ఏర్పాటు చేసిన యాంఫీ థియేటర్, స్టూడియో వంటివి అందుబాటులోకి రావడమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. కరోనాకు ముందు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో విద్యార్థులు క్యాంపస్ రేడియోలో వివిధ కార్యక్రమాలతో అలరించేవారు. పాటలు పాడడంతోపాటు కళాశాలలో జరిగే పరీక్షలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాల్లో విద్యార్థులు సాధించిన విజయాలు తదితర సమాచారం తెలియజేసే వారు. ఏడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన క్యాంపస్ రేడియో కరోనా తర్వాత కొన్ని సంవత్సరాలపాటు మూగబోయింది.

వార్తలకే పరిమితం..

ప్రస్తుతం కళాశాల క్యాంపస్ రేడియో వార్తలు, ప్రకటనలకే పరిమితమైంది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఒంటిగంట నుంచి 1.05 వరకు కళాశాల గీతం, తర్వాత అయిదు నుంచి పది నిమిషాలపాటు వార్తలు వినిపిస్తున్నారు. వీటిలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో తర్వాత కళాశాలకు సంబంధించిన అంశాలు ఉంటాయి. వార్తలు చదివేందుకు కళాశాలలోని అన్ని విభాగాల నుంచి ఒక్కరు చొప్పున కమిటీని ఏర్పాటుచేశారు. వీరు ఒక్కో విభాగం నుంచి ఇద్దరు, ముగ్గురు చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇచ్చిన అనంతరం వార్తలు చదివేందుకు అవకాశం కల్పిస్తారు. తెలుగు, ఆంగ్ల, హిందీ మాధ్యమాల్లో చదివిన వార్తలు కళాశాల యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తారు. వాటినే ఇప్పుడు క్యాంపస్ రేడియోలో ప్రసారం చేస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, మెరుగుపరుచుకునేందుకు కళాశాలలో యాంఫీ థియేటర్ ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు.

కళాశాలలోని క్యాంపస్ రేడియో

అర్ధరాత్రి.. నగరంపై నిఘా నేత్రం..!

నగర భద్రతపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అర్ధరాత్రి సమయాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో గస్తీ ఏర్పాటు చేశారు. నిర్మానుష్య ప్రదేశాల్లో మద్యం, గంజాయి తాగడం, జూదం, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నరసింహ కిశోర్ హెచ్చరించారు. -న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం

ప్రపంచ వింతలు.. విద్యార్థుల చెంతకు

ప్రపంచ వ్యాప్తంగా ఉండే వింతలు, కట్టడాలను విద్యార్థుల చెంతకు చేర్చి వాటి ప్రాముఖ్యతను వివరించడమే లక్ష్యమని తాళ్లరేవు మండలం చొల్లంగి జడ్పీ ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయిని గున్నాడ సత్యవేణి చెబుతున్నారు. ఓ వైపు పాఠాలు బోధిస్తూనే ఖాళీ సమయాల్లో నమూనా బొమ్మలను తయారు చేయడంపై దృష్టి సారిస్తున్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలో తాజ్‌మహల్, పీసా టవర్, ఈఫిల్ టవర్, చైనావాల్ వంటివి ప్రదర్శించారు. దీంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, తాళ్లరేవు**

బాలికపై రౌడీషీటర్ అత్యాచారం

రాజమహేంద్రవరంలో వెలుగుచూసిన ఘాతుకం

నిందితుడికి వైకాపా మహిళా నేత ఆశ్రయం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: స్నేహితుడితో ఉన్న ఓ బాలికను బలవంతంగా తమ ఇంటికి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు ఓ రౌడీషీటర్. రాజమహేంద్రవరంలో రెండురోజుల క్రితం జరిగిన ఈ అమానవీయ ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ప్రాంతానికి చెందిన ఓ బాలిక కొవ్వూరులో ఇంటర్ చదువుతోంది. అక్కడ వసతికి ఇబ్బందులున్నాయని ఇటీవల రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు వసతిగృహంలో చేరింది. ఈనెల 15న రాత్రి 11 గంటలకు తన స్నేహితుడైన బాలుడితో కలిసి జైలురోడ్డులోని ఓ పార్కు వద్ద ఆమె ఉన్నారు. అదే సమయంలో రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ రేగుళ్ల వినోద్ అలియాస్ పెద్ద గంజా, అతని స్నేహితుడు ఫ్రూటీ అలియాస్ గణేష్ మద్యం మత్తులో అటుగా వెళ్తూ వీరిని గమనించారు. బాలుడిపై దాడికి పాల్పడ్డారు. ఆ బాలికను రౌడీషీటర్ తనతోపాటు బలవంతంగా ఇంటికి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అర్ధరాత్రి ఆమెను విడిచిపెట్టడంతో స్నేహితుడైన బాలుడితో కలిసి బాధితురాలు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు బాధ్యతను ఓ డీఎస్పీ స్థాయి అధికారికి అప్పగించినట్లు సమాచారం. రౌడీషీటర్‌పై గతంలోనూ పలు కేసులున్నాయి. గతంలో పీడీ చట్టం అమలు చేయగా ఇటీవల జైలు నుంచి బయటికొచ్చాడు. నిందితుడికి నగరంలోని ఓ వైకాపా మహిళా నేత ఆశ్రయం కల్పించినట్లు తెలుస్తోంది.

బతుకు బాటలో మృత్యు కాటు

ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు తీగలు తగిలి ఏడాదిన్నరలో 11 మంది మృతి

- ఈ నెల 4న నల్లజర్ల మండలం పుల్లలపాడుకు చెందిన ఆరేపల్లి సోమరాజు(35) ఆయిల్‌పామ్ తోటలో ఇసుప కత్తితో గెలలు కోస్తూ పక్కనే ఉన్న విద్యుత్తు తీగలకు తగలడంతో మృతి చెందారు.
- 16న రాజానగరం మండలం కానవరం గ్రామ వాసి బొర్రా నాగేశ్వర రావు(49) గెలలు కోస్తూ విద్యాదాఘాతంతో మృత్యువాత పడ్డారు.

గోపాలపురం, నల్లజర్ల, న్యూస్‌టుడే: గడిచిన ఏడాదిన్నర కాలంలో జిల్లా పరిధిలో 11 మంది కూలీలు ఆయిల్‌పామ్ తోటల్లో గెలలు కోస్తూ విద్యుత్తు ప్రమాదాలతో మరణించారు. జిల్లా పరిధిలో సుమారు 50 వేల హెక్టార్లతో ఆయిల్‌పామ్ సాగు అవుతుంది. నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఈ నెల 3న నల్లజర్లకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకు ఈ సమస్యపై ఆయిల్‌పామ్ రైతులు వినతిపత్రం ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

నివారణకు చర్యలు..: ● గెలలు కోసే సమయంలో గెడలకు విద్యుత్తు సరఫరా జరగకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. రబ్బరు తొడుగులు అమర్చిన పైపులను రాయితీపై ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ● మలేషియా, ఇండోనేషియాలో తయారయ్యే ఈ పైపుల పొడవు 1.5మీటర్లు నుంచి 8 మీటర్ల వరకు పలు రకాలుగా ఉంటాయి. ● వాటి ధర రూ. 4500 నుంచి రూ. 10,500 వరకు ఉండే అవకాశం ఉంది. దీంతోపాటు బూట్లు, హెల్మెట్, చేతిగ్లౌజులు, కళ్లద్దాలతో కూడిన కిట్లు అందజేతకు విద్యుత్తు, ఉద్యాన శాఖలు ప్రతిపాదించాయి. ● గెలలు కోసే కూలీలకు ఆయిల్‌పామ్ కంపెనీల ద్వారా శిక్షణ, అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ● సామాజిక బీమా పథకాలను వర్తింపచేయనున్నారు.

ఆ చల్లని సముద్ర గర్భం.. దాచిన గుర్తులెన్నో!

ఎప్పుడూ ఉగ్రరూపంలో ఉన్న సముద్రుడు కొద్ది రోజులుగా శాంతించాడు. ప్రస్తుతం జలాలు తీరం నుంచి సుమారు 200 మీటర్ల వరకు వెనక్కి మళ్లాయి. దీంతో గతంలో రాకాసి అలలతో ధ్వంసమై సముద్ర గర్భంలో కలిసిపోయిన అవశేషాలు ప్రస్తుతం దర్శనమిస్తున్నాయి. ఉప్పాడ తీరం వద్ద గతంలో అలల తాకిడికి రక్షణగా కట్టిన రాళ్ల కట్ట, అర కిలోమీటరు పొడవు ఉండే రహదారి సముద్రంలో కలిసిపోయాయి. వాటి అవశేషాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ మార్గంలో వెళ్లే ప్రజలు, అక్కడి నివాసితులు వాటిని చూసి, తీరం కోతపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. **- ఈనాడు, కాకినాడ**

తూర్పు ప్రగతికి ప్రణాళిక

ప్రభుత్వానికి నివేదికలు అందజేత

ఈనాడు, రాజమహేంద్రవరం: ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు కలెక్టర్లు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆర్థికాభివృద్ధికి కీలకమైన ప్రాథమిక, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని, ఇప్పటివరకు సాధించిన ప్రగతి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో తూర్పుగోదావరి, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు కీర్తి చేకూరి, ఆర్.మహేశ్‌కుమార్ పాల్గొన్నారు. జీడీపీలో తూర్పుగోదావరి రూ. 29,551 కోట్లతో 12వ స్థానం, కోనసీమ రూ. 22,698 కోట్లతో 19వ స్థానంలో నిలిచాయి.

అమరావతిలో నిర్వహిస్తున్న సదస్సులో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

లైవ్‌స్టాక్ ఉత్పత్తిలో ప్రగతి..

- గుడ్ల ఉత్పత్తిలో తూర్పుగోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 2024-25లో రూ. 1470 కోట్లుంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 1855 కోట్లకు చేరింది. కోనసీమ జిల్లా నాలుగో స్థానంలో ఉంది. గత ఏడాది రూ. 355 కోట్లుంటే, ప్రస్తుతం రూ. 392 కోట్లకు చేరింది.
- మాంసం ఉత్పత్తిలో తూర్పు రెండో స్థానంలో నిలిచింది. 2014-25లో రూ. 2992 కోట్లు ఉంటే, 2025-26లో రూ. 3034 కోట్లకు పెరిగింది.
- చేపల ఉత్పత్తిలో కోనసీమ 7, తూర్పు 11వ స్థానంలో నిలిచాయి.
- పాల ఉత్పత్తిలో తూర్పు... పాలు, మాంసం ఉత్పత్తిలో కోనసీమ మెరుగు పడాల్సి ఉంది.

పుష్కరాల పనులకు నిధులొస్తే..

- 2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల పనులు, నిధులపై కలెక్టర్ల సదస్సులో చర్చించాల్సి ఉంది. సుమారు రూ. 5వేల కోట్లతో సిద్ధమైన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఊ కొట్టాల్సి ఉంది.
- ఎర్రకాలువ వల్ల ఏటా 20 వేల ఎకరాలు ముంపునకు గురవుతున్నాయి. దీని ఆధునికీకరణకు సుమారు రూ. 400 కోట్లు అవసరం.
- కోనసీమలో కోకో పార్కు, వ్యవసాయ అనుబంధ పరిశ్రల ఏర్పాటుకు అవకాశాలపై చర్చించాలి. గత సమావేశంలో జొన్నాడ పైవంతెన గురించి చర్చించినా ఇప్పటికీ పనుల్లో పురోగతి లేదు.
- గోదావరి డెల్టా ఆధునికీకరణ, తక్షణ మరమ్మతులు, నిర్వహణ పనులు అత్యంత కీలకం. డ్రెయిన్ల మరమ్మతులు, ఆధునికీకరణకు సుమారు రూ. 350 కోట్లు అవసరం.

గోదావరి డెల్టా వ్యవస్థ జల్లెడ

త్వరలో ప్రత్యేక ఎయిర్‌క్రాఫ్ట్‌తో సర్వే

పి.గన్నవరం, న్యూస్‌టుడే: బ్రిటీష్ కాలంనాటి గోదావరి డెల్టా వ్యవస్థపై సమగ్ర సర్వేకు ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందుకు ఇప్పటికే రూ. 13.42 కోట్లు మంజూరు చేసింది. 'లైడార్' సర్వేగా వ్యవహరించే దీనిని మినీ ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా నిర్వహించేందుకు గుత్తేదారు సంస్థ ఖరారైంది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) నుంచి త్వరలోనే అనుమతులు వస్తాయని, ఆ వెంటనే ప్రక్రియ మొదలవుతుందని జలవనరులశాఖ ధవళేశ్వరం సర్కిల్ ఎస్.ఇ. కె. గోపీనాథ్ వెల్లడించారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 'ఐ.ఐ.సి.టెక్నాలజీస్' అనే సంస్థ ఈ సర్వే చేస్తుందన్నారు.

1500 అడుగుల ఎత్తు నుంచి..

- ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా చేసే సర్వే కావడంతో దీనికి వాతావరణం అనుకూలిస్తే 15 రోజుల వ్యవధిలో పూర్తవుతుంది. పూర్తిగా పగటి వేళల్లో 4 గంటల 30 నిమిషాలపాటు 1500 అడుగుల ఎత్తునుంచి చేస్తారు.
- నేల, చెట్లు, ఇరిగేషన్ కట్టడాలు, పంట, మురుగు కాలువలు.. ఇలా అన్నీ సర్వే చేసి డేటాను ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్‌లో ఉంచుతారు. సూక్ష్మస్థాయి నుంచి తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాల్లో ఇరిగేషన్ వ్యవస్థపై సమగ్ర వివరాలు నిక్షిప్తమవుతాయి.
- పంట, మురుగు కాలువల లోతు, మేటల వివరాలను ప్రత్యేక బోట్లకు సాంకేతిక వ్యవస్థ అమర్చి సేకరిస్తారు.
- జలవనరుల శాఖకు సంబంధించి ప్రతీ ఆక్రమణ నమోదవుతుంది.
- ఈ సర్వే ద్వారా అవసరమైతే మరమ్మతులు, లేకపోతే కొత్తకట్టడాలు నిర్మించాల్సిన పరిస్థితులపై స్పష్టత వస్తుంది.

జలవనరుల వివరాలు ఇలా..

కాలువలు....	ఉమ్మడి తూర్పు	ఉమ్మడి పశ్చిమ	మొత్తం (కి.మీ.లలో)
ప్రధాన పంటకాలువలు	431	357	788
పిల్ల కాలువలు	2,024	1,766	4,758
ప్రధాన మురుగుకాలువలు	379	382	761
మధ్యతరహా..	363	451	814
చిన్నతరహా..	1,184	1,466	2,650

(ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో డెల్టా వ్యవస్థపై ఆధారపడి సుమారు 10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఖరీఫ్, రబీ వరి సాగు చేస్తారు. పరిశ్రమలకు, తాగునీటి పథకాలకు గోదావరి జలాలే ఆధారం.)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

థైరాయిడ్ సమస్యతో బాధ పడుతున్నారా?



అధునాతన రోబోటిక్ సర్జరీతో మీ థైరాయిడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం

(c) eenadu

50 ప్రయత్నాల తర్వాత సర్కారు కొలువు

కోరుకొండ, న్యూస్‌టుడే: సర్కారు కొలువు సాధించాలి.. అమ్మానాన్నలను బాగా చూసుకోవాలి.. చాలా మంది యువత కల. నాలుగైదు సార్లు ప్రయత్నం చేస్తారు. మహా అయితే 10 లేదా 15సార్లు ప్రయత్నిస్తారు. ఆ తర్వాత నిరాశకు గురై లేదా కుటుంబ పరిస్థితుల కారణంగా ప్రయత్నం ఆపేస్తారు. అలాంటి వారికి కోరుకొండ మండలం దోసకాయలపల్లికి చెందిన అండిబోయిన అశోక్ ఆదర్శం. ఎందుకంటే ఏడేళ్ల నిర్విరామంగా శ్రమించి, 50కు పైగా ప్రయత్నాల తర్వాత నేడు కానిస్టేబుల్ అయ్యాడు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో తన ప్రయాణాన్ని పంచుకున్నాడు.

అండిబోయిన అశోక్

నాన్న విష్ణు మిషను కుడతారు. అమ్మ ఆదిలక్ష్మి గృహిణి. బీఎస్సీ కంప్యూటర్స్ చదివాను. ఆర్థికంగా అంతంత మాత్రమే. డిగ్రీ తర్వాత ఏదో ప్రైవేటు ఉద్యోగం చేద్దామనుకున్నాను. అది అప్పటి అవసరాలు తీర్చినా భవిష్యత్తుకు భరోసా ఉండదు. అదే ప్రభుత్వ ఉద్యోగమైతే ఇంటి పరిస్థితి మారుతుంది. తర్వాత తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలను. 21వ ఏట నుంచే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాను. ఆర్ఆర్‌బీ, బ్యాంక్స్, ఎస్ఎస్‌సీ, ఏపీపీఎస్సీ ఇలా ఏ నోటిఫికేషన్ వచ్చినా రాశాను. పరీక్ష ఫీజులు, పుస్తకాలు, ఆన్‌లైన్ మాక్ పరీక్షలు ఇలా చాలా డబ్బు ఖర్చు అయ్యేది. నాతో పాటు దీపక్ అనే స్నేహితుడు కూడా ప్రిపేర్ అయ్యేవాడు. తనకు 2022లో బ్యాంకు ఉద్యోగం వచ్చింది. అప్పటికే నేను చాలా రాశాను.

ఓటమిని ఒప్పుకోలేదు..

రైల్వేలో స్టేషన్‌మాస్టర్ ఉద్యోగం కేవలం మూడు మార్కుల తేడాలో చేజారింది. ఇదే కాదు.. ఆరు ఉద్యోగాలు 2 నుంచి 5 మార్కుల తేడాలో పోయాయి. చాలాసార్లు నిరాశ ఆవరించేది. నా వల్ల కాదు అనిపించేది. అమ్మానాన్నలు ఎంతో ప్రోత్సహించారు. దీపక్ సైతం ఆర్థికంగా అండగా నిలవడంతో నా ప్రయత్నాన్ని కొనసాగించాను. ఎట్టకేలకు కానిస్టేబుల్‌గా ఉద్యోగం రావడంతో నా కల నెరవేరింది.

పట్టు పట్టాడు.. ఐఈఎస్ కొట్టాడు

రాజమహేంద్రవరం యువకుడికి 4వ ర్యాంకు

బొల్ల ఉప్సిన్ నందన్

ఈనాడు, రాజమహేంద్రవరం: లక్ష్యాన్ని సాధించాలన్న పట్టుదల.. ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ.. ప్రతికూలత ఎదురైనా కుంగిపోని తత్వం.. ఆ యువకుడిని విజయం వైపు నడిపించాయి. యూపీఎస్సీ బుధవారం విడుదల చేసిన ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) ఫలితాల్లో రాజమహేంద్రవరానికి చెందిన బొల్ల ఉప్సిన్ నందన్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించారు.

2023 నుంచి వదలకుండా..

ప్రాథమిక విద్య వరకు రాజమహేంద్రవరంలో చదివిన ఉప్సిన్ నందన్ ఇంటర్ విజయవాడలో, బీటెక్ విశాఖలోని గాయత్రి విద్యాపరిషత్‌లో పూర్తి చేశారు. 2022లో దిల్లీ బాట పట్టిన ఈ యువకుడు యూపీఎస్సీ పరీక్షల కోసం శిక్షణలో చేరారు. 2023లో తొలి ప్రయత్నంలో 71వ ర్యాంకు సాధించి మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ (ఎంఈఎస్)కు ఎంపికయ్యారు. సంతృప్తి చెందకుండా మరో దఫా ప్రయత్నించగా 2024లో 12వ ర్యాంకు రావడం, మళ్లీ ఎంఈఎస్‌కే ఎంపికవడంతో శిక్షణ పూర్తి చేసుకుని ప్రస్తుతం విశాఖలో ఉద్యోగం చేస్తున్నారు.

● ఓ వైపు విధులు నిర్వర్తిసూనే తన లక్ష్యమైన ఐఈఎస్ కోసం సాధన వదల్లేదు. ఉదయం 5 నుంచి 9 వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి వరకు చదివేవారు. మూడో ప్రయత్నంలో నాలుగో ర్యాంకు సాధించి తాను అనుకున్న ఇండియన్ రైల్వే సర్వీస్‌కు అర్హత సాధించానని వెల్లడించారు. ● తండ్రి సుబ్రహ్మణ్యం జెన్‌కోలో ఉద్యోగం చేస్తూ 2018లో అనారోగ్యంతో మృతి చెందగా, తల్లి ప్రోత్సాహంతోనే నందన్ చదువుకున్నారు. తల్లి శ్రీదేవి హ్యాండ్‌లూమ్, టెక్స్‌టైల్స్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. సోదరుడు కార్తికేయ గ్రూప్స్‌కు సిద్ధమవుతున్నారు.

అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రిని కలిసిన పురందేశ్వరి

దేవీచౌక్: జిల్లాలో రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి బుధవారం సంబంధిత కేంద్ర మంత్రులను కలిశారు. దిల్లీ పార్లమెంట్ హౌస్‌లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసి గోపాలపురం నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారులపై అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్ల విస్తరణపై వినతిపత్రం అందజేశారు. రాజానగరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ-విశాఖపట్నం రహదారి, దివాన్‌చెరువు-నరేంద్రపురం, దివాన్‌చెరువు-పుణ్యక్షేత్రం, కలవచర్ల-నరేంద్రపురం, తదితర రహదారి పనులకు సంబంధించి సెంట్రల్ రోడ్డు ఫండ్ లేదా సెంట్రల్ రోడ్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ పురందేశ్వరి

సందడిగా స్నాతకోత్సవం

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

రాజమహేంద్రవరంలోని డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల 2019-25 బ్యాచ్ స్నాతకోత్సవం బుధవారం ఉత్సాహంగా సాగింది. నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై 63 మంది విద్యార్థులకు పట్టాలు, పతకాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యకుమార్ వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఆరేళ్ల శ్రమ ఫలించి పట్టా చేతికి అందడంతో యువ వైద్యులు సందడి చేశారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల కుటుంబ సభ్యులు, స్నేహితులతో కళాశాల ఆవరణ కళకళలాడింది. హోమియోపతి వైద్యంలో ఆధునిక ఆవిష్కరణలు.. అల్లోపతికి దీటుగా అందిస్తున్న సేవలు.. ఉన్నత విద్యావకాశాలు తదితర విషయాలను ఈ సందర్భంగా యువ వైద్యులు పంచుకున్నారు.

కళాశాల ప్రారంభ ద్వారం వద్ద సందడి

దుష్ప్రభావాలు లేని చికిత్స..

హోమియోపతిలో అల్లోపతికి దీటుగా వైద్య సేవలందించవచ్చు. ప్రజలు అపోహలు వీడి ఎలాంటి దుష్ప్రభావాలు లేని చికిత్స కోసం హోమియోపతిని ఆశ్రయించవచ్చు. రోగి కుటుంబ మూలాలను తెలుసుకుని దానికి తగ్గట్లుగా ఇందులో చికిత్స చేస్తారు. ఖర్చు సైతం తక్కువ. పీజీలోనూ రాణించి నూతన ఆవిష్కరణలను వినియోగించుకుని రోగులకు మంచి సేవలందిస్తా. - డాక్టర్ పి.సుశీల, గుంటూరు

పీజీ సీట్లు పెంచితే ఉపయుక్తం..

యూజీలో మా కళాశాలలో టాపర్‌గా నిలిచా. పీజీ పూర్తి చేశాక హోమియో వైద్యంపై ప్రజల్లో అపోహలు తొలగించి చైతన్యం చేయాలని ఉంది. రాష్ట్రంలో మూడు ప్రభుత్వ కళాశాలల్లో మాత్రమే పీజీ సీట్లు ఉన్నాయి. వీటిని పెంచడంతోపాటు ఆయా కళాశాలల్లో ప్రొఫెసర్ల నియామకాలు చేపడితే ఉపయుక్తంగా ఉంటుంది. అల్లోపతి వైద్యులకు, మాకు ఒకే పాఠ్యాంశాలు, ఒకే డిగ్రీ ఉంటుంది. ఇందులో శస్త్రచికిత్సలు ఒకటే ఉండవు. - డాక్టర్ ఎ.సాయిదీపిక, రాజమహేంద్రవరం

ఇక్కడి ప్రజల ఆప్యాయత మరువలేనిది

● రెయిన్‌బో ఆసుపత్రి ప్రారంభోత్సవంలో నారా బ్రాహ్మణి

జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో బ్రాహ్మణి, తేజస్విని, రెయిన్‌బో ఆసుపత్రి ఛైర్మన్ డా.రమేష్, డా.దినేష్, డా.ప్రణతిరెడ్డి

ఈనాడు, రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం తన మనసుకు దగ్గరగా ఉండే నగరమని నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. తాత ఎక్కువగా ఇక్కడే ఉండటం వల్ల ఈ నగరంతో తనకు అనుబంధం ఉందని, తరచూ సెలవు రోజుల్లో వచ్చి ఆనందంగా గడిపేవారమని, ఇక్కడి ప్రజల ఆప్యాయత మరువలేనిదన్నారు. రాజమహేంద్రవరంలో బుధవారం రెయిన్‌బో మాతా శిశు ఆసుపత్రిని ఛైర్మన్ డా.రమేష్ కంచర్ల, సోదరి తేజస్వినితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తన తల్లి పుట్టిన నగరంలో ఆసుపత్రి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 9 నగరాల్లో 22 ఆసుపత్రులు ఏర్పాటుచేసిన రెయిన్‌బో తమ కుటుంబానికి చాలా దగ్గర అనుబంధం ఉందన్నారు. అత్యాధునిక పరికరాలు, నిపుణులైన వైద్యులు, సిబ్బంది తల్లి, పిల్లలకు నాణ్యమైన సేవలందిస్తారన్నారు. తొలుత హెరిటేజ్ ఫుడ్స్‌కు, తరువాత కుటుంబానికి ప్రాధాన్యమిస్తానని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తేజస్విని మాట్లాడుతూ ఆసుపత్రితో ఎనిమిదేళ్లుగా అనుబంధం ఉందన్నారు. డా.రమేష్ మాట్లాడుతూ.. నియోనాటాలజీ, పీడియాట్రిక్ ఇన్సెంటివ్ కేర్, జనరల్ పీడియాట్రిక్స్, ఫీటల్ మెడిసిన్, గైనకాలజీ, ఫెర్టిలిటీ తదితర విభాగాల్లో అధునాతన వైద్య సేవలందిస్తామన్నారు. డా.దినేష్ చిర్లా, డా.ప్రణతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎస్-95 పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

వి.ఎల్.పురం: ఈపీఎస్-95 పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ (ఏపీఆర్‌పీఏ) డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక శ్యామలాసెంటర్ వద్ద ఏపీఆర్‌పీఏ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈపీఎస్-95 పెన్షనర్లకు కనీస పింఛను రూ. 9 వేలు డీఏతో కలిపి చెల్లించాలని, ఉచిత వైద్యసదుపాయం కల్పించాలని, హైయర్ పెన్షన్ ఆప్షన్ అందరికీ అమలు చేసి పింఛను పెంచాలని, సీనియర్ సిటిజన్‌కు రైలు ప్రయాణాల్లో రాయితీలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీఆర్‌పీఏ జిల్లా కార్యదర్శి సీహెచ్. మోహన్‌రావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.పవన్ తదితరులు మాట్లాడారు.

బహిరంగ వేలం

తేది: 19-12-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP05ED0573	MAHINDRA575DI	2017
AP07TF1212	BHARAT BENZ 2523C BS6 FBT-T	2023
AP16TG3063	TATA LPT 2518 TURBO FBT	2015
AP31TE3411	TATA LPT 2518 TURBO FBT	2014
AP07TW9295	AL TUSKER SUPER 2214 FBT	2010
AP05TD5348	BHARAT BENZ 2523 FBT-T	2015
AP39UA9494	BHARAT BENZ 2823CBS6 FBT-T	2021
AP31TV6298	SWIFT DZIRE TOUR BSIV	2015
AP16EV0146	VITARA BREZZA 1.2L LDI MT DIESEL 5 SEATER	2017
AP06TE2997	ALDOST	2017
AP39UL3778	MAHINDRA BOLERO CITY PIK-UP 1.5T BS6	2022
AP05TE0945	TATA ACE	2016
AP39TV1834	AL BADA DOST i4 BS6	2021
AP05TG1299	AL DOST	2016
AP39NQ9785	MARUTI SWIFT DZIRE VDI BS IV	2016
AP16DP2034	JCB 3DX	2016
AP39VD5855	AL 3525 BS6 FBT-T	2023

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,
D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి,
0883-2465088, 98499 81384

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

సీతంపేట బ్రాంచ్
#17-2-51, లైబ్రెరీ దగ్గర, సీతంపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా-533104

స్వాధీనత ప్రకటన

అపెండెక్స్-IV రూల్ నెం.8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇనిస్టిట్యూషన్ యొక్క పేరు) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(2) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3 వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: శ్రీ కోన వీర వెంకట రామ లక్ష్మయ్య రాయుడు, శ్రీమతి కోన ఉష శ్రీ మరియు M/s. విష్ణు ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీ కోన వీర వెంకట రామ లక్ష్మయ్య రాయుడు గార్లు చెల్లించవలిసిన బకాయి మొత్తం రూ.31,85,029.80/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల ఇరవై తొమ్మిది రూపాయల ఎనభై పైసలు మాత్రమే) మరియు తేది.15.05.2025 నుండి వడ్డీతో కలిపి మొత్తమును సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.02.07.2025 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీత బకాయిసొమ్ము చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), 2002 చట్టములోని సెక్షన్ 13, సబ్-సెక్షన్(4)కు అనుబంధమైన రూల్స్ (8) ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది.16.12.2025 న స్వాధీనపరుచుకున్నారని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బాకీ మొత్తము రూ.31,85,029.80/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల ఇరవై తొమ్మిది రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

1. శ్రీ కోన వీర వెంకట రామ లక్ష్మయ్య రాయుడు గారి పేరున ఉన్న రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4846/2017, తేది.16.06.2017 ప్రకారం ఆస్తి.

2. ఆస్తి షెడ్యూల్ : ఆస్తి చిరునామా : తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం సబ్ రిజిస్ట్రీ, రాజమహేంద్రవరం అర్బన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, సీతంపేట, బ్లాక్ నెం.21, టి ఎస్ నెం.810, డి నెం.17-31-14 (అసెస్‌మెంట్ నెం.1064008947) నందు ప్రాంగణం యొక్క విస్తీర్ణం 477-7 చ॥గ॥లులోని 150.30 చ॥గ॥లు లేదా 125-75 చ॥మీ॥లు ఖాళీ స్థలం యొక్క తూర్పు వైపున బి-వాటా భాగం సందు గ్రౌండ్, 1వ & 2వ అంతస్తుల డాబా ఇల్లు అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు. హద్దులు : తూర్పు: రోడ్డు, 44'-00", దక్షిణం: బయ్యపునీడి అనురాధ గారి ఆస్తి, 28'-60", పడమర: 'ఏ' షెడ్యూల్ ఆస్తి. 44'-00", ఉత్తరం: రోడ్డు, 32'-00".

పై హద్దుల యందు విస్తీర్ణం 150.33 చ॥గ॥లు లేదా 125-75 చ॥మీ॥లు ఖాళీ స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు.

తేది : 16.12.2025
ప్రదేశం : సీతంపేట

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

రద్దీకి అనుగుణంగా దర్శన సమయం కేటాయిస్తాం

☛ ఫోన్‌ఇన్‌లో అయినవిల్లి ఈవో సత్యనారాయణరాజు

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో పూజలు, వసతులు, ఆన్‌లైన్ సేవలు, భక్తుల ఇక్కట్లు, ట్రాఫిక్ రద్దీ తదితర అంశాలపై బుధవారం నిర్వహించిన ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన లభించింది. వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉచిత దర్శనం మినహాయించి మిగిలిన సేవలు మనమిత్ర యాప్, ఏపీ టెంపుల్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. రద్దీకి అనుగుణంగా భక్తులకు దర్శన సమయం కేటాయిస్తామని తెలిపారు. రూ. 5.50 కోట్లతో అన్నదాన భవనం నిర్మించేందుకు త్వరలో పనులు చేపడతామన్నారు. ఆధునిక వసతులతో వినాయ కసదన్ వసతి భవనం అందుబాటులో ఉందన్నారు.

ఈనాడు మీ తోడు

? ప్రశ్న: ఆలయం వద్ద రహదారి ఇరుకుగా ఉండటంతో భక్తులు ఇబ్బందిపడుతున్నారు. - మణికంఠ, విశాఖపట్నం, కేశవకుమార్, అమలాపురం

✔ స: ప్రధాన రహదారి విస్తరణకు ర.భ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సమీపంలోని కాలువ గట్టు రహదారిని కూడా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. స్వామివారి ఆలయ తూర్పు, పడమర వైపు స్థలాల కొనుగోలుకు యత్నాలు జరుగుతున్నాయి.

? పండగలు, పర్వదినాల్లో క్యూలైన్లలో మహిళలు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. - అల్లం ధనలక్ష్మి, విలస

✔ ఇటీవల కాలంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలు ఇరుకుగా ఉండటంతో దర్శనాల్లో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు గుర్తించాం, సత్వరమే దర్శనాలు అయ్యేలా తగిన చర్యలు చేపడతాం.

? పర్వదినాల్లో హోమశాల సరిపోవడం లేదు. విస్తరించే ఆలోచన ఉందా? - వర్రే శ్రీనివాసరావు, వర్రేపాలెం

✔ పంచామృత అభిషేకం రోజు ఐదుగురు దంపతులకు మాత్రమే అవకాశం ఉంది. తూర్పు వైపు స్థలాన్ని ఖాళీ చేసి హోమశాల, వాహన పూజలు నిర్వహించేలా చర్యలు చేపడతాం.

? అన్నదానంలో సిబ్బంది క్రమశిక్షణ లేకుండా మాట్లాడుతున్నారు. వారికి ఏకరూప దుస్తులు ఉంటే బాగుంటుంది. - మహేష్, పణీంద్ర, రాజమహేంద్రవరం

✔ భక్తిభావంతో భోజనాలు వడ్డించేలా, ఏకరూప దుస్తులు ధరించే విధంగా చర్యలు చేపడతాం.

? అమలాపురం నుంచి ఆలయానికి ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి. బస్సులు ఏ వేళల్లో ఉంటాయో బోర్డులు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. - జి.భీమశంకరం, అమలాపురం, సురేష్, ముక్తేశ్వరం

✔ గతంలో మూడు నెలలు పాటు బస్సు సర్వీసు నడిపారు. ఆర్టీసీ అధికారులను సంప్రదించి పునరుద్ధరించే చర్యలు తీసుకుంటాం, బస్ సర్వీస్ సమయపాలన బోర్డులు ఏర్పాటు చేస్తాం.

? పాలకమండలి నియామకంలో ఇతర జిల్లాల వారికి అవకాశం ఉందా? - ఎన్ఎస్ఎన్ వర్మ, పుల్లేటికుర్రు

✔ ప్రభుత్వ నిర్ణయం మేరకు పాలకవర్గ నియామకం జరుగుతుంది.

లగ్జరీ కార్లలో తిరగాలన్న కోరికతో చోరీలు

● ఏటీఎం కార్డులతో మోసం ● చివరకు కటకటాలపాలు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ విద్య, చిత్రంలో సీఐ, ఎస్సై

అనపర్తి గ్రామీణం: ఇంజినీరింగ్ చదువుతున్న రోజుల్లో జల్సాలకు అలవాటుపడ్డాడు. లగ్జరీ కార్లలో తిరగాలని భావించాడు. ఏటీఎంల వద్ద మాయమాటలతో కార్డులు మార్చి ఖాతాల్లో నుంచి డబ్బులు దొంగలించేవాడు. సదరు యువకుడిని అనపర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనపర్తి స్టేషన్‌లో డీఎస్పీ విద్య బుధవారం వివరాలు వెల్లడించారు. నెల్లూరుకు చెందిన కందుకూరు ఫణీంద్ర జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరంలో చదువు మానేశాడు. ఏటీఎం కేంద్రాల వద్ద అమాయకులను, మహిళలను, వృద్ధులను మాయమాటలతో మోసం చేస్తూ వారి ఖాతాల్లో నగదు కొట్టేసేవాడు. 2019-22 మధ్య జైలుకు వెళ్లినా మార్పు రాలేదు. జగ్గంపేట, మండపేట, రాజమహేంద్రవరం, అనపర్తి స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

ఇలా దొరికాడు..

ఈ ఏడాది మార్చి 13న అనపర్తి మండలం కొప్పవరానికి చెందిన ముత్యాలు కెనాల్‌రోడ్డులోని ఓ ఏటీఎంకు వెళ్లి నగదు విత్‌డ్రా చేస్తుండగా, కార్డు మార్చి రూ.35వేలు చోరీ చేశాడు. కేసు నమోదు చేసి ఎస్సై శ్రీను నాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. మంగళవారం అనపర్తి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద పట్టుకున్నారు. అతని నుంచి 10 డెబిట్ కార్డులు, రూ.3వేలు, చోరీ చేసిన కారు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు.

కాలం చెల్లిన కార్డులతో..

ఓ ఏటీఎం కేంద్రం వద్ద కాలం చెల్లిన ఎస్‌బీఐ కార్డులు అధిక సంఖ్యలో ఫణీంద్రకు దొరికాయి. వాటిని సేకరించి, అసలు కార్డుల స్థానంలో మార్చి మోసం చేసేవాడు. బాధితుల ఖాతాల్లో నగదును ఒకేసారి కాకుండా విడతలు వారీగా విత్‌డ్రా చేసేవాడు.

జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం కోసం నిర్వహించే క్లాట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన రాజమహేంద్రవరంలోని శ్రీషిర్డీసాయి జూనియర్ కళాశాల విద్యార్థుల అభినందన కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, శ్రీలేఖ తదితరులు. - న్యూస్‌టుడే, కంబాలచెరువు

రెండోరోజు హోరాహోరీగా క్రీడాపోటీలు

ధవళేశ్వరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ రీజనల్ మీట్‌లో రెండో రోజు క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ మురళి వెల్లడించారు. టెబుల్ టెన్నిస్ సింగల్స్(పురుషులు) విభాగంలో ద్వితీయ స్థానంలో విన్ను(గైట్), తృతీయ స్థానం ప్రకాష్ నిలిచారు. సింగిల్స్ మహిళల విభాగంలో సారిక (గైట్) ద్వితీయ, టీటీ డబుల్స్ పురుషుల విభాగంలో విన్ను, శ్రీనివాసరావు(గైట్), ద్వితీయ స్థానంలో నిలిచారు. గురువారంతో క్రీడాపోటీలు ముగుస్తాయని ప్రిన్సిపల్ మురళి తెలిపారు.

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారిణులు

ఉపముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

స్థల పరిశీలనలో జేసీ మేఘా స్వరూప్, ఆర్డీవో తదితరులు

పెరవలి: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పెరవలి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు జేసీ మేఘా స్వరూప్ తెలిపారు. బుధవారం పెరవలిలో ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. వేదిక వద్ద భద్రత, వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్తు తదితర అంశాలపై చర్చించారు. ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్, జిల్లా అగ్నిమాపకాధికారి ఎం.మార్టిన్ లూథర్‌కింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మరింత చేరువగా ఆర్టీసీ కార్గో సేవలు

వి.ఎల్.పురం: ప్రజలకు కార్గో పార్శిల్ సేవలను మరింత చేరువ చేసేందుకు ఏపీఎస్ ఆర్టీసీ చర్యలు చేపడుతోందని, దీనిలో భాగంగా ఇప్పటికే డోర్ డెలివరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చిందని జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. ఈ నెల 20 నుంచి నిర్వహించే పార్శిల్ డోర్‌డెలివరీ ప్రచార మాసోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను రాజమహేంద్రవరంలో డీపీటీవో కార్యాలయం వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని 84 ప్రధాన నగరాలు, పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధిలో 50 కేజీల వరకు బరువుండే పార్శిళ్లను ఆర్టీసీ డోర్ డెలివరీ చేస్తోందన్నారు.

నేటి నుంచి ఏటీఎల్ ఉపాధ్యాయులకు శిక్షణ

పామర్రు, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పాఠశాలల్లోని అటల్ టింకరింగ్ ల్యాబ్ నిర్వాహక ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడానికి ఏఐఎం-నీతి ఆయోగ్ ఆదేశాలు జారీచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 250 మందికి ఎనిమిది ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేశారు. కాకినాడ జిల్లాలో 18 మందికి, కోనసీమ జిల్లా నుంచి 17 మంది, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 10 మంది, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అయిదుగురికి మొత్తం 50 మందికి కాకినాడలో శిక్షణ ఇస్తామని కాకినాడ జిల్లా సైన్సు అధికారి ఎం.వినీల్‌కుమార్ వెల్లడించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		17,500
పాతకాయ:	గండేరా	28,000
	గటగట	25,000
కొత్తకాయ:	గండేరా	27,000
	గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		15,000-16,000
కొత్త (పచ్చి) కాయ		14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

Pvt. Fin. on Buildgs, Plots, Layouts, Poultry, Dairy Firms, 100% Housing Mortg Take-over, PMEGP, Personal Loans. 7032493394, 9490471441

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R. గ్రూప్, వైజాగ్ ✆ 9121314141

REAL ESTATE

LAND FOR SALE
JAGGAMPETA

రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ పేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

EENADU for Advertisement Contact: 8008597607

JOBS

Wanted Managers: Life time income/VIP concept/Kkd/age 30 yr above/Salaries/Incentives ✆ Cell: 98494 21277.

Ravindra Hi-School. Hi-School Social Teacher (20-22K), Primary Eng Teacher (10-15K), Engg. Graduates Eligible. Loc: Madiki, 9110567164

RJY, A.V.A.Roadలో బెంగళూరు బేకరీనందు అనుభవంగల బేకరీ మాస్టర్, సేల్స్‌మెన్స్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9849830000

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు యువతీ, యువకులు కావలెను. జీతం 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పైసలు
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డి.నెం. 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101 మరియు శాఖ కార్యాలయం నిడదవోలు.

శ్రీమతి చౌటుపల్లి విజయలక్ష్మి కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 9(1) & 8(6) ప్రకారం స్థిరాస్తుల విక్రయానికి ఈ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "ఏమి ఉంటే అది" ప్రాతిపదికన 23.01.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన 07.11.2022 తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం, 07.11.2022 నాటికి బాకీ ఉన్న రూ.29,66,234/- (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల రెండు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు 08.11.2022 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. NDVL1TF1912140002

రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:

1) చౌటుపల్లి వీర వెంకట దొర బాబు, తండ్రి కృష్ణ, లారీ ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్, డోర్ నెం. 5-102/1, వెలగలమ్మ వీధి, ఇసుకపాటి వంగిడి: 534 342, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా. (రుణగ్రహీత)
2) చౌటుపల్లి విజయలక్ష్మి, భర్త కృష్ణ, గృహిణి, డోర్ నెం. 5-102/1, వెలగలమ్మ వీధి, ఇసుకపాటి వంగిడి: 534 342, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా. (హామీదారు).
3) చౌటుపల్లి నాగ ప్రభాకర రావు, తండ్రి దొరయ్య, స్టోన్ క్రషింగ్ బిజినెస్, డోర్ నెం. 5-154/2, వెలగలమ్మ వీధి, ఇసుకపాటి వంగిడి: 534 342, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా. (హామీదారు)

స్థిరాస్తి వివరణ (శ్రీమతి చౌటుపల్లి విజయలక్ష్మి గారికి చెందిన ఆస్తి):

పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు సబ్-డిస్ట్రిక్ట్, ఐ. పంగిడి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు 5వ వార్డు, డోర్ నెం. 5-102/1, అసెస్మెంట్ నెం. 1428, ఆర్.యస్.నెం. 40/2 లో 231 చదరపు గజములు లేదా 194.004 చదరపు మీటర్ల విస్తీర్ణముగల స్థలం మరియు అందులో ఉన్న ఇల్లు. సరిహద్దులు: తూర్పు: పోలిశెట్టి నాగ సత్యనారాయణ ఇల్లు, దక్షిణం: రోడ్డు, పడమర: కాపోలు వీర్రాజు ఇల్లు, ఉత్తరం: రోడ్డు.

ఆస్తిపై ఉన్న రుణభారాలు: ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తము:	బిడ్ పెంపుదల మొత్తం	EMD చెల్లింపు విధానం	వేలం తేదీ & సమయం	EMD చెల్లించడానికి చివరి తేదీ	ఆస్తి తనిఖీ తేది.
NDVL1TF1912140002	రూ.21,28,995/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)	రూ.2,12,899/- (అక్షరాల రెండు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	రూ. 10,000/-	డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను	23.01.2026 ఉ. 11.00 గం. నుండి మ. 01.00 గం. వరకు	22.01.2026	20.01.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ నంబూదిరి ఫోన్: 9833922941, ఈమెయిల్: శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, డి. రామ్ మోహన్, ఫోన్: 9849824075 నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు. ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం https://eauctions.Samil.in/home లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని https://www.shriramfinance.in/auction లింక్‌ను చూడగలరు.

గమనిక: NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశము: రాజమండ్రి, తేది: 17.12.2025
సం/-అధీకృత అధికారి

(c) eenadu

రాజమహేంద్రవరం

రాజ్ చిత్రానికి పురస్కారం

టి.నగర్, న్యూస్‌టుడే: లంబాడా జాతీయ లైఫ్‌స్టైల్ ఆర్ట్ ఫొటోగ్రఫీ పోటీల్లో రాజమహేంద్రవరానికి చెందిన ఫొటోగ్రాఫర్ రాజ్ ద్వితీయ స్థానం దక్కింది. గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే బ్లాక్ అండ్ వైట్ లైఫ్ స్టైల్ ఫొటో గ్రాఫ్‌నకు అవార్డు లభించింది.

రైతు బజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-36, వంకాయలు నలుపు-22/గులాబీ-34/తెలుపు-26/దొమ్మేరు-45, బెండ-52, కాకర-38, బీర పందిరి-60, దొండ-40, క్యారెట్-50, బీట్‌రూట్-40, గోరు చిక్కుళ్లు-50, దోస-32, ఆనబకాయ-28/30, చిక్కుళ్లు-42, పచ్చి మిర్చి-44/లావులు-42, బంగాళదుంపలు-20, ఉల్లిపాయలు-21

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

మురుగు పారక ఇక్కట్లు..

సమస్య: స్థానిక మున్సిపల్ కాలనీలోని మూడు డ్రెయిన్లలో పూడిక పేరుకుపోవడంతో మురుగు పారక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - భాగ్యశ్రీ

చెత్త తరలించక..

సమస్య: స్థానిక నారాయణపురంలో వీధుల్లో చెత్త పేరుకుపోతోంది. దోమలు విజృంభిస్తున్నాయి. - ఆనంద్

సమాధానం: పూడిక, చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - వినూత్న, ఎంహెచ్ఓ

- న్యూస్‌టుడే, టి.నగర్

నిస్సహాయులకు నీడేది..?

నగరంలో రాత్రి బసకు తప్పని అవస్థలు ● అయిదు కేంద్రాలకు ఒకటే ఏర్పాటు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

దేశంలో రోడ్లపై నిద్రించే పేదలు, వృద్ధులు, యాచకులు కూడా పౌరులుగానే గుర్తింపబడతారు. వారి కోసం రాత్రి బస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు 2016లో తీర్పునిచ్చింది. దీని ప్రకారం అప్పట్లో నగరంలో హడావుడిగా రాత్రి బస కేంద్రం ఏర్పాటు అధికారులు చేతులు దులుపుకొన్నారు. కోర్టు నిబంధనల ప్రకారం ప్రతీ లక్ష మంది జనాభాకు ఒక రాత్రి బస కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆ ప్రకారం నగరంలో కనీసం ఐదు కేంద్రాలు ఉండాలి. ప్రస్తుతం ఉన్న కేంద్రంలో కేవలం 50 మందికి మాత్రమే అనుమతులు ఇచ్చారు. దీంతో చేసేది లేక నిరుపేదలు, నిస్సహాయులు రోడ్లపైనే గడుపుతున్నారు. కొంత మందికి తల్లిదండ్రులు భారంగా మారడంతో వారిని రోడ్డుపైనే వదిలేసి వెళ్లిపోతున్నారు. అటువంటి వారు అక్కడే దిక్కులేని స్థితిలో జీవనం సాగిస్తున్నారు.

ఆదరణ లేక..

వాణిజ్య కేంద్రంగా ఉన్న నగరంలో ఇతర ప్రాంతాల నుంచి పనుల కోసం వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఉదయం పనులకు వెళ్లి రాత్రి సమయంలో నీడ కోసం తాపత్రయం పడతారు. వీరితోపాటు నిస్సహాయులు, యాచకులు ఉదయం పూట ఏదో విధంగా ఎక్కడో చోట గడిపినప్పటికీ రాత్రయ్యే సరికి నిద్రించేందుకు కాస్త జాగా కోసం చూస్తారు. అలాంటి వారికి రాత్రి బస సౌకర్యంగా ఉంటుంది. సాయంత్రమయ్యే సరికి బస కేంద్రానికి వస్తే, భోజనం చేసి, నిద్రించి మళ్లీ ఉదయం బయటకు వెళ్లేందుకు ఆస్కారం ఉంటుంది. అలాంటి వారు నగరంలో 300 మందికిపైనే ఉంటారని అంచనా ఉంది. వారందరికీ రాత్రి బస ప్రశ్నార్థకంగా మారింది. చేసేది లేక వారంతా రాత్రి పగలు రోడ్లపైనే గడపాల్సి వస్తోంది. ప్రస్తుతం శీతాకాలం కావడంతో చలికి ఇబ్బంది పడుతున్నారు.

50 మందికే భోజనం..

కంబాలచెరువు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పైన రెండు గదుల్లో ఏర్పాటుచేసిన బస కేంద్రంలో అరకొర సౌకర్యాలే ఉన్నాయి. రాత్రి సమయంలో 50 మందికి మాత్రమే భోజనం సమకూర్చే విధంగా స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. ఇందుకు ఒక్కొక్కరికి రూ. 45 ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకొన్నారు. నిద్రించేందుకు మంచాలు, ఇతర సౌకర్యాలు కల్పించాల్సిన యంత్రాంగం పట్టించుకోలేదు. ఆదిలో అరకొరగా ఏర్పాటు చేసిన మంచాలు ప్రస్తుతం పాడైపోయాయి. దీనికి తోడు భవనం శిథిలావస్థకు చేరింది. శ్లాబ్ పెచ్చులు ఊడి పడుతోంది. వర్షాకాలంలో నీరు గదుల్లోకి చేరుతోంది. దీంతో భోజనం చేసిన వారంతా చుట్టుపక్కల దుకాణాల వద్ద నిద్రిస్తున్నారు. బస కేంద్రం రెండో అంతస్తులో ఉండడంతో వృద్ధులు, వికలాంగులు పైకి చేరుకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. నగరంలో అదనంగా మరో కేంద్రం ఏర్పాటు చేయాలని గతంలో ప్రతిపాదించినప్పటికీ అడుగు ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ కాంప్లెక్స్ మరమ్మతులు చేపట్టారు.

నగరంలో రోడ్డుపై ఇలా..

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన

నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: లాలాచెరువు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల స్థాయి సైన్స్ ప్రదర్శనను ఎస్ఎంసీ ఛైర్మన్ కందికొండ రమేష్ బుధవారం ప్రారంభించారు. ఇందులో ఉత్తమంగా ఎంపికైన నమూనాలు మండలస్థాయిలో జరిగే పోటీలకు వెళతాయన్నారు. స్థిరమైన వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు, హరిత శక్తి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వినోదాత్మక గణిత మోడలింగ్, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అంశాల్లో ఆసక్తికరమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని యు. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, శ్రీదేవి, మంగారాణి, రమణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటి.. బహుమతులు సాధించి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పోటీలు

పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో పాఠశాల యాజమాన్యం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక బాబానగర్‌లోని భాష్యం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బుధవారం క్విజ్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. ఈ పోటీల్లో ఎన్.దీపక్ సాయి, కె.దుర్గాశంకర్ (9వ తరగతి), ఎం.యజ్ఞశ్రీ (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను జోనల్ విభాగాధిపతి వి.ఆంజనేయులు, ప్రిన్సిపల్ కేవీవీ సత్యనారాయణ అందజేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా కేవీఆర్ ప్రసాద్ వ్యవహరించారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

కడియం, న్యూస్‌టుడే: ప్రకృతి సేద్యంతో పండించిన పంట అధిక దిగుబడిని అందిస్తుందని ఏపీసీఎస్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి తాతారావు సూచించారు. మురమండకు చెందిన వట్టికూటి జానకిరామయ్య వ్యవసాయ క్షేత్రంలో ఎకరం విస్తీర్ణంలో డ్రమ్ సీడర్‌తో విత్తనాలు నాటారు. గోదావరి మోడల్ వ్యవసాయానికి ఇది నమూనాగా ఉందన్నారు. పచ్చిరొట్ట, నవధాన్యాలతో పాటు వరి విత్తనాలు జల్లి పెంచాలన్నారు. 20 రోజుల గడిచాక తృణధాన్యాలను పవర్ వీడర్‌తో భూమిలో కలపాలన్నారు. అనంతరం ఎకరాకు బయోచార్ 100కేజీలు వాడాలని సూచించారు. ఈ విధంగా సాగుచేస్తే 30 శాతం నికర ఆదాయం పెరుగుతుందని రైతులకు వివరించారు. ఏవో శ్రీనివాస్, జెడ్పీఎన్ఎఫ్ సిబ్బంది, వ్యవసాయశాఖ సహాయకులు పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు

జాతీయస్థాయి పోటీల్లో అక్షరశ్రీ విద్యార్థుల ప్రతిభ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో భారత్ టెక్ లీగ్-2025 పేరిట హైదరాబాద్‌లో నిర్వహించిన సాంకేతిక పోటీల్లో రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులో ఉన్న అక్షరశ్రీ విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు డైరెక్టర్ టి.నాగరత్నం తెలిపారు. స్పేస్ పైలట్(డ్రోన్ ఆవిష్కరణ, పైలటింగ్), కోడెక్స్(కోడింగ్, డిజిటల్ సమస్యల పరిష్కారం) విభాగాల్లో జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ఈ విజయం నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రిన్సిపల్ ఎస్.లావణ్యను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని సూచించారు.

వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

పోటీల్లో చిన్నారుల నిమగ్నం

దేవీచౌక్, న్యూస్‌టుడే: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో బుధవారం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్‌కేవీటీ పాఠశాలలో ఇంధన పొదుపుపై వ్యాసరచన, చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సుమారు 300 మంది పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 20న గోదావరి గట్టున ఉన్న ఏపీఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ నక్కపల్లి శామ్యూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవీఎం సుబ్రహ్మణ్యం, ఏఈలు, జేఈలు పాల్గొన్నారు.

మానవ జీవితంలో సాహిత్యానిది ముఖ్యపాత్ర

దేవీచౌక్, న్యూస్‌టుడే: మానవ జీవితాన్ని మెరుగుపరచడంలో సాహిత్యం ముఖ్య పాత్ర పోషిస్తుందని ఎస్‌కేవీటీ ప్రభుత్వ కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ స్వర్ణశ్రీ యాదాడ అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సాహిత్యం, జీవితం మెరుగైన మానవులుగా తీర్చిదిద్దడంలో సాహిత్యం పాత్ర అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న స్వర్ణశ్రీ మాట్లాడుతూ క్రమం తప్పకుండా చదివే అలవాటును పెంపొందించుకోవడం ద్వారా జీవితంలో కొత్త అవకాశాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల విభాగం బాధ్యురాలు శ్రీలక్ష్మి, డాక్టర్ నాగభూషణం, బీఏ స్పెషల్ ఇంగ్లీష్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఈ నెల 19న పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కాతేరులోని సుబ్బారావుపేట, సంజీవ్ నగర్ కాలనీ, మిలటరీ కాలనీ, వేణుగోపాలపురం, పంచాయతీ ప్రాంతం, శాంతినగర్, భరత్‌నగర్, హెచ్‌పీ గ్యాస్ గోదాము ప్రాంతం, కాతేరు-కొంతమూరు రోడ్డు ప్రాంతాలు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తొర్రేడు, టిడ్కో గృహసముదాయ ప్రాంతం, వెంకటనగరం ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఉదయం 4 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఏజీఎల్ మోటార్లకు విద్యుత్తు సరఫరా ఉంటుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిబంధనలు బేఖాతరు

అసలే ఇరుకు రోడ్డు.. ఆపై ఆటోలు, మినీ వ్యాన్లు తదితర వాహనాలు అడ్డదిడ్డంగా నిలుపుతుండడంతో నగరంలోని స్టేడియం రోడ్డు, జాంపేట వంతెన వద్ద నిత్యం ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులకు అవస్థలు తప్పట్లేదు. ఈ సమస్య పరిష్కారానికి వన్ వే విధానం అమలు చేస్తున్నా కొంతమంది వాహనదారులు అక్రమ మార్గాల్లో దూసుకుపోతున్నారు. ఇది వారితోపాటు ఎదురుగా వచ్చే వారి ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. మరికొందరు వాహన నడుపుతూ చరవాణిలో మాట్లాడుతుండడం వల్ల ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మూతవేయండి సారూ..

నగరంలో నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో వ్యవ మార్కెట్ తూర్పు గేటు మార్గం మలుపులోని మ్యాన్‌హోల్ మూత లేకపోవడం ప్రమాదకరంగా కనిపిస్తోంది. సుమారు వారం రోజుల కిందట పూడిక తొలగించేందుకు మూత తీసిన తర్వాత అలాగే వదిలేశారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, పాదచారులు, విద్యార్థులు తిరిగే ప్రధాన రహదారి కావడంతో ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువ. సంబంధిత అధికారులు స్పందించి మూత ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

రోడ్డుపై తిష్ఠ.. రాకపోకలకు అవస్థ

నగరంలోని రోడ్లపై పశువులు తిరుగుతుండడం, తిష్ఠ వేస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని తప్పించుకుని ముందుకు వెళ్లేందుకు వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వై.జంక్షన్, నందం గనిరాజు కూడలి, జె.పి.రోడ్డు, దేవీచౌక్, కోటగుమ్మం, కోటిపల్లి బస్ స్టాండ్, తాడితోట జంక్షన్లలో సాయంత్రం వేళలో పశువులు రోడ్లపైకి చేరుతున్నాయి. వాటి యజమానులను నగరపాలక సంస్థ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరిస్తున్నా పరిస్థితిలో మార్పు ఉండడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం ప్రారంభం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన పబ్లిక్‌హెల్త్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ పరీక్షలు, స్టోర్‌రూం, హెచ్ఎంఐఎస్ రిపోర్టింగ్ రూమ్ వంటి సౌకర్యాలను ఏర్పాటుచేశారన్నారు. వైద్యసేవలతో పాటు మందులు, రక్తపరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలతో పాటు అవసరం మేరకు సిజేరియన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారన్నారు. త్వరలో ఆసుపత్రికి మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణానికి రూ.50 లక్షలతో పాటు తన సిఫారసుతో ఇంటర్నేషనల్ పేపర్‌మిల్ లిమిటెడ్ సంస్థ సీఎస్ఆర్ నిధుల కింద రూ.11 లక్షలు వెచ్చించిందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యనారాయణ, రోహిత్, తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, రాష్ట్ర హెల్త్‌వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్, ధవళేశ్వరం సీఐ టి.గణేష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి దేశ సంపద

క్రీడాకారులతో కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: నేటి బాలలే రేపటి దేశ సంపదని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడా పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అర్బన్ మండలంలో అండర్-15 వయసుగల విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్ ‌బాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, యోగ అంశాల్లో రెండు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయన్నారు. అనంతరం విద్యార్థులతో కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌బీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.సింహాద్రి రావు, కళాశాల పీడీ కృష్ణకుమార్, విజయ విక్టర్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత పోలీసు అధికారులకు సత్కారం

ఎస్పీ నరసింహకిషోర్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని జాంపేట పోలీసు కల్యాణ మండపంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ నరసింహకిషోర్ ముఖ్యఅతిథిగా హాజరై 70 ఏళ్లు దాటిన విశ్రాంత పోలీసు అధికారులను సత్కరించారు. అనంతరం నిర్వాహకులు ఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఎన్‌బీఎం మురళీకృష్ణ, జిల్లా ఖజానా అధికారి సత్యనారాయణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌కుమార్, విశ్రాంత ఏఎస్పీ డాక్టర్ ఎస్.మనోహర్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

27న ఎన్జీజీవో సంఘ కార్యవర్గ ఎన్నికలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్(ఏపీఎన్జీజీవో) రాజమహేంద్రవరం సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు ఈ నెల 27 నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి జె. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నగరంలోని ఏపీఎన్జీజీవో హోమ్‌లో నామపత్రాలు స్వీకరిస్తామన్నారు. ఎన్నికలు 27వ తేదీ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా గోపాలపురం యూనిట్ కార్యదర్శి పి.పాపారావు, పర్యవేక్షణాధికారిగా జిల్లా అడ్‌హాక్ కమిటీ సభ్యుడు ఎస్.వెంకటరమణ వ్యవహరిస్తారని తెలిపారు.

టోల్‌ఛార్జీల నుంచి మినహాయించాలి

దేవీచౌక్, గోపాలపురం: రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన చెరుకు రైతులకు టోల్ ఛార్జీల నుంచి మినహాయింపునివ్వాలని ఎంపీ పురందేశ్వరి బుధవారం మంత్రి గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేశారు. తాడువాయి ఆంధ్రా షుగర్ ఫ్యాక్టరీ పని చేయకపోవడంతో రైతులు దూరంలో ఉన్న ఉయ్యూరు కేసీపీ షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులకు తోడు కొవ్వూరు, కలపర్రు, ఉంగుటూరు, వీరవల్లి టోల్ ప్లాజాలలో చెల్లించాల్సిన టోల్ ఛార్జీలతో రైతులపై అదనపు భారం పడుతోందని వివరించారు. సీజన్‌లో రాజమహేంద్రవరం నియోజకవర్గం నుంచి ఉయ్యూరు ఫ్యాక్టరీకి చెరుకు తరలించే లారీలకు టోల్ టాక్స్ నుంచి మినహాయింపునివ్వాలని వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు.

ఆ రైళ్లను పునరుద్ధరించండి..

రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని కొవిడ్ కారణంగా కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో నిలుపుదల రద్దుచేసిన రైళ్లను పునరుద్ధరించాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. బుధవారం పార్లమెంట్ హౌస్‌లో మంత్రిని కలిసి కొవ్వూరు స్టేషన్‌లో గతంలో ఆగిన సర్కార్, బొకారో, తిరుమల, సింహాద్రి రైళ్ల నిలుపుదల కొవిడ్ తర్వాత రద్దు చేయడంతో రైతులు, ఉద్యోగులు, భక్తులు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

నాసిరకం పనులపై ఆందోళన

కడియం: కడియం నుంచి జేగురుపాడు వరకూ సుమారు 2 కిలోమీటర్ల మేర కాలువ గట్టుపై నిర్మించనున్న బీటీ రహదారి పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు రూ.2 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న రహదారిలో ప్రస్తుతం గుప్పెడు మట్టి వేయకుండానే చకచకా పనులు జరుగుతున్నాయి. పాత రహదారిని పూర్తిగా జేసీబీతో తొలుత ధ్వంసం చేశారు. ఏర్పడ్డ వ్యర్థాలను అక్కడి నుంచి తరలించాల్సి ఉండగా వాటిని తిరిగి రోలర్‌తో సర్దుతున్నారు. దీనిపై ప్రాజెక్ట్ డీఈ శ్రీనివాసరావును వివరణ కోరగా గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై ఎమ్మెల్యే గోరంట్ల స్పందిస్తూ పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణం, పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. వేమగిరి పంచాయతీ పరిధిలో బుధవారం ఆయన పర్యటించారు. ముందుగా పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి దస్త్రాలు తనిఖీ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లో పూడికలు ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ పనులు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో ప్రత్యేక అధికారి రాహుల్ మీనా

ఇన్నోవేషన్ హబ్‌లో విద్యార్థులకు కార్యశాల

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్‌లో విద్యార్థులకు మూడు రోజుల కార్యశాల బుధవారం ప్రారంభమైంది. విజయవాడ రైజ్ సీఈవో యశశ్విని టెక్స్‌టైల్స్ వేస్ అప్‌గ్రేడెడ్ ప్రొడక్ట్స్, లైవ్ బ్లాక్ ప్రింటింగ్, లోకల్ ఫ్లవర్ బొకేట్స్, కాఫీ అప్ సైకిల్డ్ క్యాండిల్స్ తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలను ప్రోత్సహించడం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అభివృద్ధికి వీలు కల్పించడం లక్ష్యంగా ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ పని చేస్తుందన్నారు. విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ సమన్వయకర్త డాక్టర్ ఎన్.బేబి నిర్మల, డాక్టర్ కె.నవీన్‌కుమార్, బి.వెంకట్రావు, అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మురుగునీటి ప్రక్షాళనకు చర్యలు

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో మురుగు నీటి ప్రక్షాళనకు చర్యలు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. 13వ డివిజన్‌లో కాలువల ఆధునికీకరణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. నగరంలో ముంపు నివారణలో భాగంగా ప్రణాళికాబద్ధంగా కాలువలను విస్తరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే డివిజన్‌లో రూ. 60 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.వెలుగుకుమారి, బొర్రా చిన్ని, మూర్తి, శ్రీనివాస్, బుడ్డిగ రవి, తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

పవర్‌లిఫ్టింగ్ విజేతకు అభినందన

ఏషియన్ ఓపెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ - 2025లో కాంస్య పతకం సాధించిన అర్జి బాలకృష్ణను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుధవారం అభినందించి, సత్కరించారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ , పోటీల్లో పాల్గొని విజయం సాధించడం అభినందనీయమన్నారు. జాతీయస్థాయి పోటీలకు హాజరయ్యేందుకు భవానీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 25వేలు అందించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లింక్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు తుట్టగుంట కనకదుర్గ, W/o. తుట్టగుంట వి.వి.సత్యనారాయణమూర్తి, డో.నెం. 6-130/2, అరవింద నగర్, పిడింగొయ్యి, రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా వారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజులు 1) 2860/1986, Dt. 3-4-1998, SRO, రాజమండ్రి, 2) 6289/1988, Dt. 1-9-1988, SRO, రాజమండ్రి, 3) 7374/1989, Dt. 16-10-1989, SRO, రాజమండ్రి నెంబర్లు గల లింక్ దస్తావేజులు ది. 05-12-2025వ తేదీన నా క్లయింటు రాజమండ్రి ప్రకాష్‌నగర్ వద్ద కలర్ జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు వద్ద పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దస్తావేజులు దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

బి.ప్రభాకరరావు, అడ్వకేటు
డో.నెం. 17-17/1, అన్నపూర్ణమ్మపేట
రాజమండ్రి, సెల్: 9440916878

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

19న కొమరిపాలెంలో ఉద్యోగ మేళా

బిక్కవోలు, న్యూస్‌టుడే: కొమరిపాలెం శ్రీరామ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఈనెల 19న ఉపాధి, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.హరిశ్చంద్రప్రసాద్ తెలిపారు. మేళాలో టాటా స్పాన్సర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్, గ్రాండ్ ఎనర్జీ పవర్ సొల్యూషన్, గూగుల్ పే, ఎల్‌ఐసీ సంస్థల్లోని పోస్టుల భర్తీ చేస్తారని తెలిపారు. ఐటీఐ, నుంచి డిగ్రీ వరకు చదివి, 19-30 సంవత్సరాల వయసున్నవారు అర్హులన్నారు. అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, పూర్తి బయోడేటాతో ఆధార్‌కార్డు, విద్యార్హతల సర్టిఫికెట్లు, జిరాక్సు కాపీలు తెచ్చుకోవాలని సూచించారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: 33/11 కాటన్ సబ్‌స్టేషన్, 11 కేవీ కాటన్-బొమ్మూరు ఫీడర్ 220 కేవీ కండక్టరు మార్చుటకు శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఈఈ నక్కపల్లి శ్యామ్యూల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మురళీకొండ, లిప్టన్ కాలనీ, సోమనవారి తోట, కొత్తపేట, పాతబొమ్మూరు, వడ్డి వీరభద్రనగర్, రాజీవ్‌లు, ఏఎంజీ వెనుక, గాయత్రీనగర్, పద్మావతినగర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సంప్రదింపుల కోసం ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, ఉ: 10 - మ: 1 కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637

నీరు రావడం లేదు

సమస్య: బొమ్మూరు టీచర్స్‌కాలనీలో వీధి కొళాయి ఉదయం 10 గంటల తర్వాత వస్తుంది. కొన్నిసార్లు రోజంతా రావడం లేదు. దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తుంది. **- శ్రీధర్, స్థానికుడు**

సమాధానం: సమస్య గుర్తించి నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. **- కాశీ, గ్రామకార్యదర్శి, బొమ్మూరు**

- న్యూస్‌టుడే, బొమ్మూరు

పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం ప్రారంభం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన పబ్లిక్‌హెల్త్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ పరీక్షలు, స్టోరేజీ, హెచ్‌ఎంఐఎస్ రిపోర్టింగ్ రూమ్ వంటి సౌకర్యాలను ఏర్పాటుచేశారన్నారు. వైద్యసేవలతోపాటు మందులు, రక్తపరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలతో పాటు అవసరం మేరకు సిజేరియన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారన్నారు. త్వరలో ఆసుపత్రికి మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణానికి రూ. 50 లక్షలతో పాటు తన సిఫార్సుతో ఇంటర్నేషనల్ పేపర్‌మిల్ లిమిటెడ్ సంస్థ సీఎస్‌ఆర్ నిధుల కింద రూ. 11 లక్షలు వెచ్చించిందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యనారాయణ, రోహిత్, ఈసీఆర్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, రాష్ట్ర హెల్త్‌వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్, ధవళేశ్వరం సీఐ టి.గణేష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుచ్చయ్య

ప్రజాదర్బార్‌కు 56 సమస్యలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్‌కు వచ్చిన 56 సమస్యల్లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లపైనే ఎక్కువగా వచ్చాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నాలుగు మండలాల్లో నాలుగు వారాలపాటు నిర్వహిస్తామని వెల్లడించారు. రీసర్వే, నకిలీ నివేశన స్థలాలు, కొత్త పింఛన్ల సమస్యల గురించి అధిక సంఖ్యలో వినతులు వచ్చాయని తెలిపారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లి సరిదిద్దుతామని వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్సు హామీలు, నివేశన స్థలాలు, కొత్త పింఛన్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

శ్రమించారు.. కొలువు సాధించారు

కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే: కోరుకుండ ఉద్యోగం సాధించడానికి అహర్నిశలు శ్రమించారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చే వరకు పట్టుబట్టారు. చివరికి కానిస్టేబుళ్లుగా కొలువుదీరారు. నియామక ఉత్తర్వులు వచ్చే వరకు ఆశగా ఎదురుచూస్తూ ఎంచుకున్న వృత్తిలోకి ప్రవేశించిన వారి ఆనందం.. వారి మాటల్లోనే..

అంత సులువుగా రాలేదు..

నాన్న చిన్న రైతు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయి. అప్పయ్య ఉద్యోగం చేస్తూ నన్ను చదివించాడు. ఇంటి దగ్గర ఉంటే ఇక్కడి పరిస్థితులకు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. అందుకే హైదరాబాద్‌లో ఉండి కష్టపడి చదివా. దాదాపు ఆయిదేళ్లు శ్రమించా. చాలా పరీక్షల్లో సఫలీకృతం కాలేకపోయాను. ఫెయిల్ అయిన ప్రతి సారీ కుంగిపోకుండా పట్టుదలతో చదివాను. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కొలువే లక్ష్యంగా సాధించాను. ఎట్టకేలకు ఉద్యోగం సాధించాను. నన్ను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. **- మద్దూరి సత్యనారాయణ, గాడాల**

రెండేళ్లు అదే ప్రపంచంగా..

మాది వ్యవసాయ కుటుంబం. నాన్న వీరబాబుతో కలిసి చిన్నప్పటి నుంచి నేనూ పొలం పనులకు వెళ్లేవాడిని. అలా వెళ్తూనే కష్టపడి చదువుకున్నా. పోలీసు ఉద్యోగం కోసం నాలుగేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాను. స్నేహితుడు సత్యనారాయణ సెంట్రల్ జైల్లో వార్డెన్‌గా పని చేస్తున్నాడు. ఆయన సహకారంతో రెండేళ్లు అతని గదిలోనే ఉన్నాను. బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా ఉద్యోగమే లక్ష్యంగా సిద్ధమయ్యాను. అన్ని రకాల మాక్ పరీక్షలు రాశాను. చివరికి నా కలల కొలువు సాధించాను. ఇప్పుడు ఆ కష్టం మొత్తం మరిచిపోయాను. **- తన్నీరు అనిల్‌కుమార్, కోటి**

మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ

రాజానగరం: శ్రీకృష్ణపట్నం సర్పంచి కిమిడి శ్రీరామ్ ఆధ్వర్యంలో 102 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి, యంత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణపట్నంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే బత్తుల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయిదేళ్లలో గ్రామాభివృద్ధికి, నిధుల మంజూరుకు, పనుల పూర్తికి శ్రీరామ్ చేసిన సేవలను కొనియాడారు. సర్పంచి దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు. సచివాలయ సిబ్బందిని, వివిధ శాఖల అధికారులను జ్ఞాపికలతో సత్కరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు కుట్టిన వివిధ రకాల దుస్తులను స్టాల్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు. జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సమన్వయకర్త బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



సర్పంచి దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా: గోరంట్ల

కడియం: గ్రామీణ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మండలంలోని రహదారుల పనులకు రూ. 8.50 కోట్లు కేటాయించామన్నారు. వేమగిరి, దామిరెడ్డిపల్లి, కడియం-వేమగిరి రహదారులకు రూ. 4.20 కోట్లు మంజూరు చేశామన్నారు. కడియపులంకలో స్థానిక దోశాలమ్మకాలనీలో పీహెచ్‌సీ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం కడియపుసావరంలో పంచాయతీ దుకాణ సముదాయాల నిర్మాణ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పీహెచ్‌సీకి స్థలాన్ని దానమిచ్చిన అన్నందేవుల రామసూర్య సీతామహాలక్ష్మి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గోరంట్ల అభినందించారు.

ఆరోగ్య సమాజంతోనే దేశాభివృద్ధి: ఎమ్మెల్యే

బిక్కవోలు, న్యూస్‌టుడే: దేశ అభివృద్ధి అంటే కేవలం సంపద మాత్రమే కాదని, ఆరోగ్యకర సమాజం కూడానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బిక్కవోలులో బుధవారం సంసద్ ఖేల్ మహోత్సవ కార్యక్రమాన్ని భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్రతో కలసి ఆయన ప్రారంభించారు. విద్యార్థుల నుంచి పెద్దల వరకు శారీరక శ్రమ, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలన్నదే ప్రధాని మోదీ ఆలోచనని అన్నారు. దీంతో పాటు వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రకృతిని పరిరక్షించుకోవడానికి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. భాజపా అధ్యక్షుడు నాగేంద్ర మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే భారత్ ఖ్యాతి క్రీడల్లో పెరుగుతోందని ఈరోజు అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన క్రీడాకారులంతా ఒకప్పుడు మీలాంటి వారేనని, కృషి చేస్తే మీరూ ఆ స్థాయిలో రాణించగలరని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతిని వెలిగించి వాలీబాల్, బాల్‌బాడ్మింటన్, కబడ్డీ కోర్టులను ప్రారంభించారు కార్యక్రమంలో ఎంపీపీ తేతలి సుమ, ఏఎంసీ ఛైర్మన్ సూర్యకుమారి, విద్యా మౌలిక సదుపాయల కార్పొరేషన్ డైరెక్టర్ బేరా వేణమ్మ, జనసేన సమన్వయకర్త రావాడ నాగు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

జీఎస్‌ఎల్‌కు ఎన్‌ఏబీహెచ్ గుర్తింపు

రాజానగరం: రాజానగరం సమీపంలోని జీఎస్‌ఎల్‌కు వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రికి నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ హాస్పటల్స్, హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఎన్‌ఏబీహెచ్) గుర్తింపు లభించింది. వైద్యరంగంలో నాణ్యతకు, రోగి భద్రతకు అత్యున్నత ప్రమాణాలు పాటించేవారికి ఈ గుర్తింపు లభిస్తుందని మెడికల్ సూపరింటెండెంట్ డా. టి.వి.ఎస్.పి.మూర్తి బుధవారం తెలిపారు. ఈ గుర్తింపుతో స్థానిక ప్రజలకు అత్యున్నతస్థాయి చికిత్స, ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించేందుకు దోహదపడతాయన్నారు. సంస్థ ఛైర్మన్ డా. గన్ని భాస్కరరావు, ఎండీ డా. గన్ని సందీప్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

వాలీబాల్ విజేతల జట్టు

క్రీడలతో ఆరోగ్యం

రాజానగరం, న్యూస్‌టుడే: దేహ దారుడ్యానికి క్రీడలు ఎంతో మేలు చేస్తాయని, శారీరక, మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని రాజానగరం ఎంఈవోలు రామన్నదొర, జ్యోతిప్రసాద్ అన్నారు. రాజానగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సంసాద్ ఖేల్ మహోత్సవ్ బాలికల-15 విభాగంలో పోటీలను వారు ప్రారంభించారు. మండలంలోని 17 పాఠశాలల నుంచి సుమారు 250 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రథమస్థానం సాధించిన వారు జిల్లా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. **విజేతలు:** వాలీబాల్, ఖోఖో- జడ్పీహెచ్‌ఎస్ (సంపత్‌నగరం), కబడ్డీ- రాజానగరం, బ్యాడ్మింటన్- పి.తుంగపాడు. **రన్నర్స్:** వాలీబాల్- జడ్పీహెచ్‌ఎస్ (రాజానగరం), కబడ్డీ- తోకాడ, ఖోఖో- పాలచర్ల, బ్యాడ్మింటన్- (లాలాచెరువు). ● యోగాలో ఎంపికైన విద్యార్థులు సి. హెచ్. భాగ్యశ్రీ, పి. ఆద్య (లాలాచెరువు), జె. మౌళి, కె. పూర్ణిమ (చక్రద్వారబంధం), కె. సంగీత (తోకాడ).

నాసిరకం పనులపై ఆందోళన

కడియం, న్యూస్‌టుడే: కడియం నుంచి జేగురుపాడు వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర కాలువ గట్టుపై నిర్మించనున్న బీటీ రహదారి పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు రూ. 2 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న రహదారిలో ప్రస్తుతం గుప్పెడు మట్టి వేయకుండానే చకచకా పనులు జరుగుతున్నాయి. పాత రహదారిని పూర్తిగా జేసీబీతో తొలుత ధ్వంసం చేశారు. ఏర్పడ్డ వ్యర్థాలను అక్కడి నుంచి తరలించాల్సి ఉండగా వాటిని తిరిగి రోలర్‌తో సర్దుతున్నారు. కాలువగట్టుపై నిర్మించే రహదారిలో ఈ నాసిరకం పనులపై స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రాజెక్ట్ డీఈ శ్రీనివాసరావును వివరణ కోరగా గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై ఎమ్మెల్యే గోరంట్ల స్పందిస్తూ పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

కెనాల్ రోడ్డులో నాసిరకం పనులు

ధరమ్ స్వరూప్ సేవ మరువలేనిది

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: ధరమ్ స్వరూప్ నకారా పెన్షనర్లకు చేసిన విశిష్ట సేవలను పరిగణలోకి తీసుకొని బుధవారం ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే సిబ్బంది పదవీ విరమణ అనంతరం భరోసాతో ఆనందంగా జీవిస్తున్నారంటే ఆనాడు నకారా చూపిన మార్గమేనని కొనియాడారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుని నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ విన్నకోట పవన్ కుమార్ చే ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారని తెలిపారు. ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ, కోశాధికారి ఉర్రింకల సత్యనారాయణ ప్రొఫెసర్ ఐవి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

రాజానగరం: లయన్స్ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో దివాన్‌చెరువులోని వీజేఎస్ ఫార్మసీ కళాశాలలో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎం.డి.ఉస్మాన్ షబ్బీర్ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ డి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేలం నోటీసు

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.48/2023 O.S.No.99/2020

Between:

కొవ్వూరి వీరరాఘవరెడ్డి ...డిక్రీహోల్డర్ (DHR)

And

దాసరి నాగలక్ష్మి కనకదుర్గ కృష్ణవేణి ...జడ్జిమెంట్ డెటార్ (JDR)

పై గ్రంథములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం (JDR) జడ్జిమెంట్ డెటార్ యొక్క షెడ్యూల్ ఆస్తి వేలం వేయించుటకు పిటీషన్ దాఖలు చేయగా, కోర్టువారు ది. 2-1-2026 ఉదయం గం. 10.30 ని॥లకు వేలం వేయించుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఆసక్తి గలవారు ఇతర వివరములు ఈ క్రింద సంతకం చేసిన అడ్వకేట్ గార్ని లేదా కోర్టు సజారత్ వార్ని సంప్రదించగలరు.

షెడ్యూల్: డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌కు చెందిన ఆలమూరు మండలం, బడుగువానిలంక గ్రామంలో గల

1వ ప్రతి: జిరాయితీ మెర్క భూమి రి॥ సర్వే నెం. 10 పూరా య. 7-91 సెంట్లులో గల య. 0-18 సెంట్లు భూమికి హద్దులు. **తూర్పు:** సర్వే నెంబరు 11/2 గల భూమి; పడమర: దాసరి రమణయ్య దాసరి సత్యనారాయణ గార్ల భూమి; **దక్షిణం:** రోడ్; **ఉత్తరం:** దాసరి రమణయ్య గారి భూమి.

2వ ప్రతి: జిరాయితీ మెర్క రి.సర్వే నెం. 11/2cలో పూరా య. 3-20 సెంట్లులో దక్షిణంవైపు గల య. 0.19 1/2 సెంట్లు భూమికి హద్దులు. **తూర్పు:** గట్టి గంగాధరరావు గారి భూమి; **పడమర:** రి॥ సర్వే నెంబర్ 10లో భూమి; **దక్షిణం:** రోడ్; **ఉత్తరం:** దాసరి రమణయ్య గారి భూమి.

పైన ఉదహరించిన హద్దుల మధ్యస్తమైన 1వ ప్రతి 0.18 సెంట్లు, 2వ ప్రతి య. 0.19 1/2 సెంట్లు వెరశి య. 0.37 1/2 సెంట్లు భూమి, అందలి సమస్తముయున్ను ఈజిమెంట్ హక్కులు సర్వం సహాయున్ను.

DHR విలువ రూ. 5,00,000.00

జడ్జిమెంట్ డెటార్ (JDR) విలువ రూ. (లేదు)

ఫీల్డ్ అసిస్టెంట్ విలువ : రూ. 15,40,000.00

సబ్ రిజిస్ట్రార్ వారి విలువ : రూ. 1,03,500.00

ఆలమూరు, వి.వి.వి.సత్యనారాయణ

ది. 18-12-2025. అడ్వకేట్, ఆలమూరు

గ్రామదేవతల ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనం: ఎమ్మెల్యే

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామదేవతల ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని అనపర్తిలో జరిగే గ్రామదేవత వీరుళ్ళమ్మతల్లి జాతర మహోత్సవాలకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించి ఉత్సవపనులకు పందిరిరాటను వేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రతిరూపంగా భావించే గరగను తలపై ధరించి గరగ గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షుడు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, తూర్పు డెల్టా కమిటీ వైస్‌ఛైర్మన్ తమలంపూడి సుధాకర్‌రెడ్డి, కూటమి నాయకులు మల్లిడి ఆదినారాయణరెడ్డి, మల్లిడి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సభ్యులను రప్పించి... సమావేశం జరిపించి

కోరం లేక 2 గంటలు ఆలస్యంగా ప్రారంభం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ మండల ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి అధికారులు నానా తంటాలు పడ్డారు. సమావేశం నిర్వహించడానికి 8 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరవ్వాలి. ఇద్దరు మాత్రమే రావడంతో అధికారులు మిగిలిన సభ్యులకు ఫోన్లు చేయడం, ఒకసారి వచ్చి వెళ్లండి, సమావేశం జరపడానికి తప్పనిసరిగా రావాలని వేడుకొన్నారు. ఒక్కొక్కరుగా 8 మంది వచ్చారు. సుమారు రెండున్నర గంటల ఆలస్యంగా ప్రారంభించారు. ఎంపీపీ వుల్లి వీరవెంకట సత్య సూర్య కుమారి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఎంపీడీవో ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. జలజీవన్ మిషన్ సక్రమంగా పనిచేయడం లేదని, సత్యసాయి తాగు నీరు రావడం లేదని, స్మశానం అభివృద్ధి, గ్రామాల్లోని రహదారులు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని, కాలువలు ఆక్రమణలు, గుర్రపుడెక్క తొలగించాలని, కోతులు, కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, మండల పరిషత్తు తరపున వాటిని పట్టించాలని తదితర సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయి. ఈవోపీఆర్డీ మహేశ్వర ప్రతాప్ బడ్జెట్ చదివి వినిపించారు. మధ్యలో నిలిచిపోయిన పాఠశాలల పనులకు ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు ఎంఈవో కుశలవదొర ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. వుల్లి బుజ్జిబాబు, బొరుసు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో అశోక్‌కుమార్

దర్శకుడు నల్లమిల్లి సూర్రెడ్డి మృతి



అనపర్తి గ్రామీణం: కళారంగానికి పూర్వవైభవం తీసుకురావాలనే తపనతో పనిచేసిన నాటకరంగ దర్శకుడు **నల్లమిల్లి సూర్రెడ్డి** (83) బుధవారం తుదిశ్వాస విడిచారు. అనపర్తి మండలం రామారెడ్డికి చెందిన సూర్రెడ్డి రంగస్థల నటుడిగా, దర్శకుడిగా, న్యాయనిర్ణేతగా రాణించారు. సేవలకుఅనపర్తి జాహ్నవి కల్చరల్ యూనిట్ ఆయన్ను కళాదదీచి బిరుదుతో సత్కరించింది. మూలారెడ్డి కళాపరిషత్ నిర్వాహకుడు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, జాహ్నవి నాటక సంస్థ అధ్యక్షుడు డా. తేతలి సత్యనారాయణరెడ్డి, ఘంటసాల ఆరాధన కమిటీ, నవయుగ నాట్యమండలి నిర్వాహకులు దుర్భా శ్రీరామమూర్తి, సత్తి వీర్రాఘవరెడ్డి, సీనియర్ పాత్రికేయుడు కర్రి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి సంతాపం తెలిపారు.

అంకుర పరిశ్రమలకు కళాక్రాంతి ప్రదర్శన

రాజానగరం: విద్యార్థులను అంకుర పరిశ్రమల (స్టార్టప్‌లు) స్థాపన దిశగా ఆలోచింపజేయడమే కళాక్రాంతి మేళా ముఖ్యఉద్దేశమని జీజీయూ ఉపకులపతి యు.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ అన్నారు. జీజీయూలో బుధవారం కళాకాంత్రిమేళా 2.0ను నిర్వహించారు. ఆహారం, ఫ్యాషన్, కళలు, ఆటలు వంటి విభిన్న ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ శర్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడతాయన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

కడియం: ప్రకృతి సేద్యంలో అధిక దిగుబడిని వస్తుందని ఏపీసీఎస్‌ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి తాతారావు సూచించారు. మురమండకు చెందిన వట్టికూటి జానకిరామయ్య క్షేత్రంలో ఎకరం విస్తీర్ణంలో డ్రమ్ సీడర్‌తో విత్తనాలు నాటారు. ఎకరాకు బయోచార్ 100కేజీలు వాడాలని సూచించారు. ఈ విధంగా సాగుచేస్తే 30శాతం నికర ఆదాయం పెరుగుతుందని రైతులకు వివరించారు. ఏవో శ్రీనివాస్, జెడ్పీఎన్ఎఫ్ సిబ్బంది, వ్యవసాయశాఖ సహాయకులు పాల్గొన్నారు.



(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

క్రిస్మస్ కాంతులు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఉండ్రాజవరంలోని పురాతన లూథరన్ చర్చి వద్ద ఏసు క్రీస్తు, మేరీమాత, ఏసు క్రీస్తు జననం తదితర ఘట్టాలను తెలిపేలా విద్యుత్తు దీపాలంకరణ చేశారు. ఆ కూడలి కాంతులీనుతుండటంతో ఆసక్తిగా పలువురు తిలకిస్తున్నారు. చర్చివద్ద అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు, రేపు

కొవ్వూరు పట్టణం, దేవరపల్లి: వార్షిక మరమ్మతు పనుల్లో భాగంగా ఈనెల 18, 19 తేదీల్లో పంగిడి ఉప కేంద్రం పరిధిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఈఈ నారాయణ అప్పారావు బుధవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. ఐ.పంగిడి, కాపవరం, గోవర్ధనగిరిమెట్ట గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు. ● యర్నగూడెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం గురు, శుక్రవారాలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ తెలిపారు.

రాధాకృష్ణులకు ధనుర్మాసం పూజలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని వేలివెన్నులో రాధాకృష్ణులకు ప్రత్యేక అలంకరణ, పూజలు, తిరుప్పావై పారాయణం బుధవారం చేశారు. పలు ఆలయాల్లో విశేషంగా అర్చనలు నిర్వహించారు.

జిల్లాస్థాయి సైన్సు ప్రదర్శనకు ఎంపిక

పెరవలి: పెరవలి మండలం కానూరు అక్కిన చంద్రయ్య జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి సైన్సు ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారు. పెరవలి మండలం స్థాయిలో నిర్వహించిన వివిధ సైన్స్ పోటీల్లో మూడు విభాగాల్లో వీరు విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేతల విజయకుమార్ తెలిపారు. వీరికి ఉపాధ్యాయులు పద్మలత, జాన్సీరాణి, దుర్గ తర్ఫీదు ఇచ్చారని తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కల నెరవేరింది.. కొలువు దక్కింది

✦ నియామక పత్రాలు అందుకున్న కానిస్టేబుళ్ల మనోగతం

దేవరపల్లి, న్యూస్‌టుడే: నిరంతర తపన.. అలుపెరగని సాధన ఫలించాయని నియామక పత్రాలు అందుకున్న కానిస్టేబుళ్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సక్రమంగా విధులు నిర్వర్తించి నేరాలు లేని సమాజాభివృద్ధికి కృషి చేస్తామని అంటున్నారు. ఏళ్లనాటి కల నెరవేరేలా చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. తమ మనోగతాన్ని న్యూస్‌టుడేతో పంచుకున్నారిలా..

అన్నీ అన్నయ్య వల్లే..

మా అన్నయ్య ఆర్మీలో చేస్తున్నాడు. తనను చూస్తూ పోలీస్ అవ్వాలనుకున్నా. ఆ విధంగా అన్నయ్య ప్రోత్సాహించడంతోనే అహర్నిశలు శ్రమించా. నా కష్టానికి ఫలితం దక్కింది.

-గెల్ల పండుబాబు, గౌరీపట్నం

ఉద్యోగం చేస్తూనే..

నేను మెకానికల్ ఇంజినీరింగ్ చదివి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నా. వచ్చే జీతంలో కొంత ఇంటికి పంపి మిగతావాటితో శిక్షణ తీసుకునేవాడిని. బ్యాంకింగ్, రైల్వే, ఎస్సై ఉద్యోగాలకు అనేక సార్లు ప్రయత్నం చేశా. ఎస్సై ఉద్యోగం ఈవెంట్‌లో పోయినా పోలీస్ శాఖలో కొలువు రావడం సంతోషంగా ఉంది.

-గోపిశెట్టి లక్ష్మీ శ్రీనివాస్, కొత్తగూడెం

అమ్మకు సాయంగా ఉంటూ...

నాకు 17 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు నాన్న అనారోగ్యంతో మృతి చెందారు. అమ్మ ఆశ కార్యకర్తగా చేస్తూ టిఫిన్ దుకాణం నడిపేది. నేను చదువుకుంటూనే అమ్మకు పనుల్లో సాయంగా ఉండేవాడిని. ఆర్మీ, పోలీస్ శాఖల్లో కొలువు సాధించి దేశసేవ చేయాలని కలలు కనేవాడిని. నా ఆరేళ్ల కల కూటమి ప్రభుత్వంతో నెరవేరింది.

- బొడ్డు రవితేజ, యర్నగూడెం

ఉప ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ శేషారావు

పెరవలి, న్యూస్‌టుడే: పెరవలిలో ఈనెల 20న నిర్వహించే ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బహిరంగ సభను కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. పెరవలి మండలం కానూరులోని ఓ ఫంక్షన్ హాలులో సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి దుర్గేష్ వర్చువల్‌గా హాజరయ్యారు. శేషారావు మాట్లాడుతూ ఎన్నో గ్రామాలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని పెరవలి నుంచి ఉపముఖ్యమంత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. కూటమి నాయకులు భూపతి ఆదినారాయణ, ప్రియాసౌజన్య, వెంకటరామకృష్ణమ్మ, సత్యనారాయణ, రవి, రామకృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498, ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

ఉ॥ 10 - మ॥ 1

వ్యర్థాలు తొలగించారు

స్పందనకు స్పందనం

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలోని ఆర్య వైశ్య కల్యాణ మండపం సమీపంలోని రామాలయం వెనుక వ్యర్థాలు పేరుకుపోయాయి. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి రవికిషోర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పరిష్కరించారు.

వసూలు చేసిన అదనపు ఫీజు వెనక్కి

నిడదవోలు: కాటకోటేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజు పేరుతో అదనంగా వసూలు చేసిన నగదులో కొంత మొత్తాన్ని వెనక్కి అందించారు. నిబంధనల ప్రకారం ఒక్కొక్కరి నుంచి రూ.125 పరీక్ష ఫీజు కట్టించుకోవలసి ఉండగా రూ.400 వసూలు చేశారు. దీనిపై ఈనెల 17న 'అసలు కంటే కొసరు ఎక్కువ' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. దీంతో విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక తరగతుల సమయంలో ఒక్కో విద్యార్థికి రూ.200 వెనక్కి ఇచ్చారు.

ఈనాడు కథనాలకు స్పందన

పుస్తకాలు అందించారు

కొవ్వూరు పట్టణం: 'మూడు నెలలుగా మూలన పెట్టేశారు' శీర్షికన ఈనెల 17న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి కమిషనర్ వెంకటేశ్వర్లు స్పందించారు. వయోజన విద్య శాఖ ద్వారా వచ్చిన 'అక్షరం' పుస్తకాలను పట్టణంలోని 10 సచివాలయాలకు బుధవారం పంపించారు.

మట్టిని తొలగించారు

దేవరపల్లి: దేవరపల్లి మండలం దుద్దుకూరులోని చెరుకుమిల్లి వెళ్లే రహదారిలో తాగునీటి పైపులైన్ కోసం తీసిన మట్టిని అధికారులు తొలగించారు. మట్టి రహదారి పక్కనే వదిలేయడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారని 'తవ్వి.. వదిలేశారు' శీర్షికన ప్రచురించిన వార్తకు పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు స్పందించారు.

పుష్కర కార్యాచరణతో కొవ్వూరు అభివృద్ధి

కొవ్వూరు పట్టణం: రాబోయే పుష్కరాల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా కొవ్వూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు పురపాలక సంఘ అత్యవసర, బడ్జెట్ ప్రత్యేక సమావేశాలను ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడో శ్రేణిలో ఉన్న పురపాలక సంఘానికి ఆదాయం రూ.7 కోట్లకు పైగా వస్తోందని, దీంతో ప్రథమ శ్రేణిగా స్థాయి పెంచాలని పురపాలక శాఖ మంత్రి నారాయణను కోరామన్నారు. పురపాలక సంఘం ఏర్పాటై 60 ఏళ్లు పూర్తయినందున వజ్రోత్సవ వేడుక జరపాలని యోచిస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పుష్కరాల ప్రణాళిక అమలుకు రూ.450.70 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రికి, ఆయా శాఖల మంత్రులు, అధికారులకు అందించామన్నారు. ఛైర్‌పర్సన్ రత్నకుమారి, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, 9, 22 వార్డుల కౌన్సిలర్లు పిల్లలమర్రి మురళీకృష్ణ, కంఠమణి రమేష్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ● 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.1.25 కోట్ల మిగులు అంచనాలతో సంఘ బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించింది. సాధారణ ఆదాయం, వివిధ పన్నుల ద్వారా రూ.12.79 కోట్లు ఆదాయం రానుందని, ఖర్చులుగా రూ.10.62 కోట్లు అంచనా వేశారు. 2025-26 ముగింపు నిల్వగా ఉన్న రూ.21.96 కోట్లను ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రారంభ నిల్వగా చూపించారు.

మాట్లాడుతున్న తెదేపా పక్ష నాయకుడు చిన్ని

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

చాగల్లు, కొవ్వూరు పట్టణం: అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. చాగల్లు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మట్టా వీరాస్వామి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. మండల పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సభ్యులు ఆమోదించారు. చాగల్లు మండలంలో ప్రధానమైన రెండు రహదారులు నిర్మాణం కానున్నాయన్నారు. చాగల్లు మండలంలో హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణం, మరమ్మతు పనులకు రూ.3.19 కోట్లు మంజూరయ్యాయన్నారు. సమావేశానంతరం అంగన్‌వాడీ సిబ్బందికి చరవాణులను అందించారు. ఎంపీడీవో ఆర్.శ్రీదేవి, సీడీపీవో కె.నాగలక్ష్మి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

మాట్లాడుతున్న సహాయ ఖజానా అధికారి పద్మావతి

కొవ్వూరు పట్టణం, నల్లజర్ల, తాళ్లపూడి, నిడదవోలు, న్యూస్‌టుడే: సమాజంలో క్రమశిక్షణ, నైతిక విలువలకు ప్రతీకగా పెన్షనర్లు నిలుస్తారని కొవ్వూరు సహాయ ఖజానా అధికారి బి.పద్మావతి అన్నారు. కొవ్వూరులోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మడిచర్ల రామచంద్రరావు అధ్యక్షతన పెన్షనర్ల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. 75 సంవత్సరాలు నిండిన 25 మంది పెన్షనర్లను అతిథులు, సంఘ ప్రతినిధులు పూలమాలలు, శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ● నల్లజర్ల మండల పరిషత్తు సమావేశ హాలులో విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఎస్.ఎం.అలీ సాహెబ్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు సకాలంలో పెన్షన్ పొందడానికి డి.ఎస్.నకారా చేసిన పోరాటమే కారణమన్నారు. ఉత్తమ సేవలందించిన సీనియర్ పెన్షనర్లు సత్యనారాయణ, పుష్పలీలను సన్మానించారు. ● తాళ్లపూడి మానవత సంస్థ ఆధ్వర్యంలో ఎన్.సూర్యనారాయణ, కె.రామచంద్రరావు, పి.వీరభద్రరావు, బి.సత్యవతిలను సత్కరించారు. మానవత సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసు వారి సేవలను కొనియాడారు. ● నిడదవోలులో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో జీఎస్‌వీ కృష్ణారావు, కె.కృష్ణమూర్తి, కేజేకే సామ్రాజ్యం, మల్లుల అన్నపూర్ణ, మల్లుల కృష్ణమూర్తి, సింహాద్రి నాగేశ్వరరావు, దేవరకొండ మృత్యుంజయరావు, బండి రామారావు, కె.సుబ్బారావులను సత్కరించారు.

నిడదవోలు: పెన్షనర్లను సత్కరిస్తున్న సంఘ నాయకులు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: చాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. మండల స్థాయిలోని ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు వచ్చి పలు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. బ్రాహ్మణగూడెం జడ్పీ విద్యార్థులు రూపొందించిన మల్టీపర్పస్ ఫ్లోర్ క్లీనర్ ప్రదర్శనకు ప్రథమ, కలవలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ హౌస్ ప్రదర్శనకు ద్వితీయ స్థానం దక్కాయి. ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వాసవి, సైన్స్ ఉపాధ్యాయులు, రాళ్లపల్లి వరప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

దేవరపల్లి: దేవరపల్లిలోని శ్రీ హర్షవర్ధన్ పాఠశాలలో విద్యార్థులకు శక్తి యాప్, 112 అత్యవసర సేవలు, పోక్సో చట్టాలపై శక్తి టీమ్ అవగాహన కల్పించింది. శక్తి టీమ్ ఏఎస్సై గంగాధర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

దేవరపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న వీధిలో గత 45 రోజుల నుంచి తాగునీరు లేక సుమారు 20 కుటుంబాలు అవస్థలు పడుతున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బుధవారం ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. అధికారులు స్పందించి తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

అధ్వానంగా ఏటిగట్టు

గోదావరి ఏటిగట్టు పలు ప్రాంతాల్లో అధ్వానంగా మారింది. ప్రధానంగా నిడదవోలు మండలం జీడిగుంట-పెండ్యాల మధ్య ఏటిగట్టుపై నుంచి భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో గట్టుపై పలు ప్రాంతాల్లో భారీ గోతులు ఏర్పడ్డాయి. గుంతలు పూడ్చేందుకు భారీ రాళ్లు వేయడంతో మరింత ప్రమాదకరంగా మారింది. అభివద్ధికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

పని చేయని నీటి శుద్ధి పథకం

కొవ్వూరు పట్టణ శివారులోని ఐసీడీఎస్, మండల సమాఖ్య కార్యాలయాల ప్రాంగణంలో దాతలు ఏర్పాటుచేసిన నీటి శుద్ధి యంత్రం పని చేయడం లేదు. దాతల సంకల్పం నెరవేరకపోగా రెండు కార్యాలయాల్లో ఉద్యోగులు, వివిధ పనులపై అక్కడికి వచ్చే వారికి దాహం తీరే దారి కనిపించడం లేదు. సమస్యపై సీడీపీవో నాగలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా రూ.7,500 ఖర్చుతో మరమ్మతులు చేయించామన్నారు. కొన్ని రోజుల క్రితం మోటారు పాడైందన్నారు. – న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

అవీ ఇవీ అన్నీ

చిన్నారులకు ఉచిత వైద్యశిబిరం

తాళ్లపూడి: తాళ్లపూడిలోని సాయి స్ఫూర్తి ఆసుపత్రిలో ఈ నెల 18వ తేదీ నుంచి మూడు రోజులపాటు చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సీఈవో విజయరాజు తెలిపారు. 5 ఏళ్ల నుంచి 15 ఏళ్లలోపు ఉన్న చిన్నారులకు దంత, నేత్ర, చెవి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు.

అవశేషాలు తగలబెట్టొద్దు

ఉండ్రాజవరం: సార్వా వరి సాగు తరువాత పొలంలో గడ్డి, ఇతర అవశేషాలు తగలబెడితే భూసారం క్షీణిస్తుందని మండల వ్యవసాయాధికారి బి.రాజారావు అన్నారు. దమ్మెన్ను, వేలివెన్ను తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కరపత్రాలను అందజేశారు.

షర్మిల పుట్టినరోజు వేడుకలు

నిడదవోలు: రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల పుట్టినరోజు వేడుకలను నిడదవోలులో బుధవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త భద్రం దొర, నాయకులు మురళీకృష్ణ, అభిషత్తుడు కేకు కోసి పంచిపెట్టారు.

కళాశాలకు ప్రింటర్ అందజేత

నిడదవోలు: నిడదవోలు మోడరన్ రూఫ్ బాలికల జూనియర్ కళాశాలకు పట్టణానికి చెందిన విశ్రాంత ఆంగ్ల అధ్యాపకురాలు లక్ష్మిగౌరీ, సత్యనారాయణ దంపతులు లేజర్ ప్రింటర్‌ను బుధవారం అధ్యాపకురాలు బట్టు గీతాంజలికి అందించారు. వారిని అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించారు.

పల్స్ పోలియోపై సమావేశం

దేవరపల్లి, తాళ్లపూడి: దేవరపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ దుర్గారావు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. మండలంలో 5 సంవత్సలోపు చిన్నారులను 9,450 మందిని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. సుమారు 67 పల్స్ పోలియో బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. ● తాళ్లపూడి మండలపరిషత్తు కార్యాలయంలో పల్స్‌పోలియో కార్యక్రమ పోస్టర్‌ను డిప్యూటీ ఎంపీడీవో వీరన్న ప్రదర్శించారు. సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు.

క్రీస్తు బోధనలు అనుసరించాలి

కొవ్వూరు పట్టణం: నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించమన్న క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని గ్లోబల్ పీస్, కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ ఎక్సలెన్స్-2025 పురస్కారాలను బుధవారం అందించారు. కొవ్వూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ కోసం కృషి చేసిన డాక్టర్ రొడ్డ విజయశ్రీ (ఏలూరు), డాక్టర్ విప్పర్తి ఐజాక్ న్యూటన్ పండు (నిడదవోలు)లకు పురస్కారాలను అసోసియేషన్ ద్వారా అందించామన్నారు.

గోదావరిలో పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

పెనుగొండ గ్రామీణ: గోదావరిలో పడి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందిన వైనమిది. పెనుగొండ ఎస్సై కె.గంగాధరరావు కథనం మేరకు.. పెరవలి మండలం పిట్టలవేమవరానికి చెందిన పడాల రఘునాథరెడ్డి(35) హైదరాబాద్‌లోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఈ నెల 16న సాయంత్రం స్నేహితులతో కలిసి సిద్ధాంతం వంతెన వద్దకు వచ్చిన రఘునాథరెడ్డి కాలకృత్యాలు తీర్చుకోవడానికి గోదావరి ఒడ్డుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడి గల్లంతయ్యారు. జాలర్లతో గాలింపు చేపట్టగా కొంతసేపటికి మృతదేహాన్ని గుర్తించారు. రఘునాథరెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తమ్ముడు ఫణీంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు

దేవరపల్లి: రహదారిపై గడ్డిబొమ్మను దహనం చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేశామని సీఐ బి.నాగేశ్వర్ నాయక్ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, పీసీసీ కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ ఆధ్వర్యంలో దేవరపల్లి బస్‌స్టాండ్ కూడలిలో గడ్డిబొమ్మను దహనం చేశారు. పాల్గొన్న పలువురు నాయకులపై కేసు నమోదు చేశామన్నారు.

యువతిని మోసగించిన వ్యక్తిపై..

నిడదవోలు: పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసగించిన ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సమిశ్రగూడెం పోలీసులు తెలిపారు. మండలంలోని ఓ యువతి హైదరాబాద్‌లో ఉన్న సమయంలో అన్నవరం సమీపంలోని జి.కొత్తపల్లికి చెందిన ఏసోబు ప్రేమిస్తున్నానని చెప్పి నమ్మించి మోసగించాడన్నారు. దీనిపై యువతి చేసిన ఫిర్యాదు మేరకు కేసు చేశామన్నారు.

భార్య అదృశ్యంపై ఫిర్యాదు

నల్లజర్ల: అనంతపల్లి గ్రామానికి చెందిన ఒల్లు అప్పారావు తన భార్య ఈ నెల 8న అదే గ్రామంలో ఉన్న పుట్టింటికి వెళ్లి వస్తానని చెప్పి కనిపించలేదని నల్లజర్ల పోలీసులను ఆశ్రయించాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నల్లజర్ల ఎస్సై దుర్గాప్రసాద్ బుధవారం తెలిపారు.

మారెమ్మ ఆలయంలో చోరీ

ఉండ్రాజవరం: వేలివెన్ను పరిధిలో మారెమ్మతల్లి ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. హుండీ పగుల గొట్టి నగదును కాజేశారు. కాల్దరి పరిధిలో నాలుగు చోట్ల పొలంలో విద్యుత్తు మోటార్లను దొంగిలించారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నిడదవోలు: రహదారి ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటనపై కేసు నమోదు చేసినట్లు సమిశ్రగూడెం పోలీసులు తెలిపారు. గోపవరానికి చెందిన శ్రీమంతుల శ్రీనివాస్ బుధవారం ద్విచక్రవాహనంపై గోపవరం నుంచి మద్దూరు వంతెన వైపు వెళ్తుండగా ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొనడంతో గాయాలైనట్లు తెలిపారు.

గాంధీజీ పేరు కొనసాగించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేయడం సరికాదని ఏఐసీసీ సభ్యురాలు అమర్‌జహబేగ్ అన్నారు. కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త ఎండీ ఫసీయుల్లాబేగ్ ఆధ్వర్యంలో కాపవరంలోని గాంధీజీ విగ్రహం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. విగ్రహానికి పూలమాలలు వేశారు. ఉమ్మడి పశ్చిమ జిల్లా కాంగ్రెస్ పూర్వాధ్యక్షులు ఎండీ రఫీయుల్లాబేగ్, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లారావు, సుబ్బారావు, సత్యనారాయణ, రవికుమార్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఏఐసీసీ సభ్యురాలు అమర్‌జహబేగ్, నాయకులు

ఆలయాల ట్రస్ట్‌బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

పెరవలి: పెరవలి మండలం తీపర్రు ఆలయాల ట్రస్ట్‌బోర్డు ప్రమాణస్వీకారం బుధవారం నిర్వహించారు. ఈడుపుగంటి రత్తమ్మ ధర్మసత్రం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ బలుసు వెంకట్రావు, కోడూరి వెంకట సత్య రామకృష్ణ ప్రసాద్, కరుటూరి శ్రీదేవి, ఈతకోట కుమారి, దిగుమర్తి సతీష్, పిల్లాడ సూర్య త్రిమూర్తులు, నందమూరి యశోధ, గెడా సుహాసిని, ఆంధ్ర గంగాభవానీ, నల్లి కుమారిలతో ప్రమాణస్వీకారం చేయించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా ఎన్నమినేని ఉదయభాస్కరరావు, బాలత్రిపుర సుందరి దేవి సమేత రాజరాజ నరేంద్రస్వామి దేవస్థానం కమిటీ ఛైర్మన్‌గా దాయన హరినాథ్ బాబులతో కార్యనిర్వహణాధికారి రామయ్య ప్రమాణస్వీకారం చేయించారు.

సభ్యులతో కూటమి నాయకులు

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రాధాన్యతా క్రమంలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. చాగల్లు నుంచి నందమూరు వెళ్లే మార్గంలో ఉన్న పడాల పుంత రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులు రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణం కానుందన్నారు. చాగల్లు గ్రామ తెదేపా అధ్యక్షుడు దొంగ రామకృష్ణ, డొక్కు పార్వతి, ఊనగట్ల సొసైటీ అధ్యక్షుడు బొల్లిన శివ నాగేంద్ర, తాళ్లూరి హరిశ్చంద్ర ప్రసాద్, తాళ్లూరి శ్రీను, జొన్నకూటి సుబ్బారావు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత

కొవ్వూరు పట్టణం, దేవరపల్లి, నల్లజర్ల, ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత ఉంటుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు అల్లూరి నాగరత్నం జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి సంసద్ ఖేల్ మహోత్సవ్- 2025 కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. త్రోబాల్ క్రీడాకారులతో కొద్దిసేపు ఆడి ఉత్సాహపర్చారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సాధిస్తే ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. ఎంపీపీ సత్యనారాయణ, ద్విసభ్య కమిటీ సభ్యులు సుబ్బరాయచౌదరి తదితరులు పాల్గొన్నారు. ✦ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని ఎంపీపీ కెవికె.దుర్గారావు అన్నారు. దేవరపల్లిలోని అంబటి సత్యనారాయణ జడ్పీ ఉన్నత పాఠశాలలో కూటమి నాయకులతో కలిసి ఆయన పోటీలను ప్రారంభించారు. జనసేన ఇన్‌ఛార్జి సువర్ణరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మునీశ్వరరావు, దుర్గారావు, సొసైటీ అధ్యక్షులు రామారావు, ఎంఈవో అప్పారావు పాల్గొన్నారు. ✦ నల్లజర్ల సొసైటీ ఛైర్మన్ రావూరి వెంకటరమణ స్థానిక జిల్లా ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడలు ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్ఫూర్తిని అలవర్చుకోవాలి

నల్లజర్ల: క్రీడలను ప్రారంభిస్తున్న సొసైటీ ఛైర్మన్ వెంకటరమణ

కొవ్వూరు పట్టణం: త్రోబాల్ క్రీడాకారులతో ఎమ్మెల్యే ముప్పిడి

స్ఫూర్తిని అలవర్చుకోవాలి..

నిడవోలు, ఉండ్రాజవరం, గోపాలపురం: నిడదవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో సత్యనారాయణ పోటీలు ప్రారంభించారు. ఎంపీపీ భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు కె.సూరిబాబు పాల్గొన్నారు. ✦ ఉండ్రాజవరంలో పోటీలను తెదేపా నాయకుడు వెంకటసుబ్రహ్మణ్యం ప్రారంభించారు. సర్పంచి నరేంద్రబాబు, ఎంఈవోలు శారదజ్యోత్స్న, సక్సేనారాజు పాల్గొన్నారు. ✦ గోపాలపురంలో ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపీపీ ఉండల్లి సత్యనారాయణ, ఎంపీడీవో రాజ్ మనోహర్‌లు పోటీలను ప్రారంభించారు.

మలకపల్లిలో పారిశుద్ధ్య పనులు

తాళ్లపూడి: మండలంలోని మలకపల్లిలో ఓ మహిళకు స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణ కావడంతో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఆ శాఖ ఆదేశాల మేరకు పంచాయతీ సర్పంచి రాపాక రాజేశ్వరి, ఇన్‌ఛార్జి కార్యదర్శి కామేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వైద్యులు అన్నపూర్ణ, సుచందన పర్యవేక్షణలో వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. జ్వరాలు తదితర వాటిపై సర్వే చేపట్టారు.

పదోతరగతి మోడల్ పేపర్ పుస్తకాలు విడుదల

పెరవలి, న్యూస్‌టుడే: పదోతరగతి మోడల్ పేపర్ పుస్తకాలను ఎంఈవోలు బాలసుబ్రహ్మణ్య స్వరూప్, షేక్ సూర్జాన్‌లు బుధవారం విడుదల చేశారు. వీటిని మండలవనరుల కేంద్రంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించారన్నారు. యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నిడదవోలు: విద్యుత్తు ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ అనుబంధ సంస్థ ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.రాఘవరెడ్డి అన్నారు. నిడదవోలు డివిజన్ సంఘ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు ఎన్.చంద్రరావు, యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు బి.నాగేశ్వరరవు, పీఎస్ఎస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

(c) eenadu

వైద్యురాలి దొడ్డమనసు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఒక రోగికి మూత్రపిండాన్ని ఇచ్చేందుకు ఒక వైద్యురాలికి (58) జస్టిస్ సూరజ్ గోవింద రాజ్ అనుమతించారు. మూత్రపిండాన్ని దానం చేసేందుకు అవయవ మార్పిడి సమితి నిరాకరించడాన్ని ప్రశ్నిస్తూ ఆమె ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తాను స్వచ్ఛందంగా ఎటువంటి లాభం లేకుండా మూత్రపిండాన్ని దానం చేస్తున్నానని ఆమె పేర్కొనడం ప్రస్తావనార్హం. ఓ రోగి విషయంలో ఆమె చూపుతున్న శ్రద్ధను నెటిజన్లు మెచ్చుకున్నారు.

రాష్ట్రపతి ముర్ముకు స్మరణిక అందిస్తున్న గహ్లోత్

రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు

మైసూరు, న్యూస్‌టుడే : మండ్య జిల్లా మళవళ్లిలో సుత్తూరు మఠం నిర్వహిస్తున్న జాతర మహోత్సవాలను ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. మైసూరు నుంచి తిరుపతికి ప్రత్యేక విమానంలో బుధవారం బయలుదేరి వెళ్లారు. మైసూరు ఎంజీ రోడ్డులోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో ముర్ముకు గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఒక స్మరణికను అందజేశారు. మండకళ్లి విమానాశ్రయంలో ఆమెకు జిల్లాధికారి లక్ష్మీనారాయణరెడ్డి, నగర పోలీసు కమిషనర్ సీమా లాట్కర్, ఇతర అధికారులతో కలిసి గహ్లోత్ వీడ్కోలు పలికారు.

సభాపర్వం.. వాయిదాలే సర్వం

- గృహలక్ష్మి నిధులపై గొడవ
- నేషనల్ హెరాల్డ్ కేసు.. రచ్చ

స్పీకర్ వెల్ వద్ద ధర్నా చేస్తున్న భాజపా సభ్యులు

ఈనాడు, బెళగావి : శీతాకాల సమావేశాల్లో వాయిదాలతో సభ గందరగోళంగా మారింది. బెళగావి సువర్ణసౌధలో బుధవారం.. గంట ఆలస్యంగా ప్రారంభమైన సభకు మూడు సార్లు వాయిదాలతో, ఓసారి విపక్షాల వాకౌట్‌తో అంతరాయం కలిగింది. జీరో అవర్‌లో నేషనల్ హెరాల్డ్ కేసుపై చర్చకు అభ్యంతరాలు, గృహలక్ష్మి నిధులపై మంత్రి ఇచ్చిన తప్పుడు సమాచారాలపై సభ గందరగోళంగా మారింది. ఇక ఉత్తర కర్ణాటక సమస్యలపై చర్చలకు బుధవారమే ముఖ్యమంత్రి బదులివ్వాల్సి ఉన్నా అనారోగ్యం కారణంగా గురువారానికి ఆ ఘట్టం వాయిదా పడింది. శాంతిభద్రతలపై భోజన విరామం తర్వాత విపక్ష సభ్యుల సుదీర్ఘ చర్చలు, అనంతరం కాలింగ్ అటెన్షన్ వ్యవహారాలతో సభ ముగిసింది. కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ నివేదిక, పలు బిల్లులు సభలో ప్రవేశపెట్టారు.

క్షమాపణకు పట్టు

గతవారం గృహలక్ష్మి నిధుల జమపై భాజపా సభ్యుడు మహేశ్ టెంగినకాయ అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్.. తప్పుడు సమాచారం ఇచ్చారు. ఫిబ్రవరి, మార్చి నెలల కంతులు చెల్లించలేదని విపక్ష నేత ఆర్.అశోక్ ఆరోపించారు. సభకు తప్పుడు సమాచారం ఇచ్చిన మంత్రి 1.40 కోట్ల మహిళలకు క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాలు మొదలు కాకుండానే విపక్ష సభ్యులు ఈ డిమాండ్ చేశారు. పలుమార్లు స్పీకర్ యు.టి.ఖాదర్ సర్దిచెప్పినా వినని విపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. ఈ సమయంలో సభను వాయిదా వేశారు. అనంతరం మంత్రిని స్పీకర్ తన కార్యాలయానికి రప్పించి వివరణ ఇవ్వాలని సూచించారు. అనంతరం మొదలైన సభలో మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ తాను అన్ని నెలల నిధులు విడుదల అయినట్లు భావించాను. అనంతరం పరిశీలించగా రెండు నెలల కంతులు చెల్లించలేదని తెలిసింది. తన సమాచారంతో ఎవరైనా బాధపడి ఉంటే విషాదాన్ని వ్యక్తం చేస్తామన్నారు. మంత్రి వివరణతో సంతృప్తి చెందని విపక్ష సభ్యులు క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. ఈ సమయంలో వాగ్వాదం చెలరేగింది. తన సమాచారంపై అభ్యంతరం చెప్పిన భాజపా సభ్యులు సురేశ్ కుమార్‌కు క్షమాపణ చెబుతున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత విపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయటంతో కేవలం మహిళ కావటంతోనే తనపై పట్టు సాధిస్తున్నారంటూ మంత్రి ఆవేదన వ్యక్తం చేయటంతో మరోసారి సభలో వాగ్వాదాలు చెలరేగాయి. మంత్రి నేరుగా క్షమాపణ చెప్పకపోవటంతో అసంతృప్తి చెందిన విపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

ఆ చర్చ కుదరదు

శూన్యవేళ కాంగ్రెస్ సభ్యుడు పొన్నణ్ణ లేవనెత్తిన 'నేషనల్ హెరాల్డ్' కేసుపైనా సభలో రభస మొదలైంది. 'మంగళవారం ఈ కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు ఈడీ, సీబీఐ తీరును తప్పుబట్టింది. కేంద్ర ప్రభుత్వం విపక్ష నేతలు, భాజపాయేతర రాష్ట్రాలను వేధించేందుకు ఈడీ, సీబీఐ వ్యవస్థలను దుర్వినియోగం చేసుకుంటున్నాయి. ఈ కేసులో కర్ణాటక ఉప ముఖ్యమంత్రికీ తాఖీదులు ఇచ్చారు. ఈ విషయంపై చర్చకు అవకాశం ఇవ్వాలి' అని పొన్నణ్ణతో పాటు శివలింగేగౌడ కోరారు. విధానసభలో సభ్యులు కానివారు, రాష్ట్రానికి సంబంధం లేని, ప్రజా ప్రయోజనం కాని ఈ విషయంపై చర్చకు అవకాశం లేదని విపక్ష సభ్యులు అభ్యంతరం చెప్పారు. ఈ సమయంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటా మాటా పెరగటంతో సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్.కె. పాటిల్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థల్లో భాగమైన ఈడీ, సీబీఐలపై ఏ సభలోనైనా చర్చకు అవకాశం ఉందన్నారు. స్పీకర్ మాట్లాడుతూ ఈ వ్యవహారంపై సభా నియమాల ప్రకారం(59-ఏ) విధానసభలో చర్చకు అవకాశం లేదని రూలింగ్ ఇచ్చారు.

సమరయోధులు, స్థానిక వేషధారణతో సమావేశాలను వీక్షిస్తున్న విద్యార్థులు

ముఖ్యమంత్రికి అనారోగ్యం

ఈనాడు, బెళగావి : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకున్నారు. బుధవారం ఉదయం సువర్ణసౌధ ముంగిట మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నేషనల్ హెరాల్డ్ కేసు కొట్టివేత, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం(నరేగా) పేరు మార్పుపై అధికార పక్ష నేతలంతా చేపట్టిన ఆందోళనలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం సభకు హాజరయ్యే సమయంలో కడుపునొప్పితో బాధపడ్డారు. కొద్దిసేపు తన కార్యాలయంలో విశ్రాంతి తీసుకున్న ముఖ్యమంత్రిని ఆయన కుమారుడు డాక్టర్ యతీంద్ర సిద్ధరామయ్య పరీక్షించారు. గ్యాస్ట్రిక్ సమస్యతో తండ్రి బాధపడుతున్నారని యతీంద్ర వెల్లడించారు. అనంతరం ముఖ్యమంత్రిని నగరంలోని విశ్రాంతి భవనానికి తరలించారు. విశ్రాంతి తీసుకుంటున్న ముఖ్యమంత్రిని విపక్ష నేత ఆర్.అశోక్, మంత్రులు రమేశ్‌జార్ఖిహొళి, లక్ష్మీ హెబ్బాళ్కర్, భైరతి సురేశ్‌తో పాటు విపక్ష సభ్యులు రమేశ్ జార్ఖిహొళి, జి.టి.దేవేగౌడ తదితరులు పరామర్శించారు. రాత్రి సమయానికి ముఖ్యమంత్రి ఆరోగ్యం కుదుటపడుతుందని చెప్పిన యతీంద్ర గురువారం సభకు హాజరవుతారని ప్రకటించారు. ఉత్తర కర్ణాటక సమస్యలపై ఉభయ సభల చర్చలకు ముఖ్యమంత్రి నేడు బదులివ్వాల్సి ఉంది.

కంచే చేను మేస్తే ఎలా?

ఈనాడు, బెళగావి : రాష్ట్రంలో శాంతి భద్రతలపై విపక్ష సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో దోపిడీలు, జైళ్లలో అక్రమాలు, మాదక ద్రవ్యాల మాఫియా, బాల, బాలికల అపహరణ కేసులు గణనీయంగా పెరిగాయని విపక్ష నేత ఆర్.అశోక్ ఆరోపించారు. ప్రత్యేక చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ జైళ్లలో నిందుతుల నేర ప్రమాణాల ప్రకారం వారికి సదుపాయాలు కల్పించే వ్యవస్థలున్నాయి. జైలు అధికారులు నేరగాళ్లతో కుమ్మక్కై వారికి అవసరమైన విలాస వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నారని అశోక్ ఆరోపించారు.

దిగువ సభలో మాట్లాడుతున్న విపక్ష నేత అశోక్

దర్శన్, గుబ్బచ్చి శ్రీను, ఐసిస్ సభ్యుడు జుహద్ హమీద్ షకీల్ వంటి కరడుగట్టిన నిందితులు ఇష్టారాజ్యంగా మొబైల్‌వాడకం, అట్టహాసంగా జన్మదినోత్సవాలు చేసుకునేందుకు అక్కడి పోలీసుల సహకారమే కారణమన్నారు. గత 11 నెలల్లో బెంగళూరులోని 11 కమిషనర్ కార్యాలయాలకు చెందిన 130 మంది పోలీసులు దోపిడీల్లో భాగమైనట్లు కేసులు నమోదయ్యాయి. కోట్లాది సొమ్ము సైబర్ నేరస్థులు కాజేస్తున్నా రికవరీ ఐదు శాతం కూడా లేదని ఆరోపించారు. ఇదే చర్చలో సునీల్‌కుమార్ మాట్లాడుతూ గత మూడు నెలల్లో 10 వేల మంది బాలబాలికలు అపహరణకు గురవటం, పోలీసులే బీదర్, మంగళూరు దోపిడీల్లో పాలు పంచుకోవటం చూస్తుంటే రాష్ట్ర పోలీసు యంత్రాంగం పూర్తిగా అవినీతిమయంగా మారిందన్నారు. శాంతిభద్రతలు దెబ్బతిన్నట్లు మాజీ హోంమంత్రి అరగ జ్ఞానేంద్ర ఆరోపించారు. జేడీఎస్ సభ్యుడు సురేశ్‌బాబు, భాజపా సభ్యులు చెన్నబసప్ప, మునిరత్న తదితరులు గోవధ నిషేధ బిల్లు కోసం పట్టుబట్టారు. పలు ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బదులిచ్చారు.

- ప్రకృతి విపత్తును పసిగట్టేందుకు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన టెలిమెట్రిక్ వ్యవస్థ పని చేయలేదని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) తప్పుబట్టింది. బుధవారం సభలో ప్రవేశపెట్టిన ఈ నివేదికలో ప్రకృతి విపత్తు నియంత్రణ కార్యాలయంలోని 184 యంత్రోపకరణాల్లో 70 వ్యవస్థలు పని చేయలేదని గుర్తించారు. ఈ కారణంతో బెంగళూరుతో పాటు ఇతర జిల్లాల్లో జాగ్రత్త పడేందుకు అవకాశం దొరకలేదన్నారు.

విపక్షాలకు బదులిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

- పంటల సమీక్షలో లోపాలుంటే రైతుల ఫిర్యాదుకు అవకాశం, ప్రతి ఏటా 4.40 కోట్ల ఎకరాల పంట సమీక్షలో రెండు లక్షల మంది రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి- రూ. 1,250 కోట్లతో 3.20 లక్షల రైతులకు వ్యవసాయ యంత్రాలు అందించినట్లు మంత్రి చెలువరాయస్వామి వివరించారు. నిధుల ఆధారంగా వసతి నిలయాలకు మౌలిక సదుపాయాలు, డిమాండ్ ఆధారంగా జిల్లాలకు కొత్త వసతి నిలయాలు ఏర్పాటు చేస్తామని మంత్రి మహదేవప్ప చెప్పారు.
- బెంగళూరు మహానగర భూరవాణా ప్రాధికార, బాంబే ప్రజా ప్రాధికార సవరణ బిల్లు, ఔషధ విక్రయాలపై రాష్ట్రానికి ప్రత్యేక అధికారాలు, నిందితులపై శిక్షలకు సంబంధించిన బిల్లు, గిరిజన ఉపజాతుల వర్గీకరణకు సంబంధించిన బిల్లులను బుధవారం ఆయా మంత్రులు సభలో ప్రవేశపెట్టారు.

రైలుకు ఎదురుగా దూసుకెళ్లిన యువతి

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : పోటీ పరీక్షలకు సన్నాహాలు చేసుకుంటున్న పల్లవి (24) అనే విద్యార్థిని ధార్వాడలో బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. బాధితురాలు బళ్లారి జిల్లా బి.కగ్గల్ గ్రామానికి చెందినట్లు గుర్తించారు. అలా.. రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకుంది. కొన్నేళ్లుగా ధార్వాడలోని శివగిరిలో ఉంటూ, పోటీ పరీక్షలు రాస్తూ వస్తున్న పల్లవి ఇటీవల యువతకు ఉద్యోగాలు రావడం లేదంటూ నిర్వహించిన ధర్నాలోనూ పాల్గొంది. ఉద్యోగం లభించడం లేదని ఆమె ఆత్మహత్య చేసుకుందని జరుగుతున్న ప్రచారాన్ని కొత్వాలు శశికుమార్ ఖండించారు. తనకు ఆరోగ్య, కుటుంబ సమస్యలు ఉండడంతోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని పల్లవి రాసిన లేఖను రైల్వే పోలీసులు జప్తు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

స్వామీ.. ఇదేమి పని?

వైరల్‌గా మారిన వీడియో

ధార్వాడ, న్యూస్‌టుడే : కవలగేరి శివానంద మఠానికి చెందిన సరస్వతి స్వామి (60) వీడియో ఒకటి వైరల్‌గా మారింది. ఒక మహిళతో మసాజ్ చేయించుకోడం, ఇద్దరూ కలిసి స్నానం చేస్తున్న వీడియోలతో మఠం భక్తులు అవాక్కయ్యారు. మఠాన్ని మసాజ్ సెంటర్‌గా మార్చారంటూ కొందరు ఆక్రోశించారు. మహిళ సహకారంతో ఐదుగురు ఈ వీడియోను తీసి, రూ.20 లక్షలు ఇవ్వాలని మఠాధిపతిని డిమాండ్ చేశారట. నగదు ఇవ్వకపోవడంతోనే దాన్ని బయటకు వదిలారని గుర్తించారు. దీనికి సంబంధించిన ఫిర్యాదు రాకపోవడంతో స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తునకు ధార్వాడ గ్రామీణ ఠాణా పోలీసులు సిద్ధమయ్యారు.

తమ్ముడిని కడతేర్చి.. తోటలోనే పూడ్చేశాడు

శివమొగ్గ, న్యూస్‌టుడే : తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్న రామచంద్ర (28) అనే వ్యక్తిని అతని అన్న మాలతేశ్ నెలన్నర కిందట హత్య చేశాడని దర్యాప్తు అధికారులు గుర్తించారు. శివమొగ్గ జిల్లా జేడిగెరె గ్రామంలోని తన తోటలో గుంత తీసి అందులో సోదరుని మృతదేహాన్ని ఖననం చేశాడు. రామచంద్ర అవివాహితుడు. తన అన్నతోనే కలిసి ఉండేవాడు. వదినతో శారీరక సంబంధం పెట్టుకున్నట్లు గుర్తించాడు. నీకు త్వరగా వివాహం కావాలంటే పూజ చేయాలని రామచంద్రను నమ్మించి తోటకు తీసుకువెళ్లాడు. అక్కడ మద్యం తాగించి, చెట్టుకు కట్టేసి కొట్టి హింసించాడు. గొంతు నులిమి హత్య చేసి, గుంతలో మృతదేహాన్ని పూడ్చి పెట్టాడు. రామచంద్ర కనిపించడం లేదని ఇతర కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సొరబ ఠాణా పోలీసులు దర్యాప్తు పూర్తి చేసిన మాలతేశ్‌ను అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

'సెల్'లో చాటు కబుర్లు

బెంగళూరు (గ్రామీణం), యశ్వంతపుర, న్యూస్‌టుడే : బెంగళూరు, మంగళూరు, మైసూరు, విజయనగరల్లోని కేంద్ర కారాగారాలపై అధికారులు బుధవారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. శిక్ష అనుభవిస్తున్న వారు, విచారణ ఖైదీల నుంచి 24 చరవాణులు, 11 సిమ్ కార్డులు, నాలుగు బాకులు, 366 గ్రాముల గంజాయి, ఇయర్ ఫోన్లు తదితరాలను జప్తు చేసుకున్నామని కారాగార శాఖ ఉన్నతాధికారి అలోక్ కుమార్ తెలిపారు. కారాగారాల్లో అక్రమాలను అడ్డుకునే దిశలో ప్రక్షాళన ప్రారంభించామని ఆయన ఇక్కడ వెల్లడించారు. పక్షం రోజుల్లో ఆయా కారాగారాల అధికారులు స్పందించి పరిస్థితులు ఎక్కడికక్కడ చక్కదిద్దక పోతే కఠిన చర్యలు, శాఖాపరమైన నిర్ణయాలు తప్పవని హెచ్చరించారు.

వేర్వేరు కారాగారాల్లో జప్తు చేసుకున్న చరవాణులు, కత్తులు, ఇయర్ ఫోన్లు

విద్యా సంపత్‌కు అందాల మకుటం

మంగళూరు, న్యూస్‌టుడే : మిసెస్ ఎర్త్ ఇంటర్నేషనల్- 2025 పోటీల్లో మంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త విద్యా సంపత్ విజేతగా నిలిచారు. మొదట బెంగళూరులో నిర్వహించిన ప్రాథమిక రౌండ్లలో విజేతగా నిలిచి, ఫిలిప్పైన్స్‌లో తాజాగా నిర్వహించిన ఫైనల్స్‌లో ఆమె పాల్గొన్నారు. మంగళూరుకు చెందిన ఈమె ముంబయిలో పుట్టి పెరిగారు. ఫ్యాషన్‌పై మక్కువతో మోడలింగ్ వైపు వచ్చారు. మంగళూరులోని పాత్ వే మోడలింగ్ స్టూడియో, మెర్సి బ్యూటీ అకాడమీలలో దీపక్ గంగూలీ, యశోదా రాజేశ్ వద్ద శిక్షణ పొందారు. పోటీల్లో ఆమె జాతీయ పక్షి నెమలి, జాతీయ ప్రాణి పులి, జాతీయ పుష్పం తామర చిత్రాలున్న వస్త్రాలను ధరించారు. ఈ వస్త్రాలను వ్యర్థాల నుంచి తయారు చేయగా, పోటీల్లో తుళునాడు సంస్కృతిని ప్రదర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో 40 మందితో పోటీ పడి ఆమె విజేతగా నిలిచారు.

విద్యా సంపత్

దర్శన్ కేసు వాయిదా

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో సాక్షుల విచారణను 57వ సీసీహెచ్ న్యాయస్థానం బుధవారం ప్రారంభించింది. రేణుకాస్వామి తల్లిదండ్రుల నుంచి సాక్ష్యాలను తీసుకోగా, అతని తల్లి రత్నప్రభను పవిత్రా గౌడ తరపు న్యాయవాది బాలన్ ప్రశ్నించారు. విచారణకు హాజరైన దర్శన్ తన వెన్ను పట్టుకుని, పైకి లేచి న్యాయమూర్తికి నమస్కరించి బయటకు వచ్చాడు. విచారణను గురువారానికి వాయిదా పడింది.

అడ్డదారిలో దర్యాప్తు సంస్థలు

కేంద్రం తీరుపై కాంగ్రెస్ నిరసన

బెళగావి, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ద్వేష రాజకీయాలు కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్, యంగ్ ఇండియా సంస్థల్లో అక్రమాలకు కారకులంటూ కాంగ్రెస్ కీలక నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ అధికారులు దాఖలు చేసిన అభియోగపత్రాన్ని న్యాయస్థానం తోసిపుచ్చడం కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. సువర్ణసౌధ ఆవరణలోని మహాత్ముని విగ్రహం వద్ద ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులతో కలిసి బుధవారం ధర్నాకు దిగారు. ప్రధానమంత్రి మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈడీ, సీబీఐ, ఐటీ ఇతర దర్యాప్తు సంస్థలను విపక్షాలను కట్టడి చేసుకునేందుకు భాజపా ఉపయోగించుకుంటోందని దుయ్యబట్టారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. భాజపాకు మొదటి నుంచి మహాత్ముడు, అంబేడ్కర్‌ను చూస్తే కంటగింపని ఆరోపించారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీ పథకాలను విమర్శిస్తూ వచ్చి, ఇప్పుడు వాటిని కాపీ చేసి, ఇతర ప్రాంతాల్లో అమలు చేస్తామని హామీలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. నేషనల్ హెరాల్డ్ దేశపు ఆస్తి అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా శాసనసభ లోపల, బయట కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు.

మహాత్ముని విగ్రహం వద్ద ధర్నాలో సీఎం, డీసీఎంలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోటి కేసులు కొలిక్కి

లోక్ అదాలత్‌లో పరిష్కారం

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : డిసెంబరు 13న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల పరిధిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1,04,66,237 కేసులను రాజీ సంధానం ద్వారా పరిష్కరించారు. ఆయా కేసుల్లో రూ.3,103 కోట్ల పరిహారాన్ని ఇప్పించామని రాష్ట్ర న్యాయ సేవా ప్రాధికార కార్యనిర్వాహక అధ్యక్షురాలు జస్టిస్ అను శివరామన్ తెలిపారు. కౌటుంబిక దౌర్జన్యాల కింద నమోదైన 2,469 కేసులను పరిష్కరించి రూ.8.14 కోట్ల పరిహారం ఇప్పించామన్నారు. దానితో పాటు 3,673 సివిల్, మోటారు ప్రమాదాలకు సంబంధించి 4,660, అదే సమయంలో 13,517 చెక్కు బౌన్సు కేసులు ఈసారి అదాలత్‌లో పరిష్కరించామని ఆమె వివరించారు.

ప్రకృతి వింతల చిత్ర సంత

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని ప్రభుత్వ చిత్రకళా పరిషత్ 22 సంవత్సరాలుగా నిర్వహిస్తోన్న 'చిత్రసంత'.. ఈసారి జనవరి 4న ప్రారంభిస్తారు. 'ప్రకృతి' అనే ఇతివృత్తంతో 23వ ఏడాది చిత్రసంతను నిర్వహిస్తున్నామని పరిషత్ అధ్యక్షుడు బీఎల్ శంకర్ వెల్లడించారు. సంతలో చిత్రాలను విక్రయించుకునేందుకు అనుమతి కోరుతూ రెండు వేలకు పైగా దరఖాస్తులు రాగా, 1300 మందికి మాత్రమే అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ ఏడాది వృక్షమాత సాలుమరద తిమ్మక్క చిత్రాలను ప్రత్యేకంగా విక్రయించేందుకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. చిత్రసంతలో జల, తైల వర్ణ చిత్రాలు, సంప్రదాయక మైసూరు శైలి, తంజావూరు, రాజస్థాని, మధుబని శైలి చిత్రాలు, ఆక్రిలిక్, గాజుపై గీసిన చిత్రాలు, కొలాజ్, లిథోగ్రఫీ, డూడల్, ఎంబోజింగ్, గ్రాఫిక్ కళ తదితర చిత్రాలను విక్రయించుకునేందుకు జాతీయ, అంతర్జాతీయ కళాకారులు నగరానికి వస్తారని ఆయన వివరించారు.

నిరుడు.. చిత్రసంతలో నెలకొన్న విపరీత రద్దీ

బదిలీ వ్యవహారంలో సర్కారుకు చుక్కెదురు

ధార్వాడ, న్యూస్‌టుడే : హుబ్బళ్లి-ధార్వాడ ఎమ్మెల్యే ప్రసాద్ అబ్బయ్య సోదరుడు డాక్టర్ కేశవ్ అబ్బయ్యను కిమ్స్‌లోని దంత చికిత్స విభాగానికి బదిలీ చేసేందుకు అనుసరించిన ప్రక్రియను ఉన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. ఎమ్మెల్యే విన్నపంతో మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్ ఈ బదిలీకి సిఫార్సు చేశారని ఆరోపిస్తూ డాక్టర్ సునీల్ జి.పాటిల్ వేసుకున్న అర్జీని జస్టిస్ ఎం.నాగప్రసన్న విచారణ పూర్తి చేశారు. ఎమ్మెల్యే సోదరుడిని మంత్రి సిఫార్సు చేసి, బదిలీ చేయించడం సరి కాదని న్యాయమూర్తి పేర్కొన్నారు. అర్హత ఉన్న వారిని పక్కన పెట్టి బదిలీలు, పదోన్నతి చేయడం సరికాదని పేర్కొంటూ డాక్టర్ కేశవ అబ్బయ్య నియామకాన్ని రద్దు చేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు ఇచ్చారు.

ప్రేమించు.. పెళ్లి చేసుకో

పోలీస్ అధికారిని సతాయించిన మహిళ

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : 'నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నా. నువ్వంటే చచ్చేంత ఇష్టం. కాదన్నావంటే.. చచ్చిపోతా'నంటూ ఆమె వెంటపడుతుంటే ఆ పోలీస్ అధికారికి దిక్కుతోచలేదు. పైగా.. ప్రేమను తిరస్కరిస్తే నీ గుట్టు రట్టు చేస్తానని బెదిరింపులూ మొదలయ్యాయి. అంశం సున్నితమైంది.. అందులోనూ మహిళతో వ్యవహారం ఎందుకని రామమూర్తినగర ఠాణా ఇన్‌స్పెక్టర్ సతీశ్ కాస్త సంయమనం పాటించినా ఆమె ఆగలేదు. రామమూర్తినగర ప్రాంతానికే చెందిన సంజనా అలియాస్ వనజా ఓ సందర్భంలో ఆయనతో మాట్లాడారట. ఆ విషయాన్ని ఆయన ఎప్పుడో మరిచిపోయారు. కొద్ది రోజులకు.. ఆమె నుంచి ఫోన్ వచ్చింది. ఏవేవో చెబుతుంటే ఆయన సహనంతో విన్నారు. మరో రోజు.. అలానే ఫోన్ మోగింది. 'నిన్ను ప్రేమిస్తున్నా' అంటూ ప్రారంభించింది. 'తమాషా చేయకు..' అంటూ ఆయన సుతిమెత్తగా తోసిపుచ్చినా.. సెల్ మోగడం ఆగేది కాదు. చివరికి నెంబర్ బ్లాక్ చేస్తే.. మరోదాని సాయంతో కాల్ చేసేది. ఇలా ఎన్ని చేసినా ఆయన తోసిపుచ్చుతూ వచ్చారు. ఆమె మరో అడుగు ముందుకేసి.. ఆయన కార్యాలయంలో అడుగుపెట్టింది. ఓ లేఖరాసి బల్లపై ఉంచింది. 'నన్ను ప్రేమించకపోతే ఆత్మహత్య చేసుకుంటా'నని హెచ్చరించింది. చివరిగా.. ఈనెల 12న నేరుగా ఠాణాకు వచ్చి ఆయనతో పెద్ద గొడవపెట్టుకుంది. 'నన్ను కాదన్నావో.. నీ గుట్టు రట్టు చేస్తా. మర్యాద తీస్తా'నని కేకలు వేయడంతో ఆయన స్పందించారు. అదే ఠాణాలో ఆమెపై ఫిర్యాదు చేశారు. విధులకు ఆటంకం కలిగించడం, బెదిరించడం, అసభ్యంగా ప్రవర్తించడం నేరమని హెచ్చరిస్తూ ఆమెపై కేసు దాఖలు చేసి, దర్యాప్తు చేపట్టారు.

మ్యూజిక్ మైలారి కటకటాలపాలు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఆరోపణలపై జానపద కళాకారుడు, గాయకుడు మ్యూజిక్ మైలారిని మహాలింగపుర ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఒక బాలిక (15)పై 2025 అక్టోబరు 10న అత్యాచారానికి పాల్పడినట్లు గుర్తించి అతనిపై ఇప్పటికే పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అతనిపై బెళగావి జిల్లా చిక్కోడిలో మొదట కేసు నమోదైంది. ఘటన మహాలింగపుర పరిధిలో జరగడంతో కేసును ఇక్కడకు బదిలీ చేశామని ఎస్పీ సిద్ధార్థ గోయల్ తెలిపారు.

దావణగెరె డీసీ కార్యాలయానికి బాంబు బెదిరింపు

దావణగెరె, న్యూస్‌టుడే : దావణగెరె జిల్లాధికారి కార్యాలయానికి మంగళవారం రాత్రి బాంబు బెదిరింపు వచ్చింది. సిబ్బంది ఫిర్యాదుతో బాంబు నిష్క్రియదళం, శ్వానదళం సిబ్బంది బుధవారం క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి అది ఉత్తుత్తి బెదిరింపుగా తేల్చారు. గత కొద్ది రోజులుగా తుమకూరు, ధార్వాడ, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ, కోలారు తదితర జిల్లాల జిల్లాధికారుల కార్యాలయాలు, తహసీల్దారుల కార్యాలయాలకు ఈ-మెయిల్‌లో వరుసగా బాంబు బెదిరింపులు వస్తున్నాయి. వాటిని పంపిస్తున్న నిందితులను గుర్తించి, బంధించేందుకు సైబర్ క్రైమ్ ఠాణాల సిబ్బంది అప్రమత్తమయ్యారు. రాష్ట్రంలో ఇప్పటికే తుమకూరు, కోలారు జిల్లాల్లోని వివిధ కార్యాలయాలకు ఇలాంటి బెదిరింపులే రావడం ప్రస్తావనార్హం.

యంత్రానికి చిక్కుకుని ఇద్దరు కూలీల మృతి

ప్రమాదం చోటు చేసుకున్న చెరకుతోట. (అంతర్‌చిత్రంలో) మరణించిన మహిళలు

బెళగావి, న్యూస్‌టుడే : అథణి తాలూకా సత్తి గ్రామంలో చెరకు కోతకు తీసుకువచ్చిన ఆధునిక యంత్రంలో చిక్కుకుని చౌరవ్వ లక్ష్మణ్ కోబడె (58), లక్ష్మీబాయి మల్లప్ప రుద్రగౌడర (60) అనే మహిళా రైతులు బుధవారం మరణించారు. పక్కన నిలబడి పని చేస్తున్న సమయంలో యంత్రం వారి పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మరణించారు. ప్రమాదానికి కారకుడైన డ్రైవరు యంత్రాన్ని వదిలి పరారయ్యాడు. అథణి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

ఉభయ సభల్లో మాటల పోరు

దిగువ సభలో మాట్లాడుతున్న భాజపా సభ్యుడు సునీల్ కుమార్

పురపాలనపై వివరిస్తున్న మంత్రి భైరతి సురేశ్

మాట్లాడుతున్న మంత్రి శివానంద పాటిల్..

సత్యానికి చావు లేదు. అబద్ధపు కేసులకు ఆయుస్సు ఉండదని, నినాదం రాసిన అట్టముక్కను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్సీ పుట్టణ్ణ

దిగువ సభలో ఎమ్మెల్యే శివనగౌడ పాటిల్

విపక్షాన్ని అడ్డుకుంటున్న మంత్రి హెచ్‌కే పాటిల్

విధానసభలో మంత్రి సంతోష్ లాడ్

బదులిస్తున్న మంత్రి ప్రియాంక్ ఖర్గే

మాట్లాడుతున్న మంత్రి రామలింగారెడ్డి

బెళగావి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలు లోపభూయిష్ఠంగా ఉన్నాయనే రీతిలో భాజపా సభ్యులు సంధించిన ప్రశ్నలు సభాపర్వాన్ని బుధవారం వేడెక్కించాయి. శీతాకాలం శాసనసభ సమావేశాల్లో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటలు తూటాల్లో పేలాయి. ఉదయం నుంచి రాత్రి వరకు సభలో వాతావరణ వేడెక్కింది. గృహలక్ష్మి పథకంపై సాగిన చర్చ ఆద్యంతం రగడలకు ఊతంగా మారింది. నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించి కేంద్రం తప్పుడు కేసులు పెట్టిస్తోందని ఎగువ సభలో సభ్యులు నినాదాలు రాసిన అట్టముక్కలు ప్రదర్శించారు. అధ్యక్షుని స్థానంలో ఉన్న హొరట్టి కొంత సమయం విశ్రాంతి తీసుకోవడంతో ఆ సమయంలో ప్రాణాశ్ 'పరిషత్' కలాపాలను నిర్వహించారు. ఎగువ సభకు వచ్చిన కొందరు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఎగువసభలో సభ్యుల ప్రశ్నలకు మంత్రులు బదులివ్వడం లేదని ఆరోపిస్తూ కొంత సమయం విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. అనంతరం వరుసగా మంత్రులు సభా కలాపాల్లో పాల్గొన్నారు. ఈ నెల 21న రాష్ట్రంలో ఐదేళ్ల లోపు 62.40 లక్షల మందికి పోలియో చుక్కలు వేయిస్తున్నామని ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. సుదీర్ఘంగా సభ కొనసాగుతున్న సమయంలో కొందరు సభ్యులు నిద్రాభంగిమలో కనిపించగా.. మరికొందరు వేర్వేరు అంశాలపై మాట్లాడుకుంటూ కనిపించారు.

నిండుగా.. కొలువుదీరిన పెద్దల సభ

కబ్జాదారుల ఆటకట్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రంలో నకిలీ పాన్, ఆధార్‌కార్డులను ఉపయోగించుకుని ఆస్తులను కబ్జా చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణ భైరేగౌడ వెల్లడించారు. బెళగావిలో కొనసాగుతున్న విధానపరిషత్ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం భాజపా సభ్యుడు డి.ఎస్.అరుణ్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. కఠిన చర్యలు చేపట్టడంతో కొందరికి నేనంటే కోపమన్నారు. రాష్ట్రంలో 98.90 శాతం మందికి ఆధార్ కార్డులు ఉన్నాయని, 46 శాతం మందికి నకిలీ పాన్‌కార్డులు ఉన్నట్లు గుర్తించామన్నారు. గతంలో రిజిస్ట్రేషన్లకు ఆధార్, పాన్ కార్డులు, ఓటరు కార్డులు ఉంటే చాలన్నారు. ఇప్పుడు పాన్‌కార్డును తప్పనిసరి చేశారని వివరించారు. ఇక్కడే నకిలీలు వెల్లువెత్తుతున్నాయని వివరించారు.

'ఉత్తర' ప్రాంత సమస్యలు ప్రస్తావించిన యత్నాళ్

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ బీకే హరిప్రసాద్

పెళ్లికాని యువతకు సాయమేదీ?

బెంగళూరు (యలహంక) : రాష్ట్రంలో రైతు కుటుంబాలకు చెందిన యువకులు, విద్యావంతులు పెళ్లి చేసుకునేందుకు యువతులు దొరకడం లేదన్న బాధతో మానసికంగా కుంగి పోతున్నారని వారికి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల ఆర్థిక పరిహారం అందించాలని కాంగ్రెస్ సభ్యుడు పుట్టణ్ణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విధానపరిషత్ శూన్యవేళలో పై విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కూలీ కార్మికులు, రైతు కుటుంబాల్లోని యువతకు యువతులు దొరకడం లేదన్నారు. పెళ్లి కావడం లేదన్న బాధతో మానసిక వ్యాధుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని అందుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు.

బౌద్ధులకు ఉపకారం..

రాష్ట్రంలోని బౌద్ధ కేంద్రాల్లో ఉన్న బౌద్ధభిక్షులకు మైనార్టీ వర్గాల సంక్షేమ శాఖ ఇక నుంచి గౌరవ వేతనం అందిస్తుందని రవాణా, దేవాలయాల శాఖ మంత్రి రామలింగారెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ సభ్యుడు శివకుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ బౌద్ధభిక్షులు జీవనం సాగించేందుకు అర్చకులు, ఇమామ్‌లకు ఇస్తున్నట్లు వారికి గౌరవ వేతనం అందిస్తామన్నారు.

ఎగువసభలో మాట్లాడుతున్న ప్రకాశ్ హుక్కేరి

దిగువ సభలో మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్

కూడల సంగమ అభివృద్ధి..

బాగల్‌కోటె జిల్లా హునగుంద తాలూకా కూడలసంగమలో చేపట్టిన నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి కృష్ణభైరేగౌడ తెలిపారు. సభ్యుడు హనుమంత నిరాణి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ 2017లో కూడలసంగమ అభివృద్ధి మండలి ప్రారంభమైందని, అక్కడ నిర్మాణ పనులను రూ.64 కోట్లతో చేపట్టినట్లు చెప్పారు. ఆ ప్రదేశాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు రూ.170 కోట్లు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు.

మంత్రి చెలువరాయస్వామి స్పందన

నగర సమస్యలపై గొంతెత్తిన ఎమ్మెల్యే

ఆక్రోశం వెళ్లగక్కిన భరత్‌రెడ్డి

బళ్లారి, న్యూస్‌టుడే: ఉత్తర కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక యువతకు ఉద్యోగాలు లభించడం లేదు. యువత ఉద్యోగాల కోసం సుదూరంలోని రాజధాని బెంగళూరుకు వలస వెళ్తున్నారు.. ఇతర రాష్ట్రాల వారు పరిశ్రమలు స్థాపించడం వల్ల స్థానికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. పలు విషయాల్లో బళ్లారి జిల్లాపై సవతి తల్లి (మారతాయి) ప్రేమ చూపడం తగదని బెళగావి సువర్ణ విధానసభ సమావేశంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతం. గ్రూపు-ఎ 65 శాతం గ్రూపు-బి 80శాతం, గ్రూప్-సిలో 100 శాతం ఉపాధి కల్పించినట్లు వారు తప్పుడు సమాచారం ఇచ్చారు. దీనిపై దర్యాప్తు చేయాల్సిందిగా కోరారు. బెంగళూరులో ఎక్కడికి వెళ్లినా బళ్లారి జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం తిరుగుతున్నారు. రాజధానిలో మా జిల్లాకు చెందిన యువత డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నారు. పరిశ్రమలకు వనరులు కల్పించి.. అక్కడి యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. నా నియోజకవర్గంలో 90శాతం మురికివాడలున్నాయి. ఏళ్ల తరబడి విద్యుత్తు ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని జెస్కాం అధికారులు విద్యుత్తు మీటర్లు తీసుకుని వెళ్లడంతో ప్రజలు చీకట్లో జీవనం సాగిస్తున్నారు. పెండింగ్ విద్యుత్తు ఛార్జీలపై అదాలత్ నిర్వహించి వడ్డీ లేకుండా బిల్లులు మాత్రమే చెల్లించడానికి సమయం ఇవ్వాలని విద్యుత్తుశాఖ మంత్రిని కోరారు. జిల్లా ఖనిజ నిధిని ఉపయోగించుకుని మా జిల్లాను అభివృద్ధి చేసుకుంటాం. రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వకపోయినా.. మా నిధులు పుష్కలంగా ఉన్నాయి. డి.ఎం.ఎఫ్ సమావేశం రెండేళ్లుగా నిర్వహించలేదు. కనీసం సమావేశం నిర్వహించి నియోజకవర్గానికి రూ.200 కోట్లు కేటాయించినా మౌలిక సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

'కోతి జ్వరం'తో భయం

శివమొగ్గ, న్యూస్‌టుడే: శివమొగ్గ జిల్లాలో అడవులకు సమీపంలో ఉన్న గ్రామాల్లో కోతిజ్వరం (మంకీ ఫీవర్) కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. కేఎఫ్‌డీగా వ్యవహరించే ఈ వ్యాధి కేసులు సాధారణంగా ఫిబ్రవరిలో నమోదవుతాయి. హొసనగర తాలూకాలోని బిళ్లోడి, సొనలె గ్రామాల్లో ఎనిమిది మంది మంకీ ఫీవర్ బారిన పడ్డారు. వీరిలో ముగ్గురు పురుషులు ఉన్నారని అధికారులు తెలిపారు. మంకీ ఫీవర్ విస్తరించకుండా ఆరోగ్య శాఖ అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి జాగృతి కల్పిస్తున్నారు.

విలేకర్ల సంఘం అధ్యక్షుడిగా అశోక్

మాన్వి: మాన్వి తాలూకా వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి ఎన్నిక నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్, రవికుమార్ ఎన్నికయ్యారు. నూతన సభ్యులను తాలూకా విలేకర్లు ఘనంగా సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు గురురాజ్, ప్రధాన కార్యదర్శి సిద్ధయ్య స్వామి, ఉపాధ్యక్షుడు సూగూరేశ్‌స్వామి, జిల్లా కార్యదర్శి బసవరాజ్ భోగావతి, కోశాధికారి మల్లికార్జునయ్య, సభ్యులు ప్రసన్న జైన్, లక్ష్మణ, తాయప్ప పాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులను సత్కరిస్తున్న పాత్రికేయులు

దబ్బగుళి సమీపాన కావేరి నది ప్రవాహ మందగమనం

నదీతీరంలో లభించే అరుదైన అడవి పండ్లు

కనుచూపు మేరలో పచ్చందాల గిరిధామాలు

కొండ కోనల్లో.. కావేరి సొబగులు!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : చలచల్లని ఉద్యాననగర వాసులు పచ్చందాల పరవశాల మధ్య నదీమ తల్లిని ఆస్వాదించడానికి వారాంతాల్లో కదలివెళ్లడం ఓ ఉత్సాహ ఘట్టంగా మారింది. శని, ఆదివారాల్లో రాజధానికి చేరువలోనే పరుగులు తీసే కావేరీమాత ఒడిలో ఓలలాడటానికి ఆసక్తి చూపే ఉద్యోగులు ఎక్కువ. ఐటీ, బీటీ సంస్థల్లో పనిచేసే వారిలో ఎక్కువమంది కుటుంబ సభ్యులతో కలిసి వారాంతపు విహార యాత్రగా కావేరి తీర దబ్బగుళి ప్రాంతానికి వెళ్లడం ఇటీవల ఎక్కువైంది. బెంగళూరు నగరానికి 110 కిలోమీటర్ల దూరంలోని ఈ పర్యాటకానికి వెళ్లేవారు.. 15 కిలోమీటర్ల దూరాన్ని కొండకోనల్లో సాగించాలి. ఆ మార్గమే ఓ అద్భుత ప్రకృతి స్వర్గమని చెబుతారు. దారి పొడవునా కారడవులు, వాటిలో సంచరించే వన్యజీవుల కదలికలను ఆస్వాదిస్తూ ప్రయాణం సాగిస్తే.. దబ్బగుళి చేరుకోవచ్చు. నదీ తీరంలో కానవచ్చే అనేకానేక రంగుల రాళ్లు, ఇసుక దిబ్బలు, లెక్కలేనన్ని జాతి మొక్కలు, వృక్షాలు అబ్బురగొలుపుతాయి. ఒకప్పటి రామనగర.. ప్రస్తుత బెంగళూరు దక్షిణ జిల్లాలోని కనకపుర సమీపంలోని దబ్బగుళి.. నగర వాసనలు సోకని అరుదైన సస్యధామం. అవసరమైన ఆహారం, నీరు వెంట తీసుకుని ఉదయం ఆరుగంటలకు పయనమైతే.. రాత్రికి నగరానికి తిరిగి రావడానికి అనువైన ఈ విహారం.. దుబ్బగుళ్లేశ్వర స్వామి ఆలయ దర్శనంతో ముగుస్తుంది. దేవస్థానం ఉంది. వన్యజీవుల కదలికలకు దగ్గరగా వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని పర్యాటకులకు అటవీ శాఖాధికారులు సూచిస్తుంటారు. బెంగళూరు నుంచి కనకపుర మీదుగా ప్రధాన రహదారిపై పయనించి.. అటు నుంచి కోడిహళ్లి, హుణసనహళ్లి, మంచుకూండపల్లి వరకు వాహనాల్లోనే చేరుకోవచ్చు. అక్కడి నుంచి దబ్బగుళి వరకు నడక, లేదా.. స్థానికుల చిరువాహనాల్లో పయనించక తప్పదు. ఈ పర్యాటకానికి కదిలేవారికి అటవీ అధికారులు, స్థానికులు సహకరిస్తుంటారు. అటవీ, సాహస పర్యాటకానికి దీన్నొక అద్భుత కేంద్రంగా మలిచే పనులు ఇపుడిప్పుడే ప్రారంభమయ్యాయి.

> "కొడగు, మైసూరు సీమల్లో గలగలపారే కావేరి.. రామనగర పరిధిలోకి వచ్చేసరికి విశాలంగా.. మెల్లమెల్లగా సాగడం ఆశ్చర్యగొలుపుతుంది. మైదాన ప్రాంతంలో నదీమ తల్లి ఒడిలో కాసేపు విహరించడానికి అత్యధికులు ఆసక్తి చూపుతుంటారు. వారాంతాల్లో బెంగళూరు వాసులకు ఇదెంతో ఇష్టమైన ప్రాంతంగా మారిపోయింది."

విధానసభ సమావేశాలను వీక్షించిన విద్యార్థులు

బెళగావి విధాన సభ వద్ద ఎమ్మెల్యే గణేశ్‌తో విద్యార్థులు, ఉపన్యాసకులు

కంప్లి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాజనీతిశాస్త్ర విభాగం నేతృత్వంలో సోమ, మంగళవారాలు క్షేత్ర స్థాయి శిక్షణలో భాగంగా ఈ పర్యటనలో పాల్గొన్నారు. కొప్పళ, గదగ, హుబ్బళ్లి జిల్లాల్లో వివిధ పర్యాటక ప్రాంతాలను వీక్షించి బెళగావి వెళ్లారు. అక్కడ స్థానిక ఎమ్మెల్యే గణేశ్‌ను కలిసి, విధానసభ సమావేశాలను వీక్షించారు. విభాగం ఉపన్యాసకురాలు టి.ఎం. ఆర్.రాజ్మా, గ్రంథ పాలకుడు వీరభద్రప్ప విద్యార్థుల వెంట ఉన్నారు.

కుందానగరి.. స్వచ్ఛ సిరి

జెండా ఊపుతున్న శివకుమార్, భైరతి సురేశ్, బసవరాజ హొరట్టి

బెళగావి, న్యూస్‌టుడే : బెంగళూరు తరహాలో కుందానగరి పూర్తిగా అభివృద్ధి చెందుతుందని నగరాభివృద్ధి శాఖ మంత్రి భైరతి సురేశ్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, విధానపరిషత్ అధ్యక్షుడు బసవరాజ హొరట్టి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్, మంత్రి రహీం ఖాన్ తదితరులతో కలిసి బుధవారం ఉదయం స్వచ్ఛతా పరుగును ప్రారంభించి మాట్లాడారు. నగరాల్లో చెత్త సేకరణ, నిర్వహణను శాస్త్రీయంగా నిర్వహిస్తూ వస్తున్నామని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తలు, ఈ-వ్యర్థాలను వేర్వేరుగా అందిస్తే చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని వివరించారు. దేశంలోని స్వచ్ఛమైన నగరాల జాబితాలో చందనసీమకు చెందిన నగరాలు కూడా ఉన్నాయని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే ఇందుకు కారణమని పేర్కొన్నారు. బెళగావి అశోక కూడలి నుంచి నగర వీధుల్లో కొనసాగిన స్వచ్ఛతా పరుగులో ఎమ్మెల్యే ఆసిఫ్ సేఠ్‌తో పాటు, స్థానికులు, పాలికె అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నడకలో శివకుమార్, హొరట్టి, శాలిని రజనీశ్, రహీంఖాన్ తదితరులు

EENADU eClassifieds

JOBS

DRIVERS

Wanted Drivers, Security Guards, Attenders, Electricians & Plumbers in Bangalore. Contact: 8277193108.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

జొన్న పంటకు పురుగు బెడద

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని చేతి కొచ్చిన జొన్న పంటకు రసం పీల్చే పురుగు ఆశించింది. దీంతో పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తాలూకాలోని ఎమ్మిగనూరు తదితర గ్రామాల శివార్లలో దాదాపు 2 వేల హెక్టార్లలో రైతులు జొన్న పంట వేశారు. కొన్ని చోట్ల పంట కోతలు ప్రారంభమవ్వగా ఆలస్యంగా వేసిన చోట పంట పాలు పోసుకునే దశలో ఉంది. పంటకు పురుగు ఆశించడంతో కాండం, ఆకులు రంగు మారుతున్నాయి. ఇంతవరకు ఎకరానికి దాదాపు రూ.30 వేలు ఖర్చయింది. 25 నుంచి 30 క్వింటాళ్ల పంట దిగుబడి వస్తుందని ఆశిస్తే ఇప్పుడు పురుగు బెడద అధికమైందని రైతులు వి.వీరేశ్, బజార్ బసవరాజ్, బాళే సాబ్ తదితరులు వాపోతున్నారు. కోతకు వచ్చిన పంటకు పురుగు ఆశిస్తే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పాలు పోసుకునే దశలో ఉన్న పంటకు ఆశిస్తే లీటరు నీటికి ఒక గ్రాము అసిపేట్, 0.5 గ్రాముల థియామెథాక్సిమ్ పిచికారి చేయాలని కంప్లి రైతు సంప్రదింపుల కేంద్రం అధికారి సోమశేఖర్ సూచించారు.

ఎమ్మిగనూరు శివారులో చేతి కొచ్చిన జొన్న పంట

వనసీమ అందం.. గులాబీ చందం!

స్వాతంత్ర్య ఉద్యానవనం ముంగిట పుష్ప సోయగం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కబ్బన్ ఉద్యానవనం, లాల్‌బాగ్, స్వాతంత్ర్య ఉద్యానవనం, విద్యారణ్యపుర, తదితర ప్రాంతాల్లో పింక్ ట్రంపెట్ పుష్పాలు విరబూశాయి. వారం పది రోజులుగా వీటి అందాలు నగర వాసులను మురిపిస్తున్నాయి. ఇపుడు ఈ తరహా పుష్పాలు నగర వీధులను ఇబ్బడి ముబ్బడిగా కప్పేస్తున్నాయి. చలి వాతావరణం పెరిగేకొద్దీ ఇవి విరివిగా కానవస్తాయి. ప్రత్యేకించి డిసెంబరులో ఈ పుష్పాలు పూర్తిగా విరబూసి, జనవరి మూడో వారం వరకు మాత్రమే ఉంటాయి. చెట్లకు ఆకులన్నీ రాలి పుష్పాలు మాత్రమే మిగిలి ఉంటాయి. ఆ చెట్లకు పూలు మాత్రమే పూస్తాయనే భావన కలుగుతుంది.

'కబ్బన్' పరిసరాల్లో 'పింక్ ట్రంపెట్' అందాల వేదిక

కానిస్టేబుల్‌పై దాడి:ముగ్గురికి ఏడేళ్ల జైలు

హొసపేట, న్యూస్‌టుడే: విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి చేసి గాయపరిచినట్లు రుజువు కావడంతో ముగ్గురు నిందితులకు జిల్లా న్యాయస్థానం ఏడేళ్ల సాధారణ జైలు శిక్ష, రూ.58 వేల జరిమానా విధించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.అంబణ్ణ అందించిన వివరాల మేరకు. 14 మార్చి 2020 తెల్లవారుజామున 1.20 సమయంలో హొసపేట పెద్ద మసీదు ముందు అణ్ణప్ప, శ్రీకాంత్, మౌలా హుస్సేన్ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసి భారీ శబ్దంతో, కేకలు వేస్తూ వెళ్తుండగా ముగ్గుర్ని కానిస్టేబుల్ మత్తణ్ణ నిలిపి గలాట చేయవద్దని హెచ్చరించారు. దాంతో రెచ్చిపోయిన నిందితులు కానిస్టేబుల్‌పై దాడి చేశారు. హత్యయత్నానికి తెగబడ్డారు. మత్తణ్ణ ఫిర్యాదు మేరకు హొసపేట పోలీస్ ఠాణాలో కేసు నమోదైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసుఇన్‌స్పెక్టర్ ప్రసాద్ గోఖలే నిందితులపై మోపిన అభియోగపత్రాన్ని న్యాయస్థానానికి సమర్పించారు. జిల్లా న్యాయమూర్తి డి.పి.కుమారస్వామి ఎదుట సాక్షులు.. నిందితులు చంపాలని ప్రయత్నించినట్లు సాక్ష్యం చెప్పారు. జరిమానాలో రూ.30 వేలు బాధితుడికి ఇవ్వాలని, మిగిలిన రూ.28 వేలను ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

మెరుపుల సౌధం!

బెళగావి, న్యూస్‌టుడే : కుందానగరి శివారు సువర్ణసౌధ ఆవరణలో కొత్తగా అభివృద్ధి చేసిన ఉద్యానవనం, ఫౌంటెయిన్లు స్థానికులను, పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. విధానసభ సమావేశాలు జరుగుతున్న వేళ సువర్ణ సౌధ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుండగా.. రాత్రుళ్లు విద్యుత్తు దీపాల వెలుగుతో పాటు, ఫౌంటెయిన్లు, వాటి సౌందర్యాన్ని చూసేందుకు ఎక్కువ మంది వస్తున్నారు. సమావేశాలు లేని రోజుల్లోనూ ప్రభుత్వ సెలవు దినాలు, శని, ఆదివారాల్లో ఇలా దీపాలు వెలిగించాలని, భవన వీక్షణకు అనుమతించాలని స్థానికుల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

ఊదా రంగు దీపాల వెలుగులో సువర్ణ సౌధ

కదలవు.. మెదలవు

బెంగళూరులోని పాత మైసూరు బ్యాంకు నుంచి సిటీ సివిల్ కోర్టుకు వెళ్లే మార్గంలో వైట్ ట్యాపింగ్ పనులు.. ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. కార్పొరేషన్ కూడలి, కేఆర్ కూడలి, మెజెస్టిక్, మహారాణి కళాశాల చుట్టుపక్కల ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వాహన రద్దీ కొనసాగుతోంది. విధులకు హాజరయ్యేందుకు ఉద్యోగులు రద్దీలో చిక్కుకుంటున్నారు. మెట్రో రైళ్లలోనూ బుధవారం మధ్యాహ్నం వరకు రద్దీ కనిపించింది. - న్యూస్‌టుడే, శివాజీనగర

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

ఆలయంలో పారాయణం

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: గంగావతి తాలూకా కోటయ్య పుర (కోటయ్య క్యాంపు) సీతారామస్వామి ఆలయంలో ధనుర్మాసం రెండో రోజు బుధవారం తెల్లవారుజామున తిరుప్పావై పారాయణం నిర్వహించారు. వివిధ పూజలు నిర్వహించారు. జనవరి 14 వరకు రోజూ తెల్లవారుజామున పారాయణం నిర్వహించనున్నట్లు మహిళలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు

జనవరిలో శరణ సంస్కృతి ఉత్సవాలు

కరపత్రాలను విడుదల చేస్తున్న స్వామి, మౌలాలి, పంపాపతి తదితరులు

బళ్లారి గ్రామీణ, బళ్లారి: అంబిగర శరణ సంస్కృతి ఉత్సవాలు జనవరి 14, 15న హావేరి జిల్లా నరసీపుర క్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు నిజశరణ అంబిగర చౌడయ్య గురుపీఠం పీఠాధిపతి శాంతభీష్మస్వామీజీ తెలిపారు. బుధవారం పత్రికాభవన్‌లో ఏర్పాటైన సమావేశంలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అంబిగర శరణ ఉత్సవాలు, రథోత్సవం, వేదవ్యాస కల్యాణ మంటపం, అంబిగర చౌడయ్య కాంస్యవిగ్రహావిష్కరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మౌలాలి. సభ్యులు పంపాపతి, హనుమంతప్ప, ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం

క్రీడా కూటను ప్రారంభిస్తున్న స్వామీజీ

మాన్వి, న్యూస్‌టుడే : క్రీడలు మానసిక, భౌతిక వికాసానికి తోడ్పడతాయని కల్మల విరూపాక్ష పండితారాధ్య స్వామీజీ పేర్కొన్నారు. స్థానిక కేవీఎస్‌వీఎస్ ఆయుర్వేద వైద్య కళాశాలలో క్రీడా కూట జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌వి అజ్జీర కరేప్ప, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవనేశ్వరయ్య, ఉప ప్రిన్సిపల్ డాక్టర్ సుమంగళ, పరిపాలనాధికారి విశ్వారాధ్యస్వామి, ఉమాశంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సునీతా ప్రభు, తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే : శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి యోజన బీసీ ట్రస్టు ఒక్కూట నీరమాన్వి, మాదగిరి వలయ ఒక్కూటల నూతన సభ్యుల పదవీ స్వీకరణ కార్యక్రమాన్ని నీరమాన్వి గ్రామంలో నిర్వహించారు. ట్రస్టు తాలూకా యోజనాధికారి సునీతా ప్రభు ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు సంఘాల ద్వారా పొదుపు సూత్రాలను పాటించాలని, సంఘాలను బలోపేతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. సంస్థ ప్రతినిధులు నింగప్ప, తిమ్మప్ప, ఒక్కూట ప్రతినిధులు యల్లప్ప, సంగీత, సస్యహాయ మహిళా బృందాల సభ్యులు, సంస్థ సేవా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రతిభాకారంజి

వివిధ వేషధారణల్లో ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని దేవసముద్ర ప్రభుత్వ పాఠశాలలో క్లస్టర్ స్థాయి విద్యార్థుల ప్రతిభాకారంజి, కలోత్సవ పోటీలు బుధవారం జరిగాయి. గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు నాయకర మారుమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతిభాకారంజి దోహదపడనుంది. విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షుడు దొడ్డబసప్ప మాట్లాడారు. 11 పాఠశాలలకు చెందిన 320కి పైగా విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వివిధ వేషధారణ, జానపద గీతాలు, నృత్యాలు, రంగోళీ తదితర విభాగాల్లో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐపీఎం మిరప సాగు.. లాభాలు బాగు

- కృషి పట్టుదలతో రాణించిన దివ్యాంగుడు
- ఫిక్కీ పురస్కార గ్రహీత బ్రహ్మయ్యనాయుడు

పురస్కారం అందుకుంటున్న బ్రహ్మయ్యనాయుడు

బళ్లారి, న్యూస్‌టుడే: దివ్యాంగుడైన ఏనాడూ నిరుత్సాహం చెందలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా..లక్ష్యం చేరుకుందుకు ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేశారు. రైతు కుటుంబంలో జన్మించడంతో వ్యవసాయంపై మక్కువ చూపారు. ఆరోగ్యకరమైన ఎండు మిరప పండించడానికి రైతుల్ని ప్రోత్సహించారు. రైతుల నుంచి ఆ పంట కొనుగోలు చేసి దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేసి ఏడాదిలో రూ. 103కోట్లు లావాదేవీలు చేశారు. సుస్థిర వ్యవసాయ పద్ధతి(ఐపీఎం)ని ప్రోత్సహించడంతో ప్రభుత్వం ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఫిక్కీ) పురస్కారం అందుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు.

సుస్థిర వ్యవసాయం వైపు

కంప్లి తాలూకా శ్రీరామరంగాపురం గ్రామానికి చెందిన లక్ష్మయ్య, గోవిందమ్మల కుమారుడు బ్రహ్మయ్యనాయుడు ఎం.బి.ఎ (ఫైనాన్స్, హెచ్.ఆర్) పూర్తి చేశారు. పలు ఉద్యోగ అవకాశాలు వచ్చినా...పలు ప్రైవేటు ఉపాధి కల్పించాలని 2009 లోనే ఎండు మిరప వ్యాపారం ప్రారంభించారు. రసాయనాలతో కూడిన ఎండు మిరపను మార్కెట్లో తిరస్కరించడాన్ని గుర్తించి బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు జిల్లాల నుంచి 3800మందిపైగా రైతులను ఐ.పి.ఎం పద్ధతి వైపు మళ్లించారు. విత్తనాలు మొదలుకుని ఎరువుల వరకు రసాయన రహిత సేద్యాన్ని ప్రోత్సహించారు. మొదట్లో దిగుబడి కొద్దిగా తగ్గినా... పెట్టుబడి ఖర్చులూ తగ్గాయి. ఐపీఎం మిరపను క్వింటా రూ. 2500ఎక్కువగా కొనుగోలు చేస్తూ రైతుల వెన్నుతట్టి ప్రోత్సహించారు. 2024-25 ఏడాదిలో సుమారు 1800 టన్నుల ఎండుమిరపను కొనుగోలు చేసి, పరీక్షలు నిర్వహించి, అంతర్జాతీయ కంపెనీలకు ఎగుమతి చేస్తున్నారు. గత ఏడాది 103 కోట్లు లావాదేవీలు నిర్వహించారు. దీన్ని గుర్తించిన ఫిక్కీ.. బ్రహ్మయ్యనాయుడికి (కర్ణాటక నుంచి) పురస్కారం అందజేసి అభినందించింది.

రసాయన రహిత ఆహారం

మనిషి ఆరోగ్యంపై ప్రభావం లేని ఆహార పదార్థాలు పండించాలి. కొద్దిగా రైతుల్లో మార్పులు వస్తున్నాయి. ఐ.పి.ఎం వైపు అడుగులు వేస్తున్నారు. మేము పండిస్తున్న ఎండు మిరపలో 99.99శాతం ఆరోగ్యకరంగా ఉంటుంది. ఈ మిరపను దేశ, అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేస్తున్నాం. ఫిక్కీ పురస్కారం రావడం సంతోషంగా ఉంది. **- బ్రహ్మయ్యనాయుడు, శ్రీరామరంగాపురం**

మద్యపానంతో కుటుంబ వ్యవస్థ నాశనం

సిరివార, (మాన్వి) : మద్యపానం కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ప్రశాతతను పాడుచేస్తుందని శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి యోజన కొప్పళ విభాగం ప్రాదేశిక డైరెక్టర్ జె.చంద్రశేఖర్ పేర్కొన్నారు. జాలాపుర క్యాంపులో ఆరు రోజులుగా నిర్వహిస్తున్న శిబిరంలో ఆయన మాట్లాడారు. మద్యానికి బానిసలైన వారు సమాజంలో గౌరవ మర్యాదలకు దూరమవుతారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. సంస్థ కోశాధికారి జి.వీరేశ్, జిల్లా జనజాగృతి వేదిక అధ్యక్షుడు అయ్యనగౌడ, ప్రతినిధులు నేత్రావతి, చంద్రహాస్, నందకుమార్, ప్రకాశ్, మహంతేశ్, వనితా, లలితా, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పత్రికల పాత్ర కీలకం

సిరివార, (మాన్వి) : పత్రికలు, విలేకర్లను విశ్వసించినంతగా ప్రజలు వేరేవాటిని విశ్వసించరని, ఆ విశ్వసనీయతను పాత్రికేయులు కాపాడుకోవాలని జనతాదళ్ తాలూకా అధ్యక్షుడు మల్లికార్జున పాటిల్ పేర్కొన్నారు. సిరివార తాలూకా విలేకర్ల సంఘం నూతన సభ్యులను ఆయన సత్కరించారు. విలేకర్ల సంఘం భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రాజా ఆదర్శనాయక్, ఈశప్ప, చంద్రశేఖర్ స్వామి, రంగప్ప, శరణప్పగౌడ, దానప్ప, నాగరాజ్, దేవరాజ్‌నాయక్, మూకయ్య, భీమరాజ్, శరీఫ్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కారటగి, న్యూస్‌టుడే: కారటగి ఉప విభాగ నవలి 110 కేవీ విద్యుత్తు ఉప కేంద్రంలో నిర్వహణ పనుల వల్ల గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. నవతి, నవలి తాండా, సంకనాళ, ఆదాపుర, బైరాపుర, జీరాళ కల్గుడి క్యాంపు, ఢంకన్‌కల్, ఈచనాళ, గుడదూరు తదితర గ్రామాల్లో కరెంటు ఉండదు. వినియోగదారులు సహకరించాలని జెస్కాం అధికారులు కోరారు.

మహనీయుల జయంతులపై సమీక్ష

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, కన్నడ సాంస్కృతికశాఖ సంయుక్తంగా ఈ నెల 29న నిర్వహిస్తున్న కువెంపు జయంతిని పురస్కరించుకొని విశ్వమానవ దినోత్సవం, జనవరి 1న నిర్వహించే విశ్వకర్మ అమరశిల్పి జకణాచారి సంస్మరణ దినోత్సవాలపై ఈ నెల 20న సాయంత్రం 4గంటలకు డీసీ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్నట్లు కన్నడ సాంస్కృతికశాఖాధికారి నాగరాజు తెలిపారు. కార్యక్రమానికి ఏడీసీ మహమ్మద్ ఝుబేర అధ్యక్షత వహిస్తున్నట్లు తెలిపారు.

29న నిధి ఆప్కె నికట్ కార్యక్రమం

బళ్లారి, న్యూస్‌టుడే: కార్మిక భవిష్యనిధి సంస్థ ఆధ్వర్యంలో భవిష్యనిధి కార్యక్రమం ఈ నెల 29న ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నగర పాలికె సభాభవనంలో 'నిధి ఆప్కె నికట్' నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ప్రవీణ్ తెలిపారు. పింఛనుదారులు, ఉద్యోగులు తమ సమస్యలపై విజ్ఞప్తులు సమర్పించి పరిష్కరించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలన్నారు.

శివశంకరప్ప చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్వామీజీ తదితరులు

దివంగతులకు ఘన నివాళులు

మాన్వి, న్యూస్‌టుడే : ఇటీవల శివైక్యం పొందిన అడవి అమరేశ్వర మఠం శాంతమల్ల స్వామీజీ, మాజీ మంత్రి శామనూరు శివశంకరప్పలకు పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. తాలూకా అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వారి సేవలను కొనాయాడారు. మహాసభ ప్రతినిధులు అరుణ చెందా, హరిహరపాటిల్, శ్రీధర్‌స్వామి, వీరనగౌడ, జగదీశ్ ఓతూరు, రేవణసిద్దయ్య స్వామి, బణజిగ సంఘం అధ్యక్షుడు మల్లికార్జునగౌడ, ప్రముఖులు విశ్వనాథ్‌పాటిల్, గురుసిద్ధగౌడ కణ్ణూరు, శివకుమార్‌పాటిల్, మంజునాథ్‌పాటిల్, రాజశేఖర్‌స్వామి, శరణబసవ, శరణయ్యస్వామి, బసవంతశెట్టి,నాగరాజ్, దర్శన్‌పాటిల్, నిర్మలా, శృతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరశైవలింగాయత్ మహాసభకు లక్ష రూపాయల విరాళం అందించిన న్యాయవాది సిద్ధలింగప్పను ఘనంగా సత్కరించారు.

పుస్తకాల ముద్రణకు ప్రాధాన్యం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ మునిరాజు, చెన్నబసప్ప, వసుంధర భూపతి తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: పుస్తకాలు ముద్రణ, సాంకేతికతకు లోటులేదని కర్ణాటక పబ్లిషర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్. వసంధర భూపతి తెలిపారు. విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, కర్ణాటక పబ్లిషర్స్ అసోసియేషన్ సంయుక్తంగా డా. బి. ఆర్. అంబేడ్కర్ సభాభవనంలో నిర్వహించిన పుస్తక ప్రచురణ శిబిరాన్ని వసుంధర భూపతి ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఒక పుస్తకాన్ని కేవలం ఒక గంటలోపు బయటకు తీసుకురావచ్చు. కరెన్సీ నోట్ల మాదిరిగానే ముద్రించిన పుస్తకాలు ఎప్పటికీ చలామణీలోనే ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రకాశ సంఘం ఏటా గోపాలకృష్ణ, నంజనగుండు తిరుమలాంబ పేర్ల మీద పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 2వేల మంది పుస్తక ప్రచురణకర్తలు ఉన్నారు. వీరిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం గ్రంథాలయ నిధులను ఉపయోగించాలని సూచించారు. సిండికేట్ సభ్యుడు అమరేశ్ నుగడోణి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 500కు పైగా ఉన్న గ్రంథాలయాల నిర్వహణపై శ్రద్ధ వహించాలన్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరాజ కళ, సంస్కృతి, సాహిత్యంపై ఆసక్తి చూపుతున్న వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బళ్లారి విశ్వవిద్యాలయం పరిధిలోకి వచ్చే నందిహళ్లి పీజీ కేంద్రంలో వివిధ కోర్సులను ప్రారంభించినట్లు చెప్పారు. రిజిస్ట్రార్ ఎన్. ఎం. సాలి, ఆచార్యులు తిప్పేరుద్ర, అరుణ్ కుమార్, శశిధర కెల్లూరు సాహిత్యవేత్తలు, కవులు, పుస్తక రచయితలు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం

సమావేశానికి హాజరైన వివిధశాఖాధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమాన్ని డిసెంబరు 21 నుంచి 24 వరకు జిల్లాలో నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. అయిదేళ్ల లోపు ప్రతి బిడ్డకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని కోరారు. బుధవారం డీసీ కార్యాలయంలో పల్స్‌పోలియో చుక్కల మందు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. డిసెంబరు 21న బూత్‌స్థాయిలో పోలియో చుక్కల మందు వేయనున్నట్లు తెలిపారు. డిసెంబరు 22 నుంచి మూడు రోజులు పాటు ఇంటింటికీ వెళ్లి చుక్కల మందు వేయాలని డీసీ అధికారులకు సూచించారు. తమ పిల్లల విషయంలో తల్లిదండ్రులూ శ్రద్ధ వహించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి పాఠశాల పిల్లలకు తగిన శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు చేరాలి. చుక్కల మందు వేసే ఆరోగ్య సిబ్బందికి తగిన వాహనాలను ఏర్పాటు చేయాలని ఆర్. టి. ఒ. అధికారులకు సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి ఒకరితో ఒకరు సహకరించుకోవాలన్నారు. అంగన్‌వాడీ, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది వివిధశాఖాధికారులు, వైద్యులతో సహకరించుకుని ప్రతి బిడ్డకు చుక్కల మందు చేయాలి. జిల్లాలోని వలస కూలీలు, కార్మికులు తదితరుల పిల్లల్ని గుర్తించి చుక్కల మందు వేయాలన్నారు.

జిల్లా పాలనాధికారి పిలుపు

- జిల్లాలో 1,89,745 మంది పిల్లలు
- 920 బూత్‌లు
- 49 మొబైల్ బృందాలు
- 1968 మంది సిబ్బంది

డీసీ నాగేంద్రప్రసాద్, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారిస్

ఇంటింటికీ చుక్కల మందు

జిల్లాలో ఐదేళ్ల లోపు 1,89,745 మంది పిల్లలు ఉన్నట్లు ఆర్. సి. హెచ్. అధికారి డాక్టర్ హనుమంతప్ప డీసీకి వివరించారు. వీరి కోసం మొత్తం 920 బూత్‌లు, 49 మంది మొబైల్ టీమ్, 1968 సిబ్బంది, 984 బృందాలు ఇంటింటికి వెళ్లడానికి ఏర్పాటు చేసినట్లు సమావేశంలో వివరించారు. నగర పాలికె ఇతర స్థానిక సంస్థల వ్యర్థాలు సేకరించే వాహనాలతో ప్రజలకు పల్స్ పోలియో చుక్కల మందుపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అవగాహన వీడియోలను సిద్ధం చేసి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. విద్యా సంస్థలు, ఎన్. సి. సి, హోంగార్డులు, ఎన్‌జీవోలను ఉపయోగించుకుని ప్రచారం చేయిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల లోపు ఉన్న పిల్లలను గుర్తించి, నిర్మాణ కార్మికులు, కార్మికులు, మైనింగ్ కార్మికులు, ఇతర వలస కార్మికుల పిల్లలను గుర్తించి చుక్కల మందు చేయాలని డీసీ సూచించారు. సమావేశంలో డి. హెచ్. ఒ. డాక్టర్ యల్లా రమేశ్‌బాబు, వైద్యులు ఎన్. బసరెడ్డి, అబ్దుల్లా, ఖుర్షీద్‌బేగం తదితర వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి లే అవుట్ ముఖ ద్వారం ముందు నిరసన తెలుపుతున్న డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ తదితరులు

కేంద్రంపై గళం విప్పిన కాంగ్రెస్

బళ్లారి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అగ్రనేతలపై నేషనల్ హెరాల్డ్ తప్పుడు కేసు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఏ) పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కాంగ్రెస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నగరంలో ఆందోళన నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ నేతృత్వంలో పార్టీ నేతలు స్థానిక మోకా రహదారిలోని వాజ్‌పేయి లే అవుట్ కూడలి వద్ద ఆందోళన చేపట్టారు. భాజపా కార్యాలయాన్ని ముట్టడించి 'అవినీతి భాజపా ప్రభుత్వం' అంటూ నినాదాలు చేశారు. వందలాది మంది నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ మాట్లాడుతూ ఏఐసీసీ, కేపీసీసీ ఆదేశాల మేరకు నగరంలో భాజపాకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఉపాధి పథకం పేరును మార్చడం జాతిపితను అవమానించడమేనన్నారు. ఆందోళనలో గ్రామీణ విభాగం అధ్యక్షుడు శివయోగి, లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజు, సభ్యులు చిదానందప్ప, అయాజ్, చంద్రశేఖర్‌గౌడ, వెంకటేశ్, వెంకటేశ్ హెగ్డే, కార్పొరేటర్లు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం నుంచి తుంగభద్రకు రక్ష

విధానసభ సమావేశాల్లో మాట్లాడుతున్న కంప్లి ఎమ్మెల్యే గణేశ్

కంప్లి, న్యూస్‌టుడే: ఈ ప్రాంత ప్రజల జీవనాడి తుంగభద్ర నదిలో మురుగు నీరు, పరిశ్రమల వ్యర్థాలు చేరడం వల్ల నది కలుషితమవుతుంది. కాలుష్య కోరల నుంచి తుంగభద్ర నదిని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని కంప్లి ఎమ్మెల్యే గణేశ్ కోరారు. ఈ విషయమై బెళగావి విధానసభ సమావేశాల్లో మంగళవారం ఆయన మాట్లాడారు. శివమొగ్గ ప్రాంతంలో తుంగ నది, చిక్కమగళూరు ప్రాంతంలో భద్ర నదిలో సమీప గ్రామాల మురుగు నీరు వచ్చి చేరుతుంది. అలాగే హరపణహళ్లి, హరిహర ప్రాంతాల్లో తుంగభద్ర కలుషితమవుతుంది. ఆయా ప్రాంతాల పరిశ్రమల వ్యర్థాలు నదిలోకి వచ్చి చేరుతున్నాయి. నదిలో మురుగు నీరు, వ్యర్థాలు చేరకుండా చూడాల్సిన అవసరం ఉంది. జలాశయంలో పూడిక పెరిగి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. అందువల్ల నవలి వద్ద సమాంతర జలాశయం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

నీటి ఎద్దడి రానీయొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న పురసభ అధ్యక్షురాలు రేఖ

కారటగి, న్యూస్‌టుడే: పురసభ పరిధిలో వేసవిలో నీటి ఎద్దడి రానీయొద్దని పురసభ అధ్యక్షురాలు ఎ. రేఖ నీటి సరఫరా సిబ్బందికి సూచించారు. పురసభ కార్యాలయంలో నీటి సరఫరా అధికారులు, సిబ్బందితో ఆమె బుధవారం సమావేశమై మాట్లాడారు. తుంగభద్ర జలాశయ క్రస్ట్ గేట్ల మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా త్వరలో కాలువలకు నీటి సరఫరా నిలిపివేస్తారు. ఆలోపు కాలువ పరిధిలోని రాజీవ్‌గాంధీ తాగునీటి చెరువును నింపాలి. పట్టణ 23 వార్డుల్లో నీటి సరఫరా తీరు, పైపులైన్ల మరమ్మతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. స్థాయి సమితి అధ్యక్షుడు ఈశప్ప ఇట్టంగి, ముఖ్యాధికారి డాక్టర్ సాబణ్ణ మాట్లాడారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సీమారాణి, నీటి సరఫరా అధికారి నాగేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

రహదారిపై నిద్రిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లు అందిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

సింధనూరు: పట్టణంలో పది రోజులుగా వాతావరణం 10 నుంచి 12 డిగ్రీల కనిష్ఠానికి పడిపోవడంతో జనం చలికి గజగజ వణికిపోతున్నారు. రహదారులపై నిద్రిస్తున్న నిరాశ్రయులకు లయన్స్ క్లబ్ సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. పలుకూడళ్లలో ఉన్న పేదలకు సాయపడాలని దుప్పట్లు పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గూడపాటి వెంకటేశ్ తెలిపారు. సభ్యులు వీరేశ్, శివరామకృష్ణ, ప్రభాకర్ కులకర్ణి, రవీంద్ర, పద్మనాయుడు, అర్జున్, నాగరాజ్, శివ, ధనుష్ తదితరులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

17-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1616.73	1629.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	84	2,395
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	17,231	6,467
నీటి నిల్వ (టి.ఎం.సి)	52.640	90.346

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

అర్హులందరికీ పథకాలు అందాలి

సమావేశంలో సూచనలిస్తున్న హ్యారీస్ సుమైర్ చిత్రంలో సమితి అధ్యక్షుడు చిదానందప్ప

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు గ్యారంటీలకు ప్రజలు నుంచి విశేష స్పందన వచ్చింది.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేవిధంగా అధికారులు శ్రమించాలని జిల్లా గ్యారంటీ పథకాల అమలు అథార్టీ అధ్యక్షుడు చిదానందప్ప అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా పంచాయతీ నజీర్ సభా భవనంలో ఏర్పాటు చేసిన ప్రగతి పరిశీలన సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. గృహలక్ష్మి, శక్తి గ్యారంటీలతో నేరుగా మహిళలు లబ్ధిపొందుతున్నారు. ఈ గ్యారంటీలు మతం, కులం, వర్గానికి పరిమితం కాకుండా ప్రజలందరికి అందజేస్తున్నారు. జిల్లాలో నాలుగు గ్రామ పంచాయతీల్లో గ్యారంటీలపై సమావేశం నిర్వహించి ప్రజలు నుంచి అభిప్రాయాలు సేకరించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గృహలక్ష్మి, శక్తి, అన్నభాగ్య, గృహజ్యోతి, యువనిధికి లబ్ధిదారులు, చేసిన ఖర్చును జడ్పీ సీఈవో వివరించారు. బళ్లారి - కారేకల్లు గ్రామానికి విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నందున బస్సు సర్వీసులు పెంచాలని కె. ఎస్. ఆర్. టి. సి అధికారులకు సూచించారు. సమావేశంలో గ్యారంటీ సమితి తాలూకా అధ్యక్షులు, సభ్యులు ఆశాలత, గోనాళ్ నాగభూషణగౌడ, బసవనగౌడ, వరప్రసాద్‌రెడ్డి, నూరుద్దీన్, అధికారి రామకృష్ణ, తాలూకా పంచాయతీ ఈవో పాల్గొన్నారు.

సమస్యలపై నిరంతర పోరాటం

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కారటగి, న్యూస్‌టుడే: నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులు కేవలం పదవులకే పరిమితం కాకుండా సమస్యలపై నిరంతర పోరాడాలని మాదిగ దండోర, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సుభాష్ పిలుపునిచ్చారు. కారటగిలో తాలూకా మాదిగ దండోర, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కార్యవర్గం ఎంపిక బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సముదాయ ప్రజల పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. సంఘం తాలూకా గౌరవ అధ్యక్షుడిగా జయప్ప, అధ్యక్షుడిగా శివణ్ణ ఈళిగనూర, ఉపాధ్యక్షుడిగా తిప్పేశ్ సూగూరు, ప్రధాన కార్యదర్శిగా కెంచప్ప బేవినాళ, కోశాధికారిగా తాయప్ప తదితర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు.. ప్రసాదసేవ

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక రాఘవేంద్రకాలనీలోని శబరి అయ్యప్పస్వామి ఆలయంలో గత ఐదేళ్లుగా ఆలయ కమిటీ ఛైర్మన్ జయంతి జయప్రకాష్ మాలధారులకు, భక్తులకు అన్నదానం కొనసాగిస్తున్నారు. ఐదున్నర దశాబ్దాలుగా బళ్లారి నుంచి శబరిమల అయ్యప్ప దర్శనానికి మాల ధరించి కఠిన నియమాలతో వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, కేరళకు వెళ్లలేని వారికి ఇక్కడే దర్శనం కల్పించాలనే సంకల్పంతో రెండు దశాబ్దాల క్రితం శబరిమల ఆలయం తరహాలో ఐదు ఎకరాల్లో ఇక్కడ అయ్యప్ప ఆలయం నిర్మించామని తెలిపారు. ఏటా నవంబరు నుంచి జనవరి వరకు అయ్యప్పల పూజలు, మాలధారణ, ఇరుముడి సమర్పణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు.

మండల పూజలు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: శ్రీ ధర్మశాస్త్ర భక్తమండలి నేతాజీనగర్ ఆధ్వర్యంలో గురువారం నుంచి మూడురోజుల పాటు 26వార్షిక అయ్యప్ప మండల పూజలు నిర్వహిస్తున్నట్లు మండలి గురుస్వాములు తెలిపారు. 18న అభిషేకాలు, పుష్పార్చన, దీపోత్సవం, భజనలు, సాయంత్రం శ్రీకళాంజలి కళాట్రస్ట్ కళాకారులతో అయ్యప్పస్వామి మహత్యం భక్తి నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. 19న అయ్యప్పకు పూజలు, సాయంత్రం కళాబృందం నృత్య ప్రదర్శన 20న గణపతి, నవగ్రహహోమం, అయ్యప్ప లక్షపుష్పార్చన, అన్నదానం, శోభాయాత్ర, పడిపూజలు తదితర కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పాల్గొనాలని స్వాములు కోరారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ముఖ్యం

ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపకులపతి మునిరాజు

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సామాజిక సేవ, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి జాతీయ సేవా పథకం కృషి చేస్తోందని బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరాజు అన్నారు. బళ్లారి వీఎస్కేయూలో బుధవారం ఎన్. ఎస్. ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాయకత్వ లక్షణాలు అందరిలో కనిపించవు. నాయకత్వం తీసుకున్నప్పుడు నాయకత్వ భావం అభివృద్ధి చెందుతుంది. నిజమైన నాయకుడు అన్నింటికీ ముందు నిలబడతాడు. ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యా కార్యకలాపాల్లోనే కాకుండా సామాజికంగా పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. విశ్వవిద్యాలయం మూల్యాంకనం రిజిస్ట్రార్ ఎన్. ఎం. సాలి మాట్లాడుతూ విద్యార్థులు తమ సామాజిక బాధ్యతను గ్రహించాలనే మహాత్మాగాంధీ కోరుకునేవారన్నారు. ఒక నాయకుడికి త్యాగం, స్ఫూర్తి ఉండాలి. అందరితో కలిసి పనిచేసే ధైర్యం ఉండాలని అభిప్రాయపడ్డారు. అనంతరం 2023-24 ఏడాది విశ్వవిద్యాలయం స్థాయి జాతీయ సేవా పథకం కింద యూనిట్ ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్లకు పురస్కారాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఆచార్యులు కుమార్, చంద్రశేఖర్, శివకుమార్, గాదెప్ప తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఉభయ సభల్లో మాటల పోరు

దిగువ సభలో మాట్లాడుతున్న భాజపా సభ్యుడు సునీల్ కుమార్

పురపాలనపై వివరిస్తున్న మంత్రి బైరతి సురేశ్

మాట్లాడుతున్న మంత్రి శివానంద పాటిల్..

సత్యానికి చావు లేదు, అబద్ధపు కేసులకు ఆయుస్సు ఉండదని, నినాదం రాసిన అట్టముక్కను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్సీ పుట్టణ్ణ

దిగువ సభలో ఎమ్మెల్యే శివనగౌడ పాటిల్

విపక్షాన్ని అడ్డుకుంటున్న మంత్రి హెచ్‌కే పాటిల్

విధానసభలో మంత్రి సంతోష్ లాడ్

బెళగావి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలు లోపభూయిష్ఠంగా ఉన్నాయనే రీతిలో భాజపా సభ్యులు సంధించిన ప్రశ్నలు సభాపర్వాన్ని బుధవారం వేడెక్కించాయి. శీతాకాలం శాసనసభ సమావేశాల్లో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటలు తూటాల్లో పేలాయి. ఉదయం నుంచి రాత్రి వరకు సభలో వాతావరణ వేడెక్కింది. గృహలక్ష్మి పథకంపై సాగిన చర్చ ఆద్యంతం రగడలకు ఊతంగా మారింది. నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించి కేంద్రం తప్పుడు కేసులు పెట్టిస్తోందని ఎగువ సభలో సభ్యులు నినాదాలు రాసిన అట్టముక్కలు ప్రదర్శించారు. అధ్యక్షుని స్థానంలో ఉన్న హొరట్టి కొంత సమయం విశ్రాంతి తీసుకోవడంతో ఆ సమయంలో ప్రాణాశ్ 'పరిషత్' కలాపాలను నిర్వహించారు. ఎగువ సభకు వచ్చిన కొందరు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఎగువసభలో సభ్యుల ప్రశ్నలకు మంత్రులు బదులివ్వడం లేదని ఆరోపిస్తూ కొంత సమయం విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. అనంతరం వరుసగా మంత్రులు సభా కలాపాల్లో పాల్గొన్నారు. ఈ నెల 21న రాష్ట్రంలో ఐదేళ్ల లోపు 62.40 లక్షల మందికి పోలియో చుక్కలు వేయిస్తున్నామని ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. సుదీర్ఘంగా సభ కొనసాగుతున్న సమయంలో కొందరు సభ్యులు నిద్రాభంగిమలో కనిపించగా.. మరికొందరు వేర్వేరు అంశాలపై మాట్లాడుకుంటూ కనిపించారు.

నిండుగా.. కొలువుదీరిన పెద్దల సభ

కబ్జాదారుల ఆటకట్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రంలో నకిలీ పాన్, ఆధార్‌కార్డులను ఉపయోగించుకుని ఆస్తులను కబ్జా చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణ భైరేగౌడ వెల్లడించారు. బెళగావిలో కొనసాగుతున్న విధానపరిషత్ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం భాజపా సభ్యుడు డి.ఎస్.అరుణ్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. కఠిన చర్యలు చేపట్టడంతో కొందరికి నేనంటే కోపమన్నారు. రాష్ట్రంలో 98.90 శాతం మందికి ఆధార్ కార్డులు ఉన్నాయని, 46 శాతం మందికి నకిలీ పాన్‌కార్డులు ఉన్నట్లు గుర్తించామన్నారు. గతంలో రిజిస్ట్రేషన్లకు ఆధార్, పాన్ కార్డులు, ఓటరు కార్డులు ఉంటే చాలన్నారు. ఇప్పుడు పాన్‌కార్డును తప్పనిసరి చేశారని వివరించారు. ఇక్కడే నకిలీలు వెల్లువెత్తుతున్నాయని వివరించారు.

బదులిస్తున్న మంత్రి ప్రియాంక్ ఖర్గే

మాట్లాడుతున్న మంత్రి రామలింగారెడ్డి

'ఉత్తర' ప్రాంత సమస్యలు ప్రస్తావించిన యత్నాళ్

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ బీకే హరిప్రసాద్

పెళ్లికాని యువతకు సాయమేదీ?

బెంగళూరు (యలహంక) : రాష్ట్రంలో రైతు కుటుంబాలకు చెందిన యువకులు, విద్యావంతులు పెళ్లి చేసుకునేందుకు యువతులు దొరకడం లేదన్న బాధతో మానసికంగా కుంగి పోతున్నారని వారికి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల ఆర్థిక పరిహారం అందించాలని కాంగ్రెస్ సభ్యుడు పుట్టణ్ణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విధానపరిషత్ శూన్యవేళలో పై విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కూలీ కార్మికులు, రైతు కుటుంబాల్లోని యువతకు యువతులు దొరకడం లేదన్నారు. పెళ్లి కావడం లేదన్న బాధతో మానసిక వ్యాధుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని అందుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు.

బౌద్ధులకు ఉపకారం..

రాష్ట్రంలోని బౌద్ధ కేంద్రాల్లో ఉన్న బౌద్ధ బిక్షువులను మైనార్టీ వర్గాల సంక్షేమ శాఖ ఇక నుంచి గౌరవ వేతనం అందిస్తుందని రవాణా, దేవాలయాల శాఖ మంత్రి రామలింగారెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ సభ్యుడు శివకుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ బౌద్ధభిక్షువులకు జీవనం సాగించేందుకు అర్చకులు, ఇమామ్‌లకు ఇస్తున్నట్లు వారికి గౌరవ వేతనం అందిస్తామన్నారు.

విధానపరిషత్‌లో మాట్లాడుతున్న ప్రకాశ్ హుక్కేరి

దిగువ సభలో మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్

కూడల తసంగమ అభివృద్ధి..

బాగల్‌కోటె జిల్లా హునగుంద తాలూకా కూడలసంగమలో చేపట్టిన నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి కృష్ణభైరేగౌడ తెలిపారు. సభ్యుడు హనుమంత నిరాణి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ 2017లో కూడలసంగమ అభివృద్ధి మండలి ప్రారంభమైందని, అక్కడ నిర్మాణ పనులను రూ.64 కోట్లతో చేపట్టినట్లు చెప్పారు. ఆ ప్రదేశాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు రూ.170 కోట్లు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు.

మంత్రి చెలువ రాయస్వామి స్పందన..



బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	70
క్యారెట్-	60
బీరకాయలు-	55
క్యాబేజి-	50
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	75
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	50
టమాటా(సాధారణ)-	35
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	35
ఉల్లి(మాములు)-	25
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

EENADU Classifieds

JOBS

DRIVERS

Wanted Drivers, Security Guards, Attenders, Electricians & Plumbers in Bangalore. Contact: 8277193108.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

తహసీల్దారుకు జరిమానా వడ్డన

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ఏ కేసులో అయినా న్యాయవాదులు కోరిన సమాచారాన్ని ఇవ్వడానికి నిరాకరించి, సకాలంలో ఇవ్వలేకపోయినా, ఉద్దేశ పూర్వకంగా జాప్యం చేసినా.. అలాంటి ప్రభుత్వ అధికారులను విధుల నుంచి తప్పించవలసి ఉంటుందని జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ హెచ్చరించారు. చిత్రదుర్గ చెందిన సీనియర్ సిటిజన్ విశ్వనాథ్ వేసుకున్న అర్జీని సంబంధిత తహసీల్దారు బుట్టదాఖలు చేశారు. పదేపదే తహసీల్దారు తన అర్జీలను పరిగణనలోకి తీసుకోవడంలేదని ఆయన ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అర్జీని పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని ఉన్నత న్యాయస్థానం ఈ నెల 8న ఆదేశించింది. అయినా ఆయన పట్టించుకోకపోవడంతో తహసీల్దారుకు రూ.50 వేల జరిమానా విధించి విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేశారు. విశ్వనాథ్ వేసుకున్న అర్జీని తహసీల్దారు పరిష్కరించేందుకు ప్రభుత్వ న్యాయవాది ఆక్షేపణలు వ్యక్తం చేశారు. ఆయన చెబితే విధుల నుంచి తప్పించి, దర్యాప్తునకు ఆదేశిస్తామని న్యాయమూర్తి హెచ్చరించారు. సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించి, న్యాయస్థానంలో ప్రమాణ పత్రాన్ని దాఖలు చేయాలని తహసీల్దారును ఆదేశించి విచారణను వాయిదా వేశారు.

రౌడీషీటర్ కటకటాలపాలు

మంగళూరు: పలు నేరాలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న రౌడీషీటర్ తొనిసను పోలీసులు సినీ ఫక్కీలో వెంటాడి బంధించారు. కోండల్పు వద్ద నిందితుడు కారులో వెళుతున్నట్లు గుర్తించి, ఇన్‌స్పెక్టర్ పీజీ సందేశ్, ఇతర సిబ్బంది అతన్ని వెంబడించారు. అతని కారును అడ్డగించి, నిందితుణ్ని బంధించారు. కారులో తల్వార్, ఇతర మారణాయుధాలు, ఎండీఎంఏ గుళికలను జప్తు చేసుకున్నారు.

కన్నతండ్రి క్రూరత్వం

కార్వార : ఏడేళ్ల కుమారుణ్ని స్నానాల గదిలో బంధించి, చిత్రహింసలు పెడుతున్న విజయ్ అనే వ్యక్తిని అరెస్టు చేశామని కుమటా గ్రామీణ ఠాణా పోలీసులు బుధవారం వెల్లడించారు. హెగడె గ్రామానికి చెందిన ఆ వ్యక్తి తన కుమారుడి కళ్లలో కారం పొడి చల్లి, బంతిపై కట్టేసి కొడుతూ ఉన్నాడు. బాలుడి తల్లి పుట్టింటికి వెళ్లిన సమయంలో క్రూరంగా ప్రవర్తించాడు. స్థానికుల ఫిర్యాదుతో బాధితుడిని చెర నుంచి విడిపించి, చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించిన కుమటా ఠాణా పోలీసులు, నిందితుణ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

అటవీ భూముల్లో నకిలీల పాగా

బెళగావి, న్యూస్‌టుడే : కెంగేరి బీఎం కావల్ ప్రదేశంలో 512 ఎకరాల భూమికి నకిలీ పత్రాలు సృష్టించి, కోర్టులో దావా వేసిన ఎంబీ నేమణ్ణగౌడ అలియాస్ ఎంబీ మన్మథను అరెస్టు చేశామని అటవీ శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే తెలిపారు. గతంలోనూ ప్రభుత్వ, అటవీభూములకు నకిలీ పత్రాలు సృష్టించి, హక్కుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించేవాడని తెలిపారు. మూడిగెరెలోనూ ఇతనిపై ఇదే తరహా కేసులు ఉన్నాయని తనను కలుసుకున్న విలేకరులకు తెలిపారు.

'కోతి జ్వరం'తో భయం

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గ జిల్లాలో అడవులకు సమీపంలో ఉన్న గ్రామాల్లో కోతిజ్వరం (మంకీ ఫీవర్) కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. కేఎఫ్‌డీగా వ్యవహరించే ఈ వ్యాధి కేసులు సాధారణంగా ఫిబ్రవరిలో నమోదవుతాయి. హొసనగర తాలూకాలోని బిళ్లోడి, సొనలె గ్రామాల్లో ఎనిమిది మంది మంకీ ఫీవర్ బారిన పడ్డారు. వీరిలో ముగ్గురు పురుషులు ఉన్నారని అధికారులు తెలిపారు. మంకీ ఫీవర్ విస్తరించకుండా ఆరోగ్య శాఖ అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి జాగృతి కల్పిస్తున్నారు.

ఇద్దరిపై సస్పెన్షన్ వేటు

హావేరి, న్యూస్‌టుడే : ఒక విద్యార్థినితో అనుచితంగా ప్రవర్తించిన ఆరోపణలపై సవణూరులోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు జగదీశ్‌పై ఈ నెల 10న దాడి జరిగింది. ఆయను కొట్టి, చెప్పుల హారం వేసి ఊరేగిస్తూ కొందరు సవణూరు ఠాణాలో అప్పగించారు. తనతో అనుచితంగా ప్రవర్తించి, చెప్పుల హారం వేసి ఊరేగించారని జగదీశ్ ఫిర్యాదుతో 22 మందిపై కేసు నమోదైంది. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ముగ్గురిని అరెస్టు చేశారు. ఫిర్యాదు వచ్చినా, దర్యాప్తు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఇన్‌స్పెక్టర్ దేవానంద, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జునలను సస్పెండ్ చేస్తూ ఎస్పీ యశోదా వంటెగూడి ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యాయుడిని చెప్పుల దండతో ఊరేగించిన ఘటనకు సంబంధించిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసినా, నైతిక పోలీసుగిరీకి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

అభియోగపత్రానికి ఆక్షేపణ

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : చిన్నస్వామి క్రికెట్ మైదానంలో ఈ ఏడాది సంభవించిన తొక్కిసలాటలో 11 మంది మరణానికి కారణమైన సంస్థలపై ప్రభుత్వం వేసిన అభియోగపత్రాలకు ఆక్షేపణలు వ్యక్తమయ్యాయి. ఆ అభియోగపత్రాన్ని పరిగణనలోకి తీసుకోవద్దని కోరుతూ ఆర్‌సీబీ, డీఎన్‌ఏ ఎంటర్‌టెయిన్‌మెంట్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘాలు అభ్యంతరాలను వ్యక్తం చేశాయి. ప్రభుత్వం తరఫున బీటీ వెంకటేశ్ కేసు వాదించారు. తమపై కబ్బన్ పార్కు ఠాణాలో నమోదైన కేసులను రద్దు చేయడంతో పాటు, అభియోగపత్రాన్ని రద్దు చేయాలని మూడు సంస్థలు వేసుకున్న అర్జీలపై విచారణను న్యాయస్థానం వాయిదా వేసింది.

దబ్బగుళి సమీపాన కావేరి నది ప్రవాహ మందగమనం

నదీతీరంలో లభించే అరుదైన అడవి పండ్లు

కనుచూపు మేరలో పచ్చందాల గిరిధామాలు

కొండ కోనల్లో.. కావేరి సొబగులు!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : చలచల్లని ఉద్యాననగర వాసులు పచ్చందాల పరవశాల మధ్య నదీమతల్లిని ఆస్వాదించడానికి వారాంతాల్లో కదలివెళ్లడం ఓ ఉత్సాహ ఘట్టంగా మారింది. శని, ఆదివారాల్లో రాజధానికి చేరువలోనే పరుగులు తీసే కావేరీమాత ఒడిలో ఓలలాడటానికి ఆసక్తి చూపే ఉద్యోగులు ఎక్కువ. ఐటీ, బీటీ సంస్థల్లో పనిచేసే వారిలో ఎక్కువమంది కుటుంబ సభ్యులతో కలిసి వారాంతపు విహార యాత్రగా కావేరి తీర దబ్బగుళి ప్రాంతానికి వెళ్లడం ఇటీవల ఎక్కువైంది. బెంగళూరు నగరానికి 110 కిలోమీటర్ల దూరంలోని ఈ పర్యాటకానికి వెళ్లేవారు.. 15 కిలోమీటర్ల దూరాన్ని కొండకోనల్లో సాగించాలి. ఆ మార్గమే ఓ అద్భుత ప్రకృతి స్వర్గమని చెబుతారు. దారి పొడవునా కారడవులు, వాటిలో సంచరించే వన్యజీవుల కదలికలను ఆస్వాదిస్తూ ప్రయాణం సాగిస్తే.. దబ్బగుళి చేరుకోవచ్చు. నదీ తీరంలో కానవచ్చే అనేకానేక రంగుల రాళ్లు, ఇసుక దిబ్బలు, లెక్కలేనన్ని జాతి మొక్కలు, వృక్షాలు అబ్బురగొలుపుతాయి. ఒకప్పటి రామనగర.. ప్రస్తుత బెంగళూరు దక్షిణ జిల్లాలోని కనకపుర సమీపంలోని దబ్బగుళి.. నగర వాసనలు సోకని అరుదైన సస్యధామం. అవసరమైన ఆహారం, నీరు వెంట తీసుకుని ఉదయం ఆరుగంటలకు పయనమైతే.. రాత్రికి నగరానికి తిరిగి రావడానికి అనువైన ఈ విహారం.. దుబ్బగుళ్లేశ్వర స్వామి ఆలయ దర్శనంతో ముగుస్తుంది. దేవస్థానం ఉంది. వన్యజీవుల కదలికలకు దగ్గరగా వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని పర్యాటకులకు అటవీ శాఖాధికారులు సూచిస్తుంటారు. బెంగళూరు నుంచి కనకపుర మీదుగా ప్రధాన రహదారిపై పయనించి.. అటు నుంచి కోడిహళ్లి, హుణసనహళ్లి, మంచుకూండపల్లి వరకు వాహనాల్లోనే చేరుకోవచ్చు. అక్కడి నుంచి దబ్బగుళి వరకు నడక, లేదా.. స్థానికుల చిరువాహనాల్లో పయనించక తప్పదు. ఈ పర్యాటకానికి కదిలేవారికి అటవీ అధికారులు, స్థానికులు సహకరిస్తుంటారు. అటవీ, సాహస పర్యాటకానికి దీన్నొక అద్భుత కేంద్రంగా మలిచే పనులు ఇపుడిప్పుడే ప్రారంభమయ్యాయి.

> "కొడగు, మైసూరు సీమల్లో గలగలపారే కావేరి.. రామనగర పరిధిలోకి వచ్చేసరికి విశాలంగా.. మెల్లమెల్లగా సాగడం ఆశ్చర్యగొలుపుతుంది. మైదాన ప్రాంతంలో నదీమతల్లి ఒడిలో కాసేపు విహరించడానికి అత్యధికులు ఆసక్తి చూపుతుంటారు. వారాంతాల్లో బెంగళూరు వాసులకు ఇదెంతో ఇష్టమైన ప్రాంతంగా మారిపోయింది."

విడాకులు.. అలా ఎలా?

● న్యాయమూర్తుల అభ్యంతరం

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : వివాహాలు స్వర్గంలో నిశ్చయమై, భూమిపై జరుగుతాయని జస్టిస్ జయంత్ బెనర్జీ, జస్టిస్ ఉమేశ్ ఎం.అడిగల ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. తన భర్త, అతని కుటుంబ సభ్యులు కట్నం కోసం వేధించి, హింసిస్తున్నారని, తనకు విడాకులు మంజూరు చేయాలని కోరుతూ వచ్చిన అర్జీని ధర్మాసనం తోసిపుచ్చింది. వివాహమైన అనంతరం భర్తతో కేవలం 21 రోజులు మాత్రమే కాపురం చేసి, వేరు కాపురం పెట్టలేదని ఆమె విడాకులకు అర్జీ వేసుకుందని న్యాయమూర్తులు గుర్తించారు. దౌర్జన్యానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపలేకపోవడంతో అర్జీని తోసిపుచ్చారు. దంపతులు ఇద్దరూ సామరస్యంతో సమస్యను పరిష్కరించుకుని, సంసారాన్ని కొనసాగించాలని ధర్మాసనం ఆమెకు హితవు పలికింది.

గుండెపోటుతో విద్యార్థిని మృతి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : శృంగేరిలోని జేసీఎంబీ వసతిగృహంలో ఉంటూ చివరి ఏడాది బీకాం చదువుతున్న దిశ (22) అనే విద్యార్థిని మంగళవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూసింది. శివమొగ్గ జిల్లా తీర్థహళ్లికి చెందిన ఆమె మంగళవారం రాత్రి భోజనం చేసి వచ్చి గదిలో కుప్పకూలిపోయింది. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించింది. శృంగేరి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కుందానగరి.. స్వచ్ఛ సిరి

జెండా ఊపుతున్న శివకుమార్, బైరతి సురేశ్, బసవరాజ హొరట్టి

బెళగావి, న్యూస్‌టుడే : బెంగళూరు తరహాలో కుందానగరి పూర్తిగా అభివృద్ధి చెందుతుందని నగరాభివృద్ధి శాఖ మంత్రి బైరతి సురేశ్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, విధానపరిషత్ అధ్యక్షుడు బసవరాజ హొరట్టి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్, మంత్రి రహీం ఖాన్ తదితరులతో కలిసి బుధవారం ఉదయం స్వచ్ఛతా పరుగును ప్రారంభించి మాట్లాడారు. నగరాల్లో చెత్త సేకరణ, నిర్వహణను శాస్త్రీయంగా నిర్వహిస్తూ వస్తున్నామని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తలు, ఈ-వ్యర్థాలను వేర్వేరుగా అందిస్తే చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని వివరించారు. దేశంలోని స్వచ్ఛమైన నగరాల జాబితాలో చందనసీమకు చెందిన నగరాలు కూడా ఉన్నాయని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే ఇందుకు కారణమని పేర్కొన్నారు. బెళగావి అశోక కూడలి నుంచి నగర వీధుల్లో కొనసాగిన స్వచ్ఛతా పరుగులో ఎమ్మెల్యే ఆసిఫ్ సేఠ్‌తో పాటు, స్థానికులు, పాలికె అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నడకలో శివకుమార్, హొరట్టి, శాలిని రజనీశ్, రహీంఖాన్ తదితరులు

బళ్లారి సమస్యలపై గొంతెత్తిన భరత్

బళ్లారి, న్యూస్‌టుడే: ఉత్తర కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక యువతకు ఉద్యోగాలు లభించడం లేదు.. యువత ఉద్యోగాల కోసం సుదూరంలోని రాజధాని బెంగళూరుకి వలస వెళ్తున్నారు.. ఇతర రాష్ట్రాల వారు పరిశ్రమలు స్థాపించడం వల్ల స్థానికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. పలు విషయాల్లో బళ్లారి జిల్లాపై తగిన విధంగా ప్రేమ చూపడం లేదని బెళగావి సువర్ణ విధానసభ సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.

వనసీమ అందం.. గులాబీ చందం!

స్వాతంత్ర్య ఉద్యానవనం ముంగిట విరబూసిన పుష్పాలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కబ్బన్ ఉద్యానవనం, లాల్‌బాగ్, స్వాతంత్ర్య ఉద్యానవనం, విద్యారణ్యపుర, తదితర ప్రాంతాల్లో పింక్ ట్రంపెట్ పుష్పాలు విరబూశాయి. వారం పది రోజులుగా వీటి అందాలు నగర వాసులను మురిపిస్తున్నాయి. ఇపుడు ఈ తరహా పుష్పాలు నగర వీధులను ఇబ్బడి ముబ్బడిగా కప్పేస్తున్నాయి. చలి వాతావరణం పెరిగేకొద్దీ ఇవి విరివిగా కానవస్తాయి. ప్రత్యేకించి డిసెంబరులో ఈ పుష్పాలు పూర్తిగా విరబూసి, జనవరి మూడో వారం వరకు మాత్రమే ఉంటాయి. చెట్లకు ఆకులన్నీ రాలి పుష్పాలు మాత్రమే మిగిలి ఉంటాయి. ఆ చెట్లకు పూలు మాత్రమే పూస్తాయనే భావన కలుగుతుంది.

'కబ్బన్' పరిసరాల్లో 'పింక్ ట్రంపెట్' అందాల వేదిక

మెరుపుల సౌధం!

బెళగావి, న్యూస్‌టుడే : కుందానగరి శివారు సువర్ణసౌధ ఆవరణలో కొత్తగా అభివృద్ధి చేసిన ఉద్యానవనం, ఫౌంటెయిన్లు స్థానికులను, పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. విధానసభ సమావేశాలు జరుగుతున్న వేళ సువర్ణ సౌధ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుండగా.. రాత్రుళ్లు విద్యుత్తు దీపాల వెలుగుతో పాటు, ఫౌంటెయిన్లు, వాటి సౌందర్యాన్ని చూసేందుకు ఎక్కువ మంది వస్తున్నారు. సమావేశాలు లేని రోజుల్లోనూ ప్రభుత్వ సెలవు దినాలు, శని, ఆదివారాల్లో ఇలా దీపాలు వెలిగించాలని, భవన వీక్షణకు అనుమతించాలని స్థానికుల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

ఊదా రంగు దీపాల వెలుగులో సువర్ణ సౌధ..

కదలవు.. మెదలవు

బెంగళూరులోని పాత మైసూరు బ్యాంకు నుంచి సిటీ సివిల్ కోర్టుకు వెళ్లే మార్గంలో వైట్ ట్యాపింగ్ పనులు.. ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. కార్పొరేషన్ కూడలి, కేఆర్ కూడలి, మెజెస్టిక్, మహారాణి కళాశాల చుట్టుపక్కల ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వాహన రద్దీ కొనసాగుతోంది. విధులకు హాజరయ్యేందుకు ఉద్యోగులు రద్దీలో చిక్కుకుంటున్నారు. మెట్రో రైళ్లలోనూ బుధవారం మధ్యాహ్నం వరకు రద్దీ కనిపించింది. - న్యూస్‌టుడే, శివాజీనగర



ముఖ్యమంత్రితో జ్ఞానతీర్థ స్వామి భేటీ

ఈ నెల 31న కేరళలోని వర్కళ శ్రీనారాయణ సంఘం శివగిర మఠంలో నిర్వహించే సమావేశంలో పాల్గొనాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను మఠాధిపతి బ్రహ్మశ్రీ జ్ఞానతీర్థ స్వామి కోరారు. సువర్ణ సౌధలో ముఖ్యమంత్రిని ఆయన భేటీ అయ్యారు. యాత్రకు వస్తున్న భక్తులకు తమ మఠంలో సదుపాయాలు కల్పించామని ముఖ్యమంత్రికి వివరించారు. నగరాభివృద్ధి శాఖ మంత్రి భైరతి సురేశ్, ఎమ్మెల్సీ బీకే హరిప్రసాద్, ఏఐసీసీ కార్యదర్శి పీవీ మోహన్ తదితరులు మఠాధిపతితో వివిధ అంశాలపై చర్చించారు. – న్యూస్‌టుడే, బెళగావి

విహారయాత్రకు వెళ్లిన తెలుగు విద్యార్థులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : యలహంక నీలకంఠేశ్వర తెలుగు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు విద్యా విహార యాత్రకు వెళ్లారు. ప్రత్యేక బస్సులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను తిలకించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు. ధర్మస్థల, హొరనాడు, బ్రహ్మావర, గోమటేశ్వర తదితర ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఏటా విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళుతున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు రెడ్డిరాణి తెలిపారు. జ్ఞానం పెంపొందించేందుకు విహార యాత్ర ఉపకరిస్తుందన్నారు.

గోమటేశ్వరుడు విగ్రహం వద్ద విద్యార్థులు

హోసూరు కబుర్లు

'గుంటూరులో తెలుగు సభలకు సన్నాహాలు'

హోసూరు, న్యూస్‌టుడే : 2026 జనవరి 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు గుంటూరులో జరుగనున్న తెలుగు ప్రపంచ తెలుగు మహాసభలకు హోసూరు, డెంకణీకోట, వేపనహళ్లి ప్రాంతాల నుంచి భాషాభిమానులు అధిక సంఖ్యలో వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. హోసూరు రాష్ట్రేతర తెలుగు సమాఖ్య ప్రతినిధులు 44 మంది వెళ్లడానికి రైలు టికెట్లును రిజర్వు చేసుకున్నారు. గుంటూరు-అమరావతి తెలుగువారి అనురాగ సంగమం కార్యక్రమాన్ని డాక్టర్ గజల్ శ్రీనివాస్ నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. దక్షిణ భారత రాష్ట్రేతర తెలుగు సమాఖ్య అధ్యక్షుడు హోసూరు సీతారామయ్య, తమిళనాడు తెలుగు సాహిత్య పరిషత్తు గౌరవ అధ్యక్షుడు, రాష్ట్రేతర తెలుగు సమాఖ్య సభ్యుడు ఎం.ఎస్.రామస్వామిరెడ్డి నేతృత్వంతో గుంటూరుకు వెళ్లనున్నారు. హోసూరు సమీపంలోని కోలారు జిల్లా మాలూరు రైల్వేస్టేషన్ నుంచి జనవరి 2వ తేదీ రాత్రి శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు హోసూరు సమాఖ్య నాయకులు తెలిపారు. తమిళనాడులో తెలుగు ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభల్లో ప్రముఖులు ప్రస్తావిస్తారన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు తాలూకా బాగలూరు నుంచి సర్జాపుర రోడ్డులోని గూళిగానపల్లి గ్రామానికి రూ. 19.32 లక్షలతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే వై. ప్రకాశ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, దశల వారీగా పనులు పూర్తవుతున్నాయన్నారు. కార్యక్రమంలో డీఎంకే కార్యదర్శి గజేంద్రప్ప, ప్రముఖులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్, గజేంద్రప్ప

21న ఉచిత నేత్ర చికిత్స శిబిరం

హోసూరు, న్యూస్‌టుడే : రోటరీ సంఘం, శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న హోసూరు కార్పొరేషన్ పరిధి రాయకోట రోడ్డులోని ఆర్.వి.ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రోటరీ గవర్నర్ మధు.సి.వెంకటాచలపతి ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి హాజరయ్యేవారు ఆధార్ కార్డు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రేపు హనుమ జయంతి

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయాలు ఈ నెల 19న హనుమ జయంతికి ముస్తాబవుతున్నాయి. హోసూరు-తళి రోడ్డు టి.వి.ఎస్.నగర్ అంబాళ్ నగర్‌లోని హనుమాన్ ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక హోమం, ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ నిర్వాహకుడు యోగానంద్ తెలిపారు. నిలువెత్తు ఆంజనేయ విగ్రహానికి వెన్నతో ప్రత్యేక అలంకరణ చేస్తామన్నారు. హోసూరు బండామేలస్వామి ఆలయం, కెలమంగలం హోసపురంలోని హనుమాన్‌కు ప్రత్యేక పూజలు జరుగనున్నాయి.

రాగుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం ప్రాంతానికి చెందిన రైతుల ఉపయోగార్థం బోడిచిపల్లి సహకార సంఘం కార్యాలయ ఆవరణలో రాగుల కొనుగోలు కేంద్రాన్ని తళి ఎమ్మెల్యే రామచంద్రన్ ప్రారంభించారు. స్థానిక రైతుల వినతి మేరకు ఈ కేంద్రాన్ని ప్రారంభించామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల మేనేజర్ తనికాచలం, ధర నిర్ణయ మేనేజర్ విల్సన్, ఇన్‌స్పెక్టర్ నెడుంజెలియన్, ఉప మేనేజర్లు శశికుమార్, త్యాగరాజు, మురళీధరన్, కార్యదర్శి రమేశ్, మాజీ కౌన్సిలర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రన్, తదితరులు

ఇద్దరు వైద్య విద్యార్థులు దుర్మరణం

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట డిపో వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బెంగళూరు నుంచి డెంకణీకోట వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. వారు వెళుతున్న వాహనం అదుపుతప్పి కిందపడి ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌కు చెందిన వరుణ్ కడప్పాల్ (20), రాజస్థాన్ రాష్ట్రం పీస్‌గాల్‌కు చెందిన సిస్పాల్ సింగ్ (20)గా గుర్తించారు. వీరిద్దరూ బెంగళూరు ఈఎస్ఐ వైద్య కళాశాలలో వైద్య విద్య అభ్యసిస్తున్నారు. డెంకణీకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టెంపో ఢీకొని వృద్ధుడి మృతి

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట శివారు తావరకరై గ్రామ సమీపానికి మంగళవారం రాత్రి ఒక ఒంటరి ఏనుగు రాగా.. దాన్ని చూసి జనాలు పరుగులు పెట్టారు. రోడ్డుపై వెళుతున్న టెంపో డ్రైవర్ ఏనుగును చూడాలని ఆగాడు. క్లీనర్ ఆపొద్దని వేగంగా వెళ్లమని ఒత్తిడి చేయడంతో డ్రైవర్ టెంపోను వేగంగా జనాలపై పోనిచ్చాడు. ప్రమాదంలో మునిరాజు (60) అనే వృద్ధుడు అక్కడే మృతి చెందగా గోపాలప్ప (55), కుమార్ (30) తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. టెంపో డ్రైవర్, క్లీనర్ పారిపోయారు. డెంకణీకోట పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మునిరాజు

జేఎస్ఎస్ వేదికపై నృత్యోత్సవం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : శిశిరచంద-2025 వార్షికోత్సవం నేపథ్యంలో ఈనెల 20న జయనగర జేఎస్ఎస్ ఆడిటోరియంలో వార్షిక నృత్యోత్సవం వేడుకలు జరగనున్నాయని ఆధ్యాషా ఫౌండేషన్ ముఖ్యురాలు సరితామిశ్రా బుధవారం తెలిపారు. నృత్య వేదికలో భరతనాట్యం డ్యాన్సర్ పద్మినీశిరీశ్, ఒడిస్సీ నృత్యకళాకారిణి ఇందువిజయ్ పాల్గొంటున్నారు.

పద్మశిరీశ్

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

మోదీ, అమిత్‌షా మాస్కులు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కేంద్ర భాజపా ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉద్యోగ హామీపథకం పేరు మార్పుకు నిరసనగా ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు బనాయించినందుకు నిరశిస్తూ బుధవారం ఇక్కడ రేస్‌కోర్స్ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మాస్కులు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా కేపీసీసీ ప్రధానకార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ కేంద్ర భాజపా ప్రభుత్వం ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ పేర్లు ఎక్కడా కనపడకుండా వినబడకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ప్రయత్నిస్తుందన్నారు. నేషనల్ హెర్టల్ సంఘటనకు సంబంధించి కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నారని ఆక్రోశం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

తుమకూరు, న్యూస్‌టుడే : నేషనల్ హెరాల్డ్ కేసును దిల్లీ హైకోర్టు కొట్టివేయడంతో తుమకూరు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని టౌన్‌హాల్ సర్కిల్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. భాజపా ద్వేష రాజకీయానికి వ్యతిరేకంగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షఫీ అహమ్మద్ మాట్లాడుతూ భాజపా కుట్ర రాజకీయాలకు దిల్లీ హైకోర్టు వాతలు పెట్టిందన్నారు. స్వాతంత్ర్యం పూర్వం ఉద్యమాలకు శ్రమించిన నేషనల్ హెరాల్డ్ పత్రిక చరిత్ర తెలుసుకోకుండా కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై పగ తీర్చుకోవడానికి ఈకేసును వినియోగిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రశేఖర్‌గౌడ మాట్లాడుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రయత్నాలు విజయవంతం కావడంతో దాన్ని సహించలేక భాజపా కుటిల రాజకీయాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎన్. గోవిందరాజు, గంగహనుమయ్య, మురళీధర్ హాలప్ప, సంజీవ్‌కుమార్, శ్రీనివాస్ మూర్తి, కెంపరాజు, సుజాత, వెంకటేశ్ మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

సిద్ధగంగా కళాశాలలో అంతర్జాతీయ సమ్మేళనం

విలేకర్లతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ దినేశ్, తదితరులు

తుమకూరు, న్యూస్‌టుడే : సిద్ధగంగా ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 19, 20 తేదీల్లో అంతర్జాతీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.వి.దినేశ్ తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలోని సభాప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్, విదేశాల ప్రముఖ పరిశోధకులు, ప్రాధ్యాపకులు, పరిశ్రమల నిపుణులు, వృత్తి ఉద్యోగులను ఒకే వేదికపై చేర్చి సరికొత్త కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ సైన్స్, సాంకేతిక రంగంలో సంభవిస్తున్న సవాళ్లు, కొత్త ఆవిష్కరణలపై చర్చిస్తారన్నారు. విద్యారంగంలో వృత్తి విద్య కోర్సులను బలోపేతం చేయడమే ఈసమ్మేళనం ముఖ్య ఉద్దేశమన్నారు. భారతీయులతో పాటు అమెరికా, లండన్, శ్రీలంక, బంగ్లాదేశ్ తదితర దేశాల నుంచి నిపుణులు హాజరవుతారన్నారు. సమ్మేళనాన్ని సిద్ధగంగా మఠం సిద్ధలింగస్వామీజీ ప్రారంభిస్తారన్నారు. ఫ్లోరిడా ఇంటర్‌నేషనల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అయ్యంగార్ ప్రత్యేక ఉపన్యాసం చేస్తారన్నారు. రెండు రోజుల అంతర్జాతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో ప్రొఫెసర్ సునితా, అపర్ణ, సుమలతా ఆరాధ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

బెళ్లందూరు చెరువు అభివృద్ధికి ప్రాధాన్యం

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : నగరంలోని అతిపెద్ద బెళ్లందూరు చెరువు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. బుధవారం ఇక్కడ ఆయన ఉన్నతాధికారులతో కలిసి ఆప్రదేశాన్ని సందర్శించారు. బెళ్లందూరు చెరువులో పూడిక పూర్తిగా తొలగించామన్నారు. నురగ సమస్య అదుపులోకి వచ్చిందని, శుద్ధీకరించిన నీరు చెరువులోకి సరఫరా చేస్తున్నామని, చుట్టు పక్కల ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొన్నట్లు వెల్లడించారు. చెరువు గట్టు చుట్టూ నడకదారి, పువ్వుల మొక్కలతో కూడిన ఉద్యానవనాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మురుగ నీటి శుద్ధీకరణ కేంద్రం సామర్థ్యాన్ని పెంచుతామన్నారు. చెరువులోకి మురుగు నీరు ప్రవహించకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

చెరువు మ్యాప్ పరిశీలిస్తున్న చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు, తదితరులు

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పరిధిలోని పాలికె పీయూ కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనను కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ వై.మరిస్వామి, పాలికె విద్యా విభాగం సహాయక డైరెక్టర్ మునిస్వామప్ప, క్రై సంస్థ నిర్వహకురాలు శరణ్య తదితరులు ప్రారంభించారు. నూతన విజ్ఞాన ఆవిష్కరణలను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. ఇంజినీరింగ్, వైద్య రంగంలో వస్తున్న మార్పులను తమ నమూనాల ద్వారా ప్రజలకు విద్యార్థులు వివరించారు. విజ్ఞానశాస్త్రంపై విద్యార్థులకు ఆసక్తి పెంచేందుకు పాలికె విద్యార్థులతో ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు అధ్యాపకులు తెలిపారు.

ప్రదర్శనను తిలకిస్తున్న మునిస్వామప్ప, శరణ్య తదితరులు

రామ్‌పవార్ 'గజయోగ' పోస్టర్ విడుదల

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : రామ్‌పవార్ దర్శకత్వం వహించిన గోపీ ఫిల్మ్స్ బ్యానర్‌పై జర్నలిస్ట్ గోపి నిర్మించిన గజయోగ చిత్ర టైటిల్ పోస్టర్‌ను కెంగేరి శివారులోని బండేమఠం బండేశ్వరస్వామీ ఆలయంలో విడుదల చేశారు. చిత్ర దర్శకుడు గోపీ మాట్లాడుతూ హీరో వృత్తి రీత్యా దర్జీ అయినప్పటికీ..రామ్‌పవార్ తన మొదటి ప్రయత్నంలో విభిన్నమైన ప్రతిభను ఆవిష్కరించబోతున్నారన్నారు. చిత్రబృందం ప్రేక్షకులకు కొత్త కథ చెప్పబోతోందన్నారు. పోస్టర్ విడుదలలో ప్రముఖులు దావణగెరె మంజునాథ్, కుమార్, పురుషోత్తం, షబ్బీర్ రహమత్, చిత్ర సాంకేతిక ఇనపుణులు పాల్గొన్నారు.

పోస్టరు విడుదల చేస్తున్న సినీ ప్రముఖులు

కార్మికుల పక్షపాతి భాస్కర్

బెంగళూరు (మత్తికెరె), న్యూస్‌టుడే : ఎంతో మంది కార్మికులకు తమ పరిశ్రమ ద్వారా జీవనోపాధి కల్పించి వారి అభివృద్ధికి దోహదపడుతున్న పారిశ్రామికవేత్త కె.భాస్కర్ సేవలు అభినందనీయమని నాయకుడు విజయకుమార్ పేర్కొన్నారు. అబ్బిగిరి జిందాల్ స్కూల్ అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాస్కర్‌ను ఘనంగా సత్కరించారు. ఎనిమిదేళ్లుగా కార్మికులకు ఉపాధి కల్పించి వివిధ కంపెనీల్లో శిక్షణ ఇప్పించి వారిని ప్రజయోకులుగా చేశారని కొనియాడారు. కార్యక్రమంలో భాజపా నాయకులు భాస్కర్, నాగభూషణం, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌ను సత్కరిస్తున్న విజయ్, తదితరులు

కేఎస్‌సీఏ సలహా సమితి సభ్యుల నియామకం

బెంగళూరు (క్రీడలు) : కర్ణాటక క్రికెట్ సంఘం-కేఎస్‌సీఏ నూతన అధ్యక్షుడు, పాలక మండలి సభ్యుల నియమకాలు తర్వాత కేఎస్‌సీఏలో మార్పులు చేపట్టారు. నూతన అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ సంఘంలో కొత్తగా క్రికెట్ సలహా సమితి ఏర్పాటు చేశారు. సలహా సమితిలో మాజీ క్రికెటర్లు అనీల్ కుంబ్లె, జావగల్ శ్రీనాథ్, సునీల్‌జోషి, విజయ్ భరద్వాజ్, జయశ్రీ దొరెస్వామిని సభ్యులుగా నియమించారు. రాష్ట్ర క్రికెట్ అభ్యుదయానికి సలహా సమితిని ఏర్పాటు చేశారు. మహిళల విభాగం ఎంపికపై చర్చలు జరుగుతున్నట్లు కేఎస్‌సీఏ అధికార ప్రతినిధి వినయ్ మృత్యుంజయ తెలిపారు.

రైతులకు రూ.559.91 కోట్ల నష్టపరిహారం

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం క్రింద 2020-21 నుంచి 2024-25 వరకు జిల్లాలో 2.48 లక్షల మంది రైతులకు రూ.559.91 కోట్ల పంటల నష్ట పరిహారం చెల్లించినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రామనాథ్ ఠాకూర్ లోక్‌సభలో ప్రకటించారు. చిత్రదుర్గం ఎంపీ గోవిందకారజోళ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ ఏడాది 5.81 లక్షల మంది రైతులు రూ.80 కోట్ల పంటల బీమా ప్రీమియం చెల్లించారన్నారు. రాష్ట్రంలో 1.29 కోట్ల మంది రైతులకు రూ.1584 కోట్ల బీమా ప్రీమియం చెల్లించగా వారికి సుమారు రూ.10 వేల కోట్ల పంటనష్ట పరిహారం అందినట్లు వివరించారు.

జిగ్గిణి రాజశేఖర్ సేవలు నిరుపమానం

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : సమాజంలో పేద విద్యార్థులు, పేదప్రజలకు ఆప్త సేవా ట్రస్టు ద్వారా సేవలందిస్తున్న ప్రముఖ చిత్రనిర్మాత జిగ్గిణి రాజశేఖర్‌కు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర ఉత్తమ అవార్డు అందజేయడం అభినందనీయమని సజ్జాపుర లయన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ పరమేశ్ అభిప్రాయపడ్డారు. బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో రాజశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరూ పేదలకు తన వంతు సాయం చేసి ఆదుకోవాలని కోరారు.

రాజశేఖర్‌ను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

మట్టి పడి కార్మికుడి మృతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఆనేకల్ తాలూకా దొమ్మసంద్ర సమీపంలోని వర్తూరు రహదారిలో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ వద్ద మట్టిపడి తమిళనాడు ధర్మపురి జిల్లా మణిమతహళ్లి నల్లపల్లి గ్రామ నివాసి చిదంబరం(45) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాలువ పనులు చేస్తుండగా హఠాత్తుగా మట్టి కార్మికుడిపై పడి ఊపిరాడక మృతి చెందినట్లు తెలిపారు. వర్తూరు పోలీసు ఠాణా సిబ్బంది మట్టి తొలగించి మృతదేహాన్ని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

క్రైం కార్నర్

పక్షికి చైనా ట్రాకర్

కార్వార, న్యూస్‌టుడే : చైనా నుంచి వలస వచ్చిన సీగల్ పక్షి కాలికి ఒక జీపీఎస్ ట్రాకర్ ఉందని స్థానికులు గుర్తించారు. దాన్ని పక్షి కాలి నుంచి తొలగించి పరిశీలించగా ఆ పరికరం చైనాకు చెందినదని గుర్తించారు. కదంబ నౌకాశ్రయానికి సమీపంలో కనిపించిన ఈ పక్షిని అటవీ శాఖ సిబ్బంది పట్టుకున్నారు. ట్రాకర్‌ను తొలగించి, పరిశీలన నిమిత్తం నిపుణులకు అప్పగించారు.

మాలతో వచ్చిన వారిని వెనక్కు పంపారు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : అయ్యప్ప మాల వేసుకుని పాఠశాలకు వచ్చిన ఇద్దరు విద్యార్థులను తుమకూరు జిల్లా మరళూరు దిన్నె ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్య ఇంటికి పంపించారు. ప్రభుత్వ పాఠశాలకు సమవస్త్రాలలో రావాలని, ఒక మతం, కులాన్ని ప్రతిబింబించేలా దుస్తులు ధరించడం సరికాదని ఆమె సూచించారు. ఇలా దీక్ష ధరించి, పాఠశాలకు వచ్చే వారిని అడ్డుకోవాలని బీఈఓ ఆదేశాలను జారీ చేశానని, దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించానని ఆమె చెప్పారు.

ముంబయి వెళ్లి నిందితుల అరెస్టు

కోలారు, న్యూస్‌టుడే : మూడు నెలల క్రితం వెస్ట్రాన్ కంపెనీలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన అర్నబ్ అనే యువకుడిని హత్య చేసి పరారైన నిందితులు మాలూరు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ముంబయిలో హంతకులు సయ్యద్ వసీమ్, సయ్యద్ సమీర్ తలదాచుకున్నట్లు గుర్తించారు. ఇన్‌స్పెక్టర్ రామప్ప గుత్తేర్, ఇతర సిబ్బంది ముంబయికి వెళ్లి, వారిని అరెస్టు చేసి, మాలూరుకు తీసుకువచ్చి విచారణ చేపట్టారు.

సారాయి, కల్లు నిషేధించాలి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా సారాయి, కల్లు విక్రయాలపై నిషేధంతో పాటు, దశల వారీగా మద్యం విక్రయాలపై నిషేధించాలని మహిళా కమిషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి చౌదరి ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కోరారు. కలబురగి, శివమొగ్గ, బీదర్, తుమకూరు, హాసన జిల్లాలలో అక్రమ మద్యం ఎక్కువగా విక్రయం అవుతుందని, నిషేధం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల సారాయి విక్రయిస్తున్నారని ఆమె ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. లెక్కకు మించి మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వడంతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. మద్యం వ్యసనానికి దిగువ మధ్యతరగతి, పేద కుటుంబాలే బలవుతున్నాయని ఆమె పేర్కొన్నారు.

హృద్రోగ చికిత్స కేంద్రం ప్రారంభం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : మూడబిదిరె ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సేవలు చేస్తున్న ఆళ్వాస్ ఆరోగ్య కేంద్రం నేతృత్వంలో నూతన హృదయ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. బుధవారం ఆళ్వాస్ ఆరోగ్య సెంటర్‌లో ఆళ్వాస్ కార్డియాక్ సెంటర్‌ను నిట్టె శిక్షణా సంస్థల అధ్యక్షుడు ఎన్.వినయ్‌హెగ్గడే, మాజీ మంత్రి అభయచంద్రజైన్, మోహన్‌ఆళ్వా, మెడికల్ కళాశాల డీన్ మహాబలశెట్టి తదితర ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్‌హెగ్గడే మాట్లాడుతూ మూడబిదిరే, ముల్కి, కార్కళ, బెళ్తంగడి ప్రాంతాల ప్రజలకు ఈ కేంద్రం ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు ఏజే శెట్టి, ఆళ్వాస్ శిక్షణ ప్రతిష్ఠాన ట్రస్టీ వినయ్‌ఆళ్వా, వైద్య నిపుణుడు హరీశ్‌నాయక్, హనాశెట్టి, కార్డియాక్ సెంటర్ ముఖ్యుడు దితేశ్, వేణుగోపాలశెట్టి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వినయ్‌హెగ్గడే, అభయచంద్రజైన్, మోహన్‌ఆళ్వా

మాకు వివాహం కావడం లేదు

రామనగర, న్యూస్‌టుడే : రామనగర తాలూకా నెలమలె గ్రామం అడవికి సరిహద్దుగా ఉంది. ఈ గ్రామం, తోటల్లోకి తరచూ ఏనుగులు వచ్చి వెళుతుంటాయి. ఇదే కారణంతో ఈ గ్రామంలో 30-35 ఏళ్ల వయసున్న 30 మందికి పైగా వివాహ భాగ్యం ఇప్పటికీ కలుగలేదు. ఈ గ్రామానికి తమ పిల్లను ఇస్తే కష్టాలు ఎదుర్కొనవలసి వస్తుందని వధువుల తల్లిదండ్రులు భావించడమే దానికి కారణం. తమ గ్రామంలో వన్యప్రాణులు రాకుండా కంచెను వేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రూ.2.50 కోట్ల భూస్వాధీనం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : యశ్వంతపుర సమీపంలోని నందినీ లేఅవుట్ రాజీవ్‌నగరలో ఆక్రమణలకు గురైన రూ.2.50 కోట్లు విలువైన 2500 చదరపు అడుగుల భూమిని బీడీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం బీడీఏ అధికారులు గట్టి పోలీసు బందోబస్తు మధ్య అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించారు. కట్టడాలను కూల్చివేసి భూస్వాధీనం చేసుకుని చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు.

ఆలరించిన కళాకృతులు ప్రదర్శన

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక లలితకళా అకాడమీ, ఇనరా ఆర్ట్స్ స్పెస్ సహకారంతో వర్ణఆర్ట్ గ్యాలరీ కన్నడభవన్‌లో కళాకృతుల ప్రదర్శన, బాలల చిత్రకళ శిక్షణ శిబిరాన్ని కళా విమర్శకుడు హెచ్.ఎ.అనిల్‌కుమార్ ప్రారంభించారు. ముఖ్య అతిథి నళినీ మాళవీయ మాట్లాడుతూ కళాకృతులను వీక్షించే దృష్టి, జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ప్రేక్షకులు ఇష్టపడేలాగా ఉండాలని అభిప్రాయపడ్డారు. అకాడమీ అధ్యక్షుడు కుమార్, సభ్యుడు తిరుణావకరసు, ఇనరాఆర్ట్స్ స్పెస్ డైరెక్టర్ మధు ఆర్యా పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న అనిల్‌కుమార్, నళినీ మాళవీయ తదితరులు

'అంబేడ్కర్ ఆదర్శాలను పాటించాలి'

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : అంబేడ్కర్ పుస్తకాలను అధ్యయనం చేయ్యకపోతే ఆయన పుస్తకాలు పొందలేమని బెంగళూరు నగర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి.రమేశ్ తెలిపారు. అంబేడ్కర్ పరిశోధన శిక్షణ, విస్తరణ కేంద్రం, సమాజ సంక్షేమశాఖ, అంబేడ్కర్ అధ్యయన పరిశోధన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సును బెంగళూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ఎం.జయకర, పరిశోధన కేంద్రం డైరెక్టర్ ఆచార్య సి.సోమశేఖర్, జానపద కళాకారుడు అప్పగెరె తిమ్మరాజు తదితర ప్రముఖులు ప్రారంభించారు. విద్యార్థులు అంబేడ్కర్ ఆదర్శాలు, విధానాలకు పాటించాలన్నారు. కార్యక్రమంలో పరిశోధన, విస్తరణ కేంద్రం డైరెక్టర్ ఆచార్య సాబీన్‌అహ్మదుల్లా, అధ్యాపకుడు హెచ్.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేదికపై రమేశ్, సోమశేఖర్, తిమ్మరాజు తదితరులు

జాతీయ స్కేటింగ్‌లో వర్షిణీ అపర్ణ సత్తా

విశాఖపట్టణంలో జరిగిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల్లో నగరానికి చెందిన వర్షిణీ అపర్ణ ఒక బంగారు, మూడు రజత, ఒక కాంస్య పతకం సాధించి సత్తా చాటింది. బెస్ట్ క్లబ్ కోచ్ జి.వి.రాఘవేంద్ర మార్గదర్శకంలో కఠోరమైన శ్రమతో తాను లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపింది. రాఘవేంద్ర మాట్లాడుతూ బెస్ట్‌క్లబ్ స్కేటింగ్ క్రీడలో ఆసక్తి ఉన్న బాలబాలికలకు ప్రోత్సాహం, సహకారం ఉంటుందని, వందలాది మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలో ప్రతిభను చాటుతున్నారన్నారు. స్కేటింగ్ క్రీడకు రాష్ట్ర క్రీడా శాఖ చక్కని సహకారం ఇస్తున్నట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, బెంగళూరు (క్రీడలు)

రాజాజీనగరలో హోండా నూతన శాఖ

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : హోండా మోటార్ సైకిల్స్ తన నూతన శాఖను రాజాజీనగరలో ప్రారంభించింది. తన ప్రధాన పంపిణీదారుడు అద్వైత్ హోండా ఈ కేంద్రాన్ని నిర్వహిస్తుందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. సేల్స్, సర్వీసు, స్పేర్ పార్ట్స్, సేఫ్టీ రైడింగ్ ప్రమోషన్లను 4ఎస్ విభాగాలుగా ఈ కేంద్రం నుంచి సేవలుగా అందిస్తామని తెలిపారు. ఈ శాఖలో హోండా తయారు చేస్తున్న పది మోడళ్ల వాహనాలను విక్రయాలకు అందుబాటులో ఉంచారు.

రిబ్బను కత్తిరిస్తున్న సంస్థ ప్రతినిధులు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

సెల్‌లో చాటు కబుర్లు

బెంగళూరు (గ్రామీణం), యశ్వంతపుర, న్యూస్‌టుడే : బెంగళూరు, మంగళూరు, మైసూరు, విజయనగరల్లోని కేంద్ర కారాగారాలపై అధికారులు బుధవారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. శిక్ష అనుభవిస్తున్న వారు, విచారణ ఖైదీల నుంచి 24 చరవాణులు, 11 సిమ్ కార్డులు, నాలుగు బ్యాటరీలు, 366 గ్రాముల గంజాయి, ఇయర్ పోన్లు తదితరాలను జప్తు చేసుకున్నామని కారాగార శాఖ ఉన్నతాధికారి అలోక్ కుమార్ తెలిపారు. కారాగారాల్లో అక్రమాలను అడ్డుకునే దిశలో ప్రక్షాళన ప్రారంభించామని ఆయన బుధవారం ఇక్కడ వెల్లడించారు. పక్షం రోజుల్లో ఆయన కారాగారాల అధికారులు స్పందించి పరిస్థితులు ఎక్కడికక్కడ చక్కదిద్దక పోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

20న విద్యార్థుల విజ్ఞాన మేళా

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా అంతర పాఠశాలల పదో విజ్ఞాన మేళా ఈ నెల 20వ తేదీ రాయచూరు వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నట్లు ఏజే అకాడమీ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు ఒక ప్రకటనలో వెల్లడించారు. నాలుగు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు భౌతిక విజ్ఞాన, జీవ విజ్ఞాన, పర్యావరణ విజ్ఞాన విభాగాల్లో సృజనాత్మక ఆలోచనలు, పరిశోధనల ప్రదర్శనకు అవకాశం కల్పించనున్నారు. జిల్లాలోని 257 మంది 116 వ్యక్తిగత, బృంద విభాగాలకు సంబంధించి ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. అత్యుత్తమంగా ప్రదర్శించిన వారికి పతకాలతో పాటు బ్యాడ్జింగ్, ఎమర్జింగ్, యంగ్ సైంటిస్టు పురస్కారాలను ప్రదానం చేస్తామని వివరించారు. రాయచూరులోని అన్ని విద్యాలయాల విద్యార్థులు, బోధకులు, విజ్ఞాన రంగంపై ఆసక్తి గల వారు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రగతి పనుల పరిశీలన

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరు నగర పాలక సంస్థ పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ జుబిన్ మహాపాత్ర మంగళవారం రాత్రి అధికారులతో కలిసి వీక్షించారు. అంబేడ్కర్ కూడలి, రైల్వే స్టేషన్, ఆర్టీవో కూడళ్లు, ఆర్టీసీ బస్టాండ్ లోపల, పలు చౌక్‌ల వద్ద చేయబోయే సుందరీకరణ, గోడలకు వేయాల్సిన చిత్రాలు, ఇతర ప్రగతి పనుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రముఖ స్థలాలను, కూడళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని వివరించారు. వీటి నంతకు త్వరగా పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. జిల్లా యంత్రాంగం, కార్పొరేషన్, ప్రజా పనుల శాఖ, ఆర్‌డీపీ సంయుక్తంగా అంబేడ్కర్ కూడలిని సుందరీకరిస్తామని, సమీపంలోని కోట సంబంధించిన పునరుద్ధరణ పనులను శరవేగంతో జరుగుతున్నాయని వెల్లడించారు. కమిషనర్ వెంట పర్యావరణ శాఖ ఇంజినీర్ జైపాల్‌రెడ్డి, వలయ అధికారి మల్లికార్జున, ఇంజినీర్లు బసవరాజ, మహేశ్ తదితరులు ఉన్నారు.

బస్టాండ్‌లో పరిశీలిస్తున్న కమిషనర్

కుందానగరి.. స్వచ్ఛ సిరి

జెండా ఊపుతున్న శివకుమార్, బైరతి సురేశ్, బసవరాజ హొరట్టి

నడకలో శివకుమార్, హొరట్టి, శాలిని రజనీశ్, రహీంఖాన్ తదితరులు

బెళగావి, న్యూస్‌టుడే : బెంగళూరు తరహాలో కుందానగరి పూర్తిగా అభివృద్ధి చెందుతుందని నగరాభివృద్ధి శాఖ మంత్రి బైరతి సురేశ్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, విధానపరిషత్ అధ్యక్షుడు బసవరాజ హొరట్టి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్, మంత్రి రహీం ఖాన్ తదితరులతో కలిసి బుధవారం ఉదయం స్వచ్ఛత పరుగును ప్రారంభించి మాట్లాడారు. నగరాల్లో చెత్త సేకరణ, నిర్వహణను శాస్త్రీయంగా నిర్వహిస్తూ వస్తున్నామని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తలు, ఈ-వ్యర్థాలను వేర్వేరుగా అందిస్తే చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని వివరించారు. దేశంలోని స్వచ్ఛమైన నగరాల జాబితాలో చందనసీమకు చెందిన నగరాలు కూడా ఉన్నాయని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే ఇందుకు కారణమని పేర్కొన్నారు. బెళగావి అశోక కూడలి నుంచి నగర వీధుల్లో కొనసాగిన స్వచ్ఛతా పరుగులో ఎమ్మెల్యే ఆసిఫ్ సేఠ్‌తో పాటు, స్థానికులు, పాలికె అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు

మైసూరు, న్యూస్‌టుడే : మండ్య జిల్లా మళవళ్లిలో సుత్తూరు మఠం నిర్వహిస్తున్న జాతర మహోత్సవాలను ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మైసూరు నుంచి తిరిగి ప్రత్యేక విమానంలో బుధవారం బయలుదేరి వెళ్లారు. మైసూరు ఎంజీ రోడ్డులోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ముర్ముకు గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఒక స్మరణికను అందజేశారు. మండకళ్లి విమానాశ్రయంలో ఆమెకు జిల్లాధికారి లక్ష్మీనారాయణరెడ్డి, నగర పోలీసు కమిషనర్ సీమా లాట్కర్, ఇతర అధికారులతో కలిసి గహ్లోత్ వీడ్కోలు పలికారు.

రాష్ట్రపతి ముర్ముకు స్మరణిక అందిస్తున్న గహ్లోత్

మద్యపానంతో కుటుంబ వ్యవస్థ నాశనం

సిరివార, (మాన్వి) : మద్యపానం కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ప్రశాంతతను పాడుచేస్తుందని శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి యోజన కొప్పళ విభాగం ప్రాదేశిక డైరెక్టర్ జె. చంద్రశేఖర్ పేర్కొన్నారు. జాలహళ్లి క్యాంపులో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న శిబిరంలో ఆయన మాట్లాడారు. మద్యానికి బానిసలైన వారు సమాజంలో గౌరవ మర్యాదలకు దూరమవుతారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. సంస్థ కోశాధికారి జి.వీరేశ్, జిల్లా జనజాగృతి వేదిక అధ్యక్షుడు అయ్యనగౌడ, ప్రతినిధులు నేత్రావతి, చంద్రహాస్, నందకుమార్, ప్రకాశ్, మహంతేశ్, వనిత, లలిత, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

త్రైమాసిక వినియోగదారుల సమావేశాలు

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరు, దేవదుర్గ, సిరివార, లింగసూగూరు, మస్కి తాలూకాల త్రైమాసిక విద్యుత్తు వినియోగదారుల సమావేశాలను ఈ నెలాఖరున ఏర్పాటు చేయనున్నట్లు జెస్కాం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 22వ తేదీ ఉదయం రాయచూరు ఉప విభాగం-1, మధ్యాహ్నం ఉప విభాగం-2, 29వ తేదీ ఉదయం దేవదుర్గ, మధ్యాహ్నం సిరివారలో నిర్వహిస్తారు. 30వ తేదీ ఉదయం లింగసూగూరులో, మధ్యాహ్నం మస్కిలో జరుగుతుందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

దావణగెరె డీసీ కార్యాలయానికి బెదిరింపు

దావణగెరె, న్యూస్‌టుడే : దావణగెరె జిల్లాధికారి కార్యాలయానికి మంగళవారం రాత్రి బాంబు బెదిరింపు వచ్చింది. సిబ్బంది ఫిర్యాదుతో బాంబు నిష్క్రియదళం, శ్వానదళం సిబ్బంది బుధవారం క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి అది ఉత్తుత్తి బెదిరింపుగా తేల్చారు. గత కొద్ది రోజులుగా తుమకూరు, ధార్వాడ, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ, కోలారు తదితర జిల్లాలలోని జిల్లాధికారుల కార్యాలయాలు, తహసీల్దారుల కార్యాలయాలకు ఈ-మెయిల్‌లో వరుసగా బాంబు బెదిరింపులు వస్తున్నాయి. వాటిని పంపిస్తున్న నిందితులను గుర్తించి, బంధించేందుకు సైబర్ క్రైమ్ ఠాణాల సిబ్బంది అప్రమత్తమయ్యారు.

విధుశేఖర విజయ యాత్ర

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : చారిత్రక శృంగేరి శంకరపీఠం నుంచి వివిధ ప్రాంతాలకు జూనియర్ స్వామీజీ విధుశేఖర భారతీ విజయయాత్రను బుధవారం ప్రారంభించారు. తల్లూరు, బడాకెరె, మైసూరు, మండ్య, కడూరు మార్గాల్లో కొనసాగే ఈ యాత్ర 24వ తేదీకి కడూరు చేరుకోవడంతో ముగుస్తుందని శారదా పీఠం ప్రతినిధులు తెలిపారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం		
పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు		
17-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1616.73	1629.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	84	2,395
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	17,231	6,467
నీటి నిల్వ (టి.ఎం.సి)	52.640	90.346
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

కన్నడ సాహిత్యానికి బడేసాబ్ సేవలు అపారం

రాయచూరు, న్యూస్‌టుడే : కన్నడ దాస సాహిత్యం పురోగతికి బడేసాబ్ అందించిన సేవలు అమూల్యమని శృతి సాహిత్య మేళా అధ్యక్షుడు మురళీధర కులకర్ణి కొనియాడారు. మంగళవారం రాత్రి నగరంలోని బయలు ఆంజనేయ దేవస్థానం ఆవరణలో శ్రీరామదాసర ఆరాధనోత్సవం జరిగింది. బడేసాబ్ చిత్రపటానికి కులకర్ణి పూలమాల వేసి ప్రముఖులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దాస సాహిత్యం కులాలకు, మతాలకు అతీతమని బడేసాబ్ నిరూపించారని గుర్తు చేశారు. 881 సంకీర్తనలు, 110 ఉగా భోగాలను, ఐదు శతాష్టకాలను, అనేక నాటకాలను రచించారని వివరించారు. పేద కుటుంబంలో జన్మించిన బడేసాబ్ రాయచూరు రైల్వే స్టేషన్‌లో పరిచయమైన రామ అవధూత సన్యాసి హిందీలో రావాలని ఆహ్వానించారు. అక్కడికి వెళ్లిన బడేసాబ్‌కు సన్యాసి కనిపించకపోవడంతో మానసిక ఒత్తిడికి గురై హంపి వద్ద తీర్థంలో ఆత్మహత్యకు ప్రయత్నించబోగా ఒక మహనీయుడి అడ్డుకుని బోధన చేయడంతో జ్ఞానోదయం కల్గి సాహిత్యం వైపు మళ్లారని తెలిపారు. కార్యక్రమంలో పాత్రికేయుడు జయకుమార్ దేశాయి, ఆలయం అర్చకుడు శ్రీధరాచార్య, ప్రముఖులు ప్రసన్న అల్లం పల్లి, ఇందిరాబాయి, కేశవరావు కులకర్ణి, కొప్రేశ్ సోదాగర్ తదితరులు పాలొన్నారు.

నివాళులర్పిస్తున్న కులకర్ణి తదితరులు

రంగమందిరంలో సామాజిక నాటకం

రాయచూరు, న్యూస్‌టుడే : కొడల్ల అంద్రే కొడల్ల (ఇవ్వను అంటే ఇవ్వను) అనే నాటకాన్ని గురువారం సాయంత్రం స్థానిక రంగమందిరంలో ప్రదర్శిస్తామని రంగసిరి సాంస్కృతిక కళా బృందం అధ్యక్షుడు రంగస్వామి తెలిపారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. కాంట్ పే వోంట్ పే అనే పరాయి భాష నాటకాన్ని ఆధారంగా చేసుకుని షకీల్ అహ్మద్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్నట్లు వివరించారు. ఓం సాయి ధ్యాన మందిరం సంస్థాపక ధర్మాధికారి సాయికిరణ్ ఆదోని సాన్నిధ్యం వహిస్తారని, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర జల్దార్ ప్రారంభిస్తారని, సూర్యోదయ వాకింగ్ క్లబ్ అధ్యక్షుడు బసవరాజ అధ్యక్షత వహిస్తారని వివరించారు. కళాభిమానులు ఈ సామాజిక నాటకాన్ని వీక్షించి కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాత్రికేయులతో మాట్లాడుతున్న రంగస్వామి

దివంగతులకు ఘన నివాళులు

శివశంకరప్ప చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్వామీజీ తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే : ఇటీవల శివైక్యం పొందిన అడవి అమరేశ్వర మఠం శాంతమల్ల స్వామీజీ, మాజీ మంత్రి శామనూరు శివశంకరప్పలకు పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. తాలూకా అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వారి సేవలను కొనియాడారు. మహాసభ ప్రతినిధులు అరుణ చెంద, హరిహరపాటిల్, శ్రీధరస్వామి, వీరనగౌడ, జగదీశ్ ఓతూరు, రేవణసిద్దయ్యస్వామి, బజజగ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున గౌడ, ప్రముఖులు విశ్వనాథ్‌పాటిల్, గురుసిద్దగౌడ కణ్ణూరు, శివకుమార్‌పాటిల్, మంజునాథ్‌పాటిల్, రాజశేఖర్‌స్వామి, శరణబసవ, కరణయ్యస్వామి, బసవంతట్టినాగరాజ్, దర్శన్‌పాటిల్, నిర్మల, శృతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరశైవలింగాయత్ మహాసభకు లక్ష రూపాయల విరాళం అందించిన న్యాయవాది సిద్ధలింగప్పను ఘనంగా సత్కరించారు.

రైలుకు ఎదురుగా దూసుకెళ్లిన యువతి

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : పోటీ పరీక్షలకు సన్నాహాలు చేసుకుంటున్న పల్లవి (24) అనే విద్యార్థిని ధార్వాడలో బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. బాధితురాలు బళ్లారి జిల్లా బి.కగ్గల్ గ్రామానికి చెందినట్లు గుర్తించారు. అలా.. రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకుంది. కొన్నేళ్లుగా ధార్వాడలోని శివగిరిలో ఉంటూ, పోటీ పరీక్షల రాస్తూ వస్తున్న పల్లవి ఇటీవల యువతకు ఉద్యోగాలు రావడం లేదంటూ నిర్వహించిన ధర్నాలోనూ పాల్గొంది. ఉద్యోగం లభించడం లేదని ఆమె ఆత్మహత్య చేసుకుందని జరుగుతున్న ప్రచారాన్ని కొత్వాలు శశికుమార్ ఖండించారు. తనకు ఆరోగ్య, కుటుంబ సమస్యలు ఉండడంతోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని పల్లవి రాసిన లేఖను రైల్వే పోలీసులు జప్తు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గుండెపోటుతో విద్యార్థిని మృతి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : శృంగేరిలోని జేసీఎంబీ వసతిగృహంలో ఉంటూ చివరి ఏడాది బీకాం చదువుతున్న దిశ (22) అనే విద్యార్థిని మంగళవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూసింది. శివమొగ్గ జిల్లా తీర్థహళ్లికి చెందిన ఆమె మంగళవారం రాత్రి భోజనం చేసి వచ్చి తన గదిలో కుప్పకూలిపోయింది. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించింది. శృంగేరి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తమ్ముడిని కడతేర్చి.. తోటలోనే పూడ్చేశాడు

శివమొగ్గ, న్యూస్‌టుడే : తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్న రామచంద్ర (28) అనే వ్యక్తిని అతని అన్న మాలతేశ్ నెలన్నర కిందట హత్య చేశాడని దర్యాప్తు అధికారులు గుర్తించారు. శివమొగ్గ జిల్లా జేడిగెరె గ్రామంలోని తన తోటలో గుంత తీసి అందులో సోదరుని మృతదేహాన్ని ఖననం చేశాడు. రామచంద్ర అవివాహితుడు. తన అన్నతోనే కలిసి ఉండేవాడు. తన భార్యతో శారీరక సంబంధం పెట్టుకున్నట్లు గుర్తించాడు. నీకు త్వరగా వివాహం కావాలంటే పూజ చేయాలని రామచంద్రను నమ్మించి తోటకు తీసుకువెళ్లాడు. అక్కడ మద్యం తాగించి, చెట్టుకు కట్టేసి కొట్టి హింసించాడు. గొంతు నులిమి హత్య చేసి, గుంతలో మృతదేహాన్ని పూడ్చి పెట్టాడు. రామచంద్ర కనిపించడం లేదని ఇతర కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సొరబ ఠాణా పోలీసులు దర్యాప్తు పూర్తి చేసిన మాలతేశ్‌ను అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

రౌడీషీటర్ కటకటాలపాలు

మంగళూరు, న్యూస్‌టుడే: పలు నేరాలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న రౌడీషీటర్ తౌసిఫ్‌ను పోలీసులు సినీ పక్కీలో వెంటబడి బంధించారు. కోండగల్లు వద్ద నిందితుడు కారులో వెళుతున్నట్లు గుర్తించి, ఇన్‌స్పెక్టర్ పీజీ సందేశ్, ఇతర సిబ్బంది అతన్ని వెంబడించారు. అతని కారును అడ్డగించి, నిందితుడ్ని బంధించారు. కారులో తల్వార్, ఇతర మారణాయుధాలు, ఎండీఎంఏ గుళికలను జప్తు చేసుకున్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

సింధనూరు, న్యూస్‌టుడే : పట్టణంలో పది రోజులుగా ఉష్ణోగ్రతలు 10 నుంచి 12 డిగ్రీల కనిష్ఠానికి పడిపోవడంతో జనం చలికి గజగజ వణికిపోతున్నారు. రహదారులపై నిద్రిస్తున్న నిరాశ్రయులకు లయన్స్ క్లబ్ సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. పలుకూడళ్లలో ఉన్న పేదలకు సాయపడాలని దుప్పట్లు పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గూడపాటి వెంకటేశ్ తెలిపారు. సభ్యులు వీరేశ్, శివరామకృష్ణ, ప్రభాకర్ కులకర్ణి, రవీంద్ర, పద్మనాయుడు, అర్జున్, నాగరాజ్, శివ, ధనుష్ తదితరులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

రహదారిపై నిద్రిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లు అందిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

శునకాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

రాయచూరు, న్యూస్‌టుడే : వీధి శునకాల బెడదను నియంత్రించేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా పాలనాధికారి నితీష్ స్థానిక సంస్థల అధికారులకు సూచించారు. ఆయన బుధవారం జిల్లా పాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పట్టుకున్న శునకాలకు సంతాన హరణ శస్త్ర చికిత్సలు త్వరగా చేయాలని, రేబీస్ వ్యాక్సీన్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ విషయాల్లో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, క్రీడా మైదానాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్, జన సమూహం ఉన్న చోట సంచరించే కుక్కలను బంధించాలని సూచించారు. వాటిని పట్టుకోవటానికి ఫలానా రోజు, ఫలానా సమయంలో వస్తున్నామని ప్రజలకు, సంస్థలకు ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. పట్టివేత తర్వాత వాటిని సురక్షిత కట్టడాలకు తరలించాలని కోరారు. ఎస్పీ పుట్టమాదయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర, పశు సంవర్ధక శాఖ ఉప నిర్దేశకుడు పోమ్ సింగ్, ఆర్టీసీ నియంత్రణాధికారి చంద్రశేఖర్, తహసీల్దార్ సురేష్ వర్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నితీశ్

విద్యా సంపత్‌కు అందాల మకుటం

మంగళూరు, న్యూస్‌టుడే : మిసెస్ ఎర్త్ ఇంటర్నేషనల్- 2025 పోటీల్లో మంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త విద్యా సంపత్ విజేతగా నిలిచారు. మొదట బెంగళూరులో నిర్వహించిన ప్రాథమిక రౌండ్లలో విజేతగా నిలిచి, ఫిలిప్పైన్‌లో తాజాగా నిర్వహించిన ఫైనల్స్‌లో ఆమె పాల్గొన్నారు. మంగళూరుకు చెందిన ఈమె ముంబయిలో పుట్టి పెరిగారు. ఫ్యాషన్‌పై మక్కువతో మోడలింగ్‌వైపు వచ్చారు. మంగళూరులోని పాత్ వే మోడలింగ్ స్టూడియో, మెర్సి బ్యూటీ అకాడమిలలో దీపక్ గంగూలీ, యశోదా రాజేశ్ వద్ద శిక్షణ పొందారు. పోటీల్లో ఆమె జాతీయ పక్షి నెమలి, జాతీయ ప్రాణి పులి, జాతీయ పుష్పం తామర చిత్రాలున్న వస్త్రాలను ధరించారు. ఈ వస్త్రాలను వ్యర్థాల నుంచి తయారు చేయగా, పోటీల్లో తుళునాడు సంస్కృతిని ప్రదర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో 40 మందితో పోటీ పడి ఆమె విజేతగా నిలిచారు.

విద్యా సంపత్

19న క్రిస్మస్ శోభాయాత్ర

రాయచూరు, న్యూస్‌టుడే : క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ఈ నెల 19న నగరంలో శోభాయాత్ర నిర్వహిస్తామని కల్వరి పాస్టర్ల సంఘం ఉపాధ్యక్షుడు జేమ్స్ వెల్లడించారు. ఆయన బుధవారం పత్రికా భవన్‌లో ప్రతినిధులు ప్రభాకర్, విల్సన్, అనిల్‌కుమార్‌తో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు రైల్వేస్టేషన్ కూడలి వద్ద మొదలయ్యే యాత్ర అంబేడ్కర్ కూడలి వద్దకు చేరుకుంటుందని వివరించారు. ఏసుక్రీస్తు సందేశాలు, కీర్తనలు ఆలపిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రిస్మస్ పర్వదినం ముందు ఏటా ఊరేగింపు నిర్వహిస్తున్నామన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న జేమ్స్, ప్రతినిధులు

జనవరిలో ఉద్యోగుల క్రీడాకూట

సూచనలు చేస్తున్న శివానంద

రాయచూరు, న్యూస్‌టుడే : జనవరి 8, 9వ తేదీల్లో జరిగే ప్రభుత్వ ఉద్యోగుల క్రీడా కూట, సాంస్కృతిక ప్రదర్శనలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా అదనపు పాలనాధికారి శివానంద అధికారులకు ఆదేశించారు. నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పాలనాధికారి సభా భవనంలో బుధవారం శివానంద అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్ల లోపు, 45 ఏళ్లు పైబడిన పురుషులు, 40 ఏళ్ల లోపు, 40 ఏళ్లకు మించిన మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించాలన్నారు. పోటీలకు ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని, శాఖ ముఖ్యుడి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని ఉద్యోగులకు తెలియజేయాలని కోరారు. మహాత్మాగాంధీ క్రీడా మైదానంలో తాగునీరు, అల్పాహారం, భోజన వ్యవస్థ కల్పించాలని, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. యువ సబలీకరణ, క్రీడాశాఖ సహాయక నిర్దేశకుడు వీరేశ్ నాయక్ మాట్లాడుతూ తొలి రోజు 9 గంటలకు పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ శావంతగేరా మాట్లాడుతూ అత్యధిక మంది పాల్గొని క్రీడాకూటను విజయవంతం చేయాలని కోరారు. రాయచూరు తహసీల్దార్ సురేష్ వర్మ, డీహెచ్‌వో డాక్టర్ సురేంద్రబాబు, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సంతోష్, రాజశేఖర్, రాము హాజరయ్యారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

మాన్వి, న్యూస్‌టుడే : శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి యోజన బీసీ ట్రస్టు ఒక్కూట నీర్‌మాన్వి, మాడగిరి వలయ ఒక్కూటల నూతన సభ్యుల పదవీ స్వీకరణ కార్యక్రమాన్ని నీర్‌మాన్వి గ్రామంలో నిర్వహించారు. ట్రస్టు తాలూకా యోజనాధికారి సునీతా ప్రభ ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు సంఘాల ద్వారా పొదుపు సూత్రాలను పాటించాలని, సంఘాలను బలోపేతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. సంస్థ ప్రతినిధులు నింగప్ప, తిమ్మప్ప, ఒక్కూట ప్రతినిధులు యల్లప్ప, సంగీత, స్వసహాయ మహిళా బృందాల సభ్యులు, సంస్థ సేవా ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సునీతా ప్రభ, తదితరులు

విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

మాన్వి, న్యూస్‌టుడే : క్రీడలు మానసిక, దైహిక వికాసానికి తోడ్పడతాయని కల్మఠ విరూపాక్ష పండితారాధ్య స్వామీజీ పేర్కొన్నారు. స్థానిక కేపీఎస్‌వీఎస్ ఆయుర్వేద వైద్య కళాశాలలో క్రీడా కూట జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఆజ్మీర్ కురేషి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవనేశ్వరయ్య, ఉప ప్రిన్సిపల్ డాక్టర్ సుమంగళ, పరిపాలనాధికారి విశ్వారాధ్య స్వామి, ఉమాశంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడా కూటను ప్రారంభిస్తున్న స్వామీజీ

విలేకర్ల సంఘం అధ్యక్షుడిగా అశోక్

మాన్వి, న్యూస్‌టుడే : మాన్వి తాలూకా వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి ఎన్నిక నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్, రవి కుమార్ ఎన్నికయ్యారు. నూతన సభ్యులను తాలూకా విలేకర్లు ఘనంగా సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు గురురాజ్, ప్రధాన కార్యదర్శి సిద్ధయ్య స్వామి, ఉపాధ్యక్షుడు సూగూరేశ్‌స్వామి, జిల్లా కార్యదర్శి బసవరాజ్ భోగావతి, కోశాధికారి మల్లికార్జునయ్య, సభ్యులు ప్రసన్నజైన్, లక్ష్మణ, తాయప్ప పతదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పత్రికల పాత్ర కీలకం

సిరివార, (మాన్వి) : పత్రికలు, విలేకర్లను విశ్వసించినంతగా ప్రజలు వేరేవాటిని విశ్వసించరని, ఆ విశ్వసనీయతను పాత్రికేయులు కాపాడుకోవాలని జనతాదళ్ తాలూకా అధ్యక్షుడు మల్లికార్జున పాటిల్ పేర్కొన్నారు. సిరివార తాలూకా విలేకర్ల సంఘం నూతన సభ్యులను ఆయన సత్కరించారు. విలేకర్ల సంఘం భవవ నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రాజా ఆదర్శనాయక్, ఈశప్ప, చంద్రశేఖర్‌స్వామి, రంగప్ప, శరణప్పగౌడ, దానప్ప, నాగరాజ్, దేవరాజ్‌నాయక్, మూకయ్య, భీమరాజ్, శరీఫ్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష కార్యదర్శులను సత్కరిస్తున్న విలేకర్లు

(c) eenadu

ఈనాడు ఒడిశా

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి మోహన్ మాఝి. చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నిర్వాహకులు

నూతన విద్యా విధానంతో గుణాత్మక మార్పులు

● సీఎం మోహన్ మాఝి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: భారత విద్యా విధానం ఆంగ్ల ఆధారితంగా ఉండేదని, ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక విశిష్టమైన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, సంస్కారం, సాధన, పరిశోధనల ఆధారిత నూతన విద్యా విధానం-2020ను తీసుకొచ్చారని ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి అన్నారు. స్థానిక నీలకంఠనగర్ సరస్వతీ శిశు విద్యామందిర్ ఆవరణలో బుధవారం జరిగిన ఆ విద్యా సంస్థ 42వ వార్షికోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమలు చేయలేదని, భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని అమల్లోకి తెచ్చామని ఆయన పేర్కొన్నారు. విద్యా రంగం అభివృద్ధి, సంస్కరణల్లో ఇది గుణాత్మక మార్పులు తెస్తోందని ఆయన పేర్కొన్నారు. నీలకంఠనగర్ సరస్వతీ శిశు విద్యా మందిర్ వంటి ప్రైవేటు విద్యా సంస్థల్లోని విద్యార్థులు వివిధ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్న ఆయన నిర్వాహకుల్ని అభినందించారు. నూతన విద్యా విధానం-2020తోపాటు రాష్ట్రంలో గోదాబరీశ మిశ్ర ఆదర్శ ప్రాథమిక విద్యాలయ పథకం, శిశు వాటికలు వంటివి ప్రారంభించామని ఆయన తెలిపారు.

● బ్రహ్మపుర పరిసర ప్రాంతాల్ని కలుపుతూ 'గ్రేటర్ బ్రహ్మపుర' ఏర్పాటుకు ప్రభుత్వం అన్నిరకాల సహాయ, సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి మోహన్ మాఝి పేర్కొన్నారు. ఇందుకోసం సమగ్ర పథక ప్రణాళిక (డీపీఆర్) రూపొందించాలని సంబంధిత విభాగాన్ని ఆదేశిస్తామని ఆయన తెలిపారు.

రూ.52.17 కోట్లతో ప్రధాన రహదారుల నిర్మాణం: ముఖ్యమంత్రి

● రూ.6 వేల కోట్లతో బ్రహ్మపుర-జయపురం ఆరు లైన్ల రహదారి

బ్రహ్మపుర నగరంలో అన్ని రకాల మౌలిక సేవలకు 'టౌన్ ప్లానింగ్ స్కీమ్' అమలు చేస్తామని ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి చెప్పారు. బుధవారం బ్రహ్మపుర పర్యటనకు వచ్చిన ఆయన నీలకంఠనగర్ సరస్వతీ శిశు విద్యామందిర్ వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్రహ్మపుర, పరిసర ప్రాంతాలకు రాకపోకల సౌకర్యాలు పెంచేందుకు రూ.52.17 కోట్ల వ్యయంతో పది ప్రధాన రహదారుల నిర్మాణం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలకు బ్రహ్మపుర ప్రసిద్ధి అని, దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని వివిధ చోట్ల 'ఫుడ్ స్ట్రీట్'ల నిర్మాణం చేస్తామని ఆయన తెలిపారు. సమృద్ధ ఒడిశా ఏర్పాటులో బ్రహ్మపుర, గంజాం జిల్లా ప్రముఖ పాత్ర వహిస్తుందని ముఖ్యమంత్రి మోహన్ మాఝి చెప్పారు. బ్రహ్మపుర-జయపురం అనుసంధానిస్తూ రూ.6 వేల కోట్ల వ్యయంతో ఆరు లైన్ల రహదారి నిర్మాణం జరుగుతుందని ప్రకటించిన ముఖ్యమంత్రి మాఝి ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

విద్యార్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా జ్ఞాపికలు

నిర్వాహక శిశు విద్యామందిర్ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ జీబానంద త్రిపాఠి అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో మంత్రులు బిభూతి భూషణ్ జెనా (రవాణా), గోకులానంద మల్లిక్ (పశు సంవర్ధక), ఎమ్మెల్యేలు కె.అనిల్‌కుమార్ (బ్రహ్మపుర), మనోరంజన్ ధ్యాన్ సామంత్రాయ్ (చికిటి), సిద్ధాంత్ మహాపాత్ర్ (దిగపొహండి), పూర్ణచంద్ర సెఠి (కళ్లికోట), కృష్ణచంద్ర నాయక్ (ఛత్రపురం), సరోజ్ పాఢి (అస్కా), నీలమణి బిశోయి (సురడా) తదితరులు పాల్గొన్నారు. ఇతర ప్రముఖులు సృష్టిధర బిశ్వాళ్, నారాయణ పండా, మోహన్‌రావు, శుభ్రత్ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో నిర్వాహక విద్యా సంస్థ ప్రత్యేక సంచికను సీఎం మాఝి, ఇతర అతిథులు ఆవిష్కరించారు. పదో తరగతి, ప్లస్‌టు, వివిధ జాతీయ పోటీ ప్రవేశ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ముఖ్యమంత్రి మోహన్ మాఝి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. పలువురు విద్యార్థులు తాము గీసిన సీఎం మాఝి చిత్రాల్ని ప్రదర్శించారు. అంతకుముందు విద్యా మందిర్ ఆవరణలో శిశు వాటిక నూతన భవనాన్ని సీఎం మాఝి ప్రారంభించారు.

వేదికపై సీఎంను చూసి చేతులు ఊపుతున్న విద్యార్థులు

రుషికుల్యా నది... విదేశీ విహంగాల విడిది

గంజాం వంతెన సమీపంలో రుషికుల్యా నదిలో 'బార్ హెడెడ్ గూస్' జాతి పక్షులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని రుషికుల్యా, బాహుదా నదుల ముఖద్వారాలు, జలాశయాలు, రిజర్వాయర్లు, భారీ చెరువుల్లో కొన్నేళ్లుగా శీతాకాలంలో స్వదేశీ పక్షులతోపాటు విదేశీ విహంగాల సందడి కనిపిస్తోంది. రుషికుల్యా నది, పురుణాబొంధో లోని ముఖద్వారం, గంజాం పట్టణం సమీపంలోని ఉప్పు గల్లీల్లో పదుల సంఖ్యలో విదేశీ పక్షులు సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి. ఆయాచోట్ల బార్ హెడెడ్ గూస్, రుడ్డీ షెల్‌డక్, బ్లాక్ హెడెడ్ ఇబిస్, పెయింటెడ్ స్టార్క్, మూర్హా, రివర్ టెర్న్, యురేషియన్ కర్ల్యూ తదితర విదేశీ జాతుల పక్షుల్ని గుర్తించినట్లు పక్షుల పరిశోధకుడు, ఆంచలిక వికాస్ పరిషత్ అధ్యక్షుడు సాగర్‌కుమార్ పాత్ర్ మంగళవారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. సరిహద్దుల్లోని చిలికా సరస్సుకు దేశ, విదేశాల నుంచి వలస వస్తున్న పక్షులు ఆహారాన్వేషణలో గంజాం జిల్లాలోని నదులు, జలాశయాలు, చెరువులు తదితర నీటి వనరులకు వస్తున్నాయని తెలిపారు.

శ్రీక్షేత్రం లోపలి దృశ్యాలు మళ్లీ వైరల్

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రం గర్భగుడి లోపలి దృశ్యాలు బుధవారం మళ్లీ వైరల్ అయ్యాయి. ఆశీర్వాద 945 ఐడీ ద్వారా దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం కాగా భక్తులు, సేవాయత్‌లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ విలేకర్లతో మాట్లాడుతూ దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామని, బాధ్యులైన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళను అడ్డుకుంటున్న పోలీసులు

విద్యుత్తు కార్యాలయంలో మహిళ ఆత్మహత్యాయత్నం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం టాటా పవర్ సౌత్‌కో విద్యుత్ కార్యాలయంలో మహిళ కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జయనగర్ ప్రాంతానికి చెందిన సంజుక్త సాహు అనుమతి లేకుండా ఆమె ఇంటి ప్రాంగణంలో టాటా పవర్ కంపెనీ తరఫున 33 కేవీ విద్యుత్తు స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దాన్ని తొలగించాలని పలుమార్లు ఆమె వివిధ కార్యాలయాలు చుట్టూ తిరిగి, స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. అక్టోబరు 27న దీనిని తొలగించాలని ముఖ్యమంత్రి ఆదేశించినా తొలగించకపోగా తిరిగి రూ.1.20 లక్షలు బిల్లు కట్టాలని పంపించారని ఆమె వాపోయింది. అధికారులు స్పందించకపోవడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడేందుకు సిద్ధమైనట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

కొరాపుట్ యువకుడికి ఐపీఎల్ వేలంలో చోటు

స్వస్తిక్ సామల్

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్‌కు చెందిన స్వస్తిక్ సామల్‌కు ఐపీఎల్ వేలంలో చోటు లభించింది. బీసీసీఐ ప్రకటించిన ఫైనల్ వేలం జాబితాలో రూ.30 లక్షల బేస్ ప్రైస్‌గా ప్రకటించింది. స్వస్తిక్‌కు ఐపీఎల్ వేలంలో చోటు లభించడంతో పలువురు, జిల్లా యువ క్రికెట్ సంఘాలు అభినందనలు తెలిపాయి.

నేడు హైదరాబాద్‌లో పెట్టుబడుల సదస్సు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల సదస్సు నిర్వహించనుంది. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి, పరిశ్రమల శాఖ మంత్రి సంపద్ స్వాయిన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా, ఇతర అధికారులు పాల్గొంటారు. ముఖ్యంగా ఐటీ రంగ ప్రతినిధులతో సీఎం ముఖాముఖి చర్చిస్తారని సీఎంఓ వర్గాలు బుధవారం తెలిపాయి.

కాంగ్రెస్‌లో ఉంటూ సేవ చేస్తా: సోఫియా

సోఫియా ఫిర్దోస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తాను కాంగ్రెస్‌లోనే ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తానని, ప్రజాహిత కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటానని కటక్-బారాబటి ఎమ్మెల్యే సోఫియా ఫిర్దోస్ చెప్పారు. బుధవారం భువనేశ్వర్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తన తండ్రి మహమ్మద్ ముఖిం రాజకీయ ప్రస్థానం గురించి తానేమీ చెప్పలేనని, తనను గెలిపించిన కటక్ ప్రజలకు కృతజ్ఞతగా ఉంటూ అభివృద్ధి పనులు చేస్తానన్నారు. పీసీసీ నాయకత్వం భువనేశ్వర్‌లో చేపట్టిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు.

అడవులకు నిప్పు ఘటనలపై సర్కారు ఆగ్రహం

● కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలంటూ ఆదేశాలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏటా అడవులకు నిప్పు పెట్టే ఘటనలు పెరుగుతుండటాన్ని సర్కారు తీవ్రంగా పరిగణించింది. వీటి నియంత్రణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రాంతీయ అటవీ ముఖ్య సంరక్షకులు(ఆర్‌సీసీఎఫ్)కు దిశానిర్దేశం చేసింది. ఈ విషయమై పీసీసీఎఫ్ సురేష్ పంత్ మాట్లాడుతూ జనవరి నుంచి అడవులకు నిప్పు ఘటనలు మొదలు కానున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో వీటి నియంత్రణకు చర్యలు తీసుకునేలా చర్చలు కొనసాగుతున్నాయన్నారు. ఇందుకోసం రాష్ట్రంలో ఉన్న అన్ని అటవీ సర్కిళ్లతో త్వరలోనే సమావేశం నిర్వహించి, వారి ప్రణాళికలు, ముందస్తు ఏర్పాట్లను సమీక్షించనున్నట్లు చెప్పారు. అటవీ వర్గాల సమాచారం మేరకు.. 21 అటవీ, వన్యప్రాణుల డివిజన్ల పరిధిలో గతేడాది కంటే ఈసారి అడవులకు నిప్పు ఘటనల తీవ్రత పెరిగింది. బౌద్ధ్, సునాబెడ, బామ్రా, ఖరియార్, ఫుల్బాణీ డివిజన్లలో తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. 2024లో బౌద్ధ్‌లో 184 ఘటనలు చోటు చేసుకోగా, ఈ ఏడాది వీటి సంఖ్య 1,166కు పెరగడం గమనార్హం. సునాబెడ వన్యప్రాణుల డివిజన్‌లో గతేడాదితో పోలిస్తే 5.6 రెట్లు బామ్రాలో, ఖరియార్‌లో 5 రెట్లు, ఫుల్బాణీలో 4.5 రెట్లు పెరిగినట్లు గణాంకాలు వెల్లడించాయి.

4,600 హెక్టార్లలో నష్టం

ఈ ఏడాదిలో అడవులకు నిప్పు ఘటన కారణంగా 2025 జనవరి నుంచి జూన్ మధ్య రాష్ట్రంలో సుమారు 4,600 హెక్టార్ల మేర అటవీ ప్రాంతానికి నష్టం వాటిల్లినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2024లో మొత్తం 22,868 ఘటనలు నమోదు కాగా, ఈ ఏడాదిలో 29,709 ఘటనలు చోటు చేసుకోవడం గమనార్హం.

సరిహద్దు లోపల, బయట ప్రాంతాల్లో నమోదైన అడవులకు నిప్పు ఘటనల వివరాలను పరిశీలిస్తే..

కేటగిరీ	2024	2025
సరిహద్దు లోపల	17,014	20,839
సరిహద్దు బయట	5,854	8,870

అటవీ ప్రాంతంలో వ్యాపిస్తున్న మంటలు

కలసికట్టుగా పనిచేద్దాం రండి

● పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి నేతలు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్ కోరారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్‌లపై ఈడీ నమోదు చేసిన కేసులు దిల్లీ హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో బుధవారం పీసీసీ నాయకత్వం భాజపా కార్యాలయాన్ని ఘెరావ్ కార్యక్రమం చేపట్టింది. భువనేశ్వర్‌లోని కాంగ్రెస్ కార్యాలయం నుంచి భాజపా ఆఫీసు వరకు నేతలు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా భక్తచరణ్ విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఐక్యంగా ఉందని, నాయకుల్లో అభిప్రాయ భేదాలు లేవని తెలిపారు.

కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న దాస్

బస్సులో మద్యం తాగిన ఉద్యోగి

జయపురం, న్యూస్‌టుడే: కటక్ నుంచి జయపురానికి వచ్చే ప్రభుత్వ హైటెక్ బస్సులో కూర్చొని కండక్టర్ మద్యం తాగుతున్న వీడియో వైరల్ అయింది. దీనిపై శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రజల భద్రతకు రక్షణ కరవవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నత్తనడకన పనులు.. అవస్థల నడుమ పిల్లలు

అసంపూర్తిగా నిలిచిపోయిన భవనం

జయపురం, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందమైన భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి సమితిలో ఏకలవ్య విద్యాలయాలు నిర్మిస్తోంది. కొన్ని సమితుల్లో రూ.కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నా భవనాల పనులు నత్తనడకన సాగుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి కార్యాలయానికి ఏడు కిలోమీటర్ల దూరంలో నాలుగేళ్ల కిందట 20 ఎకరాల్లో దాదాపు రూ.25 కోట్లు వెచ్చించి ఏకలవ్య విద్యాలయం నిర్మాణం ప్రారంభించారు. రెండేళ్లుగా పనులు నిలిచిపోగా, 120 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థులు గత్యంతరం లేక 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొట్పాడ్ విద్యాలయానికి అతికష్టంగా వెళుతూ.. ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని విద్యార్థులు వాపోతున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం.. ఈ విషయమై జిల్లా సంక్షేమాధికారి సునీల్‌కుమార్ తాండిని 'న్యూస్‌టుడే' అడగ్గా.. 'విద్యాలయం పనులు దాదాపు పూర్తయ్యాయి. విద్యుత్తు, నీటి సదుపాయాల పనులు పూర్తికాగానే త్వరలో ప్రారంభిస్తాం' అని తెలిపారు.

విజయ్ హజారే క్రికెట్ టోర్నీకి ఓం టి ముండె ఎంపిక



బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: వివిధ రాష్ట్రాల్లో ఈ నెల 24 నుంచి జనవరి 18 వరకు జరగనున్న విజయ్ హజారే క్రికెట్ టోర్నీకి ఒడిశా సీనియర్ పురుషుల క్రికెట్ జట్టు సిద్ధమైంది. ఈ జట్టులో బ్రహ్మపురకు చెందిన ఆల్ఫా స్పోర్టింగ్ క్లబ్ క్రీడాకారుడు ఓం టి ముండె స్థానం పొందినట్లు క్లబ్ కార్యదర్శి బిజయ్ సింగ్ సామంత్ బుధవారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ముప్పై ఏళ్ల తరువాత ఒక ప్రతిష్ఠాత్మక టోర్నీకి గంజాం నుంచి క్రీడాకారుడు ఎంపికవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

భంజదేవ్ సేవలు చిరస్మరణీయం

భంజదేవ్ ఫొటో వద్ద దీపం వెలిగిస్తున్న మంత్రి ఖుంటియా, ఇతర ప్రముఖులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: స్వతంత్ర ఒడిశా నిర్మాతల్లో అగ్రగణ్యుడైన మయూర్‌భంజ్ రాజా రామచంద్ర భంజదేవ్ రాష్ట్రానికి, ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని అటవీ, పర్యావరణ, కార్మికశాఖల మంత్రి గణేశ్‌రామ్‌సింగ్ ఖుంటియా చెప్పారు. భంజదేవ్ జయంతిని పురస్కరించుకుని భువనేశ్వర్‌లోని జయదేవ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖుంటియా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా భంజదేవ్ పనులెన్నో చేశారని విపులంగా వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకుడు అనూజ్‌కుమార్ దాస్ పట్నాయక్, శాఖ సహాయ కార్యదర్శి అశోక్‌కుమార్ బెహురియా, ఇతర అధికారులు, సాంస్కృతిక, భాషా విజ్ఞాన నిపుణులు పాల్గొన్నారు. దీనికి ముందుగా శాసనసభావరణలోని భంజదేవ్ విగ్రహానికి వారంతా పుష్పగుచ్ఛాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

187 పోస్టులు... 9 వేల దరఖాస్తులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉందో చెప్పేందుకు ఈ చిత్రమే ఉదాహరణ. పోలీసుశాఖలో హోంగార్డుల పోస్టుల కోసం యువతలో ఎంత పోటీ ఉందో దీనిని చూస్తే అర్థమవుతోంది. సంబల్‌పూర్‌లో 187 పోస్టులకు సుమారు 9 వేల మంది హాజరు కావడంతో తప్పనిసరి పరిస్థితిలో జమదార్ ఎయిర్ స్ట్రిప్‌పై పరీక్షలు నిర్వహించారు. జిల్లాలోని 24 పోలీసుస్టేషన్ల పరిధిలో ఖాళీల భర్తీకి నిర్వహించిన ఈ పరీక్షలకు గ్రాడ్యుయేట్లు, ఇంజినీర్లు, ఎంబీఏ విద్యార్థులు హాజరు కావడం గమనార్హం. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు ఎస్పీ పర్యవేక్షణలో ముగ్గురు ఏఎస్పీలు, 24 మంది ఇన్‌స్పెక్టర్లు, 86 మంది ఎస్సైలు, ఏఎస్సైలతో పాటు మరో 100 మందికి పైగా హోంగార్డులు మోహరింపజేశారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

ఎయిర్ స్ట్రిప్‌పై పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

చిలికాకు వంద జాతుల ఐదు లక్షల పక్షుల రాక

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని గంజాం, పూరీ, ఖుర్దా జిల్లాల్లో విస్తరించిన చిలికా సరస్సుకు వలస పక్షులు భారీగా తరలి వస్తున్నాయి. ఏటా శీతాకాలంలో ఇక్కడికి దేశ, విదేశాల నుంచి లక్షలాది పక్షులు వలస వస్తున్న సంగతి తెలిసిందే. దీంతో చిలికా వన్యప్రాణి డివిజన్ ఆధ్వర్యంలో శీతాకాలంలో ప్రతీ 15 రోజులకు ఒకసారి పక్షులను లెక్కిస్తుంటారు. ఇంతవరకు చేపట్టిన లెక్కింపుల్లో సుమారు వంద జాతులకు చెందిన ఐదు లక్షల వరకూ పక్షులు చిలికాకు వలస వచ్చినట్లు గుర్తించామని చిలికా వన్యప్రాణి డివిజన్ అటవీ అధికారి (డీఎఫ్‌వో) అమ్లాన్ నాయక్ బుధవారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. వీటి సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. చిలికాలో ప్రధానంగా వచ్చే జనవరిలో పక్షుల లెక్కింపు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వలస పక్షుల భద్రతకు చిలికా వన్యప్రాణి డివిజన్ పరిధిలోని అయిదు రేంజ్‌లలో 21 పక్షి భద్రతా శిబిరాలు ఏర్పాటు చేశామని, పదకొండు పడవల్లో చిలికాలో సిబ్బంది గస్తీ జరుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. డ్రోన్‌ల ద్వారా కూడా పక్షుల భద్రతపై నిఘా పెడుతున్నామని డీఎఫ్‌వో నాయక్ వివరించారు.

నోరూరిస్తుంది... పోషకాలు అందిస్తుంది

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే

'ధనుర్మాసం' వచ్చిందంటే గంజాం జిల్లా అంతటా 'ధనుర్ మువాలు' (పేలాలుండలు, చెక్కీలు) ఘుమఘుమలతో నిండిపోతుంది. మిఠాయి దుకాణాలు మొదలుకొని, పండ్లు, ఇతర దుకాణాలు, ఫలహార హోటళ్లలోనూ వీటి అమ్మకాలు జోరందుకుంటాయి. దేశ, విదేశాల్లో ఉంటున్న బంధుమిత్రులకు గంజాం జిల్లావాసులు ఈ మిఠాయిల్ని పంపిస్తుంటారు. కేవలం ధనుస్సు సంక్రాంతి నుంచి మకర సంక్రాంతి వరకూ నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పలు మిఠాయి దుకాణాలు, ఇళ్లల్లో కుటీర పరిశ్రమల్లో వీటి తయారీ ముమ్మరంగా సాగుతోంది. మంగళవారం ధనుర్మాసం ప్రారంభమవడంతో అంతటా వీటి అమ్మకాలు మొదలయ్యాయి. ముఖ్యంగా గంజాం జిల్లా వాసులు ఇదేరోజు తమ ఇష్ట దైవాలకు ఈ చెక్కీలను ప్రత్యేక నైవేద్యంగా సమర్పించారు.

ఎన్నో రకాలు.. మరెన్నో రుచులు

బ్రహ్మపురలో వివిధ రకాల ధనుర్ మువాల తయారీలు చేపడుతున్నారు. పంచదార, బెల్లం, జీడిపప్పు, బాదం పిస్తా తదితరాలతో సాధారణ (పంచదార), నెయ్యి మువాలు తయారు చేస్తున్నామని నగరంలోని ప్రముఖ మిఠాయి దుకాణం నిర్వాహకుడు సంతోష్ సాహు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. విక్రయిస్తున్న మువాల్లో 'జీరో కేలరీ' మువాలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బజారులో షుగర్ ఫ్రీ నెయ్యి మువాలు కూడా అమ్మకాలు సాగుతున్నాయి.

బ్రహ్మపురలోని ఓ మిఠాయి దుకాణంలో మువాల ప్యాకింగ్‌కు సిద్ధమైన సిబ్బంది

ధనుర్ మువాలు ప్రత్యేకత

'బరంపురం చక్కీలు'గా గుర్తింపు

బ్రహ్మపురలో తయారయ్యే మువాలు సమీపంలోని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాలతోపాటు జిల్లా కేంద్రంలోనూ అమ్మకాలు సాగుతున్నాయి. వీటిని 'బరంపురం చక్కీలు'గా పిలుస్తారు. ఇటీవల కాలంలో ఈ మువాలకు నకిలీలు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఇది బ్రహ్మపురలో తయారయ్యే మిఠాయిపై ప్రభావం చూపుతోంది.

సంపూర్ణ ఆహారం.. 'ధనుర్ మువా'

ధనుర్ మువాలో సంపూర్ణ ఆహార విలువలున్నాయని వైద్యులు చెబుతున్నారు. వీటికి ఉపయోగించే పేలాలు బియ్యంతో తయారవుతాయని, దీని వల్ల నార్మల్ కార్బోహైడ్రేట్ లభిస్తుందని వివరిస్తున్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు ఈ మిఠాయి మేలని శిశు వైద్య నిపుణుడు డాక్టర్ టి.ప్రకాష్ రావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఈ మిఠాయిలో కొబ్బరి ముక్కల వల్ల ఎసెన్షియల్ ఫ్యాట్ లభిస్తుందన్నారు. జీడిపప్పు, బాదాం, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ వల్ల ప్రొటీన్లు, జింక్, మల్టీ విటమిన్స్, మల్టీ మినరల్స్, ఫైబర్ లభిస్తాయని ఆయన చెప్పారు. బెల్లం వల్ల శరీరానికి ఐరన్ లభిస్తుందని డాక్టర్ ప్రకాష్‌రావు పేర్కొన్నారు.

బ్రహ్మపుర బజార్లలో కిలో ధనుర్ మువాల ధరలిలా..

- నెయ్యి, జీడి పప్పు మువా : రూ.500లు
- నెయ్యి, బెల్లం మువా : రూ.540లు
- నెయ్యి మువా (షుగర్ ఫ్రీ) : రూ.600లు
- నెయ్యి, బాదాం మువా : రూ.600లు
- మసాలా మువా : రూ.360లు
- పంచదార మువా : రూ.160లు

బ్రహ్మపురలోని వివిధ మిఠాయి దుకాణాల్లో 'ధనుర్ మువాలు'

(c) eenadu

బ్రహ్మపుర ఎమ్మెల్యే ఇంట్లో ముఖ్యమంత్రికి ఆతిథ్యం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి బుధవారం బ్రహ్మపుర పర్యటనకు రాగా ఆయనకు బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్‌కుమార్ తన ఇంట్లో ఆతిథ్యమిచ్చారు. మధ్యాహ్నం స్థానిక అర్బన్ బ్యాంకు రోడ్డులోని బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ నివాస భవనానికి ముఖ్యమంత్రి మోహన్ మాఝి చేరుకోగా, ఆయనకు ఎమ్మెల్యే అనిల్ భార్య, కుటుంబ సభ్యులు ఇతరులు హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో ముఖ్యమంత్రి, మంత్రి గోకులానంద మల్లిక్, గంజాం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

సీఎం మోహన్ మాఝిని స్వాగతిస్తున్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుటుంబ సభ్యులు, ఇతరులు

సీఎంను సత్కరించిన అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు

ముఖ్యమంత్రి మోహన్ మాఝిను బ్రహ్మపుర అర్బన్ బ్యాంకు ప్రతినిధులు సత్కరించారు. మధ్యాహ్నం అర్బన్ బ్యాంకు రోడ్డు చేరుకున్న సీఎంను బ్యాంకు అధ్యక్షుడు ఆర్.మురళీ మోహన్, ఉపాధ్యక్షుడు, బ్యాంకు డైరెక్టర్లు సత్కరించి, ఆయనకు వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

నాటిన చెట్లు సంరక్షించాలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: 'మేరే నామ్ ఏక్ పేడ్' (అమ్మ పేరిట ఒక చెట్టు) కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతం కాగా, బుధవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సత్యబ్రత సాహు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఆయాచోట్ల 75 లక్షల మొక్కలు నాటిన నేపథ్యంలో వాటి సంరక్షణ బాధ్యతగా చేపట్టాలని, ఈ దిశగా జిల్లాల పాలనాధికారులు, అటవీశాఖ, స్థానిక సంస్థల ప్రతినిధులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, డీఎఫ్‌ఓలు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న సత్యబ్రత సాహు

నువాపడ నేతలతో నవీన్ భేటీ

పార్టీ నాయకులతో మాట్లాడుతున్న నవీన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బిజద అధినేత నవీన్‌పట్నాయక్ బుధవారం నువాపడ ప్రాంత నాయకులతో సమావేశమై పార్టీ అభ్యర్థిని స్నేహాంగిని చురియా పరాజయానికి సంబంధించి సమీక్షించారు. ఈ సందర్భంగా కొంతమంది నేతలు అధికారంలో ఉన్న భాజపా దుర్వినియోగానికి పాల్పడిందని, అవినీతి, అక్రమాలు జరిగాయని నవీన్‌కు వివరించారు. ఇటీవల నువాపడ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. నువాపడ నేతలతో సమావేశం తర్వాత నవీన్ కార్యవర్గం పెద్దలతో మాట్లాడారు. ఈ నెల 26న బిజద ఆవిర్భావ దినోత్సవం కాగా భువనేశ్వర్‌లో పార్టీ బహిరంగ సభ చేపట్టనుంది. ఏర్పాట్లపై సమీక్షించిన నవీన్ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నాయకులు కలసికట్టుగా పనులు చేయాలని ప్రజల్లోకి వెళ్లాలని వివరించినట్లు తెలిసింది. బిజదకు జనాదరణ ఉందన్నది రుజువు చేయడానికి స్థానిక సంస్థల ఎన్నికలు కీలకం కాగా దీనిపై 26న కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేస్తారని బిజద వర్గాల ద్వారా తెలిసింది.

వాజ్‌పేయీ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న మోహన్ మాఝి. చిత్రంలో బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్, ఇతర ఎమ్మెల్యేలు, నాయకులు

మహనీయుల విగ్రహాలకు సీఎం నివాళులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, భాజపా నాయకులు, నగరవాసులు బుధవారం ఘన స్వాగతం పలికారు. భువనేశ్వర్ నుంచి 'హెలికాప్టర్‌'లో ఉదయం బ్రహ్మపుర వర్సిటీ సీఎం స్టేడియం నగర్ మెయిన్ రోడ్డులో సిటీ హైస్కూలు మైదానంలోని తాత్కాలిక 'హెలిప్యాడ్‌'లో దిగారు. ఆయనకు మంత్రులు బిభూతి భూషణ్ జెనా (రవాణా శాఖ), గోకులానంద మల్లిక్ (పశు సంవర్ధక శాఖ), బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్‌తోపాటు గంజాం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, దక్షిణ మండల ఆర్డీసీ, దక్షిణ మండల ఐజీ, గంజాం పాలనాధికారి, బ్రహ్మపుర ఎస్పీ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతించారు. అనంతరం ముఖ్యమంత్రి మోహన్ మాఝి బ్రహ్మపురలో రోడ్ షో నిర్వహించారు. రామలింగేశ్వర పార్కు వద్ద ఉన్న ఆయన ఆవరణలోని దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కాళీ మందిరం (బిస్సమ్మవారి) కూడలిలోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రముఖుడు దివంగత శిబరామ్ మహాపాత్ర్ (పెద్దన్నయ్య) విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తర్వాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కూడలిలోని స్వాతంత్ర్య యోధుడు, దళితోద్ధారకుడు దివంగత మోహన్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పుర అధ్యక్షురాలిగా షీయులీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ పురపాలక సంఘ కొత్త అధ్యక్షురాలిగా షీయులీ సింఘా మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్‌డీఓ నందితారాయ్ చౌదరి, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నేతలు

ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యాపకులకు అవార్డు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: స్పార్క్-పేజ్-4ఎ ప్రాజెక్టు కింద ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలతో చేసిన పరిశోధనా సహకారానికి ఐఐటీకి చెందిన ఆచార్య కిన్షుక్ నస్కర్, డా.పార్థసారథి చక్రవర్తి, ఆచార్య నారాయణ చంద్ర దాసులకు అవార్డు లభించింది. దిల్లీలో జరిగిన 3వ ఆస్ట్రేలియా- భారత్ విద్యా నైపుణ్య మండలి సమావేశంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆస్ట్రేలియా మంత్రి జేసన్ క్లేర్ చేతుల మీదుగా దీన్ని అందుకున్నారు.

ప్రశంసా పత్రాలతో అధ్యాపకులు

దేవ్‌మాలి పబ్లిక్ స్కూల్లో వార్షిక క్రీడా పోటీలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన దేవ్‌మాలి పబ్లిక్ స్కూల్లో వార్షిక క్రీడా పోటీలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. స్కూల్ ఛైర్మన్ జయచంద్ర కిముడు, కార్యదర్శి రాజేంద్రకుమార్ పాత్ర్, కోశాధికారి ప్రదీప్ కుమార్ పాత్ర్‌లు అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు.

జ్యోతి ఊరేగిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

6 నుంచి పక్షుల లెక్కింపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జనవరి 6 నుంచి చిలికా, నందన్‌కానన్, బుర్లా, మంగళజోడి, నలబొణొ ప్రాంతాల్లో విదేశీ పక్షుల లెక్కింపు చేపట్టనున్నట్లు అటవీ, పర్యావరణ శాఖల మంత్రి గణేశ్ రామ్‌సింగ్ ఖుంటియా చెప్పారు. బుధవారం భువనేశ్వర్‌లో మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

పింఛను మన హక్కు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: పింఛను పొందడం హక్కని, ఇది ఎవరి దయ కాదని విశ్రాంత ఉద్యోగ సంఘాల నాయకులు అన్నారు. ఆల్ ఇండియా పింఛనుదారుల (పెన్షనర్స్) సమాఖ్య గంజాం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'పెన్షనర్స్ దినోత్సవం' నిర్వహించారు. స్థానిక గేటుబజారు కూడలిలోని ఎన్‌జీవో హాల్లో నిర్వహించిన దీనికి ప్రదీప్ సాహు అధ్యక్షత వహించారు. సమాఖ్య ఇతర సంఘాల ప్రముఖులు శ్యాంసుందర్ ఖడంగా, కామరాజు మహరణా, రాజేంద్ర కుమార్ పండా, ప్రఫుల్ల కుమార్ రథ్, శూలపాణి శత్పథి తదితరులు పాల్గొని మాట్లాడారు.

సమాఖ్య ప్రతినిధుల ప్రదర్శన

సముద్రంలో కోస్ట్‌గార్డ్ నౌకలు

పరదీప్ ఓడరేవులో శిక్షణ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పరదీప్ ఓడరేవులో కోస్ట్‌గార్డ్ యంత్రాంగం పొల్యూషన్ రెస్పాన్స్ ఎక్స్‌ఫైర్ పేరిట బుధవారం శిక్షణ శిబిరం చేపట్టింది. ఇందులో కోస్ట్‌గార్డ్‌కి చెందిన అయిదు నౌకలు పాల్గొన్నాయి. నౌకల్లోని చమురు సముద్రంలో లీకైతే నియంత్రించడంపై అవగాహన కల్పించారు.

ఛాంపియన్‌గా విడి వర్సిటీ జట్టు

విజేత జట్టుతో వర్సిటీ ప్రొఫెసర్లు తదితరులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం విక్రమ్‌దేవ్ విశ్వవిద్యాలయం మైదానంలో జరుగుతున్న కళాశాలల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌లో విడి వర్సిటీ ఛాంపియన్‌గా నిలిచింది. 16 జట్లు పాల్గొనగా, బుధవారం కొరాపుట్ డీఏవీ కళాశాల, విడి వర్సిటీ మధ్య ఫైనల్ జరగ్గా, విడి విజయం సాధించింది. వర్సిటీ వీసీ దేవిప్రసాద్ మిశ్ర, రిజిస్ట్రార్ మహేశ్వర్ చంద్ర నాయక్ తదితరులు పాల్గొని విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు అందజేశారు.

ఏనుగుల సంచారం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ గ్రామీణ గోపాలి ప్రాంతంలో మంగళవారం నుంచి ఏనుగులు సంచరించడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు డ్రోన్ ఉపయోగించి ఏనుగుల సంచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

పట్టాలు తప్పిన రైలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: సంత్రాగాచి స్టేషన్ యార్డు వైపు వెళుతున్న రైలు రెండు భోగీలు మంగళవారం పట్టాలు తప్పాయని ఆగ్నేయ రైల్వే అధికారుల ఓ ప్రకటన చేశారు. రైలు తక్కువ వేగంతో నడవడంతో ప్రమాదం తప్పిందని, ఎవరికీ ప్రమాదం జరగలేదని తెలిపారు.

కోడూరుకు ఘన స్వాగతం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పర్లాఖెముండి మాజీ ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు రాయగడ జిల్లా పార్టీ పరిశీలకునిగా నియామకమైన నేపథ్యంలో బుధవారం భాజపా శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలో కార్యకర్తలతో భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గోపీ ఆనంద్, సీనియర్ నేత ఎల్లా వెంకటేశ్వరరావు(కొండబాబు) తదితరులు పాల్గొన్నారు.

నారాయణరావుకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న రైతులు

రైతుల ఆందోళన మధ్య ప్రారంభమైన ధాన్యం కొనుగోలు

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ సమీకృత మార్కెటింగ్ కమిటీలో ధాన్యం కొనుగోలు మండీ వద్ద రైతులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బుధవారం మండీ ప్రారంభించేందుకు వచ్చిన అధికారులను ప్లకార్డులు పట్టి రైతన్నలు అడ్డుకున్నారు. సర్వే పూర్తి కాలేదని, టోకెన్‌లు జారీ చేయకుండా మండీ ఎలా ప్రారంభిస్తారని నిలదీశారు. సబ్ కలెక్టర్ రమేష్ చంద్ర నాయక్ త్వరలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు.

పంపునిలో రైతుల సమావేశం

జయపురం, న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగుకు సంబంధించి కొరాపుట్ జిల్లా రైతు సంఘం ఎడిటర్ నరేంద్రకుమార్ ప్రధాన్ అధ్యక్షతన జయపురం సమితి పంపుణి మండీ వద్ద సమావేశం జరిగింది. ఈనెల 11న మండీ ప్రారంభం అవ్వాల్సింది కానీ నేటికీ ప్రారంభం కాకపోవడంతో ధాన్యం కొనుగోలు జరగటం లేదు. జనవరి 9 వరకు మండీ జరుగుతుందని టోకెన్లు అందజేశారు. టోకెన్ సమయం పొడిగించాలని, మండీల వద్ద ధాన్యం కుప్పలు వేసేస్తామని, సంచులు ఇవ్వబోమని రైతులు చెప్పారు.

అభివృద్ధికి నోచుకోని దక్షిణ ఒడిశా

రాయగడ, న్యూస్‌టుడే: అపారమైన ఖనిజ సంపద ఉన్నప్పటికీ దక్షిణ ఒడిశా జిల్లాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని దండకారణ్య మంచ్ కన్వీనర్ గౌరచంద్ర త్రిపాఠి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల విడుదలైన జాతీయ స్థాయి నివేదికలో అవిభక్త కొరాపుట్ జిల్లాలు అత్యంత వెనకబడి ఉన్నాయని స్పష్టం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫారం సభ్యులు గుప్తేశ్వర పాణిగ్రాహి, కృష్ణ కేశవ్ షడంగి పాల్గొన్నారు.

ఘనంగా తరుణ్ ప్రజ్ఞా భారతీ వార్షికోత్సవం

జయపురం: జయనగర్ ప్రాంతంలో ఉన్న కల్యాణ మండపంలో బుధవారం తరుణ్ ప్రజ్ఞా భారతీ 37వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అధ్యక్షుడు తపన్‌కిరణ్ త్రిపాఠి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విక్రమ్‌దేవ్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దేవీప్రసాద్ మిశ్ర, బీడీవో చందన్ కుమార్ నాయక్ హాజరయ్యారు. దివంగత గంగాధర్ నందా జ్ఞాపకార్థంగా అవార్డులు అందజేశారు.

దంపతులకు అవార్డు అందజేస్తున్న వీసీ

కొరాపుట్-పాడగఢ్ మధ్య నిలిచిన రాకపోకలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ నుంచి రాయగడకు అనుసంధానించే జాతీయ రహదారి-326లోని కొరాపుట్-పాడగఢ్ మధ్య రాకపోకలు నిలిపివేశారు. బంగ్లాగూడ వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా డిసెంబర్ 14 నుంచి 24 వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనులు జరుగుతాయని తెలిపారు. రాత్రివేళ వాహనాల రాకపోకలకు అనుమతి ఉంది.

పాత్రికేయ రంగంలోకి యువత రావాలి

రాయగడ, న్యూస్‌టుడే: పత్రికలు పదికాలాల పాటు నిలబడాలంటే స్థానిక సమస్యలు, సాహిత్యం, సంస్కృతులపై అవగాహన ఉన్న యువత పత్రికారంగంలోకి రావాలని అదనపు కలెక్టర్ నిహార్ రంజన్ కొహర్ అన్నారు. బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ హాల్‌లో జరిగిన స్టేట్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాయగడ శాఖ వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. జిల్లా అధ్యక్షుడు శివనారాయణ గౌడ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ అధ్యక్షురాలు సరస్వతి మాఝి, రాష్ట్ర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తిచంద్ర సాహు పాల్గొన్నారు.

వేదికపై కొహర్, సరస్వతి, శివనారాయణ

పలు భవనాలు ప్రారంభం

కాశీనగర్, న్యూస్‌టుడే: సమితిలోని కె.సీతాపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునర్నిర్మిత తరగతి గదులను బుధవారం ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి ప్రారంభించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, సమితి అధ్యక్షురాలు బల్ల సాయమ్మ, సర్పంచి కె.తేజేశ్వరరావు, విద్యా కమిటీ అధ్యక్షుడు సింహాద్రి ప్రభాకర్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు హేమలత రెయ పాల్గొన్నారు. అనంతరం గొరిబంధ పంచాయతీ భూపతి లక్ష్మీపురంలో నిర్మించిన మహిళా సంఘం భవనం, పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

స్థల దాత కుమారుడ్ని సన్మానిస్తున్న రూపేష్

వైద్యసేవలు మెరుగుపరచాలంటూ నిరసన

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: వైద్యసేవలు మెరుగుపరచాలని దేవ్‌గఢ్‌లో జిల్లా మహిళా ఏక్తా మంచ్, యువ ఏక్తా మంచ్ బంద్‌కు పిలుపునిచ్చాయి. 12 గంటల పాటు కొనసాగిన ఈ బంద్‌లో మంచ్ సభ్యులు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పాత జిల్లా కేంద్రాసుపత్రిలో 24 గంటల పాటు వైద్యసేవలు అందుబాటులో ఉండాలని నిరసన కారులు డిమాండ్ చేశారు. ఒక్క వైద్యుడే ఉండటంతో రోగులు, క్షతగాత్రులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నిరసనకారులతో చర్చలు జరుపుతున్న పోలీసులు

ముగిసిన మండేయి ఉత్సవాలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లాలో మండేయి ఉత్సవాలు మంగళవారం రాత్రితో ముగిశాయి. మూడు రోజులకు గాను పల్లెశ్రీ మేళాలో దాదాపు రూ.10 కోట్లు వ్యాపారం జరిగింది. జిల్లాలో 16 బృందాల నృత్య ప్రదర్శనలు ఆఖరి రోజున ప్రేక్షకులను అలరించాయి. ● బడమసిగావ్ క్రీడామైదానంలో బుధవారం సమితి స్థాయి క్రీడాపోటీలు బీడీవో సునీల్‌ఖరా అధ్యక్షతన ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరీశంకర్ మాఝి, జిల్లా సంక్షేమ అధికారి పలకా రబీంద్ర పాల్గొన్నారు.

వేదికపై నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

సందడిగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ, సిమిలిగుడకు చెందిన యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్, క్రిస్టియన్ కమ్యూనిటీలు సంయుక్తంగా బుధవారం జంట పట్టణాల్లో క్రిస్మస్ ర్యాలీ నిర్వహించారు. ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సునాబెడ-1 చర్చి నుంచి ర్యాలీ చేస్తూ సిమిలిగుడలో లైట్ హౌస్ చర్చికి చేరుకున్నారు. కార్యదర్శి సునీల్ క్షేత్రియా నేతృత్వంలో అధ్యక్షుడు ధనియాల్ కొరా, సలహాదారులు ఐ.డి.సున్నా, రాజేంద్రదాడక తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న పాస్టర్లు

ప్రాజెక్టును పరిశీలిస్తున్న పాలనాధికారి

జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శన

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శన బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పాలనాధికారి డా.మహేశ్వర్ స్వయి, సీడీఎంఓ డా.సంతోష్‌పండా, ఏడీఈఓ ప్రకాష్‌చంద్ర మహాలిక్ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు మీనాబాగ్ అధ్యక్షతన జరిగిన మేళాలో 130 ప్రాజెక్టులను ప్రదర్శించారు.

ఉపాధ్యాయ అర్హత పరీక్షలు

రాయగడ, న్యూస్‌టుడే: ఒడిశా ఉపాధ్యాయ అర్హత పరీక్షలు కట్టుదిట్టమైన చర్యల మధ్య ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జిల్లాలో 11 పరీక్షా కేంద్రాల్లో 4,548 మంది అభ్యర్థులు హాజరైనట్లు డీఈవో రామచంద్ర నాయక్ తెలిపారు.

కొరాపుట్ పరబ్ మైదానం

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా లోకోత్సవం పరబ్ ముఖ్య ఉత్సవాలు గురువారం నుంచి ప్రత్యేక పరబ్ మైదానంలో ప్రారంభం కానున్నాయి. లోకోత్సవం జాతీయ ఉత్సవాలుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నారు. డిసెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవ మైదానంలో 543 స్టాళ్లు, 40,000 మంది ప్రేక్షకులు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు.

నాణ్యతే ముందుకు నడిపిస్తోంది

రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక యువతకు ఉపాధి, పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ముందు చూపుతో జేకే కాగితపు పరిశ్రమను ప్రారంభించారని పరిశ్రమ ఉపాధ్యక్షుడు వినయ్ ద్వివేది అన్నారు. బుధవారం పరిశ్రమ ఆవరణలో సంస్థ వ్యవస్థాపకుడు లాలా కమల్ పత్ సింఘానియా 141వ జయంతి, పరిశ్రమ వ్యవస్థాపక దినోత్సవ సభలో పాల్గొని ప్రసంగించారు. పరిశ్రమలో 40 సంవత్సరాలు, 25 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులను సత్కరించి అవార్డులు అందించారు. వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు బిశ్వజిత్ ద్వివేది, జనరల్ మేనేజర్ సందీప్ పాండే పాల్గొన్నారు.

ఉద్యోగికి అవార్డు అందిస్తున్న ద్వివేది

పోటీలను ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్

హోరా హోరీగా వాలీబాల్ పోటీలు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం జీఐఈటీ వర్సిటీ క్రీడా మైదానంలో తొలిసారిగా జరిగిన చొయితి వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. మంగళవారం జరిగిన ఈ పోటీలను సబ్ కలెక్టర్ దిలీప్ అభిషేక్, వర్సిటీ ఉపాధ్యక్షుడు చంద్రధ్వజ పండా, బీడీఓ స్వస్తిక్ జమాదార్ తదితరులు హాజరై ప్రారంభించారు. గాంధీ కళాశాల, ఏకలవ్య కళాశాల విద్యార్థులు మొదటి ఒకటి, రెండు స్థానాల్లో నిలిచారు.

రామచంద్ర ఉలక విగ్రహ ఆవిష్కరణకు సన్నాహాలు

రాయగడ, న్యూస్‌టుడే: దివంగత రామచంద్ర ఉలక విగ్రహం ఈ నెల 24న గజపతి కూడలిలో ప్రతిష్ఠించనున్నట్లు రాయగడ శాసనసభ్యుడు అప్పలస్వామి కద్రక ప్రకటించారు. బుధవారం సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ● ఈ విగ్రహ ప్రతిష్ఠపై భాజపా శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పురపాలక సంస్థ స్థలం కేటాయించినప్పటికీ జిల్లా యంత్రాంగం ప్రతిష్ఠ ఆపమని ఆదేశించింది.

వేదికపై దుర్గాప్రసాద్, అప్పలస్వామి, శరత్ మంగరాజు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలో రెండు చోట్ల జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. డాబుగావ్ సమితి గిర్లా గ్రామానికి చెందిన కేశేంద్ర బొత్ర(32) మంగళవారం జీడి పరిశ్రమలో కూలి పని చేసుకొని వెళుతుండగా జునాపాణి ప్రధాన రహదారిపైన కమత చౌక్ వద్ద వాహనం ఆయనను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన బొత్రాను డాబుగావ్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచనల మేరకు బుధవారం జయపురం జిల్లా ప్రధానాసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. అతడి సోదరుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ● పపదహండి ఠాణా పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలు బుధవారం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందాడు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని నవరంగపూర్ జిల్లా ప్రధానాసుపత్రి శవాల గదిలో భద్రపరిచారు.

రోడ్డు ప్రమాదంలో మరో వృద్ధురాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందిన ఘటన పర్లాఖెముండి పట్టణ ఆదర్శ ఠాణా పరిధిలోని బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పర్లాఖెముండి నుంచి కాశీనగర్ వెళుతున్న వ్యాన్ ఢీకొన్నట్లు రాణిపేట గ్రామ ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన కె.లక్ష్మి(75) మృతిచెందింది. అధికంగా మంచు కురవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని అన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత్యువాత

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా మునిగుడ అంబోదల రైల్వేస్టేషన్ మధ్య పట్టాల పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఆర్పీఎఫ్ సిబ్బంది తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రైలు పట్టాల పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉంది. మృతుని వయస్సు సుమారు 40 ఏళ్లలోపు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

బోర్డు పడి విద్యార్థి దుర్మరణం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ సమితి దామనహండి పంచాయతీ గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆశ్రమ విద్యాలయం వసతి గృహం వద్ద సూచన బోర్డుకు సంబంధించిన సిమెంట్ శ్లాబ్ పడి విద్యార్థి మృతిచెందగా మరొకరు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఇద్దరు విద్యార్థులు బ్రస్ చేస్తుండగా శ్లాబ్ పడిపోయింది. ఇద్దరు దాని కింద ఇరుక్కుపోగా వసతిగృహం నిర్వాహకులు కొట్పాడ్ ఆసుపత్రికి తరలించారు. ఒకరు మృతిచెందగా మరొకరు గాయపడ్డారు. మృతుడు గుముడా పంచాయతీ సువుని హండి గ్రామానికి చెందిన ప్రేమానంద్ బొత్రాగా గుర్తించారు. గాయపడిన సాన్‌బొత్రాను జయపురం ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటూ బిజద నేతలు ఆందోళన చేశారు. రూ.2 లక్షలు పరిహారం ప్రకటించారు.

ఆందోళన చేస్తున్న బిజద నేతలు

గంజాయి స్వాధీనం: ఇద్దరి అరెస్టు

జయపురం: ట్రాక్టర్‌లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తుండగా, సమాచారం మేరకు తనిఖీలు చేసి ఇద్దరిని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొయిపరిగుడ నుంచి జయపురానికి గంజాయి రవాణా చేస్తుండగా జబకనాడి వద్ద ట్రాక్టర్‌ను అడ్డగించారు. ట్రాక్టర్ ఖాళీగా ఉండగా, కింద రహస్య ఛాంబర్‌లో 196 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. నిందితులు బిజాగూడ గ్రామానికి చెందిన గోపిబడనాయక్(38), మాఝిగూడ గ్రామానికి చెందిన కృష్ణ గద్బ(30)గా గుర్తించారు.

బ్రౌన్‌షుగర్‌తో మరో ఇద్దరు..

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఝార్సుగుడ జిల్లా పోలీసు యంత్రాంగం 'ఆపరేషన్ నేత్ర' కింద ఝార్సుగుడ ఠాణా పరిధిలోని బురొమాల్ ప్రాంతంలో మత్తు పదార్థాల లావాదేవీలు చేస్తున్న ముగ్గుర్ని పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 19 గ్రాముల బ్రౌన్ షుగర్, ఓ ద్విచక్ర వాహనం, మూడు చరవాణులు, రూ.2,730ల నగదు తదితరాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించామని ఝార్సుగుడ ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

వాహన తనిఖీలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం గురండి ఠాణా పరిధిలోని కంత్రాగడ గ్రామంలో ఓ వ్యాన్‌ను తనిఖీ చేయగా వాహనానికి సంబంధించిన పత్రాలు లేకపోవడంతో రూ.44 వేలు జరిమానా విధించారు. ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఠాణాకు తరలించినట్లు ఆర్టీవో ప్రసన్నకుమార్ దాస్ తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

భాజపా కార్యకర్తల సమావేశం

ప్రసంగిస్తున్న జయరామ్ బోయి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: భాజపా కార్యకర్తల సమావేశం నందపూర్‌లో బుధవారం జరిగింది. జిల్లా అధ్యక్షుడు శివ ముదిలి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు సరోజ్‌కుమార్ మిశ్రా, జాతీయ కౌన్సిల్ సభ్యులు జయరామ్ బోయి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భగవాన్ ముదిలితో పాటు 23 పంచాయతీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి పోటీల్లో విద్యార్థుల సత్తా

విజేతలతో ప్రకాష్, లక్ష్మీప్రియ, ఉపాధ్యాయులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్‌లో జరిగిన సరస్వతీ శిశు విద్యా మందిర్‌ల జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో సిమిలిగుడ సరస్వతి విద్యా మందిర్‌కు బహుమతుల పంట పండింది. ఇక్కడ నుంచి 20 మంది విద్యార్థులు పాల్గొనగా 15 మంది వివిధ విభాగాల్లో బహుమతులు గెలుచుకున్నారు. స్కూల్ అధ్యక్షుడు ప్రకాష్ పాత్ర్, ప్రిన్సిపల్ లక్ష్మీప్రియ, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

వ్యవసాయ ఇంజినీరింగ్‌లో స్వర్ణ పతకం

రాయగడ-గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురానికి చెందిన అధ్యాపకుడు జనార్దన పాణిగ్రహి, శకుంతల దంపతుల కుమార్తె శ్రీయా శృతి పాణిగ్రహి వ్యవసాయ ఇంజినీరింగ్ పరీక్షల్లో టాపర్‌గా నిలిచి స్వర్ణపతకం పొందారు. గుణుపురం గాంధీ వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుకున్న ఈమె ఇటీవల జరిగిన స్నాతకోత్సవ సభలో ఈ పురస్కారం అందుకున్నారు.

శ్రీయా శృతి

(c) eenadu

మాస్టార్ల ఆట అదిరింది..!

పలాస రైల్వే మైదానంలో డివిజన్‌స్థాయిలో ఉపాధ్యాయులకు (పురుషులు) క్రికెట్ పోటీలు బుధవారం జరిగాయి. విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో తొలిరోజు వివిధ మండలాల జట్లు పోటీపడగా... ఇచ్ఛాపురంపై నందిగాం, పలాసపై సోంపేట, కవిటిపై మందస జట్లు విజయాలు సాధించాయి. ఎంఈవోలు సత్యం, చిన్నారావు, రామకృష్ణ, లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. పి.తవిటయ్య, తోటారావు, సీహెచ్.పద్మలోచనం, ఎస్.రామారావు, ఎస్.చంద్రశేఖర్, పి.గజేంద్ర, రవికాంత్, ఆర్.శ్రీనివాసరావు, గణేష్, ప్రకాశ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

నీటి కుంట.. పండింది పంట

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఏటా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. సాగునీరందక వ్యవసాయం భారంగా మారుతోంది. ఆరుగాలం శ్రమించినా అన్నదాత కరవును జయించలేకపోతున్నాడు. పంట భూములు సైతం బీడు వారుతున్న తరుణంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గంగా ఈ ఏడాది జాతీయ ఉపాధి హామీ పథకం కింద పంట కుంటల (ఫారం పాండ్స్) తవ్వకాలు చేపట్టింది. దీంతో ఈ సారి కర్షకులు ఎలాంటి చింత లేకుండా సాగును లాభదాయకంగా మార్చుకున్నారు. ఉద్దాన, తీర ప్రాంతాల్లో మరికొందరు వరితోపాటు జీడిమామిడి, కొబ్బరి పంటలు, కూరగాయలు పండిస్తూ ముందుకు సాగుతున్నారు. అధిక దిగుబడులూ సాధిస్తున్నారు.

చినవంక పరిధి పొలంలో తవ్విన నీటికుంట వద్ద పండిన వరి పంట

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఇలా..

మండలం	కుంటల లక్ష్యం	వినియోగించినవి
వజ్రపుకొత్తూరు	600	287
పలాస	260	126
మందస	620	343
కంచిలి	480	288
కవిటి	160	160
ఇచ్ఛాపురం	380	164
సోంపేట	380	207

ఇదీ పరిస్థితి

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో సుమారు 62 వేల ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయం చేస్తున్నారు. ఇక్కడ అధిక శాతం భూములు వర్షాధారం మీదే ఆధారపడి ఉన్నాయి. శివారు ప్రాంత పంట భూములకైతే సకాలంలో సాగునీరు అందని దుస్థితి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా కుంటకు రూ.50 వేలు చొప్పున వేతనాలు చెల్లించి తవ్వకాలు చేపట్టింది. వజ్రపుకొత్తూరు మండలంలో వంశధార శివారు చినవంక, గుల్లలపాడు, శారదాపురం, తాడివాడ, కిడిసింగి, వజ్రపుకొత్తూరు, పీఎంపురం గ్రామాల పరిధిలోని పంట భూముల్లో అత్యధికంగా 62 కుంటలు ఏర్పాటు చేసి సాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు.

చర్యలు తీసుకుంటున్నాం

ప్రభుత్వం ఆదేశాల మేరకు పంట కుంటలు ఏర్పాటు లక్ష్యాలను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. క్షేత్రస్థాయి సిబ్బందితో మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా ప్రక్రియ ప్రారంభించాం. వీటి వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. భూగర్భ జలాలు నిల్వలతో పంట బోరు బావులు నుంచి సైతం నీటి కొరతను అరికట్టొచ్చు.

– శ్రీనివాసరావు, ఏపీడీ, పలాస డివిజన్

గణితంపై పట్టు.. భవితకు తొలిమెట్టు

– న్యూస్‌టుడే, జలుమూరు

జలుమూరు మండలం కరవంజ ఆదర్శ పాఠశాల విద్యార్థులు గణితంపై పట్టు సాధిస్తూ.. భవితకు బాటలు వేసుకుంటున్నారు. ఐదేళ్లుగా పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు గణితంలో ఎక్కువ మార్కులు సాధిస్తున్నారు. మౌలిక భావాలను సూత్రాల రూపంలో సులభతరంగా అర్థం చేసుకుంటున్నారు. ప్రతి రోజు సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత గంట సమయం అదనంగా కేటాయిస్తున్నారు. గణిత ఉపాధ్యాయుడు పి.వాసుదేవరావు పర్యవేక్షణలో ఒక ప్రశ్నకు వేర్వేరు పద్ధతుల్లో జవాబులు కనుక్కొని సూత్రాలు నమోదు చేస్తున్నారు. ఈనెల 22న జరిగే గణిత దినోత్సవానికి తాము తయారు చేసిన ప్రయోగాలు, చిత్ర పటాలను ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు.

గణిత ప్రయోగాల చిత్ర పటాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పట్టు సాధిస్తున్నారు ఇలా..

పదో తరగతిలో పిల్లలు సులభంగా మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థులను గ్రేడులుగా విభజించారు. ఏ, బీ గ్రేడుల వారిని షైనింగ్ స్టార్స్, సీ, డీ గ్రేడుల పిల్లలను రైజింగ్ స్టార్స్ పేరుతో బృందాలుగా చేశారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా వచ్చే ఏడాది మార్చి 15 వరకు ప్రతి రోజు నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. చిత్రాలతో పాటు క్లిష్టమైన అంశాలపై పట్టు సాధించేలా కృషిచేస్తున్నారు. అంతర్జాలం ద్వారా వాటికి సంబంధించిన తరగతులు విద్యార్థులు వీక్షించేలా కృషి చేస్తున్నారు.

అభివృద్ధికి దాతల సహకారం

పాఠశాల అభివృద్ధితోపాటు గణితంలో పట్టు సాధించేందుకు దాతల సహకారం ఎంతో ఉంది. విశ్రాంత తహసీల్దారు తెలికిచర్ల రామకృష్ణారావు ప్రింటర్‌తో పాటు రూ.25 వేల విలువైన పుస్తకాలు అందించారు. యలమంచిలి గ్రామానికి చెందిన జుత్తు సింహాచలం రూ.20 వేల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలు ఇచ్చారు.

ప్రత్యేక బోధనతో ప్రయోజనం

ప్రత్యేక బోధనతో పదో తరగతి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతోంది. 8 మార్కుల ప్రశ్నలపై పట్టు సాధించేలా ప్రతి అంశాన్ని వివరిస్తున్నాం. అందరూ ఉత్తీర్ణత సాధించడానికి పిల్లలను నాలుగు గ్రేడులుగా విభజించి వెనకబడిన విద్యార్థులు మెరుగు పడేందుకు కృషిచేస్తున్నాం. అంతర్జాలం ద్వారా పాఠ్యాంశాలను వీక్షించడం వల్ల సులభంగా అర్థం చేసుకుంటున్నారు. – పి.వాసుదేవరావు, గణిత ఉపాధ్యాయుడు, ఆదర్శ పాఠశాల

మరణించి.. బతికి.. మళ్లీ శవమయ్యాడు!

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: అస్వస్థతతో మృతిచెందిన వ్యక్తి మృతదేహాన్ని శ్మశానంలో అంత్యక్రియల కోసం పాడె పైనుంచి కిందకు దింపుతుండగా కదిలాడు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉన్నవారంతా బతికాడంటూ కేకలు వేస్తూ.. హుటాహుటిన ఆసుపత్రికి తలించగా.. మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మళ్లీ బాధాతప్త హృదయాలతో శ్మశానానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన గంజాం జిల్లా గంజాం నగర పంచాయతీ (ఎన్‌ఏసీ)లో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గంజాం ఎన్‌ఏసీ పరిధిలోని పుయితొళకు చెందిన రాజేంద్ర రథ్ గ్రామంలోని నృసింహా స్వామి మందిరంలో అర్చకుడిగా సేవలందిస్తున్నాడు. ఆదివారం ఆయన అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న రథ్ సోమవారం రాత్రి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు మంగళవారం గ్రామం శివారున రుషికుల్యా నది సమీపంలోని శ్మశానంలో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. పాడెపై రథ్ భౌతికకాయంతో శ్మశానానికి చేరుకున్నారు. అక్కడ కిందకు దింపుతున్న వారు రథ్ శ్వాస తీసుకుంటున్నట్లు గుర్తించారు. ఇదే విషయాన్ని వారు అక్కడున్న వారికి చెప్పగా, అంతా పరిశీలించి బతికే ఉన్నాడని భావించారు. హుటాహుటిన చికిత్సకు ఛత్రపురంలోని సబ్ డివిజనల్ ఆసుపత్రిలో చేర్పించగా, రథ్‌ను పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు తెలిపారు. దీంతో వారంతా తిరిగి రథ్ మృతదేహాన్ని శ్మశానానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.

నాడు.. నేడు అవే పనులు

పాఠశాలల్లో నిలిచిన భవన నిర్మాణాలు

– న్యూస్‌టుడే, హరిపురం (మందస), పలాస గ్రామీణం,

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం గత వైకాపా ప్రభుత్వం 'నాడు-నేడు' కార్యక్రమం ద్వారా అదనపు భవనాల నిర్మాణం చేపట్టింది. రెండో విడతలో మంజూరైన భవనాల నిర్మాణాలు నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో సగంలో నిలిచిపోయాయి. మూడేళ్లు గడిచినా పనుల్లో పురోగతి లేక పోవడంతో విద్యార్థులు ఇరుకు గదుల్లో అవస్థలు పడుతున్నారు.

★ మందస మండలంలో 10 ఉన్నత పాఠశాలలతోపాటు 22 ప్రాథమిక పాఠశాలల్లో భవన నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచాయి. గురురాజమణిపురంలో ఐదు గదులతో నిర్మించాల్సిన భవనం గ్రౌండ్ ఫ్లోర్ పనులతో నిలిచిపోయింది. సొండిపూడిలో గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి చేసి పై అంతస్తు స్తంభాలు వేసి ఆపేశారు.

జీఆర్ పురంలో శ్లాబు వేసి వదిలేసిన భవన నిర్మాణం

★ కొత్తపల్లి, హరిపురం, బైరిసారంగపురం, బేతాళపురం, బహడపల్లి, సిరిపురం, కృష్ణాపురం తదితర ఉన్నత పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. 22 ప్రాథమిక పాఠశాలల్లోనూ పనులు అసంపూర్తిగా ఆగాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లోహరిబంద ఉన్నత పాఠశాలలో భవనాలు పూర్తయినా శుద్ధజల ప్లాంటు ఏర్పాటు నేటికీ జరగలేదు. విద్యార్థులు ఇళ్ల నుంచి సీసాలతో నీరు తెచ్చుకుంటున్నారు.

★ పలాస మండలం 84 పాఠశాలల్లో రెండో విడతలో 36 పాఠశాలలకు పనులు మంజూరయ్యాయి. అన్నీ అసంపూర్తిగా నిలిచాయి. గంగువాడ, పద్మనాభపురం, నర్సిపురం, శాసనాం మండల పరిషత్తు, బొడ్డపాడు, రెంటికోట జడ్పీ ఉన్నత పాఠశాలలు, వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు, బాతుపురం, పల్లిసారథి తదితర గ్రామాల్లోని పాఠశాల నిర్మాణ పనులు సగంలో ఆపేశాయి.

★ నిధుల మంజూరులో నిర్లక్ష్యం నెలకొనడంతో భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా ఆగాయని, అనంతరం ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో ఆ పరిస్థితి నెలకొందని మందస ఎంఈవో ఎం.లక్ష్మణరావు తెలిపారు. నిధులు మంజూరుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందని, నిధులు రాగానే పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు.

విజేతలకు అభినందన

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలో సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి గణిత ప్రదర్శన పోటీల్లో ఎంఎస్‌పల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. సీనియర్స్ విభాగంలో షర్మిళ గౌడ, జామి సిరి, జూనియర్స్ విభాగంలో తాటిశెట్టి బాలు, నల్లాన పుష్పక్ ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే కవిటి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్, క్రియేషన్ గణిత మోడల్ విభాగంలో పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.శివప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

పలాస క్రీడలు, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీల్లో గేమ్స్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాకారులను బుధవారం పాఠశాలలో అభినందించారు. బాలుర జూనియర్ విభాగంలో బ్యాడ్మింటన్, టెన్నికాయిట్‌లో విజేతలుగా, ఖోఖో, వాలీబాల్‌లో రన్నర్స్‌గా నిలిచి గేమ్స్ ఛాంపియన్‌షిప్ సాధించారు. బాలికల విభాగంలో వాలీబాల్‌లో రన్నర్స్‌గా, బాలుర సీనియర్స్ విభాగంలో ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్‌లో విజేతలుగా, బాలికల విభాగంలో బాల్‌బ్యాడ్మింటన్‌లో ప్రథమ, వ్యక్తిగత అంశాల్లో 200మీటర్ల పరుగులో టి.దిలీప్‌కుమార్, 100మీటర్లలో ఆర్.నీరజ తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, వ్యాయామోపాధ్యాయులు పి.తవిటయ్య, బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎంఎస్ పల్లి విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్



పలాస ఉన్నత పాఠశాలలో..

రెల్లు పూల సోయగం..

మహేంద్రతనయ నదిలో రెల్లు గడ్డి పూలు ప్రత్యేక శోభ తీసుకొచ్చాయి. మందస మండలం కొత్తపల్లి, సోంపేట మండలం అనంతపురం, టి.శాసనాం, ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు పరిధిలో చూపరులను కట్టిపడేస్తున్నాయి. రైలు, రోడ్డు వంతెనల పక్కనే నదిలో ఈ పూలు కనువిందు చేస్తున్నాయి. – న్యూస్‌టుడే, సోంపేట

లక్ష్యాలు పూర్తి చేయాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో ప్రతి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎన్ఆర్ఈజీఎస్ పీడీ సుధాకర్ అన్నారు. బుధవారం కవిటి మండలంలో డ్వామా పీడీ స్థాయి అధికారులు, క్షేత్ర సహాయకులు, ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కుంటలు, హార్టికల్చర్ పనుల లక్ష్యాలు పెండింగ్ ఉంటే త్వరగా పూర్తి చేయాలని, 2026-27 ప్రణాళిక ఆధారంగా గ్రామాల్లో పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి వేతనదారులందరికీ పని కల్పించాలని, జాబ్ కార్డు కావాల్సిన వారికి వెంటనే జాబ్ కార్డు ఇవ్వాలని సూచించారు.

నమస్తే అంటారు.. సమస్తం దోచేస్తారు..!

'నమస్తే సార్.. మీకు ఏ విధంగా సహాయం పడగలం' కస్టమర్ కేర్ నంబర్లను సంప్రదిస్తే వినిపించే మొదటి మాటలివి. అలా మర్యాదగా మాట్లాడుతూనే కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్లు నకిలీ నంబర్లతో వినియోగదారులను మభ్యపెట్టి.. బ్యాంకు ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. జిల్లాలో ఇటీవల ఈ తరహా మోసాలు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

గార మండలం కొంగరపేటకు చెందిన ఓ వ్యక్తి ఇంట్లో ఫ్రిడ్జ్ పాడైంది. గూగుల్‌లో సెర్చ్ చేసి ఓ నంబరుకు ఫోన్ చేశారు. అవతల వ్యక్తి ఆన్‌లైన్ ఆర్డర్‌తో పాటు బ్యాంకు వివరాలు నమోదు చేయాలని చెప్పగా చేశారు. కాసేపటికే ఆయన బ్యాంకు ఖాతాలోని రూ.4.27 లక్షలు మాయమయ్యాయి. వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురానికి చెందిన ఓ సిమెంట్ వ్యాపారికి సైతం ఇలాంటి పరిస్థితే ఎదురైంది.

ఇవీ పాటించండి..

☛ సెర్చ్ ఇంజిన్ల, సామాజిక మాధ్యమాల్లో వచ్చే కస్టమర్ కేర్ నంబర్లకు సంప్రదించకూడదు. కొనుగోలు సమయంలో ఇచ్చిన వారంటీ కార్డు, బిల్లులపై ఉండే వాటిని సంప్రదించాలి.

☛ బ్యాంకు ఖాతా నంబర్లు, క్రెడిట్, డెబిట్ కార్డుల నంబర్లు ఎవరైనా అడుగుతున్నారంటే తప్పక ఆలోచించాలి. వెంటనే బ్యాంకు అధికారులను సంప్రదించాలి.

☛ కస్టమర్ కేర్‌ను సంప్రదించినప్పుడు వివరాల నమోదు, రిఫండ్ పేరుతో లింకులు పంపిస్తే వాటిపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దు.

☛ బాధితులు వీలైనంత త్వరగా ఫిర్యాదు చేస్తే ఆ మొత్తాన్ని ఇతర ఖాతాలకు మళ్లించకుండా అడ్డుకునేందుకు వీలవుతుందని సైబర్ క్రైం ఏఎస్పీ పి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

జిల్లాలో కస్టమర్ కేర్ మోసాలివీ

నెల	ఫిర్యాదులు	పోగొట్టుకున్న మొత్తాలు (రూ.లక్షల్లో)
ఆగస్టు	3	9.16
సెప్టెంబరు	5	7.84
అక్టోబరు	5	8.20
నవంబరు	3	4.90

ఏం జరుగుతోందంటే..

గృహోపకరణాలు పాడైతే సిబ్బంది ఇంటికే వచ్చి బాగు చేస్తారని చాలా మంది ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తారు. అందులో వచ్చిన కస్టమర్ కేర్ నంబరుకు ఫోన్ చేస్తున్నారు. అది నకిలీ నంబరని తెలియక అవతలివారు అడిగిన వివరాలన్నీ చెప్పేస్తున్నారు. ఆధార్, కొనుగోలు చేసిన రసీదు, బ్యాంకు నంబర్లు తీసుకుంటున్నారు. ఆ తర్వాత ఓటీపీ అడిగి.. చెప్పిన మరుక్షణం ఖాతాలను కొల్లగొడుతున్నారు.

మోసపోతే.. ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ నంబరుకు లేదా సమీప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

నీరు పట్టుకోలేకపోతున్నాం..

ఈదుపురంలో కుళాయి చుట్టూ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. తాగునీరు సేకరించేటప్పుడు దుర్వాసన భరించలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి విజయను వివరణ కోరగా పారిశుద్ధ్య పనులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సదుపాయాల్లేక.. ఇక్కడ ఉండలేక

పురుషోత్తపురం జగనన్న కాలనీలో ఇళ్ల వద్ద కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఇళ్ల నిర్మాణానికి తొందర పెట్టిన యంత్రాంగం ఆ తర్వాత ముఖం చాటేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, కాలువల నిర్మాణం విస్మరించారని వాపోతున్నారు. ప్రభుత్వ విప్ చొరవతో గ్రామీణ నీటి పథకం నుంచి నీరు అందిస్తున్నారని వివరించారు. సమస్యను ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పాడవుతున్నా.. పట్టించుకోరా?

లండారిపుట్టుగ పంచాయతీలో చెత్త సంపద తయారీ కేంద్రానికి వ్యర్థాలు తరలించేందుకు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం అందించిన ట్రాక్టర్ ఓ చోట ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ నిరుపయోగంగా పడి ఉంది. దీన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో పాడవుతోందని స్థానికులు మండిపడుతున్నారు. దీనిపై కార్యదర్శి జి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా కొత్తగా వచ్చానని, సర్పంచితో సంప్రదించి షెడ్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మద్యం దుకాణంతో అవస్థలు

ఇచ్ఛాపురం పట్టణం చిన్నగోర్జీ వీధి ముఖద్వారంలో మద్యం దుకాణం వల్ల స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఆసుపత్రి, కంప్యూటర్ కేంద్రం, లాడ్జి, బ్యాంకు, మందుల దుకాణాలున్నాయి. సమీపంలోనే లక్ష్మీ(సత్య)నారాయణ ఆలయం కూడా ఉంది. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో మందుబాబులతో వీధి నిండిపోతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని మహిళలు వాపోయారు. ఆరుబయటనే మద్యం తాగుతుండటంతో పిల్లలు కూడా భయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్‌ను వివరణ కోరగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కంపు.. కంపు

పలాస మండలం సున్నాడలోని మధ్య వీధిలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నిలిచిపోతోంది. దీంతో దుర్వాసన భరించలేకపోతున్నామని, దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలు శుభ్రం చేయాలని కోరుతున్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి పద్మనాభం దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి, శుభ్రం చేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

కేళీలని తెలుసుగా.. కన్నీళ్లు తుడవరా..?

బీలలో రైతులకు పరిహారంపై ప్రతిష్టంభన

– న్యూస్‌టుడే, సోంపేట

విత్తన లోపం కారణంగా బీలలో సాగు చేసిన వరి పంటలో పెద్ద ఎత్తున కేళీలు రావడంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. కంటి నిండుగా కనిపించిన పైర్లను కోతల తర్వాత చూస్తే పొంతన లేని పరిస్థితి నెలకొంది. ఎకరాకు 10 బస్తాల వరకు దిగుబడులపై ప్రభావం పడిందని అధికారులు, విత్తన సంస్థ ప్రతినిధులు గుర్తించారు. ఏం చేయాలో తోచక రైతులు లబోదిబోమంటున్నారు. పూర్తిస్థాయిలో పరిహారం అందించి.. ఆదుకోవాలని కోరుతున్నారు.

సోంపేట, కంచిలి, కవిటి మండలాల పరిధి బీల ప్రాంతం, ఇచ్ఛాపురం మండలం తంపర భూముల్లో ఈ ఏడాది శ్రీకాకుళం సన్నాల రకం వంగడాలు నాటారు. పంట గింజ దశకు వచ్చిన తర్వాత కేళీలు కనిపించడంతో రైతులు ఆందోళన చెందారు. అప్పుడు విత్తన సంచులు చూడగా పాత తేదీలు కనిపించడం, ఇతర ఇబ్బందుల్ని గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేశారు. కొన్ని ఎరువులు వినియోగించాలని... పెద్దగా నష్టం ఉండదని శాస్త్రవేత్తలు చెప్పడంతో ఊరుకున్నారు. చివరికొచ్చేసరికి దిగుబడులు భారీగా తగ్గిపోవడంతో లబోదిబోమంటున్నారు.



సోంపేట బీలలో కేళీలతో శ్రీకాకుళం సన్నాలు

ఇదీ పరిస్థితి

● పలాసపురం, జింకిభద్ర, బెంకిలి, బారువ, కుత్తుమ, రుషికుద్ద, తదితర పంచాయతీల పరిధిలో సుమారు 2 వేల ఎకరాల్లో నష్టం జరిగింది.

● ఇటీవల విత్తన సంస్థ ప్రతినిధులతో కలిసి అధికారులు, శాస్త్రవేత్తలు పలాసపురంలో పొలాలను పరిశీలించారు. 140 ఎకరాల్లో నష్టం జరిగినట్లు గుర్తించి.. ఆ మేరకు పరిహారం ఇచ్చేందుకు విత్తన సంస్థ ప్రతినిధులు ముందుకొచ్చారు.

● ఎకరాకు రూ.3 వేలు చెల్లిస్తామని వారు చెప్పగా.. రూ.17,500 ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

● మూడు సార్లు సమావేశమయ్యాక రూ.5 వేలు చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. సోమవారం విత్తన సంస్థ ప్రతినిధులు వచ్చి రూ.3,500 మాత్రమే ఇస్తామని చెప్పడంతో రైతులు వారితో వాగ్వాదానికి దిగి.. పంపించేశారు.

● విత్తన సంస్థ తప్పిదం కారణంగా శ్రీకాకుళం సన్నాలు నాటి నష్టపోయిన రైతులందరికీ కనీసం రూ.10 వేలు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బీన డిల్లీ రావు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

సోంపేట, న్యూస్‌టుడే: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ గుడియా కృష్ణసాహు కుటుంబాన్ని గుడియా సంక్షేమసంఘం ప్రతినిధులు బుధవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఇల్లు, భూమితోపాటు ఎలాంటి జీవనాధారం లేని కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గుడియా లక్ష్మీనారాయణ కోరారు. సంఘ సభ్యులు సమకూర్చిన రూ.37,360 నగదును కుటుంబసభ్యులకు అందజేశారు. సంఘ ప్రతినిధులు నాగేంద్రసాహు, కృష్ణారావు, దొయాసాహు, కృష్ణ, ప్రసాద్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: నగదు అందజేస్తున్న గుడియా సంఘం ప్రతినిధులు

ఐరన్ రాక్స్ వితరణ

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ సాయి కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఐరన్ రాక్స్‌ను వితరణగా అందజేశారు. పీఈటీ ఆర్.రామ్‌జీ, మరో ఉపాధ్యాయుడు కె.ప్రసాదరావు వీటిని బుధవారం పాఠశాలకు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు కల్యాణి, ఎస్ఎంసీ ఛైర్మన్ వరలక్ష్మి పాల్గొన్నారు

(c) eenadu

వేలూర్‌లో ధ్యాన మండపాన్ని ప్రారంభించిన రాష్ట్రపతి

పెరుమాళ్ సన్నిధిలో రాష్ట్రపతి

చెన్నై/వేలూర్, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. రాష్ట్రపతి తిరుపతి నుంచి భారత వైమానిక దళ హెలికాప్టర్‌లో బుధవారం ఉదయం 11.20 గంటలకు తమిళనాడులోని వేలూర్ జిల్లా శ్రీపురానికి చేరుకున్నారు. స్వర్ణ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో రాష్ట్రపతికి గవర్నర్ ఆర్.ఎన్.రవి, కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీ తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. స్వర్ణ దేవాలయంలో రాష్ట్రపతికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో 1,700 కిలోల వెండితో రూపొందించిన వినాయక విగ్రహాన్ని రాష్ట్రపతి దర్శించుకున్నారు. బ్యాటరీ వాహనంలో వెళ్లి నారాయణి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీనారాయణి పీఠాధిపతి శక్తి అమ్మ ఆశీస్సులు పొంది ప్రసాదం స్వీకరించారు. స్వర్ణలక్ష్మీ, పెరుమాళ్, వైభవలక్ష్మీ సన్నిధులను దర్శించుకున్నారు.

శక్తి అమ్మ నుంచి ప్రసాదం అందుకుంటున్న ద్రౌపది ముర్ము

రూ.5 కోట్లతో నిర్మించిన ధ్యాన మండపాన్ని ప్రారంభించి అక్కడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఇక్కడి కార్యక్రమాలను ముగించుకుని మధ్యాహ్నం 1.30కు హెలికాప్టర్‌లో తిరుపతికి బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో కలెక్టరు సుబ్బులక్ష్మీ, మేయర్ సుజాత, నారాయణి ఆస్పత్రి సంచాలకులు డాక్టర్ బాలాజీ, స్వర్ణ దేవాలయం సంచాలకులు సురేశ్‌బాబు, ట్రస్టీ సౌందరరాజన్, పీఠం మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

డీఐజీ నేతృత్వంలో భద్రత..

వేలూర్ డీఐజీ ధర్మరాజన్, ఎస్పీ మయిల్‌వాగనన్ నేతృత్వంలో సుమారు 1,200 మంది పోలీసులు భద్రతా విధుల్లో పాల్గొన్నారు. వేలూర్ నుంచి శ్రీపురం వెళ్లే రోడ్డును ఉదయం 10గంటలు నుంచి మధ్యాహ్నం 1.30 గంటలు వరకు మూసివేసి వాహనాలను ప్రత్యామ్నాయ మార్గంగా మళ్లించారు. స్వర్ణ దేవాలయం, పరిసర ప్రాంతాలను రెడ్ జోన్‌గా ప్రకటించి తమిళనాడు ప్రత్యేక భద్రతా దళం ఆధీనంలోకి తీసుకొచ్చారు. శ్రీపురం పరిసర ప్రాంతాల్లో డ్రోన్లను ఎగురవేయడాన్ని నిషేధించారు. స్వర్ణదేవాలయం ప్రాంగణంలో రెండంచెల భద్రత కల్పించారు.

ఈనాడు
తమిళనాడు
గురువారం డిసెంబరు 18, 2025 5

దక్షిణ రైల్వేలో 97 శాతం విద్యుదీకరణ పనులు పూర్తి

వడపళని,: దక్షిణ రైల్వేలో విద్యుద్దీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబరు 15 నాటికి 97 శాతం కంటే ఎక్కువ పనులు పూర్తి చేసినట్లు మంగళవారం ప్రకటనలో పేర్కొంది. 5,116 కి.మీ దూరానికి 4,995 కి.మీ వరకు పనులు పూర్తయ్యాయి. తిరుత్తురైపూండి- పట్టుక్కోట్టై- కారైక్కుడి, చిన్న సేలం-పోర్వదకురుచ్చి మార్గంలో పనులు 2026-27 నాటికి పూర్తి కావాల్సి ఉంది. దక్షిణ రైల్వేలోని ఆరు డివిజన్లలోని చెన్నై, మదురై, పాలక్కాడు, తిరువనంతపురంలో వంద శాతం పనులు పూర్తయ్యాయి. సేలం, తిరుచ్చి డివిజన్లలో 98, 88 శాతం చొప్పున పనులు ముగిశాయి.

కనిమొళి అధ్యక్షతన డీఎంకే మేనిఫెస్టో రూపకల్పన కమిటీ

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే శాసనసభ ఎన్నికలకు డీఎంకే ఉప ప్రధానకార్యదర్శి ఎంపీ కనిమొళి అధ్యక్షతన మేనిఫెస్టో రూపకల్పన కమిటీని పార్టీ అధిష్ఠానం ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజా సంక్షేమం, వ్యాపారులు, రైతులు, కార్మికులు తదితర సమూహాలు, యువతతో కమిటీ చర్చించనుంది. పార్టీ ఉప ప్రధాన కార్యదర్శి ఎంపీ కనిమొళి నేతృత్వంలోని ఈ కమిటీలో సభ్యులుగా పార్టీ సమాచార సంబంధాల అధ్యక్షుడు టీకేఎస్ ఇళంగోవన్, వ్యాపారుల విభాగం ఉపాధ్యక్షుడు గోవి.చెళియన్, ఆస్తి భద్రత కమిటీ కార్యదర్శి పి.టి.ఆర్.పళనివేల్ త్యాగరాజన్, సమాచార సాంకేతిక విభాగం కార్యదర్శి టీఆర్‌బీ రాజా, ప్రవాస విభాగం కార్యదర్శి అబ్దుల్లా, సమాచార సంబంధాల కార్యదర్శి కాన్‌స్టంటైన్ రవీంద్రన్, పర్యావరణ విభాగం కార్యదర్శి కార్తికేయ శివసేనాపతి, మహిళా వాలంటీరు విభాగం ఉపకార్యదర్శి తమిళరసి రవికుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సంతానం, డ్రీమ్ తమిళనాడు కన్వీనర్ సురేశ్ సంబంధం ఉన్నారు.

వర్సిటీల్లో పోస్టులు ఖాళీ

- విద్యార్థులపై తీవ్ర ప్రభావం
- తగ్గుతున్న కోర్సుల సంఖ్య

ఈనాడు-చెన్నై

ఆచార్యులు, సహ ఆచార్యులు, సహాయ ఆచార్యులతోపాటు పలు బోధనాసిబ్బంది పోస్టులు ప్రజా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 12 వర్సిటీల్లో సగటున 40 శాతానికి పైగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తేలింది. మరో 9 వర్సిటీల్లో సగటున 15-40శాతంలోపు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవన్నీ ఉన్నత విద్యా మండలి, ఆరోగ్య, న్యాయ, పశుసంవర్ధకశాఖ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో నడిచేవే.

ఏకంగా 65 శాతం..

ఈ ఏడాది తమిళనాడు ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీస్ ఫ్యాకల్టీ అసోసియేషన్(టీఏఎన్ఎఫ్‌యూఎఫ్‌ఏ) సమాచారహక్కు చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసింది. పోస్టుల వివరాలివ్వాలని అడిగింది. వచ్చిన సమాధానంలో పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. అత్యంత కీలకమైన మద్రాస్ యూనివర్సిటీలో ఏకంగా 65 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో చెన్నైలోని తమిళనాడు డాక్టర్ అంబేడ్కర్ లా వర్సిటీలో 46శాతం, తమిళనాడు ఓపెన్ యూనివర్సిటీలో 45.44శాతం, అన్నా యూనివర్సిటీలో 53శాతం, కోయంబత్తూర్‌లోని భారతియార్ యూనివర్సిటీలో 49.55శాతం, తిరునెల్వేలిలోని మనోన్మణియన్ సుందరనార్ యూనివర్సిటీలో 50శాతం మంజూరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో విద్యార్థుల చదువులో నాణ్యత తగ్గిందనే చెప్పాలి.

ఆచార్యులు లేని విభాగాలు ఎన్నో..

పీజీ కోర్సులు నిర్వహించే ప్రతి విభాగానికి ఒక ఆచార్యులు, ఇద్దరు సహ ఆచార్యులు, ఇద్దరు/ముగ్గురు సహాయ ఆచార్యులు ఉండాలి. ఆశ్చర్యకరంగా కొన్ని ప్రజా యూనివర్సిటీల్లోని పలు విభాగాల్లో అసలు ఆచార్యులే లేకుండా నడుస్తున్నట్లు స్పష్టం వచ్చింది. లా యూనివర్సిటీలోని హ్యూమన్‌రైట్స్ డ్యూటీస్ ఎడ్యుకేషన్, క్రైమ్ అండ్ ఫోరెన్సిక్ లా అండ్ ప్రాపర్టీ లా లాంటి విభాగాల్లో ఈ పరిస్థితి ఉంది. ఇక్కడసలు ఆచార్యులే లేరు. చెన్నైలోని ఓపెన్ యూనివర్సిటీలో 10 విభాగాలు, తంజావూరు తమిళనాడు యూనివర్సిటీలో 2, డాక్టర్ ఎంజీఆర్ మెడికల్ కాలేజీలో ఒక విభాగం ఇదే దుస్థితిలో ఉన్నాయి.



ఒప్పంద సిబ్బందితో..

పలు యూనివర్సిటీలకు ఉప కులపతులు కూడా లేరు. ఇన్‌ఛార్జిలతోనే నడిపిస్తున్నారు. నియామకాల ప్రక్రియ సైతం ఆగిపోయింది. పలు వర్సిటీల్లో కేవలం ఒప్పంద సిబ్బందితోనే నడిపిస్తున్నారనేది ఆరోపణ మాటగా ఉంది. మరికొన్ని వర్సిటీల్లో ఆచార్యులను డెప్యుటేషన్‌పై తీసుకొచ్చి నిర్వహిస్తున్నట్లు చెప్తున్నారు. ఒక విభాగానికి చెందినవారు మరో విభాగానికి పాఠాలు చెబుతున్న పరిస్థితులున్నాయి. అన్నా యూనివర్సిటీలో తాజాగా 20మంది విశ్రాంత ఆచార్యులను తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

11 ఏళ్ల కిందట నియామకాలు..

ఆయా పోస్టుల్లోని వారు పదవీ విరమణ పొందడంతో ఖాళీగా ఉండిపోయాయని సంఘం ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలకు 2014లో నియామకాలు జరిగాయి. ఆ తర్వాత నిర్వహించలేదు. పోస్టుల ఖాళీ ఆయా యూనివర్సిటీలపై ప్రభావం చూపుతోందని నిపుణులు చెబుతున్నారు. సిబ్బంది కొరత కారణంగా తమిళనాడు ఓపెన్ యూనివర్సిటీలో 2017నాటికి 80 కోర్సులుండగా.. ఇప్పుడు 30కి తగ్గించారు. చేరే విద్యార్థుల సంఖ్య కూడా బాగా పడిపోయింది.

● టీఏఎన్ఎఫ్‌యూఎఫ్‌ఏ సభ్యులు ఈ మధ్యే తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాశారు. అందులో.. యూనివర్సిటీ ఆచార్యుల పదవీ విరమణ వయసును ఏపీ, తెలంగాణలో 65ఏళ్లకు పెంచారని గుర్తుచేశారు. తమిళనాడులోనూ దీన్ని అమలుచేయాలని కోరారు. ఫలితంగా బోధనా సిబ్బంది సేవల్ని మరింత ఎక్కువగా వినియోగించుకోవచ్చని తెలిపారు. యూనివర్సిటీల్లో వెంటనే నియామకాలు చేపట్టాలని అభ్యర్థించారు.

ఏపీ, తెలంగాణలా..

'నెట్ జీరో' లక్ష్యం ముందే చేరుకోవాలి

త్వరలో అందుబాటులోకి మరో 600 ఎలక్ట్రిక్ బస్సులు ☛ ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: భూతాపం విషయంలో 2070వ ఏడాదికి ముందే రాష్ట్రం 'నెట్ జీరో' లక్ష్యాన్ని చేరుకోవాలని, అందుకు డీఎంకే ప్రభుత్వం రూ.500 కోట్లు వరకు కేటాయించిందని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. తమిళనాడు క్లైమేట్ ఛేంజ్ గవర్నింగ్ కౌన్సిల్ 3వ సమావేశం సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన 4వేల మంది పాఠశాల ఉపాధ్యాయులకు త్వరలో క్లైమేట్ ఎడ్యుకేషన్‌పై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

● పాఠశాల విద్యార్థులకు పర్యావరణ అవగాహన కలిగించడానికి ఏడాది 2సార్లు, జిల్లా క్లైమేట్ ఛేంజ్ మిషన్ ద్వారా నిర్వహించే వేసవి, చలికాలాల ప్రత్యేక శిబిరాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు.

● కూల్ రూఫింగ్ పథకాన్ని తమిళనాడు క్లైమేట్ ఛేంజ్ మిషన్ 2025-26వ ఏడాది కార్యాచరణ ప్రణాళికలో చేర్చామని, అంబత్తూర్‌లోని పెరుంతలైవర్ కామరాజర్ ప్రభుత్వ బాలికల మహోన్నత పాఠశాల తరగతి గదిలో కూల్ రూఫింగ్ చేయడంతో గది ఉష్ణోగ్రత 1.5 డిగ్రీల నుంచి 3 డిగ్రీల వరకు తగ్గిందని తెలిపారు. దీనిని రాష్ట్రంలోని 297 హరిత పాఠశాలల్లో అమలు చేయనున్నామని పేర్కొన్నారు.

ఆవిష్కరించిన పుస్తకాలతో స్టాలిన్, తంగం తెన్నరసు, మురుగానందం, సుప్రియ సాహు తదితరులు

● చెన్నై వంటి మెట్రో నగరంలో రవాణా రద్దీ పెరుగుతోందని, ప్రజలు ఎక్కువగా పౌర రవాణాను ఉపయోగించడమే పరిష్కార మార్గమని సూచించారు. అందుకోసం ఎంటీసీ ద్వారా తొలి విడతగా 120 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించామని, త్వరలో మరో 600 ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురానున్నామని తెలిపారు. తద్వారా రద్దీ, వాయు కాలుష్యం తగ్గనున్నాయని, సమయం ఆదా కానుందని పేర్కొన్నారు. ● రాష్ట్రాన్ని దెబ్బతీసిన విపత్తుల నివారణ సాయంగా రూ.24,679 కోట్లను కోరగా కేంద్ర ప్రభుత్వం రూ.4,136 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని రాష్ట్రం పోరాడిందని, గెలిచిందని, దేశానికే మార్గదర్శకంగా ఉందని తెలిపారు. ● సమావేశంలో భాగంగా 'బ్లూ కార్బన్ వెల్త్ ఆఫ్ తమిళనాడు'పై సాంకేతిక నివేదిక, 'తమిళనాడు ఫిష్‌నెట్ ఇనిషియేటివ్ టు రెడ్యూస్ మెరైన్ లిట్టర్ ఫ్రమ్ డిస్కార్డెడ్ ఫిష్‌నెట్స్ మెరైన్ లిట్టర్ ఆన్ తమిళనాడు కోస్ట్' పుస్తకాలను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

● సమావేశంలో మంత్రి తంగం తెన్నరసు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మురుగానందం, పర్యావరణ, క్లైమేట్ ఛేంజ్, అటవీశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి సుప్రియ సాహు తదితరులు పాల్గొన్నారు.

కళల్లో యువతను ప్రోత్సహించాలి

☛ ఐఐటీ డైరెక్టర్ కామకోటి

పురస్కార గ్రహీతలతో అతిథులు, నిర్వాహకులు

వడపళని, న్యూస్‌టుడే: సంగీత సభలు సంప్రదాయ కళల్లో యువతను ప్రోత్సహించడం అభినందనీయమని, కచేరీలకు యువత కూడా రావడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మద్రాస్ ఐఐటీ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి పిలుపునిచ్చారు. ఇండియన్ ఫైనార్ట్స్ సొసైటీ 93వ వార్షిక సంగీత ఉత్సవాల ప్రారంభ సమావేశం ఆళ్వారుపేటలోని యతిరాజ కల్యాణ నిలయంలో బుధవారం వైభవంగా జరిగింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన కళాకారులకు కామకోటి పురస్కారాలు అందజేశారు. వయోలిన్ విద్వాంసులు లాల్గుడి జీజేఆర్ కృష్ణన్, లాల్గుడి విజయలక్ష్మి 'సంగీత కళా శిఖామణి' పురస్కారం అందుకున్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న కళా పోషకుడు, వ్యాపారవేత్త, పద్మభూషణ్ డాక్టర్ నల్లి కుప్పుస్వామి శెట్టి కథక్, భరతనాట్య ప్రవీణులు నిరుపమ, రాజేంద్రన్‌లను 'నాట్య కళాశిఖామణి' పురస్కారంతో సత్కరించారు. ప్రముఖ రంగస్థల నటి ధరిణి కోమల్‌కు 'నాటక కళా శిఖామణి' పురస్కారాన్ని నారాయణ గురువయ్య శెట్టి ధర్మ సంస్థ పాలక మండలి సభ్యులు వి.రాజేష్, ఎస్ ఎల్ రాజేష్ అందజేశారు. ఉమయాల్‌పురం కె.శివరామన్ పురస్కారాన్ని మృదంగ విద్వాన్ జె.వైద్యనాథన్, జేఎస్సీ అవార్డును మంగళం శంకర్ డాక్టర్ నల్లి కుప్పుస్వామి శెట్టి నుంచి అందుకున్నారు. పురస్కారాలందుకున్న వారిని క్లీవ్‌లాండ్ వీవీ సుందర్ అభినందించారు. సొసైటీ అధ్యక్షులు కేవీ రామచంద్రన్, ఉపాధ్యక్షులు కె.వెంకటరంగం, కార్యదర్శి డాక్టర్ ఆర్.రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. భక్తవత్సలం బృందం నాదస్వర కచేరీ, నాటికలు సభికులను అలరించాయి.

ఐఐటీఎంలో హెచ్‌ఆర్ అనలిటిక్స్ ప్రోగ్రామ్

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్ ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలోని 'స్వయంప్లస్'తో చేతులు కలిపి 'ఏఐ ఆధారిత హెచ్‌ఆర్ అనలిటిక్స్ ప్రోగ్రామ్' ప్రారంభిస్తోంది. మొదటి బ్యాచ్ తరగతులు జనవరిలో ప్రారంభం కానున్నాయి. https:/// iitmpravartak. org.in/HR–Analytics లింకు ద్వారా ఈనెల 30లోపు దరఖాస్తులు పంపాలి. ఆసక్తి ఉన్న వారు dsa@iitm-pravartak.net మెయిల్ ఐడీని కూడా సంప్రదించవచ్చు. ఐఐటీఎం ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్ సీఈఓ, డాక్టర్ ఎంజే శంకర్ రామన్ మాట్లాడుతూ హెచ్‌ఆర్‌ను డేటా ఆధారిత, ఏఐ సాధికారత కలిగిన ఫంక్షన్‌గా మార్చే దిశగా ముందడుగును సూచించగలదని అన్నారు. భవిష్యత్తు హెచ్‌ఆర్ నాయకులను సిద్ధం చేయాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు.

డీఎంకే అబద్ధాల్ని జనం నమ్మరు: అన్బుమణి

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే అబద్ధాలు ఇకపై పని చేయవని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ తెలిపారు. రాష్ట్రంలో కులాల వారీ జనాభా గణన నిర్వహించాలని, వన్నియర్లకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అన్బుమణి నేతృత్వంలో చెన్నై రాజారత్నం స్టేడియం వద్ద ఆందోళన నిర్వహించారు. అన్బుమణి మాట్లాడుతూ.. కులాల వారీ జనాభా గణనపై డీఎంకే అవాస్తవాలు చెబుతోందన్నారు. వాటిని జనం నమ్మరన్నారు. కులాల వారీ జనాభా గణన కేంద్రప్రభుత్వం నిర్వహించాలని, తమిళనాడు ప్రభుత్వం చేపట్టినా కోర్టు కొట్టివేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని అబద్ధాలు వల్లెవేస్తోందన్నారు. సామాజిక న్యాయం దక్కాలంటే కులాల వారీ జనగణన అవసరమని చెప్పారు. మరికొద్ది నెలల్లో అధికార మార్పిడి జరిగి సామాజిక న్యాయం పరిరక్షించబడుతుందని తెలిపారు.



ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న అన్బుమణి, పార్టీ నిర్వాహకులు

వంద రోజుల ఉపాధి పథకాన్ని నిలిపివేసే ముప్పు: సీఎం స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వంద రోజుల ఉపాధి హామీ పథకాన్ని నిలిపివేసే ముప్పు పొంచి ఉందని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. గ్రామీణ నిరుపేదల కడుపుకొట్టే వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవిక హామీ మిషన్(గ్రామీణ్)పై ప్రతిపక్ష అన్నాడీఎంకే వైఖరి ఏమిటన్నారు. మూడు వ్యవసాయ చట్టాలు, సీఏఏ తరహాలో ఇందులోనూ అమిత్‌షాకు ఎడప్పాడి పళనిసామి మద్దతు ఇవ్వనున్నారా అని ప్రశ్నించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏలో గాంధీ పేరును తొలగించి నోరు తిరగని విధంగా హిందీలో పేరు పెట్టారన్నారు. పథకం నిబంధనలన్నీ కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో, నిధులకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం అందించాలనడాన్ని ఎలాంటి ప్రతిఘటన లేకుండా అన్నాడీఎంకే ఆమోదిస్తుందా? అని ప్రశ్నించారు. జయలలిత ఉంటే అంగీకరించేవారా అన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎడప్పాడి పళనిసామి

ఉచిత ల్యాప్‌టాప్‌లు ఎలా ఉపయోగపడ్డాయి?

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే పాలనలో ఉచిత ల్యాప్‌టాప్‌లు పొందిన విద్యార్థులతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి బుధవారం భేటీ చెన్నై రాయపేటలోని ఎంజీఆర్ భవనంలో భేటీ అయ్యారు. ఉచిత ల్యాప్‌టాప్‌ల ద్వారా తమ నైపుణ్యాన్ని పెంచుకుని ప్రస్తుతం పలు రంగాల్లో పని చేస్తున్న యువత తమ అనుభవాలు పంచుకున్నారు.

● ప్లస్ వన్, టూ విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు అందించాలని చెన్నైలో అన్నాడీఎంకే తరపున బుధవారం ఆందోళన జరిగింది. భాజపా, కొంగు ఇళైనర్ పేరవై, పురట్చి భారత తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెన్నై నుంచి మదురై, తిరుచ్చికి 'ఇండిగో ఎయిర్‌లైన్స్' పెద్ద విమానాలు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై నుంచి మదురై, తిరుచ్చికి నడుపుతున్న ఏటీఆర్ సర్వీసులను ఇండిగో ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. బదులుగా ఈ మార్గంలో ఎక్కువ మంది కూర్చునే విమానాలు ప్రవేశపెట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన ఏ20 ఎన్ ఎయిర్‌బస్‌లో 180 నుంచి 186 మంది వరకు కూర్చునే వీలుంది. ఇందులో బిజినెస్ క్లాస్, ప్రీమియం సీటింగ్, ఎకానమీ క్లాస్ వంటి తరగతులుంటాయి. పెద్ద విమానాలు ప్రవేశపెట్టిన నేపథ్యంలో నిత్యం తిరిగే సర్వీసులను కూడా తగ్గించింది. ఇప్పటి వరకు చెన్నై నుంచి తిరుచ్చికి వెళ్లేవి 6, వచ్చేవి 6 సర్వీసులతో మొత్తం 12 నడుస్తున్నాయి. కొత్తగా వెళ్లేవి 2, వచ్చేవి 2తో మొత్తం నాలుగు సర్వీసులకు తగ్గించారు. చెన్నై నుంచి మదురైకి వెళ్లేవి, వచ్చేవి మొత్తం 16 సర్వీసులు నడిచాయి. ఇందులో వెళ్లేవి, వచ్చేవి మొత్తం 6 సర్వీసులకు కుదించారు.

☛ కొత్తగా జరిగిన మార్పులతో.. చెన్నై-తిరుచ్చికి ఉదయం 9.10, సాయంత్రం 4.30, తిరుచ్చి-చెన్నై ఉదయం 11.45, రాత్రి 7 గంటలకు విమానాలుంటాయి. చెన్నై-మదురై ఉదయం 6.10, మధ్యాహ్నం 12.15, రాత్రి 8.05, మదురై- చెన్నై ఉదయం 9.20, మధ్యాహ్నం 3.25, రాత్రి 11.30 గంటలకు సర్వీసులు నడుస్తాయి. ఈ సర్వీసులను ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు ఇండిగో అధికారులు పేర్కొన్నారు. మార్పులు ఈనెల 31వరకు అమల్లో ఉంటాయని, అనంతరం ప్రయాణికుల స్పందనకు అనుగుణంగా మార్పులు జరుగుతాయన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొంటాం

☛ 23న రాష్ట్రానికి పీయూష్ గోయెల్ రాక

విలేకర్లతో మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

సైదాపేట, న్యూస్‌టుడే: ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. ప్రజలు ఎవరి వైపు ఉన్నారన్నదే ముఖ్యమన్నారు. పార్టీ ఉన్నత స్థాయి కమిటీ ఆలోచనా సమావేశం బుధవారం చెన్నైలో జరిగింది. అనంతరం నయినార్ విలేకర్లతో మాట్లాడుతూ తన ప్రచార పర్యటన జనవరి 9న ముగుస్తుందని తెలిపారు. ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ లేదా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొంటారని చెప్పారు. పార్టీ తరపున రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జిగా నియమితులైన కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ 23న రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. ఐదేళ్ల డీఎంకే పాలనలో అన్ని రకాల పన్నులు అధికమయ్యాయని విమర్శించారు. లైంగిక నేరాలు పెరిగాయని ఆరోపించారు.

రాజకీయ నేతలపై పెండింగ్ కేసులు

మొదటిస్థానంలో సీమాన్



ప్యారిస్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రముఖ పార్టీ నేతలపై పెండింగ్‌లో ఉన్న కేసుల జాబితాలో నామ్ తమిళర్ కట్చి ప్రధాన సమన్వయకర్త సీమాన్ అగ్రస్థానంలో ఉన్నారు. ఆయనపై రాష్ట్రవ్యాప్తంగా 120 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెరియార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు 76 కేసులు నమోదయ్యాయి. ఆయనపై ఐపీఎస్ అధికారి వరుణ్‌కుమార్ పరువునష్టం దావా దాఖలు చేశారు. ఇది కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగోపై ఒక్క కేసు ఉంది.

☛ వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్‌పై రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. జయలలిత ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మతమార్పిడి నిషేధ చట్టాన్ని తీసుకొచ్చారు. అందుకు వ్యతిరేకత తెలిపి తిరుమావళవన్ నేతృత్వంలో మైలాడుతురైలో ర్యాలీ నిర్వహించారు. ఆ సమయంలో పోలీసులకు, వీసీకే కార్యకర్తలకు మధ్య ఘర్షణ జరిగింది. ఇందుకు సంబంధించి తిరుమావళవన్‌పై నమోదైన కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. 2021 శాసనసభ ఎన్నికల ప్రచార సమయంలో పుదుచ్చేరిలో అనుమతిచ్చిన సమయం కన్నా అధికంగా ప్రచారం చేసినందుకు పుదుచ్చేరి కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది.



☛ అన్బుమణి రామదాస్‌పై ఒక్క కేసు పెండింగ్‌లో ఉంది. 2004-2009లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న సమయంలో తన అధికారాన్ని దుర్వినియోగం చేసి వైద్య కళాశాలలకు నిబంధనలు ఉల్లంఘించి అనుమతి ఇచ్చినందుకు సీబీఐ నమోదు చేసిన కేసు దిల్లీ సీబీఐ కోర్టులో పెండింగ్‌లో ఉంది.

మణలి చెరువుకు జలకళ

చెన్నై, న్యూస్‌టుడే: పునరుద్ధరణ, అభివృద్ధి పనులతో మణలి చెరువు జలకళ సంతరించుకుంది. చెన్నై మహానగర పాలకసంస్థలో రుతుపవనాలు దృష్ట్యా చెరువులు, జలమార్గాల కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. వర్షపునీటిని సేకరించేలా క్రీడామైదానాలు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో జర్మన్ సాంకేతికతతో వ్యవస్థను ఏర్పాటు చేశారు. చెరువులు, కుంటల్లో పునరుద్ధరణ, అభివృద్ధి పనులు చేపట్టారు. కొత్తగా కుంటలు కూడా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మణలి జోన్ 20వ డివిజన్‌లోని మణలి చెరువులో అమృత్, కార్పొరేషన్ క్యాపిటల్ నిధి కింద రూ.6.70 కోట్లతో పునరుద్ధరణ, అభివృద్ధి పనులు జరిగాయి. 29 ఎకరాల విస్తీర్ణంలో 1.20 మీటర్ల లోతుతో 4లక్షల ఘ.అ నీటినిల్వ సామర్థ్యం కలిగిన చెరువును మరింత లోతు, వెడల్పు చేసి 12 లక్షల ఘ.అ నీటినిల్వ సామర్థ్యంగా మార్చారు. ఇటీవలి వర్షాలకు చెరువు జలకళతో తొణికిసలాడుతోంది.

టీవీకే ప్రచారసభ ఏర్పాట్లు పరిశీలన

విల్లివాక్కం, న్యూస్‌టుడే: టీవీకే ప్రచారసభ స్థలాన్ని జిల్లా ఎస్పీ సుజాత బుధవారం పరిశీలించారు. అక్కడి ఏర్పాట్ల వివరాలు తెలుసుకున్నారు. 18న టీవీకే అధ్యక్షుడు విజయ్ ఈరోడ్ జిల్లా విజయమంగళం సరళైలోని టోల్‌గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రచారసభలో ప్రసంగించనున్నారు. పోలీసులు ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు రెండు గంటలు సేపు మాత్రమే సభకు అనుమతించారు. డీసీపీలు, ఇన్‌స్పెక్టర్లు సహా 1,500 మంది పోలీసులు భద్రతా విధుల్లో నిమగ్నమయ్యారు. గురువారం ట్రాఫిక్‌లో మార్పులు చేశారు.

సభాస్థలి వద్ద ఎస్పీ సుజాత

పార్టీలో చేరనున్న ప్రముఖులు..

విల్లివాక్కం: ఈరోడ్ సభలో వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు టీవీకేలో చేరుతారని నిర్వాహకులు చెబుతున్నారు. విజయ్ కీలకమైన కొత్త ప్రకటనలు వెల్లడిస్తారని ఎదురు చూస్తున్నారు. విజయ్ గురువారం ఉదయం చెన్నై నుంచి విమానంలో కోవై చేరుకొని అక్కడి నుంచి కారులో ప్రచారసభ ప్రాంతానికి వెళ్లనున్నారు. ప్రచార వాహనంపై నుంచి విజయ్ ప్రసంగించనున్నారు. ప్రచార సభలో 30 నిమిషాలు ప్రసంగించాలని సెంగోట్టైయన్ తరపున కోరినట్లు తెలిసింది. సెంగోట్టైయన్ పార్టీలో చేరిన తర్వాత నిర్వహిస్తున్న మొదటి సభ కావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది.

(c) eenadu

నివేదిక అందుకుంటున్న స్టాలిన్

సీఎంకు మైనారిటీల కమిషన్ నివేదిక అందజేత

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర మైనారిటీల కమిషన్ రూపొందించిన 38 జిల్లాల క్షేత్రస్థాయి అధ్యయన నివేదికను ముఖ్యమంత్రికి అందించింది. తమిళనాడు మైనారిటీల కమిషన్ తరఫున రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ పర్యటించి మైనారిటీ ప్రజల అవసరాలు అడిగి తెలుసుకున్నారు. దాని ఆధారంగా 'తమిళనాడు రాష్ట్ర మైనారిటీల కమిషన్-38 జిల్లాల క్షేత్రస్థాయి అధ్యయన నివేదిక 2025'ను రూపొందించారు. కమిషన్ ఛైర్మన్ బిషప్ అరుణ్, వైస్ ఛైర్మన్ ఇరైయన్బన్ కుత్తూస్, సభ్యులు బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిసి నివేదికను అందించారు.

ఈడీ దర్యాప్తునకు వ్యతిరేకంగా మంత్రి పెరియసామి పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) దర్యాప్తునకు వ్యతిరేకంగా మంత్రి పెరియసామి దాఖలు చేసిన పిటిషన్‌పై జవాబివ్వాలని ఈడీకి మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. 2006-2011లో పెరియసామి గృహ నిర్మాణ మంత్రిగా ఉన్న సమయంలో ఆదాయానికి మించి రూ.2.35 కోట్ల ఆస్తులు కూడబెట్టినట్లు అవినీతి నిరోధక శాఖ పోలీసులు ఆయన, ఆయన భార్య సుశీల, కుమారులు సెందిల్‌కుమార్, ప్రభులపై కేసు నమోదు చేసింది. కేసులోంచి మంత్రి పెరియసామి తదితరులను విడుదల చేస్తూ దిండుక్కల్ కోర్టు జారీచేసిన ఉత్తర్వులను మద్రాసు హైకోర్టు రద్దుచేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ సుప్రీంకోర్టులో విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారమై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ.. మంత్రి పెరియసామి, ఆయన కుమారుడు ఎమ్మెల్యే సెందిల్‌కుమార్, కుమార్తె ఇందిర తదితరుల ఇల్లు, మంత్రి, ఎమ్మెల్యే కార్యాలయాల్లో సోదాలు జరిపింది. ఆస్తులు జప్తు చేసే విషయమై వివరణ ఇవ్వాలని పెరియసామి, కుటుంబీకులకు ఈడీ నోటీసులు పంపింది. ఈ నోటీసు, ఈడీ దర్యాప్తునకు వ్యతిరేకంగా పెరియసామి, ఆయన కుటుంబీకుల తరఫున మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం ఈడీ జవాబివ్వాలని తెలిపి విచారణ వాయిదా వేశారు.

నాడార్ కళాశాలలో స్నాతకోత్సవం

పట్టా అందిస్తున్న ముత్తు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీప పుళల్‌లోని శ్రీనల్లళగు నాడార్ పాలిటెక్నిక్ కళాశాల 34వ స్నాతకోత్సవం బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎస్‌ఆర్ పొన్నురాణి అధ్యక్షత వహించారు. ప్రముఖ వంటనూనె తయారీ సంస్థ ఛైర్మన్ ముత్తు ముఖ్య అతిథిగా హాజరై 205 మందికి పట్టాలు ప్రదానం చేశారు. నాడార్ సంఘం అధ్యక్షుడు తంగముత్తు, ప్రధాన కార్యదర్శి సెల్వకుమార్, కార్యదర్శి ఆర్యగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూనమల్లి-పోరూరు మెట్రో మార్గానికి రైల్వే బోర్డు సూత్రప్రాయ ఆమోదం

వడపళని, న్యూస్‌టుడే: మెట్రో రెండోదశ నాలుగో మార్గంలోని పూనమల్లి నుంచి పోరూరు వరకు సేవలు నిర్వహించేందుకు సిగ్నలింగ్ వ్యవస్థ కోసం చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్(సీఎంఆర్ఎల్)కు రైల్వే బోర్డు సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్(ఆర్డీఎస్ఓ), రైల్వే బోర్డు నుంచి మరికొద్ది రోజుల్లో స్పీడ్ సర్టిఫికెట్ కోసం ఎదురు చూస్తున్నామని సీఎంఆర్ఎల్ అధికారులు పేర్కొన్నారు. మార్గంలో తనిఖీలను ఆర్డీఎస్ఓ విభాగం పూర్తి చేసింది. జాప్యం అవుతుండటంతో సీఎంఆర్ఎల్ కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. త్వరగా అనుమతులందించాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా విజ్ఞప్తి చేసింది.

వడపళని కూడలిలో నిర్మాణంలో ఉన్న స్కై వాక్

జనవరికల్లా.. మెట్రో రెండోదశలోని వడపళని స్టేషను నుంచి మొదటి దశలో ఉన్న వడపళని స్టేషను వరకు 130 మీటర్ల పొడవుతో ఆకాశమార్గ నడక(స్కై వాక్) నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జనవరికల్లా ముగించాలనుకుంటున్నారు.

ఆరు నిమిషాలకో సర్వీసు

ప్లాట్‌ఫామ్ స్క్రీన్ డోర్స్

■ పూనమల్లి నుంచి పోరూరు వరకు రద్దీ సమయంలో ఆరు నిమిషాలకో సర్వీసు నడపాలనుకుంటున్నామని తెలిపారు. మూడు బోగీలతో కూడిన 13 రైళ్లు 30 ఆపరేటర్లతో నడుస్తాయి.

■ పూనమల్లి నుంచి పోరూరు వరకున్న పది స్టేషన్లలో 'ప్లాట్‌ఫామ్ స్క్రీన్ డోర్లు' కూడా ఏర్పాటు చేశారు. రైలు ప్లాట్‌ఫామ్ మీద ఆగగానే తలుపులు వాటంతట అవే తెరుచుకుంటాయి. ఈ తరహా స్క్రీన్ డోర్లు మొదటి దశ భూగర్భ స్టేషన్లలో ఉన్నాయి.

వడపళని వరకు..

■ పూనమల్లి నుంచి పోరూరు కూడలి వరకు జనవరిలో సేవలు ప్రారంభించిన తర్వాత వడపళని వరకు సేవలు కొనసాగించేందుకు పనులు జరుగుతున్నాయన్నారు. కానీ ఫిబ్రవరికల్లా ఆ మార్గంలోని స్టేషన్ల నిర్మాణం పూర్తి కాదు. తొలుత వడపళని స్టేషన్ నిర్మాణం ముగించి, మధ్యలో ఉన్న స్టేషన్లలో ఆగకుండా వడపళని వరకు రైలు నడపాలన్నది కూడా ఓ ఆలోచనగా ఉన్నట్లు మెట్రో అధికారులు పేర్కొన్నారు. ■ పూనమల్లి నుంచి పోరూరు కూడలి వరకున్న అన్ని స్టేషన్లలో రైళ్లు ఆగుతాయి. ఫిబ్రవరి చివరికల్లా వడపళని వరకు పొడిగించే సేవలపై స్పష్టత ఇస్తామని చెప్పారు. ప్రయాణికులు మొదటి, రెండోదశ మార్గాల్లో పయనించే వీలుంటుంది. పోరూరు నుంచి కోడంబాక్కం పవర్ హౌస్ వరకు కూడా సేవలు అందించాలన్న లక్ష్యంతో పనులు సాగుతున్నాయన్నారు. జూన్ నాటికి పోరూరు నుంచి కోడంబాక్కం వరకు స్టేషన్లు సిద్ధం కానున్నాయి. అనంతరం కోడంబాక్కానికి రైళ్లు నడుస్తాయని అంటున్నారు.

ఉద్యోగ నియామకంలో లంచం

ఈడీ లేఖ ఆధారంగా కేసు నమోదు చేయాలని పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: పని నియామకానికి లంచం తీసుకున్న వ్యవహారమై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) పంపిన లేఖ ఆధారంగా కేసు నమోదు చేయాలని దాఖలైన పిటిషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం, ఈడీ జవాబు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. 2024-25, 2025-26లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, నీటి సరఫరా విభాగంలో 2,538 పోస్టుల నియామకం చేపట్టినట్లు, ఓ పోస్టుకు రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షలని మొత్తం రూ.634 కోట్లు తీసుకున్నట్లు, కేసు నమోదు చేయాలని డీజీపీకి గత అక్టోబరులో ఈడీ లేఖ పంపింది. ఈ లేఖ ఆధారంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద తగిన అనుమతి పొంది కేసు నమోదు చేయాలని డీజీపీకి ఉత్తర్వులు ఇవ్వాలని మదురైకి చెందిన ఆదినారాయణన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం జనవరి 23లోపు జవాబు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ఈడీకి ఉత్తర్వులు ఇచ్చారు. ఇసుక క్వారీ అక్రమాలపై పంపిన లేఖ ఆధారంగా కేసు నమోదు చేయాలని డీజీపీకి ఉత్తర్వులు ఇవ్వాలని ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌ను జనవరి 23కి వాయిదా వేశారు.

మృతుడి కుటుంబానికి ప్రభుత్వ సాయం ప్రకటన

చెన్నై, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా ఆర్కే పేట్టై తాలూకా అమ్మనేరి కొండాపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం గోడకూలి ఏడో తరగతి విద్యార్థి మోహిత్ (12) మరణించిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి, బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి సీఎం పబ్లిక్ రిలీఫ్ ఫండ్ నుంచి రూ.3లక్షలు అందించాలని ఆదేశించారు.

పుచ్చకాయ సాగుకు రైతులు సమాయత్తం

సాగుకు సిద్ధం చేసిన పొలాలు

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లాలో పుచ్చకాయ సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. సెయ్యూర్, మధురాంతకం, తిరుక్కళికుండ్రం, చెంగల్పట్టు, తిరుప్పోరూర్ తాలూకాల్లో రైతులు వరి, పుచ్చకాయ, వేరుసెనగ ఎక్కువగా పండిస్తారు. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో నాటే పుచ్చకాయలు మార్చి, ఏప్రిల్, మేనెలల్లో కోతకు వస్తాయి. రైతులు నామ్ ధారి, విశాల్, డ్రాగన్, ఎస్ఎస్ 295 వంటి రకాలకు చెందిన పుచ్చకాయలు పండిస్తారు. సీజన్లో టన్ను రూ.17 వేల నుంచి రూ.21 వేల వరకు పలుకుతుంటుంది. పుచ్చకాయలను చెన్నై, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ రాష్ట్రాలతో పాటు దేశంలో వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ● గతేడాది రాష్ట్రంలో 51,830 ఎకరాల విస్తీర్ణంలో పుచ్చకాయలు సాగయ్యాయి. అందులో చెంగల్పట్టు జిల్లా 17,297 ఎకరాల విస్తీర్ణంతో మొదటి స్థానంలో ఉంది. ప్రస్తుతం జిల్లాలోని సెయ్యూర్ తాలూకాలో 5వేల ఎకరాలకుపైగా సాగుకు రైతులు పొలాలను సిద్ధం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' విజేత సిమాట్స్

వడపళని, న్యూస్‌టుడే: ఎస్ఐఎంఏటీఎస్(సిమాట్స్) ఇంజినీరింగ్ విద్యార్థులు 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్'(ఎస్ఐహెచ్) 2025లో విజయం సాధించారు. సిక్కిం ప్రభుత్వం పర్యాటక అభివృద్ధి కోసం చేసిన సాంకేతికత ఆధారిత పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో మొదటిస్థానంతో పాటు రూ.1.5 లక్షల పురస్కారం కూడా అందుకున్నారని సంస్థ మంగళవారం ప్రకటనలో తెలిపింది. గ్రాండ్ ఫినాలేకు వందల జట్లు ఎంపికయ్యాయి. ఇందులో 'సిమాట్స్' ఇంజినీరింగ్ విద్యార్థుల బృందం విజేతగా నిలిచింది. సిమాట్స్ వర్సిటీ కులపతి డాక్టర్ ఎన్ఎం వీరయ్యన్ విజేతలను అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న డాక్టర్ ఎన్ఎం వీరయ్యన్

వైభవంగా అయ్యప్పస్వామి దీప పూజ

అలంకరణలో అయ్యప్పస్వామి

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యంలోని కవరైవీధిలో ప్రసిద్ధ అయ్యప్ప స్వామి ఆలయం ఉంది. ఈ క్షేత్రంలో దీప పూజ బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అరటి మట్టలతో 18 మెట్లను రూపొందించి రంగుల దీపాలతో అలంకరించారు. ఉత్సవ మూర్తికి వివిధ రకాలైన ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలంకరించిన వాహనంలో అయ్యప్ప స్వామి ప్రతిమను కొలువుదీర్చి ప్రధాన వీధుల్లో ఊరేగించారు. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు.

వ్యవసాయ శిక్షణ శిబిరం

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా వాలాజాపేట సమీపంలోని శెట్టితాంగల్ వద్ద బుధవారం వ్యవసాయ శిక్షణ శిబిరం జరిగింది. వ్యవసాయ సంచాలకులు తిలగవతి పాల్గొని వరి సాగులో మెళకువలు వివరించారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించి చక్కటి దిగుబడి సాధించాలని చెప్పారు. పంటలకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు.

పుదుచ్చేరి వ్యాప్తంగా పాదయాత్ర

జోస్ చార్లెస్ మార్టిన్

ఆర్యేనగర్, న్యూస్‌టుడే: సంక్రాంతి తర్వాత 60 రోజులు పుదుచ్చేరివ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నట్లు లక్ష్య జననాయగ కట్చి అధ్యక్షుడు జోస్ చార్లెస్ మార్టిన్ తెలిపారు. పుదుచ్చేరి రెడ్డియార్‌పాళ్యంలో పార్టీ ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో డీఎంకే చేస్తున్నది చట్ట విరుద్ధమైన చర్య అన్నారు. పాటించాలని కోరారు. డీఎంకేకు ఏ విధానంలోనూ స్పష్టత లేదన్నారు. మత్స్యకారులకు మద్దతుగా వారి జీవనాధారం కోసం తాను పడవలో పార్టీ జెండా ఎగురవేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి చిరునామాగా నిలుస్తోందని ఆరోపించారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తానని పేర్కొన్నారు.

నెల్లై జిల్లాలో 20 నుంచి సీఎం పర్యటన

టీనగర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ 20 నుంచి తిరునెల్వేలి జిల్లాలో రెండు రోజులు పర్యటించనున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని సుమారు రూ.639 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. 20న సాయంత్రం నెల్లైలోని పాళయంగోట్టయ్‌లో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. మరుసటి రోజు ఉదయం రెడ్డియార్‌పట్టి కొండ ప్రాంతంలో రూ.67.25 కోట్లతో నిర్మితమైన పొరునై మ్యూజియాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభ కోసం నెల్లై వైద్య కళాశాల మైదానంలో సుమారు 25 వేల మంది కూర్చునేలా భారీ వేదిక సిద్ధం చేస్తున్నారు. 20న నెల్లైలోని పాళై కేటీసీనగర్ వద్ద ఉన్న వంతెన సమీపంలో ముఖ్యమంత్రికి భారీ స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు మంత్రి కేఎన్ నెహ్రూ తెలిపారు.

జనవరి 3న దిండుక్కల్‌కు..

ఆర్యేనగర్: వచ్చే ఏడాది జనవరి 3న దిండుక్కల్‌కు ముఖ్యమంత్రి స్టాలిన్ విచ్చేయనున్నారు. కలెక్టరేట్ వద్ద అంగువిలాస్ మైదానంలో జరిగే కార్యక్రమంలో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ సహాయాలు అందించి, కొత్త పథకాలకు శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ శరవణన్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు.

బిహార్ సీఎం క్షమాపణ చెప్పాలి

టీటీజే డిమాండ్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని తమిళనాడు తౌహీద్ జమాత్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహీం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండు చేశారు. పాట్నా సచివాలయంలో ఈనెల 15న జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి 1283 మంది వైద్యులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారన్నారు. నియామకపత్రం అందుకున్న ఓ ముస్లిం మహిళ ధరించిన హిజాబ్‌ను ఆయన తొలగించడం దారుణమని విమర్శించారు.

రైతు సమావేశం 24న

కాంచీపురం, న్యూస్‌టుడే: ఈనెల 19న నిర్వహించాల్సిన రైతు సమావేశాన్ని 24కి మార్పు చేసినట్లు జిల్లా కలెక్టరు కలైసెల్వి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలోని ప్రజా వేదిక భవనంలో సమావేశం నిర్వహిస్తామన్నారు.

రూ.1.63 కోట్లు చెల్లించాలని ఆటో డ్రైవర్ భార్యకు జీఎస్టీ నోటీసు

వేలూరు,న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్ భార్య భారీగా జీఎస్టీ చెల్లించాలని నోటీసు అందింది. తిరుపత్తూరు సమీపంలోని వాణియంబాడి నేతాజీనగర్ ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ దుభాష్(38), షయిత(34) దంపతులు. మహిళా హక్కుల పథకం కింద ప్రభుత్వం అందించే సాయాన్ని అందుకునేందుకు షయిత మంగళవారం వాణియంబాడిలోని బ్యాంక్‌కు వెళ్లింది. చెన్నైలోని పెరియమేడు ప్రాంతంలో ఓ ప్రైవేటు కంపెనీ ఆమె పేరిట ఉందని, 2023, 2024 సంవత్సరాలకు ఆ కంపెనీ రూ.1.63 కోట్ల జీఎస్టీ పన్ను బాకీ ఉందని మేనేజర్ తెలిపారు. అవాక్కైన ఆమె వాణియంబాడి టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

నివాస ప్రాంతాల్లో ఎలుగుబంటి సంచారం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఊటీ సమీపాన ఎల్క్‌హిల్ పరిధిలోని నివాసప్రాంతాల్లో మంగళవారం పగటి పూట ఎలుగుబంటి సంచరించింది. పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు భయాందోళన చెందారు. బోనులో బంధించి అడవిలో వదలాలని ప్రజలు కోరుతున్నారు.

జింకల భద్రతకు చర్యలు చేపట్టాలి

మహాబలిపురం: చెంగల్పట్టు జిల్లాలో ఈ ఏడాది 20 జింకలు మృతి చెందినట్లు సామాజిక కార్యకర్తలు తెలిపారు. జిల్లాలోని వండలూర్‌లో 2,896 ఎకరాల్లో ఊనమాంజేరి, గూడలూర్ తదితర ప్రాంతల్లో రిజర్వు ఫారెస్టులు ఉన్నాయి. వాటిల్లో సుమారు 1,500కు పైగా జింకలు ఉన్నాయి. అడవులకు ప్రహరీలు, ఇతర భద్రత లేకపోవడంతో జింకలు రిజర్వు ఫారెస్టు సమీపాల్లో ఉన్న గ్రామాల్లోకి ప్రవేశించే సమయంలో రోడ్డు దాటుతూ వాహనాలు ఢీకొట్టి మృతి చెందుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం, కుక్కలు వేటాడి చంపడం తదితర కారణాలతోనూ చనిపోతున్నాయి. జింకలకు భద్రత కల్పించడానికి అటవీశాఖ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కలెక్టరేట్‌లో గ్రీన్ కమిటీ భేటీ

మాట్లాడుతున్న కలెక్టర్ చంద్రకళ

అరక్కోణం, న్యూస్‌టుడే: జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక ఏడాదికి 8.26 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించుకోగా ఇప్పటి వరకు 5.23 లక్షల మొక్కలు నాటారు. మొక్కలు నాటిన ప్రదేశాలను గుర్తించే జియో ట్యాగ్ రిజిస్ట్రేషన్ వివరాలను కలెక్టర్ చంద్రకళ తెలుసుకున్నారు. వచ్చే ఆర్థిక ఏడాదికి 6.85 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నామక్కల్‌లో రూ.29 లక్షల విలువైన పత్తి విక్రయం

విక్రయానికి తెచ్చిన పత్తి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ సహకార సంఘంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన వేలంలో రూ.29 లక్షల విలువైన పత్తిని విక్రయించారు. నామక్కల్-తిరుచెంగోడు రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార విక్రయ కేంద్రం ఉంది. ఇక్కడికి మొత్తం 39.92 మెట్రిక్ టన్నులతో కూడిన 1,100 బస్తాల పత్తి వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

జీవన్మృతురాలి అవయవాలు దానం

మనోహరి (పాతచిత్రం)

ప్యారిస్, న్యూస్‌టుడే: జీవన్మృతి చెందిన వృద్ధురాలి అవయవాలను దానం చేశారు. విరుదునగర్‌కు చెందిన మనోహరి(64) ఈనెల 13న రోడ్డు ప్రమాదంలో గాయపడింది. మదురై ప్రభుత్వ రాజాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె జీవన్మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆమె అవయవాలను దానం చేసేందుకు కుటుంబీకులు ముందుకొచ్చారు. కాలేయం తిరుచ్చి అపోలో ఆస్పత్రికి, డాక్టర్ మురుగన్ హెల్త్ కేర్ ఆస్పత్రికి, కావేరి ఆస్పత్రికి కిడ్నీలు, రాజాజీ ఆస్పత్రికి నేత్రాలను దానంగా తీసుకున్నారు.

చెన్నైలో మంగళవారం సాయంత్రం జరిగిన ఎమ్మెల్యే జె.కరుణానిధి కుమారుడు శిబి-వర్షలక్ష్మి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. చిత్రంలో మంత్రి సుబ్రమణియన్, ఎమ్మెల్యే వేలు, వధూవరుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

-న్యూస్‌టుడే, చెన్నై

ప్రజలను రక్షించడం రాజు కర్తవ్యం

జస్టిస్ జీఆర్ స్వామినాథన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రజలను రక్షించడం రాజు కర్తవ్యమని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ తెలిపారు. విరుదునగర్‌కి చెందిన మలర్‌విళి దాఖలు చేసిన పిటిషన్‌లో.. తన భర్త మారిముత్తు ఆఫ్రికాలో అగ్గిపెట్టె పరిశ్రమలో పనిచేసేందుకు 2021లో వెళ్లినట్లు, అక్కడ అనుకోకుండా మృతిచెందడంతో రూ.15 లక్షలు పరిహారం ఇవ్వనున్నట్లు పరిశ్రమ ప్రకటించిందని, ఈ మొత్తాన్ని పెంచి అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జీఆర్ స్వామినాథన్ జారీచేసిన ఉత్తర్వులో.. రాజు తన ప్రజలను సంతోషంగా, సంపన్నంగా ఉండేలా చేయాలని, ఆదాయంలో 6వ వంతులో ఒక భాగం పొందినా ప్రజలను రక్షించడంలో విఫలమైన రాజు పాపి అని మహాభారతంలో ఉందన్నారు. ప్రస్తుతం ఇక్కడ రాజు ప్రభుత్వాలని, ప్రజల సంక్షేమం కోసం వ్యవహరించాలని మనుశాస్త్రంలో ఉందన్నారు. తన పౌరులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం విధానపరమైన చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఈ కేసులో బాధితురాలు పేదవారని, ఆమె జీవనాధారాన్ని రక్షించాలన్నారు. పరిహారం అందించేందుకు భారత రాయబార కార్యాలయం అన్ని చర్యలు చేపట్టాలని ఉత్తర్వులు ఇచ్చారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోరూరు ప్రాంతంలో సరఫరాలో అంతరాయం కలగనుందని అధికారులు ప్రకటన విడుదల చేశారు.



గుర్తింపుకార్డులు అందిస్తున్న మంత్రి రాజేంద్రన్

స్వయం సహాయక సంఘాలకు గుర్తింపు కార్డులు

టీనగర్, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ, తమిళనాడు మహిళా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సేలం జిల్లాలోని కాడయాంపట్టి సమీపంలోని పూసారిపట్టిలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. మంత్రి రాజేంద్రన్ కార్డులు అందించారు. సేలం జిల్లా కలెక్టర్ బృందాదేవి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సముద్రంలోకి వస్త్రాలు వేస్తుండటంతో చేపల వేటకు జాలర్ల ఇబ్బంది

పాంబన్ వంతెనపై నుంచి వస్త్రాలు వేస్తున్న అయ్యప్ప భక్తులు

ప్యారిస్, న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తులు తమ వస్త్రాలు సముద్రంలో వేస్తుండటంతో చేపల వేటకు ఇబ్బంది కలుగుతోందని జాలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శబరిమలకు వెళ్లే వివిధ రాష్ట్రాల అయ్యప్ప భక్తులు దర్శనం పూర్తి చేసుకొని ఆధ్యాత్మిక పర్యటనగా తమిళనాడులోని ప్రసిద్ధి చెందిన పలు ఆలయాలకు వెళుతుంటారు. రామేశ్వరం రామనాథస్వామి ఆలయానికి వచ్చే భక్తులు తిరిగి వెళ్లేటప్పుడు పాంబన్ వంతెనపై నిల్చుని తాము ధరించిన నల్లటి దుస్తులను సముద్రంలో వేస్తున్నారు. అవి పగడపు దిబ్బలపై పడుతున్నాయి. అక్కడ నివసించే చేపలు సంతానోత్పత్తి చేయలేక వేరే ప్రాంతాలకు వలస వెళ్లే ప్రమాదం ఉందని, తమ జీవనాధారం ప్రభావితమవుతుందని జాలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో అదనంగా 144 పోలింగ్ కేంద్రాలు

కాంచీపురం: కాంచీపురం జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అదనంగా 144 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో ఓటరు జాబితా ముమ్మర సవరణ(సర్) ప్రక్రియ ఈనెల 14న ముగిసింది. ముసాయిదా ఓటరు జాబితాలను 19న అఖిల పక్షం సమక్షంలో విడుదల చేయనున్నారు. 'సర్' ప్రక్రియ ద్వారా జిల్లాలో సుమారు లక్ష మంది ఓటర్లను తొలగించారు. ఇప్పటికే జిల్లాలో 1,401 పోలింగ్ కేంద్రాలు ఉండగా అదనంగా కాంచీపురం నియోజకవర్గంలో 27, ఉత్తిరమేరూర్‌లో 19, శ్రీపెరుంబుదూర్‌లో 68, ఆలందూర్‌లో 30 పోలింగ్ కేంద్రాలను కలిపి మొత్తం 1,545 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటవుతాయని అధికారులు తెలిపారు.

పుదుచ్చేరిలో భాజపా నిరసన

నిరసనలో అన్నామలై, రామలింగం తదితరులు

ఆర్యేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రంలో కార్తిక దీపం రోజుల్లో కొండపై శిఖరాన ఉన్న దీపస్తంభంపై దీపం వెలిగించాలని మదురై ధర్మాసనం ఆదేశించిన నేపథ్యంలో దీపం వెలిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించలేదు. ఈ కేసు పెండింగ్‌లో ఉంది. దీనిని ఖండిస్తూ పుదుచ్చేరిలో నమూనా దీపస్తంభంలో దీపం వెలిగించి నిరసన తెలుపుతామని హిందూ మున్నని పుదుచ్చేరి రాష్ట్ర అధ్యక్షుడు సనల్‌కుమార్, శ్రీగణేశ దేశిగ స్వామి ప్రకటించారు. అందులో భాగంగా పుదుచ్చేరి కాటన్ మిల్లు వద్ద మంగళవారం రాత్రి జరిగింది. వ్యాపారవేత్త గుణశేఖరన్ దీపం వెలిగించారు. తమిళనాడు భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై, పుదుచ్చేరి భాజపా అధ్యక్షుడు రామలింగం, ఎమ్మెల్యేలు కళ్యాణసుందరం, సెల్వం, హిందు మున్నని అధ్యక్షుడు సనల్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

న్యాయశాఖ శిక్షణకు ఎంపిక చేసిన 28 మందికి జలవనరులు, న్యాయశాఖ మంత్రి దురైమురుగన్ బుధవారం ఉత్తర్వులు అందజేశారు. ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

-విల్లివాక్కం, న్యూస్‌టుడే

సేలంలో పట్టుబడిన బంగ్లాదేశీయులు

సేలం, న్యూస్‌టుడే: భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న 24 మంది బంగ్లాదేశ్ పౌరులను సేలం పోలీసులు పట్టుకుని తిరిగి స్వదేశానికి పంపే ప్రక్రియను బుధవారం ప్రారంభించారు. గోరిమేడు ప్రాంతంలో ఓ అద్దె ఇంట్లో నివసిస్తూ స్థానిక వస్త్ర ఎగుమతి సంస్థలో పనిచేస్తున్న 24 మందిపై పోలీసులకు అనుమానం వచ్చింది. రెండు వారాల క్రితం తనిఖీ చేయగా వారి వద్ద భారత్‌లో ఉండేందుకు అవసరమైన సరైనపత్రాలు లేవని తేలింది. వారిని కోర్టులో హాజరుపరిచి ఆత్తూరులోని బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరానికి తరలించారు. తిరిగి బంగ్లాదేశ్‌కు పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసిన పోలీసులు ఉదయం కట్టుదిట్టమైన భద్రత మధ్య రైల్వేస్టేషన్‌కు తీసుకొచ్చి ఎర్నాకులం-హౌరా అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ రైలులో పశ్చిమబెంగాల్ సరిహద్దుకు తరలిస్తున్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి హామీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు కలెక్టరేట్‌లో దివ్యాంగుల సమస్యల పరిష్కార శిబిరం బుధవారం నిర్వహించారు. విద్యార్హతలకు తగిన ఉద్యోగం కల్పించాలని దివ్యాంగులు కోరగా పరిశీలిస్తామని కలెక్టర్ కలెక్టర్ ప్రతాప్ హామీ ఇచ్చారు. డీఆర్వో సురేష్, డిప్యూటీ కలెక్టర్ బాలమురుగన్, సదరు శాఖ జిల్లా అధికారి శ్రీనివాసన్ వెంట ఉన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రతాప్

భాషల ప్రచారానికి ఉద్యోగులు సహకరించాలి

ప్రసంగిస్తున్న విపిన్ కుమార్

వడపళని, న్యూస్‌టుడే: దక్షిణ రైల్వే జోనల్ అధికార భాష అమలు కమిటీ 179వ సమావేశం దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగింది. అదనపు జనరల్ మేనేజరు విపిన్ కుమార్ సమక్షంలో జరిగిన సమావేశానికి ప్రధాన ఆర్థిక సలహాదారు, ముఖ్య రాజభాష అధికారి మలబికా జి.మోహన్, ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ గణేష్, దక్షిణ రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజరు సురేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. అధికారిక భాషల ప్రచారం, అభివృద్ధికి ఉద్యోగులు కలిసికట్టుగా సహకరించాలని మలబికా జి.మోహన్ అన్నారు. కేంద్రం భాషలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని విపిన్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత హిందీ కవి, రచయిత, నాటక రచయిత ధరమ్‌వీర్ భారతి జీవితం, రచనలపై క్విజ్ ఏర్పాటు చేశారు. సీనియర్ అధికారిక భాష అధికారి బినితాసోయ్ శాఖ సాధించిన విజయాలపై ప్రత్యేక నివేదికను సమర్పించారు.

(c) eenadu

హాట్ స్పాట్ 2 మచ్ ఫస్ట్‌లుక్ విడుదల

చిత్రం పోస్టరు

చెన్నై, న్యూస్‌టుడే: దర్శకుడు విఘ్నేశ్ కార్తిక్ దర్శకత్వంలో తంబి రామయ్య, ఆదిత్య భాస్కర్, ఎం.ఎస్.భాస్కర్, ప్రియా భవాని శంకర్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'హాట్ స్పాట్ 2 మచ్'. గతేడాది విడుదలైన 'హాట్ స్పాట్'కు రెండో భాగం. సామాజిక మాధ్యమాల్లో వివాదాస్పదమైన విషయాలతో రూపొందిన ఈ చిత్రాన్ని నటుడు విష్ణు విశాల్ నిర్మించారు. చిత్రీకరణ పనులు తుదిదశకు చేరుకున్న నేపథ్యంలో 2026వ ఏడాది ప్రారంభంలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఫస్ట్‌లుక్ పోస్టరును చిత్రబృందం విడుదల చేసింది. ఇది ఆకట్టుకునేలా ఉండటంతో సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది. చిత్రంపై అంచనాలనూ పెంచుతోంది.

'పడైయప్ప'ను వీక్షించిన శివకార్తికేయన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళ చిత్రపరిశ్రమ సూపర్ స్టార్ రజనీకాంత్ 75వ పుట్టినరోజు సందర్భంగా 'పడైయప్ప'ను ఈనెల 12న రీరిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు రూ.15కోట్లకుపైగా రాబట్టినట్లు సినీవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో రజనీకాంత్ అభిమాని, నటుడు శివకార్తికేయన్ 'పడైయప్ప'ను థియేటరులో వీక్షించారు. ఈ ఫొటోలను ఆయన ప్రొడక్షన్ సంస్థ సహ నిర్మాత కలైయరసన్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పంచుకున్నారు.

నేడు జననాయగన్ రెండో సింగిల్ విడుదల

చిత్రం పోస్టరు

చెన్నై, న్యూస్‌టుడే: హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ కథానాయకుడిగా నటిస్తున్న 'జననాయగన్' వచ్చే ఏడాది పొంగల్‌కు విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇందులో పూజా హెగ్డే, మమితా బైజు, ప్రియమణి, బాబీ డియోల్, గౌతమ్ వాసుదేవ్ మేనన్, నరేన్ తదితరులు నటించారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. రాజకీయంలోకి అడుగుపెట్టిన విజయ్‌కు ఇదే ఆఖరి చిత్రమంటూ ప్రచారం జరగడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల తొలి సింగిల్ 'దళపతి కచేరి' విడుదలకాగా రెండో సింగిల్‌ను గురువారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ప్రోమోను కూడా బుధవారం సాయంత్రం విడుదల చేసింది.

కల్వరాయన్ కొండపై వసతులు కల్పించాలి

కొండపైకి చేరుకునే మలుపుల రహదారి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కళ్లకురిచ్చి జిల్లాలో పేదల ఊటీగా పేరొందిన కల్వరాయన్ కొండ సముద్ర మట్టానికి 3వేల అడుగుల ఎత్తులో ఉంది. పిల్లల పార్క్, బోట్‌హౌస్, వెదురు గుడిసెలు, పలు రకాల జలపాతాలు, జలాశయాలు ఉన్నాయి. తిరుక్కోవిలూర్ తెన్‌పెన్నై నది మధ్యలో ప్రసిద్ధి చెందిన ఉలగలంద పెరుమాళ్ ఆలయం, రాష్ట్రంలో అతి పెద్ద పెరుమాళ్ విగ్రహం ఉన్న ఆది తిరువరంగం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఇక్కడే ఉన్నాయి. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి పర్యాటకులు కల్వరాయన్ కొండకు వస్తుంటారు. కొండపై ఉన్న జలపాతాలు సందర్శించడానికి సరైన మార్గం, పర్యాటకులు అవసరమైన వసతులు లేవు. పార్కులు, బోట్‌హౌస్‌ను పునరుద్ధరించాలని, కొండకు అదనపు బస్సు నడపాలని, ఇతర సదుపాయాలు కల్పించాలని స్థానికులు, సందర్శకులు కోరుతున్నారు.

సంగమేశ్వరస్వామి ఆలయంలో ప్రదోషోత్సవం

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు బస్టాండు సమీపం పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రదోషోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం ఆలయంలో మూలవర్లకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. సాయంత్రం నంది విగ్రహానికి అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు జరిగాయి. ఉత్సవమూర్తులైన పార్వతీ సమేత సంగమేశ్వర స్వామిని అలంకరించి ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు.

అలంకరణలో పార్వతీ సమేత సంగమేశ్వరస్వామి

అరుణాచలేశ్వర ఆలయంలో...

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో ప్రదోషోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని వేకువజామున తెరిచి మూలవర్లకు సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. సాయంత్రం మహానంది సహా అన్ని నంది విగ్రహాలకు సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు చేశారు. ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి ఉత్సవమూర్తులను బంగారు వృషభ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు.

వృషభ వాహనంపై ఊరేగుతున్న ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి

మహానందికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

అరుణాచలేశ్వర ఆలయాన్ని సందర్శించిన యోగిబాబు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయాన్ని ప్రముఖ తమిళ హాస్యనటుడు యోగిబాబు బుధవారం స్వామి దర్శనం చేసుకున్నారు. ఆలయానికి వచ్చిన యోగిబాబును వేద పండితులు ఆహ్వానించి స్వామి దర్శనం చేయించారు. అనంతరం కార్తిక మహా దీపం వెలిగించిన గిరిని దర్శించుకున్నారు. వేద పండితులు ప్రసాదాలు అందించారు. యోగిబాబును చూసేందుకు అభిమానులు పోటీ పడ్డారు.

కొండకు నమస్కరిస్తున్న యోగిబాబు

జనవాసాల్లోకి చెరువు నీరు

ఇబ్బంది పడుతున్న ప్రజలు

నందంబాక్కంలో ఇంటి చుట్టూ చేరిన నీరు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చెన్నైవాసుల తాగునీటి అవసరాలు తీర్చే ప్రధాన చెరువుల్లో చెంబరంబాక్కం ఒకటి. ఈ చెరువు ఎత్తు 24 అడుగులు కాగా 3.645 టీఎంసీల నీటిని నిల్వజేయవచ్చు. దిత్వా తుపాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో చెరువు పూర్తిగా నిండి సముద్రాన్ని తలపిస్తోంది. చెరువు నుంచి అదనపు నీటిని 500 క్యూసెక్కుల వంతున దిగువకు వదులుతున్నారు. ఈ నీరు తిరువళ్లూరు జిల్లా కుండ్రత్తూరు సమీప నందంబాక్కంలో జనావాసాల్లోకి బుధవారం ప్రవేశించింది. పళంజేరిలోని ఆలయం జల దిగ్బంధంలో చిక్కుకుంది. పుదుప్పేడు, తారావూరు, అంబేడ్కర్‌నగర్‌లో మోకాళ్ల లోతు నీరు చేరడంతో ఆయా ప్రాంతవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉడుమలై పంచలింగ జలపాతంలో వరద ఉద్ధృతి

ఆర్కేనగర్: తిరుప్పూర్ జిల్లా ఉడుమలై సమీపంలోని తిరుమూర్తి మలైలో అమనలింగేశ్వర ఆలయం, కొండపై పంచలింగస్వామి ఆలయాలు, జలపాతం ఉన్నాయి. ఇక్కడికి పలు జిల్లాల నుంచి పర్యాటకులు, భక్తులు వస్తుంటారు. మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా తిరుమూర్తిమలై కొండపై ఉన్న పంచలింగ జలపాతంలో వరద ఏర్పడింది. కొండ కింద ఉన్న అమనలింగేశ్వర ఆలయ వద్ద తోని నదిలో కూడ వరద పెరిగి ఆలయ ప్రాంగణాన్ని ముంచెత్తింది. భక్తులు, పర్యాటకులను ఆలయంలోకి అనుమతించలేదు. ప్రజలెవరూ రాకుండా సిబ్బంది కాపలా కాస్తున్నారు.

ఆలయంలోకి చేరిన వరదనీరు

ఐసీఎఫ్‌లో వైద్య శిబిరం

వడపళని, న్యూస్‌టుడే: ఐసీఎఫ్ ఉద్యోగులకు ప్రత్యేక మాస్టర్ హెల్త్ చెకప్ శిబిరాన్ని జనరల్ మేనేజరు యు.సుబ్బారావు బుధవారం ప్రారంభించారు. పీస్ కాప్స్ మెడికల్ ఆఫీసర్(పీసీఎంఓ) వైద్య బృందం, డాక్టర్ కె.సత్యబాబు ఆధ్వర్యంలో షెల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 3,200 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుందని ఐసీఎఫ్ ప్రకటనలో తెలిపింది.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న యు.సుబ్బారావు

డ్రాపౌట్ విషయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి

మంత్రి అన్బిల్ మహేష్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బడి బయటి పిల్లల విషయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేష్ తెలిపారు. తిరుచ్చి కార్పొరేషన్ పరిధిలోని చింతామణిలో రూ.25లక్షలతో నిర్మించిన కార్పొరేషన్ కార్యాలయ భవనాన్ని మంత్రి బుధవారం ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. విద్యలో ఉత్తమరాష్ట్రంగా తమిళనాడు ఉందని ముఖ్యమంత్రి గణంకాల సహితంగా చెబుతుండగా అది అవాస్తమవని అన్నామలై అంటున్నారన్నారు. రాష్ట్రంలో ప్రాథమికవిద్యలో డ్రాపౌట్‌లు లేవన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యలో డ్రాపౌట్ రేటు 14శాతం ఉండగా తమిళనాడులో 7.7శాతం మాత్రమేనని చెప్పారు. చాలామంది విద్యార్థులు చదువు మానేసి ఐటీఐలలో చేరుతున్నారని చెప్పారు.

ఆయన పేరు అన్బుమణి మాత్రమే: రామదాస్

సైదాపేట, న్యూస్‌టుడే: తన కుమారుడి పేరు అన్బుమణి రామదాస్ కాదని అన్బుమణి మాత్రమేనని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ తెలిపారు. నెలాఖరున పీఎంకే ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరుగనుంది. ఈ నేపథ్యంలో విళుప్పురం జిల్లా తైలాపురం తోటలో రామదాస్ నేతృత్వంలో 22 మందితో కూడిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. పార్టీ గౌరవాధ్యక్షుడు జీకే మణి, కార్యనిర్వాహక అధ్యక్షురాలు, రామదాస్ కుమార్తె శ్రీగాంధీ, ఎమ్మెల్యే అరుళ్ తదితర పలువురు పాల్గొన్నారు. ముందుగా రామదాస్ విలేకర్లతో మాట్లాడుతూ... అన్బుమణి తమ పార్టీ పేరును ఉపయోగిస్తున్నారని, ఆయనకు పార్టీయే లేదని చెప్పారు. అన్బుమణిపై పెండింగ్‌లో ఉన్న అవినీతి తదితర కేసులను సీబీఐ త్వరగా విచారించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో రామదాస్, జీకే మణి తదితరులు

మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ కేసు విచారణ వాయిదా

ప్యారిస్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ కేసు విచారణను వాయిదా వేస్తూ చెన్నై ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. సెంథిల్ బాలాజీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) నమోదు చేసిన కేసు చెన్నై ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో విచారణలో ఉంది. కేసు విచారణకు మంగళవారం సెంథిల్ బాలాజీ తదితరులు కోర్టులో హాజరయ్యారు. సుప్రీంకోర్టు బెయిల్ నిబంధనలు సడలించిన విషయమై సెంథిల్ బాలాజీ తరఫున పిటిషన్ దాఖలు చేశారు. నిబంధనలు సడలించినా కోర్టు విచారణకు వర్తించదని, చెన్నై ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో జరిగే విచారణకు హాజరవ్వాల్సిందే అని న్యాయమూర్తి తెలిపారు. విచారణ జనవరి 9వ తేదీకి వాయిదా వేశారు.

మెరీనా తీరంలో రూ.18.45 కోట్లతో హెరిటేజ్ కారిడార్ పనులు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై మెరీనా బీచ్‌లో రూ.18.45 కోట్లతో చేపడుతున్న హెరిటేజ్ కారిడార్ ప్రాజెక్టు పనులు 50 శాతం పూర్తయ్యాయి. వచ్చే ఏడాది జనవరి చివరినాటికి ముగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని సీఎండీఏ అధికారులు పేర్కొన్నారు. నిత్యం ఈ బీచ్‌ను లక్షలాది మంది పర్యాటకులు సందర్శిస్తారు. బ్లూ ఫ్లాగ్ ధ్రువపత్రం కూడా పొందింది. ప్రజలు సాధారణంగా ఉదయపు నడకకు కామరాజ్ సాలైలోని శ్రామికుల విగ్రహం నుంచి మెరీనా బీచ్‌లోని లైట్‌హౌస్‌కు వెళుతుంటారు. ఈ మార్గంలో పేరొందిన నాయకుల విగ్రహాలు ఉన్నాయి. కామరాజ్ సాలై వారసత్వాన్ని పెంపొందించడానికి సీఎండీఏ మెరీనా హెరిటేజ్ కారిడార్ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా శ్రామికుల విగ్రహం నుంచి లైట్‌హౌస్ వరకు 3.2 కి.మీ మేర సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు చేపడుతోంది. 4 మీటర్ల వెడల్పుతో కృత్రిమ సైకిల్ మార్గాన్ని నిర్మిస్తున్నారు. ఆధునిక వీధి దీపాలు, ఎగ్జిబిషన్ పెయింటింగ్‌లను కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం 800 మీటర్ల మేర నడకదారి పనులు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. కామరాజ్‌సాలైలో ఇరువైపులా 9 బస్టాప్‌లు, 3 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వాటిని అనుసంధానించడానికి నడక మార్గాలను నిర్మించడంతో పాటు తీరప్రాంతాన్ని ఆస్వాదించేందుకు చెన్నై విశ్వవిద్యాలయం, ఎళిలగ భవనం, స్టేట్ కళాశాల, ఐస్‌హౌస్, వివేకానంద హౌస్, క్వీన్ మేరీ కళాశాల, డీజీపీ కార్యాలయం, లైట్‌హౌస్ సహా కామరాజర్ సాలైలో 8 ప్రదేశాల్లో అదనపు వీక్షణ వేదికలను ఏర్పాటు చేయనున్నారు.

చెన్నై మెరీనా తీరం

నా ఉత్తర్వులను అధికారులు గౌరవించడం లేదు

జస్టిస్ జీఆర్ స్వామినాథన్

ప్యారిస్, న్యూస్‌టుడే: తన ఉత్తర్వులను అధికారులు గౌరవించడం లేదని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ తెలిపారు. తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న దీప స్తంభంలో కార్తిక దీపం వెలిగించాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో కోర్టు ధిక్కరణ కేసును జస్టిస్ స్వామినాథన్ విచారిస్తున్నారు. ఈ కేసు బుధవారం విచారణకు వచ్చింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం, ఏడీజీపీ డేవిడ్సన్ దేవాశీర్వాదంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. మదురై పోలీసు డిప్యూటీ కమిషనర్ ఇనిగో దివ్యన్ నేరుగా హాజరయ్యారు. ఎలాంటి దురుద్దేశంతో 144 నిషేధ ఉత్తర్వులు జారీ చేయలేదని, శాంతిభద్రతలు, మత సామరస్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ఉత్తర్వులు జారీచేసినట్లు ప్రధాన కార్యదర్శి తెలిపారు. జోక్యం చేసుకున్న న్యాయమూర్తి తన ఉత్తర్వులను అధికారులెవరూ గౌరవించడం లేదని, దీపం వెలిగించాలని ఆదేశాలు ఇచ్చిన తర్వాత 144 నిషేధ ఉత్తర్వులు ఎందుకు జారీచేశారని ప్రశ్నించారు. కోర్టు ఆదేశాలను అమలు చేయనందుకు అధికారులు జవాబు ఇవ్వాల్సిందేనన్నారు. శాంతి భద్రతలను కారణంగా చెప్పడం ఎలాంటి వైఖరి అని ప్రశ్నించి, తగిన జవాబు వివరణాత్మకంగా పిటిషన్‌గా దాఖలు చేసేందుకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. తాను ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన లాయరు వికాష్ సింగ్ ఎందుకు వాదించారని ప్రశ్నించి విచారణ జనవరి 9కి వాయిదా వేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చెన్నై మయిలంబాక్కానికి చెందిన మోహన్‌రాజ్(22) తన స్నేహితుడు రాఘవేంద్రతో కలిసి ద్విచక్ర వాహనంపై ఏపీలోని పుత్తూరు సమీప కైలాసకోన జలపాతానికి బుధవారం వెళ్లాడు. స్నానాలు ఆచరించిన అనంతరం తిరుగు ప్రయాణంలో తిరువళ్లూరు సమీపం పాండూరులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను బంధువులు చెన్నై జీహెచ్‌కు తరలించగా మోహన్‌రాజ్ మృతి చెందాడు. తిరువళ్లూరు పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాన్ ఢీకొని వృద్ధురాలు...

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా తిమిరి సమీపంలోని పతికరన్‌పట్టి గ్రామానికి చెందిన వెంకటేశన్ భార్య సుగుణమ్మాళ్(70) మంగళవారం రాత్రి తిమిరి బీడీవో కార్యాలయం వద్ద రోడ్డు పక్కన నడిచి వెళుతోంది. ఆ సమయంలో వెనుక నుంచి వచ్చిన వ్యాన్ ఆమెను ఢీకొంది. స్థానికులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆర్కాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వ్యాన్ డ్రైవర్ పరదరామి గ్రామానికి చెందిన తిరుమలైని అరెస్టు చేశారు.

విద్యార్థి మృతితో మూతపడిన పాఠశాల

విద్యాధికారులపై కేసు నమోదు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఆర్కేపేట యూనియన్ కొండాపురం గ్రామంలో పాఠశాల గోడ కూలి ఏడో తరగతి విద్యార్థి మోహిత్(12) మృతి చెందిన విషయం విదితమే. బుధవారం పాఠశాలను మూసివేసి ఆరు నెలల పరీక్ష వాయిదా వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజన్, ప్రధాన విద్యాధికారి, తిరువళ్లూరు జిల్లా విద్యాధికారులపై ఆర్కేపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి తమకు ప్రకటించిన పారితోషికం సరిపోదని, ఎక్కువ ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, గ్రామ ప్రజలు బుధవారం ఆందోళన చేపట్టారు.

కారు-వ్యాన్ ఢీ.. నలుగురికి తీవ్రగాయాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్‌కు చెందిన జయపాల్ తన కుమార్తె చెవ్వంది, బంధువులు మనోహర్, గోవిందరాజ్‌తో కారులో తిరుపతి ఆలయానికి వెళ్లి మంగళవారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. తిరువళ్లూరు సమీపం పట్టరై పెరుంబదూరులో ఎదురుగా వచ్చిన వ్యాన్ కారును ఢీకొంది. కారులో ప్రయాణించిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని బంధువులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తిరువళ్లూరు టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికను లైంగికంగా వేధించిన వ్యక్తికి పదేళ్ల శిక్ష

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చెన్నై విళాంగాడుకు చెందిన మహాలింగం(53) 2021 ఏప్రిల్ 2న ఎనిమిదేళ్ల బాలికను లైంగికంగా వేధించాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు మాధవరం మహిళా పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి తిరువళ్లూరు పోక్సో కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు విచారణ బుధవారం ముగిసింది. నేరం రుజువు కావడంతో పదేళ్ల శిక్ష, రూ.25 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఉమామహేశ్వరి తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 3 నెలలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బాధితురాలికి రూ.లక్ష అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

వ్యభిచారం కేసులో ఇద్దరికి..

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు సమీప చెవ్వాపేట గాంధీనగర్‌లో కొందరు వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ ఏడాది జూన్ 16నపోలీసులు ఓ ఇంట్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఇద్దరు మహిళలను హోంకు తరలించారు. బ్రోకర్లు మురుగన్, భాస్కర్‌ను అరెస్టు చేసి పూందమల్లి కోర్టులో కేసు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో ఇద్దరికి ఏడాది శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి అముద బుధవారం తీర్పు ఇచ్చారు.

క్రైం కార్నర్

నిరసనలో పాల్గొన్న 34 మంది అరెస్టు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు సమీపం గుమ్మిడిపూండి సమీపంలోని పూవలంబేడులో 6 ఎకరాల విస్తీర్ణంలో రూ.3 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం మినీ ఇండోర్ స్టేడియం నిర్మించనుంది. ఇందుకు నిరసనగా గ్రామస్థులు వరుస ఆందోళనలు చేపట్టారు. బుధవారం ఆందోళనకు దిగిన 34 మందిని అరెస్టు చేశారు.

రామలింగం హత్య కేసు

పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి అరెస్ట్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ పీఎంకే నేత రామలింగం హత్య కేసులో ప్రధాన నిందితుడు ముహ్మదు అలీ జిన్నాను ఆరేళ్ల తర్వాత జాతీయ నిఘా సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. తంజావూర్ జిల్లా కుంభకోణం సమీపంలోని తిరుప్పువనం ప్రాంతానికి చెందిన రామలింగం పీఎంకే నేత. 2019లో మత ప్రచారం కోసం తన ప్రాంతానికి చెందిన వ్యక్తులు ధరించే కుల్లాను లాక్కుని రామలింగం వాగ్వాదానికి దిగాడు. ఈ నేపథ్యంలో మరో వర్గీయులతో శత్రుత్వం ఏర్పడింది. అదే ఏడాది ఫిబ్రవరి 5న కుంభకోణం వద్ద రామలింగంను దుండగులు కొందరు దారుణహత్య చేశారు. నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సంస్థకు చెందిన వాళ్లు దారుణానికి పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. నిందితులను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. ఏ1గా ఉన్న తంజావూర్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా జిల్లా మాజీ అధ్యక్షుడు ముహ్మద్ అలీ జిన్నాను మంగళవారం చెన్నైలో అరెస్ట్ చేశారు. ఆయనకు చెన్నైలో ఆశ్రయం ఇచ్చిన అజ్మత్ హోసూర్‌ను కూడా అరెస్ట్ చేశారు.

నగదు చోరీ కేసులో ఇద్దరు..

అబ్బాస్, ముహమ్మద్ రియాజ్

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రింటింగ్ ప్రెస్ యజమాని ఇంట్లో చోరీ చేసిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు... చెన్నై కొడుంగైయూర్‌కు చెందిన అశోక్‌కుమార్ మన్నడిలో ప్రింటింగ్ ప్రెస్ నడుపుతున్నాడు. గతనెల 25న అతని ఇంట్లో రూ.11 లక్షలు చోరీకి గురయ్యాయి. ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి అబ్బాస్, ముహమ్మద్ రియాజ్‌లను అరెస్టు చేశారు. అశోక్‌కుమార్ కుమారుడు వినోద్ వద్ద అబ్బాస్ డ్రైవరుగా పనిచేసేవాడు. అశోక్‌కుమార్ వద్ద నగదు ఎక్కువగా ఉన్నట్లు తెలుసుకున్న అబ్బాస్, అతని స్నేహితుడు ముహమ్మద్ రియాజ్‌తో కలిసి చోరీకి పాల్పడ్డాడు. బుధవారం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

హత్య కేసులో నలుగురు..

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా, వానియంబాడి సమీపంలోని దురింజికుప్పం గ్రామానికి చెందిన సురేష్(38) మంగళవారం స్థానిక శ్మశానవాటిక వద్దకు మలవిసర్జనకు వెళ్లాడు. కొందరు యువకులు మద్యం తాగుతుండటాన్ని చూశాడు. వారు సురేష్‌పై దాడి చేసి హత్య చేసి పారిపోయిన విషయం తెలిసిందే. ఆలంగాయం పోలీసులు కేసు నమోదు చేసుకుని సురేష్ సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. చివరగా సురేష్ అదే ప్రాంతానికి చెందిన భరత్‌తో మాట్లాడినట్లు గుర్తించారు. భరత్‌ను తమదైన శైలిలో విచారించగా నిజం బయట పడింది. జూదంలో సురేష్ ఎక్కువ డబ్బులు గెలుచుకున్నాడని ఈ విషయంలో ఘర్షణ ఏర్పడి మరణాయుధాలతో దాడి చేసి హత్య చేసినట్లు అంగీకరించాడు. హత్యతో సంబంధం ఉన్న శరత్, ధర్మదురై, తేన్‌పాండియన్, సురేష్‌ను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

అరెస్టయిన నిందితులు

నగలు, నగదు చోరీ

పెరియపాళ్యం: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీప తానాకుళానికి చెందిన రాజా ప్రైవేటు కంపెనీలో కాపలాదారుడిగా పనిచేస్తున్నాడు. తన కుటుంబ సభ్యులతో తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి వెళ్లి బుధవారం ఇంటికి చేరుకున్నాడు. తాళం పగులగొట్టి ఉండడంతో లోపలకెళ్లి చూడగా బీరువాలోని 8 సవర్ల బంగారు నగలు, రూ.13 వేల నగదు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పెరియపాళ్యం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శివన్ కోయిల్ గోపుర కలశం...

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా కృష్ణరాయపురం సమీపంలోని శంకరమలప్పట్టి కొండపై సుమారు వెయ్యేళ్ల నాటి సౌందరనాయగి సమేత శంకరేశ్వరర్ ఆలయం ఉంది. ఆలయ కుంభాభిషేకం నిర్వహించేందుకు జీర్ణోద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొండ శిఖరంపై ఆలయ గోపురంలోని కలశాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు మంగళవారం గుర్తించారు. కరూర్ మాయనూర్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

పట్టపగలే ఇంట్లో...

వేలూరు, న్యూస్‌టుడే: పట్టపగలు గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి నగలు, నగదు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. తిరుపత్తూరు జిల్లా, సెల్లారపట్టి శంకర్ తాలూకాకు చెందిన దక్షిణామూర్తి భార్య బుధవారం ఇంట్లో పని చేసుకుంటోంది. గుర్తు తెలియని లోనికెళ్లి బీరువాలో ఉన్న రెండు సవర్ల బంగారు నగలు, రూ.10 వేల నగదు, ఖరీదైన వస్తువులు ఎత్తుకెళ్లారు. దక్షిణామూర్తి ఫిర్యాదు మేరకు కందిలి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

సమగ్రంగా.. కుటుంబ సమాచారం

నేటి నుంచి ఇంటింటి సర్వే
ప్రతి సభ్యుడి వివరాల సేకరణ

ఉంగుటూరు, తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ఏకీకృత కుటుంబ(యూనిఫైడ్ ఫ్యామిలీ) సర్వే-2025కి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా సంక్షేమ పథకాన్ని అమల్లోకి తెస్తే సర్వే చేయాల్సి వస్తోంది. హౌస్ హోల్డ్ కులం, సంక్షేమం... ఇలా ఎన్నో రకాల సర్వేలు గతంలో జరిగాయి. భవిష్యత్తులో సర్వేల అవసరం లేకుండా ప్రజల సమగ్ర సమాచార సేకరణకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఏకీకృత కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం, అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించనుంది. తద్వారా సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత సమర్థంగా, వేగంగా, పారదర్శకంగా అమలు చేసేలా యోచన చేస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సర్వే ఈ నెల 15 నుంచి మొదలు కావాల్సి ఉన్న ఈ సర్వే సాంకేతిక సమస్యలతో 18 నుంచి ప్రారంభం కానుంది.

ప్రత్యేక యాప్‌లో నమోదు..

సర్వే నిర్వహణకు ప్రభుత్వం యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యుఎఫ్ఎస్) పేరిట ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఇందులో వ్యక్తిగత, కుటుంబ సమాచారం సేకరిస్తారు. విద్యార్హత, ఆదాయం, ఉపాధి, ఆధార్, ఫోన్ నంబర్లు, ఆస్తులు, ఇళ్లు తదితర వివరాలు నమోదు చేయనున్నారు. సర్వేలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కీలకం కానున్నారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 200 కుటుంబాల సమాచారాన్ని(రెండు, మూడు క్లస్టర్లు) సేకరించాల్సి ఉంటుంది. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు, పురపాలక కమిషనర్లు, ఎంపీడీవోలు సర్వేను పర్యవేక్షించాలి. జనవరి 12లోపు సర్వే పూర్తి చేయాల్సి ఉంది. 'భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు ఈ సర్వే ప్రామాణికం అవుతుంది. ప్రజలు కచ్చితంగా తమ వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలి. సర్వేని పక్కాగా చేపడుతున్నామ'ని రాష్ట్ర ప్రణాళికా శాఖ సంచాలకురాలు విజయలక్ష్మి తెలిపారు.

ఒక కుటుంబం బంలో ఉన్నవారు ఎవరికి వారే స్వయంగా వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. పక్కాగా, వేగంగా ప్రక్రియ పూర్తి చేసేలా చూస్తామని పశ్చిమ జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి డోసిరెడ్డి తెలిపారు.

గ్రామ, వార్డు సచివాలయాలు	605
క్లస్టర్లు	10,690
కుటుంబాలు	6,80,091
జనాభా	20,02,658

కలెక్టరు సదస్సుకు వెట్రిసెల్వి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు వెట్రిసెల్వి హాజరయ్యారు. జిల్లా స్థూల జాతీయోత్పత్తి, పరిశ్రమల స్థాపన, వ్యవసాయ అనుబంధ, ఇతర ప్రాధాన్య రంగాల్లో సాధించిన ప్రగతి వివరాల నివేదికతో సమావేశంలో పాల్గొన్నారు. గురువారం కొనసాగే సదస్సులో ఆయా అంశాలపై ఆమె ప్రసంగించనున్నారు.

ఏలూరులో ఉద్యోగ మేళా రేపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయంలో జిల్లా ఉపాధి కార్యాలయం, నేషనల్ సర్వీస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పీవీ రమేశ్ కుమార్ తెలిపారు. మెకానికల్ డిప్లొమా, ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంకాం, బీకాం, ఎంసీఏ చదివిన పురుష అభ్యర్థులు హాజరు కావచ్చన్నారు. వివరాలకు 88868 82032 నంబరును సంప్రదించాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సిబ్బంది ఎలా ఉన్నారు.. ఇబ్బందులేమిటి

ప్రయాణికులకు ఐవీఆర్ఎస్ కాల్స్

ఈనాడు-ఏలూరు: ఆర్టీసీ సేవలపై ప్రభుత్వం ప్రయాణికుల స్పందనను సర్వే ద్వారా తెలుసుకుంటుంది. డ్రైవర్, కండక్టర్ల ప్రవర్తన ఎలా ఉంది? బస్సు ప్రయాణం సురక్షితమేనా అని ఐవీఆర్ఎస్ కాల్స్ చేసి వివరాలు సేకరించింది. బస్టాండ్ ప్రాంగణాలకు వచ్చే ప్రయాణికులకు స్థానికంగా వేచి ఉండటానికి సౌకర్యాలు ఉన్నాయా? మరుగుదొడ్లు, తాగునీరు ఉందా? బస్సుల్లో సీట్లు ఎలా ఉన్నాయి... అని మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకుంది. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం డిపోల పరిధిలో ఈ సర్వే జరిగింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌ల్లో ప్రయాణాలు చేసేవారికి ఫోన్లు చేసి వారి స్పందన తెలుసుకుంది.

సిబ్బంది ప్రవర్తన, ప్రయాణం సురక్షితమేనా ప్రశ్నలకు 70 శాతానికిపైగా సానుకూలంగా ఉన్నారు. మౌలిక వసతులపై 40 శాతానికిపైగా అసంతృప్తి వ్యక్తమవడం..దీనిపై మరింత దృష్టి సారించాల్సిన అవసరాన్ని చెబుతోంది. జిల్లా కేంద్రంలోని ఏలూరు ప్రధాన బస్టాండ్‌లోనే మరుగుదొడ్ల తాళాలు వేసి ఉన్నాయి. మూత్రశాలలు నిర్మించి నీటి కనెక్షన్ ఇవ్వకపోవటంతో వినియోగంలోకి రాకుండానే నిరుపయోగంగా మారాయి. పందులు తిరుగుతున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల ఫ్యాన్లు తిరగటం లేదు.

ప్రశ్న	బాగానే ఉంది / ఉంది / అవును	బాగోలేదు / లేదు
బస్సుల్లో డ్రైవర్, కండక్టర్ ప్రవర్తన ఎలా ఉంది?	75.6%	24.4%
ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అని మీరు భావిస్తున్నారా?	72.5%	27.5%
బస్‌స్టేషన్ పరిశుభ్రత, సీటింగ్, ప్రాంగణంలో వేచి ఉండే ప్రాంతాల నిర్వహణతో మీరు సంతృప్తి చెందారా?	54.7%	45.3%
తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా?	52.6%	47.4%
మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో ఉందా?	59.7%	40.3%

పురాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు 15 ఆర్థిక సంఘం టైడ్, అన్‌టైడ్ నిధులు మంజూరయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులు ప్రభుత్వం విడుదలయ్యాయి. టైడ్ నిధుల్లో 50 శాతం ఘన వ్యర్థాల నిర్వహణ, 50 శాతం నీటి సరఫరా కోసం వినియోగిస్తారు. అన్‌టైడ్ నిధులను పురాల్లో శాశ్వత అభివృద్ధి పనులకు వెచ్చిస్తారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘానికి ఈ రెండు గ్రాంట్లు సుమారు రూ.1.82 కోట్లు విడుదలయ్యాయి.

నిధుల వివరాలు(రూ.కోట్లలో)

పట్టణం	టైడ్	అన్‌టైడ్
జంగారెడ్డిగూడెం	1.10	0.72
ఏలూరు	5.98	3.91
నూజివీడు	1.31	0.86

ఉదయంతో సరి.. మధ్యాహ్నం మరి!

అంతంతమాత్రంగానే వైద్య సేవలు

పరిశీలన

కొయ్యలగూడెం గ్రామీణ, వేలేరుపాడు గ్రామీణ, పోలవరం, బుట్టాయగూడెం, కుక్కునూరు, న్యూస్‌టుడే: మన్యంలో మధ్యాహ్నం దాటితే వైద్య సేవలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇద్దరు చొప్పున వైద్యులు ఉండాల్సి ఉండగా.. వేర్వేరు కారణాలతో అన్నిచోట్ల ఒక్కొక్కరే సేవలు అందిస్తున్నారు. భోజన విరామం అనంతరం సాయంత్రం వరకూ విధులు నిర్వర్తించాల్సి ఉన్నా.. సమయపాలన లోపిస్తోంది. ఆ సమయంలో వచ్చే రోగులకు సిబ్బంది సేవలే దిక్కవుతున్నట్లు బుధవారం మధ్యాహ్నం 'న్యూస్‌టుడే' పరిశీలనలో వెల్లడైంది.

వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సెలవులో ఉన్నారు. జీలుగుమిల్లి నుంచి డిప్యూటేషన్‌పై నియమించిన రెండు రోజులకే పరిమితం మైంది. ఆ తర్వాత డిప్యూటీ డీఎంహెచ్‌వో ఒక రోజు వచ్చారు. ఇక తర్వాత మూడు రోజులుగా వైద్యులు రావడం లేదు. ఈ క్రమంలో ఆసుపత్రికి రోగులు కూడా రావడం తగ్గించేశారు. అడపాదడపా వచ్చే రోగులకు స్టాఫ్ నర్సు, ఇతర సిబ్బంది సేవలు అందించాల్సిన పరిస్థితి. బుధవారం మధ్యాహ్నం రోగులు లేక ఆసుపత్రి ప్రాంగణం నిర్మానుష్యంగా కనిపించింది.

ఒక్కరే వైద్యులు

పులిరామన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులకు ఒకరు డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పని చేస్తున్నారు. మరొక వైద్యురాలు ఆకాంక్ష రోగులను పరీక్షించి చికిత్స చేశారు.

పోలవరం మండలం ఎల్ఎన్‌డీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2:55 గంటలకు ఆసుపత్రికి వచ్చారు. మరొకరు 104 వాహనంలో విధులకు వెళ్లారు. మధ్యాహ్నం 2-3గంటల మధ్య నాలుగు కేసులు రాగా వారికి ఎంఎన్‌వో, స్టాఫ్‌నర్సు చికిత్స చేశారు. కొండ్రుకోట పునరావాస కాలనీకి చెందిన బాలుడు దొడ్డిగర్ల పార్థు తాతతో కలిసి పొలం నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా వాహనానికి పక్కన తగిలించిన సంచిలోని కత్తి తగిలి కాలికి గాయమైంది. ఎంఎన్‌వో, స్టాఫ్ నర్సు బాలుడి కాలు శుభ్రం చేసి కట్టు కట్టారు. జ్వరంతో ఓ రోగి రాగా ఇంతలో వైద్యుడు వచ్చారు.

మన్యం మండలాల్లో..

పీహెచ్‌సీలు: 15

ఖాళీలు: 06

సగటు ఓపీ: 450

రెండో పోస్టు ఖాళీ.. కుక్కునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కరే వైద్యురాలు ఉన్నారు. మధ్యాహ్నం రోగులెవరూ రాలేదు. రెండో పోస్టు ఖాళీగా ఉండటంతో ఆమె సెలవు పెట్టిన రోజున వైద్యం ప్రశ్నార్థకమే. మరో 10 సిబ్బంది పోస్టులు భర్తీ కావాల్సి ఉంది.

☛ వైద్యుల పోస్టులు ఖాళీలు ఉన్న చోట అందుబాటులో ఉన్న వైద్యులతో డిప్యూటేషన్‌పై నియమించేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వో సురేష్ తెలిపారు.

ప్రభుత్వ వైద్య కళాశాలకు 12 పీజీ సీట్లు

ఆయా విభాగాలకు మంజూరైన సీట్లు

విభాగం	సీట్లు
ఎనస్థీషియా	4
ఆర్థోపెడిక్	2
పీడియాట్రిక్	2
గైనిక్	2
జనరల్‌సర్జరీ	2

ఈనాడు-ఏలూరు: ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు కొత్తగా 12 పీజీ సీట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) ఉత్తర్వులు పంపింది. 2022లో ప్రారంభమైన ఈ కళాశాలలో ప్రస్తుతం ఎంబీబీఎస్ మూడో బ్యాచ్ నడుస్తోంది. దీంతో పాటు ఏర్పాటైన మిగిలిన కళాశాలలకు గతంలో ఆయా విభాగాల్లో పీజీ సీట్లు రాగా అప్పట్లో ఇక్కడ ఒక్క జనరల్ మెడిసిన్ విభాగంలో మాత్రమే 4 సీట్లొచ్చాయి. ఆయా వైద్య విభాగాల్లో ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉండటంతో అప్పట్లో ఎన్ఎంసీ పీజీ సీట్లు నిరాకరించింది.

అప్పీల్‌తో మంజూరు

గత సెప్టెంబరులో ఏలూరు బోధనాసుపత్రికి పలువురు ఆచార్యులు, సహ ఆచార్యులు, సహాయ ఆచార్యులు బదిలీపై రావటంతో ఖాళీలు భర్తీ అయ్యాయి. ప్రొఫెసర్లు లేరనే సాకుతో గతంలో కోత విధించిన సీట్లపై గత నెలలో అప్పీల్‌కు వెళ్లారు. ప్రస్తుతం కళాశాలలో అధ్యాపకుల కొరత లేదని అన్ని విభాగాల్లో నియామకాలు జరిగాయని కళాశాల, ఆసుపత్రిలో మౌలికవసతులు మెరుగుపడ్డాయని ఎన్ఎంసీకి నివేదించారు. ఆయా విభాగాల్లో సీట్లు కోరగా ధ్రువీకరించుకున్న ఎన్ఎంసీ తాజాగా పలు విభాగాలకు పీజీ సీట్లు మంజూరు చేసిందని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సావిత్రి తెలిపారు. దీంతో ఎండీ, ఎంఎస్ కోర్సులు చేసే అవకాశం వైద్య విద్యార్థులకు దక్కుతుంది. ఒకవైపు వీరు పీజీ చదువుతూ మరోవైపు రోగులకు సేవలు అందిస్తారు.

జారితే గోదారిలోకే

వేలేరుపాడు మండలంలోని ఎద్దువాగు వంతెన శిథిలావస్థకు చేరుకుంది. అంచు కోతకు గురైంది. రక్షణ గోడలు పూర్తిగా పాడయ్యాయి. గోదావరి వరద పెరిగి వంతెన అంచుకు రావడంతో 16 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనం కొంచెం అదుపు తప్పినా గోదారిలో పడే పరిస్థితి నెలకొంది. వంతెన అధ్వానంగా ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కూడా నిలిపేశారు. దీంతో వారు కాలినడకన పది కిలోమీటర్లు ప్రయాణించి బోళ్లపల్లిలో బస్సు ఎక్కుతున్నారు. **- న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ**

గిరిజన దర్బార్‌లో 15 అర్జీలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద బుధవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పరిపాలనాధికారి రామారావు అర్జీలు స్వీకరించారు. 15 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. వ్యవసాయ భూముల్లో బోర్లు మంజూరు చేయాలని, ఆర్‌అండ్‌ఆర్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు వినతులు అందజేశారు.

చొరవ చూపితే మరికొన్ని పరిష్కారం!

మెగా గ్రీవెన్స్‌తో బాధితులకు ఊరట

ఈనాడు-ఏలూరు: భూ సమస్యలు పరిష్కరించాలని బాధితులు రెవెన్యూ కార్యాలయాలు, యంత్రాంగం చుట్టూ ఏళ్ల తరబడి తిరిగినా పరిష్కారానికి నోచుకోని వాటికి మంగళవారం ఏలూరులో నిర్వహించిన మెగా గ్రీవెన్స్‌తో కొంత పరిష్కారం లభించింది. అయితే పరిష్కరించాల్సినవి ఇంకా కోకొల్లలుగా ఉన్నాయి. 22ఎ నిషేధిత భూముల జాబితాలో యంత్రాంగం నిర్లక్ష్యం, పొరపాటుతో చేర్చిన ప్రైవేటు భూములతో పాటు మున్సిపల్ ఆస్తులు, బ్యాంకుల వేలంలో కొనుగోలు చేసిన ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి రిజిస్ట్రేషన్ లావాదేవీలు స్తంభింపజేసింది. వాటిల్లో వీలైనన్ని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా ఎమ్మెల్యేలు యంత్రాంగంతో కలిసి మంగళవారం నిర్వహించిన మెగా గ్రీవెన్స్‌తో బాధితులకు కొంత ఊరట లభించింది. ఆ ఒక్కరోజు 1199 మందికి చెందిన 142 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించారు.

ఇంకా అపరిష్కృతంగా.. దెందులూరులో రహదారి నిర్మాణం కోసం ఓ సర్వే నంబరులో 5 ఎకరాలు భూమి ఉంటే ఎకరా ప్రభుత్వానికి ఇచ్చారు. అధికారులు ఆ ఒక్క ఎకరాను సబ్ డివిజన్ చేసి దానికో సర్వే నంబరు కేటాయించి నిషేధిత జాబితాలో చేరిస్తే ఎవరికీ ఇబ్బంది వచ్చేదికాదు. ఐదెకరాలు నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బంది పెట్టారు. దానికి మెగా గ్రీవెన్స్‌తో పరిష్కారం లభించింది. ఇలాంటి సమస్యలు ఉంగుటూరు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి తహసీల్దార్ కార్యాలయాల పరిధిలో మరికొన్ని అపరిష్కృతంగా ఉన్నాయి. సహకార సొసైటీలు, బ్యాంకుల్లో రుణాలు పొంది చెల్లించకపోతే ఆస్తులు వేలం వేస్తారు. వాటిని కొనుగోలు చేసి పక్కాగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నా వాటిని సొసైటీ భూములుగా భావించి ఏలూరు, చింతలపూడి, ద్వారకాతిరుమలలో నిషేధిత జాబితాలో పెట్టారు. అవన్నీ పరిశీలించి తొలగించటానికి చర్యలు ప్రారంభమయ్యాయి.

అర్జీకి రసీదు అందజేత.. ఇప్పటిదాకా భూ సమస్యలపై అర్జీలిచ్చినా వాటికి అతీగతీ ఉండేది కాదు. ప్రస్తుతం ప్రత్యేకంగా ఒక టోకెన్ నంబరు ఇచ్చి పురోగతి ఏ దశలో ఉందో కూడా బాధితులకు తెలియజేయాలని ఇన్‌ఛార్జి మంత్రి మనోహర్ ఆదేశించటంతో రెవెన్యూ అధికారులు అర్జీలను చాలా పకడ్బందీగా స్వీకరిస్తున్నారు. పరిశీలన ప్రారంభించి నెలలోపు పరిష్కరించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

అటవీభూములు మినహా!.. అటవీభూములు, చెరువు భూములను గతంలో పేదలకు కేటాయించారు. వాటి పరిష్కారానికి కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖల నుంచి సమాచారం తీసుకోవాలని వాటిని ప్రస్తుతం పరిష్కరించటం సాధ్యం కాదని చెబుతున్నారు. అటవీభూములకు సంబంధించిన బాధితులు దెందులూరు, కైకలూరు, ఉంగుటూరు, పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో ఎక్కువగా ఉన్నారు.

కౌలు రైతులపై కరుణ

ఉంగుటూరు, తాడేపల్లిగూడెం పట్టణం- న్యూస్‌టుడే: వ్యవసాయదారుల్లో అత్యధికులు కౌలు రైతులే. వ్యవస్థాగత మార్గాల్లో వారికి రుణాలందక.. పంట పెట్టుబడులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి. కొందరు అధిక వడ్డీలు చెల్లించలేక చితికిపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టపోతున్నారు. ఫలితంగా వారి కుటుంబాలు మరింత కుదేలవుతున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వారిపై కరుణ చూపింది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) ద్వారా కౌలు రైతులకు పంట పెట్టుబడి రుణాలివ్వాలని నిర్ణయించింది.

కార్యాచరణ సిద్ధం చేస్తూ.. ఇప్పటి వరకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీ) కౌలు రైతులకు రుణాలు ఇవ్వలేదు. ఇక నుంచి రుణాలిచ్చి సాగుకు ప్రోత్సాహం అందించాలని ఆదేశాలు రావడంతో.. అధికార యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. రబీలో 96,567, ఇతర పంటలు 39,684 ఎకరాల్లో సాగవుతుందని అంచనా. ఎక్కువ మంది ఇతరుల పొలాలను కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు.

సీసీఆర్సీ ఉంటేనే.. కౌలు రైతులు పీఏసీఎస్ ద్వారా రుణం పొందాలంటే ఎకరానికి తక్కువ కాకుండా పంట సాగు హక్కు పత్రం(సీసీఆర్సీ) ఉండాలి. సహకార సంఘంలో సభ్యత్వం ఉండటంతో పాటు దాని పరిధిలో నివాసం ఉండాలి. సొంత ఇల్లున్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. ఏడాదిలోపు వడ్డీతో చెల్లించాల్సి ఉంటుంది. సంఘంగా ఏర్పడిన రుణం ఇస్తారు. డీకేటీ, అసైన్డ్ భూములు సాగు చేస్తే రుణానికి అనర్హులు. జిల్లాలో 3,540 మంది కౌలు రైతులకు రూ.28 కోట్లు రుణాలివ్వాలని లక్ష్యం నిర్దేశించామని డీసీవో ఆరిమిల్లి శ్రీనివాస్ తెలిపారు.

ఉభయ జిల్లాల వివరాలిలా..

	ఏలూరు	పశ్చిమగోదావరి
సహకార సంఘాలు	78	122
జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు	2	15

కోరిన ప్రదేశాలకు వేగంగా సరకుల చేరవేత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ఈ నెల 20 నుంచి నిర్వహిస్తున్నట్లు డీపీటీవో షేక్ షబ్నం తెలిపారు. క్రిస్మస్, జనవరి 1, సంక్రాంతి సందర్భంగా నచ్చిన వ్యక్తులకు, కోరిన ప్రదేశాలకు సురక్షితంగా, వేగంగా వస్తువులను డోర్ డెలివరీ చేస్తామని ఆమె బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మావుళ్లమ్మ మూలవిరాట్ దర్శనం తాత్కాలికంగా నిలిపివేత

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం మావుళ్లమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ దర్శనాన్ని బుధవారం నుంచి తాత్కాలికంగా నిలిపివేశారు. ఉదయం 10.30 గంటలకు ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ, ఆగమ పండితుడు జంధ్యాల గంగాధర్‌శర్మ హోమం, పూజలు నిర్వహించి గర్భాలయ తలుపులు మూసివేశారు. జనవరి 13 నుంచి వార్షిక మహోత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా.. ఆలయం రంగులతో అలంకరణ, ఆభరణాలకు మెరుగులు దిద్దే నిమిత్తం మూలవిరాట్ దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు సహాయ కమిషనర్ బి.ఎం.నగేశ్ తెలిపారు. ఈనెల 29న ఉదయం 10.30 గంటలకు మూలవిరాట్ దర్శనాన్ని పునఃప్రారంభిస్తామన్నారు. అప్పటి వరకు ఆలయ మండపం వెనుక భాగంలో అమ్మవారి ఉత్సవమూర్తిని దర్శించుకోవచ్చన్నారు.

ఎటు చూసినా తూడే!

కొల్లేరులో ఎటుచూసినా కమ్మేసిన తూడు, గుర్రపుడెక్క కనిపిస్తోంది. వానాకాలంలో వరదలకు కొట్టుకొచ్చిన వ్యర్థాలను సకాలంలో తొలగించకపోవడంతో కొల్లేరు అంతటా వ్యాపించాయి. మండవల్లి మండలం పెదయడ్లగాడి వంతెన సమీపంలో కనిపించిన చిత్రమిది. **- ఈనాడు, మండవల్లి**

మాన్విత్.. మీనంలా ఈదేస్తాడు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: అమ్మానాన్నలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయక పారా స్విమ్మింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ.. స్ఫూర్తిగా నిలుస్తున్నాడు ఈ బాలుడు. విజయరాయికి చెందిన ఇతని పేరు అడ్డాడ మాన్విత్ చౌదరి. మీనంతో పోటీగా ఈదేస్తూ జాతీయస్థాయిలో సత్తాచాటుతున్నాడు. పెదవేగి నవోదయ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. నాన్న శరత్ చంద్ర మౌళి ప్రసాద్ ప్రైవేటు ఉద్యోగి. అమ్మ దుర్గారాణి గృహిణి.

మాన్విత్‌కు పుట్టుకతోనే కుడి పాదం వంకరబోయి ఉంది. అయితే అందరిలాంటి పిల్లాడినే అనే..దృక్పథాన్ని అతనిలో నింపడానికి అమ్మానాన్నలు..ఐదేళ్ల వయసులోనే ఏలూరు బిశ్వనాథ్ భర్తీయ ఈత శిక్షణ కేంద్రంలో చేర్పించారు. మాన్విత్ కూడా శిక్షకుల వద్ద మెలకువలు నేర్చుకుంటూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అనేక పతకాలు సాధిస్తున్నాడు. అంతర్జాతీయ పారా ఈత క్రీడాకారుడిగా రాణించేందుకు నిత్యం శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందుతున్నానని చెబుతున్నాడు. ఇటీవల నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారుల పోటీల ప్రారంభోత్సవంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి నుంచి సత్కారం పొందాడు. జాతీయ స్థాయిలో 3 రజత పతకాలు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పలు పతకాలు సాధించి ఈతలో, అటు చదువులో మేటిగా దూసుకువెళ్తున్నాడు.

మారని తీరు..చేరని నీరు

చెరువుల నిర్వహణపై నిర్లక్ష్యం

పోలవరం, కొయ్యలగూడెం గ్రామీణ, బుట్టాయగూడెం, వేలేరుపాడు, న్యూస్‌టుడే: సాగునీటి చెరువులు మరమ్మతులకు నోచుకోవడం లేదు. మెట్ట, మన్యం మండలాల్లో ప్రధాన సాగునీటి వనరులు చెరువులే. అక్రమ మట్టి తవ్వకాలు, ఆక్రమణలు, భారీ వర్షాలు మొదలైన కారణాలతో అనేక చెరువుల్లో తూములు, కళింగలు, వియర్లు, షట్టర్లు దెబ్బతిన్నాయి. ఖరీఫ్ సీజనులో వర్షాలకు చెరువులు నిండినప్పటికీ అడ్డుకునే దారి లేక నీరంతా అవసరాలు తీరకుండానే దిగువకు వృథాగా పోతోంది. నీరు నిలవని చెరువులను చూసి రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్ల పాటు కనీసం కన్నెత్తి అయినా చూడకపోవడంతో చిన్నతరహా జలవనరుల శాఖ నిస్తేజంగా మారింది. కూటమి ప్రభుత్వం పైనే రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. జిల్లాలో చెరువుల మరమ్మతు, అభివృద్ధి కోసం 351 పనులను గుర్తించి, రూ.260 కోట్ల అంచనాతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని జలవనరులశాఖ ఎస్ఈ దేవప్రకాశ్ తెలిపారు.

తూము తలుపులు(లాకులు) కిందకు దింపడానికి లస్కరు ఇబ్బంది పడుతున్న ఈ చిత్రంలో కనిపిస్తున్నది దిప్పకాయలపాడు రాజు చెరువు. ఇదే కాదు ఈ చెరువుకు చెందిన గోపాలపురం సప్లయ్‌ఛానల్, మెరక తూము తలుపులు కూడా పని చేయవు. రబీ రోజుల్లో అందుబాటులో ఉండాల్సిన సాగునీరంతా దిగువకు పోయి అప్పుడే చెరువు ఖాళీ అయింది.

☛ పోలవరం మండలం కొత్తూరు చెరువు మూల తూముకు చెందిన డ్రాప్ నిర్మాణం వరదనీటి ఉద్ధృతికి కొట్టుకుపోయింది. చేసేది లేక రైతులు తడికలు అడ్డుపెట్టి సాగునీటిని మళ్లించుకుంటున్నారు. మిగిలిన తూములు కూడా దెబ్బతిన్నాయి. వంద ఎకరాల విస్తీర్ణం కల ఈ చెరువు కింద పోలవరం, పట్టిసీమ పంచాయతీల పరిధిలోని 2205 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది.

☛ బుట్టాయగూడెం మండలం దండిపూడి సమీపంలో కోడె కాలువకు అనుసంధానంగా ఉన్న చెరువు కళింగ సర్‌ప్లస్ వియర్ అయిదేళ్ల క్రితం వర్షాలకు కోతకు గురై అగాధంలా మారింది. వృథాగా పోతున్న నీటిని ఆపేందుకు తడికలు, ఇసుకబస్తాలు పెట్టారు. శాశ్వత మరమ్మతులు లేక అయిదు గ్రామాల గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

చిన్నతరహా చెరువులు	1,513
నీటి నిల్వ సామర్థ్యం (టీఎంసీలు)	9.90

(c) eenadu

గంగానమ్మ సేవలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరులోని పడమర వీధి గంగానమ్మ జాతర సందర్భంగా.. మేడలోని అమ్మవారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిరిపురపు శ్రీదేవి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

బీచ్ క్రీడా పోటీలకు ఎంపికలు రేపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: విజయవాడలోని కృష్ణా నది తీరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యాన బీచ్ క్రీడా పోటీలకు శుక్రవారం ఎంపికలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్ తెలిపారు. జిల్లాలోని ఔత్సాహిక మహిళా, పురుష క్రీడాకారులు తగిన ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు ఎన్టీఆర్ జిల్లా డీఎస్‌డీవో కె.కోటేశ్వరరావు(98661 34016), కబడ్డీ శిక్షకుడు పి.జగదీష్(90524 64770)ను సంప్రదించాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

21న కబడ్డీ జట్లకు.. ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: చింతలపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏపీ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ నెల 21న జిల్లా సీనియర్ పురుషులు, మహిళల అంతర జిల్లా కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, రంగారావు తెలిపారు. మరిన్ని వివరాలకు 94913 72732, 99851 47123 నంబర్లను సంప్రదించాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కుమ్మక్కు.. రొయ్యల ధరలో జిమ్మిక్కు

టన్నుకు రూ.20 వేల కోత

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: రొయ్యల ధరలు ఎప్పుడు, ఎందుకు పెరుగుతున్నాయో.. తగ్గుతున్నాయో అర్థం కాక సాగుదారులు తలలు పట్టుకుంటున్నారు. 100 కౌంట్ కిలో రూ.240 ఉన్న ధరను వ్యాపారులు వారం కిందట రూ.30 వరకు పెంచి రూ.270కు కొనుగోలు చేశారు. దీంతో రైతులకు మంచి రోజులు వచ్చాయని అంతా భావించారు. ఈ ధరను నాలుగు రోజులు మాత్రమే కొనసాగించి అకస్మాత్తుగా టన్నుకు రూ.20 వేల వరకు తగ్గించేశారు. వ్యాపారులు, దళారులు కుమ్మక్కై ధరలను నియంత్రిస్తున్నారని రైతులు చెబుతున్నారు. మరోపక్క తెల్ల మచ్చల వ్యాధి సోకడంతో చెరువులు ఖాళీ అవుతున్నాయి. సీడ్‌లో నాణ్యత లేకపోవడం దీనికి కారణమని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

ఎగుమతికి సిద్ధంగా..

ధరలు ఇలా..

కౌంట్	గత వారం	ప్రస్తుతం
100	270	250
90	280	260
80	300	280
70	330	310
60	350	330
50	370	350
40	400	380
30	470	450

అంతా మాయాజాలం ట్రేడర్స్ సిండికేటుగా మారి ఇష్టారాజ్యంగా ధరలు నియంత్రిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గత 10 నెలల్లో మంచి దిగుబడి వచ్చిన పంట ఒక్కటీ లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. దిగుబడులు లేకపోయినా రొయ్యల ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడం శోచనీయం.

వెంటాడుతున్న వైరస్ ఉమ్మడి జిల్లాలో 1.10 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. రైతులంతా వేసవి పంటపై ఆశలు పెట్టుకుని సాగుకు సిద్ధమవుతున్న సమయంలో తెల్లమచ్చల వ్యాధి సోకడంతో ఆందోళన చెందుతున్నారు. ఏలూరు రూరల్, ఆకివీడు, కైకలూరు, కృష్ణా జిల్లాలోని గుడివాడ, నందివాడ ప్రాంతాల్లో ఈ వ్యాధి ఎక్కువగా కన్పిస్తోంది.

జాగ్రత్తలు తప్పనిసరి.. ధరల్లో మార్పులు అంతర్జాతీయంగా జరుగుతుంటాయి. ఒకసారి వ్యాధి సోకిన చెరువులను పూర్తిగా సురక్షితం చేయాలి. నాణ్యమైన పిల్ల ఎంపిక, సక్రమ చెరువుల నిర్వహణతో వ్యాధి వ్యాప్తిని తగ్గించే అవకాశం ఉంది.
- రాజ్‌కుమార్, మత్స్యశాఖ ఇన్‌ఛార్జి ఏడీ

కిల్కారి.. ఆరోగ్య సహచరి

గర్భిణులు, బాలింతలకు చరవాణుల్లో సమాచారం

కైకలూరు, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంతో పాటు గర్భిణులు, బాలింత మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. మాతాశిశు మరణాల రేటును తగ్గించాలనే సంకల్పంతో కిల్కారి (చిన్నారి చిరునవ్వు) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు వేగంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలకు చరవాణిలో ఆరోగ్య సంరక్షణకు సలహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వాయిస్ కమాండ్ రూపంలో అందిస్తున్నారు. దీనిని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నియమించిన ప్రత్యేక బృందాలతో పాటు స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేశారు. జిల్లా వ్యాప్తంగా 7489 మంది గర్భిణులు, 8322 మంది బాలింతలుగా నమోదయ్యారు.

సేవలపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

అమలు ఇలా.. వైద్య ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి గర్భిణులు, బాలింతలను గుర్తించి వారి చరవాణుల్లో కిల్కారి పేరుతో 911600403660 నంబరును నిక్షిప్తం చేస్తారు. దీంతో పాటు మాతాశిశు సంరక్షణ కార్డులను అందిస్తున్నారు. గర్భిణిగా నమోదైన ప్రతి ఒక్కరికి ఏడాది పాటు ఎంచుకున్న భాషలో డాక్టర్ అనిత పేరుతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఆరోగ్య సమాచారాన్ని సూచిస్తూ ఐవీఆర్ఎస్ కాల్ వస్తుంది. గర్భధారణ దశ నుంచి బిడ్డ ఏడాది వయసు వచ్చేదాకా నెలకో సారి ఫోన్ చేసి ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు వంటి అంశాలను వివరిస్తారు.

సేవలు ఇలా.. ఇంటింటికి వెళ్లి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు గర్భధారణ, బిడ్డ పుట్టిన తేదీలతో కిల్కారీని చరవాణిలో పొందుపరుస్తారు. ఐవీఆర్ఎస్ కాల్ వచ్చిన సమయంలో ఏదైనా కారణాలతో ఫోన్‌ను స్వీకరించలేని నేపథ్యంలో నమోదు చేసుకున్న చరవాణి నుంచి 14423 నంబరుకు ఫోన్ చేసి సందేశాన్ని మరోసారి తెలుసుకోవచ్చు. సమాచారం అర్థం కాని పక్షంలో ఇదే నంబరుకు ఫోన్ చేయడం ద్వారా పూర్తి సమాచారంతో వాయిస్ మెసేజ్ వస్తుంది. జాతీయ ఆరోగ్య మిషన్ అనుసంధానంతో కిల్కారీ సేవలు పూర్తి ఉచితంగా లభిస్తాయి.

బిడ్డకు ఏడాది వచ్చే వరకు..

కిల్కారి సేవలను సద్వినియోగం చేసుకుని వాయిస్ ద్వారా వచ్చే సూచనలు పాటిస్తే తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. వైద్య సిబ్బందితో కలిసి ఈ విధానంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. జంక్ కాల్స్ అనుకోకుండా గర్భిణులు, బాలింతలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. **- బి.రాజు, కిల్కారీ రీజినల్ ప్రోగ్రాం అధికారి**

నాణ్యత లేని సరకుల సరఫరాపై చర్యలు

పోలవరం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు బాగా చదివి ఉన్నత విద్యావంతులు కావాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి అన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మితో కలిసి బుధవారం ఆయన పోలవరం మండలంలోని బోదిగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల, ఇటుకలకోట, చేగొండపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలు, విజయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్ల తలుపులు కొన్ని ఊడిపోవడంతో వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ప్రహరీ కూలిపోయిందని సిబ్బంది చెప్పడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముందుగా బాలికలతో సమావేశమై మాట్లాడారు. ఇటుకలకోట, చేగొండపల్లి పాఠశాలల్లో సరకుల నిల్వలను పరిశీలించారు. మార్గం మధ్యలో విజయం పీహెచ్‌సీని సందర్శించి మారుమూల గ్రామాల నుంచి వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలకు నాణ్యత లేని సరకులు సరఫరా చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గుడ్డు బరువు తక్కువపై ఆరా..

ఇటుకలకోట ఆశ్రమ పాఠశాలలో సరకులు నిల్వచేసిన గదిని ఛైర్మన్ సందర్శించి అక్కడ సరకులను పరిశీలించారు. కొన్ని సరకుల్లో నాణ్యత లేదని గుర్తించారు. గుడ్డు బరువు కనీసం 50 గ్రాములు ఉండాల్సి ఉండగా 35 గ్రాములు ఉండటం ఏమిటని సిబ్బందిని ప్రశ్నించారు. గుత్తేదారు సరఫరా చేసిన గుడ్డు, సరకులు వాడుతున్నట్లు సిబ్బంది చెప్పారు. వెంటనే ఐటీడీఏ పీవో జగన్నాథరావుతో చరవాణిలో ఛైర్మన్ మాట్లాడారు. గుత్తేదారుని మార్చాలని సూచించారు.

నేత్రపర్వంగా శ్రీనివాసుడి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన ద్వారకాతిరుమల శ్రీనివాసుడి తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై కొలువుదీర్చి హారతులు ఇచ్చారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ ఉత్సవం ముందు గజలక్ష్మి, అశ్వాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం స్వామి, అమ్మవార్లను ధనుర్మాస మండపంలో కొలువుతీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.

చిరు ధాన్యాల సాగుకు ప్రోత్సాహకం: డీఏవో

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ ఆహార భద్రత, న్యూట్రిషన్ మెషిన్(ఎన్ఎఫ్ఎస్ఎన్ఎమ్) పథకం కింద కేంద్ర ప్రభుత్వం చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తోందని డీఏవో హబీబ్ బాషా అన్నారు. స్థానిక జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయ సమావేశ మందిరంలో చిరు ధాన్యాల సాగుపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు హాజరయ్యారు. డీఏవో మాట్లాడుతూ.. రైతులు చిరు ధాన్యాలు పండించి అధిక దిగుబడులు పొందాలన్నారు. దాళ్వా సాగుకు అవసరమైన విత్తనాలు, పురుగు, కలుపు మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వెంకటరామన్నగూడెం కేవీకే శాస్త్రవేత్త పెదబాబు, డాట్ కేంద్రం శాస్త్రవేత్త ఫణికుమార్, డీపీఎం బి.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఎన్నిక

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఏలూరు పరిషత్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక సంఘ భవనంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కె.యోహాన్, పరిశీలకుడిగా ఎం.యజ్ఞ సంతోష్ వ్యవహరించారు. సంఘ నూతన అధ్యక్షుడిగా కేవీ జాన్సన్, అసోసియేట్ అధ్యక్షుడిగా కె.ప్రసన్న, ఉపాధ్యక్షురాలిగా ఎం.అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శిగా డేవిడ్ హనన్య, కార్యనిర్వాహణ కార్యదర్శిగా ఏఎస్ఎన్ మల్లేశ్వరరావు, అదనపు కార్యదర్శిగా ఆర్.కల్యాణ్, కోశాధికారిగా బి.శ్రావ్య యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం జడ్పీ సీఈవో ఎం.శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసింది.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఆరాధ్య

వెల్లమిల్లి (ఉంగుటూరు), న్యూస్‌టుడే: వెల్లమిల్లికి చెందిన గెడ్డం ఆరాధ్య స్కేటింగ్‌లో మెరిసింది. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన స్కేటింగ్ ఓపెన్ స్టేట్ పోటీల్లో.. అండర్-10 బాలికల విభాగంలో ప్రథమ స్థానం సాధించింది. జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందింది. విద్యార్థిని పలువురు అభినందించారు. జాతీయ పోటీల్లోనూ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేద్దాం

మాట్లాడుతున్న నరసింహారావు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇంటర్ విద్యామండలి రూపొందించిన నూతన సంస్కరణల ప్రకారం వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేద్దామని ఇంటర్ విద్యామండలి సహాయ ఆచార్యుడు జి.నరసింహారావు పిలుపునిచ్చారు. స్థానిక సెయింట్ థెరిసా జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై ప్రధానాచార్యులు, అధ్యాపకులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్ఐవో కె.యోహాన్ అధ్యక్షత వహించారు. నరసింహారావు మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థులకు అకడమిక్ సంస్కరణల ప్రకారం మారిన సిలబస్‌కు అనుగుణంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. సైన్స్ గ్రూపు విద్యార్థులు అదనంగా మరో సైన్స్ సబ్జెక్టు పరీక్షకు హాజరైతే ఎంపీసీ గ్రూపు విద్యార్థులు అదనంగా బయాలజీ సబ్జెక్టు చదివి పరీక్షలకు హాజరు కావచ్చన్నారు. మారిన సిలబస్ ప్రకారం కొన్ని సబ్జెక్టులకు 24 పేజీల సమాధాన పత్రానికి బదులు 32 పేజీల పత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాత పింఛను విధానాన్ని కొనసాగించండి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అయిదేళ్లు ప్రజా సేవ చేసిన ప్రజాప్రతినిధులకు అయిదంకెల పింఛను ఇస్తున్నారని.. 35 ఏళ్లపాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పని చేసి ప్రజలకు సేవలందించిన ఉద్యోగులకు మాత్రం పింఛన్ సౌకర్యం కల్పించకపోవడం దారుణమని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు విమర్శించారు. స్థానిక కోటదిబ్బ ప్రాంతంలో ఏఐటీయూసీ ఆధ్వర్యాన బుధవారం జాతీయ పింఛను దారుల దినోత్సవం నిర్వహించారు. సంఘ కోశాధికారి పుప్పాల కన్నబాబు పతాకాన్ని ఆవిష్కరించారు. పోలా వెంకట భాస్కరరావు, మధ్యాహ్నపు దుర్గారావు, పీవీ రమణ చిత్రాలకు పుష్పాంజలి ఘటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి.. ఈ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. నాయకులు పెద్దిరాజు, హరినాథ్, ప్రసాద్, పి.కిశోర్, శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపుతో భావితరాలకు భవిష్యత్తు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపుతో భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ అంబేడ్కర్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా స్థానిక సీఆర్ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సంస్థ ఆధ్వర్యాన బుధవారం కార్యశాల నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఇంధన పొదుపు ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. సంప్రదాయ ఇంధన వనరుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అనంతరం వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏపీఈపీడీసీఎల్ ఏడీఈలు ఎల్వీ శ్రీనివాస్, ఎస్.సుజాత, ఏఈ కె.శివశంకర్, కళాశాల ప్రధానాచార్యుడు కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

నిందితులు, పట్టుబడిన వాహనాలను చూపుతున్న డీఎస్పీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్‌లో నిందితుల అరెస్టు చూపుతూ కేసు వివరాలను ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ఈ నెల 12 రాత్రి ద్వారకాతిరుమల పంచాయతీ కార్యాలయం ఎదురుగా రోడ్డు పక్కన నిలిపి ఉంచిన గ్రామానికి చెందిన పెద్దింటి రామకిశోర్ ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదుపై ద్వారకాతిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో భీమడోలు సీఐ యు.జె.విల్సన్, స్థానిక ఎస్సై టి.సుధీర్ సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తున్న పాత నేరస్థులైన భీమడోలుకు చెందిన అడ్డాల ప్రవీణ్ కుమార్, పాగోలు శివ నాగు, భీమవరానికి చెందిన దోనాద్రి సాయి వంశీలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించిన మూడు ద్విచక్ర వాహనాలతోపాటు ఏలూరు వన్‌టౌన్, దెందులూరు, పెదపాడు, చేబ్రోలు, నిడమర్రు, తాడేపల్లిగూడెం, ఆకివీడు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించిన తొమ్మిది మోటార్ సైకిళ్లతో కలిపి మొత్తం 12 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారు గతంలో కూడా దొంగతనం కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారని డీఎస్పీ తెలిపారు. నిందితుడు అయిన దోనాద్రి సాయి వంశీ భీమవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక కొట్లాట కేసులతో పాటు, ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు.

ముగ్గురు చిన్నారులకు కుక్క కాట్లు

ముఖంపై గాయాలైన చిన్నారి శ్రీహరిత

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పట్టణంలోని పశువుల ఆసుపత్రి సమీపంలోని శిఖామణి చర్చి వీధిలో బుధవారం సాయంత్రం ముగ్గురు చిన్నారులు కుక్క కాటుకు గురయ్యారు. స్థానికంగా ఓ కుక్క దాడి చేయడంతో రెండున్నరేళ్ల చిన్నారి శ్రీహిరిత, ఏడేళ్ల బాలుడు ప్రణీత్, 15ఏళ్ల బాలిక జీవన లత గాయపడ్డారు. వీరిలో చిన్నారి శ్రీహరిత ముఖంపై కుక్క కరవడం వల్ల కంటి పైభాగం, ముక్కపైనా గాయమైంది. వీరిని కుటుంబ సభ్యులు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. వీరికి ఏఆర్‌వీ ఇంజక్షన్లు చేసినట్లు డ్యూటీ వైద్యులు చెబుతున్నారు. మిగిలిన ఇద్దరిలో ఒకరికి చేతులపైనా, మరొకరికి కాళ్లపై కుక్క దాడి చేసింది. అయితే ఇక్కడ చిన్న పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడంతో డ్యూటీ వైద్యులు చిన్నారి శ్రీహరితను ప్రైవేటు ఆసుపత్రికి సిఫారసు చేశారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై హనుమాన్ జంక్షన్ బైపాస్‌లో బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. హనుమాన్ జంక్షన్ ఎస్సై వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా ముసునూరు మండలం చిల్లబోయినపల్లికి చెందిన వీసం వెంకట రాజేష్(21) అవివాహితుడు. విజయవాడలో జోమాటో సంస్థలో పని చేస్తుంటారు. మంగళవారం అర్ధరాత్రి విధులు ముగించుకుని స్కూటీపై, గుర్తు తెలియని మరొక వ్యక్తి(40)తో కలిసి జంక్షన్ మీదుగా ఏలూరు వైపు వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యారు. రాజేష్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, మరో వ్యక్తి ఏలూరు ఆసుపత్రికి తరలించిన తర్వాత మృతి చెందారు. స్కూటీ నడుపుతున్న రాజేష్ మంచు కారణంగా దారి సరిగా కనిపించకపోవడంతో ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. స్కూటీ ముందు భాగం ధ్వంసమైన దాన్ని బట్టి ఈ మేరకు ప్రాథమిక అంచనాకు వచ్చామని, అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా విచారిస్తున్నామని ఎస్సై చెప్పారు. రాజేశ్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని, మరొకరు ఎవరనేది ఆచూకీ తెలియకపోవడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రి శవాగారంలో ఉంచామని తెలిపారు.

సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ విల్సన్

చెట్టున్నపాడులో మళ్లీ ఉద్రిక్తత

భీమడోలు, న్యూస్‌టుడే: చెట్టున్నపాడులో దేవాదాయశాఖకు చెందిన చేపల చెరువుల లీజుల విషయమై నెలకొన్న వివాదం మరోమారు ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామంలో పెద్దింట్లమ్మ, గోకర్ణేశ్వరస్వామి ఆలయానికి చెందిన 41 ఎకరాల భూముల్లో చేపల చెరువుల లీజుల అంశమై రెండు వర్గాలు ఘర్షణ పడుతున్నాయి. ఈ భూములు లీజుకిచ్చేందుకు బుధవారం దేవాదాయ శాఖాధికారులు వేలం నిర్వహించారు. దీన్ని పాడుకునే విషయంలో రెండు వర్గాలు గొడవ పడ్డాయి. అప్రమత్తమైన ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, భీమడోలు సీఐ యు.జె.విల్సన్, ఎస్సై మదీనాబాషా నేతృత్వంలో సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రత్యేకంగా పికెట్ ఏర్పాటు చేసి జనం గుమిగూడకుండా చర్యలు చేపట్టారు. పరిస్థితి సద్దుమణిగే పికెట్ కొనసాగుతుందని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆ 9121314141

JOBS

WANTED 1) Chartered Accountants 2) Audit/Tax Assts. with Exp. in Audit Office to work in CA Office in BVRM. ✆ 98491 33096.

WANTED Accountant with Multimedia Knowledge Hiring Male Accountant with Tally & Multimedia Knowledge. B.Com./M.Com. for Saraswathi Vidyalai, Prathipadu, Pentapadu Mandal. Cont: 96036 45678.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ వారి జంగారెడ్డిగూడెం బ్రాంచిలో పనిచేయుటకు ★ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 12,000/- to 18,000/-. Cell: 8500644978.

మదర్ హోంకేర్ సర్వీస్: Hyd. లేడీ టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, 2వీలర్ లైసెన్స్ కల్గి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తెలిసిన 40సం॥ వారు కావలెను. జీ: 18-20K. భో+వసతి. ✆ 9618300688, 9666314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.75 పైII
తణుకు ఆఫీసు: 08819-224254

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్ సెంటర్-64187, మొదటి అంతస్తు, రిజ కాంప్లెక్స్, బల్లిఫ్, డి.నెం.17-5-5, ఎ.ఎస్.ఆర్. స్టేడియం రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా-534005.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1) & 8(2) క్రింద)

[illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

తేదీ : 12.12.2025 ప్రదేశం : ఏలూరు
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ (బ్రాంచ్-64187)
ఫస్ట్ ఫ్లోర్, రిజ కాంప్లెక్స్, బల్లిఫ్, డి.నెం.17-5-5, ఎ.ఎస్.ఆర్. స్టేడియం రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-534005.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1) క్రింద)

[illegible]

స్థిరాస్తి వివరములు:

[illegible]

తేదీ : 12.12.2025 ప్రదేశం : ఏలూరు
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ (బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన ... అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ ... "ఎక్కడ ఎలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి ... [illegible]

ఇ-వేలం తేది & సమయం: 20.01.2026, ఉ॥ 02.00 గం.ల నుండి సా॥4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషాలు అపరిమిత అవధిని పొడిగించుటతో)
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 20.01.2026, మ॥ 12.00 గం॥ల లోపు

[illegible] పోర్టల్‌లో చలానా ... జమచేయాలి. RTGS/NEFT ద్వారా తేది: 20.01.2026, ... [illegible]

క్ర.సం.	ఋణగ్రహీత/హామీదారుల & బ్రాంచ్ వివరములు	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	[illegible] బాకీ తేది.16.12.2025 నాటికి రూ.29,90,439.02/- + వడ్డీ + ఇతర ఖర్చులు	[illegible]	రూ. 48.60 లక్షలు	రూ. 4.86 లక్షలు
2	[illegible] బాకీ తేది.16.12.2025 నాటికి రూ.48,60,340.51/- + వడ్డీ + ఇతర ఖర్చులు	[illegible]	రూ. 51.84 లక్షలు	రూ. 5.19 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయము: 17.01.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ... [illegible] ఫోన్: 8331011695 ... https://baanknet.com/eauction-psb ... హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 16.12.2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగినులకు పిల్లల సంరక్షణ సెలవులను 180 రోజులు వర్తింపజేస్తూ జీవో జారీ చేయడంపై ఏపీఎన్జీవో సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అగ్నిమాపక కూడలిలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఉద్యోగినుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్, రామారావు తదితరులు కొనియాడారు.

స.హ.చట్టంతో అవినీతి అంతం: ఆర్డీవో

మాట్లాడుతున్న అచ్యుత అంబరీష్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంతో అవినీతిని అంతం చేయవచ్చని ఆర్డీవో అచ్యుత అంబరీష్ అన్నారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో స.హ.చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

ఏలూరు గ్రామీణ: నగరంలో స.హ.చట్టం అమలుపై జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా నేతృత్వంలో ఉద్యోగులు, సిబ్బంది బుధవారం ర్యాలీ చేపట్టారు. 'తెలుసుకోవడం మీ హక్కు.. చెప్పడం ప్రభుత్వ బాధ్యత' అంటూ నినాదాలు చేశారు.

స్వచ్ఛ నగరంగా ఏలూరు: కమిషనర్

తోపుడు బండ్లను పరిశీలిస్తున్న భానుప్రతాప్, పెదబాబు

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: ఏలూరును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తున్నామని కమిషనర్ ఎ.భానుప్రతాప్, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. వంగాయగూడెం వెహికల్ షెడ్డులో శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు డ్రెయినేజీల్లో తీసిన సిల్ట్ తరలించేందుకు కొనుగోలు చేసిన 50 తోపుడు బండ్లను బుధవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. మురుగు కాలువల నుంచి తీసిన పూడికను ఎక్కువ రోజులు రోడ్లపై ఉంచకుండా, ఆరిన వెంటనే తరలించేందుకు ఈ బండ్లు దోహదపడతాయని చెప్పారు. నగరంలో జాతర సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఎంఈ సురేంద్రబాబు, కార్పొరేటర్లు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుదాం

మాట్లాడుతున్న సూర్యచక్రవేణి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వసతి గృహాల్లోని బాలలకు మెరుగైన సదుపాయాలు కల్పించి, వారి అభిరుచులకు అనుగుణంగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా బాలల సంరక్షణాధికారిణి సీహెచ్ సూర్యచక్రవేణి సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో వసతి గృహాల స్వచ్ఛంద సంస్థ సభ్యులకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. బాలల సంరక్షణకు నిర్వహిస్తున్న వసతి గృహాల్లో నిర్దిష్టమైన దస్త్రాలు నిర్వహించాలన్నారు. బాలల సంక్షేమ కమిటీ అధ్యక్షుడు పుచ్చల వెంకటేశ్వరరావు, జిల్లా ప్రొబిషనరీ అధికారి జ్యోతి, డీసీపీయూ తదితరులు పాల్గొన్నారు.

పింఛను విశ్రాంతోద్యోగుల హక్కు

చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ కళాశాలలో రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం జాతీయ పింఛనుదారుల దినోత్సవం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. తొలుత అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి విశేష సేవలందించిన నకార, ఎం.జె.మాణిక్యరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యదర్శి ఎల్.వెంకటేశ్వరరావు నివేదిక సమర్పించారు. కళాశాల ప్రధానాచార్యుడు రామరాజు మాట్లాడుతూ.. పింఛను విశ్రాంతోద్యోగుల ఉద్యోగి ప్రాథమిక హక్కు అన్నారు. అనంతరం విశ్రాంత అధ్యాపకులు కె.వి.ఆర్.ఎన్.ఎస్.కొండయ్యరావు, వి.డేనియల్, సి.రవి, ఎల్.వెంకటేశ్వరరావు, డి.బ్రహ్మేశ్వరి, ఎన్.వి.సుబ్బారావులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.

సేవా గుణంతో ముందుకు సాగుదాం

క్రిస్మక్ కేక్ తినిపిస్తున్న బిషప్ జయరావు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా గుణంతో ముందుకు సాగాలని ఆర్సీఎం పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు అన్నారు. స్థానిక జేవీఆర్ నగర్‌లోని అమలోద్భవి కథెడ్రల్ చర్చి ఆవరణలో విచారణ రెక్టర్ రెవ ఫాదర్ ఐ.మైఖేల్ ఆధ్వర్యాన బుధవారం సెమీ క్రిస్మస్, కేరల్స్ పోటీలు నిర్వహించారు. యూత్ సర్వీసెస్ సీఈవో, మైనార్టీస్ ఏడీ కె.ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. క్రిస్టియన్ మైనార్టీ పర్యవేక్షకుడు హెచ్‌వీఎస్ మూర్తి, టి.ఇమ్మానియేలు, ఫాదర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు.. పోషక నిలయాలు!

సత్ఫలితాలిస్తున్న పెరటి తోటలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పోషణ వాటికలతో సత్ఫలితాలు సాధిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులను ఆరోగ్యవంతులుగా మారుస్తున్నారు. ఏలూరు నగరం, పెదపాడు ప్రాజెక్టు పరిధిలో 446 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. సొంత భవనాలుండి, పక్కన విశాల స్థలమున్న కేంద్రాల్లో పోషణ వాటికల(పెరటి తోటలు)కు శ్రీకారం చుట్టారు. తొలి విడతలో ఎంపిక చేసిన 176 చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. తోటల పెంపకానికి ఒక్కో కేంద్రానికి ప్రభుత్వం రూ.10 వేలు అందజేసింది.

✪ ఏలూరు రెండో పట్టణంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న స్థలంలో సాగవుతున్న పెరటి తోట ఇది. ఇక్కడి పచ్చని మొక్కలతో ఆహ్లాద వాతావరణంతో పాటు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈ తోటలో పెరిగిన తాజా కూరగాయలతో మధ్యాహ్న భోజనం తయారు చేసి.. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు వడ్డిస్తున్నారు. వారికి సమృద్ధిగా పోషకాలందుతున్నాయి.

రక్తహీనత తగ్గుదలకు ఉపయుక్తం

తోటలో పండిన కాయకూరలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రారంభించిన పెరటి తోటలు సత్ఫలితాలిస్తున్నాయి. పాలకూర, తోట కూర, మెంతికూర, వంగ, బెండ, కొత్తిమీర, గోరుచిక్కుడు, బీర, గోంగూర మొక్కలు సేంద్రియ పద్ధతుల్లో పెంచుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో.. అధికారుల సూచనలు, పర్యవేక్షణతో పోషణ విలువలున్న కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. వాటిని పిల్లలు, గర్భిణులు, బాలింతలకు మధ్యాహ్నం వేళ వండి వడ్డిస్తున్నారు. తద్వారా వారిలో రక్తహీనత తగ్గుదలకు దోహదం చేస్తున్నారు. 'ఎంపిక చేసిన పెరటి తోటలు మంచి ఫలితాలిస్తున్నాయి. పోషక విలువైన కూరగాయలు అందడంతో.. పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటున్నారు' అని ఏలూరు అర్బన్ ప్రాజెక్టు సీడీపీవో ఎ.పద్మావతి తెలిపారు.

రెండు ప్రాజెక్టుల వివరాలిలా..

ప్రాజెక్టులు	అంగన్‌వాడీ కేంద్రాలు	చిన్నారులు	గర్భిణులు/ బాలింతలు	పోషణ వాటికలు
ఏలూరు	205	10,355	2,500	66
పెదపాడు	241	11,043	1,076	110

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు (గ్రామీణ):	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? మోతేవారితోటలో పందుల బెడద ఎక్కువగా ఉంటోంది. చెత్తాచెదారాన్ని చిందరవందర చేసి.. ఇంటి పరిసరాల్ని అపరిశుభ్రం చేస్తున్నాయి. - రామకృష్ణ, స్థానికుడు

✔ సమస్య నా దృష్టికి రాలేదు. పందుల బెడద నివారణకు చర్యలు తీసుకుంటాం. - డి.శ్రీనివాసరావు, అదనపు కమిషనర్

? సందయ్య కాలనీకి వెళ్లే దారిలో వీధి దీపం వెలగడం లేదు. రాత్రివేళ సర్పాలు సంచరిస్తున్నాయి. రాత్రివేళ ఇంట్లో నుంచి బయటకొచ్చేందుకు భయపడుతున్నాం. - వెంకటరావు

✔ దీపానికి మరమ్మతు చేయిస్తాం. అవసరమైతే కొత్తది ఏర్పాటు చేయిస్తాం. - పవన్, విద్యుత్తు ఏఈ

? తంగెళ్లమూడి రోడ్డులో పైపులైను దెబ్బతింది. నీరు లీకై పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. - కృపాకర్

✔ సిబ్బందిని పంపి పైపులైనుకు బాగు చేయిస్తాం. నీటి వృథాను అరికడతాం. - అప్పలరాజు, డీఈఈ

? పాలగూడెం రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - రామారావు

✔ రహదారికి మరమ్మతులు చేయిస్తాం. చోదకులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - శేషుకుమార్, ర.భ.శా. ఏఈ

పెదపాడు, న్యూస్‌టుడే: ? తోటగూడెం- పునుకొల్లు మార్గంలోని ఏలూరు- కృష్ణా కాలువపై నిర్మించిన కల్వర్టు రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. రాత్రివేళ వారధి అంచులు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నాం. - నరేశ్, వాహనచోదకుడు

✔ కల్వర్టును పరిశీలిస్తాం. రక్షణ గోడలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - మురళీకృష్ణ, పీఆర్ ఏఈ

భీమడోలు, న్యూస్‌టుడే: ? స్థానిక హెచ్‌పీ గ్యాస్ గోదాము మీదుగా 16వ నంబరు జాతీయ రహదారిని కలుపుతూ నిర్మించిన రోడ్డు వెంబడి వీధి దీపాల్లేవు. - కె.వి.రామకృష్ణ

✔ ఇప్పటికే కొన్ని వీధి దీపాలున్నాయి. మిగతా చోట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.- తనూజ, పంచాయతీ కార్యదర్శి

సమర్థంగా విధుల నిర్వహణ: బడేటి

స్మార్ట్ ఫోన్ అందజేస్తున్న ఎమ్మెల్యే చంటి

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా అంగన్‌వాడీ కార్యకర్తలు సమర్థంగా పని చేయాలని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక పవరుపేటలోని విడిది కార్యాలయంలో సీడీపీవో పద్మావతితో కలిసి బుధవారం కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలోని 195 మందికి ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

శాస్త్రోక్తంగా శంకుస్థాపన.. పవరుపేట(ఏలూరు నగరం): పవరుపేట చదలవాడవారి వీధిలోని కాంచి కామకోటి పీఠం, హేలాపురి సంస్కృత వేద స్మార్త ప్రయోగ పాఠశాలలో గోశాల, యాగశాల, విద్యార్థుల వసతి భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే బడేటి చంటి బుధవారం శంకుస్థాపన చేశారు. ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, డివిజన్ ఇన్‌ఛార్జి సంధ్యసురేశ్ పాల్గొన్నారు.

పచ్చదనం పెంపుతో ఆరోగ్యం

గణపవరం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విరివిగా మొక్కలు నాటి, పచ్చదనం పెంపొందించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని లయన్ కాకరాల వేణుబాబు అన్నారు. సరిపల్లె ప్రాథమిక పాఠశాల-1 ప్రాంగణంలో గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన బుధవారం కొబ్బరి, మామిడి మొక్కలు నాటారు. లయన్స్ ప్రతినిధులు వినాయకం, సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం: చింతమనేని

చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

కొప్పాక(పెదవేగి) న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. కొప్పాక, పినకడిమి గ్రామాల్లోని పలువురు అనారోగ్య బాధితుల ఇళ్లకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. కొప్పాకలో పరసా నరసింహులుకు రూ.50 వేలు, పరసా రంగారావుకు రూ.40 వేలు, పినకడిమిలో మొర్ల సత్యవతికి రూ.20,227, భూతం మారెమ్మకు రూ.55 వేలు చొప్పున చెక్కులు ఇచ్చారు. ఆయా గ్రామాల్లోని వీధుల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటం చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ ఇంటిని ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుతారో.. గ్రామ వీధులనూ అంత శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.

జాతీయ పోటీలకు ఎంపిక

సాత్విక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక అగ్రహారంలోని కస్తూర్బా బాలికోన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎస్.సాత్విక జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల అన్నమయ్య జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మధ్యప్రదేశ్‌లో ఈ నెల 19 నుంచి 23 వరకు జరగనున్న అండర్-14 బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయిని కె.మాధవీలత, ఉపాధ్యాయులు, పీడీలు బుధవారం అభినందించారు.

మీటరుకు రక్షణ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వెంకటాపురం పంచాయతీ రామానగర్ కాలనీ పాఠశాల ప్రాంగణంలోని విద్యుత్తు మీటరు, ఫ్యూజులకు ఎట్టకేలకు రక్షణ పెట్టెలు ఏర్పాటు చేశారు. ఈ నెల 16న 'ప్రమాదానికి 'మీటరు' దూరంలో' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించి, సమస్య పరిష్కరించారు.

జీవ వైవిధ్యం అన్వేషణకు దోహదం

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

భీమడోలు, న్యూస్‌టుడే: జీవ వైవిధ్యం అన్వేషణకు మట్టి నమూనాలు దోహదపడతాయని మండల వ్యవసాయాధికారిణి ఎస్.పి.వి.ఉషారాణి అన్నారు. గుండుగొలను ఉన్నత పాఠశాల విద్యార్థులకు భూసార పరీక్షల మట్టి నమూనాల సేకరణపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ దారి.. ఛిద్రంగా మారి!

గణపవరం మండలం పిప్పర నుంచి భీమవరానికెళ్లే రాష్ట్రీయ రహదారిపై గోతులు బావులను తలపిస్తున్నాయి. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే రోడ్డు అధ్వానంగా మారింది. ప్రయాణికులు, చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్వహణ బాధ్యత గుత్తేదారునిదేనని.. వారం రోజుల్లో మరమ్మతులు చేయిస్తామని తాడేపల్లిగూడెం ర.భ.శా. ఏఈ రవిబాబు తెలిపారు. - న్యూస్‌టుడే, గణపవరం

నిప్పు.. తప్పని ముప్పు

ఏలూరు ఆర్ఆర్ పేట నుంచి నరసింహారావుపేట వరకు రైల్వే ట్రాక్ పక్కన చెత్తాచెదారం పడేస్తున్నారు. ఆ వ్యర్థాలకు ఆకతాయిలు నిప్పు పెట్టడంతో ట్రాక్‌ను ఆనుకొని.. రహదారిపై రాకపోకలు సాగించే చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి పొగ కమ్మేస్తుండటంతో.. రైలు ప్రయాణికులు, వాహనదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, ఆర్ఆర్‌పేట(ఏలూరు)

శిథిలమై.. కూలడానికి సిద్ధమై!

పెదవేగి మండలం ముండూరులోని ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. ఇక్కడ సుమారు 48 మంది చదువుతున్నారు. చిన్నపాటి వర్షానికీ భవనం పైకప్పు ఉరుస్తోంది. దీనికితోడు పెచ్చులూడి పడుతుండటంతో.. పిల్లలను బడికి పంపేందుకు తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన భవన నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదించినట్లు ప్రధానోపాధ్యాయుడు షరీఫ్ తెలిపారు. - న్యూస్‌టుడే, ముండూరు(పెదవేగి)

తగ్గిన నీరు.. తప్పని బేజారు

నిడమర్రు మండలం పెదనింద్రకొలను పంపుల చెరువులో నీరు తగ్గింది. అయ్యప్ప, భవానీ మాలధారులు సైతం స్నానాలు చేసేందుకు వీల్లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. శీతాకాలంలోనే చెరువులో నీరు తగ్గడంతో.. వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందోనని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెరువును జలాలతో నింపాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు

పొదులు.. ప్రమాద హేతువులు

గణపవరం మండలం కేశవరంలో విద్యుత్తు స్తంభానికి, వీధి దీపానికి పొదులు కమ్మేశాయి. సుమారు మూణ్నాలుగు మీటర్ల మేర తీగలు పాకడంతో.. ప్రమాదకరంగా మారింది. పొదులు విపరీతంగా పెరిగిపోవడంతో.. చిన్నపాటి గాలి వీచినా, విద్యుత్తు సరఫరా నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బందితో మాట్లాడి పొదులు తొలగింపజేస్తామని పంచాయతీ విస్తరణాధికారి సత్యనారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, గణపవరం

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

పెదపాడు, న్యూస్‌టుడే: వట్లూరు, భోగాపురం విద్యుత్తు ఫీడర్ల పరిధిలో చెట్లు కొమ్మల తొలగింపు, తీగల మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కేఎం అంబేడ్కర్ తెలిపారు. వట్లూరు, రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల పరిసర ప్రాంతాలకు సరఫరా ఉండదని బుధవారం పేర్కొన్నారు.

ఏలూరు గ్రామీణ: కొమడవోలు విద్యుత్తు ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత, తీగల నిర్వహణ కారణంగా గురువారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. మాదేపల్లి రోడ్డు, గాయత్రీనగర్, ప్రేమాలయం తదితర ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు.

పాముకాటుతో యువకుడి మృతి

పెదపాడు, న్యూస్‌టుడే: సత్యవోలుకు చెందిన గారా రాజేశ్(30) బుధవారం ఇంటి పెరట్లో పిచ్చిమొక్కలు తొలగిస్తుండగా పాముకాటుకు గురయ్యారు. ఆయన్ను కుటుంబీకులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని ఎమ్మెల్యే ప్రభాకర్, రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు సందర్శించి నివాళులర్పించారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	రాజు వెడ్స్ రాంబాయి
సాయి బాలాజీ	మోగ్లీ
బాలాజీ	అన్నగారు వస్తారు
సత్యనారాయణ 1	అఖండ 2
సత్యనారాయణ 2	అఖండ 2
సత్యనారాయణ 3	అఖండ 2
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	డ్రైవ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అఖండ 2

సృజన మేళవించి.. నమూనా రూపొందించి!

పాఠశాలల్లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

నిడమర్రు: నమూనాలు పరిశీలిస్తున్న ఎంఈవోలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని ఏలూరు డీవైఈవో నిమ్మగడ్డ రవీంద్రభారతి అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను ఎంఈవో-2 సాయిబాబుతో కలిసి ఆమె పరిశీలించారు.

దెందులూరు: స్థానిక గారపాటి హైమావతిదేవి జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈవో ప్రసాద్ ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనా ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి.

నిడమర్రు, గ్రామీణం: స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈవోలు అనురాధ, శేషగిరిరావు తిలకించారు. జిల్లా స్థాయి పోటీలకు 11 ప్రాజెక్టులను ఎంపిక చేశారు.

పెదపాడు: స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

భీమడోలు: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో సుస్థిర వ్యవసాయం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, పునరుత్పాదక శక్తి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వినోద గణితం, పరిశుభ్రత, ఆరోగ్యం, నీటి సంరక్షణ తదితరాలపై విద్యార్థులు నమూనాలు ప్రదర్శించారు. ఎంఈవో-1 ఇ.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయిని పద్మజ, అహ్మద్ తదితరులు పర్యవేక్షించారు.

ఉంగుటూరు: ప్రదర్శనను తిలకిస్తున్న డీవైఈవో రవీంద్రభారతి

భీమడోలు: భూమి కాలుష్యం నమూనా ప్రాజెక్టు వద్ద విద్యా శాఖాధికారులు

ఆరోగ్యానికి పొగ!

వరి వ్యర్థాలకు యథేచ్ఛగా నిప్పు

వట్లూరులో దట్టంగా వ్యాపించిందిలా..

వట్లూరు(పెదపాడు), న్యూస్‌టుడే: వాయు కాలుష్యంతో పర్యావరణానికి హాని వాటిల్లుతోంది. వట్లూరు గ్రామస్థులు రైతులు ఖరీఫ్, రబీలో ఎక్కువగా వరి పండిస్తారు. పంట పొలాల్లో పంట చేతికొచ్చాక, వ్యర్థాలకు నిప్పు పెట్టడం పరిపాటిగా మారింది. ఎండుగడ్డి తగలపడిపోతూ పొగ విపరీతంగా విస్తరిస్తోంది. సమీప నివాసాలకూ పొగ వ్యాపిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీనికితోడు మసి గాలి ద్వారా ఇళ్లు, పరిసరాలపై పడుతోంది. స్థానికులు విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం.

వాహనదారులకూ ఇబ్బందులు.. రహదారులపై పొగ విస్తరిస్తుండటంతో.. వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వాయు కాలుష్యం కారణంగా శ్వాస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. పంటల వ్యర్థాలు తగలపెట్టకుండా భూమిలోకి పంపిస్తే ఎరువుగా మారి పొలాలకు బలం చేకూరుతుందని పలువురు అన్నదాతలు పేర్కొంటున్నారు. 'పొలాల్లో పంట వ్యర్థాలు తగలపెట్టకుండా సేంద్రియ ఎరువుగా మార్చుకునే ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పిస్తాం. ఈ క్రతువులో సచివాలయ వ్యవసాయ సహాయకులను భాగస్వాములు చేస్తాం' అని మండల వ్యవసాయాధికారి షేక్ ఖాసిం తెలిపారు.

గంగానమ్మ సేవలో దర్శకుడు

వేణుగోపాల్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నిర్వాహకులు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: దక్షిణపు వీధిలో గంగానమ్మ జాతర నేత్రపర్వంగా కొనసాగుతోంది. సినీ నటుడు, దర్శకుడు తోట వేణుగోపాల్ మేడలోని అమ్మవార్లను బుధవారం దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పలువురు భక్తులు గంగానమ్మకు నైవేద్యాలు సమర్పించారు. ఏర్పాట్లను జాతర కమిటీ అధ్యక్షుడు శ్రీను, సభ్యులు పర్యవేక్షించారు.

ఆడ పిల్లలను వేధిస్తే శిక్ష తప్పదు: డీఎస్పీ

పెదవేగి: విద్యార్థులకు సూచనలిస్తున్న రాజశేఖర్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆడ పిల్లలను వేధిస్తే శిక్ష తప్పదని మహిళాపోలీసు స్టేషన్ డీఎస్పీ యు.రవిచంద్ర హెచ్చరించారు. స్థానిక అభ్యుదయ పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యాన బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల రక్షణకు రూపొందించిన చట్టాలపై సీఐ సుబ్బారావు అవగాహన కల్పించారు.

పెదవేగి(పెదపాడు): మంచి, చెడులపై విద్యార్థినులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సీఐ సీహెచ్ రాజశేఖర్ అన్నారు. పెదవేగి ఉన్నత పాఠశాల బాలికలకు బుధవారం గుడ్ టచ్- బ్యాడ్ టచ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవరైనా వేధిస్తే టోల్‌ఫ్రీ నంబర్లు 112, 181, 79934 85111కు ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. ఎస్సై హరిగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తలసీమియా పిల్లలను చదువులో ప్రోత్సహిద్దాం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తలసీమియా బాధిత పిల్లలను ఆటల్లో, చదువులో ప్రోత్సహించాలని చిన్న పిల్లల వైద్యురాలు వి.శ్రీదేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ తలసీమియా భవనంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీదేవి పాల్గొని రోగులను పరీక్షించారు. 10 మందికి రక్తమార్పిడి చికిత్స చేశారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఎం.బి.ఎస్.వి ప్రసాద్, వైద్యులు ఆల్బర్ట్, శ్రీనివాస్, యూవీఎన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సీసీఎల్ మంజూరు చేయండి: ఏపీటీఎఫ్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: వంద రోజుల కార్యాచరణలో భాగంగా సెలవు రోజుల్లోనూ పదో తరగతి విద్యార్థులకు తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామారావు, రెడ్డి దొర కోరారు. స్థానిక జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో బుధవారం డీఈవో వెంకట లక్ష్మమ్మను కలిసి అర్జీ అందజేశారు.

గాంధీ పేరు తొలగించడం తగదు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధిహామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం తగదని ఏపీ గాంధీ స్మారక నిధి ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఇందుకూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. ఈ నిర్ణయం జాతిపితను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధేయవాదులు, గ్రామీణాభివృద్ధికి తోడ్పడే దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఈ విషయం ఆమోదయోగ్యం కాదన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఏలూరు గ్రామీణ, విద్యా విభాగం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ భవనంలో పారా లీగల్ వాలంటీర్లకు, సెయింట్ థెరిసా కళాశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు.

స్వాతంత్ర్య సమరయోధుడికి నివాళి

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: గుండుగొలనులో స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి గ్రామస్థులు పూలమాల వేసి నివాళి అర్పించారు. పట్టాభి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు మామిళ్లపల్లి కాళీబాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ వి.వి.వి.భాస్కర్, హేమ సుబ్బారావు, సింహాద్రి సాయి, బి.వెంకట్, ఎ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

శేషాచలంపై హిమసోయగం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారు కొలువైన ద్వారకాతిరుమల శేషాచలంపై బుధవారం ఉదయం పొగ మంచు కమ్ముకుంది. తొమ్మిది గంటల వరకు కొండపై ఎటుచూసినా మంచు తెరలు కనువిందు చేశాయి. ఘాట్ రోడ్లు, అన్నదాన భవనం, ఆలయ పరిసరాలు, శివాలయం రాజగోపురం మంచుతో దోబూచులాడాయి.

ముక్కోటి ఏర్పాట్ల పరిశీలన

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో ముక్కోటి ఏర్పాట్లను ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ నెల 30న ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయంలో నిర్మిస్తున్న తాత్కాలిక క్యూలు, భక్తులు ఉత్తర ద్వారంలోకి వెళ్లే మార్గాలను డీఎస్పీ పరిశీలించారు. భక్తుల మధ్య ఎటువంటి తోపులాటలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకునేలా క్యూలు నిర్మించాలని సూచించారు. భీమడోలు సీఐ విల్సన్, స్థానిక ఎస్సై సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పారిజాతగిరిలో ధనుర్మాస పూజలు

జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, న్యూస్‌టుడే : ధనుర్మాస వ్రత పూజల్లో రెండో రోజైన బుధవారం గోకుల తిరుమల పారిజాత గిరిలో గోదాదేవికి విశేష పూజలు చేశారు. వేకువ జామున తీర్థపు బిందె సేవతో కార్యక్రమాలను బుధవారం ప్రారంభించారు. అనంతరం నిత్య ఆరాధన తదితరాలు నిర్వహించారు. రెండో రోజు పాశురాలను రవికుమారాచార్యులు భక్తులకు వివరించారు. వికాస తరంగిణి ప్రతినిధులు, ఈవో కలగర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ● తూర్పుయడవల్లి రామాలయంలోని గోదాదేవి ఉపాలయంలో తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు.

రాగితీగల చోరీ ఆపేవారేరీ?

చింతలపూడి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రాగి చోరులు పేట్రేగిపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా నియంత్రికలను ఎత్తుకెళ్లి రాగి తీగను అమ్ముకుంటున్నారు. వేల రూపాయల కోసం లక్షల విలువైన సంపదను ధ్వంసం చేస్తున్నారు. బోరుల ద్వారా సాగు చేసే రైతులు ఈ కేటుగాళ్ల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.

● లింగపాలెం మండలం అన్నపనేనివారిగూడేనికి చెందిన బొల్లినేని దూండీ అనే రైతుకి చెందిన పొలంలో గత నెలలో మూడు పరివర్తకాలు చోరీకి గురయ్యాయి. జూన్ నెలలో సైతం ఒక నియంత్రికను దుండగులు పగలగొట్టి రాగి తీగలు దొంగిలించారు.

యర్రంపల్లిలో దుండగులు పగలగొట్టిన నియంత్రిక

భారీ నష్టం

జిల్లాలో సుమారు 70వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉంటే 43వేలు జంగారెడ్డిగూడెం డివిజన్‌లోనే ఉన్నాయి. టి.నరసాపురం, చింతలపూడి మండలాల్లోనే 15వేలకు పైగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. మెట్ట రైతులకు వ్యవసాయ బోర్లే సాగునీటికి ప్రధాన ఆధారం. విద్యుత్తు నియంత్రికల చోరులు రైతుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. రూ.పది వేల విలువ చేసే రాగితీగ, ఆయిల్ కోసం రైతుకు రూ.1.80 లక్షల నష్టం కలిగిస్తున్నారు. మరో వైపు విద్యుత్తుశాఖకూ తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

2024 నుంచి

ప్రాంతం	చోరీల సంఖ్య
బుట్టాయిగూడెం	5
చింతలపూడిల	24
జంగారెడ్డిగూడెం	22
జీలుగుమిల్లి	9
కామవరపుకోట	22
కొయ్యలగూడెం	27
టి.నర్సాపురం	38
వీటి విలువ	రూ.3.47 కోట్లు

రైతుల అవస్థలు

నియంత్రికలను ధ్వంసం చేస్తుండటంతో నీరు అందక పంట ఎండుతోంది. పెట్టుబడి కూడా నష్టపోవాల్సి వస్తుంది. మరో వైపు ట్రాన్స్‌ఫార్మర్‌కు దరఖాస్తు చేసుకోవాలి. అది ఎప్పుడొస్తుందో తెలియదు. అత్యవసరంగా కావాలంటే సిబ్బంది చేయి తడపాల్సిందే.

ప్రత్యేక నిఘా పెట్టాం..

విద్యుత్తు నియంత్రికల చోరీకి పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా పెట్టాం. దీనిపై విద్యుత్తు సిబ్బందితో పలుమార్లు సమావేశాలు నిర్వహించాం. ప్రజలకు ఎవరిపైనైనా అనుమానం ఉంటే సమాచారం అందించాలి.

-క్రాంతికుమార్, సీఐ, చింతలపూడి.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..

జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

పోలవరం, న్యూస్‌టుడే: ? పట్టిసీమ ఎస్సీపేటను అనుకుని ఉన్న పంట పొలాల్లోకి గ్రామంలోని మురుగు నీరు వచ్చి చేరుతోంది. పంచాయతీ వారికి చెప్పినా పట్టించుకోవడం లేదు. **- టి.నాగేశ్వరరావు, రైతు, పట్టిసీమ**

✔ వెంటనే పరిశీలించి మురుగు నీటికి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటాం **- రాజారావు, కార్యదర్శి**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? వెలమపేట కాలనీలో కుళాయిల చుట్టు మురుగునీరు నిలుస్తోంది. రోజుల తరబడి మురుగు నిలుస్తుండటంతో తాగునీరు పట్టుకునేందుకు అవకాశం ఉండటం లేదు. **- రాఘవరావు, స్థానికుడు**

✔ కుళాయిల వద్ద మెరక చేసి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక ఎస్సీ కాలనీలో చాలా చోట్ల పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. డ్రెయిన్‌లో పూడిక తీసి రోజులపాటు అక్కడే వదిలేస్తున్నారు. **- ఎం.శ్రీనివాస్, స్థానికుడు**

సమాధానం: పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం. **- కిరణ్‌కుమార్, ఎంపీడీవో**

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ? బుట్టాయగూడెం-దొరమామిడి మార్గంలో దుద్దుకూరు కూడలి మలుపుల వద్ద రహదారిపై ప్రమాద హెచ్చరిక బోర్డులు లేక రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- వాహనదారులు**

✔సత్వరమే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **- హరికృష్ణ, ర.భ.శాఖ డీఈ**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ?మెరకవీధిలో పోస్టాఫీసుకు వెళ్లే మార్గంలోని మలుపు ప్రమాదకరంగా మారింది. **- కృష్ణ, చింతలపూడి**

✔ మలుపులో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

శ్రీవారి సేవలో నటి సుహాసిని

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో బుల్లితెర నటి సుహాసిని బుధవారం సందడి చేశారు. ముందుగా ఆమె స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఆలయ పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె అభిమానులతో సెల్ఫీలు దిగారు. అనంతరం గోశాలను దర్శించి అక్కడ గజలక్ష్మితో ఫొటోలు దిగుతూ సందడి చేశారు.

నందీశ్వరునికి క్షీరాభిషేకం

కామవరపుకోట, న్యూస్‌టుడే: పురాతన తడికలపూడి శ్రీగాంగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వరునకు క్షీరాభిషేకం చేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల నిమిత్తం కొయ్యలగూడెం టౌన్, పరింపూడి, అంకాలగూడెం, రేపల్లెవాడ, గవరవరం, చొప్పరామన్నగూడెం గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎస్.వి.రామారావు చెప్పారు.

క్విజ్ పోటీల్లో మెరిసి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం స్థానిక శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. 7 నుంచి 10 తరగతుల విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జిలో క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్.ప్రజిత్ పాల్, పి.మేఘన, యశ్విన్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల ఏవో కోన శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయినులు శిరీష, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీచైతన్య ఏవో కోన శ్రీనివాస్

శ్రీ రామచంద్రలో.. స్థానిక శ్రీరామచంద్ర ఆంగ్ల మాధ్యమ పాఠశాలలోనూ 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్‌లో ఎన్.సాక్షి, బి.రామ్ చరణ్, డి.కార్తీక్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ ఎ.ఉమా మనోహరి, హైస్కూల్ ప్రిన్సిపల్ టి.హిమ బిందు, ప్రైమరీ ప్రిన్సిపల్ ఎం.రాధిక విజేతలకు బహుమతులు అందజేశారు.

శ్రీరామచంద్ర ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో..

5జీ ఫోన్ల పంపిణీ

చింతలపూడి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందరికీ 5జీ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. క్లస్టర్ పరిధిలోని 298 మంది అంగన్వాడీ టీచర్లకు స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ 5జీ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.

వైద్య సదుపాయాల మెరుగుకు రూ.20 కోట్లు మంజూరు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఆరోగ్య శాఖ ద్వారా ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లిలోని జనసేన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నిధులతో నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్, ఆరోగ్య ఉప కేంద్రాలకు భవనాల నిర్మాణం, పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పన పనులు చేయనున్నట్లు పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు

రహదారిపై ఆక్రమణల తొలగింపు

మహిళ మృతి ఘటనతో కదిలిన పోలీసు, పురపాలక అధికారులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం రోడ్డులో ట్రాఫిక్‌కు అడ్డుగా ఉన్న ఆక్రమణల తొలగింపు పనులు బుధవారం సాయంత్రం పోలీసు, పురపాలక అధికారులు చేపట్టారు. బుట్టాయగూడెం రోడ్డులోని ఎస్బీఐ సమీపంలో గుంత కారణంగా మంగళవారం బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెం గ్రామానికి చెందిన మహిళ మంగ (50) ద్విచక్ర వాహనం నుంచి అదుపు తప్పి కింద పడటం, ఆమె పైనుంచి లారీ దూసుకెళ్లిన ఘటన చోటు చేసుకున్న విషయం విదితమే. ఈ ప్రమాదంలో మంగ అక్కడికక్కడే చనిపోయారు. దీంతో ఏఎస్పీ సుస్మిత, సీఐ సుభాష్, పురపాలక కమిషనర్ కె.వి.రమణ ట్రాఫిక్‌కు అడ్డుగా ఉన్న ఆక్రమణల తొలగింపుపై దృష్టి పెట్టారు. బుట్టాయగూడెం రోడ్డులోని చాలా ఆక్రమణలు తొలగించారు. వీధి వ్యాపారులు, దుకాణదారులు ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

మున్సిపల్ కమిషనర్, సీఐలకు సూచనలిస్తున్న ఏఎస్పీ సుస్మిత

విద్యుత్తు స్తంభాలు సరిచేశారు

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద అఖండ గోదావరి కుడి గట్టు వెంబడి పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను సోమవారం ట్రాన్స్‌కో సిబ్బంది సరిచేసే పనులు ప్రారంభించారు. 365బీబీ జాతీయ రహదారి వెంబడి నిత్యం రాకపోకలు సాగించే మండల అధికారులు స్తంభాలు గురించి పట్టించుకోవడం లేదంటూ.. ఈనెల 14న 'ఈనాడు'లో 'పడిపోతే ప్రమాదం.. తీగలే ఆధారం' శీర్షికన వచ్చిన వార్తపై విద్యుత్తు అధికారులు స్పందించారు. మొత్తం గట్టు వెంబడి ఒరిగిన స్తంభాలు తిరిగి నిలబెడుతున్నట్లు పోలవరం ట్రాన్స్‌కో ఏఈ కె.మోహనరావు చెప్పారు.

దిల్లీ వెళ్లిన ఐటీడీఏ పీవో

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ పీవో రాములు నాయక్ బుధవారం ఉదయం దిల్లీ వెళ్లారు. అక్కడ జాతీయ ఎస్టీ కమిషన్ ప్రతినిధులతో గురువారం జరగనున్న సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు ఐటీడీఏ అధికారులు తెలిపారు.

తుప్పల మధ్య రైతు బజార్

పోలవరం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులు రూ.13.34 లక్షలతో పోలవరంలో రైతు బజార్ కోసం నిర్మించిన భవనం తుప్పల్లో కలిసిపోతుంది. కర్షకులు పండించిన కూరగాయలు నేరుగా తీసుకొచ్చి అమ్మడం ద్వారా వారికి గిట్టుబాటు ధరతోపాటు కొనుగోలుదారులకు తక్కువ ధరకు లభిస్తాయని తెదేపా ప్రభుత్వం 2014-19లో రైతు బజార్లను ప్రారంభించింది. ఈలోగా ప్రభుత్వం మారడంతో ఆ భవనం గురించి పట్టించుకున్న నాథుడు లేకపోవడంతో తుప్పల్లో కలిసిపోతోంది.

గుంపుగా ఉంటూ.. వణుకు పుట్టిస్తూ..

● వేలేరుపాడుకు చెందిన బి.పుణ్యవతి, ఆమె మనవడు సన్విత్ కిరాణా దుకాణానికి వెళ్తుండగా.. కుక్కలు వారిపై ఎగబడి.. ఇద్దర్నీ కరిచాయి. స్థానికులు చూసి.. బెదర కొట్టడంతో వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

● ఇటీవల యర్రబోరుకు చెందిన దుర్గాప్రసాద్ గ్రామంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. వీధి కుక్క వెంటబడింది. ఆయనపై పడి కరిచి గాయపరిచింది. అదే కాకుండా వాహనం అదుపు తప్పడంతో తీవ్రంగా గాయపడ్డారు. కోలుకోవడానికి సుమారు నెల రోజులు పట్టిందని ఆయన వాపోయారు.

వేలేరుపాడులో రోడ్డుపై ఇలా..

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలంలో కుక్కల బెడద రోజు రోజుకూ ఎక్కువవుతోంది. ప్రజలపైకి ఎగబడి మరీ దాడి చేస్తున్నాయి. వేలేరుపాడు అంబేడ్కర్ నాలుగు రోడ్ల కూడలి వద్ద ఈ నెల 10న 13 మందిని ఓ వీధి కుక్క కరిచింది. గుంపులుగా రోడ్లపై సంచరిస్తూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. బూదేవిపేట, వేలేరుపాడు, నాగులగూడెం, యర్రబోరు మాంసం దుకాణాల వద్ద వీటి సంచారం ఎక్కువగా ఉంది. రోడ్లపై వెళ్తున్న వాహనాలను చూస్తే మీదకు ఎగబడుతున్నాయి. దీంతో వాహనాలు అదుపు తప్పి చోదకులు కింద పడుతున్నారు.

చతికిలపడిన స్వచ్ఛ సంకల్పం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గవరవరం పంచాయతీలో స్వచ్ఛ సంకల్పం చతికిలపడింది. చెత్త సేకరణ అస్తవ్యస్తంగా తయారైంది. పంచాయతీ విభజన అంశంపై బిన్నాభిప్రాయాల నేపథ్యంలో న్యాయస్థానంలో వ్యాజ్యం కారణంగా ఎన్నికలు జరగక పంచాయతీ పాలన కుంటుపడింది. నిధులు రాక, ఆదాయం లేక కనీసం పారిశుద్ధ్య పనుల నిర్వహణకు యంత్రాంగం దిక్కులు చూస్తోంది. డ్రెయిన్లలో పూడిక ఏర్పడి దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. క్లాప్ మిత్ర, ట్యాంకు ఆపరేటర్లకు వేతన బకాయిలు చెల్లించలేని స్థితిలో పనులు పడకేశాయి. ఇటీవల పలువురు ట్యాంకు ఆపరేటర్లు విధులకు దూరమయ్యారు. చెత్త సేకరణ కోసం గతంలో ప్రభుత్వం సరఫరా చేసిన రిక్షాలు మూలనపడ్డాయి. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో జి.సతీష్ మాట్లాడుతూ పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

చెత్తసేకరణ కేంద్రం సమీపంలో మూలనపడిన చెత్త రిక్షా ఇలా..

కొత్త ఉపాధ్యాయులకు జీతాల్లేవ్

నిరసన తెలుపుతున్న సంఘ సభ్యులు

కుక్కునూరు, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీ 2025 ద్వారా ఎంపికైన కుక్కునూరు మండలంలో పనిచేస్తున్న 71 మంది ఉపాధ్యాయులకు మూడు నెలలుగా జీతాలు లేవని యూటీఎఫ్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆ శాఖ ప్రతినిధులు స్థానిక ఎంఈవో కార్యాలయం ఎదుట బుధవారం కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. జీతాలు చేయాల్సిన సమయంలో ఎంఈవో ఆకస్మికంగా బదిలీ కావటంతో ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు కూడా డిసెంబర్ నెల జీతాలు వేయాలంటే ఎంఈవో అవసరం ఉంటుందన్నారు. నాలుగు నెలల కిందటే ఇక్కడకు పూర్తిస్థాయి ఎంఈవోను నియమించిన అధికారులు వెంటనే బదిలీ చేయటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెల్లడించారు.

బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుదాం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వసతి గృహాల్లోని బాలలకు మెరుగైన సదుపాయాలు కల్పించి, వారి అభిరుచులకు అనుగుణంగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా బాలల సంరక్షణాధికారిణి సీహెచ్ సూర్యచక్రవేణి సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో వసతి గృహాల స్వచ్ఛంద సంస్థ సభ్యులకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం

రాజానగరంలో విద్యార్థినులతో మాట్లాడుతున్న బొజ్జిరెడ్డి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్యం విషయంలో సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి ఆదేశించారు. బుట్టాయగూడెం మండలం రాజానగరం బాలికల ఆశ్రమ, కేఆర్‌పురం బాలుర గురుకుల పాఠశాలలు, కేఆర్‌పురం పీహెచ్‌సీ, గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు జగన్నాథరావు, ఉప విద్యాశాఖాధికారి రవిప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఛైర్మన్ కేఆర్‌పురంలో ఐటీడీఏ అతిథిగృహంలో రాత్రి బస చేశారు.

బాల్య వివాహాలు లేని సమాజం రావాలి..

ఐసీడీఎస్ జిల్లా అభివృద్ధి అధికారి శారద

కుక్కునూరు, న్యూస్‌టుడే: బాల్యవివాహాలను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని ఐసీడీఎస్ జిల్లా అభివృద్ధి అధికారిణి శారద అన్నారు. బుధవారం కుక్కునూరులోని ఓ ప్రార్థనాలయంలో ఐసీడీఎస్ కుక్కునూరు ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. బాల్య వివాహ రహిత సమాజం కోసం అంతా పనిచేయాలని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశానికి హాజరైన 160 మంది అంగన్‌వాడీలకు విధులు, కేంద్రాల నిర్వహణ విషయాలపై సూచనలు చేశారు. ● ప్రభుత్వానికి సంబంధించిన ఓ సమావేశాన్ని ఓ మత సంబంధ ప్రార్థనాలయంలో ఏర్పాటు చేయటంపై భాజపా నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి ఫిర్యాదు చేయనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

మాట్లాడుతున్న శారద

ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

కుక్కునూరు, న్యూస్‌టుడే: అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ల నుంచి అధికార భాజపా ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యంగా మారుస్తోందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా (మాస్ లైన్) జిల్లా కార్యదర్శి ఎస్.కె.గౌస్ అన్నారు. బుధవారం ఆ పార్టీ డివిజన్ సమావేశం లచ్చిగూడెం గ్రామంలో జరిగింది. ప్రధానమైన 29 లేబర్ కోడ్లు రద్దుచేసి, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లు అమల్లోకి తెచ్చారని వివరించారు.

రవికార్తీక్‌కు ఘన సత్కారం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: దుబాయ్‌లో జరిగిన ఏసియన్ యూత్ పారా గేమ్స్ ఈత పోటీల్లో మూడు బంగారు, మూడు వెండి పతకాలు సాధించిన స్విమ్మర్ బుడిగిన రవి వీరవెంకట భవాని కార్తీక్ మన దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారని లయన్స్ క్లబ్ జంగారెడ్డిగూడెం అధ్యక్షుడు దాసరి శేషకుమార్ తెలిపారు. ఈతలో ప్రతిభ చూపి అంతర్జాతీయ పతకాలు సాధించిన రవికార్తీక్‌ను బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శేషుకుమార్ మాట్లాడారు.

వెదురు కర్రలు తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం అటవీ రేంజి పరిధిలోని అంతర్వేదిగూడెం బీట్ నుంచి వెదురు గడలు తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు రేంజి అధికారి దుర్గాకుమార్ బాబు తెలిపారు. ట్రాక్టర్ యజమానితో పాటు అక్రమ రవాణా దారులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వీటిని సబ్ డీఎఫ్‌వో వద్ద హాజరు పరుస్తామన్నారు.

అపరాధ రుసుం.. ఇటీవల జంగారెడ్డిగూడెంలో పోలీసు అధికారులు పట్టుకున్న కలప ట్రాక్టర్లు, లారీలకు అపరాధ రుసుం విధించినట్లు ఆర్ఐ దుర్గాకుమార్ బాబు తెలిపారు. పోలీసులు రెండు రోజుల పాటు నిర్వహించిన తనిఖీల్లో వేప, జీడిమామిడి తదితర కలప తరలిస్తున్న 4 ట్రాక్టర్లు, మూడు లారీలు పట్టుకున్నారు. ఒక్కో ట్రాక్టరుకు రూ.18,925 చొప్పున, లారీకి రూ.25,228 చొప్పున అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు.

దాబా హోటల్ నిర్వాహకులపై దాడి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : లక్కవరంలో దాబా హోటల్ నిర్వహిస్తున్న తండ్రీ కొడుకులు దల్లి శ్రీను, భాస్కర్‌లపై దాడికి పాల్పడిన ఆరుగురిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై జబీర్ తెలిపారు. దాబా హోటల్‌లో మంగళవారం రాత్రి రోటీ కోసం వచ్చిన ఆరుగురు యువకులకు నిర్వాహకులకు మధ్య వివాదం చోటు చేసుకుందన్నారు. ఇందుకు సంబంధించి పంగిడిగూడెం గ్రామానికి చెందిన మానుకొండ అశోక్, చీకట్ల మంగరాజు, కోసాల ప్రవీణ్‌కుమార్, మానుకొండ నాగరాజు, మానుకొండ రమేష్, గుడే నితిన్‌పై కేసు నమోదు చేశామని చెప్పారు.

'పేదలపై కేంద్రం కుట్ర..' **చింతలపూడి పట్టణం, జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే:** పేదలకు మేలు చేసే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కేంద్రం కుట్ర చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బిల్లు రద్దుకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతలపూడిలో బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జంగారెడ్డిగూడెం తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు.

పిల్లల్లో శాస్త్రీయ ఆలోచనలకు దోహదం.. **పోలవరం, చింతలపూడి, న్యూస్‌టుడే:** పాఠశాలల్లో ఏర్పాటు చేసే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచుకోవడానికి ఉపయోగపడతాయని పోలవరం-1 ఎంఈవో ఎల్.సత్యనారాయణ అన్నారు. పోలవరం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన ప్రారంభించి, ప్రసంగించారు. కార్యక్రమంలో పోలవరం-2 ఎంఈవో వీఎస్ఎన్.మూర్తి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. చింతలపూడిలోని బాలికోన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించినట్లు ఎంఈవో కిరణ్‌బాబు తెలిపారు.

పుస్తకావిష్కరణ.. **జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే :** రచయిత సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా పుస్తకాన్ని బుధవారం జంగారెడ్డిగూడెంలో ఆవిష్కరించారు. స్థానిక ఏపీఈపీడీసీఎల్ ఈఈ షేక్ పీర్ అహ్మద్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకుడు మల్లవరపు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కూటమి నాయకులు నంబూరి రామచంద్రరాజు, షేక్ ముస్తఫా, మద్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం.. **కొయ్యలగూడెం, న్యూస్‌టుడే:** కొయ్యలగూడెం మండల పరిషత్తు నిధులు రూ.ఐదు లక్షలతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను ఎంపీపీ గంజిమాల రామారావు బుధవారం ప్రారంభించారు. పాత పంచాయతీ కార్యాలయం పక్క మార్గంలో సీసీ రోడ్డు నిర్మిస్తున్నామని ఎంపీపీ ఈ సందర్భంగా తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం.. **జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే :** జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని బుధవారం అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన స్థానిక సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పది మంది విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.

అవి ఇవి అన్నీ

ప్రచార పత్రాలను చూపుతున్న నాయకులు

స్వదేశీ వస్తువులను వినియోగించాలి

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వినియోగించాలని భాజపా రాష్ట్ర కమిటీ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. ఆత్మనిర్భందన్ కార్యక్రమం కింద కామయ్యపాలెంలో స్వదేశీ వస్తువులను వినియోగించాలని కోరుతూ బుధవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

పోలవరాన్ని ప్రత్యేక ఆదివాసీ జిల్లాగా ప్రకటించాలి.. **కుక్కునూరు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, కామవరపుకోట, న్యూస్‌టుడే:** ఏలూరు, అల్లూరి జిల్లాల్లోని మన్యం ప్రాంతం అంతటినీ కలిపి ప్రత్యేక ఆదివాసీ జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు కోరింది. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటవుతున్న పోలవరం జిల్లాలో ఈ మన్యం ప్రాంతం అంతటికీ చోటు కల్పించాలన్నారు. ఈ మేరకు బుధవారం కుక్కునూరులో ప్రదర్శన చేశారు. టి.నరసాపురం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి తహసీల్దారు కార్యాలయాల వద్ద ధర్నా చేశారు. ● ఏపీ ఆదివాసీ ఐకాస అల్లూరి సీతారామరాజు జిల్లా ఛైర్మన్ రామారావుదొర నేతృత్వంలోని నాయకుల బృందం బర్రింకలపాడులో ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిసి వినతిపత్రం అందజేశారు.

బాలిక వైద్యానికి ఆర్థిక సహాయం అందజేత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అంతర్వేదిగూడేనికి చెందిన బాలిక తన్వి చలి కాగుతూ శరీరం కాలి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వైద్యం కోసం జీలుగుమిల్లి పీహెచ్‌సీలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్, ఆయన స్నేహితులు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

ధనుర్మాస వేడుకలు ప్రారంభం

పూజలందుకుంటున్న జగన్నాథస్వామి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: చిన్న పూరీగా ప్రసిద్ధి చెందిన వడాలి బలరామ సహిత జగన్నాథస్వామి ఆలయంలో ధనుర్మాస వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. స్వామివారికి విశేష పూజలు చేశారు. తిరుప్పావై సేవ, విష్ణుసహస్ర పారాయణం, దీపాలంకరణ నిర్వహించారు. ప్రవచన కర్త మంటపాల బసవయ్య చేసిన భగవద్గీత ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయనను ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు సత్కరించారు.

లీజుకు దాసాంజనేయ దేవస్థానం భూమి

భూమిని చదును చేయిస్తున్న సీతారామయ్య

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని దాసాంజనేయ దేవస్థాన భూమిని 11 సంవత్సరాల లీజుకు ఇచ్చేందుకు ఈ ప్రొక్యూర్‌మెంట్ టెండర్లను త్వరలో పిలుస్తున్నట్లు నూజివీడు గ్రూప్ ఆలయాల ఇన్‌ఛార్జి, జలివే ఈవో పామర్తి సీతారామయ్య తెలిపారు. బుధవారం హనుమాన్ జంక్షన్ రహదారిలో ఆర్ఎస్ నం.880-1లో ఉన్న 1.22 ఎకరాల భూమిని చదును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ భూమి తమ స్వాధీనంలో ఉందన్నారు. ఎటువంటి ఆక్రమణలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోదండ రాముడి గ్రామోత్సవం

చాట్రాయి, న్యూస్‌టుడే: అపర భద్రాద్రి చనుబండ కోదండ రామాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని గ్రామోత్సవం బుధవారం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పుప్పాల యల వెన్నకేశవరెడ్డి ఉత్సవాలను ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. జనవరి 15న సంక్రాంతి వరకు ఉత్సవాలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలకు మూలం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పరిమితికి మించిన మనుషులతో ప్రయాణం ప్రమాదకరమని ఎస్సై కె.శుభశేఖర్ స్పష్టం చేశారు. ఆగిరిపల్లి మండలంలోని ఆటో డ్రైవర్లకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రజల భద్రతే లక్ష్యంగా వాహనాలను నిర్వహించాలని సూచించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలకు మూలం అన్నారు. రహదారి నిబంధనలు పాటించని ఆటో చోదకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

తరగతి గదిలో నేర్చుకుని.. ఉద్యాన పంటల పరిశీలనలో విద్యార్థులు
క్షేత్ర స్థాయిలో నేర్పుతూ..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: డీఎస్ హర్టికల్చర్(డా.వైఎస్సార్ యూనివర్సిటీ) విద్యార్థులు క్షేత్ర స్థాయి పర్యటనను పొందేందుకు నూజివీడు మామిడి పరిశోధనా స్థానానికి వచ్చారు. ఆగిరిపల్లి, వట్టమాను, బొప్పనమెట్లలో పంట పొలాలను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు తోటల నిర్వహణ, మొక్కల సాగు విధానాలు, నర్సరీ ఏర్పాట్లు, ఆధునిక సాగు సాంకేతికతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిపుణుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు వివిధ పంటల మెరుగుదల దశలు గమనించి, ఎరువుల వినియోగం, నీటి పారుదల పద్ధతులు, కీటక నియంత్రణ వంటి అంశాలపై అవగాహన పొందారు. రైతులకు వివిధ అంశాలపై సలహాలను సూచనలు అందించారు. తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాలు ప్రాక్టికల్‌గా ఎలా అమలు అవుతాయో తెలుసుకునే అవకాశం లభించిందని విద్యార్థులు తెలిపారు. భవిష్యత్తులో రైతులకు సరైన సలహాలు ఇవ్వడానికి ఈ అనుభవం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇటువంటి పర్యటనలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి వ్యవసాయ రంగంపై మరింత ఆసక్తిని పెంచుతాయని అధ్యాపకులు వివరించారు.

సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు ప్రయోజనం

పురుగు మందులు పిచికారీ చేసే మామిడి రైతుల కంటే సేంద్రియ పద్ధతిలో సాగు చేసే మామిడి తోటలు బాగుంటున్నాయి గుర్తించాం. ముందస్తుగా కాయల కోసం నిషేధిత ఉత్పత్తుల పిచికారీ సరైన పద్ధతి కాదని రైతులకు తెలిపాం. జీవామృతం వంటి వాటిని వినియోగిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపాం. - కేవీ ప్రభాస్, సీహెచ్ ఆనంద్, కె.అరవింద్

గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

ఖర్చు పెరుగుతోంది.. నాణ్యత తగ్గుతోంది

రైతులు అధికంగా ఖర్చు పెడుతున్నట్లు గుర్తించాం. వ్యాపారి చెప్పారని అవసరం లేని మందులను పిచికారీ చేస్తున్నారు. మందుల అతి వాడకం ఇక్కట్ల పాల్జేస్తుందని రైతులకు తెలిపాం. మామిడిని వదిలి కొందరు ఆయిల్‌పామ్ వైపు దృష్టి పెడుతున్నారు. - కె.స్టీవెన్, బి.జ్ఞానేంద్ర బాలాజి, కె.అశ్రిత్

పురుగు మందులు పిచికారీ చేశాం..

తోటల్లో రైతులతో పురుగు మందులు పిచికారీ ఎంత నష్టమో తెలిసింది. సాధారణ మందులను వినియోగిస్తే పురుగులు చనిపోవడం లేదని చెబుతున్నారు. దీనికి సేంద్రియం వైపు దృష్టి సారించడమే రైతుల కర్తవ్యమని వివరించాం. డెమో ద్వారా రైతులకు అవగాహన కల్పించాం. - జి.యువరాజ్, కె.ఆకాశ్, జె.శివరామకృష్ణ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

స్పందనకు వందనం

స్తంభాన్ని సరిచేశారు.. **ముసునూరు, న్యూస్‌టుడే:** ముసునూరు మండలం చింతలవల్లి నుంచి చెక్కపల్లి వైపు వెళ్లే రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది. చింతలవల్లికి చెందిన కిశోర్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను ఏఈ గౌరునాయుడు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన స్తంభాన్ని సరి చేసి సమస్యను పరిష్కరించారు.

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని సీతనపల్లి రామాలయం వీధిలో పంచాయతీ దీపాలు సక్రమంగా వెలగడం లేదని స్థానికుడు విశ్వనాథం 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో కుమారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె వెలగని వాటి స్థానంలో కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.

విద్యార్థుల ఉన్నతికి మార్గం చూపే ప్రతిభా పాటవ పోటీలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తుకు, ఉన్నతికి ప్రతిభా పాటవ పోటీలు మార్గం వేస్తాయని నూజివీడు శారద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ ఎం.ఇజ్రాయిల్ తెలిపారు. బుధవారం పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానం ఎం.రాజ విఘ్నేశ్(9వ తరగతి), ద్వితీయ - ఎ.రామ చరణ్(ఏడో తరగతి), తృతీయ పి.వేదోత్తం(8వ తరగతి) సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ ఇజ్రాయెల్, పాఠశాల ఏవో వెంకట్రావు చేతుల మీదుగా బహుమతులు అందించారు.

శారద కళాశాలలో బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆరుగురికి సమానమైన మార్కులు రావడంతో ద్వితీయ రౌండ్ పరీక్షలు నిర్వహించారు. ముగ్గురికి హెడ్, టెయిల్ వేశారు. ఈ పోటీలకు కోఆర్డినేటర్‌గా అధ్యాపకుడు ఎం.వేణు వ్యవహరించారు. ప్రథమ స్థానం నాయుడు రామ్‌చరణ్, (ద్వితీయ ఎంపీసీ), ద్వితీయ స్థానం చిట్రోజు షణ్ముఖ ప్రియ(ప్రథమ ఎంపీసీ), తృతీయ స్థానం గరిసేపల్లి జశ్వంత్ సాయి(ద్వితీయ ఎంపీసీ) సాధించారు. వీరికి ప్రిన్సిపల్ నాగబాబు చేతులు మీదుగా బహుమతులు అందించారు.

ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించాల్సిందే: సబ్‌కలెక్టర్

మాట్లాడుతున్న వినూత్న, పక్కన ప్రసాద్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నియమాలను విధిగా అందరూ పాటించాల్సిందేనని నూజివీడు సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న స్పష్టం చేశారు. బుధవారం నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయంలో దశాబ్దకాలం తరువాత ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. సబ్‌కలెక్టరు మాట్లాడుతూ ప్రతి నెల 17న సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిద్దామని తెలిపారు. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నూజివీడులో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను వ్యాపార సంస్థల యజమానులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులకు చూపించారు. ప్రైవేటు పాఠశాలల బస్సులు ఒక్కసారే రావడం, బార్ అండ్ రెస్టారెంట్ వద్ద వాహనాలను రహదార్లపై నిలపడం, బ్యాంకులు వద్ద అండర్ గ్రౌండ్ పార్కింగ్‌ను వినియోగించక పోవడం, షాపుల వద్ద లోడింగ్, అన్‌లోడింగ్, డ్రెయిన్లు ఆక్రమించడం తదితరాలు చర్చకు వచ్చాయి. తోపుడు బండ్ల వ్యాపారులు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు ఎక్కడ పడితే అక్కడ నిలపడం ట్రాఫిక్‌కు అవరోధంగా గుర్తించారు. వీటన్నింటిని విధిగా అందరం కలిసి పరిష్కరించుకుందామని, ఎవరైనా సహకరించక పోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుందామని నిర్ణయించుకుని సమావేశం ముగించారు. మున్సిపల్ కమిషనర్ కె.పీరయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, పట్టణ వైకాపా అధ్యక్షుడు శీలం రాము, జనసేన నాయకుడు ముత్యాల కామేశ్, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ, వ్యాపార సంస్థల ప్రతినిధి పెనుగొండ రామారావు, కుమార్ పాఠశాల కరస్పాండెంట్ పీవీ కుమార్, సాయి ప్రణీత పాఠశాల నుంచి ఝాన్సీ మాట్లాడారు. సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు, సీఐ సత్య శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దారు రవికిరణ్ సింగ్, ఎంవీఐ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు క్లాస్.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** పట్టణంలోని బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు బుధవారం నూజివీడు సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న క్లాస్ తీసుకున్నారు. ఇటీవల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో లోపాలతో పాటు, మధ్యాహ్న భోజన ఏజెన్సీపై వస్తున్న ఆరోపణలు తదితరాల గురించి మాట్లాడినట్లు తెలిసింది. మరోసారి ఇటువంటి సమస్యలు పునరావృతమైతే నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించి పంపించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

ప్రారంభిస్తున్న ఎంపీడీవో ఏసుబాబు, తదితరులు

ముసునూరు, న్యూస్‌టుడే: వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయవచ్చని ఎంపీడీవో ఏసుబాబు, ఎంఈవో బీవీఎస్ సుబ్బారావు అన్నారు. బుధవారం ముసునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. దీనిని ఎంపీడీవో చేతుల మీదుగా ప్రారంభించారు. ఎనిమిది ఉన్నత పాఠశాలలు, నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని పలు అంశాలపై ప్రదర్శన నిర్వహించారు.

నమూనా పరిశీలిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొనడం ద్వారా వారిలో దాగున్న సృజనాత్మకత వెలికి తీతకు అవకాశం ఏర్పడుతుందని ఎంఈవోలు ఎస్.హేబేలు, కె.ఆనంద్ కుమార్‌లు తెలిపారు. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి వైజ్ఞానిక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు నమూనాలు ఆకట్టుకున్నాయి.

మండవల్లి, న్యూస్‌టుడే: పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. మండల విద్యాశాఖ అధికారిణి రత్నసునాధం కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులు పలు అంశాలపై తయారు చేసిన ప్రాజెక్టులను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విభిన్నంగా ఆలోచించి సృజనాత్మక నమూనాలను తయారు చేయాలని సూచించారు. ఇందులో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: స్థానిక ఎస్ఆర్ఆర్ పాఠశాలలో బుధవారం విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు వచ్చాయి. నూజివీడు డీవైఈవో పీఎస్ సుధాకర్, ఎంఈవో-1 దేవ వర ప్రసాదరావు, ఎంఈవో-2 ఎస్.జమలయ్య పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని డీవీఎల్ పుష్పలత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎంఈవో-2 జమలయ్య పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు.

ఈ-పంట నమోదు చేయించుకోండి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మినుము సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ సూచించారు. దేవపూడి, ఊటుకూరులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులందరూ రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటలను వీఏఏల ద్వారా ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

చాట్రాయి, న్యూస్‌టుడే: భాజపా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చనుబండ గ్రామానికి చెందిన నెక్కలపు వెంకటేశ్వరరావును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కె.వెంకట రామప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు.

ఇళ్లకు వచ్చి లైఫ్ సర్టిఫికెట్ తీసుకుంటాం:ఏటీవో

మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గోవిందరావు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులైన వృద్ధుల గృహాలకు వెళ్లి తామే లైఫ్ సర్టిఫికెట్‌ను తీసుకుంటామని నూజివీడు ఏటీవో సంపత్‌కుమార్ తెలిపారు. బుధవారం నూజివీడు సీనియర్ సిటిజన్స్ భవనంలో పెన్షనర్ల డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టీవో రాణి మాట్లాడుతూ ట్రెజరీ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యులు వీరభద్రరావు, డా.రాఘవరావులు వృద్ధులు ఆరోగ్యం మెరుగు పర్చుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వి.గోవిందరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈమని శేషయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ ఖాదిర్, కోశాధికారి కేవీఎస్ఆర్కే ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎ.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. 75 సంవత్సరాలు దాటిన చలపతిరావు, ఎస్.రామ్మోహనరావు, ఆర్.ప్రతాపరెడ్డి, రవీంద్రనాథ్ ఠాగూర్, కె.జానకి రామయ్య, ఎం.రామకృష్ణారావు తదితరులను సత్కరించారు.

★ సీనియర్ సిటిజన్స్ భవనంలో బుధవారం పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్స్ డే నిర్వహించారు. బీఎం సింగ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ఏటీవో చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. సుజాత, లక్ష్మణరావు, లక్ష్మయ్య, కోటేశ్వరరావులను సన్మానించారు. సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షుడు మాధవరావు, కార్యదర్శులు స్టాన్లీ ప్రభాకర్, సత్యప్రసాద్ రాజు, కోశాధికారి రిచర్డ్, దిలీప్ హాజరయ్యారు.

యూటీఎఫ్ సాయం అభినందనీయం

బాలిక తండ్రి బాజీకి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంఈవో హేబేలు, పక్కన యూటీఎఫ్ నాయకులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆపద సమయంలో యూటీఎఫ్ సాయం అభినందనీయమని ఎంఈవో ఎస్.హేబేలు అన్నారు. ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సీఆర్పీగా పనిచేస్తున్న షేక్ బాజీ కుమార్తె అనారోగ్యంతో బాధ పడుతోంది. బాలిక శస్త్రచికిత్స నిమిత్తం యూటీఎఫ్ నాయకులు సమకూర్చిన రూ.1,44,500 ఎంఈవో చేతుల మీదుగా బాలిక తండ్రికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కె.అజరయ్య, జె.వెంకటేశ్వరరావు, రామన్, జ్ఞాన సుందరం పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి పాఠశాల విద్యార్థులకు పలువురు ఉపాధ్యాయుల సహకారంతో స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ కాలనీ పాఠశాలలో ఉపాధ్యాయుడు డి.రఘుబాబు, దేవరగుంట పాఠశాలలో విద్యార్థులకు సీహెచ్.సంపత్‌కుమార్ ఈ స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు దాతలను సత్కరించారు.

వంద శాతం ఫలితాలు సాధించాలి

చాట్రాయి, న్యూస్‌టుడే: వంద శాతం ఫలితాలే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని తెదేపా జిల్లా నాయకుడు మరిడి వెంకటేశ్వరరావు కోరారు. పోలవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సొంత ఖర్చులతో మోడల్ పేపర్లను ఆయన బుధవారం పంపిణీ చేశారు. హెచ్.ఎం. ఆర్.శ్రీనివాసరావు, బి.చంటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలను మెరుగు పరచాలి

చాట్రాయి, న్యూస్‌టుడే: విద్యార్థులకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి వారి సామర్థ్యాలను మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో మాసగిరి శ్రీనివాస్ తెలిపారు. పోతనపల్లి ఎస్ఎల్‌టీ పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ పథకంపై ఆయన విద్యార్థులతో మాట్లాడారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు: డీసీహెచ్ఎస్

బాగోగులు తెలుసుకుంటున్న పాల్‌సతీశ్

కైకలూరు, న్యూస్‌టుడే: ఆసుపత్రి పని వేళల్లో సమయపాలన పాటించకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీశ్ హెచ్చరించారు. కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బంది హాజరు.. విధుల్లో ఉన్న వారి వివరాలను అడిగి తెలుసుకుని పలు దస్త్రాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ అల్లాడి శ్రీనివాస్ సెలవులో ఉన్నట్లు సిబ్బంది చెప్పడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు తెలియకుండా సెలవు ఎవరు మంజూరు చేశారని, దీనిపై లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఫోన్‌లో సూపరింటెండెంట్‌పై అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సమయం కంటే ముందే విధుల నుంచి వెళ్లిన వారి వివరాలను నమోదు చేసుకున్నారు. వారందరికీ సంజాయిషీ నోటీసులు అందించనున్నట్లు తెలిపారు.

న్యాయం చేయాలంటూ వినతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వణుదుర్రు శివారు కొత్తపల్లికి చెందిన వృద్ధురాలు దాకరపు కోటేశ్వరమ్మ బుధవారం ఏలూరులో ఆర్డీవో అచ్యుత అంబరీశ్‌ను కలిసి తన చిన్న కుమారుడు ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు లాక్కొన్నాడని, న్యాయం చేయాలని కోరారు. గతంలో తనకు, తన చిన్న కోడలు సందమ్మకు 3 సెంట్లు చొప్పున ప్రభుత్వం స్థలం ఇవ్వగా గృహ రుణం తీసుకుని ఇల్లు కట్టుకున్నామని చెప్పారు. కొంత కాలం ఉంటామని వచ్చిన చిన్న కుమారుడు, కోడలు ఇంటిని స్వాధీన పరచుకుని తనను బయటకు పంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన చిన్నకోడలు ప్రభుత్వం ఉద్యోగం చేస్తూ.. గత ప్రభుత్వంలో ఆమె పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఇటీవల తెలిసిందని వాపోయారు. తరచూ తనను బెదిరిస్తున్నారని, వారి నుంచి రక్షణ కల్పించాలని కోరారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న వైద్యాధికారి హేమంత్

కైకలూరు, న్యూస్‌టుడే: ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ఉద్యోగులంతా భాగస్వాములై నూరు శాతం అమలు చేసేందుకు సహకరించాలని సీతనపల్లి, కొల్లేటికోట వైద్యాధికారులు అన్నపూర్ణ, హేమంత్ అన్నారు. ఈ మేరకు మండల పరిషత్తు సమావేశ మందిరంలో బుధవారం వైద్య ఆరోగ్యం, ఆశా, అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రెండు పీహెచ్‌సీల పరిధిలో 7,697 మంది అయిదేళ్లలోపు చిన్నారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రతి గ్రామంలోనూ, బస్సు స్టాండ్లు, రైల్వేస్టేషన్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజే నూరుశాతం పోలియో చుక్కలు పంపిణీ చేయాలని సూచించారు. ఏపీ ఎన్జీవో కైకలూరు యూనిట్ అధ్యక్షుడు రహీం తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి, న్యూస్‌టుడే: ఈ నెల 21న పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలిదిండి పీహెచ్‌సీ వైద్యురాలు జాహ్నవి బుధవారం తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో అయిదేళ్లలోపు చిన్నారులు 1,854 మంది ఉన్నారని చెప్పారు. 16 బూత్‌లు ఏర్పాటు చేస్తామని, 64 మంది సిబ్బంది సేవ లందిస్తారని తెలిపారు. పొరుగూళ్లకు ప్రయాణాలు చేసే వాళ్లకు ఇబ్బంది లేకుండా బస్సు స్టాండ్లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామన్నారు. నూరు శాతం పల్స్ పోలియోకు తల్లి దండ్రులు సహకరించాలని ఆమె కోరారు.

రైతులకు సత్వర సేవలు అందించాలి: ఎమ్మెల్సీ

చెక్కు అందిస్తున్న జయమంగళ

కైకలూరు, న్యూస్‌టుడే: సహకార బ్యాంకులు రైతులకు సత్వర సేవలు అందించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు అన్నారు. కైకలూరు శ్రీకృష్ణా వ్యవసాయ సహకార బ్యాంకులో 2016-2025 వరకు రైతులు పెట్టిన పెట్టుబడులకు రూ.38,13,650 లాభం వచ్చింది. ఈ క్రమంలో స్థానిక పీఏసీఎస్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయమంగళ మాట్లాడుతూ బ్యాంకు లాభాల్లో రైతులకు సముచిత స్థానం కల్పించి ఆర్థిక భరోసానివ్వడం అభినందనీయమన్నారు. సొసైటీ బ్యాంకులు గ్రామీణ ప్రాంతాలకు పట్టుకొమ్మల వంటివని, వాటి అభివృద్ధికి మరింత సహకారం అవసరమన్నారు. అనంతరం రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో డీసీవో ఎ.శ్రీనివాస్, డీసీఏవో వెంకటేశ్వరరావు, డీఆర్ కె.సత్యవతి, సంఘ ఛైర్మన్ అబ్దుల్ హాదీ, కూటమి నాయకులు కె.కె.బాబు, కేవీఎన్ఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

శిబిరంలో పశువులకు పరీక్షలు నిర్వహిస్తున్న ఏడీ ముస్తాఫాఖాన్

కలిదిండి, న్యూస్‌టుడే: శీతాకాలంలో పశువులకు సంక్రమించే వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని కైకలూరు సబ్ డివిజన్ పశువైద్యశాల సహాయ సంచాలకుడు పఠాన్ ముస్తఫా ఖాన్, గన్నవరం పశు వైద్యాధికారిణి వై.హరిత అన్నారు. పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని ఎస్ఆర్పీ అగ్రహారంలో బుధవారం పశు గర్భకోశ వ్యాధి చికిత్సపై వైద్య శిబిరం నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ గర్భం ఎదుగుదల ప్రారంభ సమయంలో పశువులకు సరైన పోషణ అందించాలని సూచించారు. లేగ దూడలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు, ఏలిక పాముల మందులు వేయించాలని తెలిపారు. ఇందులో పశు వైద్యుడు ప్రహర్ష ధనశ్యామ్, సహాయకుడు అబ్దుల్ ఖాదీర్ పాల్గొన్నారు.

జూద శిబిరంపై దాడి

కలిదిండి, న్యూస్‌టుడే : గ్రామాల్లో జూద శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వరరావు హెచ్చరించారు. కాళ్లపాలెం పంచాయతీ శివారు ఆరుతెగలపాడులో బుధవారం జూద శిబిరంపై ఆకస్మిక దాడి చేసినట్లు చెప్పారు. ఇందులో నలుగురు జూదరులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.3,200 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.

దృష్టి లోపాలు ఉన్న పిల్లలకు సత్వర చికిత్సే లక్ష్యం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: దృష్టి లోపాలు ఉన్న పిల్లలకు సత్వర చికిత్సే రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం లక్ష్యమని జిల్లా వైద్యాధికారిణి పి.జె.అమృతం తెలిపారు. ఆగిరిపల్లి మండలం హీల్ పాఠశాల విద్యార్థులకు ఆర్బీఎస్కే కార్యక్రమంలో భాగంగా ఇటీవల దృష్టి లోపం ఉన్న పిల్లలను గుర్తించారు. వారికి బుధవారం కళ్లజోళ్లు అందజేశారు. పాఠశాల ప్రాంగణం, ప్రథమ చికిత్స కేంద్రం, నేత్ర, దంత వైద్యశాలలు, కృత్రిమ అవయవ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్బీఎస్కే జిల్లా నోడల్ అధికారి డా.నరేంద్ర కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి, వైద్యాధికారులు డా.జగన్మోహనరావు, డా.సంధ్య, హీల్ వ్యవస్థాపకుడు డా.కోనేరు సత్య ప్రసాద్, సీఈవో కె.అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కళ్లజోళ్లు అందిస్తున్న వైద్యులు, పక్కన డీఎంహెచ్‌వో అమృతం

చలి పెడుతోంది.. మంచు కురుస్తోంది..
పశు సంరక్షణపై పోషకులు దృష్టి పెట్టాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రానున్న రెండు నెలలు చలి గాలులు, మంచు కురిసే అవకాశం ఉన్నందున పశువుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నూజివీడు పశుసంవర్ధక శాఖ వైద్యురాలు ఎం.దుర్గా భవాని తెలిపారు. ఎదకు వచ్చి పునరుత్పత్తి సామర్థ్యం పెరిగే కాలం కావడం వల్ల పాడి పశువులకు మంచి కాలమన్నారు. ఆమెను కలిసిన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో పోషకులు తగు జాగ్రత్తలు తీసుకుని పశువులను సంరక్షించుకోవాలన్నారు.

- పశువుల పాక చుట్టూ సంచులు, తెరలు, దుప్పట్లు కప్పి ఉంచాలి. పూర్తిగా మూత వేయకూడదు. మూసేస్తే అమ్మోనియా గాఢత పెరిగి శ్వాసకోశ సమస్యలు వస్తాయి.
- ఆరుబయట పశువులను కట్టేసే పశుపోషకులు వాటికి ఎండ తగిలేలా చూడాలన్నారు. పశువుల పాకలో అయితే వరి గడ్డిని నేలపై పరుపులా వేసి తడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
- రోజూ ఇచ్చే దాణా కంటే 20 శాతం అధికంగా పెట్టాలి. రాత్రివేళల్లో దాణా పెట్ట కూడదు. ఉదయం మంచు తగ్గగానే మేతకు వదలాలి. పచ్చ గడ్డిని మాత్రమే కాకుండా ఎండు గడ్డి వినియోగించడం వల్ల పశువులకు అవసరమైన పీచు పదార్థం లభిస్తుంది. దీనివల్ల పశువులు శరీర ఉష్ణోగ్రతలను కాపాడుకుంటాయి.
- దూడల్లో కాఫ్ న్యూమోనియాతో అప్రమత్తంగా ఉండాలి. ఇన్‌ఫెక్షన్ చూడగానే పశు పోషకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- గోరు వెచ్చని నీరు తాగడానికి అందుబాటులో ఉంచాలి. పేడ పరీక్షలు చేయించడం, నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు.

అయిదుగురి బైండోవర్

ముసునూరు, న్యూస్‌టుడే: నాటుసారా కేసులో పట్టుబడిన పాత నేరస్థులను బుధవారం ముసునూరు తహసీల్దార్ ప్రశాంతి ఎదుట హాజరుపరిచారు. చెక్కపల్లికి చెందిన పామర్తి నాగరాజు, చిట్టిబొమ్మ లక్ష్మి, గోగులంపాడుకు చెందిన పామర్తి రాధ, చిల్లబోయినపల్లికి చెందిన పామర్తి శేఖర్, లోపూడికి చెందిన బొర్రా చెన్నారావులను హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు నూజివీడు ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు. వీరు ఏడాది కాల పరిమితిలో ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే రూ.లక్ష జరిమానాతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.

సంవత్సరీకము
మా మార్గదర్శకులైన
మా తండ్రిగారు
కీ॥శే॥ శ్రీ అత్తలూరి నరసింహారావు గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...
కుమారులు: అత్తలూరి రమేష్, సురేష్
సంవత్సరీకము: ఈరోజు చిన్నంపేట మా స్వగృహము నందు

(c) eenadu

ఈనాడు కాకినాడ

గురువారం డిసెంబరు 18, 2025

ఆ చల్లని సముద్ర గర్భం.. దాచిన గుర్తులెన్నో!

నీరు వెనక్కి వెళ్లటంతో బయటపడిన రహదారి..

ఎప్పుడూ ఉగ్రరూపంలో ఉన్న సముద్రుడు కొద్ది రోజులుగా శాంతించాడు. ప్రస్తుతం జలాలు తీరం నుంచి సుమారు 200 మీటర్ల వరకు వెనక్కి మళ్లాయి. దీంతో గతంలో రాకాసి అలలతో ధ్వంసమై సముద్ర గర్భంలో కలిసిపోయిన అవశేషాలు ప్రస్తుతం దర్శనమిస్తున్నాయి. ఉప్పాడ తీరం వద్ద గతంలో అలల తాకిడికి రక్షణగా కట్టిన రాళ్ల కట్ట, అర కిలోమీటరు పొడవు ఉండే రహదారి సముద్రంలో కలిసిపోయాయి. వాటి అవశేషాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ మార్గంలో వెళ్లే ప్రజలు, అక్కడి నివాసితులు వాటిని చూసి, తీరం కోతపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. – ఈనాడు, కాకినాడ

ధనుర్మాస వేళ.. దీపాల కళ

ధనుర్మాసోత్సవంలో భాగంగా అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. వేకువజామునే పవిత్ర వైనతేయ నదీ జలాలను కలశాలతో తీసుకొచ్చి గోదాదేవి అమ్మవారి మూలవిరాట్టుకు అర్చకులు, వేద పండితులు అభిషేకిస్తున్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

జిల్లా మీదుగా సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): సంక్రాంతి పండగ సీజన్ నేపథ్యంలో జిల్లా మీదుగా జనవరి 9 నుంచి 18 తేదీ వరకు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. పండగ రద్దీ దృష్ట్యా వివిధ గమ్యస్థానాల మధ్య 16 అదనపు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. వచ్చేనెల 9, 11 తేదీల్లో సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07288), 10, 12, తేదీల్లో శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07289), 10, 12, 16, 18 తేదీల్లో సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07290), 11, 13, 17, 19 తేదీల్లో శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07291), 17న సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07292), 18న శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07293) ప్రత్యేక రైళ్లు నడుస్తాయన్నారు. ఇవి రాజమహేంద్రవరం, అనపర్తి, సామర్లకోట, అన్నవరం, తుని రైల్వేస్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. 13వ తేదీన వికారాబాద్-శ్రీకాకుళం రోడ్డు(07294), 14న శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్(07295) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఇవి రాజమహేంద్రవరం, అనపర్తి, సామర్లకోట, అన్నవరం, తుని రైల్వేస్టేషన్‌లలో ఆగుతాయని రైల్వే అధికారులు తెలిపారు.

ప్రగతి ప్రణాళిక.. ఆశల వీచిక

జిల్లాలో వ్యవసాయ అనుబంధ, సేవా రంగాల్లో వృద్ధి నమోదు

ఈనాడు, కాకినాడ

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కాకినాడ జిల్లాలో అభివృద్ధికి జోరుగా అడుగులు పడుతున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగాల్లో 14 నుంచి 16 శాతం వృద్ధి నమోదుచేసేలా 2028-29 ఏడాది వరకు ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రస్తుత ఏడాదిలో సగటున 16.18 శాతం వృద్ధితో తలసరి ఆదాయంలో జిల్లా తొమ్మిదో స్థానం దక్కించుకుంది. వచ్చే నాలుగేళ్లలో మరింత ప్రగతికి నిధులు, పనుల మంజూరుకు ప్రతిపాదనలను అమరావతిలో నిర్వహిస్తోన్న కలెక్టర్ల సదస్సు ముందుంచారు. ఆమోదం లభిస్తే మౌలిక సదుపాయాలు, పారిశ్రామికంగా మరింత పురోభివృద్ధి సాధించినట్లే.

అమరావతిలో నిర్వహిస్తున్న సదస్సులో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

తలసరి ఆదాయం రూ.2,74,132

2028-29 లక్ష్యం : రూ.4,84,907

రంగాల వారీగా వృద్ధి ఇలా..

● 2024-25లో 577 కోట్ల గుడ్లు ఉత్పత్తి జరిగితే 2025-26లో 626 కోట్ల ఉత్పత్తితో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది.

● పాల ఉత్పత్తిలోను జిల్లా నాలుగో స్థానం. గతేడాది కంటే ఈ ఏడాది 6.11 శాతం వృద్ధి

● మత్స్యశాఖలో చెరువు చేపల వాటా 21.91 శాతం, మంచినీటి రొయ్యల చెరువుల సాగులో 19.78, సముద్ర చేపల ఆదాయంలో 19.74 శాతం వృద్ధి.

స్వర్ణ కాకినాడ దార్శనిక ప్రణాళిక ఇలా..

రంగం	ఏటా జీవీఏ (రూ.కోట్లలో)			
	2025-26	2026-27	2027-28	2028-29
వ్యవసాయ అనుబంధ	24,688	26,136	29,426	33,140
పారిశ్రామిక	20,660	27,246	32,190	38,044
సేవలు..	24,576	28,488	37,038	43,603

వీటికి అనుమతులిస్తే..

◗ జీజీహెచ్ భవనాల పునరుద్ధరణకు రూ.500 కోట్లతో 2021లో పరిపాలనా ఆమోదం ఇచ్చారు. పనులు జరగలేదు. కొత్త బ్లాక్‌ల నిర్మాణాలకు అనుమతులు కావాలి. ◗ కాకినాడ ఉప్పుటేరుపై రూ.175 కోట్లతో మూడో వంతెన పనులకు డీపీఆర్ సిద్ధమైంది. అనుమతులిస్తే పోర్టు నుంచి వాహన రద్దీ తగ్గుతుంది.

◗ పిఠాపురం నియోజకవర్గంలో 'పాడా' నిధులతో చేపట్టే రూ.100 కోట్ల పనుల ప్రతిపాదనలకు ఊకొట్టాల్సి ఉంది. ◗ ఏలేరు కాలువ, పిఠాపురం బ్రాంచి కాలువ ఆధునికీకరణకు రూ.868 కోట్లు కావాలి. ◗ జయలక్ష్మి సొసైటీ ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేయాలన్న వినతులున్నాయి. కిర్లంపూడి, ఏలేశ్వరం డీసీసీబీ బ్రాంచిల్లో అక్రమాలపై విచారణకు అడ్డంకిగా ఉన్న స్టే ఉత్తర్వులు తొలగాలి. ◗ కాకినాడ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో 56 ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయాలి. అదనపు ప్రతిపాదనలకు రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయాలి.

రూ.487 కోట్ల విలువైన ధాన్యం సేకరణ

సాంబమూర్తినగర్(కాకినాడ),న్యూస్‌టుడే: జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇప్పటివరకు 42,331 మంది రైతుల నుంచి రూ.487.48 కోట్ల విలువైన 2,18,573.400 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని జేసీ అపూర్వ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి 41,807 మంది రైతులకు రూ.481.02 కోట్లు సొమ్మును నేరుగా వారి ఖాతాల్లో జమచేశామన్నారు. ధాన్యం అమ్మకంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్- 88869 03611 నంబరులో సంప్రదించాలని సూచించారు.

సేవలు మెచ్చి.. ప్రథమస్థానం వచ్చి

సంతృప్త స్థాయిలో జిల్లా రిజిస్ట్రేషన్‌శాఖకు అగ్రస్థానం

న్యూస్‌టుడే, గాంధీనగర్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ప్రజాపాలనకు శ్రీకారం చుట్టింది. ప్రతి శాఖకు సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలు, వాటి పట్ల వారు సంతృప్తిగా ఉన్నారా లేదా అంటూ ఆర్టీజీఎస్ ద్వారా ఆరా తీస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి నిత్యం ఆదాయాన్ని సమకూర్చే స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది, వివిధ అంశాల్లో ప్రజల సంతృప్తి స్థాయిలో కాకినాడ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచింది.

డిజిటలైజేషన్‌లో ముందంజ

రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖలో కూటమి ప్రభుత్వం వచ్చాక అనేక మార్పులు చేర్పులు చేపట్టింది. డిజిటలైజేషన్ పద్ధతిలో శ్రీకారం చుట్టింది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడంతో జిల్లాలోని 9 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ముందున్నాయి. స్లాట్ బుకింగ్‌లో భాగంగా నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తున్నారు. వెంటనే స్కాన్‌కాపీని పోస్టులో జనరేట్ అయ్యేలా చేస్తున్నారు.

సూచనలు.. సలహాలు

రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే కక్షిదారులకు సిబ్బంది అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం, పారదర్శకత పెంచే సరిదిద్దడం, పీడియాలు వివరం చదవం చేస్తున్నారు. ఇతర జిల్లాలతో పోల్చితే జిల్లాలో అవినీతి అతి తక్కువగా ఉందని ప్రజాభిప్రాయం వ్యక్తం చేశారు. వివాహ రిజిస్ట్రేషన్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, కార్యాలయానికి తీసుకొచ్చే రికార్డులు పరిశీలించి ఈసైన్ ద్వారా ఆదేశాల ప్రక్రియ అందజేస్తున్నారు.

మాతృమూర్తి కోరిక.. న్యాయమూర్తిగా ఎంపిక

జిల్లా జడ్జి పరీక్షల్లో కాకినాడ యువతి ప్రతిభ

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

'అపజయాలు కలిగిన చోటే గెలుపు పిలుపు వినిపిస్తుంది.. ఆకులన్నీ రాలిన చోటే కొత్త చిగురు కనిపిస్తుంది'.. అన్న ఓ సినీకవి మాటలు అక్షర సత్యాలని ఈ యువతి నిరూపించారు. కృషి, పట్టుదల ఉంటే ఎన్ని అవరోధాలు ఎదురైనా లక్ష్యం వైపు సాగితే విజయం వరిస్తుందని ఆచరణలో చూపారు. జిల్లా జడ్జి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. ఆమె కాకినాడకు చెందిన పెదిరెడ్డి లాలస.

లాలస తండ్రి పెదిరెడ్డి వెంకటరమణ న్యాయవాది. చిన్నతనం నుంచి ఆయనను చూస్తూ పెరిగిన తాను లాయర్ అవ్వాలనుకున్నారు. అమ్మ గౌరి కూడా ప్రోత్సహించడంతో న్యాయవాద విద్యను అభ్యసించారు. 2014లో కాకినాడ బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది ఎంవీజే రామ్‌గోపాల్ వద్ద జూనియర్‌గా చేరారు. ఎన్నో కేసులు వాదించారు.

లాలసకు మిఠాయి తినిపిస్తున్న తండ్రి వెంకటరమణ, సోదరుడు దర్శన్

అమ్మకు ఇచ్చిన మాట..

అమ్మ గౌరి, కుమార్తెను ఎంతగానో ప్రోత్సహించారు. జడ్జి అయితే సమాజానికి ఎంతగానో ఉపయోగపడతావని, పేద, ధనిక అనే తేడా లేకుండా అన్ని వర్గాల వారికి న్యాయం చేయగలవు అని స్ఫూర్తి నింపారు. ఆమె 2021 డిసెంబర్‌లో గుండెపోటుతో చనిపోయారు. తర్వాత తండ్రి, ఆమె సోదరుడు దర్శన్ కూడా లాలసకు ప్రోత్సాహం అందించారు.

అపజయాలు ఎదురైనా..

లాలస మొదటిసారి 2015 నుంచి 2024 వరకు జూనియర్ సివిల్ జడ్జి(జేసీజే) పరీక్ష 10 సార్లు రాసినా ఎంపిక కాలేదు. అయినా నిరుత్సాహం చెందకుండా ముందుకు సాగారు. ప్రతి వైఫల్యం నుంచి ఒక్కో పాఠం నేర్చుకున్నారు. 2025 ఆగస్టులో మొట్టమొదటి సారి రాసిన జిల్లా జడ్జి ఎంపిక పరీక్షల్లో సత్తా చాటారు. ఈ పోస్టుకు ఎంపికైన వారిలో ఆమె చిన్నవయస్సు వారు కావడం గమనార్హం.

చాలామంది నిరుత్సాహపరిచినా..

'ఎన్నిసార్లు పరీక్షలు రాస్తావు.. ఇంక నువ్వు జడ్జి అవ్వవు.. ఆడవారికి అంత చదువు, ఉద్యోగం అవసరం లేదు.. పెళ్లి చేసుకో' అంటూ బంధువులు, స్నేహితులు సూటిపోటి మాటలతో లాలసను నిరుత్సాహపరిచారు. ఎవరేమన్నా పట్టించుకోకుండా అమ్మకు ఇచ్చిన మాట కోసం తండ్రి, సోదరుడు, సీనియర్ న్యాయవాదుల ప్రోత్సాహంతో పట్టు వదలకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నానని లాలస పేర్కొన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా నిర్దేశించుకున్న లక్ష్యం వైపు అడుగులు వేసి గమ్యాన్ని చేరుకోవాలని యువతకు సూచించారు.

ప్రపంచ వింతలు.. విద్యార్థుల చెంతకు

ప్రపంచ కట్టడాల బొమ్మలతో ఉపాధ్యాయిని సత్యవేణి, విద్యార్థులు

ప్రపంచ వ్యాప్తంగా ఉండే వింతలు, కట్టడాలను విద్యార్థుల చెంతకు చేర్చి వాటి ప్రాముఖ్యతను వివరించడమే లక్ష్యమని తాళ్లరేవు మండలం కోరంగి జడ్పీ ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయిని గుబ్బల సత్యవేణి తెలుపుతున్నారు. ఆ దిశగా పాఠాలు బోధిస్తూనే ఖాళీ సమయాల్లో నమూనా బొమ్మలను తయారు చేయడంపై దృష్టి సారిస్తున్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలో తాజ్‌మహల్, పీసా టవర్, ఈఫిల్ టవర్, చైనావాల్ వంటివి ప్రదర్శించారు. దీంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, తాళ్లరేవు

కల్లం లేక.. తేమకు కళ్లెం వేయలేక!

యంత్రాలతో సార్వా పంటను కోసి నూర్పిడి చేయగా లభించే ధాన్యం తేమ అధికంగా ఉండడంతో ఆరబెట్టేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు అనువైన కల్లాలు లేక గొల్లప్రోలు శివారు హెలిపాడ్ స్థలం, లేఅవుట్లలో ధాన్యం రాశులుగా ఆరబెడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్ణీత తేమశాతం కన్నా తక్కువగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఇలా చర్యలు చేపడుతున్నారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

మంచు.. మృత్యు అంచు..!

గత నెల 8న కిర్లంపూడి మండలం సోమవరం కూడలి వద్ద తెల్లవారుజామున విశాఖపట్నం నుంచి జగ్గంపేట వస్తున్న పెళ్లి కారు ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు.

మంగళవారం తెల్లవారుజామున క్యాన్సర్‌తో బాధపడుతున్న యువకుడిని కారులో విశాఖపట్నం ఆసుపత్రికి తీసుకెళ్తూ.. ముందు వెళ్తున్న ట్రాలీని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో తల్లితో పాటు ఆ యువకుడు చనిపోయాడు.

జాతీయ రహదారులపై ప్రయాణం సాఫీగా కాదు. ఆదమరిస్తే ప్రాణసంకటమే. కొన్ని రోజులుగా సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం ఎనిమిది, తొమ్మిది గంటల వరకు రహదారిని మంచు కమ్మేస్తోంది. మంచులో ప్రయాణమొకవైపు, నిద్రమత్తు మరోవైపు ప్రాణాలను హరిస్తున్నాయి. విజయవాడ-శ్రీకాకుళం 16వ నంబరు హైవేపై రాత్రి ప్రమాదాల్లో ప్రాణాలు పోతున్న ఘటనలు ఇటీవల అధికమయ్యాయి. – న్యూస్‌టుడే, గండేపల్లి

16వ నంబరు హైవేపై ఉదయం 9 గంటలైనా వీడని మంచు

జాతీయ రహదారిపై పెరిగిన ప్రమాదాలు

వాహనాలు నిలిపేందుకు..

హైవేకు సంబంధించి ట్రక్కు బేలు(వాహనాలు నిలిపే ప్రదేశాలు) మల్లేపల్లి, ప్రత్తిపాడు వద్ద మాత్రమే ఉన్నాయి. తుని, శంఖవరం, గండేపల్లి మండలాల్లో ప్రైవేట్ స్థలాల్లో వాహనాలు నిలుపుదల చేయొచ్చు.

ఇలా చేస్తే మేలు

రాత్రి వేళ ప్రయాణాల్లో వాహనాల అద్దాలను తుడిచే బ్రష్‌లు పనిచేసేలా ఉంచాలి. రోడ్లపై తరచూ వాహనాలను నడపకుండా విశ్రాంతి తీసుకోవాలి. ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. ముందు వెళ్లే వాహనానికి 50 అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలి. రోడ్డు మరమ్మతులు చేపట్టే ప్రదేశాలు, దీపాలు వెలగని, కూడళ్లు, ప్రమాదకర ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లాలి.

● రాజానగరం రహదారి పరిధిలోని మూడు కూడళ్ల వద్ద వాహనాలు నెమ్మదిగా వెళ్లేందుకు హెచ్చరిక బోర్డులు, బ్లింకర్లు ఏర్పాటు చేయాలి. ● తుని గ్రామీణం జగన్నాథగిరి కూడలి వద్ద హెచ్చరిక బోర్డులు, ఎర్ర కోనేరు వద్ద అండర్‌పాస్, అప్రోచ్ రోడ్డు నిర్మించాలి.

ప్రమాదకర ప్రాంతాల్లో ఇవి అవసరం..

● జగ్గంపేట మండలం, జేవీవార్ కూడలి, రామవరంలో ఇరువైపులా ఉన్న దుకాణాల వద్ద రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి.

● గండేపల్లి మండలం మురారి బైపాస్ కూడలి మలుపు, గండేపల్లి వెంకటేశ్వర స్వామి, తాళ్లూరు దాబాల కూడళ్ల వద్ద హెచ్చరిక బోర్డులతో పాటు, రోజూ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలి.

తెల్లవారుజామున ఫేస్ వాష్ అండ్ గో..

మంచు తీవ్రత, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని రహదారిపై 'ఫేస్‌వాష్ అండ్ గో' కార్యక్రమం తెల్లవారుజామున రెండు నుంచి ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నాం. అత్యవసర సమయాల్లో మాత్రమే మంచులో ప్రయాణాలు సాగించాలి. మలుపులు, కూడళ్ల వద్ద తక్కువ వేగంతో వెళ్లాలి. అత్యవసర సమయాల్లో 112, 100, 108లకు ఫోన్ చేయాలి. - శ్రీహరిరాజు, డీఎస్పీ, పెద్దాపురం

ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 1042 మంది హాజరు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 1130 మందికి గాను 1042 మంది హాజరయ్యారు. కాకినాడ, రాయుడుపాలెం, సూరంపాలెం ప్రాంతాల్లోని అయిదు కేంద్రాలలో ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా ఈ పరీక్షను నిర్వహించారు. అన్ని చోట్లా ప్రశాంతంగానే ముగిసిందని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు.



కళ ఆస్వాదించేలా.. సంస్కృతి తెలిసేలా..

పుష్కరాల్లో ప్రత్యేక వేదికలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాల నేపథ్యంలో యాత్రికులకు సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీంతోపాటు ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. కళాప్రదర్శనలకు ప్రత్యేక వేదికలను సిద్ధం చేస్తోంది. ప్రధాన ఘాట్లను ఆనుకొని వీటిని ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ కళా ప్రదర్శనలు చేయనున్నారు. ఆకర్షణీయ కార్యక్రమాల నిర్వహణపైనా దృష్టి సారిస్తున్నారు.

నదీ విహారం..: పుష్కరాల్లో తాత్కాలికంగా కళాక్షేత్రాల ఏర్పాటుకు రూ. 3 కోట్లు కేటాయించారు. పుష్కరాలు జరిగే 12 రోజులు హెలికాప్టర్ రైడ్ ఏర్పాటుకు రూ.50 లక్షలు కేటాయించారు. రూ. 1.50 కోట్లతో బెలూన్‌లతో స్కైడై ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. బ్రిడ్జి లంకలో రూ. 2 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. గోదావరి మధ్యలో తాత్కాలికంగా రెస్టారెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. రూ 1.50 కోట్లతో బోటు షికారును ఏర్పాటు చేస్తున్నారు. కడియపులంక నుంచి నదిపై విహరించే విధంగా బోటును అందుబాటులోకి తీసుకొస్తారు. హేవలాక్ వంతెన ఆనుకొని నదిలో కలిసినట్లు రూ.10 కోట్లతో కళావేదిక నిర్మించనున్నారు.

ట్రాఫిక్ సిగ్నళ్లు వచ్చాయ్..

కాకినాడ నగరంలో కొన్నేళ్లుగా ట్రాఫిక్ సిగ్నళ్లు పనిచేయకపోవడంతో వాహనదారులకు కష్టాలు తప్పలేదు. ఎట్టకేలకు నగరపాలక అధికారులు 18 చోట్ల ట్రాఫిక్ సిగ్నల్ లైట్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఇవి కొన్ని చోట్ల అందుబాటులోకి వచ్చాయి. నగరంలోని నాగమల్లితోట కూడలి వద్ద వినియోగంలోకి వచ్చిన ట్రాఫిక్స్ సిగ్నల్ లైట్లు ఇవి. దీంతో వాహనదారుల ఇబ్బందులు తీరాయి. – ఈనాడు, కాకినాడ

రూ.1,650 కోట్లతో బృహత్తర నీటి పథకం

పెద్దాపురం, న్యూస్‌టుడే: ధవళేశ్వరం నుంచి కాలువ ద్వారా వస్తున్న తాగునీరు పరిశ్రమలు, వివిధ గ్రామాల మలినాల ద్వారా కలుషితమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలకు స్వచ్ఛమైన గోదావరి జలాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకం కింద సుమారు రూ.1,650 కోట్లతో బృహత్తర పథకానికి రూపకల్పన చేసింది. మొదటి, రెండు దశల్లో జరిగే ఈ పనుల వల్ల ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని 9 నియోజకవర్గాల్లోని 33 మండలాలు, 32.95 లక్షల జనాభాకు, 2,465.80 కిలోమీటర్ల పొడవు పైపులైన్ల ద్వారా తాగునీరు అందించనున్నారు.

ప్రక్రియ ఇలా..: ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి గోదావరి నీటిని రాపిడ్ సాండ్ ఫిల్టర్ ప్రక్రియలో శుద్ధి చేసి పైపులైన్లతో ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేస్తారు. ఈ పథకంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్దాపురం, కాకినాడ, అనపర్తి, ముమ్మిడివరం, మండపేట, కొత్తపేట, పి.గన్నవరం, అమలాపురం, రాజోలు నియోజకవర్గాలకు సరఫరా జరుగుతుంది. ప్రతి వ్యక్తికి 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించడమే పథకం లక్ష్యం.

త్వరలో శంకుస్థాపన..: ఈ పథకం నిర్మాణ, నిర్వహణ బాధ్యతలను టెండర్ ప్రక్రియ ద్వారా మేఘ ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థకు పనులు అప్పగించారు. ఈ పథకం శంకుస్థాపన త్వరలో జరుగుతుందని పెద్దాపురం గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యశాఖ డీఈఈ ఎంఎస్ స్వామి తెలిపారు.

గోదావరి డెల్టా వ్యవస్థ జల్లెడ

త్వరలో ప్రత్యేక ఎయిర్‌క్రాఫ్ట్‌తో సర్వే

పి.గన్నవరం, న్యూస్‌టుడే: బ్రిటీష్ కాలంనాటి గోదావరి డెల్టా వ్యవస్థపై సమగ్ర సర్వేకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు ఇప్పటికే రూ.13.42 కోట్లు మంజూరు చేసింది. 'లైడార్' సర్వేగా వ్యవహరించే దీనిని మినీ ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా నిర్వహించేందుకు గుత్తేదారు సంస్థ ఖరారైంది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) నుంచి త్వరలోనే అనుమతులు వస్తాయని, ఆ వెంటనే ప్రక్రియ మొదలవుతుందని జలవనరులశాఖ ధవళేశ్వరం సర్కిల్ ఎస్.ఇ. కె.గోపీనాథ్ వెల్లడించారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 'ఐ.ఐ.సి.టెక్నాలజీస్' అనే సంస్థ ఈ సర్వే చేస్తుందన్నారు.

1500 అడుగుల ఎత్తు నుంచి..

● ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా చేసే సర్వే కావడంతో దీనికి వాతావరణం అనుకూలిస్తే 15 రోజుల వ్యవధిలో పూర్తవుతుంది. పూర్తిగా పగటి వేళల్లో 4 గంటల 30 నిమిషాలపాటు 1500 అడుగుల ఎత్తునుంచి చేస్తారు.

● నేల, చెట్లు, ఇరిగేషన్ కట్టడాలు, పంట, మురుగు కాలువలు.. ఇలా అన్నీ సర్వే చేసి డేటాను ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్‌లో ఉంచుతారు. సూక్ష్మస్థాయి నుంచి తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాల్లో ఇరిగేషన్ వ్యవస్థపై సమగ్ర వివరాలు నిక్షిప్తమవుతాయి.

● పంట, మురుగు కాలువల లోతు, మేటల వివరాలను ప్రత్యేక బోట్లకు సాంకేతిక వ్యవస్థ అమర్చి సేకరిస్తారు.

● జలవనరుల శాఖకు సంబంధించి ప్రతీ ఆక్రమణ నమోదవుతుంది.

● ఈ సర్వే ద్వారా అవసరమైతే మరమ్మతులు, లేకపోతే కొత్తకట్టడాలు నిర్మించాల్సిన పరిస్థితులపై స్పష్టత వస్తుంది.

జలవనరుల వివరాలు ఇలా

కాలువలు....	ఉమ్మడి తూర్పు	ఉమ్మడి పశ్చిమ	మొత్తం (కి.మీ.లలో)
ప్రధాన పంటకాలువలు	431	357	788
పిల్ల కాలువలు	2,024	1,766	4,758
ప్రధాన మురుగుకాలువలు	379	382	761
మధ్యతరహా..	363	451	814
చిన్నతరహా..	1,184	1,466	2,650

(ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో డెల్టా వ్యవస్థపై ఆధారపడి సుమారు 10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఖరీఫ్, రబీ వరి సాగు చేస్తారు. పరిశ్రమలకు, తాగునీటి పథకాలకు గోదావరి జలాలే ఆధారం.)

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

(c) eenadu

పట్టు పట్టాడు.. ఐఈఎస్ కొట్టాడు

రాజమహేంద్రవరం యువకుడికి 4వ ర్యాంకు

బొళ్ల ఉష్ణీస్ నందన్

ఈనాడు, రాజమహేంద్రవరం: లక్ష్యాన్ని సాధించాలన్న పట్టుదల.. ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ.. ప్రతికూలత ఎదురైనా కుంగిపోని తత్వం.. ఆ యువకుడిని విజయం వైపు నడిపించాయి. యూపీఎస్సీ బుధవారం విడుదల చేసిన ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) ఫలితాల్లో రాజమహేంద్రవరానికి చెందిన బొళ్ల ఉష్ణీస్ నందన్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించారు.

2023 నుంచి వదలకుండా..

ప్రాథమిక విద్య వరకు రాజమహేంద్రవరంలో చదివిన ఉష్ణీస్ నందన్ ఇంటర్ విజయవాడలో, బీటెక్ విశాఖలోని గాయత్రి విద్యాపరిషత్‌లో పూర్తి చేశారు. 2022లో దిల్లీ బాట పట్టిన ఈ యువకుడు యూపీఎస్సీ పరీక్షల కోసం శిక్షణలో చేరారు. 2023లో తొలి ప్రయత్నంలో 71వ ర్యాంకు సాధించి మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ (ఎంఈఎస్)కు ఎంపికయ్యారు..సంతృప్తి చెందకుండా మరో దఫా ప్రయత్నించగా 2024లో 12వ ర్యాంకు రావడం, మళ్లీ ఎంఈఎస్‌కే ఎంపికవడంతో శిక్షణ పూర్తి చేసుకుని ప్రస్తుతం విశాఖలో ఉద్యోగం చేస్తున్నారు. ● ఓ వైపు విధులు నిర్వహిస్తూనే తన లక్ష్యమైన ఐఈఎస్ కోసం సాధన వదల్లేదు. ఉదయం 5 నుంచి 9 వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి వరకు చదివే వారు. మూడో ప్రయత్నంలో నాలుగో ర్యాంకు సాధించి తాను అనుకున్న ఇండియన్ రైల్వే సర్వీస్‌కు అర్హత సాధించానని వెల్లడించారు. ● తండ్రి సుబ్రహ్మణ్యం జెన్‌కోలో ఉద్యోగం చేస్తూ 2018లో అనారోగ్యంతో మృతి చెందగా, తల్లి ప్రోత్సాహంతోనే నందన్ చదువుకున్నారు. తల్లి శ్రీదేవి హ్యాండ్‌లూమ్, టెక్స్‌టైల్స్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. సోదరుడు కార్తికేయ గ్రూప్స్‌కు సిద్ధమవుతున్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

గొల్లప్రోలులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. 36 ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థి విభాగం నుంచి ఏడు, ఉపాధ్యాయ విభాగం నుంచి రెండు ప్రదర్శనలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికచేశారు. సైన్స్ ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఎంఈవో శ్రీనివాసరావు, ఎంఈవో-2 శివప్రసాద్, హెచ్‌ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

27, 28 తేదీల్లో తెలుగు మహాసభలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 27, 28 తేదీల్లో కాకినాడలో తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నట్లు సాహితీ, సాంస్కృతిక, కళారంగాల ప్రోత్సాహక వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు దాడి చంద్రశేఖరరావు తెలిపారు. సభలకు ప్రముఖ తెలుగు కవులు హాజరవుతారన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకుని ముందుగా ఈ సభలు జరుపుతున్నట్లు చెప్పారు. కవి సమ్మేళనం, స్వీయ కథా పఠనం, సాహిత్య ప్రసంగం, తెలుగు కవుల వేషధారణ తదితర సాహిత్య పోటీలు నిర్వహిస్తామని వివరించారు. ఇందులో పాల్గొనే సాహితీవేత్తలు, కవులు, విద్యార్థులు 81797 86635 నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

న్యాయసేవలు వినియోగించుకోండి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఖైదీలు లీగల్ ఎయిడ్ క్లినిక్ సేవలను రిమాండ్ ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎన్.శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె కాకినాడ ప్రత్యేక సబ్‌జైలును సందర్శించారు. వంటశాల, మహిళా ఖైదీల బ్యారక్, ఫిర్యాదుల పెట్టె, రికార్డులను పరిశీలించారు. అనంతరం రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. వారికి అందుతున్న లీగల్ ఎయిడ్స్ సేవలపై అడిగి తెలుసుకున్నారు. జైలు సూపరింటెండెంట్ ఎం.వీరబాబు, అధికారులు, న్యాయవాది లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎన్.శ్రీలక్ష్మి

వెబ్ డెవలపర్ కోర్సుల్లో దరఖాస్తులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని మెహర్‌నగర్‌లోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లో వెబ్ డెవలపర్ కోర్సులో శిక్షణకు అర్హత గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోపీకృష్ణ తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ చదివిన వారు అర్హులుగా పేర్కొన్నారు. ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి చూపిస్తారన్నారు. వివరాలకు 90107 37998 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

19న ఖేలో ఇండియా బీచ్ గేమ్స్‌కు క్రీడాకారుల ఎంపిక

మసీదు సెంటర్ (కాకినాడ): వచ్చేనెల 5 నుంచి 10వ తేదీ వరకూ జరిగే ఖేలో ఇండియా బీచ్ గేమ్స్-2025లో భాగంగా రాష్ట్ర పురుషులు, మహిళల జట్ల ఎంపికలు ఈనెల 19న విజయవాడలో నిర్వహిస్తారని డీఎస్‌డీవో సతీష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీచ్ సెపక్‌తక్రా, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న వారు ఆ రోజు ఉదయం 9 గంటలకు ఆధార్, 2 పాస్‌పోర్టు ఫొటోలు, జనన ధ్రువీకరణపత్రాలతో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 98661 34016 నంబరులో సంప్రదించాలన్నారు.

రద్దీకి అనుగుణంగా దర్శన సమయం కేటాయిస్తాం

ఫోన్‌ఇన్‌లో అయినవిల్లి ఈవో సత్యనారాయణరాజు



ఈనాడు మీ తోడు

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో అందించే పూజలు, వసతులు, ఆన్‌లైన్ సేవలు, భక్తుల ఇబ్బందులు, ట్రాఫిక్ తదితర అంశాలపై బుధవారం నిర్వహించిన ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన లభించింది. వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. రద్దీ రోజుల్లో ఉచిత దర్శనం మినహాయించి మిగిలిన సేవలు మనమిత్ర యాప్, ఏపీ టెంపుల్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. రద్దీకి అనుగుణంగా భక్తులకు దర్శన సమయం కేటాయిస్తామని తెలిపారు. రూ.5.50 కోట్లతో అన్నదాన భవనం నిర్మించేందుకు త్వరలో పనులు చేపడతామన్నారు. ఆధునిక వసతులతో వినాయకసదన్ వసతి భవనం అందుబాటులో ఉందన్నారు.

? ప్రశ్న: ఆలయం వద్ద రహదారి ఇరుకుగా ఉండటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. - మణికంఠ, విశాఖపట్నం, కేశవకుమార్, అమలాపురం

✓ ఈవో: ప్రధాన రహదారి విస్తరణకు ఆర్.అండ్.బి శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రత్యామ్నాయంగా కాలువ గట్టు రహదారిని కూడా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. స్వామివారి ఆలయ తూర్పు, పడమర వైపు స్థలాలు కొనుగోలుకు యత్నాలు జరుగుతున్నాయి.

? పండుగలు, పర్వదినాల్లో క్యూలైన్లలో మహిళలు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. - అల్లం ధనలక్ష్మి, విలస

✓ ఇటీవల కాలంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలు ఇరుకుగా ఉండటంతో దర్శనాల్లో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు గుర్తించాం, సత్వరమే దర్శనాలు అయ్యేలా తగిన చర్యలు చేపడతాం.

? పర్వదినాల్లో హోమశాల సరిపోవడం లేదు. విస్తరించే ఆలోచన ఉందా? - వల్లే శ్రీనివాసరావు, వర్ధిపాలెం

✓ పంచామృత అభిషేకం రోజు ఐదుగురు దంపతులకు మాత్రమే అవకాశం ఉంది. తూర్పు వైపు స్థలాన్ని ఖాళీ చేసి హోమశాల, వాహన పూజలు నిర్వహించేలా చర్యలు చేపడతాం.

? అన్నదానంలో సిబ్బంది క్రమశిక్షణ లేకుండా మాట్లాడుతున్నారు. వారికి ఏకరూప దుస్తులు ఉంటే బాగుంటుంది. - మహేష్, వీరేంద్ర, రాజమహేంద్రవరం

✓ భక్తిభావంతో భోజనాలు వడ్డించేలా, ఏకరూప దుస్తులు ధరించే విధంగా చర్యలు చేపడతాం.

? అమలాపురం నుంచి ఆలయానికి ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి. బస్సులు ఏ వేళల్లో ఉంటాయో బోర్డులు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. - జి.శివశంకరం, అమలాపురం, సురేష్, ముక్తేశ్వరం

✓ గతంలో మూడు నెలలు పాటు బస్సు సర్వీసు నడిపారు. ఆర్టీసీ అధికారులను సంప్రదించి పునరుద్ధరించే చర్యలు తీసుకుంటాం, బస్ సర్వీస్ సమయపాలన బోర్డులు ఏర్పాటు చేస్తాం.

? పాలకమండలి నియామకంలో ఇతర జిల్లా వారికి అవకాశం ఉందా? - ఎన్ఎస్ఎన్ వర్మ, పుల్లేటికుర్రు

✓ ప్రభుత్వ నిర్ణయం మేరకు పాలకవర్గ నియామకం జరుగుతుంది.

పల్స్‌పోలియో విజయవంతం చేయండి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఈ నెల 21న జిల్లా వ్యాప్తంగా జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం వివిధ శాఖల అధికారులతో డీఆర్వో సమన్వయ సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌వో డా.జె.నరసింహనాయక్ జిల్లాలో కార్యక్రమం సజావుగా జరిగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. డీఆర్వో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 0-5 సంవత్సరాల లోపు ఉన్న సుమారు 1.94 లక్షల చిన్నారుల కోసం 1,332 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం గోడ పత్రిక ఆవిష్కరించారు. డా.జాన్ జుబే జాషువా, సత్యనారాయణ, డా.సుబ్బరావు, సిహెచ్.లక్ష్మి, డా.పృథ్వీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న అధికారులు

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ నగరం: అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగాలకు ఎంపికైన 23 మందికి బుధవారం ఆయన ఉత్తర్వులు అందించారు. సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, ఉప సీఈవో రాంగోపాల్, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీవీ రమేష్, జడ్పీ పాలనాధికారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు పొందిన వారితో జడ్పీ ఛైర్మన్, సీఈవో

తీర ప్రాంత భద్రతకు చర్యలు

రాజ్యసభలో ఎంపీ సానా ప్రశ్నకు కేంద్రం సమాధానం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తీర ప్రాంత భద్రతకు బలమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. రాజ్యసభలో ఎంపీ సానా సతీష్‌బాబు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. జాతీయ తుపాను ప్రమాద నివారణ ప్రాజెక్టు కింద మొదటి దశలో ఏపీలో రూ.354.84 కోట్ల వ్యయంతో 219 బహుళ ప్రయోజన ఆశ్రయాలను నిర్మించినట్లు మంత్రి వివరించారు. కాకినాడ జిల్లా పరిధిలో 9 చోట్ల తుపాను షెల్టర్లు అందుబాటులో ఉన్నాయని, వీటిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎంపీకి మంత్రి వివరించారు. అలాగే పీఎం దక్షత్ పథకం కింద ఏపీలో 5,331 మందికి నైపుణ్య శిక్షణ అందించినట్లు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత మంత్రి బీఎల్ వర్మ వివరించారు. రానున్న రోజుల్లో మరింత మందికి నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఎంపీ అడిగిన ప్రశ్నకు వర్మ సమాధానమిచ్చారు.

బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు పెట్టాలి

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లాలో డిజిటల్ కనెక్టివిటీకి దూరంగా ఉన్న ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ 4జీ కొత్త టవర్లు ఏర్పాటు చేయాలని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ కోరారు. పార్లమెంట్ శీతాకాలం సమావేశాల్లో లోక్‌సభలో బుధవారం డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై జరిగిన చర్చలో ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ ఈఅంశాన్ని లేవనెత్తారు. జిల్లా ఏజెన్సీ, తీరప్రాంతాల్లో చాలాచోట్ల సెల్ టవర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందక ఇబ్బందులు పడుతున్నారు. దీనిని అధిగమించేందుకు కాకినాడ జిల్లాలో ఏలేశ్వరం, గండేపల్లి, పెద్దాపురం గ్రామీణ ప్రాంతాలు, ఉప్పాడ కొత్తపల్లి తీరప్రాంతాల్లో పది 4జీ బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే అవసరమైన ప్రాంతాలను గుర్తించి అధికారులకు వివరాలు అందించడం జరిగిందని ఎంపీ తెలిపారు.

ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: రైతుల అవసరమైన సాంకేతికతపై పరిశోధనలు చేయాలని వెంకట్రామన్నగూడెం వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి కట్టుపల్లి ధనంజయరావు సూచించారు. స్థానిక ఉద్యాన కళాశాలలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీట్లు పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేసి దిశానిర్దేశం చేశారు. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట, స్థానిక ఉద్యాన కళాశాలల్లో 110 సీట్లు ఉండగా కౌన్సెలింగ్‌లో 81 సీట్లను భర్తీ చేశామని రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు తెలిపారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రసన్నకుమార్, ఉద్యాన విభాగం డీన్ ఎం.మాధవి, ఎస్సీ, ఎస్టీ సెల్ అధికారి డీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఏటీఎల్ ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ

పామర్రు, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పాఠశాలల్లోని అటల్ టింకరింగ్ ల్యాబ్ నిర్వాహక ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడానికి ఏఐఎం-నీతి ఆయోగ్ ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రవ్యాప్తంగా 250 మందికి ఎనిమిది ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేశారు. కాకినాడ జిల్లాలో 18 మందికి, కోనసీమ జిల్లా నుంచి 17 మంది, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 10 మంది, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అయిదుగురికి మొత్తం 50 మందికి కాకినాడలో శిక్షణ ఇస్తామని కాకినాడ జిల్లా సైన్సు అధికారి ఎం.వినీల్‌కుమార్ వెల్లడించారు,.

నైపుణ్యాల తోట.. ఉపాధి బాట

జిల్లాలో 40 పాఠశాలల్లో శిక్షణకు ఏర్పాటు

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఎంతసేపు పుస్తకాల్లో ఉన్న పాఠ్యాంశాలనేకాకుండా నేటి ఆధునిక యుగంలో రాణించాలంటే విద్యతోపాటు నైపుణ్యం కూడా ఎంతో అవసరం. చదువుకు నైపుణ్యం తోడైతే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. కూటమి ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. విద్యార్థులకు చదువుతోపాటు జీవన నైపుణ్యాలు పెంపొందించే ఒకేషనల్ శిక్షణ మరో పాఠ్యాంశంగా బోధిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు.

శిక్షణ ఇచ్చే అంశాలు..

ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ అండ్ ఐటీఈఎస్, రిటైల్, వ్యవసాయం, బ్యూటీ అండ్ వెల్‌నెస్, అపేరల్, ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్‌కేర్ వంటి వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. ● సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలోని ఏపీ ఆదర్శ, కస్తూర్బా, సాంఘిక సంక్షేమ గురుకుల, జడ్పీ, ప్రభుత్వ, పురపాలిక, మహాత్మాగాంధీ జ్యోతిరావు పులే వంటి 40 పాఠశాలల్లో పై వాటిపై శిక్షణ ఇస్తున్నారు. ● గతంలో కేవలం 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు మాత్రమే శిక్షణ ఇవ్వగా ప్రస్తుతం ఆరో తరగతి నుంచి నేర్పిస్తున్నారు. ● ఎనిమిదో తరగతి వరకు ప్రీ ఒకేషనల్ ట్రైనింగ్, తొమ్మిది నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఒకేషనల్ ట్రైనింగ్ అని పిలుస్తున్నారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించి ధ్రువపత్రం అందిస్తున్నారు.

పెద్దాపురం: బ్యూటీ వెల్‌నెస్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

10,952 మంది విద్యార్థులకు అకడమిక్ సబ్జెక్టులతోపాటుగా వివిధ రకాల ఒకేషనల్ ట్రైనింగ్‌లను వారానికి మూడు నుంచి నాలుగు తరగతుల్లో ఓ పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. 140 మంది ఒకేషనల్ శిక్షకులను పొరుగు సేవల పద్ధతిలో నియమించారు. సమన్వయం చేసేందుకు ఇద్దరు ఉద్యోగులు ఉంటారు. ఏడాదికి మూడుసార్లు వృత్యంతర శిక్షణ నిర్వహిస్తున్నారు. దసరా, సంక్రాంతి వేసవి సెలవుల సమయంలో ఇంటర్న్‌షిప్‌లు, ఇండస్ట్రియల్ విజిట్, అతిథి అధ్యాపకులతో స్కిల్ వర్క్‌షాపులు నిర్వహిస్తున్నారు.

వేణుగోపాలుడికి సహస్ర చామంతి పూజ

పిఠాపురంలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు రెండో రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, సహస్ర చామంతి పూజ నిర్వహించారు. తెల్లవారుజామున ఐవీఎల్ శాస్త్రి సంగీత సమితికి చెందిన ఆకొండి వెంకట్రావు శిష్య బృందం పారాయణ చేశారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం కోసం నిర్వహించే క్లాట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన రాజమహేంద్రవరంలోని శ్రీషిర్డీసాయి జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, శ్రీలేఖ తదితరులు

– న్యూస్‌టుడే, కంబాలచెరువు

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

Wanted Managers: Life time income/VIP concept/Kkd/age 30 yr above/Salaries/Incentives ✆ Cell: 98494 21277.

Ravindra Hi-School. Hi-School Social Teacher (20-22K), Primary Eng Teacher (10-15K), Engg. Graduates Eligible. Loc: Madki, 9110667164

FINANCIAL SERVICES

Pvt. Fin. on Buildgs, Plots, Layouts, Poultry, Dairy Firms, 100% Housing Mortg Takeover, PMEGP, Personal Loans. 7032493394, 9490471441

RJY, A.V.A.Roadలో [illegible] ✆9849830000

అంతర్జాతీయ Govt. [illegible] ✆ 73662 01191.

జూనియర్ వికాస్ [illegible] 10,000 13,500 [illegible] 9704637370, 9949004532.

బ్యాంక్/ప్రైవేట్ ఫైనాన్స్‌ [illegible] ✆9121314141

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రి 30-కి.మీ. [illegible] ✆ 9032988285.

EENADU for Advertisement Contact: 8008597607

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

For the Information of Trade & Industry

[illegible] 6-75 పై

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

[illegible]

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

విశ్రాంత పోలీసు అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: రిటైర్డ్ పోలీసు అధికారుల సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. బుధవారం కాకినాడ జిల్లా రిటైర్డ్ పోలీసు ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు కాదా బాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎస్పీ బిందుమాధవ్, పిఠాపురం రాజా ఆర్‌వీఎంఆర్ రత్నాకర్ బహదూర్, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావు హాజరయ్యారు. సీనియర్ పింఛనుదారులు ఎం.రామచంద్రరావు, వందనం, నరసింహమూర్తి, ప్రభావతి తదితరులను సత్కరించారు. పోలీసు కల్యాణమండపం అద్దెను విధుల్లో ఉన్న పోలీసులకు తక్కువగా, రిటైర్డ్ వాళ్లకి ఎక్కువగా తీసుకుంటున్నారని, వారితో సమానంగా ఉండేలా చూడాలని సంఘ అధ్యక్షుడు ఎస్పీని కోరగా తప్పకుండా సరిచేస్తామని హామీ ఇచ్చారు. సంఘ కార్యదర్శి ఎ.సత్యనారాయణమూర్తి(పంతులు), గౌరవ అధ్యక్షుడు ఎం.రామచంద్రరావు, ఉపాధ్యక్షులు కాకి అప్పారావు, జీఎంఎస్ఆర్ స్వామి, కోశాధికారి దేవదాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాకెట్ డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్పీ బింధుమాధవ్, అతిథులు

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలి

చాగంటి కోటేశ్వరరావు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అఖిలభారత అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కాట్రావులపల్లిలో భక్తులకు ప్రవచనాలు వివరించారు. గ్రామంలో హైస్కూల్ సమీపంలో ఉన్న ఏలేటి బొజ్జయ్య సన్నిధానంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం, నైతిక విలువలపై ప్రసంగించారు. భూమిపై ఉన్న 84 లక్షల జీవరాశుల్లో మనిషిగా పుట్టడం భగవంతుని అనుమతితోనే జరుగుతుందన్నారు. వాక్కు, నవ్వడం, శ్రద్ధ అనే మూడు అంశాలు మానవ జన్మకు మాత్రమే సాధ్యమన్నారు. ప్రజలు భక్తిభావం అలవర్చుకుని నిత్యం భగవన్నామస్మరణ చేయాలన్నారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. పోలీసులు, నిర్వహణ కమిటీ సభ్యులు బందోబస్తు, ఏర్పాట్లు పర్యవేక్షించారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

లగ్జరీ కారుల్లో తిరగాలన్న కోరికతో చోరీలు

● ఏటీఎం కార్డులతో మోసం
● చివరకు కటకటాలపాలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ చదువుతున్న రోజుల్లో జల్సాలకు అలవాటుపడ్డాడు. లగ్జరీ కార్లలో తిరగాలని భావించాడు. ఏటీఎంల వద్ద మాయమాటలతో కార్డులు మార్చి ఖాతాల్లో నుంచి డబ్బులు దొంగలించేవాడు. సదరు యువకుడిని అనపర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనపర్తి స్టేషన్‌లో డీఎస్పీ విద్య బుధవారం వివరాలు వెల్లడించారు. నెల్లూరుకు చెందిన కందుకూరు ఫణీంద్ర జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరంలో చదువు మానేశాడు. ఏటీఎం కేంద్రాల వద్ద అమాయకులను, మహిళలను, వృద్ధులను మాయమాటలతో మోసం చేస్తూ వారి ఖాతాల్లో నగదు కొట్టేసేవాడు. పలు జిల్లాల్లో అతనిపై 7 కేసులు ఉన్నాయి. 2019-22 మధ్య జైలుకు వెళ్లినా మార్పు రాలేదు. 2024 నుంచి అతనిపై జగ్గంపేట, మండపేట, రాజమహేంద్రవరం, అత్తిలి, అనపర్తి స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ విద్య, చిత్రంలో సీఐ సుమంత్, ఎస్సై సుజాత

ఇలా దొరికాడు.. ఈ ఏడాది మార్చి 13న అనపర్తి మండలం కొప్పవరానికి చెందిన ముత్యాలు కెనాల్‌రోడ్డులోని ఓ ఏటీఎంకు వెళ్లి నగదు విత్‌డ్రా చేస్తుండగా, కార్డు మార్చి రూ.35వేలు చోరీ చేశాడు. కేసు నమోదు చేసి ఎస్సై శ్రీను నాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. మంగళవారం అనపర్తి ఎస్‌బీఐ ఏటీఎమ్ వద్ద పట్టుకున్నారు. అతని నుంచి 10 డెబిట్ కార్డులు, రూ.3వేలు, చోరీ చేసిన కారు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు.

కాలం చెల్లిన కార్డులతో.. ఓ ఏటీఎం కేంద్రం వద్ద కాలం చెల్లిన ఎస్‌బీఐ కార్డులు అధిక సంఖ్యలో ఫణీంద్రకు దొరికాయి. వాటిని సేకరించి, అసలు కార్డుల స్థానంలో వీటిని మార్చి మోసం చేసేవాడు. బాధితుల ఖాతాల్లో నగదును ఒకేసారి కాకుండా రూ.10వేలు, రూ.15వేలు చొప్పున విడతలు వారీగా విత్‌డ్రా చేసేవాడు.

ప్రార్థనాలయాల వివాదంపై శాంతి కమిటీలతో చర్చలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు కొత్తపేట వీధిలో రెండు ప్రార్థనాలయాల విషయమై నెలకొన్న వివాదాన్ని పరిష్కరించే దిశగా అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈమేరకు రెండు వర్గాలకు చెందిన ప్రతినిధులతో శాంతి కమిటీలు ఏర్పాటుచేసి వేరువేరుగా తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం చర్చలు జరిపారు. తహసీల్దార్ రామ్‌కుమార్, పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు. స్థానిక కొత్తపేట వీధిలో రెండు ప్రార్థనాలయాల్లో కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు కాకినాడ ఆర్డీవో ఇచ్చిన ఉత్తర్వులకు నిరసనగా గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించనున్నట్లు హిందూ సంఘాల ప్రతినిధులు తెలిపారు.

(c) eenadu

కాకినాడ

నేటి నుంచి మహబూబ్ సుభాని గంధోత్సవం

సాంబమూర్తినగర్: కాకినాడ నగరం కొత్తపేట ఇబ్రహీం వీధిలోని హజరత్ మహబూబ్ సుభాని జెండా గంధోత్సవం ఈనెల 18 నుంచి 21వ తేదీవరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు షేక్ బాజి తెలిపారు. 18న సందల్ ఊరేగింపు, 19న వాజ్ కార్యక్రమం, బురాన్‌ఖాన్ జరుగుతుందన్నారు. 20వ తేదీన నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా పేదలకు వస్త్రదానం నిర్వహిస్తామని, 21న రాత్రి 7 గంటల నుంచి అంబాస్ దావత్ (అన్నదానం) ఉంటుందని చెప్పారు. భక్తులందరూ హాజరుకావాలని సూచించారు.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్- అఖండ 2, డ్రైవ్, దురంధర్, దేవీ మల్టీప్లెక్స్ 4(స్క్రీన్- అఖండ 2, ఆంధ్ర కింగ్ తాలూకా, డ్రైవ్, లక్ష్మీ- అఖండ 2, సత్యగౌరి - డ్రైవ్, తిరుమల- అఖండ 2, సీఆండ్‌సీ 1- మోగ్లీ, సీఆండ్‌సీ 2- అఖండ 2, శ్రీప్రియ - రాజు వెడ్స్ రాంబాయి, పద్మప్రియ- అఖండ 2, సూర్య1(వాకలపూడి) - అఖండ 2, సూర్య 2.- మోగ్లీ.

వైభవంగా ధనుర్మాస పూజలు

గొడారిగుంట ముడుసుర్ల సెంటర్‌లో వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని వైష్ణవ ఆలయాల్లో రెండోరోజు బుధవారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిగాయి. మెయిన్‌రోడ్డు రామాలయం, దేవాలయం వీధిలోని వేణుగోపాల స్వామి ఆలయాల్లో తెల్లవారు జామున సుప్రభాతం, అర్చన అనంతరం తిరుప్పావై సేవ జరిగాయి. గాంధీనగర్, వెంకట్‌నగర్, టూటౌన్, జగన్నాథపురం, సినిమారోడ్డు, దేవాలయం వీధి, మెయిన్ రోడ్డు, శ్రీరామ్‌నగర్, మెహర్‌నగర్ తదితర ప్రాంతాల్లోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గోదారిగుంటలోని ముడుసుర్ల సెంటర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారితో పాటు గోదాదేవికి విశిష్ట పూజలు, హారతులు నిర్వహించారు. సూర్యనారాయణపేటలోని భోగ గణపతి పీఠంలో దీపాలంకరణ సేవ వైభవంగా జరిగింది.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వ్యాపారులు సహకరించాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పండగల వేళ నగరంలో ట్రాఫిక్, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన స్మార్ట్‌సిటీ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, వ్యాపారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి జనవరి 20 వరకు నగరానికి పెద్దఎత్తున సందర్శకులు రానున్న దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రధాన రోడ్లలో గల ఆయా వ్యాపార సంస్థల యజమానులు సహకరించాలని కోరారు. వాహనాలను రోడ్లపై నిలపకుండా వారే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. దుకాణాల ఎదుట శిక్షణ పొందిన వ్యక్తులను నియమించుకోవాలని సూచించారు. దుకాణాల నుంచి వచ్చే చెత్తను రోడ్లపై వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కమిషనర్ సుధాకర్, ఉప కమిషనర్ శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐలు ఎన్.రమేష్, అప్పలనాయుడు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: టౌన్‌హాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. బుధవారం మెయిన్‌రోడ్డులోని లిటరరీ అసోసియేషన్(టౌన్‌హాల్) ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల విలువచేసే దుప్పట్లు, పండ్లను పేదలకు పంపిణీ చేశారు. కమిటీ అధ్యక్షుడు వి.వి.ఎస్.సత్యనారాయణ(ఆనంద్), కార్యదర్శి వి.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, సభ్యులు రమణారావు, భామిరెడ్డి, పైడా శంకర్రావు, వైదర్ మూర్తి, తెదేపా నగరాధ్యక్షుడు మల్లిపూడి వీరు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ సెంట్రల్ క్లబ్ సేవలు ఆదర్శనీయం

గాంధీనగర్: రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీజీ యోథర్ సెంటర్, మహిళా ఎంపవర్‌మెంట్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఇతర క్లబ్‌లకు ఆదర్శంగా నిలుస్తాయని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి అన్నారు. బుధవారం ఎన్‌ఎఫ్‌సిఎల్‌రోడ్డులోని రోటరీ క్లబ్ సెంట్రల్ ఛారిటబుల్ ట్రస్టు భవనాన్ని ఆయన సందర్శించారు. తొలుత క్లబ్ తరపున లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు. ఉపకరణాలు, చెక్కులు అందించారు. సీనియర్ సభ్యుడు కేవీబీ శర్మ, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, క్లబ్ ప్రెసిడెంట్ సివి.ఉమా, కార్యదర్శి వీరబాబు, కోశాధికారి శ్రీనివాసు, ఎపెక్స్ మూర్తి తదితరులున్నారు.

ఆలోచన అదిరే.. సృజన మెరిసే

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

స్థానిక ఆనందభారతి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కాకినాడ అర్బన్ మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పిల్లలు తమ సృజన చాటారు. ఆలోచనలకు పదును పెట్టారు. సమాజానికి ఉపయోగపడే వారు రూపొందించిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. ఈ ప్రదర్శనకు నగర పరిధిలో 50కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 128 ప్రాజెక్టులు వచ్చాయి. జిల్లా ఉప విద్యాశాఖాధికారి (డీవైఈవో) కేవీవీ సత్యనారాయణ, అర్బన్ ఎంఈవోలు చెప్పూరి రవి, తాడి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయిని సుబ్బలక్ష్మి, ప్రదర్శనను పరిశీలించారు. విద్యార్థులను అభినందించారు.

ప్రదర్శనను పరిశీలిస్తున్న డీవైఈవో సత్యనారాయణ, ఎంఈవోలు రవి, సుబ్బారావు

బస్సుల్లో అగ్ని ప్రమాదం జరిగితే..

ఇటీవల కాలంలో బస్సుల్లో అగ్ని ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా రాత్రి పూట జరిగే ప్రమాదాల్లో నిద్రలో ఉన్న ప్రయాణికులు బస్సుల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటువంటి ప్రమాదాల నుంచి ప్రాణ నష్టాన్ని నివారించేందుకు గొల్లప్రోలు నవభారత్ ఎయిడెడ్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని వర్షిణి రూపొందించిన ప్రాజెక్టు ఆలోచింపజేసింది. బస్సులో పొగలు, అగ్ని రవ్వలను వెంటనే సెన్సార్లు గుర్తించి బజర్‌ను మోగించి హెచ్చరిస్తాయి. అత్యవసర ద్వారాలు వాటికవే తెరుచుకుంటాయి. దీంతో ప్రయాణికులు వెంటనే బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకోవచ్చని ఆమె తెలిపింది.

ప్లాస్టిక్ పునర్వినియోగం అవసరం

తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్‌తో కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయి. వాటికి మట్టిలో కలిసే గుణం లేదు. వాడవద్దని ఎంత హెచ్చరించినా ఉపయోగం లేకుండా పోతుంది. ఆయుకుంటే ప్లాస్టిక్‌ను సేకరించి పునర్వినియోగం చేయడం ద్వారా సమస్యను కొంతమేర నిర్మూలించవచ్చని తిలక్‌వీధి ఎస్‌ఆర్‌కే నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కె.మహాలక్ష్మి చెబుతోంది. దీనిపై ప్రదర్శించిన ప్రాజెక్టు ఆకట్టుకుంది. ఈ ప్లాస్టిక్‌ను యంత్రాల ద్వారా చిన్నచిన్న ముక్కలుగా కత్తిరించి, వాటితో వివిధ వస్తువులను తయారు చేయవచ్చని చూపింది.

నీటి పొదుపుతోనే భవిత

వర్షాలు కురుస్తున్నా.. నదులు పొంగుతున్నా.. మెట్ట ప్రాంతాల్లో ఇప్పటికీ సాగునీటికి కొరత వెంటాడుతూనే ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు ఉపయోగపడుతుంది అన్నట్లు నీటిని డ్రిప్ విధానంలో పొదుపుగా పంటలకు వినియోగించుకునేలా వినూత్నంగా పిఠాపురం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి డి.లోకేష్ తన ప్రాజెక్టు ద్వారా వివరించాడు. అందుబాటులో ఉండే కొద్దిపాటి నీటిని మోటారు ద్వారా ట్యాంకులోకి ఎక్కించి.. డ్రిప్ సాయంతో సాగుచేయవచ్చని చెబుతున్నాడు. రైతు చేను వద్ద లేకున్నా ట్యాంకు నిండితే నీరు పొంగిపొర్లకుండా సెన్సార్లు నియంత్రించేలా ఈ ప్రాజెక్టును విద్యార్థి రూపొందించాడు.

స్పీడు బ్రేకర్ల ద్వారా విద్యుదుత్పత్తి..

ట్రాఫిక్ రద్దీ ఉండే రోడ్లలో రోలింగ్ స్పీడ్ బ్రేకర్ల ద్వారా అటు వాహనాల వేగాన్ని నియంత్రించటంతో పాటు విద్యుదుత్పత్తి చేయవచ్చని ఆనందభారతి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థి కె.కిరణ్‌కుమార్ ప్రాజెక్టు రూపొందించాడు. వాహనాల వేగానికి రోలింగ్ స్పీడు బ్రేకర్లు వేగంగా తిరగడం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. దీనిని నియంత్రిక సాయంతో రోడ్డు పక్కన వీధి దీపాలు వెలిగేందుకు, సీసీ కెమేరాలు పనిచేసేందుకు ఉపయోగించవచ్చునని విద్యార్థి పేర్కొంటున్నాడు.

పోటీ పరీక్షలు.. మేధో వికాసానికి బాటలు

విజేతలతో వైస్ చైర్మన్ కె.గౌతమ్ రాహుల్, డైరెక్టర్ కె.రత్నం, ప్రిన్సిపల్ అనురాధ

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు విద్యార్థుల్లో మేధో వికాసానికి బాటలు వేస్తాయని శ్రీ భాష్యం స్కూల్ వైస్ చైర్మన్ కె.గౌతమ్ రాహుల్, ప్రిన్సిపల్ అనురాధ అన్నారు. కాకినాడ వెంకటనగర్‌లో గల పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. యు.దీక్షిత్(9వ తరగతి) ప్రథమ, బి.సందీప్(8వ తరగతి) ద్వితీయ, బి.జ్ఞానసాగర్(7వ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. డైరెక్టర్ కె.లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

పరదేశమ్మపేట బాలుర నగరపాలకోన్నత పాఠశాలలో...

సాంబమూర్తినగర్ (కాకినాడ): కాకినాడ జగన్నాథపురంలోని పరదేశమ్మపేట బాలుర నగరపాలకోన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై నిర్వహించి క్విజ్ పోటీల్లో డి.శ్రీనివాస్ (9వ తరగతి) ప్రథమ, కె.డీవీఎస్ సిద్ధార్థ్(8వ తరగతి) ద్వితీయ, పి.గంగాద్రి(7వ తరగతి) తృతీయ బహుమతి సాధించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బీవీ సత్యనారాయణ, డి.శివ రాజేశ్వరి, పి.వనజ, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు

పింఛనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

సత్కారం పొందిన విశ్రాంత ఉద్యోగులతో ముఖ్యఅతిథులు

మసీదు సెంటర్ (కాకినాడ): పింఛనర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ జిల్లా ట్రెజరీస్ డీడీ గణేష్ బాబు, ఏటీవో అపర్ణ పేర్కొన్నారు. కాకినాడలోని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షుడు కె.పద్మనాభం ఆధ్వర్యంలో పెన్షనర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో ఉత్తమ సేవలందించిన 26 మంది పింఛనుదారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా 9 మంది సీనియర్ పింఛనుదారులను సత్కరించారు. సంఘ కార్యదర్శి నూకరాజు, కోశాధికారి శేషగిరి, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట్రావు, సరోజిని, జగపతిరాజు, సుబ్బారావు, ఇబ్రహీం, సాజిదా తదితరులు పాల్గొన్నారు.

సాంబమూర్తినగర్: కాకినాడ జిల్లా ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్ పార్కులోని అసోసియేషన్ భవనంలో 'పెన్షనర్స్ డే' వేడుకలు బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడు ఎంవీవీబీ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పాల్గొని మాట్లాడారు. లీలా డెంటల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారు అందజేసిన 2026 పాకెట్ క్యాలెండర్‌ని డా.హరిణి, ఎమ్మెల్సీ రాజశేఖరం ఆవిష్కరించారు. ఆచంట రామారాయుడు, జి.అప్పారావు, జగదీశ్వరరావు, పి.మాధవరావు, మాజీ జేఏసీ ఛైర్మన్ బూరిగ ఆశీర్వాదం, పాలడుగు సుబ్రహ్మణ్యం, రెవెన్యూ, పోలీసు పెన్షనర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో అదుర్స్

ఈనెల 10, 11 తేదీల్లో నెల్లూరులో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో కాకినాడ తూరంగి పీఎస్ఆర్ లా కళాశాలకు చెందిన విద్యార్థి కె. లక్ష్మయ్య మూడు బంగారు పతకాలు, ఒక సిల్వర్ మెడల్ సాధించాడు. 400 మీ., 5 వేల మీ. పరుగులో రెండు బంగారు పతకాలు, 5 వేల మీ. నడకలో మరో బంగారు పతకం, 800మీ. పరుగులో సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.బండ్లమూడి సంగీత.. విద్యార్థిని అభినందించారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కుక్కల స్వైరవిహారం..

నగరంలోని పలు రహదారులపై కుక్కలు స్వైరవిహారం చేస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాకినాడ టూటౌన్ వెనుక వీధిలో పదుల సంఖ్యలో కుక్కలు సంచరిస్తున్నాయి. దాంతో ఆ రహదారి గుండా రాకపోకలు సాగించేందుకు ఆ ప్రాంతవాసులు, వాహనదారులు అవస్థలు తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్

ఇలా వదిలేస్తే.. ఎలా సారూ..!

కాకినాడ రామారావుపేట నుంచి జడ్పీ కూడలికి వెళ్లే దారిలో పనుల నిమిత్తం తవ్వకాలు చేపట్టారు. తొలగించిన సిమెంటు దిమ్మెలను అక్కడే రోడ్డుపై వదిలేశారు. చాన్నాళ్లవుతున్నా.. నేటికీ తొలగించడకపోవడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు తగిలి పడిపోతున్నారు. అధికారులు స్పందించి అడ్డుగా రాళ్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న డీఈవో పి.రమేష్ తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ): ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకూ అయోధ్యలో జరిగే ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పీఆర్ ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి టీఎస్‌వీఎస్ సాయి మణికంఠ ఎంపికయ్యాడు. ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభతో అతను రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకున్నాడు. డీఈవో పిల్లి రమేష్, కాకినాడ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, పి.సుధారాణిలు విద్యార్థికి క్రీడాదుస్తులను అందజేసి అభినందించారు. పాఠశాల హెచ్ఎం ప్రేమజ్యోతి, పీడీ పట్టాభిరామ్, గోపిశెట్టి బూరయ్య, మనోహర్ గుప్తా, పసుపులేటి వెంకటేశ్వరరావు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ షేక్ బాబా, వైస్ ఛైర్మన్ భూలక్ష్మి తదితరులున్నారు.

రామానుజన్ టాలెంట్ పరీక్షలో ర్యాంకులు

విద్యార్థులను అభినందిస్తున్న జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు

సాంబమూర్తినగర్(కాకినాడ), గాంధీనగర్, న్యూస్‌టుడే: రామానుజన్ టాలెంట్ టెస్టులో కాకినాడ శాంతినగర్ భాష్యం పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాంకులతో సత్తా చాటారు. ఎ.నాగ గంగావర్ధన్, షేక్ కహీషా కౌసర్, కె.లక్ష్మీ సాహితి, కె.హరిధర్మ కార్తికేయ జాతీస్థాయిలో మొదటి, రెండు ర్యాంకులు సాధించారు. వై.ఉత్తేజ్, కె.తనిష్క్ ప్రేమ్‌వర్ధన్, జి.గోవర్షిణి, వై.ప్రదీప్ జిల్లా ర్యాంకులు, విద్యుత్‌నగర్ బ్రాంచికి చెందిన వై.రిషిరెడ్డి, శశికాంత్‌నగర్ బ్రాంచికి చెందిన బి.బాలాదిత్య మొదటి ర్యాంకు సాధించారు. వారిని జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు, ప్రిన్సిపల్స్ ఆర్.శ్రీనివాసరావు, ఎస్.రాజశేఖర్ తదితరులు అభినందించారు.

రోలర్ స్కేటింగ్‌లో చిన్నారుల సత్తా

పతకాలు సాధించిన క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈ నెల 5 నుంచి 15వ తేదీ వరకూ విశాఖపట్నంలో జరిగిన జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాకినాడకు చెందిన స్కేటర్లు పలు పతకాలు సాధించారు. 8-10 ఏళ్ల విభాగంలో ఎ.కావ్యశ్రీ మూడు బంగారు పతకాలు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. వి.కార్తీక్ శ్రీశౌర్య రెండు కాంస్య పతకాలు సాధించాడు. అలాగే 10-12 ఏళ్ల విభాగంలో ఎస్.శ్యామ్‌సుందర్‌రెడ్డి రజతం, కాంస్యం, 6-8 ఏళ్ల విభాగంలో సీహెచ్ అశ్విన్ నిహాల్, బీఎస్ సాయి మహిత రెండేసి కాంస్యాలు, కె.నిహారిక బంగారు పతకం గెలుచుకుంది. 18 ఏళ్లపైబడిన విభాగంలో జె.జి.సుప్రజ కాంస్యం, 12-15 ఏళ్ల మిక్స్‌డ్ రిలే విభాగంలో మహీధర్ రజత పతకం సాధించారు. విజేతలను తూర్పుగోదావరి జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ స్కేటింగ్ రింగ్‌లో సన్మానించారు. సంఘ అధ్యక్షుడు రావు రాజగోపాల్‌రావు, కార్యదర్శి దొరస్వామి తదితరులు పాల్గొన్నారు. విజేతలకు నగదు బహుమతులు ప్రకటించారు.

ఆప్కో బకాయిలు చెల్లించాలి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆప్కో ద్వారా 6 సంవత్సరాల నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని చేనేత సహకార సంఘాల జేఏసీ నాయకులు కోరారు. దీనిపై జేసీ అపూర్వ భరత్‌కు ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గా రమేష్, ఇతర ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల నుంచి వస్త్రాలు కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. మిగతా డిమాండ్లపై సంక్రాంతి అనంతరం కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు జగ్గారపు మల్లికార్జున, మంచింశెట్టి నటరాజ్, పోతాబత్తుల పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్, ప్రతి ఆదివారం మహిళలకు క్రికెట్ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు తలాటం హరీష్, చనక్యా వెంకటేష్ తెలిపారు. బుధవారం కాకినాడ ఆర్ఎంసీ క్రీడా మైదానంలో వారం రోజుల పాటు నిర్వహించనున్న పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఉపాధ్యక్షుడు సర్ఫరాజ్ సవాజ్ మున్నా, సత్యానందం, కోచ్ చార్లీ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ నూతన కార్యవర్గం

ఎన్నికైన సంఘ నూతన కార్యవర్గ సభ్యులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ వార్షిక సమావేశాన్ని బుధవారం బాలాజీచెరువు సెంటర్‌లోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో నిర్వహించారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సంఘంలో వయోవృద్ధులైన సభ్యులను సత్కరించారు. ఈసందర్భంగా సంఘం నగర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేవీ రంగయ్య, కార్యదర్శిగా ఎస్‌వీఎన్.సాయిరాం, కోశాధికారిగా సర్వేశ్వరరావు, ప్రధాన సలహాదారుగా రవిశంకర్ పట్నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

19న ఉద్యోగుల పీజీఆర్ఎస్

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ షాన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. అధికారులందరూ హాజరు కావాలని సూచించారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తాం..

● ఎంహెచ్‌వోతో 'ఈనాడు-ఫోన్ ఇన్'కు స్పందన

డాక్టర్ పృథ్వీచరణ్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర పరిధిలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారి (ఎంహెచ్‌వో) డాక్టర్ పృథ్వీచరణ్ తెలిపారు. నగరంలో ప్రజలెదుర్కొంటోన్న పారిశుద్ధ్య సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. వివిధ వార్డుల నుంచి ప్రజలు ఫోన్‌చేసి పరిస్థితి వివరించారు. ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి ఫిర్యాదుపై దృష్టిపెడతామని చెప్పారు.

ఈనాడు మీ తోడు

? ప్రశ్న: రెండో పట్టణ పోలీస్ స్టేషన్ వీధిలో చెత్తను తరలించే వాహనాలు రావటం లేదు. కాలువలు సైతం దుర్భరంగా ఉన్నాయి. - వరలక్ష్మి

✔ ఎంహెచ్‌వో: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి చెత్తను తరలించేందుకు చర్యలు తీసుకుంటాం.

? రేచర్లపేటలోని రెండు పార్కుల్లో చెత్తా, చెదారం పేరుకుపోయాయి. ఆహ్లాదం, నడక కోసం ఇందులోకి వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. - దనరాశి శ్యామ్‌సుందర్

✔ సిబ్బందిని పంపించి పార్కును శుభ్రం చేయిస్తాం.

? కచేరిపేటలో దోమల సమస్య తీవ్రంగా ఉంది. - ప్రభాకర్

✔ అన్ని వార్డుల్లోను ఫాగింగ్ జరుగుతోంది. కచ్చేరిపేటలో పక్కాగా జరిగేలా చర్యలు తీసుకుంటాం.

? మల్లయ్య అగ్రహారంలో వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. దారిన వెళ్లేవారిపై దాడి చేస్తున్నాయి. - సుబ్బారావు

✔ కుక్కలను తరలించేందుకు ప్రత్యేక షెల్టరు ఏర్పాటు చేస్తున్నాం.

? ప్రతాప్‌నగర్‌లో ఖాళీ స్థలంలో వ్యర్థాలు, మృత కళేబరాలను పడేస్తున్నారు. దుర్వాసన వస్తోంది. - శ్రీనివాసరావు

✔ సిబ్బందిని పంపించి ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయిస్తాం. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం.

? పెదమార్కెట్‌లో పశువులు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - రాజేష్

✔ నగరంలోని రోడ్లపై పశువుల సంచారాన్ని కట్టడి చేస్తున్నాం. ఇప్పటికే చాలాచోట్ల నుంచి సంరక్షణ శాలకు తరలించాం.

? సంతచెరువు విద్యుత్తు నియంత్రికకు సమీపంలో గల డంపర్ బిన్నును వేరొక చోటకు తరలించండి. - కేవీఎన్ సత్యనారాయణ

✔ డంపర్ బిన్నును నియంత్రికకు దూరంగా పెట్టిస్తాం. చెత్తను పారిశుద్ధ్య సిబ్బందికి అందించి సహకరించాలి.

? డెయిరీఫారం రాజీవ్ గృహకల్ప కాలనీలోని పార్కులో చెట్లు కొమ్మలు తొలగించలేదు. పార్కులో పశువులు సంచరిస్తున్నాయి. - కె.భాగ్యలక్ష్మి

✔ పార్కులో వ్యర్థాలు, చెట్లు కొమ్మలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. పశు సంచారం కట్టడిచేస్తాం.

? గాంధీనగర్‌లో పలు చోట్ల కాలువలపై ఆక్రమణలు పెరిగిపోయాయి. బల్లలు వేసి పార్కింగ్‌కు వాడుకుంటున్నారు. - ఎస్.రామారావు,

✔ కాలువలపై ఆక్రమణల వల్ల వాటిని శుభ్రం చేయటం ఇబ్బందిగా ఉంది. ఇంజినీరింగు, పట్టణ ప్రణాళిక అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళతాం.

? అశోక్‌నగర్ గ్రీన్ ఎట్రియం అపార్టుమెంట్ వెనక వీధిలో కాలువల్లో పూడికలు తీయటం లేదు. ఇంటింటా చెత్త సేకరణకు సిబ్బంది రావటం లేదు. - శేషుకుమారి

? 38వ వార్డులో రోడ్లు తుడిచేవారు, చెత్త తరలించేవారు కనిపించడం లేదు. - ఏవీ మెటారావు

? 41వ డివిజన్ గాంధీనగర్‌లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. - గోడి వెంకట

? పర్లోవపేట టిడ్కో అపార్టుమెంట్ల వద్ద కాలువల్లో నీరు కదలడం లేదు. - వెంకటలక్ష్మి

✔ ఆయా ప్రాంతాల్లో కాలువల్లో పూడికలు తీయిస్తాం. ఇంటింటా చెత్త సేకరణకు ప్రతిరోజూ సిబ్బంది వచ్చేలా ఆదేశాలిస్తాం.

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్
ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్య నిపుణులచే ఇప్పుడు కాకినాడ లో
Apollo HOSPITALS HYDERABAD
ఆర్థోపెడిక్ క్లినిక్

డా సోమశేఖర్ రెడ్డి
MBBS, MS (Orthopaedic), MCh (Liverpool, UK)
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
20 డిసెంబర్ 2025 | 9:30 am - 12:30 pm
డా ఎం.వి. రమణరావు హాస్పిటల్, రామారావు పేట.
21 డిసెంబర్ 2025 | 2:30 pm - 6 pm
సన్ రైజ్ హాస్పిటల్, గోకుల్ స్ట్రీట్, భానుగుడి జంక్షన్.
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
• తుంటి, మోకాలు, భుజం మొదలైన కీళ్ల మార్పిడి
• మోకాళ్ళ సమస్యలు
• మోకాలు, భుజం యొక్క ఆర్థోస్కోపీ ఆపరేషన్లు అవసరమైనవారు.
• అత్యాధునిక రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయబడును.
అపాయింట్మెంట్ కొరకు: +91 8074 936 811

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

వైభవంగా ధనుర్మాస రథోత్సవం

రథంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస రథోత్సవం బుధవారం వైభవంగా ప్రారంభించారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని రథంలో అలంకరించి ఊరేగించారు. ఆలయ అర్చకులు విశేష అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు.

సబ్ జైలు తనిఖీ

దస్త్రాలను పరిశీలిస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం సబ్ జైలును బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి (రాజమహేంద్రవరం) ఎన్. శ్రీలక్ష్మి సందర్శించారు. దస్త్రాలను పరిశీలించి ముద్దాయిలను ఆహారం, తాగునీరు ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట జైలు సూపరింటెండెంట్ రమణబాబు, న్యాయవాదులు ప్రభుజీ, కె.జ్యోతి, పారాలీగల్ వాలంటీర్లు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

పత్రాలు లబ్ధిదారుల చేతిలో.. భూమి మరొకరి స్వాధీనంలో

✦ న్యాయం చేయాలంటూ బాధితుల వేడుకోలు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రభుత్వం తమకు ఇచ్చిన సాగు భూమిని ఓ వ్యక్తి లాక్కొని అన్యాయం చేశాడని బాధితులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని బుధవారం తహసీల్దార్ పితాని త్రినాధరావు వద్ద మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పటవల పంచాయతీ శంకమూల సర్వే నంబరులో కొప్పిశెట్టి వాడపల్లి, రాయుడు రామస్వామి, కాశా నాగేశ్వరరావుల పేరుపై 39 సెంట్లు చొప్పున 1992లో ప్రభుత్వం అసైన్డ్ భూమిని ఇచ్చింది. వీటికి సంబంధించిన పత్రాలు ఉన్నాయి. ఈ భూమిని మరో వ్యక్తి స్వాధీనం చేసుకుని సాగుచేస్తూ ఫలసాయం పొందుతున్నాడని తాళ్లరేవు మండలం పటవల పంచాయతీ శంకమూలకు చెందిన పెంకె గంగాభవాని, రాయుడు అన్నవరం, ముత్యాల సూర్యావతి వాపోయారు. ఇప్పటికైనా అధికారులు భూమిని తమకు ఇప్పించాలని వేడుకున్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

సర్పవరంలో కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారులు, మురుగుకాలువలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. బుధవారం సర్పవరం గ్రామంలో రూ.71.95 లక్షలతో 6 రహదారులు, పండూరు గ్రామంలో రూ.38.45 లక్షలతో 6 రహదారుల పనులకు ఎమ్మెల్యే పంతం నానాజీ భూమి పూజ చేశారు. సర్పవరం శెట్టిబలిజ పేటలో తాగునీరు, మురుగుకాలువలు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడారు. ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, ఎంపీడీవో సతీష్ పాల్గొన్నారు.

✦ పండూరు పీఏసీఎస్ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ అధ్యక్షతన ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా రైతులకు కార్డులు, సబ్సీడీ ఎరువులు పంపిణీ చేశారు. సర్పంచి అమ్మాజీ పాల్గొన్నారు.

కష్టపడ్డారు.. కొలువులు సాధించారు

పెద్దాపురం, పిఠాపురం, సర్పవరం, న్యూస్‌టుడే: వీరంతా సామాన్య, మధ్యతరగతికి చెందిన వారే. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి సాధించాలనే తపన, కార్యదీక్ష, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మంగళవారం మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మొదటి ప్రయత్నంలోనే సాధించా

పెద్దాపురం పట్టణం నువ్వుల గుంటవీధికి చెందిన నేను బీఏ చదివాను. తల్లిదండ్రులు తాతాజీ, వరలక్ష్మి. తండ్రి ప్రైవేటు ఉద్యోగం. తల్లి అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తోంది. పోలీసు నియామకానికి నోటిఫికేషన్ వెలువడిన వెంటనే సిద్ధమయ్యాను. మొదటి ప్రయత్నంలో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాను. రాజమహేంద్రవరం అర్బన్ కేటాయించారు. ఇంకా ఉన్నత శిఖరాలకు చేరాలన్నదే నా లక్ష్యం. - పెదిరెడ్ల జయరామ్, పెద్దాపురం

వాలుతిమ్మాపురంలో తొలి కానిస్టేబుల్

పెద్దాపురం మండలం వాలుతిమ్మాపురం గ్రామంలో ఇప్పటి వరకు ఎవరూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కాలేదు. గ్రామానికి నేనే మొదటి వ్యక్తిని. మా తల్లిదండ్రులు ఐతే జాన్‌బాబు, చంటిమ్మ ఇద్దరూ నాకు 14 సంవత్సరాల వయసులో చనిపోయారు. నన్ను పెద్దమ్మ చక్రవీర, మేనమామ ఉరదాసు వెంకటేశ్వరరావు చదివించారు. చిన్నప్పటి నుంచి పోలీస్ ఉద్యోగం అంటే ఇష్టం. బీకామ్ వరకు చదివాను. ప్రైవేటుగా ఉద్యోగం చేస్తూనే సిద్ధమయ్యాను. రెండుసార్లు ప్రయత్నించాను. చివరకు మూడోసారి సివిల్ కానిస్టేబుల్ సాధించాను. రాజమహేంద్రవరం అర్బన్ కేటాయించారు. ఎస్సై ఉద్యోగం సాధించాలన్నదే నా జీవితాశయం. - ఐతే దివాకర్, వాలుతిమ్మాపురం

అన్నయ్య కృషి.. తమ్ముడికి ఉద్యోగం

మాది పిఠాపురం మండలం విరవాడ. నేను 2017లో బీకాం పూర్తి చేశాను. అప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యం పెట్టుకున్నాను. ఇంట్లో ఇబ్బందులున్నా దివ్యాంగుడైన మా అన్నయ్య లక్ష్మీనారాయణ మెకానిక్ పని చేస్తూ నన్ను చదివించాడు. ఆయన కష్టమే నాలో కసిని నింపింది. అయిదేళ్ల ఈ ఉద్యోగం కోసం శ్రమించి ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం చొరవతో సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాను. మా అన్నయ్యకు జీవితాంతం అండగా ఉంటాను. - కేశనకుర్తి బుచ్చిబాబు, విరవాడ

రైల్వేతో పాటు పోలీస్

మా తండ్రి గోవింద్ కల్లుగీత కార్మికుడు, తల్లి దేవి గృహిణి. బీటెక్ మెకానికల్ పూర్తిచేశాను. కాకినాడలో ఏడాదిన్నర కోచింగ్ తీసుకున్నాను. ఈఏడాది సౌత్ సెంట్రల్ రైల్వేలో సహాయ లోకో పైలెట్‌కు ఎంపికయ్యాను. ఏపీ కానిస్టేబుల్‌కు ఎంపికయ్యాను. పోలీసు ఉద్యోగంపై మక్కువతో దీనినే ఎంపిక చేసుకున్నాను. - వాసంశెట్టి గంగాధర్‌సాయి, సూర్యారావుపేట

కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో..

అమ్మానాన్న, అత్తమామలు, భర్త విజయ్ ప్రోత్సాహంతో నెల పాటు కోచింగ్ తీసుకుని ఇంటి వద్దనే సాధన చేసి మొదటి ప్రయత్నంలోనే పోలీస్ ఉద్యోగం సాధించాను. డిగ్రీ బీఎస్సీ పూర్తిచేసిన తర్వాత గత రెండు సంవత్సరాలుగా సన్నద్ధమవుతున్నాను. నా భర్త ప్రైవేట్ ఉద్యోగి. ఫిజికల్ పరీక్ష అయిన తర్వాత గర్భిణిగా నిర్ధారణ అయ్యింది. దీంతో ఇంటివద్దే సొంతంగా సాధన చేశాను. ఈలోపు బాబు పుట్టాడు. ఇవన్నీ అధిగమించుకుంటూ పరీక్షలు రాసి ఉద్యోగం సాధించాను. - మేడిశెట్టి నవ్యశ్రీ, గైగోలుపాడు

ఫిజియోథెరపీతో చక్కని ఉపశమనం

కరప, న్యూస్‌టుడే: ఫిజియోథెరపీతో తక్కువ ఖర్చుతో పలు వ్యాధులకు చక్కని ఉపశమనం కలుగుతుందని కాకినాడ అపోలో ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.గణేష్ అన్నారు. కరప మండలం పెనుగుదురులోని సిమ్స్ ఫిజియోథెరపీ కళాశాలలో బుధవారం కళాశాల సెక్రటరీ డా.బి.శివశిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకలలో ఆయన అతిథిగా పాల్గొని కోర్సు పూర్తిచేసిన విద్యార్థులను అభినందించి ధ్రువపత్రాలు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపల్ డా.కెవి సూర్యప్రకాష్, డైరెక్టర్ డా.భరత్ రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై శిక్షణ

కరప: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పకడ్బందీగా చేపట్టేలా సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో జె.శ్రీనివాస్ సూచించారు. కరప మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఆయన సర్వేపై మండల పరిధిలోని గ్రామసచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీవై ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, ఎంవోటీ వై.నాగేంద్రబాబు పాల్గొన్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో లక్ష్మయ్యకు మూడు స్వర్ణాలు

లక్ష్మయ్యను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సంగీత

సర్పవరం: కాకినాడ గ్రామీణం తూరంగిలోని పీఎస్ఆర్ న్యాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థి కె.లక్ష్మయ్య ఈనెల 10, 11 తేదీల్లో నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో 400, 5వేల మీటర్ల పరుగులో, 5 వేల మీటర్ల నడకలో బంగారు పతకాలు, 800 మీటర్ల పరుగులో రజత పతకం సాధించారని ప్రిన్సిపల్ డా.బండ్లమూడి సంగీత తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు లక్ష్మయ్యను అభినందించారు.

విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు

సాంబమూర్తినగర్, గాంధీనగర్: రామానుజన్ టాలెంట్ టెస్టులో కాకినాడ శాంతినగర్ భాష్యం పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాంకులతో సత్తాచాటారు. ఎ.నాగ గంగావర్ధన్, షేక్ కోహీషా కౌసర్, కె.లక్ష్మీ సాహితి, కె.హరిధర్మ కార్తికేయ జాతీయస్థాయిలో మొదటి, రెండు ర్యాంకులు సాధించారు. వై.ఉత్తేజ్, కె.తనిష్క్ ప్రేమ్‌వర్ధన్, జి.గోవర్షిణి, వై.ప్రదీప్ జిల్లా ర్యాంకులు, విద్యుత్‌నగర్ బ్రాంచికి చెందిన వై.రిషిరెడ్డి, శశికాంత్‌నగర్ బ్రాంచికి చెందిన బి.బాలాదిత్య మొదటి ర్యాంకు సాధించారు. వారిని జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు, ప్రిన్సిపల్స్ ఆర్.శ్రీనివాసరావు, ఎస్.రాజశేఖర్ తదితరులు అభినందించారు.

సంపద కేంద్రాలను సక్రమంగా వినియోగించాలి

కరప: సంపద తయారీ కేంద్రాలను సక్రమంగా వినియోగించేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని డీడీవో వాసుదేవరావు సూచించారు. కరప మండలం నడకుదురులోని ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణను, ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించి సూచనలు చేశారు. ఎంపీడీవో జె.శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో ఎస్‌వీ శ్రీనివాసరావు, కార్యదర్శి వారిజ పాల్గొన్నారు.

సొంత నిధులతో క్రీడా మైదానం బాగు

కొత్తపల్లి: మండలంలోని ఉ.కొత్తపల్లి జడ్పీ బాలుర పాఠశాలలో క్రీడా మైదానం అస్తవ్యస్తంగా మారింది. విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు ఏమాత్రం అనువుగా లేకపోవడంతో సమస్యను జనసేన ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడు జ్యోతుల శ్రీనివాస్‌కు తెలిపారు. దీనిపై స్పందించిన ఆయన తన సొంత ఖర్చుతో క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయించారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

పిఠాపురం: పిఠాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో కాకినాడ రోడ్డులో మున్సిపల్ స్థలం వద్ద నిరసన తెలిపారు. నాయకులు చెరుకూరి గణపతి, మోర్త నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'ఉద్యమ్' నమోదు తప్పనిసరి

తాళ్లరేవు: తాళ్లరేవు మహిళా సమాఖ్య కార్యాలయంలో 'ఉద్యమ్' నమోదు ప్రక్రియ బుధవారం ప్రారంభించారు. జిల్లా పరిశ్రమల శాఖ, డీఆర్‌డీఏ అధికారులు రాజేష్, విజయలక్ష్మి హాజరయ్యారు. నమోదు పత్రాలను మహిళలకు అందించారు. 75 మంది వ్యాపారాల నిమిత్తం నమోదు చేసుకున్నట్లు ఏపీఎం శైలేంద్ర తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి

కరప: ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులందరూ కృషి చేయాలని డీఈవో పి.రమేష్ సూచించారు. కరపమండలం వేళంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వందరోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి ఉదయం ఏర్పాటుచేసిన ప్రత్యేక శిక్షణ తరగతిని బుధవారం ఆయన పరిశీలించి విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి అత్యంత కీలకమని, స్టడీ అవర్స్‌ను సద్వినియోగం చేసుకుని ప్రణాళికతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు.

పిఠాపురం వైకాపా సలహా కమిటీ సభ్యురాలిగా వంగా గీత

సాంబమూర్తినగర్: పిఠాపురం నియోజకవర్గానికి వైకాపా రాజకీయ సలహా కమిటీ సభ్యురాలిగా కాకినాడ మాజీ ఎంపీ వంగా గీతను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

పల్స్‌పోలియో నిర్వహణపై అవగాహన కార్యక్రమం

గొల్లప్రోలు: ఈనెల 20న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం గురించి వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు బుధవారం శిక్షణ ఇచ్చారు. గొల్లప్రోలులోని మండల విద్యాశాఖ కార్యాలయంలో కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి షారోన్‌కీర్తన, వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణాధికారి అహ్మద్ బాషా, లక్ష్మీరమణ పాల్గొన్నారు.

21న అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్

సామర్లకోట: సామర్లకోటలో ఈనెల 21న 4వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని కరాటే కోచ్, నిర్వాహకుడు శంకరరావు తెలిపారు. డీఎన్ఆర్ కన్వెన్షన్‌లో 2025 విక్టరీ షుడోకాన్ కరాటే అసోసియేషన్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు.

383 మందికి విద్యాసామగ్రి అందజేత

దాత అందించిన పుస్తకాలతో విద్యార్థులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలులోని జడ్పీ బాలురు, బాలికోన్నత పాఠశాలలు, చేబ్రోలులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 383 మంది విద్యార్థులకు యూటీఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్ల పుస్తకాలను దాత, పిఠాపురం, తుని ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపల్లి చినబాబి అందజేశారు. పాఠశాలల్లో బుధవారం పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో వి.శ్రీనివాసరావు, ఎంఈవో-2 శివప్రసాద్, హెచ్ఎంలు రాజ్యలక్ష్మి, సూర్యప్రకాశరెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చేదులూరి సూరిబాబు పాల్గొన్నారు.

పెన్షనర్లకు సత్కారం

కాకినాడ బోట్ క్లబ్ ఉద్యానంలో..

సర్పవరం, పెద్దాపురం: కాకినాడ బోట్ క్లబ్ ఉద్యానంలో బుధవారం ఏపీ పంచాయతీరాజ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ సంధానీ, కార్యదర్శి రమణారావు ఆధ్వర్యంలో పెన్షనర్స్ దినోత్సవం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు రామశివం, చిన్నారెడ్డి, శాస్త్రి, జోగిరాజు, పద్మరాజు రామచంద్రరావు, సత్యనారాయణమూర్తి తదితరులను సన్మానించారు. ● రాయుడుపాలెంలోని ఏపీఎస్పీ విశ్రాంత అధికారుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఉద్యోగులను సన్మానించారు. ● పెద్దాపురంలో అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్.సుధాకర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. 75 సంవత్సరాలు నిండిన 12 మంది పెన్షనర్లను సత్కరించారు.

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలి

గొల్లప్రోలు: చేబ్రోలుకు చెందిన పట్టు రైతులు గొల్లప్రోలు తహసీల్దార్ రామ్‌కుమార్‌ని బుధవారం కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పట్టుగూళ్ల మార్కెట్‌లో ఎలక్ట్రానిక్ కాటా తూకం మోసాలతో తాము నష్టపోయామని, న్యాయం చేయాలని కోరారు. పట్టుగూళ్ల ప్రోత్సాహక బకాయిలు అందించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.

జనసేన దివ్యాంగ కమిటీ ఏర్పాటుకు హామీ

గొల్లప్రోలు: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు జనసేన వార్డు, గ్రామ, మండల కమిటీలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో పార్టీ కోసం శ్రమించిన దివ్యాంగులతో పార్టీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్‌ను కోరినట్లు దివ్యాంగ సంఘ ప్రతినిధి బీవీవీ సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు రామ్‌ను కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. నియోజకవర్గస్థాయిలో జనసేన పార్టీ కమిటీని రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

సంసద్ ఖేల్ మహోత్సవం ప్రారంభం

పెదపూడి: పెదపూడిలో సంసద్ ఖేల్ ఉత్సవ క్రీడాపోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అండర్ 15, అండర్ 21 విభాగంలో నిర్వహించిన పోటీల్లో మండలం నుంచి 200 మంది క్రీడాకారులు హాజరయ్యారు. పుట్టా గంగాధర చౌదరి, ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, ఎంపీడీవో పాల్గొన్నారు.

గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం

కొత్తపల్లి: ఉప్పాడలో నాతి వరలక్ష్మి ఇంటిలో బుధవారం సాయంత్రం గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పొయ్యి వెలిగించి వంట చేస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో బయటికి పరుగులు తీసింది. స్థానికులు మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంటిలో సామగ్రి మంటల్లో కాలిపోయాయి. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

వృద్ధులకు రగ్గుల పంపిణీ

కొత్తపల్లి: రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో బుధవారం యు.కొత్తపల్లి మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. మొత్తం 170 మందికి పంపిణీ చేశామని స్వామిజీ లోకమయానందా తెలిపారు. నందాజీ, మహాలక్ష్మి, సోమశేఖర్ పాల్గొన్నారు.

షేక్ మదీనా పుస్తకావిష్కరణ

పెద్దాపురం: అల్లూరి సీతారామరాజుకు అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనా పుస్తకావిష్కరణ బుధవారం స్థానిక యాసలపు సూర్యారావు స్మారక భవనంలో జరిగింది. పుస్తకాన్ని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు ఆవిష్కరించారు. కవులు వంగలపూడి శివకృష్ణ, చల్లా విశ్వనాథం, కె.శివ, నరేష్, ముక్తార్, దివాకర్, హరికృష్ణ, రామారావు, రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపు పాటించాలి

కరప: విద్యుత్తు వృథా కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డీఈఈ కంచుమూర్తి మురళీమోహన్ సూచించారు. ఏఈ సానా ఈశ్వర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో కరప జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

చెరువులు పరిశీలించిన రాష్ట్ర అధికారులు

గొల్లప్రోలులో పరిశీలిస్తున్న గోపీచంద్, అధికారులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చెరువులను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు గొల్లప్రోలు మండలంలో చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ బి.గోపీచంద్ ఉపాధి హామీ పథకం, ఇతరశాఖల అధికారులతో కలిసి బుధవారం పర్యటించారు. మండలంలోని చేబ్రోలు, దుర్గాడ, వన్నెపూడి గ్రామాల్లోని చెరువులను పరిశీలించారు. గ్రామాల్లో ఎంపిక చేసిన చెరువుల అభివృద్ధి పనుల్లో భాగంగా గట్లు పటిష్టపరిచి రివిట్‌మెంట్ చేయడం, నడకదారి ఏర్పాటు, మొక్కలు పెంచి పచ్చదనాన్ని పెంపొందించే పనులు చేపడతారన్నారు. సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సురేష్, డ్వామా సహాయ పథక సంచాలకులు వసంతమాధవి, ఎంపీడీవో సలాట్ రాజు, ఏపీవో గంగా భవాని, కూటమి నాయకులు, నీటిసంఘాల ప్రతినిధులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పిఠాపురం: పిఠాపురం మండలంలోని బి.ప్రత్తిపాడు, ఎఫ్‌కేపాలెం, రాపర్తి గ్రామాల్లోనూ గోపీచంద్ పర్యటించారు. ఒక్కో చెరువును రూ.60 లక్షలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఏలేరు ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు నానిబాబు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు వైజ్ఞానిక ప్రదర్శనలు అవసరం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం పద్మనాభకాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయిలో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలను తిలకించారు. ✦ కాజులూరు: కాజులూరు మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కాజులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఎంపీపీ మాతాభారతి, ఎంపీడీవో రాంబాబు హాజరయ్యారు. ✦ పిఠాపురం: పిఠాపురం పాతబస్టాండ్ మున్సిపల్ పాఠశాలలో మండలస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఎంఈవోలు శ్యాంబాబు, నారాయణదాసు పాల్గొని జిల్లా స్థాయికి 20 ప్రాజెక్టులు ఎంపిక చేశారు. ✦ తాళ్లరేవు: చొల్లంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రదర్శనను ఎంపీపీ రాయుడు సునీత ప్రారంభించారు. 14 పాఠశాలల నుంచి 115 మంది విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు.

పిఠాపురం: జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నున్న రామకృష్ణ, ఆదిలక్ష్మి ఇండస్ట్రీస్ వేట్లపాలెం
సాయిమణికంఠ ఆటోమోటివ్ (స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్) గోలి రవికుమార్, P.సాయికిరణ్, వడ్లమూరు
ఉమాశంకర్, సామర్లకోట
వీరేంద్ర చలికి కాకినాడ
మార్ని దొరబాబు, కాకినాడ
గంగాధర్, మల్రిపూడి
గుమ్మళ్ళ గోవిందచౌదరి సుబ్బలక్ష్మి రైస్‌మిల్, వేట్లపాలెం
అమటం వెంకటేశ్వరరావు, వేట్లపాలెం
రావిపాటి రవి, కాకినాడ
P.T. చౌదరి, మల్రిపూడి
వల్లూరి శ్రీనివాస్, వేట్లపాలెం
బలుసు సుధ, సామర్లకోట
సీజన్స్ 5 రెస్టారెంట్, కాకినాడ
పాలచర్ల శేఖర్, వేట్లపాలెం
పరిమి పేర్రాజు, వేట్లపాలెం
వెంకట పద్మావతి రైస్‌మిల్, ప్రొ: త్సలికి సతీష్ వేట్లపాలెం
పాలకుర్తి సురేష్‌కుమార్ (బాబీ), సామర్లకోట
త్సలికి సతీష్, వేట్లపాలెం
యమహా వాసు, సామర్లకోట
సత్యదుర్గ ట్రేడర్స్, ప్రొ: గోలిసాయి, వేట్లపాలెం
కొండపల్లి వేణు, వేట్లపాలెం

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ధ్రువీకరణ షీల్డ్ తీసుకుంటున్న ప్రిన్సిపల్ చెన్నారావు

జగ్గంపేట డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో ధ్రువీకరణ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు ప్రతిష్ఠాత్మక ఐఎస్‌ఒ ధ్రువీకరణ లభించిందని ప్రిన్సిపల్ డా.డి.చెన్నారావు తెలిపారు. ప్రముఖ హెచ్.వై.ఎం ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ ఈ ధ్రువీకరణ షీల్డ్ అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడుతూ విద్యాప్రమాణాలు, పరిపాలన, బోధన, అభ్యసన విధానాలు, విద్యార్థుల సేవలు వంటి పలు విభాగాల్లో ఉత్తమ ప్రమాణాలు పాటించడంతో గుర్తింపు లభించినట్లు తెలిపారు.

తుది పోరుకు ఉపాధ్యాయ జట్టు

తొండంగి: పెద్దాపురంలో ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో తొండంగి జట్టు విజయపరంపర కొనసాగుతోంది. బుధవారం కిర్లంపూడి జట్టు 12 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేయగా తొండంగి జట్టు 8 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసి విజయం సాధించింది. ఫైనల్ పోటీలు శుక్రవారం జరగనున్నాయి.

ధనుర్మాస పూజలు

శంఖవరం: కత్తిపూడిలో వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. వేద పండితులు మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు గావించారు. వీధుల్లో గ్రామస్థులు కలిసి నగర సంకీర్తన చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

తుప్పలు తొలగించాలి.

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : సిరిపురం నుంచి ఏలూరు మీదుగా ఏలేశ్వరం వెళ్లే రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగిపోయాయి. రహదారి ఇరుకుగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **రాకేష్, సిరిపురం.**

సమాధానం : రహదారికి ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించే పనులు చేయిస్తాం. ప్రయాణికులకు సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- రామరాజ వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం.

పారిశుద్ధ్యం అధ్వానం

ప్రణాళిక లేకుండా పనులు..

తుని, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: పుర, నగర పంచాయతీ వీధులు పరిశుభ్రం... ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్న 'లక్ష్యం'... కలగానే మిగులుతోంది. వందకుపైగా గ్రామీణ ప్రాంతాలకు ముఖద్వారంగా ఉన్న తుని పట్టణం కాలుష్యభరిత వాతావరణంలో ఎన్నో ఏళ్లుగా చిక్కుకుంది. ప్రధాన రహదారులు, కూడళ్లల్లో చెత్త, మురుగు పేరుకుపోయి ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన ప్రణాళిక లేకుండా అభివృద్ధి పనులు చేపడుతుండటంతో సమస్యలు వెంటాడుతున్నాయి. తుని పట్టణంలోని 30 వార్డుల్లో 62 వేల మంది, ఏలేశ్వరం 20 వార్డుల్లో 40 వేల మంది జనాభా ఉన్నారు. వీరి కోసం ఏటా రూ.కోట్లు ఖర్చుచేసి పనులు చేస్తున్నా క్షేత్రస్థాయిలో వాటి ఫలితం పెద్దగా కనిపించదు. ఏలేశ్వరం నగర పంచాయతీలో కేవలం ఆరుగురు మాత్రమే పూర్తిస్థాయి ప్రాతిపదికన పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు. స్వచ్ఛ ఆంధ్ర పేరుతో చేస్తున్న కార్యక్రమాలు మొక్కుబడిగానే ఉంటున్నాయి. తుని జీఎన్‌టీరోడ్డు రూ.2.50 కోట్లతో కొన్నేళ్ల కిందట విస్తరించిన సమయంలో ఇరువైపులా నడకమార్గం (ఫుట్‌పాత్) నిర్మాణం అవగాహన లేకుండా జరిగింది. దీంతో ఈ ప్రాంతంలో మురుగు, వర్షపు నీరు ఎటూ వెళ్లేదారిలేక జలమయం అవుతోంది. మరోపక్క తుని - పాయకరావుపేట వంతెన కింద గొల్లప్రోలు సెంటర్‌లో తాండవ నది ఒడ్డున భారీగా వ్యర్థాలు పేరుకుపోయి తీవ్ర కాలుష్యభరిత వాతావరణం నెలకొంది. పెంటకోట రోడ్డులో రామకృష్ణాకాలనీ, వీరవరపుపేట, కొత్త సూరవరం రోడ్డులో ఉన్న ప్రధాన కాలువలు భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోయాయి.

ఏలేశ్వరంలోని కాలువ దుస్థితి

ముందుకు కదలని మురుగు

ఏలేశ్వరంలో మూడు కి.మీ. పొడవున ఉన్న పంట కాలువలు దుర్గంధభరితంగా మారాయి. మురుగుకు ఇదే కాలువ కావడంతో వెతలు రెట్టింపయ్యాయి. ఒకమారు వాడి పారవేసే వస్తువులకు కాలువలే చిరునామాగా మారాయి. వ్యర్థాలు ఉండిపోవడంతో సాగు, వాడకం నీరు ఎక్కడికక్కడ నిలుస్తోంది. దోమల బెడదతో ఇంటిల్లిపాది తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. పలు వార్డుల్లో డ్రైనేజీలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి.

శుభ్రతకు ప్రాధాన్యం

పుర, నగర పంచాయతీ వీధులు శుభ్రంగా ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు చెత్త సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నాం. ఆయా ప్రాంతాల్లో కాలువల్లో పూడిక తొలగించడానికి, కొత్తగా డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణానికి ఉన్నతాధికారులు, కౌన్సిల్ దృష్టికి తీసుకువెళతాం. మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం.

- సలీమ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, తుని

- సూర్యప్రకాశరావు, కమిషనర్, నగర పంచాయతీ, ఏలేశ్వరం

బసవేశ్వరునికి 21 ద్రవ్యాలతో అభిషేకాలు

ప్రత్తిపాడు: రాచపల్లి శ్రీరమణ సేవాశ్రమంలోని శ్రీఅపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి దేవస్థానంలో బసవేశ్వరునికి బుధవారం అర్చన జరిగింది. స్వామికి పూజలు అనంతరం నందీశ్వరునికి 21 ద్రవ్యాలతో అభిషేకించారు.

పంచాయతీ విభజనపై గ్రామసభ

రౌతులపూడి: ఎస్.ఎన్.పట్నం పంచాయతీ విభజనపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఎన్వీనగరం,సీహెచ్‌వీపడాలపురం గ్రామాలు పంచాయతీ కేంద్రానికి దూరంగా ఉండడంతో సేవలు పొందేందుకు ఇబ్బందిగా ఉందని ప్రజలు కోరిక మేరకు కార్యదర్శి శేషగిరి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి ఆమోదం పొందింది.

ఫర్నిచర్ బహూకరణ

కోర్టుకు సామగ్రి అందిస్తున్న దివీస్ ప్రతినిధులు, జడ్జి గోపీనాథ్

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: దివీస్ లేబొరేటరీస్ సంస్థ ప్రత్తిపాడు కోర్టుకు స్టీలు సోఫా కుర్చీలు సమకూర్చింది. జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ సమక్షంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబుకు సంస్థ ప్రతినిధులు బుధవారం అందజేశారు. దివీస్ ప్రతినిధులు వాసు, సతీష్, న్యాయవాదులు కొల్లా వీర్రాజు, సీహెచ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కులధ్రువీకరణ పత్రాలు అందించాలి

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి తహసీల్దార్ కార్యాలయాన్ని డిప్యూటీ కలెక్టరు భారతి బుధవారం సందర్శించారు. ఎస్టీ కులధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన నివేదికలను ఆమె పరిశీలించి, తహసీల్దార్ ఎస్వీ నరేష్‌తో పలు అంశాలపై చర్చించారు. ఉపప్రణాళికా ప్రాంతంలో పలువురికి అర్హత ఉన్నా..ధ్రువపత్రాలు మంజూరు కావడం లేదని నాయకులు ఈగల సత్తిబాబు, పోలోజు వరహాలు తదితరులు ఆమెకు వినతిపత్రం అందజేశారు.

సానుకూల స్పందన హర్షణీయం

శంఖవరం, న్యూస్‌టుడే: పెదమల్లాపురం మండల కేంద్రం ఏర్పాటు, ఐటీడీఏలో విలీనం వంటి సానుకూల స్పందనలు రావడం హర్షణీయమని సమత స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ హబ్బాప్రగడ రవి అన్నారు. పెదమల్లాపురం, వేళంగి, ధారమల్లాపురం, స్పందన సెంటరు, పోలవరం వంటి గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. అనంతరం సాధన కమిటీ సభ్యులతో చర్చించారు. గిరిజన నాయకులు బాలరాజు, జర్త మసలయ్య, తరుం నాగేశ్వరరావు, లోత సుబ్బారావు పాల్గొన్నారు.

రబీలో అపరాల సాగుకు ప్రాధాన్యం

కిర్లంపూడి, శంఖవరం : ప్రస్తుత రబీలో సాగునీటి సౌకర్యంలేని రైతులు వరి పంటకు బదులుగా అపరాల సాగు చేపట్టాలని ఏవో సుధామాధురి కోరారు. సింహాద్రిపురంలో జాతీయ ఆహారభద్రత మిషన్ పథకంలో భాగంగా రైతులకు విత్తనశుద్ధిపై బుధవారం అవగాహన కల్పించారు. ● మేలైన అపరాల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. శంఖవరం మండలంలోని కొంతంగి గ్రామంలో బుధవారం అపరాల సాగుపై అవగాహన కల్పించారు. ఏఈవో శ్రీనివాస్, సహాయకులు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందిస్తున్న ఎమ్మెల్యే

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

స్త్రీ శక్తి సదస్సులో ఎమ్మెల్యే దివ్య

తుని పట్టణం, న్యూస్‌టుడే : మహిళల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. గణపతినగర్ వద్ద ఓ కన్వెన్షన్‌లో బుధవారం స్త్రీ శక్తి సదస్సు జరిగింది. ముఖ్య అతిథి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చింది తెదేపా అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక పురోభివృద్ధి పొందుతున్నారని వివరించారు. తుని నియోజకవర్గంలో ఏడాది మహిళాభివృద్ధికి ప్రభుత్వం రూ.69.94 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు, స్త్రీనిధి, ఎస్సీ, ఎస్టీ రుణాలు అందించారు. పుర ఛైర్‌పర్సన్ భువనసుందరి, మాజీ మేయర్ సుంకర పావని, కుసుమంచి శోభారాణి, సావిత్రి, లక్ష్మి, మంగ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

తొండంగి: తునిలో బుధవారం నిర్వహించిన స్త్రీ శక్తి సదస్సుకు మండలం నుంచి తెదేపా కార్యకర్తలు, అభిమానులు, భారీగా తరలివెళ్లారు. కార్లు, ఆటో, ద్విచక్ర వాహనాల్లో ఆత్మ కమిటీ ఛైర్మన్ నరహరశెట్టి సూర్యప్రకాష్, చొక్కా అప్పారావు, గంటా లక్ష్మణ్, సారిపల్లి బాబూరావు, అంగుళూరి సుధాకర్, కోడ వెంకటరమణ, సూరాడ రాంబాబు, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

బాల్యవివాహాలను అరికడదాం

తుని, శంఖవరం : ఐక్యంగా బాల్య వివాహాలు అరికడదామంటూ కొండవారిపేట 4వ వార్డులో ప్రదర్శన నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు తల్లిదండ్రులకు అంగన్‌వాడీలు వివరించారు. అంగన్‌వాడీలు ఎం.విజయలక్ష్మి, ఎం.చిట్టి పాప, వై.ధనలక్ష్మి, వి.సాయమ్మ, పి.రాణి, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. ● బాల్యవివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కత్తిపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా బాలల సంరక్షణ అధికారి విజయ మాట్లాడుతూ దేశంలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. గత నెల 27వ తేదీ నుంచి మార్చి 16 వరకు 100 రోజులు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. వెంకటలక్ష్మి, రజనీ, ఉపాధ్యాయులు లింగేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తునిలో ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు, తల్లులు

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో..

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు బుధవారం జరిగాయి. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జి అంశాల్లో ఉన్న ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాశారు. ఉపాధ్యాయులు విజేతలను ఎంపిక చేశారు. నడిగట్ల రాము (ప్రథమ), కరణం షణ్ముఖ దారేష్ (ద్వితీయ), ఉప్పరాపల్లి భాను మృదులశ్రీ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. వీరికి హెచ్‌ఎం. మట్టపర్తి లక్ష్మీ కుమారి, ఉపాధ్యాయులు సత్యవతి, కర్రి త్రినాథ్ శ్రీనివాస్, కె.కృష్ణకుమారి, చిక్కాల శ్రీనివాస్, కిల్లాడ రమేష్, తంగెళ్ల నూకరత్నం బహుమతులు అందించారు. ● గాయత్రి ఇంగ్లిష్ మీడియం స్కూల్లో జరిగిన పోటీల్లో రమా కుమారి, వెంకట శివ, డీవీ పరిపూర్ణ విజేతలుగా నిలిచారు. హెచ్‌ఎం మమత, ఉపాధ్యాయులు ఎ.వెంకట్ బహుమతులు అందించారు.

గాయత్రి పాఠశాలలో పాల్గొన్న విద్యార్థులు

రాజా ఉన్నత పాఠశాలలో సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

బహుమతులతో విద్యార్థులు

ప్రశంసాపత్రాలు, బహుమతులతో విజేతలు

లోవలో అందుబాటులోకి ఆర్వోప్లాంట్

ఈనాడు కథనానికి స్పందన

తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానంలో దాతలు సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంటు పనిచేయక పోవడంతో భక్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఈ నెల 17న ప్రచురితమైన వార్తపై ఆలయాధికారులు స్పందించారు. ఆర్వోప్లాంటును బాగుచేయించి భక్తులకు రక్షిత మంచినీటిని అందించే ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, తుని గ్రామీణం

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

గ్రామాలు స్వచ్ఛసంకల్పం దిశగా ఉండేందుకు అధికారులు కృషి చేయాలని సూచిస్తున్నా ఆచరణ మాత్రం కానరావడం లేదు. అధికారులు మారుమూల పంచాయతీల్లో దృష్టి సారించక పోవడంతో సమస్యలు తీరడం లేదని వాపోతున్నారు. కె.గోపాలపురం గ్రామంలో మురుగు కాలువలుదారుణంగా ఉన్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కాలువల్లో వెళ్లాల్సిన నీరు రోడ్లపై కుడా ప్రవహిస్తోందని వాపోతున్నారు.

- న్యూస్‌టుడే, గండేపల్లి

ఘనంగా యూత్ క్రిస్మస్

తొండంగి : క్రైస్ట్ వర్షిప్ సెంటర్ చర్చి బిషప్ యు.దివాకర్, పాస్టర్ యు.పాలసన్ ఆధ్వర్యంలో గ్రాండ్ యూత్ క్రిస్మస్ వేడుక బుధవారం జరిగింది. అంతర్జాతీయ వర్తమానికులు కిరణ్‌పాల్ హాజరై క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. నాయకులు యనమల రాజేష్, దూలం మురళి, బంటుపల్లి అన్వేష్, పక్కుర్తి వంశీ, కందా మురళి హాజరయ్యారు.

హాజరైన నాయకులు, పాస్టర్లు

పల్స్‌పోలియో నిర్వహణపై ర్యాలీ

జె.అన్నవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఉద్యోగులు

ఏలేశ్వరం, గండేపల్లి, న్యూస్‌టుడే : ఐదేళ్లలోపు బాలలందరికి పోలియో చుక్కలు వేయించాలని జె.అన్నవరం పీహెచ్‌సీ సీహెచ్‌వో పి.మాణిక్య కుమారి అన్నారు. 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమంపై అవగాహనకు బుధవారం గ్రామంలో ఏర్పాటైన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ●గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో సత్యహరికృష్ణ రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కిర్లంపూడి పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లకు జగ్గంపేట సిఐ వైఆర్‌కే శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. సత్ప్రవర్తనతోపాటు ప్రశాంత జీవన విధానం కలిగి ఉండాలని సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సేవల్లోనూ ముందుండాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత విద్యతో పాటుగా, సేవల్లోనూ ముందుండాలని ఏపీపీఎస్సీ మాజీ ఛైర్మన్ ఉదయభాస్కర్ అన్నారు. సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 100 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఆదిత్య ప్రో- ఛాన్సలర్ సతీష్‌రెడ్డి, జెఎన్‌టీయుకె మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రసాద్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

తుని పట్టణం, కోటనందూరు, జగ్గంపేట గ్రామీణం, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఉప ఖజానా అధికారి వడ్డీ శ్రీనివాసులు అన్నారు. పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని డీఎస్ నకరా చిత్రపటానికి నివాళి అర్పించారు. ● కోటనందూరులో సీనియర్ పింఛనుదారులు స్వామినాయుడు, ఆదివిష్ణు, సోమునాయుడులను సంఘసభ్యులు సత్కరించారు. ● గోకవరం రోడ్డులోని పెన్షనర్స్ భవనం నందు సంఘ అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్స్‌డే ఉత్సవాలు నిర్వహించారు. ● ఐకమత్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకుందామని ఏలేశ్వరం విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రరావు, ఏబీవీ ప్రసాద్ అన్నారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సత్యప్రభకు వినతిపత్రం ఇస్తున్న పెన్షనర్లు

సామాజిక భవన నిర్మాణానికి కృషి: ఎమ్మెల్యే

ప్రత్తిపాడు : నియోజకవర్గ కేంద్రంలో పెన్షనర్లకు సామాజిక భవనం నిర్మించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హామీ ఇచ్చారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. విశ్రాంత ఉద్యోగులు నందూరి రామం, జంధ్యం సుబ్బారావు తదితరులను ఎమ్మెల్యే సన్మానించారు. విశ్రాంత ఎంఈవో ముక్కు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో కుమార్‌బాబు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

పోటీల్లో ప్రతిభ చూపిన బాలికలకు బహుమతులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన జిల్లా స్థాయి భగవద్గీత పోటీల్లో ప్రతిభ చూపిన స్థానిక బాలికలను పాఠశాలలకు వెళ్లి అభినందించామని వీహెచ్‌పీ విభాగ్ ప్రముఖ్ కటకం కిరీటీ, మండల కార్యదర్శి పాబోలు దేవి చెప్పారు. గురుకులం, పబ్లిక్ స్కూల్, నరేన్ మోడల్ స్కూల్‌కి చెందిన బాలికలు పలు విభాగాల్లో రాణించారన్నారు. వీరికి స్థానిక వీహెచ్‌పీ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఇందిర ప్రియదర్శిని, జి.గిరిజకుమారి హాజరయ్యారు.

బాలుడి ఆచూకీ కనిపెట్టరూ..!

కోటనందూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాత కొట్టాం గ్రామానికి చెందిన **కాపారపు జయవర్ధన గోపాల కృష్ణ** కనిపించడం లేదని బాలుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈనెల 15న తుని వెళ్లేందుకు బస్సు ఎక్కిన బాలుడు, కళాశాలకు చేరలేదని, ఇంటికి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలుడి ఆచూకీ తెలిస్తే 94409 00773 నంబరుకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

చివరిలో తడబడినా..

ఖరీఫ్‌లో 52,875 ఎంటీల దిగుబడి

(న్యూస్‌టుడే-ప్రత్తిపాడు)

మెట్టలోని ప్రత్తిపాడు నియోజకవర్గంలో మొంథా వల్ల ఖరీఫ్ చి'వరి' దశలో తడబడినా దిగుబడి పరవా లేదనిపించింది. కోతలు ఆఖరి దశకు వచ్చాయి. ఈ ఏడాది 9583 హెక్టార్లలో వరి పండించారు. గతంలో పోలిస్తే తెగుళ్లు, వర్షాభావ పరిస్థితులు లేవు. నీటి వనరులు అక్కరకు వచ్చాయి పుష్కర కాలువ ఉన్నా 12వేల ఎకరాలకు గానూ 60 శాతం విస్తీర్ణానికే నీరిచ్చినా మిగతా రైతులు ఇంజిన్లు ఇతర వనరుల ఆధారంగా సాగు చేశారు. ఏలేరు ద్వారా 6 వేలు ఎకరాలకు నీరందింది. సుబ్బారెడ్డిసాగర్ ఆయకట్టు పదివేల ఎకరాలు సజావుగానే పండాయి. సాధన, ఆర్‌జీఎల్ 2537, ఎంటీయూ 1064, ఎంటియూ 7029 రకాలతో పాటు అధిక దిగుబడి నిచ్చే సంపద స్వర్ణ సాగుచేశారు .నియోజకవర్గంలో 196 చోట్ల పంట కోత ప్రయోగాలతో దిగుబడి లెక్కించారు. 52875 మెట్రిక్ టన్నుల (ఎంటీ) ధాన్యాన్ని రైతులు పండించినట్లు అధికారులు చెపుతున్నారు.

ఇదీ దిగుబడి లెక్క (మెట్రిక్ టన్నుల్లో)

మండలం..	వరి	దిగుబడి
ప్రత్తిపాడు	3680	20700
ఏలేశ్వరం	3132	17617
రౌతులపూడి	2120	11130
శంఖవరం	651	3428
మొత్తం	9583	52875

ప్రత్తిపాడు మండలంలో ధాన్యం ఆరబోత

కొనుగోళ్లు ఇలా..

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కడిక్కడే ప్రభుత్వం అందుబాటులో ఉంచింది. రైతు వెసులుబాటును బట్టే నియోజకవర్గంలోకొనుగోళ్లు జరుగుతాయి. కొందరు రైతులు కుప్పలు వేసి వదిలేస్తారు. అధికశాతం రైతులు నేరుగా అమ్ముకుంటారు. ఈక్రమంలో ధాన్యం కొనుగోళ్లకు దిగుబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికి ప్రత్తిపాడు మండలంలో 2956, ఏలేశ్వరంలో 4200, శంఖవరంలో 310, రౌతులపూడిలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వ్యవసాయాధికారులు ఏవీ రాజేష్, జె.అమృత తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

ఏలేశ్వరం: సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పోరాటాలు చేద్దామని సీపీఐ ఎంఎల్ వినోద్‌మిశ్రా పార్టీ కార్యదర్శి కొసిరెడ్డి గణేష్ అన్నారు. ఏలేశ్వరం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రభుత్వాలను నడుపుతున్న నాయకులు ఇచ్చిన హామీలు నెరవేరేవరకు ఉద్యమాలు నిర్వహిద్దామన్నారు. 20న ఏలేశ్వరంలో భగత్‌సింగ్, కామ్రేడ్ చారుమజుందార్ విగ్రహాలను ఆవిష్కరిస్తామన్నారు. గండేటి నాగమణి, కె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల పెంపుపై సూచనలు

రౌతులపూడి : రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో డీఈవో పి.రమేష్ సమావేశమయ్యారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు చదవడం, రాయడం, గణితం పట్ల అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల్లో నైపుణ్యాల పెంపుపై పలు సూచనలు చేశారు. డీసీఈబీ కార్యదర్శి వెంకటరావు, ఎంఈవోలు సతీష్‌బాబు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని ఒకరి మృతి

జెట్టి సత్యనారాయణ(36)

గంగవరం, న్యూస్‌టుడే: ప్రైవేటు బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం గొరమ్మిలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలివీ.. జగ్గంపేట దేవి ఫిషరీస్‌కు చెందిన బస్సు పెద్దగార్లపాడు, గొరగుమ్మి గ్రామాల మధ్యలో ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో **జెట్టి సత్యనారాయణ**(36) తీవ్రంగా గాయపడ్డాడు. గంగవరం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బస్సు డ్రైవర్ గంగవరం పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయినట్లు సమాచారం. దీనిపై గంగవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

నిర్వాసిత కాలనీకి నిధుల వెల్లువ

కుమ్మరిలోవ కాలనీలో మౌలిక వసతులకు రూ.14 కోట్లు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం.

రెండు దశాబ్దాల కల నేటికి నెరవేరింది. పోలవరం కాలువ నిర్మాణంలో భాగంగా తొలగించిన తుని మండలం కుమ్మరిలోవ కాలనీ నిర్వాసితులకు ప్రభుత్వం కేటాయించిన కాలనీలో మౌలిక వసతుల ఏర్పాట్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో పనులు చేపట్టేందుకు ర.భశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో నిర్వాసిత కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేవారికి ఊరట కలగనుంది. మండలంలోని కుమ్మరిలోవ కాలనీని పోలవరం కాలువ నిర్మాణంలో భాగంగా తొలగించారు. ఈ కాలనీలో సుమారు 600కు పైబడి కుటుంబాలకు ప్రభుత్వం కుమ్మరిలోవ సమీపంలోని దుద్దుగలోవ, చేపూరు సమీపంలో ఇళ్లస్థలాలు కేటాయించారు. కుమ్మరిలోవ సమీపంలో నిర్వాసితుల కోసం సేకరించిన సుమారు 22 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 400 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాలు కేటాయించారు. నేడు ఆ ప్రాంతంలో మౌలిక వసతులు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం రూ.14 కోట్లు పైగా నిధులు కేటాయించి పనులు చేపట్టేందుకు రంగం సిద్ధం చేసింది. ప్రస్తుతం కాలనీలో నిర్వాసితులు ఇళ్లనిర్మాణ పనులు చేపట్టడంతో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ర.భశాఖ డీఈ ప్రకాశారావు తెలిపారు.

శిలాఫలకం ఏర్పాటు పరిశీలిస్తున్న అధికారులు

మంజూరైన నిధులను ఖర్చు చేస్తారిలా..

పని వివరం	అంచనా (రూ.కోట్లలో)
సీసీ రోడ్లు	2.81
కాలువలు	3.84
మంచినీటి ట్యాంకు	0.31
దుకాణ సముదాయం	0.99
పంచాయతీ భవనం	0.76
అంగన్‌వాడీ భవనం	0.39
పాఠశాల	1.82
ఏఎన్ఎం సెంటర్	0.21
సామాజిక భవనం	0.91
చర్చి	0.21
దేవాలయం	0.21
శిక్షణ కేంద్రం	0.48
తాగునీటి పైపులైను	0.62

మోసగించిన వ్యక్తిపై కేసు

నిడదవోలు: పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసగించిన ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సమిశ్రగూడెం పోలీసులు తెలిపారు. మండలానికి చెందిన ఓ యువతి హైదరాబాద్‌లో ఉన్న సమయంలో అన్నవరం సమీపంలోని జి.కొత్తపల్లికి చెందిన ఏసోబు ప్రేమిస్తున్నానని చెప్పి నమ్మించి మోసగించాడన్నారు. దీనిపై ఆ యువతి చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కారు ఢీకొని గాయాలు

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని పెంటకోట రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ ఛానల్ విలేకరి కె.స్వామిని కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. తక్షణం స్పందించిన స్థానికులు అతడ్ని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. కుడి కాలు విరగడంతో శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.

(c) eenadu

సర్వేజనా సుఖినోభవంతు

■ నేటి నుంచి సమగ్ర సమాచార సేకరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా సంక్షేమ పథకం అమలు చేయాలంటే.. లబ్ధిదారుల వివరాల సేకరణ కోసం ముందుగా సర్వే చేయాల్సి వస్తోంది. ఇదివరకే హౌస్ హోల్డ్, క్యాస్ట్, వెల్ఫేర్.. ఇలా ఎన్నో రకాల సర్వేలు జరిగాయి.. ప్రస్తుతం కూడా జరుగుతున్నాయి. ఇలా ఒక్కో అంశంపై ఒక్కో సర్వే అవసరం లేకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. ఒకేసారి ప్రజల సమగ్ర సమాచార సేకరణకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా ఏకీకృత కుటుంబ సర్వే పేరిట ప్రతి కుటుంబం.. అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించనుంది. తద్వారా సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత నాణ్యంగా.. వేగంగా.. పారదర్శకంగా అమలు చేసేందుకు వీలు కలుగుతుందని భావిస్తోంది. ఉమ్మడి జిల్లాలో గురువారం నుంచి ఈ సర్వే ప్రారంభం కానుంది.

యాప్‌లో నమోదు..

జిల్లా	కర్నూలు	నంద్యాల
సచివాలయాలు	672	516
కుటుంబాలు	7,53,143	6,04,357

సర్వే నిర్వహణకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యూఎఫ్ఎస్) యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఇందులో కుటుంబం, వ్యక్తుల సమాచారం నమోదు చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు నివాస ధ్రువీకరణకు సొంతిల్లు అయితే ఆ ఇంటికి సంబంధించిన దస్తావేజులు, ఇంటి పన్ను రసీదులు వంటివి.. విద్యార్హతకు సంబంధించి మార్కుల జాబితాలు, టీసీలను ఆన్‌లైన్లో నమోదు చేయాలి. ప్రతి సమాచారానికి ఆధారంగా డాక్యుమెంట్ సేకరించాలి. కుటుంబంలో ఒకరి నుంచి వివరాలు తీసుకుంటే సరిపోదు. . అందరి సమాచారంతో పాటు దాని ధ్రువీకరణకు వారి వేలిముద్ర, ముఖ నమోదు లేదా.. ఓటీపీ నమోదు చేయాల్సి ఉంటుంది.

250 కుటుంబాలకు ఒక్కరు

సర్వేలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కీలకం కానున్నారు. సర్వే నిర్వహణపై మంగళ, బుధవారాల్లో ఉమ్మడి జిల్లాలోని పట్టణాలు, మండలాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 200- 250 కుటుంబాల సమాచారాన్ని (మూడు, నాలుగు క్లస్టర్లు) సేకరించాల్సి ఉంటుంది. సర్వే నుంచి ఏఎన్ఎంలను మినహాయించారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సర్వేను పర్యవేక్షించనున్నారు. వచ్చేనెల 12వ తేదీలోపు సర్వే పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

యువతకు నైపుణ్య శిక్షణ

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఉచిత టెలికాం నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు బీఎస్ఎన్ఎల్ కర్నూలు జిల్లా జీఎం రమేష్ తెలిపారు.

- ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు, డిప్లొమా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు.
- వైర్‌లెస్, బ్రాడ్‌బ్యాండ్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.
- ఆసక్తి గల యువత ఈ నెల 19వ తేదీ ఉదయం 10.30 నుంచి 12.30 గంటల మధ్యలో ఆర్‌టీటీసీ కార్యాలయంలో ప్రత్యక్షంగా లేదా వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని జీఎం సూచించారు.
- ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, బ్యాంకు పాస్‌బుక్, పాస్ ఫొటోలు తప్పనిసరి అన్నారు.
- మరిన్ని వివరాల కోసం www.rttchyd.bsnl.co.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

చెత్తకుప్పలో కాసుల వేట

● బోగస్ బిల్లులతో బురిడీ
● మేజర్ పంచాయతీల్లో దందా

పల్లె నిధులు పంచేసుకొన్నారు. పారిశుద్ధ్యం పేరుతో పక్కదారి పట్టించారు. దస్త్రంలో తప్పుడు లెక్కలు రాసి తప్పించుకొంటున్నారు.. గత ఐదేళ్లుగా పంచాయతీల్లో జరిగిన అక్రమాల బాగోతం ఒక్కోటి వెలుగులోకి వస్తోంది. పంచాయతీ పీఠంపై కూర్చున్న వైకాపా నేతలు లెక్కా పత్రం లేకుండా నిధులు ఖర్చు పెట్టారు.. అవన్నీ బోగస్‌గా తేలిపోయాయి. ఆడిటింగ్‌లో ఇవన్నీ వెలుగులో వచ్చాయి.

– న్యూస్‌టుడే, కర్నూలు జడ్పీ, నంద్యాల పట్టణం

అక్రమాలు 'చెత్త'గించవలెను

● గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులకు సాధారణ నిధులు(జనరల్ ఫండ్) 15 శాతం, 15వ ఆర్థిక సంఘం నుంచి 50 శాతం వరకు ఖర్చు చేసుకునే వెసులుబాటు ఉంది. దీన్ని అవకాశంగా కొందరు సర్పంచులు, కార్యదర్శులు కలిసి అక్రమాలకు పాల్పడ్డారు. పత్తికొండ, వెల్దుర్తి, కోడుమూరు వంటి మేజర్ పంచాయతీల్లో ఈ దందా ఎక్కువగా కొనసాగింది. పారిశుద్ధ్య పనులకు నిధులు ఖర్చు చేసినట్లు బిల్లులు చూపించారు. ఇవన్నీ సమీప బంధువుల దుకాణాల నుంచి తెప్పించినవేనని.. ఇలాంటి బిల్లుల విలువ రూ. 1.50 కోట్ల వరకు ఉన్నట్లు ఆడిట్‌లో తేలింది.

పంచాయతీలు	970
మేజర్ పంచాయతీలు	38
ఏటా ఆదాయం	రూ. 37.5 కోట్లు
15వ ఆర్థిక సంఘం నిధులు రూ.60.85 కోట్లు	పారిశుద్ధ్యం కోసం వెచ్చిస్తున్న నిధులు రూ.8.1 కోట్లు

అనుమతుల్లేకుండానే నియామకాలు

● ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలు పంచాయతీల్లో ఉన్నతాధికారుల అనుమతులు లేకుండానే పారిశుద్ధ్య కార్మికులను నియమించారు. జిల్లా సర్వోన్నతాధికారి అనుమతితో డీపీవో ఆదేశాలతో ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియమించుకోవాలి. ఇవేమీ లేకుండానే ఇష్టారాజ్యంగా నియమించుకున్నారు.

● నంద్యాల జిల్లాలోని పలుకూరు మేజర్ గ్రామ పంచాయతీలో ముగ్గురిని అనుమతి లేకుండా నియమించి, నెలకు రూ. 15వేల చొప్పున చెల్లిస్తున్నారు. కానాల మేజర్ పంచాయతీల్లో ఇద్దరిని, కోవెలకుంట్ల, కర్నూలు జిల్లాలోని వెల్దుర్తి, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం పంచాయతీల్లో ఇలానే నియామకాలు జరిగాయి. వీరంతా ఆయా గ్రామాల సర్పంచులకు కావాల్సిన వారు.

● దేవనకొండలో 34 మంది సిబ్బందికి ఏటా రూ. 32.25 లక్షలు, మంత్రాలయంలో 34 మందికి ఏకంగా ఏడాదికి రూ. 40.14 లక్షలు చెల్లిస్తుండటం గమనార్హం. కోడుమూరులో అయితే 48 మంది కోసం రూ. 58.15 లక్షలు వెచ్చిస్తున్నారు.

ఇదిగో అక్రమాల చిట్టా

- వెల్దుర్తి పంచాయతీకి ఏటా రూ. 76 లక్షల ఆదాయం సమకూరుతుంది. 42 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఏటా రూ. 54 లక్షలు చెల్లిస్తున్నట్లు దస్త్రాల్లో రాసుకొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్మికులకు పొంతన లేదు. లేని కార్మికులను పనిచేస్తున్నట్లు చూపి రూ. 25 లక్షల వరకు స్వాహా చేశారు. దీనిపై విచారణ జరుగుతోంది.
- రూ. 1.28 కోట్ల ఆదాయం వచ్చే పత్తికొండలో 82 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు 'లెక్కలు' రాశారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అందుకు విరుద్ధంగా ఉంది.
- కోవెలకుంట్ల పంచాయతీకి ఏటా రూ. 2 కోట్ల ఆదాయం ఉంది. 44 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు దస్త్రంలో రాసుకొన్నారు. వీరికి ఏటా రూ. 40 లక్షలకు పైగా వేతనాలు చెల్లిస్తున్నారు. వాస్తవంగా ఇక్కడ పనిచేస్తుంది 30 మంది మాత్రమే.
- రుద్రవరం పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులను ఎవరినీ తీసుకోకుండానే మూడేళ్లుగా కార్మికుల పేరుతో రూ. 10 లక్షలు పక్కదారి పట్టించారు.

దివ్యమాసం.. భక్తుల తన్మయత్వం

ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలం లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం గోదాదేవి సన్నిధిలో వేదపండితులు తెల్లవారుజామున తిరుప్పావైలోని రెండో పాశురాన్ని స్వామికి విన్నవించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆలయ గర్భగుడిలో ఆళ్వార్‌లను ప్రత్యేకంగా అలంకరించి కొలువుంచారు. అర్చకులు వేదప్రబంధ పారాయణాలు పఠించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యనారాయణన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

పరుగుల మణిహారం

పాఠశాల స్థాయి నుంచే పరుగు పందెంలో పోటీ పడుతున్నారు.. ఖోఖో క్రీడల్లో రాణిస్తున్నారు.. కళాశాల స్థాయిలోనూ పట్టు వదల్లేదు.. ఉద్యోగ బాధ్యతలు చేపట్టినా పరుగు ఆగలేదు. . అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయి పోటీలో పాల్గొని ప్రతిభ చాటారు ఆదోని మండలం చాగి పంచాయతీ కార్యదర్శి ఎస్.నాగమణి. గతనెల 19 నుంచి 21వ తేదీ వరకు గుంటూరులో జరిగిన సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో 4×400, 4×800 రిలే పరుగు పందెంలో ప్రతిభ చాటి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు బిహార్ రాష్ట్రం పట్నాలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున 4×400, 4×800 రిలే పరుగు పందెంలో పాల్గొని ప్రతిభ చాటారు. విజయవాడలో గతనెల 12న జరిగిన సివిల్ సర్వీసెస్ ఖోఖో జట్టు ఎంపిక పోటీలో ప్రతిభ చాటి ఏపీ జట్టులో స్థానం దక్కించుకున్నారు. త్వరలో గుడివాడలో జరగనున్న జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో పోటీలకు సిద్ధమవుతున్నారు.– న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

ఎర్రపండు మిలమిల

● క్వింటాకు రూ.5 వేలకు పైగా పెరిగిన ధర



మిరప ధరలు ఏటేటా పెరుగుతున్నాయి.. ఈ ఏడాది కాయలు మార్కెట్లో మంచి ధర పలుకుతుండటంతో రైతులకు ఊరటనిస్తోంది. రెండేళ్లుగా ధరలు లేక రైతులు కుదేలయ్యారు. ఉమ్మడి జిల్లాలో 40వేల ఎకరాల్లో మిరప సాగు చేశారు. జిల్లాలో అధికంగా 30వేల ఎకరాల్లో సాగైంది. పంట చేతికొస్తున్న సమయంలో ధర పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం, ఎమ్మిగనూరు

బ్యాడిగి డబ్బి రకం క్వింటా రూ.71వేలు

కర్ణాటకలోని బ్యాడిగి అంతర్జాతీయ మార్కెట్‌లో డబ్బి రకం క్వింటా రూ. 71వేల ధర పలికింది. హొళగుంద, చిప్పగిరి, ఆలూరు, హాలహర్వి మండలాల్లో సాగు చేశారు. డబ్బి బ్యాడిగి మిరపకు మార్కెట్లో మంచి ధర లభిస్తోంది. ఎకరానికి ఐదారు క్వింటాళ్ల దిగుబడి వచ్చినా గిట్టుబాటు అవుతుంది.

● బోర్లు, కాల్వలు, చెరువుల కింద డీలక్స్, తేజ రకాలు అధికంగా సాగు చేశారు. తెగుళ్లు, పురుగు బెడద లేకుంటే ఎకరానికి 20నుంచి 35 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. గత రెండేళ్లుగా తెగుళ్లు, పురుగు ఆశించి దిగుబడులు తగ్గాయి. ఈసారి కూడా తెగుళ్లు, పురుగు ఎక్కువై మందులు అధికంగా చల్లుతున్నారు. గత ఏడాది క్వింటా రూ. 10వేల నుంచి రూ. 12వేల వరకు అమ్ముడుపోయాయి. ఈసారి గుంటూరు మార్కెట్లో క్వింటా రూ. 15వేల నుంచి రూ. 17వేలు, బ్యాడిగి మార్కెట్లో క్వింటా రూ. 15వేల నుంచి రూ. 20వేల వరకు ధర పలుకుతున్నట్లు వ్యాపారులు తెలిపారు.

● ఈ ఏడాది తెగుళ్లు, పురుగు కారణంగా మొదటి కోతగా ఎకరానికి నాలుగు క్వింటాళ్లు దిగుబడి వస్తే ఇందులో రెండు క్వింటాళ్లకు పైగా తాలు కాయలు ఉన్నాయి. క్వింటా రూ. 8వేల నుంచి రూ. 11వేల వరకు వ్యాపారులు కొంటున్నారు.

● గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటకలో మిరప సాగు తగ్గడం, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో ప్రకృతి వైపరీత్యాలతో మిరప పంట దెబ్బతింది. రాష్ట్రంలోని మిరప నిల్వలు వ్యాపారులు చాలా వరకు ఖాళీ చేయడంతో మార్కెట్లోకి వచ్చే కొత్త పంటకు డిమాండ్ ఏర్పడింది.

మొక్కుబడిగా నాటేసి మోడులు మిగిల్చి

కర్నూలు కొత్తపేట నాగ సాయి బాబా ఆలయం వద్ద తుంగభద్ర తీరంలో రోడ్డుకు ఇరువైపులా మధ్యలో పదుల సంఖ్యలో మొక్కలు నాటారు. నాటి పదిరోజులు కాకుండానే కానరాకుండా పోయాయి. పచ్చదనం కానరాకుండానే ఒకరి పోయి మోడుబారి ఒట్టి పుల్లలే కనిపిస్తున్నాయి. మొక్కలను నాటడమే కాదు సంరక్షించాలని నగర ప్రజలు కోరుతున్నారు. చుట్టూ ట్రీగార్డు ఏర్పాటు చేయాలంటున్నారు.

– ఈనాడు, కర్నూలు

నదిని ముంచెత్తడం తగునా

కర్నూలు నగర శివారులో ప్రవహించే తుంగభద్ర నదిని సమీప కాలనీల ప్రజలు చెత్తాచెదారంతో నింపేస్తున్నారు. ఇళ్లలోని వ్యర్థాలను సంచుల్లో నింపుకొని నదిలో పారేస్తున్నారు. దీంతో నది మొత్తం చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. మరోవైపు మురుగునీటిని నేరుగా తుంగభద్రలోకి వదులుతున్నారు. దీంతో నదీజలం తీవ్ర స్థాయిలో కలుషితం అవుతోంది. సాధారణంగా ఈ నీటిలో కోలి బ్యాక్టీరియా సగటున 600 సీఎఫ్‌యూ/100 ఎంఎల్ ఉండాలి. వివిధ ప్రాంతాల్లో 1100- 1200 దాటుతున్నట్లు కాలుష్య నియంత్రణ మండలి ప్రకటించింది. 193 గ్రామాల పరిధిలోని 5 లక్షల మందికిపైగా జనాభా తాగునీటి అవసరాలకు తుంగభద్ర జలాలే ఆధారం. – ఈనాడు, కర్నూలు

కార్మికుల కష్టార్జితం కాజేశారు

● పెద్దాసుపత్రిలో దందా

కర్నూలు సర్వజన వైద్యశాలలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికుల కష్టార్జితాన్ని గుత్తేదారు స్వాహా చేస్తున్నారు. సర్వజన వైద్యశాల, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, వైద్య కళాశాల, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను తిరుపతికి చెందిన పద్మావతి ఏజెన్సీ మూడు నెలల కిందట దక్కించుకుంది. ఈ ఏజెన్సీ ద్వారా సుమారు 575 మంది పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్లు సేవలు అందిస్తున్నారు. ఏజెన్సీ నిర్వాహకులు ఒప్పందం ప్రకారం వేతనాలు, పీఎఫ్ చెల్లించడం లేదు. 2- 4 రోజుల వేతనంతో పాటు పీఎఫ్ సొమ్ములో కూడా కోత విధిస్తూ నెలనెలా రూ. లక్షల్లో మిగిల్చుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

పీఎఫ్ సొమ్ములో కోత

● ప్రస్తుతం ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ కార్మికుడికి నెలకు రూ. 13,960 వేతనం ఇవ్వాల్సి ఉండగా రూ. 13,175 మాత్రమే చెల్లించారు. పీఎఫ్ ఖాతాలో రూ. 1,920 జమ చేయాల్సి ఉండగా రూ. 1,600 మాత్రమే వేశారు. వేతనంలో రూ. 785, పీఎఫ్‌లో రూ. 320 కలిపి నెలకు రూ. 1,105 కొట్టేశారు. ఇలా ఒక్కొక్కరికి ఒక్కో విధంగా చెల్లించారు.

● శానిటేషన్ సూపర్‌వైజర్ వేతనం రూ. 16,141 కాగా.. ఓ సూపర్‌వైజర్‌కు రూ. 15,492 చెల్లించారు. పీఎఫ్ రూ. 2,220కు గాను రూ. 1680 మాత్రమే జమ చేశారు. వేతనంలో రూ. 649, పీఎఫ్ డబ్బు రూ. 540 కలిపి రూ. 1,189 కోత పెట్టారు.

నెలకు రూ.6.4 లక్షల మేత

సర్వజన ఆసుపత్రిలో 499, వైద్య కళాశాలలో 109, క్యాన్సర్ హాస్పిటల్‌లో 27, ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో 24, నర్సింగ్ కళాశాలలో 15 మంది కలిపి 515 మంది పారిశుద్ధ్య కార్మికులు, 60 మంది సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారు. 515 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి నెలకు రూ. 1,105 చొప్పున రూ. 5.69 లక్షలు, సూపర్‌వైజర్లకు రూ. 71 వేలు కోత విధిస్తున్నారు. నెలకు మొత్తం రూ. 6.4 లక్షలు మిగిల్చుకుంటున్నారు.

ఉద్యోగాలు అమ్మేసి.. రూ.కోట్లు కొట్టేసి

ఏజెన్సీ వారు ఆసుపత్రిలో కొత్తగా సుమారు వంద మంది పారిశుద్ధ్య కార్మికులు, 40 మంది సూపర్‌వైజర్లను నియమించుకున్నారు. కొందరు దళారులను పెట్టుకుని ఉద్యోగాలు అమ్ముకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఓ హెల్త్ ఇన్‌స్పెక్టర్, శానిటేషన్ సూపర్‌వైజర్, ఓ కార్మికురాలు మధ్యవర్తులుగా ఉండి రూ. కోట్లలో వసూలు చేసి నిర్వాహకులకు ముట్టజెప్పి కమీషన్లు తీసుకున్నట్లు తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా పనిలో చేరిన కొందరు తాము రూ. లక్ష నుంచి రూ. 2 లక్షలు చెల్లించామని బహిరంగంగా చెబుతుండటం గమనార్హం.

విత్తన పల్లె.. ఆదాయ ముల్లె

నల్లమల చెంతన ఉన్న ఆర్.కృష్ణాపురం, మిట్టపల్లె గ్రామాల కర్షకులు విభిన్నంగా ముందుకు 'సాగు'తున్నారు. విత్తనోత్పత్తిలో లాభాలు గడిస్తున్నారు. ఆర్.కృష్ణాపురం గ్రామం వేరుసెనగ, మినుము, పెసర విత్తనోత్పత్తికి పేరుగాంచింది. ఇక్కడ మూడు వందల మంది రైతులు వీటిని సాగు చేస్తున్నారు. ఏదైనా కొత్త వంగడం వచ్చిన వెంటనే శాస్త్రవేత్తలు వీరిని సంప్రదించి సాగు చేయిస్తారు. మిట్టపల్లెలో ఏటా రబీలో ఆరు వందల ఎకరాల్లో విత్తన వరిని (బీపీటీ 5204) సాగుచేస్తుంటారు. జిల్లా కేంద్రానికి చెందిన పలు విత్తన కంపెనీల వారు రైతులతో ఒప్పందం చేసుకొని సాగు చేయిస్తున్నారు. ఈ రెండు గ్రామాల్లో నేల సారవంతంగా ఉండటం.. రైతులు సేంద్రియ పద్ధతులు అవలంబించడంతో దిగుబడి అధికంగా వస్తోంది. మొలక శాతం 98 (100 గింజల్లో 98 గింజలకు మొలకలు వస్తాయి) ఉంటుంది. ఇతర ప్రాంతాల్లో 70-80 శాతానికే పరిమితమవుతుంది. ఇక్కడ ఉత్పత్తి అయిన విత్తనాలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒక్కో రైతు ఎకరాకు రూ. 20 వేల నుంచి రూ. 25 వేల వరకు అధిక ఆదాయం పొందుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

అదనపు నైపుణ్యాలే.. కొలువుకు యువసత్తాలు

ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రాంగణ మేళాలు ఇంమోగాయి.. విద్యార్థులు దండిగా హాజరవుతున్నారు.. తుది పరీక్షల్లో నెగ్గుతున్న వారు 20 శాతం మంది కూడా ఉండటం లేదు.. ఇందుకు ప్రధాన కారణం అదనపు నైపుణ్యాలు లేకపోవడమే. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 12 ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా సుమారు 20 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏటా 8 వేల మంది పట్టాలు అందుకుంటున్నారు. చాలామందిలో ఉద్యోగాల సాధనకు అవసరమైన నైపుణ్యాలు లేకపోవడం.. అదనపు కోర్సులు చేయకపోవడం.. ఇతర అంశాల్లో వెనకబాటు వల్లే ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చూపలేకపోతున్నారు. మొదటి ఏడాది నుంచే గ్లోబల్ సర్టిఫికేషన్, కోడింగ్, హ్యాకథాన్ ఇతర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరితే ఉద్యోగాల సాధన సులభమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.– న్యూస్‌టుడే, పాణ్యం గ్రామీణం

అందుబాటులో ఆన్‌లైన్ కోర్సులు

ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు, సాంకేతికతను వినియోగించుకుని విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవచ్చు. గ్లోబల్ సర్టిఫికేషన్ కోసం పలు సంస్థలు ఆన్‌లైన్‌లో కోర్సులు అందిస్తున్నాయి. ఇందులో అమెజాన్, మైక్రోసాఫ్ట్, పెగా, సాఫ్ట్‌ల్యాబ్, సిస్కో నెట్‌వర్క్ తదితర సంస్థలు వివిధ వెబ్‌సైట్ల ద్వారా కోర్సులు అందిస్తున్నాయి. శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహించి అర్హత పత్రం జారీ చేస్తున్నాయి. దీనికి రూ. 8 వేల నుంచి రూ. 20 వేల వరకు, కొన్ని సంస్థలు రూ. లక్ష వరకు ఫీజు తీసుకుంటున్నాయి. కొన్ని కళాశాలలు ఆయా సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకుని కోర్సులు అందిస్తున్నాయి.

వీటిపై పట్టు అవసరం

- కోడింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, పలు కంపెనీలు నిర్వహించే హ్యాకథాన్‌లో పాల్గొనడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలి.
- ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు నెట్‌వర్క్, అనలాగ్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, మైక్రో కంట్రోలర్, సెన్సర్స్‌పై దృష్టిపెట్టాలి.
- సివిల్, మెకానికల్ విద్యార్థులు థర్మోడైనమిక్స్, స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్‌పై పట్టు పెంచుకోవాలి.
- కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు అల్గారిథం, ఆపరేటింగ్ సిస్టమ్స్, కంప్యూటర్ నెట్‌వర్క్ తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాల్సి ఉందని ప్లేస్‌మెంట్ అధికారి సుధీర్‌కుమార్ వివరించారు.

ఉచితంగానూ నేర్చుకోవచ్చు

కొన్ని వెబ్‌సైట్లలో ఆన్‌లైన్ వేదికగా ఉచిత కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పరీక్షకు సంబంధించిన ఫీజు మాత్రమే చెల్లించి వాటిని నేర్చుకోవచ్చు. శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైతే సర్టిఫికెట్ అందిస్తారు.

mit ocw : ఈ వెబ్‌సైట్‌లో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన వీడియోలు, ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన కోర్సులు అందుబాటులో ఉంటాయి. పరీక్ష ఫీజు రూ. 3- 4 వేలు ఉండొచ్చు.

nptel swayam : ఇంజినీరింగ్‌తో పాటు డిగ్రీ, ఇతర కోర్సులు చదివే వారికి ఉపయోగపడే కామర్స్, ఆర్ట్స్, గణితం తదితర అంశాలపై శిక్షణ ఉంటుంది. పరీక్ష ఫీజు రూ. 1,100 ఉంటుంది.

coursera : వివిధ విశ్వవిద్యాలయాలు, సంస్థలకు సంబంధించిన కోర్సులు, ప్రాజెక్టులు ఉంటాయి. రూ. 3- 6 వేల వరకు పరీక్ష ఫీజు ఉంటుంది.

ఉల్లి రైతులకు రూ.7.56 కోట్లు

స్పందనకు వందనం

ఉల్లి రైతులకు రూ. 7.56 కోట్లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబరు 20వ తేదీ వరకు మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోళ్లు జరిగాయి. 2,804 మంది నుంచి 19,713 మెట్రిక్ టన్నులు సేకరించారు. ఇందులో 1,100 మంది రైతులు బిల్లుల చెల్లింపులకు రెండు నెలలుగా ఎదురు చూస్తున్నారు. ఈ అంశంపై ఈనెల 2వ తేదీన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది.. స్పందించిన మార్కెటింగ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్ నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేశారు.

ప్రభుత్వ భవనం వేలం.. రైతుకు పరిహారం

● రెండు దశాబ్దాల తర్వాత న్యాయం

ఎత్తిపోతల పథకం కోసం భూమి కోల్పోయి 20 ఏళ్లుగా పరిహారం కోసం ఎదురు చూస్తున్న రైతుకు న్యాయస్థానం న్యాయం చేసింది. ప్రభుత్వ భవనాన్ని వేలం వేసి బాధితుడికి పరిహారం ఇప్పించింది. వివరాల్లోకి వెళితే.. 2004లో రాష్ట్ర ప్రభుత్వం సి.బెళగల్ మండలంలో కృష్ణదొడ్డి ఎత్తిపోతల పథకం కోసం గుండ్రేవులకు చెందిన ఎం.జయరామిరెడ్డి నుంచి 1.85 ఎకరాల భూమి సేకరించింది. అప్పట్లో ఎకరాకు రూ. 40 వేల పరిహారం చెల్లించాలని అప్పటి ఆర్డీవో సూర్యప్రకాశ్ నిర్ణయించారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం చాలా తక్కువగా ఉందని రైతు కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఎకరాకు రూ. 2 లక్షలు ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. ఏళ్లు గడిచినా పరిహారం ఇవ్వకపోవడంతో రైతు తన భూమిని స్వాధీనం చేసుకున్న ఆర్డీవోపై ఎగ్జిక్యూషన్ పిటిషన్ దాఖలు చేశారు. అయినాసరే అధికారులు స్పందించకపోవడంతో న్యాయస్థానం రంగంలోకి దిగింది. న్యాయస్థానం పర్యవేక్షణలో కర్నూలు బి.క్యాంపులోని ప్రభుత్వ నివాస భవనాన్ని వేలం వేస్తున్నట్లు ఇటీవల రెవెన్యూ అధికారులు పత్రికా ప్రకటన ఇచ్చి వేలంపాట నిర్వహించారు. ఆ భవనాన్ని బాధిత రైతే రూ. 45.80 లక్షలకు దక్కించుకున్నారు. అతనికి వడ్డీ మొత్తంతో కలిపి పరిహారం కింద చెల్లించాల్సిన రూ. 12.50 లక్షలు తీసేసి మిగతా మొత్తాన్ని ఈనెల 26వ తేదీన చెల్లించి భవనం స్వాధీనం చేసుకోనున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు గాయత్రీ ఎస్టేట్

క్లికర్ చెబుతోంది విద్యార్థి సామర్థ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడానికి 'కూటమి' ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా ప్రమాణాలు ఉన్న ఫిన్‌లాండ్, సింగపూర్ దేశాల్లో వినియోగించే క్లికర్ విధానాన్ని తీసుకొచ్చారు. ఆటలా ఆసక్తికరంగా ఉండే ఈ విధానంతో తరగతి గదిలో ఉపాధ్యాయుడు బోధించిన పాఠం విద్యార్థులకు అర్థమైందో.. లేదో ఇట్టే తెలిసిపోతుంది. వెంటనే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు. దీన్ని నంద్యాల జిల్లా కేంద్రంలోని గుర్సెలపేట, బనగానపల్లి, కల్లూరు, గార్గేయపురం గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం

డిజిటల్ తెరపై ఫలితాలు చూపిస్తున్న ఉపాధ్యాయిని

క్లికర్ పరికరాలతో విద్యార్థినులు

తల్లిదండ్రుల భాగస్వామ్యం

- సోమవారం నుంచి శనివారం వరకు సేకరించిన డేటాను ఉపాధ్యాయులు విశ్లేషిస్తారు. ఏ విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారు.. ఏ కాన్సెప్ట్ అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు.. తదితర విషయాలను గుర్తిస్తారు. ఎవరికి అదనపు సాధన అవసరమో నిర్ణయించి, వెనుకబడిన విద్యార్థులకు హోమ్‌వర్క్ ఇస్తారు.
- తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తున్నారు. ఇందు కోసం ఉపాధ్యాయులు 'లీప్ యాప్'ను వినియోగిస్తారు. విద్యార్థికి సంబంధించిన హోంవర్క్ నోటిఫికేషన్ నేరుగా తల్లిదండ్రుల చరవాణికి వెళ్తుంది. పాఠశాలలో బోధించిన పాఠం తిరిగి వినేందుకు వీడియో లింక్‌ను పంపిస్తారు. ఇంట్లో తిరిగి చదువుకునే అవకాశం ఉంటుంది.

అప్పటికప్పుడే ఫలితం

● తరగతి గదిలో విద్యార్థుల చేతికి ఒక చిన్న రిమోట్ లాంటి పరికరాన్ని (క్లికర్) ఇస్తారు. ఉపాధ్యాయుడు బోధించిన పాఠానికి సంబంధించిన వీడియోను ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లేదా స్మార్ట్ టీవీలో చూపిస్తారు. వీడియోను చూపించిన తర్వాత ఉపాధ్యాయుడు పిల్లలను ప్రశ్నలు అడుగుతారు.

● టీవీ స్క్రీన్‌పై నాలుగు ఆప్షన్లు (ఎ, బి, సి, డి) కనిపిస్తాయి. ప్రతి విద్యార్థి తమ చేతిలో ఉన్న క్లికర్ పరికరంతో సరైన సమాధానాన్ని నొక్కుతారు.

● క్లికర్ నుంచి వచ్చిన సిగ్నళ్లను టీవీ స్వీకరించిన మరుక్షణమే ఫలితాన్ని మదింపు చేస్తుంది. ఇందులో ఎంతమంది సరైన సమాధానం చెప్పారు. ఎంత మంది తప్పు చెప్పారనే విషయాన్ని ఉపాధ్యాయుడు తెలుసుకోగలుగుతారు.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన బాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప

స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు

కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

బొందిమడుగుల కల.. నెరవేరిన వేళ

భారీ వర్షాలకు వంతెన చెదిరిపోయింది. ప్రజల ప్రయాణ కష్టాలు వివరిస్తూ.. 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. తుగ్గలి మండలం బొందిమడుగుల వంతెన నిర్మాణంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించి, రూ.49 లక్షలు మంజూరు చేసింది. నిర్మాణం పూర్తయిన వారధిని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు బుధవారం ప్రారంభించారు. మారెళ్ల సహకార సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తుగ్గలి

స్పందనకు వందనం

శాసనం.. అంతర్జాలంలో వీక్షణం

■ పురావస్తుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

క్రీస్తు పూర్వం నాలుగో శతాబ్దం నాటి నుంచి దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు వరకు సేకరించిన 76వేల శాసనాలకు సంబంధించిన సమాచారాన్ని అంతర్జాలంలో ఉంచే పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన శాసనాలు తొమ్మిది వేల వరకు ఉన్నాయి. పురావస్తుశాఖ శాసనాల విభాగం సంచాలకుల ఆధ్వర్యంలో ఆయా శాసనాల అచ్చులు, వివరాలున్న రికార్డులను పరిరక్షిస్తున్నారు. వాటిలోని వివరాల కోసం దేశ విదేశాల నుంచి చరిత్రకారులు, పరిశోధకులు మైసూరు వచ్చి వివరాలు తీసుకుని వాటి ఆధారంగా పరిశోధన గ్రంథాలు రాస్తుంటారు. కీలక సమాచారం ఉన్నప్పటికీ దాన్ని పొందడానికి పలువురు తీవ్రమైన ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఆయా శాసనాల వివరాలను ప్రజలందరికీ అందుబాటులోకి తెస్తామని గతంలో ప్రధాని మోదీ ప్రకటించారు. దానికి అనుగుణంగా పురావస్తుశాఖ అధికారులు 'భారత్ శ్రీ' అనే ప్రాజెక్టును చేపట్టారు. డిజిటలైజ్ చేసే పనులు బెంగళూరుకు చెందిన క్రిస్టల్ ఇన్ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు వివరాలు అప్పగించారు. అందుబాటులోకి వస్తే ప్రజలు, పరిశోధకులకు అవసరమైన విలువైన సమాచారం అందుబాటులో వస్తుందని పురావస్తుశాఖ శాసనాల విభాగం సంచాలకులు మునిరత్నంరెడ్డి తెలిపారు. - ఈనాడు, కర్నూలు:

శాసనాల అచ్చుల ప్రతులను క్రిస్టల్ ఇన్ఫోసిస్ ప్రతినిధులకు అప్పగిస్తున్న పురావస్తుశాఖ శాసనాల విభాగం డైరెక్టర్ మునిరత్నంరెడ్డి

తప్పుడు పత్రాలతో పదోన్నతి!

ఈనాడు, కర్నూలు: ఇంటర్ విద్య ప్రాంతీయ కార్యాలయం(ఆర్జేడీ) అక్రమాలకు వేదికగా మారింది.. ఆర్జేడీ పోస్టు ఖాళీగా ఉండటంతో కర్నూలులోని ఇంటర్ వృత్తి విద్య అధికారి(డీవీఈవో) కర్నూలు డీవీఈవో సి. సురేశ్‌బాబుకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. రెండు కీలకమైన బాధ్యతల్లో ఉన్న ఆయన అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు జూనియర్ కళాశాలలో(ఉర్దూ) ఇంగ్లిషు అధ్యాపకురాలు ప్రిన్సి రూపిక 2023 ఏప్రిల్‌లో పదోన్నతి పొందారు.

★ ఇందుకు ఆమె నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినట్లు ఫిర్యాదులొచ్చాయి. అంతకు ముందు ఆమె జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన పెండ్లిమర్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విచారణ చేసి పీజీ చేయలేదని నిర్ధారించారు. కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం కంట్రోలర్‌కు లేఖ రాయగా... ఆయన ప్రిన్సి రూపిక పేరుతో ఎవరూ తమ విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తిచేయలేదని నిర్ధారిస్తూ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దీంతో ఆమెపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వీలుగా అభియోగాలు నమోదు చేసి విచారణ జరిపారు.

★ ఆమె సమర్పించిన మార్కుల జాబితా, పీజీ ధ్రువపత్రాలు నిజమైనవేనని, ద్రవిడ విశ్వవిద్యాలయం ధ్రువీకరించిందని చెప్పి ప్రిన్సి రూపికపై ఉన్న అభియోగాలను ఉపసంహరిస్తూ ఆర్జేడీ ఈనెల 5వ తేదీన ఉత్తర్వులు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది.

★ కర్నూలుకు చెందిన కొందరు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించగా ఆమెకు సంబంధించిన ధ్రువపత్రాలు నిజమైనవి కావని గతంలోనే నిర్ధారించామని మరోసారి సమాధానం పంపారు. అధ్యాపకురాలిపై ఫిర్యాదు అంది ఏడాది గడిచినా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది.

కలెక్టర్ల సదస్సులో మంత్రి టీజీ భరత్

కలెక్టర్ల సమీక్షలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, సంక్షేమం అజెండాగా రెండు రోజులపాటు ఈ సదస్సు జరుగుతుందని మంత్రి తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎ.సిరి పాల్గొన్నారు.

దారి తప్పిన టెండరు

⏮ జిల్లా కేంద్రం ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన రహదారి పనులను అస్మదీయులకు కట్టబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు నివ్వెర పరుస్తున్నాయి. ఏళ్లుగా ఉన్న సమస్యను సరిదిద్దేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గుత్తేదారులు ముందుకొచ్చారు కానీ..కొందరు నేతలు కొర్రీలు పెట్టడంతో ముందుకు సాగడం లేదు.

⏮ నంద్యాల పట్టణంలో రెండు రహదారుల పనులకు రూ.18 కోట్లు మంజూరయ్యాయి. టెండర్లు పూర్తయినా.. పనులు ప్రారంభం కావడం లేదు. ఇందులో ఓ పనికి ఏకంగా మంత్రి, ఉన్నతాధికారులు నెలల క్రితమే శంకుస్థాపన చేశారు. అస్మదీయ గుత్తేదారులకే పనులు కట్టబెట్టేందుకు ఆర్‌అండ్‌బీ శాఖలో ప్రయత్నాలు పనులకు ఆటంకంగా మారాయి.

9 ఈ రెండు రహదారులు ముగ్గురు ప్రజాప్రతినిధుల మధ్య 'దూరం' పెంచేలా ఉన్నాయి.- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

— ఆ గుత్తేదారుడిని కాదని..

బొమ్మలసత్రం-నూనెపల్లె రహదారిని 2.6 కి.మీ.ల పొడవునా అభివృద్ధి చేయడానికి ఎండీఆర్ కింద రూ.13.4 కోట్లతో టెండర్లు పిలిచారు. మూడేళ్ల కిందట అంచనా వ్యయం కన్నా 4.9 శాతం ఎక్కువకు ముందుకు వచ్చిన గుత్తేదారునికి పనులు అప్పగించారు. ఈ మార్గంలోని ఆక్రమణలు తొలగించడంలో జాప్యంతో పనులు నిలిచిపోయాయి. పనులను గాడిలో పెట్టేందుకు ఇటీవల కార్యాచరణ ప్రారంభమైంది. గుత్తేదారుడు సిద్ధంగా ఉన్నప్పటికీ కొంతమంది నాయకులు చక్రం తిప్పి మరో గుత్తేదారునికి పనులు అప్పగించేందుకు పావులు కదుపుతున్నారు. 60 సీ క్లాజ్‌ను తెర పైకి తీసుకొచ్చి అస్మదీయ గుత్తేదారునికి అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై పక్క నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధి అభ్యంతరం చెబుతున్నారు.

రూ.4.5 కోట్ల పని రద్దు

సంజీవనగర్- శ్రీనివాసనగర్ రహదారి

ఎండీఆర్ ప్లాన్ కింద సంజీవ నగర్-శ్రీనివాసనగర్ రహదారిని సీసీ రోడ్డుగా మార్చేందుకు రూ. 4.5 కోట్లు మంజూరయ్యాయి. నలుగురు గుత్తేదారులు పోటీ పడ్డారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన గుత్తేదారునికి పనులు దక్కాయి. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ నాలుగు నెలల కిందట శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభం కాకపోగా.. కొద్ది రోజుల క్రితం టెండరును రద్దు చేశారు. మరోసారి టెండర్లు పిలిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అంచనా వ్యయం కన్నా తక్కువ వేసిన గుత్తేదారునికి పనులు అప్పగించకుండా తన అనుచరుడైన అస్మదీయ గుత్తేదారునికే కట్టబెట్టేందుకు రద్దు చేశారనే ఆరోపణలున్నాయి.

బావిలో దాగిన ముప్పు

ఇదేదో ఉద్యానవనం అనుకుంటే.. 'మునిగినట్లే'. మద్దికెరలో పూర్వీకులు ఎంతో సుందరంగా నిర్మించిన చిన్నప్ప బావి ఇది. ఇందులో నీరు నేటికీ ఉంటోంది. చుట్టూ నివాసాలు కూడా ఉన్నాయి. బావిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు అందులో వేయడంతో నీటిపై మేటలా పేరుకుపోయింది. నెలల తరబడి అలాగే ఉండటంతో వాటిపై పచ్చని గడ్డి మొలిచింది. పచ్చదనం చూసి, గడ్డి తినేందుకు వెళ్లే పశువులు మృత్యువాత పడుతున్నాయి. - న్యూస్‌టుడే, మద్దికెర

కంది రైతుకు ప్రభుత్వం మద్దతు

★ ఈ నెలాఖరు నుంచి నాఫెడ్ ద్వారా సేకరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఖరీఫ్‌లో కందిపంట విస్తారంగా సాగైంది. ప్రస్తుతం కోతలు మొదలయ్యాయి. అధిక వర్షాల కారణంగా అరకొరగా దిగుబడులే వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మద్దతు ధరకు కందులను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. స్పందించిన కేంద్ర ప్రభుత్వం నాఫెడ్ ద్వారా మద్దతు ధరకు కందులను సేకరించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఉమ్మడి జిల్లాలో మార్క్‌ఫెడ్ సంస్థ డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా రైతుల నుంచి కందులు సేకరిస్తుంది. జిల్లాలో పండిన మొత్తం దిగుబడుల్లో 25 శాతం వరకు నాఫెడ్ కొనుగోలు చేయనుంది. 2025- 26లో కేంద్రం కందులకు క్వింటాకు రూ.8 వేల మద్దతు ధర ప్రకటించింది. 12 శాతంలోపు తేమ ఉండాలి.

● మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోలు చేయాలని నిర్ణయించినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేయాల్సి ఉంది. రైతుల నుంచి సేకరించే కందులను నంద్యాల జిల్లా నందికొట్కూరు సీడబ్ల్యూసీ, కర్నూలు జిల్లాలోని ఆదోని సీడబ్ల్యూసీ గోదాముల్లో నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో మార్క్‌ఫెడ్ గోనె సంచులను అందుబాటులో ఉంచనుంది. రైతుల నుంచి సేకరించిన కందులను కొనుగోలు కేంద్రాల నుంచి సీడబ్ల్యూసీ గోదాములకు చేసేదుకు అయ్యే రవాణా ఖర్చులను మార్క్‌ఫెడ్ సంస్థ భరిస్తుంది.

● కందులు పండించిన రైతుల పేర్లను సీఎం యాప్‌లో నమోదు చేసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఒకట్రెండు రోజుల్లో రైతు సేవా కేంద్రాల్లో పేర్ల నమోదుకు అవకాశం కల్పించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

రెట్టింపైన సాగు

గత రెండేళ్లుగా ఉమ్మడి జిల్లాలో కంది సాగు అనూహ్యంగా పెరిగింది. ఖరీఫ్‌లో సాధారణ సాగు 69,530 హెక్టార్లు కాగా ఈసారి 1,16,660 హెక్టార్లలో సాగు చేశారు. గతంలో మిర్చి సాగు చేసిన రైతులు కూడా ప్రస్తుతం కంది వైపు మళ్లారు. ఒక హెక్టారుకు రూ.20 వేల వరకు పెట్టుబడి ఖర్చులు వస్తున్నాయి. వరణం అనుకూలిస్తే హెక్టారుకు 10- 15 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన కంది పంట ప్రస్తుతం కోత దశలో ఉంది. కొన్నిచోట్ల కోతలు జరుగుతున్నాయి. ఇప్పుడిప్పుడే దిగుబడుల రాక మొదలైంది.

దెబ్బతీసిన అధిక వర్షాలు

అధిక వర్షాల కారణంగా కంది దిగుబడులపై ప్రభావం పడింది. ఎకరాకు 5- 8 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదని వాతా రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం కర్నూలు వ్యవసాయ మార్కెట్లో క్వింటా రూ.6-7 వేల వరకు ధర పలుకుతోంది. జేసీ అధ్యక్షతన వ్యవసాయం, అనుబంధ శాఖలతో సమావేశం నిర్వహించి ఈనెలాఖరులోగా జిల్లాలో మద్దతు ధరతో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మార్క్‌ఫెడ్ డీఎం రాజు తెలిపారు.

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

మాట్లాడుతున్న ఆర్ఐవో లాలెప్ప

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్ఐవో లాలెప్ప పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాళ్లపై ఉందన్నారు. సమస్యలను తనకు తెలియజేస్తే.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వసతులు కల్పిస్తామన్నారు. కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆదోని జిల్లా సాధనే లక్ష్యంగా ముందడుగు

రిలే దీక్షల్లో దూదేకుల, నూర్‌బాషా కుల సంఘం నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనే లక్ష్యంగా ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, వ్యాపార సంఘాల నాయకులతో కలిసి ముందుకు సాగుతున్నామని, జిల్లా సాధించే వరకు ఉద్యమం ఆగదని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాసా నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, దేవిశెట్టి ప్రకాశ్, కోదండ, దస్తగిరినాయుడు, ప్రకాశ్‌జైన్, కుంకునూరు వీరేశ్ తదితరులు అన్నారు. ఆదోని పట్టణంలో ఆదోని జిల్లా సాధన కోసం చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం 32వ రోజుకు చేరుకున్నాయి.

◆ ఆదోని దూదేకుల, నూర్‌బాషా సంఘాల నాయకులు మద్దతుగా నిలిచి దీక్షలు చేపట్టారు. దీక్షలో సంఘం నాయకులు రంజాన్‌బాషా, చిన్న ఖాసీం, శేకన్న, షేక్షావలి, పీర్‌సాబ్, పి.ఖాసీం, మాబుసాబ్, దస్తగిరి, లట్టూ మాబువలి, తదితరులు కూర్చొని మద్దతు తెలిపారు.

◆ ఆదోని పట్టణంలోని నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన నర్సింగ్ విద్యార్థులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళాశాల నుంచి ప్రధాన రహదారిపై ప్రదర్శన నిర్వహిస్తూ కోట్ల కూడలి వద్ద చేపట్టిన రిలే నిరహారదీక్ష శిబిరానికి వెళ్లి మద్దతు తెలిపారు. విద్యార్థులు కోట్ల కూడలిలో మానవహారం చేపట్టి ఆదోని జిల్లాగా ప్రకటించాలని నినాదాలు చేశారు.

నర్సింగ్ విద్యార్థినుల ర్యాలీ

మాజీ ఎమ్మెల్యే ప్రజలకు ద్రోహం చేశారు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 13 కొత్త జిల్లాలు ప్రకటించే సమయంలో ఆదోని జిల్లా కావాలని అప్పటి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కోరకుండా ఆదోని ప్రజలకు ద్రోహం చేశారని ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారధి అన్నారు. ఆదోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు బుధవారం సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సీడీపీవో డిల్లీశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2022 సంవత్సరంలో ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఆయన సోదరుడు ఒక ఎమ్మెల్యే, మరొకరు ఎమ్మెల్సీతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారు వైకాపా ఎమ్మెల్యేలుగా ఉన్నా.. ఎవరూ ఆదోని జిల్లా కావాలని అడగలేదని, ఆదోని జిల్లా కావాలని ఆందోళన చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. తప్పు చేసినందుకు ఆదోని ఎమ్మెల్యే ఆదోని ప్రజలకు క్షమాపణ చెప్పడంతో పాటు మోకాళ్లపై కూర్చొని ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అడగని సాయిప్రసాద్‌రెడ్డి.. ఇప్పుడు జిల్లా కావాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆదోని జిల్లాతో పాటు ఆదోని నాలుగు మండలాలుగా విభజించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం కొత్తగా నియామకమైన 8 మంది అంగన్‌వాడీ ఆయాలకు ఎంపిక పత్రాలు పంపిణీ చేశారు.

జడ్పీ పరిధిలో 35 మందికి పదోన్నతులు

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే: జిల్లాపరిషత్ పరిధిలో టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న 35 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు బుధవారం రాత్రి జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, సీఈవో నాసరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు స్థానాలు కేటాయించారు.

20న కబడ్డీ ఎంపిక పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ఈ నెల 20వ తేదీన ఉదయం 10 గంటలకు కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, కుబేర్‌నాయుడు, నిర్వాహక కార్యదర్శి వి.వెంకటేష్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. 85 కిలోల్లోపు బరువు ఉన్న వారు పోటీలకు అర్హులన్నారు. జిల్లాలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు నగర శివారులోని పంచలింగాల ఏబీఎం చర్చి మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

వాట్సప్‌లో ఆర్టీసీ టికెట్లు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: ప్రయాణికుల కోసం ఆన్‌లైన్ టికెట్ రిజర్వేషన్ సేవలను మరింత సులభతరం చేయడానికి మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కార్యాలయం ప్రారంభించినట్లు కర్నూలు ప్రజా రవాణాధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ సేవలను 95523 00009 నంబర్ ద్వారా వినియోగించుకోవాలని ప్రయాణికులను సూచించారు. లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలన్నారు. వాట్సాప్‌లో 'hi' అని మెసేజ్ పంపాలన్నారు. తర్వాత choose service ను ఎంచుకోవాలి. ఏపీఎస్‌ఆర్టీసీ సర్వీస్‌పై క్లిక్ చేసి.. టికెట్ బుకింగ్‌ను ఎంచుకోవాలన్నారు. ప్రయాణ వివరాలు, ప్రయాణికుల సమాచారాన్ని నమోదు చేసిన అనంతరం అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ పేమెంట్ విధానంలో చెల్లింపులు చేయాలన్నారు. టికెట్ నిర్ధారణ సమాచారం తక్షణమే వాట్సాప్‌లో వస్తుందని తెలిపారు.

మొదటి జీతం తల్లిదండ్రులకు అందించండి

◆ మెగా ఉద్యోగ మేళాలో 81 మంది నియామకం

మాట్లాడుతున్న పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఉద్యోగం సాధించిన యువతీ యువకులు మొదటి జీతాన్ని తల్లిదండ్రులకు కానుకగా ఇవ్వాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లా నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉద్యోగమేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. నేను కూడా మొదటి జీతం రూ.7వేలు నా తల్లికి అందించానన్నారు. కూటమి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. జాబ్‌మేళాలో 14 కంపెనీలకు 278 మంది దరఖాస్తు చేసుకోగా.. 81 మంది ఎంపికయ్యారు. అనంతరం నైపుణ్యాభివృద్ధి శిక్షణ అధికారి సాయితేజ మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు వెల్దుర్తి సీడీపీవో లూక్‌తో కలిసి చరవాణులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సురేష్, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడ్, వెల్దుర్తి సహకార సొసైటీ మాజీ ఛైర్మన్ కాంతారెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్‌వర్మ, ఎంపీడీవో సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ల్యాబ్‌లపై విజిలెన్స్ దాడులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: నగర పరిధిలోని ఎన్ఆర్ పేట, బుధవారపేట, గాయత్రీ ఎస్టేట్‌లోని మెడికల్ ల్యాబ్‌లు, ఆసుపత్రులపై విజిలెన్స్ అధికారులు వైద్యఆరోగ్యశాఖ అధికారులతో కలిసి బృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. ల్యాబ్‌లు, ఆసుపత్రుల నిర్వహణ తీరు, నిబంధనలు, అనుమతులు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్‌లలో పరీక్షల ధరల పట్టిక లేకపోవటం, డస్ట్‌బిన్ల నిర్వహణ సరిగా లేకపోవటాన్ని గుర్తించారు. నిర్వహణ లోపాలు బయటపడ్డాయి. మొత్తంగా 19 ల్యాబ్‌లు, ఆసుపత్రుల్లో గుర్తించిన ఉల్లంఘనలపై అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమన్వయంతో, సమర్థవంతంగా అమలు చేయాలని జేసీ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వందశాతం శిశువులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం పల్స్ పోలియోకు సంబంధించిన గోడపత్రాలను సంబంధిత అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. జేసీ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 3.52 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యమని, జిల్లా వ్యాప్తంగా 1600 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,180, పట్టణ ప్రాంతాల్లో 420 బూత్‌లు, మరో 52 ట్రాన్సిట్ పాయింట్లు, 63 మొబైల్ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు.

పింఛనర్లకు ఉచిత న్యాయ సహాయం

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: సీనియర్ సిటిజన్లు, పింఛనుదారులకు చట్టపరమైన సమస్యలొస్తే ఉచిత న్యాయసహాయం పొందవచ్చని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి తెలిపారు. 'పెన్షనర్ల దినోత్సవం' సందర్భంగా ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో బుధవారం స్థానిక టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏటా డిసెంబర్ 17న పెన్షనర్ల దినోత్సవంగా జరుపుకొంటున్నారన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నంబరు 15100ను సంప్రదించాలన్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ.. పింఛను విశ్రాంత ఉద్యోగుల హక్కు అని తెలిపారు. సీనియర్ సిటిజన్లు, పింఛనుదారులకు ఉండే పథకాలపై ఎస్‌బీఐ మేనేజరు భాస్కర్ వర్మ అవగాహన కల్పించారు. సదస్సులో ఏపీఎస్పీ రెండోపటాలము సహాయ దళాధిపతి మహబూబ్ బాషా, విశ్రాంత జాయింట్ కలెక్టర్ రామస్వామి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ త్రినాథ్‌కుమార్, లీగల్ ఎయిడ్ సభ్యుడు డా.రాయపాటి శ్రీనివాసులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలికతో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలుశిక్ష

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: ఏడేళ్ల బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించిన నంద్యాలకు చెందిన ఎగిసిరి గోవిందు అనే వ్యక్తికి ఏడేళ్లు జైలుశిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఇ.రాజేంద్రబాబు బుధవారం తీర్పు ఇచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ 28న నంద్యాల తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని రైతునగర్‌కు చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. ఎగిసిరి గోవిందు దుస్తులు లేకుండా బాలికతో అనుచితంగా ప్రవర్తిస్తుండటాన్ని గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వటంతో.. వారు బాలికను ఆసుపత్రికి తరలించి నిందితుడిపై కేసు నమోదు చేశారు. నంద్యాల అదనపు ఎస్పీ దర్యాప్తు చేపట్టి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు. బాధితురాలికి ప్రభుత్వం లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. నిందితుడు చెల్లించే జరిమానా కూడా బాధితురాలికి ఇవ్వాలన్నారు. ప్రాసిక్యూషన్ తరపున పీపీ శ్రీనివాసులు వాదించారు.

చదువు నెపం.. మత్తు వ్యాపారం

○ నిషేధిత ఆల్ప్రాజోలం మాదకద్రవ్యాల తయారీ ○ ముగ్గురిని అరెస్టు చేసిన నార్కోటిక్ బృందం

నిషేధిత మాదక ద్రవ్యం తయారు చేస్తున్న ఇల్లు ఇదే

నందికొట్కూరు, న్యూస్‌టుడే : చదువుకునేందుకని గదిని అద్దెకు తీసుకున్నారు. గుట్టు చప్పుడుకాకుండా నిషేధిత మాదకద్రవ్యాల తయారీ ప్రారంభించారు. మూడు నెలల పాటు మూడో కంటికి తెలియకుండా మత్తు పదార్థాల వ్యాపారం నిర్వహించారు. ఎట్టకేలకు దీనిపై సమాచారం అందుకున్న నార్కోటిక్ బృందం దాడులు చేపట్టిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుంది. వారి నుంచి 171 గ్రాముల వైట్ పౌడరు, 11.5 కిలోల రసాయనాలు, ల్యాబోరేటరీకి సంబంధించిన పరికరాలను స్వాధీనం చేసుకుంది.

10 వేల కిలోల సరకు తరలింపు

నందికొట్కూరుకు చెందిన మాధవ్, శ్రీనివాసులు, సురేష్‌తో పాటు గుంటూరుకు చెందిన నవీన్‌కుమార్ నందికొట్కూరులోని మద్దూరు సుబ్బారెడ్డినగర్‌లో శ్రీచైతన్య పాఠశాలకు ఎదురుగా ఉన్న భవనం పైఅంతస్తులో ఇంటిని అద్దెకు తీసుకున్నారు. నలుగురూ ఆ గదిలో చదువుకుంటున్నట్లు చుట్టుపక్కల వారిని నమ్మించారు. నిషేధిత మత్తు మందు ఆల్ప్రాజోలం తయారీ ప్రారంభించారు. ఇందుకు అవసరమైన రసాయనాలు, పదార్థాలను నకిలీ చిరునామాతో ఆన్‌లైన్ ద్వారా తెప్పించుకొని మత్తు పదార్థాన్ని తయారు చేసి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సరఫరా చేసేవారు. వీరు తయారు చేసిన మత్తు పదార్థం (పౌడరు) కిలో రూ.3 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. మూడు నెలల్లో సుమారు 10 వేల కిలోల సరకు విక్రయించినట్లు సమాచారం. తెలంగాణలోని గద్వాలలో విక్రయాలు సాగుతున్నాయన్న సమాచారంతో నార్కోటిక్ బృందం దాడి చేసి విక్రేతను పట్టుకుంది. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా నందికొట్కూరులో దాడిచేసి మాధవ్, నవీన్‌కుమార్‌తో పాటు మరో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. వీరు తయారు ఆల్ప్రాజోలంను ఎక్కువగా కల్లు దుకాణాలకు సరఫరా చేసేవారని తెలిసింది.

ఆరోగ్యంపై దుష్ప్రభావం

నిషేధిత రసాయనాలు కలిపి తయారు చేసే ఈ మత్తు మందు శరీరంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనికి బానిసైన వారిలో ఏకాగ్రత మందగిస్తుంది. మెదడు, నరాలపై ప్రభావం పడుతుంది. మూత్రపిండాలు, కాలేయం చెడిపోతాయంటున్నారు. ఒక్కసారిగా దీన్ని తీసుకోవడం మానేసినా మూర్ఛతో పాటు మృతి చెందే ప్రమాదం ఉంటుందన్నారు. కల్తీ కల్లుకు బానిసలైన వారిలో చాలామంది అనారోగ్యం బారినపడి మృతి చెందుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి నా క్లయింటు మెసర్స్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, కర్నూలు శాఖ, కార్యాలయం: 2వ అంతస్తు, టి.జె. షాపింగ్ మాల్, ఎస్.వి.కాంప్లెక్స్, ఎదురుగా, కర్నూలువారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జి.శోభారాణి పేరిట ఉన్న డాక్యుమెంట్ నెం.259/2010లోని సర్వే నెం.1239లో 1536 చ.అ. విస్తీర్ణంగల మేరీగోల్డ్ Piki ప్లాట్ నెం.496కు జి. శోభారాణి భర్త జి.సతీష్ కుమార్ సర్వహక్కులుగల యజమానురాలై ఉన్నారు.14-12-2025 న జి. శోభారాణి నా క్లయింటు కార్యాలయానికి గృహనిర్మాణ రుణ అవసరార్థం వచ్చారు మరియు కర్నూలు వద్ద నా క్లయింటుకు ఒరిజినల్ డాక్యుమెంట్‌ను అప్పగించారు. నా క్లాయింటు తన కార్యాలయ భవన ఆవరణలో 9-2-2010 తేదీనాటి నెం.259/2010 (ఎస్ఆర్ఓ ఓర్వకల్)గల, పైఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్‌ను పోగొట్టుకున్నారు. నా క్లయింటు దీని కోసం వెదికారు, కాని నా క్లయింటుకు అది దొరకలేదు. సాధారణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేయునది ఏమనగా పైనతెలిపిన ఆస్తిమీద ఎవరేని వ్యక్తి, బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థకు ఏవేని ఆక్షేపణలు, క్లెయిమ్‌లు, హక్కు, ధారణాధికారం, టైటిల్ ఉన్నచో, ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 10 రోజుల్లోగా వారి క్లెయింకు మద్దతుగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువసంతకందారును సంప్రదించవచ్చును. లేనియెడల సాధారణ ప్రజానీకం నుండి ఎట్టి క్లెయింలు/ ఆక్షేపణలు లేవని నా క్లయింటు భావిస్తారు మరియు ఈ ఆస్తిమీద ఆతర్వాత చేసిన ఎట్టి క్లెయిమ్‌లకు నా క్లయింటు కట్టుబడి ఉండరు మరియు వారు సదరు ఆస్తి రిజిస్ట్రేషన్‌లో ముందుకు సాగుతారు. ఎవరికైనా పైఆస్తి డాక్యుమెంట్ దొరికినచో దిగువసంతకందారును సంప్రదించగలరు.

సి.సురేశ్ బాబా, బి.కామ్., ఎల్ఎల్.ఎం. అడ్వొకేట్
డి.నెం.41/147, పుల్లయ్య కాంప్లెక్స్, కర్నూలు,
ఆంజనేయస్వామి గుడి ఎదురుగా, కొత్తపేట, కర్నూలు, సెల్: 9985526667.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని
• ఆదోని • ఆలూరు • పత్తికొండ

ప్రతి ఇంటికి సుపరిపాలన

ఇందిరానగర్ (ఆదోని పురపాలకం), న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వ సుపరిపాలన తీసుకెళ్తే, ప్రతి వీధిని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఇందిరానగర్‌లో రూ.11 లక్షలతో సీసీ రహదారి నిర్మాణానికి పురపాలక సంఘం చైర్‌పర్సన్ లోకేశ్వరితో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ కృష్ణ, వార్డు కౌన్సిలర్లు చలపతి, సురేష్, నాయకులు మధుసూదన్‌శర్మ, ఉపేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిజాముద్దీన్‌కాలనీ (ఆదోని పురపాలకం), న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని వార్డులను అభివృద్ధి చేస్తామని పురపాలక సంఘం చైర్‌పర్సన్ లోకేశ్వరి అన్నారు. నిజాముద్దీన్‌కాలనీలో రూ.26 లక్షలతో చేపట్టనున్న మురుగు కాల్వల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు ఫయాజ్‌అహ్మద్, బాలాజీయాదవ్, రాజేశ్వర్‌రెడ్డి, ముంబైస్వామి, తదితరులు పాల్గొన్నారు.

స్మారక స్తూపం కూల్చివేత

అగ్రహారం(మద్దికెర), న్యూస్‌టుడే: అగ్రహారంలో సీపీఐ నాయకుడు హనుమప్ప సమాధిపై సీపీఐ నాయకులు ఆయన స్మారకంగా నిర్మించిన స్తూపం కూల్చివేశారు. వేసవి జామున స్వయంగా దీన్ని కుటుంబ సభ్యులే కూల్చేసినట్టు ఆ పార్టీ నాయకులు గిడ్డయ్య, నాగరాజు, కోదండరాముడు బుధవారం తదితరులు ఆరోపిస్తున్నారు. బాధ్యులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు నిరసన వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని హవన్నపేట కూడలిలో కొబ్బరికాయల వెళ్లే రహదారిలో చెత్త పోగుపడుతోంది. సరిగ్గా తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. - చక్రవర్తి, ఆదోని
✔: ప్రజారోగ్య విభాగం సిబ్బందికి సూచించి సమస్య పరిష్కరిస్తాం.
- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని రంగమ్మ కుంట వద్ద ప్రధాన రహదారి మొరాయి గుంత పడి ప్రమాదకరంగా మారింది. - కృష్ణ, మద్దికెర
✔: పరిశీలించి గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకుంటాం. - విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో, మద్దికెర

ఆదోని పురపాలకం: ?: ఆదోనిలోని బోరోపేట ప్రాంతంలో 2-27 ఇంటికి కుళాయి నీరు సక్రమంగా రావడం లేదు. సరఫరా అయ్యేలా చూడాలి. - చందు, ఆదోని
✔: నీటి విభాగం వారికి సూచించి, సమస్యను పరిష్కరిస్తాం. - కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

హోళగుంద, న్యూస్‌టుడే: ?: స్థానిక బీసీ కాలనీలోని కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. - నాగరాజు హోళగుంద
✔: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. - రంగమ్మ, సర్పంచి హోళగుంద

మరుగుదొడ్లు నిర్మించాలని మహిళల నిరసన

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని 40వ వార్డులో మహిళల కోసం సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని వార్డు మహిళలు బుధవారం చైర్‌పర్సన్ లోకేశ్వరి, వైస్‌చైర్మన్ నరసింహులు, వార్డు కౌన్సిలర్‌ను చుట్టుముట్టి నిలదీశారు. మరుగుదొడ్లు కూలిపోయి ఏడాది గడుస్తున్నా.. ఇంతవరకు నిర్మించలేదన్నారు. పలుమార్లు విన్నవిస్తున్నా, పురపాలక కార్యాలయం ఎదుట ధర్నా చేశాం.. ఇంతవరకు స్పందన లేదన్నారు. త్వరలో నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు శాంతించారు.

చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్‌ను నిలదీస్తున్న వార్డు మహిళలు

అంతర్జాలం.. అంతా మాయాజాలం

★ స్వర్ణ పంచాయతీ పేరుతో సిబ్బంది చేతివాటం
★ నిబంధనలతో నగదు వసూలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: పల్లెల్లో సైతం సాంకేతికతను అందుబాటులోకి తేవాలని.. పంచాయతీల పాలనా విధానంలో మార్పులు చూడాలని ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. క్షేత్రస్థాయిలో సిబ్బంది చేతివాటం లక్ష్యానికి ఆటంకంగా మారింది. స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలోని ఇంటి పన్నులు అంతర్జాలంలో చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందుకోసం ప్రతి ఇంటికి సంబంధించిన యజమాని వివరాలు, వారి ఆధార్ వివరాలు అంతర్జాలంలో నమోదు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని అడ్డుపెట్టుకుని వెల్దుర్తి పంచాయతీ పరిధిలోని కొంత మంది సిబ్బంది యజమాని పేరు మార్పు కోసం అక్రమంగా నగదు వసూలుకు పాల్పడుతున్నారు. యథేచ్ఛగా నగదు వసూలు చేస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

కొత్త విధానం.. ఆదాయ మార్గం

పరిశీలన

వెల్దుర్తి పంచాయతీ పరిధిలో సుమారు 4,700 గృహాలున్నాయి. వీటికి సంబంధించిన యజమాని వివరాలు వారి ఆధార్, చరవాణి నంబర్లను సేకరించి అంతర్జాలంలో నమోదు చేయాలి. ఇంటి యజమాని మృతి చెందినా.. ఇంటి క్రయవిక్రయాలు చేపట్టినా కొందరు పాత యజమాని పేరుతోనే ఇంటి పన్ను కొనసాగించేవారు. ప్రస్తుతం ఆధార్, చరవాణి ఇంటి అసెస్‌మెంటు నంబరుకు అనుసంధానం చేయాల్సి రావడంతో క్రయ, విక్రయాలు, మృతిచెందిన యజమాని పేరు స్థానంలో కొత్త పేరు చేర్చేందుకు అవకాశం సైతం కల్పించారు. ఇదే అదునుగా భావించిన కొందరు పంచాయతీ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ పేరు మార్పుకోసం వేలల్లో వసూలు చేస్తున్నారు.

స్వర్ణపంచాయతీలో భాగంగా వెల్దుర్తిలో వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

అక్రమాలకు తెరతీసి

ఇల్లు కొనుగోలు చేసిన వ్యక్తి తన పేరుతో ఇంటి పన్ను మార్పు చేసుకోవాలి. కొందరు పేరు మార్పు చేసుకోకపోవడంతో పాతవారి వివరాలతోనే ఇంటిపన్ను చెల్లిస్తున్నారు. ప్రస్తుతం స్వర్ణ పంచాయతీ విధానంతో యజమాని ఆధార్, చరవాణి అనుసంధానం చేయడం తప్పనిసరిగా మారింది. దీంతో కొనుగోలు చేసిన వ్యక్తి పేరు చేర్చేందుకు నగదు వసూలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, విక్రయ వీలునామా ఉండాలని నిబంధన విధిస్తుండటంతో అందరికీ సమస్య ఏర్పడుతోంది. వెల్దుర్తి పంచాయతీ సిబ్బంది అక్రమ మామూళ్ల పేరిట వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. వివరాల మార్పు కోసం ఒక్కో ఇంటికి రూ.3వేల నుంచి రూ.10వేల దాకా వసూలు చేస్తున్నారు.

● వెల్దుర్తిలోని 11వ వార్డులో ఓ వ్యక్తి సెంటు స్థలం లేని దెబ్బతిన్న ఇంటిని పదేళ్ల కిందట కొనుగోలు చేశారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన వ్యక్తి పేరు మార్చేందుకు రూ.3వేల నుంచి రూ.5వేల మేర డిమాండ్ చేస్తున్నారు.

● ఇలా పేరు మార్పుకు ప్రభుత్వం ఉచితంగా అవకాశం కల్పించినా కొందరు సిబ్బంది చేతివాటంతో నిరుపేదల నుంచి అధిక మొత్తంలో నగదు వసూలుకు పాల్పడుతున్నారు.

వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు - లక్ష్మీనాథ్, పంచాయతీ ఈవో

ఇంటి యజమాని పేరు మార్పు కోసం అక్రమంగా నగదు వసూలుచేస్తే చర్యలు తీసుకుంటాం. బాధితులు కూడా భయపడకుండా మా దృష్టికి తీసుకురావచ్చు. సిబ్బందిపై చర్యలు చేపడతాం.

పైకప్పు నిర్మించారు.. ముప్పు తప్పించారు

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద బస్టాండు ఎదుట పాత పోలీసు స్టేషన్ పక్కన ప్రమాదకరంగా మారిన కొర్చే వంక కాల్వపై పైకప్పు నిర్మాణానికి అధికారులు బుధవారం చర్యలు చేపట్టారు. కాల్వపై సగం పైకప్పు లేకపోవడంపై ఈ నెల 11న ద్విచక్రవాహనదారుడు అదుపు తప్పి పడి, మృతి చెందాడు. ఈ ప్రమాదం తర్వాత పంచాయతీ అధికారులు కల్వర్టుపై అడ్డుగా రాళ్లు, కర్రలు పాతి, ప్లాస్టిక్ కవర్లను ప్రమాద సూచికలుగా ఏర్పాటు చేశారు. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 15న 'ముందరి తాళ్ల బంధం' అనే శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు సుమారు రూ.1.20లక్షలతో కల్వర్టు పైకప్పు నిర్మాణ పనులకు చర్యలు చేపట్టారు. దీనివల్ల సుమారు వంద మందికి పైగా ప్రయోజనం చేకూరనుంది.

స్పందనకు వందనం

ఘనంగా దేవర ఉత్సవాలు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం గణేకల్, జి.హొసళ్లి గ్రామాల్లో బుధవారం ఊరి దేవర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గణేకల్‌లో దేవమ్మ, బంగారమ్మ, లక్ష్మమ్మ, సుంకులమ్మ, జి.హొసళ్లిలో సుంకులమ్మ, మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున కుంభోత్సవం నిర్వహించి, నైవేద్యం సమర్పించారు.

ఆదోని మండలం గణేకల్ దేవరలో పాల్గొన్న భక్తులు

వైభవంగా ధనుర్మాస పూజలు

పూలబజారు(ఆదోని పాతపట్టణం), న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాస పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి మనోహర్, కోశాధికారి జేపీ వాసు, ఉపాధ్యక్షుడు టీజీ.రాంప్రసాద్, మహిళా మండలి, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పెరవలి (మద్దికెర), న్యూస్‌టుడే: పెరవలి రంగనాథస్వామి వారి ఆలయంలో ధనుర్మాస పూజలు రెండో రోజు కొనసాగాయి. దర్శనానికి స్థానికులు భారీగా తరలివచ్చారు.

ఎన్‌సీసీ శిక్షణతో నాయకత్వ లక్షణాలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు ఎన్‌సీసీ కోర్సులో చేరడం వల్ల క్రమశిక్షణ, నాయకత్వం, సాహసం, సేవాగుణం పెరుగుతాయని ఎన్‌సీసీ కర్నూలు గ్రూపు కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి అన్నారు. ఆదోని పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల, నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న ఎన్‌సీసీ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఎన్‌సీసీ కోర్సు వల్ల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. గ్రూపు అధికారి కెప్టెన్ భీమన్య అరుణ్, లెఫ్టినెంట్ కల్నల్ శ్రీప్రియ, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు జాన్‌విక్టర్ రాజు, అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి అనిల్‌కుమార్, ఎన్‌సీసీ కేర్ ఆఫీసరు సురేశ్‌కుమార్, ఉపాధ్యాయులు గుర్రప్ప, పరిమళ, గురుప్రసాద్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని ఎన్‌సీసీ విద్యార్థులతో జిల్లా అధికారులు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

గోడపత్రాలు విడుదల చేస్తున్న సీఐ జయన్న, ఏఐవైఎఫ్ నాయకులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని పత్తికొండ సీఐ జయన్న అన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువతా మేలుకో పేరుతో ప్రచురించిన మత్తు పదార్థాల నియంత్రణ గోడపత్రాలను సీఐ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. యువత పెడదోవ పట్టకుండా నివారించేందుకు ఏఐవైఎఫ్ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై శివాజీ నాయక్, ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యుడు సి.పెద్దయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, యువజన సమాఖ్యా నాయకులు అల్తాఫ్, రవికుమార్, శివ, ముని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ వాల్వ్‌ల మరమ్మతు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలోని ఓవర్‌హెడ్ ట్యాంకు వద్ద నిరంతరం లీకవుతున్న వాల్వ్‌ను మరమ్మతు చర్యలు చేపట్టారు. 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన 'వృథాగా పోనివ్వం.. నీటి ఎద్దడి రానివ్వం' అనే కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్ పంచాయతీ సిబ్బంది చేత మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాధ్యతల స్వీకరణ

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర ఎస్సైగా హారిక బుధవారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లాలో శిక్షణ ఎస్సైగా పనిచేసిన ఆమె మొదటి పోస్టింగ్‌లో భాగంగా మద్దికెర ఎస్సైగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై విజయ్‌కుమార్ పత్తికొండకు బదిలీ అయ్యారు.

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి ఎస్సైగా నరేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై బాలనరసింహులు కర్నూలుకు బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన ఎస్సై బాలనరసింహులును సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో జొన్నగిరి ఎస్సై మల్లికార్జున పాల్గొన్నారు.

పెద్దతుంబళం(ఆదోని నేరవార్తలు), న్యూస్‌టుడే: పెద్దతుంబళం ఎస్సైగా విద్యశ్రీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. వెల్దుర్తి పోలీసు స్టేషన్‌లో శిక్షణ ఎస్సైగా నిర్వహిస్తూ మొదటి పోస్టింగ్ కింద పెద్దతుంబళం ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు. ఎస్సై మల్లికార్జున ఆదోని రెండో పట్టణ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

సమైక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఏపీ పింఛనుదార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌ఏ కరీంసాహెబ్ అన్నారు అఖిల భారత పింఛనుదారుల దినోత్సవం సందర్భంగా పత్తికొండలో ప్రభుత్వ పింఛనుదారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులకు, 70 ఏళ్లు దాటిన పింఛనుదార్లను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎస్‌టీవో ఉమాదేవి, తహసీల్దారు హుసేన్‌సాహెబ్, వసతిగృహ అధికారి రమేశ్, బ్యాంక్ మేనేజర్లు జానకిరామయ్య, ప్రభావతి, సాయిబాబా, సంఘం నాయకులు టీఎండీహుసేన్, వైకుంఠ ప్రతాప్, జయరాములు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌ఏ కరీంసాహెబ్‌ను సత్కరిస్తున్న సంఘం నాయకులు

పంచాయతీ తీర్మానంతో ఆమోదం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి మేజర్ పంచాయతీలో ఏడు నెలలుగా వెంటాడుతున్న కార్మికుల జీతభత్యాల సమస్యకు బుధవారం పరిష్కారం లభించింది. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ముత్యాల శైలజ అధ్యక్షతన వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు గుత్తేదారుల నియామకానికి తాయన్న, పవన్, నాగేంద్ర టెండర్ వేశారు. వీరిలో తాయన్న అనే వ్యక్తి పేరును సర్పంచి ప్రతిపాదించగా ఇందుకు అనుకూలంగా 11 మంది వార్డు సభ్యులు ఆమోదించారు. పంచాయతీ కార్మికుల వేతనాలు త్వరలో అందనున్నాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రవిరెడ్డి, ఉప సర్పంచి శ్వేత, ఈవో లక్ష్మీనాథ్ పాల్గొన్నారు.

ఆశ్రమానికి ట్రంకు పెట్టెలు, నిత్యావసర సరకులు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

సమాజ సేవలో ముందుంటాం

హొళగుంద, న్యూస్‌టుడే: సమాజ సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని హొళగుంద గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, రంగప్ప, తిప్పేస్వామి (1993-94 బ్యాచ్ విద్యార్థులు) పేర్కొన్నారు. ఆదోని జీవన జ్యోతి ఆశ్రమానికి బుధవారం వారు 15 ట్రంకు పెట్టెలు, రూ.10వేలు విలువ చేసే నిత్యావసర సరకులను నిర్వాహకులకు అందజేశారు.

దీక్షలో పాల్గొన్న పాత్రికేయులు, భాజపా నాయకులు

ఆదోని జిల్లాతోనే పశ్చిమ ప్రాంత అభివృద్ధి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లాతోనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి సాధ్యమని భాజపా మీడియా కో-కన్వీనర్ తెలుగు అంబన్న పేర్కొన్నారు. ఆలూరులోని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికేయులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి ఆరో రోజుకు చేరాయి. నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, అట్టేకల్లు జగన్ మోహన్‌బాబు వారికి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పాత్రికేయులు స్వరూప్, శ్రీధర్, సురేష్, చంద్రబాబు, గుత్తినాగరాజు వీరేష్, బద్రి, భాజపా నాయకులు రవీంద్రరావు, బసవరాజు, తిమ్మప్ప, గాదిలింగ, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతానికి కృషి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. ఆలూరులోని ఆమె నివాసంలో బుధవారం వైకుంఠం జ్యోతి 321 మంది అంగన్‌వాడీలకు స్మార్ట్ ఫోన్లు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పద్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఆలూరు పట్టణంలో రైతు బజార్ స్థలాన్ని వైకుంఠం జ్యోతి, రెవెన్యూ అధికారులు పరిశీలించారు.

విద్యార్థుల మేధస్సుకు పదును

★ ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో మేధస్సు పెంపునకు ప్రతిభా పాటవ పోటీలు ఎంతగానో దోహదపడతాయని పత్తికొండ సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపల్ సిస్టర్ జస్టిన్ అన్నారు. ఈనాడు- ఈటీవీ ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన షమీనాబాను, కృష్ణ చైతన్య, శ్రీనిధికి ఆమె బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కె.నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు అజీజ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ పోటీలో విద్యార్థులు

ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న విజేతలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయుడు కె.రవి అన్నారు. ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఈనాడు- ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కె.యోగేశ్వరి ప్రథమ, ఎస్.శిల్ప ద్వితీయ, బి.గీతాంజలి తృతీయ స్థానంలో నిలిచారు. అనంతరం విజేతలకు ప్రధానోపాధ్యాయుడు రవి బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరచంద్రయాదవ్, గిడ్డారెడ్డి, నిర్మల, మహేశ్వరి, శ్రీనివాసులు, శ్రీరాములు, భార్గవి, రామాంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు

సంక్షిప్త సమాచారం

దేవనకొండ, న్యూస్‌టుడే: వ్యవసాయ అధికారుల సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు పొందొచ్చని ఏడీఏ మోహన్ విజయకుమార్, ఏవో ఉషరాణి అన్నారు. మండల పరిధి నెల్లిబండ గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో మల్లికార్జున, ఏంపీఈవో రఫీ, రైతులు పాల్గొన్నారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: విద్యార్థులు బాగా పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని పాఠశాల పూర్వ విద్యార్థి గోరంట్ల దస్తగిరి సూచించారు. ఎంపీయూపీ, జిల్లా ఉన్నత పరిషత్తు పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే: చిప్పగిరిలో ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని తహసీల్దారు ఇజాజ్ అహ్మద్, డాక్టర్ అఫ్రోజ్‌జహాన్ తెలిపారు. చిప్పగిరిలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 0-5 ఏళ్లలోపు చిన్నారులు 4200 మంది ఉన్నారన్నారు. తల్లిదండ్రులు తమ 5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: కేజీబీవీ విద్యార్థులు పది పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో ఈరన్న సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: బాపురం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి రూ.లక్ష విలువ చేసే గడ్డి వాములు అగ్నికి ఆహుతైనట్లు స్థానికులు తెలిపారు. నాగరాజు మూగజీవాల కోసం గడ్డి పోగు చేసి వాములను ఏర్పాటు చేసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

బాలికల నైపుణ్యం.. వృథాకు అర్థం

★ ఆకట్టుకుంటున్న వస్తువుల తయారీ
★ వృత్తి విద్యా కోర్సులపై ఆసక్తి

బుట్టలు అల్లుతున్న విద్యార్థినులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు వివిధ ఆకృతులు తయారు చేస్తూ ఔరా అనిపిస్తున్నారు. తమ చేతులతో కాగితాల రూపురేఖలు మార్చి.. కళాఖండాలను సృష్టిస్తున్నారు. వృథా అన్న వస్తువుకు అర్థం చెబుతున్నారు. అట్టపెట్టెలు, ఎక్స్‌రే ఫిల్మ్‌లు, పిస్తా గింజల పొట్టు, యాపిల్, జామ పండ్లకు వచ్చిన కవర్లు, ఐస్‌క్రీం పుల్లలు, అగ్గిపుల్లలు, పూసలు, శీతల పానీయాల ప్లాస్టిక్ సీసాలు, పాత దుస్తుల పేలికలు, తీగలు తదితర వృథా వస్తువులు వినియోగించి అందమైన వస్తువులు, పూల కుండీలు, దండలు, బొకేలు, చీరలకు కుచ్చులు తదితర ఆకృతులు తయారు చేస్తున్నారు. పాఠశాల సందర్శనకు వచ్చే అధికారులు, ప్రజా ప్రతినిధులకు స్వయంగా విద్యార్థినులు తయారు చేసిన ఆకృతులతోనే ఆహ్వానాలు పలికేందుకు వినియోగిస్తున్నారు. అవిచూసిన అధికారులు తయారు చేసిన విద్యార్థినులను అభినందిస్తున్నారు. ఆర్ట్ ఉపాధ్యాయిని ఇచ్చే శిక్షణతోనే వివిధ రకాల వస్తువులు తయారు చేస్తున్నామని విద్యార్థినులు చెబుతున్నారు.

ఆసక్తిగా నేర్చుకుంటున్నాం..

- సాయి సౌమ్య, పదో తరగతి

పాఠశాలలో నేర్పుతున్న మెలకువలు ఆసక్తిగా నేర్చుకుంటున్నాం. వృథా వస్తువులతో భిన్నమైన వస్తువుల తయారు చేస్తున్నాం. తోటి విద్యార్థుల ఆలోచనలతో కూడా కొత్త కొత్త అంశాలు రూపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధవకాశాలు పొందేందుకు ఈ కోర్సు ఎంతగానో ఉపకరిస్తుంది. నేర్చుకున్న విద్యను మరికొంత మందికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తాను. ఆర్ట్ విభాగంలో ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. కుట్టు శిక్షణతో మా దుస్తులు మేమే కుట్టుకుంటున్నాం.

బుట్టలు అల్లటంలో మెలకువలు

- అపర్ణ, తొమ్మిదో తరగతి

పాఠశాలలో చేరినప్పటి నుంచే చదువుతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా కుట్లు, అల్లికలు నేర్చుకుంటున్నాం. కొంత కాలం శిక్షణ అనంతరం స్వయంగా బుట్టలు అల్లుతున్నా. నేను ఇక్కడ స్వయంగా తయారు చేసినవి తయారు చేసిన వస్తువులను అమ్మకు పంపుతున్నా. వారు సరకులు, కూరగాయలు తెచ్చేందుకు, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు.

పిల్లల్లో దాగిన కళకు జీవం

- ఉమాదేవి, ఆర్ట్ ఉపాధ్యాయిని

వృత్తి విద్యలో భాగంగా విద్యార్థి దశ నుంచే వారికి కుట్లు, అల్లికలు నేర్పుతున్నా. ఒకసారి చెబితే చాలు వృథా వస్తువులతో వివిధ ఆకృతులు తయారు చేస్తున్నారు. చెత్త కాగితాలతో సైతం అద్భుతంగా బొమ్మలు తయారు చేస్తున్నారు. వారికి మరింత అర్థమయ్యేలా కంప్యూటర్ తెరపై ఆకృతుల తయారీ గురించి వివరిస్తున్నాం. విద్యార్థినులు తయారు చేసిన ఆకృతులు, బొమ్మలు చూసి పలువురు ప్రశంసిస్తున్నారు. ఇక్కడ నేర్చుకున్న ఈ వృత్తివిద్యా కోర్సులు వారి భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. వేడకల సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులు తయారు చేసిన వస్తువులతోనే అలంకరిస్తాం.

విద్యార్థుల ఘర్షణ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల సమీపంలో బుధవారం విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఆదోని మండలం సంతేకూడ్లురు, పెద్దహరివాణానికి చెందిన విద్యార్థులు దాడులకు పాల్పడినట్లు సమాచారం. ముగ్గురు ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఈ పంచాయితీ మూడో పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరింది. ఈ విషయమై ఎస్సై రామస్వామిని న్యూస్‌టుడే సంప్రదించగా.. విచారిస్తున్నామన్నారు.

ఆదోని To చెన్నై
(వయా ఎమ్మిగనూరు, కర్నూలు, తిరుపతి)
VRCR Travels Brand New
2+1 A/c Sleeper Coach
Starting from 14/12/2025 Sunday

ఆదోని అడ్రసు:
DWARAKA TRAVELS
9666761177
VRCR Head Office
9393622234
చెన్నై అడ్రసు:
VRCR TRAVELS
Koimbeedu
9440068966, 9440368966
చెన్నైలో బస్సు పోవు మార్గం : కొయంబీడు, గిండి, షోలింగనూరు, OMR Road, సిరిసిరి, కీలంబాకం

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

త్వరలో మంచి రోజులు: తిక్కారెడ్డి

ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న తిక్కారెడ్డి

మంత్రాలయం, న్యూస్‌టుడే: అమ్మవారి ఆశీర్వాదంతో త్వరలో మంచి రోజులు వస్తాయని తెదేపా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. మంత్రాలయంలో గ్రామ దేవతల దేవర ఉత్సవాలకు వచ్చారు. గ్రామంలో ఉన్న మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు పన్నగ వెంకటేశప్ప స్వగృహంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లాగౌడ్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు యేబు, సుంకప్ప ఉన్నారు.

అర్ధరాత్రి అడ్డగోలు వసూళ్లు

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరు పట్టణంలో నైట్ బీట్ అధికారుల చేతివాటానికి అడ్డూఅదుపు లేకుండా పోతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున దాదాపు 4గంటల సమయంలో కర్నూలు జిల్లా పాత నుంచి కోడుమూరు మీదుగా ఎమ్మిగనూరుకు అన్న క్యాంటీన్ వాహనం వెళ్లింది. వాహనాన్ని ఆపి అన్ని పత్రాలు ఉన్నాయని చెప్పినా వినకుండా రూ.1500 వసూలు చేశారని వాహనం చోదకుడు చిన్న తెలిపారు. అన్న క్యాంటీన్ వాహనం అన్నా వదలలేదని.. ఎక్కువ డబ్బులు డిమాండ్ చేశారని వాపోయారు. తన వద్ద ఉన్న రూ.1500 ఇస్తే వదిలారని, ఎలాంటి రసీదు ఇవ్వలేదని తెలిపారు. రోజూ కర్నూలు-బళ్లారి, కర్నూలు-ఆదోని నుంచి రవాణా లారీలు, డీసీఎం నుంచి కోడుమూరు మీదుగా బండల రవాణా వాహనాలు నిత్యం రాత్రిళ్లు వెళ్తుంటాయి. వీటిని అదనుగా నైట్ బీట్ పోలీసులు అనధికార వసూళ్లు చేస్తున్నారు. రవాణా పత్రాలు, లైసెన్సు అన్నీ ఉన్నాయంటూ ఒక్కో వాహనం నుంచి రూ.500 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్టీఆర్ కాలనీలో స్థలం కబ్జాకు యత్నం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్‌కాలనీ ఏర్పాటు చేసినప్పుడు నిర్మించిన శిలాఫలకం స్థలాన్ని ఓ వ్యక్తి తనదేనని చదును చేసి ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు కౌన్సిలర్ రాజాగౌడ్ ఫిర్యాదు చేశారు. ఏళ్ల తరబడి శిలాఫలకం ఉన్న గోడలు, ఇతర వాటిని తొలగించడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కమిషనర్ గంగిరెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై కమిషనర్ గంగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఖాళీ స్థలం యథావిధిగా ఉంటుందన్నారు.

విలపించి.. విన్నవించి

అర్హత ఉన్నా అందని పింఛను

దేవమ్మ, కుంటనహాల్, కౌతాళం మండలం

కుమార్తె దేవమ్మతో తల్లిదండ్రులు శాంతమ్మ, నాగయ్య

గ్రామానికి చెందిన బోయ శాంతమ్మ, నాగయ్య కుమార్తె దేవమ్మకు 14 ఏళ్లు. బుద్ధిమాంద్యం, అంగవైకల్యం ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరణ పత్రం అందజేశారు. వీరికి సెంటు భూమి కూడా లేదు. పూరి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నారు. కుమార్తె చికిత్సకు నెలకు రూ.3వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. నిత్యం కూలీ పనులు చేసుకుంటూ కుమార్తె ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మరోవైపు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పింఛన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టించుకున్న పాపాన పోలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

■ ప్రజాదర్బార్‌లో సమస్యల వెల్లువ

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించడం లేదు. పలుమార్లు విన్నవించినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగినా.. చేస్తాం చూస్తామని అని చెప్పి వదిలేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌లో ప్రజలు దాదాపు 450 సమస్యలు విన్నవించారు. పింఛన్లు, రోడ్లు, రేషన్‌కార్డు, ఇంటి పట్టాలు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, భూముల రీసర్వే, ఇతర సమస్యలపై ప్రజలు నిత్యం ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నారు. చాలా వరకు పరిష్కారం కాక ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు.

చేయూత అందించండి: – జగదీష్, నందవరం

జగదీష్ పుట్టుకతో దివ్యాంగుడు. వచ్చే పింఛనుతో భార్య, ఇద్దరు పిల్లలను పోషిస్తున్నారు. పొలం లేదు. ఇల్లు పడిపోయి చిన్న డబ్బాలో జీవనం సాగిస్తున్నారు. చిన్న దుకాణం పెట్టుకొని వ్యాపారం నిర్వహిస్తున్నారు. సరుకులు తెచ్చుకునేందుకు బండి లేకపోవడంతో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. మూడు చక్రాల వాహనం వస్తే సరుకులు తీసుకొచ్చేందుకు వీలవుతుంది. గతంలో రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నా.. స్పందించలేదని వాపోయారు. మూడు చక్రాల స్కూటర్ పంపిణీ చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో నడవలేని పరిస్థితి

– షేక్‌షావలి, ముగతి గ్రామం

షేక్‌షావలి మోటార్ మెకానిక్‌గా పనిచేసేవారు. మూడేళ్ల క్రితం కడివెళ్ల గ్రామంలో విద్యుత్తు తీగ వేసే సమయంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. వెన్నుపూస దెబ్బతిని విరిగిపోయింది. మూడేళ్లుగా చికిత్సల కోసం హైదరాబాదు, కర్నూలు ఆసుపత్రుల్లో దాదాపు రూ.9లక్షలు ఖర్చు పెట్టారు. చక్రాల కుర్చీలోనే లేవలేని పరిస్థితి. కుటుంబానికి ఆసరాగా ఉన్న యువకుడు మూడేళ్లుగా సాయం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్థికంగా చితికిపోయిన తనకు సాయం అందించాలని అర్జీ ఇచ్చారు.

కార్మికులకు న్యాయం చేయాలని ధర్నా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: లెదర్ సొసైటీలో పని చేస్తున్న కార్మికులు, షేర్ హోల్డర్లకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మిత్ర ముత్తు సమావేశం డిమాండు చేశారు. సొసైటీ కార్మికుల ఆధ్వర్యంలో బుధవారం సోమప్ప కూడలిలో ధర్నా చేపట్టారు. షేర్ హోల్డర్లను మోసం చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824 కోడుమూరు 9885988357 కౌతాళం 8008574913

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రంలోని దళితవాడలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. రాత్రి పూట దోమల బెడద ఎక్కువైంది. -ఆదాము, పెద్దకడబూరు

✔: దళితవాడలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. -ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని తెలుగువీధి కాలనీ చివర్లో దోమల బెడద అధికంగా ఉంది. -పరశురామ్, స్థానికుడు

✔: కాలువలు శుభ్రం చేయించి దోమల మందు పిచికారి చేయిస్తాం. -రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

నందవరం, న్యూస్‌టుడే: ?: నందవరం-నాగలదిన్నె సమీపంలో ప్రధాన రహదారిపై గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఏడాది నుంచి సమస్యను పట్టించుకోవడంలేదు. -బాబు విశ్వనాథ్, నందవరం

✔: గుంతను పూడ్చేందుకు సంబంధిత గుత్తేదారునికి చెప్పాం. వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. - విజయనరేష్, ఆర్అండ్‌బీ ఏఈఈ, ఎమ్మిగనూరు

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎస్పీ భార్గవి

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం డీఎస్పీ భార్గవి తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పట్టణ సీఐ శ్రీనివాసులు, ఎస్సై మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

పోటీ పరీక్షలతో ఉజ్వల భవిష్యత్తు

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలపై ఆసక్తి చూపాలని, పోటీతత్వం అలవర్చుకోవాలని విజ్డమ్ స్కూల్ కరస్పాండెంట్ మోహన్ అన్నారు. పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు పోటీ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. పోటీ పరీక్షల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో రిజ్వానా, వైనా, నాగేష్ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ, కాశీం, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా దేవర ఉత్సవాలు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), మంత్రాలయం, న్యూస్‌టుడే: గ్రామ దేవతల దేవర ఉత్సవాలు వైభవంగా ప్రారంభించారు. కౌతాళం మండలంలోని కరణి, తిప్పలదొడ్డి, గుడికంబాలి, మరళి, కుంబళనూరు, నదిచాగి, కాత్రికి, చిరుతపల్లి గ్రామాల్లో బుధవారం గ్రామదేవత ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అలంకరణ, సారె, పసుపు, కుంకుమ, గాజులు, వడిబియ్యం సమర్పించారు. గ్రామస్థులు కుంభాలతో ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు.

డప్పు వాయిద్యాలతో వెళ్తున్న గ్రామస్థులు

ఆలయానికి ఊరేగింపుగా వస్తున్న మహిళలు

తొలి జీతం విరాళమిచ్చిన ఉపాధ్యాయుడు

జీతం డబ్బులను చెక్కు అందజేసిన ఉపాధ్యాయుడు లక్ష్మణ్

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం),న్యూస్‌టుడే: మొదటి జీతం డబ్బులు రూ.55,001ను సీఎం చెక్కు ఎం.లక్ష్మణ్ అనే ఉపాధ్యాయుడు విరాళంగా అందజేశారు. కౌతాళం మండలం బాపురం గ్రామానికి చెందిన లక్ష్మణ్ ఇటీవలే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. మొదటి జీతం చెక్కు విరాళంగా అందజేశారు. నిరుపేద విద్యార్థులకు చదువుకోసం సాయంగా అందిస్తానని తెలిపారు.

రహదారి గుంతలమయంగా మారి

మంత్రాలయం మండలంలోని మాధవరం నుంచి సూగూరుకు వెళ్లే రహదారి దాదాపు రెండు కిలోమీటర్ల మేర అధ్వానంగా మారింది. రహదారిలో గుంతలు పడి వాహనాలు తిరిగేందుకు ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. రహదారి మరమ్మతుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, మంత్రాలయం(ఎమ్మిగనూరు గ్రామీణం)

సమయానికి రాక.. పాలన సాగక

మండలంలోని గంజహళ్లి గ్రామంలో సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడంలేదని గ్రామస్థులు ఆరోపించారు. ఉద్యోగులు ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్ణీత సమయపాలన పాటించకుండా గ్రామ సచివాలయ కార్యాలయానికి తాళం వేసి వెళ్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వాపోయారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్తే అధికారులు అందుబాటులో ఉండటంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, గోనెగండ్ల

అసంపూర్తి పనులతో అవస్థలు

మండలంలోని నౌలేకల్ గ్రామంలో సచివాలయ భవనం అసంపూర్తి వదిలేయడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గత వైకాపా పాలనలో రూ.40 లక్షలు వెచ్చించి గ్రామ సచివాలయ నిర్మాణ పనులు చేపట్టారు. టాప్‌లెవల్ వరకు పనులు చేశారు. నిధులు లేక పనులు మధ్యలో నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం పనులు పూర్తి చేసి కార్యాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పెద్దకడబూరు

రాళ్ల కుప్పలు.. ప్రజలకు తిప్పలు

ఇంటికి ఉపయోగించే రాళ్లను పైప్‌లైన్‌పై వేయడంతో పైపులు పగిలి నీరు వృథాగా రోడ్డుపై పోతోంది. కోసిగి మండలం నేలకొగిల గ్రామ పాఠశాల సమీపంలో ఓ వ్యక్తి ఇంటి కోసం ట్రాక్టర్ రాళ్లను తెచ్చి రోడ్డుకు అడ్డంగా, పక్కనున్న పైప్‌లైన్‌పై వేయడంతో ఆ దారిలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పైప్‌లైన్ పగిలి నీరు కలుషితమవుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌కు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. –న్యూస్‌టుడే, కోసిగి

విశ్రాంత జీవితంలో సేవలు చేద్దాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విశ్రాంత జీవితంలో సమాజ సేవకు అందరూ కట్టుబడి ఉండాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏపీ వీరన్న అన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా బుధవారం కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. వీరన్న మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల హక్కుల కోసం డీఎస్ నకారా విశేష కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సుందరయ్య, ప్రేమకుమార్ పాల్గొన్నారు.

ఆదా చేస్తేనే భావితరాలకు వెలుగులు

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: విద్యుత్తు ఆదా చేస్తే ఆదాయంతో పాటు భావితరాలకు వెలుగులు అందించవచ్చని విద్యుత్తు శాఖ డిప్యూటీ ఈఈ జేసన్, ఏఈ శ్రీనివాస నాయక్ అన్నారు. పట్టణంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జరీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరుగు పందెంలో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ అశోక్‌నాయక్, అధ్యాపకులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: వైజాగ్ నేవీ మారథాన్ పరుగు పందెంలో మంత్రాలయం ఆదర్శ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ అశోక్‌నాయక్ తెలిపారు. సీనియర్ ఇంటర్ విద్యార్థి వీరేశ్ 10కేలో, జూనియర్ ఇంటర్ విద్యార్థి దినేశ్‌లు మారథాన్ పోటీల్లో పతకాలు సాధించినట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఉరుకుంద, అధ్యాపక బృందం నళిని, భాగ్యలక్ష్మీ, సోమలింగం తదితరులు విద్యార్థులను అభినందించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సమాజంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రీతి పేర్కొన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆమె మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లి చేస్తే చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైవిధ్యమైన పంటలు పండించాలి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ఒకే రకమైన పంటలు వేయకుండా సంప్రదాయేతర వైవిధ్యమైన పంటలు వేసుకోవడం లాభదాయకంగా ఉంటుందని ఏడీఏ ఎస్.మహమ్మద్‌ఖాద్రీ అన్నారు. బుధవారం గుడేకల్‌లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆలుగడ్డను సాగు చేస్తున్న గోరంట్ల రైతు పొలాన్ని అధికారులు పరిశీలించారు. వెంట ఏవో శివశంకర్, ఏఈవోలు నరసింహులు, రసూలు వీఏఏ హిమబిందు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యత లేని నిర్మాణంతో ప్రమాదం

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగి కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న అదనపు గదుల నిర్మాణ పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్ ఆరోపించారు. బుధవారం నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మల్లికార్జున, ప్రకాష్, రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి సహకరిస్తాం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శిథిలావస్థకు చేరిన గ్రంథాలయానికి నిధులు మంజూరు చేయిస్తామని కేడీసీసీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హామీ ఇచ్చినట్లు కోడుమూరు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డా.షాకీర్‌బాషా, తెదేపా నాయకులు రామకృష్ణారెడ్డి, బలరాంలు తెలిపారు. ఛైర్మన్‌ను, ఎమ్మెల్యేను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్త భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరామన్నారు. ఇందుకు సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారన్నారు. సీపీఐ మండల కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న షాకీర్‌బాషా, నాయకులు

ప్రజాప్రతినిధులు అడ్డుకుంటే సహించం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆదోనిని జిల్లా కేంద్రంగా చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. వైఎస్సార్ సర్కిల్‌లో బుధవారం ధర్నా నిర్వహించి దీక్షలు చేపట్టారు. బహుజన సమాజ్‌వాదీ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆదోని జిల్లా కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు అడ్డుకుంటే సహించేది లేదన్నారు. నాయకులు సామేల్, రవి, ప్రశాంత్, వీరాజేష్, వీరేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

డెంగీ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

బాధితుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న సత్యవతి

నదికైరవాడి (నందవరం), న్యూస్‌టుడే: దోమల వల్ల వ్యాప్తి చెందే డెంగీ, మలేరియా జ్వరాలపై వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి, అసిస్టెంట్ మలేరియా అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం నదికైరవాడి గ్రామంలో జ్వర బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇటీవల డెంగీ బారినపడిన బాలుడి ఇల్లును సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహులు, సీహెచ్‌వో బలరాముడు, సూపర్‌వైజర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

నందవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త రాజీవ్ రెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని భాజపా నాయకులు దేశాయ్ గురురాజారావు అన్నారు. బుధవారం నందవరంలో ఆయన మాట్లాడుతూ.. భాజపా గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు.

ఉద్యాన పంటలు సాగు చేయాలి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ఉద్యానవన పంటల సాగుపై ఆసక్తి చూపాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సూచించారు. లద్దగిరిలో ఎమ్మెల్యే తోటలో బుధవారం ఉద్యానవన పంటలలో నూతన రకాల సాగుపై మహానంది ఉద్యానవన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డా.రాగూర్‌నాయక్ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులందరూ పండ్ల తోటలు సాగు చేయాలన్నారు. ఎమ్మెల్యే పొలంలో మామిడిలో 48 కొత్త రకాల, పనస, నేరేడు, సీతాఫలం, మల్బరీ తదితరాలు సాగు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల జిల్లా అధికారులు వరలక్ష్మి, రాజాకృష్ణారెడ్డి, సంచాలకులు, అధికారులు శ్రీనివాసులు, వెంటేశ్వర్లు, సాలురెడ్డి, రవిప్రకాశ్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

సి.బెళగల్, న్యూస్‌టుడే: సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలని ఏపీవో రామన్న సూచించారు.

గూడూరు, న్యూస్‌టుడే: కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోందని భాజపా యువ మోర్చా నాయకులు వంగూరు రాజు యాదవ్ పేర్కొన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: కౌమార దశలో ఉన్న విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని మంగళగిరి ఎయిమ్స్ కౌన్సెలర్ మహమ్మద్‌షాజద్ సూచించారు. సి. బెళగల్ గురుకుల విద్యాలయంలో రెండ్రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

కోడుమూరు పట్టణం: అల్లూరి సీతారామరాజుకు అండగా నిలిచిన ముస్లిం యోధులు ఫజులుల్లాఖాన్, షేక్ మదీనా జీవిత చరిత్రలను ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నాసిర్ అహ్మద్ పుస్తకం రచించారు. సీపీఐ కార్యాలయంలో ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ముస్తఫా ఆవిష్కరించారు.

కె.నాగలాపురం (గూడూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కె. నాగలాపురం పోలీసు స్టేషన్ ఎస్సైగా నియమితులైన అఖిల్‌కుమార్ బుధవారం సుంకుల పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని బాధ్యతలు చేపట్టారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మల్లికార్జునకు సీఐ రామానుజులు సూచించారు.

గోనెగండ్ల,న్యూస్‌టుడే: మండలంలోని గంజహళ్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకుడు పి. మాదన్న(54) అనారోగ్యంతో మృతి చెందడంతో పలు సంఘాల నాయకులు నివాళులర్పించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వర్కూరు సచివాలయం ఎదుట పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో ధర్నా చేశారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి ఫిరదౌస్ సిబ్బందికి సూచించారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

మంత్రాలయం, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్తపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తెలిపారు. బూదూరు గ్రామానికి చెందిన మేఘనను అదే గ్రామానికి చెందిన ఆవుల శివకుమార్‌కు ఇచ్చి వివాహం చేశారు. పెళ్లి సమయంలో 15 తులాల బంగారం, రూ.10 లక్షల కట్నం ఇచ్చారు. భర్త మద్యానికి బానిసై అదనపు కట్నం కోసం భార్యను వేధించాడు. దీంతో ఒకసారి రూ.లక్ష, రెండోసారి రూ.50 వేలు పుట్టింటి నుంచి తెచ్చి ఇచ్చింది. అయినా వేధింపులు ఆగకపోవడంతో భర్త శివకుమార్, అత్త మీనాక్షిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

జూదరుల అరెస్టు

సి.బెళగల్, న్యూస్‌టుడే: పోలకల్ సమీపంలో జూదం ఆడుతున్న 9 మందిని పట్టుకుని, రూ.3500 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణుగోపాల్‌రాజ్ తెలిపారు.

గంజాయి కొనసాగుతోంది

■ దాడులు చేసినా ఆగని అక్రమాలు

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో గంజాయి సాగు చాప కింద నీరులా గుట్టుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గంజాయిపై కఠిన చర్యలు చేపట్టినా.. పంట పొలాల్లో పైర్ల మాటున సాగు చేయడం గమనార్హం. గతంలో గంజాయి పట్టుబడినా.. సాగు మాత్రం కొనసాగుతోంది. తాజాగా పోలీసుల దాడిలో కిలోల గంజాయి పట్టుబడింది. నిందితులను అరెస్టు చేశారు.



గతంలో పట్టుబడిన గంజాయి

ఐదుగురు నిందితుల అరెస్టు

గంజాయి సాగు, విక్రయాలు కొంత కాలంగా గుట్టుగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో పోలీసుల దాడుల్లో గంజాయి పట్టుబడింది. తాజాగా సోమవారం గుడేకల్ ఆశ్రమం వద్ద తొలగించిన గంజాయిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పట్టుకున్నారు. నందవరం మండలంలోని కనకవీడుపేటలో గంగప్ప పొలంలో గంజాయి సాగు చేసినట్లు గుర్తించారు. గంజాయి కేసులో నందవరానికి చెందిన చిదిగే కృష్ణ, ఎమ్మిగనూరుకు చెందిన తపాలా అబ్దుల్లా, కడిమెట్లకు చెందిన మాలగోరంట్ల గోవింద్, పెద్దకడబూరు మండలం కంబళదిన్నెకు చెందిన కురువతిక్కన్న, కనకవీడుపేటకు చెందిన బోయగంగప్పను డీఎస్పీ భార్గవి, గ్రామీణ సీఐ చిరంజీవి, ఎస్సై తిమ్మారెడ్డి అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గుట్టుగా పండించి

ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని కొన్ని గ్రామాల్లో మిరప పంట, కొండ అంచున భూముల్లో గుట్టుగా గంజాయి సాగు చేస్తున్నారు. కిలో రూ.వందల్లో ధర పలుకుతుండటంతో సాగు చేసిన గంజాయిని ఆరబెట్టి రహస్యంగా కొనుగోలుదారులకు అమ్ముతున్నారు. యువత, కళాశాల విద్యార్థులతో పాటు ఇతరులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గంజాయి బారినపడి యువత భవిష్యత్తు అంధకారమవుతోంది. పట్టణంలోనూ పలు కాలనీల్లో గుట్టుగా గంజాయి విక్రయాలు సాగుతున్నట్లు సమాచారం. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

■ గొలుసు దుకాణాల్లో అమ్మకాలు

నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లో గొలుసు దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నాగలదిన్నెలో తెలంగాణ, జిల్లా అనుసంధానం చేసే రహదారిలో మద్యాన్ని దుకాణంలో పెట్టి యథేచ్ఛగా అమ్ముతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. కడిమెట్లలో గొలుసు దుకాణాల్లో మద్యం అమ్మకాలపై పోలీసులకు సమాచారం ఇస్తున్నాడని ఓ వ్యక్తిపై కొందరు దాడి చేయడం కలకలం రేపింది.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

ముందు జాగ్రత్తతోనే మంచినీటి ఎద్దడి నివారణ

మాట్లాడుతున్న డీపీవో భాస్కర్

కర్నూలు నగరం (జడ్పీ) : వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు అప్రమత్తంగా ఉండాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం కర్నూలు సర్కిల్ ఎస్ఈ మనోహర్, డీపీవో జి.భాస్కర్ ఆదేశించారు. జిల్లాలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు, ఈవోఆర్డీలతో బుధవారం ఎస్ఈ, డీపీవో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనవరి 10వ తేదీ నుంచి ఎల్లెల్సీ నీటివిడుదల నిలిపివేస్తారని, ఈ మేరకు పశ్చిమ ప్రాంతం పరిధిలోని ఎస్ఎస్ ట్యాంకులు నింపుకోవాలని ఎస్ఈ సూచించారు. గ్రామాల్లో ఓహెచ్ఆర్ ట్యాంకులు, కుళాయిల వద్ద సమస్యలను గుర్తించి సరిచేసుకోవాలన్నారు. వచ్చే వారంలో మంచినీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ సమీక్షిస్తారన్నారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: గురువారం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల మధ్యలో విద్యుత్తు అంతరాయం ఏర్పడనున్నట్లు కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లూరునగర్, ఇందిరాగాంధీనగర్, మార్కెట్ యార్డు, పాత ఈద్గా, మెడికవర్ ఆసుపత్రి, కొత్త బస్టాండు, చల్లావారివీధి, మహవీర్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

?: ముజఫర్‌నగర్‌లో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. వెంటనే పారిశుద్ధ్య పనులు చేయించాలి.
- రమణ, స్థానికుడు

?: కల్లూరు చెన్నమ్మకూడలి సమీపంలోని పైవంతెన కింద రహదారి అధ్వానంగా మారింది. మరమ్మతులు చేయాలి.
- వీరేష్, స్థానికుడు

✔: ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం.
- నగరపాలక అధికారులు

అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జేసీ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉపాధి, ఇంటి స్థలం, అర్హత కలిగిన ఇతర ప్రయోజనాలను అందించాలని ఆదేశించారు. 2013 నుంచి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న కేసులపై డీఆర్వో వెంకట నారాయణమ్మ పోలీసు అధికారులతో సమీక్షించారు. ప్రతి స్టేషన్‌లో నమోదయ్యే కేసుల వివరాలను సభ్యులకు అందజేయాలని డీవీఎంసీ సభ్యుడు సురేంద్ర కోరారు. సమావేశంలో డీవీఎంసీ సభ్యులు మాలతి, నాగరాజు, ఆర్డీవోలు సందీప్‌కుమార్, భరత్ నాయక్, సాంఘిక సంక్షేమ, సాధికార అధికారిణి బి.రాధిక, డీపీవో భాస్కర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు సఫాయి కర్మచారుల సమావేశం నిర్వహించారు. సభ్యులు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. కార్మికులకు తగిన పరికరాలను అందించాలని జేసీ.. మున్సిపల్ కమిషనర్, డీపీవోలను ఆదేశించారు.

ఉపాధ్యాయ కొలువులకు ఆరుగురు ఏహెచ్‌ఏల ఎంపిక

కర్నూలు సచివాలయం న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పశుసంవర్థక శాఖలో అనిమల్ హజ్బెండరీ అసిస్టెంట్లు (ఏహెచ్ఏ)లు ఆరుగురిని ఉద్యోగాల నుంచి రిలీవ్ చేస్తూ కలెక్టర్ డా.ఎ.సిరి ఉత్తర్వులు జారీ చేశారు. వారికి గత మూడు నెలల కిందట మెగా డీఎస్సీలో ఉపాధ్యాయ కొలువులు వచ్చాయి. వారు ఆ కొలువుల్లో విధుల్లో చేరారు. వారిలో పి.నాగశ్రీనివాసులు (లక్ష్మినగరం), పి.ఇస్మాయిల్ (బింగిదొడ్డి), బి.హారతి (చిన్నమరివీడు), జైపాల్ (కులుమాల), పి.విజయమ్మ (జూటూరు-2), నాగేశ్వరరావు (చెల్లిమెల్ల) లను కలెక్టర్ రిలీవ్ చేశారు.

దొరకరు.. ఉల్లంఘనులు

● నంబరు ప్లేటుతో మాయ చేసి ఇ-చలానాకు మస్కా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులో వాహన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల విషయంలో వాటి యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నంబరు ప్లేట్లలో అక్షరాలు స్పష్టంగా లేకపోవటం, తప్పుడు నంబరు రాయించడం వంటివి చేస్తున్నారు. మరికొందరు అసలు నంబరు ప్లేటు లేకుండా తిరుగుతున్నారు. ఇంకొందరు నంబరు ప్లేట్లపై డిపార్ట్‌మెంట్ల పేర్లు, పార్టీ గుర్తులు, నేతల చిత్రాలు వేసుకోవటం వంటి జాడ్యం ఎక్కువైపోయింది. కొందరు ఆటోవాలాలు ఇదే పంథా సాగిస్తున్నారు.

జరిమానాలు తప్పించుకోడానికే..

కర్నూలులో రోజూ మూడున్నర లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. అందులో రెండు లక్షలకుపైగా ద్విచక్ర వాహనాలు కాగా, 25 వేలుపైగా ఆటోలున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలకు పోలీసులు వెనుక నుంచి చిత్రాలు తీసి ఇ-చలానా విధిస్తారు. దీని నుంచి తప్పించుకునేందుకు ఉల్లం'ఘనులు' నంబర్లు ప్లేట్ల విషయంలో జిమ్మిక్కులకు పాల్పడుతున్నారు.

దొరికిపోతున్న దొంగలు..

కర్నూలుకు చెందిన ఓ వ్యాపారి ద్విచక్ర వాహనాన్ని దుండగులు అపహరించారు. హైదరాబాద్ శివారులో పోలీసులు ఆ వాహనాన్ని ఆపి పేరు, వివరాలు అడిగారు. వాహన రిజిస్ట్రేషన్ నంబరు వివరాలకు దొంగ చెప్పిన దానికి పొంతన లేకపోవడంతో అనుమానం వచ్చి ఆరా తీయగా అది చోరీ చేసిన వాహనమని తేలింది. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా పెద్దసంఖ్యలో వాహనాలు రికవరీ అయ్యాయి.

● ఇటీవల అనంతపురం జిల్లాకు చెందిన ఓ దొంగ కర్నూలులో దొంగిలించిన వాహనాలను తన సొంత జిల్లాలో విక్రయించారు. అక్కడ ఆ వాహనానికి పోలీసులు జరిమానా విధించడంతో.. కర్నూలులో ఉన్న అసలు యజమానికి ఇ-చలానా సమాచారం వచ్చింది. బాధితుడు పోలీసులను అప్రమత్తం చేయడంతో దొంగను పట్టుకున్నారు. ఏకంగా 42 ద్విచక్ర వాహనాలు రికవరీ చేశారు. ఇదే విధంగా పోలీసు తనిఖీల్లో పలు మార్లు పెద్ద సంఖ్యలో వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

నంబరు ప్లేటు లేని ద్విచక్ర వాహనం

● కర్నూలు పరిధిలో నాలుగు పోలీసుస్టేషన్లు, ట్రాఫిక్ పోలీసులు కలిసి ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు నిబంధనలు పాటించని 28339 వాహనాలకు రూ.1.41 కోట్ల జరిమానా విధించారు.

కేసులు నమోదు చేస్తాం

- మన్సురుద్దీన్, కర్నూలు ట్రాఫిక్ సీఐ

వాహనానికి నిర్దేశించిన సైజులోనే నంబరు రాసుకోవాలి. నంబరు ప్లేటు లేకపోయినా, ఇతరత్రా లోపాలున్నా వెయ్యి రూపాయలు జరిమానా విధించి చర్యలు తీసుకుంటాం. దొంగిలించిన వాహనాలని తేలితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.

నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం

వినియోగదారులతో మాట్లాడుతున్న విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ తెలిపారు. బుధవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 15 మంది వినియోగదారులు తమ సమస్యలను నేరుగా ఆయన దృష్టికి తీసుకొచ్చారు. బిల్లింగ్ సమస్యపై 2, స్తంభాల సమస్యపై 3, వోల్టేజీ సమస్యలపై 2, లైన్ల సమస్యలపై 3, సరఫరాలో అంతరాయంపై ఒకరు, ఇతర సమస్యలపై నలుగురు ఫోన్ చేసి ఎస్ఈతో మాట్లాడారు. ఎస్ఈ మాట్లాడుతూ వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న విద్యార్థులు

సేవాగుణం అలవర్చుకోవాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవర్చుకోవాలని వీసీ వెంకటబసవ రావు పేర్కొన్నారు. కర్నూలు మండల పరిధిలోని రుద్రవరం, నూతనపల్లె గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత బాధ్యతాయుతంగా ఉన్నప్పుడే మంచి భవిష్యత్తును నిర్మించుకునేందుకు వీలుంటుందన్నారు. గ్రామాల్లో పర్యటించి అక్కడి స్థితిగతులపై ప్రజలతో ఆరా తీసినప్పుడే జీవితం ఎలా ఉండాలనే అంశంపై స్పష్టత వస్తుందన్నారు. దేశాభివృద్ధిలో యువత త్రికరణశుద్ధితో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర గుంత

మునగాలపాడు స్టేజ్ సమీపం కూడలి వద్ద రహదారి మలుపు ప్రమాదకరంగా మారింది. మలుపు వద్ద గుంత ఏర్పడింది. గత కొన్ని నెలలుగా ఇలానే ఉన్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. రాకపోకలు సాగే క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

అడ్డదిడ్డంగా విభాగినులు

మునగాలపాడుకు వెళ్లే దారిలో విభాగినులు అడ్డదిడ్డంగా ఉన్నాయి. రహదారి మధ్యలోకి వచ్చి ఉన్నాయి. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలగడంతో పాటు అవి తగిలి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు విభాగినులను సరిచేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు

క్యాండిల్ లైటింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: సర్వజన వైద్యశాలలో నర్సింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కేకును ఏపీ నర్సింగ్ జిల్లా అధ్యక్షురాలు లీలావతి, ప్రధాన కార్యదర్శి సి.బంగారి, కోశాధికారి లక్ష్మీనరసమ్మతో కలిసి నర్సింగ్ పర్యవేక్షకురాలు సావిత్రిబాయి కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసురత్నం ఘనంగా క్యాండిల్ లైటింగ్ నిర్వహించారు.

విధుల్లో చేరిన పౌర సరఫరాల అధికారి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నెల రోజులకు పైగా సెలవులో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి రాజారఘువీర్ బుధవారం విధుల్లో చేరారు. ఇప్పటివరకు పౌర సరఫరాల సంస్థ డీఎం విధులు నిర్వర్తించారు.

వంద శాతం వసూళ్లు సాధించాలి

కర్నూలు మార్కెట్: ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయ మార్కెట్లలో ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యం మేరకు సెస్సు వసూళ్లు సాధించాలని మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు ఆదేశించారు. బుధవారం కర్నూలు ఏడీఎం కార్యాలయంలో కర్నూలు ఏడీఎం నారాయణమూర్తి, మార్కెట్ కమిటీల సెక్రటరీలతో నెలవారీ సమీక్ష నిర్వహించారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యుత్ శాఖ ఎస్ఈ

బి.క్యాంపులో చిన్నారుల నృత్య ప్రదర్శన

బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగులను సత్కరిస్తున్న జిల్లా జీఎం రమేష్

నగరంలో పెన్షనర్స్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో పలువురు విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తమకు ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలని వారు కోరారు. - న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ, కర్నూలు బి.క్యాంపు, కర్నూలు వైద్యాలయం

క్విజ్ పోటీల్లో కర్నూలుకు ద్వితీయ స్థానం

వీసీ ద్వారా నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థి, పక్కన ఎస్ఈ, ఏడీఈ

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీల్లో కర్నూలు విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్ కుమార్ తెలిపారు. స్థానిక విద్యుత్తు భవన్‌లో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్పొరేట్ కార్యాలయం నుంచి నిర్వహించిన క్విజ్ పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. మొదటి స్థానం కడప జిల్లాకు, ద్వితీయ స్థానం కర్నూలుకు వచ్చినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు డిసెంబర్ 20న తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈఈ (టెక్నికల్) మహేశ్వరరెడ్డి, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టులకు నిధులు మంజూరు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఓర్వకల్లు మండలం నన్నూరు- చిన్నటేకూరు మధ్య మూడు కల్వర్టుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మొత్తం రూ.21 లక్షలు మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

విజయవాడ వెళ్లిన ఎస్పీ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం సాయంత్రం విజయవాడకు బయలుదేరి వెళ్లారు. అక్కడ రెండు రోజులపాటు జరగనున్న ముఖ్యమంత్రి సదస్సులో పాల్గొంటారు.

దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు మండల పరిధిలోని కొండారెడ్డినగర్‌కు చెందిన శ్యామ్, భానులపై కర్నూలు తాలూకా అర్బన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నెల 16వ తేదీన బాలాజీనగర్‌కు చెందిన వీరభద్రారెడ్డిపై నిందితులు దాడి చేసి గాయపరిచారు. ఈ మేరకు బాధితుడు పోలీసుస్టేషన్ ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

మొండి బకాయిలు రాబట్టాలి

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో పన్ను ఎగవేతదారులకు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పన్నుదారులకు రెడ్ నోటీసులు జారీ చేసి వసూళ్లను వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ రెవెన్యూ విభాగ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్వోలు, ఆర్ఐలు, నోడల్ అధికారులు, అడ్మిన్‌లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నెలాఖరులోగా మొండి బకాయిలను రాబట్టాలన్నారు.

ఓర్వకల్లు రాతివనాల్లో షూటింగ్ సందడి

ఫైట్ సీన్ చిత్రీకరణలో యూనిట్ బృందం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: ఓర్వకల్లు సమీపంలోని రాతివనాల్లో బుధవారం సినీ సందడి పర్యాటకులను ఆకర్షించింది. మెమోరీ మేకర్స్ ప్రొడక్షన్‌లో రవికుమార్ దర్శకత్వంలో అవినాష్, కబీర్‌సింగ్, బెహరప్రసాద్, ఆకాంక్ష, స్నేహ, హీరో, హీరోయిన్లతో పోరాట సన్నివేశం చిత్రీకరణ చేపట్టారు. టార్జాన్ ప్రకాష్ ఫైట్ మాస్టర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు చిత్రీకరించనున్నట్లు చిత్ర బృందం పేర్కొంది.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

విజేతలతో అధ్యాపకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: విద్యకు క్రమశిక్షణ తోడైతే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని డైరెక్టర్ సతీష్ పేర్కొన్నారు. నగరంలోని మైపర్ ఫార్మసి కళాశాలలో ఉద్భవ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. . చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణిస్తే గుర్తింపు ఉంటుందన్నారు. ఆలోచనలు సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అకడమిక్ డైరెక్టర్ స్టెల్లా సతీష్, ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ సురేష్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

క్రీడాకారులను అభినందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ఈ నెల 16వ తేదీన సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీల్లో బి.క్యాంపు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడాకారులు మూడో స్థానంలో నిలిచారు. అత్యుత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులకు బుధవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు కాంస్య పతకాలను ప్రధానోపాధ్యాయుడు శంకర్ అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు జనగ్మోహన్ ఆచారి, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

సంతోష్ ట్రోఫీకి నరసింహుడు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ఈ నెల 18 నుంచ 22వ తేదీ వరకు అనంతపురం ఆర్డీటీ మైదానంలో జరిగే సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలకు జిల్లాకు చెందిన నరసింహుడు ఎంపికైనట్లు జిల్లా అధ్యక్షుడు ముప్పా రాజశేఖర్ బుధవారం తెలిపారు. జిల్లా సంఘం కార్యదర్శి వై.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ట్రోఫీలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు.

కార్పొరేషన్‌కు నోటీసు జారీ

కర్నూలు నగరం: కర్నూలు నగరపాలక సంస్థకు వాణిజ్యపన్నుల శాఖ బుధవారం నోటీసు జారీ చేసింది. కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులు, సముదాయాల బాడుగలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన జీఎస్టీ రిటర్న్‌లు సమర్పించడంలో జరిగిన జాప్యంపై జారీ అయ్యాయి. గతంలో పలు పర్యాయాలు ఇచ్చిన నోటీసులకు స్పందించకపోవడంతో పాటు మరింత గడువు కోరారు. దీంతో ఈ నెల 23వ తేదీలోగా కార్పొరేషన్ అధికారులు వ్యక్తిగతంగా హాజరై సంబంధిత దస్త్రాలు అందచేయాలని ఉప కమిషనర్ కోరారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: ఈ నెల 31వ తేదీ నుంచి విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ 18వ మహాసభల విజయవంతానికి ప్రతి కార్మికుడు కృషి చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

★ డిసెంబర్ 19, 20 తేదీల్లో నగరంలో నిర్వహించే సీపీఐ 19వ నగర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

★ నగరంలోని కొత్త బస్టాండు సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రి, ఏజెన్సీ వారు 16 మంది కార్మికులకు 9 నెలలుగా జీతాలు ఇవ్వటం లేదని బుధవారం కలెక్టర్ కార్యాలయ ఏవో ప్రసన్నలక్ష్మికి వినతిపత్రం సమర్పించినట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న తెలిపారు.

★ ఉమ్మడి ఏపీ రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రరాజకుమారి వర్ధంతి సందర్భంగా సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక సీఆర్ భవన్‌లో ఆమె చిత్రపటానికి నివాళి అర్పించినట్లు నగర కార్యదర్శి వి.భారతి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, లెనిన్ బాబు, రామకృష్ణారెడ్డి తెలిపారు.

కర్నూలు బి.క్యాంపు: ఒంటరి మహిళను మోసం చేసి ఆస్తిని కాజేయాలని చూసిన ఏఎస్సై మల్లేశ్వరిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక నాయకురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

కర్నూలు బి.క్యాంపు: అఖిల భారతీయ క్షత్రియ మహాసభ-1897 కర్నూలు జిల్లా అధ్యక్షుడుగా శ్రీనాథరావును నియమిస్తూ.. రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్‌రాజు ప్రధాన కార్యాలయం నుంచి ఆమోదించారు. అనంతపురం, నంద్యాల, కడప జిల్లాల ఇన్‌ఛార్జిగా వ్యవహారిస్తారని ఉత్తర్వులు వెలువరించారు.

శివారును పట్టించుకోరూ..!

● అస్తవ్యస్తంగా మురుగు పారుదల వ్యవస్థ

● కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలని వినతి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నగరంలోని శివారు కాలనీల్లో మురుగు పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. కొన్ని ప్రాంతాల్లో కాలువలు లేక వర్షాకాలంలో దారులన్నీ బురదమయం అవుతున్నాయి. ఆ దారుల్లో రాకపోకలకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మరికొన్ని చోట్ల మురుగు ముందుకు కదలక దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనా ఆయా ప్రాంతాల్లో కాలువలు నిర్మించడంతో పాటు మురుగు పారేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

స్థానిక 21వ వార్డు ఎఫ్‌సీఐ కాలనీ-2లోనిది చిత్రం. ఇక్కడ మురుగు కాలువలు నిర్మించలేదు. వర్షాకాలం వచ్చిందంటే ఎర్ర మట్టితో దారి చిత్తడిగా మారి కాలనీకి వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కాలినడకన వెళ్లే వారి అవస్థలు చెప్పనలవిగాకున్నాయి. వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారు. ఏళ్ల తరబడి అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సీసీ రహదారులు, డ్రెయిన్లు నిర్మించాలని కోరుతున్నారు.

బళ్లారి రోడ్డు పెద్దపాడు నుంచి రాజీవ్ గృహకల్ప స్టేజి వరకు మురుగు కాలువ లేదు. మట్టి కాలువ ముళ్లపొదలతో మూసుకుపోయింది.. ఈ ప్రాంతంలో కల్వర్టు ఉంది. అయితే మట్టి కాలువ ఉండటంతో మురుగు ముందుకు పోవడం లేదు. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో ప్రధాన రహదారిపై వర్షపునీరు చేరుతోంది. సీసీ డ్రెయిన్ నిర్మాణం చేపట్టి.. సమస్య పరిష్కరించాలని స్థానికులు విన్నవిస్తున్నారు.

నగర శివారులోని పలు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి. దశాబ్దాల క్రితం నిర్మించిన కాలువలు కావడంతో దెబ్బతిని కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారాలు పేరుకుపోతున్నాయి. దిన్నెదేవరపాడు రోడ్డు నుంచి శ్రీకృష్ణ డిగ్రీ కళాశాల ముందు నుంచి నంద్యాల జాతీయ రహదారికి చేరుకునే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా కాలనీలు వెలిశాయి. ఈ రహదారిలో కాలువలు నిర్మించకపోవడంతో కొద్దిపాటి వర్షానికి సైతం ఇళ్లు నీట మునుగుతున్నాయి. అలాగే బళ్లారి రోడ్డు నుంచి రాజీవ్ గృహకల్ప కాలనీకి వెళ్లే మార్గం రాళ్లదారిగా మారింది. ఇక్కడా కాలువలు లేవు. పదేళ్ల క్రితం ఏర్పడిన కాలనీకి ఇప్పటివరకు సీసీ రోడ్లు ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి శివారు కాలనీల్లో రోడ్లు, కాలువలు నిర్మించాలంటున్నారు.

PUBILC NOTICE

Notice is hereby given to the General Public that my client **TGV INDUSTRIES PRIVATE LIMITED, Kurnool**, is intending to purchase the below mentioned schedule properties.

Item No.1

Belonging to **(1) Ranjith Kumar Jain, S/o. Late Tara Chand Jain, (2) Rohith Jain, S/o. Ashok Kumar Jain, (3) Salot Hemendra Kumar, S/o. Salot Mansukh Lal, (4) Late Dilip Kumar Jain, S/o. Late Multan Malji Jain, represented by his legal heirs Amit Kumar Jain and Chandra Devi, and (5) Narangi Bai, W/o. Prakash Chand,** who purchased the same under **Registered Sale Deed No.16075/2021 dated 09-11-2021 registered in the Office of the Sub-Registrar**, Kallur.

Item No.2

Belonging to **(1) Kotra Kiran Kumar, S/o. Late Kotra Kanakaiah, (2) Gunda Amarnath, S/o. Late Gunda Maddilety Setty, (3) Late Bharath Kumar D.Jain, S/o. Late Devi Chand, represented by his legal heirs Anita Devi, Kaushal B.Jain, Kejal B.Jian and Devi Chand Parvathi Bai, and (4) Pesala Sirisha, W/o. Pesala Subramanyam,** who purchased the same under **Registered Sale Deed No.16076/2021 dated 09-11-2021** registered in the Office of the **Sub-Registrar, Kallur.**

Any person or persons having **any claim, objection, right, title, intereset, lien, charge or dispute** in respect of the above said properties or the proposed sale transaction are hereby required to **inform the undersigned in** writing, along with **documentary evidence,** within **7 (Seven) days** from the date of publication of this notice.

If no claim or objection is received within the stipulated time, it shall be presumed that **there are no claims or objections,** and my client shall proceed to complete the purchase with the above Owners, and thereafter **no claims shall be entertained.**

SCHEDULE PROPERTY

Item No.1:

All that piece and parcel of agricultural land admeasuring **Ac. 3.36 Cents** situated in **Sy.Nos.101/3, 101/3A & 101/3B**, Ullindakonda Village, Kallur Mandal, Kurnool District, Andhra Pradesh, after resurvey allotted **L.P.No. 2448,** within the Jurisdiction of Registration District Kurnool and Sub-Registration District Kallur, bounded by: **East:** Land in Sy.Nos.102/1C & 102/1D (L.P.No. 2449), **West:** National Highway Road, **North:** 40 Feet Road, **South:** Land belonging to TGV Industries in Sy.No. 100/3

Item No.2:

All that piece and parcel of agricultural land admeasuring **Ac. 6.72 Cents** situated in **Sy.Nos.102/1C & 102/1D**, Ullindakonda Village, Kallur Mandal, Kurnool District, Andhra Pradesh, after resurvey allotted **L.P.No. 2449,** within the Jurisdiction of Registration District Kurnool and Sub-Registration District Kallur, bounded by: **East:** Ullindakonda Old Highway Road, **West:** Land in Sy.Nos.101/3, 101/3A & 101/3B (L.P.No. 2448), **North:** 40 Feet Road, **South:** Land belonging to TGV Industries in Sy.No.100/3, **Total extent: Ac. 10.08 Cents**

Sd/- M.SRINIVASAN, B.A, B.L, Advocate,
H.No. 39/259-B, Near Chand Talkies,
Kurnool - 518001. Cell: 94403 41740.

(c) eenadu

సర్వేజనా సుఖినోభవంతు

■ నేటి నుంచి సమగ్ర సమాచార సేకరణ

సచివాలయం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా సంక్షేమ పథకం అమలు చేయాలంటే.. లబ్ధిదారుల వివరాల సేకరణ కోసం ముందుగా సర్వే చేయాల్సి వస్తోంది. ఇదివరకే హౌస్ హోల్డ్, క్యాస్ట్, వెల్ఫేర్.. ఇలా ఎన్నో రకాల సర్వేలు జరిగాయి.. ప్రస్తుతం కూడా జరుగుతున్నాయి. ఇలా ఒక్కో అంశంపై ఒక్కో సర్వే అవసరం లేకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. ఒకేసారి ప్రజల సమగ్ర సమాచార సేకరణకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా ఏకీకృత కుటుంబ సర్వే పేరిట ప్రతి కుటుంబం.. అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించనుంది. తద్వారా సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత నాణ్యంగా.. వేగంగా.. పారదర్శకంగా అమలు చేసేందుకు వీలు కలుగుతుందని భావిస్తోంది. ఉమ్మడి జిల్లాలో గురువారం నుంచి ఈ సర్వే ప్రారంభం కానుంది.

యాప్‌లో నమోదు..

జిల్లా	కర్నూలు	నంద్యాల
సచివాలయాలు	672	516
కుటుంబాలు	7,53,143	6,04,357

సర్వే నిర్వహణకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యూఎఫ్ఎస్) యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఇందులో కుటుంబం, వ్యక్తుల సమాచారం నమోదు చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు నివాస ధ్రువీకరణకు సొంతిల్లు అయితే ఆ ఇంటికి సంబంధించిన దస్త్రాలు, ఇంటి పన్ను రసీదులు వంటివి.. విద్యార్హతకు సంబంధించి మార్కుల జాబితాలు, టీసీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ప్రతి సమాచారానికి ఆధారంగా డాక్యుమెంట్ సేకరించాలి. కుటుంబంలో ఒకరి నుంచి వివరాలు తీసుకుంటే సరిపోతే.. అందరి సమాచారంతో పాటు దాని ధ్రువీకరణకు ఆధార వేలిముద్ర, ముఖ నమోదు లేదా.. ఓటీపీ నమోదు చేయాల్సి ఉంటుంది.

250 కుటుంబాలకు ఒక్కరు

సర్వేలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కీలకం కానున్నారు. సర్వే నిర్వహణపై మంగళ, బుధవారాల్లో ఉమ్మడి జిల్లాలోని పట్టణాలు, మండలాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 200- 250 కుటుంబాల సమాచారాన్ని (మూడు, నాలుగు క్లస్టర్లు) సేకరించాల్సి ఉంటుంది. సర్వే నుంచి ఏఎన్ఎంలను మినహాయించారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సర్వేను పర్యవేక్షించనున్నారు. వచ్చేనెల 12వ తేదీలోపు సర్వే పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

ఆన్‌లైన్లో శీఘ్ర దర్శనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయశాఖ ఆదేశాల మేరకు శ్రీశైల దేవస్థానంలో అమలు చేస్తున్న ఆన్‌లైన్ విధానంపై బుధవారం పరిపాలనా భవనంలో ఆయా విభాగాల అధికారులతో ఈవో ఎం.శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. ఈ-గవర్నెన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలో భక్తులు www.aptemples.ap.gov.in, www.srisailadevasthanam.org, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009 ద్వారా దర్శనం, ఆర్జిత సేవలు, వసతిగదుల బుకింగ్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఆన్‌లైన్ టికెట్లు పొందిన భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల ఏపీ టెంపుల్స్ మొబైల్ యాప్‌నకు దేవాదాయశాఖ శ్రీకారం చుట్టామన్నారు. శ్రీశైల క్షేత్ర పరిధిలో క్యూఆర్ కోడ్ సూచిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు.

చెత్తకుప్పలో కాసుల వేట

■ మేజర్ పంచాయతీల్లో దందా ■ బోగస్ బిల్లులతో బురిడీ

కర్నూలు జడ్పీ, నంద్యాల పట్టణం న్యూస్‌టుడే: పల్లె నిధులు పంచేసుకొంటున్నారు. పారిశుద్ధ్యం పేరుతో పక్కదారి పట్టించారు. దస్త్రంలో తప్పుడు లెక్కలు రాసి జేబులు నింపుకొంటున్నారు.. గత ఐదేళ్లుగా పంచాయతీల్లో జరిగిన అక్రమాల బాగోతం ఒక్కటొక్కటే వెలుగులోకి వస్తోంది. పంచాయతీ పీఠంపై కూర్చున్న వైకాపా నేతలు బిల్లు పత్రం లేకుండా నిధులు ఖర్చు పెట్టారు. అవన్నీ బోగస్ బిల్లులని తేలిపోయాయి. ఆడిటింగ్‌లో అవన్నీ వెలుగులోకి వచ్చాయి.

మద్దికెరలో తుప్పుపట్టిన చెత్తబండి

పంచాయతీలు 970
మేజర్ పంచాయతీలు 38
ఏటా ఆదాయం రూ.37.5 కోట్లు
15వ ఆర్థిక సంఘం నిధులు: రూ.60.85 కోట్లు
పారిశుద్ధ్యం కోసం వెచ్చిస్తున్న నిధులు: రూ.8.1 కోట్లు

అక్రమాలు చెత్తగించవలెను

● గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులకు సాధారణ నిధులు(జనరల్ ఫండ్) 15 శాతం, 15వ ఆర్థిక సంఘం నుంచి 50 శాతం వరకు ఖర్చు చేసుకునే వెసులుబాటు ఉంది. దీన్ని అవకాశంగా తీసుకొని ఐదేళ్లుగా కొందరు సర్పంచులు, కార్యదర్శులు కలిసి అక్రమాలకు పాల్పడ్డారు.

● పత్తికొండ, వెల్దుర్తి, కోడుమూరు, యాళ్లూరు, కానాల, శిరివెళ్ల, ప్యాపిలి, చాగలమర్రి, బనగానపల్లె, రుద్రవరం వంటి మేజర్ పంచాయతీల్లో ఈ దందా ఎక్కువగా కొనసాగింది.

● పారిశుద్ధ్య పనుల నిధులు ఖర్చు చేసినట్లు పెద్ద ఎత్తున బిల్లులు చూపించారు. ఇవన్నీ దొంగ బిల్లులే. సమీప బంధువుల దుకాణాల నుంచి తెప్పించినవేనని తేలింది.

అనుమతులేకుండానే నియామకాలు

● ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలు పంచాయతీల్లో ఉన్నతాధికారుల అనుమతులు లేకుండానే పారిశుద్ధ్య కార్మికులను నియమించారు. జిల్లా సర్వోన్నతాధికారి అనుమతితో డీపీవో ఆదేశాలతో ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియమించుకోవాలి. ఇవేమీ లేకుండానే ఇష్టారాజ్యంగా నియమించుకున్నారు.

● నంద్యాల జిల్లాలోని పలు కూరు మేజర్ గ్రామ పంచాయతీలో ముగ్గురిని అనుమతి లేకుండా నియమించారు. నెలకు రూ.15వేల చొప్పున చెల్లిస్తున్నారు. కానాల మేజర్ పంచాయతీల్లో ఇద్దరిని, కోవెలకుంట్ల, పంచాయతీల్లో ఇలానే నియామకాలు జరిగాయి. వీరంతా ఆయా గ్రామాల సర్పంచులకు కావాల్సిన వారు.

ఇదిగో అక్రమాల చిట్టా

▶▶ వెల్దుర్తి పంచాయతీకి ఏటా రూ.76 లక్షల ఆదాయం సమకూరుతుంది. 42 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఏటా రూ.54 లక్షలు చెల్లిస్తున్నట్లు దస్త్రాల్లో రాసుకొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్మికులకు పొంతన లేదు. లేని కార్మికులు పనిచేస్తున్నట్లు చూపి రూ.25 లక్షల వరకు స్వాహా చేశారు. దీనిపై విచారణ జరుగుతోంది.

▶▶ రూ.1.28 కోట్ల ఆదాయం వచ్చే పత్తికొండలో 82 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు 'లెక్కలు' రాశారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అందుకు విరుద్ధంగా ఉంది.

▶▶ కోవెలకుంట్ల పంచాయతీకి ఏటా రూ.2 కోట్ల ఆదాయం ఉంది. 44 మంది కార్మికులు పని చేస్తున్నట్లు దస్త్రంలో రాసుకొన్నారు. వీరికి ఏటా రూ.40 లక్షలకు పైగా వేతనాలు చెల్లిస్తున్నారు. వాస్తవంగా ఇక్కడ పనిచేస్తుంది 30 మంది మాత్రమే.

▶▶ రుద్రవరం పంచాయతీలో వ్యర్థాలను ఇతర ప్రాంతాలకు తరలించే పేరుతో అదనపు పారిశుద్ధ్య కార్మికులను తీసుకున్నట్లు దస్త్రాల్లో చూపారు. మూడేళ్లుగా కార్మికుల పేరుతో రూ.10 లక్షలు పక్కదారి పట్టించారు.

దివ్యమాసం.. భక్తుల తన్మయత్వం

ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలం లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం గోదాదేవి సన్నిధిలో వేదపండితులు తెల్లవారుజామున తిరుప్పావైలోని రెండో పాశురాన్ని స్వామికి విన్నవించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆలయ గర్భగుడిలో ఆళ్వార్‌లను ప్రత్యేకంగా అలంకరించి కొలువుంచారు. అర్చకులు వేదప్రబంధ పారాయణాలు పఠించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యనారాయణన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

పరుగుల మణిహారం

పాఠశాల స్థాయి నుంచే పరుగు పందెంలో పోటీ పడుతున్నారు.. ఖోఖో క్రీడల్లో రాణిస్తున్నారు.. కళాశాల స్థాయిలోనూ పట్టు వదల్లేదు.. ఉద్యోగ బాధ్యతలు చేపట్టినా పరుగు ఆగలేదు.. అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయి పోటీలో పాల్గొని ప్రతిభ చాటారు ఆదోని మండలం చాగి పంచాయతీ కార్యదర్శి ఎస్.నాగమణి. గత నెల 19 నుంచి 21వ తేదీల్లో గుంటూరులో జరిగిన సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో 4×400, 4×800 రిలే పరుగు పందెంలో ప్రతిభ చాటి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీల్లో బిహార్ రాష్ట్రం పట్నాలో జరిగిన ఆల్ఇండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ 2025-26 పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున 4×400, 4×800 రిలే పరుగు పందెంలో ప్రతిభ చాటారు. విజయవాడలో గత నెల 12న జరిగిన సివిల్ సర్వీసెస్ ఖోఖో జట్టు ఎంపిక పోటీలో ప్రతిభ చాటి ఏపీ జట్టులో స్థానం దక్కించుకున్నారు. త్వరలో గుడివాడలో జరగనున్న జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో పోటీలకు సిద్ధమవుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

చదువు నెపం.. మత్తు వ్యాపారం

■ నిషేధిత ఆల్ప్రాజోలం మాదకద్రవ్యాల తయారీ
■ ముగ్గురిని అరెస్టు చేసిన నార్కోటిక్ బృందం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: చదువుకునేందుకని గదిని అద్దెకు తీసుకున్నారు. గుట్టు చప్పుడుకాకుండా నిషేధిత మాదకద్రవ్యాల తయారీ ప్రారంభించారు. మూడు నెలల పాటు మూడో కంటికి తెలియకుండా మత్తుపదార్థాల వ్యాపారం నిర్వహించారు. ఎట్టకేలకు దీనిపై సమాచారం అందుకున్న నార్కోటిక్ బృందం దాడులు చేపట్టిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుంది. వారి నుంచి 171 గ్రాముల వైట్ పౌడరు, 11.5 కిలోల రసాయనాలు, ల్యాబోరేటరీకి సంబంధించిన పరికరాలను స్వాధీనం చేసుకుంది.

10 వేల కిలోల సరకు తరలింపు

నిషేధిత మాదక ద్రవ్యం తయారు చేస్తున్న ఇల్లు ఇదే

నందికొట్కూరుకు చెందిన మాధవ్, శ్రీనివాసులు, సురేష్‌తో పాటు గుంటూరుకు చెందిన నవీన్‌కుమార్ నందికొట్కూరులోని మద్దూరు సుబ్బారెడ్డినగర్‌లో శ్రీచైతన్య పాఠశాలకు ఎదురుగా ఉన్న భవనం పైఅంతస్తులో ఇంటిని అద్దెకు తీసుకున్నారు. నలుగురూ ఆ గదిలో చదువుకుంటున్నట్లు చుట్టుపక్కల వారిని నమ్మించారు. నిషేధిత మత్తు మందు ఆల్ప్రాజోలం తయారీ ప్రారంభించారు. ఇందుకు అవసరమైన రసాయనాలు, పదార్థాలను నకిలీ చిరునామాతో ఆన్‌లైన్ ద్వారా తెప్పించుకొని మత్తు పదార్థాన్ని తయారు చేసి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సరఫరా చేసేవారు. వీరు తయారు చేసిన మత్తు పదార్థం (పౌడరు) కిలో రూ.3 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. మూడు నెలల్లో సుమారు 10 వేల కిలోల సరకు విక్రయించినట్లు సమాచారం. నార్కోటిక్ బృందం దాడి చేసి విక్రేతను పట్టుకుంది.

వంతెన శిథిలం.. ప్రమాద ప్రయాణం

గోస్పాడు మండలం తెల్లపురి-రాయపాడు మధ్యలో కుందూనదిపై వంతెన శిథిలావస్థకు చేరింది.. పునాది రాళ్లు చెదిరాయి.. ఇనుప చువ్వలు బయటకు తేలాయి.. ఇరువైపులా రక్షణ గోడలు ధ్వంసమయ్యాయి. వంతెనపై నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిందే.. బుధవారం గడ్డి ట్రాక్టర్ రావడంతో గంటలతరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. –న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

ఖోఖో.. కాస్కో

ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి ఖోఖో పోటీలు ఉయ్యాలవాడలోని జడ్పీ పాఠశాలలో ఉత్కంఠగా సాగుతున్నాయి. అండర్-18 విభాగంలో సుమారు 40 మంది విద్యార్థులు తరలివచ్చారు. ఇందులో ప్రతిభ చాటిన 20 మందికి రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నారు.

– న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

దారి తప్పిన టెండరు

⏮ జిల్లా కేంద్రం ఆర్అండ్‌బీ శాఖకు చెందిన రహదారి పనులను అస్మదీయులకు కట్టబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు నివ్వెరపరుస్తున్నాయి. ఏళ్లుగా ఉన్న సమస్యను సరిదిద్దేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గుత్తేదారులు ముందుకొచ్చారు కానీ. .కొందరు నేతలు కొర్రీలు పెట్టడంతో ముందుకు సాగడం లేదు.

⏮ నంద్యాల పట్టణంలో రెండు రహదారుల పనులకు రూ.18 కోట్లు మంజూరయ్యాయి. టెండర్లు పూర్తయినా.. పనులు ప్రారంభం కావడం లేదు. ఇందులో ఓ పనికి ఏకంగా మంత్రి, ఉన్నతాధికారులు నెలల క్రితమే శంకుస్థాపన చేశారు. అస్మదీయ గుత్తేదారులకే పనులు కట్టబెట్టేందుకు ఆర్అండ్‌బీ శాఖలో ప్రయత్నాలు పనులకు ఆటంకంగా మారాయి.

⏮ ఈ రెండు రహదారులు ముగ్గురు ప్రజాప్రతినిధుల మధ్య 'దూరం' పెంచేలా ఉన్నాయి. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఆ గుత్తేదారుడిని కాదని..

బొమ్మలసత్రం-నూనెపల్లె రహదారిని 2.6 కి.మీ.ల పొడవునా అభివృద్ధి చేయడానికి ఎండీఆర్ కింద రూ.13.4 కోట్లతో టెండర్లు పిలిచారు. మూడేళ్ల కిందట అంచనా వ్యయం కన్నా 4.9 శాతం ఎక్కువకు ముందుకు వచ్చిన గుత్తేదారునికి పనులు అప్పగించారు. ఈ మార్గంలోని ఆక్రమణలు తొలగించడంలో జాప్యంతో పనులు నిలిచిపోయాయి. పనులను గాడిలో పెట్టేందుకు ఇటీవల కార్యాచరణ ప్రారంభమైంది. గుత్తేదారుడు సిద్ధంగా ఉన్నప్పటికీ కొంతమంది నాయకులు చక్రం తిప్పి మరో గుత్తేదారునికి పనులు అప్పగించేందుకు పావులు కదుపుతున్నారు. 60 సీ క్లాజ్‌ను తెర పైకి తీసుకొచ్చి అస్మదీయ గుత్తేదారునికి అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై పక్క నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధి అభ్యంతరం చెబుతున్నారు.

రూ.4.5 కోట్ల పని రద్దు

సంజీవనగర్– శ్రీనివాసనగర్ రహదారి

ఎండీఆర్ ప్లాన్ కింద సంజీవనగర్-శ్రీనివాసనగర్ రహదారిని సీసీ రోడ్డుగా మార్చేందుకు రూ.4.5 కోట్లు మంజూరయ్యాయి. నలుగురు గుత్తేదారులు పోటీ పడ్డారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన గుత్తేదారునికి పనులు దక్కాయి. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ నాలుగు నెలల కిందట శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభం కాకపోగా.. కొద్ది రోజుల క్రితం టెండరును రద్దు చేశారు. మరోసారి టెండర్లు పిలిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అంచనా వ్యయం కన్నా తక్కువ వేసిన గుత్తేదారునికి పనులు అప్పగించకుండా తన అనుచరుడైన అస్మదీయ గుత్తేదారునికే కట్టబెట్టేందుకు రద్దు చేశారనే ఆరోపణలున్నాయి.

అదనపు నైపుణ్యాలే.. కొలువుకు యువసత్వాలు

ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రాంగణ మేళాలు మోగాయి.. విద్యార్థులు దండిగా హాజరవుతున్నారు.. తుది పరీక్షల్లో నెగ్గుతున్న వారు 20 శాతం మంది ఉండటం లేదు.. ఇందుకు ప్రధాన కారణం విద్యార్థుల్లో అదనపు నైపుణ్యాలు లేకపోవడమే. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 12 ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా సుమారు 20 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏటా 8 వేల మంది పట్టాలు అందుకుంటున్నారు. చాలా మందిలో ఉద్యోగాల సాధనకు అవసరమైన నైపుణ్యాలు లేకపోవడం.. అదనపు కోర్సులు చేయకపోవడం.. ఇతర అంశాల్లో వెనకబాటు వల్లే ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చూపలేకపోతున్నారు. మొదటి ఏడాది నుంచే గ్లోబల్ సర్టిఫికేషన్, కోడింగ్, హ్యాకథాన్ ఇతర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరితే ఉద్యోగాల సాధన సులభమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పాణ్యం గ్రామీణం

అందుబాటులో ఆన్‌లైన్ కోర్సులు

ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు, సాంకేతికతను వినియోగించుకుని విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవచ్చు. గ్లోబల్ సర్టిఫికేషన్ కోసం పలు సంస్థలు ఆన్‌లైన్‌లో కోర్సులు అందిస్తున్నాయి. ఇందులో అమెజాన్, మైక్రోసాఫ్ట్, పెగా, సాఫ్ట్‌ల్యాబ్, సిస్కో నెట్‌వర్క్ తదితర సంస్థలు వివిధ వెబ్‌సైట్ల ద్వారా కోర్సులు అందిస్తున్నాయి. శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహించి అర్హత పత్రం జారీ చేస్తున్నాయి. దీనికి రూ.8 వేల నుంచి రూ.20 వేల వరకు, కొన్ని సంస్థలు రూ.లక్ష వరకు ఫీజు తీసుకుంటున్నాయి. కొన్ని కళాశాలలు ఆయా సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకుని కోర్సులు అందిస్తున్నాయి.

వీటిపై పట్టు అవసరం

● కోడింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, పలు కంపెనీలు నిర్వహించే హ్యాకథాన్‌లో పాల్గొనడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలి.
● ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు నెట్‌వర్క్, అనలాగ్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, మైక్రో కంట్రోలర్, సెన్సార్స్‌పై దృష్టిపెట్టాలి.
● సివిల్, మెకానికల్ విద్యార్థులు థర్మోడైనమిక్స్, స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్‌పై పట్టు పెంచుకోవాలి.
● కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు అల్గారిథం, ఆపరేటింగ్ సిస్టమ్స్, కంప్యూటర్ నెట్‌వర్క్ తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాల్సి ఉందని ప్లేస్‌మెంట్ అధికారి సుధీర్‌కుమార్ వివరించారు.

ఉచితంగానూ నేర్చుకోవచ్చు

కొన్ని వెబ్‌సైట్లలో ఆన్‌లైన్ వేదికగా ఉచిత కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పరీక్షకు సంబంధించిన ఫీజు మాత్రమే చెల్లించి వాటిని నేర్చుకోవచ్చు. శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైతే సర్టిఫికెట్ అందిస్తారు.

mit ocw : ఈ వెబ్‌సైట్‌లో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన వీడియోలు, ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన కోర్సులు అందుబాటులో ఉంటాయి. పరీక్ష ఫీజు రూ.3- 4 వేలు ఉండొచ్చు.

nptel swayam : ఇంజినీరింగ్‌తో పాటు డిగ్రీ, ఇతర కోర్సులు చదివే వారికి ఉపయోగపడే కామర్స్, ఆర్ట్స్, గణితం తదితర అంశాలపై శిక్షణ ఉంటుంది. పరీక్ష ఫీజు రూ.1,100 ఉంటుంది.

coursera : వివిధ విశ్వవిద్యాలయాలు, సంస్థలకు సంబంధించిన కోర్సులు, ప్రాజెక్టులు ఉంటాయి. రూ.3- 6 వేల వరకు పరీక్ష ఫీజు ఉంటుంది.

నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల విద్యుత్తు కార్యాలయంలో ఈనెల 18వ తేదీన(గురువారం) ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఈఈ శ్రీనివాసులురెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత జడ్జి శ్రీనివాస వి.ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు, సాంకేతిక సభ్యులు జి.మధుకుమార్ పాల్గొంటున్నారని తెలిపారు. నంద్యాల విద్యుత్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు.

విత్తన పల్లె.. ఆదాయ ముల్లె

నల్లమల చెంతన ఉన్న ఆర్.కృష్ణాపురం, మిట్టపల్లె గ్రామాల కర్షకులు విభిన్నంగా ముందుకు 'సాగు'తున్నారు. విత్తనోత్పత్తిలో లాభాలు గడిస్తున్నారు. ఆర్.కృష్ణాపురంలో వేరుశనగ, మినుము, పెసర విత్తనోత్పత్తికి పేరు తెచ్చుకున్నారు. ఇక్కడ మూడు వందల మంది రైతులు వీటిని సాగు చేస్తున్నారు. ఏదైనా కొత్త వంగడం వచ్చిన వెంటనే శాస్త్రవేత్తలు వీరిని సంప్రదించి సాగు చేయిస్తారు. మిట్టపల్లెలో ఏటా రబీలో ఆరు వందల ఎకరాల్లో విత్తనపు వరిని(బీపీటీ 5204) సాగుచేస్తుంటారు. జిల్లా కేంద్రానికి చెందిన పలు విత్తన కంపెనీలు రైతులతో ఒప్పందం చేయించుకొని సాగు చేయిస్తున్నారు. ఈ రెండు గ్రామాల్లో నేల సారవంతంగా ఉండటం.. రైతులు సేంద్రియ పద్ధతులు అవలంబించడంతో దిగుబడి అధికంగా వస్తోంది. మొలక శాతం 98 (100 గింజల్లో 98 గింజలకు మొలకలు వస్తాయి) ఉంటుంది. ఇతర ప్రాంతాల్లో 70-80 శాతానికే పరిమితమవుతుంది. ఇక్కడ ఉత్పత్తి అయిన విత్తనాలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒక్కో రైతు ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు అధిక ఆదాయం పొందుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

పుట్టిన రోజు నాడే.. మృత్యు ఒడికి

హరి (పాత చిత్రం)

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆ కుర్రాడికి నిండా ఇరవయ్యేళ్లు లేవు.. పుట్టిన రోజు వేడుకలు మిత్రులతో ఘనంగా చేసుకోవాలనుకున్నారు.. ఈ క్రమంలో కేక్ కోసం ద్విచక్రవాహనంపై వెళ్తూ లారీ ఢీకొనడంతో మృతిచెందిన ఘటన బుధవారం డోన్ పట్టణంలోని చాకిరేవుమిట్ట వద్ద చోటుచేసుకుంది. మండలంలోని కనపకుంట గ్రామానికి చెందిన సుధాకర్, రాధ దంపతుల కుమారుడు హరి(16) పదో తరగతి పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటున్నారు. బుధవారం తన పుట్టిన రోజు కావడంతో స్నేహితులతో జరుపుకోవాలని సన్నద్ధమయ్యారు. కేక్ కోసం తన స్నేహితులు అభినయ్, జగన్‌మోహన్‌తో కలిసి ద్విచక్రవాహనంలో డోన్‌కు బయలుదేరారు. పట్టణ సమీపంలోని చాకిరేవు మిట్ట వద్ద బేతంచెర్ల నుంచి డోన్ వైపునకు వస్తున్న లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో హరి అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడి ఆకస్మిక మృతితో తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. అభినయ్, జగన్‌మోహన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఇంతియాజ్ బాషా తెలిపారు.

క్లికర్ చెబుతోంది విద్యార్థి సామర్థ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడానికి 'కూటమి' ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా ప్రమాణాలు ఉన్న ఫిన్‌లాండ్, సింగపూర్ దేశాల్లో వినియోగించే క్లికర్ విధానాన్ని తీసుకొచ్చారు. ఆటలా ఆసక్తికరంగా ఉంటే ఈ విధానంతో తరగతి గదిలో ఉపాధ్యాయుడు బోధించిన పాఠం విద్యార్థులకు అర్థమైందో.. లేదో ఇట్టే తెలిసిపోతుంది. వెంటనే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు. దీన్ని నంద్యాల జిల్లా కేంద్రంలోని గుర్రెలపేట, బనగానపల్లి, కల్లూరు, గార్గేయపురం గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో అమలుకు శ్రీకారం చుట్టారు.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం

డిజిటల్ తెరపై ఫలితాలు చూపిస్తున్న ఉపాధ్యాయిని

క్లికర్ పరికరాలతో విద్యార్థినులు

తల్లిదండ్రుల భాగస్వామ్యం

● సోమవారం నుంచి శనివారం వరకు సేకరించిన డేటాను ఉపాధ్యాయులు విశ్లేషిస్తారు. ఏ విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారు.. ఏ కాన్సెప్ట్ అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు.. తదితర విషయాలను గుర్తిస్తారు. ఎవరికి అదనపు సాధన అవసరమో నిర్ణయించి, వెనుకబడిన విద్యార్థులకు హోమ్‌వర్క్ ఇస్తారు.
● తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తున్నారు. ఇందు కోసం ఉపాధ్యాయులు 'లీప్ యాప్'ను వినియోగిస్తారు. విద్యార్థికి సంబంధించిన హోంవర్క్ నోటిఫికేషన్ నేరుగా తల్లిదండ్రుల చరవాణికి వెళ్తుంది. పాఠశాలలో బోధించిన పాఠం తిరిగి వినేందుకు వీడియో లింక్‌ను పంపిస్తారు. ఇంట్లో తిరిగి చదువుకునే అవకాశం ఉంటుంది.

అప్పటికప్పుడే ఫలితం

● తరగతి గదిలో విద్యార్థుల చేతికి ఒక చిన్న రిమోట్ లాంటి పరికరాన్ని (క్లికర్) ఇస్తారు. ఉపాధ్యాయుడు బోధించిన పాఠానికి సంబంధించిన వీడియోను ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లేదా స్మార్ట్ టీవీలో చూపిస్తారు. వీడియోను చూపించిన తర్వాత ఉపాధ్యాయుడు పిల్లలను ప్రశ్నలు అడుగుతారు.

● టీవీ స్క్రీన్‌పై నాలుగు ఆప్షన్లు (ఎ, బి, సి, డి) కనిపిస్తాయి. ప్రతి విద్యార్థి తమ చేతిలో ఉన్న క్లికర్ పరికరంతో సరైన సమాధానాన్ని నొక్కుతారు.

● క్లికర్ నుంచి వచ్చిన సిగ్నల్లను టీవీ స్వీకరించిన మరుక్షణమే ఫలితాన్ని మదింపు చేస్తుంది. ఇందులో ఎంతమంది సరైన సమాధానం చెప్పారు. ఎంత మంది తప్పు చెప్పారనే విషయాన్ని ఉపాధ్యాయుడు తెలుసుకోగలుగుతారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

మొక్కబడి.. హడావుడి

కర్నూలు కొత్తపేట నాగ సాయిబాబా ఆలయం వద్ద తుంగభద్ర తీరంలో రోడ్డుకు ఇరువైపులా మధ్యలో పదుల సంఖ్యలో మొక్కలు నాటారు. నాటి పదిరోజులు కాకుండానే కానరాకుండా పోయాయి. పచ్చదనం కానరాకుండానే ఒరిగిపోయి మోడువారి ఎండి పుల్లలే కనిపిస్తున్నాయి. వీటికి ప్రతి రోజు సిబ్బంది నీరు కూడా పోస్తున్నారంటే ఆశ్చర్యమేస్తుంది. మొక్కలను నాటడమే కాదు సంరక్షించాలని నగర ప్రజలు కోరుతున్నారు. చుట్టూ ట్రీగార్డు ఏర్పాటు చేయాలంటున్నారు. – ఈనాడు, కర్నూలు.

చదువుల మార్గం.. ఆదమరిస్తే ప్రమాదం

డోన్ పట్టణానికి 5 కి.మీ. దూరంలో ఉన్న ఆదర్శ పాఠశాల ఉంది. సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఆటోలను మాట్లాడుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఆటో వెనుక భాగంలో ప్రమాదకరంగా కూర్చొని ప్రయాణిస్తున్నారు. ఆటో చోదకులు విద్యార్థులను ఇష్టారాజ్యంగా కూర్చోబెట్టుకుని వెళ్తున్నా సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

దుమ్ము రేగి.. ధూళి కమ్మేసి!

కర్నూలు-గుంటూరు రహదారి పనుల్లో భాగమైన పుల్లయ్య కళాశాల నుంచి గార్గేయపురం జాతీయ రహదారిని అనుసంధానించే రహదారి నిర్మాణం జరుగుతోంది. ఇప్పటికే పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. నిర్మాణం కారణంగా ఈ దారిలో వెళ్లే వాహనదారులు దుమ్ము లేచి ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు రహదారి నీటితో తడిపితే ఇబ్బంది ఉండదని వాహనదారులు చెబుతున్నారు. – ఈనాడు, కర్నూలు

బావిలో దాగిన ముప్పు

ఇదేదో ఉద్యానవనం అనుకుంటే.. 'మునిగినట్లే'. మద్దికెరలో పూర్వీకులు ఎంతో సుందరంగా నిర్మించిన చిన్నప్పు బావి ఇది. ఇందులో నీరు నేటికీ ఉంటోంది. చుట్టూ నివాసాలు కూడా ఉన్నాయి. బావిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు వేయడంతో నీటిపై మేటలా పేరుకుపోయింది. నెలల తరబడి అలాగే ఉండటంతో వాటిపై పచ్చని గడ్డి మొలిచింది. పచ్చదనం చూసి, గడ్డి తినేందుకు వెళ్లే పశువులు మునిగి మృత్యువాత పడుతున్నాయి. – న్యూస్‌టుడే, మద్దికెర

పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్న డీఈవో

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థులందరూ ఉత్తీర్ణులై రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా చర్యలు తీసుకుంటున్నామని డీఈవో జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఉత్తమ ఫలితాల ఉత్తీర్ణత కోసం వందరోజుల ప్రణాళిక అమలవుతున్న తీరును పరిశీలించారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. ప్రత్యేక బోధనాతరగతులను నిర్వహిస్తున్నామన్నారు. కాల పట్టిక ప్రకారం సిలబస్‌ను ఉపాధ్యాయులు బోధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శోభనాగిరెడ్డి పాల్గొన్నారు.

తిరోగమనం

★ ప్రభుత్వాసుపత్రుల్లో ఎక్స్‌రే పరికరాల కరవు

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రూ.లక్షల నిధులు ఖర్చు చేస్తోంది. క్షేత్రస్థాయిలో మాత్రం వాటి ఫలాలు ప్రజలకు అందటం లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో వ్యాధి నిర్ధారణ పరికరాల మరమ్మతుల కారణంగా రోగులు అవస్థలు పడుతున్నారు. బుధవారం 'న్యూస్‌టుడే' పలు సామాజిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించగా లోపాలు వెలుగుచూశాయి.

బేతంచెర్ల సీహెచ్‌సీలో నిరుపయోగంగా ఎక్స్‌రే యంత్రం

పరిశీలన

నిర్ధారణ పరీక్షలు లేక..

కోవెలకుంట్ల సీహెచ్‌సీ ఆసుపత్రిలో ప్రతి రోజూ 300 నుంచి 350 వరకు ఓపీ ఉంటుంది. కోవెలకుంట్ల మండలంతోపాటు, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, సంజామల మండలాల నుంచి అధిక సంఖ్యలో రోగులు వస్తుంటారు. ఇక్కడ ఎక్స్‌రే యంత్రం లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లనాటి ఎక్స్‌రే యంత్రం మరమ్మతులకు గురికావడంతో నాలుగేళ్ల నుంచి వాటి సేవలు రోగులకు అందడం లేదు. క్షయ, శ్వాస సంబంధిత బాధితులు, క్షతగాత్రులకు ఎక్స్‌రే సేవలు తప్పనిసరి. ఇక్కడ ఆ సౌకర్యం లేక రోగులు ప్రయివేట్ ఆసుపత్రులు, నంద్యాల వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఆపరేషన్ థియేటర్‌లో విద్యుద్దీపం పాతది కావడంతో కొత్తది అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

ఐదేళ్లుగా నిరుపయోగం

బేతంచెర్లలోని సీహెచ్‌సీకి 2021లో ఎక్స్‌రే యంత్రాన్ని మంజూరు చేసింది. సీఆర్ సిస్టమ్, స్టెబిలైజర్ లేని కారణంగా ఐదేళ్లుగా నిరుపయోగంగా మారింది. ఇక్కడ ప్రతిరోజూ 400 వరకు ఓపీ ఉంటుంది. గర్భిణులు నిత్యం 15 మందిదాకా వైద్యం కోసం వస్తుంటారు. గర్భిణులు, గనుల్లో, ట్రాక్టర్, లారీల్లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు గాయపడిన వారు ఎక్స్‌రే తీసుకోవాలంటే అవస్థలు పడుతున్నారు. దీంతో రోగులు ప్రైవేటు క్లినిక్‌లను ఆశ్రయిస్తున్నారు. సమస్యను వైద్యులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

విద్యుత్తు సౌకర్యం అవసరం

రోగులకు సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన పరికరం ప్రస్తుతం అవుకు వైద్యశాలలో నిరుపయోగంగా మారింది. దీంతో రోగులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యాధి నిర్ధారణకు అవసరమయ్యే ఎక్స్‌రే యంత్రం నాలుగేళ్ల క్రితం అవుకు వైద్యశాలకు మంజూరైంది. స్థానికంగా గనుల పరిశ్రమ ప్రాంతం కావడంతో నిత్యం కార్మికులు ప్రమాదాలకు గురవుతుంటారు. విరిగిన ఎముకల గుర్తింపు, క్షయవ్యాధి నిర్ధారణ కీలకమయ్యే యంత్రానికి అవసరమైన విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. – న్యూస్‌టుడే, అవుకు

దూరప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి..

బనగానపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో నిత్యం 400కు పైగా ఓపీ ఉంటుంది. ఆసుపత్రిలో 23 మంది వైద్యులకుగాను 21 మంది ఉన్నారు. వైద్యులు ఉన్నప్పటికీ వైద్య పరికరాలు అందుబాటులో లేకుండాపోయాయి. కంటి, ఈఎన్‌టీ, కీళ్ల వైద్య నిపుణులు ఉన్నా వైద్య పరికరాలు లేవు. ముఖ్యమైన సిటీ స్కాన్ పరికరం లేకపోవడంతో రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి నెలకొంది. రూ.20 కోట్లు ఖర్చుపెట్టి ఆసుపత్రికి కొత్త భవనాలు అందుబాటులోకి తెచ్చిన వైద్య పరికరాలు లేకపోవడం సమస్యగా మారింది. – న్యూస్‌టుడే, బనగానపల్లి

తప్పుడు పత్రాలతో పదోన్నతి!

ఈనాడు, కర్నూలు: ఇంటర్ విద్య ప్రాంతీయ కార్యాలయం(ఆర్జేడీ) అక్రమాలకు వేదికగా మారింది.. ఆర్జేడీ పోస్టు ఖాళీగా ఉండటంతో కర్నూలులోని ఇంటర్ వృత్తి విద్య అధికారి(డీవీఈవో) కర్నూలు డీవీఈవో సి.సురేశ్‌బాబుకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. రెండు కీలకమైన బాధ్యతల్లో ఉన్న ఆయన అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు జూనియర్ కళాశాలలో(ఉర్దూ) ఇంగ్లిషు అధ్యాపకురాలు ప్రిన్సి రూపిక 2023 ఏప్రిల్‌లో పదోన్నతి పొందారు.

★ ఇందుకు ఆమె నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినట్లు ఫిర్యాదులొచ్చాయి. అంతకుముందు ఆమె జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన పెండ్లిమర్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విచారణ చేసి పీజీ చేయలేదని నిర్ధారించారు. కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం కంట్రోలర్‌కు లేఖ రాయగా... ఆయన ప్రిన్సి రూపిక పేరుతో ఎవరూ తమ విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తిచేయలేదని నిర్ధారిస్తూ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దీంతో ఆమెపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వీలుగా అభియోగాలు నమోదు చేసి విచారణ జరిపారు.

★ ఆమె సమర్పించిన మార్కుల జాబితా, పీజీ ధ్రువపత్రాలు నిజమైనవేనని, ద్రవిడ విశ్వవిద్యాలయం ధ్రువీకరించిందని చెప్పి ప్రిన్సి రూపికపై ఉన్న అభియోగాలను ఉపసంహరిస్తూ ఆర్జేడీ ఈనెల 5వ తేదీన ఉత్తర్వులు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది.

★ కర్నూలుకు చెందిన కొందరు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించగా ఆమెకు సంబంధించిన ధ్రువపత్రాలు నిజమైనవి కావని గతంలోనే నిర్ధారించామని మరోసారి సమాధానం పంపారు. అధ్యాపకురాలిపై ఫిర్యాదు అంది ఏడాది గడిచినా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది.

కంది రైతుకు ప్రభుత్వం మద్దతు

★ ఈ నెలాఖరు నుంచి నాఫెడ్ ద్వారా సేకరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఖరీఫ్‌లో కందిపంట విస్తారంగా సాగైంది. ప్రస్తుతం కోతలు మొదలయ్యాయి. అధిక వర్షాల కారణంగా అరకొరగా దిగుబడులే వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మద్దతు ధరకు కందులను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. స్పందించిన కేంద్ర ప్రభుత్వం నాఫెడ్ ద్వారా మద్దతు ధరకు కందులను సేకరించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఉమ్మడి జిల్లాలో మార్క్‌ఫెడ్ సంస్థ డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా రైతుల నుంచి కందులు సేకరిస్తుంది. జిల్లాలో పండిన మొత్తం దిగుబడుల్లో 25 శాతం వరకు నాఫెడ్ కొనుగోలు చేయనుంది. 2025- 26లో కేంద్రం కందులకు క్వింటాకు రూ.8 వేల మద్దతు ధర ప్రకటించింది. 12 శాతంలోపు తేమ ఉండాలి.

● మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోలు చేయాలని నిర్ణయించినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేయాల్సి ఉంది. రైతుల నుంచి సేకరించే కందులను నంద్యాల జిల్లా నందికొట్కూరు సీడబ్ల్యూసీ, కర్నూలు జిల్లాలోని ఆదోని సీడబ్ల్యూసీ గోదాముల్లో నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో మార్క్‌ఫెడ్ గోనె సంచులను అందుబాటులో ఉంచనుంది. రైతుల నుంచి సేకరించిన కందులను కొనుగోలు కేంద్రాల నుంచి సీడబ్ల్యూసీ గోదాములకు చేసేందుకు అయ్యే రవాణా ఖర్చులను మార్క్‌ఫెడ్ సంస్థ భరిస్తుంది.

● కందులు పండించిన రైతుల పేర్లను సీఎం యాప్‌లో నమోదు చేసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఒకట్రెండు రోజుల్లో రైతు సేవా కేంద్రాల్లో పేర్ల నమోదుకు అవకాశం కల్పించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

రెట్టింపైన సాగు

గత రెండేళ్లుగా ఉమ్మడి జిల్లాలో కంది సాగు అనూహ్యంగా పెరిగింది. ఖరీఫ్‌లో సాధారణ సాగు 69,530 హెక్టార్లు కాగా ఈసారి 1,16,660 హెక్టార్లలో సాగు చేశారు. గతంలో మిర్చి సాగు చేసిన రైతులు కూడా ప్రస్తుతం కంది వైపు మళ్లారు. ఒక హెక్టారుకు రూ.20 వేల వరకు పెట్టుబడి ఖర్చులు వస్తున్నాయి. వాతావరణం అనుకూలిస్తే హెక్టారుకు 10- 15 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన కంది పంట ప్రస్తుతం కోత దశలో ఉంది. కొన్నిచోట్ల కోతలు జరుగుతున్నాయి. ఇప్పుడిప్పుడే దిగుబడుల రాక మొదలైంది.

దెబ్బతీసిన అధిక వర్షాలు

అధిక వర్షాల కారణంగా కంది దిగుబడులు తగ్గిపోయాయి. హెక్టారుకు 5- 8 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో క్వింటా రూ.6-7 వేల వరకు ధర పలుకుతోంది. జేసీ అధ్యక్షతన వ్యవసాయ, అనుబంధ శాఖలతో సమావేశం నిర్వహించి ఈనెలాఖరులోగా జిల్లాలో మద్దతు ధరతో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మార్క్‌ఫెడ్ డీఎం రాజు తెలిపారు.

మహానందిలో ప్రదోషకాల పూజలు

నందీశ్వరునికి పూజలు చేస్తున్న పండితులు, భక్తులు

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానందిలోని నందీశ్వరునికి వైభవంగా ప్రదోషకాల పూజలు చేశారు. బుధవారం మార్గశిర బహుళ త్రయోదశిని పురస్కరించుకొని దేవస్థానం ఆధ్వర్యంలో వేదపండితులు నాగేశ్వరశర్మ, హనుమంతరాయశర్మ, అర్చకులు సురేంద్ర, జనార్దన్‌లు వేదోక్తంగా ప్రదోషకాల పూజలు చేశారు. కార్యక్రమాల్లో పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని శివపంచాక్షరీ మంత్రాన్ని పఠించారు.

వైభవంగా నందీశ్వరుడికి పుష్పార్చన

స్వామికి మంగళహారతి ఇస్తున్న ప్రధానార్చకులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన శనగల బసవన్న నందీశ్వరుడికి బుధవారం త్రయోదశిని పురస్కరించుకొని విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా సాయంత్రం అర్చకులు శాస్త్రోక్తంగా నందీశ్వరునికి పలు రకాల అభిషేకాలు చేసి పుష్పార్చనలు నిర్వహించారు. గజమాలతో అలంకరణ చేసి మంగళహారతులు సమర్పించారు. పరోక్ష సేవగా భక్తులు నందీశ్వరునికి పూజలు నిర్వహించుకున్నారు.

శ్రీశైలంలో యువతి నృత్యాలపై అభ్యంతరాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో ఒక యువతి జానపద, సినీ గేయాలకు నృత్యాలు చేసి, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వైనం బుధవారం స్థానికంగా వైరల్‌గా మారింది. యాత్ర కోసం వచ్చిన యువతి శ్రీశైలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేంద్ర విచారణ కార్యాలయ రహదారిపై నృత్యాలు చేయడం విమర్శలకు దారి తీసింది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది నిఘా పెట్టి ఇటువంటి వారి పోకడలకు అడ్డుకట్ట వేయాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనిపై శ్రీగిరిలో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నైపుణ్యాల మెరుగునకు కృషి

శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సునీల్ షొరాణ్

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: రెండు రోజుల రిఫ్రెష్‌మెంట్ కోర్సు బాంబ్ డిస్పోజల్ బృందం సభ్యుల ఆచరణాత్మక నైపుణ్యాలు మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం బాంబ్ డిస్పోజల్ టీం(బీడీ టీం) శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. బీడీ టీం సభ్యులకు ఆధునిక సాంకేతికతలు, బాంబు డిటెక్షన్, డిస్పోజల్ పద్ధతులపై వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. స్నిఫర్ డాగ్స్, మెటల్ డిటెక్టర్లు, ఎక్స్‌రే స్కానర్లతో రోప్ పార్టీలు ఏర్పాటు చేసి మార్గాలు, వేదికలను తనిఖీలు చేస్తారని తెలిపారు. ఈ బృందాలు ఉగ్రవాద బెదిరింపులను నివారించడం, ప్రజా జీవన, ఆస్తులను కాపాడటం వంటి లక్ష్యాలతో ఏర్పడ్డాయని తెలియజేశారు. రిజర్వ్ సీఐలు బాబు, మంజునాథ్, సురేష్‌బాబు, బాంబు డిటెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల కష్టార్జితం కాజేశారు

● పెద్దాసుపత్రిలో దందా

కర్నూలు సర్వజన వైద్యశాలలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికుల కష్టార్జితాన్ని గుత్తేదారు స్వాహా చేస్తున్నారు. సర్వజన వైద్యశాల, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, వైద్య కళాశాల, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను తిరుపతికి చెందిన పద్మావతి ఏజెన్సీ మూడు నెలల కిందట దక్కించుకుంది. ఈ ఏజెన్సీ ద్వారా సుమారు 575 మంది పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్లు సేవలు అందిస్తున్నారు. ఏజెన్సీ నిర్వాహకుడు ఒప్పందం ప్రకారం వేతనాలు, పీఎఫ్ చెల్లించడం లేదు. 2- 4 రోజుల వేతనంతో పాటు పీఎఫ్ సొమ్ములో కూడా కోత విధిస్తూ నెలనెలా రూ.లక్షల్లో మిగిల్చుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

పీఎఫ్ సొమ్ములో కోత

● ప్రస్తుతం ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ కార్మికుడికి నెలకు రూ.13,960 వేతనం ఇవ్వాల్సి ఉండగా రూ.13,175 మాత్రమే చెల్లించారు. పీఎఫ్ ఖాతాలో రూ.1,920 జమ చేయాల్సి ఉండగా రూ.1,600 మాత్రమే వేశారు. వేతనంలో రూ.785, పీఎఫ్‌లో రూ.320 కలిపి నెలకు రూ.1,105 కొట్టేశారు. ఇలా ఒక్కొక్కరికి ఒక్కో విధంగా చెల్లించారు.

● శానిటేషన్ సూపర్‌వైజర్ వేతనం రూ.16,141 కాగా.. ఓ సూపర్‌వైజర్‌కు రూ.15,492 చెల్లించారు. పీఎఫ్ రూ.2,220కు గాను రూ.1680 మాత్రమే జమ చేశారు. వేతనంలో రూ.649, పీఎఫ్ డబ్బు రూ.540 కలిపి రూ.1,189 కోత పెట్టారు.

నెలకు రూ.6.4 లక్షల మేత

సర్వజన ఆసుపత్రిలో 499, వైద్య కళాశాలలో 109, క్యాన్సర్ హాస్పిటల్‌లో 27, ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో 24, నర్సింగ్ కళాశాలలో 15 మంది కలిపి 515 మంది పారిశుద్ధ్య కార్మికులు, 60 మంది సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారు. 515 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి నెలకు రూ.1,105 చొప్పున రూ.5.69 లక్షలు, సూపర్‌వైజర్లకు రూ.71 వేలు కోత విధిస్తున్నారు. నెలకు మొత్తం రూ.6.4 లక్షలు మిగిల్చుకుంటున్నారు.

ఉద్యోగాలు అమ్మేసి.. రూ.కోట్లు కొట్టేసి

ఏజెన్సీ వారు ఆసుపత్రిలో కొత్తగా సుమారు వంద మంది పారిశుద్ధ్య కార్మికులు, 40 మంది సూపర్‌వైజర్లను నియమించుకున్నారు. కొందరు దళారులను పెట్టుకుని ఉద్యోగాలు అమ్ముకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఓ హెల్త్ ఇన్‌స్పెక్టర్, శానిటేషన్ సూపర్‌వైజర్, ఓ కార్మికురాలు మధ్యవర్తులుగా ఉండి రూ.కోట్లలో వసూలు చేసి నిర్వాహకులకు ముట్టజెప్పి కమీషన్లు తీసుకున్నట్లు తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా పనిలో చేరిన కొందరు తాము రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు చెల్లించామని బహిరంగంగా చెబుతుండటం గమనార్హం.

మట్టి పరీక్షలతో ప్రయోజనం

సమావేశంలో మాట్లాడుతున్న హేమసుందర్

సంజామల, న్యూస్‌టుడే: రైతులు ఇష్టారాజ్యంగా పంటలకు పురుగు మందులను వేయకుండా మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని నేల పరీక్షల జిల్లా వ్యవసాయ అధికారి హేమసుందర్ చెప్పారు. మండలంలోని ఆకుమల్ల రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం అధికారుల ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు జిల్లా నేల పరీక్ష విభాగం వ్యవసాయ అధికారి మట్టి నమూనాల సేకరణ వివరాలను వెల్లడించారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ చెన్నయ్య మాట్లాడుతూ... సమగ్ర పోషణ యాజమాన్యం, సస్య రక్షణ వంటి విషయాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల ఏడీఏ సుధాకర్, ఏవో భూమా జ్యోతి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు బీమా సొమ్ము అందజేత

చెక్కు అందజేస్తున్న ఏపీజీబీ ప్రాంతీయ మేనేజర్ పీవీ రమణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఏపీజీబీ ఆధ్వర్యంలో పీఎంజేజేబీవై పథకం ద్వారా రూ.4 లక్షల బీమా మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక ఏపీజీబీ ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ పీవీ రమణ, బ్రాంచ్ మేనేజర్ కె.అనిల్‌కుమార్ ఈ మేరకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ..దీబగుంట్ల శాఖకు చెందిన ఇద్దరు ఖాతాదారుల నామినీలకు రూ.2 లక్షల చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. తమ బ్యాంకులో ఖాతాదారులకు బీమా సౌకర్యం ఉందని పేర్కొన్నారు. రైతులు, విద్యార్థులు, యువతకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సహాయ మేనేజర్ జయమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో సర్పంచి మృతి

సుభాన్ అలీ (దాచిన చిత్రం)

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: కడప- కర్నూలు జాతీయ రహదారిలోని గోవిందపల్లె వద్ద రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో యర్రగుంట్ల గ్రామ సర్పంచి అయ్యలూరి సుభాన్ అలీ (62) మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన సుభాన్‌అలీ ఈనెల 16వ తేదీన నంద్యాల నుంచి ఆటోలో యర్రగుంట్లకు వస్తుండగా గోవిందపల్లె వద్ద ముందుగా వెళ్తున్న ఆటోను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఇదే ప్రమాదంలో గాయపడిన ఇద్దరు మహిళలు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్సై చిన్న పీరయ్యయాదవ్ తెలిపారు.

ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని బుగ్గరస్తా వీధికి చెందిన ఫరూక్(38) అనే యువకుడు ఉరివేసుకుని మృతి చెందినట్లు ఎస్సై సురేష్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. పట్టణానికి చెందిన ఫరూక్‌కు వైఎస్సార్ కడప జిల్లా కానగూడూరుకు చెందిన మహిళతో ఆరేళ్లక్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. కొంతకాలంగా ఫరూక్ మద్యానికి బానిసవ్వడంతో. . భార్య పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లింది. దీంతో ఫరూక్ చాగలమర్రిలోనే పెయింటింగ్ పనిచేస్తూ తల్లి వద్దే ఉంటున్నాడు. భార్య కాపురానికి రాలేదని మనస్తాపానికి గురై బుధవారం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని మృతి చెందాడని ఎస్సై వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలియజేశారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి న్యాయమూర్తి బుధవారం ఏడేళ్ల జైలు శిక్ష, రూ.50 వేలు జరిమానా విధించినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య తెలిపారు. 25.4. 2025వ తేదీన నంద్యాల మండలంలోని రైతునగరం శివారులో రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి చెందిన గోవిందు మైనరు బాలికపై లైంగిక దాడి చేసినట్లు మహేంద్ర గ్రామీణ పోలీసులు ఫిర్యాదు అందింది. ఎస్సై ధనమ్మ కేసు నమోదు చేశారు. సబ్ డివిజన్ ఏఎస్పీ జావళి పర్యవేక్షణలో సీఐ ఈశ్వరయ్య, ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ సంజీరాయుడు దర్యాప్తు చేసి కర్నూలు నగరంలోని పోక్సో న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేసి సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టారన్నారు. నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు జిల్లా సెషన్స్ జడ్జి రాజేంద్రబాబు, గోవిందుకు ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 50 వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు వాదనలు వినిపించారన్నారు.

యువకుడిపై బీరుసీసాతో దాడి.. నలుగురి అరెస్టు

నిందితులను చూపుతున్న సీఐ సుధాకర్‌రెడ్డి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం నడిగడ్డలో ఆసిఫ్ అనే యువకుడిపై బీరు సీసాతో దాడి చేసిన నలుగురి నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం వివరాలు వెల్లడించారు. పట్టణంలోని నడిగడ్డ సమీపంలోని కిజర్ మసీదు దగ్గర మంగళవారం రాత్రి షేక్ వసీం, షేక్ అఫ్సర్‌లు షేక్ రెహాన్‌తో గొడవ పడుతుండగా ఆసిఫ్ వారిని విడిపించడానికి వెళ్లాడు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న నిందితులు.. అదే ప్రాంతంలో పబ్లిక్ మరుగుదొడ్ల సమీపంలో ఆసిఫ్‌ను చంపాలనే ఉద్దేశంతో అతనిపై దాడి చేసి.. పగిలిన బీరు సీసాతో పొడిచి తీవ్రంగా గాయపరిచారు. స్థానికులు బాధితుడిని జీజీహెచ్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం నడిగడ్డ వద్ద ఉన్న షేక్ సమీర్, షేక్ వసీం, షేక్ సొహైల్, షేక్ అఫ్సర్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఇంతియాజ్ అహ్మద్ తదితరులు

ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ విద్యాసంస్థల అధినేత డా.ఎస్. ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించే మెగా జాబ్ మేళా గోడపత్రాలను బుధవారం నేషనల్ డిగ్రీ కళాశాలలో జిల్లా ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ వేణుగోపాల్, ప్లేస్‌మెంట్ అధికారి సాయికుమార్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. మేళాలో 20కి పైగా సంస్థలు పాల్గొని, 1600 ఉద్యోగాలకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 82978 12530 నంబర్లను సంప్రదించాలని వివరించారు.

రామకృష్ణ డిగ్రీ కళాశాలలో..

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో మెప్మా-నిపుణ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. 2016 నుంచి 2025 మధ్య పదోతరగతి, ఇంటర్, డిప్లొమా, బీటెక్, ఎంటెక్, డిగ్రీ, పీజీ, ఫార్మా, నర్సింగ్ కోర్సులు పాసైన అభ్యర్థులు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ మేళాలో యాక్సిస్ బ్యాంకు, మెడ్‌ప్లస్, జస్ట్‌డయల్, ముత్తూట్ గ్రూప్, పేటీఎం, టాటా ఎలక్ట్రానిక్స్‌తోపాటు పలు కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 81212 12873 నంబరును సంప్రదించాలని కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

రహదారి పనుల్లో నాణ్యత తప్పనిసరి

సూచనలు చేస్తున్న కమిషనరు రమేష్‌బాబు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: గుత్తేదారులు రహదారుల నిర్మాణంలో నిబంధనలు పాటించాలని పురపాలక కమిషనర్ రమేష్‌బాబు సూచించారు. ఆత్మకూరు పాత బస్టాండులో ప్రారంభమైన పనులను బుధవారం తనిఖీ చేశారు. కమిషనరు మాట్లాడుతూ.. ఇన్నర్‌రింగు రోడ్డు పనులకు ప్రభుత్వం రూ.4 కోట్లు కేటాయించిందన్నారు. సిమెంటు రహదారి పక్కన కాల్వలు నిర్మించడంతో మురుగు నీటి సమస్య తీరుతుందన్నారు. తెదేపా పట్టణాధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, సింగిల్‌విండో కమిటీ ఛైర్మన్ షాబుద్దీన్ పాల్గొన్నారు.

రైల్వేగేటులో సాంకేతిక లోపాలు

నందిపల్లె(మహానంది): నంద్యాల-గాజులపల్లె ఆర్.ఎస్. మధ్యలోని నందిపల్లె గ్రామంలో రైల్వే గేటు సాంకేతిక లోపాల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైలు వచ్చే సమయంలో ఒక గేటు పైకిలేస్తే, మరొకటి అలాగే నిలిచిపోతోంది. ఈ విషయంపై రైల్వే సిబ్బందిని ప్రశ్నిస్తే అప్పుడప్పుడు లోపాలు తలెత్తుతుంటాయని, ఇది సాధారణమేనని తెలపడం గమనార్హం.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు: 94403 61729 ఆత్మకూరు: 90149 09024 నంద్యాల: 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: గంగమ్మ దేవాలయం ప్రాంతంలో మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోయింది. - వెంకటరమణ, స్థానికుడు.
✔: కాల్వలో పూడిక తొలగిస్తాం. - జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.
?: గరీబ్‌నగర్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో వీధి దీపం వెలగడం లేదు. -షాలు, స్థానికుడు.
✔: వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.
నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కొణిదేల గ్రామంలోని బీసీ కాలనీలో వాల్వ్ వద్ద నీరు వృథా అవుతోంది. - రవి, స్థానికుడు
✔: నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం.-శివ, సర్పంచి.
?: నాగటూరు గ్రామంలో ఎంపీయూపీ పాఠశాల సమీపంలో రహదారిపై చెత్త వేస్తున్నారు. -రాముడు, స్థానికుడు
✔: రహదారి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - జావిద్, పంచాయతీ కార్యదర్శి.
పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని గోనవరం గ్రామంలో దోమల బెడద ఎక్కువై ఇబ్బందులు పడుతున్నాం. - సర్వేశ్
✔: దోమల నివారణకు మందులను పిచికారీ చేయిస్తాం. -వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో, పాణ్యం

సమస్యల పరిష్కారానికి కృషి

ఈనాడు ఆధ్వర్యంలో వాక్ విత్ మున్సిపల్ కమిషనర్

నంద్యాల పురపాలకం, రైతునగరం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం 'వాక్ విత్ కమిషనర్' కార్యక్రమం జరిగింది. నంద్యాల పట్టణంలోని శ్రీనివాసనగర్, తెలుగు తల్లి ఉద్యానవనం, చాంద్‌బడ, గుర్రాలపేట, పురపాలక పాఠశాల ప్రాంతం, బొల్లెద్దుల వీధి, బైర్మల్ వీధి ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా.. వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించారు. డీఈ పవన్‌కుమార్, పారిశుద్ధ్య అధికారులు మురళీధర్, లక్ష్మీనారాయణ, నరేంద్ర పాల్గొన్నారు.

పార్కులో దెబ్బతిన్న ఆట పరికరాలను పరిశీలిస్తున్న శేషన్న

?: పార్కులో మూత్రశాలలు యోగా సెంటర్ వద్ద ద్వారం ఏర్పాటు చేయాలి. - బ్రహ్మం, సంగపేట
✔: త్వరలోనే ద్వారం ఏర్పాటు చేయిస్తాం. - కమిషనర్
?: పార్కులో పచ్చదనాన్ని పెంపొందించాలి. –సుబ్బయ్య, ఫరూక్‌నగర్
✔: పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించాం. చర్యలు తీసుకుంటాం.

?: పట్టణంలోని పార్కు, పక్కన టౌన్‌హాల్ వద్ద రైతునగరం వెళ్లే దారిలో షన్ముఖ దంత వైద్యశాల పక్క వీధిలో, ఆర్.కె. కల్యాణ్ ల్యాబ్ సమీపంలోని నీళ్ల ట్యాంకు వద్ద కుక్కల బెడద అధికంగా ఉంది. నీళ్ల ట్యాంకు ఎదురుగా రహదారి దెబ్బతింది. - శ్రీరాములు, సంజీవనగర్, మోహన్, రైతునగరం, శరత్‌చంద్ర, శ్రీనివాసనగర్
✔: కుక్కల నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం. కు.ని. ఆపరేషన్లు చేయిస్తున్నాం.
?: బైర్మల్‌వీధిలోని మూత్రశాల అధ్వానంగా ఉంది. నూతన మరుగుదొడ్డి, మూత్రశాలలు నిర్మించాలి. –నాగస్వామి, రావికుమార్, విజయ్
✔: పరిశీలనలో ఉంది. త్వరలోనే చర్యలు చేపడతాం.

?: పురపాలక పాఠశాల వద్ద ఇంటింటి చెత్త సేకరణ సరిగా జరగడం లేదు. కాల్వలు శుభ్రం చేయడం లేదు. - రమిజాబీ, స్థానికురాలు
✔: కాల్వలు శుభ్రం చేయిస్తాం. చెత్త సేకరణ రోజూ జరిగేలా చూస్తాం.
?: ప్రైవేటు కేబుళ్ల కోసం రోడ్డుపై గుంతలు తవ్వి అలాగే వదిలేస్తున్నారు. - మల్లికార్జున, బైర్మల్ వీధి.
✔: త్వరగా పూడ్చివేసేలా చర్యలు తీసుకుంటాం.
?: దోమల సంచారం అధికంగా ఉంది. ఫాగింగ్ చేయాలి. సాయి, మెయిన్ బజారు
✔: ఫాగింగ్ చేయిస్తాం.

అభివృద్ధి పనులు చేపడుతున్నాం

– శేషన్న, కమిషనర్, నంద్యాల

నంద్యాల పట్టణంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. రూ.37 లక్షలతో త్వరలోనే పార్కును సుందరంగా తీర్చిదిద్దుతున్నాం. పట్టణంలో 1600 కుక్కలకు కు.ని. ఆపరేషన్లు చేయించాం. దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయిస్తాం. ప్రజలు రహదారిపై చెత్త వేయకుండా సిబ్బంది వచ్చినప్పుడు వారికిచ్చి సహకరించాలి.

క్విజ్‌లో రాణించి.. విజేతలుగా నిలిచి

పోటీల్లో పాల్గొన్న మల్లేశ్వరరెడ్డి పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ప్రతిభకు పోటీ పరీక్షలు తోడ్పడతాయని మల్లేశ్వరరెడ్డి ఇంగ్లిష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివారెడ్డి అన్నారు. నంద్యాల పట్టణంలోని మల్లేశ్వరరెడ్డి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో షమీల, చిరుమోహర్, మోహన్ ఆదిత్యరెడ్డి గెలుపొందారు. వారికి పాఠశాల ఉపాధ్యాయులు స్వర్ణలత, ఉజ్మా బహుమతులు ప్రదానం చేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీస్తాయని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని సాయిబాబానగర్‌లోని గౌతమ్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన దివ్య, సనావుల్లా, విష్ణువినూత్నలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తిరుపతయ్య, నారాయణ, చెన్నయ్య, శాంతరాజ్, పూర్ణచంద్రుడు, సిద్ధిఖ్ పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

స్పందనకు వందనం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం సింగ్ కాలనీలో విద్యుత్తు నియంత్రికకు, పక్కనే విద్యుత్తు స్తంభానికి పిచ్చి మొక్కలు పాకి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ సమస్యపై ఈ నెల 10వ తేదీన 'ఈనాడు'లో 'అల్లుకున్న ప్రమాదం' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ అధికారులు సిబ్బందితో పిచ్చిమొక్కలను తొలగింపజేశారు.

ఆర్థిక అసమానతలు తగ్గాలి

మాట్లాడుతున్న మాండ్రశివానందరెడ్డి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ఆర్థిక అసమానతలు తగ్గాలని ముఖ్యమంత్రి పీ4 కార్యక్రమాన్ని తలపెట్టారని నంద్యాల పార్లమెంట్ బాధ్యుడు మాండ్రశివానందరెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న ప్రభుత్వ భవనంలో బుధవారం పీ4 కార్యాలయాన్ని ఎమ్మెల్యే గిత్తా జయసూర్యతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ..పీ4లో భాగస్వాములై సమాజంలోని బంగారు కుటుంబాలకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఆత్మకూరు: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎల్ఐసీ ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ పాండురంగనాయక్, కొత్తపల్లి ఎంఈవో నాగరాజు పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ బాలురోన్నత పాఠశాల మైదానంలో ఉపాధ్యాయుల డివిజన్ స్థాయి పోటీలను బుధవారం ప్రారంభించారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తున్న కార్మికుల సంక్షేమమే ధ్యేయమని పురపాలక కమిషనర్ బండి శేషన్న అన్నారు. పట్టణంలోని పొన్నాపురంలో బుధవారం కార్మికులతో మాట్లాడి పలు సమస్యలు తెలుసుకున్నారు. కార్మికులతో సహపంతి అల్పాహారం తీసుకుని వారి కుటుంబ వివరాలు, ఆరోగ్యం, కాలనీ సమస్యలు తదితర విషయాలపై చర్చించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మ, కార్యదర్శులు హారిక, మల్లిక, సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్మికులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న కమిషనర్ శేషన్న

ఈ వ్యర్థాలు.. అనారోగ్య సూచికలు

గడివేముల మండలంలోని గడిగరేవుల, తిరుపాడు, దుర్వేశి గ్రామాల పరిధిలో పదుల సంఖ్యలో చేపల చెరువులు ఉన్నాయి. చెరువుల్లో చేపలకు ఆహారంగా కోళ్ల వ్యర్థాలు వేస్తున్నారు. కోళ్ల వ్యర్థాలతో పెరిగిన చేపలను బహిరంగ మార్కెట్లో యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. మాంసం ప్రియులు కోళ్ల వ్యర్థాలతో పెరిగిన చేపలను తిని అనారోగ్యం పాలవుతున్నారు. కళ్లముందే ఈ దందా సాగుతున్నా అధికారుల పట్టనట్లు వ్యవహరిస్తుండడతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల వ్యర్థాలతో చేపలు పెంచకుండా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గడివేముల

నీరు వృథా.. కట్టడి పట్టదా

నంద్యాల పట్టణం బొగ్గులైన్‌లోని ప్రాథమిక పాఠశాల వద్ద నీరు వృథా అవుతోంది. కొన్ని నెలలుగా నీరు నిరుపయోగంగా పారుతున్నా.. మరమ్మతులు చేయించడం లేదు. నీరు నిలిచి విద్యార్థులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేయించి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ప్రమాదకరంగా వాల్వు

నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం నుంచి క్రాంతినగర్‌కు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన వాల్వు ప్రమాదకరంగా మారింది. పలు గ్రామాలకు ప్రధాన రహదారి కావడంతో ఈ దారి నిత్యం వాహనదారులతో రద్దీగా ఉంటుంది. రహదారి పక్కనే వాల్వు ఉండడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వాల్వును పక్కకు మార్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

సంక్షిప్త సమాచారం

నంద్యాల రైతునగరం: గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడానికి కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి బాబాఫకృద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండు చేశారు.

నంద్యాల గాంధీచౌక్: గుడిపాటిగడ్డలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో దనుర్మాసం సందర్భంగా బుధవారం భక్తులు సామూహిక విష్ణుసహస్రపారాయణం చేశారు.

నంద్యాల పురపాలకం: ములాన్‌పేట, మార్కెట్ ప్రాంతాల్లో పిచ్చికుక్క పలువురిపై దాడి చేసింది. ఓ బాలుడు గాయపడడంతో ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు.

నంద్యాల గాంధీచౌక్: నందమూరినగర్‌లోని కోదండరామాలయంలో పంచముఖ లక్ష్మీగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. మాలతో అలంకరించారు.

ఆత్మకూరు పట్టణం: పట్టణానికి చెందిన షేక్ హుసేన్‌బికి స్టేట్ బ్యాంకు ప్రధాన బ్రాంచి చీఫ్ మేనేజర్ అప్పాజీ రూ.2 లక్షల చెక్కు అందజేశారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి పాలసీ చేయించుకున్న దౌలత్‌బి మరణించడంతో బీమా చెక్కు తల్లి షేక్ హుసేన్‌బికి అందజేశామన్నారు.

ఆత్మకూరు: విద్యార్థులు చదువులో రాణించాలని ఆత్మకూరు మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ నూర్‌మహమ్మద్ అన్నారు. అమలాపురం ప్రాథమిక పాఠశాలలో గిరిజన విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

నంద్యాల రైతునగరం: గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చి వీబీ- జీ రామ్ జీ అనే పేరు పెట్టే బిల్లును కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రత్నమయ్య, నరసింహనాయక్ డిమాండు చేశారు. పట్టణంలోని సాయిబాబానగర్ కూడలిలో బుధవారం వ్యకాస, సీఐటీయూ నాయకులు బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు.

గోస్పాడు: ఆదర్శ పాఠశాలలో కేరీర్ ఫెస్ట్‌పై 21వ శతాబ్దపు నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఖాజాహుసేన్, కెరీర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ జిల్లెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యం మండలంలో యూఎఫ్ఎస్ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీవోలు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

గోపవరం(మహానంది): గోపవరం గ్రామానికి చెందిన ప్రహ్లాదుడు మధుమేహ వ్యాధితో బాధపడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు రూ.10వేల విలువైన నిత్యావసర వస్తువులు అందజేశారు.

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.హుసేన్‌బాషా చేతులమీదుగా అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లాఖాన్, షేక్ మదీనా పుస్తకాన్ని ఆవిష్కరించారు.

తిమ్మాపురం(మహానంది): ఎం.తిమ్మాపురంలో దాతల విరాళాలతో సుంకులాపరమేశ్వరీ ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు.

మిడుతూరు: మండల పరిషత్తు కార్యాలయంలో దేవనూరు గ్రామ కార్యదర్శి సుంకన్న సచివాలయ సిబ్బందికి కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు.

క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు

వినతిపత్రం అందజేస్తున్న సయ్యద్ సబిహా పర్వీన్, ఫయాజ్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20న నంద్యాలలో నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి సయ్యద్ సబిహా పర్వీన్, తెదేపా నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ తెలిపారు. పట్టణంలోని డానియల్‌పురం సెయింట్ జోసెఫ్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో నిర్వహించే వేడుకల ఏర్పాట్లను వారు బుధవారం పరిశీలించారు. అనంతరం పాఠశాల యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. మాజీ కౌన్సిలర్ కృపాకర్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం పరిధిలో భక్తుల కోసం నిర్మిస్తున్న వసతి గృహానికి భక్తులు రూ.3 లక్షలు విరాళం అందజేసినట్లు ఈవో రామకృష్ణ తెలిపారు. పాణ్యం మండలం గోనవరం గ్రామానికి చెందిన బండారు వెంకటసుబ్బయ్య ధర్మపత్ని వెంగమ్మల జ్ఞాపకార్థం ముని మనవడు నాగ మనోజ్ రూ.3 లక్షల విరాళాన్ని బుధవారం ఆలయ సిబ్బందికి అందజేశారు. దాతలను ఆలయ సిబ్బంది సన్మానించారు.

దాతలను సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

శ్రీకృష్ణ నామస్మరణతో సర్వపాప హరణం

నంద్యాల గాంధీచౌక్: శ్రీకృష్ణ నామస్మరణతో సర్వపాప హరణమని తితిదే బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత, ప్రవచన కర్త డాక్టర్ దివి హయగ్రీవాచార్యులు పేర్కొన్నారు. సంజీవనగర్ రామాలయంలో బుధవారం తితిదే దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో, భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, ప్రవచనాలను భక్తులకు వివరించారు.

బకాయిలు మంజూరు చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ బిల్లులు, బకాయిలతోపాటు పింఛనర్లకు ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వాలని జిల్లా ఏపీఎస్‌జీఆర్ఈఏ అధ్యక్షుడు యు.సుబ్బరాయుడు పేర్కొన్నారు. జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం బుధవారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. 70ఏళ్లు దాటిన సంఘం సభ్యులను సన్మానించారు. సంఘం గౌరవాధ్యక్షుడు బాలనాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం అందుకున్న విశ్రాంత ఉద్యోగులు

దైనందిని, కాలమానిని ఆవిష్కరణ

నంద్యాల పట్టణం: భారత న్యాయవాదుల సంఘం దైనందిని, కాలమానిని ఆవిష్కరించారు. నంద్యాల బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం సంఘం ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, నటరాజన్ విడుదల చేశారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

మహానంది: తిమ్మాపురం, గాజులపల్లె గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు ఈనెల 21న పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేసినట్లు డాక్టర్ భగవాన్‌దాస్, డాక్టర్ వెంకటరెడ్డి తెలిపారు. సిబ్బంది విధి విధానాలపై బుధవారం చర్చించారు.

పింఛనర్ల దినోత్సవం

మాట్లాడుతున్న లక్ష్మీదేవమ్మ

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణం పింఛనర్ల కార్యాలయంలో బుధవారం పింఛనర్ల దినోత్సవం నిర్వహించారు. స్థానిక కార్యాలయం వద్ద సంఘం అధ్యక్షుడు నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ట్రెజీ అధికారిణి లక్ష్మీదేవమ్మ హాజరై ప్రసంగించారు. విశ్రాంత ఉద్యోగులు, సంఘం నాయకులు ఈశ్వరయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

నంద్యాల గ్రామీణం: ప్రతి సభ్యుడు జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ లోపల లైఫ్ సర్టిఫికేట్ అందజేయాలని అసిస్టెంట్ ట్రెజరీ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని నిశ్శాంత్‌భవనంలో పింఛనర్ల సంఘం అధ్యక్షుడు రామసుబ్బయ్య అధ్యక్షతన అఖిల భారత పింఛనర్ల దినోత్సవం నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి మేకల లింగస్వామి తదితరులు మాట్లాడారు.

భాజపా జాతీయ అధ్యక్షుడి ఎంపికపై హర్షం

ఆత్మకూరు పట్టణం: భాజపా జాతీయ వర్కింగ్ అధ్యక్షులుగా నితిన్ నబిన్ ఎంపికపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు భాజపా సీనియర్ నాయకులు విశ్వరూపాచారి, మౌలిబాషలు బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ..కష్టపడి పనిచేసే కార్యకర్తలకు భాజపా తప్పకుండా గుర్తింపునిస్తుందన్నారు. నాయకులు వెంకట రమణ, మండల మాజీ అధ్యక్షుడు సాంబశివగౌడు, నూర్‌మహ్మద్ పాల్గొన్నారు.

ఆత్మకూరు అర్బన్ సీఐగా మహేశ్వర్‌రెడ్డి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు అర్బన్ సీఐగా మహేశ్వర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఓర్వకల్లు ఔట్ చెక్‌పోస్టులో సీఐగా విధులు నిర్వర్తిస్తూ.. బదిలీపై వచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కానిస్టేబుళ్లు, ప్రముఖులు ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

దివ్యాంగులకు సేవా కార్యక్రమం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా దివ్యాంగులకు నంద్యాల వైద్యులు సేవా కార్యక్రమం చేపట్టారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం వైద్యులు డా.రాకేష్‌రెడ్డి, అనిల్‌కుమార్, భార్గవర్ధన్‌రెడ్డి, పెసల అశోక్‌లు దివ్యాంగులకు చక్రాల కుర్చీలు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. ఆ సంఘం గౌరవాధ్యక్షుడు డా.రవికృష్ణ, అధ్యక్షుడు రమణయ్య పాల్గొని మాట్లాడారు. వైద్యులను సంఘం తరపున సన్మానించారు.

వైద్యులను సన్మానించిన దివ్యాంగులు

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ మొయినుద్దీన్ అన్నారు. వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఓసా సభ్యులు సుల్తాన్ మొహిద్దీన్, ఉపాధ్యాయులు షహనాజ్ బేగం, శేషశయనశర్మ, సుబ్బయ్య, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు, న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించినట్లు మండల విద్యాధికారి మల్లికార్జున నాయక్ తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రదర్శనలను ఆయన పరిశీలించారు. ఈనెల 19న జిల్లాస్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్‌లో ఆ నమూనాలను పంపనున్నట్లు తెలిపారు.

మిడుతూరు: ఇంటి నమూనాను ప్రదర్శిస్తున్న బాలికలు

వ్యక్తి ఆత్మహత్యపై విచారణ

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గువ్వలకుంట్ల గ్రామంలో మంగళవారం నిప్పంటించుకొని దేవదాసు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై బుధవారం ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్, ఆత్మకూరు గ్రామీణ సీఐ సురేశ్‌కుమార్ విచారణ చేపట్టారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఆరా తీశారు. ఎస్సై జయశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్తు తీగల చోరీ

గడివేముల, న్యూస్‌టుడే : మండలంలో విద్యుత్ మోటర్ల వద్ద తీగలు చోరీ యథేచ్ఛగా సాగుతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. మంగళవారం రాత్రికే బొల్లవరం రహదారిలో సుమారు 20 మోటర్లకు చెందిన తీగలను చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు చెప్పారు. అధికారులు చర్యలు తీసుకొని తీగల దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కృష్ణారెడ్డి, ఆదిరెడ్డి, హరీష్‌బాబు, కరుణమ్మ, రామయ్య, తిరుపతిపై ఎస్సీ, ఎస్టీ కేసుతోపాటు 420, 406, 506 పలు సెక్షన్లు నమోదయ్యాయి. నూనెపల్లెకు చెందిన బాధితురాలు గోవిందమ్మ ఫిర్యాదు మేరకు కోర్టు ఎండోర్స్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సైక్లింగ్‌లో దూకుడు

■ జాతీయ స్థాయిలో రాణిస్తున్న బాలిక

ఆత్మకూరు, న్యూస్‌టుడే: చిన్నప్పుడు స్నేహితులతో కలిసి సైకిల్ తొక్కుతూ క్రమంగా దానిపై అభిరుచి ఏర్పడింది. ఆమె ఆసక్తిని గమనించిన తల్లి, వ్యాయామ ఉపాధ్యాయుడు అండగా నిలిచారు. పట్టుదలతో సైక్లింగ్ సాధన చేస్తూ.. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ప్రశంసలు అందుకుంటున్నారు మౌలాబీ.

తల్లి, వ్యాయామ ఉపాధ్యాయుడి ప్రోత్సాహం

పాములపాడు మండలం బానుముక్కల గ్రామానికి శ్రీనివాసులు, జనావి దంపతుల కుమార్తె మౌలాబీ. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. చిన్నప్పటి నుంచే సైక్లింగ్‌పై మక్కువ ఏర్పడింది. తండ్రి తన మూడేళ్ల వయసులోనే చనిపోయినప్పటికీ తల్లి మౌలాబీని ప్రోత్సహించారు. పదో తరగతి చదువుతున్నప్పుడు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు దేవానంద్ ప్రత్యేక శిక్షణ అందించారు. దీంతో సైక్లింగ్‌లో తన సత్తా నిరూపిస్తూ.. పతకాల పంట పండిస్తోంది.

ప్రతిభ చూపి పేరు తీసుకువస్తా: మౌలాబీ

చిన్నప్పటి నుంచి సైక్లింగ్ అంటే ఇష్టం. తల్లి, వ్యాయామ ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో నైపుణ్యం సాధించాను. నల్లమల సమీప ఆత్మకూరు ప్రాంతం నుంచి జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వంగా, ఆనందంగా ఉంది. అక్కడ ప్రతిభ చూపి కళాశాలకు, మా ప్రాంతానికి మంచి పేరు తీసుకువస్తాను.

సాధించిన విజయాలు

- 2024లో జిల్లా స్థాయి సైక్లింగ్ అండర్- 17 బాలికల విభాగం పోటీల్లో సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచింది. 8 కి.మీల దూరం పోటీల్లో మొదటి స్థానం దక్కించుకుంది.
- విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది.
- ఈ ఏడాది అండర్ -17 విభాగంలో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థాయిలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.
- వచ్చేఏడాది జనవరి 9వ తేదీన ఝార్ఖండ్‌లో జరిగే పోటీల్లో పాల్గొననుంది.

అర్హులకే ప్రభుత్వ పథకాలు

బుక్కాపురం(మహానంది): అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలని డిప్యూటీ ఎంపీడీవో భార్గవీలత పేర్కొన్నారు. బుక్కాపురంలో ఐకేపీ మండల ఐక్య పొదుపు భవనంలో వీఆర్వోలు, జూనియర్ లైన్‌మెన్లు, సర్వేయర్లు, మహిళా పోలీసులకు కుటుంబ సర్వేపై శిక్షణ ఇస్తున్నారు. శిక్షణలో బుధవారం ఆమె మాట్లాడుతూ..జనవరి 12వ తేదీ వరకు సర్వే కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సంజీవ, రీసోర్స్‌పర్సన్‌లు నాగేంద్ర నాయక్, చంటి పాల్గొన్నారు.

వంట మనిషి కావలెను
ఇంట్లో వంట చేయడానికి ఆడ మనిషి కావలెను. వెజ్ & నాన్‌వెజ్ అన్నిరకాల వంటలు వచ్చివుండాలి.
శివ, పద్మావతి నగర్, నంద్యాల. Cell: 79955 32221

16వ వర్ధంతి
యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది, కీర్తనలు 116:15
మమతానురాగాల మధురిమలై మాకు స్ఫూర్తిదాతగా నిలిచి అనురాగ స్మృతులు మిగిల్చి నేటికి 16 సం॥లు గడిచినా మీ మధుర స్మృతులు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ....
కీ॥శే॥శ్రీమతి కె.జి.యం. ప్రేమకుమారి గారు B.Sc. B.Ed., స్కూల్ అసిస్టెంట్, నంద్యాల. మరణం: 18.12.2009
భర్త: జి.ఏసయ్య, M.A. M.Ed., రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్
కుమారులు: ప్రభుతేజ B.Tech, Software Engineer
డా॥ ప్రణయ్‌తేజ, M.B.B.S.,
కుమార్తె: డా॥ దివ్య మానస M.B.B.S., MD

(c) eenadu

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

ప్రతిభ చూపారు.. బహుమతులు సాధించారు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: క్విజ్ పోటీలతో విద్యార్థుల్లో ఏకాగ్రత మెరుగుపడటంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ప్రిన్సిపల్ మేరీ చార్లెస్ పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు శ్రీసాయి పాఠశాలలో క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ఎస్.అఖిల్(పదో తరగతి), ఎస్.వయాజ్(ఎనిమిదో తరగతి), పి.అజయ్ రెడ్డి(తొమ్మిదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు వైస్ ప్రిన్సిపల్ ఎలిజబెత్, ఉపాధ్యాయులు సలాహుద్దీన్, చంద్రశేఖర్, అంజనయ్య, రమేశ్‌కుమార్, రంగస్వామి, సర్దార్లు బహుమతులు అందజేశారు.

ఈ నెల 18న శిల్పులకు సామగ్రి పంపిణీ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలోని శిల్పులకు ఈ నెల 18వ తేదీన ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు సంస్థ ఎండీ ఎం.విశ్వ తెలిపారు. 50 మంది శిల్పులకు ఒక్కొక్కరికి రూ.10 వేల విలువైన పరికరాలను పంపిణీ చేయనున్నామన్నారు. కార్యక్రమాన్ని ఎంపీ నగరంలోని సాయి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామన్నారు.

ఇసుమంతైనా భయం లేదు!

నిత్యం టిప్పర్ల ద్వారా రవాణా

నిఘా విభాగం: ఇసుక అక్రమార్కులకు ప్రధాన వనరుగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం రీచ్‌ల ద్వారా ఇసుక అందజేస్తుంటే, దాన్ని అక్రమార్కులు అడ్డదారుల్లో తరలిస్తున్నారు. ప్రభుత్వం పారదర్శకంగా గృహ నిర్మాణదారులకు ఇసుక అందించాలని ఆదేశాలు ఉన్నా వాటిని అక్రమార్కులు బేఖాతరు చేస్తున్నారు. ధరలు ఊర్ధ్వముఖం పడుతుండటంతో ప్రజలు కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు.

అక్రమదందా ఇసుకాసురులకు మాత్రం కాసుల పంట కురిపిస్తోంది. టిప్పర్ల ద్వారా పెద్దఎత్తున రాత్రి సమయంలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తాడిపత్రి, నెల్లూరు,


ధరణి టౌన్‌షిప్‌లో నిల్వ చేసిన ఇసుక

కర్నూలు తదితర ప్రాంతాల నుంచి టిప్పర్ల ద్వారా సరఫరా చేసి ఒకచోట నిల్వ చేసుకుని ట్రాక్టరు రూ.4,500 నుంచి రూ.4,800 వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉచిత ఇసుక యార్డు లేకపోవడంతో అదే అదనుగా చేసుకుని కొంత మంది ఇసుక యార్డులను ఏర్పాటు చేసుకొని నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

పట్టని అధికార యంత్రాంగం

బేతంచెర్ల పట్టణంలో ధరణి టౌన్‌షిప్ కాలనీలో సుమారు పది చోట్ల ఇసుక అక్రమ నిల్వలు ఉన్నాయి. తాడిపత్రి, నెల్లూరు నుంచి టిప్పర్ల ద్వారా 25 నుంచి 32 టన్నుల లారీల్లో తరలించి స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకొని అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరికొందరు పట్టణంలోనే అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగం అధికారులకు కనిపిస్తున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో వెల్దుర్తి, కర్నూలు నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తెచ్చి పట్టణంలో విక్రయిస్తుండగా పోలీసుల జోక్యం వారు మానేశారు.

◆ బేతంచెర్ల పట్టణంలో నిత్యం పది టిప్పర్లకు పైగా ఇసుక తాడిపత్రి, నెల్లూరు, కర్నూలు తదితర ప్రాంతాల నుంచి ఇసుకను తరలించి స్టాక్‌పాయింట్లో నిల్వ చేసుకొని అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టరు ఇసుక రూ.4500 నుంచి రూ.4800, టిప్పరు ఇసుక సుమారు రూ.25 వేల ప్రకారం కొనుగోలు చేసి అధిక మొత్తంలో విక్రయిస్తున్నారు. ఈ లెక్కన రూ.లక్షల్లో వ్యాపారం సాగుతోంది.

◆ తాడిపత్రి నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలకు యథేచ్ఛగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. నవంబరులో ప్యాపిలి పోలీసులకు సమాచారం రావడంతో అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

చెర్లుపల్లి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రతతో రోగాలు దరిచేరవని డా.మధుమౌనిక తెలిపారు. బనగానపల్లి మండలం చెర్లుపల్లి గ్రామంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా.మధుమౌనిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న విద్యార్థులకు ఉచితంగా మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు మధుమౌనిక

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లి: 80085 73763

బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లెతండా గ్రామంలో నీటి ట్యాంకు అపరిశుభ్రంగా మారింది. - నానానాయక్, బాచేపల్లె తండా.

✔: పరిశీలించి ట్యాంకు శుభ్రం చేయిస్తాం. - అశ్విన్, ఈవోపీఆర్డీ.

బనగానపల్లి (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: గ్రామం బస్టాండు ప్రాంతంలో మురుగు రహదారిపై నిలవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - చందు, బీరవోలు.

✔: గ్రామంలోని సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. - నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.

సంజామల, న్యూస్‌టుడే: ?: ముదిగేడు గ్రామంలో కల్వర్టు లేకపోవడంతో ప్రధాన రహదారిపైనే మురుగు నిలుస్తోంది. - బాషా, ముదిగేడు.

✔: నిధులు మంజూరైతే కల్వర్టు నిర్మిస్తాం. - సాల్మన్, ఎంపీడీవో, సంజామల.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో ఉన్న సచివాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి. - సులోచన.

✔: విషయాన్ని పంచాయతీరాజ్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - సాలమ్మ, సర్పంచి, శిరివెళ్ల.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: నెహ్రూనగర్‌లోని వీధుల్లో కాల్వలను శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వస్తోంది. - వెంకట్రామయ్య, నెహ్రూనగర్.

✔: కాల్వల్లోని వ్యర్థాలను సిబ్బందితో తొలగించి పరిశుభ్రం చేయిస్తాం.

?: పాతబస్టాండు గాంధీ సర్కిల్‌కు సమీపంలో కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోయింది. - నారాయణస్వామి, పాతబస్టాండు.

✔: చెత్తాచెదారాన్ని సిబ్బందితో తొలగిస్తాం.

(పై రెండు సమస్యలకు శానిటరీ ఇన్‌ఛార్జి అధికారి సునీల్ సమాధానాలు ఇచ్చారు)

వృథాగా గోదాము.. వినియోగిస్తే మేలు

బనగానపల్లి సమీపంలోని రవ్వలకొండపై భానుముక్కల సహకార సొసైటీ సంఘం కోసం ఏర్పాటు చేసిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాము నిరుపయోగంగా మారిపోయింది. సుమారు రూ.కోటితో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన గోదాము కొండపై దిష్టిబొమ్మలా మారిపోయింది. ఊరికి దూరంగా ఉండటంతో అక్కడికి వెళ్లేందుకు రైతులు విముఖత చూపుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు ఉపయోగపడే విధంగా గోదామును వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, బనగానపల్లి

పశు సంచారం.. ప్రాణసంకటం

బేతంచెర్ల పట్టణంలో పాతబస్టాండు నుంచి కొత్త బస్టాండు వరకు ప్రధాన రహదారిపై నిత్యం పశువులు ఇరువైపులా అడ్డదిడ్డంగా సంచరిస్తున్నాయి. దీంతో వాహన రాకపోకలతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. పశువులు రోడ్డుపైన పడుకోవడం, నిలబడి ఉండటం, పోట్లాడుకోవడంతో ప్రమాదాలు జరిగి పలువురు గాయాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై ఆవులు సంచరించకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

పెరిగిన పొదలు.. ప్రజల అవస్థలు

యర్రగుంట్ల గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాలువపై ముళ్లపొదలు పెరిగి అపరిశుభ్రత నెలకొంది. దీంతో సమీప కాలనీలోని ప్రజలు అపరిశుభ్రత, దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. దోమలు పెరిగి రాత్రి వేళల్లో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ అధికారుల దృష్టి సారించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, యర్రగుంట్ల (శిరివెళ్ల)

పంట కాల్వ.. వ్యర్థాలకు నిలయం

అవుకు జలాశయం పరిధిలోని ప్రధాన పంట కాల్వ మురుగు కూపంగా మారింది. పాలేరు తూము నుంచి నిరంతరం 50 క్యూసెక్కుల మేర నీటి ప్రవాహం సాగుతోంది. పొలాలకు వెళ్లాల్సిన నీటి కాల్వలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో పూడిక పేరుకుని పోయింది. దీంతో నీటి ప్రవాహం సాగటం లేదు. వాస్తవాలు తెలిసినా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు వాపోయారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. – న్యూస్‌టుడే, అవుకు

క్రికెట్‌లో విద్యార్థి ప్రతిభ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు ఎంపికైన హేమంత్‌నాయక్‌ను డీఈవో జనార్దన్‌రెడ్డి అభినందించారు. బుధవారం ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హేమంత్‌నాయక్ క్రికెట్‌లో ఆణిముత్యంగా మారాడన్నారు. సౌత్ జోన్ పోటీల్లోనూ అద్భుతంగా రాణించి ఉత్తమ ఫాస్ట్‌బౌలర్ ఘనత సాధించాడన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

హేమంత్‌నాయక్‌ను అభినందిస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

విధుల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులు విధులను నిర్వహించే సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించాలని ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్‌ఈ సుధాకర్ అన్నారు. బుధవారం ఆయన ఆళ్లగడ్డ ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం ఏడీఈ కార్యాలయంలో ఉద్యోగులు, కార్మికులతో మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా రైతులకు విద్యుత్తు అందించే విషయంలో అలసత్వం చూపకూడదన్నారు.

ఉద్యోగులకు సూచనలు ఇస్తున్న ఎస్‌ఈ సుధాకర్

పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

సంజామల, న్యూస్‌టుడే: వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించటం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని ఎంఈవో ఈశ్వరయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

తవిశికొండ(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండల పరిధిలోని తవిశికొండ గ్రామానికి చెందిన ఎం.మహేష్(26) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మహేష్ సోమవారం ద్విచక్ర వాహనంపై బేతంచెర్లకు వస్తుండగా వెంకటగిరి గ్రామం మలుపు వద్ద వాహనం అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుని పోయింది. గాయపడిన మహేష్‌ను వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యార్థి అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి బుధవారం తెలిపారు. కోవెలకుంట్లలోని సంతపేటకు చెందిన మహీధర్ ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 16న పాఠశాలకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో విద్యార్థి మేనమామ మధుసూదన్ ఫిర్యాదు చేశారన్నారు.

సంక్షిప్త సమాచారం

సంజామల, న్యూస్‌టుడే: పేరుసోముల జడ్పీ పాఠశాలలో 1999-2000 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు రూ.20వేల విలువ చేసే మైక్‌సెట్‌ను విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావుకు అందించారు. వెంకటేశ్వర్లు, గంగరాజు పాల్గొన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని సెయింట్ యాన్స్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సిసిలీ ఆధ్వర్యంలో చెడు వ్యసనాల నివారణపై పురవీధుల్లో విద్యార్థులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఎస్సై తిరుపాల్, ఏఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల జన్మదిన వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.హుస్సేన్ బాషా, పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్‌మజీద్ పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: తారకరామనగర్‌కు చెందిన లారీ డ్రైవర్ ప్రసాద్(60) గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, శివరాం నివాళి అర్పించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖ ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్యాధికారి ముఖేష్‌కుమార్ పేర్కొన్నారు. పీహెచ్‌సీలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు బుధవారం సమావేశం నిర్వహించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ విజయశ్రీ పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బందితో తహసీల్దార్ బుధవారం సమావేశం నిర్వహించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: స్థానిక సంజీవనగర్ కాలనీకి చెందిన బాలిక వై.మానస(13) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలో ఎనిమిదేళ్లుగా రక్తదాన శిబిరాలతో ఎంతో మందికి అత్యవసర సమయంలో రక్తం అందేలా చేసిన మహమ్మద్ హుస్సేన్‌ను ప్రజా సంఘాల జేఏసీ సభ్యులు బుధవారం సన్మానించారు. బీరువాల బాషా, నిజాముద్దీన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరంలో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరుతూ రుద్రవరం ఒకటో సచివాలయం ముందు నిరసన చేశారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో ఏకీకృత కుటుంబ సర్వేపై సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని యోగా గురువు తిరుమలయ్య తెలిపారు. తెలుగుపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం యోగా అవగాహన కల్పించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: నంద్యాలలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ తదితరులు బుధవారం తెలిపారు.

భక్తులకు మెరుగైన సేవలు

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలీయ సంఘం సభ్యులు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలంలో పద్మశాలీయ అన్నదాన సత్రం సంఘం నూతన కాలమానిని ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆవిష్కరించారు. అహోబిలం బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక, కల్యాణోత్సవం, 2026వ సంవత్సరం కాలమానిని ఆవిష్కరించి సంఘ సభ్యులకు అందజేశారు. అహోబిలానికి వచ్చే భక్తులకు సత్రంలో మెరుగైన సేవలందించాలని సంఘ సభ్యులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో యర్రనాగు పద్మనాభుడు, సభ్యులు పాల్గొన్నారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: అహోబిలంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ నిత్య అన్నదాన సత్రం 2026 సంవత్సర కాలమానిని బలిజ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం జయప్రదం చేయండి

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లిలో ఈ నెల 21న జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్వహణ సమితి అధ్యక్షుడు గాలి మద్దిలేటిరెడ్డి కోరారు. పట్టణంలో బుధవారం కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. స్థానిక జీఎంఆర్ ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు సభ ఉంటుందని తెలిపారు. బనగానపల్లి ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టి.ఆర్.జగన్నాథరెడ్డి, శ్రీరామసుబ్రహ్మణ్యం, నాగిరెడ్డి, టంగుటూరి శీనయ్య పాల్గొన్నారు.

ఇళ్ల వద్ద కరపత్రాలు పంచుతున్న నాయకులు

ఆధ్యాత్మికం

కొనసాగుతున్న చండీయాగం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో రెండో రోజు చండీయాగం కొనసాగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి ఇందిరమ్మ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. చండీయాగం సందర్భంగా చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఇందిరమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ధ్రువపత్రాలు అందించారు.

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ధనుర్మాస పూజలు నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త పాతాళం సుబ్బారావు తెలిపారు. ఈ పూజలో మాలధారులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో ప్రయోజనం

అవుకు, న్యూస్‌టుడే: అవుకు జలాశయం పరిధిలో రబీ పంటగా వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని వ్యవసాయశాఖ కోవెలకుంట్ల ఏడీఏ సుధాకర్ సూచించారు. ఆయన స్థానిక వ్యవసాయ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. శనగ పంట పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని, రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఏవో ఖలీమున్నీసా, ఆత్మ బీటీఎం హరిబాబు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ ఇందిరమ్మ

బనగానపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ముందుకు పోవాలని సూచించారు. అలాగే పట్టణంలో ప్లాస్టిక్ నివారణ కోసం తాము చేస్తున్న ప్రయత్నానికి మద్దతు ఇవ్వాలన్నారు.

ఉపఖజానా అధికారి బాధ్యతల స్వీకరణ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ ఇన్‌ఛార్జి ఎస్టీవోగా గోపీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఈయనకు ఆళ్లగడ్డ బాధ్యతలు అప్పగించారు. ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయంలో అవకతవకలకు బాధ్యులను చేస్తూ ఇప్పటికే ఎస్టీవో సుశీల, కర్నూలు ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న వెంకట్రామయ్య, నంద్యాల జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ సహాయకురాలిగా పనిచేస్తున్న పద్మలత ఖజానా శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఫజుల్ రహిమాన్ కోరారు. బేతంచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో వైద్యులు అలీమ్, తస్లీమా ఆధ్వర్యంలో పోలియో వ్యాక్సిన్ కార్యక్రమ బ్యానర్లను విడుదల చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు వేయించాలని, ఇందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

ఏకీకృత కుటుంబ సర్వేపై అవగాహన

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

చాగలమర్రి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేతో రానున్న రోజుల్లో ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని ఎంపీడీవో తాహీర్‌హుసేన్ తెలియజేశారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో ఏకీకృత కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ, ప్రయోజనాలు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ ఎస్ఎండీ హరుణ్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సువర్ణలక్ష్మి, ఏఈ మధుతేజరెడ్డి, సిబ్బంది మధుకుమార్ పాల్గొన్నారు.

సంజామల, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి వ్యక్తి వివరాలను పక్కాగా సేకరించాలని ఎంపీడీవో సాల్మన్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించి సర్వేలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు విషయాలు వెల్లడించారు. ఈ నెల 18 నుంచి సర్వే ప్రారంభమవుతుందన్నారు.

సమష్టి కృషితోనే పురోగతి సాధ్యం

డోన్ పట్టణం: సమావేశంలో మాట్లాడుతున్న దత్తాత్రేయశర్మ

ఆళ్లగడ్డ: కార్యక్రమంలో మాట్లాడుతున్న దస్తగిరిరెడ్డి

పింఛనర్లు సమష్టిగా ఉంటేనే సంఘం పురోగతి వైపు నడుస్తుందని పలువురు విశ్రాంత ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. జాతీయ పింఛనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో నాయకులు, సభ్యులు వేడుకలను నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులకు వైద్య బిల్లులు పొందడంలో ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉన్నాయని, జీవన పత్రాల సమర్పణను సులభతరం చేయాలని ఈ సందర్భంగా పలువురు కోరారు. – ఆళ్లగడ్డ, డోన్ పట్టణం, బనగానపల్లి, కోవెలకుంట్ల, చాగలమర్రి, అవుకు, బేతంచెర్ల, కొలిమిగుండ్ల, సంజామల, ప్యాపిలి.

చాగలమర్రి పట్టణంలో..

నిధులు దండిగా.. ప్రగతి మెండుగా

శివారులో శరవేగంగా అభివృద్ధి పనులు

▶ పట్టణ శివారులోని నాయీ బ్రాహ్మణ కాలనీలో గతంలో రోడ్డు సౌకర్యం లేక కాలనీ వాసులు అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.14 లక్షలు ఖర్చు చేసి సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు.

▶ ఎల్ఎం కాంపౌండ్ నుంచి సెయింట్ యాన్స్ స్కూల్ వరకు గోతులమయంగా ఉన్న రహదారి పనులను పూర్తి చేశారు.

▶ శివారు కాలనీగా ఉన్న బాలాజీ నగర్‌లో సీసీ రోడ్డు పూర్తి చేశారు.

▶ ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురైన శోభానాగిరెడ్డి కాలనీలో సైతం రహదారులు వేశారు.

▶ వీవర్స్ కాలనీలో రెండు వీధుల్లో సీసీ రోడ్లు వేశారు.

▶ పలిన గ్రామానికి పి.చింతకుంటలో రూ.14లక్షలతో రహదారులు వేస్తున్నారు.

నాయీ బ్రాహ్మణ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పురపాలికలో శివారు కాలనీ అభివృద్ధే లక్ష్యంగా పనులు సాగుతున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర మంత్రి పి.నారాయణ మంజూరు చేసిన అభివృద్ధి నిధులను సద్వినియోగం చేస్తూ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నారు. ఈ మేరకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులతో..

▶ ఆళ్లగడ్డ పురపాలికకు 2022-24 మధ్య కాలానికి 15వ ఆర్థిక సంఘం కింద రూ.2,03,51,317 నిధులు రాగా అందులో రూ.1,70,01,317 నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులు పూర్తి చేశారు. మరో రూ.33 లక్షల విలువైన పనులు కొనసాగుతున్నాయి. రూ.3 కోట్ల నిధులతో ఇప్పటికే రూ.1.60 కోట్లకు సంబంధించిన పనులకు టెండర్లు పిలిచారు. కౌన్సిల్ ఆమోదంతో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. ఇంకో రూ.1.40కోట్ల నిధుల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

▶ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పర్యవేక్షణలో రోడ్డు వేస్తే ఎంత మందికి, ఎన్ని వీధుల వారికి, ఎన్ని నివాసాల వారికి ప్రయోజనం ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. అధిక మందికి రోడ్డు వేయడం ద్వారా ఉపయోగం ఉందంటేనే రహదారి నిర్మిస్తున్నారు.

వందశాతం సద్వినియోగం

– సద్దాం, ఇన్‌ఛార్జి ఏఈ, ఆళ్లగడ్డ పురపాలిక

అందుబాటులో వచ్చిన నిధులను వందశాతం సద్వినియోగం చేసేలా పనులు చేస్తున్నాం. ఎక్కడ అవసరమో అక్కడే రహదారులను వేయాలని ఎమ్మెల్యే సూచనలను పాటిస్తూ, ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. పురపాలక మంత్రి పి.నారాయణ మంజూరు చేసిన రూ.3 కోట్లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేస్తున్నాం.

(c) eenadu

జిల్లాలో 41 ఫ్యాక్షన్ గ్రామాలు

మండలిక్కల్లు గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు

రెంటచింతల: జిల్లాలో ఫ్యాక్షన్ గ్రామాలు 41 ఉన్నట్లు ఎస్పీ కృష్ణారావు స్పష్టం చేశారు. ఇటీవలే మండలిక్కల్లో వైకాపా నేతలపై ప్రత్యర్థులు కర్రలతో దాడి చేసిన నేపథ్యంలో ఎస్పీ బుధవారం రాత్రి పర్యటించారు. గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండలిక్కల్లో 1980లో హత్యలు, మర్డలు జరిగాయని గుర్తుచేశారు. అప్పట్నుంచి పోలీసు రికార్డుల్లో సమస్యాత్మక గ్రామంగా నమోదైందన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసమైనా తగాదాలు మానుకోవాలని గ్రామస్థులకు సూచించారు. రౌడీషీటరుగా పేరు పోలీసు రికార్డుల్లో ఎక్కితే తొలగించడం చాలా కష్టమన్నారు. మర్డలు జరిగితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలన్నారు. వైకాపా పాలనలో గ్రామంలో జరిగిన వివాదాలు పలువురు గ్రామస్థులు ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. గురజాల డీఎస్పీ జగదీష్, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులా?

పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌తో ఫోన్‌ఇన్ నేడు

ఈనాడు మీతోడు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారా? తేమ శాతం విషయంలో సందేహాలున్నాయా? నాణ్యమైన ధాన్యానికి కూడా మద్దతు ధర లభించడం లేదా? కొనుగోలు కేంద్రాల్లో మీకేమైనా సమస్యలు ఎదురవుతున్నాయా? మంచి ధర రావాలంటే ఏం చేయాలి? తదితర విషయాలను పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నారదముని దృష్టికి తీసుకొచ్చే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు ఫోన్ చేస్తే చాలు ఆయన సమాధానాలు ఇస్తారు. సందేహాలను నివృత్తి చేస్తారు.

77029 90280 | తేదీ: గురువారం 18-12-25 | సమయం: ఉదయం 11.30 నుంచి 1 గంట వరకు

ఇక కొత్త పంచాయతీలు

శ్రీనివాసనగర్ (నరసరావుపేట వ్యవసాయం), శావల్యాపురం, న్యూస్‌టుడే: పంచాయతీల పునర్ వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. దీంతో కొత్త పంచాయతీలు ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఏళ్లుగా ఉన్న పల్లె ప్రజల కల సాకారమయ్యే అవకాశం వచ్చింది. వచ్చే ఏడాది ఏప్రిల్ రెండో తేదీ నాటికి ప్రస్తుత పాలక వర్గాల గడువు తీరనున్న నేపథ్యంలో పాత వాటితో పాటు కొత్తవాటికి ఎన్నికలు నిర్వహించనున్నారు.

గంటావారిపాలెం ప్రధాన రహదారి

జిల్లాలో మండలాలు: 28
గ్రామపంచాయతీలు: 526

ఇవీ మార్గదర్శకాలు..

మండల పరిధిలోనే మార్పులు చేస్తారు. ప్రస్తుత పాలక వర్గాల తీర్మానం కూడా చేయాలి. మండలానికి చెందిన శివారు పంచాయతీని మరో మండలంలో కలపడం వేరు చేయడం కుదరదు. పాలక వర్గాలు లేని పంచాయతీల్లో ప్రత్యేకాధికారి గ్రామసభ ద్వారా తీర్మానిస్తారు. ఆయా తీర్మానాలను ఉన్నతాధికారులకు అందజేయాలి.

నూతన పంచాయతీల ప్రతిపాదిత గ్రామాలు

జిల్లా వ్యాప్తంగా 15 నూతన పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. నరసరావుపేట డివిజన్ పరిధిలో 10 పంచాయతీలు, సత్తెనపల్లి డివిజన్‌లో రెండు, గురజాల డివిజన్ పరిధిలో మూడు నూతన పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయి. ఈపూరు మండలంలో శ్రీనగర్, నల్లెంద తండా, దూస్సాన్‌పేట తండా, కొచ్చర్ల, నూజెండ్ల మండలంలో దాట్లవారిపాలెం, తంగిరాల, బొల్లాపల్లి మండలంలో వెంకట తండా, శావల్యాపురం మండలంలో గంటావారిపాలెం, యడ్లపాడు మండలంలో బోయపాలెం అండ్ ఉప్పరపాలెం, సంగం గోపాలపురం, గురజాల మండలంలో సమాధానపేట, జగన్నాథపురం అండ్ రామాపురం, అంజనపురం, అచ్చంపేట మండలంలో బాలాజీ నగర్ తండా, మాచర్ల మండలంలో కొండవీటి గన్నయ్య ఎస్సీ కాలనీ ఉన్నాయి.

ప్రతిపాదనలు ఇలా..

నూతన పంచాయతీ ఏర్పాటు కావాలంటే గ్రామంలో జనాభా, వనరులు, ప్రస్తుత పంచాయతీకి ప్రతిపాదిత గ్రామానికి మధ్య దూరం, రెవెన్యూ సర్వే నంబర్ల విభజన తదితర అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు. ప్రజల వినతుల స్వీకరణతో పాటు కొత్త వాటికి ప్రతిపాదనలు కోరుతూ జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి ఎంపీడీవోలకు ఆదేశాలు వెళ్లాయి. ఈనెల 20వ తేదీ లోగా ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు జారీ చేశారని డీపీవో నాగేశ్వరనాయక్ తెలిపారు.

నేనొస్తే రూ.వెయ్యి.. మీరొస్తే రూ.500

కొందరు పశు వైద్యుల తీరిది

వెల్దుర్తి, మాచర్ల, న్యూస్‌టుడే

ఇటీవల మాచర్ల పట్టణానికి చెందిన ఓ రైతుకు చెందిన గేదెకు ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తాయి. దాంతో ప్రభుత్వ పశువైద్య సిబ్బందిని సంప్రదించగా. ఇంటికి వచ్చి గేదెకు వైద్య సేవలు అందించి రూ.3 వేలు వసూలు చేశారు.

గొర్రెలు, మేకలకు టీకా వేసిన ప్రతిసారి ఒక్కో జీవానికి రూ.30 నుంచి రూ.50 చొప్పున వసూలు చేస్తున్నట్లు మాచర్ల మండలంలోని పశువైద్య సిబ్బందిపై ఆరోపణలు ఉన్నాయి. మూగజీవాలు జబ్బుల బారిన పడి, వైద్యం అందించాల్సి వస్తే సిబ్బంది అడిగినంత ఇవ్వాల్సిందేనని రైతులు చెబుతున్నారు.

వెల్దుర్తి మండలంలోని ఓ గ్రామానికి చెందిన గేదె ప్రసవ సమయంలో సిబ్బంది తెలిసీతెలియని వైద్యం చేయడంతో చనిపోయింది. పశువులకు ఏ వ్యాధి వచ్చినా అతడిచ్చే మందు వాము పొడి. దానివల్ల విరేచనాలు వచ్చి దూడలు మృత్యువాత పడిన సందర్భాలు ఉన్నాయి.

ప్రభుత్వపరంగా ఉచితంగా సేవలందించాల్సిన పశువైద్యులు, సిబ్బంది కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. కదల్లేని పశువులకు వైద్యం అందించేందుకు ఇంటి వద్దకు వస్తే రూ.వెయ్యికిపైగా డిమాండు చేస్తున్నారు. అదే పశువును ఆసుపత్రికి తీసుకెళితే రూ.500 ఇవ్వాల్సిందే. సొమ్ము ఇవ్వకపోతే పశువుపై చేయి వేయడం లేదు. నియోజకవర్గంలోని దుర్గి, వెల్దుర్తి, మాచర్ల, రెంటచింతల, కారంపూడి మండలాల్లో పశుపోషణపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారు. మూగజీవాలకు వైద్య అందించడం పోషకులకు కష్టంగా మారింది. గేదెలు ప్రసవించే సమయంలో మాయ పడకపోయినా, ప్రసవ అనంతరం పొదుగు వాపు వ్యాధి వచ్చినా వైద్యులను సంప్రదిస్తున్నారు. అత్యవసర పరిస్థితిని బట్టి రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకూ సిబ్బంది వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మందులకు పైకం చెల్లించాల్సిందే. గొర్రెలు, మేకలకు టీకాలు, యాంటీబయోటిక్ మందులకు ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారు.

శిరిగిరిపాడు పశువైద్యశాల

సంచార వాహనాల్లో మందుల కొరత

మాచర్ల నియోజకవర్గంలో రెండు సంచార పశు వైద్యశాలలు ఉన్నాయి. ఒకటి రెంటచింతల, మాచర్ల, వెల్దుర్తి మండలాల్లో.. మరొకటి కారంపూడి, దుర్గి మండలంలో సేవలు అందిస్తున్నాయి. సంచార వాహనాలు గ్రామాలకు చేరుకుని, వైద్య సిబ్బంది పశువులను పరీక్షించి మందులు అందించి, తగుసూచనలు ఇచ్చేవారు. ప్రస్తుతం సంచార వాహనంలో మందులు కొరత ఏర్పడింది. వైద్యులు చీటీలు రాసి, ప్రైవేటుగా మందులు కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.

❖ దీనిపై జిల్లా పశువైద్యాధికారి రామారావు మాట్లాడుతూ పశువులకు ఉచిత వైద్యం అందించాలి. ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలి. మాచర్ల నియోజకవర్గంలోని పరిస్థితిపై సమీక్షిస్తామని తెలిపారు.

కార్ల గుట్టు రట్టయ్యేనా?

పోలీసుల అదుపులో కీలక నిందితులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

దొంగ కార్లతో పాటు ఫైనాన్స్ పేరిట కార్లను తెచ్చి వాటికి నకిలీ నంబర్లు పెట్టి అమ్ముతున్న ముఠాకు సంబంధించి పరారీలో ఉన్న నకరికల్లు మండలం నర్సింగపాడుకు చెందిన భానుప్రకాశ్‌ను చిలకలూరిపేట గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. పోలీసులను బెదిరించేందుకు నిద్ర మాత్రలు మింగాడని.. చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుట పడటంతో చిలకలూరిపేట తెచ్చి విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పరారీలో ఉన్న రెండోవ్యక్తి అంజి నరసరావుపేట గ్రామీణ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు వార్తలొస్తున్నా పోలీసులు ధ్రువీకరించడం లేదు. ఇతనిపై విజయవాడకు చెందిన శ్రీనివాసులు కార్ల ఫైనాన్స్ విషయంలో మోసం చేసినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ కేసులోనే స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలుస్తోంది.

వారిని ఎందుకు బదిలీ చేశారు?..: చిలకలూరిపేట బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిదుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి కేసు దర్యాప్తులో ఉన్న పోలీసుల్ని వేర్వేరు చోట్లకు బదిలీ చేయడం కలకలం రేపింది. డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు, నాదెండ్ల ఎస్సై పుల్లారావు, నాదెండ్ల ఏఎస్సైలు రోషిబాబు, సుబ్బారావు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీధర్, రూరల్ కానిస్టేబుల్ ఇర్మియా బృందం కేసు దర్యాప్తు చేస్తోంది. డీఎస్పీ, సీఐ మినహా మిగతా వారిని వేర్వేరు స్టేషన్లకు బదిలీ చేశారు. చిలకలూరిపేట పట్టణ ఠాణాకు చెందిన ఏఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు, సత్తెనపల్లి డీఎస్పీ కార్యాలయంలో ఇద్దరి సిబ్బందిని కొత్త దర్యాప్తు బృందంలో నియమించినట్లు సమాచారం.

అయిదు రోజుల కస్టడీకి ఆ బృందం

చిలకలూరిపేట గ్రామీణ: చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదానికి కారణమైన కేసులో నరసరావుపేట సబ్ జైలులో ఉన్న వెంకటనాయుడు సహా అయిదుగురు నిందితులను పోలీసులు కస్టడీకి ఇస్తూ చిలకలూరిపేట అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఐ.స్వాతి బుధవారం ఆదేశాలిచ్చారు. ఈనెల 4న చిలకలూరిపేట బైపాస్ రహదారిపై గణపవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందిన విషయం విదితమే. ఈ ఘటనలో నిందితులను ఈనెల 18 నుంచి 22 వరకు పోలీసులు విచారించనున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు

కేంద్రం కొత్త విధానాలు

వాహనాన్ని తనిఖీ చేస్తున్న రవాణా శాఖాధికారులు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: కేంద్ర రవాణా శాఖ కొత్త నిబంధనలు అమలులోకి తెచ్చింది. ఓ వాహనంపై అయిదు కంటే ఎక్కువ చలానాలు ఉంటే వాహనదారుడి లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉంది. దీంతో పాటు వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో కూడా ఈ నిబంధనలు అమలు చేయనున్నారు.

❖ రోడ్డు భద్రత నిబంధనలు పాటించని వారికి జరిమానా విధిస్తే మార్పు కనిపిస్తుందని అధికారులు భావించారు. అయినా చోదకుల్లో మార్పు లేకపోవడంతో కఠిన నిబంధనలు అమల్లోకి తెచ్చారు. చలానాలు 45 రోజుల్లో చెల్లించని పక్షంలో ఆ వాహనం విక్రయానికి రవాణా శాఖ అనుమతించదు. వాహనదారుడి లైసెన్స్‌లో చిరునామా, పేరు మార్పుతో పాటు రెన్యువల్ సైతం కుదరదు.

❖ జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి నవంబరు 30 వరకు 6678 వాహనాలపై జరిమానా విధించారు. అందులో 5600 వాహనాల నుంచి రూ. 4,14,71,984 జరిమానా వసూలు చేశారు. భారీగా అపరాధ రుసుములు ఉన్న వాహనదారులకు ఇప్పటికే నోటీసులు అందజేసినట్లు జిల్లా రవాణా శాఖాధికారి (ఆర్‌టీవో) సంజీవ్‌కుమార్ తెలిపారు. త్వరితగతిన చలానాలు చెల్లించాలని కోరామని, వాహనదారులు స్పందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

హాయ్ చెప్పండి.. బస్సు టిక్కెట్ పొందండి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: 'సూపర్ సిక్స్' పథకాల అమలులో భాగంగా ఆగస్టు 15నుంచి 'స్త్రీశక్తి' పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూటమి ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో బస్సుల్లో ప్రయాణానికి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో దూర ప్రాంత బస్సులకు టిక్కెట్ రిజర్వేషన్‌కు క్యూలో నిలబడి అవస్థలు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రయాణికులు సులభతరంగా బస్సు టిక్కెట్లు బుక్ చేసుకునే సౌకర్యం కల్పించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్, మన మిత్ర వాట్సప్ నంబరుకు హాయ్ అనే సందేశం పంపగానే సులువుగా టిక్కెట్ పొందే అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చారు.

ఎలా పొందాలంటే...

❖ వాట్సప్ నంబర్ 95523 00009ను తొలుత ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి. (లేదా చూపబడిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి) ❖ వాట్సప్ నుంచి పై నంబరుకు 'హాయ్' అని సందేశం పంపాలి. ❖ వివిధ సేవా విభాగాలు సెల్‌ఫోన్ తెరపై ప్రత్యక్షమవుతాయి. ❖ ఏపీఎస్‌ఆర్టీసీ సర్వీస్‌ను ఎంచుకోవాలి. ❖ దానిలో టిక్కెట్ బుకింగ్ ఎంచుకుని ప్రయాణికుల పూర్తి వివరాలు, సమాచారాన్ని నమోదు చేయాలి. ❖ సూచించిన విధంగా ఆన్‌లైన్ చెల్లింపు పూర్తి చేయాలి. ❖ దీంతో మీ టిక్కెట్ వివరాలు వాట్సప్‌కు అందుతాయి. ఈ అవకాశాన్ని ప్రతి ప్రయాణికుడు సద్వినియోగం చేసుకోవాలని డీపీటీవో అజితకుమారి పేర్కొన్నారు.

జవానై జెండా ఎగరేసి.. కిసానై పొలం దున్నేసి

సాగును లాభసాటిగా మార్చిన రైతు వెంకటరమణ

న్యూస్‌టుడే, బాపట్ల

దేశ సరిహద్దుల్లో 15 ఏళ్లు సేవలందించారు. బాధ్యతల విరమణ అనంతరం కర్షకుడిగా మారారు. ప్రకృతి విధానంలో పండిస్తూ.. పంట ఉత్పత్తులను సాంకేతిక సాయంతో మార్కెటింగ్ చేస్తున్నారు. ఆయనే బాపట్లకు చెందిన **లేళ్ల వెంకట రమణ.** తన ఆరెకరాల సొంత వ్యవసాయ భూమిలో ఏడేళ్ల క్రితం ప్రకృతి సేద్య విధానంలో దేశవాళీ వరి రకాలు, అపరాలు, చిరుధాన్యాల సాగు ప్రారంభించారు. ప్రముఖ నగరాల్లోని వినియోగదారులకు వాట్సాప్ ద్వారా వాటిని మార్కెటింగ్ చేస్తున్నారు. సహచర రైతులను ప్రకృతి సేద్య విధానంలోకి తెచ్చి అందరితో కలిసి క్షేత్ర నాచురల్ రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అన్నదాతలు పండించిన 25 రకాల ఉత్పత్తులను విక్రయిస్తూ సంఘాన్ని లాభాల బాట పట్టిస్తున్నారు.

ప్రకృతి విధానంలో పండించిన సిద్ధ సన్నాలు

సాంకేతికతతో సాగు విధానం తెలిపేలా..

తొలుత వెంకటరమణ ఒక్కరే ప్రకృతి విధానంలో అధిక పోషక విలువలు కలిగిన దేశవాళీ సిద్ధ రకం సన్నాలు సాగు చేశారు. నల్లబియ్యం, బ్రౌన్ బియ్యం, ముడి బియ్యం, సింగిల్‌పాలిష్ బియ్యాన్ని సంచుల్లో ప్యాక్ చేసి విక్రయించటం ప్రారంభించారు. వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో వైద్యులు, వ్యాపారులు, ఉద్యోగులకు తాను పండించిన పంట ఉత్పత్తులపై ప్రచారం చేసి విక్రయించారు. వినియోగదారులతో ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపుల ద్వారా పంటల సాగులో భూమిని సిద్ధం చేయటం, విత్తనం నాటే దశ నుంచి అవి పెరిగి నూర్పిడికి వచ్చే వరకు పంటపై పిచికారీ చేస్తున్న జీవ రసాయనాలను వీడియోలు, ఫొటోల రూపంలో తీసి వాట్సాప్ గ్రూప్‌లో ఎప్పటికప్పుడు పోస్టు చేస్తున్నారు.

ఔట్‌లెట్ ప్రారంభించి..

వినియోగదారుల నుంచి నేరుగా ఆన్‌లైన్లో ఆర్డర్లు తీసుకుని ఆహార ధాన్యాల ఉత్పత్తులు, తేనె, ఆర్గానిక్ బెల్లం, కొర్రలు, రాగులు, జొన్నలు ప్యాక్ చేసి పంపిస్తున్నారు. 300 మంది రైతులతో కలిసి 2021లో క్షేత్ర నాచురల్ రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ప్రారంభించారు. రెండున్నర వేల ఎకరాల్లో ప్రకృతి సేద్య విధానంలో పంటలు పండిస్తున్నారు. 2022 అక్టోబరులో బాపట్లలో ఏర్పాటు చేసిన ఆహార ఉత్పత్తుల ఔట్‌లెట్ ప్రారంభించారు. వ్యాపార టర్నోవర్ ఏడాదికి రూ.కోటి దాటింది. విజయవంతంగా నడుస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘం పనితీరు, పంటల సాగు విధానాన్ని తెలుసుకోవటానికి వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఇతర ప్రాంతాల నుంచి విద్యార్థులు, రైతులు వస్తున్నారు. ఈ క్రమంలోనే వెంకటరమణ పలు పురస్కారాలు అందుకున్నారు.

రక్షణ లేని వంతెన.. ప్రమాదం అంచున

దాచేపల్లి మండలం అలుగుమల్లిపాడు మీదుగా నడికుడి వైపు వెళ్లే రహదారిపై వంతెన ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వంతెనకు రక్షణ గోడలు లేకపోవడం, రాత్రివేళ చీకట్లో కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడలు నిర్మించి, ప్రమాదాలు నివారించాలని గ్రామీణులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, దాచేపల్లి

డ్వాక్రా మహిళల సొమ్ము కాజేశారు

జిల్లాలో రూ 10 కోట్ల మేర మోసం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో మెప్మా, డ్వాక్రా సంఘాల సభ్యులు రుణాలు చెల్లించేందుకు ఇచ్చిన సొమ్మును యానిమేటర్లు కాజేశారని దీనిపై గైడెన్స్ ఇవ్వాలని కలెక్టర్ కృతికా శుక్లా సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశం సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసరావుపేట పట్టణం, అమరావతి మండలం, యడ్లపాడు మండలాల్లో స్వయం సహాయక బృందాలు బ్యాంకులకు చెల్లించాల్సిన సొమ్మును యానిమేటర్లు రూ.10కోట్ల మేర కాజేశారని సీఎం దృష్టికి తెచ్చారు. దీనిపై కేసులు నమోదు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. దీనిపై మార్గదర్శకాలు కావాలని కలెక్టర్ కోరారు. యానిమేటర్ల ఆస్తుల స్వాధీనానికి పోలీసు, ఇతర సహకారం కావాలని సీఎం దృష్టికి తెచ్చారు. బాధ్యుల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. బ్యాంకు రుణాలను క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రికి సీఎం సూచన చేశారు.

పల్నాడులో 47,540.. బాపట్లలో 20,009

ఆధార్ నవీకరించుకోవాల్సిన విద్యార్థులు

న్యూస్‌టుడే, సత్తెనపల్లి

కేంద్రం ప్రతి విద్యార్థికి గుర్తింపుగా అందజేస్తున్న అపార్ ఐడీ పొందాలన్నా.. తల్లికి వందనం లబ్ధి అందుకోవాలన్నా.. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించి, వివరాలు నమోదు చేయించుకోవాలన్నా ఆధార్ తప్పనిసరి. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల్లో వేలాదిమంది ఆధార్ వివరాలు నవీకరించుకోలేదు. దీంతో ఎప్పుడో వారు తీసుకున్న ఆధార్ యాక్టివ్‌గాలేని దుస్థితి.

❖ విద్యార్థుల కోసమే ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వం ఆధార్ నవీకరణ శిబిరాలు నిర్వహిస్తోంది. వీటిలో ఎంబీయూ (మ్యానిడేటరి బయోమెట్రిక్ అప్‌డేట్) చేస్తోంది. ఎంబీయూ ఒకసారి చేయించుకుంటే ఇక జీవితాంతం ఆధార్ గుర్తింపునకు ఇబ్బందులు ఉండవు. ❖ పల్నాడు జిల్లాలో 86 చోట్ల ఆధార్ ప్రత్యేక శిబిరాలు నడుస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఈ నెల 16 నుంచి 20 వరకు ఒకవిడత శిబిరాల్ని నిర్వహించనున్నారు. 22 నుంచి 24 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. డీఈవోలు, ఇంటర్ బోర్డు అధికారులు చొరవ తీసుకుని విద్యార్థుల ఆధార్ వివరాలు నవీకరించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కొత్తగా ఆధార్ నమోదు కూడా శిబిరాల్లో చేస్తున్నారు. ❖ పల్నాడు జిల్లాలో ఆధార్ నవీకరించుకోవాల్సిన విద్యార్థులు 47,540 మంది ఉన్నారు. అదే బాపట్లకు వచ్చేసరికి 20,009 మంది ఉన్నారు. అంతకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ నవీకరణ శిబిరాల్ని బాపట్లలో 16,007 మంది విద్యార్థుల ఆధార్ నవీకరించారు. అదే పల్నాడుకు వచ్చేసరికి 11,827 మంది సద్వినియోగం చేసుకున్నారు.

సచివాలయంలో బాల ఆధార్ నమోదు

బేలర్ యంత్రం.. పశుగ్రాసానికి అభయం

వరి కోతలకు యంత్రాల వినియోగంతో రైతులకు సమయం, డబ్బు ఆదా అవుతోంది. కానీ ఎండు గడ్డి చిన్న ముక్కలు కావడంతో పశుగ్రాసంగా ఉపయోగపడేది కాదు. పొలంలోనే దానిని తగులబెట్టేవారు. అలా చేయడం వల్ల భూసారం దెబ్బతింటుందని వ్యవసాయాధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'బేలర్' యంత్రం అందుబాటులోకి రావడంతో నూర్పిళ్లు చేసుకుంటున్నారు. నూర్పిడి చేయగా వచ్చిన గడ్డిని యంత్రం ద్వారా 25 నుంచి 30 కిలోలు చొప్పున కట్టగా కడుతున్నారు. ఒక కట్ట చుట్టడానికి రూ.25నుంచి రూ.30 వరకు వసూలు చేస్తున్నారు. గంట వ్యవధిలోనే ఎకరంలో గడ్డిని కట్టలుగా చుట్టేస్తున్నారు.

– న్యూస్‌టుడే, శావల్యాపురం

జల వనరులకు జవసత్వాలు

ఈనాడు – అమరావతి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో చిన్ననీటిపారుదల శాఖ పరిధిలోని చెరువులు, ఆనకట్టల అభివృద్ధికి జలవనరులశాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకం కింద ప్రతిపాదనలు పంపింది. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం చొప్పున నిధులు సమకూరుస్తాయి.

చెరువులు, ఆనకట్టల అభివృద్ధికి రూ.69 కోట్లతో ప్రతిపాదనలు

	పనుల	రూ.కోట్లలో
గుంటూరు	19	8.02
పల్నాడు	92	61.836

కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నుంచి అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో జల వనరుల నిర్వహణను పట్టించుకోకపోవడంతో చెరువులు, వాగులపై ఆనకట్టలు దారుణంగా తయారయ్యాయి. చెరువుల కింద ఆయకట్టుకు సాగునీరందని దుస్థితి. ఇటీవల భారీ వర్షాలకు కొన్ని చెరువులకు గండ్లు పడ్డాయి. వీటిని తాత్కాలికంగా పూడ్చినా.. శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇవి పూర్తయితే గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో వేలాది ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది.

కేంద్రానికి ప్రతిపాదనలు

చెరువులు, ఆనకట్టల అభివృద్ధికి అంచనాలు వేసి కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లాస్థాయి కమిటీలో చర్చించి ఆమోదం తెలిపారు. ఈ ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయిలో సాంకేతిక సలహా కమిటీ, రాష్ట్రస్థాయి శాంక్షన్ కమిటీ ఆమోదం తెలిపి.. కేంద్ర జలసంఘానికి పంపించాయి. అక్కడ కూడా ఆమోదం లభించడంతో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు దస్త్రం వెళ్లింది. అక్కడి కూడా ఓకే అయ్యాక రాష్ట్రప్రభుత్వం పరిపాలన అనుమతులివ్వాల్సి ఉంటుంది.

ప్రయోజనాలిలా...

❖ చెరువుల వద్ద ఆక్రమణలు తొలగించి కట్టలు బలోపేతం చేసి నీటి నిల్వ సామర్థ్యం పెంచుతారు. ❖ ఆయకట్టు భూములకు సమృద్ధిగా సాగునీరిస్తారు. ❖ చెరువులకు సమీపంలోని కాలువలు, రిజర్వాయర్ల నుంచి నీటిని మళ్లించే కాలువలు కూడా నిర్మిస్తారు. దీనివల్ల ఏడాది పొడవునా సాగు, తాగునీటి లభ్యత ఉంటుంది. ❖ చెరువుల్లో చేపల పెంపకం, పర్యాటకం వంటివి అందుబాటులోకి వస్తాయి. ❖ ఆనకట్టల మరమ్మతుల వల్ల నీటిని నిల్వ చేసి మళ్లింపు చానళ్ల ద్వారా పొలాలకు సాగునీరందిస్తారు. ❖ ఆనకట్టల వల్ల ఎక్కడికక్కడ వర్షపునీటిని నిల్వ చేసి భూమి కోతను అడ్డుకుంటారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

శావల్యాపురం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలతో సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి రవి హెచ్చరించారు. శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని, ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్, కాన్పుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదే విధంగా ల్యాబ్‌లో అన్ని పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ఈనెల 21న నిర్వహించే పల్స్‌పోలియో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఆయనతో పాటు వైద్యాధికారి ఎం.రాధాకృష్ణన్, సూపర్‌వైజరు నారాయణమ్మ తదితరులున్నారు.

పథకాల అమలులో జిల్లా మొదటి స్థానం

సీఎం చంద్రబాబుతో సమావేశంలో కలెక్టర్ వెల్లడి

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, నరసరావుపేట అర్బన్: అనుసంధాన పథకాల అమలులో జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచింది. మొత్తం 47 పథకాలకు సంబంధించి 91 శాతం నిధులు ఖర్చు చేసి 26 జిల్లాల్లో అగ్రస్థానం పొందినట్లు సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశంలో కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు. మొత్తం రూ. 167 కోట్లకు జిల్లాలో రూ.151 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. మొదటిరోజు కలెక్టర్ కృతికా శుక్లా జిల్లా ప్రగతిపై నివేదికతో హాజరై పలు అంశాలపై మాట్లాడారు. విద్యార్థుల్లో పరీక్షల భయం పోగొట్టి వారిలో ఆత్మస్థైర్యం నెలకొల్పి, మంచి మార్కులు సాధించేలా విజయస్ఫూర్తి కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు.

❖ 2025-26లో జిల్లా వృద్ధిరేటు లక్ష్యం: 16.11 శాతం

❖ జీడీడీపీ: రూ.53.48 కోట్లు

సమావేశంలో పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా

దేనిపై దృష్టిపెడుతున్నామంటే..: వ్యవసాయంలో అన్నిరకాల పంటలు జిల్లాలో సాగయ్యేలా రైతుల్ని ప్రోత్సహించడం, ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచడం, డ్రోన్‌ల వినియోగం ప్రోత్సహించడం, ఆయిల్‌పామ్ సాగు 300కు పైగా హెక్టార్లలో, డ్రాగన్ ఫ్రూట్ సాగు 40 హెక్టార్ల నుంచి 65 హెక్టార్లకు పెంచడం.

పారిశ్రామికంగా..: బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెం వద్ద భారీ పరిశ్రమ ఏర్పాటుతో రూ. 285 కోట్ల పెట్టుబడి, 250 మందికి ప్రత్యక్షంగా, 500 మందికి పరోక్ష ఉపాధి. పీఎం కుసుమ్ కింద 13210 పంపుసెట్లను సోలార్ కిందకు తీసుకురావడం, పీఎం సూర్యఘర్ కింద 12756 ఇళ్లకు సోలార్ విద్యుత్తు అమరిక.

సేవారంగం.. ప్రతి నియోజకవర్గానికి రెండేసి పర్యాటక హోటళ్లను పీపీపీ కింద ఏర్పాటు, మూడు ఆర్వోబీల నిర్మాణం పూర్తి చేసి ట్రాఫిక్‌ను తగ్గించడం. నాగార్జునసాగర్ వద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం తద్వారా స్థానిక టూరిజం అభివృద్ధి. మున్సిపాలిటీల్లో 8 పార్కులను అభివృద్ధి చేసి అందుబాటులో ఉంచడం వంటివి వివరించారు.

(c) eenadu

విద్యార్థులే సమాజ నిర్మాతలు

మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: విద్యార్థులే సమాజాన్ని నూతనంగా నిర్మించే భావిభారత పౌరులని ఎస్పీ కృష్ణారావు అన్నారు. పట్టణంలోని శ్రీ సుబ్బరాయ, నారాయణ కళాశాలలో 'ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల నివారణ, శక్తి యాప్‌లపై' బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి ఓ లక్ష్యం ఏర్పరుచుకుని సమాజం గర్వించదగ్గ స్థాయికి ఎదగాలన్నారు. సమాజం పట్ల ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యతగా మెలగాలన్నారు. ఎవరైనా మీ కళ్లెదుట మాదక ద్రవ్యాలు వినియోగించినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా ధైర్యంగా ఎదురొడ్డి సమాచారాన్ని సంబంధిత పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాజ పరిరక్షణకు కృషి చేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. క్రమశిక్షణతో కూడిక విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. నేటి యువత పెడదారి పడుతోందని, ఉత్తమ స్నేహితులను ఎంపిక చేసుకోవాలన్నారు. చెడు వ్యసనాలతో ఆకర్షించి అంధకార ఊబిలోకి దింపే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆడపిల్లలు తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారి విషయమై ధైర్యంగా తల్లిదండ్రులు, ఆప్తులు, పోలీసులకు తెలియజేయాలన్నారు. యువత సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. శిరస్త్రాణం ధరించే ద్విచక్రవాహనాలు నడపాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ హనుమంతరావు, కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ సుబ్బరాయ గుప్తా, సీఐలు లోకనాథం, ఫిరోజ్, ప్రభాకరరావు, ఎం.వి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ సుధీర్, ఎస్సైలు వంశీకృష్ణ, అరుణ, యశ్నా తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ట్రస్టుతో విస్తృత సేవలు

మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రాకేష్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలో పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్టు ద్వారా నిర్మించడమే కాకుండా భవిష్యత్తులో విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ అన్నారు. పట్టణంలోని వాసవి అమ్మవారి కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మృతి వనం, లైబ్రరీ, మెమోరియల్ ట్రస్టు విధివిధానాలపై ఆర్యవైశ్యులకు అవగాహన కల్పించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం బాధ్యుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనే ఐటీసీ లక్ష్యం

నూజండ్ల, న్యూస్‌టుడే: పచ్చదనం పెంపొందించడంతో పాటు పేదలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఐటీసీ సంస్థ పనిచేస్తుందని రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ నాయుడు అన్నారు. నూజండ్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పచ్చదనం పెంపొందించడానికి మండలంలోని తంగిరాలను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. అక్కడ మొక్కలు నాటించి వాటి సంరక్షణకు కూలీలకు అవకాశం కల్పించి వారి జీవనోపాధులను మెరుగుపరుస్తామన్నారు. దానికి అనుబంధంగా తేనె పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంకా శావల్యాపురం మండలంలో కారుమంచి, బొల్లాపల్లి మండలంలో అయ్యన్నపాలెం, వినుకొండ మండలంలో వెంకుపాలెంను ఎంపిక చేసి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు ఉపాధి పథకం అధికారులు సహకారం అందించాలన్నారు. ఎంపీడీవో ఉమాదేవి, ఏపీవో ఆంజనేయరాజు, ఐటీసీ సహాయ మేనేజర్ మనోజ్ పాల్గొన్నారు.

చక్రం తిప్పేద్దాం.. కొలువు పట్టేద్దాం

డ్రైవింగ్‌లో మెలకువలు నేర్చుకుంటున్న నిరుద్యోగ యువత

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), నకరికల్లు, న్యూస్‌టుడే

చిన్న, భారీ తరహా వాహనాలు నడిపేందుకు, ప్రభుత్వ శాఖలు లేదా ప్రభుత్వ రంగ విభాగాల్లో పలు ఉద్యోగాలకు హెవీ డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరి. దీనిని పొందేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గానికో డ్రైవింగ్ పాఠశాల ఏర్పాటు చేసింది. జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఆర్టీసీ డిపోలో 2020లో ఓ డ్రైవింగ్ పాఠశాల ఏర్పాటు చేశారు. అనుభవజ్ఞులైన సిబ్బందితో 30 రోజుల పాటు ఆసక్తి, అర్హత ఉన్న వారికి తర్ఫీదు అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుంటున్నారు. బ్యాచ్‌కు 14మంది చొప్పున ఇప్పటి వరకు 21 బ్యాచ్‌లు శిక్షణ పొందారు. ప్రస్తుతం 22వ బ్యాచ్ నడుస్తోంది. ఇలా శిక్షణ పొందిన వారు వివిధ రాష్ట్రాలు, దేశాల్లో ఉత్తమ డ్రైవర్లుగా స్థిరపడుతున్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

రవాణా శాఖలో కొలువు లక్ష్యం



మాది నకరికల్లు మండలం చల్లగుండ్ల. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాను. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ధ్యేయంతో పలు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాను. రవాణా శాఖలో ఎంవీఐ ఉద్యోగానికి డ్రైవింగ్ అనుభవంతో పాటు హెవీ లైసెన్సు తప్పనిసరని తెలుసుకున్నాను. నరసరావుపేట డ్రైవింగ్ పాఠశాలలోని శిక్షణ కేంద్రంలో చేరి బస్సు నడపడంలో మెలకువలు, ప్రమాదం సంభవించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకున్నాను. ఈ నెల రోజుల అనుభవం కొలువు సాధనకు ఉపయోగపడుతుందని **రమావత్ రఘునాయక్** తెలిపారు.

డ్రైవర్‌గా స్థిరపడాలని..

మాది శావల్యాపురం. నేను ఐటీఐ పూర్తి చేసి డ్రైవర్‌గా స్థిరపడాలన్న లక్ష్యంతో శిక్షణ తీసుకున్నాను. ఆర్టీసీలో ఆన్‌కాల్డ్ డ్రైవర్లకు రోజువారీ వేతనం కింద రూ.800, ఫుల్‌డ్యూటీ అయితే రూ.1600 ఇస్తున్నారు. రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలు, దేశాల్లో డ్రైవర్లకు డిమాండ్ ఉంది. పలుచోట్ల ప్రైవేటు శిక్షణ సంస్థలున్నాయి. వీటిలో అధిక మొత్తంలో రుసుము వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ సంస్థలో శిక్షణ పొందితే గుర్తింపుతో పాటు మంచి ఉద్యోగం సాధించవచ్చని భావించి శిక్షణ పొందినట్లు **వెంకట శివ** తెలిపారు.

ఆర్టీసీలో సేవలందించాలని..



మాది వినుకొండ. ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. డ్రైవింగ్ శిక్షణ తీసుకుంటే ఇంటి వద్దే ఉంటూ డ్రైవర్‌గా ఉపాధి పొందే అవకాశముంటుంది. అందుకే డ్రైవింగ్ పాఠశాలలో చేరాను. ఇక్కడ అనుభవజ్ఞులైన సిబ్బందితో తర్ఫీదు ఇచ్చారు. అర్థమయ్యే రీతిలో బోధిస్తూ.. మంచి సహకారం అందించారు. ఆర్టీసీ సంస్థలో సేవలందించాలన్నదే నా కోరిక అని **వెంకట సాయినాయక్** తెలిపారు.

వేంకటేశ్వరునికి కాసుల హారం

కాసుల హారాన్ని వేణుగోపాలచార్యులకు అందజేస్తున్న ఉపేంద్ర దంపతులు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: జంగమహేశ్వరపురంలోని నరసింహస్వామి దేవస్థానంలో ఉన్న వేంకటేశ్వరస్వామికి గురజాలకు చెందిన కనిగిరి ఉపేంద్ర దంపతులు సుమారు రూ.5 లక్షల విలువచేసే శ్రీవారి నామాల కాసుల హారాన్ని అందజేశారు. ధనుర్మాసం సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శాంతి హోమం, పారాయణం తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

పట్టణాల అభివృద్ధికి సహకరించండి

పుడా ఛైర్మన్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పట్టణాల సమగ్రాభివృద్ధి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎమ్మెల్యే అరవిందబాబు కోరారు. పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా) ఛైర్మన్‌గా చిరుమామిళ్ల మధుబాబు అరండల్‌పేటలోని కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పట్టణాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పుడా కార్యదర్శి సాంబశివరావు, ఉద్యోగులు, కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

జంట హత్యల కేసు నిందితుడికి పోలీస్ కస్టడీ

గురజాల: వెల్దుర్తి మండలం గుండ్లపాడులో జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్నా కండ్లకుంట సర్పంచి వెంకటరెడ్డిని పోలీసుల కస్టడీకి అనుమతిస్తూ మాచర్ల కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. హత్యల కేసులో ఏ8గా ఉన్న వెంకటరెడ్డిని 16 రోజుల కిందట పోలీసులు అరెస్టు చేశారు. మాచర్ల కోర్టు రిమాండ్ విధిస్తూ గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో మాచర్ల పోలీసులు పోలీస్ కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 18, 19 తేదీలో పోలీసు కస్టడీకి అనుమతి ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు పోలీసులు జైలు నుంచి కస్టడీ తీసుకునే అవకాశం ఉంది.

కూలీల ఆటో బోల్తా: ఒకరి మృతి

గురవయ్య (పాత చిత్రం)

మాచవరం: మండలంలోని గంగిరెడ్డిపాలెం సమీపంలో బుధవారం ఉదయం ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. పిడుగురాళ్ల మండలం న్యూవెల్లంపల్లికి చెందిన సుమారు 10మంది వ్యవసాయ కూలీలు పత్తి తీతకు మండలంలోని చెన్నాయపాలేనికి ఆటోలో బయలుదేరారు. గంగిరెడ్డిపాలెం సమీపానికి రాగా, డ్రైవర్ అజాగ్రత్త కారణంగా ఆటో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో గురవయ్య(65) తీవ్రంగా గాయపడ్డాడు. మిగతా కూలీలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెంటనే గురవయ్యను 108వాహనంలో పిడుగురాళ్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు బంధువులు తెలిపారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

అమరావతి, న్యూస్‌టుడే

కట్టేశారు.. వదిలేశారు

రూ.కోట్లు ప్రజాధనం వృథా

నిర్మానుష్యంగా థీమ్ పార్కు

రాజుల సొమ్ము రాళ్లపాలు.. ప్రజల సొమ్ము మట్టిపాలు అన్నట్లు ఉంది అమరావతిలోని థీమ్‌పార్కు పరిస్థితి. ఎంతో ఆర్భాటంగా నిర్మించి, ఎందుకూ పనికి రాకుండా మార్చారు. అమరావతిలో బౌద్ధుల కోసం థీమ్‌పార్కు ఏర్పాటు చేశారు. దేశీయ, విదేశీ పర్యాటకుల సౌకర్యార్థం భవనాలు నిర్మించారు. సుమారు రూ.15 కోట్లు ఖర్చు చేశారు. ఘనంగా ప్రారంభించారు. అనంతరం మూసేశారు. నిర్వహణ లేక భవనాలు బూజు పట్టి, రంగులు వెలిశాయి. ఆవరణ పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా మారింది.

శిథిలావస్థకు భవనాలు

అమరావతిలోని ధ్యానబుద్ధ ప్రాజెక్టు ఎదురుగా స్వదేశీదర్శన్ కార్యక్రమంలో భాగంగా 2018లో థీమ్ పార్కు (ధ్యానబుద్ధ వనం) నిర్మాణం ప్రారంభించారు. ధ్యానమందిరం, ఆడిటోరియం, ఓపెన్ ఆడిటోరియం, రిక్రియేషన్ సెంటర్, పర్యాటకులు వంట చేసుకునేందుకు గది, విశ్రాంత గదులు నిర్మించారు. 2023లో అప్పటి కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఆ తర్వాత ఓ సంస్థకు న్యూట్రిషియన్ క్లబ్, యోగా శిక్షణ కేంద్రానికి కేటాయించారు. ఆ సంస్థ పార్కులో పోషకాహార మొక్కలు నాటి యోగా కోసం సిద్ధం చేస్తున్న సమయంలో కృష్ణానదికి వరదలు రావడంతో థీమ్‌పార్కు నీట మునిగింది. దీంతో సంస్థ నిర్వహణ బాధ్యతల నుంచి అర్ధంతరంగా తప్పుకొంది. అప్పట్నుంచి నిరుపయోగంగా మారింది. భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. తలుపులు వర్షానికి తడిచి పాడైపోతున్నాయి. మొత్తానికి కళాహీనంగా మారిపోయింది.

షూటింగ్‌బాల్ జిల్లా జట్టుకు నాదెండ్ల బాలురు

ఎంపికైన విద్యార్థులు

నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : చిలకలూరిపేట మండలం కావూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన షూటింగ్ బాల్ ఎంపిక పోటీలలో నాదెండ్ల జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు వంశీ, దిలీప్, గౌతమ్ సత్తా చాటి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్ఎం నిర్మల తెలిపారు. ఈనెల 20, 21, 22 తేదీల్లో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పల్నాడు జిల్లా జట్టు తరపున వీరు ఆడతారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

జీవితానుభవాన్ని సమాజసేవకు వినియోగించండి

మాట్లాడుతున్న డీటీవో శ్రీనివాసరావు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మూడు దశాబ్దాలకు పైగా ప్రభుత్వ శాఖల్లో సేవలందించిన జీవితానుభవాన్ని సమాజ సేవకు వినియోగించాలని జిల్లా ఖజానా అధికారి కె శ్రీనివాసరావు పింఛనుదారులను కోరారు. పట్టణంలో రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలోని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల కార్యాలయంలో బుధవారం పింఛనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పింఛనుదారుల సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. పింఛనుదారుల హక్కుల సాధనకు కృషి చేసిన నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డీటీవో మాట్లాడుతూ పింఛనుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతామన్నారు. అలాగే కుటుంబ పింఛను అంశంలో పుట్టిన తేదీ సక్రమంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా 37 మందిని సత్కరించారు. సహాయ అధికారి ఎస్.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మానం సుబ్బారావు, కార్యదర్శి ఆదెయ్య, కోశాధికారి ఎమ్ఎస్ఆర్కే ప్రసాద్, సంఘం నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా బీచ్ గేమ్స్‌కు 19న ఎంపికలు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ పోటీలకు ఓపెన్ కేటగిరీలో రాష్ట్ర స్థాయి ఎంపికలను ఈ నెల 19న మణిపాల్ ఆసుపత్రి సమీపంలోని కృష్ణా తీరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి. నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, బీచ్ సెపక్ తక్రా, బీచ్ సాకర్ విభాగాల్లో పురుషులు, మహిళల జట్ల ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో సత్తా చాటిన వారు జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు ఇతర రాష్ట్రాల్లో నిర్వహించే జాతీయ పోటీలకు రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకుంటారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తగిన ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు.

బిడ్డకు జన్మనిచ్చి మహిళ మృతి

నరసరావుపేట ప్రభుత్వాసుపత్రిలో ఘటన

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: వైద్యుల నిర్లక్ష్యం ఓ మహిళ ప్రాణాన్ని బలిగొంది. ఈ ఘటన నరసరావుపేట ప్రాంతీయ ఏరియా వైద్యశాలలో బుధవారం జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా.. రెంటచింతల మండలం పాల్వాయిగేటు గ్రామానికి చెందిన ఎం.సాగరమ్మ (21) రెండో కాన్పు కోసం బుధవారం ఉదయం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. పరీక్షలు చేసిన వైద్య సిబ్బంది ఆపరేషన్ చేయాలని సూచించటంతో సాగరమ్మను థియేటర్‌కు తరలించారు. మగబిడ్డకు జన్మనిచ్చిన కొద్దిసేపటి తరువాత ఆమె మృతి చెందింది. శిశువు బాగానే ఉన్నాడని తెలిపారు. బాలింత ఎందుకు మృతి చెందిందో చెప్పాలంటూ బంధువులు నిలదీశారు. రక్తం తక్కువగా ఉండటంతో మృతి చెందిందని, తమకు ఎలాంటి సంబంధం లేదని వైద్య సిబ్బంది చెప్పటంతో మృతురాలి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తం తక్కువగా ఉన్నా ఆపరేషన్ ఎందుకు చేశారని, రక్తం కావాలంటే తెచ్చి ఇచ్చేవారమని, తమకు సమాచారం ఇవ్వలేదని, ఆపరేషన్ చేసిన వైద్యురాలి నిర్లక్ష్యం వల్ల తమ కుమార్తె మృతి చెందిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణికి వైద్య సేవలందించిన వైద్యురాలు గతంలో పలు ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయ్యారు. ఈ విషయం బయటకు రానివ్వకుండా ఆమె పావులు కదుపుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై కొందరు అధికార పార్టీ నాయకులు ఆసుపత్రిలో చర్చలు జరపటం గమనార్హం.

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలో బొగ్గరం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. మండలంలో వివిధ పాఠశాలల నుంచి మొత్తం 154 ప్రదర్శనలు ఏర్పాటు చేయగా ఆరుగురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడి నమూనాలు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ముప్పాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి డి.కార్తిక్ (గ్రీన్ ఎనర్జీ), కొండ్రముట్ల హైస్కూలుకు చెందిన ఎస్.కార్తిక్ (రిక్రియేషన్ మ్యాన్‌మెట్రిక్), బొగ్గరం హైస్కూలుకు చెందిన ఎం.కార్తిక్, జి.భార్గవ్ (ఎమర్జింగ్ టెక్నాలజీస్), ఇనుమెళ్ల హైస్కూలుకు చెందిన ఎస్కే సాయిదర్శిత, ఎస్కే సాదియాబీ (వేస్ట్ మేనేజ్‌మెంట్ ఆల్టర్నేటివ్ టు ప్లాస్టిక్), కొచ్చెర్ల హైస్కూలుకు చెందిన ఉపాధ్యాయుడు పి.మహమ్మద్ ఖాన్ (గ్రీన్ ఎనర్జీ) నమూనాలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. కార్యక్రమంలో మండల సైన్స్ సమన్వయకర్త వీఎల్ఎన్ మూర్తి, ఎంపిక కమిటీ సభ్యులు యర్రం హనుమంతరావు, వి.సాంబనాయక్, నాగేశ్వరరావు, హెచ్ఎం రామారావు, మరియరాజు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణంలో చోరీ

రూ.11.20 లక్షలు నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలో చిన పసుమర్రు పరిధిలోని అన్నపూర్ణ ఫైర్‌వర్క్స్ సి-మార్ట్ బాణసంచా దుకాణంలో చోరీ జరిగింది. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో దుకాణ యజమాని కొత్తూరి ప్రదీప్ దుకాణం షట్టర్లకు తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో దుకాణం తెరిచి చూడగా టేబుల్ సొరుగు లాకర్‌లో ఉంచిన రూ.11.20 లక్షలు కనిపించలేదు. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. దుకాణం వెనుక ఇనుప తలుపునకు ఉన్న గోడను పగలగొట్టి దుండగులు లోపలికి ప్రవేశించినట్లు యజమాని గుర్తించారు. ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని గ్రామీణ సీఐ సుబ్బానాయుడు, ఎస్సై అనిల్‌కుమార్ పరిశీలించారు. క్లూస్‌టీమ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. కేసు నమోదు కేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఒక్కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము,
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా. సెల్. నెం. 9491000863

బహిరంగవేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి 2026 మహాశివరాత్రి మరియు 2026 - 2027 ఆర్థిక సంవత్సరమునకు వివిధ ఐటములకు హక్కులు పొందుటకుగాను బహిరంగవేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ది.02-01-2026 శుక్రవారము ఉదయం గం॥ 10.00 లకు కొండపైన దేవస్థానం కార్యాలయము వద్ద డిపార్టుమెంటు అధికారుల సమక్షమున బహిరంగవేలం, టెండర్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిర్వహించబడును.

ఇతర వివరములకు వెబ్‌సైట్‌లో www.apeprocurement.gov.in లాగిన్ అవ్వండి. మరిన్ని వివరములకు మరియు షరతులకు దేవస్థానము కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

కోటప్పకొండ క్షేత్రము వ్యవస్థాపక ధర్మకర్త సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

ది: 17-12-2025

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

NAGARAM PALEM

2BHK 1104 sft, west face flat no 104, Mullapudi enclave, Kannavarithota main road, Gnt. 9966092425, 9494534988.

HOUSE FOR SALE

GENERAL

కొల్లిపర గ్రామం, ఆలపాటి కల్యాణ మండపం దగ్గరలో 225 చ.గ.లు స్థలంలో ఇల్లు SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వుధర: 17.5 లక్షలు. 9603061724.

LAND FOR SALE

GENERAL

లీజుకు ఇవ్వబడును

తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలోని ఐస్ ఫ్యాక్టరీ వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వెనుక గల పొలం లీజుకు ఇవ్వబడును.

✆ 9502889673

PLOT FOR SALE

GENERAL

SALE:270 Sqyds openplot on the rear side (12'wideaccess) of 1st House, Mainroad, 14th lane, AT Agraharam, Guntur. 8142438370.

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

LEASE/ RENT

GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233.

JOBS

WANTED lady teachers for 3rd to 5th classes: EVS & English & PET for high school. Katuri Public School, Lalpuram, Guntur. Con: 94901 14496, 94908 48753.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరబందీ లేకుండా ఉన్న మగవారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు 12000/- రూ||లు, సంవత్సరమునకు బోనస్: 40000/- రూ||లు, మరియు భోజనం వసతి కల్పించబడును. సంప్ర: 9010299252.

అజయ్ టెక్స్‌టైల్స్, కొత్తపేట గుంటూరు. పనిచేయుటకు హెల్పర్స్ (యువకులు) కావలెను. అః 10th/ ఇంటర్ పా/ ఫె. జీతం: 10K-11k. 85558 93938.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SENIOR CONSTRUCTION SITE IN-CHARGES గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: CIVIL Diploma మరియు CIVIL Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 4/19 బ్రాడీపేట, గుంటూరు నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్యభర్తలుగా ఉన్న వారు కావలెను. వెంటనే సంప్ర. ✆: 08632233291.

తెనాలి దగ్గర, దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్, క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 80961 61777.

అమరావతి ఇండస్ట్రియల్ స్పేర్స్ పేరేచర్ల ఆఫీస్ నందు పని చేయుటకు సేల్స్ & మార్కెటింగ్ లేదా కార్ డ్రైవింగ్ అనుభవం గల ఉద్యోగి కావలెను. 98123 34678.

ప్రముఖ కంపెనీలలో సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటి ఆఫీసర్స్. 10-15 వేలు, 8గం|| డ్యూటీ, SSC పాస్, 20-50 సం||. ✆ 85209 77729, 85209 77759.

WANTED

అవని రియల్ ఎస్టేట్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు స్టాఫ్ కావలెను.
1) మార్కెటింగ్ బ్రాంచ్ ఇంచార్జ్
2) సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్
3) సేల్స్ ఆఫీసర్స్ (శాలరీ + కమీషన్), సీనియర్స్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును.
అడ్రస్: అరండల్‌పేట, 13/2, గుంటూరు
ఇంటర్వ్యూ: ఉదయం 10 గం నుండి సాయంత్రం 5 గం॥ వరకు
సంప్ర: 98493 96765

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

స్థిరంగా పచ్చిమిర్చి ధరలు

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: ఉద్యాన పంటలకు పేరుగాంచిన బొల్లాపల్లి మండలంలో పచ్చిమిర్చి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. గుమ్మనంపాడు, రేమిడిచర్ల, వెల్లటూరు తదితర గ్రామాల్లోని రైతులు కోతలకు ముందుకు వస్తున్నారు. ఒక వైపు ఎండుమిర్చి ధరలు స్థిరంగా ఉండకపోవడంతో పాటు ఇప్పుడున్న మంచు వాతావరణానికి పండు, ఎండు మిర్చిలో తాలు శాతం అధికంగా వస్తుందనే అంచనాతో కోతలు కోస్తున్నారు. కిలో పచ్చి మిర్చి సింజెంటా బ్యాడిగ, ఆర్మూర్ వంటి రకాలు రైతు వద్ద కిలో రూ.30 నుండి నాణ్యతను బట్టి రూ.32 వరకు కొనుగోలు చేస్తుండగా 341 రకం రూ.33 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడి నుంచి చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం ప్రాంతాల నుండి ఆర్డర్లు ఉన్నట్లు స్థానిక కొనుగోలుదారులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో మూడు సినిమాహాళ్ల పక్కన ఖాళీ స్థలంలో ముళ్ల చెట్లు మొలిచి దోమలకు ఆవాసంగా మారింది. చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారికి అసౌకర్యంగా ఉంది. **- రామారావు**
✔ ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయిస్తాం. దోమల నివారణ చర్యలు చేపడతాం. - రమణారావు, పారిశుద్ధ్య అధికారి **– న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

? ఐనవోలు- కంభంపాడు, గురుపనాయుడుపాలెం పంచాయతీ రాజ్ రహదారి అధ్వానంగా తయారైంది. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వర్షం పడితే నడవటానికి కూడా అవకాశం లేదు. **- యాళ్ల హనుమంతరావు, కంభంపాడు**
✔ మొంథా తుపాను తర్వాత కనీస మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. వచ్చే నిధులు ఆధారంగా పనులు చేయిస్తాం. **- అల్లాభక్షు, ఏఈ, పంచాయతీరాజ్**

? నూజండ్లలో కమ్మవారిపాలెం వెళ్లే రహదారిలో రైస్ మిల్లు వద్ద రోడ్డు వెంట చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు దిబ్బలు వేయడంతో దుర్వాసన వస్తుంది. అపరిశుభ్ర వాతావరణం ఏర్పడింది. డంపింగ్ యార్డు వద్ద కూడా చెత్తాచెదారం రోడ్డు పక్కనే వేస్తున్నారు. **- శ్రీనివాసరావు, నూజండ్ల**
✔ రోడ్డు పక్కన ఉన్న చెత్తాచెదారం తొలగిస్తాం. రోడ్డు వెంబడి వేసిన దిబ్బలను తీసేయాలని నోటీసులు జారీ చేస్తాం. వారు తీయకపోతే పంచాయతీ తరపున తీయిస్తాం. **- లాలు, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, నూజండ్ల**

రోడ్డెక్కితే.. నరకయాతనే

ఆక్రమణలతో వాహనచోదకులకు అష్టకష్టాలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే

జిల్లా కేంద్రం నరసరావుపేటలో రోజు రోజుకు జనాభా, వాహనాల సంఖ్య పెరుగుతోంది. ఆ మేరకు రహదారుల విస్తరణ లేకపోవటం, పార్కింగ్ సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాణిజ్య సముదాయాల్లో సెల్లార్ పార్కింగ్ లేకపోవటం, రహదారులపై ఆక్రమణలు పెరుగుతుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ప్రధానంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు వర్ణనాతీతం.

మల్లమ్మసెంటర్-శివుడి బొమ్మ మార్గంలో పరిస్థితి ఇలా..

కాలువలపైనా.. పట్టణంలో రోజురోజుకు ఆక్రమణలు పెరుగుతున్నాయి. ఎక్కడ మున్సిపల్ జాగా కనిపిస్తే అక్కడ ఆక్రమణదారులు పాగా వేసేస్తున్నారు. మురుగు కాలువలు ఆక్రమించి మరీ భారీ భవంతులు నిర్మిస్తున్నారు. దీంతో వర్షాలు కురిసిన సమయంలో నీరు రోడ్లను ముంచెత్తుతోంది. అయినా మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఇరుకు దారులతో.. పట్టణంలో సుమారు 2లక్షల జనాభా నివసిస్తున్నారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. రహదారి ఆక్రమణలకు తోడు అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతుండటంతో ట్రాఫిక్ చిక్కులు తలెత్తుతున్నాయి. మల్లమ్మసెంటర్, శివుని బొమ్మ సెంటర్, గడియారస్తంభం సెంటర్, పల్నాడు రోడ్డు, బస్టాండ్, గుంటూరు రోడ్డు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది. రోడ్లు ఇరుకుగా ఉండడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే సమస్య ఎదురవుతుంది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు వన్‌వే విధానం అమలు చేస్తున్నా ఇబ్బందులు తప్పటంలేదు. కొన్ని ప్రాంతాల్లో పట్టపగలు సరకుల లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తుండటం ట్రాఫిక్ అంతరాయానికి కారణమవుతోంది.

ప్రభుత్వ నిర్ణయం మేరకు.. ప్రభుత్వ నిర్ణయం మేరకు రోడ్డు విస్తరణ పనులు చేపడతామని కమిషనర్ జస్వంతరావు తెలిపారు. రోడ్డు విస్తరణకు వ్యాపారులు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా వారికి అవగాహన కల్పిస్తామన్నారు.

ఏఏ మార్గాల్లో.. పట్టణంలో ప్రధాన రహదారులను విస్తరించి ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని గత పాలకులు హామీ ఇచ్చారు. అవి అమలు కాలేదు. ఏళ్లు గడుస్తున్నా రోడ్డు విస్తరణ చేపట్టకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మల్లమ్మసెంటర్ నుంచి పల్నాడు రోడ్డు, స్టేషన్ రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు, చిలకలూరిపేట రోడ్డు ప్రాంతాల్లో విస్తరణ చేపట్టాల్సి ఉంది.

మహిళల ఆర్థిక స్వావలంబనకు చేయూత

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు అవసరమైన శిక్షణ తరగతులను బుధవారం ప్రారంభించారు. రెడ్‌క్రాస్ సొసైటీ, మానవత సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మగ్గం వర్కుపై పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. మహిళలు ఉపాధి పొందేందుకు వృత్తిపరమైన నైపుణ్యం అందించాలన్న లక్ష్యంతో రెడ్‌క్రాస్ భవనంలో తరగతులు ప్రారంభించినట్లు మానవత సంస్థ అధ్యక్షుడు మాకినేని హరిబాబు, రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావు తెలిపారు. 40 మందికి శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్ కదం నాగజ్యోతి, తెదేపా మహిళా నేత కనుమూరి లక్ష్మి, కమిటీ సభ్యులు కోయా రామారావు, శిక్షకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శిథిల ట్యాంకు తొలగించరూ!

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: బొల్లాపల్లి మండలం వెల్లటూరు చెంచుకాలనీలో 20 ఏళ్ల క్రితం నిర్మించిన నీళ్ల ట్యాంక్ శిథిల దశకు చేరిందని దాన్ని తొలగించి ప్రమాదాన్ని నివారించాలని కాలనీకి చెందిన పలువురు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పలువురు తమ సమస్యలను విన్నవించారు. పట్టణంలోని ఆరో వార్డులో విద్యుత్తు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈపూరు మండలం వనికుంటకు చెందిన అంకమ్మ తనకు పింఛను మంజూరు చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ పక్కన సన్నిధి వెంకటసుబ్బయ్య, మహాత్మాగాంధీ మున్సిపల్ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతున్నామని దుకాణాల అద్దెలు తగ్గించాలని వ్యాపారులు కోరారు. వీటితో పలు సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన జీవీ ఆంజనేయులు వాటిని పరిష్కరిస్తానని వారికి భరోసా ఇచ్చారు.

కూటమి ప్రభుత్వంతోనే అందరికీ మేలు

స్మార్ట్‌ఫోన్లు అందుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే ప్రజలతో పాటు ప్రభుత్వ విభాగాల్లో సిబ్బందికి మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ, నాదెండ్ల మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లకు ప్రభుత్వం ఇచ్చిన 216 స్మార్ట్‌ఫోన్లను చిలకలూరిపేట పురపాలక సంఘ కౌన్సిల్ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేసి మాట్లాడారు. డ్వాక్రా, అంగన్‌వాడీ, ఇతర మహిళా అనుబంధ విభాగాలకు అండగా నిలిచింది చంద్రబాబేనన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి, ఆదాయం పెరిగితే ప్రభుత్వం తప్పకుండా అంగన్‌వాడీలకు న్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ షేక్ రఫాని, యార్డు ఛైర్మన్ ఎస్‌కే కరీముల్లా, కమిషనర్ శ్రీహరిబాబు, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, కూటమి నాయకులు గంగా శ్రీనివాసరావు, షేక్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్‌మోహన్, మల్లెల శివనాగేశ్వరరావు, సీడీపీవో శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సేవలు మరువలేనివి

వినుకొండ: పింఛనుదారుకు జ్ఞాపిక అందిస్తున్న ప్రముఖులు

చిలకలూరిపేట పట్టణం, వినుకొండ, న్యూస్‌టుడే : విశ్రాంత ఉద్యోగులు ప్రజలకు చేసిన సేవలను ఎప్పటికీ మరువలేనివని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట పింఛనర్ల భవనంలో బుధవారం జరిగిన విశ్రాంత ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భావితరాల భవిష్యత్తు కోసం పని చేసే కూటమి ప్రభుత్వాన్ని విశ్రాంత ఉద్యోగులు ఆదరించాలన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధరరావు, గౌరవాధ్యక్షుడు లంకా ఆదినారాయణరెడ్డి, చక్కా విన్సెంట్‌పాల్, బిట్రా నాగేశ్వరరావు, కె.బాబురావు, ఉమామహేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. వినుకొండలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ పి.కోటేశ్వరరావు, ఉప ఖజానాధికారి బీహెచ్ శేషసాయి మాట్లాడారు. తొలుత డీఎస్ నకరా చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. సంఘ ప్రధాన కార్యదర్శి కాళ్ల కృష్ణమూర్తి పెన్షనర్స్ సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 75 సంవత్సరాలు నిండిన సభ్యులకు శాలువా కప్పి సన్మానించారు. సహాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కోశాధికారి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయిలో సత్తా చాటిన నూజండ్ల ఉపాధ్యాయులు

క్రికెట్ విజేతలుగా నూజండ్ల ఉపాధ్యాయులు

త్రోబాల్‌లో రెండో స్థానంలో ఉపాధ్యాయినులు

నూజండ్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న క్రికెట్, త్రోబాల్ డివిజన్ స్థాయి పోటీల్లో నూజండ్ల మండల ఉపాధ్యాయులు విజేతలుగా నిలిచారు. డివిజన్ స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో నూజండ్ల ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచారు. ఉపాధ్యాయినులకు నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో నూజండ్ల జట్టు రెండో స్థానం సాధించింది. అదే స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని ఎంఈవోలు సత్యనారాయణ, రవీంద్ర ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. మండల ఉపాధ్యాయుల నుంచి విజేత జట్లకు అభినందనలు వెల్లువెత్తాయి.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: పట్టణంలోని డీ-1 సెక్షన్ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ రఫీ తెలిపారు. ఆ సమయంలో సత్తెనపల్లి రోడ్డు, పెద్దెల బజార్, చంద్రబాబునాయుడు కాలనీ, సాయి నగర్, బరంపేట ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

కారుమంచి(శావల్యాపురం), న్యూస్‌టుడే : ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) సంబంధించి ఇంటి పన్ను వసూళ్లను మరింత వేగవంతం చేయాలని నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు సూచించారు. మండలంలోని కారుమంచి, బొందిలిపాలెం, శానంపూడి, ముండ్రువారిపాలెం, శావల్యాపురం గ్రామాల్లో సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ఇంటింటికీ వెళ్లి ఇంటి పన్ను చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కారుమంచిలో ఆయన మాట్లాడుతూ మండలంలో 15 గ్రామపంచాయతీలకు కలిపి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.39లక్షలు, పాత రూ.24లక్షలు మొత్తం రూ. 63.71లక్షలు బకాయి ఉందని, ఇప్పటి వరకు కేవలం రూ.4.33లక్షలు మాత్రమే వసూలయ్యాయన్నారు. ఈనెలాఖరు లోపు 25 శాతం పూర్తి చేయడంతో పాటు 2026 మార్చి నాటికి మొత్తం బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో కె.వివేకానంద, పంచాయతీ కార్యదర్శులు జ్యోత్స్నరాణి, మాజీ ఎంపీపీ యరమాసు కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సీపీఐ శత వసంత వేడుకలు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సీపీఐ అని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. రొంపిచర్లలో బుధవారం సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ శతవసంత వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెరవుకట్ట సెంటర్‌లో పార్టీ జెండాను తానం ముత్తయ్య ఎగుర వేశారు. దేశ చరిత్రలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది సీపీఐ మాత్రమే అన్నారు. ఈనెల 22న నరసరావుపేటలోని సీపీఐ కార్యాలయంలో శతవసంతాల వేడుకలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో పార్టీ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వెంకటేశ్వర్లు, మధు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలంలో దుకాణం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలో కొందరు అక్రమార్కులు మున్సిపల్ స్థలాలు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. మున్సిపల్ కార్యాలయాన్ని ఆనుకొని ఓ వ్యక్తి దుకాణం ఏర్పాటు చేసి అద్దెకిస్తున్నా అధికారులకు పట్టకపోవటం విశేషం. కార్యాలయం పక్కనే ఉన్న మున్సిపల్ స్థలంలో ఓ వ్యక్తి గతంలో దుకాణం ఏర్పాటు చేశాడు. అప్పట్లో ఫిర్యాదులు రావటంతో తొలగించారు. తిరిగి మళ్లీ దుకాణం ఏర్పాటు చేయటమే కాకుండా ఏకంగా అద్దెకివ్వటం చర్చనీయాంశమైంది. ఈ విషయాన్ని టీపీవో సాంబయ్య దృష్టికి తీసుకెళ్లగా వెంటనే దుకాణాన్ని తొలగిస్తామని చెప్పారు.

పంట నమోదుతో రైతులకు ప్రయోజనం

మొక్కజొన్న పైరు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

వినుకొండ రూరల్, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: వరిలో అగ్గి తెగులు ఆశించిందని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని వినుకొండ ఏవో వరలక్ష్మి తెలిపారు. మండలంలో గోకనకొండ, నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అగ్గి తెగులు ఆశించిన వరిలో ఎకరాకు 120 గ్రాముల ట్రై సైక్లోజోల్, 250 గ్రాముల బావిస్టన్ కలిపి పిచికారీ చేయాలన్నారు. ఖరీఫ్‌లో పంట నమోదు చేయించుకున్న వారు ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఆరిఫ్, వీఏఏ చాందిని పాల్గొన్నారు. చిలకలూరిపేట మండలం మురికిపూడి, రామచంద్రాపురం గ్రామాల్లో నరసరావుపేట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రబీ సీజన్‌లో మొక్కజొన్న, శనగ తదితర పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్నలో ఎరువుల యాజమాన్యం, శనగలో సస్యరక్షణను వివరించారు. ఏవో సరిత, ఏఈవో ప్రవీణ్, వీఏఏ అఖిల్ పాల్గొన్నారు.

అండర్-14 కబడ్డీ బాలికల విజేత బుచ్చిపాపన్నపాలెం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: నరసరావుపేట డివిజనల్ స్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీల్లో బుచ్చిపాపన్నపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచినట్లు హెచ్‌ఎం సుబ్రహ్మణేశ్వరరావు బుధవారం తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ తలపెట్టిన విజ్ఞాన బాల మహోత్సవ్ సందర్భంగా నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాద్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ జి.నరసింహారావు, హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు నాగరాజకుమారి, ఎల్‌ఎఫ్‌ఎం స్కూల్ హెచ్‌ఎం చైతన్యభారతి, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ఎస్సైల బాధ్యతల స్వీకరణ

రొంపిచర్ల, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రొంపిచర్ల, చిలకలూరిపేట గ్రామీణ -2 ఎస్సైలుగా లోకేశ్వరరావు, లేఖ ప్రియాంక ఆయా స్టేషన్లలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

వినుకొండ: కేకు కోస్తున్న పాస్టర్లు

చిలకలూరిపేట పట్టణం, వినుకొండ, న్యూస్‌టుడే : ఏసు క్రీస్తు చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో కేక్ కోసి మాట్లాడారు. క్రైస్తవ సమాజాన్ని ఓటు బ్యాంకుగా వినియోగించుకుని గత పాలకులు చేసిన మోసాన్ని క్రైస్తవ సోదరులు ఎప్పటికీ మరువకూడదన్నారు. అనంతరం పాస్టర్లతో కలిసి కేక్ కోశారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ ఎస్‌కే రఫాని, యార్డు ఛైర్మన్ కరీముల్లా, కమిషనర్ శ్రీహరిబాబు, డీఈ రహీం, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వినుకొండలో ఏపీ యునైటెడ్, పల్నాడు పాస్టర్స్ ఫెలోషిప్ సంయుక్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అమృతపూడి యోహోషువా, బ్రదర్ కె.రామారావు, జిల్లా డైరెక్టర్ వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కారంపూడి రోడ్డులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఏఐసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హాజరై కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు శామ్యూల్, ఉపాధ్యక్షుడు స్టామ్రాట్, జిల్లా అధ్యక్షుడు పూడి హైడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రదర్శనలు సృజనకు దోహదం

వినుకొండ: పిల్లల ప్రయోగాలు పరిశీలిస్తున్న ఎంఈవో జఫ్రుల్లా

వినుకొండ, యడ్లపాడు, న్యూస్‌టుడే: సైన్సు ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతకు దోహదపడతాయని వినుకొండ, యడ్లపాడు ఎంఈవోలు జఫ్రుల్లా, నాగరత్నం అన్నారు. వినుకొండ ఎన్నెస్పీ కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రదర్శనలో మండలంలో పలు ఉన్నత పాఠశాలల విద్యార్థులు నమూనాలు ఉంచారు. సెలైన్ వాల్ (జడ్పీ హెచ్‌ఎస్, ఎన్నెస్పీ వినుకొండ), స్మార్ట్ పార్కింగ్ (ఏపీ మోడల్ స్కూల్, చీకటీగలపాలెం), ఆక్వా ఫోనిక్స్ (జడ్పీ హెచ్‌ఎస్, ఏనుగుపాలెం), లిఫ్ట్ సిస్టమ్ (జడ్పీహెచ్‌ఎస్ ఎన్నెస్పీ వినుకొండ), ఉపాధ్యాయుల విభాగంలో గణితం నమూనా (జడ్పీ బాలికోన్నత పాఠశాల, వినుకొండ) ఈనెల 19న జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు ఎంఈవో తెలిపారు. వీటితో పాటు మరో మూడు పాఠశాలలకు కన్సొలేషన్ బహుమతులు లభించాయని పాఠశాల హెచ్‌ఎం వీరప్పయ్య తెలిపారు. యడ్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మండలంలో 11 ఉన్నత పాఠశాలల నుంచి 30 సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వ్యర్థాల నిర్వహణ, నీటి శుద్ధి, ప్రకృతి వైపరీత్యాలపై విద్యార్థులు నమూనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయభారతి, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో పొరపాట్లకు తావివ్వద్దు

నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : సంక్షేమ పథకాలు అర్హులకు చేరేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీవో వెంకట్రావు సూచించారు. నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమగ్ర కుటుంబ అధ్యయనం సర్వేపై సచివాలయాల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఏకీకృత కుటుంబ అధ్యయనంలో సేకరించాల్సిన సమాచారానికి సంబంధించిన ప్రశ్నల జాబితాను సచివాలయ ఉద్యోగులకు అందజేశారు. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కుటుంబ సమాచారం సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో గణపవరం, సాతులూరు పంచాయతీల ఈవోలు రాఘవయ్య, మారుతిబాబు, రెవెన్యూ, సర్వే విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : యూటీఎఫ్ చిలకలూరిపేట మండల శాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సోమేపల్లి కోటేశ్వరరావు, అధ్యక్షురాలిగా దోర్లి సుజాత, ప్రధాన కార్యదర్శిగా షేక్ మహ్మద్‌యాసిన్, సహ అధ్యక్షులుగా ఇంటూరి సునీత, ఎం.ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా డి.ఏసన్న ఎన్నికయ్యారు. యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ప్రేమ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సుందరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహనరావు పర్యవేక్షించారు.

మండలానికి 95 మరుగుదొడ్లు మంజూరు

శావల్యాపురం, న్యూస్‌టుడే : స్వచ్ఛభారత్ మిషన్ కింద మండలంలో 14 పంచాయతీలకు 95 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య తెలిపారు. ఈమేరకు శావల్యాపురంలో నిర్మాణాలకు బుధవారం జియోట్యాగ్ పనులు చేపట్టారు. ఎంపికైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.

అన్యాక్రాంతమైన శ్మశానాలు గుర్తించండి

వినుకొండ, న్యూస్‌టుడే: అన్యాక్రాంతమైన శ్మశానాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.నాగశ్రీను కోరారు. ఈ మేరకు తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ వెంకట్రావును బుధవారం వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో వివిధ ప్రాంతాల ప్రజలు శ్మశాన వసతి లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

నేటి నుంచి సమరయోధుల సంస్మరణ వారోత్సవాలు

వినుకొండ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ సంస్మరణ వారోత్సవాలు ఈనెల 18 నుంచి 24 వరకు నిర్వహిస్తున్నట్లు ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పలువురు ప్రజాసంఘాల నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేటలో ఓ కుంగ్‌ఫూ అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 14న జాతీయస్థాయిలో నిర్వహించిన కుంగ్‌ఫూ, కరాటే పోటీలలో విజేతలైన విద్యార్థులకు బుధవారం సీఆర్ క్లబ్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పతకాలు అందుకున్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, షీల్డులు అందించారు. నిర్వాహకులు, శిక్షకులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం ధరించకుంటే జరిమానా తప్పదు

చిలకలూరిపేట: శిరస్త్రాణం ఆవశ్యకతపై వాహనచోదకులకు అవగాహన కలిగిస్తున్న ఎస్సై అనిల్‌కుమార్

నరసరావుపేట సెంట్రల్, చిలకలూరిపేట గ్రామీణ, వినుకొండ రూరల్, రొంపిచర్ల, యడ్లపాడు, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామని పోలీసులు హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో పలు పోలీసు స్టేషన్ల పరిధిలో సీఐలు, ఎస్సైలు బుధవారం సాయంత్రం సిబ్బందితో కలిసి జాతీయ రహదారులు, ఆయా పట్టణాల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రహదారులపై శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడిపితే చర్యలుంటాయని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపితే రూ.10వేల జరిమానా విధిస్తామని తెలిపారు. పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించాల్సి వస్తుందని హెచ్చరించారు. నరసరావుపేట శివారు ఉప్పలపాడు వద్ద గ్రామీణ ఎస్సై కిషోర్ తనిఖీ నిర్వహించారు. వినుకొండలో పట్టణ సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ సీటు బెల్ట్ పెట్టకుండా కారు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు విలువైన ప్రాణాలు కాపాడుకోవడానికి తగిన సూచనలు పాటించాలని కోరారు. చిలకలూరిపేట గ్రామీణ, పట్టణ, నాదెండ్ల ఎస్సైలు అనిల్‌కుమార్, చెన్నకేశవులు, వెంకటేశ్వరరావు రామచంద్రాపురం, గణపవరం, పట్టణ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. మూడు స్టేషన్ల పరిధిలో శిరస్త్రాణం లేకుండా ద్విచక్రవాహనాలు నడుపుతున్న 50 మందిని గుర్తించి అపరాధ రుసుం విధించారు. యడ్లపాడులో ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే కలిగే అనర్థాలను వివరించారు. రొంపిచర్లలో ఎస్సై లోకేశ్వరరావు శిరస్త్రాణం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

విద్యుదాఘాతంతో పాఠశాల అటెండర్ మృతి

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: నల్లపాడు లొయోలా స్కూల్‌లో అటెండర్, ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న వ్యక్తి పాఠశాల ఆవరణలోని ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు బుధవారం నల్లపాడు పోలీసులు తెలిపారు. పల్నాడు జిల్లా వినుకొండ మండలం పెద్దకంచర్లకు చెందిన జి.నాగఫణీంద్ర (27) ఏడు సంవత్సరాలుగా స్కూల్‌లో పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి పాఠశాలలో కరెంటు పోయిన సమయంలో ఆవరణలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చెక్ చేస్తుండగా షాక్‌కు గురై కిందపడిపోగా.. పాఠశాల సిబ్బంది ఆయన్ను సెయింట్ జోసఫ్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుని తండ్రి నాసరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

శ్రీ గంధం తోటలో నిఘానేత్రం

వరుస చోరీలతో సీసీ కెమెరాల ఏర్పాటు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ఓ రైతు తాను సాగు చేసిన శ్రీ గంధం మొక్కలు, ఎర్రచందనం చెట్లను రక్షించుకోవటానికి తన పొలంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రోజుల వ్యవధిలో దుండగులు మూడుసార్లు రూ.లక్షలు విలువ చేసే శ్రీ గంధం చెట్లను నరికి దుంగలు ఎత్తుకెళ్లటంతో ఆయన ఈ ఏర్పాటు చేసుకున్నారు. వివరాల్లోకెళితే రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామానికి చెందిన ఇంటూరి చిన వెంకట్రావు, ఇంటూరి ప్రసాద్ అద్దంకి- నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి పక్కన ఉన్న 7.5 ఎకరాల్లో 12 ఏళ్ల క్రితం ఎర్రచందనం, శ్రీ గంధం మొక్కలు వేశారు. నవంబరు చివరి వారం, డిసెంబరు మొదటి వారంలో దుండగులు చెట్లను నరికి ఎత్తుకెళ్లారు. దీంతో మిగిలిన మొక్కలను అయినా రక్షించుకోవాలని పొలంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

ఆయిల్ ఇంజిన్ చోరీ

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ఇంజిన్‌లో ఇంధనం చోరీ చేసే దొంగలు తాజాగా ఓ అడుగు ముందుకేసి ఆయిల్ ఇంజిన్లనే ఎత్తుకెళుతున్నారు. దీనికి సంబంధించి సేకరించిన వివరాల మేరకు రొంపిచర్లలో తంగేడుమల్లి మేజర్‌పై పంట పొలాలకు నీరందించటానికి రైతులు ఆయిల్ ఇంజిన్లు ఏర్పాటు చేసుకున్నారు. పంట పొలాలకు నీటి తడులు అందించి వాటిని కాలువ కట్టపైనే ఉంచారు. మంగళవారం రాత్రి ఓ రైతు ఇంజిన్‌కు సంబంధించిన పంపు సెట్‌ను దుండగులు ఎత్తుకెళ్లారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడులు

నలుగురి అరెస్టు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండలోని కారంపూడి రోడ్డులో ఓ గదిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. వినుకొండ పట్టణ సీఐ ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం బొల్లాపల్లి మండలం వెల్లటూరుకు చెందిన మహిళ, వినుకొండకు చెందిన ఆమె భర్తతో కలిసి చిలకలూరిపేట నుంచి మహిళను తీసుకొచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఎస్సై ఉదయలక్ష్మి, సిబ్బందితో కలిసి వెళ్లి దాడులు చేశారు. నిర్వాహకులు ఇద్దరితో పాటు వినుకొండ పట్టణానికి చెందిన ఇద్దరిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధిత మహిళను అదుపులోకి తీసుకుని అబ్జర్వేషన్ హోంకు పంపారు. వ్యభిచారం, పేకాట ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి •పెదకూరపాడు •మాచర్ల •గురజాల

క్రీడలూ చదువులో భాగమే

విజేత జట్టుకు కప్పు అందజేస్తున్న నిర్వాహకులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: చదువు అంటే పుస్తకాలు ఒక్కటే కాదని.. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పాఠ్యాంశాలే అని విజ్ఞాన్ వర్సిటీ వైస్ ఛాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. పట్టణంలోని జడ్పీ సుగాలీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన విజ్ఞాన్ బాల మహోత్సవ్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోజులో కనీసం ఒక గంటైనా ఆటలు ఆడాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

సోలార్‌ప్లాంట్‌కు స్థల సేకరణ

వెల్దుర్తి: పీఎం కుసుమ పథకం (సోలార్ ప్లాంట్)కు అవసరమయ్యే స్థలాన్ని వెల్దుర్తిలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ పరిశీలించారు. ప్రభుత్వ భూమి 65 ఎకరాలు, రెవెన్యూ పరిధిలోని 12 ఎకరాల భూమి పరిశీలించి, రికార్డులు చూశారు. తహసీల్దారు రాజశేఖర్‌నాయక్, ఆర్ఐ లక్ష్మీనారాయణ, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో భవాని తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? గంగవరంలోని పులిపాడుకు వెళ్లే రహదారిలో చెత్తా, చెదారానికి నిప్పు పెట్టడంతో ఇబ్బందులు పడుతున్నారు. **- శివారెడ్డి, వాహనదారులు** ✔ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

? పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో రామాలయం వద్ద పారిశుధ్యం అధ్వానంగా ఉంది. **- స్థానికులు** ✔ రామాలయం వద్ద చెత్త, వ్యర్థాలను తొలగించడమే కాకుండా మురుగు కాలువ శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. **- విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – న్యూస్‌టుడే, సత్తెనపల్లి

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రవీణ్

క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. 100 రోజులు 100 గ్రామాల పర్యటనలో భాగంగా 19వ రోజు బుధవారం క్రోసూరు మండలం హసనాబాద్‌లో ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలు తెసుకుని, అర్జీలు స్వీకరించారు. గ్రామం నుంచి సత్తెనపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చొరవ చూపాలన్నారు. గుంటూరు మిర్చి యార్డు మాజీ ఛైర్మన్ సాంబశివారెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు మొగల్‌జాన్, గ్రామ అధ్యక్షుడు సైదా పాల్గొన్నారు.

అవగాహనతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట

సూచనలిస్తున్న సీఐ కిరణ్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఆర్థిక మోసాల బారిన ప్రజలు పడకుండా ఉండేలా సైబర్ నేరాలపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని గ్రామీణ సీఐ కిరణ్ సూచించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఎస్సైలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులతోపాటు వాహన చోదకుల్ని అప్రమత్తంచేసే చర్యలు తీసుకోవాలన్నారు. నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. ముప్పాళ్ల, రాజుపాలెం, నకరికల్లు మండలాల ఎస్సైలు అనిల్‌కుమార్, మణికృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడ్డాం.. కొలువు సాధించాం

వెల్దుర్తి, మాచవరం, పెదకూరపాడు, న్యూస్‌టుడే

పోలీసు ఉద్యోగం సాధించాలన్నది తమ కల. ఆ కల నెరవేర్చుకునేందుకు ఎంతో కష్టపడ్డామని, నిత్యం సాధన చేసి, అన్నిరకాల పరీక్షలను సమర్థంగా ఎదుర్కొన్నట్లు ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు తెలిపారు. రాజధాని అమరావతిలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా తల్లిదండ్రుల సమక్షంలో నియామక పత్రాలు అందుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. శిక్షణ అనంతరం విధుల్లో చేరిన తర్వాత తమ బాధ్యతను నెరవేరుస్తూనే, సమాజ సేవకు అంకితం అవుతామని చెప్పారు. ఒక్క వెల్దుర్తి మండలం నుంచే 13 మంది కానిస్టేబుళ్లుగా ఎంపికై నియామకపత్రాలు అందుకున్నారు.

ఎంతో ఆనందం

2016లో బీటెక్ పూర్తి చేశా. నాన్న మరణంతో ఆర్థిక పరిస్థితి బాగోలేక ఊరిలోనే రోజువారీ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబానికి సాయంగా ఉంటున్నా. గతంలో గ్రూప్-4, హైకోర్టు జూనియర్ అసిస్టెంట్, ఎస్సై పోటీ పరీక్షలు రాశా. కోచింగ్ తీసుకోకుండా స్వయంగా చదువుకుని పోలీసు ఉద్యోగం సాధించా. భార్య, పిల్లల సమక్షంలో నియామక పత్రం అందుకోవడం సంతోషం ఉంది. **- అల్లి ప్రసాద్, వెల్దుర్తి**

చులకనగా చూశారు..

నా చిన్నవయసులోనే తండ్రి చనిపోయారు. నలుగురు ఆడపిల్లలు, ఒక అబ్బాయిని చదివించడానికి మా అమ్మ చాలా కష్టపడ్డారు. ఇరుగు పొరుగు వారు ఆడపిల్లలకు చదువెందుకని చులకనగా మాట్లాడినా, అమ్మ పట్టించుకోలేదు. ఎన్నో బాధలు దిగమింగి అయిదుగురిని చదివించారు. ఆమె కష్టాన్ని చూసిన మా అక్క సీత కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. అక్కను ఆదర్శంగా తీసుకునే నేను కానిస్టేబుల్ అయ్యాను. నియామక పత్రాన్ని మా అమ్మ సమక్షంలో తీసుకోవడం ఆనందంగా ఉంది. **- నరసకుమారి, మండాది**

నాన్న కష్టమే..

ప్రభుత్వ ఉద్యోగి కావాలన్నది నా తండ్రి సాంబశివరావు ఆశయం. కూలి పనులకు వెళ్తూ నన్ను ఉన్నతంగా చదివించారు. బీటెక్ పూర్తిచేసి గ్రూప్స్ సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నా. హైదరాబాద్‌లో రెండేళ్లు శిక్షణ తీసుకున్నా. గ్రూపు-4 కొలువు ఒక మార్కుతో కోల్పోయాను. 28 ఏళ్ల వయస్సులో కానిస్టేబుల్ కొలువు ఎంపికయ్యా. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోం మినిస్టర్ అనిత నుంచి నియామక పత్రం తీసుకోవడం సంతోషానిచ్చింది. **- సెగ్గం సాయికుమార్, కన్నెగండ్ల**

19 ఏళ్లు హోంగార్డుగా సేవలు

నిన్నటి వరకు పిడుగురాళ్ల పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేశా. 19 ఏళ్లు హోంగార్డుగా సేవలు అందించా. 2016లో నాలుగు మార్కులు, 2018లో ఒక్క మార్కు తేడాతో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కాలేదు. ముచ్చటగా మూడోసారి పట్టుదలగా చదివి ఎంపికయ్యా. తమ్ముడు శ్రీనివాసరావు రెంటచింతల స్టేషన్‌లో కానిస్టేబుల్. ఆయన ఇచ్చిన ప్రోత్సాహం, ఆర్థిక భరోసాతో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా. కూటమి ప్రభుత్వం కొలువులు ఇవ్వడం సంతోషంగా ఉంది. **- శీలం వెంకటేశ్వర్లు, మోర్జంపాడు**

పది విద్యార్థులకు ప్రతిభ పరీక్ష 21న

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పల్నాడు ఉపాధ్యాయులు, అనసూయ మాతాసేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 21న పదోతరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ట్రస్టు సభ్యుడు శేషాద్రి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. 18వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

పన్నుల వసూళ్లలో వెనుకబాటు

దుర్గి, న్యూస్‌టుడే: మండలంలో వంద శాతం ఇంటిపన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావునాయక్ కార్యదర్శులకు సూచించారు. బుధవారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దుర్గి మండలం ఇంటి పన్నుల వసూళ్లలో వెనుకబడి ఉందన్నారు.

వెటరన్ క్రీడాకారుడికి సన్మానం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వెటరన్ మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడల్లో విజేతగా నిలిచిన సీనియర్ వ్యాయామోపాధ్యాయుడు కుర్రం శివరామ శేషయ్యను స్థానిక ఉపాధ్యాయులు, క్రీడాకారులు బుధవారం జడ్పీ సుగాలీ ఉన్నత పాఠశాలలో సన్మానించారు. ఈనెల 13, 14 తేదీల్లో గుంటూరు జిల్లా పాలపర్రులో జరిగిన రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో శేషయ్య 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో విజేతగా నిలిచారు.

కళాకారుడు నాగబ్రహ్మాచారికి.. రంగస్థల, టీవీ కళాకారుడు, కల్లూరి ఆర్ట్స్ అధినేత కల్లూరి నాగబ్రహ్మాచారిని స్థానిక ఉషోదయ కళాపరిషత్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో సత్కరించారు. విలక్షణ నటనతో నాగబ్రహ్మాచారి అభిమానుల ఆదరణ పొందుతున్నారని కళాపరిషత్ అధ్యక్షుడు, న్యాయవాది పిన్నమనేని పాములయ్య చెప్పారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

గురజాల గ్రామీణ: గురజాల సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రోగులకు నాణ్యమైన వైద్యం

గురజాల గ్రామీణ: ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు నాణ్యమైన వైద్యం అందించేలా చూడటమే లక్ష్యమని డీసీహెచ్‌ఎస్ ప్రసూన అన్నారు. గురజాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు.

ఘనంగా పింఛనుదారుల దినోత్సవం

అమరావతి: విశ్రాంత ఉద్యోగి తిమ్మయ్య దంపతులను సత్కరిస్తున్న సంఘ నాయకులు

అమరావతి: పింఛనుదారుల దినోత్సవం అమరావతిలోని శోభా శుభాకరం కళావేదికలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అమరావతి, పెదకూరపాడు మండలాల పరిధిలోని పింఛనుదారులు పాల్గొన్నారు. యూటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జోజయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం 10 మంది విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు. ఎస్టీవో కుమార్, సంఘ నేతలు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, శర్మ పాల్గొన్నారు.

మాచర్లలో సన్మానం

మాచర్ల (కారంపూడి): పింఛనుదారుల దినోత్సవం మాచర్లలో నిర్వహించారు. 75 ఏళ్లు దాటిన పింఛనుదారులను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. సంఘం రాష్ట్ర నాయకుడు రామకృష్ణారావు, మర్రెడ్డి, రామనాథశర్మ, ప్రసాదరావు, ఆంజనేయులు, నరసింహయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా ప్రజలకు సేవలు చేసి పదవీ విరమణ పొందిన అందరికీ ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం వాసవి కల్యాణ మండపంలో పెన్షనర్స్ దినోత్సవం నిర్వహించారు. 75 ఏళ్లు నిండిన పింఛనుదారులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె.వెంకట చలపతిరావు, టి.శేషగిరిరావు, ఎం.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారును సత్కరిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ఎస్సై బాధ్యతల స్వీకరణ

సత్యనారాయణ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండల ఎస్సైగా సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వినుకొండ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ ఆయన బదిలీపై వెల్దుర్తికి వచ్చారు. ఇక్కడ ఇన్‌ఛార్జిగా నాగార్జునసాగర్ ఎస్సై అశోక్ పనిచేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

రెంటచింతల, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని, విద్యార్థులందరూ క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని తహసీల్దార్ మేరి కనకం అన్నారు. బుధవారం స్థానిక ఫాతిమా పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను పీహెచ్‌సీ వైద్యులు కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు, పోటీలు ఆకట్టుకున్నాయి.

వందరోజుల ప్రణాళికపై ఆరా

దుర్గి, న్యూస్‌టుడే: ముటుకూరు జడ్పీ పాఠశాలలో చేపట్టిన వందరోజుల ప్రణాళికను పరిశీలించారు. బుధవారం ఎంఈవో ఖాసిం పాఠశాలను సందర్శించి పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.

సినిమా థియేటర్‌లో తనిఖీలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్లలోని వెంకటేశ్వర సినిమా థియేటర్‌ను బుధవారం ఆర్డీవో మురళీకృష్ణ తనిఖీ చేశారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్‌తో కలిసి హాలును పరిశీలించి, అనుమతుల పత్రాలను తనిఖీ చేశారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

అచ్చంపేట: ధనుర్మాసం పురస్కరించుకుని అచ్చంపేటలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభం అయ్యాయి. బుధవారం ఉదయం మత్స్య రూప అవతారంలో స్వామి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. మహిళలు విష్ణుసహస్రనామ పారాయణం చేశారు.

సత్తెనపల్లి: నమో వేంకటేశా అంటూ కలియుగ దైవానికి భక్తులు పూజలు చేశారు. ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా బుధవారం పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజారోహణం, హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఫజలుల్లాఖాన్ షేక్ మదీనా పుస్తకావిష్కరణ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని సూఫీ మసీదులో పట్టణ ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫజలుల్లాఖాన్- షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు అండగా ఫజలుల్లాఖాన్- షేక్ మదీనా పుస్తకాన్ని రచయిత సయ్యద్ నజీర్ అహమ్మద్ రచించారు. ముస్లిం అసోసియేషన్ అధ్యక్షుడు ముజీబ్, జమాతే ఏ ఉలేమా అధ్యక్షుడు హాఫిజ్ తాజుద్దీన్, షేక్ రజాక్, ముఫ్తి అబ్దుల్ ఖదీర్, షరీఫ్, రహీం, ఇర్షాద్, ఖాసీంసైదా, అమీర్ ఖాన్, అక్బర్, కరిముల్లాలు ఆవిష్కరించారు.

అవీ ఇవీ

పాఠశాలలో సమస్యలు పరిష్కరించండి

ముప్పాళ్ల: మాదల జడ్పీ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు డీఈవో రామారావును కోరారు. పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఆయన జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు, సరైన పిట్టగోడలు లేకపోవడం, ల్యాబ్‌ల కొరతతోపాటు వివిధ సమస్యల్ని గుర్తించారు. అనంతరం డీఈవోతో ఫోన్‌లో మాట్లాడారు. సర్పంచి సైదుబాబు, జనసేన నాయకులు శ్రీనివాసరావు, త్రినాథ్, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుక

సత్తెనపల్లి(గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సెమీక్రిస్మస్ వేడుకలు జరిగాయి. దైవజనులు డీఎస్‌వో విజయకుమార్ వాక్యోపదేశం చేశారు. యేసు మార్గంలో అందరూ పయనించాలని కోరారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కేకు కోశారు. డీఎల్‌డీవో రాజగోపాల్, డీఈఈ శేఖర్‌బాబు, మండల పరిషత్ పాలనాధికారి .శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ రామ్‌మోహన్‌సింగ్ పాల్గొన్నారు.

అంకిత భావంతో మెలగాలి

సమ్మేళనంలో మాట్లాడుతున్న జనార్దన్

అమరావతి: ప్రపంచంలోకెల్లా సమున్నతమైన ధర్మం ఆచరించే దేశంగా భారతావనికి పేరుందని, ప్రతి ఒక్కరూ దేశం పట్ల అంకితభావంతో మెలగాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత సహకార్యవాక జనార్దన్ అన్నారు. అమరావతిలో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సనాతన ధర్మానికి పుట్టినిల్లు భారత్ అన్నారు. విదేశీ మోజులో పడి దేశీయ ఆచారాలను పక్కన పెడుతున్నారని, దీనివల్ల యువత పక్కదారి పడుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మల్లికార్జునరావు, శివపార్వతి, కోలా వెంకటేశ్వరరావు, గాజుల నరేంద్ర, అనుదీప్ పాల్గొన్నారు.

శిరస్త్రాణం ధరించాల్సిందే

రామకృష్ణాపురం(సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం కూడలిలో 'రోడ్డు ప్రమాదాల నివారణ - శిరస్త్రాణం ఆవశ్యకత'పై గ్రామీణ సీఐ హైమారావు బుధవారం అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించేలా ప్రమాణం చేయించారు.

వాహనదారులతో ప్రమాణం చేయిస్తున్న సీఐ హైమారావు

దాచేపల్లి: హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని సీఐ భాస్కర్ స్పష్టం చేశారు. ఎస్సై పాపారావు, సిబ్బందితో కలిసి ఆయన వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధిస్తామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పిడుగురాళ్ల: హైవేలపై ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా విధిస్తామని పట్టణ సీఐ వెంకట్రావు చెప్పారు. బుధవారం రాత్రి పట్టణంలోని మాచర్ల రోడ్డులో తనిఖీలు చేపట్టారు.

రాజుపాలెం: వాహన చోదకులకు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని ఎస్సై మణికృష్ణ హితవు పలికారు. బుధవారం కొండమోడు జంక్షన్‌లో వాహనాలు తనిఖీ చేశారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

వ్యాపారులతో మాట్లాడుతున్న సీఐ నాగమల్లేశ్వరరావు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నియంత్రణకు వ్యాపారులు సహకరించాలని పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు అన్నారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ వద్ద వ్యాపారులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపట్ల వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్లపై అడ్డదిడ్డంగా వ్యాపారాలు చేయవద్దన్నారు.

✦ జాతీయ రహదారిపై ప్రయాణాలు చేసేవారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సీఐ సూచించారు. పట్టణంలోని తాలుకా సెంటర్‌లో వాహన చోదకులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎస్సైలు పవన్‌కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: పాకాలపాడు గ్రామంలో షేక్ సైదాబి (26) అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. గుంటూరుకు చెందిన సర్దార్‌తో 2017లో సైదాబికి వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడ సంతానం. ఏడాదిగా కుటుంబంలో ఆర్థిక సమస్యలతో దంపతుల నడుమ విభేదాలు వచ్చాయి. తరచూ గొడవ పడుతుండగా పెద్దలు రాజీ కుదుర్చుతూ వచ్చారు. మనస్పర్ధలు పెరిగి ఆరు నెలల కిందట ఆమె పుట్టింటికి చేరింది. ఈక్రమంలో మానసికంగా కుంగిపోయి, సోమవారం గడ్డి మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు సత్తెనపల్లిలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి ఆమె మృతి చెందింది. గ్రామీణ స్టేషన్ సీఐ హైమారావు కేసు నమోదు చేశారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శన

మాచవరం, న్యూస్‌టుడే: ఆత్మ సౌజన్యంతో బుధవారం వేమవరంలోని రైతు వెంకటేశ్వర్లు వ్యవసాయ క్షేత్రాన్ని పిడుగురాళ్ల, దాచేపల్లి, కారంపూడి, మాచవరం రైతులు, వ్యవసాయాధికారులు సందర్శించారు. దేశవాళి ఆవులతో ప్రకృతి వ్యవసాయం, కడక్‌నాథ్ కోళ్ల పెంపకం, శాశ్వత కూరగాయల పందిరి, తైవాన్ జామ, దానిమ్మ పంటల యాజమాన్యం, డ్రాగన్ ఫ్రూట్ సాగు, మొక్కల ఉత్పత్తి, టమాటా అల్లిక విధానం, సోలార్ ఆధారిత కోల్డ్‌స్టోరేజ్ యూనిట్‌ను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండలశాఖ నూతన అధ్యక్షుడిగా ముప్పా సురేష్ ఎన్నికయ్యారు. ముప్పాళ్లలో బుధవారం జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షుడిగా కృష్ణ, సహ అధ్యక్షులుగా సుబ్బారావు, లక్ష్మీశారద, కోశాధికారిగా విజయ్‌కుమార్, సీపీఎస్ కన్వీనర్‌గా సాంబిరెడ్డి ఎన్నికయ్యారు.

దుర్గి: యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా మారాసు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శిగా అమరలింగేశ్వరరావు, కోశాధికారిగా జి.శ్రీనివాసరావును ఎన్నుకున్నారు.

బస్‌షెల్టర్‌కు భూమిపూజ

మాచవరం, న్యూస్‌టుడే: వేమవరంలో బుధవారం బస్‌షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.2.5 లక్షలతో నిర్మించనున్నారు. పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు, జనసేన మండల కన్వీనర్ శ్రీనివాసరావు, నరసింహారావు, తెదేపా నేతలు శివ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

రెంటచింతల: విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ-2 శివనాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి 27 ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చినట్లు తెలిపారు. మంచికల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి నవీన్‌కుమార్ సేంద్రియ వ్యవసాయ విధానంపై ప్రదర్శించి నమూనా ప్రథమస్థానం సాధించారు.

మాచర్ల (కారంపూడి): విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపి బహుమతులను అందుకున్నారు. బుధవారం మాచర్లలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. 30 నమూనాలతో విద్యార్థులు హాజరయ్యారు. వీటిల్లో ఆరు ప్రాజెక్టులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.

ఫైనల్‌కు సత్తెనపల్లి, అచ్చంపేట జట్లు

నందిగామ(సత్తెనపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: సత్తెనపల్లి మండలం నందిగామలో జరుగుతున్న డివిజన్‌స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో బుధవారం సత్తెనపల్లి, అచ్చంపేట మండలాల జట్లు ఫైనల్‌కు చేరాయి. మొదటి సెమీ ఫైనల్‌లో అచ్చంపేట జట్టు ముప్పాళ్ల జట్టుపై, రెండో సెమీ ఫైనల్‌లో సత్తెనపల్లి జట్టు క్రోసూరు జట్టుపై విజయం సాధించాయి.

రైళ్లకు హాల్ట్ కల్పించండి

పెదకూరపాడులో రాధతో మాట్లాడుతున్న నాయకులు

పెదకూరపాడు: పెదకూరపాడు రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జడ్ఆర్‌యూసీసీ సభ్యురాలు రాధ దృష్టికి ప్రజా సంఘాల నేతలు తీసుకెళ్లారు. బుధవారం పెదకూరపాడు రైల్వేస్టేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైళ్లకు హాల్ట్ కల్పించాలని నాయకులు రమేష్, బ్రహ్మయ్య, రాంగోపాలరావు, గల్లా బాబు, అరసం కార్యదర్శి శరత్ తదితరులు కోరారు.

సత్తెనపల్లి గ్రామీణ: 'ఫలక్‌నుమా, నర్సాపూర్, డెల్టా, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సత్తెనపల్లిలో హాల్ట్ కల్పించాలని' జడ్ఆర్‌యూసీసీ సభ్యురాలు కొంకా రాధను తెదేపా, భాజపా నేతలు కోరారు. బుధవారం ఆమె సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. భట్రాజు కార్పొరేషన్ ఛైర్మన్ సరికొండ వెంకటేశ్వరరాజు, నేతలు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, మస్తాన్‌వలి, శంకరరావు, కళ్లం వీరభాస్కర్‌రెడ్డి తదితరులు వివిధ సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు.

డయల్ యువర్ డీఎంకు స్పందన

మాచర్ల (కారంపూడి): మాచర్ల ఆర్టీసీ డీఎం వీరస్వామి బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి స్పందన లభించింది. పలు ప్రాంతాల నుంచి 33 మంది డీఎంకు ఫోన్ ద్వారా సమస్యలు తెలిపారు. ముఖ్యంగా కర్నూలుకు బస్సు పునరుద్ధరణ, కారంపూడి-గురజాలకు బస్సు ఏర్పాటు, మాచర్ల నుంచి నరసరావుపేటకు ప్రయాణ దూరం ఎక్కువగా ఉండటంతోపాటు సమయం వృథా అవుతోందని, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడపాలని కోరారు.

ఆవిష్కరణలు భళా

రైల్వేస్టేషన్ రోడ్డు, నారాయణపురం (దాచేపల్లి): 'ఈనాడు, కేఎల్ విశ్వవిద్యాలయం' సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల గుంటూరు పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు అనూహ్య స్పందన లభించింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమ సృజనాత్మకత ప్రతిబింబించే వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. అందులో భాగంగా దాచేపల్లిలోని దుర్గా పబ్లిక్ స్కూల్, స్కాలర్స్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. వీరి నమూనాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి.

అడ్డంకులు తప్పించుకునే రోబో

దుర్గా పబ్లిక్ స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థులు డి.పర్మార్, జి.గీతిక అడ్డంకులను తప్పించుకునే రోబో నమూనా రూపొందించారు. సురక్షితంగా, సమర్థంగా సంక్లిష్టమైన ప్రదేశాల్లో తిరిగే సామర్థ్యం కలిగి ఉంది. ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి, నష్టాలను నివారించేలా ఇది పనిచేస్తుంది. డ్రోన్లు, ఆటోనమస్ వాహనాల్లో ఈ తరహా సాంకేతికత వినియోగిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది. గిడ్డంగుల్లో వస్తువుల రవాణా, డెలివరీ సేవల్లో మనుషుల స్థానంలో పనిచేసేలా తయారు చేశారు. పరిశోధన రంగం, గృహ సేవల్లోనూ ఈ తరహా రోబోలను వినియోగించవచ్చని విద్యార్థులు వివరించారు.

ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్

స్కాలర్స్ పాఠశాల 8వ తరగతి విద్యార్థినులు కల్పన, విద్యశ్రీ, తమన్నా రూపొందించిన ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రాజెక్టు ద్వారా విద్యుత్తు పొదుపు చేయవచ్చు. అవసరం ఉన్న సమయంలో మాత్రమే వీధి దీపాలు వెలిగేలా రూపొందించారు. సూర్యకాంతి లేదా చీకటి స్థాయిని గుర్తించే సెన్సార్ల సహాయంతో పనిచేస్తుంది. తద్వారా నిర్వహణ వ్యయం తగ్గుతుందని విద్యార్థినులు తెలిపారు.

తేమ శాతంపై అవగాహన

ముప్పాళ్ల: ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సత్తెనపల్లి ఏడీఏ రవిబాబు కోరారు. మాదల, రామకృష్ణాపురం గ్రామాల్లో బుధవారం రైతులకు ధాన్యం సేకరణపై ఆయన అవగాహన కల్పించారు. మండలంలో 3,278 హెక్టార్లలో వరి పంట సాగు చేశారని, ఇప్పటికే 1,520 హెక్టార్లలో కోతలు పూర్తయ్యాయన్నారు. కొనుగోలు కేంద్రాల్లో 75 కిలోల బస్తాకు రూ.1,792 గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. తేమ శాతం 17 వచ్చే వరకు ధాన్యం ఆరబెట్టుకుని తీసుకురావాలన్నారు. ఏఈవో శేషుబాబు, వీఏఏ గోపి పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆందోళన

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: న్యాయవాదులు, న్యాయవాద వృత్తిని కించపర్చేలా మాట్లాడిన మేడికొండూరు పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ మస్తాన్‌పై వెంటనే పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని నాలుగు కోర్టుల విధులను బుధవారం న్యాయవాదులు బహిష్కరించి ఆందోళన చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన పల్నాడుజిల్లా, అమరావతి (మం), కర్లపూడి శివారు, లేమల్లెగ్రామ కాపురస్తులు 1) షేక్ మస్తాన్ సాహెబ్ గారి కుమారుడు మస్తాన్ వలి, 2) షేక్ మీరావలి గారి భార్య సైదాబి గార్ల సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింట్లకు చెందిన దస్తావేజు నెంబర్లు 441/1984లో య.0.74సెంట్లు మరియు ద.నెం.458/1984 లో య.0.74సెంట్లు భూమికి సంబంధించిన దస్తావేజులను తీసుకొని అమరావతి రిజిస్ట్రారు ఆఫీసుకు పని నిమిత్తం ది. 08-12-2025న బైకుపై వెళుచుండగా పై రెండు దస్తావేజులు గల కవరు పోయినది. సదరు దస్తావేజులు గల కవరు కోసం ఎంత వెతికిననూ, విచారించిననూ దొరికియుండలేదు. సదరు దస్తావేజులు గల కవరు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింట్లకు గాని అందజేసినవారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

ఆర్. కె. శ్రీనివాసమూర్తి, అడ్వకేట్
2/11, బ్రాడీపేట, గుంటూరు

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం
గురువారం డిసెంబరు 18, 2025

సీఎం సార్.. శంబర జాతరకు నిధులివ్వండి

సదస్సులో కలెక్టర్ ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో పేరొందిన శంబర పోలమాంబ జాతర నిర్వహణకు నిధులు కేటాయించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి సీఎం చంద్రబాబును కోరారు. అమరావతిలో బుధవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాదాయశాఖ నుంచి నిధులు విడుదలయ్యేలా మార్గదర్శకాలు జారీ చేస్తామని సీఎం పేర్కొన్నారు. జిల్లాలో జీడి పిక్కల నుంచి పప్పు మాత్రమే ప్రాసెసింగ్ చేస్తున్నారని, పండ్లలో పోషకాలను ఉపయోగించుకోవడం లేదన్నారు. జిల్లాలో 70 వేల ఎకరాల్లో జీడి తోటలున్నాయని, ఈ పండ్లను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. సీతంపేట ఏజెన్సీలో అనాసపనస పండిస్తున్నారని, స్థానికంగా పిల్లలకు అందించేందుకు ప్రభుత్వ అనుమతిని కోరినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యానశాఖ అధికారులు పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు.

★ గ్రామాల్లో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఈ ప్రతిపాదనను పరిశీలించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

★ జిల్లాలో భూగర్భ జలం 4.62 మీటర్లు ఉందని, జనవరి నుంచి జల వినియోగాన్ని సద్వినియోగం చేసుకుంటూ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఉపాధి హామీ పథకం నిధులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో అమలు చేయాలని విద్యాశాఖ కార్యదర్శిని ఆదేశించారు. మన్యం జిల్లాలో పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేస్తూ, ఇప్పుడు పల్లె ముస్తాబు కార్యక్రమం చేపడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు.

అతివకు ప్రమోషన్

● లైవ్లీహుడ్ మిషన్‌లో జీవనోపాధులు
● రూ.10 లక్షల వరకు రుణం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్త' నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. మహిళా సంఘాల పరిధిలోని సభ్యులను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు ప్రణాళికలు వేసింది. ఇందులో భాగంగా 'లైవ్లీహుడ్ ప్రమోషన్ సెల్' పథకం కింద పెద్దఎత్తున జీవనోపాధులకు అవకాశం కల్పించనుంది.

ఈ యూనిట్లకు అవకాశం..

ఏకంగా 51 రకాల యూనిట్లు పెట్టుకునే అవకాశాన్ని కల్పించారు. పేపర్‌ప్లేట్స్ మేకింగ్, బ్యూటీపార్లర్లు, మైక్రో కిరాణా స్టోర్లు, ఫిష్ రేరింగ్ యూనిట్, నర్సరీలు, స్మార్ట్ స్ట్రీ, అరకు కాఫీ, టైలరింగ్, ఫుడ్ కియోస్క్, డైరీ ఫారం, ఎంబ్రాయిడరీ, లాండ్రీ, డ్రైక్లీనింగ్, టెంట్ హౌస్, ఫొటో స్టూడియో, ఎగ్‌కార్ట్స్, స్టేషనరీ.. తదితర యూనిట్లు పెట్టుకోవచ్చు. ఈ ఆర్థిక ఏడాదిలో 726 యూనిట్ల లక్ష్యం కాగా.. ఇప్పటివరకు 294 మంది ముందుకొచ్చారని మెప్మా పీడీ చిట్టిరాజు తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దరఖాస్తులకు అవకాశం..

◆ రుణాలు చెల్లింపుల్లో ముందుండేవారు ఈ పథకానికి అర్హులు ◆ వయసు 18 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి ◆ https://www.apmepma.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు ◆ వివరాలు నమోదు చేశాక ఆర్పీ, సీవోల లాగిన్లకు చేరుతాయి ◆ వారు బ్యాంకులను సంప్రదించి రుణం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటారు. ◆ రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు తీసుకోవచ్చు ◆ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం, కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాల ద్వారా రాయితీలు పొందొచ్చు ◆ నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేలు వచ్చే వ్యాపారాలను ప్రారంభించుకోవచ్చు.

19న బీచ్ గేమ్స్ రాష్ట్ర జట్టు ఎంపిక

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ రాష్ట్రస్థాయి జట్టు ఎంపిక ఈనెల 19న నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని కృష్ణ రివర్ బేసిన్ వద్ద బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, బీచ్ సపక్‌తక్రా, బీచ్ సాకర్ ఎంపికలు జరుగుతాయన్నారు. విద్యార్థులు, యువత, ఉద్యోగులు అందరూ అర్హులే అన్నారు. వివరాలకు 87126 22564 నంబరుకు సంప్రదించాలన్నారు.

ఆవాసం.. కల సాకారం

మౌలిక సదుపాయాలకు కేటాయించిన నిధులు (రూ.కోట్లలో)..

పురపాలిక	విజయనగరం	బొబ్బిలి	సాలూరు	నెల్లిమర్ల	పార్వతీపురం	రాజాం
కేటాయించినవి	40.19	8.25	8.66	6.63	19.02	7.58
ఖర్చుచేసినవి	25.15	0.40	4.39	1.35	3.63	0

న్యూస్‌టుడే, బొబ్బిలి

ఏళ్లుగా పేదలు ఎదురు చూస్తున్న సొంతింటి కల సాకారం అడుగు దూరంలో ఉంది. టిడ్కో సముదాయాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. చాలా చోట్ల రహదారులు, తాగునీరు, విద్యుత్తు దీపాల పనులు ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాలో వచ్చే ఏడాది జూన్ కల్లా అన్ని పురపాలికల్లో ఇళ్లను అప్పగించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను కొంతమేర గుత్తేదార్లకు చెల్లించింది. దీంతో లబ్ధిదారుల నిరీక్షణకు తెరపడనుంది.

టిడ్కో ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

బొబ్బిలిలో పూర్తయిన సముదాయాలు

ఇదీ ప్రస్తుత పరిస్థితి

ఉమ్మడి జిల్లాలో 7,807 ఇళ్లు మంజూరయ్యా.. విజయనగరం, పార్వతీపురం పురపాలక సంఘాల్లో పూర్తయ్యాయి. నెల్లిమర్ల, రాజాంలో సాంకేతిక కారణాలతో పూర్తికాలేదు. బొబ్బిలిలో కొంతమేర నిర్మాణాలు జరిగాయి. మిగతావి జరుగుతున్నాయి. పార్వతీపురంలో సముదాయాలకు వెళ్లేందుకు రహదారి లేక ఇబ్బంది వస్తోంది. అక్కడ దేవాదాయశాఖ స్థలం అడ్డంకిగా ఉండడంతో అధికారులు చర్యలు జరుపుతున్నారు. ఇక్కడ 2026 జూన్ నాటికి, బొబ్బిలిలో ఏప్రిల్, సాలూరులో జనవరి, విజయనగరంలో ఫిబ్రవరి, రాజాం, నెల్లిమర్ల జూలైకల్లా నిర్మాణాలు పూర్తి చేసేందుకు లక్ష్యాలు పెట్టుకున్నారు.

పురపాలక	మంజూరు	పూర్తయినవి	బ్లాకులు
విజయనగరం	3775	3,775	18
బొబ్బిలి	1,680	1,248	35
సాలూరు	1,248	1,056	26
నెల్లిమర్ల	576	0	12
పార్వతీపురం	768	768	16
రాజాం	336	0	7

పూర్తికి చర్యలు..: టిడ్కో ఇళ్లను మార్చి నాటికి పూర్తి చేస్తాం. రహదారులు, డ్రైన్లు, తాగునీరు, విద్యుత్తు పనులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా సకాలంలో పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నాం. అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అందజేస్తాం. - ఎస్. శశిధర్, టిడ్కో డీఈ

షట్టరు దించలేం.. కోత ఆపలేం!

గరుగుబిల్లి మండలం తోటపల్లి జలాశయం పాత ఎడమ కాలువలో నాగావళి సాగు నీరు వృథాగా పోతోంది. మదుము షట్టర్లు తుప్పుపట్టి పాడవ్వడంతో శివారు భూములు ముంపునకు గురవుతున్నాయని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. షట్టర్లు కదలకపోవడంతో ఓవైపు సాగునీరు వృథా అవుతుంటే.. మరోవైపు కాలువ ఇరువైపులా గట్టు భారీగా కోతకు గురవుతోంది. విషయాన్ని ప్రాజెక్టు ఏఈ వద్ద ప్రస్తావించగా.. టెండర్లకు ఎవరూ ముందుకురాక సమస్య ఏర్పడిందన్నారు. - న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

డ్రోన్ల వినియోగం పెంచేందుకు ప్రయత్నం

● జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: వ్యవసాయంలో డ్రోన్ల వినియోగించేలా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయాధికారిణి ఆర్. అన్నపూర్ణ చెప్పారు. న్యూస్‌టుడేతో ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఎనిమిది డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ప్రధానంగా పంటలో యూరియా, వేపనూనె పిచికారీ చేయడంలో రైతులకు సూచిస్తున్నట్లు చెప్పారు.

ముఖాముఖి

ప్రకృతి వ్యవసాయం దిశగా..

అన్నదాతలు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని డీఏవో పేర్కొన్నారు. మండలానికి అయిదుగురు రైతులను గుర్తించి ప్రకృతి వ్యవసాయాన్ని వారికి పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.

లాభసాటిగా మార్చాలని..

వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు వీలుగా వరి పంట వేసిన పొలం గట్టుపై కందిని పండించే విధానాన్ని జిల్లాలో అమలు చేశామని తెలిపారు. సత్ఫలితాలు వచ్చాయని, రైతులకు ఎంతో లాభసాటిగా ఉందని గుర్తించామన్నారు.

అందుబాటులో ఎరువులు

జిల్లా వ్యాప్తంగా పంట దిగుబడి ప్రయోగాలు పూర్తి చేసినట్లు అన్నపూర్ణ తెలిపారు. వరి పంట కోతలు ప్రారంభమైన తర్వాత కొన్ని ప్రాంతాల్లో పది వేల ఎకరాల వరకు 'ఈ-పంట' నమోదు చేశామని పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచడం ద్వారా ఆయా క్షేత్రాల్లో పండిన ధాన్యం కొనుగోలు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో రబీలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలులో రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బంది అందరూ తమకు అప్పగించిన విధులను నిర్వహిస్తున్నారని చెప్పారు.

జూలీకి జ్వరమొచ్చిందా..?

ఆత్మీయ నేస్తం ఆరోగ్యం సంరక్షిద్దాం

న్యూస్‌టుడే- గరివిడి

అసలే శీతాకాలం.. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పెంపుడు జంతువులను అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అవి బాధను చెప్పుకోలేవు. ఈ సీజన్‌లో ప్రధానంగా వచ్చే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గరివిడి పశువైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి. రవికుమార్, బి. ప్రకాష్ కుమార్ ఇలా వివరించారు.

ఎక్కువగా ఈ సమస్యలు

- శరీర ఉష్ణోగ్రత పడిపోవడం వల్ల హైపోథెర్మియా వస్తుంది. వణుకు, నీరసం, కండరాలు బిగుసుకుపోవడం, చెవులు, తోక, పాదాల చివర్లలో ఫ్రాస్ట్‌బైట్ (కణజాలం దెబ్బతినడం) సంభవిస్తుంటాయి.
- వృద్ధ పెంపుడు జంతువుల్లో కీళ్ల నొప్పులు, వాపులు పెరుగుతాయి.
- చలి గాలుల ప్రభావంతో జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలు వస్తాయి.
- ఈ కాలంలో తక్కువ నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్‌కు గురవుతాయి.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..

- వీలైనంత వరకు ఇంట్లోనే ఉంచాలి. బయట పెడితే.. వెచ్చని, పొడి ప్రదేశంలో ఆశ్రయం ఏర్పాటు చేయాలి.
- పాదాలను పొడిగా ఉంచాలి. పగుళ్లు ఉంటే ఔషధాలు వినియోగించాలి.
- ఆర్థరైటిస్ సమస్యకు పశువైద్యుడిని సంప్రదించాలి.

ఆహార నియమాలు ఇలా..

- గది ఉష్ణోగ్రతకు సరిపడా తాజా నీటిని ఎప్పటికప్పుడు అందించాలి.
- సమతుల్యమైన ప్రొటీన్ ఉండే ఆహారం ఇవ్వాలి. ● ఉడికించిన ఓట్స్, అన్నం, గుమ్మడి కాయ, చిలగడ దుంపలు వంటి సులభంగా జీర్ణమయ్యే ఆహారాలు వెచ్చదనాన్ని, శక్తిని అందిస్తాయి.

జాతుల వారీగా సంరక్షణ

- చివావా, పిన్సర్స్, బుల్డాగ్స్, హెయిర్ లెస్ క్యాట్స్ ఇవి చిన్నజాతులు. తక్కువ బొచ్చుతో ఉంటాయి. వెచ్చని స్థలంలో ఉంచాలి. బయటకు తీసుకువెళ్లినపుడు స్వెటర్లు, జాకెట్లు ధరించాలి.
- హస్కీ, మలామ్యుట్, సెయింట్ బెర్నార్డ్ పెద్ద జాతులు. దట్టమైన బొచ్చుతో చలిని తట్టుకుంటాయి. అయినా విపరీతమైన చలి, మంచులో ఉంచకూడదు.
- గుండె జబ్బులు, మధుమేహం, కిడ్నీ సమస్యలు ఉన్న జంతువులకు వెచ్చని వాతావరణాన్ని అందించాలి.

కొత్త పంచాయతీలకు ప్రతిపాదనలు

న్యూస్‌టుడే, పార్వతీపురం



పంచాయతీల పునర్విభజన ద్వారా కొత్త వాటి ఏర్పాటు దిశగా పంచాయతీ పాలన శాఖ చర్యలు ప్రారంభించింది. కొత్త పంచాయతీల ఏర్పాటుపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. జిల్లాలో ఇప్పటికే 451 పంచాయతీలున్నాయి. కొత్తవి ఏర్పాటు చేయాలనే డిమాండు ఉంది.

★ ప్రధానంగా తోటపల్లి ముంపులో నిమ్మలపాడు, కోటవానివలస వంటి పంచాయతీలు ఉనికి కోల్పోయాయి. బాసంగికి పునరావాసం పూర్తికాలేదు కానీ, లేకుంటే ఆ పంచాయతీ కూడా చిరునామాను కోల్పోయేదే. ఇప్పటికే కొందరు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రాలు ఇచ్చారు.

ప్రక్రియ ఇలా..

పునర్విభజనకు పంచాయతీ, గ్రామ సభ తీర్మానం, ఆమోదం పొందాలి. పంచాయతీ ఆస్తులు గుర్తించి, కొత్తవి ఏర్పడితే దేనికెంత ఆస్తి చెందుతుందనే విభజన కూడా చేయాలి. భూముల సర్వే నంబర్లు కూడా విభజించి ప్రతిపాదనలతో జతచేయాలి. పాత పంచాయతీలో ఉన్న ఇళ్లు, వాటిలో ఏ ప్రాంతం ఎందులో ఉండాలనే అంశాలను కూడా ప్రతిపాదనలో ప్రస్తావించాలి. ఈ దస్త్రాన్ని కలెక్టర్‌కు సమర్పించాలి. వీటిని పరిశీలించిన తర్వాత సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపడతారు.

ఆదేశాలొచ్చాయి: పంచాయతీల పునర్విభజన, కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు స్వీకరించేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ విషయాన్ని అన్ని మండలాలకు తెలియజేశాం. మండలస్థాయి, గ్రామ స్థాయిలో దీనికి సంబంధించిన సమాచారాన్ని అందించాలని ఆదేశించాం. ప్రతిపాదనలు వస్తే పరిశీలిస్తాం. - టి.కొండలరావు, జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి

నిరాశ్రయం.. జీవనం నిస్తేజం

వసతి గృహం నిర్వహణపై శీతకన్ను

ఏ ఆధారం లేని నిరాశ్రయులు.. మలిదశలో అయిన వారు దూరమై.. అనారోగ్యం పాలై.. ఎటు వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న వృద్ధుల కోసం తెదేపా ప్రభుత్వం 2018 ఫిబ్రవరి 14న పార్వతీపురం పట్టణంలో నిరాశ్రయుల వసతి గృహాన్ని ఏర్పాటు చేసింది. దీని నిర్వహణను స్వచ్ఛంద సంస్థ ఐఆర్పీడబ్ల్యూఏకు అప్పగించింది. పురపాలక సంఘం నుంచి నిధులు కేటాయిస్తుంది. కానీ నాటి వైకాపా ప్రభుత్వ స్వార్థానికి సమస్యలు మొదలయ్యాయి. ఏడాదిన్నరగా నిర్వహణకు బిల్లులు చెల్లించకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది.

- న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

ఏ ఆధారం లేనివారు బస్, రైల్వే స్టేషన్లలో, బయట సంచరించకూడదని ఈ వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. మూడు పూటల ఆహారం అందించాలి. కాలక్రమేణా నిరాశ్రయులతోపాటు వృద్ధులకు నీడ కల్పించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహణ గాడి తప్పింది. కొత్త స్వచ్ఛంద సంస్థకు నిర్వహణ అప్పగించేందుకు అప్పటి వైకాపా పాలకవర్గం కౌన్సిల్‌లో తీర్మానం చేసింది. ఈ అంశంపై తెదేపా, వైకాపా సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. వైకాపా చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ తెదేపా సభ్యులు కౌన్సిల్ సమావేశంలో 'డిసెంట్'ని ప్రవేశపెట్టారు. దీనిపై కలెక్టర్ నిర్ణయం తీసుకోవాలి. ఈ వివాదంతో పురపాలక సంఘం బిల్లు చెల్లింపు నిలిపివేసింది.

వసతి గృహంలో వృద్ధులు

రెండేళ్లుగా బిల్లులు చెల్లించకపోవడంతో నిర్వహణ భారమవుతోంది. ప్రస్తుతం 24 మంది వృద్ధులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. సక్రమంగా నడిపితే మరికొందరికి నీడ కల్పించే అవకాశం ఉంది.

దాతలిస్తేనే భోజనం!

నెలలో కొన్ని రోజులు పుట్టినరోజు, పెళ్లి రోజు, శుభకార్యాల సందర్భాల్లో దాతలు ఆశ్రమంలోని వారికి ఉచితంగా భోజనాలు పెడుతున్నారు. వస్త్రాలు, దుప్పట్లు అందజేస్తున్నారు. ఒక వ్యక్తికి రోజుకి రూ.50 చెల్లించాలి. నెలకు రూ.1,500, ఏడాదికి రూ.18 వేలు ఖర్చవుతుంది. ఏడాదికి సగటున 24 మందికి సుమారు రూ.4 లక్షలు ఖర్చవుతోంది. కానీ అది కూడా అందించక పూట గడవడం కష్టంగా మారింది.

సక్రమంగా నడిపిస్తాం: న్యాయ సలహా తీసుకుని సమస్యని శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. నిరాశ్రయుల వసతి గృహాన్ని సక్రమంగా నడిపిస్తాం. - కె.కిశోర్‌కుమార్, కమిషనరు

చెల్లి ఆఖరి చూపునకు వెళ్లి.. తానూ తనువు చాలించి..

చిన్నాన్న కుమార్తె చనిపోయిందని ఊరెళ్లాడు
మాయదారి మూర్ఛతో ఒక్కసారిగా కుప్పకూలాడు
ఆసుపత్రికి తీసుకెళ్దామన్నా ఉలుకూపలుకూ లేదాయె
అప్పటి వరకు కళ్లముందు తిరిగిన బిడ్డ..
లేడని.. మరి రాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు

మూర్ఛతో గిరిజన విద్యార్థి మృతి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మండలంలోని దొరజమ్ము గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న టి. అవీష్(15) మూర్ఛ వ్యాధితో మృతి చెందాడు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అవీష్ స్వగ్రామం వాడజంగిలో ఈ నెల 13న చిన్నాన్న కుమార్తె అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి విద్యార్థిని తమ వెంట తీసుకెళ్లారు. మరుసటి రోజు ఉదయం మూర్ఛ వ్యాధితో అవీష్ కుప్పకూలిపోయాడు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండు రోజుల వ్యవధిలో మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తుండగా ఊపిరి వదిలేశాడని గ్రామస్థులు చెబుతున్నారు.

ఒక్క రోజులోనే..

పాఠశాలలో బాగా చదువుకుంటున్న అవీష్ ఇంటికి వెళ్లిన ఒక్క రోజులోనే మృతి చెందడం ఇటు తల్లిదండ్రులు, బంధువులు, అటు ఉపాధ్యాయులు, సహ విద్యార్థులను తీవ్రంగా కలచివేసింది. మూర్ఛ వ్యాధితో మరణించాడని విద్యార్థి తల్లిదండ్రులు చెబుతున్నా.. కారణం ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఈ పాఠశాలలో పలువురు విద్యార్థులు జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిసింది. బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి అందరినీ పరీక్షించారు. అవీష్ పాఠశాలలో ఉండగానే జ్వరం వచ్చిందా.. మూర్ఛ వ్యాధి ఉందని గతంలో ఎవరూ గుర్తించ లేదా.. సకాలంలో చికిత్స అందక మృత్యుఒడికి చేరాడా.. అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల వరుస మరణాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.

◆ విషయాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు విజయశాంతి వద్ద 'ఈనాడు' ప్రస్తావించగా.. విద్యార్థి తల్లిదండ్రులు శనివారం పాఠశాలకు వచ్చి తీసుకెళ్తామని ప్రధానోపాధ్యాయుడ్ని కోరారన్నారు. విద్యార్థులు ఎవరినీ ఇళ్లకు పంపించొద్దని పీవో ఆదేశాలు అమలు చేస్తున్నామన్నారు. చిన్నాన్న కుమార్తె మృతిచెందారని చెప్పడంతో వారితో కాగితంపై రాయించి పంపించారన్నారు.

విద్యార్థినులకు చేరువైన వసతి

'ఈనాడు' కథనంపై స్పందించిన యంత్రాంగం

వీరఘట్టం టైప్-4 కేజీబీవీ వసతిగృహ భవనాన్ని ఎట్టకేలకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ బుధవారం ప్రారంభించారు. రూ.1.94 కోట్లు వెచ్చించి ఈ నిర్మాణం అందుబాటులోకి తెచ్చినా ప్రారంభించలేదు. 'భవనం సరే.. ప్రారంభమెప్పుడో' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 8న చిత్ర కథనం ప్రచురితమయింది. సమగ్రశిక్షా ఏపీసీ రెడ్డి తేజేశ్వరరావు స్పందించి చర్యలు తీసుకున్నారు. ఇంటర్ వరకు బాలికలు ఇక్కడ చేరవచ్చని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. - న్యూస్‌టుడే, వీరఘట్టం

నిబంధనల మేరకే రీసర్వే

పార్వతీపురం, న్యూస్‌టుడే : జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను నిబంధనల మేరకు.. పొరపాట్లకు తావివ్వకుండా చేపట్టాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సెల్లారులోని పీజీఆర్ఎస్ మందిరంలో సర్వే, రెవెన్యూ అంశాలపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ జిరాయతీగా మార్పు చేయకూడదన్నారు. వెబ్‌లాండ్‌లో ఎవరి పేరు ఉంటే.. వారి పేరుతోనే పట్టా ఉండాలని ఆదేశించారు. పాత రికార్డులు, డిజిటల్ మ్యాపులు సరిపోయేలా సర్వే ప్రక్రియ ఉండాలన్నారు. జిల్లా భూ రికార్డులు, సర్వే అధికారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అన్న.. భోజనం బాగుందా..?

క్యాంటీన్ల పర్యవేక్షణకు కమిటీలు

న్యూస్‌టుడే- రాజాం

పేదల కోసం తీసుకొచ్చిన అన్న క్యాంటీన్ల నిర్వహణను మరింత పటిష్ఠం చేసేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించింది. పూటకు రూ.5కు అల్పాహారం, భోజనం పెడుతున్నారు. కొన్నిచోట్ల నాణ్యతపై ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో సలహా కమిటీలను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మరింత రుచిగా, శుచిగా భోజనం అందించేందుకు దోహదపడుతుందని భావిస్తున్నారు. క్యాంటీన్ల వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి అభిప్రాయాలు తెలిపేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లాలో 45 లక్షల మందికిపైగా ఇప్పటివరకు అల్పాహారం, భోజనం చేశారు.

క్యాంటీన్లలో మూడు పూటల్లో పెడుతున్న ఆహార నాణ్యత పర్యవేక్షించేందుకు కమిటీలు ఏర్పాటయ్యాయి. ఛైర్మన్‌గా నగరపాలికల్లో మేయర్/ కార్పొరేటర్, పురపాలికల్లో ఛైర్మన్/ కౌన్సిలర్ వ్యవహరిస్తారు. సభ్యులుగా వార్డు సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, డ్వాక్రా సంఘం ప్రతినిధి, నోడల్ అధికారి ఉండాలని నిర్దేశించారు. పాలకవర్గం లేని పురపాలికల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తారు.

ప్రదేశం	క్యాంటీన్లు
విజయనగరం	3
నెల్లిమర్ల	1
రాజాం	1
పాలకొండ	1
బొబ్బిలి	1
పార్వతీపురం	1

ఇవీ విధులు..

కమిటీ సభ్యులు ప్రధానంగా ఆహార పదార్థాల నాణ్యత, శుభ్రత ఇతర అంశాలపై దృష్టి పెడతారు. ఏరోజుకారోజు తనిఖీలు చేస్తారు. ప్రజల అభిప్రాయాలు సేకరిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ పుటేజీలను పరిశీలిస్తారు. లోపాలుంటే ఉన్నతాధికారులకు నివేదిస్తారు. జిల్లా పాలనాధికారి ద్వారా ప్రభుత్వానికి నివేదించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

(c) eenadu

బరువులెత్తిన బంగారుకొండలు

వెయిట్‌లిఫ్టింగ్‌లో ఎనిమిది మందికి పతకాలు

పల్లవి

న్యూస్‌టుడే, నెల్లిమర్ల

వారంతా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారే. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుతో పాటు వెయిట్‌లిఫ్టింగ్‌లోనూ రాణిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటారు. తాజాగా విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర కళాశాలల టోర్నమెంటులో 8 మంది పతకాలు సాధించారు.

పల్లవి సత్తా..

కొండవెలగాడ గ్రామానికి చెందిన **శనపతి పల్లవి** డిగ్రీ మొదటి ఏడాది చదువుతోంది. తల్లిదండ్రులు లక్ష్మునాయుడు, నాగమణి వ్యవసాయ కూలీలు. కుటుంబ సభ్యులు, శిక్షకుడు రాము ప్రోత్సాహంతో సత్తా చాటుతోంది. జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో 20కి పైగా పతకాలు సాధించింది. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో 69 కిలోల కేటగిరీలో స్నాచ్, క్లీన్‌అండ్‌జర్క్‌లో 200 కిలోల బరువులెత్తి స్వర్ణం గెల్చుకుంది.

అదే లక్ష్యం..



ఆల్ ఇండియా విశ్వ విద్యాలయాల పోటీల్లో స్వర్ణం గెలవడమే లక్ష్యంగా సాధన చేస్తున్నాడు **రెల్లి రాంబాబు**. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ ఏడాదిలో ఉన్నాడు. తల్లిదండ్రులు రమణ, సత్యవతి కూలీలు. రాష్ట్రస్థాయిలో మూడు పతకాలు సాధించాడు. తాజా మీట్‌లో 79 కిలోల విభాగంలో స్నాచ్, క్లీన్‌అండ్‌జర్క్‌లో 240 కిలోలు ఎత్తి బంగారు పతకంతో మెరిశాడు.

అంతర్జాతీయస్థాయిలో..

కొండవెలగాడకు చెందిన **తలచెట్లి లావణ్య**(డిగ్రీ మొదటి) ఇప్పటికే జాతీయ స్థాయిలో పతకం సాధించింది. తల్లిదండ్రులు అప్పలనాయుడు, రామయ్యమ్మ వ్యవసాయదారులు. ఏయూ మీట్‌లో 58 కిలోల కేటగిరీలో స్నాచ్, క్లీన్‌అండ్‌జర్క్‌లో 170 కిలోల బరువులెత్తి జూనియర్ విభాగంలో స్వర్ణం దక్కించుకుంది. అంతర్జాతీయస్థాయిలో రాణించడమే లక్ష్యమని చెబుతోంది.

ప్రభుత్వ కొలువు సాధిస్తా..

నెల్లిమర్లకు చెందిన **అల్లం యశశ్రీ**(డిగ్రీ ద్వితీయ) తల్లిదండ్రులు రవికుమార్, లక్ష్మి మాంసం దుకాణం నడుపుతున్నారు. రాష్ట్రస్థాయిలో మూడు పతకాలు సాధించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, క్రీడా కోటాలో ప్రభుత్వ కొలువు సాధించడమే తన లక్ష్యమని పేర్కొంటోంది. ఇటీవల స్వర్ణం గెలిచింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

చంద్రంపేటకు చెందిన **కర్రోతు దినేష్** డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తల్లిదండ్రులు సన్యాసప్పడు, పార్వతి. గతంలో ఈటానగర్‌లో జాతీయస్థాయి పోటీల్లో స్వర్ణం సాధించాడు. ఇటీవల 71 కిలోల విభాగంలో స్నాచ్, క్లీన్‌అండ్‌జర్క్‌లో 250 కిలోలు ఎత్తి స్వర్ణంతో సత్తాచాటాడు.

ముగ్గురికి రజతాలు..

శ్రావణి కిరణ్‌కుమార్ అఖిల్

టెక్కలికి చెందిన జి.శ్రావణి, జి.కిరణ్ కుమార్, కొండవెలగాడకు చెందిన వి.అఖిల్ రజతాలు సాధించారు. అఖిల్ తండ్రి శ్రీనివాసరావు అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టర్‌గా రాణిస్తున్నారు.

పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు అప్పారావు, చిత్రంలో ఎమ్మెల్యే అదితి, డిప్యూటీ మేయర్ తదితరులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పింఛనుదారులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తోందని, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. అఖిల భారత పింఛనుదార్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పింఛనర్ల సంక్షేమ సంఘం, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదార్ల సంఘం ఆధ్వర్యంలో నగరంలో వేడుకలు జరిగాయి. సామాజిక భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో ఏవియేషన్ ఎడ్యు సిటీతో మేలు జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఖజానాశాఖ ఉప అధికారి నూకరాజు, ఏపీ ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రీధర్, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు. 75 సంవత్సరాలు నిండిన వారిని సన్మానించారు. ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ★ ఏపీ పింఛనుదార్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రాధ్యక్షుడు పి.రామచంద్రరావు పతాకాన్ని ఆవిష్కరించారు.

19న కబడ్డీ జట్టు ఎంపిక

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: కర్నూలులో ఈనెల 26 నుంచి 28 వరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు(సీనియర్స్) జరుగుతాయని కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారావుదొర, ప్రభావతి తెలిపారు. ఇందులో పాల్గొనే పురుషుల జట్టును ఈనెల 19న మధ్యాహ్నం విజయనగరంలోని కస్పా మైదానంలో ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణరావు(99497 21949)ను సంప్రదించాలన్నారు.

బకాయిలే అవరోధం!

నిధులొస్తేనే మెటీరియల్ కాంపొనెంట్ పనులు

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

ఉపాధిహామీ పథకంలో ఏటా వేతనదారుల కోసం చేస్తున్న ఖర్చు ఆధారంగా మెటీరియల్ కాంపొనెంట్(కన్వర్జెన్సీ) నిధులు సమకూరుతాయి. ఈ సొమ్ముతో చేపట్టిన పనులకు బకాయిలు అవరోధంగా మారుతున్నాయి. దీంతో గుత్తేదారులు వెనకడుగు వేస్తున్నారు. ఈక్రమంలో జిల్లాలో ప్రస్తుతం చాలాచోట్ల అభివృద్ధి నిలిచిపోయినట్లు తెలుస్తోంది. సకాలంలో విడుదలైతే కదలిక రానుంది.

సింహభాగం వాటికే..

2025- 26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.54.12 కోట్ల విలువైన పనులు జరిగాయి. ఇందులో రూ.9.73 కోట్లు మాత్రమే బిల్లులు అందాయి. మరో రూ.44.39 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు అధికారిక గణాంకాల బట్టి తెలుస్తోంది. ఆగిపోయిన వాటిల్లో రోడ్ల నిర్మాణాలే ఎక్కువగా ఉన్నాయి. సీసీ కాలువలు, ప్రహరీలు, చెక్‌డ్యామ్‌లను కొన్నిచోట్ల నిర్మించారు. సగటున ఒక్కో మండలానికి రూ.1.50 కోట్ల చొప్పున బిల్లులు రావాల్సి ఉంది. అత్యధికంగా ఎస్.కోట నియోజకవర్గానికి అందాలి. తక్కువగా మెంటాడ మండలానికి రూ.23.11 లక్షలు రావాలి.

రావాల్సిన నిధులు..

మండలం	రూ.కోట్లలో
ఎల్.కోట	5.12
జామి	4.42
సంతకవిటి	3.77
ఎస్.కోట	3.13
బొబ్బిలి	2.37
కొత్తవలస	2.40

పనులు చేపడితేనే..

ప్రస్తుతం వ్యవసాయ పనులు ఉన్నందున ఉపాధి వేతనదారుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. ఆర్థిక సంవత్సరంలో చివరి మూడు నెలలు జనవరి, ఫిబ్రవరి, మార్చిలో పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. దీంతో ఆ స్థాయిలోనే మెటీరియల్ కాంపొనెంట్ కింద నిధులు రానున్నాయి. వీటిని సద్వినియోగం చేసుకోవాలంటే పనులు జరగాల్సిందే. అయితే బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా ముందుకు కదలని పరిస్థితి.

ఉన్నతాధికారుల దృష్టికి..

సమస్యను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. గుత్తేదారులు ముందుకొచ్చేలా ప్రోత్సహిస్తున్నాం. వ్యవసాయ పనుల ప్రభావం కొంతమేర కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు వేతనాల కోసం రూ.232.11 కోట్లు చెల్లించాం. మరో రూ.21.85 లక్షలు మాత్రమే రావాల్సి ఉంది. కాంపొనెంట్ నిధులు సకాలంలో విడుదలైతే అభివృద్ధి పనుల్లో ప్రగతి సాధిస్తాం. – శారదాదేవి, డ్వామా పీడీ, విజయనగరం

ఆదాయం తగ్గితే.. అభివృద్ధి ఎలా?

న్యూస్‌టుడే– రాజాం

రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఆదాయ లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులపై వసూలు చేస్తున్న సెస్సు వీటికి ప్రధాన ఆదాయ వనరు. ధాన్యంపై రెండు శాతం వస్తుండగా.. పెసర, మినుము, నువ్వులు, మొక్కజొన్న, రాగులు, ఇతర పంటలపై ఒక శాతం పన్ను సమకూరుతోంది. సీజన్ మరో మూడున్నర నెలలే మిగిలి ఉంది. ఈలోగా లక్ష్యం చేరుకోవాలని ప్రణాళికలు రూపొందించారు. తనిఖీ కేంద్రాల వద్ద నిఘా పెంచినా పరిస్థితి ఆశాజనకంగా కనిపించడం లేదు.

ఇవీ కారణాలు..:

★ మొంథా తుపాను వల్ల పత్తి, మొక్కజొన్న, ఇతర పంటల నాణ్యత దెబ్బతింది. ఉత్పత్తి తగ్గింది. ★ ధర లేకపోవడం, ఎగుమతులు సన్నగిల్లడంతో రావాల్సిన ఆదాయం పడిపోయింది. ★ ధాన్యం ఇతర జిల్లాలకు నవంబరు రెండో వారం నుంచే రవాణా జరిగేది. ఈసారి ప్రభుత్వ మద్దతు ధర కన్నా.. బహిరంగ ధర తక్కువగా ఉండడంతో ఎగుమతులు ఆశాజనకంగా లేవు.

మార్కెట్ కమిటీల వారీగా..

ప్రాంతం	లక్ష్యం (రూ.లక్షల్లో)	సాధన
విజయనగరం	142	44.39
బొబ్బిలి	315	69.43
గజపతినగరం	224	78.93
చీపురుపల్లి	164	57.34
కొత్తవలస	121	18.35
పూసపాటిరేగ	196	86.98
మెరకముడిదాం	73	12.39
రాజాం	172	59.11

జిల్లాలో ఇంతవరకు మొత్తం లక్ష్యంలో 30.34 శాతం మాత్రమే ఆదాయం సమకూరింది. పూసపాటిరేగ కమిటీ 44 శాతం సాధించగా. . కొత్తవలస, మెరకముడిదాం, బొబ్బిలి కమిటీలు మరీ తీసికట్టుగా ఉన్నాయి. గజపతినగరం, చీపురుపల్లి, రాజాం 35 శాతం వరకు మాత్రమే సాధించాయి. విజయనగరం 31 శాతానికి పరిమితమైంది.

ధాన్యంపైనే ఆశలు..

ధాన్యంపై పన్నును ఒక శాతం నుంచి రెండు శాతానికి 2022లో పెంచారు. ఇది ఏఎంసీలకు ఊరట ఇస్తోంది. జిల్లాలో ప్రధాన సాగు వరి కావడం.. లక్షల టన్నుల దిగుబడి వస్తుండడం.. ఏటా చివరిలో లోటు భర్తీకి కీలకమవుతోంది. ఈ ఏడాది పౌరసరఫరాల సంస్థ నాలుగు లక్షల టన్నులు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. 80 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. మొత్తం విలువలో రెండు శాతం ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీలకు జమ చేయాల్సి ఉంటుంది. ఏటా ఈ పన్నులు సరిగా ఇవ్వడం లేదనే ఆందోళన వ్యక్తమవుతోంది. 2021-22 నుంచి ఇంతవరకు రూ.39 కోట్ల మేర బకాయిలే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది రూ.1,407 లక్షల ఆదాయం లక్ష్యంగా నిర్ణయించగా.. రూ.426.92 లక్షలు సాధించారు. ఇంకా రూ.980.08 లక్షలు లోటుగా ఉంది.

వృద్ధి సాధిస్తాం..

ఆదాయం బాగా తగ్గిన మాట వాస్తవమే. గతేడాది రూ.12 కోట్లకు రూ.11 కోట్లు సాధించాం. రూ.కోటి లోటు ఏర్పడింది. ఈఏడాది వచ్చే మూడున్నర నెలలు కీలకం. ఎగుమతులు పెరిగితే ఆ మేరకు వృద్ధి నమోదవుతుంది. తనిఖీ కేంద్రాల వద్ద నిఘా పెంచాం. – రవికిరణ్, ఏడీ, మార్కెటింగ్‌శాఖ

క్విజ్‌లో పశువైద్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

విజేతలతో అసోసియేట్ డీన్ శ్రీను తదితరులు

గరివిడి, న్యూస్‌టుడే: పశువుల్లో ఫిజియాలజీ(శరీర ధర్మశాస్త్రం)పై సొసైటీ ఆఫ్ యానిమల్ ఫిజియోలజిస్ట్ ఆఫ్ ఇండియా(ఎస్ఏపీఐ) ఈనెల 15న హైదరాబాద్‌లో నిర్వహించిన దక్షిణ భారతదేశ స్థాయి క్విజ్ పోటీల్లో గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. బి.జ్ఞాన సంధ్యారాణి, వి.సంజన శర్మ ప్రథమ స్థానాల్లో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున ఎంపికయ్యారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను, విద్యార్థి వ్యవహారాల అధికారి వై.ఆర్.అంబేడ్కర్, అకడమిక్ అధికారిణి దీపిక, ఫిజియాలజీ విభాగాధిపతులు గంగునాయుడు, ప్రసాదరావు, రాజీవ్ అభినందించారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ధనలక్ష్మి

విద్యార్థినితో పీడీ

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలంలోని గరికివలస ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మండల ధనలక్ష్మి స్కూల్ గేమ్స్ అండర్-17 విభాగంలో జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీడీ మల్లికార్జునరావు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో ఈ నెల 20 నుంచి 24 వరకు జరగనున్న టోర్నమెంటులో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి అండర్-19 ఖోఖో పోటీలకు అర్హత సాధించిన విద్యార్థిని ఎం.అనితను బుధవారం డీఈవో యు.మాణిక్యం నాయుడు అభినందించారు. ఈ బాలిక పూల్‌బాగ్ జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతోంది.

అవయవ దాత తల్లిదండ్రులకు సన్మానం

సత్కరిస్తున్న మానవీయత సంస్థ అధ్యక్షుడు గోవిందరాజులు

గరివిడి, న్యూస్‌టుడే: తమ కుమారుడి మరణానంతరం అవయవాలను దానం చేసిన గరివిడి మండలం కాపుశంభాం గ్రామానికి చెందిన టి.వెంకటరమణ, ఆరుద్ర దంపతులను మానవీయత సంస్థ అధ్యక్షుడు బీవీ.గోవిందరాజులు తదితరులు బుధవారం సన్మానించారు. గ్రామానికి చెందిన టి.సుమంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్‌తో మృతి చెందగా.. కాలేయం, మూత్రపిండాలు, కార్నియాలను తల్లిదండ్రులు దానం చేసి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కార్యక్రమంలో చీపురుపల్లి రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి రామ్మూర్తి, కాపుశంభాం ఎంపీటీసీ సభ్యుడు టి.సంజీవి పాల్గొన్నారు.

సర్వీసు నిబంధనలకు మార్గం సుగమం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు నిబంధనలకు మార్గం సుగమమైందని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు అన్నారు. ఈ నిబంధనల కోసం తాను 2007 నుంచి పోరాటం చేస్తున్నానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో త్వరితగతిన కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. జడ్పీ అతిథి గృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. కొత్త విధానాల అమలుతో విద్యా వ్యవస్థ ఒకే గొడుగు కిందకు వస్తుందన్నారు. గతంలో రెండేళ్ల అప్రెంటీస్ ఉండడంతో కొందరు సీపీఎస్‌లోకి వచ్చారని, వీరందరినీ ఓపీఎస్‌లోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి పరీక్షల కోసం వంద రోజుల ప్రణాళిక అమలుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్, మీడియా ఇన్‌ఛార్జి బంకపల్లి శివప్రసాద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు, చిత్రంలో నాయకులు

జలాశయ భూముల్లో అధికారుల సర్వే

చదును చేసిన భూమిని పరిశీలిస్తున్న సిబ్బంది

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ మండలంలో అసంపూర్తిగా మిగిలిన గుర్ల గెడ్డ మినీ జలాశయ సర్‌ప్లస్ వీర్ దిగువ ప్రాంతంలో చదును చేసిన భూమిని బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రెవెన్యూ సిబ్బంది సర్వే చేపట్టారు. ఈ జలాశయ నిర్మాణానికి మెంటాడ, అనంతగిరి మండలాలకు చెందిన సుమారు 204 ఎకరాల భూమిని సేకరించామన్నారు. దీనిలో ప్రభుత్వ భూమి 139 ఎకరాలు, మిగిలినది ప్రైవేటు దని సంబంధిత ప్రాజెక్టు డీఈఈ నవీన్ తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న భూమిపై అక్రమార్కుల కన్ను పడిందని రైతు సంఘాల నాయకులు తదితరులు రొంపల్లి రెవెన్యూ అధికారులకు 4 రోజుల కిందట ఫిర్యాదు చేశారు. ప్రాజెక్టు పరిధిలో మెంటాడ మండలానికి చెందిన కొంత భూమి ఉండడంతో స్థానిక తహసీల్దారు సూచన మేరకు డిప్యూటీ తహసీల్దారు, ఆర్ఐ, మండల, సచివాలయాల సర్వేయర్లతో సర్వే జరిపి అనంతగిరి మండలంలోని రొంపల్లి పంచాయతీ పరిధికి చెందిన భూమిగా గుర్తించి, సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. త్వరలోనే ఈ అంశంపై స్పష్టత వస్తుందని, కబ్జా చేయకుండా చర్యలు తీసుకుంటున్నామని డీఈఈ 'న్యూస్‌టుడే'కు వెల్లడించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	128	226	236

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ గాయత్రీ జోతిష్యం. 25 సం VZMలో స్థిరపడి ఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, మీకు ఎటువంటి సమస్యలున్నా ✆ 9701778711.

REAL ESTATE

HOUSE FOR SALE

Independent House for Sale, 300 Sq. Yards Land and 1960 Sq. ft VZM town, beside Balaji cloth market, Arundathi nagar, 3rd lane C: 7702614545.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

PLOT FOR SALE

4999 గ. VZM- గజపతినగరం హైవేకి 3kmలో స్థలంలు & గునుపూరుపేట దగ్గర ఉడా ప్లాట్స్ (11999గ) కలవు. ✆ 8074200925.

TO LET

COMMERCIAL

TO-LET For Commercial Purpose (Schools, Banks, Offices) 1850 SFT 1st Floor, Main Road, Beside Axis Bank Opp: SBI Main Branch VIZIANAGARAM Cont: 9866470793 ✆ 8185866065

JOBS

అర్జెంట్‌గా కావలెను: స్కూల్స్, హాస్పిటల్స్‌లలో ఔట్ సోర్సింగ్ / కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ క్రింది స్టాఫ్ కావలెను. I.T/ITES అగ్రికల్చర్ Apparel, ఆటోమోటివ్, బ్యూటీషియన్స్, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రోసెసింగ్స్, హెల్త్‌కేర్, BFSI, పవర్ అటెండర్, DEO's, బి.టెక్, డిప్లొమా (Mech. ECE, EEE) ఏదీ డిగ్రీ, ANM, GNM, MBA, MCA, ఏదీ PG జీ: 22 to 45k M/F Age:18 to 42 ✆ 9030022830.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గర్భిణులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలి: పీవో

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు ప్రసవానికి ముందే పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన బర్త్ వెయిటింగ్ హోమ్‌ను బుధవారం ఆయన సందర్శించారు. గర్భిణులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు రూ.11.50 లక్షలతో సమకూర్చిన పరికరాలను పరిశీలించారు. వాటి పనితీరు, ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా ఉప వైద్యాధికారిణి కేవీఎస్.పద్మావతి, ఆర్ఎంవో శ్యామల తదితరులున్నారు.

మద్యం తాగొద్దన్నందుకు ప్రాణాలు తీసుకున్నాడు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మద్యం తాగొద్దని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జియ్యమ్మవలస మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రశాంత్ కుమార్ వివరాల ప్రకారం.. గెడ్డతిరువాడ గ్రామానికి చెందిన పి.గౌరీశంకర్(30) ట్రాక్టరు చోదకుడు. ఆయనకు భార్య ఉమ, కుమార్తె ఉన్నారు. గతంలో మద్యం తాగేవాడు. కొన్నాళ్లుగా మానేశాడు. ఇటీవల తిరిగి బానిస కావడంతో కుటుంబ సభ్యులు ఆరోగ్యం పాడవుతుందని వారించారు. దీంతో మంగళవారం సాయంత్రం పురుగు మందు తాగేశాడు. గుర్తించిన కుటుంబీకులు చినమేరంగి సీహెచ్‌సీకి, అక్కడి నుంచి పార్వతీపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. గౌరీశంకర్ గతంలోనూ మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బైక్‌పై వచ్చి గొలుసు కొట్టేశాడు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: చినకుదమలో బుధవారం గొలుసు దొంగతనం జరిగింది. ఎస్సై అనీష్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎన్.నారాయణమ్మ పొలం పనులు చూసుకొని ఇంటికెళ్తున్నారు. స్థానిక విద్యుత్తు ఉప కేంద్ర సమీపంలోకి వచ్చేసరికి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ యువకుడు ఆమె మెడలోని 2.5 తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డబ్బులిస్తానని పిలిచి బాధితుడిపై దాడి

పార్వతీపురం పట్టణం, బలిజిపేట, న్యూస్‌టుడే: డబ్బులిస్తానని నమ్మించి.. తీరా వచ్చాక దాడి చేసి వ్యక్తిని గాయపర్చిన ఘటన పార్వతీపురం పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు. . జియ్యమ్మవలస మండలం సిగబడికి చెందిన శివప్రసాద్ బలిజిపేట మండలం వంతరాం గ్రామానికి చెందిన సత్యనారాయణకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. ఆయన ఆశతో మూడేళ్ల క్రితం రూ.2 లక్షలు ఇచ్చాడు. అటు ఉద్యోగం లేక, ఇటు డబ్బులు ఇవ్వక పోవడంతో బాధితుడు పలుమార్లు అడిగాడు. డబ్బులు ఇస్తానని సత్యనారాయణను పార్వతీపురం రప్పించిన శివప్రసాద్ ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని బైపాసు రోడ్డు వద్ద దాడి చేసి గాయపర్చాడు. బాధితుడు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

మత్తులో చీమల మందు తాగి..

పార్వతీపురం పట్టణం, వీరఘట్టం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో చీమల మందు తాగి ఓ వ్యక్తి అస్వస్థతకు గురైన ఘటన వీరఘట్టం మండలంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబీకుల వివరాల మేరకు.. కడకెల్లకు చెందిన తిరుపతిరావు మద్యం తాగాడు. ఇంటి వద్ద మంచి నీరు అనుకుని.. నీటిలో కలిపి ఉన్న చీమల మందు తాగాడు. కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

కార్డులొచ్చినా తీసుకోవడం లేదు

కానరాని వేల మంది ఆచూకీ

– న్యూస్‌టుడే, రాజాం

బియ్యం కార్డులను 'స్మార్ట్'గా పౌరసరఫరాల సంస్థ తీర్చి దిద్దింది. క్యూఆర్‌కోడ్ విధానంలో డ్రైవింగ్ లైసెన్స్, ఏటీఎం, క్రెడిట్ కార్డుల పరిమాణంలో చూడముచ్చటగా ఉన్నాయి. పాత వాటి స్థానంలో పంపిణీ చేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, రేషన్ దుకాణాల యజమానులకు ఆ బాధ్యత అప్పగించారు. అయితే కార్డులు మంజూరైనా వేలాది కుటుంబాల ఆచూకీ లభ్యం కావడం లేదు. తీసుకోవడానికి అంతమంది ఎందుకు రాలేదనే సందేహం ఉత్పన్నమవుతోంది. ఇప్పటికే అక్టోబరు నెలాఖరుతో గడువు ముగిసింది. దీంతో డీలర్ల వద్ద మూలుగుతున్నాయి. మృతులు, వలసదారులకు చెందిన వాటిగా గుర్తిస్తున్నా.. బోగస్ కూడా ఉన్నాయన్న కోణంలో అధికారులు పరిశీలన చేస్తున్నారు.

అన్ని పథకాలకూ..

ప్రభుత్వం నుంచి ఏ పథకం మంజూరు కావాలన్నా.. బియ్యం కార్డును ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అంత ప్రాధాన్యం ఉన్నా తీసుకోవడానికి వేల మంది రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన మ్యాపింగ్ వల్లే ఈ పరిస్థితి ఏర్పడినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

మచ్చుకు కొన్ని

విజయనగరంలో- 9,686, వంగర- 1,468, రాజాం- 1,230, వేపాడ- 915, కొత్తవలస- 1,173, బొబ్బిలి- 2,022, రామభద్రపురం- 837, ఎస్.కోట- 1,185, రేగిడి- 1,146, సంతకవిటి- 1,021, చీపురుపల్లి- 905, భోగాపురం- 777, తెర్లాం- 766, మెరకముడిదాంలో 717 కార్డులు ఉండిపోయాయి.

ఆధునికంగా..

అన్ని వివరాలూ ఉండేలా కార్డును ఆధునికంగా తీర్చిదిద్దారు. క్యూఆర్ కోడ్‌ను ముద్రించారు. దీన్ని స్కాన్ చేస్తే బియ్యం కార్డు సంఖ్య, పుట్టిన తేదీ, కుటుంబ సభ్యుల వివరాలు, రేషన్ దుకాణం, లబ్ధిదారుల చిరునామా, తహసీల్దారు కార్యాలయం, టోల్‌ఫ్రీ నంబరును తెలుసుకోవచ్చని డీఎస్‌వో మురళీనాథ్ తెలిపారు. సకాలంలో స్పందించి, తీసుకోవాలని, మిగిలిపోతే రాష్ట్ర కార్యాలయానికి పంపేస్తామని చెప్పారు.

జిల్లాలో ఇలా..

- మంజూరైన కార్డులు: 5,68,311
- పంపిణీ చేసినవి: 5,37,688
- మిగిలిపోయినవి: 30,623

వేడుకగా తిరుప్పావడ సేవ

ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని బాలాజీ నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి బుధవారం తిరుప్పావడ సేవ జరిగింది. ఈ క్రతువులో భక్తులు పెద్దఎత్తున పాల్గొని సేవలో తరించారు. అంతకుముందు వెంకన్న, కుచేలుడు, శ్రీకృష్ణునికి అటుకులు అందించారు. శేషాద్రి, అంజనాద్రి, నారాయణాద్రి, నీలాద్రి, గరుడాద్రి, వెంకటాద్రి రూపంలో పులిహోరతో అన్నకూట మహోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు సాగాయి.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్


పూలు, పండ్లు వేస్తున్న అర్చకులు

(c) eenadu

నెలలు గడిచినా.. ఇంతేనా!

పాలకొండలోని సీఎస్సీ నుంచి అల్లెన వరకు రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. 8 కి.మీ రోడ్డు మరమ్మతుల కోసం ప్రభుత్వం 5 నెలల కిందట రూ. కోటి విడుదల చేసింది. గుత్తేదారు, అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభిస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ బి.కిరణ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ

పనులు ఆగి.. తుప్పలు పెరిగి

పుట్టూరులో తలపెట్టిన వెల్‌నెస్ కేంద్రం నిర్మాణం పునాదుల స్థాయిలోనే ఆగింది. సచివాలయ భవనం పక్కనే దీన్ని ఏళ్ల క్రితం మొదలు పెట్టారు. పునాదులు వేసి, పిల్లర్లు కట్టారు. ఆపై బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు మిన్నకుండిపోయారు. ప్రస్తుతం తుప్పలు పెరిగి, ఇనుము తుప్పు పడుతోంది. ఈ కేంద్రం పరిధిలోని పుట్టూరు, పులిగుమ్మి పంచాయతీల ఆరు గ్రామాల ప్రజలు వైద్య సేవలకు ఇబ్బంది పడుతున్నారు. చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కె.సత్యం అన్నారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

మూలకు యంత్రం.. పారిశుద్ధ్య లోపం

పాలకొండ మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, కాలువల పూడికలు తీసేందుకు గతంలో ప్రభుత్వం మినీ ప్రొక్లెయినర్ ఇచ్చింది. దీని నిర్వహణ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చూసుకునేది. కానీ పంచాయతీలలో నిధుల్లేక పది నెలలుగా డ్రైవరుకు వేతనం ఇవ్వకపోవడంతో సేవలు ఆగాయి. దీంతో వాహనం మూలన పడింది. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయింది. నిధులు నిలిచిపోవడంతో పంచాయతీల నిర్వహణ ముందుకు కదలడం లేదని డీఎల్‌పీవో రామ్‌ప్రసాద్ అన్నారు. - న్యూస్‌టుడే, పాలకొండ

బస్సు షెల్టర్లో సమావేశాలు!

మండలంలోని చలివేంద్రం గ్రామస్థులు సమావేశాలను నిర్వహించుకోవడానికి భవనాలు లేక బస్సు షెల్టర్ వద్దకు చేరుతున్నారు. అది కూడా చిన్నది కావడంతో ఆరుబయట సమావేశాలను నిర్వహించుకుంటున్నారు. అధికారులు చొరవ చూపి ప్రత్యేక సమావేశ మందిరం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో బి.వెంకటరమణ తెలిపారు. - న్యూస్‌టుడే, వీరఘట్టం

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ

ప్రస్తుత కాలంలో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ వీటి నియంత్రణపై శ్రద్ధ చూపాలని పాపులేషన్ రిసోర్స్ సెంటర్ బృందం సూచించింది. సభ్యులు వై.రమణ, సి.పాడాలు జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. బ్రెయిన్ హెల్త్ క్లినిక్ సేవలు, దస్త్రాల నిర్వహణను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం పనితీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. డీఎంహెచ్‌వో భాస్కరరావు, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు, ఆర్ఎంవో శ్యామల, రమ్య, కె.సంతోష్ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	-8008566244
పాలకొండ	-8008574299
సాలూరు	-8008786820
కురుపాం	-9849044696

? పాలకొండ తమ్మినాయుడునగర్‌లో మురుగు సమస్య వేధిస్తోంది. - **స్థానిక మహిళలు** ★ పక్కా కాలువలు నిర్మించి సమస్య పరిష్కరిస్తాం. -**రత్నరాజ్, కమిషనర్** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? కురుపాంలోని ఏఎంసీ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకుపోయింది. దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంది. - **శివ, స్థానికుడు** ★ చెత్తను తొలగించి, దోమల మందు పిచికారీ చేయిస్తాం. - **కె.సురేష్, ఈవో** - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? గోపాలపురం అంగన్‌వాడీ కేంద్రం మార్గంలో వాడుక నీరు నిలిచి, దుర్గంధం వెదజల్లుతోంది. కాలువలు లేకపోవడంతో ఇబ్బంది ఏర్పడింది. - **స్థానికులు** ★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **సత్యం, ఎంపీడీవో** - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? కమలాతోట, సుంకరివీధి, సాలావారి వీధుల్లోని పలు కూడళ్ల వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. - **అప్పలనాయుడు, స్థానికుడు** ★ కొత్త దీపాలు అమర్చుతాం. - **సురేష్, ఈవో** - న్యూస్‌టుడే, సీతానగరం

అదనపు అధికారి.. మమ అనిపిస్తూ పద మరి!

సీతంపేట ఐటీడీఏ పరిధిలో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో గత కొంతకాలంగా ఇన్‌ఛార్జులతో కాలం వెళ్లదీస్తున్నారు. బదిలీలు, పదవీ విరమణ పొందిన ఆ స్థానాలను ఏళ్లుగా భర్తీ చేయలేదు. అదనపు బాధ్యతలతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో ఉన్న తాధికారులపై విపరీతంగా పనిభారం పెరుగుతోంది. సమస్యలు పరిష్కారం కాక.. గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, సీతంపేట

సీతంపేట ఐటీడీఏ కార్యాలయం

ఒకే వ్యక్తికి మూడు పోస్టులు

ఐటీడీఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి(డీహెచ్‌వో) ఎస్‌వీ గణేష్ మూడు పోస్టుల బాధ్యత నిర్వర్తిస్తున్నారు. ప్రాజెక్టు వ్యవసాయాధికారి(పీహెచ్‌వో), సహాయ ప్రాజెక్టు అధికారి(ఏపీవో) జి.చిన్నబాబు సెలవులో ఉండటంతో ఈ పోస్టును సైతం ఆయనే చూసుకుంటున్నారు. ఇలా అదనపు బాధ్యతలు చేపట్టడంతో దేనికీ న్యాయం చేస్తున్నారో తెలియని పరిస్థితి. ఐటీడీఏ మేనేజర్ పోస్టు ఖాళీగా ఉండటంతో ఏవో సునీల్ అదనపు బాధ్యతలు చూసుకుంటున్నారు.

ఏటీడబ్ల్యూవోగా డీడీ అన్నాదొర, మెళియాపుట్టి ఏటీడబ్ల్యూవోగా లాబార ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పి.సూర్యనారాయణ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ★ పీఎంఆర్సీ విభాగంలో ఏపీవోగా పని చేసిన పి.కోటిబాబు హెచ్ఎంగా పదోన్నతి పొందడంతో ఆ పోస్టు ఖాళీ అయ్యింది. దీన్ని జీసీడీవో రాములమ్మకు అదనంగా అప్పగించారు.

పర్యవేక్షణ ఎలా..?

సీతంపేట, మెళియాపుట్టి క్లస్టర్లలో సహాయ గిరిజన సంక్షేమాధికారులు(ఏటీడబ్ల్యూవో) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సీతంపేట

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ నిమిత్తం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్య తెలియజేస్తాను. కూటమి ప్రభుత్వం హయాంలో ఐటీడీఏలకు పూర్వవైభవం తీసుకువస్తున్నాం. - **జయకృష్ణ, ఎమ్మెల్యే, పాలకొండ**

11 మందికి ముగ్గురే..

గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగంలో 11 మంది ఏఈలకు ముగ్గురే ఉన్నారు. సీతంపేట డీఈ పోస్టు ఖాళీగా ఉండటంతో ఏఈ నాగభూషణరావు అదనపు బాధ్యతలు స్వీకరించారు. రెండు జేఈ పోస్టులు ఖాళీ. ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా అన్నీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ప్రగతి ప్రశ్నార్థకంగా మారింది. ★ భామిని, బత్తిలి, దోనుబాయి, పొల్ల తదితర పశువైద్య శాలలు వైద్యులు లేరు. ★ జోనల్ మేనేజర్‌గా పని చేస్తున్న జి.సంధ్యారాణి సీతంపేట డివిజనల్ మేనేజర్(డీఎం)గా అదనపు బాధ్యతలు చేపడుతున్నారు. పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ★ సీతంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 9 పర్యవేక్షకుల పోస్టులకు 5 మాత్రమే భర్తీ అయ్యాయి.

ప్రతిభకు ప్రశంసలు

పార్వతీపురం: క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులను అందించిన పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం 'ప్రతిభా పాటవ పోటీలు' జరిగాయి. పార్వతీపురం శ్రీజన్ గ్లోబల్ పాఠశాలలో 7, 8 9, 10వ తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.యశ్వంత్(8వ తరగతి), ఎం.హర్షిత(7వ తరగతి), పి.కె.మహాలక్ష్మి(8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రాము, చంద్రమౌళీశ్వరరావు, శంకరరావు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. సాలూరు పట్టణంలోని బాష్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఎం.వెంకటసాయి ఈశ్వర్(7వ తరగతి), వి.మణిదీప్ వెంకట్(8వ తరగతి), పి.పవ్యశ్రీ(9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించి.. అభినందించారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం, సాలూరు

సాలూరు: పోటీ పరీక్షకు హాజరైన విద్యార్థులు

బహుమతులు పొందిన వారితో ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్ తదితరులు

98 మందికి ఉపకరణాలు అవసరం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని డీవీఎంఎం పాఠశాల వద్ద సమగ్ర శిక్షా, అలింకో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి హాజరు కాగా.. 98 మందిని ఉపకరణాలకు ఎంపిక చేశారు. వీటి విలువ రూ.9.19 లక్షలుగా అంచనా వేశారు. ఎంపికైన వారికి త్వరలో పరికరాలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. డీఈవో బ్రహ్మాజీరావు, సమగ్రశిక్షా ఏపీసీ తేజేశ్వరరావు, సహిత విద్య కో-ఆర్డినేటర్ భానుమూర్తి, ఎంఈవో, హెచ్ఎం ఉన్నారు.

ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న వైద్య నిపుణులు

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

సీతానగరం, న్యూస్‌టుడే: వర్షాధార భూముల్లో వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సబ్ కలెక్టరు వైశాలి కోరారు. కోటసీతారాంపురంలో బుధవారం రైతుల సమక్షంలో పలు శాఖల అధికారులతో సాధ్యాసాధ్యాలపై సమీక్షించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున తుంపర సేద్యం, నీటి కుంటల నిర్మాణం, ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. అనంతరం అంటిపేట గ్రామంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దారు ప్రసన్నకుమార్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ ఏడీలు వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైశాలి

తక్షణ చర్యలు తీసుకోవాలి

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ పరిధిలో కొనసాగుతున్న న్యాయస్థాన ఆదేశాల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌కు ఆదివాసీ(గిరిజన) చైతన్య వేదిక, ఆదివాసీ సేన(శ్రీకాకుళం జిల్లా) నేతలు వినతి పత్రం అందించారు. బుధవారం ఆయన్ను కలిసి మాట్లాడారు. అర్హత గల స్థానిక షెడ్యూల్డ్ ట్రైబ్ అభ్యర్థులకు చట్టబద్ధత ప్రాధాన్యతను నిరాకరించి ఉపాధి అవకాశాలు కోల్పోయేలా చేస్తున్నారన్నారు. నాయకులు బి.ఉమామహేశ్వరరావు, వి.కృష్ణారావు, ఎస్.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

పీవోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

రేపు జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

పార్వతీపురం పట్టణం: జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని డీఈవో బ్రహ్మాజీరావు కోరారు. బుధవారం కమిటీ సభ్యులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. డీవీఎంఎం పాఠశాల వద్ద 19న ప్రదర్శనలు ఉంటాయని, మండల స్థాయిలో ప్రతిభ చూపినవారు వచ్చేలా ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలన్నారు.

21న రక్తదాన శిబిరం

పార్వతీపురం గ్రామీణం: ఈనెల 21న మాజీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా పార్వతీపురంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుధవారం కోరారు.

న్యాయ విజ్ఞానాన్ని పెంచుకోవాలి

కురుపాం గ్రామీణం: పెళ్లివలసలోని ప్రజలకు కురుపాం కోర్టు న్యాయవాది కె.అశోక్‌కుమార్ న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

బాల్య వివాహాలను నివారిద్దాం

పార్వతీపురం గ్రామీణం: జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అన్ని వైపులా నివారణ చర్యలకు సిద్ధం కావాలని జిల్లా బాల సంక్షేమాధికారి(డీసీపీవో) ఎ.సత్యంనాయుడు ఆదేశించారు. బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో సత్యం అధ్యక్షతన సర్పంచులు, కార్యదర్శులు, సీడీపీవో, సిబ్బంది, గ్రామ పోలీసులతో మాట్లాడారు. బాల్య వివాహ ముక్తి భారత్ పథకం లక్ష్యాన్ని వివరించారు. జిల్లా న్యాయశాఖ ప్రతినిధి పి.శ్రీధర్ తదితరులు ఉన్నారు.

పేదలకు నిరంతర వైద్య సేవలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: పేదలు, పింఛనుదారులకు ఉచిత వైద్య సేవలందించనున్నట్లు విశ్రాంత వైద్యుడు ప్రభాకరరావు తెలిపారు. గుమ్మలక్ష్మీపురంలో బుధవారం పింఛనర్ల దినోత్సవం నిర్వహించారు. అధ్యక్షుడు హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ★ **పార్వతీపురం పట్టణం:** పింఛనర్ల ఆశా జ్యోతి ధరమ్ స్వరూప్ సేవలు మరువలేనివని విశ్రాంత ఉద్యోగుల సంఘ పార్వతీపురం శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జగన్నాథం, గణపతిరావు అన్నారు. సంఘ వనం వద్ద ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఏన్జీవో సంఘ నాయకుడు జీవీఆర్ఎస్ కిషోర్, సభ్యులు పాల్గొన్నారు. ★ **పాలకొండ గ్రామీణం:** విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పాలకొండ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు చౌదరినాయుడు, రమణమూర్తి కోరారు. స్థానిక కృష్ణసాయి డిగ్రీ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు. పి.వెంకటనాయుడు, అచ్యుత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత వైద్యుడు ప్రభాకరరావు

రూ.83 లక్షల ఖర్చుపై సామాజిక తనిఖీ

బలిజిపేట, గ్రామీణం: నారాయణపురం పంచాయతీలో 2024 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఉపాధి హామీలో నిర్వహించిన వివిధ పనులు, రూ.83 లక్షల ఖర్చుపై సామాజిక తనిఖీ జరిగింది. ఎంపీడీవో కార్యాలయ ఏవో నగేష్, ఏపీవో, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నమో వేంకటేశ

పార్వతీపురం పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

సీతానగరం వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో గోదాదేవికి పల్లకీసేవ నిర్వహించారు. - న్యూస్‌టుడే, సీతానగరం

పది విద్యార్థులకు బిస్కెట్ల వితరణ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తోంది. డీవీఎంఎం పాఠశాలలో 64 మంది విద్యార్థులకు వంద రోజులపాటు సాయంత్రం బిస్కెట్ ప్యాకెట్లు ఇచ్చేందుకు విశ్రాంత ఎంఈవో రామచంద్రరావు ముందుకొచ్చారు. రూ.30 వేల వరకు వెచ్చించేందుకు సమ్మతి తెలిపినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ చెప్పారు.

మెరుగైన వైద్యమే లక్ష్యం

పాలకొండ, వీరఘట్టం, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలే లక్ష్యంగా ఆయుష్మాన్ మందిరాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. డీఎంహెచ్‌వో ఎస్.భాస్కరరావు, డీపీఎంవో రఘుకుమార్, మెడికల్ అధికారులు, కమిషనర్ రత్నరాజ్, నాయకులు పాల్గొన్నారు. ★ సర్కార్ పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువస్తోందని జయకృష్ణ అన్నారు. వీరఘట్టంలో రూ.1.94 కోట్లతో నిర్మించిన టైప్-4 కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించారు. స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్, ప్రయోగశాలలను ప్రారంభించారు. 30 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. సమగ్రశిక్ష ఏపీసీ రెడ్డి తేజేశ్వరరావు, జీసీడీవో ఆనందభారతి, నాయకులు పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, ఉదయాన ఉదయభాస్కర్, జామి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీపీ పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే

విద్యుత్తు పొదుపుపై అవగాహన

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సాలూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపుపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యుత్తు పొదుపు వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందిస్తున్నామని ఏడీఈ ప్రసన్నకుమార్ తెలిపారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

వ్యాను ఢీకొని తీవ్ర గాయాలు

బాడంగి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాన్ని వ్యాను ఢీకొని విద్యార్థి తీవ్రంగా గాయపడిన ఘటన బాడంగి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సాలూరుకు చెందిన సందీప్ గరివిడిలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. బుధవారం ఉదయం కళాశాలకు వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై వస్తుండగా బాడంగి మండలం ఆకులకట్ట సమీపంలో బరంపూర్ నుంచి రామభద్రపురం వైపు వెళ్తున్న ఒడిశాకు చెందిన వ్యాను ఢీకొట్టి.. వెళ్లిపోయింది. యువకుడి కాలు, చెయ్యికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు వ్యానును వెంబడించి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బాలిక అదృశ్యం

పార్వతీపురం పురపాలక: జియ్యమ్మవలస మండలానికి చెందిన ఓ బాలిక కనిపించడం లేదని ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై ఎం.జగదీష్‌నాయుడు తెలిపారు. ఈనెల 14న బెలగాంలోని ఆలయానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కుమార్తె కనిపించకుండా పోయిందని పేర్కొన్నట్లు చెప్పారు.

జంఝావతి, తోటపల్లి ప్రాజెక్టుల పూర్తికి చర్యలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగు నీరందించే జంఝావతి, తోటపల్లి ప్రాజెక్టుల పనుల పూర్తికి చర్యలు మొదలయ్యాయని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి, పై ప్రాజెక్టుల పరిస్థితిపై చర్చించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో జంఝావతి పూర్తికి రూ.53 కోట్లు, తోటపల్లి పనులకు రూ.200 కోట్లతో ప్రతిపాదనలు ఉన్నాయని వివరించగా, నిధులు మంజూరుకు హామీ ఇచ్చారన్నారు.



రామానాయుడుతో చర్చిస్తున్న విజయచంద్ర

అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం స్థానికంగా రబీ పంటలైన వేరుసెనగ, మినుముల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాయితీలను సద్వినియోగం చేసుకుని దిగుబడులు సాధించాలన్నారు. ధాన్యం అమ్మకదారులకు 24 గంటల్లోనే నగదు జమ చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు మల్లేశ్వరరావు, తెదేపా మండల కన్వీనర్ నరేష్, ఏవోలు శంకరరావు, నాగేశ్వరరావు ఉన్నారు.

విత్తనాలు పంపిణీ చేస్తున్న విప్ జగదీశ్వరి

శివాలయంలో చోరీ

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: పరజపాడు గ్రామ శివారులోని శివాలయంలో మంగళవారం రాత్రి హుండీలోని నగదు చోరీకి గురైంది. బుధవారం ఉదయం స్థానికుడు శ్రీనివాసరావు ఆలయానికి వెళ్లగా.. హుండీ తెరచి ఉండటాన్ని గమనించి గ్రామస్థులు, పోలీసులకు సమాచారం ఇచ్చారని ఎస్సై పి.అనీష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, ఆధారాలు సేకరించినట్లు ఆయన చెప్పారు.

ఉచిత వైద్య శిబిరం

పాచిపెంట: కంటి పరీక్షలు చేస్తున్న నిపుణులు

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంటలో బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి విశాఖ, సాలూరు పట్టణ నవజీవన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. 43 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. మాజీ ఎంపీపీ ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ★ **కురుపాం గ్రామీణం:** కురుపాం విశ్రాంత భవనం ఆవరణలో విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 30 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. ప్రోగ్రాం అధికారి సూర్యకౌశిక్, టి.పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

పార్వతీపురం పట్టణం, గ్రామీణం: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జి బి.మోహనరావు అధ్యక్షతన వేడుకలు జరిగాయి. తొలుత ఆర్టీసీ కూడలి వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఆపై వెంకటంపేటలో కేకు కోసి పేదలకు దుస్తులు అందజేశారు. నాయకులు దాలినాయుడు, గౌరీశంకరరావు, వెంకటరమణ, కె.కిరణ్ తదితరులు ఉన్నారు. ★ **గుమ్మలక్ష్మీపురం:** గుమ్మలక్ష్మీపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నారావు ఆధ్వర్యంలో కేకు కోసి, మిఠాయిలు పంచారు. నాయకులు పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న పార్వతీపురం నాయకులు

స్పర్శలేని మచ్చల పరిశీలన

మచ్చలను పరిశీలిస్తున్న రాష్ట్ర బృంద సభ్యులు

బలిజిపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో అనుమానిత కుష్ఠు మచ్చలున్న వ్యక్తులను లెప్రసీ రాష్ట్ర బృంద సభ్యులు బుధవారం పరీక్షించారు. గుంటూరు నుంచి వచ్చిన సభ్యులు ఉషారాణి, జయరామకృష్ణ, ఎం.రామకృష్ణారావు, సంజీవిరావు లక్షణాలు ఉన్న వారిని తనిఖీ చేశారు. బలిజిపేట, నూకలవాడ, వంతరాం, వెంగళరాయపురం, పెదపెంకి, నారాయణపురం, చిలకలపల్లి, పెద్దింపేట గ్రామాల్లో పర్యటించి, వివరాలను సేకరించారు. పార్వతీపురం డీపీఎంవో దుర్గాప్రసాద్, రామకృష్ణ, బలిజిపేట ప్రభుత్వ వైద్యాధికారులు క్రాంతి కిరణ్మయి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

పశువుల అక్రమ రవాణాను అరికట్టాలి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కురుపాం మీదుగా బొలేరాలో బుధవారం అక్రమంగా తరలిస్తున్న పశువులను భాజపా నాయకులు ధూళికేశ్వరరావు, అనిల్ అడ్డుకున్నారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. గుమ్మలక్ష్మీపురం, భామిని, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి నిత్యం అక్రమంగా మూగజీవాలను కళేబరాలకు తరలిస్తున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రైతులను భాగస్వామ్యం చేయాలి

సీతంపేట: సాగు భూమి ఉన్న రైతులతో రూ.330 సభ్యత్వం నమోదు చేయించి.. సంఘంలో భాగస్వాములు చేయాలని జిల్లా సహకార అధికారిణి వాణీశైలజ అన్నారు. సీతంపేట వెలుగు కార్యాలయంలో సహకార సంఘాల, పాలకవర్గ సభ్యులు, సభ్యేతరులకు శిక్షణ ఇచ్చారు. సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి మోహనరావు, ఎడ్యుకేషనల్ అధికారి రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

నారాయణపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఐ.పైడిరాజును బుధవారం ప్రధానోపాధ్యాయుడు ఎం.శంకరరావు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి శశిభూషణరావు, ఉపాధ్యాయులు సన్మానించారు. -న్యూస్‌టుడే, బలిజిపేట, గ్రామీణం

వేలం ప్రకటన

మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 1/2020 ఒ.ఎస్. 36/2017

బిట్వీన్:
సారికి చంద్రశేఖర్ ...డిక్రీ హోల్డర్
అండ్:
దాసరి గోవిందనాయుడు (డైడ్) మరియు 3 అదర్స్ ..జడ్జిమెంట్ డెటార్లు

పై నెంబరు అమలులో ఈ దిగువ షెడ్యూలు దాఖలా మరియు జడ్జిమెంటు డెటార్లు యొక్క హక్కు అనుభవములో యున్నటువంటి ఆస్తిని పై కోర్టులో తే 09-01-2026దీన ఉదయం 10.30 గం॥ ని॥ లగాయతు బహిరంగముగా వేలం వేయబడును. కావున వేలంలో పాల్గొనదలచిన వారు ఇస్తియారు షరతులకు లోబడి వేలంలో పాల్గొనగలరు.

ఆస్తి వివరం: విజయనగరం జిల్లా, ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం మండలం, పార్వతీపురం మున్సిపాలిటీ, పార్వతీపురం కొత్తబెలగాం, సుజాతానగర్‌లో యున్నటువంటిన్నీ సర్వే నెం. 544/1, బ్లాకు నెం.35, ఇంటి నెం. 17-42, అసెస్‌మెంట్ నెం. 1031011229గా కలిగినటువంటిన్నీ, తూర్పు- పడమరలకు 15 అడుగులు వెడల్పున్నూ, ఉత్తర- దక్షిణములకు 70 అడుగులు పొడవు కలిగినటువంటి ఆర్.సి.సి శ్లాబు ఇంటికి **హద్దులు.**
తూర్పునకు: కొండంగి శ్రీనివాసరావు గారి ఆర్.సి.సి శ్లాబ్ ఇల్లు. దక్షిణమునకు: దాసరి రామారావు గారి ఖాళీ స్థలం. పడమరనకు: యీ ఇంటికిన్నీ దాసరి రామారావు గారి ఇంటికిన్నీ మధ్యనవున్న రస్తా. ఉత్తరమునకు: కొత్తబెలగాం రోడ్డు (టి.బి. రోడ్డు)
ఈసి లెక్క దాఖలా అన్యాక్రాంతములు లేవు..

డిక్రీ హోల్డర్ విలువ	రూ. 10,00,000/-
అమీను గారి విలువ	రూ. 20,00,000/-
మార్కెట్ విలువ	రూ. 23,25,110/-

జడ్జిమెంటు డెటార్లు విలువ దాఖలు చేయలేదు.
కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
పి. రాజేశ్వరరావు, డిక్రీ హోల్డర్ తరుపు న్యాయవాది
పార్వతీపురం, సెల్: 94405 10328

(c) eenadu

పేదలైతే చట్టం.. పెద్దలకైతే చుట్టం!

◗ పుల్లలచెరువు మండలం మర్రివేముల-అక్కపాలెం మధ్య ఇప్పటికే ఉన్న రహదారిని తారు రోడ్డుగా మార్చేందుకు ఇటీవల పనులు ప్రారంభించారు. అటవీశాఖ పరిధిలోని 800 మీటర్ల పరిధిలో రహదారి నిర్మించేందుకు వీల్లేదంటూ ఆశాఖ అధికారులు పనులు నిలిపేశారు. గిరిజనులకు తాగునీరిచ్చేందుకు జలజీవన్ మిషన్ కింద మంజూరైన తాగునీటి పైపులైన్ల పనులను సైతం అడ్డుకుని అనుమతుల పేరుతో అటవీశాఖ అధికారులు కాలయాపన చేస్తున్నారు.

◗ గతేడాది మహాశివరాత్రి పర్వదినం రోజున శ్రీశైలం నుంచి ఇష్టకామేశ్వరీ, నెక్కంటి మీదుగా పాలుట్లకు వెళ్తున్న గిరిజనులను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. ఈ మార్గంలో వెళ్లేందుకు అనుమతుల్లేవంటూ నిలిపేశారు. వై.పాలెం నుంచి పాలుట్ల వెళ్లేందుకూ సాయంత్రం 6 గంటలు దాటితే అనుమతించడంలేదు.

ఎర్రచందనం తోటలకు అడవి మీదుగా నిర్మించిన రహదారి

మర్రివేముల-అక్కపాలెం మధ్య నిలిచిన రహదారి నిర్మాణ పనులు

◗ గూడేల్లో మౌలిక వసతుల పనుల అడ్డగింత

◗ కార్పొరేట్ కంపెనీలపై మాత్రం ఉదాసీనత

◗ ఇదీ అటవీశాఖ అధికారుల ద్వంద్వ వైఖరి

ఆదివాసీ గిరిజనులపై ఉదారంగా వ్యవహరించాల్సిన అటవీశాఖ అధికారులు వారిని ముప్పుతిప్పలు పెడుతూనే కార్పొరేట్ కంపెనీలకు మాత్రం ఎర్ర తివాచీ పరుస్తున్నారు. అడవినే నమ్ముకున్న గిరిపుత్రులకు తాగునీటి కల్పన, రహదారుల నిర్మాణ పనులకు అడ్డంకులు సృష్టిస్తూ ఎక్కడికక్కడ పనులు నిలిపేస్తున్నారు. అటవీ చట్టాలు కఠినంగా అమలు చేస్తున్నారా అంటే అదీ లేదు. బడా కంపెనీలు, రూ.కోట్లలో టర్నోవర్లు చేసే పక్కా వ్యాపారులపై మాత్రం ఉదాసీనత చూపిస్తుండడం వారి ద్వంద్వ వైఖరికి అద్దం పడుతోంది. – న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

ఆది నుంచీ వివాదాస్పదమే

సదరు భూమి క్రయ విక్రయాలు మొదట్నుంచీ వివాదాస్పదంగానే ఉన్నాయి. గతంలో ఈ భూమిని ప్రభుత్వం సీలింగ్ కింద తీసుకుని పేదలకు పంపిణీ చేసింది. ఈ దస్త్రం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మాయ మవ్వడం, భూమిని నిషేధిత జాబితాలో చేర్చకపోవడంతో పట్టా భూమిగానే రికార్డుల్లో నమోదైంది. దీనిపై గతంలో విచారణలు జరిగినా రికార్డులు లేవంటూ రాజకీయ ఒత్తిళ్లతో పక్కన పడేశారు. ఈ విషయమై గంజివారిపల్లె అటవీరేంజ్ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ సిబ్బందితో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తామన్నారు.

అటవీ నిబంధనలకు పాతర

యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లె అటవీ రేంజీ పరిధిలోని అంకమ్మగూడెం సమీపంలో టైగర్ రిజర్వ్ మధ్యలో దాదాపు 80 ఎకరాల ప్రైవేటు భూమి ఉంది. గతంలో ఇది బీడుగా స్థానికుల చేతిలో ఉంది. ఏడాదిన్నర కిందట భూమిని రైతులు కార్పొరేట్ ఎర్రచందనం కంపెనీకి విక్రయించారు. ఎర్రచందనం మొక్కలు పెంచుతామని ఎకరాకు నాలుగు భాగాలు చేసి 25 సెంట్లు రూ.8 లక్షల చొప్పున విక్రయించారు. ఈ తతంగాన్ని చూసిన అటవీశాఖ అధికారులు దస్త్రాలు పరిశీలించి సదరు భూమికి అటవీశాఖ గెజిట్ ప్రకారం రహదారి లేదంటూ అడ్డంగా గుంత తీసి రాకపోకలు నిలిపేశారు. దీంతో విక్రయించిన రైతులతో రాజకీయంగా చక్రం తిప్పిన కంపెనీ యాజమాన్యం అటవీ అధికారులను సర్దుబాటు చేశారు. రహదారికి అడ్డంగా తీసిన కందకాన్ని పూడ్చి యథావిధిగా రాకపోకలు సాగిస్తున్నారు. మొదట్లో అడ్డగించిన అధికారులు అనంతరం మిన్నకుండిపోవడంలో లోగుట్టు ఏమిటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పండగల వేళ పటిష్ఠ భద్రత!

◗ ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలు వినియోగించుకోండి

◗ 'ఈనాడు-ఈటీవీ'తో ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

ముఖాముఖి

క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి... ఇలా వరుస పర్వదినాలు వస్తున్నాయి. దీంతో ఇళ్లకు తాళాలు వేసి పిల్లాపాపలతో కలిసి ప్రయాణాలు చేయడం సహజం. ఇదే అదనుగా దొంగలు చెలరేగిపోతారు. ప్రయాణాల్లో ఏమాత్రం అదమరుపుగా ఉన్నా చేతివాటం ప్రదర్శిస్తారు. తాళం వేసిన ఇళ్లపై గురిపెట్టి దొంగతనాలకు పాల్పడతారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. చోరీల నివారణకు జిల్లా పోలీసుశాఖ పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. 'ఈనాడు- ఈటీవీ'తో బుధవారం ప్రత్యేకంగా మాట్లాడారు. –న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

ప్రయాణాల్లో జరభద్రం

పర్వదినాల సమయాల్లో ప్రయాణాలు అత్యధికంగా ఉంటాయి. ఈ క్రమంలో దొంగలు చేతివాటం ప్రదర్శిస్తుంటారు. రద్దీ వాహనాల్లో ఎక్కేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. జిల్లావ్యాప్తంగా అన్ని బస్టాండ్లలో మా బృందాలు గస్తీ తిరుగుతుంటాయి. పాత నేరస్థులను వేలిముద్రల ద్వారా గుర్తించి కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.. గతంలో ఈ తరహా నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెడతాం. పండగ వేళల్లో బస్టాండ్లు, రైలునిలయాలోనే కాదు అన్ని పట్టణాలు, గ్రామాల్లోనూ పోలీసు గస్తీ ముమ్మరం చేస్తాం.. నేరాల నియంత్రణకు కృషి చేస్తాం.

ఇళ్ల భద్రతకు ఎల్‌హెచ్‌ఎంఎస్

సెలవుల్లో ఇళ్ల వదిలి ప్రయాణాలు పెట్టుకునేవారు ముందుగా పోలీసులకు తెలియజేస్తే తగిన భద్రత కల్పిస్తాం.. గస్తీ బృందాలు ఆయా ఇళ్లపై నిఘా పెడతాయి. డయల్-112కు ఫోన్ చేసి లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను ఉచితంగా వినియోగించుకోవచ్చు. తద్వారా ఆ ఇంటి వద్ద మేమే (పోలీసులు) ప్రత్యేకంగా సీసీ కెమెరాలు అమరుస్తాం. తద్వారా అక్కడ ఏదైనా నేరం జరిగితే పోలీసులకు అలెర్ట్ వస్తుంది. నేరగాళ్లను వెంటనే కట్టడి చేయడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ నేరం జరిగినా సీసీ కెమెరా పుటేజీల ద్వారా నిందితులను గుర్తించి పట్టుకుంటాం.

సామాజిక మాధ్యమాల సాయంతో...

చోరీలు, ఇతర నేరాల నియంత్రణకు సామాజిక మాధ్యమాలను కీలక సాధనంగా వాడుకుంటాం.. గతంలో ఆటోలు, రిక్షాలకు మైకులు కట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించేవారు. తాజాగా ఈ ప్రచారానికి మేం సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుంటున్నాం. ప్రత్యేకించి వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి ఎప్పటికప్పుడు చేరవేస్తాం.

పొదిలి.. కొలువుల లోగిలి

చిత్రంలో కనిపిస్తున్నవారు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులు. పొదిలికి చెందిన 14 మంది ఒకేసారి ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం విశేషం. ఐదు నెలల కిందట ఉద్యోగాలకు ఎంపికైన వీరందరూ అమరావతిలో రెండు రోజుల కిందట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో నియామకపత్రాలు అందుకున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి శిక్షణకు వెళ్లనున్నారు. ఉద్యోగాలు సాధించినవారిలో ఎస్‌కే సాజిద్‌అహమ్మద్, ఎం.జిదావలి, ఎస్‌కే కరీముల్లా, ఎం.మహమ్మద్‌నవీద్, జి.నవీన్, ఎం.దరియా, కె.రామాంజీ, ఎం.మన్సూర్, ఎస్‌కేఇమ్రాన్ బాషా, పి.హరికృష్ణ, టి.చంద్రశేఖర్, ఎం.శ్రీకాంత్, వై.వరలక్ష్మి, జి.భరత్‌గాంధీ ఉన్నారు. మా జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, పొదిలి

మట్టి తవ్వకాలపై ఉక్కుపాదం

ఈనాడు, ఒంగోలు : మట్టి అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపుతామని భూగర్భ గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ హెచ్చరించారు. టంగుటూరు మండలం యరజర్లలో మట్టి అక్రమ తవ్వకాలపై 'ఈనాడు'లో బుధవారం 'మా బతుకుల్లో మట్టి కొడుతున్నారు' శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించారు. ఈ మేరకు బుధ వారం ఆయన అధికారులతో కలిసి మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు స్వాధీనం చేసుకున్నారు. పచ్చని పొలాలను ఆనుకుని ఉన్న ఈ భూముల్లో ఇప్పటి వరకు ఎంత మేర తవ్వకాలు సాగించారనే దానిపై కొలతలు వేశారు. ఎంత మేర తవ్వారనేదానిపై కొలతల ఆధారంగా సంజాయిషీ నోటీసులిస్తామని స్పష్టం చేశారు. పంచనామా నిర్వహించి వారికి డిమాండు నోటీసులు కూడా జారీ చేస్తామన్నారు.

మట్టి తవ్వకాలు పరిశీలిస్తున్న భూగర్భగనులశాఖ అధికారులు

స్వాధీనం చేసుకున్న టిప్పర్

దిమ్మతిరిగే నిర్లక్ష్యమిది

కొత్తపట్నం సముద్ర తీరం అందాలను తిలకించేందుకు ఏర్పాటుచేసిన వాచ్ టవర్ దుస్థితిది. టవర్ మెట్లు, పైకప్పు కూలిపోవడంతో ఇలా సిమెంటు దిమ్మలతో ఆలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. అధికారుల నిర్లక్ష్యంతో పర్యాటకులు సముద్రపు అందాలను చూసే వీల్లేకుండాపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని వారంతా కోరుతున్నారు. –ఈనాడు, ఒంగోలు

అద్దంకి.. రాకపోకలకు అడ్డంకి

మారెళ్ల - అద్దంకి రహదారి గోతులమయంగా మారి అధ్వానంగా తయారవ్వడంతో వాహనచోదకులు, పాదచారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. మరోపక్క ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి రోడ్డుపైకి విస్తరించడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రి వేళ ప్రమాదాలకు గురవుతుండడంతో వాహనచోదకులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వారంతా కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రహదారి అభివృద్ధికి రూ.4.14 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, ముండ్లమూరు

ఐఐటీ కొట్టాలని.. నీట్‌గా పట్టాలని..!

▶ పోటీ పరీక్షల్లో రాణించేందుకు ప్రత్యేక శిక్షణ ▶ సాంఘిక సంక్షేమశాఖ కళాశాల విద్యార్థులకు తర్ఫీదు

నీట్, ఐఐటీ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు వెళ్లాలంటే శిక్షణకు రూ.లక్షల్లో ఖర్చు పెట్టాలి. పేదింటి పిల్లల్లో ప్రతిభ ఉన్నా ఆర్థిక స్తోమత లేకపోవడంతో ముందుకెళ్లలేకపోతున్నారు. పేద కుటుంబాలకు చెందినవారు జాతీయస్థాయి పరీక్షల్లో పోటీ పడేవిధంగా కూటమి ప్రభుత్వం కార్పొరేట్ కళాశాలల మాదిరిగా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది. తాము మంచి ర్యాంకు సాధించి తీరుతామని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

–ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, సింగరాయకొండ

రాష్ట్రంలోని పది సాంఘిక సంక్షేమశాఖ కళాశాలల్లో ఈ ఏడాది నుంచి నీట్, ఐఐటీలలో శిక్షణ ఇస్తుండగా జిల్లాలోని సింగరాయకొండకు ఆ అవకాశం దక్కింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులను ఎంపిక చేసి ఇంటర్మీడియట్ విద్యతో పాటు వీటికి సైతం శిక్షణ ఇస్తున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు దినచర్య ప్రారంభించి రాత్రి 11 వరకు పుస్తకాలతోనే విద్యార్థులు కుస్తీ పడుతున్నారు. వారానికొకసారి పరీక్ష నిర్వహించి విద్యార్థులు ఎక్కడ వెనుకబడ్డారో గుర్తించి అందుకనుగుణంగా శిక్షణ ఇస్తున్నారు. మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సొంత నియోజకవర్గం కావడంతో అదనంగా మరింత మంది విద్యార్థులకు ఇక్కడ అవకాశం కల్పించారు. రాష్ట్రస్థాయి అధికారులు శిక్షణపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రతి వారం పరీక్షలు రాయడం ద్వారా విద్యార్థుల్లో సామర్థ్యాలు మెరుగుపడుతున్నాయని ప్రిన్సిపల్ రమాదేవి చెబుతున్నారు.

పట్టు సాధించేలా..

సాధారణంగా ఇంటర్మీడియట్ తరగతుల్లో కొన్ని అంశాలు బట్టీ పట్టించి పాసైతే చాలు అనుకుంటారు. జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో రాణించేందుకు రోజువారీ బోధించే ఇంటర్ తరగతుల్లో సబ్జెక్టులను లోతుగా విశ్లేషిస్తున్నారు. భౌతికశాస్త్రం అధ్యాపకుడు శశిబాబు 8,9,10 తరగతుల్లో ప్రాథమిక అంశాల స్థాయి నుంచి నేర్పించి విద్యార్థులు పట్టు పెంచుకునేవిధంగా బోధిస్తున్నారు. తాము ఆలస్యంగా శిక్షణ మొదలుపెట్టినా తమ లక్ష్యం సాధిస్తామని బయాలజీ బోధకులు సయ్యద్ అస్మార్, ప్రేమరాజ్ చెబుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో కూడా తమ పిల్లలు రాణిస్తారనే నమ్మకంతో ఉన్నారని రసాయనశాస్త్రం అధ్యాపకుడు బాలబాదరావు పేర్కొన్నారు. అత్యధిక స్కోర్ వచ్చే గణితాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేవిధంగా అధ్యాపకురాలు రాజేశ్వరి బోధిస్తున్నారు.

ర్యాంకు సాధిస్తా

నా పేరు పెర్సీ. మాది కొండపి. మా తల్లిదండ్రులు బేల్దారి పనులు చేస్తారు. సబ్జెక్టు అర్థమయ్యేవిధంగా అధ్యాపకులు బోధిస్తున్నారు. ఎప్పటికప్పుడు నిర్వహించే పరీక్షల్లో తప్పులు సరిచేసుకుని చదువుతుండటంతో చేరినప్పటికి, ఇప్పటికీ మార్పు కనిపిస్తోంది. నీట్‌లో ర్యాంకు వస్తుందన్న నమ్మకం కలిగింది.

బోధన బాగుంది

నా పేరు శాంతికుమారి. మాది కర్నూలు. మా నాన్న ట్రాక్టరు డ్రైవరుగా పనిచేస్తున్నారు. ఇక్కడ అధ్యాపకుల బోధన బాగుంది. వారం వారం పరీక్షలు రాయడం ద్వారా వాటిలో వచ్చే మార్కులను బట్టి నేను సాధిస్తానన్న నమ్మకం కలిగింది. ఇంజినీరింగ్ కోర్సులో తప్పనిసరిగా చేరతాను.

మినుములు, కందుల కొనుగోలుకు అనుమతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఖరీఫ్-2025కు సంబంధించి మినుములు, కంది ఉత్పత్తులను నాఫెడ్ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు జేసీ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. క్వింటా మినుములు కనీస మద్దతు ధర రూ.7,800 కాగా, కందులు రూ.8,000 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ-పంట ద్వారా జిల్లాలో మినుములు 829 హెక్టార్లు, కందులు 76,087 హెక్టార్లలో పంటను నమోదు చేసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు రైతులు గురువారం నుంచి రైతు సేవా కేంద్రాలల్లో సీఎం యాప్‌లో పంట వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. తేమ శాతం 12 లోపు ఉండి ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాల్లో ఉండే విధంగా చూసుకోవాలని జేసీ సూచించారు.

ఉజ్వల యోజన అందుకుందాం

న్యూస్‌టుడే, సీఎస్‌పురం

కట్టెలు, బొగ్గుల పొయ్యిల నుంచి వచ్చే విషపూరిత పొగను పీల్చకుండా మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం తీసుకొచ్చింది. అదే ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎం యూవై). గత నాలుగేళ్లుగా నిలిచిపోయిన ఈ పథకాన్ని పునఃప్రారంభించారు. పథకం కింద దారిద్ర్యరేఖకు దిగువ నున్న పేద మహిళలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి. సిలిండరుకు రూ.1,700, రెగ్యులేటరుకు రూ.150, మీటరు పైపు రూ.100, గ్యాస్ పుస్తకం రూ.25, ఇంట్లో బిగించేందుకు రూ.75 కలిపి మొత్తం రూ.2,050 ఆయిల్ కంపెనీలే భరిస్తాయి. మొదటి సిలిండరు ఉచితం. అనంతరం తీసుకునే సిలిండరుపై కేంద్ర ప్రభుత్వం రూ.300 రాయితీ ఇస్తుంది. పథకం అమలుకు జిల్లా ఉన్నతాధికారులు, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు.

◗ రేషన్ కార్డులో పేర్కొన్న పేరుపై ఎటువంటి గ్యాస్ కనెక్షన్ ఉండకూడదు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు సమర్పించాలి. ◗ రేషన్‌కార్డున్న వలస కార్మికులు సంబంధిత పత్రాలు జత పరచాలి. ◗ నెలకు రూ.10 వేలు కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు అనర్హులు. ఇందుకు రెవెన్యూశాఖాధికారులతో ఆదాయ ధ్రువీకరణ పత్రం జతపరచాలి. ◗ అర్హులైన పేద మహిళలు ఏజెన్సీల వద్దకు వెళ్లి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. ◗ 14.2 కిలోల సింగిల్ సిలిండరు లేదా 5 కిలోలుండే రెండు సిలిండర్లు పొందవచ్చు.

నేటి నుంచి యూఎఫ్‌ఎస్-2025

గత వైకాపా ప్రభుత్వ హయాంలో కుటుంబ గణన (హౌస్ హోల్డ్ సర్వే) చేసి మ్యాపింగ్ చేశారు. అప్పట్లో గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ల భాగస్వామ్యంతో హడావుడిగా సర్వే చేపట్టడంతో పొరపాట్లు జరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల లబ్ధి ఎంపిక విషయంలో నాటి తప్పిదాలు నేటికీ వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని సరి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొచ్చింది. ఇందు కోసం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యూఎఫ్‌ఎస్-2025)కు శ్రీకారం చుట్టింది. ఈ నెల 18వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో సర్వే ప్రారంభించనున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వివరాలు నమోదు చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో మరణించిన, శాశ్వత వలస వెళ్లిన వారి పేర్లను తొలగిస్తారు. సర్వేకు సంబంధించిన యాప్‌లో వ్యక్తిగత, కుటుంబ పరంగా సమగ్ర వివరాలు నమోదు చేస్తారు. వీటన్నింటినీ క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించనున్నారు. వివరాల ఆధారంగా వారికి ఏయే పథకాలు అందించాలో ప్రణాళిక రూపొందించనున్నారు. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఆడుదాం ఆంధ్రాలో అక్రమార్కులపై చర్యలు

మాట్లాడుతున్న రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ రవినాయుడు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో పెద్దఎత్తున జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. ఒంగోలు మినీ స్టేడియంలో బుధవారం ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాటు క్రీడారంగాన్ని పట్టించుకోకుండా..ఓట్లు దండుకునేందుకు చివర్లో 'ఆడుదాం ఆంధ్రా' అంటూ హడావిడి చేసిందన్నారు. రాష్ట్రంలో ఫెన్సింగ్ క్రీడకు ఎలాంటి గుర్తింపు లేదని, కబడ్డీను సైతం కొందరు ఆధిపత్య ధోరణితో నాశనం చేశారని, ఈ ఏడాది సదరు క్రీడకు సైతం శాప్ గుర్తింపు ఇవ్వలేదన్నారు. కొందరు క్రీడాసంఘాల ప్రతినిధులపై ఆరోపణలొస్తున్నాయని, వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఒంగోలులోని మినీ స్టేడియాన్ని రూ.2.50 కోట్లతో ఆధునికీకరించనున్నట్లు ఆయన వివరించారు. ఆయన వెంట డీఎస్‌డీవో గుంటి రాజరాజేశ్వరి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కరరావు తదితరులున్నారు

ఆమె కృషితోనే బాగుబడింది!

కంచె, గేటుతో పాఠశాల ఆవరణం

తాను ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులు సంఖ్య పెంచాలని నిర్ణయించుకున్నారు. భర్త సహకారం, మండల విద్యాశాఖాధికారుల అనుమతితో అభివృద్ధి పనులకు నడుం బిగించారు తాళ్లూరు మండలం దోసకాయలపాడు పంచాయతీ తోటవెంగన్నపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని బీవీ నాగలక్ష్మి. తన సొంత నిధులు రూ.50 వేలతో పాఠశాల భవనానికి రంగులు వేయించి సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాల ఆవరణలోకి పశువులు చొరబడకుండా ఇనుప కంచెతోపాటు గేటు ఏర్పాటు చేయించారు. ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు కేవలం ఆరుగురు విద్యార్థులే ఉండడంపై ఇంటింటికీ తిరిగి పిల్లల తల్లిదండ్రులను కలిసి చక్కగా బోధిస్తామని, పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకొస్తానని హామీనిచ్చి ఒప్పించారు. ఆమె కృషితో విద్యార్థుల సంఖ్య 6 నుంచి 24కు చేరింది. త్వరలో తాగునీటి కల్పన, మొక్కల పెంపకంతో పాటు ఇతరత్రా అవసరమైన పనులు చేయిస్తానని ఆమె ఆనందంగా చెబుతున్నారు. ఉపాధ్యాయిని కృషితో పాఠశాల అభివృద్ధిలోకి రావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందిస్తున్నారు.

–న్యూస్‌టుడే, తాళ్లూరు

విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయిని నాగలక్ష్మి

రెండే పండాయి... మిగతావి ఎండాయి!

▶ గిద్దలూరు, దర్శిలకే పరీక్షలు పరిమితం ▶ మిగతా అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ల మూత

విత్తనాలు, ఎరువుల నాణ్యతను పరీక్షించి నకిలీలు అరికట్టాలి.... మట్టి నమూనాలు విశ్లేషించి భూసార పరీక్ష ఫలితాలు వెల్లడించాలి.... ఇలా రకరకాల సేవలు రైతులకు అందించాల్సిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు అలంకారప్రాయంగా మారడమే కాకుండా మూతపడ్డాయి. గత ప్రభుత్వ హయాంలో భవనం, ప్రయోగ పరికరాలు కలిపి రూ.కోటి చొప్పున వెచ్చించి ఏర్పాటు చేశారు. ఇంత చేసినా ప్రస్తుతం జిల్లాలో రెండు అగ్రి ల్యాబ్‌లలో మాత్రమే పరీక్షలు జరుగుతుండడం గమనార్హం. –న్యూస్‌టుడే, కనిగిరి

నిరుపయోగంగా ప్రయోగ పరికరాలు

కనిగిరిలో మూతపడిన అగ్రిల్యాబ్

పరీక్షలకు తూట్లు...

కనిగిరి, మార్కాపురం, సింగరాయకొండ, గిద్దలూరు, దర్శి, సంతనూతలపాడు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని ఏఎంసీలకు అనుసంధానంగా ల్యాబ్‌లు నిర్మించారు. ఒక్కో భవనం నిర్మాణం, పరికరాలకు నాబార్డు నిధులు వెచ్చించారు. రైతులు పండించే వివిధ రకాల పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను పరీక్షలు చేసి నాణ్యమైన సేవలందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. గిద్దలూరు, దర్శిలలో మాత్రమే నమూనాలు సేకరించి పరీక్షలు చేస్తున్నారు. మిగతా చోట్ల మూతపడగా, మార్కాపురంలోని భవనం పునాదుల్లోనే నిలిచిపోయింది.

తాళాలు పడ్డాయి

కనిగిరి, సింగరాయకొండ, సంతనూతలపాడు, యర్రగొండపాలెం అగ్రిల్యాబ్‌లు వివిధ కారణాలతో మూతపడ్డాయి. దీంతో 7 నెలలుగా పరీక్షలు నిలిచిపోయాయి. ఇక్కడున్న సిబ్బందిని మరో చోటకు బదిలీ చేశారు. ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు, వ్యాపారులు, బయట మార్కెట్లో రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఇవి ఎంత మేరకు నాణ్యమైనవి? ఎంత శాతం మొలక వస్తుంది.? తెలుసుకోవాలంటే అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లలో పరీక్షలు చేయాల్సి ఉంటుంది. సేవలు అందుబాటులో లేనందున రైతులు బయట కొనుగోలు చేసిన విత్తనాలు అలాగే వినియోగిస్తూ చాలా సందర్భాల్లో నష్టాలపాలవుతున్నారు. ఈ విషయమై డీఏవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో అగ్రిల్యాబ్‌లు మూతపడిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.

విద్యుత్తు అక్రమ వినియోగంతో జంతువుల బలి

అధికారులతో అటవీశాఖ డీడీ మహమ్మద్ అబ్దుల్ రవూఫ్

మార్కాపురం, న్యూస్‌టుడే: నల్లమల అటవీ ప్రాంతంలో కొంతమంది అక్రమార్కులు విద్యుత్తు అక్రమ సర్వీసులు ఏర్పాటు చేసి జంతువులను చంపుతున్నారని, తక్షణమే చర్యలు తీసుకోవాలని అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ ఆదేశించారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో బుధవారం ఒంగోలు, పల్నాడు జిల్లాల సర్కిల్‌లోని విద్యుత్తుశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ అడవిని ఆనుకుని ఉన్న రెవెన్యూ కొండలు, తిప్పలు, గ్రామాల సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేసుకుని జంతువులను వేటాడుతున్నారన్నారు. సమావేశంలో దోర్నాల సబ్ డీఎఫ్‌వో నీరజ్ హాన్, దోర్నాల, మార్కాపురం, యర్రగొండపాలెం, జీవీపల్లి, వీపీసౌత్ అటవీక్షేత్ర అధికారులు హరి, పిచ్చిరెడ్డి, ప్రసన్నజ్యోతి, సూర్యనారాయణ, సుజాత, విద్యుత్తు అధికారులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

పంట వ్యర్థం.. సహజ పోషకం

● కాల్చొద్దని అధికారులు సూచన

పంట కోతలు పూర్తయిన తర్వాత వచ్చే వర్థాలను కాల్చివేయ వద్దని, అలాగే వదిలేయడం వల్ల పొలానికి సహజ ఎరువు మాదిరి ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో పశ్చిమ ప్రకాశంలో ఎక్కువగా పంట ఉత్పత్తులు కాల్చుతున్నట్లు అధికారుల అంచనా వేస్తున్నారు. కంది, ఆముదం, శనగ, మిరప, పత్తి, నువ్వు తదితర పంటల వ్యర్థాలను ఎక్కువగా కాల్చివేస్తున్నారు. - న్యూస్‌టుడే, కంభం

పంట వ్యర్థాలు కాల్చివేస్తున్న దృశ్యం

నేలలోని కార్బన్ శాతం తగ్గిపోతుంది

పంట వ్యర్థాలు కాల్చితే నేలలోని కార్బన్ శాతం తగ్గిపోతుంది. శ్వాస సంబంధ సమస్యలు ఏర్పడతాయి. నేల ఉపరితలం నుంచి 1 సెంటీమీటర్ లోతు వరకూ ఉష్ణోగ్రత 8 డిగ్రీలు పెరిగి నేలలో పంటకు మేలు చేసే బ్యాక్టీరియా, ఫంగస్ నాశనమవుతుంది. ● పంట ఉత్పత్తులు కాల్చడంతో వెలువడే కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్‌తో వాతవరణంలో వేడి అధికమవుతుంది. టన్ను వ్యర్థాలు కాల్చడంతో నేల ఉపరితలం 5.5 కిలోల నత్రజని, 2 కిలోల భాస్వరం, 2.5 కిలోల పొటాష్, 1 కిలో సేంద్రియ కర్బనం నష్టపోయే అవకాశం ఉంది. ఏటా ఒక్కో మండలం నుంచే సుమారు 4 వేల టన్నులు మేర వ్యర్థాలు కాల్చేస్తున్నట్లు అంచనాలు ఉన్నాయి. పశ్చిమ ప్రకాశంలోనే ఎక్కువగా కాల్చివేస్తున్నారు.

సేంద్రియ ఎరువు తయారీలో కీలకం

పంట వ్యర్థాలను పశువుల మేతగా, బెడ్డింగ్ పదార్థంగా ఉపయోగించుకోవచ్చు. కంపోస్టు తయారీలో మూల పదార్థంగా, బయోగ్యాస్‌గా, ఇంధనాల్ తయారీ, పుట్టగొడుగుల పెంపకం, బయోచార్ తయారీ, పార్టికల్ బోర్డులుగానూ ఉపయోగించుకోవచ్చు. ● పంట అవశేషాల్లో నత్రజని, భాస్వరం, పొటాషియం, సూక్ష్మపోషకాలు ఉంటాయి.

భూమిలో కలియదున్నితే ప్రయోజనం

ప్రతి రైతు తప్పక వ్యర్థాలను భూమిలో కలియదున్నాలి. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ నేల సారాన్ని కాపాడుకోవచ్చు. పంటలకు సహజ ఎరువులాగా ఉపయోగపడుతుంది.

- మహమ్మద్, వ్యవసాయాధికారి, కంభం

ఓటర్ల జాబితాలో తప్పులు రావొద్దు

మాట్లాడుతున్న ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం నియోజకవర్గంలో ఓటర్ల జాబితా 2002ను సరిపోల్చుతూ ప్రస్తుత జాబితాను తప్పులు లేకుండా తయారు చేయాలని ఎన్నికల అధికారులను ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి ఆదేశించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో నియోజకవర్గంలోని మార్కాపురం, పొదిలి, తర్లుపాడు, కొనకనమిట్ల మండలాల అధికారులతో పాటు మార్కాపురం, పొదిలి మున్సిపల్ అధికారులతో ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రస్తుతం అమలులో ఉన్న ఓటర్ల జాబితాలో నమోదైన ఓటర్ల జాబితా 2002తో సరిపోల్చాలన్నారు. అనంతరం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో మార్పులు, చేర్పులు, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దారు కె.చిరంజీవి, కిషోర్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నిర్మల్‌నగర్‌లోని జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా మండువ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆలా హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా అబ్బూరి నవీన్‌కుమార్, పావులూరి బాపయ్య చౌదరి, కోటపాటి కాశీరావు, కోశాధికారిగా మండాడి రాఘవరావు, సంయుక్త కార్యదర్శిగా రావుల పద్మజతోపాటు, 18 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. భవిష్యత్తులో అందరి సహకారంతో విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాల్లో ప్రోత్సహిస్తామని జిల్లా అధ్యక్షుడు మండువ మురళీకృష్ణ తెలిపారు.

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

పోలీసులకు యాబై సీసీ కెమెరాలు

◆ క్విస్ అధినేత కల్యాణ్‌చక్రవర్తి వితరణ

సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, కల్యాణ్ చక్రవర్తి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యాబై సీసీ కెమెరాలను క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి ఒంగోలు పోలీసులకు అందజేశారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు వీటిని అందించారు. రోడ్డు ప్రమాదాలు, చైన్‌స్నాచింగ్‌లు, దొంగతనాలు, ఈవ్‌టీజింగ్ వంటి నేరాల నియంత్రణకు ఇవి ఎంతగానో ఉపకరిస్తాయని ఎస్పీ అభిప్రాయపడ్డారు. కెమెరాలతో వాటిని ఏర్పాటుచేసే పరికరాలు సైతం అందజేయడం అభినందనీయమన్నారు. వీటిని పెళ్లూరు నుంచి మంగమూరు వరకు రహదారులపై ఏర్పాటుచేసి నిఘా కట్టుదిట్టం చేస్తామని ఎస్పీ చెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

పింఛనుదారుల సవరణ చట్టం రద్దు చేయాలి

మాట్లాడుతున్న అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శేషయ్య

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పింఛన్‌దారుల సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.శేషయ్య డిమాండ్ చేశారు. ఏపీఆర్‌పీఏ ఆధ్వర్యంలో స్థానిక ఏపీ ఎన్జీవో హోమ్‌లో బుధవారం పింఛన్‌దారుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీతోపాటు, ఐఆర్ ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ కమిషన్ నియామకంతోపాటు, ఐఆర్ 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మెడికల్ రీఇంబర్స్‌మెంట్ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస పింఛను రూ.9 వేలతోపాటు, డీఏ ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలతోపాటు, గ్రాట్యూటీని పెంచాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.రాంబాబు, నాయకులు ఏవీ.పుల్లారావు, ఆర్.రవికుమార్, పి.పేరయ్య, పిచ్చయ్య, డి.వీరాంజనేయులు, వి.పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ల సమీక్షలో రాజాబాబు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం నుంచి జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు హాజరయ్యారు. స్థానిక ప్రకాశం భవన్ నుంచి డీఆర్వో ఓబులేసుతోపాటు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని వీక్షించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలో ప్రదర్శన

ఉపాధిలో గాంధీ పేరు తొలగిస్తే ఉద్యమిస్తాం

ఒంగోలు నగరం: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీరం చేస్తే సహించేది లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. గాంధీ పేరుతో ఉన్న ఉపాధి పథకం పేరు మార్చాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం నగరంలో ర్యాలీ జరిపారు. ట్రంక్ రోడ్డు వద్ద నుంచి గాంధీ విగ్రహం వరకు సాగిన ఈ ప్రదర్శనలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్రను మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. నియోజకవర్గాల సమన్వయకర్తలు కృష్ణారెడ్డి, శ్రీపతి సతీష్, గౌస్, మన్నం ప్రసన్నరాజు పాల్గొన్నారు.

గురుకులంలో గ్యాస్ లీకు

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరులోని జ్యోతీరావ్‌పులె బాలుర గురుకులంలో బుధవారం గ్యాస్ సిలిండర్ లీకైంది. విద్యాలయం ఆవరణలోని వంటగదిలో భోజనం తయారు చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు రేగడంతో అక్కడి వారు ఆందోళనకు గురయ్యారు. వంట సిబ్బంది కొమ్ము సౌజన్య చాకచక్యంగా వ్యవహరించి సిలిండర్ గ్యాస్ వాల్వును ఆపడంతో ప్రమాదం తప్పింది. ఈ క్రమంలో ఆమె చేతికి స్వల్ప గాయమైంది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఆంజనేయులు, ఎంఈవో ఆనందరావు, ఎంపీడీవో దేవసేన కుమారి... విద్యాలయానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాద సమయంలో ఆ సమీపంలో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పిందని అధికారులు తెలిపారు.

వసతిగృహాల్లో పక్కాగా మెనూ అమలు

కనిగిరి, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మానాయక్ పేర్కొన్నారు. కనిగిరి పట్టణంలోని బాలికల వసతి గృహాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గది, తాగునీటి వసతి తదితరాలను పరిశీలించారు. బాలికలతో మాట్లాడి మెనూ అమలు, సమస్యలపై ఆరా తీశారు. ఎస్‌డబ్ల్యూవో పి.శివనాయక్, సంక్షేమాధికారిణి రామజయంతి, సిబ్బంది పాల్గొన్నారు.

APSRTC

టెండరు ప్రకటన పల్లె వెలుగు

ప్రకాశం జిల్లా లోని వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/షాపులు/ క్యాంటిన్/ సైకిల్/ స్కూటర్ స్టాండ్, డార్మిటరీ, ATM మొదలగు వ్యాపారములు చేసుకొనుటకు అనుభవం ఆసక్తి ఉన్న వ్యాపారస్తులు/ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయములో తేది.18-12-2025 నుండి తేది.01-01-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉదయం 10.30 గం||ల నుండి సా||5.00 గం||ల వరకు పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.02-01-2026న ఉదయం 10.30 గం||ల నుండి మ||02.00 గం||ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, ఒంగోలు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.03.00 గం||లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఏట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.02/797(04)/2025-DPTO(O), తేది :17-12-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఖాళీ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: ఇందిరమ్మ కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ చిరంజీవి హెచ్చరించారు. ఆ కాలనీలోని ఫేస్-2లో కొందరు అక్రమార్కులు సుమారు 150కి పైగా స్థలాల్లో పునాదులు నిర్మించి వాటిని విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం 'అన్వేషణ...ఆపై ఆక్రమణ' అనే శీర్షికన 'ఈనాడు' కథనం ప్రచురితమైంది. దీంతో రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులు స్పందించారు. ఆక్రమణకు గురైన స్థలాలను గుర్తించారు. జేసీబీతో పునాదులన్నీ కూల్చివేస్తున్నారు. ఎక్కడైనా అనుమతులు లేకుండా కట్టడాలు చేపడితే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

వేంపాడులో కొండ చిలువల కలకలం

వలలో ఉన్న కొండచిలువలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: వేంపాడులో రెండు భారీ కొండచిలువలు ప్రత్యక్షం కావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ప్రధాన రహదారి పక్కనున్న ఓ సమాధి వద్ద బుధవారం వీటిని గుర్తించారు. వలతో వాటిని బంధించి... అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. రెండూ పదడుగులకు పైగా పొడవున్నాయి.

మద్యం గొలుసు దుకాణాలపై దృష్టి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో గొలుసు దుకాణాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఒంగోలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం సిబ్బందిని ఆదేశించారు. సింగరాయకొండ కార్యాలయంలో సీఐ శివకుమారి ఆధ్వర్యంలో ఇటీవల స్వాధీనం చేసుకున్న 65 మద్యం సీసాలను బుధవారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం దుకాణాల వారు నిర్దేశిత సమయాలు పాటించాలన్నారు. దుకాణాల వద్ద బహిరంగంగా మద్యం తాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

ట్రాక్టరు బోల్తా... తప్పిన ప్రమాదం

తాళ్లూరు, న్యూస్‌టుడే: రహదారి మలుపులో కట్టెల లోడు ట్రాక్టర్ అదుపుతప్పింది. బుధవారం సాయంత్రం చోటుచేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నాగంబొట్లపాలెం పంచాయతీ అయ్యలవారిపాలెం నుంచి కట్టెల లోడుతో సంతనూతలపాడు మండలం రుద్రవరానికి ట్రాక్టర్ వెళ్తోంది. రామభద్రాపురం శివారు మలుపులో అదుపుతప్పి ఓ పక్కగా ఒరిగిపోయింది. ఆ సమయంలో ఇతర వాహనాలేవీ రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. చోదకుడు సైతం సురక్షితంగా బయట పడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ దారిలో గుంతల కారణంగానే ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

పత్తిలోడు లారీ బోల్తా

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం నుంచి బళ్లారికి పత్తి లోడుతో వెళ్తున్న మినీలారీ దిగువమెట్ట వద్ద గల మూల మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. బోల్తా పడిన వెంటనే లారీ డ్రైవర్ నంద్యాలకు వెళ్లిపోయారు. ఈ ఘటనపై గిద్దలూరు పోలీసులు విచారణ చేపడుతున్నారు.

నగలు చోరీ చేసిన మహిళ అప్పగింత

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న ఓ నగల దుకాణంలో ఆభరణాలను చోరీ చేసిన మహిళను యజమాని గుర్తించి పట్టణ పోలీసులకు అప్పగించినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక బంగారు నగల దుకాణంలో ఆభరణాలను కొనుగోలు చేయడానికి వచ్చినట్లు నటించిన గుర్తుతెలియని మహిళ 10 జతల కాళ్ల పట్టీలను దుకాణంలోని యజమానికి తెలియకుండా దాచింది. ఈ విషయాన్ని దుకాణం యజమాని సీసీ కెమెరాలో గుర్తించి మహిళను నిలదీయడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న ప్రాంతంలో నుంచి ఆభరణాలను బయటకు తీసింది. వెంటనే యజమాని మహిళను స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు చెప్పారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఫైనాన్స్ కంపెనీ మోసం కేసులో ఇద్దరి అరెస్టు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో నగదు విషయంలో జరిగిన మోసంపై అందిన ఫిర్యాదుతో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మార్కాపురం పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని కీర్తన ఫైనాన్స్ కంపెనీలో దర్శి ఎన్ఎస్‌పీ కాలనీకి చెందిన ఇట్టా రాజ్ కుమార్ మేనేజరుగా, గిద్దలూరులోని ఏబీఎం పాలెంకు చెందిన పి.మనోజ్ సిబ్బందిగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఇద్దరూ ఖాతాదారుల వద్ద నుంచి వసూలు చేసిన నగదును కంపెనీకి జమ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని గుంటూరు రీజినల్ మేనేజరు అశోక్ ఫిర్యాదు చేశారు. రాజ్‌కుమార్ రూ.3.3 లక్షలు, మనోజ్ రూ.6.36 లక్షలు ఇవ్వాలని వచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు విచారణలో భాగంగా బుధవారం ఇద్దరినీ పట్టణంలోని భగత్‌సింగ్‌కాలనీలో అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేంద్ర ప్రభారి అధికారిగా శ్రీనివాసరావు

ఒంగోలు గ్రామీణం: కేంద్ర ప్రభుత్వ ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమం అమలు నిమిత్తం జిల్లాకు కేంద్ర ప్రభారి అధికారిగా వీరగంధం శ్రీనివాసరావు నియమించారు. ఆయన బ్లాక్‌లను సందర్శించి, అభివృద్ధి సూచికల పురోగతిని సమీక్షించనున్నారు. ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించి, కలెక్టర్‌తోపాటు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 18, 19న కేంద్ర ప్రభారి అధికారి శ్రీనివాసరావు యర్రగొండపాలెం ఆస్పిరేషనల్ బ్లాక్‌ను అధికారికంగా సందర్శించనున్నారు.

రబీలో యూరియా పంపిణీకి ప్రణాళిక

ఒంగోలు నగరం: జిల్లాలో రబీ సీజన్ కోసం 34,878 టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశారు. దీనిపై జేడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్టోబర్ ఒకటి నాటికి 4924 టన్నుల యూరియా ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అప్పటి నుంచి ఈ నెల 31 వరకు జిల్లాకు 23,115 టన్నులు అవసరమని అంచనా వేయగా, ఇప్పటికి 26,459 టన్నులు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈనెలాఖరుకు మరో 800 టన్నులు జిల్లాకు వస్తాయన్నారు. బుధవారం నాటికి 22,481 టన్నుల మేర విక్రయాలు జరిగాయన్నారు. రాబోయే పంట కాలంలో కూడా యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. నూతన సాంకేతిక పద్ధతిలో అభివృద్ధి పరచిన నానో యూరియా, డీఏపీ ఎరువులు జిల్లాకు వస్తున్నట్లు చెప్పారు. ఇవి సంప్రదాయ ఎరువులకు నూరుశాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. రైతులు బస్తాపై ముద్రించిన ఎంఆర్‌పీ ధరను చూసుకొని కొనుగోలు సమయంలో తప్పక రసీదు పొందాలని సూచించారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురి మృతి

టంగుటూరు, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న కంటెయినర్‌ను ఢీకొని ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలో మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టంగుటూరులోని ముత్తరాజుపాలేనికి చెందిన **అనుముల అరుణ్‌చంద్** (19) వల్లూరు సమీపంలోని ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం రాత్రి స్నేహితులను కలిసేందుకు వెళ్లి... అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. టోల్‌ప్లాజా సమీపంలో ముందు వెళ్తున్న కంటెయినర్‌ను వెనుకగా ఢీకొనడంతో... తలకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ..

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నం చేసిన బీటెక్ విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి చెందింది. ఏఎస్సై పవన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన నాగమల్లేశ్వరావు గత కొంతకాలంగా ముండ్లమూరు మండలం బొప్పూడివారిపాలెంలో ఉంటున్నారు. ఆయన పెద్ద కుమార్తె అముల్యా (19)... గుంటూరులో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పరీక్షలు రాసి ఇటీవలే ఇంటికి వచ్చింది. ఎక్కువ సమయం సెల్ ఫోన్ చూస్తుండడంతో తండ్రి మందలించారు. దీంతో మనస్తాపానికి గురై ఈ నెల 6న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు గమనించి వినుకొండ తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో

పుల్లలచెరువు (యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: వరికోత యంత్రానికి విద్యుత్తు వైర్లు తగిలి డ్రైవర్ మృతిచెందిన ఘటన ప్రకాశం జిల్లా ఐ.టి.వరంలో జరిగింది. ఎస్సై సంపత్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్కపేటకు చెందిన **కొరివి రాజయ్య**(26) వరికోత యంత్రం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం గ్రామంలోని ఊట్ల రామయ్య పొలంలో వరి కోస్తుండగా ప్రమాదవశాత్తూ కరెంటు తీగలు యంత్రానికి తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి..

పెద్దారవీడు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దారవీడు మండలం తోకపల్లి సమీపంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఎస్ఐ సాంబయ్య తెలిపారు. వివరాలు తెలిస్తే పెద్దారవీడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనం దహనం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కు నిప్పంటించి కాల్చివేసిన సంఘటన దోర్నాల మండలం చిన్నగుడిపాడులో మంగళవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన గుండపునేని రామాంజనేయులు తన ట్రాక్టర్‌ను పోలేరమ్మ దేవాలయం సమీపంలో మంగళవారం రాత్రి ఉంచారు. ఆయన బుధవారం వెళ్లి చూడగానే అది కాలిపోయి ఉంది. దీంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెంకట రమణయ్య తెలిపారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 125, రిటైల్ లైవ్ - 152, చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్- 251

రెండు భారీ చోరీ కేసుల ఛేదన

● బాధితులకు సొత్తు అప్పగించిన ఎస్పీ

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, పక్కన డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ విజయ్‌కృష్ణ

ఒంగోలు నేరవిభాగం, మద్దిపాడు, న్యూస్‌టుడే: ఒంగోలు తాలూకా, మద్దిపాడు సబ్ డివిజన్ల పరిధిలో జరిగిన రెండు భారీ కేసులను స్వల్ప వ్యవధిలోనే పోలీసులు ఛేదించారు. ఈ రెండు కేసులకు సంబంధించి రూ.30.20 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వివరాలను వెల్లడించారు. ఒంగోలులోని బృందావనం ఫంక్షన్‌హాలులో నవంబర్ 27న భారీ చోరీ జరిగింది. రాత్రి పది గంటలకు పెళ్లి జరుగుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించి 158 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.35 లక్షల నగదు ఉన్న బ్యాగ్‌ను అపహరించుకుపోయారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో తాలూకా సీఐ టి.విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలోని బృందం మధ్యప్రదేశ్ రాష్ట్రం, రాజ్‌ఘడ్ జిల్లా సాన్సీ గ్రామానికి చెందిన గ్యాంగ్ ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించింది. దీనికి సంబంధించి కీలక నిందితులు పరారీలో ఉండగా, ఇద్దరికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. వారి వద్ద నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

ఆటోలో ప్రయాణిస్తూ..

మద్దిపాడు - తెల్లబాడు గ్రామాల మధ్య ఆటోలో ప్రయాణిస్తున్న వృద్ధురాలి దృష్టి మరల్చి బంగారం అపహరించిన ఘటనలో నిందితురాలిని అరెస్టుచేసి ఆమె వద్ద నుంచి రూ.పది లక్షల విలువైన ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల ఒకటో తేదీన తెల్లబాడుకు చెందిన మల్లిపెద్ది ధనలక్ష్మి ఆటోలో ప్రయాణిస్తుండగా, ఆమె బంగారు ఆభరణాలు భద్రపరిచిన బ్యాగును గుర్తు తెలియని మహిళ దొంగిలించింది. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు ఒంగోలు గ్రామీణ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో తూర్పు గోదావరి జిల్లా గోకవరం గ్రామానికి చెందిన తొండ శాంతి అలియాస్ కాశమ్మ ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించి ఆమెను అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితురాలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు కేసుల్లో రికవరీ సొత్తును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LEASE/ RENT

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదించు నెంబరు: +918790945555, +918712345233

వృద్ధాశ్రమం నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. జీతం 15000+ ఉచిత భోజనం+వసతి. కనీస కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిఉండాలి & తోటపని తెలిసినవారు తోటమాలి జాబ్ కొరకు కావలెను. జీతం:15000. Cont: 62811 78484.

JOHN DEERE ట్రాక్టర్ షోరూమ్, ఒంగోలు, అద్దంకి, కందుకూరు, ఇంకొల్లు డివిజన్‌లో మండలాల వారీగా పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9177904555, 8712019197

ఒంగోలు పట్టణంలో ప్రముఖ పాఠశాల, హాస్టల్ అడ్మిషన్ల కొరకు PROలు కావలెను. ఆసక్తి కలిగిన వారు తమ బయోడేటాను ఈ క్రింది మెయిల్ అడ్రస్సుకు 25/12/2025లోపు పంపవలెను. nrsadmnong@gmail.com ✆ 9985999501.

JOBS

Panini Granites Pvt. Ltd. - Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287

Wanted Tally Accountant (Male) for Company Billing cum Office Incharge. Age: 35 to 50 Years. Contact: 9703402722.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకొని వ్యవహరించవలసిందిగా సూచించడమైనది. [illegible]

బహుమతులు అందుకున్న విద్యార్థులతో శ్రీ మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంట్ బి. శ్రీనివాసరావు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

కెరీర్ గైడెన్స్ ఎంతో కీలకం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే కెరీర్ గైడెన్స్ పాత్ర కీలకమని ఎంఈవో-1 మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం బేస్తవారపేటలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు వేసిన వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి.

వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రతిభ చాటారు... బహుమతులు పట్టారు

పొదిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీమాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వై. గురుమహేంద్ర(ప్రథమ)10వ తరగతి, ఎ. అన్సూల్ (ద్వితీయ) 9వ తరగతి బి. చరణ్ (తృతీయ) 10వ తరగతి బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు కరస్పాండెంట్ బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

● పొదిలి: పట్టణంలోని శ్రీవీరిశెట్టి జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ బహుమతులు కె. శివ, ఆకాష్ (ఇంటర్ ప్రథమ), ద్వితీయ బహుమతి పి. మిల్కా (ఇంటర్ ద్వితీయ) తృతీయ బహుమతులను బి. బ్రహ్మచరణ్ (ఇంటర్ ప్రథమ) గెలుచుకున్నారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ నరసింహారావు, అధ్యాపకులు శ్రీను, మోహన్, రవి, కృష్ణ బహుమతులు అందజేసి అభినందించారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

మార్కాపురం పట్టణం: పట్టణంలోని ఈనాడు ఆధ్వర్యంలో భాష్యం పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జ్' పై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాశారు. అత్యధిక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డి. హర్షిత (ప్రథమ) పి. సాయిశ్రుతి (ద్వితీయ) ఎం. పవన్ తేజ(తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ నాగరాజు, సిబ్బంది బహుమతులు అందజేసి అభినందించారు.

మార్కాపురం పట్టణం: విద్యార్థులతో భాష్యం పాఠశాల సిబ్బంది

మదిలో ఆసక్తి.. చూపుతున్నారు యుక్తి

☛ 'అబాకస్', యోగా పోటీల్లో సత్తా చాటుతున్న చిన్నారులు

పొదిలి, యర్రగొండపాలెం ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులు యోగా, వేదిక మ్యాథ్స్, అబాకస్, తదితర పోటీల్లో తమదైన ప్రతిభ చూపుతున్నారు. వీరి ఆసక్తిని గమనించిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చిన్నతనం నుంచే వారిని ప్రోత్సహిస్తుండటంతో వారు పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదిలి, యర్రగొండపాలెం

ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ

పొదిలిలోని సన్‌షైన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న **కె. హిమమౌళి** వేదిక మ్యాథ్స్ పోటీల్లో రాణిస్తున్నాడు. తల్లిదండ్రులు నారాయణరావు, మనోరమ్మలు మధ్య తరగతి కుటుంబం. వరుసగా రెండుసార్లు జాతీయ స్థాయిలో ద్వితీయ, ప్రథమస్థానం సాధించాడు. చిన్నప్పటి నుంచి అతనికి లెక్కలుపై ఉన్న ఆసక్తిని గమనించిన కరస్పాండెంట్ వెంకటేశ్వరరెడ్డి ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. దీంతో వేదిక మ్యాథ్స్‌లో ఎంతో ఆసక్తితో పాల్గొంటున్నాడు. లెక్కలు వివిధ విభాగాల్లో ఇచ్చే ప్రశ్నలను క్షణాల్లో జవాబు రాబట్టడంలో దిట్ట. ఈ ఏడాది హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకున్నాడు.

జిల్లా స్థాయిలో రెండుసార్లు ప్రథమం

ఆరో తరగతి చదువుతున్న **ఎస్.నాగచైతన్య** అబాకస్ పోటీ పరీక్షలో డివిజన్, జిల్లాస్థాయిలో రెండుసార్లు ప్రథమస్థానం సాధించాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు సుబ్బారావు, జ్యోతిలు. మధ్య తరగతి కుటుంబం వీరిది. నాగచైతన్యకు అబాకస్ విధానంలో లెక్కల సాధనంటే ఎంతో ఇష్టం. ఉపాధ్యాయుల సహకారంతో శిక్షణ పొంది అబాకస్ పోటీపరీక్షల్లో సత్తాచాటాడు.

ఆసక్తిని గమనించి శిక్షణ ఇచ్చారు

పొదిలి మండలం ఉప్పలపాడు జడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుతున్న **డి.నవీన్** యోగాలో రాణిస్తున్నాడు. పాఠశాల పీడీ ఉమామహేశ్వరి, ప్రధానోపాధ్యాయుడు ఎం. వెంకటేశ్వర్లు అతని ఆసక్తిని గమనించి శిక్షణ ఇచ్చారు. వరుసగా మూడుసార్లు ఎస్‌జీఎఫ్ తరపున రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పలుమార్లు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నాడు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

పొదిలి, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ప్రధాన రహదారిని పంచాయతీ సిబ్బంది ఊడ్చకపోవడంతో వాహనాల వెనుక నుంచి పెద్ద ఎత్తున దుమ్మూ, ధూళీ లేస్తోంది. దీంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – సుబ్బారావు, పొదిలి.

✓: పాతూరులోని ప్రధాన రహదారిని ప్రతి రోజూ ఊడ్చుతున్నాం. కొత్తూరులోని ప్రధాన రహదారిని ఊడ్చేలా చర్యలు తీసుకుంటాం. –మారుతీరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పొదిలి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: మండలంలోని మంగాపురం కాలువలన్నీ వ్యర్థాలతో నిండి అధ్వానంగా మారాయి. దీంతో వర్షపు నీరు ముందుకు వెళ్లకుండా ఇళ్లల్లోకి వస్తున్నాయి. సమస్యను పరిష్కరించగలరు. -నాసరయ్య, మంగాపురం

✓: గ్రామంలో కాలువలన్నీ శుభ్రం చేయిస్తాం. నీరు ముందుకు కదిలేలా చేసి సమస్యను పరిష్కరిస్తాం. - శ్రీదేవి, ఈవోఆర్డీ

కోనోకార్పస్ చెట్ల కొట్టివేత

యర్రగొండపాలెం పట్టణం: యర్రగొండపాలెం పట్టణంలోని జాతీయ రహదారి మధ్యలో డివైడర్‌పై వైకాపా ప్రభుత్వంలో వేసిన కోనోకార్పస్ చెట్లును పంచాయతీ వారు కొట్టివేశారు. ఈ విషయంపై స్థానిక పంచాయతీ కార్యదర్శి రామసుబ్బయ్యను సంప్రదించగా డివైడర్లపై రాత్రివేళ విద్యుత్తు కాంతులతో జిగేల్ మనిపించే లైట్లు అమర్చేందుకు చెట్లు తొలగించినట్లు తెలిపారు.

ఉచిత పశు గర్భకోశ వ్యాధుల శిబిరం

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ముడివేములలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరం బుధవారం నిర్వహించారు. ఏడీ పీవీ నర్సింహారావు, పశువైద్యాధికారి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల మెరుగుకు ప్రత్యేక చర్యలు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు మార్కాపురం శాసన సభ్యుడు కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రాయవరం గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల విద్యాలయ అభివృద్ధికి రూ. 25లక్షల నిధులు మంజూరైన నేపథ్యంలో బుధవారం పాఠశాలను సందర్శించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ ప్రాంగణంలో తాము పడుతున్న ఇబ్బందులు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అన్నింటికీ ఎస్టిమేషన్ వేయించాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ వెంకటరెడ్డి, ప్యాక్స్ అధ్యక్షులు రామాంజులరెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ●మార్కాపురం: వెనుక బడిన పశ్చిమ ప్రాంతానికి మార్కాపురం జిల్లా వరంలాంటిదని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. తర్లుపాడు మండలంలోని నాగెళ్లముడుపు గ్రామంలో ప్రభుత్వం జిల్లా ప్రకటించడం పట్ల సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకంతో పాటు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ● మార్కాపురం పట్టణం: పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలో రూ. 40లక్షలతో నిర్మించే సైడు కాలువ నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ డీవీఎస్. నారాయణరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎం. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఇంధనాన్ని పొదుపు చేయాలి

పెద్దదోర్నాల: ఇంధనాన్ని పొదుపు చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎన్. శ్రీనివాసాచార్యులు విద్యార్థులకు సూచించారు. ఆ కళాశాలలో బుధవారం జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతికశాస్త్ర అధ్యాపకులు విజయబాబు ఇంధన వనరులు దుర్వినియోగం కాకుండా చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు.

క్రీడల్లో ప్రతిభ చాటిన టీచర్లు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మార్కాపురం డివిజన్ స్థాయిలో జరిగిన త్రోబాల్ పోటీల్లో దోర్నాల మండల ఉపాధ్యాయినిలు సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచి కప్పు సాధించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎంఈవో బి. మస్తాన్‌నాయక్, కొండలరావు తదితరులు వారిని అభినందించారు.

తప్పుడు మార్గాలను వీడండి

పొదిలి, న్యూస్‌టుడే: రౌడీషీటర్లు క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల జీవితాంతం మానసిక ప్రశాంతత లేకుండా గడపాల్సి వస్తుందని దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం రాత్రి పొదిలి పోలీసు సర్కిల్ కార్యాలయంలో పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల్లోని రౌడీషీటర్లకు పలు సూచనలు, హెచ్చరికలు చేశారు. తప్పుడు మార్గాలను వీడాలనీ, కుటుంబాలను బాగా చూసుకోవాలని చెప్పారు. పొదిలి సీఐ ఎం. రాజేష్‌కుమార్, ఎస్సైలు వి. వేమన, బి. శ్రీకాంత్, బ్రహ్మనాయుడు ఉన్నారు. మార్కాపురం: మార్కాపురం పరిధిలో ఉన్న రౌడీషీటర్లు ప్రజలతో మంచిగా ఉండాలని.. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ యు. నాగరాజు హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో పట్టణ, మండల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేశారు. సీఐ సుబ్బారావు, ఎస్సైలు సైదుబాబు, అంకమ్మరావు, సిబ్బంది పాల్గొన్నారు.

● కొమరోలు గ్రామీణం: కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామీణ సీఐ జె. రామకోటయ్య 22 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి బుద్ధిగా నడుచుకోవాలన్నారు. ఎస్సై జె. నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

●బేస్తవారపేట: కంభం సీఐ మల్లికార్జున బేస్తవారపేటలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అక్రమ మార్గాల జోలికి వెళ్లొద్దన్నారు. అనంతరం పందిళ్లపల్లి టోల్‌గేట్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.

రౌడీషీటర్లకు సూచనలు చేస్తున్న దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ

నూతన ఎస్సైలుగా బాధ్యతల స్వీకరణ

కంభం, న్యూస్‌టుడే: మండల నూతన ఎస్సైగా శివకృష్ణారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఒంగోలు నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ప్రస్తుతం పనిచేస్తోన్న నరసింహారావును వీఆర్‌కు పంపించారు. కొత్తగా విధుల్లో చేరిన ఎస్సైకి సిబ్బంది, పలువురు అభినందనలు తెలియజేశారు.

● పెద్దదోర్నాల: దోర్నాల ఎస్సైగా ఎస్. వెంకట రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, నల్లమల ఘాట్ రహదారిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఎస్సైగా పనిచేసిన మహేష్ సెలవులపై వెళ్లారు.

వైరస్ ప్రభావం.. వేప ఎండుముఖం

యర్రగొండపాలెంలో వేపచెట్లకు వైరస్ సోకి ఆకులు ఎండిపోయి రాలిపోతున్నాయి. గతంలో ఈ విధంగానే వేప చెట్లు ఎండిపోయి మళ్లీ చిగురించి పచ్చని చెట్లుగా మారాయి. ప్రస్తుతం కొమ్మలు, ఆకులు ఎండిపోతున్నాయి. వై. పాలెం చుట్టుపక్కలతో పాటు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న చెట్లు మొత్తం వైరస్‌తో ఈ విధంగా ఎండిపోయి కనిపిస్తున్నాయి. ఈ విషయంపై వృక్షశాస్త్ర అధ్యాపకురాలు ఝాన్సీని సంప్రదించగా సీజనల్‌గా వచ్చే వైరస్ వల్లే వేపచెట్లు ఎండిపోయే అవకాశం ఉందన్నారు. - న్యూస్‌టుడే, యర్రగొండపలెం పట్టణం

కోతకొచ్చిన పంట.. పందుల పాలాయె!

వై. పాలెం, వీరభద్రాపురం గ్రామంలోని పలువురు రైతులకు చెందిన మిరప పంటలను అడవి పందులు ధ్వంసం చేశాయి. పందుల గుంపు మంగళవారం రాత్రి పంటను తొక్కుకుంటూ వెళ్లడంతో సాంబశివ, నాగార్జున తదితర పది మంది రైతుల పంట ధ్వంసమైంది. రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టి కోతకు వచ్చిన పంట ఇలా కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. - న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

పైపులకు రంధ్రాలు.. నీరు నేలపాలు

పొదిలి మసీదుతోటలో నీటి సరఫరా పైపులైను దెబ్బతిని నీరు నేలపాలవుతోంది. నాలుగు రోడ్లకూడలిలో వేగనిరోధకం వద్ద ఇనుప పైపులకు రంధ్రాలు పడ్డాయి. దీంతో నీరు వదిలినప్పుడులా వృథా గా పోతోంది. వాహనాలు రాకపోకలు సాగించడం కష్టంగా ఉంటోంది. అధికారులు స్పందించి దెబ్బతిన్న పైపులైనుకు మరమ్మతులు చేయించాలి. - న్యూస్‌టుడే, పొదిలి

పనులు నాసిరకం.. గోడకు పగుళ్లు

మండలంలోని కొనకనమిట్ల, గొట్లగట్టు విద్యుత్తు కేంద్రాల్లో సిమెంట్ కాంక్రీట్ పనులకు 40ఎంఎం కంకర వాడాలని నిబంధనలు విధించినా గుత్తేదారుడు వ్యవసాయ పొలాల్లో లభించే రాళ్లు వాడుతున్నారు. ఇసుక, సిమెంట్ సరైన ప్రమాణాల్లో మిశ్రమం కలిపి వాడక పోవడంతో గొట్లగట్టులో రాతిగోడ పగిలిపోయింది. అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజలు విమర్శిస్తున్నారు. రాతిగోడ పనులు చేసి తరువాత 10రోజులు వాటరు క్యూరింగ్ చేయాలి. ఒక రోజుకు కూడా క్యూరింగ్ చేయలేదని కొందరు స్థానికులు తెలిపారు. - న్యూస్‌టుడే, కొనకనమిట్ల

వసతి గృహం ఆకస్మిక తనిఖీ..

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటలోని స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ జితేంద్రకుమార్ బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep. by it's Branch Manager, Markapur Branch, Prakasam District, I issue the following PUBLIC NOTICE to general public.

One Chirlamcherla Leelavathi, W/o Bala Murali Krishna @ Bala Murali Krushna Rao of Door No.9-99, Kasturi Bai Street, MARKAPUR Town, Post and Mandal, Prakasam District intends to create Equitable Mortgage over the following schedule property of her. As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District, Ongole Registration District and Markapur Sub-District, Dornala Mandal, Relating to Dornala Grama Panchayaty, In Dornala Village,

Item No.1 : Land to the extent of Ac.0-59 cents in Dornala Village Sy.No.245-2, Bounded by North : Land of Janke Galemma, **South :** Land of Dogiparthy Guruvar dhan, Nadendla Bala Seshamma and Boggarapu Venkata Gayathri and others, **East :** Land of Boggarapu Venkata Gayathri and others, **West :** Land of Miriyala Alluraiah.

Item No.2 : Land to the extent of Ac.0-41 cents in Dornala Village Sy.No.246-3, Bounded by **North:** Canal of Velugonda Project, **South:** Land of Dogiparthy Guruvardhan, Nadendla Bala Seshamma and Boggarapu Venkata Gayathri and Boggarapu Chandrasekhar and others, **East :** Land of Dogiparthy Guruvardhan, Nadella Bala Seshamma, Boggarapu Venkata Gayathri, Boggarapu Chandrasekhar and others, **West:** Land of Janke Galemma.

Sd/- SHAIK YUSUF ALI, B.Com, LL.B., Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur -533316, Prakasam District, (Cell No. 9440565787)

Markapur
Date:17-12-2025

ఎరువుల దుకాణాల తనిఖీ

కంభం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను కనిగిరి ఏడీఏ షేక్ జైనులాబ్దీన్, వ్యవసాయాధికారి మహమ్మద్ బుధవారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, స్టాక్ దస్త్రాలు, బిల్లులు, తదితర వాటిని పరిశీలించారు. అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను పరిశీలిస్తున్న కనిగిరి ఏడీఏ జైనులాబ్దీన్

పింఛన్ల సాధనకు నకార పోరాటం స్ఫూర్తిదాయం

పొదిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే పింఛను కోసం అవిశ్రాంతంగా పోరాడి సాధించిన వ్యక్తి నకార అని పింఛనర్ల సంఘం నాయకులు అన్నారు. బుధవారం జాతీయ పింఛనర్ల దినోత్సవం సందర్భంగా పొదిలి పింఛనర్ల భవనంలో ఆ సంఘం అధ్యక్షులు ఎ. బాదుల్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తలు పాల్గొని మాట్లాడారు. ముందుగా పింఛనర్ల పితామహుడు డి. ఎస్. నకార చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ● బేస్తవారపేట గ్రామీణం: స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో జరిగిన పెన్షనర్ల కార్యక్రమంలో సభా అధ్యక్షుడు కోటారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బారావు మాట్లాడారు. గౌరవ అధ్యక్షుడు శంకరరెడ్డి, అధ్యక్షుడు వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ పింఛనర్లను సన్మానిస్తున్న సంఘం నాయకులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

రాచర్ల, న్యూస్‌టుడే : చిన్ని ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండలంలోని అనుమలవీడు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎస్సై కోటేశ్వరరావు చేతుల మీదుగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. 31 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో ఎస్సై కోటేశ్వరరావు, తదితరులు

రూ. 80 లక్షల అభివృద్ధి పనులు

పుల్లలచెరువు(యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు అధిక మొత్తంలో ఖర్చు చేస్తోందని నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. రూ. 80 లక్షలతో చేపట్టిన కవలకుంట్ల గ్రామంలోని ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. దశాబ్దాల కలను నెరవేర్చినందుకు ఎరిక్షన్‌బాబుకి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కన్వీనర్ పోట్ల గోవిందు, కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, పయ్యావుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపనులకు శంకుస్థాపన చేస్తున్న ఎరిక్షన్‌బాబు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కంభం: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, నాయకులు కృషి చేయాలని ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ అన్నారు. మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కంభం ప్రభుత్వ వైద్యశాలలకు బ్లడ్ బ్యాంకు మంజూరైనా, ఇప్పటికీ అందుబాటులోకి రాలేదని కో ఆప్షన్ సభ్యుడు సలీం ప్రశ్నించారు. ఎంపీడీవో వీరభద్రాచారి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ తులసమ్మ

పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

మార్కాపురం, న్యూస్‌టుడే: తర్లుపాడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఏరువా మనోహర్‌రెడ్డి, మహీధర్‌రెడ్డిలు పాఠశాలకు రూ. 43 వేల విలువ గల సీసీ కెమెరాలను ప్రధానోపాధ్యాయుడు ఎం. సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల నుంచి సీసీ కెమెరాలను అందుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె విరమణ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: మండలంలోని పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది సమ్మెను విరమించి బుధవారం విధుల్లోకి చేరారు. పంచాయతీ కార్యదర్శి రామ్‌రెడ్డి కార్మికులతో వారి డిమాండ్లపై చర్చలు జరిపారు. శనివారంలోగా అందరి జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. దీంతో కార్మికులంతా సమ్మెను విరమించి పనుల్లోకి వెళ్లారు.

స్వ'శక్తి'...ఆర్థిక వృద్ధి

❑ సంఘాల రుణాలతో రాణిస్తున్న మహిళలు

స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏటా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. లక్షల రుణాలు మంజూరు చేస్తోంది. వీటితో కొందరు మహిళలు చిన్నపాటి వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ఇతర ఉపాధి రంగాల్లో రాణిస్తున్నారు. - న్యూస్‌టుడే, త్రిపురాంతకం, యర్రగొండపాలెం

కుటుంబానికి చేదోడువాదోడుగా ఉన్నా..

త్రిపురాంతకం మండల కేంద్రానికి చెందిన నేను కొన్నేళ్లుగా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. నాకు ఇద్దరు అమ్మాయిలు. ఆర్థికంగా భర్తకు చేయూతనందించాలన్న ఉద్దేశంతో చిన్నపాటి చీరలు, మ్యాచింగ్ సెంటర్ దుకాణం ప్రారంభించా. తీసుకున్న రుణాలతో మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నా. ఇప్పుడు బ్యాంకుల వారు కూడా రుణాలిస్తామన్నారు. - చల్లా మల్లీశ్వరీ, త్రిపురాంతకం

వ్యాపార వృద్ధికి సాంకేతికత జోడించా..

త్రిపురాంతకం మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో పదిహేనేళ్ల క్రితం చిన్న బ్యూటీ పార్లర్ ప్రారంభించిన నేను ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో బోటిక్ (మగ్గం వర్క్) పనిని ప్రారంభించా. స్వయం సహాయక సంఘాల రుణాలతో సాంకేతికతతో కూడిన మెషీన్‌లను తీసుకొచ్చి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకున్నా. ఈ క్రమంలో భర్త మృతి చెందడంతో కొన్ని రోజులు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ధైర్యంతో వెనక్కు తగ్గకుండా వ్యాపారాన్ని ఇంకా పెంచుకుంటూ వెళ్లా. ప్రస్తుతం బోటిక్ (మగ్గం వర్క్)తో పాటు బ్యూటీ పార్లర్ నడుపుతూ.. కోల్‌కతాకు చెందిన ఆరుగురు యువకులతో పాటు స్థానికంగా ఇద్దరు మొత్తం 8 మందికి ఉపాధి కల్పిస్తూ.. నేను కూడా ఉపాధి పొందుతున్నా. - జి.బాలఅంకమ్మ (రేణుక), త్రిపురాంతకం

యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొనివచ్చును - 1 థెస్స 4:14

అశ్రునివాళి

కీ॥శే॥ అనకరి సువర్ణ లలితమ్మ గారు
రిటైర్డ్ టీచర్
జననం: 17-06-1945 మరణం: 04-12-2025

మదినిండా సౌమ్యతాసువర్ణం, సున్నితత్వం, మధురమైన మాటల లాలిత్యం నింపుకొని కుటుంబం పట్ల మమతానుబంధాలు, బంధు - మిత్రవర్గం పట్ల ఆదరాభిమానాలు, శిష్యగణం పట్ల వాత్సల్యతానురాగాలు ఎల్లప్పుడూ పంచి, మీ మధుర జ్ఞాపకాలను వదిలి ప్రభువు సన్నిధి చేరిన కీ॥శే॥ అనకరి సువర్ణ లలితమ్మ గారికి మా అశ్రునివాళి...

ప్రేమతో...
భర్త: అనకరి వి.సి. ఇమ్మానుయేలు, రిటైర్డ్ హెడ్మాస్టర్
మరియు కుటుంబసభ్యులు

ఆదరణ స్తుతి కూడిక: తేది: 18-12-2025 గురువారం కంభం SPG పాలెంలోని మా స్వగృహము నందు జరుగును.

పంట వ్యర్థం.. సహజ పోషకం

● కాల్చొద్దని అధికారుల సూచన

పంట కోతలు పూర్తయిన తర్వాత వచ్చే వర్థాలను కాల్చివేయ వద్దని, అలాగే వదిలేయడం వల్ల పొలానికి సహజ ఎరువు మాదిరి ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో పశ్చిమ ప్రకాశంలో ఎక్కువగా పంట ఉత్పత్తులు కాల్చుతున్నట్లు అధికారుల అంచనా వేస్తున్నారు. కంది, ఆముదం, శనగ, మిరప, పత్తి, నువ్వు తదితర పంటల వ్యర్థాలను ఎక్కువగా కాల్చివేస్తున్నారు. **- న్యూస్‌టుడే, కంభం**

పంట వ్యర్థాలు కాల్చివేస్తున్న దృశ్యం

నేలలోని కార్బన్ శాతం తగ్గిపోతుంది

పంట వ్యర్థాలు కాల్చితే నేలలోని కార్బన్ శాతం తగ్గిపోతుంది. శ్వాస సంబంధ సమస్యలు ఏర్పడతాయి. నేల ఉపరితలం నుంచి 1 సెంటీమీటర్ లోతు వరకూ ఉష్ణోగ్రత 8 డిగ్రీలు పెరిగి నేలలో పంటకు మేలు చేసే బ్యాక్టీరియా, ఫంగస్ నాశనమవుతుంది. ● పంట ఉత్పత్తులు కాల్చడంతో వెలువడే కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్‌తో వాతవరణంలో వేడి అధికమవుతుంది. టన్ను వ్యర్థాలు కాల్చడంతో నేల ఉపరితలం 5.5 కిలోల నత్రజని, 2 కిలోల భాస్వరం, 2.5 కిలోల పొటాష్, 1 కిలో సేంద్రియ కర్బనం నష్టపోయే అవకాశం ఉంది. ఏటా ఒక్కో మండలం నుంచే సుమారు 4 వేల టన్నులు మేర వ్యర్థాలు కాల్చేస్తున్నట్లు అంచనాలు ఉన్నాయి. పశ్చిమ ప్రకాశంలోనే ఎక్కువగా కాల్చివేస్తున్నారు.

సేంద్రియ ఎరువు తయారీలో కీలకం

పంట వ్యర్థాలను పశువుల మేతగా, బెడ్డింగ్ పదార్థంగా ఉపయోగించుకోవచ్చు. కంపోస్టు తయారీలో మూల పదార్థంగా, బయోగ్యాస్‌గా, ఇథనాల్ తయారీ, పుట్టగొడుగుల పెంపకం, బయోచార్ తయారీ, పార్టికల్ బోర్డులుగానూ ఉపయోగించుకోవచ్చు. ● పంట అవశేషాల్లో నత్రజని, భాస్వరం, పొటాషియం, సూక్ష్మపోషకాలు ఉంటాయి.

భూమిలో కలియదున్నితే ప్రయోజనం

ప్రతి రైతు తప్పక వ్యర్థాలను భూమిలో కలియదున్నాలి. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ నేల సారాన్ని కాపాడుకోవచ్చు. పంటలకు సహజ ఎరువు లాగా ఉపయోగపడుతుంది.

- మహమ్మద్, వ్యవసాయాధికారి, కంభం

ఓటర్ల జాబితాలో తప్పులు రావొద్దు

మాట్లాడుతున్న ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం నియోజకవర్గంలో ఓటర్ల జాబితా 2002ను సరిపోల్చుతూ ప్రస్తుత జాబితాను తప్పులు లేకుండా తయారు చేయాలని ఎన్నికల అధికారులను ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి ఆదేశించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో నియోజకవర్గంలోని మార్కాపురం, పొదిలి, తర్లుపాడు, కొనకనమిట్ల మండలాల అధికారులతో పాటు మార్కాపురం, పొదిలి మున్సిపల్ అధికారులతో ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రస్తుతం అమలులో ఉన్న ఓటర్ల జాబితాలో నమోదైన ఓటర్ల జాబితా 2002తో సరిపోల్చాలన్నారు. అనంతరం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో మార్పులు, చేర్పులు, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దారు కె.చిరంజీవి, కిషోర్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నిర్మల్‌నగర్‌లోని జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా మండువ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆలా హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా అబ్బూరి నవీన్‌కుమార్, పావులూరి బాపయ్య చౌదరి, కోటపాటి కాశీరావు, కోశాధికారిగా మండాడి రాఘవరావు, సంయుక్త కార్యదర్శిగా రావుల పద్మజతోపాటు, 18 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. భవిష్యత్తులో అందరి సహకారంతో విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాల్లో ప్రోత్సహిస్తామని జిల్లా అధ్యక్షుడు మండువ మురళీకృష్ణ తెలిపారు.

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

పోలీసులకు యాభై సీసీ కెమెరాలు

◆ క్విస్ అధినేత కల్యాణ్‌చక్రవర్తి వితరణ

సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, కల్యాణ్ చక్రవర్తి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యాభై సీసీ కెమెరాలను క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి ఒంగోలు పోలీసులకు అందజేశారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు వీటిని అందించారు. రోడ్డు ప్రమాదాలు, చైన్‌స్నాచింగ్‌లు, దొంగతనాలు, ఈవ్‌టీజింగ్ వంటి నేరాల నియంత్రణకు ఇవి ఎంతగానో ఉపకరిస్తాయని ఎస్పీ అభిప్రాయపడ్డారు. కెమెరాలతో వాటిని ఏర్పాటుచేసే పరికరాలు సైతం అందజేయడం అభినందనీయమన్నారు. వీటిని పెళ్లూరు నుంచి మంగమూరు వరకు రహదారులపై ఏర్పాటుచేసి నిఘా కట్టుదిట్టం చేస్తామని ఎస్పీ చెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

పింఛనుదారుల సవరణ చట్టం రద్దు చేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పింఛన్‌దారుల సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.శేషయ్య డిమాండ్ చేశారు. ఏపీఆర్‌పీఏ ఆధ్వర్యంలో స్థానిక ఏపీ ఎన్జీవో హోమ్‌లో బుధవారం పింఛన్‌దారుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీతోపాటు, ఐఆర్ ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ కమిషన్ నియామకంతోపాటు, ఐఆర్ 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మెడికల్ రీఇంబర్స్‌మెంట్ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస పింఛను రూ.9 వేలతోపాటు, డీఏ ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలతోపాటు, గ్రాట్యూటీని పెంచాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.రాంబాబు, నాయకులు ఏవీ.పుల్లారావు, ఆర్.రవికుమార్, పి.పేరయ్య, పిచ్చయ్య, డి.వీరాంజనేయులు, వి.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శేషయ్య

కలెక్టర్ల సమీక్షలో రాజాబాబు



ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం నుంచి జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు హాజరయ్యారు. స్థానిక ప్రకాశం భవన్ నుంచి డీఆర్వో ఓబులేసుతోపాటు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని వీక్షించారు.

నూతన ఉపాధ్యాయులతో యర్రయ్య, తదితరులు

డీఎస్సీ ఉపాధ్యాయులకు ఎస్టీయూ ఆత్మీయ సమ్మేళనం

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం త్రిపురాంతకం శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు బుధవారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్సీ ద్వారా ఇటీవల కొలువులు సాధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యర్రయ్య, ఎంఈవోలు కేజే మల్లికార్జున నాయక్, టి.రాజశేఖరరెడ్డి, జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా సెమీ క్రిస్మస్ సంబరాలు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాయవరం గ్రామంలోని దుర్గమ్మకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం సెమీ క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి, సీహెచ్‌వో సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్రికెట్ విజేత..రాచర్ల జట్టు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు రోజులుగా జరుగుతున్న డివిజన్‌స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో గిద్దలూరు జట్టుపై రాచర్ల జట్టు విజయం సాధించి డివిజన్‌స్థాయి విజేతగా అవతరించింది. వీరికి ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి ట్రోఫీని అందజేసి అభినందించారు.

ఖాళీ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: ఇందిరమ్మ కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ చిరంజీవి హెచ్చరించారు. ఆ కాలనీలోని ఫేస్-2లో కొందరు అక్రమార్కులు సుమారు 150కి పైగా స్థలాల్లో పునాదులు నిర్మించి వాటిని విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం 'అన్వేషణ...ఆపై ఆక్రమణ' అనే శీర్షికన 'ఈనాడు' కథనం ప్రచురితమైంది. దీంతో రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులు స్పందించారు. ఆక్రమణకు గురైన స్థలాలను గుర్తించారు. జేసీబీతో పునాదులన్నీ కూల్చివేస్తున్నారు. ఎక్కడైనా అనుమతులు లేకుండా కట్టడాలు చేపడితే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

వేంపాడులో కొండ చిలువల కలకలం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: వేంపాడులో రెండు భారీ కొండచిలువలు ప్రత్యక్షం కావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ప్రధాన రహదారి పక్కనున్న ఓ సమాధి వద్ద బుధవారం వీటిని గుర్తించారు. వలలో వాటిని బంధించి... అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. రెండు పదడుగులకు పైగా పొడవున్నాయి.

వలలో ఉన్న కొండచిలువలు

నగలు చోరీ చేసిన మహిళ అప్పగింత

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న ఓ నగల దుకాణంలో ఆభరణాలను చోరీ చేసిన మహిళను యజమాని గుర్తించి పట్టణ పోలీసులకు అప్పగించినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక బంగారు నగల దుకాణంలో ఆభరణాలను కొనుగోలు చేయడానికి వచ్చినట్లు నటించిన గుర్తుతెలియని మహిళ 10 జతల కాళ్ల పట్టీలను దుకాణంలోని యజమానికి తెలియకుండా దాచింది. ఈ విషయాన్ని దుకాణం యజమాని సీసీ కెమెరాలో గుర్తించి మహిళను నిలదీయడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న ప్రాంతంలో నుంచి ఆభరణాలను బయటకు తీసింది. వెంటనే యజమాని మహిళను స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు చెప్పారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఫైనాన్స్ కంపెనీ మోసం కేసులో ఇద్దరి అరెస్టు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో నగదు విషయంలో జరిగిన మోసంపై అందిన ఫిర్యాదుతో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మార్కాపురం పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని కీర్తన ఫైనాన్స్ కంపెనీలో దర్శి ఎన్ఎస్పీ కాలనీకి చెందిన ఇట్టా రాజ్ కుమార్ మేనేజరు, గిద్దలూరుకు చెందిన పి.మహేశ్ సిబ్బందిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇద్దరూ ఖాతాదారుల వద్ద నుంచి నగదును కంపెనీలో జమ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని గుంటూరు రీజనల్ మేనేజరు అశోక్ ఫిర్యాదు చేశారు. రాజ్‌కుమార్ రూ.3.3 లక్షలు, మహేశ్ రూ.6.36 లక్షలు ఇవ్వాలని వచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు విచారణలో భాగంగా బుధవారం ఇద్దరినీ పట్టణంలోని భగత్‌సింగ్‌కాలనీలో అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేంద్ర ప్రభారి అధికారిగా శ్రీనివాసరావు

ఒంగోలు గ్రామీణం: కేంద్ర ప్రభుత్వ ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమం అమలు నిమిత్తం జిల్లాకు కేంద్ర ప్రభారి అధికారిగా వీరగంధం శ్రీనివాసరావు నియమించారు. ఆయన బ్లాక్‌లను సందర్శించి, అభివృద్ధి సూచికల పురోగతిని సమీక్షించనున్నారు. ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించి, కలెక్టర్‌తోపాటు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 18, 19న కేంద్ర ప్రభారి అధికారి శ్రీనివాసరావు యర్రగొండపాలెం ఆస్పిరేషనల్ బ్లాక్‌ను అధికారికంగా సందర్శించనున్నారు.

రబీలో యూరియా పంపిణీకి ప్రణాళిక

ఒంగోలు నగరం: జిల్లాలో రబీ సీజన్ కోసం 34,878 టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశారు. దీనిపై జేడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్టోబర్ ఒకటి నాటికి 4924 టన్నుల యూరియా ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అప్పటి నుంచి ఈ నెల 31 వరకు జిల్లాకు 23,115 టన్నులు అవసరమని అంచనా వేయగా, ఇప్పటికే 26,459 టన్నులు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈనెలాఖరుకు మరో 800 టన్నులు జిల్లాకు వస్తుందన్నారు. బుధవారం నాటికి 22,481 టన్నుల మేర విక్రయాలు జరిగాయన్నారు. రాబోయే పంట కాలంలో కూడా యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. నూతన సాంకేతిక పద్ధతిలో పరచిన నానో యూరియా, డీఏపీ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇవి సంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో తప్పక రసీదు పొందాలని సూచించారు.

మద్యం గొలుసు దుకాణాలపై దృష్టి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో గొలుసు దుకాణాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఒంగోలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం సిబ్బందిని ఆదేశించారు. సింగరాయకొండ కార్యాలయంలో సీఐ శివకుమారి ఆధ్వర్యంలో ఇటీవల స్వాధీనం చేసుకున్న 65 మద్యం సీసాలను బుధవారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం దుకాణాల వారు నిర్దేశిత సమయాలు పాటించాలన్నారు. దుకాణాల వద్ద బహిరంగంగా మద్యం తాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

ట్రాక్టరు బోల్తా... తప్పిన ప్రమాదం

తాళ్లూరు, న్యూస్‌టుడే: రహదారి మలుపులో కట్టెల లోడు ట్రాక్టర్ అదుపుతప్పింది. బుధవారం సాయంత్రం చోటుచేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నాగంబొట్లపాలెం పంచాయతీ అయ్యలవారిపాలెం నుంచి కట్టెల లోడుతో సంతనూతలపాడు మండలం రుద్రవరానికి ట్రాక్టర్ వెళ్తోంది. రామభద్రాపురం శివారు మలుపులో అదుపుతప్పి ఓ పక్కగా ఒరిగిపోయింది. ఆ సమయంలో ఇతర వాహనాలేవీ రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. చోదకుడు సైతం సురక్షితంగా బయట పడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ దారిలో గుంతల కారణంగానే ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

పత్తిలోడు లారీ బోల్తా

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం నుంచి బళ్లారికి పత్తి లోడుతో వెళ్తున్న మినీలారీ దిగువమెట్ట వద్ద గల మూల మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. బోల్తా పడిన వెంటనే లారీ డ్రైవర్ నంద్యాలకు వెళ్లిపోయారు. ఈ ఘటనపై గిద్దలూరు పోలీసులు విచారణ చేపడుతున్నారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురి మృతి

టంగుటూరు, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న కంటెయినర్‌ను ఢీకొని ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలో మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టంగుటూరులోని ముత్తరాజుపాలేనికి చెందిన **అనుముల అరుణ్‌చంద్** (19) వల్లూరు సమీపంలోని ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం రాత్రి స్నేహితులను కలిసేందుకు వెళ్లి... అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. టోల్‌ప్లాజా సమీపంలో ముందు వెళ్తున్న కంటెయినర్‌ను వెనుకగా ఢీకొనడంతో... తలకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ..

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నం చేసిన బీటెక్ విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి చెందింది. ఏఎస్సై పవన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన నాగమల్లేశ్వరావు గత కొంతకాలంగా ముండ్లమూరు మండలం బొప్పూడివారిపాలెంలో ఉంటున్నారు. ఆయన పెద్ద కుమార్తె అమూల్యా (19)... గుంటూరులో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పరీక్షలు రాసి ఇటీవలే ఇంటికి వచ్చింది. ఎక్కువ సమయం సెల్‌ఫోన్ చూస్తుండడంతో తండ్రి మందలించారు. దీంతో మనస్తాపానికి గురై ఈ నెల 6న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు గమనించి వినుకొండ తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో

పుల్లలచెరువు (యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: వరికోత యంత్రానికి విద్యుత్తు వైర్లు తగిలి డ్రైవర్ మృతిచెందిన ఘటన ప్రకాశం జిల్లా ఐ.టి.వరంలో జరిగింది. ఎస్సై సంపత్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్కపేటకు చెందిన **కొలివి రాజయ్య**(26) వరికోత యంత్రం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం గ్రామంలోని ఊట్ల రామయ్య పొలంలో వరి కోస్తుండగా ప్రమాదవశాత్తూ కరెంటు తీగలు యంత్రానికి తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి..

పెద్దారవీడు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దారవీడు మండలం తోకపల్లి సమీపంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఎస్ఐ సాంబయ్య తెలిపారు. వివరాలు తెలిస్తే పెద్దారవీడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనం దహనం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కు నిప్పంటించి కాల్చివేసిన సంఘటన దోర్నాల మండలం చిన్నగుడిపాడులో మంగళవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన గుండపునేని రామాంజనేయులు తన ట్రాక్టర్‌ను పోలేరమ్మ దేవాలయం సమీపంలో మంగళవారం రాత్రి ఉంచారు. ఆయన బుధవారం వెళ్లి చూడగానే అది కాలిపోయి ఉంది. దీంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెంకట రమణయ్య తెలిపారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 125, రిటైల్ లైవ్ - 152, చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్- 251

రెండు భారీ చోరీ కేసుల ఛేదన

● బాధితులకు సొత్తు అప్పగించిన ఎస్పీ

ఒంగోలు నేరవిభాగం, మద్దిపాడు, న్యూస్‌టుడే: ఒంగోలు తాలూకా, మద్దిపాడు సబ్ డివిజన్ల పరిధిలో జరిగిన రెండు భారీ కేసులను స్వల్ప వ్యవధిలోనే పోలీసులు ఛేదించారు. ఈ రెండు కేసులకు సంబంధించి రూ.30.20 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వివరాలను వెల్లడించారు. ఒంగోలులోని బృందావనం ఫంక్షన్‌హాలులో నవంబర్ 27న భారీ చోరీ జరిగింది. రాత్రి పది గంటలకు పెళ్లి జరుగుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించి 158 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.35 లక్షల నగదు ఉన్న బ్యాగ్‌ను అపహరించుకుపోయారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో తాలూకా సీఐ టి.విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలోని బృందం మధ్యప్రదేశ్ రాష్ట్రం, రాజ్‌ఘడ్ జిల్లా సాన్సీ గ్రామానికి చెందిన గ్యాంగ్ ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించింది. దీనికి సంబంధించి కీలక నిందితులు పరారీలో ఉండగా, ఇద్దరికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. వారి వద్ద నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

ఆటోలో ప్రయాణిస్తూ..

మద్దిపాడు - తెల్లబాడు గ్రామాల మధ్య ఆటోలో ప్రయాణిస్తున్న వృద్ధురాలి దృష్టి మరల్చి బంగారం అపహరించిన ఘటనలో నిందితురాలిని అరెస్టుచేసి ఆమె వద్ద నుంచి రూ.పది లక్షల విలువైన ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల ఒకటో తేదీన తెల్లబాడుకు చెందిన మల్లిపెద్ది ధనలక్ష్మి ఆటోలో ప్రయాణిస్తుండగా, ఆమె బంగారు ఆభరణాలు భద్రపరిచిన బ్యాగును గుర్తు తెలియని మహిళ దొంగిలించింది. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు ఒంగోలు గ్రామీణ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో తూర్పు గోదావరి జిల్లా గోకవరం గ్రామానికి చెందిన తొండ శాంతి అలియాస్ కాశమ్మ ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించి ఆమెను అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితురాలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు కేసుల్లో రికవరీ సొత్తును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, పక్కన డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ విజయ్‌కృష్ణ

APSRTC

టెండరు ప్రకటన

ప్రకాశం జిల్లా లోని వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/షాపులు/ క్యాంటీన్/ సైకిల్/ స్కూటర్ స్టాండ్, డార్మిటరీ, ATM మొదలగు వ్యాపారములు చేసుకొనుటకు అనుభవం ఆసక్తి ఉన్న వ్యాపారస్తులు/ కాంట్రాక్టర్ల నుండి సీలు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయములలో తేది.18-12-2025 నుండి తేది.01-01-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉదయం 10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.02-01-2026న ఉదయం 10.30 గం॥ల నుండి మ॥02.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, ఒంగోలు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.03.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం. 02/797(04)/2025- DPTO(O), తేది :17-12-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు క్లాసిఫైడ్స్

లీగల్ ప్రకటనలు

ప్రకటన ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

జన్మదిన శుభాకాంక్షలు

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

జీఎస్‌టీ 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి: 9701112824

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LEASE/ RENT

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233

వృద్ధాశ్రమం నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. జీతం 15000+ ఉచిత భోజనం+వసతి. కనీస కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిఉండాలి & తోటపని తెలిసినవారు తోటమాలి జాబ్ కొరకు కావలెను. జీతం:15000. Cont: 62811 78484.

JOHN DEERE ట్రాక్టర్ షోరూమ్, ఒంగోలు, అద్దంకి, కందుకూరు, ఇంకొల్లు డివిజన్‌లో మండలాల వారీగా పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9177904555, 8712019197

ఒంగోలు పట్టణంలో ప్రముఖ పాఠశాల, హాస్టల్ అడ్మిషన్ల కొరకు PROలు కావలెను. ఆసక్తి కలిగిన వారు తమ బయోడేటాను ఈ క్రింది మెయిల్ అడ్రసుకు 25/12/2025లోపు పంపవలెను. nrsadmnong@gmail.com ✆ 9985999501.

JOBS

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287

Wanted Tally Accountant (Male) for Computer billing cum Office Incharge. Age: 35 to 50 Years. Contact: 9703402722.

గమనిక

[illegible]

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

ప్రశ్నలకు సమాధానం... వరించిన బహుమానం

విజేతలతో మాచవరం పాఠశాల ఉపాధ్యాయులు

బహుమతులందుకున్న విద్యార్థులతో దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ మాచవరం జడ్పీ, దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం నిర్వహించిన క్విజ్ పోటీలు సందడిగా సాగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆయా అంశాలపై ఇచ్చిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలిచ్చారు. కనిగిరిలో ఎం.నేహ మియా, ఎస్.సాత్విక్ శేఖర్, బి.లక్ష్మీ గీతిక... వరుసగా తొలి మూడుస్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు షేక్ సంధానిబాషా చేతుల మీదుగా బహుమతులందజేశారు. ఉపాధ్యాయులు బి.రమేష్‌చంద్రకుమార్, ఎం.సిద్దారెడ్డి, కె.బ్రహ్మారెడ్డి, ఎ.శ్రీనివాసులు, ఎం.వయోలా, ఎ.రమ పాల్గొన్నారు. ● దర్శిలో గుంజ సాయితేజ, నవదుర, తన్మయి, శ్రావణి... ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయులు కాలేషావలి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు రంగారావు, నారాయణ, హనుమయ్య, ప్రభాకర్, అంజనేయులు, జయలక్ష్మి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి, దర్శి

పొరపాట్లకు తావులేకుండా కుటుంబ సర్వే

తాళ్లూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిర్దేశం మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం నుంచి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యూఎఫ్ఎస్) చేపట్టాలని ఎంపీడీవో పి.అజిత పేర్కొన్నారు. వచ్చే నెల 12లోగా పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు సచివాలయాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందికి సర్వే విధివిధానాలపై బుధవారం శిక్షణ నిర్వహించారు. తప్పులకు తావులేకుండా కచ్చితమైన వివరాలు నమోదు చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, శిక్షకులు వలి తదితరులు పాల్గొన్నారు. పొన్నలూరు: మండలంలో ఎంపీడీవో సుజాత, డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట్రావు, సుబ్రహ్మణ్యం, ట్రైనీ కమలాకర్; పామూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కుటుంబ సర్వేపై శిక్షణ నిర్వహించారు.

పరీక్ష పెడుతున్న పైపులైన్లు

• కాలం చెల్లడంతో తరచూ మరమ్మతులు
• కనిగిరి, దర్శి పట్టణాల్లో తప్పని ఇక్కట్లు

దశాబ్దాల నాటి పైపులైన్లు కావడం, తరచూ మరమ్మతులకు గురవుతుండడంతో కనిగిరి, దర్శి పట్టణవాసులకు పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదు. మరోవైపు లీకేజీల కారణంగా పెద్ద మొత్తంలో జలాలు రోడ్డు పాలవుతున్నాయి. కొత్తగా ఏర్పాటైన కాలనీలు, శివారు ప్రాంతాలకు కుళాయిలు విస్తరించకపోవడంతో వారికి కన్నీటి కష్టాలు తప్పడం లేదు. - న్యూస్‌టుడే, కనిగిరి, దర్శి

నాలుగో వార్డులో పైపు లీకులకు రబ్బరుతో వేసిన కట్లు

నిత్యం లీకులే...

కనిగిరి మున్సిపాలిటీ ఇరవై వార్డుల్లో విస్తరించగా.. ఇందులో పది వార్డుల్లో మాత్రమే నీటి సరఫరా వ్యవస్థ ఉంది. కొన్ని ప్రాంతాలకు రెండు రోజులకోసారి, మరి కొన్ని ప్రాంతాలకు మూడు రోజులకోసారి సరఫరా చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా... పైపులైన్లు పాతవి కావడం, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతం కావడంతో పైపులు ఎక్కడికక్కడ దెబ్బతిని లీకేజీలు ఏర్పడుతున్నాయి. ఇచ్చే సరఫరాలో దాదాపు 30 శాతం మేర జలాలు ఇలా వృథాగా పోతున్నట్లు అంచనా. దీనివల్ల ఒత్తిడి తగ్గి చివరి ప్రాంతాలకు సక్రమంగా నీరందడం లేదు. వెయ్యికి పైగా అనధికారిక కుళాయిలు ఉండడమూ సమస్యగా మారింది. కొన్ని చోట్ల నేలంతా చట్టురాయి కావడంతో బోర్లు వేసినా నీరు పడని దుస్థితి. మిగతా ప్రాంతాల్లోనూ కనీసం అయిదు వందల అడుగులు తవ్వితేనే నీటి చెమ్మ తగులుతోంది. అవీ ఫ్లోరైడ్ జలాలు కావడంతో వాడుకలకు తప్ప ఇతర అవసరాలకు పనికిరావడం లేదు. దీంతో అందరూ మున్సిపాలిటీ సరఫరాపైనే ఆధార పడాల్సి వస్తోంది. కొన్ని చోట్ల మురుగు కాలువల్లోనే పైపులైన్లు ఉండడం... లీకేజీల కారణంగా జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందని స్థానిక మహిళలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ ఏఈ మాధవరావును సంప్రదించగా... ఇంటింటి కుళాయి పథకంలో భాగంగా త్వరలో కొత్త పైపులైను వేస్తున్నందున అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

రైస్ మిల్లు ప్రాంతంలో లీకేజీ

శివారుకు కన్నీటి కష్టం...

దర్శి పట్టణం విస్తరిస్తున్నా ఆ మేరకు తాగునీటి సౌకర్యం మెరుగు పరచకపోవడంతో సమస్య నెలకొంది. నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఎన్ఏపీ పథకంతోనే నేటికీ నెట్టుకొస్తున్నారు. వారంలో రెండు రోజులు మాత్రమే సరఫరా చేస్తున్నారు. అప్పట్లో నిర్మించిన ఇసుక ఫిల్టర్‌బెడ్లు పాడవడంతో... ప్రస్తుతం ర్యాపిడ్ ఫిల్టర్ల ద్వారా నీటిని శుద్ధి చేసి కుళాయిలకు ఇస్తున్నారు. ఈ శుద్ధి ప్రక్రియ సరిగా లేక మట్టితో కూడిన జలాలే సరఫరా అవుతున్నాయి. కాలం చెల్లిన పైపులైన్లు కావడంతో తరచూ మరమ్మతులకు గురై పలుప్రాంతాలకు పూర్తిస్థాయిలో నీరందడం లేదు. ముఖ్యంగా శివారు కాలనీల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. కురిచేడు రోడ్డులో సాగర్ కాలువ పక్కన ఏర్పాటు చేసిన కాలనీకి పైపులైను, కుళాయిలు వేసినా సరఫరా మాత్రం లేదు. 12వ వార్డు శివారులో ఏర్పాటైన కాలనీకి లైనే వేయలేదు.

కురిచేడు రోడ్డులో అలంకారప్రాయంగా కుళాయి

గత వైకాపా పాలనలో ప్రారంభించిన జల్‌జీవన్ పనులు నిధుల కొరతతో పూర్తి కాలేదు. ఇంటింటి కుళాయి ఏర్పాటుకు ఉద్దేశించిన అమృత్ పథకమూ అదే దారిలో నడిచింది. కూటమి ప్రభుత్వం వచ్చాక అమృత్ పథకానికి రూ.131 కోట్లు మంజూరు చేసింది. టెండర్ దశలో ఉన్న ఈ పనులు పూర్తయితే పట్టణ వాసుల తాగునీటి కష్టాలు తీరనున్నాయి.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

టంగుటూరు, న్యూస్‌టుడే: మర్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాఫ్ట్ బాల్ పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 14న పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన అండర్-17 బోర్డ్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర జట్టులో స్థానం సాధించారు. ప్రధానోపాధ్యాయుడు వలసిల, పీడీ కొసయ్య, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ● జమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.ఆనందబాబు, ఎస్.గౌతమ్.. కొత్తపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో సత్తాచాటి కాంస్య పతకాలు సాధించారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, పీడీ అశోక్, సిబ్బంది అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సాఫ్ట్‌బాల్, రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఉపాధిహామీ చట్టం మార్పుపై నిరసన

టంగుటూరు బొమ్మల కూడలిలో నిరసన తెలుపుతున్న వ్యకాస, సీఐటీయూ నాయకులు

టంగుటూరు, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం యథావిధిగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజెస్ డిమాండ్ చేశారు. ఆ చట్టం రద్దు చేసి కొత్త బిల్లు తీసుకురావడంపై టంగుటూరు బొమ్మల కూడలిలో బుధవారం నిరసన చేపట్టారు. జీవో ప్రతులను దహనం చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, అంకయ్య, సుబ్బారావు, యలమంద, యానాది తదితరులు పాల్గొన్నారు. పొదిలి: బస్టాండ్ కూడలిలో వ్యకాస జిల్లా కార్యదర్శి కంకణాల అంజనేయులు, అంజయ్య, హనుమయ్య; ముండ్లమూరు: మారెళ్ల, జమ్ములమడక గ్రామాల్లో సీపీఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి అంజనేయులు, హనుమంతరావు, జగదీష్, జయమ్మ, అన్నపూర్ణ తదితరుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

ఏటీఎంలోకి ఆవులు

కనిగిరి పట్టణంలోని ఓ ఏటీఎం పరిస్థితి ఇది. లోపల ఆవులు చేరడంతో నగదు డ్రా చేసేందుకు వచ్చిన వారు ఇబ్బంది పడ్డారు. యజమానులు వాటిని రోడ్లపై వదిలేస్తుండడంతో ట్రాఫిక్‌కు సైతం అంతరాయం కలుగుతోంది. మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

ఆలయంలోకి మురుగు

జరుగుమల్లి ఎంపీడీవో కార్యాలయం నుంచి వస్తున్న మురుగంతా పక్కనే ఉన్న ఉత్లేరమ్మ ఆలయం ఎదుట చేరుతోంది. దీంతో ఇటుగా వచ్చే భక్తులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది దృష్టికి విషయం తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని... అధికారులైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, జరుగుమల్లి

మూల మలుపు... ఆపై ప్రమాదకర బావి

కురిచేడు - దొనకొండ ప్రధాన రహదారిలో పొట్లపాడు మూల మలుపులో ఉన్న పాడుబడిన బావి ప్రమాదకరంగా మారింది. చిల్లచెట్లు కమ్మేయడంతో అక్కడో బావి ఉందన్న విషయం తెలియడం లేదు. ఇప్పటికే ఓ ట్రాక్టర్, ఇసుక లారీ, ద్విచక్ర వాహనం ఇందులో పడి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సమీపంలోనే ప్రాథమిక పాఠశాల ఉండడంలో చిన్నారులు సైతం ఇటుగా వస్తున్నారు. బావిని పూడ్చాలని పలుమార్లు అర్జీలు అందజేసినా పట్టించుకోలేదని... ఉన్నతాధికారులైనా సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కురిచేడు

ధనుర్మాస వైభవం

బొద్దికూరపాడులోని శ్రీదేవి, భూదేవి సమేత మాధవస్వామి; తాళ్లూరులోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి; తూర్పుగంగవరంలోని కోదండ రామాలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం వేకువజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళతాళాలతో స్వామివార్ల చిత్రపటాలతో ఆలయ ప్రదక్షిణ చేశారు. - న్యూస్‌టుడే, తాళ్లూరు

ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల విజేత కనిగిరి

కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. కనిగిరి - దొనకొండ మధ్య జరిగిన హోరాహోరీగా సాగిన ఫైనల్స్‌లో కనిగిరి మండలం జట్టు విజేతగా నిలిచింది. దొనకొండ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఉప విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎంఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రామిరెడ్డి... ట్రోఫీ బహూకరించారు. ఆయా మండలాల ప్రతినిధులు యు.నారాయణరెడ్డి, ఆర్.శ్రీనివాసులు, సుబ్బారావు, ఆర్.కొండారెడ్డి, కురుణకుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

తహసీల్దారు మాస్టారైన వేళ!

విద్యార్థుల ఉన్నతికి అధికారులు తమ స్థాయిలో చొరవ చూపాలన్న జిల్లా కలెక్టర్ సూచనలతో బుధవారం... దర్శి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ స్థానిక ఎస్సీ బాలికల వసతిగృహంలోని పదో తరగతి విద్యార్థినులకు భౌతికశాస్త్రం బోధించారు. సందేహాలు నివృత్తి చేసి... మెరుగైన మార్కుల సాధనకు పలు సూచనలు చేశారు. - న్యూస్‌టుడే, దర్శి

ఉత్సాహంగా చిత్రలేఖనం పోటీలు

పీసీపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసేందుకు చిత్రలేఖనం ఉపయోగపడుతుందని పీసీపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.సుబ్బరామయ్య పేర్కొన్నారు. బుధవారం... పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పదో తరగతి విద్యార్థుల ఉన్నతికి అవసరమైన సూచనలు చేశారు. చిత్రలేఖనం ఉపాధ్యాయుడు విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సంఘ కాపరులకు దుస్తుల పంపిణీ

దర్శి, న్యూస్‌టుడే: బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం... వివిధ చర్చిల పాస్టర్ల దంపతులకు దుస్తులు పంపిణీ చేశారు. దర్శి పట్టణం కురిచేడు రోడ్డులోని కల్యాణమండపంలో ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ చేతుల మీదుగా వీటిని అందజేశారు. తాళ్లూరు: ట్రస్టు ఆధ్వర్యంలో బొద్దికూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. సర్పంచి శ్యాంసన్, ఉప సర్పంచి ప్రసాదరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.2.25 కోట్లు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ బాలికల గురుకులంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.25 కోట్లు కేటాయించినట్లు ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చొరవతో ఇవి మంజూరైనట్లు చెప్పారు. మైదానం ఏర్పాటైతే విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు వీలు కలుగుతుందన్నారు.

పింఛను సవరణ బిల్లు తగదు

దర్శి, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దర్శి రామాలయంలో జాతీయ పెన్షన్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాసరయ్య, రామారావు మాట్లాడుతూ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలతో పాటు ఐఆర్ ప్రకటించాలని కోరారు. కేంద్రం తెచ్చిన పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యులు వెంకటరెడ్డి, సబ్బయ్య, నాగిరెడ్డి, దేవసహాయం, సుబ్బారావు, రంగయ్య, ఇతరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కనిగిరి డివిజన్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొండారెడ్డిపల్లిలో తడి, పొడి చెత్త సేకరణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నీళ్ల ట్యాంకుల వద్ద శుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు పారబోయరాదని స్థానికులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి షకీలా బేగం, సర్పంచి దేవకరుణమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాల సందర్శనలో విద్యార్థులు

కనిగిరి, న్యూస్‌టుడే: కెరీర్ ఎడ్యుకేషన్‌లో భాగంగా బుధవారం... కనిగిరి సామాజిక వైద్యశాలను స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు సందర్శించారు. ఇన్, అవుట్ పేషెంట్ల వివరాలు, వారికి అందించే సేవలపై సూపరింటెండెంట్ డాక్టర్ వి.సుబ్బయ్య తెలియజేశారు. రక్త పరీక్షల గది, ఎక్స్‌రే ల్యాబ్ తదితరాలను పరిశీలించారు. దంత పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను దంతవైద్యురాలు డాక్టర్ స్రవంతి వివరించారు. ప్రధానోపాధ్యాయిని కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

జాగ్రత్తలతో గర్భకోశ వ్యాధులు దూరం

కనిగిరి, న్యూస్‌టుడే: తగిన జాగ్రత్తలతో పశువుల్లో గర్భకోశ వ్యాధులను నివారించవచ్చని పశుగణాభిసంస్థ ఈవో మురళీకృష్ణ తెలిపారు. పునుగోడులో బుధవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో మాట్లాడారు. పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఎంపీపీ ప్రకాశం చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. ఉపసంచాలకులు కె.రాఘవయ్య, శ్రీనివాసరెడ్డి, రమేష్, పి.నరేంద్రరెడ్డి, పశువైద్యాధికారులు పాల్గొన్నారు. జరుగుమల్లి: బిట్రగుంటలో పశువైద్యాధికారిణి జె.శ్రావణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో ప్రచారం

పీసీపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేలా కళాజాత ద్వారా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తామని తెదేపా కనిగిరి నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు షేక్ గయాజ్ బాషా తెలిపారు. పీసీపల్లిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. తెదేపా మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, నాయకులు జోసెఫ్, ప్రతాప్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, వెంగయ్య, వీరయ్య, సురేష్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు వాషింగ్ మిషన్ల అందజేత

పామూరు, న్యూస్‌టుడే: విశ్వకర్మ కౌశల్య యోజన కింద రజక వృత్తిదారులకు బుధవారం వాషింగ్ మిషన్లు పంపిణీ చేశారు. గతంలో దరఖాస్తు చేసి శిక్షణ పొందిన 21 మందికి పామూరు పోస్టల్ విభాగం ద్వారా వీటిని అందజేశారు. గోపాలపురంలో జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులు, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చేతిరాత పోటీలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: అంబవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇరవై మంది విద్యార్థులకు పతకాలు, స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలు అందజేశారు. విద్యార్థులు పోటీతత్వంతో సాగితే విజయాలు సాధించవచ్చని వక్తలు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎం.షరీఫ్, విశ్రాంత ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థి ఎం.సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా భాషా దినోత్సవం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో బాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో... వివిధ భాషా సంస్కృతులను వివరించారు. ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాదరున్నీసా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతి గృహ సమస్యలపై ఆరా

కనిగిరి, న్యూస్‌టుడే: శివనగర్ కాలనీలోని బీసీ బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బుధవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. భవనం శిథిలావస్థకు చేరి పెచ్చులూడి పడుతున్న విషయం తెలియజేశారు. ఛైర్మన్ స్పందిస్తూ అధికారులు స్పందించి విద్యార్థులను మరో వసతి గృహంలోకి మార్చాలని కోరారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

సమస్యలుంటే ఫిర్యాదుల పెట్టెలో వేయండి

పీసీపల్లి, న్యూస్‌టుడే: గోపవరపువారిపల్లిలోని ఎస్సీ వసతి గృహాన్ని తహసీల్దార్ సీహెచ్.ఉష బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యత, పారిశుద్ధ్యం, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలుంటే కాగితంపై రాసి ఫిర్యాదుల పెట్టెలో వేయాలన్నారు. తానే స్వయంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. వార్డెన్ సురేందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఉష

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

దర్శి, సింగరాయకొండ గ్రామీణం: నేర ప్రవృత్తి వీడి అందరూ సత్ప్రవర్తనతో మెలగాలని దర్శి, సింగరాయకొండ సీఐలు రామారావు, హజరత్తయ్య పేర్కొన్నారు. ఆయా సర్కిళ్ల పరిధిలోని రౌడీ షీటర్లు, పాత నేరస్థులకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. మంచిగా మెలిగితే రౌడీషీట్ ఎత్తివేస్తామని తెలిపారు. గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సైలు కమలాకర్, మల్లికార్జున్, మహేంద్ర పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కట్టవారిపాలెం గ్రామానికి చెందిన బి.రవీంద్ర... బుధవారం సాయంత్రం టంగుటూరు నుంచి కొండపి వస్తున్నారు. పెరిదేపి సమీపంలో ఒక్కసారిగా గేదెలు అడ్డం రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108లో ఒంగోలు తరలించారు.

అసభ్య ప్రవర్తన... వ్యక్తికి దేహశుద్ధి

కనిగిరి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో మహిళలు పట్ల అసభ్యగా ప్రవర్తించిన వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి చేశారు. కనిగిరి పట్టణంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. బస్టాండ్‌లో బస్సుల కోసం నిరీక్షిస్తున్న మహిళలు, బాలికల వద్ద చేరి... వారి ఫొటోలు తీస్తుండడంతో చుట్టుపక్కలున్న వారు గమనించి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

సీఐటీయూ సభల జయప్రదానికి విజ్ఞప్తి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం సీనియర్ నాయకుడు ఎస్.తిరుపతిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఎస్‌పురం బస్టాండ్ కూడలిలో బుధవారం జెండా ఆవిష్కరించారు. సభలకు అందరూ హాజరుకావాలని కోరారు. ఊసా రాజ్యలక్ష్మి, బి.జ్ఞానరాజు పాల్గొన్నారు. ● హనుమంతునిపాడు: మహా సభల జయప్రదం కోరుతూ అంగన్‌వాడీ, ఆశావర్కర్ల సంఘాల ఆధ్వర్యంలో గోడప్రతులు ఆవిష్కరించారు. సంఘం ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114, దర్శి: 9848671678, కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: హనుమంతునిపాడు: హెచ్.ఎం.పాడులో కోతుల బెడద ఎక్కువగా ఉంది. రెండు రోజుల్లో ముగ్గురిని కరవడంతో వారు ఆసుపత్రి పాలయ్యారు. – డి.నారాయణరెడ్డి

✓: సర్పంచి, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వాటిని పట్టించేందుకు చర్యలు తీసుకుంటాం. – ఎం.రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో

?: జరుగుమల్లి: బిట్రగుంటలో ఇటీవల దోమల సమస్య బాగా పెరిగింది. – ప్రమోద్

✓: త్వరలోనే దోమల నివారణ చర్యలు చేపడతాం. – షఫీ, పంచాయతీ కార్యదర్శి

?: మర్రిపూడి: గంగపాలెం బీసీ కాలనీలోని వీధి దీపాలు వెలగక రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – బ్రహ్మయ్య

✓: దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – జీవీ నాయుడు, పంచాయతీ కార్యదర్శి

నాడు-నేడు... అవస్థలు చూడు!

పాఠశాలల్లో వసతులు కల్పిస్తామంటూ గత వైకాపా ప్రభుత్వం నాడు-నేడు కింద ఆర్భాటంగా పనులు ప్రారంభించినా... తరువాత అసంపూర్తిగా వదిలేయడంతో నేటికీ విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ, మర్రిపూడి మండలాల్లో మొత్తం 116 బడులను ఫేజ్-2 కింద ఎంపిక చేశారు. రూ.24.87 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. అదనపు భవనాలు, తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులు ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉన్నా బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. జరుగుమల్లి మండలం మోచర్లవారి కండ్రిగ, కె.బిట్రగుంట, రెడ్డిపాలెం; టంగుటూరు మండలం జమ్ములపాలెం, ఎం.నిడమానూరులో అదనపు తరగతి గదుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. మిగతా చోట్లా అదే పరిస్థితి. దీంతో అరకొర వసతుల మధ్యనే పిల్లలు పాఠాలు వినాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించి ఆయా పనుల పరిస్థితిపై నివేదిక కోరింది. ఆ మేరకు ఉన్నతాధికారులకు వివరాలు పంపినట్లు టంగుటూరు ఎంఈవో ఆనందరావు తెలిపారు. వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, టంగుటూరు, జరుగుమల్లి



టంగుటూరు మండలం జమ్ములపాలెంలో అసంపూర్తిగా పాఠశాల భవనం

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

ట్రంక్ రోడ్డు విస్తరణ దిశగా..

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో ట్రంక్ రోడ్డు విస్తరణకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం వంద అడుగుల విస్తరించడానికి అవకాశం ఉండగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వ్యాపారులతో పలుమార్లు చర్చలు జరిపిన అనంతరం 80 అడుగుల విస్తరించడానికి నిర్ణయం తీసుకున్నారు. జేఎంబీ చర్చి సెంటర్ నుంచి పాత కూరగాయల మార్కెట్ వరకు దాదాపు 270 దుకాణాలు ప్రభావితం అవుతాయని అంచనా వేశారు. వాటిలో 70 దుకాణాలు పూర్తిగా తొలగించాల్సి వస్తోంది. పాక్షికంగా, పూర్తిగా ఎన్నెన్ని దుకాణాలు ఎంతవరకు తొలగించాలనేది నిర్ధారించడానికి రోడ్డు మధ్య నుంచి ఇరువైపులా మార్కింగ్ వేసే ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. దీనిని బట్టి సర్వే స్కెచ్ తయారు చేసి, సంక్రాంతి తరువాత విస్తరణ పనులు చేపడతారు. సెంటర్ లైన్ నుంచి ఇరువైపులా 40 అడుగుల చొప్పున ఉండేలా మార్కింగ్ ఇస్తున్నారు.

మార్కింగ్ వేస్తున్న సిబ్బంది

విజేతలకు బహుమతులు అందజేస్తున్న చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం

బహుమతులు ఇస్తున్న నారాయణ హైస్కూలు కరస్పాండెంట్

వర్తమాన అంశాల్లో సత్తా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బుధవారం చీమకుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నగరంలోని నారాయణ హైస్కూలులో క్విజ్ పోటీలు నిర్వహించారు. జనరల్ నాలెడ్జిపై ఏర్పాటు చేసిన పోటీలో 7,8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎనిమిదో తరగతి విద్యార్థి ఎం.రాహుల్ ప్రథమ, అదే తరగతికి చెందిన బి.నరేంద్ర ద్వితీయ, 9వ తరగతి విద్యార్థి వి.మహేష్ తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు పాఠశాల హెచ్ఎం కుమార్ బహుమతులు అందజేశారు.

● నారాయణ హైస్కూలు మంగమూరు రోడ్డు బ్రాంచిలో నిర్వహించిన పోటీల్లో 9వ తరగతి విద్యార్థి పి.తేజస్విని ప్రథమ, అదే తరగతికి చెందిన జి.విశాల్ భరద్వాజ్ ద్వితీయ, కె.జస్వంత్ తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ కె.సౌజన్య, ప్రిన్సిపల్ బి.శైలజ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక పాత జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కేకు కోసి, ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఉప సీఈవో బాలమ్మ, ఏవో శ్రీనివాస్ కుమార్, ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శరత్, కృష్ణారెడ్డి జడ్పీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఒంగోలు-1 సర్కిల్ వాణిజ్య పన్నులశాఖ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకు కోశారు. సహాయ కమిషనర్లు ఎన్.వెంకట సుబ్బారావు, సీహెచ్.కోటేశ్వరరావు, కొప్పోలు సుధాకర్, డీసీటీవోలు సుధాకర్, శివరాం ప్రసాద్, సుగుణ, నాయకులు పైనం మల్లికార్జునరావు, ఏలూరి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో కేకు కోస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఉద్యోగ సంఘం నాయకులు

108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించరూ!

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 108 వాహన ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు కోరారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బుధవారం 108 వాహన ఉద్యోగుల యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ భద్రతతో జీతాలు పెంచాలని కోరారు. సంఘం జిల్లా నాయకులు వి.గాలిరెడ్డి, ఆదామ్, నాగరాజు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు

నేడు కలెక్టరేట్ ఎదుట యూటీఎఫ్ ధర్నా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్‌హై, డి.వీరాంజనేయులు తెలిపారు. 2010కు ముందు విధుల్లో చేరిన టీచర్లకు టెట్ రద్దు చేయాలని, పదో తరగతి వంద రోజుల ప్రణాళికలో విద్యార్థుల శారీరక, మానసిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆదివారాలు, సెలవు రోజుల్లో క్లాసులు రద్దు చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు.

తగాదాలకు పాల్పడితే చర్యలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు బుధవారం ఎస్సై వెంకట సూర్య కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎటువంటి తగాదాలకు ఆస్కారం ఇవ్వొద్దన్నారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహిళామణుల ఉపాధి వెలుగులు

నారీలోకం

రుణాలతో ప్రగతిబాటలో పయనం

న్యూస్‌టుడే, మద్దిపాడు

అతివలు వంటింటికే పరిమితం కాకుండా..ఉపాధి దిశగా వడివడిగా అడుగులేస్తున్నారు. మొన్నటి వరకూ పట్టణాలకే పరిమితమైన ఈ ఒరవడి నేడు పల్లె సీమలకూ చేరింది. భర్తకు చేదోడువాదోడుగా ఉంటూ కుటుంబ నావను ముందుకు తీసుకెళ్తున్నారు. వివిధ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడుతున్నారు. ఒంగోలు డివిజన్‌లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉపాధి పయనం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

పిండిమరతో పాటు విస్తరాకులతో..

వెల్లంపల్లి గ్రామంలోని శ్రీహరి గ్రూపులో స్వయం సహాయక సంఘం సభ్యురాలు సామంతపూడి ఝాన్సీరాణి స్త్రీ నిధిలో ముందడుగు వేశారు. రూ.లక్ష రుణం తీసుకుని విస్తరాకుల తయారీ యంత్రం, పిండి మిషన్ కొనుగోలు చేశారు. ప్రారంభంలో వ్యాపారం కొంత అంతంత మాత్రంగానే సాగినా.. తర్వాత నిలదొక్కుకున్నారు. ప్రస్తుతం నెలకు రూ.18 వేలు సంపాదిస్తున్నానని చెప్పారు.

అభివృద్ధి బాటలో పయనం

గుండ్లాపల్లిలోని అంజలి పొదుపు సంఘం సభ్యురాలు కట్టా కవిత డ్వాక్రా రుణంతో పాటు స్త్రీ నిధి ద్వారా లక్ష రూపాయలు తీసుకున్నారు. వాటితో గుండ్లాపల్లి పారిశ్రామికవాడలో ఫ్యాన్సీ దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం సీజన్‌తో సంబంధం లేకుండా నెలకు రూ.20 వేల వరకూ ఆదాయం పొందుతున్నారు. పిల్లలను మంచి విద్యాసంస్థల్లో చదివించుకుంటూ ఆనందమయ జీవితం సాగిస్తున్నానన్నారు.

బియ్యం వ్యాపారం చేస్తూ..

లింగంగుంటకు చెందిన షేక్ షకీలా సాయి నిలయ స్వయం సహాయక సంఘం గ్రూపు సభ్యురాలిగా కొనసాగుతున్నారు. డ్వాక్రా, స్త్రీ నిధి రుణాలతో పాటు సొంత నగదు సమకూర్చుకుని చిన్నపాటి రైస్‌మిల్లు ఏర్పాటు చేశారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి బియ్యం ఆడించి విక్రయిస్తున్నారు. తద్వారా నెలకు మంచి ఆదాయం వస్తోందన్నారు.

తిరుప్పావై ప్రవచనాలు ప్రారంభం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: భక్తి జ్ఞాన వైరాగ్యాలను కలిగించే దివ్య మంత్రరాజం గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాలని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు శ్రీనివాసులు అన్నారు. తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సంతపేట సాయిబాబా మందిరంలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 30 రోజులపాటు జరిగే తిరుప్పావై ప్రవచనాలను ప్రారంభించారు. జీవాత్మను పరమాత్మలో ఐక్యంచేసే తిరుప్పావై వ్రతాన్ని ఆచరించి భక్తులు తరించాల్సిందిగా కోరారు. రామచంద్రుని రమేష్ కృష్ణ, గీతా మందిరం భక్త బృందం కె.కృష్ణ, సురేఖ, దోగిపర్తి సుబ్రహ్మణ్యం, రాజరాజేశ్వరి, గుర్రం రాజేష్, దేసు అరుణ కుమారి పాల్గొన్నారు.

ఎయిడెడ్ టీచర్లను నియమించాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో అదనంగా ఉన్న 165 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించి శాశ్వత స్థానాలు కేటాయించాలని ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘం టీచర్స్ గిల్డ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రావు, ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. జీవో ఒకటి ప్రకారం ఎంఈవోలు గుర్తించిన ఉపాధ్యాయులతో సీనియారిటి జాబితా తయారు చేసి శాశ్వతంగా ఓ స్థానంలో పనిచేసే విధంగా పోస్టులు కేటాయించాలని కోరారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం స్థానిక మెప్మా కార్యాలయం వద్ద ఘనంగా జరుపుకున్నారు. మెప్మా పీడీ శ్రీహరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. దివ్యాంగ పొదుపు గ్రూపులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా నలుగురు దివ్యాంగులకు రూ.9 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఎం.సులోచనారాణి ఏర్పాటు చేసిన మూడు బ్యాటరీ ట్రైసైకిళ్లు, ఏడు సాధారణ ట్రైసైకిళ్లు, ఒక కుట్టుమిషన్ లబ్ధిదారులకు అందజేశారు. దివ్యాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త, నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కాలేషా, సాయి జనార్దన్, పి.బాలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న కమిషనర్ తదితరులు

ఘన వ్యర్థాల నిర్వహణ కీలకం

ఒంగోలు నగరం: పారిశుద్ధ్య పనుల్లో ఘన వ్యర్థాల నిర్వహణ కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక కౌన్సిల్ హాలులో శానిటరీ, అమినిటీ, వెల్ఫేర్ సెక్రటరీలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలన్నారు. రిసోర్స్‌పర్సన్ కె.శ్రీనివాస్, హరీష్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయంగా పాలన

రుద్రవరం (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం సీసీ రోడ్లు, సైడు కాలువలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామ ప్రగతికి నిధులు కేటాయిస్తున్నట్లు వివరించారు. రుద్రవరంలో రూ.20 లక్షలు, గురవారెడ్డిపాలెంలో రూ.20 లక్షలు, లక్ష్మీపురంలో రూ.20 లక్షలు, చలప్పాలెంలో రూ.20 లక్షలు, మైనంపాడులో రూ.30 లక్షలతో చేపట్టే సీసీ రోడ్లు, సైడు కాలువలకు శంకుస్థాపన చేశారు. సొసైటీ ఛైర్మన్ కూకట్ల విజయమ్మ, తెదేపా మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, నాయకులు కూకట్ల శరత్‌బాబు, నలమాల్పు సుబ్బారెడ్డి, నువ్వల మీరయ్య, మాజీ సర్పంచి ఆర్.అంకారావు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్, తదితరులు

ఉపాధికి సమాధి కట్టొద్దు

ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మాచవరంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి చట్టం పేరు మార్చి సమాధి కడితే ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నవరపు శేషారావు, సుబ్బారావు, అన్నవరపు వెంకటేశ్వరరావు, పి.కోటేసు, తదితరులు పాల్గొన్నారు. -సంతనూతలపాడు, న్యూస్‌టుడే

రాళ్ల కుప్పలతో ముప్పు

బొమ్మ పలుకు

ఒంగోలు కర్నూలు రహదారి అంచుల్లో ఉన్న రాళ్ల కుప్పలతో ముప్పు పొంచి ఉంది. చీమకుర్తి మండలం రామతీర్థం కూడలి సమీపంలో ఈ రీతిలో రహదారికి ఇరువైపులా గ్రానైట్ వ్యర్థాలను పడేస్తున్నారు. దీంతో రాత్రివేళల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గ్రానైట్ లారీలు మరమ్మతులకు గురైతే..అందులోని రాళ్లను రహదారి అంచుల్లోనే కుమ్మరించిపోతున్నారు. గనుల అధికారులు వాటిని తొలగింపజేయాలని స్థానికులు కోరుతున్నారు. - చీమకుర్తి, న్యూస్‌టుడే

చిట్టి చేతులతో సృజన

నిమ్మకాయలతో ఎలుక..మొసలి రూపం సంతరించుకున్న కాకర కాయ; క్యారెట్‌తో కుందేలు ! కూరగాయలతో ఇలా భిన్న రూపాలను తీర్చిదిద్దారు. చీమకుర్తి మండలం బండ్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు కూరగాయలతో వివిధ రకాల జంతువుల రూపాలను తయారుచేశారు. జీవశాస్త్ర ఉపాధ్యాయిని విశ్వభారతి పర్యవేక్షణలో లాస్య, క్షేత్రజ్ఞ, జస్మిత ఈ ఆకృతులు తయారుచేయగా, వాటికి ప్రోత్సాహక బహుమతులు దక్కాయి. -చీమకుర్తి, న్యూస్‌టుడే

అమ్మా..వైద్యం అందుతోందా?

ఒంగోలులోని సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతిగృహాన్ని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్.లక్ష్మానాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, వంట గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా వసతుల గురించి, మెనూపై ఆరా తీశారు. ప్రతి నెలా వైద్యులు వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వసతిగృహ సంక్షేమాధికారి దుర్గాలక్ష్మి ఉన్నారు. - ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే

ఈతముక్కల లుంగీలకు..

భౌగోళిక సూచిక సాధనకు సర్వే

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ఈతముక్కల లుంగీల భౌగోళిక సూచిక (జీఐ) సాధించేందుకు బుధవారం క్షేత్రస్థాయి సర్వే నిర్వహించినట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి రఘునంద తెలిపారు. ఇందులో భాగంగా ఈతముక్కలలో వివరాలు సేకరించారు. సంప్రదాయ ఈతముక్కల గీతల లుంగీలకు జీఐ సాధించేందుకు పకడ్బందీగా క్షేత్రస్థాయి సర్వే చేస్తున్నట్లు చెప్పారు. ఈ అధ్యయనం జీఐ నిపుణులు సుభజిత్ సాహా, సీత, రిసాల్యూట్ ఐపీ సర్వీసెస్ (ఎల్ఎల్‌పి) హైదరాబాద్ వారి మార్గదర్శకత్వంలో జరుగుతోందన్నారు. దీనివల్ల స్థానిక చేనేత పనివారికి స్థిరమైన జీవనోపాధి లభించే అవకాశముందన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు చెన్నై సిటి, చింతామణినగర్ ఈస్ట్ ప్లాటు నెం. 104 నివాసి S.L.రాజీవ్‌రెడ్డిగారి కుమారుడు సన్నపురెడ్డి వరుణ్‌రెడ్డిగారు మాకిచ్చిన సంజాయిషి మేరకు తెలియజేయునది

మా క్లయింటు ఈ క్రింది షెడ్యూలు ఆస్తికి హక్కుదారుడైన తెలంగాణ రాష్ట్రం బాచుపల్లి, కృష్ణరూప్ అపార్టుమెంటు ప్లాటు నెం 102 నివాసం దాసరి కోటేశ్వరరావుగారి కుమారుడు శ్రీనివాసులుగారి వద్ద తే 15.12.2025దీన విక్రయ ఖరారు అగ్రిమెంటు ద్వారా కొనుగోలు చేసి, త్వరలో రిజిస్టరు విక్రయపత్రం ద్వారా షెడ్యూలు ఆస్తిని విక్రయించుకొనబోవుచున్నాడు, అందులకుగాను, ఎవరికైనా షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎలాంటి అభ్యంతరములుగాని క్లయిమ్‌లుగాని ఉన్న యెడల పది రోజుల లోపు మా క్లయింటుకుగానీ, మాకుగానీ వ్రాత పూర్వకంగా తెలియజేయవలసినది. ఆ తదుపరి క్లైమ్‌లు ఏమైనా మా క్లయింటును బద్ధపరచవని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూలు:- సంతనూతలపాడు స.రి. పేర్నమిట్ట గ్రామ స.నెం. 329/1రులో నియ 1-13 సెంట్ల వ్యవసాయ భూమికి హద్దులు. తూర్పు: అనంత కోదండరామస్వామి వారి వ్యవసాయభూమి, దక్షిణం: పోతినేని సుబ్బయ్య భూమి కొంత వరకు కాలువ కొంత వరకు, పడమర: పత్తిపాటి సుబ్బయ్యగారి భూమి, ఉత్తరం:- చలమని నరసారెడ్డిగారి భూమి.

ఒంగోలు, 16.12.2025

ఇట్లు:- అడుసుపల్లి రామయ్య, అడ్వకేటు, ఒంగోలు 94403 90288

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే

?: కొత్తకోట గ్రామంలోని బొడ్రాయి సెంటర్‌లో కొత్త విద్యుత్తు లైన్ ఏర్పాటుతో మంచినీటి పైపు లైన్ దెబ్బతింది. దీంతో నీరంతా వృథాగాపోతోంది. -శ్రీను, గ్రామస్థుడు

✓: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - రవికుమార్, ఎంపీడీవో

విరాళాల సేకరణ

చీమకుర్తి: ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి పమిడి వెంకట్రావు కోరారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐటీయూ మహాసభల విజయవంతానికి సహకరించాలని ఆయన కోరారు. మహాసభల జయప్రదంలో భాగంగా బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చీమకుర్తిలో విరాళాలు సేకరించారు. ఆయా సంఘాల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, టి.శ్రీకాంత్, అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసరావు, కుమ్మిత శ్రీనివాసరెడ్డి, తొట్టెంపూడి రామారావు, పి.ఏడుకొండలు, పద్మ పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంపై అవగాహన

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరులో మహిళలకు ఆధునిక వ్యవసాయంపై బాపట్ల ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారుతున్న కాలానుగుణంగా హైడ్రో ఫోనిక్స్ విధానంలో ఆకు కూరలు, కూరగాయలు ఇంట్లోగానీ ఇంటి పైకప్పుపై పండించుకోవచ్చని విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు కృపావతి తెలిపారు. చంద్రారెడ్డి, శామ్యూల్, శ్రీరామమూర్తి, శివపార్వతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సహాయ ఆచార్యులు కృపావతి

సమైక్యతతో హక్కుల సాధన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని బుధవారం స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల సంఘ కార్యాలయంలో బి.అంకిరెడ్డి అధ్యక్షతన జరుపుకున్నారు. ముందుగా సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. పెన్షనర్ల పితామహుడు డీఎస్ నకరా చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోగలమన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంచర్ల సుబ్బారావు, ఉపాధ్యక్షులు రామమోహన్, ఎంవీ శేషయ్య పాల్గొన్నారు.

◗ చీమకుర్తి: చీమకుర్తిలో బుధవారం జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పింఛనుదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మర్రి లక్ష్మీనారాయణ, బండ్ల డేవిడ్, ప్రతినిధులు అజాద్, గోపి, పుల్లయ్య, చల్లా శ్రీనివాస్, సోమయ్య పాల్గొన్నారు.

చీమకుర్తి: నకారా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పింఛనుదారులు

మహిళపై దాడి చేసిన కానిస్టేబుల్‌పై కేసు

నాగులుప్పలపాడు: మహిళపై దాడి చేసిన ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రజియా సుల్తానా తెలిపిన వివరాల ప్రకారం..బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన బడుగు జెమిని భర్త కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మృతి చెందారు. కారుణ్య నియామకం కింద జెమిని ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నారు. చినగంజాం మండలం సంతరావూరుకు చెందిన శేఖర్‌బాబు ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌గా ఒంగోలులో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శేఖర్‌బాబు ఉద్యోగం ఇప్పిస్తానని ఆమెకు మాయమాటలు చెప్పి మంగళవారం కారులో చీరాల వైపు తీసుకెళుతూ దాడి చేశాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదుపై ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌పై మంగళవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గతంలో కూడా అతనిపై కేసులున్నాయన్నారు.

చదువుల సుమాలకు ఆధారం

☛ 26 వరకూ నవీకరణకు శిబిరాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే

మండలం	పాఠశాలల సంఖ్య	5-15 వయస్సు	15 ఏళ్లు పైబడినవారు
ఒంగోలు నగరం	189	5,585	1,798
చీమకుర్తి పట్టణం	32	889	323
నాగులుప్పలపాడు	77	722	337

ఆధార్...భారత విశిష్ట గుర్తింపు సంఖ్య. అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుంచి అందరికీ ఇదో అవసరంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాల్లో లబ్ధి పొందాలంటే ఇది తప్పనిసరి. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో ప్రవేశాల కోసం వెళ్లినప్పుడు కచ్చితంగా అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తోంది.

అయిదేళ్లు నిండిన తర్వాత ఆధార్ నవీకరణ చేసుకోవాలి, అయితే ఎక్కువమంది ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు చేసుకోవడానికి ఇటీవల అనుమతి ఇచ్చింది. దీంతో గ్రామ, వార్డు సచివాలయాలు, తపాలా కార్యాలయాల వద్దకు బాల, బాలికలు పరుగులు తీస్తున్నారు. కొన్ని చోట్ల సాంకేతిక లోపాలతో యంత్ర పరికరాలు పనిచేయడం లేదు. తద్వారా గంటల తరబడి కేంద్రాల వద్దనే నిరీక్షించాల్సి వస్తోంది. ఇటీవల అంగన్వాడీ కేంద్రాల్లో సైతం ఏర్పాటుచేసినా సగం మందికి కూడా ఆధార్ నవీకరణ జరగలేదు.

పది రోజులపాటు..

పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల పేర్లు పాఠశాల విద్యకు చెందిన యూ డైస్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అందుకు ప్రతి విద్యార్థి ఆధార్ అప్‌డేట్ అవసరం. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉన్నత పాఠశాలల్లో బుధవారం నుంచి పది రోజులపాటు (26వ తేదీ వరకు) ఆధార్ నవీకరణ నిమిత్తం శిబిరాలు నిర్వహించనున్నారు. వాటికి సమీపంలోని పాఠశాలలను మ్యాపింగ్ చేసి అవసరమైన విద్యార్థులకు నవీకరణ చేసేలా ప్రణాళిక చేశారు. దీంతో వివిధ మండలాల్లో ఈ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ ఏడాది నుంచి 'తల్లికి వందనం' పథకానికి శ్రీకారం చుట్టింది. ఆధార్ తప్పనిసరి కావడంతో పరిష్కారం చూపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

ఒంగోలులో ఆధార్ నవీకరణకు వచ్చిన విద్యార్థులు, కుటుంబసభ్యులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
ఆంజనేయ కాంప్లెక్స్, 2వ లైన్, భాగ్యనగర్, ఒంగోలు - 523001

1700-1870 చ॥అ॥ల బిల్డింగ్ అద్దెకు కావలెను

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి "SSN డిగ్రీ కాలేజ్" బ్రాంచ్ ఒంగోలులో ఉన్న తమ శాఖను మార్చుకొనుట కొరకు పటిష్ట నిర్మాణముతో గ్రౌండ్ ఫ్లోర్‌లో 1700-1870 చ॥అ॥లు కార్పెట్ ఏరియాతో రెడీగా ఉన్న / నిర్మాణములో ఉన్న భవనము తగిన పార్కింగ్ స్థలముతో అద్దెకు / లీజుకు కావలెను. (ప్రస్తుతము ఉన్న స్థానం దగ్గరలో)

ఆసక్తి గల భవన యజమానులు లేక యజమాని తరపున సర్వహక్కులతో లావాదేవీలు జరుపువారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఒంగోలు నందు ఆఫీసు పనివేళలలో తేది 18.12.2025 నుండి 29.12.2025 లోగా (లేక) www.unionbankofindia.com & http://govtenders.nic.in వెబ్‌సైట్ నుండి టెక్నికల్ బిడ్ / ప్రైస్ బిడ్ ఫార్మాట్‌లను డౌన్‌లోడ్ చేసుకుని పొందవచ్చును. పూర్తి చేసిన టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్‌బిడ్‌లను విడివిడిగా కవర్లలో పెట్టి టెక్నికల్ బిడ్ కవరుపై టెక్నికల్ బిడ్ అని, ప్రైస్‌బిడ్ కవరుపై ప్రైస్‌బిడ్ అని వ్రాసి ఆ రెండు కవర్లను ఒక సీల్డు కవరులో పెట్టి తేది.29.12.2025 మ॥ 03.00 గం॥ల లోగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి పై అడ్రసులో అందజేయగలరు. తేది.29.12.2025 మధ్యాహ్నం గం॥ 03.30 లకు పైన పేర్కొన్న అడ్రస్ నందు టెక్నికల్ బిడ్‌లను తెరువబడును. దళారులకు / మధ్యవర్తులకు ఎటువంటి స్థానము లేదు. ప్రభుత్వరంగ అండర్ టేకింగ్స్ లేక ప్రభుత్వ / సెమీ ప్రభుత్వ విభాగాల అధీనములో ఆస్తుల సమ్మతికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఏ కారణము చూపకనే ఆఫర్లను అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి సర్వాధికారములు కలిగియున్నది.

సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

(c) eenadu

ఆమోదం.. లాంఛనమే

నేడు నగర పాలక సంస్థ అత్యవసర సమావేశం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు కార్పొరేషన్ మేయర్ పీఠం తెదేపా వశం కానుంది. మేయర్ పొట్లూరి స్రవంతి రాజీనామాకు కౌన్సిల్ ఆమోదముద్ర లాంఛనమే కానుంది. ఇందుకోసం గురువారం ఉదయం 10.30 గంటలకు కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీంతో గోవా క్యాంప్‌నకు వెళ్లిన 40 మంది కార్పొరేటర్లు తిరుపతికి చేరుకున్నారు. అక్కడి నుంచి గురువారం ఉదయం 10 గంటలకు నేరుగా కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకోనున్నారు. ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన సమావేశం జరగనుంది.

మిగిలిన సమయమైనా..

నెల్లూరు నగరపాలక సంస్థ పాలకవర్గం 2021 నవంబరు 22న ఏర్పడింది. నాలుగేళ్ల కాలంలో ఏడు సమావేశాలే జరగ్గా.. అందులోనూ చేసిన పనులు, చెల్లించిన బిల్లులకు ఆమోదం తెలుపుకోవడం తప్ప.. కొత్తగా.. పెద్దగా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. కనీసం డివిజన్లలో సమస్యలపై చర్చించిన దాఖలాలు లేవు. తాజా పరిణామాలు.. నూతనంగా ఏర్పడే పాలకవర్గమైనా.. మిగిలిన 11 నెలల్లో అభివృద్ధిపైనా, సమస్యల పరిష్కారంపైనా దృష్టి సారించాలని నగరవాసులు కోరుతున్నారు.

పరిమితి.. పట్టేదెవరికి?

రోజుకో రీతిలో ప్రమాదాలు జరుగుతున్నా మార్పు రావడం లేదు. అందుకు నిదర్శనం బుధవారం పొదలకూరులో కనిపించిన ఈ దృశ్యం. పరిమితికి మించి విద్యార్థులను ఆటోలో కుక్కగా.. వారు తీవ్ర అసౌకర్యంగానే కూర్చున్నారు. ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా.. కుదుపునకు గురైనా.. పట్టుజారే పరిస్థితి కనిపిస్తోంది. తల్లిదండ్రులు, అధికారులు సైతం ఆలోచించాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

జీడీడీపీ వృద్ధిలో.. ఏడో స్థానం

కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఈనాడు, నెల్లూరు: జిల్లా స్థూల దేశీయోత్పత్తి(జీడీడీపీ) మొదటి ఆరు నెలల్లో రూ. 36,766 కోట్లు సాధించింది. తద్వారా రాష్ట్రంలో ఏడో స్థానంలో నిలిచింది. బుధవారం అమరావతిలో నిర్వహించిన అయిదో కలెక్టర్ల సదస్సులో ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి దృష్టికి ఈ వివరాలు తీసుకువెళ్లారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌లో స్కోరు 69.77 ఉండగా- గత సమావేశంతో పోల్చితే.. అయిదు సర్వీసుల్లో కాస్త వెనుకబడినట్లు తెలిపారు. రాష్ట్రంతో పోల్చితే.. పీసీబీ(కాలుష్య నియంత్రణ మండలి)లో మాత్రమే తక్కువగా ఉందని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందిస్తూ.. అన్ని వివరాలు నోట్ చేసుకోవాలని, ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో మెరుగైన ఉత్పాదకతను సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆప్షన్-3 కింద నిర్మించిన సుమారు 20 వేల ఇళ్లపై విజిలెన్స్ విచారణ జరిగిందని, అందులో నాణ్యతను విస్మరించినట్లు నిర్ధారణ అయిందన్నారు. కారకులైన కాంట్రాక్టర్లపై కేసులు నమోదు చేశామన్నారు. ఆ క్రమంలోనే జిల్లాలో ఇళ్ల నిర్మాణం కాస్త నెమ్మదిగా జరిగిందని చెప్పారు. స్పందించిన సీఎం విజిలెన్స్ కమిషనర్‌కు చెప్పి వెంటనే ఆ విషయాన్ని పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ప్రధాన సమస్యలు.. సీఎం దృష్టికి

జిల్లాలోని పలు ప్రధాన సమస్యలను కలెక్టర్ హిమాన్షుశుక్లా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని.. తమిళనాడుకు చెందిన 500ఎంపీ సామర్థ్యం ఉన్న మెకనైజ్డ్ బోట్లు జిల్లా పరిధిలో తీరానికి 2 నుంచి 4 కి.మీ. చేపల వేట సాగిస్తున్న సమస్య అలాగే ఉందని వివరించారు. వీటిపై తక్షణమే దృష్టిసారిస్తే ప్రయోజనం ఉంటుందని కోరారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి.. ధాన్యం కొనుగోళ్లలో జిల్లాకు లక్ష్యాన్ని కేటాయించాలని విన్నవించారు.

ఇదీ పరిస్థితి (మొదటి ఆరు నెలల్లో) !

2025-26 జీడీడీపీ(స్థూల జిల్లా దేశీయోత్పత్తి) లక్ష్యం: రూ.92,641 కోట్లు

సాధించింది: రూ.36,766 కోట్లు

సాధించిన శాతం: 39.69

రంగాల వారీగా	2025-26 జీవీఏ లక్ష్యం (రూ. కోట్లలో)	సాధించింది (రూ. కోట్లలో)	శాతం	స్థానం
వ్యవసాయం	33,790	11,530	34.12	10
పారిశ్రామిక రంగం	15,522	6757	43.53	16
సేవా రంగం	35,732	15,834	44.32	21

విలువ ఆధారం.. ఉపాధికి మార్గం

మీ కోసం

ప్రస్తుత కాలంలో విలువ ఆధారిత ఉత్పత్తులకు గిరాకీ ఎక్కువ. దాంతో సోలార్ డ్రయ్యర్ల ద్వారా పండ్లు, కూరగాయలు, ఇతర పదార్థాలను ఆరబెట్టి విక్రయించడం ద్వారా ఉపాధి పొందుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు సైతం ఈ రంగంపై ఉచిత శిక్షణలు ఇస్తూ.. నిరుద్యోగులు, మహిళలు, రైతులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తోడ్పాటును ఇస్తున్నాయి. ఇదే తీరులో నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళలు, రైతులకు ఈనెల 19న సోలార్ డ్రయ్యింగ్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందే విధానాలను వివరించనున్నారు. ఆసక్తిగలవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేవీకే సమన్వయకర్త జి.లలిత శివజ్యోతి తెలిపారు. ఇతర వివరాలకు 9492378886 నంబరులో సంప్రదించాలని కోరారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

ఆక్రమణల పాగా.. అభివృద్ధికేదీ జాగా!

కావలి పట్టణంలోని మందాటి చెరువు వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 75 లక్షలతో జరుగుతున్న పనులివి. గత ప్రభుత్వంలో హడావుడిగా శిలాఫలకం ఆవిష్కరించి వదిలేయగా.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మొదలయ్యాయి.

ఇవి చెరువు పరిధిలో నిర్మిస్తున్న భవనాలు. బఫర్ జోన్‌గా ఉండే స్థలం చాలా వరకు ఆక్రమణలతో కుంచించుకుపోగా- వీటిపై పట్టణ ప్రణాళికా విభాగం స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

కావలి, న్యూస్‌టుడే: మందాటి చెరువును హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ తరహాలో తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఆక్రమణలు అడ్డుగా నిలుస్తున్నాయి. చెరువును సుందరీకరించే పనులు చేయిస్తున్న అధికారులు.. అక్రమ నిర్మాణాలను మాత్రం తొలగించడం లేదు. వాస్తవంగా ఆ పరిసరాలన్నింటినీ బృహత్ ప్రణాళికలో భాగంగా పచ్చదనంతో నింపుతామని గతంలో పురపాలక సంఘం అధికారులు జాతీయ హరిత ట్రైబ్యునల్‌కు ప్రమాణపత్రం సమర్పించారు. ఆ మేరకు చెరువును ఆహ్లాదకరంగా చేయాలని ప్రతిపాదించారు. ఆ మేరకు పనులు మాత్రం చేయలేకపోతున్నారు. ఇప్పటికే ఉన్న ఆక్రమణలను తొలగించకపోగా.. కొత్త వాటినీ నియంత్రించడం లేదు.

ఇదీ సంగతి

చెరువుకట్ట విస్తీర్ణం: 900 మీటర్లు

ఆక్రమణలు: 150 మీటర్లపైనే

చేయాల్సిన పనులు: గార్డెనింగ్, కట్ట పటిష్ఠత, వాకింగ్ ట్రాక్, విద్యుద్దీప స్తంభాలు, కుర్చీలు, బల్లల ఏర్పాటు తదితరాలు

ఇద్దరికి నోటీసులు ఇచ్చాం

చెరువు పరిసరాలను అభివృద్ధి చేస్తున్నాం. అడ్డుగా మారుతున్న ఆక్రమణలను ఉపేక్షించం. ఇప్పటికే ఇద్దరికి నోటీసులు ఇచ్చాం. ఈ నిధులతో పాటు దాతలు ముందుకొస్తే మరింత అభివృద్ధి చేస్తాం. – శ్రావణ్‌కుమార్, కమిషనర్ కావలి

ఎంత మంది మీరు.. ఏం చేస్తారు!

నేటి నుంచి కుటుంబ సర్వే

నెల్లూరు(కలెక్టరేట్), కందుకూరు పట్టణం: రాష్ట్ర ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యూఎఫ్‌ఎస్) పేరుతో మరోసారి ప్రజల నుంచి సమగ్ర సమాచారం సేకరిస్తోంది. ఈ నెల 18 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి కుటుంబాల ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ వివరాలు యూఎఫ్‌ఎస్ యాప్‌లో నమోదు చేయనున్నారు. ఈ సమాచారంతో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను సక్రమంగా అందించడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు భవిష్యత్తు ప్రణాళిక రూపొందించనుంది.

హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో తప్పులు..

వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ సక్రమంగా జరగకపోవడంతో అనేక మంది ప్రభుత్వ లబ్ధి పొందలేకపోయారు. సవరణలకూ అవకాశం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టిసారించి.. యూఎఫ్‌ఎస్ సర్వేకు శ్రీకారం చుట్టింది. జనవరి 12వ తేదీ వరకు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ తిరిగి నాలుగు రకాల వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేస్తారు.

ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ

జిల్లాలో 769 గ్రామ, వార్డు సచివాలయాలు ఉండగా- వీటిల్లో 5,740 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరికి 16, 17 తేదీల్లో మాస్టర్ ట్రైనర్లతో సర్వేపై శిక్షణ ఇప్పించారు. మొత్తం 8,65,318 కుటుంబాలు ఉండగా- వాటిల్లో 25,39,380 మంది సభ్యులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ప్రాథమిక వివరాలు, విద్య, ఉద్యోగ, కుల వివరాలను ఆధారాలతో సహా ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ఈకేవైసీ కూడా చేయనున్నారు. సర్వే ఆధారంగా సేకరించిన డేటాతో ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేయనున్నారు. భవిష్యత్తులో ఈ సర్వేనే ప్రామాణికంగా భావించనున్నట్లు సమాచారం.

గుంతలూ.. పూడ్చలేరా!

అధికారులతో సమీక్షిస్తున్న సీఈ శేషు

ఇంజినీర్లపై సీఈ ఆగ్రహం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: 'ఏం చేస్తారో నాకు తెలియదు. ఆర్‌అండ్‌బీ రోడ్లపై గుంతలు కనిపించకూడదు. వెంటనే ఆ మేరకు పనులు చేపట్టాలని ఆ శాఖ నాణ్యత, నియంత్రణ విభాగం సీఈ శేషు అధికారులను ఆదేశించారు. జిల్లాలో అధికారుల పనితీరు ఏమీ బాగోలేదు. గుంతలు కూడా పూడ్చలేకపోతున్నారు. పద్ధతి మార్చుకోవాలని మండిపడ్డారు. బుధవారం ఎస్‌ఈ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌ఈ స్థాయిలో రూ. పది లక్షల వరకు పనులు చేసేలా నామినేషన్‌పై కేటాయించాలని సూచించారు. చేసిన పనులకు బిల్లులు రావడం లేదని.. కొత్తవి ఎలా చేయాలని కొందరు గుత్తేదారులు ప్రస్తావించగా.. ఆ విషయంలో ఆందోళన అవసరం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో రూ. 300 కోట్ల వరకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నెల్లూరు, కావలి, గూడూరు ఈఈలు, గుత్తేదారులు పాల్గొన్నారు.

నగిషీ.. మెరిసేలా!

ఉడ్ బ్యాంకుతో సర్కారు తోడ్పాటు

ఉదయగిరి, న్యూస్‌టుడే

చెక్క నగిషీ.. 300 మందికిపైగా మహిళల జీవనోపాధి.. వారి చేతుల్లో రూపుదిద్దుకునే 150కిపైగా వస్తువులకు అంతర్జాతీయ గుర్తింపు.. అందుకే.. ఉదయగిరికే ప్రత్యేకమైన ఈ అద్భుత కళకు మరింత ప్రాచుర్యం దక్కేలా సర్కారు చర్యలు చేపట్టింది. భవిష్యత్తులోనూ వీరికి అవసరమైన కర్ర కొరత రాకుండా ప్రత్యేక ఉడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తోంది.

ఏయే కర్రలతో చేస్తారంటే..

నెర్ది, బిల్లనెర్ది, కలివి, వేప తదితర రకాల కలపతో వస్తువులు తయారు చేస్తారు. ఉదయగిరి ప్రాంతంలోని అడవితో పాటు సుదూర ప్రాంతాల నుంచి తెచ్చుకుంటారు. ఒకప్పుడు విస్తృతంగా దొరికిన ఈ కలప.. ఇప్పుడు దొరకడం సమస్యగా మారింది. దాంతో ఆర్డర్ల మేరకు నగిషీలు తయారు చేయలేకపోతున్నారు.

కొరత తీరేలా..

కలప కొరత నివారణకు.. చెక్క నగిషీ తయారీదారుల సమస్యకు పరిష్కారంగా ప్రభుత్వం ఉడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలోనే విశ్రాంత సీసీఎఫ్ జేఎస్ఎన్ మూర్తి, జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్‌బాషా తయారీదారులతో మాట్లాడారు. నెర్ది, బిల్లనెర్ది, వేప కలపను ఏడాదికి 24 సీఎంటీ(క్యూబిక్ మీటర్ల)ల మేర వినియోగిస్తున్నట్లు తెలుసుకున్నారు. ఆ మేరకు అడవుల్లో వృక్ష సంపదను పెంచి.. సరఫరా చేసేందుకు ఉడ్ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నారు. ఇది సాకారమైతే మరింత ప్రయోజనం చేకూరనుంది.

- దీనిపై డీఎఫ్‌వో మహబూబ్‌బాషా మాట్లాడుతూ. . ఉడ్ బ్యాంకు ఏర్పాటుకు ఈ నెలాఖరులోపు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నాం. కళాకారులకు అవసరమైన కలపకు సంబంధించిన వృక్షజాతులను పెంచేందుకు రానున్న వేసవిలో గింజలు సేకరిస్తాం అని అన్నారు.

నగర అందం.. దుర్గంధం

నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద మరమ్మతులు చేస్తున్నారు. మరోవైపు రోడ్డుపై మురుగు ప్రవాహం పారుతుంది. ఆత్మకూరు బస్టాండ్ నుంచి వచ్చే ప్రయాణికులు ఈ మురుగునీటిలో ముక్కులు మూసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. –ఈనాడు నెల్లూరు

ఎవరా నలుగురు?

బియ్యం స్వాహాపై పోలీసుల విచారణ

విచారణ జరుపుతున్న పోలీసులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి ఎంఎల్‌ఎస్ గోదాములో రేషన్ బియ్యం, ఇతర నిత్యావసరాల మాయం వెనకున్న పెద్దలెవరన్నది ఇంకా తేలలేదు. రూ.కోటికిపైగా విలువైన సరకులు పక్కదారి పట్టిన విషయం తెలిసిందే. పౌరసరఫరాలశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు గోదాములో పని చేసే ముగ్గురు ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులను వారం రోజుల కిందట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆ క్రమంలో వారు మరో నలుగురి పేర్లను వెల్లడించినట్లు సమాచారం.

ఉదయం నుంచి రాత్రి వరకు..

సివిల్ సప్లయిస్ గోదాములో బుధవారం ఉదయం పది గంటల నుంచి రాత్రి వరకు సీఐ వెంకట్రావు, ఎస్సై ఇంద్రసేనారెడ్డి విచారణ జరిపారు. ఉద్యోగులు, సిబ్బందిని ప్రశ్నించారు. కేసు ఎప్పటికి కొలిక్కి వస్తుందో? ఈ వ్యవహారంలో పెద్దలెవరు? గద్దలెవరో తేలాల్సి ఉంది.

పని చేయని ఫోన్లు..

ఆ నలుగురు రాత్రి వేళల్లో వచ్చి బియ్యం, ఇతర నిత్యావసర సరకులు తీసుకువెళ్లేవారని పోలీసుల అదుపులో ఉన్న ఉద్యోగులు చెప్పినట్లు తెలిసింది. కాకుంటే.. వారెవరన్నది వెలుగు చూడాల్సి ఉంది. ఈ స్వాహాలో కొందరు కడప జిల్లా వ్యక్తుల ప్రమేయం ఉందన్న సమాచారంతో.. పోలీసులు అక్కడికి కూడా వెళ్లి విచారించారు. కానీ, వారి ఆచూకీ లభించలేదని, ఫోన్లు సైతం పనిచేయడం లేదని తెలిసింది. ఇప్పటికీ స్పష్టత కొరవడిన నేపథ్యంలో ఈ కేసును సీఐడీకి అప్పగిస్తారన్న చర్చ కూడా స్థానికంగా వినిపిస్తోంది.

అదే తీరు.. ఏం మారలేదు

నాడు: కొన్నేళ్ల కిందట నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంగా.. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటు చేశారు. నిర్వహణ కొరవడి.. అనతికాలంలోనే అవి పాడై.. ఇన్నేళ్లు దిష్టిబొమ్మలుగా దర్శనమిచ్చాయి.

నేడు: ఎన్నో విమర్శలు.. ఇబ్బందుల అనంతరం.. తాజాగా తిరిగి రూ. 1.40 కోట్లు ఖర్చుపెట్టి.. ఏడు కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నళ్లను అందుబాటులోకి తెచ్చారు. ప్రారంభించి నెలన్నర కూడా కాలేదు. అప్పుడే చాలా చోట్ల వెలగని పరిస్థితి నెలకొంది.

న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

నెల్లూరు నగరాన్ని ట్రాఫిక్ చిక్కులు వీడటం లేదు. పైగా రోజు రోజుకు జటిలమవుతోంది. ఎట్టకేలకు మరోసారి వాహన రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించారు. గతంలో గాలికి వదిలేసిన సిగ్నళ్లను తొలగించి.. కొత్తగా రూ.కోటికిపైగా వెచ్చించి.. కనకమహల్, వీఆర్సీ సెంటర్, ఏసీ కూరగాయల మార్కెట్, పోలీసు కార్యాలయం కూడలి, రామలింగాపురం జంక్షన్, హరనాథపురం కూడలి, కేవీఆర్ పెట్రోల్ బంకు కూడళ్లలో ఏర్పాటు చేశారు. ప్రారంభంలో పర్వాలేదనిపించినా.. కొత్తవి కూడా పలు చోట్ల వెలగడం లేదు. .

అవగాహన అవసరం

ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నళ్లను అనుసరిస్తే కొంత వరకు ట్రాఫిక్ పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంది. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా చాలా రోజులు వదిలేయడంతో. . ఇప్పుడు అవి ఉన్నా.. లేనట్లే అన్నట్లు వాహనదారులు ముందుకు సాగుతున్నారు. ఈ పరిస్థితుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే మంచిదన్న మాట వినిపిస్తోంది. కాగా.. బుధవారం ఎస్పీ అజిత సౌత్, నార్త్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించడం నగరంలో పరిస్థితికి అద్దం పడుతోంది.

మద్రాసు బస్టాండు వద్ద పని చేయని ట్రాఫిక్ సిగ్నళ్లు

దారి తప్పారో బావిలోకే!

ఇదీ జాతీయ రహదారిపై బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో సర్వీసు రోడ్డులో ఉన్న బావి. దీని గోడ శిథిలమైంది. ఇక్కడ ఏమాత్రం ఆదమరుపుగా వెళ్లినా బావిలో పడడం ఖాయం. ఇక్కడి నుంచి చుట్టుపక్కల గ్రామాలకు నీటి సరఫరాకు ఏర్పాటు చేశారు. కనీసం గ్రిల్ కూడా ఏర్పాటుచేయలేదు.
–ఈనాడు నెల్లూరు

బడి నచ్చేలా.. భవిత మెచ్చేలా!

విద్యార్థినితో మాట్లాడుతూ.. యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు

ఇదీ సంగతి

సర్వే చేస్తున్న పాఠశాలలు: 2,527

భాగస్వాములవుతున్న విద్యార్థులు: 1,64,791

పాల్గొంటున్న సీఆర్‌ఎంటీలు: 215

పాఠశాల క్లస్టర్లు: 136

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: మీ పాఠశాలకు ప్రహరీ ఉందా? ప్రవేశద్వారం బాగుందా? మధ్యాహ్న భోజనం ఎక్కడ వండుతున్నారు? వంటశాల వద్ద పరిసరాల శుభ్రత పాటిస్తున్నారా? మరుగుదొడ్లు, వాష్ బేసిన్ అందుబాటులో ఉన్నాయా?- విద్యాలయాల్లో సదుపాయాలు, సమస్యలపై ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో భాగంగా అడుగుతున్న ప్రశ్నలివి. సమగ్రశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సీఆర్‌ఎంటీల ద్వారా ప్రత్యేక యాప్‌లో 111 అంశాలకు సంబంధించి జరుగుతున్న ఈ సర్వే మండల, ప్రజా పరిషత్తు, ఎయిడెడ్, గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల్లో ముమ్మరంగా సాగుతోంది. వివరాలు తెలుసుకోవడంతో పాటు పాఠశాలలనూ పరిశీలిస్తున్నారు. వెల్లడైన అంశాలను ప్రభుత్వానికి నివేదించి.. పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారని.. సమస్యలు ఎక్కువగా ఉన్న బడులకు ప్రాధాన్యం కల్పిస్తారని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. దీనిపై సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఏపీసీ మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా ప్రక్రియ పూర్తి చేసి.. ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

పరిశీలిస్తున్నవి...

- గ్రీన్ చాక్‌బోర్డులు, బల్లలు, కుర్చీలు, వ్యర్థాల నిర్వహణ, బడితోట, ఆర్వోప్లాంట్ పనితీరు, మైదానాలు, ప్రమాదకర కట్టడాలు, గుంతలు, విద్యుత్తు పరికరాల పనితీరును పరిశీలిస్తున్నారు.
- పాఠశాల గదుల్లో వెలుతురు, సరిపడా ఫ్యాన్లు ఉన్నాయా? స్విచ్ బోర్డులు ఎంత ఎత్తులో ఉన్నాయి వంటి అంశాలపై ఆరా తీస్తున్నారు.
- పరీక్షల నిర్వహణ, అదనపు తరగతులు, దూర ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థుల కోసం తీసుకుంటున్న చర్యలు గమనిస్తున్నారు.

(c) eenadu

రెండేళ్లుగా పట్టించుకోరా..!

పొదలకూరు మండలం మర్రిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి రెండేళ్ల క్రితం రూ.13 లక్షలు మంజూరయ్యాయి. అందులో కొంత నిధులతో పునాదులు నిర్మించారు. తరువాత నిధులు నిలిచి పోవడంతో మంజూరైన సుమారు వంద బస్తాల సిమెంటు గడ్డకట్టి పోయింది. ఇనుప సామగ్రి తుప్పు పడుతోంది. విద్యార్థులకు ఉన్న గది ధ్వంసంచేశారు. అక్కడ కొత్త భవనం నిర్మించక పోవడంతో కమ్యూనిటీ హాల్లో ప్రస్తుతం తరగతులు నిర్వహిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

మురుగుకూపంలో బడి.. వ్యాధులతో అలజడి

కోవూరు మండలం పడుగుపాడులోని కేఆర్ నగర్‌లో ప్రభుత్వ మోడల్ స్కూల్ చుట్టూ మురుగు నీరు చేరింది. విద్యార్థులు మురుగు కూపంలోని దుర్వాసనతో పాటు దోమల బెడదతో వ్యాధుల బారిన పడుతున్నారు. పంచాయతీ సిబ్బందికి, మండల విద్యాశాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

బుచ్చిలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు రెండో రోజు బుధవారం హోరాహోరీగా జరిగాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పాల్గొనేందుకు జట్లు వచ్చాయి. తిలకించేందుకు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు తరలివచ్చారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

తిరుపతి జిల్లాలో కలపొద్దని నిరసన

కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కాకుండా నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ ఐకాస సభ్యులు బుధవారం రాజుపాలెం వద్ద పెన్నానదిలో జలదీక్ష నిర్వహించారు. సోమశిల నుంచి మమ్మల్ని వేరుచేయొద్దని వేడుకున్నారు. ప్రభుత్వం పునరాలోచన చేయాలని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కలువాయి

ప్రతి గ్రామసభలో 25కు పైగా రెవెన్యూ సమస్యలపై వినతులు

సంగం, బుచ్చి, న్యూస్‌టుడే: ప్రతి గ్రామసభలో 25కు పైగా రెవెన్యూ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని జిల్లా సంయుక్త పాలనాధికారి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. చెర్లోవంగల్లులో జరిగిన గ్రామ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసుకొని తహసీల్దారు సోమ్లానాయక్‌తో చర్చించి సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ భూసంబంధిత సమస్యలతో ప్రజలు పెద్ద ఎత్తున ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి వస్తూ, వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని, ఈ ఇబ్బందులు అధిగమించేందుకు జిల్లా పాలనాధికారి నూతన విధానం ప్రవేశపెట్టారన్నారు. ఒక గ్రామంలో సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించేలా, నాలుగు దఫాలుగా రెవెన్యూ సిబ్బంది అక్కడికి వెళ్లి చర్యలు చేపడతారన్నారు. సాదా బైనామా వినతులను వెంటనే పరిష్కరించాలని, జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్లకు సూచనలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో షాలెట్, సర్పంచి రామయ్య, ఆలయ పాలకమండలి అధ్యక్షుడు రఘురామయ్య, రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు. ● బుచ్చిలో గ్రీవెన్స్‌లో ఇచ్చిన భూసమస్య ఫిర్యాదుపై జేసీ వెంకటేశ్వర్లు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు.

చెర్లోవంగల్లులో వినతి పత్రం పరిశీలిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

రోడ్లు ఛిద్రం.. ప్రయాణికులకు నరకం

పల్లెలు ప్రగతికి పట్టుకొమ్మలు.. గ్రామీణ ప్రాంతాల్లో అనుసంధాన మార్గాలు అధ్వానంగా మారడంతో నిత్యం వాహనదారులు అవస్థలు పడుతున్నారు.. కొన్నేళ్లుగా మరమ్మతులు చేయక పోవడంతో ప్రమాదకరంగా మారి, అధికారులు నిర్లక్ష్యానికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి.. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి, నెల్లూరు రూరల్, ఉదయగిరి నియోజకవర్గాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. వాటిని బాగు చేయాలని ప్రజలు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, కోవూరు, పొదలకూరు రూరల్, మనుబోలు, తోటపల్లిగూడూరు, సైదాపురం, రాపూరు

● కోవూరు, కొడవలూరు, బుచ్చి, విడవలూరు, ఇందుకూరుపేట మండలాల్లో గత వైకాపా ప్రభుత్వం రోడ్ల నిర్వహణ పూర్తిగా విస్మరించింది. దీంతో రోడ్లు గుంతలు పడి రూపు కోల్పోయాయి. వేగూరు, పోతిరెడ్డిపాళెం, ఇనమడుగు, పడుగుపాడు, నార్త్‌రాజుపాళెం, గండవరం, ఊటుకూరు, కొత్తూరు, పల్లిపాడు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు ఛిద్రమయ్యాయి. విడవలూరు మండలం వావిళ్లలో రూ.90 లక్షల నిధులు మంజూరైనా రోడ్డు సగం వేసి వదిలేశారు. వావిళ్ల- విడవలూరు మార్గంలో రోడ్డు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.

● కొత్తకోడూరు, పాతకోడూరు, పాతపాలెం, వెంకన్నపాలెం గ్రామాల్లోకి వెళ్లే రోడ్లు గుంతలుగా మారాయి. కోడూరు బీచ్ రోడ్డు పనులు ప్రారంభించి వదిలేశారు. వరిగొండ, నరుకూరు సమీపంలో ర.భ రోడ్లలో గుంతలు పడినా అధికారులు కనీసం మరమ్మతులు చేయలేదు.

టి.పి.గూడూరు: వెంకన్నపాలెం వెళ్లే రోడ్డు దుస్థితి

● రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కలువాయి నుంచి తెలుగురాయపురం మీదుగా చేజర్ల వెళ్లే రోడ్డు అడుగుకో గుంత ఏర్పడింది. రాపూరు సమీపంలోని పంగిలి రోడ్డు ధ్వంసమైంది. వీరాయపాళెం రోడ్డు పదేళ్లుగా అసంపూర్తిగా ఉంది. కోటూరుపాడు రోడ్డు అధ్వానంగా ఉంది. సైదాపురం మండలంలో జావలాపురం, చాగణం, రాజుపాళెం, మొలకలపూండ్ల, దేవరవేమూరు, చెర్లోపల్లి, పోతేగుంట గ్రామాలకు వెళ్లే రోడ్లు బాగా లేవని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

పొదలకూరు, వెంకటాచలం, మనుబోలు, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండలాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడ్డాయి. వెంకటాచలం, కసుమూరు, ముత్తుకూరు, మామిడిపూడి, గోపాలపురం, తాళ్లపూడి మార్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. జెన్‌కో సమీప గ్రామాలతో కృష్ణపట్నం, ముత్తుకూరులోని బీసీ కాలనీ రోడ్లపై వెళ్లాలంటే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మనుబోలు మండలంలోని అక్కంపేట, కాగితాలపూరు, లక్ష్మీనరసింహపురం, కట్టువపల్లి, బండేపల్లి, పిడూరు, కొమ్మలపూడి తదితర గ్రామాల్లో రోడ్లు కంకర లేచి గుంతలు ఏర్పడ్డాయి.

పిడూరు వెళ్లే రహదారి గుంతలమయం

● పొదలకూరు- కలువాయి మార్గంలోని కనపర్తి ప్రధాన రోడ్డు నుంచి మూడు కిలో మీటర్ల రోడ్డు మొత్తం కంకర తేలి గుంతలు ఏర్పడడంతో గ్రామస్థులు నరకయాతన పడుతున్నారు. గత పాలనలో నూతన రోడ్డు మంజూరు కాగా గుత్తేదారు రోడ్డును పూర్తిగా తవ్వేసి వదిలేశారు. రెండేళ్లుగా వాహనదారులు ఆ మార్గంలో వెళ్లాలంటే జంకుతున్నారు.

కంకర తేలిన కనపర్తి రోడ్డు

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు శ్రీవారి ప్రసాదాలు అందిస్తున్న ఎంపీ

ఉపరాష్ట్రపతితో ఎంపీ వేమిరెడ్డి భేటీ

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. శ్రీవారి ప్రసాదాలు అందించారు. అలాగే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట సమీపంలో జాతీయ రహదారిపై అండర్‌పాస్ ఏర్పాటుచేయాలని కోరారు. రామాయపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు రోడ్డు కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు.

20న జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన ఈ నెల 20వ తేదీన ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థలో నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు జిల్లా వ్యాప్తంగా 114 ప్రదర్శనలు ఎంపికయ్యాయని వివరించారు. ఇందులో విజేతలను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు పంపుతామన్నారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to toilets in garage at Bus Depot Narsipatnam, Anakapalli District. 2. Raising of flooring of DM's office, rest room, cargo section, Controller room & STI office in Bus Station at Ponnuru, Guntur District. 3. Providing CC Pavement to Drive way yard from security room to all structures of Garage in Bus Depot at Udayagiri, SPSR Nellore District. 4. Providing Cement Concrete Pavement to the drive way from Garage to Washing Platform in Bus Depot at Rayachoti, Annamayya District. 5. Construction of RCC Drain and Slab Culvert infront of new Bus Station at Proddaturu, YSR Kadapa District. 6. Relaying of damaged CC Pavement to the balance drive way and yard in Bus Station at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 22.12.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 29.12.2025, 4.00 PM. Further details: Ph. No. 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 21/CCE/APSRTC/2025-26, Dt.15.12.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
नेल्लूर ब्रांच... నెల్లూరు బ్రాంచి, మెంట సుబ్బరాయుడు ఎన్‌క్లేవ్, బృందావనం, నెల్లూరు-524001, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0861-2326564 & 2323269

సవరణ

సాంకేతిక కారణాల దృష్ట్యా, మా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెల్లూరు శాఖ ద్వారా M/s.D.R పౌల్ట్రీ ఫామ్, కుమారి దేవరకొండ ఝాన్సీ లక్ష్మీబాయ్ (ప్రొప్రయిటర్) & శ్రీమతి బదనపూరి విజయలక్ష్మి (హామీదారు-1) & శ్రీ దేవరకొండ నాగరాజు (హామీదారు-2) లకు చెందిన ఆస్తులను 03-01-2026 తేదీన ఇ-వేలం నిర్వహించడం కోసం 16-12-2025 తేదీన జారీచేయబడి, 17-12-2025 తేదీన ఈ దినపత్రికలో ప్రచురించబడిన ఇ-వేలం విక్రయ నోటీసు ఉపసంహరించుకోబడినది. ఈ సమాచారం పైన పేర్కొన్న రుణగ్రహీతలు, హామీదారులు మరియు సాధారణ ప్రజల సమాచారం కోసం తెలియజేయడమైనది.

తేది: 17.12.2025, ప్రదేశము: నెల్లూరు సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు
రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి శ్రీ బట్టా వెంకట నిలయ్ కుమార్ (ఋణగ్రహీత బట్టా వెంకట సుజాత, భర్త: లేటు ప్రసాదరావు యొక్క చట్టపరమైన వారసుడు) మరియు హామీదారు: శ్రీ బట్టా వెంకట నిలయ్ కుమార్ వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. 29,51,551.87 (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల యాభై ఒక వేయి ఐదు వందల యాభై ఒక్క రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే) మొత్తంను సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది 10.10.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది 16.12.2025న స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్ (0628) వారికి తేది 15.12.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.30,17,032.87 (అక్షరాల ముప్పై లక్షల పదిహేడు వేల ముప్పై రెండు రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
యస్‌పియస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గుడిపల్లిపాడు మజరా నారాయణరెడ్డిపేట గ్రామం, పట్టా నెం. 409, సర్వే నెంలు. 348/2, 347, 346/2, 345, 346 లో విస్తీర్ణం ఎ. 3.25 సెంట్లు భూమి, ప్రస్తుతం సబ్-డివిజన్ ప్రకారం సర్వే నెంలు. 346/2-ఎ లో విస్తీర్ణం ఎ. 0.75 సెంట్లు, సర్వే నెం. 346/2-B లో విస్తీర్ణం ఎ. 2.03 సెంట్లు, సర్వే నెం. 346/2-C లో విస్తీర్ణం ఎ. 0.13 సెంట్లు, సర్వే నెం. 347-1 లో విస్తీర్ణం ఎ. 0.34 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ. 3.25 సెంట్లు మరియు సర్వే నివేదిక ప్రకారం సర్వే నెం. 346/2-A లేఅవుట్ ప్లాన్ శ్రీ లేఅవుట్ ఎక్స్‌టెన్షన్ అను పేరు మరియు స్టైల్ నందు ఇంటి ప్లాట్స్‌లో పక్కపక్కనే ఉన్న భూమిలో ప్లాట్ నెం. 21 లోని 17.36 అంకణములు లేదా 138.88 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపున 10.42 అంకణములు లేదా 83.36 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ 720 చ॥అ॥ల ఆర్‌సిసి ఇల్లు కలదు. హద్దులు: తూర్పు: ఈ ప్లాట్‌లో మిగిలిన స్థలం రామిరెడ్డి కీర్తికి చెందినది, ఇంటి ప్రహరీ గోడ, ఈ దిశలో 25'-00" కొలతలు, దక్షిణం: చకిరాల శేషయ్య స్థలానికి ఆనుకుని ఉన్న ఈ ఆస్తి యొక్క ఇంటి ప్రహరీ గోడ, ఈ దిశలో 30'-00" కొలతలు, పడమర: 30 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, ఈ దిశలో 25'-00" కొలతలు, ఉత్తరం: ప్లాట్ నెంబర్ 22 లో ఇంటి ప్రహరీ గోడ, ఈ దిశలో 30'-00" కొలతలు.
ఈ హద్దుల లోపల 10.42 అంకణములు లేదా 83.36 చ॥గ॥ల స్థలం నందు అందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 720 చ॥అ॥ల ఆర్‌సిసి ఇల్లు అన్ని అనుషంగిక హక్కులుతో కలదు.

తేది: 16.12.2025, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మాట్లాడుతున్న జేడీఏ సత్యవాణి

తొమ్మిది వేల టన్నుల యూరియా దిగుమతి

పొదలకూరు, న్యూస్‌టుడే: జిల్లా రైతులకు యూరియా కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నెలాఖరులోగా మరో తొమ్మిది వేల టన్నుల యూరియా దిగుమతి అవుతోందని జేడీఏ సత్యవాణి అన్నారు. బుధవారం పొదలకూరు మండలం బిరదవోలులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జేడీఏ మాట్లాడుతూ రైతులు అధిక రసాయన ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలన్నారు. సాగు ఖర్చులు తగ్గించి ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవాలని కోరారు. వరి బీమా ఎకరాకు రూ.168 ప్రీమియం చెల్లిస్తే రూ.42,000 పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏ శివనాయక్, నర్సోజిరావు, పీఏసీఎస్ ఛైర్మన్ మస్తాన్ బాబు, రైతు సంఘం నాయకులు వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

యథావిధిగా కొనసాగించండి

రాపూరు : రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను తిరుపతి జిల్లాలో కాకుండా జిల్లాలోనే కొనసాగేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు పలువురు భాజపా నాయకులు వినతిపత్రం అందజేశారు. బుధవారం విజయవాడలోని స్వర్ణభారత్ ట్రస్టులో కలిసి తిరుపతి జిల్లాలో కలిపితే జరిగే నష్టాలను భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు ఆయనకు వివరించారు.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు వినతిపత్రం ఇస్తున్న భాజపా నాయకులు

విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే పీఎం కిసాన్‌కు అర్హత

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే పీఎం కిసాన్ పథకానికి అర్హులని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లాలో పీఎం కిసాన్ పథకానికి 1,66,910 మంది అర్హులుగా ఉన్నారన్నారు. రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) చేసుకుంటే కేంద్ర- రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి పొందవచ్చని తెలిపారు.

సింహపురి సొగసరి.. అందాల కిరీట ధారి

అందాల పోటీల్లో సింహపురి భామలు మెరిశారు. విజయవాడలో ఇటీవల జరిగిన మిస్ ఆంధ్రప్రదేశ్ పోటీల్లో నగరానికి చెందిన ఇద్దరు భామలు విజేతలుగా నిలిచారు. అఖిలరెడ్డి, వర్షిక ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరితో పాటు తిరుపతికి చెందిన హర్షిత రెండో రన్నర్ స్థానం సాధించింది. వీరికి నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న ఓ కల్యాణమండపంలో బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి, సినీదర్శకుడు సతీష్ అడ్డాల పాల్గొని విజేతలుగా నిలిచిన యువతులను అభినందించారు. – నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే

స్థానిక పంటలే ముడి సరకులు.. మహిళాభివృద్ధికి అడుగులు

ముఖాముఖి

వ్యవసాయ, ఉద్యాన, పాడి పరిశ్రమల నుంచి వచ్చే ఉత్పత్తులతో విలువ ఆధారిత పదార్థాలను తయారు చేసేలా మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు డీఆర్డీఏ పీడీ నాగరాజకుమారి అన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె 'న్యూస్‌టుడే'కి వివరించారు.

న్యూస్‌టుడే, చేజర్ల

జిల్లాలో స్థానికంగా లభించే నిమ్మ, బత్తాయి, అరటి, ఇతర పండ్లు, పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి వాటిని సోలార్ డ్రయర్ల ద్వారా ఎండబెట్టి విలువ ఆధారిత పదార్థాలు తయారు చేసేలా స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇస్తాం. ఇప్పటికే కలువాయి మండలం చిన్న గోపవరంలో శిక్షణ ఇచ్చి సోలార్ డ్రయర్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయించాం. నిమ్మ ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. ఇందుకూరుపేటలో అరటి నారతో సంచుల తయారీపై తర్ఫీదు ఇచ్చి రాయితీపై యంత్రం సమకూర్చాం. మండలానికి ఓ మోడల్ ప్రాసెసింగ్ యూనిటు ఏర్పాటు చేయనున్నాం.

రుణాలు అందజేత

పీఎంఎఫ్ఎంఈ పథకం కింద చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు మహిళలకు రూ.అయిదు లక్షల నుంచి రూ.రెండు కోట్ల వరకు రుణాలు అందుతాయి.

ఓఎన్‌డీసీ ద్వారా మార్కెటింగ్

మహిళలు తయారు చేసే ఉత్పత్తులను గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో ఓఎన్‌డీసీ(ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) ద్వారా ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పిస్తాం. పసుపు కొమ్ములు, మిరపకాయలు, పప్పుధాన్యాలు సేకరించి తక్కువ ధరకు విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. నాణ్యమైన ఆహార ఉత్పత్తులు ప్రజలకు అందిస్తూ విపణిలో స్థానం సంపాదించుకునేందుకు అవకాశం కల్పిస్తాం.

స్వయం ఉపాధి కల్పన..

కుట్టు, ఎంబ్రాయిడరీ, ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉపాధి కల్పించేందుకు బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు, ఎఫ్‌పీవో సహకారంతో మండలస్థాయిలో ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రాంతాన్ని బట్టి అనువైన యూనిట్లు ఏర్పాటుకు బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తాం. ఇప్పటికే చేజర్లలో 35 మందికి ఎంబ్రాయిడరీపై శిక్షణ ఇప్పిస్తున్నాం. త్వరలో రుణాలు అందించి యూనిట్ ఏర్పాటు చేయిస్తాం.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 12,700
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,01,600
వెండి గ్రాము :	రూ. 209. 80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	143
లేయర్	122
బ్రాయిలర్స్	254
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	280
లేయర్ మాంసం	207

ఛైర్మన్, ఈవోలతో దాత లక్ష్మీనరసయ్య చౌదరి, కుటుంబ సభ్యులు

దుర్గగుడికి రూ.10.13 లక్షల విలువైన కంప్యూటర్లు, ప్రింటర్లు బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గమ్మ భక్తుల ఆన్‌లైన్ సేవల కోసం వరికుంటపాడు మండలం తూర్పు రొంపిచర్ల గ్రామానికి చెందిన దాత తూండ్ల లక్ష్మీనరసయ్య చౌదరి రూ.10.13 లక్షల విలువ చేసే కంప్యూటర్లు, ప్రింటర్లను బుధవారం విరాళంగా అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వాటిని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ సమక్షంలో దాత కుటుంబ సభ్యులు అప్పగించారు. ఈసందర్భంగా ఛైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు దేవాలయాల్లో భక్తులకు పారదర్శకంగా సేవలు అందించడానికి ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారన్నారు. దాతలు కూడా స్పందిస్తూ లక్ష్మీనరసయ్య చౌదరి కంప్యూటర్లు విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయమన్నారు.

మనుబోలులో బాలికకు స్క్రబ్ టైఫస్

మనుబోలు, న్యూస్‌టుడే : మనుబోలు మండలంలోని గిరిజనకాలనీకి చెందిన ఏడో తరగతి చదువుతున్న బాలికకు స్క్రబ్ టైఫస్ వచ్చింది. కొన్ని రోజులుగా బాలిక తీవ్ర జ్వరంతో అనారోగ్యానికి గురైంది. దాంతో ఆమెను తల్లిదండ్రులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించారు. ఎంతకూ జ్వరం తగ్గకపోవడంతో తిరుపతి జిల్లా గూడూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడ రక్తపరీక్షలు నిర్వహించిన వైద్యులు స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా నిర్ధారించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. మరో రెండు గ్రామాల్లో ఇద్దరు పిల్లలకు వచ్చినట్లు సమాచారం. దీనిపై స్థానిక పీహెచ్‌సీ వైద్యుల వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

విద్యార్థినికి ధ్రువపత్రం అందజేస్తున్న వీసీ

రిపబ్లిక్ డే పరేడ్‌కు వీఎస్‌యూ విద్యార్థిని ఎంపిక

వెంకటాచలం, న్యూస్‌టుడే: దిల్లీలో వచ్చే ఏడాది జనవరి 26న జరగనున్న రిపబ్లిక్ డే పరేడ్‌కు వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ స్నేహ భావన ఎంపికయ్యారు. సదరు విద్యార్థినిని గురువారం వీసీ శ్రీనివాసరావు అభినందించారు. ప్రతిష్ఠాత్మకమైన జాతీయ స్థాయి పరేడ్‌కు ఏటా వీఎస్‌యూ విద్యార్థులు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. వాలంటీర్లు వీఎస్‌యూ ఖ్యాతిని పెంచుతున్నారని ప్రశంసించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు
రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె.నగర్, నెల్లూరు-4.
ఫోన్: 0861-2326707, మొబైల్: 9440905330

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద ఆస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 20.01.2026న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: తేది. 20.01.2026, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 19.01.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, మొగిలిచెర్ల బ్రాంచ్ (1828), ఫోన్: 98531 21834

1. ఋణగ్రహీత(లు): శ్రీమతి చంద్ర అశ్విని, బకాయి మొత్తం: తేది.15.12.2025 నాటికి రూ.10,84,176.12/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ప్రకాశం జిల్లా (జిల్లా పునర్వ్యవస్థీకరణ తర్వాత ఇప్పుడు నెల్లూరు జిల్లా), లింగసముద్రం మండలం, పెంట్రాల గ్రామం, హెచ్.నెం. 1-29, సర్వే నెం. 32/2 లో శ్రీ చంద్ర అశ్విని, భర్త: అబ్బాయ్య పేరున గల 200 చ॥గ॥ విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఇల్లు యావత్తు ఆస్తి, హద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు 15'.00, పడమర: చంద్ర అన్నపూర్ణమ్మ యొక్క స్థలం, దక్షిణం: కిలారి శ్రీనివాసులు, ఉత్తరం: చంద్ర చెందయ్య యొక్క ఇల్లు. ఈ నాలుగు హద్దులు మధ్యలోని 200 చ॥గ॥ ఇంటి స్థలంతో అందులోని ఆర్‌సిసి స్లాబ్ బిల్డింగ్.
రిజర్వు ధర: రూ. 4.75 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ.0.48 లక్షలు

కెనరా బ్యాంక్, లింగసముద్రం బ్రాంచ్ (0889), ఫోన్: 77801 31515

2. ఋణగ్రహీత(లు): శ్రీ దబ్బుగొట్టు మాధవ మరియు శ్రీమతి మద్దులూరి రోహిణీ దేవి (సహ-ఋణగ్రహీత).
బకాయి మొత్తం: తేది.15.12.2025 నాటికి రూ.11,50,765.93/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ప్రకాశం జిల్లా (ఇప్పుడు నెల్లూరు జిల్లా), మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్ జిల్లా, లింగసముద్రం మండలం, యర్రారెడ్డిపాలెం పంచాయితీ, జంగంరెడ్డి కండ్రిక గ్రామం, గ్రామకంఠం, ఎస్. నెం.79/1 నందు మొత్తం 373 3/9 చ॥గ॥ లేదా 3360 చ॥అ॥ విస్తీర్ణంలోని యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: దబ్బుగుంట వరలక్ష్మమ్మ స్థలం, పడమర: దబ్బుగుంట మాధవ ఇల్లు, ఉత్తరం: దబ్బుగుంట వరలక్ష్మమ్మ స్థలం. ఈ హద్దులలో 3360 చ॥అ॥ల లేదా 373 3/9 చ॥గ॥ల ఖాళీ ఇంటి స్థలం అన్ని అనుషంగిక హక్కులతో సహా యావత్తు.
రిజర్వు ధర: రూ. 6.70 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ.0.67 లక్షలు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, నెల్లూరు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 16.12.2025, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

డ్యాం గేట్లను పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

హెడ్ రెగ్యులేటర్ వద్ద లోపాలు సరిచేస్తాం

రాపూరు, న్యూస్‌టుడే: కండలేరు హెడ్‌రెగ్యులేటర్ వద్ద నెలకొన్న సాంకేతికపరమైన సమస్యలకు నిధులు మంజూరు చేయించి లోటుపాట్లను సరిచేస్తామని ఇంజినీరింగ్ నిపుణుల కమిటీ పేర్కొంది. బుధవారం కండలేరు జలాశయాన్ని సందర్శించి కండలేరు ప్రధాన హెడ్‌రెగ్యులేటర్‌తో పాటు స్పిల్‌వే, లోలెవెల్ స్లూయిస్ తదితర ప్రాంతాలను సందర్శించి వాటి స్థితిగతులపై స్థానిక ఇంజినీర్లతో చర్చించారు. జలాశయంలో నీటి సామర్థ్యం తగ్గాక పనులు చేపడతామని నిపుణుల కమిటీ పేర్కొంది. కండలేరులో 60 టీఎంసీలు ఉండడంతో డ్యాం పటిష్ఠతపై ఆరా తీశారు. క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ శారద, ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు పరిశీలించగా కండలేరు ఈఈ బి.గజేంద్రరెడ్డి, డీఈ నాగేంద్రబాబు, కండలేరు ఏఈఈ అనిల్‌కుమార్ తదితరులున్నారు.

ఫార్మసిస్టు లేక.. రోగులకు వెత

పొదలకూరు సీహెచ్‌సీలో ఫార్మసిస్ట్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి ఫార్మసిస్టు గూడూరుకు బదిలీ కాగా నెల రోజులుగా ఓపీ సిబ్బంది లేదా సెక్యూరిటీ సిబ్బంది మందులిస్తున్నారని రోగులు వాపోతున్నారు. సూపరింటెండెంట్ ప్రసాద్‌ను వివరణ కోరేందుకు సంప్రదించినా అందుబాటులోకి రాలేదు. ఉన్నతాధికారులు స్పందించి ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

EENADU Classifieds

TO LET
COMMERCIAL

నెల్లూరు పద్మావతి సెంటర్ మెయిన్ రోడ్డులో 1st Floor, 1250 Sft,3 ఫేస్ స్ట్రాంగ్‌రూమ్ అన్ని వసతులతో బాడుగకు. ✆ 94928 68519, 99630 50661

JOBS

నెల్లూరు హాల్‌మార్క్ సెంటర్‌లో B.Sc కెమిస్ట్రీ చదివిన M/F కావలెను. టైమింగ్స్: 10am to 9pm ఆసక్తి గలవారు రెజ్యూమ్ వాట్సాప్ చేయండి. 9030313333

ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట (డేవిస్‌పేట) నెల్లూరు. ✆ 91005 74129, 76759 74297

లాజిస్టిక్ సంస్థ నందు పనిచేయుటకు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానం కలిగినవారు కావలెను. ప్యాకేజీ 3,00,000/- సంవత్సరం + ప్రావిడెంట్ ఫండ్, ఆఫీస్. తడ, తిరుపతిజిల్లా. ✆ 94400 13262, 94408 29015.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

అర్హులకు భూ హక్కులు కల్పించాలి

జలదంకి, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న వారికి భూ యాజమాన్య హక్కులు కల్పించాలని వేములపాడు బీసీ కాలనీ వాసులు తహసీల్దార్ ఎస్.సీతా మహాలక్ష్మిని కోరారు. బుధవారం గ్రామ మాజీ సర్పంచి మద్దూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వచ్చిన కార్యాలయానికి వచ్చి వినతి పత్రం ఇచ్చారు. భూములను గత కొన్నేళ్లుగా సాగు చేసుకుని జీవిస్తున్నామన్నారు. ఇటీవల కొందరు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని విచారణ చేసి అర్హులైన పేదలకు భూ యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు ఎం.తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యను తెలుపుతున్న ప్రజలు

ఆక్రమణలకు గురికాకుండా చర్యలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం కళాశాల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు స్పందిస్తూ కళాశాలకు దాతలు పది ఎకరాల భూమిని కళాశాలకు ఇచ్చారని..అది ఆక్రమణలకు గురవుతుందని తెలిపారు. తహసీల్దార్ స్పందిస్తూ త్వరలోనే సర్వే చేయించి హద్దులు చూపిస్తామని హామీ ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి: 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి: 80085 73944

సమస్య: కావలి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్ రోగులకు పౌష్టికాహారం అందజేయడం లేదు. – రోగి కుటుంబీకులు

సమాధానం: ఈ విషయం నా దృష్టికి వచ్చింది. వెంటనే పరిశీలించి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం. – ఉషాబాల, సూపరింటెండెంట్, – న్యూస్‌టుడే, కావలి

? స్థానిక అర్ధవీధి కల్యాణ మండపం ముందు రహదారి గోతులతో నిండి ఉంది. పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – జి.భానుప్రకాశ్, స్థానికుడు

✓ తాత్కాలికంగా గ్రావెల్‌తో సరిచేసే విధంగా చర్యలు తీసుకుంటాము. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, గుడ్లూరు

పోటీలో రాణించి.. విజేతలుగా నిలిచి

కావలి, కందుకూరు పట్టణాల్లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కావలి, కందుకూరు

● కావలిలోని నలంద కాన్సెప్ట్ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించగా డి.రణరామ్, ఎస్.దక్షాయణి, టి.జ్యోతిర్మయులు విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

● కావలి కాకతీయ పాఠశాలలో జరిగిన పోటీలో విద్యార్థులు ఏ శాలిని, కేవీ శ్రీస్తుతి, ఆర్ శ్రీసాయిహర్షవర్ధన్ విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ షైరాజ్ బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్

● కందుకూరు పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాలలో జరిగిన పోటీలో సీహెచ్.నాగవెంకట కౌశిక్, ఎ.లక్ష్మీనారాయణ, ఎ.యోనా విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల హెచ్ఎం నరసింహమూర్తి, ఉపాధ్యాయులు రమణయ్య, ప్రసాద్, ప్రతాప్ రెడ్డి బహుమతులు అందజేశారు.

బహుమతులిస్తున్న బాలురోన్నత పాఠశాల ఉపాధ్యాయులు

● కందుకూరు పట్టణంలోని శ్రీ గౌతమ్ పాఠశాలలో పోటీలు నిర్వహించగా.. యనమల గణేష్, కె.పూరిజగన్నాథ్, జి.హర్షశ్రీజ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ ఎం.మాలకొండయ్య, ఉపాధ్యాయులు పి.శ్రీనివాసులు, జి.శ్రీనివాసులరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, బ్రహ్మారెడ్డి బహుమతులు అందజేశారు.

బహుమతులిస్తున్న శ్రీ గౌతమ్ పాఠశాల ఉపాధ్యాయులు

ప్లాస్టిక్ భూతం.. పర్యావరణ విఘాతం

న్యూస్‌టుడే, కావలి

ప్రజారోగ్యం, పర్యావరణ సమతుల్యతను పరిరక్షించేందుకు తక్కువ పరిమాణం కలిగిన ప్లాస్టిక్ వస్తువులు, కవర్లపై నిషేధం ఉన్నా.. క్షేత్ర స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ఇష్టానుసారం వినియోగిస్తున్నారు. కావలిలో పలు జాతీయ ప్రదేశాలు, కాలువలు, పట్టణ సరిహద్దులతోపాటు డంపింగ్‌యార్డులంతటా ప్లాస్టిక్ గుట్టలే కనిపిస్తున్నాయి. కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా మారుతున్నాయి.

నిషేధం ఉన్నా..: కేంద్ర ప్రభుత్వం 2022 డిసెంబరు 31 నుంచి 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్ల వినియోగం, తయారీ, దిగుమతులపై నిషేధాన్ని అమలుకు తెచ్చింది. కొన్నాళ్లపాటు, పురపాలక యంత్రాంగం, సచివాలయాల్లో ఉండే ఆరోగ్య సిబ్బంది హడావుడి చేశారు. పలు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల బండిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారులకు రూ.రెండు వేల నుంచి రూ.మూడు వేల వరకు జరిమానాలు విధించారు. నాడు స్వాధీనం చేసుకున్న కవర్లను తొలుత పురపాలక సంఘం కార్యాలయానికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఆ తర్వాత వారే ఇతర వ్యాపారులకు అమ్ముకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం పురపాలక పరిధిలో ఎక్కడా తనిఖీలు కనిపించడం లేదు. కవర్, ప్లాస్టిక్ బ్యాగ్ మందం, తయారీదారు వివరాలు బార్‌కోడ్ లేదా క్యూఆర్ కోడ్ రూపంలో వాటిపై ముద్రించాల్సి ఉన్నా.. ఎక్కడా ఆ వివరాలు కవర్లపై కనిపించడం లేదు.

12 శాతం వరకు..: కావలి పురపాలకం అంతటా సేకరిస్తున్న చెత్తరాశి పట్టణ శివారులోని మద్దూరుపాడు వెళ్లే మార్గంలో ఉన్న పాత కంపోస్టుయార్డుకు తరలిస్తున్నారు. అక్కడ తడి చెత్తను వేరు చేసిన అనంతరం మిగిలిన వ్యర్థాలన్నీ మండలంలోని మన్నంగిదిన్నె వద్ద కొత్త యార్డుకు తరలిస్తూ బయోమైనింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. కాగా మొత్తం వ్యర్థాల్లో దాదాపు 12శాతం పైనే వరకు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ఉంటున్నాయి.

పెండెంకూడలి వద్ద ప్లాస్టిక్‌తో నిండిపోయిన మేజర్ డ్రెయిన్

తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటాం

ఐజీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, కావలి పురపాలకం

వ్యాపారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూనే ఉన్నాం. దుకాణాల్లో మరోసారి తనిఖీలు చేస్తాం. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వినియోగం, తయారు చేయడం వంటివి చేస్తే చర్యలు తీసుకుంటాం. ప్రజల్లోనూ ఈ విషయమై మార్పు కనిపించాలి.

కావలి పురపాలకంలో ఇలా | మొత్తం వార్డులు- 40 \ చిన్న,పెద్దదుకాణాలు: సుమారు 3,900

నిత్యం తయారవుతున్న చెత్త: 55 టన్నులు \ ప్లాస్టిక్ కవర్లు: ఏడు టన్నుల వరకు

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దుత్తలూరు: విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చెంచమ్మ పేర్కొన్నారు. దుత్తలూరులోని విశ్వతేజ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆధార్ క్యాంపు కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో చాలా మంది విద్యార్థులు ఆధార్ కార్డులను అప్‌గ్రేడ్ చేసుకోకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం క్యాంపు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.

పాఠశాల భవనాలకు నిధుల మంజూరు

ఉదయగిరి, న్యూస్‌టుడే : గండిపాళెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణానికి రూ. 23.23 లక్షల నిధులు మంజూరైనట్లు మండల ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి బుధవారం తెలిపారు. భవనాలు శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్న దశలో ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే నిధుల మంజూరుకు కృషి చేశారన్నారు. త్వరలో పనులు మంజూరు కానున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అందరికి పథకాలు అందుతున్నాయన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు బారికేడ్ల అందజేత

కావలి, న్యూస్‌టుడే: ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా బుధవారం నాగార్జున సిమెంట్స్ కంపెనీ ప్రతినిధులు 30 స్టాపర్లు(ఇనుప బారికేడ్లు) అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీధర్ కంపెనీ ప్రతినిధులు కేవీ నందనరావు, వెంగయ్య తదితరులను అభినందించారు.

కందుకూరు అబ్బాయి.. అమెరికా అమ్మాయి

కందుకూరు పట్టణం: అబ్బాయిది కందుకూరు. అమ్మాయిది అమెరికా. ప్రేమలో పడ్డారు. తల్లిదండ్రులను ఒప్పించి వివాహం చేసుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేసి ఆశీర్వాదం పొందేందుకు వారు బుధవారం తాత ఇంటికి వచ్చారు. వలేటివారిపాలెం మండలం అత్తింటివారిపాలేనికి చెందిన కంచర్ల వెంకట కృష్ణారావు, శాంతిరోహిణి దంపతుల కుమారుడు కౌశిక్. చికాగోలో స్థిరపడ్డారు. కౌశిక్ అక్కడే చదివి ఎయిర్‌ఫోర్సులో కెప్టెన్‌గా పనిచేస్తున్నాడు. తనతోపాటు కెప్టెన్‌గా చేస్తున్న ఆ దేశ మహిళ బాట్కిన్స్‌ను ప్రేమించి రెండునెలల క్రితం వివాహం చేసుకున్నారు. కందుకూరులో నివాసం ఉంటున్న కౌశిక్ తాత సీపీఎం సీనియర్ నాయకుడు,ముప్వాకొండయ్యను చూసేందుకు తన భార్యతో వచ్చారు. స్థానికులు ఫొటోలు దిగి సరదాగా ముచ్చటించారు.

ముప్వాకొండయ్యతో కౌశిక్, బాట్కిన్స్ దంపతులు

వెంకటాద్రిపాలెంలో భూ వివాదం

వింజమూరు, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటాద్రిపాలెంలో బుధవారం భూవివాదం విషయమై ఇరువర్గాలు గొడవ పడ్డాయి. గ్రామానికి చెందిన ఒక వర్గం వారు జేసీబీతో భూమిలో చెట్లు తొలగిస్తుండగా మరో వర్గం వారు అడ్డుకున్నారు. దీంతో రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసుకున్నారు. **వలేటివారిపాలెం:** పొలం గట్లు విషయమై ఇరువురు వ్యక్తుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లెకు చెందిన అంకయ్య. . బుధవారం మండలంలోని పోలినేనిపాలెంలో పొలాన్ని ఎద్దులతో సేద్యం చేయడానికి వచ్చారు. అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుతో పొలం గట్టు, దారి విషయంలో బుధవారం వివాదం జరిగింది. ఆ క్రమంలో వెంకటేశ్వర్లు రాయితో దాడి చేయగా అంకయ్య తలకు గాయమైంది. 108 వాహనంలో కందుకూరు ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

వృద్ధురాలిపై దాడి.. కేసు నమోదు

కావలి: పట్టణంలోని వెంగళరావునగర్‌లో నివాసం ఉంటున్న బొచ్చు సుబ్బరాఘవమ్మ అనే వృద్ధురాలిపై ఆమెకు వరుసకు తనయుడైన జూపూడి వేణు దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

కావలి పట్టణంలో బ్యాంక్ సిబ్బందిపై..

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బ్యాంకులో పనిచేస్తున్న క్యాషియర్‌పై దాడి జరిగింది. వివరాల మేరకు బుధవారం నగదు జమ చేసేందుకు వచ్చిన ఓ ఖాతాదారుడు కాగితంపై రాసిచ్చిన మొత్తం కంటే తక్కువ ఇవ్వడంపై సదరు క్యాషియర్ అతడ్ని ప్రశ్నించారు. ఈ సందర్భంలో వారి మధ్య మాటామాటా పెరిగి దాడి జరిగింది. ఆ మేరకు ఫిర్యాదు అందడంతో చివరకు వారి మధ్య పోలీసులు రాజీ కుదిర్చారు.

అదుపు తప్పి కారు బోల్తా

వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లె, మాలకొండ మధ్య జాతీయ రహదారిపై బుధవారం వెళుతున్న ఓ కారు ముందు టైరు పంక్చరు కావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. పామూరు నుంచి కందుకూరు వైపునకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కారులోని బెలూన్‌లు తెరుచుకోవడంతో అందులో ఉన్న వారికి ప్రమాదం తప్పిందని తెలిపారు.

మృతికి సంతాపం

లింగసముద్రం, న్యూస్‌టుడే: గుండెపోటుతో హోంగార్డు మృతి చెందడంతో బుధవారం డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సంతాపం వ్యక్తం చేశారు. పెదపవని గ్రామానికి చెందిన ఎన్.కొండలరావు(46) లింగసముద్రం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి ఇంటి నుంచి స్టేషన్‌కు వస్తుండగా మార్గంమధ్యలో ఛాతిలో నొప్పి వచ్చి రోడ్డుపై కుప్పకూలారు. సమాచారం తెలుసుకున్న సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. పోలీసులు అక్కడికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శించారు.

గుడ్లూరు: సీపీఎం సీనియర్ నాయకులు కె.రమణారెడ్డి(85) బుధవారం మృతి చెందారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేశ్, సీనియర్ నాయకులు జాలా అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు దయాకర్, జాలయ్య, జి.వెంకటేశ్వర్లు తదితరులు రమణారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కళాశాలలో చోరీ

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో దొంగలు హల్‌చల్ చేశారు. పలు సామగ్రి చోరీ చేశారు. అధ్యాపకులు వివరాల మేరకు నాడు-నేడు పథకం కింద చేపట్టిన మరగుదొడ్ల సముదాయాల తాళాలను పగలగొట్టి అందులో కుళాయిలు ఇతర ఇనుప సామగ్రిని తస్కరించుకుపోయారు. క్రీడాసామగ్రి ఉన్న గది, మరికొన్ని విలువైన వస్తువులు ఉన్న గది తాళాలను పగలగొట్టారు. ఆ మేరకు బుధవారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు పాఠశాలను పరిశీలించారు.

చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేరా?: ఎమ్మెల్యే

ఉలవపాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లోని చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించకుండా తిప్పుకోవడం సరికాదంటూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆత్మకూరులో ఒక ఊరు-నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భర్త చనిపోతే భార్యపేరుమీద ఆస్తి బదలాయించడానికి నెలల తరబడి సమయం తీసుకోవడం ఏంటని మండిపడ్డారు. రీసర్వేలో జరిగిన తప్పిదాలను సరిచేయకపోవడం బాగాలేదన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికే గ్రామసభలను నిర్వహిస్తున్నామని సబ్‌కలెక్టరు హిమవంశీ అన్నారు. కాగా ఎనిమిది అర్జీలు వచ్చాయని తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. సర్పంచి గోవిందమ్మ, ఎంపీడీవో ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు. **కందుకూరు గ్రామీణం:** మండలంలోని జిల్లెలమూడి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సబ్‌కలెక్టర్ దామెర హిమవంశీ పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీ ఇచ్చిన తర్వాత పరిష్కారం అయ్యే వరకు నిరంతర పరిశీలన ఉంటుందన్నారు. పరిష్కారం కాకపోతే సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. తహసీల్దార్ వి.లావణ్య, ఎంపీడీవో బాధ్యులు ఓబులేసు, సర్వేయర్ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు. **లింగసముద్రం:** భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దారు ఎం.కోటేశ్వరరావు అన్నారు. బుధవారం చినపవనిలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా 19 అర్జీలు వచ్చాయన్నారు. **దగదర్తి:** తహసీల్దారు కృష్ణ ఆధ్వర్యంలో మనుబోలుపాడులో 'ఒక గ్రామం, ఒక నెల, నాలుగు సందర్శనలు' కార్యక్రమం నిర్వహించారు. వింజమూరు: మండలంలోని కాటేపల్లిలో డిప్యూటీ తహసీల్దారు బి. ఓబయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

జిల్లెలమూడిలో వినతులు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టరు హిమవంశీ

పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు!

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి, దుత్తలూరు పట్టణాల్లోని పలు వ్యాపార దుకాణాలపై బుధవారం తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ షేక్ మొహిసిన్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కిరాణా, హార్డ్‌వేర్, ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేస్తుండటం, వస్తువులపై తయారీ తేదీ, క్వాంటిటీ ముద్రించని ఎనిమిది దుకాణాలపై కేసులు నమోదు చేసి రూ.45 వేలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

బాధితులకు ఆర్థిక సాయం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని విష్ణాలయంవీధిలో బ్రెయిన్‌స్ట్రోక్‌తో బాధపడుతున్న ఎన్వీజీ నగేశ్‌కు బుధవారం బ్రాహ్మణసేవాసంఘం ప్రతినిధులు రూ.19వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే వెంగళరావునగర్‌కు చెందిన సుధాకర్‌కు ఔషధాల ఖర్చుల నిమిత్తం రూ.14వేలు సాయం చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పీవీఎస్ ప్రసాద్, నాయకులు నందనవనం మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేయారూ

పెద్దనాగంపల్లిలోని సోలార్‌నీటి పథకం ఇది. తాగు నీటిని విద్యుత్తుతో పనిలేకుండా నిరంతరం సరఫరా చేసేలా దీన్ని ఏర్పాటు చేశారు. ఏళ్లుగా మరమ్మతులకు గురవడంతో దానిని బాగుచేయించేవారు కరవయ్యారు. బోడసిద్ధాయపల్లి, గోనువారిపల్లి, నాగరాజుపల్లి ఎస్టీకాలనీ, దేవమ్మచెరువు ఎస్టీకాలనీ, వేంపల్లితోక గిరిజనకాలనీ తదితర కాలనీల్లో ఇదేపరిస్థితి ఉంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వాటిని బాగుచేయించాలని ప్రజలు కోరుతున్నారు. న్యూస్‌టుడే, సీతారామపురం

వానరాలు.. తీగలపై ఆటలు

కలిగిరి పంచాయతీలో కోతల సమస్య ప్రజలను వేధిస్తోంది. గృహాల్లోకి చొరబడి వస్తువులు పాడుచేస్తూ.. తీసుకుపోతున్నాయి. చిన్నారుల చేతుల్లోని తినుబండారాలను ఎత్తుకుపోతున్నాయి. విద్యుత్తు స్తంభాలపై ఉన్న తీగలపై ఎక్కుతూ దిగుతూ వాటిని పాడుచేస్తున్నాయి. వీటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్థానికులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కలిగిరి

ఎక్కలేక.. కదల్లేక

సామగ్రితో వస్తున్న ఆటో ఒక్కసారిగా గాల్లోకి లేచింది. పురుగుమందుల లోడుతో వచ్చిన ఆటో గుడ్లూరులోని గాంధీబొమ్మ వీధిలోకి రావడానికి ప్రయత్నించింది. వేగనియంత్రిక కాస్త ఎత్తుగా ఉండటంతో ఎక్కలేక ముందుకు కదల్లేక ఇలా పైకి లేచింది. చోదకుడు కిందకి దిగారు. వెనుకనే వస్తున్న కూలీలు ఆటోపైకి ఎక్కి కిందకు దించడానికి ప్రయత్నించారు. ఎంతకు కుదరకపోవడంతో లోపల ఉన్న వస్తువులను తీసివేసి ఆటోను సరి చేసుకున్నారు. న్యూస్‌టుడే, గుడ్లూరు

పాల్‌తో ఉత్తమ ఫలితాలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: ప్రయోగశాలలు పరిశోధనాగారాలు కావాలని ఎంఈవో గోవర్ధన్ అన్నారు. బుధవారం మొగళ్లూరు కేజీబీవీలో పాల్(పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్) ల్యాబ్‌లను తనిఖీ చేశారు. బాలికలు ట్యాబుల్లో పాఠ్యాంశాలను సాధన చేశారు. పాల్ ల్యాబ్‌లతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి అమృత జ్యోత్స్న, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

చక్కటి సేవలతో మన్నన: ఎమ్మెల్యే

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు, ఉలవపాడు ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీలకు బుధవారం 5జీ ఫోన్లను ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు. తల్లికివందనం పథకం వర్తించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో సీడీపీవోలు ఉషారాణి, మాధవీలత పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు సహకరించిన ఫజలుల్లా ఖాన్, షేక్ మదీనా జీవిత విశేషాలను ప్రముఖ చరిత్రకారుడు షేక్‌నశీర్ అహ్మద్ పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ఈ మేరకు ముస్లిం అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ నాగూర్‌వలీ, కట్టాసుబ్బారావు పాల్గొన్నారు. పట్టణంలోని స్కందపురి జనార్దనస్వామి కల్యాణ మండపంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు.

అంగన్‌వాడీలకు ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన మండల కమిటీ సభ్యులు పలు కేంద్రాలను బుధవారం పరిశీలించారు. వలేటివారిపాలెం మండలం కోలోకేటెడ్ అంగన్‌వాడీ సెంటర్స్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైంది. మండల కమిటీ ఛైర్మన్ ఎంఈవో మాల్యాద్రిరెడ్డి, కన్వీనరు సీడీపీవో ఉషారాణితో పాటు సభ్యులు పోలినేనిచెరువు, మాలకొండ, శామీరపాలెం, అయ్యవారిపల్లె, చుండి, గరుకుపాలెం, కట్లేమ్మపాలెం, లింగపాలెం, రోళ్లపాడు తదితర అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు ఎంత దూరంలో ఉన్నాయో, వాటిల్లో ప్రస్తుతం మౌలికవసతులు ఏ మేరకు ఉన్నాయో పరిశీలించడం జరుగుతుందని ఎంఈవో చెప్పారు. మండలంలోని 53 అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి జిల్లా అధికారులకు నివేదించనున్నట్టు ఆయన వివరించారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దు

కావలి: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దారుణమని సీపీఎం సీనియర్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్రకమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి అన్నారు. బుధవారం ఈ విషయమై కావలి ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం పేరు మార్చకుండా పథకానికి రూ.రెండున్నర లక్షలకోట్ల వరకు కేటాయింపులు చేయాలన్నారు. నాయకులు సీతారామయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం లక్ష్యం సాధించాలి

కొండాపురం: చిన్నారులకు పోలియో చుక్కలు వేసి నూరుశాతం లక్ష్యాన్ని సాధించాలని ఎంఈవో ఆనంద్‌బాబు తెలిపారు. మండలంలోని ఆదర్శపాఠశాల నుంచి కొండాపురం బస్టాండు కూడలి వరకు బుధవారం పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ఆదినారాయణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండల స్థాయిలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఈవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇక్కడ ఎంపికైన వాటిని జిల్లా స్థాయిలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనకు పంపుతామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వింజమూరు: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. వ్యక్తిగత విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని జి. దివ్య, విద్యార్థుల గ్రూపుల విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థులు కె. హరిత, షేక్ అఫ్రిన్‌లు భూకంప హెచ్చరిక పరికరం ఎంపికైంది. ఉపాధ్యాయులు విభాగంలో ఊటుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం. రామారావు(ఆల్‌జీబ్రా ఐడెంటిటీస్) ఎంపికయ్యారు. వీరు 20న పల్లెపాడులో జరిగే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు హాజరుకానున్నారు. ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రామారావు తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: విశ్వనాథరావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(ప్లస్)లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు జరిగాయి. వ్యక్తిగత విభాగంలో పాతబిట్రగుంటకు చెందిన భవదీప్, విద్యార్థుల గ్రూప్ విభాగాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన డి.వర్షిత, ఎన్.మనస్విని, ఉపాధ్యాయుల విభాగంలో వీవీ నరేంద్ర తాళ్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లు జిల్లా ప్రదర్శనలకు ఎంపికైనట్లు ప్రకటించారు. ఎంఈవోలు నరసింహారావు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు.. ఆటల్లో ఆణిముత్యాలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాల విద్యార్థులు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. మరింత నైపుణ్యం సాధించి భవిష్యత్తులో తమ లక్ష్యాలు సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

జాతీయస్థాయిలో రాణిస్తాం

షేక్ ఫజల్, షేక్ సుల్తాన్ బాషా

'మాది పట్టణంలోని సంతోష్‌నగర్. నాన్న షేక్‌గౌస్‌బాషా.. ఏసీ మెకానిక్, అమ్మ షెహతాజ్ గృహిణి. ఎనిమిదో తరగతి చదువుతున్నా. సీనియర్ విద్యార్థులు ఆడుతుండడంతో హాకీపై ఇష్టం ఏర్పడింది. రెండేళ్ల నుంచి సాధన చేస్తున్నా.. ఉమ్మడిజిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యంవహించా. జాతీయజట్టుకు ఆడాలన్నదే నా లక్ష్యం'. అని చెబుతున్నాడు.. షేక్‌ఫజల్. * పట్టణంలోని బూడిదపాలేం మాది. అమ్మనాన్నలు షేక్ మోబీన్, ఆఫ్రిన్. స్వీట్ దుకాణం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్నా. హాకీలో ఇప్పటికే రెండుసార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రాణించా. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తా' అని సుల్తాన్ బాషా చెబుతున్నాడు.

మంచి ఉద్యోగం తెచ్చుకుంటా

: పులి శ్రీనాథ్

వలేటివారిపాలెం మండలం కొండారెడ్డిపాలెం మాది. నాన్న వెంకట్రావు, అమ్మ నాగమణి. బేల్దారి పనులకు వెళ్తుంటారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రోత్సాహంతో బాస్కెట్‌బాల్‌లో సాధన చేస్తున్నా. ఆరుసార్లు జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. చదువులోనూ రాణించి ఉద్యోగం సాధిస్తా.

వ్యాయామ ఉపాధ్యాయుడినవుతా

–షేక్‌ఆషిక్

తొమ్మిదో తరగతి చదువుతున్నా. మాది కందుకూరు పట్టణం. అమ్మ సలీమా. నాన్న సుల్తాన్‌బాషా ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు. వారి ప్రోత్సాహంతో ఫుట్‌బాల్ ఆటలో సాధన చేస్తున్నా. ఇటీవల ఉమ్మడిప్రకాశం జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని ప్రతిభ చూపా. భవిష్యత్తులో మెరుగ్గా రాణించి మా తండ్రిలాగా వ్యాయామ ఉపాధ్యాయుడిని అవుతా.

పోలీసు అవుతా: ఎం.ప్రణయ్‌కుమార్

ఓళ్లపాలెం మాది. అమ్మనాన్నలు ఎం.నాగరాజు, రోజా.. కూలిపనులకు వెళ్తుంటారు. వారి ప్రోత్సాహంతో పదో తరగతి చదువుతున్నా. బాస్కెట్‌బాల్ అంటే ఇష్టం. అయిదుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. పోలీసు ఉద్యోగం తెచ్చుకుని మా నాన్న కలను నెరవేరుస్తా.

(c) eenadu

చెరువుల పటిష్ఠతకు చర్యలు

మనుబోలు, న్యూస్‌టుడే: తుపానుకు దెబ్బతిన్న చెరువులను అభివృద్ధి చేసి వాటి పటిష్ఠతకు చర్యలు తీసుకుంటున్నామని నీటిపారుదల శాఖ ఎస్ఈ దేశీనాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీనరసింహపురం, కాగితాలపూరు గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంట కాలువలు, చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులేకుండా రెగ్యులేటర్లు, షట్టర్లు, పొర్లుకట్టలను మరమ్మతులు చేయిస్తామన్నారు. బంగారమ్మ చెరువు వద్ద దెబ్బతిన్న వంతెన నిర్మాణానికి రూ.30 లక్షలు, అధ్వానంగా ఉన్న పొలాలకు వెళ్లే దారులకు మరమ్మతుల కోసం రూ.5 లక్షలు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ అనిల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

19న ముత్తుకూరులో జాబ్‌మేళా

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ముత్తుకూరు: స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు, సీడాప్ సంయుక్తంగా 19న ముత్తుకూరులోని ఫిషరీష్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి అబ్దుల్‌ఖయ్యూం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పదో తరగతి, ఐటీఐ, డిప్లొమో, ఇంటర్, ఏదైనా డిగ్రీ, పీజీ, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : పొదలకూరు మండలం డేగపూడి నుంచి సైదాపురం మార్గంలో ప్రయాణమంటే హడలి పోతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి పడ్డ గుంతలు పూడ్చక ద్విచక్రవాహనాలు నడిచే పరిస్థితి లేదు. –మల్లికార్జున్, స్థానికుడు.

సమాధానం : సమస్య పరిశీలించి చర్యలు తీసుకొంటాం. –సురేఖ, రభ డీఈఈ

? సంగం మండలం చెర్లోవంగల్లు గ్రామంలో వీధి దీపాల నియంత్రణ లేనందున విద్యుత్తు వృథా అవుతుంది. – రాజేశ్, చెర్లోవంగల్లు

? చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచిస్తాం –షాలెట్, ఎంపీడీవో

? పొదలకూరు రూరల్ పరిధిలోని బిరదవోలులో ప్రాథమికోన్నత పాఠశాల అదనపు గదులు అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – రమేశ్, స్థానికుడు

✓ త్వరలో గదుల పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తాం. – శోభనాద్రి, ఎంఈవో–2

? ఇందుకూరుపేటలోని అరుంధతీవాడతో వీధి దీపాలు పగలు వెలుగుతున్నాయి. విద్యుత్తు వృథా అవుతుంది. – వెంకటరమణయ్య, స్థానికుడు

✓ ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. – పవన్, ఈవోపీఆర్డీ

? తోటపల్లిగూడూరు మండలం నరుకూరు పంచాయతీ పరిధిలో రోడ్డు పక్కనే నిత్యం వ్యర్థాలు పడేస్తున్నారు. దీనివల్ల దుర్వాసన వస్తోంది. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ పరిశీలించి వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం సాలిపేట సమీపంలో వ్యర్థాలు పడేస్తున్నారు. వ్యాపార దుకాణాల చెత్త రోడ్డు పక్కనే వేయడంతో దుర్గంధంగా మారింది. – వెంకటేష్, స్థానికుడు

✓ పరిశీలించి వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. –లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? అనంతసాగరం మండలంలోని లింగంగుంటలో మురుగు కాలువలను సక్రమంగా శుభ్రం చేయడం లేదు. –రాజు, గ్రామస్థుడు

✓ శుభ్రం చేయిస్తాం. –రమణరావు, ఈవో

అమరజీవి త్యాగం మరువలేనిది

ఆర్డీ విల్సన్‌ను సన్మానిస్తున్న సంచాలకులు

వెంకటాచలం, న్యూస్‌టుడే: ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని తెలుగు, సంస్కృతం అకాడమీ అధ్యక్షులు ఆర్డీ విల్సన్ పేర్కొన్నారు. వెంకటాచలంలోని తెలుగు అధ్యయన కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమైఖ్య తెలుగు దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన సంకల్పం, ఆత్మబలిదానంతోనే ఆంధ్రరాష్ట్రం సిద్ధించిందన్నారు. అధ్యయన కేంద్ర సంచాలకులు మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ... తెలుగు అధ్యయన కేంద్ర అభివృద్ధికి, స్వయం ప్రతిపత్తికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

గర్భిణులకు వరం.. మాతృవందనం

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, వెంకటాచలం

కాబోయే అమ్మలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పేద గర్భిణులు, బాలింతలకు ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకం వరం లాంటిది. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న కుటుంబాల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించడం, రక్తహీనతను గణనీయంగా తగ్గించడమే పథకం ప్రధాన ఉద్దేశం. ఈ సమస్యలను అధిగమించేందుకు కేంద్ర ప్రధానమంత్రి మాతృ వందన యోజనలో రూ.11 వేల వరకు సహాయం అందిస్తోంది. ఈ పథకాన్ని వైద్యారోగ్యశాఖ పర్యవేక్షించేది. గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చింది. ఎవరికీ దీనిపై అవగాహన కల్పించకపోవడంతో కూటమి ప్రభుత్వం తాజాగా ఈ బాధ్యతలను ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీలకు ప్రభుత్వం అప్పగించింది.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకుంటే.. అర్హులైన గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకుంటే ఈ పథకం వర్తిస్తుంది. గర్భిణిగా నమోదైన 5 నెలల్లోపు రూ.2 వేలు, అన్ని రకాల టీకాలు వేయించుకుని వైద్య పరీక్షలు చేయించుకుంటే 9 నెలల లోపు మరో రూ.2 వేలు, ప్రసవం తర్వాత జనన ధ్రువపత్రంలో ప్రసవమైతే మరో రూ.1000 అందిస్తారు. రెండో కాన్పులో ఆడబిడ్డ జన్మిస్తే పుట్టిన

గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

మూడున్నర నెలల తరువాత మొత్తం రూ.6 వేలు బాలింత వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తారు. గర్భిణులకు 19 ఏళ్ల 7 నెలల వయసు నిండితేనే ఈ పథకానికి అర్హులు. దీంతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేస్తారు.

పోషణ్ ట్రాకర్ వివరాల ప్రకారం

● ఇందుకూరుపేట ప్రాజెక్టు పరిధిలోని తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాల పరిధిలో 1906 మంది లబ్ధిదారులు ఉండగా 461 మంది నమోదు చేసుకున్నారు. 1321 దరఖాస్తులు తిరస్కరించారు. ఇంకా 163 మంది నమోదు చేసుకోవాల్సి ఉంది.

● కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోవూరు, విడవలూరు, కొడవలూరు మండలాల పరిధిలో 3250 మంది లబ్ధిదారుల్లో 450 మంది దరఖాస్తు చేసుకున్నారు.

● ఇందుకూరుపేట సీడీపీవో లక్ష్మీదేవి మాట్లాడుతూ.. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకుంటే సాయం మంజూరవుతుందన్నారు. ఒకవేళ నమోదు చేయించుకోని పక్షంలో ప్రసవం అయిన ఆరు మాసాల్లోగా నమోదు చేయించాలన్నారు. గతంలో పీహెచ్‌సీల్లో నమోదు చేసేవారని, ఈ ఏడాది ఆగస్టు నుంచి ఐసీడీఎస్‌కు బాధ్యత అప్పగించారన్నారు. పేదలు, గర్భిణులుగా ఉన్న సమయంలో పోషకాహారం తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఈ ప్రోత్సాహం అందజేస్తుందని పేర్కొన్నారు.

సృజన వికాసం.. బహుమతులు సొంతం

ఆత్మకూరు: విజేతలతో కరస్పాండెంట్, డైరెక్టర్, ఉపాధ్యాయులు.. కావలిలో విజేతలకు బహుమతులు ఇస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్

ఆత్మకూరు, వెంకటాచలం, పొదలకూరు: వెంకటాచలం, పొదలకూరు, ఆత్మకూరులో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో జరిగిన క్విజ్‌పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ● ఆత్మకూరులోని శ్రీమన్నారాయణ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో మానస(ప్రథమ), బి.లాస్యశ్రీ(ద్వితీయ), బి.వి.ప్రకాష్(తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కల్పన, ఉపాధ్యాయులు లక్ష్మి, ప్రసాద్, ఖాదర్ బాషా, గౌస్‌బాషా బహుమతులు అందజేశారు. ● ఆత్మకూరులోని బీపీస్టార్ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో హర్షిత(ప్రథమ), అఫ్జల్(ద్వితీయ), ఇందు(తృతీయ) స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ శ్రీనివాసులునాయుడు, ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి, అధ్యాపకులు విజేతలకు బహుమతులు అందజేశారు.

● వెంకటాచలం మండలం కసుమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో దీక్షిత (ప్రథమ), జెస్సి (ద్వితీయ), లాస్య (తృతీయ) స్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు బహుమతులు అందజేశారు. ● పొదలకూరు మండలం మహ్మదాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో బి.వాణి(ప్రథమ), హేమంత్‌బాబు (ద్వితీయ), చంద్రశేఖర్(తృతీయ) స్థానాలు సాధించారు. వీరికి హెచ్ఎం గిరీష్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కసుమూరులో విజేతలతో హెచ్ఎం శ్రీనివాసులు.. పొదలకూరులో ప్రతిభ చూపిన వారితో గిరీష్

ఘనంగా ప్రీక్రిస్మస్ వేడుకలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలోని వేదాయపాలెంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయంలో బుధవారం రాత్రి ప్రీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి క్రైస్తవ సోదరులు తరలివచ్చారు. క్రైస్తవ మతపెద్దలు క్రిస్మస్ సందేశమిచ్చారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఎమ్మెల్యే సోమిరెడ్డి కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు.

వేడుకల్లో పాల్గొన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మతపెద్దలు

ధ్వంసం చేసిన కల్వర్టు పునర్నిర్మించండి

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు పట్టణంలోని ఒక ప్రైవేట్ లేఅవుట్‌లో ఇద్దరి మధ్య వివాదంతో కల్వర్టును తొలగించారు. తొలగించకపోవడంతో కేఆర్ఆర్ కాలనీ, శ్రామిక నగర్, వినాయక మాన్యం ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కల్వర్టును తిరిగి నిర్మించాలంటూ బుధవారం జలవనరులశాఖ ఎస్ఈ దేశీనాయక్‌ను కలిసి భాజపా నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్ఈ సానుకూలంగా స్పందించి తవ్వేసిన తూమును తిరిగి నిర్మిస్తామన్నారు.

స్మార్ట్ ఫోన్లు చూపుతున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది

అంగన్‌వాడీలకు అండగా ప్రభుత్వం

కోవూరు, ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది కష్టాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెం, కొడవలూరు, కోవూరు, విడవలూరు మండలాలకు చెందిన 320 మందికి అందజేశారు. ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, సీడీపీవో శారద, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు. ● కూరగాయలు, పండ్లు విక్రయిస్తూ చిరు వ్యాపారాలు చేసుకునే నిరుపేద మహిళల స్వయం ఉపాధికి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా తోపుడు బండ్లను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అందజేశారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని ఆమె నివాసంలో బుచ్చి, కొడవలూరు, ఇందుకూరుపేట, కోవూరుకు చెందిన అయిదు మంది చిరు వ్యాపారులకు ఇచ్చారు.

ఆక్రమిత భూముల పరిశీలన

మర్రిపాడు, న్యూస్‌టుడే: పొంగూరు, మర్రిపాడు, సింగనపల్లి తదితర గ్రామాల్లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను ఆర్డీవో పావని పరిశీలించారు. భూ ఆక్రమణలపై 16న తేదీన 'అడ్డుకునే అంగబలం.. ఆక్రమించక వదలబోమా!' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. ఇన్‌ఛార్జి తహసీల్దార్ అనిల్‌కుమార్, వీఆర్వోలు రాజశేఖర్, వెంకటేష్, సర్వేయర్ సుధర్శన్‌తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. భూ రికార్డులు పరిశీలించి, ఆక్రమణ అని తెలిన భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని, క్రిమినల్ కేసులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

సర్వీసు రోడ్డు బురదమయం

కోవూరు మండలం పడుగుపాడు నుంచి జమ్మిపాలెంకు వెళ్లే సర్వీసు రోడ్డు వద్ద మట్టి చేరి బురదమయంగా మారింది. దీంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా జారిపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. మురుగు కాలువ, రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయకపోవడతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

లోవోల్టేజీతో అవస్థలు

పొదలకూరులోని శ్రీనివాసపురంలె ఏడాదిగా విద్యుత్తు లోవోల్టేజి సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల 160 కేవీ నియంత్రిక ఏర్పాటు చేశారు. కేబుల్ సరిగా లేకపోవడంతో లోవోల్టేజి సమస్య పెరిగింది. డిస్కం అధికారులు సమస్య పరిష్కరించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

ప్రమాద సూచిక ఏర్పాటు చేయరూ..

పొదలకూరు శ్రీహరికాలనీలో పంచాయతీ నీరు విడుదల కోసం ఏర్పాటు చేసిన వాల్వ్ గుంత ప్రమాదకరంగా ఉంది. దీంతో పిల్లలు, పాదాచారులు రాకపోకల సమయంలో ఏ కొంచెం ఆదమరచినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు గుంత వద్ద ప్రమాద సూచికను ఏర్పాటు చేయాలని స్థానికులు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

మాటలకే పరిమితం.. చర్యలు శూన్యం

మొక్కలు నాటండి.. చెట్లు సంరక్షించండి అని ఉపన్యాసాలిచ్చే అధికారులు కార్యాలయాల సమీపంలో భారీగా చెట్లు తొలగిస్తున్నా పట్టించుకోవడం లేదు. పడుగుపాడు పంచాయతీ కార్యాలయం వద్ద భారీ వృక్షం తొలగించారు. చెట్లను నాటమని చెప్పిన వారే తొలగించేస్తున్నారంటూ పలువురు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

బోరు ఇలా.. నీరు పట్టుకునేదెలా?

పడమటి కంభంపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేతి పంపు బోరు వద్ద మురుగు, చెత్తాచెదారాలు పేరుకుపోయి అధ్వానంగా మారింది. నీరు పట్టుకునేందుకు వచ్చే స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య మాట్లాడుతూ పరిసరాలను శుభ్రం చేయిస్తామన్నారు. నూతన బోరు ఏర్పాటుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు. – న్యూస్‌టుడే, అనంతసాగరం

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు మండలం మల్లమ్మగుంట సమీపంలో బుధవారం వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. తిరుపతి జిల్లా గూడూరు మండలంలోని తిరుపతిగారిపల్లి వాసి సునందయ్య(79) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులతో గొడవపడి రాపూరులో ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

విడవలూరు, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. పోలీసులు కథనం మేరకు... రామతీర్థం ఆంజనేయపురనకు చెందిన కొండూరు పొట్టెమ్మ(44) ఈనెల 14న ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్‌లీకై సిలిండర్ పేలింది. భర్త గోవిందయ్య స్థానికులు గమనించి మంటలు ఆర్పి నెల్లూరులోని ఆసుపత్రిలో చేర్పించారు. చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

స్థల వివాదంలో ఉద్రిక్తత

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: పెద్దబ్బీపురంలో ఇంటి దారి విషయమై వివాదం జరిగింది. ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. కోర్టు పరిధిలో ఉండడంతో అప్పటి వరకు వివాదానికి దిగొద్దని పోలీసులు వారికి సూచించారు.

ప్రజల వద్దనే సమస్యలకు పరిష్కారం

సైదాపురం, న్యూస్‌టుడే : ప్రజల సమస్యల్ని ప్రజలవద్దకు వెళ్లి తెలుసుకుని వాటికి పరిష్కారం చూపనున్నట్లు తహసీల్దారు సుభద్ర తెలిపారు. నెలలో ఒకగ్రామం..నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఊటుకూరు గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గ్రామంలో వివిధ రెవెన్యూ సమస్యలతోపాటు ఇతర సమస్యలపై అక్కడి ప్రజలు అధికారులకు అర్జీలను సమర్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినతులు పరిశీలిస్తున్న తహసీల్దారు

కష్టపడి చదివితే ఉజ్వల భవిత

సంగం, న్యూస్‌టుడే: కష్టపడి చదివి.. పదోతరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తే అనంతరం భవిష్యత్తులో సాధించే పురోగతి గురించి తరుణవాయిలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పాలనాధికారి, వైద్యులు, పోలీసు అధికారులు, న్యాయమూర్తులు, వృత్తి సంబంధిత నిపుణులు కావడం సాధ్యమవుతుందంటూ విభిన్న వేషధారణతో ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.శ్రీనివాసులు,సైకాలజి నిపుణులు జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

సంగమేశ్వరాలయంలో తిలకిస్తున్న భక్తులు

నందీశ్వరుడి అభిషేక మహోత్సవం

సంగంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయంలో బుధ వారం సాయంత్రం నుంచి రాత్రి వరకు నందీశ్వరుడి ప్రదోషకాల అభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు సాయిశర్మ ఆధ్వర్యంలో తొలుత గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను నందివాహనంపై ఏర్పాటు చేసి పల్లకీ సేవ నిర్వహించారు. – న్యూస్‌టుడే, సంగం

తోటపల్లిగూడూరులో పరిశీలిస్తున్న ఎంఈవో-2 జయరామనాయుడు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

సంగం, న్యూస్‌టుడే: సంగంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ జరిగింది. పలు ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సృజనాత్మకతతో తయారు చేసిన నమూనాలను బుధవారం ప్రదర్శించారు. రైలు పట్టాలు దెబ్బతినడం, విద్రోహ చర్యలతో ధ్వంసమైనప్పుడు వాటిని గుర్తించి ఆ మార్గంలో వచ్చే రైలు లోకోపైలట్‌తో పాటు సమీపంలోని స్టేషన్ మాస్టర్‌ను అప్రమత్తం చేసే ఆటోమేటిక్ రైల్వే గేట్ నమూనాని సంగంలోని బాలికల గురుకుల పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని మేఘన వెంకటసాయి రూపొందించారు. నమూనాలను జిల్లా స్థాయి పోటీలకు పంపుతున్నట్లు ఉపవిద్యాశాఖాధికారి జానకీరాం, మండల విద్యాశాఖాధికారి బి.మల్లయ్య తెలిపారు. ● విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా ప్రదర్శనలు ఏర్పాటు చేశారని ఎంఈవో-2 జయరామనాయుడు అన్నారు. తోటపల్లిగూడూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యా వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను ప్రదర్శించారు.

కుటుంబ సర్వే పక్కాగా నిర్వహించండి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: భవిష్యత్తులో సంక్షేమ పథకాల అమలుకు ఏకీకృత కుటుంబ సర్వే ద్వారా సమాచారం సేకరణకు పభుత్వం ప్రణాళిక రూపొందించిందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఏకీకృత సర్వే ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సర్వే వివరాలు, పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ వేలం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అనంతసాగరం మండలం, ఉప్పలపాడు గ్రామ పంచాయతీ నందు నల్లచెరువు నందు చేపలు పట్టుకునే హక్కుపై 1435 ఫసలి కాలమునకు బహిరంగ వేలం తేదీ 20-12-2025 దిన శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఉప్పలపాడు గ్రామ సచివాలయంలో నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనే వారు ప్రభుత్వ మద్దతు ధర 5,25,000 లో సగం అమౌంట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చును. వేలంపాట ఖరారు అయిన తరువాత మొత్తం అమౌంట్‌ను 15 రోజులలో చెల్లించవలెను. షరతులకు లోబడి వేలంపాట నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయం పని దినములలో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి తెలుసుకోగలరు.

ఇట్లు: పంచాయతీ కార్యదర్శి, ఉప్పలపాడు, 9705643887

రోడ్డుపై కుప్పలు.. వాహనదారులకు తిప్పలు

కోవూరు మండలం పడుగుపాడులోని ధాత్రీ హోమ్స్ వద్ద సుమారు 500 పైగా నివాస గృహాలున్నాయి. ఈ ప్రాంతంలో భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిర్మాణాల కోసం తెచ్చిన కంకర, ఇసుక ఇతర సామగ్రి రోడ్లపై వేస్తున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. పంచాయతీ సిబ్బంది స్పందించి రోడ్డుపై వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కోవూరు

రైతులకు అండగా రాయితీ విత్తనాలు

విడవలూరు, న్యూస్‌టుడే: కోవూరు నియోజకవర్గంలో రైతులకు 80 శాతం రాయితీతో రైతులకు వరి విత్తనాలు ప్రభుత్వం అందజేస్తోంది. దిత్వా తుపాను కారణంగా నారుమళ్లు నీట మునిగి దెబ్బతిన్నాయి. నియోజకవర్గంలో దాదాపు 1600 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు అధికారులు తేల్చారు. కోవూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట, విడవలూరులలో వ్యవసాయాధికారులు రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీపై విత్తనాల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. నియోజకవర్గంలో 440 క్వింటాళ్లు అందుబాటులో ఉంచారు. విడవలూరు మండలంలో 200 క్వింటాళ్లు, కోవూరులో 95 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన మండలాల్లో 40, 50 క్వింటాళ్లు చొప్పున వరి విత్తనాలు అందజేశారు. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలకు సాగుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ● కోవూరు ఏడీఏ అనిత మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 16 వందల ఎకరాల్లో నార్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం 80 శాతం రాయితీతో వరి విత్తనాలు అందిస్తోందన్నారు. నెలాఖరులోగా అందరికీ ఇస్తామని, త్వరగా విత్తనాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

చౌకచర్లలో రాయితీ విత్తనాలు అందిస్తున్న అధికారులు

కనిపించక..గుర్తించక?

పొదలకూరు పట్టణ పరిధిలోని శ్రీనివాసపురం వీధిలో ఏర్పాటు చేసిన వేగ నిరోధకాలు ఎత్తుగా ఉన్నాయి. రాకపోకల సమయంలో చిన్నవాహనాలు అదుపుతప్పి పడిపోతున్నారు. కొందరు తమ నివాసాల వద్ద నిర్మించిన సైడు కాలువలకు రక్షణగా పెద్ద పరిమాణంలో దిమ్మెలుగా ఏర్పాటు చేశారు. రాత్రి సమయాల్లో వేగ నిరోధకాలు కనిపించక పలువురు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి వాటిని తొలగించాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుటే, పొదలకూరు రూరల్

బహిరంగ వేలం

డిసెంబర్ నెల తేది : 18-12-2025

Vehicle No.	Description	Year
AP39TD4776	TOYOTA ETIOS DIESEL-P	2019
AP26BL4765	ETIOS GD DIESEL 5 SEATER	2014
AP16EJ0953	I10 GRAND 1.2 CRDi ASTA DIESEL 5 SEATER	2017
AP26TL4243	TATA ACE GOLD	2018
AP39UL0829	AL E COMET 1815 BS6 FBT	2022

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క ఋణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్థాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.53-54, శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, డమ్రో షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

ఎస్సైలు, పీఎస్సైల బదిలీ

నెల్లూరు (నేర విభాగం) : ఇద్దరు ఎస్సైలు, నలుగురు పీఎస్సైలను వివిధ పోలీసుస్టేషన్లకు అటాచ్ చేస్తూ ఎస్పీ అజిత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్బీలో ఉన్న పీఎస్సైలు జి.సుభాషిణి నెల్లూరు గ్రామీణ పోలీసుస్టేషన్‌కు, పి.సురేఖ చిన్నబజారుకు, యు.సాయికల్యాణ్ వేదాయపాలేనికి, సీహెచ్ గోవర్ధనగిరి నవాబుపేటకు, వీఆర్‌లో ఉన్న ఎస్సైలు ఎం.మస్తానయ్య డీటీసీకి, సీహెచ్ రాము కందుకూరు గ్రామీణ పోలీసుస్టేషన్‌కు అటాచ్ చేశారు.

19న క్రిస్మస్ హైటీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీ నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో హైటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రఘు కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాస్టర్లు, మతపెద్దలు, క్రైస్తవ సోదరులు పాల్గొనాలని కోరారు.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం తదితరులు

యువత చరిత్ర తెలుసుకోవాలి

నెల్లూరు (ఏసీనగర్), న్యూస్‌టుడే : యువత దేశ చరిత్ర తెలుసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ప్రజాశక్తి బుక్‌హౌస్‌లో చరిత్రకారుడు సయ్యద్ నసీర్‌అహ్మద్, అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లాఖాన్, షేక్ మదీనాల చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి రషీద్, బుక్ హౌస్ ఇన్‌ఛార్జి అరుణ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర.. కానరాదేమి?

కోటమిట్టలో డిప్యూటీ మేయర్ కార్యాలయం పక్కనే చెత్త కుప్ప

నగరంలో అధ్వానంగా పారిశుద్ధ్యం

స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర.. పారిశుద్ధ్యం మెరుగుపరచాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈకార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతినెలా మూడో శని వారం పారిశుద్ధ్య పనులు చేయాలని నిర్దేశించింది. ఇది ప్రచారానికే పరిమితమైంది. చిత్తశుద్ధితో చేయకపోవడంతో వీధుల్లో చెత్తకుప్పలు కొండల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో 'పేరు గొప్ప.. ఊరు దిబ్బ' అన్న చందంగా మారింది. దుర్గంధంతో ప్రజలు నిత్యం సతమతమవుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

నగరం 150 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించగా.. 54 డివిజన్లలో సుమారు 10 లక్షల మంది ఉంటున్నారు. ప్రతిరోజూ 320 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. దీన్ని తొలగించేందుకు 1500 మంది వరకు సిబ్బంది, వాహనాలు ఉన్నా.. ఆరోగ్య విభాగం అధికారుల నిర్లక్ష్యం కారణంగా గుట్టలుగా పేరుకుపోయింది. చెత్తడబ్బాలు నిండిపోయి రోడ్లన్నీ అధ్వానంగా కనిపిస్తున్నాయి. వ్యర్థాలను పందులు, పశువులు కలియబెడుతుండడంతో వ్యాధులు ప్రబలుతాయేమోనని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో చెత్త తగలబెడుతుండడంతో విష వాయువులు ప్రబలుతున్నాయి. ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు.

దోమలతో కునుకు కరవు

మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఎప్పటికప్పుడు పూడిక తీయాల్సి ఉన్నా.. అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అపరిశుభ్ర పరిస్థితుల నేపథ్యంలో నగరంలో దోమల బెడద అధికంగా ఉంటోంది. చీకటి పడితే ఆరు బయట క్షణం ఉండలేని పరిస్థితి. రాత్రిళ్లు కంటిమీద కునుకు ఉండడం లేదని నగరవాసులు వాపోతున్నారు. ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు, ఖాళీ స్థలాలు దోమల ఉత్పత్తి కేంద్రాలు మారాయి. దోమల నివారణలో నగరపాలక యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు శూన్యమే. నగరంలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరిస్తామని ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీలక్ష్మి వివరించారు.

సన్మానం అందుకున్న పోలీసు విశ్రాంత అధికారులు

పోలీసు విశ్రాంత అధికారులకు సన్మానం

నెల్లూరు (నేర విభాగం) : పోలీసు విశ్రాంత అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు విశ్రాంత అధికారులకు సన్మానం జరిగింది. పెన్షనర్స్ డే పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన ఆర్.చిన్నయ్య, ఎం.వెంకటరమణయ్య, డి.సుందరరామయ్య, ఎన్.వెంకట్రావు, జి.ఆనందరావు, డి.దేవరాజులు, వి.సుబ్బారావు, పి.హుస్సేన్‌ఖాన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పోలీసు విశ్రాంత అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు శిఖరం కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ పెన్షనర్లకు .. నెల్లూరు (మార్కెట్ సెంటర్) : నగరంలోని బీవీనగర్‌లో జాతీయ పెన్షనర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాసులు, ఇందిరా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత వివేకానందరెడ్డి పాల్గొన్నారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 509 / 2021
1. Vuggumudi Madhusudhan Reddy
2. Vuggumudi Janardhan Reddy - Plaintiffs
Vs
1. Nalubolu Mrudula and another - Defendants
Notice to 2nd Defendant
Bathala Neelotpal Reddy S/o Venkata Subba Reddy, resident of Viswa Residency, C.C.S. Nagar, Nellore
పై నెంబరున వాదులు దావా షెడ్యూలు ఆస్తికి సంబంధించి పర్మినెంటు ఇంజక్షన్ కోరుతూ మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే 06-01-2026దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
డి.వెంకట రామయ్య, B.Com., B.L., డి.వెంకట కార్తీక్, B.Tech., L.L.B., వాదుల తరఫు అడ్వకేట్స్, నెల్లూరు

కలువాయిని జిల్లాలోనే కొనసాగించాలి

నెల్లూరు (వేదాయపాలెం) : కలువాయి మండలాన్ని జిల్లాలో కొనసాగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోరారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను జిల్లా నుంచి విడగొట్టడం తగదన్నారు.

PASSPORT MISSING
I, PATNAM ESWAR REDDY, S/o. Late PATNAM KAMALAKAR, Residing at D.No. 26-2-551, 8th Street, Chandra mouli Nagar, Opp: Pinakini Grameena bank, Nellore, SPSR Nellore Dt, AP-524004. I have lost my Passport bearing No. A3774649, While I am going to Vedayapalem, Nellore. If anyone found please inform at the above address.

డాక్యుమెంట్స్ పోయినవి
సయ్యద్ బిలాల్ S/o అక్బర్ అలీ నక్కలగుంట, కొండాయపాళెం రోడ్డు, నెల్లూరు, A.P. మరియు దంపూరి కీర్తిప్రియ మరియు చంద్ర తిరుపతిరావు S/o అబ్బానాయుడు గారు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ Doc No: 16784/2007 & 194/2006 గలవి జెరాక్స్ కొరకు నెల్లూరు కరెంట్ ఆఫీస్ సెంటర్ దగ్గరకు బైకుపై పోతుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు తెలియచేయగలరు.
81428 42842

కేంద్ర ప్రభుత్వ జీరాంజీ చట్టం ప్రతుల దహనం

ప్రతులను దహనం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టం పేరు మార్చి జీ రాంజీ చట్టం తేవడంపై నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం, పాత వెల్లంటి, [illegible] గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు బుధవారం ఆందోళన చేశారు. చట్టం ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముత్యాల నాగయ్య, కౌలు రైతు సంఘం నాయకులు రమణయ్య, వెంకటరమణయ్య, ఆదెయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

లగ్జరీ కార్లలో తిరగాలన్న కోరికతో చోరీలు

అనంతసాగరం (గ్రామీణం), న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ చదువుతున్న రోజుల్లో జల్సాలకు అలవాటుపడ్డాడు. లగ్జరీ కార్లలో తిరగాలని భావించాడు. ఏటీఎం వద్ద మాయ మాటలతో కార్డులు మార్చి ఖాతాల్లో నుంచి డబ్బులు అపహరించేవాడు. [illegible] పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ విద్య బుధవారం వివరాలు వెల్లడించారు. [illegible] ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరంలో చదువు మానేశాడు. ఏటీఎం కేంద్రాల వద్ద మహిళలు, వృద్ధులను మాయమాటలతో మోసం చేస్తూ వారి ఖాతాల్లో నగదు కొట్టేసేవాడు. పలు జిల్లాల్లో అతనిపై 7 కేసులు ఉన్నాయి. 2019-22 మధ్య జైలుకు వెళ్లినా మార్పు రాలేదు. 2024 నుంచి అతనిపై జగ్గంపేట, మండపేట, రాజమహేంద్రవరం, అత్తిలి, అనపర్తి స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

ఇలా దొరికాడు.. ఈ ఏడాది మార్చి 13న అనపర్తి మండలంలోని కొప్పవరానికి చెందిన ముత్యాల ఓ ఏటీఎంకు వెళ్లి నగదు విత్‌డ్రా చేస్తుండగా, కార్డు మార్చి రూ. 35వేలు చోరీ చేశాడు. కేసు నమోదు చేసి ఎస్సై శ్రీను నాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. మంగళవారం అనపర్తి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద పట్టుకున్నారు. అతని నుంచి 10 డెబిట్ కార్డులు, రూ. 3వేలు, చోరీ చేసిన కారు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు.

బాలలు.. ప్రతిభా కిరణాలు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని పలు పాఠశాలల్లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వీటిలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీఆర్ మున్సిపల్ హైస్కూల్లో హెచ్ఎం కె.బాలాజీ, ఎస్ఏ జోయ్, ఎస్ఏ అలీల్ విజేతలు బహుమతులు అందించారు. పొత్తూరుల్లో ప్రిన్సిపల్ వెంకట్రావు, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ బహుమతులు ప్రదానం చేశారు. మూలాపేట లిటిల్ లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్లో టి.నారిక, ఎ.మనసిని, ఆర్.వెంకటనాగార్జున విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్ రాజేష్, ఇన్‌ఛార్జి జరీనా, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విశ్వసాయి డాక్టర్ ఎస్ఆర్‌కే స్కూల్లో ఎల్.యశస్వి, యు.మునీశ్వర్, ఎస్‌కే అబ్దుల్‌మని వరుస స్థానాలు సాధించారు. వీరికి ఆ పాఠశాల డైరెక్టర్ ఎన్.నత్యనారాయణ, డైరెక్టర్ జి.కృష్ణమోహన్, వై.శివసంకేత్, ప్రిన్సిపల్ యేబూరమ్ బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకుంటున్న వీఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు

విజేతలుగా నిలిచిన లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ విద్యార్థులు

విజేతలకు బహుమతులు ఇస్తున్న విశ్వసాయి డాక్టర్ ఎస్ఆర్‌కే స్కూల్ ప్రతినిధులు

వీనులవిందు.. ఘంటసాల గీతాలు

నెల్లూరు(జడ్పీ),న్యూస్‌టుడే: నగరంలోని టౌన్‌హాల్‌లో ఘంటసాల జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చంద్ర తేజాలయ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో పలువురు కళాకారులు ఘంటసాల గీతాలను ఆలపించారు. అభినవ ఘంటసాల పాటూరి శ్రీనివాసరావుతో పాటు ప్రభుదాస్, మనోహర్‌బాబు, శివలీల, సంగీత కళాకారులు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా పరిపూర్ణ సర్వే

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ప్రతి వార్డు సచివాలయ కార్యదర్శి తమ పరిధిలో ప్యానిక్ డిసైన్ మేనేజ్‌మెంట్ సిస్టం సర్వే పక్కాగా చేయాలని నగరపాలకసంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎం.శ్రీలక్ష్మి తెలిపారు. బుధవారం నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో సచివాలయ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేలో భాగంగా ప్రతి ఇంటి నుంచి సమగ్ర పూర్తి వివరాలు సేకరించాలన్నారు. శిక్షణలో సూపరింటెండెంట్లు నరేంద్ర, నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిన్నారులందరికీ పోలియో చుక్కలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఈనెల 21వ తేదీ నిర్వహించనున్న పల్స్‌పోలియో దినోత్సవాన్ని విజయవంతం చేయాలని నగరపాలకసంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీలక్ష్మి ప్రకటించారు. దీనిపై బుధవారం కార్యాలయంలో వైద్యఆరోగ్య శాఖ ప్రతినిధులతో కలిసి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయిదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డీఐవో ఉమామహేశ్వరి, డాక్టర్ జీజియా, డీపీఎంవో డాక్టర్ సునీల్, డీఎస్‌వో మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం
డిసెంబర్ నెల తేది: 18-12-2025

Vehicle No.	Description	Year
AP27TY2889	AL 2518T IL FBT-T	2016
AP16TE4155	TATA LPT 3118 CUMMINS FBT	2016
AP26TB8819	TATA LPT 3118 CUMMINS FBT-T	2013
AP39WD0906	MAHINDRA 275 TU XP PLUS	2025
AP39NS-5148	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2019
AP39BQ-2292	ACE SX170	2014
AP39VB-4869	AL U 3123 FBT-T	2019
AP26TC-6556	AL 1616 XL FBT-T	2014
AP26BR-5827	JCB 3DX	2017
AP26CE-2965	JCB 3DX	2018
AP06TD-8236	AL 2518T IL FBT-T	2016
AP26TL-4556	AL 2518T IL FBT-T	2018

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు)/ హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన [illegible] రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.
వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డి.నెం.53-54, శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, దర్గా షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418.

ఒకరిద్దరు కాదు.. ఆరుగురు

నిబంధనల ప్రకారం ద్విచక్రవాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలి. కానీ నగరంలో ఒకరిద్దరు కాదు.. ఏకంగా ఆరుగురు ప్రయాణిస్తున్నారు. బుధవారం పొదలకూరు రోడ్డులో స్కూటీపై ఇద్దరు పెద్దలు, నలుగురు పిల్లలు వెళుతుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

తొలగని చెత్త.. ప్రజల అవస్థ

నగరంలోని దర్గామిట్ట పోలీసు కాలనీలో సాయిబాబా గుడి వద్ద అయిదు రోజులుగా పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తొలగించడం లేదు. వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసన వెలువడుతోంది. సాయిబాబా గుడికి వచ్చే భక్తులతో పాటు వీధిలో ప్రయాణించే వారు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

పోలీసుల ముమ్మర తనిఖీ

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో వాహన తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మంగళవారం రాత్రి పది గంటల నుంచి బుధవారం తెల్లవారు జాము వరకు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వేలిముద్రలను పరిశీలించారు. నేర చరిత్ర లేదని తేలిన అనంతరం విడుదల చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 15 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 106 మంది వాహనదారులకు రూ. 66,871 అపరాధ రుసుము విధించారు. బహిరంగంగా మద్యం తాగుతున్న వారిపై 15 కేసులు నమోదు చేశారు.

కార్యాలయమా.. డంపింగ్ యార్డా

నగరంలోని రైల్వేఫీడర్స్ రోడ్డులో ఉన్న పశుసంవర్ధక శాఖ కార్యాలయం ముందు చెత్త పేరుకుపోయింది. గేటు ముందే దిబ్బలా మారింది. దీంతో ఉద్యోగులు, కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: బుజబుజనెల్లూరు చెన్నకేశవనగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా చేరి స్కూళ్లకు వెళ్లే విద్యార్థులపై దాడులు చేస్తున్నాయి. - కృష్ణయ్యయాదవ్

సమాధానం: కుక్కలను పట్టించేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. - డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి, నగరపాలక సంస్థ.

? పొదలకూరు రోడ్డు డైకస్ సెంటరు శాంతి నగర్ మొదటి వీధిలో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగాయి. ఇళ్లలోకి విష పురుగులు వస్తున్నాయి. - అహ్మద్‌బాషా

✓ పిచ్చిమొక్కలు తొలగించేలా చర్యలు చేపడతాం. - డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

వైద్య సేవలు అభినందనీయం

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నగరంలోని 16వ డివిజన్ గుర్రాలమడుగు సంఘంలో బుధవారం నారాయణ హెల్త్ ఆన్ వీల్ కార్యక్రమం జరిగింది. ఇంటివద్దే పేదలకు ఉచిత వైద్యం అందించేలా మంత్రి నారాయణ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కొనియాడారు. కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ విజయలక్ష్మి, తెదేపా నాయకుడు సాయి, జనసైనికులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ గంగా భవాని

పనితీరు మారకుంటే చర్యలు: పీడీ

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: కొందరు సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లడం లేదని, ఇలాంటి వారు పనితీరు మార్చుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని డ్వామా పీడీ గంగా భవాని హెచ్చరించారు. బుధవారం నెల్లూరులోని డ్వామా కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నిర్దేశిత లక్ష్యాలు సాధించడంలో నిర్లక్ష్యంతో వ్యవహరించరాదన్నారు. గోశాల నిర్మాణాలను ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని వివరించారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభ

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే సభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ కృష్ణప్రసాద్ తెలిపారు. నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్లలో బుధవారం గ్రామ సభ జరిగింది. భూ, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలపై ప్రజల నుంచి అధికారులు 23 అర్జీలు స్వీకరించారు.

మురుగు ముంచేస్తోంది

నెల్లూరు (మార్కెట్ సెంటర్): నగరంలో అండర్ గ్రౌండ్ మ్యాన్‌హోళ్లు పొంగుతున్నాయి. దుర్గంధం వెదజల్లడంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంతపేటలోని నాలుగుకాళ్ల మండపం, వాహబ్‌పేట, డీఆర్ ఉత్తమ్ హోటల్ తదితర ప్రాంతాల్లో కొద్ది రోజులుగా రహదారులపైనే ప్రవహిస్తోంది. పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ఇటీవల వచ్చిన తుపాన్ ప్రభావంతో నగరంలో అనేక వీధులు ముంపునకు గురయ్యాయి. అప్పటి నుంచి ఈ సమస్య మొదలైంది. వ్యర్థాలతో పూడుకుపోవడంతో మురుగునీరు మ్యాన్‌హోళ్ల నుంచి పొంగుతోంది. ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేస్తుండడంతో సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది. రద్దీగా ఉండే రహదారులపై వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల తాకిడికి మురుగు నీరు ఎగిరి పాదచారులపై పడుతుండడంతో వారు అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు మురుగునీరు రోడ్లపై రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సంతపేట నాలుగుకాళ్ల మండపం సమీపంలో మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురుగునీరు

విద్యార్థులకు విద్యుత్తు శాఖ పోటీలు

నెల్లూరు (విద్యుత్తు), న్యూస్‌టుడే : ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం వివిధ అంశాల్లో విద్యార్థులకు విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ కె.రాఘవేంద్రం మాట్లాడుతూ వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. తొమ్మిది జిల్లాల విద్యార్థులకు చేపట్టిన క్విజ్‌లో జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు శేషాద్రి బాలచంద్ర పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో అధికారులు

డాక్యుమెంట్ పోయినది
చెన్నూరు వినోద్‌కుమార్‌రెడ్డి S/o లేట్ మోహన్‌రెడ్డి, పిడూరుపాళెం గ్రామం, మనుబోలు మండలం, SPSR నెల్లూరు జిల్లా. నేను 10-12-25 తేదీన జెరాక్స్ కోసం పడుగుపాడు సెంటర్ నుండి కోవూరుకి వెళ్ళుచుండగా నెల్లూరు బిట్-1 పద్మావతి కాలనీ లేఅవుట్‌లోని ప్లాటు నెం.2140, 33 1/3 అం॥ ప్లాటుకు సంబంధించి డాక్యుమెంట్ నెం. 28462/2024 యొక్క లింక్ డాక్యుమెంట్ నెం: 4328/1996 పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకు తెలియజేయగలరు.
చెన్నూరు వినోద్‌కుమార్‌రెడ్డి
పిడూరుపాళెం గ్రామం, మనుబోలు (మం)

ఆత్మకూరు బస్టాండ్.. సమస్యల స్వాగతం

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే : నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ప్రజలు నిత్యం నరకయాతన పడుతున్నారు. ప్రాంగణంలోనే వాహనాలు నిలుపుతున్నారు. అధ్వానంగా తయారైన ప్లాట్‌ఫారాలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంగణానికి ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడ 14 ప్లాట్‌ఫారాలు ఉండగా రద్దీ సమయంలో అవి సరిపోవడం లేదు. కావలి, ఆత్మకూరు, ఉదయగిరి, పామూరు, అల్లూరు, విడవలూరు, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మార్గాల వైపు బస్సులు ఎక్కువగా వెళుతుంటాయి. ప్రాంగణంలో ద్విచక్రవాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. పార్సిల్ విభాగం వద్ద నో పార్కింగ్ బోర్డులు పెట్టినా అక్కడే నిలిపేస్తున్నారు. దీంతో బస్సుల రాకపోకలకు సమస్యలు ఎదురవుతున్నాయి. బస్సులు బయటకు వచ్చే మార్గంలో ప్రధాన రహదారిపై ఆటోలు, ఇతర వాహనాలు అడ్డంగా పెడుతున్నారు. బస్సులు బయటకు రావాలంటే ఆపసోపాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. చాలా వరకు ప్లాట్‌ఫారాల దిమ్మెలు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. వీటికారణంగా ప్రయాణికులు గాయపడుతున్నారు. బస్టాండ్‌లోకి వచ్చే రహదారి దారుణంగా ఉంది. ఎవరికివారు అడ్డంగా తవ్వేయడంతో గోతులమయంగా తయారైంది. ఇటీవల ఈ ప్రాంతాన్ని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పరిశీలించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అధికారులు స్పందించి బస్టాండ్ లోపల, బయట వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్టాండులో అధ్వానంగా ప్లాట్‌ఫారం

2047 విజన్ ప్రణాళికలు పటిష్ఠంగా అమలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించే విధంగా 2047 విజన్ ప్రణాళికలను పటిష్ఠంగా అమలు చేసే విధంగా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిలో లక్ష్యం మేరకు వందశాతం ప్రగతి సాధనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. గత నవంబరు 16 నుంచి 23 వరకు రాష్ట్ర పండువగా ప్రకటించిన సత్యసాయి శత జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించినట్లు వివరించారు. జిల్లా కీర్తిని ప్రపంచానికి చాటడంలో ముఖ్యమంత్రి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జన సమర్థ పోర్టల్ ప్రారంభించిందని, అందులో ఒకసారి రైతు ఈకేవైసీ పూర్తి చేసుకుంటే వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, సూర్యఘర్ తదితర ప్రభుత్వ పథకాలపై ఏ రుణం మంజూరు చేయాలన్న ఒకటే ప్లాట్‌ఫారం నుంచి మంజూరు చేయడానికి వీలవుతుందని, దరఖాస్తును ట్రాక్ చేయడానికి కూడా అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. దీన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు పరిచే విధంగా పరిశీలన చేయాలని సీఎంను కలెక్టర్ విన్నవించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ప్రణాళికలు, కార్యాచరణ కార్యక్రమాలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు.

సదస్సులో పాల్గొన్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

జమ్మలబండలో కొత్తరకం మల్బరీ సాగు

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని జమ్మలబండ పట్టుపరిశ్రమ కేంద్రంలో పైలెట్ ప్రాజెక్టుగా మల్బరీ సాగు చేయనున్నట్లు పట్టుపరిశ్రమ శాఖ జేడీ శోభారాణి తెలిపారు. ఆమె బుధవారం ఇక్కడ మాట్లాడుతూ ఈ కేంద్రంలో ఒడిశాలో రైతులు సాగుచేస్తున్న టస్సర్, అర్జున, సోము, సొల్లు రకాల మొక్కలను పెంచుతామన్నారు. మూడేళ్ల తర్వాత వాటిపైనే పెంచే పురుగుల ద్వారా పట్టుగూళ్ల పెంపకం జరుగుతుందన్నారు. పట్టు రైతులను ప్రోత్సహించేందుకు ఈ పైలెట్ ప్రాజెక్టును అమలు చేస్తామని, ఉపాధి హామీ పథకం నిధులు వెచ్చిస్తామన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కుంచిటిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్‌విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, ఏడీ హనుమంతనాయక్, ఏపీఓ జగదీశ్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మొక్కలతో జేడీ శోభారాణి, ఏడీ హనుమంతనాయక్, తదితరులు

41 రోజులు.. 1,982 జనన ధ్రువపత్రాలు

- కొమరేపల్లి తరహాలోనే పోట్లమర్రిలో జారీ
- వెలుగులోకి వస్తున్న బోగస్ బాగోతాలు

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, పుట్టపర్తి: శ్రీసత్యసాయి జిల్లాలో బోగస్ జనన ధ్రువీకరణ పత్రాల జారీ కొనసాగుతోంది. ఇటీవలే అగళి మండలం కొమరేపల్లి పంచాయతీలో వేల సంఖ్యలో ధ్రువపత్రాల జారీ చేయడంపై వరుస కథనాలతో 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని రద్దు చేసింది. ఈక్రమంలో బత్తలపల్లి మండలం పోట్లమర్రి పంచాయతీలో ఇలాంటిదే మరొకటి వెలుగుచూసింది. పోట్లమర్రి పంచాయతీ జనాభా 1,467 మంది కాగా 2023లో బత్తలపల్లి గ్రామ పంచాయతీ నుంచి వేరైంది. అప్పటి నుంచి ఇక్కడ నలుగురు కార్యదర్శులు మారారు. ప్రస్తుతం భాస్కర్ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. ఈ ఏడాది నవంబరు 1 నుంచి డిసెంబరు 11వ తేదీ వరకు ఈ పంచాయతీ నుంచి 1,982 జనన ధ్రువపత్రాలు జారీ అయ్యాయి.

- ఇటీవల పోట్లమర్రి పంచాయతీ పరిధిలో జారీ అయిన 3 ధ్రువపత్రాలపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో విచారణ చేపట్టాలని ఉన్నతాధికారుల నుంచి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణికి ఆదేశాలొచ్చాయి. దీంతో జనన, మరణాల నమోదు విభాగం జిల్లా గణాంకాధికారి కళాధర్, సహాయ గణాంక అధికారి సూర్యనారాయణ, ఉపగణాంకాధికారి రాజేంద్రప్రసాద్ విచారించారు. 1,982 జారీ కావడమేకాకుండా 124 ధ్రువపత్రాలు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు.

ఎంతటి వారైనా ఉపేక్షించం

- ఫైరోజాబేగం, డీఎంహెచ్‌ఓ

పోట్లమర్రి, కొమరేపల్లి పంచాయతీల్లో బోగస్ జననధ్రువీకరణ పత్రాలపై విచారణ చేయించి రద్దు చేశాం. వీటితో పాటు మరిన్ని పంచాయతీల్లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాం. ఇప్పటికే ఆయా పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని చెప్పాం. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బాధ్యులను ఉపేక్షించేది లేదు.

పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం

నేరగాళ్లు పంచాయతీ లాగిన్ ఐడీ, పాస్‌వర్డులను హ్యాక్ చేసి... బోగస్ ధ్రువపత్రాలు జారీ చేసి దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. కొమరేపల్లి పంచాయతీ.. కరోనా తర్వాత రావుడి పంచాయతీ నుంచి వేరైంది. అప్పటి నుంచి అక్కడ నలుగురు పంచాయతీ కార్యదర్శులు మారారు. ఏఒక్కరూ లాగిన్ ఐడీ, పాస్‌వర్డు కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఐదో కార్యదర్శి మహేశ్ వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకోగా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. తాజాగా పోట్లమర్రిలోనూ ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు మారినా.. ఒక్కరూ దరఖాస్తు చేసుకోలేదు. దీంతో వారి లాగిన్‌పై ఎవరు... ఎక్కడ ఏమి చేస్తున్నారో తెలియడం లేదు. ఆ శాఖ ఉన్నతాధికారులు సైతం ఈ విషయంపై దృష్టి సారించలేదు. కొమరేపల్లి వ్యవహారంపై కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ జిల్లా పంచాయతీ అధికారులను నివేదిక కోరినట్లు తెలిసింది.

రద్దుకు ఆదేశాలు..

జిల్లాలో బోగస్ ధ్రువపత్రాల జారీ అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. నకిలీ ధ్రువపత్రాలని తెలితే వెంటనే రద్దు చేయాలని వైద్య, ఆరోగ్య, పంచాయతీశాఖల జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. పోట్లమర్రిలో జారీ అయిన ధ్రువపత్రాలను రద్దు చేయాలని ఆదేశాలు రావడంతో గణాంకాధికారులు ఆ మేరకు చర్యలు తీసుకున్నారు.

14 మంది ఎస్‌ఐల బదిలీ

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం: జిల్లాలో పని చేస్తున్న 14 మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ.. అనంతపురం రేంజ్ డీఐజీ షెముషి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వారు ఇప్పటికే వివిధ పోలీసు స్టేషన్లలో శిక్షణలో ఉండగా.. రెగ్యులర్ పోస్టింగ్ ఇచ్చారు. టి.ప్రదీప్‌రాజ్‌ను అగళి నుంచి రామగిరి పోలీసుస్టేషన్‌కు, జె.నిర్మలను కదిరి నుంచి గోరంట్లకు, ఎం.గౌతమిని హిందూపురం నుంచి రొళ్లకు, కె.చెన్నయ్యను నల్లమాడ నుంచి తలుపులకు, బి.సుమతిని అమడగూరు నుంచి గాండ్లపెంటకు, జె.రాజశేఖర్‌ను కొత్తచెరువు నుంచి ధర్మవరం గ్రామీణంకు, ఎం.సతీశ్‌ను పరిగి నుంచి నల్లమాడకు, యు.గోపాలకృష్ణను రొద్దం నుంచి అమడగూరుకు, షేక్ మొహమ్మద్ అర్షద్‌ను పెనుకొండ నుంచి పట్నంకు, జి.నాగప్రసన్నను బత్తలపల్లి నుంచి హిందూపురం టూటౌన్‌కు, కె.క్రాంతిని గాండ్లపెంట నుంచి పుట్టపర్తి గ్రామీణంకు, ఎ.ఉమాదేవిని గోరంట్ల నుంచి ధర్మవరం 1 టౌన్‌కు, ఎం.భువనేశ్వరిని ముదిగుబ్బ నుంచి కదిరి టౌన్‌కు, ఇ.రవికుమార్‌ను పుట్టపర్తి అర్బన్ నుంచి పెనుకొండ పోలీసుస్టేషన్‌కు బదిలీ చేశారు.

రెగ్యులర్ విభాగంలో..

కె.నరసింహులును తలుపుల నుంచి కదిరి గ్రామీణం, కె.వీరేశ్ రొళ్ల నుంచి ధర్మవరం 2టౌన్, కె.లింగన్న పుట్టపర్తి గ్రామీణం నుంచి హిందూపురం 2 టౌన్, జి.బాలాజీనాయక్ హిందూపురం 2 టౌన్ నుంచి వీసీఆర్ పుట్టపర్తి, జి.కేతన్న ధర్మవరం 1 టౌన్ నుంచి సీసీఎస్ పుట్టపర్తి, ఎన్.ధనుంజయరెడ్డి కదిరి నుంచి సీసీఎస్ పుట్టపర్తికి బదిలీ అయ్యారు. ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.

వీఆర్‌కు ఆరుగురు

జిల్లాలో ఆరుగురు ఎస్‌ఐలను వీఆర్‌కు పంపారు. రామగిరి ఎస్‌ఐ సుధాకర్‌యాదవ్, ధర్మవరం గ్రామీణం నుంచి బి.శ్రీనివాసులు, ఎన్పీకుంట నుంచి ఎస్.వలీబాషా, పట్నం నుంచి కె.జయరామ్‌నాయుడు, హిందూపురం ట్రాఫిక్ నుంచి ఎస్.మొహమ్మద్ రఫీ, అమరాపురం నుంచి ఎ.ఇసాక్ బాషాలను వీఆర్ ఎస్పీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.

నకిలీ పత్రాలతో భారీ జనరేటర్ తరలింపు

- వ్యాపారికి రూ.1.38 కోట్ల జరిమానా

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : నవంబరు 29న బెంగళూరు నుంచి పశ్చిమ బెంగాల్‌కు నకిలీ పత్రాలతో భారీ జనరేటర్‌ను తరలిస్తున్న వ్యాపారి ఓం ప్రకాశ్ నుంచి అనంతపురం వాణిజ్య పన్నుల శాఖ అధికారులు రూ.1.38 కోట్ల జరిమానా వసూలు చేశారు. ఈకేసులో వ్యాపారి సుప్రీం కోర్టుకు వెళ్లగా అభియోగం నిజమని తేలడంతో అపరాధ రుసుం వసూలు చేయమని తీర్పు వచ్చిందని అనంతపురం సర్కిల్ డీసీటీఓ భరత్ మోహన్ బుధవారం తెలిపారు. అనంతపురానికి సమీపంలోని మరూరు టోల్‌గేట్ వద్ద వాహనంలో తరలిస్తున్న జనరేటర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

గుడిబండకు చేరిన కృష్ణాజలాలు

గంగపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు బుధవారం ఉదయం చేరాయి. ఈ నేపథ్యంలో తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జి చిత్రశేఖర్, న్యాయవాది శివకుమార్, మాజీ ఎంపీటీసీలు రాజేంద్రప్ప, కిష్టప్ప, చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నిరంజన్ తదితరులు చెరువుకు గంగపూజ చేసి జలహారతి ఇచ్చారు. చరిత్రలోనే తొలిసారిగా తమ గ్రామ చెరువుకు కృష్ణా జలాలు అందించిన ఘనత సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాల రైతులు, మహిళలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం (రుద్రంపేట) న్యూస్‌టుడే : ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న గౌడ్ పేర్కొన్నారు. బుధవారం లలితకళాపరిషత్‌లో అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఖజానా శాఖ డీడీ రమణయ్య, సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు సుబ్రహ్మణ్యం, ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ అక్బర్ సాహెబ్ మాజీ ఎమ్మెల్యే గేయానంద్, ఏపీఎన్జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమోహన్ పాల్గొన్నారు. పెన్షనర్ల సంఘ నాయకులు మాట్లాడుతూ పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఖజానా శాఖ డీడీ మాట్లాడుతూ పెన్షనర్లకు ఆర్థికపరమైన బిల్లులు సకాలంలో విడుదల చేస్తామన్నారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి జయరామప్ప, కోశాధికారి రామకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్, కమిటీ సభ్యులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుకు కొత్త యాప్

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో రబీ-2025-26 లో వర్షాధారంతో పాటు బోర్ల కింద సాగైన పంటలను డిజిటల్ క్రాప్ సర్వే(ఈ-పంట నమోదు) రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక యాప్‌ను రూపకల్పన చేసి విడుదల చేసింది. రబీసీజన్‌లో సాగైన పంటలన్నీ ఈ-పంట యాప్‌లో నమోదు చేయాలని జేడీఏ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. యాప్‌ను 6.1 నుంచి 6.5కు నవీకరించారు. జిల్లాలో 61,475 హెక్టార్లలో వివిధ పంటలు సాగులో ఉన్నాయన్నారు. రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలన్నీ మ్యాపింగ్ చేశామన్నారు. సర్వే నంబర్ల వారీగా ఏయే పంటలు ఎంతెంత సాగు చేశారన్న సమాచారం ఆర్ఎస్‌కేలకు పంపామని, ఈ-పంట నమోదు మొదలు పెట్టి, 2026 ఫిబ్రవరి 28వ తేదీలోపు ఈ-పంట నమోదు వందశాతం పూర్తి చేయాలని జేడీఏ మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఈ-పంట నమోదుపై నిత్యం ఏడీఏలు, మండల వ్యవసాయాధికారులు పర్యవేక్షించి, సకాలంలో పూర్తి చేయాలని జేడీఏ ఆదేశాలు జారీ చేశారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: విశ్వశాంతికి ప్రేమ, కరుణా, దయా, క్షమాగుణం బోధించిన మహనీయుని ఆశయాలు అందరికి మార్గదర్శకం కావాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, జేసీ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యేసు ప్రభు జీవిత చరిత్ర, ప్రబోధనలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషించదగిన విషయం, సర్వమతాలు, అన్ని వర్గాలను ప్రభుత్వం సమదృష్టితో అందరి సంక్షేమానికి కృషి చేస్తుంది. ఈ క్రిస్మస్ అందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలన్నారు. క్రిస్టియన్ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు శ్రీదేవి, శ్రీనివాస్, మణిప్రియ, వెంకటరమణ, మైనార్టీ సంక్షేమాధికారి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, జేసీ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు

కూలీలకు మరింత ఉపాధి

- వంద నుంచి 125కి పని దినాల పెంపు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం చేయూతనందిస్తోంది. ప్రస్తుతం అమలు చేస్తున్న వంద రోజుల పనిదినాలను 125కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఉపాధి కోసం పట్టణాలకు వలసలు వెళ్లకుండా కూలీలకు వరం కానుంది. పనిదినాలు పెంచడంతో శ్రీసత్యసాయి జిల్లాలో వేలాది కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. వ్యవసాయం, ఉద్యాన పంటలను ఈ పథకానికి అనుసంధానం చేయడంతో రైతులు, కూలీలకు ప్రయోజనం కలగనుంది. జిల్లాలో పథకం కింద జల సంరక్షణ, భూగర్భజలాల పెంపు, పాడి పరిశ్రమకు ప్రోత్సాహం, గోకులం షెడ్ల నిర్మాణాలు, మ్యాజిక్ డ్రెయిన్లు, పండ్లతోటల పెంపకం, ఉద్యాన పంటల సాగు, ప్రభుత్వ భవనాలు, డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. రోజుకు కూలీలకు గరిష్ఠ వేతనం రూ.307 కాగా, ప్రస్తుతం జిల్లాలో సగటున రూ.280.70 పొందుతున్నారు.

జిల్లా: శ్రీసత్యసాయి
జాబ్‌కార్డులు: 2,48,348
యాక్టివ్: 1,29,236
కూలీల సంఖ్య: 44,20,123
2025-26లో వందరోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న కుటుంబాలు : 2,903

సంఖ్య పెరిగే అవకాశం..

- విజయేంద్రప్రసాద్, డ్వామా పీడీ

వంద రోజుల పనిదినాలను 125 రోజులకు పెంచడంతో కూలీ కుటుంబాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా వాసులకు ఉపయుక్తం కానుంది.

ప్రకృతి వనరుల దోపిడీపర్వం

కొండలు, గుట్టలు కనుమరుగు

చుట్టూ తవ్వేయడంతో ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

తాడిపత్రి పట్టణం, తాడిపత్రి, న్యూస్‌టుడే: అక్రమ మట్టితవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తుండటంతో ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు కనుమరుగవుతున్నాయి. తాడిపత్రి మండలం యర్రగుంటపల్లిలో దందా సాగుతోంది. ప్రకృతి వనరుల్ని కొల్లగొట్టి అక్రమార్కులు జేబులు నింపుకొంటున్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల నుంచి దక్కాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నా... నియంత్రించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. కొందరు అధికారులు లంచాలకు అలవాటు పడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

కరిగిపోతున్నాయ్..

యర్రగుంటపల్లి పరిధిలోని కొండలు, గుట్టలు అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారాయి. ఎలాంటి అనుమతులను లేకున్నా పలు చోట్ల కొండల్ని కరిగించి గ్రావెల్, మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా భారీ యంత్రాల సాయంతో తవ్వకాలు చేపడతూ అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

- రోజూ వందకుపైగా ట్రాక్టర్లు, టిప్పర్లతో మట్టిని తరలించి... రహదారుల పనులు, ప్రైవేటు లేఅవుట్ల చదును, ఇతర అవసరాలకు రవాణా చేసి జేబులు నింపుకొంటున్నారు. టిప్పర్ మట్టికి రూ.6 వేల నుంచి 7 వేల వరకు, ట్రాక్టర్ మట్టిని రూ.2 వేల నుంచి 3వేల వరకు అక్రమార్కులు విక్రయిస్తున్నారు.

భూములనూ వదల్లేదు

ప్రభుత్వం యర్రగుంటపల్లిలో పేదలకు కేటాయించిన స్థలాలలోనూ ఇష్టారాజ్యంగా తవ్వకాలను చేపట్టారు. దీంతో సదరు స్థలాలు కుంటలను తలపిస్తున్నాయి. మరోవైపు అక్కడ తీగలతో ఉన్న విద్యుత్తు స్తంభాల చుట్టూ తవ్వేస్తున్నారు. ఫలితంగా అవి ప్రమాదకరంగా మారాయి. ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోపిడీపర్వం కొనసాగుతున్నా సంబంధిత అధికారులకు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేసి.. ప్రకృతి వనరుల్ని కాపాడాలని కోరుతున్నారు.

మట్టిని తవ్వేస్తున్నారు ఇలా..

అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు

-సోమశేఖర్, తహసీల్దారు, తాడిపత్రి

గనుల శాఖ అధికారులతో మాట్లాడి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ప్రాంతాలను పరిశీలిస్తాం. అక్రమ రవాణా చేసే వాహనాలను జప్తు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. ఆయా ప్రాంతాలలో రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం.

ధర చూస్తే గుడ్లు తేలేయాల్సిందే

ధర్మవరం పట్టణం, కదిరి, న్యూస్‌టుడే: మార్కెట్లో కోడిగుడ్ల ధర రికార్డు స్థాయిలో పెరిగింది. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా బుధవారం హోల్‌సేల్ ఒక్కోటి రూ.7కు, రిటైల్‌గా అయితే రూ.7.50 చేరింది. ఈ లెక్కన డజను గుడ్లు హోల్‌సేల్ కాకుండా బయట అంగళ్లలో రూ.90 పలుకుతుండటంతో వినియోగదారులు గుడ్లు తేలేస్తున్నారు. గుడ్డు వినియోగం పెరగడం, ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతులు సాగడమే ఇందుకు కారణం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఒక గుడ్డు రూ.5.75కు విక్రయించారు. నెల రోజులపాటు ఇదే ధర నిలకడగా కొనసాగింది. అక్టోబర్‌లో రూ.25 పైసలు పెరిగి రూ.6కు చేరింది. నవంబరులో ఏకంగా గుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. వాతావరణంలో మార్పుల కారణంగా వర్షాలు కురవడం, చలితీవ్రత పెరగడంతో రూ.7కు చేరింది. చికెన్, పొట్టేలు మాంసపు ధరలు పెరుగుతుండటంతో పేదలు కోడిగుడ్లపై ఆసక్తి చూపించారు. కానీ వాటి ధర పెరగడంతో కొనుగోలు చేయలేని పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు.

దిల్లీ, మహారాష్ట్రలకు ఎగుమతి

ఈ ఏడాది ఉత్తరాది రాష్ట్రాల్లో పౌల్ట్రీ పరిశ్రమ భారీగా దెబ్బతింది. దీంతో కర్ణాటక, బళ్లారి ప్రాంతాల నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు గుడ్లు ఎగుమతి అవుతున్నాయి. మన జిల్లాకు కూడా అక్కడే నుంచి గుడ్లు సరఫరా అవుతున్నాయి. దీంతో గిరాకీ పెరిగింది. శ్రీసత్యసాయి జిల్లాలో బ్రాయిలర్, లెయింగ్ హెన్స్ (గుడ్లు పెట్టే కోళ్లు) 14.75 లక్షల సంపద ఉంది. వీటిలో గుడ్లు పెట్టే కోళ్ల సంఖ్య కేవలం మూడు లక్షలలోపే ఉండటంతో గుడ్ల ఉత్పత్తి ఆశాజనకంగా లేదు. దీంతో బయట ప్రాంతాల నుంచి గుడ్లను వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. చలి తీవ్రత తగ్గే వరకు గుడ్ల ధరలు తగ్గుముఖం పట్టవని నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ (ఎన్ఈసీసీ) ప్రతినిధులు చెబుతున్నారు.

క్రీడా పోటీలకు ఆహ్వానం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: 2025 రెండో ఎడిషన్ ఖేలో ఇండియా క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 19న విజయవాడ కృష్ణా నది (దక్షిణవైపు) మణిపాల్ ఆసుపత్రి వద్ద హాజరుకావాలని శ్రీసత్యసాయి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కిశోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 జనవరి 5 నుంచి 10వ తేదీ వరకూ దాదర్, నగర్ హవేలి, డయ్యు, డామన్‌లలో బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ, బీచ్ సెపక్‌తక్రా క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 98661 34016, 90524 64770 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అన్నక్యాంటీన్లకు విశేషాదరణ

- కొత్తగా నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటుకు చర్యలు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రారంభమైన అన్న క్యాంటీన్లు నిత్యం వేలాది మంది కడుపులు నింపుతున్నాయి. ఇప్పటిదాకా ఉమ్మడి జిల్లాలో 23.61 లక్షలు మంది అల్పాహారం చేయగా.. 40 లక్షల మందికిపైగా భోజనం చేయడం విశేషం. రూ.5కే అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కడుపు నిండా పెడుతుండటంతో రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. ఈనేపథ్యంలో మరికొన్ని ప్రాంతాల్లో అన్నక్యాంటీన్ల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. కొత్త వాటిని అందుబాటులోకి తెస్తున్నారు. మరో నాలుగు నియోజకవర్గాల్లో క్యాంటీన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. స్థలాన్ని సేకరించి నిర్మాణాలు ప్రారంభించారు. రాప్తాడులో వంద శాతం నిర్మాణం పూర్తికాగా త్వరలో ప్రారంభించబోతున్నారు. శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం, ఉరవకొండ, పెనుకొండలో 80 శాతం పనులు పూర్తి అయ్యాయి. వాటిని కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

మొత్తం:	15
త్వరలో ప్రారంభించేవి :	1
తుది దశకు చేరినవి:	3

రాప్తాడులో ప్రారంభానికి సిద్ధంగా అన్న క్యాంటీన్

ప్రాంతాల వారీగా ఇలా..

ప్రాంతం	అల్పాహారం తిన్నవారు	భోజనం చేసినవారు
అనంతపురం	5,17,822	9,26,146
గుంతకల్లు	1,74,165	2,52,845
కళ్యాణదుర్గం	1,66,508	2,90,184
రాయదుర్గం	1,62,947	3,06,317
తాడిపత్రి	1,46,523	2,41,523
గుత్తి	89,942	1,95,617
హిందూపురం	4,10,538	6,45,191
ధర్మవరం	3,19,710	5,11,854
కదిరి	1,37,647	2,41,418
మడకశిర	1,33,827	2,19,086
పుట్టపర్తి	1,02,055	1,73,528

(c) eenadu

ఖాద్రీశుని ఆశీస్సులతో జనం సుభిక్షంగా ఉండాలి

నూతన కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, ఈవో, అర్చకులు

కదిరి, న్యూస్‌టుడే: ఖాద్రీశుని ఆశీస్సులతో జనం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు. ఆలయ 2026 నూతన కాలమానిని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కదిరి ప్రాంత అభివృద్ధికి తాము చేసే ప్రతి ప్రయత్నంలో భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఖాద్రీశుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 30వ తేదీ తెల్లవారుజామున జరిగే ముక్కోటి ఏకాదశి అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టినట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారథిచార్యులు, నాయకులు సురేష్‌బాబు, ఎద్దుల కృష్ణమూర్తి, కృష్ణమోహన్‌నాయుడు, మహానోర్, శరత్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ సమాచారం...

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ధనుర్మాసం సందర్భంగా గురువారం నుంచి వేకువజామునే పూజా కార్యక్రమాలు మొదలవుతాయి. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు, 8 గంటల నుంచి 10 గంటల వరకు రెండు పర్యాయాలు అభిషేకాలు. తర్వాత 10 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

జీవిత పాఠం.. సాహస కృత్యం!

హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు శిక్షణ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే : జేఎన్‌టీయూలో సాంకేతికవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లుగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన సాహసకృత్యాల శిబిరంలో గోవా, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. అనంత జిల్లా నుంచి 10 మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం. జేఎన్‌టీయూలోని సహ ఆచార్యురాలు డాక్టర్ మమత పర్యవేక్షణలో విద్యార్థులు క్యాంప్‌లో పాల్గొన్నారు. బీటెక్ విద్యార్థులు వివిధ సాహసకృత్యాలు ప్రదర్శించారు. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులను ఆదుకొనే నైపుణ్యం సంపాదించారు. ఎముకలు కొరికే చలిలో పర్వతాలు అధిరోహించారు. విభిన్న వాతావరణంలో విశిష్ట కార్యక్రమాలు నిర్వహించడం విశేషం.

ఏమి చేశారంటే?

నదిలో పడవ నడుపుతున్న వాలంటీర్లు

బీటెక్ పూర్తి చేసి ఇంజినీరు వృత్తికే పరిమితం కాకుండా వాలంటీర్లుగా సేవా కార్యక్రమాలు చేస్తూనే భిన్నమైన పరిస్థితుల అవగాహన కోసం హిమాచల్‌ప్రదేశ్‌కు వెళ్లారు. అక్కడ పర్వతారోహణ, నదులు దాటడం, పడవ నడపటం, తాడుసాయంతో కొండలు ఎక్కడం, దిగడం, తాడుతో తాత్కాలిక వంతెన నిర్మించడం, చలిప్రాంతంలో శిబిరాలు ఏర్పాటు చేయడం వంటివి చేశారు. నిప్పును సృష్టించడం, వ్యర్థాల నిర్వహణ, శుభ్రత పాటించడం, పర్యావరణ పరిరక్షించడం, ఇతర రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవడం, తదితర అంశాలు ఈ శిబిరంలో అభ్యసించారు.

విపత్తుల వేళ సాయం అందించేలా..

- శేషాద్రి, బీటెక్

శిబిరానికి ఐదు రాష్ట్రాల నుంచి 50 మంది వాలంటీర్లు వచ్చారు. అక్కడ ఎన్నో సాహస కృత్యాలపై శిక్షణ ఇచ్చారు. ఎన్నో విషయాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం నేర్చుకొన్నాం. ఇలాంటి శిబిరాలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయి.

మొదట్లో భయపడ్డాం..

- హరిత, బీటెక్

నది పక్కనే మా శిబిరం ఉంది. కొండలు, నదులు, మంచు చూసి భయపడ్డాం. సాహస కృత్యాలు చేయడం సాధ్యమా అనుకున్నాం. కాని అక్కడ నేర్చుకొన్న అంశాలతో పర్వతాలు ఎక్కాం. తాడుసాయంతో నదులు దాటాం, పడవ నడిపా. తీవ్రమైన చలిలోనూ సాహస కృత్యాలు నిర్వహించాం.

ఏఎంసీల విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఏర్పాటు

జిల్లా అధ్యక్షుడిగా రాంప్రసాద్‌రావు

రాంప్రసాద్‌రావును సత్కరిస్తున్న కార్యవర్గ సభ్యులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డుల విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం అనంతపురంలోని బాలాజీ కల్యాణ మండపంలో పెన్షనర్స్ డే జరుపుకొన్నారు. ముందుగా పెన్షనర్ పితామహుడు డీఎస్ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. 75 ఏళ్లు దాటిన పెన్షనర్లను శాలువా, పూలదండలతో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రాంప్రసాద్(రాప్తాడు), గౌరవాధ్యక్షుడిగా పాటిల్ విశ్వనాథరెడ్డి, సలహాదారుడిగా అడవిరెడ్డి, కార్యదర్శిగా విరూపాక్షప్ప(రాయదుర్గం), కోశాధికారిగా గంగాధరప్ప, ఉపాధ్యక్షుడిగా జి.ఆదినారాయణ(ధర్మవరం), సంయుక్త కార్యదర్శిగా ఆనంద్(తాడిపత్రి), న్యాయ సలహాదారుగా సత్యనారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా కుళ్లాయప్ప(తాడిపత్రి), కిష్టప్ప(కదిరి), మోహన్ బాబు(హిందూపురం), మహబూబ్‌పీరా(పుట్టపర్తి), అశ్వర్థనారాయణ(అనంతపురం), లింగారెడ్డి(అనంతపురం), వన్నూరుస్వామి(కళ్యాణదుర్గం), రఘునాథరెడ్డి(కదిరి), చలమరాజు(తాడిపత్రి), నాగిరెడ్డి(మడకశిర), చంద్రశేఖర్(అనంతపురం) ఎన్నుకున్నారు. ఏఎంసీల విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు రాంప్రసాద్‌రావు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిని కార్యవర్గ సభ్యులంతా సన్మానించారు.

పి.సిద్ధరాంపురం వాసి సత్తా

ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్‌కు ఎంపిక

హరికృష్ణ ప్రసాద్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పి.సిద్ధరాంపురం గ్రామానికి చెందిన తాళ్లూరు హరికృష్ణ ప్రసాద్ ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఐఈఎస్)కి ఎంపికయ్యారు. 2017లో దిల్లీ ఐఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన హరికృష్ణ ప్రసాద్ 2017 నుంచి 2022 వరకూ ఓ ప్రైవేట్ సంస్థలో సివిల్ ఇంజనీర్‌గా పని చేశారు. 2024 ఫిబ్రవరి నుంచి కుప్పం జిల్లా రామకుప్పం మండలం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన ఐఈఎస్ పరీక్షలు రాసి ప్రతిభ చాటారు. జనవరిలో ప్రిలిమ్స్, ఆగస్టులో మెయిన్స్‌లో అర్హత సాధించాడు. నవంబర్‌లో ఇంటర్వ్యూ నిర్వహించగా తాజాగా విడుదల అయిన సివిల్ ఫలితాల్లో ఆల్ ఇండియాలో 22వ ర్యాంక్‌ను సాధించారు. తండ్రి తాళ్లూరు వెంకటేశ్వర ప్రసాద్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ తాజాగా పదవీవిరమణ పొందారు. తల్లి నిర్మల గృహిణి.

19న ఇంటర్ అధ్యాపకులకు అవగాహన సదస్సు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఇంటర్మీడియట్ కళాశాలల్లో అధ్యాపకులకు మంగళకర జూనియర్ కళాశాలలో ఈనెల 19న అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెన్నకేశవప్రసాద్ తెలిపారు. ఇంటర్ బోర్డు పరీక్షల నిర్వహణ ప్రత్యేకాధికారి రమేష్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ సురేష్‌బాబు ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. ఇంటర్ సిలబస్, పరీక్షా విధానంలో సంస్కరణలపై శుక్రవారం ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు ప్రారంభం అవుతుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపళ్లు, అధ్యాపకులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని డీఐఈవో కోరారు.

జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు బాలిక

ఇలాహిసిద్ర

అనంతపురం క్రీడలు: మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 విభాగం పాఠశాల క్రీడల బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన ఇలాహి సిద్ర ఎంపికైంది. సీవీఆర్ మెమోరియల్ పాఠశాలలో చదువుతున్న బాలిక రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభను చాటడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో ఆమె ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన ఇలాహీని కరస్పాండెంట్ నగేష్, హెచ్‌ఎం అరుణ్‌లు అభినందించారు.

శాసనాల పరిరక్షణకు కేంద్రానికి లేఖ

చలివెందుల శాసనం పరిస్థితిని చిత్రాలతో చూపుతున్న మైనాస్వామి

గోరంట్ల, న్యూస్‌టుడే: దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న ప్రాచీన శాసనాలు కాలగర్భంలో కలిసిపోకముందే కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చారిత్రక పరిశోధకుడు మైనాస్వామి కోరారు. ఆయన బుధవారం స్థానిక మాధవరాయ ఆలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర పురావస్తు, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఈమేరకు లేఖ పంపుతున్నట్లు తెలిపారు. కేంద్రం పరిధిలోని శాసనాల పరిరక్షణ విభాగం మైసూరులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన తుళువ వంశావళిని వివరిస్తున్న చలివెందుల శాసనం 2018లో ముక్కలైందన్నారు. గోరంట్ల మాధవరాయగుడి సమీపంలో శాసనాలు కలిగిన రెండు పెద్ద గుండ్లను పగలగొట్టారని చెప్పారు. వాటి పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఈ లేఖలో కేంద్ర మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు నీలాంబరి

వేపులపర్తి (బ్రహ్మసముద్రం), న్యూస్‌టుడే: మండలంలోని వేపులపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె. నీలాంబరి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రోషన్‌భాష తెలిపారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన కోకో పోటీల్లో నీలాంబరి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ సచిన్, ఉపాధ్యాయ సిబ్బంది క్రీడాకారిణి నీలాంబరికి అభినందనలు తెలిపారు.

హోరాహోరీగా సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు

తలపడుతున్న తమిళనాడు, పుదుచ్చేరి జట్లు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే : ప్రతిష్ఠాత్మకమైన సంతోష్ ట్రోఫీ జాతీయ సీనియర్ ఫుట్‌బాల్ పోటీల్లో తమిళనాడు, పుదుచ్చేరి జట్లు శుభారంభం చేశాయి. బుధవారం ఆర్డీటీ ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన పోటీలు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఆంధ్ర, పుదుచ్చేరి జట్ల మధ్య జరిగిన పోటీ చివరి వరకు నువ్వా....నేనా అన్నట్లుగా జరిగింది. చివరిలో అనూహ్యంగా పుంజుకున్న పుదుచ్చేరి క్రీడాకారులు రెండు గోల్స్ సాధించడంతో విజయం వరించింది. ఆంధ్ర జట్టును 3-1 గోల్స్ తేడాతో పుదుచ్చేరి జట్టు ఓడించింది. ఆట ప్రథమార్ధం ముగిసే సరికి పుదుచ్చేరి జట్టు ఒక గోల్ సాధించింది. ద్వితీయార్ధం ప్రారంభం కాగానే ఆంధ్ర జట్టు కూడా ఒక గోల్ నమోదు చేయడంతో సమఉజ్జీగా నిలిచాయి. అయితే పుదుచ్చేరి ఆటగాళ్లు ఊహించని రీతిలో విరుచుకుపడటంతో ఆట నిర్ణీత సమయం ముగిసే ముందు రెండు గోల్స్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆంధ్ర జట్టు ఆశలపై నీళ్లు చల్లారు. మరో పోటీలో తమిళనాడు జట్టు అండమాన్ నికోబార్ జట్టుపై 6-0 గోల్స్ తేడాతో అతిసునాయసంగా నెగ్గింది. సంతోష్‌ట్రోఫీ జి-గ్రూపులో బలమైన తమిళనాడు జట్టు ఆటగాళ్లు ఆట ప్రథమార్థం నుంచి గోల్స్ పరంపర కొనసాగించారు. అండమాన్ జట్టు కనీసం ఒక్క గోల్ కూడా చేయలేక చతికిలబడింది. ఈ పోటీలను రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి డేనియల్ ప్రదీప్, ఇతర సభ్యులు ప్రారంభించారు. ఆర్డీటీ ఫుట్‌బాల్ క్లబ్‌ల సమన్వయకర్తలు, జిల్లా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

19న మడకశిరలో ఉద్యోగమేళా

పుట్టపర్తి, మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో మడకశిరలోని ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 19న నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో 11 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పీజీ పూర్తి చేసి, 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన వారికి రూ.15వేలు నుంచి రూ.25వేలు వరకు వేతనం అందిస్తారని తెలిపారు. అర్హులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 99666 82246 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

నిందితుడిపై చర్యలకు మంత్రి ఆదేశం

పెనుకొండ: అయిదేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, బాలికకు మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చూడాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్‌ను చరవాణిలో ఆదేశించారు. కొత్తచెరువు మండలంలో జరిగిన ఈ అమానవీయ ఘటనపై బుధవారం మంత్రి స్పందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, వారు ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలన్నారు. మహిళల పట్ల గౌరవంగా మెలిగేలా మగపిల్లలకు నైతిక విలువలు బోధించాలన్నారు. అతివలతో అనుచితంగా ప్రవర్తించే వారిపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని హెచ్చరించారు.

ఉపాధి పథకం నిర్వీర్యం చేయడం తగదు

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి, ప్రతినిధులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం చట్టంలో మార్పులతో పనుల కల్పన ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంటుందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి వాపోయారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును మారుస్తూ 'రామ్-జీ'గా మార్చడం అంటే ఆయన్ను అవమానించడమేనన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు అంటే భాజపాకు పడదని ఆరోపించారు. భూస్వాములు, కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా ఉపాధి పథకానికి చట్టసవరణ చేయడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం గతంలో మాదిరి ఉపాధిని కల్పించడం హక్కుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చెన్నరాయుడు, వజ్రకరూరు సీపీఐ మండల కార్యదర్శి దూదేకుల హసీన్, సీనియర్ నాయకులు తిప్పయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

22న డాక్ అదాలత్

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే : పోస్టాఫీసుల్లో అందిస్తున్న సేవల్లో ఎప్పుడైనా ఇబ్బంది కలిగిందా? మీ సమస్యను తపాలాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలనుకుంటున్నారా..? అయితే ఈనెల 22న తపాలాశాఖ పోస్టుమాస్టర్ జనరల్ (కర్నూలు), బి-క్యాంప్ కార్యాలయం అధికారులు డాక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. తపాలా సేవల్లో ఎదురైన సమస్యలను ఈనెల 19వ తేదీ లోపు పోస్టల్ ఎన్వలప్ కవరుపై బి.నాగేనాయక్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్టుమాస్టర్ జనరల్ ,కర్నూలు రీజియన్ అనే చిరునామాకు పంపించాలి. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ అనంతపురం డివిజన్ ఎస్పీ అమర్‌నాథ్ వినియోగదారులను కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ : 7382114647.

JOBS

URGENTLY Wanted Experienced Faculty for Tally and Office Automation (MS-Office) in Vibha Educational Development Society, Agisam Complex, 2nd Floor, Opp. Dress Circle, ANANTAPURAMU. Contact ✆ : 08554 - 227674, 9908887674.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌పై నిర్లక్ష్యం వద్దు

మాట్లాడుతున్న సంజీవ్‌కుమారన్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌లపై ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠినచర్యలు తప్పవని పట్టణ ప్రణాళిక ప్రాంతీయ సంచాలకుడు సంజీవ్ కుమారన్ హెచ్చరించారు. ఆయన బుధవారం పురపాలిక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. హిందూపురం, మడకశిర, పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరం, కదిరి పురపాలక సంఘాల అధికారులతో సమీక్షించారు. హిందూపురం పురపాలక సంఘంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐదుగురు ప్లానింగ్ సెక్రటరీలకు షోకాజు నోటీసులు జారీ చేయాలని ఏసీపీ చంద్రమ్మను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు భవనాల యజమానులు 2025 ఆగస్టు 31 వరకు నిర్మించిన అనుమతి లేని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను ఒకసారి క్రమబద్ధీకరించుకోవచ్చని చెప్పారు. అక్రమ లేఅవుట్‌లను సక్రమం చేసుకోవడానికి ఎల్‌ఆర్‌ఎస్ పథకం తేవడం జరిగిందన్నారు. ఈ రెండు పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాల్సిన బాధ్యత ప్లానింగ్ సెక్రటరీలపైనే ఉందన్నారు. అనుమతులు పొందని వారిపై శాఖాపర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ఆయా పురపాలక సంఘాల్లో అక్రమ భవనాలతో పాటు లేఅవుట్లు సక్రమం కావాలని స్పష్టం చేశారు.

సాగులో యాజమాన్య పద్ధతులు మేలు

జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మను సత్కరిస్తున్న అధికారులు, ఎరువుల దుకాణాల సంఘం ప్రతినిధులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: రైతుసేవా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది అన్నదాతలకు అందుబాటులో ఉంటూ పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు రైతులకు ఎప్పటికప్పుడు వివరించాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఐపీ పీడీ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ డివిజన్‌లోని ఆర్ఎస్కేల సిబ్బందికి శాస్త్రవేత్తలతో కలిసి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చిన సందర్భంగా మాట్లాడారు. తెగుళ్లను సకాలంలో గుర్తించి నివారణకు చేపట్టాల్సిన వివరాలు తెలియ చేయడం ద్వారా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అలాగే పంట కోత ప్రయోగాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ఈ-పంట నమోదుపైన దృష్టి పెట్టాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారిణిని ఉరవకొండ ఎరువుల దుకాణం యజమానుల సంఘం ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఏడీ సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు చిన్నరాయుడు, మల్లికార్జున, యుగంధర్, ఏవోలు రామకృష్ణుడు, పెన్నయ్య పాల్గొన్నారు.

రిపబ్లిక్‌డే పరేడ్‌కు విద్యార్థిని ఎంపిక

విద్యార్థినికి ఎంపిక పత్రాన్ని అందజేస్తున్న కళాశాల ప్రతినిధులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జనవరి 26న దిల్లీలో నిర్వహించే రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని హర్షితోద్య ఎంపికయ్యిందని ప్రిన్సిపల్ బాలకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విభాగంలో చురుకుగా పాల్గొంటోందన్నారు. ఎంపిక కార్యక్రమంలో ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పరేడ్‌కు ఎంపిక అయిందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు చిన్నపుల్లయ్య, శ్రీనివాసులు, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

సన్మానం అందుకున్న విశ్రాంత ఉద్యోగులు

కొత్తచెరువు: కొత్తచెరువు దర్గాలోని పెన్షనర్ల భవనంలో అఖిల భారత పెన్షనర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామకృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప ఖజానా అధికారి వకుళాదేవి, యూనియన్ బ్యాంకు మేనేజరు విజయశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 75 ఏళ్లు పైబడిన విశ్రాంత ఉద్యోగులు 12 మందిని ఘనంగా సన్మానించారు. కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం ప్రతినిధులు నాగార్జునశెట్టి, ఆంజనేయులు, రామప్ప, నాగప్ప, రామాంజనేయులు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు గఫార్ పాల్గొన్నారు.

పొట్టేళ్ల అపహరణ కేసులో నిందితుడి అరెస్ట్

తలుపుల: అపహరణకు గురైన 19 పొట్టేళ్లతో పాటు ఒక దుండగుడు, దోపిడీకి ఉపయోగించిన సుమోను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు. తలుపుల కుమ్మరపేటలోని పి.గంగయ్యకు చెందిన 19 పొట్టేళ్లను నవంబరు 29న గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి సుమోలో వచ్చి అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రాప్తాడు మండలం చిన్మయనగర్‌కు చెందిన వై.చిన్నాను అరెస్టు చేశారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు చెప్పారు. దోపిడీకి ఉపయోగించిన సుమోను, 19 పొట్టేళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. పరారీలో ఉన్న ఐదుగురి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

వృద్ధురాలి మృతి వివాదాస్పదం

సర్వజన ఆసుపత్రి వద్ద బంధువుల నిరసన

వైద్యుడి కారును అడ్డుకుంటున్న మృతిరాలి బంధువులు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తన తల్లి మృతి చెందిందంటూ కుమార్తె పార్వతి బంధువులతో కలిసి ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేసింది. తల్లి కృష్ణమ్మకు ఆపరేషన్ సరిగా చేయకపోవడంతోనే మృతి చెందారని ఆమె ఆరోపించారు. శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి గ్రామానికి చెందిన కృష్ణమ్మ అనారోగ్యంతో కొంతకాలంగా ఇబ్బంది పడుతోంది. కుమార్తె పార్వతి సాయంతో ఈ నెల 10న అనంతపురం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేరింది. గుండె పనితీరు సరిగాలేదని, పేస్ మేకర్ అమర్చాలని వైద్యులు సూచించారు. అవి ఆసుపత్రిలో లేవని, అవసరమైన సింగిల్ ఛాంబర్ పేస్ మేకర్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో అంత డబ్బు లేదని, ఆసుపత్రిలో ఉన్నవే వేయాలనే రోగి బంధువులు కోరారు. దీంతో ఆసుపత్రిలో ఉన్న పేస్ మేకర్‌ను అమర్చినట్లు వైద్యుడు సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. ఆపరేషన్ చేసిన సమయంలో చిన్న వైపును అమర్చి, దానిని బుధవారం తీసివేశామన్నారు. అప్పటి వరకు రోగి కండీషన్ బాగానే ఉందని చెప్పారు. పాలు తాగించ రాదని, సిస్టర్స్ చెబుతున్నా అలాగే రోగికి పాలు తాగించారని, అందువల్లనే ఆమె దగ్గుతూ మృతి చెందారని వైద్యుడు సుభాష్ చంద్రబోస్ చెబుతున్నారు. కాగా ఆసుపత్రి నుంచి బయటకు వెళుతున్న వైద్యుడిని మృతురాలి కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. రోగికి పాలు తాగించాలని వైద్య సిబ్బందే చెప్పారని, తీరా కృష్ణమ్మ మృతిచెందాక తమపైనే ఆరోపణలు చేస్తున్నారన్నారు. తమకు న్యాయం చేయాలని మృతురాలి బంధువులు డిమాండ్ చేశారు.

● వైద్యుడు సుభాష్ చంద్రబోస్ స్పందిస్తూ మృతురాలి బంధువులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. రోగి తమ వద్దకు వచ్చినప్పుడే పరిస్థితి విషమంగా ఉందన్నారు. బంధువులకు అన్ని చెప్పి ఉచితంగా వైద్యం అందించామన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో పోలీస్ కానిస్టేబుల్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్‌కు చెందిన సురేశ్ రెండు రోజుల కిందట కోర్టు రోడ్డులోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలోకి చొరబడ్డాడు. అక్కడ ఓ కేసులో సీజ్ చేసి ఉంచిన కారు అద్దాలను పగులగొట్టాడు. గమనించిన కానిస్టేబుల్ సుధాకర్ అడ్డుకునేందుకు ప్రయత్నించగా, అతన్ని దుర్భాషలాడుతూ రాయితో దాడి చేశాడు. ఈ దాడిలో కానిస్టేబుల్ స్వల్ప గాయాలయ్యాయి. కాసేపు ఆ ప్రాంతంలో హల్‌చల్ చేశాడు. దీంతో పోలీసులు చుట్టుముట్టి పట్టుకున్నారు. అతని మానసికస్థితిని గుర్తించిన పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది.

మరకుంటపల్లి సమీపంలో చిరుత సంచారం


రోడ్డుపై చిరుతపులి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని చాలకూరు-మరకుంటపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై బుధవారం సాయంత్రం చిరుతపులి సంచారం కలకలం రేపింది. ఈ మార్గంలో బ్రాహ్మణపల్లి, పందిపర్తి, మంచేపల్లి, పెద్దిరెడ్డిపల్లి, పత్తికుంటపల్లి, కేతగాని చెరువు, నడింపల్లి తదితర గ్రామాల వరకు అటవీ ప్రాంతం విస్తరించింది. ఆయా గ్రామాల ప్రజలు తమ పశువులు, గొర్రెలు, మేకలను మేత కోసం ఇక్కడికి తెస్తుంటారు. ఇప్పటివరకు చిరుత సంచరించిన దాఖలాలు లేవు. కారులో వెళుతున్న కొందరికి రోడ్డుపై చిరుత కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. ఈ సమాచారం వేగంగా వ్యాపించడంతో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు భయంతో వణికిపోతున్నారు. తమకు, మూగజీవాల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి దాన్ని పట్టుకోవాలని కోరుతున్నారు. దీనిపై హిందూపురం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా, అక్కడికి వస్తున్నట్లు సోమందేపల్లి అటవీ క్షేత్రాధికారి సుధాకర్‌బాబు తెలిపారు.

హిందూపురం

•హిందూపురం •పెనుకొండ •మడకశిర

'ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ తొలగించండి'

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని హరేసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్‌ను తొలగించాలంటూ ఆంధ్రప్రదేశ్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఎంఈఎఫ్) నాయకులు బుధవారం శ్రీసత్యసాయి జిల్లా డీఈఓ కృష్ణప్పకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన నిజ నిర్ధారణ కమిటీ వేసి, విచారణ తర్వాత తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర కార్యదర్శి కె.భూతన్న, అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఎం.రమేశ్, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శులు మాలింగప్ప, రామకృష్ణ తదితరులున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: మండలంలోని ఓబుళాపురంలో ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతుంది. **-ఓబులేసు**
సమాధానం: వెంటనే సిబ్బందిని పంపించి నీటి వృథాను అరికడతాం. **-నరేంద్రకుమార్, సర్పంచి**
సమస్య: గోపిందేవరపల్లిలో డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద పెరిగింది. **-గాయత్రి, గ్రామస్థురాలు**
సమాధానం: మూడు రోజుల్లోపు డ్రైనేజీలు శుభ్రం చేయించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. **- సాయిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, శిరివరం** – న్యూస్‌టుడే, లేపాక్షి
సమస్య: మండలపల్లి బీసీ కాలనీలో వీధిదీపాలు లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. **-చిత్తయ్య, స్థానికుడు**
సమాధానం: మూడు రోజుల్లో వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం. **-అశ్వర్థ, సర్పంచి, మండలపల్లి**
సమస్య: హుస్సేన్‌పురం, గుణేమోరుబాగల్ రోడ్డు కిరువైపులా కంపచెట్లు పెరిగాయి. **-దాదాపీర్**
సమాధానం: సిబ్బందిని పంపించి కంపచెట్లు తొలగిస్తాం. **-సాయికుమార్, మండల ఇంజినీరు, గుడిబండ** –న్యూస్‌టుడే, గుడిబండ
సమస్య: పట్టణంలోని సత్యసాయినగర్‌లో పంచముఖ ఆంజనేయ ఆలయ వీధిలో విద్యుత్తు దీపం (పోల్ నెం.32.45) రెండు రోజులుగా వెలగడం లేదు. **- కవిత, గృహిణి**
సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-తిప్పన్న, పురపాలిక విద్యుత్తు సూపర్‌వైజర్** –న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్యలు పరిష్కారం

స్పందనకు వందనం

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ సమస్యలు 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షిక కింద ప్రచురితమవగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పరిష్కరించారు. మండలంలోని ఉప్పరపల్లిలో మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా సర్పంచి రత్నమ్మ ఆదేశాలతో సిబ్బంది సరిచేశారు. మల్లిరెడ్డిపల్లిలో సర్పంచి వసుంధర ఆధ్వర్యంలో కొత్త వీధిదీపాలు అమర్చి చీకట్లు తొలగించారు.

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని బెంగళూరురోడ్డు బాలింత ఆస్పత్రి ఎదురుగా ఖాళీ ప్రదేశంలోని చెత్తను, వ్యర్థపదార్థాలను సోమవారం మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

రోడ్డుంటే.. గుంతలుండాల్సిందేనా!

ఏళ్లుగా మరమ్మతులకు నోచని వైనం

పాత రిలయన్స్ పెట్రోల్ బంకు మలుపు వద్ద రోడ్డుపై పడిన గుంతలు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణంలోని రోడ్లపై ఏర్పడిన గుంతలు వాహనచోదకులకు నరకం చూపుతున్నాయి. ఈ మార్గాల్లో రాకపోకలు సాగించాలంటే నడుములు విరిగిపోవాల్సిందేనని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ రోడ్డు చూసినా గుంతలే కనిపిస్తున్నాయని, ఏళ్లుగా మరమ్మతులు చేపట్టపోవడమే కారణమని స్థానికులు మండిపడుతున్నారు.

నిధులొచ్చాయి... మరమ్మతులు చేయిస్తాం

పట్టణంలోని గురునాథ్ కూడలి నుంచి ఆర్టీఓ కార్యాలయం వరకు కొత్త రోడ్డు వేయడానికి నిధుల మంజూరయ్యాయి. త్వరలోనే పనులు మొదలుపెడతాం. పట్టణంలో ఏయే రోడ్లపై గుంతలున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటన్నింటిని ప్యాచ్ వర్క్ ద్వారా పూడ్చివేయించి రాకపోకలకు సుగమమం చేస్తాం.

-మోహన్, ఆర్అండ్‌బీ ఏఈ, హిందూపురం

ఎక్కడెక్కడ అంటే..

● మడకశిర-హిందూపురం ప్రధాన రహదారిలో నీటి ట్యాంకు వద్ద పెద్ద గుంత పడింది. నిత్యం రద్దీగా ఉంటే ఈ మార్గంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళల్లో గుంతలతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.

● పాత రిలయన్స్ (ప్రస్తుతం జియో పెట్రోల్ బంకు) మలుపు వద్ద చిన్నగా ఏర్పడిన గుంతలు భారీ వాహనాల రాకపోకలతో పెద్దగా మారాయి. మరమ్మతులు చేపట్టపోతే రాబోవు రోజుల్లో ఈ రోడ్డుపై పాదచారులూ నడవలేని పరిస్థితి నెలకొంటుంది.

● పట్టణంలోని ధనలక్ష్మీ రోడ్డులో రాకపోకలు సాగించాలంటే భయమేస్తుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా గాంధీ కూడలి నుంచి బాలాజీ సర్కిల్ వరకున్న రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. ద్విచక్ర వాహనచోదకులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు.

● ఎంఎఫ్ రోడ్డు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ మార్గం, శ్రీనివాస టాకీస్ రహదారిపై అడుగడుగునా గుంతలు పడటంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. వెంటనే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గుంతలు పూడ్చి రాకపోకలు సాఫీగా జరిగేలా చూడాలని పట్టణవాసులు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామ విలీన ప్రతిపాదనపై ఆందోళన

గోరంట్ల, న్యూస్‌టుడే: మందలపల్లి పంచాయతీలోని మేరెడ్డిపల్లి గ్రామాన్ని కమ్మవారిపల్లి పంచాయతీలో కలపాలన్న ప్రతిపాదనను పంచాయతీ ప్రజలు ముక్తకంఠంతో ఖండించారు. మేరెడ్డిపల్లిలో బుధవారం ఈ అంశంపై సర్పంచి ప్రమీళ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా మందలపల్లి పంచాయతీలో భాగంగా ఉన్న గ్రామాన్ని వదులుకోమని స్పష్టం చేశారు. ఈమేరకు గ్రామసభలో వినతిపత్రం అందజేశారు. ఇప్పటివరకు ఎలాంటి సమస్య లేదని, నిత్యావసరాల కోసం చౌకదుకాణానికి మందలపల్లికి వెళుతున్నామని, అది మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

పకడ్బందీగా ఇంటింటా సర్వే

మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, చిత్రంలో ప్రేమ్‌కుమార్, రాజశేఖర్ తదితరులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం నుంచి ఇంటింటా సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని గ్రామ సచివాలయాల సిబ్బందికి ఉదయం, మధ్యాహ్నం రెండు బ్యాచ్‌లుగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై ఆమె అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ఏయే కుటుంబాలకు అందాయో తెలుసుకోవడానికి గ్రామ సచివాలయాల ఉద్యోగులు ఇంటింటా మొబైల్ యాప్ ద్వారా సర్వేను సక్రమంగా చేపట్టాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సర్వేకు సహకరించని వీఆర్వోలు, విద్యుత్తు ఎనర్జీ సహాయకులకు తాఖీదులు జారీ చేస్తామన్నారు. సమావేశంలో ఉప ఎంపీడీవోలు ప్రేమ్‌కుమార్, రాజశేఖర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పీఎం సురక్ష బీమా చెక్కు అందజేత

కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడే పేద కుటుంబాలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఆసరాగా నిలుస్తుందని కెనరా బ్యాంక్ ఎల్‌డీఎం రమణకుమార్ తెలిపారు. ఆర్.అనంతపురం గ్రామానికి చెందిన పీజీ గోపాల్ కెనరా బ్యాంకులో పీఎం సురక్ష బీమా యోజన కింద రూ.20లు ప్రీమియం కట్టారు. ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. బుధవారం ఆయన భార్య కాంతమ్మకు రూ.2లక్షల చెక్కును ఎల్‌డీఎం రమణకుమార్, మేనేజరు సన్నిధి అందజేశారు.

-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

వినియోగదారుల హక్కుపై అవగాహన

వినియోగదారుల హక్కులపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాబయ్య అన్నారు. వినియోగదారుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏదైనా వస్తువు కొంటే తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే బిల్లు సాయంతో కేసు వేయవచ్చన్నారు. తొలుత విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం ఈశ్వరప్రసాద్, ఫోరం సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యురాలు మణిమాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, గోరంట్ల

ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నీ విజేత మడకశిర

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎంఈవోలు రామయ్య, సుధాకర్

పెనుకొండ, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలోని 12 మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రికెట్ టోర్నీలో మడకశిర జట్టు విజేతగా నిలిచింది. బుధవారం పెనుకొండలో జరిగిన ఫైనల్స్‌లో రొద్దం, మడకశిర జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన మడకశిర నిర్ణీత 15 ఓవర్లలో 137 పరుగులు చేసింది. ఛేదనలో రొద్దం జట్టు 120 పరుగులే చేసి ఓటమిపాలైంది. ఉపాధ్యాయినులకు నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో పరిగి జట్టు హిందూపురంపై విజయం సాధించింది. విజేతలకు పెనుకొండ ఎంఈవోలు రామయ్య, సుధాకర్ ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆయా పాఠశాలల పీడీలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐచర్ ఢీకొని రైతు మృతి

పరిగి, న్యూస్‌టుడే: మండలంలోని హొన్నంపల్లిలో బుధవారం సాయంత్రం ప్రభాకర్‌రెడ్డి (49) అనే రైతు రోడ్డు దాటుతుండగా ఐచర్ వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయనను చికిత్స నిమిత్తం 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళుతుండగా మార్గమధ్యలో దొడ్డబళ్లాపుర వద్ద మృతి చెందారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రమాదానికి కారణమైన ఐచర్ వాహనాన్ని గ్రామస్థులు స్వాధీనం చేసుకుని పోలీసులకు సమాచారం అందించారు.

దివ్యాంగులను ఆదరించాలి

పరిగి, న్యూస్‌టుడే: దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, వారు బాధపడేలా వ్యాఖ్యలు చేయకూడదని ఆయన బుధవారం పరిగిలో జరిగిన జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. నేడు దివ్యాంగులు అన్ని రంగాల్లో తమ విభిన్న ప్రతిభతో సకలాంగులను మించి రాణిస్తున్నారని గుర్తుచేశారు. వీలైతే వారికి చేయూత ఇవ్వాలే తప్ప బాధపెట్టకూడదన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యుడు చంద్రశేఖర్, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం సేవలు ఎనలేనివి

మాట్లాడుతున్న నరసింహులు, చిత్రంలో సంఘం సభ్యులు

హిందూపురం, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షనర్ల సంఘం అందిస్తున్న సేవలు మరువలేనివని ఎన్జీవో నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు నరసింహులు అన్నారు. పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వాల్మీకి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75 ఏళ్లు నిండిన పెన్షన్‌దారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిమి వయసుకు చేరిన వారిని ప్రతిఒక్కరూ గౌరవించాలన్నారు. అనంతరం అథ్లెటిక్ పోటీలలో ఎంపికైన విశ్రాంత డీఎస్పీ వీవీ గిరిధర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎన్జీవో నియోజకవర్గ సంఘం ప్రధాన కార్యదర్శి జగదీశ్, పెన్షన్‌దారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి ఓబులేశు, కోశాధికారి ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.

రైల్వే పింఛన్‌దారుల సంఘం ఆధ్వర్యంలో..: రైల్వే పింఛన్‌దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నానెప్పనగర్ శాఖ కార్యాలయంలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా రైల్వే ఆసుపత్రి వైద్యురాలు ఇ.ప్రతిమ హాజరై మాట్లాడారు. రైల్వే పింఛన్‌దారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అగళి, న్యూస్‌టుడే: మండలంలోని ముఖ్యడంపల్లి గ్రామ సమీప కోడిపల్లి చెరువుకట్ట కిందున్న ఓ రైతు వ్యవసాయ బావిలో బుధవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. అతడు చనిపోయి మూడు రోజులు పైనే అయి ఉంటుందని గ్రామస్థులు అనుకుంటున్నారు. మృతుడు ఎవరు? ఎలా జరిగింది? హత్యా లేదా ఆత్మహత్యా తదితర వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని పి.కొత్తపల్లి, పెరొప్పాల గ్రామాల వద్దనున్న పెన్నా నది నుంచి కర్ణాటకకు ఇసుకతో వెళుతున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరాంజనేయులు తెలిపారు. పెన్నా నది నుంచి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆ ట్రాక్టర్లలో ఇసుక లోడు చేసుకొని కర్ణాటకకు వెళుతున్నట్లు తమ పరిశీలనలో తేలినట్లు ఎస్సై వివరించారు.

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

కీర్తనలు ఆలపిస్తున్న మహిళలు

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పురపాలక పరిధి ముద్దిరెడ్డిపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయ భజన కమిటీ ప్రతినిధులు, సభ్యులు బుధవారం ధనుర్మాసం నగర సంకీర్తనను ప్రారంభించారు. వేకువజామున నంది కూడలిలోని అంజన్న ఆలయం నుంచి బయలుదేరిన సంకీర్తన సభ్యులు భజన చేసుకుంటూ శిర్డీసాయి, శివబాలయోగి ఆశ్రమం, అరవిందనగర్ శివాలయం, చింతమాను సమీపంలోని కాశీవిశ్వేశ్వర, పాతూరులోని కాశీవిశ్వనాథేశ్వర, రుక్మిణీపాండురంగస్వామి తదితర ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు.

అలరించిన మహిళల గానలహరి

పట్టణంలోని ఎంఎఫ్ రోడ్డులో ఉన్న లక్ష్మీహయగ్రీవ ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి స్థానిక వసంత బృందం ఆధ్వర్యంలో మహిళలు భక్తి గీతాలు, కీర్తనలు ఆలపించి ఆకట్టుకున్నారు. అనంతరం విష్ణుసహస్ర, లలితాసహస్ర నామ పారాయణం గావించారు. కార్యక్రమాలను ఆలయ అధ్యక్షుడు దాసా సతీశ్, కార్యదర్శి శ్రీనివాసగుప్త తదితరులు పర్యవేక్షించారు.

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

అగళి, న్యూస్‌టుడే: మండలంలోని ఇనగలూరు-హళ్లికెర రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న మట్టి రోడ్డు అధ్వానంగా మారడంతో గ్రామస్థులు, ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కొత్త రోడ్డు కావాలంటూ గ్రామస్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 3 కి.మీ రోడ్డుకు రూ.2కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ డీఈ వెంకటేశులు, ఏఈ రామంజనేయులు, గుత్తేదారులు, స్థానిక తెదేపా నాయకులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రోడ్డు పూర్తయితే ఇనగలూరు, హళ్లికెర, లక్ష్మీపురం గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరుతాయని నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజాభిప్రాయం మేరకే రోడ్డు విస్తరణ

ప్రసంగిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రమేశ్‌కుమార్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి ఏకాభిప్రాయం వస్తేనే మేళాపురం సర్కిల్ నుంచి సింగిరెడ్డిపల్లి మీదుగా జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ చేపడతామని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య అన్నారు. రహదారి విస్తరణపై బుధవారం ముద్దిరెడ్డిపల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ సందర్భంగా రమేశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు 40 అడుగులు ఉందని, దాన్ని 80 అడుగులుగా విస్తరించాల్సి ఉందన్నారు. ఇందుకు భూసేకరణ అవసరమని, ప్రజలు సహకరించాలని కోరారు. కాగా పలువురు విస్తరణకు అభ్యంతరం తెలిపారు. అనేక భవనాలను కూల్చాల్సి ఉంటుందని వాపోయారు. మధ్యేమార్గంగా 60 అడుగులకు విస్తరించాలని కొంతమంది సూచించారు. పూర్తిస్థాయి ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత రహదారి విస్తరణ చేపడతామని రమేశ్‌కుమార్ అన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

హిందూపురం సాంస్కృతికం: విద్యానగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ తెలిపారు. ఆయన విద్యానగర్‌లో పర్యటించి మాట్లాడారు. కొత్త రోడ్లు, కాలువల నిర్మాణం చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు త్వరలో ఎమ్మెల్యే సహకారంతో విడుదల కానున్న రూ.92కోట్ల నిధులతో అన్ని వసతులు సమకూరుస్తామన్నారు.

లైన్‌మెన్‌పై చాకుతో దాడియత్నం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: తన ఇంటికి విద్యుత్తు కనెక్షన్ తొలగించాడన్న ఆగ్రహంతో లైన్‌మెన్‌పై రాజు అనే వ్యక్తి చాకుతో దాడికి యత్నించిన సంఘటన సోమవారం రాత్రి పరిగిలో చోటుచేసుకుంది. పరిగి ఎస్సై రంగడు యాదవ్ తెలిపిన వివరాల మేరకు.. కొడిగెనహళ్లికి చెందిన రాజు అనే వ్యక్తి తన ఇంటికి సంబంధించి రూ.4,600లు విద్యుత్తు బకాయిలు చెల్లించాల్సి ఉంది. సకాలంలో బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్తు శాఖ ఉన్నతాధికారుల ఆదేశంతో లైన్‌మెన్ విద్యాసాగర్ అతడి ఇంటికి వెళ్లి కనెక్షన్ తొలగించారు. దీనిపై ఆగ్రహించిన రాజు తన తండ్రితో కలిసి పరిగి విద్యుత్తు ఉప కేంద్రానికి వెళ్లి, విధి నిర్వహణలో ఉన్న రాజుపై చాకుతో దాడికి యత్నించాడు. అప్రమత్తమైన లైన్‌మెన్ ఏఈ కార్యాలయంలోకి వెళ్లి తలుపులు వేసి గడియ పెట్టుకున్నారు. బుధవారం విద్యుత్తు ఏఈ సంజీవప్ప, ఇతర సిబ్బందితో కలిసి బాధితుడు విద్యాసాగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి నిందితుడు రాజుతో పాటు అతడి తండ్రిపై ఎస్సైకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

తెదేపా సీనియర్ నాయకుడి మృతి

పరిగి, న్యూస్‌టుడే: మండలంలోని కాలువపల్లికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు పెద్దన్న (68) మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయన కొన్నాళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. పెద్దన్నకు భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తెదేపా మండల కన్వీనర్ ఎస్.ఎన్.గోవిందరెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ తదితరులు కాలువపల్లికి వెళ్లి పెద్దన్న మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అద్దె భవనంలో గ్రంథాలయంతో ఇక్కట్లు

గుడిబండ గ్రంథాలయాన్ని ఇరుకు అద్దె భవనంలో నిర్వహిస్తుండటంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. లోపల కూర్చొని పుస్తకాలు, పత్రికలు చదవాలంటే సరైన వసతి లేక అవస్థలు పడుతున్నామని పాఠకులు వాపోతున్నారు. వెంటనే శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం సొంత భవనాన్ని పడగొట్టి కొత్తది నిర్మించాలని స్థానికులు, పుస్తక ప్రియులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీఓ కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ భవన నిర్మాణంపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, గుడిబండ

గుంతలమయం.. గుండెల్లో భయం

మండలంలోని సానిపల్లి నుంచి పొలాల మీదుగా తురకలాపట్నానికి వెళ్లే మట్టి రోడ్డు గుంతలు, బురదతో దారుణంగా మారింది. దశాబ్దంగా మట్టి రోడ్డును పట్టించుకున్న నాథులే లేరు. వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహణను వదిలేయడంతో ప్రమాదకరంగా మారింది. చిన్నపాటి వానకే బురదగా మారుతుంది. ఈ మార్గంలో పయనించాలంటే గుండెలు జారిపోతాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. –న్యూస్‌టుడే, రొద్దం

ఎప్పుడు పడుతుందో.. ఏమవుతుందో

సోమందేపల్లి మెయిన్ బజారులో రోడ్డు పక్కగా ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభం పూర్తిగా దెబ్బతింది. సిమెంటు పెచ్చులూడి ఇనుప కడ్డీలు బయట పడి ప్రమాదకరంగా మారింది. గాలికి కడ్డీలు తుప్పుపట్టాయి. ఎప్పుడు కూలి ఎవరిపై పడుతుందో, ఎవరికి ప్రాణహాని కలుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, సోమందేపల్లి.

ఐదేళ్లుగా మరమ్మతులు కరవు

మండలంలోని దేవగానపల్లి నుంచి కర్ణాటకలోని లింగదపల్లికి వెళ్లే రోడ్డులో ఐదేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు కోతకు గురై సిమెంటు పైపులు పైకి తేలాయి. నాటినుంచి నేటివరకు మరమ్మతులు చేయకపోవడంతో పక్కనున్న చిన్న దారి గుండా వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. దీనిపై ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి త్వరలో బాగు చేయిస్తామన్నారు.

–న్యూస్‌టుడే, అమరాపురం

బియ్యం తూకాల్లో మోసాలు

మడకశిర, మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మడకశిర పట్టణంలో కొందరు బియ్యం వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. బుధవారం ఈ సమాచారం అందుకున్న హిందూపురం లీగల్ మెట్రాలజీ అధికారి జి.శివశంకర్ పలు దుకాణాల్లో తనిఖీ చేశారు. 26 కేజీల బియ్యం బస్తా 25 కేజీలే తూగడం గమనించారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న మూడు దుకాణాలతో పాటు అనుమతి (నాన్ డిక్లరేషన్) లేకుండా విక్రయిస్తున్న రెండు షాపులు, ఎంఆర్‌పీ కంటే అధికంగా సరకులను అమ్ముతున్న ఒక అంగడిపై కేసు నమోదు చేసినట్లు అధికారి తెలిపారు. వినియోగదారులు తూకాలను సరిచూసుకుని సరకులు కొనుగోలు చేయాలని సూచించారు. మోసాలు జరిగితే వెంటనే తన చరవాణి సంఖ్య 7989005014కు సమాచారం ఇవ్వాలని కోరారు.

కేజీలకుగాను 25 కేజీలు చూపిస్తున్న బియ్యం బస్తా

స్వచ్ఛాంధ్రతో పంచాయతీలకు సత్తువ

సంపద సృష్టికి మార్గం సుగమం

పాలసముద్రం పంచాయతీకి వచ్చిన ట్రాక్టర్ ఇంజిన్, ట్రాలీ

గోరంట్ల, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత పటిష్ఠంగా అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరో అడుగు ముందుకేశాయి. ఓ స్థాయి కలిగిన పంచాయతీలకు ట్రాక్టర్, ట్రాలీలను సరఫరా చేశాయి. వీటి సాయంతో ఇళ్లలో సేకరించిన చెత్తను సులభంగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించి, ఎరువుగా మార్చి విక్రయించడం ద్వారా పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావడానికి మార్గం సుగమమైంది. గోరంట్ల మండలంలో 20 పంచాయతీలుండగ ప్రస్తుతానికి తొమ్మిదింటికి ట్రాక్టర్లు, ట్రాలీలు సరఫరా అయ్యాయి. గోరంట్ల మేజర్ పంచాయతీకి మూడు ట్రాక్టర్లు ఉన్నాయి. గతంలోనే అన్ని పంచాయతీల్లో డంపింగ్ యార్డులు నిర్మించిన విషయం తెలిసిందే. చాలాచోట్ల అవి వినియోగంలో లేవు. ఈక్రమంలో వాటిని వినియోగంలోకి తేవడంతో పాటు చెత్తను సేంద్రియ ఎరువుగా ఉత్పత్తి చేసి పంచాయతీల ఆదాయం పెరిగే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ట్రాక్టర్లు సరఫరా అయిన పంచాయతీలు..

గోరంట్ల మేజర్ పంచాయతీకి మూడు, వానవోలు, మందలపల్లి, బూదిలి, వడిగేపల్లి, పాలసముద్రం, మల్లాపల్లి, గంగంపల్లి, కొండాపురం పంచాయతీలకు ఒక్కో ట్రాక్టరు, ట్రాలీలు చేరాయి. కొన్నింటికి ఇప్పటికే ట్రాక్టర్లు ఇచ్చినా ఉపయోగించలేదు. మందలపల్లి, వానవోలు పంచాయతీల కార్యదర్శి జయపాల్ రెడ్డి చొరవతో రెండుచోట్లా వినియోగంలోకి వచ్చాయి. అయిదు పంచాయతీలకు ట్రాక్టర్ ఇంజిన్లు పంపిణీ చేశారు. తాజాగా వాటన్నింటికి ట్రాలీలు రావడంతో అన్నింటా పూర్తిస్థాయిలో వినియోగించడానికి వీలు ఏర్పడింది. త్వరలో మంత్రి సవిత చేతుల మీదుగా వాటిని ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ఎంతో ఉపయోగకరం

పంచాయతీలకు ట్రాక్టర్లు అవసరం చాలా ఉంది. ఇటీవలే తొమ్మిది పంచాయతీలకు ట్రాక్టర్లతో పాటు ట్రాలీలు సమకూర్చాయి. వాటన్నింటిని వినియోగంలోకి తీసుకొచ్చి తడి, పొడి చెత్త సేకరించి సంపద సృష్టించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. **- కమలాబాయి, ఎంపీడీవో, గోరంట్ల**

సంస్కృతి, సంప్రదాయాలను సంరక్షించాలి

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు వాటి గురించి చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాలని మాజీ సర్పంచి డీసీ రత్నమ్మ, చౌళూరు పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగమణి, పాఠశాల కమిటీ సభ్యులు లత, హేమలత తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు పూర్తిచేసుకొన్న సందర్భంగా బుధవారం సాయంత్రం స్థానిక సరస్వతి విద్యా మందిరం ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర కల్యాణ మండపంలో సప్తశక్తి సంగమం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజం పాశ్చాత్య నాగరికత ప్రభావంతో మన సంస్కృతిని విడనాడుతుండటం బాధాకరమన్నారు. అనంతరం విద్యార్థినుల వేషధారణలు, చిన్నారులు ప్రదర్శించిన కోలాటాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.

(c) eenadu

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

విద్యార్థినికి పుస్తకాలు అందజేస్తున్న దాత బీవీ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ వనితావాణి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు బుధవారం నీట్, ఈఏపీసెట్ స్టడీ మెటీరియల్‌ను దాతలు బీవీఆర్ శ్రీనివాసులు, బీవీ చలపతి అందజేశారు. ఎంపీసీ, బైపీసీ ప్రతిభ కనబర్చిన 20 మంది విద్యార్థినులకు రూ.40 వేల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలతోపాటు ప్రిన్సిపల్ వనితావాణి, కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బండి వేణుగోపాల్ చేతులమీదుగా వాటిని అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: తలుపుల మండలంలోని వేపమానిపేట పంచాయతీ గంజివారిపల్లి ఎస్సీకాలనీలో నీటి ట్యాంకు చుట్టు బిందెలు నీరు పట్టుకొనేందుకు ఏర్పాటు చేసిన సిమెంటు దిమ్మె పగిలిపోయింది. దిమ్మెను బాగు చేయాలి. - జయకుమార్, కాలనీవాసి

సమాధానం: పైపులైన్‌కు మరమ్మతులు చేసే క్రమంలో దిమ్మె పగిలిపోయింది. తిరిగి నిర్మిస్తాం. - పంచాయతీ కార్యదర్శి గణేశ్ - న్యూస్‌టుడే, తలుపుల

నేడు గ్రీవెన్స్ డే

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 18న ఆర్డీవో ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి తహసీల్దార్ మునిస్వామి తెలిపారు. మండల పరిధిలోని అన్నిశాఖల అధికారులు పాల్గొంటారు, భూసమస్యలు, రేషన్ ఇతర ఏ సమస్యలున్నా ప్రజలు అర్జీలు ఇవ్వాలని తెలిపారు.

దివ్యాంగుల హక్కులపై అవగాహన

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్జీవో సమావేశ భవనంలో బుధవారం దివ్యాంగుల హక్కులపై అవగాహన సదస్సు సక్షమ్ ధర్మవరంశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్‌బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో గౌరవంగా జీవించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న దివ్యాంగులను జిల్లా అంధత్వ నివారణ విశ్రాంత అధికారి డా. నరసింహులు సన్మానించారు.

నిధులు వ్యయం.. నిఘానేత్రాలు నిరుపయోగం

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: ధర్మవరం డివిజన్‌లోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలు నిరుపయోగంగా మారాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిఘానేత్రాలు, లైటింగ్ బోర్డులు, రంగులు వేయడం వంటి పనులకు కోట్లు నిధులు మంజూరు చేశారు. ఆన్‌లైన్ టెండర్‌లో ఈ పనులు దక్కించుకున్న గుత్తేదారులు కేవలం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటికి కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారు. మూడేళ్ల నుంచి అవి దిష్టిబొమ్మల్లా మారాయి. ఫలితంగా ప్రజాధనం వృథా అయింది. ప్రతి ఆసుపత్రిలోనూ 5 నుంచి 6 వరకు కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రధాన వైద్యుల గదుల్లో మానిటర్, మిగతా సామగ్రి అందుబాటులో ఉంచారు. కానీ ఏ ఒక్కటి పనిచేయడం లేదు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తరువాత వాటికి వైఫై నెట్ కనెక్షన్ ఇప్పించాల్సిన బాధ్యత కూడా గుత్తేదారులు, వైద్యశాఖలోని పరిపాలన శాఖాధికారులపై ఉంది. కానీ ఆ కనెక్షన్ ఇప్పించడంలో వారు అలసత్వం చేయడంతో కెమెరాలు నిరుపయోగంగా మారాయన్న విమర్శలు ఉన్నాయి.

ఏదైనా జరిగితే బాధ్యులెవరు?

సీసీకెమెరాలు పనిచేయకపోతే భద్రతా లోపాలు, శిశువుల అపహరణలు, వైద్య సిబ్బందిపై దాడులు జరిగితే నిందితులను వెంటనే గుర్తించలేని పరిస్థితులు నెలకొంటాయి. దీంతో రోగులు, వైద్య సిబ్బంది భద్రతకు తీవ్ర ముప్పువాటిల్లే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచింది. దీంతో రోగుల సంఖ్య(ఓపీ) నానాటికి పెరుగుతోంది. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు ప్రతి నెలా సుమారు 10-12 వరకు జరుగుతున్నాయి. నిఘానేత్రాలు లేకపోతే ఆసుపత్రుల్లో ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని రోగులు ప్రశ్నిస్తున్నారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

తాడిమర్రి ప్రభుత్వ ఆసుపత్రిలో దిష్టిబొమ్మల్లా సీసీ కెమెరాలు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

- చెన్నారెడ్డి, ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో: ఆసుపత్రుల్లో సీసీ కెమెరాల అంశం మా పరిధిలోకి రాదు. అవి పని చేయలేదనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. తప్పనిసరిగా నిఘానేత్రాలు ఉండాలి. వాటికి కనెక్షన్ ఇప్పించేలా చర్యలు చేపడతాం.

మాదిరి పత్రాల పంపిణీ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని మోటుమర్ల వద్ద ఉన్న కేజీబీవీ పదోతరగతి విద్యార్థినులకు ఆది గురు యోగా కేంద్రం సభ్యుడు త్యాగరాజు కుమార్తె భారతి వర్ధంతి పురస్కరించుకుని ఎస్ఎస్‌సీ పరీక్షల మాదిరి పత్రాలను యూటీఎఫ్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, కార్యదర్శి రామకృష్ణనాయక్, పాఠశాల ఎస్‌వో చంద్రకళ, యోగా కేంద్రం గురువు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: నసనకోట ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు దాత మురళి సహకారంతో యూటీఎఫ్ మోడల్ పేపర్లను 30 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. మురళి మిత్ర బృందం సభ్యులు సుధాకర్, బైటిల్ ప్రసాద్, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కల్యాణి, బండారు మల్లికార్జున, మురళీధర్‌రెడ్డి, రాజేశ్వరి, పీడీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

తెదేపా వైభవానికి క్షేత్రస్థాయిలో పనిచేద్దాం

విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే

ఎన్నికైన తెదేపా మండల కన్వీనర్లు, నాయకులతో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, న్యూస్‌టుడే: పార్టీశ్రేణులు క్షేత్రస్థాయిలో సమష్టి కృషితో పనిచేసి తెదేపా వైభవాన్ని చాటుదామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరిలోని పీవీ ఫంక్షన్ హాలులో బుధవారం తెదేపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధినేత చంద్రబాబునాయుడు కార్యకర్తలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని సూచించారు. ... నాయకులు మనోహర్‌నాయుడు, పర్వీన్‌బాను, కృష్ణమూర్తి, పవన్‌కుమార్‌రెడ్డి, ఎద్దుల కృష్ణమూర్తి, బహుద్దీన్, మోపూరిశెట్టి చంద్రశేఖర్, రాజశేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మండలాల కన్వీనర్ల నియామకం

కదిరి: నియోజకవర్గంలోని పట్టణ, మండలాలకు తెదేపా నియమించిన కన్వీనర్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రకటించారు. కదిరి పట్టణ కన్వీనర్‌గా ఇర్షాన్, నల్లచెరువుకు రాజశేఖర్, తనకల్లుకు రెడ్డిశేఖర్‌రెడ్డిలను గతంలోని వారినే కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. తలుపులకు మేడా శంకర్, ఎన్పీకుంటకు శ్రీరాములునాయుడు, కదిరి గ్రామీణానికి హరికృష్ణ, గాండ్లపెంటకు ప్రసాద్‌ను నియమించారు.

మండల కన్వీనర్‌కు సన్మానం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: తెదేపా గాండ్లపెంట మండల కన్వీనర్‌గా గొడ్డువెలగలకు చెందిన వెంకటప్రసాద్, ఉపాధ్యక్షుడిగా సిద్దారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆసిఫ్ నియమితులయ్యారు. వీరిని ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి, నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు.

వెంకటప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ, నాయకులు

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న కార్యదర్శి ఆత్మారెడ్డి

కదిరి, న్యూస్‌టుడే: కదిరి డివిజన్ ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు కార్యదర్శి ఆత్మారెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎన్జీవో హోంలో అఖిల భారత పెన్షనర్స్ డే నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆర్టీఓ వీవీఎస్ శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.వి. శివారెడ్డి, కార్యదర్శిగా ఆత్మారెడ్డి, కోశాధికారిగా నందప్ప, గౌరవాధ్యక్షుడిగా సుబ్బరాయుడు, గౌరవ సలహాదారుడు నరసింహారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నాగభూషణగౌడ్, ఉపాధ్యక్షులుగా సుభాషిణిదేవి, నూర్‌మహమ్మద్, వెంకటరాముడు, ఆర్.వి. రత్నమయ్యశెట్టి, పారేసు, సంయుక్త కార్యదర్శులుగా పీర్బాషా, శ్రీధర్‌మూర్తి, అజీబుల్లాబాషా, జయరాజ్, వలసలాదేవిని ఎన్నుకున్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

ధర్మవరం: విశ్రాంత ఉద్యోగిని సన్మానిస్తున్న హరీశ్‌బాబు, పింఛనర్ల సంఘం అధ్యక్షుడు చలపతి

ధర్మవరం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్‌బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్‌బాబు విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చలపతి, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలకు వేలం

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: చెన్నేకొత్తపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన ఐదు ద్విచక్ర వాహనాలకు వేలం పాట నిర్వహించగా రూ. 96,052 ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ సీఐ ఫరూక్ ఆజమ్ పేర్కొన్నారు. ఐదు వాహనాలకు ప్రభుత్వం రూ.68 వేల రుసుం నిర్ణయించగా రూ. 28 వేల అదనపు ఆదాయం వచ్చిందన్నారు. డీటీఓ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించామన్నారు. ఎస్సై శివ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టు ధ్వంసం

ధర్మవరంలో సంతమార్కెట్‌లోకి వెళ్లే ప్రధాన రహదారిలో డ్రైనేజీపై నిర్మించిన సీసీరోడ్డు ధ్వంసమైంది. కాలువపై సిమెంట్ పలకలు పక్కకు జరిగాయి. గమనించకుండా వెళితే కాలువలోకి పడే ప్రమాదముంది. సోమవారం జరిగే వారపు సంతలోకి వెళ్లిన పలువురు ఈ కాలువలో జారిపడి స్వల్పగాయాలతో బయటపడ్డారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి కాలువకు మరమ్మతులు చేపట్టాలని వినియోగదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు. దీనిపై డీఈ వీరేష్‌తో మాట్లాడగా సీసీరోడ్డుకు మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

వ్యర్థాల దిబ్బలు.. జనం అవస్థలు

కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి వద్ద కదిరి-రాయచోటి ప్రధాన రహదారిపై మురుగు కాలువలో తొలగించిన వ్యర్థాలను వదిలారు. రామాలయం సంపద కేంద్రం నుంచి విఠల్‌రాయుని చెరువు మిట్ట వరకు పూడిక మట్టిని రోడ్డుపై వదిలారు. ప్రజల అసౌకర్యానికి కారణమైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. సమస్యను ఎంపీడీఓ పోలప్ప దృష్టికి తీసుకెళ్లగా రోడ్డుపై వ్యర్థాలను వదిలిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, కదిరి పట్టణం

నిర్మించారు.. వదిలేశారు



తలుపుల మండలం వేపమానిపేట పంచాయతీలో చెత్త సంపద తయారీ కేంద్రాన్ని ఓబులేశ్వర స్వామి కొండలో నిర్మించించారు. కనీసం అక్కడికి వెళ్లడానికి సరైన దారి కూడా లేదు. గత వైకాపా ప్రభుతంలో ఓ వైకాపా నాయకుడు చెత్తసంపద కేంద్రాన్ని అనువుగాని చోట నిర్మించారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి గణేష్‌ను వివరణ కోరగా పంచాయతీకి చాలా దూరం ఉండటంతో వినియోగించలేదన్నారు. ఈ మధ్య ట్రాక్టరు వచ్చింది. డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకొన్న తరువాత వినియోగిస్తామన్నారు. అప్పటికి డీజిల్ భారం అదనంగా పడుతుందన్నారు. – న్యూస్‌టుడే, తలుపుల

నిర్వహణ లేక వృథాగా ట్యాంకు

కదిరి మండల పరిధిలోని కాళసముద్రం పంచాయతీ నడిమిపల్లి గ్రామంలో నీటి ట్యాంకు నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. చిన్నపాటి మరమ్మతులకు గురవడంతో కొన్ని నెలలుగా ఇది పని చేయడం లేదు. పరిసరాల్లో పిచ్చి మొక్కలు పెరిగాయి. ట్యాంకుకు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని కాళసముద్రం ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందితో కలిసి పరిశీలించి మరమ్మతులు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

రహదారి అధ్వానం.. రాకపోకలకు కష్టం

నల్లమాడ పంచాయతీ పరిధిలోని కొండ్రవారిపల్లి గ్రామం వద్ద రహదారి కంకర తేలి అధ్వానంగా మారింది. ఈ దారిలో రాకపోకలకు వాహనదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. చాలా మంది రాత్రివేళ అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ దారిలో మూడు గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన నల్లమాడకు వెళ్లాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులు పరిశీలించి, మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, నల్లమాడ

అర్హులందరికీ ఇంటి స్థలాలు

కనగానపల్లి, న్యూస్‌టుడే : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తామని మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం వేపకుంటలో రెవెన్యూ అధికారులతో కలిసి గ్రామ సమీపంలో ఇంటి స్థలాలకు భూములను పరిశీలించారు. మండల సర్వేయర్ కరుణాకర్, క్లస్టర్ బాధ్యుడు రాజాకృష్ణ, మాజీ సర్పంచి చెంద్రాయుడు, రామలింగ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రహదారిలో రాళ్ల తొలగింపు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చామాచేనుబైలు గ్రామ సమీపంలోని పొలాలకు వెళ్లే రహదారిలో అడ్డుగా వేసిన రాళ్లను తహసీల్దార్ బాబురావు, సిబ్బంది తొలగించారు. సర్వేనంబర్ 33-1లో పచ్చికబయళ్లు 14.51 ఎకరాల ప్రభుత్వ భూమిలో గ్రామస్థులకు చెందిన పొలాలకు రస్తా ఏర్పాటు చేయించారు. గ్రామానికి చెందిన రమణ అనే రైతు రాళ్లు అడ్డంగా వేసి అవతలవైపు ఉన్న పొలాలకు వెళ్లనీయకుండా అడ్డుకట్ట వేశాడు. రైతులు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. రైతుతో మాట్లాడి అడ్డుగా వేసిన రాళ్లను తొలగించేశారు. రస్తాకు అటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

డ్యాన్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో జరిగిన 5వ రాష్ట్ర డ్యాన్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సబ్ జూనియర్ డ్యూయట్ విభాగంలో ఓడీసీ జ్ఞాన సాయి విద్యానికేతన్‌లో నాల్గో తరగతి చదువుతున్న నిషి, నిధి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించినట్లు కరస్పాండెంట్ కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. ఇటీవల గుంటూరులో జరిగిన 69వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో ఫెన్సింగ్‌లో 9వ తరగతి చదువుతున్న షరణి తృతీయస్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై మల్లికార్జునరెడ్డి హాజరై విద్యార్థులను అభినందించి సన్మానించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అంబేడ్కర్ కూడలి వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం గంగాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎస్సై మల్లికార్జునరెడ్డి, పాఠశాల యాజమాన్యం

సర్వేపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణ

రామగిరి, న్యూస్‌టుడే: ప్రజల సమగ్ర వివరాలను యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహించాలని సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీఓ గంగావతి సూచనలు చేశారు. బుధవారం రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు సర్వేపై సచివాలయాల డిప్యూటీ ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓ ప్రమీణ్‌బాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ ఏఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సాంకేతికతతో సేవల్లో పారదర్శకత

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో సేవల్లో పారదర్శకత సాధ్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. కదిరి ఐసీడీఎస్ కార్యాలయంలో 274 మంది కార్యకర్తలకు బుధవారం ఎమ్మెల్యే చరవాణులను అందజేశారు. 74 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తూ అక్కడ పనిచేస్తున్న కార్యకర్తలకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో సీడీపీఓ రాధిక పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ అనుబంధ సంఘం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి లలితమ్మ విజ్ఞప్తి చేశారు. బుధవారం కదిరిలో జరిగిన అంగన్‌వాడీల మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీలపై పని ఒత్తిడి తగ్గించాలని, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఎస్పీ సతీష్‌కుమార్ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి కేసుల వివరాలు, పెండింగ్ కేసులు ఎన్ని పరిష్కారం అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ శివరాముడు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ నూతన కార్యవర్గం ఎన్నిక

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని కొక్కంటిక్రాస్ రామాలయంలో ప్రఖండ సమావేశం నిర్వహించి విశ్వహిందూ పరిషత్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు మాజీ ఖండ అధ్యక్షుడు శ్రీనాథ్, కార్యదర్శి బాబ్జి తెలిపారు. నూతన ఖండ అధ్యక్షుడిగా సోమశేఖర్, ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్, కార్యదర్శిగా నవీన్‌నాయుడు, సత్సంగ ప్రముఖ్‌గా మల్లికార్జునను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రఖండ ప్రచార ప్రముఖ్‌గా మణికంఠరెడ్డి, సహాయ కార్యదర్శిగా వినోద్‌కు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేంద్రకుమార్, సహాయ కార్యదర్శి ముక్తాపురం రామ్మోహన్, జిల్లా సేవ ప్రముఖ్ శ్రీనివాసులనాయుడు, ప్రఖండ అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు వెంకటరమణరావు, దివాకర్ రెడ్డి పాల్గొని నూతన సభ్యులను సత్కరించారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా నజీర్‌బాషా

నల్లచెరువు, న్యూస్‌టుడే: నల్లచెరువు మండల యూటీఎఫ్ అధ్యక్షుడు నజీర్, ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి చెన్నూర్ తహూర్‌వలి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. గౌరవ అధ్యక్షుడిగా పి. గౌస్‌ఖాన్, అధ్యక్షుడిగా ఎస్.టి నజీర్‌బాషా, ఉపాధ్యక్షులుగా నాగేంద్ర ప్రసాద్, రూఫీ, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మేంద్ర, కోశాధికారిగా టి. వి. ఎన్. రమేష్‌బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎల్. రవివర్ధన్‌రెడ్డి, ఎం. అజమ్ బాషా, కన్వీనర్‌గా యుగంధర్‌రెడ్డి, కార్యదర్శులుగా ఇర్ఫాన్‌బాషా, రాజేశ్వరి, వెంకటరమణ నాయక్, మహమ్మద్ రఫీక్, హరీష్, చిలకమ్మను ఎన్నుకున్నారు.

పల్స్‌పోలియో పకడ్బందీగా చేపట్టాలి

ధర్మవరం పట్టణం: ఈ నెల 21వ తేదీన నిర్వహించే పల్స్ పోలియోను పకడ్బందీగా చేపట్టాలని డీఎంహెచ్‌వో ఫైరోజా బేగం స్థానిక వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పట్టణంలోని బీసీ వసతి గృహాన్ని, కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్రనాయక్‌తో కలిసి స్క్రబ్ టైఫస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.


వైద్యులతో చర్చిస్తున్న డీఎంహెచ్‌వో ఫైరోజా బేగం

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

నల్లమాడ, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా మడకశిర ఎమ్మెల్యే, తితిదే పాలక మండలి సభ్యుడు ఎం. ఎస్. రాజును అధిష్ఠానం ఎంపిక చేయడంతో నల్లమాడలో ఆ పార్టీ నాయకులు డా. నాగభూషణంనాయుడు ఆధ్వర్యంలో కేకు కోసి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రవికుమార్, నరసింహులు, కేశవ, పూలరామయ్య, అగ్గిరాముడు, నాగేంద్ర, రామచంద్ర పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది పనితీరుపై ఫిర్యాదు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: పెడబల్లి గ్రామ సచివాలయంలో సిబ్బంది పనితీరుపై ఎంపీడీఓ పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీఓలు మాధవరెడ్డి, దేవదర్శన్‌రెడ్డిలకు సారగుండ్లపల్లి వాసులు మాజీ సర్పంచి ప్రభాకర్, నారాయణరెడ్డి, వెంకటరమణ, ధనకుమార్ బుధవారం ఫిర్యాదు చేశారు. సిబ్బంది కార్యాలయ వేళలు పాటించడం లేదని, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. దీంతో అధికారులు సచివాలయాన్ని సందర్శించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడానికి చర్యలు చేపట్టారు.

మురుగు తొలగేదెన్నడో?

ధర్మవరం మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో ఇలా..

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో శారదనగర్‌లో ప్రధాన డ్రైనేజీ కాలువను శుభ్రం చేయకపోవడంతో మురుగు పొంగిపొర్లుతోంది. అది రోడ్డుపైకి చేరి ప్రజల రాకపోకలకు అవస్థలు తెచ్చిపెడుతోంది. కాలువను రోజూ శుభ్రం చేయాల్సి ఉంది. అయితే పారిశుద్ధ్య కార్మికులు మూడు, నాలుగు రోజులకొకసారి మురుగును తొలగిస్తున్నారని కాలనీ ప్రజలు వాపోతున్నారు. కాలువ నుంచి వచ్చే దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దోమలు ప్రబలుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను శానిటేషన్ అధికారి శ్యామ్‌సన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే శుభ్రం చేయిస్తామన్నారు.

తలుపుల: మండలంలోని వేపమానిపేట పంచాయతీ గంజివారిపల్లి ఎస్సీకాలనీ మధ్యలో మురుగు నిల్వ చేరి మడుగును తలపిస్తోంది. వర్షం కురిస్తే ఇక్కడ నీరు నిల్వ ఉంటున్నాయని, నెలలు గడిచినా వాటిని శుభ్రం చేయకపోవడంతో భరించలేని దుర్వాసన వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. మడుగును పూడ్చమని అధికారులకు పలు దఫాలు ఫిర్యాదు చేసినా, ఎవరూ పట్టించుకొన్న దాఖలాలు లేవన్నారు. ఈగలు, దోమలు రెట్టింపుగా వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి గణేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆ వీధిలో గుంతను పూడ్చకుండా సిమెంటు రోడ్డు వేయడంతో వర్షపునీరు నిల్వ చేరి మడుగును తలపిస్తుందన్నారు. నిధులు మంజూరైతే సిమెంటు రోడ్డు వేసి మడుగు లేకుండా చూస్తామన్నారు.

పాఠశాలలో వంటగది ప్రారంభం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: కటారుపల్లి ఆదర్శ ప్రైమరీ పాఠశాలలో దాత తుంగ నందవేమారెడ్డి అందజేసిన రూ. లక్షతో నిర్మించిన వంటగది, సమావేశ మందిరాన్ని విద్యాధికారులు కృష్ణానాయక్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు సరళ, సురేష్‌బాబు, ఉపాధ్యాయులు బుధవారం ప్రారంభించారు. సరస్వతిదేవి చిత్రపటానికి పూజలు చేసి విద్యాధికారులు మాట్లాడారు. దాత సహకారం మరువలేనిదన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడం, పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు దంపతులను సన్మానించారు. ఉపాధ్యాయులు షంషీర్, మాధవి, ప్రమీల, ప్రభావతి, శారద, శ్రావణిలను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథరెడ్డి, జనార్దన, పురుషోత్తం, జగన్‌మోహన్‌రెడ్డి, ప్రసాద్, పద్మజ, అశోక్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌ఎం సురేష్‌బాబు దంపతులను సన్మానిస్తున్న విద్యాధికారులు, ఉపాధ్యాయులు

ఆరుగురి బైండోవర్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: చికెన్ పకోడ ఉచితంగా ఇవ్వాలని గొడవపడిన ఘటనలో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు కదిరిపట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. రాయచోటి రోడ్డులో చికెన్ పకోడ దుకాణం నిర్వహించే మగ్బూల్ ఆయన తమ్ముడు మైనోద్దీన్ ఒకవైపు, ఫ్రీగా చికెన్ అడిగిన ముక్తియార్, అల్తాఫ్, ఇమ్రాన్, ఇంతియాజ్ మరోగుంపుగా ఏర్పడి పరస్పరం గొడవపడ్డారు. స్థానికులకు అసౌకర్యం కలిగించినందుకు ఆరుగురిపై బైండోవర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చెరువు భూములను కాపాడాలని వినతి

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పంతులచెరువు భూమిని సర్పంచి భర్త రమణారెడ్డి ఆక్రమిస్తున్నాడని బీసీ సంక్షేమ సంఘం హిందూపురం పార్లమెంటు అధ్యక్షుడు చక్రధర్‌యాదవ్ ఆరోపించారు. బుధవారం ఆయన కదిరి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. సంబంధిత భూమికి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పట్టా పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని, భూమిని చదును చేశారని ఫిర్యాదు చేశారు. ఆర్డీవోను కలిసిన వారిలో నీటి సంఘం అధ్యక్షుడు నారాయణ, చంద్రశేఖర్, ఆంజనేయులు, మల్లికార్జున, నాగమల్లు ఉన్నారు.

(c) eenadu

రేపు విద్య, వైజ్ఞానిక ప్రదర్శన

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం మునసబుపేటలోని గురజాడ విద్యాసంస్థలో ఈ నెల 19న జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు డీఈవో ఎ.రవిబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన శతశాతం ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు.

2 ఏళ్లుగా.. రకాలుగా..!

సారవకోట మండలం అర్లి గ్రామానికి వెళ్లే రహదారి ఇది. టోల్ ప్లాజా నుంచి గ్రామం వరకు 1.5 కి.మీ. దారి పరిస్థితి దయనీయంగా మారింది. ఓ వైపు బాగానే ఉన్నా.. మరోవైపు రాళ్లు తేలి.. గోతులతో అధ్వానంగా తయారైంది. రెండేళ్ల నుంచి ఈ మార్గంలో రాకపోకలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పీఆర్ ఏఈ జి.భార్గవి మాట్లాడుతూ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

20 నుంచి డోర్ డెలివరీ మాసోత్సవాలు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి జనవరి 19 వరకు డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి సీహెచ్ అప్పలనారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం 1, 2, పలాస, టెక్కలి డిపోల పరిధిలోని కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

బతుకులేక ఇక్కడ.. బతకలేక అక్కడ..!

విదేశాల్లో వలస కార్మికులకు తప్పని ఇక్కట్లు

– న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

కన్నవారిని.. ఉన్న ఊరిని వదిలి ఉపాధి నిమిత్తం జిల్లా నుంచి ఏటా వందల మంది విదేశీ బాట పడుతున్నారు. పెద్దగా చదువులేకపోవడంతో మధ్యవర్తుల్ని ఆశ్రయిస్తూ మోసాల వలలో చిక్కుకుంటున్నారు. అక్కడికి వెళ్లాక కడుపు నిండా తిండి లేక.. వేతనాలందక ప్రాణాల మీదుకు తెచ్చుకుంటున్నారు. **నేడు అంతర్జాతీయ వలస దారుల దినోత్సవం** సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

జిల్లా నుంచి ఏటా వేల మంది పాస్‌పోర్ట్‌లకు దరఖాస్తు చేసుకుంటున్నారు. కొందరు ఉన్నత చదువులు, విదేశాల్లో ఉద్యోగాల నిమిత్తం వెళ్తున్నారు. మరికొందరు నాన్ స్కిల్డ్ లేబర్‌గా వెళ్లి హోటళ్లు, భవన నిర్మాణ కార్మికులు, ఇతర కూలి పనులు చేసుకుంటున్నారు. ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట, వజ్రపుకొత్తూరు, పలాస, టెక్కలి మండలాల నుంచి ఎక్కువగా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, ఒమన్ వంటి దేశాలకు వెళ్తున్నారు.

కొన్ని నెలల కిందట మస్కట్‌లో చిక్కుకున్న జిల్లాతో పాటు వేర్వేరు ప్రాంతాలకు చెందిన వలస కూలీలు

ఇబ్బందులు ఇవే..

★ విదేశాల్లో 14 గంటలు పని చేయించడం ★ చెప్పినంత జీతం ఇవ్వకపోవడం ★ వేతనాలు నిలిపేయడం ★ పాస్‌పోర్టులు యాజమానుల వద్దే ఉంచుకోవడం ★ చిన్న గదుల్లో గుంపులుగా నివసించడం ★ ప్రమాదకర పనులు చేయించడం.

మోసం చేస్తున్నారిలా..

విదేశాలకు పంపిస్తామని దళారులు అమాయకుల్ని మోసం చేస్తున్నారు. తొలుత ప్రైవేటు శిక్షణ కేంద్రాలు నిర్వహించి విజిట్ వీసాపై పంపుతున్నారు. అక్కడికి వెళ్లాక తాత్కాలిక వీసాలుగా మారుస్తామని నమ్మించి ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. అప్పులు చేసి వెళ్లాక అక్కడ ఆర్థిక, మానసిక సమస్యలతో కొందరు ప్రాణాలు సైతం కోల్పోతున్న పరిస్థితి నెలకొంటోంది.

పరిష్కార మార్గం ఏంటంటే..

★ శిక్షణ కేంద్రాలపై ప్రభుత్వ పర్యవేక్షణ పెరగాలి. ★ మోసగిస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ★ జిల్లాలో వలస కూలీల సహాయ కేంద్రం ఏర్పాటు చేయాలి. ★ వలస వెళ్లేవారికి అవగాహన కల్పించాలి. ★ ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణమే సమాచారం తెలిసేలా వ్యవస్థను తయారుచేయాలి.



ఆన్‌లైన్‌లో ఆదిత్యుని సేవల నమోదుకు అవకాశం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు వివిధ సేవలు పొందేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని ఈవో కె.ఎన్.వి.డి.వి.ప్రసాదరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. www.aptemples.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా అంతరాలయ దర్శనం, సూర్యనమస్కారాలతో పాటు ఇతర సేవలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేధింపుల్ని చట్టాలతో ధైర్యంగా ఎదుర్కోండి

● ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌ను సందర్శించిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శైలజ

విద్యార్థినులతో మాట్లాడుతున్న రాయపాటి శైలజ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: బాలికలు, మహిళలు చట్టాలతో వేధింపుల్ని ధైర్యంగా ఎదుర్కోవచ్చని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ సూచించారు. ఎచ్చెర్లలోని ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో విద్యార్థినులు వారిపై జరుగుతున్న వేధింపులు, సమస్యలను నేరుగా వర్సిటీ ఉన్నతాధికారులకు మెయిల్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఈ నెల 16న 'ఈనాడు'లో 'శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ విద్యార్థినులకు వేధింపులు' శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించి రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఎల్.మధుమూర్తి క్యాంపస్‌ను బుధవారం సందర్శించారు. ఇంజినీరింగ్ విద్యార్థినులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోష్, పోక్సో చట్టాలు, హక్కులను వివరించి, వాటిని ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. అనంతరం మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఒక్కరే గంటకుపైగా విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

ముగ్గురితో ఐసీసీ కమిటీ..

ట్రిపుల్ ఐటీలో వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ(ఐసీసీ)ని నియమించారు. ఇందులో ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ ఈఈఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రావణి కనక కుమారి, న్యాయవాది పద్మజ, స్థానిక పోలీసు స్టేషన్ హెచ్‌సీ టి.సరిత ఉన్నారు. వీరు ఇకపై క్యాంపస్‌లో విద్యార్థినులపై జరిగే వేధింపులపై విచారించి చర్యలు తీసుకోనున్నారు.

విచారణ ఎక్కడ..?

వేధింపులకు గురైతే సాయం ఎలా పొందాలో వివరించారు తప్ప, ఇక్కడి నుంచి ఉన్నతాధికారులకు వెళ్లిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరపకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఎల్.మధుమూర్తి వచ్చినా అధ్యాపకులకు కౌన్సెలింగ్ చేసి మమ అనిపించారు. మహిళా కమిషన్ విచారణలో సైతం వేధింపులు వాస్తవమేనని తేలినట్లు సమాచారం. వీటిని తొక్కిపెట్టి ఎవరిపైనా చర్యలు లేకుండా సద్దుమణిగేలా వర్సిటీ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రాతపూర్వకంగా స్వీకరణ..

ఉన్నతాధికారులకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినవారు సాయంత్రం ఐసీసీ సభ్యురాలికి మరోసారి విషయం తెలియజేశారు. కమిటీ సభ్యురాలు శ్రావణి కనకకుమారి విద్యార్థినుల నుంచి రాతపూర్వకంగా ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. కొందరు సెల్‌ఫోన్‌లో టెక్స్ట్ మెసేజ్‌లు, వాయిస్ రికార్డులు, వాట్సప్ ఛాటింగ్‌ల ఆధారాలను అందజేసినట్లు సమాచారం.

దిశానిర్దేశం

అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం నిర్వహించిన సదస్సుకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హాజరయ్యారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించాలని ఆదేశించారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

ఆ 33,683 మంది ఎక్కడ..?

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

రేషన్ సరకుల పంపిణీ పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులు అందజేస్తోంది. జిల్లాలో సెప్టెంబరు నుంచి పంపిణీ చేస్తున్నా కొందరు నేటికీ తీసుకోలేదు. అవన్నీ డీలర్ల వద్దే ఉన్నాయి. జిల్లాకు మొత్తం 7,13,396 కార్డులు రాగా.. వాటిల్లో 6,79,713 ఇప్పటివరకు పంపిణీ చేశారు.

జిల్లాలో ఇంకా 33,683 కార్డులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఎక్కువ సంఖ్యలో ఉండటమే అందుకు కారణమని అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు 2 వేలకుపైగా సింగిల్ యూనిట్ డెత్ కార్డులున్నాయి. మూడు నెలలుగా వాటిని తీసుకునేందుకు ఎవరూ రాకపోవడంతో డీలర్ల నుంచి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయానికి రప్పిస్తున్నారు. అక్కడ సంబంధిత కార్డుదారుల వేలిముద్ర తీసుకుని అందజేస్తున్నారు.

కార్డుల వివరాలిలా..

నియోజకవర్గం	పెండింగ్
ఆమదాలవలస	2,915
శ్రీకాకుళం	6,301
నరసన్నపేట	3,384
ఎచ్చెర్ల	2,882
టెక్కలి	3,528
పాతపట్నం	4,522
పలాస	5,154
ఇచ్ఛాపురం	4,997

★ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు ఉన్న చోటే స్మార్ట్ కార్డు పొందాలంటే స్థానిక సచివాలయంలో నిర్ణీత రుసుం చెల్లిస్తే వారు అందజేస్తారని ఇటీవల పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రకటించారు. దానికి సంబంధించి ఇంకా విధివిధానాలు రాలేదు. స్థానిక కార్యాలయానికి వచ్చి తీసుకునే వారి నుంచి మాత్రం ఎలాంటి రుసుం తీసుకోకుండానే ఇస్తున్నట్లు డీఎస్‌వో జి.సూర్యప్రకాశరావు తెలిపారు.

డ్రగ్స్ వద్దు బ్రో..

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర బుధవారం ఆమదాలవలస చేరుకుంది. పట్టణ ప్రధాన రహదారిలో ఎమ్మెల్యే కూన రవికుమార్, డీఎస్పీ వివేకానంద, ప్రజలు, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం వివిధ కళారూపాలు, ప్రదర్శనలతో అందరినీ చైతన్య పరిచారు. యువతతో ప్రతిజ్ఞ చేయించారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

(c) eenadu

దృఢ సంకల్పం.. నెరవేరిన ఆశయం!

ప్రభుత్వ ఉద్యోగంలో చేరాలని వారంతా లక్ష్యంగా పెట్టుకున్నారు. కానిస్టేబుల్ నియామక ప్రకటన రాగానే కొలువు సాధించాలని సంకల్పించుకున్నారు. పట్టుదలతో సాధన చేసి కల నెరవేర్చుకున్నారు. వివిధ కేటగిరీల్లో జిల్లాకు చెందిన 373 మంది ఎంపికయ్యారు. మంగళగిరిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఐదుగురు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోం మంత్రి అనిత చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఎక్కువ మంది వ్యవసాయ కూలీ కుటుంబ నేపథ్యం ఉన్న వారే. నియామక పత్రాలు అందుకున్న వారిలో కొందరిని 'న్యూస్‌టుడే' పలకరించగా భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ పరిస్థితులు, బాధ్యతలు వివరిస్తూ కొన్నేళ్ల నిరీక్షణను గుర్తు చేసుకున్నారు.

-న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం, నరసన్నపేట గ్రామీణం

నియామక పత్రాలు అందుకున్న కానిస్టేబుల్ అభ్యర్థుల్లో ఆనందం

భర్త టీచర్..నేను పోలీసు

భర్త శిష్టు గిరిబాబు మెగా డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఎంపికై ఉద్యోగంలో చేరారు. నాకు సివిల్ కానిస్టేబుల్‌గా పని చేసే అవకాశం లభించింది. రెండు నోటిఫికేషన్లు కూటమి పాలనలోనే రావడం ఆనందంగా ఉంది. ప్రస్తుత ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. తండ్రి చిన్నతనంలోనే చనిపోవడంతో తల్లి లక్ష్మి అన్నీ తానై పెంచింది. పదో తరగతి వరకు వీరగున్నమ్మపురం ఉన్నత పాఠశాలలో.. డిగ్రీ ప్రైవేటుగా చదివాను. - శానాపతి భవాని, పిడిమందస, మందస మండలం

చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల నుంచి నియామక పత్రం అందుకుంటున్న భవాని

గిరిజన వసతిగృహంలో చదువుకుని..

పాతపట్నంలోని గిరిజన వసతిగృహంలో పదో తరగతి వరకు చదివాను. వేర్వేరు ప్రాంతాల్లో డిప్లొమా, బీటెక్ పూర్తి చేశా. కూటమి ప్రభుత్వం కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడంతో పోటీలో నెగ్గి కొలువు సాధించాను. కుటుంబానికి బాసటగా నిలుస్తూ ఉన్నతోద్యోగం సాధించడానికి పోటీ పరీక్షలకు సిద్ధమవుతాను.- సవర స్టీఫెన్, కొత్త బాలేరు, ఎల్‌ఎన్‌పేట మండలం

ఆరేళ్ల నిరీక్షణకు ఫలితం

పోలీసు కావాలన్న కలతో శ్రమించాను. రోజువారీ కూలి పనులకు వెళ్తూ నాన్న అప్పారావు, అమ్మ సూరీడమ్మలకు సాయం చేసే వాడిని. వారికి ఎన్ని కష్టాలున్నా డిగ్రీ వరకు చదివించారు. ఆరేళ్లుగా కానిస్టేబుల్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూశా. ఉద్యోగ సాధనలో ముగ్గురు అక్కల సహకారం మరువలేనిది. - వావిలపల్లి సన్యాసినాయుడు, వల్లభరావుపేట, రణస్థలం మండలం

వ్యవసాయ కుటుంబం నుంచి ...

తండ్రి శాంతారావు, తల్లి లక్ష్మీనారాయణ వ్యవసాయ కూలీలు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో శ్రమించాను. డిగ్రీ వరకు చదివినా సరైన అవకాశాల కోసం ఆరేళ్లుగా ఎదురు చూశా. సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికవడం ఆనందంగా ఉంది. మా కుటుంబానికి ఆసరా లభించింది. - జమ్ము రఘుకుమార్, గొనపపేట, నరసన్నపేట మండలం

వంశధార పనులు వేగవంతం చేయండి

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: వంశధార ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని.. అధికారులు తగిన ప్రణాళికతో ముందుకెళ్లాలని జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీరు బి.స్వర్ణకుమార్ ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని వంశధార సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆ ప్రాజెక్టు పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. భూసేకరణకు ఆరేళ్ల కిందట ప్రక్రియ ప్రారంభించినా రైతులకు చెల్లింపులు జరగలేదని.. ఈ విషయమై సంయుక్త కలెక్టర్‌తో చర్చించనున్నట్లు తెలిపారు. ఓఅండ్ఎం పనుల్లో వేగం పెంచాలని సూచించారు. హిరమండలం రిజర్వాయరు పనులు పూర్తి చేయడానికి గేట్లు బిగించాలని తెలిపారు. వంశధార ప్రాజెక్టు పూర్తి కావడానికి రూ.172 కోట్లు అవసరమని అధికారులు సీఈ దృష్టికి తీసుకెళ్లారు. వంశధార-నాగావళి అనుసంధానం పనుల్లో న్యాయపరమైన అడ్డంకులను అధిగమించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గొట్టాబ్యారేజీ వద్ద ఎత్తిపోతల పథకం పనుల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వంశధార ఎస్ఈ ఎస్.రామచంద్రరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలకు 60 రోజుల్లో పరిష్కారం

గార (తూలుగు), న్యూస్‌టుడే: ప్రజల వద్దకే పరిపాలన మాదిరిగా సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిష్కారానికి న్యాయస్థానం నిర్వహిస్తున్నామని విద్యుత్తు వినియోగదారుల ఫోరం ఛైర్మన్ డా. బి.సత్యనారాయణ అన్నారు. గార మండలం తూలుగు ఉప కేంద్రంలో బుధవారం విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి వినతులు స్వీకరించి మాట్లాడారు. విద్యుత్తు సంబంధిత ఇబ్బందులు వచ్చినప్పుడు 1912కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. ఎటువంటి సమస్య అయినా 60 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఈ ఏడాది 1,174 కేసులు నమోదు కాగా 109 ఉపసంహరించుకున్నారని తెలిపారు. శాఖ పరంగా జరిగిన తప్పిదాలకు సంబంధించి నమోదైన 124 కేసుల్లో బాధితులకు రూ.15,90,400 పరిహారం అందజేసేలా చర్యలు చేపట్టామన్నారు. సౌర విద్యుత్తు వినియోగంతో కలిగే ప్రయోజనాలపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సభ్యులు ఎస్.సుబ్బారావు, బి.సులేఖారాణి, ఎన్.మురళీకృష్ణ, విద్యుత్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న విద్యుత్తు వినియోగదారుల ఫోరం ఛైర్మన్ సత్యనారాయణ

ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా చక్రపాణి ప్రధాన్

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఎస్టీయూ) జిల్లా ఉపాధ్యక్షుడిగా పలాసకు చెందిన చక్రపాణి ప్రధాన్ నియమించినట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.మల్లేశ్, పి.గోవిందరాజు తెలిపారు. ఈయన పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒడియా స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. చక్రపాణి నియామకంపై టి.చందనరావు, ఎన్.విష్ణుమూర్తి, చిన్నబాబు, గోపాలకృష్ణ, సురేశ్ హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు.

విద్యార్థినికి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పరామర్శ

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం లోలుగు కేజీబీవీ పాఠశాల విద్యార్థిని ఇటీవల భవనం నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ బాధితురాలిని పరామర్శించారు. ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యార్థిని మాట్లాడుతూ తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని ప్రాధేయపడింది. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆరుగాలం కష్టం నేలపాలు..!

అన్నదాతను దెబ్బతీసిన రెల్లరాల్లు పురుగు

న్యూస్‌టుడే, సోంపేట

సోంపేట మండలం ఇసకలపాలేనికి చెందిన సోదరులు వాసుపల్లి రామారావు, రాజారావు 14 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు యాజమాన్య పద్ధతులు పాటించారు. ఎకరానికి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టారు. కోత అనంతరం చేతికందిన ధాన్యం కంటే నేల రాలిన, మట్టి పాలైంది ఎక్కువ. సమస్యను వ్యవసాయాధికారి దృష్టికి తీసుకెళ్లగా వరి దుబ్బును తొలగించి పరిశీలించారు. రెల్లరాల్లు పురుగులు కనిపించాయి. అవి రాత్రి వేళ పంటకు నష్టం కలిగించడంతో గమనించలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమీప గ్రామాల్లోని పొలాల పరిస్థితి ఇదే మాదిరిగా ఉందని తెలిపారు.

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గం పరిధిలో ఇదే విధంగా వరి పంట నేల పాలవడంతో అన్నదాత ఉసూరుమంటున్నారు. రెల్లరాల్లు పురుగు అన్ని రకాల వంగడాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ ప్రాంతంలో ఎక్కువగా సాంబమసూరి రకం సాగు చేశారు. పురుగు ఉద్ధృతి అధికంగా ఉండటంతో ఎకరానికి ఏడెనిమిది బస్తాల ధాన్యం నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోత అనంతరం పొలాల్లో వెన్నులు, ధాన్యం మట్టిలో కనిపిస్తుండటంతో ఏం చేయాలో తోచక లబోదిబోమంటున్నారు.

ఇసకలపాలెంలో వ్యవసాయాధికారులకు సమస్య వివరిస్తున్న రైతులు

కోత అనంతరం పొలంలో రాలిన వెన్నులు, ధాన్యం

ప్రభుత్వం ఆదుకోవాలి..

రెల్లరాల్లు పురుగు కారణంగా పంట నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి. దీని ఫలితంగా రబీలో ఎక్కువ మంది సాగుకు దూరమయ్యారు. ప్రస్తుత పరిస్థితి ఇదే మాదిరిగా కొనసాగితే వచ్చే ఖరీఫ్‌లో వ్యవసాయానికి ఇబ్బందులు తప్పవు. - ఎన్.లక్ష్మీనారాయణ, ఏపీ రైతు సంఘం ప్రతినిధి

తగ్గిపోయిన దిగుబడులు

● రెండు నియోజకవర్గాల పరిధిలో 80 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఎకరానికి 25 క్వింటాళ్లకు పైగా దిగుబడులు వస్తాయని రైతులు ఆశగా ఎదురు చూశారు.

● కోత అనంతరం 18 క్వింటాళ్ల లోపు రాగా అందులో కేలీలు, ఇతర ఇబ్బందులతో కూడిన ధాన్యం ఉండటంతో పెట్టుబడులు చేతికందే పరిస్థితి లేకపోయిందని వాపోతున్నారు.

● సోంపేట మండలం బెంకిలి, రుషికుద్ద, ఇసకల పాలెం, టి.శాసనాం, బారువ, గొల్లగండి తదితర గ్రామాల్లో పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంది. ఎకరానికి 10 క్వింటాళ్ల ధాన్యం రాకపోవడంతో రైతులు భారీగా నష్టపోయారు.

వీలైనంత త్వరగా కోసేయడం మేలు

రెల్లరాల్లు పురుగు ఉద్ధృతి అధికంగా ఉండటంతో అధిక నష్టం జరగకుండా వీలైనంత త్వరగా వరి పంటను కోసేయడం మేలు. పురుగులు సాయంత్రం, రాత్రి వేళల్లో మొక్క మొదలు నుంచి కంకుల పైకి వెళ్లి వాటిని కత్తిరించి నాశనం చేస్తున్నాయి. - బి.నర్సింహమూర్తి, వ్యవసాయాధికారి, సోంపేట

సమస్యలు తెలుసుకుంటున్న ఆర్జీయూకేటీ కులపతి మధుమూర్తి

సాంకేతిక విద్య అందేలా కృషి చేయాలి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో చదువుతున్న గ్రామీణ ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యనందించేలా అధికారులు, అధ్యాపకులు కృషిచేయాలని ఆర్జీయూకేటీ కులపతి ఆచార్య కె.మధుమూర్తి అన్నారు. ఎచ్చెర్లలోని ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రూ.68 కోట్లతో అకడమిక్ బ్లాక్ నిర్మాణ పనులు ప్రారంభించి అసంపూర్తిగా ఉండిపోయిన పరిస్థితి పరిశీలించారు. అనంతరం అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఏటా సెల్ఫ్ అప్రైజల్ (సబ్జెక్టు బోధన సామర్థ్యం) పరీక్షిస్తామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ కె.వి.జి.డి.బాలాజీ, ఏవో ముని రామకృష్ణ, అకాడమిక్ డీన్ ఎం.శివరామకృష్ణ, ఎఫ్‌వో సి.హెచ్.వాసు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఏయూ సందర్శన..

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ డా. కె.మధుమూర్తి డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వర్సిటీలో భవనాలు, మౌలిక సదుపాయాలు పరిశీలించారు. అనంతరం వీసీ కె.ఆర్.రజని యాప్సీ ఛైర్మన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ రిజిస్ట్రార్ ఆచార్య పీలా సుజాత, ప్రధానాచార్యులు కె.స్వప్నవాహిణి, ఎస్‌వో కె.సామ్రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

త్వరలో ఆఫ్‌షోర్ నిర్వాసితులకు స్థలాల కేటాయింపు

స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దారు కల్యాణ చక్రవర్తి, అధికారులు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: మహేంద్రతనయ ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసిత గ్రామమైన రేగులపాడు ప్రజలకు త్వరలో రెండేసి సెంట్లు చొప్పున భూమి కేటాయించనున్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌కు భూములిచ్చిన సమయంలోనే జీవాలు కట్టుకునేందుకు కొంత స్థలం కేటాయించాలని గ్రామస్థులు కోరారు. అందుకు అధికారులూ అంగీకరించారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం పలాస తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి బుధవారం టెక్కలిపట్నం రెవెన్యూ పరిధిలోని ఆ స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే మార్కింగ్ చేసి గ్రామస్థులకు సర్దుబాటు చేస్తామన్నారు. వంశధార ప్రాజెక్టు ఈఈ శేఖర్, ఇన్‌ఛార్జి ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

అర్ధరాత్రి ట్రక్ షీట్లు తీసిన సిబ్బందిపై వేటు

ఒప్పంగిలో అధికారులకు సూచనలు చేస్తున్న సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

మెళియాపుట్టి, సోంపేట, శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అర్ధరాత్రి ట్రక్ షీట్లు తీసిన సిబ్బందిపై సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ చర్యలు తీసుకున్నారు. మెళియాపుట్టి గంగరాజపురం రైతు సేవా కేంద్రం పరిధిలో టీఏ కె.చిరంజీవి, డీఈవో ఆర్.తరుణ్ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 2:47 గంటల నుంచి 3:19 మధ్య 10 ట్రక్ షీట్లు జనరేట్ చేసినట్లు గుర్తించారు. సంబంధిత ఏజెన్సీకి కమీషన్‌లో 10 శాతం కోత విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నందిగాం, సోంపేట పీఏసీఎస్‌లు, సోంపేట రైతు సంఘం ఏజెన్సీలు సైతం నిషేధిత సమయంలో ట్రక్ షీట్లు తీసినట్లు అధికారులు గుర్తించారు.

మిల్లర్ల తీరుపై రైతుల ఆందోళన

మెళియాపుట్టి మండలంలో మిల్లర్ల తీరుపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్తాకు అదనంగా 2 నుంచి 4 కిలోలు కావాలని డిమాండ్ చేస్తున్నారని వాపోతున్నారు. పెద్దపద్మాపురానికి చెందిన రైతు సలాన సత్యం మిల్లర్లకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

ధాన్యం మిల్లుల తనిఖీ

రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం ఒప్పంగి, వాకలవలస గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఒప్పంగిలో పలు ధాన్యం మిల్లులను సందర్శించారు. ధాన్యం స్టాక్ పాయింట్లు, దస్త్రాలు పరిశీలించారు. రామచంద్రపురం వద్ద వేబ్రిడ్జిని సందర్శించారు. తూకంలో తేడా రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలులో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్ అధ్యాపకుడి బదిలీ ఉత్తర్వులు రద్దు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో సామాజిక శాస్త్రాల అధ్యాపకుడిగా పని చేస్తున్న శాంతిస్వరూప్‌ను శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజనాసుపత్రికి బదిలీ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈమేరకు వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన్ను కేజీహెచ్‌లోనే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కుల ధ్రువీకరణపై విచారణ

గార (సతివాడ), న్యూస్‌టుడే: గార మండలం సతివాడలో బుధవారం ఎరుకల సామాజికవర్గీయుల కుల ధ్రువీకరణపై సీతంపేట ఐటీడీఏ డీడీ అన్నదొర ఆధ్వర్యంలో అధికారులు విచారణ చేపట్టారు. వారి ఆచార వ్యవహారాలు, అలవాట్లపై స్థానిక పెద్దలతో మాట్లాడారు. తహసీల్దారు చక్రవర్తి, శాలిహుండం సర్పంచి కొంక్యాణ ఆదినారాయణ, గుండ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు ఆరా తీస్తున్న ఐటీడీఏ అధికారులు

నదీ ప్రవాహానికి అడ్డుకట్ట

మహేంద్రతనయ నది నీటిని అడ్డుకునేందుకు పర్లాఖెముండి అధికారులు చర్యలు చేపడుతున్నారు. నది ఆంధ్ర- ఒడిశా సరిహద్దు పాతపట్నం వంతెన కింద బుధవారం ఇసుక బస్తాలను వేసి ఆంధ్ర ప్రాంతానికి నీటిని రాకుండా చేశారు. దీని వల్ల పాతపట్నం, హిరమండలంలోని మండలాల పరిధిలోని గ్రామాలకు తాగు, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

రోలర్ స్కేటింగ్‌లో ప్రతిభ

వెంకట రమ్యను అభినందిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ అప్పలనాయుడు, వైద్యాధికారులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థిని ఆర్.వెంకట రమ్య ప్రతిభ కనబరిచి రెండు పతకాలు సాధించింది. విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో ఆల్ ఫైన్ విభాగంలో స్వర్ణం, డౌన్‌హిల్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను వైద్య కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. ఎస్.అప్పలనాయుడు, వైస్ ప్రిన్సిపల్ డా. దేవేంద్రనాయుడు, స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్ష, కార్యదర్శులు డా. ఎల్.ప్రసన్నకుమార్, ఎస్.నర్సింహమూర్తి, డా. బి.గౌరినాయుడు అభినందించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	235	255

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడి మృతి



సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతిచెందిన ఘటన సరుబుజ్జిలి మండలం అవతరాబాదు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు అవతరాబాదుకు చెందిన **సురవరపు రామానాయుడు (77)** బుధవారం ఉదయం అల్పాహారం కోసం రొట్టవలసకు సమీపంలో ఉన్న దుకాణానికి వెళ్లి తిరిగి కాలినడకన వస్తుండగా అలికాం-బత్తిలి రహదారిలో శ్రీకాకుళం నుంచి బత్తిలి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో వృద్ధుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. రామానాయుడికి భార్య మల్లమ్మ, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్సై బి.హైమావతి సంఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సరిహద్దులో ఆబ్కారీ అధికారుల దాడులు

స్వాధీనం చేసుకున్న సారా తయారీ సామగ్రి

పాతపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఎక్సైజ్ అధికారులు నాటు సారా తయారీ స్థావరాలపై సంయుక్తంగా దాడులు నిర్వహించారు. బుధవారం పాతపట్నం, మెళియాపుట్టి, పలాస మండలాలకు సరిహద్దులో గల ఒడిశా గ్రామాలైన కుమనరో, దుర్గం, భలేరి, సింగుపూర్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు పాతపట్నం ఎక్సైజ్ సీఐ కె.కృష్ణారావు పేర్కొన్నారు. 8,650 లీటర్ల బెల్లపు ఊటతో పాటు 450 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఉపాధి పథకం పేరు మార్పుపై నిరసన

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు వ్యతిరేకంగా శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం ముందు బుధవారం కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి గాదం వెంకట త్రినాథరావు, డీసీసీ మాజీ అధ్యక్షుడు అంబటి కృష్ణారావు మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం జాతీయ నాయకులను అవమానిస్తోందని విమర్శించారు. ఇప్పటివరకు 90 శాతం నిధులు కేంద్రం ఇస్తుండగా.. 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై భారం పెంచిందని వ్యాఖ్యానించారు. తొలుత ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు ఈశ్వరి, దాలినాయుడు, సత్యనారాయణ, వెంకటరమణ, గోవింద మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

19న బీచ్ గేమ్స్ రాష్ట్ర జట్ల ఎంపిక

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రెండో విడత ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ పోటీలకు రాష్ట్ర జట్ల ఎంపికలు ఈ నెల 19న విజయవాడ కృష్ణా నది తీరంలో నిర్వహిస్తారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ.మహేశ్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మణిపాల్ ఆసుపత్రి సమీపంలో బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, సెపక్‌తక్రా, బీచ్ సాకర్ క్రీడాంశాల్లో ఎంపికలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఓపెన్ కేటగిరీలో జరిగే పోటీలకు సంబంధించి మరిన్ని వివరాలకు 76800 75375కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

కలప అక్రమ రవాణా

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస సంగమేశ్వర స్వామి కొండ వద్ద చెట్లు నరికి కలపను తరలిస్తున్నారని ప్రముఖ సైకత శిల్పి గేదెల హరికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా బుధవారం ఆ ప్రాంతంలో ఉన్న చెట్లు నరికి టింబర్ డిపోలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి కలప రవాణా చేస్తున్నవారిపై చర్యలు చేపట్టాలని కోరారు. పరిశీలించి చర్యలు చేపడతామని తహసీల్దార్ రాంబాబు తెలిపారు.

సంగమేశ్వరస్వామి ఆలయ రహదారిలో అక్రమంగా నిల్వ చేసిన కలప



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం
అరసవల్లి, శ్రీకాకుళం జిల్లా-532 401

ఈ-ప్రొక్యూర్మెంట్, సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

శ్రీకాకుళం జిల్లా, అరసవల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానము చెందిన ఈ క్రింది తెలిపిన ఐటమ్స్ నిమిత్తము తేది. 26-12-2025న ఉదయం 11.00 గం.లకు ఈ-ప్రొక్యూర్మెంట్, సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలము జరపబడును. టెండర్ షరతులు మరియు వివరములు కొరకు వెబ్‌సైట్ www.tender.apeprocurement.gov.in అడ్రస్‌లో చూడగలరు మరియు ఇతర వివరములు కొరకు కార్యాలయ పని వేళలనందు తెలుసుకొనవచ్చు.

వ. నెం.	ఈ-ప్రొక్యూర్మెంట్-కం-సీల్డ్ టెండర్ బహిరంగ వేలము వివరములు	కాలపరిమితి	ధరావత్తు	టెండర్ షెడ్యూల్ ఖరీదు
1	తలనీలాలు ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కు (2వ సారి)	01-01-2026 నుండి 31-12-2026	5,00,000/-	500/-
2.	స్వచ్ఛమైన ఆవు నెయ్యి సప్లై చేయుటకు (2వ సారి)	డిటో	1,00,000/-	--
3.	పాలు, పెరుగు సప్లై చేయుటకు	డిటో	10,000/-	300/-
4	ప్లంబింగ్ మెటీరియల్ సప్లై చేయటకు	డిటో	10,000/-	300/-
5.	ఎలక్ట్రికల్ మెటీరియల్ సప్లై చేయటకు	డిటో	10,000/-	300/-
6.	గోవులు దాణాకి సంబంధించిన మెటీరియల్ సప్లై	డిటో	10,000/-	300/-
7.	నిత్య అలంకరణ నిమిత్తం పూలదండలు విడిపూలు సప్లై చేయుటకు	డిటో	10,000/-	300/-

ఫోన్ నెం: 8978914660 వ్యవస్థాపక ధర్మకర్త ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

REAL ESTATE
LEASE/ RENT
శ్రీకాకుళం డేఅండ్‌నైట్ జంక్షన్ సింధూర హాస్పిటల్ ఎదురుగా శ్రీ శివాని డిగ్రీ కాలేజ్ బిల్డింగ్ (40'x77' కొలతలు గల G+3 బిల్డింగ్) అద్దెకు / లీజుకు ఇవ్వబడును. ✆ 9985344242.

JOBS
అర్జెంట్‌గా కావలెను: స్కూల్స్, హాస్పిటల్స్‌లలో ఔట్ సోర్సింగ్ / కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ క్రింది స్టాఫ్ కావలెను. I.T/ITES అగ్రికల్చర్ Apparel, ఆటోమోటివ్, బ్యూటీషియన్స్, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రోసెసింగ్స్, హెల్త్‌కేర్, BFSI, పవర్ అటెండర్, DEO's, బి.టెక్, డిప్లొమా (Mech. ECE, EEE) ఏదీ డిగ్రీ, ANM, GNM, MBA, MCA, ఏదీ PG జీ: 22 to 45k M/F Age:18 to 42 ✆ 9030022830.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

SECURITY GUARDS
జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

మాస్టార్ల ఆట అదిరింది..!

పలాస రైల్వే మైదానంలో డివిజన్‌స్థాయిలో ఉపాధ్యాయులకు (పురుషులు) క్రికెట్ పోటీలు బుధవారం జరిగాయి. విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో తొలిరోజు వివిధ మండలాల జట్లు తలపడగా.. ఇచ్ఛాపురంపై నందిగాం, పలాసపై సోంపేట, కవిటిపై మందస జట్లు విజయం సాధించాయి. ఎంఈవోలు సత్యం, చిన్నారావు, రామకృష్ణ, లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

లక్ష్యాలు పూర్తి చేయాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో ప్రతి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎన్ఆర్ఈజీఎస్ పీడీ లవరాజు అన్నారు. బుధవారం కవిటి మండలంలో డివిజన్ స్థాయి అధికారులు, క్షేత్ర సహాయకులు, ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కుంటలు, ఉద్యాన శాఖ పనుల లక్ష్యాలు పెండింగ్ ఉంటే త్వరగా పూర్తి చేయాలని, 2026-27 ప్రణాళిక ఆధారంగా గ్రామాల్లో పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఏపీడీ సీహెచ్.శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ఎల్.త్రినాథ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ లవరాజు

సైన్సుతోనే మనుగడ

కవిటి గ్రామీణం: ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవోలు

ఇచ్ఛాపురం, పలాస, కవిటి గ్రామీణం, కంచిలి, న్యూస్‌టుడే: సైన్సు ద్వారానే మానవ మనుగడ సాధ్యమని ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, పలాస ఎంఈవోలు అప్పారావు, విశ్వనాథం, ధనంజయ, రామకృష్ణ, శివరాంప్రసాద్, చిట్టిబాబు, శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయా మండలాల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఇచ్ఛాపురంలో కొళిగాం విద్యార్థులు రూపొందించిన గ్రీన్ ఎనర్జీ, పురుషోత్తపురం ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ఓవర్‌లోడ్ వెహికల్ గుర్తింపు ప్రయోగాలు ఉత్తమంగా నిలిచాయి. పురుషోత్తపురం ఉన్నత పాఠశాల విద్యార్థి రూపొందించిన హెల్త్ అండ్ హైజిన్ ప్రయోగం, కొళిగాం విద్యార్థులతో ఉపాధ్యాయుడు పాపారావు తయారుచేసిన రైతు రక్షణ గడ ఆకట్టుకున్నాయి. జ్ఞానభారతిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను పుర కమిషనర్ రమేష్ ప్రారంభించారు. ★ కవిటిలో బొరివంక జడ్పీహెచ్ఎస్ విద్యార్థి కిరణ్ ప్రదర్శించిన సోలార్ ఇరిగేషన్, దినేష్ రూపొందించిన ఎకో బ్రిక్స్, బొరివంక విద్యార్థులు తయారు చేసిన బయోఎనర్జీ ప్రాజెక్టులు తొలి స్థానాల్లో నిలిచాయి. ట్రిప్ట్ అలారంలో రాజపురం, వెయిట్ అండ్ డిస్టెన్స్ ప్రాజెక్టులో కవిటి విద్యార్థులు, హెయిర్ ఫిల్టరేషన్‌లో ఆర్.బెలగాం విద్యార్థి కార్తీక్ ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ★ కంచిలిలో సస్టెయినబుల్ అగ్రికల్చర్(కేజీబీవీ కంచిలి), వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ ఆల్టర్నేట్ ప్లాస్టిక్ (పెద్ద శ్రీరామపురం), గ్రీన్ ఎనర్జీ (బూరగాం), ఎమర్జెన్సీ టెక్నాలజీస్ (గురుకులం), రిక్రియేషనల్ మేథమెటికల్ మోడలింగ్ (ఎంఎస్ పల్లి), హెల్త్ అండ్ హైజిన్, వాటర్ కన్వర్జేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (డీజీపురం), వ్యక్తిగత విభాగంలో గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. ఎంఈవోలు బహుమతులు అందజేశారు.

ఇచ్ఛాపురం: ఎంఈవోకు గ్రీన్ ఎనర్జీ అంశం వివరిస్తున్న విద్యార్థిని

ఒక్కరే గురువు.. రాకుంటే సెలవు..

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

విద్యా రంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఐదు తరగతులకు ఒక్కరే పాఠాలు చెప్పడమే కాకుండా బోధనేతర పనులతో అవస్థలు పడుతున్నారు. దీంతో విద్యాబోధన కూడా కుంటుపడుతోంది. అత్యవసరమై సెలవులు పెడితే విద్యార్థులకు సెలవు ప్రకటించాల్సి వస్తోంది.

★ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చింది. తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాలు కల్పిస్తున్నా 20 మంది కన్నా తక్కువున్న పాఠశాలల్లో ఒక్కరే ఉపాధ్యాయుడిని పెట్టడంతో వాళ్ల ఇబ్బంది పడుతున్నారు. తద్వారా విద్యార్థులకూ నాణ్యమైన విద్య అందడం లేదు.

★ ప్రాథమిక పాఠశాలల్లో 1 నుంచి 20 మంది విద్యార్థులకు ఒకరు, 21 నుంచి 59 మందికి ఇద్దరు, 60 నుంచి 120 మంది చదువుతున్న బడుల్లో ఐదుగురు ఉపాధ్యాయులను నియమించారు. 120 నుంచి 180 వరకు ఆరుగురిని కేటాయించారు. పలాస నియోజకవర్గంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు చాలానే ఉన్నాయి.

నియోజకవర్గ వివరాలు

మండలం	మొత్తం	ఏకోపాధ్యాయ పాఠశాలలు
పలాస	84	39
వజ్రపుకొత్తూరు	90	23
మందస	105	44

పలాస మండలం హిమగిరిలో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం

జాతీయ విద్యా విధానం, విద్యాహక్కు చట్టం ప్రకారం 20 మంది విద్యార్థుల వరకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండాలి. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆ స్కూళ్లకు సీఆర్‌పీలను పంపుతున్నాం. వాళ్లు అందుబాటులో లేకపోతే పక్క పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను పంపిస్తున్నాం.

– శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి, పలాస

విధులు

★ పాఠశాలకు వెళ్లగానే విద్యార్థులకు హాజరు వేయాలి. అనంతరం తొమ్మిదిన్నర లోపు మరుగుదొడ్ల ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. మధ్యాహ్న భోజనం వడ్డించే ముందు ఐదు ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. కోడిగుడ్లు, చిక్కీలు, బియ్యం వస్తున్నాయా లేదా చూసుకోవాలి. ఈ పనులన్నీ ఉపాధ్యాయులు చేస్తున్నప్పుడు విద్యార్థులు ఖాళీగానే ఉంటున్నారు. ఐదు తరగతులకు సుమారు 20 సబ్జెక్టులు ఒక్క ఉపాధ్యాయుడే చెప్పాలి. ప్రతి తరగతికీ సిలబస్ పూర్తి చేయాలి. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఇలాంటి పనులతో ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. విద్యా బోధనకూ ఆటంకం కలుగుతోంది.

మేముసైతం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: బెహరా వార్డు చిన్నవీధి కాలువ శిథిలమైంది. మురుగు పారడం లేదు.
– శ్రీకాంత్, ఇచ్ఛాపురం

సమాధానం: పరిశీలించి, మరమ్మతులకు గానీ, కొత్త కాలువ నిర్మాణానికి గానీ ప్రతిపాదిస్తాం. – ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

సోంపేట, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: సోంపేట, రాజపురం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఈఈ జె.యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సోంపేట మండలం సోంపేట, బెంకిలి, జింకిభద్ర పంచాయతీలు, కవిటి మండలం నెలవంక, సీమూరు, వడ్డీజాలపుట్టుగ, బైరెడ్డిపుట్టుగ, మద్యపుట్టుగ, కొమ్ముపుట్టుగ గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ప్రకటనలో పేర్కొన్నారు. గృహ, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇలాగైతే రావా రోగాలు

తిప్పనపుట్టుగలో దశాబ్దాల నాటి తాగునీటి బావి మురుగు మడ్డ దర్శనమిస్తోంది. దీంతో అక్కడ అడుగుపెట్టలేని పరిస్థితి ఏర్పడిందని రెండు వీధుల మహిళలు వాపోతున్నారు. సమీప నివాసితులు దుర్వాసన భరించలేకపోతున్నారు. బావి వద్ద వాడుక నీరు బయటకు వెళ్లే పైపు మరమ్మతులకు గురికావడంతో ఈ పరిస్థితి నెలకొంది. పంచాయతీ కార్యదర్శి విజయను వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

శిథిలం.. ఇబ్బందికరం

ఇచ్ఛాపురం పుర దినవారీ బజారు తూర్పు ముఖం వద్ద కల్వర్టు శిథిలమైంది. మూడు సిమెంటు పలకల్లో ఒకటి విరిగిపోగా, మరొకటి పూర్తిగా ధ్వంసమైంది. ఉన్న ఒక్క దాని పైనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. అక్కడ కూడా ఆక్రమణ ఉండటంతో మరింత ఇబ్బందికరంగా ఉంది. సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు. కమిషనర్ ఎన్.రమేష్ స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సీసీ రహదారి నిర్మించరూ..

మండల కేంద్రం, మేజరు పంచాయతీ మందస కరణవీధి దుస్థితి ఇది. దశాబ్దం కిందట సిమెంటు రహదారి నిర్మించారు. నాణ్యత కొరవడి పూర్తిగా పాడై రూపు మారింది. దీంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నామని, వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఆర్థిక సంఘం నిధులతో సీసీ రహదారి నిర్మిస్తామని సర్పంచి ఎల్లమ్మ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

ప్రారంభానికి ముందే బీటలు

ఆర్.బెలగాంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె గదిలో నిర్వహిస్తున్నారు. 2018లో గత తెదేపా ప్రభుత్వం రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. వైకాపా ప్రభుత్వం దీన్ని పట్టించుకోకపోవడంతో బీటలు వారి శిథిలావస్థకు చేరింది. ప్రహరీ లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. పరిశీలించి చర్యలు తీసుకుంటామని పీఆర్ ఏఈ బి.హిమసాగర్ అన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఇచ్ఛాపురం రైలు నిలయాన్ని తీర్చిదిద్దాలి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం రైలునిలయాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ సభ్యులు కోరారు. రైల్వే డివిజనల్ ఇంజినీర్ అజయకుమార్ ఆధ్వర్యంలో ఇంజినీర్ల బృందం ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా డీఆర్‌యూసీసీ సభ్యుడు కొత్తా సూర్యప్రకాశరావు, ఆర్‌ఎస్‌సీఎం సభ్యులు కృష్ణప్రసాద్, గోపాలరావు, శంకర్‌రెడ్డి, తిరుమలరావు అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాల్గో నంబరు ప్లాట్‌ఫాం వద్ద పశ్చిమద్వారం, ప్రయాణికులు వేచి ఉండే గది, మరుగుదొడ్డి, తాగునీరు ఏర్పాటుచేయాలని కోరారు. పాదచార వంతెనకు లిఫ్టులు పెట్టాలన్నారు. ఆర్‌యూబీలు, వృద్ధులు, దివ్యాంగుల రాకపోకలకు ర్యాంప్‌లు నిర్మించాలని కోరారు. ఇంజినీరింగ్ అధికారులు సంజీవ్ మిస్త్రీ, ప్రేమ్‌కుమార్, గోపాలకృష్ణ, తపన్‌కుమార్, జె.బెహరా పాల్గొన్నారు.

పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి కృషి

కాశీబుగ్గ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పింఛనుదారులను సత్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు

ఇచ్ఛాపురం, కాశీబుగ్గ, పలాస, న్యూస్‌టుడే: పింఛనుదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడు కొండ శంకర్‌రెడ్డి అన్నారు. పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పింఛనుదారుల సంఘం అధ్యక్షుడు మోహనరెడ్డి పలు సమస్యలను వివరించారు. సమావేశాలు నిర్వహించేందుకు భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. సమస్యను ప్రభుత్వ విప్ అశోక్ దృష్టికి తీసుకెళ్లి స్థలం కేటాయింపు చేయిస్తానని శంకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డితోపాటు ఉపఖజానా కార్యాలయం అధికారి రామారావును పింఛనుదారులు సత్కరించారు. ★ కాశీబుగ్గ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో పలాస ఉప ఖజానా పరిధిలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 13 మంది పింఛనుదారులను సత్కరించింది. సంఘ అధ్యక్షుడు మాధవరావు, కార్యదర్శి అప్పారావు, కార్యవర్గసభ్యులు సుబ్బారావు, టి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డిని సత్కరిస్తున్న పింఛనుదారులు

డిమాండ్లు పరిష్కరించాలి.. మందస, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు డిమాండు చేశారు. మండలంలో సమావేశమై పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా పింఛను విధానం ఆద్యులు డి.ఎస్.నకారా చిత్రపటానికి నివాళులర్పించారు. జి.కేశవరావు, వి.నారాయణరావు, ఎ.త్రినాథరావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపడాలి.. పలాస, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పారిశుద్ధ్యం మెరుగుపడేలా పనిచేయాలని పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం బళ్ల గిరిబాబు కోరారు. పుర పరిధి అంతటకు డ్లో బుధవారం 15వ ఆర్థిక సంఘం నిధులతో బీటీ రోడ్డు నుంచి శ్మశానవాటిక వరకు చేపడుతున్న రహదారి పనులు పరిశీలించారు. కమిషనర్ శ్రీనివాసులు, డీఈఈ కనకరాజు, ఏఈలు కిరణ్, శ్రీకర్, మాజీ కౌన్సిలర్ మాధవరావు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ప్రత్యేక శిక్షణ.. ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్యసాధనకు కృషి అలవడితే భవిష్యత్తులో ఎంతో ఉపకరిస్తుందని ఎన్‌సీసీ హవాల్దార్ జేపీ సింగ్ అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ బాలబాలికలకు బుధవారం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

విధేయుడికి పట్టం

పలాస, న్యూస్‌టుడే: పార్టీ కోసం పనిచేసే విధేయుడికి తెదేపా ప్రభుత్వం పట్టం కట్టిందని టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఎంపికైన పీరికట్ల విఠల్‌ను తన ఇంటి వద్ద బుధవారం తెదేపా పట్టణ నాయకుల ఆధ్వర్యంలో సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, నవీన్, కౌన్సిలర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

సోంపేట: నగదు అందజేస్తున్న గుడియా సంఘ ప్రతినిధులు

సోంపేట, న్యూస్‌టుడే: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ గుడియా కృష్ణసాహు కుటుంబాన్ని గుడియా సంక్షేమ సంఘం ప్రతినిధులు బుధవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఇల్లు, భూమితో పాటు ఎలాంటి జీవనాధారం లేని కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గుడియా లక్ష్మీనారాయణ కోరారు. సంఘ సభ్యులు సమకూర్చిన రూ.37,360 నగదును కుటుంబసభ్యులకు అందజేశారు. సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐరన్ రాక్స్ వితరణ.. కాశీబుగ్గ: కాశీబుగ్గ సాయి కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఐరన్ రాక్స్‌ను వితరణగా అందజేశారు. పీఈటీ రామ్‌జీ, ఉపాధ్యాయుడు ప్రసాదరావు వీటిని బుధవారం పాఠశాలకు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు కల్యాణి, ఎస్ఎంసీ ఛైర్మన్ వరలక్ష్మి పాల్గొన్నారు.

సంఘాల అభివృద్ధికి సహకారం అవసరం.. వజ్రపుకొత్తూరు: సంఘాల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని బైపల్లి వాడబలిజకుల సేవా సంఘ ప్రతినిధులు అన్నారు. సంఘం అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన మడ్డు దొరస్వామి, శ్రీలక్ష్మీ దంపతులు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బుధవారం రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. సంఘ అధ్యక్షుడు సీహెచ్.కామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్, సంయుక్త కార్యదర్శి పాపారావు, కోశాధికారి శివ, సత్యం, షణ్ముఖరావు పాల్గొన్నారు.

రూ.8.5లక్షలతో రహదారి పనులు.. ఇచ్ఛాపురం: పదిహేనో ఆర్థిక సంఘ నిధులు రూ.8.5లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పుర కమిషనర్ రమేష్ పరిశీలించారు. 22వ వార్డులో జరుగుతున్న పనులను వార్డు కౌన్సిలర్ దిలీప్‌తో బుధవారం తనిఖీ చేశారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం.. మందస: బహాడపల్లి పాఠశాలలో సేవలందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు దీనబంధు, దీప్తి, ప్రకాశరావు, వెంకటరమణ, వసంతరావు, కృష్ణారావును గ్రామస్థులు సన్మానించారు.

విద్యాభివృద్ధిలో క్రీడలది కీలక పాత్ర

పలాస ఉన్నత పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయులు

కంచిలి గ్రామీణం, పలాస క్రీడలు, వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలో సిక్కోలు గణిత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి గణిత ప్రదర్శన పోటీల్లో ఎంఎస్‌పల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. కవిటి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్, రీక్రియేషన్ గణిత మోడలింగ్ విభాగంలో పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ అభినందించారు. ★ నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీల్లో గేమ్స్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాకారులను ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, వ్యాయామోపాధ్యాయులు తవిటయ్య, శంకరరావు, శ్రీనివాసరావు అభినందించారు. పాల్గొన్నారు. ★ ఇటీవల జరిగిన గ్రిగ్స్ పోటీల్లో సత్తా చాటిన గోవిందపురం ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు హరిబాబు అభినందనలు తెలిపారు.

గడ్డి కాల్చొద్దు.. భూసారం తగ్గించొద్దు

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, వజ్రపుకొత్తూరు

గ్రామాల్లో వరి గడ్డి దహనం చేస్తుండటంతో ప్రాణవాయువు నాణ్యత తగ్గుతోంది. భూసారానికి ముప్పు వాటిల్లుతోంది. వరి మోడులు కాల్చడంతో భూమి వేడెక్కి పంట దిగుబడికి అవసరమైన భాస్వరం, పొటాష్, జింకు, నత్రజని తదితర మూలకాలు నశించిపోతాయి. నేలలో ఉండే శిలీంద్రాలు చనిపోతాయి. భూమికి అందాల్సిన సేంద్రియ కార్బన్ అందకుండా పోతుంది. కార్బన్ డయాక్సైడ్ విడుదలై వాయు కాలుష్యంతో పర్యావరణానికి నష్టం వాటిల్లుతుంది. భూమికి మేలు చేసే వానపాములు, నత్తలు, పీతలు ఇతర మిత్ర పురుగులు ఆ వేడికి చనిపోతాయి. దీంతో నేల సారం కోల్పోతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

వజ్రపుకొత్తూరు రిట్టపాడు వద్ద పొలంలో..

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో సుమారు 62 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. గతంలో కూలీలతో కోతలు సాగేవి. దాదాపు భూమికి 3 నుంచి 4 అంగుళాల ఎత్తులో కోసేవారు. ప్రస్తుతం యంత్రాలతో పంటను కోస్తుండటంతో అడుగుకు పైగా ఎత్తులో వరి మోడులు ఉండిపోతున్నాయి. కోసిన గడ్డిని కూడా అలాగే ఉంచేస్తున్నారు. పొలంలో నీరు పెడితే గడ్డి కుళ్లేందుకు నెల సమయం పడుతుండటంతో నిప్పు పెట్టేందుకే మొగ్గు చూపుతున్నారు. దీని వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. గతంలో వరి కుప్పలు, పక్క పొలాల్లో భద్రపరిచిన ధాన్యం బస్తాలు దగ్ధమైన ఘటనలున్నాయి.

ఇలా చేస్తే మేలు

ఎండుగడ్డి కాల్చడం మంచిది కాదు. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కోతలయ్యాక వారం రోజుల పాటు నీరు పెట్టాలి. దీంతో భూమిలోని వేడి బయటకు వస్తుంది. అనంతరం సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల యూరియా జల్లుకోవాలి. దీంతో కొద్ది రోజులకు గడ్డి కుళ్లిపోతుంది. అనంతరం దుక్కులు చేయాలి. అప్పుడే భూసారం పెరిగి, దిగుబడులు పెరుగుతాయి.

– భవానీ శంకర్, ఏడీఏ, సోంపేట



బస్సు వేళలు మార్చండి

డిపో మేనేజర్ శ్యాంసుందర్‌ను సత్కరిస్తున్న తెదేపా మండలాధ్యక్షుడు రామారావు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సోంపేట నుంచి పెద్దశ్రీరాంపురానికి వచ్చే ఆర్టీసీ బస్సు వేళలు మార్చాలని తెదేపా కంచిలి మండలాధ్యక్షుడు మాదిన రామారావు ఆర్టీసీ పలాస డిపో మేనేజర్ శ్యాంసుందర్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం పలాసలో ఆయనను కలిసి విన్నవించారు. విద్యాలయాల పని వేళలు దృష్టిలో ఉంచుకుని సాయంత్రం 4 గంటలకు సోంపేటలో బయలుదేరుతున్న బస్సును 5 గంటలకు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనక, నువాగడ గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

హరిపురం (మందస): హరిపురం సామాజిక ఆసుపత్రి ఆవరణలో అగ్ని ప్రమాదాలు, సంరక్షణ చర్యలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది బి.వల్లభరావు, కె.వి.రమణ, వి.రాము పాల్గొన్నారు.

అప్రమత్తత అవసరం.. పలాస/గ్రామీణం: అప్రమత్తంగా ఉంటేనే మోసాల బారిన పడకుండా ఉండగలమని కాశీబుగ్గ ఎస్సై నర్సింహమూర్తి అన్నారు. కాశీబుగ్గ శ్రీసాయి శిరీష డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం నారీశక్తి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పలాస మండల పరిషత్తు కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 18 ఏళ్ల లోపు పిల్లలపై లైంగిక దాడుల నివారణపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

ఉపాధి పథకం మార్పు బిల్లును ఉపసంహరించుకోవాలి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం మార్పు బిల్లును ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండు చేశారు. నగరంపల్లి సచివాలయం వద్ద బుధవారం బిల్లు పత్రాలు దహనం చేసి మాట్లాడారు. 200 పని దినాలు, రూ.600 కనీస వేతనం అమలు చేయాలని కోరారు.

ఇనుప స్తంభాల చోరీ.. కాశీబుగ్గ: రామకృష్ణాపురం సత్యసాయి విద్యా విహార్‌కు చెందిన ఇనుప స్తంభాలు చోరీ జరిగినట్లు కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు పేర్కొన్నారు. హద్దుల కోసం ఏర్పాటు చేసిన 31 స్తంభాలు చోరీకి గురయ్యాయని బుధవారం కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నవంబరులో సైతం 12 స్తంభాలు చోరీకి గురైనట్లు ఆయన పేర్కొన్నారు.

డిప్యూటీ సీఎం చొరవతో నిధులు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో పలాస నియోజకవర్గానికి రూ.11.48 కోట్ల సాస్కీ నిధులు మంజూరయ్యాయని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వి.దుర్గారావు తెలిపారు. మంజూరైన నిధులతో నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు అన్యాయం జరిగితే సహించం

మందస: ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం జరిగితే సహించబోమని పీఏసీఎస్ అధ్యక్షుడు భాస్కరరావు, తెదేపా మండలాధ్యక్షులు దుర్యోధనరావు అన్నారు. కొనుగోలు సిబ్బంది దళారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు రావడంతో మందస-1, సాబకోట, బాలిగాం, పిడిమందస, నర్సింగపురం, కొంకడాపుట్టి కేంద్రాలను బుధవారం సందర్శించారు.

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

ఉత్సాహంగా ఉపాధ్యాయ క్రికెట్ పోటీలు

డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలను బుధవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉపవిద్యా శాఖాధికారి విలియమ్స్ ప్రారంభించారు. క్రీడలు మానసికోల్లాసానికి తోడ్పడతాయని చెప్పారు. తొలిరోజు పోటీల్లో సారవకోటపై మెళియాపుట్టి జట్టు, కోటబొమ్మాళిపై ఎల్ఎన్‌పేట జట్టు విజయం సాధించాయి. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఇన్‌ఛార్జి నారాయణరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి

'అభ్యుదయం'ను విజయవంతం చేద్దాం

అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, న్యూస్‌టుడే: మత్తుకు బానిసవుతున్న యువతను జాగృతం చేసేందుకు పోలీసు శాఖ చేపట్టిన అభ్యుదయం- సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. సైకిల్ యాత్ర ఈనెల 19న నరసన్నపేట చేరుకుంటుందని, జూనియర్ కళాశాల మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నాయకులు బగ్గు అర్చన, రోణంకి కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం అవసరం

విద్యార్థుల్లో పోటీతత్వం అవసరమని పాతపట్నం విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపల్ డి.గంగాధర్ అన్నారు. పాఠశాలలో బుధవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రదీప్ (8వ తరగతి), సోహన్‌ప్రసాద్ (7వ తరగతి), యోగ నందిని (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. ప్రిన్సిపల్ గంగాధర్, ఉపాధ్యాయులు కె.వల్లభ, భాగ్యరాజు, సుధీర్‌సాయి, సింహాచలం, దూరవాసులు, త్రివేణి విజేతలకు బహుమతులు అందించారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

పేదల గూడు.. ప్రభుత్వం తోడు

పీఎంఏవై 2.0కు 9,172 దరఖాస్తులు

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) 2.0 కింద ప్రభుత్వం రాష్ట్రంలో 3 లక్షలకు పైగా గృహ ప్రవేశాలు చేపట్టింది. కొత్తగా దరఖాస్తులు చేసుకొనేందుకు ఈనెల 15 వరకు అవకాశం ఇచ్చింది. పాతపట్నం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 160 పంచాయతీల్లో 9,172 మంది అర్జీలు అందించారు. వాటిని మండలాల వారీగా గృహనిర్మాణ సంస్థ అధికారులు ఎప్పటికప్పుడు సర్వే నిర్వహించి, అర్హులైన వారిని ఎంపిక చేస్తున్నారు. అనంతరం వీటి గురించి జిల్లా అధికారులకు నివేదిక ఇస్తారు. నియోజకవర్గంలో 4,446 అర్జీల వరకు సర్వే పూర్తి చేశారు.

సుమంతాపురం గ్రామంలో సర్వే చేస్తున్న అధికారులు

సర్వే చేస్తున్నాం.. గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులపై సర్వే చేస్తున్నాం. అర్హులను ఇప్పటికే గుర్తించాం. దీనిపై జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తాం. అనంతరం ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది.
– మోహనరావు, గృహనిర్మాణ సంస్థ డీఈఈ, పాతపట్నం

అర్హుల గుర్తింపు ఇలా..

స్థలం ఉండి తెల్లరేషన్ కార్డు కలిగి పక్కా ఇళ్లు లేని వారు దీనికి అర్హులు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న వారి స్థల ధ్రువపత్రం, ఆధార్, రేషన్, కుల, ఆదాయ ధ్రువీకరణ, ఉపాధి హామీ పథకం పుస్తకం, బ్యాంకు ఖాతా, లబ్ధిదారుల ఫొటోలు, ఇతర వివరాలను సర్వేలో పరిశీలిస్తున్నారు. అనంతరం అర్హులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందిస్తారు.

పాతపట్నం నియోజకవర్గ వివరాలు

మండలం	పంచాయతీలు	దరఖాస్తులు	సర్వే పూర్తి
పాతపట్నం	34	2,231	1,184
మెళియాపుట్టి	37	1,703	1,039
కొత్తూరు	44	2,869	924
ఎల్ఎన్‌పేట	22	1,209	673
హిరమండలం	23	1,160	626

బాలలను పనిలో పెట్టొద్దు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని కార్మికశాఖ సహాయ సంక్షేమాధికారిణి రాధాకుమారి హెచ్చరించారు. బుధవారం టెక్కలిలోని పలు దుకాణాల్లో ఆమె తనిఖీలు నిర్వహించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ ఎం.సునీత, సమగ్ర శిక్షా, బ్రెడ్స్, పోలీసుశాఖ ప్రతినిధులు కె.రామకృష్ణ, బి.మాధవి, ఎస్.శ్రీరాములు పాల్గొన్నారు.

నీలమణిదుర్గమ్మ హుండీ ఆదాయం రూ.5,16,644

పాతపట్నం, న్యూస్‌టుడే: నీలమణిదుర్గమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.5,16,644 వచ్చినట్లు దేవాదాయ శాఖ ఈవో టి.వాసుదేవరావు పేర్కొన్నారు. టెక్కలి ఈవో టి.పి.మనస్వి పర్యవేక్షణలో 47 రోజులకు వచ్చిన ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు పాల్గొన్నారు. పాతపట్నంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.70,053 వచ్చిందని అధికారులు చెప్పారు.

ప్రతిభకు మెరుగులు దిద్దుకోవాలి

టెక్కలిలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభకు నిరంతరం మెరుగులు దిద్దుకోవాలని ఇన్‌ఛార్జి హెచ్ఎం బి.ఈశ్వరమ్మ అన్నారు. హెచ్.స్రవంతి (10వ తరగతి), జె.వాగ్దేవిఅక్షయ (8వ తరగతి), ఆర్.రష్మికసంతోషి (10వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

కాళింగ సామాజిక వర్గ సమావేశం

హిరమండలం, న్యూస్‌టుడే: గొట్టా బ్యారేజీ కూడలిలోని ఒక ప్రైవేటు భవనంలో బుధవారం పాతపట్నం నియోజకవర్గ కాళింగ సామాజిక వర్గ సమావేశం జరిగింది. కార్యక్రమంలో పలు సమస్యలపై చర్చించారు. ఈనెల 28న ఎచ్చెర్లలో సామాజిక వర్గ జిల్లా సమావేశం నిర్వహించనున్నట్లు సంఘ పెద్దలు చెప్పారు. కార్యక్రమానికి సభ్యులంతా హాజరు కావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సారవకోట, న్యూస్‌టుడే: అలుదు సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో బురుజువాడకు చెందిన ముకుందరావు తలకు తీవ్ర గాయమైంది. పాతపట్నం మండలం సీది గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పోర్టు వాహనాల అడ్డగింత

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మూలపేట పోర్టుకు చెందిన వాహనాలను కె.కొత్తూరు గ్రామస్థులు బుధవారం అడ్డుకున్నారు. భారీ వాహనాల రాకపోకల వల్ల దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పునరావృతమైతే వాహనాలను ముందుకు కదలనీయబోమని హెచ్చరించారు.

'అభయం' సేవలకు 8 ఏళ్లు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలికి చెందిన అభయం యువజన సేవాసంఘం 8 వసంతాలు పూర్తిచేసుకుంది. దీంతో బుధవారం సంఘ ప్రతినిధులు స్థానిక జిల్లా ఆస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సంఘం ద్వారా ఇప్పటి వరకు రూ.24 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఫుడ్ బ్యాంకు ద్వారా ఆహారం అందించేందుకు రూ.25 లక్షలు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలువ సమస్యకు పరిష్కారం

టెక్కలి పట్టణం: టెక్కలి- చెట్లతాండ్ర మార్గంలో కాలువ సమస్యకు పరిష్కారం లభించింది. బుధవారం కాలువ తవ్వకానికి వెళ్లిన అధికారులకు, స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది. రైస్‌మిల్లు, కల్యాణమండపం మధ్య నుంచి కాలువ నిర్మాణం చేపట్టాలి. మిల్లు యజమాని కోర్టును ఆశ్రయించారు. దీంతో కల్యాణ మండపం యజమాని బొంగు బైరాగి తన స్థలాన్ని కాలువ నిర్మాణం కోసం ఇచ్చేందుకు అంగీకరించడంతో అధికారులు అభినందించారు. తహసీల్దార్ సత్యం, పంచాయతీరాజ్ డీఈ సుధాకర్, ఎంపీడీవో రేణుక పాల్గొన్నారు.

ప్రణాళికతోనే విజయావకాశాలు

టెక్కలిలోని ఆర్‌సీఎం పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రణాళికాబద్ధంగా సాధన చేసిన వారికి విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రిన్సిపల్ సిస్టర్ యానీ తెలిపారు. బడే వనిత (9వ తరగతి), ఎ.కౌశిక్ (8వ తరగతి), వి.వరుణ్ (8వ తరగతి) మొదటి మూడు స్థానాలు సాధించారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

గ్రామసభ రసాభాస

సారవకోట మండలం అలుదు పంచాయతీ విభజనకు స్థానిక కోదండరామాలయం ఆవరణలో బుధవారం జరిగిన గ్రామసభ రసాభాసగా మారింది. అలుదు నుంచి వడ్డినవలస, మాకివలస గ్రామాలను వేరుచేసి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని స్థానికులు కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతిపత్రాలు సమర్పించారు. అధికారుల సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి రమేష్ మూడు గ్రామాల్లో దండోరా వేయించారు. సర్పంచి సాగిపల్లి దండాసి అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు హాజరైన కొందరు పంచాయతీ విభజనను వ్యతిరేకించారు. దీంతో సభ గందరగోళంగా మారి, స్వల్ప తోపులాట జరిగింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఈవోపీఆర్డీ సింహాచలం తెలిపారు.
– న్యూస్‌టుడే, సారవకోట

మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

జోగారావును సన్మానిస్తున్న వైఎంసీఏ అధ్యక్షుడు చిట్టిబాబు, క్రీడాకారులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో ఈనెల 13, 14, 15 తేదీల్లో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో నరసన్నపేటకు చెందిన పి.జోగారావు సత్తా చాటారు. పరుగు పందెంలో స్వర్ణం, లాంగ్‌జంప్, ట్రిపుల్‌జంప్, జావెలిన్‌త్రోలో రజతాలు సాధించారు. ఈమేరకు బుధవారం స్థానిక క్రికెట్ సబ్ సెంటర్‌లో ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో వైఎంసీఏ అధ్యక్షుడు గొద్దు చిట్టిబాబు, యోగా గురువు శంకర్ పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడితే చర్యలు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: బాలికలపై వేధింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని వైద్యులు పావని, గ్రీష్మ, ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ పండా అన్నారు. మెళియాపుట్టి మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఉద్దేశ పూర్వకంగా మానసిక, శారీరక, లైంగిక దాడులకు పాల్పడితే ఎవరికి ఫిర్యాదు చేయాలి, సమస్యను ఏ విధంగా పరిష్కరించుకోవాలో సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేటలో రాజుల చెరువుతో పాటు పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. స్థానిక ర.భ.శాఖ అతిథిగృహంలో బుధవారం అధికారులతో ఆయన సమీక్షించారు. ఆర్డీవో సాయిప్రత్యూష పాల్గొన్నారు.

అటవీ భూముల పరిశీలన

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం, అంతరాబ గ్రామాల పరిధిలోని అటవీ, రెవెన్యూ భూములను ఇరు శాఖల అధికారులు బుధవారం పరిశీలించారు. అటవీ భూముల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఎం.లావణ్య, ఎన్.ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కొత్తూరు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని డీఈవో రవిబాబు అన్నారు. మండలంలోని కొత్తూరు, మెట్టూరు ఉన్నత పాఠశాలలను బుధవారం ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, డి.లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

రైస్‌మిల్లులో తనిఖీలు

పోలాకి, న్యూస్‌టుడే: పిన్నింటిపేట గ్రామంలోని ఓ రైస్ మిల్లులో పౌరసరఫరాల శాఖాధికారి రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ రాజారెడ్డి బుధవారం తనిఖీలు నిర్వహించారు. రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు దస్త్రాలు పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని చెప్పారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, హిరమండలం
టెండరు ప్రకటన

రేఖా నెం.15/2025 తే: 17-12-2025ది

శ్రీకాకుళం జిల్లా, హిరమండలం మండలం, హిరమండలం గ్రామ పంచాయతీనకు చెందిన ఈ దిగువ షెడ్యూలు-1 నందు తెల్పిన సామాగ్రిని 2025-26 సం. నందు సప్లై చేయుటకు గాను తే: 24-12-2025ది ఉదయం గం. 11-00ల నుండి మధ్యాహ్నం గం. 01-00 ల వరకు ఈ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యీ దిగువ సంతకం దారునిచే గాని లేదా వారి అనుమతి పొందిన ఇతర ఉద్యోగిచే గాని సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. టెండర్‌దారులు టెండర్ ధరావత్తు చెల్లించి, టెండర్ షరతులకు లోబడి మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను. స్వీకరించబడిన టెండర్లను అదే రోజు మధ్యాహ్నం గం. 03-00లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.

షెడ్యూలు-1

వ. నెం.	సప్లై చేయవలసిన సామాగ్రి వివరములు	సప్లై చేయవలసిన కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1)	PH ట్రాక్టర్ తొట్టెలకు బాడీ కట్టుటకు మరియు పెయింటింగ్ చేయుటకు	2025-2026 సం.నకు	రూ. 500/-
2)	PH ట్రాక్టర్‌లకు టైర్లు మరియు రిపేరు సామాగ్రి సప్లయి చేయుటకు	2025-2026 సం.నకు	రూ. 500/-

టెండర్లను ఎట్టి కారణము చూపి గాని, చూపకుండా గాని, వాయిదా వేయుటకు గాని, తిరస్కరించుటకు గాని పూర్తి అధికారం యీ గ్రామ పంచాయతీనకు మరియు అందులకు సంబంధించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయ పని వేళలయందు అడిగి తెలుసుకోవలెను.

సం/- ఇంటి శివాజీ
కార్యనిర్వహణాధికారి (పంచాయతీ కార్యదర్శి)
గ్రామ పంచాయతీ, హిరమండలం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం
రావివలస గ్రామం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532201

సీల్డ్ టెండర్ - కం - బహిరంగ వేలం ప్రకటన

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం రావివలస గ్రామములో వేంచేసియున్న శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానము చెందిన ఈ క్రింది తెలిపిన ఐటమ్స్ నిమిత్తము తేది. 29-12-2025 న ఉదయం 11.00 గం.లకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలము జరపబడును. టెండర్ షరతులు మరియు వివరములు కొరకు కార్యాలయం పనివేళలనందు తెలుసుకొనవచ్చు.

వ.నెం.	సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం ఐటమ్ వివరము	కాలపరిమితి	ధరావత్తు	టెండర్ షెడ్యూల్ ధర
1.	శ్రీ స్వామి వారికి ప్రతినిత్యం పూలదండలు సప్లై చేయుట మరియు ఉత్సవ రోజుల్లో దేవాలయంలో పూలతో అలంకరణ చేయు నిమిత్తం.	10.02.2026 to 09.02.2027	10,000/-	500/-
2.	నిర్దేశించిన ప్రదేశములలో క్యూ లైన్‌లు ఏర్పాటు చేయు నిమిత్తం	15.02.2026 to 18.02.2026	5,000/-	500/-
3.	నిర్దేశించిన ప్రదేశములలో సామియానాలు మరియు పెండల్స్ ఏర్పాటు చేయు నిమిత్తం	15.02.2026 to 18.02.2026	5,000/-	500/-
4.	వివిధ శాఖల నుండి వచ్చిన డ్యూటీకి వచ్చు సిబ్బందికి టీ, టిఫిన్, భోజనములు ఏర్పాటు చేయు నిమిత్తం	15.02.2026	10,000/-	500/-
5.	నిర్దేశించిన ప్రదేశములలో విద్యుత్ అలంకరణ చేయు నిమిత్తం	15.02.2026 to 18.02.2026	5,000/-	500/-
6.	దేవాలయం వద్ద ప్రసాదం సామగ్రి (Provisions) సప్లయ్ చేయుటకు	01.01.2026 to 31.12.2026	20,000/-	500/-
7.	దేవాలయం వద్ద ప్రసాదం తయారు చేసి అప్పచెప్పుటకు లేబర్ ఛార్జెస్	01.01.2026 to 31.12.2026	10,000/-	500/-

1. టెండర్ షెడ్యూల్ అమ్మకము : తే 22-12-2025 నుండి తే 29-12-2025 ది 9 గంటల వరకు
2. టెండర్లు స్వీకరణ : తే 29-12-2025 ది గం॥ 09.30 ని. నుండి గం. 10.00 వరకు
3. టెండర్లు తెరుచుట : తే 29-12-2025 ది గం॥ 10.30 లకు
4. బహిరంగ వేలము : తే 29-12-2025 ది గం॥ 11.00 లకు

పైన తెల్పిన ఐటమ్స్‌కు టెండర్ కవర్ పైన ఐటమ్స్ పేరు వివరంగా వ్రాయవలెను. బహిరంగ వేలంనకు సంబంధించి టెండర్లు తే: 29.12.2025 దీన ఉదయం 10.00 గంటల వరకు దేవస్థానం వద్ద టెండర్లు స్వీకరించబడును.తదుపరి ఐటమ్ వారిగా టెండర్ కం బహిరంగ వేలంపాటను దేవాలయం వద్ద నిర్వహించబడును, టెండర్ షరతులు మరియు వివరములు కొరకు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ 9441180609, 8978549686. సం/- xxx కార్యనిర్వహణాధికారి
శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి దేవాలయం, రావివలస గ్రామం, టెక్కలి (మం), శ్రీకాకుళం జిల్లా



శ్రీకాకుళం

• శ్రీకాకుళం • ఆమదాలవలస • ఎచ్చెర్ల

సత్తా చాటి.. బహుమతులు సాధించి..

ఆమదాలవలస పట్టణంలోని గేదెలవానిపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతులకు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.దర్శిని (9వ తరగతి), బి.భవ్యశ్రీ (8వ తరగతి), కె.మౌనిక (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొడ్డేపల్లి రామకృష్ణ, ఉపాధ్యాయులు జి.సుదర్శనరావు, అమ్మన్నమ్మ, టి.సూర్యనారాయణ, ఎ.విష్ణుమూర్తి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

విజేతలుగా నిలిచారు..

పాతశ్రీకాకుళంలోని సిద్ధార్థ స్కూల్లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టి.కీర్తన (10వ తరగతి), కె.రిధాని (8వ తరగతి), బి.చరణ్ (9వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ మూర్తి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

14 రోడ్లు.. రూ.10.87 కోట్లు..!

శ్రీకాకుళం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరు

– న్యూస్‌టుడే, గార

శ్రీకాకుళం నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల దశ మారనుంది. అత్యంత అధ్వానంగా ఉన్న రోడ్లకు మోక్షం లభించనుంది. నియోజకవర్గంలో 23 కి.మీ మేర ఉన్న 14 రహదారుల అభివృద్ధికి రూ.10.87 కోట్లు మంజూరయ్యాయి. పరిపాలనా ఆమోదం పొందిన ఈ పనులకు త్వరలో టెండరు ప్రక్రియ పూర్తిచేసి నిర్మాణం చేపట్టనున్నారు.

◆ రోడ్లు దెబ్బతిని గుంతలు పడినా వైకాపా ప్రభుత్వంలో కనీస మరమ్మతులు చేయకపోవడంతో చినుకు పడితే గుంతల్లో నీరు చేరేది. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు నానా ఇబ్బందులు పడేవారు.

◆ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత దశలు వారీగా రహదారులు అభివృద్ధికి చర్యలు చేపట్టింది. పల్లె మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించింది.

గుంతలమయమైన కొత్తూరు-సైరిగాం రహదారి

మండలం	మార్గం	అంచనా (రూ.లక్షల్లో)
గార	ఎస్. మత్స్యలేశం-పడపానపేట	15
"	శ్రీకూర్మం- ఎస్. మత్స్యలేశం	72
	సీసీస్పీ రోడ్డు - రాఘవాపురం	176
గార	సీసీస్పీ రోడ్డు - కె. సైరిగాం	73
"	శ్రీకూర్మం - దువ్వపేట	76
	సీసీస్పీ రోడ్డు - నగరాలపేట	46
	సీసీస్పీ రోడ్డు - గోరువానిపేట	35
శ్రీకాకుళం గ్రామీణం	పాత్రునివలస - నారాయణపురం	134
	లంకాం - మాలమన్నయ్యపేట	128
"	సీసీస్పీ రోడ్డు - లింగాలవలస	107
	సీసీస్పీ రోడ్డు - కనుగులవానిపేట	54
శ్రీకాకుళం గ్రామీణం	సీసీస్పీ రోడ్డు - శ్యాంపాలెం	64
	ఇప్పిలి - పరదేశిపాలెం	59
"	సీసీస్పీ రోడ్డు- బావాజీపేట	48

టెండర్లు పూర్తయ్యాక పనులు: పరిపాలనా ఆమోదం పొందిన మార్గాల్లో శ్రీకాకుళం నియోజకవర్గంలో 14 రోడ్లకు నిధులు మంజూరయ్యాయి. టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. **- కేసీహెచ్ మహంతి, పీఆర్ ఇంజినీరు శ్రీకాకుళం నియోజకవర్గం**

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

మాట్లాడుతున్న సురేష్ ఐజక్

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం దండి వీధిలో ఎలోహిం గాస్పెల్ బృందం ఆధ్వర్యంలో బుధవారం ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. డా.కుమార్‌రాజ్ కొమనాపల్లి క్రీస్తు సందేశమిచ్చారు. రెవరెండ్ ఎన్.సురేష్ ఐజక్ ఆధ్వర్యంలో ఎస్.శ్యామ్‌కుమార్, పాస్టర్ కెనడీ, భవిరి రమణ, ఉమ, ఉషారాణి కేకు కోశారు. క్వయర్ బృందం ప్రార్థనలు నిర్వహించింది. విశ్వాసులు భారీగా పాల్గొన్నారు.

పోషక విలువలు అవసరం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: రోజూ మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బుధవారం కృషివిజ్ఞాన కేంద్రంలో స్వయం శక్తి సంఘం సభ్యులకు చిరుధాన్యాలతో వివిధ ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రశంస పత్రాలు అందించారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

సరుబుజ్జిలిలో విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవోలు

సరుబుజ్జిలి, పొందూరు, జి.సిగడాం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా బుధవారం మండలస్థాయి సైన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల నుంచి వచ్చిన సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఎంపిక చేసిన ప్రాజెక్టులను ఈనెల 19న జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీల్లో ప్రదర్శించనున్నట్లు ఎంఈవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆమదాలవలస పట్టణం, కలెక్టరేట్(శ్రీకాకుళం), పొందూరు గ్రామీణం, పాతబస్టాండ్, రణస్థలం న్యూస్‌టుడే: విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, ఆ సంఘం నాయకులు అన్నారు. జాతీయ పింఛనుదార్ల దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు సంఘ నాయకులను సత్కరించారు.

రణస్థలం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

వాలింది..ప్రమాదకరంగా మారింది

పొందూరు మండలం ఇల్లయ్యగారుపేట గ్రామ దారిలో ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా వాలి దర్శనమిస్తుంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై విద్యుత్తుశాఖ ఏఈ సుధీర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

ఉన్నా ఉపయోగం సున్నా

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధి అఫీషియల్ కాలనీలో సంయుక్త కలెక్టర్ క్యాంపు కార్యాలయం పరిసరాల్లో కొన్ని రోజులుగా వీధి దీపాలు పని చేయడం లేదు. రాత్రి వేళ రాకపోకలకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం



నియోజకవర్గ పోటీలు ప్రారంభం

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకూర్మంలో నియోజకవర్గ స్థాయి అంతర పాఠశాలల బాలబాలికల క్రీడా పోటీలను ఎమ్మెల్యే క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం అయ్యవారిపేట, చీడిపేట, సుంకరపాలెం, దువ్వపేట గ్రామాల్లో స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రహదారులు, కాలువలు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

క్రీడా జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

మంచి, చెడు స్పర్శల మధ్య తేడా తెలుసుకోండి

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: మంచి, చెడు స్పర్శల మధ్య తేడాను గుర్తించాలని విద్యార్థినులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు సూచించారు. శ్రీకాకుళం నగరంలోని పీఎస్ఎన్ఎంహెచ్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సీనియర్ న్యాయవాది ఇందిరాప్రసాద్, ప్రిన్సిపల్ సీహెచ్ దేవానంద్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, జోగినాయుడు ఆధ్వర్యంలో కోచ్ ఉమామహేశ్వరరావు, రాజీవ్‌లను సత్కరించారు. నగరానికి చెందిన పి.విశ్వేశ్వరరావు, పి.ప్రసాద్, జ్ఞానేశ్వరరావు, హరీష్, ఏసు, మనోజ్‌కుమార్‌లకు బాక్సింగ్ పోటీల్లో స్వర్ణ, రజత పతకాలు వచ్చాయని నిర్వాహక ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 13, 14 తేదీల్లో విజయవాడలో జరిగిన పోటీల్లో విజేతలను అభినందించారు. వాకర్స్ క్లబ్ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ప్రోత్సాహక బహుమతికి ఎంపిక

జి.సిగడాం: జి.సిగడాం మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల రాష్ట్రస్థాయిలో ఎనర్జీ కన్జర్వేషన్ లఘుచిత్ర పోటీల్లో ఉత్తమ ప్రోత్సాహక లఘుచిత్రంగా ఎంపికైంది. రాష్ట్రస్థాయి ప్రోత్సాహక(కన్సోలేషన్) బహుమతి రూ.2 వేలు లభించింది. ఈ నెల 20వ తేదీన విజయవాడలో బహుమతి అందుకోనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డబ్బీర్ గణేష్ తెలిపారు.

స్వదేశీ వస్తువుల్ని ప్రోత్సహించాలి

జి.సిగడాం, న్యూస్‌టుడే: దేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహించాలని, విదేశీ ఉత్పత్తులపై మోజు తగ్గించుకోవాలని భాజపా మండలాధ్యక్షుడు పైల విష్ణుమూర్తి అన్నారు. జి.సిగడాం మండలంలోని ఉన్నత పాఠశాలల్లో ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

స్వయంశక్తి సంఘాల బలోపేతానికి కృషి

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయంశక్తి సంఘాలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. తహసీల్దారు శిర్ల గణపతిరావు, ఎంపీడీవో వి.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల సత్తా

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు కబడ్డీ, బాక్సింగ్ పోటీల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎం.దేవరాణి తెలిపారు. ఈమేరకు విద్యార్థినులు ముద్దాడ లీలారాణి, తెలుగు రమ్యని అభినందించారు.

ఎమ్మెల్యేకు వినతి

గార (శ్రీకూర్మం): తమ సమస్యలు పరిష్కారం కోరుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్మికులు బుధవారం గార మండలం శ్రీకూర్మంలో ఎమ్మెల్యే గొండు శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత 7 నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

జి.సిగడాం: పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా మండల అధ్యక్షుడు కుమరాపు రవికుమార్ అన్నారు. జి.సిగడాం మండలం దేవరవలస మొంథా తుపాను బాధితులకు 50 కిలోలు బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు.

తాయారమ్మపేరిట దుస్తుల పంపిణీ

దుస్తులు పంపిణీ చేస్తున్న ధర్మాన సోదరులు

శ్రీకాకుళం అర్బన్: సమాజంలో పేదలకు అండగా నిలవాలన్న ఆలోచనతోపాటు తల్లి తాయారమ్మ పేరిట సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమని మాజీమంత్రులు ధర్మాన ప్రసాదరావు, కృష్ణదాస్‌లు పేర్కొన్నారు. నగరంలోని ఓ కల్యాణ మండపంలో మండవిల్లి తాయారమ్మ జయంతి వేడుకల్లో భాగంగా ఆమె కుమారుడు రవి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

విద్యుదాఘాతంతో రెండు పశువుల మృతి

ఎచ్చెర్ల: మండలంలోని అరిణాం అక్కివలస పంచాయతీలోని శేషుపేటలో విద్యుదాఘాతంతో పాకలో ఉన్న సుత్తి విశాల దత్తకు చెందిన రెండు పశువులు మృతిచెందాయి. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారి మంటలు వ్యాపించడంతో ఈ ఘటన జరిగిందని బాధితుడు పేర్కొన్నాడు.

చెత్త కుండీలు ఏర్పాటు చేయండి

రణస్థలం, న్యూస్‌టుడే : జేఆర్‌పురం పంచాయతీలో చెత్త కుండీలు ఏర్పాటు చేసి ట్రాక్టర్లతో తరలించాలని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. 'ఈనాడు' డయల్ యువర్ కార్యక్రమంలో వచ్చిన వినతులపై బుధవారం కాలనీలో పర్యటించి పలు సమస్యలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్తు ఆవరణలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంజూరైన ట్రాక్టర్లను పంపిణీ చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన **గేదెల మాలతి భర్త రామ మోహనరావు** రెసిడెంట్ ఆఫ్ ఇందిరానగర్ ఎక్స్‌టెన్షన్, గోపిందనగర్ కాలనీ, శ్రీకాకుళం టౌను, శ్రీకాకుళం జిల్లా వారిచ్చిన భోగట్టాపై ఇచ్చినటువంటి బహిరంగ ప్రకటన.

నా క్లయింట్ **గేదెల మాలతి** గారికి శ్రీకాకుళం జిల్లా, గార మండలం, చిన్న అంబటివాని పేట గ్రామం కాపురస్తుడైన **అంబటి లేటు శ్రీరాములు గారి కుమారుడు అంబటి కృష్ణారావు** దబ్బు బకాయి ఉన్నందున సదరు బాకీ సకాలంలో చెల్లించనికారణంగా నా క్లయింట్ గేదెల మాలతి సదరు అంబటి కృష్ణారావు తాలూకు ఈ క్రింది వివరించిన షెడ్యూలు ఆస్తి బాకీ తీర్మానము నిమిత్తం మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఐ.ఎ. నెం. 746/2025, ఒ.ఎస్ నెం. 528/2025రున సివిల్ దావా దాఖలు చేయగా పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు తే. 23.10.2025 దిన నా క్లయింట్ గేదెల మాలతి గారికి చెల్లించవలసిన బకాయి నిమిత్తం జప్తు ఆర్డరు మంజూరు చేసియున్నారు. శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం సదరు షెడ్యూలు ఆస్తిని తే. 03.11.2025 దిన సదరు షెడ్యూలు ఆస్తి జప్తు కన్ఫర్మ్ కూడా చేసియున్నారు. అయినప్పటికీ అంబటి కృష్ణారావు గారు నా క్లయింట్ గేదెల మాలతి గారికి మోసం చేయాలనే దురుద్దేశముతో కోర్టు వారి మూలంగా జప్తు కాబడిన ఆర్డరును దాచిపెట్టి సదరు షెడ్యూలు ఆస్తిని ఇతరులకు క్రయ విక్రయములు జరిపించుటకు ప్రయత్నించుచున్నాడు. జప్తు కాబడిన షెడ్యూలు ఆస్తిని అంబటి కృష్ణారావు గారు గాని తదితరులు గాని ఎట్టి అసత్య అన్యాక్రాంతములు చేయరాదని అటుల చేసినను అవి చెల్లనేరవని, జప్తుకాబడిన షెడ్యూలు ఆస్తి వద్ద నుండి సాకీను గ్రామం అంతటనూ కోర్టువారు గ్రామ తలయారిచే దండోర వేయించడమైనది. కాబట్టి సదరు షెడ్యూలు ఆస్తిని ఇతరులు ఎవరూ క్రయములు గాని, తనఖాలు గాని ఎగ్రిమెంట్లు గాని అంబటి కృష్ణారావు గారి మూలంగా జరిపించకూడదు అని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఒక వేళ అటువంటి క్రయ విక్రయములు, అన్యాక్రాంతములు జరిపినను అవి చెల్లనేరవు.

షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, గార మండలం, శ్రీకూర్మం రెవెన్యూ గ్రామంలో చేరియున్న పాత సర్వే నెం. 746, కొత్త సర్వే నెం.875/1లో య. 0.48 సెంట్లు విస్తీర్ణం గల మెట్టు భూమికి **హద్దులు:** తూర్పు: జయంతి లక్ష్మీనరసింహ శాస్త్రి గారి తాలూకు మెట్టు భూమి. దక్షిణ: గురుదుబిల్లి శ్రీనివాసరావు గారి తాలూకు మెట్టు భూమి. పడమర: దొండపాటి నాగేశ్వరరావు గారి తాలూకు మెట్టు భూమి. ఉత్తర: సబియా కౌసర్ గారి తాలూకు మెట్టు భూమి. ఇట్లు

మూకళ్ళ సింహాద్రినాయుడు

అడ్వకేట్, బలగ, శ్రీకాకుళం. ఫోన్ నెం. 70130 49781

(c) eenadu

'సంక్షేమ సంకల్పం' భేష్

■ తిరుపతి కలెక్టర్‌కు సీఎం ప్రశంసలు

సదస్సులో పాల్గొన్న కలెక్టర్ వెంకటేశ్వర్

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు.. కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ప్రశంసించారు. 'సంక్షేమ సంకల్పం' కార్యక్రమం కింద ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.6.88 కోట్లతో పాటు పథకాలు, డీఎంఎఫ్, సీఎస్ఆర్ ద్వారా రూ.20.40 కోట్లు వెచ్చించి వసతిగృహాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చామని బుధవారం అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో నివేదించగా ముఖ్యమంత్రి స్పందించారు. అన్ని జిల్లాల్లో ఇదే తరహాలో అమలు చేయాలని సూచించారు. 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' సంస్థ ఒప్పందంతో విద్యార్థులకు యోగా నేర్పిస్తున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్ తెలిపారు. త్వరలో కుప్పంలో అమలు చేస్తామన్నారు.

రూ.96వేల కోట్ల పెట్టుబడుల గ్రౌండింగ్‌కు ఆదేశాలు

తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు రూ.96 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి వివిధ సంస్థలు ముందుకురాగా 1.88 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని, వాటిని త్వరగా గ్రౌండింగ్ చేసేలా సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. చిత్తూరు జిల్లాలో 25 కంపెనీలు, రూ.14 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నామని సీఎం గుర్తుచేశారు. క్రిస్‌సిటీకి కేంద్రం ఆమోదం తెలిపినా పరిహారంలో ఆరేళ్ల జాప్యం జరగ్గా.. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కరించడంతో పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని, శ్రీసిటీ విస్తరణకు కోర్టు కేసులు అడ్డంకిగా ఉండగా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వచ్చారని అధికారులు తెలిపారు. దుగరాజపట్నంలో 500 ఎకరాల్లో రూ.5వేల కోట్లతో హరిత పారిశ్రామిక నగరం, 140 ఎకరాల్లో నౌకా నిర్మాణ కేంద్రం నెలకొల్పుతామన్నారు. తిరుపతి నియోజకవర్గంలోని పేదలకు చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో పట్టాలు ఇవ్వడంతో నిర్మాణాలకు పెద్దగా ముందుకు రాలేదని కలెక్టర్ తెలపగా ఆసక్తిచూపని వారికి టిడ్కో తరహాలో భవనాలు నిర్మించి అప్పగిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

ఈనాడు తిరుపతి

గురువారం డిసెంబరు 18, 2025

మయూరి నృత్యం.. సమ్మోహన భరితం

గూడూరుకు చెందిన రామయ్య, రాజేశ్వరి దంపతులకు గాయత్రి, యామినీలు సంతానం. వ్యవసాయమే జీవనాధారం. కుమార్తెలకు నాట్యంపై ఉన్న ఆసక్తిని గమనించి తల్లిదండ్రులు ప్రోత్సహించారు. వీరిద్దరూ ఖాళీ సమయాల్లో లలితాంబ వద్ద శిక్షణ తీసుకున్నారు. ప్రస్తుతం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. మయూరి నాట్యంతో అబ్బుర పరుస్తున్నారు. పురాతన కళలకు జీవంపోస్తూ భారతీయ సంప్రదాయాలపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా వెల్లడించారు.

యామిని, గాయత్రి

కోట, న్యూస్‌టుడే: వారు చదువులకే పరిమితం కాలేదు. ప్రాచీన సంప్రదాయ నృత్యమైన భరతనాట్యంలో చిన్నతనం నుంచే శిక్షణ పొందుతూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ప్రదర్శనలిస్తూ పురస్కారాలు, బహుమతులు, బిరుదులు పొందుతున్నారు. కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో ఇంజినీరింగ్ చదివే గాయత్రి, యామినిలు అక్కాచెల్లెళ్లు. భరతనాట్యంలో ప్రదర్శనలిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని నటద్వయంగా మారారు. నాట్యమయూరాలుగా పేరు తెచ్చుకుంటున్నారు.

పురస్కారాలు

- శబరిమలై, మహాబలిపురం, తిరుమల, అరుణాచలంతోపాటు దేశంలోని వంద ఆలయాలు, పలు కార్యక్రమాల్లో 500 వరకు ప్రదర్శనలు.
- స్వచ్ఛంద, కళా సంస్థల నుంచి 300 వరకు బహుమతులు, పురస్కారాలు.
- ప్రతిభతో 12 అంతర్జాతీయ పుస్తకాల్లో తమ పేర్లు లిఖించుకున్నారు. పది బిరుదులు అందుకున్నారు.

అదే దందా.. ఉచితం వీలుందా?

■ స్టాక్ పాయింట్లలో అరకొరగా ఇసుక

■ ఇదే ఆసరాగా అధిక ధరలకు విక్రయిస్తోన్న అక్రమార్కులు

ఈనాడు-తిరుపతి: ఇసుక భారం వినియోగదారులపై ఏమాత్రం తగ్గడం లేదు. ప్రభుత్వం సీనరేజీ ఎత్తేసి తవ్వకాలు, నిర్వహణ, స్టాక్ పాయింట్‌కు ఇసుక తెచ్చినందుకు అయ్యే ఖర్చు మాత్రమే వసూలు చేయాలని ఆదేశించినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఇందుకు అనుగుణంగా నిల్వలు ఉంచాల్సిన బాధ్యత గనులశాఖ యంత్రాంగంపై ఉంది. ప్రస్తుతం జిల్లాలో ఆ పరిస్థితి లేకపోవడంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ఎక్కడికక్కడ ఇసుక నుంచి కాసులు పిండుకుంటున్నారు. అదే సమయంలో నిర్మాణదారులపై పెద్దఎత్తున భారం పడుతోంది.

చిత్తూరు మండలం పాలూరులోని ఇసుక స్టాక్ పాయింట్

బలమున్న వారికే ప్రవేశం

తిరుపతి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డే లేకుండా పోయింది. స్థానిక ప్రజాప్రతినిధులు ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారు. నదులు, వాగులు, వంకల్లో ఎవరైనా వెళ్లి ఇసుక తీసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసినా నాయకులు అడ్డు తగులుతున్నారు. వారిని కాదని డ్రైవర్లు నదుల్లోకి అడుగుపెట్టే సాహసం చేయడం లేదు. దాంతో శ్రీకాళహస్తి, చంద్రగిరి, గూడూరు నియోజకవర్గాల్లో ట్రక్కు ఇసుకకు రూ.3-4వేలు చెల్లించాల్సి వస్తోంది. అదే స్టాక్ పాయింట్లలో ఇసుక నిల్వ ఉంచితే వినియోగదారులకు రవాణాతో కలిపి రూ.2-3 వేలకే లభిస్తుంది. దగ్గర్లో నిల్వ కేంద్రముంటే రూ.2 వేలలోపే దొరుకుతుంది. ప్రస్తుతం జిల్లాలోని ఆరు స్టాక్ పాయింట్లలో అరకొరగా మాత్రమే అందుబాటులో ఉంది.

చిత్తూరు జిల్లాలోని స్టాక్ పాయింట్లు **3**, నిల్వలు **18**వేల టన్నులు

తిరుపతి జిల్లాలోని స్టాక్ పాయింట్లు **6**, నిల్వలు **1,560** టన్నులు

అన్నమయ్య జిల్లా నుంచి తెప్పించక

చిత్తూరు జిల్లాలో పెద్దగా నదులు లేవు. నీవా, కుశస్థలిలో కొంతవరకు లభిస్తున్నా అధికార బలమున్న నేతలే విక్రయిస్తున్నారు. గంగాధరనెల్లూరు, నగరి నియోజకవర్గాల్లో స్థానిక నేతలే పెత్తనం చెలాయిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలోని నందలూరు రేవు నుంచి గతంలో ఇసుక తెప్పించగా ఇప్పుడు నిలిచిపోయింది. ప్రస్తుతం వర్షాలను సాకుగా చూపుతున్నారు. అంతకుముందయినా తెప్పించారా? అంటే అదీ లేదు.

ఉక్కుపాదం మోపితేనే..

అక్టోబరు వరకు నదుల్లో ఇసుక తవ్వకాలపై నిషేధం ఉంది. ప్రస్తుతం తవ్వి తరలించవచ్చు. అయినా గనులశాఖ యంత్రాంగం దీని గురించి పెద్దగా పట్టించుకోవడలేదు. ఇది అక్రమ రవాణాదారులకు వరంలా మారింది. దీనికి అడ్డుకట్ట పడాలంటే స్టాక్ పాయింట్లలో నిల్వలు పెంచడంతోపాటు అక్రమ రవాణాపై రెవెన్యూ, గనులు, పోలీసు శాఖ ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది.

సైకిల్ తొక్కుతూ.. చైతన్యం నింపుతూ

ఈయన పేరు గజేంద్రరెడ్డి. చిగురువాడలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 'ఇంధనం పొదుపు చేద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం. విద్యుత్తు ఆదా చేయండి.. మీ పిల్లల కోసం..' అంటూ నగరంలో సైకిల్ తొక్కుతూ ప్రచారం చేస్తున్నారు. - **ఈనాడు, తిరుపతి**

సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

STAR LIVER INSTITUTE | STAR HOSPITALS Expertise • Excellence • Empathy Hyderabad

స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్ వారి లివర్ ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ ని సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తిరుపతిలో సంప్రదించగలరు

20 డిసెంబర్, 2025 (ప్రతి నెల 3వ శనివారం అందుబాటులో ఉంటారు)

ఉ॥ 10:00 - సా॥ 04:00

సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కరకంబాడి బజార్ స్ట్రీట్, టాటా నగర్, తిరుపతి

డా. ఎం. రాజ్‌గోపాల్ ఆచార్య
MBBS, MS, Fellowship in Liver Transplantation and HPB Surgery (FLTHPB), FMAS, FIAGES, FALS-HPB
సీనియర్ కన్సల్టెంట్ - హెచ్‌పిబి & లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ

మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?

- కామెర్లు
- రక్త వాంతులు
- లివర్ సిర్రోసిస్
- దీర్ఘకాలిక లివర్ వ్యాధులు
- లివర్ క్యాన్సర్
- ప్యాంక్రియాటిక్ వ్యాధులు
- ఫ్యాటీ లివర్ డిసీజ్
- హెపటైటిస్ A, B, C, E
- లివర్ మార్పిడి
- తీవ్రమైన లివర్ ఫెయిల్యూర్
- క్రానిక్ ప్యాంక్రియాటైటిస్
- మద్యం సంబంధిత లివర్ డిసీజ్
- ఆటో ఇమ్యూన్ లివర్ డిసీజ్
- పిత్తాశయ సంబంధిత వ్యాధులు
- పిల్లల లివర్ డిసీజ్‌లు

స్టార్ హాస్పిటల్స్ : నానక్‌రామ్‌గూడ, బంజారాహిల్స్

9849 017 590

అక్రమాలపై విచారణ ప్రారంభం

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ ఉద్యోగుల కోఆపరేటివ్ స్టోర్స్‌లో గతంలో జరిగిన కొనుగోళ్లు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో ప్రస్తుతం కొత్తగా విజిలెన్స్ విచారణ ప్రారంభమైంది. గతంలో ఇచ్చిన నివేదికలు సరిగా లేవన్న నేపథ్యంలో ప్రస్తుతం నూతనంగా చంద్రగిరి, తిరుపతి సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జె.అమరవేలును విచారణ అధికారిగా సహకారశాఖ నియమించింది. ఆయన బుధవారం వర్సిటీ ఆవరణలోని స్టోర్, ఎల్పీజీ సరఫరా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రస్తుతం స్టోర్స్‌లో ఎటువంటి సరకులు లేకపోవడాన్ని ఆయన గుర్తించారు.

ప్లాస్టిక్ మనిషిగా మారొద్దు.. ప్రత్యామ్నాయం మరువొద్దు

మానవాళిని ప్లాస్టిక్ ఎంతగా చుట్టుముడుతుందో హెచ్చరిస్తూనే.. అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగం ఆవశ్యకతను వివరిస్తూ శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు వినూత్నరీతిలో అవగాహన కల్పిస్తున్నారు. ఓవైపు ప్లాస్టిక్, రెండోవైపు ప్రత్యామ్నాయ వస్తువులు ఉన్న వస్త్రాన్ని విద్యార్థిని శ్రావణి ధరించగా సహచరులు బుధవారం తిరుపతి గ్రామీణ మండలం రామానుజపల్లిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్-10 యూనిట్‌కు చెందిన 60 మంది ఇంజినీరింగ్ విద్యార్థినులు, సమన్వయకర్త పల్లవి, ఎకో సేవియర్ ఆఫ్ తిరుపతి సభ్యులు పాల్గొన్నారు. **- ఈనాడు, తిరుపతి**

రబీలో ఈ-పంట నమోదు ప్రారంభించినట్లు చితూరు వ్యవసాయాధికారి మురళీకృష్ణ తెలిపారు.

104FM Tirupati — ఈ FM 104 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

పశువైద్యశాఖలో మాయరోగం

● నామమాత్రం మందుల సరఫరాతో కాకిలెక్కలు

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: తమ పాడి ఆవు రెండురోజులుగా మేత తినడం లేదని.. తమ పశువు పారుతూ నీరసంగా తయారైందని నిత్యం పశువైద్యశాలలకు వచ్చే రైతులకు నిరాశే మిగులుతోంది. మందుల నిల్వలు నిండుకోవడంతో పశువైద్యం అదనపు భారంగా మారుతోంది. అవకాశం ఉన్న రైతులు సమీప పట్టణాలకు వెళ్లి మందులు కొనుగోలు చేస్తుండగా మరి కొందరు వైద్యాన్ని గాలి కొదిలేస్తున్నారు.

అలంకారప్రాయమే..

జిల్లాలో 5.5 లక్షల పశుసంపద, 12 లక్షల వరకు మేకలు, గొర్రెలు ఉండగా పశువైద్యశాలల వైద్యులు, సిబ్బంది సూచనలకే పరిమితం అవుతున్నారు. కృత్రిమ గర్భోత్పత్తి టీకాలు, అప్పుడప్పుడు డీవార్మింగ్ మాత్రలు తప్ప ఏమీ ఆశించలేని దుస్థితి.

ఇండెంట్ మేరకు రాక

పశువైద్యులు మూడునెలలకోసారి ఇండెంట్ సమర్పిస్తారు. మందుల సరఫరా బాధ్యతను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించగా వారు ఆలస్యం చేసి మాయలెక్కలు చూపుతున్నట్లు ఆరోపణలున్నాయి.

ఇవే ముఖ్యమైన రోగాలు

- జ్వరం, పారుడు రోగం, మేత తినకపోవడం, కడుపు ఉబ్బరం, గిట్టల్లో పుండ్లు, పొదుగువాపు, నీలినాలుక, దొమ్మరోగం, గాలికుంటు.
- ఏటా డీవార్మింగ్‌తో పాటు నీలినాలుక, గోట్‌పాక్స్, దొమ్మరోగం, పి.పి.ఆర్. వ్యాధులకు మందులు ఇస్తుంటారు. యాంటీబయాటిక్స్, ఆయింట్‌మెంట్లు, హోమియో, ఆయుర్వేద మందులు, టీకాలు సరఫరా చేయాలి.

తిరుపతి జిల్లా వివరాలు

జిల్లాలోని పశువైద్య కేంద్రాలు: **77**

వైద్యులు: **62** ఖాళీలు: **15**

ప్రాంతీయ ఆసుపత్రులు: **17**

గ్రామీణ యూనిట్లు : **58**

పశుసంవర్ధక సహాయకులు: **295**

గోపాల మిత్రలు: **97** మంది

సర్దుబాటు చేస్తుంటాం

ప్రభుత్వం నుంచి వచ్చే మందులు సర్దుబాటు చేస్తుంటాం. కొన్నిరకాల మందులు, టీకాలు కేంద్రం నుంచి క్రమంతప్పకుండా సరఫరా అవుతుంటాయి. పేద రైతులకు ప్రాధాన్యత ఇస్తుంటాం. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రాసిచ్చి కొనుగోలు చేయిస్తుంటాం.

- రవికుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి, తిరుపతి

అనిశాకు చిక్కిన సర్వేయర్

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సచివాలయ సర్వేయర్ లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బుధవారం అదనపు ఎస్పీ విమలకుమారి తెలిపిన వివరాల మేరకు.. పుంగనూరు మండలం మంగళం పంచాయతీ పరిధిలోని 20 సెంట్ల భూమికి పట్టణానికి చెందిన ఉమాశంకర్, షఫీలు సేల్ అగ్రిమెంట్ చేసుకున్నారు. అనంతరం సర్వే చేయాలంటూ ఉమాశంకర్ సచివాలయ సర్వేయర్ శ్రీరాములును సంప్రదించి ఈనెల 10న చలానా చెల్లించారు. అయితే అతను రూ.50 వేల లంచం డిమాండ్ చేయగా బాధితుడు అంత నగదు ఇచ్చుకోలేనని, రూ.35 వేలు ఇస్తానని చెప్పి అనిశా అధికారులను ఆశ్రయించారు. వారి సూచనలతో రూ.20 వేల లంచాన్ని స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఇస్తుండగా అనిశా అధికారులు నేరుగా పట్టుకుని శ్రీరాములును అదుపులోనికి తీసుకున్నారు. అధికారులు మల్లికార్జున, వెంకటరమణ, నరసింహారావు పాల్గొన్నారు.

సర్వేయర్ శ్రీరాములు

లారీ డ్రైవర్ కుమార్తెకు 75వ ర్యాంకు

తిరుపతి(విద్య) : తిరుపతికి చెందిన లారీ డ్రైవర్ కుమార్తె దాసరి ఇందుమతి యూపీఎస్సీ పరీక్షల్లో మొదటి ప్రయత్నంలోనే ప్రతిభ కనబరిచింది. ఇంజినీరింగ్ సర్వీసులో 75వ ర్యాంకు పొందింది. దీనిపై ఆమె తండ్రి కృష్ణమూర్తి, తల్లి మాధవి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. మంగళవారం శ్రీవారిని 63,738 మంది భక్తులు దర్శించుకున్నారు. మొత్తం రూ.4.79 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

కన్నీటి వీడ్కోలు

మరణం: 17/12/2025

శ్రీ పెంచల గుణవంతరావు గారు
నారాయణవనం మండల మాజీ మండల అధ్యక్షులు, మాజీ రాష్ట్ర బి.సి.సెల్ కార్యదర్శి
శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డ్ ఛైర్మన్,
క్లాస్ I - కాంట్రాక్టర్ - నాగిలేరు, నారాయణవనం మండలం.

మా ఇంటి వెలుగు శ్రీ పెంచల గుణవంతరావు గారు
తేది 17/12/2025 బుధవారం సాయంత్రం 3.30 గం॥లకు స్వర్గస్తులైనారు.
దహనక్రియలు: నేడు 18/12/2025 గురువారం ఉదయం 11.00 గం॥లకు
మా స్వగ్రామం నారాయణవనం (మం), నాగిలేరు గ్రామం నందు
జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో...

ఇట్లు... కుమారులు: పి.గిరిబాబు, పి.భాస్కర్‌బాబు
కుమార్తె: పి.లైలజ ✆ 88970 92286, 98855 45498

ఎస్వీయూ పీజీ ఫలితాల వెల్లడి

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలో రెగ్యులర్ పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ ఫలితాలను ఆచార్య సురేంద్రబాబు, రాజమాణిక్యం బుధవారం ప్రకటించారు. ఎంఏ రూరల్, డెవలప్‌మెంట్, ఎకనామిక్స్, హిందీ, సీప్ స్టడీస్, టూరిజం, తెలుగు ఎంఎస్సీ ఆక్వా కల్చర్, అనిమల్ బయో టెక్నాలజీ, ఎంకాం ఫలితాలతోపాటు ఎల్ఎల్ఎం నాలుగో సెమిస్టర్ ఫలితాలు వెలువడ్డాయి.

19,400 మందికి సంరక్షణ సెలవుల లబ్ధి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పిల్లల సంరక్షణకు కేటాయించిన సెలవులను ఎప్పుడైనా వినియోగించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. పిల్లల వయసుతో సంబంధం లేకుండా వాటిని వాడుకునే అవకాశం కల్పించగా ఒంటరి పురుష ఉద్యోగులు సైతం అర్హులుగా ప్రకటించడంతో ఊరట లభించింది.

- ఉద్యోగినులు సర్వీసు కాలంలో 60 రోజుల పాటు సెలవు వినియోగించేలా 2016లో వీలు కల్పించారు. తర్వాత వాటిని 180 రోజులకు పెంచారు. ఇప్పుడు 3-10 విడతల్లో వినియోగించుకొనే అవకాశం కల్పించడంపై హర్షం వ్యక్తమవుతోంది.

ఉమ్మడి జిల్లాలోని మొత్తం ఉద్యోగులు: **42** వేల మంది

మహిళలు: **19** వేల మంది, ఒంటరి పురుష ఉద్యోగులు: **400** మంది

దహనక్రియలు

కీ॥శే॥ శ్రీ NTR రాజు గారు
సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుమల
తిరుమల తిరుపతి దేవస్థానముల మాజీ పాలకమండలి సభ్యులు

పూజ్యులు, గౌరవనీయులు, తిరుమల వాస్తవ్యులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వీరాభిమాని,
అఖిల భారత ఎన్.టి.ఆర్. ఫ్యాన్స్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి.
తిరుమల, తిరుపతి దేవస్థానముల మాజీ పాలకమండలి సభ్యులు, మా తండ్రి గారైనటువంటి
శ్రీ బి. రామచంద్ర రాజు @ ఎన్.టి.ఆర్. రాజు గారు
17-12-2025వ తేది ఉదయం స్వర్గస్తులైనారు. తదుపరి
వీరి దహనక్రియలు 18-12-2025వ తేది గురువారం మ॥ 3గం॥ల నుండి 4 గం॥ల మధ్య
తిరుమల బాలాజి నగర్ స్మశానవాటిక నందు జరుగునని తెలియజేయడమైనది.

శోకతప్త హృదయాలతో ... కుమారులు
బి. భాస్కర్ వర్మ | బి. శ్రీధర్ వర్మ | బి. విక్రమ్ వర్మ | బి. రవీంధ్రవర్మ
మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

సత్ఫలితం.. పొదుపు మంత్రం

సౌర ప్రాజెక్టుతో విద్యుత్తు ఆదా

కైలాసగిరుల్లో ఏర్పాటు చేసిన సౌర ఫలకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు.. తద్వారా ఛార్జీల తగ్గింపు దిశగా శ్రీకాళహస్తీశ్వరాలయం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా నెడ్‌క్యాప్ సంస్థ సహకారంతో సోలార్ విద్యుత్తు ఉత్పత్తులతో విద్యుత్తు ఛార్జీలను పొదుపు చేస్తోంది. విద్యుత్తు సంక్షోభ పరిస్థితులను అధిగమించేందుకు వీలుగా ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన సౌర ప్రాజెక్టు ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది.

సౌర విద్యుదుత్పత్తి..: ముక్కంటి ఆలయం విస్తరిస్తోంది. ఆలయంతో పాటు అతిథిగృహాలకు సౌర విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేలా నాలుగేళ్ల క్రితం ప్రణాళికలు సిద్ధమయ్యాయి. సౌర విద్యుత్తు ప్రాజెక్టు ద్వారా విద్యుత్తు సరఫరాకు నెడ్‌క్యాప్ అంగీకారం తెలిపింది. ఆ ప్రకారం కైలాసగిరుల్లో ముక్కంటి ఆలయ స్థలంలో భారీగా ఫలకాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.

ఏటా రూ.1.02 కోట్ల ఆదాయం..

విద్యుత్తు ఉత్పాదన రానున్న రోజుల్లో మరింత కష్టతరంగా మారనుంది. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అందిపుచ్చుకోవాలన్న దిశగా ముక్కంటి ఆలయం సిద్ధమైంది. అందులో భాగంగా సౌర విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటుకు నెడ్‌క్యాప్ సంస్థకు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం కైలాసగిరుల్లోని కొండగుట్టలను చదును చేసి సోలార్ ఫలకాల ఏర్పాటు పూర్తయింది. సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయడంతో పాటు దాన్ని పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. విద్యుత్తు సంస్థలకు యూనిట్‌కు ముక్కంటి ఆలయం రూ.6.07 మేరకు నగదు చెల్లిస్తోంది. నెడ్‌క్యాప్ సౌర ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం యూనిట్ రూ.3.99 మేర చెల్లిస్తే సరిపోతుంది. నెలకు రూ.17 లక్షలకు పైగా విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్నారు. అదే సౌర విద్యుత్తుకు రూ.7 లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. ఈ ధర 25 ఏళ్ల పాటు స్థిరంగా ఉంచేలా నెడ్‌క్యాప్‌తో ఒప్పందం కుదిరింది. తద్వారా సంవత్సరానికి రూ.1.20 కోట్ల మేర విద్యుత్తు బిల్లుల ద్వారా ఆదా అవుతుంది. ఆలయ అతిథిగృహాలు, భరద్వాజతీర్థం తదితర ప్రాంతాల్లో మరిన్ని సౌర విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్తు ఛార్జీల భారం మరింతగా తగ్గించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆ దిశగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

తెలుగు గంగ.. మట్టి మాఫియా బెంగ

☛ యథేచ్ఛగా తవ్వకాలు

☛ కాలువకు పొంచి ఉన్న ముప్పు

శ్రీకాళహస్తి, తొట్టంబేడు, న్యూస్‌టుడే: తమిళనాడుతో పాటు తిరుపతి, శ్రీకాళహస్తికి తాగునీరు అందించే శ్రీసత్యసాయి తెలుగు గంగ కాలువకు మట్టి మాఫియాతో ముప్పు తప్పేలా లేదు. తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ మల్లిగుంట వద్ద 'గంగ' కాలువను ఆనుకుని యథేచ్ఛగా మట్టి తవ్వుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఇలాగే నిర్లక్ష్యంగా వదిలేస్తే 'గంగ' కాలువకు ప్రమాదం తప్పదు.

తెలుగుగంగ కాలువకు ఇరు వైపులా మట్టి తవ్వకాలకు అనుమతి లేదు. ఎందుకంటే యంత్రాల సాయంతో మట్టిని తొలగిస్తే వర్షాకాలంలో కోతకు గురై ప్రమాదం ఏర్పడే అవకాశముంది. కాలువకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే తమిళనాడుతో పాటు మనకు నీటి సరఫరాకు అడ్డంకులు ఏర్పడతాయి. పరిసర పొలాలన్నీ ముంపు బారిన పడతాయి. ఇవన్నీ తెలిసినా అక్రమార్కులు మట్టి తవ్వకాలు చేస్తుంటే యంత్రాంగం పట్టనట్టు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గంగ కాలువ పక్కన మట్టి తవ్వకాల ఆనవాళ్లు

ఫిర్యాదు చేసినా ప్చ్..!

శ్రీసత్యసాయి తెలుగుగంగ కాలువకు సమీపంలో మట్టి తవ్వకాలు జరుగుతుండటంపై పలు దఫాలు తెలుగు గంగ ఉన్నతాధికారులు రెవెన్యూ, పోలీసు శాఖలకు ఫిర్యాదు చేశారు. రెండు లేదా మూడు నెలలకోసారి మాఫియా విచ్చలవిడిగా మట్టి తరలిస్తోంది. దీన్ని కట్టడి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు అభ్యర్థిస్తున్నారు.

అత్యుత్తమ ఆస్పత్రిగా స్విమ్స్ అభివృద్ధి

విశ్రాంతి భవన అదనపు అంతస్తును ప్రారంభిస్తున్న తితిదే ఛైర్మన్ తదితరులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా స్విమ్స్‌ను అభివృద్ధి చేస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. రూ.10.65 కోట్లతో నిర్మించిన కేంద్రీయ ఔషధ గోడౌను, రూ.4.40 కోట్లతో 300 మంది రోగుల సహాయకుల విశ్రాంతి భవన అదనపు అంతస్తులను బుధవారం తితిదే ఛైర్మన్ ప్రారంభించారు. అక్కడున్న రోగుల సహాయకులతో సౌకర్యాలపై ఆరాతీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్విమ్స్ ప్రధాన భవన పునరుద్ధరణ పనులు పూర్తయిన తర్వాత అన్ని ల్యాబ్‌లను ఒకే గొడుగు కిందకు తెచ్చి సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పద్మావతి ఆస్పత్రి ముందున్న మండల దుకాణాన్ని స్విమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. త్వరలో స్టాఫ్ క్వార్టర్స్, సెంట్రల్ కిచెన్, 350 ఆడిటోరియం పడకల భవనం, ఐదు ఓటీలు, 5 బీఎస్ఎల్ యూనిట్లను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. బర్డ్ ఆస్పత్రిలో ప్రతినెలా 700 సర్జరీలు నిర్వహిస్తున్న సంచాలకులు జగదీష్, ఇతర వైద్యులను అభినందించారు. తితిదే బోర్డు సభ్యులు సదాశివరావు, శాంతారాం, నరేష్‌కుమార్, జేఈవో వీరబ్రహ్మం, స్విమ్స్ సంచాలకులు ఆర్‌వీ కుమార్, సీఈ సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ పాల్గొన్నారు.

చిన్న వయసులో పెద్ద విజయం

నందినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ భువనేశ్వరీదేవి తదితరులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: తమ చదువుల కోసం ఉన్న ఊరిని వదిలి తిరుపతికి వచ్చిన తల్లిదండ్రులు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ పడిన కష్టాలను చూసింది. తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బంది పెట్టకూడదని భావించి డిఫెన్స్ రంగంలో ఉద్యోగం సాధించింది. 18 ఏళ్లకే ఎయిర్‌ఫోర్స్‌లో అగ్నివీర్‌గా ఉద్యోగం పొందింది శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని ఇ.నందిని. ఆమె మాటల్లో..

వ్యవసాయం నుంచి ప్రైవేట్ జాబ్‌కు..

'మాది చిత్తూరు దగ్గర బంగారెడ్డిపల్లి. నాన్న శివకుమార్, అమ్మ మధు. వ్యవసాయ కుటుంబం. నేను, చెల్లి ఇద్దరే సంతానం. నాకు పదో తరగతిలో 600కు 568 మార్కులు సాధించడంతో తిరుపతి పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో సీటు వచ్చింది. ఎంపీసీ కోర్సులో చేరా. మా చదువుల కోసం తల్లిదండ్రులు తిరుపతి వచ్చారు. అద్దె ఇంట్లో ఉంటూ నాన్న కొరియర్ ఆఫీస్‌లో, అమ్మ ఒక టైలర్స్ దుకాణంలో పనిచేస్తున్నారు. రెండో ప్రయత్నంలో అగ్నివీర్‌గా ఉద్యోగం సాధించా. త్వరలో విధుల్లో చేరతా.'

క్రీడల్లో.. చదువులో..

'పద్మావతిలో 2022-2024 బ్యాచ్ ఇంటర్ ఎంపీసీలో చేరా. చదువును అశ్రద్ధ చేయకుండా కరాటే సాధన చేస్తూ షాట్‌పుట్ ఆడేదాన్ని. కరాటే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రజత పతకాలు సాధించా. ఇంటర్‌లో వెయ్యికి 865 మార్కులు సాధించా. చదువుతూనే క్రీడలపై దృష్టి సారించా. అమ్మానాన్నల కష్టం తీర్చడంతో పాటు జీవితంలో నెగ్గానని భావిస్తున్నా.'

నిండుకుండలా అరణియార్

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పిచ్చాటూరులోని అరణియార్ జలాశయం నిండుకుండలా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇటీవల తుపాను సమయంలో డీఈ శ్రీనివాసులు, ఏఈ ధరణికుమార్‌లు అప్రమత్తతతో వ్యవహరించి అవసరానికి అనువుగా దిగువకు నీరు విడుదల చేయడంతో జలాశయంలో నిల్వలు స్థిరంగా ఉన్నాయి. 31 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న జలాశయంలో బుధవారం సాయంత్రానికి 30.5 అడుగుల నీరు ఉంది. జలాశయం నుంచి పొలాలకు వెళ్లే సాగునీటి కాలువల పునరుద్ధరణపై అధికారులు శ్రద్ధ వహిస్తే రానున్న వ్యవసాయ సీజన్‌లో పిచ్చాటూరు మండల రైతులకు సాగునీటి కష్టాలు ఉండవు.

నాటి గాయం.. నేటికీ సాక్ష్యం!

కేవీబీ పురం, న్యూస్‌టుడే: రాయలచెరువు గండి ఘటన జరిగి 41 రోజులు గడుస్తున్నా నాటి గాయం నేటికీ చాలాచోట్ల ప్రత్యక్ష సాక్ష్యాలు దర్శనమిస్తున్నాయి. రాయలచెరువు దిగువ ప్రాంతాల్లో ఉన్న పాతపాలెం, ఎస్ఎల్ పురం, కళత్తూరు ఎస్సీ కాలనీలను వరద ముంచెత్తింది. నీటి ఉద్ధృతికి ట్రాక్టర్లు, వేరుశెనగ, సజ్జల నూర్పిడి యంత్రాలు, వ్యవసాయ పరికరాలు కొట్టుకుపోయి ముళ్ల పొదల్లో చిక్కుకొని వాటిని బయటకు తీయలేని దుస్థితిలో ఉన్నాయి. కళత్తూరు ఎస్సీ కాలనీలో ఓ ట్రాక్టర్ ట్రక్కు వరద ప్రవాహానికి రక్షిత మంచినీటి ట్యాంకుకు చిక్కుకొని వ్యర్థాలు కమ్మేసి దుస్థితికి చేరింది.

రాష్ట్రపతికి ఘనస్వాగతం.. వీడ్కోలు

రేణిగుంట, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం, వీడ్కోలు లభించింది. ఒకరోజు పర్యటనలో భాగంగా బుధవారం వాయుసేన విమానంలో ఉదయం 10.30 గంటలకు ఆమె ఇక్కడికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో వేలూరు స్వర్ణదేవాలయానికి వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం 1.50 గంటలకు ఆ హెలిక్యాప్టర్‌లో ఇక్కడికి చేరుకుని వాయుసేన విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయంలో ఆమెకు గవర్నర్ అబ్దుల్‌నజీర్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పలువురు అధికారులు స్వాగతం, వీడ్కోలు పలికారు. మంత్రి సవిత కొండపల్లి బొమ్మలను రాష్ట్రపతికి అందజేశారు. ● రాష్ట్రపతి ద్రౌపదీముర్ముకు స్వాగతం పలికేందుకు వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా ఇన్‌ఛార్జి జేసీ నారపురెడ్డి మౌర్య తదితరులు వీడ్కోలు పలికారు.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్

ఆలస్యంగా అభిషేక సేవలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో త్రయోదశిని పురస్కరించుకుని ప్రదోషమూర్తులకు నిర్వహించే అభిషేక సేవలు ఆలస్యమయ్యాయి. దీంతో బుధవారం క్యూలైన్లలో భక్తులు నిరీక్షించాల్సి వచ్చింది. సాధారణంగా స్వామి, అమ్మవార్ల ప్రధానమూర్తులకు అభిషేకాలు పూర్తయిన వెంటనే ఈ అభిషేకాలు ప్రారంభించాల్సి ఉండగా.. అరగంట ఆలస్యమయ్యాయి.

ఆరోగ్యం, భద్రతపై నిర్లక్ష్యమొద్దు

సమావేశంలో మంత్రి సవిత

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశించారు. తిరుపతిలోని శ్రీపద్మావతి అతిథి గృహంలో బుధవారం జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి భరత్ కుమార్ రెడ్డి, అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని బీసీ హాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ● ఆప్కో ఉత్పత్తుల విక్రయాలను గణనీయంగా పెంచే దిశగా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. తిరుపతిలో ఆప్కో అధికారి రమేష్‌తో సమీక్ష నిర్వహించారు.

గోదావరి జిల్లాల పర్యటనలో రైతులు

నాగలాపురం, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ మొక్కల సాగులో మెలకువలు పరిశీలించడానికి పిచ్చాటూరు, పుత్తూరు, తొట్టంబేడు, రామచంద్రాపురం, ఏర్పేడు, బీఎన్‌కండ్రిగ రైతులు ఉభయ గోదావరి జిల్లాలకు పయనమయ్యారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో 3ఎఫ్ ఆయిల్‌పాం ఏజీఎం మురళీ నేతృత్వంలో గోదావరి జిల్లాలో పంటలను రైతులు పరిశీలించారు. రైతుల వెంట 3ఎఫ్ ఆయిల్‌పాం సంస్థ మేనేజర్ ప్రశాంత్, శివ, శేఖర్ తదితరులు ఉన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లి.

జిల్లా కార్యాలయము, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, 4వ అంతస్తు (401), తిరుపతి జిల్లా, తిరుపతి,

స్వల్పకాల టెండరు ప్రకటన

Lr.No.paddy/Gunnies/2025-26 తేదీ:17.12.2025

ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి జిల్లాలో గల నిర్దేశించబడిన గోదాముల నుండి నిర్ణయించబడు రైస్ మిల్లులకు మరియు రైస్ మిల్లుల నుండి రైతు సేవా కేంద్రాలకు గోనె సంచులు రవాణా చేయుట కొరకు Rabi/ Khariff 2025- 26, 2026-27 (31.03.2027 వరకు)కు సీల్డు టెండర్లు కోరడమైనది. టెండరు ఫారములు నియమ నిబంధనల పత్రములకు రూ.5000/- (అక్షరాలా అయిదు వేలు రూపాయలు మాత్రమే) బ్యాంకు డ్రాఫ్ట్ రూపములో ఏదేని షెడ్యూలు లేదా జాతీయ బ్యాంకుల్లో జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లి., తిరుపతి జిల్లా, తిరుపతి, వారి పేరు మీద చెల్లింపబడునట్లుగా దాఖలు చేసి, కార్యాలయము నుండి టెండర్ ఫారములు పొందవచ్చును.

టెండరు వివరములు

టెండరు ఫారములు అమ్మబడు ప్రదేశము :	జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసఫరాల సంస్థ లి., తిరుపతి వారి కార్యాలయము ది:19.12.2025 నుండి ది: 24.12.2025 మ॥12.00గం.ల వరకు (అన్ని పని దినములలో)
టెండరు వేయు స్థలము:	జిల్లా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లి, తిరుపతి వారి కార్యాలయము ముగింపు సమయము ది:26.12.2025 మ॥ 1.00గం. వరకు.
టెండరు తెరచు స్థలము/సమయము :	జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయము, తిరుపతి తేది: 26.12.2025 సా॥4.00గం॥లకు.

ఎటువంటి కారణం తెలుపకుండా ఈ టెండర్లను పూర్తిగా గాని పాక్షికంగా గాని రద్దు చేయుటకు తిరస్కరించుటకు మరియు కొత్తగా టెండర్లు పిలుచుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎక్స్ అఫీషియో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ తిరుపతికి అధికారం కలదని తెలియజేయడమైనది.

సం/- జాయింట్ కలెక్టర్
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, తిరుపతి

కానరాకున్నా.. వేదన వినలేరా..!

పింఛను కోసం రెండేళ్లుగా తిరుగుతున్న అంధురాలు

పరిమళ

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: కళ్లు కనిపించడం లేదని పింఛను ఇప్పించాలని రెండేళ్లుగా మొరపెట్టుకుంటున్నా తన వేదన అధికారులకు వినిపించడం లేదని పిచ్చాటూరు ఎస్సీకాలనీకి చెందిన ముఠా కూలీ మురుగన్ భార్య పరిమళ వాపోయింది. మూడేళ్ల కిందట పక్షవాతంతో తీవ్ర అనారోగ్యం పాలైంది. చికిత్స తీసుకుంటుండగా.. ఆమె కళ్లు దెబ్బతిని అంధురాలైంది. ప్రభుత్వం అందించే వికలాంగ పింఛన్‌ను పొందటానికి నిర్దేశిత వైద్యుల నుంచి వంద శాతం అంధత్వ ధ్రువీకరణ పత్రాన్ని రెండేళ్ల కిందట పొందారు. దానితో సామాజిక పింఛన్ కోసం అధికారులకు దరఖాస్తు చేసినా ఫలితం లేకపోయింది. తనకు పింఛను మంజూరైతే కూలీ పనులు చేసుకుంటూ తనను, ఇద్దరు పిల్లలను చూసుకుంటున్న భర్తకు కాసింత ఉపశమనం కలిగే అవకాశం ఉందని పరిమళ వేడుకుంటున్నారు. ప్రజాదర్బార్‌లో అర్జీ ఇవ్వగా.. ఆమె పూర్తిస్థాయిలో అర్హురాలైనా పింఛన్ మంజూరు కావడం లేదని సచివాలయ సిబ్బంది చెప్పడం గమనార్హం.

ఐఐటీలో క్రీడోత్సాహం

బరువు ఎత్తుతూ..

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీలో నిర్వహిస్తున్న 58వ ఇంటర్ ఐఐటీ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా తలపడుతున్నారు. బుధవారం జరిగిన చదరంగం, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు వారిలో మరింత జోష్ నింపాయి. వెయిట్ లిఫ్టింగ్‌లో ఐఐటీ రూర్కీ, కాన్పూర్ ఐఐటీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చదరంగం పోటీల్లో ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రథమ స్థానంలో నిలవగా. . కాన్పూర్, ముంబయి, వారణాసి ఐఐటీల క్రీడాకారులు ప్రతిభ చూపారు. విజేతలను తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ, ఆచార్యులు అభినందించారు.

సైబర్ మోసం అడ్డుకున్న అధికారులకు సన్మానం

బ్యాంకు అధికారులను సన్మానిస్తున్న పోలీసులు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: విశ్రాంత ఉపాధ్యాయుడు మరింతగా సైబర్ నేరగాళ్ల మోసానికి గురికాకుండా అడ్డుకున్న ఇద్దరు బ్యాంకు అధికారులను పోలీసులు సన్మానించారు. ఎస్వీయూ పీఎస్ పరిధిలోని విశ్రాంత ఉపాధ్యాయుడికి నకిలీ సీబీఐ ఆఫీసర్ పేరుతో బెదిరింపులు రావడంతో రూ.40 లక్షలు వారు చెప్పిన ఖాతాలకు జమ చేశారు. మరింత మొత్తాన్ని ఆర్‌టీజీఎస్ ద్వారా పంపేందుకు తిరుపతి ఎస్‌బీఐ ఇస్కాన్ బ్రాంచ్‌కు వెళ్లారు. పెద్ద మొత్తం ఇతర రాష్ట్రాల ఖాతాలకు పంపడాన్ని బ్యాంకు అధికారులు లీలాకృష్ణ, కృష్ణారెడ్డి అనుమానించారు. లావాదేవీలు నిలిపివేసి.. ఖాతాదారుడిని సైబర్ స్టేషన్‌కు పంపారు. వారి చాకచక్యం కారణంగా భారీ ఆర్థిక నష్టం నుంచి తప్పించుకున్నారు. బాధ్యతగా వ్యవహరించిన బ్యాంకు అధికారులను బుధవారం ఎస్వీయూ స్టేషన్‌కు పిలిచి సైబర్ సీఐ వినోద్‌కుమార్, ఎస్వీయూ సీఐ రామయ్య సన్మానించారు.

19 నుంచి శ్రామిక ఉత్సవాలు

తిరుపతి (నగరం): తిరుపతిలోని వినాయకసాగర్‌లో ఈ నెల 19వ తేదీ నుంచి మూడు రోజులు శ్రామిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

MIOT HOSPITALS OUTREACH CLINIC TIRUPATI

కాలేయ వ్యాధులు మరియు కాలేయ మార్పిడిపై నిపుణుల అభిప్రాయం పొందండి...

MIOT ప్రత్యేకతలు
- కాలేయ మార్పిడి
- చిన్నపిల్లల కాలేయ మార్పిడి.
- కాలేయ క్యాన్సర్ మార్పిడి.
- కాలేయ నిర్వాహణయొక్క సిర్రోసిస్
- హెపటైటిస్ B & C GI రక్తస్రావం
- ప్యాంక్రియాటిక్ సమస్యలు

లక్షణాలు
- వైరల్ హెపటైటిస్ (హెపటైటిస్ బి మరియు సి)
- నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి (NAFLD) / నాన్-ఆల్కహాలిక్ స్టీటో హెపటైటీస్ (NASH)
- లైసో సోమల్ స్టోరేజీ వ్యాధులు • ఆల్కహాలిక్ లివర్ వ్యాధి (ALD)

డా॥ పి. వెంకటసాగర్ MBBS, MS (General Surgery), Fellowship HepatoBiliary & Liver Transplant
లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501

19 డిసెంబర్ 2025 శుక్రవారం (10.30am - 1.00pm)
+91 9700076702

*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

ఎన్టీఆర్ రాజు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు శ్రీధర్ వర్మ, ఆర్సీ మునికృష్ణ తదితరులు

ఎన్టీఆర్ రాజు మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

ఎన్టీఆర్ రాజు (పాతచిత్రం)

తిరుమల, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, తితిదే బోర్డు మాజీ సభ్యుడు బి.రామచంద్రరాజు అలియాస్ ఎన్టీఆర్ రాజు (83) బుధవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన కుమారుడు శ్రీధర్‌వర్మ తెదేపా జాతీయ మీడియా సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఎన్టీఆర్ రాజు మృతికి సీఎం చంద్రబాబునాయుడు ఎక్స్‌లో సంతాపం తెలిపారు. 'తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తితిదే బోర్డు మాజీ సభ్యుడు బి.రామచంద్రరాజు మరణం విచారకరం. తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు వీరాభిమానిగా, అఖిలభారత ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసి 'ఎన్టీఆర్ రాజు'గా పిలిపించుకున్న రామచంద్రరాజు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన ఆత్మశాంతికై ప్రార్థిస్తూ.. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా' అంటూ సీఎం పోస్ట్ చేశారు. శ్రీధర్‌వర్మకు మంత్రి నారా లోకేశ్, సినీనటుడు బాలకృష్ణ ఫోన్ చేసి పరామర్శించారు. తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, తెదేపా రాష్ట్ర నాయకుడు జేబీ, గంగమ్మగుడి ఛైర్మన్ సుబ్బుయాదవ్ ఆసుపత్రి వద్ద సంతాపం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం తిరుమలలోని ఆర్‌బీ సెంటర్ వద్ద అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు శ్రీధర్‌వర్మ, భాస్కర్‌వర్మ, విక్రమ్ వర్మ, రవీంద్రవర్మ తెలిపారు.

'ముద్ర'తో అక్రమాలకు అడ్డుకట్ట

ఈనాడు కథనానికి స్పందన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో అంతరాలయ దర్శన టికెట్లు తిరిగి వాడకుండా స్కానింగ్ కేంద్రాల్లో ముద్ర వేస్తున్నారు. ఈ టికెట్ల వ్యవహారంలో అక్రమాలు చోటుచేసుకుంటుండటంతో 'టికెట్లు.. గందరగోళ ఇక్కట్లు' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 11న కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో దళారుల ఆట కట్టించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. టికెట్ స్కానింగ్ స్వామి, అమ్మవారి ఆలయాల్లో అంతరాలయ దర్శనాలకు అనుమతించేలా రెండు ముద్రలు వేస్తారు.

నలుగురు విజిలెన్స్ సిబ్బందిపై వేటు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: అలిపిరి భూదేవి కాంప్లెక్స్ సమీపంలో ఖాళీ మద్యం సీసాలు, మాంసాహారం తిన్న ఆనవాళ్లు ఉండటాన్ని భక్తులు గమనించి దేవస్థానం ఉన్నతాధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ప్రాంతాన్ని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. మద్యం ఖాళీ సీసాలను గుర్తించారు. రాత్రివేళ విధుల్లో ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని తెలుసుకున్నారు. విజిలెన్స్ విభాగానికి చెందిన ఒక శాశ్వత ఉద్యోగి, ముగ్గురు పొరుగుసేవల సిబ్బందిని తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ విధుల నుంచి తప్పించారు.

నారా సుహాసినికి భువనేశ్వరి నివాళి

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీప బంధువు నారా సుహాసిని ఈనెల 9వ తేదీన నారావారిపల్లిలో మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించడానికి బుధవారం ఉదయం సీఎం సతీమణి నారా భువనేశ్వరి నారావారిపల్లికి చేరుకున్నారు. నారా సుహాసిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. నారా ప్రతాప్ నాయుడు, నారా సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్.చంద్రబాబు నాయుడు, నిరంజన్, చరిత పాల్గొన్నారు.

సుహాసిని చిత్రపటానికి పూలమాల వేస్తున్న భువనేశ్వరి

EENADU eClassifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

JOBS

Retired Persons Business Persons, Homemakers for Reputed Company in Tirupati. Qua: Inter to MBA. Age: 30 to 65. ✆ 76750 95860.

WANTED Primary & Pre Primary Teachers allsubjects & ఆయాలు వెంటనే కావలెను శ్రీ మాతృశ్రీ హైస్కూల్ రైల్వేకాలనీ తిరుపతి. 94407 29853.

తిరుపతిలో అగరబత్తి తయారుచేసే కంపెనీనందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఆఫీస్ స్టాఫ్ మరియు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. 90002 62278

తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్ కావలెను. జీతం: 16,500, P.F., ESI కలదు. డ్యూటీ 12 గంటలు. Age: 50 లోపు ✆ 89789 96744.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

Rithya Constructions India Pvt Ltd
WE BUILD YOUR DREAMS
19-8-210A1, Hathiramji Colony, 2nd Floor, Tirupati-517501. **Mobile: 7330777077, 7330888088**
e-mail: rithyaconstructions.incorp@gmail.com Website: www.rithyaconstructions.com

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

డిజిటల్ తరగతి గదుల ఏర్పాటు

తిరుపతి(మహిళా వర్సిటీ): శ్రీసిటీలోని ఇండియా మెటల్ వన్ స్టీల్‌ప్లేట్ ప్రాసెసింగ్ సంస్థ సహకారంతో శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో రెండు డిజిటల్ తరగతులను బుధవారం ఏర్పాటు చేశారు. వీసీ ఆచార్య వి. ఉమ, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తైజోఇవామి గదులను ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ వర్సిటీ సోషల్ వర్క్ విభాగం పూర్వ విద్యార్థిని అఫ్రీన్ చొరవతో ఇది సాధ్యమైందన్నారు. ఎంబీఏ, ఎంసీఏ విభాగాల్లో విద్యార్థినుల కోసం ఆ విభాగాల్లో రూ.10 లక్షల నిధులతో ఈ గదులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రార్ రజిని, సీఎన్ఎఫ్ సంచాలకులు నీలిమ, డీన్లు వాణి, సుధ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు చూపుతున్న వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజిని తదితరులు

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఒప్పందం

తిరుపతి(మహిళా వర్సిటీ): తిరుపతికి చెందిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్)తో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఎస్ఎస్ఐఐఈ-టీబీఐ సెంటర్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం వీసీ ఉమ సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ రజిని, హబ్ సిబ్బంది విజయ్‌మాథూర్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. వీసీ మాట్లాడుతూ తిరుపతి పరిసర ప్రాంతాల్లో స్టార్టప్‌లు, ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని చెప్పారు.

క్విజ్‌లో రాణించి.. బహుమతి సాధించి

గీతం పాఠశాల విజేతలతో ఛైర్మన్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ శ్రీదేవి

విద్యార్థులతో చైతన్య పాఠశాల కోఆర్డినేటర్ వినయ్ చైతన్య, హెచ్ఎం జయప్రకాష్

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచి చదువుతోపాటు సామాజిక అంశాలపై స్పృహ కలిగి ఉండాలని గీతం, గేట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు, జేసీఆర్ చైతన్య పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ వై. వినయ్ చైతన్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక భవానీనగర్‌లోని గీతం పాఠశాల, వరదరాజనగర్‌లోని జేసీఆర్ చైతన్య పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు జరిగాయి. గీతం పాఠశాలలో బి. జయ కుమార్(ప్రథమ), కె. ప్రేమ్‌కుమార్(ద్వితీయ), బి. ధనుష్(తృతీయ), జేసీఆర్ చైతన్య పాఠశాలలో ఎం. లిపిక(ప్రథమ), ఎన్. సుష్మిత రెడ్డి(ద్వితీయ), పునిత్ హరి(తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఇండోర్ మైదానానికి మోక్షం

ఈనాడు కథనానికి స్పందన

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో పిచ్చిమొక్కలతో నిండిపోయిన క్రీడా మైదానంలోకి వెళ్లడానికి విద్యార్థినులు ఇబ్బంది పడేవారు. దీనిపై గత నెలలో 'సమస్యలతోనే ఆటలు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఆలస్యంగానైనా స్పందించిన కళాశాల అధికారులు క్రీడా మైదానంలో పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించారు. స్టేడియం చుట్టూ పాడైన ప్లింత్‌ను పునరుద్ధరించే పనులను బుధవారం చేపట్టారు. త్వరలోనే మరుగుదొడ్లను కూడా సిద్ధం చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు.

ఎస్వీయూలో కార్యశాల ప్రారంభం

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో భూగర్భశాస్త్ర విభాగంలో రెండు రోజుల కార్యశాల ప్రారంభోత్సవం బుధవారం సెనేట్ హాల్లో జరిగింది. కేంద్ర భూగర్భజల బోర్డు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎస్వీయూ జియాలజీ విభాగం నిర్వహించింది. వీసీ నరసింగరావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

20న ఉద్యోగ మేళా

తిరుపతి(ఎస్వీయూ): తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ఆవరణలోని ప్రభుత్వ ఎంప్లాయిమెంట్ కార్యాలయ ఆవరణలో ఈనెల 20వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కార్యాలయ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధిహామీ పథకం రద్దుకు కుట్ర

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం రద్దుకు కేంద్రం కుట్ర చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. దీన్ని నిరసిస్తూ ఈనెల 19వతేదీ అన్ని గాంధీజీ విగ్రహాల వద్ద సీపీఐ(ఎం) చేస్తున్న నిరసనల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

S & S SUZUKI	TIRUPATI (AIR Bypass Road) 7995012594 / 6304906916	CHITTOOR (Palamaner Road) 6304906918 / 6304906929	CHITTOOR Branch (Kattamanchi) 6304906927 / 6304906931	MADANA PALLI (Sri Sai Enterprises) 8179213999 / 9948091929	SRIKALAHASTI (Sri Sivasai Enterprises) 9908030011 / 9390030011
TIRUPATI (Renigunta Road) 0877- 2237700 / 9866999313	PILERU (Raghavendra Automobiles) 8106829345 / 9581017048	PUNGANUR (Sunethra Automobiles) 8142333777 / 7799967666	PALAMANERU (Sapthagiri Automobiles) 8985137132 / 9688881147	PUTTUR (Eagle Automobiles) 9985076288 / 8074775398	CHANDRAGIRI (S&S Suzuki) 7995012595 /0877-2236999

(c) eenadu

స్వర్ణముఖిని దోచేస్తున్న ఇసుకాసురులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఇటీవల వర్షాలకు స్వర్ణముఖి నది వరదతో పరవళ్లు తొక్కింది. గతంలో నదిలో ఇసుక తోడేయడంతో బావులు తలపించేలా భారీ గుంతలు ఏర్పడ్డాయి. సుమారు 20 నుంచి 30 అడుగుల గుంతల్లోకి వరద ప్రవాహానికి ఇసుక మేటలు ఏర్పడటంతో ఇసుకాసురుల పంట పండింది. పైసా పెట్టుబడి లేకుండా రూ.లక్షలు దోచుకోవడానికి భారీ యంత్రాలతో నదిలోకి చొరబడి పగలూరాత్రి తేడా లేకుండా తవ్వేస్తున్నారు. ఇసుకను టిప్పర్లు, ట్రాక్టర్లతో హద్దులు దాటిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు.

రెడ్డివారిపల్లి సమీపంలోని నదిలో యంత్రాలతో తవ్వకాలు

నరశింగాపురం మీదుగా నగరానికి తరలిస్తూ

మండలంలోని ఎగువరెడ్డివారిపల్లి సమీపంలో సువిశాలంగా ఉన్న స్వర్ణముఖినది నుంచి ఇటు రెడ్డివారిపల్లి, అటు నరశింగాపురం మీదుగా తిరుపతి నగరానికి ఇసుక యథేచ్ఛగా తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. నదీపరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమంగా తరలించరాదని ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఎద్దుల బండిలో, మనిషి మోతతో ఇసుక తరలించడానికి మాత్రమే అనుమతులు ఉన్నాయి. మరో వైపు రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖలు ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచినా ఇసుకాసురులతో లోపాయికారి ఒప్పందంతో కుదుర్చుకున్న కొందరు అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని నదీపరివాహక ప్రాంతాల రైతుల నుంచి సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అన్నదాతల్లో ఆందోళన

నదిలో ఇసుకను యంత్రాలతో తోడేయడంతో పరిసరాల ప్రాంతాల్లోని వ్యవసాయ బోరుబావులు, నేల బావుల్లో భూగర్భజలాలు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని, రాబోయే వేసవికాలంలో పంటలసాగు కష్టతరంగా ఉంటుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంగా రెవెన్యూ అధికారులను వివరణ కోరగా వాల్టా చట్టం మేరకు ఇప్పటివరకు ఎవరికీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇసుక దోపిడీని గుర్తించిన తక్షణమే తమ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపామన్నారు. అప్పటికే అక్కడి నుంచి వాహనాలు వెళ్లిపోయాయని వివరించారు. ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచుతామని, తరలించే వాహనాలను సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు వివరించారు.

విద్య నేర్చు.. ఆకతాయిల ఆటకట్టించు

కరాటే, తైక్వాండోలో ఆరితేరుతున్న విద్యార్థినులు

విద్యార్థినులను అభినందిస్తున్న మంత్రి లోకేశ్

మహిళలపై తరచూ అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వీయ రక్షణకు కరాటే, తైక్వాండో వంటి ఆత్మరక్షణ విద్యలు తప్పక నేర్చుకోవాలంటున్నారు శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు. శిక్షకులు సి.రమణన్ వద్ద వీరు ఈ విద్యలు నేర్చుకుంటున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మహిళా వర్సిటీకి వచ్చినపుడు విద్యార్థులు తైక్వాండో ప్రదర్శన చేశారు. దాంతో ఆయన వీరిని ప్రశంసించారు. **- న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ)**

కష్టమైనా ఇష్టంగా..

ప్రతిరోజూ ఉదయం శిక్షణకు హాజరవుతాను. మొదట్లో కష్టంగా అనిపించినా ఇష్టంగా నేర్చుకోవడంతో సులభమైంది. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో పాటు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కాంస్యం, జిల్లా స్థాయిలో రజత పతకం సాధించా. **- వి.రమ్యశ్రీ, ఐఎఫ్‌టీ విద్యార్థిని**

ప్రతి విద్యార్థిని నేర్చుకోవాలి

ప్రస్తుతం సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి విద్యార్థిని తైక్వాండో నేర్చుకుంటే మంచిది. ఏడాదిన్నరగా శిక్షణ తీసుకుంటున్నా. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు సాధించా. మొదట్లో చాలా కష్టంగా ఉండేది. ఆసక్తితో నేర్చుకోవడంతో ప్రస్తుతం ఇష్టంగా మారింది. వర్సిటీలో వర్సిటీలోని ప్రతి విద్యార్థి దీన్ని నేర్చుకోవాలి. **- కె.ఉమామహేశ్వరి, బీటెక్ ఈసీఈ విద్యార్థిని**

ఆయుధం చేతిలో ఉన్నట్లే

మహిళలకు ఆత్మరక్షణ విద్యలు చాలా అవసరం. ఇవి నేర్చుకుంటే ఆయుధం చేతిలో ఉన్నట్లే. ఎక్కడికైనా ధైర్యంగా వెళ్లిరావచ్చు. నేను నాలుగేళ్లుగా తైక్వాండోలో శిక్షణ తీసుకుంటున్నా. దీంతోపాటు పెన్‌కాక్ సిలాట్ విద్యలో కూడా రాణిస్తున్నా. జిల్లా, రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు, 2023లో కేరళలో జరిగిన సౌత్‌జోన్ పోటీల్లో బంగారు పతకం, జాతీయ స్థాయి పోటీలలో కాంస్యం సాధించా. **- కె.హర్షిత, ఎల్ఎల్‌బీ**

మానసికంగా దృఢంగా..

తైక్వాండో, కరాటే విద్యలు నేర్చుకుంటే శారీరకంగా దృఢంగా తయారవుతాం. తమను తాము రక్షించుకోవడానికి ఈ విద్యలు మహిళలకు ఒక ఆయుధంగా పని చేస్తాయి. అందుకే మా వర్సిటీలో తైక్వాండో నేర్పిస్తున్నారని తెలిసి 4 సంవత్సరాల క్రితం శిక్షణలో చేరాను. మా శిక్షకులు రమణన్ రోజూ ఉదయం 6 నుంచి 8.30 వరకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. **- కె.జ్యోతి, న్యాయ విద్యార్థిని**







శిరస్త్రాణం పెట్టుకోకుంటే లైసెన్స్ రద్దు

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న డీటీవో మురళీమోహన్

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: శిరస్త్రాణం లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేయడమే కాకుండా మూడునెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని డీటీవో మురళీమోహన్ హెచ్చరించారు. బుధవారం మంగళం రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఇప్పటికే ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శిరస్త్రాణం లేనివారికి పెట్రోల్ నింపకూడదనే నిబంధనలు కొనసాగుతున్నాయని చెప్పారు. మొదట అవగాహన కల్పిస్తున్నామని, తదనంతరం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆచార్య విద్యావతి, ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థినులు

మహిళా వర్సిటీలో ముగిసిన కార్యశాల

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఉమెన్ బయోటెక్ ఇంక్యుబేషన్ ఫెసిలిటీ(డబ్ల్యూబీఐఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి జరుగుతున్న కార్యశాల బుధవారం ముగిసింది. డబ్ల్యూబీఐఎఫ్ సంచాలకులు ఆచార్య విద్యావతి మాట్లాడుతూ పీఎం ఉష -మేరు పథకం కింద 6 పరికరాల వినియోగంపై విద్యార్థినులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. దీనివల్ల హెచ్‌పీఎల్‌సి, జీసీ-ఎంఎస్, ప్లాష్‌క్రోమటోగ్రఫీ వంటి ఆధునిక పరికరాలను తమ పరిశోధనలకు విద్యార్థినులు సులువుగా వినియోగించుకోవచ్చన్నారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులకు ధ్రువపత్రాలు అందజేశారు. రీసెర్చ్ అసిస్టెంట్ అమల, విద్యార్థినులు పాల్గొన్నారు.

పీఠాధిపతికి తితిదే చిన్నమర్యాద

ఆలయంలో శ్రీవిశ్వ వల్లభతీర్థ స్వామీజీ, తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు

తిరుమల, న్యూస్‌టుడే: ఉడిపి, శ్రీసోడే వదిరాజ మఠం పీఠాధిపతి శ్రీవిశ్వ వల్లభతీర్థ స్వామీజీకి బుధవారం తితిదే తరఫున చిన్నమర్యాద చేశారు. ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న స్వామీజీకి తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అర్చకులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. ఆలయ పేష్కార్ రామకృష్ణ, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావు, వీజీవో సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

పాకాల, న్యూస్‌టుడే: దామలచెరువు విద్యుత్తు ఉపకేంద్రంలో 5 మెగావాట్ల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు సందర్భంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని తిరుపతి గ్రామీణ ఈఈ చిన్నరెడ్డెప్ప తెలిపారు.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్స్) వారి కోర్టు: తిరుపతి

OEP.No.22/2024

O.S.No.536/2017

కె.నిర్మల ..వాది/DHR

V/s

జె.సుజల ..ప్రతివాది/JDR

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై కనిన కేసులో DHRకు రావలసిన డిక్రీ బాపత్తు వసూలు నిమిత్తం క్రింద కనిన JDR యొక్క స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలచినవారు 05-01-2026 తేదిన పై కోర్టులో ఉ॥ 10.30 గంటలకు హాజరై వేలము షరతులకు లోబడి పాడుకొనవచ్చును.

వేలము తేది: 05-01-2026

SCHEDULE

Chittoor District - Sri Balaji Registration District of Tirupati, Renigunta Sub-District and Mandal - Tukivakam Gram Panchayat - 12th ward Thukivakam rural residential area- No.20. Thukivakam village accounts Sy.No.756/1 and 757/2A- Plots laid by Sai Chaitanya Real Estate in Sai Sadhan, House site with the following boundaries and measurements: **East**-Site of plot nos. 110 and 109. **West**- 40 feet width road. **North**- Site of plot no.143, **South**- Site of plot no.141. In these boundaries site measuring East to West 60 feet or 18.300 mts, North to South 30 feet or 9.150 mts or 200 square yards.

D.Hr value of Rs. 15,00,000/-

Amins value of Rs. 18.50,000/-

Sub Registrar value of Rs.28,00,000/-

RAYAPANENI GAJENDRA, B.Com, B.L

P.SUJATH, M.A, LLM

D.V.L.DILLI DABU, B.Com, LLB

B.AKHILESH, BBM, MBA, LLB

ADVOCATES-TIRUPATI

Mobile No: 9490276001

తిరుపతి ప్రకాశం పార్కు వద్ద కూడలిలో బుధవారం ఉదయం పాఠశాలలకు వెళ్లే సమయంలో అడ్డదిడ్డంగా వస్తున్న వాహనాల కారణంగా ట్రాఫిక్ స్తంభించింది. శ్రీవారి భక్తులు, విద్యార్థులు, వివిధ పనులపై వెళ్లే స్థానికులు, ఉద్యోగులు అవస్థలు పడ్డారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయం, సాయంత్రం వదిలే సమయాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు. లక్ష్మీపురం కూడలి వద్ద పద్మావతిపురం వైపు వన్‌వేలో వెళ్తున్న వాహనచోదకుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. **-ఈనాడు, తిరుపతి**

నగరంలో ట్రాఫిక్ పద్మవ్యూహం

ఘనంగా పింఛనర్ల దినోత్సవం

తితిదే విశ్రాంత ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: స్థానిక అన్నమాచార్య కళామందిరంలో బుధవారం తితిదే విశ్రాంత ఉద్యోగులు 75 సంవత్సరాలు నిండిన 160 మందికి పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా దేవస్థానం విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. ■ **తిరుపతి(గాంధీ రోడ్డు):** ఆల్ ఇండియా పెన్షనర్ల వెల్ఫేర్ ఫెడరేషన్, తిరుపతి శాఖ ఆధ్వర్యంలో రైల్వే కాలనీలోని పెన్షనర్స్ హోమ్‌లో పెన్షనర్ల దినోత్సవం జరిగింది. గుంతకల్ డివిజనల్ కార్యదర్శి మస్తాన్ వల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలాజీ డివిజన్ సాధన సమితి సంస్థాగత అధిపతి కుప్పాల గిరిధర్ కుమార్ పెన్షనర్స్ హోమ్ అభివృద్ధికి రూ.25వేలు విరాళంగా అందజేశారు. తిరుపతి స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, కలదర్, పరమేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు. ■ **తిరుపతి(నేరవిభాగం):** స్థానిక ఎల్ఐసీ రోడ్డులోని సంఘం కార్యాలయంలో 75 ఏళ్లు దాటిన 35 మంది విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులను సత్కరించారు. ■ **పాకాల:** రైల్వే కమ్యూనిటీ హాల్‌లో పింఛనర్ల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక రైల్వే ఆసుపత్రి వైద్యాధికారి మహమ్మద్ షరీఫ్ హాజరయ్యారు.

ఏపీపీ నియామకం

శ్రీనివాసులు

తిరుపతి (లీగల్): తిరుపతిలోని 10వ అదనపు జిల్లా సెషన్సు కోర్టు నూతన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా(ఏపీపీ) తిరుపతి సీనియర్ న్యాయవాది గాలి శ్రీనివాసులుని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. మూడేళ్లపాటు తిరుపతిలోని పదో అదనపు జిల్లా సెషన్సు కోర్టులో పోలీసు కేసుల్లో ప్రాసిక్యూషన్ తరఫున వాదించనున్నారు. ఈయన గతంలో ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు.

భూమి సారవంతంతోనే మంచి దిగుబడి

వ్యవసాయం క్షేత్రంలో అధికారులు, రైతులు

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు నారావారిపల్లి క్లస్టర్లో శిక్షణ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు వందమంది రైతులకు ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను పంటను చూపుతూ డీపీఎం షణ్ముగం వివరించారు. భూమి సారవంతంతోనే మంచి దిగుబడి వస్తుందని చెప్పారు. అధికారులు పట్టాభిరెడ్డి, రామకృష్ణ, శ్రీదేవి రైతులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)

ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి,
అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వెనుక, యస్.వి.యూనివర్శిటీ, తిరుపతి, ఫోన్ నెం. : 93218 23026

లీజు పద్ధతిపై ప్రాంగణం కావలెను

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి బోడెవాండ్లపల్లి, తిరుపతి జిల్లా - 517194 నందు **1200 చ.అ.లు ± 10%** కార్పెట్ ఏరియా కలిగిన ఒక వాణిజ్య ఆవరణ లీజుపై కావలెను. గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండి, వెంటనే చేరుటకు అన్నివిధాల సిద్ధంగా ఉన్న ఆవరణకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తికలిగిన భూస్వాములు / భవన యజమానులు మా బ్యాంకు వెబ్ సైట్ **www.unionbankofindia.co.in** ఈ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ **www.eprocure.gov.in** తేదీ: **18-12-2025** నుండి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొనగలరు. బ్రోకర్లు / మధ్యవర్తుల నుండి వచ్చిన ఆఫర్లు పరిశీలించబడవు.
నిర్దేశిత నమూనాలో బిడ్లు సమర్పించుటకు చివరి తేది: **07-01-2026** సాయంత్రం **4.00** వరకు. స్వీకరించబడిన ఏదేని లేదా అన్ని బిడ్లు ఎటువంటి కారణం తెలుపకుండా తిరస్కరించుటకు బ్యాంకు వారు పూర్తి హక్కులు కలిగియున్నారు.

సం/- రీజనల్ హెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)

ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి,
అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వెనుక, యస్.వి.యూనివర్శిటీ, తిరుపతి, ఫోన్ నెం. : 93218 23026

లీజు పద్ధతిపై ప్రాంగణం కావలెను

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి రంగంపేట నుండి చెర్లోపల్లి మధ్యలో, తిరుపతి జిల్లా - 517102 నందు **1200 చ.అ.లు ± 10%** కార్పెట్ ఏరియా కలిగిన ఒక వాణిజ్య ఆవరణ లీజుపై కావలెను. గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండి, వెంటనే చేరుటకు అన్నివిధాల సిద్ధంగా ఉన్న ఆవరణకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తికలిగిన భూస్వాములు / భవన యజమానులు మా బ్యాంకు వెబ్ సైట్ **www.unionbankofindia.co.in** ఈ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ **www.eprocure.gov.in** తేదీ: **18-12-2025** నుండి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొనగలరు. బ్రోకర్లు / మధ్యవర్తుల నుండి వచ్చిన ఆఫర్లు పరిశీలించబడవు.
నిర్దేశిత నమూనాలో బిడ్లు సమర్పించుటకు చివరి తేది: **07-01-2026** సాయంత్రం **4.00** వరకు. స్వీకరించబడిన ఏదేని లేదా అన్ని బిడ్లు ఎటువంటి కారణం తెలుపకుండా తిరస్కరించుటకు బ్యాంకు వారు పూర్తి హక్కులు కలిగియున్నారు.

సం/- రీజనల్ హెడ్

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా!

మా బ్యాంకు నందు గునిపాటి వెంకట లక్ష్మమ్మ, భర్త గునిపాటి కేశవులు, D.No. 1, R.R.Centre-1, Mangampeta, Annamayya Dist. అను వారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖాయుంచి ఋణము పొందుటకు దస్తావేజులు సమర్పించి యున్నారు. సదరు పత్రములలో ఒరిజినల్ పత్రము తేదీ : 16.10.1986, నెం. 6189/1986 అను పత్రము దారిపోయినది. సదరు పత్రము గురించి ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్ నందు 11.12.2025వ తేదీ ఫిర్యాదు చేయగా సదరు పత్రము దొరకలేదని 13.12.2025న ది స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్ వారు నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ జారీ చేసియున్నారు. సదరు పత్రము ద్వారా గునిపాటి వెంకట లక్ష్మమ్మ, భర్త గునిపాటి కేశవులు అనువారు దస్తావేజు నెం. 6189/1986 నకలు కాపీ యుంచి ఋణము పొందుతున్నారు. సదరు నకలు కాపీ తీసుకొని లోను మంజూరు చేయుటలో ఎవ్వరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులలోగా క్రింది అడ్రస్సుకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Tirupati District, Tirupati Registration District, Renigunta Sub-District, Tirupati Rural Mandal, No.11, Tiruchanuru Group and Tiruchanuru Village Accounts, Ward No. 14, Padamavathipuram Residential Area, an extent of Ac.3.00 cents out of Ac.6.05 cents in Survey No.232 in that the property approved by TUDA, Tirupati in D.Dis. No.732/G1/1986, Dt.28.08.1986 in that the Plot No.6 the site measuring East to West 45 feet or 13.725 mtrs and North to South 80 feet or 24.400 mtrs admeasuring 3600 sq.feet or 400 sq.yards of site along with RCC Building bearing Door No.6-56 along with assessment No.1133 is within the following boundaries. **East:** Plot No.7 site, **West:** Plot No.3 site, **North:** 33 feet wide road, **South:** Plot No.5 belongs to Pamula Lakshmamma.

The Branch Manager
UNION BANK OF INDIA
Balaji Nagar Branch, Tirupati, Ph: 8125936977

Sd/- J.YASODARA VARMA,
B.A, LL.B.,
Advocate, TIRUPATI, Cell: 9177154117

HAPPY
Birthday
JB
SRINIVAS
ANNA
ఆర్. మునిరామయ్య
మాజీ డైరెక్టర్
తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్
చక్రి రాయల్

Happy Birthday
JB
SRINIVAS
Prop. JB ENCLAVE, Tirupati
Anna
షేక్ అజ్గర్ అలీ
షేక్ కాలేషా
షేక్ హుస్సేన్ షరీఫ్, మేనేజింగ్ డైరెక్టర్,
VGAINT ENTERPRISES Pvt. Ltd.,
బైరాగిపట్టెడ, తిరుపతి

HAPPY
Birthday
JB శ్రీనివాస్ గారు
ప్రొప్రయిటర్, జె.బి.ఎన్‌క్లేవ్, తిరుపతి
టిడిపి సీనియర్ నాయకులు
అభిమానం ఆయన అభిమతం.. మనస్సు విప్పి
మాట్లాడే సంస్కారం... ఆపదలో అపన్న హస్తం అందించే
మా ఆత్మీయ మిత్రులు శ్రీ జె.బి.శ్రీనివాస్ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో
జరుపుకోవాలని కోరుకుంటూ... మీ..
అమిలినేని మధు
TNTUC రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ
Ex-MPTC, వేమూరు, తిరుపతి రూరల్
జిల్లా MPTCల సంఘం మాజీ ఉపాధ్యక్షులు
చెరుకూరి మధుశేఖర్
మల్లంగుంట సింగిల్ విండో చైర్మన్,
తిరుపతి రూరల్ మం.,
తిరుచానూరు టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి,
వైకుంఠం శ్రీధర్ నాయుడు
ప్రొప్రయిటర్, శ్రీనివాస స్టోన్ క్రషర్స్
టిడిపి సీనియర్ నాయకులు, చెర్లోపల్లి

JB
Anna
HAPPY
BIRTHDAY
BOSS
జె.బి. శ్రీనివాస్ అన్న గారికి
జన్మదిన శుభాకాంక్షలు

Happy Birthday
JB Srinivas Anna
దామా శ్రీనివాసులు
తిరుమల
కె.చలపతి
తిరుమల

HAPPY
BIRTHDAY
JB
Srinivas Anna
రఘురాం
రమేష్
గోవింద్
సెల్వం
రాజు
రెడ్డెప్ప


మా అన్నయ్య
JB శ్రీనివాస్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
చొక్కా హరి క్రిష్ణ
ASHA PRABHA BUILDERS & DEVELOPERS
DIVI CONSTRUCTIONS

HAPPY
Birthday
JB
SRINIVAS
Prop. JB ENCLAVE, Tirupati
Anna
మీ... తమ్ముడు
డా॥ రమేష్ కాపిరెడ్డి
MS, FMAS, FAIS, FIAGES,
FALS (Bariatric Surgery)
KR HOSPITAL
TML Bypass Road, TIRUPATI

పన్నెండో పీఆర్సీ వెంటనే ప్రకటించాలి

పాకాల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీని ప్రకటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) జాతీయ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్వీఎన్ పాఠశాలలో జిల్లా సంఘ అధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు జ్యోతిప్రసాద్, జయబాల, ఆదికేశవులు, తులసీరాం, కృష్ణమూర్తి, వెంకటాచలం, వెంకటస్వామి, బంగారురాజు పాల్గొన్నారు.

రైల్వే వంతెనల డిజైన్లు సరిదిద్దండి

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: తిరుపతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నిర్మించిన రైల్వే వంతెనల్లో చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోయి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని ఎంపీ గురుమూర్తి బుధవారం పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించారు. ఇది వంతెనల నిర్మాణ డిజైన్లలో లోపంగా తెలుస్తోందని, డిజైన్లను సరిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

యువజనోత్సవాలకు విద్యార్థినుల ఎంపిక

ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవితో విద్యార్థినులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: సెట్విన్ ఆధ్వర్యంలో ఈ నెల 18-20 వరకు విజయవాడలోని కేఎల్ వర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఎంపికైన 10 మంది విద్యార్థినుల బృందం బుధవారం యువజనోత్సవాలకు బయలుదేరి వెళ్లింది. ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి మాట్లాడుతూ యువజనోత్సవ పోటీల్లో తమ కళాశాల విద్యార్థినులు అహోబిల నరసింహస్వామి జానపద నృత్యాన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

స్కిల్ ఇండియా పోటీలకు..

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీలలో శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన స్కిల్ ఇండియా పోటీలకు కళాశాలకు చెందిన 9 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. బుధవారం విద్యార్థినులను ప్రిన్సిపల్ నారాయణమ్మ అభినందించారు. ఈ నెల 19న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఈ విద్యార్థినులు పాల్గొననున్నారని ప్రిన్సిపల్ తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కో-ఆర్డినేటర్ దీప, విద్యార్థినులు పాల్గొన్నారు.

స్విమ్స్ ప్రాంగణంలో ఆమ్లెట్లు

క్యాంటీన్‌గా మారిన పీజీ హాస్టల్ మెస్

మెస్‌లో ఫ్రైడ్ రైస్, ఆమ్లెట్ వేస్తున్న కార్మికులు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ రెసిడెంట్ హాస్టల్(పీజీ) మెస్ క్యాంటీన్‌గా మారింది. విద్యార్థులకు భోజనాలు మాత్రమే అందించాల్సి ఉండగా.. ప్రత్యేక కౌంటర్ ఓపెన్ చేసి అడిగి ఆహార పదార్థాలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అంతటితో ఆగక తితిదే ఆధ్వర్యంలో నడిచే స్విమ్స్ యూనివర్సిటీలో కోడిగుడ్డు ఆమ్లెట్లు వేస్తూ అపవిత్రం చేస్తున్నారు. ఇంత జరుగుతుంటే పీజీ వైద్యుల అసోసియేషన్‌కు ఇచ్చేశాం.. మాకేమీ సంబంధం లేదనేలా ఉంది యాజమాన్యం తీరు.

షెడ్డు వేసుకుని.. కౌంటర్ తెరిచి

స్విమ్స్ పీజీ మహిళా విద్యార్థుల నిమిత్తం శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల సమీపంలో రెసిడెంట్ హాస్టల్ కొనసాగుతోంది. అందులోని విద్యార్థుల భోజన వసతి కోసం మెస్‌ను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓ కాంట్రాక్టర్‌కు ఉచిత అద్దెతో భోజన తయారీ బాధ్యత అప్పగించారు. హాస్టల్ వెనుక భాగంలో షెడ్డు వేసుకుని ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. ఫ్రైడ్ రైస్, ఆమ్లెట్లు వేసేందుకు ప్రత్యేక స్టాల్స్ పెట్టారు. వాటిని విక్రయించేందుకు బిల్లింగ్ కౌంటర్ తెరిచారు. పీజీ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాల్సి ఉండగా విక్రయాలు సాగిస్తున్నారు. తితిదే ఆధ్వర్యంలోని ప్రాంగణాల్లో మాంసాహారం నిషేధం ఉంది. కొంతకాలంగా బహిరంగంగా విక్రయిస్తుంటే ఎవరూ పట్టించుకోవడం లేదు.

★ ఈ విషయంగా స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వీ కుమార్‌ను సంప్రదించగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

మంత్రి సవిత

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని రాష్ట్ర మంత్రి సవిత, సినీ నటులు స్వాతి దీక్షిత్, ప్రణవి మనుకొండ తదితరులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ చినబాబు అన్నారు. షాందాషాని ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో తిరుపతికి చెందిన సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం కమ్మకండ్రిగ చేకూరు నాగమనాయుడు ఎర్రమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణగా అందించారు. ఎంఈవోలు మార్కొండయ్య నాయుడు, జయవేలు, హెచ్ఎం సునీత, తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

మహిళా సాధికారతతో గ్రామాభివృద్ధి

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: మహిళా సాధికారతతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విజన్ మాడ్యూల్-2పై పది మండలాల ఏపీఎంలు, సీసీలు, అకౌంటెంట్లు, మండల సమాఖ్యల ఈసీ సభ్యులకు శిక్షణ నిర్వహించారు.

ఉన్నతాధికారులు న్యాయం చేయాలి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలం గాంధీపురం పంచాయతీలో కొనుగోలు చేసిన ప్లాట్లపై దౌర్జన్యం చేస్తున్నారని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సీపీఎం తిరుపతి కార్యదర్శి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్లో ఆయన మాట్లాడారు. కోడూరుకు చెందిన రామసుబ్బారెడ్డి కొందరు ఆకతాయిలను తీసుకువచ్చి ప్లాట్లను అక్రమంగా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

యూట్యూబ్ ఛానల్‌పై చర్యలు తీసుకోండి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: అసభ్యకర పోస్టులు పెట్టి డబ్బు డిమాండ్ చేస్తున్న మార్క్ టీవీ(యూట్యూబ్ ఛానల్) యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం, తూర్పు సీఐ శ్రీనివాసులకు ఫిర్యాదు అందజేసి ఆ టీవీ ఛానల్‌ను మూసివేయాలని కోరారు.

ప్రతి మహిళా అభ్యున్నతి చెందాలి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయంగా పనిచేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం మండల వెలుగు కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘ సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ చినబాబు, సింగిల్‌విండో ఛైర్మన్ జనార్దన్ చౌదరి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన మేళా

చంద్రగిరి: పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి విద్యార్థుల విజ్ఞానమేళా ఆకట్టుకుంది. విద్యార్థులు రూపొందించిన వివిధ విజ్ఞాన ప్రదర్శనలను ఎంఈవోలు లలితకుమారి, భాస్కర్‌బాబు పరిశీలించి అభినందించారు.

పాకాల, న్యూస్‌టుడే: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈవో బాబ్జీ పరిశీలించారు.

ఇంటికి తాళం.. అక్కడే అంత్యక్రియలు

ఇంటి వద్ద మృతదేహంతో కుటుంబ సభ్యులు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఎస్టీవీ నగర్ హరిజనవాడలో విషాద ఘటన చోటుచేసుకుంది. కాలనీలో నివాసం ఉంటున్న మల్లారపు నాగయ్య ది తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో ఇంటి రుణం తీసుకున్నారు. దశల వారీగా రుణాన్ని చెల్లిస్తూ వచ్చినప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా వడ్డీ పెరిగి రుణ భారం అధికమైంది. బ్యాంకు అధికారులు పలుమార్లు ఇంటి వద్దకు వచ్చి రుణం చెల్లించాలంటూ ఒత్తిడి చేశారు. రెండు నెలల క్రితం అప్పు చేసి రూ.లక్ష చెల్లించినా, బ్యాంకు అధికారులు ఇంటిని వేలంలో చేర్చారు. అనంతరం తాళం వేసినట్లు కుటుంబ సభ్యులు వాపోయారు. నలుగురు ఆడపిల్లలతో ఉన్న కుటుంబాన్ని అద్దె ఇంటికి మార్చాల్సి వచ్చింది. సొంత ఇంటికి తాళం వేయడాన్ని భరించలేక నాగయ్య తీవ్ర ఆవేదనకు గురై, బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు భార్య రమణమ్మ తెలిపారు. తాళం వేసిన ఇంటి వద్దే అంత్యక్రియలు నిర్వహించారు.

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

సమస్య పరిష్కారమయ్యే వరకు వెంటపడండి: ఎమ్మెల్యే ఆదిమూలం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: ప్రజలు తమ సమస్యలపై నేతలు, అధికారులకు అర్జీలివ్వడంతో సరిపెట్టవద్దని, అవి పరిష్కారమయ్యే వరకు వెంటపడాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. స్థానిక మండల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు శాశ్వతం కాదని, ప్రజలే గ్రామాభివృద్ధితో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు ఆయుధంలా వినియోగించుకోవాలన్నారు. ప్రజల నుంచి 73 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్‌రఫీ, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్డీ రవిశంకర్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సుమాంజలి పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న బొజ్జల బృందమ్మ, తెదేపా నాయకులు

ఏర్పేడు, శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలం వికృతమాలలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ బుధవారం భూమిపూజ చేశారు. టీసీఎల్ పరిశ్రమ కూడలి నుంచి గ్రామంలోని శ్రీసంతాన సంపద వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు రూ.27లక్షలతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు నాగరాజునాయుడు, హేమాక్షి, ఏఎంసీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు, ధనంజయులనాయుడు, బాలాజీనాయుడు, గుడిమల్లం ఆలయ ఛైర్మన్ గిరినాయుడు, బాబునాయుడు, మోహన్‌నాయుడు పాల్గొన్నారు. ● పట్టణంలోని పలువురు బాధిత కుటుంబాలకు సహాయనిధి చెక్కులను బృందమ్మ అందజేశారు.

● **గోడపత్రికల ఆవిష్కరణ:** ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరుగనున్న హజరత్ జుంలేషా పీర్ దర్గా ఉరుసు ఉత్సవాల గోడపత్రికలను బృందమ్మ ఆవిష్కరించారు.

ప్రతిభ చాటి.. ప్రశంసలు పొంది

'ఈనాడు-ఈటీవీ' క్విజ్ పోటీల విజేతలతో పురపాలిక పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: స్థానిక భాస్కరపేట పురపాలిక ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' సంయుక్త ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో బుధవారం జరిపిన పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలకు చెందిన సాయిపావని, విష్ణు, బద్రిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సుహాసిని బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

చర్చి భూమిలో ఇసుక తోడేళ్లు!

● వైకాపా నేతల దందాకు కూటమి నాయకుల సహకారం

చర్చి భూమిలో ఇసుక తవ్వేసిన దృశ్యం

నిఘా

రేణిగుంట, న్యూస్‌టుడే: చర్చికి సంబంధించిన భూముల్లో ఇసుకను కొందరు అక్రమార్కులు ఇష్టానుసారం తవ్వేసి విక్రయిస్తున్నారు. చర్చి సంఘం ఫిర్యాదు చేసినా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

రేణిగుంట మండలం జీవగ్రామ్‌లోని సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చి (ఎస్‌ఏఎల్‌సీ)కి భూములు ఉన్నాయి. జీవగ్రామ్ శివారు రైలు పట్టాల సమీపంలోని భూముల్లో నాణ్యమైన ఇసుక లభిస్తుంది. చాలా ఏళ్లుగా పచ్చని చెట్లతో ఉండే ఈ ప్రాంతంపై వైకాపా ప్రభుత్వంలో కొందరి కన్ను పడింది. అప్పట్నుంచే ఇసుక తవ్వకాల చేపట్టి సంపాదించుకున్నారు. స్థానికులు అడ్డుకోవడంతో కొన్నాళ్లు తవ్వకాలు ఆగిపోయాయి. ఇటీవలే కాలంలో ఆ పార్టీకి చెందిన నాయకులు కొందరు.. కూటమి నాయకుల సహకారంతో తిరిగి తవ్వకాలు చేపట్టారు. రాత్రుల్లో ఇష్టానుసారం తవ్వేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

అధికారుల మౌనంపై విమర్శలు

గతంలో ఈ ఘటనపై స్థానికులు పలుమార్లు గాజులమండ్యం పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. నాడు అధికారంలో ఉన్న వైకాపా నేతలు చెప్పినట్లు విన్న అధికారులు.. ప్రభుత్వం మారినా స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పరిశీలించారు.. వదిలేశారు..

స్థానికులు ఇటీవల పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో గాజులమండ్యం పోలీసులు.. రెవెన్యూ అధికారులతో కలిసి ఇక్కడ పరిశీలించారు. తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ తర్వాత పట్టించుకోలేదు. ఈ అంశంపై తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఇక్కడ తవ్వకాలను పరిశీలించామని, ట్రెంచ్ కొట్టిస్తామని తెలిపారు.

పిచ్చాటూరు తెదేపా అధ్యక్షుడిగా దొరవేలురెడ్డి

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పిచ్చాటూరు గ్రామ తెదేపా అధ్యక్షుడిగా దొరవేలురెడ్డి, ఉపాధ్యక్షుడిగా వేదమాణిక్యంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ పరిశీలకుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ ఎన్నికలు నిర్వహించారు. ఎంపికైన సభ్యులను ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, అరణియార్ ఆయకట్టు ఛైర్మన్ రవిరెడ్డి, నేతలు వాసురెడ్డి, భక్తారెడ్డి, సెల్వం తదితరులు అభినందించారు.

బాధిత రైతులకు అందని పరిహారం

సమావేశంలో మాట్లాడుతున్న రామానాయుడు

శ్రీకాళహస్తి: ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందకపోవడం శోచనీయమని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో శ్రీకాళహస్తి, సత్యవేడు రైతు సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. నకిలీ విత్తనాలతో మోసాలకు గురవుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా సమన్వయకర్త సుధాకర్‌రెడ్డి, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శులు గురవయ్య, చిన్నిరాజ్, మునస్వామి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: టీపీకోటలో పైపులైను దెబ్బతిని నీరు వృథా అవుతోంది. **- అక్బర్‌బాషా**

సమాధానం: పైపులైన్లకు మరమ్మతులు చేయిస్తాం.

- సక్కుబాయి, టీపీకోట సర్పంచి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: కైలాసగిరి కాలనీలో మురుగు రోడ్లపైకి వస్తోంది. **- నాగరాజు**

సమాధానం: సమస్య పరిష్కరిస్తాం.

- మోతీలాల్, పారిశుద్ధ్య విభాగాధికారి

ప్రమాదకర దిమ్మె తొలగింపు

స్పందనకు వందనం

శ్రీకాళహస్తి: రామసేతు వంతెన సమీపంలో నడిరోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న దిమ్మెను పురపాలిక అధికారులు తొలగించారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో సోమవారం కథనం ప్రచురితం కావడంతో పారిశుద్ధ్య విభాగాధికారి దామోదరం యంత్రంతో తొలగించారు.

జిల్లా తెదేపా సీనియర్ నేత మృతి

గుణవంతరావు (పాత చిత్రం)

నారాయణవనం: కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా తెదేపా సీనియర్ నేత, సింగిరికోన లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఛైర్మన్ పి.గుణవంతరావు (72) స్వగ్రామం నాగిలేరులోని నివాసంలో బుధవారం సాయంత్రం మృతి చెందారు. తెదేపా ఆవిర్భావం నుంచి కొనసాగుతున్న ఆయన గతంలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు, మండల తెదేపా అధ్యక్షుడు గిరిబాబు తెలిపారు.

వెంపల్ల చిన్నయ్య, చెంగయ్య, శ్యాంసుందరం, మోతీలాల్

ఎస్టీయూ జిల్లా కార్యవర్గంలో నలుగురికి చోటు

వరదయ్యపాళెం: రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) జిల్లా కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా వెంపల్ల చిన్నయ్య, సంయుక్త అధ్యక్షుడిగా చెంగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్యాంసుందర్, ఆర్థిక కమిటీ సభ్యుడిగా మోతీలాల్ ఎన్నికయ్యారని మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీనివాసులు, సూరిబాబు తెలిపారు. వీరిని మండల ఎస్టీయూ నాయకులు అభినందించారు.

పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలి.. రేణిగుంట, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని రైల్వే పింఛనుదారుల సంఘం రేణిగుంట బ్రాంచి కార్యదర్శి జయంత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఏఐఆర్ఆర్ఎఫ్ పిలుపు మేరకు.. బుధవారం స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో బ్రాంచి ఛైర్మన్ హసన్‌సాహెబ్, సహాయ కార్యదర్శులు రాజేంద్రన్, భూషణమణి పాల్గొన్నారు.

పేరుకే జాతీయ రహదారి

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పిచ్చాటూరు మండలం రామగిరి వద్ద తిరుపతి-చెన్నై జాతీయ రహదారి పరిస్థితి దయనీయంగా మారింది. పుత్తూరు నుంచి ఊత్తుకోట వరకు 42 కి.మీ.ల నిడివి గల ఈ రహదారి గుంతలమయంగా కాగా.. రామగిరి వద్ద మరింత అధ్వానంగా తయారైంది. తారుజాడలు లేకుండా కొన్ని ప్రాంతాల్లో మట్టితో నిండిపోయింది. పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో వాహన చోదకులకు నిత్యం ప్రమాదాలతో సహవాసం తప్పడం లేదు.

క్రికెట్ పోటీల్లో కేవీబీపురం సత్తా

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న డివిజనల్ స్థాయి ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో బుధవారం కేవీబీపురం మండల జట్టు క్రికెట్‌లో విజేతగా నిలిచింది. జట్టు క్రీడాకారులను ఆ మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్‌లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గోపి, ఆనంద్‌బాబు, మురళి, సురేష్, రమేష్‌రెడ్డి, వెంకటముని, కిరణ్, హేమకుమార్, పి.వి.రమణ పాల్గొన్నారు.

గెలుపొందిన కేవీబీపురం మండల ఉపాధ్యాయులు

ఏర్పేడు: ప్రయోగాలు పరిశీలిస్తున్న ఎంఈవో-2 దయాకర్, ఉపాధ్యాయులు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టులు

శ్రీకాళహస్తి, ఏర్పేడు, సత్యవేడు, న్యూస్‌టుడే: మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శనల్లో విద్యార్థులు తమ ప్రాజెక్టులతో అలరించారు. బుధవారం శ్రీకాళహస్తి, ఏర్పేడు, సత్యవేడుల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో బాలలు తమ ఆలోచనల నుంచి వచ్చిన ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శించారు. ● ఏర్పేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రదర్శనను ఎంఈవో-2 దయాకర్, ప్రధానోపాధ్యాయురాలు మునిలక్ష్మి, మోహన్‌బాబు, ఉపాధ్యాయులు తిలకించారు. ● సత్యవేడు బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రారంభించారు.

బస్సు షెల్టర్ తొలగింపుపై మహిళల నిరసన

నారాయణవనం : నారాయణవనంలో చావడి వద్ద బస్సు షెల్టర్‌ను తొలిగించి అంబేడ్కర్ విగ్రహాన్ని పెట్టడాన్ని ఖండిస్తూ స్థానిక మహిళలు బుధవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. బస్సు షెల్టర్‌ను తొలగించడంతో బస్సు, ఆటోల కోసం ఎదురుచూసే మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, కల్యాణ వెంకన్న భక్తులు ఇబ్బంది పడతారన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా షెల్టర్ తొలగించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. వారంలోగా పూర్తి స్థాయి విచారణ చేపడతామని ఆర్డీవో భానుప్రకాష్ హామీ ఇవ్వడంతో వారు నిరసన విరమించారు.

(c) eenadu

గూడూరు
•గూడూరు •వెంకటగిరి •సూళ్లూరుపేట

రేపు ప్రజా దర్బార్

తడ: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శేఖర్ నాయక్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందించి పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు.

'బెల్టు షాపులు తొలగించండి'

నాయుడుపేట, న్యూస్‌టుడే: గ్రామంలోని అనధికార బెల్టు షాపులను తొలగించాలంటూ బుధవారం కోనేటిరాజుపాళెం గ్రామస్థులు ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చి సీఐ అరుణకుమారికి ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా గ్రామంలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సత్యంరాజు, అశ్వర్‌రాజు, చంద్రరాజు, గురుప్రసాద్, మణెమ్మ, మస్తాన్ పాల్గొన్నారు.

పది ఫలితాలపై దృష్టి

వెంకటగిరి, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలపై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని డిప్యూటీ డీఈవో సత్యకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్సీఎం, జడ్పీ బాలికోన్నత పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ ఎంత వరకు పూర్తయిందో అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: మండలంలోని కోటపోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి బోధన స్థాయి, విద్యార్థుల్లో క్రమశిక్షణ, మౌలిక వసతుల గురించి సమీక్షించారు. అనంతరం పాఠశాలలో ఉన్న సైన్స్ ల్యాబ్, గ్రంథాలయాన్ని సందర్శించి, విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. సీఐ మురళీకృష్ణ, తిరుమూరు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

'విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటాం'

డాక్టర్ జనార్దన్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటామని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో పెన్షనర్ల దినోత్సవాన్ని, విశ్రాంత ఉద్యోగుల సన్మాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి రూ. 11. 36 కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే సునీల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. **గూడూరు పట్టణం:** చిల్లకూరు మండలం తూర్పుకనుపూరు ముత్యాలమ్మ ఆలయంలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు బుధవారం సీపీఎం నాయకులు వినతిపత్రం అందించారు. ఈవో దురుసుగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు.

కార్మికశాఖ అధికారుల దాడులు

కోట, న్యూస్‌టుడే: కోటలో బుధవారం బాలలతో పనులు చేయిస్తున్న దుకాణాలపై కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ సురేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పలు దుకాణాల్లో బాలకార్మికులను గుర్తించి యజమానులపై కేసులు నమోదు చేశారు.

తుమ్మూరులో వైద్య సిబ్బంది పరిశీలన

నాయుడుపేట పట్టణం: తుమ్మూరులో బుధవారం స్థానిక పీహెచ్‌సీ వైద్యులు లీలాకృష్ణ, వైద్య సిబ్బంది చేరుకొని పరిశీలించారు. స్థానిక పార్థసారధి(48) అనే ఆదర్శ రైతు జ్వరంతో మృతి చెందడంతో వైద్య సిబ్బంది పరిశుభ్రత చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి కారణాలు తెలుసుకున్నారు. వైద్యులు న్యూస్‌టుడేతో మాట్లాడుతూ ఊపిరితిత్తుల నుంచి రక్తం కారడంతో మృతి చెందారని రిపోర్టుల్లో ఉందని చెప్పారు.

స్క్రబ్‌టైఫస్‌పై భయాందోళన వద్దు

ముఖాముఖి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు సోకకుండా ఆరోగ్యంగా జీవనం సాగిస్తామని నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ పి. ఎస్. అమర్‌నాథ్ పేర్కొన్నారు. బుధవారం ఈనాడుతో ముఖాముఖిలో ఆరోగ్య సూచనలు వెల్లడించారు.

అమర్‌నాథ్

ప్రశ్న: జ్వరాలు సోకి కొందరు నడి వయసులో ప్రాణాలు విడుస్తున్నారు. ప్రధాన కారణం?

జవాబు: తాజాగా స్క్రబ్ టైఫస్‌తో కొందరు ఇబ్బంది పడుతున్నారు. నాలుగు రోజుల పాటు జ్వరం, తల నొప్పి, దగ్గు, జలుబు ఉంటాయి. జ్వరం తగ్గదు. శరీరంలో కురుపులు, పుండ్లు ఏర్పడతాయి. న్యుమోనియా, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలకు సోకి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్డీకే కిట్‌తో సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోనూ పరీక్షలు చేస్తారు. అనుమానం వస్తే తిరుపతి ఆసుపత్రికి పంపి ఎలీసా పరీక్షలు చేసి వ్యాధిని నిర్ధారిస్తారు. పొదలు, చెట్లు, గడ్డి పెరిగే ప్రాంతాల్లో పని చేసే వారికి ఎక్కువగా సోకే అవకాశం ఉంది.

ప్రశ్న: డెంగీ కేసులు వస్తున్నాయి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?

జవాబు: కొబ్బరి బొండాలు, ఆరుబయట ఉన్న వస్తువుల్లో నీరు నిల్వ చేరి దోమలు పెరుగుతాయి. పగటిపూట ఎడిస్ ఈజిప్టి అనే దోమ కుట్టడంతో డెంగ్యూ వస్తోంది. జ్వరం మూడు రోజులు ఉంటుంది. కళ్లు, తలనొప్పి, నీరసం, ఆయాసం ఉండి 80 శాతం మందికి మొదటి దశలోనే తగ్గిపోతుంది. తర్వాత దశలో రెండోసారి జ్వరం వచ్చి కడుపునొప్పి, వాంతులు, ఆయాసం, నీరసం, రక్తం తగ్గుతుంది. ఈ దశలోనే రక్తకణాలు పడిపోతాయి. నిర్లక్ష్యం చేస్తే మూడో దశలో బీపీ హెచ్చుతగ్గులై ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది.

ప్రశ్న: రోగులకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి?

జవాబు: రోజుకు 350 - 400 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. 8 మంది వైద్యులు ఉన్నారు. ఒకరిని నియమించాల్సి ఉంది. చిన్నపిల్లలు, గైనకాలజిస్టు, దంత వైద్యులు అందుబాటులో ఉన్నారు. రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం. రక్త పరీక్షల వివరాలు 24 గంటల్లోపు తెలుపుతున్నాం. ఎక్స్‌రే సాయంత్రం లోపు ఇస్తున్నాం. తొందరలోనే తనిఖీల కమిటీ బృందం పరిశీలించి ధ్రువీకరణ పత్రం పొందేందుకు ప్రయత్నిస్తున్నాం.

ప్రశ్న: చిన్నారులు, రోగులకు ఆక్సిజన్ ప్లాంట్ అందుబాటులో ఉందా?

జవాబు: కొత్త భవనంలోకి వచ్చాక ఆక్సిజన్ ప్లాంట్ అందుబాటులో లేదు. ఇక్కడికి మార్పు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. బెడ్‌లు, ఎక్స్‌రే ప్లాంట్, వస్తుసామగ్రి ఉన్నాయి. చుట్టూ ప్రహరీ, రోగులకు కుర్చీలు అమర్చుతాం.

ఊసుగుంటపాలెం వద్ద డంప్ చేసి తరలించిన ఇసుక గుట్టలు

పగలు ఒకచోట చేర్చి.. రాత్రి తరలించి

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఇసుక ఉచితం చేసింది. కొందరు అక్రమార్కులు ఇదే అదనుగా పగలు ఉచితం పేరుతో ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో ఓ చోటుకు చేర్చి రాత్రి అయితే చాలు లారీల సాయంతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న పరిస్థితి గూడూరు నియోజకవర్గంలో నెలకొంది. గత కొద్దిరోజులుగా ఇసుక అక్రమ రవాణా నియోజకవర్గంలో జోరందుకుంది. అయినా అధికార యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తోంది. పేదలకు ఉచిత ఇసుక భారంగా మారింది. దూరాన్ని బట్టి ట్రాక్టర్ ఇసుకు రూ.3 వేల వరకు పలుకుతోంది. దీంతో పేదలు పక్కా గృహాలు నిర్మించుకోలేని పరిస్థితి. నియోజకవర్గంలోని గూడూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది.

సీనియర్ పెన్షనర్ల నిరసన

నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

సూళ్లూరుపేట (గ్రామీణం), న్యూస్‌టుడే: పట్టణంలో షార్ సర్కిల్ వద్ద బుధవారం 8 వ సెంట్రల్ పే కమిషన్ రిఫరెన్స్ టర్మ్స్‌పై సీనియర్ పెన్షనర్లు ఆందోళన చేశారు. దేశ రక్షణ, విద్య, ఆరోగ్యం తదితర రంగాల్లో జీవితాంతం సేవ చేసిన తమకు డియర్‌నెస్ అలవెన్స్ ఇవ్వాలన్న స్పష్టత ఇవ్వాలని కోరారు. 8 వ సెంట్రల్ పే కమిషన్ రిఫరెన్స్ టర్మ్స్ సవరించి పదవీ విరమణ తేదీతో సంబంధం లేకుండా పెన్షనర్లను సమానంగా చేర్చాలని డిమాండ్ చేశారు.

గణిత ఫోరం అధ్యక్షుడి ఎన్నిక

భాస్కర్‌రెడ్డి

వెంకటగిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షుడిగా గంగలపూడి భాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు. సోమసాగరంలోని జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న భాస్కర్‌రెడ్డిని సోమవారం విజయవాడలో నిర్వహించిన జిల్లా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. గతంలో భాస్కర్‌రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

మెరుగైన వసతులు కల్పిస్తాం

కోట: పటిష్ఠ ఆసుపత్రులకు మెరుగైన వసతులు కల్పిస్తామని, అవసరమైన చోట నూతన భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని పటుసందర్శక శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. ప్రాంతీయ వైద్యశాలలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. కోట, కొత్తపాళెం, చెందోడు ఆసుపత్రుల భవనాలు దెబ్బతినడంతో నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు.

డక్కిలి క్రికెట్ జట్టు గెలుపు

డక్కిలి: గూడూరులో నిర్వహించిన డివిజన్ స్థాయి క్రికెట్ పోటీల్లో డక్కిలి జట్టు చిల్లకూరుపై విజయం సాధించి జిల్లాస్థాయిలో నాలుగు డివిజన్ల సరసన పోటీకి అర్హత సాధించింది. జట్టులో ఎంఈవో- 2 డాక్టర్ జగదీష్‌తో పాటు ప్రసాద్, వెంకటేశ్వర్లు, సుధాకర్, శివరాజ, ప్రసన్నకుమార్, కోటేశ్వరరావు, సుబ్బరాజ, శివయ్య, నరసింహ, సురేంద్ర, సురేంద్రకుమార్ ఉన్నారు.

అలంకరణ చేపలతో అధిక ఆదాయం

తడ: అలంకరణ చేపల పెంపకంతో అధికంగా ఆదాయం సమకూర్చుకోవచ్చని మత్స్యశాఖ ఏడీ రాజేష్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పొదుపు మహిళలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్, డైరెక్టర్ బొమ్మన పళని, ఎంపీపీ కె. రఘు, ఎంపీడీవో శేఖర్ నాయక్, ఏపీఎం రాజారెడ్డి, ఎఫ్‌డీవో మహిజ పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ఉపాధ్యాయులు

క్విజ్‌లో మెరిసి.. విజేతలుగా నిలిచి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు బుధవారం జరిగాయి. 'కరెంట్ అఫైర్స్ - జనరల్ నాలెడ్జ్' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆర్. వెంకటకిరణ్, పి. పర్ణిక, బి. శృతి అందుకున్నారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు హరిబ్రహ్మ యాదవ్, శ్రీహరి, గాంధీ, కల్యాణి, దీప, దీప్తి, చందన, కిరణ్మయి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈవో మునిరత్నం, ఉపాధ్యాయులు

నాయుడుపేట, న్యూస్‌టుడే: ఎల్ఏ సాగరంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన మండలస్థాయి విద్యా విజ్ఞాన సైన్స్ ప్రదర్శనలో పలు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వారు తయారు చేసిన సైన్స్ నమూనాలు ఆకట్టుకున్నాయి. అంతరిక్ష ప్రయోగాలు, విద్యుత్తు ఉత్పత్తి వంటి నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన వారికి ఎంఈవోలు బి. మునిరత్నం కే. మాధవిలత, కల్యాణిలు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని మీనాకుమారి. మనోజ్‌కుమార్, మధుసూధన్, మంజుల, చలంబాబు, కవిత, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

డప్పు కొట్టాలా.. పంట దక్కించుకోవాలా!

అండగుండాల పంచాయతీ రైతులకు వారి పొలాల్లోని పంటలకు పక్షుల బెడద ఎక్కువైంది. కొందరు రైతుల పొలాల్లో వరి పంట వెన్ను తీసి గింజ కూరే దశలో ఉంది. ఈ క్రమంలో పక్షులు గుంపులుగా వాలి వెన్నులోని గింజలను తినేస్తున్నాయి. గుర్తించిన రైతులు పొలాల్లో డప్పులు వాయించి పక్షులను తరిమేందుకు చెమటోడుస్తున్నారు. డప్పు వాయిస్తేనే పంట చేతికందుతుందని లేకుంటే మొత్తం ఖాళీ అయ్యే పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. **– న్యూస్‌టుడే, తడ**

జగనన్న కాలనీ.. చీకట్ల లోగిలి

గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులో ఉన్న జగనన్న కాలనీలో వీధి దీపాలు లేక రాత్రి సమయంలో స్థానికులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సరైన రోడ్లు లేక చిమ్మచీకట్లో ఇళ్లకు చేరాలంటే విషసర్పాల నడుమ వెళ్లాల్సిన పరిస్థితి. కాలనీ వాసులు నిత్యం భయాందోళన చెందుతున్నారు. అధికారులు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, గూడూరు పట్టణం**

చెత్త పేరుకుంటోంది ఆత్రేయా

సూళ్లూరుపేట పట్టణంలోని ఆత్రేయ వీధిలో ఇళ్లలో నుంచి సేకరించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు సకాలంలో తొలగించక పోవడంతో దుర్వాసన వస్తోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. ఫలితంగా దోమల బెడద ఎక్కువై చుట్టుపక్కల వారు రోగాల బారిన పడుతున్నారు. చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, సూళ్లూరుపేట**

చెట్టూపుట్టను వదలని అక్రమార్కులు

నాయుడుపేట మండలంలో పారిశ్రామికవాడగా ఉన్న కొనేటిరాజుపాళెంలో ర.భ శాఖ రహదారి మార్జిన్లు కొందరు ఆక్రమించి భవనాలు, వాణిజ్య దుకాణాలు పోటాపోటీగా నిర్మించుకున్నారు. చివరికి భారీ వృక్షాలు ఉన్న స్థలాలను కూడా వదిలి పెట్టలేదు. చిత్రంలో కనిపించినట్లు ఇలా చుట్టూ ఆక్రమించి షెడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఆక్రమణలను ఇలాగే వదిలేస్తే హెచ్చుమీరే పరిస్థితి ఏర్పడనుంది. **– న్యూస్‌టుడే, నాయుడుపేట**

వరాహాల స్వైరవిహారం

చిట్టమూరు మండల కేంద్రంలోని జనావాసాల్లో వరాహాలు గుంపులుగా సంచరిస్తూ స్థానికులకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. పరిసరాల్లో స్వైరవిహారం చేస్తూ, గందరగోళం చేస్తున్నాయి. పెంపకందారులను ఊరికి దూరంగా తీసుకు వెళ్లాలని పట్టణవాసులు చెబుతున్నా వారు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై ఎంపీడీవో ఉమామహేశ్వరరావును వివరణ కోరగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. **– న్యూస్‌టుడే, చిట్టమూరు**

గూడూరు ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లాలో గూడూరును కలపడం విషయంలో ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం గౌరవించాలని ఐకాస నాయకులు కోరారు. పట్టణంలోని గడియార స్తంభ కూడలి వద్ద ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 11వ రోజుకు చేరాయి. దీక్షలో ఆర్టీసీ యూనియన్ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. గూడూరును జిల్లా కేంద్రం చేయాలని రాష్ట్ర కాపునాడు కార్యదర్శి పెంచలనాయుడు డిమాండ్ చేశారు. కళాశాల విద్యార్థులతో ర్యాలీ చేశారు. **కోట:** స్థానిక అడ్డరోడ్డు వద్ద బుధవారం రెండో రోజు కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ఉమ్మడి జేఏసీ ఆధ్వర్యాన చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. జేఏసీ నాయకులు పాల్గొన్నారు..

బౌద్ధదమ్మ స్వీకార కార్యక్రమం విజయవంతం చేయండి

వెంకటగిరి, న్యూస్‌టుడే: నెల్లూరులోని అంబేడ్కర్ భవనంలో 25న నిర్వహించే బౌద్ధదమ్మ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏడీపీఎస్ వ్యవస్థాపకులు రామచంద్రరావు తెలిపారు. బుధవారం పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏడీపీఎస్ ఏర్పడి 30 సంవత్సరాలు కావడంతో నెల్లూరులో మహాసభను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఇసుక తవ్వకాల విషయమై ఇరువర్గాల ఘర్షణ

పెళ్లకూరు, న్యూస్‌టుడే: కలవకూరు సమీపంలో స్వర్ణముఖి నదిలో జరుగుతున్న ఇసుక తవ్వకాల వద్ద బుధవారం సాయంత్రం ఇరువర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది. డిస్టిలింగ్ పేరుతో ఏడాది నుంచి ఇసుక తవ్వకాలు జరుగుతున్న విషయం తెలిసిందే. కొందరు స్థానికులు ఇక్కడ తవ్వకాలకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ నదిలోకి వాహనాలు దిగకుండా అడ్డుకున్నారు. దీంతో తవ్వకాలు జరిపే నిర్వాహకులు, స్థానికుల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో ఎస్సై నాగరాజు పోలీస్ సిబ్బంది ఘటన ప్రాంతానికి చేరుకొని ఇరువర్గాల వారిని సర్దుబాటు చేసినట్లు తెలిసింది.

తహసీల్దార్, వీఆర్వోలపై వేటు

ఓజిలి, న్యూస్‌టుడే: మండల తహసీల్దారు పద్మావతిని, మనవాలి గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న దిల్లీరావును సస్పెండ్ చేస్తూ బుధవారం కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తహసీల్దారు వీర్లగునపాడు గ్రామానికి చెందిన భూ వివాదంలో సరైన నివేదిక సమర్పించలేదన్న అభియోగంపై సస్పెండ్ వేటు వేశారు. మనవాలి వీఆర్వో దిల్లీరావుపై పలు అవినీతి ఆరోపణలు రావడంతో కలెక్టర్ వీరిని సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

వేడుకగా పెన్షనర్ డే .. నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం పింఛనుదారుల 44వ వేడుకలు జరిగాయి. కె. సాయిబాబాను సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎ. నాగూరయ్య, జిల్లా కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శశిధర్, కోశాధికారి సుబ్రహ్మణ్యం, సభ్యులు ఉదయ్ శంకర్, ప్రమీలా దేవి పాల్గొన్నారు. **వెంకటగిరి, న్యూస్‌టుడే:** పట్టణంలోని సెయింట్ లూథరన్ చర్చిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. వైద్యుడైన సంజీవరాయుడును సత్కరించారు. సుబ్రహ్మణ్యం, జ్యోతీశ్వరరావు, రాధాకృష్ణారెడ్డి, టోనిబాబు, మునెమ్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తడ: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తమిళనాడు పరిధిలోని గుమ్మిడిపూండి తాలూకా తేరువాయికి చెందిన మురుగన్ చికిత్స పొందుతూ చెన్నై స్టాన్లీ ఆసుపత్రిలో మంగళవారం రాత్రి మృతిచెందాడు. రెండు రోజుల క్రితం రామాపురం వద్ద బస్సును ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డ విషయం తెలిసిందే. మృతుడు శ్రీసిటీలో ప్లంబింగ్ పని చేయాల్సి ఉండడంతో సోమవారం వచ్చి పరిశీలించి తిరుగుముఖం పట్టాడు. శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద ద్విచక్ర వాహనం ఆపి లిఫ్టు అడిగాడు. ఎక్కిన 10 నిమిషాల్లో ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.

జ్వరంతో వ్యక్తి..

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పోలీసుస్టేషన్ ఎదురుగా నివాసముంటున్న ఎ. రవీంద్ర(49) అనే వ్యక్తి జ్వరంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల మేరకు బేల్దారీ పని చేసుకుంటూ జీవనం సాగించే రవీంద్ర కొన్ని రోజుల క్రితం జ్వరం రావడంతో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో మంగళవారం రాత్రి ప్రాణాలు వదిలాడు. బుధవారం మృతదేహాన్ని నాయుడుపేటకు తీసుకొచ్చి అంత్యక్రియలు చేశారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయమై పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు లీలాకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా మృతికి కారణాలు తెలుసుకుంటామన్నారు.

అడవి పంది దాడిలో రైతు..

చిల్లకూరు: తూర్పుకనుపూరు పంచాయతీ పరిధిలోని ఈదులవారిపాలెం సమీపాన అడవి పంది దాడి చేయడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నల్లం రమణయ్య (55) పొలంలో పనుల చేస్తుండగా పొదల్లోంచి వచ్చిన అడవి పంది దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఆయనను కోటలోని వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

క్రైం కార్నర్

చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

వెంకటగిరి, న్యూస్‌టుడే: బంగారుపేట సమీపంలోని తెలుగుగంగ కాలువ పక్కనే చెట్టుకు ఓ గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఏడు కొండలు తెలిపారు. బుధవారం స్థానికుల పిర్యాదు మేరకు వెళ్లి పరిశీలించగా 40 సంవత్సరాల లోపు ఉన్న ఓ వ్యక్తి ఉరేసుకుని వేలాడుతున్నాడన్నారు. నల్లటి టీషర్ట్, నలుపు, ఎరుపు అంచు కలిగిన డ్రాయర్‌ను ధరించి ఉన్నాడని చెప్పారు. మృతదేహాన్ని పంచనామా కోసం ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.

నలుగురిపై కేసు

మోపూరు పాయింట్ (డక్కిలి), న్యూస్‌టుడే: డక్కిలి మండలం మోపూరు పాయింట్ కూడిలో బుధవారం ఎస్సై శివ శంకర్‌రావు, సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. అతి వేగం, మద్యం తాగి వాహనాలు నడపడాన్ని గుర్తించి నలుగురిపై కేసు నమోదు చేసి నాలుగు ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

మహిళామణులు.. అందిపుచ్చుకున్నారు రుణాలు

✦ సొంతంగా వ్యాపారం ప్రారంభిస్తున్న అతివలు

గూడూరు గ్రామీణం-వాకాడు, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాలు మహిళలకు స్వయం ప్రతిపత్తిని అందిస్తున్నాయి. స్వశక్తితో ఎదగాలనుకున్న వారికి రుణాలను అందిస్తూ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతోంది. ప్రభుత్వం మహిళలకు పావలా వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తోంది. అలాగే స్త్రీనిధి, లక్‌పతి దీదీ, ఉన్నతి రుణాలను మండలంలోని కొందరు మహిళలు అందిపుచ్చుకొని సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థిక పరిపుష్టిని సాధిస్తున్నారు. మండలంలోని వాకాడు, కొండాపురం, జాంబ్రపేట, నెల్లిపూడి, గొల్లపాలెం, బాలిరెడ్డిపాలెం, తూపిలిపాలెం, దుగరాజపట్నం తదితర గ్రామాల్లోని మహిళలు వస్త్ర, చిల్లర దుకాణం, బర్రెలు, గొర్రెల పెంపకం, పాల వ్యాపారం, టైలరింగ్ వంటివి చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు.

వస్త్ర దుకాణం నడుపుతూ

ఈమె ఓ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉంటూ స్త్రీనిధి నుంచి రూ. లక్ష రుణం పొందారు. బ్యాంకు లింకేజీ కింద మరి కొంత రుణాన్ని తీసుకొని వస్త్ర దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నారు. రుణాలను సక్రమంగా చెల్లిస్తూ, మిగిలినది కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తూ ఏటా అదనపు మొత్తాన్ని పొందుతున్నారు. **- కాకి లక్ష్మి, ఎస్సీ కాలనీ వాకాడు**

ఇంటి వద్దే టైలరింగ్

నూర్‌జహాన్ సంఘంలో అధ్యక్షురాలిగా ఉంటూ, లక్‌పతి దీదీ కింద రూ. లక్ష, బ్యాంకు లింకేజీ ద్వారా మరో రూ.2 లక్షలు రుణం తీసుకున్నారు. వచ్చిన మొత్తంతో ఇంటి వద్దనే టైలరింగ్, ఎంబ్రాయిడరీ వంటివి ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధిని పొందుతున్నారు. నెలనెలా రుణాలను చెల్లిస్తూ, మిగిలిన దాంతో ఇంటి అవసరాలకు వినియోగించుకుంటున్నారు. **- నూర్‌జహాన్, ముస్లిం కాలనీ, వాకాడు**

✦ మండలంలో అర్హులైన ప్రతి సంఘానికి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి వంటి రుణాలను అందిస్తున్నాం. వారంతా సకాలంలో రుణాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు **ఏపీఎం పోలమ్మ** తెలిపారు.

వివరాలిలా.. మండలం- వాకాడు

మొత్తం సంఘాలు- 934 బ్యాంకు నుంచి రుణాలు- రూ.12 కోట్లు

సభ్యుల సంఖ్య - 9350 స్త్రీనిధి రుణాలు- రూ.8 కోట్లు

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన శ్రీమతి వేలిమిరెడ్డి భాగ్యలక్ష్మి భర్త హనుమంతరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి, చెన్నారెడ్డిపల్లి గ్రామం, పొదలకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ప్రస్తుతం: నివాసం గూడలి గ్రామం, కోట మండలం, తిరుపతి జిల్లా ఆనువారు ఇచ్చిన వివరముల మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నోల్లేటి వెంకట అనూష తండ్రి శ్రీనివాసులు అనువారి వలన GPA పొందిన ఏజెంట్ కొండారెడ్డి హనుమంతరెడ్డి (GPA తేది: 16-10-2023 డాక్యుమెంటు నెం. 5049/2023 of SRO, నాయుడుపేట) అనువారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం తేది: 11-11-2025 డాక్యుమెంటు నెం. 5236/2025 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు వెంకట అనూష క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నెల్లూరుపల్లి సుజన్ తండ్రి లేట్ క్రిష్ణయ్య అనువారి వద్ద నుండి రిజిస్టర్డు విక్రయపత్రం తేది: 28-03-2022 డాక్యుమెంటు నెం. 1144/2022 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు సుజన్ గారికి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి నెల్లూరుపల్లి జవహర్ వరప్రసాద్ తండ్రి లేట్ క్రిష్ణయ్య గారు రిజిష్టర్డు సెటిల్‌మెంటు పత్రం తేది: 01-10-2016 డాక్యుమెంటు నెం. 2529/2016 ద్వారా చెందజేసినారని, సదరు జవహర్ వరప్రసాద్ గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని బద్రి సుగీత భర్త సూర్యప్రకాశరావు అనువారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం తేది: 10-06-2003 డాక్యుమెంటు నెం. 541/2003 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు సుగీత క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని యిలక చినపెంచలయ్య గారి వద్ద నుండి రెండు వేరువేరు రిజిష్టర్డు విక్రయ పత్రములు తేది: 05-11-1993 డాక్యుమెంట్లు నెం. 1016/1993 & 1273/1993 ద్వారా కొనుగోలు చేసినారని చెప్పుచున్నారు. మరియు నా క్లయింట్ ఈక్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు తేది: 10-06-2003 డాక్యుమెంటు నెం. 541/2003, తేది: 05-11-1993 డాక్యుమెంటు నెం. 1016/1993 & 1273/1993 (SRO, నాయుడుపేట)లను జెరాక్స్ తీసుకొను నిమిత్తం తే 10-12-2025దిన తన నివాసం నుండి విద్యానగర్‌లో వున్న జెరాక్స్ షాపునకు పోవుచుండగా మార్గమధ్యములో పోయినవని వెంటనే నా క్లయింట్ చుట్టుప్రక్కల ఎంత వెతికినను కనిపించలేదని తెలియజేయుచున్నారు. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు నెం. 541/2003, 1016/1993 & 1273/1993 (SRO, నాయుడుపేట) ఎవ్వరికైనను దొరికిన యెడల ఈ అడ్రస్సుకు తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికైనను ఎటువంటి ఆక్షేపణలు / అభ్యంతరములు వున్న యెడల ఈ పత్రికా ప్రకటన తేది నుండి 10 రోజుల లోపల వ్రాతపూర్వకముగా తెలుపుకోవలసినది. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింటును బద్ధింగించవు.

ఆస్తిషెడ్యూలు

తిరుపతి డిస్ట్రిక్టు, తిరుపతి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు, నాయుడుపేట సబ్ డిస్ట్రిక్టు, నాయుడుపేట మండలం, నాయుడుపేట మున్సిపాలిటిలో చేరిన, చిన్నమాల మజరా నాయుడుపేట గ్రామంలో 8వ వార్డు 8వ బ్లాకు, పిళ్ళారిగుడి వీధికి పడమర వైపున సర్వే నెం. 323-1రు పూరా విస్తీర్ణములో డోర్ నెం. 3-3-7ఎ రు గల ఇల్లు తీసివేసి ఇంటి అడుగు జాగా ఖాళీస్థలమునకు హద్దులు, కొలతలు.

ఐటం నెం-1: తూర్పు: 2వ ఐటం స్థలం, ఈ దిశ కొలత $22^{1}/_{2}$ అడుగులు, **దక్షిణం:** కొరివి సుధాకర్ ఇల్లు, స్థలం ఈ దిశ కొలత $52^{1}/_{2}$ అడుగులు, **పడమర:** జి.వి. బ్రదర్స్ వారి స్థలము, ఈ దిశ కొలత $22^{1}/_{2}$ అడుగులు, **ఉత్తరం:** పుట్టపర్తి వసంతమ్మ ప్రహరీ గోడ కొంతవరకు, రఁ ఆస్తి తాలూకు $30^{1}/_{2}$ అ.లు. పొడవు గల ప్రహరీ గోడ అనుకొని సైడు కాలువ కొంతవరకు, ఈ దిశ కొలత $52^{1}/_{2}$ అడుగులు. ఈ హద్దులలోని, పై కొలతలు 1181 చ.అ.లు లేక 16 అంకణములా 29 చ.అ.లు లేక 131.22 చ.గ.లు గల ఖాళీ స్థలమున్నూ.

ఐటం నెం-2: 1వ ఐటం స్థలముకు తూర్పువైపున గల ముక్కోణాకారముగా గల స్థలమునకు హద్దులు, కొలతలు:- **తూర్పు:** పిళ్ళారి గుడి వీధి, ఈ దిశ కొలత 26 $^{3}/_{4}$ అడుగులు, **పడమర:** 1వ ఐటం స్థలము, ఈ దిశ కొలత $22^{1}/_{2}$ అడుగులు, **ఉత్తరం:** 3వ ఐటం సైడు కాలువ, ఈ దిశ కొలత 12 అడుగులు. ఈ హద్దులలోని, పై కొలతలు 135 చ.అ.లు లేక 01 అంకణములా 63 చ.అ.లు లేక 15 చ.గ.లు గల ఖాళీ స్థలమున్నూ.

ఐటం నెం-3: 1వ ఐటం స్థలముకు ఈశాన్యపు వైపున గల స్థలమునకు హద్దులు, కొలతలు:- **తూర్పు:** పిళ్ళారి గుడి వీధి, ఈ దిశ కొలత $0^{1}/_{2}$ అడుగులు, **దక్షిణం:** 1వ, 2వ ఐటం స్థలములు, ఈ దిశ కొలత $30^{1}/_{2}$ అడుగులు, **పడమర:** పుట్టపర్తి వసంతమ్మ ప్రహరీగోడ, ఈ దిశ కొలత $01^{1}/_{4}$ అడుగులు, **ఉత్తరం:** పుట్టపర్తి వసంతమ్మ ప్రహరీ గోడ, ఈ దిశ కొలత $30^{1}/_{2}$ అడుగులు. ఈ హద్దులలోని, పై కొలతలు 26 చ.అ.లు లేక 2.88 చ.గ.లు గల ఖాళీస్థలమున్నూ కుల్లు మూడు ఐటములు వెరసి 1342 చ.అ.లు లేక 18 అంకణములా 46 చ.అ.లు లేక 149.11 చ.గ.లు గల ఖాళీ స్థలమున్నూ, సదరు స్థలమునకు సంబంధించిన మామూలు రాకపోకలు వగైరా ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

దామిశెట్టి సుభాషిణి, M.A., LLM., Ph.D
అడ్వకేట్, ఫ్లాట్ నెం:101, జె.వి.రెడ్డి రెసిడెన్సీ, సరస్వతీనగర్, దర్గామిట్ట, నెల్లూరు-524003. సెల్: 99493 14389.

(c) eenadu

ఈనాడు
విశాఖపట్నం
గురువారం 18 డిసెంబరు 2025

మేమూ ఏయూలో చదువుకున్నాం!

ప్రధాని మోదీతో ఇథియోపియా ప్రజాప్రతినిధులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఇథియోపియా పర్యటనలో ప్రధాని మోదీ బుధవారం ఆ దేశ పార్లమెంటులో ప్రసంగించారు. ఆ దేశ పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, ఉన్నతాధికారుల చాలా మంది భారత్‌లోని విద్యాలయాల్లో చదవడం గర్వకారణమన్నారు. ఆ దేశ ప్రజాప్రతినిధులు పలువురు మోదీని కలిసి తాము ఏయూలో చదువుకున్నామని వివరించారు. ఏయూలో పీహెచ్‌డీ చేసి ప్రస్తుతం ఇథియోపియా మహిళా, సామాజిక వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్న డాక్టర్ ఎర్గోగీ టెస్ఫాయి ఈ విషయాన్ని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎంతో గుర్తింపు తెస్తున్న ఏయూకు ధన్యవాదాలు తెలిపారు. ఆ దేశ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి అసన్ మహమ్మద్ ఏయూలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీహెచ్‌డీ చేశారు. ఆ దేశ స్పీకర్ కూడా ఏయూలో చదువుకున్నారు.

ఏటా వంద మంది: ఇథియోపియా నుంచి ఏటా వంద మందికిపైగా ఏయూలో చదివేందుకు వస్తుంటారని ఏయూ మాజీ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య దసుంజయరావు తెలిపారు. ప్రస్తుతం 90 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఇప్పటివరకు 700 మందికిపైగా ఇథియోపియా విద్యార్థులు ఏయూలో చదివారన్నారు.

సీపీ నంబరుతో భీమిలి ట్రాఫిక్, క్రైమ్ స్టేషన్ వద్ద ఉన్న బోర్డు

'సీపీ'కి ఫోన్ చెయ్.. సమస్య చెప్పెయ్..!

భీమునిపట్నం, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించిన ఫిర్యాదులకు స్థానిక స్టేషన్లలో పరిష్కారాలు లభించకున్నా, స్టేషన్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా... నేరుగా విశాఖ నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీకి ఫిర్యాదు చేయొచ్చు. ఆ మేరకు సీపీ సూచనలతో నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల వద్ద ప్రత్యేక బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, కమిషనర్ ఫోన్ నంబరు-79950 95799ను ప్రదర్శిస్తున్నారు. ఈ అవకాశాన్ని పలువురు ఫిర్యాదుదారులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

విశ్వవిజేతలు విశాఖ వచ్చారు!

ఇటీవల క్రికెట్ ప్రపంచకప్ సాధించిన భారత మహిళా జట్టు కీర్తి విశ్వవ్యాప్తమైంది. జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్, సభ్యులు షెఫాలి వర్మ, రేణుకాసింగ్, ఇతరులు బుధవారం విమానాశ్రయానికి వచ్చారు. త్వరలో జరిగే టీ-20 మ్యాచ్‌లు ఆడనున్నారు. –న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

అమ్మో.. కాలుష్యం!

★ ప్రభుత్వ సర్వేలో ప్రజల అసంతృప్తి
★ మరో 8 రకాల సేవలపైనా అంతే

ఈనాడు, విశాఖపట్నం : నగరంలో అధిక సంఖ్యలో ప్రజలు కాలుష్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దుమ్మూ, ధూళితో అవస్థలకు గురవుతున్నారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో కాలుష్య నియంత్రణ చర్యలు సక్రమంగా లేవని ఎక్కువమంది అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై దృష్టిసారించాలని కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు సూచించారు. అనకాపల్లి, విశాఖలో కాలుష్యం అధికంగా ఉంటుందని, నివారణకు శాస్త్రీయ పద్ధతులు పాటించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించారు. ఇందులో దీనిపై చర్చించారు.

సర్వే ఇలా.. ప్రభుత్వం జిల్లాల వారీగా 20 అంశాలపై సర్వే చేస్తోంది. కాలుష్య నియంత్రణలో విశాఖ జిల్లా ఘోరంగా ఉందని ప్రజలు తమ అభిప్రాయం తెలియజేశారు. 2024 డిసెంబరు-2025 ఆగస్టుతో సరిపోల్చి 2025 సెప్టెంబరు- డిసెంబరు మధ్య బేరీజు వేయగా.. 20కి గాను 9 తొమ్మిది అంశాల్లో రాష్ట్ర సగటు కన్నా జిల్లా సగటు తక్కువగా నమోదైంది.

వీటి నిర్వహణ తీరుపై వ్యతిరేకత: అన్న క్యాంటీన్ | ఆర్టీసీ బస్టాండ్ | దీపం పథకం 2.0 | సరిహద్దుల సర్వే | గృహ నిర్మాణ పథకం | కాలుష్య నియంత్రణ మండలి | ప్రజారోగ్యం | ఆర్‌వోఆర్ సర్వే | ఎరువులు

మెరుగైన పారిశుద్ధ్యం..

★ 2024 డిసెంబరు-2025 ఆగస్టుతో పోల్చితే 2025 సెప్టెంబరు-డిసెంబరు మధ్య విశాఖ నగర పరిధిలో పారిశుద్ధ్యం బాగా మెరుగైందని ప్రజలు చెప్పారు. గత సర్వేలో పారిశుద్ధ్యానికి 47.4 స్కోర్ వస్తే ఈసారి 66.7 వచ్చింది.

★ రిజిస్ట్రేషన్‌శాఖలో గతంలో 68.4 స్కోర్ వస్తే ఇప్పుడు 71.2 వచ్చింది. మత్తు పదార్థాల నియంత్రణపై గతంలో 65 స్కోర్ సాధిస్తే ఇప్పుడు 71.5 వచ్చింది. ★ మహిళలపై వేధింపుల నియంత్రణలో గతంలో 67 ఉంటే 69.6 వచ్చింది. ★ పింఛన్లు, రేషన్ పంపిణీ తీరుపై కొంత సానుకూలత పెరిగింది.

గృహ నిర్మాణాల్లో అంతంతే..: జిల్లాలో ఒక సెంటు లేఅవుట్లలో లక్షకుపైగా గృహ నిర్మాణాలు చేపడుతుండగా 58 శాతం మేరే నిర్మాణాలు జరిగాయి. పర్యాటకశాఖ పరంగా కొత్త ప్రాజెక్టులకు కోర్టు కేసులు సమస్యగా మారింది.

నెంబర్ 1 2025–26 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్ధ సంవత్సరంలో రూ.59,557 కోట్ల జీడీడీపీతో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. రెండో అర్ధ సంవత్సరంలో రూ.86,188 కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

సమావేశంలో విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్

వైద్యుల కొరత తీరేలా: 'నగర పరిధిలోని ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల కొరత తలెత్తుతోంది. ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో వైద్యుల నియామకానికి ప్రకటన ఇవ్వకుండా ఏ జిల్లాకు ఆ జిల్లాలో వైద్యుల భర్తీకు అవకాశం కల్పిస్తే ఫలితం ఉండొచ్చు' అని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన కార్యరూపంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు.

వాడిపోవు.. విడిపోవు



పుష్పాల్లా

ఈ చిత్రంలో ఆకట్టుకుంటున్న దండలు చూశారా.. ఇవి పూలు కాదు! ప్లాస్టిక్‌తో చేసినవీ కాదు! తాటి ఆకులను ఇలా చాలా అందంగా దండల్లా అల్లారు. ఏయూలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనలో ఉంచారిలా –ఈనాడు, విశాఖపట్నం

దూసుకెళ్తారు.. 'కొండంత' ధైర్యంతో!

డౌన్‌హిల్, అల్పైన్ విభాగాల్లో స్కేటర్ల దూకుడు

▼ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: 'స్కేటింగ్'లో డౌన్‌హిల్, ఇన్‌లైన్ అల్పైన్ విభాగాలు సాహసంతో కూడుకున్నవి. క్రీడాకారులు ఎంతో ధైర్యంతో పోటీ పడితేనే గాని, పతకాలు సాధించలేరు. అంతటి క్లిష్టమైన క్రీడాంశంలో నైపుణ్యం సాధించేందుకు స్కేటర్లు నిత్యం సాధన చేస్తుంటారు.

రక్షణ కవచాలతో..

క్రీడాకారులు సాధన చేసేందుకు ఎత్తుగా ఉండే కొండలను ఎంపిక చేసుకుంటారు. సాధనతో పాటు, పోటీల్లో పాల్గొనేటప్పుడు సురక్షిత కవచాలు ధరిస్తారు. హార్మర్ జాకెట్, హిప్‌ప్యాడ్, హెల్మెట్, నీ క్యాప్, హైయ్యాంకిల్ స్కేటింగ్ బూట్లు తప్పనిసరిగా వేసుకుంటారు.

ఇటీవల నగరంలో జరిగిన జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారిలో 70 మంది క్రీడాకారులు డౌన్‌హిల్, ఇన్‌లైన్ అల్పైన్ విభాగాల్లో తలపడ్డారు. రాష్ట్రం నుంచి 15 మంది క్రీడాకారులు పోటీ పడ్డారు.

డౌన్‌హిల్‌లో ఇలా..: కొండ పైనుంచి కిలోమీటరు మేర కిందకు స్కేటింగ్ చేసుకుంటూ రావాలి. 12 నుంచి 15, 15 నుంచి 18, 18 ఏళ్లకు పైబడిన విభాగాల్లో పోటీలు జరిగాయి. తక్కువ సమయంలో లక్ష్యాన్ని చేరుకున్న వారినే విజేతలుగా నిర్ణయించారు.

ఇన్‌లైన్ అల్పైన్‌లో..

ఇన్‌లైన్ అల్పైన్ విభాగంలో పోటీలు చూసేందుకు ఆసక్తిగా ఉంటాయి. 200 మీటర్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి. ఆరంభ పాయింట్ వద్ద ఓ ర్యాంప్ ఎక్కి పోటీ మొదలు పెట్టాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఒకదాని వెంట, మరొకటి మొత్తంగా ఏర్పాటు చేసిన 30 పోల్స్‌ను టచ్ చేస్తూ జిగ్‌జాగ్‌గా స్కేటింగ్ చేయాల్సి ఉంటుంది. ఏ ఒక్క పోల్‌ను టచ్ చేయకపోయినా వెంటనే డిస్క్వాలిఫై అవుతారు. అలా రెండు వందల మీటర్ల లక్ష్యాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన వారిని విజేతలుగా ఎంపిక చేశారు.

ఆరోగ్యమే మహాభాగ్యమని!

ఉచితంగా మాస్టర్ ఇ.కె. ఆసుపత్రి సేవలు

హోమియో వైద్యాలయం వద్ద వరుసలో జనం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ఈ వైద్యాలయానికి వస్తే దీర్ఘకాలిక వ్యాధుల సైతం పూర్తిగా నయమవుతాయని రోగుల నమ్మకం. ఇక్కడ పైరవీలు చెల్లవు. ఏ స్థాయి వారైనా సరే వరుసలో ఉండాల్సిందే. అదే అక్కయ్యపాలెం మహారాణిపార్లర్ వెనక పాతపోస్టాఫీసు వీధిలోని మాస్టర్ ఇ.కె. ఉచిత హోమియో వైద్యాలయం. ఇక్కడ మందులు ఉచితంగా ఇస్తారు. రోగి చిన్నతనం నుంచి వారి దైనందిన జీవితంలో ఏమి జరిగినా వాటన్నింటినీ రెండు పేజీల్లో ఇక్కడి సేవకులు లిఖిస్తారు. వాటిని వైద్యుల వద్దకు పంపుతారు. రోగి సమస్యను వైద్యులు తెలుసుకుని మందులు ఉచితంగా ఇస్తారు. తర్వాత రోగికి ఒక కార్డు ఇస్తారు. ఆ కార్డుపై పేరు, ఒక నంబరు ఉంటుంది. ఎప్పుడు ఆసుపత్రికి వచ్చినా ఆ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలి. ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 8.30 గంటల వరకు శని, ఆదివారాల్లో మాత్రం 7.30 నుంచి 10 గంటల వరకు రోగులను చూస్తుంటారు. ప్రస్తుతం ఇక్కడ క్వాలిఫైడ్ ధ్రువపత్రాలు పొందిన వైద్యులు ఆరుగురు ఉన్నారు.

సేవా కార్యక్రమాలు సైతం..

ఈ ఆసుపత్రి ప్రధాన వైద్యులు కె.ఎస్.శాస్త్రి ఇటీవలే మరణించారు. ఆయన ఎన్నో వేలమందికి వైద్యం అందించారు. ఆయన శిష్యరికంలో ఎంతోమంది వైద్యుల్ని తయారు చేశారు. వీరందరినీ కోల్‌కతా పంపించి వారితో పరీక్షలు రాయించి ధ్రువపత్రాలు పొందేలా కృషి చేశారు. అంతేకాకుండా ప్రతి శని ఆదివారాల్లో రోగులకు భోజనం సదుపాయం కల్పిస్తారు. ప్రతి ఆదివారం కొందరు పేదల ఇంటికే వెళ్లి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తారు. సంవత్సరంలో మూడుసార్లు.. గురుపౌర్ణమి, ఇ.కె.వర్ధంతి, దసరా పండగ తర్వాత దుస్తులు అందజేస్తుంటారు. వీటితో పాటుగా పండగలకు ఆసుపత్రిలో పూజలు చేస్తూ.. ప్రతిరోజూ ప్రసాద వితరణ చేస్తుంటారు.

విద్యుత్తు వినియోగదారులకు అండగా.. సీజీఆర్‌ఎఫ్

న్యూస్‌టుడే, గురుద్వారా

విద్యుత్తు పరమైన సమస్యలతో సతమతమవుతున్నారా.. నూతన కనెక్షన్ల కోసం విద్యుత్తు కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయారా.. వీటిని పరిష్కరించేందుకు సీజీఆర్‌ఎఫ్(విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక) అందుబాటులో ఉందనే విషయం మీకు తెలుసా? ఫిర్యాదులపై విచారణ జరిపి సేవల్లో అలసత్వం ప్రదర్శించిన సంబంధిత అధికారితో వినియోగదారుడికి అపరాధ రుసుం కట్టించడమే సీజీఆర్‌ఎఫ్ కర్తవ్యం. 2005 నుంచి ఈ విభాగం పని చేస్తుంది. విశ్రాంత న్యాయమూర్తి ఛైర్మన్‌గా, విద్యుత్తు రంగ నిపుణులు సభ్యులుగా ఉంటారు.

పరిష్కరించే సమస్యలు ఇవే..: బిల్లింగ్‌లో తప్పులు, బకాయిల వసూలు, మీటరులో లోపాలు, కాలిపోయిన మీటర్లు, సరఫరాలో అంతరాయం, హెచ్చు, తగ్గులు, కొత్త కనెక్షన్లలో జాప్యం, కనెక్షన్ లోడులో మార్పు, బదిలీ, విద్యుత్తు ప్రమాదాల నష్టపరిహారం చెల్లింపులో జాప్యం వంటి సమస్యలపై హెచ్‌టీ, ఎల్టీ వినియోగదారులు ఫిర్యాదు చేయొచ్చు. ముందుగా 1912 లేదా మీసేవా కేంద్రాల్లో ఈపీడీసీఎల్‌కు ఫిర్యాదులు చేసిన తర్వాత అధికారులు స్పందించకుంటే సీజీఆర్‌ఎఫ్‌కు ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదులు చేసేందుకు చిరునామా ఈ దిగువన.

చిరునామా: ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం, సీజీఆర్‌ఎఫ్, మూడో అంతస్తు, ఏటీసీ భవనం, గురుద్వారా దరి, విశాఖపట్నం-13

ల్యాండ్‌లైన్: 0891–2564704, **వాట్సప్** 9440014717, **ఈమెయిల్:** chrper@apeasternpower.com

అనుక్షణం.. అవినీతి 'ప్రణాళిక'!!

ఈనాడు–విశాఖపట్నం: జీవీఎంసీలోని పట్టణ ప్రణాళిక విభాగంలో వసూళ్ల పర్వం ప్రజలను హడలెత్తిస్తోంది. నగర అభివృద్ధి రూపురేఖలు మార్చడం కంటే ఇక్కడ అవినీతికే ఎక్కువ ప్రణాళికలు జరుగుతున్నట్లు ఫిర్యాదులొస్తున్నాయి. ఇదే విషయాన్ని ఇటీవల ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఓ సమీక్షలో ప్రస్తావించడం గమనార్హం. నిర్మాణాలకు ప్లాన్ అనుమతులు రాగానే కొన్ని చోట్ల వార్డు ప్లానింగ్ కార్యదర్శులు ఆ వివరాలతో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నారు. అక్కడ లోపాలను కొందరు అధికారులకు చెప్పి, నిర్మాణదారులతో బేరాలు మొదలు పెడుతున్నారు. సెట్‌బ్యాక్‌లు వదలకపోవడం, గెడ్డలు ఆక్రమించి కట్టడం, అదనపు అంతస్తుల నిర్మాణం... ఇలా ఒక్కో ఉల్లంఘనకు ఒక్కో ధర నిర్ణయించి వసూళ్లు చేస్తున్నారు. కింది స్థాయి నుంచి కొందరు అధికారుల వరకూ ఇవి చేరుతున్నట్లు సమాచారం. కార్పొరేటర్లు, ఎమ్మెల్యే సిఫార్సులు చేసినా పట్టణ ప్రణాళిక వాటాలు ఇవ్వాల్సిందేననే చర్చ సాగుతోంది.

క్రమబద్ధీకరణలో కాసులవేట: బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్)లో అనధికార, అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించి పన్ను పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నెలాఖరులోపు పూర్తయిన నిర్మాణాలనే క్రమబద్ధీకరిస్తామని, ఆ తర్వాత భవనాలను కూల్చేస్తామని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కొందరు వాగులు, గెడ్డలు ఆక్రమించి రాత్రికిరాత్రే నిర్మాణాలు చేస్తున్నారు.

★ మరికొందరు ఇప్పటికే సగంలో నిలిచిన భవనాలకు స్లాబులు వేసి సిద్ధం చేశారు. ఇవన్నీ ఆగస్టుకు ముందు జరిగినట్లు చూపించేందుకు అధికారులు భారీగా డబ్బులు వసూళ్లు చేశారు. ఈ జీవో వచ్చాక అక్రమ నిర్మాణాలను కూల్చాల్సి ఉన్నా తూతూమంత్రంగా మొదలు పెట్టి ఆపేశారు.

టీడీఆర్‌ల మంజూరులో అధికారుల ఇష్టానుసారమే: బీఆర్టీఎస్ విస్తరణలో కాసుల కక్కుర్తితో పూరిపాకలు, రేకుల షెడ్లను, పాన్ షాప్‌లను కూడా నిర్మాణాలుగా చూపించి స్ట్రక్చరల్ పరిహారంగా రూ.8.16కోట్లు పైగా ఇచ్చారు.

★ జీవీఎంసీ రికార్డులో ఉన్న డాక్యుమెంట్‌లు, ఎల్ఆర్‌సీ, ప్రాపర్టీ ట్యాక్స్ డేటా సేకరించి ఆ ప్రకారం టీడీఆర్ బాండ్లు ఇవ్వాలి. ఎటువంటి ఆధారాల్లేకున్నా టీడీఆర్‌లు ఇచ్చినట్లు తెలిసింది. ఇంటి నెంబరు ఆధారంగా టీడీఆర్ ఇవ్వాల్సి ఉండగా, అందరికీ ఒకే మార్కెట్ ధర వేసి ప్రతిపాదన పంపడంలోనూ ప్రణాళికాధికారులు చక్రం తిప్పారు.

ఇరాన్ చేరిన ఐసీజీ నౌక సార్థక్

సింధియా, న్యూస్‌టుడే : సముద్ర గస్తీ విధుల్లో భాగంగా భారతీయ తీరగస్తీ దళానికి చెందిన ఐఎన్ఎస్ సార్థక్ నౌక రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ చేరుకుందని బుధవారం నేవీ వర్గాలు తెలిపాయి. ఈ నౌక విధుల్లో భాగంగా కువైట్ నుంచి బయల్దేరి ఈనెల 19 వరకు ఇరాన్‌లోని చబర్ పోర్టులో ఉంటుందని తెలిపారు. నౌక అధికారులకు ఇరాన్ నేవీ ప్రతినిధులు జ్ఞాపికలు అందజేశారు.

వాహనం నంబరు ప్లేటు కావాలా?

మాధవధార, న్యూస్‌టుడే

ప్రతి వాహనానికి హైసెక్యూరిటీ నెంబర్ ప్లేటు కేంద్ర రవాణా శాఖ తప్పనిసరి చేసింది. 2019 ఏప్రిల్ ముందు రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు కూడా వీటిని ఏర్పాటు చేసుకోవాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చినట్లు రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. దీనిలో భాగంగా రవాణా శాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అవగాహన కల్పిస్తున్నారు. 15 ఏళ్లలోపు రిజిస్ట్రేషన్ అయిన ద్విచక్ర, నాలుగు చక్రాలు, ఇతర వాహనాలకు ఈ తరహా ప్లేట్లు లేకపోవడంతో చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వీరికోసం వెబ్‌సైట్‌లో అవకాశం ఇచ్చారు.

ముకోసం

బుకింగ్ ఇలా: www.siam.in వెబ్‌సైట్‌లో బుక్ హెచ్ఎస్ఆర్‌పీపై క్లిక్ చేయాలి. మీ పేరు, ఈ-మెయిల్, రాష్ట్రం, వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్, ఫోన్ నెంబరు, జిల్లా వివరాలను నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి. తరువాత కోరిన వివరాలు నింపాలి. కంపెనీల బట్టి నెంబర్ ప్లేట్లు ద్విచక్ర వాహనాలకు రూ.320 నుంచి రూ.500 వరకు, నాలుగు చక్రాల వాహనాలకు రూ.600 నుంచి రూ.3వేల వరకు ఉన్నాయి. ఏది కావాలో సెలెక్ట్ చేసుకుని ఓటీపీ ద్వారా ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించాలి. 15 రోజుల తర్వాత సెలెక్ట్ చేసిన షోరూంకు వెళ్తే నెంబర్ ప్లేటును వాహనానికి బిగిస్తారు.

బస్సెక్కాలంటే.. పరుగు తీయాల్సిందే!

కార్పొరేషన్, మధురవాడ, సింధియా, పెందుర్తి, న్యూస్‌టుడే: నిత్యం వివిధ అవసరాల నిమిత్తం బయటకు వెళ్తున్న నగరవాసులతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి విశాఖ వస్తున్న వారికి 'ఆర్టీసీ' డ్రైవర్లు కొందరు చుక్కలు చూపిస్తున్నారు. బస్‌స్టాండ్లలో బస్సులు నిలపకుండా ముందుకు తీసుకెళ్లిపోవడంతో పరుగులు తీయాల్సి వస్తోంది. బుధవారం 'న్యూస్‌టుడే' పరిశీలన చేయగా పలు చోట్ల ఆ దృశ్యాలు కనిపించాయి.

ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్న డ్రైవర్లు

మధురవాడ వద్ద బస్సెక్కేందుకు పరుగెడుతూ..

'శివారు'లోనే సమస్య..!

★ నగర పరిధిలో ప్రతి మూడు నుంచి ఐదు నిమిషాలకు బస్సు సౌకర్యం ఉండటంతో ప్రయాణికులకు పెద్దగా ఇబ్బంది లేకపోయినా, శివారు ప్రాంతాల్లో మాత్రం సమస్య తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది.

★ మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి తీసుకొచ్చిన తర్వాత, రద్దీకి తగ్గట్టుగా బస్సుల సంఖ్య పెంచకపోవడమే ప్రస్తుత పరిస్థితికి కారణంగా తెలుస్తుంది.

న్యూస్‌టుడే పరిశీలన

★ నగరంలో వివిధ డిపోల్లో 450 సిటీ బస్సులు ఉన్నాయి. జేఎన్ఎన్‌యూఆర్ఎం ద్వారా సమకూరిన 75 బస్సుల గడువు పూర్తి కావడంతో ఇటీవలే తుక్కుకు పంపించారు. వాటి స్థానంలో కొత్తవి రాకపోవడంతో బస్సుల కొరత ఉంది.

రోజూ అంతే..!

● విజయనగరంలో బయలుదేరే గాజువాక బస్సులు విజయనగరం, దాకమర్రి, రఘు కళాశాలకు వచ్చే సరికి పూర్తిగా నిండిపోతున్నాయి. ఆ తర్వాత తగరపువలస, ఆనందపురం, కొమ్మాది, మధురవాడ, ఎండాడలో ఉండే ప్రయాణికులు, విద్యార్థులు ఎక్కేందుకు ఖాళీ ఉండటం లేదు.

● కొందరు విద్యార్థులు ప్రమాదకరంగా ఫుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు డ్రైవర్లు బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారు.

● సబ్బవరం, అనకాపల్లి, గాజువాక నుంచి నగరానికి వచ్చే సర్వీసుల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది.

● రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో సరిపడా సర్వీసులు లేక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆదేశాలు ఇస్తాం.. ఈ సమస్యపై ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడిని వివరణ కోరగా... 'నగరానికి కొత్త బస్సులు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదించాం. బస్‌స్టాపుల్లో కచ్చితంగా బస్సులు నిలిపేలా సిబ్బందికి ఆదేశాలు ఇస్తాం' అన్నారు.

రూ.వంద చాలు!

★ వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్
★ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సహాయ కేంద్రాలు

ఈనాడు, విశాఖపట్నం: వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. వాటి విలువ రూ.పది లక్షల లోపుంటే రూ.వందకే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. రూ.పది లక్షలు దాటితే రూ.వెయ్యికే చేసుకోవచ్చు. గతంలో ఇందు కోసం రూ.వేలల్లో ఖర్చు చేయాల్సి వచ్చేది. ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి విశాఖలో వేల మందికి లబ్ధికలగనుంది.

వారసత్వ భూములను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి డీఐజీ మన్మథరావు

★ వ్యవసాయ భూములు కుటుంబ పెద్ద పేరుతో ఉన్నా వాటికి వీలునామా, బహుమతి, సెటిల్‌మెంట్ దస్తావేజు లేకపోవడంతో చట్టపరంగా వారసులు ఆస్తులు పంచుకోలేని దుస్థితి. అవసరాలకు బ్యాంకుల్లో రుణం తీసుకుందామన్నాఅయ్యేది కాదు. చాలా చోట్ల కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు తలెత్తేవి. క్షేత్రస్థాయిలో తీవ్రంగా ఉన్న ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం వాటి రిజిస్ట్రేషన్‌కు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది.

★ గతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ ఆస్తిని అన్నదమ్ములు అసమానంగా పంచుకుంటే.. ఒక వాటాను మినహాయించి మిగిలిన మూడు వాటాలతో పాటు సమాన వాటా కన్నా అధికంగా ఉన్న విస్తీర్ణంపై మార్కెట్ విలువ ఆధారంగా 3 శాతం స్టాంపు డ్యూటీ చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు అన్నదమ్ములు ఏ నిష్పత్తిలో పంచుకున్నా రూ.పది లక్షల లోపైతే రూ.వంద, పది లక్షలు దాటితే రూ.వెయ్యి స్టాంపు డ్యూటీతో సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ 'విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు ఎక్కడెక్కడున్నాయో పరిశీలించాం. వాటి రిజిస్ట్రేషన్‌తో హక్కులు దక్కుతాయని సచివాలయాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. అనకాపల్లి జిల్లాలో ఇప్పటికే కొన్ని చేశాం. సందేహాలుంటే ఆయా జిల్లాల్లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలను సంప్రదిస్తే సరిపోతుంది' అని రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌ఛార్జి డీఐజీ కె.మన్మథరావు పేర్కొన్నారు.

★ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకోవాలంటే తండ్రి మరణ ధ్రువీకరణ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి.

కడలిలో చిక్కినా... ధర దక్కలేదు!

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ తూర్పు తీరంలో ట్యూనా చేపల దిగుబడి అధికంగా ఉంది. మత్స్యకారుల వేటలో 50 నుంచి 60 రకాల చేపలు లభ్యమైతే, వాటిల్లో ట్యూనాలు 50 శాతానికిపైగా ఉంటున్నాయి. సరైన మార్కెటింగ్ సదుపాయం లేక, విదేశాలకు ఎగుమతి కావడం లేదు. దేశీయ మార్కెట్‌లో విక్రయిస్తున్నా... గిట్టుబాటు ధర రావడం లేదని మత్స్యకారులు చెబుతున్నారు.

నామాల సూరలు

ఇదీ పరిస్థితి..: విశాఖ కేంద్రంగా 120 మర పడవల ద్వారా ట్యూనాల వేట సాగుతోంది. ట్యూనాలో పసుపురెక్కల సూరలు, నామాల సూరలు ఉంటాయి. రోజూ చేపలరేవుకు 100 టన్నుల ట్యూనాలు వస్తున్నాయి. ★ సముద్ర జలాల్లో 70 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించిన తర్వాత ట్యూనాలు లభ్యమవుతున్నాయి. ట్యూనాల తర్వాత కొమ్ముకోనాం చేపలు అధికంగా దొరుకుతున్నాయి. ★ ట్యూనా చేపలు కిలో ధర ప్రస్తుతం రూ.180 నుంచి రూ.200 వరకు పలుకుతోంది. అవి కేరళ, తమిళనాడు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి.

ఏడాది పాటు సర్వే..!

★ గత ఏడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది అక్టోబరు వరకు విశాఖ చేపలరేవు, పూడిమడక, కాకినాడ కేంద్రాలుగా లభ్యమైన సముద్ర ఉత్పత్తులపై భారత మత్స్య పరిశోధన సంస్థ (ఎఫ్ఎస్ఐ) శాస్త్రవేత్తలు సర్వే నిర్వహించారు. ★ ఎఫ్ఎస్ఐ విశాఖ జోన్ కార్యాలయం ఇన్‌ఛార్జి సి.ధనుంజయరావు ఆధ్వర్యంలో శాస్త్రవేత్త జీవీఏ.ప్రసాద్ కీలక పరిశోధనలు చేశారు.

విదేశీ మార్కెటింగ్‌తోనే ప్రయోజనం: ట్యూనాలకు మార్కెటింగ్ సదుపాయంతో పాటు, శీతల గిడ్డంగులు, శుద్ధి చేసే యూనిట్లు అందుబాటులోకి తీసుకురావాలి. పోషకాలు ఎక్కువగా ఉండడంతో... అమెరికా, జపాన్, యూరప్, దక్షిణ ఆసియా దేశాల్లో ట్యూనాల వినియోగం అధికంగా ఉంది. అక్కడకు ఎగుమతి చేస్తే మంచి ధర లభిస్తుంది.
–ధనుంజయరావు, జీవీఏ.ప్రసాద్ (ఎఫ్ఎస్ఐ శాస్త్రవేత్తలు)

తవ్వేసి.. వదిలేసి..

ఎన్ఏడీ కూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : ఎన్ఏడీకూడలి పైవంతెన సమీపంలోని బుచ్చిరాజుపాలెం బస్‌షెల్టర్ వద్ద తాగునీటి పైపులైను మరమ్మతులు చేపట్టారు. దీనికోసం తీసిన గోతులను సరిగా పూడ్చకుండా వదిలేశారు. తాత్కాలికంగా క్రషర్ వేసి వదిలేయడంతో వాహనాలు వెళ్లేటప్పుడు దుమ్ము లేసి ఆ ప్రాంతమంతా వ్యాపిస్తోంది. దీనికి శాశ్వత మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. నిత్యం వేలాది వాహనాలు తిరిగే మార్గంలో ఇవేం పనులంటూ జనం మండిపడుతున్నారు.

(c) eenadu

ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీగా మనీష్ రాజ్‌గుప్తా

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారానికి ఇన్‌ఛార్జి సీఎండీగా సెయిల్ డైరెక్టర్ మనీష్ రాజ్‌గుప్తాను నియమించారు. ఆయన జనవరి 1న బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత ఇన్‌ఛార్జి సీఎండీ ఏకే సక్సేనా ఈనెలఖరుతో పదవీ విరమణ చేయనున్నారు. రాజ్‌గుప్తా భోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదివారు. 1991లో దుర్గాపూర్ స్టీల్‌ప్లాంటు(సెయిల్)లో ఉద్యోగ జీవితం ప్రారంభించారు. 2019లో బొకారో స్టీల్‌ప్లాంటులో చీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేశారు. ఇప్పుడు సెయిల్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. రాజ్‌గుప్తా ఏడాది పాటు ఉక్కు కర్మాగారంలో ఇన్‌ఛార్జి సీఎండీగా పనిచేయనున్నారు.

విశాఖ ఉక్కు భవిష్యత్తు బాగుంటుంది : విశాఖ ఉక్కు ఉద్యోగులందరం కలిసి పనిచేస్తే.. విశాఖ ఉక్కు భవిష్యత్తు బాగుంటుందని మనీష్‌రాజ్ గుప్తా అన్నారు. విశాఖ ఉక్కు అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కేవీడీ ప్రసాద్, స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సెఫి) ఛైర్మన్ నరేంద్రకుమార్ బంచోర్, ప్రధాన కార్యదర్శి సంజయ్ ఆర్య, వైస్ ఛైర్మన్ నరేంద్ర సింగ్‌లు దిల్లీలో మనీష్‌రాజ్ గుప్తాను కలిసి అభినందించారు. విశాఖ ఉక్కులో ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విశాఖ ఎంపీ శ్రీభరత్, ఉక్కు శాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామిని, సహాయమంత్రి శ్రీనివాస వర్మను కూడా కలిశారు.



మనీష్ రాజ్‌గుప్తాను మర్యాద పూర్వకంగా కలిసిన అధికారుల సంఘం ప్రతినిధులు

భారీ పెట్టుబడులు విశాఖ ప్రగతికి సూచిక

అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : గూగుల్ వంటి పెద్దసంస్థలు భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం విశాఖ ప్రగతికి సూచిక వంటిదని అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా అమెరికన్ తెలుగు అసోసియేషన్ బుధవారం నిర్వహించిన వాణిజ్య సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కృత్రిమమేధ, డేటా సెంటర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని కొత్తతరం పారిశ్రామికవేత్తలు తయారు కావాలన్నారు. అమెరికాలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఉన్నత విద్య కోసమే కాకుండా వ్యాపార విస్తరణకు తెలుగు ప్రజలు అమెరికాను గమ్యస్థానంగా ఎంచుకోవడం అభినందనీయమన్నారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు ఏపీ దూరదృష్టికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు జయంత్ చల్లా, త్వరలో బాధ్యతలు స్వీకరించనున్న నూతన అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, ఇండో-అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బి.ప్రభాకరరావు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు, డాక్టర్ రాధా రఘురామపాత్రుని, వి.కృష్ణ, డాక్టర్ గురజాడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లారా విలియమ్స్‌తో గీతం అధ్యాపకులు

20న తాళ్లపాలెం స్వచ్ఛాంధ్ర సభకు సీఎం

అనకాపల్లి, న్యూస్‌టుడే: కశింకోట మండలం తాళ్లపాలెంలో ఈనెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటిస్తారని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందని, దీనిలో భాగంగా సీఎం వస్తున్నారని తెలిపారు. 20న తేదీ ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా నేరుగా తాళ్లపాలెం వస్తారన్నారు. వ్యర్థాల నిర్వహణ, చెత్త తొలగింపు, పర్యావరణ వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రజలతో సమావేశమవుతారని పేర్కొన్నారు. ★ ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు ఏర్పాట్లు జోరుగా చేస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఛైర్మన్ కోట్ని బాలాజీ బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. పార్టీ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించే సమావేశం కోసం పట్టణంలోని ఎన్టీఆర్ బెల్లం మార్కెట్, దీని ఎదురుగా ఉన్న ఒక ప్రైవేటు కల్యాణమండపాన్ని చూశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చక్రవర్తి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శకుంతల, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న పీలా గోవింద సత్యనారాయణ

'ఆనందపురం కూడలి' అభివృద్ధికి విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా పరిధి ఆనందపురం కూడలిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీ శ్రీభరత్ కోరారు. బుధవారం ఆయన దిల్లీలో కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆనందపురం కూడలిలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేలా గతంలో ప్రతిపాదించిన డీపీఆర్ మేరకు, పనులు పూర్తి చేయాలని విన్నవించారు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుగా మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణానికి చేయూత ఇవ్వాలని కోరారు.

కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి వినతి అందిస్తున్న ఎంపీ శ్రీభరత్

నేడు శ్రీలంక మహిళా క్రికెటర్ల సాధన

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : ఈనెల 21, 23 తేదీల్లో పీఎంపాలెం ఏసీఏ- వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్ - శ్రీలంక జట్ల మధ్య టీ-20 మ్యాచ్‌లు జరగనున్నాయి. శ్రీలంక జట్టు బుధవారం నగరానికి చేరుకుంది. భారత జట్టు క్రీడాకారిణులు పలువురు నగరానికి వచ్చారు. శ్రీలంక జట్టు గురువారం సాయంత్రం 6 గంటలకు సాధన చేస్తుందని, భారత జట్టు సభ్యులు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సాధన చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

భారత్ క్రీడాకారిణి హర్లీన్ డియోల్

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ దీపారాధన

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : హృదయ శుద్ధితో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని విశాఖ అగ్రపీఠాధిపతి డాక్టర్ ఉడుముల బాల పేర్కొన్నారు. జ్ఞానాపురం దరి పునీత పేతురు ప్రధాన దేవాలయం ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున వడిచర్ల, రావులపల్లి వీధుల్లో క్రిస్మస్ దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వడిచర్ల వీధిలో ఫాదర్ భాస్కర్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం శ్లీవగుర్తు మండపం వద్ద డాక్టర్ ఉడుముల బాల దివ్యబలిపూజ అర్పించారు. కార్యక్రమంలో ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్, ఫాదర్ ప్రేమకుమార్ క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

దివ్యబలి పూజ అర్పిస్తున్న విశాఖ అగ్రపీఠాధిపతి డాక్టర్ ఉడుముల బాల

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. ఎంవీపీకాలనీలోని ఐఏఎం కళాశాల ప్రాంగణంలో ఐఏఎం, ఏసీటీ బిజినెస్ స్కూల్‌కి చెందిన విద్యార్థుల పట్టభద్రుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా యువత నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డి.వి.ఎస్.ఎస్.సోమయాజులు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సోమయాజులకు ఐఏఎం, ఏసీటీ గౌరవ పురస్కారాన్ని ఒడిశా గవర్నర్ హరిబాబు చేతులమీదుగా అందజేశారు. 150 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో ఐఏఎం ఛైర్మన్ అమర్‌లాల్ హెచ్.కేల్రో, కరస్పాండెంట్, డీన్ ఎస్.పి.రవీంద్ర, డైరెక్టర్ జనరల్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ దీపికాదాస్, తేజ ముత్యం, దివ్యాదాస్ డైరెక్టర్స్ ఎస్.వి.హెచ్.రాజేంద్ర, సతీశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి పట్టా అందజేస్తున్న ఒడిశా గవర్నర్ కె.హరిబాబు, ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డి.వి.ఎస్.ఎస్.సోమయాజులు, విద్యా సంస్థల నిర్వాహకులు ఎస్.పి.రవీంద్ర తదితరులు

రెండు విమానాలు రద్దు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: ఇండిగో సంస్థలో నెలకొన్న కార్యాచరణ కారణాల వల్ల బుధవారం రెండు విమానాలు రద్దయినట్లు విశాఖపట్నం విమానాశ్రయ డైరెక్టర్ పురుషోత్తం పేర్కొన్నారు. మధ్యాహ్నం 4 గంటలకు, రాత్రి 10.50 గంటలకు రాకపోకలు సాగించాల్సిన హైదరాబాద్(6ఇ-783, 6ఇ-6286) విమానాలు రద్దు చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి బాస్కెట్‌బాల్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అఖిల భారత అంతర్ సర్కిల్ బాస్కెట్ బాల్ పోటీలు గురువారం నుంచి గీతం వర్సిటీలో ప్రారంభంకానున్నాయి. దేశంలోని 17 సర్కిల్స్ నుంచి జట్లు పాల్గొంటున్నాయి. నిత్యం పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అమరావతి సర్కిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అండ్ సీడీఓ పంకజ్‌కుమార్, విశాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్ రాహుల్, ఎస్‌బీఐ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌శేఖర్, కాశీవిశ్వనాథ్, హైదరాబాద్ లోకల్ హెడ్ కార్యాలయం (అమరావతి సర్కిల్) ఏజీఎం (హెచ్‌ఆర్) కె.వి.కె.కె.ఎస్.శర్మ, సర్కిల్ వెల్ఫేర్ కమిటీ సెక్రటరీ నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన బ్యాంకు ప్రతినిధులు

కేజీహెచ్ అధ్యాపకుడి బదిలీ ఉత్తర్వులు రద్దు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో సామాజిక శాస్త్రాల అధ్యాపకుడిగా పని చేస్తున్న శాంతిస్వరూప్‌ను శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజనాసుపత్రికి బదిలీ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈమేరకు వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన్ను కేజీహెచ్‌లోనే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

దేశాభివృద్ధిలో ఎంఎస్ఎమ్ఈల పాత్ర కీలకం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో ఎంఎస్ఎమ్ఈల పాత్ర కీలకమని భెల్ ఈడీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఆటోనగర్ ఎంఎస్ఎమ్ఈ కార్యాలయం ఆవరణలో బుధవారం వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్-2025 ఎంఎస్ఎమ్ఈ, వాసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఎస్ఎమ్ఈ జేడీ సెంథిల్‌కుమార్, అతిథులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సెంథిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలకు పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాసీ అధ్యక్షులు పాండురంగ ప్రసాద్, లఘు భారతీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఏకే బాలాజీ, ఎంఎస్ఎమ్ఈ ఏడీ, కార్యక్రమం సమన్వయకర్త కె.శివప్రసాద్‌రెడ్డి, ఫ్యాప్సీ ఉపాధ్యక్షులు వై.సాంబశివరావు, ఎంఎస్ఎమ్ఈ జాతీయ ఎస్సీ కౌన్సిల్ ప్రతినిధి సత్య సర్వసిద్ధి, డీఐసీ జీఎం ఆదిశేషు, పలు పీఎస్‌యూల అధికారులు, పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఎంఎస్ఎమ్ఈ జేడీ సెంథిల్‌కుమార్

ఎంఎస్ఎమ్ఈ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పబ్లిక్ సెక్టార్ యూనిట్ల స్టాల్స్

అందుబాటులో మౌలిక సదుపాయాలు

సింధియా, న్యూస్‌టుడే : తూర్పు నావికాదళం ముఖ్య కేంద్రానికి చెందిన ఐఎన్ఎస్ విశ్వకర్మలో మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా అన్నారు. విశ్వకర్మలో బుధవారం ఆయన సదుపాయాల కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. నేవీ ఉద్యోగులకు మానసిక ఉల్లాసానికి, ఆటవిడుపు కోసం నిర్మించిన క్రీడా ప్రాంగణాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట కమాండ్ అధికారులు, యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

ఐఎన్ఎస్ విశ్వకర్మలో సదుపాయాల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

పరారీలో ఉన్న నకిలీ నేవీ అధికారి అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే: నిరుద్యోగులకు నేవీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసిన కేసులో పరారీలో ఉన్న నకిలీ నేవీ అధికారి జి.సూర్యచలపతిరావు అలియాస్ శ్రీకాంత్(45)ను న్యూపోర్టు పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెదగంట్యాడ ప్రాంతంలో నేవీ అధికారినంటూ ముగ్గురిని నమ్మించి సుమారు రూ. 12 లక్షల వరకూ వసూలు చేసి మోసం చేసిన కేసులో చలపతిరావును 2016లో న్యూపోర్టు పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత కోర్టు నుంచి బెయిల్‌పై విడుదలై వాయిదాలకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు నిందితునిపై పోలీసులు నిఘా పెట్టారు. ఎట్టకేలకు సాంకేతిక పరిజ్ఞానంతో హైదరాబాద్‌లోని బేగంపేట పీఎస్ పరిధిలో ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నారు. అక్కడ కూడా నేవీ అధికారినంటూ గుంటూరుకు చెందిన మహిళా డాక్టర్‌ను నమ్మించి పెళ్లి చేసుకున్నాడు. నిందితుడిపై నగరంలోని టూటౌన్, మల్కాపురం పీఎస్‌లో పలు కేసులున్నట్లు సీఐ తెలిపారు. ఇచ్ఛాపురానికి చెందిన నిందితుడు ఒడిశాలో సైనిక స్కూల్లో చదివి, ఇంజినీరింగ్ చేశాక ఈ తరహా మోసాలకు పాల్పడటం మొదలుపెట్టాడు. న్యూపోర్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులతో నిందితుడు సూర్యచలపతిరావు

సంక్రాంతి రద్దీకి ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : సంక్రాంతికి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసినట్టు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. శ్రీకాకుళం రోడ్- సికింద్రాబాద్, వికారాబాద్- శ్రీకాకుళం రోడ్ మధ్య వేర్వేరు నంబర్లతో ప్రయాణిస్తాయన్నారు.

కిరండూల్ రైలుకు అదనపు బోగీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఈనెల 18న కిరండూల్- విశాఖ (58502) రైలుకు ఏసీ ఛైర్ కార్ బోగీని జత చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE COURT AT VISAKHAPATNAM

O.S No.424/2018

Between:
Marupalli Sudha Rani @ Sudha Anand ...Plaintiff
And:
Adapa Ramdas and others ...Defendants
To:
6. Appikonda Sai Sirish, S/o Appikonda Jagadeeswara Rao, Hindu Aged 27 years, R/o D.no.54-15-3/22, KRM colony, Resapuvanipalem, Seethammadhara, Visakhapatnam-13.
7. Appikonda Dolly Samanvita, D/o Appikonda Jagadeeswara Rao, R/o rest to do so.

Take notice that in the above proceedings you are hereby directed to appear before this HONOURABLE XI ADDL. DISTRICT JUDGE COURT, VISAKHAPATNAM on 09-01-2026 at 10.30 A. M either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

(By order of the Hon'ble Court)
DUPPALA APPA RAO, Advocate, Visakhapatnam-530020, A.P.

19 నుంచి క్రెడాయ్ ప్రాపర్టీ షో

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఈనెల 19 నుంచి 21 వరకు బీచ్‌రోడ్డులోని గాదెరాజు ప్యాలెస్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు క్రెడాయ్ ఛైర్మన్ వి.ధర్మేంద్ర అన్నారు. బుధవారం హోటల్ మేఘాలయలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్య తరగతి ప్రజలకు గృహ వసతి కల్పించేలా ప్రాపర్టీ ఎక్స్‌పో ఏర్పాటు చేస్తున్నామని, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. అనంతరం కార్యక్రమ ప్రచారపత్రం ఆవిష్కరించారు. సమావేశంలో క్రెడాయ్ అధ్యక్షుడు ఇ.అశోక్ కుమార్, కార్యదర్శి వి.శ్రీను, సంయుక్త కార్యదర్శి సీహెచ్.గోవిందరాజు పాల్గొన్నారు.

ప్రచారపత్రం ఆవిష్కరిస్తున్న క్రెడాయ్ ప్రతినిధులు

'పరకామణిలో చోరీపై జగన్ వ్యాఖ్యలు సరికాదు'

అల్లిపురం, న్యూస్‌టుడే : తిరుమల పరకామణిలో జరిగిన చోరీ ఘటన చాలా చిన్నదంటూ, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం సరైంది కాదని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి పేర్కొన్నారు. విశాఖపట్నం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో బుధవారం పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరకామణి కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయించినట్టు చెబుతున్నారని, అదంతా తితిదే పూర్వ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు. జగన్ పాలనలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని... వాటిని గమనించిన ప్రజలు 11 సీట్లతో గుణపాఠం చెప్పారన్నారు. అయినా ఆయన తీరులో, ఆలోచనల విధానంలో మార్పు రాలేదన్నారు. వైకాపా హయాంలో గాడి తప్పిన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. తితిదేలో ప్రక్షాళన మొదలైందన్నారు. కార్యక్రమంలో పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి

సందిగ్ధంలో సింహాచలం 'టీడీఆర్‌లు'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : సింహాచలం తొలిపావంచా నుంచి అడివివరం వరకు విస్తరించిన బీఆర్టీఎస్ రహదారిలో ఆస్తులు కోల్పోయిన బాధితులకు జారీ చేసిన 205 టీడీఆర్(ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్)ల అర్హతపై సందిగ్ధత నెలకొంది. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ అభ్యర్థన మేరకు లబ్ధిదారుల జాబితా, వారి ఆస్తులపై ఆర్డీఓ స్థాయి అధికారితో విచారణ చేయించాలని నిర్ణయించారు. ★ రూ.10 వేలు ఉన్న గజం ధరను రూ.35 వేలకు ఎలా పెంచారని, ఆస్తులు ఒకరి పేరున ఉంటే, మరొకరికి టీడీఆర్‌లు ఎలా జారీ అవుతున్నాయనే అంశాలను కమిషనర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదే అంశంపై పూర్తి వివరాలు పంపాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు అందాయి.

నకిలీ పోలీస్‌కు జైలు, జరిమానా

విశాఖలీగల్, న్యూస్‌టుడే : విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో పలువురిని మోసం చేసిన నకిలీ పోలీస్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధిస్తూ ప్రధాన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం.ప్రదీప్‌కుమార్ బుధవారం తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు అదనంగా సాధారణ జైలుశిక్ష అనుభవించాలని ఆదేశించారు. న్యాయస్థానం సీనియర్ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపిల్లి ఆదినారాయణ తెలిపిన వివరాలివి. పాడేరు ప్రాంతానికి చెందిన పాతనేరస్థుడు వి.వెంకటరమణ (33) పోలీసు యూనిఫామ్ ధరించి, పలువురి వద్ద డబ్బులు వసూలు చేశాడు. బీచ్‌రోడ్డుకు చెందిన వై.అప్పారావుకు అతని ప్రవర్తనపై అనుమానం రావడంతో, 2024 అక్టోబరులో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

102 మంది ఎస్సైలకు బదిలీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 102 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. బదిలీల జాబితాలో ఉన్న 16 మంది స్థానాలను మరోసారి మార్పు చేస్తూ, సీపీ ఆదేశాలు ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ఆనందపురం, న్యూస్‌టుడే : ఆనందపురం -అనకాపల్లి జాతీయ రహదారిలోని ఈగలవానిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం పాలయ్యారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. కూర్మన్నపాలెం సమీప లక్ష్మీపురం కాలనీకి చెందిన స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి భార్య అచ్యుతభారతి (50) సోదరి కుమార్తె దుక్కవానిపాలెం సమీప ఇంటర్ కళాశాలలో చదువుతోంది. ఆ బాలికను కలిసేందుకు కళాశాలకు వచ్చిన అచ్యుతభారతి, తిరిగి వెళ్లే సమయంలో జాతీయ రహదారి దాటుతుండగా... ఆనందపురం నుంచి పెందుర్తి వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. 108లో కేజీహెచ్‌కు తరలిస్తుండగా మృతి చెందింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అచ్యుత భారతి

చికెన్ ధరలు

(కిలోకి - రూపాయల్లో)

	విశాఖ	[illegible]
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్డ్	200	222
స్కిన్‌లెస్	228	232

EENADU Classifieds

BUSINESS SERVICES

FINANCIAL SERVICES

REAL ESTATE

FLAT FOR SALE

MADHURAWADA

2BHK 1090 sq.ft, West facing New Flat for Sale, Ready to Occupy @ Bakkannapalem, Madhurawada. Cont: 80106 57204

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sqyds North East Corner (Cellar+G+1) House for Sale 2700 Sqft at Just 3300 Per Sft Brand New ✆ 9885824528

LAND FOR SALE

GENERAL

PLOT FOR SALE

PENDURTHI

PLOT FOR SALE Urgent Sale 933.33 Sqyds at SRI BALAJI DEVELOPERS VUDA Layout Near Pendurthy, Gorapalli, Karakavanipalem @ 18000/- Sqyd Negotiable 9030595527

TO LET

COMMERCIAL

SIRIPURAM

Commrl 2 flts 1550 sft each 3BHK lift car AC Furnished kitchn cellar VIP Rd CBM Compound. ✆ 9848194142, 9290876448.

WANTED

GENERAL

SECOND SALE

JOBS

MS Executive 2 Qlf.: Any Degree Male Only. Age: 18-40. Knowledge in MS-Office must. Salary: 15,000/- Negotiable. Ph.: 9985633327.

Accountant-1. Qlf.: B.Com/M.Com Male only. Age: 18-40. Requirements Tally Prime, GST, TDS & Accounts Finalisation, Exp. Construction Company Preference. Salary: 15,000/- Ph.: 9985633327.

Delivery Boys/Girls; Shift; General; Vizag. Sal: 18k 25k; Q: 10th; Bike & Driving Licence must. ✆ 92462 03075 & 80969 23087.

Require Sr. Admin Managers for Vizag Corporate Office, Any VRS/ Retd./ Insurance/ Working Candidates, M/F, Above 35 years. Interviews: 18, 19, 20. Ph: 8885435455.

WANTED Freelance HR (M/F) Bank based Company Offering Part Time / Full Time Employments. Age: above 30yrs. Qlf: Any Degree / MBA (HR) Exp: 2 to 3 Yrs. Salary: 30k to 50k Job Location: Vizag. Kalyani, Nr NAD Kotha Road, Vizag. Contact HR between 10am to 7pm 83096 55089

అర్జెంట్‌గా కావలెను: స్కూల్స్, హాస్పిటల్స్‌లలో ఔట్ సోర్సింగ్ / కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ క్రింది స్టాఫ్ కావలెను. I.T/ ITES అగ్రికల్చర్ Apparel, ఆటోమోటివ్, బ్యూటీషియన్స్, ...

షాపింగ్‌మాల్స్, హాస్పిటల్, గోల్డ్ షోరూమ్స్, డిగ్రీ, సిస్టమ్ ఆపరేటర్, బిల్లింగ్ సెక్షన్ సూపర్‌వైజర్స్, క్యాషియర్, అకౌంటెంట్, స్టోర్‌హెల్పర్స్. 8341177761, 9063222817

FACULTY/ TEACHERS Required for MS Office, Tally, SAP, Power BI, Python Full Stack, JAVA Full Stack CSE (Polytechnic / B.Tech) Sub. 9397955328.

SECURITY GUARDS

గమనిక

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్
స్క్రీన్-1: అఖండ-2
స్క్రీన్-2: మోగ్లీ

నేడు మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎంఈవో దివాకర్‌రావు తెలిపారు. 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 8, 9 తరగతుల విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలను ప్రదర్శిస్తారన్నారు. ఇక్కడ ప్రతిభ చాటిన విద్యార్థులను ఈ నెల 19, 20 తేదీల్లో జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఆయన వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ ఎస్సీ, బీసీ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెంటాడుతోంది. –ఎం.కోటేశ్వరరావు, ఎస్సీ, బీసీ కాలనీ, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయి ఈగలు, దోమల బెడద వెంటాడుతోంది. –పి.నాగేశ్వరరావు, సబ్బవరం ✓: వెంటనే వ్యర్థాలు తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. –డి.ప్రసాదరావు, సర్పంచి,సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే : ?: 95వవార్డు వరలక్ష్మీనగర్ ప్రధాన మార్గంలో గోతులు పూడ్చకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. –వర్మ, వరలక్ష్మీనగర్ ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపడతాం. –శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్, జోన్–8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం దళాయిపాలెంలోని తుపాను రక్షిత భవనం శిథిలావస్థకు చేరుకుంది. గోడలు పెచ్చులూడుతున్నాయి. –శ్రీను, స్థానికుడు ✓: సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. –రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

పెందుర్తి-అరకు మార్గం విస్తరించేదెప్పుడో..

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి-అరకు మార్గంలో రాకపోకలకు వాహన చోదకులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు విస్తరణ జరగనందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ దారిలో పలు దుకాణాలు ఏర్పాటు చేసి రోడ్డు స్థలాన్ని ఆక్రమిస్తున్నారు. దాంతో పర్యాటక వాహనాలు ఆయా దుకాణాల వద్ద నిలిపేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు రోడ్డు పొడవునా వివిధ సంస్థల ప్రచార బోర్డులు, ఫ్లెక్సీలు ఎక్కడికక్కడ పెట్టడంతో ఎదురెదురుగా భారీ వాహనాలు వచ్చేటప్పుడు చిన్న వాహనాలు రోడ్డు అంచు దాటి బెర్మ్‌ల వైపు వెళ్లలేని పరిస్థితి. ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగాయని స్థానికులు వాపోతున్నారు. ఈ మార్గంలో రోజురోజుకు పర్యాటకుల రద్దీ పెరుగుతున్నందున సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎదురెదురుగా భారీ వాహనాలు వస్తే అవస్థలే..

● ఇరుకు దారిలో నిత్యం ఇక్కట్లే..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం జాజులవానిపాలెం నుంచి పి.భోనంగి మీదుగా కలపాక వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ జరగక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలోనే కలపాక 400 కేవీ సబ్‌స్టేషన్ ఉంది. విద్యాలయాలకు, పరిశ్రమలకు వెళ్లే వాహనాలతో ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది.

■ ఈ రోడ్డును ఎంత విస్తరించాలనే విషయమై కొన్నేళ్ల క్రితం ఆర్‌అండ్‌బి అధికారులు సర్వే చేసి రహదారిని ఆనుకుని ఉన్న భూములకు చెందిన లబ్ధిదారులతో పలుమార్లు సమావేశమయ్యారు. తర్వాత ఆ విషయాన్ని గాలికొదిలేశారు. కనీసం రహదారికి ఇరువైపులా బెర్మలు కూడా విస్తరించలేదు. భారీ వాహనాలు ఎదురెదురుగా వస్తే అతి కష్టంపై తప్పించుకోవాల్సిన పరిస్థితి.

■ ఈ దారిలోని ఓ కల్వర్టు శిథిలావస్థకు చేరింది. మరిశవానిపాలెం చెరువు వద్ద రహదారి అంచులు కోతకు గురై పెద్ద గొయ్యి ఏర్పడింది. పి.భోనంగి నుంచి వివిఎల్ఎన్‌పురం మధ్య పెద్ద గుంతలు పడ్డాయి. ఈ మార్గంలో ఆరు ప్రమాదకర మలుపులు ఉన్నాయి. వాటి వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి ఈ రోడ్డు విస్తరణకు తగిన చర్యలు చేపట్టాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

జాజులవానిపాలెం-కలపాక రహదారి దుస్థితి

తికమక ప్రశ్నలు.. తీరైన సమాధానాలు

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న కళాశాల యాజమాన్య ప్రతినిధులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం చినముషిడివాడలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తికమక పెట్టే ప్రశ్నలకు చక్కని సమాధానలిచ్చి ప్రతిభ చాటారు. విద్యార్థులు జి.సాయి జెస్విత (ప్రథమ), ఎన్.సౌమ్య (ద్వితీయ), ఎం.ఎస్.ద్రైవిక్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు డీన్ ఎం.శ్రీనువాసు, ప్రిన్సిపల్ జి.యల్లంనాయుడు, ఏవో ఎస్.జగదీశ్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సీఎం సహాయ నిధి అందజేత

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 94వ వార్డు పురుషోత్తపురం గ్రామానికి చెందిన అనారోగ్య బాధితుడు రామకృష్ణకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2లక్షల ఎల్‌వోసీ ధ్రువీకరణ పత్రాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బుధవారం అందజేశారు. రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లా జగన్ మోహన్ పాత్రుడు, ఉరిటి లక్ష్మీ గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

★ **ఉత్సవాలకు ఆహ్వానం:** వేంకటాద్రిపై దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో పాల్గొనాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును ఆలయవర్గాలు ఆహ్వానించాయి. ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి స్వామివారి ప్రసాదం అందజేశారు. వైకుంఠ ఏకాదశి, సుదర్శన హోమం, గోదా కల్యాణాల్లో పాల్గొనాలని కోరారు. తొలుత ఎమ్మెల్యేను శాలువ, స్వామివారి శేషమాలతో సత్కరించారు.

ఎమ్మెల్యేను కలిసిన వేంకటాద్రి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు

★ **మర్యాదపూర్వక కలయిక:** విశాఖ పార్లమెంటు తెదేపా నూతన అధ్యక్షుడిగా నియమితులైన చోడే పట్టాభిరామ్ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే శాలువతో సత్కరించారు.

చోడే పట్టాభిరామ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

ఓటరు అక్షరాస్యత కోసం క్లబ్‌ల ఏర్పాటు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజల్లో ఓటరు అక్షరాస్యత పెంచడం కోసం పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో 'ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్‌లు' ఏర్పాటు చేస్తున్నట్లు పెందుర్తి ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ అర్జునరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాల, పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని స్వీప్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్‌ల పనితీరు, ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఆయా క్లబ్‌ల ద్వారా ఇతరులకు ఓటరు అవగాహన కల్పించాలని కోరారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని శిక్షణ ఎస్సై వసంత చినబాబు సూచించారు. ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చినముషిడివాడ ద్రోణంరాజునగర్‌లో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా బుధవారం ట్రాఫిక్ నియమాలపై అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ పీవో సుందర్రావు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని ఈ.భోనంగి, పి.భోనంగి, వెన్నెలపాలెం గ్రామాల్లో గురువారం ఉదయం 9గంటల నుంచి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పర్యటిస్తారని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని వినతులు స్వీకరిస్తారన్నారు. కూటమి శ్రేణులంతా పాల్గొనాలని కోరారు.

అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ గండివారి వీధికి చెందిన గండి శివాజీ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడలో రాణిస్తున్నాడు. ఈయన తండ్రి అప్పారావు వ్యవసాయ కూలీ, తల్లి ఈశ్వరమ్మ గృహిణి. శివాజీ రెండేళ్లుగా హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్)సంస్థలో ఒప్పంద పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నారు. ఈయన ఐటీఐ పూర్తిచేసి ఏడేళ్లుగా ఈ క్రీడలో తర్ఫీదు పొందుతూ పలు పతకాలు సొంతం చేసుకున్నాడు. ఇటీవల తమిళనాడులో జరిగిన జాతీయస్థాయి సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ తరఫున పాల్గొని ప్రతిభ చాటాడు. అనంతరం దిల్లీలో జరిగిన ఇండియా ట్రయల్స్‌లో రాణించి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇండోనేసియాలో జరగనున్న అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్కడ కూడా రాణించాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నానని శివాజీ పేర్కొన్నాడు.

సాధించిన కప్‌తో గండి శివాజీ

సేవలకు గుర్తింపు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నిర్వహిస్తున్న 'విజనరీ ఇన్‌సైట్స్' కార్యక్రమానికి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ జాతీయ స్థాయి అవార్డు ప్రకటించింది. ఇటీవల దెహ్రాదూన్‌లో జరిగిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఆసుపత్రి ప్రజాసంబంధాల అధికారి కె.బంగార్రాజు సంబంధిత పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ తదితరులు బంగార్రాజును బుధవారం ఘనంగా సత్కరించి అభినందించారు.

సృజన వికాసం.. సామాజిక ప్రయోజనం

ఉత్సాహంగా మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

పెందుర్తి, న్యూస్‌టుడే: నిత్యం ప్రజలు ఎదుర్కొనే సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతూ.. విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలు ఉపాధ్యాయుల ప్రశంసలు పొందాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం పెందుర్తి పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. 11 ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9 తరగతుల విద్యార్థులు వివిధ నమూనాలను ప్రదర్శించారు. ఎంఈవో-1, 2 సువర్ణ, మధుమూర్తి, ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.చిన్నమ్మ ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. మండల స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ నమూనాలను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని ఎంఈవో మధుమూర్తి తెలిపారు.

పెందుర్తి పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

★ **వ్యర్థాలతో ఇంధన ఉత్పత్తి:** సమాజం నుంచి సేకరించిన వివిధ రకాల వ్యర్థాలను సరైన విధంగా నిర్వహించడం ద్వారా బయోగ్యాస్, సేంద్రియ ఎరువులు తయారు చేసుకుని సంబంధిత వ్యర్థాలను పునర్వినియోగం చేయవచ్చు. ఈ విధానాన్ని తెలియజేసే నమూనాను రూపొందించాం. –ఎ.అనిత, ఆర్.భవానీ శంకర్, శాంతినగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల

★ **ఆగి ఉన్న రైల్లో పటిష్ఠ భద్రత..:** స్టేషన్‌లో ఆగి ఉన్న రైల్లో మరుగుదొడ్ల వినియోగించే సమయంలో వ్యర్థాలు పట్టాలపై పడకుండా 'ఏదో రైల్వే టాయిలెట్ మేనేజ్‌మెంట్ సిస్టం' రూపొందించాం. లోకోపైలట్ వద్ద ఉండే మీట ద్వారా దీన్ని నిర్వహించవచ్చు. –బి.వంశీకృష్ణ, ఎం.ఈశ్వర్ కిరణ్, గుర్రమ్మపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల

★ **ఆటోమేటిక్ సీడ్ ప్రొటెక్టర్:** రైతులు పొలాల్లో పండించిన పంటను కోత కోసిన తర్వాత ప్రకృతి విపత్తుల నుంచి రక్షించుకునేందుకు ఈ నమూనా రూపొందించా. రైతులు యాప్ ద్వారా ఎక్కడి నుంచైనా దీన్ని నిర్వహించుకోవచ్చు. మీట నొక్కడం ద్వారా పంట నిల్వ చేసిన ప్లాట్‌ఫాంపై మూత ఏర్పడేలా రూపొందించా. –బి.జ్ఞానేశ్వరి, వేపగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల

★ **కార్బన్ ప్యూరిఫికేషన్ నమూనా:** పరిశ్రమల నుంచి ఉత్పత్తి అయ్యే కార్బన్‌ను శుద్ధి చేసి బయటకు విడిచిపెట్టే నమూనా రూపొందించాం. వివిధ పద్ధతుల ద్వారా ఇది పని చేస్తుంది. –కె.ముకేశ్, కె.సందీప్‌కుమార్, నరవ జెడ్పీ ఉన్నత పాఠశాల

★ **ఎయిర్ కండిషన్ ఫ్రేమ్:** వేడి గాలిని చల్లగా మార్చే నమూనా రూపొందించా. కోన్ ఆకారంలో ఉండే పరికరాల గుండా వెళ్లిన గాలి రెండు రకాల గాలులను బయటకు పంపుతుంది. కోన్ ముందు వైపు నుంచి వెళ్లే గాలి చల్లగా, వెనుక నుంచి వెళ్లే గాలి వేడిగా ఉంటుంది. వివిధ వాతావరణ పరిస్థితుల్లో రైతులు పంట నిల్వ చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. –ఎ.హలశ్రీ, గుర్రమ్మపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల

వేడుకగా ధనుర్మాసోత్సవాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రెండవ పాశుర విన్నపం జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి వేకువజామున ధూపదీప సేవలు జరిపారు. తిరుప్పావై సేవాకాలం, తీర్థగోష్ఠి నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ★ సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుప్పావై సేవాకాలం వేడుకగా జరిగింది. అర్చకులు ధూపదీప సేవలు, ఆరాధనలు జరిపారు. రెండవ పాశుర విన్నపం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిరుప్పావై పారాయణం చేశారు.

వేపగుంట, న్యూస్‌టుడే : లక్ష్మీనరసింహనగర్ గోపీజనవల్లభస్వామి ఆలయంలో తితిదే ఆధ్వర్యంలో బుధవారం గోదా పాశుర ప్రవచన కార్యక్రమం చేపట్టారు. శ్రీకాంతాచార్యుల ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రతీరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఈ ప్రక్రియ ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా సబ్బవరంలోనూ నగర సంకీర్తన జరిగింది. భక్తులు అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తూ వేకువజామున వీధుల్లో తిరిగారు. రామాలయం వద్ద ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో దంగేటి నాగేశ్వరరావు, పెన్నం వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

తిరుప్పావై సేవాకాలంలో పాల్గొన్న భక్తులు

వేంకటాద్రిపై శ్రీనివాసుడికి హారతులిస్తున్న అర్చక స్వామి

సబ్బవరంలో అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ, నాయుడుపాలెం, వాడచీపురుపల్లి, వెన్నెలపాలెం, కలపాక, సినిమాహాల్‌కూడలి, లంకెలపాలెం గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత రామాలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 5 గంటలకు సీతారాముల ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. నగర సంకీర్తలనతో పాటు భజనలు చేశారు. భోగి పండగ వరకు ప్రతిరోజు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరవాడలో నగర సంకీర్తన, పూజలందుకున్న సీతారాములు

వ్యర్థాలకు నిప్పు... దట్టమైన పొగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీ ఎస్ఈజెడ్ సమీప కొండ ప్రాంతంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పారిశ్రామిక వ్యర్థాలు పడేసి నిప్పుపెట్టారు. పెద్దఎత్తున మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళన చెందారు. సంబంధిత అధికారులు నిఘాపెట్టి పర్యావరణానికి ఈ విధంగా విఘాతం కల్గిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులకు అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: క్షేత్ర సందర్శన నైపుణ్యాభివృద్ధికి దోహద పడుతుందని సబ్బవరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శంకర్ అన్నారు. కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం తృతీయ సంవత్సర విద్యార్థుల మార్కెటింగ్ విషయ పరిజ్ఞానంలో భాగంగా 'అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు - కాశీపట్నం సంత' అనే అంశంపై సర్వే చేసేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం సంతకు బుధవారం విద్యార్థులు బయలు దేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: ఉపాధి, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు బుధవారం విశాఖ ఇంజినీరింగు కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ప్రొఫెసర్ ఎన్.హరిబాబు వివిధ అంశాలపై వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పింఛనుదారుల దినోత్సవం

చినముషిడివాడలో పింఛనర్లను సన్మానిస్తున్న నిర్వాహకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: అఖిల భారత పింఛనర్ల దినోత్సవం బుధవారం పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. చినముషిడివాడలోని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 80 ఏళ్లు పైబడిన సీనియర్ పింఛనర్లను ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు తదితరులు పాల్గొన్నారు.

● పెందుర్తి శాఖా గ్రంథాలయంలో చేపట్టిన వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థల రాష్ట్ర పింఛనర్ల సంఘం అధ్యక్షుడు పి.మలేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీనియర్ పింఛనర్ పి.సత్యరాజును సత్కరించారు. పెందుర్తి, అడివివరం గ్రంథాలయాధికారులు బి.చంద్రకళ, ఎన్.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం పింఛనర్ల హక్కులను పరిరక్షించాలి

వేపగుంట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పింఛనర్ల హక్కులను కాలరాస్తే ఊరుకోబోమని విశ్రాంత రైల్వే ఉద్యోగుల సంఘం హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ పింఛనర్ల దినోత్సవాన్ని బ్లాక్‌డేగా నిర్వహించారు. ఇటీవల ప్రవేశపెట్టిన 'వేలిడేషన్ ఆఫ్ పెన్షన్ రూల్స్' వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాతగోశాల సమీప వాసుదేవ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్.వి.శేషాద్రి, రెడ్డి వెంకటరావు, వేదుల నర్సింగరావు, జి.వి.రమణ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాలను వక్తలు వివరించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరంలో ఈ వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కామిరెడ్డి దేముడు, బుద్ధ నర్సింహమూర్తి, ఎస్.రాఘవరావు, ఎస్.పరిదేశి నాయుడు తదితరులు మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు భగవద్గీత అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం 80 ఏళ్లు పూర్తయిన విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

నిరసన తెలుపుతున్న రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు

మరింత పారదర్శకంగా అంగన్‌వాడీ సేవలు

స్మార్ట్‌ఫోన్లు అందుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు అందజేయడం ద్వారా సమాచారాన్ని డిజిటలీకరణ చేసిన ప్రభుత్వం సేవలను మరింత పారదర్శకం చేసిందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పెందుర్తి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రత్నగిరినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సీడీపీవో డి.నీలవేణి, సూపర్‌వైజర్లు గీతాలక్ష్మి, మానస, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని 112 అంగన్‌వాడీ కేంద్రాలకు స్మార్ట్‌ఫోన్లు అందించినట్లు సీడీపీవో తెలిపారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరూ ప్రతిజ్ఞ చేశారు.

'యాత్ర' విజయవంతానికి పిలుపు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఈ నెల 20న అనకాపల్లిలో జరగనున్న అటల్-మోదీ సుపరిపాలన యాత్ర, వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని భాజపా శ్రేణులు విజయవంతం చేయాలని 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం చినముషిడివాడలోని కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 95, 97వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో భాజపా నాయకులు, కార్యకర్తలు యాత్రకు తరలివెళ్లాలని నిర్ణయించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు

నానో ఎరువు వినియోగంతో సత్ఫలితాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: మేలైన పంటల దిగుబడికి నానో ఎరువు ఎంతగానో ఉపయోగపడుతుందని సబ్బవరం మండల వ్యవసాయ శాఖాధికారి పి.సత్యనారాయణ అన్నారు. వంగలి గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో నానో యూరియాపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. పి.రామకృష్ణ, కిషోర్ పాల్గొన్నారు.

కమనీయం అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే : సింహాద్రి అప్పన్నస్వామి దేవాలయంలో బుధవారం నిత్య కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

పథకాల సద్వినియోగంతో మేలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మత్స్య దిగుబడులు పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ విశాఖ జిల్లా జేడీ పి.లక్ష్మణరావు సూచించారు. చేపలరేవు సమీప భారత మత్స్య పరిశోధన సంస్థ (ఎఫ్ఎస్ఐ) ఆవరణలో బుధవారం మత్స్యకారులు, మత్స్య పరిశ్రమకు చెందిన ప్రతినిధులకు కార్యశాల నిర్వహించారు. ఎన్జీఓ సంస్థ షార్డ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

శిక్షణ పూర్తయిన ఎస్ఐలకు పోస్టింగ్

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో శిక్షణ ఎస్ఐగా ఆరు నెలలు పని చేసిన షేక్ జిలానీకి ఇదే స్టేషన్‌లో ఎస్ఐగా పోస్టింగ్ ఇస్తూ సీపీ శంఖబ్రత బాగ్చీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం విధుల్లో చేరగా.. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. మరో శిక్షణ ఎస్ఐ వసంత చినబాబు నాలుగో పట్టణ ఎస్ఐగా నియమితులయ్యారు. ★ **ఇద్దరికి బదిలీ:** ఇదే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్ఐలను సీపీ బదిలీ చేశారు. ఎస్ఐ దేముడునాయుడు సిటీ స్పెషల్ బ్రాంచి, విజయ్‌కుమార్ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు.

షేక్ జిలానీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఐ సతీశ్‌కుమార్

శేషాద్రినగర్‌లో శునకాల బెడద

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పరిధి దొగ్గవానిపాలెం సమీప శేషాద్రినగర్‌లో వీధికుక్కలు వీరవిహారం చేస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ పదుల సంఖ్యలో శునకాలు ఉండగా ఇతర ప్రాంతాల్లో పట్టుకున్న కుక్కలను ఇక్కడ విడిచిపెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అవి స్థానికులపై దాడి చేస్తున్నాయని వాపోతున్నారు. ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు
చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గదర్- అఖండ-2
రామలక్ష్మి- అఖండ-2
తారా- మోగ్లీ
సప్తగిరి- ఆంధ్రా కింగ్ తాలూకా

వల వేసి... 'కవ్వళ్లు' పట్టి..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : గుడ్లవానిపాలెం అమ్మవార్ల ఆలయ శివారు తీరంలో బుధవారం మత్స్యకారుల వలకు అధిక సంఖ్యలో కవ్వళ్లు చిక్కాయి. రుచికరంగా ఉండే ఈ చేపల్ని విక్రయించడానికి ఫిషింగ్ హార్బర్‌కు తరలించారు.

క్విజ్‌లో మెరిశారు... బహుమతులు గెలిచారు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మధురవాడ, న్యూస్‌టుడే : మధురవాడ(దుర్గానగర్)లోని రవీంద్రభారతి స్కూల్‌లో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ప్రస్తుత సమాజంలో 'సమకాలీన అంశాలు', 'జనరల్ నాలెడ్జ్' తదితరాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు. బి.శశివర్ధన్(తొమ్మిదో తరగతి), జె.సంయుక్త(ఎనిమిదో తరగతి), వి.లాక్షిత్(ఎనిమిదో తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ ఎన్.మోనికాదీప్తి, ఉపాధ్యాయులు జి.రాధ, డి.ఆదిత్య చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

పోటీలో పాల్గొన్న రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ ఎన్.మోనికాదీప్తి తదితరులు

నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో..

మధురవాడ, న్యూస్‌టుడే : మధురవాడ పరిధిలోని నారాయణ ఈ-టెక్నో స్కూల్‌(పీఎంపాలెం)లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.గ్రీష్మ(ఎనిమిదో తరగతి), కె.హారిక(ఎనిమిదో తరగతి), ఎం.దీక్షిత్(ఏడో తరగతి)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎస్.కిషోర్‌తో పాటు ఉపాధ్యాయులు బి.సంధ్య చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పరీక్ష రాస్తున్న నారాయణ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థులు

పోటీలో ప్రతిభ చూపిన విజేతలతో ప్రిన్సిపల్ కిషోర్, ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

ఎండాడ, న్యూస్‌టుడే: ?: ధర్మపురికాలనీ(మధురవాడ)లో వినాయక ఆలయం ఎదురుగా ఉన్న పరిసరాల్లో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. - స్థానికులు ✓: సిబ్బందిని వెంటనే అక్కడకు పంపించి విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. -గాయత్రి, విద్యుత్తు ఏఈ.

?: పోర్టుకాలనీ(మధురవాడ) నగరంపాలెం రోడ్డులో పందులు ఎక్కువగా ఉండటంతో ఆ చుట్టుపక్కల పరిసరాల్లో దుర్గంధం వ్యాపిస్తోంది. -రాము, మధురవాడ ✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. -రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి.

?: బక్కన్నపాలెం(మధురవాడ)లో కాలువలలో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమలు వృద్ధి చెందడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. - స్థానికులు, బక్కన్నపాలెం. ✓: త్వరలో కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. -సింహాచలం, జోన్-2 కమిషనర్

?: గాయత్రీనగర్(పీఎంపాలెం)లో జీవీఎంసీ ప్రధాన పార్కు పిచ్చిమొక్కలతో నిండి ఉంది. స్థానికులు భయాందోళన చెందుతున్నారు. - స్థానికులు, పీఎంపాలెం. ✓: పార్కులో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - సీతారాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జాతీయ రహదారి(ఎండాడ) కూడలిలో ఉన్న మద్యం దుకాణం ఎదురుగా ఉన్న రోడ్డులో మందుబాబుల బెడద ఎక్కువగా ఉంది.- రాంబాబు, స్థానికుడు. ✓: సంబంధిత ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తాం. -పీఎంపాలెం సీఐ పోలీసులు

స్పందనకు వందనం

శుభ్రతా చర్యలు చేపట్టారు

ఎండాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 5వ వార్డు మధురవాడ పరిధి అయ్యప్పనగర్‌లో కాలువల్లో పూడికలు పెరిగి తీవ్ర దుర్వాసన వస్తోంది. పలుమార్లు సిబ్బందికి విన్నవించినా ఫలితం లేక సమస్యను 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పందించి శుభ్రతా చర్యలు చేపట్టారు.

తోడేస్తూ.. అమ్మేస్తూ.. జోరుగా తాగునీటి వ్యాపారం

ఎండాడ, న్యూస్‌టుడే

జీవీఎంసీ 8వ వార్డులో తాగునీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. జనాభాకు తగ్గట్టుగా వార్డులో జీవీఎంసీ మంచినీటి సరఫరా చేయలేకపోతుంది. దీన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది ఇష్టమొచ్చినట్లు తాగునీటి వ్యాపారం సాగిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇళ్లల్లో బోర్లు వేసి ఆర్వో ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. గ్యాలన్లకొద్దీ భూగర్భ జలాలను తోడి ఫిల్టర్ చేసి విక్రయిస్తూ రూ.లక్షల సొమ్ము చేసుకుంటున్నారు.

ఎండాడలో విక్రయానికి సిద్ధం చేసి..

ఎక్కడెక్కడంటే... వాల్టా చట్టం ప్రకారం బోర్ తవ్వాలంటే రెవెన్యూ, జీవీఎంసీ అధికారుల అనుమతి తీసుకోవాలి. అయితే చాలామంది అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా బోర్లు ఏర్పాటు చేసి నీటిని తోడేసుకుంటున్నారు. వార్డులో ఎండాడ, రాజీవ్‌నగర్, గుడ్లవానిపాలెం, వరాహగిరినగర్, రుషికొండ, స్వర్ణభారతినగర్ తదితర ప్రాంతాల్లో అక్రమ మంచినీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. వ్యాపారులు తమ వ్యాపారం కోసం నిత్యం వేలాది లీటర్ల నీటిని తోడుతుండటంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటిపోయి పక్కన ఉన్న ఇళ్లల్లో బోరింగులు, బావులు ఎండిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

నిబంధనలు బేఖాతరు... నిబంధనల ప్రకారం ఆర్వోప్లాంట్ ఏర్పాటు చేసే వారు ఇరుగు పొరుగు వారి నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాలి. బోరు తవ్వడానికి తహసీల్దార్ నుంచి అనుమతి, ప్లాంట్ నిర్వహణకు జీవీఎంసీ నుంచి వ్యాపార లైసెన్స్ ఉండాలి. సంబంధిత పత్రాలను జతపరిచి దరఖాస్తును జోనల్ కార్యాలయంలో సమర్పిస్తే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి జీవీఎంసీ చట్టం ప్రకారం అనుమతి ఇస్తారు.

ప్రమాణాలు పాటించడం లేదు..

చాలా నీటిశుద్ధి కేంద్రాల్లో నిర్వాహకులు కనీస ప్రమాణాలు పాటించడం లేదు. ఆర్వో ప్రక్రియ ద్వారా అరకొరగా నీటిని శుద్ధి చేసి విక్రయిస్తున్నారు. ప్రతి ప్లాంట్‌లో యాంటీ మైక్రోబయల్ ఫిల్టర్లు వినియోగించాల్సి ఉన్నా అత్యధిక శాతం ప్లాంట్లలో ఇవి వినియోగించడం లేదు. నీటిని సరిగ్గా శుద్ధి చేయని కారణంగా ప్రజలు వాటిని తాగి రోగాల బారినపడి ఆసుపత్రి పాలవుతున్నారు. దీనిపై జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఏఈ వివరణ కోరగా.. ప్రమాణాలను పాటించని వారికి నోటీసులు జారీచేశామని తెలిపారు.

హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే : రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో భీమిలి మండలం కృష్ణంరాజుపేట గ్రామంలో బుధవారం హిందూ సమ్మేళనం జరిగింది. భీమిలి జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆధ్యాత్మిక వేత్త రామకృష్ణానంద ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులను సత్కరించారు. ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రాంత ప్రతినిధి కొండపల్లి రామారావు, ఆధ్యాత్మిక వేత్త నిర్మలానందస్వామి, బీజేపీ జిల్లా కార్యదర్శి జీవీ.నారాయణ, పీఏసీఎస్ ఛైర్మన్ జి.ఎల్లయ్య, సర్పంచి టి.అప్పలరాజు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు నర్సింగరావు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వివిధ రంగాలకు చెందిన వారిని సత్కరించిన ఆధ్యాత్మికవేత్తలు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు

ఐక్య పోరాటాలతో సమస్యలు పరిష్కారం

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలి తాలూకా యూనిట్ ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. బీచ్‌రోడ్డులోని కార్యాలయంలో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.ఆనందరావు అధ్యక్షతన జాతీయ పింఛనుదారుల పితామహుడు డి.ఎస్.నకారా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఐక్య పోరాటాలతో పింఛనుదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని సభ్యులు బి.ఈశ్వరరావు, పి.రాజేంద్రప్రసాద్‌వర్మ, వి.అప్పారావు అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, కోశాధికారి పి.రామకృష్ణ, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల నుంచి పింఛనుదారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పింఛనుదారులు

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : ఏపీ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ దంతవైద్య కళాశాల ప్రాంగణంలో అగ్నిమాపక శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆధునాతన అగ్నిమాపక సాంకేతికత వినియోగం, ప్రమాద సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాల్లో ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. గీతం సీనియర్ సేఫ్టీ అధికారి కె.పి.చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న అధికారులు

ప్రభుత్వ స్థలంలో పనుల నిలిపివేత

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : గుడ్లవానిపాలెం బీచ్‌రోడ్డు సమీప ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న నిర్మాణ పనులను రెవెన్యూ సిబ్బంది బుధవారం నిలిపివేయించారు. ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో పలువురు వ్యక్తులు బేస్‌మెంట్లు నిర్మిస్తున్నారని స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో వీఆర్వో వెంకటేశ్ తదితర సిబ్బంది పనులను అడ్డుకున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఆనందపురం, న్యూస్‌టుడే : ఆనందపురం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో చేపట్టే మరమ్మతుల దృష్ట్యా గురువారం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ అప్పలనాయుడు బుధవారం తెలిపారు. ఆనందపురం, వేములవలస, సత్యకళ్యాణి అపార్ట్‌మెంట్స్, లొడగలవానిపాలెం, బంటుపల్లి వారి కల్లాలు, పొదుగుపాలెం, కుసులవాడ, జగన్నాథపురం, వెంకటాపురం, చందక, గొట్టిపల్లి, జల్లివానిపాలెం, రామవరం, ముకుందపురం, దుక్కవానిపాలెం, మెట్టమీదపాలెం, పాలవలస, తర్లువాడ, గుడిలోవ, నగరం పాలెం, పందలపాక, బాకురుపాలెం, ఇర్లాపుర గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

ప్రమాదకరంగా ఆటోల రాకపోకలు

పద్మనాభం, న్యూస్‌టుడే : శ్రీ అనంత పద్మనాభ స్వామి కొలువైన కొండపైకి నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రమాదమని తెలిసినా, కొంతమంది డ్రైవర్లు నిర్లక్ష్యంగా భక్తులను ఎక్కించుకొని కొండపైకి వెళ్తున్నారు. అధికారులు స్పందించి.. కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మర్యాదపూర్వక కలయిక

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా అధ్యక్షుడిగా పేరు ప్రచారంలో ఉన్న చోడే పట్టాభిరామ్ బుధవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టాభిని ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు. పార్టీని మరింతగా బలోపేతం చేసి జీవీఎంసీ ఎన్నికల్లో ఘన విజయం అందించేలా కృషిచేయాలని సూచించారు.

పట్టాభిని ఆలింగనం చేసుకున్న గంటా

బాల్య వివాహాలను నిర్మూలించాలి

పద్మనాభం, న్యూస్‌టుడే : సమాజంలో బాల్య వివాహాలను నిర్మూలించడం అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.శ్రీదేవి అన్నారు. బుధవారం పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాల వివాహ ముక్తి భారత్" కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.వెంకటపార్వతి, సిబ్బంది మమత, జియాఉన్నీసా, హెచ్ఎం బాలామణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి

నమూనాలను పరిశీలిస్తున్న ఎంపీపీ రాంబాబు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

పద్మనాభం, న్యూస్‌టుడే: వైజ్ఞానిక ప్రదర్శనలే నూతన ఆవిష్కరణలకు నాంది అని ఎంపీపీ కె.రాంబాబు అన్నారు. రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పలు నమూనాలు సిద్ధం చేసి, ప్రదర్శనగా ఉంచారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు 19న విశాఖలో ఏర్పాటు చేసే వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. హెచ్ఎం వి.శంకరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

పద్మనాభం, న్యూస్‌టుడే : పద్మనాభం మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మండల తెదేపా అధ్యక్షుడు కోరాడ రమణ సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో మండల తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ పంచాయతీల పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల నివేదికను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు అందించి, నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.దామోదరరావు, కె.రామరాజు, ఎం.అప్పలనాయుడు, ఎస్.కృష్ణమూర్తిరాజు, పి.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల తెదేపా అధ్యక్షుడు కె.రమణ

నిరాశ్రయులకు చేయూత

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలికి చెందిన కరిగొట్ల స్వర్గీయ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరాశ్రయులకు దుప్పట్లు, ఆహార పొట్లాలు అందించారు. ఫౌండేషన్ ఛైర్మన్ కె.శ్రీరామ్ మాట్లాడుతూ... తన తండ్రి భాస్కరరావు జ్ఞాపకార్థం భీమిలి బీచ్ రోడ్డు, తగరపువలస, తాళ్లవలస, ఆనందపురం, రాజాపులోవ ప్రాంతాల్లో రోడ్డు పక్కన ఉంటున్న వారికి సేవలు చేపట్టామన్నారు. నిర్వాహకులు కేవీ.భానోజీరావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు అందించిన నిర్వాహకులు

9 నుంచి క్రికెట్ పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : సంక్రాంతి సందర్భంగా భీమిలిలో వచ్చేనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు జిల్లాస్థాయిలో ప్రేరణ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రేరణ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మజ్జి రమణ బుధవారం తెలిపారు. విశాఖ జిల్లాకు చెంది 13 ఏళ్ల వయసు పూర్తయిన యువకులు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునేవారు తమ పేర్లు నమోదుకు 83099 49252లో సంప్రదించాలన్నారు.

నివాసాల మధ్య జింక

ఎండాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 8వ వార్డు పరిధి ఎండాడ జాతీయ రహదారి పక్కన యాక్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న కాలనీలో ఓ జింక సందడి చేసింది. 'జూ పార్కు' సమీపంలో ఉన్న కంబాలకొండ ప్రాంతంలో సంచరించే ఈ జింక హఠాత్తుగా కాలనీల్లోకి ప్రవేశించింది. అనంతరం అక్కడున్న చెట్లలోకి వెళ్లిపోయింది.

చిత్ర బృందం సందడి

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే : తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం 'వినరా ఓ వేమ' చిత్ర బృందం సందడి చేసింది. దర్శకుడు మద్దెల రాజు మాట్లాడుతూ... వచ్చే నెల 2న విడుదలయ్యే చిత్రం యువతను అలరిస్తుందన్నారు. కార్యక్రమంలో నటులు పల్సర్ బైక్ రమణ, ప్రశాంత్ కల్యాణ్, కళాశాల ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్లు విశ్వప్రసాద్, చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దర్శకుడు రాజు

కమనీయం అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే : సింహాద్రి అప్పన్నస్వామి దేవాలయంలో బుధవారం నిత్య కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

అలంకరణలో స్వామి, అమ్మవార్లు

నేడు జోన్-2 కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రీవెన్స్

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ జోన్-2 పరిధి ఎండాడలోని ఆర్ఆర్ఆర్ సెంటర్ వద్ద గురువారం ఉదయం 10 గంటలకు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భూమిపూజ చేయనున్నారు. అనంతరం మధురవాడ జోనల్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : సాగర్‌నగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రుషికొండ శివారు బీచ్‌రోడ్డులోని వీఎంఆర్‌డీఏ పార్కులో బుధవారం సమావేశమయ్యారు. ఆనందోత్సాహాల మధ్య సహపంక్తి భోజనాలు ఆచరించి ఉల్లాసంగా గడిపారు. కొత్త సంవత్సరంలో చేపట్టబోయే భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. సుమారు 70 మంది సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే : భీమిలి మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన సైన్సు ఎగ్జిబిషన్‌లో ఏడు ప్రాజెక్టులు జిల్లా పోటీలకు ఎంపికయ్యాయని న్యాయనిర్ణేతగా వ్యవహరించిన చిట్టివలస సంతపేట అంబేడ్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.జగన్నాథస్వామి తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 జయప్రద, డైట్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే : తగరపువలస- భీమిలి రోడ్డులోని మూలకుద్దు కేథరిన్ సీబీఎస్ఈ పాఠశాల ఉపాధ్యాయులు గూగుల్ జెమినీ క్లాస్‌రూం శిక్షణ పొందారని పాఠశాల ఛైర్మన్ అలీవర్‌రాయ్ తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులకు శిక్షణ సర్టిఫికెట్లు అందించారు. ప్రిన్సిపల్ ఇవాంజలిన్ సుష్మా, తదితరులు పాల్గొన్నారు.

'లీడర్‌షిప్ సమ్మిట్-2025' ప్రారంభం

ఆనందపురం, న్యూస్‌టుడే: జాతీయ రక్షణ ఉత్పత్తి అకాడమీ, హెచ్ఏఎల్ మేనేజ్‌మెంట్ అకాడమీ, బీఈఎల్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్, ఐఐఎం విశాఖపట్నం సంయుక్త భాగస్వామ్యంతో రెండు రోజుల పాటు నిర్వహించే స్ట్రాటజిక్ డిఫెన్స్ లీడర్‌షిప్ సమ్మిట్-2025 బుధవారం దిల్లీలో బుధవారం ప్రారంభమైంది. ఈ మేరకు వివిధ అంశాలపై చర్చలు జరిగాయని ఐఐఎం అధికారులు తెలిపారు.

సదస్సులో పాల్గొన్న ఐఐఎంవీ అధికారులు

బూట్‌క్యాంప్‌తో నైపుణ్యం పెరుగుతుంది

పీఎంపాలెం, న్యూస్‌టుడే : మధురవాడ సాంకేతిక విద్యాపరిషత్(అటానమస్) కళాశాలలో మూడు రోజుల పాటు జరగనున్న 'ఏఐసీటీఈ ఐడీఈ' బూట్‌క్యాంప్ కార్యక్రమాన్ని ఆళ్వార్‌దాస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆళ్వార్‌దాస్ బుధవారం ప్రారంభించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, ప్రైమ్ మినిస్టర్ శ్రీ స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్, వాధ్వాని ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.రామకృష్ణ తెలిపారు. బూట్‌క్యాంప్ ద్వారా జరిగే కార్యక్రమాల వల్ల నూతన ఆలోచనలు, సరికొత్త ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యతలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్జేడీ) బి.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాహుల్ ఆళ్వార్‌దాస్

ప్రజల భద్రత పోలీసుల కర్తవ్యం

పీఎంపాలెం, న్యూస్‌టుడే : నార్త్ సబ్‌డివిజన్ పరిధిలోని పీఎంపాలెం, పద్మనాభం, ఆనందపురం, భీమిలి పోలీసు స్టేషన్లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలని డీసీపీ సీహెచ్.మణికంఠ అన్నారు. బుధవారం పీఎంపాలెం నార్త్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఏసీపీ ఎస్.అప్పలరాజు, సంబంధిత పోలీసు స్టేషన్ల సీఐలు, ఎస్సైలతో డీసీపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా స్టేషన్ల పనితీరు, కేసుల నమోదు, పరిష్కారాలు, నేరాల నియంత్రణ తదితరాలపై పలు సూచనలు చేశారు. సీఐలు జి.బాలకృష్ణ, వి.తిరుమలరావు, వాసునాయుడు, జి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ, సీఐలతో సమావేశమైన డీసీపీ సీహెచ్.మణికంఠ

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Madhurawada Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. NAKKILI SOWJANYA** W/o Saripalli Babu Rao D/o N Suri Babu by keeping the below mentioned schedule property of **Mr. SARIPALLI BABU RAO** S/o S Chinna Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Visakhapatnam District, Bheemunipatnam Sub-District, Padmanabham Mandalam, Pandrangi Gram panchayat and village accounts, Khata No.5122, S. No.223-14B an extent of Ac.0.12 cents and S. No.223-8B an extent of Ac.0.08 cents totaling Ac.0.20 cents or 968 sq. yards into a single bit bounded by:

East	Wet land of Nakkella Aditya etc.,
South	Road
West	Wet land of Venni Ramana, Routhu Ganga Raju etc.,
North	Wet land of Pandrangi Narayana etc.,

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam **Mobile No.9885166648**
Dt.16.12.2025 **Mail: sreenivaskoduri@gmail.com**

దాహం తీరాలంటే... గొయ్యి నిండాల్సిందే

మధురవాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ ఏడోవార్డు పరిధి శ్రీనివాసనగర్ కాలనీ ప్రజలను తాగునీటి సమస్య వేధిస్తోంది. ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఉన్నా నీటి కోసం వెంపర్లాట తప్పడం లేదు. రోజూ జీవీఎంసీ సరఫరా చేసే నీరు సన్నటి ధారలా వస్తోంది. దీంతో నివాసితులంతా ఇళ్ల ముందు సుమారు 2 అడుగుల లోతున గోతులు తవ్వి సిమెంట్‌తో తొట్టెలు తయారు చేసుకున్నారు. తద్వారా కుళాయి నీటితో గోతులు నిండుతుంటే వాటిని బిందెలు, బకెట్లలో తోడుకుని ఇంట్లోకి మోసుకుంటున్నారు. కాలనీలో ఉన్న సుమారు 200 కుటుంబాల ప్రజలు నిత్యం ఇదే సమస్యతో అవస్థలు పడుతున్నారు. జీవీఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిమార్లు విన్నవించినా పరిష్కారం లభించడం లేదని వాపోతున్నారు.

శ్రీనివాసనగర్‌లో ఇంటి ముందు గోతిలో నీళ్లు తోడుకుంటున్న మహిళ

దాతలకు అన్నప్రసాద ధ్రువపత్రం అందిస్తున్న ఏఈఓ తిరుమలేశ్వరరావు

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి పెందుర్తి దరి సుజాతనగర్‌కు చెందిన రంగా మహాలక్ష్మీకుమారి బుధవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో ఆలయ ఏఈఓ కె.తిరుమలేశ్వరరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం

కొమ్మాది, న్యూస్‌టుడే: గడిచిన వందేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం ఉద్యమాలు నిర్వహించిందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు అన్నారు. సీపీఐ శత వార్షికోత్సవాలను పురస్కరించుకుని నగరంపాలెం 5వ వార్డు పరిధిలో బుధవారం పార్టీ పతాకాన్ని విశాఖ పోర్టు విశ్రాంత కార్మికుడు వాసుదేవ వెంకటరామారావు బుధవారం ఎగురవేశారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పైడిరాజు

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
ప్రాంతీయ వ్యాపార కార్యాలయం-3, విశాఖపట్నం-530003

లీజుపై వసతి కావలెను

భారతీయ స్టేట్ బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం - 3, విశాఖపట్నం వారు ఎండాడ శాఖ (16350) ను ప్రత్యామ్నాయ ప్రాంగణంకు మార్చుట కొరకు యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ కలిగిన వారి నుండి రెండు బిడ్లు (సాంకేతిక / ధర) ప్రాతిపదిన టెండర్లు వేరు వేరు సీల్డు కవరులలో కోరుచున్నారు. వైశాల్యం సుమారు 205 చదరపు మీటర్లు (2200 చదరపు అడుగులు)

ప్రాధాన్య ఫ్లోర్	:	గ్రౌండ్ ఫ్లోర్
ప్రాధాన్య ప్రదేశం	:	మెయిన్ రోడ్, ఎండాడ

ఆసక్తి గల పార్టీలు టెండరు ఫారంను బ్యాంక్ వారి వెబ్ సైట్ https://sbi.bank.in/web/sbi-in-the-news/procurement-news నుండి డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. పూర్తి చేసిన టెండర్లు సీల్డు కవరులో రీజనల్ మేనేజర్, భారతీయ స్టేట్ బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం-3, విశాఖపట్నం నార్త్, 2వ ఫ్లోర్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం - 530003 వారికి తేదీ 08-01-2026 మ: 3:00 గం:ల వరకు అందునట్లు దాఖలు చేయవలెను.

తేదీ : 17.12.2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- రీజినల్ మేనేజర్

(c) eenadu

విశాఖ తూర్పు

విశ్రాంత ఉద్యోగులను సత్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

విద్యుత్తు ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

ఆరిలోవ, న్యూస్‌టుడే: జాతీయ పింఛనర్ల దినోత్సవం సందర్భంగా ముడసర్లోవ ఉద్యానవనంలో బుధవారం విశ్రాంత విద్యుత్తు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. మాజీ సీఎండీ దొర తదితరులు పాల్గొని ప్రసంగించారు. పరస్పరం యోగక్షేమాలు తెలుసుకుని ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. అనంతరం పలువురిని సత్కరించారు.

పథకాల సద్వినియోగంతో మేలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మత్స్య దిగుబడులు పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ విశాఖ జిల్లా జేడీ పి.లక్ష్మణరావు సూచించారు. వేపలరేవు సమీప భారత మత్స్య పరిశోధన సంస్థ ఆవరణలో బుధవారం మత్స్యకారులు, మత్స్య పరిశ్రమకు చెందిన ప్రతినిధులకు కార్యశాల నిర్వహించారు. ఎన్జీవో సంస్థ పార్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ మోహన్‌లక్ష్మి, ఎంఎస్ఏ విశాఖ జోన్ ఇన్‌ఛార్జి సి.ధనుంజయరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 16వ వార్డు కెఆర్‌ఎంకాలనీ, రామాలయం వీధి, శివాలయానికి వెళ్లే మార్గంలో ప్రయాణించే వారిపై శునకాలు దాడి చేస్తున్నాయి. – శిరీష, కెఆర్‌ఎంకాలనీ ✓: కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం. – నరేష్‌కుమార్, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు చేపలబజారు వద్ద వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. – రామలక్ష్మి, రత్నం, స్థానికులు ✓: రెండు రోజుల్లో వ్యర్థాలు తొలగిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్. న్యూస్‌టుడే : ?: పెదగదిలి నుంచి విమ్స్ ఆసుపత్రికి వెళ్లే సర్వీసు రోడ్డు దెబ్బతిని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. – అప్పాజీ, పెదగదిలి ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. – వెంకటరావు, డీఈ

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పాతడెయిరీఫారం కూడలి-సుందర్‌నగర్ ప్రధాన మార్గంలో పశువుల బెడద అధికంగా ఉంది. – నరేష్‌కుమార్, సుందర్‌నగర్ ✓: పశువుల పెంపకందారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. – డాక్టర్ రాజారమేష్ కుమార్, సంబంధిత విభాగాధికారి

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు పరిధి దుర్గాబజార్, అంబేడ్కర్ కాలనీ వీధి కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దోమలతో ఇబ్బంది పడుతున్నాం. – వి.శ్రీను దుర్గాబజార్ ✓: వెంటనే సిబ్బందితో వ్యర్థాలు తీయించి శుభ్రత చర్యలు చేపడతాం. – ఆర్.రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 15వ వార్డు పాతవెంకోజీపాలెం ప్రాంతంలో కాలువల్లో పూడికలు తొలగించడం లేదని బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్ స్పందించారు. తక్షణమే సిబ్బందితో పూడికలు తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

నేడు 'నాలుగో గురువారం' పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే

పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగో గురువారం ప్రత్యేక పూజలతో పాటు, దాదాపు 20 వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఆలయ ఈఓ కె.శోభారాణి, ఈఈ సీహెచ్‌వీ.రమణ, ఏఈఓ ఆనంద్‌కుమార్, వన్‌టౌన్ శాంతిభద్రతలు, ట్రాఫిక్ విభాగాల ఎస్సైలు వరప్రసాద్, షణ్ముఖరావు భక్తుల భద్రత ఏర్పాట్లపై చర్చించారు.

ఆలయ ఈఓ శోభారాణి, ఈఈ రమణతో చర్చిస్తున్న పోలీసులు

★ మెయిన్‌రోడ్డులోని జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేయనున్నారు. భక్తుల దర్శనాల క్యూలైన్లు అక్కడ నుంచే ప్రారంభమవుతాయి. దర్శనాలు ముగిసిన తర్వాత బురుజుపేట మీదుగా అన్నప్రసాద వితరణ కేంద్రానికి భక్తులు సులువుగా చేరుకునేలా చర్యలు చేపట్టారు. మొత్తం 600 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.

★ భక్తుల వాహనాలకు మున్సిపల్ స్టేడియం వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించారు. మెయిన్ రోడ్డులో ట్రాఫిక్‌ను సీబీఎం పాఠశాల మీదుగా మళ్లించనున్నారు.

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శిశుసంక్షేమ శాఖ విభాగం సిబ్బంది

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వాలంటీర్లు పెద్ది భాస్కరరావు, అబ్దుల్ మునీర్ పిలుపునిచ్చారు. బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా స్త్రీశిశు సంక్షేమశాఖ, విద్యాశాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఎంపీపీఈలో, అర్బన్, ఫుడ్‌మాన్యుపాక్ట్ ప్రాంతాల్లో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు వివాహాలు చేస్తే వాటి వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమ శాఖ విభాగం ప్రతినిధి లీలావతి, అరుణ్‌కుమార్, విద్యాశాఖ నుంచి గణపతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శనలతో సృజనకు పదును

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చని చినగదిలి మండల విద్యాశాఖాధికారి సీహెచ్ రవీంద్రబాబు అన్నారు. తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించి అభినందించారు. చినగదిలి మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈఓ-2 అనూరాధ, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈఓ రవీంద్రబాబు

ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ఎంఎంటీసీ కాలనీలో వెలసిన త్రిమూర్తిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు బుధవారం తెల్లవారుజామున ఘనంగా ప్రారంభమయ్యాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వెంకటాచార్యులు, గోపాలకృష్ణశర్మ భక్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కొత్తవెంకోజీపాలెం రామాలయంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు జరిపారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: చినగదిలి రాధాకృష్ణనగర్‌లోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలంకరణలో వేంకటేశ్వరస్వామి

గోదాదేవి అమ్మవారు

కొనసాగుతున్న 'ఆపరేషన్ లంగ్స్ 2.0'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రహదారులు, నడకమార్గాలు ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, అనధికార బడ్డీల తొలగింపు కోసం జీవీఎంసీ చేపట్టిన 'ఆపరేషన్ లంగ్స్ 2.0' కొనసాగుతోంది. ఐదో రోజు బుధవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది, అధికారులు పోలీసుల సహకారంతో జోన్-3 పరిధిలోని మద్దిలపాలెం జాతీయ రహదారి, ఇసుకతోట, సంపత్‌వినాయక ఆలయం ప్రాంతం, వీఐపీరోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్సు ప్రాంతాల్లో సుమారు 89 అనధికార దుకాణాలను తొలగించామని జోన్-3 ఏసీపీ మధుసూదనరావు తెలిపారు. కార్యక్రమంలో టీపీవో ప్రమీల, టీపీఎస్‌లు సాయిరాం, సూరిబాబు, సచివాలయ పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, పోలీసులు, విద్యుత్ శాఖ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకతోటలో ఆక్రమణలను తొలగిస్తున్న పట్టణ ప్రణాళిక సిబ్బంది

పురుషుల హాకీ విజేత ఎలమంచిలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర కళాశాలల పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ పోటీలో అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలోని పూర్ణ సాయి డిగ్రీ కళాశాల హాకీ విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో లంకపల్లి బుల్లయ్య కళాశాల, తృతీయ స్థానంలో ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల మాజీ ఎమ్మెల్యే రామానాయుడు హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, విజ్ఞానదాయిని ఆచార్య ఎ.పల్లవి, వివిధ కళాశాలల పీడీలు లక్ష్మణరెడ్డి, కె.దుర్గారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు షీల్డు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామానాయుడు తదితరులు

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఐ.విజయబాబు పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలో బుధవారం ఎన్టీఆర్ రక్తనిధి కేంద్రం, అగనంపూడిలోని హోమీబాబా క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సుమారు 61 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.జయ, ఎన్ఎస్ఎస్ జోనల్ అధికారి పోలా ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు జి.వి.ప్రతాప్, బి.లక్ష్మి, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ విజయబాబు, అధ్యాపకులు

ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

సీఎం సహాయ నిధి మంజూరు పత్రాల పంపిణీ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయం వద్ద చేపట్టారు. జోడుగుళ్లపాలెం ప్రాంతానికి చెందిన బొడ్డు సత్తిరాజుకు రూ.1,02,955 లక్షల విలువైన చెక్కు, ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెలగపూడి ప్రతాప్ రుద్ర, బుడుమూరు గోవింద్, ఒమ్మి సన్యాసిరావు, బొట్టా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

శివాజీపాలెం, పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడి ఎంపిక కోసం పట్టాభిరామ్ పేరు పరిశీలనలో ఉన్నందున దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్‌ను పట్టాభిరామ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ, ప్రణవ్‌గోపాల్ దుశ్శాలువాతో అభినందనలు తెలిపారు. పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

పట్టాభిరామ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

అ వీ ఇ వీ

'లీడర్‌షిప్ సమ్మిట్-2025' ప్రారంభం

ఆనందపురం, న్యూస్‌టుడే : జాతీయ రక్షణ ఉత్పత్తి అకాడమీ, 'హెచ్‌ఏఎల్ మేనేజ్‌మెంట్ అకాడమీ, బీఈఎల్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్, ఐఐఎం విశాఖపట్నం సంయుక్త భాగస్వామ్యంతో రెండు రోజుల పాటు నిర్వహించే 'స్ట్రాటజిక్ డిఫెన్స్ లీడర్‌షిప్ సమ్మిట్-2025' బుధవారం ఢిల్లీలో ప్రారంభం అయింది. ఈ వేదిక వివిధ అంశాలపై చర్చలు జరిగాయని ఐఐఎం అధికారులు తెలిపారు.

సదస్సులో పాల్గొన్న ఐఐఎంవీ అధికారులు

'భరాగో' సాహిత్యంపై చర్చాగోష్ఠి

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రజా కళాకారుల వేదికలో సద్భావన సాహితీ సభ్యుల సమావేశం బుధవారం నిర్వహించారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత భమిడిపాటి రామగోపాలం(భరాగో) సాహిత్యం, కథలపై చర్చాగోష్ఠి జరిగింది. సభకు సద్భావన సాహితీ అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ భరాగో రచయితే కాకుండా మంచి సంగీత ప్రియుడు అని పేర్కొన్నారు. అతని కథలు [illegible]. ముఖ్యవక్త డాక్టర్ డి.వి.సూర్యారావు మాట్లాడుతూ భరాగో కథ, హాస్య రచయితగా ప్రసిద్ధులన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కేజీ వేణు, సీహెచ్ చిన సూర్యనారాయణ, భాగవతుల సత్యనారాయణ మూర్తి, చల్లా రాంబాబు, సోమంచి వినయభూషణరావు, ఆర్.శివాజీ పాల్గొని ప్రసంగించారు.

క్రీడలతో యువతలో నాయకత్వ లక్షణాలు: డీఐజీ

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఐజీ గోపీనాథ్‌జెట్టి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: క్రీడల వల్ల యువతలో నాయకత్వ లక్షణాలు, స్నేహభావాలు అలవడుతాయని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. విశాలాక్షినగర్‌లోని ఏఆర్ క్రీడామైదానంలో కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖ పోర్టు అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో మత్స్యకార యువతకు తలపెట్టిన మూడు రోజుల క్రికెట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పోర్టు అథారిటీ, పోలీస్ అధికారులు బి.సాంబమూర్తి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కష్టాలు తీరేదెన్నడో..

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటికి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా పైనాపిల్ కాలనీ, హుద్‌హుద్ హౌసింగ్ కాలనీలలో నివాసం ఉంటున్నవారు ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. ట్యాంకరుతో నీరు వస్తే బిందెలతో పరుగులు తీస్తున్నారు. ప్రతిరోజూ ట్యాంకర్లతో నీటి సరఫరా జరగక తాగునీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

టెట్‌కు 91.36 శాతం హాజరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాకు సంబంధించి బుధవారం 16 కేంద్రాల్లో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 1761 మంది అభ్యర్థులకు గాను 1609 మంది (91.36 శాతం) హాజరయ్యారని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. తాను రెండు కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ నాలుగు కేంద్రాలను పరిశీలించామని, అన్ని చోట్ల ఈ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

అలరించిన బహుభాషా జాతీయ నాటకోత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న బహుభాషా జాతీయ నాటకోత్సవాలు బుధవారం కొనసాగాయి. రెండోరోజు బెంగాలీ కళాకారులు పాల్గొని ఆ రాష్ట్ర సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. వందేమాతరం, హిందీ, బెంగాలీ గీతాలకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. అనంతరం రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన చిత్రాంగద నృత్య నాటికను బెంగాలీ కళాకారులు వివిధ పాత్రలు పోషించి రక్తికట్టించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పాల్గొని మాట్లాడుతూ విశాఖ కళలకు నిలయంగా మారిందన్నారు. కార్యక్రమంలో కళాభారతి నిర్వాహకుడు డాక్టర్ జీఆర్కే ప్రసాద్, వేమలి త్రినాథరావు, పైడా కృష్ణాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రాంగద నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

వీఆర్‌వో మెడకు క్రికెట్ మ్యాచ్ టికెట్ల వ్యవహారం

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) కమిషనర్ పేషీలో విధులు నిర్వహిస్తున్న ఓ వీఆర్‌వోను మళ్లీ రెవెన్యూకి పంపేసినట్లు తెలిసింది. ఇటీవల విశాఖలో జరిగిన క్రికెట్ మ్యాచ్ టికెట్ల వ్యవహారమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రొటోకాల్ టికెట్లు తీసుకొని ఉన్నతాధికారులకు తెలియకుండా, ఎవరికీ సమాచారం చెప్పకుండా వాటిని సొంతానికి ఉపయోగించుకున్నారు. దీంతో సదరు ఉద్యోగిని వీఎంఆర్‌డీఏ నుంచి రెవెన్యూకి పంపేశారు. కొన్ని రోజుల కిందట ప్రస్తుత కమిషనర్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో ఓ ప్రజాప్రతినిధి ఆయన్ను కలిసేందుకు లోపలికి వెళ్లగా పేషీ సిబ్బంది కొంత సేపు లోపలికి పంపకుండా అడ్డుకోవడం అప్పట్లో చర్చనీయాంశమైంది. అలాగే కొందరు ఉద్యోగుల తీరుపైనా విమర్శలొస్తున్నాయి. కమిషనర్‌ను కలిసి సమస్యలు తెలియజేయాలని వెళ్తే బిజీగా ఉన్నారని చెప్పి పంపిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎట్టకేలకు కుక్కల నియంత్రణ చర్యలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తెన్నేటిపార్కు నుంచి సీతకొండ మలుపు వరకు బీచ్‌రోడ్డులో వీధికుక్కల బెడద అధికంగా ఉంది. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. సిబ్బందిని పంపించి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

ప్రతిభ చాటారు.. బహుమతి పొందారు

ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ ప్రగతినగర్ క్రిస్టియానా పబ్లిక్ స్కూల్లో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలో ప్రతిభ చాటి తొలి మూడు స్థానాలను ఎస్.రిహాన్ (8వ తరగతి), పి.బి.అజయ్ బాబు (8వ తరగతి), సీహెచ్ మణిదీప్ (9వ తరగతి) దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ సీహెచ్ మాధురి, ఉపాధ్యాయులు బహుమతులు అందించి అభినందించారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టరూ..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: హనుమంతువాక జాతీయరహదారి సమీప సాయివెటర్నరీ కాలనీలో రహదారులు, మురుగు కాలువలు శిథిలావస్థకు చేరడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రివేళ విద్యుత్తు దీపాలు వెలగక అవస్థలు పడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సాయి వెటర్నరీకాలనీలో రహదారి దుస్థితి

జాతీయ సమైక్యత శిబిరానికి ఏయూ విద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు నలుగురు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని ఎం.ఎల్.ఆర్.ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికగా ఈనెల 22 నుంచి 28 తేదీ వరకు నిర్వహించనున్న శిబిరంలో వీరు పాల్గొంటారు. ఈ శిబిరానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొననున్నారు. ఏయూ నుంచి బల్లంకి కృపాచందు, వెచలాపు పవన్‌కుమార్, బలివాడ నందిని, బండారుపిల్లి మేఘన ప్రియాంక్ పాల్గొంటున్నారు. వీరిని ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్.హరనాథ్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య డి.సింహాచలం తదితరులు అభినందించారు.

ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులతో ఏయూ వీసీ ఆచార్య రాజశేఖర్ తదితరులు

విశ్రాంత ఉద్యోగులకు సంపూర్ణ సహకారం అందిస్తాం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉద్యోగులకు వర్సిటీ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉప కులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. ఏయూలోని తిక్కవరపు లక్ష్మీనారాయణరెడ్డి(టి.ఎల్.ఎన్) సభా హాలులో బుధవారం పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. 75 ఏళ్లు పూర్తి చేసుకున్న విశ్రాంత ఉద్యోగులను వీసీ సత్కరించి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు తమ అనుభవాలను వర్సిటీలో పనిచేస్తున్న వారికి అందించాలన్నారు. కార్యక్రమంలో ఏయూ నాన్ టీచింగ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలగాని అప్పారావు, జనరల్ సెక్రటరీ సి.నాగశేఖరరెడ్డి, గౌరవ అధ్యక్షుడు టి.సైదయ్య, కోశాధికారి ఎం.సూరిబాబు, కార్యవర్గ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీసీ ఆచార్య రాజశేఖర్

మానసిక వైద్యశాలలో క్యాంటీన్ ఏర్పాటుకు సన్నాహాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ మానసిక ఆసుపత్రి ఆవరణలో వైద్యులు, సిబ్బంది, రోగుల బంధువుల కోసం క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు మొదలయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం ఇటీవల రూ.25 లక్షలు మంజూరు చేయడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి బుధవారం స్థల పరిశీలన చేశారు. 900 చదరపు అడుగుల్లో క్యాంటీన్ నిర్మించాలని నిర్ణయించారు. త్వరలో పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌కు పయనం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: చెన్నైలో ఈనెల 19 నుంచి 23 తేదీ వరకు జరగనున్న దక్షిణ మండల యువజనోత్సవానికి(యూత్ ఫెస్టివల్) ఏయూ నుంచి 59 మంది విద్యార్థులు వెళ్తున్నారు. వీరు రెండు బస్సుల్లో ఈనెల 18వ తేదీ ఉదయం ఏయూ నుంచి బయలుదేరనున్నారు. ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ జెండా ఊపి ప్రారంభిస్తారు. చెన్నై నగరంలో హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వేదికగా యూత్ ఫెస్టివల్(యూనిఫెస్ట్) నిర్వహిస్తున్నారు. ఏయూ నుంచి 59 మంది వెళ్తుండగా వారిలో 25 మంది మహిళలు ఉన్నారు. 16 విభాగాల్లో వీరు పాల్గొంటారు. ఈ పర్యటనకు ఏయూ రూ.11 లక్షలు ఖర్చు చేస్తోంది. ఈ మేరకు యూత్ ఫెస్టివల్ గోడపత్రికను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఆచార్య హరనాథ్, ఆచార్య పల్లవి, ఆచార్య డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వీసీ జీపీ రాజశేఖర్, రెక్టార్ పి.కింగ్, రిజిస్ట్రార్ కె.రాంబాబు తదితరులు

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Madhurawada Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. NAKKILI SOWJANYA** W/o Saripalli Babu Rao D/o N Suri Babu by keeping the below mentioned schedule property of **Mr. SARIPALLI BABU RAO** S/o S Chinna Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Visakhapatnam District, Bheemunipatnam Sub-District, Padmanabham Mandalam, Pandrangi Gram panchayat and village accounts, Khata No.5122, S. No.223-14B an extent of Ac.0.12 cents and S. No.223-8B an extent of Ac.0.08 cents totaling Ac.0.20 cents or 968 sq. yards into a single bit bounded by:

East	Wet land of Nakkella Aditya etc.,
South	Road
West	Wet land of Venni Ramana, Routhu Ganga Raju etc.,
North	Wet land of Pandrangi Narayana etc.,

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.16.12.2025
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

సీతంపేట, న్యూస్‌టుడే: ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో బుధవారం జోన్-1 కార్యనిర్వాహక ఇంజినీర్(ఈఈ) పి.శ్రీనివాసరావు విద్యార్థులకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు. విద్యుత్తు పొదుపుగా ఎలా వాడాలి, సౌర ఫలకాల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజినీర్(డీఈఈ), కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈఈ పి.శ్రీనివాసరావు

ధ్యానంతో మనసు ప్రశాంతం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నిత్యం ధ్యానం చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందని విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల అన్నారు. బుధవారం కళాశాలలో విద్యార్థులకు యోగా నిపుణులతో ధ్యానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాధన మెలకువలు నేర్పించారు. ప్రిన్సిపల్ ఆర్.మంజుల, అధ్యాపకులు వై.లక్ష్మి, సంతోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్యానం చేస్తున్న ప్రిన్సిపల్ ఆర్.మంజుల, అధ్యాపకులు, విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, జగదాంబకూడలి : ?: జీవీఎంసీ 31వ వార్డు డాబాగార్డెన్స్‌లో నడకమార్గాలను, రోడ్డు పక్క ఖాళీ స్థలాలను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. –చిరంజీవి, స్థానికుడు

✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటాం. – ఎర్రన్నాయుడు, రెండో పట్టణ సీఐ

న్యూస్‌టుడే, మురళీనగర్ : ?: సెక్టార్-9 కార్తిక్ మేన్షన్స్ ఎదురుగా 78బీ/4 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదు. – నరసింగరావు ✓: సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం. – అర్చన, వీధి దీపాల ఏఈ

వైకల్యాన్ని అధిగమించి.. కుటుంబాన్ని పోషించి..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే

అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నా కొంతమంది ఏ పని చేయకుండా కుటుంబ సభ్యులకు భారంగా మారుతుంటారు. ఒకరికి చేయి లేకపోయినా.. ఇంకొకరికి కాలు సక్రమంగా పనిచేయకపోయినా కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు సాలిగ్రామపురానికి చెందిన దుర్గ రమేశ్, తాటిచెట్లపాలేనికి చెందిన నల్ల కృష్ణ.

దుర్గ రమేశ్ రమేశ్ సొంతూరు విజయనగరం జిల్లా రావాడ. ప్రస్తుతం విశాఖ నగరంలోని సాలిగ్రామపురంలో ఓ అద్దె ఇంట్లో కుటుంబంతో కలసి నివాసముంటున్నాడు. ఇతని భార్య పరమేశ్వరి రమేశ్‌కు చేదోడు వాదోడుగా ఉంటోంది. వీరికి ఇద్దరు కుమారులు. పెద్దవాడు బీటెక్, చిన్న కుమారుడు 10వ తరగతి చదువుతున్నారు. రమేశ్‌కు 2000 సంవత్సరంలో 48 ఏళ్ల వయసు ఉన్నప్పుడు ఎడమ చేతి నరాల్లో రక్తం గూడు(బ్లడ్ క్లాట్స్) కట్టడంతో వైద్యులు వెంటనే శస్త్రచికిత్స చేసి మండ వరకు తొలగించారు. 2008లో సొంతూరు వదిలి బతుకుతెరువు కోసం విశాఖ వచ్చేశాడు. తన కుమారులను చదివించుకుంటూ అద్దె ఇంట్లో చిన్న కిరాణా దుకాణం నడపడంతో పాటు పొద్దున్న లేచిన దగ్గర్నుంచి ద్విచక్రవాహనంపై వీధుల్లో తిరుగుతూ కిరాణా సరకులు విక్రయిస్తుంటాడు. అలా వచ్చిన డబ్బుతో కుమారులను చదివించుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

బతుకు తెరువు కోసం విశాఖ వచ్చి

ఒక చేయితో మోటారు సైకిల్‌పై తిరిగి సామగ్రి అమ్ముతున్న దుర్గ రమేశ్

పదిమందికి ఆదర్శప్రాయం

ఒక కాలితో సైకిల్ తొక్కుతూ సమోసాలు విక్రయిస్తున్న కృష్ణ

విజయనగరం జిల్లా కోరుకొండకు చెందిన నల్ల కృష్ణ జీవితం పదిమందికి ఆదర్శప్రాయం. ఆయన చిన్నతనంలోనే పోలియో సోకి ఎడమ కాలు చచ్చుబడిపోయింది. చాలా ఏళ్ల కిందట తాటిచెట్లపాలెంలో ఓ అద్దె ఇంట్లో తన కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. కాలు పని చేయకపోయినా సరే వైకల్యాన్ని లెక్క చేయకుండా ఒక చేతితో కర్ర పట్టుకుని, ఒక కాలుతో సైకిల్ తొక్కుతూ వీధి వీధి తిరుగుతూ సమోసాలు విక్రయిస్తుంటాడు. గత 27 సంవత్సరాలుగా ఇదే పని చేస్తున్నాడు. ఈయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇద్దరూ డిగ్రీలు పూర్తి చేశారు. పింఛను సొమ్ము, సమోసాలు అమ్మగా వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించుకుంటూ ఇద్దరు పిల్లలను చదివించాడు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే... భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎన్‌సీసీ అధికారి డాక్టర్ రమాగోస్వామి అన్నారు. జ్ఞానాపురం సమీప సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం 'సింక్రొనైజ్ అండ్ షైన్' పేరిట గేమ్స్ అండ్ డ్రిల్ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రమాగోస్వామి మాట్లాడుతూ.. డ్రిల్ ప్రదర్శన, ఆటలతో విద్యార్థులకు శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులు హాజరై ప్రత్యేక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సిస్టర్ రోజ్, సిస్టర్ ఫ్రాన్సిస్కా, సిస్టర్ అన్నీపాల్, సిస్టర్ మేరీరోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న రమాగోస్వామి

పెండింగ్ కేసులను పరిష్కరించాలి

మాధవధార, న్యూస్‌టుడే: పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలని, ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా ఉండాలని జోన్-2 డీసీపీ లతా మాధురి సూచించారు. వెస్ట్ ఏసీపీ పృథ్వీతేజ్‌తో కలిసి బుధవారం ఆమె కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయి, పెండింగ్ ఉంటే వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ కె.రవికుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.

పోలీసులకు సూచనలు చేస్తున్న ఏసీపీ పృథ్వీతేజ్

సభ్యుల ఐక్యతతో హక్కుల సాధన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జడ్పీ ఆవరణలోని మినిస్టీరియల్ ఎంప్లాయిస్ కార్యాలయంలో బుధవారం జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఏపీ పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ఇంజినీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. సభ్యుల ఐక్యతతో సంఘం బలోపేతమై, హక్కుల సాధన సాధ్యమవుతుందన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు పి.నర్సింహమూర్తి, డి.శంకరం, ఎం.శ్రీరామరాజు, వీఆర్.మోహన్‌రావు, ఎంబీ.భాస్కరరావు, సీహెచ్.వెంకటేశ్వర్లు, ఎన్.రాధ, ఒ.సూరిబాబు, బి.వెంకటేశ్వర్లు, పి.రామారావును సత్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు, సభ్యులు కూర్మారావు, సత్తిబాబు, కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సత్కార వేడుకలో సంఘం సభ్యులు

కూటమి బలోపేతంపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడి రేసులో ముందున్న చోడె వెంకటపట్టాభిరామ్‌ను బుధవారం విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టాభిరామ్‌ను సత్కరించి, కేక్ కట్ చేయించారు. రానున్న రోజుల్లో కూటమి పార్టీల బలోపేతానికి అంతా కలిసికట్టుగా పని చేసేందుకు నిర్ణయించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటపట్టాభిరామ్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

మహిళలకు చీరల పంపిణీ

చీరలు అందజేసిన ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ తాతాజీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరంలోని స్వామి వివేకానంద సేవా సంస్థ ఆవరణలో బుధవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంక్రాంతి నేపథ్యంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ వంకాయల తాతాజీ ఆధ్వర్యంలో వితరణ చేపట్టారు. సంస్థ సభ్యులు సుజాత, రత్న, ఉమాదేవి, కనకమహాలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

గురుద్వారా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 24వ వార్డు గాంధీనగర్‌లోని డాక్టర్ రహ్మతుల్లా క్లినిక్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. వైద్యుడు రహ్మతుల్లా, వైద్య సిబ్బంది ఉదయం 6.30 నుంచి 8.30 గంటల వరకు థైరాయిడ్, మధుమేహం, యూరిక్ యాసిడ్, బీఎండీ, ఈసీజీ పరీక్షలు ఉచితంగా జరిపారు. ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

శిబిరానికి వచ్చిన వారిని పరీక్షిస్తున్న వైద్యులు

భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగో గురువారం ప్రత్యేక పూజలతో పాటు, దాదాపు 20 వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఆలయ ఈఓ కె.శోభారాణి, ఈఈ సీహెచ్.రమణ, ఏఈఓ ఆనందకుమార్, వన్‌టౌన్ శాంతిభద్రతలు, ట్రాఫిక్ విభాగాల ఎస్సైలు వరప్రసాద్, షణ్ముఖరావు భక్తుల భద్రత ఏర్పాట్లపై చర్చించారు. ★ మెయిన్‌రోడ్డులోని జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేయనున్నారు. భక్తుల దర్శనాల క్యూలైన్లు అక్కడ నుంచే ప్రారంభమవుతాయి. దర్శనాలు ముగిసిన తర్వాత బురుజుపేట మీదుగా అన్నప్రసాద వితరణ కేంద్రానికి భక్తులు సులువుగా చేరుకునేలా చర్యలు చేపట్టారు. మొత్తం 600 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.

★ భక్తుల వాహనాలకు మున్సిపల్ స్టేడియం వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించారు. మెయిన్ రోడ్డులో ట్రాఫిక్‌ను సీబీఎం పాఠశాల మీదుగా మళ్లించనున్నారు.

ఆలయ ఈఓ శోభారాణి, ఈఈ రమణతో చర్చిస్తున్న పోలీసులు

పథకాల సద్వినియోగంతో మేలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మత్స్య దిగుబడులు పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ విశాఖ జిల్లా జేడీ పి.లక్ష్మణరావు సూచించారు. చేపలరేవు సమీప భారత మత్స్య పరిశోధన సంస్థ (ఎఫ్‌ఎస్‌ఐ) ఆవరణలో బుధవారం మత్స్యకారులు, మత్స్య పరిశ్రమకు చెందిన ప్రతినిధులకు [illegible] మోహన్‌లక్ష్మి, ఎఫ్‌ఎస్‌ఐ విశాఖ జోన్ ఇన్‌ఛార్జి సి.ధనుంజయరావు, ఇతర సంస్థల ప్రతినిధులు హనుమంతరావు, మహేష్‌రావు, రవికుమార్, ప్రసాద్, ఆశాజ్యోతి, మత్స్యకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

కార్యశాలకు హాజరైన వారితో మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, తదితరులు

శోభన్‌బాబు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అభిమానులు

'శోభన్‌బాబు నటన మరువలేనిది'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : తెలుగు సినీ కథానాయకుడు శోభన్‌బాబు నటన మరువలేనిదని సిటిజన్ శోభన్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముమ్మల పోలారావు, కోశాధికారి కనకరాజు అన్నారు. డాబాగార్డెన్స్‌లో శోభన్‌బాబు విగ్రహం ఏర్పాటు చేసి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు శోభన్‌బాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. సంఘం ప్రతినిధులు శ్రీనుబాబు, రమణ, కనకరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : దక్షిణం పరిధిలోని ప్రతి వార్డులో జనవాణి కార్యక్రమాలు నిర్వహించి, ప్రజా సమస్యల్ని త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం జ్ఞానాపురం ప్రధాన రహదారిలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడికక్కడ వార్డుల్లో రహదారులు, సామాజిక భవనాలు, ఇతర అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో జోన్-5 జెడ్సీ బి.రాము, ఏఈఈ పుష్పవతి, కూటమి నాయకులు మదుబాబు, ఆంథోని శేఖర్, సంజీవి, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

హాకీ విజేతలకు అభినందన

సీతంపేట, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల హాకీ పోటీల్లో నగరానికి చెందిన డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల క్రీడాకారులు ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ బుధవారం అభినందించారు. సౌత్ జోన్ ఆల్ ఇండియా టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, ఏయూకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి జి.మధుకుమార్ తదితరులు

ప్రణాళికలతో అధికార భాష అమలు సాధ్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూ.కో.రైల్వే వాల్తేర్ డీఆర్‌ఎం కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పట్టణ అధికార భాషా అమలు కమిటీ సమావేశం జరిగింది. డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ ప్రతినిధి అనిర్బన్‌బిస్వాస్ ముఖ్యఅతిథిగా హాజరై పలు అంశాలపై మాట్లాడారు. ప్రణాళికలతో అధికార భాష వినియోగం పెంచాలని సూచించారు. వాల్తేర్ ఏడీఆర్‌ఎం శాంతారాం, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా

పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్

మురళీనగర్, డాబాగార్డెన్స్, న్యూస్‌టుడే: ఆలిండియా బీఎస్‌ఎన్‌ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని సంస్థ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించారు. కె.సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెన్షనర్ దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. పెన్షనర్లకు గుదిబండగా మారిన పెన్షన్ వాలిడేషన్-2025 చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఉద్యమించక తప్పదని పెన్షనర్ల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.ఆర్.పట్నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ సలహాదారు శ్రీమన్నారాయణ, కె.వి.డి.స్వామి, కె.సోమసుందరరావు, పి.బాబూరావు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం.ఆర్.పట్నాయక్

నడక మార్గం నిర్మాణం

ఈనాడు కథనానికి స్పందన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల వచ్చి మొంథా తుపాను తీవ్రత కారణంగా అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని వేణుగోపాల స్వామి ఆలయం వద్ద నడకమార్గం కూలి పోయింది. దేవాదాయ, జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పునర్‌నిర్మాణం చేపట్టకపోవడంతో రాకపోకలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై 'ఇక్కడ పడితే.. అంతే..!' శీర్షికతో 'ఈనాడు'లో గతనెల 28న ప్రచురించిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. స్లాబ్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు.

స్లాబ్ నిర్మాణం కోసం కాలువలో వేస్తున్న పిల్లర్లు

'కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతాయని పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కమలాకర్ అన్నారు. బుధవారం జగదాంబకూడలిలోని పార్టీ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర్ కేక్ కట్ చేసి, కార్యకర్తలకు పంచారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కస్తూరి వెంకట్రావు, కేవీ.సూర్యనారాయణ, ఈశ్వరరావు, జహీర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు కేక్ తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాక్సింగ్ పోటీల్లో సత్తా

గురుద్వారా, న్యూస్‌టుడే: విజయవాడలో ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహించిన 9వ సీనియర్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో టీపీటీకాలనీలో మైక్ బాక్సింగ్ క్లబ్ క్రీడాకారులు పతకాలు గెలుచుకున్నారు. వై.వినయ్(బంగారు), ఎన్.దిలీప్(రజతం), వై.ఉమామహేశ్(కాంస్య) పతకాలు గెలుచుకొని జాతీయ పోటీలకు అర్హత సాధించారు. క్లబ్ దాత సంపంగి శ్రీనివాసరావు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న శ్రీనివాసరావు

ట్రాఫిక్ నియంత్రణకు సహకారం

మురళీనగర్, న్యూస్‌టుడే: మానవసేవే మాధవసేవ అసోసియేషన్ ప్రతినిధులు నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీని బుధవారం కలిశారు. తమ సంస్థ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు వ్యవస్థాపకులు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణపై స్వచ్ఛంద సేవా సంస్థల సహకారాన్ని తీసుకోనున్నట్లు, ట్రాఫిక్‌పై కమిషనర్ అవగాహన కల్పించినట్లు వివరించారు. సభ్యులు డి.వరప్రసాద్, టి.సూరిబాబు, సి.హెచ్.ప్రసాదరావు, బి.శేఖర్, పి.సతీష్‌కుమార్, బి.వెంకటేశ్వరరావు ఉన్నారు.

సీపీ శంఖబ్రత బాగ్చీని కలిసిన మానవసేవే మాధవసేవ సభ్యులు

ఆధునిక సాంకేతిక సవాళ్లను స్వీకరించండి

కంచరపాలెం, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక సవాళ్లను ఇంజినీరింగ్ విద్యార్థులు స్వీకరించాలని సీజీఎస్‌టీ అసిస్టెంట్ కమిషనర్ టి.విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ముగిసిన అటల్ వాణి జాతీయ సదస్సులో మాట్లాడుతూ డిజిటల్ సాంకేతికత, పారిశ్రామిక అభివృద్ధి గురించి వివరించారు. విద్యార్థులు పరిశోధనాత్మక దృష్టితో ముందుకుసాగాలన్నారు. అనంతరం 60 పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నకుమార్, డాక్టర్ కె.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీజీఎస్‌టీ అసిస్టెంట్ కమిషనర్ టి.విశ్వేశ్వరరావు తదితరులు

'శిరే'లకు ఈశ్వరవర్మ సాహితీ పురస్కారం

సీతంపేట, న్యూస్‌టుడే: విశాఖ సంస్కృతి మాస పత్రిక సంపాదకుడు శిరేల సన్యాసిరావుకు డాక్టర్ గణపతిరాజు ఈశ్వరవర్మ సాహితీ పురస్కారానికి ఎంపిక చేసినట్లు కమిటీ ప్రతినిధి డాక్టర్ డి.వి.సూర్యారావు తెలిపారు. గత 13 ఏళ్లుగా సాహిత్య రంగానికి చేస్తున్న కృషికి గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. డిసెంబరు 26న విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించనున్న డాక్టర్ గణపతిరాజు ఈశ్వరవర్మ స్మారక సభలో ఈ పురస్కారంతో సన్యాసిరావును సత్కరించనున్నట్లు తెలిపారు.

'భరాగో' సాహిత్యంపై చర్చాగోష్ఠి

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రిజం కళాశాల ఆవరణలో సహృదయ సాహితీ సభ్యుల సమావేశం బుధవారం నిర్వహించారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత భమిడిపాటి రామగోపాలం(భరాగో) సాహిత్యం, కథలపై చర్చాగోష్ఠి జరిగింది. సభకు సహృదయ సాహితి అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ భరాగో రచయితే కాకుండా మంచి సంగీత ప్రియుడు అని పేర్కొన్నారు. అతని కథలు దూరదర్శన్‌లో ధారావాహికగా ప్రదర్శించారన్నారు. ముఖ్యవక్త డాక్టర్ డి.వి.సూర్యారావు మాట్లాడుతూ భరాగో కథ, హాస్య రచయితగా ప్రసిద్ధులన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కేజీ వేణు, సీహెచ్ చిన సూర్యనారాయణ, భాగవతుల సత్యనారాయణమూర్తి, చల్లా రాంబాబు, సోమంచి వినయభూషణరావు, ఆర్.శివాజీ పాల్గొని ప్రసంగించారు.



సాహితీ గోష్ఠిలో మాట్లాడుతున్న డి.వి.సూర్యారావు

కొనసాగుతున్న 'ఆపరేషన్ లంగ్స్'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రధాన రహదారుల్లో నడకమార్గాలను, రోడ్డు పక్క ఖాళీ స్థలాలను ఆక్రమించి ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన దుకాణాల తొలగింపు ప్రక్రియ బుధవారం కొనసాగింది. ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ పరిధిలో 373 ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించినట్టు పట్టణ ప్రణాళికాధికారులు తెలిపారు. పాదచారులు, వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకర్ పేర్కొన్నారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు మహారాణిపార్లర్ నుంచి తాటిచెట్లపాలెం కూడలి వరకు గత రెండురోజులుగా జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తమ సిబ్బందితో పుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను తొలగించారు. రహదారికి ఇరువైపులా రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న బడ్డీలు, తోపుడు బండ్లు, ఇతరత్రా వాటిని క్రేన్లు, సిబ్బంది సాయంతో తొలగించారు. జీవీఎంసీ, సచివాలయం టౌన్ ప్లానింగ్ విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

శారద చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

సేవలు మరువలేనివి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : శ్రామిక ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే, కామ్రేడ్ శారదకు ఘన నివాళి అర్పించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం అన్నారు. బుధవారం జగదాంబకూడలిలోని పార్టీ కార్యాలయంలో శారద వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, సేవలను కొనియాడారు. నాయకులు ఆర్కే ఎస్వీ.కుమార్, పి.మణి, బి.గంగారావు, వై.రాజులు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

మురళీనగర్, న్యూస్‌టుడే: స్థానిక సీతారామాలయంలో బుధవారం వేకువజామున 5 గంటలకు ధనుర్మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గోదారంగనాథస్వామి, సీతారామచంద్రస్వామికి తిరుప్పావై పాశుర విన్నపం పఠించారు. జనవరి 14 వరకు ప్రతిరోజు ఉదయం తిరుప్పావై సేవాకాలం అర్చకులు గొడవర్తి రఘురామాచార్యులు ఆధ్వర్యంలో పఠిస్తారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ దరి సాయిబాబా మందిరంలోని వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకించి, పుష్పాలు, తులసీదళాలతో సుందరంగా అలంకరించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 14వ వార్డు గణేష్‌నగర్‌లోని త్రిముఖ విఘ్నేశ్వర పంచాయతన దేవస్థానంలోని కోదండ రాముడికి అర్చకులు సారిపాక సూర్యనారాయణ, వి.ఎస్.కుమార్ ఆధ్వర్యంలో తిరుప్పావై పూజలను వైభవంగా జరిపారు. పరిసర ప్రాంతంలోని భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

పంచాయతన దేవాలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న భక్తులు

పుష్పాలంకరణలో వేంకటేశ్వరుడు

ప్రత్యేక అలంకరణలో సీతారామలక్ష్మణులు

DOCUMENTS ARE LOST

I, Nadiminti Viswanadha Rao S/o.N.V.Suryanarayana Swamy Age: 75 Years D/No.43-8-2, Flat No.301, SR Royal Opp: GVMC High School, Railway New Colony, Visakhapatnam - 530016. Andhra Pradesh. While I was travelling by sharing auto from Railway New Colony to Kancharapalem Mettu, VSP Dt.11-12-2025 I Lost my Original Sale deed No.:5172/2011 Link Sale deed no.:1581/2002 Sub Registrar Office, Visakhapatnam I request the public there if any one find out Please inform to the following address:

Nadiminti Viswanadha Rao
Cell: 9949359137

(c) eenadu

ఇంధన పొదుపు అందరి బాధ్యత

సదస్సులో మాట్లాడుతున్న డీఈ రామకృష్ణ

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపును పాటిస్తే పర్యావరణ పరిరక్షణకు కారకులవుతారని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణ అన్నారు. శ్రీనగర్ టీపీసీసీ, టీటీకే కళాశాలలో బుధవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జోన్2 ఇ.ఇ. బీకే నాయుడు, డీఈఈ పార్థ సారథి, కళాశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, విష్ణువర్ధనరావు, ఏఈ చంద్రశేఖర్, వీర్రాజు, జ్యోతి పాల్గొన్నారు.

గాజువాక
• గాజువాక • విశాఖ పశ్చిమం

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ, మౌర్య: అఖండ–2
ఎస్టీబీఎల్‌లో..
స్క్రీన్‌-1, 2, 4: అఖండ–2, స్క్రీన్‌–3: మోగ్లీ

మల్కాపురం సి.ఐ.తో మాట్లాడాలనుకుంటున్నారా?

పారిశ్రామిక ప్రాంతంలో ఈవ్‌టీజింగ్‌.. అసాంఘిక కార్యకలాపాలు.. బెల్టు దుకాణాలు.. ఇలా శాంతిభద్రతల సంబంధించిన ఏ సమస్య అయినా స్థానిక మల్కాపురం స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ (సీఐ) గోలగాని అప్పారావు దృష్టికి తీసుకెళ్లవచ్చు. 'ఈనాడు' సి.ఐ.తో నేరుగా ఫోన్‌లో మాట్లాడే అవకాశం కల్పిస్తోంది. స్టేషన్ పరిధిలోకి వచ్చే సమస్యలు చెప్పవచ్చు.

ఈనాడు ఫోన్‌ఇన్
తేదీ: 19.12.2025
సమయం: మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు
ఫోన్ నెంబర్: 8074303500

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: అగనంపూడి నుంచి దువ్వాడ సిగ్నల్స్ రోడ్డులో వీధి దీపాలు పని చేయడం లేదు. –లక్ష్మీనారాయణ, అగనంపూడి, సమాధానం: సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. –శివ, విద్యుదీపాల నిర్వాహకుడు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 52వ వార్డు గొల్లనగర్‌లో చెత్త తరలింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారు. – సాధురావు, గొల్లనగర్, ✓: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. –మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ?: జీవీఎంసీ 92వ వార్డు మహాత్రిపాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. –తులసీ, మహాత్రిపాలనీ, ✓: దీపాలు మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, విద్యుదీపాల నిర్వాహకులు

మెరుగుపడ్డ మురుగు వ్యవస్థ

స్పందనకు వందనం

గాజువాక, న్యూస్‌టుడే: 'ఈనాడు'లో బుధవారం 'కదలని మురుగు.. వదలని పూడిక' శీర్షికన వార్తా కథనం వెలువడిన సంగతి తెలిసిందే. స్పందించిన సంబంధిత అధికారులు ప్రత్యేక శుభ్రతా పనులు చేయించారు.

పశ్చిమలో సంక్రాంతి సంబరాలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ స్థాయిలో 'సంక్రాంతి సంబరాలు-2026' గోపాలపట్నంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పి. గణబాబు పేర్కొన్నారు. జనవరి 12 నుంచి 15వ తేదీ వరకు మహిళలు, పురుషులకు వేర్వేరుగా వివిధ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. మహిళలకు ముగ్గులు, పిండి వంటల పోటీలు, పతంగుల చిన్నారులకు సంప్రదాయ దుస్తుల పోటీలు, పురుషులకు కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పాల్గొన్న వారికి బహుమతులు అందజేస్తామన్నారు.

ఉక్కునగరంలో ఆధార్ కేంద్రం ప్రారంభం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: జీవీఎంసీ 78వ వార్డు ఉక్కునగరంలో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు బుధవారం ప్రారంభించారు. ఈ కేంద్రం ఈ నెల 24వ తేదీ వరకూ కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు. ఉక్కునగరం ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సామాజిక బాధ్యత.. సమస్యలు తీర్చంగా..

అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో అభివృద్ధి పనులు

వెయిటింగ్ హాలులో ఏర్పాటు చేసిన కుర్చీలు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో వేచి ఉండే గది (వెయిటింగ్ హాల్) ఏర్పాటు కావడంతో రోగుల ఇబ్బందులు తొలగిపోయాయి. సామాజిక బాధ్యతగా మౌలిక సదుపాయాల కల్పనకు లుపిన్ ఫౌండేషన్ ముందుకు రావడంతో ఈ గదిని అభివృద్ధి చేశారు. దీంతో ఎంతోకాలంగా ఓపీ చీటీల కోసం వరుసలో నిల్చొని అవస్థ పడ్డ రోగులకు ఇప్పుడు సాంత్వన లభించింది.

★ పారిశ్రామిక ప్రాంతం నుంచి ప్రతిరోజూ వివిధ ఆరోగ్య సమస్యలతో 500 మంది వరకు రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారు. వీరంతా గతంలో ఓపీ చీటీలు తీసుకోవడానికి గంటల తరబడి ఆరుబయట నుంచోవాల్సిన పరిస్థితి ఉండేది. మందులు తీసుకోవాలన్నా, ల్యాబ్ పరీక్షలు చేయించుకోవాలన్నా వరుస కట్టాల్సిందే. కూర్చునే వీలు లేక రోగులు ఇబ్బంది పడేవారు. సమస్యను గుర్తించిన ఆసుపత్రి అధికారులు స్థానిక తెదేపా నాయకుల ద్వారా లుపిన్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన యాజమాన్య ప్రతినిధులు వెయిటింగ్ హాలు అభివృద్ధికి చర్యలు చేపట్టారు. లుపిన్ హ్యూమన్ వెల్ఫేర్ రిసెర్చ్ ఫౌండేషన్ ద్వారా సీఎస్ఆర్ నిధులు రూ. 9 లక్షలను కేటాయించారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి రోగులు వేచి ఉండే గదిని అభివృద్ధి చేశారు. గత నెల 12న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఈ గదిని ప్రారంభించి వినియోగంలోకి తీసుకొచ్చారు.

ఆసుపత్రి అభివృద్ధికి సహకారం: అగనంపూడి ప్రాంతీయ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తాం. రోగుల ఇబ్బందులు తొలగించాలన్న ఉద్దేశంతో ముందుగా వెయిటింగ్ హాలులో సదుపాయాలు కల్పించాం. సామాజిక బాధ్యతగా మున్ముందు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాం. – పియూస్ విక్టర్, లుపిన్ ఫార్మా ప్రాజెక్టు హెడ్

కల్పించిన సదుపాయాలు: ★ ఆసుపత్రి ఆవరణలో ఓపీ చీటీల కౌంటరు వద్ద భారీ షెడ్డు నిర్మించారు. వంద మంది రోగులు, వారి సహాయకులు కూర్చునేందుకు వీలుగా అల్యూమినియం కుర్చీలను ఏర్పాటు చేశారు.

★ చుట్టూ పెడస్టల్ ఫ్యాన్లు బిగించారు. టీవీని ఏర్పాటు చేసి ఆరోగ్య సలహాలు, సూచనలతో కూడిన వీడియోలను ప్రదర్శిస్తున్నారు. ★ మందుల పంపిణీ గది, ల్యాబ్ పరీక్షల విభాగాలకు అనుకుని వెయిటింగ్ హాలు ఉండడంతో రోగులు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ వంతు వచ్చే వరకూ కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన టీవీ, ఫ్యాన్లు

పైవంతెనపై చలానాల వసూళ్లు

మలుపులో వాహనాలు నిలుపుతున్న ట్రాఫిక్ సిబ్బంది

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: ఎన్ఏడీకూడలి పైవంతెనపై ట్రాఫిక్ పోలీసులు చలానాల వసూలు చేయటం పట్ల వాహనదారులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. నిత్యం విమానాశ్రయం నుంచి, ఇటు నగరంలోకి ప్రోటోకాల్ వాహనాలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగించే వంతెనపై వాహనాలు నిలిపివేయటం వల్ల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. వంతెన మీద వాహనాలు నిలపటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అలాగే చలానాలు వసూలు చేసేటప్పుడు ఎస్సై స్థాయి అధికారులు ఉండరని, వారు లేకుండా ఈ వసూళ్లు ఏమిటని అంటున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

శాంతినగర్ ఆలయంలో ప్రత్యేక పూజలు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి పరిధి శాంతినగర్ కాలనీలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి రెండో పాశురం చదివి వినిపించి నక్షత్ర హారతి ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నీటి సరఫరా పనులకు శంకుస్థాపన

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి దరి పార్వతీనగర్ పునరావాస కాలనీలో కొత్తపాలెంకి నీటి సరఫరాను పునరుద్ధరించే పనులకు బుధవారం జీవీఎంసీ 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ పనులకు జీవీఎంసీ నుంచి రూ. 5.90 లక్షలు మంజూరయ్యాయి. వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి దేవేంద్ర, నాయకులు విందుల రాజు, గొల్లపల్లి సన్యాసినాయుడు, కందిపల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

26న వంగవీటి వర్ధంతి కార్యక్రమం

గాజువాక, న్యూస్‌టుడే: రాయల్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 26న వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలు నిర్వహించనున్నట్లు యూత్ ప్రతినిధులు తెలిపారు. బుధవారం గాజువాకలో గోడపత్రికను వీరు ఆవిష్కరించారు. పాతగాజువాక కూడలి నుంచి కృష్ణదేవరాయ కల్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

కరాటే పోటీల్లో పతకం కైవసం

గాజువాక, న్యూస్‌టుడే: మహారాష్ట్రలో ఇటీవల ఎల్‌బో బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన వీడీప జూనియర్ కళాశాల విద్యార్థి ఆర్.గోరీశంకర్‌ను కళాశాల డైరెక్టర్లు బండి శ్రీనివాస్, డీవీఎస్ కృష్ణకుమార్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపల్ బి.తిరుపతినాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజ్ఞానం వికసించే.. ఆనందం విరిసే..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న చైతన్య మహిళా జూనియర్ కళాశాల ప్రతినిధులు

క్విజ్ పోటీలో పాల్గొన్న బాలికలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గాజువాకలోని చైతన్య మహిళా జూనియర్ కళాశాలలో బుధవారం బాలికలకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్ కింద 18 మార్కులు, జనరల్ నాలెడ్జి 7 మార్కులు ఇవ్వగా ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వినీత, హేమలత, జోషితశ్రీలకు కళాశాల ప్రిన్సిపల్ ఆర్. రాధ, అధ్యాపకుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

నారాయణ జూనియర్ కళాశాలలో..

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక నారాయణ జూనియర్ కళాశాల ఆవరణలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్ కింద 18 మార్కులు, జనరల్ నాలెడ్జ్ కింద 7 మార్కులు ఇవ్వగా ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన భవానీ, రేష్మ, భరత్‌లకు బ్రాంచి డీన్ స్వామినాయుడు, ప్రిన్సిపల్ ఎస్.సింహాచలం చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నారాయణ జూనియర్ కళాశాల ప్రతినిధులు

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ధర్నా

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం తొలగించడాన్ని నిరసిస్తూ గాజువాక కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నడుపూరు గాంధీ సెంటర్ వద్ద కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పీసీసీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు, నాయకులు యరబాల భూలోక వర్మ, వీరరావు, అప్పారావు, హరిబాబు, ప్రసాద్, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కర్మాగార పరిణామాల్లో జోక్యం చేసుకోండి

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించిన పోరాట కమిటీ నాయకులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారంలో జరుగుతున్న పరిణామాల్లో జోక్యం చేసుకొని కర్మాగారాన్ని కాపాడాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై ఆయనకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పోరాట కమిటీ ప్రతినిధులు జె.అయోధ్యరామ్, పి.వి.రమణమూర్తి, నమ్మి సింహాద్రి పాల్గొన్నారు.

నెట్‌బాల్ సీనియర్ జట్ల ఎంపిక

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నడుపూరు హైస్కూలు ఆవరణలో బుధవారం జిల్లా నెట్‌బాల్ సీనియర్ మహిళ, పురుషుల జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలను హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కార్యదర్శి మహాంకాళి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్

వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అయ్యన్నపాత్రుడు, తదితరులు

గాజువాక, న్యూస్‌టుడే: ప్రియదర్శిని విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ జూనియర్, డిగ్రీ, బీఈ కళాశాలలు, అంబేడ్కర్ ఐడియల్, ప్రియదర్శిని పాఠశాలల వార్షిక క్యాలెండర్లను బుధవారం స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. బుధవారం నర్సీపట్నం క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ బాలకృష్ణ, ఈశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు కూటమి బాసట : పల్లా

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

గాజువాక, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలా బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గాజువాక క్యాంపు కార్యాలయంలో గంగవరం, దిబ్బపాలెం మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కొవిరి హరికృష్ణ, కార్యదర్శి పోలరాజు, భార్గవ, దేవుడు, నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి కృషి

అగనంపూడి, న్యూస్‌టుడే: పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని ఉక్కు అధికారుల సంఘం అధ్యక్షుడు కాటం, ఎస్.ఎస్.చంద్రరావు తెలిపారు. బుధవారం అగనంపూడి సీనియర్ సిటిజన్లో నిర్వహించిన జాతీయ పింఛనుదారుల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు బి.బాస్కరరావు, ఎం.ఎం.రావు, కాటం, ఎస్.ఎస్.చంద్రరావులను విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్కరించారు. సంఘం ప్రతినిధులు బి.శాలిదాసు, బి.హెచ్.ఎస్.ఎన్.రాజు, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సంఘం ప్రతినిధులను సత్కరించిన విశ్రాంత ఉద్యోగులు

కనీస పింఛను సాధనే ధ్యేయం

నిరసనలో పాల్గొన్న పింఛనర్ల అసోసియేషన్ ప్రతినిధులు

గాజువాక, న్యూస్‌టుడే : 'ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్' అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పాతగాజువాకలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కనీస పింఛను రూ.9వేలు చెల్లించాలని, డీఏ ఇవ్వాలని, వైద్య సదుపాయం కల్పించాలంటూ సభ్యులు నినదించారు. జిల్లా ప్రతినిధి దీనబంధు, నాయకులు ఎన్.రామారావు, కనకేశ్వరరావు, వర్మ, కణితి అప్పలరాజు, గురునాథ్, సత్యానంద్ తదితరులు మాట్లాడారు.

క్రికెట్ విజేతలకు అభినందనలు

మల్కాపురం, న్యూస్‌టుడే : ఏపీ టీచర్స్ క్రికెట్ టోర్నీలో ములగాడ మండలస్థాయి ఉపాధ్యాయుల టీమ్ విజేతగా నిలిచిందని మండల ఎడ్యుకేషన్ అధికారులు త్రినాథ్, వెంకటరావు అన్నారు. వీరు జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించడం అభినందనీయమని అన్నారు. నగర పరిధిలోని కైలాసగిరి పోలీస్ మైదానంలో ఈ పోటీ జరిగింది.

విజేతగా నిలిచిన ములగాడ మండలస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు

అధికార భాష అమలుపై సమావేశం

టోలిక్ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రతినిధులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3): విశాఖపట్నం పట్టణ అధికార భాష అమలు కమిటీ(టోలిక్-పీఎస్‌యూ)18వ సమావేశం బుధవారం ఉక్కు హెచ్‌ఆర్‌డీ విభాగ కేంద్రంలో నిర్వహించారు. సమావేశంలో ఉక్కు సీఎండీ, టోలిక్ ఛైర్మన్ ఎ.కె.సక్సేనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోలిక్ నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విశాఖ ఉక్కు డైరెక్టర్(ప్రాజెక్టు)అదనపు బాధ్యత(డైరెక్టర్ పర్సనల్)ఎ.కె.బాగ్చీ, హెచ్‌పీసీఎల్ ఈడీ ఆర్.రామకృష్ణ , అధికార భాష అమలు విభాగం ఉప నిర్దేశకులు అనిర్బన్ కుమార్ బిస్వాస్, డాక్టర్ రీతా త్రివేది పాల్గొన్నారు.

చోరీకి గురైన స్కూటీలు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న స్కూటీలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇళ్ల ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు కొన్నిరోజులుగా మాయమవుతున్నాయి. అయితే జీవీఎంసీ 90వ వార్డు బాజీకూడలికి చెందిన రౌతు తరుణ్‌కుమార్ స్కూటీ చోరీకి గురైందని ఈనెల 13న పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన క్రైం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జీవీఎంసీ 89వ వార్డు చంద్రనగర్‌కి చెందిన ముగ్గురు మైనర్లు (పాతనేరస్తులు) ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి బాల నేరస్తుల గృహానికి తరలించారు. స్కూటీ యజమానులకు సమాచారం అందించి వాటిని అప్పగిస్తామని క్రైం ఎస్సై తేజేశ్వరరావు తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

గోపాలపట్నం, న్యూస్‌టుడే: విశాఖ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షులుగా పేరు పరిశీలనలో ఉన్న సిహెచ్.వి.పట్టాభిరామ్ గోపాలపట్నంలో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్టాభిని శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, దాడి వెంకటరమేశ్, ఎస్.రాజశేఖర్, జి.చిన్నా, వై.ప్రసాద్, ఎస్.అరుణ్‌కుమార్, వై.తిరుమలరావు పాల్గొన్నారు.

పట్టాభిరామ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే గణబాబు, కార్పొరేటర్లు

కళింగవైశ్యుల అభివృద్ధికి కృషి

డైరెక్టర్‌గా ప్రమాణం చేస్తున్న కోరాడ శ్రీనివాసరావు

సింధియా (జవహర్‌నగర్), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర కళింగ వైశ్యుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర కళింగ వైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కోరాడ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడ గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

కుక్కల సమస్య పరిష్కరించాలని వినతి

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం, డీఏఆర్‌నగర్‌లో కుక్కల బెడద సమస్యను పరిష్కరించాలని కోరుతూ.. కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్‌కి బుధవారం వినతిపత్రం అందజేశారు. వీధి కుక్కలను ఎక్కడి నుంచో తీసుకువచ్చి కాలనీల్లో విడిచి పెడుతున్నారని వాపోయారు.

ఇంటక్ నాయకుడు నర్సింగ్‌కు నివాళి

సింధియా(గాజువాకడిపో), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంత ఐఎన్‌టీయూసీ నాయకుడు ఏదురు నర్సింగ్ వర్ధంతిని బుధవారం స్థానిక కొత్తనక్కవానిపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ తెదేపా యువ నాయకులు పెతకంశెట్టి మౌర్యసింహా పాల్గొన్నారు. నర్సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు. కార్మిక సంఘాల నాయకులు నాగభూషణం, బద్రీనాథ్, లక్ష్మణరావు, కూటమి నాయకులు సురేష్, పూడి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మౌర్యసింహా

బాబోయ్ దుమ్ము..

దర్పణం

మల్కాపురం, న్యూస్‌టుడే : డాక్‌యార్డు వంతెన సమీపంలో రోడ్ల మీద ఉన్న దుమ్ముతో మార్గం కనిపించడం లేదు. ఓ వాహనం ముందు వెళుతుంటే ఇక వెనుక వాహనానికి దారి కనిపించడం లేదు. ఆ ప్రాంతంలో ఉన్న ఆర్‌సీఎల్, పోర్టుకు బొగ్గు తరలించే వాహనాలు, వంతెన నిర్మాణ పనులంతా ఆ ప్రాంతమంతా దుమ్ము పొగ మంచులా వ్యాపించి ఉంటోంది. రోడ్లను కాస్త తడిపినా కొంతవరకు సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇక్కట్లు..!

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఎక్కడెక్కడి నుంచో కొట్టుకువస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలతో గాజువాక, పెదగంట్యాడ ఉక్కు నిర్వాసితకాలనీల్లో డ్రైనేజీలు, గెడ్డలు జామవుతున్నాయి. బుధవారం పాతగాజువాక సమీపంలో పెద్దగెడ్డల్లో వ్యర్థాలు నిలిచిపోయి మురుగు నీరు ముందుకు పారలేదు. ఎగువ నుంచి ప్రవహించే వాడుక నీరు వెళ్లే మార్గంలో మురుగంతా రోడ్డుపై చేరుకోవడంతో చినగంట్యాడ నుంచి పాతగాజువాక వరకూ ఇబ్బందులు తలెత్తాయి. దీంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో పూడిక తీత పనులు చేపట్టారు. జోన్-6 ప్రజారోగ్య విభాగం అధికారులు ఆయా పనులను పరిశీలించారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను వెలికితీస్తున్న సిబ్బంది

వ్యక్తిగత శుభ్రతే వ్యాధులను దూరం చేస్తుంది

సింధియా (నెహ్రూనగర్), న్యూస్‌టుడే : వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారానే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ఏడు వార్డుల మలేరియా తనిఖీ అధికారి డి.రవికుమార్ అన్నారు. బుధవారం 58వ వార్డు గుల్లలపాలెంలో చేపట్టిన కళాజాత సభ్యుల అవగాహన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను బాధ్యతగా పాటించాలన్నారు. అనంతరం కళాజాత సభ్యులు గ్రామ కూడలి, శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ శానిటరీ ఉద్యోగులు, స్థానిక వార్డు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

వన్‌టౌన్: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగో గురువారం ప్రత్యేక పూజలతో పాటు, దాదాపు 20 వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఆలయ ఈఓ కె.శోభారాణి, ఈఈ సీహెచ్‌వీ.రమణ, ఏఈఓ ఆనంద్‌కుమార్, వన్‌టౌన్ శాంతిభద్రతలు, ట్రాఫిక్ విభాగాల ఎస్సైలు వరప్రసాద్, షణ్ముఖరావు భక్తుల భద్రత ఏర్పాట్లపై చర్చించారు.

★ మెయిన్‌రోడ్డులోని జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేయనున్నారు. భక్తుల దర్శనాల క్యూలైన్లు అక్కడ నుంచే ప్రారంభమవుతాయి. దర్శనాలు ముగిసిన తర్వాత బురుజుపేట మీదుగా అన్నప్రసాద వితరణ కేంద్రానికి భక్తులు సులువుగా చేరుకునేలా చర్యలు చేపట్టారు. మొత్తం 600 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.

శిథిల వంతెనకు రంగులా?

గాజువాక వెళ్లే వైపు శిథిల రక్షణ గోడలకు రంగులు

కూర్మన్నపాలెం(వడ్లపూడి), న్యూస్‌టుడే: జాతీయ రహదారి వడ్లపూడి పైవంతెన రక్షణ గోడ (రైలింగ్) దెబ్బతింది. అయితే ఆ దెబ్బతిన్న రక్షణ గోడ పునర్నిర్మాణం చేయకుండా రంగులు వేసి చేతులు దులుపుకొన్నారు. తాకితే పడిపోయేటట్లున్న ఈ రైలింగ్‌కు రంగులు వేయడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైలింగ్ నిర్మాణం చేపట్టి రక్షణ కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు.

అనకాపల్లి వెళ్లే వైపు ధ్వంసమైన రక్షణ గోడ

(c) eenadu

ప్రార్థన మందిరంలోనే పాఠం!

పాడైన పాఠశాల శ్లాబు

మూలసెలగాంలో చర్చి ఆవరణలో విద్యార్థులకు తరగతులు

రామభద్రపురం మండలంలోని మూలసెలగాం గిరిజన గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. 1 నుంచి 5వ తరగతి వరకు 25 మంది విద్యార్థులున్నారు. దీంతో చర్చి ఆవరణలో తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతులు లేకపోవడంతో దూరప్రాంతానికి వెళ్లి మధ్యాహ్న భోజన నిర్వాహకులు తెచ్చిన నీటిని విద్యార్థులు వాడుతున్నారు. ఎస్ఎస్ఏ ఏఈ కిశోర్ మాట్లాడుతూ గత ఏడాది కూటమి ప్రభుత్వం పాఠశాల నిర్మాణానికి రూ.13 లక్షలు నిధులు మంజూరు చేసిందని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, రామభద్రపురం

మా సఖిలకు మీ సేవలు

కేంద్రం సేవలను వివరిస్తున్న పరిపాలనాధికారిణి సాయివిజయలక్ష్మి

అంతర్జాతీయ కేసుల సమయంలో బాధిత మహిళలకు సఖి కేంద్రంలో వసతి కల్పించాలని అమెరికా రాయబార కార్యాలయం సిబ్బంది కోరారు. బుధవారం విజయనగరంలోని వన్‌స్టాప్ కేంద్రాన్ని సందర్శించారు. విదేశీ మహిళలకు తాత్కాలిక ఆశ్రయానికి గల సౌకర్యాలపై ఆరా తీశారు. పాస్‌పోర్టు ప్రక్రియ, దర్యాప్తు ముగిసే వరకు తోడుగా ఉండాలన్నారు. కేంద్రం సేవలను పరిపాలనాధికారిణి సాయి విజయలక్ష్మి తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

జాలీకి జ్వరమొచ్చింది..?

ఆత్మీయ నేస్తం ఆరోగ్యం కాపాడదాం

న్యూస్‌టుడే– గరివిడి

అసలే శీతాకాలం.. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పెంపుడు జంతువులను అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అవి బాధను చెప్పుకోలేవు. ఈ సీజన్‌లో ప్రధానంగా వచ్చే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గరివిడి పశువైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి.రవికుమార్, బి.ప్రకాష్‌కుమార్ ఇలా వివరించారు.

ఎక్కువగా ఈ సమస్యలు

- శరీర ఉష్ణోగ్రత పడిపోవడం వల్ల హైపోథెర్మియా వస్తుంది. వణుకు, నీరసం, కండరాలు బిగుసుకుపోవడం, చెవులు, తోక, పాదాల చివర్లలో ఫ్రాస్ట్‌బైట్ (కణజాలం దెబ్బతినడం) సంభవిస్తుంటాయి.
- వృద్ధ పెంపుడు జంతువుల్లో కీళ్ల నొప్పులు, వాపులు పెరుగుతాయి.
- చలి గాలుల ప్రభావంతో జలుబు, దగ్గు, ముక్కు కారడం వంటి శ్వాసకోశ సమస్యలు వస్తాయి.
- ఈ కాలంలో తక్కువ నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్‌కు గురవుతాయి.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..

★ వీలైనంత వరకు ఇంట్లోనే ఉంచాలి. బయట పెడితే.. వెచ్చని, పొడి ప్రదేశంలో ఆశ్రయం ఏర్పాటు చేయాలి.

★ పాదాలను పొడిగా ఉంచాలి. పగుళ్లు ఉంటే ఔషధాలు వినియోగించాలి.

★ ఆర్థరైటిస్ సమస్యకు పశువైద్యుడిని సంప్రదించాలి.

ఆహార నియమాలు ఇలా..

- గది ఉష్ణోగ్రతలో ఉండే తగినంత తాజా నీటిని ఎప్పటికప్పుడు అందించాలి.
- సమతుల్యమైన ప్రోటీన్ ఉండే ఆహారం ఇవ్వాలి.
- ఉడికించిన ఓట్స్, అన్నం, గుమ్మడికాయ, చిలగడ దుంపలు వంటి సులభంగా జీర్ణమయ్యే ఆహారాలు వెచ్చదనాన్ని, శక్తిని అందిస్తాయి.

జాతుల వారీగా సంరక్షణ

- చివావా, పిన్సర్స్, బుల్డాగ్స్, హెయిర్ లెస్ క్యాట్స్ ఇవి చిన్నజాతులు. తక్కువ బొచ్చుతో ఉంటాయి. వెచ్చని స్థలంలో ఉంచాలి. బయటకు తీసుకువెళ్లినపుడు స్వెటర్లు, జాకెట్లు ధరించాలి.
- హస్కీ, మలాముట్, సెయింట్ బెర్నార్డ్ పెద్ద జాతులు. దట్టమైన బొచ్చుతో చలిని తట్టుకుంటాయి. అయినా విపరీతమైన చలి, మంచులో ఉంచకూడదు.
- గుండె జబ్బులు, మధుమేహం, కిడ్నీ సమస్యలు ఉన్న జంతువులకు వెచ్చని వాతావరణాన్ని అందించాలి.

మన జిల్లాలో..

జిల్లాలో సుమారు 1.90 లక్షల వరకు పెంపుడు జంతువులున్నాయి. సీజన్‌తో సంబంధం లేకుండా ఎక్కువగా జీర్ణకోశ, చర్మ సంబంధ సమస్యలు కనిపిస్తున్నాయి. పేలు పట్టడం, దురదలు వంటి సమస్యలుంటున్నాయి. ప్రోబయోటిక్ సప్లిమెంట్‌ను ఆహారంలో ఇవ్వడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. కొన్ని సప్లిమెంట్లలో జనపనార, సీబీడీ నూనె వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి జంతువు ఆందోళన, ఒత్తిడి, జలుబును తగ్గించడంలో సహాయ పడతాయి.

అతివకు ప్రమోషన్

లైవ్లీహుడ్ మిషన్ కింద జీవనోపాధులు

రూ.10 లక్షల వరకు రుణం

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

'ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్త' నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. మహిళా సంఘాల పరిధిలోని సభ్యులను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు ప్రణాళికలు వేసింది. ఇందులో భాగంగా 'లైవ్లీహుడ్ ప్రమోషన్ సెల్' పథకం కింద పెద్దఎత్తున జీవనోపాధులకు అవకాశం కల్పించనుంది.

దరఖాస్తులకు అవకాశం..

● రుణాలు తీసుకోవడం, చెల్లింపుల్లో ముందుండేవారు ఈ పథకానికి అర్హులు ● వయసు 18 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి ● https://www.apmepma.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు ● వివరాలు నమోదు చేశాక ఆర్పీ, సీవోల లాగిన్లకు చేరుతాయి ● వారు బ్యాంకులను సంప్రదించి రుణం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటారు. ● రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు తీసుకోవచ్చు ● సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం, కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాల ద్వారా రాయితీలు పొందొచ్చు. ● నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేలు వచ్చే వ్యాపారాలను ప్రారంభించుకోవచ్చు.

ఈ యూనిట్లకు అవకాశం..

ఏకంగా 51 రకాల యూనిట్లు పెట్టుకునే అవకాశాన్ని కల్పించారు. పేపర్‌ప్లేట్స్ మేకింగ్, బ్యూటీపార్లర్లు, మైక్రో కిరాణా స్టోర్లు, ఫిష్ రేరింగ్ యూనిట్, నర్సరీలు, స్మార్ట్ స్ట్రీట్, అరకు కాఫీ, టైలరింగ్, ఫుడ్ కియోస్క్, డైరీ ఫారం, ఎంబ్రాయిడరీ, లాండ్రీ, డ్రైక్లీనింగ్, టెంట్ హౌస్, ఫొటోస్టూడియో, ఎగ్‌కార్ట్స్, స్టేషనరీ.. తదితర యూనిట్లు పెట్టుకోవచ్చు. ఈ ఆర్థిక ఏడాదిలో 726 యూనిట్ల లక్ష్యం కాగా.. ఇప్పటివరకు 294 మంది ముందుకొచ్చారని మెప్మా పీడీ చిట్టిరాజు తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బడిలో చదువు.. చేతిలో ఉపాధి

● పిల్లలకు వృత్తి నైపుణ్యాలపై శిక్షణ

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పాఠశాలకు బయలుదేరగానే పది రూపాయలు ఉంటే ఇవ్వమ్మా అంటుంటారు కొందరు చిన్నారులు. ఇంకొందరు పాకెట్ మనీ కింద రూ.వందల్లోనే దాచుకుంటారు. ఆ పాఠశాలల విద్యార్థులు అమ్మకే తిరిగి డబ్బులిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. కొన్నేళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. ఇంతకీ ఎక్కడ.. ఎలాగో తెలుసుకుందాం రండి..

పొద్దస్తమానం చదువే కాదు.. కాస్త సమయం దొరికితే వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి వైపు అడుగులు వేస్తున్నట్లు చెబుతున్నారు విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని మూడు ఉన్నత పాఠశాలల విద్యార్థులు. వృత్తి శిక్షణలో అడుగు పెట్టి చిన్ననాటి నుంచే ఉపాధి దిశగా పరుగు తీస్తున్నారు. కస్పాలో 30 ఏళ్లుగా, బీపీఎం, కంటోన్మెంట్ విద్యాలయాల్లో పన్నెండేళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది.

తయారు చేసిన వాటితో బీపీఎం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు ఎల్.వర్షిణి, కె.దీక్షిత, జి.లక్ష్మీ ప్రసన్న

వీటిపైన అభ్యసనం..

అల్లికలు, ఎంబ్రాయిడరీ, స్వెట్టర్లు, మఫ్లర్లు, పుష్పగుచ్ఛాలు, డోర్ మ్యాట్స్, మ్యారేజ్ థీమ్‌నకు సంబంధించి ఎంగేజ్‌మెంట్ ప్లేట్స్, మెహందీ, హల్దీ, సీమంతం, బారసాల, అన్నప్రాసన తదితర వేడుకలకు సంబంధించిన సామగ్రి తయారు చేస్తున్నారు. ఉదాహరణకు బీపీఎం పాఠశాలలో ఒక్కో ఉత్పత్తి నుంచి రూ.600 వరకు ఆర్జిస్తున్నారు. పెద్ద వేడుకలైతే రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు వస్తోంది.

● 8, 9, 10 తరగతుల వారికి ప్రత్యేకంగా బుక్ రీడింగ్, హౌస్ వైరింగ్, రేడియో, టెలివిజన్ రంగాలపై అవగాహన కల్పిస్తున్నారు.

సెల్ఫీ ఫ్రేమ్‌లు తయారు చేస్తాం..

'ప్రస్తుతం సెల్ఫీ ఫ్రేమ్‌లు, థర్మోకోల్ షీట్‌తో వివిధ రకాల ఆకృతులను తయారు చేస్తున్నాం. ఇటీవల జరిగిన మెగా తల్లిదండ్రుల సమావేశంలో ఎస్పీ దామోదర్ అభినందించి, బహుమతి ఇచ్చారు. వధూవరులకు సంబంధించిన వస్తువులను సిద్ధం చేసి ఇస్తున్నాం' అని విద్యార్థినులు జి.దీక్షిత, టి.సమీక్ష చెప్పారు.

ఆరో తరగతి నుంచే..

● కస్పా పాఠశాలలో 1985 నుంచి క్రాఫ్ట్స్‌పై తరగతులు నిర్వహిస్తున్నారు. ఆరో తరగతి నుంచి 10 వరకు చదువుతున్న వారు నేర్చుకోవచ్చు. సాధారణ తరగతులకు ఇబ్బంది లేకుండా శిక్షణ ఇస్తున్నారు. అనంతరం ఉత్పత్తుల తయారీకి అవకాశం కల్పిస్తున్నారు.

● బీపీఎం, కంటోన్మెంట్‌లో 2013 నుంచి చేపడుతున్నారు

ఆర్డర్ల మేరకు..

ప్రస్తుతం ప్రతి వేడుకలోనూ ప్రత్యేకత కోరుకుంటున్నారు. దానికి మా విద్యార్థులు మరింత అందాన్ని, ఆహ్లాదాన్ని జోడిస్తారు. ప్రస్తుతం ఆర్డర్ల మేరకు తయారు చేయిస్తున్నాం. ఖర్చు రూ.100 అయితే రూ.200 తీసుకుంటాం. అవి పిల్లలకే ఇస్తాం' అని బీపీఎం పాఠశాల ఉపాధ్యాయిని బి.వరలక్ష్మి తెలిపారు. వృత్తి శిక్షణ ధ్రువపత్రాల ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కస్పా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఇందిరాదేవి వెల్లడించారు.

అవసరమైన యూరియా రూ.270 అంటగడుతున్న పురుగు మందు రూ.1,200

దుకాణదారుల తీరుతో అన్నదాత ఆవేదన

గరివిడి మండలం వెదుళ్లవలసకు చెందిన ఓ రైతు బుధవారం చీపురుపల్లిలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో మూడు బస్తాల యూరియా రూ.799లకు కొనుగోలు చేశారు. అదనంగా పురుగు, గడ్డి మందులు కొనాలని షరతు పెట్టడంతో అవసరం లేకపోయినా రూ.1,930 అదనంగా వెచ్చించాల్సి వచ్చిందని గగ్గోలు పెడుతున్నారు.

గరివిడి మండలం శివరాం గ్రామానికి చెందిన రైతులు చీపురుపల్లిలోని ఓ ఎరువుల దుకాణానికి యూరియా కోసం వెళ్లారు. అదనంగా మరికొన్ని క్రిమి సంహారక మందులు తీసుకుంటేనే ఇస్తామని షరతు పెట్టారు. తప్పని పరిస్థితిలో అవసరం లేని వాటిని కొనాల్సి వచ్చిందని వారంతా వాపోతున్నారు.

చీపురుపల్లి మన గ్రోమోర్ ఎరువుల దుకాణం వద్ద రైతుల రద్దీ



యూరియా కోసం వచ్చిన రైతులకు పురుగు, గడ్డి మందులు రాసి ఇచ్చిన చీటీ

న్యూస్‌టుడే– గరివిడి, చీపురుపల్లి

జిల్లాలో ఈ ఏడాది రబీలో సుమారు 57 వేల హెక్టార్లలో పంటలు సాగవుతాయని అంచనా. ఇప్పటివరకు 27,269 హెక్టార్లలో సాగయ్యాయి. మొక్కజొన్న సాగులో యూరియా వినియోగం ఎక్కువ. సొసైటీలు, ఆర్ఎస్‌కేల్లో ఎరువు అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అక్కడ రైతులందరికీ దొరక్కపోవడంతో ప్రైవేటు డీలర్లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వారు దోపిడీకి పాల్పడుతున్నారు.

రైతుల ఆందోళన..

యూరియా బస్తా అసలు ధర రూ.270గా ఉంది. బస్తా కావాలంటే అదనంగా రూ.1,200 విలువైన పురుగు మందులు కొనుగోలు చేయాలని దుకాణాదారులు చెబుతున్నారు. అవసరం లేకపోయినా బలవంతంగా అంటగడుతుండడంపై రైతులు దుకాణదారులతో వాదనకు దిగుతున్నారు. అవసరమైనప్పుడు యూరియా ఇస్తామని చెప్పడంతో ముందుగా మొక్కజొన్న విత్తనాలు కూడా మన గ్రోమోర్‌లోనే కొనుగోలు చేశామని, ఇప్పుడు పురుగు, గడ్డి మందులు కూడా అంటగడుతున్నారని బుధవారం చీపురుపల్లి మన గ్రోమోర్ దుకాణం వద్ద రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

చర్యలు తీసుకుంటాం..

జిల్లాలోని ఆర్ఎస్‌కేల్లో ఇప్పటివరకు 6129 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచాం. మరో 1,290 మెట్రిక్ టన్నులు వచ్చింది. యూరియా కావాలంటే పురుగు మందులు కొనుగోలు చేయాలని కొర్రీలు పెడితే రైతులు వ్యవసాయశాఖ దృష్టికి తీసుకురావాలి. కఠిన చర్యలు తీసుకుంటాం.

– వీటీ రామారావు, జిల్లా వ్యవసాయాధికారి

19న జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న విజయనగరంలోని బాబామెట్ట బాలికోన్నత పాఠశాలలో జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఉంటుందని డీఈవో మాణిక్యం నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, మండల స్థాయిలో బృందం, వ్యక్తిగత, ఉపాధ్యాయ విభాగాల నుంచి ఎంపికైన ప్రాజెక్టులను ప్రదర్శించాలన్నారు.

ప్రతి కార్యాలయంలో పీజీఆర్ఎస్ విభాగం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ కార్యాలయంలో పీజీఆర్ఎస్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని రెవెన్యూ ఇన్‌ఛార్జి అధికారి మురళీ ఆదేశించారు. వినతుల పరిష్కారంపై కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. అర్జీదారులకు సకాలంలో న్యాయం చేయాలన్నారు.

అన్న.. భోజనం బాగుందా?

● క్యాంటీన్ల పర్యవేక్షణకు కమిటీలు

న్యూస్‌టుడే– రాజాం

పేదల కోసం తీసుకొచ్చిన అన్న క్యాంటీన్ల నిర్వహణను మరింత పటిష్ఠం చేసేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించింది. పూటకు రూ.5కు అల్పాహారం, భోజనం పెడుతున్నారు. కొన్నిచోట్ల నాణ్యతపై ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో సలహా కమిటీలను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మరింత రుచిగా, శుచిగా భోజనం అందించేందుకు దోహదపడుతుందని భావిస్తున్నారు. క్యాంటీన్ల వద్ద క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి అభిప్రాయాలు తెలిపేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లాలో 45 లక్షల మందికిపైగా ఇప్పటివరకు అల్పాహారం, భోజనం చేశారు.

క్యాంటీన్లలో మూడు పూటల్లో పెడుతున్న ఆహార నాణ్యత పర్యవేక్షించేందుకు కమిటీలు ఏర్పాటయ్యాయి. ఛైర్మన్‌గా నగరపాలికల్లో మేయర్/కార్పొరేటర్, పురపాలికల్లో ఛైర్మన్/ కౌన్సిలర్ వ్యవహరిస్తారు. సభ్యులుగా వార్డు సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, డ్వాక్రా సంఘం ప్రతినిధి, నోడల్ అధికారి ఉండాలని నిర్దేశించారు. పాలకవర్గం లేని పురపాలికల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తారు.

ప్రదేశం	క్యాంటీన్లు
విజయనగరం	03
నెల్లిమర్ల	01
రాజాం	01
పాలకొండ	01
బొబ్బిలి	01
పార్వతీపురం	01

రాజాం: అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న పట్టణవాసులు

ఇవీ విధులు..

కమిటీ సభ్యులు ఆహార పదార్థాల నాణ్యత, శుభ్రత ఇతర అంశాలపై దృష్టి పెడతారు. ఏరోజుకారోజు తనిఖీలు చేస్తారు. ప్రజల అభిప్రాయాలు సేకరిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీలను పరిశీలిస్తారు. లోపాలుంటే ఉన్నతాధికారులకు నివేదిస్తారు. జిల్లా పాలనాధికారి ద్వారా ప్రభుత్వానికి నివేదించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. కమిటీలను నియమించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు కమిషనర్లు తెలిపారు.

జిల్లాకు 1,290 మెట్రిక్ టన్నుల యూరియా

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోంది. 26 వేల మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. ఇప్పటి వరకు 6,129 టన్నుల సరకును పంపిణీ చేసింది. 16, 17వ తేదీల్లో 1,290 టన్నులు జిల్లాకు వచ్చింది. ఇందులో 640 టన్నులు రైతు సేవా కేంద్రాలకు, 650 టన్నులను ప్రైవేటు వ్యాపారులకు తరలించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు తెలిపారు.

అతుకుల బొంత.. నేడు అద్దంలా..

తెర్లాం మండలం ఎం.ఆర్.అగ్రహారం మీదుగా ఉత్తరావిల్లి వైపు వెళ్లే రహదారిపై ప్రయాణమంటేనే గతంలో హడల్. వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారి గురించి అసలు పట్టించుకోలేదు. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో బస్సులు, ప్రైవేటు వాహనాలు, లారీలు రాకపోకలు సాగిస్తుంటాయి. సుమారు 1,300 మీటర్లు బాగా పాడై చోదకులు, ప్రయాణికులు నానా అవస్థలు పడేవారు. దీనిపై పలు దఫాలు 'ఈనాడు'లో కథనాలూ ప్రచురితమయ్యాయి. కూటమి ప్రభుత్వం రూ.4.50 కోట్లు మంజూరు చేసింది. ఎం.ఆర్.అగ్రహారం నుంచి ఉత్తరావిల్లి వరకు రహదారిని బాగుచేయడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.– న్యూస్‌టుడే, తెర్లాం

నీటి ఎద్దడి రాకుండా చూడండి

ఈనాడు, విజయనగరం

సమన్వయంతో పారదర్శకంగా పనిచేస్తే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. అమరావతిలోని సచివాలయంలో బుధవారం జరిగిన సదస్సుకు ఉభయ జిల్లాల కలెక్టర్లు ఎస్.రాంసుందర్‌రెడ్డి, డా.ప్రభాకరరెడ్డి హాజరయ్యారు. రెండు జిల్లాల్లో ఐటీ, ఆతిథ్య, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు గత నెలలో విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారన్నారు. పనులు చేపట్టేందుకు వీలుగా అవసరమైన అనుమతులిచ్చి సహకరించాలన్నారు.

సదస్సులో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

ఆ నిధులు మీ జిల్లాలకే..

విజయనగరం జిల్లాలో భూగర్భ జలం 2.19 మీటర్లు, మన్యంలో 4.62 మీటర్లు ఉందని, జనవరి నుంచి జల వినియోగాన్ని సద్వినియోగం చేసుకుంటూ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఉపాధి హామీ పథకం నిధులను 74, 72 శాతం చొప్పున వినియోగించారన్నారు. పలు ప్రభుత్వ శాఖలకు చెందిన బ్యాంకు ఖాతాలు మురిగిపోయాయని, ఆ ఖాతాల్లో కోట్లాది రూపాయలున్నాయని, అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలన్నారు.

మాన్సాస్ సహకారంతో రెట్టింపు ప్రగతి

జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యు సిటీ ఏర్పాటుకు మాన్సాస్ సంస్థ భూములిచ్చి సహకరించిందని సీఎం అన్నారు. విద్యారంగానికి ప్రాధాన్యమివ్వడమే ట్రస్ట్ లక్ష్యమన్నారు. విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో మాన్సాస్‌కు చాలా భూములున్నాయని, ఇలాంటి విద్యారంగ సంస్థల ఏర్పాటుకు ట్రస్ట్ సహకారం తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పర్యాటక రంగం అభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, తర్వాత ఐటీకి పెద్దపీట వేయాలని చెప్పారు. మన్యం జిల్లాలో అమలవుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో అమలు చేయాలని విద్యాశాఖ కార్యదర్శిని ఆదేశించారు.

ఆవాసం..కల సాకారం

న్యూస్‌టుడే, బొబ్బిలి

ఏళ్లుగా పేదలు ఎదురు చూస్తున్న సొంతింటి కల సాకారం అడుగు దూరంలో ఉంది. టిడ్కో సముదాయాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. చాలాచోట్ల రహదారులు, తాగునీరు, విద్యుత్తు దీపాల పనులు ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాలో వచ్చే ఏడాది జూన్‌కల్లా అన్ని పురపాలికల్లో ఇళ్లను అప్పగించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను కొంతమేర గుత్తేదార్లకు చెల్లించింది. దీంతో లబ్ధిదారుల నిరీక్షణకు తెరపడనుంది.

బొబ్బిలిలో పూర్తయిన సముదాయాలు

ఇదీ ప్రస్తుత పరిస్థితి

ఉమ్మడి జిల్లాలో 7,807 ఇళ్లు మంజూరవగా.. విజయనగరం, పార్వతీపురం పురపాలక సంఘాల్లో పూర్తయ్యాయి. నెలిమర్ల, రాజాంలో సాంకేతిక కారణాలతో పూర్తికాలేదు. బొబ్బిలిలో కొంతమేర నిర్మాణాలు జరిగాయి. మిగతావి జరుగుతున్నాయి. పార్వతీపురంలో సముదాయాలకు వెళ్లేందుకు రహదారి లేక ఇబ్బంది వస్తోంది. అక్కడ దేవాదాయశాఖ స్థలం అడ్డంకిగా ఉండడంతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. ఇక్కడ జూన్ నాటికి, బొబ్బిలిలో ఏప్రిల్, సాలూరులో జనవరికి, విజయనగరంలో ఫిబ్రవరిలో, రాజాం, నెలిమర్ల జూన్‌కల్లా పూర్తి చేసేందుకు లక్ష్యాలు పెట్టుకున్నారు.

పురపాలక	మంజూరు	పూర్తయినవి	బ్లాకులు
విజయనగరం	3775	3,775	18
బొబ్బిలి	1,680	1,248	35
సాలూరు	1,248	1,056	26
నెలిమర్ల	576	0	12
పార్వతీపురం	768	768	16
రాజాం	336	0	7

పూర్తికి చర్యలు..: టిడ్కో ఇళ్లను మార్చి నాటికి పూర్తి చేస్తాం. రహదారులు, డ్రైన్లు, తాగునీరు, విద్యుత్తు పనులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు చేపడుతున్నాం. లబ్ధిదారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అందజేస్తాం. - ఎస్. శశిధర్, టిడ్కో డీఈ

(c) eenadu

బరువులెత్తిన బంగారుకొండలు

వెయిట్‌లిఫ్టింగ్‌లో ఎనిమిది మందికి పతకాలు

పల్లవి

న్యూస్‌టుడే, నెల్లిమర్ల

వారంతా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారే. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుతో పాటు వెయిట్‌లిఫ్టింగ్‌లోనూ రాణిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటారు. తాజాగా విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర కళాశాలల టోర్నమెంటులో 8 మంది పతకాలు సాధించారు.

పల్లవి సత్తా..

కొండవెలగాడ గ్రామానికి చెందిన **శనపతి పల్లవి** డిగ్రీ మొదటి ఏడాది చదువుతోంది. తల్లిదండ్రులు లక్ష్మునాయుడు, నాగమణి వ్యవసాయ కూలీలు. కుటుంబ సభ్యులు, శిక్షకుడు రాము ప్రోత్సాహంతో సత్తా చాటుతోంది. జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో 20కి పైగా పతకాలు సాధించింది. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో 69 కిలోల కేటగిరీలో స్నాచ్, క్లీన్‌అండ్‌జర్క్‌లో 200 కిలోల బరువులెత్తి స్వర్ణం గెల్చుకుంది.

అదే లక్ష్యం..

ఆల్ ఇండియా విశ్వవిద్యాలయాల పోటీల్లో స్వర్ణం గెలవడమే లక్ష్యంగా సాధన చేస్తున్నాడు **రెల్లి రాంబాబు**. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ ఏడాదిలో ఉన్నాడు. తల్లిదండ్రులు రమణ, సత్యవతి కూలీలు. రాష్ట్రస్థాయిలో మూడు పతకాలు సాధించాడు. తాజా మీట్‌లో 79 కిలోల విభాగంలో స్నాచ్, క్లీన్‌అండ్‌జర్క్‌లో 240 కిలోలు ఎత్తి బంగారు పతకంతో మెరిశాడు.

అంతర్జాతీయస్థాయిలో..

కొండవెలగాడకు చెందిన **తలచెట్లి లావణ్య**(డిగ్రీ మొదటి) ఇప్పటికే జాతీయ స్థాయిలో పతకం సాధించింది. తల్లిదండ్రులు అప్పలనాయుడు, రామయ్యమ్మ వ్యవసాయదారులు. ఏయూ మీట్‌లో 58 కిలోల కేటగిరీలో స్నాచ్, క్లీన్‌అండ్‌జర్క్‌లో 170 కిలోల బరువులెత్తి జూనియర్ విభాగంలో స్వర్ణం దక్కించుకుంది. అంతర్జాతీయస్థాయిలో రాణించడమే లక్ష్యమని చెబుతోంది.

ప్రభుత్వ కొలువు సాధిస్తా..

నెల్లిమర్లకు చెందిన **అల్లం యశశ్రీ**(డిగ్రీ ద్వితీయ) తల్లిదండ్రులు రవికుమార్, లక్ష్మి మాంసం దుకాణం నడుపుతున్నారు. రాష్ట్రస్థాయిలో మూడు పతకాలు సాధించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, క్రీడా కోటాలో ప్రభుత్వ కొలువు సాధించడమే తన లక్ష్యమని పేర్కొంటోంది. ఇటీవల స్వర్ణం గెలిచింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

చంద్రంపేటకు చెందిన **కర్రోతు దినేష్** డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తల్లిదండ్రులు సన్యాసప్పడు, పార్వతి. గతంలో ఈటానగర్‌లో జాతీయస్థాయి పోటీల్లో స్వర్ణం సాధించాడు. ఇటీవల 71 కిలోల విభాగంలో స్నాచ్, క్లీన్‌అండ్‌జర్క్‌లో 250 కిలోలు ఎత్తి స్వర్ణంతో సత్తాచాటాడు.

ముగ్గురికి రజతాలు..

శ్రావణి | కిరణ్‌కుమార్ | అఖిల్

టెక్కలికి చెందిన జి.శ్రావణి, జి.కిరణ్ కుమార్, కొండవెలగాడకు చెందిన వి.అఖిల్ రజతాలు సాధించారు. అఖిల్ తండ్రి శ్రీనివాసరావు అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టర్‌గా రాణిస్తున్నారు.

పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు అప్పారావు, చిత్రంలో ఎమ్మెల్యే అదితి, డిప్యూటీ మేయర్ తదితరులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పింఛనుదారులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తోందని, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. అఖిల భారత పింఛనుదార్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పింఛనర్ల సంక్షేమ సంఘం, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదార్ల సంఘం ఆధ్వర్యంలో నగరంలో వేడుకలు జరిగాయి. సామాజిక భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. [illegible] మేలు జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఖజానాశాఖ [illegible] నూకరాజు, ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రీధర్, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు. 75 సంవత్సరాలు నిండిన వారిని సన్మానించారు. ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ★ ఏపీ పింఛనుదార్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రాధ్యక్షుడు పి.రామచంద్రరావు పతాకాన్ని ఆవిష్కరించారు.

19న కబడ్డీ జట్టు ఎంపిక

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: కర్నూలులో ఈనెల 26 నుంచి 28 వరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు(సీనియర్స్) జరుగుతాయని కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారావుదొర, ప్రభావతి తెలిపారు. ఇందులో పాల్గొనే పురుషుల జట్టును ఈనెల 19న మధ్యాహ్నం విజయనగరంలోని కస్పా మైదానంలో ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణరావు(9949721949)ను సంప్రదించాలన్నారు.

బకాయిలే అవరోధం!

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

నిధులొస్తేనే మెటీరియల్ కాంపొనెంట్ పనులు

ఉపాధిహామీ పథకంలో ఏటా వేతనదారుల కోసం చేస్తున్న ఖర్చు ఆధారంగా మెటీరియల్ కాంపొనెంట్(సామగ్రి) నిధులు సమకూరుతాయి. ఈ సొమ్ముతో చేపట్టిన పనులకు బకాయిలు అవరోధంగా మారుతున్నాయి. దీంతో గుత్తేదారులు వెనకడుగు వేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలో ప్రస్తుతం చాలాచోట్ల అభివృద్ధి నిలిచిపోయినట్లు తెలుస్తోంది. సకాలంలో విడుదలైతే కదలిక రానుంది.

రావాల్సిన నిధులు..

మండలం	రూ.కోట్లలో
ఎల్.కోట	5.12
జామి	4.42
సంతకవిటి	3.77
ఎస్.కోట	3.13
బొబ్బిలి	2.37
కొత్తవలస	2.40

సింహభాగం వాటికే..

2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.54.12 కోట్ల విలువైన పనులు జరిగాయి. ఇందులో రూ.9.73 కోట్లు మాత్రమే బిల్లులు అందాయి. మరో రూ.44.39 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు అధికారిక గణాంకాల బట్టి తెలుస్తోంది. ఆగిపోయిన వాటిల్లో రోడ్ల నిర్మాణాలే ఎక్కువగా ఉన్నాయి. సీసీ కాలువలు, ప్రహరీలు, చెక్‌డ్యామ్‌లు కొన్నిచోట్ల నిర్మించారు. సగటున ఒక్కో మండలానికి రూ.1.50 కోట్లు చొప్పున బిల్లులు రావాల్సి ఉంది. అత్యధికంగా ఎల్.కోట నియోజకవర్గానికి అందాలి. తక్కువగా మెంటాడ మండలానికి రూ.23.11 లక్షలు రావాలి.

పనులు [illegible]..

ప్రస్తుతం వ్యవసాయ పనులు ఉన్నందున ఉపాధి వేతనదారుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. ఆర్థిక సంవత్సరంలో చివరి మూడు నెలలు జనవరి, ఫిబ్రవరి, మార్చిలో పనులు జోరుగా నిర్వహిస్తున్నారు. దీంతో ఆ స్థాయిలోనే మెటీరియల్ కాంపొనెంట్ కింద నిధులు రానున్నాయి. వీటిని సద్వినియోగం చేసుకొనేలా పనులు జరగాల్సి ఉంది. అయితే బిల్లులు చెల్లింపుల్లో జాప్యం కారణంగా ముందుకు కదలని పరిస్థితి.

ఉన్నతాధికారుల దృష్టికి..

సమస్యను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. గుత్తేదారులు ముందుకొచ్చేలా ప్రోత్సహిస్తున్నాం. వ్యవసాయ పనుల ప్రభావం కొంతమేర కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు వేతనాల కోసం రూ.232.11 కోట్లు చెల్లించాం. మరో రూ.21.85 లక్షలు మాత్రమే రావాల్సి ఉంది. కాంపొనెంట్ నిధులు సకాలంలో విడుదలైతే అభివృద్ధి పనుల్లో ప్రగతి సాధిస్తాం. – **శారదాదేవి, డ్వామా పీడీ, విజయనగరం**

ఆదాయం తగ్గితే.. అభివృద్ధి ఎలా?

న్యూస్‌టుడే– రాజాం

రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఆదాయ లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులపై వసూలు చేస్తున్న సెస్సు వీటికి ప్రధాన ఆదాయ వనరు. ధాన్యంపై రెండు శాతం వస్తుండగా.. పెసర, మినుము, నువ్వులు, మొక్కజొన్న, రాగులు, ఇతర పంటలపై ఒక శాతం పన్ను సమకూరుతోంది. సీజన్ మరో మూడున్నర నెలలే మిగిలి ఉంది. ఈలోగా లక్ష్యం చేరుకోవాలని ప్రణాళికలు రూపొందించారు. తనిఖీ కేంద్రాల వద్ద నిఘా పెంచినా పరిస్థితి ఆశాజనకంగా కనిపించడం లేదు.

ఇవీ కారణాలు..: ★ మొంథా తుపాను వల్ల పత్తి, మొక్కజొన్న, ఇతర పంటల నాణ్యత దెబ్బతింది. ఉత్పత్తి తగ్గింది. ★ ధర లేకపోవడం, ఎగుమతులు సన్నగిల్లడంతో రావాల్సిన ఆదాయం పడిపోయింది. ★ ధాన్యం ఇతర జిల్లాలకు నవంబరు రెండో వారం నుంచే రవాణా జరిగేది. ఈసారి ప్రభుత్వ మద్దతు ధర కన్నా.. బహిరంగ ధర తక్కువగా ఉండడంతో ఎగుమతులు ఆశాజనకంగా లేవు.

మార్కెట్ కమిటీల వారీగా..

ప్రాంతం	లక్ష్యం (రూ.లక్షల్లో)	సాధన
విజయనగరం	142	44.39
బొబ్బిలి	315	69.43
గజపతినగరం	224	78.93
చీపురుపల్లి	164	57.34
కొత్తవలస	121	18.35
పూసపాటిరేగ	196	86.98
మెరకముడిదాం	73	12.39
రాజాం	172	59.11

జిల్లాలో ఇంతవరకు మొత్తం లక్ష్యంలో 30.34 శాతం మాత్రమే ఆదాయం సమకూరింది. పూసపాటిరేగ కమిటీ 44 శాతం సాధించగా. . కొత్తవలస, మెరకముడిదాం, బొబ్బిలి కమిటీలు మరీ తీసికట్టుగా ఉన్నాయి. గజపతినగరం, చీపురుపల్లి, రాజాం 35 శాతం వరకు మాత్రమే సాధించాయి. విజయనగరం 31 శాతానికి పరిమితమైంది.

ధాన్యంపైనే ఆశలు.. ధాన్యంపై పన్నును ఒక శాతం నుంచి రెండు శాతానికి 2022లో పెంచారు. ఇది ఏఎంసీలకు ఊరట ఇస్తోంది. జిల్లాలో ప్రధాన సాగు వరి కావడం.. లక్షల టన్నుల దిగుబడి వస్తుండడం.. ఏటా చివరిలో లోటు భర్తీకి కీలకమవుతోంది. ఈ ఏడాది పౌరసరఫరాల సంస్థ నాలుగు లక్షల టన్నులు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. 80 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. మొత్తం విలువలో రెండు శాతం ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీలకు జమ చేయాల్సి ఉంటుంది. ఏటా ఈ పన్నులు సరిగా ఇవ్వడం లేదనే ఆందోళన వ్యక్తమవుతోంది. 2021-22 నుంచి ఇంతవరకు రూ.39 కోట్ల మేర బకాయిలే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది రూ.1,407 లక్షల ఆదాయం లక్ష్యంగా నిర్ణయించగా.. రూ.426.92 లక్షలు సాధించారు. ఇంకా రూ.980.08 లక్షలు లోటుగా ఉంది.

వృద్ధి సాధిస్తాం.. ఆదాయం బాగా తగ్గిన మాట వాస్తవమే. గతేడాది రూ.12 కోట్లకు రూ.11 కోట్లు సాధించాం. రూ.కోటి లోటు ఏర్పడింది. ఈఏడాది వచ్చే మూడున్నర నెలలు కీలకం. ఎగుమతులు పెరిగితే ఆ మేరకు వృద్ధి నమోదవుతుంది. తనిఖీ కేంద్రాల వద్ద నిఘా పెంచాం. – **రవికిరణ్, ఏడీ, మార్కెటింగ్‌శాఖ**

క్విజ్‌లో పశువైద్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

విజేతలతో అసోసియేట్ డీన్ శ్రీను తదితరులు

గరివిడి, న్యూస్‌టుడే: పశువుల్లో ఫిజియాలజీ(శరీర ధర్మశాస్త్రం)పై సొసైటీ ఆఫ్ యానిమల్ ఫిజియోలజిస్ట్ ఆఫ్ ఇండియా(ఎస్‌ఏపీఐ) ఈనెల 15న హైదరాబాద్‌లో నిర్వహించిన దక్షిణ భారతదేశ స్థాయి క్విజ్ పోటీల్లో గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. బి.జ్ఞాన సంధ్యారాణి, వి.సంజన శర్మ ప్రథమ స్థానాల్లో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరపున ఎంపికయ్యారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను, విద్యార్థి వ్యవహారాల అధికారి వై.ఆర్.అంబేడ్కర్, అకడమిక్ అధికారిణి దీపిక, ఫిజియాలజీ విభాగాధిపతులు గంగునాయుడు, ప్రసాదరావు, రాజీవ్ అభినందించారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ధనలక్ష్మి

విద్యార్థినితో పీడీ

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలంలోని గరికివలస ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మండల ధనలక్ష్మి స్కూల్ గేమ్స్ అండర్-17 విభాగంలో జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీడీ మల్లికార్జునరావు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో ఈ నెల 20 నుంచి 24 వరకు జరగనున్న టోర్నమెంటులో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి అండర్-19 ఖోఖో పోటీలకు అర్హత సాధించిన విద్యార్థిని ఎం.అనితను బుధవారం డీఈవో యు.మాణిక్యం నాయుడు అభినందించారు. ఈ బాలిక పూల్‌బాగ్ జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతోంది.

అవయవ దాత తల్లిదండ్రులకు సన్మానం

సత్కరిస్తున్న మానవీయత సంస్థ అధ్యక్షుడు గోవిందరాజులు

గరివిడి, న్యూస్‌టుడే: తమ కుమారుడి మరణానంతరం అవయవాలను దానం చేసిన గరివిడి మండలం కాపుశంబాం గ్రామానికి చెందిన టి.వెంకటరమణ, ఆరుద్ర దంపతులను మానవీయత సంస్థ అధ్యక్షుడు బీవీ.గోవిందరాజులు తదితరులు బుధవారం సన్మానించారు. గ్రామానికి చెందిన టి.సుమంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్‌తో మృతి చెందగా.. కాలేయం, మూత్రపిండాలు, కార్నియాలను తల్లిదండ్రులు దానం చేసి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కార్యక్రమంలో చీపురుపల్లి రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి రామ్మూర్తి, కాపుశంబాం ఎంపీటీసీ సభ్యుడు టి.సంజీవి పాల్గొన్నారు.

సర్వీసు నిబంధనలకు మార్గం సుగమం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు నిబంధనలకు మార్గం సుగమమైందని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు అన్నారు. ఈ నిబంధనల కోసం తాను 2007 నుంచి పోరాటం చేస్తున్నానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో త్వరితగతిన కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. జడ్పీ అతిథి గృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. కొత్త విధానాల అమలుతో విద్యా వ్యవస్థ ఒకే గొడుగు కిందకు వస్తుందన్నారు. గతంలో రెండేళ్ల అప్రెంటీస్ ఉండడంతో కొందరు సీపీఎస్‌లోకి వచ్చారని, వీరందరినీ ఓపీఎస్‌లోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి పరీక్షల కోసం వంద రోజుల ప్రణాళిక అమలుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్, మీడియా ఇన్‌ఛార్జి బంకపల్లి శివప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు, చిత్రంలో నాయకులు

జలాశయ భూముల్లో అధికారుల సర్వే

చదును చేసిన భూమిని పరిశీలిస్తున్న సిబ్బంది

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ మండలంలో అసంపూర్తిగా మిగిలిన గుర్లగెడ్డ మినీ జలాశయ సర్‌ప్లస్ వీర్ దిగువ ప్రాంతంలో చదును చేసిన భూమిని బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రెవెన్యూ సిబ్బంది సర్వే చేపట్టారు. ఈ జలాశయ నిర్మాణానికి మెంటాడ, అనంతగిరి మండలాలకు చెందిన సుమారు 204 ఎకరాల భూమిని సేకరించామన్నారు. దీనిలో ప్రభుత్వ భూమి 139 ఎకరాలు, మిగిలినది ప్రైవేటు దని సంబంధిత ప్రాజెక్టు డీఈఈ నవీన్ తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న భూమిపై అక్రమార్కుల కన్ను పడిందని రైతు సంఘాల నాయకులు తదితరులు రొంపల్లి రెవెన్యూ అధికారులకు 4 రోజుల కిందట ఫిర్యాదు చేశారు. ప్రాజెక్టు పరిధిలో మెంటాడ మండలానికి చెందిన కొంత భూమి ఉండడంతో స్థానిక తహసీల్దారు సూచన మేరకు డిప్యూటీ తహసీల్దారు, ఆర్ఐ, మండల, సచివాలయాల సర్వేయర్లతో సర్వే జరిపి అనంతగిరి మండలంలోని రొంపల్లి పంచాయతీ పరిధికి చెందిన భూమిగా గుర్తించి, సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. త్వరలోనే ఈ అంశంపై స్పష్టత వస్తుందని, కబ్జా చేయకుండా చర్యలు తీసుకుంటున్నామని డీఈఈ 'న్యూస్‌టుడే'కు వెల్లడించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	128	226	236

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ గాయత్రీ జ్యోతిష్యం. 25 సం vzmలో ... 9701776711.

REAL ESTATE

HOUSE FOR SALE

Independent House for Sale, 300 Sq. Yards Land and 1960 Sq. ft VZM town, beside Balaji cloth market, Arundathi nagar, 3rd lane C: 7702614545.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

PLOT FOR SALE

4999 గ. VZM- గజపతినగరం హైవే 3kmలో ... 8074200925.

SECURITY GUARDS

TO LET

COMMERCIAL

TO-LET For Commercial Purpose (Schools, Banks, Offices) 1850 SFT 1st Floor, Main Road, Beside Axis Bank Opp: SBI Main Branch VIZIANAGARAM Cont: 9866470793 8185866065

గమనిక

JOBS

గర్భిణులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలి: పీవో

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు ప్రసవానికి ముందే పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన బర్త్ వెయిటింగ్ హోమ్‌ను బుధవారం ఆయన సందర్శించారు. గర్భిణులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు రూ.11.50 లక్షలతో సమకూర్చిన పరికరాలను పరిశీలించారు. వాటి పనితీరు, ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా ఉప వైద్యాధికారిణి కేవీఎస్.పద్మావతి, ఆర్ఎంవో శ్యామల తదితరులున్నారు.

మద్యం తాగొద్దన్నందుకు ప్రాణాలు తీసుకున్నాడు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మద్యం తాగొద్దని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జియ్యమ్మవలస మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రశాంత్ కుమార్ వివరాల ప్రకారం.. గెడ్డతిరువాడ గ్రామానికి చెందిన పి.గౌరీశంకర్(30) ట్రాక్టరు చోదకుడు. ఆయనకు భార్య ఉమ, కుమార్తె ఉన్నారు. గతంలో మద్యం తాగేవాడు. కొన్నాళ్లుగా మానేశాడు. ఇటీవల తిరిగి బానిస కావడంతో కుటుంబ సభ్యులు ఆరోగ్యం పాడవుతుందని వారించారు. దీంతో మంగళవారం సాయంత్రం పురుగు మందు తాగేశాడు. గుర్తించిన కుటుంబీకులు చినమేరంగి సీహెచ్‌సీకి, అక్కడి నుంచి పార్వతీపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. గౌరీశంకర్ గతంలోనూ మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బైక్‌పై వచ్చి గొలుసు కొట్టేశాడు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: చినకుదమలో బుధవారం గొలుసు దొంగతనం జరిగింది. ఎస్సై అనీష్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎన్.నారాయణమ్మ పొలం పనులు చూసుకొని ఇంటికెళ్తున్నారు. స్థానిక విద్యుత్తు ఉప కేంద్ర సమీపంలోకి వచ్చేసరికి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ యువకుడు ఆమె మెడలోని 2.5 తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డబ్బులిస్తానని పిలిచి బాధితుడిపై దాడి

పార్వతీపురం పట్టణం, బలిజిపేట, న్యూస్‌టుడే: డబ్బులిస్తానని నమ్మించి.. తీరా వచ్చాక దాడి చేసి వ్యక్తిని గాయపర్చిన ఘటన పార్వతీపురం పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు. . జియ్యమ్మవలస మండలం సిగబడికి చెందిన శివప్రసాద్ బలిజిపేట మండలం వంతరాం గ్రామానికి చెందిన సత్యనారాయణకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. ఆయన ఆశతో మూడేళ్ల క్రితం రూ.2 లక్షలు ఇచ్చాడు. అటు ఉద్యోగం లేక, ఇటు డబ్బులు ఇవ్వక పోవడంతో బాధితుడు పలుమార్లు అడిగాడు. డబ్బులు ఇస్తానని సత్యనారాయణను పార్వతీపురం రప్పించిన శివప్రసాద్ ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని బైపాసు రోడ్డు వద్ద దాడి చేసి గాయపర్చాడు. బాధితుడు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

మత్తులో చీమల మందు తాగి..

పార్వతీపురం పట్టణం, వీరఘట్టం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో చీమల మందు తాగి ఓ వ్యక్తి అస్వస్థతకు గురైన ఘటన వీరఘట్టం మండలంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబీకుల వివరాల మేరకు.. కడకెల్లకు చెందిన తిరుపతిరావు మద్యం తాగాడు. ఇంటి వద్ద మంచి నీరు అనుకుని.. నీటిలో కలిపి ఉన్న చీమల మందు తాగాడు. కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

కార్డులొచ్చినా తీసుకోవడం లేదు

కానరాని వేల మంది ఆచూకీ

– న్యూస్‌టుడే, రాజాం

బియ్యం కార్డులను 'స్మార్ట్'గా పౌరసరఫరాల సంస్థ తీర్చిదిద్దింది. క్యూఆర్‌కోడ్ విధానంలో డ్రైవింగ్ లైసెన్స్, ఏటీఎం, క్రెడిట్ కార్డుల పరిమాణంలో చూడముచ్చటగా ఉన్నాయి. పాత వాటి స్థానంలో పంపిణీ చేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, రేషన్ దుకాణాల యజమానులకు ఆ బాధ్యత అప్పగించారు. అయితే కార్డులు మంజూరైనా వేలాది కుటుంబాల ఆచూకీ లభ్యం కావడం లేదు. తీసుకోవడానికి అంతమంది ఎందుకు రాలేదనే సందేహం ఉత్పన్నమవుతోంది. ఇప్పటికే అక్టోబరు నెలాఖరుతో గడువు ముగిసింది. దీంతో డీలర్ల వద్ద మూలుగుతున్నాయి. మృతులు, వలసదారులకు చెందిన వాటిగా గుర్తిస్తున్నా.. బోగస్ కూడా ఉన్నాయన్న కోణంలో అధికారులు పరిశీలన చేస్తున్నారు.

అన్ని పథకాలకూ.. ప్రభుత్వం నుంచి ఏ పథకం మంజూరు కావాలన్నా.. బియ్యం కార్డును ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అంత ప్రాధాన్యం ఉన్నా తీసుకోవడానికి వేల మంది రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన మ్యాపింగ్ వల్లే ఈ పరిస్థితి ఏర్పడినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

మచ్చుకు కొన్ని విజయనగరంలో- 9,686, వంగర- 1,468, రాజాం- 1,230, వేపాడ- 915, కొత్తవలస- 1,173, బొబ్బిలి- 2,022, రామభద్రపురం- 837, ఎస్.కోట- 1,185, రేగిడి- 1,146, సంతకవిటి- 1,021, చీపురుపల్లి- 905, భోగాపురం- 777, తెర్లాం- 766, మెరకముడిదాంలో 717 కార్డులు ఉండిపోయాయి.

ఆధునికంగా.. అన్ని వివరాలూ ఉండేలా కార్డును ఆధునికంగా తీర్చిదిద్దారు. క్యూఆర్ కోడ్‌ను ముద్రించారు. దీన్ని స్కాన్ చేస్తే బియ్యం కార్డు సంఖ్య, పుట్టిన తేదీ, కుటుంబ సభ్యుల వివరాలు, రేషన్ దుకాణం, లబ్ధిదారుల చిరునామా, తహసీల్దారు కార్యాలయం, టోల్‌ఫ్రీ నంబరును తెలుసుకోవచ్చని డీఎస్‌వో మురళీనాథ్ తెలిపారు. సకాలంలో స్పందించి, తీసుకోవాలని, మిగిలిపోతే రాష్ట్ర కార్యాలయానికి పంపేస్తామని చెప్పారు.

జిల్లాలో ఇలా..
- మంజూరైన కార్డులు: 5,68,311
- పంపిణీ చేసినవి: 5,37,688
- మిగిలిపోయినవి: 30,623

వేడుకగా తిరుప్పావడ సేవ

ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని బాలాజీ నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి బుధవారం తిరుప్పావడ సేవ జరిగింది. ఈ క్రతువులో భక్తులు పెద్దఎత్తున పాల్గొని సేవలో తరించారు. అంతకుముందు వెంకన్న, కుచేలుడు, శ్రీకృష్ణునికి అటుకులు అందించారు. శేషాద్రి, అంజనాద్రి, నారాయణాద్రి, నీలాద్రి, గరుడాద్రి, వెంకటాద్రి రూపంలో పులిహోరతో అన్నకూట మహోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు సాగాయి.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

పూలు, పండ్లు వేస్తున్న అర్చకులు

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? రాజాం పట్టణం పరిధిలోని మల్లికార్జునకాలనీలో ప్రధాన రహదారి పక్కన భావిరేతమ్మ ఆలయం నుంచి కాలనీలోకి ముళ్లపొదలు ఉన్నాయి. ఇబ్బందులు పడుతున్నాం. - కాలనీవాసులు ★ పొదలు తొలగింపజేస్తాం. ఇబ్బందులు తీరుస్తాం. - ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? రామభద్రపురంలోని పూడివీధి నుంచి నాగిరెడ్డి వీధి వరకు కాలువలు సక్రమంగా లేవు. - స్థానికులు ★ నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తాం. - రమేష్, ఏఈ – రామభద్రపురం



? వసాది గ్రామంలో పశువైద్య కేంద్రం శిథిలావస్థకు చేరింది. ప్రమాదకరంగా మారింది. - స్థానికులు ★ ఉన్నతాధికారులకు తెలియజేశాం. చర్యలు తీసుకుంటాం. - రెడ్డి కృష్ణ, ఏడీ – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

రాజాం పట్టణం: సారధి చెరువులో వ్యర్థాలు పేరుకుపోయి, దోమలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఈనెల 16న చిత్ర వార్త ప్రచురించడంతో పురపాలిక కమిషనర్ రామచంద్రరావు స్పందించారు. సిబ్బందితో వ్యర్థాలను తొలగింపజేశారు.

ప్రమాదం తప్పింది

పెదమజ్జిపాలెం (గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: పెదమజ్జిపాలెం గ్రామంలో విద్యుత్తు నియంత్రిక వద్ద తుప్పలు పేరుకుపోయాయి. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. తుప్పలు తొలగింపజేశారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యం

తెర్లాం, న్యూస్‌టుడే: పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. విజయరాంపురంలో పాఠశాల భవనం నిర్మాణానికి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ఎకరా స్థలం అవసరముందని, విద్యాశాఖాధికారులతో మాట్లాడి, నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఏఎంసీ ఛైర్మన్ నర్సుపల్లి వెంకటినాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అమ్మాయిలు.. ఆటల్లో మెరికలు

న్యూస్‌టుడే– సంతకవిటి, రేగిడి

గ్రామీణ ప్రాంత విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఆటల్లో సత్తా చాటుతున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాల పంట పండిస్తున్నారు. చదువుకున్న బడికి, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకొస్తున్నారు. చదువు, క్రీడలను సమన్వయం చేసుకుంటూ ముందుకుసాగుతున్నారు.

పరుగులో పతకాలు..

సంతకవిటి మండలం సిరిపురం ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న జి.జ్యోత్స్న పరుగు పందెంలో రాణిస్తోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కాకినాడలో జరిగిన 4×100 మీటర్ల రిలే పరుగు పోటీల్లో బంగారు పతకం, ఈ ఏడాది నవంబర్‌లో గుంటూరులో జరిగిన 100 మీటర్ల పరుగులో కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో కసరత్తు చేస్తున్నానని జ్యోత్స్న చెబుతోంది.

క్రీడా కుసుమం..

సిరిపురం ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న పి.కుసుమ హైజంప్, ఖోఖో పోటీల్లో పతకాలు సాధిస్తోంది. ఇటీవల విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి హైజంప్ పోటీల్లో ద్వితీయ స్థానం, గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖోఖోలో తృతీయ స్థానంలో నిలిచింది. జాతీయస్థాయి పోటీల్లో రాణించడమే లక్ష్యంగా వ్యాయామ ఉపాధ్యాయుడు కె.సూర్యనారాయణ శిక్షణలో సాధన చేస్తున్నట్లు పేర్కొంది.

ఈత పోటీల్లో సత్తా..

మండవకురిటి ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న ఎ.సాయి భార్గవి జిల్లా, రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో సత్తా చాటుతోంది. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో గుంటూరు, విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచింది. జాతీయస్థాయి పోటీలకు సిద్ధమవుతోంది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే రాణిస్తున్నానని భార్గవి అంటోంది.

జాతీయస్థాయిలో రాణించాలని..

మందరాడ ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న కె.రాజ్యలక్ష్మి జిల్లా, రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో రాణిస్తోంది. ఇటీవల శ్రీకాకుళంలో నిర్వహించిన స్విమ్మింగ్ పోటీల్లో ప్రథమస్థానం దక్కించుకుంది. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగో స్థానంలో నిలిచింది. జాతీయస్థాయిలో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు చెబుతోంది.

రాష్ట్రస్థాయిలో స్వర్ణం..

రేగిడి మండలం లింగావలస ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న ఎన్.శ్రావణి పెంటాథ్లాన్ క్రీడల్లో సత్తా చాటుతోంది. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన మోడరన్ పెంటాథ్లాన్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్- 19 విభాగంలో 2 కి.మీల పరుగు, 200 మీటర్ల స్విమ్మింగ్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకుని, బంగారు పతకం సాధించింది. వ్యాయామ ఉపాధ్యాయుడు కె.సన్నిబాబు శిక్షణతోనే బంగారు పతకం సాధించేందుకు అవకాశం వచ్చిందని శ్రావణి అంటోంది.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో బుధవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ✦ టమాటా: 60 ✦ వంకాయలు: 42 ✦ దొండకాయలు: 40 ✦ బీరకాయలు: 70 ✦ బెండ: 75 ✦ కాకర: 50 ✦ చిక్కుడు: 50 ✦ ఆనపకాయ (ఒకటి): 25 ✦ అరటి కాయలు (జత): 20 ✦ మునగ: 70 ✦ ఉల్లి: 30 ✦ బంగాళ దుంపలు: 25 ✦ అల్లం: 80 ✦ వెల్లుల్లి: 80 ✦ పచ్చిమిర్చి: 60 ✦ క్యాబేజీ: 30 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

✦ ఎస్వీసీ సీతారామ మినీ: డ్రైవ్ ✦ ఎస్వీసీ సీతారామ: - ✦ ఎస్వీసీ అప్సర: అఖండ-2 – న్యూస్‌టుడే, రాజాం

✦ లక్ష్మీ: మోగ్లీ ✦ వావిలి: రాజు వెడ్స్ రాంబాయి ✦ టీబీఆర్ స్క్రీన్-1: అఖండ-2 – న్యూస్‌టుడే, బొబ్బిలి

'సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు?'

అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పురపాలిక పరిధిలోని సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారని కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇటీవల పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందని, పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నా చర్యలు తీసుకోవడం లేదని కౌన్సిలర్లు అన్నారు. చినబజారు, మార్కెట్ రోడ్డు, కాలువలను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని, పట్టణ ప్రణాళిక అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారిందన్నారు. అక్రమ కుళాయి కనెక్షన్ల క్రమబద్ధీకరణకు ఎంత రుసుము నిర్ణయించారో చెప్పాలని ప్రశ్నించారు. పురపాలికలో కొంతమంది సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కమిషనర్ రామలక్ష్మి, వైస్ ఛైర్మన్ శరత్‌బాబు అన్నారు. సుమారు రూ.3 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఇంటి గోవిందరావు, బోడంగి రమేష్‌నాయుడు, గొలగాన రమాదేవి, గెంబలి శ్రీనివాసరావు, హైమావతి తదితరులు సమస్యలపై మాట్లాడారు.

సభ్యత్వాలు నమోదు చేయాలి

మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి అప్పలస్వామి

బొబ్బిలి, న్యూస్‌టుడే: అధిష్ఠానం పిలుపుమేరకు జనసేన నాయకులు, కార్యకర్తలు క్రియాశీలక సభ్యత్వాలు తీసుకోవాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి కోరారు. బుధవారం బొబ్బిలిలో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. గతేడాది సభ్యత్వాల నమోదులో నియోజకవర్గం జిల్లాలో రెండోస్థానంలో నిలిచిందని, ఈ ఏడాది మొదటి స్థానంలో ఉండేందుకు సహకరించాలన్నారు. నాయకులు లెంక రమేష్, రేవళ్ల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నకు సమాధానం.. బహుమతులు సొంతం

బొబ్బిలి: విజేతలతో ఉపాధ్యాయులు

రాజాం: బహుమతులు ప్రదానం చేస్తున్న పాఠశాల యాజమాన్యం

రాజాంలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గజపతినగరం: బహుమతులు అందజేస్తున్న యాజమాన్యం

రాజాం పట్టణంలోని గురజాడ, బొబ్బిలి పట్టణంలోని సింహాచలం ఏపీ బాలుర గురుకుల, గజపతినగరం శ్రీకృష్ణా విద్యాపీఠ్ పాఠశాలల్లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీలో ప్రతిభ కనబర్చారు. రాజాంలో ఎం.హాసిని (10వ తరగతి), వి.కార్తిక్ (9వ తరగతి), కె.కార్తికేయ (7వ తరగతి).. బొబ్బిలిలో ఎ.వంశీ (9వ తరగతి), జి.హేమంత్ (10వ తరగతి), ఎం.భరత్ (10వ తరగతి).. గజపతినగరంలో జి.జ్ఞానేశ్వర్ (9వ తరగతి), ఎం.లోకేష్‌నాయుడు (10వ తరగతి), యు.శివకుమార్ (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. రాజాం గురజాడ కరస్పాండెంట్ డి.సతీష్, ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు, డైరెక్టర్లు జి.రాంప్రశాంత్, జి.శ్రీను.. బొబ్బిలి గురుకుల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మత్సరాజు, ఉపాధ్యాయిని రాజేశ్వరి.. గజపతినగరం శ్రీకృష్ణా విద్యాపీఠ్ కరస్పాండెంట్ రాజు, డైరెక్టర్ లక్ష్మీదేవి ఆయా చోట్ల విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, రాజాం, బొబ్బిలి, గజపతినగరం

పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన

బొబ్బిలి గ్రామీణం: జన్నాదవలసలో డీపీవో కిరణ్‌కుమార్ బుధవారం పర్యటించారు. పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి వచ్చే బండిలోనే చెత్త వేయాలన్నారు. కుళాయిల ద్వారా నీరు వస్తుందో లేదో కనుక్కున్నారు. ఉపాధి పనులను పరిశీలించి, వేతనదారులతో మాట్లాడారు. కృష్ణాపురంలో చెత్త సంపద కేంద్రం సందర్శించారు. తాగునీటి పథకాన్ని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. ఎంపీడీవో రవికుమార్ ఉన్నారు.

ఐక్య క్రిస్మస్ వేడుకలు.. వంగర: మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వంగరలో ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఫెలోషిప్ అధ్యక్షుడు గొర్ల అప్పలనాయుడు అధ్యక్షతన వేడుకలు జరిగాయి. విశాఖకు చెందిన బీషప్ కుమార్ రాజు క్రీస్తు జననం, చారిత్రక సంఘటనలు వివరించారు. అనంతరం గీతాలు ఆలపించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

వంద శాతం ఉత్తీర్ణతకు ప్రణాళిక

గజపతినగరం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 22,593 మంది పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చేసేందుకే వందరోజుల ప్రణాళిక ప్రారంభించామని డీఈవో యు.మాణిక్యంనాయుడు అన్నారు. బుధవారం గజపతినగరంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. గణితం, సైన్సు, ఆంగ్లంలో వెనుకబడిన వారి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 119 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంఈవో బి.చక్రధరరావు, హెచ్‌ఎంలు సీహెచ్ రమేష్‌కుమార్, ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

గజపతినగరం: ప్రదర్శన తిలకిస్తున్న డీఈవో

గజపతినగరం, దత్తిరాజేరు, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, రేగిడి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే జిల్లా వ్యాప్తంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు డీఈవో యు.మాణిక్యంనాయుడు అన్నారు. బుధవారం గజపతినగరంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలను పరిశీలించారు. ✦ దత్తిరాజేరు మండలంలో 5, గరివిడి మండలం నుంచి 9 మెరకముడిదాంలో 6, రేగిడిలో 11 ప్రాజెక్టులను జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. ✦ చీపురుపల్లిలోని బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

వ్యాను ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలు

బాడంగి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాన్ని వ్యాను ఢీకొని విద్యార్థి తీవ్రంగా గాయపడిన ఘటన బాడంగి మండలంలో చోటుచేసుకుంది. సాలూరుకు చెందిన సందీప్ గరివిడిలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. బుధవారం ఉదయం ద్విచక్రవాహనంపై వస్తుండగా బాడంగి మండలం ఆకులకట్ట సమీపంలో బరంపూర్ నుంచి రామభద్రపురం వైపు వెళ్తున్న ఒడిశాకు చెందిన వ్యాను ఢీకొట్టింది. యువకుడికి కాలు, చెయ్యికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలించారు. పోలీసులు వ్యానును వెంబడించి పట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎరువుల దుకాణం లైసెన్స్ నిలిపివేత

గుర్ల, న్యూస్‌టుడే: గుర్లలోని ఓ ఎరువుల దుకాణం లైసెన్సు నిలిపివేస్తున్నట్లు ఏవో తిరుపతిరావు బుధవారం తెలిపారు. సంబంధింత డీలరు ఎరువులకు గులికలు లింకు పెట్టి విక్రయిస్తున్నారనే రైతుల ఫిర్యాదు మేరకు విచారించి రద్దు చేశామన్నారు.

గడ్డివాము దగ్ధం

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలం వెలగవలసలో బుధవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగి, అలజంగి పాపినాయుడుకు చెందిన గడ్డివాము దగ్ధమైంది. వరి గడ్డి, పశువుల మేత కోసం ఉంచిన గ్రాసం కాలిపోయిందని తెలిపారు. రాజాం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. వీఆర్వో తిరుపతి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రైతులను త్వరితగతిన పంపించాలి

తెర్లాం: మిల్లుకు వచ్చిన ధాన్యం త్వరితగతిన అన్‌లోడ్ చేసి, రైతులను పంపించాలని తహసీల్దారు జి.హేమంత్ కుమార్ మిల్లుల యజమానులకు ఆదేశించారు. బుధవారం డి.గదబవలస సమీపంలోని మిల్లును తనిఖీ చేశారు. అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవన్నారు. ✦ గంట్యాడ గ్రామీణం: ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించమని తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి అన్నారు. సిరిపురంలో ఓ రైస్‌మిల్లు, రైతుసేవా కేంద్రాన్ని పరిశీలించారు.

మంత్రి ఆదేశాలతో అర్జీల స్వీకరణ

గంట్యాడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలతో మండలాధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు గంట్యాడలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వినతులు స్వీకరించారు. రాష్ట్ర కొప్పలవెలమ సాధికారిత సంస్థ డైరెక్టర్ అల్లు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్లాట్‌లో బొబ్బిలి విద్యార్థి సత్తా

బొబ్బిలి, న్యూస్‌టుడే: కామన్ లా ప్రవేశ పరీక్ష (క్లాట్)లో బొబ్బిలి పట్టణంలోని మెహర్‌కాలనీకి చెందిన వేమిరెడ్డి నితిన్‌చంద్ర అఖిల భారత స్థాయిలో 90వ ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో అయిదో ర్యాంకు సాధించాడు. లా సెట్‌లో 14వ ర్యాంకు సాధించి, ఏయూలో ఎల్‌ఎల్‌బీ పూర్తిచేశాడు. న్యాయశాస్త్రంలో పీజీ చేయాలనే ఉద్దేశంతో క్లాట్ రాశానని, బెంగళూరు విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ ఆఫ్ లా చేయాలనేది లక్ష్యమని చెబుతున్నాడు.

21న పోలియో చుక్కలు

సంతకవిటి: సంతకవిటి పీహెచ్‌సీ పరిధిలోని 2 వేల మంది అయిదేళ్లలోపు పిల్లలకు ఈనెల 21న పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించాలి

రాజాం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం 10 గంటలకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు రాజాం మండలశాఖ అధ్యక్షుడు మారెళ్ల కృష్ణమూర్తి తెలిపారు. సంఘం నాయకులు బుధవారం రాజాంలో ఎంఈవో ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు.

అంతర పంటలతో మేలు

బొబ్బిలి గ్రామీణం: అంతర పంటలతో రైతులకు అదనపు ఆదాయం వస్తుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఆనందరావు అన్నారు. బుధవారం బొబ్బిలి మండలం పారాది, గొర్లెసీతారాంపురం గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు.

భవనం.. పునాదులకే పరిమితం

పెదమజ్జిపాలెం ఉన్నత పాఠశాలలో అదనపు భవనాల నిర్మాణాలు ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో 252 మంది విద్యార్థులు గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు చెల్లించక నిలిచిపోయాయని, అధికారులకు విన్నవించినా ఫలితం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఉన్నతాధికారులకు నివేదించామని, సమస్య పరిష్కారమవుతుందని హెచ్‌ఎం సునీత అన్నారు.
– న్యూస్‌టుడే, పెదమజ్జిపాలెం (గంట్యాడ గ్రామీణం)

రహదారి పనుల్లో నాణ్యత ముఖ్యం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం కొండదేవుపల్లి పంచాయతీలో రూ.30 లక్షలతో రహదారి పనులు జరుగుతున్నాయి. దారిని బుధవారం పీఆర్ ఈఈ రమణమూర్తి, డీఈ సీహెచ్‌వీ అప్పారావు, ఏఈ రాజశేఖర్‌తో తదితరులు పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి సూచించారు. బొబ్బిలి- మక్కువ రోడ్డు నుంచి దిబ్బగుడివలసకు 3.99 కిలోమీటర్ల మేర తారు రోడ్డు వేయడానికి రూ.1.70 కోట్లు, నారాసింహునిపేట నుంచి సీతానగరం మండలం ఆర్.వెంకంపేట వరకు 2.126 కిలోమీటర్ల దారికి రూ.1.27 కోట్లు మంజూరైనట్లు వివరించారు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

విశ్రాంత ఉద్యోగులు దేశానికి సంపద

బొబ్బిలి, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులు దేశానికి సంపదని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. పింఛనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం విశ్రాంత ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రౌతు రామ్మూర్తినాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు ఇబ్బందికరంగా ఉన్నాయని రామ్మూర్తినాయుడు అన్నారు. 75 ఏళ్లు నిండిన 32 మంది పింఛనుదారులను ఎమ్మెల్యే, ఉప ఖజానాధికారి వెంకట పద్మనాభం తదితరులు సత్కరించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ భవ్యారెడ్డి సూచించారు.

ఉత్తమ సేవలందించేందుకు కృషి

రాజాం, న్యూస్‌టుడే: బ్యాంకుల ద్వారా పింఛనర్లకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు రాజాం ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ కె.హేమసుందరరావు, ఆంధ్రా గ్రామీణ బ్యాంకు మేనేజర్ పి.హేమసుందరరావు అన్నారు. బుధవారం రాజాం పట్టణంలో ప్రభుత్వ పింఛనర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బ్యాంకుల ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. పింఛనర్లను సత్కరించారు. ఎస్టీవో ఐ.రమేష్, సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.గౌరీశంకరరావు, డోల అప్పలనాయుడు పాల్గొన్నారు.

వివరాలు పొందుపర్చాలి.. వంగర, న్యూస్‌టుడే: వంగర మండలంలోని అన్ని కుటుంబాల సమగ్ర ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ వివరాలను యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో తప్పనిసరిగా పొందుపర్చాలని శిక్షకుడు సంతోష్ అన్నారు. బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఈవోపీఆర్డీ రామారావు అధ్యక్షతన సచివాలయాల సిబ్బంది, పంచాయతీల కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. జనవరి 12 వరకు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వివరాలు ప్రభుత్వ పథకాలు అర్హులకు మాత్రమే అందేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.

పింఛనర్లకు సహకరిస్తాం.. చీపురుపల్లి: జాతీయ పింఛనర్ల దినోత్సవం బుధవారం చీపురుపల్లిలో నిర్వహించారు. పింఛనర్ల సంక్షేమానికి కృషిచేసిన డీఎస్ నకరా చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఉపఖజానా అధికారి వై.కామునాయుడు, పంచాయతీరాజ్‌శాఖ విశ్రాంత ఈఈ కె.శ్రీనివాసకుమార్ పలు అంశాలపై మాట్లాడారు. ✦ గజపతినగరం: ఉప ఖజానాధికారి బి.సింహాచలం, సేట్ బ్యాంకు మేనేజర్ సూర్యప్రకాష్ తాలూకా పింఛనుదారుల సంఘ అధ్యక్షుడు సత్యం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాల పింఛనుదారులు పాల్గొన్నారు.

బాలల రక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న డీఎస్పీ రాఘవులు

గరివిడి, న్యూస్‌టుడే: బాలల రక్షణ అందరి బాధ్యతని చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు అన్నారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం గరివిడి మండల పరిషత్తులో 'పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల విషయంలో అవసరమైన జోక్య నైపుణ్యం' అనే అంశంపై అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, సచివాలయాల సిబ్బందికి మండల స్థాయి శిక్షణ నిర్వహించారు. బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ అన్నారు. వేధింపులకు గురైన పిల్లలకు అండగా నిలవాలని గరివిడి పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. చీపురుపల్లి సీఐ శంకరరావు, గరివిడి ఎస్సై లోకేశ్వరరావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పట్టణం.. అభివృద్ధికి దూరం

అభివృద్ధికి నోచుకోని భైరవసాగరం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పురపాలిక పరిధిలోని ప్రజలకు ఉదయపు నడకకు ఇక్కట్లు తీరడంలేదు. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించారు. భైరవసాగరం గట్టు, రాణిమల్లమ్మదేవి పార్కు వద్ద పనులు ప్రారంభించారు. అవి మధ్యలో ఆగిపోయాయి.

భైరవసాగరం సుందరీకరణకు అమృత పథకంలో సుమారు రూ.కోటి మంజూరైంది. చెరువును సుందరంగా తీర్చిదిద్ది విద్యుదీకరణ, గట్టుపై పాదచారులు నడిచేందుకు వీలుగా ట్రాక్ అభివృద్ధి చేయాల్సి ఉంది. పనులు సగంలోనే ఆపేశారు. రాణిమల్లమ్మదేవి పార్కు చుట్టూ ట్రాక్ పనులు పదేళ్లుగా ఉండిపోయాయి. అప్పట్లో రూ.12 లక్షలు ఖర్చు చేసి వదిలేశారు. చెరువుల అభివృద్ధి కూడా ప్రతిపాదనలకే పరిమితమైంది.

ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం..

పట్టణంలో సుమారు 80 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేలాది మంది నడకకు వెళ్తుంటారు. సరైన మార్గాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా రాణిమల్లమ్మదేవి చెరువు చుట్టూ గతంలో సగంలో నిలిపివేసిన గట్టును వాకింగు ట్రాకుగా మార్చే పనులకు శ్రీకారం చుట్టారు. కొన్ని కారణాలతో ఆగాయి. పట్టణంలోని పార్కులు, నడక దారుల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని కమిషనర్ ఎన్.రామలక్ష్మి తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం బూసాయవలస ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 16న ఎల్.కోటలో జరిగిన జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు అంజలి, సురేష్, పుణ్యకుమార్, దేవీప్రసాద్, చాందినిలను హెచ్‌ఎం సీహెచ్ ప్రసాదరావు, పీడీ మూడడ్ల రామినాయుడు తదితరులు అభినందించారు.

సర్వే సమర్థంగా నిర్వహించాలి

బొండపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ సర్వే సమర్థంగా చేపట్టాలని వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు మండల ప్రత్యేకాధికారి సాల్మన్‌రాజ్ సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు సమావేశం భవనంలో మాట్లాడారు. తహసీల్దారు డి.రాజేశ్వరరావు, ఎంపీడీవో జి.గిరిబాల, డిప్యూటీ ఎంపీడీవో ఎ.రఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని రామాంజనేయకాలనీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 16న ఎల్.కోటలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-14లో పి.భాను, అండర్-19లో వై.రాజు రాణించారన్నారు. హెచ్‌ఎం కృష్ణకుమారి, పీడీ సత్యశ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం కృష్ణకుమారి, ఉపాధ్యాయులు

బాల్‌బ్యాడ్మింటన్‌లో సత్తా

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలం మెట్టపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఆర్.విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. అండర్-17 విభాగంలో ముల్లు సుధీర్ కుమార్, అండర్- 19లో ముల్లు జగన్ ఎంపికయ్యారన్నారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

అర్హులకు లబ్ధి చేకూర్చాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహాలు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నఅప్పలనాయుడు అన్నారు. బుధవారం రామభద్రపురంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని నాయుడువలస గ్రామంలో పేదల ఇళ్లకు జియో ట్యాగింగ్ చేయడానికి అధికారులు నిరాకరించిన విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

పీఎస్ఆర్ పాఠశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పోటీల్లో మెరిసి.. బహుమతులు పొంది

విజయనగరంలోని రింగురోడ్డు పీఎస్ఆర్ పాఠశాలలో(పువ్వాడ) బుధవారం ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జె. రేవంత్ (తొమ్మిదో తరగతి), కె.నారాయణ సాత్విక్(తొమ్మిదో తరగతి), టి.బృహతి (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు జి.ఎస్.కృష్ణ, ఉపాధ్యాయులు సి.హెచ్.భాస్కరరావు, ఎస్.నూకరాజు, కె.దామోదరరావు, వి.విజయకుమార్, ఎస్.శివరామకృష్ణ శాస్త్రి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ★ బాబామెట్ట ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో ఇ.ధనలక్ష్మి (పదో తరగతి), జి.దీక్షిత(తొమ్మిదో తరగతి), బి.సుష్మిత(తొమ్మిదో తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయిని పి.రమణమ్మ, ఉపాధ్యాయులు ఇజ్జిరోతు రామునాయుడు, సి.హెచ్.వి.రత్నం, వి.వి.ఎ.ఎన్.రాజు, రిజ్వానా బేగం, రత్నావతి, శ్రీను, సంధ్యారాణి బహుమతులు, ప్రశంసాపత్రాలు ఇచ్చారు. – న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

పీఎస్ఆర్ పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

బాబామెట్ట బాలికోన్నత పాఠశాలలో విజేతలతో ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు

విద్యార్థులకు కౌన్సెలింగ్

అయ్యన్నపేట: పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని విజయనగరం ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు అన్నారు. కళాశాలలు మానేసి బుధవారం నగరంలోని పలు ఉద్యానాల్లో తిరుగుతున్న విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని సూచించారు. ఒకటో పట్టణ సీఐ ఆర్‌వీఆర్‌కే.చౌదరి, ట్రాఫిక్ సీఐ సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు సన్నద్ధం.. కుటుంబాలు ఉన్నతం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేక సర్వే నిర్వహించి, పథకాలు, ప్రోత్సాహకాలు అందేలా చర్యలకు ఉపక్రమించింది.

కార్యదర్శుల శిక్షణ తరగతుల్లో కమిషనరు నల్లనయ్య

120 ప్రశ్నలతో సమాచార సేకరణ..

నగర పాలక సంస్థ పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఈనెల 18 నుంచి ప్రారంభమైంది. దీనిపై కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. వచ్చే నెల 12 నాటికల్లా పూర్తి చేయాల్సి ఉంది. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాల ప్రాథమిక, సామాజిక వివరాలకు సంబంధించి సర్వే చేయనున్నారు. దీనివల్ల కుటుంబాల స్థితిగతులు, విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలు తెలుస్తాయి. దీని ఆధారంగా ప్రోత్సాహకాలను అర్హులకు అందించే అవకాశం ఉంటుంది. కుటుంబంలో నలుగురుంటే ఒక్కొక్కరికి 24 రకాల ప్రశ్నలు అడుగుతారు. అందరికీ కలిపి మరో 20 ప్రశ్నలు వేస్తారు. ఈ విధంగా మొత్తం 120 వరకు ప్రశ్నల సమాధానాలతో సమాచారం సేకరిస్తారు. దీనిద్వారా పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడం, ప్రోత్సహించడం చేస్తారు.

● పథకాలు, ప్రోత్సాహకాలు అందరికీ అందేలా చర్యలు

నగరపాలక సంస్థ పరిధిలో..	
కుటుంబాలు	: 80,565
క్లస్టర్లు	: 1247
సచివాలయాలు	: 61
డివిజన్లు	: 50
కార్యదర్శులు	: 488
జనాభా	: 2.85 లక్షలు

అందరూ సహకరించాలి..

ఈనెల 18 నుంచి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. దీనికి సంబంధించిన యాప్ రావాల్సి ఉంది. వచ్చిన వెంటనే ప్రారంభిస్తాం. దీనిపై ఇప్పటికే సచివాలయ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించాం. ప్రతి కుటుంబ ఆర్థిక, విద్య, ఉద్యోగ, సామాజిక, కుటుంబ వివరాలను కార్యదర్శులు సేకరించనున్నారు. కుటుంబాల ఉన్నతి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఈకేవైసీ కూడా చేస్తారు. సర్వేపైన ఎటువంటి అపోహలకు తావు లేకుండా వచ్చే కార్యదర్శులకు సహకరించాలి.
– పి.నల్లనయ్య, కమిషనరు, నగర పాలక సంస్థ.

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్: **మోగ్లీ** ● శ్రీకృష్ణ: **అఖండ 2** ● ఆదిత్య: గోపి గాళ్ల గోవా ట్రిప్ ● లీలామహల్: **అఖండ 2** ● రంజనీ స్క్రీన్– 1: **అఖండ 2** ● శివరంజనీ స్క్రీన్–2: **మోగ్లీ** **ఎవడి సినిమాకు వాడే హీరో** ● హిమగిరి: **ఆంధ్రా కింగ్ తాలూకా** ● సప్తగిరి: అఖండ 2
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

19న జట్ల ఎంపిక

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఖేలో ఇండియా పోటీల్లో భాగంగా వచ్చే ఏడాది జరగనున్న జాతీయస్థాయి వాలీబాల్, కబడ్డీ, సెపక్‌తక్రా పోటీలకు సంబంధించి విజయవాడలో ఈనెల 19న ఎంపికలు జరుగుతాయని డీఎస్‌డీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. వివరాలకు 77996 20244ను సంప్రదించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: కుమ్మరివీధి నుంచి వైఎస్సార్ నగర్‌కు వెళ్లే దారి అధ్వానంగా మారింది. ప్రమాదాలు జరుగుతున్నాయి. - **బి.హరీష్, వైఎస్సార్ నగర్**
★ ఇటీవల రూ.1.75 కోట్ల నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు జరగనున్నాయి. - **నందకుమార్, ఆర్అండ్‌బీ ఏఈఈ**

?: ఏజీ రోడ్‌లోని అజంతా హోటల్ వద్ద వీధిదీపాలు వెలగడం లేదు. - **స్థానికులు** ★ పరిశీలించి, బాగు చేయిస్తాం. - **రత్నాకర్, డీఈఈ** – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: రాకోడులో కాలువలను శుభ్రం చేయడం లేదు. - **స్థానికులు**
★ పరిశీలించి శుభ్రం చేయిస్తాం - **శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ**
– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రార్థనల్లో పాల్గొన్న సత్యరాజ్ తదితరులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు అనుసరణీయమని జీసస్ గ్రేస్ ఫెయిత్ మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ బిషప్ సత్యరాజ్ అన్నారు. బుధవారం నగరంలోని జీజేఎఫ్ఎం చర్చి ఆధ్వర్యంలో కణపాకలో గ్రాండ్ క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. సత్యరాజ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు.

బిల్లుల జాప్యం.. ఇళ్లు అసంపూర్ణం

నెల్లిమర్ల మండలంలోని కొత్తపేట గ్రామంలో జగనన్న కాలనీలోని ఇళ్లు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో పట్టాలు మంజూరు చేయకుండానే నిర్మాణాలు ప్రారంభించేశారు. పట్టాలు లేక సంబంధిత అధికారులు నేటికీ బిల్లులు చెల్లించడం లేదు. దీంతో చాలా ఇళ్లు పునాదుల స్థాయిలోనే ఉండిపోయాయి. దీనిపై గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్‌కుమార్‌ను వివరణ కోరగా లబ్ధిదారులకు ప్రభుత్వపరంగా మంజూరు చేస్తే బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

చెత్తను తరలించేదెప్పుడో?

నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి థామస్‌పేట ప్రాంతంలో తొట్టిల్లో చెత్త పేరుకుపోతోంది. సకాలంలో తరలించక ఈ పరిస్థితి ఏర్పడుతోంది. నిత్యం ఇదే ఈ మార్గంలో వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. చెత్త తరలక దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఈగలు, దోమలు విజృంభించి రోగాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై శానిటరీ కార్యదర్శి రాముని వివరణ కోరగా ప్రస్తుతం వాహనాలు అందుబాటులో లేకపోవడంతో చెత్త తరలించలేదని, చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

అధ్వాన రోడ్డుతో అవస్థలు

విజయనగరం మండలం ముడిదాం నుంచి సుంకరిపేట, మలిచర్ల వెళ్లే రహదారి దుస్థితి ఇది. ఇటుగా నిత్యం ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. కొత్తగా అపార్టుమెంట్లు సైతం వెలిశాయి. దీంతో రద్దీ పెరుగుతోంది. గతంలో వేసిన రోడ్డు పాడవడంతో ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడ్డాయి. ఇబ్బందులు పడుతున్నామని చోదకులు వాపోతున్నారు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెంకటరావు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి కృష్ణప్రసాద్

విద్యావిభాగం, న్యాయవిభాగం, న్యూస్‌టుడే: అనేకచోట్ల ఇంకా బాల్య వివాహాలు జరుగుతున్నాయని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్ అన్నారు. విజయనగరంలోని గాజులరేగ జడ్పీ హెచ్ఎస్‌లో బుధవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. చిన్న వయసులోనే వివాహాలు చేస్తే బాలికలకు ఇబ్బందులు తప్పవన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు బాధ్యతగా మెలగాలని కోరారు. ఎంఈవో పి.సత్యవతి, ప్రధానోపాధ్యాయుడు కె.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య అన్నారు. బుధవారం ఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ప్లాస్టిక్ నిషేధించాలన్నారు ★ నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి అని కమిషనర్ సూచించారు ★ 39వ సచివాలయాన్ని, అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ★ అంబేడ్కర్ కాలనీలో జరుగుతున్న ఆక్రమ నిర్మాణాన్ని తొలగించామన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న కమిషనర్ నల్లనయ్య

మహిళ అదృశ్యం

అయ్యన్నపేట: నగరంలోని లంకాపట్నానికి చెందిన మహిళ అదృశ్యమైంది. ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ ఎస్సై రవి తెలిపారు.

నేడు నగరపాలిక సాధారణ సమావేశం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ పాలక వర్గ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు మేయరు వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

మోడల్ పేపరు పుస్తకాలు విడుదల

కొత్తవలస: ఏపీయూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి మోడల్ పేపరు పుస్తకాలను జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో-2 బి.శ్రీనివాసరావు విడుదల చేశారు. ప్రతి పాఠశాలకు నాలుగేసి చొప్పున అందజేస్తామన్నారు. హెచ్ఎం సీహెచ్.ఈశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఎన్నిక ఏకగ్రీవం

కొత్తవలస: ఏపీయూటీఎఫ్ కొత్తవలస మండల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీహెచ్.నిర్మలాదేవి(గౌరవ అధ్యక్షురాలు), కె.ఈశ్వరరావు (అధ్యక్షుడు), జి.విజయగౌరి, పి.కనకరత్నం (సహాధ్యక్షులు), వి.సురేష్ కుమార్ (ప్రధాన కార్యదర్శి), పి.సూరి అప్పారావు (కోశాధికారి), ఇతర సభ్యులు ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.వి.ఆర్.కె.ఈశ్వరరావు తెలిపారు.

సేవలు స్ఫూర్తిదాయకం

లక్కవరపుకోట: సేవలు స్ఫూర్తిదాయకం కావాలని తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావు అన్నారు. ప్రత్యేక ఉప కలెక్టరుగా పోలవరం ప్రాజెక్టు యూనిట్-2 బదిలీపై అల్లూరి సీతారామరాజు జిల్లాకు వెళ్తున్న ఆయనను బుధవారం సన్మానించారు. తహసీల్దారు(ఎఫ్ఏసీ) రమేష్, ఇతర అధికారులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

భోగాపురం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పి.జగదీష్ కుటుంబానికి నావలన బోర్డ్‌పాస్ యూనియన్ సభ్యులు తమ ఒక్క రోజు జీతాన్ని విరాళంగా సేకరించిన రూ.1.40 లక్షలు అందజేశారు. యూనియన్ ప్రెసిడెంట్ సీహెచ్.శ్రీనివాసరావు, మేనేజరు కేశమూర్తి పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన

కొత్తవలస: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏపీఈపీడీసీఎల్ శాఖ అధికారులు కొత్తవలసలో బుధవారం ర్యాలీ ద్వారా సౌర విద్యుత్తు వినియోగం, విద్యుత్తు పొదుపు అవగాహన కల్పించారు. ఏఈ సీహెచ్.సూరిబాబు ఉన్నారు.

సర్వేపై శిక్షణ

వేపాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల ఎంపిక సర్వేపై సచివాలయాల సిబ్బందికి డీఎస్‌డబ్ల్యూ జ్యోతి ఎంపీడీవో శిక్షణ ఇచ్చారు. సర్వే నివేదికలను సకాలంలో అందించాలన్నారు. ఈఓపీ ఆర్‌డీ రవికుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల వద్ద మాంసం విక్రయాలు నిషేధం

ఎస్.కోట: జిల్లా పరిధిలో మాంసం విక్రయాలు నిషేధమని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. సమస్యపై వార్డు సభ్యుడు శేషగిరి కలెక్టర్, డీఈవో, ఎమ్మెల్యే, ఎంపీ, రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదులు చేయడంతో జాతీయ రహదారి పక్కనున్న ప్రభుత్వోన్నత పాఠశాల వద్ద మాంసం దుకాణాలను పరిశీలించారు. కళేబరాల వేలాడదీత, పరిసరాలు అపరిశుభ్రత, విద్యా పర్యావరణం, జంతు సంరక్షణ చట్టాలు ఉల్లంఘించవద్దన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఉపాధ్యాయులతో అజయ్

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ఎన్.అజయ్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బి.పి.ఎ.రాజు బుధవారం తెలిపారు. ఎల్.కోటలో జరిగిన జిల్లా పోటీల్లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయుడు గోవిందరావును సర్పంచి ఎం.గంగరాజు, ఎంపీటీసీ సభ్యుడు ఎ.సత్యన్నారాయణ అభినందించారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి

వసి గ్రామంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం ఉదయం మండలంలో తిమిడి, వసి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ధాన్యం బస్తాలను, కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రక్రియ వేగవంతం చేసి రైతుల నుంచి ధాన్యాన్ని సకాలంలో సేకరించాలని అధికారులను ఆదేశించారు. మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర, మాజీ సర్పంచి ఆర్.రవిశంకర్, ఎ.అప్పలనాయుడు, ఎ.గోపి, కె.వీర్రాజు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొత్తవలస, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల నిమిత్తం కొత్తవలసలోని 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ఈనెల 19న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని కార్యనిర్వాహక ఇంజినీరు జి.సురేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తవలస, గవరపాలెం, చింతలపాలెం, మంగళపాలెం, గులివిందాడ, దెందేరు, సబ్బవరం రోడ్డు ప్రాంతాలకు సరఫరా ఉండదన్నారు. శృంగవరపుకోట: పెదఖండేపల్లి ఫీడరులో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని విజయనగరం గ్రామీణ ఈఈ జి.సురేష్‌బాబు తెలిపారు. బర్తాపురం ఎస్టీ కాలనీ, రాయవానిపాలెం, గవరపాలెం, రామన్నపాలెం, అడ్డతీగ, రాజీపేట, పెదఖండేపల్లి తదితర ప్రాంతాల్లో నిలిపేస్తామన్నారు.

భూ సేకరణకు వివరాల నమోదు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస-విజయనగరం మధ్య నాలుగో రైలు మార్గానికి భూ సేకరణ కోసం వీఆర్వో ఎల్.రాధాకృష్ణ, సచివాలయ-2 సర్వేయరు ఎస్.రమేష్ బుధవారం పట్టణంలో పర్యటించారు. సర్వేచేసి మార్కింగ్ పెట్టిన 24 గృహాల యజమానులు, ఎనిమిది దుకాణాలు, ఖాళీ స్థలాల యజమానుల పేర్లు నమోదు చేసుకున్నారు.

స్పందించక.. పరిష్కారానికి నోచుకోక!!

పద్మావతినగర్‌లో పేరుకుపోయిన మురుగు, వ్యర్థాలు

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 31వ డివిజన్‌లో విస్తరించిన పద్మావతినగర్‌లో ఆరులైన్లు, నటరాజ్ కాలనీలో అయిదు లైన్లు, వినాయక నగర్, నాయుడు కాలనీ, భగవాన్‌నగర్, షిర్డీసాయి నగర్, ధర్మపురిలో సమస్యలు తిష్ఠ వేశాయి. ★ పద్మావతినగర్-1, గాయత్రీనగర్‌లో మట్టిదారులే దర్శనమిస్తున్నాయి ★ పెద్దచెరువు కాలువ నీరు పారుతున్న చోట్ల గట్లు నిర్మించకపోవడంతో మురుగు రోడ్లపై చేరుతోంది ★ వర్షాల సమయంలో ముంపు భయం వెంటాడుతోంది. ★ పెద్దచెరువు అదనపు నీటి పారుదల కాలువ ఎల్ఐసీ భవనం పక్కనుంచి వినాయక నగర్, పద్మావతినగర్, భగవాన్ నగర్, నటరాజ్ కాలనీ మీదుగా పారుతోంది. వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. కాలువలు నిర్మించాల్సి ఉంది. ★ పద్మావతినగర్-5 ప్రధాన రోడ్డు నుంచి అప్రోచ్ దారి ప్రమాదకరంగా మరింది ★ వెంకటేశ్వరకాలనీ, గాయత్రీనగర్‌కు వెళ్లే రహదారి గుంతలమయమైంది ★ ఐస్‌ఫ్యాక్టరీ నుంచి ధర్మపురి దారిలో ఆక్రమణలు పెరిగిపోయాయి ★ ఆయా మార్గాల్లో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి ★ నటరాజ్ కాలనీ, షిర్డీసాయినగర్ ప్రాంతంలో కుక్కలు, పందుల బెడద ఎక్కువగా ఉంది ★ పద్మావతినగర్-4లో వీధి దీపాల సమస్య ఉంది. ★ నిధుల లభ్యత మేరకు రహదారులు, కాలువల నిర్మిస్తామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

పూల్‌బాగ్‌లో సమస్యల తిష్ఠ

పూల్‌బాగ్ కాలనీ బిట్-4లో ఉద్యానం దుస్థితి

జిల్లా కేంద్రంలోని మూడు డివిజన్ల పరిధిలో విస్తరించిన పూల్‌బాగ్ కాలనీలో మౌళిక సదుపాయాలు కానరావడం లేదు ● సరస్వతి శిశుమందిర్ దారిలో రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉంది ● ఎన్టీఆర్ కూడలి, పాదాలమ్మ ఆర్చీ తదితర ప్రాంతాల్లో స్తంభాలు పాతవి కావడంతో ఒరిగిపోయాయి. కొన్ని కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి ● పూల్‌బాగ్ కాలనీ బిట్- 2, 4లలో ఉద్యానాలు అధ్వానంగా ఉన్నాయి. నిర్వహణ లేక అపరిశుభ్రంగా మారాయి ● గోపాల్ స్ట్రీట్, వాడ వీధి, ఆలీహజీనగర్, మారుతీనగర్ నుంచి శివకోవెల వరకు రహదారి, కాలువ అవసరం ● ఎక్కడికక్కడే తాగునీటి పైపులైన్లకు లీకులు కనిపిస్తున్నాయి. దీంతో నీరు వృథాగా పోతోంది ● రెండో సచివాలయంలో ప్రింటర్ మరమ్మతులకు గురై చాలాకాలమైనా బాగుచేయలేదు ● పూల్‌బాగ్ కాలనీలో ఆసుపత్రిలో మందుల కొరత ఉంది. వైద్య సేవలు నామమాత్రంగా అందుతున్నాయని స్థానికులు చెబుతున్నారు ● మండల పరిషత్ పాఠశాలలో నాడు- నేడు పనులు మధ్యలో ఆగిపోయాయి. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. విద్యుత్తు సమస్యలను పరిష్కరిస్తామని ఏపీఈపీడీసీఎల్ విజయనగరం టౌన్ డివిజన్ ఈఈ పి.త్రినాథరావు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, ANAKAPALLI Branch, Anakapalli District,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. POLAMARASETTI BHARGAVI** W/o P Sreenu, D/o K Ramana Babu by keeping the below mentioned schedule property of **Mr. POLAMARASETTI SREENU** S/o P Subramanyam as Security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Kothavalasa Sub-District, Kothavalasa Mandalam, Kothavalasa Gram panchayat, Mindivalasa Rama Chandra Puram village accounts Khata Nos. 777 & 776, S. no.121-9 part an extent of 164.44 Sq. yards or 138.129 Sq. meters of vacant site is measured and bounded by: **EAST:** Others vacant site - 40 feet or 12.20 meters; **SOUTH:** 20 feet wide road laid by vendor - 37 feet or 11.285 meters; **WEST:** Water flowing canal - 40 feet or 12.20 meters; **NORTH:** Land of Raparthi Durga Prasada Rao etc., - 37 feet or 11.285 meters

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
VISAKHAPATNAM Dt.18.11.2025. **Mobile No.9885166648**
Mail: sreenivaskoduri@gmail.com

ధాన్యం నిల్వల పరిశీలన

మాట్లాడుతున్న తహసీల్దార్, సీఎస్‌డీటీ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని సంతగవిరమ్మపేటలో ధాన్యం నిల్వలను తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, సీఎస్‌డీటీ జయలక్ష్మి, ఆర్ఐ వినోద్ బుధవారం పరిశీలించారు. మంగళవారం 'ఈనాడు'లో 'ట్రక్‌షీట్ల కోసం ఎదురుచూపులు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కలెక్టరు ఆదేశాల మేరకు సందర్శించారు. మండలంలో ఇప్పటి వరకు 1782 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్రక్‌షీట్లు జెనరేట్ చేశారని, ఇంకా 853 చేయాల్సి ఉందని తహసీల్దార్ పేర్కొన్నారు. ఎస్‌కేఎన్ మోడరన్ రైస్ మిల్లు, వేములాపల్లి మిల్లులు కూడా ట్యాగ్ చేశామన్నారు. బీజీల గురించి మిల్లర్లతో మాట్లాడామన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. పలు పాఠశాలల విద్యార్థులు 32 ప్రాజెక్టులను ప్రదర్శించారు. పదింటిని ఉత్తమ ప్రదర్శనలుగా ఎంపిక చేశారు. హెచ్ఎం సీహెచ్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎంఈఓలు జి.శ్రీదేవి, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. * నెల్లిమర్ల: విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎంఈవో యు.సూర్యనారాయణమూర్తి సూచించారు. రామతీర్థం ఉన్నత పాఠశాలలో సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో మాట్లాడారు. 76 మంది విద్యార్థులు 40 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలు జిల్లాస్థాయికి ఎంపిక చేశారు.

ప్రాజెక్టులు తిలకిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

పింఛనుదారుల దినోత్సవం

నెల్లిమర్లలో పింఛనుదారులకు సన్మానం చేస్తున్న సంఘ ప్రతినిధులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: అమరవీరుల భవనంలో ప్రభుత్వ పింఛనుదారుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఉప ఖజానాధికారి సీహెచ్. వాసుదేవరావు మాట్లాడుతూ పింఛనుదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సీనియర్ పింఛనుదారులను సత్కరించారు. సంఘ అధ్యక్షుడు కెల్ల చిన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి బి.ఈశ్వరరావు, ఏపీజీవీబీ ప్రబంధకుడు జి.కోటేశ్వరరావు, గరివిడి ఎంఈవో పి.రామారావు పాల్గొన్నారు.

'గాంధీ పేరు తొలగించడం దారుణం'

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేస్తూ, దాని స్థానంలో కొత్త పథకాన్ని తీసుకురావడం సరికాదని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. బుధవారం విజయవాడలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ★ **కొత్తవలస:** ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.సుబ్బారావు, వ్యకాసం జిల్లా కార్యదర్శి అప్పారావు, నాయకులు దీనికి సంబంధించిన ప్రతులను ఉత్తరాపల్లి పంచాయతీ గాంధీ నగర్‌లో దగ్ధం చేశారు.

'ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి పట్టదా?'

ఎస్.కోట: 'ప్రపంచమంతా కాలుష్యంపై పోరాడుతుంటే ఇక్కడ జనావాసాల మధ్యలో కాలుష్యకారక పరిశ్రమలకు ఎలా అనుమతిస్తారని నిర్వాసితులు నిలదీశారు. బుధవారం బొడ్డవరలో నిరసన తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఏకపక్షంగా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు చేయడంపై ప్రశ్నించారు. దీనిపై పునరాలోచించాలన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Kothavalasa Branch, Vizianagaram District,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. BORIKI ARCHANA** W/o B Kama Raju by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

All that site measuring an extent of 166.66 Sq. yards or 139.34 Sq. meters bearing Plot No.18 of Sreemitra Townships (P) ltd., approved by VUDA vide LP No.43/2012 dated 30.10.2012 covered by S. No.26-2 of Appannadorapalem Panchayat, Relli Revenue village, Kothavalasa Mandalam, Vizianagaram District, within the SRO limits of Kothalavalasa is measured and bounded by: Measurements: **East to West on North side**- 25 feet or 7.62 meters; **East to West on South side** - 25 feet or 7.62 meters; **North to South on East side**-60 feet or 18.28 meters; **North to South on West side** - 60 feet or 18.28 meters Bounded by: **East** : Plot No.19 site; **SOUTH**: Plot No.29 site; **WEST**: Layout boundary; **NORTH:** 40 feet wide layout road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.17.12.2025. **Mobile No.9885166648**
Mail: sreenivaskoduri@gmail.com

(c) eenadu

ఈనాడు పశ్చిమగోదావరి

గురువారం డిసెంబరు 18, 2025

ఎక్కువ మందికి ప్రయోజనం కల్పించండి

మత్స్యకార పథకంపై కలెక్టర్ సూచనలు

ఈనాడు డిజిటల్, భీమవరం, న్యూస్‌టుడే, కలెక్టరేట్ : సలహాదారులు (కన్సల్టెంట్లు) ఆలోచనలిస్తారు. కలెక్టర్లు నాయకత్వం వహించి బాధ్యతలు తీసుకుంటేనే అవి సాకారమవుతాయి. మీరే ఆయా శాఖల అధికారుల వెంటపడి, ఎప్పటికప్పుడు ఆరా తీయాలి. సమావేశంలో రికార్డుల కోసం మాట్లాడుతున్నారు.. కానీ పనితీరు గురించి మాట్లాడండి, రాష్ట్రాభివృద్ధి కోసం సూచనలు, సలహాలివ్వండి' అంటూ బుధవారం కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించిన సందర్భంలో కలెక్టర్ నాగరాణి స్పందించి ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన(పీఎంఎంఎస్‌వై)పై మాట్లాడారు. 'రూ.5 లక్షల యూనిట్‌తో 33 అడుగుల బోటు, 150 కిలోల వల ఇస్తున్నాం. దీనిని రూ.3 లక్షల్లోపు చేయాలి. మరో యూనిట్‌గా రూ.20 లక్షలతో ఆటోలు, మోపెడ్‌లు, ఇతర వాహనాలిస్తున్నాం. దాన్ని రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షలకు తగ్గిస్తే ఎక్కువ మందికి లబ్ధి చేకూరుతుంది' అని వివరించారు.

● ప్రజల సానుకూల అవగాహనలో 71 శాతం సంతృప్తితో జిల్లా రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచింది. అన్న క్యాంటీన్లు, బస్సుల నిర్వహణ, మహిళలపై నేరాల కట్టడి, పంచాయతీ సేవలు, రిజిస్ట్రేషన్లు, రేషన్ పంపిణీ, పారిశుద్ధ్యం, విత్తనాలు, ఎరువుల పంపిణీ సేవలు గతం కంటే ఈ ఏడాది సెప్టెంబరు- డిసెంబరు మధ్య మెరుగయ్యాయి.

ప్రభుత్వ వైద్య కళాశాలకు 12 పీజీ సీట్లు

ఆయా విభాగాలకు మంజూరైన సీట్లు	
ఎనస్థీషియా	4
ఆర్థోపెడిక్	2
పీడియాట్రిక్	2
గైనిక్	2
జనరల్‌సర్జరీ	2

ఈనాడు-ఏలూరు: ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు కొత్తగా 12 పీజీ సీట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) ఉత్తర్వులు పంపింది. 2022లో ప్రారంభమైన ఈ కళాశాలలో ప్రస్తుతం ఎంబీబీఎస్ మూడో బ్యాచ్ నడుస్తోంది. దీంతో పాటు ఏర్పాటైన మిగిలిన కళాశాలలకు గతంలో ఆయా విభాగాల్లో పీజీ సీట్లు రాగా అప్పట్లో ఇక్కడ ఒక్క జనరల్ మెడిసిన్ విభాగంలో మాత్రమే 4 సీట్లొచ్చాయి. ఆయా వైద్య విభాగాల్లో ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉండటంతో అప్పట్లో ఎన్ఎంసీ పీజీ సీట్లు నిరాకరించింది.

అప్పీల్‌తో మంజూరు

గత సెప్టెంబరులో ఏలూరు బోధనాసుపత్రికి పలువురు ఆచార్యులు, సహ ఆచార్యులు, సహాయ ఆచార్యులు బదిలీపై రావటంతో ఖాళీలు భర్తీ అయ్యాయి. ప్రొఫెసర్లు లేరనే సాకుతో గతంలో కోత విధించిన సీట్లపై గత నెలలో అప్పీల్‌కు వెళ్లారు. ప్రస్తుతం కళాశాలలో అధ్యాపకుల కొరత లేదని అన్ని విభాగాల్లో నియామకాలు జరిగాయని కళాశాల, ఆసుపత్రిలో మౌలికవసతులు మెరుగుపడ్డాయని ఎన్ఎంసీకి నివేదించారు. ఆయా విభాగాల్లో సీట్లు కోరగా ధ్రువీకరించుకున్న ఎన్ఎంసీ తాజాగా పలు విభాగాలకు పీజీ సీట్లు మంజూరు చేసిందని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సావిత్రి తెలిపారు. దీంతో ఎండీ, ఎంఎస్ కోర్సులు చేసే అవకాశం వైద్య విద్యార్థులకు దక్కుతుంది. ఒకవైపు వీరు పీజీ చదువుతూ మరోవైపు రోగులకు సేవలు అందిస్తారు.

సమగ్రంగా.. కుటుంబ సమాచారం

నేటి నుంచి ఇంటింటి సర్వే

ప్రతి సభ్యుడి వివరాల సేకరణ

తాడేపల్లిగూడెం పట్టణం, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ఏకీకృత కుటుంబ(యూనిఫైడ్ ఫ్యామిలీ) సర్వే-2025కి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా సంక్షేమ పథకాన్ని అమలులోకి తెస్తే సర్వే చేయాల్సి వస్తోంది. హౌస్ హోల్డ్ కులం, సంక్షేమం... ఇలా ఎన్నో రకాల సర్వేలు గతంలో జరిగాయి. భవిష్యత్తులో సర్వేల అవసరం లేకుండా ప్రజల సమగ్ర సమాచార సేకరణకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఏకీకృత కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం, అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించనుంది. తద్వారా సంక్షేమ పథకాలు, పౌర సేవలు మరింత సమర్థంగా, వేగంగా, పారదర్శకంగా అమలు చేసేలా యోచన చేస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సర్వే ఈ నెల 15 నుంచి మొదలు కావాల్సి ఉన్నా ఈ సర్వే సాంకేతిక సమస్యలతో 18 నుంచి ప్రారంభం కానుంది.

ప్రత్యేక యాప్‌లో నమోదు..

సర్వే నిర్వహణకు ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యుఎఫ్ఎస్) పేరిట ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఇందులో వ్యక్తిగత, కుటుంబ సమాచారం సేకరిస్తారు. విద్యార్హత, ఆదాయం, ఉపాధి, ఆధార్, ఫోన్ నంబరు, ఆస్తులు, ఇళ్లు తదితర వివరాలు నమోదు చేయనున్నారు. సర్వేలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కీలకం కానున్నారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 200 కుటుంబాల సమాచారాన్ని(రెండు, మూడు క్లస్టర్లు) సేకరించాల్సి ఉంటుంది. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు, పురపాలక కమిషనర్లు, ఎంపీడీవోలు సర్వేను పర్యవేక్షిస్తారు. జనవరి 12లోపు సర్వే పూర్తి చేయాల్సి ఉంది. 'భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు ఈ సర్వే ప్రామాణికం అవుతుంది. ప్రజలు కచ్చితంగా తమ వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలి. సర్వేని పక్కాగా చేపడతామని' రాష్ట్ర ప్రణాళికా శాఖ సంచాలకురాలు విజయలక్ష్మి తెలిపారు.

ఒక కుటుంబంలో ఉన్నవారు ఎవరికి వారే స్వయంగా వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. పక్కాగా, వేగంగా ప్రక్రియ పూర్తి చేసేలా చూస్తామని పశ్చిమ జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి దోసిరెడ్డి తెలి(పారు).

గ్రామ, వార్డు సచివాలయాలు	535
కుటుంబాలు	5.37 లక్షలు
సర్వేలో పాల్గొనే ఉద్యోగులు	10,690
జనాభా	18,44,898

మావుళ్లమ్మ మూలవిరాట్ దర్శనం తాత్కాలికంగా నిలిపివేత

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం మావుళ్లమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ దర్శనాన్ని బుధవారం నుంచి తాత్కాలికంగా నిలిపివేశారు. ఉదయం 10.30 గంటలకు ర్శకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ, ఆగమ పండితుడు జంధ్యాల గంగాధరశర్మ హోమం, పూజలు నిర్వహించి గర్భాలయ తలుపులు మూసివేశారు. జనవరి 13 నుంచి వార్షిక మహోత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా.. ఆలయం రంగులతో అలంకరణ, ఆభరణాలు మెరుగులు దిద్దే నిమిత్తం మూలవిరాట్ దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ తెలిపారు. ఈనెల 28న ఉదయం 10.30 గంటలకు మూలవిరాట్ దర్శనాన్ని పునః ప్రారంభిస్తున్నారు. అప్పటి వరకు ఆలయ మండపం వెనుక భాగంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని దర్శించుకోవచ్చన్నారు.

నేత్రపర్వం.. గిరిజా కల్యాణం

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని వాసవీశాంతిధామంలో అఖిలభారత శ్రీవాసవీ పెనుగొండ టెంపుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం గిరిజా కల్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. నగరేశ్వరస్వామి, పార్వతీమాత ఉత్సమూర్తులను పండితులు వేదికపై కొలువుదీర్చి కల్యాణ క్రతువు నిర్వహించారు.

తూడు వదలదు.. నీరు పారదు!

● అస్తవ్యస్తంగా పంట కాలువలు

● రబీ ఆరంభంలోనే సాగునీటి ఇక్కట్లు

పశ్చిమడెల్టాలో కీలకమైన వెంకయ్యవయ్యేరు కాలువలో ఆకివీడు మండలం పెదకాపవరం, చినకాపవరం ఫ్లడ్ వియర్ వద్ద ఇలా భారీగా గుర్రపు డెక్క పేరుకుపోయి ప్రవాహానికి అవరోధంగా మారింది. దీంతో శివారు ఆయకట్టకు పూర్తిస్థాయిలో సాగు నీరు చేరడం లేదు.

నరసాపురం గ్రామీణ, పెనుగొండ గ్రామీణ, మొగల్తూరు, ఆకివీడు, న్యూస్‌టుడే: పశ్చిమ డెల్టాకు సాగు, తాగునీటిని అందించే నిడదవోలు- నరసాపురం ప్రధాన కాలువ పరిధిలో అనుబంధ, ఉప కాలువలు, పంట బోదెల్లో చాలా వరకు నిర్వహణ లేక ప్రవాహ సామర్థ్యాన్ని కోల్పోయాయి. దీనికి తోడు ఎక్కడికక్కడ తూడు, గుర్రపుడెక్క పేరుకుపోవడంతో శివారు భూములకు సాగునీరు చేరడంతో లేదు. దీంతో రబీ ఆరంభంలోనే రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారు.

ఎక్కడ చూసినా ఇదే తీరు

● నరసాపురం మండలంలో విస్తరించి ఉన్న జిన్నూరు పంట కాలువ పొడవునా తూడు కమ్మేసింది. లిఖితపూడి-సరిపల్లి, వేములదీవి, రామన్నపాలెం, సీతారాంపురం నార్త్- రాజుగారితోట ఉప కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. దుక్కులు, నారుమడులకు డీజిల్ ఇంజిన్లతో నీటిని మళ్లించుకోవాల్సి వస్తోందని సీతారాంపురం నార్త్, రాజుగారితోట గ్రామాలకు చెందిన సాగుదారులు నాగేశ్వరరావు, ప్రభుదాసు పేర్కొన్నారు.

నరసాపురం మండలం సీతారామపురం వద్ద చేలకు నీరు చేరకపోవడంతో రబీ దుక్కులకు అవసరయ్యే జలాలు మళ్లించేందుకు రైతులు ఉప కాలువలో ఇలా ఇంజిన్ అమర్చుకుంటున్నారు.

● పెనుగొండ మండలంలో సుమారు 13500 ఎకరాల్లో వరి సాగవుతోంది. సిద్ధాంతం, ఇలపర్తి కాలువల్లో డెక్క, తూడు పేరుకుపోవడంతో సాగునీరు శివారు భూములకు చేరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● మొగల్తూరు మండల పరిధిలోనూ పంట కాలువ పూడిపోయి రూపు కోల్పోయింది. ఎగువ నుంచి వచ్చే ప్రవాహంతో పాటు తూడు, గుర్రపు డెక్క దిగువకు కొట్టుకు వచ్చి వంతెనలు, వియర్ల వద్ద మేట వేస్తున్నాయి. కాలువల్లో అవరోధాల తొలగింపు, డీజిల్ ఇంజిన్లకు అదనపు వ్యయం తప్పడం లేదని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రక్షాళనకు చర్యలు

ప్రధాన పంట కాలువలో తూడు, డెక్క తొలగింపు పనులు ఇప్పటికే చేపట్టాం. ఉప కాలువల ప్రక్షాళన పనులను సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించేలా చర్యలు చేపడతాం. రబీ సాగుకు నీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- సీహెచ్ వెంకట నారాయణ, జల వనరుల శాఖ డీఈ

తారల.. తళుకులు

అనసూయ

భీమవరం పట్టణం, సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో బుధవారం సినీ నటులు కొద్దిసేపు సందడి చేశారు. 'మోగ్లీ' చిత్ర బృందం ఏవీజీ థియేటర్‌కు వచ్చింది. హీరో రోషన్, హీరోయిన్ సాక్షి మండోల్కర్, హాస్యనటుడు హర్ష థియేటర్‌లోకి వచ్చి ప్రేక్షకులతో కొద్దిసేపు ముచ్చటించి అలరించారు. హాస్యనటుడు హర్ష సినిమాలో డైలాగులు చెప్పి ఆకట్టుకున్నారు.

● నటి అనసూయ భరద్వాజ్ భీమవరంలో బుధవారం జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడికి తరలివచ్చిన అభిమానులకు ఆమె అభివాదం చేశారు.

థియేటర్‌లో నటీనటులు రోషన్, సాక్షి మండోల్కర్

● ఆచంట మండలం పెనుమంచిలికి చెందిన ఓ వ్యక్తి అయిదేళ్ల కిందట ఉపాధి నిమిత్తం బయట దేశానికి వెళ్లారు. దీంతో గత ప్రభుత్వంలో అతడి పేరును వైద్యసేవ కార్డు నుంచి తొలగించారు. ఇటీవల గ్రామానికి తిరిగి వచ్చి వైద్య సేవ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా.. ఆన్‌లైన్ వెబ్‌సైట్ మూసివేయడంతో సాధ్యం కాలేదు. దీంతో కార్డు మంజూరు చేయాలని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు.

ఆధార్ ఉంటే.. ఉచిత వైద్యం

'ఎన్టీఆర్ వైద్య సేవ' పథకానికి వర్తింపు

భీమవరం టూటౌన్, పాలకోడేరు, మొగల్తూరు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన హౌస్ హోల్డ్ సర్వేలో తప్పిదాల ఫలితంగా నేటికీ పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి తిరిగి వచ్చిన వారు ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా చికిత్స పొందడంలో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కొత్త కార్డుల జారీ, కుటుంబ సభ్యుల చేర్పులకు అవకాశం లేకపోవడంతో ఇలాంటి వారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేస్తే ఒక రోజు వ్యవధిలోనే నమోదు ప్రక్రియ పూర్తిచేసి కొత్త కార్డు జారీ చేసేవారు. సుమారు ఏడాది నుంచి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. వీటికి సంబంధించిన వెబ్‌సైట్ కూడా పనిచేయడం లేదు. ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఆధార్ కార్డు ద్వారా సేవలు పొందే వెసులు బాటు కల్పించారు. ట్రస్టు పరిధిలోని ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు అందుతాయి. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచిత చికిత్సకు సిఫార్సు చేస్తారు.

నిరాకరిస్తే ఫిర్యాదు చేయండి

వైద్య సేవ కార్డు లేదని ఆసుపత్రి యాజమాన్యం వైద్య సేవలకు నిరాకరించినా, నగదు చెల్లించాలని ఒత్తిడి చేసినా.. తమ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ వైద్యసేవ పథకం జిల్లా సమన్వయకర్త డాక్టర్ కీర్తి తెలిపారు.

మాన్విత్.. మీనంలా ఈదేస్తాడు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: అమ్మనాన్నలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయక పారా స్విమ్మింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ.. స్ఫూర్తిగా నిలుస్తున్నాడు ఈ బాలుడు. విజయరాయికి చెందిన ఇతని పేరు అడ్డాడ మాన్విత్ చౌదరి. మీనంతో పోటీగా ఈదేస్తూ జాతీయస్థాయిలో సత్తాచాటుతున్నాడు. పెదవేగి నవోదయ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. నాన్న శరత్ చంద్రమౌళి ప్రసాద్ ప్రైవేటు ఉద్యోగి. అమ్మ దుర్గారాణి గృహిణి.

మాన్విత్‌కు పుట్టుకతోనే కుడి పాదం వంకరబోయి ఉంది. అయితే అందరిలాంటి పిల్లాడినే అనే.. దృక్పథాన్ని అతనిలో నింపడానికి అమ్మనాన్నలు.. ఐదేళ్ల వయసులోనే ఏలూరు బిశ్వనాథ్ భర్తీయ ఈత శిక్షణ కేంద్రంలో చేర్పించారు. మాన్విత్ కూడా శిక్షకుల వద్ద మెలకువలు నేర్చుకుంటూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అనేక పతకాలు సాధిస్తున్నాడు. అంతర్జాతీయ పారా ఈత క్రీడాకారుడిగా రాణించేందుకు నిత్యం శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందుతున్నానని చెబుతున్నాడు. ఇటీవల నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారుల పోటీల ప్రారంభోత్సవంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి నుంచి సత్కారం పొందాడు. జాతీయ స్థాయిలో 3 రజత పతకాలు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పలు పతకాలు సాధించి ఈతలో, అటు చదువులో మేటిగా దూసుకువెళ్తున్నాడు.

పుష్కర గోదారికి.. ప్రగతి హారం!

తీరంలో రేవులు, ఆలయాల ఆధునికీకరణకు కార్యాచరణ

ముహూర్తం ఖరారుతో ఇక వేగంగా పనులు

నరసాపురం, న్యూస్‌టుడే: గోదావరి నదికి 12 ఏళ్లకోసారి వచ్చే పుష్కరాల కోసం భక్తులతో పాటు తీర ప్రాంత గ్రామాల ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తుంటారు. పుష్కరాల నేపథ్యంలో ఆలయాలు, పర్యాటక కేంద్రాల అభివృద్ధి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. దీంతో ఆయా ప్రాంతాలు కొత్త శోభ సంతరించుకోనుండటమే దీనికి కారణం. గోదావరి పుష్కరాల ముహూర్తాన్ని వేద పండితుల సూచనలతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. 2027 జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు ఈ మహోత్సవాలు జరగనున్నాయి.

అభివృద్ధి పనులు

జిల్లాలో పెనుగొండ మండలం దొంగరావిపాలెం నుంచి నరసాపురం గ్రామీణ మండలం బియ్యపుతిప్ప సమీపంలో సాగరసంగమం వరకూ గోదావరి తీరం సుమారు 60 కిలోమీటర్లు ఉంది. పుష్కరాలకు ముందే గోదావరి తీర ప్రాంతాలు, దేవాలయాల అభివృద్ధికి అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

నరసాపురంలో గత పుష్కరాలకు అభివృద్ధి చేసిన ఎన్టీఆర్ ఘాట్

ప్రతిపాదనలు ఇవీ..

పశ్చిమ గోదావరి తీరంలో 32 రేవుల అభివృద్ధి, కొత్తగా 11 ఘాట్ల నిర్మాణానికి ఏటిగట్ల పరిరక్షణశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. వీటికి రూ.63 కోట్లు అవసరమని అంచనా వేశారు. ఏటిగట్ల పటిష్టత, సుందరీకరణ, సౌకర్యాల కల్పనకు రూ.90 కోట్ల విలువైన పనులు చేపట్టేలా ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు.

● పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రూ.150 కోట్లు, దేవాదాయ శాఖ పరిధిలో సుమారు రూ.300 విలువైన పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించారు.

గతంలో ఇలా..

2015 పుష్కరాలకు ముందు అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేయించింది. అప్పట్లో సుమారు 50 లక్షల మంది జిల్లా పరిధిలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు అంచనా. వచ్చే పుష్కరాలకు ఈ సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

కౌలు రైతులపై కరుణ

తాడేపల్లిగూడెం పట్టణం, నరసాపురం- న్యూస్‌టుడే: వ్యవసాయదారుల్లో అత్యధికులు కౌలు రైతులే. వ్యవస్థాగత మార్గాల్లో వారికి రుణాలందక.. పంట పెట్టుబడులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి. కొందరు అధిక వడ్డీలు చెల్లించలేక చితికిపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టపోతున్నారు. ఫలితంగా వారి కుటుంబాలు మరింత కుదేలవుతున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వారిపై కరుణ చూపింది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) ద్వారా కౌలు రైతులకు పంట పెట్టుబడి రుణాలివ్వాలని నిర్ణయించింది.

కార్యాచరణ సిద్ధం చేస్తూ.. ఇప్పటి వరకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీ) కౌలు రైతులకు రుణాలు ఇవ్వలేదు. ఇక నుంచి రుణాలిచ్చి సాగుకు ప్రోత్సాహం అందించాలని ఆదేశాలు రావడంతో.. అధికార యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. రబీలో 96,567, ఇతర పంటలు 39,684 ఎకరాల్లో సాగవుతుందని అంచనా. ఎక్కువ మంది ఇతరుల పొలాలను కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు.

సీసీఆర్సీ ఉంటేనే..

కౌలు రైతులు పీఏసీఎస్ ద్వారా రుణం పొందాలంటే ఎకరానికి తక్కువ కాకుండా పంట సాగు హక్కు పత్రం(సీసీఆర్సీ) ఉండాలి. సహకార సంఘంలో సభ్యత్వం ఉండటంతో పాటు దాని పరిధిలో నివాసం ఉండాలి. సొంత ఇల్లున్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. ఏడాదిలోపు వడ్డీతో చెల్లించాల్సి ఉంటుంది. సంఘంగా ఏర్పడిన రుణం ఇస్తారు. డీకేటీ, అసైన్డ్ భూములు సాగు చేస్తే రుణానికి అనర్హులు. జిల్లాలో 3,540 మంది కౌలు రైతులకు రూ.28 కోట్లు రుణాలివ్వాలని లక్ష్యం నిర్దేశించామని డీసీవో ఆరిమిల్లి శ్రీనివాస్ తెలిపారు.

ఉభయ జిల్లాల వివరాలిలా..

	ఏలూరు	పశ్చిమగోదావరి
సహకార సంఘాలు	78	122
జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు	2	15

జాప్యానికి శుభం కార్డు ఎప్పుడు

ఏడాది నుంచి అందని డ్రైవింగ్, ఆర్సీ కార్డులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రవాణా శాఖ ద్వారా వాహన యజమానులకు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ కార్డులు ఏడాదికి పైగా నిలిచిపోయాయి. ప్రస్తుతం ప్రింట్ తీసుకుంటున్నారు. అది వెంట ఉంచుకోకపోతే తనిఖీల సమయంలో జరిమానా విధిస్తున్నారు.

● ఆక్వా వ్యాపారి అయిన సత్యనారాయణ మూడు నెలల కిందట హైదరాబాద్ వెళ్లారు. అక్కడ పోలీసుల తనిఖీల్లో ఆర్సీ కార్డు బదులు ముద్రించిన పేపరు చూపించగా జరిమానా రాశారు.

● ప్రభుత్వ ఉద్యోగి అయిన వేణు ఈ ఏడాది జూన్‌లో కారు కొన్నారు. కుటుంబంతో కలిసి విజయవాడ వెళ్తుండగా గుడివాడ రోడ్డులో పోలీసులు ఆపి ఆర్సీ చూపాలని అడిగారు. లేదని చెప్పడంతో జరిమానా కట్టాల్సి వచ్చింది.

జిల్లాలో భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో రవాణా శాఖ కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలో రోజుకు 240 వరకు వాహనాల రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, 110 వరకు డ్రైవింగ్ లైసెన్సులు (డీఎల్) జారీ అవుతున్నాయి. కార్డులు మాత్రం రావడం లేదు. గతేడాది నవంబరు నుంచి ఇప్పటి వరకు ఆర్సీ కార్డులు 27,050, డీఎల్ కార్డులు 32,650 పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఎప్పుడొస్తాయో కూడా స్పష్టత లేకుండా పోయింది. 'ప్రభుత్వం దృష్టిలో ఉంది. కార్డులు ముద్రించేందుకు టెండర్ల ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. అది పూర్తయి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే కార్డులను ఇచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని జిల్లా రవాణాధికారి కృష్ణారావు తెలిపారు.

భీమేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి రూ.కోటి మంజూరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని భీమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కామన్ గుడ్ ఫండ్(సీజీఎఫ్)గా నిధులు మంజూరయ్యాయని, వాటితో ఆలయ ఆవరణలో కల్యాణ మండపం, రక్షణ గోడ నిర్మిస్తామన్నారు. దేవాలయాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆలయ ఈవో తోట శ్రీనివాసు, ఛైర్మన్ గనిరెడ్డి త్రినాథ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కుమ్మక్కు.. రొయ్యల ధరలో జిమ్మిక్కు

కిల్కారి.. ఆరోగ్య సహచరి

6లో

సైబర్ మాయలపై.. సాంకేతిక అస్త్రం!

● భీమవరం పట్టణ పరిధి వెంకయ్యనాయుడు వీధికి చెందిన వృద్ధులను ఈ ఏడాది ఏప్రిల్‌లో డిజిటల్ అరెస్టు పేరిట సైబర్ ముఠా బెదిరించి అయిదు బ్యాంకు ఖాతాల్లో రూ.99 లక్షలు లాగేసింది. ఈ కేసును తాజాగా పోలీసులు ఛేదించి నిందితులను అరెస్టు చేశారు.

● డిజిటల్ అరెస్టు పేరిట ఆకివీడుకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయిని నుంచి రూ.93.5 లక్షలు కాజేసిన నిందితులను పోలీసులు పట్టుకున్నారు

బ్యాంకు ఖాతాల ఆధారంగా నిందితుల అరెస్టు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కితే ఇంక అంతేననే రోజులు పోయాయి. సైబర్ ముఠాల గుట్టు రట్టు చేస్తోంది ఏపీ పోలీసు శాఖ. డిజిటల్ అరెస్టులకు సంబంధించిన కేసులపై జిల్లా పోలీసు యంత్రాంగం దృష్టి సారించింది. అధునాతన సాంకేతికత ద్వారా ఇటీవల కొన్ని కేసులు ఛేదించింది. జాతీయ సైబర్ క్రైం రిపోర్టింగ్(ఎన్‌సీఆర్) పోర్టల్ ద్వారా నేరగాళ్లు ఉపయోగించిన చరవాణి నంబర్లు, నగదును బదిలీ చేసిన బ్యాంకు ఖాతాల వివరాలను జల్లెడ పడుతున్నారు. ఈ వివరాలు సేకరణ ప్రక్రియ క్లిష్టమైనప్పటికీ డిజిటల్ లావాదేవీల ఆధారంగా కేసులను ఛేదించగలిగారు.

ఇటీవల ఛేదించిన కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ, అధికారులు

తీగ లాగితే..

● భీమవరం పట్టణంలో నమోదైన కేసులో అనంతపురానికి చెందిన వ్యక్తి వివరాలు సేకరిస్తే.. అతడికి కంబోడియా దేశస్థులతో లింకులు ఉన్నట్టు నిర్ధారణ అయింది. మరో కేసులో ప్రధాన నిందితుడు ముంబయికి చెందిన డిగ్రీ విద్యార్థి. ఇతడు పశ్చిమబెంగాల్‌లో బ్యాంకు ఖాతా, ఉత్తరప్రదేశ్‌లో సిమ్‌కార్డు వినియోగించినట్లు, మహారాష్ట్ర నుంచి నెట్ బుకింగ్ చేసినట్లు పోలీసుల పరిశోధనలో తేలింది. ప్రధాన సూత్రధారులు పలు ప్రాంతాల్లో సహ నిందితుల ద్వారా కమీషన్ ఎరవేసి సేకరించిన బ్యాంకు ఖాతాల్లోకి నగదు మళ్లిస్తున్నట్లు గుర్తించారు. ● ఒక్కో కేసులో నిందితులు 45 నుంచి 50 సిమ్‌కార్డులను పేర్లు మార్చి తీసుకుంటూ, వాటిని ప్రతి బ్యాంకు ఖాతాకు ఒకటి చొప్పున ఉపయోగించారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు

దేశంలో ఎక్కడా డిజిటల్ అరెస్టులు అనేవి లేవని.. వీటి పేరిట ఎవరైనా బెదిరిస్తే స్పందించవద్దని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, ఎస్ఎంఎస్‌లకు స్పందించవద్దని.. ఓటీపీలను చెప్పవద్దని స్పష్టం చేస్తున్నారు. సైబర్ నేరానికి గురైతే 1930 హెల్ప్ లైన్ నంబరుకు సమాచారం ఇవ్వాలి. లేదా cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు చెబుతున్నారు.

(c) eenadu

రైతు బజారులో ప్రజల సూచనలను పాటించండి: జేసీ

ఫిర్యాదు పరిశీలిస్తున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతు బజారులో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆయన ఛాంబర్‌లో బుధవారం తెరిచారు. వాటిని పరిశీలించిన ఆయన వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కూరగాయల ధరల పట్టిక, దుకాణాల నంబర్లను కచ్చితంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఏఈ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌పీఎంల విభజనకు త్వరితం దరఖాస్తు చేసుకోండి.. **భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** రీ సర్వేలో కేటాయించిన సంయుక్త ఎల్‌పీఎంల విభజన ఉచితంగా చేయించుకునేందుకు డిసెంబరు 31లోగా దరఖాస్తు చేసుకోవాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రస్తుతం రూ.50 నామమాత్రపు రుసుముతో సేవలందిస్తున్నారని, ఆ తేదీ తర్వాత రూ.550 చెల్లించాల్సి వస్తుందని వెల్లడించారు. రైతులు వెంటనే గ్రామ సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసి సేవలు పొందాలని తెలిపారు.

గంగానమ్మ సేవలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరులోని పడమర వీధి గంగానమ్మ జాతర సందర్భంగా.. మేడలోని అమ్మవారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిరిపురపు శ్రీదేవి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

టెట్‌కు 271 మంది గైర్హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 6 పరీక్షా కేంద్రాల్లో బుధవారం జరిగిన టెట్ పరీక్షకు 271 మంది గైర్హాజరయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 1480కి 1209 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు.

కుమ్మక్కు.. రొయ్యల ధరలో జిమ్మిక్కు

టన్నుకు రూ.20 వేల కోత

ఎగుమతికి సిద్ధంగా..

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: రొయ్యల ధరలు ఎప్పుడు, ఎందుకు పెరుగుతున్నాయో.. తగ్గుతున్నాయో అర్థం కాక సాగుదారులు తలలు పట్టుకుంటున్నారు. 100 కౌంట్ కిలో రూ.240 ఉన్న ధరను వ్యాపారులు వారం కిందట రూ.30 వరకు పెంచి రూ.270కు కొనుగోలు చేశారు. దీంతో రైతులకు మంచి రోజులు వచ్చాయని అంతా భావించారు. ఈ ధరను నాలుగు రోజులు మాత్రమే కొనసాగించి అకస్మాత్తుగా టన్నుకు రూ.20 వేల వరకు తగ్గించేశారు. వ్యాపారులు, దళారులు కుమ్మక్కై ధరలను నియంత్రిస్తున్నారని రైతులు చెబుతున్నారు. మరో పక్క తెల్ల మచ్చల వ్యాధి సోకడంతో చెరువులు ఖాళీ అవుతున్నాయి. సీడ్‌లో నాణ్యత లేకపోవడం దీనికి కారణమని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

వెంటాడుతున్న వైరస్

ఉమ్మడి జిల్లాలో 1.10 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. రైతులంతా వేసవి పంటపై ఆశలు పెట్టుకుని సాగుకు సిద్ధమవుతున్న సమయంలో తెల్లమచ్చల వ్యాధి సోకడంతో ఆందోళన చెందుతున్నారు. ఏలూరు రూరల్, ఆకివీడు, కైకలూరు, కృష్ణా జిల్లాలోని గుడివాడ, నందివాడ ప్రాంతాల్లో ఈ వ్యాధి ఎక్కువగా కన్పిస్తోంది.

అంతా మాయాజాలం

ట్రేడర్స్ సిండికేటుగా మారి ఇష్టారాజ్యంగా ధరలు నియంత్రిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గత 10 నెలల్లో మంచి దిగుబడి వచ్చిన పంట ఒక్కటీ లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. దిగుబడులు లేకపోయినా రొయ్యల ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడం శోచనీయం.

జాగ్రత్తలు తప్పనిసరి.. ధరల్లో మార్పులు అంతర్జాతీయంగా జరుగుతుంటాయి. ఒకసారి వ్యాధి సోకిన చెరువులను పూర్తిగా సురక్షితం చేయాలి. నాణ్యమైన పిల్ల ఎంపిక, సక్రమ చెరువుల నిర్వహణతో వ్యాధి వ్యాప్తిని తగ్గించే అవకాశం ఉంది. **- రాజ్‌కుమార్, మత్స్యశాఖ ఇన్‌ఛార్జి ఏడీ**

ధరలు ఇలా..

కౌంట్	గత వారం	ప్రస్తుతం
100	270	250
90	280	260
80	300	280
70	330	310
60	350	330
50	370	350
40	400	380
30	470	450

కిల్కారి.. ఆరోగ్య సహచరి

గర్భిణులు, బాలింతలకు చరవాణుల్లో సమాచారం

సేవలపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

కైకలూరు, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంతో పాటు గర్భిణులు, బాలింత మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. మాతాశిశు మరణాల రేటును తగ్గించాలనే సంకల్పంతో కిల్కారి (చిన్నారి చిరునవ్వు) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు వేగంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలకు చరవాణిలో ఆరోగ్య సంరక్షణకు సలహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వాయిస్ కమాండ్ రూపంలో అందిస్తున్నారు. దీనిని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నియమించిన ప్రత్యేక బృందాలతో పాటు స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేశారు. జిల్లా వ్యాప్తంగా 7489 మంది గర్భిణులు, 8322 మంది బాలింతలుగా నమోదయ్యారు.

అమలు ఇలా.. వైద్య ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి గర్భిణులు, బాలింతలను గుర్తించి వారి చరవాణుల్లో కిల్కారి పేరుతో 911600403660 నంబరును నిక్షిప్తం చేస్తారు. దీంతో పాటు మాతాశిశు సంరక్షణ కార్డులను అందిస్తున్నారు. గర్భిణిగా నమోదైన ప్రతి ఒక్కరికి ఏడాది పాటు ఎంచుకున్న భాషలో డాక్టర్ అనిత పేరుతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఆరోగ్య సమాచారాన్ని సూచిస్తూ ఐవీఆర్ఎస్ కాల్ వస్తుంది. గర్భధారణ దశ నుంచి బిడ్డ ఏడాది వయసు వచ్చేదాకా నెలకోసారి ఫోన్ చేసి ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు వంటి అంశాలను వివరిస్తారు.

సేవలు ఇలా.. ఇంటింటికి వెళ్లి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు గర్భధారణ, బిడ్డ పుట్టిన తేదీలతో కిల్కారీని చరవాణిలో పొందుపరుస్తారు. ఐవీఆర్ఎస్ కాల్ వచ్చిన సమయంలో ఏదైనా కారణాలతో ఫోన్‌ను స్వీకరించలేని నేపథ్యంలో నమోదు చేసుకున్న చరవాణి నుంచి 14423 నంబరుకు ఫోన్ చేసి సందేశాన్ని మరోసారి తెలుసుకోవచ్చు. సమాచారం అర్థం కాని పక్షంలో ఇదే నంబరుకు ఫోన్ చేయడం ద్వారా పూర్తి సమాచారంతో వాయిస్ మెసేజ్ వస్తుంది. జాతీయ ఆరోగ్య మిషన్ అనుసంధానంతో కిల్కారీ సేవలు పూర్తి ఉచితంగా లభిస్తాయి.

బిడ్డకు ఏడాది వచ్చే వరకు..

కిల్కారి సేవలను సద్వినియోగం చేసుకుని వాయిస్ ద్వారా వచ్చే సూచనలు పాటిస్తే తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. వైద్య సిబ్బందితో కలిసి ఈ విధానంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. జంక్ కాల్స్ అనుకోకుండా గర్భిణులు, బాలింతలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. **- బి.రాజు, కిల్కారీ రీజినల్ ప్రోగ్రాం అధికారి**

ఇండియా బీచ్ గేమ్స్-2025 ఎంపికలు 19న

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇండియా బీచ్ గేమ్స్-2025 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలను ఈ నెల 19న నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్.మోహన్‌దాస్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా నుంచి పోటీల్లో పాల్గొనదలచిన వారికి ఎన్.టి.ఆర్ జిల్లా విజయవాడలోని కృష్ణానది (దక్షిణం వైపు) మణిపాల్ ఆసుపత్రి దగ్గర నిర్వహిస్తారన్నారు. బీచ్ సెపక్ తక్ర, వాలీబాల్, కబడ్డీ, సాకర్ ఓపెన్ కేటగిరీలో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో విజేతలను జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు దాద్రా-హవేలి, డామన్-డయ్యూలో జరిగే రెండో విడత ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ పోటీలకు ఎంపిక చేస్తామని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు, పురుషులు ఆధార్ కార్డు, 2 పాసుపోర్టు సైజ్ ఫోటోలు, జనన ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు.

నేత్రపర్వంగా శ్రీనివాసుడి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన ద్వారకాతిరుమల శ్రీనివాసుడి తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై కొలువుతీర్చి హారతులిచ్చారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ ఉత్సవం ముందు గజలక్ష్మి, అశ్వాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం స్వామి, అమ్మవార్లను ధనుర్మాస మండపంలో కొలువుతీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.

సోలార్ ప్యానళ్లు ప్రారంభం

సోలార్ ప్యానళ్లను ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు, డీలర్లు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పర్యావరణ హితాన్ని కోరుతూ రాబోయే తరాలకు మెరుగైన సోలార్ శక్తిని అందించేందుకు అమరాన్ సంస్థ ఒక అడుగు ముందుకు వేసిందని ఆ సంస్థ జనరల్ మేనేజర్ ధనంజయనాయుడు తెలిపారు. ఈ మేరకు అమరాన్ తాడేపల్లిగూడెం వ్యాపార ప్రతినిధి లంక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెదతాడేపల్లిలోని కమ్మకల్యాణ మండపంలో జిల్లాలో తొలి సోలార్‌ప్యానళ్లు, ఇన్వర్టర్లను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోలార్ వినియోగంతో పొందే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అమరాన్ సిబ్బంది నిరంజన్, మోహనరాజా, రాకేష్, అమునుల్లా, సాయి ప్రసాద్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: రైతుల అవసరాలకు తగ్గ సాంకేతికతపై పరిశోధనలు చేయాలని వెంకట్రామన్నగూడెం వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి కట్టుపల్లి ధనుంజయరావు సూచించారు. స్థానిక ఉద్యాన కళాశాలలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీట్లు పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేసి దిశానిర్దేశం చేశారు. కోనసీమ జిల్లా అంబాజీపేట, స్థానిక ఉద్యాన కళాశాలల్లో 110 సీట్లు ఉండగా కౌన్సెలింగ్‌లో 81 సీట్లను భర్తీ చేశామని రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు తెలిపారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రసన్నకుమార్, డీన్ ఎం.మాధవి, ఎస్సీ, ఎస్టీ సెల్ అధికారి డీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, గురువులను పూజించండి


పుస్తక రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడ్ని సత్కరించిన ప్రముఖులు

ఉండి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, గురువులను పూజించే సమాజాన్ని నిర్మించేందుకు భావి తరం ముందుకు రావాలని సెంచూరియన్ యూనివర్సిటీ కులపతి, ఆంధ్రా యూనివర్సిటీ విశ్రాంత ఉప కులపతి, ఉండి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఆచార్య జీఎస్ఎన్ రాజు పిలుపునిచ్చారు. ఉండి ఉన్నత పాఠశాలలో 21 సంవత్సరాలు గణిత ఉపాధ్యాయుడిగా పనిచేసి, ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేసిన చిలుకూరి వెంకటేశ్వర్లు రచించిన 'ఆధ్యాత్మిక లక్ష్యాల సాధనకు ఒక అడుగు' అనే ఆంగ్ల పుస్తకాన్ని జీఎస్ఎన్ రాజు బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థుల సంఘ ప్రధాన కార్యదర్శి, ఎస్‌బీఐ విశ్రాంత మేనేజర్ ఇందుకూరి గజపతిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన గురువు వెంకటేశ్వర్లు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం లభించడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు.

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

నిందితులు, పట్టుబడిన వాహనాలను చూపుతున్న డీఎస్పీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్‌లో నిందితుల అరెస్టు చూపుతూ కేసు వివరాలను ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ఈ నెల 12 రాత్రి ద్వారకాతిరుమల పంచాయతీ కార్యాలయం ఎదురుగా రోడ్డు పక్కన నిలిపి ఉంచిన గ్రామానికి చెందిన పెద్దింటి రామకిశోర్ ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదుపై ద్వారకాతిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో భీమడోలు సీఐ యు.జె.విల్సన్, స్థానిక ఎస్సై టి.సుధీర్ సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తున్న పాత నేరస్థులైన భీమడోలుకు చెందిన అడ్డాల ప్రవీణ్ కుమార్, పాగోలు శివనాగు, భీమవరానికి చెందిన దోనాద్రి సాయి వంశీలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించిన మూడు ద్విచక్ర వాహనాలతో పాటు ఏలూరు వన్ టౌన్, దెందులూరు, పెదపాడు, చేబ్రోలు, నిడమర్రు, తాడేపల్లిగూడెం, ఆకివీడు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించిన తొమ్మిది మోటార్ సైకిళ్లతో కలిపి మొత్తం 12 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారు గతంలో కూడా దొంగతనం కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారని డీఎస్పీ తెలిపారు. నిందితుడు అయిన దోనాద్రి సాయి వంశీ భీమవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక కొట్లాట కేసులతో పాటు, ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు.

చెట్టున్నపాడులో మళ్లీ ఉద్రిక్తత

సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ విల్సన్

భీమడోలు, న్యూస్‌టుడే: చెట్టున్నపాడులో దేవాదాయశాఖకు చెందిన చేపల చెరువుల లీజుల విషయమై నెలకొన్న వివాదం మరోమారు ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామంలో పెద్దింట్లమ్మ, గోకర్ణేశ్వర స్వామి ఆలయానికి చెందిన 41 ఎకరాల భూముల్లో చేపల చెరువుల లీజుల అంశమై రెండు వర్గాలు ఘర్షణ పడుతున్నాయి. ఈ భూములు లీజుకిచ్చేందుకు బుధవారం దేవాదాయ శాఖాధికారులు వేలం నిర్వహించారు. దీన్ని పాడుకునే విషయంలో రెండు వర్గాలు గొడవ పడ్డాయి. అప్రమత్తమైన ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, భీమడోలు సీఐ యు.జె.విల్సన్, ఎస్సై మదీనా బాషా నేతృత్వంలో సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రత్యేకంగా పికెట్ ఏర్పాటు చేసి జనం గుమిగూడకుండా చర్యలు చేపట్టారు. పరిస్థితి సద్దుమణిగే వరకు పికెట్ కొనసాగుతుందని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

బాలికపై రౌడీషీటర్ అత్యాచారం

నిందితుడికి వైకాపా మహిళా నేత ఆశ్రయం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: స్నేహితుడితో ఉన్న ఓ బాలికను బలవంతంగా తమ ఇంటికి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు ఓ రౌడీషీటర్. రాజమహేంద్రవరంలో రెండురోజుల క్రితం జరిగిన ఈ అమానవీయ ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ప్రాంతానికి చెందిన ఓ బాలిక కొవ్వూరులో ఇంటర్ చదువుతోంది. అక్కడ వసతికి ఇబ్బందులున్నాయని ఇటీవల రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు వసతిగృహంలో చేరింది. ఈనెల 15న రాత్రి 11 గంటలకు తన స్నేహితుడైన బాలుడితో కలిసి జైలురోడ్డులోని ఓ పార్కు వద్ద ఆమె ఉన్నారు. అదే సమయంలో రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ రేగుళ్ల వినోద్ అలియాస్ పెద్ద గంజా, అతని స్నేహితుడు ప్రూటీ అలియాస్ గణేష్ మద్యం మత్తులో అటుగా వెళ్తూ వీరిని గమనించారు. బాలుడిపై దాడికి పాల్పడ్డారు. ఆ బాలికను రౌడీషీటర్ తనతోపాటు బలవంతంగా ఇంటికి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అర్ధరాత్రి ఆమెను విడిచిపెట్టడంతో స్నేహితుడైన బాలుడితో కలిసి బాధితురాలు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు బాధ్యతను ఓ డీఎస్పీ స్థాయి అధికారికి అప్పగించినట్లు సమాచారం. రౌడీషీటర్‌పై గతంలోనూ పలు కేసులున్నాయి. గతంలో పీడీ చట్టం అమలు చేయగా ఇటీవల జైలు నుంచి బయటికొచ్చాడు. నిందితుడికి నగరంలోని ఓ వైకాపా మహిళా నేత ఆశ్రయం కల్పించినట్లు తెలుస్తోంది.

గోదావరిలో పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: గోదావరిలో పడి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందిన వైనమిది., పెనుగొండ ఎస్సై కె.గంగాధరరావు కథనం మేరకు. . పెరవలి మండలం పిట్టలవేమవరం గ్రామానికి చెందిన పడాల రఘునాథరెడ్డి(35) హైదరాబాద్‌లో టెక్ మహీంద్రా కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఈ నెల 16న సాయంత్రం స్నేహితులతో కలిసి సిద్ధాంతం వంతెన వద్దకు వచ్చిన రఘునాథరెడ్డి కాలకృత్యాలు తీర్చుకోవడానికి గోదావరి ఒడ్డుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడి గల్లంతయ్యారు. జాలర్లతో గాలింపు చేపట్టగా కొంతసేపటికి మృతదేహాన్ని గుర్తించారు. రఘునాథరెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తమ్ముడు ఫణీంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

ముగ్గురు చిన్నారులకు కుక్క కాట్లు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పట్టణంలోని పశువుల ఆసుపత్రి సమీపంలోని శిఖామణి చర్చి వీధిలో బుధవారం సాయంత్రం ముగ్గురు చిన్నారులు కుక్క కాటుకు గురయ్యారు. స్థానికంగా ఓ కుక్క దాడి చేయడంతో రెండున్నరేళ్ల చిన్నారి శ్రీహరిత, ఏడేళ్ల బాలుడు ప్రణీత్, 15ఏళ్ల బాలిక జీవన లత గాయపడ్డారు. వీరిలో చిన్నారి శ్రీహరిత ముఖంపై కుక్క కరవడం వల్ల కంటి పైభాగం, ముక్కుపైనా గాయమైంది. వీరిని కుటుంబ సభ్యులు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. వీరికి ఏఆర్‌వీ ఇంజక్షన్లు చేసినట్లు డ్యూటీ వైద్యులు చెబుతున్నారు. మిగిలిన ఇద్దరిలో ఒకరికి చేతులపైనా, మరొకరికి కాళ్లపై కుక్క దాడి చేసింది. అయితే ఇక్కడ చిన్న పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడంతో డ్యూటీ వైద్యులు చిన్నారి శ్రీహరితను ప్రైవేటు ఆసుపత్రికి సిఫారసు చేశారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
రీజనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002
డిమాండ్ నోటీస్
సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
[illegible]

రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
రుణ ఖాతా నెం. PNGDATF08030003	31.07.2012	18-11-2025
[illegible]	రూ. 5,00,000/-	తేది.13-11-2025 నాటికి రూ.24,94,211/-

ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
రీజనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002
డిమాండ్ నోటీస్
[illegible]

రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
రుణ ఖాతా నెం. PALKLTF1706190002	30-06-2018	20-11-2025
[illegible]	రూ. 10,00,000/-	తేది.20-11-2025 నాటికి రూ.27,03,194/-

ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
తాడేపల్లిగూడెం బ్రాంచ్, 1వ ఫ్లోర్, సూర్య టవర్స్, జిల్లెళ్ల రోడ్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా -534101. ఫోన్: 08818 - 227737/47, ఇ-మెయిల్: tadepa@bankofbaroda.co.in
స్కాన్ చేయగలరు — నియమ నిబంధనల కొరకు
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 8 (6) & 9 (1)])
[illegible]

రుణగ్రహీత/హామీదారు పేరు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	తేది.13.12.2025 నాటికి మొత్తం బాకీ	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
[illegible]	[illegible]	రూ.96,25,490.53	21-01-2026 ఉ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు	రిజర్వు ధర: రూ.1,04,73,000/- ధరావతు: రూ.10,40,300/- బిడ్ పెంపుదల: రూ.1,00,000/-

వెబ్‌సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm https://baanknet.com
తేది: 16-12-2025, ప్రదేశం: తాడేపల్లిగూడెం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్ నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆9121314141

JOBS

WANTED 1) Chartered Accountants 2) Audit/Fax Assts. with Exp. in Audit Office to work in CA Office in BVRM. ✆ 98491 33096.

WANTED Accountant with Multimedia Knowledge Hiring Male Accountant with Tally & Multimedia Knowledge. B.Com./M.Com. for Saraswathi Vidyalai, Prathipadu, Pentapadu Mandal. Cont: 96036 45678.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ వారి జంగారెడ్డిగూడెం బ్రాంచిలో పనిచేయుటకు ★ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 12,000/- to 18,000/-. Cell: 8500644978.

మదర్ హోంకేర్ సర్వీస్: Hyd. లేడీ టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, 2వీలర్ లైసెన్స్ కల్గి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తెలిసిన 40సం॥ వారు కావలెను. జీ: 18-20K. భో+వసతి. ✆ 9618300688, 9666314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.75 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం

• భీమవరం • ఉండి

పీజీఆర్ఎస్ ఫిర్యాదు పరిశీలన

వీరవాసరం(పాలకోడేరు), న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి బుధవారం వీరవాసరం పంచాయతీని సందర్శించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదు పరిశీలనలో భాగంగా స్థానిక మార్కెట్‌లో రూ.21 లక్షలతో నిర్మించిన షెడ్డును ఆయన పరిశీలించారు. వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక కార్యదర్శి కె.లక్ష్మిని ఆదేశించారు.

ఎన్టీఆర్ వైద్య సేవలపై ఆరా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను డీఎంహెచ్‌వో జి.గీతాబాయి బుధవారం తనిఖీ చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై ఆయా ఆసుపత్రుల్లోని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయకర్త కీర్తి పాల్గొన్నారు.

వినియోగంలోకి ఫిల్టర్ బెడ్లు

చినమిల్లిపాడు (ఆకివీడు), న్యూస్‌టుడే: చినమిల్లిపాడు గ్రామ ప్రజలకు తాగునీటిని సరఫరా కోసం రెండు ఫిల్టర్ బెడ్లు ఉన్నాయి. కానీ వీటిలో ఒకటి సుమారు నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉంది. మరో దాంట్లో ఇసుక మార్చాల్సి ఉంది. దీంతో పూర్తిస్థాయిలో ఫిల్టర్ కావడం లేదు. ఎట్టకేలకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్డును వినియోగంలోకి తీసుకురావడానికి, కొత్త వాల్వ్ ఏర్పాటుకు పంచాయతీ నిధులు రూ.6 లక్షలు మంజూరయ్యాయి. ఈ పనులను బుధవారం తెదేపా నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కటికల యషయ్యరాజు, కటికల దీనరాజు, బలే నాగరాజు, కొమ్మిని ధర్మదాసు, మద్దా కాంతరావు పాల్గొన్నారు. మరో ఫిల్టర్ బెడ్డులో ఇసుక మార్చడానికి మండల పరిషత్తు నిధులు రూ.2.50 లక్షలు మంజూరయ్యాయని పంచాయతీ కార్యదర్శి వెంకన్న తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడు నుంచి గుమ్ములూరు వెళ్లే రహదారిలో పలు చోట్ల భారీ గోతులు ఏర్పడ్డాయి. దీంతో నిత్యం రాకపోకలు సాగిస్తున్న వాహన చోదకులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.
- పి.రంగారావు, గుమ్ములూరు

✔ పరిశీలించి రహదారి గోతుల వద్ద మరమ్మతులు చేయిస్తాం.
- కె.శ్రీహరిరాజు, జేఈ, ఆర్అండ్‌బీ

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ? జిల్లా కేంద్రమైన భీమవరం నుంచి ఆకివీడు, పాలకొల్లు, తాడేపల్లిగూడెం వెళ్లే రహదారులు గుంతలమయమై దారుణంగా తయారయ్యాయి.
- రాజు, ఆదర్శనగర్, భీమవరం

✔ కొన్ని మార్గాల్లో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. మిగిలిన వాటికి ప్రతిపాదనలు పంపించాం.
- రామరాజు, డీఈ, ర.భ.శాఖ

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? దిరుసుమర్రులో పంచాయతీ కుళాయిల ద్వారా నీటిని చాలా తక్కువ సమయం ఇస్తున్నారు. సరిపడా నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- కృష్ణంరాజు, స్థానికుడు

✔ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
- రామాంజనేయ ప్రసాద్, పంచాయతీ విస్తరణాధికారి

అక్కాచెల్లెళ్లు.. కరాటేలో ఆరితేరారు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరానికి చెందిన ఇరువురు అక్కాచెల్లెళ్లు చదువుతో పాటు కరాటేలో సత్తా చాటుతున్నారు. ఆత్మస్థైర్యం కల్పించే క్రీడలో నిత్యం తర్ఫీదు పొందుతూ రాణిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, నిడదవోలు, తణుకు, ఏలూరులలో జరిగిన అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకుంటున్నారు.

ఉన్నత స్థానాలకు వెళ్తా..

'నేను 6వ తరగతి చదువుతున్నా. కరాటే విద్యలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నా. వివిధ విభాగాల్లో బంగారం, రజత పతకాలు సాధించా. అక్కను చూసి నేను కరాటేలో తర్ఫీదు పొందాలని నిర్ణయించుకున్నా. అమ్మానాన్నలు కూడా ప్రోత్సాహించారు. పట్టుదలతో శిక్షకుడు నల్లం నాగేశ్వరరావు వద్ద మెలకువలు నేర్చుకుని.. పసుపు బెల్ట్, బంగారు పతకాలు సాధించా. ఇప్పటి వరకు సుమారు 14 పతకాలు కైవసం చేసుకున్నా. ఈ క్రీడలో ఉన్నత స్థానాలకు వెళ్లడమే కాకుండా వైద్యురాలిగా.. స్థిరపడి.. ప్రజలకు సేవ చేస్తా.' **- విద్య శ్రీధన**

12 పతకాలు సాధించా..

'నేను పట్టణంలోని ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నా. ఆడపిల్లలు ధైర్యంగా బయటకు రావాలంటే ఆత్మరక్షణ విద్య అత్యవసరమని అమ్మానాన్నలు చిన్నప్పటి నుంచి చెబుతూ ఉండేవారు. దీంతో కరాటేపై ఇష్టం ఏర్పడింది. నిత్యం తర్ఫీదు పొందుతూ.. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో.. వివిధ విభాగాల్లో బంగారం, వెండి పతకాలు కైవసం చేసుకున్నా. పసుపు బెల్ట్ కూడా సాధించా. ఇప్పటి వరకు సుమారు 12 పతకాలు సాధించా. ఈ ఏడాది హైదరాబాద్‌లో జరిగిన 4వ అంతర్జాతీయ కరాటే పోటీలో రజత పతకం, ప్రశంసా పత్రం అందుకున్నా. క్రీడల్లో ప్రతిభ కనబరిచి నావికా దళాధికారి కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నా.' **- వాస్కురి దృశ్య అనన్య**

విరిసిన ప్రతిభ

'ఈనాడు' ఆధ్వర్యంలో పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించారు. క్విజ్‌లో విద్యార్థులు ప్రతిభ చాటారు. కె.స్టాన్లీ థామస్(ఎంపీసీ, ప్రథమ సంవత్సరం), కె.మేరీ విలాసిని, (సెకండ్ బైపీసీ), ఎం.రేష్మ మణి (సెకండ్ బైపీసీ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా.. ప్రిన్సిపల్ ఎల్.సుధాకర రెడ్డి, ఏవో సీహెచ్ రామారావు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

పీఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో ఎస్‌కె సన(7వ తరగతి), జె.వెంకట నాగశృతి(9వ తరగతి), జి.అనంతవర్షిణి(9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా.. హెచ్.ఎం బి.సాయిప్రసాద్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

కొబ్బరి చెట్ల వేలంతో రికార్డు స్థాయి ఆదాయం

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: కాళ్ల మండలం వేంపాడు పంచాయతీ కార్యాలయంలో కొబ్బరి చెట్ల బహిరంగ వేలం పాటలో రికార్డు స్థాయిలో పంచాయతీకి రూ.4,85,000 ఆదాయం వచ్చినట్లు గ్రామాభివృద్ధి అధికారి సుంకర వెంకటేశ్, సర్పంచి ఇర్రింకి పద్మావతి బుధవారం తెలిపారు. గ్రామంలో ఉన్న 100 చెట్లకు మూడేళ్ల కాలపరిమితికి నిర్వహించిన వేలం పాటలో ప్రభుత్వ కనీస ధర రూ.60,500 నిర్ణయించింది. పోటీకి పలువురు రావడంతో కనీస ధరకు సుమారు 8 రెట్లు అధికంగా వేలం పాట పాడి దక్కించుకున్నట్లు వారు వెల్లడించారు.

సందడే సందడి

భీమవరం డీఎన్నార్ కళాశాల బయోటెక్నాలజీ విభాగం విద్యార్థుల స్వాగతోత్సవం బుధవారం సందడిగా జరిగింది. కళాశాల ఆవరణలోని రామకృష్ణా సభా భవనంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ జి.మోజెస్, పరిపాలన విభాగాధికారి పి.రామకృష్ణరాజు పాల్గొని ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. బయోటెక్నాలజీ విభాగాధిపతి ఇ.భరత్ రాజు, అధ్యాపకులు పర్యవేక్షించారు. **- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం**

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సమస్యల పరిష్కారంలో ముందుండాలి

పెదఅమిరం (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ముందుండాలని ఉప సభాపతి, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అన్నారు. బుధవారం పెద అమిరంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'ప్రజా దర్బార్'లో నియోజకవర్గానికి చెందిన పలువురు తమ సమస్యలు వివరిస్తూ.. 32 వినతిపత్రాలు అందజేశారు. ఆయన వాటిని స్వీకరించి.. మాట్లాడారు. వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

వినతులు స్వీకరిస్తున్న రఘురామకృష్ణరాజు

పాఠశాల తనిఖీ

అయిభీమవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: అయిభీమవరం ఉన్నత పాఠశాలలో డీవైఈవో రమేశ్ బుధవారం వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దస్త్రాలు, విద్యా బోధన, వసతులు తదితర అంశాలను పరిశీలించారు. సమస్యలను తెలుసుకున్నారు. తనిఖీలో వివిధ పాఠశాలల ఏడుగురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

19న వీరవాసరంలో జాబ్ మేళా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నేషనల్ కెరియర్ సర్వీస్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వి.వరలక్ష్మి తెలిపారు. వీరవాసరంలోని ఎస్.ఎం.బి.వి.వి.ఎస్.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే జాబ్ మేళాలో పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 300కు పైగా ఉద్యోగావకాశాలు కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ అర్హతగా 18 నుంచి 35 ఏళ్ల వయసు గల వారు అర్హులని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భీమవరం విద్యార్థి సత్తా

చినఅమిరం(భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: అండర్-19 అంతర్ జిల్లాల కరాటే పోటీల్లో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి జి.అనిల్‌కుమార్ బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ కె.వి మురళీకృష్ణంరాజు తెలిపారు. తణుకులో ఈ నెల 12, 13 తేదీల్లో పోటీలు జరిగాయన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.జగపతిరాజు, అధ్యాపకులు అభినందించారన్నారు.

ఆధ్యాత్మిక గ్రంథాలపై ప్రచారం

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొల్లలకోడేరులో బుధవారం భీమవరం త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి గ్రంథాల ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, వాసుదేవ, ఆదివిష్ణు, హనుమంతరావు, సుజాత, యశోద, స్వాతి పాల్గొన్నారు.

గోతుల పూడ్చివేత

'ఈనాడు' కథనాలకు స్పందన

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: రెస్ట్ హౌస్ రోడ్డు ప్రధాన రహదారి పక్కన పైపు లీకులకు మరమ్మతుల నిమిత్తం తీసిన గోతులను ఎట్టకేలకు బుధవారం పూడ్చివేశారు. దీనిపై 'ఈనాడు'లో ఈనెల 9న 'తవ్వారు.. వదిలేశారు..' శీర్షికన ప్రచురితమైన వార్తకు పురపాలక నీటి సరఫరా విభాగం ఏఈ టి.సురేంద్ర స్పందించి సిబ్బందితో గోతులు పూడ్పించారు.

రహదారికి మరమ్మతులు.. యండగండి (ఉండి), న్యూస్‌టుడే: అధ్వాన స్థితికి చేరిన పిప్పర- భీమవరం రహదారి మరమ్మతు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. 'దారి అభివృద్ధిపై కినుక.. ప్రయాణమంటే వణుకు' శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 11న ప్రచురితమైన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించారు. ప్రధానంగా యండగండి- గరగపర్రు మధ్య మరమ్మతు పనులు చేపట్టామని ఆర్అండ్‌బీ ఏఈ కె.శ్రీహరిరాజు తెలిపారు.

భూసార పరీక్షలతో మేలు

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం పోస్టుబేసిక్ ఉన్నత పాఠశాలలో 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్'ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలు, సాయిల్ హెల్త్ కార్డులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్ర తాడేపల్లిగూడెం వ్యవసాయ సంచాలకురాలు జి.లక్ష్మీదేవి పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతీ విద్యార్థి భూసార పరీక్షపై అవగాహన పొంది కుటుంబానికి, గ్రామానికి భూసార పరీక్ష వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పెంటపాడు వ్యవసాయ అధికారి సీహెచ్ రవికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి టి.భాగ్యరత్నం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తీరనున్న తాగునీటి కొరత

కొత్తగా మంచినీటి పథకం, మైక్రో ఫిల్టర్ల నిర్మాణం

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొరగనమూడి పంచాయతీ పరిధిలో తాగునీటి ఇక్కట్లకు తెర పడనుంది. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నిర్మించిన సుమారు లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయి. సుమారు ఆరు నెలల కిందట బిల్లుల విడుదల జాప్యంతో పనులు నిలిచిపోయాయి. కానీ స్థానిక సర్పంచి గొట్టుముక్కల శివాజీరాజు సొంత ఖర్చుతో మిలిగిన పనులను పూర్తి చేయించడంతో పాటు కొత్తగా పంపు హౌస్ నిర్మించడంతో తాగునీటి సరఫరాకు మార్గం సుగమం అయింది. దీంతో ప్రధాన గ్రామంతో పాటు శివారు ప్రాంతాలకూ తాగునీటి సమస్య తీరనుంది.

మంచినీటి పథకం వద్ద ఏర్పాటు చేస్తున్న మైక్రోఫిల్టర్లు

రూ.20 లక్షలతో..

శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరాలో భాగంగా మంచినీటి పథకం వద్ద జల్ జీవన్ మిషన్ పథకంలో సుమారు రూ.20 లక్షల వ్యయంతో 1 ఎంఎల్‌డీ మైక్రో ఫిల్టర్లను ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో ఫిల్టర్లకు అవసరమైన షెడ్డు నిర్మాణ పనులు కూడా చేపట్టారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తిచేసి పథకాన్ని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు చేతుల మీదుగా ప్రారంభిస్తామని సర్పంచి తెలిపారు. ఈ పథకంతో వేసవిలో సైతం పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా అవుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయాల పునర్నిర్మాణానికి చర్యలు

వీరవాసరం(పాలకోడేరు), న్యూస్‌టుడే: వీరవాసరం మండలం నవుడూరు, అండలూరులో శిథిలావస్థకు చేరిన ఆలయాలను బుధవారం భాజపా నాయకుల బృందం పరిశీలించింది. తి.తి.దే. శ్రీవాణి ట్రస్టు పేరుతో ఆలయాలను పునరుద్ధరిస్తున్న నేపథ్యంలో ఆయా ఆలయాలను పునర్నిర్మించేందుకు సహకారం అందిస్తామని వీరవాసరం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ఆకుల లీలాకృష్ణమూర్తి తెలిపారు. ట్రస్టు నుంచి నిధులు మంజూరుకు పార్టీ తరపున కృషి చేస్తామన్నారు.

నాన్ లేఅవుట్‌లో రాళ్ల తొలగింపు

దిరుసుమర్రు(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా భీమవరం మండలం దిరుసుమర్రులో ఏర్పాటు చేసిన నాన్‌లేఅవుట్‌లో సరిహద్దు రాళ్లను అధికారులు తొలగించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు పంచాయతీ విస్తరణాధికారి రామాంజనేయప్రసాద్ తెలిపారు.

ఐకమత్యంతో హక్కుల సాధన

ఉండి, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐకమత్యంతో కృషి చేద్దామని ఆ సంఘ యూనియన్ ఆకివీడు, ఉండి సంఘ ఉపాధ్యక్షుడు గాదిరాజు రంగరాజు తెలిపారు. ఉండిలో జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. వివిధ శాఖల్లో ఉద్యోగ విరమణ చేసిన కూనపరాజు రామరాజు, సీహెచ్ సత్యనారాయణ, మూర్తిరాజు, ఎం.కృష్ణవేణి, జి.మహంకాళి తదితరులను యూనియన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. రంగరాజు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులను ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాలన్నారు.

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం 2026 నుంచి అమలు కానున్న 8వ వేతన సంఘంలో పింఛన్లు పెంపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ ఉమ్మడి జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు ఎస్ఎంఎస్

భీమవరం: మాట్లాడుతున్న ప్రసాద్

ఎస్వీ ప్రసాద్ (ఏలూరు) సంఘం తరపున కోరారు. పట్టణంలో ఆర్య వైశ్య యువజన సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ శాఖ ఉపాధ్యక్షుడు కేవీవీఎస్ మూర్తి తదితరులు మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో వివిధ శాఖలకు చెందిన కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

★ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ పింఛనర్లు (పూర్వపు) సంఘ సమావేశం ఏఎంసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. జాతీయ పింఛనుదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు పెన్మెత్స రామకృష్ణంరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. అతిథిగా ఏఎంసీ అధ్యక్షురాలు కలిదిండి సుజాత పాల్గొని మాట్లాడారు.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ పింఛనుదారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం భీమవరంలో పలువురు సీనియర్ పింఛనుదారులను సన్మానించారు. అనంతరం జిల్లా ఖజానాధికారిని కలిసి పలు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో భీమవరం తాలూకా సంఘం ప్రతినిధులు చిన్నయ్య, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో డీఈవో నారాయణ తదితరులు

కౌశల్-2025 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: కౌశల్-2025 రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లాకు చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో పోటీలు ఈ నెల 27న తిరుపతిలో జరుగుతాయన్నారు. రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రతిభా అన్వేషణ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఏఆర్‌కేఆర్ పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. కౌశల్ జిల్లా సమన్వయకర్త రేపాక వెంకన్నబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్‌బాల్.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి అండర్-19 స్కూల్ గేమ్స్ నెట్‌బాల్ పోటీలకు భీమవరం బ్రౌనింగ్ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ కె.నవీన్‌కుమార్ తెలిపారు. కర్ణాటకలోని మంగుళూరులో ఈ నెల 24 నుంచి 29 వరకు జరగనున్న పోటీలకు జి.లిఖిత, ఎన్.వర్షిత లక్ష్మి రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకున్నారన్నారు. వారిని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ విద్యాసంస్థల ప్రెసిడెంట్ మేడిది జాన్సన్, కార్యదర్శి మేడిది ఎస్తేరు ప్రియాంక, వైస్ ప్రెసిడెంట్ అబ్రహం, పి.డి దావుద్‌ఖాన్ బుధవారం అభినందించారు.

క్రీడాకారిణులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ఎస్సీలకు అండగా కూటమి ప్రభుత్వం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఎస్సీలకు అండగా నిలుస్తోందని తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము అన్నారు. పట్టణ కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ ఎస్సీ విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో వారి సంక్షేమానికి రూ.18 వేల కోట్లు కేటాయించారన్నారు. ఇక నుంచి ప్రతి నెలా మొదటి వారంలో ఈ సామాజికవర్గం సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈనెల 23న స్థానిక పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుక నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు ఎద్దు ఏసుపాదం, యాళ్ల వెంకటేశ్వరరావు, మీసాల జయరాజ్, అనపర్తి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా షర్మిల పుట్టినరోజు

పాలకోడేరు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భీమవరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో భీమవరం ఇన్‌ఛార్జి అంకెం సీతారామ్ కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు మద్దాల సాయికుమార్, వెంకటరామరాజు, ధర్మేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేత సాబ్జీకి నివాళి

పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలతో అలుపెరగని పోరాటం చేసిన నేత షేక్ సాబ్జీ అని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎంవీ రాజశేఖర్ అన్నారు. పోడూరు జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో బుధవారం షేక్ సాబ్జీ వర్ధంతి నిర్వహించారు. యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కేతా నాగరాజు, నాయకులు తాళాబత్తుల వెంకటేశ్వరరావు, కె.పెద్దిరాజు, క్షేమమూర్తి, సీహెచ్ త్రినాథ్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నినాదాలు చేస్తున్న యూటీఎఫ్ నేతలు

బాధితులకు సహకారం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు, కుప్పనపూడి గ్రామాల పరిధిలో ఇటీవల తుపాన్ ప్రభావంతో 8 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లకు నష్టం వాటిల్లింది. ఆయా కుటుంబాలకు బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వంట పాత్రలు, రగ్గులు తదితర సామగ్రిని అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్‌ఛైర్మన్ వి.కనకరాజు, తహసీల్దార్ ఎండీ ఫరూక్, తెదేపా పట్టణ అధ్యక్షుడు గంధం ఉమా, ఎన్.కృష్ణారావు, ఎస్.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ఉండి, న్యూస్‌టుడే: పాములపర్రు, కలిగొట్ల గ్రామాల్లో జూదమాడుతున్న ఎనిమిది మందిని బుధవారం అదుపులోకి తీసుకున్నామని ఎస్సై ఎండీ నసీరుల్లా తెలిపారు. జూదరుల నుంచి రూ.11,200 స్వాధీనం చేసుకుని, వేర్వేరుగా కేసులు నమోదు చేశామన్నారు. పాందువ్వలో కోడి పందేల స్థావరంపై దాడులు చేసి అయిదుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆ ప్రాంతంలో రూ.7,700 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు.

ఈ పనులతో పోల్చితే.. నత్తే నయం?

యండగండిలో నిర్మాణ దశలో నిలిచిన భవనం

యండగండి (ఉండి), న్యూస్‌టుడే: యండగండిలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (బీపీహెచ్‌యూ) భవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.

పూర్తికాని బీపీహెచ్‌యూ భవన నిర్మాణం

కొవిడ్ వంటి వైరస్, ఇతర వ్యాధుల నియంత్రణ, వంటి అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన చర్యలు, ప్రయోగశాల నిర్వహణ కోసం గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికో భవనాన్ని మంజూరు చేశారు. దాని పనులు ఆగుతూ సాగుతూ నత్తతో పోటీ పడుతున్నాయి.

నిధులొస్తేనే మిగిలినవి

నియోజకవర్గంలోని ఉండి, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు మండలాలకు కేంద్రంగా యండగండిలోని ఖాళీ స్థలంలో బీపీహెచ్‌యూ భవనాన్ని కేటాయించారు. సుమారు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులకు దాదాపు రూ.50 లక్షల బిల్లులు చెల్లించారు. మిగిలిన నిధులొస్తేనే.. నిలిచిన భవనానికి కిటికీలు, గుమ్మాల ఏర్పాటు, ఫ్లోరింగ్, ప్లాస్టింగ్, విద్యుదీకరణ, రెయిలింగ్‌ల నిర్మాణం, ప్లంబరింగ్, రంగు లేయడం తదితర పనులు జరిగే అవకాశాలున్నాయని చెబుతున్నారు. వైరస్ వంటి ప్రత్యేక పరిస్థితుల్లో ప్రజా ఆరోగ్య సంబంధిత డేటా సేకరణ, ప్రయోగశాలలో నమూనాల పరీక్షలు, నివేదికల తయారీ, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ వంటి తదితర అంశాల నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాల్సి ఉంది. నిలిచిన భవన నిర్మాణాన్ని పూర్తిచేసే అంశంపై చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

గోతులు.. అవస్థలు

జిల్లా కేంద్రం భీమవరంలో పలు రహదారులు అధ్వానంగా మారడంతో వాహనదారులు, బాటసారులు అవస్థలు పడుతున్నారు. పైవంతెన దిగువన ఉన్న ప్రధాన రహదారిలో ఎల్.ఐ.సి.కార్యాలయం ఎదుట ఎంతోకాలంగా ఇరువైపులా సుమారు 25 మీటర్ల పొడవునా.. రోడ్డు భారీ గుంతలు పడ్డాయి. దాని పక్కన డ్రెయినేజీ వ్యవస్థ పూడిపోవడంతో చిన్నపాటి వర్షం వస్తే ఆ ప్రాంతం కొలనుగా మారుతోంది. ఈ విషయమై ర.భ.శాఖ డీఈ పి.వి.రామరాజు మాట్లాడుతూ.. రహదారి నిర్మాణానికి రూ.9.6 లక్షలు మంజూరైందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, భీమవరం గునుపూడి**

ఉణుదుర్రు రోడ్డు.. దిగబడింది చూడు

ఉణుదుర్రు నుంచి రావులచెరువు వైపు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి ఒకట్రెండు చోట్ల దిగబడిపోతోంది. గ్రామంలో నుంచి రావులచెరువు మీదుగా పాందువ్వ ఖండ్రికకు వెళ్లే రహదారి అభివృద్ధి పనులు ఇటీవల చేపట్టారు. భారీ లోడుతో ఉండే టిప్పర్ల రాకపోకలతో ముత్యాలమ్మ ఆలయానికి కూతవేటు దూరంలో పంట బోదె వైపు రహదారి దిగబడిపోతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజు మాట్లాడుతూ.. ఆ ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, (ఉండి) ఉణుదుర్రు**

బంగారం చోరీపై కేసు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని కుంచనపల్లి వాసవీ టౌన్‌షిప్‌లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దంపతులు వెలివెల లీలారాణి, రాంబాబు నల్లజర్ల మండలం పోతవరంలో కోకోతోట కౌలుకు సాగు చేస్తున్నారు. ఈ నెల 8న తోటలో పనుల నిమిత్తం వెళ్లారు. అనంతరం ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు పగలగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా.. బీరువాలోని 10 గ్రాముల బంగారం, కొంత వెండి కనిపించలేదు. చోరీ అయినట్లు గుర్తించి.. తాడేపల్లిగూడెం గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జేవీఎన్ ప్రసాద్ తెలిపారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

క్రీస్తు జన్మ మానవాళికి శుభకరం

పెనుగొండ, న్యూస్‌టుడే: క్రీస్తు జన్మ మానవాళికి శుభకరమని, ఆయన రక్షకుడిగా ఈ లోకానికి వచ్చారని స్థానిక సీహెచ్‌సీ వైద్యాధికారి కె.రాంబాబు తెలిపారు. బుధవారం స్థానిక సీహెచ్‌సీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి అందరికీ పంచారు. ఉపసర్పంచ్, పారిశుద్ధ్య, ఇతర సిబ్బందికి రాంబాబు నూతన వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారి రాంబాబు

నేటి నుంచి సామాజిక తనిఖీలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి పథకం పనులపై ఈ నెల 18 నుంచి సామాజిక తనిఖీలు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు సామాజిక తనిఖీ సిబ్బందితో జిల్లా రిసోర్స్ పర్సన్ గురువారం సమావేశం నిర్వహిస్తారని ఎంపీడీవో త్రిశూలపాణి తెలిపారు.

రేపు యర్రంశెట్టిపాలెంలో పశువైద్య శిబిరం

నరసాపురం (గ్రామీణ), న్యూస్‌టుడే: యర్రంశెట్టిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈ నెల 19న ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పశుసంవర్థక శాఖ ఇన్‌ఛార్జి ఏడీ జంజేటి సురేంద్రకుమార్ తెలిపారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లేగ దూడల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు.

ప్రతిభ చూపి.. బహుమతులు గెలిచి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలను పాలకొల్లు బీవీఆర్ఎం బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించి నిర్వహించిన క్విజ్ పోటీల్లో 45 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.రేష్మిక(9వ తరగతి), వి.రాణి(8వ తరగతి), జి.భానుశ్రీ(8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు హెచ్ఎం వై.ప్రభాకరశాస్త్రి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

● పాలకొల్లు గురుకుల విద్యాలయంలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో బి.ఆనంద్‌కుమార్(7వ తరగతి), డి.అనిల్(9వ తరగతి), బి.రజిత్‌కుమార్(8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు హెచ్.ఎం. గణేశ్వర్ మహాపాత్ర, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం ఎల్బీచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. జి.సత్యలక్ష్మి (పదో తరగతి), ఎ.కనకమహాలక్ష్మి (తొమ్మిదో తరగతి), ఎన్.శృతి (తొమ్మిదో తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు జేవీఎన్ మూర్తి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

అంతన్నారు.. ఇంతన్నారు

వినియోగంలోకి రాని సంపద కేంద్రాలు

మార్టేరు, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: 'ప్రతి పల్లెలో సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించేలా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాలి. అనంతరం కేంద్రాలకు తరలించి సంపద తయారు చేయాలి. తద్వారా పంచాయతీలకు ఆదాయం పెంచుకోవాలి' ఇదీ స్వచ్ఛ ఆంధ్రా ముఖ్య ఉద్దేశం. కానీ నేటికీ సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేదు. కొన్ని గ్రామాల్లో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన యంత్రాలు తుప్పు పట్టి పాడవుతున్నాయి. తడి, పొడి చెత్తను సేకరించేందుకు పంచాయతీలకు ఇచ్చిన రిక్షాలు కార్యాలయాలకే పరిమితమవ్వడం గమనార్హం.

☛ పెనుమంట్ర మండలం పొలమూరులో రూ.9 లక్షలతో సంపద కేంద్రం నిర్మించారు. మరో రూ.10 లక్షలతో యంత్రాలు కొనుగోలు చేశారు. వాటిని వినియోగించకపోవడంతో అవి నిరుపయోగం మారి తుప్పు పడుతున్నాయి. ప్రస్తుతం గ్రామంలో చెత్త సేకరణ, తరలింపునకు ఏటా సుమారు సుమారు రూ.10 లక్షలకు పైగా వెచ్చిస్తున్నా పారిశుద్ధ్య పరిస్థితులు మాత్రం నామమాత్రంగా ఉంటున్నాయి. నెగ్గిపూడి పంచాయతీకి సుమారు ఆరు నెలల కిందట ప్రభుత్వం ట్రాక్టర్ ఇచ్చినా.. వాడకుండా పక్కన పెట్టారు.

☛ పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామం పరిధిలోని సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. గ్రామంలో సేకరించిన చెత్తను కేంద్రం పక్కగా వేసి నిప్పు పెడుతున్నారు. పాలమూరు, లంకలకోడేరు తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి.

✦ ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల పరిధిలోని 146 పంచాయతీల్లో గతంలోనే తడి, పొడి చెత్త నిర్వహణ కోసం రూ.5 నుంచి 10 లక్షలు వెచ్చించి సంపద తయారీ కేంద్రాలు నిర్మించారు. కానీ వీటిని వినియోగించకపోవడంతో ఎక్కడికక్కడే పాడయ్యాయి. కొన్ని చోట్ల మరమ్మతుల పేరిట మళ్లీ వేల రూపాయలు వెచ్చించి ముస్తాబు చేసి వదిలేశారు. ఇక తడి, పొడి చెత్త సేకరించేందుకు గత ప్రభుత్వం పంచాయతీలకు రిక్షాలు అందజేసినా.. వీటిని వినియోగించకపోవడంతో ఎండకు ఎండి, వానకు తడిచి పూర్తిగా మూలకు చేరాయి. పంచాయతీల్లో నిధులు, సిబ్బంది కొరత, అధికారుల నిర్లక్ష్యం వెరసి ఈ కేంద్రాలన్నీ దిష్టిబొమ్మలుగా మిగిలాయి. దీనిపై డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? వస్త్రాల వారి వీధిలో చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - జి.వెంకటమోహనరావు, నరసాపురం

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - పాతుర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? గ్రామంలో పేరుకుపోయిన చెత్తను రహదారి పక్కనే వేస్తున్నారు. పారిశుద్ధ్యం క్షీణించి ఇబ్బందులు పడుతున్నాం. -వెంకటేశ్వరరావు, రామన్నపాలెం

✔ రహదారుల పక్కన చెత్త వేయకుండా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తా. -మేడిద నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో, మొగల్తూరు

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని విద్యుత్తు ఉపకేంద్రం ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభాలకు పాదులు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలి. -రమేశ్, నరసాపురం

✔ చర్యలు తీసుకుంటా. -ప్రభాకరరావు, విద్యుత్తు ఏఈ, నరసాపురం

పెనుగొండ, న్యూస్‌టుడే: ? వెంకట్రామపురంలోని పలు ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. రాత్రి వేళలో కంటిమీద కునుకు కరవవుతోంది. -జి.సూర్యారావు, వెంకట్రామపురం

✔ దోమల మందును పిచికారీ చేయిస్తాం.

-టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో, పెనుగొండ మండలం

సృజనాత్మకత వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం వైఎన్ కళాశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నరసాపురం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. నరసాపురం పట్టణం, మండలంలోని 26 పాఠశాలలు 96 ప్రదర్శనలు ఇచ్చారని ఎంఈవో పుష్పరాజ్యం తెలిపారు. వీటిలో 7 ఉత్తమ ప్రదర్శనలుగా ఎంపిక చేశామని, ఆయా విద్యార్థులు ఈ నెల 19న వీరవాసరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు.

ప్రదర్శన వీక్షిస్తున్న ప్రభుత్వ విప్

ఐక్యతతో ముందుకు సాగాలి.. నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మానవ విలువలను, పరస్పర సోదర భావాన్ని పెంపొందించేదే క్రిస్మస్ అని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం ఆర్టీసీ డిపోలో మేనేజర్ సుబ్బన్న రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని.. కేకు కట్ చేసి అందరికీ అందజేశారు. సమాజం ప్రేమ, శాంతి, ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు.

వర్గోన్నతితో ప్రగతి బాట: ఆర్డీవో

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పురపాలక సంఘాన్ని స్పెషల్‌గ్రేడ్ మున్సిపాలిటీగా వర్గోన్నతి కల్పించడం ప్రజల అదృష్టమని నరసాపురం ఆర్డీవో దాసిరాజు అన్నారు. బుధవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి అధికారికంగా ప్రకటించారు. మంత్రి నిమ్మల రామానాయుడు కృషితో ఇది సాధ్యమైందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, కమిషనర్ బి.విజయసారథి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దాసిరాజు

✦ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా పాలకొల్లు పురపాలక సంఘం వర్గోన్నతి చెందడం అభినందనీయమని స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక ఛాంబర్ సామాజిక భవనంలో పాలకవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకొల్లు అభివృద్ధికి 220/33కేవీ సబ్‌స్టేషన్‌కు నిధులు మంజూరు కావడం పురప్రజల అదృష్టమని అన్నారు. సమావేశంలో అధ్యక్షుడు కారుమూరి వి.ఆర్.నరసింహారావు, కార్యదర్శి కఠారి నాగేంద్ర కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

20 నుంచి హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ నెల 20 నుంచి 24 వరకు రుస్తుంబాద అంతర్జాతీయ లేసు ట్రేడ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాట్లపై అధికారులు ట్రేడ్ సెంటర్‌లో సమీక్షించారు. హస్తకళల ఉత్పత్తు ప్రదర్శన సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లపై ఆర్డీవో దాసి రాజు, డీఎస్పీ శ్రీవేద, ఈపీసీహెచ్ బోర్డు సభ్యుడు కె.ఎన్ తులసీరావు, ఈపీసీహెచ్ డీఈ రాజేశ్ సింగ్, లేసు ఎగుమతిదారుల సంఘ కార్యదర్శి కె.తాతాజీ, తహసీల్దార్ అయితం సత్యనారాయణ, పట్టణ సీఐ యాదగిరి, గ్రామీణ ఎస్.ఐ సురేశ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు అచ్చుగట్లపాలెం బొర్రావారి తోటలో ఉన్న కొర్లవారి చెరువుకు ఆనుకుని ఉన్న పురపాలక సంఘ స్థలం ఆక్రమణకు గురయ్యింది. మంగళవారం పురపాలక అధికారులు పోలీసుల సహాయంతో ఆ స్థలంలో ఉన్న ఆక్రమణలను తొలగించి స్తంభాలు వేసి ఫెన్సింగ్ వేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ స్థలాన్ని బుధవారం నరసాపురం ఆర్డీవో దాసిరాజు, కమిషనర్ బి.విజయసారథి సందర్శించారు. ఆక్రమించిన స్థలం వెంబడి 60 అడుగుల రోడ్డు అమల్లో ఉందని తెలిపారు. ఇకపై ఆ స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పురపాలక టీపీవో వీరబ్రహ్మం, డీఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశాల ఆశ చూపి మోసాలు

యలమంచిలి, న్యూస్‌టుడే: మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఎంపీడీవో జె.డి.వి.ప్రసాద్ అన్నారు. యలమంచిలి ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా ప్రతినిధి ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అక్రమరవాణాపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగం, సినిమా అవకాశాల ఆశ చూపించి ఎక్కువ మోసాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, సునీత కృష్ణన్ పాల్గొన్నారు.

సంయమనంతో వ్యవహరించండి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం సౌత్ పరిధిలోని రాజులపాలెం ఏరియాలోని అమ్మవారి ఆలయ ప్రాంతాన్ని ఆర్డీవో దాసి రాజు, డీఎస్పీ శ్రీవేద బుధవారం సాయంత్రం పరిశీలించారు. అమ్మవారి ఆలయ అంశం న్యాయ స్థానం పరిధిలో ఉన్నందున స్థానికులు ఈ విషయంలో ఎటువంటి వివాదాలకు తావులేకుండా సంయమనంతో వ్యవహరించాలని హితవు పలికారు. స్థానికులతో చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అయితం సత్యనారాయణ, పట్టణ సీఐ యాదగిరి, మొగల్తూరు ఎస్సై వాసు, వీఆర్వో నాగేంద్రబాబు తదితరులున్నారు.

ఉద్యమ నేత సాబ్జీకి నివాళి

పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలతో అలుపెరగని పోరాటం చేసిన నేత షేక్ సాబ్జీ అని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎంవీ రాజశేఖర్ అన్నారు. పోడూరు జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో బుధవారం షేక్ సాబ్జీ వర్ధంతి నిర్వహించారు. యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కేతా నాగరాజు, నాయకులు తాళాబత్తుల వెంకటేశ్వరరావు, కె.పెద్దిరాజు, క్షేమమూర్తి, సీహెచ్ త్రినాథ్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నినాదాలు చేస్తున్న యూటీఎఫ్ నేతలు

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు పంచాయతీ గాంధీబొమ్మ కూడలిలో మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. దాని మూతపై సుమారు ఇరవై రోజుల కిందట వాహనం వెళ్లడంతో అది లోపలికి జారిపడింది. అప్పటి నుంచి మూతను తిరిగి ఏర్పాటు చేయలేదు. రాత్రి సమయంలో వాహన చోదకులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. పంచాయతీ అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి వై.మహేశ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సరిచేయించి పరిష్కరిస్తానన్నారు.

శుద్ధిజలాలు కలుషితం

మొగల్తూరు, న్యూస్‌టుడే: ముత్యాలపల్లిలో 216 జాతీయ రహదారి పక్కన ఉన్న తాగునీటి సరఫరా పైపులైను సుమారు నెల రోజుల కిందట మరమ్మతులకు గురైంది. పంచాయతీ నీటిని సరఫరా చేసే సమయంలో శుద్ధిజలాలు లీకై వృథాగా పోతున్నాయి. ఆ ప్రాంతంలో నీరు నిలిచి మడుగులా మారింది. కుళాయిలకు నీటిసరఫరా నిలిపివేసిన సమయంలో గుంతలో నిలిచిన నీరు పైపులోకి చేరుతుండటంతో తాగునీరు కలుషితమవుతోంది. దీంతో తాము రోగాల బారిన పడతామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను గ్రామీణ తాగునీటి సరఫరా విభాగ ఇన్‌ఛార్జి ఏఈ టి.లోకేశ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పైపులైనుకు మరమ్మతులు చేయిస్తానన్నారు.

పైపులైను నుంచి లీకవుతున్న నీరు

నిధులు ఉన్నా.. అనుమతులు ఇవ్వరా?

పోడూరు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో నిర్మించిన రైతు సేవా కేంద్రాలు పలు గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో పలుచోట్ల ఇనుప చువ్వలు తుప్పు పట్టి పాడవుతున్నాయి. మండలంలోని 16 గ్రామాల్లో 18 రైతు సేవా కేంద్రాలకు భవనాలు మంజూరయ్యాయి. ఒక్కొక్క భవనానికి రూ.23.94 లక్షలు మంజూరు చేశారు. వీటిలో 15 భవనాల నిర్మాణం పూర్తయ్యింది. వేడంగి రైతు సేవా కేంద్ర భవనం పునాదుల్లో నిలిచిపోయింది. ఇనుప చువ్వలు తుప్పు పడుతున్నాయి. స్థానికులు వీటిపై దుస్తులు ఆరేసుకుంటున్నారు. పెనుమదం శివారు చిట్టితగుంట, గుమ్మలూరు శివారు పైడావలో నిర్మించిన రైతు సేవా కేంద్రాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. గుమ్మాలు, కిటికీల ఏర్పాటు, ప్లాస్టింగ్, టైల్స్, రంగులు, విద్యుదీకరణ, ప్లంబింగ్ పనులు పూర్తిచేయాల్సి ఉంది. దీంతో మందుబాబులకు అడ్డాగా మారాయి. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ నవీన్‌ను సంప్రదించగా మిగిలిన పనులు పూర్తిచేయడానికి నిధులు ఉన్నాయని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పనులు పూర్తిచేయిస్తామన్నారు. అలాగే పూర్తయిన భవనాలకు రూ.22 లక్షలు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

పునాదిలో నిలిచిన వేడంగి రైతు సేవా కేంద్రం

వేలం ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తణుకు కోర్టులో

EP.No. 56/2017 in O.S.No.5/2016

Between :

కోనాల బాపిరెడ్డి - D.HR

&

వానపల్లి ఆదిలక్ష్మి - J.DR

J.DR తాలుకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై నంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం D.HR వేలం వేయుట కొరకు సదరు EP.దాఖలు చేసియున్నారు. EP. షెడ్యూలు ఆస్తిని దివి. **22-01-2026**తేదీన ఉదయం 10.30ని॥ల నుండి పై కోర్టు వారి ఎదుట వేలం వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు వేలం షరతు లకు లోబడి వేలంలో పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది. **షెడ్యూలు :** పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం ఆచంట SRO నడిపూడి గ్రామ పంచాయితీ, నడిపూడి గ్రామం జిరాయితీ పల్లం. రి.స.నెం.105/3 య.0.80 సెంట్లులో తూర్పు వైపు య.0.40 సెంట్లకు **హద్దులు: తూర్పు :** శ్రీ లక్ష్మణేశ్వర స్వామి భూమి, **పడమర:** వానపల్లి ఆదిలక్ష్మి J.DR, **ఉత్తరం:** వానపల్లి సుబ్బారావు, **దక్షిణం:** మన్నె మహాలక్ష్మమ్మ. ఈ హద్దుల మధ్య య.0.40సెంట్లు భూమి పూర్తి హక్కులతో

(By Court Order)

D.HR Value : రూ.4,50,000/-
SRO Value : రూ.7,20,000/-
Amin Value : రూ.20,00,000/-

తణుకు
ది.15.12.2025

ఎం.కె.ఎన్. మూర్తి
D.HR అడ్వకేట్, తణుకు.

లక్షతులసి పూజ

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని పాలకొల్లు క్షీరారామ లింగేశ్వర స్వామి ఆలయక్షేత్ర పాలకుడు జనార్దన స్వామికి బుధవారం లక్షతులసి పూజలు జరిపించారు. భమిడిపాటి వెంకన్న బ్రహ్మత్వంలో పలువురు అర్చకులు పూజలు నిర్వహించారు.

స్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

క్షీరాబ్దినాథుడిగా లక్ష్మీనారాయణుడు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయం (చిన్నగోపురం)లో ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజు బుధవారం స్వామివారిని క్షీరాబ్దినాథుడిగా అలకరించారు. అర్చకుడు కె.పవన్‌స్వామి బ్రహ్మత్వంలో పూజలు జరిపించారు. అనంతరం తిరుప్పావై ప్రవచనాలు పఠనం చేశారు.

నందీశ్వరునికి పంచామృతాభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్గశిర బహుళ త్రయోదశి సందర్భంగా నరసాపురం పట్టణంలోని కామాక్షి సమేత ఏకాంబరేశ్వర, కపిల మల్లేశ్వర స్వామి ఆలయాలతో పాటు పలు శివాలయాల్లో నందీశ్వరునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రదోష కాలంలో నందీశ్వరునికి పంచామృతాభిషేకాలు, షోడశ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకుని, విశేష పూజల్లో పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకారంలో నందీశ్వరుడు

భక్తాంజనేయస్వామికి తమలపాకుల పూజ

పోడూరు, న్యూస్‌టుడే: వేడంగిలో భక్తాంజనేయస్వామికి బుధవారం లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలిదిండి భాస్కరరాజు- విజయకుమారి దంపతులతో 15 మంది వేద పండితుల బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్న సమారాధన నిర్వహించారు.

చదువుతోనే మెరుగైన భవిష్యత్తు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: చదువుతోనే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు పొందవచ్చని పాలకొల్లు ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్ ఆధ్వర్యంలో ప్రతిభ గల విద్యార్థులకు ఎన్‌క్రేజ్ మెంటు అవార్డులను స్థానిక లయన్స్ సామాజిక భవనంలో బుధవారం అందించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యలో ప్రతిభ కనబర్చిన సుమారు 300 మంది విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందించారు.

పింఛనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నరసాపురం, పెనుగొండ, పెనుమంట్ర, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పింఛను పొందే సమయంలో ఎదురయ్యే సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని సబ్‌ట్రెజరీ అధికారి పి.లలితకుమారి తెలిపారు. పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో బుధవారం రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ నరసాపురం యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ యూనిట్ అధ్యక్షుడు కె.మార్కండేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎస్టీవో మాట్లాడారు. ఈ సందర్భంగా పింఛను పొందడం కోసం సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి విజయం సాధించిన డీఎస్ నకారా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెన్షనర్లు మంగిన సూర్యచంద్రరావు, తాటిపర్తి జార్జ్, తాడిమేటి కృష్ణవేణి, యార్లగడ్డ వసుంధరాదేవిలను సన్మానించారు. ✦ పెనుగొండ మండల విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు జి.జేమ్స్ మాట్లాడుతూ నడవలేని పరిస్థితి ఉన్నవారి సంఘ సభ్యులు ఇంటికి వెళ్లి ఇవ్వాలని సూచించారు. అనంతరం జి.జేమ్స్, స్థానిక ఉప ఖజానా అధికారిణి ఎన్.జయలక్ష్మిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు టి.సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి రత్నాజీరావు, కోశాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు. ✦ మార్టేరు రోటరీ భవనంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత తహసీల్దార్ చిర్ల సూర్యనారాయణరెడ్డిని సత్కరించారు. సంఘం అధ్యక్షుడు కొత్త సత్యనారాయణమూర్తి, కార్యదర్శి పాలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ✦ ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాలకొల్లు శాఖ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, స్థానిక రేచల్ శాస్త్రి చిల్డ్రన్ హోంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ✦ పాలకొల్లు పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వంగా నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి పురపాలక కమిషనర్ బి.విజయసారథి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విశ్రాంత జిల్లా పంచాయతీ అధికారి కేశిరాజు నరసింహారావును ఆయన నివాసంలో సభ్యులు సత్కరించి జ్ఞాపికను అందించారు. అలాగే పలువురు విశ్రాంత ఉపాధ్యాయులను కమిషనర్, ఎస్టీవో శ్రీనివాసరావులు సత్కరించారు.

నరసాపురం: మాట్లాడుతున్న ఎస్టీవో లలితకుమారి

పాలకొల్లు: నరసింహారావును సత్కరిస్తున్న సంఘ సభ్యులు

మార్కెట్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం దొడ్డిపట్ల నుంచి పాలకొల్లు వస్తున్న ఆర్టీసీ బస్సు బుధవారం స్థానిక బుధవారపు వీధికి వచ్చేసరికి టైర్ పంక్చరై నిలిచిపోయింది. వెనుక వాహనాలు ఆగిపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ఇరుకు మార్గంలో స్థానికుల సహాయంతో బస్సును పక్క వీధిలోకి నెట్టారు. నరసాపురం డిపో నుంచి సిబ్బంది వచ్చి మరమ్మతులు చేసి బస్సును తీసుకెళ్లారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు ఆర్.ఆర్.రైస్‌మిల్లు ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించే వేంకటేశ్వరస్వామి 33వ కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని ఉభయగోదావరి జిల్లా గోవిందమాల కల్యాణం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కె.వి.కృష్ణవర్మ అన్నారు. స్థానిక మఠం వీధిలో కమిటీ ఆధ్వర్యంలో కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణోత్సవ విగ్రహాలతో స్వామివారి కల్యాణం, 21న అన్నవరం సత్యదేవుని విగ్రహాలతో సామూహిక ఉచిత సత్యదేవుని వ్రతాలు, 22న స్వామివారి రథోత్సవం నిర్వహిస్తామని వివరించారు. తిరుమల నుంచి సుమారు 4 వేల లడ్డూలు తీసుకొచ్చి భక్తులకు అందిస్తామన్నారు. సభ్యులు కఠారి నాగేంద్రకుమార్, మేడికొండ శ్రీనివాసచౌదరి, కాటంరెడ్డి సత్యనారాయణ, కుంపట్ల నాగశ్రీనివాస్, గాదంశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న సభ్యులు

అదనపు కట్నం వేధింపులపై కేసు

మొగల్తూరు, న్యూస్‌టుడే: అదనపు కట్నం వేధింపులపై బుధవారం కేసు నమోదు చేశామని ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. ఎల్‌బీచర్లకు చెందిన గీతాశ్రీకి కొప్పర్రుకు చెందిన కడలి బానుశ్రీరామ్‌తో ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహమైంది. గత కొంతకాలంగా భానుశ్రీరామ్, ఆయన తల్లిదండ్రులు కనకదుర్గ, సింహాచలం, ఆడపడుచు పితాని అరుణ, భర్త అమ్మమ్మ, తాతయ్యలు అదనపుకట్నం కోసం వేధిస్తున్నారని గీతాశ్రీ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

జూద స్థావరంపై దాడి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ పరిధి పెనుమదం రోడ్డులోని ఒక ఖాళీ స్థలంలో జూదస్థావరంపై బుధవారం పట్టణ ఎస్సై జి.జె.ప్రసాద్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. 12 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.1.27 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చోదకుడికి గాయాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: బ్రాహ్మణచెర్వు- పొలమూరు రోడ్డులో బుధవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో చోదకుడు గాయపడ్డాడు. నరసాపురం ప్రాంతానికి చెందిన శ్రీను ద్విచక్ర వాహనంపై వీరవాసరం వైపు వెళ్తున్న క్రమంలో వాహన చక్రం గోతిలో పడి అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో అతనికి గాయాలయ్యాయి. అటుగా వెళ్లే వారు సపర్యలు చేసి స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు.

శ్రద్ధాంజలి



అందరినీ చిరునవ్వుతో పలకరించే మంచిమనిషి, మా ఆప్తులు, శ్రేయోభిలాషులు శ్రీ జక్కంపూడి నరసింహారావు గారి మరణమునకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

శ్రీ జక్కంపూడి నరసింహారావు గారు
పాలకొల్లు

డిలైట్ వెజ్ & నాన్‌వెజ్ ఫ్యామిలీ రెస్టారెంట్, పాలకొల్లు
శరవణ సెల్ఫ్ సర్వీసెస్ బస్టాండ్ రోడ్, పాలకొల్లు
శ్రీ సూర్య మార్బుల్ ట్రేడర్స్ చించినాడ బైపాస్, దిగమర్రు (పాలకొల్లు)
శ్రీ రామకృష్ణ ఏజన్సీస్ ఇండియన్ ఆయిల్ రిటైల్ అవుట్‌లెట్ బెండమూరలంక, కోనసీమ జిల్లా
షిరిడిసాయి మోడరన్ రైస్‌మిల్ జక్కంపూడి వెంకట రంగారావు, పాలకొల్లు
శ్రీ వైభవ్ ట్రేడర్స్ జక్కంపూడి మదన్, పాలకొల్లు
చైతన్య ఆప్టికల్స్ శరవణ హోటల్ దగ్గర, పాలకొల్లు ముచ్చర్ల పెద్దిరాజు
సత్య కన్‌స్ట్రక్షన్స్ అడబాల నరేష్‌కుమార్, పాలకొల్లు
శ్రీ సూర్య ఫైనాన్స్ రేపూరి కుమార మణికంఠ, పాలకొల్లు
శ్రీకన్య ఫ్యామిలీ రెస్టారెంట్ బ్రాడీపేట, బైపాస్ రోడ్, పాలకొల్లు K. కేశవరాజు
శ్రీ శ్రీనివాసా హైక్లాస్ వెజిటేరియన్ మీల్స్ న్యూ క్లాత్ మార్కెట్, పాలకొల్లు దాసిరెడ్డి శ్రీనివాసరావు, దాసిరెడ్డి ప్రసాద్
బాలాజీ సిమెంట్ ప్రొడక్ట్స్ సాయిబాబా టెంపుల్ రోడ్డు, పాలకొల్లు కొల్లికొండ ప్రసాద్

(c) eenadu

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

20 నుంచి హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ నెల 20 నుంచి 24 వరకు రుస్తుంబాద అంతర్జాతీయ లేసు ట్రేడ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాట్లపై అధికారులు ట్రేడ్ సెంటర్‌లో సమీక్షించారు. హస్తకళల ఉత్పత్తు ప్రదర్శన సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లపై ఆర్డీవో దాసి రాజు, డీఎస్పీ శ్రీవేద, ఈపీసీహెచ్ బోర్డు సభ్యుడు కె.ఎన్ తులసీరావు, ఈపీసీహెచ్ డీఈ రాజేశ్ సింగ్, లేసు ఎగుమతి దారుల సంఘ కార్యదర్శి కె.తాతాజీ, తహసీల్దార్ అయితం సత్యనారాయణ, పట్టణ సీఐ యాదగిరి, గ్రామీణ ఎస్.ఐ సురేశ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ఎంతో మేలు

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం పోస్టుబేసిక్ ఉన్నత పాఠశాలలో 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్'ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలు, సాయిల్ హెల్త్ కార్డులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్ర తాడేపల్లిగూడెం వ్యవసాయ సంచాలకురాలు జి.లక్ష్మీదేవి పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతీ విద్యార్థి భూసార పరీక్షపై అవగాహన పొంది కుటుంబానికి, గ్రామానికి భూసార పరీక్ష వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పెంటపాడు వ్యవసాయ అధికారి సీహెచ్ రవికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి టి.భాగ్యరత్నం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంబా వాసునికి ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అత్తిలి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో శ్రీభూ సమేత వేంకటేశ్వరుడి ఆలయ ప్రాంగణంలో కొలువైన అయ్యప్పకు బుధవారం ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణ, వల్లీ వెంకటేశ్‌లు స్వామివారికి విశేష అలంకరణ చేసి, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పారాయణం

ఈడూరు వరాల వేంకటేశ్వరుడు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ధనుర్మాసం నెల రోజులూ శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రీతిపాత్రమైన రోజులు. మంగళవారం నుంచి ప్రారంభమయిన ఈ నెల రోజులూ తిరుప్పావైనం పారాయణం చేయడం వలన కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. దీంతో మండలంలోని అత్తిలి, మంచిలి, ఈడూరు, బల్లిపాడు, స్కిన్నెరపురం, ఆరవల్లి, ఉరదాళ్లపాలెం పాలెంలోని వైష్ణవాలయాలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. నెల రోజులు పాటు ఆలయ ప్రాంగణాల్లో భక్తులు భగవద్గీత పారాయణాలు, శ్లోకాలు, భజనలతో, గోదాకల్యాణం పద్యాలతో ఆలయాలు ఆధ్యాత్మికతను చాటుతాయి.

ప్రతిరోజు విశేషమే: ధనుర్మాసంలో అత్తిలి మండలంలోని వైష్ణవాలయాలలో ఈడూరు వరాల వెంకటేశ్వరుడు, అత్తిలి శ్రీభూ సమేత వెంకటేశ్వరుడు, శ్రీసత్యభామ సమేత వేణుగోపాలస్వామివారు, సంతాన వేణుగోపాలుడు, బల్లిపాడు మదన గోపాల స్వామివారలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ ధనుర్మాసంలో ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఈడూరు వరాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అద్దాల మండపం, ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తారు. ఈ నెల రోజులూ స్వామివారి దర్శనం చేసుకోవడం వల్ల విశేషమైన పుణ్యఫలం దక్కుతుందని ప్రజల విశ్వాసం.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక రామచంద్రరావు పేటలో ఉన్న కృష్ణమందిరంలో బుధవారం ఉదయం తిరుప్పావై పారాయణం చేశారు. ఆలయంలో ఇనటూరి శశికాంత్ శర్మ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే తిరుప్పావై పాశురాలు పఠించిన తర్వాత నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి స్వామివారికి విశేష ప్రసాదాలు భక్తులకు వితరణ చేశారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఏలూరు గ్రామీణ, విద్యా విభాగం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ భవనంలో పారా లీగల్ వాలంటీర్లకు, సెయింట్ థెరిసా కళాశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు.

నీటిగంట ఉంటుంది శుద్ధజలం ఉండదు

తణుకు, న్యూస్‌టుడే: పాఠశాలలో తాగునీటి యంత్రాలు వెక్కిరిస్తున్నాయి. ఏళ్ల క్రితం ఇచ్చిన యంత్రాలు నేటికి వినియోగంలోకి రాకపోవడంతో స్టోర్ రూమ్‌లకే పరిమితమయ్యాయి. దీంతో విద్యార్థులు సరైన తాగునీరు అందక ఇబ్బందులు తప్పడంలేదు.

అలంకార ప్రాయంగా ప్లాంట్లు.. నియోజకవర్గంలో అధిక సంఖ్యలోని పాఠశాల విద్యార్థులకు శుద్ధ జలం అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నాడు-నేడులో భాగంగా పలు చోట్ల ఆర్వో యంత్రాలను ఏర్పాటు చేసినా నేటి వరకు వినియోగంలోకి తీసుకురాలేకపోయారు. అలాగే మరి కొన్ని చోట్ల మరమ్మతులకు గురై మూలకు చేరడంతో విద్యార్థులకు తాగునీటి గండం తప్పడంలేదు.

నిరుపయోగంగా ఆర్వో యంత్రాలు

సీసాలు తెచ్చుకోవాల్సిందే.. పాఠశాలలో గంట గంటకు నీటిగంట కొడుతున్నామని చెబుతున్నా సదుపాయాలు మాత్రం కల్పించలేకపోతున్నారు. పాఠశాలలో శుద్ధమైన తాగునీరు అందక ఇంటి నుంచి తెచ్చుకున్న నీళ్ల సీసాలతోనే దాహం తీర్చుకుంటున్నారు. ఇంటి నుంచి తెచ్చుకున్న నీరు మధ్యాహ్నం సమయానికి అయిపోవడంతో తదనంతరం నీరు కావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. పలు పాఠశాలల్లో డబ్బాలతో తాగునీరు ఏర్పాటు చేస్తున్నా అవి సరిపోవడం లేదు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో సమస్య తీవ్రంగా లేకున్నా, రానున్న వేసవికాలానికి జటిలంగా మారొచ్చని తల్లిదండ్రులు వాపోతున్నారు.

ఏలేటిపాడు ప్రాథమిక పాఠశాలలో డబ్బా నీటిని తాగుతున్న విద్యార్థులు

కూటమిపైనే ఆశలు

తణుకు నియోజకవర్గంలో తణుకులో 50, ఇరగవరం 56, అత్తిలిలో 56 మొత్తం 162 పాఠశాలలు ఉండగా సుమారు 11451 విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ఇందులో సుమారు 70 శాతానికి పైగా పాఠశాలల్లో తాగునీరు అంతంతమాత్రంగానే అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి యంత్రాలను వినియోగంలోకి తీసుకొచ్చి శుద్ధమైన తాగునీటిని సదుపాయాన్ని కల్పించాలని కోరుతున్నారు. ప్రస్తుత నీటి యంత్రాలు బిగించే ప్రక్రియ ప్రారంభించినట్లు ఎంఈవోలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
తాడేపల్లిగూడెం : 99488 53114
తణుకు : 85558 50851
తణుకు గ్రామీణం: 63005 79402
అత్తిలి : 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? శేషమహల్ రోడ్డులో సాయంత్రం ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉండటంతో రాకపోకలకు వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు - **శివరామ్**

✔ చర్యలు చేపడతాం - **ఏసుబాబు, పురపాలక కమిషనర్.**

? జీవితబీమా కార్యాలయం రోడ్డులో డంపర్‌బిన్ నిండుకుని చెత్త రహదారిలోకి వస్తోంది - **జయరాజ్, స్థానికుడు.**

✔ చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మినీ గోకులాల మంజూరు

ఇరగవరం, న్యూస్‌టుడే: పాడిపశువుల సంరక్షణకు మండలానికి 23మినీ గోకులాలు మంజూరైనట్లు మండల పశువైద్యాధికారి శ్రీనివాసరావు బుధవారం చెప్పారు. వీటిలో 14షెడ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. 2 నుంచి 6పశువులు ఉండేలా షెడ్డు నిర్మించుకోవచ్చన్నారు. షెడ్డు నిర్మాణానికి అనుగుణంగా రూ.1.5లక్షల నుంచి రూ.2.5లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. వీటిలో 10 శాతం నిధులు రైతు వాటాగా సమకూర్చుకోవాలన్నారు.

ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి:ఎమ్మెల్యే

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: రాజకీయ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో ఉండి జన సేన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మెట్టఉప్పరగూడెం గ్రామానికి చెందిన బహుజనపేట అంబేడ్కర్ యూత్ సభ్యులు పైబోయిన వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో బుధవారం జనసేనలో చేరారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

సత్తా చాటి బహుమతులు గెలిచి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం కొబ్బరితోట లోని ఈవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జి.భార్గవిదేవి, ఎ.రమణ, జి.యామిని లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేవీవీఎస్ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం కొండయ్య చెరువు సమీపంలోని సంజీవ్‌నగర్‌లోని బ్లోసమ్ ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బి.జయశ్రీ వర్షిణి, బి.హేమశ్రీదేవి, వి.జనార్దన్ లకు పాఠశాల ప్రిన్సిపల్ కె.రాజేశ్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

క్రిస్మస్ వేడుకలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ క్రిస్మస్ వేడుకలను జనరల్ కార్యదర్శి సామ్యేల్‌పాల్ అధ్యక్షతన కొండయ్య చెరువు పెయిత్ చర్చిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు జీజే జ్యోతి ఆనంద్ కుమార్ వాక్యోపదేశం చేశారు. పట్టణ ప్రజలపై దేవుని దీవెనలు మెండుగా ఉండాలని ప్రార్థన చేశారు. క్రిస్మస్ కేకును కోసి వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు, సువార్తకులు, సంఘస్థులు పాల్గొన్నారు.

రాయితీ సిలిండర్ల పట్టివేత

తణుకు, న్యూస్‌టుడే: గృహ వినియోగ రాయితీ గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్సై కె.సీతారాము తెలిపారు. పట్టణంలోని పైడిపర్రు ప్రాంతంలో గవర వెంకటేశ్వరరావు అనే వ్యక్తి తణుకు పరిసర ప్రాంతాలలో గ్యాస్ వినియోగదారుల కార్డుల ద్వారా గ్యాస్ బుక్ చేసి వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం వచ్చింది. దీంతో జిల్లా విజిలెన్స్ ఎస్పీ కె.నాగేశ్వరరావుకు బుధవారం దాడి చేసి అతని వద్ద నుంచి రూ.83,232 విలువగల 33 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేస్తున్నట్లు తెలిపారు.

లయన్స్‌క్లబ్ డైమండ్స్ సేవలు స్ఫూర్తిదాయకం

తాడేపల్లిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్‌క్లబ్ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని రీజియన్ ఛైర్‌పర్సన్ లయన్ సుంకర శ్రీనివాస్ అన్నారు. డైమండ్స్ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు లయన్ కాళ్ల గోపీకృష్ణ అధ్యక్షతన వశిష్ఠ ఎంటర్‌ప్రైజెస్ కార్యాలయంలో పూర్వాధ్యక్షుల హానరింగ్ కార్యక్రమంలో శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్ చెన్నారెడ్డి సతీశ్, జొన్నల సతీష్‌కుమార్, ఆకుల సతీశ్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక మోసాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అత్తిలి జిల్లా సహకార కేంద్రబ్యాంకు మేనేజర్ టి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అత్తిలి మండలం ఉనికిలి సహకార సొసైటీ కార్యాలయంలో నాబార్డు సౌజన్యంతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్థిక కౌన్సిలర్ ఎం.బాలకృష్ణ మాట్లాడుతూ సొసైటీలు అందిస్తున్న పథకాలను రైతులకు వివరించారు. గ్రామ సొసైటీ ఛైర్‌పర్సన్ చేకూరి శ్రీనివాస్, డైరెక్టర్ బాలం మహేశ్, ఆర్థిక కౌన్సిలర్ బాలకృష్ణ, సొసైటీ కార్యదర్శి బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

తణుకు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విజయవాడకు చెందిన డాన్‌బాస్కో నవజీవన బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీతేజ పేర్కొన్నారు. బుధవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

పల్స్ పోలియోకు ఏర్పాట్లు

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలోని రేలంగి, ఇరగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈనెల 21న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల వైద్యాధికారి వీఎల్ క్రాంతిరెడ్డి బుధవారం తెలిపారు. 21 గ్రామాల్లో అయిదేళ్ల వయస్సు కలిగిన 7422మంది చిన్నారులకు పోలియో నివారణకు చుక్కల మందు వేస్తారన్నారు. దీనికి సంబంధించి 66 బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు.

20న దివ్యాంగుల జిల్లా సదస్సు

సవిత్రుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఈ నెల 20న తాడేపల్లిగూడెంలో దివ్యాంగుల జిల్లా సదస్సును ఎస్వీఆర్ సర్కిల్‌లోని నూతన రైతుబజారు ప్రాంగణంలో నిర్వహించనున్నామని తాడేపల్లిగూడెం దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కొత్త వీర్రాజు బుధవారం తెలిపారు.

19న వీరవాసరంలో జాబ్ మేళా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వి.వరలక్ష్మి తెలిపారు. వీరవాసరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే ఈ మేళాలో పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 300కు పైగా ఉద్యోగావకాశాలు కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ అర్హతగా 18 నుంచి 35 వయసు గలవారు అర్హులని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భీమవరం విద్యార్థి సత్తా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అండర్-19 అంతర్ జిల్లాల కరాటే పోటీల్లో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి జి.అనిల్ కుమార్ బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ కె.వి మురళీకృష్ణంరాజు తెలిపారు. తణుకులో ఈ నెల 12, 13 తేదీల్లో పోటీలు జరిగాయన్నారు.

డంపింగ్‌యార్డు కాదు సర్వీసురోడ్డే!

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఎక్కడైనా మున్సిపాలిటీలో ఒక్క డంపింగ్‌యార్డు ఉంటుంది. కానీ పట్టణంలో వార్డుకొకటి ఉంటోంది. వార్డుల్లో ఎత్తిన చెత్తను ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో గుట్టలు గుట్టలుగా పోసేస్తున్నారు. స్థానిక కొండయ్య చెర్వు ప్రాంతంలో ఉన్న రెండవ ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న సర్వీసు రోడ్డు వెంబడి భవన నిర్మాణ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు విచ్చలవిడిగా పడేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతం పరిసరాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికైనా సర్వీసు రోడ్డును ఆక్రమించిన చెత్త కుప్పలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

బీటలు వారి.. ప్రమాదకరంగా మారి

తణుకు, న్యూస్‌టుడే: ఇరగవరం మండలం సూరంపూడిలో సీసీ రహదారి బీటలు వారి ప్రమాదకరంగా మారింది. ఇది ఇరగవరం-తణుకు వెళ్లే ప్రధాన రహదారికి మార్గం కావడంతో నిత్యం ఆ గ్రామస్థులు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ద్విచక్రవాహనాలు గాడిలో పడి ప్రమాదాల బారిపడుతున్నామని, రాత్రి సమయాల్లో మరింత ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ సంబంధిత పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తున్నామని జనసేన నాయకుడు బొలిశెట్టి రాజేశ్ అన్నారు. ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో బుధవారం జనసేన మండల నాయకులతో కలిసి 23 మందికి రూ.13 లక్షలు విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, పుల్లా బాబి, కిలపర్తి వెంకట్రావు, నాయకులు చాపల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న జనసేన నాయకులు

ఆఖరి మజిలీలోనూ నీతోనే

ఆరుగొలను(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: వారిద్దరూ ఒకరికి ఒకరై బతికారు. కష్టసుఖాలను పంచుకుంటూ సంసార సాగరాన్ని అలవోకగా ఈదారు. మలి వయసులోనూ కలిసున్నారు. ఇక లోకాన్ని విడిచి వెళ్లే సమయంలోనూ ఆ బంధాన్ని వీడలేదు. భర్త మరణించిన తర్వాతి రోజే భార్య తనువు చాలించి ఆయన వెంట నడిచారు. మండలంలోని ఆరుగొలనులో మలకా అబద్ధం(75) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందగా.. ఈ విషాద ఘటనను జీర్ణించుకోలేని అతని భార్య మలకా లక్ష్మి(65) బుధవారం సాయంత్రం మృతి చెందారు. మరణంలోనూ కలిసే ఉండటమంటే ఇదేనేమో!

మృతి చెందిన భార్యభర్తలు (పాతచిత్రం)

పింఛను.. విశ్రాంత ఉద్యోగుల హక్కు

తాడేపల్లిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: పెన్షనర్ హక్కుల పోరాట యోధుడు డి.యస్.నకారా చిరస్మరణీయుడని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంపరాల నారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెన్షనర్లకు అనుకూలంగా 1982 డిసెంబరు 17వ తేదీన వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరీ అధికారి దత్తతేశ్వరరావు, ఎమ్మార్వో సునీల్ కుమార్, ఎంపిడివో చంద్రశేఖర్, అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, సెక్రటరీ మూర్తి, కోశాధికారి ముస్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నారాయణమూర్తి

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రమాదకరం.. **తాడేపల్లిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే**: బీమారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వందశాతం పెంచడం దేశ ఆర్థిక వ్యవస్థకు, బీమా రంగానికి అత్యంత ప్రమాదకరమని ఎల్ఐసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గరికపాటి బాపయ్యశర్మ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎల్.ఐ.సి. కార్యాలయం ఆవరణలో జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పింఛను ప్రభుత్వ కానుక కాదని, విశ్రాంత ఉద్యోగుల హక్కని చెప్పారు.

తణుకు, న్యూస్‌టుడే: పెన్షనర్స్ జాతీయ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఓరియంటల్ కార్యాలయం ఎదుట జనరల్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు యూనివర్సల్ పింఛన్ స్కీం అమలు చేయాలని, ఫ్యామిలీ పింఛన్ 15 శాతం నుంచి 30 శాతానికి పెంచాలని, ఉద్యోగులకు వేతన సవరణలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.

గాంధీ పేరు తొలగింపు తగదు

తణుకు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైయస్.షర్మిల జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు దిర్శిపో రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును భాజపా మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నరేంద్ర కూడలి నుంచి కోర్టు సమీపంలోని గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు పాతపాటి హరికుమార్ రాజు, పి.రామకృష్ణంరాజు, శాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

బంగారం చోరీపై కేసు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని కుంచనపల్లి వాసవీ టౌన్‌షిప్‌లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దంపతులు వెలివెల లీలారాణి, రాంబాబు నల్లజర్ల మండలం పోతవరంలో కోకోతోట కౌలుకు సాగు చేస్తున్నారు. ఈ నెల 8న తోటలో పనుల నిమిత్తం వెళ్లారు. అనంతరం ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు పగలగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా.. బీరువాలోని 10 గ్రాముల బంగారం, కొంత వెండి కనిపించలేదు. చోరీ అయినట్లు గుర్తించి.. తాడేపల్లిగూడెం గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జేవీఎన్ ప్రసాద్ తెలిపారు.

బాల్ పట్టి పతకాలు కొల్లగొట్టి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: వారిద్దరిది సాధారణ కుటుంబం. స్థానిక కోడె వెంకట్రావు మెమోరియల్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటూ బాస్కెట్‌బాల్‌పై ఆసక్తి పెంచుకున్నారు. అటు చదువులోనూ ఇటు ఆటలోనూ రాణిస్తూ సత్తా చాటుతున్నారు. అండర్- 14 అండర్- 17 రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి అందరి మన్ననలు పొందుతున్నారు.

జాతీయ స్థాయిలో పాల్గొనాలని

నా తండ్రి నా చిన్నతనంలోనే చనిపోయారు. అమ్మ కూలి పనులు చేసుకుంటూ నన్ను చదివిస్తున్నాఉ. బాస్కెట్‌బాల్‌పై ఆసక్తితో రోజూ సాధన చేస్తున్నా. ప్రధానోపాధ్యాయుడు మమ్మల్ని బాగా ప్రోత్సహిస్తున్నారు. గత నెలలో నూజివీడులో జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించా. భవిష్యత్తులో జాతీయ స్థాయికి ఎంపికవ్వాలన్నదే నా ఆశయం. **-వై. మనోజ్‌నిఖిల్**

సైన్యంలో చేరాలని.. నాన్న లేరు. అమ్మ పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేస్తూ నన్ను చదివిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు నాగేంద్రబాబు గారి శిక్షణలో బాస్కెట్‌బాల్‌లో మెలకువలు నేర్చుకున్నా. అండర్ 14, అండర్-17 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటాను. ఇటీవల చిత్తూరులో జరిగిన పోటీల్లో పాల్గొన్నా. బాస్కెట్ బాల్ ఆడుతూ, పెద్దయ్యాక ఆర్మీలో చేరాలని అనుకుంటున్నా. **- టి.జయరాజు**

సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ పోటీలకు తణుకు విద్యార్థినులు

తణుకు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో శ్రీ చిట్టూరి సుబ్బారావు అండ్ సత్యఉషారాణి బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ (ఉమెన్) కమ్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్ ట్రైల్స్ ఎంపికలు బుధవారంతో ముగిసినట్లు ఆ కళాశాల ప్రధానాధ్యాపకురాలు యు.సుందరీబాయ్ తెలిపారు. పోటీల్లో స్థానిక మహిళా కళాశాల విద్యార్థినులు బ్యాడ్మింటన్ టీమ్ విభాగంలో బి.రేణుశ్రీ, ఎం.మౌనిక, బి.రేవతి, కె.ప్రమీల, ఎం.కీర్తనలు ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. వీరంతా జనవరి 3 నుంచి 6 వరకు విజయవాడలోని డా ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లో జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

విజేతలను అభినందిస్తున్న ఉషారాణి

పచ్చదనం పెంపుతో ఆరోగ్యం

గణపవరం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విరివిగా మొక్కలు నాటి, పచ్చదనం పెంపొందించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని లయన్ కాకరాల వేణుబాబు అన్నారు. సరిపల్లె ప్రాథమిక పాఠశాల-1 ప్రాంగణంలో గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన బుధవారం కొబ్బరి, మామిడి మొక్కలు నాటారు.

ఎన్టీఆర్ వైద్య సేవలపై ఆరా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను డీఎంహెచ్‌వో జి.గీతాబాయి బుధవారం తనిఖీ చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై ఆయా ఆసుపత్రుల్లోని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయకర్త కీర్తి పాల్గొన్నారు.

రాష్ట్రీయ దారి.. అధ్వానంగా మారి!

గణపవరం మండలం పిప్పర నుంచి భీమవరానికెళ్లే రాష్ట్రీయ రహదారిపై గోతులు బావులను తలపిస్తున్నాయి. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే రోడ్డు అధ్వానంగా మారింది. ప్రయాణికులు, చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్వహణ బాధ్యత గుత్తేదారునిదేనని.. వారం రోజుల్లో మరమ్మతులు చేయిస్తామని తాడేపల్లిగూడెం ర.భ.శా. ఏఈ రవిబాబు తెలిపారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

(c) eenadu

విన్యాసం.. బాల్యానిదే ఆ యోగం

శ్రద్ధగా నేర్చుకుంటే ఎంతటి కఠిన ఆసనాలనైనా చిన్నారులు సులువుగా ప్రదర్శిస్తారనేందుకు ఈ చిత్రం ఓ నిదర్శనం. కడప నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాల బుధవారం ఇందుకు వేదికైంది. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో భాగంగా చిన్నారులు బృందంగా యోగా విన్యాసాలు ప్రదర్శించి శెభాష్ అనిపించారు. - న్యూస్‌టుడే, కడప విద్య

ప్రయాగ్‌రాజ్‌కు ప్రత్యేక రైలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నదీ తీరాన నిర్వహించనున్న మాఘ మేళాకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి నుంచి ప్రయాగ్‌రాజ్‌కు కడప మీదుగా(వన్ వే) ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఈ నెల 20న రైలు(నంబరు 07298) తిరుపతిలో ఉదయం 8.15 గంటలకు బయలుదేరి రాజంపేటకు 9.35, కడప 10.25, ఎర్రగుంట్లకు 11 గంటలకు చేరుకుంటుంది. గుత్తి, గుంతకల్లు, రాయచూరు, వికారాబాద్, సికింద్రాబాద్, నాగ్‌పూర్, భోపాల్, ఝాన్సీ మీదుగా ప్రయాగ్‌రాజ్‌కు ఆదివారం అర్ధరాత్రి 12.30కు చేరుకుంటుందని వివరించారు.

తొలి తెలుగుకు మళ్లీ వెలుగు!

శాసనం వెలుగు చూసిన కలమల్లలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం

ఇవీ విశేషాలు

- రేనాటి చోళరాజు ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు ఈ శాసనం వేయించారు.
- ఆలయానికి భూదానం చేసిన వివరాలు తెలుపుతూ ప్రాంగణంలోని స్తంభంపై చెక్కారు.
- సిరంగండ అనే రాజుని ఉపయోగించారు.
- 5 అడుగుల ఎత్తులోవున్న విరిగిపోవడంతో ప్రస్తుతం నాలుగు అడుగులే మిగిలింది.
- శాసనంలో మొత్తం 11 పంక్తులుండగా.. విరిగిన ఒక్క అడుగు ఇరు అంగుళాల్లో లిఖించిన ఏడు పంక్తులు కనుమరుగయ్యాయి.
- బ్రాహ్మీ లిపి నుంచి తెలుగు లిపి ఎలా పరిణామం చెందిందో ఈ శాసనం ద్వారా తెలుస్తోంది.
- వారు అనే బహువచన పద వాడకం ఇందులో కనిపిస్తోంది.
- ధర్మశాస్త్రం ఉల్లంఘించే వారికి శిక్షల ప్రస్తావన కూడా ఉంది.

ఈనాడు, కడప: క్రీస్తుశకం 575లో రేనాటి చోళ సామ్రాజ్యాన్ని పాలించిన రాజులు ఆరు శాసనాలు వేయించారు. ఎర్రగుంట్ల మండలం కలమల్లలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ఇవి వెలుగు చూశాయి. తెలుగులో వేయించిన తొలి శాసనాలుగా ఇవి గుర్తింపు పొందాయి. 2012లో తిరుపతిలో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనాన్ని ప్రామాణ్యంలోకి తెచ్చేందుకు నిర్వాహకులు ప్రయత్నించారు. చెన్నైలోని ప్రసిద్ధ ఎగ్మోర్ మ్యూజియం, లండన్ మ్యూజియంలో గాలించినా ఫలితం లేకపోయింది. ఆ తర్వాత పదేళ్లకు 2022 జనవరిలో కలమల్ల గ్రామంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలోనే ఈ రాతి శాసనం లభ్యమైంది. తాజాగా ఈ శాసన ప్రతిరూపాన్ని ఆవిష్కరించేందుకు మనంగా సన్నాహాలు సాగుతున్నాయి.

రాజకీయ డీలిమిటేషన్

వార్డుల పునర్విభజనపై నేతల దృష్టి



కడప నగరపాలక, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీకి సిద్ధమవుతున్నట్లు ఎన్నికల కమిషన్ పుర, నగరపాలక అధికారులకు ఇప్పటికే సంకేతాలు పంపింది. దీంతో స్థానిక సమరానికి అన్ని రాజకీయ పార్టీల్లో సన్నాహాలు మొదలయ్యాయి. అందులో పుర, నగరపాలక సంస్థల్లో వార్డుల పునర్విభజనపై వివిధ పార్టీల నాయకులు దృష్టి పెట్టారు. తమకు పట్టు ఉన్న ప్రాంతాలను నిలుపుకొనేలా ప్రతిపాదనలు రూపొందించుకున్నారు. ఆ దిశగా పునర్విభజన చేపట్టాలని పలువురు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ విషయంలో పట్టు నిలుపుకొనేందుకు ఢీ అంటే ఢీ అంటున్నారు. త్వరలో పునర్విభజన ప్రక్రియ ఓ కొలిక్కి రానున్న నేపథ్యంలో ఏ ప్రాంతం ఏ వార్డులోకి వస్తుంది.. తద్వారా ఏ నాయకుడికి రాజకీయ లబ్ధి చేకూరనుంది.. ఎవరు నష్టపోతారు అనే అంశాలపై సర్వత్రా చర్చలు సాగుతున్నాయి.

మారనున్న రూపురేఖలు

2011 జన గణన ప్రకారం కడప కార్పొరేషన్ జనాభా 3,44,893. కొవిడ్ కారణంగా 2021లో జన గణన చేపట్టలేదు. ఈ నేపథ్యంలో ఏటా 2.75 శాతం పెరుగుదల ఉన్నట్టు పుర, నగరపాలక సంస్థల పరిధిలోని జనాభాను లెక్కిస్తున్నారు. ఈ మేరకు కడప నగరపాలిక జనాభా దాదాపు 4.90 లక్షలకు చేరనుంది. నిబంధనల ప్రకారం నగర పాలక సంస్థల్లో నాలుగు లక్షల జనాభా వరకు 50 డివిజన్లు ఏర్పాటు చేస్తారు. అంతకు మించితే ప్రతి 25 వేల మందికి కనీసం ఒక డివిజన్‌ను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఆ మేరకు కడపలో అదనంగా ఏడు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అదే సమయంలో అందుకు విరుద్ధంగా నగరంలో 10 నుంచి 12 వరకు పెరుగుతాయని కీలక నాయకులు విశ్లేషించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో ఇప్పటి డివిజన్ల రూపురేఖలు మారనున్నాయి. జిల్లాలోని ప్రొద్దుటూరు, ఇతర పురపాలక సంస్థల్లోనూ వార్డుల సంఖ్య, సరిహద్దులు మారే అవకాశం ఉంది.

కడపలో ఉద్యానానికి ఊపు

ఈనాడు, కడప: ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో జిల్లాకు సంబంధించిన పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఉద్యానరంగం శరవేగంగా అభివృద్ధి సాధిస్తోందని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సీఎంకు నివేదించారు. వృద్ధి రేటులోనూ ప్రగతి గణనీయంగా కనిపిస్తోందని వివరించారు. అరటి, చీనీ, ఉల్లి, పసుపు, దానిమ్మతో పాటు పూల సాగు విస్తీర్ణం బాగా పెరిగినట్లు తెలిపారు. జిల్లాలో పండించిన చామంతి పువ్వులను బెంగళూరు, చెన్నై నగరాలకు రైతులు ఎగుమతి చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నట్లు వివరించారు. ఉద్యాన హబ్‌గా జిల్లాను అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలను తెలిపారు.

- తొండూరు మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల పూర్తికి సాస్కీ కింద నిధులు కేటాయించనున్నట్లు సీఎం ఆదేశించారు.
- పూర్వోదయ కింద ఉద్యాన రంగం అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.
- గుండమళ్ల సాగును ప్రోత్సహించడం ద్వారా మరింత జీవీఏ సాధించవచ్చనే నిర్ణయానికి వచ్చారు.
- ప్రధాన పనితీరు సూచికల(కేపీఐ) ఆధారంగా జిల్లా 81-82 స్కోర్ల మధ్య నిలిచినట్లు ప్రకటించారు.

కాయలమ్మిన చోటే కట్టెలమ్ముతున్నారు

మామిడి పంటకు ప్రసిద్ధి రైల్వేకోడూరు. నియోజకవర్గ పరిధిలో సుమారు ఆరు వేల ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. గత నాలుగేళ్లుగా నష్టాలనే చవిచూస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు నెలకొన్న పరిస్థితులు వారిని మరింత కలవరపాటుకు గురిచేశాయి. దిగుబడిని ధరలు వారిని నష్టాల్లోకి నెట్టాయి. దీంతో కొందరు రైతులు తోటలు తొలగింపునకు పూనుకున్నారు. రైల్వేకోడూరు మండలం బొజ్జావారిపల్లె వద్ద ధర్మయ్య అనే రైతు తన రెండెకరాల్లోని 150 చెట్లను బుధవారం కొట్టేయించారు. కట్టెలుగా మార్చి విక్రయించేందుకు పట్టణాలకు తరలించారు. ధర్మయ్య వలే అనేక మంది రైతులు మామిడి తోటలను కొట్టేసి ఇతర పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. - రైల్వేకోడూరు, న్యూస్‌టుడే

ప్రమాదం పక్కనే ప్రయాణం

హుబ్లీ-కృష్ణపట్నం జాతీయ రహదారిపై చాపాడు మండలం రాజకొట్టాలు సమీపంలో సర్వీసు రోడ్డు పక్కన ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ బావి గతంలో రహదారికి దూరంగా ఉండేది. విస్తరణతో చేరువైపోయింది. వాహనం అదుపు తప్పితే అందులోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. అయినా జాతీయ రహదారి అధికారులు కనీసం హెచ్చరిక సూచిక ఏర్పాటు చేయకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు. - న్యూస్‌టుడే, మైదుకూరు

ఆ ఆలయం.. క్రీస్తు సిలువ మార్గం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డులోని సెయింట్ మేరీస్ చర్చికి అందమైన ప్రార్థనా మందిరంగా పేరు. ఆలయ ఆవరణలో క్రీస్తు బోధనలు, సిలువ మార్గాన్ని తెలిపేలా ఏర్పాటు చేసిన 14 స్తంభాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. విశ్వాసులు స్మరణ ఖర్చుతో వీటిని ఏర్పాటు చేయించారు. కేరళలో రూపొందించిన శిల్పాలను తెచ్చి నెలకొల్పారు. ఏసు ప్రభువు మరణ తీర్పు పొందుటతో ఒకటో స్తంభం మొదలవుతుంది.. ఏసు నాథుని శరీరాన్ని సమాధిలో భద్రపరుచుటతో 14వ స్తంభం ముగుస్తుంది. ఒక్కో స్తంభం ఒక్కో ఘట్టాన్ని వివరిస్తుంటుంది. ఇవి జీవన మార్గాలను తెలుపుతాయని ఫాదర్ శ్యామ్‌సన్ అన్నారు. క్రైస్తవ సోదరుల అతిపెద్ద పండగ క్రిస్మస్‌కు ఈ ప్రార్థనా మందిరం సిద్ధమవుతోంది.

నగుబాటలో నాలుగో సింహం

క్షేత్రంలో గాడితప్పుతున్న పోలీసింగ్

ఈనాడు, కడప: శాంతిభద్రతల పరిరక్షణలో పటిష్ఠ పోలీసింగ్ ఎంతో కీలకం. పర్యవేక్షించాల్సిన వారే క్షేత్రస్థాయిలో కొన్ని చోట్ల గాడి తప్పుతున్నారు. ప్రజల ఆశలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైకాపా హయాంలో అంటుకున్న దురలవాట్లను కొందరు ఇంకా విడనాడటం లేదు. న్యాయం కోసం స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారులను బెదిరిస్తున్నారు. బాధితుల మాట పెడచెవిన పెడుతూ కేసుల నమోదుకు నిరాకరిస్తున్నారు. కొందరైతే తిరిగి వారి పైనే ఎదురుదాడికి దిగుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకుల సిఫార్సులుంటేనే కేసులుంటున్నాయి. ఈ తరహా వ్యవహార శైలి మొత్తం పోలీసు శాఖకే చెడ్డపేరు తెచ్చిపెడుతోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇటీవల భారీ ఎత్తున బదిలీ చేసినప్పటికీ.. ఇంకా కొందరు ఆ స్థానాల్లో అంటి పెట్టుకుని ఉండిపోయారు. పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది.

- రాజంపేటలో ఓ వ్యాపారి బొమ్మల ప్రదర్శన ఏర్పాటు చేయగా అక్కడికి సీఐ ఒకరు వచ్చారు. రూ.15 వేల విలువైన రెండు వస్తువులు డబ్బు చెల్లించకుండా తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై హోంమంత్రి వంగలపూడి అనితకు వ్యాపారి ఫిర్యాదు చేశారు. దీంతో అదే రోజు సాయంత్రానికి సదరు సీఐ ఆ వ్యాపారి వద్దకు వచ్చి నగదు చెల్లించారు.
- రాజంపేట పరిసరాల్లోని మరో సీఐ వైకాపాకు చెందిన వ్యక్తి కళాశాలలో రాత్రికి రాత్రే బస చేస్తున్నారు. ఓ కానిస్టేబుల్ అండతో సదరు కళాశాలలో అతిథి గృహాన్ని సొంత ఇంటిలా వినియోగించుకుంటున్నారు.
- ప్రొద్దుటూరు పట్టణంలో భూములు అమ్ముకొని పెట్టిన అక్రమార్కులకు సీకేదిన్నె పోలీసులు కొందరు అండగా నిలిచారు. బాధితుడు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోర్టు ఆదేశాలతో ఆదేశించినా కదల్లేదు. అక్రమార్కులకు అవసరమైన సమయమిచ్చి వివిధ మార్గాల్లో రక్షణ పొందే అవకాశం కల్పించారు. నిందితుల్లో ఒకరు వైకాపాకు చెందిన కీలక నేత సోదరుడు కావడం గమనార్హం.
- రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో ఇసుక అక్రమ రవాణాకు కొందరు పోలీసులే సహకరిస్తున్నారు. టిప్పర్లను సరిహద్దులు దాటించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కేసులు నమోదు చేయడమా.. నిలిపివేయడమా అనేది ఇక్కడ రాజకీయ నేతల కనుసన్నల్లోనే సాగుతోంది.

స్త్రీశక్తి @ 1,22,20,778

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకం అమలు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని ఆగస్టు 15 నుంచి కల్పించింది. ఈ పథకాన్ని జిల్లాలోని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారు. బంధుమిత్రుల ఇళ్లు ఊళ్లు చుట్టేస్తున్నారు. ఆలయాలు సందర్శిస్తున్నారు. గడిచిన నాలుగు మాసాల్లో మొత్తం 1,22,20,778 మంది ప్రయాణించడం ఇందుకు నిదర్శనం. ఈ విషయమై ఆర్టీసీ ఆర్ఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. స్త్రీశక్తి పథకం విజయవంతంగా అమలవుతోందన్నారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. మహిళలు ప్రయాణించేందుకు అవసరమైన బస్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

నెల	మహిళా ప్రయాణికులు
ఆగస్టు 15 - 31	13,04,715
సెప్టెంబరు	29,58,177
అక్టోబరు	30,66,709
నవంబరు	32,72,923
డిసెంబరు 15 వరకు	16,18,254

కాలరెగరేసిన కడప విద్యార్థులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థ(డిస్కం) పరిధిలో బుధవారం పలు విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వారి పరిధిలోని విద్యుత్తు ఎస్ఈ కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా నుంచి క్విజ్, వక్తృత్వ విభాగంలో ఇతరుల కంటే ముందు వరుసలో నిలిచారు. మన జిల్లా నుంచి వక్తృత్వ పోటీల్లో బీవీ.యశస్విని(వనిపెంట ఎంజేపీఏపీ బీసీడబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాల) పాల్గొని ఆంగ్లంలో ఉపన్యసించారు. క్విజ్ విభాగంలోని బృందంలో జీవీవీ.నాగిరెడ్డి, ఇ.నాగరిషిత(ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), వై.ప్రణీత్‌రెడ్డి(ఎస్పీసీఎస్ ఎంపీఎల్ హైస్కూల్, ప్రొద్దుటూరు), వి.వైష్ణవి(వైవీఎస్ ఎంపీఎల్ స్కూల్, ప్రొద్దుటూరు) ఉన్నారు. ప్రతిభ చూపిన వీరిని జిల్లా ఎస్ఈ రమణ, కడప పరిధి ఈఈ హరిసేవ్యా నాయక్ తదితరులు అభినందించారు.

జిల్లా నుంచి క్విజ్ పోటీలకు హాజరైన నలుగురు విద్యార్థుల బృందం

వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న యశస్విని

యువతా.. అందుకుంటే మీదే భవిత!

- నిరుద్యోగులకు 20న జాబ్ మేళా ఏర్పాటు
- స్వయం సహాయక కుటుంబ సభ్యులు అర్హులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. చదువుకుని ఉద్యోగవకాశాల్లేక ఇంటి పట్టునే ఉంటున్న వారికి ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో ఇప్పటికే సర్వే చేయించింది. సదరు స్వయం సహాయక సంఘాల్లోని కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించేందుకు కడప నగరంలోని గాంధీ నగర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 20న జాబ్‌మేళా నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు పురపాలకల్లోని స్వయం సహాయక సంఘాలకు చెందిన 6,997 మంది కుటుంబ సభ్యులు ఈ జాబ్ మేళాకు తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

● మొత్తం 17 సంస్థలు: జాబ్‌మేళాను కడప నగరం రైల్వే స్టేషన్ రోడ్డులో అటల్ బిహారీ వాజ్‌పేయి కూడలి పక్కనున్న గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. 20వ తేదీ ఉదయం 10 గంటలకు నిరుద్యోగులు తమ విద్యార్హత పత్రాలతో హాజరుకావాల్సి ఉంటుంది. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఎంటెక్, పీజీ విద్యనభ్యసించి 18 నుంచి 35 సంవత్సరాల వయస్సున్న వారు అర్హులు. మేళాలో పలు విభాగాలకు చెందిన సుమారు 17 సంస్థలు పాల్గొంటాయి. ఈ విషయమై మెప్మా పీడీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పురపాలక	యువకులు	యువతులు	మొత్తం
బద్వేలు	595	221	816
జమ్మలమడుగు	335	125	460
కడప	1996	586	2582
కమలాపురం	144	46	190
మైదుకూరు	504	147	651
ప్రొద్దుటూరు	1071	293	1364
పులివెందుల	355	108	463
ఎర్రగుంట్ల	353	118	471
మొత్తం	5,353	1,644	6,997

ఆ: ఆర్టీసీ.. ఇ: ఇంటికే వస్తువులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలను ఈ నెల 20 నుంచి జనవరి 19 వరకు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రాంతీయ అధికారి గోపాల్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలోని కడప, బద్వేలు, జమ్మలమడుగు, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, రాజంపేట, రాయచోటి పట్టణాల్లో కార్గో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 పట్టణాలకు డోర్ డెలివరీ చేయనున్నట్లు తెలిపారు. బుకింగ్ చేసిన ప్రతి ఒక్క వస్తువుకు బీమా సౌకర్యముందన్నారు. పూర్తి వివరాలకు 9959223209 నంబరులో సంప్రదించాలని కోరారు.

కలగానే లాహిరి లాహిరి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట సాంస్కృతిక వైభవం, చారిత్రక ప్రాభవం, ప్రకృతి రమణీయ అందాలు.. అద్వితీయమైన వారసత్వ సంపదకు నెలవు. రామయ్య క్షేత్రం రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తోంది. చుట్టూ ఎత్తయిన కొండలు.. నింగిని తాకే గిరులు.. మధురానుభూతి పంచుతుంటాయి. ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతున్న పుణ్య క్షేత్రంలో పర్యాటకాభివృద్ధి పడకేసింది. ఏకశిలానగరి తటాకంలో జల షికారు కోసం దశాబ్దం కిందట శ్రీకారం చుట్టినా.. నేటికీ కలగానే మిగిలింది.

బోట్లు తెచ్చి.. ఆపై తూచ్ అని

ఒంటిమిట్టలో 194.81 ఎకరాల్లో చెరువు విస్తరించి ఉంది. ఈ జల వనరు ద్వారా 1,014.25 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. రామయ్య దర్శనం కోసం వస్తున్న వారికి ఆహ్లాదకర అనుభూతి కల్పించాలనే ఉద్దేశంతో చెరువులో జల షికారు కోసం 2016లో ఏర్పాట్లు చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ) పర్యవేక్షణలో డీలక్స్, స్పీడ్ బోట్‌లను తెప్పించారు. టికెట్ విక్రయ కేంద్రం, పడవ వద్దకు చేరుకునేందుకు వీలుగా తాపలను నిర్మించారు. దీంతో రాములోరి క్షేత్రానికి విచ్చేసే సందర్శకులు ఎంతగానో మురిసిపోయారు. ఆ తర్వాత ఏపీటీడీసీ అధికారులు నిర్వహణకు వెనక్కి తగ్గారు. పడవలను వెనక్కి తీసుకెళ్లారు. టికెట్ విక్రయ గదిని మూసివేశారు. బోటింగ్‌తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని, చిరు వ్యాపారాలు విస్తరిస్తాయని ఆశించిన వారికి నిరాశ మిగిల్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకొని చెరువులో బోటింగ్‌కు అనుమతి ఇవ్వడంతో పాటు సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.



నిండుకుండను తలపిస్తున్న ఒంటిమిట్ట చెరువు.. (అంతర్ చిత్రంలో) మూతపడిన టికెట్ల విక్రయ కేంద్రం

మైదుకూరు - రాజకోట రోడ్డుకు వేసిన తారురోడ్డు

రహదారులకు నాబార్డ్ నిధులు

మైదుకూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేసింది. ర.భ. పరిధిలోని వాటితో పాటు పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తోంది. తాజాగా నాబార్డ్-30 కింద రూ. 3.66 కోట్లతో రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. చాపాడు మండలం రాజకొట్టాలు రోడ్డును రూ. 48.27 లక్షలతో అభివృద్ధి చేసింది. దువ్వూరు మండలంలో చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారి నుంచి ఐ.బయనపల్లె రహదారి పనులను రూ. 59.07 లక్షలతో త్వరలో చేపట్టనుంది. చిత్తూరు- కర్నూలు రహదారి నుంచి రామాపురం మీదుగా చల్లబసాయపల్లె వరకు రూ. 259 లక్షలతో చేపట్టనున్న పనులకు టెండరు ప్రక్రియ పూర్తి చేసింది. ఈ పనులు సకాలంలో చేపడితే గ్రామీణ రహదారులు కళకళలాడనున్నాయి.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి



ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

ర్యాలీలో పాల్గొన్న తెదేపా శ్రేణులు.. దంతులూరి కృష్ణ అనుచరుడు చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, చిత్రంలో పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

జగన్ కడప బిడ్డ కాదు... కన్నడ బిడ్డ

● తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

వేంపల్లె, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కడప బిడ్డ కాదని.. ఆయన కన్నడ బిడ్డ అని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఇక్కడే ఉంటారు... అధికారంపోతే బెంగళూరు వెళ్తారు.. అందుకే ఆయనకు అందరూ కన్నడ బిడ్డ అని పేరుపెట్టి పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. వేంపల్లెలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడు దంతులూరి కృష్ణ అనుచరుడు దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి, వైకాపాకు చెందిన చిన్నతాజ్ క్యాట్ గౌస్‌తో పాటు 200 కుటుంబాలు తెదేపాలో చేరిన సందర్భంగా ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నన్ని రోజులు జగన్ రాష్ట్రంలో డబ్బులు సంపాదించుకుని అధికారం పోయాక బెంగళూరుకు వెళ్లి అక్కడ పెట్టుబడులు పెడుతున్నారని విమర్శించారు. జగన్ అయిదేళ్లు సీఎంగా ఉన్నా పులివెందుల నియోజకవర్గాన్ని ఏ రంగంలోనూ అభివృద్ధి దిశగా తీసుకెళ్లలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పులివెందుల నియోజకవర్గంలో నిలిచిపోయిన కాలేటి వాగును పూర్తి చేయించేందుకు నియోజకవర్గ బాధ్యుడు బీటెక్ రవి చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. మాజీ సీఎం సొంత ఇలాకాలోని వేంపల్లెలో జరిగిన ఈ సభకు వచ్చిన జనాన్ని చూస్తుంటే జగన్ గుండెల్లో దడ మొదలై ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలవాలంటే త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో అన్నింటా గెలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షుడు పార్థసారథి రెడ్డి, తెదేపా పరిశీలకుడు రఘునాథరెడ్డి, మండల తెదేపా కన్వీనర్ రామమునిరెడ్డి, తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ జోగిరెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి పాల్గొన్నారు.

కొలువుల వేళ.. కొత్త పుస్తకాలేవీ!

● మూడేళ్లుగా కొనుగోళ్లు లేక ఆగిన సరఫరా

● ఉమ్మడి కడప జిల్లాలో గ్రంథాలయాల దుస్థితి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలు ప్రాభవాన్ని కోల్పోతున్నాయి. పుస్తకం చదివితే మనిషి నడవడికలో పరివర్తన వస్తోంది. జీవితంలో కష్టాలు ఎదుర్కొని విజయం సాధించినా పరాజయం పొందినా పాఠాలే. మాతృ భాషా పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. విలువైన అక్షర జ్ఞాన సంపద ఉన్న లైబ్రరీలు ఆధునికీకరణ వైపు వడివడిగా అడుగులు పడటం లేదు. ఆధునిక యుగంలోనూ డిజిటలీకరణ ప్రకియ ముందుకు సాగలేదు.

★ ఉమ్మడి కడప జిల్లాలో 62 గ్రంథాలయాలు ఉన్నాయి. అందులో శ్రేణి-1లో కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, గ్రేడ్-2లో పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం, రాయచోటి, బద్వేలు, పోరుమామిళ్లలో ఉన్నాయి. గ్రేడ్-3 విభాగంలో 53 చోట్ల సేవలందిస్తున్నాయి. పుస్తక నిక్షిప్త కేంద్రాలు 91 చోట్ల ఉన్నాయి. సొంత భవనాలు 24 ఉండగా అద్దె మినహాయింపు 21, ప్రైవేట్, బాడుగ గదుల్లో 17 నడుస్తున్నాయి. అన్నీ హోదాల్లో కలిపి రెగ్యులర్ పోస్టులు 112 ఉన్నాయి. అందులో రెగ్యులర్ 46 మంది, పొరుగు సేవలు, ఒప్పంద విధానంలో 22 మంది ఉన్నారు. మరో 44 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భర్తీ చేయడంలో తాత్సారం చేస్తున్నారు. గ్రంథాలయాల్లో 53,102 మంది పాఠకులు సభ్యత్వం పొందారు.

కొత్తమాధవరంలో పాత పుస్తకాలు

పాత వాటితోనే సర్దుబాటు

వివిధ రకాల పుస్తకాలు 7,07,867 అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పాతవే ఎక్కువ. వీటితోనే సర్దుకోవాలని సిబ్బంది నోట వినిపిస్తోంది. జిల్లాలో 2025-26లో గత నెల వరకు పుస్తకాలను 34,236 మంది సభ్యత్వం పొందిన వారు తీసుకెళ్లారు. పాఠకులు 92,244 మంది వచ్చారు. మారుతున్న కాలానుగుణంగా మార్పులు చెందాలి. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక వైపు అడుగులు వేయాలనే మాట మరిచారు. డిజిటలీకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. అద్దె భవనాలు ఉన్న చోట అసౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి.

ఇప్పటికీ అద్దె భవనాల్లోనే..

ఆధునిక యుగంలో గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. కనీస వసతుల కల్పన మాట పక్కన పెడితే కొలువుల వేళ కొత్త పుస్తకాలు అందుబాటులో లేవు. నూతన పుస్తకాలు, వార, మాస పత్రికల కొనుగోలు చేయడానికి సరిపడా నిధుల్లేవు. కొన్నిచోట్ల దాతల సహకారంతో నెట్టుకొస్తున్నారు. మూడేళ్లుగా కొత్తవి తెప్పించి సరఫరా చేయలేదు. మండల కేంద్రమైన ఒంటిమిట్టలో కొన్నేళ్లుగా అద్దె భవనంలోనే నడుస్తోంది. సొంత గూడు నిర్మించాలనే ఆలోచన చేయడం లేదు. ఏటా వారోత్సవాల వేళ హడావిడి చేసే అధికారులు ఆనక ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని సభ్యులు, పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏసీబీ డీఎస్పీ బాధ్యతల స్వీకరణ నేడు

సీతారామారావు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీఎస్పీగా జి.సీతారామారావు గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈయన స్వస్థలం అనంతపురం జిల్లా తాడిపత్రి. 1995వ బ్యాచ్ ఎస్సైగా కర్నూలులో పని చేశారు. అప్పట్లోనే ఏసీబీలో ఎస్సైగా పని చేశారు. సీఐగా ఉద్యోగోన్నతి పొంది 2013-17 వరకు ఏసీబీ సీఐగా పని చేశారు. 2011-12లో ఎన్నికల సమయంలో పులివెందులలో సీఐగా ఆరుమాసాలు పని చేసిన అనుభవముంది. సీఐడీలో కూడా పని చేశారు. 2020లో డీఎస్పీగా ఉద్యోగోన్నతి లభించింది. కర్నూలు కౌంటర్ ఇంటెలిజెన్స్‌లో డీఎస్పీగా పని చేశారు. శ్రీకాకుళం డీఎస్పీగా పని చేసే సమయంలో కూటమి ప్రభుత్వం తిరుమల కల్తీ నెయ్యిపై నియమించిన సిట్‌లో ఈయన డీఎస్పీగా ఉన్నారు. నీతినిజాయితీకి మారుపేరు. తిరుమల కల్తీ నెయ్యికి సంబంధించి పలు విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. అవినీతికి పాల్పడితే సొంత కుటుంబ సభ్యులనైనా ఉపేక్షించరు. గతంలో డీఎస్పీ కుటుంబ సభ్యులపై కూడా ఏసీబీ దాడులు చేసిన ఘనత ఈయనకు దక్కింది.

ఆధార్ ప్రత్యేక క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : జిల్లాలో నిర్వహిస్తున్న ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం అధికారి మైథిలీ పేర్కొన్నారు. ఆధార్ స్పెషల్ క్యాంపులు ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు (21వ తేదీ మినహా) కేటాయించిన వార్డు, గ్రామ సచివాలయాల్లో జరుగుతాయన్నారు. 5 నుంచి 7 ఏళ్ల లోపు వయసు గల చిన్న పిల్లలకు, 15 నుంచి 17 ఏళ్ల వయసు గల పిల్లలకు తప్పనిసరిగా బయో మెట్రిక్ నవీకరణ ప్రక్రియ చేపడుతున్నారని తెలిపారు. కడప అర్బన్ పరిధిలో బళ్లారి రోడ్-01, మామిళ్లపల్లి-02, మారుతీనగర్-01లలో.. మైదుకూరు అర్బన్‌లో వాసవీనగర్, బద్వేలులోని పట్టణ ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయనగర్, ఆంజనేయనగర్, విద్యానగర్, జమ్మలమడుగు అర్బన్‌లో కాపువీధి, ప్రొద్దుటూరులో శ్రీనివాసనగర్-1, వసంతపేట, జిన్నారోడ్డు, పులివెందులలో సి.యం.పురం, ఖాజీపేటలో ఖాజీపేట-2 వార్డు సచివాలయాల్లో ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. రూరల్ పరిధిలో పలు సచివాలయాల్లో ఆధార్‌కార్డుల నవీకరణ జరుగుతుందని తెలిపారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to toilets in garage at Bus Depot Narsipatnam, Anakapalli District. 2. Raising of flooring of DM's office, rest room, cargo section, Controller room & STI office in Bus Station at Ponnuru, Guntur District. 3. Providing CC Pavement to Drive way yard from security room to all structures of Garage in Bus Depot at Udayagiri, SPSR Nellore District. 4. Providing Cement Concrete Pavement to the drive way from Garage to Washing Platform in Bus Depot at Rayachoti, Annamayya District. 5. Construction of RCC Drain and Slab Culvert infront of new Bus Station at Proddaturu, YSR Kadapa District. 6. Relaying of damaged CC Pavement to the balance drive way and yard in Bus Station at Madanapalli, Annamayya District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 22.12.2025 4.00 PM [illegible]

NIT NO. 21/CCE/APSRTC/2025-26, Dt.15.12.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్ www.shriramfinance.in, బ్రాంచ్ కార్యాలయం: డి.నం. 42/107-1, మిలీనియమ్ కాంప్లెక్స్, [illegible], కడప-516002

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల [illegible] అమ్మకం కొరకు సమాచారమును ఉద్దేశిత అమ్మకం ప్రకటన

1) పప్పిరెడ్డి నిషితారెడ్డి, తండ్రి పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి, డి.నెం.19/89, [illegible]

2) పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి, తండ్రి పప్పిరెడ్డి గంగిరెడ్డి, డి.నెం.19/89, [illegible]

3) బెల్లం చక్రపాణి రెడ్డి తండ్రి బెల్లం రంగారెడ్డి, డి.నెం. 1-79, [illegible]

[illegible]

సూచిక : ఋణ అగ్రిమెంట్ నెం. RAYCHTF2401220022

[illegible] తేదీ: 09.06.2025 [illegible] రూ.1,65,74,450/- [illegible] తేదీ: 17.09.2025 [illegible] 11.11.2025 [illegible]

రాయచోటి ఎస్.ఆర్.ఓ పరిధిలో [illegible] 752/2024లోని స్థిరాస్తి వివరములు

[illegible]

ప్రదేశం: కడప
తేదీ: 17.12.2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డ్రోన్ కెమెరాలను పోలీసు శాఖకు వితరణ చేస్తున్న యూసీఐఎల్ అధికారులు

పోలీస్ శాఖకు డ్రోన్ కెమెరాల వితరణ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నేరాల కట్టడికి డ్రోన్లు ఉపయోగకరంగా ఉంటాయని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) కంపెనీ ప్రతినిధులు రూ.3 లక్షలు విలువైన రెండు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను బుధవారం ఎస్పీకి అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. యూసీఐఎల్ కంపెనీ వారు తమ బాధ్యతగా రెండు డ్రోన్ కెమెరాలు అందజేయడం హర్షణీయమన్నారు. జిల్లాలో జరిగే నేరాలను నియంత్రించేందుకు డ్రోన్లు డేగకన్ను వలె పని చేస్తాయన్నారు. పులివెందుల డీఎస్పీ మురళి, ఆర్కే వ్యాలీ సీఐ ఉలసయ్య, వేముల ఎస్సై ప్రవీణ్‌కుమార్, యూసీఐఎల్ డీజీఎం కిషోర్‌భగ్, నవీన్‌కుమార్‌రెడ్డి, తారక్ తదితరులున్నారు.

ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థినికి అభినందనలు

వేంపల్లె, న్యూస్‌టుడే: బైకు మెకానిక్ కుమార్తె ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచింది. ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థిని అయిన జీయానాజ్‌ను బుధవారం ట్రిపుల్ ఐటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామిగుప్తా అభినందించారు. ధర్మవరానికి చెందిన ఆమె ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో 2016 - 22 బ్యాచ్‌లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఇటీవల రాష్ట్ర పబ్లిక్ కమిషన్ నోటిఫికేషన్‌లో పరీక్ష రాసి ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్‌గా ఎంపికైంది.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండాలి

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: పీఆర్, ఇంజినీరింగ్ విశ్రాంత ఉద్యోగులకు ప్రత్యేక యూనియన్ ఉండడం అభినందనీయమని జడ్పీ సీఈవో ఓబులమ్మ అన్నారు. జడ్పీలోని డీపీఆర్‌సీ భవన్‌లో బుధవారం జాతీయ పెన్షనర్స్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పీ సీఈవో ఓబులమ్మ మాట్లాడుతూ... పీఆర్, ఇంజినీరింగ్ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి-ఇంజనీరింగ్ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ముందుండాలని ఆమె సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం, డీఎల్‌డీవో మైథిలి మాట్లాడుతూ... విశ్రాంత ఉద్యోగులు తరచూ సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు యూనియన్ ద్వారా పెన్షనర్లు వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి-ఇంజనీరింగ్ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగాచార్లు, జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, జోనల్ కోఆర్డినేటర్ హబీబ్, అసోసియేషన్ సలహాదారు వెంకటేష్, కోఆర్డినేటర్లు నరసింహులు, రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కడప గ్రామీణ : పెన్షనర్ల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని డీఆర్వో విశ్వేశ్వరనాయుడు అన్నారు. జాతీయ పెన్షనర్ల డే సందర్భంగా పాత రిమ్స్‌లోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ శాసనమండలి మాజీ సభ్యుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు ఇవ్వాలన్నారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు తమ సంఘం ముందుంటుందని ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, నిత్యపూజయ్యలు అన్నారు. అనంతరం 75 ఏళ్లు పూర్తి చేసుకున్న 51 మంది సీనియర్ పెన్షనర్లను సత్కరించారు.

రాష్ట్ర స్థాయి బీచ్ క్రీడా ఎంపికలు రేపు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఖేలో ఇండియా బీచ్ గేమ్స్-2025కు సంబంధించి రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, బీచ్ సెపక్‌తక్రా క్రీడా ఎంపికలు ఈ నెల 19న (శుక్రవారం) ఉదయం 9 గంటల నుంచి విజయవాడలోని కృష్ణానది తీర ప్రాంతంలో నిర్వహిస్తున్నారని డీఎస్‌డీవో షేక్ గౌస్‌బాషా తెలిపారు. ఓపెన్ ఏజ్ విభాగంలో ఎంపికలు జరుగుతాయన్నారు. అర్హత గల పురుష, మహిళా క్రీడాకారులు ఎంపికలకు హాజరు కావాలన్నారు. ఆధార్‌కార్డ్/పాస్‌పోర్ట్, జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికెట్/10వ తరగతి మెమో), బోనాఫైడ్ సర్టిఫికెట్, గతంలో రాష్ట్ర/జాతీయ స్థాయి పోటీలకు సంబంధించిన సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు ఎంపికలకు తీసుకురావాలన్నారు. జిల్లా నుంచి ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తప్పుడు పత్రాలతో ఉద్యోగోన్నతి!

ఈనాడు, కర్నూలు: ఇంటర్ విద్య ప్రాంతీయ కార్యాలయం(ఆర్జేడీ) అక్రమాలకు వేదికగా మారింది. ఆర్జేడీ పోస్టు ఖాళీగా ఉండటంతో కర్నూలులోని ఇంటర్ వృత్తి విద్య అధికారి సి.సురేశ్‌బాబుకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. రెండు కీలకమైన బాధ్యతల్లో ఉన్న ఆయన అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రొద్దుటూరు జూనియర్ కళాశాలలో(ఉర్దూ) ఆంగ్ల అధ్యాపకురాలు ప్రిన్సి రూపిక 2023 ఏప్రిల్‌లో ఉద్యోగోన్నతి పొందారు. ఇందుకు ఆమె నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినట్లు ఫిర్యాదులొచ్చాయి. అంతకుముందు ఆమె జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన పెండ్లిమర్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విచారణ చేసి పీజీ చేయలేదని నిర్ధారించారు. దీంతో ఆమెపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వీలుగా అభియోగాలు నమోదు చేసి విచారణ జరిపారు. అయితే ఆమె సమర్పించిన మార్కుల జాబితా, పీజీ ధ్రువపత్రాలు నిజమైనవేనని, ద్రవిడ విశ్వవిద్యాలయం ధ్రువీకరించిందని చెప్పి ప్రిన్సి రూపికపై ఉన్న అభియోగాలను ఉపసంహరిస్తూ ఆర్జేడీ ఈనెల 5వ తేదీన ఉత్తర్వులు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది. కర్నూలుకు చెందిన కొందరు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించగా ఆమెకు సంబంధించిన ధ్రువపత్రాలు నిజమైనవి కావని గతంలోనే నిర్ధారించామని మరోసారి సమాధానం పంపారు. అధ్యాపకురాలిపై ఫిర్యాదు అందినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది.

ఇంధన పొదుపు భావితరాలకు మేల్కొలుపు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపు పాటించాలని అలా చేస్తే భావితరాలకు మేలు చేసినవారమవుతామని ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థ ఎస్ఈ రమణ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం కడప విద్యుత్తు భవన్ నుంచి ప్రదర్శనగా అప్సర సర్కిల్ వరకు నిర్వహించారు. ఇంధన పొదుపు గురించి పలు అంశాలను ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో కడప ఈఈ హరిసేవ్యానాయక్, ఇంజినీర్లు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రదర్శనగా వెళ్తున్న విద్యుత్తు శాఖ ఎస్ఈ రమణ, ఇంజినీర్లు, ఉద్యోగులు, సిబ్బంది

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

కడప క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె మండలం కృష్ణాపురంలోని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం జూనియర్స్, సీనియర్స్ విభాగాలకు సంబంధించి జిల్లాస్థాయి ఖోఖో ఎంపికలు జరిగిన విషయం విదితమే.. ఇందులో ప్రతిభ కనబరచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి, నరేంద్ర బుధవారం ప్రకటించారు. జూనియర్స్ విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 19 నుంచి 21 వరకు ప్రకాశం జిల్లా జె.పంగులూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో... సీనియర్స్ విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు కృష్ణాజిల్లా గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఆడాల్సి ఉంటుందని వారు తెలిపారు.

★ **సీనియర్స్ పురుషుల జట్టు :** రామ్మోహన్, సుధీర్, రాము, లక్ష్మణ్, గోవిందారెడ్డి, ఖాదర్, వీరేష్, అయ్యబాబు, చంద్రశేఖర్, హరిప్రసాద్, షేక్ సుభాన్, ప్రేమ్ పృథ్వీరాజ్, శ్రీనాథ్, సునీల్, వెంకట నరేంద్ర ★ **సీనియర్స్ మహిళల జట్టు:** గాయత్రి, లక్ష్మీదేవి, అఖిల, లక్ష్మీప్రసన్న, వాసంతి, స్నేహలత, జయశ్రీ, వందన, రంగమ్మ, కమలమ్మ, సత్యవాణి, హాసిని, ఛైత్ర, రాధిక ★ **జూనియర్స్ బాలుర జట్టు :** అయాన్ బాబు, అశోక్, నాగచైతన్య, రామకృష్ణ, వెంకట అనిల్‌కుమార్, హేమంత్, శివ, ధనుంజయ్, మహేష్, ముఖేష్, రాఘవ, శ్రీకాంత్, ఎతీష్, వెంకటకృష్ణ, హేమంత్ రాజు ★ **జూనియర్స్ బాలికల జట్టు:** ధరణి, సాహితీ, ప్రసన్న, రెహనాబీ, దీక్షిత, జానకి లహరి, వెంకట ప్రణవి, గంగా లావణ్య, అనుపమ, హరిత, లోహిత, యోగ రాయల్, వైష్ణవి, అశ్విని, వెంకటనందిని.



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్న జూనియర్స్ బాలబాలికల జట్లు

లింగ నిర్ధారణ చట్టం పక్కాగా అమలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని జేసీ అదితిసింగ్ ఆదేశించారు. కడప కలెక్టరేట్‌లో లింగ నిర్ధారణ చట్టంపై బుధవారం సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... చట్టాన్ని అమలు చేసే క్రమంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని 177 స్కానింగ్ సెంటర్లను ప్రోగ్రాం అధికారులు తరచూ తనిఖీలు చేపట్టాలన్నారు. ఆరో అదనపు జడ్జి శాంతి, బాధ్య డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరకుమార్ పాల్గొన్నారు.

పి.అనంతపురంలో పట్టపగలే చోరీ

● వృద్ధురాలిని బెదిరించి బంగారం ఆభరణాల అపహరణ

ఆధారాలు సేకరిస్తున్న వేలిముద్ర నిపుణులు

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురం మండల పరిధిలోని పి.అనంతపురం గ్రామంలో బుధవారం పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు. ఓ ఇంట్లో మహిళను బెదిరించి చోరీకి పాల్పడ్డారు. కొండాపురం ఎస్సై ప్రతాప్‌రెడ్డి, బాధితుల కథనం మేరకు పి.అనంతపురంలో నివాసం ఉండే లక్ష్మీకాంతమ్మ అనే వృద్ధురాలి ఇంట్లోకి ప్రవేశించిన గుర్తు తెలియని దుండగులు ఆమెను కత్తితో బెదిరించారు. దాడికి పాల్పడి చోరీ చేశారు. బీరువాలో దాచిన ఆరున్నర తులాల బంగారం ఆభరణాలను ఎత్తుకెళ్లారు. వాటి విలువ రూ.2,27,500 ఉంటుందని అంచనా వేశారు. ఆమె భర్త స్నానం చేసి వచ్చేలోపు దుండగులు పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు. వేలిముద్రల నిపుణులతో ఆధారాలు సేకరించారు.

తేనెటీగల దాడిలో రైతు మృతి



వెంకటయ్య (పాత చిత్రం)

రాజుపాళెం, న్యూస్‌టుడే: తేనెటీగల దాడిలో రైతు మృతి చెందిన ఘటన రాజుపాళెం మండలంలో చోటుచేసుకుంది. టంగుటూరు గ్రామానికి చెందిన రైతు గూడురు వెంకటయ్య (60) మంగళవారం పొలం వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో అయనపై తేనెటీగలు దాడి చేశాయి. ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందారు.

విషద్రావణం తాగి ఆత్మహత్య

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడు మండలం తప్పెట ఓబాయపల్లెకు చెందిన నరసింహ అలియాస్ లక్ష్మయ్య (54) ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కొన్నాళ్లుగా కుటుంబ సమస్యలతో పాటు మద్యానికి బానిసై అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విష ద్రావణం తాగి మృతి చెందాడు. నరసింహ అన్న కుమారుడు వెంకటరమణ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

యువతితో అసభ్య ప్రవర్తన.. ఇద్దరికి జైలు శిక్ష

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: కలమల్ల పోలీసుస్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతితో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో న్యాయస్థానం ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు బుధవారం ఎస్సై సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు ముద్దనూరు మండలం చెర్లోపల్లికి చెందిన కె.శ్రీధర్, కె.గోపాల్‌లు 2023 సంవత్సరంలో యువతితో అసభ్యంగా ప్రవర్తించడంతో అప్పట్లో కడపలో పోక్సో కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం కడప కోర్టు శ్రీధర్‌కు 21 రోజుల జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా, గోపాల్‌కు 17 రోజుల జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధించారు.

ఆంధ్రా జట్టుకు అద్భుత విజయం

● ఉత్తరాఖండ్‌కు తప్పని పరాజయం
● నాకౌట్‌కు చేరిన ఆంధ్ర

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కూచ్ బెహర్ ఎలైట్ గ్రూప్‌లో ఆంధ్రా క్రికెట్ జట్టు ఆటగాళ్లు చెలరేగిపోయారు. దీంతో ఉత్తరాఖండ్ జట్టుకు ఘోర పరాజయం తప్పలేదు. నాలుగు రోజుల పాటు సాగాల్సిన మ్యాచ్ ఆంధ్ర ఆటగాళ్లు రాణించడంతో రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగిసింది. దీంతో ఆంధ్రా జట్టుకు బోనస్ పాయింట్ కలిపి ఏడు పాయింట్లు లభించాయి. ఎటువంటి సమీకరణాలు లేకుండానే నేరుగా ఆంధ్రా జట్టు నాకౌట్‌కు చేరింది. నాకౌట్ మ్యాచ్ ఎక్కడ జరుగుతుందనేదీ తెలియాల్సి ఉంది.

ఆంధ్రా-ఉత్తరాఖండ్ మ్యాచ్ వివరాలు ఇలా.. : వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో జరుగుతున్న ఆంధ్రా-ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రికెట్ మ్యాచ్‌లో 42 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు (బుధవారం) ఆంధ్రా జట్టు బ్యాటింగ్‌ను ఆరంభించి తన తొలి ఇన్నింగ్స్‌లో 71.2 ఓవర్లలో 254 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జట్టులో ఆనంద్ 49, మన్విత్‌కుమార్‌రెడ్డి 39, వీరారెడ్డి 38, కెప్టెన్ రాజేష్ 37 పరుగులు చేశారు. ఉత్తరాఖండ్ బౌలర్ నిష పటేల్‌కు 5 వికెట్లు తీసుకోగా.. లక్ష్య రాయ్ చందానికి 2 వికెట్లు దక్కాయి. దీంతో ఆంధ్రా జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 52 పరుగుల ఆధిక్యం లభించింది. ఆపై ఉత్తరాఖండ్ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించి 36 ఓవర్లలో కేవలం 102 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఉత్తరాఖండ్ బ్యాట్స్‌మెన్ లక్ష్య రాయ్‌చందాని 30 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆంధ్ర బౌలర్లు లోహిత్ 42 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకోగా.. రాజేష్ 4 వికెట్లు తీసుకున్నాడు. 51 పరుగుల విజయ లక్ష్యంతో ఆంధ్రా జట్టు తన రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించి 10.5 ఓవర్లలో వికెట్లేమి కోల్పోకుండా 55 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఓపెనర్లు వీరారెడ్డి 35 పరుగులు, లోహిత్ లక్ష్మీనారాయణ 20 పరుగులు చేశారు. ఈ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టుకు బోనస్ పాయింట్‌తో కలిపి 7 పాయింట్లు లభించాయి.

అదుభుత ప్రదర్శనతో నాకౌట్‌కు చేరిన ఆంధ్రా జట్టు

అయిదు వికెట్లు తీసుకున్న ఆంధ్రా బౌలర్ లోహిత్

EENADU e Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
గమనిక
[illegible]
Contact: KDP: 9989997626, 8008514248, PDTR: 9908597620
[illegible]

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డి, తదితరులు

బద్వేలులో ఉద్యోగ మేళా 20న

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు గాంధీనగర్ హైస్కూల్‌లో ఈ నెల 20న మెప్మా ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం పుర కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి ఇందుకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పింఛనుదారులకు న్యాయం చేయండి

నిరసన తెలుపుతున్న విశ్రాంత ఉద్యోగులు

కొండాపురం, న్యూస్‌టుడే: రైల్వే పింఛనుదారులకు 8వ పే కమిషన్ వర్తింపజేయాలని విశ్రాంత ఉద్యోగులు కొండాపురంలో బుధవారం నిరసన తెలిపారు. రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి పుష్పరాజ్ మాట్లాడుతూ.. రిటైర్డ్ అయిన ప్రతి ఒక్కరికీ 8వ పే కమిషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పింఛనుదారులకు న్యాయం చేయాలన్నారు. అలాగే స్టాండింగ్ కమిటీలో పింఛనుదారులకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రైల్వే విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

వంశీనాథ్ రామాంజనేయుడు నాగేష్‌బాబు

ప్రొద్దుటూరు నేర వార్తలు, ముద్దనూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు రెండో పట్టణ ఠాణా సీఐగా వంశీనాథ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. దేవనకొండ స్టేషన్‌లో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ❖ ప్రొద్దుటూరు మూడో పట్టణ ఠాణా సీఐగా రామాంజనేయుడు బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ నుంచి ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. ❖ ముద్దనూరు సీఐగా ఎస్.నాగేష్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సీఐ నాగేష్‌బాబు అనంతపురం వీఆర్‌లో ఉంటూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

హామీల అమలుకు డిమాండ్

మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్

బద్వేలు, బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల సహకారంతో గెలుపొందిన కూటమి సర్కారు తమ సమస్యలను విస్మరించిందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ ఆరోపించారు. బుధవారం బద్వేలు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇచ్చిన హామీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వాపోయారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పొదుపు మహిళ.. సంకల్పం భళా

దారం చెండ్ల తయారీతో ఆర్థిక స్వావలంబన

యంత్రాల నుంచి దారం చుడుతున్న మహిళలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే : పురపాలక పరిధిలోని కాళహస్త్యయ్యవీధిలోని శ్రీసాయి శ్రీనివాస పొదుపు సంఘంలోని మహిళలు సమాఖ్య సహకారంతో దారం చెండ్ల తయారీ యూనిట్ నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంట్లో పనులు పూర్తయ్యాక మిగిలిన సమయంలో గౌరవప్రదమైన సంపాదనతో ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నారు. గిట్టుబాటు కాని చేనేత వృత్తిపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయంగా ఉపాధిబాట పడుతున్నారు. దీంతో పొదుపు సంఘం ద్వారా రూ.2లక్షలు, బ్యాంకు రుణం రూ.3 లక్షలతో ఏర్పాటు చేసిన మూడు యూనిట్ల నుంచి దారంచెండ్లు తయారు చేస్తున్నారు. సమన్వయం, పని విభజనతో స్వయం ఉపాధితో పాటు మరికొందిమందికి పనులు కల్పిస్తున్నారు. పిల్లల చదువుతోపాటు ఇంటి ఖర్చులకు తమ వంతుగా తోడ్పాటునందిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రం నుంచి కొనుగోలు చేసిన ముడిసరకును మూడు స్పిండిల్స్ యంత్రాల సాయంతో 200 మీటర్లు, 500 మీటర్ల చొప్పున 30, 50 గ్రాముల దారం చెండ్లను తయారు చేస్తున్నారు. వాటికి లేబుళ్లను అంటించి ప్యాకింగ్ చేస్తున్నారు. వీటిని స్థానిక మార్కెట్‌తోపాటు రాయలసీమ జిల్లాలు, హైదరాబాద్‌కు తరలించి విక్రయిస్తున్నారు.

కలిసికట్టుగా పనిచేస్తున్నాం

ఇంట్లో పనులు ముగించుకొని ఖాళీగా ఉండటానికి ఇష్టం లేక దారం చెండ్ల తయారీ యూనిట్లు ఏర్పాటు చేశాం. పిల్లల చదువు, కుటుంబ ఖర్చులకు భారం తగ్గించేందుకు పొదుపు సంఘంలోని సభ్యులు కలిసికట్టుగా పని చేస్తున్నాం. మార్కెట్‌లో దారం చెండ్ల విక్రయాల ద్వారా వచ్చే రాబడిలో వడ్డీ, నిర్వహణ వ్యయం పోనూ సంపాదన బాగానే ఉంది. మరో నలుగురు మహిళలకు పనులు కల్పిస్తున్నాం. - వరలక్ష్మి, కాళహస్త్యయ్య వీధి

సమయం వృథా కాకుండా..

చేనేత పట్టుచీరలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో గతంలో ఇబ్బందులు పడేవాళ్లం. దారం చెండ్ల తయారీ యూనిట్‌లో పని చేయడం ద్వారా వచ్చే సంపాదన కుటుంబ ఖర్చులతో పాటు ఇతర అవసరాలకు సరిపోతోంది. ఇంటి పనులు ముగిసిన తర్వాత సమయం వృథా కాకుండా పని చేస్తున్నాను. - సుబ్బమ్మ, కాళహస్త్యయ్యవీధి

మేమున్నాం... మీకు తోడుగా...

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు గ్రామీణ: 94942 94241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ: 8008573493

స్పందనకు వందనం

తారు రహదారి ఏర్పాటు

స్థానిక నంగనూరుపల్లె నుంచి ఎర్రగుంట్ల దారికి రూ.3.70 కోట్లతో తారు రహదారి ఏర్పాటు చేశారు. సమస్యపై గత నెల 11న 'గుంతల దారి.. ప్రమాదకరంగా మారి' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఈ సుధాకర్‌రెడ్డి గుత్తేదారుపై ఒత్తిడి తెచ్చి 1.70 కి.మీ బీటీ రోడ్డు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకున్నారు.

ముళ్ల పొదల తొలగింపు

ప్రొద్దుటూరు శివారులోని బొల్లవరం నుంచి చౌటపల్లె కూడలి వరకు డివైడర్ల మధ్య పెరిగిన ముళ్లపొదలను తొలగించారు. సమస్యపై ఈ నెల 16న మేమున్నాం.. మీకు తోడుగాలో భాగంగా ఈనాడులో ప్రచురితమైంది. స్పందించిన డీఈ లక్ష్మీనరసింహులు తమ సిబ్బందితో కంపచెట్లు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

ముద్దనూరులో పారిశుద్ధ్య పనులు

❖ ముద్దనూరు మార్కెట్ రహదారిపై నీరు ఉండటంతో పాటు చెత్తా చెదారం పేరుకుపోయింది. సమస్య మేమున్నాం మీకు తోడుగాలో భాగంగా ఈ నెల 8న ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి నరసింహులు చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.
❖ ముద్దనూరు కలికిరి వీధిలో కాలువలో చెత్త పేరుకుపోవడంపై ఈ నెల 8న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి నరసింహులు పారిశుద్ధ్య పనులు చేయించారు.
❖ ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో వీధి దీపాలు పగలే వెలుగుతున్నాయని మేమున్నాం మీకు తోడుగాలో భాగంగా ఈ నెల 8న సమస్య ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి నరసింహులు చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, ముద్దనూరు

ఖాజీపేట: విజేతలతో శ్రీసాయికృప విద్యా మందిర్ హైస్కూల్ హెచ్‌ఎం కృష్ణలీల, ఉపాధ్యాయులు, సలోమి, నజ్మ

ఖాజీపేట: ప్రశంసాపత్రాలు అందుకున్న వారితో రెయిన్‌బో ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులు జ్యోతి, షర్మద్దీన్

ప్రతిభాపాటవ పోటీల్లో విద్యార్థుల సత్తా

ఖాజీపేట, న్యూస్‌టుడే: ఖాజీపేట మండలం పరిధిలోని శ్రీసాయికృప విద్యా మందిర్ హైస్కూల్‌లో బుధవారం ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఎస్.ఉమేరా బాను (8వ తరగతి) ఎ.అహమదుల్లా (8వ తరగతి) డి.సాయి (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు కృష్ణలీల, ఉపాధ్యాయులు వినోద్, సలోమి, నజ్మ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ✶ ఖాజీపేట మండలంలోని రెయిన్‌బో ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు బుధవారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఎమ్.షాలిని (10వ తరగతి), డి.నవదీప్ (7వ తరగతి) జి.బాను శ్రీనందన్ (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, షర్మద్దీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు విద్య: ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ప్రొద్దుటూరులోని కడప పాఠశాల విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు గంగాశ్రీనాథ్ కుమార్ (7వ తరగతి), నరసింహ (8వ తరగతి), నాగవర్ధన్ (9వ తరగతి) విజేతలుగా నిలిచారు. వారికి కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి బహుమతులు అందించారు. ✶ ప్రొద్దుటూరులోని ఉషోదయ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు మహిజబీన్ (7వ తరగతి), శ్రీజారెడ్డి (6వ తరగతి), నరసింహనాయక్ (9వ తరగతి) విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ఇన్‌ఛార్జి పార్వతిరెడ్డి, ఉపాధ్యాయురాలు ధరణిరెడ్డి బహుమతులు అందించారు.

ప్రొద్దుటూరులో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కడప పాఠశాల కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ప్రొద్దుటూరు ఉషోదయ పాఠశాల ఇన్‌ఛార్జి పార్వతిరెడ్డి, ఉపాధ్యాయురాలు ధరణిరెడ్డి

తెదేపా నాయకుల సంబరాలు

కొండాపురంలో కేకు కోసి తినిపించుకుంటున్న తెదేపా నాయకులు

ముద్దనూరులో తెదేపా నాయకుల సంబరాలు

ఎర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు, న్యూస్‌టుడే: తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడిగా భూపేష్‌రెడ్డి నియామకంపై జమ్మలమడుగు నియోజకవర్గం వ్యాప్తంగా కూటమి నాయకులు బుధవారం సంబరాలు చేసుకున్నారు. కొండాపురం తెదేపా కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకు కోసి తినిపించుకున్నారు. ఎర్రగుంట్లలో కూటమి మండల ఇన్‌ఛార్జి మదుసూదన్‌రెడ్డి, తెదేపా ఇన్‌ఛార్జి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ముద్దనూరు తెదేపా కార్యాలయంలో నాయకులు శేఖర్‌నాయుడు, జగదీశ్వర్‌రెడ్డి, బసయ్యల సమక్షంలో టపాసులు పేల్చి హర్షం వ్యక్తం చేశారు.

అడుగడుగునా గుంతలు.. రాకపోకలకు అవస్థలు

బాలిరెడ్డి వద్ద రహదారి దుస్థితి

బద్వేలు, న్యూస్‌టుడే: కడప నుంచి బద్వేలు మీదుగా రాజాంపేట వెళ్లే రహదారి గుంతలతో అత్యంత ప్రమాదకరంగా మారింది. భాకరాపేట నుంచి ప్రకాశం జిల్లా గిద్దలూరు వరకు సుమారు 150 కి.మీ దూరం గుంతలు, ఇరుకైన ప్రమాదకర మోరీలున్నాయి. వీటిని దాటుకుని వెళ్లాలంటే ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ✻ ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రహదారి పూర్తిగా దెబ్బతింది. గుంతలతో వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. సకాలంలో గమ్యస్థానం చేరలేక ఇబ్బందులు పడుతున్నారు. భాకరాపేట వద్ద దెబ్బతిన్న ఇరుకైన వంతెన దాటుతూ ఇటీవల బద్వేలు ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. అయితే ప్రమాదంలో ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు. ఇదే మార్గంలో మోరీ శిథిలావస్థకు చేరి కూలింది. ఈ సమయంలో వాహనాల రాకపోకలు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పోరుమామిళ్ల, కలసపాడు, గుండంరాజుపల్లె, బద్వేలు పెద్దచెరువు, విద్యానగర్, రాజుపాళెం, వెంకటసెట్టిపల్లె, బాలిరెడ్డిబావి, కమ్మపాళెం వద్ద రహదారిపై ప్రమాదకర గుంతలున్నాయి. ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు కార్లు, జీపులు ప్రైవేటు బస్సులు రద్దీతో వెళ్తుంటాయి. ప్రయాణికులు పెద్దసంఖ్యలో రాకపోకలు సాగించే ఈ మార్గంలో గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

కొండాపురం, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో ఆడ, మగ తేడా లేదని సమానమేనని సీఐ రాజా, ఎంపీడీవో నాగప్రసాద్, వెలుగు ఏపీఎం వెంకటసుబ్బయ్య అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం, సమాజంలో మహిళ పాత్ర, ఆర్థిక వృద్ధి, పొదుపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళలతో కలిసి ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు.

బ్యాంకు సేవలపై కళాజాత

పెద్దముడియం, న్యూస్‌టుడే: జమ్మలమడుగు డీసీసీ బ్యాంకు మేనేజరు చెన్న కృష్ణారెడ్డి పర్యవేక్షణలో బ్యాంకు సేవలపై బుధవారం పెద్దముడియంలో కళాజాత నిర్వహించారు. నగదు రహిత లావాదేవీలు, వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాలపై వివరించారు. అలాగే ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

షర్మిల పుట్టినరోజు వేడుకలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పుట్టినరోజు వేడుకలు జమ్మలమడుగు పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. సీనియర్ నాయకుడు పాముల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పార్టీ పూర్వ వైభవానికి షర్మిల చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మర్రి ప్రకాశం, వెంకటస్వామి, రశీదు, సురేష్, ఓబయ్య, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలమానిని ఆవిష్కరణ

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: గాండ్ల సోదరులు ఐకమత్యంతో ముందుకు సాగాలని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు గుండుమల్ల నాగయ్య అన్నారు. స్థానిక అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం ఆంగ్ల సంవత్సర నూతన కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి శివశంకర్, కార్యదర్శి వరప్రసాద్, కోశాధికారి లక్షుమయ్య, చిన్నసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

సోమశిల ముంపు బాధితుల ఆందోళన

అట్లూరు, న్యూస్‌టుడే : గండికోట, చిత్రావతి ప్రాజక్టుల ముంపు వాసులకు ఇచ్చిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సోమశిల ముంపు గ్రామాలకు కల్పించాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట రెండో రోజు నిరసన తెలిపారు. సోమశిల ప్రాజెక్టు భూసేకరణ పూర్తి కాలేదని ఇంకా పరిహారం చెల్లించాల్సిన గ్రామాలున్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలోని 54 గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, నిబంధనల ప్రకారం కుటుంబానికి రూ.10 లక్షలు, పొలం, మౌలిక వసతులతో కూడిన పునరావాసం కల్పించాలన్నారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

ప్రొద్దుటూరు గ్రామీణ, జమ్మలమడుగు, బద్వేలు, బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : జాతీయ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని ఆయా ప్రాంతాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రొద్దుటూరు పింఛనుదారుల భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో 20 మంది విశ్రాంత ఉద్యోగులను నిర్వాహకులు సన్మానించారు. తాలుకా పింఛనుదారుల సంఘం అధ్యక్షుడు దస్తగిరిరెడ్డి, కార్యదర్శి వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జమ్మలమడుగు ఆర్డీవో సభా భవనంలో తాలూకా అధ్యక్షుడు దేవదానం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బద్వేలులో నిర్వహించిన సమావేశానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శీలం గంగన్న, పుర కమిషనర్ నరసింహారెడ్డి హాజరయ్యారు.

ప్రొద్దుటూరులో విశ్రాంత ఉద్యోగ దంపతులను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

జమ్మలమడుగులో మాట్లాడుతున్న తాలూకా అధ్యక్షుడు దేవదానం

బద్వేలులో విశ్రాంత ఉద్యోగిని సత్కరిస్తున్న సంఘం నాయకులు

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, వైవీఎస్ బాలికోన్నత పురపాలక పాఠశాలలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్తును పొదుపుగా వినియోగించాల్సిన ప్రాధాన్యం, చర్యలపై వక్తృత్వ, వ్యాస రచనపై 8, 9, 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ఎస్పీడీసీఎల్ అధికారులు పోటీలు నిర్వహించారు. ఆయా అంశాల్లో ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన ముగ్గురు విజేతలకు నిఘంటువులు, బ్యాగ్, ఆధ్యాత్మిక గ్రంథాలను ఈఈ రమణారెడ్డి, డీఈలు శ్రీనివాసులురెడ్డి, శిరిష చేతుల మీదుగా అందించారు. పవర్‌హౌస్‌వీధి నుంచి ప్రధాన రహదారుల మీదుగా పుట్టపర్తి కూడలి వరకు ర్యాలీ, అనంతరం విద్యుత్తు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.

CHANGE OF NAME

I, Polepalle Santhosh Kumar, S/o Venkataiah Polepalle (Old Name), R/o D.No.3/1125, Y.M.R. Colony, Proddatur Town and Mandal, Y.S.R. Kadapa Dist., A.P., hereby change my name to **POLEPALLI SANTHOSH KUMAR.** Hereafter, I shall be known as **POLEPALLI SANTHOSH KUMAR.**

CHANGE OF NAME

I, Polepalle Hima Bindu, W/o Polepalle Santhosh Kumar (Old Name), R/o D.No.3/1125, Y.M.R. Colony, Proddatur Town and Mandal, Y.S.R. Kadapa Dist., A.P., hereby change my name to **POLEPALLI HIMA BINDU.** Hereafter, I shall be known as **POLEPALLI HIMA BINDU.**

గ్రామకంఠం స్థలం ఆక్రమిస్తే కఠిన చర్యలు

దువ్వూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ వై.సంజీవరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు దువ్వూరు రెవెన్యూ పరిధిలో గ్రామకంఠం భూమిగా నమోదైన స్థలంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని బుధవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

మైదుకూరు, చాపాడు, దువ్వూరు, కొండాపురం, న్యూస్‌టుడే : ఆయా ప్రాంతాల్లోని పాఠశాలల్లో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. మైదుకూరు ఉన్నత పాఠశాలలో 58మంది విద్యార్థులు 28నమూనాలను ప్రదర్శించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంఈవో-2 నరహరిశర్మ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. చాపాడు ఉర్దూ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాజెక్టులు ప్రదర్శించి విజేతలుగా నిలిచిన వారికి ఎంఈవో రవిశంకర్ బహుమతులు అందించారు. దువ్వూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సత్తా చాటిన వారిని ఎంఈవో రమణయ్య ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు అభినందించారు. కొండాపురం మండల వ్యాప్తంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనల్లో జిల్లా స్థాయికి ఎనిమిది ప్రాజెక్టులు ఎంపికైనట్లు ఎంఈవో ఓబులేశు తెలిపారు.

మైదుకూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

చాపాడు ఉర్దూ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు

నజరుల్లామఠం ఆస్తులు వక్ఫ్‌బోర్డు స్వాధీనం

వక్ఫ్‌బోర్డు అధికారిని ప్రశ్నిస్తున్న ముస్లిం నాయకులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరులోని నజరుల్లామఠం ట్రస్టు, ఖాదర్‌హుస్సేన్ మసీదు, ఇందుకు సంబంధించిన ఆస్తులను బుధవారం వక్ఫ్‌బోర్డు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నజరుల్లామఠానికి చెందిన 3.23 ఎకరాల స్థలం ఉంది. దీనిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమణలు చేస్తున్నారని కొందరు హైకోర్టును ఆశ్రయించారు. మఠం ఆస్తులను ఆరునెలల్లో స్వాధీనం చేసుకోవాలని వక్ఫ్‌బోర్డును హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు నోటీసులను గోడకు అతికించినట్లు వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ వసీం అక్రమ్ తెలిపారు. నజరుల్లా మఠం నిర్వహిస్తున్న వ్యక్తులు ఏ ఒక్క రికార్డు ఇవ్వలేదన్నారు. స్థలాన్ని మళ్లీ సర్వే చేయించి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ స్థలం స్వాధీనంపై రాష్ట్ర షేక్ సంక్షేమ, అభివృద్ధి సంఘం ఛైర్మన్ వి.ఎస్. ముక్తియార్, న్యాయవాది దాదాపీర్, ఖాజీ ఇనాయతుల్లా మరికొందరు వ్యతిరేకించారు. ట్రస్టు అధీనంలో అభివృద్ధి చేస్తున్నామని వక్ఫ్‌బోర్డు ఎలా స్వాధీనం చేసుకుంటుందని ప్రశ్నించారు. ఖాదర్‌హుస్సేన్ మసీదు నిర్వహణపై వివాదం ఉండడంతో కమిటీని ఏర్పాటు చేయలేదన్నారు. ఈ మసీదు ఆస్తులను కొద్ది రోజుల పాటు నిర్వహణ చేసి అనంతరం కమిటీని ఏర్పాటు చేస్తామని అధికారి చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

కడప

•కడప •పులివెందుల •కమలాపురం

రాములోరి సేవలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సతీమణి

ఆలయ చరిత్రను ఆసక్తిగా వింటున్న జ్యోతిర్మయి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సతీమణి జ్యోతిర్మయి బుధవారం సందర్శించారు. రాములోరి సన్నిధికి విచ్చేసిన ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సీతారామలక్ష్మణమూర్తులను ఆమె దర్శించారు. ఆలయ చారిత్రక వైభవం, ప్రాశస్త్యాన్ని అర్చకులు ఆమెకు వివరించారు. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఆర్‌ఐ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా

వైద్యులతో మాట్లాడుతున్న డీసీఎస్‌హెచ్ హిమదేవి

కమలాపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని సీహెచ్‌సీలతో పాటు జిల్లా ఆసుపత్రిలో గుండె పోటు రక్షణకు స్టెమి ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయని రోగులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఎస్‌హెచ్ హిమదేవి అన్నారు. స్థానిక సీహెచ్‌సీని బుధవారం ఆమె తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇప్పటి వరకు దాదాపు 30 నుంచి 35 మందికి స్టెమి ఇంజెక్షన్లు వేశారన్నారు. వైద్యాధికారులు తాజుద్దీన్, పవన్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకు పరమాత్ముడి శక్తి అవసరం

వేదికపై మాట్లాడుతున్న బ్రహ్మకుమారీలు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: దేహానికి ఆహారం ఎలా అవసరమవుతుందో, ఆత్మకు పరమాత్ముడి శక్తి కూడా అలానే అవసరమని ఆంధ్ర-కర్ణాటక సబ్ జోన్ అదనపు బాధ్యులు రాజయోగిని గీత దీదీ, కర్ణాటకకు చెందిన మనీషా, విజయలు అన్నారు. కడప ఓంశాంతినగర్‌లోని బ్రహ్మకుమారీల కార్యాలయంలో గీతదీదీ ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి తపస్య భట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా నుంచి పలువురు బ్రహ్మకుమారులు హాజరయ్యారు. ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు తపస్యభట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని వినతి

కడప విద్య, న్యూస్‌టుడే: బదిలీ పొంది రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాచన విజయకుమార్, పాలెం మహేష్‌బాబు కోరారు. స్థానిక పాఠశాల విద్య ఆర్జేడీ కార్యాలయంలో ఆర్జేడీ శామ్యూల్‌ను కలిసి బుధవారం యూటీఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఆర్జేడీని కలిసిన వారిలో జిల్లా కోశాధికారి నరసింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కృష్ణారెడ్డి తదితరులున్నారు.

బయపురెడ్డికి డాక్టరేట్ ప్రదానం

కడప విద్య, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (అర్బ) భౌతిక శాస్త్ర అధ్యాపకుడు పి.బయపురెడ్డికి రాయలసీమ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసిందని ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకటబసవరావు చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారని తెలిపారు. స్థానిక కళాశాల ఆవరణలో బుధవారం అధ్యాపకులతో కలిసి ఆయన పి.బయపురెడ్డిని అభినందించారు.

టిడ్కో ఇళ్ల పరిశీలన

అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప నగరంలో నిర్మితమవుతున్న టిడ్కో ఇళ్లను సంక్రాంతి పండుగకు ఇచ్చేలా చూడాలని కడప ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. నగరంలోని లక్ష్మీనగర్‌లో నిర్మితమవుతున్న టిడ్కో ఇళ్లను బుధవారం సాయంత్రం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.

వంద రోజుల కార్యాచరణ సవరించాలి

కడప విద్య, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థుల వంద రోజుల కార్యాచరణను సవరించాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్‌ఎండీ ఇలియాస్‌బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వీవీఆర్ ఎస్టీయూ భవన్‌లో బుధవారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఉదయం పూట తీవ్ర చలి కారణంగా విద్యార్థులు రావడం కష్టంగా ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య మాట్లాడుతూ.. శని, ఆది వారాలు ప్రణాళికను అమలు పరచడం పట్ల కుటుంబాలకు దూరమై తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులకు కూడా ఉపశమనం కలిగించాలన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు ప్రజలంతా సహకరించాలని జిల్లా గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం అధికారిణి మైథిలీ తెలిపారు. ఈ నెల 18 నుంచి వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వచ్చి సర్వే చేస్తారన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రశ్నావళిని సచివాలయ సిబ్బంది తెలియజేస్తారన్నారు. ప్రజలంతా అన్ని వివరాలను సరిగ్గా చెప్పాలని కోరారు.

20న ఉద్యోగ మేళా

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని కడప ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. కడపలోని తన నివాసంలో బుధవారం నిపుణ-మెప్మా ఆధ్వర్యంలో 20వ తేదీ జరిగే జాబ్‌మేళా గోడపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కడపలోని గాంధీనగర్ పాఠశాలలో జరిగే ఉద్యోగ మేళాలో నిరుద్యోగ యువత పాల్గొనాలన్నారు.

భూపేష్ ఎంపికపై హర్షం

అరవిందనగర్(కడప), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెదేపాకు మరింతగా జవసత్వాలు నింపేందుకు యువతతో కూడిన కమిటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమంటూ పలువురు నాయకులు గుంతబజారులోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా భూపేష్‌రెడ్డి నియామకాన్ని హర్షిస్తూ స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు దస్తగిరి, స్వర్ణలత, దుర్గాప్రసాద్, దేవా, మునిస్వామి పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-40, క్యాబేజి-28, క్యారెట్-68, బీన్స్-65, బీట్‌రూట్-40, కీర-40, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-35, అల్లం-60, 80, కాలీఫ్లవర్-38, క్యాప్సికం-70, టమాట-25, మిరపకాయలు 45, వంకాయలు-30, బెండకాయలు-45, బీర-50, కాకర- 50, మటిక్కాయ-45, చిక్కుడు-45, అలసందకాయలు-50, అనపకాయలు-50, ఉల్లిపాయలు-20, 25.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

రూ.లక్షలతో నిర్మించారు.. లక్ష్యం మరిచారు!

నిరుపయోగంగా అతిథి భవనాలు, రెస్టారెంట్

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం చారిత్రకంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. మట్లి రాజుల కోట పర్యాటక ప్రదేశంగా సందర్శకులను ఆకర్షిస్తోంది. కోటకు అనుసంధానంగా దశాబ్ద కాలం కిందట నిర్మించిన అతిథి భవనాలు, రెస్టారెంట్ నిరుపయోగంగా మారాయి. కోటను సందర్శించిన పర్యాటకులకు అల్పాహారం, విడిది సౌకర్యం కరవైంది.

● సిద్దవటాన్ని ఆంగ్లేయులు పాలించిన కాలంలో మట్లి రాజుల కోటకు సమీపంలో అతిథి భవనాలు నిర్మితమై ఉండేవి. క్రమంగా అవి ఆర్‌అండ్‌బీ పరిధిలోకి వెళ్లి ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు విడిది భవనాలుగా ఉపయోగపడ్డాయి. తర్వాత ఈ భవనాల పట్ల సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడంతో పైకప్పు శిథిలావస్థకు చేరి ఏళ్లతరబడిగా నిరుపయోగంగా ఉండేవి.

● 2014 లో జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిలో భాగంగా సిద్దవటంలోని ఆర్‌అండ్‌బీ అతిథి భవనాలకు మోక్షం లభించింది. వీటిని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ హోటల్ విభాగంలోకి చేర్చి సుమారు రూ.58 లక్షలతో సుందరీకరణ పనులు చేపట్టారు. 2015 నాటి పనులను పూర్తి చేశారు. మట్లి రాజుల కోటకు వచ్చే సందర్శకులకు ఈ అతిథి భవనాల్లో విశ్రాంతి తీసుకోవడం, పక్కనే భోజనం, అల్పహారం తీసుకునేలా రెస్టారెంట్ వసతులు ఏర్పాటు చేసినా నిర్వహణ బాధ్యతలు చేపట్టలేదు. దీంతో అతిథి భవనాలు, రెస్టారెంట్ వినియోగంలోకి రాలేదు.

● రూ.లక్షలతో నిర్మించి లక్ష్యాన్ని నెరవేర్చే చర్యలు తీసుకోకుండా ఇలా భవనాల పట్ల సంబంధిత అధికారులు ఆలసత్వం ప్రదర్శించడం పట్ల విమర్శలకు తావిస్తోంది. మట్లిరాజుల కోటను చూసేందుకు దూరప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు కాస్త విశ్రాంతి తీసుకునేందుకు పక్కనే విడది భవనాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో వారు అసంతృప్తితో వెనుతిరిగిపోతుండటంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి.

త్వరలో టెండర్లు పిలుస్తాం

సిద్దవటంలోని హరిత హోటల్, అతిథి భవనాల నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు ప్రభుత్వానికి సాధ్యపడదు. ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు సిద్ధం చేస్తున్నాం. సిద్దవటంలోని అతిథి భవనాలకు టెండర్లు పిలుస్తాం. టెండర్ పూర్తి కాగానే సంబంధిత గుత్తేదారునికి అప్పజెప్పుతాం. **- మల్లికార్జున గౌడ్, డివిజనల్ మేనేజరు, పర్యాటకశాఖ హరిత హోటల్ విభాగం, కడప జిల్లా**

ఉద్యమానికి సంపూర్ణ మద్దతిస్తాం

శిబిరంలో మాట్లాడుతున్న తెదేపా ఇన్‌ఛార్జి జగన్‌మోహన్‌రాజు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను కడప జిల్లాలో కొనసాగించాలని.. లేదంటే రాయచోటిలో ఉన్న అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాజంపేటకు తరలించాలని ఆ రెండు మండలాలకు చెందిన నాయకులు, ప్రజలు చేస్తున్న ఉద్యమానికి తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. ఒంటిమిట్టలో ఐకాస నాయకులు 12వ రోజులుగా చేస్తున్న రిలే దీక్షా శిబిరాన్ని చమర్తి సందర్శించి సంఘీభావం తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

విజేతలతో న్యూహొరైజన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయుడు అలీ

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో శ్రీవివేకానంద బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాదాకళందర్, డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని న్యూహొరైజన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో షేక్ మెహక్‌నాజ్ (7వ తరగతి), కె.మైత్రిరెడ్డి (8వ తరగతి), ఎస్.షఫియా (8వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయుడు అలీ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

కడప విద్య: కడప నగరంలోని శ్రీవివేకానంద బాలికల జూనియర్ కళాశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎస్.నజీనా (మొదటి సంవత్సరం), కే.గురు స్పందన (మొదటి సంవత్సరం), ఎస్.లోహితరెడ్డి (రెండో సంవత్సరం) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ డీఎస్‌ఆర్ మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపల్ దాదాకళందర్, డైరెక్టర్ డాక్టర్ మధుసూదనరెడ్డి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ప్రజా దర్బార్‌తో సమస్యల పరిష్కారం

సిద్దవటం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెదేపా రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. సిద్దవటంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. సిద్దవటం మండలాన్ని కడప జిల్లాలో కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని చమర్తి మండల వాసులకు హామీ ఇచ్చారు. తెదేపా మండల అధ్యక్షుడు రాజశేఖర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థులు నూతన వంగడాల రూపకర్తలు కావాలి

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: వ్యవసాయ విద్యార్థులు నూతన వంగడాల రూపకర్తలు కావాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ అన్నారు. మండలంలోని ఊటుకూరులో బుధవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని మహానంది, తిరుపతి వ్యవసాయ కళాశాలల ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం సమన్వయకర్త అంకయ్యకుమార్ ప్రారంభించారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించి పంటలసాగు, తెగుళ్లు, పురుగుల నివారణ, పంటల్లో యాజమాన్య పద్ధతులు, సూక్ష్మ సేద్యం గురించి వివరించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రయోగాల వైపు అడుగులు వేసి దేశానికి ఉపయోగపడే వారు కావాలని ఎంఈవో సుబ్బరాయుడు అన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో బుధవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. సీకేదిన్నె జడ్పీ హైస్కూలును ఎంఈవో తనిఖీ చేశారు. విద్యార్థులు ప్రదర్శనలను తిలకించారు. ఎంఈవో-2 రమాదేవి, సీకేదిన్నె పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, ఉపాధ్యాయిని శ్రీదేవి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే తెదేపా ధ్యేయం

పూజలు చేస్తున్న బీటెక్ రవి, చిత్రంలో ఆర్డీవో చిన్నయ్య

లింగాల, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే తెదేపా ధ్యేయమని పులివెందుల నియోజకవర్గ తెదేపా బాధ్యుడు, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. రూ.32 లక్షల వ్యయంతో తాతిరెడ్డిపల్లె గ్రామంలో ఆర్డీవో చిన్నయ్యతో కలిసి పంచాయతీ భవన నిర్మాణాలకు భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. మండల తెదేపా ఇన్‌ఛార్జి దేవిరెడ్డి సంజీవరెడ్డి, వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ గడ్డం అమర్, సింగిల్ విండో ఛైర్మన్ నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళకు గాయాలు

వల్లూరు, న్యూస్‌టుడే: కొప్పోలు బస్టాండు వద్ద ద్విచక్రవాహనం ఢీకొని పుత్తచిన్నాయపల్లెకు చెందిన వరలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమె రోడ్డు దాటుతుండగా పెద్దపుత్త నంచి కడపకు వెళ్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. 108లో రిమ్స్‌కు తరలించారు.

వైఎస్ షర్మిల పుట్టిన రోజు వేడుకలు

షర్మిల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పులివెందుల, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిల పుట్టిన రోజు వేడుకలు బుధవారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బాధ్యుడు ధ్రువకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి ఆమె చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రక్తదాన శిబిరంలో పలువురు నాయకులు రక్తదానం చేశారు. నియోజకవర్గ బాధ్యుడు మాట్లాడుతూ.. డా.వైఎస్సార్ అడుగు జాడల్లో తామంతా నడుస్తామన్నారు.

ఆసుపత్రి ప్రహరీ నిర్మించాలని వినతి

చక్రాయపేట, న్యూస్‌టుడే: మండలంలోని నాగలగుట్టపల్లె పీహెచ్‌సీ ప్రహరీ రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించడంతో ఆసుపత్రి స్థలం ఆక్రమణకు గురవుతుందని జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలేటివాగు డ్యాం పనులను పూర్తి చేయాలని, అలాగే ఆసుపత్రి పహరీ నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, ఎంపీడీవో శివారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా వేళల్లో మార్పులు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధి వెల్లటూరు, మిట్టమీదపల్లె విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఈ రోజు నుంచి 20వ తేది వరకు మరమ్మతులు చేస్తున్నందుకుగాను విద్యుత్తు సరఫరా వేళల్లో మార్పులు చేసినట్లు ఏఈ రవికుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వెల్లటూరు గ్రామీణ, తువ్వా, పెండ్లిమర్రి గ్రామీణ ఫీడర్ల వ్యవసాయ మోటర్లకు గురువారం ఉదయం 4 నుంచి 10గంటల వరకు, రాత్రి 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉంటుందని తెలిపారు.

వైకుంఠనాథుడిగా వృషభాచలేశ్వరుడు

వేంపల్లె, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక వృషభాచలేశ్వరస్వామి బుధవారం వైకుంఠనాథుడిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఉభయదారులుగా వ్యవహరించిన రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డిలను ఆలయ కమిటీ ఛైర్మన్ పి.వి.రమణ సత్కరించారు.

పంచాయతీ భవనాల మంజూరు

లింగాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రామన్నూతలపల్లె, తాతిరెడ్డిపల్లె, గునకణపల్లె, దొండ్లవాగు గ్రామాలకు పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. రూ.12 లక్షలు ఉపాధి హామీ పథకం నిధులు, రూ.20 లక్షలు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ నిధులతో భవనాలను ఏడాదిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని పంచాయతీ రాజ్ ఏఈ మనోహరరెడ్డి బుధవారం తెలిపారు.

స్వచ్ఛాంధ్ర కోసం పాటుపడదాం

పులివెందుల, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర కోసం పాటుపడాలని పులివెందుల లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జోజిరెడ్డి కోరారు. బుధవారం కళాశాలలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం కింద పలు కార్యక్రమాలను చేపట్టారు. కళాశాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంతో పాటు విద్యార్థులు స్వయంగా తయారుచేసి ఏర్పాటుచేసిన తినుబండారాల ప్రదర్శన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన తిండి పదార్థాలను పరిశీలించి అభినందించారు

విద్యాసంస్థలకు ఊరట కల్పించిన కూటమి ప్రభుత్వం

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రైవేటు విద్యాసంస్థలకు కూటమి ప్రభుత్వం ఊరట కల్పించిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్థలు ప్రతి ఏడాది అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులను తీసుకోవాల్సి ఉండేది. ఈ విషయాన్ని యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు తమ ప్రభుత్వం రాగానే 5 సంవత్సరాలకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. ఈ మేరకు బుధవారం అగ్నిమాపక అధికారులు జీవో విడుదల చేశారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

కమలాపురం, న్యూస్‌టుడే: కమలాపురం సీఐగా **మోహన్** బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన రోషన్ రాయచోటి రూరల్ సీఐగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కడపలో వీఆర్‌లో ఉన్న మోహన్ సీఐగా విధుల్లో చేరారు. ఎవరైనా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జీ రామ్‌జీకి వ్యతిరేకంగా నిరసనలు

వేంపల్లెలో నల్లపట్టీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎంపీ తులసిరెడ్డి

వేంపల్లె, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి దాని బదులు వికసిత్‌భారత్ గ్యారంటీఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ - గ్రామీణ్‌ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టడంపై వేంపల్లెలో మాజీ ఎంపీ తులసిరెడ్డి నల్లపట్టీలు ధరించి నిరసన తెలిపారు. స్థానిక పాతపేటలో బుధవారం ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10శాతం నిధులు భరించే విధంగా మార్గదర్శకాలు రూపొందించారన్నారు. మహాత్మాగాంధీ ప్రపంచనాయకుడని, అలాంటి నేత పేరుతో ఉన్న ఉపాధిహామీ పథకానికి మోదీ ప్రభుత్వం పేరు మార్చాలని చూడడం దుర్మార్గమన్నారు.

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం సరికాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ విమర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం కడప అంబేడ్కర్ కూడలి వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఆర్పీసీ నగర కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ రోజ్ గర్ అజీవికా మిషన్‌గా పేరు మార్చడం సబబుగా లేదన్నారు.

గుత్తేదారుపై చర్యలు కోరుతూ కార్మికుల ఆందోళన

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ రిమ్స్ కార్మికులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రిమ్స్‌లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తూ వయోపరిమితి పేరుతో విధుల నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. కడప కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్లు బుధవారం ధర్నా చేపట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ ఇస్తేనే వేతనాలు ఇస్తామంటూ పద్మావతి యాజమాన్యం కార్మికులను ఇబ్బందులు పెడుతోందన్నారు. అనంతరం జేసీ అదితిసింగ్‌కు వినతి పత్రం అందించారు.

ఘనంగా క్రీడా దినోత్సవం

కడప విద్య: కడప నగరం మారుతీనగర్‌లోని నాగార్జున మోడల్ స్కూల్‌లో బుధవారం స్పోర్ట్స్ స్పెక్ట్రా పేరుతో క్రీడా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. క్రీడా పతకాన్ని నాగార్జున విద్యాసంస్థల ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, జాతీయ పతాకాన్ని డైరెక్టర్ శ్రీదేవి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు వివిధ రంగుల క్రీడాదుస్తులు ధరించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల పేర్లతో గ్రూపులుగా మార్చ్ ఫాస్ట్ చేస్తూ అతిథులకు గౌరవ వందనం చేశారు. అనంతరం విజేతలను సత్కరించారు. ప్రిన్సిపల్ కృష్ణవేణి పాల్గొన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
హాస్పిటల్ రోడ్డు బ్రాంచ్, కడప, ఓల్డ్ రిమ్స్ రోడ్డు, కడప - 516001

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 3 తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

అది అలా ఉండగా వారి అభ్యర్థన మేరకు క్రింద తెలిపిన ఋణ గ్రహీతలు/హామీదారులకు బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయం ద్వారా సమయానుసారంగా బ్యాంక్ ఆఫ్ బరోడా, హాస్పిటల్ రోడ్డు బ్రాంచ్, కడప ద్వారా ఋణసదుపాయాలు మంజూరు చేయబడినవి. బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ టైటిల్ డీడ్స్, ఫర్నిచర్, స్టాకులు, పరికరాలు మొదలగు వాటిని దాఖలు చేయడం ద్వారా మీచే తనఖా పెట్టబడిన/ కుదువ పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి. ఋణగ్రహీతగా బ్యాంకునకు ఋణబకాయి చెల్లించుటలో మీరు విఫలమైనందున ఈ నోటీసు అందజేయుటకు దిగువ సంతకందారు అధికారం కలిగియున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా 09-12-2025న నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. బ్యాంకునకు ఋణ బకాయి చెల్లించాల్సిందిగా కోరుతూ రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు మరియు హామీదారులకు 10-12-2025 తేది గల డిమాండ్ నోటీసు పంపగా పోస్టల్ శాఖ నుండి తిరిగి వచ్చినది. లేదా బ్యాంకు వారు ఎక్నాలెడ్జ్‌మెంట్స్ స్వీకరించలేదు. కావున ఈ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీత/లు: శ్రీమతి పఠాన్ హాజీరా ఖనమ్, భర్త: యస్.యం. హఫీజుల్లా షరీఫ్
డోర్ నెం.8/240-4, బిస్మిల్లా నగర్, కడప, వై.యస్.ఆర్. జిల్లా - 516001 మరియు
శ్రీమతి పఠాన్ హాజీరా ఖనమ్, భర్త: యస్.యం. హఫీజుల్లా షరీఫ్,
ప్లాట్ నెం. 19, వార్డు నెం.9, సాయి పేట, కడప, వై.యస్.ఆర్. జిల్లా - 516001
Account No: Term Loan (Home Loan)- 75390600004225
బకాయి మొత్తం: తేది:10-12-2025 నాటికి రూ.24,90,820.24 (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల తొంభై వేల ఎనిమిది వందల ఇరవై రూపాయల ఇరవై నాలుగు పైసలు) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తుల వివరములు: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.9751/2023, తేది:28.12.2023 ప్రకారం కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సాయిపేట, వార్డు నెం.9లో, సర్వే నెం.409/2లో ఎ.1.32 సెంట్లు, అందలి ఎ.0.18 సెంట్లు, సర్వే నెం.427లోని ఎ.1.50 సెంట్ల అందలి ఎ.0.63 సెంట్లు, సర్వే నెం.428లోని ఎ.0.38 సెంట్లు, సర్వే నెం. 429లోని ఎ.0.10సెంట్లు, సర్వే నెం.430/1ఎ లోని ఎ.0.13 సెంట్లు, సర్వే నెం.436లో ఎ.0.23 సెంట్లు మొత్తం ఎ. 1.65 సెంట్లు గూడూరు గ్రామ పరిసరాలలోని ప్లాట్ నెం.18లోని ఎ.0.02 సెంట్లు & 935 చ.లింకులు, ప్లాట్ నెం.19, ఎ.0.02 సెంట్లు & 273 చ.లింకులు, ఇందలి దక్షిణం వైపు ఎ.0.02 సెంట్లు & 065 చ.లింకులు ఇందలి రెండు ప్లాట్లు ఎ.0.05 సెంట్లు & 003చ.లింకుల విస్తీర్ణం ఇందలి ప్లాట్ నెం.18 ఎ.0.02 సెంట్లు & 935 చ.లింకులు ఇందలి ఉత్తరం వైపు 435 చ.లింకులు, ప్లాట్ నెం.19, ఎ.0.02 సెంట్లు & 273 చ.లింకులు ఇందలి దక్షిణం వైపు ఎ.0.02 సెంట్లు & 065 చ.లింకులు, మొత్తం విస్తీర్ణం ఎ.0.02 1/2 సెంట్లు లేదా 121 చ॥గ॥ల విస్తీర్ణం గల సమాన నిష్పత్తిలో తనఖా చేయబడిన నూతనంగా నిర్మించిన ఇల్లు.
హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.15&16లో గల స్థలం, పడమర: 16 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.19లోని మిగిలిన స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.18లోని యం. శ్రీనివాసులు గారి స్థలం.
కొలతలు: తూర్పు నుండి పడమర: ఉత్తరం వైపు: 44 1/2 అ॥లు, తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 44 1/2 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 24 1/2 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం: పడమర వైపు: 24 1/2 అ॥లు ఈ ఆస్తి శ్రీమతి పఠాన్ హాజీరా ఖనమ్, భర్త: యస్.యం. హఫీజుల్లా షరీఫ్ పేరున కలదు.

ఒక వేళ మీరు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వ్యయములు మరియు అనుషంగిక ఖర్చులతో SARFAESI యాక్ట్ సెక్షన్ 13(2)లో గల నిబంధనల కింద నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లైతే బ్యాంకు వారు సదరు చట్టంలోని వర్తించు విధంగా మరియు SARFAESI యాక్ట్‌ని సెక్షన్ 13(4) కింద సంక్రమించిన అన్ని లేదా ఏవైనా కొన్ని హక్కులను వినియోగించుకొనెదరు. బ్యాంకువారి హక్కులకు భంగం కలగకుండా ఇతర చర్యలు లేదా చట్టబద్ధ చర్యలను ఉపయోగించుకొనుటకు లేదా ఏదైనా చట్టంలోని ఇతర సదుపాయముల కింద వినియోగించుకొనుటకు మాత్రమే ఈ నోటీసు జారీ చేయడమైనది.

ప్రదేశం: కడప, తేది: 17.12.2025 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu